జి.మాడుగులలో 6 డిగ్రీల నమోదు

మన్యంలో దట్టంగా అలముకున్న మంచు

ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు నమోదవుతున్నా.. మన్యంలో చలి, మంచు తీవ్రత కొనసాగుతోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో చలి వణికిస్తోంది. పొగమంచు దట్టంగా కురుస్తోంది. మంగళవారం జి.మాడుగులలో 6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడీఆర్, వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. ముంచంగిపుట్టులో 6.7, అరకులోయలో 8.7, పెదబయలులో 9.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని పేర్కొన్నారు.
చింతపల్లి, న్యూస్‌టుడే

కొరాపుట్ వరకే కిరండూల్ రైలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: కొత్తవలస-కిరండూల్ (కేకే) లైన్‌లో చేపడుతున్న భద్రతాపరమైన ఆధునికీకరణ పనుల నేపథ్యంలో బుధవారం పలు రైళ్ల గమ్యాలను కొరాపుట్ వరకే కుదించనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు.

★ విశాఖపట్నం- కిరండూల్ (58501/02) రైలు కొరాపుట్ వరకే రాకపోకలు సాగిస్తుంది. జగదల్‌పూర్‌లో బయలుదేరాల్సిన జగదల్‌పూర్- భువనేశ్వర్ (18448) హిరాఖండ్ ఎక్స్‌ప్రెస్ సైతం కొరాపుట్ నుంచి బయలుదేరుతుందన్నారు.

మూడు నెలల్లో పరిహారం చెల్లింపు

చింతూరు, న్యూస్‌టుడే: పోలవరం పరిహారం చెల్లింపు ప్రక్రియ వేగంగా జరుగుతోందని, మరో మూడు నెలల్లో దీన్ని పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నొఖ్వాల్ పేర్కొన్నారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు మండలాల్లో సామాజిక, ఆర్థిక సర్వే ప్రకారం 12368 మందిని అర్హులుగా గుర్తించామన్నారు. ఇప్పటివరకు 9,664 మందికి మంజూరు ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. పునరావాసం పనులు 75 శాతం పూర్తి చేశామని పేర్కొన్నారు. పరిహారం కోసం ఫేజ్-1బికి రూ. 600 కోట్లు మంజూరైనట్లు ప్రకటించారు. 3,600 కుటుంబాలకు ఏలూరు జిల్లా తాడ్వాయిలో పునరావాసం కల్పించడంతోపాటు మరో రెండు గ్రామాల్లో పునరావాసం ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు.

పీవో శుభం నొఖ్వాల్

సమస్యలు సృష్టిస్తే చర్యలు: పోలవరం పునరావాసం, పరిహారం విషయాల్లో ఎవరైనా సమస్యలు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏఎస్పీ హేమంత్ హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో సర్వేలు చేపడుతున్న సిబ్బందిపై దాడులు, విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఆటంకం కల్పిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. గిరిజనులకు మాయమాటలు చెప్పి పోలవరం పరిహారం కాజేయాలనుకునే ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలపై చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు.

కొండెక్కిన 'వన్‌ధన్'

★ ప్రచారం, సామగ్రి కొనుగోలుకే పరిమితం
★ శిక్షణ తరగతుల పేరుతో నిధుల స్వాహా

పాడేరు పట్టణం, డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

అటవీ ఉత్పత్తులకు అదనపు విలువలు జోడించి గిరిజన రైతులకు స్థిరమైన ఆదాయం వచ్చేలా చేయాలన్న ఆలోచనతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన 'వన్‌ధన్' పథకం అధికారుల అనాలోచిత నిర్ణయాలతో కొండెక్కింది. జిల్లా స్థాయిలో పథకాన్ని ప్రణాళికాబద్ధంగా అమలు చేయకపోవడంతో రూ.లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కేంద్రాలు మొక్కుబడిగా కొనసాగుతూ లబ్ధిదారులకు దూరమయ్యాయి.

డుంబ్రిగుడలో మూతపడిన బిస్కెట్ల తయారీ కేంద్రం

✦ వన్‌ధన్ కేంద్రాలు : 205
✦ ఒక్కో కేంద్రానికి నిధులు : రూ.15 లక్షలు
✦ నిర్వహణలో ఉన్నవి : పదుల సంఖ్యలోనే

● అటవీ ఉత్పత్తులైన కొండచీపుర్లు, చింతపండు, అడ్డాకులు, చిరుధాన్యాలను తక్కువ ధరకే విక్రయించాల్సి వస్తుండటంతో గిరిజనులు నష్టపోతున్నారు. ప్రత్యేకంగా నిర్వహించిన సర్వే ద్వారా ఈ విషయాన్ని గమనించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ప్రాంతాల్లో పండే పంటలు, లభించే అటవీ ఉత్పత్తులకు అదనపు విలువ జోడిస్తే మార్కెట్‌లో గిట్టుబాటు ధర రావడంతోపాటు గిరిజనులకు మేలు జరుగుతుందని వన్‌ధన్ కేంద్రాలను ఏర్పాటు చేశాయి. పాడేరు ఐటీడీఏ పీవోగా వెంకటేశ్వర్లు ఉన్న సమయంలో తొలుత 60 కేంద్రాలు, ఆ తర్వాత జిల్లా వ్యాప్తంగా విడతల వారీగా కేంద్రాలు ఏర్పాటయ్యాయి.

➜ ప్రతి కేంద్రం పరిధిలో 300 మంది సభ్యులను ఎంపిక చేసి, పెట్టుబడి నిధి కింద రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటు చేస్తారు. ఎంపిక చేసిన మహిళా సభ్యుల నుంచి ప్రతి నెలా కొంత మొత్తం వసూలు చేసి పొదుపు చేస్తారు. ఈ సొమ్ముతో వారికి నచ్చిన ఉత్పత్తులను ఎంపిక చేసి అదనపు విలువలు జోడించేలా చేస్తారు. తయారైన వస్తువులు విక్రయించగా వచ్చే ఆదాయాన్ని వారికే ఇస్తారు.

➜ డుంబ్రిగుడలో చిరుధాన్యాలతో బిస్కెట్ల తయారీ కేంద్రాన్ని ఆర్భాటంగా ప్రారంభించారు. బిస్కెట్లకు మార్కెటింగ్ చూపుతామని నమ్మబలికారు. వసతిగృహాలకు సరఫరా చేయడంతోపాటు పర్యాటక కేంద్రాల వద్ద స్టాళ్లను ఏర్పాటు చేయిస్తామన్నారు. ప్రభుత్వం ద్వారా ఆర్డర్లన్నీ వన్‌ధన్ కేంద్రాలకే వచ్చేలా కృషి చేస్తామని లబ్ధిదారులకు భరోసా ఇచ్చారు. బిస్కెట్లు తయారీ మొదలయ్యాక ఆర్డర్లు రాకపోవడం, మార్కెట్ సదుపాయం లేకపోవడంతో వారంతా నష్టపోవాల్సి వచ్చింది. ప్రస్తుతం ఈ కేంద్రాన్ని మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు.

➜ పాడేరులో విస్తర్లు, చిరు ధాన్యాల విక్రయ కేంద్రాలదీ ఇదే పరిస్థితి. గిట్టుబాటు కాక మొక్కుబడిగా కొనసాగిస్తున్నారు. రంపచోడవరం డివిజన్‌లో వంద వరకు వన్‌ధన్ కేంద్రాలున్నాయి. గతంలో బాగానే పని చేసినా ప్రస్తుతం ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయి.

➜ వన్‌ధన్ కేంద్రంలో 300 మంది సభ్యులు ఉండాల్సి ఉండగా మహిళలకు ఆసక్తి లేకపోయినా కాగితాలపై సభ్యులున్నట్లు చూపి నిధులను వేర్వేరు అవసరాలకు మళ్లించారు. కొన్నిచోట్ల శిక్షణలు, ప్రచారం పేరుతో నిధులు ఖర్చు చేశారు. కేంద్రాల నిర్మాణం, కుట్టు మిషన్లు, విస్తర్లు, బిస్కెట్ల తయారీ యంత్రాలు, ఇతర పరికరాలను కొటేషన్, ఇండెంట్ లేకుండా కొనుగోలు చేశారు.

దృష్టిసారించి సరిదిద్దుతాం.. వన్‌ధన్ కేంద్రాల నిర్వహణలో అక్కడక్కడ ఇబ్బందులున్నా.. కొన్ని బాగానే పనిచేస్తున్నాయి. ఇబ్బందులున్న చోట దృష్టిసారించి పరిస్థితులను చక్కదిద్దేందుకు చర్యలు చేపడతాం. – మురళి, పీడీ, డీఆర్‌డీఏ

ఎటెళ్లాలి? ఎవరైనా చెప్పాలి!

విలీన మండలాల్లో జాతీయ, ప్రధాన రహదారి కూడళ్లు, ప్రమాద మలుపుల్లో సూచికలు కరవయ్యాయి. ప్రధానంగా ఎటపాక సరిహద్దులోని పురుషోత్తపట్నం (కొల్లుగూడెం) నుంచి చింతూరు మండలం చట్టి వరకు 30వ నంబరు జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా నెల్లిపాక శివారులో జాతీయ, ప్రధాన రహదారి కూడలి గందరగోళంగా మారింది. ఏ దారి ఎటు వెళ్తుందో తెలియక వాహనదారులు తికమక పడుతున్నారు. ఆ కూడలి వద్ద సూచికలు లేకపోవటం వల్ల ప్రయాణికులు, పాపికొండల పర్యాటకులు గందరగోళానికి గురవుతున్నారు. పలు సందర్భాల్లో పాపికొండలు వెళ్లాల్సిన వాహనాలు దారి తప్పి చింతూరు వరకు వెళ్తున్నారు. – ఎటపాక, న్యూస్‌టుడే

నెల్లిపాక సమీపంలో సూచిక బోర్డులు లేని కూడలి

51 చరవాణుల రికవరీ

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న రూ. 5.45 లక్షల విలువైన మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేశామని ఎస్పీ అమిత్ బర్దార్ పేర్కొన్నారు. స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మంగళవారం మొబైల్ రికవరీ మేళా నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ.. గత మూడు నెలల్లో 51 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి.. బాధితులకు అందజేశామన్నారు. మొబైల్ రికవరీ కోసం నిరంతరం కృషి చేస్తున్న స్పెషల్ బ్రాంచ్ సీఐ అప్పలనాయుడు, సిబ్బందిని అభినందించారు. జనవరి నుంచి ఇప్పటివరకు 180 ఫోన్లు రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ. 17 లక్షలు ఉంటుందని చెప్పారు. పాడేరు డీఎస్పీ షహబాజ్ అహ్మద్, పాడేరు సీఐ దీనబంధు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సెల్‌ఫోన్లు అందజేస్తున్న ఎస్పీ అమిత్ బర్దార్, చిత్రంలో డీఎస్పీ అహ్మద్ తదితరులు

ఆక్రమించేద్దాం.. అడిగేదెవరు?

వాహనాలు, పాదచారులు ప్రయాణించాల్సిన మార్గాన్ని దర్జాగా ఆక్రమించేసి వ్యాపారాలు చేసుకుంటున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు. అరకులోయ మండలంలోని పద్మాపురం పంచాయతీ సినిమా హాల్ కూడలి వద్ద ఫుట్‌పాత్‌పైనే బెంచీలు వేసి వ్యాపారం చేస్తున్నారు. డ్రైనేజీని నిర్మాణంలో కలిపేశారు. చిరు వ్యాపారులు కాకుండా.. బడా దుకాణదారులు ఇలా చేస్తున్నా.. అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం గమనార్హం. ఇప్పటికైనా స్పందించాలని పలువురు కోరుతున్నారు. – అరకులోయ, న్యూస్‌టుడే

సివిల్స్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు ఐటీడీఏ ఆధ్వర్యంలో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షకు వంద మంది గిరిజన విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నామని, దీనికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 30 సాయంత్రం ఐదు గంటల్లోగా దరఖాస్తులను ప్రాజెక్టు కార్యాలయంలో సమర్పించాలన్నారు. డిగ్రీ పూర్తిచేసిన గిరిజన విద్యార్థులకు తొమ్మిది నెలలపాటు విశాఖపట్నం వేపగుంట యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో ఉచిత భోజనం, వసతితో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

ఆకట్టుకున్న థింసా నృత్య ప్రదర్శన

ఉత్సాహంగా 10కే పరుగు

విశాఖపట్నం న్యూస్‌టుడే: పెసా మహోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం ఉదయం బీచ్‌రోడ్డులో 10కే పరుగు నిర్వహించారు. ప్రముఖ ఆర్చరీ క్రీడాకారిణి, అర్జున అవార్డు గ్రహీత జ్యోతి సురేఖ జెండా ఊపి పరుగును ప్రారంభించారు. కాళీమాత ఆలయం నుంచి తెన్నేటి పార్కు వరకు, అక్కడి నుంచి తిరిగి కాళీమాత ఆలయం వరకు పరుగు కొనసాగింది. పలు రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులతో పాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ముక్తా శేఖర్, ఏపీ పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ కృష్ణతేజ, ఏపీఎస్ఐఆర్‌డీ కమిషనర్ ముత్యాలరాజు పాల్గొన్నారు.

పరుగుకు సిద్ధమైన క్రీడాకారిణులు

అడవి నుంచి అద్భుతాల వైపు!

ఆర్చరీలో పతకాలు సాధిస్తున్న గిరిజన క్రీడాకారులు

ఈనాడు-విశాఖపట్నం: ఈ గిరిపుత్రులకు అడవే గురువు. సహజ నైపుణ్యం, అపార ఓర్పు, కఠిన సాధనతో ఆర్చరీలో మెరికల్లా మారారు. సరైన వసతులు లేకపోయినా, పరిమిత అవకాశాల మధ్యే గిరిజన యువత బాణాలు లక్ష్యం వైపు సంధించి సత్తా చాటుతున్నారు. విశాఖలో జరుగుతున్న పెసా మహోత్సవ్‌కు 8 రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు 70 మీటర్ల దూరంలోని లక్ష్యాలను గురి తప్పకుండా కొట్టి ఔరా అనిపించారు. ఈ సందర్భంగా కొందరు గిరిజన క్రీడాకారులు 'ఈనాడు- ఈటీవీ'తో మాట్లాడారు.

ఒలింపిక్స్‌లో పతకమే లక్ష్యం

రోజుకు నాలుగు గంటలకు పైగా సాధన చేస్తుంటాను. మొదట పాఠశాల స్థాయిలో జిల్లాకు ఎంపికయ్యాను. అప్పటి నుంచి ఆటలో వెలకువలను నేర్చుకొని అంచెలంచెలుగా విజయాలు సాధిస్తున్నా. గతంలో కామన్‌వెల్త్‌కు ఎంపికయ్యాను. జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించాను. ఒలింపిక్స్‌లో పతకం సాధించడమే నా లక్ష్యం. –అంబికా పాండే (ఒడిశా), పెసాలో కాంస్య పతక విజేత

దేశం గర్వించేలా ఎదగాలనుంది

కుటుంబపరంగా కొన్ని బాధలున్నా దిగమింగుకుని ఆర్చరీ సాధన చేశాను. 2022లో ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువు వచ్చింది. అటు విధులు నిర్వర్తిస్తూనే సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ సాధన చేస్తున్నా. సీనియర్, జూనియర్ జాతీయ స్థాయి పోటీల్లో బంగారు, రజత పతకాలు గెలుచుకున్నా. దేశం గర్వించదగ్గ క్రీడాకారుడిగా ఎదిగి ఆర్చరీపై ఆసక్తి ఉన్న వారికి శిక్షణ ఇవ్వాలనేది కోరిక. –జి.బైరాగినాయుడు, పాడేరు

ఈ రోజు పాఠం.. ఇక్కట్లు పడటం!

ముంచంగిపుట్టు మండలం జోలాపుట్టు పంచాయతీ కులబీరు మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల దారుణ పరిస్థితిలో కొనసాగుతోంది. ఐదు తరగతులు ఉన్నప్పటికీ భవనం మాత్రం లేదు. గ్రామస్థులు ఇటుకలతో గోడలు కట్టి, రేకులు వేసి నిర్మించిన షెడ్డులో బడి నిర్వహిస్తున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. బడికి భవనాలు నిర్మించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.
– ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

పాడేరు డీఎస్పీ అహ్మద్ బదిలీ

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు డీఎస్పీ షేక్ షహబాజ్ అహ్మద్ శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గకు బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో గ్రేహౌండ్స్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న అభిషేక్ నియమితులయ్యారు. అహ్మద్‌కు 2024 నవంబర్‌లో చింతపల్లి డీఎస్పీగా తొలి పోస్టింగ్ వచ్చింది. అనంతరం 2025 ఫిబ్రవరి ఒకటిన పాడేరు డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ఈయన హయాంలో మన్యంలో గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. రెండు, మూడు రోజుల్లో నూతన డీఎస్పీ బాధ్యతలు స్వీకరించనున్నారు.

ప్రొటోకాల్ పాటించరా?

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం, చింతూరు ఏరియా ఆసుపత్రుల్లో తనకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కొత్త అంబులెన్సులను ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్‌తో ప్రారంభోత్సవాలు నిర్వహించడం తగదని ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద ఎమ్మెల్యేతోపాటు నాయకులు ఆందోళన చేశారు. సూపరింటెండెంట్ సూర్యప్రకాష్‌తోపాటు డాక్టర్లంతా ఎమ్మెల్యే వద్దకు రాగా.. తనను ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా తానే ఉన్నానని, ప్రొటోకాల్ ప్రకారం తనకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని నిలదీశారు. ఆర్ఎంఓ రాహుల్ చెప్పారని అనుకొన్నానని సూపరింటెండెంట్ చెప్పగా.. వెంటనే ఆయనకు ఎమ్మెల్యే ఫోన్ చేశారు. తాను కూడా సూపరింటెండెంట్ చెప్పి ఉంటారని భావించినట్లు బదులివ్వడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపరింటెండెంట్‌తోపాటు ఆర్ఎంఓ క్షమాపణ చెప్పడంతో ఎమ్మెల్యే శాంతించారు. నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస యాదవ్, మాజీ సర్పంచులు నిరంజనీదేవి, సింహాచలందొర, రంపచోడవరం, మారేడుమిల్లి మండలాల పార్టీ అధ్యక్షులు అనంతమోహన్, శేషుకుమార్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ సుభాన్ పాల్గొన్నారు.

సూపరింటెండెంట్, డాక్టర్లను నిలదీస్తున్న ఎమ్మెల్యే శిరీషాదేవి

సరిలేరు.. మాకెవ్వరు!

ఆటపాటలు, క్రీడాపోటీలు ఏవైనా కానీ.. ప్రోత్సహిస్తే తాము సాధించలేనిది ఏదీ ఉండదని నిరూపించారు దివ్యాంగ బాలలు. దివ్యాంగుల్లో సత్తా వెలికితీసే లక్ష్యంతో పాఠశాల విద్యాశాఖ, సమగ్రశిక్షా సహిత విద్యా విభాగం వారిని ఎవరెస్ట్ అధిరోహణకు సిద్ధం చేస్తున్నాయి. ఇందుకు అర్హులను ఎంపిక చేసేందుకు జోనల్ స్థాయి క్రీడా పోటీలు అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో మంగళవారం నిర్వహించారు. అనకాపల్లి, అల్లూరి, కాకినాడ, విశాఖ జిల్లాల నుంచి 182 మంది దీనికి హాజరై ప్రతిభలో తామెవరికీ తీసిపోమని నిరూపించారు. దివ్యాంగ చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం నింపడానికి క్రీడలు దోహదపడతాయని రాష్ట్ర సమగ్ర శిక్ష సలహాదారు నరసింహ తెలిపారు.
– నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే

ఉక్కులో అప్రెంటీస్ ప్రకటన విడుదల

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విశాఖ ఉక్కులో గ్రాడ్యుయేట్ అప్రెంటీస్‌షిప్ ట్రైనింగ్, టెక్నికల్ అప్రెంటీస్‌షిప్ ట్రైనింగ్‌ల కోసం ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, నాన్ గ్రాడ్యుయేట్లు, డిప్లమో హోల్డర్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రకటన విడుదల చేశారు. 2023, 24, 2025 సంవత్సరాల్లో ఉత్తీర్ణులు అయినవారు మాత్రమే అర్హులన్నారు. ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ అభ్యర్థులు 150 మంది, డిప్లమో వారు 50 మందికి అవకాశం ఉన్నట్టు తెలిపారు. నిర్ణీత స్టైఫండ్ కూడా చెల్లించనున్నారు. అభ్యర్థులు ఎంహెచ్‌ఆర్‌డీ ఎన్ఏటీఎస్ 2.0 పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

IREP CREDIT CAPITAL
We are Hiring!
Walk-in Drive 24th & 25th Dec
Walk-in Timing 10:00 AM to 5:00 PM
LAP Sales Officer / Sr. Sales Officer
Visakhapatnam
45-47-19/1, 2nd Floor, 80 Feet Road, Akkayyapalem, Opp. Puttabangaramma Temple, Visakhapatnam, PIN Code: 530016
Eswara Rao Duppati
9000823388
Anakapalle, Bobbili, Tuni, Visakhapatnam
Requirements
• LAP Sales Exprerience with Banks/ NBFC
• Any Graduate/ Post-Graduate/ Undergraduate
• DL & Two Wheeler Mandatory
• Carry copy of past 3 months pay slips & Aadhar & PAN Card for instant offer
Benefits
• Salary best in the industry
• Attractive Performance Incentive
• PF/ ESIC/ Medical Insurance
• Accidental & Life Insurance Coverate
• Career Growth
IREP Credit Capital never charges money for jobs or authorizes anyone to do so. Stay cautious. Report suspicious activity to hr@irepglobal.com

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరులోని కాఫీహౌస్‌లో అధికారికంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జిల్లా మైనార్టీశాఖ అధికారి సత్యపద్మ, కోఆర్డినేటర్ అజయ్ పటేల్ పాల్గొన్నారు. కుమ్మరిపుట్టులో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాస్టర్ తిమోతి, యూసీవైఏ ఫౌండర్ చీఫ్ ఆర్.జాన్, తెదేపా నాయకులు గోవిందరావు, బొర్రా నాగరాజు, విజయరాణి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కాఫీహౌస్‌లో జరిగిన వేడుకలో మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి తదితరులు

పెసా చట్టం అమలు తీరు భేష్

అనంతగిరి/గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో పెసా కమిటీల పనితీరు భేష్ అని వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పేర్కొన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజాప్రతినిధులు కాశీపట్నం, చిలకలగెడ్డ, కాశీపట్నం పంచాయతీల్లో మంగళవారం పర్యటించారు. ఆయా పంచాయతీల్లో గిరిజనులు వీరికి థింసా నృత్యాలతో స్వాగతం పలికారు. కొండిబ పంచాయతీలో గిరిజన సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా ఆకుల టోపీలను వారికి బహూకరించారు. చిలకలగెడ్డలో ఉపాధిహామీ పథకం అమలుకు పెసా చట్టం ఎలా తోడ్పడుతుందనే అంశంపై స్థానికులతో చర్చాగోష్ఠి నిర్వహించారు. కాశీపట్నం పంచాయతీలో పెసా చట్టం అమలు తీరుతెన్నులు, చట్టం ద్వారా గిరిజనులకు కలిగే రక్షణ అనే అంశంపై చర్చించారు. కొండిబ పంచాయతీలో రుణ భారం, అప్పుపై అధిక వడ్డీ సమస్యను అధిగమించేందుకు పెసా చట్టం ఎలా ఉపయోగపడుతుందనే దానిపై మాట్లాడారు. కొండిబలో స్థానిక మహిళలతో కలిసి ప్రతినిధులు కిందనే కూర్చొని రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. గిరిజన ప్రాంతంలో సమస్యలపై ఆరా తీశారు. స్థానికంగా గిరిజనులు పండించే రాజ్‌మా, కొర్రలు, సామలతో ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించారు. కొండిబ, కాశీపట్నం పంచాయతీల సర్పంచులు పున్నమ్మ, లక్ష్మి, పెసా కమిటీల సభ్యులు, ఎంపీడీఓ ప్రభాకర్‌రావు, తహసీల్దార్ వీరభద్రాచారి, ఏపీఎం రమేష్ పాల్గొన్నారు.

మహిళలతో కలిసి కింద కూర్చుని మాట్లాడుతున్న ఆయా రాష్ట్రాల ప్రతినిధులు

యునిసెఫ్ ప్రతినిధులతో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి జేసీ శ్రీపూజ తదితరులు

మన్యం అభివృద్ధికి యునిసెఫ్ సహకారం

పాడేరు, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంత సమగ్ర అభివృద్ధికి యునిసెఫ్ కృషి చేస్తోందని ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ అన్నారు. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై జేసీ అధ్యక్షతన యూనిసెఫ్ ప్రతినిధులు డాక్టర్ జీతలేం, డాక్టర్ ఖ్యాతితివారి, డాక్టర్ మురళీకృష్ణ బృందం, జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ.. బడి మానేసిన పిల్లలను మళ్లీ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపర్చాలన్నారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హేమలతాదేవి, ఏడీఎంహెచ్ఓ డాక్టర్ టి.ప్రతాప్, సమగ్ర శిక్షా అధికారి స్వామినాయుడు, విద్యాశాఖ డీడీ పరిమళ, ఐసీడీఎస్ పీడీ ఝాన్సీరామ్ పడాల్, డీఆర్‌డీఏ పీడీ మురళీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నాగేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్, సీపీఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
EENADU THE WAY CLASSIFIEDS
పదవీ విరమణ శుభాకాంక్షలు
ఈనాడు క్లాసిఫైడ్స్
జన్మదిన శుభాకాంక్షలు
జయంతి, వర్ధంతి
లీగల్ ప్రకటనలు
అంత్యక్రియలు,
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

అటు అర్ధశతకం... ఇటు 'హ్యాట్రిక్'

ఉత్సాహంగా 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025'

పోటీలో ఆసక్తికర దృశ్యం

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: ఆంధ్ర మెడికల్ కళాశాల మైదానంలో 'ఈనాడు- ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో జరుగుతున్న 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 (ఈఎస్ఎల్)' టోర్నీలో మంగళవారం వివిధ జట్ల క్రీడాకారులు మెరుగైన ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ అండ్ పీజీ (రుషికొండ) జట్టు క్రీడాకారుడు జె.అఖిల్ 'ధనిక్ భారత్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే'గా ఎంపికయ్యాడు.

◆ ఆదర్శ్ డిగ్రీ కాలేజ్ (విశాఖ) 'వర్సెస్' బెహరా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (నరవ): తొలుత ఆదర్శ్ డిగ్రీ కళాశాల జట్టు 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 58 పరుగులు చేసింది. జట్టులో ఎస్.హేమచంద్ 13, టి.ప్రశాంత్ 10 పరుగులు చేశారు. బెహరా జట్టు బౌలర్ దినేష్ రెండు వికెట్లు తీశారు. అనంతరం బెహరా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ జట్టు 10 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 55 పరుగులు చేసింది. జట్టులో మహేష్ 13, కార్తిక్ 12 పరుగులు చేశారు. ఆదర్శ్ కాలేజ్ జట్టు బౌలరు టి.ప్రశాంత్ 2 వికెట్లు తీశారు.

గెలుపొందిన ఆదర్శ్ డిగ్రీ కాలేజ్ జట్టు

◆ గీతం కాలేజ్(రుషికొండ) 'వర్సెస్' ఆదిత్య డిగ్రీ కాలేజ్ (గోపాలపట్నం) : మొదట గీతం కాలేజ్ జట్టు 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 128 పరుగులు చేసింది. జట్టులో ప్రదీప్‌సాయి 51(24 బంతుల్లో, 4×4, 4×6) అర్ధ శతకం చేశాడు. ఎస్కే.తస్లీం 17 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఆదిత్య జట్టు బౌలర్లు సాయిదినేష్, మోహన్‌కుమార్, చంద్రమౌళి తలో వికెట్ తీశారు. తర్వాత ఆదిత్య డిగ్రీ కాలేజ్ జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 49 పరుగులు మాత్రమే చేసింది. జట్టులో ఎస్.లలితానంద 19, బి.సాయితేజ 17 పరుగులు చేశారు. గీతం కాలేజ్ బౌలర్లు ఎస్.రాహుల్ 3, మణికంఠ 2 వికెట్లు తీశారు.

విజయానందంలో గీతం కాలేజ్ జట్టు

ప్రదీప్‌సాయి(51)

◆ గాయత్రి విద్యా పరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ అండ్ పీజీ (రుషికొండ) 'వర్సెస్' విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ (దువ్వాడ) : తొలుత గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ జట్టు 10 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 99 పరుగులు చేసింది. జట్టులో జె.అఖిల్ 49, ఎండీ.సల్మాన్ 28 పరుగులు చేశారు. విజ్ఞాన్ జట్టు 10 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 37 పరుగులు చేసింది. డి.ఆనంద్ 10 పరుగులు చేశాడు. గాయత్రి విద్యాపరిషత్ జట్టు బౌలర్లు వి.దుర్గాప్రసాద్ 9 పరుగులు ఇచ్చి, హ్యాట్రిక్ వికెట్లు తీయగా, జె.అఖిల్ 2 వికెట్లు పడగొట్టారు.

గెలుపొందిన గాయత్రి విద్యాపరిషత్ డిగ్రీ అండ్ పీజీ జట్టు

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

జె.అఖిల్ (49 పరుగులు, 2 వికెట్లు)

Title Sponsor: Dhanik Bharat Educational Institutions – The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR Shopping Mall
Gift Partner: KL University
Regional Sponsor: GGU Godavari Global University, Rajamahendravaram, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Digital Partner: ఈనాడు.నెట్, ETV Bharat
Dolphin Diagnostic Services
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
Organised by: ఈనాడు ఈతరం క్లబ్

★ నేటి మ్యాచ్‌లు (24-12-25): ★ ఉదయం 8 గంటలకు : విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (దువ్వాడ) × శ్రీ కర్తన్ డిగ్రీ కళాశాల (విశాఖ). ★ 10 గంటలకు : ప్రిజమ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల (విశాఖ) × వీఎస్ డిగ్రీ కాలేజ్ (న్యూ గాజువాక). ★ మధ్యాహ్నం 12 గంటలకు : బాబా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ × ఆదిత్య డిగ్రీ కాలేజ్(అనకాపల్లి).

25న మ్యాచ్‌లు లేవు

26న జరిగే మ్యాచ్‌లు: ★ ఉదయం 8 గంటలకు : గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ అండ్ పీజీ కోర్సెస్- అటానమస్ (ఎంవీపీకాలనీ) × అలయన్స్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్. ★ 10 గంటలకు : డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ × అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ★ మధ్యాహ్నం 12 గంటలకు: ఏవీఎన్ డిగ్రీ కాలేజ్ × ఉషోదయ డిగ్రీ కాలేజ్ (చోడవరం).

రహదారిపై దట్టంగా కురుస్తున్న మంచు

రాకపోకలకు అంతరాయం

రాజవొమ్మంగి: రాజవొమ్మంగిలో మంగళవారం ఉదయం జాతీయ రహదారిపై దట్టమైన పొగమంచు కురిసింది. 8 గంటలు దాటినా మంచు తెరలు వీడకపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాహనదారులు లైట్లు వెలిగించి రాకపోకలు సాగించారు.

ఏకగ్రీవంగా పెసా కమిటీ కార్యవర్గ ఎన్నిక

అరకులోయ, న్యూస్‌టుడే: అరకులోయ మండల పెసా కమిటీ కార్యవర్గ ఎన్నిక మంగళవారం ఏకగ్రీవంగా జరిగింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల పోరం అధ్యక్షుడిగా సుంకరి ఆనందరావు, గౌరవ అధ్యక్షులుగా బాలిదేవ్, ప్రధాన కార్యదర్శిగా జగన్నాధం, ఉపాధ్యక్షులుగా రంజిత్‌కుమార్, కోశాధికారిగా మహేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ ప్రతినిధులు మాట్లాడుతూ.. గిరిజన చట్టాల రక్షణకు కృషి చేస్తామన్నారు.

నూతనంగా ఎన్నికైన పెసా కమిటీ కార్యవర్గం

క్రీస్తుమార్గం అనుసరణీయం

హుకుంపేటలో క్రైస్తవుల ప్రార్థనలు

కొయ్యూరు, న్యూస్‌టుడే: రాజేంద్రపాలెం యునైటెడ్ చర్చిలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ముందుగా నూతన చర్చి భవనాన్ని దహించు అగ్ని మినీస్ట్రీస్ వ్యవస్థాపకులు డాక్టర్ థామస్ దంపతులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. క్రీస్తు మార్గం అనుసరణీయమన్నారు. క్రిస్మస్ ప్రాముఖ్యతను ఎంపీపీ రమేష్‌బాబు, జీసీసీ మాజీ ఛైర్మన్ ఎంవీవీ ప్రసాద్, కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు వివరించారు. దైవజనురాలు సియోను కుమారి, మండల ఉపాధ్యక్షురాలు నూకాలమ్మ, సర్పంచులు సింహాచలం, సోమన్న దొర, బాలరాజు పాల్గొన్నారు.

హుకుంపేట, న్యూస్‌టుడే: హుకుంపేటలోని బెతెస్థ ప్రార్థనా మందిరం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. పాస్టర్ సాల్మన్‌రాజ్ మాట్లాడుతూ.. యువత సన్మార్గంలో నడవాలని పేర్కొన్నారు. ఎస్తేరురాణి, రాజారావు, తబీతా, ఎస్తేరు తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల, న్యూస్‌టుడే: స్థానిక సెయింట్ మేరీస్ పాఠశాలలో మంగళవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఆ పాఠశాల ప్రిన్సిపల్ మినిమోల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జోసఫ్ శామ్యూల్ మాట్లాడుతూ క్రీస్తు బోధనలు అనుసరణీయమన్నారు. పాఠశాల విద్యార్థులు డ్యాన్స్‌లు, సందేశాత్మక నాటికలతో చూపరులను అలరించారు. క్రీస్తు పుట్టిన స్థలంలో ఏర్పాటు చేసిన శాంటాక్లాజ్, పశువుల పాక ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మేడువాయిలో సిద్ధమైన చర్చి

అడ్డతీగలలో చిన్నారుల నృత్యాలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పెదబరడ సర్పంచి సమిడి గోపాల్ ఆధ్వర్యంలో సిరిపురం, తెరపల్లి, కృష్ణాపురం గ్రామాల్లో క్రైస్తవ సోదరులకు వంటపాత్రలు పంపిణీ చేశారు. గ్రామపెద్దలు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

చర్చిలు సిద్ధం: ఎటపాక, న్యూస్‌టుడే: క్రిస్మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబయ్యాయి. మేడువాయి, నెల్లిపాక, గన్నవరం, తోటపల్లి, నందిగామ, గౌరిదేవిపేట, గన్నేరుకొయ్యపాడు, ఎటపాక గ్రామాల్లో వేడుకలకు వచ్చిన బంధువులతో సందడి వాతావరణం నెలకొంది.

అరకులోయలో పర్యాటక సందడి

గిరిజన మ్యూజియం వద్ద పర్యాటకులు

ఆంధ్రాఊటీ అరకులోయ మంగళవారం సందర్శకులతో కళకళలాడింది. వివిధ ప్రాంతాల నుంచి అరకు సోయగాలను ఆస్వాదించేందుకు భారీగా వచ్చారు. గిరిజన మ్యూజియం, కాఫీ తోటలు, వ్యూపాయింట్ తదితరాలు రద్దీగా మారాయి. వారాంతపు రోజులు కానప్పటికీ పర్యాటకులు అధికంగా వస్తుండటంతో స్థానిక వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అరకులోయ రహదారులు కిటకిటలాడాయి. – అరకులోయ, న్యూస్‌టుడే

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణింపు

కళాశాల విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న ప్రిన్సిపల్

అనంతగిరి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ యువజన మంత్రిత్వశాఖ, మై భారత్ విశాఖపట్నం ఆధ్వర్యంలో అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఆటల పోటీలు నిర్వహించారు. వాలీబాల్, రన్నింగ్, కబడ్డీ పోటీల్లో విజేతలకు ప్రిన్సిపల్ ప్రమీల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందించారు. ఆమె మాట్లాడుతూ.. గిరిజన యువత చదువుతోపాటు క్రీడల్లోనూ మెరుగ్గా రాణించాలని అన్నారు. సిబ్బంది అనిల్, తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి చర్యలు

సీలేరు, న్యూస్‌టుడే: వసువాడ నుంచి బచ్చులగొంది రహదారి నిర్మాణానికి చర్యలు చేపడతామని తెదేపా మండల అధ్యక్షుడు కొండలరావు పేర్కొన్నారు. సంకాడ పంచాయతీలో మంగళవారం నాయకులతో కలిసి పర్యటించారు. గోవాడ, బచ్చులగొంది, కుమ్మరాపల్లి, వసువాడ, డింగిరాయి గ్రామాల్లో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వసువాడ నుంచి బచ్చులగొంది రహదారికి గతంలో రూ.18 లక్షలు మంజూరయ్యాయని, కానీ పనులు ప్రారంభించలేదని వసువాడ గ్రామస్థులు పేర్కొన్నారు. తెదేపా గ్రామశాఖ అధ్యక్షుడు గోవిందరావు, కార్యదర్శి నాగమణి, జనసేన పంచాయతీ అధ్యక్షుడు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వసువాడ వద్ద రహదారి నిర్మించాల్సిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న తెదేపా నేతలు

గణిత పోటీల్లో ముసురుమిల్లి విద్యార్థుల ప్రతిభ

రంపచోడవరం, న్యూస్‌టుడే: శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా నిర్వహించిన లెక్కల (మేథమెటిక్స్) పోటీలలో ముసురుమిల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కత్రం కిరణ్‌దొర, సమ్మంగి సతీష్‌లు డివిజన్‌స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచారు. దేవరపల్లి ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఈ పోటీల్లో ముసురుమిల్లి విద్యార్థులు కిరణ్‌దొర, సతీష్ ప్రథమ స్థానంలో నిలిచారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు బాలరాజు, వార్డెన్ విజయరాజారావు, ఉపాధ్యాయులు, సత్యనారాయణ, ఆదివిష్ణు, సంజీవరెడ్డి తదితరులు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఫుట్‌బాల్ పోటీలో చింతూరు విద్యార్థిని సత్తా

చింతూరు, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో జరిగిన ఐబీటీ ఆల్ ఇండియా ఫుట్‌బాల్ పోటీలో చింతూరుకు చెందిన విద్యార్థిని మేడిపల్లి శిరీష కెప్టెన్‌గా ఉండి ప్రథమ స్థానాన్ని గెలుచుకుంది. దీంతో స్థానిక క్రికెట్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం విద్యార్థినిని సన్మానించారు.

బాలలకు ప్రశంసాపత్రాలు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: స్థానిక గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి చెకుముకి పరీక్షల్లో ప్రశంసాపత్రాలు, మెమెంటోలు, సైన్సు ప్రయోగ సామగ్రి కిట్ అందుకున్నారు. కాకినాడలో మూడు రోజులుగా నిర్వహించిన కార్యక్రమాల్లో ఉభయ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గోపిమూర్తి, కాకినాడ డీఈఓ రమేష్, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు చేతులమీదుగా మంగళవారం వీటిని అందజేశారు. జన విజ్ఞాన వేదిక అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శులు బొజ్జియ్య, కన్నారావు, కోశాధికారి వెంకటరమణ పాల్గొన్నారు.

ఎకరాకు 25 బస్తాల ధాన్యం దిగుబడి

చింతపల్లి, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల్లో ఏడాది పొడవునా రైతులు సంప్రదాయ వరి రకాలనే సాగు చేస్తున్నారు. వీటి దిగుబడి అంతంతమాత్రంగానే ఉండేవి. మన్యం వాతావరణానికి అనువైన రకాలతోపాటు అధిక దిగుబడినిచ్చే వరి రకాలను పాడేరు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు ఈ ఏడాది ఖరీఫ్‌లో రైతులకు అందజేశారు. వాటిలో ఎంటీయూ 1282 రకం అధిక దిగుబడి ఇచ్చిందని ఏరువాక కేంద్రం విస్తరణ విభాగం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రదీప్‌కుమార్ తెలిపారు.

వరిలో ఎంటీయూ 1282 రకాన్ని సాగు చేసిన రైతు సత్యనారాయణ

రైతేరాజు

★ పాడేరు మండలం లగిశపల్లిలో కొందరు రైతులకు ఈ విత్తనాన్ని ఇచ్చి ప్రయోగాత్మకంగా సాగు చేయించాం. 135 రోజుల కాలపరిమితి కాగా.. 95 నుంచి వంద సెం.మీ. ఎత్తులో మొక్క పెరిగింది. ధాన్యం మధ్యస్తంగా, సన్నగా ఉన్నాయి. గ్రామానికి చెందిన రైతు సత్యనారాయణ పొలంలో ఎకరాకు 25 బస్తాల చొప్పున దిగుబడి వచ్చింది. మన్యం వాతావరణానికి అనుకూలంగా ఉండటంతోపాటు దోమపోటు, అగ్గితెగులును తట్టుకుంది. పంట పడిపోవడం, గింజ రాలడం తక్కువని శాస్త్రవేత్త ప్రదీప్‌కుమార్ పేర్కొన్నారు.

సాగు.. స్మార్ట్‌గా

అందుబాటులో ఫార్మర్ చాట్ యాప్

AgriApp

రాజవొమ్మంగి, చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: డిజిటల్ ఇండియాలో భాగంగా ఎలాంటి సమాచారం కావాలన్నా అరచేతిలోని చరవాణి వైపు చూస్తున్నాం. రైతులకు డిజిటల్ సేవలు అందించేందుకు వీలుగా 'చాట్ ఫార్మర్' పేరుతో ప్రభుత్వం ప్రత్యేక యాప్ అందుబాటులోకి తీసుకువచ్చింది. డిజిటల్ గ్రీన్ ట్రస్టు సహకారంతో రూపొందించిన ఈ యాప్ ద్వారా వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి, కోళ్లు, మేకల పెంపకం, మత్స్య సాగుకు సంబంధించిన మెలకువలు, తెగుళ్ల నివారణ తదితర వివరాలను తెలుసుకోవచ్చు.

సందేహాలకు సమాధానాలు..

★ మొబైల్ ఫోన్‌లో లొకేషన్ ఆధారంగా అదే రోజు, వచ్చే నాలుగైదు రోజుల్లో వాతావరణ పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియజేస్తుంది.

★ సాగు చేసే పంటలకు సంబంధించి ఎలాంటి సలహాలు కావాలన్నా వాయిస్ రూపంలో సంక్షిప్త సందేశం పంపడం ద్వారా పొందొచ్చు.

★ 24 గంటల్లో ఎప్పుడైనా సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. డిజిటల్ సహాయకులు అందుబాటులో ఉంటూ అవసరమైన సలహాలు అందిస్తారు.

★ ఏ పంటలకు ఏ ఎరువులు వేయాలి. నీరు ఎప్పుడు పెట్టాలి. కీటకాల నివారణ చర్యలపై సలహాలు ఇస్తుంది.

★ ఎంచుకున్న భాషలో పంట సాగవుతున్న ప్రాంతానికి అనుగుణంగా సూచనలు పొందవచ్చు. వివిధ పంటలకు సంబంధించిన తెగుళ్ల నివారణ వీడియోలను వీక్షించొచ్చు. మార్కెట్ సమాచారమూ తెలుసుకోవచ్చు.

చెరకు పూత.. రైతుకు వెత

రోజులు గడిచేకొద్దీ అధిక నష్టం

అనకాపల్లి, న్యూస్‌టుడే: నిండుగా పూత వస్తే ఏ రైతు అయినా మురిసిపోతాడు. అధిక దిగుబడులు రావాలంటే మంచి పూత ఉండాలి. వరి, నువ్వు, కంది, జనుము, మామిడి, జీడిమామిడి పంటలకు పూత ఎంత ఎక్కువగా ఉంటే అంత బాగా దిగుబడులు వస్తాయి. ఇందుకు భిన్నంగా చెరకు రైతులు పూత వస్తే ఆందోళన చెందుతారు.

నాగులాపల్లిలో పూతతో ఉన్న తోట

★ చెరకులో పూత ఎంత ఎక్కువ ఉంటే అంత నష్టం వాటిల్లుతుంది. చెరకులో 87ఏ298 విశ్వామిత్ర రకానికి ఈ ఏడాది పూత ఎక్కువగా వచ్చింది. జిల్లాలో ఈ రకం విత్తనాన్నే రైతులు అధికంగా సాగు చేశారు.

★ మొక్కతోటలో 56 శాతం, కార్శిలో 33 శాతం దిగుబడి తగ్గుతుందని పరిశోధనల్లో తేలింది. రస నాణ్యత మొక్కతోటలో 69.1 శాతం, కార్శిలో 35.4 శాతం వరకు తగ్గే ఆస్కారముంది. నివారణకు ఏమీ చేయలేమని చెరకు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఆదిలక్ష్మి చెబుతున్నారు.

★ ఆగస్టు, సెప్టెంబరులో ఎక్కువగా కురిసిన వర్షాలే పూత అధికంగా వచ్చేందుకు కారణంగా కనిపిస్తోంది. నీటి ఎద్దడి, ముంపు పరిస్థితుల్లోనూ పూత వస్తుంది. పగటి ఉష్ణోగ్రతలు 28 డిగ్రీలు, రాత్రి ఉష్ణోగ్రతలు 23 డిగ్రీలు ఉంటే పూతకు అనుకూలమన్నారు. ★ పూత వస్తే చెరకు గానుగాడటం మేలు.

రోజులు గడిచే కొద్దీ నష్టం పెరుగుతుంది. చెరకు వయసు ఆరు నెలలు దాటిన తర్వాత ఎప్పుడైనా పూత వచ్చే అవకాశముంది. విశ్వామిత్ర రకం పది నెలలకు పక్వానికి వస్తుంది. పూత వల్ల గెడ లోపల డొల్లగా మారుతుంది. తద్వారా దిగుబడి, రసనాణ్యత తగ్గుతుంది.

★ సాధారణంగా నవంబరు, డిసెంబరు నెలల్లో పూత వస్తుంది. పూత వస్తే బెల్లం తయారు చేయడమో, చెరకును కర్మాగారాలకు సరఫరా చేయడమో చేయాలని శాస్త్రవేత్త ఆదిలక్ష్మి రైతులకు సూచిస్తున్నారు.

పెరిగిన బెల్లం ధరలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి మార్కెట్‌లో గత వారం రోజులుగా అన్ని రకాల బెల్లం ధరలు పెరిగాయి. రంగులు వంద కేజీలకు రూ.180, మధ్య రకాలు రూ.145, నాసి రకాలు రూ.155 ధరలు పెరిగాయి.

రకం	గత వారం	ఈ వారం
రంగులు	3,845	4,025
మధ్య	3,610	3,755
నాసి	3,215	3,370

మొలక శాతం బాగుండాలంటే..

రైతు ప్రశ్న? శాస్త్రవేత్త సలహా

? నువ్వు సాగు చేద్దామనుకుంటున్నాం. విత్తే సమయం తెలియజేయండి.
– ప్రకాష్, కొయ్యూరు

✔: జనవరి నెలాఖరు వరకు విత్తుకోవచ్చు. రాత్రి ఉష్ణోగ్రతలు 19 - 20 డిగ్రీల మధ్య ఉంటే మొలక శాతం పెరిగి దిగుబడులు బాగుంటాయి.

? ఎకరా విస్తీర్ణంలో వేరుసెనగ సాగుకు ఎంత విత్తనం అవసరమవుతుంది. విత్తన శుద్ధి చేయడం ఎలా.
– రామారావు (చిక్కుడుబట్టి), గంగరాజు, (జి.మాడుగుల)

✔: ఎకరాకు 80 కేజీల విత్తనం పడుతుంది. కేజీ విత్తనానికి 3 గ్రాముల చొప్పున మాంకోజెట్‌తోపాటు కార్బండజిమ్ మందు కలిపిన తర్వాత 8 గ్రాములు ట్రైకోడెర్మా విరిడి మందును బాగా పట్టించి విత్తన శుద్ధి చేయాలి.



రైతుల ప్రశ్నలు, సందేహాలకు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం విస్తరణ విభాగం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బాలహుస్సేన్‌రెడ్డి సమాధానాలు ఇచ్చారు.
– న్యూస్‌టుడే, చింతపల్లి

సాగులో సందేహాలా.. ఫోన్ చేయండి

రైతుల ప్రశ్నలు, సందేహాలకు అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త దాడి ఉమామహేశ్వరరావు సమాధానాలిస్తారు. మంగళవారం ఉ. 10- సా. 4 గంటల వరకు 94410 75852 నంబరుకు ఫోన్ చేయవచ్చు.

బోగస్ కులధ్రువ పత్రాలు రద్దు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గతంలో గొందిపాకలు, సమగిరి గ్రామాలకు చెందిన కొంత మంది వ్యక్తులు గిరిజనులుగా బోగస్ ధ్రువపత్రాలు పొందాదని గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశామని, అధికారులు స్పందించి వాటిని రద్దు చేశారని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు మంగళవారం తెలిపారు. వాల్మీకి ఉప జాతి పేరుతో ఈ ఏడాది మే నెలలో కుల ధ్రువ పత్రాలు పొందారన్నారు.

సోలార్ యూనిట్ల పరిశీలన

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: చిన్నయ్యపాలెం సమీప ప్రాంతంలో ఏర్పాటుచేసిన సోలార్ యూనిట్ల పనితీరును మంగళవారం విద్యుత్తు శాఖ రంపచోడవరం ఈఈ వెంకటరమణ పరిశీలించారు. డివిజన్‌లో 262 గిరిజన కుటుంబాలకు సోలార్ విద్యుత్తు అందించినట్లు ఈఈ పేర్కొన్నారు. ఏఈ అబ్బాయిదొర, సిబ్బంది పాల్గొన్నారు.

వివాదాలు లేని భూములు సేకరించాలని వినతి

అభ్యంతరాలను పరిశీలిస్తున్న ఆంజనేయులు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు ఐటీడీఏ పరిధిలోని నిర్వాసితులకు సేకరిస్తున్న భూములపై వచ్చిన అభ్యంతరాల విచారణకు ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం రెడ్డిగణపవరంలో చింతూరు ప్రత్యేక ఉప కలెక్టర్ ఆంజనేయులు మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు, సీపీఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ, ఆదివాసీ సేన పార్టీ మడకం వెంకటేశ్వరరావు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. నిర్వాసితులకు వివాదాలు లేని భూములను సేకరించాలని కోరారు. గ్రామసభల తీర్మానంతో భూములు సేకరించాలన్నారు. తహసీల్దారు పీవీ చలపతిరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై ఆరా

చింతూరు, న్యూస్‌టుడే: శ్రీరామగిరిలో నిర్వహించే ముక్కోటి ఏకాదశి ఏర్పాటు, నిర్వహణ వివరాలను ఆలయ కమిటీ మంగళవారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నొఖ్వాల్‌కు వివరించారు. తెప్పోత్సవానికి బోట్ అనుమతిని కోరారు. సభ్యులు అనంతరం ఏఎస్పీ హేమంత్‌ను కలిసి బందోబస్తు చేపట్టాలని చెప్పారు. కమిటీ ఛైర్మన్ పెందుర్తి సుదర్శన్, రాజకీయ నాయకులు సాయికృష్ణ (జనసేన) సూర్యప్రకాశ్ (తెదేపా), రాంబాబు (భాజపా) దేవాదాయ అధికారి సాయిబాబు పాల్గొన్నారు.

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

పాడేరు, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 104 ఉద్యోగులు మంగళవారం పాడేరులోని ఐటీడీఏ కార్యాలయం ఎదురుగా నిరసన చేపట్టారు. ఆ సంఘ జిల్లా నాయకులు రామ్మూర్తి, సూర్యనారాయణ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. 104 ఉద్యోగులపై భవ్య యాజమాన్యం వేధింపులు ఆపాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. భవ్య సంస్థ కార్మిక చట్టాలు అమలు చేయడం లేదని పేర్కొన్నారు. సిబ్బంది, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

శిరస్త్రాణం తప్పనిసరి

అడ్డతీగల, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించి ప్రయాణాలు సాగించాలని అడ్డతీగల సీఐ నరసింహమూర్తి అన్నారు. అడ్డతీగల మండలం డి.రామవరం ఏనుగుకొమ్ము సెంటర్‌లో దూర ప్రాంతాల నుంచి వస్తున్న ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణం ఆవశ్యకత, వాహన చట్టాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ విధిగా దస్త్రాలు కలిగి ఉండాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, సైబర్ నేరాలు వలన కలిగే ఇబ్బందులపై యువతకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో దుశ్చర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

డి.రామవరం కూడలిలో అవగాహన కల్పిస్తున్న సీఐ నరసింహ మూర్తి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: గంజాయి, సారా వంటి అసాంఘిక కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలని సీఐ గౌరీశంకర్ పేర్కొన్నారు. చిన్నయ్యపాలెంలో మంగళవారం పలు అంశాలపై అవగాహన కల్పించారు. వాహనచోదకులు భద్రతా నియమాలు పాటించాలన్నారు. బాల్యవివాహాల వల్ల అనర్థాలను వివరించారు. యువకులకు వాలీబాల్ కిట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై చిన్నబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	121	120
లైవ్	148	140
డ్రెస్‌డ్	215	250
స్కిన్‌లెస్	244	260

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు 89853 66570 | అరకులోయ: 63034 86346 | రంపచోడవరం: 94908 77172

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: డుంబ్రిగుడలో కళాశాలకు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా రక్షిత నీరు వృథాగా పోతోంది. పైపులైన్ల లీకేజీతో ఈ సమస్య ఏర్పడింది. – స్వామి, స్థానికుడు, ✓: రెండు రోజుల్లో మరమ్మతులు చేయించి నీటి వృథాను అరికడతాం. – గౌతమి, పంచాయతీ కార్యదర్శి

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: కరిముఖిపుట్టు పంచాయతీ రకాసిరాయి నుంచి గొర్రెలమెట్ట గ్రామానికి వెళ్లే రహదారి రాళ్లుతేలి ప్రమాదకరంగా ఉంది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. – జగన్రాయ్, స్థానికుడు, ✓: నిధులు విడుదలైతే తారురోడ్డు నిర్మిస్తాం. – మురళీకృష్ణ, మండల ఇంజినీరు, ముంచంగిపుట్టు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లిలోని 'వనవిహారి' పర్యాటక ప్రదేశంలో ఎండిన చెట్టు ప్రమాదకరంగా ఉంది. – కర్ణారావు, మారేడుమిల్లి, ✓: చెట్టును తొలగిస్తాం. – వెంకటరమణ, ఎఫ్ఎస్‌వో, మారేడుమిల్లి

అన్నవరం ఎస్సైగా సాయిరామ్

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: అన్నవరం ఎస్సైగా సాయిరామ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. శిక్షణ పూర్తిచేసుకున్న అనంతరం ఈయనకు తొలి పోస్టింగ్ ఇక్కడ కేటాయించారు. చింతపల్లి ఏఎస్పీ నవజోత్‌మిశ్రాను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ.. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఏఎస్పీ నవజ్యోత్‌మిశ్రాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్సై సాయిరామ్

గొంతు తడపని జల్‌జీవన్

జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి పల్లెలో ఇంటింటికీ రక్షిత తాగునీరు అందించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్లాది నిధులు మంజూరు చేస్తున్నాయి. చాలా గ్రామాల్లో నిర్వహణ లోపం, ఇష్టానుసారంగా పనులు చేయడం, పర్యవేక్షణ లేకపోవడంతో చుక్కనీరందిన దాఖలాలు కనిపించడం లేదు. చాలాచోట్ల ఇవి బోర్డులకే పరిమితమయ్యాయి. – న్యూస్‌టుడే, పెదబయలు

పెదబయలు మండలం జామిగుడ పంచాయతీలోని జామిగుడ, కొత్తూరు, గుంజివాడ, చింతలవీధి, మెట్టగూడ, కెందుగూడ, పినరావెలి, జాడిగుడ, తారాబు, సర్విగుడ, గబ్బర్ల తదితర సుమారు 14 గ్రామాల్లో 2024లో సుమారు రూ.కోటి వరకు ఖర్చు చేసి జల్‌జీవన్ మిషన్ పథకం పనులు చేపట్టారు. జామిగుడలో రూ10 లక్షలతో ట్యాంకు తోపాటు ఇంటింటికీ కుళాయిలు అమర్చారు. నిర్వహణ లోపం కారణంగా చుక్కనీరొచ్చిన పరిస్థితులు లేవు. కొత్తూరులో సుమారు రూ.20 లక్షలు వెచ్చించి బోరుతోపాటు మోటారు అమర్చారు. కుళాయిలు ఏర్పాటు చేశారు. గ్రామానికి నీరు సరఫరా చేసేందుకు పైపులైను వేసినా అది ప్రస్తుతం చుక్కనీరివ్వకుండానే పాడైంది. మోటారు తుప్పల్లో దర్శనమిస్తోంది. గ్రామంలో గతంలో నిర్మించిన ట్యాంకు సైతం మూలకుచేరింది. గతంలో నిర్మించిన గ్రావిటీ పథకం పైపులైను పూర్తిగా తెగిపోయింది. కెందుగుడ, మెట్టగుడ, జగిగుడ తదితర గ్రామాల్లో రూ. లక్షలు వెచ్చించినా ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేకపోయింది. ఈ పనులు కేవలం పంచాయతీ సర్పంచి, గుత్తేదారుల జేబులు నింపుకోవడానికే పనికొచ్చాయని పలువురు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి.. జల్‌జీవన్ మిషన్ పనులు పూర్తి చేసి గ్రామాల్లో తాగునీటి కష్టాలు చూడాలని ప్రజలు కోరుతున్నారు.

అలంకారప్రాయంగా ట్యాంకు | చుక్కనీరు రాని కుళాయి

పనులు పూర్తిచేస్తాం..: జామిగుడ పంచాయతీలోని జల్‌జీవన్ మిషన్ పనులను ఇటీవల డీఈతోకలిసి పరిశీలించాను. పంచాయతీ మొత్తానికి ఒకే గుత్తేదారు కావడంతో ఆయనతో మాట్లాడి పనులు ప్రారంభించాం. జామిగుడ పంచాయతీ కేంద్రంలో ఇంకా పూర్తికాలేదు. కొత్తూరు, మెట్టగుడలో మోటారు ప్యానల్ బోర్డులు పోవడంతో మరమ్మతులు చేయించాం. పైపులైన్లని సరిచేయించి నీటిసరఫరాను పునరుద్ధరించాం. అన్ని గ్రామాల్లో త్వరలో పనులు పూర్తిచేయించి ఇబ్బందులు లేకుండా చూస్తాం. – జగదీష్, జేఈ, ఆర్‌డబ్ల్యూఎస్

మన్యం అభివృద్ధికి నిధులు

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో 20 రోడ్ల నిర్మాణానికి పీఎం జన్‌మన్ నిధులు రూ.47 కోట్లు, మూడు వంతెనలకు రూ.12 కోట్లు మంజూరయ్యాయని మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి తెలిపారు. మంగళవారం రంపచోడవరంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. మారేడుమిల్లి మండలం పూజారిపాకలు వద్ద రూ.5 కోట్లతో రబ్బరు ప్రాజెక్టు, రూ.1.60 కోట్లతో విద్యుత్ ఆధారిత, పొగరహిత అంగళ్లను ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. రంపచోడవరం, మారేడుమిల్లి ప్రాంతాల్లో ఉపాధ్యాయులకు వసతి, పాఠశాలల్లో విద్యుత్తు సదుపాయం కల్పించేందుకు రూ.5.40 కోట్ల నిధులు మంజూరయ్యాయని వివరించారు. ఆశ్రమ పాఠశాలల్లో ఇన్వర్టర్లు ఏర్పాటు చేసేందుకు రూ.39 కోట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శిగా రఘునాథ్, కన్నయ్యల ఎన్నికపై ఆ సంఘం మండల శాఖ హర్షం వ్యక్తం చేసింది. ఆ సంఘ మండల అధ్యక్షుడు, కార్యదర్శి బాలకృష్ణ, రాజారావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలపై యూటీఎఫ్ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు.

ఇదేనా స్వచ్ఛ సంకల్పం?

డుంబ్రిగుడ మండలంలో స్వచ్ఛ సంకల్పం చతికిలపడింది. చెత్త సేకరణ అస్తవ్యస్తంగా తయారైంది. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీ కేంద్రాలకు రిక్షాలు కేటాయించారు. పంచాయతీ కేంద్రాలకు వీటిని తరలించాల్సిన అధికారులు నిర్లక్ష్యం చేయడంతో తుప్పుపట్టి మూలకుచేరాయి. అరుకు, డుంబ్రిగుడ, కించుమండ పంచాయతీలు మినహా.. మిగతా 15 పంచాయతీల్లో చెత్త సేకరణకు రిక్షాలు లేక స్వచ్ఛ సంకల్పం అమలు కావడం లేదు. మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో ఇవి నిరుపయోగంగా కనిపిస్తున్నాయి. – డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

సమాచార కేంద్రం.. నిరుపయోగం!

అరకులోయ గిరిజన మ్యూజియం ఆవరణలో పర్యాటకుల సౌకర్యార్థం ఏడాది క్రితం సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ పర్యాటకులకు సమాచారం అందించేందుకు ఎవ్వరూ లేకపోవడం గమనార్హం. పర్యాటకశాఖ, ఐటీడీఏ అధికారులు ఇక్కడ సిబ్బందిని నియమించకపోవడంతో నిరుపయోగంగా మారింది. అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. – అరకులోయ, న్యూస్‌టుడే

అడుగుకో గుంత.. ఎన్నాళ్లీ చింత?

డుంబ్రిగుడ మండలంలోని అడపవలస ఆంధ్రా, ఒడిశా సరిహద్దు రోడ్డు గోతులమయంగా మారి ప్రమాదకరంగా తయారైంది. రెండేళ్లుగా మరమ్మతుకు నోచుకోకపోవడంతో ప్రయాణానికి కష్టాలు తప్పడం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈమార్గం నిత్యం రద్దీగా ఉంటోంది. రాత్రివేళల్లో గుంతల్లో ద్విచక్రవాహనదారులు పడి ప్రమాదానికి గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతు చేయించాలని పలువురు కోరుతున్నారు. – డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

వణికిస్తున్న చలి

మన్యంలో చలి తీవ్రత పెరిగి ప్రజలు వణుకుతున్నారు. దట్టమైన పొగమంచుతోపాటు చల్లని గాలులు వీస్తుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వాహనచోదకులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం పది గంటలైనా మంచు వీడటం లేదు. కిలగాడ ఘాట్‌రోడ్డులో సోమవారం పొగమంచు కమ్ముకుంది. మత్స్యగెడ్డ పరివాహకంలో ఉన్న జోలాపుట్టు, పనసపుట్టు, సుజనకోట, పెదగుడ, దారెల గ్రామాల్లో చలితీవ్రత మరింత ఎక్కువగా ఉంటోందని స్థానికులు తెలిపారు. – ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

దుప్పట్ల పంపిణీ

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: రంగిలిసింగి పంచాయతీ కింజేరులో గిరిజనులకు శారద ట్రస్టు, ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యాన దుప్పట్లు పంపిణీ చేశారు. విశాఖపట్నం కేజీహెచ్ పూర్వ సూపరింటెండెంట్ డాక్టర్ మన్మథరావు జ్ఞాపకార్థంగా ఆయన కుటుంబసభ్యులు వీటిని అందజేశారు. సంఘ నాయకులు సత్యనారాయణ, మోహన్‌దాస్, డొంబు, రామస్వామి, భగవాన్ గిరిజనులు పాల్గొన్నారు.

కింజేరులో దుప్పట్లు అందజేస్తున్న గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర తదితరులు

బాధిత కుటుంబానికి చేయూత

రంపచోడవరం, న్యూస్‌టుడే: పెదగెద్దాడ గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన పండ్ర కృష్ణ కుటుంబానికి దాతలు అండగా నిలిచారు. కానిస్టేబుల్ ముర్ల సతీష్, స్థానిక యువకులు పత్రి బాలరాజు, దారా చిన్న, భగవాన్, రమేష్, నరసయ్య, సత్తిబాబు, రాంబాబు, దత్తు, రాజారావు, ప్రసాద్, గంగరాజు తదితరులు నిత్యావసర సరకులతోపాటు మంచం, పరుపు, కుర్చీలు, వంట సామగ్రిని వితరణగా అందజేశారు.

పనుల నాణ్యత పరిశీలించే నాథుడేడీ?

కూనవరం, న్యూస్‌టుడే: మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత పరిశీలించేదెవరని తెదేపా మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కర్‌రావు ప్రశ్నించారు. స్థానిక తెదేపా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీరాజ్‌లో ఇంజినీరింగ్ ఏఈ, జేఈలు ఎవరు ఇక్కడ లేకపోవడంతో జరుగుతున్న పనుల్లో నాణ్యత కొరవడిందన్నారు. ఇప్పటి వరకు జరిగిన కొన్ని పనుల్లో ఈ విషయం వెల్లడైందని, మరికొన్ని పనులు చేయకుండానే ఇన్‌ఛార్జి అధికారులతో బిల్లులు చేయించుకుని ప్రజాధనాన్ని పక్కదారి పట్టించారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, పూర్తిస్థాయి అధికారులను నియమించాలన్నారు. తెదేపా మండల కార్యదర్శి పొడియం అప్పారావు, సొసైటీ మండల ఛైర్మన్ తోటకూర వెంకటేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, శివయ్య, రాము, రత్తయ్య, వెంకటేశ్వర్లు, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

సమావేశమైన తెదేపా నేతలు, కార్యకర్తలు

పెసా చట్టంపై అవగాహన అవసరం

తడిగిరిలో మాట్లాడుతున్న సర్పంచి రంజిత్‌కుమార్

హుకుంపేట, న్యూస్‌టుడే: పెసా చట్టంపై గిరిజనులు అవగాహన కలిగి ఉండాలని సర్పంచి రంజిత్‌కుమార్ పేర్కొన్నారు. తడిగిరి పంచాయతీలో పెసా మహోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొని పెసా అమలు తీరుపై ఆరా తీశారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి పెసా కమిటీలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: కించుమండ పంచాయతీ కంబవలసలో సర్పంచి చెల్లమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ప్రత్యేకాధికారి నంద్, ఎంపీడీవో ప్రేమ్‌సాగర్, కార్యదర్శి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకులోయ మండలంలోని చొంపి, సుంకరమెట్ట పంచాయతీ కేంద్రాల్లో పెసా మహోత్సవం, గ్రామసభలను ఇన్‌ఛార్జి ఎంపీడీఓ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. పెసా చట్టం అమలు, హక్కులు, గ్రామసభల తీర్మానాలు, సమస్యల పరిష్కారంపై అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు వివరించారు. సుంకరమెట్ట సర్పంచి చిన్నబాబు, వివిధశాఖల అధికారులు, పెసా అధ్యక్షులు బోడన్న తదితరులు పాల్గొన్నారు. థింసా నృత్యాలు, సంప్రదాయ వాయిద్యాలతో పెసా గ్రామసభలు సంబరంగా నిర్వహించారు.

అరకులోయ మండలం చొంపిలో థింసా కళాకారులతో ఇతర రాష్ట్రాల ప్రతినిధులు

డుంబ్రిగుడ మండలం కంబవలసలో..

నిధుల స్వాహా ఘనత అనంత బాబుదే: ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీషాదేవి

రంపచోడవరం, న్యూస్‌టుడే: గిరిజన మహిళను అడ్డుపెట్టుకొని వైకాపా పాలనలో నియోజకవర్గంలో రూ. కోట్ల నిధులను ఎమ్మెల్సీ అనంత బాబు దోచుకున్నారని ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి జరగడం లేదని అనంతబాబు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు. గంజాయి, కలప, రంగురాళ్లు తరలించిన ఘనత తనది కాదని ఎద్దేవా చేశారు. తెదేపా మండల అధ్యక్షుడు అనంతమోహన్, మాజీ సర్పంచులు నిరంజనీదేవి, సింహాచలం, బాపనమ్మతల్లి ఆలయ కమిటీ ఛైర్మన్ బాపన్నదొర తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో రాణింపు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ముంచంగిపుట్టు గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల-1లో చదువుతున్న విద్యార్థులు జాతీయస్థాయి కరాటే పోటీల్లో బంగారుపతకాలు సాధించారు. కాకినాడ జిల్లాలోని సామర్లకోటలో నిర్వహించిన నాలుగో విక్టోరియా సోటోకాన్ కరాటే పోటీల్లో ఏడుగురు విద్యార్థులు బంగారు, రజత పతకాలు కైవసం చేసుకున్నారు. జె.విష్ణువర్ధన్, దిల్సాంత్, అజయ్, కృష్ణ, అల్లంగి విష్ణువర్ధన్, సంజీవ్‌బాబు, మణికంఠం ఈ పోటీల్లో రాణించారు. వీరిని హెచ్‌ఎం మహీంద్ర, ఉపాధ్యాయులు అభినందించారు. మండలానికి చెందిన చంద్రకాంత్ పడాల్, నవీన్ కుమార్, వెంకటాప్రసాద్, వెంకటరావు, సూర్యప్రకాష్, ఆనందరావు వివిధ కేటగిరీల్లో పతకాలు సాధించారని శిక్షకులు సురేష్ తెలిపారు.

జాతీయస్థాయి పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులు

ఘాట్‌రోడ్డులో లారీ బోల్తా

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి- చింతూరు ఘాట్‌రోడ్డులో భారీ లారీ బోల్తా పడింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి మారేడుమిల్లి వైపు భారీ లోడుతో వస్తున్న లారీ మంగళవారం ఉదయం ఘాట్‌రోడ్డులోని ప్రమాదకర మలుపులో అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. మిగిలిన వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకపోవడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

విద్యతోనే అభివృద్ధి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: సమాజంలో అభివృద్ధి చెందాలంటే విద్యే మార్గమని, విద్యార్థులంతా శ్రద్ధగా చదువుకోవాలని మారేడుమిల్లి సర్పంచి కొండా జాకబ్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. గిరిజన విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎంపీపీ సార్ల లలితకుమారి, జడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీబాబు, కూటమి నాయకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొండా జాకబ్

ఉపాధి పథకం నిర్వీర్యానికి కుట్ర

డుంబ్రిగుడ, సీలేరు, న్యూస్‌టుడే: ఉపాధిహామీ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని ఉపాధిహామీ కార్మికుల సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు పోతురాజు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఉపాధి కూలీల బకాయి వేతనాలు చెల్లించాలన్నారు. సీలేరులో గాంధీ విగ్రహం ఎదుట కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. కొత్త చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డీసీసీ కార్యదర్శి కారే శ్రీనివాసు, నేతలు పాల్గొన్నారు.

సీలేరులో కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన

పొలాల్లో ధాన్యం చోరీ

అడ్డతీగల, న్యూస్‌టుడే: ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అర్ధరాత్రి దొంగలు పడి ఎత్తుకెళ్లిన ఘటన చేనుపాకలు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం... తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు బొలెరో వాహనంలో ధాన్యాన్ని ఎత్తుకెళ్లినట్లు గమనించినట్లు రైతులు తెలిపారు. సూరిబాబు, సత్తిబాబు, గంగేశ్వరరావుకు చెందిన సుమారు 30 కాటాల ధాన్యం దొంగలు ఎత్తుకెళ్లారన్నారు. అధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని రైతులు కోరారు.

పల్లె ప్రగతికి ప్రాధాన్యం

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: పల్లె ప్రగతికి ప్రాధాన్యమిస్తూ.. మౌలిక వసతులు కల్పిస్తున్నామని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సుభద్ర అన్నారు. ఏనుగురాయి పంచాయతీ గాదెలబురుగులో సిమెంటు రోడ్డు నిర్మాణానికి మంగళవారం భూమిపూజ నిర్వహించారు. ఈ పనులకు రూ.5 లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. సర్పంచులు నర్సింగరావు, రమేష్, ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బలక్ష్మి, నాయకులు జల్లిపల్లి మూర్తి, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు, న్యూస్‌టుడే: జామిగుడలో రూ.32 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ పథకం కింద రూ.20 లక్షలు, రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ యోజన్(ఆర్‌జీఎస్‌వై) నిధులు రూ.12 లక్షలతో పనులు చేపడుతున్నట్లు ఎంపీడీవో శ్యాంసుందర్ తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో సత్యప్రసాద్, పంచాయతీ కార్యదర్శి పవన్, పీఆర్ జేఈ శివరామయ్య, గృహనిర్మాణ సంస్థ ఏఈ గిరీష్, సర్పంచి అన్నమ్మ, ఉపసర్పంచి కామేశ్వరరావు పాల్గొన్నారు.

గాదెలబురుగులో భూమిపూజ చేస్తున్న సుభద్ర తదితరులు

గిరిజనులకు ప్రోత్సాహకాలు

స్వచ్ఛంద సంస్థ ఇచ్చిన సామగ్రితో గిరిజనులు

చింతపల్లి, న్యూస్‌టుడే: శ్రమదానంతో అభివృద్ధి పనులు చేసుకుంటున్న గిరిజనులకు హైదరాబాద్‌లోని గూంజ్ స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు మన్యసీమ స్వచ్ఛంద సంస్థ సంచాలకులు శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల తాజంగి పంచాయతీలోని ఉమ్మరాసగొంది నుంచి రేగుబయలు వరకూ గిరిజనులు శ్రమదానంతో రహదారిని బాగు చేసుకున్నారు. వనజాజులలో పూడికతో నిండిన చెరువును గిరిజనులు బాగు చేసుకున్నారు. ఈరెండు గ్రామాల గిరిజనులకు దుస్తులు, నిత్యావసరాలు, గృహోపకరణాలు అందించారు.

వ్యవసాయ రంగంలో అనేక సంస్కరణలు

చింతపల్లి, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయుడు భారత మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్ అని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం ఏడీఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి అన్నారు. ఆయన జయంతి సందర్భంగా జాతీయ రైతుల దినోత్సవాన్ని మంగళవారం పరిశోధనాస్థానంలో నిర్వహించారు. చరణ్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రైతుల హక్కులు, వారి సంక్షేమం కోసం పాటుపడిన తీరును గుర్తుచేసుకున్నారు. చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ బాలహుస్సేన్‌రెడ్డి, డాక్టర్ బయ్యపురెడ్డి, డాక్టర్ వెంకటేష్‌బాబు, సందీప్‌నాయక్, బాబూజీనాయుడు, సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

కిసాన్ దివాస్ కార్యక్రమంలో ఏడీఆర్ అప్పలస్వామి, శాస్త్రవేత్తలు, పాలిటెక్నిక్ విద్యార్థులు

మెనూ అమలు తప్పనిసరి

అరకులోయ, న్యూస్‌టుడే: గిరిజన విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎస్టీ కమిషన్ సభ్యుడు సాయిరాం అన్నారు. అరకులోయలోని కంఠబంసుగుడ గిరిజన సంక్షేమ బాలికల వసతిగృహాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. విద్యార్థినులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులపై సంక్షేమంపై ప్రత్యేక దృష్టిసారించాలని పేర్కొన్నారు. తరగతి గదులు, మరుగుదొడ్లు పూర్తిస్థాయిలో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని విద్యార్థినులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

వసతిగృహంలో కూరగాయల నిల్వలు పరిశీలిస్తున్న సాయిరాం

నాణ్యమైన సేవలు పొందడం హక్కు

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: చెల్లించిన ప్రతి రూపాయికి వస్తు, సేవారూపంలో నాణ్యమైన సేవలు పొందడం వినియోగదారుని హక్కు అని అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భరత్‌కుమార్ నాయక్ అన్నారు. అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. వినియోగదారుని హక్కులపై అవగాహన కల్పించారు. కామర్స్ అధ్యాపకులు రాజు, జాతీయ సేవాపథం ప్రోగ్రాం అధికారులు విజయలక్ష్మి, నాగబాబు, అనితకుమారి, అధ్యాపక సిబ్బంది విద్యార్థులకు వివిధ అంశాలను వివరించారు. వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: వినియోగదారుల హక్కులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆ సంఘం అధ్యక్షులు కూడా కృష్ణబాబు పేర్కొన్నారు. వినియోగదారుల హక్కుల వారోత్సవాల సందర్భంగా మంగళవారం పెదబయలులో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. జిల్లా వినియోగదారుల రక్షణ కౌన్సిల్ సభ్యుడు శివప్రసాద్ మాట్లాడుతూ.. వారపు సంతల్లో నాసిరకం వస్తువుల విక్రయాలను అరికట్టాలన్నారు. కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. విజిలెన్స్ అత్యాచార నిరోధక చట్ట జిల్లా సభ్యుడు పాంగి లోహిదాసుడు, చెండా బాలకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెదబయలులో వినియోదారుల సంఘం నాయకులు, విద్యార్థుల ర్యాలీ

అనురాగాల వేదిక.. ఆత్మీయ వేడుక

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: తరగతి గదులు, చదివిన పాఠాలు, నాటి జ్ఞాపకాలు.. స్నేహితుల కబుర్లు, ఆత్మీయ పలకరింపులు.. ఆనంద డోలికలు.. తీపిగుర్తుల కలబోతగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చింతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం కలుసుకుని సందడి చేశారు. నృత్యాలు చేస్తూ ఉత్సాహపరిచారు. ఉపాధ్యాయులను సత్కరించారు. ఎంఈవో బోడంనాయుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు కసా రమణ, ప్రభాకర్, రమణమూర్తి, బాలాజీ, పద్మనాభం, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశమైన ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు

ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడితే చర్యలు

దేవీపట్నం, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అధికారుల పేర్లు చెప్పి ఎవరైనా కమిషన్లు వసూలు చేసే చర్యలు తప్పవని వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఇందుకూరులో మంగళవారం 'పొలం పిలుస్తుంది' కార్యక్రమంలో భాగంగా మొక్కజొన్న సాగుచేస్తున్న రైతులకు పలు సూచనలు చేశారు. తెగుళ్లు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు.

జి.మాడుగుల, న్యూస్‌టుడే: రబీలో మినుములు, వేరుశెనగ సాగుతో అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ పేర్కొన్నారు. జి.మాడుగుల పంచాయతీ పెద ఉరుము గ్రామంలో మంగళవారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజ్‌మాలో మంచి దిగుబడులు సాధించారని చెప్పారు. వరి పంట వేసిన రైతులకు జింకు అందజేశారు. సర్పంచి రాంబాబు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందుకూరులో మొక్కజొన్న సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో

పెద ఉరుములో రైతులకు జింక్ అందజేస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది

(c) eenadu

ఈనాడు
అమరావతి
గుంటూరు
బుధవారం డిసెంబరు 24, 2025

సాగుకు అండగా.. సృజన మెండుగా..

అగ్రిటెక్ హ్యాకథాన్‌లో విద్యార్థుల ప్రతిభ

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే

అన్నదాతలకు అండగా నిలిచి సాగును పండగ చేయాలనే లక్ష్యంతో ఆ విద్యార్థులు వినూత్న ఆవిష్కరణలు చేశారు. వ్యవసాయంలో ఎదురయ్యే సవాళ్లను వారు దాటుకుని.. లాభాల తీరం చేరుకునే విధంగా ప్రాజెక్టులను వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు రూపొందించి హ్యాక్‌థాన్‌లో ప్రదర్శించారు. గుంటూరు శివారు చౌడవరంలోని ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ కిసాన్ దివస్ ఎక్స్‌పోలో మంగళవారం ప్రదర్శించిన ఈ ప్రాజెక్టులు రైతులను ఆకర్షించాయి.

భుసారం గుట్టు.. ఠక్కున చెప్పు..

పరికరం

ప్రస్తుతం రైతులు భూసార పరీక్షలు చేయించి.. ఆ ఫలితాలు వారికి చేరాలంటే ఎక్కువ సమయం పడుతుంది. కానీ ఈ పరికరం ద్వారా 30 సెకండ్లలో భూసార పరీక్షలు చేసుకోవచ్చు. ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు తేజ శ్రీనివాస్, గంగాధర్, మేఘన, శ్రీలక్ష్మి దీన్ని రూపొందించారు. పరికరాన్ని చరవాణికి అనుసంధానం చేసుకుంటే ఫలితాలతో పాటు వినియోగించాల్సిన ఎరువులను తెలుసుకోవచ్చు.

కీటకంతో కంపోస్ట్ తయారీ..

సాధారణంగా కంపోస్ట్ ఎరువు తయారీకి వానపాములను వినియోగిస్తుంటారు. కానీ 'వేస్ట్ టు వెల్త్' పేరుతో బ్లాక్ సోల్జర్ ఫ్లై (ఈగ జాతికి చెందిన కీటకం)లతో ఈ ఎరువును అతి తక్కువ ఖర్చుతో తయారు చేయవచ్చని చెబుతున్నారు పంజాబ్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ విద్యార్థులు నరేష్, సుధాంశ్ రైక్వార్‌లు. ఇందుకోసం వీరు తయారు చేసిన పరికరానికి బహుమతి అందుకున్నారు. దీనిపై మరింత అధ్యయనం చేసి రైతులందరికీ అందుబాటులోకి తెస్తామని వారు చెబుతున్నారు.

గుంటూరు నగరంలో భారీ ర్యాలీ

డ్రగ్స్ వాడొద్దు బ్రో

గుంటూరు నగరంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా మంగళవారం భారీ ప్రదర్శన నిర్వహించారు. ఐజీ ఆకే రవి కృష్ణ, రేంజ్ ఐజీ త్రిపాఠి, ఎస్పీ వకుల్ జిందాల్, ఎమ్మెల్యే నసీర్, మేయర్ కోవెలమూడి నాని, తెదేపా అధికార ప్రతినిధి వర్ల రామయ్య, డేగల ప్రభాకర్, సజీల వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, నెహ్రూనగర్(గుంటూరు)

దరి చేర్చారంతే.. దయ చూపరింతే..!

ఈనాడు, అమరావతి

రూ.18 కోట్ల పెట్ స్కాన్ ప్రారంభమెప్పుడు?

పెట్‌స్కాన్‌ను 'సోర్స్' కష్టాలు వెంటాడుతున్నాయి. ఎన్టీఆర్ వైద్యసేవలో ఇది కేటాయించడానికి నిబంధనలు ప్రతిబంధకంగా మారడంతో రూ.18కోట్ల విలువైన యంత్రం ఉండీ ఉపయోగం లేకుండా పోతోంది. క్యాన్సర్ రోగులకు రూ.వేల విలువైన పరీక్షలు ఉచితంగా చేయాలన్న ప్రభుత్వ లక్ష్యానికీ గండిపడినట్లవుతోంది.

క్యాన్సర్ రోగుల చికిత్సలో కీలకమైన యంత్రం పెట్‌స్కాన్. ఇది వారి శరీరం మొత్తాన్ని పూర్తిగా స్కాన్ చేస్తుంది. ప్రతి క్యాన్సర్ రోగికి జీవితంలో ఒక్కసారైనా ఈ యంత్రం అవసరం పడుతుంది. క్యాన్సర్ కణాలు దేహంలో ఏ ఏ ప్రాంతానికి విస్తరించాయో ఇందులో సమగ్రంగా తెలుసుకోవచ్చు. ప్రైవేటులో ఈ పరీక్ష కోసం రూ.వేలల్లో ఖర్చు చేయాలి. రాష్ట్రంలోనే తొలిసారిగా

నాట్కో సెంటర్‌లో ఏర్పాటు చేసిన పెట్‌స్కాన్ ఇదే..

ప్రభుత్వం రూ.18కోట్లు వెచ్చించి గుంటూరు జీజీహెచ్‌లోని నాట్కో సెంటర్‌లో యంత్రాన్ని ఏర్పాటు చేసింది. యంత్రాన్ని 2024 డిసెంబరులోనే నాట్కోకు అందించగా.. అటామిక్ ఎనర్జీ రీసెర్చ్ బోర్డు (ఏఈఆర్‌బీ) నిబంధనలకు లోబడి అనేక పరీక్షలు, తనిఖీలు చేపట్టారు. రేడియేషన్ లీకు లేకుండా నీమా టెస్టు పూర్తి చేసి సర్వం సిద్ధం చేశారు. ఇది జరిగి మూడు నెలలవుతున్నా ఇప్పటికీ స్కాన్లు ప్రారంభించడం లేదు.

ఈ పెట్‌స్కాన్ ప్రారంభమైతే రోజుకు 8 నుంచి 10 మంది రోగులకు స్లాట్ బుకింగ్ ద్వారా సేవలు అందించవచ్చు. రేడియో ధార్మిక పదార్థం (సోర్స్) ఈ స్కాన్‌లో కీలక పాత్ర పోషిస్తుంది. దీనికోసం రోజుకు రూ.30వేల నుంచి రూ.50వేల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ మొత్తాన్ని ఎవరు భరించాలన్నదే ఇప్పుడు ప్రశ్న.

ఎన్నాళ్లీ జాప్యం

ఈ యంత్రాన్ని ఎన్టీఆర్ వైద్యసేవలోకి చేర్చి కోడ్ కేటాయిస్తే ఈ సమస్యకు పరిష్కారం దొరికినట్లవుతుంది. ఆ మేరకు సదరు ఉన్నతాధికారులకు పలుమార్లు లేఖలు రాశారు. మూడు రోజుల కిందట కూడా జీజీహెచ్ నాట్కో సెంటర్ నుంచి ఓ లేఖ వెళ్లింది. రోగానికి కోడ్ ఉంది కానీ యంత్రానికి ఇవ్వలేమని వారు తిరస్కరిస్తున్నారు. సోర్స్ పర్చేజ్ వ్యయాన్ని భరించేందుకు ప్రభుత్వం ముందుకు రాకపోవడం మరో ఇబ్బందిగా తయారైంది. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక చొరవచూపి యుద్ధప్రాతిపదికన యంత్రాన్ని వినియోగంలోకి తేవాల్సి ఉంది.

ఎంసీహెచ్ బ్లాక్‌కు విద్యుత్తు సౌకర్యం

ఈనాడు, అమరావతి: గుంటూరు జీజీహెచ్‌లోని మాతా శిశు సంరక్షణ భవనానికి (ఎంసీహెచ్) విద్యుత్తు సౌకర్యం కల్పించడంపై అధికారులు దృష్టి పెట్టారు. ఇందుకోసం మంగళవారం విద్యుత్తుశాఖ అధికారులకు లేఖ రాశారు. సౌకర్యం కల్పించడానికి ఎంత మొత్తం ఖర్చవుతుంది. ఎంత విద్యుత్తు సామర్థ్యం గల పరికరాలు అవసరమవుతాయి. ఇలా అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అందులో పేర్కొన్నారు. వాస్తవానికి జీజీహెచ్‌కు ప్రత్యేక లైను ద్వారా విద్యుత్తు సరఫరా ఉన్నప్పటికీ ఎంసీహెచ్ భవనంలో అత్యాధునిక యంత్ర పరికరాలు ప్రస్తుతం ఏర్పాటవుతున్నాయి. సుమారు 650 పడకలతో ఏర్పాటవుతున్న ఈ భవనం జీజీహెచ్ మొత్తంగా అతిపెద్ద విభాగంగా చెప్పవచ్చు. ఇక్కడ భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ప్రత్యేక విద్యుత్తు లైను అవసరం ఉన్నట్లు గుర్తించిన అధికారులు.. ఆ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేయిస్తున్నారు. జనవరి 30న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఈ భవనం ప్రారంభించనుండడంతో శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. రెండ్రోజుల కిందట కంగారూ మదర్ కేర్ యూనిట్‌ను ఇందులో ఏర్పాటు చేయడానికి సాధ్యాసాధ్యాలపై ప్రత్యేక బృందం అధ్యయనం చేసి వెళ్లినట్లు జీజీహెచ్ వర్గాలు స్పష్టం చేశాయి.

వికటకవి బహూకరించిన శివుని విగ్రహం ఇదే..

దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగు భాష గొప్పదనం గురించి విజయనగరరాజు శ్రీకృష్ణదేవరాయలు తన ఆముక్తమాల్యదలో పేర్కొన్నారు. ఆయన ఆస్థాన కవులను అష్టదిగ్గజాలుగా పిలుస్తారు. వీరిలో ఒకరు తెనాలి రామకృష్ణ కవి. ఆయన్ను వికటకవి అని కూడా అంటారు. ఆయన తన ఆరాధ్య దైవమైన ఈశ్వరుడి విగ్రహాన్ని స్వయంగా తయారు చేయించి.. తన జన్మస్థలమైన తెనాలిలోని గంగానమ్మపేటలో కొలువైన రామేశ్వరస్వామి దేవస్థానానికి బహూకరించారు. అంతటి ప్రాముఖ్యత కలిగిన ఆ విగ్రహానికి ప్రతి మహాశివరాత్రి పర్వదినాన ఐదు రోజుల పాటు కనులపండువగా కల్యాణం చేస్తారు.

– తెనాలి (కొత్తపేట)

'బీఆర్' వేదిక.. క్రీడాకారులకు కానుక

న్యూస్‌టుడే, పట్నంబజారు

గుంటూరు అంటే మొదట గుర్తుకొచ్చేది బీఆర్ స్టేడియం. 1964లో జిల్లా, నగరవాసుల విజ్ఞప్తి మేరకు నాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి(బీఆర్) జిల్లాకు దీన్ని మంజూరు చేయగా, ఆయన పేరునే దీనికి నామకరణం చేశారు. నిరుపయోగంగా ఉన్న 23 ఎకరాల చెరువును పూడ్చి నిర్మించిన ఇందులో ఆటలను తిలకించేందుకు 10 వేల మందికి పైగా కూర్చునేలా వలయాకారంలో గ్యాలరీ నిర్మించారు. ఇక్కడ స్టేడియంలో అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, వాలీబాల్, జిమ్నాస్టిక్స్, బ్యాడ్మింటన్, టెన్నిస్ కోర్టుతో పాటు, వెయిట్ లిఫ్టింగ్ తదితర క్రీడల్లో శిక్షణ తీసుకొనేందుకు ప్రత్యేక కోర్టులున్నాయి. ఇక్కడ శిక్షణ పొంది క్రీడల కోటాలో రైల్వే, పోలీసు, మిలటరీ తదితర శాఖల్లో ఉద్యోగాలు పొందిన వారు వేలల్లో ఉన్నారు. అంతర్జాతీయ క్రీడాకారిణి పి.టి.ఉష పరుగు పోటీలో పాల్గొనేందుకు ఈ స్టేడియంలోనే ప్రాక్టీస్ చేశారు. ద్రోణాచార్య, అర్జున అవార్డు గ్రహీత రమణారావు ఇక్కడ వాలీబాల్‌లో ప్రాక్టీస్ చేశారని చెబుతుంటారు. ఇంతటి ఘన చరిత్ర ఉన్న ఈ స్టేడియంలో సూపర్‌స్టార్ కృష్ణ నటించిన పాడిపంటలు చిత్రంలోని ఎడ్లబండ్ల పోటీల దృశ్యాలు, విక్టరి వెంకటేష్ నటించిన బ్రహ్మరుద్రులు చిత్రంలో క్రికెట్ ఆడే దృశ్యాలూ చిత్రీకరించారు. చిరంజీవి నటించిన ఘరానా మొగుడు చిత్రం వందరోజుల వేడుక ఇందులోనే నిర్వహించారు. వీటితోపాటు అమరావతి మహోత్సవాలకూ ఇదే వేదికగా నిలిచి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది.

స్టేడియం లోపలి భాగం

దివ్య రూపం.. వరప్రసాదం

స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం స్వామి వారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పులిహోరతో తయారు చేసిన స్వామి రూపం ఆకట్టుకుంది. - న్యూస్‌టుడే, దుగ్గిరాల

- తెనాలి టౌన్, న్యూస్‌టుడే

రైలు ప్రయాణంలో సమస్యలా? 139కు ఫోన్ చేయండి

దేశవ్యాప్తంగా 139 నంబరుకు రోజుకు వచ్చే ఫిర్యాదులు: 3 లక్షల వరకు

రైల్లో ప్రయాణించేటప్పుడు ఒక్కోసారి ఇబ్బందులు ఎదురవుతుంటాయి. సీట్లను ఇతరులు ఆక్రమించేయడం, కొంతమంది గుంపులుగా చేరి మహిళలను వేధిస్తుండడం, మద్యం తాగి ఇతరులను ఇబ్బంది పెడుతుండడం వంటివి చికాకు కలిగిస్తాయి. కొంతమంది ప్రవర్తన అనుమానాస్పదంగా కనిపించవచ్చు. అలాంటి సందర్భాల్లో తొలుత టీసీ, స్టేషన్ మాస్టర్, ఆర్పీఎఫ్ సిబ్బందికి తెలియజేసేందుకు ప్రయత్నించాలి. అలా అవకాశం లేనప్పుడు 139 నంబరుకు ఫోన్ చేయొచ్చు. అది సమీపంలోని డివిజన్ కేంద్రంలోని కంట్రోల్ రూమ్‌కు వెళ్తుంది. ట్రాకింగ్ ద్వారా సదరు ఫిర్యాదుదారుడి రైలును గుర్తించాక... నిమిషాల్లో తదుపరి స్టేషన్‌కు సమాచారం వెళ్తుంది. అక్కడ ఆర్పీఎఫ్ అధికారులు, సిబ్బంది... సదరు సమస్యను పరిష్కరిస్తారు. అవసరమైతే కేసు నమోదు చేస్తారు. 139 నంబరు 24 గంటలూ అందుబాటులో ఉంటుంది. ఫిర్యాదులను పరిష్కరించిన తీరును ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని తెనాలి ఆర్పీఎఫ్ ఏఎస్సై శివరామకృష్ణయ్య చెప్పారు.

పోషకాల చద్దన్నం

మన పెద్దలు రాత్రి మిగిలిన చద్దన్నాన్ని కట్టుకుని పొలానికి వెళ్లి ఎంత కష్టమైన పనులైనా దిట్టంగా చేసేవారు. గుంటూరు నగరంలోని గుజ్జనగుళ్ల కూడలిలో పోషకాల ముద్దగా వివిధ రకాల చద్దన్నాలు విక్రయిస్తున్నారు. చద్దన్నమే కదా చాలా తక్కువ చేసి చూడకండి. దాని పోషకాల విలువ తెలిసిన ఉద్యోగులు, అపార్టుమెంట్ వాసులు చద్దన్నం రుచిని ఆస్వాదిస్తున్నారు. కుటుంబ సభ్యులకు తీసుకువెళుతూ ఆరోగ్యాన్ని ఆహ్వానిస్తున్నారు. నాటి మన పూర్వీకుల సంప్రదాయ పద్ధతిలోనే మట్టికుండలో అన్నాన్ని రాత్రి నిల్వ ఉంచి ఉదయం పెరుగు, మిరపకాయ, ఉల్లిపాయలు కలిపి అందజేస్తున్నామని దుకాణ యజమాని తెలిపారు.

- ఈనాడు, అమరావతి

ఖాళీలు దండి.. నిర్లక్ష్యం నిండి..!

ఈనాడు, అమరావతి

రూ.1500 కోట్ల వార్షిక బడ్జెట్.. రూ.600 కోట్ల అభివృద్ధి పనులు..10 లక్షల మంది జనాభా.. 57 డివిజన్లు.. రాష్ట్రంలోని కీలక కార్పొరేషన్లలో ఒకటైన గుంటూరు నగరపాలక సంస్థను కొన్నేళ్లుగా సిబ్బంది కొరత పీడిస్తోంది. రెవెన్యూ నుంచి పట్టణ ప్రణాళిక, ఉపా సెల్ వరకు అడుగడుగునా ఇదే దుస్థితి. దీంతో పాలన పడకేస్తోంది. క్షేత్రస్థాయి పనులపై పర్యవేక్షణ కొరవడుతోంది. కీలక విభాగాల్లోని పోస్టుల్లో సగంమందే విధుల్లో ఉండడంతో మిగిలిన స్థానాలను ఎలా పూడ్చాలో అర్థం కాక అధికారులు తలపట్టుకుంటున్నారు. ఆప్కాస్ కింద కొందరు సిబ్బందిని వినియోగిస్తూ నెట్టుకొస్తున్నా పూర్తిస్థాయి ఫలితాలు రాబట్టలేకపోతున్నారు.

ఇదీ పరిస్థితి..

- జనరల్ అడ్మినిస్ట్రేషన్‌లో రికార్డు అసిస్టెంట్లు 32 మందికి గాను 25 మందే ఉన్నారు. జూనియర్ అసిస్టెంట్లు, ఆఫీస్ సబార్డినేట్లదీ ఇదే పరిస్థితి.
- ఇంజినీరింగ్ విభాగంలో ఏఈలు 7 ఖాళీలు ఉండగా.. ఈఈలు రెండు ఖాళీ ఉండటం గమనార్హం.
- పబ్లిక్ హెల్త్ విభాగంలో 15 మంది శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, 28 మంది శానిటరీ మేస్త్రీలు, 647 మంది పబ్లిక్ హెల్త్ వర్కర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.
- పట్టణ ప్రణాళిక విభాగంలో అత్యధికంగా 15 టీపీవో పోస్టులు ఖాళీగా ఉండగా..ఏసీపీలు 2, డీసీపీ 1, ఛైన్‌మెన్లు రెండు ఖాళీగా ఉన్నాయి.
- సెక్రటేరియట్ ఉద్యోగుల్లో ఖాళీలు 232 ఉన్నాయి.

పర్యవేక్షణ గాలికి..

అన్ని విభాగాల్లోనూ అధికారులు, సిబ్బంది కొరత వల్ల పర్యవేక్షణ కొండెక్కింది. రూ.కోట్ల విలువైన పనులు క్షేత్రస్థాయిలో జరుగుతున్నా అవి నాణ్యతతో ఉన్నాయా.. లేదా.. అన్నది చూసే పరిస్థితి లేదు. ఎమినిటీ కార్యదర్శులకు ఇన్‌ఛార్జి ఏఈలుగా బాధ్యతలు ఇవ్వడంతో వారు ప్రేక్షకపాత్రకే పరిమితమయ్యారు. అడ్డగోలుగా నిర్మాణాలు చేస్తున్నా పట్టణ ప్రణాళిక విభాగం పట్టించుకునే పరిస్థితి లేకపోయింది. పన్నుల వసూళ్లలో రెవెన్యూ విభాగం సంగతి సరేసరి. ఏటా 50 శాతం లక్ష్యాన్ని చేరుకోవడానికే ఆపసోపాలు పడాల్సి వస్తోంది.

గుంటూరు నగరపాలక సంస్థలోని అనేక విభాగాల్లో ఇంతే

విభాగాల వారీగా పోస్టుల మంజూరు, సిబ్బంది ఖాళీల వివరాలు చూస్తే ఇలా ఉన్నాయి..

విభాగం	మంజూరు	ఉన్నవి	ఖాళీలు
జనరల్ అడ్మిన్	155	137	18
ఇంజినీరింగ్	18	11	7
పబ్లిక్ హెల్త్	1045	354	691
టౌన్ ప్లానింగ్	40	21	19
ఉపా సెల్	32	17	15
వార్డు సచివాలయాలు	1656	1424	232

పనిభారం.. అక్రమాలకు ఆస్కారం

సిబ్బంది కొరతతో ఉన్న ఉద్యోగులపై పని భారం పెరిగిపోవడం ఓ ఎత్తయితే..అధికారుల పర్యవేక్షణ లేమితో ప్రస్తుతం ఉన్న వారిలోనూ కొందరు అక్రమాల బాట పడతుండడం సమస్యగా తయారైంది. గాంధీపార్కులో నిధుల గోల్‌మాల్, తాజాగా ముగ్గురు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు వేయడం ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు.

గుంతకల్లు- మార్కాపుర్ రోడ్ మధ్య

కొత్త ప్యాసింజర్ రైలు

పట్నంబజారు, న్యూస్‌టుడే: నంద్యాల మీదుగా గుంతకల్లు-మార్కాపుర్ రోడ్డు మధ్య నూతన ప్యాసింజర్ రైలు నడవనుంది. 57407, 57408 నంబర్లతో ఈ రైలు సేవలు త్వరలో అందుబాటులోకి రానున్నట్లు అధికారులు తెలిపారు.

WANTED FACULTY
India's Leading Fire and Industrial Safety Organization requires the above position.
1. Fire and industrial safety
2. Health Safety Environment
Minimum 3-5 Years Experience with Degree or PG/Ex-Service Man with Teaching Passion may apply.
Address: 2nd Floor, Gurturivarithota, Bombay Hosieries & Fashions Building, Near B R Stadium, Guntur.
Send your Resumes to
anufiredept@gmail.com

IREP CREDIT CAPITAL
We are Hiring!
Walk-in Drive 24th & 25th Dec
Walk-in Timing 10:00 AM to 5:00 PM
LAP Sales Officer / Sr. Sales Officer
Narasaraopet
11-31-64/1, Balayya Nagar, Ravipadu Road, Opp. Leo TVS Showroom, Narasaraopet, Palnadu (Dist.), PIN Code: 522601
Krishna Suman
8106993338
Addanki, Bapatla, Narasaraopet, Piduguralla, Vinukonda
Requirements
- LAP Sales Exprerience with Banks/ NBFC
- Any Graduate/ Post-Graduate/ Undergraduate
- DL & Two Wheeler Mandatory
- Carry copy of past 3 months pay slips & Aadhar & PAN Card for instant offer
Benefits
- Salary best in the industry
- Attractive Performance Incentive
- PF/ ESIC/ Medical Insurance
- Accidental & Life Insurance Coverate
- Career Growth
IREP Credit Capital never charges money for jobs or authorizes anyone to do so. Stay cautious. Report suspicious activity to hr@irepglobal.com

బరువు తగ్గాలనుకుని.. బాడీ బిల్డర్‌గా మారి..

బరువు తగ్గించుకోవడానికి.. ఫిట్‌నెస్ కోసం వ్యాయామాలు మొదలుపెట్టిన 'కౌషిక్' పట్టుదలకు ప్రణాళిక జోడించి.. పవర్ లిఫ్టర్‌గా, బాడీ బిల్డర్‌గా రాణిస్తున్నాడు. తెనాలి ప్రియదర్శిని కళాశాలలో డిగ్రీ మొదటి ఏడాది చదువుతున్న 'సంకా కౌషిక్' 18 సంవత్సరాల వయస్సులో 100 కేజీలకు పైగా బరువు పెరిగాడు. దాంతో తనకు ఇబ్బందిగా అనిపించడంతో రెండు సంవత్సరాల కిందట జిమ్‌లో వ్యాయామాలు ప్రారంభించాడు. అక్కడే పవర్ లిఫ్టింగ్ సాధన మొదలు పెట్టాడు. రోజూ నాలుగు గంటల సాధన.. సమతుల ఆహారం తీసుకుంటూ కేవలం బరువు తగ్గడమే కాకుండా.. శరీర ఆకృతిని మల్చుకున్నాడు. ఈ క్రమంలోనే పవర్ లిఫ్టర్‌గా జిల్లా స్థాయిలో పది, రాష్ట్ర పోటీల్లో ఆరు బంగారు పతకాలు సాధించాడు. ఈ నెల 18, 19 తేదీల్లో జరిగిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల బాడీ బిల్డింగ్ పోటీల్లో 90 కేజీల విభాగంలో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం అందుకున్నాడు. క్రీడాకారుడిగా జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో గుర్తింపు పొందడం, రైల్వేలో ఉద్యోగం సాధించడం లక్ష్యాలని వివరించాడు. కళాశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో కౌషిక్‌ను కళాశాల అధ్యక్షుడు బొల్లిముంత అమరేశ్వరరావు, ప్రిన్సిపల్ చింతల శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ బొల్లిముంత శివ రామకృష్ణ, అధ్యాపకులు అభినందించారు.

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

వెదురుతో అదరహో..

ఈఫిల్ టవర్, తాజ్‌మహల్, పక్షులు, పడవలు, ఉయ్యాలలు, డ్యామ్‌లు, ఫ్యాక్టరీలు, హైవేలు, పొలాలు, జలపాతాలు, సొరంగాలు, రైళ్లు, ఆలయాలు.. ఒక్కటేమిటి నమూనా ఏదైనా చిత్రం చూపిస్తే అద్భుతమైన వెదురు కళాఖండాన్ని చేస్తారు గుంటూరు అరండల్‌పేటకు చెందిన సుబ్రహ్మణ్యం. ఇలా ఒకటి కాదు రెండు కాదు కొన్ని వేల బొమ్మలను ఆయన తయారు చేశారు. చదువు లేకపోయినా.. సుబ్రహ్మణ్యం 45 ఏళ్లుగా వెదురు బొమ్మల రూపకల్పనే వృత్తిగా చేసుకున్నారు. ఇంట్లో అందంగా అమిరిపోయే ఈ బొమ్మలకు మంచి గిరాకీ ఉంది. అనుభవం నేర్పిన పాఠాలతో ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రాజెక్ట్ వర్క్స్ నమూనాలు చేసే ప్రక్రియను తెలియజేస్తుండడం విశేషం.

–ఈనాడు అమరావతి– నగరంపాలెం, న్యూస్‌టుడే

సరస్ జాతీయ ప్రదర్శనకు సన్నాహాలు

గుంటూరు, న్యూస్‌టుడే: గుంటూరు కేంద్రంగా నిర్వహించనున్న సరస్ జాతీయ ప్రదర్శనకు డీఆర్‌డీఏ, వెలుగు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. నగరంలోని కాకాని రోడ్డు మణిపురం వంతెన వద్దనున్న గ్రీన్ లీఫ్ టొబాకో త్రెషోల్డ్ ప్రాంగణంలో 2026 జనవరి 3 నుంచి 15 వరకు ప్రదర్శన జరగనుంది. ఏపీతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 600 మంది ఎస్‌హెచ్‌జీ మహిళలు పాల్గొననున్నారు. వారు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శనతోపాటు విక్రయించేందుకు 250 స్టాళ్లను ఏర్పాటు చేయనున్నారు. మంగళవారం గ్రీన్ లీఫ్ కంపెనీ ప్రాంగణంలో పొక్లెయిన్లతో కాలువలు, పల్లపు ప్రాంతాన్ని చదును చేశారు.

విద్యకు ఊపిరి.. ఊరికి విజ్ఞాన సిరి..

మేడికొండూరు, న్యూస్‌టుడే

ఆవరణలో అచ్చాయమ్మ విగ్రహం

బిడ్డలకు తల్లిదండ్రులు ఇవ్వాల్సిన నిజమైన ఆస్తి 'చదువు'.. పౌరులనే తమ పిల్లలుగా భావించి 'చదువు' కోసం తమకున్న 'ఆస్తి'నే రాసిచ్చిన ఆదర్శ దంపతులు సిరిపురానికి చెందిన వెలువోలు చుక్కయ్య, ఆయన భార్య అచ్చాయమ్మ. వీరికి సంతానం లేదు. 1946 ప్రాంతంలో స్వాతంత్ర్య సంగ్రామం పతాక స్థాయికి చేరింది. ఈ సమయంలో భావి భారత పౌరులనే సొంత బిడ్డల్లా భావించారు అచ్చాయమ్మ. వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దాలంటే చదువును చేరువ చేయడమే ఆమెకు ఉత్తమ మార్గంగా కనిపించింది. అనుకున్నదే తడవుగా గ్రామ శివారు తమకు చెందిన 14.33 ఎకరాల భూమిలో.. రెండెకరాల్లో సొంత ఖర్చుతో బడి కట్టించారు. అప్పటి ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకుని ఇందులో బోర్డ్ స్కూల్ ఏర్పాటు చేశారు. గానుగ సిమెంట్, కొండరాయి ఉపయోగించి నిర్మించిన ఈ భవనం ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉంది. మొత్తం రెండస్తులను 20 గదులతో దీన్ని తీర్చిదిద్దారు. కొన్నాళ్ల పాటు బడిని ఆమే స్వయంగా నడిపారు. భర్త అప్పటికే మృతి చెందగా... కొన్నాళ్లకు ఆమె కూడా తుదిశ్వాస విడిచారు. నవ్యాంధ్ర తొలి స్పీకర్‌గా పని చేసిన కోడెల శివప్రసాదరావు తదితర ప్రముఖులు ఇక్కడే చదివారు. ఎన్టీఆర్ సీఎంగా ఉన్న సమయంలో జూనియర్ కళాశాలను మిగిలిన స్థలంలోనే నిర్మించారు. త్యాగానికి గుర్తుగా ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

సిరిపురంలోని పాఠశాల

(c) eenadu

కీమోథెరపీపై ప్రభుత్వాసుపత్రుల సిబ్బందికి శిక్షణ: ఈనాడు, అమరావతి: వైద్య విద్య రాష్ట్ర సంచాలకుల ఆదేశాల మేరకు గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాల, జీజీహెచ్ క్యాన్సర్ విభాగం నిపుణులు ఈనెల 27న కీమోథెరపీపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. నరసరావుపేట, బాపట్ల ప్రాంతీయ వైద్యశాలల సిబ్బందికి ఈ శిక్షణ జరగనుంది. ఈమేరకు కార్యాచరణ సిద్ధం చేసుకున్నారు.

ACHARYA NAGARJUNA UNIVERSITY
NAGARJUNA NAGAR-522510., Guntur District, A.P.

No. ANU/Engg.Sec./Various Works/2025-26 Date: 23.12.2025

The Registrar, ANU is inviting sealed tenders through www.apeprocurement.gov.in from the eligible contractors/firms for the works of (1) Providing CC pavement and B.T. Roads in ANU Campus with the financial assistance of RUSA (1.0), (2). Attending Minor repair works at room No.101 to 112 of Type-III Residential Quarters of Indira Priyadarshini Ladies Hostel in ANU Campus. (3). Attending Minor repair works at Vasista block of Indira Priyadarshini Ladies Hostel in ANU Campus.

Place: Nagarjuna Nagar Sd/- REGISTRAR

Karur Vysya Bank Smart way to bank

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

బిజినెస్ బ్యాంకింగ్ యూనిట్ (బిబియు), గాయత్రీ నిలయం, 2వ అంతస్తు, 38-8-46, ఆల్ ఇండియా రేడియో ఎదురుగా, ఎం.జి.రోడ్డు, విజయవాడ-520010, ఆంప్ర.

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకపు నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, 8(6) అనుబంధంతో చదువబడే స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికీ మరియు ముఖ్యముగా **1) మెస్సర్స్ శ్రీనివాస మెడికల్ కార్పొరేషన్,** కార్యాలయం చిరునామా 9-11-80, క్రిందీ మరియు మొదటి అంతస్థు, కళ్యాణం వారి వీధి, కొత్తపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001, ప్రాతినిధ్యం వహించు **పార్టనర్స్ మరియు హామీదారులు 2) శ్రీ తటవర్తి వెంకట చైతన్య,** తండ్రి: లేటు తటవర్తి శ్రీనివాసరావు, హౌస్ నెం.3-14-94, ఫ్లాట్ నెం.401, బాలాజీ ఎన్‌క్లేవ్, 2వ లైన్, పట్టాభిపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006, **3) శ్రీ నంబూరు శివ శంకరరావు,** తండ్రి: రామ పున్నయ్య, డోర్ నెం.25-18-39, మెయిన్ రోడ్, సంపత్ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004, **4) శ్రీ తటవర్తి వెంకట చెన్న సురేష్ కృష్ణ,** తండ్రి: లేటు తటవర్తి శ్రీనివాసరావు, హౌస్ నెం.3-14-94, ఫ్లాట్ నెం.401, బాలాజీ ఎన్‌క్లేవ్, 2వ లైన్, పట్టాభిపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006, **5) శ్రీ దేవసబోయిన శ్యామ్ కళ్యాణ్,** తండ్రి: డి.బసవయ్య, డి.నెం.571, సీతారామ్ నగర్ 3వ మరియు 4వ లైన్ మధ్యలో, కొత్తపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001, **6) శ్రీమతి తటవర్తి వెంకట సుశీల,** భర్త: లేటు తటవర్తి శ్రీనివాసరావు, హౌస్ నెం.3-14-94, ఫ్లాట్ నెం.401, బాలాజీ ఎన్‌క్లేవ్, 2వ లైన్, పట్టాభిపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006 తెలియజేయునది ఏమనగా ఋణగ్రహీత మరియు హామీదారు బకాయి పడిన మొత్తం మరియు జమకూడు వడ్డీ + ఖర్చులు వసూలు నిమిత్తం సెక్యూర్డ్ క్రెడిటార్ ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్ కు తనఖా చెయ్యబడి **అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్** వారిచే **భౌతికంగా స్వాధీనం** చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులను **"అక్కడ ఏమి ఉన్నదో అది, అక్కడ ఏమి ఉన్నదో అలాగే మరియు అక్కడ ఏమి వున్నా అదే"** అనే పద్ధతి మీద **తేది. 28.01.2026** న ఇ-వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించడమైనది.

క్ర. నెం.	సౌకర్యం యొక్క స్వభావం	ఖాతా నెంబరు	దిగువ తెలిపిన తేది నాటికి	బకాయి మొత్తము
1	OCC	1403298000000279	30/11/2025	రూ. 6,47,47,691.17 పై.
2	GECL	1403808000000743	05/12/2025	రూ. 67,50,569.62 పై.
3	GECL 1.0	1403808000000021	05/12/2025	రూ. 26,26,783.38 పై.
			మొత్తము	రూ. 7,41,25,044.17 పై.

(అక్షరాల ఏడు కోట్ల నలభై ఒక్క లక్షల ఇరవై ఐదు వేల నలభై నాలుగు రూపాయల పదిహేడు పైసలు మాత్రమే)

స్థిరాస్తుల వివరములు:

షెడ్యూల్-ఎ-1
షెడ్యూల్ ఎ1 ఆస్థి రిజర్వు ధర: రూ.53,00,000/-
ధరావతు: రూ.5,30,000/-, బిడ్ పెంపుదల: రూ.50,000/-

గుంటూరులోని సల్లపాడు, వార్డు నెం.04, అసెస్‌మెంట్ నెం.147217, 2వ లైన్, పాత పట్టాభిపురం, డి.నెం.55/A, 55/B1/A, 55/B2, 55/B3A, 55/B3B, 56/1B, 56/C, 56/1D, 56/1E, 56/2, 57/A1, 57/B2, 58/A2, బాలాజీ ఎన్‌క్లేవ్, మూడవ అంతస్తు లోని మొత్తం 500.00 చ.గ.స్థలంలో 67.26 చ.గ.అవిభాజ్యపు వాటాతో కూడిన నివాసిత ఫ్లాట్ నెం.401 శ్రీమతి తటవర్తి వెంకట సుశీల గారి పేరున గలదు.
స్థలం హద్దులు: తూర్పు: బి-51, **దక్షిణం:** 40 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** బి1-49, **ఉత్తరం:** బి1-27. **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్.

షెడ్యూల్-ఎ-2
షెడ్యూల్ ఎ2 ఆస్థి రిజర్వు ధర: రూ.26,00,000/-
ధరావతు: రూ.2,60,000/-, బిడ్ పెంపుదల: రూ.25,000/-

విజయవాడ-521225, గొల్లపూడి, అయ్యప్ప స్వామి గుడి ఎదురుగా, సమీప డోర్ నెం. 23-41/4, 23-46, ఆర్.ఎస్.నెం.188/1 మరియు 534/1, వాసవి ఫార్మా మార్కెట్ కాంప్లెక్స్ వెల్ఫేర్ సొసైటీ, రెండవ అంతస్తు లోని షాప్ నెం.2బి-189, మొత్తం 12532.08 చదరపు గజాలలో 21.00 చదరపు గజాల అవిభాజ్యపు వాటాతో కూడిన శ్రీ తటవర్తి వెంకట చైతన్య గారి పేరున గల వాణిజ్య భూమి మరియు భవనం.
ఆస్తి హద్దులు: తూర్పు: బొమ్మసాని కృష్ణమూర్తి గారి ఆస్తి, **దక్షిణం:** జాతీయ రహదారి విస్తరణ కారణంగా కొంత ఆస్తి పంచాయతీకి బహుమతిగా ఇవ్వబడింది, **పడమర:** తాడంకి రాజెలమ్మ గారి ఆస్తి, **ఉత్తరం:** వేణుగోపాల స్వామి వారి దేవస్థానం ఆస్తి.
ఫ్లాట్ హద్దులు: తూర్పు: కామన్ కారిడార్, **దక్షిణం:** ఈ షాపు మరియు షాపు నెం. 2బి-188 మధ్య ఉమ్మడి గోడ, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఈ షాపు మరియు షాపు నెం. 2బి-190 మధ్య ఉమ్మడి గోడ.

షెడ్యూల్-ఎ-3
షెడ్యూల్ ఎ3 ఆస్థి రిజర్వు ధర: రూ.22,00,000/-
ధరావతు: రూ.2,20,000/-, బిడ్ పెంపుదల: రూ.25,000/-

గుంటూరు సిటీ, గుంటూరు గ్రామం, పొన్నూరు రోడ్డు, నారా చంద్రబాబు నాయుడు కాలనీ చివరిలో, సమీప మున్సిపల్ డోర్ నెం.2667, ఫ్లాట్ నెం.52, డి.నెం.1205 లోని 160.00 చదరపు గజాల విస్తీర్ణంలో గల నివాసిత ఖాళీ భూమి (వ్యవసాయేతర) శ్రీ దేవసబోయిన శ్యామ్ కళ్యాణ్ గారి పేరున గలదు. **ఆస్తి హద్దులు: తూర్పు:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** కావూరు యాదగిరి లక్ష్మికి చెందిన ప్లాట్ నెం.53, **పడమర:** మంత్రి బంగారయ్య గారి భూమి, **ఉత్తరం:** ప్లాట్ నెం.51

షెడ్యూల్-ఎ-4
షెడ్యూల్ ఎ4 ఆస్థి రిజర్వు ధర: రూ.1,71,00,000/-
ధరావతు: రూ.17,10,000/-, బిడ్ పెంపుదల: రూ.2,00,000/-

గుంటూరు, రైల్ పేట, 2వ క్రాస్ కార్నర్, 2వ లైన్, కొత్త అసెస్‌మెంట్ నెం.55248, పాత అసెస్‌మెంట్ నెం.14468/డి, కొత్త వార్డు నెం.6, పాత వార్డు నెం.4, డోర్ నెం: 46-1-178, బ్లాక్ నెం.3, టి.ఎస్.నెం.197 లోని 160.00 చదరపు గజాలు (1440.00 చదరపు అడుగులు) విస్తీర్ణంలో గల వాణిజ్య భూమి మరియు భవనం శ్రీమతి తటవర్తి వెంకట సుశీల గారి పేరున గలదు.
ఆస్తి హద్దులు: తూర్పు: గుండిమెడ రామారావు గారి స్థలం 30'00", **దక్షిణం:** మున్సిపల్ రోడ్డు 48'00", **పడమర:** మున్సిపల్ రోడ్డు 30'00", **ఉత్తరం:** చిట్టా భోగేశ్వరరావు గారి స్థలం 48'00".

షెడ్యూల్-ఎ-5
షెడ్యూల్ ఎ5 ఆస్థి రిజర్వు ధర: రూ.42,00,000/-
ధరావతు: రూ.4,20,000/-, బిడ్ పెంపుదల: రూ.50,000/-

గుంటూరు, పాత పట్టాభిపురం, 2వ లైన్, కొత్త మున్సిపల్ డోర్ నెం 11-02-56, డోర్ నెం.3-14-94, సల్లపాడు డి.నెం.55/A, 55/B1/A, 55/B2, 55/B3A, 55/B3B, 56/1B, 56/C, 56/1D, 56/1E, 56/2, 57/A1, 57/B2, 58/A2, వార్డు నెం 04, కొత్త మున్సిపల్ వార్డు నెం.03, అసెస్‌మెంట్ నెం.147217 పరిధి, బాలాజీ ఎన్‌క్లేవ్, మూడవ అంతస్తు లోని మొత్తం 500.00 చదరపు గజాల స్థలంలో 57.74 చదరపు గజాల అవిభాజ్యపు వాటా తో కూడిన నివాస ఫ్లాట్ నెం.402 శ్రీమతి తటవర్తి వెంకట సుశీల గారి పేరున గలదు.
స్థలం హద్దులు: తూర్పు: బి-51, **దక్షిణం:** 40 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** బి1-49, **ఉత్తరం:** బి1-27. **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై

విక్రయం యొక్క సవివరమైన నియమ నిబంధనలు కొరకు బ్యాంక్ వారి / సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ : **www.kvb.co.in/Property Under Auction** మరియు సర్వీస్ ప్రొవైడర్ **M/s.4Closure (bankauctions.in),** హైదరాబాద్ వెబ్ పోర్టల్ **https://www.bankauctions.in** నందు చూడగలరు.

సర్ఫేసి చట్టం 2002 యొక్క రూల్ 9(1) అనుబంధం క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన**

ఋణగ్రహీతకు / హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా వేలము తేదీకి ముందుగా పైన పేర్కొనబడిన మొత్తమును ఇప్పటి వరకు వడ్డీ మరియు అనుబంధ వ్యయములతో కలిపి చెల్లించవలసినదిగా ఈ నోటీసును ప్రకటించినారు. లేని పక్షములో ఆస్తి వేలము వేయబడును / అమ్మబడును మరియు మిగులు బకాయిలు ఏవేని ఉన్నచో అవి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి తిరిగి రాబట్టుకొనబడును.

తేది : 23.12.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ ది కరూర్‌వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ లి.,

బౌండరీలు దాటిన ఉత్సాహం

గుంటూరు క్రీడలు, తాడికొండ, న్యూస్‌టుడే

Aster Ramesh HOSPITALS We'll Treat You Well

ఈనాడు ఆధ్వర్యంలో మోతడకలోని చలపతి ఇంజినీరింగ్ కళాశాల హిల్‌వ్యూ మైదానంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)-2025 క్రికెట్ పోటీల్లో క్రీడాకారులు ప్రతిభ చాటుతున్నారు. ఒకరిని మించి మరొకరు ఉత్సాహంగా బంతులను బౌండరీలు దాటిస్తున్నారు. రెండోరోజు మంగళవారం వివిధ కళాశాలల జట్ల మధ్య మ్యాచ్‌లు జరిగాయి.

గ్రౌండ్-1

ఉత్కంఠ పోరులో 'హిందూ' జయభేరి

మొదటి మ్యాచ్ హిందూ డిగ్రీ కళాశాల(గుంటూరు)-చలపతి ఇంజినీరింగ్ కళాశాల(లాం) జట్ల మధ్య జరిగింది. హిందూ డిగ్రీ కళాశాల టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన చలపతి ఇంజినీరింగ్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 77 పరుగులు చేసి 7 వికెట్లు కోల్పోయింది. 78 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన హిందూ డిగ్రీ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. రానీ అమోల్ 8 బంతుల్లో నాలుగు ఫోర్లు, ఒక సిక్స్ కొట్టి 32 పరుగులు చేసి జట్టును గెలిపించాడు.

దంచికొట్టిన సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు

రెండో మ్యాచ్ సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల(చీరాల)-చలపతి ఫార్మసీ కళాశాల (మోతడక) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన చలపతి ఫార్మసీ కళాశాల జట్టు బౌలింగ్ ఎంచుకుంది. సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల నిర్ణీత 10 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 141 పరుగులు చేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన చలపతి ఫార్మసీ కళాశాల జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 49 పరుగులే చేయడంతో 92 పరుగుల తేడాతో సెయింట్ ఆన్స్ కళాశాల భారీ విజయాన్ని సాధించింది. ఈ జట్టులో వెంకటేష్ 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 38 పరుగులు చేయడంతోపాటు మూడు వికెట్లు పడగొట్టి ఆల్‌రౌండ్ ప్రతిభ కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

సత్తా చాటిన చేబ్రోలు హనుమయ్య కళాశాల బృందం

మూడో మ్యాచ్ కొత్త హనుమయ్య లక్ష్మీ కోటమ్మ డిగ్రీ కళాశాల(పెదపరిమి)-చేబ్రోలు హనుమయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మ్యూస్యూటికల్ సైన్స్ కళాశాల(చౌడవరం) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన చేబ్రోలు హనుమయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మ్యూస్యూటికల్ సైన్స్ కళాశాల జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 10 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 86 పరుగులు చేసింది. కొత్త హనుమయ్య లక్ష్మీ కోటమ్మ డిగ్రీ కళాశాల జట్టు 84 పరుగులకే పరిమితమవడంతో 2 పరుగుల తేడాతో చేబ్రోలు హనుమయ్య జట్టు విజయాన్ని సొంతం చేసుకుంది. శ్రీకాంత్ 3 కీలకమైన వికెట్లు తీసి జట్టును గెలిపించాడు.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.net, ETV Bharat
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్ వీరే..

రానీ అమోల్ | వెంకటేష్ | శ్రీకాంత్ | ఉమామహేష్ | గోపి | వంశీ

గ్రౌండ్-2

ఏడు పరుగుల తేడాతో 'ఆర్వీఆర్ జేసీ' విజయబావుటా

నాలుగో మ్యాచ్ ఆర్వీఆర్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల (గుంటూరు), విజ్ఞాన్ విశ్వవిద్యాలయం(వడ్లమూడి) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన ఆర్వీఆర్ జేసీ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 10 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 78 పరుగులు చేసింది. బరిలోకి దిగిన విజ్ఞాన్ విశ్వవిద్యాలయం జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 71 పరుగులు చేసింది. 7 పరుగుల తేడాతో ఆర్వీఆర్‌జేసీ కళాశాల జట్టు విజయం సాధించింది. ఉమామహేష్ రెండు వికెట్లు తీసి జట్టు విజయానికి దోహదపడ్డారు.

కల్లం హరనాథరెడ్డి జట్టు గెలుపు

ఐదో మ్యాచ్ వీవీఐటీ విశ్వవిద్యాలయం(నంబూరు)-కల్లం హరనాథరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల(చౌడవరం) జట్ల మధ్య జరిగింది. కల్లం హరనాథరెడ్డి జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. 10 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 99 పరుగులు చేసింది. బరిలోకి దిగిన వీవీఐటీ విశ్వవిద్యాలయం 6 వికెట్లు కోల్పోయి 72 పరుగులకే పరిమితమైంది. 27 పరుగుల తేడాతో కేహెచ్ఐటీ కళాశాల విజయం సాధించింది. గోపి 2 వికెట్లు తీయడంతోపాటు రెండు క్యాచ్‌లు పట్టి జట్టు విజయంలో కీలకంగా వ్యవహరించారు.

'చలపతి' విజయ దళపతి

ఆరో మ్యాచ్ చలపతి ఇంజినీరింగ్ కళాశాల(మోతడక)-చైతన్య భారతి డిగ్రీ కళాశాల(చీరాల) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన చైతన్యభారతి జట్టు బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన చలపతి ఇంజినీరింగ్ కళాశాల జట్టు 10 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 102 పరుగులతో లక్ష్యాన్ని నిర్దేశించింది. బరిలోకి దిగిన చైతన్యభారతి జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 64 పరుగులు మాత్రమే చేసింది. చలపతి కళాశాల జట్టు 38 పరుగుల తేడాతో గెలిచింది. వంశీ తన బౌలింగ్‌తో మూడు వికెట్లు తీసి జట్టుకు భారీ విజయం అందించాడు.

నేడు జరిగే మ్యాచ్‌లు.. **వేదిక: చలపతి ఇంజినీరింగ్ కళాశాల, మోతడక**

గ్రౌండ్-1: ★ ఉదయం 8 గంటలకు జేసీ లా కళాశాల (గుంటూరు)- కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల (వింజనంపాడు) ★ ఉదయం 11 గంటలకు టీజేపీఎస్ కళాశాల (గుంటూరు)- కేబీఆర్ డిగ్రీ కళాశాల (నరసరావుపేట) ★ మధ్యాహ్నం 2 గంటలకు ఎ.ఎమ్.రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల (నరసరావుపేట)- ఎస్.కె.బి.ఆర్ డిగ్రీ కళాశాల (మాచర్ల)

గ్రౌండ్-2: ★ ఉదయం 8 గంటలకు వాగ్దేవి డిగ్రీ కళాశాల(నరసరావుపేట)- జేకేసీ డిగ్రీ కళాశాల(గుంటూరు) ★ ఉదయం 11 గంటలకు కిట్స్ అక్షర ఇంజినీరింగ్ కళాశాల(యనమదల)-నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల (నరసరావుపేట) ★ మధ్యాహ్నం 2 గంటలకు కె.ఎల్ విశ్వవిద్యాలయం(వడ్డేశ్వరం)-జేఎన్‌టీయూ(నరసరావుపేట)

విద్యార్థులు 'అగ్రి స్టార్టప్'లు స్థాపించాలి

ఆర్వీఆర్‌జేసీలో ముగిసిన జాతీయ అగ్రిటెక్ హ్యాకథాన్



ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేస్తున్న శివాజీ తదితరులు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: దేశ చరిత్రలో రైతుల పక్షాన నిలిచిన గొప్ప నాయకుడు మాజీ ప్రధాని చరణ్‌సింగ్ అని మాజీ రాజ్యసభ సభ్యుడు యలమంచిలి శివాజీ అన్నారు. గుంటూరు శివారు చౌడవరంలోని ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో ఎస్‌టీపీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులు కొనసాగిన నేషనల్ అగ్రిటెక్ హ్యాకథాన్-2025 మంగళవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందించారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా జాతీయ కిసాన్ దివస్ ఎక్స్‌పో-2025 ఏర్పాటు చేయగా. . స్టాల్స్‌లో ప్రదర్శించిన ప్రాజెక్టులను రైతులు, విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం కృషి చేసిన చరణ్‌సింగ్ జయంతిని జాతీయ రైతు దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. విద్యార్థులు రైతులకు ఉపయోగపడే సాంకేతిక ఆవిష్కరణలతో పాటు అగ్రి స్టార్టప్‌లు స్థాపించాలని సూచించారు. చరణ్‌సింగ్‌తో తనకున్న అనుభవాలను వివరించారు. కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్‌లు మాట్లాడుతూ చౌదరి చరణ్‌సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు రైతులకు అండగా నిలవాలన్నారు. అనంతరం సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, కోశాధికారి రాయపాటి గోపాలకృష్ణ, డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్‌లు ప్రసంగించారు. తొలుత వారు చరణ్‌సింగ్ చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు, జ్ఞాపికలు, సర్టిఫికెట్స్ అందజేశారు. దిల్లీ ఇందిరాగాంధీ టెక్నికల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రాంనారాయణరెడ్డి, కొల్లా శ్రీనివాస్, రవీంద్ర, అధ్యాపకులు పాల్గొన్నారు.

స్వల్పకాలిక టెండర్ నోటీసు

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థవారి ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా నందు నిర్వహించు సరస్ 2026 ఎక్జిబిషన్ (డి.03.01.2026 నుండి 15.01.2026) కొరకు క్రింద తెలపబడిన పనులకు సీల్డ్ కొటేషన్లు కోరుతున్నారు. భోజన సదుపాయాలు మరియు ప్రచార కార్యక్రమాలుకు సంబంధించిన టెండర్ షెడ్యూలును తేది.24-12-2025 నుండి పథక సంచాలకులు, డి.ఆర్.డి.ఎ., గుంటూరు వారి కార్యాలయము నుండి టెండర్ షెడ్యూలు ధర చెల్లించి పొందవచ్చును. పూర్తి చేసిన టెండర్ షెడ్యూలును పథక సంచాలకులు, డి.ఆర్.డి.ఎ., గుంటూరు వారి ఆఫీసు నందు తేది.26.12.2025 సాయంత్రం గం.04.00ల లోపు సమర్పించగలరు. అదే రోజు (26.12.2025) సాయంత్రం గం.5.00లకు టెండరు ప్రక్రియ పూర్తిచేయబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 7032821999.

ఇట్లు: సం/- జిల్లా సమాఖ్య - గుంటూరు.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	58,244
అమ్మకాలు:	55,787
నిల్వలు:	12,631

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.ల్లో)

334	10,000-17,000
నంబర్ 5	12,000-15,200
273	11,500-14,000
341	11,000-17,000
సూపర్10	12,000-16,500

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-16,500
బాడిగ	11,000-17,200
దేవనూరు డీలక్స్	11,000-17,500
ఆర్మార్	10,000-12,700

ఏసీ కామన్ వెరైటీ

334	10,500-16,800
నంబర్ 5	11,000-15,000
341	11,000-16,500
4884	12,000-14,000
సూపర్10	12,000-14,300

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-15,000
బాడిగ	10,000-16,500
దేవనూరు డీలక్స్	10,500-16,000
తాలు	5,200-7,700

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

మున్సిపల్ ఉద్యోగిపై వైకాపా కౌన్సిలర్ భర్త దాడి

నిరసన తెలుపుతున్న మున్సిపల్, వార్డు సచివాలయాల ఉద్యోగులు

తెనాలి(కొత్తపేట): విధి నిర్వహణలో ఉన్న మున్సిపల్ ఉద్యోగిపై వైకాపా నాయకుడు దాడి చేసిన ఘటన పట్టణంలో చోటు చేసుకుంది. తెనాలి పురపాలక సంఘం పట్టణ ప్రణాళికా విభాగ చైన్‌మాన్ వెంకట్రామయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విధి నిర్వహణలో భాగంగా మంగళవారం వహాబ్‌చౌక్‌లోని అనధికార ఫ్లెక్సీలను సిబ్బందితో తొలగింపజేసేందుకు చైన్‌మాన్ ఉపక్రమించారు. అక్కడికి వచ్చిన 13వ వార్డు వైకాపా కౌన్సిలర్ కుర్రా సుజాత కుమారుడు వాటిని తొలగించవద్దంటూ అభ్యంతరం తెలిపారు. తొలగించాలని సిబ్బందికి సూచించిన చైన్‌మాన్‌పై దుర్భాషలాడాడు. సదరు ఉద్యోగి కూడా తిరిగి దుర్భాషలాడారు. కాసేపటి తరవాత చైన్‌మాన్‌కు కౌన్సిలర్ భర్త శ్రీను ఫోన్ చేసి ఎక్కడున్నావని తెలుసుకున్నాడు. కొద్ది సేపటి తరవాత వీనస్ థియేటర్ వద్ద ఉన్న అతని వద్దకు వచ్చి... మా అబ్బాయి తిడితే.. నువ్వు తిడతావా? అంటూ అతనిపై దాడి చేసి కొట్టాడు. సదరు ఉద్యోగి జరిగిన ఘటన గురించి కమిషనర్ రామ అప్పలనాయుడు దృష్టికి తీసుకెళ్లి మాట్లాడుతుండగా.. కౌన్సిలర్ సుజాత రంగ ప్రవేశం చేసి చెప్పు తీస్తూ తీవ్రంగా దుర్భాషలాడారు. పరిస్థితి అదుపు తప్పిందని భావించిన కమిషనర్ పోలీసు కేసు పెట్టుకోవాలని సదరు ఉద్యోగికి సూచించారు. ఆయన మున్సిపల్ ఉద్యోగులతో కలిసి వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగిపై జరిగిన దాడిని మున్సిపల్, వార్డు సచివాలయాల ఉద్యోగులందరూ ఖండించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద సుమారు గంట సేపు నిరసన తెలిపారు.

91.9 FM Vijayawada ఈ FM 91.9 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

జీజీహెచ్‌లో నాన్‌డ్రాయల్ సర్టిఫికెట్ వివాదం

గుంటూరు, న్యూస్‌టుడే: గుంటూరు జీజీహెచ్‌లో నాన్‌డ్రాయల్ సర్టిఫికెట్ మంజూరు వివాదాస్పదమైంది. పెండింగ్ ఎంక్వైరీలున్న ఓ మాజీ ఉద్యోగికి ఆ ధ్రువపత్రం అందించారంటూ కొందరు ఆరోపణలకు దిగారు. అయితే, ఇక్కడ మంజూరు చేయడం ఓ అంశమైతే.. ఆ వ్యవహారంలో కొందరు జీజీహెచ్ సిబ్బంది తీసుకున్న నిర్ణయాలు, నిబంధనలకు విరుద్ధంగా వారి వ్యవహారం ప్రస్తుతం చర్చగా మారింది. జీజీహెచ్ ఏడీ ద్వారా కాకుండా జీఎంసీ ఏడీ ద్వారా దీన్ని మంజూరు చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశానికి సంబంధించి ఇప్పటికే జీజీహెచ్ సూపరింటెండెంట్‌కు ఆసుపత్రి అదనపు డైరెక్టర్ రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అంతర్గత విచారణ ప్రారంభించిన ఉన్నతాధికారులు ఏపీ సిబ్బంది ఏ రీతిన నిబంధనలు అతిక్రమించారన్న దానిపై అధ్యయనం చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 140, రిటైల్ ధర - 167, చికెన్ విత్‌స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్ - 276.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 147, 156, 167 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph :81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

గుంటూరు, పేరేచర్ల NRI IT కాలేజ్ ప్రక్కన ORRకి మధ్య APCRDA ప్లాట్లు కలవు. ఫ్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ. 77290 75959, 99591 27008.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

TO LET

WANTED

మంగళగిరి నందు ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహమును నిర్వహించుటకు వంద మందికి సరిపడు అద్దె భవనము కావలెను. ✆ 99480 58692.

ప్రభుత్వ బీసీ కళాశాల బాలికల వసతి గృహము పొన్నూరు వారికి అద్దెకు భవనము కావలెను. ఫోన్ నెంబరు 92903 08672.

JOBS

Wanted Sales Officer for Oxyrich pdw bottles Guntur, Tenali, Tadepalli with 2-5 yrs of beverage/FMCG Exp. ✆ 99632 44411.

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు డేటాఎంట్రీ ఆపరేటర్లు కావలెను. కంప్యూటర్‌నాలెడ్జి ఉండి ఇంటర్ ఆపైన. అనుభవంబట్టి జీతం: 98486 52221. గుంటూరు.

కిరణ్ షోరూమ్ అరండల్‌పేట 3/1 నందు పనిచేయుటకు లేడీ హౌస్ కీపింగ్ కావలెను. ఆకర్షణీయమైన శాలరీ కలదు. సంప్రదించండి: ✆ 93479 39555.

ప్రముఖ యూనివర్సిటీ అనుబంధ విద్యాసంస్థలో పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత: డిగ్రీ, వయసు 20 to 30 సం॥ సంప్ర: 83098 07959.

గుంటూరు జిల్లాలోని మా కంపెనీ వర్క్‌సైట్‌లకు అనుభవం గల సూపర్‌వైజర్లు/సివిల్ సూపర్‌వైజర్లు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 86869 35606.

అమరావతి ఇండస్ట్రియల్ స్పేర్స్ పేరేచర్ల ఆఫీసు నందు పనిచేయుటకు 1) సేల్స్ & మార్కెటింగ్ 2) కార్ డ్రైవింగ్ అనుభవం గల ఉద్యోగులు కావలెను. 9812334678.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌ఛార్జీస్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జీస్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము : 14000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. అర్హతలు : ఇంటర్ నుండి పి.జి వరకు. వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. సంప్ర॥ 91000 69089.

ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టార్గెట్ లేదు, కనీస జీతం 10K+ ఇన్సెంటివ్‌లు మరియు ప్రయాణ భత్యాలు. ✆ 91770 56787.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

తెనాలి
• తెనాలి • పొన్నూరు

96 మంది ఉద్యోగాలకు ఎంపిక

తెనాలి టౌన్: తెనాలి ఎన్‌ఆర్‌ఐ డిగ్రీ కళాశాలలో మూడు రోజులుగా జరుగుతున్న ప్రాంగణ ఎంపికల్లో 96 మంది తమ విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని సీఈవో ఉమామహేశ్వరరావు తెలిపారు. 11 ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయని.. ఏడాదికి రూ.3 లక్షల నుంచి 6 లక్షల వేతనాలతో విద్యార్థులు ఎంపికైనట్లు వివరించారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మంగళవారం అభినందించారు. ప్రిన్సిపల్ లాజర్‌బాబు పర్యవేక్షించారు.

ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో సీఈవో ఉమామహేశ్వరరావు, అధ్యాపకులు

మినీ మాల్స్ ఆలోచన హర్షణీయం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: రేషన్ దుకాణాల్లో 15 రకాల నిత్యావసరాలను అందుబాటులో ఉంచి.. మినీ మాల్స్‌గా మార్చాలన్న మంత్రి నాదెండ్ల మనోహర్ ఆలోచన అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు మంగళవారం ప్రకటనలో తెలిపారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం:1500
అత్యల్పం:800
సగటు:1100

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? తెనాలి మండలం కొలకలూరు ఎస్టీ కాలనీలో 15 రోజులుగా పగలు కూడా వీధి దీపాలు వెలుగుతున్నాయి. **- స్థానికులు, కొలకలూరు** ✔ సిబ్బందితో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటాం. **- ఏ.దీప్తి, ఎంపీడీవో** ? తెనాలి గంగనమ్మపేట మున్సిపల్ కార్యాలయం వెనుక కల్వర్టు వద్ద మురుగు నిలిచి ఉంటుంది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **- రాఘవ, గంగానమ్మపేట** ✔ సమస్యను వెంటనే పరిష్కరిస్తాం. **- రామఅప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్** – న్యూస్‌టుడే, తెనాలి టౌన్

? పొన్నూరు పరిధిలోని అబ్దుల్ కలాం రోడ్డులో రహదారి పగుళ్లిచ్చింది. మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. **- షేక్ బాజీ, అబ్దుల్ కలాం రోడ్డు** ✔ రహదారికి మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. **- షేక్ హసీనా, సహాయ ఇంజినీరు** ? పొన్నూరు పరిధిలోని నేతాజీనగర్‌లో మూడు రోజులుగా చెత్త తొలగించడం లేదు. **- పి.బాబురావు, నేతాజీనగర్** ✔ చెత్త తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం. **- పోతురాజు, ప్రజారోగ్యశాఖాధికారి**

✦ పట్టణ పరిధి షరాఫ్‌బజారులోని మురుగు నీటి కాలువలో వ్యర్థాలు పేరుకున్నాయని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించారు. కార్మికులతో శుభ్రం చేయించారు. ✦ 9వ వార్డులో పాడైపోయిన వీధి దీపాన్ని బాగు చేశారు.

– న్యూస్‌టుడే, పొన్నూరు

ఆధ్యాత్మిక మందిరాలు.. చారిత్రక వారసత్వాలు

తెనాలిలో చర్చిలకు విశిష్ట స్థానం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: అన్ని మతాల వారిని అక్కున చేర్చుకున్న తెనాలిలో ఆధ్యాత్మిక సౌరభాలు నిత్యం విరాజిల్లుతూ ఉంటాయి. స్వాతంత్ర్యానికి ముందే బ్రిటిష్ వారి హయాంలో తెనాలిలో పలు చర్చిలు ఏర్పడ్డాయి.

శత వసంతాలుగా కళకళలాడుతూ..

పట్టణంలో ప్రధాన చర్చిగా నిత్యం క్రీస్తు ఆరాధనలతో, భక్తులతో కళకళలాడుతూ ఉండే టౌన్ చర్చి 1925లో నిర్మితమైంది. అద్భుత కట్టడంగా, మంచి ఆర్కిటెక్చర్ నైపుణ్యంతో దీనిని తీర్చిదిద్దారు. 1990లో క్రైస్తవ మత ప్రచారకులు మార్టిన్ లూథర్ విగ్రహాన్ని చర్చి ఆవరణలో ఏర్పాటు చేశారు. మత పెద్దలతో కూడిన కమిటీలు భక్తులకు కావాల్సిన ఏర్పాట్లు, కార్యక్రమాలు పర్యవేక్షిస్తుంటాయి.

పురాతన చర్చి 'క్రీస్తు కృపాలయం'.

తెనాలిలో నిర్మించిన మొదటి చర్చిగా భావించే ఐతానగర్‌లోని 'క్రీస్తు కృపాలయం'కు విశిష్ట చరిత్ర ఉంది. 1920లో ఈ ప్రాంతంలో అంటు రోగాలు ప్రబలాయని.. చర్చి నిర్మాణాన్ని ప్రారంభించి, ప్రార్థనలు మొదలైన తర్వాత అవి పూర్తిగా తగ్గిపోయాయని పెద్దలు చెబుతారు. ఆవరణలో ఉన్న పది ఆజ్ఞల శిలాఫలకం, క్రిస్మస్ చెట్టు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయి.

నిత్య సహాయమాత 'ఆర్‌సీఎం'..



చెంచుపేటలోని ఆర్‌సీఎం చర్చిని 1950లో నిర్మించారు. ఇక్కడ నిత్య సహాయ మాత కొలువై ఉండటంతో దీనిని 'నిత్య సహాయమాత చర్చి' అని కూడా పిలుస్తారు. ఏటా జరిగే తిరునాళ్లకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు.

ప్రత్యేక ప్రార్థనలు: గత నెల 25వ తేదీ నుంచి క్రిస్మస్ నెల ప్రారంభమైన నేపథ్యంలో చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరుగుతున్నాయి. క్రిస్మస్ పండగ రోజు, అదే విధంగా నూతన సంవత్సరం ప్రారంభ వేడుకలకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.

విజ్ఞాన్స్ వర్సిటీ-నార్వేస్ నెట్ వర్క్స్ మధ్య అవగాహన ఒప్పందం

పొన్నూరు, న్యూస్‌టుడే: చేబ్రోలు మండల పరిధిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ-నార్వేకు చెందిన ప్రముఖ టెలికాం సంస్థ నార్వేస్ నెట్ వర్క్ ఏఎస్ మధ్య పరిశోధన, ఆవిష్కరణల రంగంలో భాగస్వామ్యానికి అవగాహన ఒప్పందం కుదిరిందని రిజిస్ట్రార్ పీఎంవీ రావు మంగళవారం వెల్లడించారు. ప్రముఖ టెలికాం సంస్థ నార్వేస్ నెట్ వర్క్ ఏఎస్ సీఈవో బహీర్గుల్ ఎమిన్, విజ్ఞాన్స్ వర్సిటీ రిజిస్ట్రార్ పీఎంవీ రావు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ.. 5జీ, 6జీ నాన్ టెరెస్ట్రియల్ నెట్ వర్క్స్, ప్రైవేట్ నెట్‌వర్క్స్, ఏఐ ఆధారిత కోర్ నెట్‌వర్క్స్, ఎడ్జ్ కంప్యూటింగ్ క్లౌడ్ టెక్నాలజీలపై అత్యాధునిక పరిశోధనలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. వడ్లమూడి 5జీ విలేజ్ వంటి ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్టులను అమలు చేయనున్నట్లు తెలిపారు.

ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న సీఈవో బహీర్గుల్ ఎమిన్, రిజిస్ట్రార్ పీఎంవీ రావు

తెనాలి వన్‌టౌన్ పోలీసులకు అభినందన

తెనాలి టౌన్: తెనాలి వన్‌టౌన్ పరిధిలో గతంలో నమోదైన ఆరు సంవత్సరాల చిన్నారిపై లైంగిక దాడి కేసులో నిందితుడికి న్యాయస్థానం ఇటీవల 20 సంవత్సరాల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా, చెల్లించకపోతే మరో ఆరు నెలల జైలు శిక్షను విధించింది. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన వన్‌టౌన్ సీఐ మల్లికార్జునరావు, హెడ్ కానిస్టేబుల్ సాంబశివరావుకు ఎస్పీ వకుల్ జిందాల్ గుంటూరులో మంగళవారం ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కేసు దర్యాప్తులో భాగస్వాములైన ఇతర అధికారులనూ అభినందించారు.

ఎస్పీ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న సీఐ మల్లికార్జునరావు, హెడ్ కానిస్టేబుల్ సాంబశివరావు

ఒడిశా గవర్నర్ కంభంపాటికి ఘన స్వాగతం

పొన్నూరు, న్యూస్‌టుడే: పొన్నూరు పట్టణ పరిధిలోని నిడుబ్రోలులో ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబుకు మంగళవారం తహసీల్దారు మహమ్మద్ జియావుల్ హక్, కమిషనర్ ఎం.రమేషుబాబు, ఎంపీడీవో చంద్రశేఖర్ తదితర అధికారులు ఘన స్వాగతం పలికారు. కుటుంబసభ్యుల యోగక్షేమాలు తెలుసుకునేందుకు ఆయన వ్యక్తిగత పర్యటనకు వచ్చారు.

గవర్నర్ కంభంపాటి హరిబాబుకు స్వాగతం పలుకుతున్న అధికారులు

ఆచార్య సురేష్‌కుమార్‌కు ఇండో-థాయ్ ఛాసర్ ఎక్సలెన్స్ అవార్డు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సురేష్‌కుమార్‌కు ఇండో-థాయ్ ఛాసర్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. థాయ్‌లాండ్‌లోని రాజభట్ రాజనగరేంద్ర విశ్వవిద్యాలయంలో అనువాదం, టెక్నాలజీ ఆఫ్ ట్రాన్స్‌లేషన్‌లో సురేష్ చేసిన పరిశోధన, సాహిత్య కృషికి ఆయనకు ఈ అవార్డు లభించినట్లు డీన్ ఆచార్య బాజ్‌యాక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆచార్య సురేష్‌కుమార్‌ను ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్, రెక్టార్ ఆచార్య శివరామ్‌ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం అభినందించారు.

సురేష్‌కుమార్‌ను అభినందిస్తున్న ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్

యువజనోత్సవాల్లో ఏఎన్‌యూ సత్తా

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: చెన్నైలోని హిందూస్థాన్ విశ్వవిద్యాలయంలో ఈ నెల 19 నుంచి 23 వరకు నిర్వహించిన సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల యువజనోత్సవాల్లో ఏఎన్‌యూ జట్టు సత్తాచాటింది. జానపద, గిరిజన సంప్రదాయ నృత్యం పోటీల్లో మూడో బహుమతి, క్రియేటివ్ డ్యాన్స్‌లో నాలుగో స్థానం, నృత్యంలో రెండో స్థానం సాధించింది. బహుమతులు సాధించిన విద్యార్థులకు ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్, రెక్టార్ ఆచార్య శివరామ్‌ప్రసాద్, రిజిస్ట్రార్ సింహాచలం, సమన్వయకర్త ఆచార్య మురళీమోహన్ అభినందనలు తెలిపారు.

సాంస్కృతిక ప్రదర్శనలో విద్యార్థులు..

తల్లీబిడ్డల యూనిట్ ఏర్పాటుకు చర్యలు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలోని తల్లీబిడ్డల యూనిట్ లాంటిది.. తెనాలి జిల్లా ఆసుపత్రిలోనూ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. ఇప్పటికే తెనాలి ఆసుపత్రిలోని ప్రసూతి, మాతాశిశు సంరక్షణ విభాగాల హెచ్‌వోడీలు ఆ వైద్యశాలకు వెళ్లి అధ్యయనం చేసి వచ్చినట్లు చెప్పారు. ఆమె మంగళవారం తెనాలి జిల్లా ఆసుపత్రిలో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. చికిత్స తీసుకుంటున్న బిడ్డ వద్ద తల్లి ఉండి అవసరమైనప్పుడు పాలు పట్టడం ఆ యూనిట్ ప్రత్యేకతని వివరించారు. సాధారణంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పు తరువాత చికిత్స అవసరమైన బిడ్డను శిశు సంరక్షణ కేంద్రంలో, తల్లిని బాలింతల వార్డులో వేర్వేరుగా ఉంచుతారని గుర్తు చేశారు. త్వరలో సి.టి.స్కాన్ తెప్పిస్తామని.. వైద్యులు, సిబ్బంది ఖాళీలను డీఎంహెచ్‌వో ద్వారా భర్తీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆమె అన్ని వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. వైద్య సేవలు, భోజనం గురించి చికిత్స పొందుతున్న, ఓపీకి వచ్చిన రోగులను అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్, మాతా శిశుసంరక్షణ కేంద్రం తదితరాలను పరిశీలించారు. సబ్ కలెక్టర్ సంజనా సింహ, డీసీహెచ్‌ఎస్ రంగారావు, సూపరింటెండెంట్ సౌభాగ్యవాణి తదితరులు పాల్గొన్నారు.

వైద్యసేవల గురించి రోగిని అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

అనుమతిలేని విత్తనాలు విక్రయించొద్దు

చేబ్రోలు: విత్తన వ్యాపారులు ప్రభుత్వ అనుమతిలేని జొన్న, మొక్కజొన్న విత్తనాలు రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏవో ప్రియదర్శిని అన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఎరువులు, పురుగుమందులు, విత్తన వ్యాపారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. రబీ పంటకు అవసరమైన ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉంచాలని.. ఎక్కడైనా అధిక ధరలకు విక్రయించినట్లు ఫిర్యాదులు వస్తే వారి లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు.

తహసీల్దార్ కార్యాలయం సందర్శన

తెనాలి టౌన్: ఆధునీకరించిన తెనాలి తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ తమీమ్ అన్సారియా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాత కార్యాలయం, నేటి మార్పులను తెలియచేస్తూ ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను తిలకించారు. తహసీల్దార్ గోపాలకృష్ణకు అభినందనలు తెలిపారు. సబ్ కలెక్టర్ సంజనా సింహ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఫొటో ప్రదర్శనను తిలకిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

బ్యాంకు రుణాలను 95 శాతం వసూలు చేయాలి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: బ్యాంకు శాఖ పరిధిలోని ఎన్‌పీఏ (నాన్ ప్రాఫిట్ అసెట్స్) తగ్గించాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పేర్కొన్నారు. మంగళవారం బ్యాంకు ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బ్యాంకు ఇచ్చిన రుణాలను 95 శాతం మేరకు వసూలు చేయాలని సూచించారు. డిపాజిట్లు అధికంగా సేకరించాలన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు ఆవరణలోని మాజీ మంత్రి దివంగత ఆలపాటి వెంకట్రామయ్య కాంస్య విగ్రహానికి ఆయన పూలమాలలు వేశారు. సీఈవో ఫణికుమార్, డీజీఎంలు నాగనాథ్, శ్రీనివాసరావు, ఏజీఎంలు శ్రీనివాసన్, శ్రీనివాసరావు, బాలాజీ ప్రసాద్, చీఫ్ మేనేజర్ ప్రసన్న పాల్గొన్నారు.

వేడుకగా సెమీ క్రిస్మస్

న్యూస్‌టుడే బృందం: తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల్లో మంగళవారం వివిధ సంఘాల ఆధ్వర్యంలో, పాఠశాలల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. సంఘ ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కేకులు కోసి సంబరాలు చేసుకున్నారు.

ఏఎన్‌యూ వద్ద...

పొన్నూరు: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

చిన్నారులతో కలిసి కేకు కోస్తున్న సీడీపీవో ఉమామహేశ్వరి

పొన్నూరు: కేక్ కోస్తున్న జడ్జి జి.రుక్మిణి

పెదకాకాని పోలీస్‌స్టేషన్‌లో..

తెనాలి బస్టాండ్ రోడ్డులో సుద్దపల్లి నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి '23వ ఐక్య గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కొత్తపల్లి జవహర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, తెలంగాణా ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ నాగరికరి ప్రీతం, మాజీ డీజీపీ కూచిపూడి బాబూరావు, కత్తెర సురేష్‌కుమార్, కేసన శంకరరావు, ఉసురుపాటి బ్రహ్మయ్య తదితరులతో పాటు పలువురు ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, తెనాలి టౌన్

రూ.32 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణం

కొల్లిపర, న్యూస్‌టుడే: పంచాయతీ భవన నిర్మాణ పనులు వేగవంతం చేశామని పీఆర్ ఏఈ సాంబిరెడ్డి అన్నారు. మంగళవారం కుంచవరంలోని పంచాయతీ భవన నిర్మాణ పనులు పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్‌జీఎస్‌ఏ) నిధులు రూ.25 లక్షలు, మహాత్మాగాంధీ ఉపాధిహామీ నిధులు రూ.7 లక్షలతో నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. బేస్‌మెంట్ లెవల్ పూర్తిచేశామని.. మార్చి నెలాఖరుకు మొత్తం పనులు పూర్తిచేస్తామని పేర్కొన్నారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణంలో ఉన్న భవనం

ఆదర్శ నాయకుడు వాజ్‌పేయీ

దుగ్గిరాల: మాజీ ప్రధాని వాజ్‌పేయీ విలువలతో కూడిన రాజకీయాలు చేశారని టొబాకో బోర్డు ఛైర్మన్ యశ్వంత్ అన్నారు. మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయంలో భాజపా మండల అధ్యక్షుడు అడపా వెంకట్రావ్‌తో కలిసి కూటమి నాయకులతో సమావేశమయ్యారు. ఈనెల 25న అమరావతిలో జరుగనున్న వాజ్‌పేయీ విగ్రహావిష్కరణకు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

తాగునీటి దాతకు సన్మానం

చేబ్రోలు, న్యూస్‌టుడే: నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నాడు నేడు కింద అందజేసిన తాగునీటి శుద్ధి కేంద్రం తరుచూ మరమ్మతులకు గురవుతోంది. సమస్యను పొన్నూరు ఎమ్మెల్యే నరేంద్రకుమార్ దృష్టికి తీసుకెళ్లగా.. పరిష్కరిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సూచన మేరకు నారాకోడూరుకు చెందిన జమ్ముల ఉమామహేశ్వరరావు నిత్యం పాఠశాలకు అవసరమైన శుద్ధ జలాన్ని ట్యాంకర్ ద్వారా పాఠశాలకు అందజేస్తున్నారు. దాత ఉమామహేశ్వరరావును మంగళవారం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

ఉమామహేశ్వరరావును సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఫార్మసీ రంగంలో చక్కటి ఉపాధి అవకాశాలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఫార్మసీ రంగంలో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని, స్పష్టమైన లక్ష్యాలతో చదువుకు ప్రాధాన్యం ఇచ్చి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వినోద్ పేర్కొన్నారు. తెనాలి ఎన్‌ఆర్‌కే అండ్ కేఎస్‌ఆర్ గుప్తా ఫార్మసీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో తొలి ఏడాది విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఏడీఎఫ్‌వో వేణుగోపాలరావు అతిథిగా హాజరుకాగా ప్రిన్సిపల్ డాక్టర్ నాగార్జునరెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గోగినేని విజయకృష్ణ, మేనేజర్ శ్రీనివాసరావు, దుర్గారావు, అధ్యాపకులు పర్యవేక్షించారు.

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వినోద్‌ను సత్కరిస్తున్న అధ్యాపకులు

చదువు.. నాయకత్వ లక్షణాల పెంపే వీవీఐటీయూ ప్రత్యేకత

పెదకాకాని, న్యూస్‌టుడే: క్రమశిక్షణతో కూడిన చదువు, నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాలు అందించడంలో వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నోలాజికల్ యూనివర్సిటీ(వీవీఐటీయూ)కి ప్రత్యేక గుర్తింపు ఉందని ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. నంబూరులోని వీవీఐటీయూలో మంగళవారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థి దశలోని జ్ఞాపకాలను వారు ప్రస్తుత విద్యార్థులతో పంచుకుని ఉద్యోగ కల్పనకు కావాల్సిన అంశాలు తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, పతకాలు అందించారు. మెరుగైన ఉత్తీర్ణత శాతం సాధించిన సీఎస్ఎమ్ (కంప్యూటర్ సైన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగం అకడమిక్ టాపర్‌గా రోలింగ్ షీల్డ్‌ను దక్కించుకుంది. ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ.. 'సంపూర్ణ క్రమశిక్షణ-సంపూర్ణ విద్య' నినాదంతో వీవీఐటీయూ విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. పిల్లలు అన్ని రంగాల్లో రాణించి విజేతలుగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు వారంతట వారే యువజన, వార్షికోత్సవ వేడుకలు నిర్వహించి ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకున్నట్లు తెలిపారు. విభిన్న వస్త్రధారణతో విద్యార్థులు ప్రదర్శించిన 'సంప్రదాయ నడక' ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు ప్రదర్శించిన బృంద నృత్యాలు, గీతాలాపన, సంగీత కచేరి అలరించింది. వీవీఐటీయూ ప్రో ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్, వైస్ ఛాన్సలర్ ప్రొ కొడాలి రాంబాబు, రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, డీన్ ఆఫ్ అకడమిక్ డాక్టర్ కె.గిరిబాబు, డీన్ ఆఫ్ అడ్మిన్ డాక్టర్ ఎన్.కుమారస్వామి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మెడల్స్ అందుకున్న విద్యార్థులతో ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, ప్రో ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్, రిజిస్ట్రార్ డాక్టర్ మల్లికార్జునరెడ్డి తదితరులు

దివ్యాంగులకు అండగా ప్రభుత్వం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటుందని, పింఛను పెంపు, రేషన్ సరకులను ఇంటి వద్దకే అందించడం వంటి కార్యక్రమాల ద్వారా మరింత మేలు జరిగేలా చేస్తోందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. తెనాలి మండలం కొలకలూరులో దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. పలువురు ప్రతినిధులను సత్కరించారు.

చిరస్మరణీయులు బాలచందర్

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: చలన చిత్ర దర్శకుడు దివంగత బాలచందర్ చిరస్మరణీయులని పలువురు పేర్కొన్నారు. మంగళవారం ఆయన వర్ధంతి సభ స్థానిక మా ఏపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద వారు నివాళులర్పించారు. దర్శకుడు దిలీప్‌రాజా, వేమూరి విజయభాస్కర్, ప్రసాద్, శివరామిరెడ్డి, సురేష్, రాముడు పాల్గొన్నారు.

'మున్సిపల్ ఉద్యోగే మమ్మల్ని తిట్టాడు'

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణ వహాబ్‌రోడ్డులో ఫ్లెక్సీల తొలగింపు సందర్భంగా నెలకొన్న వివాదంలో మున్సిపల్ ఉద్యోగే తమ కుమారుడిని తిట్టాడని వైకాపా కౌన్సిలర్ సుజాత, ఆమె భర్త కుర్రా శ్రీను తెలిపారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం రాత్రి వైకాపా నాయకులతో కలిసి వారు మాట్లాడారు. ఈ మేరకు విచారణ చేయాలని వన్‌టౌన్ పోలీసులకు తెలియజేశామని చెప్పారు.

ఇతని ఆచూకీ చెబితే రూ.10 వేలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి, కొల్లిపర పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు కేసుల్లో అనుమానితుడిగా ఉన్న వ్యక్తి ఆచూకీ తెలియచేస్తే రూ.10 వేల బహుమతి ఇవ్వనున్నట్లు వన్‌టౌన్ పోలీసులు మంగళవారం తెలిపారు. ద్విచక్ర వాహనంపై ముఖానికి మాస్కు వేసుకుని ఉన్న అతని చిత్రాన్ని విడుదల చేశారు.

ద్విచక్ర వాహనంపై ఉన్న అనుమానితుడు (ముఖానికి మాస్కు)

వినియోగంలోకి కూరగాయల క్షేత్రం

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: మున్సిపల్ కమిషనర్ రామఅప్పలనాయుడు ఆదేశాలతో మున్సిపల్ అధికారులు పట్టణ చెంచుపేటలోని సేంద్రియ ఎరువులతో కూరగాయలు పండించే క్షేత్రాన్ని, ఎరువు తయారీ యూనిట్‌ను వినియోగంలోకి తీసుకొచ్చారు. ఆయన మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించారు. యడ్లలింగయ్య కాలనీలో పరదాలతో గుడారాలు నిర్మించుకున్న ఎస్టీలను కలిసి మౌలిక వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. వారి పిల్లలను పిలిచి అంగన్‌వాడీకి, బడికి వెళ్లి చదువుకుంటున్నారా? అని ప్రశ్నించారు. అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ భవనం పనుల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. స్లాబును గోడకు కలపకుండా వదిలేసిన యూపీహెచ్‌సీ భవనాన్ని పరిశీలించి సరిచేయాలని సూచించారు.

పిల్లలతో మాట్లాడుతున్న కమిషనర్ రామఅప్పలనాయుడు

భక్తిశ్రద్ధలతో దశావతార మహోత్సవాలు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: వైకుంఠపురంలోని శ్రీలక్ష్మీ పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి దశావతార మహోత్సవాలు భక్తుల ఆనందోత్సాహాల మధ్య సందడిగా కొనసాగుతున్నాయి. మంగళవారం స్వామివారు గజవాహనంపై నరసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల సందర్శనార్థం పురవీధుల్లో ఊరేగించారు.

గజవాహనంపై నరసింహ అవతారంలో వైకుంఠుడు

అశ్రుతాంజలి

ప్రేమ ఆప్యాయతానురాగాలను మాకు పంచి, మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసి, ఆకస్మికంగా మమ్మల్ని వీడి దైవసన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ రాయవరపు రామచంద్రరావు గారు
తెనాలి
మరణం: 14-12-2025

భార్య: రాయవరపు వెంకట మల్లేశ్వరి
కుమారులు: రాయవరపు విజయసాయి, రాయవరపు చిన్నబాబు
కుమార్తెలు-అల్లుళ్ళు, మనుమళ్ళు మరియు బంధుమిత్రులు

పెద్దకర్మ
ఈరోజు ది: 24-12-2025 బుధవారం తెనాలి పాత సత్యనారాయణ టాకీస్ ఎదురుగా గల ఆర్యవైశ్య అపర కర్మశాల నందు జరుగును. కావున తెలియపరచడమైనది.

'వ్యవసాయ రంగంపై కేంద్ర.. రాష్ట్ర ప్రభుత్వాల చిన్నచూపు'

గుంటూరు నగరం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగంపై చిన్నచూపు చూస్తూ అంబానీ, అదానీల వంటి బడా కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చుతున్నాయని మాజీ ఎంపీ, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. గుంటూరు జనచైతన్య వేదిక కార్యాలయంలో మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్ జయంతి సందర్భంగా 'రైతాంగ సమస్యలు-పరిష్కారాల'పై మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: నగరంలోని నారా లోకేశ్ క్రీడా ప్రాంగణంలో కొనసాగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ పోటీలు మూడో రోజైన మంగళవారం ఉత్సాహంగా సాగాయి. మొత్తం 10 మ్యాచ్‌లు జరిగాయి. పీసీ వైల్డ్ థండర్స్‌పై జేకేసీ యూత్, వారాహి వారియర్స్‌పై రఫ్ రైడర్స్ చినకాకాని, విజయం సాధించాయి. యంగ్ స్టార్ సీకేపై రైల్వే లైన్ జట్టు మన విజయం సాధించింది. రైజింగ్ స్టార్.. ఆరో బెటాలియన్ ఏపీఎస్పీ మధ్య మ్యాచ్‌లో ఏపీఎస్పీ జట్టు గెలుపొందింది. టీమ్ భార్గవ పేట జట్టు రన్ రైడర్స్ రెసిడెన్సీపై గెలుపొందింది. ప్రతి మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి మంగళగిరి మార్కెట్ యార్డు ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ రూ.3 వేలు నగదు బహుమతి అందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

మురుగు తొలగింపు.. నూతక్కి గ్రామ పాలకేంద్రం బజారు సమీపంలో డ్రెయిన్ వ్యర్థాలతో స్తంభించింది. సమస్యను స్థానికులు శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ కరుణ్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన పూడిక తీయించి బ్లీచింగ్ చల్లించారు.

తాడికొండ, న్యూస్‌టుడే: పొన్నెకల్లు ఎస్సీ కాలనీ మురుగు కాలువపై ఉన్న బండలు విరిగి మురుగునీరు స్తంభించింది. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి జానీ దృష్టికి స్థానికులు తీసుకెళ్లగా కార్మికులతో బండలు తొలగించి కాలువలో పూడిక తీయించారు.

పాస్టర్లకు దుస్తుల పంపిణీ

తాడేపల్లి, (మంగళగిరి గ్రామీణం), న్యూస్‌టుడే: తాడేపల్లి పట్టణ పరిధిలో పాస్టర్లకు మంత్రి నారా లోకేశ్ ఆదేశాల మేరకు మంగళవారం తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నాయకులు దేవళ్ల ప్రసాద్, బుర్రముక్కు వెంకటరెడ్డి, కేళి కరుణాకర్, తురకా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు చేయూత

తుళ్లూరు, న్యూస్‌టుడే: మంత్రి లోకేశ్ స్ఫూర్తితో తుళ్లూరు మండల మాజీ తెదేపా అధ్యక్షుడు జొన్నలగడ్డ కిరణ్ చిరు వ్యాపారులకు చేయూత ఇస్తున్నారు. ఆయన ఆర్థిక సహకారంతో రాయపూడికి చెందిన సయ్యద్ ఖాసీం, షేక్ ఖాసీంతో పాటు మరికొంత మందికి మంగళవారం తోపుడు బండ్లు పంపిణీ చేశారు. తెదేపా నాయకులు జమ్ముల అనిల్, నరేంద్ర, మధు బాబు తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మకు బంగారు హారం వితరణ

కొండపాటూరు(కాకుమాను), న్యూస్‌టుడే: కాకుమాను మండలం కొండపాటూరులో కొలువైన పోలేరమ్మ తల్లికి తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా నెక్కొండ గ్రామానికి చెందిన భక్తుడు వీవీ శేఖర్‌రెడ్డి రూ. 5.60 లక్షలు విలువైన 40 గ్రాముల బంగారు హారాన్ని అందించారని ఈవో జక్కా శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా దాత కుటుంబ సభ్యులను సత్కరించారు. ఆలయ ఛైర్మన్ పొన్నం వీరయ్య చౌదరి, అర్చకుడు మొవ్వా రామచంద్రరావు తదితరులున్నారు.

ఈవో శ్రీనివాసరావుకు ఆభరణాన్ని అందిస్తున్న వీవీ శేఖర్‌రెడ్డి కుటుంబ సభ్యులు

అత్యవసరమైతే ఉరుకులు పరుగులే..!

అంబులెన్సులు సకాలంలో రాక ఇక్కట్లు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో అంబులెన్సులు సకాలంలో రాకపోవటంతో బాధితుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలంలో ప్రస్తుతం ఒక 108 అంబులెన్స్ మాత్రమే ఉంది. అది కూడా పాతబడి పూర్తి కండిషన్‌లో లేదు. డోర్లు మరమ్మతులకు గురవడం, జీఈఆర్‌ఎస్ సమస్యలు ఉన్నాయి. దాన్ని రంగులు వేసే నిమిత్తం తీసుకువెళ్లడంలో అత్యవసర సమయంలో వేరే ప్రాంతాల నుంచి వాహనం రావాల్సిన పరిస్థితి ఏర్పడింది.

★ అమరావతి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సుమారు 20 వేల మంది కార్మికులు పనులు చేస్తున్నారు. రాష్ట్ర సచివాలయం, హైకోర్టు, వివిధ విశ్వవిద్యాలయాలకు నిత్యం వేల మంది రాకపోకలు సాగిస్తున్నారు. ఐకానిక్ టవర్స్, రహదారులు, కట్టడాలు, కాలువలు, రిజర్వాయర్ నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. సీడ్ యాక్సెస్ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తుళ్లూరు మండలంలో ఆధునిక సదుపాయాలతో రెండు అంబులెన్సులు సమకూర్చాలని ప్రజలు కోరుతున్నారు.

★ ఈ నెల 17న రాత్రి వేళ సీడ్ యాక్సెస్ రహదారిపై రాయపూడి సమీపంలో కృష్ణా జిల్లాకు చెందిన ఎం.ఫణీంద్ర బైక్‌పై వస్తూ ఆగి ఉన్న లారీని ఢీ కొట్టారు. అంబులెన్స్ అందుబాటులో లేకపోవటంతో కొన ఊపిరితో ఉన్న ఆయన్ను స్థానికులు అటుగా వెళుతున్న ఓ కారులో తుళ్లూరు పీహెచ్‌సీ తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి (పాత చిత్రం)

ఆదర్శ నాయకుడు వాజ్‌పేయీ

దుగ్గిరాల, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని వాజ్‌పేయీ విలువలతో కూడిన రాజకీయాలు చేశారని టుబాకో బోర్డు ఛైర్మన్ యశ్వంత్ అన్నారు. మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయంలో భాజపా మండల అధ్యక్షుడు ఆడపా వెంకట్రావ్‌తో కలిసి కూటమి నాయకులతో సమావేశమయ్యారు. ఈనెల 25న అమరావతిలో జరుగనున్న వాజ్‌పేయీ విగ్రహావిష్కరణకు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు సన్నాహకాలపై చర్చించారు. తెదేపా వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకట్రావ్, జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాసరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు ముస్తాబు

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఫిరంగిపురం బాలయేసు కెథడ్రల్ దేవాలయం క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైంది. 133 ఏళ్ల చరిత్ర కలిగిన చర్చిలోపలి ఆర్చీలు, గోడలు, గోపురాలు, బెల్ టవర్ చూపరులను అమితంగా ఆకర్షిస్తాయి. 1891లో నిర్మించిన ఈ చర్చి రాష్ట్రంలోనే అతి పెద్ద ప్రార్థనా మందిరాల్లో ఒకటిగా పేరుగాంచింది. 24వ తేదీ రాత్రి 11.30 గంటలకు గుంటూరు పీఠాధిపతి బిషప్ చిన్నాబత్తిని భాగ్యయ్య ఆధ్వర్యంలో జాగరణ, దివ్య పూజా బలి ప్రారంభమవుతుంది. 25వ తేదీ ఉదయం 5.30 గంటలకు విచారణ క్రైస్తవుల మేలు కొరకు దివ్యపూజాబలి, ఉదయం 10 గంటలకు కొవ్వొత్తుల సమర్పణ ఉంటాయి. రాత్రి 10 గంటలకు రథోత్సవం (తేరు ప్రదక్షిణ) ప్రార్థన, మేళతాళాలు, బాణసంచా పేలుళ్ల మధ్య ఊరేగింపు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రత్యేక ప్రార్థనలకు వివిధ జిల్లాల నుంచి విశ్వాసులు తరలివస్తారు.

విద్యుద్దీపాలతో బాలయేసు దేవాలయం

క్రీడలతో భవిష్యత్తుకు బాట

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జాయింట్ సెక్రటరీ టి. శేఖర్ అన్నారు. నల్లపాడులోని ఎంబీటీఎస్ ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో నిర్వహించిన ఇంటర్ పాలిటెక్నికల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ పోటీలు మంగళవారం ముగిశాయి. ఇక్కడ గెలుపొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. కబడ్డీ, వాలీబాల్, బాల్, షటిల్ బాడ్మింటన్, జావెలిన్ త్రో తదితర పోటీల్లో గెలుపొందిన విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. జిల్లా స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అధికారి అఫ్రోజ్‌ఖాన్, ప్రిన్సిపల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఓవరాల్ ఛాంపియన్‌షిప్ అందుకున్న ఎంబీటీఎస్ ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల జట్టు

సీపీఐ శ్రేణుల బైక్ ర్యాలీలు

తాడేపల్లి, (మంగళగిరి గ్రామీణం), న్యూస్‌టుడే: సీపీఐ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా 100 బైక్ ర్యాలీలు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు. ఉండవల్లి సెంటర్ నుంచి స్థానిక నెహ్రూ బొమ్మ వరకు మంగళవారం నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు, కార్మికులు, పేద వర్గాల హక్కుల కోసం తమ పార్టీ నిరంతరం పోరాడుతుందని, ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం ప్రజాధనాన్ని, ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్లకు కట్టబెడుతుందని ఆరోపించారు. మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఏఐవైఎఫ్ అధ్యక్షుడు జంగాల చైతన్య ముప్పాళ్ల శివశంకరరావు పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లయింటయిన శ్రీమతి రేపూడిపుగు పోలమ్మ, భర్త (లేటు) కోటయ్య, రావెల గ్రామము, తాడికొండ మండలము, గుంటూరు జిల్లా కాపురస్తులు వారికి చెందిన ఆస్తి అనగా ది.02.02.1981న వారు [illegible] దస్తావేజు నెం.1742/1973 ది.25-6-1973న [illegible] కావున కనుక 1742/1973 తేది: 25-6-1973 కల్గిన దస్తావేజు ఎవరికైనను దొరికిన యెడల ఈ దిగువ చిరునామాకు అందజేయ వలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు: సి.నరేంద్రబాబు, అడ్వకేట్
డి.నెం.3-28-41/10, 5వ లైను, బృందావన్‌గార్డెన్స్, గుంటూరు. ఫోన్: 92464 85115

పెదనందిపాడు: కేక్ కోస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

మంగళగిరి గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో..

మేడికొండూరు రత్నం పాఠశాలలో

క్రీస్తు మార్గం అనుసరణీయం

న్యూస్‌టుడే బృందం: క్రీస్తు మార్గం అనుసరణీయమని ఎమ్మెల్యే రామాంజనేయులు అన్నారు. ఏఈఎల్సీ (లూథరన్) చర్చిలో మంగళవారం రాత్రి ఏర్పాటైన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని కేకు కోశారు. విచారణ గురువు ప్రసాద్‌బాబు దైవ సందేశం వినిపించారు. ★ మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామ ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ చర్చి(ఏఈఎల్‌)లో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా మంగళగిరి మార్కెట్ యార్డు ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ పాల్గొన్నారు. ★ మేడికొండూరు తహసీల్దారు కార్యాలయం, స్థానిక రత్నం పాఠశాల, పేరేచర్ల ఇంటెల్ పాఠశాలల్లో వేడుకలు జరిగాయి. ★ దుగ్గిరాలలో సీఐ బ్రహ్మం, ఎస్సై వెంకటరవి, మంగళగిరి గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ మురళీకృష్ణ, ఎస్.ఐ చిరుమామిళ్ల వెంకట్‌లు క్రిస్మస్ కేకులు కోసి శుభాకాంక్షలు తెలిపారు. ★ వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంట గ్రేస్ మినిస్ట్రీస్ ఇండియా చర్చిలో జరిగిన సెమీ క్రిస్మస్‌లో ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు పాల్గొని మాట్లాడారు. ప్రభువు చూపిన సేవా మార్గంలో వెళుతున్న ఎన్ఆర్ఐ ఉప్పుటూరిరామ్ చౌదరి కృషిని అభినందించారు. ఉప్పుటూరి చినరాములు సేవా ట్రస్ట్ ఛైర్మన్ చినరాములు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన గుంటూరు జిల్లా, మంగళగిరి మండలము, యర్రబాలెం గ్రామ కాపురస్తుడు కరారి కోటేశ్వరరావు గారి కుమారుడు కరారి శివ నాగరాజు గారి వలన సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా, నా క్లయింట్ దగ్గర గుంటూరు జిల్లా, మంగళగిరి టౌన్ లోని బాప్టిస్ట్ పేట కాపురస్తుడు పేరిపోగు పిచ్చయ్య గారి కుమారుడు పేరిపోగు దాసుగారు ప్రాంశరీ నోటులు ప్రాసి అప్పుగా కొంత నగదు తీసుకొనియున్నారు. ఆ బాకీ హామీగా తనకు హక్కు గల దిగువ షెడ్యూలు ఆస్తి ఒరిజినల్ కాగితములు హామీగా ఉంచినారు. ప్రస్తుతము పేరిపోగు దాసుగారు ఆ బాకీ తీర్చలేదు. ఈ మధ్య కాలములో పేరిపోగు దాసు గారు నా క్లయింటు బాకీ తిరిగి చెల్లించకుండా షెడ్యూలు ఆస్తికి చెందిన జిరాక్స్ కాగితములతో దిగువ షెడ్యూలు ఆస్తిని అమ్ముటకు ప్రయత్నములు చేయుచున్నారని తెలియ వచ్చినది. అలా అమ్ముటకు పేరిపోగు దాసుగారికి హక్కులు లేవని, దిగువ షెడ్యూలు ఆస్తి గురించి ఎవరైనను ఎలాంటి లావా దేవిలు చేసినను అవి చెల్లవని నా క్లయింటు తరపున తెలియపరచుచున్నాను.

షెడ్యూలు: గుంటూరు జిల్లా, మంగళగిరి టౌన్లోని మంగళగిరి సర్వే నెంబర్ 209/1బి, డి. నెం. 209/1లో, 5వ వార్డు, డోర్ నెంబర్ 5-580 ను సమీపమున గల చ.గ. 202.57 లు లేక చ. మీ.170.15 ర్లు ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** పేరిపోగు అంకమ్మ గారి ఆస్తి హద్దు. **దక్షిణం:** పేరిపోగు రమణ గారి ఆస్తి హద్దు. **పడమర:** అ. 6 లు వెడల్పు గల అందరి జాయింటు నడవ స్థలము హద్దు. **ఉత్తరం:** పేరిపోగు యాకోబు గారి ఆస్తి హద్దు.
పై హద్దుల మధ్య చ. గ.202.57 లు లేక చ. మీ.170.15 ర్లు మాత్రమే

మంగళగిరి **తలశీల మధుసూదనరావు, న్యాయవాది,**
తేదీ:23.12.2025 మంగళగిరి- 9849957891

'స్ఫూర్తి' ఫౌండేషన్ సేవలు అభినందనీయం

మేడికొండూరు, న్యూస్‌టుడే: విద్యా రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని జేసీ అశుతోష్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హైదరాబాదుకు చెందిన స్ఫూర్తి ఫౌండేషన్ సమకూర్చిన సైకిళ్లు, సంచుల పంపిణీ ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రమ శిక్షణతో కూడిన విద్య ఎంతో అవసరమన్నారు. ఆ ఫౌండేషన్ సేవలు కొనియాడారు. డీఈవో సలీం బాషా మాట్లాడుతూ పాఠశాల దశ నుంచే విద్యలో రాణించాలన్నారు. స్ఫూర్తి ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీవ్యాల్, డైరెక్టర్ తేజస్విని మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆ సంస్థ ప్రతినిధి కడియాల శివప్రసాద్ మాట్లాడుతూ సుమారు రూ.4 లక్షలు విలువైన 60 సైకిళ్లు, 150 సంచులు, 135 జతల బూట్లు అందించామన్నారు.

సిరిపురంలో సైకిళ్లు పంపిణీ చేస్తున్న జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఈవో సలీం బాషా, శ్రీవ్యాల్ తదితరులు

సీసీ రోడ్డు నిధులు స్వాహా

రూ.1.44 లక్షల సొమ్ము పక్కదారి పట్టించిన వైకాపా నాయకులు

లేమల్లెపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: లేమల్లెపాడు గ్రామంలో మండల ప్రజా పరిషత్ పర్యవేక్షణలో 2018-19 ఆర్థిక సంవత్సరాలలో చేపట్టిన పనులకు సంబంధించిన రూ.1,44,023 లక్షలను కొందరు అక్రమార్కులు పక్కదారి పట్టించి స్వాహా చేశారు. గ్రామానికి చెందిన శ్రీనివాస ద్వాక్రా గ్రూపు ఆధ్వర్యంలో ఓసీ, బీసీ కాలనీల్లో విస్తరించిన అంతర్గత రహదారిని సుమారు 30 మీటర్ల మేర సిమెంట్ రోడ్డుగా అభివృద్ధి చేశారు. ఇందుకోసం అప్పటి ప్రభుత్వం రూ.1,44,023 లక్షలను మంజూరు చేసింది. పనులు పూర్తయిన నిధులు తీసుకునే సమయంలో ప్రభుత్వం మారి.. వైకాపా అధికారంలోకి వచ్చింది. లబ్ధిదారులకు బ్యాంకు చెక్కు విషయమై కొందరు వైకాపా నాయకులు శ్రీనివాస పొదుపు గ్రూపుపై విమర్శలు చేస్తున్నారు. ఐదుగురు మహిళలు గ్రామంలో ఉండటం లేదని ఆరోపిస్తూ ఒత్తిడి చేసి గ్రూపు రద్దు అయ్యేలా చేశారు. అప్పటికే సీసీ రోడ్డు నిమిత్తం మంజూరైన డబ్బును 2023 జనవరి 27న కొందరు వైకాపా అధికారులతో కుమ్మక్కై కాజేశారు. 2024లో కూటమి అధికారంలో వచ్చాక రోడ్డు నిర్మాణం చేసిన నిర్వాహకులు తమకు మంజూరైన నిధులు ఇప్పించాలని అధికారులను కలిశారు. అప్పటికే ఆ నిధులు మాయం అయ్యాయని తెలుసుకుని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

సొమ్ము ఎక్కడున్నా రాబడతాం

లేమల్లెపాడు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం నిధులపై బ్యాంకు లేఖ పెట్టాం. డబ్బులు చెల్లింపుల వివరాలు సేకరిస్తున్నాం. ఆ వివరాలు తెలిసిన తర్వాత పొదుపు గ్రూపునకు నిధులు అందిస్తాం. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. -రమేష్‌బాబు, ఎంపీడీవో

ఉత్తమ సేవలకు గుర్తింపు

మంగళగిరి గ్రామీణం, వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కరించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకున్న ఎస్.ఐ వెంకట్‌కు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని మంగళవారం అందుకున్నారు. లోక్ అదాలత్ కింద 90కి పైగా కేసులు పరిష్కారానికి కృషి చేయడంలో కీలక పాత్ర పోషించినందుకు ఇది అందించినట్లు ఆయన తెలిపారు. వట్టిచెరుకూరు సీఐ రామానాయక్, స్టేషన్ రైటర్ రాజారావులు కూడా ఎస్పీ నుంచి ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

ఎస్పీ వకుల్ జిందాల్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ , సీఐ రామానాయక్

సృజన చాటి.. బహుమతి పట్టి..

మేడికొండూరు, న్యూస్‌టుడే: పేరేచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ప్లస్) 8వ తరగతి విద్యార్థి కె.రామ్‌చరణ్ చిత్ర లేఖనం పోటీల్లో ప్రతిభ చూపాడు. 20వ తేదీ గుంటూరులో కెరీర్ ఫెస్ట్ పోటీల్లో జిల్లాలో మూడో స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా మంగళవారం అతడిని హెచ్‌ఎం రంగరాజు, డ్రాయింగ్ ఉపాధ్యాయుడు ఎస్‌వీ చలం అభినందించారు.

రామ్‌చరణ్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ప్రత్తిపాడు(కాకుమాను), న్యూస్‌టుడే: ప్రత్తిపాడులో బీవీఆర్ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని గుంజ జాహ్నవి ప్రియ రాష్ట్ర స్థాయి కెరియర్ ఫెస్ట్ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు షేక్ అలీషా మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన గుంటూరులో జరిగిన జిల్లా స్థాయి కెరీర్ ఫెస్ట్ పోటీల్లో విద్యార్థిని పాల్గొని మొదటి స్థానం సాధించారన్నారు. విద్యార్థినిని విద్యా కమిటీ ఛైర్మన్ అబ్దుల్ రూఫ్, ఉపాధ్యాయులు అభినందించారు.

పిల్లల గైర్హాజరుపై అసంతృప్తి

మేడికొండూరు: మేడికొండూరు జడ్పీ ఉన్నత, పేరేచర్ల లక్ష్మీనరసింహకాలనీ ఎంపీపీ పాఠశాలలను మంగళవారం డీఈవో సలీం బాషా ఆకస్మిక తనిఖీ చేశారు. మేడికొండూరులో పదో తరగతికి చెందిన మొత్తం 89 మంది ఉండగా.. 27 మంది హాజరు కాకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 100 రోజుల ప్రణాళిక నేపథ్యంలో హాజరు తగ్గకుండా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

పశు వైద్య శిబిరం

తుళ్లూరు: దొండపాడులో మంగళవారం పశు వైద్య శిబిరం నిర్వహించి 97 జీవాలకు గర్భకోశ, చూడి పరీక్షలు నిర్వహించారు. 46 దూడలకు నులిపురుగుల నివారణ మాత్రలు అందించారు. తాడికొండ ఏడీ రాయపరెడ్డి, వైద్యులు రేణకా దేవి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉత్సాహంగా హ్యాకథాన్

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: పుల్లడిగుంట మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో జేఎన్‌టీయూకే, ఐఎస్ఈఏ, ఎంఈఐటీవై ఏజెంటిక్ ఏఐ సహకారంతో సైబర్ సెక్యూరిటీపై ఐదు రోజుల బూట్ క్యాంప్, 24 గంటల హ్యాకథాన్ మంగళవారం విజయవంతంగా ముగిసింది. సైబర్ సెక్యూరిటీ, నెట్‌వర్క్ భద్రత, మాల్‌వేర్, ఏఐ ఆధారిత మోసాలు, స్వయం భద్రతలపై శిక్షకులు అవగాహన కల్పించారు. సామాజిక అంశాలపై విద్యార్థినులు ఆలోచనలు చేసి అనేక సమస్యలకు సాంకేతికతతో పరిష్కారాలను గుర్తించారు. ముఖ్యఅతిథులు ఇస్రో శాస్త్రవేత్త చందు సాంబశివరావు, టెక్సోరా సీఈవో కొల్లాఅశోక్, మలినేని ఇంజినీరింగ్ కళాశాలల ఛైర్మన్ మలినేని పెరుమాళ్లు విద్యార్థులకు దిశానిర్దేశం చేసి.. ప్రతిభ చూపిన వారికి బహుమతులు, ధ్రువపత్రాలు అందించారు. ప్రిన్సిపల్ జెట్టి అప్పారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న ఇస్రో శాస్త్రవేత్త చందు సాంబశివరావు తదితరులు

దుగ్గిరాల పీడీవోగా మురళీకృష్ణ

దుగ్గిరాల, న్యూస్‌టుడే: దుగ్గిరాల పంచాయతీ డెవలప్‌మెంట్ అధికారి(కార్యదర్శి)గా తెనాలి మురళీకృష్ణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నెల్లూరు జిల్లా అల్లూరులో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన వివేకానంద పదోన్నతిపై పల్నాడు జిల్లాకు వెళ్లారు.

గుర్తింపు కార్డుల అందజేత

రేవేంద్రపాడు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: పీఎంశ్రీ స్కూలుగా ఎంపికైన రేవేంద్రపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలబాలికలకు, టీచర్లకు ప్రభుత్వం తరపున పాఠశాల విద్యాశాఖ గుర్తింపు కార్డులు అందజేసింది. ప్రధానోపాధ్యాయుడు బీవీ కృష్ణారావు ఆధ్వర్యంలో వీటిని మంగళవారం పంపిణీ చేశారు. కార్డులో విద్యార్థి పేరు, తరగతి, ప్రవేశ సంఖ్య, అపార్ ఐడీ, రక్తగ్రూపు, తల్లిదండ్రుల ఫోన్ నెంబర్ వివరాలు ఉన్నాయి.

తడి, పొడి చెత్త సేకరణపై ఆరా

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: లాలుపురంలోని వర్మీ కంపోస్టు కేంద్రాన్ని మంగళవారం డివిజన్ అభివృద్ధి అధికారి పిచ్చిరెడ్డి పరిశీలించారు. గ్రామంలో తడి, పొడి చెత్త సేకరణ ఎలా జరుగుతుందో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. యూరియా కొరత లేకుండా చూడాలని ఆదేశించారు.

సకాలంలో సరకులు ఇవ్వండి

పెదనందిపాడు: చౌకధరల దుకాణాల డీలర్లు 65 ఏళ్ల పైబడిన లబ్ధిదారులకు ఇళ్లకు వెళ్లి సరకులు అందించాలని తహసీల్దార్ హేనాప్రియ ఆదేశించారు. ఇక్కడి కార్యాలయంలో మంగళవారం డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సమయపాలన పాటించాలని సూచించారు. పౌర సరఫరాల డీటీ శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబర్లి పొగాకు సాగు చేయొద్దు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: రైతులు నల్లబర్లి పొగాకు సాగు చేయవద్దని ఏవో సుబ్రహ్మణ్యం తెలిపారు. మంగళవారం రావిపాడు, గోగులమూడిలో జరిగిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీఏఏ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సాంకేతిక నైపుణ్యాలతోనే భవిష్యత్తు

మేడికొండూరు, న్యూస్‌టుడే: సాంకేతిక నైపుణ్యాలతోనే భవిష్యత్తు ఉంటుందని టెస్లా హౌస్ సీఈవో శ్రీనివాసరావు విద్యార్థులకు సూచించారు. ఎన్ఆర్ఐటీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని రోబోటిక్స్, కోడింగ్, సెన్సార్లు, యాక్టివేటర్ల పని తీరు, సాంకేతిక అంశాలను వివరించారు. ప్రిన్సిపల్, అకడమిక్ డైరెక్టర్ కోటా శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ శ్రీహరిరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా చదివితేనే విజయం

పెదనందిపాడు: పదో తరగతి విద్యార్థులకు అమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ జాస్తి అనిల్ రూ.50 వేలు విలువైన స్టడీ మెటీరియల్‌ను సమకూర్చారు. పెదనందిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ హేనాప్రియ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎంఈవో జాకబ్, ఉపతహసీల్దార్ కరిముల్లా, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైకాపా మండలాధ్యక్షుడిపై కేసు

తుళ్లూరు: వైకాపా తుళ్లూరు మండలం అధ్యక్షుడు మైనేని నాగమల్లేశ్వరరావుపై మంగళవారం తుళ్లూరు సి.ఐ-2 ఎం.శ్రీనివాసరావు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దొండపాడు గ్రామానికి చెందిన పి.రామారావు మద్యం తాగి ఓ వ్యక్తితో గొడవ పడుతుండగా.. నాగమల్లేశ్వరరావు ప్రశ్నించాడు. ఈ క్రమంలో రామారావు అతన్ని దూషించడంతో దాడి చేసి కొట్టాడు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.

జీతాలివ్వకపోతే ఎలా బతకాలి..?

నిరసన తెలుపుతున్న పారిశుద్ధ్య కార్మికులు

ఫిరంగిపురం న్యూస్‌టుడే: తమకు అయిదు నెలలుగా జీతాలు ఇవ్వకపోతే ఎలా బతకాలని నినదిస్తూ ఫిరంగిపురంలో పారిశుద్ధ్య కార్మికులు మంగళవారం నిరసనకు దిగారు. క్రిస్మస్ పండగ కూడా చేసుకోలేని స్థితిలో ఉన్నామని, పెండింగ్ జీతాలు ఇచ్చేవరకు విధులు నిర్వహించేది లేదని వారు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామంలోని ప్రధాన కూడళ్లు, వీధుల్లో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయింది. పంచాయితీ కార్మికుల సంఘం నాయకుడు రామారావు, సీఐటీయూ నాయకులు మస్తాన్ వలి, ఇబ్రహీం, రాజేశ్వరరావు, శ్రావణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మ ఆలయ ఛైర్మన్‌గా వీరయ్య చౌదరి

కొండపాటూరు(కాకుమాను), న్యూస్‌టుడే: కొండపాటూరు పోలేరమ్మ తల్లి ఆలయ ధర్మకర్తల మండలి ట్రస్టీ ఛైర్మన్‌గా పొన్నం వీరయ్య చౌదరి నియమితులైనట్లు ఈవో జక్కా శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. సభ్యులను నియమించారు. ఈ ట్రస్టు రెండేళ్ల పాటు కొనసాగుతుందని చెప్పారు. ఈ నెల 27న ప్రమాణ స్వీకారోత్సవం ఉంటుందని ఛైర్మన్ వీరయ్య చౌదరి తెలిపారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు రామాంజనేయులు, ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌లు కార్యక్రమానికి హాజరు అవుతారని ఆయన చెప్పారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ గుంటూరు జిల్లా, మంగళగిరి మునిసిపల్, బాపనయ్య నగర్ కాపురస్థుడు ప్రస్తుతం యు.ఎస్.ఏ కాపురస్థుడు వడలి సత్యశేష వెంకట రామశాస్త్రి పురఫ్ సత్య వడలి గారి సంజాయిషీ పొంది యావన్మందికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా గుంటూరు డి. మంగళగిరి సబ్.డి యిలాకా, నవులూరు గ్రామం తాలూకు మంగళగిరి మునిసిపల్ ఏరియాలో చేరిన ఆస్తిని నా క్లయింటు తల్లి దండ్రులైన వడలి గోపాల కృష్ణ శాస్త్రి, బాలా అన్నపూర్ణేశ్వరి గార్లు ది.31.05.1995వ తేదీన అన్నపురెడ్డి వెంకట్రామిరెడ్డి గారి భార్య మంగతాయారమ్మ వగైరాల వలన క్రయం పొంది శ్రీ మంగళగిరి సబ్-రిజిష్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, ద.నెం.2251/1995రుగా రిజిస్ట్రేషన్ చేయించుకొనియున్నారు మరియు విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం సబ్.రి॥ యిలాకా, యండాడ గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన యండాడ గ్రామం తాలూకు ఆస్థిని నా క్లయింటు తండ్రిగారైన వడలి గోపాల కృష్ణ శాస్త్రి గారు ది.02.02.1971 తేదీన కాకర్లపూడి లక్ష్మీదేవి గారి తరపున జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఏజెంటు అయిన కాకర్లపూడి సూర్య అప్పల నర్సింహ రాజు గారి వలన క్రయం పొంది శ్రీ విశాఖపట్నం సబ్-రిజిష్ట్రారు వారి ఆఫీసులో 1వపుస్తకం, ద.నెం.408/1971రుగా రిజిస్ట్రేషన్ చేయించుకొనియున్నారు, సదరు ఆస్థులను గూర్చి నా క్లయింటు తల్లిదండ్రులు ఏ విధమైన ఏర్పాటు చేయక సదరు వడలి గోపాల కృష్ణ శాస్త్రి గారు ది. 01-01-1999వ తేదీనన్నూ మరియు వడలి బాలా అన్నపూర్ణేశ్వరి గారు ది.23.05.2012వ తేదీనన్నూ యింటేస్టేట్‌గా స్వర్గస్థులైయున్నారు, వార్ల జీవితానంతరం వారసత్వ రీత్యా సదరు ఆస్థులు నా క్లయింటు అయిన వడలి సత్యశేష వెంకట రామశాస్త్రి పురఫ్ సత్య వడలి కున్నూ, వారి సోదరులైన వడలి మధుసూధనరావు, వడలి విద్యానాధ శాస్త్రి, వడలి సూర్యకిరణ్ గార్లకు జాయింటుగా సంక్రమించియున్నది, దరిమిలా సదరు వడలి మధుసూధనరావు ది.20.02.2025వ స్వర్గస్థులైనారు. వారు వివాహం చేసుకొనియుండలేదు కావున షెడ్యూలు ఆస్థులు వారసత్వ రీత్యా పూర్తి హక్కులతో నా క్లయింటు అయిన వడలి సత్యశేష వెంకట రామశాస్త్రి పురఫ్ సత్య వడలి కున్నూ, వారి సోదరులైన వడలి విద్యానాధ శాస్త్రి, వడలి సూర్యకిరణ్ గార్లకు జాయింటుగా సంక్రమించియున్నది, యిట్టిస్థితిలో నా క్లయింట్ సదరు ఆస్థికి సంబంధించిన డాక్యుమెంట్లను ది.11.12.2025వ తేదీన జిరాక్స్ తీయించుటకు మంగళగిరి బాపనయ్య నగర్ నుండి బైక్‌పై బయలుదేరి బస్టాండ్ సెంటర్ వద్ద గల జిరాక్స్ షాపుకు వచ్చి చూడగా సదరు డాక్యుమెంట్ నెం.2251/1995, ద.నెం.408/1971ర్లు గల దస్తావేజులు కనిపించలేదు. సదరు దస్తావేజులు ఎంత వెదికినా దొరకలేదని నా క్లయింట్ ఈ ప్రకటన జారీచేయించియున్నారు. ఈ దస్తావేజులు ఎవరికైనను దొరికిన యెడల ఈ క్రింది తెలియజేయు అడ్రసుకు పంపగోరుచున్నాము. సదరు దస్తావేజు ద్వారా ఎటువంటి లావాదేవీలు జరిపిన గాని అవి అన్నియు నా క్లయింట్ మరియు వారి సోదరులు బైండు చేయజాలరని యిందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు: 1వ అయిటమ్: గుంటూరు జిల్లా॥ మంగళగిరి సబ్॥డీ యిలాకా, మంగళగిరి మునిసిపల్ ఏరియాలో చేరిన నవులూరు గ్రామం తాలూకు డి.నెం. 120రు య.8-76సెంట్లు మింజుమలె మంగళగిరి మునిసిపల్, 1వవార్డు, డోర్. నెం.1-707రు గల యిల్లు స్థలమునకు హద్దులు: తూర్పు:- కొత్తపల్లి గోపిచంద్ గారి ప్రహరీగోడ హద్దు అ.67-3లు దక్షిణం:- కర్పూరపు రామకృష్ణ గారి స్థలం వైపు ఈ ఆస్థి స్వంత ప్రహరీగోడ హద్దు అ. 56-0లు, పడమర:- అన్నపరెడ్డి సత్యనారాయణరెడ్డి, ప్రభాకరరెడ్డి గార్ల స్థలం హద్దు అ.66-0లు ఉత్తరం:- అ. 16లు వెడల్పు గల బజారు హద్దు అ. 56-0లు, ఈ హద్దుల మధ్య చ.గ.414.5లు లేక చ.మీ.346.57ర్లు స్థలమున్నూ సదరు స్థలములో నిర్మించియున్న ఆర్.సి.సి డాబాయిల్లు వగైరాలతో సహా.

2వ అయిటమ్:- విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం సబ్.రి॥ యిలాకా, యండాడ గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన యండాడ గ్రామం తాలూకు సర్వే. నెం. 48/4రు య.3-05సెంట్లు భూమిని ప్లాట్లుగా విభజించిన దరిమిలా ప్లాటు. నెం. 62రు బాపతు చ.గ.300లు స్థలమున్నూ ప్లాటు.నెం.67రు బాపతు చ.గ.351లు స్థలమున్నూ వెరశి 2 ప్లాట్లు బాపతు చ.గ.651లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు: తూర్పు:- ప్లాట్.నెం.68రు హద్దు దక్షిణం:- ప్లాటు.నెం.63, 64ర్లు హద్దు పడమర:- అ.20లు వెడల్పు గల రోడ్డు హద్దు, ఉత్తరం:- అ.30లు వెడల్పు గల రోడ్డు హద్దు, ఈ హద్దుల మధ్య చ.గ.651లు లేక చ.మీ.544.322ర్లు ఖాళీ నివేశన స్థలం మాత్రం.

ఇట్లు, **V.N.D.V.గంగాధర బాబు,** M.C.A, LLB, అడ్వొకేట్
షాప్.నెం.3, M.M.R. కాంప్లెక్స్, Opp.బస్టాండ్, మంగళగిరి, గుంటూరు జిల్లా.

(c) eenadu

గుంటూరు తూర్పు

గుత్తేదారుల భయంతోనే.. జగన్ సంతకాల సేకరణ డ్రామా

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: మెడికల్ కళాశాలల నిర్మాణంలో గుత్తేదార్లు నిలబడ్డారనే భయంతో జగన్ సంతకాల సేకరణ డ్రామాకు తెర తీశారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ విమర్శించారు. క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు రూ.87 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల్ని ఆయన పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మెడికల్ కళాశాలల నిర్మాణం పీపీపీ విధానంలో పూర్తయ్యాక అవి ప్రభుత్వ ఆధ్వర్యంలోకే వస్తాయన్నారు. మూడేళ్లలో 19 కళాశాలల్ని పూర్తి చేస్తామని వెల్లడించారు. ఇప్పటివరకు రూ.7.80 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల్ని అందజేసామని వివరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM
94406 38515, 80085 73097

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: వాసవీనగర్ ప్రధాన రోడ్డు చెత్త కుప్పలతో అపరిశుభ్రంగా మారిందని స్థానికులు 'ఈనాడు' 'మేమున్నాం.. మీకుతోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లగా సిబ్బందితో చెత్తకుప్పలు తీయించి డంపింగ్ యార్డుకు తరలించారు.

★ గుంటూరువారి తోట 1వలైన్ కాల్వల్లో పూడిక చేరి మురుగుపారటం లేదని స్థానికులు మస్తాన్ 'మేమున్నాం.. మీకుతోడుగా'కు ఫిర్యాదు చేశారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లగా కాల్వల్లో పూడికలు తీయించారు.

జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు

సీపీఐ బైక్ ర్యాలీ ప్రారంభం

నెహ్రూనగర్(గుంటూరు), న్యూస్‌టుడే: సీపీఐ శత వార్షికోత్సవాల సందర్భంగా డిసెంబరు 23, 24, 26 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా 100 ద్విచక్ర వాహనాలతో బైక్ ర్యాలీలు నిర్వహించనున్నట్లు సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం గుంటూరు లాడ్జి కూడలిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ పొన్నెకల్లు, తుళ్లూరు, ఉండవల్లి, తాడేపల్లి మీదుగా మంగళగిరి చేరుకుంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా, నగర కార్యదర్శులు కోట మాల్యాద్రి, ఆకిటి అరుణ్‌కుమార్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

జీఎంసీ నిర్లక్ష్యం.. సౌరకాంతులు దూరం

న్యూస్‌టుడే, నగరపాలకసంస్థ(గుంటూరు)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంప్రదాయేతర ఇంధన వనరులైన సౌర, పవన, జలశక్తి, బయోడీజిల్ వంటి వాటి వినియోగంపై దృష్టి పెట్టాలని ఆదేశాలు ఇస్తున్నా అమలు మాత్రం ఆశించిన స్థాయిలో ఉండటం లేదు. సౌర విద్యుత్తు వినియోగంపై గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలోనే విస్తృత చర్యలు చేపట్టారు. నెడ్ క్యాప్ ఆధ్వర్యంలో నగర పాలక సంస్థ కార్యాలయంతోపాటు జీఎంసీ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో సౌరశక్తి వినియోగం పెంచి విద్యుత్తు బిల్లులు తగ్గించుకునేందుకు చర్యలు చేపట్టారు. సౌరఫలకాలు ఏర్పాటుతోపాటు బ్యాటరీలు కూడా అమర్చి వినియోగంలోకి తెచ్చారు. ఆ తర్వాత వచ్చిన పాలకులు, అధికారులు సౌర విద్యుత్తుపై దృష్టి సారించకపోవడంతో రూ.కోట్లు వెచ్చించి చేపట్టిన ప్రాజెక్టు అటకెక్కింది. జీఎంసీ కార్యాలయంలో రూ.80 లక్షలకుపైగా వ్యయం చేసి సౌర విద్యుత్తు వ్యవస్థ ఏర్పాటు చేశారు. నిర్వహణలో నిర్లక్ష్యం వ్యవహరించడంతో ఇప్పుడు ఆ సౌరఫలకాలు పనికి రాకుండా పోతున్నాయి.

ఇంజినీరింగ్ విభాగంపై సౌర ఫలకాలు

దృష్టి సారిస్తే రూ.లక్షల్లో ఆదా.. సౌరశక్తి ఫలకాలు, బ్యాటరీలను వినియోగంలోకి తెస్తే రూ.లక్షల్లో విద్యుత్తు వ్యయం ఆదా అవుతుంది. ప్రస్తుతం జీఎంసీ కార్యాలయం, పాఠశాలలకు నెలకు రూ.2 లక్షల వరకు విద్యుత్తు బిల్లు వస్తోంది. ఈభారం పూర్తిగా తగ్గించుకునేందుకు సౌర విద్యుత్తు వినియోగంలోకి తీసుకురావల్సిన అవసరం ఉంది. జీఎంసీ ఇంజినీరింగ్ సెక్షన్‌లో విద్యుత్తు విభాగం పర్యవేక్షణ ఈఈ, డీఈ, ఏఈ స్థాయి అధికారులు ఉన్నా కూడా ఈ వ్యవస్థ వినియోగంపై దృష్టి పెడుతున్న దాఖలాల్లేవు. ఇప్పటికైనా కమిషనర్, ఉన్నతాధికారులు కల్పించుకుని జీఎంసీ, ప్రభుత్వ పాఠశాలల్లో సౌర శక్తిని సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాల్సి ఉంది.

ధర వరలు

ఎన్టీఆర్ రైతుబజారు ధరలు నిన్నటివి.. (కిలో రూ.ల్లో) టమాట 47, వంగ 19, బెండ 34, పచ్చిమిర్చి 37, కాకర 30, క్యారట్ 29, క్యాబేజీ 24, బీర 32, దొండ 39, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 30, గోరు చిక్కుడు 48, దోస 36, పొట్ల 38, చామదుంప 24, గోంగూర 10, తోటకూర 10, చుక్కకూర 10, మెంతికూర రూ.5, కొత్తిమీర 20, బీట్‌రూట్ 26, కీర 35, క్యాప్సికం 55, అల్లం 80, ఫ్రెంచి బీన్స్ 79, సొర 15, అరటి 8 - న్యూస్‌టుడే, పట్నంబజారు

ఓహెచ్, ఎల్‌హెచ్‌లను ప్రకటించాలి

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: క్రిస్మస్ సందర్భంగా ముందు, వెనుక రోజులలో ఉన్న ఈవ్, బాక్సింగ్ డేలకు ఆప్షనల్ హాలిడే, లోకల్ హాలిడేగా ఇచ్చేలా ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ వేదిక(ఫ్యాప్టో) నాయకులు కోరారు. మంగళవారం ఫ్యాప్టో ఆధ్వర్యంలో నాయకులు పాఠశాల విద్య ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి, డీఈవో సలీం బాషాలకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎం.శ్యాంబాబు, జిల్లా కార్యనిర్వహణ సభ్యులు షేక్ బాజీ, నాయకులు కోటిరెడ్డి, ప్రసాద్, జిలానీబాషా, బాలాజీ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్(గుంటూరు): 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని 104 ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు 104 ఉద్యోగులు మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు.

గంజాయి విక్రయాలపై గట్టి నిఘా

గంజాయి విక్రయాలు అరికట్టేలా గట్టి నిఘా ఏర్పాటుచేస్తామని డీఎస్పీ అబ్దుల్ అజీజ్ తెలిపారు. గంజాయి రవాణా, విక్రయాలు పెరిగిపోతున్న నేపథ్యంలో ఎటువంటి నివారణ చర్యలు చేపడుతున్నారో ఆయన 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో వివరించారు.

ముఖాముఖి

? గంజాయి రవాణా పెరిగిపోతోంది. ఎలా కట్టడి చేస్తారు?

డీఎస్పీ: రవాణా చేసేవారిని గుర్తించేందుకు సబ్ డివిజన్ స్థాయిలో పాతగుంటూరు, కొత్తపేట, లాలాపేట పోలీసుస్టేషన్ల పరిధిలోని ఐదుగురు కానిస్టేబుళ్లతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేశాం. వీరు మఫ్టీలో విధులు నిర్వర్తిస్తూ గంజాయి తరలించే వారిని గుర్తిస్తారు. గతంలో గంజాయి తరలిస్తూ పట్టుబడిన పాత నేరస్థుల కదలికలపై నిఘా ముమ్మరం చేశాం.

? కఠిన చర్యలు తీసుకోనందునే పాత నేరస్తులు తిరిగి నేరాలకు పాల్పడుతున్నారని అపవాదు ఉంది?

డీఎస్పీ: గంజాయి తరలించే వారిపై రౌడీషీట్ తెరుస్తాం. ఠాణాల్లో వారు పోలీసుల కనుసన్నల్లోనే ఉంటారు. ఎటువంటి అనుమానం వచ్చినా వారిని వెంటనే అదుపులోకి తీసుకుంటాం.

? గంజాయి ఊబిలోకి ఎక్కువ మంది విద్యార్థులే ఉంటున్నారు. వారిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారు?

డీఎస్పీ: తల్లిదండ్రులు పిల్లల్ని మత్తు పదార్థాల జోలికి పోకుండా జాగ్రత్తలు పాటించాలి. విద్యార్థులతోపాటు, తల్లిదండ్రులను కూడా పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తున్నాం. ఒక్కసారి గంజాయి కేసులో విద్యార్థులు అరెస్టు అయితే ప్రభుత్వ ఉద్యోగాలు రావు. మారు రాకపోతే జైలు గదులు చూడాల్సిందే. - న్యూస్‌టుడే, పట్నంబజారు

రైల్వేస్టేషన్‌లో పడక మంచాలు!

పట్నంబజారు, న్యూస్‌టుడే: ప్రయాణికులకు మెరుగైన సేవల్ని అందించేందుకు రైల్వేశాఖ కృషి చేస్తోందని డీఆర్‌ఎం సుదేష్ఠసేన్ అన్నారు. నాన్-ఫేర్ రెవెన్యూ పాలసీలో భాగంగా గుంటూరు రైల్వే స్టేషన్‌లో మంగళవారం పడక మంచాల(స్లీపింగ్ పాడ్స్) సౌకర్యాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్లాట్‌ఫాం 1, గేట్ నెంబరు 3 వద్ద 52 సింగిల్, 12 డబుల్ బెడ్లు ఉన్నాయన్నారు. ఉచిత వైఫై సౌకర్యం, వేడి నీటి సరఫరా, స్నాక్స్ బార్, ట్రావెల్ డెస్క్, లాకర్ సౌకర్యం ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. సింగిల్ బెడ్ ధర మొదటి 3గంటల వరకు రూ.150, ఆపై 24 గంటల వరకు రూ.300, డబుల్ బెడ్ ధర మొదటి మూడుగంటలకు రూ.250, ఆపై 24 గంటల వరకు రూ.500 ఛార్జీ ఉంటుందన్నారు.

మంచాలను పరిశీలిస్తున్న రైల్వే డీఆర్‌ఎం సుదేష్ఠసేన్

అస్తవ్యస్త పనులతో అవస్థలు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కాకాని రోడ్డు సమీపంలోని నవభారత్‌నగర్ నుంచి రామచంద్రనగర్ వెళ్లే దారిలో కల్వర్టు నిర్మాణం మధ్యలో ఆగిపోవడంతో స్థానికులు అవస్థలుపడుతున్నారు. అర్ధరోడ్డు వద్ద ఎత్తుగా కాలువలు నిలిచి కల్వర్టు నిర్మించకుండా వదిలేశారు. ఎత్తుగా ఉన్న కాలువపై చెక్కబల్ల ఏర్పాటు చేసుకుని వెళుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఆ చెక్కబల్లపై అదుపు తప్పి పడిపోతున్నాం అంటూ ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా కల్వర్టు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

కాలువపై చెక్క బల్ల ఏర్పాటు చేసుకున్న స్థానికులు

విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: కొత్తపేటలోని నారాయణ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన వ్యవహారాలు, జనరల్ నాలెడ్జ్, క్రీడలపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పి. హాసిని (9వ తరగతి) ప్రథమ, ఎస్‌కె. సోహెబ్ (9వ తరగతి) ద్వితీయ, పి. లక్ష్మి (7వ తరగతి) తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల అకడమిక్ డీన్ శ్రీలత బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

విజేతలైన విద్యార్థులతో పాఠశాల డీన్ శ్రీలత

తగ్గిన తనిఖీలు.. పెరుగుతున్న మోసాలు

న్యూస్‌టుడే, పట్నం బజారు

తప్పుడు తూకాల్ని కట్టడి చేయటంలో తూనికలు, కొలతలు శాఖ అధికారులు మెతకవైఖరి ప్రదర్శిస్తున్నారు. ఇదే అదనుగా కొందరు వ్యాపారులు తప్పుడు తూకాలతో వినియోగదారుల్ని మోసగిస్తున్నారు. కేజీలు, మిరియాలు తూకాల్లో వ్యాపారులు తమ హస్తలాఘవాన్ని ప్రదర్శిస్తూ వినియోగదారుల జేబులు కొల్లగొడుతున్నారు. కొందరు స్వీట్ల తయారీదార్లు ప్యాకింగ్‌తో కలిసి తూకం వేస్తుండటంతో వినియోగదారులు 50 నుంచి 100 గ్రాముల వరకు మోసపోతున్నారు. తూనికలు, కొలతల శాఖ నిబంధనల ప్రకారం ప్యాకెట్లతో కలిపి వీటిని తూకం వేయరాదు. కొందరు బేకరీల వ్యాపారులు తాము వినియోగించే ఎలక్ట్రానిక్స్ కాటాల్ని తూ.కొ.శాఖ అధికారులతో తనిఖీ చేయించుకోకుండా తూకం వేస్తున్నారు. గత నెలలో తూనికలు, కొలతలశాఖ అధికారులు నగరంలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి కాటాలపై ముద్రలు వేయించుకోని వారిపై 39 కేసులు నమోదు చేశారంటే, మోసాలు ఏ విధంగా జరుగుతున్నాయో అర్థమవుతుంది. పండగల సీజన్‌ను ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు మోసపూరిత కాటాలతో అక్రమాలకు పాల్పడుతున్నారు. మరికొందరు వ్యాపారులు అరిగిపోయిన కాటా రాళ్లతో తూకం వేస్తూ కిలోకు 200 నుంచి 300 గ్రాముల వరకు లబ్ధిపొందుతున్నారు. కాటారాళ్లపై వినియోగదారుల్లో సరైన అవగాహన లేక పోవటం కొందరి వ్యాపారులకు వరంగా మారింది. గతంలో తూనికలు, కొలతలశాఖ అధికారులు మార్కెట్లు, సూపర్‌బజార్లు, రైతుబజార్ల ఎదుట ధర్మకాటాలు ఏర్పాటు చేసి మోసపూరిత కాటాలపై వినియోగదారులకు అవగాహన కల్పించేవారు. ఇటీవల కాలంలో అధికారులు మార్కెట్ల వద్ద అవగాహన సదస్సులు నిర్వహించటం లేదు. ప్రస్తుతం క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా పెద్ద పెద్ద సూపర్‌బజార్లు, స్వీట్స్ షాపులు, బేకరీల్లో స్వీట్స్, కేక్‌ల విక్రయాలు ఊపందుకోనున్నాయి. అధికారులు మొక్కుబడిగా తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకోకుండా మోసాలను కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గుంతల రహదారి.. మరమ్మతులేవి మరి?

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఎత్తురోడ్డు ఆంజనేయస్వామిగుడి సెంటర్‌లోని రహదారి గుంతలమయంగా మారి నెలలు గడుస్తున్నా అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టలేదు. నరసరావుపేట, చిలకలూరిపేట, ఏటుకూరు తదితర ప్రాంతాల నుంచి నగరంలోకి వచ్చే వారంతా ఇటువైపు నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. గుంతల రోడ్డు కారణంగా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం మరమ్మతు చేయకపోవటం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మరమ్మతులు చేపట్టాలని నగరవాసులు కోరుతున్నారు.

27న చలో లోక్‌భవన్

నెహ్రూనగర్, న్యూస్‌టుడే : జాతిపిత మహాత్మా గాంధీ పేరు తొలగించి కొత్తగా తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు డిమాండ్ చేశారు. మంగళవారం బ్రాడీపేటలోని కార్యాలయంలో వ్యవసాయ కార్మిక, రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 27 చలో లోక్‌భవన్, విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

అపార్ట్‌మెంటు పైనుంచి పడి యువకుడి మృతి

పట్నంబజారు, న్యూస్‌టుడే: తాగిన మైకంలో యువకుడు ఐదంతస్తుల అపార్ట్‌మెంట్ పైనుంచి పడి మృతిచెందిన ఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. పాతగుంటూరు పోలీసుల కథనం ప్రకారం.. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన లవకుశ(27) కొద్ది రోజులుగా గుంటూరులో నివాసం ఉంటూ సెంట్రింగ్ పని చేస్తున్నాడు. మంగళవారం సాయంత్రం మద్యం మత్తులో పొన్నూరు రోడ్డులోని పంచవటి అపార్ట్‌మెంటు వద్దకు వచ్చాడు. లోనికి వెళ్లేందుకు వాచ్‌మెన్ నిరాకరించాడు. తాను కొద్దిరోజుల కిందట ఇందులో పని చేశానని చెప్పి అపార్ట్‌మెంటు పైకి ఎక్కాక మద్యం మత్తులో కిందకు పడి మృతి చెందాడు.

తాగునీటి సరఫరాలో లోపాలు ఉండొద్దు

నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగరంలో డివిజన్‌ల వారీగా తాగునీటి సరఫరాలో లోపాలు తలెత్తకుండా దృష్టి సారించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన కృష్ణబాబు కాలనీ, కేవీపీ కాలనీ, కోదండ రామయ్యనగర్, పట్టాభిపురం ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. పైపులైను మరమ్మతులు, నూతన పైపులైన్లు వేయాలంటే వెంటనే ప్రతిపాదనలు పెట్టాలని సూచించారు. నీటి నమూనాలు సేకరించి క్లోరిన్ పరీక్షలు చేయాలన్నారు. ఆయన వెంట డీసీపీ సూరజ్‌కుమార్, బయాలజిస్ట్ రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ శ్రీనివాసులు

క్రీస్తు మార్గం అనుసరణీయం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : ఏసు క్రీస్తు తెలిపిన ప్రేమ, శాంతి సమాధానం ప్రజలందరికీ కలగాలని విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జోసఫ్ పీఎస్ అన్నారు. మంగళవారం నగరంలోని ఏఈఎల్‌సీ ప్రధాన కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ కేక్ కోశారు. కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి జేసురత్నకుమార్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మాంటిస్సోరి స్కూల్‌లో.. నగరపాలక సంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: స్థానిక శ్యామలానగర్ మాంటిస్సోరి స్కూల్‌లో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ఏసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మోజస్ హాజరై క్రీస్తు సందేశం అందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కేవీ సెబాస్టియన్ కరస్పాండెంట్ మంజు సెబాస్టియన్ పాల్గొన్నారు.

హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జోసఫ్ పీఎస్‌కు కేక్ తినిపిస్తున్న విశ్రాంత న్యాయమూర్తి జేసురత్నకుమార్, సంఘ సభ్యులు

బ్యానర్ తొలగింపుపై వివాదం..

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: స్థానిక కోబాల్డ్‌పేట ప్రధాన రోడ్డులో ఇటీవల జగన్ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన బ్యానర్‌ను తొలగించేందుకు పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది మంగళవారం వెళ్లగా స్థానిక మహిళలు కొందరు అడ్డుకున్నారు. తాము సొంత డబ్బులతో ఇక్కడ బ్యానర్ పెట్టుకున్నామని, తొలగించేందుకు వీలులేదని సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. సిబ్బంది స్థానిక వార్డు సచివాలయం కార్యదర్శులకు విషయం తెలపడంతో వారు అక్కడకు వచ్చారు. మహిళలు బ్యానర్ తీసేందుకు వీలులేదని పట్టువీడక పోవడంతో చేసేదిలేక వెళ్లి పోయారు.

ప్రతిభకు గుర్తింపు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలో పలు కీలక కేసులు ఛేదించడంలో ప్రతిభ కనబరిచి నిందితులను పట్టుకున్న పోలీసు అధికారులకు మంగళవారం ఎస్పీ వకుల్ జిందాల్ తన కార్యాలయంలో ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు.

ఎస్పీ వకుల్ జిందాల్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం స్వీకరిస్తున్న సీఐలు గంగా వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, నారాయణస్వామి, ఆరోగ్యరాజు, వంశీధర్, బత్తుల శ్రీనివాసరావు, రామానాయక్, ధర్మేంద్ర, మీరావలి, ఎస్సై చిరుమామిళ్ల వెంకట్

మాదకద్రవ్య రహిత సమాజం నిర్మిద్దాం

నెహ్రూనగర్(గుంటూరు), న్యూస్‌టుడే: యువతను పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్య మాదకద్రవ్యాల వ్యసనమని ఈగల్ విభాగ ఐజీ ఆకే రవికృష్ణ అన్నారు. యువశక్తి సమృద్ధిగా ఉన్న మన దేశాన్ని దెబ్బతీయాలనే ఉద్దేశంతో శత్రుదేశాలు నార్కోటిక్ టెర్రరిజాన్ని ప్రోత్సహిస్తున్నాయన్నారు. మంగళవారం గుంటూరు నగరంలో 'డ్రగ్స్ వద్దు బ్రో' పేరిట భారీ ప్రదర్శన నిర్వహించారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ గాంధీ పార్కు నుంచి జిన్నాటవర్ మీదుగా ఎన్టీఆర్ కూడలి వరకు సాగింది. గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి మాట్లాడుతూ మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మాణానికి పోలీసు, ప్రజా ప్రతినిధులతోపాటు ప్రజల సమష్టి భాగస్వామ్యం అవసరమన్నారు. ఎస్పీ వకుల్ జిందాల్ , తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి వర్ల రామయ్య, తూర్పు ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు. కార్యక్రమంలో మేయర్ కోవెలమూడి నాని, ఏపీఐసీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, భాజపా జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ రాజా మాస్టర్, డిప్యూటీ మేయర్ సజీల, ఏఎస్పీలు, డీఎస్పీలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

గంజాయి విక్రేతల అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ అరవింద్, సీఐ సత్యనారాయణ, ఎస్సై ప్రసన్నకుమార్

గుంటూరు నేరవార్తలు: గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని నగరంపాలెం పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం పోలీసుస్టేషన్‌లో నిందితుల వివరాలను డీఎస్పీ అరవింద్ తెలిపారు. బిహార్ రాష్ట్రానికి చెందిన చంద్రావలి యాదవ్, దేవానంద్ ముకీయ జీవనోపాధికి గుంటూరు వచ్చి కేవీపీ కాలనీలో నివాసం ఉంటున్నారు. మిర్చి యార్డులో కూలీ పనులు చేస్తున్నారు. వీరికి గుంటూరు కేవీపీ కాలనీకి చెందిన వల్లెపు హరికృష్ణ పరిచయమయ్యాడు. ముగ్గురు సులువుగా డబ్బులు సంపాదించేందుకు గంజాయి విక్రయిస్తున్నారనే సమాచారంతో నగరంపాలెం సీఐ సత్యనారాయణ, ఎస్సై ప్రసన్నకుమార్ సిబ్బందితో లాల్‌పురం డొంకలో తనిఖీలు నిర్వహించారు. నిందితుల వద్ద 1200 గ్రాముల గంజాయి జప్తు చేశారు. చంద్రావలి యాదవ్ బిహార్ నుంచి గంజాయిని తీసుకురాగా ముగ్గురూ కలిసి విక్రయిస్తున్నారన్నారు.

రౌడీషీటర్ల కదలికలపై నిఘా పెట్టండి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదాలు, మాదకద్రవ్యాల నివారణకు ప్రత్యేక దృష్టిపెట్టాలని గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. మంగళవారం పోలీసు కార్యాలయంలో జిల్లా స్థాయి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఐజీ మాట్లాడుతూ ప్రతి పోలీసు స్టేషన్‌లో కనీసం పది మంది రౌడీషీటర్ల కదలికలపై నిఘా పెట్టాలన్నారు. మాదకద్రవ్యాల కేసులో వారిపై తప్పకుండా సస్పెక్టు షీట్ నమోదు చేయాలని ఆదేశించారు. ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి పోలీసు అధికారి తగిన ప్రణాళికలు రూపొందిచాలన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాల్లో వేగనియంత్రికలు, జీబ్రా గీతలు, మొబైల్ స్టాప్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రాత్రి పూట అనుమానాస్పదంగా తిరిగేవారిని అదుపులోకి తీసుకొని సాంకేతిక పరికరాలతో పరిశీలించాలన్నారు. వారి వేలిముద్రలతోపాటు వివరాలన్నీ పోలీస్ డేటాబేస్‌లో నమోదు చేయాలన్నారు. ప్రతి స్టేషన్‌పరిధిలో డ్రోన్ గస్తీ నిర్వహించి నిర్మానుష్య ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలు నిరోధించాలని సూచించారు. సాంకేతిక పరికరాలను వినియోగించి పరారీలో ఉన్న నేరస్థులు, తప్పిపోయిన వారి ఆచూకీ కనిపెట్టాలని ఆదేశించారు. సమావేశంలో ఏఎస్పీలు రమణమూర్తి, హనుమంతు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ వకుల్ జిందాల్

కేంద్రం నిధులను వినియోగించుకోవాలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రాయోజిక పథకాల కోసం జిల్లాకు మంజూరు చేసిన నిధులను నూరుశాతం వినియోగించుకోవాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం కేంద్ర ప్రాయోజిత పథకాలకు మంజురైన నిధుల వినియోగంపై అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ మౌలిక వసతులు, జీవనోపాధి, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం, పోషణ, మహిళలు, బాలల అభివృద్ధి తదితర కార్యక్రమాలకు కేంద్రం మంజూరు చేసిన నిధులు, వాటి ద్వారా నిర్వహిస్తున్న పనులపై అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. సమావేశంలో సమగ్ర శిక్ష ఏపీసీ పద్మావతి, డీఈవో సలీం బాష, ఐసీడీఎస్ పీడీ ప్రసూన, ఉద్యాన శాఖాధికారి రవీంద్ర, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌ఓలకు ఓటరు జాబితాలు అందజేస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

బీఎల్వోలకు ఓటర్ల జాబితాలు అందజేత

కలెక్టరేట్(గుంటూరు): రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వుల మేరకు జిల్లాలోని బీఎల్వోలకు కలర్ ఫొటోలతో ఉన్న ఓటర్ల జాబితాలను కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా మంగళవారం అందించారు. కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి, ఉప కలెక్టర్ గంగరాజు, కలెక్టరేట్ కోఆర్డినేషన్ విభాగం పర్యవేక్షకులు మల్లీశ్వరి పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంపై ప్రభుత్వాల చిన్నచూపు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగంపై చిన్నచూపు చూస్తూ అంబానీ, ఆదానీల వంటి బడా కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చుతున్నాయని మాజీ ఎంపీ, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. గుంటూరు జనచైతన్య వేదిక కార్యాలయంలో మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్ జయంతి సందర్భంగా 'రైతాంగ సమస్యలు- పరిష్కారాల'పై మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానిగా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా చరణ్‌సింగ్ జమిందారీ విధానం రద్దు, కౌలుదారుల రక్షణ చట్టం వంటి భూసంస్కరణలు చేపట్టారని గుర్తు చేశారు. నేటి పాలకులు లక్షలాది ఎకరాల పంటభూములను బడా కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నారన్నారు. పంటలకు సరైన గిట్టుబాటు ధర లభించక రైతులు ఏటా రూ.3 లక్షల కోట్లు నష్టపోతున్నారన్నారు.

రైతుల అభ్యున్నతికి చరణ్‌సింగ్ విశేష కృషి

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: దేశంలో రైతుల అభ్యున్నతికి మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్ విశేష కృషి చేశారని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి అన్నారు. మంగళవారం చరణ్‌సింగ్ జయంతి పురస్కరించుకుని జాతీయ రైతు దినోత్సవాన్ని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫాం ఆడిటోరియంలో నిర్వహించారు. చరణ్‌సింగ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. శారద జయలక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రతికూల పరిస్థితుల్లోనూ రైతుల సంక్షేమానికి విధాన నిర్ణయాలు తీసుకుని ఆదుకున్నారన్నారు. అభ్యుదయ రైతులు యున్నం లక్ష్మయ్య, గద్దె హనుమంతరావు, మన్నవ వెంకటేశ్వర్లు, కిలారి రామారావు, గుంటపల్లి వరప్రసాద్, తాడిబోయిన చంద్రశేఖర్‌లను వీసీ శారద జయలక్ష్మీదేవి సన్మానించారు.

చరణ్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆంగ్రూ వీసీ శారద జయలక్ష్మీదేవి

చదువు.. నాయకత్వ లక్షణాల పెంపే వీవీఐటీయూ ప్రత్యేకత

పెదకాకాని, న్యూస్‌టుడే: క్రమశిక్షణతో కూడిన చదువు, నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాలు అందించడంలో వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నోలాజికల్ యూనివర్సిటీ(వీవీఐటీయూ)కి ప్రత్యేక గుర్తింపు ఉందని ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. నంబూరులోని వీవీఐటీయూలో మంగళవారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థి దశలోని జ్ఞాపకాలను వారు ప్రస్తుత విద్యార్థులతో పంచుకుని ఉద్యోగ కల్పనకు కావాల్సిన అంశాలు తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, పతకాలు అందించారు. మెరుగైన ఉత్తీర్ణత శాతం సాధించిన సీఎస్ఎమ్ (కంప్యూటర్ సైన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగం అకడమిక్ టాపర్‌గా రోలింగ్ షీల్డ్‌ను దక్కించుకుంది. ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ. 'సంపూర్ణ క్రమశిక్షణ-సంపూర్ణ విద్య' నినాదంతో వీవీఐటీయూ విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. పిల్లలు అన్ని రంగాల్లో రాణించి విజేతలుగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు వారంతట వారే యువజన, వార్షికోత్సవ వేడుకలు నిర్వహించి ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకున్నట్లు తెలిపారు. విభిన్న వస్త్రధారణతో విద్యార్థులు ప్రదర్శించిన 'సంప్రదాయ నడక' ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు ప్రదర్శించిన బృంద నృత్యాలు, గీతాలాపన, సంగీత కచేరి అలరించింది. వీవీఐటీయూ ప్రో ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్, వైస్ ఛాన్సలర్ ప్రొ కొడాలి రాంబాబు, రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, డీన్ ఆఫ్ అకడమిక్ డాక్టర్ కె.గిరిబాబు, డీన్ ఆఫ్ అడ్మిన్ డాక్టర్ ఎన్.కుమారస్వామి, అధ్యాపకులు పాల్గొన్నారు.

(c) eenadu

గుంటూరు పశ్చిమ

వామనావతారంలో స్వామివారికి కల్యాణం

స్థానిక గోరంట్ల అన్నపూర్ణనగర్‌లోని పద్మావతీ అండాళ్ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో దశావతార కల్యాణ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా మంగళవారం వామనావతారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం వేళ స్వామి వారికి ప్రత్యేక పూజలు అనంతరం కల్యాణోత్సవాన్ని ఆలయ అర్చకులు వైభవంగా జరిపారు. పూజా కార్యక్రమాలను ఆలయ కమిటీ ఛైర్మన్ కంచర్ల ఆంజనేయులు, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

- గోరంట్ల, న్యూస్‌టుడే

బహుమతులు అందజేస్తున్న పాఠశాల డైరెక్టర్ ఎస్.పి.రామచంద్రరావు, ప్రిన్సిపల్ హిమబిందు

ప్రతిభ చాటి.. బహుమతులు గెలిచి..

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: ఏటీ అగ్రహారంలోని ది సెంట్రల్ స్కూల్‌లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన వ్యవహారాలు, జనరల్ నాలెడ్జ్, క్రీడలపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎ.సాయి కార్తికేయ (10వ తరగతి) ప్రథమ, జె.రామచరణ్ తేజ (9వ తరగతి) ద్వితీయ, పి.స్రవంతి (9వ తరగతి) తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల డైరెక్టర్ ఎస్.పి.రామచంద్రరావు, ప్రిన్సిపల్ హిమబిందు, దుర్గాదేవి అభినందించి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

గుంటూరు పశ్చిమ, న్యూస్‌టుడే : పట్టాభిపురంలోని భాష్యం హైస్కూల్‌లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన వ్యవహారాలు, జనరల్ నాలెడ్జ్‌పై నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన సిలార్‌బీ, నందకిషోర్, లక్ష్మీతిరుపతమ్మ లకు పాఠశాల ప్రిన్సిపల్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు రామకృష్ణ, శ్రీదేవి, శివకృష్ణ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

విజేతలతో పాఠశాల డైరెక్టర్ సాయిశ్రీకర్, ప్రిన్సిపల్

రహదారులను బారికేడ్లతో మూసేస్తే ఎలా...?

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పోలీసులు రహదార్లను బారికేడ్లతో మూసేయడంతో ప్రజల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏ సమయంలో అయితే వాహనాలతో ట్రాఫిక్ రద్దీగా ఉంటుందో గుర్తించి అక్కడ సిబ్బందిని నియమించి క్రమబద్ధీకరించకుండా లక్షలాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేసిన రహదారులను బారికేడ్లతో మూసేయడం ఏమిటని వాహనచోదకులు ప్రశ్నిస్తున్నారు. బారికేడ్లు అడ్డం పెట్టడంతో ఎటువైపు వెళ్లాలో అర్థంకాక కొందరు..చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోందని మరికొందరు విమర్శిస్తున్నారు.

శ్యామలనగర్ రైల్వేగేటు పక్కన సచివాలయాల రహదారిని మూసేశారిలా...

ఈ ప్రాంతాల్లో అవస్థలు

శ్యామలనగర్ రైల్వేగేటు వద్ద ట్రాఫిక్ రద్దీగా ఉంటుందని సచివాలయాల రహదారిని ట్రాఫిక్ పోలీసులు బారిగేడ్లతో మూసేశారు. వాహనచోదకులు వాటిని తొలగిస్తుండడంతో విద్యుత్తు స్తంభం కూడా వాటికి అడ్డంగా పెట్టడం గమనార్హం. ఈ రోడ్డులో ఆరు సచివాలయాలు ఉన్నాయి. పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు నిత్యం రాకపోకలు చేస్తుంటారు. రోడ్డును వినియోగించుకోనివ్వకుండా మూసేయడం పట్ల ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. రైల్వే డివిజన్ మేనేజర్ కార్యాలయం నుంచి ఉద్యోగులు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. మిర్చియార్డు, నల్లపాడు వైపు సైతం ఎంతో మంది ఇటు వైపుగా వెళ్తుంటారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ రద్దీగా ఉండే సమయాల్లో సిబ్బందిని నియమించి బారికేడ్లను తొలగించాలని వాహనచోదకులు కోరుతున్నారు.

అదేవిధంగా జేకేసీ కళాశాల జంక్షన్‌ను సైతం బారికేడ్లతో మూసేశారు. గుజ్జనగుండ్ల నుంచి జేకేసీ కళాశాల వైపు వెళ్లే ప్రధాన రహదారిలో మలుపు తిరిగే వద్ద బారికేడ్లు పెట్టారు. అక్కడ ఆసుపత్రి వద్ద ఆటోలను రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నా.. పోలీసులు పట్టించుకోక పోవడంతో పాఠశాల, కళాశాల బస్సులు మలుపు తిరగాలంటే కష్టంగా ఉంటోంది. మంచినీటి ట్యాంకర్లు సైతం ఇటువైపుగా వెళ్తుంటాయి. ఈ సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

- రింగ్‌రోడ్డులో ఐటీసీ హోటల్ జంక్షన్ వద్ద ఇదే పరిస్థితి. గార్డెన్స్ పెట్రోలు బంకుల రహదారి నుంచి విద్యానగర్, కొరిటెపాడు వైపు వెళ్లే వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. మొదట్లో ప్రయోగాత్మకంగా ఇలా పెడుతున్నామని ప్రకటించిన పోలీసులు తాము ఇబ్బందులు పడుతున్నా.. అదే పద్ధతి నెలల తరబడి కొనసాగిస్తున్నారని వాహనచోదకులు వాపోతున్నారు.
- ఇలా మూసేయడంతో కొంత మంది రాంగ్‌రూట్లలో ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు స్పందించి బారికేడ్లను తొలగించి ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలని వాహనచోదకులు కోరుతున్నారు.

వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ సభ జయప్రదం చేయాలి

అరండల్‌పేట, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ, బహిరంగ సభను భాజపా నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసె దేవానంద్ కోరారు. మంగళవారం భాజపా కార్యాలయంలో దేవానంద్ విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 25న అమరావతిలో జరిగే వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర మంత్రి సత్యకుమార్‌యాదవ్ పాల్గొంటారని తెలిపారు. భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి మాట్లాడారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, చంద్రశేఖర్, గంగాధర్ పాల్గొన్నారు.

ఈ-ఆఫీస్ విధానాన్ని అమలు చేయాలి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జనవరి 15 నాటికి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈఆఫీస్ విధానాన్ని అమలు చేయాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, హౌసింగ్, ఉపాధి హామీ పథకం తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్షించారు. డ్యాష్‌బోర్డులో కచ్చితంగా ఈ-ఆఫీస్ ద్వారానే నిర్వహించాలని సూచించారు. రబీ సీజన్‌లో రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, ప్రైవేటు డీలర్లు అధిక ధరలకు విక్రయించకుండా మండల స్థాయి కమిటీలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తుల అమ్మకాల కోసం జనవరి 3 నుంచి 15 వరకు గుంటూరులో నిర్వహిస్తున్న సరస్ 2026 ప్రదర్శనపై జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో, పట్టణాల్లో విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ప్రవేశపెట్టిన వంద రోజుల ప్రణాళికను కచ్చితంగా అమలు జరిగేలా పాఠశాలలకు నియమించిన నోడల్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. జేసీ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా వ్యవసాయం, రెవెన్యూ శాఖల అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి, సీపీవో శేషశ్రీ, హౌసింగ్ పీడీ ప్రసాద్, డ్వామా పీడీ శంకర్, డీఎస్‌వో కోమలి పద్మ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

బీఎల్వోలకు ఓటర్ జాబితాలు అందజేత

కలెక్టరేట్: రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వుల మేరకు జిల్లాలోని బీఎల్వోలకు కలర్ ప్రింట్‌లో ఉన్న ఓటర్ జాబితాలను కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా మంగళవారం అందించారు. కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి, ఉప కలెక్టర్ గంగరాజు, కలెక్టరేట్ కోఆర్డినేషన్ విభాగం పర్యవేక్షకులు మల్లీశ్వరి పాల్గొన్నారు.

లింగ వివక్ష తగదు

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: మహిళలు, పురుషుల మధ్య లింగ వివక్షను నివారించి సమానత్వ సాధనకు కృషి చేయాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టరు వి.విజయలక్ష్మి అన్నారు. మంగళవారం నగరంలోని కృషిభవన్‌లో డీఆర్‌డీఏ, వెలుగు సిబ్బందికి లింగ సమానత్వంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల తుళ్లూరులో నిర్వహించిన లింగ సమానత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉద్యోగులకు జ్ఞాపికలు అందజేశారు. అనంతరం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాస్టర్ జేసుదాస్ దైవ సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ, వెలుగు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగికి జ్ఞాపిక అందజేస్తున్న డీఆర్‌డీఏ పీడీ విజయలక్ష్మి

వసూళ్లపై దృష్టి సారించాలి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని సహకార బ్యాంకు శాఖల్లో రుణాల వసూళ్లపై దృష్టి పెట్టాలని డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు సూచించారు. బ్రాడీపేటలోని సహకార బ్యాంకు పరిపాలన కార్యాలయంలో మంగళవారం ఉమ్మడి గుంటూరు జిల్లాలోని బ్యాంకు బ్రాంచి మేనేజర్ల సమావేశం జరిగింది. మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ రుణాల వసూళ్లకు మేనేజర్లు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఎక్కడా అవకతవకలకు తావు లేకుండా లావాదేవీలను పారదర్శకంగా చేపట్టాలన్నారు. అక్రమాలకు పాల్పడే వారు ఎవరైనా సరే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో బ్యాంకు ఇన్‌ఛార్జి సీఈఓ ఫణి కుమార్, బ్రాంచ్ మేనేజర్లు పాల్గొన్నారు.

చదువు..నాయకత్వ లక్షణాల పెంపే ప్రత్యేకత

పెదకాకాని, న్యూస్‌టుడే: క్రమశిక్షణతో కూడిన చదువు, నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాలు అందించడంలో వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ(వీవీఐటీయూ)కి ప్రత్యేక గుర్తింపు ఉందని ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. నంబూరులోని వీవీఐటీయూలో మంగళవారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థి దశలోని జ్ఞాపకాలను వారు ప్రస్తుత విద్యార్థులతో పంచుకుని ఉద్యోగ కల్పనకు కావాల్సిన అంశాలను తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, పతకాలు అందించారు. మెరుగైన ఉత్తీర్ణత శాతం సాధించిన సీఎస్ఎమ్ (కంప్యూటర్ సైన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగం అకడమిక్ టాపర్‌గా రోలింగ్ షీల్డ్‌ను దక్కించుకుంది. ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ.. 'సంపూర్ణ క్రమశిక్షణ-సంపూర్ణ విద్య' నినాదంతో వీవీఐటీయూ విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. పిల్లలు అన్ని రంగాల్లో రాణించి విజేతలుగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల వారంతం వారి యువజన, వార్షికోత్సవ వేడుకలు నిర్వహించి పెంపొందించుకుంటున్నారని తెలిపారు. విభిన్న వస్త్రధారణలో విద్యార్థులు ప్రదర్శించిన 'సంప్రదాయ నడక' ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు ప్రదర్శించిన బృంద నృత్యాలు, గీతాలాపన, సంగీత కచేరీ అలరించింది. వీవీఐటీయూ ప్రో ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్, వైస్ ఛాన్సలర్ ప్రో కొడాలి రాంబాబు, రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, డీన్ ఆఫ్ అకడమిక్ డాక్టర్ కె.గిరిబాబు, డీన్ ఆఫ్ అడ్మిన్ డాక్టర్ ఎన్.కుమారస్వామి, అధ్యాపకులు పాల్గొన్నారు.

పతకాలు అందుకున్న విద్యార్థులతో ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, ప్రో ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్, రిజిస్ట్రార్ మల్లికార్జునరెడ్డి తదితరులు

అయిదు కేటగిరీల్లో 10కే వాక్

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: ఆరోగ్యం కోసం నడక...గుంటూరు కోసం నడక...అనే నినాదంతో 2026 జనవరి 25న జరిగే 17వ 10కే వాక్‌ను అయిదు కేటగిరీల్లో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ వెల్లడించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎన్నారై ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల కార్యాలయంలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ 15 సంవత్సరాల్లోపు, 16 నుంచి 25 సంవత్సరాలు, 26 నుంచి 45 సంవత్సరాలు, 46 నుంచి 60 సంవత్సరాలు, 60 సంవత్సరాలు పైబడిన వారు మొత్తం అయిదు కేటగిరీల్లో మహిళలు, పురుషులకు వేర్వేరుగా పోటీలు జరుగుతాయన్నారు. ప్రతి విభాగంలో ప్రథమ బహుమతిగా రూ.3000, ద్వితీయ బహుమతిగా రూ.2000, తృతీయ బహుమతిగా రూ.1000, నాలుగో స్థానం నుంచి 10వ స్థానం వరకు నిలిచిన వారికి జ్ఞాపికలు అందజేస్తామన్నారు. నడక పూర్తి చేసిన మొదటి 1000 మందికి గిఫ్ట్ కూపన్లు అందజేస్తామన్నారు. లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసి ప్రత్యేక బహుమతులు అందజేస్తామని వివరించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్‌తో పాటు టీషర్ట్ ఉచితంగా అందజేస్తామని తెలిపారు. 10కే వాక్ కన్వీనర్ కోయ సుబ్బారావు మాట్లాడుతూ శంకర్‌విలాస్ వంతెన అభివృద్ధి పనులు జరుగుతున్నందున ఈ దఫా రూటు మార్చామన్నారు. ఎన్నారై ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల వద్ద వాక్ ప్రారంభమై కొరిటెపాడు, మదర్ థెరిస్సా విగ్రహం సెంటర్, బ్రహ్మం గారి దేవాలయం రోడ్డులో నుంచి అమరావతి రోడ్డు, విల్సన్ సెంటర్ మీదుగా ఇన్నర్ రింగ్‌రోడ్డులోకి చేరుకుని శ్రీకన్వెన్షన్, రవాణా శాఖ కార్యాలయం, జేకేసీ కళాశాల, శుభం కన్వెన్షన్ మీదుగా ఇండియన్ స్ప్రింగ్స్ వద్దకు చేరుకుంటుందని వివరించారు. విద్యార్థులు, యువత, అన్ని వయసుల వారు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో కోకన్వీనర్లు టీవీ రావు, పిడికిటి తిలక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

కేంద్రం మంజూరు చేసిన నిధులను వినియోగించుకోవాలి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: కేంద్ర ప్రాయోజిక పథకాల కోసం జిల్లాకు మంజూరు చేసిన నిధులను నూరుశాతం వినియోగించుకోవాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం కేంద్ర ప్రాయోజిత పథకాలకు మంజూరైన నిధుల వినియోగంపై అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ మౌలిక వసతులు, జీవనోపాధి, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం, పోషణ, మహిళలు, బాలల అభివృద్ధి తదితర కార్యక్రమాలకు కేంద్రం మంజూరు చేసిన నిధులు, వాటి ద్వారా నిర్వహిస్తున్న పనులపై అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. సమావేశంలో సమగ్ర శిక్ష ఏపీసీ పద్మావతి, డీఈవో సలీం బాష, ఐసీడీఎస్ పీడీ ప్రసూన, ఉద్యాన శాఖాధికారి రవీంద్ర, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికాసానికి క్రీడలు దోహదం

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చాలని డీఎస్‌డీవో అఫ్రోజ్‌ఖాన్ సూచించారు. బి.ఆర్.స్టేడియంలో జిల్లా స్థాయి జూనియర్ ఫెన్సింగ్ పోటీలను ఆయన ప్రారంభించారు. అఫ్రోజ్‌ఖాన్ మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక వికాసానికి దోహదం చేస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాయామానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు క్రిస్టోఫర్ ఎంపికైన క్రీడాకారులకు పతకాలు అందజేశారు. కార్యదర్శి అశోక్‌బాబు మాట్లాడుతూ విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు పాల్గొంటారన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న డీఎస్‌డీవో అఫ్రోజ్‌ఖాన్

సౌత్ జోన్ టెన్నిస్ పోటీలకు ఎంపిక

గుంటూరుక్రీడలు, న్యూస్‌టుడే: బెంగళూరులో ఈనెల 25 నుంచి జరిగే సౌత్‌జోన్ అంతర విశ్వవిద్యాలయాల టెన్నిస్ పోటీలకు ఎన్టీఆర్ స్టేడియంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు ఎంపికయ్యారు. విట్ ఏపీ విశ్వవిద్యాలయంలో చదువుతున్న బాల మనోజ్‌కుమార్, అభిరామ్ ఎంపికయ్యారని టెన్నిస్ కోచ్ జీవీఎస్ ప్రసాద్ తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. విట్ ఏపీ ఫిజికల్ డైరెక్టర్ రామచంద్రరావు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఎంపికైన క్రీడాకారులు వీరే

పున్నమ్మ చెరువును కాపాడాలి

నగరంపాలెం, న్యూస్‌టుడే: వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న తాడికొండ అడ్డరోడ్డులోని పున్నమ్మ చెరువును కబ్జా కాకుండా కాపాడాలని విశ్రాంత ఏఎస్ఐ పోలరాజు కోరారు. తెదేపా జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితులైన పిల్లి మాణిక్యరావును మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. పిల్లి మాణిక్యరావును కలిసిన వారిలో చిలకా సాంబయ్య, కొలికపూడి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్య రహిత సమాజం నిర్మిద్దాం

నెహ్రూనగర్(గుంటూరు), న్యూస్‌టుడే: యువతను పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్య మాదకద్రవ్యాల వ్యసనమని ఈగల్ విభాగ ఐజీ ఆకే రవి కృష్ణ అన్నారు. యువశక్తి సమృద్ధిగా ఉన్న మన దేశాన్ని దెబ్బతీయాలనే ఉద్దేశంతో శత్రుదేశాలు నార్కోటిక్ టెర్రరిజాన్ని ప్రోత్సహిస్తున్నాయన్నారు. మంగళవారం గుంటూరు నగరంలో 'డ్రగ్స్ వద్దు బ్రో' పేరిట భారీ ప్రదర్శన నిర్వహించారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ గాంధీ పార్కు నుంచి జిన్నాటవర్ మీదుగా ఎన్టీఆర్ కూడలి వరకు సాగింది. గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి మాట్లాడుతూ మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మాణానికి పోలీసు, ప్రజా ప్రతినిధులతోపాటు ప్రజల సమష్టి భాగస్వామ్యం అవసరమన్నారు. ఎస్పీ వకుల్ జిందాల్ , తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి వర్ల రామయ్య, తూర్పు ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు. కార్యక్రమంలో మేయర్ కోవెలమూడి నాని, ఏపీఐసీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, భాజపా జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ రాజా మాస్టర్, డిప్యూటీ మేయర్ సజీల, ఏఎస్పీలు, డీఎస్పీలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

320 మందికి వైద్య పరీక్షలు

నవభారత్‌నగర్, న్యూస్‌టుడే: జేకేసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు 1, 2, 3 ఆధ్వర్యంలో నేతాజీనగర్, ఐద్వానగర్, కృష్ణతులసినగర్ ప్రాంతాల్లో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. నేతాజీనగర్‌లో సాధారణ ఆరోగ్య పరీక్షలు, ఐద్వానగర్‌లో కంటి పరీక్షలు, కృష్ణతులసినగర్‌లో కంటి పరీక్షలు నిపుణులు చేశారు. సుమారుగా మూడు ప్రాంతాల్లో కలిపి 320 మందికి వైద్య పరీక్షలు చేశారు. జిల్లా ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ జేవీ సుధీర్‌కుమార్, 41వ డివిజన్ కార్పొరేటర్ స్మిత పద్మజ శిబిరాన్ని సందర్శించి వాలంటీర్ల సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో పీవోలు కె.చరణ్‌చౌదరి, డాక్టర్ డి.రాహుల్, ఎల్.అజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేస్తున్న సిబ్బంది

జీఎస్టీపై అవగాహన అవసరం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: నిర్మాణ రంగంలో జీఎస్టీకి సంబంధించిన అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని జీఎస్టీ ప్రత్యేక కమిషనర్ నూతలపాటి సౌమ్య పేర్కొన్నారు. నారెడ్కో క్యాపిటల్ జోన్ ఆధ్వర్యంలో నారెడ్కో నూతన సంవత్సర దైనందినిని ఆమె ఆవిష్కరించారు. సౌమ్య మాట్లాడుతూ చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ ముందుకు సాగితే నిర్మాణ రంగం మరింత బలపడుతుందన్నారు. కార్యక్రమంలో నారెడ్కో రాష్ట్ర కార్యదర్శి మామిడి సీతారామయ్య, గౌరవ అధ్యక్షులు నాగవంశీ, క్యాపిటల్ జోన్ అధ్యక్షులు అంకారావు, ఉపాధ్యక్షులు శ్రీనాథ్, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి తిరుపతయ్య, వ్యవస్థాపక సభ్యులు గద్దె తిరుపతిరావు, చుక్కపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దైనందిని ఆవిష్కరించిన జీఎస్టీ ప్రత్యేక కమిషనర్ నూతలపాటి సౌమ్య తదితరులు

రౌడీషీటర్ల కదలికలపై నిఘా పెట్టండి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదాలు, మాదకద్రవ్యాల నివారణకు ప్రత్యేక దృష్టిపెట్టాలని గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. మంగళవారం పోలీసు కార్యాలయంలో జిల్లా స్థాయి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఐజీ మాట్లాడుతూ ప్రతి పోలీసు స్టేషన్‌లో కనీసం పది మంది రౌడీషీటర్ల కదలికలపై నిఘా పెట్టాలన్నారు. మాదకద్రవ్యాల కేసులో వారిపై తప్పకుండా సస్పెక్టు షీట్ నమోదు చేయాలని ఆదేశించారు. ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి పోలీసు అధికారి తగిన ప్రణాళికలు రూపొందిచాలన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాల్లో వేగనియంత్రికలు, జీబ్రా గీతలు, మొబైల్ స్టాప్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రాత్రి పూట అనుమనాస్పదంగా తిరిగేవారిని అదుపులోకి తీసుకొని సాంకేతిక పరికరాలతో పరిశీలించాలన్నారు. వారి వేలిముద్రలతోపాటు వివరాలన్నీ పోలీస్ డేటాబేస్‌లో నమోదు చేయాలన్నారు. ప్రతి స్టేషన్‌పరిధిలో డ్రోన్ గస్తీ నిర్వహించి నిర్మానుష్య ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలు నిరోధించాలని సూచించారు. సాంకేతిక పరికరాలను వినియోగించి పరారీలో ఉన్న నేరస్థులు, తప్పిపోయిన వారి ఆచూకీ కనిపెట్టాలని ఆదేశించారు. సమావేశంలో ఏఎస్పీలు రమణమూర్తి, హనుమంతు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ వకుల్ జిందాల్

సీఐలకు ప్రశంసాపత్రాలు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన మెగా లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించిన గుంటూరు పశ్చిమ వలయ పరిధిలోని ముగ్గురు సీఐలకు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ప్రశంసాపత్రాలు అందజేశారు. మంగళవారం జరిగిన నేర సమీక్షా సమావేశంలో పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు, అరండల్‌పేట సీఐ ఆరోగ్యరాజు, నగరంపాలెం సీఐ సత్యనారాయణలను ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు. 180కి పైగా కేసులు పరిష్కరించి జిల్లాలో మూడో స్థానంలో సీఐ ఆరోగ్యరాజు నిలిచారు. పట్టాభిపురం సీఐ వెంకటేశ్వర్లు 140కి పైగా కేసులు పరిష్కరించారు.

పత్రాలు అందుకున్న సీఐలతో డీఎస్పీ అరవింద్

వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: వినియోగదారుల హక్కుల మీద అవగాహన పెంచుకోవాలని జేకేసీ కళాశాల కార్యదర్శి జాగర్లమూడి మురళీమోహన్ అన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జేకేసీ కళాశాల వినియోగదారుల రక్షణ విభాగం, వాణిజ్యశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో కార్యశాల, ప్రదర్శన మంగళవారం జరిగింది. తూనికలు, కొలతల్లో జరిగే మోసాలు బ్రాండెడ్-జనరిక్ మందులు, ఫేస్‌క్రీములు, పెట్రోలు, డీజిల్ బంకుల వద్ద జరిగే అవకతవకలు తదితర అంశాల మీద ప్రదర్శన ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.గోపీచంద్, పీజీ కోర్సుల డైరెక్టర్ ఎస్ఆర్‌కె ప్రసాద్, వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ కె.సాంబశివరావు, వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి ఎం.అప్పారావు, వినియోగదారుల రక్షణ వైస్‌ఛైర్మన్ డాక్టర్ కె.అరుణకుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపల్, అధ్యాపకులు

108 ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వినతి

కలెక్టరేట్: 108 వాహనాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 108 ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే నసీర్ అహ్మద్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాబు, వై.శివశంకర్ మాట్లాడుతూ తమ సమస్యలపై ఇప్పటికే పలుమార్లు భవ్య యాజమాన్యం, ప్రభుత్వ అధికారులకు వినతిపత్రం అందించినా ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఈనెల 25లోగా సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే 26న సమ్మె నోటీసు అందించాలని యూనియన్ ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు.

రైతుల అభ్యున్నతికి చరణ్‌సింగ్ విశేష కృషి

జిల్లాపరిషత్తు: దేశంలో రైతుల అభ్యున్నతికి మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్ విశేష కృషి చేశారని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి అన్నారు. మంగళవారం చరణ్‌సింగ్ జయంతి పురస్కరించుకుని జాతీయ రైతు దినోత్సవాన్ని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫాం ఆడిటోరియంలో నిర్వహించారు. చరణ్‌సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శారద జయలక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రతికూల పరిస్థితుల్లోనూ రైతుల సంక్షేమానికి విధాన నిర్ణయాలు తీసుకుని ఆదుకున్నారన్నారు. అభ్యుదయ రైతులు యున్నం లక్ష్మయ్య, గద్దె హనుమంతరావు, మన్నవ వెంకటేశ్వర్లు, కిలారి రామారావు, గుంటపల్లి వరప్రసాద్, తాడిబోయిన చంద్రశేఖర్‌లను వీసీ శారద జయలక్ష్మీదేవి సన్మానించారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ సందేశాన్ని ఆన్‌లైన్‌లో వీక్షించారు. విశ్వవిద్యాలయం విభాగాల అధిపతులు జి.శివనారాయణ, పి.వి.సత్యనారాయణ, సీహెచ్.శ్రీనివాస్, ఎ.మణి, లాంఫాం ఏడీఆర్ దుర్గాప్రసాద్, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చరణ్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఆంగ్రూ వీసీ శారద జయలక్ష్మీదేవి

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని 104 ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు 104 ఉద్యోగులు మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. లక్ష్మణరావు మాట్లాడుతూ 104 ఉద్యోగులకు భవ్య హెల్త్ కేర్ సర్వీస్ సంస్థ అన్యాయం చేస్తుందన్నారు. ఉద్యోగులకు తగ్గించిన వేతనాలు, రద్దు చేసిన క్యాజువల్ లీవులను వెంటనే పునరుద్ధరించాలన్నారు. 104 ఉద్యోగులపై భవ్య యజమాన్యం వేధింపులు తొలగించాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి చాట్ల రాంబాబు సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసీ నాయకులు వి.వి.కె.సురేష్, 108 ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాబు, వై.శివశంకర్ మాట్లాడుతూ ఇప్పటికైనా యాజమాన్యం మొండి వైఖరి వీడి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం డీఆర్వో ఖాజావలికి వినతిపత్రాన్ని అందించారు. ధర్నాలో 104 ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోరంట్ల సురేష్‌కుమార్, శ్రీహర్ష, కోశాధికారి ఐ.నాగులు, నాయకులు సుధ, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న యూనియన్ నాయకులు

(c) eenadu

పీజీ మెడికల్ రెండో విడత కౌన్సెలింగ్‌కు ఐచ్ఛికాలు

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం: ప్రస్తుత 2025-26 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో మొదటి విడత కౌన్సెలింగ్ అనంతరం మిగిలిన కన్వీనర్/యాజమాన్య పీజీ మెడికల్ సర్వీస్/నాన్ సర్వీస్ సీట్లకు రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు విజయవాడ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హత గల అభ్యర్థులు 23వ తేదీ రాత్రి 9 గంటల నుంచి 25వ తేదీ సాయంత్రం 4 గంటల్లోగా ఆప్షన్లు ఇచ్చుకోవాలి. సమస్యలుంటే 90007-80707, 80082-50842 నంబర్లలో సంప్రదించాలన్నారు.

విజయ దరహాసం

విజయవాడలో 78వ ఇంటర్ స్టేట్-జోనల్ బ్యాడ్మింటన్ టీం ఛాంపియన్‌షిప్-2025 ఉత్కంఠభరితంగా సాగింది. మహిళల విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన హరియాణా, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, అసోం జట్ల క్రీడాకారులతో ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్, సెక్రటరీ పి. అంకమ్మచౌదరి తదితరులు

- ఈనాడు, అమరావతి

ఈనాడు

అమరావతి

కృష్ణా

బుధవారం డిసెంబరు 24, 2025

ఎగిరే రాజసం.. వెలిగే సౌరభం

- పార్కింగ్ పైకప్పు అంతా.. సోలారే...
- విజయవాడ విమానాశ్రయంలో ఏర్పాటు

ఈనాడు, అమరావతి

'విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో నూతనంగా నిర్మిస్తున్న పార్కింగ్ ప్రాంతంలో చాలావరకు.. పైకప్పు మొత్తం.. సౌర విద్యుత్తు పలకలను ఏర్పాటు చేస్తున్నారు. 800 కార్లను ఏర్పాటు చేసేలా అత్యాధునిక పార్కింగ్ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతున్నారు. వాహనాలను ఆపేందుకు నిర్మిస్తున్న షెడ్లన్నింటికీ పైకప్పును సౌర విద్యుత్తు పలకలతో నింపుతున్నారు. 300కిలోవాట్ సామర్థ్య విద్యుత్తును ఉత్పత్తి చేసే ప్లాంట్‌ను సమకూర్చి.. ఈ పలకలను బిగిస్తున్నారు.'

విమానాశ్రయంలో ఇప్పటికే.. ఒక మెగావాట్ సామర్థ్య సౌర విద్యుత్తు ప్లాంట్ ఉంది. గత తెదేపా ప్రభుత్వ హయాంలో ఈ ప్లాంట్‌ను పెట్టారు. విమానాశ్రయానికి విద్యుత్తు బిల్లులు తగ్గించడానికి ఈప్లాంట్ తోడ్పడుతోంది. తాజాగా మరో 300 కిలోవాట్ సామర్థ్యంతో ప్లాంట్ ఏర్పాటుతో... నూతనంగా ఏర్పాటయ్యే ఇంటిగ్రేటెడ్ టెర్మినల్, పార్కింగ్ ప్రాంతం ద్వారా వచ్చే అదనపు బిల్లుల భారం కొంతవరకూ తగ్గించుకునే వీలుంది.

పార్కింగ్ ఏరియాలో షెడ్డులకు పైకప్పుగా సౌర పలకలు

విమానాశ్రయంలో రూ.470 కోట్లతో దేశీయ, అంతర్జాతీయ సేవలను ఒకేచోట నుంచి అందించేందుకు నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనానికి అనుబంధంగా.. విశాలమైన పార్కింగ్ ప్రాంతం సిద్ధమవుతోంది. ఒకేసారి 800 కార్లను ఈ పార్కింగ్ ప్రాంతంలో నిలిపే సామర్థ్యం ఉంది.

విశాలమైన పార్కింగ్

ప్రస్తుతం విమానాశ్రయంలోని పార్కింగ్ ప్రదేశంతో పోలిస్తే ఇది రెట్టింపు సామర్థ్యంతో అందుబాటులోకి రాబోతోంది. వచ్చే రెండు దశాబ్దాల.. అవసరాలకు తగ్గట్టుగా.. 3.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అంతర్జాతీయ టెర్మినల్ నిర్మిస్తున్నారు. ఒకేసారి 1200 మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేలా సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఈ టెర్మినల్‌కు తగినట్లు పార్కింగ్ కూడా తీర్చిదిద్దుతున్నారు.

నేరుగా వచ్చి వెళ్లిపోయేలా..

విమానాశ్రయంలోకి వచ్చాక.. నేరుగా టెర్మినల్ దగ్గరికి వెళ్లిపోయేలా భారీ పైవంతెన ఏర్పాటు చేస్తున్నారు. ఈ వంతెన మీదుగా వెళ్లి.. ప్రయాణికులను దించేసి.. నేరుగా కిందకు పార్కింగ్ ప్రదేశానికి వాహనాలు వెళ్లిపోతాయి. అక్కడి నుంచి.. పార్కింగ్‌లో ఉంచి.. తిరిగి వెళ్లిపోయేందుకు అనుసంధాన దారులు వేస్తున్నారు. పార్కింగ్ ప్రదేశం మధ్యలో ఫౌంటెయిన్‌లు, గ్రీనరీతో.. అధునాతన పద్ధతులతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.

సాధనతో పట్టు.. సీటు కొట్టు!

ఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే పరీక్ష జేఈఈ మెయిన్. ఇందులో ప్రతిభ చూపిన వారు నేరుగా కేంద్ర ప్రభుత్వ నిధులతో నడిచే సాంకేతిక సంస్థల్లో ప్రవేశాలు పొందవచ్చు. అదే విధంగా జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ప్రవేశ పరీక్ష సైతం మెయిన్‌లో అర్హత సాధించడం తప్పనిసరి.

- కనూరు, తాడిగడప, యనమలకుదురు, న్యూస్‌టుడే



ఛాయిస్ ఉండదు: బీఈ, బీటెక్ విద్యార్థులకు జేఈఈ మెయిన్-2026లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పేపర్-1 నిర్వహిస్తారు. అందులోని పార్టు-బీలో ఛాయిస్ విధానం తొలగించారు. అయిదు ప్రశ్నలే ఉంటాయి. అన్నింటికీ సమాధానాలు రాయాలి. గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రంలో పార్టు-ఏలో 20, బీలో 5 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం 75 ప్రశ్నలకు సమాధానం రాయాలి. మొత్తం 300 మార్కులకు పరీక్ష ఉంటుంది. బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్టు వారికి పేపర్-2ఏ, బ్యాచిలర్ ఆఫ్ ప్లానింగ్ వారికి పేపర్-2బీ నిర్వహిస్తారు.

ఉమ్మడి జిల్లా నుంచి (సుమారు)
హాజరయ్యే వారు: 25,000
మొదటి సెషన్: జనవరి 21–30
రెండో సెషన్: ఏప్రిల్ 1–10
పరీక్షా విధానం: ఆన్‌లైన్

కెమిస్ట్రీలో రాణించండి..

గతేడాది రసాయన శాస్త్రంలో ఫిజికల్ కెమిస్ట్రీ నుంచి న్యూమరికల్స్ ఎక్కువగా వచ్చాయి. ఎలక్ట్రో కెమిస్ట్రీ, ఈక్విలిబ్రియమ్ ఛాప్టర్ల నుంచి కూడా ప్రశ్నలు అడిగారు. గతంలో ఇనార్గానిక్ కెమిస్ట్రీలో 10 ప్రశ్నల వరకు అడిగారు. 60శాతం ప్రశ్నలు ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల నుంచి వస్తున్నాయి. వాటిలో ప్రతిలైన్ చదవాలి. ఎక్కువ వెయిటేజీ ఉన్న కోఆర్డినేషన్ కాంపౌండ్స్, పీరియాడిక్ క్లాసిఫికేషన్స్, క్వాడ్రేటివ్ ఇనార్గానిక్ అనలిటిక్స్, కెమికల్ బాండింగ్ ఛాప్టర్లపై దృష్టి సారించాలి.

- జి.వెంకటరావు, శ్రీభవిష్య జూనియర్‌కాలేజీ

భౌతిక శాస్త్రంపై పట్టు సాధించండి

భౌతిక శాస్త్రంలో ప్రతి ఛాప్టర్ నుంచి ముఖ్యమైన ఫార్ములాలు, పాయింట్లు గుర్తుంచుకోవాలి. మెకానిక్స్, ఎలక్ట్రిసిటీ, మాగ్నటిజం, థర్మోడైనమిక్స్, ఆప్టిక్స్, మోడర్న్ ఫిజిక్స్, ఎలక్ట్రోమాగ్నటిజమ్ వంటి ఛాప్టర్లలపై శ్రద్ధ వహించాలి. ఎన్‌సీఈఆర్టీ పుస్తకాలను ప్రామాణికంగా చేసుకొని చదవాలి. రోజూ 10 ప్రశ్నలు సాల్వ్ చేయాలి.

-ఎం.మురళీకృష్ణ, ఈజీఎం, శ్రీచైతన్య విద్యాసంస్థలు

గణితంలో నెగ్గండిలా..

గణితంలో మార్కులు సాధించాలంటే నిత్యం సాధన ముఖ్యం. సూత్రాలు రివిజన్ చేయాలి. మాడ్యులస్, ఆర్గ్యుమెంట్, డిమోయివర్ సిద్ధాంతం, వర్గ సమీకరణాలు, క్యాలిక్యులస్‌లో డిఫరెన్షియల్, ఇంటిగ్రల్, కాలిక్యులస్, ఆల్జీబ్రాలో సీక్వెన్సెస్, సిరీస్, క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్, మ్యాట్రిసెస్, డెటర్మినెంట్స్, కోఆర్డినేట్ జామెట్రీ, 3డీ జామెట్రీ, వెక్టార్స్, ఛాప్టర్‌లను ఎక్కువ సాధన చేయాలి. స్మార్ట్ టెక్నిక్స్‌పై దృష్టిపెట్టాలి. సిలబస్‌పై అవగాహన పెంచుకోవాలి.

-జీవీరావు, జీఎం, శారదా విద్యా సంస్థలు

రూ.6 కోట్లతో గుడివాడ బస్టాండు నిర్మాణం

భూమి పూజలో ఎమ్మెల్యే రాము, కొనకళ్ల, రావి తదితరులు

గుడివాడ, న్యూస్‌టుడే: కార్మికులు, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆర్టీసీ అభివృద్ధికి రాష్ట్రం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నట్లు ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు పేర్కొన్నారు. రూ.6 కోట్లతో గుడివాడ ఆర్టీసీ బస్టాండు నిర్మాణ పనులకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి మంగళవారం ఆయన భూమిపూజ చేశారు. అనంతరం నిర్మాణ శిలాఫలకం ప్రారంభించి సభలో ప్రసంగించారు. బస్టాండు చిన్న వర్షం వచ్చినా మోకాళ్ల లోతు నీరు నిలిచి ఇబ్బంది పడుతున్నట్లు ఎమ్మెల్యే రాము ప్రతిసారీ గుర్తుచేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం పూర్తిగా అవినీతి మయమై రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిందన్నారు. ఆఖరుకు బస్టాండు డిపో నిర్మాణంలో కూడా అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడ ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉన్న బస్టాండు నిర్మాణాన్ని పక్కనబెట్టి గత పాలకులు కేవలం ధనార్జనే లక్ష్యంగా పనులు చేసుకున్నారన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఆర్టీసీ విజయవాడ జోనల్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఆర్టీసీ ఈడీ విజయరత్నం, ఈఈ రాజశేఖరరెడ్డి, డీఈ కేశవరావు, డీఎం సునీల్ కుమార్, నేతలు బూరగడ్డ శ్రీకాంత్, దావులూరి సురేంద్ర బాబు, మార్కెట్ యార్డు ఛైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

సృజన.. అదిరింది ఆలోచన

మచిలీపట్నం కార్పొరేషన్, పెడన- న్యూస్‌టుడే

మచిలీపట్నంలో నిర్వహించిన జిల్లాస్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో బాలలు సృజన చూపారు. తమ ఆలోచనలకు ఉపాధ్యాయుల సహకారంతో రూపమిచ్చి.. వాటిని ప్రజా ప్రయోజనకరంగా మలిచారు. ఇలా అబ్బురపరచి మొదటిస్థానం సాధించారు.

పార్కింగ్ సమస్యకు పరిష్కారం

మాల్స్, ఆసుపత్రులు ఇలా వివిధ ప్రాంతాల్లో వాహనాలు ఎక్కడపడితే అక్కడ నిలపడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యకు స్మార్ట్‌కార్ పార్కింగ్ సిస్టమ్ దోహద పడుతుందని గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడు జడ్పీహెచ్ఎస్ 9వ తరగతి విద్యార్థులు **ఎస్.మధుకీర్తన, జె.శృతి** అంటున్నారు. సెన్సార్ సిస్టంతో రూపొందించిన ఈ నమూనా ద్వారా పార్కింగ్ ప్రదేశంలో ఎన్ని వాహనాలు నిలపవచ్చో ముందుగా నమోదు చేస్తారు. దీంతో అంతకు మించి వస్తే ముఖ ద్వారం వద్ద గేటు తెరుచుకోదు. ఉన్న వాహనాల్లో ఏవైనా ఖాళీ అయితే మళ్లీ తెరుచుకుంటుంది. దీన్ని గైడ్ టీచర్ పి.అంజనాదేవి సహకారంతో రూపొందించారు.

ఈ షీట్లకు చెదలు పట్టవు

ఇంట్లో ఉండే అలమరాల్లోని ర్యాక్‌ల్లో అడుగున పేపర్లు వేసి వస్తువులు, దుస్తులు తదితరాలు ఉంచుతారు. దానివల్ల ఒక్కోసారి చెద పడుతుంది. తాము తయారు చేసిన షీట్లు వేయడం వల్ల ఈ సమస్యలు పరిష్కారం అవుతాయంటున్నారు పెడన మండలం బల్లిపర్రు జడ్పీహెచ్ 8వ తరగతి విద్యార్థినులు **పి.నందిని, ఎంఈ తులసి.** వేపాకు, గానుగ తదితర ఆకులతో పాటు మెంతులు కలిపి పేస్టుగా చేసి వాటిలో వివిధ రకాల ఆకుకూరలు, కాయగూరలు, పండ్ల విత్తనాలు వేసి అట్ట మాదిరిగా ఎండబెట్టి షీట్లు తయారు చేశారు. వినియోగం తర్వాత వాటిని పారేస్తే అందులో ఉన్న విత్తనాలు మొలిచి మొక్కలుగా ఎదిగి కూరలు, పండ్లు ఇస్తాయి. దీన్ని ఉపాధ్యాయిని కె.లక్ష్మీదేవి సహకారంతో రూపొందించారు.

కుక్క కరిచినా గాయం కాదు

తాము తీర్చిదిద్దిన డాగ్‌బైట్ సాక్స్ ధరిస్తే కుక్క కరిచినా గాయం కాదని చెబుతున్నారు ఉంగుటూరు మండలం తేలప్రోలు జడ్పీహెచ్ఎస్ 9వ తరగతి విద్యార్థులు **ఎన్.కుశల్ పవన్‌సాయి, టి.విశ్వాస్.** పలుచగా ఉంటే రాగి రేకుపై తోలు, వస్త్రంతో సాక్స్ రూపంలో తీర్చిదిద్దారు. వీటిని చేతులు, కాళ్లకు ధరించేలా రూపొందించారు. వీటిని ధరిస్తే కుక్క కరిచినా గాయం కాదని తెలిపారు. ఉపాధ్యాయుడు పి.నగేష్‌కుమార్ సూచనలతో తీర్చిదిద్దిన నమూనా హెల్త్ అండ్ హైజిన్ విభాగంలో జిల్లాలో మొదటి స్థానం సాధించింది.

ఆయుర్వేదం.. అమృతతుల్యం

బెజవాడ వేదికగా ఉత్తమ సేవలు

✷ మధుమేహంతో కాలికి పుండు ఏర్పడి రోజుల తరబడి తగ్గడం లేదా? దానికి కచ్చితమైన చికిత్స ఉంది. జలగలతో కాలి పుండును శుభ్రం చేసి తగ్గించే చికిత్స విధానం నగరంలో అందుబాటులో ఉంది. ✷ సుదీర్ఘకాలం నడుం నొప్పితో విలవిలలాడిపోతున్నారా... కంటి నిండా నిద్ర పోనీయని ఈ నొప్పిని అంచెలంచెలుగా తగ్గించేస్తున్నారు...' ✷ అల్లోపతి మందులకు లొంగని అనేక మొండి వ్యాధులను తగ్గించి రోగులకు ఉపశమనం కలిగిస్తున్నారు... విజయవాడ మహాత్మాగాంధీరోడ్డులోని డాక్టర్ ఆచంట లక్ష్మీపతి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల. – గవర్నర్‌పేట, న్యూస్‌టుడే

విభాగాలు : 8 వైద్యులు : 12
పడకలు : 100
పీజీ విద్యార్థులు: 50మందికి పైగా
ఇన్‌పేషెంట్లు : 40–50 మంది
ఓపీ : 300 నుంచి 350 మంది

ఏయే విభాగాలున్నాయంటే... ఆయుర్వేద ఆసుపత్రిలో 8 రకాల వైద్య విభాగాలున్నాయి. అష్టాంగ ఆయుర్వేద అని పిలిచే దీనిలో శల్య (పైల్స్, ఫిస్టులా వంటి వ్యాధులకు శస్త్రచికిత్సలు), శాలాక్య (చెవి ముక్కు గొంతు), కాయచికిత్స (జనరల్ మెడిసిన్), బాల రోగ (పిల్లల వ్యాధులు), ప్రసూతి స్త్రీ రోగ, పంచకర్మ, స్వస్థ వృతి (ప్రివెంటివ్ మెడిసిన్), విష చికిత్స (ఫోరెన్సిక్ మెడిసిన్).

ఆయుర్వేదం అంటే పంచకర్మ చికిత్సలకు ప్రసిద్ధి. పక్షవాతం, కీళ్ల నొప్పులు, భరించలేని నడుం నొప్పి, శిరస్సుకు సంబంధించిన వ్యాధులకు... తైలాలతో చికిత్స చేస్తారు. కాలిపై పుండ్ల సమస్యకు వినూత్నమైన చికిత్స అందిస్తారు. పుండుపై జలగలను ఉంచుతారు. అవి చెడు రక్తాన్ని పీల్చేస్తాయి. తర్వాత జలగలను తీసివేసి దానిపై మందు వేసి కట్టుకడతారు. ఇలా తరచూ చేస్తుంటే.. పుండు మానుతుంది.

24×7 వైద్య సేవలు

ఏడాది పొడవునా 3 షిఫ్ట్‌ల్లో వైద్యులు 24 గంటలూ వైద్య సేవలు అందిస్తున్నాం. మందులు ఉచితం. ఇన్‌పేషెంట్లకు భోజనం కూడా ఉచితమే. అనేక ఆసుపత్రుల్లో తిరిగి పూర్తి స్థాయిలో వ్యాధి తగ్గని అనేక మంది దీర్ఘవ్యాధి రోగులు ఇక్కడకు చికిత్స కోసం వస్తుంటారు. వారందరికీ సాంత్వన కలిగిస్తాం. అభ్యంగనం, ఆవిరి చికిత్సలతో శారీరక దోషాలను ఒక చోటకు తీసుకువస్తారు. తైల చికిత్సలు, మందులు ఇచ్చి వాటిని తగ్గిస్తాం. సోమవారం, శనివారాల్లో 350 మందికి పైగా రోగులు వస్తారు

- డాక్టర్ పి.కృష్ణవేణి, ఆసుపత్రి సూపరింటెండెంట్

విశ్వ విద్యాలయ వెబ్‌సైట్‌లో పరీక్ష ఫలితాలు

మచిలీపట్నం (కోనేరు సెంటరు): కృష్ణా విశ్వ విద్యాలయ పరిధిలో వివిధ కోర్సులకు ఇటీవల నిర్వహించిన పరీక్ష ఫలితాలను విశ్వ విద్యాలయ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు పరీక్షల నియంత్రణాధికారి డా.వీరబ్రహ్మాచారి తెలిపారు. బీటెక్ (రెగ్యులర్, సప్లిమెంటరీ) ఐదో సెమిస్టర్, ఎల్ఎల్‌బీ/ఎంబీఎల్‌బీ నాలుగు, ఎనిమిదో సెమిస్టర్ల రీవాల్యుయేషన్, ఎల్ఎల్ఎం రెండో సెమిస్టర్ రీవాల్యుయేషన్, బీపీడీ/డీపీడీ రెండో సెమిస్టర్ రీవాల్యుయేషన్ ఫలితాలు వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చన్నారు. పునర్మూల్యాంకనం కోసం జనవరి 6లోపు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. బీఫార్మసీ నాలుగు, ఏడో సెమిస్టర్ రీవాల్యుయేషన్ ఫలితాలు వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్లు ఆయన తెలిపారు.

నేరాలను గణనీయంగా తగ్గించాలి: ఎస్పీ

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే : ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నేర శాతాన్ని గణనీయంగా తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అధికారులకు స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం గన్నవరం, గుడివాడ సబ్ డివిజన్లకు సంబంధించి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. స్టేషన్ల వారీ నమోదైన కేసులు, దర్యాప్తు, పెండింగ్ కేసులతో పాటు ఇతరత్రా అంశాలను ఎస్పీ సమీక్షించారు. మహిళలు, చిన్నారులు, తీవ్ర నేరాల కట్టడి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ చేయాలని సూచించారు. ఏఎస్పీ వీవీ నాయుడు, ఆయా సబ్ డివిజన్ల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

ఏటీఎం కార్డు అపహరించి రూ.76 వేలు స్వాహా

గుడివాడ, న్యూస్‌టుడే: అమాయకుడైన ఓ రైతుకు ఏటీఎంలో నగదు తీయడానికి సహకరించినట్లు నటించి రూ.76 వేలు అపహరించిన సంఘటన చోటుచేసుకుంది. గుడివాడ టూ టౌన్ పోలీసుల కథనం ప్రకారం మోటూరు గ్రామానికి చెందిన వరగంజి వెంకటేశ్వరరావు కొద్దిరోజుల క్రితం గుడివాడ వచ్చాడు. ఈక్రమంలో తన ఏటీఎంలో నగదు తీయడం రాక ఓ వ్యక్తి సాయం అడిగాడు. దీంతో అతడు ఏటీఎం కార్డు తీసుకుని వెంకటేశ్వరరావుకు నగదు తీసి ఇచ్చినట్లు నటించి కార్డును మార్చేశాడు. ఆ తర్వాత కొద్ది రోజులకు వెంకటేశ్వరరావు బ్యాంకు ఖాతాలోని నగదు రూ.76 వేల వరకూ దఫదఫాలుగా తీసేశాడు. జరిగిన మోసం గుర్తించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. నిందితుడు ఏలూరులోని ఓ దుస్తుల దుకాణంలో, మరికొన్ని దుకాణాలలో ఏటీఎం కార్డును వినియోగించినట్లు గుర్తించి అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈమేరకు టూటౌన్ సీఐ హనీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముక్కోటి వేడుకకు శతకోటి దండాలు

126 ఏళ్ల ఉత్సవాలకు అరుదైన రికార్డు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

ఎన్టీఆర్ జిల్లా నందిగామ రథం సెంటరులోని ముక్కోటి మండపానికి ప్రత్యేకత ఉంది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 126 ఏళ్లుగా ఒకే అర్చక కుటుంబానికి చెందిన నాలుగు తరాలవారు ఈ మండపంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. నందిగామలో వైకుంఠ ఏకాదశి వేడుకలకు 1905లో ఇక్కడ సీఐగా పనిచేసిన సువర్ణ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ వెంపా గోపాలరావునాయుడు శ్రీకారం చుట్టారు. తాటాకు పందిరిలో చెన్నకేశవ స్వామి ఉత్సవమూర్తిని ఏర్పాటు చేసిన వేడుకలు నిర్వహించారు. 1999లో భక్తుల విరాళాలతో వేడుకలకు శాశ్వత మండపం(ముక్కోటి మండపం) నిర్మించారు. 2001లో ఈ మండపానికి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటుదక్కింది. అప్పటి నుంచి ఏటా వైకుంఠ ఏకాదశి నుంచి వారం రోజులు హరికథాగానం, భరతనాట్యం, కూచిపూడి నాట్యం, ఆధ్యాత్మిక ప్రవచనాలతో పండగ వాతావరణం నెలకుంటుంది. శోభానాయుడు వంటి ఎందరో ఇక్కడ నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. సినీనటులు ధూళిపాళ్ల, కాంతారావు, నూతనప్రసాద్, చంద్రమోహన్, గుమ్మడి, సోమయాజులు, అల్లు రామలింగయ్య, పద్మనాభం, సినీగేయ రచయితలు సిరివెన్నెల, చంద్రబోస్ సన్మానం అందుకున్నారు. హరికథా పితామహుడు కోట సచ్చిదానందశాస్త్రి, ఆదిభట్ల నారాయణదాసు హరికథాగానంతో నందిగామ పులకరించింది. గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, సుశీల, శైలజ తమ గానంతో వీనులవిందు చేశారు. మేడసాని మోహన్, మాడుగుల నాగఫణిశర్మ, గరికపాటి నరసింహారావు అష్టావధానం, సహస్రావధానంతో సాహితీ ప్రియులను అలరించారు. సామవేదం షణ్ముఖశర్మ ఆధ్యాత్మిక ప్రవచనాలు భక్తులను ఆనందభరితులను చేశాయి.

కారు ఉందండి.. కంత్రీ లేడండి..!

★ ఎగ్జిక్యూటివ్ క్లబ్‌లో కారు వదిలి రాజేష్ పరారీ ★ తేజకు రిమాండ్

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - పటమట: ఎండీఎంఏ కేసులో పోలీసులకు పట్టుబడి మాచవరం స్టేషన్ నుంచి కారులో పరారైన రాజేష్ వాహనం దొరికింది. రమేష్ ఆసుపత్రి జంక్షన్ సమీపంలోని ఎగ్జిక్యూటివ్ క్లబ్ వద్ద మంగళవారం కారును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

రాజేష్ వదిలివెళ్లిన కారు..

ఆదివారం మధ్యాహ్నం పోలీసు స్టేషన్ నుంచి పరారై.. అమ్మ కల్యాణ మండపం మీదుగా వెళ్లి ఎగ్జిక్యూటివ్ క్లబ్‌లో కారు పార్క్ చేశాడు. రమేష్ ఆసుపత్రి జంక్షన్ వద్దకు నడిచి వెళ్లి ద్విచక్ర వాహనదారుడిని లిఫ్ట్ అడిగి రామవరప్పాడు రింగ్ వద్ద దిగాడు. ఆపై ఆటోలో రామవరప్పాడు పైవంతెన మీదుగా గొల్లపూడి వరకు వెళ్లాడు. అక్కడ కిరాయికి కారు మాట్లాడుకున్నాడు. కానీ రాజేష్ కంగారు చూసి కారు డ్రైవర్ కిరాయి నిరాకరించాడు. దీంతో చేసేది లేక నిందితుడు అక్కడ నుంచి నడిచి వెళ్లిపోయాడు. గొల్లపూడి సెంటర్ వరకు వెళ్లినట్లు సీసీ కెమెరాల్లో నమోదైంది. అక్కడ నుంచి ఎటు వెళ్లాడనేది ఆచూకీ దొరకలేదు. రాజేష్ కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాలు గాలిస్తున్నాయి.

తొమ్మిది మంది నిందితులు... బెంగుళూరు ఎండీఎంఏ కాంటాక్టును ఇచ్చిన తేజను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. మంగళవారం కోర్టులో హాజరుపరిచారు. నిందితుడికి న్యాయాధికారి 14 రోజులు రిమాండ్ విధించడంతో నెల్లూరు కేంద్ర కారాగారానికి పంపారు. ఈ కేసులో జగదీష్ కుమార్, అఖిలేష్, రాజేష్, తేజను నిందితులుగా చేర్చారు. మరికొందరినీ చేర్చే వీలుంది. బెంగళూరులో వీరికి ఎండీఎంఏ ఇచ్చిన వారు.. విజయవాడలో జగదీష్ కుమార్ గ్యాంగ్‌లో మరికొందరి ప్రమేయాన్ని గుర్తించారు. మొత్తం తొమ్మిది మంది నిందితుల జాబితాలోకి ఎక్కనున్నారు. నిందితుడు తేజ నుంచి పోలీసులు కీలక విషయాలు రాబట్టి ఆ మేరకు తదుపరి దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమం గుట్టు.. అనిశాతో రట్టు!

☛ ఇబ్రహీంపట్నం ఎస్సార్వో ఉద్యోగుల ఇళ్లల్లో సోదా...
☛ ఇద్దరి వద్ద కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్న బృందాలు

ఈనాడు - అమరావతి, ఇబ్రహీంపట్నం, భవానీపురం - న్యూస్‌టుడే: ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ ఇద్దరు ఉద్యోగుల ఇళ్లల్లో మంగళవారం ఉదయం అనిశా తనిఖీలు చేపట్టింది. రాత్రి వరకు జరిగిన తనిఖీలు బుధవారమూ కొనసాగనున్నాయి. భవానీపురంలో ఉండే ఇన్‌ఛార్జి సబ్‌రిజిస్ట్రార్.. సీనియర్ అసిస్టెంట్ షేక్ మహమూద్ ఇల్లు, కొండపల్లిలోని జూనియర్ అసిస్టెంట్ దివ్య నివాసంలో సోదాలు సాగాయి. గత నెల 5, 6న రిజిస్ట్రేషన్ కార్యాలయంలో తనిఖీలు జరిగాయి. నాటి అక్రమాలపై అనిశా కేంద్ర కార్యాలయానికి అందిన నివేదిక మేరకు.. తాజా సోదాలు జరిగాయి.

వేకువనే ఆరంభం... ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి ఏసీబీ అధికారుల బృందం మంగళవారం వేకువనే చేరుకుంది. మరో రెండు బృందాలు ఉద్యోగుల నివాసాల్లో సోదాలు చేశాయి. వీరిళ్లలో కీలక పత్రాలను (ఆస్తి పత్రాలు) స్వాధీనం చేసుకుని.. పరిశీలిస్తున్నారు. ఏసీబీ తనిఖీలను తెలుసుకొన్న దస్తావేజు లేఖరులు మంగళవారం కార్యాలయాలను మూసేశారు.

అడుగడుగునా అక్రమాలే.. ★ ఇబ్రహీంపట్నం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏడాదిలోపే 1,500 ఎనీవేర్ రిజిస్ట్రేషన్లు జరిగాయి. వీటిలో ఎక్కువగా యర్రగొండపాలెంలో కొన్న భూములవే... 400 వరకు ఇక్కడి నుంచి రిజిస్ట్రేషన్లు జరిగాయి. ★ స్టాంప్ డ్యూటీలోనూ అక్రమాలు తేలాయి. నిర్ణీత రుసుము కన్నా తక్కువ వసూలు చేయడంతో ప్రభుత్వ ఆదాయానికి రూ.40 వేలు గండి పడిందని గుర్తించారు. ★ గత 10 నెలలుగా రెగ్యులర్ సబ్‌రిజిస్ట్రార్ లేకనే.. భారీ అక్రమాలతో పాటు.. డబుల్ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు తేలింది. ★ కార్యాలయ సిబ్బంది పలువురు యూపీఐ ఖాతాలకు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారి నుంచి సొమ్ము బదిలీ చేయించుకున్నారు. నేరుగా నగదు కాకుండా ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా తీసుకున్నారు. ★ తనిఖీల్లో లెక్కల్లో చూపని రూ.74,600 దొరికింది.



భవానీపురంలోని మహమూద్ ఇల్లు

క్రిమినల్ కేసు నమోదు...

తాజా అవకతవకలపై అనిశా క్రిమినల్ కేసు పెట్టింది. నిందితులుగా షేక్ మహమూద్, దివ్యలను చేర్చారు. త్వరలో వీరిపై నమోదు చేసిన అభియోగాలపై రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులకు నివేదించనున్నారు. ఆపై శాఖాపరమైన చర్యలకు వీలుంది. ★ ప్రస్తుత తనిఖీలతో రిజిస్ట్రేషన్లకు ఆటంకం లేకుండా గాంధీనగర్ కార్యాలయ ఉద్యోగి శ్రీనివాస్‌కు తాత్కాలిక సబ్‌రిజిస్ట్రార్‌గా, సాయిరాజ్‌కు జూనియర్ అసిస్టెంటుగా బాధ్యతలు అప్పగించారు.

IREP CREDIT CAPITAL

We are Hiring!

Walk-in Drive 24th & 25th Dec
Walk-in Timing 10:00 AM to 5:00 PM

LAP Sales Officer / Sr. Sales Officer

Vijayawada
1-305, 2nd Floor of More Super Market, Main Road, Opp. Capital Hospital, Poranki, Vijayawada, PIN Code: 521137

Tadepalli Venkata Rajesh
8790108856
Gudivada, Guntur, Nuzivid, Tenali, Tiruvuru, Vijayawada

Requirements
- LAP Sales Exprerience with Banks/ NBFC
- Any Graduate/ Post-Graduate/ Undergraduate
- DL & Two Wheeler Mandatory
- Carry copy of past 3 months pay slips & Aadhar & PAN Card for instant offer

Benefits
- Salary best in the industry
- Attractive Performance Incentive
- PF/ ESIC/ Medical Insurance
- Accidental & Life Insurance Coverate
- Career Growth

IREP Credit Capital never charges money for jobs or authorizes anyone to do so. Stay cautious. Report suspicious activity to hr@irepglobal.com

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

(c) eenadu

బౌలర్ల జోరు.. బ్యాటర్ల హుషారు

న్యూస్‌టుడే-విజయవాడ క్రీడలు

కానూరులోని కేసీపీ సిద్ధార్థ ఆదర్శ్ రెసిడెన్షియల్ స్కూల్ మైదానంలో జరుగుతున్న 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025' జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. మంగళవారం సీనియర్స్ విభాగంలో జరిగిన మ్యాచ్‌ల్లో ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల, శ్రీవాసవి ఇంజినీరింగ్ కళాశాల (నందమూరు), ప్రభుత్వ దంత కళాశాల (విజయవాడ) జట్లు విజయకేతనం ఎగురవేశాయి.

విజేతగా నిలిచిన ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల జట్టు

టాస్ వేసి మ్యాచ్ ప్రారంభిస్తున్న గోసలైట్స్ మెడికల్ అకాడమీ ఛైర్మన్ వి.నరేంద్రబాబు

★ తొలి మ్యాచ్‌లో ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల జట్టు ఆరు వికెట్ల తేడాతో పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచిన ఉషారామా జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన పీవీపీ సిద్ధార్థ జట్టు నిర్ణీత పది ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 56 పరుగులు చేసింది. కె.చంద్రశేఖర్ 15 పరుగులతో రాణించగా.. ప్రత్యర్థి బౌలర్ ఎండీ రెహాన్ 9 పరుగులు ఇచ్చి 4 వికెట్లు కూల్చాడు. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన ఉషారామా జట్టు 8.5 ఓవర్లలో 4 వికెట్లను కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. డి.ప్రవీణ్ 18 బంతుల్లో 3 సిక్సర్లతో 31 పరుగులతో క్రీజ్‌లో నిలిచాడు. ఈ మ్యాచ్‌లో డి.ప్రవీణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

KAMINENI HOSPITALS VIJAYAWADA

విజయం సాధించిన ఆనందంలో శ్రీవాసవి ఇంజినీరింగ్ కళాశాల (నందమూరు) జట్టు

★ మరో మ్యాచ్‌లో శ్రీవాసవి ఇంజినీరింగ్ కళాశాల (నందమూరు) జట్టు 66 పరుగుల ఆధిక్యంతో ఎస్వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాల జట్టుపై గెలిచింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన వాసవి కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 91 పరుగులు చేసింది. టి.ఇస్సాకు 27 పరుగులతో రాణించగా.. ఎస్‌కే రాకిబ్ 18 బంతుల్లో 28 పరుగులు చేసి క్రీజ్‌లో నిలిచాడు. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన న్యాయ కళాశాల జట్టు 7.4 ఓవర్లలో 25 పరుగులకే కుప్పకూలింది. ప్రత్యర్థి బౌలర్లు సీహెచ్ శ్యాంబాబు, జె.రోహిత్‌బాబు, మగ్బుల్ బేగ్ రెండేసి వికెట్ల చొప్పున కూల్చారు. ఈ మ్యాచ్‌లో ఎస్‌కే రాకిబ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. గోసలైట్స్ మెడికల్ అకాడమీ ఛైర్మన్ వి.నరేంద్రబాబు అతిథిగా హాజరై టాస్ వేసి ఈ మ్యాచ్‌ని ప్రారంభించారు.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions – The Lloyd Group Initiative
Protein Partner: NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL UNIVERSITY (DEEMED TO BE)
Digital Partner: ETV Bharat · ఈనాడు.నెట్
FM Partner: ఈ FM Mee FM
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

విజేతగా నిలిచిన ప్రభుత్వ దంత కళాశాల జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్ వీరే

డి.ప్రవీణ్ · ఎస్‌కే రాకిబ్ · ఆర్.రంజిత్

నేటి మ్యాచ్‌ల వివరాలు

మొదటి మ్యాచ్	నలంద డిగ్రీ కళాశాల X ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల
రెండో మ్యాచ్	గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల X ఆంధ్రా లయోలా డిగ్రీ కళాశాల
మూడో మ్యాచ్	పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల X కృష్ణా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల

వేరొక మ్యాచ్‌లో ప్రభుత్వ దంత కళాశాల జట్టు 13 పరుగుల ఆధిక్యంతో నిమ్రా ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచిన నిమ్రా జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన దంత కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 70 పరుగులు చేసింది. ఎస్.సూర్య ఆకాష్ 24, సయ్యద్ అబ్దుల్ రహ్మాన్ 28 పరుగులతో రాణించారు. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన నిమ్రా కళాశాల జట్టు 9.3 ఓవర్లలో 57 పరుగులకే ఆలౌటైంది. ఎండీ మెహబూబ్ అలీ 24 పరుగులు చేయగా.. ప్రత్యర్థి బౌలర్ ఆర్.రంజిత్ 5 పరుగులు ఇచ్చి 4 వికెట్లు కూల్చాడు. ఈ మ్యాచ్‌లో ఆర్.రంజిత్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సొంతం చేసుకున్నాడు.

అక్షయ పాత్ర వంటశాలలకు భూమిపూజ

భూమిపూజ కార్యక్రమంలో కలెక్టర్ డీకే బాలాజీ, ఎమ్మెల్యే రాము, దాతలు

గుడివాడ, న్యూస్‌టుడే: చిన్నారులకు అన్నం పెట్టే అక్షయ పాత్ర ఫౌండేషన్ వారి వంటశాల నిర్మాణం ఓ పవిత్ర కార్యక్రమమని, దీనిలో భాగస్వామి కావడం ఆనందంగా ఉందని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. గుడివాడ పట్టణంలోని వీకేఆర్ పాలిటెక్నిక్ కళాశాల వద్ద కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య 1.50 ఎకరాల భూమిని విరాళంగా ఇవ్వడంతో దానిలో అక్షయ పాత్ర ఫౌండేషన్ వారు మధ్యాహ్న భోజన వంటశాల నిర్మించనున్నారు. ప్రవాస భారతీయురాలు వర్ణ పువ్వాడ ఆర్థిక సాయంతో నిర్మిస్తున్న పనులకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి కలెక్టర్ మంగళవారం భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడివాడ పరిసర ప్రాంతాలలోని పాఠశాలలకు మధ్యాహ్న భోజనం సరఫరా చేయడానికి సొంతంగా వంటశాల లేక అద్దె భవనంలోనే ఆహారం తయారు చేస్తున్నారన్నారు. దాతలు ఇచ్చిన భూ, ఆర్థిక సాయంతో సొంత భవనం రూపుదిద్దుకుంటే త్వరితగతిన వేడి వేడి ఆహార పదార్థాలు పిల్లలకు అందుబాటులోకి వస్తాయన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ చిన్నారులకు రుచికరమైన శుచికరమైన ఆహారాన్ని అందిస్తూ అక్షయ పాత్ర ఫౌండేషన్ అందరి మన్ననలు పొందిందన్నారు. దాతలు కోదండరామయ్య, వర్ణ పువ్వాడ అభినందనీయులు అన్నారు. అక్షయ పాత్ర ఫౌండేషన్ ప్రాంతీయ అధ్యక్షుడు వంశీధర దాస మాట్లాడుతూ దేశంలో 23 లక్షల మంది పిల్లలకు నిత్యం మధ్యాహ్న భోజనం అందిస్తున్నామన్నారు. గుడివాడ ప్రాంతంలోని 150 పాఠశాలల్లో 10 వేల మంది పిల్లల కోసం ఇక్కడ వంటశాల నిర్మాణం చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ పీఆర్ రఘునందన దాస, దాతలు కోదండరామయ్య, వర్ణ పువ్వాడ, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం, పిన్నమనేని వీరయ్య చౌదరి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు టి.సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

డబ్బులు ఎగ్గొట్టి.. మాపైనే కేసులా?

స్ఫూర్తి కార్యాలయం వద్ద రేమల్లె మహిళల ఆందోళన

ఆందోళన చేపట్టిన బాధితులు

గుడివాడ, న్యూస్‌టుడే: స్ఫూర్తి కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ పేరుతో కొద్దిపాటి రుణాలు ఇచ్చి, తద్వారా లక్షల రూపాయలు వసూలు చేసి, చెల్లించలేదంటూ తిరిగి కేసులు పెడుతున్న ఉదంతంపై బాపులపాడు మండలం రేమల్లె గ్రామానికి చెందిన 40 మంది మహిళలు గుడివాడలోని సొసైటీ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. బాధితుల కథనం ప్రకారం సొసైటీ మేనేజరు ఎస్.మునిబాబు రేమల్లె గ్రామానికి చెందిన నాగేశ్వరమ్మను పరిచయం చేసుకుని కొంత మంది మహిళలకు 2019లో రుణాలు ఇచ్చాడు. ఆ తర్వాత నాగేశ్వరమ్మ ద్వారా గ్రూపులను ఏర్పాటు చేయించి సభ్యుల నుంచి పొదుపు ఖాతా కింద నగదు వసూలు చేసి, ఏడాది తర్వాత పెద్ద మొత్తం ఇస్తామని నమ్మబలికాడు. దీనికి ఆకర్షితులైన చాలా మంది మహిళలు పొదుపు ఖాతాలు తెరిచారు. వారు తీసుకుని రుణాల్నీ చెల్లించారు. కరోనా సమయంలో కొంతమంది రుణాలు కట్టకపోతే నాగేశ్వరమ్మ వద్ద నుంచి బలవంతంగా వసూలు చేశాడు. ఆ సమయంలో తమ వద్ద నుంచి తీసుకున్న చెక్కులు, ప్రామిసరీ నోట్లు, ఇంటి పత్రాల్ని రుణాలు చెల్లించినా తిరిగి ఇవ్వకుండా తమ పైనే కేసులు పెడుతున్నాడని గుడివాడ వచ్చిన మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. మహిళల ఆందోళనతో స్ఫూర్తి మేనేజర్ మునిబాబు పోలీసులకు సమాచారం ఇచ్చి.. తనకు మహిళలు రుణాలు చెల్లించాలని, ఈ వ్యవహారం కోర్టులో ఉందని పేర్కొన్నాడు. తమ నుంచి అక్రమంగా లక్షల రూపాయలను దోచుకుని తమపైనే కేసులు పెట్టిస్తున్నాడని నాగేశ్వరమ్మ అనే బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో టూటౌన్ సీఐ హనీష్ కోఆపరేటివ్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని మహిళలకు సూచించారు. అధికారం అడ్డుపెట్టుకుని మునిబాబు తమను మోసం చేశాడని, న్యాయం జరగకుంటే చావే శరణ్యం అంటే రోదిస్తూ మహిళలు వెనుదిరిగారు.

వైకాపా కార్యాలయానికి ఓసీ జారీపై.. నిబంధనల మేరకు వ్యవహరించండి

మచిలీపట్నం కార్పొరేషన్ కమిషనర్‌కు హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: వైకాపా కార్యాలయానికి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేసే విషయంలో చట్ట నిబంధనలు, అంతరాత్మ ప్రబోధం మేరకు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను హైకోర్టు ఆదేశించింది. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసీ) కోసం అన్ని దస్త్రాలతో తాజాగా దరఖాస్తు చేసుకోవాలని కృష్ణా జిల్లా వైకాపా అధ్యక్షుడు పేర్ని నానిని ఆదేశించింది. దానిపై నిర్ణయం తీసుకోవాలని కమిషనర్‌కు సూచించింది. భవన నిర్మాణంలో స్వల్ప ఉల్లంఘనలు జరిగి, అవి పరిష్కరించుకోదగినవి అయితే.. వాటిని సరిదిద్దుకునేందుకు పిటిషనర్‌కు అవకాశం ఇవ్వాలని పేర్కొంది. న్యాయం చేయడం న్యాయమూర్తుల పని మాత్రమే కాదని, ఆ బాధ్యత అధికారులపైనా ఉంటుందని వ్యాఖ్యానించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం మచిలీపట్నం కార్పొరేషన్ కమిషనర్ దాఖలు చేసిన అప్పీల్‌లో మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది.

ఉల్లంఘనలు జరిగాయి: ఏజీ: మచిలీపట్నంలోని వైకాపా కార్యాలయానికి ఓసీ ఇచ్చేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ పేర్ని నాని హైకోర్టులో వ్యాజ్యం వేశారు. విచారణ జరిపిన సింగిల్ జడ్జి.. ఇంప్యాక్ట్ ఫీజు కింద రూ.25 లక్షలు కార్పొరేషన్‌కు చెల్లించాలని పిటిషనర్‌ను ఆదేశించారు. ఆ తర్వాత ఓసీ ఇవ్వాలని కమిషనర్‌ను ఆదేశిస్తూ ఈ ఏడాది నవంబర్ 10న ఉత్తర్వులిచ్చారు. ఆ ఉత్తర్వులను సవాలు చేస్తూ కమిషనర్.. సీజే నేతృత్వంలోని ధర్మాసనం ముందు అప్పీల్ వేశారు. ఆయన తరఫున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ, 'ఈ భవన నిర్మాణానికి అనుమతులు లేవు. నిర్మాణంలో పలు ఉల్లంఘనలు జరిగాయి. ఓ వైపు క్రమబద్ధీకరించుకునేందుకు రుసుం చెల్లిస్తామని చెబుతూనే.. మరోవైపు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరుతున్నారు. అనుమతులు పొందాకే భవనం నిర్మించి ఉంటారని సింగిల్ జడ్జి అభిప్రాయపడి ఓసీ ఇవ్వాలని ఆదేశించారు' అని కోర్టు దృష్టికి తెచ్చారు. నాని తరఫున న్యాయవాది వై.నాగిరెడ్డి వాదించారు. భవన నిర్మాణానికి అనుమతులు ఉన్నాయని, రాజకీయ కారణాలతో సర్టిఫికెట్ ఇవ్వడం లేదని పేర్కొన్నారు.

వైకాపా నేత వినోద్‌పై సస్పెక్ట్ షీట్

కూనసాని వినోద్

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం - గుడివాడ, న్యూస్‌టుడే : విచ్చలవిడిగా జూద క్రీడల నిర్వహణతో రెచ్చిపోతున్న వైకాపా వ్యూహకర్త కూనసాని వినోద్‌పై కృష్ణా జిల్లా గుడివాడ పోలీసులు సస్పెక్ట్ షీటు తెరిచారు. గుడివాడకు చెందిన వైకాపా నేత, మాజీ మంత్రి కొడాలి నాని సహా మాజీ మంత్రులు పేర్ని నాని, జోగి రమేష్‌కు అత్యంత సన్నిహితుడు అయిన వినోద్‌పై గుడివాడ వన్‌టౌన్‌లో పలు కేసులు ఉన్నాయి. వైకాపా అధికారంలో ఉన్న నాటి నుంచి నేతల అండతో పట్టణంలో పలు రకాల జూదాలను నిర్వహిస్తున్న వినోద్‌ను కూటమి పార్టీ అధికారంలోకి రాగానే బెట్టింగ్ కేసులో అరెస్టు చేశారు. అనంతరం కొందరు కూటమి నేతలతో కూడా మంచి సంబంధాలు నెరపుతూ.. గన్నవరం, తేలప్రోలుకు చెందిన బడా బడా జూదరుల బ్యాచ్‌తో చేతులు కలిపి వ్యవహారాలు నడిపిస్తున్నాడు. ఈనేపథ్యంలో గుడివాడ పట్టణంలో భారీ ఎత్తున జూదాలు నిర్వహించగా 'ఈనాడు'లో కథనం ప్రచురితం కావడంతో పోలీసులు దృష్టి సారించడంతో కొద్ది రోజులు జూదాలు నిలిపేసి ఇటీవల మళ్లీ ప్రారంభించాడు. వినోద్ తన దుకాణంలోనే బెట్టింగ్‌లు ఆడుతున్నట్లు పోలీసులు గుర్తించారు.

వివాదంతో వెలుగులోకి.. : కొద్ది రోజుల క్రితం ఆన్‌లైన్ జూదాల నగదు లావాదేవీల వ్యవహారంలో గుడివాడ, గన్నవరం బెట్టింగ్ రాయుళ్ల మధ్య వివాదం జరగడంతో అసలు విషయం బయట పడింది. దీంతో వెంటనే గుడివాడ వన్‌టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్ ఈనెల 19న వినోద్‌ను అరెస్టు చేశారు. పలువురు ఫిర్యాదులను పరిశీలించిన పోలీసులు అతడిపై సస్పెక్ట్ షీట్‌ను ప్రారంభించారు. ఈ విషయంపై వన్‌టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జూదాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈక్రమంలో పలుమార్లు వివిధ రకాల జూదాలలో అరెస్టు అయిన వినోద్ తీరుమారకపోవడంతో అతనిపై సస్పెక్ట్ షీట్ ప్రారంభించామన్నారు. ప్రతీ ఆదివారం వినోద్ స్టేషన్‌కు వచ్చి కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని తెలిపారు.

104 సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్ (మచిలీపట్నం): 104 సర్వీస్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని 104 ఎంఎంయూ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మంగళవారం జిల్లా శాఖ ఆధ్వర్యాన ధర్నా చౌక్‌లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఫణికుమార్, మురళీకృష్ణ, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ భవ్య హెల్త్ సర్వీసెస్ 104 ఉద్యోగులకు తగ్గించిన వేతనాలను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. క్యాజువల్ లీవ్‌లను పునరుద్ధరించడంతో పాటు బఫర్ స్టాఫ్‌ను కొనసాగించాలన్నారు. విధుల నుంచి తొలగించిన యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారంపై సానుకూల స్పందన లేకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. నిరసన అనంతరం తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని కోరుతూ కలెక్టర్ డీకే బాలాజీకి వినతిపత్రం అందజేశారు.

టైరు పేలి కారు ఢీ.. ఇద్దరు యువకులు మృతి

మృతులు భాగ్యరాజు, రాఘవ

టైరు పగిలి ప్రమాదానికి కారణమైన కారు

చల్లపల్లి, న్యూస్‌టుడే: కారు టైరు పేలి పక్క దారిలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఇద్దరు యువకులు మృత్యువాత పడ్డారు. కార్లోని నలుగురూ క్షేమంగా ఉన్నారు. కృష్ణా జిల్లా చల్లపల్లి మండలం మాజేరు గ్రామ సమీపంలోని మచిలీపట్నం జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన ఈ రోడ్డు ప్రమాదం రెండు ఇళ్లల్లో విషాదాన్ని మిగిల్చింది. పులిగడ్డ పంచాయతీలో ఔట్‌సోర్సింగ్ విధానంలో అటెండర్, కంప్యూటర్ ఆపరేటర్లుగా విధులు నిర్వహిస్తున్న సిరివెళ్ల భాగ్యరాజు(24), చెన్ను రాఘవ (25)లు ఒకే ద్విచక్ర వాహనంపై కార్యాలయం పనుల నిమిత్తం మచిలీపట్నం డీపీవో కార్యాలయానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వీరిలో సిరివెళ్ల భాగ్యరాజుది కోడూరు మండలం పిట్టలంక కాగా, చెన్ను రాఘవది అవనిగడ్డ మండలం పులిగడ్డ గ్రామం. ★ గుడివాడకు చెందిన లోకేశ్వర్ తన కుటుంబంతో కలసి మోపిదేవి శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకుని మోపిదేవి నుంచి మచిలీపట్నం జాతీయ రహదారిలో వెళ్తుండగా మాజేరు చెక్‌పోస్టు వద్ద కారు టైరు పేలిపోవడంతో అదుపు తప్పి పక్కదారిలో ఎదురుగా వస్తున్న యువకుల ద్విచక్ర వాహనాన్ని వేగంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు ఇద్దరూ రోడ్డు మార్జిన్‌కు ఉన్న ఇనుప బారికేడ్లను ఢీకొని చెల్లాచెదురుగా పడిపోయారు. భాగ్యరాజు అక్కడికక్కడే మృతి చెందగా, రాఘవకు తీవ్ర గాయాలయ్యాయి. రాఘవ కుడిచేయి పూర్తిగా కోసుకుపోవడంతో రక్తస్రావమై పరిస్థితి విషమించింది. మెరుగైన వైద్యచికిత్స కోసం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా రాఘవ కూడా మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

★ ఉద్యోగ విధుల్లో భాగంగా రహదారి ప్రమాదంలో మృతిచెందడంతో వారి కుటుంబాలకు దిక్కెవరంటూ బంధువులు కన్నీరు మున్నీరవుతున్నారు. పిట్టల్లంకకు చెందిన భాగ్యరాజుకు ఈ ఏడాది అక్టోబర్‌లోనే వివాహం జరిగింది. కొత్త జీవితం మొదలవుతుందనుకున్న సమయంలోనే అతడు ప్రాణాలు కోల్పోవడంతో భార్యతోపాటు కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. పులిగడ్డకు చెందిన చెన్ను రాఘవకు గత గత ఏడాది వివాహం కాగా భార్య గాయత్రి నాలుగు నెలల గర్భిణీ అని బంధువులు తెలిపారు. సంఘటన స్థలాన్ని చల్లపల్లి ఎస్సై కె.వై.దాస్ పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 152, 161, 172 చికెన్ విత్ స్కిన్ - 294 చికెన్ స్కిన్‌లెస్ - 304.

రైతులకు సత్కారం

రైతులతో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, శాస్త్రవేత్తలు

ఘంటసాల, న్యూస్‌టుడే: దివంగత ప్రధాని చౌదరి చరణ్‌సింగ్ దేశాభివృద్ధికి చేసిన సేవలు ఆదర్శనీయమని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు రైతులను ఘంటసాల కృషివిజ్ఞాన కేంద్రంలో సత్కరించారు. కేవీకే సమన్వయకర్త డి.సుధారాణి, కూటమి నాయకులు చౌదరి బాబు, సుభాష్‌చంద్రబోస్, వెంకటరామకృష్ణ, కనకదుర్గ, ఎంపీడీవో సుబ్బారావు పాల్గొన్నారు.

ది మూలపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి.,

నెం., H-2067 మూలపాడు, ఇబ్రహీంపట్నం మండలం
NTR జిల్లా. Ph. No: 99514 58769

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా.. ది మూలపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి., నెం.H-2067, మూలపాడు, ఇబ్రహీంపట్నం మండలం, NTR జిల్లా నందు జరిగిన ఆర్థిక అవకతవకలకు సంబంధించి, ది జిల్లా సహకార అధికారి, యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ వారి ఉత్తర్వులు ఆర్.సి.నెం. 1150/2025 దాఖలా ది ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం 1964 సెక్షన్ 51 విచారణ అధికారిగా నన్ను నియమించియున్నారు. కావున సంఘ సభ్యులందరూ తమకు సంఘం నందు గల వ్యక్తిగత ఖాతాల వివరములు అనగా షేరు ధనము, లోన్స్/డిపాజిట్లు సరిచూసుకొనుటకు ది. 26/12/2025 నుండి 31/12/2025 వరకు సంఘ పనిదినములలో మరియు కార్యాలయపు పనివేళల్లో హాజరు కావలసినదిగా కోరటమైనది. అట్లు హాజరు కాని యెడల సంఘము వద్ద గల సమాచారము ఆధారంగా వారి ఖాతాల నిల్వలు ధృవీకరించబడునని తెలియజేయటమైనది.

సం/- కె. ఊర్మిళ
అసిస్టెంటు రిజిస్ట్రారు / 51 ఎంక్వయిరీ అధికారి, మూలపాడు PACS

బాల్య వివాహాల నియంత్రణ అందరి బాధ్యత

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి జిల్లా జడ్జి గాజుల వెంకటేశ్వర్లు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే : బాల్య వివాహాల నియంత్రణ అందరి బాధ్యత అని ఇన్‌ఛార్జి జిల్లా జడ్జి గాజుల వెంకటేశ్వర్లు అన్నారు. మచిలీపట్నంలోని న్యాయ సేవాసదన్‌లో మంగళవారం కృష్ణా డిస్ట్రిక్ట్ డైరెక్టర్ ఇంప్లిమెంటేషన్, క్రై సంస్థ సహకారంతో బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అంశాలపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా చట్టపరంగా శిక్షలు అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు. కారణం ఏదైనా బాల్య వివాహాలు చేస్తే చట్టపర చర్యలకు బాధ్యులు అవుతారన్న విషయాన్ని గుర్తించుకోవాలని సూచించారు. పలువురు యువత చిన్న వయసులోనే ప్రార్థన మందిరాల్లో వివాహాలు చేసుకోవడం, తర్వాత పెద్దలు అంగీకరించక పోలీసుస్టేషన్లను ఆశ్రయిస్తున్నారని అన్నారు. కేసులు నమోదైతే బంగారం లాంటి భవిష్యత్తు ఇబ్బందుల్లో పడుతుందని అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కేవీఆర్ కృష్ణయ్య, న్యాయవాదులు చీలి మునలయ్య, ఎం.రవికుమార్ బాల్య వివాహాల నియంత్రణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టాల గురించి వివరించారు. డీవైఈవో శేఖర్‌సింగ్, దిశ పోలీస్‌స్టేషన్ సీఐ వాసు, క్రై సంస్థ ప్రతినిధి కె.సుధారాణి పాల్గొన్నారు.

నర్సింగ్ హోం తనిఖీ

సూచనలు చేస్తున్న డీఎంహెచ్‌వో యుగంధర్

అవనిగడ్డ: స్థానిక హరిత నర్సింగ్ హోంను మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి.యుగంధర్ సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్కానింగ్ పరీక్షలు, రికార్డులు, డెలివరీల వివరాలు, తదితర అంశాలను పరిశీలించారు. నిబంధనల ప్రకారం రికార్డులు నిర్వహించాలని, ఆసుపత్రిలో అన్ని రకాల ఏర్పాట్లు ఉండాలని చెప్పారు. జిల్లా అధికారులు ఎస్.ఆనంద్ మణికుమార్, స్థానిక పర్యవేక్షకులు తారకరామారావు పాల్గొన్నారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్‌సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ ✆81422 92071

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

FINANCIAL SERVICES

విజయవాడ, కృష్ణా జిల్లా పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రాపర్టీస్‌పై ఫైనాన్స్ ఇవ్వబడును. సంప్రదించండి. ✆ 94949 73974.

REAL ESTATE

FLAT FOR SALE

గురునానక్ కాలనీ కాపీడే ఎదురు రోడ్డులో జూని ఎన్‌క్లేవ్ నందు 4th ఫ్లోర్‌లో 2B/R ఫ్లాట్ అమ్మబడును. ✆ 98485 49321/ 88970 87168.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

TO LET

COMMERCIAL

పటమట బందరురోడ్డు ఫేస్ గోల్డెన్ టవర్స్ గ్రౌండ్ ఫ్లోరునందు 11x26 కొ.గల షాపు ఆఫీసులకు/ షాపులకు అద్దెకు. ✆ 98669 75877, 93962 03890

JOBS

Walk-in-Interview మార్కెటింగ్ డిగ్రీతో 1 లేదా 2 సం||ల అనుభవం ఉన్న స్త్రీ/ పురుషులు ఉద్యోగము కొరకు ఇంటర్వ్యూకు వ్యక్తిగతంగా హాజరు కాగలరు. లోకేష్ ఇండస్ట్రీస్, మంతెన గ్రామము, ఉప్పులూరు రైల్వేస్టేషన్ రోడ్డు. ✆ 94935 79226.

Wanted lady helper, Age 18 to 32, qualification: 10 th, place: Ayyappa nagar vijayawada (prefer Ayyappa nagar local person) Contact: 83090 07906

విశాలాంధ్ర రోడ్‌లోని ప్రముఖ కాస్మెటాలజి క్లీనిక్‌లో పనిచేయుటకు పార్ట్‌టైం/ ఫుల్‌టైం లేడీ స్టాఫ్ కావలెను అనుభవముగల థెరపిస్టులకు ప్రాధాన్యత. ✆ 82972 55517.

ప్రముఖ సుజన ఏజన్సీ నందు పనిచేయుటకు గూడ్స్ ఆపే ఆటో డ్రైవర్స్ మరియు హెల్పర్స్ కావలెను. గిరి స్ట్రీట్, S.N పురం, VJA. ✆ 98483 61888.

ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టార్గెట్ లేదు, కనీస జీతం 10K+ ఇన్సెంటివ్‌లు మరియు ప్రయాణ భత్యాలు. ✆ 91770 56787.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

ఫలితాల సాధనకు ప్రణాళిక అమలు

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే : పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించడానికి వంద రోజుల ప్రణాళికను అమలు చేయాలని ఎంఈవో- 2 వై.హరనాథ్ తెలిపారు. పట్టణంలోని బీజేకే జడ్పీ ఉన్నత పాఠశాలలో పది విద్యార్థుల వంద రోజుల ప్రణాళిక, స్టడీ అవర్లు జరుగుతున్న తీరును ఆయన మంగళవారం పరిశీలించారు. విద్యార్థులు తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.

సంఘ కార్యదర్శిగా రవీంద్రబాబు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ మచిలీపట్నం తాలూకా యూనిట్ కార్యదర్శిగా ఆడిట్ విభాగ ఉద్యోగి సోమల రవీంద్రబాబును నియమించినట్లు సంఘ జిల్లా కార్యదర్శి తోట వరప్రసాదు తెలిపారు.

ధర వరలు

టమాట 48, వంగ 20, బెండ 36, పచ్చిమిర్చి 40, కాకర 48, క్యాబేజీ 24, క్యారెట్ 35, దొండ 34, బంగాళదుంప 29, ఉల్లిపాయలు 30, గోరుచిక్కుడు 40, దోస 34, సొర 20,18, అరటికాయ 7,8, చిక్కుళ్లు 40, బీర 40, చామదుంప 26, మునగ 15/14, కంద 40, బీట్‌రూట్ 30, కీరదోస 40, బీన్స్ 80, క్యాప్సికం 60, అలసందలు 50, చిలకడదుంప 40, కొత్తిమీర 14/07, పుదీనా 15/05 **బుధవారం రైతుబజారుకు సెలవు, గురువారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తి, ఫోన్ 91823 61295లో సంప్రదించవచ్చు.**

- మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే

సినిమాలు

రేవతి : అవతార్-3
మినీ రేవతి : గుర్రం పాపిరెడ్డి
సిరికృష్ణ : అఖండ-2
సిరి వెంకట్ : అవతార్-3

ప్రతిభ చాటారు.. బహుమతులు సాధించారు

రుస్తుంబాద నగరపాలక సంస్థ బాలికల పాఠశాలలో విజేతలతో హెచ్ఎం, ఉపాధ్యాయులు

స్టార్ కళాశాలలో విజేతలతో ప్రిన్సిపల్, తదితరులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే : నగరంలోని రుస్తుంబాద నగరపాలక సంస్థ బాలికల ఉన్నత పాఠశాల, స్టార్ ఇంటర్ కళాశాలల్లో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన వ్యవహారాలు, జనరల్ నాలెడ్జ్ అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించగా విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారు. రుస్తుంబాద నగరపాలక సంస్థ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో జి.సునంద, కె.మహిమ, ఎస్.రిపిక వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు హెచ్ఎం డి.ఇందిరాదేవి, ఉపాధ్యాయులు ఎ.సరోజ, కె.రాగసుధ బహుమతులు అందజేశారు.

☛ స్టార్ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులు వై.లక్ష్మీశ్రవణ్, ఎన్.చంద్రికబాయి, జి.పూర్ణ ఆనంద్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. వారికి ప్రిన్సిపల్ ఎంఎల్ ఆదిత్య, వైస్ ప్రిన్సిపల్ ఎన్.ఓంకారేశ్వరరావు తదితరులు బహుమతులు అందజేశారు. కళాశాల యాజమాన్య ప్రతినిధులు పి.శ్రీరామ్, బి.అయ్యప్పస్వామి విజేతలను అభినందించారు.

వరుస చోరీలతో గ్రామస్థులు బెంబేలు

సీతనపల్లి(కృత్తివెన్ను), న్యూస్‌టుడే : మండల పరిధిలోని అడ్డపర్ర గ్రామంలో వరుస దొంగతనాలతో గ్రామస్థులు బెంబేలెత్తి పోతున్నారు. ఒకే రాత్రి నాలుగు ఇళ్లతో పాటు, స్థానిక రామాలయంలో కూడా చోరీ చేసి అనేక వస్తువులు దొంగిలించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు.. సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రామాలయం గేట్లు పగలగొట్టి సీతాదేవి బంగారు మంగళ సూత్రాలను, రెండు ఇళ్ల తాళాలు పగలగొట్టి వెండి వస్తువులు, అదే గ్రామంలోని మరో రెండు నివాసాల్లో నగదు దొంగిలించినట్లు స్థానికులు తెలిపారు. కృత్తివెన్ను ఎస్సై ఎ.పైడిబాబు, డీఎస్పీ సీహెచ్.రాజా సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ఆయా ప్రాంతాలను తనిఖీ చేశారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం వచ్చి పరిశీలించింది. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

బంటుమిల్లి, న్యూస్‌టుడే : సచివాలయ సిబ్బంది విధులను బాధ్యతగా నిర్వర్తించాలని డీఎల్పీవో ఝాన్సీలక్ష్మి అన్నారు. చోరంపూడి, మల్లంపూడి, ముల్లపర్రు సచివాలయాలను ఆమె మంగవారం పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.

కలెక్టర్ ఆదేశాలతో నిలిచిన తవ్వకాలు

పెడన: చెన్నూరులో చెరువుల తవ్వకాలపై సరిహద్దు రైతుల నిరసనల మధ్య మంగళవారం ఆ గ్రామంలో తవ్వకాలను మొదలు పెట్టారు. సోమవారం పీజీఆర్ఎస్‌లో రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్‌ను కలెక్టర్ విచారణకు ఆదేశించడంతో సోమవారం సాయంత్రం జేడీ చెన్నూరులో విచారించి తవ్వకాలను తాత్కాలికంగా నిలిపేయాలని ఆదేశించారు. అయితే జేడీ ఆదేశాలను బేఖాతర్ చేస్తూ మంగళవారం ఉదయం తవ్వకాలు మొదలు పెట్టడంతో గ్రామానికి చెందిన మహిళా రైతు గుడిశేవ తేజ ధరణి కలెక్టర్‌కు మరో మారు ఫోన్‌లో ఫిర్యాదు చేయడంతో తవ్వకాలను నిలిపేశారు. ఇదిలా ఉండగా పంట భూముల విస్తీర్ణం అధికంగా ఉన్న చెన్నూరులో రైతుల అంగీకారం లేకుండా 200 ఎకరాలను ఆక్వా జోన్ కిందకు తీసుకురావడాన్ని రైతులు నిరసిస్తున్నారు. చెరువుల తవ్వకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని మహిళా రైతు ధరణి తెలిపారు.

బాల సృజన.. భళా యోచన

ప్రతి ఒక్కరిలోనూ భిన్నమైన ఆలోచనలు, రకరకాల ఊహలు ఉంటాయి. వాటిని గుర్తించి వెన్నుతట్టి ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టించడమే కాదు సమాజానికి అవసరమైన అనేక సౌకర్యాలు సమకూరతాయి. అలా మచిలీపట్నంలో నిర్వహించిన జిల్లాస్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో వివిధ ప్రాంతాల విద్యార్థులు తమ ఊహలకు రూపాలు ఇచ్చి ప్రత్యేకత చాటుకున్నారు. పలు నమూనాలు ఆలోచింప చేయడంతో పాటు అందరి మన్ననలు అందుకుని రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాయి. ఆ నమూనాల ప్రత్యేకతపై ప్రత్యేక కథనం.

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

సులువుగా లెక్క... చేయొచ్చు పక్కా

రిక్రియేషన్ మేథమెటికల్ మోడలింగ్ విభాగంలో మొవ్వ మండలం కాజ జడ్పీహెచ్ఎస్ 9వ తరగతి **పి.ప్రవస్థి, కె.జనని** తీర్చిదిద్దిన నమూనా జిల్లాస్థాయిలో మొదటి స్థానం సాధించింది. చాలామందికి లెక్కలు అంటే కష్టంగా భావిస్తుంటారు. కూడిక, తీసివేత, హెచ్చవేత ఇలా ఏదైనా సులువుగా చెప్పేలా వీరు వివిధ రకాల మోడల్స్‌ను తీర్చిదిద్ది ప్రదర్శించారు. ఉపాధ్యాయిని ఎం.రాణి సహకారం అందించారు.

ప్రకృతి సాగు చేద్దాం.. ఆరోగ్యంగా ఉందాం

చాలామంది ఇంటి ప్రాంగణంలో సరిపడా ప్రదేశం లేక పెరటి తోటలు సాగు చేయలేక ఇబ్బందులు పడుతుంటారు. అలాంటి వారికి తమ వర్టికల్ ఫామింగ్ నమూనా ఉపయోగపడుతుందని బాపులపాడు మండలం కొత్తపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు **ఎం.వర్షిణి, బి.నిఖిత** చెబుతున్నారు. 8వ తరగతి చదువుతున్న వీరు నీటివృథా అరికట్టడంతో పాటు ప్రకృతి సాగు ఆవశ్యకత, రసాయనిక ఎరువులు మాని జీవామృతం, పంచగవ్య పిచికారీ చేసే విధానం వివరించారు. ఉపాధ్యాయిని ఎస్.సౌమ్య ప్రోత్సాహంతో తీర్చిదిద్దిన నమూనా సస్టైనబుల్ అగ్రికల్చర్ విభాగంలో మొదటి స్థానం దక్కించుకుంది.

నీటిని పొదుపు చేద్దాం

ఇంటిపై నుంచి జారే వర్షపునీటిని ట్యాంకు, కొలనులో నిల్వ చేసి తిరిగి వినియోగించి.. భావితరాలకు నీటి ఇబ్బంది లేకుండా చూడొచ్చంటున్నారు బాపులపాడు మండలం మడిచర్ల జడ్పీహెచ్ఎస్ 8వ తరగతి విద్యార్థులు **బి.ప్రశాంత్ లావణ్య.** సేకరించిన వర్షపునీటిని బొగ్గు, రాళ్లు, ఇసుకతో వడపోసి అవసరాలకు వినియోగించడంతో పాటు పెరటి తోటలు, సాగుకు కూడా వాడేలా నమూనాను వారు వివరించారు. ఉపాధ్యాయిని జి.అనూరాధ సహకారంతో రూపొందించిన నమూనా వాటర్ మేనేజ్‌మెంట్ విభాగంలో ప్రథమ స్థానం దక్కించుకుంది.

విద్యుత్తు బిల్లు సమస్య ఉండదు

ఎవరికివారు ఇంటిపై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే విద్యుత్తు బిల్లు సమస్య ఉండదని, మిగులు విద్యుత్తును విక్రయించి ఆదాయం పొందవచ్చంటున్నారు పమిడిముక్కల జడ్పీహెచ్ఎస్ 8వ తరగతి విద్యార్థులు **పి.రిషిత, టి.నాగ శ్రీవైష్ణవి.** కేంద్ర ప్రభుత్వం రాయితీపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నందున అందరూ వినియోగించుకోవాలని, ఇది పర్యావరణ పరిరక్షణకు దోహద పడుతుందని అంటున్నారు. ఉపాధ్యాయుడు వై.శ్రీనివాసరావు సహకారంతో తీర్చిదిద్దిన నమూనా గ్రీన్ ఎనర్జీ విభాగంలో జిల్లాలో ప్రథమస్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైంది.

ప్రతి ఒక్కరికి ప్రేమ.. క్షమాగుణం ఉండాలి

విద్యార్థినుల నృత్య ప్రదర్శన

బంటుమిల్లి, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరు ప్రేమ, క్షమాగుణం, సత్యం లక్షణాలు కలిగి ఉండాలని స్థానిక సెయింట్ జాన్స్ హైస్కూల్ కరస్పాండెంట్ సాబుజాన్, ప్రిన్సిపల్ ఝాన్సీ సాబు అన్నారు. ఆ పాఠశాలలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. సీఎస్ఐ చర్చి డీనరీ ఛైర్మన్ రాజశేఖర్, మహిమ కుమారి, తోట జాషువా తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ జాన్స్‌లో సెమీ క్రిస్మస్ : భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే : స్థానిక సెయింట్‌జాన్స్ పాఠశాలలో మంగళవారం సెమీ క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు కొనకళ్ల జగన్నాధరావు (బుల్లయ్య), విశ్రాంత డీవైఈవో డి.విజయలక్ష్మి, విశ్వభారతి పాఠశాల ప్రిన్సిపల్ గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నారాయణరావు

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు

రికార్డు పరిశీలిస్తున్న డీఎస్పీ రాజా, పక్కన సీఐ నాగేంద్ర ప్రసాద్, ఎస్సై గణేష్ కుమార్

బంటుమిల్లి : మండల కేంద్రంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు, సీసీ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు బందరు డీఎస్పీ సీహెచ్.రాజా అన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా మంగళవారం ఆయన బంటుమిల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. రికార్డులు, పరిసరాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్టేషన్ పనితీరు బాగుందని ప్రశంసించారు. తొలుత ఎస్సై గణేష్ కుమార్, సిబ్బంది డీఎస్పీకి గౌరవ వందనం చేశారు. పెడన సీఐ నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

పొగమంచుతో వాహనదారుల కష్టాలు

పొగమంచు వాహనదారులను తీవ్ర ఇబ్బందులు పెడుతోంది. మంగళవారం తెల్లవారుజామున మంగినపూడి బీచ్‌రోడ్డులో పొగమంచు దట్టంగా ఆవరించటంతో 5 మీటర్ల దూరంలోని మనుషులు, వాహనాలు కనిపించని పరిస్థితి ఏర్పడింది. పగలే వాహనాల లైట్లు వేసుకుని మెల్లమెల్లగా కదులుతూ ప్రయాణం కొనసాగించారు.

- మచిలీపట్నం రూరల్, న్యూస్‌టుడే

వ్యర్థాలు తొలగించడం మరిచారా?

నగరంలోని వివిధ మురుగు కాలువల్లో వ్యర్థాలు తొలగించక మురుగు పారుదలకు ఆటంకంగా మారాయి. హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రధాన రహదారి పక్కన ఉన్న ప్రధాన కాలువలో వ్యర్థాలు అడ్డుగా ఉన్నాయి. కొంతకాలంగా ఇలాగే ఉన్నా పట్టించుకోవడం లేదని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. -మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

క్వాంటమ్ కంప్యూటింగ్‌కు ఉజ్వల భవిష్యత్తు

పెడన: వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను ఇంజినీరింగ్ విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో నందమూరు వాసవీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌లో క్వాంటమ్ ఇంజినీరింగ్‌కు అధిక ప్రాధాన్యముందని, మాదక ద్రవ్యాల నియంత్రణ, క్లిష్టతరమైన సాంకేతిక సమస్యలకు పరిష్కారం, ఆర్థిక వ్యవహారాల సరళతరం తదితర ప్రయోజనాలు క్వాంటమ్‌కు ఉందన్నారు. ప్రిన్సిపల్ డా.బీఆర్ఎస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.డి.రాజా రమేశ్, డిప్లొమో కళాశాల ప్రిన్సిపల్ ఎన్వీకే ప్రసాద్ పాల్గొన్నారు.

సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో విద్యార్థులు

ప్రభుత్వ పథకాలకు విరివిగా రుణాలు అందించాలి

బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే : ప్రభుత్వ పథకాలైన పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంకి అధిక ప్రాధాన్యం ఇచ్చి.. రుణాలు మంజూరు చేసి.. వ్యాపారాభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని కలెక్టర్ డీకే బాలాజీ బ్యాంకర్లను కోరారు. కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన జిల్లా బ్యాంకర్ల సంప్రదింపుల సమితి సమావేశంలో ఆయన వివిధ అంశాలపై సమీక్షించారు. ప్రధానమంత్రి ఉపాధి హామీ పథకం (పీఎంఈజీపీ) కింద 121 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 30 దరఖాస్తులకు రూ.1.65 కోట్ల రుణం సమకూర్చారని చెబుతూ మిగిలిన వాటిని పరిశీలించాలని సూచించారు. జిల్లాలో గుర్తించిన 170 మంది మహిళా వ్యాపారవేత్తలకు సహకారం అందించాలన్నారు. పీఎం సూర్యఘర్ పథకంలో జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉండటం, బ్యాంకు లింకేజీ రుణాల విషయంలో 126 శాతం సాధించడాన్ని ప్రస్తావిస్తూ అందుకు సహకరించిన అధికారులు, బ్యాంకర్లకు అభినందనలు తెలిపారు. ఆర్బీఐ ప్రతినిధి నవీన్, ఇండియన్ బ్యాంక్ ఏజీఎం రామమూర్తి, ఎల్డీఎం రవీంద్రరెడ్డి పాల్గొన్నారు. జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని కలెక్టర్ డీకే బాలాజీ చెప్పారు. కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన జిల్లా పరిశ్రమలు, పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు.

ప్రజలకు సుపరిపాలన అందించాలి : ప్రజలకు సుపరిపాలన అందించాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సుపరిపాలన వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులకు కార్యశాల నిర్వహించి సుపరిపాలనకు సంబంధించిన సప్త సూత్రాలను వివరించారు.

చిన్నారుల భవిష్యత్తుకు భవిష్య పథకం

పథకం పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఛైర్మన్ జీవన్, బ్రాంచ్ మేనేజర్లు

మచిలీపట్నం (కోనేరు సెంటరు), న్యూస్‌టుడే : చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు భవిష్య 369 పథకాన్ని నూతనంగా ప్రారంభిస్తున్నట్లు గోదావరి కృష్ణ కో-ఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్ మేడూరి జీవన్ ప్రకటించారు. పరాసుపేటలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన వివిధ బ్రాంచుల మేనేజర్లతో కలిసి జీకే భవిష్య 369 పేరుతో నూతన పొదుపు పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణాలో 23 శాఖల ద్వారా తమ సొసైటీ 17 వేలమంది ఖాతాదారులకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. 2019లో ప్రారంభించిన సొసైటీ 2025 మార్చి నాటికి లాభాల్లో పయనిస్తున్నట్లు చెప్పారు. భవిష్య పథకం ద్వారా చిన్నారుల పేరున రూ.లక్ష డిపాజిట్ చేస్తే మూడేళ్ల కాలానికి రూ.1.43 లక్షలు, ఆరేళ్లకు రూ.2.00 లక్షలు, తొమ్మిదేళ్లకు రూ.3.00 లక్షలు చెల్లిస్తారని వివరించారు. చిరు వ్యాపారులను ప్రోత్సహించేలా జీకే ఉజ్వల రుణాలు ఇస్తున్నామన్నారు. నారీ సంకల్ప్ గ్రూపు రుణాల్లో భాగంగా 3 వేలమంది మహిళలకు రుణాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అల్పాదాయ వర్గాలకు చెందిన చిన్నారుల ప్రాథమిక విద్యకు సంబంధించి పొదుపు పథకాన్ని ప్రవేశ పెట్టేందుకు సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. సొసైటీ రీజనల్ హెడ్ శివరామకృష్ణ, మచిలీపట్నం శాఖ మేనేజర్, క్లస్టర్ హెడ్ వీఎస్ఆర్ ఆంజనేయులు, చల్లపల్లి శాఖ మేనేజర్ కిషోర్, సొసైటీ షేర్ హోల్డర్లు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న పోలీసులకు ప్రశంసలు

ఎస్పీ విద్యాసాగర్ నాయుడు నుంచి ప్రశంసాపత్రం స్వీకరిస్తున్న వెంకటరత్నం

ప్రశంసా పత్రం అందుకుంటున్న కృష్ణమూర్తి

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే : ఖాకీ యూనిఫాం మాటున కాఠిన్యమే కాదు.. మానవత్వం కూడా పరిమళిస్తుందని చాటిన పోలీస్ సిబ్బంది అధికారుల ప్రశంసలు అందుకున్నారు. పెనమలూరు స్టేషన్‌లో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ వై.వెంకటరత్నం ఎర్రటి ఎండలో విధులు నిర్వహిస్తుండగా పాఠశాల నుంచి చెప్పులు లేకుండా ఇంటికి వెళ్తున్న చిన్నారులను చూసి ఆయన హృదయం ద్రవించింది. వెంటనే ఆయన సమీపంలోని చెప్పుల దుకాణానికి వారిని తీసుకెళ్లి నచ్చిన చెప్పులను సొంత ఖర్చుతో కొని ఇచ్చారు. ఇది తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయన్ను ప్రశంసించారు. డ్రోన్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తూ నగరంలోని ఆర్‌పేటలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న కె.కృష్ణమూర్తి తన జన్మదినం సందర్భంగా దుప్పట్లు, రగ్గులు కొని రహదారుల పక్కన నివసించే వారికి పంపిణీ చేశారు. ఇలా సేవాభావంతో పోలీస్ శాఖకు గౌరవం తీసుకువస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్న ఈ ఇద్దరిని మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులు, ఇతర సిబ్బంది సమక్షంలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, ఏఎస్పీ వీవీ నాయుడు అభినందించారు. శాలువాలతో వారిని సత్కరించి ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు.

వైభవంగా మండల పూజా మహోత్సవాలు

ప్రత్యేక అలంకరణలో అయ్యప్పస్వామి

ఈడేపల్లి ప్రసన్నాంజనేయస్వామి

మచిలీపట్నం (గొడుగుపేట) : నగరవనంలోని చెమ్మనగిరిపేట అయ్యప్ప దేవాలయంలో మండల పూజా మహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఈనెల 25 నుంచి 27 వరకు విశేష ఉత్సవాలు నిర్వహించనున్నట్లు శ్రీధర్మశాస్త్ర భక్త బృంద ప్రతినిధులు తెలిపారు. 25న సహస్ర కలశాభిషేకం, శ్రీనృసింహ పాశుపత హోమం, దివ్యపడి పూజ, 26న మహాభిషేకాలు, శ్రీనివాస గానామృతం, 27న లక్ష్మీ గణపతి హోమం, మహా పూర్ణాహుతి, స్వామి ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. భక్తులు, అయ్యప్ప దీక్షాపరులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. మంగళవారం ఆలయంతో పాటు ఈడేపల్లి ప్రసన్నాంజనేయస్వామి తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజా క్రతువులు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో దైవ దర్శనం చేసుకున్నారు.

పీవీ పాలనా దక్షత నేటితరానికి ఆదర్శం

పీవీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ప్రముఖులు

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే : మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పాలనా దక్షత నేటితరం నాయకులకు ఆదర్శమని పలువురు వక్తలు పేర్కొన్నారు. పీవీ వర్ధంతి పురస్కరించుకుని మంగళవారం మున్సిపల్ పార్కు వద్ద ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి స్థానిక ప్రముఖులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ ఛైర్మన్ బాబాప్రసాద్, డా.ధన్వంతరి ఆచార్య, పీవీ ఫణికుమార్ తదితరులు మాట్లాడుతూ పీవీ తెలుగువారు కావడం గర్వకారణం అన్నారు. ప్రపంచ శిఖరాగ్ర మహాసభలో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని బట్టబయలు చేసిన ధీరోదాత్తుడంటూ కొనియాడారు. కేవలం తన మేధస్సుతో మైనార్టీ ప్రభుత్వాన్ని ఐదేళ్ల పాటు నడిపి.. దేశ ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు తీసుకువచ్చిన మేధావి అంటూ ప్రశంసించారు. వివిధ పక్షాల నాయకులు ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, హరికృష్ణ, నాగరాజు, పుప్పాల ప్రసాద్, సుబ్రమణ్యం, శర్మ, భవిష్య పాల్గొన్నారు.

సాటి మనిషికి సాయం చేస్తేనే సంతృప్తి

సంధ్యను సన్మానించిన ప్రముఖులు

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే : సాటి మనిషికి సాయం చేస్తే దొరికే సంతృప్తి ముందు ఏ సంపదా సాటిరాదని జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్ బండి రామకృష్ణ అన్నారు. శాయన వీరభద్రయ్య- వీరరాఘవమ్మ సేవా సమితి అధ్యక్షుడు, విశ్రాంత అదనపు ఎస్పీ శాయన సుశీలరావు కుమార్తె శాయన సంధ్య (అమెరికా, డల్లాస్) సన్మాన కార్యక్రమం మంగళవారం స్థానిక ఆర్కే కళాశాలలో నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సాయం చేసే గుణాన్ని అలవరచుకోవాలన్నారు. ఉన్నత స్థాయికి ఎదిగినా.. తండ్రి ఆశయాలకు అనుగుణంగా పేద విద్యార్థులకు సాయం చేస్తున్న సంధ్య మహిళా సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని కొనియాడారు. ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ సంధ్య సేవలను ప్రశంసించారు. సన్మాన గ్రహీత సంధ్య మాట్లాడుతూ విద్యార్థుల వద్ద విద్య ఉంటే ఇతరత్రా ఏమీ అవసరం లేదని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ శివరామకృష్ణయ్య, సీనియర్ జర్నలిస్టు కె.వి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికడదాం

తపసిపూడి (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే : బాల్య వివాహాలను అరికట్టి స్త్రీ శక్తిని కాపాడుదామని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. బాల్ వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తపసిపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. సభలో పలువురు మాట్లాడుతూ బాల్యంలో వివాహాల కారణంగా బాలికల్లో ఎదుగుదల లోపిస్తుందని, వారు కుటుంబం పట్ల బాధ్యతలను సక్రమంగా నిర్వహించే శారీరక పటుత్వం నశిస్తుందని అన్నారు. బాలికలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా బాల రక్షణ విభాగం అధికారి చంద్రమ్మ, వాసవ్య మహిళా మండలి ప్రోగ్రామ్ కో- ఆర్డినేటర్ సీహెచ్ ఉషారాణి, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయిని ధూళిపూడి శారదాదేవి, అంగన్‌వాడీ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

సంగమూడి(కృత్తివెన్ను) : బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాలు పని చేయాలని సీడీపీవో ఎం.సముద్రవేణి అన్నారు. మండలంలోని సీతనపల్లి పంచాయతీ సంగమూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. పాఠశాల ఉపాధ్యాయులు, సూపర్‌వైజర్ ఝాన్సీ లక్ష్మీరాణి, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సత్తా

బంటుమిల్లి: స్థానిక కొమ్మారెడ్డి హైస్కూల్ విద్యార్థి పి.యోక్షిత కాకినాడ జిల్లా సామర్లకోటలో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానం సాధించి పతకం, ప్రశంస పత్రం అందుకుంది. ఈ సందర్భంగా ఆ బాలికను పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిశోర్, కరస్పాండెంట్ శోభ, అధ్యక్షుడు కొమ్మరెడ్డి చైతన్య, హరణి, శిక్షకుడు వెంకటేశ్వరరావు మంగళవారం అభినందించారు.

లబ్ధిదారులు గృహాలను నిర్మించుకోవాలి

పెడన గ్రామీణం: మండలంలో గృహ నిర్మాణ లబ్ధిదారులు త్వరగా నిర్మించుకోవాలని ఎంపీడీవో ఎ.అరుణ కుమారి తెలిపారు. మండలంలోని చేవేంద్ర, కొప్పల్లి, కమలాపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించుకుంటున్న గృహాలు, మరుగుదొడ్లను ఆమె మంగళవారం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. నిర్మాణ సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో నిర్దేశిత లక్ష్యాల సాధనకు అధికారులు కృషి చేయాలన్నారు.

ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

గూడూరు: చలమలశెట్టి ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాద బాధితులు సింహాద్రి, దుర్గారావుల కుటుంబ సభ్యులకు మంగళవారం నిత్యావసర వస్తువులు, వంట సామగ్రి, దుస్తులు తదితరాలను అందించారు. ట్రస్టు ప్రతినిధులు భట్ట సాయికుమార్, ముదునూరి రాము, ట్రస్ట్ మేనేజర్ చలమలశెట్టి పాండు రంగారావు పాల్గొన్నారు.

కష్ట సమయంలో అండగా..

బంటుమిల్లి: కష్ట సమయంలో బాధితులకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని శ్యామల ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు అంగర రామమోహనరావు, ట్రస్ట్ ఛైర్మన్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ అంగర రంగనాథ్ అన్నారు. బంటుమిల్లిలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కోటేశ్వరరావు కుటుంబ సభ్యులకు మంగళవారం ట్రస్ట్ తరఫున రూ.5 వేలు నగదు, 50 కిలోల బియ్యం, నిత్యావసర సరకులు, వంట సామగ్రిని అందించారు. రాజులపాటి జానకి, శివ, వాణి, రమ, రజని, వెంకట నవీన్, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు రాత పుస్తకాలు అందజేత

లక్ష్మీపురం(కృత్తివెన్ను): మండల పరిధి లక్ష్మీపురం జడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు లయన్ షేక్ రఫీ ఘోరి చేతుల మీదుగా రాత పుస్తకాలు పంపిణీ చేశారు. లయన్ నర్రా సాయిబాబు రమాదేవి ఛారిటబుల్ ట్రస్ట్ చల్లపల్లి వారి ఆధ్వర్యంలో వీటిని మంగళవారం అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.జగన్మోహనరావు, సర్పంచి పులగం సుబ్రహ్మణ్యం, పాఠశాల ఛైర్మన్ పులగం భాస్కరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మినుములో యాజమాన్య పద్ధతులు పాటించాలి

పెడన గ్రామీణం,: మినుము రైతులు యాజమాన్య పద్ధతులు పాటించి అత్యధిక దిగుబడులు సాధించాలని ఏవో సజ్జా జెన్నీ తెలిపారు. మండలంలోని మడక, సింగరాయపాలెం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన పొలం బడి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కలుపు నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులకు వివరించారు.

కేంద్రం వైఖరి గర్హనీయం

నిరసన తెలుపుతున్న వామపక్ష నాయకులు

మచిలీపట్నం (కోనేరు సెంటరు), న్యూస్‌టుడే : ప్రజా వ్యతిరేక బిల్లులపై పార్లమెంట్‌లో తగిన చర్చ లేకుండా కేంద్రం ఆమోదింప చేసుకోవడం గర్హనీయమని వామపక్ష నాయకులు పేర్కొన్నారు. కేంద్ర వైఖరిని ఖండిస్తూ మంగళవారం చమ్మనగిరిపేట గాంధీబొమ్మ శివాలయం వద్ద 10 వామపక్ష సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా పక్షాల నాయకులు కొడాలి శర్మ, చీకటి రాజేష్, చంద్రపాల్, మోదుమూడి రామారావు, దేవభక్తుని నిర్మల మాట్లాడుతూ సామాన్యుల నడ్డి విరిచి పెట్టుబడిదారులకు దోచి పెట్టేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందంటూ దుయ్యబట్టారు. ఉపాధి హామీ పని దినాలు పెంచుతున్నట్లు చెబుతూ నిధుల మంజూరులో కేంద్ర వాటా తగ్గించడం దారుణమని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు అరికట్టి పని భద్రత కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రకు కేంద్రం పాల్పడుతోందన్నారు. కేంద్ర విధానాలపై ప్రజలను చైతన్యపరిచి బుద్ధి చెబుతామంటూ హెచ్చరించారు. వామపక్షాల నాయకులు బూర సుబ్రమణ్యం, జయరావు, భుజంగరావు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

రక్తదాన సేవలు అభినందనీయం

ఉయ్యూరు: స్థానిక శ్రీ విశ్వశాంతి విద్యాసంస్థల్లో మంగళవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని విద్యా సంస్థ డైరెక్టర్, ఐఆర్‌సీఎస్ జిల్లా ఎక్స్ అఫిషియో సభ్యుడు ఎం.సూర్యకిరణ్ ప్రారంభించారు. డాక్టర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్ రెడ్‌క్రాస్ బ్లడ్ సెంటర్ వారు రక్తాన్ని సేకరించారు. రక్తదాతలకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఉయ్యూరు శాఖ లంచ్ బాక్స్‌లు బహూకరించింది. బ్యాంకు మేనేజరు ప్రవీణ్, రెడ్‌క్రాస్ కార్యదర్శి శంకర్‌నాథ్, జిల్లా కో-ఆర్డినేటర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలకు రుణాలు అందించాలి

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలైన పీఎంఈజీపీ, పీఎంఎఫ్‌ఎంఈ అధిక ప్రాధాన్యం ఇచ్చి.. రుణాలు మంజూరు చేసి.. వ్యాపారాభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని కలెక్టర్ డీకే బాలాజీ బ్యాంకర్లను కోరారు. కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన జిల్లా బ్యాంకర్ల సంప్రదింపుల సమితి సమావేశంలో ఆయన వివిధ అంశాలపై సమీక్షించారు. ప్రధానమంత్రి ఉపాధి హామీ పథకం (పీఎంఈజీపీ) కింద 121 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 90 దరఖాస్తులకు రూ.1.65 కోట్ల రుణం సమకూర్చగా మిగిలిన వాటిని వెంటనే పరిశీలించాలని సూచించారు. జిల్లాలో గుర్తించిన 170 మంది మహిళా వ్యాపారవేత్తలకు సహకారం అందించాలన్నారు. పీఎం సూర్యఘర్ పథకంలో జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని, బ్యాంకు లింకేజీ రుణాల విషయంలో 126 శాతం సాధించిందన్నారు. అందుకు సహకరించిన అధికారులు, బ్యాంకర్లకు అభినందనలు తెలిపారు. ఆప్కాబ్ ప్రతినిధి నవీన్, ఇండియన్ బ్యాంక్ ఏజీఎం రామ మూర్తి, ఎల్డీఎం రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.

వంతెన మార్గాన్ని బాగుచేయండి

నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: 216 హెచ్ జాతీయ రహదారిలో అంతర్గాంగా నూజివీడు రైల్వేస్టేషన్ సమీపంలో నిర్మించిన వంతెన అధ్వానంగా తయారవడంపై సీపీఎం నాయకులు మంగళవారం నిరసన చేపట్టారు. ఎంతో కీలకమైన ఈ వంతెనపై ప్రయాణం నరకప్రాయంగా మారిందని, ఎప్పటికప్పుడు తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టడం తప్ప పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టకపోవడంతో భారీ గుంతలు ఏర్పడ్డాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. బేతా శ్రీనివాసరావు, నల్లి ఆంజనేయులు, ఆళ్ల వెంకటేశ్వరరావు, పవన్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు సత్వరమే స్పందించి వంతెన మార్గాన్ని బాగుచేయాలని డిమాండ్ చేశారు.

వినియోగదారుల చట్టంపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న డాక్టర్ దివాకర్

ఉయ్యూరు, న్యూస్‌టుడే: వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన అవసరమని, వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ దేశ వ్యాప్తంగా వినియోగదారుల హక్కులను రక్షిస్తోందని ఎస్‌వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్ దివాకర్ అన్నారు. ఏజీఎస్‌జీఎస్ కళాశాలలో మంగళవారం 'వినియోగదారుల పరిరక్షణ చట్టం-2019'పై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ శివనాథ్ అధ్యక్షత వహించారు. ప్రత్యేకాధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.

బాల సృజన.. భళా యోచన

సమాజహితం దిశగా ప్రయోగాలు ★ విద్యార్థుల నమూనాలకు ప్రథమ స్థానం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరిలోనూ భిన్నమైన ఆలోచనలు, రకరకాల ఊహలు ఉంటాయి. వాటిని గుర్తించి వెన్ను తట్టి ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టించడమే కాదు సమాజానికి అవసరమైన అనేక సౌకర్యాలు సమకూరతాయి. అలా మచిలీపట్నంలో నిర్వహించిన జిల్లాస్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో వివిధ ప్రాంతాల విద్యార్థులు తమ ఊహలకు రూపాలు ఇచ్చి ప్రత్యేకత చాటుకున్నారు.

నీటిని పొదుపు చేద్దాం

ఇంటిపై నుంచి జారే వర్షపు నీటిని ట్యాంకు, కొలనులో నిల్వ చేసి తిరిగి వినియోగించి.. బావిలోనూ నీటి ఇబ్బంది లేకుండా చూడొచ్చంటున్నారు బాపులపాడు మండలం మడిచర్ల జడ్పీహెచ్ఎస్ 8వ తరగతి విద్యార్థి బి.ప్రశాంత్ లావణ్య. సేకరించిన వర్షపునీటిని బొగ్గు, రాళ్లు, ఇసుకతో వడపోసి అవసరాలకు వినియోగించడంతో పాటు పెరటి తోటలు, సాగుకు కూడా వాడేలా నమూనాను చూపి వివరించారు. ఉపాధ్యాయిని జి.అనూరాధ సహకారంతో రూపొందించిన నమూనా వాటర్ మేనేజ్‌మెంట్ విభాగంలో ప్రథమ స్థానం దక్కించుకుంది.

సులువుగా లెక్క... చేయొచ్చు పక్కా

రిక్రియేషన్ మేథమెటికల్ మోడలింగ్ విభాగంలో మొవ్వ మండలం కాజ జడ్పీ హైస్కూల్ 9వ తరగతి పి.ప్రవల్లిక, కె.జనని తీర్చిదిద్దిన నమూనా జిల్లాస్థాయిలో మొదటి స్థానం సాధించింది. చాలామంది లెక్కలు అంటే కష్టంగా భావిస్తుంటారు. కూడిక, తీసివేత, హెచ్చవేత ఇలా ఏదైనా సులువుగా చెప్పేలా వివిధ రకాల మోడళ్లను తీర్చిదిద్ది ప్రదర్శించారు. ఉపాధ్యాయిని ఎం.రాణి సహకారం అందించారు.

ముగిసిన కార్యశాల

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవాల్లో భాగంగా మెరుగైన వైద్య సేవల లక్ష్యంగా గన్నవరం మండలం చిన్నఅవుటపల్లిలో డా.సుధ, నాగేశ్వరరావు సిద్ధార్థ దంత వైద్య కళాశాలలో దవడ సంబంధిత శస్త్రచికిత్సలపై జరిగిన రెండ్రోజుల కార్యశాల మంగళవారం ముగిసింది. సాధారణ, ముఖ, దవడ శస్త్రచికిత్సల్లో సాంకేతిక వినియోగంతో మెరుగైన సేవలపై వైద్య బృందం, విద్యార్థులకు కోయంబత్తూరు, మంగళూరుకు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డా.కన్నన్‌బాలరామన్, డా.అభిషేక్‌లు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామేశ్వరరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పోటీల్లో సత్తా

విజేతలతో ప్రధానోపాధ్యాయిని ప్రేమావతి

గన్నవరం (గ్రామీణం), న్యూస్‌టుడే: గన్నవరం మండలం దావాజీగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన వ్యవహారాలపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఎస్.లక్ష్మణ్ శ్రీనివాసనారాయణ, ఎం.అభి పేకర్వన్, బి.వెన్నెలకు ప్రధానోపాధ్యాయిని కె.ప్రేమావతి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

విద్యాభివృద్ధికి ప్రాధాన్యం

వడ్డేతో కలిసి సైకిల్ షెడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

ఉయ్యూరు, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని దాతలు ముందుకొస్తే పాఠశాలల్లో మరిన్ని సౌకర్యాలు సమకూరే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే కనకమేడల రంగారావు వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం కుటుంబీకులు డాక్టర్ చంద్రమోహన్ నేతృత్వంలో ఉయ్యూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో రూ.4 లక్షలతో బాలికల సైకిల్ షెడ్డు నిర్మించారు. దానిని మంగళవారం మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావుతో కలిసి ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్, జిల్లా తెదేపా అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి, ఏఎంసీ ఛైర్మన్ కొండా ప్రవీణ్, పాఠశాల ఛైర్మన్ శివసాయిప్రసాద్, ఎంఈవో సుధారాణి, రోటరీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు, డాక్టర్ ద్విజేంద్రబాబు, డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు ప్రారంభం

పెనమలూరు, న్యూస్‌టుడే: జోనల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెనమలూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మంగళవారం ప్రారంభించారు. తొలి సభ్యత్వాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుధారాణికి అందజేశారు. ఎమ్మెల్యే ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తోందని, కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులకు తొలి నుంచి అనుకూలంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. తెదేపా నేతలు అనుమోలు ప్రభాకరరావు, కోయ ఆనంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేత్ర వైద్య చికిత్సల్లో ఆక్యులోప్లాస్టీ కీలకపాత్ర

తాడిగడప(కానూరు), న్యూస్‌టుడే: నేత్రవైద్య చికిత్సల్లో ఆక్యులోప్లాస్టీ కీలకపాత్ర పోషిస్తుందని ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్యవిజ్ఞాన సంస్థ నేత్రవైద్యులు డాక్టర్ అనసూయగంగూలీ కపూర్ అన్నారు. మంగళవారం ఆస్పత్రి ప్రాంగణంలో జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ కంటిరెప్పల్లో సంభవించే లోపాలు, కంటి నుంచి నీరు కారడం, దృష్టి పనితీరు, కంటి రూపాన్ని సవరించడంలో ఆక్యులోప్లాస్టీ ప్రత్యేక విధానం దోహదపడుతుందన్నారు. కంటి భాగాల నిర్మాణంలోను, కంటి దృశ్య శాస్త్రంలో సంపూర్ణ అవగాహన కల్పించడంలో ఈ వైద్యవిధానం కీలకభూమిక పోషిస్తుందన్నారు.

క్రిస్మస్ వేడుకలకు వేళాయె..

ముస్తాబాదలో ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శన

కంకిపాడులో ఆరోగ్యమాత దేవాలయం

కంకిపాడులో ఆర్‌సీఎం చర్చి

కంకిపాడు, న్యూస్‌టుడే: పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల్లో చర్చిలు.. క్రీస్తు వేడుకలకు ముస్తాబయ్యాయి. కంకిపాడులో బుధవారం అర్ధరాత్రి నిర్వహించే 'ఏసుక్రీస్తు జననం' ప్రత్యేక ప్రార్థనలకు ఏర్పాట్లు చేస్తున్నారు. 'పశువుల పాక'(క్రిబ్)లో 'మరియమాత ఒడిలో బాలయేసు' బొమ్మలను ఉంచి సుందరంగా అలంకరించారు. ఆర్‌సీఎం, సీబీసీఎన్‌సీ, సీఎస్‌ఐ, పెంతెకోస్తు, హవీలా, గాబ్రియేలు, పరిశుద్ధ గ్రంథం, ఆరోగ్యమాత, రేమా, గాస్పెల్‌వర్షిప్ తదితర క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో పండగ ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

ఉయ్యూరు, న్యూస్‌టుడే: క్రీస్తు మార్గం అనుసరణీయమని, ప్రేమ, ఆదరణ, అభిమానం, దయాగుణం, మానవత్వం చూపాలన్నదే ఆయన వాక్యమని మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక సీఎస్‌ఐ చర్చిలో సీబీసీఎన్‌సీ ఉయ్యూరు ఈస్ట్ అండ్ వెస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ ఐక్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. కౌన్సిల్ ప్రతినిధులు వైవీబీని సత్కరించారు.

గన్నవరం (గ్రామీణం), న్యూస్‌టుడే: ముస్తాబాదలోని శ్రీనిధి జాబిల్లి పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో చిన్నారులు వేసిన క్రిస్మస్ ప్రదర్శన ఆకట్టుకుంది. తొలుత ప్రత్యేక ప్రార్థనలు చేసి.. క్రిస్మస్ కేకు కోసి పంచారు. దావాజీగూడెం ఎస్సీ కాలనీ సీఎస్ఐ చర్చిలో నిర్వహించిన వేడుకల్లో పేద మహిళలకు దాతలు అందజేసిన చీరలను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పంపిణీ చేశారు.

ఉయ్యూరు: మాట్లాడుతున్న వైవీబీ

అంతిమయాత్ర

శ్రీమతి పొట్లూరి కోటేశ్వరి (చిన్ని) గారు

ది. 23-12-2025 మంగళవారం స్వర్గస్తురాలైనారు,
ది.24-12-2025 బుధవారం మ॥ 2.00 గం॥లకు
శివరామటవర్స్, ప్రజాశక్తి నగర్,
శిఖామణి సెంటర్ దగర,
విజయవాడ లోని మా స్వగృహము నుండి
అంతిమయాత్ర బయలుదేరును
కావున తెలియపరచడమైనది.
భర్త : పొట్లూరి చంద్రశేఖరరావు (చంద్రం)
మరియు కుటుంబసభ్యులు
Cell: 9490114141, 9848784738

భక్తులకు అన్నదానం

హనుమాన్‌జంక్షన్,: హనుమాన్ జంక్షన్ అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. హనుమాన్‌జంక్షన్‌కు చెందిన దంపతులు ఇమ్మిడిశెట్టి రామకృష్ణప్రసాద్, నాగవెంకట భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో 350 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ ఛైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, ఈవో పి.తారకేశ్వరరావు, అర్చకులు పాల్గొన్నారు.

త్రోబాల్ పోటీలో విజయం

విజేతగా నిలిచిన ఉయ్యూరు జట్టు

ఉయ్యూరు, న్యూస్‌టుడే: గూడూరులో జరిగిన జిల్లా స్థాయి మహిళా ఉపాధ్యాయుల త్రోబాల్ పోటీల్లో ఉయ్యూరు మండల జట్టు సత్తా చాటిందని ఉయ్యూరు డివిజన్ క్రీడా కో-ఆర్డినేటర్ బాలు తెలిపారు. ఉయ్యూరు జట్టు.. పెడన జట్టుపై విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచి జనవరిలో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు అర్హత సాధించిందన్నారు. ఉయ్యూరు జడ్పీ పాఠశాల ఉపాధ్యాయిని మాధవీలత జట్టుకు నాయకత్వం వహించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు మాధవీలతతో పాటు పి.నాగలక్ష్మి, జి.కనకదుర్గా, ఎన్.వీరాంజని(ఎంపీపీ స్కూల్), డి.ఉదయలక్ష్మి(కలవపాముల)లు ఎంపికైనట్లు తెలిపారు. వీరిని ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, పాఠశాల ఛైర్మన్ శివసాయి ప్రసాద్‌లు అభినందించారు.

కరాటేలో ప్రతిభ

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: హనుమాన్‌జంక్షన్‌కు చెందిన క్రీడాకారులు ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో పతకాలు సాధించారు. బాలుర విభాగంలో కట్టా మనోజ్, జలసూత్రం కృపాశేఖర్, జంజానం ప్రజ్వల్ సాయిరామ్, మెరుగుబోయిన రామ్‌కిరణ్, బాలికల విభాగంలో ఉప్పు జాహ్నవి బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించారు. మంగళవారం హనుమాన్‌జంక్షన్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులను, శిక్షణ ఇచ్చిన సుధాకర్‌ను పలువురు అభినందించారు.

ఎస్టీయూ ప్రతినిధులకు సన్మానం

కంకిపాడు, న్యూస్‌టుడే: రాష్ట్రోపాధ్యాయ సంఘం కొత్త కార్యవర్గ ప్రతినిధులను కంకిపాడులోని మండల పరిషత్ ఉపాధ్యాయుల సహకార సంఘం కార్యాలయంలో మంగళవారం సత్కరించారు. దీనిలో కంకిపాడు, పెనమలూరు, తోట్లవల్లూరు, ఉయ్యూరు, పమిడిముక్కల మండలాలకు చెందిన ఉపాధ్యాయులు, సంఘ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. దీనిలో జిల్లా అధ్యక్షుడు పీకా ఇమ్మానుయేలు, పి.సురేష్‌బాబు, యు.వి.కృష్ణమూర్తి, కె.మాధవరావు, ఇంటూరి నాగేశ్వరరావు, ఎ.శ్రీనివాసమూర్తి, మీర్జాముతహర్‌అలీ, పీవీ కృష్ణమోహన్, పి.సాంబశివరావు, ప్రభుకుమార్, ఎ.సత్యవంతు, ఎ.విజయ్‌కుమార్, జి.జయరాజు, ఎస్.శ్రీలత, బి.మిశ్రా, ఎం.పికోలు, రవికిషోర్, రవికిరణ్, ఎం.శ్రీనివాసరావు, బి.మౌలాలీ, పీడీ ప్రసాద్, వేతన కార్యదర్శి పి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — గన్నవరం శ్రీనగర్ కాలనీ బ్రాంచి-19622
శ్రీనగర్ కాలనీ-2, అప్సర థియేటర్ వెనుక రోడ్డు, గన్నవరం-521101.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(Rule 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గన్నవరం శ్రీనగర్ కాలనీ బ్రాంచి-19622 యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ పల్లి అనిల్ కుమార్ మరియు శ్రీమతి పల్లి సుష్మ** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది. 30.09.2025** నాటికి **రూ. 57,91,974.47** (అక్షరాలా యాభై ఏడు లక్షల తొంభై ఒక్క వేల తొమ్మిది వందల డెబ్భై నాలుగు రూపాయల నలభై ఏడు పైసలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 01.10.2025**న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **తేదీ. 18-12-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది. 30.09.2025** నాటికి **రూ. 57,91,974.47** (అక్షరాలా యాభై ఏడు లక్షల తొంభై ఒక్క వేల తొమ్మిది వందల డెబ్భై నాలుగు రూపాయల నలభై ఏడు పైసలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

కృష్ణాజిల్లా-520007, పెనమలూరు మండలం, కానూరు గ్రామ పంచాయతీ, కానూరు గ్రామం, డి.నెం: 4-80 సమీపంలో ఉన్న "శారదా నిలయం" అపార్ట్‌మెంట్‌లోని మొదటి అంతస్తులో అపార్ట్‌మెంట్ యొక్క మొత్తం వైశాల్యం 288.88 చదరపు గజాలు కాగా, అందులో 45.97 చదరపు గజాల ఉమ్మడి అవిభాజ్య వాటా భూమి మరియు 1100 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన నివాస ఫ్లాట్ నెం: ఎఫ్.ఎఫ్-1 శ్రీ పల్లి అనిల్ కుమార్, తండ్రి: ఆంథోనీ గారికి చెందినది. కృష్ణా జిల్లా రిజిస్ట్రేషన్. **హద్దులు: ఉత్తరం:** ఖాళీ స్థలం, **దక్షిణం:** ఖాళీ స్థలం, **తూర్పు:** కామన్ ఏరియా, మెట్లు మరియు లిఫ్ట్, **పడమర:** ఖాళీ స్థలం.

తేది: 18-12-2025 — అధీకృత అధికారి
ప్రదేశము: గన్నవరం — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

డాక్యుమెంట్ పోయినది

దొంతిరెడ్డి భాస్కర్‌రెడ్డి S/o. నాగేశ్వరరెడ్డి, పెదఓగిరాల గ్రామం, ఉయ్యూరు (మం), కృష్ణా జిల్లా తెలియజేయునది.
నా తండ్రి కీ॥శే॥ దొంతిరెడ్డి నాగేశ్వరరెడ్డి గారు రాఘవ ఎస్టేట్స్ లిమిటెడ్ తరపున మేనేజింగ్ డైరెక్టర్ అయిన లింగం రవీంద్ర గారి నుండి క్రయం పొందినారు. తరువాత నా తండ్రి గారి నుండి నాకు సంక్రమించిన కంకిపాడు సబ్ రిజిస్ట్రారు, పోరంకి గ్రామ రీ సర్వే నెం. 23/3ఎ దాఖలా ప్లాట్ నెం. 227రు చ॥గ॥ 150లు ఖాళీ స్థలమునకు సంబంధించిన 4362/2003 దస్తావేజు ది. 16-12-2025వ తేదీన జిరాక్స్ కోసం బైక్‌మీద పెదఓగిరాల గ్రామం మా స్వగృహం నుండి ఆకునూరు వెళ్తుండగా మార్గమధ్యలో పోయినది. దొరికినవారు క్రింది నెంబరుకు తెలియజేయగలరు.

సెల్: 93471 46522

పది పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

మాట్లాడుతున్న డీఈవో సుబ్బారావు

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ప్రతి పాఠశాలలోను పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో పనిచేయాలని జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు అన్నారు. ఉయ్యూరు జడ్పీ పాఠశాలలో మంగళవారం జరిగిన డివిజన్ స్థాయి పదో తరగతి ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సూచనలందించారు. వంద రోజుల ప్రణాళిక రూపకల్పనలోని అంశాలపరంగా కచ్చితమైన బోధన జరగాలన్నారు. కార్యక్రమానికి ఉయ్యూరు డీవైఈవో పద్మారాణి అధ్యక్షత వహించారు. ఎంఈవోలు దుర్గాప్రసాద్, సుధారాణి, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, మాధవ్‌తో పాటు 70 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

కానూరు, న్యూస్‌టుడే: కానూరులో బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గౌరీశంకర్‌నగర్, కమలమ్మబజార్, ఆర్‌ఆర్ చికెన్, పార్థసారథి రోడ్డు, పీవీపీ ఐకాన్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్టు ఈఈ హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

IN THE COURT OF THE XIV TH ADDL DISTRICT SESSIONS JUDGE COURT
AT:: VIJAYAWADA
O.P NO.1737/2022
Between:
Kasula Venkata Lakshmi Sravani @ Bavurapalli Venkata Lakshmi Sravani .....PETITIONER
Versus
Kasula Yugandhar ....RESPONDENT

NOTICE

ది: 09-1-2025 తేదిన పై తెలిపిన FCOP. 1737/2022 లో పిటిషనర్ డైవర్స్ కొరకు హిందూ మ్యారేజ్ Act-1995 ప్రకారము XIV Addl జిల్లా కోర్టు విజయవాడ నందు దాఖలు చేసియున్నారు. ఆ దావాలో సమన్స్ సర్వీసు కాని కారణంగా సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు 09.01.2026వ తేదిన వాయిదా కలదని తెలియజేయడమైనది. మీరు కాని మీ అడ్వకేట్ గారి ద్వారా కాని 10.30 నిమి లకు పైన తెలిపిన కోర్టు నందు హాజరు కాని ఎడల పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియచేయడమైనది.

(BY ORDER OF THE COURT)

సం/- కాసుల వెంకట లక్ష్మి శ్రావణి
తరుపున న్యాయవాది BH శివశంకర్
ADVOCATE
DOOR NO.1-3/26-7
క్యారీవీధి, విద్యాధరపురం, విజయవాడ-12
ఫోన్:9440174417

భారతీయ సంస్కృతిని అభివృద్ధి చేయాలి

జ్యోతి వెలిగిస్తున్న ఎంపీ లావు కృష్ణదేవరాయలు, తేజస్విని తదితరులు

కానూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు భారతీయ సంస్కృతిని అభివృద్ధి చేయాలని ఎంపీ లావుకృష్ణదేవరాయలు అన్నారు. కానూరు స్కాట్ స్ప్రైన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన వసుధైక కుటుంబం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి కమిషన్ ఛైర్‌పర్సన్ పి.తేజస్విని మాట్లాడుతూ గొప్ప వారిని ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఎదగాలన్నారు. అనంతరం క్రీడలు, చదువులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. సంస్థ ఛైర్మన్ వీరమాచనేని వంశీకృష్ణ, డైరెక్టర్ వీరమాచనేని శాంతి, సీఈవో కొడాలి జాహ్నవి, ప్రిన్సిపల్ చలసాని ప్రతిమ, వైస్ ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి అందజేత

పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా 37 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పంపిణీ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయా గ్రామ, మండల పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. చికిత్స విషయంలో ప్రభుత్వం ఎప్పుడూ పేదలకు అండగా ఉంటుందన్నారు. విమానాశ్రయ విస్తరణకు భూములిచ్చిన రైతుల కౌలు, నిర్వాసితుల అద్దె సమస్యను త్వరలో పరిష్కరిస్తానన్నారు.

కంభంపాటి వెంకట నరసమ్మకు నివాళి

చిత్రపటానికి నివాళులర్పించిన ఎస్సీ కమిషన్ ఛైర్మన్ జవహర్ తదితరులు

పెద్ద అవుటపల్లి(గన్నవరం (గ్రామీణం), న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు కంభంపాటి రామ్మోహన్ తల్లి వెంకటనరసమ్మ ఇటీవల మరణించిన సంగతి తెలిసిందే. విషయం తెలుసుకున్న ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్, మాజీ ఎమ్మెల్సీ బాబురాజేంద్రప్రసాద్, ఇతర నేతలు ఆమె చిత్రపటానికి మంగళవారం నివాళులర్పించారు. రామ్మోహన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
హోమ్ లోన్ సెంటర్-1 (ఆర్ఎసిపిసి-1). కె.కె.టవర్స్,
మొదటి అంతస్థు, యం.జి.రోడ్డు, విజయవాడ-520 010, యన్‌టిఆర్ జిల్లా.

Appendix – IV –A
[See Provison to rule 8(6) R/w 9(1)]

స్థిరాస్తి ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన తేది.28-01-2026

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు రూల్ 8(6) ఆర్/డబ్ల్యూ రూల్ 9(1) ప్రకారం

భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడిన నోటీసు ప్రకారం దిగువ ఋణ ఖాతాలలో **"ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగానే ఏది ఉన్నది ఉన్నట్లుగానే మరియు ఏది ఉంటే అది ఉన్నది ఉన్నట్లుగానే"** అనే నిబంధనపై బ్యాంక్ బకాయిలను మరియు వడ్డీను వసూలు చేయటానికి విక్రయించే హక్కుతో దిగువ ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. కావున బకాయిలను తిరిగి చెల్లించటంలో విఫలమైన తరువాత దిగువ అధీకృత అధికారి పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద ఇవ్వబడిన అధికారాన్ని ఉపయోగించి సదరు ఆస్తిని విక్రయించడం ద్వారా బ్యాంకు బకాయిలను రాబట్టుకొనుటకు ప్రతిపాదిస్తున్నారు. **https://www.baanknet.com** వెబ్ పోర్టల్‌లో పేర్కొన్న ఇ-వేలం ఫ్లాట్‌ఫాం ద్వారా దిగువ సంతకం చేసిన వ్యక్తి ద్వారా అమ్మకం జరుగుతుంది.

ఋణగ్రహీత(ల) పేరు: **శ్రీ జొన్నలగడ్డ ప్రసాద్, తండ్రి: జె. సత్యనారాయణ,**
డోర్ నెం.2-40, 2వ బ్లాక్, 2వ వార్డు, మానికొండ గ్రామం, ఉంగుటూరు మండలం, కృష్ణా జిల్లా-521260.
హోమ్ లోన్:41794676057 & సురక్ష:41795927104
గాయత్రి నగర్ బ్రాంచి / హోమ్ లోన్ సెంటర్-1 (ఆర్.ఎ.సి.పి.సి1), విజయవాడ
బకాయి మొత్తం: **ది.03-04-2024 నాటికి రూ.23,01,559/- (అక్షరాల ఇరవైమూడులక్షల ఒకవెయ్యి ఐదువందల యాభైతొమ్మిది రూపాయలు మాత్రమే) & ది.22-12-2025 నాటికి రూ.26,54,827/- (అక్షరాల ఇరవైఆరులక్షల యాభైనాలుగువేల ఎనిమిదివందల ఇరవైఏడు రూపాయలు మాత్రమే)**
స్థిరాస్తి యజమాని పేరు: శ్రీ జొన్నలగడ్డ ప్రసాద్, తండ్రి: జె. సత్యనారాయణ
స్థిరాస్తి వివరము: కృష్ణా జిల్లా, ఉయ్యూరు నగర పంచాయితి, సమీప డోర్ నెం.7-1, ప్లాట్ నెం.8 పార్టు, ఆర్‌యస్ నెం.673/2 లోని 87.75 చ॥గ॥ల ఖాళీ స్థలం శ్రీ జొన్నలగడ్డ ప్రసాద్, తండ్రి: జె. సత్యనారాయణ గారికి చెందిన రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం.2862/2023, తేది:10-05-2023, ఉయ్యూరు జెయస్‌ఆర్‌ఒ, విజయవాడ. హద్దులు: **తూర్పు:** ప్లాట్ నెం.8 ఎ, **దక్షిణం:** ప్లాట్ నెం.8 పార్టు, **పడమర:** పంచాయితి రోడ్డు, **ఉత్తరం:** మన్నెపల్లి నాగభూషణం మరియు ఇతరుల ఆస్తి.

రిజర్వు ధర: రూ.11,06,000/- ధరావత్తు: రూ.1,10,600/- బిడ్ పెంపుదల: రూ.10,000/-
ఇ-వేలం తేదీ & సమయం: 28-01-2026 ఉ॥ గం॥ 11.00 ల నుండి సా॥ గం॥ 4.00 ల వరకు

సొమ్మును సమర్పించుటకు **A/c No:30733231487, IFSC Code: SBIN0011098, Name of the Bank, SBI, SARC, (HLC-1), Vijayawada, NTR District** వెబ్‌పోర్టల్ **https://www.baanknet.com** (యూజర్ ఐడి & పాస్‌వర్డ్ ఉచితంగా **https://www.baanknet.com** లో రిజిస్టర్ చేసుకొన్న పేరు మీద లభించును) ద్వారా పాస్‌వర్డ్ & లాగిన్ ఐడి కలిగివుండవలెను. తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా **M/s PSB Alliance PVT Ltd.,** టోల్ ఫ్రీ నెం: **+91 8291220220** వారి వెబ్ పోర్టల్ **https://www.baanknet.com** మరియు పై లభించు ఇ-వేలపు నియమ నిబంధనల పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరుచున్నాము. ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తుల తనిఖీ కొరకు (చీఫ్ మేనేజర్-యస్ఏయం) మొబైల్ నెం.**9424690028**, ఇ-మెయిల్ ఐడి: **sbi.05252@sbi.co.in** మరియు రికవరీ ఏజెన్సీ: **M/s DRS Associates: 9014758586** వారిని బ్యాంకు పనిదినములలో సంప్రదించవచ్చును. నియమ నిబంధనలు వర్తిస్తాయి.

ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి
తేది : 22-12-2025 — భారతీయ స్టేట్ బ్యాంక్

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం ముఖ్యం

నమూనాలను పరిశీలిస్తున్న ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ కృష్ణారెడ్డి

పోరంకి: విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అవసరమని ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ ఎంవీ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం పోరంకి మురళీ రిసార్ట్సులో జరిగిన రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు సమస్యను పరిష్కరించే దిశగా ఆలోచనలు చేయాలన్నారు. ఎస్‌సీఈఆర్‌టీ డిపార్టుమెంట్ ఆఫ్ మ్యాథ్స్ అండ్ సైన్స్ ఆచార్యులు టీపీ శర్మ మాట్లాడుతూ ఈ వైజ్ఞానిక ప్రదర్శన ఏడు అంశాల్లో 188 ప్రాజెక్టు గ్రూపులు అంశాలవారీగా ప్రదర్శించారన్నారు. ఉపాధ్యాయ కేటగిరిలో 52 ప్రాజెక్టులను ప్రదర్శించారన్నారు. స్టేట్ మానిటరింగ్ ఆఫీసర్ కె.నాగేశ్వరరావు, డీఈవోలు, ఎంఈవోలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

(c) eenadu

గుడివాడ
• గుడివాడ • పామర్రు • అవనిగడ్డ

గెలుపొందిన బహుమతులతో క్రీడాకారులు

డివిజన్‌స్థాయి క్రీడల్లో ప్రతిభ

పామర్రు(గ్రామీణం), న్యూస్‌టుడే: స్థానిక జుఝువరం ఆంగ్లమాధ్యమ హైస్కూలు విద్యార్థులు డివిజన్ స్థాయి క్రీడల్లో ప్రతిభ చాటి బహుమతులు పొందారని ప్రిన్సిపల్ రఫీ తెలిపారు. ఏపీ ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19 నుంచి 22 వరకు గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో క్రీడా పోటీలు జరిగాయన్నారు. వీటిలో తమ పాఠశాల విద్యార్థులు ఖోఖో, కబడ్డీ, రన్నింగ్, షాట్‌పుట్ పోటీల్లో ప్రతిభ చాటి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారన్నారు.

తెలుగు జాతి మహనీయుడు పీవీ

అవనిగడ్డ, న్యూస్‌టుడే: తెలుగు జాతికి ఔన్నత్యం తెచ్చిన మహనీయుడు దివంగత ప్రధాని పీవీ నరసింహారావు అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చెప్పారు. మంగళవారం పీవీ వర్ధంతి సందర్భంగా స్థానిక వంతెన కూడలిలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పీవీ ప్రవేశపెట్టిన అనేక సంస్కరణలకు తన తండ్రి కృష్ణారావు అండగా నిలిచి ప్రచారం చేశారన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

పీవీ నరసింహారావు విగ్రహం వద్ద ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నేతలు

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు : 80085 74684 అవనిగడ్డ: 80085 74679

❖ చిట్టూర్పులో ప్రధాన రోడ్డు పక్కన చెత్త గుట్ట ఉండడంతో గ్రామస్థులు మేమున్నాం..మీకుతోడుగా ద్వారా అధికారుల దృష్టికి తెచ్చారు. దీంతో ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ నయీమ్ స్పందించి చెత్తను డంపింగ్ యార్డుకి తరలించారు.

❖ లంకపల్లిలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్థులు మేమున్నాం..మీకుతోడుగా ద్వారా ఈవో నాగనాంచారమ్మ దృష్టికి తేవడంతో ఆమె స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. –ఘంటసాల, న్యూస్‌టుడే

❖ గుడివాడ పట్టణం బేతవోలు రైలుగేటు వైపు వెళ్లే రహదారి వెంట విద్యుత్ స్తంభం కింద ఏపుగా పెరిగిన తీగజాతి మొక్కలు అల్లుకుని ప్రమాదకరంగా మారాయి. రాత్రి సమయంలో సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. –బొడ్డు వెంకటరెడ్డి, బేతవోలు

❖ విద్యుత్ తీగలకు అల్లుకున్న మొక్కలను వెంటనే తొలగిస్తాం. – విద్యుత్ ఏఈ బాలాజీ

– గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే

ప్రయోగం.. సమాజహితం

విద్యార్థుల నమూనాలకు ప్రథమ స్థానం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

ప్రతి ఒక్కరిలోనూ భిన్నమైన ఆలోచనలు, రకరకాల ఊహలు ఉంటాయి. వాటిని గుర్తించి వెన్నుతట్టి ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టించడమే కాదు సమాజానికి అవసరమైన అనేక సౌకర్యాలు సమకూరతాయి. అలా మచిలీపట్నంలో నిర్వహించిన జిల్లాస్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో వివిధ ప్రాంతాల విద్యార్థులు తమ ఊహలకు రూపాలు ఇచ్చి ప్రత్యేకత చాటుకున్నారు.

విద్యుత్తు బిల్లు సమస్య ఉండదు

ఎవరికివారు ఇంటిపై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే విద్యుత్తు బిల్లు సమస్య ఉండదని, మిగులు విద్యుత్తును విక్రయించి ఆదాయం పొందవచ్చంటున్నారు పమిడిముక్కల జడ్పీహెచ్‌ఎస్ 8వ తరగతి విద్యార్థులు **పి.రిషిత, టి.నాగ శ్రీవైష్ణవి.** కేంద్ర ప్రభుత్వం రాయితీపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నందున అందరూ వినియోగించుకోవాలని, ఇది పర్యావరణ పరిరక్షణకు దోహద పడుతుందని అంటున్నారు. ఉపాధ్యాయుడు వై.శ్రీనివాసరావు సహకారంతో తీర్చిదిద్దిన నమూనా గ్రీన్ ఎనర్జీ విభాగంలో జిల్లాలో ప్రథమస్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైంది.

సులువుగా లెక్క... చేయొచ్చు పక్కా

రిక్రియేషన్ మేథమెటికల్ మోడలింగ్ విభాగంలో మొవ్వ మండలం కాజ జడ్పీహెచ్‌ఎస్ 9వ తరగతి **పి.ప్రవస్థి, కె.జనని** తీర్చిదిద్దిన నమూనా జిల్లాస్థాయిలో మొదటి స్థానం సాధించింది. చాలామందికి లెక్కలు అంటే కష్టంగా భావిస్తుంటారు. కూడిక, తీసివేత, హెచ్చవేత ఇలా ఏదైనా సులువుగా చెప్పేలా వీరు వివిధ రకాల మోడల్స్‌ను తీర్చిదిద్ది ప్రదర్శించారు. ఉపాధ్యాయిని ఎం.రాణి సహకారం అందించారు.

వసతి గృహ విద్యార్థినులకు దుప్పట్ల పంపిణీ

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల మహిళా వసతి గృహంలో 27 మంది విద్యార్థినులకు 'ఈనాడు - ఈటీవీ ఆంధ్రప్రదేశ్' ఆధ్వర్యంలో కూచిపూడి రోటరీక్లబ్ సహకారంతో మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. కూచిపూడి సిలికానాంధ్ర సంజీవని వైద్యాలయం విద్యార్థినులకు ఉచిత ఆరోగ్యసేవలను అందిస్తుందని ప్రకటించారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు జొన్నలగడ్డ హనుమకుమార్, రోటరీ క్లబ్ పూర్వపు కార్యదర్శులు రమేష్‌బాబు, రవి, మొవ్వ మండల ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ వెంకటేశ్వరరావు, సభ్యులు వెంకటరమణమూర్తి యాదవ్, శ్రీనివాస్, వార్డెన్ వి.వి.శివలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

పంపిణీ చేస్తున్న రోటరీ అధ్యక్షులు హనుమకుమార్ తదితరులు

శాస్త్రీయ నృత్యాల్లో ప్రతిభ

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: జాతీయ స్థాయి కూచిపూడి నృత్యోత్సవంలో విద్యాలయ ఆంగ్ల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఈడే సాయి పూజశ్రీ ప్రదర్శించిన నృత్యానికి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్సు సంస్థ సర్వోత్తమమైన కళాత్మక అవార్డుతో పాటు సిద్ధేంద్ర నాట్య కిరణం అవార్డును అందించింది. ఈనేపథ్యంలో సాయి పూజశ్రీని స్కూల్ డైరెక్టర్ బొప్పన విజయభాస్కర్, తదితరులు అభినందించారు

ఎమ్మెల్యేతో గురుమూర్తి భేటీ

అవనిగడ్డ, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షునిగా నియమితులైన రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తి మంగళవారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. అంతకు ముందు తెదేపా కార్యాలయంలో నియోజకవర్గ తెదేపా పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు.. గురుమూర్తిని సత్కరించారు. కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: ఏపీ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో రామచంద్రనగర్‌లోని ప్రైనింగ్ స్టార్ స్కూల్ విద్యార్థులు 26 బహుమతులు సాధించినట్లు స్కూల్ ప్రిన్సిపల్ లింగమనేని జగదీష్ తెలిపారు. విద్యార్థులను ఆయన అభినందించారు. ఉపాధ్యాయులు ప్రవంతి, కోచ్ జి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

28న అవనిగడ్డలో హిందూ సమ్మేళనం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 28న మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక తి.తి.దే. కల్యాణ మండపంలో హిందూ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు ఆహ్వాన కమిటీ అధ్యక్షుడు దుట్టా ఉమామహేశ్వరరావు చెప్పారు. హిందువులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. నిర్వాహకులు పాకలపాటి రామచంద్రరావు, వెంకటగిరి, నరసింహారావు, విష్ణుప్రసాద్, శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

కొక్కిలిగడ్డ గుంతల రహదారికి మోక్షం

కొక్కిలిగడ్డ(మోపిదేవి), న్యూస్‌టుడే: గోతులమయంగా మారిన కొక్కిలిగడ్డకు వెళ్లే బీటీ రహదారికి మోక్షం కలగనుంది. 'పాడైన రోడ్ల అభివృద్ధికి నిధులేవి..' అన్న శీర్షికన వెలువడిన కథనానికి స్పందన లభించింది. జడ్పీ నిధులు రూ.15లక్షలు కేటాయించినట్లు పీఆర్ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. జేసీబీతో గుంతలు పడిన ప్రదేశాల్లో తొలగించి పనులు చేపట్టారు.

ఈనాడు కథనానికి స్పందన

జేసీబీతో పాత రహదారి తొలగింపు

అటవీప్రాంత పిల్లలకు పోలియో చుక్కలు

నాగాయలంక: ఎదురుమొండి పీహెచ్‌సీ పరిధిలో నూరు శాతం పల్స్ పోలియో చుక్కల మందును పూర్తి చేసినట్లు వైద్యాధికారి కె.రాజేశ్వరరావు తెలిపారు. మంగళవారం గుల్లలమోద పరిధిలోని అటవీ ప్రాంతంలో ఎస్టీ సామాజిక వర్గం పిల్లలు ఉన్నట్లు గుర్తించామన్నారు. అక్కడకు నదిలో ప్రత్యేక పడవపై సిబ్బందితో 2 గంటలు ప్రయాణం చేసి ఆ పిల్లలకు పోలియో మందును వేశామన్నారు. బండ్రెడ్డి రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

పోలియో చుక్కలు వేస్తున్న రాజేశ్వరరావు

సుబ్రహ్మణ్యేశ్వరుని ఆదాయం రూ.7.29లక్షలు

మోపిదేవి, న్యూస్‌టుడే: మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. 12వేల మంది భక్తులు వచ్చారని ఆలయ అధికారులు పేర్కొన్నారు. వివిధ సేవల రూపేణా రూ. 7,29,280లు వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామవరప్రసాద్ తెలిపారు. అన్నదానాలకు భక్తులు వితరణలు అందించారు.

ప్రసవాల సంఖ్య పెంచాలి: డీఎంహెచ్‌వో

పెదకళ్లేపల్లి(మోపిదేవి), న్యూస్‌టుడే: పెదకళ్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి యుగంధర్ ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రోగుల నమోదు, ఏ అనారోగ్యంతో వచ్చారు, వారికిచ్చిన మందులు, తదితర వివరాలను కంప్యూటర్లో తనిఖీ చేశారు. కాలం చెల్లిన మందులను రిజిస్టర్‌లో నమోదు చేశారా అంటూ ప్రశ్నించారు. పల్స్‌పోలియో చుక్కల మందు వేయడంలో రాష్ట్రంలో కృష్ణాజిల్లా ప్రథమస్థానం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకుని డీఎంహెచ్‌వోను ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. వైద్యులు అర్షియా సుల్తానా, శ్రీరామసాయి, సిబ్బంది సుధాకర్ పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వోను సన్మానిస్తున్న దృశ్యం

విద్యా సామర్థ్యాల పరిశీలన

కూచిపూడి, న్యూస్‌టుడే: మండల అకడమిక్ ఫోరం బృందం మంగళవారం కూచిపూడి, భట్లపెనుమర్రు ఉన్నత పాఠశాలలు, భట్లపెనుమర్రు, మల్లికార్జునపురం, బార్లపూడి ఎ.ఎ., ఎస్ఎంఆర్ కూచిపూడి ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించింది. ఈ బృందంలో ఎంఈవో-1 ఎ.భానుప్రకాష్, కె.శ్రీలక్ష్మీతోపాటు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వి.సంజీవరావు, కాసాని అరుణ, నిమ్మగడ్డ ఉమశ్రీ, వి.సుమాధురావు, పలువురు ఉపాధ్యాయులు పాఠశాల పూర్తి సమాచారాన్ని పరిశీలించి పత్రాలలో నమోదు చేశారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి

పెదప్రోలు(మోపిదేవి), న్యూస్‌టుడే: చెడు వ్యసనాలు అనర్థాలకు దారితీస్తాయని, బంగారు భవిష్యత్తును కాలరాస్తాయని ఎస్.ఐ గౌతమ్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. పెదప్రోలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడంపై వివరించారు. సాంకేతికతతో ఉన్నత స్థానాలను అధిరోహించి కన్నవారికి, విద్యనేర్పిన గురువుల పట్ల వినమ్రతతో మెలగాలని కోరారు. హెచ్ఎం ఏవీ రమణ పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలి

గుడివాడ, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే పోటీ పరీక్షలకు అవసరమైన సమకాలీన జ్ఞానంపై పూర్తి అవగాహన కల్పించి వారిని సిద్ధం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎస్ఏజీఆర్‌కే ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.ఎస్.శ్రీనివాసన్ పేర్కొన్నారు. స్థానిక రాజేంద్రనగర్‌లోని ఎస్ఏజీఆర్‌కే పాఠశాలలో ఈనాడు ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా క్విజ్ పోటీలు మంగళవారం నిర్వహించారు. విజేతలుగా జీవన జ్యోతి ప్రథమ, శ్రీరామ్ ధనుష్ ద్వితీయ, కృష్ణ వైష్ణవ తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసన్, ఉపాధ్యాయురాలు ఎన్.లక్ష్మీలు బహుమతులు ప్రశంసా పత్రాలు ఇచ్చి అభినందించారు.

విజేతలతో ప్రధానోపాధ్యాయుడు

చేపల పెంపకందారులకు రాయితీతో చేయూత

నాగాయలంక: సీవీడ్, పీతలు, మడ అడవులు, ఆక్వేరియం చేపల పెంపకందారులకు పూర్తి రాయితీతో జీవనోపాధి కల్పించేందుకు డీఆర్‌డీఏ ప్రోత్సహిస్తుందని పీడీ వై.హరనాథ్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కోడూరు, నాగాయలంక మండలాల్లో మత్స్యకారులు, డ్వాక్రా మహిళలకు అవగాహన కార్యక్రమం జరిగింది. గ్రీన్ క్లైమెట్ ఫండ్(జీసీపీ) ఆధ్వర్యంలో నిధులు విడుదలయ్యాయని చెప్పారు. అర్హులైన వారు ఈ నెలాఖరులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు, జీసీఎఫ్ కోఆర్డినేటర్ ప్రభాకర్, డీపీఎం ఈ.సుధాకర్, ఎఫ్ఎస్‌డీ నాగమణి, ఎఫ్‌డీఓ సత్యనారాయణ, ఎంపీడీవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ వై.హరనాథ్

మినుము మొక్కలు చనిపోతున్నాయ్!

ఉత్తరచిరువోల్లంక(మోపిదేవి), న్యూస్‌టుడే: 20 రోజుల వయసులోనే మినుము మొక్కలు చనిపోతున్నాయని రైతులు కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల దృష్టికి తీసుకొచ్చారు. మంగళవారం క్షేత్రపర్యటనలో భాగంగా కోసూరుపాలెం, ఉత్తరచిరువోల్లంక, మేళ్లమర్తిలంకలలో పర్యటించారు. మినుము పైరుని పరిశీలించారు. రెండోసారి పైరుకు నీరుపెట్టటం వల్ల ఇలా జరుగుతుందని కేవీకే సమన్వయకర్త సుధారాణి, రేవతి, వెంకటలక్ష్మి తెలిపారు. నిల్వ ఉన్న నీటిని తొలగించి, సిపార్సు చేసిన మందులను పిచికారి చేయాలన్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు, కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం, టి.కొత్తపాలెం శివారు మర్రిపాలెం గ్రామ డోరు నెం. 2-34A కాపురస్తులు మండ శ్రీనివాసు గారి కుమారుడు మండ పూర్ణ సుజిత్ గారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా... ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని అవనిగడ్డ కాపురస్తులు కోడూరు వెంకట కృష్ణారావు గారి కుమారుడు కోడూరు సత్యనారాయణ గారి వద్ద నుండి నా క్లయింటు కొనుగోలు చేయుటకు ఒప్పందం చేసుకొనియున్నారు. సదరు షెడ్యూలు ఆస్తిని గురించి ఎవ్వరికైనా ఎటువంటి క్లయిములు, బాకీలు, అగ్రిమెంట్స్, తనఖాలు, లీజులు, కోర్టు జప్తులు, ఇన్‌జక్షన్ ఉత్తర్వులు, వారసత్వపు హక్కులు, కోర్టు దావాలు వగైరా ఎటువంటి తగాదాలు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) ఒక వారం రోజుల లోపుగా ఈ దిగువ తెల్పిన అడ్రస్సుకు లిఖితపూర్వకముగా రిజిస్టర్/స్పీడ్ పోస్టు ద్వారా తెలియపరచవలెను. లేనియెడల షెడ్యూలు ఆస్తి నిర్వివాదమైన ఆస్తిగా నా క్లయింటు భావించి కోడూరు సత్యనారాయణ గారికి క్రయ ధనం చెల్లించి సక్రమమైన దస్తావేజును రిజిస్ట్రేషన్ చేయించుకొనెదరనియూ దర్మిలా వచ్చు ఎటువంటి క్లయిములు నా క్లయింటును బైండు చేయజాలవనియూ తెలియజేయడమైనది.

షెడ్యూలు:- కృష్ణా జిల్లా, అవనిగడ్డ సబ్‌రిజిస్ట్రారు వారి యిలాకా, అవనిగడ్డ మండలం, అవనిగడ్డ గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన అవనిగడ్డ గ్రామము తాలూకు అస్తి R.S.No. 272-1Aలో యు॥ 41-30 సెంట్లలో 549.51 చ॥గ॥ స్థలంలో పడమర వైపున 204.26 చ॥గజములు స్థలమును, అందులోని డోరు నెం. 5-75 గల డాబా పడమర వైపు భాగము అనగా గ్రౌండ్ ఫ్లోర్ నాలుగు డాబా షాపులు, ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ డాబాకు హద్దులు. **తూర్పు:** కోడూరు సత్యనారాయణ గారి నిల్వ స్థలము, డాబా హద్దు 48 అడుగులు, **దక్షిణం:** యడవల్లి గిరిజాకుమారి గారి స్థలం హద్దు 38 అడుగుల 6 అంగుళాలు, **పడమర:** పంచాయతీ రోడ్డు హద్దు 47 అడుగుల 6 అంగుళాలు, **ఉత్తరం:** తూర్పు 3 అడుగుల 3 అంగుళాలు, **పడమర:** 2 అడుగుల 6 అంగుళాలు వెడల్పు గల్లి 38 అడుగుల 6 అంగుళాలు పొడవుగా గల కోడూరు సత్యనారాయణ గారి తాలూకు బాట హద్దు 38 అడుగుల 6 అంగుళాలు.

తుంగల తాండవకృష్ణ, అడ్వకేట్, AP/587/1987

అవనిగడ్డ - 521 121. ఫోన్: 98488 75646

అవనిగడ్డ, ది. 23-12-2025

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, దేవదాయ - ధర్మదాయ శాఖ

శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం

వేమవరం గ్రామము, గుడ్లవల్లేరు మండలం, కృష్ణా జిల్లా.

ఆర్.సి. సంఖ్య : 40/2025 సీల్డు టెండర్లు/బహిరంగ వేలం ప్రకటన తేదీ: 23-12-2025

వ. నెం	ఐటమ్ వివరములు	సీల్డు టెండర్లు/ బహిరంగ వేలము	ధరావతు రూ.	కాల పరిమితి
1.	శ్రీ అమ్మ వారి దేవస్థానం ప్రాంగణములో సొంత కెమెరాతో ఫోటోలు తీసుకొను లైసెన్సు హక్కు	బహిరంగ వేలము	20,000-00	ది. 15-01-2026 నుండి 14-01-2028 వరకు
2.	శ్రీ అమ్మ వారి దేవస్థానంలో భక్తులు సమర్పించిన మినుములు అమ్మకం లైసెన్సు హక్కు	బహిరంగ వేలము	10,000-00	ఉన్నవి ఉన్నట్లుగా పాట పెట్టబడును.

1) A) సీల్డ్ టెండరు కొరకు టెండరు షెడ్యూలు జారీ చేయు తేది: 04-01-2026 నుండి ది. 08-01-2026 సా.గం. 5-00ల వరకు. B) సీల్డ్ టెండర్లు దాఖలు చేయు తేది: 09-01-2026 ఉదయం 11.00 గంటల వరకు. C) బహిరంగ వేలం పాట తేది : 09-01-2026 శుక్రవారం ఉదయం గం॥ 11-00లకు జరుగును. 2) మరిన్ని వివరములకు దేవస్థానం కార్యాలయము పనివేళలలో సంప్రదించగలరు.

శ్రీ అమ్మవారి సేవలో

ఈడే వెంకట విష్ణుమోహన్‌రావు, చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు

ఆకుల కొండలరావు కార్యనిర్వహణాధికారి 99084 50979, 99480 38445

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: తెదేపా ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక నేరెళ్ల పాలెం బస్టాండ్ కూడలిలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, తెదేపా జిల్లా అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, తెదేపా నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు క్రిస్మస్ కేక్ కోశారు. అంతకు ముందు గురుమూర్తి తెదేపా కార్యాలయంలో మాట్లాడుతూ కార్యకర్తల అభీష్టం మేరకు సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని చెప్పారు. పార్టీలో కష్టపడిన వారికి పదవులు వరిస్తాయనడానికి తానే నిదర్శనం అన్నారు. ఏఎంసీ ఛైర్మన్‌లు కొల్లూరి వెంకటేశ్వరరావు, తోట కనకదుర్గ, పాస్టర్ మోజెస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

గుడివాడ, న్యూస్‌టుడే: మన కన్నా దీన స్థితిలో ఉన్న నిరుపేదలకు చేతనైన సాయం అందించడమే నిజమైన క్రిస్మస్ అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక వీకేఆర్ ఆడిటోరియంలో ఎమ్మెల్యే రాము, సుఖద దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రావి వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, సత్యనారాయణ, వాసే మురళీ, తదితరులు పాల్గొన్నారు.

పెదపారుపూడి సెమీ క్రిస్మస్ వేడుకలో మహిళలకు చీరలు అందజేస్తున్న ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

పెదపారుపూడి, న్యూస్‌టుడే: క్రీస్తు మార్గం ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. మండల కేంద్రమైన పెదపారుపూడిలోని చప్పిడి కిషోర్ రైస్‌మిల్ వద్ద జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలో మంగళవారం ఆయన పాల్గొన్నారు. మహిళలకు సెమీ క్రిస్మస్ సందర్భంగా చీరలు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘస్తులు క్రీస్తు గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో సర్పంచి చప్పిడి సమీర, కిషోర్, లెనిన్, పాస్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో దాతల వితరణ

ఐనపూరు(పమిడిముక్కల), న్యూస్‌టుడే: స్థానిక జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు పూజిత, సందీప్తి రూ.15వేల విలువైన వివిధ క్రీడా పరికరాలను పాఠశాలకు అందచేశారని ప్రధానోపాధ్యాయుడు టి.వేణుగోపాలరావు తెలిపారు. వీరంకికి చెందిన రాజులపాటి అంకబాబు (సర్కిల్ ఇన్‌స్పెక్టరు), రాజులపాటి వెంకటప్పయ్య (కానిస్టేబుల్) తమ తండ్రి జ్ఞాపకార్థం ఐనపూరు పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ వారి అధ్యయన పుస్తకాలను అందచేసినట్టు ప్రధానోపాధ్యాయుడు గోపాలరావు పేర్కొన్నారు. చోరగుడి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 70 మంది పదో తరగతి విద్యార్థులకు మంగళవారం విశ్రాంత ఉపాధ్యాయులు పి.చంద్రశేఖర శర్మ, మస్తాన్‌అలీ పదో తరగతి అధ్యయన పుస్తకాలను అందచేసినట్టు ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఈశ్వరరావు తెలిపారు. గురజాడ ఎస్టీ కాలనీలోని నిరుపేద యానాది కుటుంబాలకు కేజే ఫౌండేషన్ ఛైర్మన్ కె.రాజా, వైస్‌ఛైర్మన్ ఆకుల పవన్‌కుమార్ మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

గుడివాడ(సత్యనారాయణపురం) : గుడివాడ రైల్వే ఓవర్ బ్రిడ్జి పనుల నిమిత్తం నైజాం పేట, బాపూజీ నగర్, పంచవటి కాలనీ, గుడ్‌మెన్ పేటలో బుధవారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాసరావు తెలిపారు.


అశ్రునివాళి

మాకు అత్యంత ఆత్మీయులు, స్నేహశీలి, మృదు స్వభావి శ్రీ దుగ్గిరాల ప్రభాకర్ గారి మరణానికి చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ..

శ్రీ దుగ్గిరాల ప్రభాకర్ గారు
పాటిమీద, గుడివాడ

పిన్నమనేని పూర్ణ వీరయ్య (బాబ్జి) మాజీ ఛైర్మన్, గుడివాడ అర్బన్ బ్యాంక్
దుగ్గిరాల శేషగిరిరావు మాజీ అధ్యక్షులు, PACS చంద్రాల
చావా కాళీ ప్రసాద్ మండల నాయకులు, చంద్రాల
సుంకర వెంకట రమణ మాజీ అధ్యక్షులు, PACS, ఇలపర్రు
మేడేపల్లి రవికుమార్ సర్పంచ్, అంగలూరు
త్రిపురనేని సురేష్ ఉప సర్పంచ్, అంగలూరు
N.V.B. కుటుంబరావు మండల నాయకులు, చంద్రాల
అడుసుమిల్లి శ్రీనివాస్ మాజీ అధ్యక్షులు, PACS, చంద్రాల
కామినేని ప్రభుగంగాధర్ చంద్రాల
లంకా చినసుబ్బరామయ్య Retd. E.O. ఎండోమెంట్, Dept.

గురుమూర్తికి ఘన సన్మానం

పామర్రు, న్యూస్‌టుడే: స్థానిక తెదేపా నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం తెదేపా జిల్లా అధ్యక్షుడు వీరంకి గురుమూర్తిని జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్, రాష్ట్ర కాపు సంక్షేమ సంఘ డైరెక్టర్ సాయిన పుష్పావతి ఘనంగా సన్మానించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికే పదవులు దక్కుతాయని అనడానికి గురుమూర్తే ఉదాహరణ అని పుష్పావతి అన్నారు. కార్యక్రమంలో చేవూరి గ్రామ నీటిసంఘం అధ్యక్షుడు ప్రసాద్, రాష్ట్ర గౌడ వెల్ఫేర్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ డైరెక్టర్ శివరామప్రసాద్,పాల్గొన్నారు.

మైక్రో వాటర్ ఫిల్టర్ల ఏర్పాటు

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని జుఝువరంలో మైక్రో వాటర్ ఫిల్టర్స్ ఏర్పాటు చేస్తున్నామని ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ మంగళవారం తెలిపారు. నలభై సంవత్సరాల నుంచి తాగునీటికోసం గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గుర్తించి మండల పరిషత్ 15వ ఫైనాన్స్ నిధుల నుంచి రూ.15లక్షలు మంజూరుచేశామన్నారు. కొద్ది రోజుల్లో ప్రజలకు తాగునీరు అందనుందన్నారు. సర్పంచి పి.పున్నమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పామర్రు, న్యూస్‌టుడే: స్థానిక మచిలీపట్నం రోడ్డులోని జీవీ అకాడమి పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ఘంటసాల, ఎన్టీఆర్ కళాపీఠం ఆధ్వర్యంలో సెల్‌ఫోన్ వాడటం వల్ల కలిగే లాభనష్టాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందించారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, కళాపీఠం అధ్యక్షుడు మురళీకృష్ణ, గౌరవాధ్యక్షుడు పాండురంగారావు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు సమాజానికి ఎంతో అవసరం

చల్లపల్లి, న్యూస్‌టుడే: శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల, విజయ జూనియర్ కళాశాలల్లో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ ముఖ్యఅతిథిగా హాజరై సెమీక్రిస్మస్ కేక్‌ను కోసి విద్యార్థులకు అందించారు. ఏసుక్రీస్తు బోధనలు సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్, ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్‌బాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రహీం, అధ్యాపకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థం

నాగాయలంక, న్యూస్‌టుడే: నాగాయలంక జడ్పీ పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ పి.రాజరాజేశ్వరి మాట్లాడుతూ బాల్య వివాహం వల్ల జరిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించి దానిపై ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు

అగినపర్రు(పమిడిముక్కల), న్యూస్‌టుడే: బాల్య వివాహాలను అరికట్టాలని అగినపర్రు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.శ్రీనివాసరావు అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఏఎన్ఎమ్ వై.లక్ష్మి విద్యార్థులతో బాల్యవివాహాలను అరికట్టాలని ప్రతిజ్ఞ చేయించారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికల వికాసం.. ప్రగతికి సోపానం

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : బాలికల సమగ్ర వికాసంతోనే సమాజాభివృద్ధి సాధ్యపడుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమల్లేశ్వరి అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో 'బాల్యవివాహాల రహిత ఆంధ్రప్రదేశ్' చేద్దామంటూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కిశోర బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్లు కోకిల, భాగ్యం, చలోమి తదితరులు పాల్గొన్నారు.

అమృతమూర్తికి అశ్రునివాళి

రాజకీయ జ్ఞాని, స్నేహశీలి, బహుముఖ ప్రజ్ఞాశాలి, వితరణశీలి, అందరికి సహాయపడే వ్యక్తి, ముక్కుసూటితనం, ఎవరికీ వెరవనితత్వం, ఆత్మీయత అనుబంధాలతో అందరి హృదయాలలో సుస్థిర స్థానాన్ని ఏర్పరుచుకున్న శ్రీ దుగ్గిరాల ప్రభాకర్ గారి మరణానికి చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ..

శ్రీ దుగ్గిరాల ప్రభాకర్ గారు
పాటిమీద, గుడివాడ
H/o. (లేటు) రజనీకుమారి గారు

జననం: 24-07-1961 మరణం: 14-12-2025

కుమారులు
దుగ్గిరాల శివచంద్
దుగ్గిరాల నాగచైతన్య

పెద్దకర్మ: ది. 24-12-2025 బుధవారం నాడు గుడివాడ, పాటిమీద, కమ్మవారి సత్రం నందు జరుగును.

అధినేతతో భేటీ...

ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షురాలిగా నియమితులైన.. జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ మంగళవారం సచివాలయంలో సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందించారు. - పటమట

విజయ దరహాసం

విజయవాడలో 78వ ఇంటర్ స్టేట్–జోనల్ బ్యాడ్మింటన్ టీం ఛాంపియన్‌షిప్–2025 ఉత్కంఠభరితంగా సాగింది. మహిళల విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన హరియాణా, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, అసోం జట్ల క్రీడాకారులతో ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్, సెక్రటరీ పి. అంకమ్మచౌదరి తదితరులు

- ఈనాడు, అమరావతి

ఎగిరే రాజసం.. వెలిగే సౌరభం

- ✪ పార్కింగ్ పైకప్పు అంతా.. సోలారే...
- ✪ విజయవాడ విమానాశ్రయంలో ఏర్పాటు

ఈనాడు, అమరావతి

'విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో నూతనంగా నిర్మిస్తున్న పార్కింగ్ ప్రాంతంలో చాలావరకు.. పైకప్పు మొత్తం.. సౌర విద్యుత్తు పలకలను ఏర్పాటు చేస్తున్నారు. 800 కార్లను ఏర్పాటు చేసేలా అత్యాధునిక పార్కింగ్ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతున్నారు. వాహనాలను ఆపేందుకు నిర్మిస్తున్న షెడ్డులన్నింటికీ పైకప్పును సౌర విద్యుత్తు పలకలతో నింపుతున్నారు. 300కిలోవాట్ సామర్థ్య విద్యుత్తును ఉత్పత్తి చేసే ప్లాంట్‌ను సమకూర్చి.. ఈ పలకలను బిగిస్తున్నారు.'

విమానాశ్రయంలో ఇప్పటికే.. ఒక మెగావాట్ సామర్థ్య సౌర విద్యుత్తు ప్లాంట్ ఉంది. గత తెదేపా ప్రభుత్వ హయాంలో ఈ ప్లాంట్‌ను పెట్టారు. విమానాశ్రయానికి విద్యుత్తు బిల్లులు తగ్గించడానికి ఈప్లాంట్ తోడ్పడుతోంది. తాజాగా మరో 300 కిలోవాట్ సామర్థ్యంతో ప్లాంట్ ఏర్పాటుతో... నూతనంగా ఏర్పాటయ్యే ఇంటిగ్రేటెడ్ టెర్మినల్, పార్కింగ్ ప్రాంతం ద్వారా వచ్చే అదనపు బిల్లుల భారం కొంతవరకూ తగ్గించుకునే వీలుంది.

పార్కింగ్ ఏరియాలో షెడ్డులకు పైకప్పుగా సౌర పలకలు

విమానాశ్రయంలో రూ.470 కోట్లతో దేశీయ, అంతర్జాతీయ సేవలను ఒకేచోట నుంచి అందించేందుకు నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనానికి అనుబంధంగా.. విశాలమైన పార్కింగ్ ప్రాంతం సిద్ధమవుతోంది. ఒకేసారి 800 కార్లను ఈ పార్కింగ్ ప్రాంతంలో నిలిపే సామర్థ్యం ఉంది. ప్రస్తుతం విమానాశ్రయంలోని పార్కింగ్ ప్రదేశంతో పోలిస్తే ఇది రెట్టింపు సామర్థ్యంతో అందుబాటులోకి రాబోతోంది. వచ్చే రెండు దశాబ్దాల.. అవసరాలకు తగ్గట్టు.. 3.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అంతర్జాతీయ టెర్మినల్ నిర్మిస్తున్నారు. ఒకేసారి 1200 మంది ప్రయాణికులు రాపోకలు సాగించేలా సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఈ టెర్మినల్‌కు తగినట్టు పార్కింగ్ కూడా తీర్చిదిద్దుతున్నారు.

విశాలమైన పార్కింగ్

నేరుగా వచ్చి వెళ్లిపోయేలా..

విమానాశ్రయంలోకి వచ్చాక.. నేరుగా టెర్మినల్ దగ్గరికి వెళ్లిపోయేలా బాట ప్రవేశాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ వంతెన మీదుగా వెళ్లి.. ప్రయాణికులను దించేసి.. నేరుగా కిందకు పార్కింగ్ ప్రదేశానికి వాహనాలు వెళ్లిపోతాయి. అక్కడి నుంచి.. పార్కింగ్‌లో ఉంచి.. తిరిగి వెళ్లిపోయేందుకు అనుసంధాన దారులు వేస్తున్నారు. పార్కింగ్ ప్రదేశం మధ్యలో ఫౌంటెయిన్‌లు, గ్రీనరీతో.. అధునాతన పద్ధతులతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.

సాధనతో పట్టు.. సీటు కొట్టు!

ఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే పరీక్ష జేఈఈ మెయిన్. ఇందులో ప్రతిభ చూపిన వారు నేరుగా కేంద్ర ప్రభుత్వ నిధులతో నడిచే సాంకేతిక సంస్థల్లో ప్రవేశాలు పొందవచ్చు. అదే విధంగా జేఈఈ అడ్వాన్స్‌డ్ ప్రవేశ పరీక్షకు సైతం మెయిన్‌లో అర్హత సాధించడం తప్పనిసరి. - కానూరు, తాడిగడప, యనమలకుదురు, న్యూస్‌టుడే



ఛాయిస్ ఉండదు: బీఈ, బీటెక్ విద్యార్థులకు జేఈఈ మెయిన్-2026లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పేపర్-1 నిర్వహిస్తారు. అందులోని పార్టు-బీలో ఛాయిస్ విధానం తొలగించారు. అయిదు ప్రశ్నలే ఉంటాయి. అన్నింటికీ సమాధానాలు రాయాలి. గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రంలో పార్టు-ఏలో 20, బీలో 5 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం 75 ప్రశ్నలకు సమాధానం రాయాలి. మొత్తం 300 మార్కులకు పరీక్ష ఉంటుంది. బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చ వారికి పేపర్-2ఏ, బ్యాచిలర్ ఆఫ్ ప్లానింగ్ వారికి పేపర్-2బీ నిర్వహిస్తారు.

ఉమ్మడి జిల్లా నుంచి (సుమారు) హాజరయ్యే వారు: 25,000
మొదటి సెషన్: జనవరి 21–30
రెండో సెషన్: ఏప్రిల్ 1–10
పరీక్షా విధానం: ఆన్‌లైన్

కెమిస్ట్రీలో రాణించండి..

గతేడాది రసాయన శాస్త్రంలో ఫిజికల్ కెమిస్ట్రీ నుంచి న్యూమరికల్స్ ఎక్కువగా వచ్చాయి. ఎలక్ట్రో కెమిస్ట్రీ, ఈక్విలిబ్రియమ్ ఛాప్టర్ల నుంచి కూడా ప్రశ్నలు అడిగారు. గతంలో ఇనార్గానిక్ కెమిస్ట్రీలో 10 ప్రశ్నల వరకు అడిగారు. 60శాతం ప్రశ్నలు ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల నుంచి వస్తున్నాయి. వాటిలో ప్రతిలైన్ చదవాలి. ఎక్కువ వెయిటేజీ ఉన్న కోఆర్డినేషన్ కాంపౌండ్స్, పీరియాడిక్ క్లాసిఫికేషన్స్, క్వాడ్రేటివ్ ఇనార్గానిక్ అనలిటిక్స్, కెమికల్ బాండింగ్ ఛాప్టర్లపై దృష్టి సారించాలి.
- జి.వెంకటరావు, శ్రీభవిష్య జూనియర్‌కాలేజీ

భౌతిక శాస్త్రంపై పట్టు సాధించండి

భౌతిక శాస్త్రంలో ప్రతి ఛాప్టర్ నుంచి ముఖ్యమైన ఫార్ములాలు, పాయింట్లు గుర్తుంచుకోవాలి. మెకానిక్స్, ఎలక్ట్రిసిటీ, మాగ్నటిజం, థర్మోడైనమిక్స్, ఆప్టిక్స్, మోడర్న్ ఫిజిక్స్, ఎలక్ట్రోమాగ్నటిజమ్ వంటి ఛాప్టర్లలపై శ్రద్ధ వహించాలి. ఎన్‌సీఈఆర్టీ పుస్తకాలను ప్రామాణికంగా చేసుకొని చదవాలి. రోజూ 10 ప్రశ్నలు సాల్వ్ చేయాలి.
–ఎం.మురళీకృష్ణ, ఈజీఎం, శ్రీచైతన్య విద్యాసంస్థలు

గణితంలో నెగ్గండిలా..

గణితంలో మార్కులు సాధించాలంటే నిత్యం సాధన ముఖ్యం. సూత్రాలు రివిజన్ చేయాలి. మాడ్యులస్, ఆర్గ్యుమెంట్, డిమోయివర్ సిద్ధాంతం, వర్గ సమీకరణాలు, క్యాలిక్యులస్‌లో డిఫరెన్షియల్, ఇంటిగ్రల్, కాలిక్యులస్, ఆల్జీబ్రాలో సీక్వెన్సెస్, సిరీస్, క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్, మ్యాట్రిసెస్, డెటర్మినెంట్స్, కోఆర్డినేట్ జామెట్రీ, 3డీ జామెట్రీ, వెక్టార్స్, ఛాప్టర్‌లను ఎక్కువ సాధన చేయాలి. స్మార్ట్ టెక్నిక్స్‌పై దృష్టిపెట్టాలి. సిలబస్‌పై అవగాహన పెంచుకోవాలి. **-జీవీరావు, జీఎం, శారదా విద్యా సంస్థలు**

పూచీ లేదని.. పేచీ!

- ✪ బ్యాంకు గ్యారంటీ లేక అన్నదాతల బేజారు
- ✪ 4 రోజులుగా నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు

ఈనాడు, అమరావతి - నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

ధాన్యం కొనుగోళ్లకు బ్యాంకు గ్యారంటీల సమస్య ప్రతిబంధకంగా మారింది. ఇప్పటికే ఇచ్చిన గ్యారంటీ (బీజీ) పూర్తవడంతో కొన్ని ప్రాంతాల్లో ధాన్యం కొనుగోళ్లు సవ్యంగా సాగడం లేదు. ధాన్యం రవాణా కాకపోవడంతో అన్నదాతలు ధాన్యం తరలించేందుకు పడిగాపులు కాస్తున్నారు.

నిరీక్షణే మిగిలింది..

✦ జిల్లాలో కొన్న ధాన్యాన్ని 28 మిల్లులకు తరలిస్తున్నారు. మిల్లర్లు మొత్తంగా రూ.130 కోట్ల విలువైన ధాన్యం కొనుగోళ్లకు బ్యాంకు గ్యారంటీలు తీసుకున్నారు. నాలుగు రోజుల కిందట నందిగామ, జగ్గయ్యపేట పరిధిలో మిల్లుల బ్యాంకు గ్యారంటీలు మొత్తం పూర్తవడంతో సమస్య మొదలైంది. ✦ కొద్దిరోజుల కిందట నందిగామ రైతులు.. మునగచర్ల, దాములూరు మిల్లులకు ధాన్యం తరలించారు. ఈ రెండు మిల్లులకు బీజీలు పూర్తవడంతో జగ్గయ్యపేట, మైలవరం మిల్లులకు తరలించారు. ఇప్పుడు ఆ మిల్లులకు బీజీలు లేక ట్రక్‌షీట్ నమోదవడం లేదు. కొందరు ట్రక్‌షీట్లు లేకుండా మిల్లులకు తరలించినా కొనుగోళ్లు చేసినట్టు చూపడం లేదు. ✦ సమీప మిల్లుల్లో అవకాశం లేక అధికారులు ఇబ్రహీంపట్నం తరలిస్తున్నారు. రవాణా ఖర్చులు తామే చెల్లిస్తున్నామని అధికారులు చెబుతున్నా చాలా మంది రైతులు వారి సొమ్ముతోనే తరలిస్తున్నారు. ✦ లోడు చేస్తే మిల్లులకు తరలించాలని కోరతాం.. అందుకే కావాలనే సమస్య ఉన్నట్టుగా సిబ్బంది తాత్సారం చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ✦ దీనిపై పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ సతీశ్ మాట్లాడుతూ.. బ్యాంకు గ్యారంటీల సమస్య పరిష్కరిస్తామని. ఆలోగా తామే వాహనాల్లో ధాన్యం తరలిస్తామన్నారు.

మాగల్లు: ట్రాక్టరులో ధాన్యం బస్తాలు

10 ఎకరాల్లో సాగు చేశాం. 250 బస్తాల దిగుబడి రాగా మిల్లుకు తరలించడానికి మూడురోజులుగా ఎదురుచూస్తున్నాం. అధికారులు స్థానిక మిల్లుల్లో ధాన్యం కొనేలా చూడాలి. లేదంటే రవాణా భారం భరించలేం.

- సత్యంబాబు, అబ్రహాం, వెంకటేశ్వరరావు, మాగల్లు రైతులు

ముక్కోటి వేడుకకు శతకోటి దండాలు

126 ఏళ్ల ఉత్సవాలకు అరుదైన రికార్డు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

నందిగామ రథం సెంటరులోని ముక్కోటి మండపానికి ప్రత్యేకత ఉంది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 126 ఏళ్లుగా ఒకే అర్చక కుటుంబానికి చెందిన నాలుగు తరాలవారు ఈ మండపంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. ఈ మండపం ఆధ్యాత్మిక, సాంస్కృతిక, కళారంగాల ప్రముఖులకు సన్మాన వేదికగా గుర్తింపు పొందింది. నందిగామలో వైకుంఠ ఏకాదశి వేడుకలకు 1905లో ఇక్కడ సీఐగా పనిచేసిన సువర్ణ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ వెంపా గోపాలరావునాయుడు శ్రీకారం చుట్టారు. 1999లో భక్తుల విరాళాలతో వేడుకలకు శాశ్వత మండపం నిర్మించారు. 2001లో మండపానికి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు దక్కింది. అప్పటి నుంచి ఏటా వైకుంఠ ఏకాదశి నుంచి వారం రోజులు హరికథాగానం, భరత నాట్యం, కూచిపూడి నాట్యం, ఆధ్యాత్మిక ప్రవచనాలతో పండగ వాతావరణం నెలకుంటుంది. శోభానాయుడు వంటి ఎందరో నాట్య కళాకారులు ఇక్కడ నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. సినీనటులు ధూళిపాళ్ల, కాంతారావు, నూతనప్రసాద్, చంద్రమోహన్, గుమ్మడి, సోమయాజులు, అల్లు రామలింగయ్య, పద్మనాభం, సినీగేయ రచయితలు సిరివెన్నెల సీతారామశాస్త్రి, చంద్రబోస్ సన్మానం అందుకున్నారు. హరికథా పితామహుడు కోట సచ్చిదానందశాస్త్రి, ఆదిభట్ల నారాయణదాసు ఇక్కడ హరికథా గానం చేశారు. గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, సుశీల, శైలజ తమ గానంతో వీనుల విందు చేశారు. మేడసాని మోహన్, మాడుగుల నాగఫణిశర్మ, గరికపాటి నరసింహారావు అష్టావధానం, సహస్రావధానంతో సాహితీ ప్రియులను అలరించారు.

ఆయుర్వేదం.. అమృతతుల్యం

బెజవాడ వేదికగా ఉత్తమ సేవలు

✷ మధుమేహంతో కాలికి పుండు ఏర్పడి రోజుల తరబడి తగ్గడం లేదా? దానికి కచ్చితమైన చికిత్స ఉంది. జలగలతో కాలి పుండును శుభ్రం చేసి తగ్గించే చికిత్స విధానం నగరంలో అందుబాటులో ఉంది. ✷ సుదీర్ఘకాలం నడుం నొప్పితో విలవిలలాడిపోతున్నారా... కంటి నిండా నిద్ర పోనీయని ఈ నొప్పిని అంచెలంచెలుగా తగ్గించేస్తున్నారు...' ✷ అల్లోపతి మందులకు లొంగని అనేక మొండి వ్యాధులను తగ్గించి రోగులకు ఉపశమనం కలిగిస్తున్నారు... విజయవాడ మహాత్మాగాంధీరోడ్డులోని డాక్టర్ ఆచంట లక్ష్మీపతి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల. – గవర్నర్‌పేట, న్యూస్‌టుడే

విభాగాలు : 8 వైద్యులు : 12
పడకలు : 100
పీజీ విద్యార్థులు: 50మందికి పైగా
ఇన్‌పేషెంట్లు : 40–50 మంది
ఓపీ : 300 నుంచి 350 మంది

ఏయే విభాగాలున్నాయంటే... ఆయుర్వేద ఆసుపత్రిలో 8 రకాల వైద్య విభాగాలున్నాయి. అష్టాంగ ఆయుర్వేద అని పిలిచే దీనిలో శల్య (పైల్స్, ఫిస్టులా వంటి వ్యాధులకు శస్త్రచికిత్సలు), శాలాక్య (చెవి ముక్కు గొంతు), కాయచికిత్స (జనరల్ మెడిసిన్), బాల రోగ (పిల్లల వ్యాధులు), ప్రసూతి స్త్రీ రోగ, పంచకర్మ, స్వస్త వృతి (ప్రివెంటివ్ మెడిసిన్), విష చికిత్స (ఫోరెన్సిక్ మెడిసిన్).

ఆయుర్వేదం అంటే పంచకర్మ చికిత్సలకు ప్రసిద్ధి. పక్షవాతం, కీళ్ల నొప్పులు, భరించలేని నడుం నొప్పి, శిరస్సుకు సంబంధించిన వ్యాధులకు... తైలాలతో చికిత్స చేస్తారు. కాలిపై పుండ్ల సమస్యకు వినూత్నమైన చికిత్స అందిస్తారు. పుండుపై జలగలను ఉంచుతారు. అవి చెడు రక్తాన్ని పీల్చేస్తాయి. తర్వాత జలగలను తీసివేసి దానిపై మందు వేసి కట్టుకడతారు. ఇలా తరచూ చేస్తుంటే.. పుండు మానుతుంది.

24×7 వైద్య సేవలు

ఏడాది పొడవునా 3 షిఫ్ట్‌ల్లో వైద్యులు 24 గంటలూ వైద్య సేవలు అందిస్తున్నాం. మందులు ఉచితం. ఇన్‌పేషెంట్లకు భోజనం కూడా ఉచితమే. అనేక ఆసుపత్రుల్లో తిరిగి పూర్తి స్థాయిలో వ్యాధి తగ్గని అనేక మంది దీర్ఘవ్యాధి రోగులు ఇక్కడకు చికిత్స కోసం వస్తుంటారు. వారందరికీ సాంత్వన కలిగిస్తాం. అభ్యంగనం, ఆవిరి చికిత్సలతో శారీరక దోషాలను ఒక చోటకు తీసుకువస్తారు. తైల చికిత్సలు, మందులు ఇచ్చి వాటిని తగ్గిస్తాం. సోమవారం, శనివారాల్లో 350 మందికి పైగా రోగులు వస్తారు
- డాక్టర్ పి.కృష్ణవేణి, ఆసుపత్రి సూపరింటెండెంట్

కష్టమన్నా చూడరు.. కన్నీళ్లయినా తుడవరు!

కొత్త ప్రభుత్వ ఆసుపత్రికొచ్చే... నడవలేని రోగుల కోసం కేటాయించిన.. స్ట్రెచర్లు, వీల్‌ఛైర్లను అక్కడ పని చేసే సిబ్బంది మెడికల్ వ్యర్థాలు, చెత్త తరలిండానికి వినియోగిస్తుండటంతో రోగులు అవస్థలు పడుతున్నారు. చెత్తకు, వ్యర్థాలకు ఉన్న విలువ రోగులకు ఇవ్వడం లేదని వాపోతున్నారు. మంగళవారం బ్రెయిన్ సర్జరీ జరిగి.. నడవలేని ఓ యువకుడిని బంధువుల ఆసుపత్రికి తీసుకొచ్చారు. స్ట్రెచర్ వెతికినా.. అందుబాటులో లేదు. దీంతో అక్కడ సిబ్బందిని ప్రాధేయపడినా కనికరించని వేళ.. నడిపించి డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లారు. అదే సమయంలో మెడికల్ వ్యర్థాల సంచులను స్ట్రెచర్‌పై పెట్టుకుని చెత్తతొట్టెల వరకు సిబ్బంది తీసుకెళుతున్న చిత్రమిది.

- ఈనాడు, అమరావతి

క్రిస్మస్ శోభ!

వన్‌టౌన్: సెయింట్ పాల్ సెంటినరీ చర్చి

క్రిస్మస్ వేళ... నగరంలో చర్చిలు విద్యుత్తు కాంతులతో మెరిసిపోతున్నాయి. క్రిస్మస్ ట్రీలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. బీసెంట్‌రోడ్డు, లెనిన్ సెంటర్ తదితర ప్రాంతాలన్నీ షాపింగ్‌తో కిటకిటలాడుతున్నాయి. - **ఈనాడు, అమరావతి**

గాంధీనగర్: సెయింట్ పీటర్స్ లూథరన్ చర్చి వద్ద..

అక్రమం గుట్టు.. అనిశాతో రట్టు!

- ☛ ఇబ్రహీంపట్నం ఎస్సార్వో ఉద్యోగుల ఇళ్లల్లో సోదా...
- ☛ ఇద్దరి వద్ద కీలకపత్రాలు స్వాధీనం చేసుకున్న బృందాలు

ఈనాడు - అమరావతి, ఇబ్రహీంపట్నం, భవానీపురం - న్యూస్‌టుడే: ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ ఇద్దరు ఉద్యోగుల ఇళ్లల్లో మంగళవారం ఉదయం అనిశా తనిఖీలు చేపట్టింది. రాత్రి వరకు జరిగిన తనిఖీలు బుధవారమూ కొనసాగనున్నాయి. భవానీపురంలో ఉండే ఇన్‌ఛార్జి సబ్‌రిజిస్ట్రార్.. సీనియర్ అసిస్టెంట్ షేక్ మహమూద్ ఇల్లు, కొండపల్లిలోని జూనియర్ అసిస్టెంట్ దివ్య నివాసంలో సోదాలు సాగాయి. గత నెల 5, 6న రిజిస్ట్రేషన్ కార్యాలయంలో తనిఖీలు జరిగాయి. నాటి అక్రమాలపై అనిశా కేంద్ర కార్యాలయానికి అందిన నివేదిక మేరకు.. తాజా సోదాలు జరిగాయి.

వేకువనే ఆరంభం... ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి ఏసీబీ అధికారుల బృందం మంగళవారం వేకువనే చేరుకుంది. మరో రెండు బృందాలు ఉద్యోగుల నివాసాల్లో సోదాలు చేశాయి. వీరిళ్లలో కీలక పత్రాలను (ఆస్తి పత్రాలు) స్వాధీనం చేసుకుని.. పరిశీలిస్తున్నారు. ఏసీబీ తనిఖీలను తెలుసుకొన్న దస్తావేజు లేఖరులు మంగళవారం కార్యాలయాలను మూసేశారు.

అడుగడుగునా అక్రమాలే.. ★ ఇబ్రహీంపట్నం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏడాదిలోపే 1,500 ఎనీవేర్ రిజిస్ట్రేషన్లు జరిగాయి. వీటిలో ఎక్కువగా యర్రగొండపాలెంలో కొన్న భూములవే... 400 వరకు ఇక్కడి నుంచి రిజిస్ట్రేషన్లు జరిగాయి. ★ స్టాంప్ డ్యూటీలోనూ అక్రమాలు తేలాయి. నిర్ణీత రుసుము కన్నా తక్కువ వసూలు చేయడంతో ప్రభుత్వ ఆదాయానికి రూ.40 వేలు గండి పడిందని గుర్తించారు. ★ గత 10 నెలలుగా రెగ్యులర్ సబ్‌రిజిస్ట్రార్ లేకనే.. భారీ అక్రమాలతో పాటు.. డబుల్ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు తేలింది. ★ కార్యాలయ సిబ్బంది పలువురు యూపీఐ ఖాతాలకు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారి నుంచి సొమ్ము బదిలీ చేయించుకున్నారు. నేరుగా నగదు కాకుండా ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా తీసుకున్నారు. ★ తనిఖీల్లో లెక్కల్లో చూపని రూ.74,600 దొరికింది.

భవానీపురంలోని మహమూద్ ఇల్లు

క్రిమినల్ కేసు నమోదు...

తాజా అవకతవకలపై అనిశా క్రిమినల్ కేసు పెట్టింది. నిందితులుగా షేక్ మహమూద్, దివ్యలను చేర్చారు. త్వరలో వీరిపై నమోదు చేసిన అభియోగాలపై రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులకు నివేదించనున్నారు. ఆపై శాఖాపరమైన చర్యలకు వీలుంది. ★ ప్రస్తుత తనిఖీలతో రిజిస్ట్రేషన్లకు ఆటంకం లేకుండా గాంధీనగర్ కార్యాలయ ఉద్యోగి శ్రీనివాస్‌కు తాత్కాలిక సబ్‌రిజిస్ట్రార్‌గా, సాయిరాజ్‌కు జూనియర్ అసిస్టెంటుగా బాధ్యతలు అప్పగించారు.

కొనుగోళ్లు.. టాప్‌లో మనోళ్లు..!

అన్నీ ఆన్‌లైన్‌లోనే..

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే

ఒకప్పుడు కిరాణా సరకులు కొనాలంటే.. కాగితంపై రాసుకుని దుకాణానికి వెళ్లి తెచ్చుకునేవారు. ఇప్పుడు ట్రెండ్ మారింది. ఆన్‌లైన్లో ఆర్డర్లు పెడితే.. ఇంటికే తీసుకొచ్చే వెసులుబాటు ఉండడంతో.. రూ. లక్షల్లో కొనేస్తున్నారు. చుక్కకూర, ఉల్లిపాయ, టమాటా, పంచదార, కుర్‌కురే.. . కాదేదీ షాపింగ్‌కు అనర్హం అంటున్నారు. రాష్ట్రంలోనే ముఖ్యమైన వ్యాపార కేంద్రంగా విజయవాడ ప్రసిద్ధి. 2025లో సరికొత్త వ్యాపార మార్పును నమోదు చేసింది. చుక్కకూర నుంచి ఐ ఫోన్ వరకు అన్నీ ఆన్‌లైన్‌లోనే ఆర్డర్ చేసి నగరవాసులు సరికొత్త ట్రెండ్ సృష్టిస్తున్నారు. కార్పొరేట్ నగరాలకు ధీటుగా కొంటున్నారు. నిద్ర లేచింది మొదలు.. పడుకునే లోపు ఉప్పు పప్పులు, సౌందర్య సాధనాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాల వరకు.. అన్నింటినీ ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తూ మారిన తమ జీవనశైలిని తెలియజేస్తున్నారు. తాజాగా దేశంలోని అగ్రగామి క్విక్ కామర్స్ ప్లాట్‌ఫారంల్లో ఒకటైన ఇన్‌స్టామార్ట్ బెజవాడవాసుల కొనుగోళ్లపై తన తాజా నివేదికను వెల్లడించింది.

అత్యధిక పెరుగుదల 538 శాతం

తాజా నివేదిక ప్రకారం.. వివిధ రకాల ఉత్పత్తుల కొనుగోళ్లలో గత ఏడాదితో పోలిస్తే అనూహ్యమైన కొనుగోలు శాతం నమోదైంది. బ్యాగులు, వాలెట్లు ఆర్డర్లు 538 శాతం పెరిగాయి. క్రీడలు, ఫిట్‌నెస్ ఉపకరణాల్లో 495 శాతం, ఆభరణాలు సౌందర్య సాధనాల్లో 330 శాతం, బొమ్మలు 245 శాతం, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు 223 శాతం చొప్పున పెరిగాయి.

ఉదయం వేళ నిత్యావసరాలు

ఉదయం వేళలో నిత్యావసరాల ఆర్డర్లు ఎక్కువగా ఉంటున్నాయి. వీటిలో చుక్కకూర మొదటి స్థానంలో ఉంది. ఉల్లిపాయలు, టమాటాలు ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. బంగాళాదుంపలు, సన్‌ఫ్లవర్ ఆయిల్ వంటి వస్తువుల ఆర్డర్లలో గణనీయంగా పెరుగుదల నమోదైంది. థమ్స్‌అప్, లేస్, బింగో, కుర్‌కురే, పంచదార, బిస్లరీ, విమ్ తదితర ఉత్పత్తులు తమ ఆధిపత్యం కొనసాగిస్తున్నాయి.

రూ.3.62 లక్షల ఉత్పత్తులు..

నగరానికి చెందిన ఒక వ్యక్తి ఏడాదిలో రూ.3.62 లక్షలు విలువైన ఉత్పత్తులు కొనుగోలు చేసి.. మొదటి స్థానంలో నిలిచారు. మరో నలుగురు రూ.3 లక్షలకు పైనే కొనుగోళ్లు చేశారు. ఈ లెక్కలు.. బెజవాడ వాసులు ప్రీమియం కొనుగోళ్లకు మొగ్గుచూపుతున్నారని తెలియజేస్తోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా మేమూ మారిపోతున్నామని స్పష్టం చేస్తున్నారు. కార్పొరేట్ నగరాలకు భవిష్యత్తులో పోటీ ఇస్తామని చాటి చెబుతున్నారు.

లక్ష్యానికి చేరువగా ధాన్యం కొనుగోళ్లు

ఎన్టీఆర్ కలెక్టరేట్ : జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ లక్ష్యానికి చేరువలో ఉంది. మొత్తం 1,50,000 మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యంగా ఉంది. ఇప్పటి వరకు 17,399 మంది రైతుల నుంచి 1,23,683.320 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ సతీశ్ తెలిపారు. రైతులకు రూ.254.54 కోట్లను వారి ఖాతాల్లో 24 గంటల్లోగా జమచేసినట్టు పేర్కొన్నారు. మంగళవారం ఒక్క రోజులోనే 3,012.280 మెట్రిక్ టన్నులు సేకరించినట్లు వివరించారు.

కారు ఉందండి.. కంత్రీ లేడండి..!

- ★ ఎగ్జిక్యూటివ్ క్లబ్‌లో కారు వదిలి రాజేష్ పరారీ
- ★ తేజకు రిమాండ్

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - పటమట: ఎండీఎంఏ కేసులో పోలీసులకు పట్టుబడి మాచవరం స్టేషన్ నుంచి కారులో పరారైన రాజేష్ వాహనం దొరికింది. రమేష్ ఆసుపత్రి జంక్షన్ సమీపంలోని ఎగ్జిక్యూటివ్ క్లబ్ వద్ద మంగళవారం కారును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం పోలీసు స్టేషన్ నుంచి పరారై.. అమ్మ కల్యాణ మండపం మీదుగా వెళ్లి ఎగ్జిక్యూటివ్ క్లబ్‌లో కారు పార్క్ చేశాడు. రమేష్ ఆసుపత్రి జంక్షన్ వద్దకు నడిచి వెళ్లి ద్విచక్ర వాహనదారుడిని లిఫ్ట్ అడిగి రామవరప్పాడు రింగ్ వద్ద దిగాడు. ఆపై ఆటోలో రామవరప్పాడు పైవంతెన మీదుగా గొల్లపూడి వరకు వెళ్లాడు. అక్కడ కిరాయికి కారు మాట్లాడుకున్నాడు. కానీ రాజేష్ కంగారు చూసి కారు డ్రైవర్ కిరాయి నిరాకరించాడు. దీంతో చేసేది లేక నిందితుడు అక్కడ నుంచి నడిచి వెళ్లిపోయాడు. గొల్లపూడి సెంటర్ వరకు వెళ్లినట్లు సీసీ కెమెరాల్లో నమోదైంది. అక్కడ నుంచి ఎటు వెళ్లాడనేది ఆచూకీ దొరకలేదు. రాజేష్ కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాలు గాలిస్తున్నాయి.

తొమ్మిది మంది నిందితులు... బెంగళూరు ఎండీఎంఏ కాంటాక్టును ఇచ్చిన తేజను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. మంగళవారం కోర్టులో హాజరుపరిచారు. నిందితుడికి న్యాయాధికారి 14 రోజులు రిమాండ్ విధించడంతో నెల్లూరు కేంద్ర కారాగారానికి పంపారు. ఈ కేసులో జగదీష్ కుమార్, అఖిలేష్, రాజేష్, తేజను నిందితులుగా చేర్చారు. మరికొందరినీ చేర్చే వీలుంది. బెంగళూరులో వీరికి ఎండీఎంఏ ఇచ్చిన వారు.. విజయవాడలో జగదీష్ కుమార్ గ్యాంగ్‌లో మరికొందరి ప్రమేయాన్ని గుర్తించారు. మొత్తం తొమ్మిది మంది నిందితుల జాబితాలోకి ఎక్కనున్నారు. నిందితుడు తేజ నుంచి పోలీసులు కీలక విషయాలు రాబట్టి ఆ మేరకు తదుపరి దర్యాప్తు చేస్తున్నారు.

రాజేష్ వదిలివెళ్లిన కారు..

WANTED FACULTY
India's Leading Fire and Industrial Safety Organization requires the above position.
1. Fire and industrial safety
2. Health Safety Environment
Minimum 3-5 Years Experience with Degree or PG/Ex-Service Man with Teaching Passion may apply.
Address: 2nd Floor, Gunturivarithota, Bombay Hosieries & Fashions Building, Near B R Stadium, Guntur.
Send your Resumes to
anufiredept@gmail.com

IREP CREDIT CAPITAL
We are Hiring!
Walk-in Drive 24th & 25th Dec
Walk-in Timing 10:00 AM to 5:00 PM
LAP Sales Officer / Sr. Sales Officer
Vijayawada
1-305, 2nd Floor of More Super Market, Main Road, Opp. Capital Hospital, Poranki, Vijayawada, PIN Code: 521137
Tadepalli Venkata Rajesh
8790108856
Gudivada, Guntur, Nuzivid, Tenali, Tiruvuru, Vijayawada
Requirements
- LAP Sales Exprerience with Banks/ NBFC
- Any Graduate/ Post-Graduate/ Undergraduate
- DL & Two Wheeler Mandatory
- Carry copy of past 3 months pay slips & Aadhar & PAN Card for instant offer
Benefits
- Salary best in the industry
- Attractive Performance Incentive
- PF/ ESIC/ Medical Insurance
- Accidental & Life Insurance Coverate
- Career Growth
IREP Credit Capital never charges money for jobs or authorizes anyone to do so. Stay cautious. Report suspicious activity to hr@irepglobal.com

(c) eenadu

బౌలర్ల జోరు.. బ్యాటర్ల హుషారు

Title Sponsor Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P.
Beverage Partner CMR SHOPPING MALL The joy of life
Digital Partner ETV BHARAT, ఈనాడు.నెట్ FM Partner TV Partner
Gift Partner KL UNIVERSITY (DEEMED TO BE UNIVERSITY)
Organised by ఈనాడు

న్యూస్‌టుడే-విజయవాడ క్రీడలు

కానూరులోని కేవీపీ సిద్ధార్థ ఆదర్శ్ రెసిడెన్షియల్ స్కూల్ మైదానంలో జరుగుతున్న 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025' జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. మంగళవారం సీనియర్స్ విభాగంలో జరిగిన మ్యాచ్‌ల్లో ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల, శ్రీవాసవి ఇంజినీరింగ్ కళాశాల (నందమూరు), ప్రభుత్వ దంత కళాశాల (విజయవాడ) జట్లు విజయకేతనం ఎగురవేశాయి.

విజేతగా నిలిచిన ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల జట్టు

టాస్ వేసి మ్యాచ్ ప్రారంభిస్తున్న గోసలైట్స్ మెడికల్ అకాడమీ ఛైర్మన్ వి.నరేంద్రబాబు

★ తొలి మ్యాచ్‌లో ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల జట్టు ఆరు వికెట్ల తేడాతో పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచిన ఉషారామా జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన పీవీపీ సిద్ధార్థ జట్టు నిర్ణీత పది ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 56 పరుగులు చేసింది. కె.చంద్రశేఖర్ 15 పరుగులతో రాణించగా.. ప్రత్యర్థి బౌలర్ ఎండీ రెహాన్ 9 పరుగులు ఇచ్చి 4 వికెట్లు కూల్చాడు. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన ఉషారామా జట్టు 8.5 ఓవర్లలో 4 వికెట్లను కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. డి.ప్రవీణ్ 18 బంతుల్లో 3 సిక్సర్లతో 31 పరుగులతో క్రీజ్‌లో నిలిచాడు. ఈ మ్యాచ్‌లో డి.ప్రవీణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

KAMINENI HOSPITALS VIJAYAWADA

విజయం సాధించిన ఆనందంలో శ్రీవాసవి ఇంజినీరింగ్ కళాశాల (నందమూరు) జట్టు

★ మరో మ్యాచ్‌లో శ్రీవాసవి ఇంజినీరింగ్ కళాశాల (నందమూరు) జట్టు 66 పరుగుల ఆధిక్యంతో ఎస్వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాల జట్టుపై గెలిచింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన వాసవి కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 91 పరుగులు చేసింది. టి.ఇస్సాకు 27 పరుగులతో రాణించగా.. ఎస్‌కే రాకిబ్ 18 బంతుల్లో 28 పరుగులు చేసి క్రీజ్‌లో నిలిచాడు. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన న్యాయ కళాశాల జట్టు 7.4 ఓవర్లలో 25 పరుగులకే కుప్పకూలింది. ప్రత్యర్థి బౌలర్లు సీహెచ్ శ్యాంబాబు, జె.రోహిత్‌బాబు, మగ్బుల్ బేగ్ రెండేసి వికెట్ల చొప్పున కూల్చారు. ఈ మ్యాచ్‌లో ఎస్‌కే రాకిబ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. గోసలైట్స్ మెడికల్ అకాడమీ ఛైర్మన్ వి.నరేంద్రబాబు అతిథిగా హాజరై టాస్ వేసి ఈ మ్యాచ్‌ని ప్రారంభించారు.

విజేతగా నిలిచిన ప్రభుత్వ దంత కళాశాల జట్టు

వేరొక మ్యాచ్‌లో ప్రభుత్వ దంత కళాశాల జట్టు 13 పరుగుల ఆధిక్యంతో నిమ్రా ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచిన నిమ్రా జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన దంత కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 70 పరుగులు చేసింది. ఎన్.సూర్య ఆకాష్ 24, సయ్యద్ అబ్దుల్ రహ్మాన్ 28 పరుగులతో రాణించారు. బదులుగా బ్యాటింగ్‌కు దిగిన నిమ్రా కళాశాల జట్టు 9.3 ఓవర్లలో 57 పరుగులకే ఆలౌటైంది. ఎండీ మెహబూబ్ అలీ 24 పరుగులు చేయగా.. ప్రత్యర్థి బౌలర్ ఆర్.రంజిత్ 5 పరుగులు ఇచ్చి 4 వికెట్లు కూల్చాడు. ఈ మ్యాచ్‌లో ఆర్.రంజిత్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సొంతం చేసుకున్నాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్ వీరే

డి.ప్రవీణ్

ఎస్‌కే రాకిబ్

ఆర్.రంజిత్

నేటి మ్యాచ్‌ల వివరాలు

మొదటి మ్యాచ్	నలంద డిగ్రీ కళాశాల X ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల
రెండో మ్యాచ్	గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల X ఆంధ్రా లయోలా డిగ్రీ కళాశాల
మూడో మ్యాచ్	పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల X కృష్ణా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల

వ్యవసాయ ఉపకరణాలు సరఫరా చేస్తే మేలు

ఎన్టీఆర్ కలెక్టరేట్, సూర్యారావుపేట, న్యూస్‌టుడే

జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి విజయకుమారికి రైతుల విజ్ఞప్తి

'ఈనాడు' ఫోన్ ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన

జిల్లాలో రబీ సీజన్ ప్రారంభమైంది. రైతులు మొక్కజొన్న, వరి వంటి పంటలు వేశారు. ఈ క్రమంలో రైతుల సమస్యల పరిష్కారానికి 'ఈనాడు' ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయాధికారిణి డి.ఎం.ఎఫ్.విజయకుమారితో ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించారు. రైతులు అడిగిన ప్రశ్నలకు, సందేహాలకు ఆమె సమాధానం ఇచ్చారు. ఎరువుల సరఫరాపై రైతులు పూర్తి స్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు.

? సరిపడా బయో ఫెర్టిలైజర్స్ అందుబాటులో ఉంచగలరు. - రామకోటేశ్వరరావు, మాగల్లు, నందిగామ మండలం

✔ జిల్లాలో మొత్తం 1,192 టన్నుల ఎరువులు, 375 టన్నుల యూరియా అందుబాటులో ఉన్నాయి.

? ధాన్యం ఆరబోసేందుకు ప్లాట్‌ఫారం లేదు. - జవ్వాది రాధాకృష్ణ (కొణతమాత్మకూరు, నందిగామ మండలం)

✔ మార్కెటింగ్‌శాఖ సమన్వయంతో రైతులకు ఏర్పాటు చేస్తాం.

? వ్యవసాయంలో యంత్రాల ఆవశ్యకత పెరిగింది. ప్రభుత్వం సరఫరా చేస్తే బాగుంటుంది. - పుచ్చకాయల శ్రీనివాసరావు (జి.కొండూరు), వెంకటేశ్వరరావు (వెంకటాపురం, జి.కొండూరు మండలం), అప్పారావు ఎర్రగుంట్ల (తోటరావులపాడు, చందర్లపాడు మండలం)

✔ ప్రభుత్వం దీనిపై గైడ్‌లైన్స్ రూపొందిస్తోంది. రాగానే.. ఉపకరణాలు అందిస్తాం.

? కూరగాయలు వేశాం. ఈ క్రాప్ నమోదైతే మందులు ఇస్తామంటున్నారు. కొంత మంది మొక్కజొన్న వేశారు. పట్టాలు ఉంటే మొక్కజొన్న ఆరబోసుకుంటాం. - షేక్ మస్తాన్‌వలీ (షేర్ మహ్మద్ పేట, జగ్గయ్యపేట మండలం)

✔ రైతులకు మందులు అందుబాటులో ఉన్నాయి. ఎకరాకు ఒక కట్ట ఇస్తున్నాం. అవసరమైనపుడు మళ్లీ ఇస్తాం. పట్టాల సమస్య తీరుస్తాం.

? మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి. - చింతాడ సాంబశివరావు (దాములూరు, నందిగామ మండలం)

✔ మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తాం. ప్రభుత్వం దీనికి ధర కూడా నిర్ణయించింది.

? ధాన్యం ఎత్తేందుకు సంచులు కావాలి. - అర్జయ్య (శ్రీరాంపురం, రెడ్డిగూడెం మండలం)

✔ అధికారులకు చెప్పి సంచులు సమకూరుస్తాం.

? మొక్కజొన్న పంట వంగపువ్వు రంగులోకి మారుతోంది. ఎరువుల వాడకంపై సూచనలు ఇవ్వగలరు. - మాదిరాజు వెంకటేశ్వరరావు (జుజ్జూరు, వీరులపాడు మండలం)

✔ 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాల ద్వారా ప్రచారం చేస్తున్నాం. కరపత్రాలు తయారు చేయించి.. స్థానిక వ్యవసాయాధికారుల ద్వారా రైతులకు అందేలా చేస్తాం.

? రైతులు పండించిన కూరగాయలను ఒకే చోట విక్రయించేలా చర్యలు తీసుకోగలరు. - శ్రీనివాస్, నున్న

? అన్ని రకాల ఎరువులు ఉన్నాయి. కానీ నాకు జిప్సం కావాలి. - గుండెబోయిన వీరవెంకటేశ్వరరావు, షేర్ మహ్మద్‌పేట, జగ్గయ్యపేట మండలం

✔ భూసార పరీక్ష కేంద్రం వారు చవుడు భూమి అని నిర్ధారిస్తే.. జిప్సం ఇస్తాం.

✔ సేంద్రీయ పద్ధతిలో పండించిన పంటలను ప్రకృతి వ్యవసాయం పేరుతో ఇప్పటికే ప్రజల ముంగిటకు తీసుకువస్తున్నాం.

? పంటల బీమా కోసం ఈ-క్రాప్ నమోదు గడువు పెంచగలరు. - హనుమాన్‌రెడ్డి, నున్న

✔ సమస్యను తెలియజేస్తూ ఒక లేఖ ఇవ్వండి. ప్రభుత్వం దృష్టిలో పెట్టి గడువు పెంచేలా చర్యలు తీసుకుంటాం.

? రబీ పంటలకు జింక్, జిప్సం కావాలి. - సగ్గుర్తి పెదబాబు (మర్సుమిల్లి, మైలవరం మండలం), ముల్లంగి వెంకటరెడ్డి (పోచంపల్లి, జగ్గయ్యపేట మండలం)

✔ భూసార పరీక్షా కేంద్రం నుంచి నివేదిక తీసుకువస్తే.. కావాల్సినవి ఇస్తాం.

? తైవాన్ స్ప్రేయర్, రోటా విల్లర్ యంత్రాలను రాయితీపై ఇవ్వాలి. - సైదారెడ్డి, పోచంపల్లి, జగ్గయ్యపేట మండలం

✔ యంత్రాల సరఫరాకు గైడ్‌లైన్లు రాగానే రైతులకు కావాల్సిన ఉపకరణాలు అందిస్తాం.

★ సోమవరపు వెంకట నాగేశ్వరరావు, నందుల విశ్వకుమార్, బొంతు మాధవరావు, జంగాల శివాజీ తదితర రైతులు ఎరువుల సరఫరా సక్రమంగా జరిగిందని, వ్యవసాయాధికారుల సహకారం బాగుందని కితాబు ఇచ్చారు.

సినీ, సాహిత్య, సాంస్కృతిక మేళవింపు

విజయవాడలో ఆవకాయ్ అమరావతి ఉత్సవాలు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : రాజధాని ప్రాంతమైన విజయవాడ మరో ఉత్సవానికి వేదిక కానుంది. 2026, జనవరి 8వ తేదీ నుంచి 10 వరకు మూడు రోజుల పాటు ఆంధ్రుల అభిమాన ఆవకాయ పేరిట ఉత్సవాలు నిర్వహించనున్నారు. సినీ, సాహిత్య, సాంస్కృతిక మేళవింపుగా 'ఆవకాయ్- అమరావతి సాంస్కృతిక ఉత్సవాలు' జరుగుతాయని కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. అమరావతిని సాంస్కృతిక, సాహితీ రాజధానిగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశానికి అనుగుణంగా ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్టు చెప్పారు.

పున్నమి ఘాట్, భవానీ ద్వీపంలో.. ఉత్సవాలను నగరంలోని పున్నమి ఘాట్, భవానీ ద్వీపం (ఐల్యాండ్)లో నిర్వహించే ఉత్సవాలకు ప్రవేశం ఉచితమని కలెక్టర్ వివరించారు. ఉత్సవాలను సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారని తెలిపారు. సినిమా, సంగీతం, సాహిత్యం, సాంస్కృతిక వైభవాన్ని ఒకే వేదికపైకి తెచ్చే గొప్ప ఉత్సవాలని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వ సంపదకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. తెలుగు సినిమా మూలాలు, సాహిత్య నేపథ్యం, నేటి మార్పులపై చర్చలు, ప్రదర్శనలూ ఉంటాయన్నారు. సంగీత ప్రదర్శనలు, హెర్ ఫ్రేమ్స్, హెర్ ఫైర్ ప్రదర్శనలు, ది మ్యూజిక్, మస్తీ, మ్యాజిక్, టైమ్ లెస్ టేల్స్, ముషాయిరా ఎక్స్ పీరియన్స్ వంటి కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.

ప్రచార పత్రాలు ఆవిష్కరించిన కలెక్టర్ లక్ష్మీశ, శ్రీనివాస్, సయ్యద్ శామ్స్ తదితరులు

రుచికర వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్.. వారసత్వ యాత్రలు, ఘాట్ ఫెర్రీ ప్రయాణాలు, రుచికరమైన స్థానిక వంటకాలతో కూడిన ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్టు చెప్పారు. తొలుత వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఏపీటీఏ డిప్యూటీ సీఈవో ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇది తొలి అడుగు మాత్రమేనని, ఏటా నిర్వహించనున్నట్టు తెలిపారు. టీమ్ వర్క్ (సెలబ్రేటింగ్ ది ఆర్ట్స్) సంస్థ ప్రతినిధి సయ్యద్ శామ్స్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏపీటీఏ అధికారులు, టీమ్ వర్క్ సంస్థ ప్రతినిధులతో కలిసి ఉత్సవాల ప్రచార పత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు.

ఫ్లెక్సీల విచ్చలవిడి వినియోగంపై పిల్

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌కు ఎన్నికల నేపథ్యంలో విజయవాడ సిటీ సివిల్ కోర్టు పరిసరాల్లో కొంతమంది న్యాయవాదులు నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడాన్ని సవాలు చేస్తూ న్యాయవాది షేక్ మస్తాన్ వలి హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఇష్టానుసారంగా ఫ్లెక్సీలు కట్టడం వల్ల ప్రమాదాలకు కారణం అవుతున్నాయని, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు అనుసరించాల్సిన నిబంధనలు ఖరారు చేసేలా ఏపీ రాష్ట్ర బార్ కౌన్సిల్ కార్యదర్శిని ఆదేశించాలని కోరారు.

చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి వైద్య పరీక్షలు

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే, వైకాపా నాయకుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని జిల్లా జైలు అధికారులు మంగళవారం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. చర్మ వ్యాధి, ఈఎన్‌టీ, ఆప్తమాలజీ సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు ఆయన పోలీసులకు తెలపడంతో ఆసుపత్రికి తీసుకొచ్చారు. తొలుత డెర్మటాలజిస్టుకు చూపించారు. ఆయన చూసి మందులు రాసిచ్చారు. అనంతరం ఈఎన్‌టీ, ఆప్తమాలజీ విభాగాలకు తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షలు చేసిన అనంతరం మందులు రాసిచ్చారు. తిరిగి ఆయన్ని జైలుకు తరలించారు. మద్యం కుంభకోణం కేసులో చెవిరెడ్డి జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

పిల్లల విక్రయం కేసులో పీటీ వారెంట్లు

విజయవాడ నేరవార్తలు: చిన్న పిల్లల విక్రయం కేసులో విజయవాడ పోలీసులు అరెస్టు చేసిన పలువురు నిందితులను కస్టడీ కోరుతూ భవానీపురం, నున్న, కొత్తపేట పోలీసులు న్యాయస్థానాల్లో వేర్వేరుగా పీటీ వారెంట్లు దాఖలు చేశారు. ప్రధాన సూత్రధారి బలగం సరోజినితో పాటు పలువురిని అరెస్టు చేసిన విషయం విదితమే. ఈ కేసులో భవానీపురం పోలీసులు బలగం సరోజిని, భారతిపై న్యాయస్థానంలో మంగళవారం పీటీ వారెంట్ వేశారు. సోమవారం కొత్తపేట, నున్న పోలీసులు పీటీ వారెంట్‌లు దాఖలు చేశారు.

ఆకలి రాజ్యం క్యాంటీన్‌లో అధికారుల తనిఖీ

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని ఆకలి రాజ్యం క్యాంటీన్‌లో నూడుల్స్‌ని ఎలుకలు తింటున్న వీడియో ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. సిద్ధార్థ వైద్య కళాశాల విద్యార్థి క్యాంటీన్ లోపల పరిస్థితి, ఆహారం నాణ్యతగా లేదంటూ పోస్ట్ చేశారు. దాంతో మంగళవారం జిల్లా ఆహార నియంత్రణ అధికారి శ్రీనివాస్ తన బృందంతో వెళ్లి క్యాంటీన్‌లో తనిఖీలు చేపట్టారు. వంటమేస్త్రీ రాక పోవడంతో నూడుల్స్‌ని డస్ట్‌బిన్‌లో పడేసేందుకు అక్కడ ఉంచామని క్యాంటీన్ నిర్వాహకులు సమాధానం ఇచ్చారని తెలిసింది. వీడియో క్యాంటీన్ లోపలిదా? కాదా? అని అధికారులు పరిశీలిస్తున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని, గోడలకు రంగులు వేయలేదని, వంట నూనె వాడిందే వాడుతున్నారని, 25 డిగ్రీలు ఉండాల్సిన నూనె ఉష్ణోగ్రత... 37 వరకు ఉన్నట్టు అధికారులు పరీక్షలు చేసి గుర్తించారు. భోజనం చేసే వారి ఆరోగ్యానికి ముప్పు ఏర్పడేలా నిర్వాహకులు తీరుందని, ఈ ఏడాది జనవరితో లైసెన్స్ గడువు ముగిసినా రెన్యువల్ చేయలేదని తేలింది. దీంతో క్యాంటీన్ నిర్వాహకులపై కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేశారు. సంయుక్త కలెక్టర్ కోర్టులో ప్రవేశపెట్టనున్నట్టు అధికారులు వెల్లడించారు. జేసీ తీర్పు అనంతరం తదుపరి చర్యలుంటాయని తెలిపారు.

నూనె పరిశీలిస్తున్న ఆహార నియంత్రణాధికారి శ్రీనివాస్

నూడుల్స్ తింటున్న ఎలుకలు

విశ్వ విద్యాలయ వెబ్‌సైట్‌లో పరీక్ష ఫలితాలు

మచిలీపట్నం (కోనేరు సెంటరు), న్యూస్‌టుడే : కృష్ణా విశ్వ విద్యాలయ పరిధిలో వివిధ కోర్సులకు ఇటీవల నిర్వహించిన పరీక్ష ఫలితాలను విశ్వ విద్యాలయ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు పరీక్షల నియంత్రణాధికారి డా.వీరబ్రహ్మాచారి తెలిపారు. బీటెక్ (రెగ్యులర్, సప్లిమెంటరీ) ఐదో సెమిస్టర్, ఎల్ఎల్‌బీ/ఎంబీఎల్‌బీ నాలుగు, ఎనిమిదో సెమిస్టర్ల రీవాల్యుయేషన్, ఎల్ఎల్ఎం రెండో సెమిస్టర్ రీవాల్యుయేషన్, బీపీడీ/డీపీడీ రెండో సెమిస్టర్ రీవాల్యుయేషన్ ఫలితాలు వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చన్నారు. పునర్మూల్యాంకనం కోసం జనవరి 6లోపు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. బీఫార్మసీ నాలుగు, ఏడో సెమిస్టర్ రీవాల్యుయేషన్ ఫలితాలు వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్లు ఆయన తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 152, 161, 172 చికెన్ విత్ స్కిన్ - 294 చికెన్ స్కిన్‌లెస్ - 304.

పీజీ మెడికల్ రెండో విడత కౌన్సెలింగ్‌కు ఐచ్ఛికాలు

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ప్రస్తుత 2025-26 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో మొదటి విడత కౌన్సెలింగ్ అనంతరం మిగిలిన కన్వీనర్/యాజమాన్య పీజీ మెడికల్ సర్వీస్/నాన్ సర్వీస్ సీట్లకు రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు విజయవాడ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హత గల అభ్యర్థులు 23వ తేదీ రాత్రి 9 గంటల నుంచి 25వ తేదీ సాయంత్రం 4 గంటల్లోగా ఆప్షన్లు ఇచ్చుకోవాలి. సమస్యలుంటే 90007-80707, 80082-50842 నంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచించారు.

ఎంబీబీఎస్ సీట్ల పెంపునకు దరఖాస్తులు

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: 2026-27 విద్యా సంవత్సరానికి దేశంలోని కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుతో పాటు ఇప్పటికే ఉన్న కళాశాలల్లో ఎంబీబీఎస్ సీట్ల పెంపునకు జాతీయ వైద్య కమిషన్ దరఖాస్తులు ఆహ్వానించింది. ఈనెల 29 నుంచి జనవరి 28వ తేదీ సాయంత్రం 6 గంటల్లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని కోరింది.

మొదటి ఏడాది ఫలితాల వెల్లడి: ఈ ఏడాది నవంబరు/డిసెంబరులో జరిగిన మొదటి సంవత్సరం 2020-21, 2023-24 బ్యాచ్‌ల ఎంబీబీఎస్ ఫలితాలు విడుదలయ్యాయి. వ్యక్తిగత పరిశీలన కోరే అభ్యర్థులు సబ్జెక్టుకు రూ.2000 చొప్పున చెల్లించి ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని విజయవాడ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు.

పాఠశాల బస్సును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

నందిగామ, న్యూస్‌టుడే : మండలంలోని కేతవీరునిపాడు వద్ద మంగళవారం పాఠశాల బస్సును ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. త్రుటిలో విద్యార్థులు సురక్షితంగా బయటపడ్డారు. చందర్లపాడు మండలం మునగాలపల్లి గ్రామానికి చెందిన సెయింట్ లూసీ పాఠశాల బస్సు 25 మంది విద్యార్థులను ఎక్కించుకుని వస్తోంది. ఈ సమయంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు దాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో పాఠశాల బస్సు డ్రైవర్ వైపు భాగంలో అద్దం పగిలింది. బస్సు దెబ్బతినగా డ్రైవర్‌కు గాయాలయ్యాయి. వెంటనే నందిగామలో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఇరువర్గాలు రాజీ పడటంతో కేసు నమోదు చేయలేదు.

దెబ్బతిన్న పాఠశాల బస్సును పరిశీలిస్తున్న పోలీసులు

ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులపై సమీక్ష

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులపై నగరంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ జి.లక్ష్మీశ, వైద్య శాఖ అధికారులతో మంగళవారం సమీక్షించారు. క్షేత్ర స్థాయిలోని పలు ఆసుపత్రుల వైద్యులు జూమ్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. మాతా, శిశు సంరక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్కువ సంఖ్యలో కాన్పులు జరిగేలా చూడాలన్నారు. డీఎంహెచ్‌వో ఎం.సుహాసినీ, విజయవాడ ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ ఎ.వి.రావు, డీసీహెచ్ఎస్ ఎస్.మాధవీదేవి, వివిధ విభాగాల వైద్యాధికారులు హిమబిందు, అనిల్, ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

91.9 FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

ది మూలపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి.,

నెం., H-2067 మూలపాడు, ఇబ్రహీంపట్నం మండలం
NTR జిల్లా. Ph. No: 99514 58769

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా.. ది మూలపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి., నెం.H-2067, మూలపాడు, ఇబ్రహీంపట్నం మండలం, NTR జిల్లా నందు జరిగిన ఆర్థిక అవకతవకలకు సంబంధించి, ది జిల్లా సహకార అధికారి, యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ వారి ఉత్తర్వులు ఆర్.సి.నెం. 1150/2025 దాఖలా ది ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం 1964 సెక్షన్ 51 విచారణ అధికారిగా నన్ను నియమించియున్నారు. కావున సంఘ సభ్యులందరూ తమకు సంఘం నందు గల వ్యక్తిగత ఖాతాల వివరములు అనగా షేరు ధనము, లోన్స్/డిపాజిట్లు సరిచూసుకొనుటకు ది. 26/12/2025 నుండి 31/12/2025 వరకు సంఘ పనిదినములలో మరియు కార్యాలయపు పనివేళల్లో హాజరు కావలసినదిగా కోరటమైనది. అట్లు హాజరు కాని యెడల సంఘము వద్ద గల సమాచారము ఆధారంగా వారి ఖాతాల నిల్వలు ధృవీకరించబడునని తెలియజేయటమైనది.

సం/- కె. ఊర్మిళ
అసిస్టెంటు రిజిస్ట్రారు / 51 ఎంక్వయిరీ అధికారి, మూలపాడు PACS

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్‌సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ ✆81422 92071

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

FINANCIAL SERVICES

విజయవాడ, కృష్ణా జిల్లా పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రాపర్టీస్‌పై ఫైనాన్స్ ఇవ్వబడును. సంప్రదించండి. ✆ 94949 73974.

REAL ESTATE

FLAT FOR SALE

గురునానక్ కాలనీ కాఫీడే ఎదురు రోడ్డులో జాని ఎన్‌క్లేవ్ నందు 4th ఫ్లోర్‌లో 2B/R ఫ్లాట్ అమ్మబడును. ✆ 98485 49321/ 88970 87168.

TO LET

COMMERCIAL

పటమట బందరురోడ్డు ఫేస్ గోల్డెన్ టవర్స్ గ్రౌండ్ ఫ్లోరునందు 11x26 కొ.గల షాపు ఆఫీసులకు/ షాపులకు అద్దెకు. ✆ 98669 75877, 93962 03890

JOBS

Walk-in-Interview మార్కెటింగ్ డిగ్రీతో 1 లేదా 2 సం||ల అనుభవం ఉన్న స్త్రీ/ పురుషులు ఉద్యోగము కొరకు ఇంటర్వ్యూకు వ్యక్తిగతంగా హాజరు కాగలరు. లోకేష్ ఇండస్ట్రీస్, మంతెన గ్రామము, ఉప్పులూరు రైల్వేస్టేషన్ రోడ్డు. ✆ 94935 79226.

Wanted lady helper, Age 18 to 32, qualification: 10 th, place: Ayyappa nagar vijayawada (prefer Ayyappa nagar local person) Contact: 83090 07906

విశాలాంధ్ర రోడ్‌లోని ప్రముఖ కాస్మెటాలజి క్లినిక్‌లో పనిచేయుటకు పార్ట్‌టైం/ ఫుల్‌టైం లేడీ స్టాఫ్ కావలెను అనుభవముగల థెరపిస్టులకు ప్రాధాన్యత. ✆ 82972 55517.

ప్రముఖ సుజన ఏజెన్సీ నందు పనిచేయుటకు గూడ్స్ ఆపే ఆటో డ్రైవర్స్ మరియు హెల్పర్స్ కావలెను. గిరి స్ట్రీట్, S.N పురం, VJA. ✆ 98483 61888.

ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టార్గెట్ లేదు, కనీస జీతం 10K+ ఇన్సెంటివ్‌లు మరియు ప్రయాణ భత్యాలు. ✆ 91770 56787.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu

తిరువూరు
• తిరువూరు • మైలవరం

దేశ మాజీ ప్రధాన మంత్రులకు నివాళి

మైలవరం, న్యూస్‌టుడే : మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, దుర్గారావు, చంటి, ముసలయ్య, సుధాకర్, వెంకటరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే : తిరువూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని పీవీ.నరసింహారావు వర్ధంతి, మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్ జయంతి నిర్వహించారు. వారిద్దరి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు బి.ప్రకాశ్‌రావు, జీవన్‌బాబు, లక్ష్మీదాసు తదితరులు నివాళులర్పించారు. పెనుగొలను ప్రాథమిక పాఠశాలలో పీవీ.నరసింహారావు చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు నివాళులర్పించారు.

ప్రకృతి విపత్తులపై మాక్‌డ్రిల్

ఇబ్రహీంపట్నం : ప్రకృతి విపత్తు, తుపాన్ల సమయాల్లో చేపట్టాల్సిన చర్యలపై బుధవారం ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద మాక్‌డ్రిల్‌ను నిర్వహించనున్నట్లు మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ వెంకటరత్నం మంగళవారం తెలిపారు.

పైవంతెన నిర్మాణంపై ఆందోళన వద్దు

గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎంపీ చిన్ని, పక్కన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

గొల్లపూడి, న్యూస్‌టుడే : విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా గొల్లపూడి వద్ద నుంచి భవానీపురం వరకు పైవంతెన నిర్మాణంతోనే అభివృద్ధి జరుగుతుందని, గ్రామస్థులెవరూ ఆందోళన చెందవద్దని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) పేర్కొన్నారు. మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గొల్లపూడి వద్ద వారధి నిర్మించడం వల్ల దిగువనున్న ప్రాంతం అభివృద్ధికి నోచుకోదనే అభిప్రాయం కొందరు వ్యక్తం చేస్తున్నారని, అందులో నిజం లేదన్నారు. దీని నిర్మాణాన్ని అడ్డుకోవడంతో ఆ ప్రతిపాదన కార్యరూపం దాల్చేందుకు కొన్నేళ్ల సమయం పడుతుందని, తద్వారా అభివృద్ధి ఆగిపోతుందని చెప్పారు. పైవంతెన వద్దనుకుంటే పశ్చిమ బైపాస్ వరకు మాత్రమే జాతీయ రహదారి విస్తరణ పరిమితం చేయాల్సి వస్తుందన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ గొల్లపూడి వద్ద పైవంతెన నిర్మాణానికి గ్రామస్థులు కొందరు అభ్యంతరం తెలియజేస్తున్నప్పటికీ భవిష్యత్తు అవసరాల దృష్ట్యా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

➡ కవులూరులోని ముస్లిం బజార్‌లో పంచాయతీ బోరు మరమ్మతులకు గురైందని స్థానికులు 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా అధికారులకు తెలిపారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి సరోజా సిబ్బందితో బోరుకు మరమ్మతులు చేయించారు. **- న్యూస్‌టుడే, జి.కొండూరు.** ➡ తిరువూరు 7వ వార్డులోని డ్రెయిన్లలో పూడిక పేరుకుందని స్థానికుడు ప్రభాకరరావు మున్సిపల్ అధికారులకు తెలిపారు. శానిటరీ అధికారి స్పందించి పారిశుద్ధ్య కార్మికులను పంపించి డ్రెయిన్లను శుభ్రం చేయించారు. ➡ తిరువూరు 18వ వార్డులోని మురుగు కాలువల్లో పారుదల లేదని స్థానికుడు కుటుంబరావు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. శానిటరీ అధికారి స్పందించి కార్మికులను పంపించి పూడిక తీయించి బ్లీచింగ్ చల్లించారు. **- న్యూస్‌టుడే, తిరువూరు టౌన్**

? ఎ.కొండూరు అడ్డరోడ్డు నుంచి రేపూడి తండా వరకు ప్రధాన రహదారి అధ్వానంగా ఉంది. **- బి.హరి, రేపూడి తండా**

✔ ఆ రహదారి అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. పనులు కూడా ప్రారంభించాం. **- ఒ.అచ్చారావు, ఆర్‌అండ్‌బీ ఏఈ, ఎ.కొండూరు - న్యూస్‌టుడే, ఎ.కొండూరు**

వినూత్న ఆలోచన.. సామర్థ్యాల ఆధారంగా విభజన

మైలవరం, న్యూస్‌టుడే

'ఏరా.. నీకెన్ని సార్లు చెప్పినా అర్థం కాదా? ఇలాగైతే నీ చదువు సాగినట్టే..' తరగతిలో వెనుకబడిన విద్యార్థులనుద్దేశించి ప్రతీ పాఠశాలలో ఇలా మందలించే ఉపాధ్యాయులను చూస్తుంటాం. అటువంటి వారిని ఎలా మార్చాలో అర్థం గాక తంటాలు పడటం తెలిసిందే. వీరిని సైతం చదువులో ముందు తీసుకొచ్చే ప్రణాళికను విద్యా శాఖ చేపట్టింది. చదువు సామర్థ్యం ఆధారంగా, విద్యార్థులను విభజించి, ప్రాథమిక పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తాజాగా ప్రభుత్వం పునాది అక్షరాస్యత, సంఖ్యా శాస్త్రం(ఎఫ్ఎల్ఎం) కార్యక్రమం ప్రవేశపెట్టింది. ఒకటో తరగతి నుంచే పద ప్రయోగం, గణితం, ఇతర అంశాలపై హైస్కూళ్లకు వెళ్లేలోగా సంసిద్ధం చేయాలనేది కార్యక్రమ లక్ష్యం. ఇప్పటికే విద్యార్థుల సంఖ్య తగ్గి, ప్రాథమిక విద్యా వ్యవస్థ ఒడిదుడుకులకు లోనవుతున్న తరుణంలో ఈ వినూత్న కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ నెల 8 నుంచి దీన్ని ప్రారంభించగా 75 రోజుల పాటు కొనసాగించనున్నారు.

మైలవరం నియోజకవర్గంలో ఇలా..	
ప్రభుత్వ పాఠశాలలు	159
విద్యార్థులు	14,551
ప్రాథమిక బడులు	116
ప్రాథమికలో చిన్నారులు	6,253
స్ట్రీమ్ విభాగంలోని వారు	50% పైగా

బడుల్లో కార్యాచరణ ఇలా..

పాఠశాలల్లో 1, 2 తరగతులను ఒక భాగంగా, 3, 4, 5 తరగతులను మరో భాగంగా విభజించారు. విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించి బాగా చదివే వారిని స్కై, మధ్యస్థంగా ఉన్న వారిని మౌంటెయిన్, వెనుకబడి ఉన్న వారిని స్ట్రీమ్‌ల పేరిట విభజించారు. పూర్తిగా వెనుకబడిన 3, 4, 5 తరగతుల్లోని వారిని ఒక్కో ఉపాధ్యాయుడు బాధ్యతలు తీసుకోవాల్సి ఉంటోంది. చదవలేని వారికి సైతం అర్థమయ్యేలా రీతిలో బోధించి, ఎగువన గ్రూపుల్లోకి చేర్చేలా చేయడం వారి విధి.

వెల్వడం పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు

సగానికి పైగా స్ట్రీమే: కార్యక్రమం అమలులో భాగంగా డైట్ కళాశాల నుంచి ఒక ఉపాధ్యాయుడు, మండలాల్లోని ఒక సీఆర్‌పీని జత చేసి విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేశారు. ఇందులో సగానికి పైగా స్ట్రీమ్ విభాగంలోనే ఉన్నట్లు తెలిసింది. కొన్ని సులువైన పదాలను ఉచ్చరించలేని విద్యార్థులనూ వారు గుర్తించారు. దాంతో పూర్తి స్థాయిలో సానబెట్టాలంటే, బోధనేతర కార్యక్రమాలు తగ్గాలని సూచిస్తున్నారు.

శ్రద్ధాంజలి
మా ఆత్మీయులు శ్రీ కటకం ధర్మారావు గారి సతీమణి శ్రీమతి కటకం కనకదుర్గ గారి మరణానికి చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ..
పేటేటి నాంచారయ్య, జనసేన సీనియర్ నాయకులు, గొల్లపూడి
ఏనుముల ఆదినారాయణమూర్తి, జనసేన నాయకులు, గొల్లపూడి
కీ.శే. శ్రీమతి కటకం కనకదుర్గ గారు
జననం : 15-08-1962; మరణం : 14-12-2025

ప్రతిభకు ప్రశంసలు.. బహుమతులు

మైలవరం, న్యూస్‌టుడే : 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా మంగళవారం స్థానిక ఆక్స్‌ఫర్డ్ ఎన్నారై పాఠశాలలోని విద్యార్థులకు జనరల్ నాలెడ్జి అంశంపై క్విజ్ పోటీలు జరిగాయి. ఇందులో ఎన్.తేజపాల్(9వ తరగతి), యు.పీటర్, జె.రెడ్డి(8వ తరగతి) వరుసగా మొదటి మూడు స్థానాలు సాధించారు. వారికి పాఠశాల కరస్పాండెంట్ వీపీ.లక్ష్మి, ప్రిన్సిపల్ కేవీ కృష్ణారావు బహుమతులు అందజేశారు.

మైలవరం: విజేతలతో లక్ష్మి, కృష్ణారావు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : స్థానిక విజన్ టెక్నో స్కూల్లో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ఎస్.కె.సానియా (9వ తరగతి), జి.అభి లక్ష్మి(9వ తరగతి), పి.ఆరాధ్య(9వ తరగతి) విద్యార్థులు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి విజన్ విద్యాసంస్థల ఛైర్మన్ నరెడ్ల వేమన కుమారి, ప్రిన్సిపల్ రాయుడు గోపి బహుమతులు అందజేశారు. ప్రైమరీ ఇన్‌ఛార్జి చెన్నకేశవులు, ఉపాధ్యాయులు పి.శివకృష్ణ, రాకేష్ నాయక్, ప్రభాకర్ పాల్గొన్నారు.

విస్సన్నపేట: గెలుపొందిన వారితో ఉపాధ్యాయులు

గొల్లపూడిలో చరణ్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దేవినేని

విస్సన్నపేటలో ప్రసంగిస్తున్న శశికళ

మైలవరం: స్ప్రేయర్లు అందుకున్న వారితో ఏడీఏ, ఏవో, లయన్స్ క్లబ్ నాయకులు

ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

సుస్థిర వ్యవసాయం కోసం రైతులను శక్తివంతం చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. తిరువూరు, మైలవరం నియోజకవర్గాల్లో జాతీయ రైతు దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అన్నదాతలను ఘనంగా సన్మానించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, బృందం**

పెనుగొలను: సత్కారం అందుకున్న వారితో నిర్వాహకులు

కొత్తూరు తాడేపల్లి: అన్నదాతలతో కలిసి కేకు కోస్తూ..

డైరీలు, క్యాలెండర్ల ఆవిష్కరణ

మైలవరం : స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం 2026 నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్లను కళాశాల గౌరవ ఛైర్మన్ లకిరెడ్డి జయప్రకాశరెడ్డి, అధ్యక్షుడు జి.శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ప్రిన్సిపల్ కె.అప్పారావు, ఉప ప్రిన్సిపల్ బి.రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

భాజపా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా నియామకం

జి.కొండూరు, న్యూస్‌టుడే : స్థానిక ఆక్స్‌ఫర్డ్ స్కూల్ డైరెక్టర్, విద్యావేత్త కొల్లి నాగేశ్వరరావు భాజపా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా మంగళవారం నియమితులయ్యారు. ఈ మేరకు విజయవాడలోని ఆ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు.

ఉరుసు మహోత్సవాలకు ఆహ్వానం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఈ నెల 29, 30, 31 తేదీల్లో కొండపల్లి హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా ఉరుసు మహోత్సవాలను నిర్వహించనున్నారు. ఈక్రమంలో కలెక్టర్ జి.లక్ష్మీశకు నగరంలోని కలెక్టరేట్‌లో ఉరుసు కమిటీ ఛైర్మన్ అల్తాఫ్ బాబా ఆధ్వర్యంలో ఉత్సవాల ఆహ్వాన పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఇస్లాం సంప్రదాయం ప్రకారం కలెక్టర్‌ను సత్కరించారు. కొండపల్లి పురపాలక కో ఆప్షన్ సభ్యుడు షేక్ మహబూబ్ సుభానీ, ఇబ్రహీంపట్నం మండల తెదేపా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జిలానీ, షేక్ బాషా, సయ్యద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

తొలగిన అవస్థలు.. వేగంగా సేవలు

తిరువూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే

తిరువూరు నియోజకవర్గంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు అధికారులు తాజాగా 5జీ స్మార్ట్ ఫోన్లను అందించారు. వీటితో లబ్ధిదారులకు కేంద్రాల ద్వారా అందించే సేవలను వేగంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయవచ్చని సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రోజు గర్భిణులు, బాలింతలు, ఆరేళ్ల లోపు చిన్నారులకు పోషకాహారం, కిశోర బాలికలకు ఆరోగ్య అవగాహన సదస్సులను వీరు నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించి పది రకాల యాప్‌లను ప్రభుత్వం కేటాయించింది. అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రతి రోజు అందించిన సేవలను యాప్‌ల ద్వారా ఆన్‌లైన్‌లో ఉన్నతాధికారులకు నివేదించాలి. గతంలో సిబ్బందికి 2జీ ఫోన్లు పంపిణీ చేశారు. అవి సమాచారం పంపించేందుకు సరిగా పని చేయక పోవడంతో కార్యకర్తలు నానా అవస్థలు పడ్డారు. వైకాపా హయాంలో తమకు యాప్‌లు వినియోగానికి, వేగానికి తగిన స్మార్ట్ ఫోన్లు ఇవ్వాలని అంగన్‌వాడీ ఉద్యోగులు పోరాడిన ఫలితం దక్కలేదు.

గంపలగూడెం: ఎమ్మెల్యే శ్రీనివాసరావు నుంచి చరవాణులు అందుకున్న అంగన్‌వాడీ పర్యవేక్షకులు, కార్యకర్తలు

ఫోన్లు అందుకున్న వివరాలు..	
మండలం	కార్యకర్తలు
గంపలగూడెం	78
ఎ.కొండూరు	51
విస్సన్నపేట	72
తిరువూరు	64

హామీ మేరకు... **కూ**టమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్‌వాడీల ద్వారా చిన్నారులు, కిశోర బాలికలు, బాలింతలు, గర్భిణులకు మెరుగైన సేవలు, పోషకాహారం అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వివిధ కార్యక్రమాలు అమలు చేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ మేరకు కార్యకర్తలతో పాటు సెక్టార్ పర్యవేక్షకులకు 5జీ చరవాణులు పంపిణీ చేశారు. ఈ నెల 19న తిరువూరు నియోజకవర్గంలోని 10 మంది పర్యవేక్షకులు, 265 మంది కార్యకర్తలకు ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావు, సీడీపీవో పి.కృష్ణకుమారి ఫోన్లు అందించారు. మూడ్రోజుల నుంచి వాటిని వినియోగిస్తున్న కార్యకర్తలు, సూపర్‌వైజర్లు గతంలో ఉన్న ఇబ్బందులు తొలగాయని, అంతర్జాలం, సర్వర్ సమస్యలు తలెత్తడం లేదన్నారు.

సందడిగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : కొండపల్లి పురపాలికలోని పలు పాఠశాలల్లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. చిన్నారులు శాంటాక్లాజ్ వేషధారణతో అలరించారు.

మైలవరం, న్యూస్‌టుడే : స్థానిక రహదారులు భవనాల శాఖ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుక నిర్వహించారు. ఈఈ ఎం.సిద్దయ్య కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు.

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే : వాసవ్య మహిళ మండలి, ది లీవ్ లవ్ లాఫ్ ఫౌండేషన్ కమ్యూనిటీ గ్రూపు సభ్యుల ఆధ్వర్యంలో దొనబండలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టరు డాక్టరు రామారావు కేకు కోశారు. గ్రామ సర్పంచి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. జూపూడి నోవా ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాస్టర్ నెహెమయ్య, వైస్ ప్రిన్సిపాల్ నాగబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంపలగూడెం, తిరువూరు, ఎ.కొండూరు, న్యూస్‌టుడే : తిరువూరు, ఎ.కొండూరు, గంపలగూడెం మండలాల్లో క్రిస్మస్ సందడి ఆరంభమైంది. తిరువూరులో యునైటెడ్ మైటీ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో జరిగిన ఐక్య సెమీ క్రిస్మస్ వేడుకలో విజయవాడకు చెందిన పాస్టర్ సాల్మన్‌రాజు సందేశం అందించారు.

మైలవరం, న్యూస్‌టుడే : స్థానిక వివేకానంద పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు ఇతర వేషధారణల్లో అలరించారు.

కొండపల్లి : శాంటాక్లాజ్ వేషధారణలో చిన్నారులు

మైలవరం ర.భ. కార్యాలయంలో కేకు కోస్తున్న ఉద్యోగులు

మారేపల్లి: విద్యుత్తు దీపాలతో క్రైస్తవాలయం

కూనపరాజుపర్వలో పర్యటించిన ఆర్డీవో

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : కూనపరాజుపర్వలోని ధాన్యం కొనుగోలు, అంగన్‌వాడీ కేంద్రాలను తిరువూరు ఆర్డీవో కె.మాధురి మంగళవారం సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో సిబ్బందికి పలు సూచనలు చేశారు. అంగన్‌వాడీని పరిశీలించి చిన్నారులతో మాట్లాడి రికార్డులు తనిఖీ చేశారు. రెడ్డిగూడెంలో 22ఎ ఫైలుకు సంబంధించిన కుప్పాల వీరయ్యకు చెందిన భూమిని క్షేత్ర స్థాయిలో చూశారు. తహసీల్దార్ జె.సుశీలాదేవి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారితో సంభాషిస్తున్న మాధురి

విద్యాభివృద్ధికి కృషి అభినందనీయం

భూషణ కుమారికి స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

గొల్లపూడి, న్యూస్‌టుడే : పాతికేళ్లుగా విద్యార్థులకు విద్యనందిస్తున్న తనకు రెండు అవార్డులు రావడం సంతోషంగా ఉందని సెయింట్ పాల్స్ పాఠశాల ఛైర్‌పర్సన్ జోయి భూషణ కుమారి పేర్కొన్నారు. గొల్లపూడిలోని సెయింట్ పాల్స్ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన అభినందన సభలో ఆమె మాట్లాడారు. విద్యారంగంలో చేస్తున్న కృషికి గాను సౌత్ ఇండియన్ ఉమెన్ ఎచీవర్స్ అవార్డు(ఎస్ఐడబ్ల్యూఏ)ను బెంగళూరులో ఇచ్చినట్లు తెలిపారు. ఈటీ టెక్ఎక్స్ ట్రైల్‌బ్లాజర్ అవార్డు లభించినట్లు వెల్లడించారు. పాఠశాల నిర్వాహకులు లంకా కరుణాకర్ దాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'దుందిరాలపాడును విభజించ వద్దు'

ఎన్టీఆర్ కలెక్టరేట్: గంపలగూడెం మండలం దుందిరాలపాడు గ్రామ పంచాయతీని రెండుగా విభజించాల్సిన అవసరం లేదని గ్రామస్థులు పలువురు నగరంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ జి.లక్ష్మీశకు మంగళవారం వినతి పత్రం సమర్పించారు.

కోయసుధకు పురస్కారం

మైలవరం: స్థానిక మదర్ థెరిసా ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధకు అమరావతి విశిష్ట సేవా పురస్కారం లభించింది. విజయవాడలో నిర్వహించిన పురస్కారాల కార్యక్రమంలో అవార్డు అందుకున్నట్లు ఆమె మంగళవారం తెలిపారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

గంపలగూడెం, తిరువూరు, ఎ.కొండూరు, న్యూస్‌టుడే : ధనుర్మాసోత్సవంలో భాగంగా మంగళవారం పాత తిరువూరులోని వేంకటాచలస్వామి గుడిలో అర్చకుడు డీవీ.కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో మూలవిరాట్‌లను ఫలాలతో అలంకరించారు. గంపలగూడెం, ఎ.కొండూరు, తిరువూరు మండలాల్లోని వైష్ణవాలయాల్లో గోదారంగనాయకులకు విశేష పూజలు నిర్వహించారు.

తిరువూరు వేంకటా చలస్వామి గుడిలో..

గొల్లపూడిలో పుష్పాభిషేకం

గొల్లపూడి, న్యూస్‌టుడే : గొల్లపూడి ల్యాంకో కాలనీలోని శ్రీమహాలక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో పుష్పాభిషేకాన్ని మంగళవారం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు బాల లక్ష్మీనరసింహాచార్యులు పూజలు చేశారు. తమ్మన చిన్న బాపనయ్య కుటుంబ సభ్యులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

విరాళం అందజేత : గంపలగూడెం, న్యూస్‌టుడే : నెమలి వేణుగోపాల స్వామి ఆలయానికి తిరువూరు మండలం కాకర్లకు చెందిన నన్నపనేని శ్రీనివాసరావు, ప్రతిమ దంపతులు మంగళవారం రూ.50 వేలు విరాళం అందజేశారని ఆలయ ఉద్యోగులు తెలిపారు. తెదేపా నాయకుడు, ఆలయ మాజీ అధ్యక్షుడు బెల్లం మధుసూదనరావు ఆధ్వర్యంలో దాతకు స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

వైకాపా ప్రదర్శనపై కేసు నమోదు

మైలవరం, న్యూస్‌టుడే : మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం మైలవరంలో అనుమతి లేకుండా వైకాపా శ్రేణులు ద్విచక్ర వాహనాల ప్రదర్శన చేయడంపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.సుధాకర్ తెలిపారు. మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుడు రాజీవ్, నాగులూరి దుర్గాప్రసాద్, అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, పామర్తి శ్రీనివాసరావు, తోట తిరుపతిరావుతో పాటు మరికొందరిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

గడ్డి మందు తాగి యువకుడి బలవన్మరణం

ఏదులాపురం, న్యూస్‌టుడే : జీవితం మీద విరక్తితో ఓ వ్యక్తి గడ్డి మందు తాగి మృతి చెందిన ఘటన ఇది. మృతుడి అన్నయ్య మోరం రాము చెప్పిన వివరాల ప్రకారం.. మోరం శంకర్(30) ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం మోదూరుకు చెందినవాడు. రెండేళ్ల కిందట భార్యతో విడాకులు తీసుకొని ఖమ్మంలో డ్రైవింగ్ చేస్తూ జీవిస్తున్నాడు. ఈ నెల 19న శంకర్ తన అన్నకు వీడియో కాల్ చేసి జీవితం మీద విరక్తితో గడ్డి మందు తాగి చనిపోతున్నానని చెప్పాడు. తర్వాత బంధువులు వెతకగా కరుణగిరి సమీపంలోని మున్నేరు వద్ద స్పృహ కోల్పోయి కనిపించాడు. మెరుగైన చికిత్స కోసం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాయుడు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

KVB Karur Vysya Bank — ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
జెనసిస్ బ్రాంచింగ్ యూనిట్ (విజయవాడ), గాయత్రీ నిలయం, 2వ అంతస్తు, 38-8-46, ఆల్ ఇండియా రేడియో ఎదురుగా, ఎమ్.జి.రోడ్డు, విజయవాడ-520010, ఆం.ప్ర.

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకపు నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, 8(6) అనుసరించి స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి మరియు ముఖ్యముగా **1) మెస్సర్స్ శ్రీనివాస మెడికల్ కార్పొరేషన్,** కార్యాలయం చిరునామా 9-11-80, క్రింది మరియు మొదటి అంతస్తు, కళ్యాణం వారి వీధి, కొత్తపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001, **ప్రాతినిధ్యం వహించు పార్ట్‌నర్స్ మరియు హామీదారులు 2) శ్రీ తటవర్తి వెంకట చైతన్య,** తండ్రి: లేటు తటవర్తి శ్రీనివాసరావు, హౌస్ నెం.3-14-94, ఫ్లాట్ నెం.401, బాలాజీ ఎన్‌క్లేవ్, 2వ లైన్, పట్టాభిపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006, **3) శ్రీ నంబూరు శివ శంకరరావు,** తండ్రి: రామ పున్నయ్య, డోర్ నెం.25-18-39, మెయిన్ రోడ్, సంపత్ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004, **4) శ్రీ తటవర్తి వెంకట చెన్న సురేష్ కృష్ణ,** తండ్రి: లేటు తటవర్తి శ్రీనివాసరావు, హౌస్ నెం.3-14-94, ఫ్లాట్ నెం.401, బాలాజీ ఎన్‌క్లేవ్, 2వ లైన్, పట్టాభిపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006, **5) శ్రీ దేవనబోయిన శ్యామ్ కళ్యాణ్,** తండ్రి: డి.బసవయ్య, డి.నెం.571, సీతారామ్ నగర్ 3వ మరియు 4వ లైన్ మధ్యలో, కొత్తపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001, **6) శ్రీమతి తటవర్తి వెంకట సుశీల,** భర్త: లేటు తటవర్తి శ్రీనివాసరావు, హౌస్ నెం.3-14-94, ఫ్లాట్ నెం.401, బాలాజీ ఎన్‌క్లేవ్, 2వ లైన్, పట్టాభిపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006 తెలియజేయునది ఏమనగా ఋణగ్రహీత మరియు హామీదారు బకాయి పడిన మొత్తం మరియు జమకూడు వడ్డీ + ఖర్చులు వసూలు నిమిత్తం సెక్యూర్డ్ క్రెడిటార్ ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్ కు తనఖా చెయ్యబడి **అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్** వారిచే **భౌతికంగా స్వాధీనం** చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులను **"అక్కడ ఏమి ఉన్నదో అది, అక్కడ ఏమి ఉన్నదో అలాగే మరియు అక్కడ ఏమి వున్నా అదే"** అనే పద్ధతి మీద **తేది.28.01.2026** న ఇ-వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించడమైనది.

వ నెం.	సౌకర్యం యొక్క స్వభావం	ఖాతా నెంబరు	దిగువ తెలిపిన తేది నాటికి	బకాయి మొత్తము
1	OCC	1403298000000279	30/11/2025	రూ.6,47,47,691.17 పై.
2	GECL	1403808000000743	05/12/2025	రూ. 67,50,569.62 పై.
3	GECL 1.0	1403808000000021	05/12/2025	రూ. 26,26,783.38 పై.
			మొత్తము	రూ.7,41,25,044.17 పై.

(అక్షరాల ఏడు కోట్ల నలభై ఒక్క లక్షల ఇరవై ఐదు వేల నలభై నాలుగు రూపాయల పదిహేడు పైసలు మాత్రమే)

స్థిరాస్తుల వివరములు:

షెడ్యూల్-ఎ-1
షెడ్యూల్ ఎ1 ఆస్థి రిజర్వు ధర: రూ.53,00,000/-
ధరావతు: రూ.5,30,000/-, బిడ్ పెంపుదల: రూ.50,000/-

గుంటూరులోని నల్లపాడు, వార్డు నెం.04, అసెస్‌మెంట్ నెం.147217, 2వ లైన్, పాత పట్టాభిపురం, డి.నెం.55/A, 55/B1/A, 55/B2, 55/B3A, 55/B3B, 56/1B, 56/C, 56/1D, 56/1E, 56/2, 57/A1, 57/B2, 58/A2, బాలాజీ ఎన్‌క్లేవ్, మూడవ అంతస్తు లోని మొత్తం 500.00 చ.గ.స్థలంలో 67.26 చ.గ.అవిభాజ్యపు వాటాతో కూడిన నివాసిత ఫ్లాట్ నెం.401 శ్రీమతి తటవర్తి వెంకట సుశీల గారి పేరున గలదు.
స్థలం హద్దులు: తూర్పు: బి-51, **దక్షిణం:** 40 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** బి1-49, **ఉత్తరం:** బి1-27. **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్.

షెడ్యూల్-ఎ-2
షెడ్యూల్ ఎ2 ఆస్థి రిజర్వు ధర: రూ.26,00,000/-
ధరావతు: రూ.2,60,000/-, బిడ్ పెంపుదల: రూ.25,000/-

విజయవాడ-521225, గొల్లపూడి, అయ్యప్ప స్వామి గుడి ఎదురుగా, సమీప డోర్ నెం. 23-41/4, 23-46, ఆర్.ఎస్.నెం.188/1 మరియు 534/1, వాసవి ఫార్మా మార్కెట్ కాంప్లెక్స్ వెల్ఫేర్ సొసైటీ, రెండవ అంతస్తు లోని షాప్ నెం.2బి-189, మొత్తం 12532.08 చదరపు గజాలలో 21.00 చదరపు గజాల అవిభాజ్యపు వాటాతో కూడిన శ్రీ తటవర్తి వెంకట చైతన్య గారి పేరున గల వాణిజ్య భూమి మరియు భవనం.
ఆస్తి హద్దులు: తూర్పు: బొమ్మసాని కృష్ణమూర్తి గారి ఆస్తి, **దక్షిణం:** జాతీయ రహదారి విస్తరణ కారణంగా కొంత ఆస్తి పంచాయతీకి బహుమతిగా ఇవ్వబడింది, **పడమర:** తాడంకి రాబెలమ్మ గారి ఆస్తి, **ఉత్తరం:** వేణుగోపాల స్వామి వారి దేవస్థానం ఆస్తి.
ఫ్లాట్ హద్దులు: తూర్పు: కామన్ కారిడార్, **దక్షిణం:** ఈ షాపు మరియు షాపు నెం. 2బి-188 మధ్య ఉమ్మడి గోడ, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఈ షాపు మరియు షాపు నెం. 2బి-190 మధ్య ఉమ్మడి గోడ.

షెడ్యూల్-ఎ-3
షెడ్యూల్ ఎ3 ఆస్థి రిజర్వు ధర: రూ.22,00,000/-
ధరావతు: రూ.2,20,000/-, బిడ్ పెంపుదల: రూ.25,000/-

గుంటూరు సిటీ, గుంటూరు గ్రామం, పొన్నూరు రోడ్డు, నారా చంద్రబాబు నాయుడు కాలనీ చివరిలో, సమీప మున్సిపల్ డోర్ నెం.2667, ఫ్లాట్ నెం.52, డి.నెం.1205 లోని 160.00 చదరపు గజాల విస్తీర్ణంలో గల నివాసిత ఖాళీ భూమి (వ్యవసాయేతర) శ్రీ దేవనబోయిన శ్యామ్ కళ్యాణ్ గారి పేరున గలదు. **ఆస్తి హద్దులు: తూర్పు:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** కావూరు యాదగిరి లక్ష్మికి చెందిన ప్లాట్ నెం.53, **పడమర:** మంత్రి బంగారయ్య గారి భూమి, **ఉత్తరం:** ప్లాట్ నెం.51

షెడ్యూల్-ఎ-4
షెడ్యూల్ ఎ4 ఆస్థి రిజర్వు ధర: రూ.1,71,00,000/-
ధరావతు: రూ.17,10,000/-, బిడ్ పెంపుదల: రూ.2,00,000/-

గుంటూరు, రైల్ పేట, 2వ క్రాస్ కార్నర్, 2వ లైన్, కొత్త అసెస్‌మెంట్ నెం.55248, పాత అసెస్‌మెంట్ నెం.14468/డి, కొత్త వార్డు నెం.6, పాత వార్డు నెం.4, డోర్ నెం: 46-1-178, బ్లాక్ నెం.3, టి.ఎస్.నెం.197 లోని 160.00 చదరపు గజాలు (1440.00 చదరపు అడుగులు) విస్తీర్ణంలో గల వాణిజ్య భూమి మరియు భవనం శ్రీమతి తటవర్తి వెంకట సుశీల గారి పేరున గలదు.
ఆస్తి హద్దులు: తూర్పు: గుండిమెడ రామారావు గారి స్థలం 30'00", **దక్షిణం:** మున్సిపల్ రోడ్డు 48'00", **పడమర:** మున్సిపల్ రోడ్డు 30'00", **ఉత్తరం:** చిట్టా భోగేశ్వరరావు గారి స్థలం 48'00".

షెడ్యూల్-ఎ-5
షెడ్యూల్ ఎ5 ఆస్థి రిజర్వు ధర: రూ.42,00,000/-
ధరావతు: రూ.4,20,000/-, బిడ్ పెంపుదల: రూ.50,000/-

గుంటూరు, పాత పట్టాభిపురం, 2వ లైన్, కొత్త మున్సిపల్ డోర్ నెం 11-02-56, డోర్ నెం.3-14-94, నల్లపాడు డి.నెం.55/A, 55/B1/A, 55/B2, 55/B3A, 55/B3B, 56/1B, 56/C, 56/1D, 56/1E, 56/2, 57/A1, 57/B2, 58/A2, వార్డు నెం 04, కొత్త మున్సిపల్ వార్డు నెం.03, అసెస్‌మెంట్ నెం.147217 పరిధి, బాలాజీ ఎన్‌క్లేవ్, మూడవ అంతస్తు లోని మొత్తం 500.00 చదరపు గజాల స్థలంలో 57.74 చదరపు గజాల అవిభాజ్యపు వాటా తో కూడిన నివాస ఫ్లాట్ నెం.402 శ్రీమతి తటవర్తి వెంకట సుశీల గారి పేరున గలదు.
స్థలం హద్దులు: తూర్పు: బి-51, **దక్షిణం:** 40 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** బి1-49, **ఉత్తరం:** బి1-27. **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

విక్రయం యొక్క సవివరమైన నియమ నిబంధనలు కొరకు బ్యాంక్ వారి / సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ : www.kvb.co.in/Property Under Auction మరియు సర్వీస్ ప్రొవైడర్ M/s.4Closure (bankauctions.in), హైదరాబాద్ వెబ్ పోర్టల్ https://www.bankauctions.in నందు చూడగలరు.

సర్ఫేసి చట్టం 2002 యొక్క రూల్ 9(1) అనుబంధం క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన

ఋణగ్రహీతకు / హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా వేలము తేదీకి ముందుగా పైన పేర్కొనబడిన మొత్తమును ఇప్పటీ వరకు వడ్డీ మరియు అనుబంధ వ్యయములతో కలిపి చెల్లించవలసినదిగా ఈ నోటీసును ప్రకటించినారు. లేని పక్షములో ఆస్తి వేలము వేయబడును / అమ్మబడును మరియు మిగులు బకాయిలు ఏవేని ఉన్నచో అవి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి తిరిగి రాబట్టుకొనబడును.

తేది : 23.12.2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ — ది కరూర్‌వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ లి.,

(c) eenadu

తీగల తొలగింపు

విజయవాడ నగరపాలక సంస్థ: నగరంలో అడ్డదిడ్డంగా ఏర్పాటు చేసి సమస్యలకు కారణమైన తీగలను నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా అధికారులు మంగళవారం కత్తిరించారు. బందరు రోడ్డు, టిక్కిల్ రోడ్డు, సూర్యారావుపేట, బీసెంట్ రోడ్డు ప్రాంతాల్లో పెద్దఎత్తున వైర్లు వేలాడుతున్నాయి. వాటిని తొలగించాలని ప్రణాళికాధికారులు అనేకమార్లు హెచ్చరించినా, కేబుల్ సంస్థలు పట్టించుకోవడం లేదు. పలుమార్లు వారికి నోటీసులు జారీచేశారు. అయినా ఎవరూ స్పందించలేదు. దీంతో ప్రణాళికాధికారులు, సచివాలయ ఉద్యోగులు, ఆక్రమణల నిర్మూలన దళం సభ్యుల వాటిని తొలగించారు.

విజయవాడ తూర్పు

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

నగరపాలక సంస్థ: నగరంలోని ఆస్పత్రుల యాజమాన్యాలు కచ్చితంగా తమ ప్రాంగణాల్లో అగ్నిప్రమాదాల నివారణ పరికరాలు అమర్చుకోవాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని నగరపాలక సంస్థ ఫైర్ విభాగం అధికారులు హెచ్చరించారు. బందరు రోడ్డు, సూర్యారావుపేట, రమేష్ ఆస్పత్రి జంక్షన్ ప్రాంతాల్లోని ఆస్పత్రులను అధికారులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, అగ్ని ప్రమాదాల నివారణపై అక్కడి సిబ్బందికి అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా అవసరమైన పరికరాలను కచ్చితంగా అందుబాటులో ఉంచాలని తెలిపారు. అధికారులు మాల్యాద్రి, నరేష్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80085 74652

✦ మూడో డివిజన్ శ్రీరామచంద్రనగర్ ఆయుష్ ఆస్పత్రి రోడ్డులో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ పొంగుతున్నాయని స్థానిక నివాసి సుధాకర్ మేమున్నాం... మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన యంత్ర సాయంతో పూడిక తీయించారు. ✦ 3వ డివిజన్ నాగార్జుననగర్ హైవే సర్వీస్‌రోడ్ల వెంబడి దోమలు ఎక్కువగా ఉన్నాయని స్థానిక నివాసి మురారి మేమున్నాం... మీకు తోడుగా ద్వారా మలేరియా అధికారి హెచ్.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో దోమ పొగ, మందులు కొట్టించారు. ✦ 3వ డివిజన్ శ్రీగణేష్ నగర్ 3-10/212 విద్యుత్ స్తంభానికున్న దీపం వెలగడం లేదని స్థానిక నివాసి రవీంద్ర మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. – న్యూస్‌టుడే, కరెన్సీనగర్

సౌందర్య శిక్షణ.. ఉపాధికి నిచ్చెన

న్యూస్‌టుడే, విజయవాడ సిటీ

హైడ్రా ఫేషియల్‌పై అవగాహన కల్పిస్తున్న శిక్షకురాలు

ప్రస్తుతం మహిళలు, యువతులు అందంగా, ప్రత్యేకంగా కనిపించాలని భావించి బ్యూటీపార్లర్‌కు వెళ్తున్నారు. డిమాండ్ ఉన్న రంగం కనుక మహిళలు మొగల్రాజపురంలోని జనశిక్షణ సంస్థాన్‌లో నిర్వహించే బ్యూటీషియన్ ఉచిత శిక్షణ తరగతులకు హాజరవుతున్నారు. సాంకేతికత వినియోగించి ఎలా అందంగా తయారు చేయాలో శిక్షకులు అవగాహన కల్పిస్తున్నారు. శిక్షణ అనంతరం బ్యూటీపార్లర్ పెట్టుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందుతామని మహిళలు చెబుతున్నారు.
✦ చర్మంపై మురికి, మృత కణాలు, నల్లటి మచ్చలను హైడ్రా ఫేషియల్ విధానంలో నొప్పి లేకుండా తొలగిస్తున్నారు. చర్మం ప్రకాశవంతంగా కనిపిస్తోంది. రక్త ప్రసరణ బాగుంటోంది. దీనిపై అవగాహన కల్పిస్తున్నారు.
✦ గేల్వానిక్ ఫేషియల్‌లో చర్మాన్ని లోతుగా శుభ్రం చేస్తారు. ఫలితంగా నల్లటి, తెల్లటి మచ్చలు బయటకు కనబడవు. ముఖంపై అదనంగా ఉండే ఆయిల్‌ను నియంత్రించడం వల్ల జిడ్డు పట్టదు.

ఆర్థిక భరోసా కలుగుతుందని..

ఇంటర్ చదువుకున్నా. భర్త ప్రైవేట్ హాస్పిటల్‌లో ఉద్యోగి. బయట మార్కెట్‌లో న్యూ బ్యూటీషియన్ కోర్సుకు డిమాండ్ ఉంది. కొద్ది రోజుల నుంచి శిక్షణకు హాజరవుతున్నా. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎలా చేయాలో శిక్షకులు వివరిస్తున్నారు. శిక్షణ పూర్తి కాగానే ఉపాధి పొందడానికి ఊతంగా ఉంటుంది. ఆర్థిక భరోసా కలుగుతుందని భావిస్తున్నా **- సుకన్య, మొగల్రాజపురం**

ఇబ్బందులు లేకుండా ..

బ్యూటీషియన్ కావాలనేది నా కోరిక. వివాహం తరువాత అనుకున్నది సాధించా. ఈ రంగంలో రాణించాలనే ఆలోచన ఉంది. ఆసక్తితో నేర్చుకుంటున్నా. ప్రతి మహిళ ఏదో ఒక చేతివృత్తి నేర్చుకుంటే ఆర్థిక భరోసా లభిస్తుంది. భర్త ఆదాయంతో పాటు మనం కొంత సమకూర్చితే ఆర్థిక ఇబ్బందులు లేకుండా కుటుంబ నిర్వహణ సాగుతోంది. **- బింధుమాధవి, అజిత్‌సింగ్‌నగర్**

పచ్చదనం పెంపునకు చర్యలు: కమిషనర్

మాట్లాడుతున్న కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: అన్ని ప్రాంతాల్లోనూ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పచ్చదనం పెంచి నగర అందాలను మరింత పెంపొందించాలని కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. ఉద్యాన, ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగాల అధికారులతో మంగళవారం ఆయన టెలీకాన్ఫరెన్సు ద్వారా మాట్లాడుతూ.. నగరాన్ని ఆహ్లాదంగా, పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. డివైడర్లు, పార్కులు, గ్రీల్యాండ్లు, ఖాళీ స్థలాలు, రహదార్ల వెంట భారీగా మొక్కలు నాటాలని తెలిపారు. పాడైపోయిన, చనిపోయిన మొక్కల స్థానే కొత్తవి నాటాలని అన్నారు. ఏటా నగరంలో నాటుతున్న వేలాది మొక్కల్లో చాలా వరకు ఎండిపోతున్నాయని, అందుకు అధికారులు, సిబ్బంది వైఫల్యమే కారణమని పేర్కొన్నారు. ఇప్పటికే బందరు కాలువ వెంట పచ్చదనం అభివృద్ధి చేయగా, మిగిలిన కాలువ గట్ల వెంట కూడా పచ్చదనం పెంచాలని సూచించారు. కాలువ గట్ల వెంట వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అధికారులు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

భాజపా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా సుబ్రహ్మణ్యేశ్వరరావు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా కందుల సుబ్రహ్మణ్యేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు భాజపా జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ మంగళవారం అతనికి నియామక పత్రం అందజేశారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి పార్టీని బలోపేతం చేయాలని శ్రీరామ్ ఆయనకు సూచించారు. పార్టీ నాయకత్వం సూచనల మేరకు త్వరలో జిల్లా కమిటీని కూడా ఏర్పాటు చేస్తామని సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు.

వీరంకికి వెంకటేశ్వరస్వామి ప్రతిమ అందిస్తున్న శివనాథ్

ఎంపీని కలిసిన గురుమూర్తి

పటమట: తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన రాష్ట్ర గౌడ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి మంగళవారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీ కేశినేని శివనాథ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గురుమూర్తిని ఎంపీ శాలువాతో సత్కరించి అభినందించారు. వెంకన్న ప్రతిమ అందించారు. నాయకులు బొప్పన భవకుమార్, పేరేపి ఈశ్వర్, గొట్టుముక్కల రఘురామరాజు, ఎరుబోతుల రమణారావు, పరుచూరి ప్రసాద్, పరిశపోగు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

క్షమాగుణానికి ప్రతిరూపం ఏసుక్రీస్తు

ఏసు జననం నాటికలో ఓ సన్నివేశం

కరెన్సీనగర్: గుణదల సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్లు జి.జాషువా, మోజెస్ మాట్లాడుతూ.. లోక రక్షకుడు ఏసుక్రీస్తు మానవ రూపంలో జన్మించారని, ప్రేమ, శాంతి, కరుణ, క్షమాగుణాలకు ప్రతిరూపంగా నిలిచారని పేర్కొన్నారు. క్రీస్తు జననం నాటిక ఆకట్టుకుంది. కరస్పాండెంట్ సుమన్ త్యాగరాజ్, సీఏవో కోడూరు రామ భారతి, ప్రిన్సిపల్స్ సీహెచ్ తరుణ్, ఎస్.షర్మిల పాల్గొన్నారు.

షటిల్ అభిమానుల సందడి

తలపడుతున్న క్రీడాకారులు

మ్యాచ్ తిలకిస్తున్న ప్రేక్షకులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: నగరంలో జరుగుతున్న జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌తో స్టేడియంలో సందడి వాతావరణం నెలకొంది. పటమటలోని సీహెచ్ ఆర్‌కే ఇండోర్ స్టేడియంలో మంగళవారం జరిగిన మహిళల టీమ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు.. హరియాణాతో తలపడిన నేపథ్యంలో ప్రేక్షకులు అధిక సంఖ్యలో విచ్చేసి రాష్ట్ర క్రీడాకారిణులను ప్రోత్సహించారు. గ్యాలరీలోని ప్రేక్షకులు ఆసాంతం ఫైనల్ మ్యాచ్‌ను తిలకించారు. పురుషుల విభాగంలో హరియాణా, తమిళనాడు జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ప్రేక్షకులు క్రీడాకారులకు మద్దతుగా నిలిచారు.

ఆర్థిక చేయూత అభినందనీయం

విద్యార్థికి ఉపకార వేతనం అందిస్తున్న కుమార్ రాజా, మిల్కీయోర్, రెక్స్ ఏంజిలో తదితరులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: చెన్నైలోని హెల్ప్ ది బ్లైండ్ ఫౌండేషన్, ఆంధ్రా లయోల కళాశాల హెప్సాన్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో దృష్టి లోపం విద్యార్థులకు మంగళవారం ఉపకార వేతనాల పంపిణీ చేశారు. కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ డిఫరెంట్లీ ఏబుల్డ్ సీనియర్ సిటిజన్స్ అసిస్టెన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.ఎ.కుమార్ రాజా హాజరై 14 ఏళ్లుగా విద్యార్థులకు ఆర్థిక చేయూత ఇవ్వడం అభినందనీయమన్నారు. ఆర్థిక సాయంతో ప్రత్యేక అవసరాల విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించాలని లయోల కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రెక్స్ ఏంజిలో, ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కీయోర్ తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను 38 మందికి రూ.6.89 లక్షలు పంపిణీ చేశారు. హెప్సాన్ సమన్వయకర్త జి.సహాయ భాస్కరన్ తదితరులు పాల్గొన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థకు రైతే వెన్నెముక : కలెక్టర్

అన్నదాతను సత్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ తదితరులు

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : తాను రైతు బిడ్డనేని, తన తల్లిదండ్రులు ఇప్పటికీ వ్యవసాయం చేస్తున్నారని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. తాను ప్లాంట్ ఫిజియాలజీలో పీహెచ్‌డీ చేశానని పేర్కొన్నారు. జాతీయ రైతు దినోత్సవం (కిసాన్ దివస్) సందర్భంగా మంగళవారం సిద్ధార్థ మహిళా కళాశాల వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ.. దేశ ఆర్థిక వ్యవస్థకు, ప్రజల జీవనానికి రైతే వెన్నెముక అని, ఆధునిక సాంకేతికతతో వ్యవసాయ రంగం వడివడిగా ముందుకెళ్తోందని తెలిపారు. కిసాన్ సువిధ యాప్‌తో పంటను ఏ పురుగులు నాశనం చేస్తున్నాయి? యంత్ర పరికరాలు, మార్కెటింగ్, ప్రకృతి వ్యవసాయం తదితర సమాచారం తెలుసుకోవచ్చని తెలిపారు. ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వై.శివశంకర్ మాట్లాడుతూ.. రైతు అహర్నిశలు శ్రమించి పంటలు పండించడం వల్లే మనం కడుపు నిండా తింటున్నామని తెలిపారు. ప్రిన్సిపల్ వీవీఎస్ కుమార్, వృక్షశాస్త్ర అధ్యాపకులు టి.సలోమి, బి.శైలజ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రైతులను సత్కరించారు. విద్యార్థుల జానపద నృత్యాలు ఆకట్టుకున్నాయి.

నీట్ యూజీ ప్రవేశ పరీక్ష సిలబస్ మార్పు

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి నీట్ యూజీ ప్రవేశ పరీక్ష సిలబస్‌ని వెల్లడించారు. ఇంటర్‌లోని ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ సిలబస్‌లో కొన్ని మార్పులు చేశారు. వచ్చే ఏడాది నీట్ యూజీ రాసే అభ్యర్థులంతా ఆ సిలబస్ మేరకు ప్రవేశపరీక్షకు సన్నద్ధం కావాలని జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) పేర్కొంది. ఆ వివరాలు ఎన్ఎంసీ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలిపింది.

క్వాంటం విప్లవంతో నవ శకానికి నాంది

కృష్ణలంక, న్యూస్‌టుడే: క్వాంటం విప్లవంతో ముఖ్యమంత్రి రాష్ట్రంలో నవశకానికి నాంది పలుకుతున్నారని తెదేపా నాయకుడు గద్దె క్రాంతికుమార్ అన్నారు. కృష్ణలంక 20వ డివిజన్ ఎం హోటల్ ప్రాంతంలో మంగళవారం ఆయన పర్యటించారు. తెదేపా డివిజన్ అధ్యక్షుడు గల్లా శ్రీనివాసరావు సొంత నిధులతో నాలుగు కుటుంబాలకు అందజేస్తున్న నిత్యావసర వస్తువులను ఆయన అందజేశారు. మోటేపల్లి చిన్న, సిద్ధం నాగేంద్రరెడ్డి, వాసా పల్లపురాజు, మైలమూరి పీరుబాబు, తిరుపతయ్య, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

చెత్త మేట... విష పురుగులతో తంటా

నాలుగో డివిజన్ వెటర్నరీ కాలనీ 5వ రోడ్డు నుంచి రెండో అడ్డరోడ్డులో చెత్త పోగులు తిష్ఠ వేశాయి. కాలనీలో చెత్త తీసుకొచ్చి డంపింగ్ చేయడంతో విషపురుగుల స్థావరంగా మారుతోంది. గత కొంత కాలంగా చెత్త మేట వేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. రాత్రి విష పురుగుల సంచారం ఎక్కువగా ఉంటోంది. చెత్త తొలగించాలని స్థానిక మహిళలు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, కరెన్సీనగర్

వాహనాల రాకపోకలకు ఇబ్బందులు

గురునానక్ కాలనీ తెదేపా కార్యాలయం వద్ద గత రెండు నెలలుగా గొయ్యి పూడ్చడం లేదు. పైపులైన్లకు మరమ్మతులు చేసినా ఇంత వరకు పూడ్చలేదు. దీనికి అడ్డుగా బారికేడ్లు ఉంచారు. గుంత మలుపు వద్ద ఉండడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు తప్పించుకోవడానికి ఇబ్బందిగా ఉంది. అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కరెన్సీనగర్

వసతులకు నిరీక్షణ.. ఎన్నాళ్లీ వేదన

ఎంజీ రోడ్డులోని ఫార్చ్యూన్ మురళీ పార్క్ హోటల్ వద్ద బస్టాప్‌కు సమీప కళాశాలల నుంచి విద్యార్థులు వస్తారు. వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రైవేటు ఉద్యోగులు, ప్రయాణికులు వచ్చి నిరీక్షిస్తారు. ఇక్కడ ఎండైనా..వానైనా నిలబడాల్సిందే. కనీసం కూర్చోవడానికి బల్లలు లేవు. వృద్ధులు, చిన్నారులు అవస్థలు పడుతున్నారు. షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, విజయవాడ సిటీ

వ్యర్థాలతో నిండిన మురుగు కాలువ

నాలుగో డివిజన్ హైవే సర్వీస్ రోడ్డు నుంచి లయోల కళాశాలకు వెళ్లే సెంటినీ హాస్పిటల్ పక్క రహదారిలో సైడు కాలువలు వ్యర్థాలతో నిండి దుర్వాసన వస్తోంది. నిత్యం వేల సంఖ్యలో విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. పూడిక తీసి దోమల మందులు చల్లాలని స్థానిక కాలనీ వాసులు చెబుతున్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు.
– న్యూస్‌టుడే, కరెన్సీనగర్

అత్యాధునిక పరిజ్ఞానంతో వాషింగ్ మెషీన్లు

మాట్లాడుతున్న కృష్ణాజీ. పక్కనే సోనోవిజన్ ఎండీ భాస్కరమూర్తి

సీతారాంపురం, న్యూస్‌టుడే : నగరంలోని విజయ టాకీస్ కూడలిలోని సోనోవిజన్‌లో మంగళవారం ఎల్‌జీ ఎలక్ట్రానిక్ ఇండియా ఏఐ డీడీ 2.0 టెక్నాలజీతో కూడిన పది కొత్త వాషింగ్ మెషీన్ మోడళ్లను మేనేజింగ్ డైరెక్టర్ పొట్లూరి భాస్కరమూర్తి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఇవి దుస్తుల బరువు, రకం, మట్టి స్థాయి గుర్తించి వాష్ సైకిల్‌ను ఆటోమేటిక్‌గా నిర్ణయిస్తుందని చెప్పారు. స్టీమ్+ టెక్నాలజీ మడతలను తగ్గిస్తుందన్నారు. అలెర్జీలను తొలగిస్తుందన్నారు. థిన్‌క్యూటీఎం స్మార్ట్ కనెక్టివిటీ ద్వారా వినియోగదారులు తమ ఫోన్ నుంచి మెషిన్‌ను నియంత్రించవచ్చని తెలిపారు. 39 నిమిషాల్లో నాణ్యమైన శుభ్రతను అందిస్తాయన్నారు. సోనోవిజన్ రీజనల్ బిజినెస్ హెడ్ (ఆంధ్రప్రదేశ్) కె.వి.కృష్ణాజీ కూడా మాట్లాడారు. విజయవాడ బ్రాంచి మేనేజర్ పి.కిషోర్‌బాబు, రీజనల్ మార్కెటింగ్ మేనేజర్ పి.మనోజ్‌కుమార్, ఎల్‌జీ బృంద సభ్యులు పాల్గొన్నారు.

రాయితీ సొమ్ము ఖాతాల్లో జమ చేయాలి

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : 2024లో గన్నవరం విమానాశ్రయం నుంచి హజ్ యాత్రకు వెళ్లిన 720 మందికి ప్రభుత్వం ప్రకటించిన రాయితీని ఖాతాల్లో జమ చేయాలని హజీలు, నాయకులు లబ్బీపేటలోని హజ్ కార్యాలయం సమీపంలోని మసీదు వద్ద మంగళవారం ఆందోళన నిర్వహించారు. అనంతరం కొంత మంది కార్యాలయంలోకి వెళ్లి అధికారులను కలిసి సమస్య తెలియజేశారు. 2024 హజ్ యాత్రికుల కన్వీనర్ ఎస్ఎం అలీ నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అలీం, ముస్లిం సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముక్తార్ అలీ తదితరులు పాల్గొన్నారు.

పురుషుల టీటీ పోటీలకు ఎన్టీఆర్ వర్సిటీ జట్టు

విజయవాడ క్రీడలు: చెన్నైలోని అమెత్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు జరిగే సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల టేబుల్ టెన్నిస్ పోటీల్లో పాల్గొనే డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం జట్టును వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఇ.త్రిమూర్తి మంగళవారం వెల్లడించారు. జట్టు సభ్యులను ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధిక రెడ్డి అభినందించారు. జట్టులో ఆర్వీఎం రామ్ సంజయ్ రావు, యూఎస్ ఆరుష్ శ్రీవత్స, ఐఎస్ఎస్ జయసూర్య, జీసీవీ సాయి రిత్విక్, పీవీఎస్ఎస్ జశ్వంత్ స్థానం దక్కించుకున్నారు.

కృష్ణవేణి పాఠశాల రహదారిని మళ్లీ నిర్మిస్తాం



కార్పొరేషన్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

పటమట, న్యూస్‌టుడే: కృష్ణవేణి పాఠశాల రోడ్డులో నూతనంగా డ్రైనేజీ పైపులు అమర్చడంతో పాటు రహదారి మళ్లీ నిర్మిస్తామని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. ఆ రహదారిలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులపై కార్పొరేషన్ అధికారులతో మంగళవారం ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పాఠశాల రోడ్డు నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుందని, భారీ వాహనాలు తిరిగినా పైపులు ధ్వంసం కాకుండా రహదారి నిర్మాణం చేయనున్నట్లు వివరించారు. ఈఈ సామ్రాజ్యం, ఏఈ జస్వంత్, నాయకులు చెన్నుపాటి గాంధీ, చెన్నుపాటి క్రాంతిశ్రీ, కర్ణ రమేష్, యలమంచిలి దేవేంద్ర, గల్లా రవి, గరికపాటి బద్రి తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు అయిన లేటు రావి ప్రకాశరావుగారి కుమారుడైన రావి కృపాసాగర్ గారి సంజాయిషీ పొంది, ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నా తల్లిగారైన లేటు శ్రీరావి ప్రకాశరావు గారి భార్య అయిన శ్రీమతి మేడికొండూరి జెన్నీ కమలాబాయి గారు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది. 29-01-2007న దస్తావేజు నెంబరు 870/2007గా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నుండి క్రయమును పొంది యున్నారు. దరిమిలా సదరు దస్తావేజులో నా తండ్రి గారి పేరు పొరపాటుగా నమోదు కాబడిన కారణము చేత, సదరు దస్తావేజు నెంబరు 870/2007నకు ది. 28-12-2007న దస్తావేజు నెంబరు 2583/2008గా సవరణ దస్తావేజును రిజిస్టరు చేయించుకొనుట జరిగినది. దరిమిలా, మా తల్లిగారు శ్రీమతి మేడికొండూరి జెన్నీ కమలాబాయి గారు ది. 11-01-2017న స్వర్గస్తులైనారు. దరిమిలా షెడ్యూలు దాఖలా ఆస్తికి నేనున్ను, నా సోదరుడైన రావి ప్రభాకర్ గారున్ను, నా సోదరీమణులైన 1) కునమల్ల లలిత మరియు 2) నేతల అరుణలు మాత్రమే వారసులమై యున్నాము. ఇట్టి స్థితిలో మేము షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని విక్రయించు ప్రయత్నము చేయగా, 1) కూరపాటి యోహాను మరియు 2) చొప్పల సుధాకర్ గారలు షెడ్యూలు ఆస్తిని రెండు భాగములుగా క్రయమును పొందుటకు నిర్ణయించుకొని, మాకు తెలిపినందున మేము వారలకు అమ్ముటకు నిర్ణయించుకొని వారల పేరుతో విడివిడిగా విక్రయ అగ్రిమెంట్లు వ్రాయటం జరిగినది. ఇట్టి స్థితిలో సదరు సవరణ దస్తావేజు నెంబరు 2583/2008 తేది ది. 28-12-2007ను ది. 18-12-2025న జిరాక్సు నిమిత్తం మున్సిపల్ స్టేడియం వద్దకు తీసుకొని వెళ్లగా దారిలో పోయినది. సదరు దస్తావేజు పోయిన విషయమై మాచవరం పోలీసు వారికి అర్జీ దాఖలు చేసుకొనియున్నారు. కనుక ఈ విషయమై ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు కానీ, ఆక్షేపణలు కానీ, క్లెయిములు కానీ, చెల్లదగు బాకీలు కానీ వున్న యెడల ఈ దిగువ ఉదహరించిన అడ్రస్సుకు 7 రోజులలోగా లిఖిత పూర్వకముగా తెలియపరచవలయును. గడువు తరువాత వచ్చు ఆక్షేపణలు నా క్లయింటును ఏవిధముగాను బైండు చేయవని ఇందుమూలముగా యావన్మందికీ తెలియచేయడమైనది.

షెడ్యూలు: కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి పరిధిలోని, గుణదల సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా విజయవాడ మున్సిపల్ ఏరియాలో చేరిన, గుణదల గ్రామం తాలూకు ఆస్తికి ఆర్.ఎస్. నెంబర్లు 200, 202/1, 201, 197, 145/2, 145/1ఎ, 150/3, 164/2, 146/2, 150/2ఎ, 150/2బి, 150/4ఎ, ఎ బ్లాక్, ప్లాట్ నెంబరు 106 దాఖలా చ.గ. 300లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** ఇతరుల ఆస్తి, **పడమర:** ప్లాట్ నెంబరు 91 దాఖలా ఆస్తి, **ఉత్తరం:** ప్లాట్ నెంబరు 105 దాఖలా ఆస్తి.

విజయవాడ, ది. 23-12-2025 — ఇట్లు: **ఉప్పులూరి ప్రకాశం**, అడ్వకేటు, 27-20-45, మ్యూజియంరోడ్డు, విజయవాడ-2

కొలువులకు ఎంపిక

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : నలంద డిగ్రీ కళాశాలలో చెన్నైకి చెందిన ఇంటిగ్రేటెడ్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ మంగళవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. 80 మంది విద్యార్థులు హాజరయ్యారు. 21 మంది కొలువులకు ఎంపికయ్యారని ఆ సంస్థ మేనేజర్ బాలాజీ, హెచ్ఆర్ విజయలక్ష్మి తెలిపారు. ప్రిన్సిపల్ ఎం.అనూరాధ పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

కేక్ కోస్తున్న సంఘ ప్రతినిధులు

మాచవరం పోలీస్‌స్టేషన్‌లో..

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : బాబు జగ్జీవన్‌రామ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెహ్రూనగర్‌లోని జగ్జీవన్‌రామ్ కల్యాణ మండపంలో మంగళవారం రాత్రి సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కేక్ కోశారు. ప్రార్థనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు గీతాలు ఆలపించారు.

పటమట, న్యూస్‌టుడే : మాచవరం పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. సీఐ ప్రకాష్ కేక్ కోసి సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీనివాస్, శంకరరావు, సంధ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఆకట్టుకున్న ప్రదర్శన

బెంజిసర్కిల్ (విజయవాడ సిటీ): జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని పిన్నమనేని పాలీక్లినిక్‌రోడ్డులోని నలంద విద్యానికేతన్‌లో గణిత నమూనాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. నగరంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు గణిత ప్రాజెక్టులను ప్రదర్శించారు. విజేతలకు ప్రిన్సిపల్ మాదల పద్మజ బహుమతులు అందజేశారు.

దస్తావేజు పోయినది

Mohammed Fazal Yacoobi S/o. (Late) Mohammed Fayyaz Yacoobi, Vidyadharapuram, Vijayawada. నా తాలూకు విజయవాడ, విద్యాధరపురం, నాలుగు స్తంభాల సెంటర్‌లోని NTS No:22, డోర్ నెం: 1-3-47 దాఖలా 140.48 చ॥గ॥ స్థిరాస్తి నివేశన స్థలమును Mohammed Fatimunnisa Begum వగైరాల నుండి దఖలు పొంది, సదరు దఖలు దస్తావేజు నెం: 73954/2024, ది: 28/11/2024ను కవర్లో పెట్టి బండికి తగిలించుకొని సిద్ధార్థ కళాశాల సమీపంలో గల జిరాక్స్ షాపునకు వెళ్ళి చూడగా దారి మధ్యలో పోయినది. ఎంత వెతికినా దొరకలేదు. కావున పై తెలిపిన దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈ దిగువ తెల్పిన ఫోన్ నెంబరుకు తెలుపగలరు.
ఇట్లు: **Mohammed Fazal Yacoobi**
Cell No: 91008 21773

అన్నదాత సేవలు నిరుపమానం

న్యూస్‌టుడే బృందం: జాతీయ రైతు దినోత్సవాన్ని మంగళవారం వివిధ చోట్ల నిర్వహించారు. దేశాభివృద్ధి, ఆహార భద్రతలో రైతుల పాత్ర గురించి వక్తలు వివరించారు. అన్నదాతలు దేశానికి అందిస్తున్న సేవలు నిరుపమానమని తెలియజేశారు. రైతన్నలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. విద్యార్థులు రైతుల వేషధారణలో అలరించారు. వ్యవసాయ ఉత్పత్తులు ప్రదర్శించారు.

ఆంధ్రా లయోల కళాశాలలో రైతుల వేషధారణలో విద్యార్థులు

పీబీ సిద్ధార్థ కళాశాలలో ఆదర్శ రైతుకు సత్కారం

మధుసూదనరావుకు సత్కారం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవోల సంఘం విజయవాడ శాఖ ఎన్నికల్లో కార్యనిర్వాహక కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సీహెచ్ మధుసూదనరావుని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.విజయసారథి నేతృత్వంలో అధ్యాపకులు సత్కరించారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో విభాగాధిపతులు కట్లయ్య, బాబూరావు, శివప్రసాద్, వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీనారాయణ, కుమార్ బాబు, రాజు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

అంతిమయాత్ర

శ్రీమతి పొట్లూరి కోటేశ్వరి (చిన్ని)గారు

ది. 23-12-2025 మంగళవారం స్వర్గస్తురాలైనారు,
ది. 24-12-2025 బుధవారం మ॥ 2.00 గం॥లకు
శివరామటవర్స్, ప్రజాశక్తి నగర్,
శిఖామణి సెంటర్ దగర,
విజయవాడ లోని మా స్వగృహము నుండి
అంతిమయాత్ర బయలుదేరును
కావున తెలియపరచడమైనది.
భర్త : పొట్లూరి చంద్రశేఖరరావు (చంద్రం)
మరియు కుటుంబసభ్యులు
Cell: 9490114141, 9848784738

(c) eenadu

ఈనామ్ భూములకు శాశ్వత పరిష్కారం చూపండి

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈనామ్ భూముల సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం వెలగపూడి సచివాలయంలో రెవెన్యూ చీఫ్ సెక్రెటరీ సాయిప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందించారు. వారికి సంబంధించిన రికార్డుల సమస్యలు, పట్టాల జారీ ఆలస్యం కారణంగా రైతులు తీవ్ర ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన వివరించారు. రైతులకు న్యాయం జరిగేలా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి ఈనామ్ భూములకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

వైభవంగా పంచామృతాభిషేకం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: పల్లగిరిపై కొలువైన అలివేలు మంగ, పద్మావతి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామికి మంగళవారం ధనుర్మాసం, జన్మ నక్షత్రం, శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని స్వామికి పంచామృతాభిషేకం నిర్వహించారు. స్వామి మూలమూర్తులను పుష్పాలు, నూతన వస్త్రాలతో అలంకరించారు.

పల్లగిరిపై పుష్పాలంకరణలో మూలమూర్తి

విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలి

మాట్లాడుతున్న ప్యానల్ న్యాయవాది ఆజాద్

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలని మండల న్యాయ సేవాధికార సంస్థ ప్యానల్ న్యాయవాది షేక్ ఆజాద్ సూచించారు. మంగళవారం నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో స్థానిక జిల్లా అదనపు జడ్జి పి. శ్రీనివాసరావు ఆదేశాలతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆయన పోక్సో చట్టం గురించి వివరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు సూచించారు. పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఆరుద్ర కొండ, ఉపాధ్యాయుడు చదల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నిధులున్నా.. ఖర్చు పెట్టలేరే?

ఎన్నెస్పీ కాలువల మరమ్మతుల్లో జాప్యం

ఉపాధి పనులే ఆటంకం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

వైకాపా ఐదేళ్ల పరిపాలనలో నిర్వహణకు పైసా విడుదల రాక ఎన్నెస్పీ కాలువలు రూపు కోల్పోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక మరమ్మతులకు నిధులు మంజూరైనా పనులు చేయటంలో దృష్టి ఏర్పడింది. వేసవిలో ఉపాధి హామీ పథకం కింద కాలువల్లో పలుచోట్ల పూడిక తీయించారు. ఇప్పుడు ఎన్నెస్పీ నిధులతో కాలువల మరమ్మతులు చేయించడానికి వీలుపడక నీటి సంఘాల అధ్యక్షులు కాలం గడుపుతున్నారు.

☛ నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో (జోన్-2) బండిపాలెం హెడ్ రెగ్యులేటర్ నుంచి ఏటూరు, కంచల మేజరు కాలువల ద్వారా నందిగామ, చందర్లపాడు మండలాల్లోని 49,743 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తారు. వైకాపా ప్రభుత్వంలో కాలువల మరమ్మతులకు నిధులు ఇవ్వక మేజరు, మైనర్ కాలువలు కంపచెట్లతో మూసుకుపోయాయి. మూడు మాసాల క్రితం ఈ కాలువల్లో పూడికతీత, కంపచెట్ల తొలగింపునకు రూ.1.11 కోట్లు మంజూరయ్యాయి. వీటిని 35 పనులుగా విభజించారు. ఈ పనులను ఈ కాలువల పరిధిలోని ఆరు నీటి సంఘాల అధ్యక్షులకు అప్పగించారు. ఉపాధి హామీ పథకంలో (వీబీ-జీ రాంజీ) కూలీలతో వీరు కాలువల్లో పూడిక తీయించారు. ఎన్నెస్పీ నిధులతో ఉపాధి హామీ పనులు చేసిన ప్రదేశాల్లో పూడిక తీయించడానికి వీలు పడటం లేదు. ఈనెలాఖరు తర్వాత వీలుంది. దీంతో నీటి సంఘాల అధ్యక్షులు పనులు చేయించలేని పరిస్థితి. ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేయని నందిగామ, చందర్లపాడు మండలం చింతలపాడు వద్ద కాలువల్లో పూడిక తీయించారు. మొత్తం పనులు వచ్చే మార్చి ఆఖరుకు పూర్తి చేయాలి. నీటి సంఘాల అధ్యక్షులు, ఎన్నెస్పీ అధికారులు పనులపై దృష్టి పెడితే గడువులోగా పనులు పూర్తయి కాలువలు బాగుపడతాయి. ప్రస్తుతం కాలువలపై కంపచెట్లు పెరిగాయి. కంచల మేజరు కాలువలపై నాలుగు డ్రాపులు పగిలాయి. వీటికి మరమ్మతులు చేయించాలని రైతులు కోరుతున్నారు.

కంపచెట్లతో కేతవీరునిపాడు మైనర్ కాలువ

కాలువ పేరు	పొడవు (కి.మీ)	విడుదల చేయాల్సిన నీరు (క్యూసెక్కుల్లో)	ఆయకట్టు (ఎకరాల్లో)
కంచల మేజరు	22.293	110	11,142
ఏటూరు మేజరు	23.737	432	38,601

నీరు విడుదల చేసినా సమస్యే

ప్రస్తుతం ఎన్నెస్పీ కాలువలకు సాగర్ నీటిని విడుదల చేశారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది కంచల మేజరు ఆయకట్టు చివరి వరకు సాగునీరు వచ్చాయి. కాలువల ఆయకట్టులో రబీ పంటగా మొక్కజొన్న సాగు చేస్తున్నారు. మిర్చి పంట సాగవుతోంది. పంటలకు నీటి తడులివ్వాలంటే కాలువలు సక్రమంగా ఉండాలి. కూటమి ప్రభుత్వం ఇటీవల వేదాద్రి- కంచల ఎత్తిపోతల మరమ్మతులకు రూ.15 కోట్లు మంజూరు చేసింది. ఈ ఎత్తిపోతల నీరు కూడా ఈ కాలువల ద్వారానే ఆయకట్టుకు ఇవ్వాలి. ఎత్తిపోతల మరమ్మతులు పూర్తిచేసే నాటికి కాలువలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయించాలని రైతులు కోరుతున్నారు.

గడువులోగా మరమ్మతులు చేయిస్తా

వచ్చే మార్చి ఆఖరు నాటికి కాలువల మరమ్మతులు పూర్తి చేయాలి. నీటి సంఘాల అధ్యక్షులు ఈ పనులు చేయించాలి. ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్నాం. కాలువలపై కంపచెట్ల తొలగింపు, పూడికతీత పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకుంటా. డ్రాపుల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపుతా. **- శశికుమారి, ఎన్నెస్పీ డీఈఈ**

మాట్లాడుతున్న గోపాలకృష్ణ సాయి

చిరస్మరణీయుడు బలిజేపల్లి లక్ష్మీకాంతం

నందిగామ, న్యూస్‌టుడే : సత్య హరిశ్చంద్ర నాటక రచయిత బలిజేపల్లి లక్ష్మీకాంతం 144వ జయంతిని నందిగామలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బళ్లారి రాఘవ కళాసమితి కార్యాలయంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కళాసమితి అధ్యక్షుడు బొబ్బిళ్లపాటి గోపాలకృష్ణ సాయి మాట్లాడుతూ.. సత్యం, ధర్మం అనగానే సత్య హరిశ్చంద్ర నాటకం గుర్తొస్తుందని అన్నారు. ఈ నాటకాన్ని రచించిన లక్ష్మీకాంతం ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్మరణీయులని తెలిపారు. కవి ఏనుగు దాటి నరసింహరాజు, ప్రతినిధులు పాపారావు, దుర్గారావు, రాపోలు వెంకటేశ్వరరావు, నాగుల్ మీరా పాల్గొన్నారు.

యువ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా శివకృష్ణారెడ్డి

చందర్లపాడు, న్యూస్‌టుడే: భాజపా యువ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా గొటిక శివకృష్ణారెడ్డిని నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ నియామక పత్రాన్ని మంగళవారం అందజేశారు. కాంద్రపాడుకు చెందిన ఆయన విజయవాడ పార్లమెంటు ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జిగా పని చేశారు. జిల్లా కార్యదర్శి పోసాని నరసింహారావు, నాయకులు రావూరి రమేశ్, పోసాని గురునాథం తదితరులు అభినందనలు తెలిపారు.

శ్రీరామ్ నుంచి నియామక పత్రాన్ని అందుకుంటున్న శివకృష్ణారెడ్డి

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

ధనుర్మాసం పురస్కరించుకొని మండలంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గొట్టుముక్కల వసంత వేణుగోపాల స్వామి ఆలయంలో స్వామికి అలంకరణ చేశారు. తెల్లవారుజామున నిర్వహించిన పూజలో భక్తులు పాల్గొన్నారు. **-న్యూస్‌టుడే, గొట్టుముక్కల (కంచికచర్ల)**

అలంకరణలో స్వామి

మోసపోకండి.. అప్రమత్తంగా ఉండండి

జుజ్జూరు (వీరులపాడు): సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రూరల్ డీసీపీ లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని జుజ్జూరులో జల్లి ఏసోబు సామాజిక భవనంలో గ్రామీణులకు సైబర్ నేరాలు, చట్టాలపై మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దని, అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. డిజిటల్ అరెస్టులు, పీకే ఫైల్స్, లాటరీ గెలుపొందారనే మోసపూరిత మాటలు చెప్పి ప్రజల నుంచి డబ్బులు కొల్లగొడతారన్నారు. ఎవరైనా మోసం చేయడానికి ప్రయత్నిస్తే పోలీసులను ఆశ్రయించాలని ప్రజలకు సూచించారు. నందిగామ ఏసీపీ బాల గంగాధర్ తిలక్, రూరల్ సీఐ డి. చవాన్, ఎస్సై అభిమన్యు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న డీసీపీ లక్ష్మీనారాయణ

చీకటి పడితే చిందులే

జాతీయ రహదారుల అధికారుల నిర్లక్ష్యం కారణంగా హైవే బస్టాపులు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. ప్రయాణికుల సౌకర్యార్థం జాతీయ రహదారి- 65 పై పలుచోట్ల బస్టాపులు నిర్మించారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో వీటిల్లో సౌకర్యాలు అంతంతమాత్రంగా ఉన్నాయి. నిర్జన ప్రదేశాల్లో ఉండడం, విద్యుత్తు సౌకర్యం లేక చీకటిగా ఉన్న బస్టాపులను మందుబాబులు అడ్డాగా మార్చుకుంటున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోక వీరి ఆగడాలకు అడ్డులేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హైవే బస్టాపులను ఉపయోగపడేలా తీసుకు రావాలని ప్రయాణికులు కోరుతున్నారు. **- కంచికచర్ల, న్యూస్‌టుడే**

పత్తి కొనేవారేరీ?

పత్తి రైతులు నష్టాల నుంచి ఇంకా కోలుకోలేదు. ఈ పంటను ఎక్కువగా సాగు చేసిన అడవిరావులపాడులోని రైతులు ఇళ్లల్లో పత్తిని నిల్వచేసి అమ్ముకోలేక అవస్థలు పడుతున్నారు. ఖరీఫ్‌లో సాగు చేసిన ఈ పంట వర్షాలతో దెబ్బతింది. సీసీఐ మద్దతు ధర క్వింటా రూ.8110 ఉంది. పత్తి నాణ్యత లేదని దళారులు క్వింటా రూ.4500- రూ.6000కు కొంటున్నారు. ఈ ధరకు విక్రయించినా కూలీల ఖర్చులకు సరిపోదని రైతులు ఆకుల శ్రీనివాసరావు తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లోనే కొంటామని సీసీఐ బయ్యర్లు హడావుడి చేసినప్పటికీ కొనలేదు. ఇళ్లల్లో ఉన్న పత్తి అయినా కొనాలని అన్నదాతలు కోరుతున్నారు. **- నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే**

అడవి రావులపాడులో ఓ ఇంట్లో నిల్వ ఉంచిన పత్తి

వేళాంగిణి మాత చర్చి మిలమిల

నందిగామ, న్యూస్‌టుడే : క్రిస్మస్ వేడుకలకు నందిగామలోని వేళాంగిణి మాత ఆర్సీఎం చర్చిని విద్యుత్తు దీపాలతో అలకరించారు. ఫాదర్ పులుగు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి వలపర్ల సత్యంబాబా ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నుంచి క్రిస్మస్ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. చర్చి వద్ద సందడి నెలకుంది.

పేరు మార్చేందుకు రుసుం లేదు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: ఇంటి పన్నుల జాబితాలో పేరు మార్చడానికి ఇకపై ఫీజులు వసూలు చేయమని పంచాయతీ ఈవో శ్యాం వెల్లడించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మాజీ సర్పంచి జిల్లేపల్లి సుధీర్‌బాబు పేరు మార్పులు చేయడానికి ఎక్కువ ఫీజులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన ఈవో అర్జీపై తీసుకున్న చర్యల గురించి మాజీ సర్పంచికి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.

సర్కారు బడి.. కార్పొరేట్ ఒరవడి

పాఠశాల ఆవరణలో మొక్కలు, ఆట పరికరాలు

న్యూస్‌టుడే, రాఘవాపురం (నందిగామ గ్రామీణం)

రాఘవాపురం ఎంపీపీ పాఠశాల ఆవరణలో పచ్చని చెట్లు

తెరపై చూస్తూ పాఠాలు నేర్చుకుంటున్న విద్యార్థులు

గిరిజన కాలనీలోని సర్కారు బడి కార్పొరేట్ పాఠశాలను తలపిస్తోంది. ఐఎఫ్‌పీ తెరపై పాఠాలు, ఆవరణలో పచ్చని మొక్కలతో ఆహ్లాదకరమైన వాతావరణం ఆకట్టుకుంటోంది. శుద్ధజలంతో విద్యార్థుల దాహార్తి తీరుస్తున్నారు. ఇదీ రాఘవాపురం తండాలోని ఎంపీపీ పాఠశాల తీరు. ఇక్కడ ఒక్కటి నుంచి అయిదు తరగతుల వరకు 48 మంది విద్యార్థులు చదువుతున్నారు.

✦ తరగతి గదుల్లో ఐఎఫ్‌పీ తెరలపై చిన్నారులకు పద్యాలు, ఇతర పాఠ్యాంశాలు నేర్పిస్తున్నారు. ప్రధానోపాధ్యాయుడు పి. భూపతిరావు ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో అరటి మొక్కలు పెంచారు. కిచెన్ గార్డెన్‌లో బచ్చలి, తోటకూర, గోంగూర వంటి ఆకుకూరలు పెంచుతున్నారు. విద్యార్థులకు శుద్ధజలం అందుబాటులో ఉంచారు. టాటా ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆట పరికరాలను అందుబాటులో ఉంచారు. పాఠశాల చుట్టూ ప్రహరీ ఉంది. పేద విద్యార్థులు చదివే ఈ పాఠశాల కార్పొరేట్ విద్యాలయాన్ని మరిపిస్తోంది. ఉపాధ్యాయులు మురిపెంగా బోధిస్తుండగా విద్యార్థులు వినయంగా విద్యాబుద్ధులు నేర్చుకుంటున్నారు.

నగదు లేక ఖాతాదారుల వెతలు

కంచికచర్ల, న్యూస్‌టుడే : కంచికచర్ల, వీరులపాడు మండలాల్లోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వినియోగదారులు వారం నుంచి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ బ్యాంకుకు కంచికచర్ల పట్టణం, వీరులపాడు మండలంలోని అల్లూరులో శాఖలు ఉన్నాయి. అల్లూరు శాఖలో ఆ ప్రాంతానికి చెందిన రైతులు ఖాతాదారులుగా ఉండగా, కంచికచర్ల శాఖలో రైతులతో పాటు స్థానిక వ్యాపారులు ఖాతాదారులుగా ఉన్నారు. వివిధ పనుల నిమిత్తం నగదును ఉపసంహరించుకుంటున్న ఖాతాదారులకు పూర్తి నగదు బ్యాంకులో ఉండటం లేదు. దీంతో నగదు తక్షణ అవసరమున్న ఖాతాదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించి నగదు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు కోరుతున్నారు.

నవాబుపేట విశ్వవాణి విద్యాలయంలో..

రాఘవాపురంలో క్రీస్తు జననం నాటిక ప్రదర్శన

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే : జిల్లాలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెనుగంచిప్రోలు మండలంలోని నవాబుపేట విశ్వవాణి విద్యాలయంలో విద్యార్థులు క్రీస్తు జననం గురించి నాటకాలు, నృత్యాలతో అలరించారు. పాఠశాల ఛైర్మన్ గింజుపల్లి రవికుమార్ వారిని అభినందించారు.

పెనుగంచిప్రోలు : మండలంలోని ముళ్లపాడులో మండల పరిషత్ మెయిన్, హెచ్‌డబ్ల్యూ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో ఎంఈఓ రవీంద్ర కేకు కోసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

నందిగామ గ్రామీణం : మండలంలోని సోమవరం సీఎస్ఐ పరిశుద్ధ పౌలు దేవాలయంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. మాగల్లు సీఎస్ఐ చర్చి పాస్టర్ ఉలవలపూడి ఏసుపాదం, సౌజన్య దంపతులను స్థానిక పాస్టర్ కరుణేసు, భానుప్రియ దంపతులు సన్మానించారు. నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఆరుద్ర కొండ కేకు కోశారు. చందాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో పశువుల పాకలో బాల ఏసు ప్రతిమ ఏర్పాటు చేసి విద్యార్థులు ప్రార్థనలు చేశారు. మండలంలోని రాఘవాపురం కొండ సమీపంలో న్యూ వేవ్ ఆక్స్‌ఫర్డ్ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఏసుక్రీస్తు జననం నాటిక ప్రదర్శించారు.

ముళ్లపాడు : కేకు కోస్తున్న ఎంఈఓ రవీంద్ర

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందనకు వందనం.. ★ కొండూరులో వీధి దీపాలు వెలగట్లేదని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి రవి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సిబ్బందిని పంపి ఎల్ఈడీ దీపాలకు మరమ్మతులు చేయించారు. ★ కమ్మవారిపాలెం పంచాయతీలో విద్యుత్తు మోటారు పని చేయక నీటి సరఫరా నిలిచింది. స్థానికులు పంచాయతీ కార్యదర్శి ఆకుల హనుమంతరావు దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన సిబ్బందిని పంపి మోటారుకు మరమ్మతులు చేయించారు. ★ రుద్రవరంలోని ఓసీ కాలనీలో మురుగు కాలువల్లో మురుగు ముందుకు సాగక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు పంచాయతీ కార్యదర్శి సతీశ్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సిబ్బందిని పంపి కాలువల్లో పూడిక తీయించారు.– న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం

ఏరియా ఆసుపత్రికి అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రం

నందిగామ, న్యూస్‌టుడే : స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు మంగళవారం అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాన్ని ప్రభుత్వం సరఫరా చేసింది. రోగులకు అన్ని రకాల స్కానింగ్ పరీక్షలు చేసేందుకు ప్రభుత్వం రూ.35 లక్షలు విలువ చేసే యంత్రాన్ని అందించింది. దీనిలో థైరాయిడ్ వ్యాధిగ్రస్తులు, గర్భిణులకు స్కానింగ్ చేయడంతో పాటు శరీర కణుతులను గుర్తించవచ్చు. ఇప్పటి వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో పరికరం అందుబాటులో లేక రోగులు ప్రైవేట్ ల్యాబ్‌లో పరీక్షలు చేయించుకునే వారు. ఈనెల 27న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య యంత్రం ప్రారంభిస్తారని అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు తెలిపారు.

పరీక్షలు చేస్తున్న వైద్యురాలు.. పక్కన ఛైర్మన్ నాగేశ్వరరావు

మహిళా సాధికారతపై అవగాహన

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఆపదలో ఉన్న మహిళలకు ఆపన్న హస్తం అందించి, సమాజంలో ఎదిగేలా చేసేందుకు.. మహిళా సాధికారిత లక్ష్యంగా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తున్నట్టు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకునేందుకు గ్రామ స్థాయి నుంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. నగరంలోని కలెక్టరేట్‌లో మిషన్ శక్తి జిల్లా స్థాయి కమిటీ సమావేశంతో పాటు, వరకట్న నిషేధ చట్టం-1961 అమలుపై సమీక్షించారు. బేటీ బచావో బేటీ పఢావో, వన్ స్టాప్ సెంటర్, నారీ అదాలత్, ఉమెన్ హెల్ప్‌లైన్ (181), ప్రధానమంత్రి మాతృ వందన యోజన, శక్తి సదన్, శక్తి నివాస్ తదితరాల అమలుపై చర్చించారు. మరింత సమర్థంగా అమలుకు పలు సూచనలు చేశారు. భర్తను కోల్పోయిన వారు, బంధువులతో నిరాదరణకు గురవడం, లైంగిక వేధింపులకు గురైనవారికి ఆపన్న హస్తం అందించి, సమాజంలో ఉన్నతంగా ఎదిగేందుకు సదరు కార్యక్రమాలను పటిష్ఠంగా అమలు చేయాలన్నారు. ఐసీడీఎస్ పీడీ రుక్సానా సుల్తానా బేగం, డీఎంహెచ్‌వో ఎం.సుహాసిని, వాసవ్య మహిళా మండలి ప్రతినిధి జి.రేష్మి, డీఆర్డీఏ పీడీ ఎ.ఎన్.వి.నాంచారరావు, సత్యనారాయణరెడ్డి (గ్రామ వికాస్) తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ, పక్కనే ఐసీడీఎస్ పీడీ రుక్సానా, డీఎంహెచ్‌వో సుహాసిని, రేష్మి

జనవరి 8న విజయవాడలో బీసీ ఉద్యోగుల మహాసభ

హైదరాబాద్ (నల్లకుంట): బీసీ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు జనవరి 8న చలో విజయవాడ పేరుతో బీసీ ఉద్యోగుల మహాసభ నిర్వహిస్తున్నట్లు రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య తెలిపారు. మంగళవారం హైదరాబాద్ విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో జరిగిన బీసీ విద్యుత్తు ఉద్యోగుల సమావేశంలో మహాసభ గోడపత్రికలు ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, బదిలీల్లో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రిజర్వేషన్లపై ఉన్న క్రిమీలేయరు నిబంధన ఎత్తేయాలన్నారు. ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాలను యాజమాన్యాలు మానుకోవాలని పేర్కొన్నారు. విద్యుత్తు కంపెనీల్లో 50 శాతం డైరెక్టర్, ఛైర్మన్ పోస్టులు బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కృషి విజ్ఞాన కేంద్రంలో రైతు దినోత్సవం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే : గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం జాతీయ రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు ఎం.రవికిషోర్, బి.వెంకటేశ్వర్లు, ఎం.రామకోటేశ్వరరావు పాల్గొని.. రైతుల అభ్యున్నతికి కృషి విజ్ఞాన కేంద్రం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను, వ్యవసాయ కూలీల జీవనోపాధికి కేంద్రం ప్రవేశ పెడుతున్న జీ రామ్‌జీ కార్యక్రమం ఆవశ్యకతను రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త చరణ్‌సింగ్ వ్యవసాయంలో చేసిన కృషి, వివిధ సంస్కరణల గురించి రైతులకు వివరించారు.

సూచనలు చేస్తున్న సమన్వయకర్త రవికిషోర్

ఎంఈఓకు ఉపాధ్యాయుల వినతి

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని ఉపాధ్యాయుల జీతాల బిల్లుల డేటా ఎంట్రీ పనులు ఆపరేటర్‌తో చేయించాలని.. ఉపాధ్యాయులు, సంఘ సభ్యులతో కాదని సూచిస్తూ ఎస్టీయూ నాయకులు ఎంఈఓ చిట్టిబాబుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో టీవీఎల్ నరసింహారావు, రాజేంద్ర, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన డీసీపీ

వీరులపాడు, న్యూస్‌టుడే : రూరల్ డీసీపీ బి.లక్ష్మినారాయణ వార్షిక తనిఖీల్లో భాగంగా వీరులపాడు మండల పోలీస్ స్టేషన్‌ను మంగళవారం సందర్శించారు. స్టేషన్ భవనాలు, పరిసరాల పరిశీలన, దస్త్రాల నిర్వహణ, సిబ్బంది పని తీరు పరిశీలించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేర నివారణ, ప్రజలతో సత్సంబంధాలు వంటి విషయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ఎస్సై అభిమన్యు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘ నేత చిన్న బ్రహ్మానందం మృతికి నివాళి

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే : పెనుగంచిప్రోలు గ్రామ వ్యాపారి, ఆర్య వైశ్య సంఘ నాయకుడు వంగవీటి చిన్న బ్రహ్మానందం (69) అనారోగ్యంతో మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న ఆయన మంగళవారం తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఆయన మృతికి జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, ఆర్య వైశ్య సంఘ నేతలు సంతాపం తెలిపారు.

పురుషుల టీటీ పోటీలకు ఎన్టీఆర్ వర్సిటీ జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: చెన్నైలోని అమెట్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు జరిగే సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల టేబుల్ టెన్నిస్ పోటీల్లో పాల్గొనే డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం జట్టును వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఇ.త్రిమూర్తి మంగళవారం వెల్లడించారు. జట్టు సభ్యులను ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధిక రెడ్డి అభినందించారు. జట్టులో ఆర్వీఎం రామ్ సంజయ్ రావు, యూఎస్ ఆరుష్ శ్రీవత్స, ఐఎస్ఎస్ జయ సూర్య, జీసీవీ సాయి రిత్విక్, పీవీఎస్ఎస్ జశ్వంత్ స్థానం దక్కించుకున్నారు.

జట్టు సభ్యులతో వీసీ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ రాధికరెడ్డి, త్రిమూర్తి

నీట్ యూజీ ప్రవేశ పరీక్ష సిలబస్ మార్పు

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి నీట్ యూజీ ప్రవేశ పరీక్ష సిలబస్‌ని వెల్లడించారు. ఇంటర్‌లోని ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ సిలబస్‌లో కొన్ని మార్పులు చేశారు. వచ్చే ఏడాది నీట్ యూజీ రాసే అభ్యర్థులంతా ఆ సిలబస్ మేరకు ప్రవేశపరీక్షకు సన్నద్ధం కావాలని జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) పేర్కొంది. ఆ వివరాలు ఎన్ఎంసీ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలిపింది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

విజయవాడ పశ్చిమ

ప్రతిభ చాటి.. బహుమతులు పట్టి..

విజేతలతో కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ విజయబాబు, వైస్ ప్రిన్సిపల్ రవీంద్రనాథ్

విద్యార్థులతో కొత్తపేట తెల్లాపోలు హెచ్ఎం హనుమంతరావు, మురళీకృష్ణ, పద్మ

చిట్టినగర్, న్యూస్‌టుడే: కొత్తపేట కేబీఎన్ జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. కళాశాల స్థాయిలో కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జిపై క్విజ్ పోటీలు జరిగాయి. ఇందులో ఇంటర్ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బి.సుస్మిత ప్రథమ, జీబీఎస్ఎస్‌కే శేఖర్ ద్వితీయ, ఎస్.జగదీష్ తృతీయ బహుమతులను కైవసం చేసుకున్నారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ టెక్కం విజయబాబు, వైస్ ప్రిన్సిపల్ చేపూరి రవీంద్రనాథ్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: కొత్తపేట తెల్లాపోలు రాజా హైస్కూల్‌లో నిర్వహించిన పోటీల్లో ఎస్.రేష్మా, జి.వెంకట్ క్రైస్ట్(పదో తరగతి), సీహెచ్ దుర్గాప్రసాద్(9వ తరగతి)లు వరుసగా విజేతలుగా నిలిచారు. వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.హనుమంతరావు, స్కూల్ అసిస్టెంట్లు టీవీఎస్ మురళీకృష్ణ, పి.పద్మలు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.

పచ్చదనం పెంపునకు చర్యలు: కమిషనర్

మాట్లాడుతున్న ధ్యానచంద్ర

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: అన్ని ప్రాంతాల్లోనూ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పచ్చదనం పెంచి నగర అందాలను మరింత పెంపొందించాలని కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. ఉద్యాన, ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగాల అధికారులతో మంగళవారం ఆయన టెలికాన్ఫరెన్సు ద్వారా మాట్లాడారు. నగరాన్ని ఆహ్లాదం, పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. డివైడర్లు, పార్కులు, గ్రీన్ ల్యాండ్స్, ఖాళీ స్థలాలు, రహదారి వెంట భాగాల్లో మొక్కలు నాటాలని తెలిపారు. ఫ్లైఓవర్లు, వంతెనల కింద పోయిన మొక్కల స్థానే కొత్తవి నాటాలని అన్నారు. డివైడర్ల వెంట ఖాళీల రేకులను మార్చాలని, అందమైన పూలమొక్కలు, పచ్చని లాన్ అమర్చాలని సూచించారు. నాటిన మొక్కలను ఉద్యాన సిబ్బంది నిత్యం నిర్వహించాలని ఆదేశించారు. ఏటా నగరంలో నాటుతున్న వేలాది మొక్కల్లో చాలా వరకు ఎండిపోతున్నాయని, అందుకు అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ లోపమే కారణమని పేర్కొన్నారు. కాలువ గట్ల సుందరీకరణలో భాగంగా ఇప్పటికే బందరు కాలువ వెంట పచ్చదనం అభివృద్ధి చేయగా, మిగిలిన కాలువ గట్ల వెంట కూడా పచ్చదనం పెంచాలని సూచించారు. కాలువ గట్ల వెంట వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆయా ప్రాంతాల్లోని అల్లూరి సీతారామరాజు పార్కు, ఎల్బీఎస్ నగర్ పార్కు, హనుమాన్‌పేట పార్కు, వెటర్నరీ కాలనీ పార్కు, ఏలూరు రోడ్డు సెంట్రల్ డివైడర్, రమేష్ ఆస్పత్రి రోడ్డు, నెల్సన్ మండేలా పార్కు, గొల్లపూడి వైజంక్షన్, నందమూరి నగర్, కండ్రిక, నున్న, చిట్టినగర్ ప్రాంతాల్లోని డివైడర్ల వెంట పెద్దఎత్తున పచ్చదనం పెంచి కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాడి పరిశ్రమలో మహిళల పాత్ర కీలకం

రైతులను సత్కరిస్తున్న ఛైర్మన్ ఆంజనేయులు, సభ్యులు సాయి వెంకటరమణ తదితరులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: పాడి పరిశ్రమలో మహిళల పాత్ర కీలకమని, వారి నిరంతర కృషి వల్లే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. చిట్టినగర్ సమీపంలోని విజయ డెయిరీ కార్యాలయంలో చౌదరి చరణ్‌సింగ్ జయంతి సందర్భంగా జాతీయ రైతు దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ఛైర్మన్ మాట్లాడుతూ చరణ్‌సింగ్ రైతులను దేశ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా నిలిపిన గొప్ప మహనీయులని కొనియాడారు. పంటలకు న్యాయమైన ధరలు, తక్కువ వడ్డీ రుణాలు, గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చి రైతుల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు కృషి చేశారని అన్నారు. రైతుల స్వాభిమానాన్ని కాపాడుతూ వ్యవసాయాన్ని దేశాభివృద్ధికి పునాదిగా నిలిపారని పేర్కొన్నారు. పాడి రైతులకు కృష్ణా మిల్క్ యూనియన్ అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. పశు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా వినియోగించుకుని తమ ఆదాయాన్ని మరింతగా పెంచుకోవాలని సూచించారు. అనంతరం మహిళా పాడి రైతులు ఎస్.నాగేంద్రమ్మ, కె.కనకదుర్గ, జె.భవానీ, కె.నాగమణిలను సత్కరించారు. విజయ డెయిరీ ఎండీ కొల్లి ఈశ్వరబాబు, పాలకమండలి సభ్యులు వేమూరి సాయివెంకటరమణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేబుల్ తొలగింపు

విజయవాడ నగరపాలక సంస్థ: నగరంలో అడ్డదిడ్డంగా ఏర్పాటు చేసి సమస్యలకు కారణమైన కేబుల్ తీగలను నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా అధికారులు మంగళవారం కత్తిరించారు. బందరు రోడ్డు, టిక్కిల్ రోడ్డు, సూర్యారావుపేట, బీసెంట్ రోడ్డు ప్రాంతాల్లో పెద్దఎత్తున కేబుల్ వైర్లు వేలాడుతున్నాయి. వాటిని తొలగించాలని ప్రణాళికాధికారులు అనేకమార్లు హెచ్చరించినా, కేబుల్ సంస్థలు పట్టించుకోవడం లేదు. పలుమార్లు వారికి నోటీసులు జారీచేశారు. అయినా ఎవరూ స్పందించలేదు. దీంతో ప్రణాళికాధికారులు, సచివాలయ ఉద్యోగులు, ఆక్రమణల నిర్మూలన దళం సభ్యుల వాటిని తొలగించారు.

మురుగునీటి శుద్ధి ప్లాంట్‌కు గ్రహణం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దుర్గగుడిలో రూ.40 లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన మురుగు నీటి శుద్ధి ప్లాంట్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అటెక్కింది. ఎనిమిదేళ్ల క్రితం అప్పటి ఈవో సూర్యకుమారి దీనిని నగరంలో తొలిసారి ప్రయోగాత్మకంగా దుర్గగుడిలో ఏర్పాటు చేశారు. భక్తుల వాడుకనీరు వృథాగా మురుగు కాల్వలకు పోకుండా కనకదుర్గానగర్‌లో శుద్ధి చేసేందుకు ప్లాంట్ ఏర్పాటు చేశారు. శుద్ధి చేసిన నీటిని ఇంద్రకీలాద్రిపై మొక్కలకు వినియోగించే వారు. ఘాట్ రోడ్డు, నక్షత్ర వనం, తాబేళ్ల కొలను ప్రాంతం, కనకదుర్గానగర్, మల్లేశ్వరాలయ ప్రాంతంలో మొక్కలు పెంచేందుకు ఈ నీటిని వినియోగించేవారు. తాగునీటికి మాత్రం కృష్ణా నది నుంచి పాతబస్తీ బ్రాహ్మణ

వీధిలోని జమ్మిదొడ్డి వద్ద సంప్‌కు మున్సిపల్ వాటరు నింపే వారు. వాటిని శుద్ధి చేసిన తరువాత ఇంద్రకీలాద్రిపైన ఉన్న రిజర్వాయర్లకు పంపి భక్తులు తాగు నీటికి వినియోగిస్తున్నారు. గత నాలుగేళ్లుగా మురుగునీటి శుద్ధి ప్లాంట్ మరమ్మతులకు గురైంది. దాని గురించి ఇంజినీరింగ్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు కరవయ్యాయి. తరువాత వచ్చిన ముగ్గురు ఈవోలు ఈ ప్లాంట్ గురించి పట్టించుకోలేదు. ప్రస్తుతం ఉన్న ఈవో శీనానాయక్ ఇంద్రకీలాద్రిపై గ్రీనరీ అభివృద్ధిపై ఆసక్తి చూపుతున్నారు. మురుగు నీటి శుద్ధి ప్లాంట్‌కు మరమ్మతులు చేయిస్తే మొక్కలు పెంపకానికి ఈ నీటిని సద్వినియోగం చేసే అవకాశం ఉంది. ఈ విషయంపై ఈఈ రాంబాబును సంప్రదించగా.. ప్లాంట్‌కు మరమ్మతులు చేయించాల్సిన అవసరాన్ని ఈవో దృష్టికి తీసుకువెళతామన్నారు. ప్రస్తుతం మురుగు నీటి శుద్ధి ప్లాంట్‌ను పోరంకిలో ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉన్నందున కనకదుర్గానగర్‌లోని ప్లాంట్‌కు కూడా మరమ్మతులు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పల్స్ పోలియో పరిశీలన

అవగాహన కల్పిస్తున్న డీఎంహెచ్‌వో సుహాసిని

విజయవాడ పాతాసుపత్రి, న్యూస్‌టుడే: పల్స్ పోలియో కార్యక్రమం మంగళవారం ముగిసింది. నగరంలోని వివిధ ప్రాంతాల్లో మంగళవారం జరిగిన కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా.ఎం.సుహాసిని పరిశీలించారు. ఆశా, ఏఎన్ఎంలతో కలిసి ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులకు చుక్కలు వేశారు. నగరంలోని పాతబస్తీ పాత రాజరాజేశ్వరీపేట, కొత్త రాజరాజేశ్వరీపేట, రాజీవ్‌నగర్, కండ్రిక, కృష్ణలంక, రాణిగారి తోట తదితర ప్రాంతాల్లో ఆమె పర్యటించారు.

పోక్సో చట్టంపై అవగాహన అవసరం

న్యాయవాది అనుపమకు జ్ఞాపిక అందిస్తున్న శరవణకుమార్, రమాదేవి

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఉద్యోగ స్థలంలో, పని ప్రదేశంలో, లైంగిక వేధింపులకు పాల్పడితే పోక్సో చట్టం ద్వారా కఠినంగా శిక్షించవచ్చని హైకోర్టు న్యాయవాది దార్ల అనుపమ అన్నారు. పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాలలో ఐసీసీ ఆధ్వర్యంలో ఈ చట్టంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు వారు, మహిళలు లైంగిక వేధింపుల నుంచి ఈ చట్టం రక్షణ కల్పిస్తుందన్నారు. దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పక అవసరమన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్.శరవణకుమార్, ఐసీసీ కన్వీనర్ రమాదేవి, సైకాలజిస్టు కల్యాణి, మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు

అత్యాధునిక పరిజ్ఞానంతో వాషింగ్ మెషీన్లు

మాట్లాడుతున్న కృష్ణాజీ. పక్కనే సోనోవిజన్ ఎండీ భాస్కరమూర్తి

సీతారాంపురం, న్యూస్‌టుడే : నగరంలోని విజయ టాకీస్ కూడలిలోని సోనోవిజన్‌లో మంగళవారం ఎల్‌జీ ఎలక్ట్రానిక్ ఇండియా ఏఐ డీడీ 2.0 టెక్నాలజీతో కూడిన పది కొత్త వాషింగ్ మెషీన్ మోడళ్లను మేనేజింగ్ డైరెక్టర్ పొట్లూరి భాస్కరమూర్తి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఇవి దుస్తుల బరువు, రకం, మట్టి స్థాయి గుర్తించి వాష్ సైకిల్‌ను ఆటోమేటిక్‌గా నిర్ణయిస్తుందని చెప్పారు. స్టీమ్+ టెక్నాలజీ మడతలను తగ్గిస్తుందన్నారు. అలెర్జీలను తొలగిస్తుందన్నారు. థిన్‌క్యూటీఎం స్మార్ట్ కనెక్టివిటీ ద్వారా వినియోగదారులు తమ ఫోన్ నుంచి మెషిన్‌ను నియంత్రించవచ్చని తెలిపారు. 39 నిమిషాల్లో నాణ్యమైన శుభ్రతను అందిస్తాయన్నారు. సోనోవిజన్ రీజనల్ బిజినెస్ హెడ్ (ఆంధ్రప్రదేశ్) కె.వి.కృష్ణాజీ కూడా మాట్లాడారు. విజయవాడ బ్రాంచి మేనేజర్ పి.కిషోర్‌బాబు, రీజనల్ మార్కెటింగ్ మేనేజర్ పి.మనోజ్‌కుమార్, ఎల్‌జీ బృంద సభ్యులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యం కావాలి

చీర పంపిణీ చేస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్, బుద్ధా వెంకన్న, నాగుల్‌మీరా, లక్ష్మణరావు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పేదలకు సేవ, సంక్షేమమే ప్రతి తెదేపా కార్యకర్త లక్ష్యం కావాలని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. రేగళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు లక్ష్మణరావు జన్మదినాన్ని పురస్కరించుకుని క్వారీ సెంటరు సిమెంట్ రోడ్డులో మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, దూదేకుల కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల్‌మీరాలతో కలిసి శివనాథ్ మంగళవారం కేక్ కోశారు. పారిశుద్ధ్య సిబ్బందికి చీరలు, ముగ్గురు మహిళలకు తోపుడు బండ్లను ఎంపీ పంపిణీ చేశారు. ఇటీవల అనంతపురంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో వెండి పతకం సాధించిన విద్యాధరపురానికి చెందిన చిట్టూరి హైస్కూల్ విద్యార్థిని టి.సాయి దుర్గాసాత్వికను ఎంపీతో పాటు తెదేపా నాయకులు అభినందించారు. ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో కూడా విజేతగా నిలవాలని ఆకాంక్షించారు. మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ పద్మ, తెదేపా నాయకుడు రామయ్య, కె.శివశర్మ, వెంకట్రావ్, మాధవ్, ఫౌండేషన్ నిర్వాహకులు రేగళ్ల లక్ష్మణరావు పాల్గొన్నారు

దక్షిణ భారత ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

క్రీడాకారులతో రతన్ టాటా హబ్ సీఈవో కృష్ణన్, కార్యదర్శి శ్రీనివాస్, ప్రిన్సిపల్ కృష్ణవేణి తదితరులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: దక్షిణ భారత ఫుట్‌బాల్ పోటీలకు తమ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ జి.కృష్ణవేణి తెలిపారు. కళాశాల కార్యాలయంలో మంగళవారం వారికి అభినందన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ నెల 18, 19 తేదీల్లో ఆంధ్రా లయోలా కళాశాలలో జరిగిన పోటీల్లో కృష్ణా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల జట్టు అద్భుతమైన ప్రతిభ కనబర్చి ద్వితీయ స్థానం కైవసం చేసుకుందని తెలిపారు. అందులో తమ కళాశాల ఫుట్‌బాల్ క్రీడాకారులు ఆరుగురు దక్షిణ భారత స్థాయి పోటీలకు ఎంపికయ్యారని వివరించారు. ఈ నెల 24న కేరళలోని కాలికట్ విశ్వవిద్యాలయాల ఫుట్‌బాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టులో తమ విద్యార్థులు పాల్గొంటున్నారని అన్నారు. కళాశాల కార్యదర్శి టి.శ్రీనివాస్ మాట్లాడుతూ తమ విద్యార్థులు ఎం.లీలా మనోహర్, బి.ప్రేమ్‌తేజ, కె.దీపక్‌చందు, పి.ప్రదీప్, సీహెచ్ అక్షరఅనుదీప్, బి.దుర్గాప్రసాద్ జట్టుకు పాతినిధ్యం వహిస్తున్నట్లు వివరించారు. ఎంపికైన క్రీడాకారులను, వారికి శిక్షణ ఇస్తున్న క్రీడా విభాగాధిపతి డి.హేమచంద్రరావును రతన్ టాటా ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ హబ్ సీఈవో కృష్ణన్, ఏవో వి.నారాయణ రావు, ఎస్ఆర్ఎస్‌వీ బీఈడీ కళాశాల కార్యదర్శి మాజేటి సతీష్ అభినందించినట్లు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందన: ★ కొత్తపేట కుమ్మరి వీధులు మూడో లైన్‌లో కాలువలో పూడిక పేరుకుందని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా అధికారుల దృష్టికి తీసుకురాగా వారు స్పందించారు. పారిశుద్ధ్య కార్మికులను పంపి పూడిక తీయించారు. ★ కృష్ణవేణి హోల్‌సెల్ క్లాత్ మార్కెట్ వెనుక వీధిలో రాత్రి పలువురు యువకులు కూర్చుని మద్యం తాగుతున్నారని, మహిళలు నడిచేందుకు ఇబ్బందిగా ఉందంటూ స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా..' ద్వారా పోలీసులకు సమాచారం ఇచ్చారు. స్పందించిన 2వ పట్టణ పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నారు.

? బ్రాహ్మణవీధిలోని మినరల్ వాటర్ ట్యాంక్ ఉన్న కూడలిలో రోడ్డుపై చెత్త దర్శనమిస్తోంది. **- కల్యాణ్, స్థానికుడు**

✔ చెత్త తొలగింపునకు చర్యలు తీసుకుంటాం.

- చెన్నారాజు, స్థానిక శానిటరీ అధికారి

? టేనర్‌పేట కూడలిలో కుక్కల బెడద అధికంగా ఉంది. **- రవళి, స్థానికురాలు** ✔ కుక్కల పట్టివేతకు చర్యలు చేపడతాం. **- సోమశేఖర్, అసిస్టెంట్ వెటర్నరీ విభాగం అధికారి**

? భవానీపురం శివాలయం వీధిలో పార్క్ పక్కనే ఉన్న కాలువలో పూడిక పేరుకుంది. **- రత్నరాజు, స్థానికుడు**

✔ పరిశీలించి పూడిక తీయిస్తాం. **- బ్రహ్మయ్య, స్థానిక శానిటరీ అధికారి**

- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

నియోజకవర్గ కమిటీల నియామకం

మక్కెన భాస్కర్

చిల్లా వెంకటేష్

ముదిరాజ్ శివాజీ

తమ్మిన శేఖర్

విద్యాధరపురం, వన్‌టౌన్, న్యూస్‌టుడే: టీఎన్‌టీయూసీ పశ్చిమ నియోజకవర్గ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మక్కెన భాస్కర్, చిల్లా వెంకటేష్‌లను నియమించారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ సూచనల మేరకు వారితో పాటు 16 మందిని కమిటీ సభ్యులుగా నియమించారు.

● పశ్చిమ నియోజకవర్గ తెదేపా బీసీ సెల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ముదిరాజ్ శివాజీ, తమ్మిన శేఖర్‌లను నియమించారు. వారితో పాటు 16 మందిని కమిటీ సభ్యులుగా నియమించారు. బీసీలను సమన్వయంతో ఏకతాటిపైకి తీసుకువచ్చి పార్టీ పటిష్ఠతకు కృషి చేయాలని ఎంపీ శివనాథ్ వారికి సూచించారు.

భాజపా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా సుబ్రహ్మణ్యేశ్వరరావు

నియామక పత్రం అందజేస్తున్న అడ్డూరి శ్రీరామ్

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా కందుల సుబ్రహ్మణ్యేశ్వర రావు నియమితులయ్యారు. ఈ మేరకు భాజపా జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ మంగళవారం అతనికి నియామక పత్రం అందజేశారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి పార్టీని బలోపేతం చేయాలని శ్రీరామ్ ఆయనకు సూచించారు. పార్టీ నాయకత్వం సూచనల మేరకు త్వరలో జిల్లా కమిటీని కూడా ఏర్పాటు చేస్తామని సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు.

చిట్టినగర్ : కేక్ కోస్తున్న పాఠశాల డైరెక్టర్ సూర్యారావు

భవానీపురంలో ఫాదర్ ఆప్షలోముకుమార్ తదితరులు

విద్యుత్తు కాంతుల్లో వన్‌టౌన్ ఆర్‌సీఎం చర్చి

ఉత్సాహంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

చిట్టినగర్, న్యూస్‌టుడే: పండగల విశిష్టత నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని శ్రీగౌతమ్ విద్యా సంస్థల డైరెక్టర్ ఎన్.సూర్యారావు అన్నారు. చిట్టినగర్‌లోని శ్రీగౌతమ్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన క్రీస్తు జననం నృత్య రూపకం, వివిధ కీర్తనలకు చేసిన నృత్యం ఆకట్టుకుంది. పాఠశాల ప్రిన్సిపల్ పి.తులసి, ఉపాధ్యాయులు శ్రీదేవి, పూర్ణిమ, హరీషా, రాజశ్రీ, ఆషా, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురంలోని ఎమ్మెల్యే సుజనాచౌదరి కార్యాలయంలో ఫాదర్ ఆప్షలోముకుమార్ కేక్ కోసి ప్రసంగించారు. కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

క్రీస్తు జనన ఘట్టాన్ని వివరిస్తూ ఏర్పాటు చేసిన పశువులపాక

అవగాహన కల్పిస్తున్న అధికారులు

అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని ఆస్పత్రుల యాజమాన్యాలు కచ్చితంగా తమ ప్రాంగణాల్లో అగ్నిప్రమాదాల నివారణ పరికరాలు అమర్చుకోవాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని నగరపాలక సంస్థ ఫైర్ విభాగం అధికారులు హెచ్చరించారు. బందరు రోడ్డు, సూర్యారావుపేట, రమేష్ ఆస్పత్రి జంక్షన్ ప్రాంతాల్లోని ఆస్పత్రులను అధికారులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, అగ్ని ప్రమాదాల నివారణపై అక్కడి సిబ్బందికి అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా అవసరమైన పరికరాలను కచ్చితంగా అందుబాటులో ఉంచాలని తెలిపారు. అధికారులు మాల్యాద్రి, నరేష్ పాల్గొన్నారు.

షటిల్ అభిమానుల సందడి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: నగరంలో జరుగుతున్న జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌తో స్టేడియంలో సందడి వాతావరణం నెలకొంది. పటమటలోని సీహెచ్‌ఆర్‌కే ఇండోర్ స్టేడియంలో మంగళవారం జరిగిన మహిళల టీమ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు.. హరియాణాతో తలపడిన నేపథ్యంలో ప్రేక్షకులు అధిక సంఖ్యలో విచ్చేసి రాష్ట్ర క్రీడాకారిణులను ప్రోత్సహించారు. గ్యాలరీలోని ప్రేక్షకులు ఆసాంతం ఫైనల్ మ్యాచ్‌ను తిలకించారు. పురుషుల విభాగంలో హరియాణా, తమిళనాడు జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ప్రేక్షకులు క్రీడాకారులకు మద్దతుగా నిలిచారు.

తలపడుతున్న క్రీడాకారులు

తెదేపా మహిళా కార్యకర్తకు వేధింపులు

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురానికి చెందిన ఓ తెదేపా మహిళా కార్యకర్తను వేధిస్తున్న గుర్తుతెలియని వ్యక్తులపై భవానీపురం పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. బాధితురాలు స్థానిక వాసవీ కల్యాణ మండపం రోడ్డులో నివాసం ఉంటోంది. గత ఎన్నికల్లో పోలింగ్ కేంద్రం ఏజెంట్‌గా పని చేసింది. గత కొన్నేళ్లుగా మందుల దుకాణంలో పని చేస్తోంది. నాలుగు నెలలుగా గుర్తుతెలియని వ్యక్తులు ఆటోలో ఆమె ఇంటి ముందుకు, పనిచేసే ప్రదేశానికి వచ్చి అసభ్యంగా మాట్లాడుతున్నారు. కొన్ని రోజులుగా మాజీ కార్పొరేటర్ రామయ్యను, ఆమెను కలిపి దుర్భాషలాడుతూ అసభ్యంగా దూషిస్తూ కరపత్రాలు ముద్రించి భవానీపురంలోని పలు ప్రాంతాల్లో పడేసి ప్రచారం చేస్తున్నారు. యాసిడ్ దాడి చేస్తామని, వారిద్దరిపై ఏఐ వీడియోలు చేస్తామంటూ బెదిరిస్తున్నారు. 15 రోజులకు ఒకసారి ఆమె ఉండే ప్రాంతంలో కరపత్రాలు వేసి వేధిస్తున్నారు. బాధితురాలు పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఓ ఆటో డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఆటోలో కూర్చొని కరపత్రాలు పడేస్తున్న వారు ఎవరు? అనే వివరాలు సేకరిస్తున్నారు.

భర్తపై ఫిర్యాదు

భవానీపురం, న్యూస్‌టుడే: భర్త వేధిస్తున్నాడని భార్య భవానీపురం పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఆఫ్రీన్, ఫారూఖ్‌లు దంపతులు కాగా.. గొల్లపూడి మౌలానగర్‌లో నివాసం ఉంటున్నారు. వారికి ఐదు నెలల క్రితం వివాహమైంది. అనంతరం ఫారూఖ్ కొన్ని రోజులుగా అదనపు కట్నం తీసుకురావాలంటూ భార్యను వేధిస్తున్నాడు. భార్య ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సినిమాలు

● **గుర్రం పాపిరెడ్డి:** జయరామ్(గాంధీనగర్), పీవీపీ మాల్(బందరు రోడ్డు) ● **అవతార్(ఫైర్ అండ్ యాష్):** జీ-3(రాజ్-యువరాజ్), జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), అప్సర, స్వర్ణ కాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు) ● **ఫైటర్ శివ:** స్వర్ణ కాంప్లెక్స్(గవర్నరుపేట) ● **కామ ది డిజిటల్ సూత్రాస్:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), పీవీఆర్ మాల్(బందరు రోడ్డు) ● **మిస్టీరియస్:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), లైలా మాల్(బందరు రోడ్డు) ● **మారియో:** స్వర్ణ కాంప్లెక్స్(గవర్నరుపేట) ● **అఖండ-2:** అలంకార్, శైలజ, జీ-3(రాజ్-యువరాజ్), జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), అప్సర, స్వర్ణ కాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు) ● **మోగ్లీ:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణకాంప్లెక్స్(గవర్నరుపేట), సాయిరామ్, రాజకుమారి(వన్‌టౌన్), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు) **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

హిందూ సమ్మేళనం విజయవంతానికి పిలుపు

సమావేశంలో వివిధ సంఘాల నాయకులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: పాలఫ్యాక్టరీ ప్రాంతంలో 2026 జనవరి 4న హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నామని ప్రతి హిందూ బంధువు హాజరై విజయవంతం చేయాలని దుర్గగుడి పాలకమండలి సభ్యులు అవ్వారు బుల్లబ్బాయి పిలుపు నిచ్చారు. ఆర్ఎస్ఎస్ స్థాపించి వందేళ్లు పురస్కరించుకుని చిట్టినగర్ సమీపంలోని కలరా ఆసుపత్రి సెంటర్‌లోని ఎస్‌వీ కన్వెన్షన్‌లో పార్టీలకు అతీతంగా సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణకు, స్వదేశీ స్వావలంబన్, కుటుంబ ప్రబోధన్, పౌర విధులతో కూడిన అంశాలతో పంచ పరివర్తన్ కార్యక్రమాలు దేశ వ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయని అన్నారు. తానాజీనగర్ కార్యవాహి ఎన్.సాంబశివరావు, ఒడిసిన శివకుమార్, కోడూరి సుందరి, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నీట్ యూజీ ప్రవేశ పరీక్ష సిలబస్ మార్పు

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి నీట్ యూజీ ప్రవేశ పరీక్ష సిలబస్‌ని వెల్లడించారు. ఇంటర్‌లోని ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ సిలబస్‌లో కొన్ని మార్పులు చేశారు. వచ్చే ఏడాది నీట్ యూజీ రాసే అభ్యర్థులంతా ఆ సిలబస్ మేరకు ప్రవేశపరీక్షకు సన్నద్ధం కావాలని జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) పేర్కొంది. ఆ వివరాలు ఎన్ఎంసీ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలిపింది.

ప్రకటన

నా క్లయింటున్నూ ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ టౌన్, కృష్ణలంక రాణిగారితోట, చలసానినగర్, డోర్ నెం. 41-28/7-7 నందు నివాసముంటున్న కాసుల బాల వెంకయ్య గారి కుమారుడైన కాసుల రమణయ్య గారి నుండి సంజాయిషీ పొంది యావన్మందికీ ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది.

నా క్లయింటు, ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ టౌన్, చిట్టినగర్, బంగారయ్య కొట్టు సెంటర్, పెనుమాక దేవదాసు వీధి, డోర్ నెం. 6-3-24రు నందు నివాసముంటున్న తమ్మిన రామారావు గారి భార్య అయిన తమ్మిన సుజాత అను వారి నుండి కొనుగోలు చేయుటకు నిర్ణయించుకుని, వారితో ఒక ఒప్పందము చేసుకునియున్నారు. షెడ్యూలు దాఖలా స్థిరాస్తితో పాటు మరికొంత ఆస్తిని అనగా మొత్తం చ.గ 504లను పైన తెల్పిన సుజాత గారు వారి స్త్రీ ధనపు సొమ్ముతో ది.22-06-1995న తమ్మిన మోహన జ్యోతికృష్ణ అను వారి నుండి కొనుగోలు చేసి అందుకు నిదర్శనముగా వారి పేరుతో ఒక విక్రయ దస్తావేజును వ్రాయించుకుని సదరు దస్తావేజును శ్రీ విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో నెం.3684/1995 రుగా రిజిష్టరు చేయించుకునియున్నారు. దరిమిలా సదరు మొత్తం ఆస్తిలో నుండి దక్షిణం వైపు చ॥గ॥ 254లను ది. 07-03-2013న సదరు తమ్మిన సుజాత గారు రాంపిళ్ళ పద్మజ గారికి నెం 1580/2013 గల దస్తావేజు ద్వారా విక్రయించియున్నారు. మిగిలిన నివాస స్థలము ఇందులో షెడ్యూలు దాఖలా ఆస్తియైయున్నది కావున షెడ్యూలు దాఖలా స్థిరాస్తిపై ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు, తనఖాలు, కోర్టు జప్తులు, హామీలు, బ్యాంకు ష్యూరిటీలు, భాగలబ్ధ తగాయిదాలు, హక్కులు వగైరా ఉన్నయెడల ఈ ప్రకటన తేదీ నుండి 15 (పదిహేను) రోజులలోపు తగు ఆధారములతో వ్రాతపూర్వకముగా ఈ దిగువ అడ్రసుకు రిజిస్టర్డు పోస్ట్ తిరుగు రశీదు ద్వారా తెలియపరచగలరు. సదరు గడువు లోపు ఎవరినుండైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరా రానియెడల నా క్లయింటు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని నిర్వివాద ఆస్తిగా భావించి పైన తెలిపిన వారి నుండి రిజిస్టరు విక్రయ దస్తావేజు ద్వారా పొందగలరు. గడువు అనంతరము వచ్చే అభ్యంతరములు వగైరా పరిగణలోనికి తీసుకొనబడవు మరియు నా క్లయింటును బైండ్ చేయజాలవు.

షెడ్యూలు: లోగడ కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విద్యాధరపురం, రీ సర్వే నెం. 19/5 రు దాఖలా చ.గ. 249.33ల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు. **తూర్పు:** 33 అడుగుల వెడల్పు గల రోడ్డు 34.0 అడుగులు, **దక్షిణం:** లోగడ సుజాత గారు రాంపిళ్ళ పద్మజ గారికి విక్రయించిన ఆస్తి హద్దు 66.0 అడుగులు, **పడమర:** యమ్. శ్రీనివాసరావు గారి ఆస్తి 34.0 అడుగులు, **ఉత్తరం:** రాంపిళ్ళ పద్మజ గారు ఇతరులకు విక్రయించిన ఆస్తి 66.0 అడుగులు. యీ నాలుగు హద్దుల మధ్య చ.గ. 249.33 లేక చ.మీ. 208.472ల్లు ఖాళీ నివేశన స్థలము మరియు యావత్ యీజ్‌మెంట్ హక్కులతో సహా..

గుడిపాటి కృష్ణ, అడ్వకేట్ & నోటరీ

హెచ్.ఐ.జి. 479, న్యూ హెచ్.బి.కాలనీ, భవానీపురం, విజయవాడ– 520 012.

సెల్ నెం. 98662 15405

(c) eenadu

విజయవాడ మధ్య

ఉత్సాహంగా క్విజ్ పోటీలు

విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందిస్తున్న మూర్తి తదితరులు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : స్థానిక కృష్ణా హోటల్ సెంటర్‌లోని వివేకానంద సెంటినరీ హైస్కూల్‌లో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన వ్యవహారాలపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. జి. హారిక(8వ తరగతి), ఎ.పర్నిత(7వ తరగతి), ఆర్.సూర్య(9వ తరగతి) తొలి మూడు స్థానాల్లో గెలుపొందారు. ప్రిన్సిపల్ వి.వి.ఎస్.ఎన్.మూర్తి, ఉపాధ్యాయులు నాగరాజు, రేవతి విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

నోబుల్ కిడ్స్ హైస్కూల్‌లో విజేతలతో లతారెడ్డి, ఫాతిమా

చుట్టుగుంట: చుట్టుగుంట మారుతీనగర్‌లోని నోబుల్ కిడ్స్ హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించిన 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్‌పై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో ఎస్.సాయి ఫణి కుశాల్ ప్రథమ, వి.నాగలక్ష్మి ద్వితీయ, డి.పృథ్వీనారాయణ తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రిన్సిపల్ ఎ.లతారెడ్డి, ఇన్‌ఛార్జిలు టి.లతా శ్రీవిద్య, ఫాతిమా.. విజేతలకు బహుమతులు అందజేశారు.

ఆత్మీయ సత్కారం

వెంకట గురుమూర్తిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితులైన వీరంకి వెంకట గురుమూర్తి మంగళవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ని.. ఉమా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయిలో పార్టీ బలోపేతం, క్యాడర్‌కు అండగా నిలవడం, మండల, బూత్ స్థాయిల కమిటీలు చురుకుగా పనిచేసే అంశాలపై చర్చించారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో జిల్లా అధ్యక్షుడి పాత్ర కీలకమని పేర్కొన్నారు. సమావేశంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, 30వ డివిజన్ అధ్యక్షుడు ఘంటా కృష్ణమోహన్, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సింగం వెంకన్న, కర్ణం రమణ, బెజవాడ తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు నష్టం లేకుండా చూడాలి

డీఈవో చంద్రకళకు వినతి పత్రం ఇస్తున్న శ్రీను

గాంధీనగర్, న్యూస్‌టుడే : ఏకోపాధ్యాయులు ఐచ్ఛిక సెలవులు వినియోగించుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని.. మండల విద్యాశాఖాధికారులే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని డెమోక్రటిక్ పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు డి.శ్రీను కోరారు. ఈ మేరకు మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళను కలిసి వినతి పత్రం సమర్పించారు. పదో తగరతి విద్యార్థులకు విద్యాశాఖ అందజేసే స్ఫూర్తి మెటీరియల్‌ను ముందుగానే ఇవ్వాలని, సాయంత్రం అల్పాహారం ఏర్పాటు చేయాలని కోరారు. డీఈవో స్పందించి.. తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని శ్రీను వివరించారు.

దివ్యాంగుడికి చేయూత

అజిత్‌సింగ్‌నగర్ : నియోజకవర్గంలోని 64వ డివిజన్, కండ్రిక ప్రాంతానికి చెందిన దివ్యాంగుడు కోలా మల్లికార్జున్‌నాయుడు వైద్య ఖర్చులకు సీఎం సహాయ నిధి నుంచి రూ.3 లక్షలు మంజూరైంది. సదరు చెక్కును మంగళవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని తెదేపా కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు, బలహీనవర్గాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందన్నారు. అనారోగ్యం, అంగవైకల్యంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి చేయూత నిస్తున్నట్లు వివరించారు. తెదేపా 30వ డివిజన్ క్లస్టర్ ఇన్‌ఛార్జి ఘంటా కృష్ణమోహన్, 64వ డివిజన్ అధ్యక్షుడు కాకొల్లు రవికుమార్, ప్రధాన కార్యదర్శి ఎస్.కె.బాబు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాల్సిందే

సత్యనారాయణపురం(గాంధీనగర్): బంగ్లాదేశ్‌లో అల్లరిమూకలు హిందూ వ్యక్తిపై దాడికి పాల్పడి హత్య చేసిన ఘటనను ఖండిస్తూ హిందూ ఐకాస ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం బీఆర్‌టీఎస్ రోడ్డులో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఐకాస నాయకుడు నాగలింగం శివాజీ మాట్లాడుతూ.. మైనారిటీ దేశాల్లో హిందువులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశం విడిపోయినప్పుడు ఎక్కువ శాతం ఉన్న హిందువులు నేడు నామమాత్రంగా మిగిలిపోతున్నారన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అక్కడి ప్రభుత్వం దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్ మతోన్మాదం నశించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివప్రసాద్, తోట సురేష్, పోతురాజు, ఎస్.ఆర్.కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వద్దన్నా.. వినరే..

వన్‌వేలో వెళుతున్న వాహన చోదకులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే

నగరం నడిబొడ్డున వ్యాపార కేంద్రమైన గవర్నర్‌పేట ట్రాఫిక్ ఉల్లంఘనలకు కేంద్రంగా మారింది. ఇక్కడ ప్రధాన రహదారుల్లో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా.. వాహనాలు నిలిచిపోతాయి. చోదకుల సహనానికి పరీక్ష పెడతాయి. నిత్యం ఏదో ఒక సమయంలో ట్రాఫిక్ స్తంభిస్తోంది. ఈ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అధికారులు వన్‌వే, నో పార్కింగ్ జోన్లను ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆయా ప్రాంతాల్లో బోర్డులు ఏర్పాటు చేశారు. అయితే వీటిని కచ్చితంగా అమలు చేసేందుకు ట్రాఫిక్ సిబ్బంది అందుబాటులో లేకపోవటంతో.. ఉల్లంఘనలు సర్వసాధారణమయ్యాయి.

ఆటోమేటిక్ కెమెరాలతో చెక్.. నగరంలో వందలాది కూడళ్లు ఉన్నాయి. ప్రతి చోటా ట్రాఫిక్ పోలీసులను ఉంచలేం. ఆయా కూడళ్లలో జరిగే ఉల్లంఘనలను ఆటోమేటిక్ కెమెరాలతో కట్టడి చేయవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువగా ఉల్లంఘనలు జరిగే ప్రాంతాల్లో వీటిని పెడితే.. ఫొటోలు తీస్తాయి. సదరు చోదకులకు ఇ-చలానాలు పంపిస్తే.. మరోసారి ఉల్లంఘించేందుకు సాహసం చేయరు. తద్వారా ఉల్లంఘనలు తగ్గిపోతాయి. ఆ దిశగా నగరవ్యాప్తంగా ఏర్పాటు చేసేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఆ కూడలిలో నిత్యం సమస్యలే.. గవర్నర్‌పేటలో ప్రకాశంరోడ్డు, మ్యూజియంరోడ్లు కీలకమైనవి. వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో ఇబ్బందులు తలెత్తకుండా ఇక్కడ వన్‌వే ఏర్పాటు చేశారు. బోర్డులను పెట్టారు. అయితే వీటిని ఏ మాత్రం పట్టించుకోకుండా వాహనచోదకులు దూసుకుపోతున్నారు. ప్రధానంగా బీసెంట్‌రోడ్డు వైపు పదుల సంఖ్యలో ఒకేసారి వెళుతూ.. ఎదుట వచ్చే వాహనాలకు అడ్డుపడుతూ సమస్యలను సృష్టిస్తున్నాయి. మరో వైపు మ్యూజియంరోడ్డులోకి ఎదురు వెళుతూ సక్రమంగా వచ్చే వాహన చోదకులను ఇబ్బందులు పెడుతున్నాయి. ట్రాఫిక్ సమస్యకు కారకులు అవుతున్నారు.

ఇంధనం కల్తీలపై ఫిర్యాదులు చేయవచ్చు

జాగ్రత్తలు వివరిస్తున్న డిప్యూటీ కంట్రోలర్ హరిప్రసాద్. వేదికపై పుల్లయ్య, కుమారి తదితరులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : పెట్రోల్ బంకుల్లో కల్తీలపై తూనికలు, కొలతల శాఖ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని ఆ శాఖ డిప్యూటీ కంట్రోలర్ బి.వి.హరిప్రసాద్ పేర్కొన్నారు. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా మహాత్మాగాంధీరోడ్డులోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్.. పైలట్ సర్వీస్ స్టేషన్‌లో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పెట్రోల్, డీజిల్‌లో కల్తీ ఉన్నట్లు అనుమానం వస్తే పరీక్షించుకునే హక్కు వినియోగదారులకు ఉందన్నారు. ఏ విధంగా కల్తీ తెలుసుకోవచ్చో వివరించారు. జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ పి.పుల్లయ్య మాట్లాడుతూ.. ప్రతి వస్తువు కొనుగోలు చేసినపుడు బిల్లు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తూనికలు కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ బి.కుమారి, ఫుడ్ సేఫ్టీ అధికారి రమేష్, పైలట్ సర్వీస్ స్టేషన్ అధినేత ఎం.వి.వి.సత్యనారాయణ, మేనేజర్ వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

'పంచాయతీని విభజించ వద్దు'

ఎన్టీఆర్ కలెక్టరేట్: గంపలగూడెం మండలం దుందిరాలపాడు గ్రామ పంచాయతీని రెండుగా విభజించాల్సిన అవసరం లేదని గ్రామస్థులు పలువురు నగరంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ జి.లక్ష్మీశకు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. మూడు శివారు గ్రామాలు కలిగిన పంచాయతీని ఒకటిగానే కొనసాగించాలని వారు కోరారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

గవర్నర్‌పేట: విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో 19 నెలలుగా అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం గవర్నర్‌పేట గోపువారివీధిలో 23వ డివిజన్‌లో రూ.45లక్షల ఖర్చుతో నిర్మించే 3 రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఉమా మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి దూరంగా సెంట్రల్ నియోజకవర్గం ఉందన్నారు. నేడు ప్రతి డివిజన్‌లో మార్పు కనిపిస్తోందని, అభివృద్ధిపథంలో దూసుకుపోతోందని తెలిపారు. కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి మాట్లాడుతూ.. బొండా ఉమా ఎమ్మెల్యే అయిన తర్వాత నుంచి 23వ డివిజన్‌లో ఈ 19 నెలల్లో 25 రోడ్లు వేశామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న మిగిలిన రోడ్లను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కోటి, చింతా దుర్గారావు, స్థానికులు వీణ, లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఉరుసు మహోత్సవాలకు ఆహ్వానం

ఎన్టీఆర్ కలెక్టరేట్ : ఈ నెల 29, 30, 31 తేదీల్లో కొండపల్లి హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా ఉరుసు మహోత్సవాలను నిర్వహించనున్నారు. ఈక్రమంలో కలెక్టర్ జి.లక్ష్మీశకు నగరంలోని కలెక్టరేట్‌లో ఉరుసు కమిటీ ఛైర్మన్ అల్తాఫ్ బాబా ఆధ్వర్యంలో ఉత్సవాల ఆహ్వాన పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఇస్లాం సంప్రదాయం ప్రకారం కలెక్టర్‌ను సత్కరించారు. కొండపల్లి పురపాలక కో ఆప్షన్ సభ్యుడు మహబూబ్ సుభానీ, ఇబ్రహీంపట్నం మండల తెదేపా మైనార్టీ సెల్ అధ్యక్షుడు జిలానీ, బాషా, సయ్యద్ ఖాజా పాల్గొన్నారు.

మహిళా సాధికారతపై అవగాహన

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ, పక్కనే ఐసీడీఎస్ పీడీ రుక్సానా, డీఎంహెచ్‌వో సుహాసినీ, రేష్మి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఆపదలో ఉన్న మహిళలకు ఆపన్న హస్తం అందించి, సమాజంలో ఎదిగేలా చేసేందుకు.. మహిళా సాధికారిత లక్ష్యంగా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తున్నట్టు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకునేందుకు గ్రామ స్థాయి నుంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. నగరంలోని కలెక్టరేట్‌లో మిషన్ శక్తి జిల్లా స్థాయి కమిటీ సమావేశంతో పాటు, వరకట్న నిషేధ చట్టం-1961 అమలుపై సమీక్షించారు. బేటీ బచావో బేటీ పఢావో, వన్ స్టాప్ సెంటర్, నారీ అదాలత్, ఉమెన్ హెల్ప్‌లైన్ (181), ప్రధానమంత్రి మాతృ వందన యోజన, శక్తి సదన్, శక్తి నివాస్ తదితరాల అమలుపై చర్చించారు. మరింత సమర్థంగా అమలుకు పలు సూచనలు చేశారు. భర్తను కోల్పోయిన వారు, బంధువులతో నిరాదరణకు గురవడం, లైంగిక వేధింపులకు గురైనవారికి ఆపన్న హస్తం అందించి, సమాజంలో ఉన్నతంగా ఎదిగేందుకు సదరు కార్యక్రమాలను పటిష్ఠంగా అమలు చేయాలన్నారు. ఐసీడీఎస్ పీడీ రుక్సానా సుల్తానా బేగం, డీఎంహెచ్‌వో ఎం.సుహాసినీ, వాసవ్య మహిళా మండలి ప్రతినిధి జి.రేష్మి, డీఆర్డీఏ పీడీ ఎ.ఎన్.వి.నాంచారరావు, సత్యనారాయణరెడ్డి (గ్రామ వికాస్) తదితరులు పాల్గొన్నారు.

30న సాంస్కృతిక కార్యక్రమాలు


ప్రచార పత్రాలు ఆవిష్కరిస్తున్న రామయ్య, నిర్వాహకులు

విజయవాడ సాంస్కృతికం: గుమ్మడి జైరాజ్ స్మారక 17వ జాతీయ రంగస్థల పురస్కార మహోత్సవ ప్రచార పత్రాలను విద్యాధరపురంలోని తెదేపా సీనియర్ నాయకుడు వర్ల రామయ్య మంగళవారం ఆవిష్కరించారు. ఈ నెల 30వ తేదీన యనమలకుదురులోని ప్రంచాయతీ మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గయోపాఖ్యానం, దేవనర్తకి, సత్యహరిశ్చంద్ర నాటకాలతో పాటు ఏసు ప్రభువు జన్మవృత్తాంతంపై నాటక ప్రదర్శనలు ఉంటాయని కళాపీఠం అధ్యక్షుడు గుమ్మడి విజయ్ కుమార్ తెలిపారు. రామయ్య మాట్లాడుతూ.. ఈ ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాన్ని జయప్రదం పిలుపునిచ్చారు. కళాపీఠం కార్యదర్శి గుమ్మడి జీవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి అన్వేష్, గోళ్ళ నారాయణరావు, మోత్రు ఆంథోని పాల్గొన్నారు.

'పంపిణీ సంస్థల ప్రతిపాదనలు అసంబద్ధం'

రాఘవయ్యపార్క్ కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే : స్థానిక సంస్థలు సరఫరా చేసే మంచినీటికి, పథకాలకు యూనిట్ ధర రూ.5లుగా ప్రతిపాదించి, ఫిక్స్‌డ్ ఛార్జీని రూ.30లుగా నిర్ణయించాలని విద్యుత్తు వినియోగదారుల ఐక్యవేదిక కన్వీనర్ ఆంజనేయులు డిమాండ్ చేశారు. బాలోత్సవ భవన్‌లో మంగళవారం ఆయన మాట్లాడారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఛార్జీల నిమిత్తం పంపిణీ సంస్థలు చేపట్టిన ప్రతిపాదనలు అసంబద్ధంగా ఉన్నాయన్నారు. స్థానిక సంస్థలు సరఫరా చేసే మంచినీటికి యూనిట్‌ను రూ.6.65 నుంచి రూ.7.65కు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు యూనిట్ రూ.6.40 నుంచి రూ.7.15కు వసూలు చేసేందుకు ప్రతిపాదించారన్నారు. మతపరమైన సంస్థలకు మాత్రం యూనిట్‌కు రూ.5లచొప్పున ప్రతిపాదించారని విమర్శించారు. ఇలా నిర్ణయించడం సరైందికాదన్నారు. సోలార్ ప్యానెళ్లు తయారు చేసే కంపెనీలకు ఉచిత విద్యుత్తు ఇవ్వడాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఐక్యవేదిక అధ్యక్షుడు సాంబిరెడ్డి, రామరాజు, పున్నారావు, ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

అత్యాధునిక పరిజ్ఞానంతో వాషింగ్ మెషీన్లు

మాట్లాడుతున్న కృష్ణాజీ. పక్కనే సోనోవిజన్ ఎండీ భాస్కరమూర్తి

సీతారాంపురం, న్యూస్‌టుడే : నగరంలోని విజయ టాకీస్ కూడలిలోని సోనోవిజన్‌లో మంగళవారం ఎల్‌జీ ఎలక్ట్రానిక్ ఇండియా ఏఐ డీడీ 2.0 టెక్నాలజీతో కూడిన పది కొత్త వాషింగ్ మెషీన్ మోడళ్లను మేనేజింగ్ డైరెక్టర్ పొట్లూరి భాస్కరమూర్తి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఇవి దుస్తుల బరువు, రకం, మట్టి స్థాయి గుర్తించి వాష్ సైకిల్‌ను ఆటోమేటిక్‌గా నిర్ణయిస్తుందని చెప్పారు. స్టీమ్+ టెక్నాలజీ మడతలను తగ్గిస్తుందన్నారు. అలెర్జీలను తొలగిస్తుందన్నారు. థిన్‌క్యూటీఎం స్మార్ట్ కనెక్టివిటీ ద్వారా వినియోగదారులు తమ ఫోన్ నుంచి మెషిన్‌ను నియంత్రించవచ్చని తెలిపారు. 39 నిమిషాల్లో నాణ్యమైన శుభ్రతను అందిస్తాయన్నారు. సోనోవిజన్ రీజనల్ బిజినెస్ హెడ్ (ఆంధ్రప్రదేశ్) కె.వి.కృష్ణాజీ కూడా మాట్లాడారు. విజయవాడ బ్రాంచి మేనేజర్ పి.కిషోర్‌బాబు, రీజనల్ మార్కెటింగ్ మేనేజర్ పి.మనోజ్‌కుమార్, ఎల్‌జీ బృంద సభ్యులు పాల్గొన్నారు.

నాగవంశం కార్పొరేషన్ ఛైర్మన్‌కు సత్కారం

మధురానగర్: ఆంధ్రప్రదేశ్ నాగవంశం కార్పొరేషన్ ఛైర్మన్ ఎరుబోతు రమణారావును విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఘనంగా సన్మానించారు. మధురానగర్ రైల్వేసొసైటీ కాలనీలోని కమ్యూనిటీ హాలులో మంగళవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో.. శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. బొండా మాట్లాడుతూ.. బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా అండదండలు అందించింది తెదేపానే అని అన్నారు. నాగవంశీయులకు న్యూఆర్‌ఆర్‌పేటలో కల్యాణ మండపం ఏర్పాటు చేస్తున్నానని తెలిపారు. సంఘీయులు, నాయకులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు

విజయవాడ నగరపాలక సంస్థ : నగరంలోని ఆస్పత్రుల యాజమాన్యాలు కచ్చితంగా తమ ప్రాంగణాల్లో అగ్నిప్రమాదాల నివారణ పరికరాలు అమర్చుకోవాలని ఫైర్ విభాగం అధికారులు సూచించారు. బందరు రోడ్డు, సూర్యారావుపేట, రమేష్ ఆస్పత్రి జంక్షన్ ప్రాంతాల్లోని ఆస్పత్రులను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అగ్ని ప్రమాదాల నివారణపై సిబ్బందికి అవగాహన కల్పించారు. అవసరమైన పరికరాలను కచ్చితంగా అందుబాటులో ఉంచాలని తెలిపారు.

సరళీకృత విధానాలకు పీవీ శ్రీకారం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా దేశంలో సరళీకృత ఆధునిక విధానాలకు శ్రీకారం చుట్టారని ఏపీసీసీ ఉపాధ్యక్షుడు వి.గురునాథం పేర్కొన్నారు. మంగళవారం ఆంధ్రరత్న భవన్‌లో పీవీ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురునాథం మాట్లాడుతూ.. ఏపీ ముఖ్యమంత్రిగా ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని అమలు చేసి, వేలాది మంది పేదలకు భూమి పంపిణీ చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ.. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అని, దిల్లీ పీఠంపై తెలుగు జాతి సత్తాను చాటిన గొప్ప రాజనీతిజ్ఞుడని ప్రశంసించారు. కార్యక్రమంలో ఎస్.కె.అన్సారీ, వేముల శ్రీనివాస్, అల్లం రాజేష్, సుభాష్, పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.


నరసింహారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గురునాథం, నరసింహారావు తదతరులు

PARTHA DENTAL CLINIC
MEDICAL & HEALTH
AP State Government
Reimbursement Facility
Available at
PARTHA DENTAL CLINIC
Near Kothavantena Center,
Eluru Road, Vijayawada
✆92811 19602

అంతిమయాత్ర
శ్రీమతి పొట్లూరి కోటేశ్వరి (చిన్ని) గారు
ది. 23-12-2025 మంగళవారం స్వర్గస్తురాలైనారు,
ది. 24-12-2025 బుధవారం మ॥ 2.00 గం॥లకు
శివరామటవర్స్, ప్రజాశక్తి నగర్,
శిఖామణి సెంటర్ దగర,
విజయవాడ లోని మా స్వగృహము నుండి
అంతిమయాత్ర బయలుదేరును
కావున తెలియపరచడమైనది.
భర్త : పొట్లూరి చంద్రశేఖరరావు (చంద్రం)
మరియు కుటుంబసభ్యులు
Cell: 9490114141, 9848784738

రోలర్ స్కేటింగ్‌లో సత్తా

క్రీడాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే ఉమా

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : విశాఖపట్నంలో ఇటీవల నిర్వహించిన జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన నగర స్కేటర్లను ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు బీఆర్‌టీఎస్ రోడ్డులోని తన కార్యాలయంలో మంగళవారం అభినందించారు. ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు కఠోర సాధన, క్రమశిక్షణ, పట్టుదలతో జాతీయ స్థాయిలో ప్రతిభ చూపడం ప్రశంసనీయమన్నారు. కీలకపాత్ర పోషించిన కోచ్ మహమ్మద్ ఖాజా, నాగుల్ మీరాను అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అండర్-18 విభాగంలో అంచిత ఒక పసిడి, రెండు కాంస్య, దినేష్ ఒక కాంస్య, అండర్-15 విభాగంలో ధీరజ్ ఒక కాంస్య, తనూజ రెండు రజత, అండర్-12 విభాగంలో తన్మయి మూడు రజత పతకాలు సాధించారు.

ఓపెన్ కరాటేలో పతకాలు

క్రీడాకారులతో దాస్, వాసుదేవరావు, ఇన్‌స్ట్రక్టర్లు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : కాకినాడలో ఈ నెల 21న జరిగిన 4వ జాతీయ ఓపెన్ కరాటే పోటీల్లో నగరంలోని వాడొ-ర్యూ కరాటే అకాడమీకి చెందిన 13 మంది క్రీడాకారులు ప్రతిభ చాటారు. ఆరు పసిడి, నాలుగు రజత, 11 కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారని డైరెక్టర్ జేఎం దాస్ తెలిపారు. సీతారాంపురంలోని అకాడమీలో మంగళవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో క్రీడాకారులను, ఇన్‌స్ట్రక్టర్లు ఆరిఫ్ పాషా, పి.సతీష్‌కుమార్, ఈశ్వర్‌దుర్గలను వ్యాపారవేత్త మహంతి వాసుదేవరావు అభినందించారు.

చిన్నారులకు క్రాఫ్ట్స్ పోటీలు

తయారు చేసిన బొమ్మలతో బాలలు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : క్రిస్మస్ సందర్భంగా మహాత్మా గాంధీ రోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయంలో చిన్నారులకు క్రాఫ్ట్స్ పోటీలు నిర్వహించారు. చిన్నప్పటి నుంచే వారికి పండగల ప్రాముఖ్యత తెలియజేయాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి తెలిపారు. ప్రేమ, దయ, శాంతి సందేశాన్ని ఏసుక్రీస్తు ప్రపంచానికి బోధించారని వివరించారు. ఈ పండుగ మన సేవాభావాన్ని గుర్తు చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు క్రిస్మస్ చెట్టు, స్టార్స్, శాంతాక్లాజ్ బొమ్మలు, గ్రీటింగ్ కార్డులు తయారు చేశారు. విజేతలకు బహుమతులు అందించారు.

పాస్టర్లకు క్రిస్మస్ కానుకలు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకుని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తన సొంత నిధులతో 350 మంది పాస్టర్లకు కానుకలు అందజేశారు. అజిత్‌సింగ్‌నగర్ తెదేపా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పాస్టర్లతో కలిసి కేకు కోశారు. పండగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం క్రైస్తవులకు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మత పెద్దలు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

నీట్ యూజీ ప్రవేశ పరీక్ష సిలబస్ మార్పు

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి నీట్ యూజీ ప్రవేశ పరీక్ష సిలబస్‌ని వెల్లడించారు. ఇంటర్‌లోని ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ సిలబస్‌లో కొన్ని మార్పులు చేశారు. వచ్చే ఏడాది నీట్ యూజీ రాసే అభ్యర్థులంతా ఆ సిలబస్ మేరకు ప్రవేశపరీక్షకు సన్నద్ధం కావాలని జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) పేర్కొంది. ఆ వివరాలు ఎన్ఎంసీ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలిపింది.

ఏబీవీపీ మహాసభలు విజయవంతం

గాంధీనగర్, న్యూస్‌టుడే : ఒంగోలులో ఈ నెల 19వ తేదీ నుంచి మూడు రోజుల పాటు నిర్వహించిన ఏబీవీపీ 44వ మహాసభలు విజయవంతం అయ్యాయని రాష్ట్ర కార్యదర్శి యాగంటి వెంకట గోపి తెలిపారు. మంగళవారం ఆయన ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. మహాసభల్లో 600 మంది ప్రతినిధులు పాల్గొన్నారని చెప్పారు. మాజీ సహ చట్టం ప్రధాన కమిషనర్ హిరాలాల్ సమారియ పాల్గొని దిశానిర్దేశం చేశారని తెలిపారు. రాష్ట్రంలో విద్యారంగం సమస్యలపై మూడు తీర్మానాలను ఆమోదించినట్లు వెల్లడించారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కన్వీనర్ దుర్గారావు, మురళి, జైసాయి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయదారుల పట్టివేత

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : చుట్టుగుంట విశాలాంధ్ర రోడ్డులో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు యువకులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. కృష్ణలంకకు చెందిన షేక్ కరీముల్లా, షౌకత్‌అలీ, అభిషేక్ అనే ముగ్గురు విశాఖ జిల్లా నుంచి గంజాయి తీసుకువచ్చి విజయవాడలో ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు సమాచారం వచ్చింది. టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిఘా పెట్టారు. మంగళవారం విశాలాంధ్ర రోడ్డులో రాగా.. ముగ్గురిని పట్టుకున్నారు. 4 కిలోల సరకు స్వాధీనం చేసుకుని.. విచారణ నిమిత్తం సూర్యారావుపేట పోలీసులకు అప్పగించారు.

ప్రకటన

నా క్లయింటు విశాఖపట్నం, గాజువాక, అక్కిరెడ్డిపాలెం, బి.హెచ్.పి.వి., డోర్ నెం. 1-7-18/1 నందు కాపురస్తులయిన నక్కనబోయిన దుర్గారావు, తండ్రి. (లేటు) ఎన్. రాములు అనువారు ఈ క్రింద తెలుపబడిన షెడ్యూలు ఆస్తిని కృష్ణాజిల్లా, విజయవాడ, సత్యనారాయణపురం కాపురస్తులు అయిన కందర్ప [illegible]

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S. No. 280/2019

[illegible] ... వాది
[illegible] ... 12వ ప్రతివాది

[illegible] దావా సమన్లు పంపినను [illegible] సదరు దావా సమన్లు [illegible] Substitute సర్వీసు [illegible] ఉత్తర్వులు యిచ్చి ది. [illegible] వేసియున్నారు. కావున [illegible] గం. 10.30 నిలకు [illegible] గానీ, మీ వకీలు ద్వారా [illegible] తెలుపుకొనపలయును. [illegible] దావా తీర్మానించబడునని [illegible]

(శ్రీ కర్త వారి ఉత్తర్వుల ప్రకారం)
డి.ధర్మరాజు, అడ్వకేట్
తాడేపల్లిగూడెం, సెల్: 99122 43357
23-12-2025

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),
విజయవాడ, లొకేటెడ్: 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(Rule 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

[illegible]

తేది: 22.12.2025
ప్రదేశము: విజయవాడ
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆటపాటలతో లోక రక్షకునికి స్వాగతం

మానవాళికి శాంతిసందేశం అందించిన క్రీస్తు రాకను స్వాగతిస్తూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. విద్యార్థులు శాంటాక్లాస్, దేవదూత, జీసస్ వేషధారణలతో సందడి చేశారు. – నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే

జోరుగా.. హుషారుగా

10కే పరుగు వేదికపై నృత్యాల సందడి

విశాఖపట్నం, న్యూస్‌టుడే: పెసా మహోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం ఉదయం బీచ్‌రోడ్డులో 10కే పరుగు నిర్వహించారు. ప్రముఖ ఆర్చరీ క్రీడాకారిణి, అర్జున అవార్డు గ్రహీత జ్యోతి సురేఖ జెండా ఊపి పరుగును ప్రారంభించారు. కాళీమాత ఆలయం నుంచి తెన్నేటి పార్కు వరకు, అక్కడి నుంచి తిరిగి కాళీమాత ఆలయం వరకు పరుగు కొనసాగింది. పలు రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులతో పాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ముక్తా శేఖర్, ఏపీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ కృష్ణతేజ, ఏపీఎస్ఐఆర్‌డీ కమిషనర్ ముత్యాలరాజు పాల్గొన్నారు.

వణుకుతూ విధులు.. శుభ్రంగా వీధులు!

పారిశుద్ధ్య కార్మికులకు చలిగండం

ఎలమంచిలి, న్యూస్‌టుడే

జిల్లాలో రాత్రి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పడిపోతున్నాయి. చలి వణికిస్తోంది. పారిశుద్ధ్య కార్మికులు మాత్రం కోడి కూయక ముందే ఎముకలు కొరికే చలిలో విధులు నిర్వహిస్తున్నారు. తెల్లవారుజామునే వారికి కేటాయించిన ప్రాంతాలకు చేరుకుని రోడ్లు ఊడ్చి.. చెత్త తొలగించి.. కాలువలు శుభ్రం చేస్తున్నారు. పట్టణాలను స్వచ్ఛందంగా తీర్చిదిద్దడంలో వీరే కీలకం. వీరికి చలి నుంచి రక్షణ పొందేందుకు అవసరమైన సామగ్రిని పురపాలక సంఘాలు అందించడం లేదు. వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా చలిలో పనిచేయడంతో అనారోగ్యం బారిన పడుతున్నారు. ఎక్కువ మంది కార్మికులు జలుబు, దగ్గు, గొంతు నొప్పి, జ్వరాలతో బాధపడుతున్నారు. తమ కష్టాలు ఎవరూ పట్టించుకోవడం లేదని ఎలమంచిలి, నర్సీపట్నం పురపాలక సంఘాల్లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చలిలో శుభ్రం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికురాలు

జిల్లాలో ఎలమంచిలి, నర్సీపట్నం మున్సిపాలిటీలున్నాయి. వీటి పరిధిలో 193 మంది కార్మికులు పనిచేస్తున్నారు. రోజూ 81 కిలోమీటర్ల పొడవునా ఉన్న రోడ్లు శుభ్రం చేయాలి. ఇంటింటా తిరిగి 48 టన్నుల చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలి.

చలిని తట్టుకోవడానికి వీరికి అవసరమైన స్వెట్టర్లు, మంచు నుంచి తప్పించుకోవడానికి టోపీలు, కాలికి మోకాలి వరకూ బూట్లు, చేతి గ్లౌజులు, మాస్కులు అవసరం. ఈ రెండు మున్సిపాలిటీల్లో మాస్కులు, చేతి గ్లౌజులు తప్ప ఇతర సామగ్రి ఇవ్వడం లేదు. మాస్కులు, గ్లౌజ్‌లు కూడా ఏడాదికి రెండేసే ఇస్తున్నారు. ఇవి ఇచ్చిన నెలరోజులకే పాడైపోయి ఉపయోగించడానికి పనికి రాకుండా పోతున్నాయి. ఫలితంగా ఎటువంటి సామగ్రి లేకుండా విధులు నిర్వహించాల్సి వస్తోంది. కాలికి బూట్లు అయితే అసలు ఉండటం లేదు.

	ఎలమంచిలి	నర్సీపట్నం
పారిశుద్ధ్య కార్మికులు	90	103
రోజూ తుడవాల్సిన రోడ్లు	36 కి.మీ.	45 కి.మీ.
రహదారుల సంఖ్య	51	83
రోజూ వచ్చే చెత్త	18 టన్నులు	30 టన్నులు

కార్మికుల ఇబ్బందులు తొలగిస్తాం: కార్మికులు చలికి ఇబ్బంది పడకుండా మున్సిపాల్టీల పరంగా చొరవ తీసుకుంటాం. స్వెట్టర్ల కొనుగోలుకు ప్రభుత్వానికి నివేదిక పంపిస్తాం. – పల్లా శ్రీనివాసరావు, వి.చిట్టిబాబు, ఎలమంచిలి, నర్సీపట్నం శానిటరీ ఇన్‌స్పెక్టర్లు

రవి చూడని ఆదర్శం!

అంతంతమాత్రంగానే పీఎం సూర్యఘర్ అమలు

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

కాలుష్యరహిత సమాజ నిర్మాణానికి.. సంప్రదాయ ఇంధన వనరుల సమర్థ వినియోగానికి.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందడుగు వేశాయి. ప్రజలు సౌర విద్యుత్తు యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా రాయితీ అందిస్తూ పీఎం సూర్యఘర్ పథకాన్ని తీసుకొచ్చాయి. దీనిపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు జిల్లాలో ఐదు ఆదర్శ గ్రామాలను అధికారులు గుర్తించారు. ఈ గ్రామాల్లో పూర్తిస్థాయిలో సౌరవిద్యుత్తు యూనిట్ల ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మిగతా గ్రామాల సంగతి అటుంచి ఆదర్శ గ్రామాల్లోనే లక్ష్యానికి దూరంలో ఉండిపోయారు.

ఎస్.రాయవరంలో ఏర్పాటు చేసిన సౌర ఫలకాలు

ఆదర్శ గ్రామాల్లో అమలిలా..

గ్రామం	ఇళ్లు	దరఖాస్తులు	ఇప్పటివరకు పెట్టినవి
బయ్యవరం	1310	430	82
గుల్లేపల్లి	1103	472	55
తోటాడ	1632	549	6
గుడివాడ	907	137	72
గొలుగొండ	763	291	15
మొత్తం	5715	1879	230

జిల్లాలో ఐదువేల జనాభా కలిగిన బయ్యవరం, తోటాడ, గుడివాడ, గొలుగొండ, గుల్లేపల్లిలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేలా ఏడాది క్రితం ఎంపిక చేశారు. వీటిల్లో సెప్టెంబర్ చివరి నాటికే ప్రతి ఇంటికీ సోలార్ పెట్టించాలి. అలా చేస్తే.. ఈ ఐదింటిలో అధిక శాతం సోలార్ ఉత్పత్తి అయ్యే గ్రామానికి కేంద్రం రూ. కోటి నజరానాగా ఇస్తుంది. కానీ వీటిలో ఇప్పటివరకు కేవలం 230 ప్యానళ్లను మాత్రమే పెట్టగలిగారు. అధికారులే స్వయంగా ఎంపిక చేసిన ఆదర్శ గ్రామాలను కనీసం పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

నీరుగారుతున్న లక్ష్యం

జిల్లాలో పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా రెండేళ్లలో ఒక్కో నియోజకవర్గంలో 10 వేల ఇళ్లపై సోలార్ ప్యానళ్లు పెట్టించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. పథకం ప్రారంభమై.. ఇప్పటికే ఏడాదిన్నర దాటింది. ఇప్పటివరకు జిల్లాలో కేవలం 300 కనెక్షన్లు మాత్రమే పెట్టించారు. 7 వేల వరకు దరఖాస్తులు వచ్చినా.. బ్యాంకులు, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లలో ఆలస్యం, అధికారుల నిర్లక్ష్యంతో పథకం అమలులో తీవ్ర జాప్యం జరుగుతోంది.

ఇలా చేస్తే మేలు..

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అధికారులు తరచూ.. అవగాహన కార్యక్రమాలు చేయించాలి. రాయితీ, సోలార్ పెట్టుకోవడంతో కలిగే లబ్ధిని ప్రజలకు వివరించాలి. డ్వాక్రా సంఘాలకు పథకంపై అవగాహన చేసి.. సోలార్ పెట్టించుకునేలా ప్రోత్సహించాలి. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాంట్ల ఏర్పాటుకు చొరవ చూపాలి.

అవగాహన కల్పిస్తున్నాం

పథకం లబ్ధి, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను ప్రజలకు వివరిస్తున్నాం. రిజిస్ట్రేషన్లు కూడా వస్తున్నాయి. అధికారుల సమన్వయంతో ప్రజలకు పథకంపై అవగాహన కల్పిస్తున్నాం. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి లక్ష్యం చేరుకునేందుకు ప్రయత్నిస్తాం.

- రాజశేఖర్, పీఎం సూర్యఘర్ నోడల్ అధికారి, అనకాపల్లి

జనవరి నాటికి వైద్యుల ఖాళీల భర్తీ

నక్కపల్లి, న్యూస్‌టుడే: జనవరి నెలాఖరు నాటికి రాష్ట్రంలో వైద్య విధాన పరిషత్తు, జిల్లా ఆసుపత్రుల్లో వైద్యుల ఖాళీలను భర్తీ చేయనున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి సౌరభ్‌గౌర్ తెలిపారు. నక్కపల్లి 50 పడకల ప్రభుత్వాసుపత్రిని మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం రోగులతో మాట్లాడి స్థానికంగా అందుతున్న వైద్య సేవలు, రోగులకు అందించే భోజనం తదితర వివరాలను తెలుసుకున్నారు. సదరం నమోదు, ఆన్‌లైన్‌లో వివరాలు, వారి అర్హత గుర్తింపు తదితర వాటిపై క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రులు పది సహా వైద్యవిధాన పరిషత్తు పరిధిలోని ఆసుపత్రులతో కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 230 వైద్యశాలలు ఉన్నాయని తెలిపారు. వీటి పరిధిలో 100 మంది ఎంబీబీఎస్, 150 మంది వరకు ఇతర వైద్య నిపుణుల ఖాళీలున్నాయని పేర్కొన్నారు. వీటిని జనవరిలోగా భర్తీ చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో వైద్యులు అనూష, ఈశ్వరప్రసాద్, హెడ్ నర్సు వరలక్ష్మి తదితరులున్నారు.

నక్కపల్లి ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న సౌరభ్‌గౌర్

ఓపీ రాయించుకుని: ఆసుపత్రికి వచ్చిన సౌరభ్‌గౌర్ సాధారణ రోగిలా ఓపీ వద్దకు వెళ్లి తనకు ఓపీ చీటి రాయించుకున్నారు. తర్వాత వైద్యుడు వద్దకు వెళ్లి చీటిలో అవసరమైన మందులు రాయించుకున్నారు. తిరిగి వెళ్లే సమయంలో చీటీలో మందులు తీసుకుని వాటిని చూశారు. అనంతరం వాటిని వెనక్కి తిరిగి ఇచ్చారు. వివరాలను ఎక్కడ నమోదు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

‘ముస్తాబు’ అదిరింది

విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం

నర్సీపట్నం, న్యూస్‌టుడే

విద్యార్థుల ‘ముస్తాబు’ ముచ్చటగొలుపుతోంది. అందరూ ఇప్పుడు అందంపైనే దృష్టి సారిస్తున్నారు. ఇది వీరి ఆరోగ్యాలకు దోహదపడుతోంది. అద్దాల ముందు బారులు తీరి ఒకరి తరువాత ఒకరు అందాన్ని మెరుగు దిద్దుకుంటున్నారు. ఈ తరహా అలంకరణ వీరిలో కొత్త ఉత్సాహం, ఆత్మవిశ్వాసం రెట్టింపు చేస్తోంది. దీనిని అందరూ పాటిస్తుంది లేనిది బడుల్లోని లీడర్లు పర్యవేక్షిస్తున్నారు. వీటన్నింటి నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ‘ముస్తాబు’ కార్యక్రమం విద్యా రంగంలో కొత్త ఒరవడికి నాంది పలికినట్లయింది.

★ విద్యార్థుల్లో ఆరోగ్యానికి తోడు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించే ధ్యేయంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. వసతిగృహాలతో కూడిన సంస్థలు, అన్ని ప్రభుత్వ పాఠశాల్లో దీనికి ముస్తాబు కార్నర్లు ఏర్పాటయ్యాయి. తాము అందంగా తయారవ్వాలనే విషయాన్ని నిత్యం గుర్తుచేసేలా ఇవి పిల్లలను ఆహ్వానిస్తున్నాయి. వీటిలో అద్దం, దువ్వెన, నెయిల్ కట్టర్, తల నూనె తదితర అలంకరణ సామగ్రి ఉంటున్నాయి. వసతిగృహాలు, బడుల్లో నియమితులైన లీడర్లు ఈ కార్యక్రమం అమలవుతున్న తీరును పరిశీలిస్తున్నారు. రోజూ స్నానం చేయడం, ఉతికిన దుస్తులు ధరించడం, గోళ్లు కత్తిరించుకొని తల పెరగకుండా అందంగా తయారుకావడం తదితర అన్నింటినీ వీరు నిశితంగా పర్యవేక్షిస్తున్నారు.

హాస్టల్‌లో ముస్తాబవుతున్న విద్యార్థులు

★ ఇందులో విద్యార్థులను ప్రోత్సహించేందుకు కిరీట బహూకరణ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు నిర్ణయించారు. వారంపాటు ముస్తాబు నిబంధనలు పక్కాగా పాటించి ఉత్తమంగా నిలిచే పిల్లలకు గోల్డ్ క్రౌన్, సిల్వర్ క్రౌన్ బహూకరించనున్నారు. పాఠశాల అలాగే హాస్టళ్లలోని విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఇందులో లీడర్లుగా నియమితులయ్యే అవకాశం కల్పిస్తున్నారు. దీంతో అందరిలోనూ నాయకత్వ లక్షణాలు వృద్ధి చెందడంతో పాటు వారంతా నిబంధనలను తప్పక పాటిస్తారని భావిస్తున్నారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలోని పిల్లలందరికీ జేబులో ఉంచుకోవడానికి వీలుగా ఒక రుమాలు, దువ్వెన ఇచ్చేలా ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆదేశించామని సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి రామానందం తెలిపారు.

అందరిలోనూ కొత్తదనం: ఈ ముస్తాబుతో ఇప్పుడు విద్యార్థులు అందరిలోనూ ముందెన్నడూ లేని కొత్తదనం కనిపిస్తోంది. ఎవరికివారే కిరీటాన్ని దక్కించుకోవాలని పోటీ పడుతున్నారు. ప్రతి ఒక్కరూ అందంగా, శుభ్రంగా ఉండాలని కోరుకుంటున్నారు. – ఎస్.గౌతమ్, పదో తరగతి

బాధ్యత పెరిగింది: ఇందులో లీడర్లుగా ఉంటున్న వారందరికి బాధ్యతలు పెరిగాయి. వారంతా నిబంధనలు పాటిస్తూ మిగతా వారిని ఆచరించేలా పక్కాగా పర్యవేక్షిస్తున్నారు. ఎవరు పాటించకపోయినా వెంటనే ముస్తాబు కార్నర్లకు పంపించి వారిలో మార్పు వచ్చేలా చూస్తున్నారు. – జి.మిత్రసేన, తొమ్మిదో తరగతి

మధ్యాహ్న భోజనంలో గుడ్డు గుటుక్కు!

ఎలమంచిలి, న్యూస్‌టుడే

జిల్లాలోని పలు పాఠశాలలకు కోడిగుడ్ల సరఫరా నిలిచిపోయింది. గుత్తేదారుకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా వీటిని పంపకపోవడంతో రెండు రోజులుగా గుడ్డు లేకుండానే విద్యార్థులకు భోజనం పెడుతున్నారు. కొన్ని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు అంగన్‌వాడీ కేంద్రాల నుంచి గుడ్లు అప్పుతెచ్చుకుని పెడుతున్నారు. అక్కడ కూడా నిల్వ లేకపోవడంతో ఎలమంచిలి పట్టణంలో సహా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని పాఠశాలల్లో సోమవారం, మంగళవారం విద్యార్థులకు మామూలు కూరతోనే భోజనం వడ్డించారు. కోడిగుడ్డు ధర రికార్డు స్థాయిలో పెరగడంతో గుత్తేదారు సరఫరా నిలిపివేసి ఉంటారని ఉపాధ్యాయులు భావిస్తున్నారు. జిల్లాలోని చాలా మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొందని మధ్యాహ్న భోజన పథకం అమలు కమిటీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో శనివారం మినహా ప్రతిరోజూ భోజనంతోపాటు విద్యార్థులకు గుడ్డు ఇవ్వాలి. మంగళవారం గుడ్డుతో కూరవండి పెట్టాలి. ఎలమంచిలి పట్టణంలోని కొత్తపేట, స్టేషన్‌రోడ్, ఉన్నత పాఠశాలల్లో రెండు రోజులుగా గుడ్డు లేకుండానే భోజనం పెట్టారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగన్‌వాడీ కేంద్రం నుంచి గుడ్లు అప్పు తెచ్చారు. ఇక్కడ ఉన్నత పాఠశాల కళాశాలతో కలిపి 700 మంది విద్యార్థులున్నారు. అంగన్‌వాడీల నుంచి 150 గుడ్లు మాత్రమే ఇవ్వడంతో అందరికీ చాలలేదు. మున్సిపాలిటీలోని విలీన గ్రామాలతో సహా మండలంలోని అన్ని పాఠశాలల్లో ఇదే పరిస్థితి నెలకొంది. గుత్తేదారు స్పందించకపోవడంతో విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఈవిషయం ఫిర్యాదు చేశామని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.

చాలా మండలాలకు సరఫరా కాలేదు

ఒక్క ఎలమంచిలి మండలానికే కాదు.. చాలా మండలాలకు సరఫరా నిలిచిపోయింది. సేకరణలో జాప్యం, స్టాంపింగ్ వేయడం ఆలస్యం కావడం వల్ల సరఫరా ఆగిందని గుత్తేదారు చెబుతున్నారు. సరఫరా పునరుద్ధరించమని ఆదేశించాం. త్వరలోనే సమస్య పరిష్కరిస్తాం. – పి.అరుణ్‌కుమార్, ఎంఈఓ–2, ఎలమంచిలి

అడుగడుగునా మోసం.. అవగాహనతో కళ్లెం

జాతీయ వినియోగదారుల దినోత్సవం నేడు

నెహ్రూచౌక్ (అనకాపల్లి), అచ్యుతాపురం, న్యూస్‌టుడే

» అనకాపల్లికి చెందిన తారకేశ్వరరావు నిర్మిస్తున్న గృహానికి సంబంధించి ఎలక్ట్రికల్ వస్తువులను విశాఖలో కొనుగోలు చేశారు. ఇదే వస్తువుల ధరను మరో దుకాణంతో పోల్చగా వ్యత్యాసం ఉందని గమనించారు. దుకాణదారుడిని అడిగినా పట్టించుకోలేదు. ఏమిచేయాలో తెలియక మిన్నకుండిపోయాడు.

» ఎలమంచిలికి చెందిన శ్రావణి ఈ-కామర్స్ సంస్థలో ఆన్‌లైన్ ద్వారా టీవీ కొన్నారు. ఇది వారంరోజుల్లోనే మరమ్మతులకు గురైంది. సంస్థ ప్రతినిధులతో మాట్లాడినా పట్టించుకోలేదు.

సేవా లోపం లేకుండా సరైన ధర, తూకం, నాణ్యత, స్వచ్ఛత కలిగినవి పొందే హక్కు వినియోగదారులకు ఉంది. ప్రస్తుతం అన్నిచోట్ల మోసాలు పెరిగిపోయాయి. వస్తు సేవల్లో నాణ్యత కొరవడినా, నష్టపోయినా ఎలాంటి రుసుం లేకుండా వినియోగదారుల కమిషన్‌లో కేసు వేసి పరిహారం పొందవచ్చు. ఏదైనా వస్తువు కొనుగోలు చేసినప్పుడు రసీదు పాటు వారంటీ, గ్యారంటీ కార్డుల్లో యజమాని సంతకం, ముద్రతో సహా తీసుకోవాలి. ఏదైనా సమస్య ఎదురైతే వీటి ద్వారా వినియోగదారుల కమిషన్, ఫోరంలో ఫిర్యాదు చేయొచ్చు. కష్టనష్టాలు ఎక్కడ ఎదురైనా నివసించే ప్రదేశంలో ఉన్న వినియోగదారుల కమిషన్‌లో ఫిర్యాదు చేయొచ్చు. వస్తువులపై కంపెనీ పేరు, చిరునామా, వస్తువు పేరు, బరువు తదితర వివరాలుండాలి.

గత ఐదేళ్లలో నమోదైన కేసులు

ప్రతి ఏడాది జిల్లాలో వినియోగదారుల కమిషన్‌లో 250 నుంచి 400 కేసులు నమోదవుతున్నాయి. జిల్లాలో కేసుల వివరాలు..



వీటిలో ఆన్‌లైన్ షాపింగులు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఈ కామర్స్ సంస్థలు, హోటల్స్, బీమారంగం, భవన నిర్మాణాలకు సంబంధించి ఎక్కువ కేసులు నమోదయ్యాయి.

మోసానికి గురైతే...

వినియోగదారుల చట్టం పరిధిలోకి వచ్చే ప్రతి వస్తు, సేవలపై న్యాయం పొందే వీలుంది. ఫిర్యాదు చేసే అంశానికి సంబంధించిన డాక్యుమెంటు కాపీలు జత చేయాలి. ఫిర్యాదును జిల్లా వినియోగదారుల కమిషన్‌కు స్వయంగా గానీ, రిజిస్టర్ పోస్టు ద్వారా పంపొచ్చు. ఫిర్యాదు సంఖ్య ఇచ్చే వరకు వినియోగదారుడు శ్రద్ధ కనబరచాలి. జాతీయ హెల్ప్ లైన్ 1915, టోల్‌ఫ్రీ నం. 1800 114 000 ద్వారా సమాచారం తెలుసుకోవచ్చు.

ఎక్కడి నుంచైనా ఫిర్యాదు చేయొచ్చు

డిజిటల్ ఉత్పత్తులు సహా అన్ని వస్తువులు, సేవలకు ఈ చట్టం వర్తిస్తుంది. ఎలక్ట్రానిక్ లావాదేవీలు, టెలీషాపింగ్, మల్టీలెవెల్ మార్కెటింగ్, ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ కొనుగోళ్లు, జీవిత బీమా, విద్యుత్తు, రైల్వే, ఆర్టీసీ, సినిమా థియేటర్లు, విద్యా సంస్థలు, అపార్ట్‌మెంట్లు, టూరిస్టు సర్వీస్, ట్రాన్స్‌పోర్టు సర్వీస్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే కార్యకలాపాల్లో లోపాలుంటే పరిహారం పొందొచ్చు.

పరిహారం పొందా!: ఆన్‌లైన్ ద్వారా సెల్‌ఫోన్ కొనుగోలుచేసి మోసపోయాను. కొత్తఫోన్ ఇవ్వాలని ఎన్నిసార్లు కోరినా పట్టించుకోకపోవడంతో మానసికంగా ఇబ్బందిపడ్డాను. దీనిపై వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేశా! ఏడాది తరవాత ఫోన్ ధరతో పాటు కేసు ఖర్చులకింద మరో రూ. 20 వేలు అందించారు. ప్రతి ఒక్కరూ వినియోగదారుల హక్కులపై అవగాహన పొందితే సమాజంలో మోసాలు చాలా వరకు తగ్గుతాయి. – కాశీనాయుడు, పూడిమడక

వెంకన్న ఆలయ అభివృద్ధికి రూ.5.46 కోట్లు

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపమాక వెంకన్న ఆలయ అభివృద్ధికి మంత్రి అనిత తితిదే ద్వారా రూ. 5.46 కోట్లు మంజూరు చేయించినట్లు నక్కపల్లి ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు కొప్పిశెట్టి బుజ్జి, నియోజకవర్గ సమన్వయకర్త కొప్పిశెట్టి వెంకటేష్ వెల్లడించారు. ఆలయం వద్ద మంగళవారం మాట్లాడుతూ నిధుల మంజూరుకు సంబంధించి ఉత్తర్వులు వచ్చాయని, దీనిలో భాగంగా కొండపైకి వెళ్లే మెట్ల మార్గం విస్తరణ, షెడ్డు నిర్మాణానికి రూ. 2.32 లక్షలు, డార్మెటరీ, గదుల నిమిత్తం రూ. 1.78 కోట్లు, వార్షిక కల్యాణ షెడ్డుకు రూ. 80 లక్షలు, ధ్వజస్తంభం వద్ద షెడ్డుకు రూ. 34 లక్షలు, వాహన మండపం మరమ్మతులకు రూ. 10 లక్షలు, తాగునీరు, ప్రసాదాల తయారీకి రూ. 12 లక్షలు విడుదల చేశారన్నారు. త్వరలోనే తితిదే ఇంజినీరింగ్ అధికారులు ఈ పనులన్నీ చేపట్టి పూర్తి చేయనున్నారన్నారు. తెదేపా మండలశాఖ అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు, కురందాసు నూకరాజు, గోసల చినతాతారావు, అయినంపూడి అప్పలరాజు పాల్గొన్నారు.

ఉక్కులో అప్రెంటీస్ ప్రకటన విడుదల

విశాఖపట్నం: విశాఖ ఉక్కులో గ్రాడ్యుయేట్ అప్రెంటీస్‌షిప్ ట్రైనింగ్, టెక్నికల్ అప్రెంటీస్‌షిప్ ట్రైనింగ్‌ల కోసం ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, నాన్ గ్రాడ్యుయేట్లు, డిప్లమో హోల్డర్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రకటన విడుదల చేశారు. 2023, 24, 2025 సంవత్సరాల్లో ఉత్తీర్ణులైనవారే అర్హులు. ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ అభ్యర్థులు 150 మంది, డిప్లమో వారు 50 మందికి అవకాశం ఉంది.

IREP CREDIT CAPITAL

We are Hiring!

Walk-in Drive 24th & 25th Dec

Walk-in Timing 10:00 AM to 5:00 PM

LAP Sales Officer / Sr. Sales Officer

Visakhapatnam
45-47-19/1, 2nd Floor, 80 Feet Road, Akkayyapalem, Opp. Puttabangaramma Temple, Visakhapatnam, PIN Code: 530016

Eswara Rao Duppati
9000823388
Anakapalle, Bobbili, Tuni, Visakhapatnam

Requirements
- LAP Sales Exprerience with Banks/ NBFC
- Any Graduate/ Post-Graduate/ Undergraduate
- DL & Two Wheeler Mandatory
- Carry copy of past 3 months pay slips & Aadhar & PAN Card for instant offer

Benefits
- Salary best in the industry
- Attractive Performance Incentive
- PF/ ESIC/ Medical Insurance
- Accidental & Life Insurance Coverate
- Career Growth

IREP Credit Capital never charges money for jobs or authorizes anyone to do so. Stay cautious. Report suspicious activity to hr@irepglobal.com

బృహత్తర ప్రణాళికకు తొలి అడుగు

చోడవరం, న్యూస్‌టుడే: జిల్లాలో 13 మండలాలను విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీలోకి (వీఎంఆర్‌డీఏ)లో చేర్చారు. వీఎంఆర్‌డీఏ పరిధిలో తాజాగా 2,500 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణాన్ని చేర్చిన విషయం విదితమే. చోడవరం, బుచ్చెయ్యపేట, రావికమతం, రోలుగుంట, గొలుగొండ, నాతవరం, దేవరాపల్లి, చీడికాడ, కోటవురట్ల, మాడుగుల, కె.కోటపాడు మాకవరపాలెం మండలాలతోపాటు విజయనగరం జిల్లాకి చెందిన మెరకముడిదాం మండలం చేరాయి. ఈ 13 మండలాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, అందుకు అనుగుణంగా బృహత్తర ప్రణాళిక (మాస్టర్‌ప్లాన్) రూపకల్పన బాధ్యతను హైదరాబాదుకు చెందిన సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ అర్బన్ ప్లానింగ్ డివిజన్ (సీఓఈయూపీడీ)కి అప్పగించారు. ఈ సంస్థ తరఫున ఖరగ్‌పూర్‌కు ఐఐటీకి చెందిన ఆర్కిటెక్చర్ అండ్ రీజినల్ ప్లానింగ్ విభాగాధిపతి తారక్‌నాథ్ మజుందార్ నేతృత్వంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. గౌరవ్‌దాస్ మహాపాత్రో బృందం జిల్లాలో పరిస్థితులను అధ్యయనం చేసేందుకు పర్యటిస్తున్నారు.

మాస్టర్ ప్లాన్ గురించి వివరిస్తున్న తారక్‌నాథ్ మజుందార్-గౌరవదాస్ మహాపాత్రో

★ పర్యాటకం, వ్యాపారం, మౌలిక వసతులు, సేవా, పర్యావరణం తదితర అంశాలపై వీరు అభిప్రాయాలను సేకరిస్తారు. ఇందులో భాగంగా ఆయా మండలాల పరిధిలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కార్యదర్శులతో సమావేశాలను నిర్వహించి మౌఖికంగా, లిఖితపూర్వకంగా సమాచారాన్ని సేకరించే పని చేపట్టారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పేర్కొనే అభివృద్ధి పరమైన అంశాన్నింటికీ బృందం తెలుసుకొని వీటిపై నివేదిక రూపొందిస్తారు. దీనిపై చర్చించేందుకు మరోసారి స్థానిక సంస్థల ప్రతినిధులతో సమావేశమవుతారు. మార్పులు చేర్పులు ఉంటే చేస్తారు. మాస్టర్‌ప్లాన్ ప్రథమ నివేదికపై అభిప్రాయాలను తెలుసుకుని తదుపరి నివేదికను సిద్ధం చేసి వీఎంఆర్‌డీఏకు అందజేస్తారు.

అభిప్రాయాలు తీసుకుంటున్నాం

13 మండలాల్లోని చేపట్టాల్సిన అభివృద్ధితో పాటు కనీస సదుపాయాల కల్పన, ఆటల కోసం క్రీడాభివృద్ధి అంశాలపై స్థానిక సంస్థల ప్రతినిధులు, కార్యదర్శుల అభిప్రాయాలను తీసుకుంటున్నాం. దీనిపై అధ్యయనం చేసి మళ్లీ అభిప్రాయాలను తీసుకుని తదుపరి తుది నివేదికను తయారు చేస్తాం. ఇందుకుగాను మండలాల వారీగా పర్యటనలు చేస్తున్నాం. ఇప్పటికే ఏడు మండలాల్లో సదస్సులు నిర్వహించాం. త్వరలోనే మిగతా మండలాలు పర్యటిస్తాం. నివేదిక ఇచ్చేందుకు కాలపరిమితి లేదు. గ్రామాల్లో పట్టణాభివృద్ధి తరహా మౌలిక సదుపాయాల కల్పనకే మా అధ్యయనం.

- డా.తారక్‌నాథ్ మజుందార్, గౌరవ్‌దాస్ మహాపాత్రో

సరిలేరు మాకెవ్వరూ..

ఆటపాటలు, క్రీడాపోటీలు ఏవైనా కానీ.. ప్రోత్సహిస్తే తాము సాధించలేనిది ఏదీ ఉండదని నిరూపించారు దివ్యాంగ బాలలు. దివ్యాంగుల్లో సత్తా వెలికితీసే లక్ష్యంతో పాఠశాల విద్యాశాఖ, సమగ్రశిక్షా సహిత విద్యా విభాగం వారిని ఎవరెస్ట్ అధిరోహణకు సిద్ధం చేస్తున్నాయి. ఇందుకు అర్హులను ఎంపిక చేసేందుకు జోనల్ స్థాయి క్రీడా పోటీలు అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో మంగళవారం నిర్వహించారు. అనకాపల్లి, అల్లూరి, కాకినాడ, విశాఖ జిల్లాల నుంచి 182 మంది దీనికి హాజరై ప్రతిభలో తామెవరికీ తీసిపోమని నిరూపించారు. దివ్యాంగ చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం నింపడానికి క్రీడలు దోహదపడతాయని రాష్ట్ర సమగ్ర శిక్ష సలహాదారు నరసింహ తెలిపారు.

– నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే

అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో పోటీపడుతున్న దివ్యాంగులు

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

పదవీ విరమణ శుభాకాంక్షలు
ఈనాడు క్లాసిఫైడ్స్
జన్మదిన శుభాకాంక్షలు
జయంతి, వర్ధంతి
లీగల్ ప్రకటనలు
అంత్యక్రియలు,

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

80087 09638

(c) eenadu

ప్రసూతి సెలవులోకి జేసీ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా సంయుక్త కలెక్టర్ జాహ్నవి ప్రసూతి సెలవులోకి వెళ్లారు. ఆరు నెలల పాటు విధులకు దూరంగా ఉండనున్నారు. ఈ మేరకు కలెక్టర్ విజయకృష్ణన్‌ను మంగళవారం సెలవు సమాచారం అందించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లనున్నారు. జాహ్నవి స్థానంలో కొత్తవారిని నియమించే వరకు జేసీ బాధ్యతలను సైతం కలెక్టర్ నిర్వహిస్తారు.

అడ్డురోడ్డులో మెగా జాబ్‌మేళా 27న

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డులోని ఎస్‌వీఎస్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 27న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెదేపా నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు. కళాశాలలో తెదేపా మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, నాయకులతో కలిసి మంగళవారం జాబ్‌మేళా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ మేళాలో సుమారు 15 బహుళ జాతీయ కంపెనీలు 800 ఉద్యోగాలు కల్పించనున్నాయని తెలిపారు. ఇంటర్వ్యూలకు పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఐటీఐ, డిప్లొమా చదివిన 18 నుంచి 35 ఏళ్లమధ్య యువత పాల్గొనవచ్చని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ రాపర్తి రాము, నైపుణ్యాభివృద్ధి జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి శ్రీనివాస్, కొరుప్రోలు సహకార సంఘం అధ్యక్షుడు గుర్రం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న తెదేపా నాయకులు, కళాశాల సిబ్బంది

అటు అర్ధశతకం... ఇటు 'హ్యాట్రిక్'

ఉత్సాహంగా 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025'

పోటీలో ఆసక్తికర దృశ్యం

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : ఆంధ్ర మెడికల్ కళాశాల మైదానంలో 'ఈనాడు- ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో జరుగుతున్న 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 (ఈఎస్ఎల్)' టోర్నీలో మంగళవారం వివిధ జట్ల క్రీడాకారులు మెరుగైన ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ అండ్ పీజీ (రుషికొండ) జట్టు క్రీడాకారుడు జె.అఖిల్ 'ధనిక్ భారత్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే'గా ఎంపికయ్యాడు.

◆ **ఆదర్శ్ డిగ్రీ కాలేజ్ (విశాఖ) 'వర్సెస్' బెహరా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (నరవ) :** తొలుత ఆదర్శ్ డిగ్రీ కళాశాల జట్టు 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 58 పరుగులు చేసింది. జట్టులో ఎస్.హేమచంద్ 13, టి.ప్రశాంత్ 10 పరుగులు చేశారు. బెహరా కాలేజ్ బౌలర్ దినేష్ రెండు వికెట్లు తీశాడు. అనంతరం బెహరా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లు నష్టానికి 55 పరుగులు చేసింది. జట్టులో మహేష్ 13, కార్తిక్ 12 పరుగులు చేశారు. ఆదర్శ్ కాలేజ్ జట్టు బౌలరు టి.ప్రశాంత్ 2 వికెట్లు తీశాడు.

గెలుపొందిన ఆదర్శ్ డిగ్రీ కాలేజ్ జట్టు

◆ **గీతం కాలేజ్(రుషికొండ) 'వర్సెస్' ఆదిత్య డిగ్రీ కాలేజ్ (గోపాలపట్నం) :** మొదట గీతం కాలేజ్ జట్టు 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 128 పరుగులు చేసింది. జట్టులో ప్రదీశ్‌సాయి 51(24 బంతుల్లో, 4×4, 4×6) అర్ధ శతకం చేశాడు. ఎన్పి. తేజస్ 17 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఆదిత్య జట్టు బౌలర్లు సాయిదినేష్, మోహన్‌కుమార్, చంద్రమౌళి తలో వికెట్ తీశారు. తర్వాత ఆదిత్య డిగ్రీ కాలేజ్ జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 49 పరుగులు మాత్రమే చేసింది. జట్టులో ఎస్.లలితానంద 19, ఎన్.సాయితేజ 17 పరుగులు చేశారు. గీతం కాలేజ్ బౌలర్లు ఎస్.రామ్‌చరణ్ 3, మణికంఠ 2 వికెట్లు తీశారు.

విజయానందంలో గీతం కాలేజ్ జట్టు

ప్రదీశ్‌సాయి(51)

◆ **గాయత్రి విద్యా పరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ అండ్ పీజీ (రుషికొండ) 'వర్సెస్' విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ (దువ్వాడ):** తొలుత గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ జట్టు 10 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 99 పరుగులు చేసింది. జట్టులో జె.అఖిల్ 49, ఎండీ సల్మాన్ 28 పరుగులు చేశారు. విజ్ఞాన్ జట్టు 10 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 37 పరుగులు చేసింది. డి ఆనంద్ 10 పరుగులు చేశాడు. గాయత్రి విద్యాపరిషత్ జట్టు బౌలర్లు వి. దుర్గాప్రసాద్ 9 పరుగులు ఇచ్చి హ్యాట్రిక్ వికెట్లు తీయగా, జె.అఖిల్ 2 వికెట్లు పడగొట్టాడు.

గెలుపొందిన గాయత్రి విద్యాపరిషత్ డిగ్రీ అండ్ పీజీ జట్టు

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

జె.అఖిల్ (49 పరుగులు, 2 వికెట్లు)

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR Shopping Mall — The joy of life
Gift Partner: KL University (Deemed to be University)
Regional Sponsor: GGU Godavari Global University, Rajahmahendravaram, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Digital Partner: ఈనాడు.నెట్, ETV Bharat
Dolphin Diagnostic Services
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
Organised by ఈనాడు ఈతరం క్లబ్

★ **నేటి మ్యాచ్‌లు (24-12-25):** ★ **ఉదయం 8 గంటలకు :** విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (దువ్వాడ) × శ్రీ కన్యక డిగ్రీ కళాశాల (విశాఖ). ★ **10 గంటలకు :** ప్రిజమ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల (విశాఖ) × వీఎస్ డిగ్రీ కాలేజ్ (న్యూ గాజువాక). ★ **మధ్యాహ్నం 12 గంటలకు :** బాబా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ × ఆదిత్య డిగ్రీ కాలేజ్(అనకాపల్లి).

25న మ్యాచ్‌లు లేవు

26న జరిగే మ్యాచ్‌లు: ★ **ఉదయం 8 గంటలకు :** గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ అండ్ పీజీ కోర్సెస్- అటానమస్ (ఎంవీపీకాలనీ) × అలయన్స్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ ★ **10 గంటలకు :** డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ × అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ★ **మధ్యాహ్నం 12 గంటలకు:** ఏవీఎన్ డిగ్రీ కాలేజ్ × ఉషోదయ డిగ్రీ కాలేజ్ (చోడవరం).

ముగిసిన ఉపాధ్యాయుల క్రీడా పోటీలు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల జిల్లా క్రికెట్, త్రోబాల్ పోటీలు మంగళవారం ఇక్కడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో సందడిగా నిర్వహించారు. పురుషుల క్రికెట్‌లో గొలుగొండ జట్టు విన్నర్స్‌గా, బుచ్చయ్యపేట జట్టు రన్నర్స్‌గా నిలిచారు. మహిళల త్రోబాల్ పోటీలో నర్సీపట్నం జట్టు విన్నర్స్‌గా, రాంబిల్లి జట్టు రన్నర్స్‌గా నిలిచారు. విజేతలకు జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావునాయుడు ట్రోఫీలను, జ్ఞాపికలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ పిల్లల చేత ఆటలాడించే ఉపాధ్యాయులు తాము చిన్నపిల్లల్లా మారి పోటీలో పాల్గొనడం ముచ్చటగా ఉందన్నారు. ఈ పోటీలను మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర ప్రారంభించారు. జడ్పీటీసీ సభ్యురాలు సుకల రమణమ్మ, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డీజీనాథ్, ఎంఈవో చీడిపల్లి తలుపులు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ విజేత గొలుగొండ జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న డీఈఓ అప్పారావు నాయుడు

త్రోబాల్ పోటీలో గెలుపొంది ట్రోఫీ చూపుతున్న నర్సీపట్నం జట్టు

ఆరోగ్య కేంద్రాలకు ఎన్‌టీపీసీ ఆర్థిక సాయం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఆరోగ్య కేంద్రాల్లో వసతుల కల్పనకు కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద ఎన్‌టీపీసీ రూ. 1.21 కోట్లు కేటాయించింది. ఈ సంస్థ ఏజీఎం బి.బి.పాత్ర, సీఎస్‌ఆర్ సెక్షన్ ఉద్యోగులు ప్రకాశరావు, శివం, ప్రతాప్ సింగ్ మంగళవారం కలెక్టర్ విజయకృష్ణన్‌కు చెక్ అందించారు. పోలీసు శాఖ కంట్రోల్ రూం నిర్మాణానికి మరో రూ. 50 లక్షలు అందించారు. ★ ప్రభుత్వం ఏసు క్రీస్తు జన్మదిన వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుందని కలెక్టర్ విజయకృష్ణన్ పేర్కొన్నారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా కలెక్టర్ కేక్ కట్ చేశారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు చెక్కు అందిస్తున్న ఎన్టీపీసీ ప్రతినిధులు

బలవంతపు భూసేకరణ సరికాదు

కొత్తూరు (అనకాపల్లి): పరిశ్రమల పేరిట బలవంతంగా భూసేకరణ చేస్తూ రైతులకు నరకం చూపిస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జె.వి. సత్యనారాయణమూర్తి ఆరోపించారు. అనకాపల్లిలో మంగళవారం సీపీఐ శత వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా 'పరిశ్రమల పేరుతో బలవంతపు భూసేకరణ' అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన ప్రసంగించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆచార్య రామచంద్రయ్య, ఆర్.అప్పలరాజు, బాలేపల్లి వెంకటరమణ, రావు జగ్గారావు, కె.రాధాకృష్ణ, వై.ఎన్.భద్రం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జేవీ సత్యనారాయణమూర్తి

గోవాడ రైతులు, కార్మికులను ఆదుకోవాలి

కొత్తూరు (అనకాపల్లి): గోవాడ చక్కెర కర్మాగారం రైతులు, కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని రైతు సంఘం, సీఐటీయూ బాధ్యులు వి.వి.శ్రీనివాసరావు, కర్రి అప్పారావు డిమాండ్ చేశారు. మంగళవారం అనకాపల్లి ఆర్టీసీ బస్‌స్టేషన్ వద్ద నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించి జిల్లా కేన్ సహాయ కమిషనర్ కె.లోకేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు గంటా శ్రీరామ్, గండి నాయనబాబు, గునూరు వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ప్రతినిధుల నిరసన

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
ప్రాంతీయ కార్యాలయం, విజయనగరం, శ్రీ లలిత టవర్స్, ఫ్లాటు నెం. 301, స.నెం. 14/4, బొడార రోడ్, కనపాక, విజయనగరం-535 003
E-mail: rso.rovizianagaram@unionbankofindia.bank.in Website: www.unionbankofindia.com
నమోదు చేయుటకు (ఎమ్ ప్యానల్‌మెంట్) ప్రకటన
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఒక ప్రముఖ జాతీయ బ్యాంకు వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయనగరం ప్రాంతంలోని వారి శాఖలు/కార్యాలయాలు / ఏటీఎంల కోసం సీసీటీవి, సెక్యూరిటీ అలారం, ఫైర్ అలారం, టైమ్ లాక్ & బయోమెట్రిక్ యాక్సెస్ సిస్టమ్ వంటి భద్రతా పరికరాల సరఫరా, సంస్థాపన మరియు నిర్వహణ కోసం విక్రేతలు / సంస్థలను ఎంప్యానెల్ చేయాలని కోరుకుంటోంది. ఆసక్తి గల సంస్థలు / విక్రేతలు/ సరఫరాదారులు మరిన్ని వివరాలు మరియు పత్రాల డౌన్‌లోడ్ కోసం మా బ్యాంకు వెబ్‌సైటు: www.unionbankofindia.co.in లేదా ప్రభుత్వ టెండర్ల వెబ్‌సైటు https://eprocure.gov.in ను సందర్శించవచ్చు. ఏ ఒక్క కారణం చూపకుండా అన్ని దరఖాస్తులను నిరాకరించుటకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి సర్వ హక్కులు గలవు.
24 డిసెంబరు, 2025. అసిస్టెంట్ జనరల్ మేనేజర్

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

BUSINESS OFFER

ఎలక్ట్రికల్ వర్క్ సబ్ కాంట్రాక్టర్లు కావలెను
నర్సీపట్నం అడ్డురోడ్డు వద్ద జరుగుతున్న అపార్ట్‌మెంట్ ప్రాజెక్టు కొరకు ఎలక్ట్రికల్ వర్క్ సబ్ కాంట్రాక్టర్లు కావలెను.
V.R. Nirman (P) Ltd. Seethammadhara, VSP-13 Contact: 9490240735

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లోGovt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదాలేదా నెలవారీవడ్డీకి పర్సనల్‌లోన్స్ ఇవ్వబడును. ఆయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ 7386201191.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ మం. గోవిందపురం రోడ్డు, హైవేకి 1/2km తా.రోడ్డు ఫేసింగ్, 9ఎకరాలు కొబ్బరితోట &13ఎకరాలు 100' రోడ్డు ఉన్న స్థలం అమ్మకం. 9440255187

PLOT FOR SALE

SUJATHANAGAR

సుజాతనగర్‌లో 167గ॥లు వుడా LP & చినముషిడివాడలో 170గ॥లు వుడా N/F స్థలంలు అమ్మకం. ✆ 6281307400/ 9985049722.

SHOP FOR SALE

GENERAL

10'x11' shop at Anuratna Commercial Complex, Dwarakanagar, Vizag. Contact: 9885969483.

WANTED

GENERAL

వైజాగ్ RTC కాంప్లెక్స్ 25KM పరిధిలో 15,000- 40,000 Sft. వరకు Rent/ Purchase/Long Leaseకు కావలెను. ✆ 7989494916.

TO LET

GENERAL

3BHK for Rent, East Point Colony, Main Road facing balcony with bird Net, First Flr, No car parking, only 2Wheeler. Contact: 9000249472

JOBS

Tele Callers (F) & Office Executive (M) for reputed Bank Loans DSA at Akkayyapalem. Qlf: Inter & above. Cont: 7386116699.

Wanted Marketing Executives & Auto Drivers for Well Reputed FMCG Products work at Sagarnagar, Vizag. Cont: 9030147666.

అయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్ వైజాగ్‌లో పనిచేయుటకు * లోన్ ఆఫీసర్స్ M/F కావలెను. కంప్యూటర్‌లో అనుభవం కలిగిన Female అభ్యర్థినులు కావలెను. జీతం: 18,000 to 25,000 నోటార్గెట్స్, ఇన్సెంటివ్. 2 వీలర్ మస్ట్ ✆ 7093267891

FACULTY/ TEACHERS

గాజువాకలో విశాఖ డిఫెన్స్ అకాడమీ కొరకు టెలీకాలర్స్ ఇంటర్/ డిగ్రీ. 8K. 9AM-6PM & సా॥ JL's 6.30PM-9.30PM. B.Sc./ B.Tech. 4K. 9848577745/ 9666694545.

BANKING/ INSURANCE

Wanted telecallers for banking products. Fixed salary+Incentives. Contact: 9704440087, 9491553557.

SECURITY GUARDS

మధురవాడలో ప్రముఖ డిగ్రీ కాలేజ్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూ: 12 గం॥. జీ: 14,000/-, 10th క్లాస్, వ॥ 45 సం॥లోపు & వైజాగ్ సిటీ ఏరియాలో గార్డ్స్ కావలెను. 7997895389, 6303364563, 7893197794.

నిధుల దుర్వినియోగంపై విచారణ

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఏటికొప్పాకలో ఇంటి పన్నుల సొమ్మును స్వాహా చేసిన బిల్‌కలెక్టర్ రమణబాబును డీఎల్‌పీఓ మూర్తి మంగళవారం మండల పరిషత్తు కార్యాలయంలో విచారించారు. వసూలు చేసిన సుమారు రూ. 2 లక్షలు సొంతానికి వాడుకోవడంపై ప్రశ్నించారు. ఇప్పటికే చాలా వరకు రికవరీ చేయించామని తెలిపారు. స్వాహా చేసిన సొమ్మును రమణబాబు జీతం నుంచి రికవరీ చేపట్టామన్నారు.

ఎకరాకు 25 బస్తాల ధాన్యం దిగుబడి

రైతేరాజు

చింతపల్లి, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల్లో ఏడాది పొడవునా రైతులు సంప్రదాయ వరి రకాలనే సాగు చేస్తున్నారు. వీటి దిగుబడి అంతంతమాత్రంగానే ఉండేవి. మన్యం వాతావరణానికి అనువైన రకాలతోపాటు అధిక దిగుబడినిచ్చే వరి రకాలను పాడేరు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు ఈ ఏడాది ఖరీఫ్‌లో రైతులకు అందజేశారు. వాటిలో ఎంటీయూ 1282 రకం అధిక దిగుబడి ఇచ్చిందని ఏరువాక కేంద్రం విస్తరణ విభాగం సీనియర్ శాస్త్రవేత్త **డాక్టర్ ప్రదీప్‌కుమార్** తెలిపారు.

వరిలో ఎంటీయూ 1282 రకాన్ని సాగు చేసిన రైతు సత్యనారాయణ

★ పాడేరు మండలం లగిశపల్లిలో కొందరు రైతులకు ఈ విత్తనాన్ని ఇచ్చి ప్రయోగాత్మకంగా సాగు చేయించాం. 135 రోజుల కాలపరిమితి కాగా.. 95 నుంచి వంద సెం.మీ. ఎత్తులో మొక్క పెరిగింది. ధాన్యం మధ్యస్తంగా, సన్నగా ఉన్నాయి. గ్రామానికి చెందిన రైతు సత్యనారాయణ పొలంలో ఎకరాకు 25 బస్తాల చొప్పున దిగుబడి వచ్చింది. మన్యం వాతావరణానికి అనుకూలంగా ఉండటంతో పాటు దోమపోటు, అగ్గితెగులును తట్టుకుంది. పంట పడిపోవడం, గింజ రాలడం తక్కువని శాస్త్రవేత్త ప్రదీప్‌కుమార్ పేర్కొన్నారు.

సాగు.. స్మార్ట్‌గా

అందుబాటులో ఫార్మర్ చాట్ యాప్

రాజవొమ్మంగి, చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: డిజిటల్ ఇండియాలో భాగంగా ఎలాంటి సమాచారం కావాలన్నా అరచేతిలోని చరవాణి వైపు చూస్తున్నాం. రైతులకు డిజిటల్ సేవలు అందించేందుకు వీలుగా 'చాట్ ఫార్మర్' పేరుతో ప్రభుత్వం ప్రత్యేక యాప్ అందుబాటులోకి తీసుకువచ్చింది. డిజిటల్ గ్రీన్ ట్రస్టు సహకారంతో రూపొందించిన ఈ యాప్ ద్వారా వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి, కోళ్లు, మేకల పెంపకం, మత్స్య సాగుకు సంబంధించిన మెలకువలు, తెగుళ్ల నివారణ తదితర వివరాలను తెలుసుకోవచ్చు.

సందేహాలకు సమాధానాలు..

★ మొబైల్ ఫోన్‌లో లొకేషన్ ఆధారంగా అదే రోజు, వచ్చే నాలుగైదు రోజుల్లో వాతావరణ పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియజేస్తుంది.

★ సాగు చేసే పంటలకు సంబంధించి ఎలాంటి సలహాలు కావాలన్నా వాయిస్ రూపంలో సంక్షిప్త సందేశం పంపడం ద్వారా పొందొచ్చు.

★ 24 గంటల్లో ఎప్పుడైనా సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. డిజిటల్ సహాయకులు అందుబాటులో ఉంటూ అవసరమైన సలహాలు అందిస్తారు.

★ ఏ పంటలకు ఏ ఎరువులు వేయాలి. నీరు ఎప్పుడు పెట్టాలి. కీటకాల నివారణ చర్యలపై సలహాలు ఇస్తుంది.

★ ఎంచుకున్న భాషలో పంట సాగవుతున్న ప్రాంతానికి అనుగుణంగా సూచనలు పొందవచ్చు. వివిధ పంటలకు సంబంధించిన తెగుళ్ల నివారణ వీడియోలను వీక్షించొచ్చు. మార్కెట్ సమాచారమూ తెలుసుకోవచ్చు.

చెరకు పూత.. రైతుకు వెత

రోజులు గడిచేకొద్దీ అధిక నష్టం

అనకాపల్లి, న్యూస్‌టుడే: నిండుగా పూత వస్తే ఏ రైతు అయినా మురిసిపోతాడు. అధిక దిగుబడులు రావాలంటే మంచి పూత ఉండాలి. వరి, నువ్వు, కంది, జనుము, మామిడి, జీడిమామిడి పంటలకు పూత ఎంత ఎక్కువగా ఉంటే అంత బాగా దిగుబడులు వస్తాయి. ఇందుకు భిన్నంగా చెరకు రైతులు పూత వస్తే ఆందోళన చెందుతారు.

నాగులాపల్లిలో పూతతో ఉన్న తోట

★ చెరకులో పూత ఎంత ఎక్కువ ఉంటే అంత నష్టం వాటిల్లుతుంది. చెరకులో 87ఏ298 విశ్వామిత్ర రకానికి ఈ ఏడాది పూత ఎక్కువగా వచ్చింది. జిల్లాలో ఈ రకం విత్తనాన్నే రైతులు అధికంగా సాగు చేశారు.

★ మొక్కతోటలో 56 శాతం, కార్శిలో 33 శాతం దిగుబడి తగ్గుతుందని పరిశోధనల్లో తేలింది. రసనాణ్యత మొక్కతోటలో 69.1 శాతం, కార్శిలో 35.4 శాతం వరకు తగ్గే ఆస్కారముంది. నివారణకు ఏమీ చేయలేమని చెరకు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఆదిలక్ష్మి చెబుతున్నారు.

★ ఆగస్టు, సెప్టెంబరులో ఎక్కువగా కురిసిన వర్షాలే పూత అధికంగా వచ్చేందుకు కారణంగా కనిపిస్తోంది. నీటి ఎద్దడి, ముంపు పరిస్థితుల్లోనూ పూత వస్తుంది. పగటి ఉష్ణోగ్రతలు 28 డిగ్రీలు, రాత్రి ఉష్ణోగ్రతలు 23 డిగ్రీలు ఉంటే పూతకు అనుకూలమన్నారు. ★ పూత వస్తే చెరకు గానుగాడటం మేలు. రోజులు గడిచే కొద్దీ నష్టం పెరుగుతుంది. చెరకు వయసు ఆరు నెలలు దాటిన తర్వాత ఎప్పుడైనా పూత వచ్చే అవకాశముంది. విశ్వామిత్ర రకం పది నెలలకు పక్వానికి వస్తుంది. పూత వల్ల గెడ లోపల డొల్లగా మారుతుంది. తద్వారా దిగుబడి, రసనాణ్యత తగ్గుతుంది.

★ సాధారణంగా నవంబరు, డిసెంబరు నెలల్లో పూత వస్తుంది. పూత వస్తే బెల్లం తయారు చేయడమో, చెరకును కర్మాగారాలకు సరఫరా చేయడమో చేయాలని శాస్త్రవేత్త ఆదిలక్ష్మి రైతులకు సూచిస్తున్నారు.

పెరిగిన బెల్లం ధరలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి మార్కెట్‌లో గత వారం రోజులుగా అన్ని రకాల బెల్లం ధరలు పెరిగాయి. రంగులు వంద కేజీలకు రూ.180, మధ్య రకాలు రూ.145, నాసి రకాలు రూ.155 ధరలు పెరిగాయి.

రకం	గత వారం	ఈ వారం
రంగులు	3,845	4,025
మధ్య	3,610	3,755
నాసి	3,215	3,370

మొలక శాతం బాగుండాలంటే..

రైతు ప్రశ్న? శాస్త్రవేత్త సలహా

? నువ్వు సాగు చేద్దామనుకుంటున్నాం. విత్తే సమయం తెలియజేయండి.
– ప్రకాష్, కొయ్యూరు

✔: జనవరి నెలాఖరు వరకు విత్తుకోవచ్చు. రాత్రి ఉష్ణోగ్రతలు 19 - 20 డిగ్రీల మధ్య ఉంటే మొలక శాతం పెరిగి దిగుబడులు బాగుంటాయి.

? ఎకరా విస్తీర్ణంలో వేరుసెనగ సాగుకు ఎంత విత్తనం అవసరమవుతుంది. విత్తన శుద్ధి చేయడం ఎలా.
– రామారావు (చిక్కుడుబట్టి), గంగరాజు, (జి.మాడుగుల)

✔: ఎకరాకు 80 కేజీల విత్తనం పడుతుంది. కేజీ విత్తనానికి 3 గ్రాముల చొప్పున మాంకోజెట్‌తోపాటు కార్బండజిమ్ మందు కలిపిన తర్వాత 8 గ్రాములు ట్రైకోడెర్మా విరిడి మందును బాగా పట్టించి విత్తన శుద్ధి చేయాలి.

రైతుల ప్రశ్నలు, సందేహాలకు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం విస్తరణ విభాగం సీనియర్ శాస్త్రవేత్త **డాక్టర్ బాలహుస్సేన్‌రెడ్డి** సమాధానాలు ఇచ్చారు.
– న్యూస్‌టుడే, చింతపల్లి

సాగులో సందేహాలా.. ఫోన్ చేయండి

రైతుల ప్రశ్నలు, సందేహాలకు అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త దాడి ఉమామహేశ్వరరావు సమాధానాలిస్తారు. మంగళవారం ఉ. 10- సా. 4 గంటల వరకు **94410 75852** నంబరుకు ఫోన్ చేయవచ్చు.

అదుపు తప్పి.. లారీ కిందకు దూసుకుపోయి!

ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం శ్రీకన్య కూడలి నుంచి అబీద్‌కూడలి వైపు బైకుపై వేగంగా వస్తున్న యువకులు ముందు వెళుతున్న లారీని తప్పించేందుకు ప్రయత్నిస్తుండగా ఎదురుగా స్కూటర్ వస్తుండడంతో కంగారులో లారీ టైరు కింద పడిపోయారని సీఐ షేక్ గఫూర్ తెలిపారు. ఈ ఘటనలో గబ్బాడ గ్రామానికి చెందిన వరహాలబాబు, చందు గాయపడ్డారు. లారీ డ్రైవర్ అప్రమత్తతతో యువకులిద్దరూ ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. కాలికి బలమైన గాయమైన వరహాలబాబును విశాఖపట్నం తరలించారు. స్వల్ప గాయాలైన చందు ఆసుపత్రిలో కోలుకుంటున్నాడు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ఆర్‌అండ్‌బీ బంగ్లా రోడ్డు మీదుగా పోలీసులు మళ్లించారు.

మద్యం మత్తులో బస్సు నుంచి దూకిన ప్రయాణికుడు

నక్కపల్లి: బస్సు నుంచి మద్యం మత్తులో ఓ ప్రయాణికుడు కిందకు దూకిన సంఘటన నక్కపల్లి మండలం కాగిత వద్ద చోటుచేసుకుంది. ఒడిశాలోని కొరాపుట్ జిల్లా జడపట్టు గ్రామానికి చెందిన ఆర్.ఆర్.దాము కుటుంబ సభ్యులతో కలిసి విజయవాడ నుంచి విజయనగరానికి ప్రైవేటు బస్సులో బయలుదేరాడు. ఈ బస్సు మంగళవారం కాగిత చేరుకోగా, మద్యం మత్తులో ఉన్న ఇతడు కిటికీనుంచి కిందకు దూకాడు. ఈ క్రమంలో తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఇతనిని కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి, అనంతరం కేజీహెచ్‌కు తరలించారు. బాధితుల నుంచి ఫిర్యాదు రావాల్సి ఉందని ఎస్సై కె.సన్నిబాబు వెల్లడించారు.

చీరకు నిప్పంటుకుని గాయపడిన వృద్ధురాలి మృతి

రావికమతం, న్యూస్‌టుడే: మండలంలోని మేడివాడ శివారు అప్పలమ్మపాలెంలో చలి మంట కాగుతూ చీరకు నిప్పంటుకోవడంతో తీవ్రంగా గాయపడిన వృద్ధురాలు పాచిల చిలకమ్మ (72) విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. చిలకమ్మ ఆమె అక్క కుమారుడు మిరియాల కొండబాబు సంరక్షణలో ఉంటోంది. చీకటి పడ్డాక ఇంటి వద్ద చలి కోసం సోమవారం సాయంత్రం మంట వేసుకుంది. ప్రమాదవశాత్తు ఆమె చీరకు నిప్పు అంటుకుని శరీరం చాలావరకు కాలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో కేకలు విని చుట్టుపక్కల ఇళ్లలోని వారు వచ్చి మంటలు ఆర్పారు. పొలం పనులు నుంచి ఇంటికి తిరిగి వచ్చిన కుటుంబీకులు అప్పటికే సగానికి పైగా కాలిపోయిన ఆమెను తొలుత రావికమతం ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. ప్రాథమిక చికిత్స అనంతరం విశాఖపట్నంలోని కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున చిలకమ్మ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చిలకమ్మ మృతిపై మిరియాల కొండబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు రావికమతం ఎస్.ఐ రఘు వర్మ తెలిపారు.

చికెన్ ధరలు (కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	121	120
లైవ్	148	140
డ్రెస్డ్	215	250
స్కిన్‌లెస్	244	260

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు శ్వేత

పాయకరావుపేట, న్యూస్‌టుడే: గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు పేట విద్యార్థిని తుంపాల శ్వేత ఎంపికయ్యారు. స్పెసెస్ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతోంది. జనవరి 26న దిల్లీలో జరిగే పరేడ్‌లో పాల్గొంటుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. రామకృష్ణారెడ్డి తెలిపారు. శ్వేతను సంస్థ అధినేత సీహెచ్. వి. కె. నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సీహెచ్. విజయ్‌ప్రకాష్ తదితరులు అభినందించారు.

జాతీయ యువజనోత్సవానికి శ్యామ్‌కుమార్

కోటవురట్ల, న్యూస్‌టుడే : దిల్లీలో జనవరి 12న జరిగే జాతీయ యువజనోత్సవానికి సుంకపూరుకు చెందిన పోలిరెడ్డి శ్యామ్ కుమార్‌కు పిలుపు వచ్చింది. ఈనెల 13న గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన వికసిత్ భారత్ యంగ్ లీడర్ డైలాగ్ పోటీల్లో పాల్గొన్నారు. అందులో ప్రతిభ కనబరచడంతో దిల్లీలో జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారు.

మహిళలు.. యోగాలో దిట్టలు

అనకాపల్లి పట్టణం, కశింకోట, న్యూస్‌టుడే

ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకున్నారు. ఇప్పుడు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో చేస్తూ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచారు. కాలం మారుతోంది. వంటింటికే పరిమితం అనుకున్న మహిళలు చదువు, ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తూ ప్రతిభ చాటుతున్నారు. అనకాపల్లిలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటారు. వివిధ విభాగాల వారీగా నిర్వహించిన పోటీలో అనకాపల్లికి చెందిన 18 మంది బహుమతులు సాధించారు. వీరిలో చిన్నారులు, మహిళలు ఉన్నారు. వీరిని యోగా శిక్షకులు బొద్దపు అప్పారావు అభినందించారు.

ప్రథమ స్థానంలో నిలిచి..

యోగాలో విభాగాల వారీగా పోటీలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వంతో పాటు వివిధ సంస్థల వారు పోటీలు నిర్వహిస్తూ ప్రతిభను వెలికితీస్తున్నారు. ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయడం మంచిది. అనకాపల్లిలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీలో ప్రథమ స్థానంలో నిలవడం మరింత ప్రోత్సాహం ఇచ్చింది.

– కె.మౌలికాదేవి, అనకాపల్లి

మూడు నెలల క్రితమే నేర్చుకుని..

యోగా నేర్చుకోవాలని నిర్ణయించుకుని యోగా సెంటర్‌లో మూడునెలల క్రితమే చేరా! రోజూ క్రమం తప్పకుండా ఉదయం వేళల్లో సాధన చేస్తున్నాను. జిల్లాస్థాయి పోటీలో ప్రథమ స్థానంలో నిలిచాను. యోగాసనాలతో ఆరోగ్యంతో పాటు బహుమతులు సాధించడం ఆనందంగా ఉంది.

– సీహెచ్ జయ, అనకాపల్లి

పాఠశాల స్థాయి మార్పుపై విచారణ

నక్కపల్లి, న్యూస్‌టుడే: సీతంపాలెం ప్రాథమికోన్నత పాఠశాల స్థాయి మార్పుపై విద్యాశాఖ అధికారులు మంగళవారం విచారణ చేపట్టారు. ఈ పాఠశాలను ఈ ఏడాది ప్రాథమిక స్థాయికి పరిమితం చేశారు. దీంతో ఇక్కడి నాయకులు, స్థానికులు మంత్రి అనితను కలవడంతో ఆమె దీన్ని ప్రాథమికోన్నత పాఠశాలగానే ఉంచాలని కలెక్టర్‌కు సూచించారు. కాగా దీనికి సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ చేసి, నివేదిక ఇవ్వాలన్న ఆదేశాలతో విద్యాశాఖ సంయుక్త సంచాలకులు శైలజ, జిల్లా విద్యా శాఖాధికారి అప్పారావునాయుడు ఇక్కడకు చేరుకున్నారు. ఈ మేరకు నాయకులు గొర్ల నాగఅప్పలరాజు, గొర్ల గోవింద్, ఈగల గూడుపు, ఒమ్మి మురళి తదితరులు పాఠశాల స్థాయి తగ్గిస్తే ఏర్పడే ఇబ్బందులను అధికారులకు వివరించారు. అంతకు ముందు డీఈఓ దోసలపాడు, డి.అగ్రహారం, ముకుందరాజుపేట పాఠశాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు కె.రమేష్, ఆర్.నాగన్నదొర తదితరులు పాల్గొన్నారు.

సీతంపాలెంలో స్థానికులతో మాట్లాడుతున్న జేడీ శైలజ, డీఈఓ అప్పారావునాయుడు

క్విజ్‌పోటీల్లో హిమశేఖర కళాశాల విద్యార్థులు, బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్ జనార్దన్

విద్యార్థుల ప్రతిభ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: క్విజ్ పోటీల్లో హిమశేఖర జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సరైన సమాధానాలు రాసి ప్రతిభ చూపిన వి.మోహన్, ఎం.శ్రీగణేష్, టి.మధులకు కళాశాల కరస్పాండెంట్ కొణతాల జనార్దన్ బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ కె.భాస్కరరావు, సురేష్ పాల్గొన్నారు.

పాయకరావుపేట, న్యూస్‌టుడే: మేధకు పదును పెట్టి క్విజ్ పోటీలో విజేతలుగా నిలిచారు పట్టణంలోని బాలికోన్నత పాఠశాలల విద్యార్థినులు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఈ పాఠశాలలో 'ఈనాడు-ప్రతిభా పాటవ పోటీలు' నిర్వహించారు. వీరిలో కె.దివ్యనాగసత్య, జి.వీర గన్నేలు, పి. ఉమామహేశ్వరి విజేతలుగా నిలవగా హెచ్‌ఎం డి.ఎస్.భవాని, జె.తాతారావు, వి.బి.టి. సుందరి, ఎం.సుబ్బలక్ష్మి, వై.డి.శ్యామ్, ఎం.మీనా బహుమతులు అందించారు.

పాయకరావుపేట బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు.. విజేతలతో ఉపాధ్యాయులు

హిందువులపై దాడులు ఆపాలి

విశ్వహిందూ పరిషత్ సభ్యుల నిరసన ప్రదర్శన

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అమానుష దాడులను ఆపాలని డిమాండ్ చేస్తూ అనకాపల్లిలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళవారం రాత్రి ప్రధాన రహదారి నుంచి నెహ్రూ చౌక్ వరకు నిర్వహించిన కార్యక్రమంలో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ నినాదాలు చేశారు. సాధారణ హిందూ కార్మికుడు దీప్‌దాస్‌పై జరిగిన దాడిని ఖండించారు. ఇటువంటి చర్యలు మానుకోవాలని హితవు పలికారు. ప్రతినిధులు కటకం లక్ష్మణరావు, నుదిటిపాటి నానాజీ, గోకవరపు రమేశ్, శృంగవరపు శ్రీకాళహస్తి, పీలా హేమ, జగదీశ్ నాయుడు పాల్గొన్నారు.

జగన్ విధానాలతో వైకాపా ఖాళీ

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: జగన్ నిరంకుశ విధానాలతో రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ వైకాపా ఖాళీ అవుతుందని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ తెలిపారు. రాంబిల్లి మండలం కొత్తపేటకు చెందిన వైకాపా నాయకులు శ్రీను, నరేష్, ఈశ్వరరావు, రాజు, రమణ, సత్యనారాయణ, అనిల్, సత్తిబాబు, దుర్గాదేవి, రాజేశ్వరి ఆధ్వర్యంలో 200 మంది అచ్యుతాపురంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద మంగళవారం జనసేనలో చేరారు. వీరిని ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాసులమ్మ, వరలక్ష్మి, బైలపూడి రాందాసు, జనపరెడ్డి శ్రీనివాసరావు, కొర్లె ప్రకాష్, మోటూరు శ్రీదేవి, ద్రిమ్స్ నాయుడు, బాబ్జీ, కొయిలాల చిన్నారావు పాల్గొన్నారు.

జనసేనలో చేరిన వారితో ఎమ్మెల్యే విజయకుమార్

రేషన్ దుకాణాల్లో రూ.18కే గోధుమ పిండి

కలెక్టరేట్, న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వం రేషన్ లబ్ధిదారులకు సంక్రాంతి కానుకగా గోధుమ పిండి పంపిణీ చేయనుంది. ఇప్పటికే పల్లె ప్రాంతాల్లో పంపిణీ చేస్తుండగా పట్టణ ప్రాంతాల్లో సరఫరా చేయడానికి పౌరసరఫరాల అధికారులు చర్యలు ప్రారంభించారు. గతంలో వైకాపా ప్రభుత్వం రేషన్ పంపిణీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. బియ్యం, పంచదార మాత్రమే కార్డుదారులకు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రేషన్ వ్యవస్థను గాడిలో పెట్టింది. ఇప్పటికే ఉన్న బియ్యం, పంచదార, రాగులతో పాటు కొత్తగా జనవరి 1 నుంచి పట్టణ ప్రాంతాల్లోని రేషన్ డిపోల ద్వారా గోధుమ పిండి పంపిణీ అందించనున్నారు.

జిల్లా వ్యాప్తంగా అన్ని డిపోల ద్వారా గోధుమ పిండిని జనవరి నుంచి పంపిణీ చేయడానికి తొలుత సన్నాహాలు చేశారు. ముందు పట్టణ ప్రాంతాల్లో ఇచ్చి ఆ తరవాత గ్రామీణ ప్రాంతాల్లో పంపిణీ చేసేలా చర్యలు చేపట్టనున్నారు. ఈ మేరకు అనకాపల్లి పట్టణ ప్రాంతంలో ఉన్న వారికి మాత్రమే జనవరి నుంచి కేజీ ప్యాకెట్‌ను రూ.18కే పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు పట్టణ ప్రాంతాల్లో ఉన్న కార్డుదారుల వివరాలను సేకరించి ఒక జాబితాను తయారు చేశారు.

39.630 మెట్రిక్ టన్నులు అవసరం

అనకాపల్లి పట్టణ ప్రాంతంలో ఉన్న కార్డుదారులకు 30.630 మెట్రిక్ టన్నుల గోధుమ పిండి అవసరమని జిల్లా పౌరసరఫరాల అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. ఇప్పటికే 15 మెట్రిక్ టన్నుల గోధుమ పిండి ప్రభుత్వం నుంచి జిల్లాకు పంపించింది. దీనిని రేషన్ డిపోలకు పంపిణీ చేస్తున్నారు. మరో 15 మెట్రిక్ టన్నులు సైతం వస్తుందని అధికారులు చెబుతున్నారు. పట్టణ పరిధిలో 42 డిపోలు ఉన్నాయి. 26160 మంది కార్డుదారులు ఉన్నారు. వీరందరికీ కేజీ ప్యాకెట్ అందజేయనున్నారు. జనవరి ఒకటో తేదీ నుంచి రేషన్ డిపోల ద్వారా గోధుమ పిండి అందిస్తామని పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ జయంతి వెల్లడించారు.

బహిరంగ ప్రదేశాల్లో డ్రోన్‌తో నిఘా

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్‌తో నిఘా ఏర్పాటు చేస్తున్నామని గ్రామీణ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం, గంజాయి తాగడం, కోడిపందేలు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలు నియంత్రించడానికి నిఘా పెడుతున్నామన్నారు. మంగళవారం మర్రిబంద కాలనీ సమీపంలో డ్రోన్‌తో తనిఖీ చేశారు.

హుండీ ఆదాయం రూ.3,88,749

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని దేమునిగుమ్మం వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం హుండీ ఆదాయాన్ని లెక్కించారు. 41 రోజులకు రూ.3,88,749 నగదు ఆదాయంగా వచ్చినట్లు ఈఓ మురళీకృష్ణ తెలిపారు.

పశువుల రవాణాపై యార్డులో పంచాయితీ

పాయకరావుపేట గ్రామీణం: పాయకరావుపేటలో పశువుల రవాణా వ్యాపారికి, కూలీలకు మధ్య వివాదం నెలకొంది. నక్కపల్లి మండలం దేవవరానికి చెందిన సుమారు 250 మంది పశువుల రవాణాకు కూలీలుగా పనిచేస్తారు. ఓ వ్యాపారి వీరందరినీ తొలగించారు. దీంతో పశువులను తరలిస్తున్న వాహనాలను వీరంతా అడ్డుకుని పోలీసులకు అప్పగిస్తున్నారు. తాజాగా ఓ భారీ కంటైనర్‌లో తరలిస్తున్న 80 పశువులను పట్టుకుని మార్కెట్ యార్డుకు తరలించారు. దీంతో కూలీలకు, వ్యాపారికి మధ్య తగాదాను పరిష్కరించేందుకు కొందరు నాయకులు పంచాయితీ నిర్వహించారు. అడ్డుకున్న వాహనాలకు అనుమతులు ఉన్నాయని వ్యాపారి చెబుతుండగా.. తమకు ఉపాధి కల్పించాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు.

పుస్తకాల పంపిణీ

నక్కపల్లి, న్యూస్‌టుడే: దేవవరం ఉన్నత పాఠశాల పది విద్యార్థులకు మెరిట్ ప్రశ్నపత్రాల పుస్తకాలను ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య జిల్లా, మండల గౌరవాధ్యక్షుడు పి.వెంకటరావు, డి.ఆర్.కె.శాస్త్రి తమ సొంత నిధులతో మంగళవారం ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా వీటిని ప్రధానోపాధ్యాయుడు వేమిరి నూకరాజుతో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు.

విద్యార్థులతో పనులు చేయిస్తే చర్యలు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: పాఠశాల్లో విద్యార్థులతో చదువు కాకుండా ఇతర పనులు చేయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారని ఎలమంచిలి కోర్టు ప్యానల్ న్యాయవాది నూకరాజు తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలన, విద్యార్థుల హక్కులపై ఎస్.రాయవరం, ఉప్పరపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం అవగాహన కల్పించారు. సర్పంచి శ్రీరాములు, హెచ్‌ఎం సత్యనారాయణ, పీఏసీఎస్ ఛైర్మన్ తుంపాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కొత్త ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: కేంద్రం తీసుకువచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న డిమాండ్ చేశారు. అనకాపల్లి సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.భవానీతో కలిసి ఆయన మాట్లాడారు.

పంచాయతీల్లో ఆదాయ పెంపుపై శిక్షణ

కశింకోట, న్యూస్‌టుడే: పంచాయతీలు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని ఆదాయాన్ని పెంచుకోవాలని ఎంపీపీ కలగా లక్ష్మి సూచించారు. కశింకోట మండలంలోని గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి మంగళవారం శిక్షణ నిర్వహించారు. సంపద కేంద్రాలలో సేంద్రియ ఎరువులను తయారుచేసి ఆదాయం పొందాలని కోరారు. ఎంపీడీవో సీహెచ్ చంద్రశేఖరరావు, డిప్యూటీ ఎంపీడీవో తోటారావు, ఉగ్గినపాలెం సర్పంచి కలగా గున్నయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రైళ్లకు హాల్ట్ కల్పించండి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి రైల్వే స్టేషన్‌లో ప్రదాన రైళ్లకు హాల్ట్ కల్పించాలని రైల్వే ప్రయాణికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కె.సత్యనారాయణ సెంట్రల్ రైల్వే బోర్డు ఛైర్మన్, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు లేఖ పంపారు. ప్రాధాన్యత గల ఈ స్టేషన్‌లో మెరుగైన సేవలు అందించాలని కోరారు.

పూడిమడకను రెండు పంచాయతీలుగా విభజించరూ!

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: పూడిమడకను రెండు పంచాయతీలుగా విభజించాలని ఎంపీడీఓ చిన్నారావు, పంచాయతీ కార్యదర్శి సరస్వతీలకు మంగళవారం మత్స్యకార నాయకులు చోడపల్లి అప్పారావు, ఉమ్మిడి అప్పారావు, వాసుపల్లి శ్రీనివాసరావు వినతిపత్రాలు అందించారు. పూడిమడక 20వేల జనాభాతో అతిపెద్ద గ్రామంగా ఉందన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం దీనిని కడపాలెం, పూడిమడకలుగా విభజించాలని కోరారు. ఈకార్యక్రమంలో పొన్నమళ్ల కొండబాబు, కాసుబాబు, సంతోష్, అప్పలరాజు, దేముడు, సత్తిబాబు పాల్గొన్నారు.

సూచిక లేక.. చోదకులకు చింత

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే : ఎలమంచిలి నుంచి తురంగలపాలెం, జంపపాలెం వెళ్లే రహదారిలో మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. మండల కేంద్రం పరిధిలో పెద్దపల్లె నుంచి ఎస్ఈజెడ్‌కు ఎక్కువ మలుపులు దర్శనమిస్తున్నాయి. మొక్కలు, తుప్పలు పెరిగిపోవడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించడం లేదు. దీంతో ఆయా మలుపుల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. సుమారు 15 గ్రామాల ప్రజలు ద్విచక్ర వాహనాలు, ఆటోల్లో నిత్యం రాకపోకలు సాగిస్తూ ఉంటారు. అధికారులు స్పందించి కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

తురంగలపాలెం వెళ్లే రహదారిలో మలుపు

ఎరక్కపోయి.. ఇరుక్కుపోయి

తిమ్మరాజుపేటలో ఆహారం కోసం ప్లాస్టిక్ డబ్బాలో ఒక వీధి కుక్క తల డబ్బాలో ఇరుక్కుపోయింది. తెల్ల డబ్బా కావడంతో కుక్కకళ్లు కనిపిస్తున్నాయి. దీంతో తలకు తగులుకున్న డబ్బాను తియ్యడానికి ఎవరు ప్రయత్నించినా అది దొరక్కుండా పరుగులు తీస్తోంది.

– అచ్యుతాపురం, న్యూస్‌టుడే

వ్యర్థాలతో గెడ్డవాగు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని జీవీఎంసీ విలీనమైన వల్లూరులో గెడ్డవాగు ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారంతో పూడిక పోయి రూపు కోల్పోయింది. వర్షపు నీరు, మురుగునీరు పోవుటకు వీలుగా గతంలో కొంత మేరా గెడ్డవాగు కాలువ నిర్మించారు. పూడిక తీత పనులు చేపట్టకపోవడంతోపాటు అధ్వానంగా మారింది. కీటకాలు దోమలకు ఆవాసంగా మారింది. తక్షణమే పూడిక తీత పనులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా కోర్సుల ఎంపిక

కళాశాల విద్యార్థులతో శివాజీ

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: పట్టణంలో ఆదినారాయణ మహిళా కళాశాలలో మంగళవారం విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌లో శిక్షణ ఇచ్చారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ శివాజీ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు కోర్సులను ఎంపిక చేసుకోవాలన్నారు. డిగ్రీ పూర్తయిన తరవాత ఏ కోర్సులు చేస్తే మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయో వివరించారు. నిబద్ధత, పట్టుదలతో కృషి చేస్తే ఎటువంటి లక్ష్యాన్నయినా సులభంగా చేరుకోవచ్చని సూచించారు. ఇంటర్ విద్యార్థులకు ఐటీ, ఎన్ఐటీ, ఏఐ, కాంటమ్ కంప్యూటింగ్‌లపై అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ కొణతాల రఘునాథ్, డైరెక్టర్ అనూష పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టంపై అవగాహన తప్పనిసరి

సమావేశంలో మాట్లాడుతున్న మూర్తి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: వినియోగదారుల చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి మూర్తి తెలిపారు. అనకాపల్లిలోని ప్రశాంతి నికేతన్ పాఠశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వినియోగదారుల హక్కుల మండలి జాతీయ అధ్యక్షులు వికాస్ పాండే జ్యోతి వెలిగించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులు హక్కులతో పాటు బాధ్యతలను తెలుసుకోవాలన్నారు. చట్టంలోని అంశాలను విద్యార్థులకు వివరించారు. మండలి జాతీయ కార్యదర్శి దొడ్డి చంద్రశేఖర్, శరత్‌చంద్ర, పాఠశాల కరస్పాండెంట్ దొడ్డి వరహా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వాకింగ్ ట్రాక్ నిర్మాణం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: కొక్కిరాపల్లిలో వాకింగ్ ట్రాక్ పనులను మంగళవారం మున్సిపల్ అధికారులు ప్రారంభించారు. గ్రామంలో చెరువు గట్టు చుట్టూ దీన్ని నిర్మిస్తున్నారు. పొక్లెయిన్ సాయంతో గట్టుపై ఉన్న మట్టిదిబ్బలు చదును చేసి ట్రాక్‌గా మారుస్తున్నారు. ఉదయపు నడక కోసం దీన్ని నిర్మిస్తున్నామని శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు చెప్పారు.

కొక్కిరాపల్లిలో మట్టి పనులు

ప్రకృతి వ్యవసాయంతో అధిక ప్రయోజనం

కోటవురట్ల, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెడితే, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వస్తుందని జిల్లా ఉద్యానవన అధికారి రాజశేఖర్ రైతులతో అన్నారు. మంగళవారం శ్రీరాంపురంలో సీఫా సంస్థ నిర్వహించిన జాతీయ రైతుల దినోత్సవానికి హాజరయ్యారు. రసాయన ఎరువులతో పండించిన వాటిని కాకుండా, సేంద్రియ పద్ధతిలో పండించిన ఆహార పదార్థాలను తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వ విద్యాలయం సైన్స్, టెక్నాలజీ విభాగం ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.రాజు, ప్రకృతి వ్యవసాయ సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్యం వర్మ, సీఫా సంస్థ ప్రతినిధి శశిప్రభ పాల్గొన్నారు.

బహుభాషా కోవిదుడు పీవీ

పీవీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: బహుభాషా కోవిదుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు దేశానికి అందించిన సేవలు మరువరానివని జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీను అన్నారు. ఎలమంచిలిలో మంగళవారం పీవీ వర్ధంతి సందర్భంగా గాయత్రీ సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో పీవీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఆరెపు గుప్తా, నాయకులు పప్పు ఈశ్వరరావు, నక్కాశివశంకర్, ట్రస్ట్ ఛైర్మన్ సోమేశ్వరరావు కార్యదర్శి పెద్దింటి సూర్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722 | ఎలమంచిలి- 80085 74726 | పాయకరావుపేట- 80085 74750

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పాయకరావుపేట మండల కాంప్లెక్స్ ఎదురుగా ఫుట్‌పాత్‌పై తుప్పలు, పిచ్చిమొక్కలు పెరిగాయి. రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. శుభ్రం చేయించాలి. – జోగారావు, స్థానికుడు ✓: పిచ్చిమొక్కలు తీయిస్తాం. పారిశుద్ధ్యం మెరుగుపరుస్తాం. – కె.డేవిడ్, ఈవో

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పాయకరావుపేటలోని పండరీపురం వద్ద భూమి కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. వీటిని తొలగించాలి. కాలువలో నీటిపై పెద్దఎత్తున తేలియాడుతున్నాయి.– నాగు, స్థానికుడు ✓: చెత్తాచెదారం తొలగించేందుకు ఏర్పాట్లు చేస్తాం.– కె.డేవిడ్, ఈఓ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ?: గవరపాలెం బృందావన కాలనీలో మట్టిరోడ్డుతో ఇబ్బందులు పడుతున్నాం. – శారదా, అనకాపల్లి ✓: రోడ్డు పనులు చేపడతాం. – గోపాలకృష్ణ, జీవీఎంసీ ఈఈ

ఎలమంచిలి న్యూస్‌టుడే: ?: ఎలమంచిలి ఓరుగంటివారి వీధిలో రోడ్డుపై ఇసుక కుప్పతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. – పి.రమణ, ఎలమంచిలి ✓: ఇసుక తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేస్తాం. – ప్రసాదరాజు, కమిషనర్

ఎలమంచిలి న్యూస్‌టుడే: ?: ఎలమంచిలి కూరగాయల మార్కెట్ వద్ద ఆక్రమణలతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. – కిశోర్, ఎలమంచిలి ✓: ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ఆక్రమణలు తొలగిస్తాం. – సావిత్రి, పట్టణ ఎస్సై

అచ్యుతాపురం, న్యూస్‌టుడే : ?: మోసయ్యపేట వీధుల్లో చెత్తను సకాలంలో తొలగించడంలేదు. – పాత్రుడు, మోసయ్యపేట ✓: చెత్తను తొలగించడానికి చర్యలు తీసుకుంటాం.– శ్రీను, పంచాయతీ కార్యదర్శి

బీఆర్టీనగర్ అభివృద్ధికి కృషి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: బీఆర్టీ నగర్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని తెదేపా నాయకుడు మళ్ల శ్రీనివాసరావు అన్నారు. బీఆర్టీనగర్‌లో మంగళవారం కూటమి నాయకులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద, జనసేన ఇన్‌చార్జి భీమరశెట్టి రామకృష్ణల సహకారంతో రహదారుల నిర్మాణం, వీధి దీపాలతో పాటు సురక్షిత తాగునీటి సరఫరాకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న కూటమి నాయకులు

కాలువల్లో పూడికతీత

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి పాత జాతీయ రహదారికి ఇరువైపులా కాలువల్లో పూడికతీత పనులను మంగళవారం మున్సిపల్ అధికారులు చేపట్టారు. కాలువల్లో చెత్త మురుగు పేరుకుపోవడంతో ఎక్కడికక్కడ మురుగు నిలిచిపోతోంది. దీన్ని గుర్తించిన అధికారులు యంత్రాల సాయంతో కాలువలో పూడిక తీయించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు.

క్రిస్మస్ వేడుకలకు వేళాయే!

అనకాపల్లి పట్టణం, కశింకోట, కోటవురట్ల, న్యూస్‌టుడే: క్రిస్మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబయ్యాయి. అనకాపల్లిలో 100ఏళ్లకు పైగా చరిత్ర ఉన్న సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో ఈ నెల 20 నుంచి క్రిస్మస్ వేడుకలను చేపడుతున్నారు. 1898లో కెనడాకు చెందిన గూచ్ దొర ఈ చర్చిని ఏర్పాటుచేశారు. సుదీర్ఘచరిత్ర ఉన్న చర్చిలో ఆధునిక వసతులు కల్పించి సుందరంగా తీర్చిదిద్దారు. ఆర్‌సీఎం చర్చిలో క్రీస్తు జననాన్ని తెలిపే సెట్టింగ్ ఆకట్టుకుంటోంది.

★ పట్టణంలోని దాడి వీరునాయుడు డిగ్రీ కళాశాలలో పాస్టర్ అనిల్ క్రీస్తు సందేశాన్ని ఇచ్చారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాశాల ప్రిన్సిపల్ కోరిబిల్లి రమేశ్, వైస్ ప్రిన్సిపల్ దయామాధురి, అధ్యాపకులు పాల్గొన్నారు. కశింకోట సెయింట్ జాన్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన క్రీస్తు జననం నాటిక అందరినీ ఆకట్టుకుంది. కరస్పాండెంట్ బత్తుల అనూరాధ పాల్గొన్నారు. కోటవురట్ల మండలం కొడవటిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ప్రతాప్‌కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

కశింకోటలో నాటిక ప్రదర్శిస్తున్న విద్యార్థులు

క్రిస్మస్ గీతాలు ఆలపిస్తున్న విద్యార్థులు

విద్యుత్తు వెలుగులో అనకాపల్లి సెంటినరీ బాప్టిస్ట్ చర్చి

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Atchutapuram Branch, Anakapalli District,** I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. CHINTALA BALARAJU** S/o Ch Venkanna by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Anakapalli District, Kotauratla Sub-District, Makavarapalem Mandalam, Rachapalli Gram panchayat and village accounts Khata No.5021, S. No.59-4-B2 an extent of Ac.0.50 cents or 0.202 hectors of vacant land is bounded by:

EAST: Dry land Bandaru Chinnodu; **SOUTH :** Dry land of Bandaru Rajubabu, Bandaru Appanna etc.,; **WEST :** Pond bund and dry land of Adigarla Kalyanam; **NORTH :** Road

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu bazar, Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Dt.23.12.2025
Mobile No.9885166648
Mail: sreenivaskoduri@gmail.com

(c) eenadu

రూ.4.50లక్షలతో అభివృద్ధి పనులు

మాకవరపాలెం, న్యూస్‌టుడే : స్థానిక ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి అధికారులు చొరవ తీసుకున్నారు. వర్షాలు వస్తే ప్రయాణికులు కాలు పెట్టేందుకు కూడా తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఆవరణంతా కాంక్రీట్ ఫ్లోర్ వేసేందుకు రూ.4.50లక్షలు మంజూరు చేయడంతో గుత్తేదారు మంగళవారం పనులు ప్రారంభించారు. దీంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పోస్టాఫీసులో లావాదేవీలపై విచారణ

నర్సీపట్నం గ్రామీణం: మన్యపురట్ల తపాలా కార్యాలయంలో అవినీతి జరిగిందన్న ఆరోపణలపై అనకాపల్లి తపాలా సూపరింటెండెంటు శ్రీనివాసరావు మంగళవారం ఆ గ్రామంలో విచారణ నిర్వహించారు. రూ. 1.8 లక్షల నగదు సొంతానికి వాడుకున్నారన్న ఆరోపణ మేరకు పోస్టుమాస్టర్ రావాడ సోమరాజును అధికారులు విధుల నుంచి తప్పించారు. దీనిపై ఆరోపణలు రావడంతో ఇప్పుడు విచారణ చేపట్టారు. నర్సీపట్నం పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.రమేష్ పాల్గొన్నారు.

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

క్విజ్ పోటీల్లో సత్తా..

విజేతలకు బహుమతులు అందజేస్తున్న హెచ్‌ఎం కె.శ్రీనివాసరావు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: క్విజ్ పోటీల్లో సరైన సమాధానలతో మేటిగా నిలిచి తమకు ఎవరూ సాటి రారని విద్యార్థులు ప్రశంసలు అందుకున్నారు. స్థానిక శ్రీవిద్యాంజలి హైస్కూల్‌లో 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. ఏడు నుంచి పదో తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన పి.లతీషా, వి.ప్రణీత్, కె.సంజీవ్‌పాల్‌లకు స్కూల్ హెచ్‌ఎం కె.శ్రీనివాసరావు, అకడమిక్ ఇన్‌ఛార్జి కె. అశ్విని ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. కరస్పాండెంట్ యక్కల శాంతి, ఛైర్మన్ అక్షజ్‌కృష్ణ ఉపాధ్యాయలు సుబ్బలక్ష్మి, మెహతా పాల్గొన్నారు.

పోటీల్లో పాల్గొన్న శ్రీవిద్యాంజలి విద్యార్థులు

ఆర్టీసీలో పార్సిల్ రవాణా జోరు

నర్సీపట్నం, న్యూస్‌టుడే

ఆర్టీసీలో పార్సిల్ రవాణా జోరు పెరుగుతోంది. ఇప్పుడు డోర్ డెలివరీ సేవలను సైతం ముమ్మరం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సరకు రవాణాలో నర్సీపట్నం డిపో ఇప్పుడు ఆర్టీసీ జోన్ స్థాయిలో మూడు స్థానంతో ముందంజలో ఉంది. ఇప్పుడు ఇదే స్ఫూర్తితో ఇళ్లకు వీటిని చేరవేతలోనూ లక్ష్యాన్ని చేరుకోవడానికి అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ డిపోలో డోర్ డెలివరీ విధానం 2021 నుంచి అమలవుతోంది.

▼ప్రజా రవాణా సంస్థ తొలుత నుంచి వీటి రవాణాతో ఆదాయాన్ని మెరుగుపర్చుకునేందుకు కృషి చేస్తోంది. ప్రత్యేక వెబ్‌సైట్ అందుబాటులోకి తెచ్చింది. రాష్ట్రంలో ఎక్కడికైనా 24 నుంచి 48 గంటల్లో పార్సిల్ చేరాలా ఏర్పాట్లు చేశారు. ట్రాకింగ్ సిస్టంతో జనం తమ సరకు ఎక్కడ ఉంది.. ఎప్పుడు చేరుతుంది తదితర వివరాలన్నీ తెలుసుకునేలా పారదర్శకతతో సేవలు అందించడంతో ఆదరణ పెరుగుతోంది.

పార్సిల్ ధరలు వివరిస్తున్న అధికారులు

▼ఆర్టీసీలో ప్రస్తుతం డోర్ డెలివరీ మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని జిల్లా ప్రజా రవాణా అధికారి వి.ప్రవీణ తెలిపారు. బస్టాండులోని పార్సిల్ కార్యాలయం వద్ద మంగళవారం మాట్లాడారు. ఇందులో ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ మెకానిక్ ఇంజినీర్ గంగాధర్, డిపో మేనేజర్ ధీరజ్ పాల్గొన్నారు.

డోర్ డెలివరీలోనూ ముందంజకు యత్నం

▼నర్సీపట్నం డిపోనకు ప్రస్తుతం రోజుకు 30 పార్సిల్స్‌తో రూ.32 వేలు ఆదాయం సమకూరుతోంది. 2024 - 25లో దీని సరకుల రవాణా లక్ష్యం రూ.1.25 కోటిలో రూ.85 లక్షలు నమోదైంది. 25-26కు నిర్దేశించిన రూ.1.25 కోటి లక్ష్యంలో గత నవంబరుకే రూ.68 లక్షలు సాధించింది. ఏటా చేపట్టే డోర్ డెలివరీ మాసోత్సవాల్లో ఇక్కడి డిపో నుంచి 2022లో 1174 పార్శిళ్లు, 2023లో 1557, 2024లో 1535 చొప్పున ఇళ్లకు అందించి లక్ష్యాలను చేరుకున్నారు. ప్రస్తుతం వచ్చే జనవరి నెల 19వ, తేదీ వరకు నిర్ణయించిన మాసోత్సవాల సందర్భంగా 1423 సరకులు ఇళ్లకు అందించేలా లక్ష్యం నిర్దేశించారు.

▼పార్సిల్ బస్సు సిబ్బంది అందరి కృషి ఫలితంగా వీటి రవాణాల్లో డిపో ప్రగతి సాధిస్తోందని స్థానిక **డీఎం ధీరజ్** తెలిపారు. ఇప్పుడు ఇంటింటికి సరకులు అందించడంపై అందరూ దృష్టి సారించాం. దీని ప్రయోజనాలను వివరించే కరపత్రాలు పంచి ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. ఈ మాసోత్సవాల్లో ప్రతిరోజు 42 వరకు బుక్ చేయాలని సిబ్బంది అందరికీ సూచించాం. సాధారణంగా ఏడాది మొత్తం ఇవి సుమారు 3 వేలు ఉంటాయి. ఇప్పుడు నెల రోజుల్లో లక్ష్యం పూర్తిచేయడానికి అందరూ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నట్లు ఆయన తెలిపారు.

విద్యార్థుల్లో పెరిగిన పోటీతత్వం

చోడవరం, న్యూస్‌టుడే: చదువుతో పాటు ఇతరత్రా విషయాల్లో విద్యార్థుల్లో ఆరోగ్యవంతమైన పోటీ కనిపిస్తోంది. అందరూ జనరల్‌నాలెడ్జిలో పరిజ్ఞానం కనపరుస్తుండటం విశేషం. పట్టణంలోని విద్యార్థి జూనియర్ కళాశాలలో మంగళవారం ఈనాడు -ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. ఇందులో భాగంగా క్విజ్ పోటీని నిర్వహించాయి. జనరల్ నాలెడ్జి, కరెంట్ అఫైర్స్ ఇలా రెండి విభాగాలలో విద్యార్థులకు సంధించిన ప్రశ్నలలో చక్కగా సమాధానాలు వచ్చాయి. వి. హేమలత, బి.నీలావేణి, బి.జాహ్నవి విజేతలుగా నిలిచారు. వీరికి విద్యార్థి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి.కాశీ బహుమతులు, జ్ఞాపికలను అందజేశారు. అధ్యాపకులు ఎస్.అప్పలనాయుడు, ఎం.రేవతి పాల్గొన్నారు.

క్విజ్ పోటీలో విద్యార్థి కళాశాల విద్యార్థులు

బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ కాశీ తదితరులు

అవాంఛనీయ ఘటనలు నివారణకు గ్రామ సందర్శన

రావికమతం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ దృష్ట్యా గ్రామ సందర్శన చేసి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అరికట్టేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని అనకాపల్లి డీఎస్పీ ఎం.శ్రావణి సూచించారు. మంగళవారం ఆమె కొత్తకోట సర్కిల్ కార్యాలయం, కొత్తకోట, రావికమతం పోలీస్‌స్టేషన్‌లను సందర్శించారు. పోలీస్ స్టేషన్‌లలో కేసుల పురోగతి, క్రైం తదితర రికార్డులను తనిఖీ చేశారు. పాతకేసుల విచారణ పూర్తిచేయాలన్నారు. పట్టుబడిన వాహనాలకు కోర్టు అనుమతితో వేలం వేయడం ద్వారా వాటిని డిస్పోజబుల్ అయ్యేలా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్‌ఐలను ఆదేశించారు. మహిళలు, బాలికల మీద నేరాలు, సైబర్ క్రైమ్స్, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. గ్రామాలు సందర్శించి సీసీ కెమేరాలు పెట్టించాలని చెప్పారు. కొత్తకోట సి.ఐ కోటేశ్వరరావు, రావికమతం ఎస్.ఐ రఘు వర్మ పాల్గొన్నారు.

రావికమతం స్టేషన్‌లో పోలీసు సిబ్బంది సమస్యలు తెలుసుకుంటున్న డీఎస్పీ శ్రావణి

గ్రామాల అభివృద్ధిపై సమగ్ర నివేదిక

సర్పంచులు, కార్యదర్శులకు అవగాహన కల్పిస్తు న్న అధ్యయన బృందం ప్రతినిధి తారక్‌నాథ్

చోడవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులపై బృహత్తర ప్రణాళిక తయారు చేసేందుకు స్థానిక సంస్థల ప్రతినిధులంతా తమ అభిప్రాయాలను తెలపాలని అధ్యయన బృందం ప్రతినిధి, ఖరగ్‌పూర్ ఐఐటీ హెచ్‌ఓడీ తారక్‌నాథ్ మజుందార్ అన్నారు. విశాఖ మెట్రోపాలిటిన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా చోడవరం మండలంలోని 32 పంచాయతీల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్ష మంగళవారం జరిగింది. చోడవరంలో పాత చెరువు, నర్సయ్యపేటలోని పాసబండ, పిసిని చెరువులను సుందరీకరిస్తూ వాకింగ్ ట్రాక్‌లు నిర్మించాలని, కల్యాణ మండపాలు నిర్మాణం, అంతర్గత రహదారులు, కాలువల ఏర్పాటు, బి-ఎన్ రహదారి అభివృద్ధి వంటి పనులు చేపట్టాలని సర్పంచులు కోరారు. బొడ్డేడ రామునాయుడు, మూడెడ్ల శంకరరావు, ఉగ్గిన నాగబాబు, కోన చంద్రరావు, దొడ్డి అప్పారావు, బర్ల తాతలు, శీరంరెడ్డి వెంకట రమణ, కార్లె ఈశ్వరమ్మలు పాల్గొని సూచనలు చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ గౌరవదాస్ మహాపాత్రో, ఎంపీడీఓ అంజనేయులు, హెచ్‌డీటీ సాయివేదిక పాల్గొన్నారు.

లేగ దూడల ప్రదర్శన..

చోడవరం, న్యూస్‌టుడే: పశువుల పెంపకంపై ఆసక్తి కల్గించేందుకు పశుసంవర్ధక శాఖ, పశు గణాభివృద్ధి సంస్థల సారధ్యంలో జిల్లా వ్యాప్తంగా మంగళవారం లక్కవరంలో లేగదూడల ప్రదర్శన జరిగింది. ఇందులో 62 దూడలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జెర్సీ, హెచ్‌ఎఫ్, ముర్ర, పుంగనూరు, ఒంగోలు, గిర్ వంటి జాతులకు చెందిన దూడలను ప్రదర్శనలో ఉన్నాయి. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన పశుసంవర్ధక శాఖ జిల్లాధికారి రామ్మోహనరావు మాట్లాడుతూ లింగ నిర్ధారిత వీర్యానికలు వినియోగంపై పాడిరైతులు శ్రద్ధ చూపాలన్నారు. శ్రీరామ్‌రెడ్డి అంజికుమార్, చిట్టిబోలు శంకర్, కొయినాడ సంతోష్ పెంచుతున్న లేగదూడలకు బహుమతులకు ఎంపికయ్యాయి. పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణాధికారి సజ్జా శ్రీనివాసరావు, నోడల్ ఆఫీసర్ సౌజన్య, పశువైద్యాధికారి అచ్యుతరామ్, సర్పంచి శీరంరెడ్డి పార్వతి, సూర్యనారాయణ పాల్గొన్నారు.

లక్కవరంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో లేగదూడలు

చీడికాడలో శునకాల బెడద

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడలో శునకాలు దడ పుట్టిస్తున్నాయి. ప్రధాన రహదారులు, వీధుల్లో గుంపులుగా తిరుగుతూ దాడి చేస్తున్నాయి. వాహనాలపై వెళుతున్న వారిని వెంటాడుతున్నాయి. మరోవైపు కుక్కలు వింత వ్యాధితో బాధ పడుతున్నాయి. అధికారులు స్పందించి కుక్కల దీనిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఐక్యతతో ఏదైనా సాధ్యం

చీడికాడ, న్యూస్‌టుడే: అందరూ ఐక్యతతో ఉండాలని అప్పుడే భవిష్యత్తులో ఏదైనా సాధించుకోవచ్చునని యాదవ సంక్షేమ సంఘం మాడుగుల నియోజకవర్గ అధ్యక్షుడు మొల్లి సన్నిబాబు అన్నారు. యాదవుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు భర్నికాన బాబూరావు ఆదేశాల మేరకు చీడికాడ మండల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం మంగళవారం జి.కొత్తపల్లి సమీపంలో జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా యాదవుల సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు సన్నిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సబ్బి శ్రీనివాసరావు హాజరైమాట్లాడారు. కార్యక్రమంలో మాడుగుల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు దాలిబోయిన రామగోవింద, యాదవుల సంక్షేమ సంఘం చీడికాడ మండలాధ్యక్షుడు దాలిబోయిన చెల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి పంచదార్ల దేముళ్లు, నాయకులు చల్లా తాతయ్యలు, కిలాని శ్రీనివాసరావు, కోన నాగేశ్వరరావు, చల్లా నాయుడు, మిస్కా రామరాజు పాల్గొన్నారు.

ఐక్యత చాటుతున్న నాయకులు

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

దేవరాపల్లి, న్యూస్‌టుడే: గరిసింగి శివారు రేగులబంద ప్రాథమిక పాఠశాలకు చెందిన గిరిజన విద్యార్థులకు నూతన దుస్తుల్ని అందజేశారు. సింహాచల పుణ్యక్షేత్రంలో నివాసం ఉంటున్న సత్యసాయి సేవ సమితి భక్తులు ఈ దుస్తుల్ని సమకూర్చారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిల్లి సన్యాసినాయుడు, ఉపాధ్యాయుడు చికిలే సింహాచలంనాయుడు తెలిపారు.

మహిళా ఉద్యోగికి సన్మానం

దేవరాపల్లి: రైవాడ హెల్త్‌వెల్‌నెస్ కేంద్రంలో ఎంఎల్‌హెచ్‌పీగా పనిచేసిన బి.దేవికి మంగళవారం సత్కారం జరిగింది. ఇక్కడ పని చేస్తున్న ఈమెకు స్టాఫ్‌నర్సు ఉద్యోగం రావడంతో విజయనగరం జిల్లా వియ్యంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో విధుల్లో చేరారు. రైవాడ ఆమె చేసిన ప్రభుత్వ సేవలకు గుర్తింపుగా కాణిపాకం దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యురాలు చల్లా కృష్ణవేణి భర్త తెదేపా నాయకుడు చల్లా నానాజీ ఆధ్వర్యంలో వి.దేవి దంపతులకు మంగళవారం సత్కారం జరిగింది.

బాలదొరకు సత్కారం

మాకవరపాలెం, న్యూస్‌టుడే: మాకవరపాలెం, తామరం పంచాయతీల కార్యదర్శిగా విధులు నిర్వహించిన ఈఓపీఆర్డీగా బాలదొర పదోన్నతిపై విజయనగరం జిల్లా బారంకి బదిలీ అయ్యారు. ఈ మేరకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సర్వేశ్వరరావు, ఎంపీడీఓ ఛాయసుధా, మేరీజోన్స్ నాయకులు రమణ, శ్రీనివాసు తదితరులు బాలదొరను ఘనంగా సత్కరించారు.

ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛత

నర్సీపట్నం అర్బన్: ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే ఏ కార్యక్రమమైనా సత్ఫలితం ఇస్తుందని వాష్ ఇనిస్టిట్యూట్ రిసోర్స్‌పర్సన్ ఎమ్.నాగేశ్వరరావు అన్నారు. పురపాలికలోని పారిశుద్ధ్య కార్మికులకు భద్రత-పనిచేసే విధానం-సంక్షేమంపై మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మట్లాడుతూ ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. సమన్వయకర్త పి.లలితాదేవి, పారిశుధ్య విభాగం అధికారి వి.చిట్టిబాబు పాల్గొన్నారు.

నేడు ఆదర్శ పాఠశాలలో ఆధార్ శిబిరం

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలం మంచాల ఏపీ ఆదర్శ పాఠశాలలో బుధవారం ప్రత్యేక ఆధార్ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ హేమసుందరరావు చెప్పారు. కొత్తగా ఆధార్ నమోదు, బయోమెట్రిక్ సమస్యలు, మార్పులు, చేర్పులు చేసుకోవచ్చునని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

క్రిస్మస్ ముందస్తు వేడుకలు

కె.కోటపాడు: అయ్యన్న పాఠశాలలో క్రిస్మస్ ముందస్తు వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యాసంస్థల అధినేత ఖాసీం, డైరెక్టరు నూర్జహాన్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యాసంస్థల్లో జరిగిన వేడుకల్లో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శాంటాక్లాజ్ వేషధారణల్లో చిన్నారులు సందడి చేశారు. ప్రిన్సిపల్ సుమతి పాల్గొన్నారు.

విద్యార్థుల క్రీస్తు జననం ప్రదర్శన

నీటితీరువా వసూలుకు సహకరించాలి!

రోలుగుంట మండల సమావేశం

రోలుగుంట, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ రెవెన్యూగ్రామాల్లో నీటితీరువా వసూలుకు ప్రజాప్రతినిధులు సహకరించాలని డీటీ శివ విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన రోలుగుంట మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో తహసీల్దార్ తరఫున హాజరైన డీటీ శివ మాట్లాడుతూ వివిధ భూముల రీసర్వేకు సంబంధించి నీటితీరువా చెల్లించి సహకరించాలన్నారు. జె.పి.అగ్రహారంలో గతంలో రీసర్వేకి పలుమార్లు వచ్చినపుడు గ్రామస్థులు అడ్డుకోవడంతో జిరాయితీ, ఈనాం, పోరంబోకు తదితర వివరాల సేకరణకు అవకాశం లేకుండా పోయిందని, ఇళ్ల స్థలాలకు 230 దరఖాస్తులందాయని డీటీ స్పష్టం చేశారు. కె.నాయుడిపాలెం సర్పంచి సన్యాసినాయుడు మాట్లాడుతూ కొవ్వూరు రెవెన్యూ సంబంధించి సుమారు 90ఎకరాల భూమి ఈనాంలో ఉన్నట్లు చూపిస్తోందని ఈ కారణంగా క్రయవిక్రయాలకు అవకాశం లేకుండా పోతోందన్నారు. గుండుబాడు సచివాలయంలో విధులు నిర్వహించే డిజిటల్ అసిస్టెంట్ అందుబాటులో ఉండటంలేదని నిరంతరం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఉంటున్నారని జగ్గంపేట ఎంపీటీసీ సభ్యుడు నరేష్ ఆవేదన వ్యక్తంచేశారు. సమస్యను కలెక్టరు దృష్టికి తీసుకెళ్తామని ఎంపీడీఓ నాగేశ్వరరావు తెలిపారు. నూతనంగా ఏర్పాటైన కాలనీవాసులు తాగునీటి సమస్యతో అవస్థలు పడుతున్నారని కుసర్లపూడి సర్పంచి మద్దు అప్పలనాయుడు పేర్కొన్నారు. [illegible] హామీ ఇచ్చారు. పాపంపేట, ఎన్.కొత్తూరులలో పాఠశాలలు మూతపడ్డాయని ఎంఈఓ జాన్‌ప్రసాద్ తెలిపారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీఓ ఈశ్వరరావు, పీఆర్ ఏఈ ఉమామహేశ్వరరావుతోపాటు ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ తదితరులు

'సర్పంచులను పట్టించుకోవడం లేదు'

మాకవరపాలెం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలకు అధికారులు వైకాపా సర్పంచులను పట్టించుకోవడంలేదని సర్వసభ్య సమావేశంలో [illegible] ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో అధికారులు వివిధ అభివృద్ధి పనులపై సమాచారం చదివి సభ్యులకు వినిపిస్తుండగా పలువురు వైకాపా సర్పంచులు [illegible] సర్పంచులను అవమాన పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బూరుగుపాలెంలో అంగన్‌వాడీ భవనం నిర్మించి ఏళ్లు గడుస్తున్నా మిగిలిన చిన్నచిన్న పనులు పూర్తిచేసి ప్రారంభించకుండా వదిలేశారని, నెలల తరబడి తాగునీటి బోర్లు పని చేయకపోయినా మరమ్మతులు చేయలేదని సర్పంచి వెంకటరమణ అధికారులను ప్రశ్నించారు. కొత్తగా ఏర్పాటైన పంచాయతీల్లో నూతన భవన నిర్మాణాలకు ఒక్కొక్క భవనానికి రూ.32 లక్షలు మంజూరు చేశామని త్వరలో పనులు ప్రారంభిస్తామని గృహ నిర్మాణ శాఖ ఏఈ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మామిడిపాలెం కొత్త పంచాయతీలుగా ఏర్పడి ఏడేళ్లు గడుస్తున్నా స్థలం ఉన్నప్పటికీ పంచాయతీ భవన నిర్మాణం చేయలేదని సర్పంచి అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. మండలం వ్యాప్తంగా నిరంతర విద్యుత్ అందించేందుకు పనులు జరుగుతున్నాయని సిబ్బంది తెలిపారు. నర్సీపట్నం మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకటరమణ, తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీఓ చాయాసుధా, వైస్ ఎంపీపీ లక్ష్మీ పాల్గొన్నారు.

తాగునీరు బోర్ల మరమ్మతులపై ప్రశ్నిస్తున్న సర్పంచి

గంజాయి తరలిస్తున్న ఇద్దరి పట్టివేత

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులో గంజాయి తరలిస్తున్న ఇద్దరిని పట్టణ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. సీఐ షేక్ గఫూర్ తెలిపిన వివరాల ప్రకారం.. ముందుగా అందిన సమాచారం మేరకు మధ్యాహ్నం చింతపల్లి నుంచి వస్తున్న బస్సుని డిగ్రీ కళాశాల వద్ద తనిఖీ చేయగా చిత్తూరు జిల్లాకు చెందిన షేక్ అబీద్, షేక్ మహమ్మద్ ఇర్ఫాన్ 6.4 కిలోల గంజాయితో పట్టుబడ్డారని వివరించారు. సీలేరు నుంచి కొనుగోలు చేసిన ఈ గంజాయి పొట్లాలను బ్యాగ్‌లో సర్ది చిత్తూరు తీసుకువెళ్లేందుకు వస్తూ పట్టుబడినట్లు తెలిపారు. వీరి నుంచి రెండు చరవాణిలను స్వాధీనం చేసుకున్నామని వివరించారు.

గంజాయితో పట్టుబడిన నిందితులు

డ్రోన్‌తో మందుబాబుల ఆటకట్టు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: బహిరంగ ప్రదేశంలో మద్యపానం చేస్తున్న ఆరుగురుని గ్రామీణ సీఐ ఎల్.రేవతమ్మ ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలను గుర్తించేందుకు సోమవారం సాధూపాకల ప్రాంతంలో డ్రోన్ ఎగురవేసినప్పుడు మందుబాబులను డ్రోన్ కెమెరా గుర్తించింది. సీఐ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం నేరమని పేర్కొన్నారు. ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గబ్బాడ, రావణాపల్లి, ఏటిగైరంపేట ప్రాంతాల్లోనూ డ్రోన్ ఎగురవేశారు.

వాహనం కింద పడి యువకుడి దుర్మరణం

రాజానగరం: శిరస్త్రాణం పెట్టుకున్నాడు.. మరో 20 నిమిషాల్లో గమ్యస్థానం చేరుకుంటాడు అనుకోగా జరిగిన ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలంలోని జాతీయ రహదారిపై మంగళవారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మాకవరపాలెం మండలం పెద్దిపాలెం గ్రామానికి చెందిన పైలా షణ్ముఖసాయి (22) ద్విచక్ర వాహనంపై రాజమహేంద్రవరం వెళ్తున్నాడు. జాతీయ రహదారిపై జీఎస్‌ఎల్ ఆసుపత్రి సమీపంలో అతనికి ఓ పక్క నుంచి ఆర్టీసీ బస్సు వెళ్తుంది. మరో పక్క లారీ ఒకటి వేగంగా వెళ్తోంది. ఈ క్రమంలో అతడు లారీ కింద పడిపోయాడు. తలకు శిరస్త్రాణం పెట్టుకున్నా శరీరంపై నుంచి చక్రాలు వెళ్లడంతో మృత్యువాతపడ్డాడు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సీఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పీవీరావు ఆదర్శనీయుడు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పీవీరావు 20వ వర్ధంతి కార్యక్రమాన్ని మాలల ఆత్మీయ కలయక కార్యక్రమంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరువాడ ఈశ్వరరావు, జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాసరావు, మాల మహానాడు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేయడం తగదు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహనరావు ఆరోపించారు. రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాజాం, నీలకంఠాపురం గ్రామాల్లో ఉపాధి కూలీలతో కలిసి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. పథకానికి నిధుల కేటాయింపును తగ్గిస్తూ వస్తున్న ప్రభుత్వం ఇప్పుడు పూర్తిగా ఎత్తేసే ప్రయత్నం చేస్తుందన్నారు. దీనిలో భాగంగానే మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయుడు, సత్యానారాయణ, అప్పారావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలను అందరూ గౌరవించాలి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: దేశ ఆహార భద్రతలో రైతుల కృషి ఎనలేనిదని పెదబొడ్డేపల్లి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు గొట్టేటి రవి అన్నారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని దివంగత మాజీప్రధాని చౌదరి చరణ్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వ్యవసాయం మీదనే ఆధారపడి జీవించే రైతులను అందరు గౌరవించాలని కోరారు.

తాతయ్యబాబుకు అభినందనల వెల్లువ

తాతయ్యబాబును సన్మానిస్తున్న పరమేశ్వరరావు తదితరులు

చోడవరం, బుచ్చెయ్యపేట, రావికమతం, న్యూస్‌టుడే: తెలుగు మహిళా జిల్లాధ్యక్షురాలు ఆడారి మంజు ఆధ్వర్యంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ స్వరూప, మాజీ ఎంపీపీ పోతల రమణమ్మ, కోట నీలా వేణి, రమణమ్మ, డి.లక్ష్మి, రత్నమాల తదితరులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. మండలంలోని ఖండేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు కడిమి అప్పారావు, మాణిక్యం ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు కార్యకర్తలు అభినందనలు చెప్పారు. చోడవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అల్లం మాధవి అప్పారావు(జనసేన) మర్యాదపూర్వకంగా కలిశారు. ▮భాజపా జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు తదితరులు తాతయ్యబాబును కలిసి అభినందనలు తెలిపారు. ▮రావికమతం మండలంలోని గొంప ఎంపీటీసీ సభ్యుడు గెంజి సూర్యనారాయణ, రావికమతం తెదేపా నాయకులు ఈశ్వరరావు, సన్యాసినాయుడు తదితరులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాదిలో గండిబోయిన అభిలాష్‌కు సీఎం సహాయనిధి కింద రూ. 39,302ల ఆర్థికసాయం మంజూరైంది. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు చేతుల మీదగా లబ్ధిదారుని కుటుంబానికి మంగళవారం చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు దొండా నరేష్, రమేష్ తెలిపారు.

సంస్కృతి జీవితానికి పరమావధి

దేవరాపల్లి, న్యూస్‌టుడే: భారతీయ సంస్కృతి, సంప్రదాయమే మనిషి జీవితానికి పరమావధి కావాలని ఆర్‌ఎస్‌ఎస్ ప్రాంత ప్రచారక్ జనార్దన్ పేర్కొన్నారు. మండల కేంద్రం దేవరాపల్లిలోని ఉమామహేశ్వరీ దేవి ఆలయ ప్రాంగణంలో మంగళవారం హిందూ సమ్మేళనం జరిగింది. ఆధ్యాత్మిక గురువు భారతానంద స్వామీజీ, ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, భాజపా మండలశాఖ అధ్యక్షురాలు సత్యవేణి, సమరసత ఫౌండేషన్ ధర్మప్రచారక్ శ్రీమన్నారాయణ, బండారు అప్పలనాయుడు, కొత్తల అప్పారావు పాల్గొన్నారు.

మన్నాన్ని తలపిస్తూ.. మైమరిపిస్తూ!

రోలుగుంట, న్యూస్‌టుడే: శీతాకాలంలో చోటుచేసుకుంటున్న వాతావరణ మార్పుల కారణంగా దట్టమైన పొగమంచు పల్లెల్ని కమ్మేస్తోంది. ప్రధానంగా రోలుగుంట కొత్తకోట, రావికమతం తదితర ప్రాంతాల్లో తారురోడ్లను సైతం మంచు దుప్పటి కప్పుకొంది. ఉదయం 8గంటలైనా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని వాహనదారులు చెబుతున్నారు. తప్పని పరిస్థితుల్లో లైట్లు వేసుకొని రాకపోకలు సాగిస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో వేంకటేశ్వరస్వామి ఆర్చి సమీపాన బీఎన్‌రోడ్డుపై ఓహోటల్ నుంచి వస్తున్న మురుగునీరుతో దుర్వాసనతో వ్యాపారులతో పాటు పాదచారులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. – **ప్రసాద్, కొటేశ్వరరావు, వాహనచోదకుడు,** ✓: ఇప్పటికై హోటల్ నిర్వాహకులకు సమాచారం ఇవ్వడం జరిగింది. బీఎన్‌రోడ్డుపై మురుగు నీరు పారుదలను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే : బంగారుమెట్ట గ్రామంలో తాగునీటి పైపులకు ఎక్కడికక్కడ రంధ్రాలు పడి నీరు లీకవుతోంది. నీరంతా వృథాగా పోవడంతో కుళాయిలు సరిగా రావడం లేదు. – **శ్రీను, బంగారుమెట్ట,** ✓: తాగునీటి పైపులు పగిలిన చోట మరమ్మతులు చేయించడానికి చర్యలు తీసుకుంటాం. సర్పంచితో చర్చించి వెంటనే పనులు చేయిస్తాం. – **రామిరెడ్డి,** పంచాయతీ కార్యదర్శి

బహిరంగ ప్రకటన

మహారాజశ్రీ చోడవరం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
EP No: 88/2019 in O.S. No: 218/2018
బుద్దా కొండబాబు ..... DHr/Plaintiff
బొడ్డు శ్రీరామ్మూర్తి ..... JDr/Defendant

ప్రజలు యావన్మందికి యిందుమూలంగా తెలియజేయునది ఏమనగా పైన తెల్పిన JDrకి చెందిన ఈ దిగువ షెడ్యూలు దాఖల ఆస్థికి పై కోర్టులో 2026వ సంవత్సరం జనవరి నెల 19వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ నుండి సాయంత్రం 5.00గం॥ల మధ్యలో పై నెంబరు డిక్రీ బాకీ రాబట్టు కోరి వేలం వేయబడును. కావున సదరు వేలంపాటలో పాల్గొనదలచినవారు పైన తెలిపిన తేదీన పై కోర్టులో ఉదయం గం॥ 10.30 ని॥లకు హాజరయి వేలంపాటలో పాల్గొనవచ్చునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

జిల్లా: అనకాపల్లి మండలం: చీడికాడ గ్రామం: తురువోలు జిరాయితీ పల్లంభూమి. విస్తీర్ణం: Ac. 0.22 Cents out of Ac. 1.30 Cents Covered by Survey No: 103-4A
Boundaries for Entire Ac. 1.30 Cents as Follows
తూ: దొగ్గ సింహాచలం & కొటకల గౌరినాయ్డు, ప: కోట ఈశ్వరరావు, ద: గెడ్డ, ఉ: M. కొండబాబు & కర్రి రాము

DHr Value: 50,000/-
Ameen Value: 3,00,000/-

గమనిక: పై వేలంపాటకి సంబంధించి ఎవ్వరికీనూ ఎటువంటి సందేహములు, అభ్యంతరములు ఉన్నయెడల పై కోర్టులో గాని DHr తరపు Advocate గార్ని సంప్రదించండి.

M. YELLA RAO, M. MOHAN PATRUDU
Advocates & Notary
MADUGULA, ANAKAPALLI Dist-531027
Cell: 9885335668, 9494243340
చోడవరం
తేది: 23-12-2025

(c) eenadu

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1: **అఖండ-2**
స్క్రీన్-2: **అవతార్ ఫైర్ అండ్ యాష్**

'పది'లో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: ఈ ఏడాది పదో తరగతి విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈఓ ఎన్.ప్రేమకుమార్ సూచించారు. పెందుర్తి మండలం రాంపురం జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన మంగళవారం సందర్శించారు. వంద రోజుల ప్రణాళిక అమలు తీరుపై ప్రధానోపాధ్యాయుడు రాముని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి చదువు పురోగతిపై ఆరా తీశారు. ముస్తాబు కార్యక్రమంపై నిర్లక్ష్యం వహించవద్దని ఆదేశించారు.

పెందుర్తి

ఎకరానికి 25 బస్తాల దిగుబడి

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలో ఈ ఏడాది వరి పంట ఎకరానికి 25 బస్తాల దిగుబడి వచ్చిందని మండల సహాయ గణాంకశాఖ అధికారిణి కె.రామలక్ష్మి తెలిపారు. మండలంలోని రైతులు 1387 హెక్టారుల్లో వరి సాగు చేశారన్నారు. మొత్తం మీద 42 పంట కోత ప్రయోగాలు చేశామన్నారు. చిట్టి ముత్యాలు రకం వరి దిగుబడి తగ్గినట్లు గుర్తించామన్నారు. అయితే ధాన్యాన్ని విక్రయించుకోవాలంటే కొనుగోలు కేంద్రాలు తెరవడం లేదని రైతులు వాపోయారు. నూర్చిన ధాన్యాన్ని నిలువ చేసుకోవడం కష్టంగా ఉందని, వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరవాలని కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం నాయుడుపాలెం, వాడచీపురుపల్లి గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. – **రమణ, స్థానికుడు.** ✓: త్వరలో సిబ్బందిని పంపించి కుక్కల నియంత్రణకు కృషి చేస్తాం. – **మల్లికార్జునరావు, డిప్యూటీ ఎంపీడీవో**

వేపగుంట, న్యూస్‌టుడే: దుర్గానగర్ ప్రధాన రహదారి ఎగుడు దిగుడుగా మారడంతో ఇబ్బందులు పడుతున్నాం. – **అప్పారావు, స్థానికుడు.** ✓: పరిశీలించి తగుచర్యలు తీసుకుంటాం. – **దిలీప్‌కుమార్, వర్క్సువిభాగ ఈఈ.**

సబ్బవరం, న్యూస్‌టుడే: ఆరిపాక శివారు లగిశెట్టిపాలెం శ్మశానవాటిక తుప్పలతో నిండిపోయింది. – **ఎం.మహేష్, ఆరిపాక** ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – **పాలిశెట్టి పద్మావతి, సర్పంచి**

గుల్లేపల్లిలోని కాలువలు వ్యర్థాలతో నిండిపోయాయి. మురుగు పారుదల కావడం లేదు. – **బీఎన్ నాయుడు, గుల్లేపల్లి.** ✓: వెంటనే సిబ్బందితో పూడిక తీయిస్తాం. – **బండారు మంగ, గ్రామ సర్పంచి.**

ఈత కొలనులో వి'జయ'విహారం!

పరవాడ, న్యూస్‌టుడే

పరవాడ మండలం పి.భోనంగిలోని ఓ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థి జంగం జయదీప్ ఈత పోటీల్లో దూసుకుపోతున్నాడు. ఒక పక్క చదువు.. మరో పక్క ఈత సాధన చేస్తున్నాడు. కోచ్‌లు మధుబాబు, హరినాథరెడ్డి పర్యవేక్షణలో కఠోరంగా శిక్షణ పొందుతున్నాడు. జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి ఈత పోటీల్లో పతకాల పంట పండిస్తున్నాడు. తాజాగా కర్ణాటక రాష్ట్రం మంగుళూరులో జరిగిన జాతీయస్థాయి ఫిన్ స్విమ్మింగ్ 50 మీటర్ల అప్నియా విభాగ పోటీల్లో సత్తా చాటి రజత పతకం కైవసం చేసుకుని ప్రశంసలు అందుకుంటున్నాడు.

కుటుంబ నేపథ్యం: స్వగ్రామం తిరుపతి. తండ్రి కేశవులు వ్యాపారం చేస్తుంటారు. తల్లి జ్యోత్స్న గృహిణి. కుమారుడికి ఈతపై ఉన్న ఆసక్తిని చూసిన తల్లిదండ్రులు ప్రోత్సహించారు. కోచ్‌ల వద్ద శిక్షణ ఇప్పించారు. పి.భోనంగి పాఠశాలలో చదువు, క్రీడల్లో శిక్షణ ఇస్తున్నారని తెలిసి ఇక్కడ చేర్పించారు. కోచ్‌ల ఆధ్వర్యంలో గత మూడేళ్లుగా క్రమం తప్పకుండా తర్ఫీదు పొంది నైపుణ్యాలు పెంచుకున్నాడు.

రజత పతకంతో జయదీప్

సాధించిన విజయాలు: ఈ ఏడాది నవంబరులో విశాఖలో జరిగిన రాష్ట్ర స్థాయి ఫిన్ స్విమ్మింగ్ 100మీటర్లు, 200 మీటర్లు, 50మీటర్ల బైఫిన్ విభాగ పోటీల్లో 3 స్వర్ణ పతకాలు, 50 మీటర్ల అప్నియా విభాగంలో స్వర్ణం, 50 మీటర్ల సర్ఫేస్ విభాగంలో కాంస్య పతకం సాధించాడు ★ నవంబరులో నరసరావుపేటలోని జరిగిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ ఈత పోటీల్లో కాంస్యం సాధించి ఈనెల 10న దిల్లీలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాడు. ★ 2024 జులైలో విశాఖలో జరిగిన ఫిన్ స్విమ్మింగ్ పోటీల్లో 100మీటర్లు, బైఫిన్‌లో 100 మీటర్ల సర్ఫేస్, 50మీటర్ల అప్నియా విభాగంలో మూడు రజత పతకాలు కైవసం చేసుకున్నాడు. దిల్లీలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో నాలుగోస్థానంలో నిలిచాడు. అదే ఏడాది నరసరావుపేటలో జరిగిన ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో కాంస్యం సొంతం చేసుకున్నాడు. ★ 2024 జులైలో కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి మోడరన్ పెంటాథ్లాన్ పోటీల్లో 2 కాంస్య పతకాలు సాధించి ఉత్తరాఖండ్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ★ 2023లో విశాఖలో జరిగిన రాష్ట్రస్థాయి ఫిన్ స్విమ్మింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించి పుణెలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాడు.

అంతర్జాతీయ స్థాయిలో పతకాలే లక్ష్యం:
'జాతీయస్థాయిలో రజత పతకం సాధించడం ఎంతో సంతోషాన్నిచ్చింది. 24 మంది క్రీడాకారులతో పోటీపడి విజయం సాధించా. ఆదే స్ఫూర్తితో మున్ముందు మరింత కఠోర సాధన చేసి అంతర్జాతీయస్థాయిలోనూ పతకాలు సాధించాలనే లక్ష్యంతో సాగుతున్నా'ని జయదీప్ తెలిపాడు.

ప్రశ్నావళి ఛేదించి.. బహుమతులు సాధించి..!

'ఈనాడు-ఈటీవీ' ప్రతిభా పాటవ పోటీలకు విశేష స్పందన

పురుషోత్తపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 95వ వార్డు పురుషోత్తపురంలోని మహతి పాఠశాలలో మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జి అంశాలపై జరిగిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారిలో పి.ఐశ్వర్య ప్రథమ, ఆర్.దిల్లేశ్వరి ద్వితీయ, కె.హర్షిణి తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ కె.కె.వంశీమోహన్, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో మహతీ పాఠశాల ప్రిన్సిపల్ వంశీమోహన్, ఉపాధ్యాయులు

చేతిబోరు ప్రారంభం

లంకెలపాలెం(పరవాడ)న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డు లంకెలపాలెం శివారు గొడ్డుపేటలో జీవీఎంసీ నిధులతో చేతి బోరు ఏర్పాటు చేశారు. మంగళవారం వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు బోరును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీటిని అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు ఎర్రా కోటేశ్వరరావు, దాసరి రామారావు, గణేష్, జి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చేతిబోరును ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు

భూకబ్జాకు యత్నించిన వ్యక్తి అరెస్టు

పరవాడ, న్యూస్‌టుడే: మండలంలోని తిక్కవానిపాలెం గ్రామంలో ఓ భూమికి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి కబ్జా చేయడానికి ప్రయత్నించిన వ్యక్తిని మంగళవారం అరెస్టు చేసినట్లు సీఐ మల్లికార్జునరావు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తికి తిక్కవానిపాలెం గ్రామంలో 6.86 ఎకరాల భూమి ఉంది. అదే గ్రామానికి చెందిన తిక్కాడ సత్యనారాయణ దానికి తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి విక్రయించడంతో పాటు భూకబ్జా చేయడానికి ప్రయత్నించాడని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు సత్యనారాయణను అరెస్టు చేసి అనకాపల్లి న్యాయస్థానంలో హాజరు పరచగా రిమాండ్ విధించారని సీఐ తెలిపారు.

రైతులకు ఘన సత్కారం

చినముషిడివాడ(పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో మంగళవారం జాతీయ రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులను ఆహ్వానించి శాలువాలు కప్పి సత్కరించారు. రైతుల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో డీన్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ ఎల్లంనాయుడు, ఏవో జగదీశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులతో అధ్యాపకులు, విద్యార్థులు

వృక్షమా.. స్తంభమా..!

దర్పణం

సత్తివానిపాలెం(వేపగుంట), న్యూస్‌టుడే: సత్తివానిపాలెం శివారు వీఎస్ఈజెడ్ సమీపంలోని ఓ స్తంభానికి తీగ మొక్క అల్లుకుపోయింది. ఎంతలా అంటే స్తంభం కూడా కనిపించడం లేదు. కేవలం దీపం మాత్రమే బయటకు కనిపిస్తోంది. విద్యుత్తు తీగలకు మొక్క తగిలితే సరఫరాలో హెచ్చుతగ్గులు వస్తున్నాయని, స్తంభాన్ని పట్టుకుంటే విద్యుదాఘాతం చోటుచేసుకునే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పైపైన పనులు..ఛిద్రమవుతున్న దారులు..!

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: నరవ ప్రధాన రహదారిపై పడిన గుంతలకు ఆర్అండ్‌బీ అధికారులు మరమ్మతులు చేయిస్తున్నా అవి మూణ్నాళ్ల ముచ్చటగానే ఉంటున్నాయి. మంగళవారం మరోసారి బీటీ తారువేసి గుంతలు పూడ్చించారు. కొద్ది రోజులకే అది లేచిపోయి గుంతలు తేలుతున్నాయి. కోట నరవ, సత్తివానిపాలెం ప్రధాన రహదారిలో పెద్ద పెద్ద గోతులు పడి ప్రమాదకరంగా మారాయి. జీవీఎంసీ అధికారులు పరిశీలించి నాణ్యతతో మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రధాన రహదారిలో ప్యాచ్‌వర్కు చేసిన దృశ్యం

మురుగు సమస్యకు మోక్షమెప్పుడో..?

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం దుర్గానగర్ కాలనీలో మురుగు సమస్య ప్రజలను వేధిస్తోంది. కాలువలు లేక మురుగు నిలిచిపోయి దుర్వాసన వ్యాపించడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కాలుష్య కాసారంగా చెరువు

పరవాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రం పరవాడ పైడిమాంబ ఆలయానికి సమీపంలోని పైడమ్మబంద చెరువు అధ్వానంగా మారింది. చెరువుగట్టు వెంబడి చెత్తచెదారం పేరుకుపోయింది. నిర్వహణను గత కొంతకాలంగా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోకపోవడంతోనే ఈ దుస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. ముస్సందు ఇదే పరిస్థితి కొనసాగితే చెరువు కాలుష్య కాసారంగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఫొటోగ్రాఫర్ల ఆత్మీయ కలయిక

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం దుర్గమాంబ ఫొటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనం మంగళవారం ఇరువాడ భీమలింగేశ్వర ఆలయ సమీపంలోని ఓ రిసార్టులో నిర్వహించారు. జిల్లా ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్ మధు మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్ల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేయాలన్నారు. అనకాపల్లి, గాజువాక, పెందుర్తి, చోడవరం, విశాఖపట్నంకు చెందిన అసోసియేషన్ల అధ్యక్ష, కార్యదర్శులు హాజరయ్యారు. ఫొటోగ్రఫీ కార్యశాలలు ఎక్కడ నిర్వహించినా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఫొటోగ్రాఫర్లు

కల్యాణ వేంకన్నకు లక్ష తులసీదళార్చన

సుజాతనగర్(పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ హరిహర క్షేత్రంలో కొలువైన కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం లక్ష తులసీదళార్చన సంప్రదాయబద్ధంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు ముప్పిరాల అనంతాచార్యులు నేతృత్వంలో అర్చకులు శ్రీవారికి సహస్రనామాలతో అర్చన చేశారు. ఉదయం తిరుప్పావై సేవాకాలం నిర్వహించారు. అనంతరం శ్రీవారి సన్నిధిలో పాశుర విన్నపం చేశారు.

తులసీదళార్చన చేస్తున్న అర్చకులు

గోదాదేవి అమ్మవారు.

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ఫార్మాసిటీలోని కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు స్వామివారికి ఆలయ ధర్మకర్త, మెట్రోకెమ్ ఫార్మా ఎండీ ఎన్.వెంకటేశ్వరరావు చేతుల మీదుగా సిందూర అభిషేకం, అష్టోత్తర పుష్ప సిందూర అర్చన చేశారు.

పెందుర్తి, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీనివాసుడి సన్నిధిలో మంగళవారం తిరుప్పావై సేవాకాలం సంప్రదాయబద్ధంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు శ్రీవారికి వేకువజామున ప్రాతఃకాల ఆరాధనలు జరిపారు. హారతులిచ్చి తిరుప్పావై ఎనిమిదవ పాశురాన్ని విన్నపం చేశారు.

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: రవినగర్ శేషాద్రి శిఖరంపైగల కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస పూజలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి సేవాకాలం, తిరుప్పావై, పాశుర విన్నపం, భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిపారు. లక్ష్మీపురం పోర్టు కాలనీలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కూడా ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు.


శ్రీనివాసుడికి హారతి సమర్పిస్తున్న అర్చకుడు

సబ్బవరం, న్యూస్‌టుడే: ధనుర్మాసం పురస్కరించుకుని సబ్బవరం దుర్గమాంబ ఆలయంలో మంగళవారం వేకువ జామున దుర్గమ్మ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున కళాకారులు వీధుల్లో నగర సంకీర్తనలు, అన్నమయ్య గీతాలు ఆలపిస్తూ మేల్కొలుపు చేపట్టారు. ఈ కార్యక్రమం సబ్బవరంలో రోజుకో వీధిలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కోరాడ శ్రీను అన్నారు.

పూర్ణమార్కెట్‌లో అగ్నిప్రమాదం

విద్యుదాఘాతంతో దుకాణాలు దగ్ధం

పూర్ణమార్కెట్(అల్లిపురం), న్యూస్‌టుడే : నగరంలోని పూర్ణమార్కెట్‌లో మంగళవారం తెల్లవారుజామున విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. పసుపు, కుంకుమ, ఇతర పూజాసామగ్రి, ముగ్గుల్లో వేసే రంగులు విక్రయించే 15 దుకాణాలకు మంటలు వ్యాపించి, సామగ్రి మొత్తం దగ్ధమైంది. దట్టమైన పొగ కమ్మేయడంతో స్థానికులు అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది అక్కడకు చేరుకుని మంటల్ని అదుపు చేశారు. రూ.50 లక్షల మేర నష్టం వాటిల్లిందని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. ఉదయం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఘటనాస్థలిని పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వ్యాపారులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వన్‌టౌన్ సీఐ వరప్రసాద్ కేసు నమోదు చేశారు. జెడ్సీ ఎం.మల్లయ్యనాయుడు, తహసీల్దార్ పాత్రుడు, స్థానిక కూటమి నాయకులు ప్రమాద స్థలిని పరిశీలించారు.

మధ్యాహ్న భోజన పథకం తనిఖీ

వేపగుంట, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖాధికారి ఎం.ప్రేమ కుమార్ మంగళవారం వేపగుంట జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట శాలలోకి వెళ్లి మధ్యాహ్న భోజనం రుచి చూశారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు అమలుచేస్తున్న 100రోజుల ప్రణాళిక అమలు తీరుని పరిశీలించారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు అహర్నిశలు కష్టపడాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు కమలకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం ముస్తాబు కార్యక్రమం అమలు తీరును డీఈఓ పరిశీలించారు. ఓ విద్యార్థి తల సరిగా దువ్వుకొని రాకపోవడాన్ని గమనించిన ఆయన అతని తల దువ్వి రోజూ శుభ్రంగా రావాలని సూచించారు.

కూరను పరిశీలిస్తున్న డీఈవో ప్రేమకుమార్

ఇద్దరు విద్యార్థుల మాల్‌ప్రాక్టీస్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: నగరంలోని డాక్టర్ వి.ఎస్.కృష్ణ కళాశాలలో జరుగుతున్న ఏయూ దూర విద్య పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడుతూ పట్టుబడ్డారు. రెక్టార్ ఆచార్య కె.కింగ్, దూరవిద్య కేంద్రం సంచాలకులు ఆచార్య డి.ఎ.నాయుడు మంగళవారం ఆ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇద్దరు విద్యార్థులు చూచిరాతకు పాల్పడుతుండగా గుర్తించి డిబార్ చేశారు. అనైతికతకు పాల్పడే విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పరీక్షల నిర్వహణలో కేంద్రాల నిర్వాహకులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి అప్పలస్వామి

చిరుధాన్యాల పంటలతో ఆహార భద్రత

గొరపల్లి(పెందుర్తి), న్యూస్‌టుడే: దేశంలో అధిక జనాభా వరి, గోధుమలపై ఆధారపడటం వల్ల ఆహార భద్రతకు ప్రమాదం వాటిల్లుతోందని విశాఖ జిల్లా వ్యవసాయాధికారి కె. అప్పలస్వామి అన్నారు. ఆహార భద్రత మిషన్‌లో భాగంగా మంగళవారం ఆయన పెందుర్తి మండలం గొరపల్లి గ్రామంలోని రైతుసేవ కేంద్రంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు వరి, గోధుమలకు ప్రత్యామ్నాయంగా రాగి, ఇతర చిరుధాన్యాలను పండించాలని సూచించారు. చిరుధాన్యాలతో ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలను వివరించారు. మండల వ్యవసాయాధికారిణి చంద్రావతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ ఏడీ మాణిక్యాంబ, రైతులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు చర్చిల ముస్తాబు

పెందుర్తి, న్యూస్‌టుడే: క్రిస్మస్ పర్వదినానికి నియోజకవర్గంలోని చర్చిలు ముస్తాబయ్యాయి. పాత పెందుర్తిలోని ఇండియన్ పెంతెకోస్టల్ చర్చిని మంగళవారం విద్యుద్దీపాలతో అలంకరించారు. క్రిస్మస్ రోజున ప్రత్యేక ప్రార్థనలకు సన్నాహాలు చేశారు.

జాజులవానిపాలెంలో..

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ, చింతలగొర్లెవానిపాలెం, రావాడ, నమ్మిదొడ్డి, జాజులవానిపాలెం, దేశపాత్రునిపాలెం, తానాం, లంకెలపాలెం, పెదముషిడివాడ, దీపాంజలినగర్, పందివానిపాలెం తదితర గ్రామాల్లోని చర్చిలను సుందరంగా ముస్తాబు చేశారు. చర్చిల్లో బుధవారం నుంచే వేడుకలు ప్రారంభమవుతాయని, గురువారం క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయని పాస్టర్లు తెలిపారు.

వేపగుంట, న్యూస్‌టుడే: సూర్యచంద్రనగర్ కొండపైన, ముత్యమాంబ కాలనీ, వేపగుంట, నాయుడుతోట, బంటా కాలనీ, వరలక్ష్మీనగర్‌లోని చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

విద్యుద్దీపాల అలంకరణలో ఇండియన్ పెంతెకోస్టల్ చర్చి

ప్రతి విద్యార్థి సేవా భావం అలవరచుకోవాలి

సబ్బవరం, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచే సేవా భావం అలవరచుకోవాలని సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.శంకర్ సూచించారు. ఎన్ఎస్ఎస్ విభాగం యూనిట్-1 ప్రత్యేక సేవా శిబిరాన్ని సబ్బవరం మండలం నక్కవానిపాలెంలో మంగళవారం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ సుమారు 7 రోజులపాటు ఈ శిబిరం కొనసాగుతుందన్నారు. బ్రాండ్ ఆర్క్ సేవ్ ఎనర్జీ ఫౌండేషన్ గ్రామంలోని సుమారు 200మందికి గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా ఇచ్చారన్నారు. సంస్థ ప్రతినిధి ఎస్.సత్యవతి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి సోలార్, గ్యాస్ ఆధారిత వంటలను ప్రోత్సహించాలని కోరారు. ఎంపీటీసీ కె. అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రిన్సిపల్ శంకర్

మృతుడి నేత్రాల దానం

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తికి చెందిన సాయి హెల్పింగ్ హ్యాండ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ అవయవదానంపై కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాలతో స్ఫూర్తి పొందిన ఓ కుటుంబం మరణించిన వ్యక్తి నేత్రాలను దానం చేసింది. ట్రస్టు అధ్యక్షుడు దాడి శ్రీను తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. పాత డైరీ ఫారం దరి వివేకానందనగర్‌కు చెందిన అమనాపు సత్యం(80) సోమవారం రాత్రి వృద్ధాప్య సమస్యలతో మరణించారు. ఆయన కుమారులు శ్రీను, గోవింద్ సాయిట్రస్ట్ సభ్యుడు ములగాడ సూర్యభానుని సంప్రదించి నేత్రదానానికి అంగీకారం తెలిపారు.

హక్కులపై అవగాహన ఉంటేనే రక్షణ

వాడచీపురుపల్లి(పరవాడ), న్యూస్‌టుడే: ఆకర్షణీయమైన ప్రకటనలు చూసి వినియోగదారులు మోసపోవద్దని జిల్లా పౌరసరఫరాల అధికారి కె.వి.ఎల్.ఎన్.మూర్తి అన్నారు. కన్స్యూమర్ రైట్స్ సేఫ్ గార్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో వాడచీపురుపల్లి జడ్పీ హైస్కూల్లో మంగళవారం జాతీయ వినియోగదారుల హక్కుల వారోత్సవాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ షాపింగ్‌లో ఎదురయ్యే సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కొనుగోలు చేసిన ప్రతివస్తువుకు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. నాసిరకం వస్తువులు ఇస్తే జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల కమిషన్లను ఆశ్రయించాలన్నారు. కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ.. బాధిత వినియోగదారులు హెల్ప్‌లైన్ నెంబరు 1915ను సంప్రదించాలన్నారు. సంఘం అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ, సూరాడ రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న డీసీఎస్‌వో మూర్తి

ఆకట్టుకున్న ఎక్స్‌పో ప్రదర్శన

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: నరవ విశాఖ ఇంజినీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ విద్యార్థులు 'విట్ ఉత్సవ్ - 2కె25' పేరిట మంగళవారం ప్రాజెక్ట్స్ ఎక్స్‌పో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎన్ఎస్‌టీఎల్ శాస్త్రవేత్త మధుకిరణ్ హాజరై ప్రదర్శనను ప్రారంభించారు. విద్యార్థులు పుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని ఉత్తమ ఇంజినీర్లుగా తయారుకావాలని సూచించారు. యల్లపువానిపాలెం, ప్రహ్లాదపురం, సింహాచలం పరిసర ప్రాంతాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు హాజరై ప్రదర్శనను తిలకించారు. ఉత్తమ ప్రాజెక్టులను గుర్తించి మధుకిరణ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాళ్లు డి.వి.ప్రదీప్‌వర్మ, పి.ప్రసాద్, ఏవో పి.సుబ్బరాజు, ఓఎస్‌డీ గాయత్రి రామ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఎస్‌టీఎల్ శాస్త్రవేత్త మధుకిరణ్

'రాష్ట్రంలో హెచ్‌ఐవీ కేసులు తగ్గాయి'

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో హెచ్‌ఐవీ కేసులు తగ్గాయని రాష్ట్ర అసెంబ్లీ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ ఛైర్మన్ తోట త్రిమూర్తులు అన్నారు. మంగళవారం ఆయన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో శాఖాధికారులతో సమావేశమై, పలు అంశాలపై సమీక్షించారు. అనంతరం కేజీహెచ్‌లోని ప్రసూతి విభాగాన్ని సందర్శించారు. వైద్యులు, వార్డులో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి... సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం పీజీ వైద్య విద్యార్థులు పదేళ్ల పాటు గ్రామీణ ప్రాంతాల్లో లేదా, ప్రభుత్వ శాఖల్లో పని చేయాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే అర్హత ధ్రువీకరణ పత్రాలు రద్దవుతాయని, రూ.50 లక్షల జరిమానా విధించే అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు బండారు శ్రావణి, కన్నా లక్ష్మీనారాయణ, వి.విశ్వనాథం, ఏపీఎల్‌ఏ సహాయ కార్యదర్శి డాక్టర్ వి.విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

స్టిక్కర్లు ఉంటేనే అనుమతి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూలో భద్రత కట్టుదిట్టం చేయడానికి యంత్రాంగం పలు చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు ప్రాంగణంలోకి ప్రవేశించే అధీకృత వాహనాలకు వెహికల్ ఎంట్రీ స్టిక్కర్‌లను జారీ చేయనున్నారు. స్టిక్కర్ ఉన్న వాహనాలను మాత్రమే ప్రాంగణంలోకి ప్రవేశించడానికి అనుమతిస్తారు. క్యాంపస్‌లో భద్రతను పెంచడానికి, అనధికారిక ప్రవేశాన్ని నిరోధించడానికి చర్యలు తీసుకున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు తెలిపారు.

(c) eenadu

నెట్టికంటయ్య స్వామి ఆన్‌లైన్ సేవలు ప్రారంభం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆన్‌లైన్ సేవలను మంగళవారం ఉదయం ఆలయ డిప్యూటీ కమిషనరు విజయరాజు ప్రారంభించారు. ప్రధాన రాజగోపురం వద్ద వేదపండితులు, అర్చకులు ఆన్‌లైన్ సేవ బుకింగ్ కౌంటరుకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ స్వామివారి దర్శనం, ప్రసాదం, వసతి గదులు, వివిధ సేవలను బుకింగ్ చేసుకోవచ్చని భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయాధికారులు, భక్తులు పాల్గొన్నారు.

అనంత క్రికెటోత్సాహం

ఓ వైపు పరుగుల ప్రవాహం..మరోవైపు కుప్పకూలుతున్న వికెట్లు.. వెరసి పోటాపోటీగా తలపడుతున్న యువ క్రికెట్‌జట్లు. ఇందుకు అనంత క్రీడాగ్రామం వేదికైంది. 'ధనిక్ భారత్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్' సమర్పణలో ఈనాడు క్రికెట్ లీగ్ పోటీలు సందడిగా సాగుతున్నాయి. మంగళవారం పలు జట్లు క్వార్టర్, సెమీఫైనల్స్‌కు చేరాయి. -న్యూస్‌టుడే, అనంత క్రీడలు వివరాలు 6లో..

బాధ్యతగా పని చేయండి



ముఖ్యమంత్రి చంద్రబాబుతో పూలనాగరాజు, శ్రీధర్‌చౌదరి

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : అనంతపురం జిల్లా బాధ్యతలు అప్పగించాం. అందరితో కలుపుకుని బాధ్యతగా పనిచేయాలని నూతన అధ్యక్షుడు పూలనాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. కొత్తగా ఎన్నికైనందుకు వారు మంగళవారం అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. సీఎంకు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. గత ఎన్నికల్లో అనంతపురం జిల్లాలో ఒక ఎంపీ ఏడు అసెంబ్లీ స్థానాలను తెదేపా గెలుపొందింది. అదే స్ఫూర్తితోనే వచ్చే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో గెలుపునకు కృషి చేయాలన్నారు. క్యాడర్ ఎక్కడా దెబ్బతినకుండా ఎంపీ, ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ ముఖ్య నాయకులతో కలుపుకుని పోవాలని, పార్టీ బలోపేతానికి అందరు కలిసికట్టుగా పనిచేయాలని ముఖ్యమంత్రి వారికి సూచించారు. అంతకు ముందు వీరిద్దరూ అమరావతిలో మంత్రి కేశవ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొన్నారు.

పౌష్టికాహార సరఫరాలో మాయాజాలం

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే

అంగన్‌వాడీ కేంద్రాలకు ఇచ్చే బియ్యం, కందిపప్పు, వంట నూనె.. తదితర పౌష్టికాహారం సరఫరాలో మాయాజాలం నెలకొంది. కేంద్రాల సిబ్బంది నిర్దేశిత ఇండెంట్ ప్రకారం సరకులు ఇవ్వడం లేదు. ఇదే విషయాన్ని సూపర్‌వైజర్లు, సీడీపీఓలు సైతం జిల్లా అధికారులకు నివేదించినా ఫలితం శూన్యం. ఇది నేరుగా లబ్ధిదారులపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. చాలా చోట్ల సిబ్బందితో లబ్ధిదారులు గొడవకు దిగుతున్నారు. ఇటీవల కలెక్టర్ ఆనంద్ నిర్వహించిన సమీక్షలోనూ కొందరు సీడీపీఓలు ప్రస్తావించారు. పౌర సరఫరాల అధికారులతో మాట్లాడి ఈ తరహా సమస్య పునరావృతం కాకుండా చూస్తామని కలెక్టర్ అన్నారు. అయినా లెక్కల్లో తేడాలు తలెత్తుతున్నాయి.

లబ్ధిదారులు ఎందరు.. ఏమి ఇస్తారు?

జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలు 2302 ఉంటే.. వాటి పరిధిలో లబ్ధిదారులు 1,70,029 మంది ఉండగా.. గర్భిణులు 14,138, బాలింతలు 13,438, 0-6ఏళ్లలోపు పిల్లలు 1,42,453 ఉన్నారు. గర్భిణి/బాలింతలకు ప్రతి నెలా 3కిలోల బియ్యం, కిలో కందిపప్పు, అరకిలో వంట నూనె ఇళ్లకే ఇవ్వాలి. పౌర సరఫరాల సంస్థ ద్వారా స్థానిక చౌకదుకాణ డీలర్ల ద్వారా కేంద్రాలకు పంపిణీ చేస్తారు. గుడ్లు, పాలు, కిట్లు.. వంటివి గుత్తేదారుల ద్వారా ఇస్తారు. డీలర్ల ద్వారా ఇచ్చే బియ్యం, కందిపప్పు, నూనె సరఫరాలో వ్యత్యాసాలు వస్తున్నాయి.

సమీక్ష ఏదీ?

అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే పౌష్టికాహారానికి సంబంధించి ప్రతి మూడునెలలకోసారి జేసీ అధ్యక్షతన ఐసీడీఎస్ పీడీ, సీడీపీఓ, పౌర సరఫరాల డీఎం, డీఎస్ఓ, గుత్తేదారులతో సమీక్ష జరగాలి. ఇండెంటు, సరఫరా, పంపిణీ.. తదితర అంశాలు ప్రస్తావనకు రావాలి. ఏ నెలోనైనా ఆలస్యంగా సరఫరా జరిగిందా. ఇండెంటు తక్కువ ఇచ్చారా.. అనేదానిపై చర్చ జరగాలి. అసలు సమీక్షలే జరగడం లేదు.

బియ్యం, కందిపప్పు, నూనె లెక్కల్లో తేడా

విచారణ చేయిస్తున్నాం - శివనారాయణ శర్మ, జేసీ

పౌష్టికాహారానికి సంబంధించి తరచూ ఆరా తీస్తున్నాం. చరవాణి, వీసీల ద్వారా సమీక్షిస్తున్నాం. ఇటీవల పౌర సరఫరాలపై విచారణ చేశాం. కొన్ని కేంద్రాలకు సరిగ్గా ఇవ్వడం లేదు. నిల్వల్లో తేడాలపైనా విచారిస్తున్నాం. బాధ్యులపై తప్పక చర్యలు ఉంటాయి.

మచ్చుకు కొన్ని ఇలా..!

- జిల్లాలో మొత్తం 2,302 కేంద్రాలు ఉంటే.. సెప్టెంబరులో 2,220, అక్టోబరులో 2,229, నవంబరులో 2,272 కేంద్రాలకే 3కిలోల బియ్యం ప్యాకెట్లు ఇచ్చారు. కందిపప్పు, నూనె విషయంలోనూ తేడా ఉంటోంది.
- సెప్టెంబరులో 26,572 క్వింటాళ్ల బియ్యం కావాలని ఇండెంటు పెడితే 26,08 క్వింటాళ్లు పంపిణీ చేసినట్లు సిబ్బంది స్వీకరణ ఆమోదం ఇచ్చారు. 484 క్వింటాళ్ల లెక్క తేలలేదు. లీటరు ప్యాకెట్ల నూనెలో 11,164 లీటర్లకు 10,843 లీటర్లే కేంద్రాలకు చేరింది.
- అక్టోబరులో 23,275 క్వింటాళ్లకు 21,950 క్వింటాళ్లు తీసుకున్నట్లు నమోదైంది. 1325 క్వింటాళ్లు తేలాల్సి ఉంది. కందిపప్పు కూడా 692 కిలోల తేడా ఉంది.
- నవంబరులోనూ అదే తీరు. 3కిలోల బియ్యంలో 25,200 క్వింటాళ్లకు 24,579 క్వింటాళ్లే ఇచ్చారు.

నాన్నా...చంపొద్దు!

ఇద్దరు కుమార్తెలపై తండ్రి కర్కశత్వం

బొమ్మనహాళ్, ఉరవకొండ, న్యూస్‌టుడే: ఆదివారం పాఠశాలకు సెలవు కావడంతో ఆలయానికి తీసుకెళ్తున్నానని తండ్రి చెప్పడంతో కూతుర్లిద్దరు ఎగిరి గంతేశారు. కన్న తండ్రి చేయి పట్టుకొని వెంట నడిచారు. కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్నతండ్రి కాలయముడవుతాడని అభం శుభం తెలియని చిన్నారులకు తెలియదు. నమ్మించి.. కాలువలో తోసేయడంతో ఒకరు మృతి చెందగా. . మరొకరు గల్లంతయ్యారు. మద్యానికి బానిసై.. భార్య మీద అనుమానం పెంచుకున్నాడు బొమ్మనహాళ్ మండలం నేమకల్లుకు చెందిన కల్లప్ప. వారికి సింధు, అనూష కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కూతుర్లు ఇద్దరూ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. ఆలయానికి తీసుకెళతానని శిరిగేరి క్రాస్‌లోని తుంగభద్ర ఎల్ఎల్‌సీలో సింధును తోసేశాడు. అంతలోనే అనూష అప్రమత్తమై తప్పించుకోవడానికి పరుగు తీయగా వదలిపెట్టలేదు. వెంటాడి పట్టుకుని కాలువలోకి నెట్టాడు. సింధు విగతజీవిగా కనిపించింది. అనూష గల్లంతు అయింది.

నిందితుడు కల్లప్ప

నేమకల్లులో విషాదం

ఇద్దరు చిన్నారుల పాలిట తండ్రే కాలయముడు కావడంతో నేమకల్లులో విషాదం నెలకొంది. తల్లి శిల్ప రోదనలు మిన్నంటాయి. పిల్లలిద్దరూ పాఠశాలలో చక్కగా చదుకునేవారని, అందరితూ మంచిగా ఉండేవారని ఉపాధ్యాయులు చెప్పుకొచ్చారు. కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, బొమ్మనహాళ్ ఎస్సై నబీరసూల్ నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

అసైన్డ్ భూమికి రిజిస్ట్రేషన్

న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి

సమస్య : స్థిరాస్తి వ్యాపారులు, రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులంతా కలిసి అసైన్డ్ భూమిని రిజిస్ట్రేషన్ చేసి పట్టాగా మార్చారు.

నిదర్శనం: సమాజంలో పలుకుబడి ఉండి, క్షేత్రస్థాయి అధికారులకు అమ్యామ్యాలిస్తే... ఎంత పెద్ద పనైనా ఇట్టే అయిపోతుందనడానికి ఇది ఉదాహరణ

ఎక్కడ జరిగింది?: చెన్నేకొత్తపల్లిలో 44వ జాతీయ రహదారి పక్కన సర్వే నంబరు 107-3లో మొత్తం 14.76 ఎకరాల అసైన్డ్ భూమి ఉంది. ఇందులోని ఏడెకరాల భూమిలో 2011లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు నివాస పట్టాలు ఇచ్చింది. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇదే సర్వే నంబరులోని ముగ్గురు దళితులకు చెందిన 5.80 ఎకరాల భూమిని అధికార పార్టీ (వైకాపా) నేతలు కొనుగోలు చేశారు. తదుపరి దీనిని రెట్టింపు ధరకు స్థిరాస్తి వ్యాపారులకు అమ్మకం చేయగా.. తదుపరి వారు ఎన్‌ఓసీ తెచ్చుకుని నివాస స్థలాలుగా మార్చి క్రయవిక్రయాలు చేశారు. మరో వ్యక్తికి చెందిన 1.10 ఎకరాల భూమిని షబ్బీర్ కొనుగోలు చేశాడు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సర్వే నంబరును సబ్ డివిజన్ చేసి రెవెన్యూ దస్త్రాల్లో 107-3(ఏ)గా నమోదు చేసి యథేచ్ఛగా రిజిస్ట్రేషన్లు చేశారు. సబ్ డివిజన్ సమయంలో సమీపంలోని రైతులకు సమాచారం ఇవ్వలేదని చుట్టుపక్కల అన్నదాతలు ఆరోపిస్తున్నారు. ఇలా రిజిస్ట్రేషన్ అయిన భూమిని ఇప్పుడు ఒక్కో సెంటు ధర రూ.4 నుంచి 5 లక్షలకు విక్రయిస్తుండటం గమనార్హం.

చర్యలు తీసుకుంటాం

సురేష్‌కుమార్, తహసీల్దార్, చెన్నేకొత్తపల్లి

107-3 సర్వే నంబరు రెవెన్యూ దస్త్రాలు పరిశీలించి.. ఆ స్థలం ఏవిధంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారో విచారిస్తాం. సర్వే, రెవెన్యూ దస్త్రాల్లో వివరాల నమోదులో అవకతవకలు జరిగినట్లు తేలితే అధికారులకు తాఖీదులు జారీ చేసి చర్యలకు ఉపక్రమిస్తాం.

గుంతకల్లు నుంచి మార్కాపురానికి కొత్త రైలు

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లు రైల్వే డివిజన్ గుంతకల్లు నుంచి డోన్ మీదుగా మార్కాపురం రోడ్డు స్టేషన్ మధ్య కొత్త రైలును నడపనున్నట్లు డివిజన్ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైలును నడిపేందుకు రైల్వే మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపిందని, త్వరలో రైలు ప్రారంభమయ్యే తేదీ ఖరారు కానుందని అధికారులు వెల్లడించారు. రైలు(57407) గుంతకల్లులో సాయంత్రం 5.30కు బయలుదేరి డోన్ మీదుగా ప్రయాణించి మార్కాపూర్‌రోడ్డు స్టేషన్‌కు రాత్రి 11.30కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు (57408) మార్కాపూర్‌రోడ్డు స్టేషన్‌లో తెల్లవారుజామున 4.30కు బయలుదేరి గుంతకల్లుకు ఉదయం 10.30కు చేరుకోనుంది. రైళ్లు మద్దికెర, పెండేకల్లు, డోన్, రంగాపురం, బేతంచెర్ల, పాణ్యం, నంద్యాల, గాజులపల్లి, దిగువమిట్ట, గిద్దలూరు, సోమిదేవిపల్లి, జగ్గంబొట్ల, కృష్ణాపురం, కంబం, తర్లుపాడు స్టేషన్లలో ఆగుతుందని అధికారులు పేర్కొన్నారు. పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి విజ్ఞప్తి మేరకు రైల్వే అధికారులు ఈ కొత్తరైళ్లను ప్రారంభిస్తున్నట్లు వివరించారు.

విద్యార్థుల పొలం బాట

ధర్మవరం పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం జాతీయ రైతు దినోత్సవం ఘనంగా జరిగింది. పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు కర్షకులు, రైతు కూలీల వేషధారణతో పొలం బాట పట్టడం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వారికి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. కాకతీయ విద్యానికేతన్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో చిన్నారుల నృత్యం అలరించింది.

-న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం

నేటి నుంచి అంగన్‌వాడీ దరఖాస్తుల స్వీకరణ

కార్యకర్తల పోస్టులు 14, ఆయాలు 78..

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ (ఐసీడీఎస్) పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ బుధవారం నుంచి మొదలు కానుంది. ఈనెల 31 తుది గడువుగా నిర్ణయించారు. దీనిపై సమగ్ర ప్రకటనను ఆ శాఖ పీడీ అరుణకుమారి విడుదల చేశారు. మొత్తం 11 ప్రాజెక్టుల పరిధిలో 92 పోస్టులను భర్తీ చేస్తారు. ఇందులో కార్యకర్తలు 14, ఆయా (సహాయకులు) 78 చొప్పున ఉన్నాయి. ఈ రెండు కేటగిరీ పోస్టులకు పదో తరగతి ఉత్తీర్ణతగా నిర్ణయించారు. ఆయా ప్రాజెక్టుల సీడీపీఓలే దరఖాస్తులను స్వీకరిస్తారు. ఇందుకు తగిన రసీదులు ఇవ్వాల్సి ఉంది. ఖాళీల ప్రాంతాలు, రోస్టర్ పాయింట్ల జాబితాను ఎక్కడికక్కడ నోటీసు బోర్డుల్లో ప్రకటించారు. రిజర్వేషన్ రోస్టర్ పాయింటు కల్గిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. ఓపెన్ కేటగిరి (ఓసీ) పోస్టులకు అన్ని సామాజిక వర్గాల వారు దరఖాస్తు చేసుకోవచ్చు.

తాడిపత్రి ఎక్కువ.. కంబదూరు తక్కువ

11 ప్రాజెక్టుల పరిధిలో ఎక్కువ ఖాళీలు తాడిపత్రిలో ఉండగా.. తక్కువగా కంబదూరు ప్రాజెక్టులో ఉన్నాయి. తాడిపత్రిలో 14, నార్పల, ఉరవకొండలో 12 చొప్పున, శింగనమలలో పది, అనంత అర్బన్, గుత్తిలో 8 ప్రకారం, అనంత గ్రామీణలో ఏడు, కళ్యాణదుర్గం, కణేకల్లు, రాయదుర్గంలో ఆరు చొప్పున, కంబదూరు ప్రాజెక్టులో మూడు ప్రకారం ఖాళీగా ఉన్నాయి. కేవలం కార్యకర్తల పోస్టులు ఖాళీగా ఉన్న ప్రాజెక్టుల్లో.. తాడిపత్రిలో నాలుగు, శింగనమలలో మూడు, ఉరవకొండలో రెండు, నార్పల, గుత్తి, కళ్యాణదుర్గం, కణేకల్లు, రాయదుర్గంలో ఒక్కొక్కటి ప్రకారం ఉన్నాయి.

అంత చేసి.. ఇంతేనా తేల్చింది!

ఈనాడు, పుట్టపర్తి, అనంత నేరవార్తలు, హిందపూరం, న్యూస్‌టుడే : చిలమత్తూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై నవంబరు 5, 6 తేదీల్లో ఏసీబీ అధికారులు దాడులు చేశారు. సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్‌బాబుతోపాటు మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న ప్రైవేటు వ్యక్తి తలారి సోమశేఖర్‌పై అనుమానాలు రావడంతో రాత్రంతా విచారణ చేశారు. కొన్ని దస్త్రాలు సైతం పట్టుకెళ్లారు. సోమశేఖర్ ఫోన్‌పే ద్వారా పెద్దఎత్తున లావాదేవీలు జరిగాయని గుర్తించినట్లు ప్రచారం జరిగింది. గంటలపాటు విచారణ చేసినా.. నాడు పట్టుబడిన మొత్తం రూ.4 వేలే. ఆ తర్వాత ఏసీబీ అధికారులు సబ్ రిజిస్ట్రార్, ప్రైవేట్ వ్యక్తి వ్యవహారంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారి సూచన మేరకు కేసు నమోదు చేశారు.

రెండోసారీ.. అంతే

ఈ ఇద్దరు వ్యక్తుల ఇళ్లలో సోదాలు చేసేందుకు అనుమతి కోసం కోర్టుకెళ్లి సెర్చ్ వారెంట్లు తీసుకొచ్చారు. ఈ మేరకు మంగళవారం చిలమత్తూరులో సోమశేఖర్, అనంతపురంలో ప్రసాద్‌బాబు ఇళ్లల్లో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సోదాలు నిర్వహించినా.. రూ.47 వేలు మాత్రమే దొరికింది. అలాంటప్పుడు ఇంతమంది అధికారులు, సిబ్బంది రెండు దఫాల్లో మూడ్రోజులపాటు సోదాలు చేసినా.. ఏదీ తేల్చలేకపోవడంపై విమర్శలొస్తున్నాయి. మొదటి సారి తనిఖీలు చేసిన తర్వాత రెండోసారి చేయడానికి మధ్య 45 రోజుల సమయం ఉంది. ఇంత సమయం దొరికితే ఎవరైనా.. సర్దుకోకుండా ఉంటారా? అన్న అనుమానాలు కలుగుతున్నాయి. మరి సర్దుకోవడానికి ఇంత సమయం లభిస్తే వారు ఊరికే ఉంటారా? అన్న ప్రశ్న తలెత్తుతోంది. అంత చేసి.. ఇంతేనా తేల్చింది అని ప్రజలు పెదవి విరుస్తున్నారు.

చిలమత్తూరులోని సోమశేఖర్ ఇంట్లో దస్త్రాలు పరిశీలిస్తున్న అనిశా సీఐ జయమ్మ, అధికారులు

- ఈ విషయంపై ఏసీబీ డీఎస్పీ ప్రసాద్‌రెడ్డిని వివరణ కోరగా.. నవంబరులో సర్‌ప్రైజ్ దాడులు చేశామని, నాడు అనుమానం రావడంతో ప్రస్తుతం ఇళ్లల్లో సోదాలు చేసినట్లు తెలిపారు. చట్టపరంగా అనుమతులు తీసుకున్న తర్వాతే సోదాలు నిర్వహించాల్సి రావడంతోనే గడువు వచ్చిందని వివరించారు.

ఏసు సందేశం.. విశ్వశాంతికి సోపానం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రేమ, కరుణ, క్షమ, నిస్వార్థ సేవతో విశ్వశాంతి వైపు పయనించాలనే సందేశంతో చిన్నారులు ప్రదర్శించినసంగీత నృత్య నాటిక అలరించింది. మంగళవారం సాయికుల్వంత్ మందిరంలో జరుగుతున్న క్రిస్మస్ వేడుకల్లో భాగంగా సత్యసాయి గ్లోబుల్‌కు చెందిన చిన్నారులు 'గాడ్ లివ్స్ విథిన్' అనే నృత్య నాటిక వేశారు. ఏసు చివరి దశలో సత్యరక్షణకు పాటుపడిన తీరు, పొందిన జ్ఞానం తదితర ఘట్టాలతో కూడిన ఈ నాటిక భక్తులకు కనువిందు చేసింది. సత్యసాయి, ఏసు విశ్వ మానవాళికి ఆధ్యాత్మిక సందేశాలు అందించి సన్మార్గం వైపు నడిపించారంటూ భక్తులు కీర్తిస్తూ గీతాలు ఆలపించారు. అనంతరం ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జేరత్నాకర్ దంపతులు విదేశీ భక్తులకు దుస్తులు పంపిణీ చేశారు. వేలాదిమంది భక్తులు సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.

నాటికలో ఓ సన్నివేశం

పైపులైన్‌కు మరమ్మతులు

నేటి నుంచి 'శ్రీరామరెడ్డి' తాగునీటి సరఫరా

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం నియోజకవర్గంలోని 34 గ్రామాలకు తాగునీటిని సరఫరాను బుధవారం నుంచి పునరుద్ధరిస్తున్నట్లు ఆ పథకం డీఈ శిరీష స్థానికంగా పేర్కొన్నారు. కణేకల్లు మండలం ఆలూరు వద్ద పైపులైన్ తుప్పుపట్టి మురుగు స్వచ్ఛ నీటిలో కలుస్తుండటంతో వారం రోజులుగా 34 గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిపివేసిన విషయం తెలిసిందే. మంగళవారం ఉదయం ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసులు, డీఈ శిరీషలు పైపులైన్ మరమ్మతులు పరిశీలించారు. డ్రైనేజీ నుంచి వెళ్లిన పైపులు, ట్యాంకును బ్లీచింగ్‌తో శుభ్రంచేసి బుధవారం నుంచి స్వచ్ఛ నీటి పంపిణీ ప్రారంభిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.





(c) eenadu

క్వాంటం టెక్నాలజీతోనే భవిత

మాట్లాడుతున్న జేఎన్‌టీయూ విద్యార్థిని సుమప్రభ

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: క్వాంటం టెక్నాలజీతో అవకాశాలు అందిపుచ్చుకునేలా పారిశ్రామిక వేత్తలుగా ఎదగవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. క్వాంటం టెక్నాలజీపై ముఖ్యమంత్రి మంగళవారం జేఎన్‌టీయూ విద్యార్థులతో వర్చువల్ విధానంలో మాట్లాడారు. క్వాంటం టెక్నాలజీ విద్యార్థులకు పరిచయం చేయడానికి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. జేఎన్‌టీయూలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని సుమప్రభ క్వాంటం టెక్నాలజీపై ముఖ్యమంత్రితో వర్చువల్ విధానంలో మాట్లాడింది. క్వాంటం టెక్నాలజీ అంటే మాకు తెలిసేదికాదు. శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నప్పటి నుంచి ఎన్నో విషయాలు తెలుసుకుంటున్నాం. తరగతి గదిలో, వసతి గృహంలో, క్యాంటీన్‌లో కూడా క్వాంటంపై చర్చించుకుంటున్నామన్నారు. రూ.500లకే శిక్షణ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపకులపతి సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, ప్రిన్సిపల్ చెన్నారెడ్డి, ఫ్యూచరిస్టిక్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ శోభారాణి పాల్గొన్నారు.

అనంత ఏఎంసీ ఛైర్‌పర్సన్‌గా బల్లా పల్లవి

బల్లా పల్లవి

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన కమిటీని నియమించారు. ఛైర్‌పర్సన్‌గా బల్లా పల్లవి నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ఎక్స్ అఫిషియో ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజశేఖర్ జీవో నంబరు 1092 జారీ చేశారు. గౌరవాధ్యక్షుడిగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ హర్షదుల్లా, డైరెక్టర్లుగా జాంబవంతుడు, బోయపాటి బాలప్ప, ఆర్.రవికుమార్, వడ్డె మారెక్క, లక్ష్మీదేవి, పి.మంజుల, కంతాదేవి, కె.వెంకటేశ్, బి.లక్ష్మీ రమణమ్మ, ఎం.వి.శాంతి సుధ, పువ్వాడ లావణ్య, విజయ్‌కుమార్, ఎం.కృష్ణ, రుద్రంపేట ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షుడు, నగర మేయర్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి, అనంతపురం డివిజన్ ఏడీఏ ఒకరు హోదాల డైరెక్టర్లుగా ఉంటారు. మార్కెట్ యార్డు కమిటీ సభ్యులు ఇప్పటి నుంచి ఏడాదిపాటు పదవిలో కొనసాగుతారని జీవోలో పేర్కొన్నారు. పార్టీలో మాకు గుర్తింపునిచ్చి అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్‌తోపాటు ఇతర డైరెక్టర్లుగా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్‌కు ప్రత్యేకంగా బల్లా పల్లవి, ఇతర డైరెక్టర్లంతా కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ యార్డు అభివృద్ధితో పాటు రైతులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు.

వీఆర్వో సస్పెన్షన్

ఈనాడు, అనంతపురం: పాపంపేట భూవివాదంలో అధికారులు చర్యలకు ఉపక్రమించారు. గతంలో పాపంపేట వీఆర్వోగా పనిచేసిన రఘుయాదవ్‌ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఆనంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, ఉన్నతాధికారులకు పక్కదారి పట్టించారనే కారణాలతో అనంతపురం ఆర్డీవో ఇచ్చిన నివేదిక ప్రకారం అతనిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు.

ఉద్యోగావకాశాలు అందిపుచ్చుకోవాలి

జాబ్‌మేళాలో 182 మంది ఎంపిక

నియామక పత్రాలందుకున్న అభ్యర్థులతో ఎమ్మెల్యే సింధూరరెడ్డి తదితరులు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: యువత తమ నైపుణ్యాలను మెరుగుపరచుకొని ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకుంటే చక్కటి భవిష్యత్తు లభిస్తుందని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ అన్నారు. కొత్తచెరువులోని శివసాయి డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మెగా జాబ్‌మేళా జరిగింది. కలెక్టర్‌తో పాటు ఎస్పీ సతీష్‌కుమార్, ఎమ్మెల్యే సింధూర, డిగ్రీ కళాశాల కరస్పాండెంటు ఆదిశేషప్ప, శివసాయి విద్యాసంస్థల ఏవో కావ్య, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3వేల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎస్పీ మాట్లాడుతూ విద్యావంతులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వ్యసనాల జోలికి వెళ్లొద్దని సూచించారు. ఎమ్మెల్యే సింధూరరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగంతోనే గౌరవం లభిస్తుందన్నారు. సీఎం చంద్రబాబు, విద్యామంత్రి లోకేశ్‌ల ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం 21 కంపెనీల ప్రతినిధులు జరిపిన ముఖాముఖిలో ఎంపికైన 182 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్, శ్రీకాళహస్తి దేవాలయ బోర్డు సభ్యుడు సి.లక్ష్మీనారాయణ, సీడ్ యాప్ జేఎండీ సూర్యనారాయణ, సహకార సంఘం అధ్యక్షుడు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వాయిదా పడిన పరీక్ష 27న నిర్వహణ

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో విద్యార్థిని మాధుర్య మృతిచెందడం వల్ల వాయిదా పడిన పరీక్షలు ఈ నెల 27న నిర్వహిస్తున్నట్లు పరీక్షల విభాగం సంచాలకులు జీవీ రమణ తెలిపారు. 22న పీజీ మూడో సెమిస్టర్, ఎంబీఏ కోర్సుల పరీక్షలు జరగాల్సి ఉంది. ఆ పరీక్షలు 27న నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

హాకీ విజేత ధర్మవరం డిగ్రీ కళాశాల జట్టు

ఎస్కేయూ పరిధిలో జరిగిన అంతర్ కళాశాలల హాకీ టోర్నీ విజేతగా ధర్మవరం పట్టణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిలిచింది. మంగళవారం ఈమేరకు కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాలలో మూడు రోజులుగా హాకీ టోర్నమెంట్ జరిగిందన్నారు. గ్రూప్ సీ విభాగం నుంచి ఫైనల్స్‌కు చేరుకున్న తమ విద్యార్థుల జట్టు ఆర్ట్స్ కళాశాల జట్టుపై ఘన విజయం సాధించి ట్రోఫీ దక్కించుకుందన్నారు. ఎస్కేయూ పీడీ జెస్సీ విజేత జట్టు కెప్టెన్ లోకేశ్‌కు ట్రోఫీ అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు, పీడీ ఆనంద్‌ను అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

-న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

REAL ESTATE

FLAT FOR SALE

క్రిస్మస్, నూతన సంవత్సర స్పెషల్ ఆఫర్ 3 BHK, 2BHK ఫ్లాట్స్ ఆధునిక సౌకర్యాలతో అనంతపురం నడిబడ్డున గల మీనాక్షి అపార్ట్‌మెంట్ నందు కొన్ని ఫ్లాట్స్ మాత్రమే కలవు. సెల్: 7416560179, 9515651111

TO LET

COMMERCIAL

Com Building G+1 for rent at Adimurthy Nagar, Subhash Road, Anantapur for Offices, schools, hospitals etc. M: 9515719529

JOBS

FACULTY/ TEACHERS

Wanted Physical Science teacher to teach upto 10th (IIT also) EXP. Min. 3 Years. Send Resumes to Whatsapp 9441011084. UshaKiran High School, Vempalli, Kadapa Dist.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

ANANTAPURAMU MUNICIPAL CORPARATION
Tender Notice. No. 02
SEALED BIDS ARE INVITED FOR MAINTENANCE OF FOLLOWING PARKING PLACES

The interested Agencies/Contractors having valid registration may obtain tender schedule in the Municipal Office by paying schedule cost Rs:- 5,000/- in the fame of Demand Draft in Favor Commissioner AMC (or) Municipal Challan in the following dates for maintenance of parking places at 1. Municipal Complex cellar, 2. Flower shop to Petrol bunk at Municipal complex, 3. Keerthy medical shop, 4. Bangalore Bakery Sweet Shop, 5. PTC Compound near Gangamma temple, 6. More shop Nadimivanka, 7. Side berms of KLD to Bellary bypass, 8. Arts college main gate to Nalanda college, 9. Railway station to Saifulla bridge, 10. under Saifulla flyover, 11. Raghuveera Towers, 12. Satya shop to Bommana Shop, 13. Anantapur club to Lalithakalaparishath, 14. Municipal office Opposite, 15. Church to Ambedkar Statue, 16. DMHO TO Telugutalli statue, 17. Under Ambedkar flyover Judge Quarters, 18. Gandhi statue to CD hospital, 19. Chennakesava swamy temple, 20. One way to Triveni Bridgem, 21. Junior college Compound & 22. Arts college opposite in Ananthapuramu Municipal Corparation limits.

i Schedule Cost (Non-Refundable) Rs. 5,000/-
ii Tender schedule issue date from 27-12-2025 to 02-01-2026 up 4.30 PM
iii Last date of submission of Tender Document 02-01-2026 @ 4.30 PM
iv Tender Opening Date: 02-01-2026 @ 6.00 PM

The Commissioner Ananthapuramu Municipal Corporation reserves all rights to cancel, reject or postpone and to fix up any special conditions for the above work on administration grounds.

Contact details: 9849906626, 9849907033,

Sd/- Commissioner Municipal Corporation, Anantapuramu

పరుగులు వరదలై.. విజయాల కేరింతలై

నారాయణ జూనియర్ కళాశాల జట్టు ఆనందహేల

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: కేవలం 10 ఓవర్లలో 196 పరుగులు, ఒక వికెట్ కోల్పోయి సాధించిన భారీ స్కోరు ఇది. ఓవర్‌కు సగటున 10.96 పరుగులు చేయడమంటే అరుదే. బ్యాటర్లు బౌలర్లపై పూర్తి చుక్కలు చూపించారు. తొలి బంతి నుంచి సిక్సర్ల మోత, బౌండరీల జోరుతో అనంతపురం ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల జట్టు విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' సమర్పణలో మంగళవారం ఆర్ట్స్ ఫుట్‌బాల్ మైదానంలో జరిగిన రెండో రౌండ్ పోటీలు ఏకపక్షంగా జరిగాయి. ఎన్ఆర్ఐ కళాశాల జట్టు హిందూపురం బాలాజీ విద్యావిహార్ జూనియర్ కళాశాల జట్టుపై 167 పరుగుల తేడాతో చిత్తుచేసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఎన్ఆర్ఐ కళాశాల జట్టు 10 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 196 పరుగుల భారీస్కోరు నమోదు చేసింది. నందకిశోర్ (76; 25 బంతుల్లో), సాత్విక్ (75*; 35 బంతుల్లో)లు బ్యాటింగ్‌లో కదం తొక్కడంతో స్కోరు బోర్డు పరుగులు తీసింది. ప్రత్యర్థి బౌలింగ్‌ను తుత్తునీయలు చేసిన నందకిశోర్ 'ధనిక్ భారత్' స్టార్ ఆఫ్ ది డేగా ప్రకటించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన హిందూపురం జట్టు ఆరు వికెట్లు కోల్పోయి కేవలం 29 పరుగులు మాత్రమే చేసి ఘోర పరాజయం చవిచూసింది. ● ఇదే మైదానంలో జరిగిన మరో పోటీలో కదిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు 8 వికెట్ల తేడాతో పెద్దపప్పూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టుపై అతి సునాయసంగా గెలిచి క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పెద్దపప్పూరు జట్టు నగేష్ (33) బ్యాటింగ్ నైపుణ్యంతో 10 ఓవర్లలో 5 వికెట్లకు 81 పరుగులు చేయగా.. కదిరి జట్టు కేవలం 4.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 82 పరుగులు చేసింది. ఇదే మైదానంలో జరిగిన మరో పోటీలో గుంతకల్లు శస్త్ర జూనియర్ కళాశాల జట్టు అనంతలక్ష్మి డిప్లొమా కళాశాల జట్టును 8 వికెట్ల తేడాతో ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన అనంత లక్ష్మి జట్టు విక్రమ్ కుమార్ (42) ఒంటరి పోరు కొనసాగించడంతో 10 ఓవర్లలో 6 వికెట్లకు 93 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన శస్త్ర కళాశాల జట్టు 8.3 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించి క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. బ్యాటర్ హరికిషన్ (30; 10 బంతుల్లో) అద్భుత ప్రతిభ ప్రదర్శించి జట్టును విజయతీరాలకు చేర్చాడు.

విజయానందంలో శ్రీసాయిబాబా నేషనల్ కళాశాల (ఎస్ఎస్‌బియన్) జట్టు ఆటగాళ్లు

హర్షిత "మంచి చికిత్సకోసం నమ్మకైన ప్రదేశం" మల్టీస్పెషాలిటి హాస్పిటల్ 1వ క్రాస్, మారుతి నగర్, అనంతపురం.

పోరాడి గెలిచిన నారాయణ జూనియర్ కళాశాల జట్టు

● విన్సెంట్ మైదానంలో ఉదయం జరిగిన పోటీలో అనంతపురం నారాయణ జూనియర్ కళాశాల జట్టు ధర్మవరం జూనియర్ కళాశాల జట్టుపై 9 పరుగుల తేడాతో నెగ్గింది. తొలుత బ్యాటింగ్ చేసిన నారాయణ కళాశాల జట్టు దినేష్ కార్తీక్ (26) రాణింపుతో 10 ఓవర్లలో 6 వికెట్లకు 69 పరుగులు మాత్రమే చేసింది. స్వల్ప విజయలక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన ధర్మవరం జట్టు 9.2 ఓవర్లలో 60 పరుగులే చేసి ఓటమిపాలైంది. ముగ్గురు రనౌట్లు కావడంతో ధర్మవరం జట్టుకు విజయం దూరమైంది. నారాయణ కళాశాల ఆల్‌రౌండర్ వరుణ్ సాయినాయుడు 3 వికెట్లు, 10 పరుగులు చేసి విజయంలో కీలకపాత్ర పోషించాడు.

● ఇదే మైదానంలో మధ్యాహ్నం జరిగిన పోటీలో అనంతపురం శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాల జట్టు తలుపుల ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టును 5 వికెట్ల తేడాతో చిత్తుచేసింది. మొదట బ్యాటింగ్ చేసిన తలుపుల జట్టు 10 ఓవర్లలో 9 వికెట్లకు 48 పరుగులు మాత్రమే చేయగా శ్రీ సత్యసాయి జట్టు 7.3 ఓవర్లలో 5 వికెట్లు చేజార్చుకుని లక్ష్యాన్ని ఛేదించింది. సుదర్శన్ (16) బాధ్యతాయుతంగా ఆడి జట్టును గెలిపించి క్వార్టర్స్‌కు చేర్చాడు.

క్వార్టర్ ఫైనల్లో ఎస్ఎస్‌బీఎన్..

ఉదయం హాకీ మైదానంలో జరిగిన పోటీలో ఎస్ఎస్‌బీఎన్ జూనియర్ కళాశాల జట్టు గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్ జట్టుపై 53 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ఎస్ఎస్‌బీఎన్ జట్టు తొలుత బ్యాటింగ్ చేసి నిర్ణీత 10 ఓవర్లలో ఒక వికెట్‌కు 125 పరుగులు చేసింది. టి.భానుప్రసాద్ (48) చక్కటి బ్యాటింగ్‌తో జట్టుకు భారీస్కోరు అందించాడు. తర్వాత బ్యాటింగ్ చేసిన గుంతకల్లు జట్టు 10 ఓవర్లలో 4 వికెట్లకు 72 పరుగులు మాత్రమే చేసి పోటీల నుంచి నిష్క్రమించింది. ● అదే మైదానంలో మధ్యాహ్నం జరిగిన పోటీలో పెనుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జట్టుపై 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పెనుకొండ జట్టు 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 100 పరుగులు చేయగా.... పాలిటెక్నిక్ కళాశాల జట్టు 10 ఓవర్లలో 2 వికెట్లకు 94 పరుగులు మాత్రమే చేసి గెలుపు ముంగిట బోల్తా పడింది. పాలిటెక్నిక్ జట్టుకు వికెట్లు చేతిలో ఉన్నా.. ఓపెనర్లు మందకొడిగా బ్యాటింగ్ చేయడంతో ఓటమి నుంచి గట్టెక్కలేక పోయింది. పాలిటెక్నిక్ కళాశాల బౌలర్ అమీర్‌బాషా 4 వికెట్లు తీశాడు. ఉమేష్ (37) బ్యాటింగ్‌లో విరోచితంగా పోరాడినా ఫలితం లేకుండా పోయింది.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ద మ్యాచ్

నందకిషోర్ 76 (25 బంతుల్లో)

డిఫెండింగ్ ఛాంపియన్ ఓటమి

● మధ్యాహ్నం జరిగిన పోటీలో డిఫెండింగ్ ఛాంపియన్ అనంతపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు ఓటమి చవి చూసి ఇంటిదారి పట్టింది. హాకీ మైదానంలో జరిగిన పోటీలో కంబదూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు అనంతపురం జూనియర్ కళాశాల జట్టుపై 7 వికెట్ల తేడాతో సంచలన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన అనంతపురం జట్టు 7 ఓవర్లలో 4 వికెట్లకు 47 పరుగులు చేయగా.. కంబదూరు జట్టు 6.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. ఈ పోటీ చివరి వరకు ఉత్కంఠగా సాగింది. జూనియర్ విభాగం క్వార్టర్ ఫైనల్ పోటీలు బుధవారం నిర్వహిస్తారు.

హాకీ మైదానంలో నేడు జరిగే క్వార్టర్, సెమీఫైనల్ పోటీలు.. ఇలా..

● ఉదయం 9: పెనుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల x అనంతపురం నారాయణ జూనియర్ కళాశాల ● ఉదయం 11: ఎస్ఎస్‌బీఎన్ జూనియర్ కళాశాల x కదిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ● మధ్యాహ్నం 3 గంటలకు ఉదయం 11 గంటలకు జరిగే క్వార్టర్ ఫైనల్ పోటీల్లో గెలిచిన జట్లకు సెమీఫైనల్ పోటీ

ఫుట్‌బాల్ మైదానంలో జరిగే క్వార్టర్, సెమీఫైనల్ పోటీలు

● ఉదయం 9: అనంతపురం శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాల x అనంతపురం ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల ● ఉదయం 11: గుంతకల్లు సస్త్ర జూనియర్ కళాశాల x కంబదూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ● మధ్యాహ్నం 3 గంటలకు ఉదయం 11 గంటలకు జరిగే క్వార్టర్స్ విజేతలకు సెమీఫైనల్ పోటీ

నేటి నుంచి సీనియర్ విభాగం పోటీల వివరాలు

● మధ్యాహ్నం 1: జేఎన్‌టీయూ కళాశాల x తాడిపత్రి సీవీ రామన్ కళాశాల (ఫుట్‌బాల్ మైదానం) ● మధ్యాహ్నం 3: గోరంట్ల బెస్ట్‌యూనివర్సిటీ x రైపర్ కళాశాల(ఫుట్‌బాల్ మైదానం)

విన్సెంట్ మైదానంలో.. ● ఉదయం 9: పుట్టపర్తి సంస్కృతీ బీటెక్ కళాశాల x శింగనమల ఎస్ఆర్ఐటీ కళాశాల ● ఉదయం 11: ధర్మవరం శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల x అనంతపురం ఎస్వీ డిగ్రీ కళాశాల ● మధ్యాహ్నం 11 : గుంతకల్లు ఎస్కేపీ డిగ్రీ కళాశాల x అనంతపురం శ్రీ వాణి డిగ్రీ కళాశాల ● మధ్యాహ్నం 3 : పెనుకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల x అనంతపురం పీవీకేకే బీటెక్ కళాశాల

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY www.mits.ac.in MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్ TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

విద్యుత్తు సమస్యలకు తక్షణ పరిష్కారం చూపండి

గాండ్లపర్తిలో విద్యుత్తు సమస్యలు తెలుసుకుంటున్న ఎస్ఈ శేషాద్రి శేఖర్

అనంతపురం (విద్యుత్తు), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు కరెంటోళ్లు పల్లె బాట పట్టారు. రైతులు, విద్యుత్తు వినియోగదారులు ఎదుర్కొంటున్న విద్యుత్తు సమస్యలను తెలుసుకుని వారి సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్తు అధికారులు, ఉద్యోగులను స్థానిక ప్రాంతాలకు వెళ్లేలా రంగం సిద్ధం చేసింది. అధికారుల నుంచి ఉద్యోగుల వరకూ పట్టణాలు, పల్లెలకు ప్రతి మంగళవారం, శుక్రవారం వెళ్లాలి. అక్కడ వినియోగదారులు, గ్రామస్థులను కలిసి వారు ఎదుర్కొంటున్న విద్యుత్తు సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి. మంగళవారం అనంతపురం జిల్లా విద్యుత్తుశాఖ ఎస్ఈ శేషాద్రిశేఖర్ పలు మండలాల పరిధిలోని గ్రామాల్లో అధికారులు, ఉద్యోగులతో కలిసి పర్యటించారు. స్థానిక ప్రజలు, రైతులతో విద్యుత్తు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతపురం, గుత్తి, కళ్యాణదుర్గం డివిజన్ల పరిధిలో పల్లెబాట కార్యక్రమంలో భాగంగా 4281 విద్యుత్తు సమస్యలు వినియోగదారుల నుంచి వచ్చాయని ఎస్ఈ తెలిపారు. వీటిలో విద్యుత్తులైన్లు ప్రమాదకరంగా ఉన్నాయని, లైన్లు పక్కకు మార్చాలని, నియంత్రికలు సకాలంలో విడుదల చేయలేదని, కాలిన నియంత్రికలను నిబంధనల ప్రకారం మార్చటం లేదన్న ఫిర్యాదులు ఉన్నాయని తెలిపారు. కరెంటోళ్ల పల్లెబాట కార్యక్రమం మూడు నెలల పాటు కొనసాగుతుందన్నారు.

ఆర్టీసీ బస్సులో 15 తులాల నగల చోరీ

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళ నుంచి దొంగలు బంగారు నగలను కాజేసిన ఘటన అనంతపురం నగరంలో చోటు చేసుకుంది. అన్నమయ్య జిల్లా పెద్ద తిప్పసముద్రం ప్రాంతానికి చెందిన షబానా పరీక్ష రాయడానికి వెళ్తున్న తన కుమార్తె వెంట డోన్ పట్టణానికి వెళ్లింది. పరీక్ష అనంతరం పట్టణంలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరుగు ప్రయాణమైంది. డోన్ నుంచి అనంతపురం ఆర్టీసీ బస్టాండుకు చేరుకుంది. అనంతపురం నుంచి కదిరికి వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కిన షబానా టికెట్ తీసుకునే క్రమంలో ఆధార్ కార్డు కోసం బ్యాగులో చేయి పెట్టగా అందులో ఉన్న 15 తులాల బంగారు నగలు కనిపించకపోవడంతో ఆందోళనకు గురైంది. వెంటనే డయల్-100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసింది. బస్సును నగరంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఆపి పోలీసులు ప్రయాణికులను, బ్యాగులను తనిఖీ చేశారు. బస్సులోనూ వెతికారు. అయితే నగలు కనిపించలేదు. దీంతో బాధితురాలు కన్నీటి పర్యంతమైంది. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ముగిసిన పాలిటెక్నిక్ కళాశాలల మహిళా జోనల్ పోటీలు

హిందూపురం కళాశాల జట్టు సభ్యుల విజయానందం

హిందూపురం, న్యూస్‌టుడే: స్థానిక మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజులుగా కొనసాగిన పాలిటెక్నిక్ కళాశాల మహిళా జోనల్‌స్థాయి క్రీడలు మంగళవారం రాత్రి ముగిశాయి. కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా స్టేట్‌బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ డిప్యూటీ సెక్రెటరీ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎంఈవో ఏహెచ్ గంగప్ప, కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కృష్ణమనాయుడు, ఇన్‌ఛార్జి పీడీ వెంకటరాములు, సత్యం పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. పోటీల్లో హిందూపురం మహిళా పాలిటెక్నిక్ క్రీడాకారులు ఓవర్ ఆల్ ఛాంపియన్‌గా, స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్‌ను అనంతపురం ప్రభుత్వ మహిళా కళాశాల క్రీడాకారులు దక్కించుకున్నారు. వ్యక్తిగత విభాగంలో అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పూజిత, ప్రత్యేక కేటగిరిలో హిందూపురం పళని నిలిచారు. వీరిని అతిథులు ప్రత్యేకంగా అభినందించారు.

విజేతలు వీరే : వాలీబాల్ - ప్రథమ (అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల), ద్వితీయ (మహిళా పాలిటెక్నిక్ కళాశాల హిందూపురం)

● ఖోఖో - ప్రథమ (ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అనంతపురం), ద్వితీయ (హిందూపురం మహిళా పాలిటెక్నిక్ కళాశాల)

● బ్యాడ్మింటన్ డబుల్స్- ప్రథమ సానియా, గీత, ద్వితీయ త్రివేణి, పూజిత, సింగిల్స్ సానియా, ద్వితీయ నక్షత్ర.

● టేబుల్ టెన్నిస్ డబుల్స్ - ప్రథమ వెన్నెల, మనోజ్ఞ, సింగిల్ - ప్రథమ మీనాక్షి, ద్వితీయ వెన్నెల

● చెస్ - ప్రథమ ఐశ్వర్య, ద్వితీయ హారిక రాణించారు.

కేబుల్ ఆపరేటర్‌కు జైలుశిక్ష

రొద్దం, న్యూస్‌టుడే : పెనుకొండ ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేటు కోర్టులో జడ్జి బొజ్జప్ప వెలువరించిన తీర్పులో మంగళవారం రొద్దానికి చెందిన నారాయణరెడ్డి అనే కేబుల్ ఆపరేటర్‌కు ఆరు నెలలు జైలు శిక్ష విధించారు. ఎస్ఐ వీరాంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. రొద్దకంపల్లి గ్రామంలో 2015లో ఓ రైతు పొలంలో ఏర్పాటు చేసిన 11 కేవీ విద్యుత్తు లైన్ల కిందే కేబుల్ వైర్లకు అమర్చాడు.. దీంతో కేబుల్ వైర్ల నుంచి విద్యుత్తు సరఫరా కావడంతో. . ఇదే గ్రామానికి చెందిన గొర్రెల కాపరి నారాయణప్ప పశువు గ్రాసం కోసం కేబుల్ వైర్ల కిందే వెళ్లడంతో ఆయన మృతి చెందాడు. ఈఘటనపై అప్పట్లో దస్తగిరి ఎస్సై కేసు దర్యాప్తు చేసి, ఛార్జ్ షీటు వేశారు. కోర్టులో నేరం రుజువు కావడంతో ఆరునెలలు జైలు శిక్ష రూ.10 వేలు జరిమానా విధించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

కందికోత యంత్రంలో పడి యువకుడి దుర్మరణం



చినరాజు

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: గొడశలపల్లి గ్రామానికి చెందిన చినరాజు(24) కందికోత మిషన్‌లో పడి మృతిచెందినట్లు గ్రామస్థులు, పోలీసులు తెలిపారు. మంగళవారం సాయంత్రం చినరాజు గొడశలపల్లి గ్రామ సమీపంలోని కంది చేనులో మిషన్ ద్వారా కోత కోస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. ప్రథమ చికిత్స నిమిత్తం తరలించగా.. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

వైకాపా నాయకుల వికృత చేష్టలపై కేసులు

విడపనకల్లులో జాతీయ రహదారిపై నడిపిస్తున్న పోలీసులు

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కూడేరు మండలం చోళసముద్రంలో ఫ్లెక్సీకి జంతుబలి ఇచ్చిన వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పెట్టిన 8 మంది నిందితులను పోలీసులు గుర్తించి కేసు నమోదు చేశారు. వారిలో విష్ణు, నాగేంద్ర, రంగస్వామి, సాయి, గంగాధర్, మహేశ్, దేవేంద్ర, నీలకంఠతోపాటు మరింత మంది ఉన్నారు. వీరిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుస్తామని సీఐ రాజు పేర్కొన్నారు.

విడపనకల్లు: విడపనకల్లులో జగన్ ఫ్లెక్సీ వద్ద పొట్టేళ్లను బలిచ్చిన ఘటనలో నిందితులు రుద్ర, ఇంద్ర, గంగాధర్, రాజు, సంతోష్‌ను మంగళవారం పోలీస్‌స్టేషన్ నుంచి బస్టాండు వరకు దారిలో నడిపించారు. అనంతరం వాహనంలో వారిని గుంతకల్లు కోర్టుకు తీసుకెళ్లి హాజరుపరిచినట్లు ఎస్సై ఖాజాహుసేన్ పేర్కొన్నారు..

ధర్మవరం, న్యూస్‌టుడే: జగన్ పుట్టిన రోజు సందర్భంగా 21న వైకాపా నాయకులు, కార్యకర్తలు మూగజీవాలను వేటకొడవళ్లతో నరికి, జగన్ ఫ్లెక్సీలకు రక్తాభిషేకం చేశారు. ఈ ఘటనపై రెండో పట్టణ పోలీసులు మంగళవారం తొమ్మిది మందిపై కేసు నమోదు చేశారు. వీరిలో కౌన్సిలర్ చందమూరి నారాయణరెడ్డితో పాటు నాయకులు భాస్కర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మరో ఆరుగురు ఉన్నట్లు రెండో పట్టణ సీఐ రెడ్డెప్ప తెలిపారు.

చికిత్స పొందుతూ వసతిగృహ విద్యార్థి మృతి

లక్ష్మీనరసింహులు

గోరంట్ల, ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రి చికిత్సపొందుతూ ఓబుళదేవరచెరువులోని బాలుర సమీకృత వసతిగృహ విద్యార్థి లక్ష్మీనరసింహులు (14) మంగళవారం మృతి చెందాడు. మృతుడు గోరంట్ల మండలం కమ్మవారిపల్లిలో నిరుపేద కుటుంబానికి చెందిన వ్యవసాయకూలీ శివానంద కుమారుడు. వసతిగృహంలో ఉంటూ తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. ఈనెల 14న ద్విచక్రవానంలో మిత్రుడితో కలిసి రోడ్డు దాటుతుండగా కారు ఢీకొనడంతో ఇద్దరూ గాయపడ్డారు. ఈక్రమంలో అనంతపురంలో చికిత్స పొందుతూ లక్ష్మీనరసింహులు మృతిచెందాడు. తమ బిడ్డ మృతికి వసతిగృహ సిబ్బందే కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. వసతి గృహాల్లో బయటి ఆహార పదార్థాలు అనుమతించకూడదు. అయినా సదరు విద్యార్థి చేత ఆహారాన్ని తెప్పించుకుని తర్వాత వాటి సామాన్లు వెనక్కి ఇచ్చేందుకు ద్విచక్రవాహనంలో వెళ్తూ ప్రమాదంలో గాయపడి మృతిచెందాడు. మరో విద్యార్థి కోలుకుంటున్నాడు. బాధిత కుటుంబాన్ని శ్రీసత్యసాయి జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఇన్‌ఛార్జి డీడీ రెడ్డిబాలాజీ అనంతపురంలోని ఆసుపత్రికి వెళ్లి పరామర్శించాడు.

అజయ్‌పై హత్యాయత్నం కేసు నమోదు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం టూటౌన్ సీఐ శ్రీకాంత్‌తోపాటు, ఆటోడ్రైవర్‌పై హత్యాయత్నం చేసిన నిందితుడు అజయ్‌పై ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మరువవమ్మ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ పఠాన్ బాబా ఫక్రుద్దీన్ సోమవారం టూటౌన్ పోలీసులను నిందితుడు ఉన్న శికారీ కాలనీకి ఆటోలో తీసుకెళ్లాడు. 'పోలీసులకు నన్ను పట్టిస్తావా?' అంటూ బాబాపై అజయ్ కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

(c) eenadu

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

సైబర్ నేరాల ఛేదనలో భేష్: విప్ కాలవ

సన్మానం పొందిన వారితో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, న్యూస్‌టుడే: పలు సైబర్ నేరాలు ఛేదించి ఏబీసీడీ అవార్డు అందుకున్న రాయదుర్గం పోలీసులను ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మంగళవారం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఘనంగా సత్కరించారు. కనేకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో 19 మందికి అవార్డు లభించడం అభినందనీయమన్నారు. డీఎస్పీ రవిబాబు, గ్రామీణ సీఐ వెంకటరమణ, అర్బన్ సీఐ జయనాయక్, కణేకల్లు ఎస్సై నాగమధు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉండబండలో పొలం పిలుస్తోంది

విడపనకల్లు: విడపనకల్లు మండలం ఉండబండలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కంది కొనుగోళ్లు జనవరి నుంచి మొదలవుతాయని ఏవో పెన్నయ్య పేర్కొన్నారు. రైతు సేవా కేంద్రాలల్లో అన్నదాతలు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

సమయపాలన పాటించకుంటే చర్యలు

కంబదూరు: ప్రతి సచివాలయ సిబ్బంది ఖచ్చితంగా సమయపాలన పాటించాలని ఎంపీడీవో సూర్యనారాయణ సూచించారు. మంగళవారం స్థానిక సచివాలయం- 4, తిమ్మాపురం సచివాలయం, అంగన్‌వాడీ కేంద్రాలు తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం దస్త్రాలు పరిశీలించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ఆత్మకూరు: ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఎస్ఐ లక్ష్మణరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మంగళవారం చట్టాలపై అవగాహన కల్పించారు. చిన్నారులు, మహిళల కోసం నేడు ప్రత్యేక చట్టాలు ఉన్నాయన్నారు.

యువకులు... క్రీడల్లో మెరికలు

న్యూస్‌టుడే, ఉరవకొండ, రాయదుర్గం పట్టణం

వారు గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువకులు. సరైన సదుపాయాలు లేకపోయినా ఇష్టమైన క్రీడల్లో సాధన చేసి రాణిస్తున్నారు. పోటీలు ఎక్కడైనా పతకాలు కైవసం చేసుకునేలా కృషి చేస్తున్నారు ఉరవకొండ, రాయదుర్గం డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న అహ్మద్, వంశీకుమార్, ఆనంద్‌లు.

జాతీయ స్థాయిలో రాణింపు

ఉరవకొండ మండలం ఆమిద్యాలలో వ్యవసాయ కుటుంబానికి చెందిన **అహ్మద్** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం చదువుతున్నాడు. చదువుతోపాటు క్రీడల్లో సత్తా చాటుతున్నాడు. ఖోఖోలో ఇప్పటి వరకు రెండుసార్లు జాతీయస్థాయి, పదిసార్లు రాష్ట్రస్థాయి, ఎస్కేయూ తరఫున అంతర్‌వర్సిటీ పోటీల్లో పాల్గొని పతకాలు కైవసం చేసుకున్నాడు. ప్రస్తుతం గుడివాడలో జరుగుతున్న రాష్ట్రస్థాయి పోటీల్లో ఆడుతున్నాడు. త్వరలో తిరుపతి ఎస్వీయూలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడానికి నిరంతర సాధన చేస్తున్నాడు. భవిష్యత్తులో పీడీగా స్థిరపడాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు అహ్మద్ పేర్కొన్నారు.

హ్యాండ్‌బాల్‌లో ప్రతిభ

రాయదుర్గం పట్టణంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకామ్ చదువుతున్న **వినయ్** హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ చాటుతున్నాడు. పట్టణంలోని మారెమ్మ గుడి ఏరియాలో నివాసముంటున్న తల్లిదండ్రులు రవి- శివలీలు వ్యవసాయ పనులు చేసుకొంటూ పిల్లలను చదివిస్తున్నారు. వీరి పెద్ద కుమారుడు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తున్నాడు. ఇటీవల తమిళనాడు సేలంలోని పెరియార్ విశ్వవిద్యాలయంలో జరిగిన అంతర్గత విశ్వవిద్యాలయాల పోటీల్లో శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం తరఫున పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాడు.

అంతర్‌వర్సిటీ స్థాయిలో పతకాలు



బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న విడపనకల్లు మండలం పెద్ద కొట్టాలపల్లికి చెందిన **వంశీకుమార్**ది వ్యవసాయ కుటుంబం. బాస్కెట్‌బాల్, వాలీబాల్, క్రికెట్టు, హ్యాండ్‌బాల్ క్రీడల్లో రాణిస్తున్నాడు. పలు సమయాల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభను చాటాడు. వీఐటీ తమళనాడు విశ్వవిద్యాలయంలో జరిగిన హ్యాండ్‌బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభతో ప్రశంసలు అందుకున్నాడు. చెన్నైలోని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో ఈనెల 24న జరుగనున్న అంతర్‌వర్సిటీ బాస్కెట్‌బాల్ పోటీల్లో ఎస్కేయూ తరపున పాల్గొంటున్నాడు. భవిష్యత్తులో ఉన్నతోద్యోగం సాధించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయుల క్రికెట్ విజేత కళ్యాణదుర్గం జట్టు

● త్రోబాల్ ఛాంపియన్‌గా గుంతకల్లు

పీఈటీల క్రికెట్ విజేత కళ్యాణదుర్గం జట్టు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులకు నిర్వహించిన క్రికెట్ పోటీల్లో కళ్యాణదుర్గం జట్టు విజేతగా నిలిచింది. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన ఫైనల్ పోటీల్లో కళ్యాణదుర్గం జట్టు అనంతపురం జట్టుపై ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన అనంతపురం జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 79 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన కళ్యాణదుర్గం జట్టు 11 ఓవర్లలోనే 83 పరుగులు చేసింది. ఉత్తమ క్రికెటర్‌గా ప్రవీణ్‌కుమార్ అవార్డు అందుకున్నాడు. అలాగే మహిళల విభాగంలో జరిగిన జిల్లాస్థాయి త్రోబాల్ పోటీల్లో గుంతకల్లు జట్టు విజేతగా నిలిచింది.

రాష్ట్ర పోటీలకు ఎంపికైన క్రికెట్ జట్టు ఇదే

చంద్రమౌళి, రామాంజనేయులు, వెంకటేశ్వరరెడ్డి, మద్దిలేటి, రామానుజన్, వరప్రసాద్, అబ్దుల్ రఫీ, మధు, చంద్రశేఖర్, హుస్సేన్ సాహెబ్, మహేష్ కుమార్, కార్తీక్, అక్రమ్‌బాష, ప్రవీణ్‌కుమార్, చంద్రారావు, చంద్రశేఖర్

ఈ జట్టు అనంతపురం, కళ్యాణదుర్గం జట్లపై విజయం సాధించి గుంతకల్లు జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. గుంతకల్లు డివిజన్ జట్టులోని లక్ష్మి ఉత్తమ క్రీడాకారిణిగా అవార్డు సొంతం చేసుకున్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, ఉప విద్యాధికారి శ్రీనివాసరావులు హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేశారు. ఏపీటీఎఫ్ కార్యదర్శి సిరాజుద్దీన్, పాఠశాల క్రీడల సమాఖ్య కార్యదర్శి శ్రీనివాసులు, పీడీలు గోపాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, సునీత, మంజుల, గౌసియా, ఆంజనేయులు, నారాయణ పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

త్రోబాల్ మహిళల విజేతగా గుంతకల్లు జట్టు

త్రోబాల్ జట్టు ఇదే: ఇందుమతి, సరస్వతి, నాగమ్మ, ప్రమీల, ఉదయశ్రీ, లక్ష్మీదేవి, వినీత, సునీత, వసంత, జ్యోతి, వరలక్ష్మి.

పోటీ పరీక్షలతో మేధస్సుకు పదును

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్ రమేష్‌బాబు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: పోటీ పరీక్షలు రాయడం ద్వారా మేధస్సుకు పదును పెట్టవచ్చని జ్ఞాన భారతి విద్యాసంస్థల అధినేత రమేష్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం ఆ విద్యా సంస్థలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 7, 8, 9, 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని పరీక్ష రాశారు. పదో తరగతి చదువుతున్న లాస్య ప్రథమ, ఎనిమిదో తరగతి చదువుతున్న లిఖితసాహిత్య ద్వితీయ, ఎనిమిదో తరగతి చదువుతున్న వర్షిత తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ రమేష్ బాబు, ప్రధానోపాధ్యాయులు శ్రీశైల, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

కరెంటోళ్ల జనబాట

వినియోగదారులతో మాట్లాడుతున్న ఈఈ రాజశేఖర్

కళ్యాణదుర్గం: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకొచ్చిన 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమంతో విద్యుత్తు ఉద్యోగులు వినియోగదారుల చెంతకు చేరుతున్నారు. మంగళవారం విద్యుత్ సబ్ డివిజన్‌లో 14 గ్రామాల్లో అధికారులు పర్యటించారు. శెట్టూరు మండలం కనుకూరులో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి మంగళ, శుక్రవారాల్లో నిర్దేశించిన గ్రామాల్లో శాఖ అధికారులు పర్యటించి విద్యుత్ సమస్యలను గుర్తించి పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు.

బొమ్మనహాళ్, డి.హీరేహాళ్: గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు పరిష్కరించే నిమిత్తం కరెంటోళ్ల జనబాటకు శ్రీకారం చుట్టారు. మంగళవారం గోనేహాళ్‌లో ఏఈఈ లక్ష్మిరెడ్డి నేతృత్వంలో పలువురు సిబ్బంది గ్రామంలో వినియోగదారుల సమస్యలు నేరుగా తెలుసుకున్నారు. పలు ఇబ్బందులపై ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ హనీఫ్, జేఎల్ఎంలు మంజు, షణ్ముఖ, టీడీపీ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ విభజించొద్దని వినతి

కుందుర్పి ఎంపీడీఓకు వినతి పత్రం అందజేస్తున్న చిత్రం

కుందుర్పి, న్యూస్‌టుడే: కుందుర్పి మండలంలోని మలయనూరు మేజర్ గ్రామ పంచాయతీని ఎట్టి పరిస్థితుల్లో విభజించొద్దని కోరుతూ 5 గ్రామాల ప్రజలు, నాయకులు మంగళవారం ఇన్‌ఛార్జి ఎంపీడీఓ లక్ష్మీశంకర్‌కు వినతిపత్రం అందజేశారు. తెదేపా నాయకులు వీరాంజి, ఓబయ్య, రామకృష్ణ, రాఘవేంద్రబాబు, రవి, పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రాజరాజేశ్వరీదేవి హోమం

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మల్లాపురం సమీపంలోని విప్పమలై లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలోని విశ్వమాత ఆశ్రమంలో మంగళవారం రాజరాజేశ్వరీదేవి హోమం వైభవంగా నిర్వహించారు. ఆలయ గౌరవ అధ్యక్షుడు రామమూర్తి స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు కొనసాగాయి. 105 మంది మహిళలు పాల్గొని సామూహికంగా పారాయణం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బీఎన్ తిప్పేస్వామి, ప్రధాన కార్యదర్శి గురురాఘవేంద్ర, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడికి సత్కారం

రాజుతో ఎస్సై జనార్దన్‌నాయుడు తదితరులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజును ఆయా శాఖల అధికారులు, ప్రజాసంఘాలు, నాయకులు మంగళవారం రాధాకృష్ణ కళ్యాణ మండపంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్సై జనార్దన్‌నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

ఊరిదేవర జాతరకు పటిష్ఠ భద్రత

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: పులకుర్తిలో మంగళవారం నుంచి జరుగుతున్న దేవమ్మ జాతర(ఊరిదేవర)లో భద్రత చర్యలు చేపట్టినట్లు రాయదుర్గం గ్రామీణ సీఐ వెంకటరమణ పేర్కొన్నారు. ఎస్సైలు గురుప్రసాద్‌రెడ్డి, కణేకల్ ఎస్సై నాగమధు, స్పెషల్ పార్టీ, సబ్‌డివిజన్ పోలీసులతో కలిసి గ్రామంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీసులు వివరించారు.

మార్కెట్ అభివృద్ధికి సహకరించండి

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: రాయదుర్గం ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఏపీ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు విజయ సునీతకు మంగళవారం అమరావతిలో ఛైర్మన్ హనుమంతరెడ్డి వినతిపత్రం సమర్పించారు. కడపలో జరిగిన రాయలసీమ రీజియన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ల అవగాహన సదస్సులో వారు పాల్గొన్నారు.

ప్రశాంతతకు భంగం కలిగిస్తే చర్యలు

కణేకల్లు, న్యూస్‌టుడే: ప్రశాంతతకు భంగం కలిగించేలా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు హెచ్చరించారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. స్నేహపూర్వక పోలీస్ విధానంతో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. సీఐ వెంకటరమణ, ఎస్సై నాగమధు, శిక్షణ ఎస్సై నారాయణరెడ్డి పాల్గొన్నారు.

త్వరలోనే కందుల కొనుగోలు కేంద్రం

కణేకల్లు, న్యూస్‌టుడే: మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో త్వరలో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నట్లు ఏఈ జగదీష్ పేర్కొన్నారు. క్వింటాలు రూ.8 వేలు చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఆర్ఎస్‌కే కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

అనుమతుల్లేని నిర్మాణం అడ్డగింత

రాయదుర్గం, న్యూస్‌టుడే: పట్టణంలోని కణేకల్లు రోడ్డు పక్కన అరబిక్ కళాశాల మైదానంలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న బహుళ అంతస్థు భవనాన్ని మంగళవారం టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ మురళిమోహన్ అడ్డుకున్నారు. అనుమతి తీసుకున్న తర్వాతే భవన నిర్మాణం చేపట్టాలని కమిషనర్ దివాకర్‌రెడ్డి హెచ్చరించారు.

సీఎం సహాయ నిధి అందజేత

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన 81 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి రూ.37.95 లక్షల చెక్కులు మంగళవారం కౌకుంట్లలో తెదేపా జిల్లా సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు అందజేశారు.

క్యాన్సర్ బాధితుడికి...

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: దొడగట్ట గ్రామంలో క్యాన్సర్‌తో బాధపడుతున్న మోహన్‌కు రూ.15 వేలు నగదు అందజేసినట్లు 'ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్టు' అధ్యక్షుడు బద్దేనాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు తిప్పేస్వామి, మహేష్, ఉపాధ్యాయుడు రాజగోపాల్ తదితనేలే పాల్గొన్నారు.

కణేబసప్ప గుడి పునరుద్ధరించరూ!

కుందుర్పి శివారు ప్రధాన రహదారి పక్కన పురాతన కణేబసప్ప గుడి శిథిలావస్థకు చేరింది. రెండు కొండల మధ్యన నిర్మితమైన గుడి గోడలపై పక్కన చెట్లు ఏపుగా పెరగడంతో వాటి వేర్ల వల్ల ఆలయం మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఇక్కడ ప్రతి ఆది, సోమవారాల్లో భక్తులు, ప్రజలు ప్రత్యేక పూజలు చేస్తుంటారు. దాతలు లేదా దేవాదాయ శాఖ అధికారులు స్పందించి గుడికి మరమ్మతులు చేసి పునరుద్ధరించాలని భక్తులు కోరుతున్నారు.

\- న్యూస్‌టుడే, కుందుర్పి

నీటి శుద్ధి యంత్రం వితరణ

ఆత్మకూరు: మండలంలోని పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ సేవలో ఎస్‌బీఐ పాల్గొనడం సంతోషంగా ఉందని డిప్యూటీ జనరల్ మేనేజర్ హేమ పేర్కొన్నారు. పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో తాగునీటి యంత్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఆత్మకూరు ఎస్‌బీఐ శాఖ ఆధ్వర్యంలో ఆలయానికి లక్షల రూపాయలు విలువ చేసే తాగునీటి యంత్రాన్ని అందించామన్నారు. ఎంతోమంది భక్తులు ఆలయానికి వచ్చినా తాగునీటికి ఇబ్బంది పడుతున్నారని వివరించారు. అతను అధికారులు విన్నపం మేరకు వెంటనే తాగునీటి యంత్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.

ఉపాధి పనులు పారదర్శకంగా చేద్దాం

కుందుర్పి: ఉపాధి హామీ పథకం పనులు పారదర్శకంగా, బాధ్యతతో చేయించాలని.. జిల్లా డ్వామా పీడీ సలీం పేర్కొన్నారు. కుందుర్పిలో ఉపాధి అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పనులు నాణ్యతగా చేయించాలని ఆదేశించారు. పండ్లతోటల రైతులకు సకాలంలో బిల్లులు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీశంకర్, ఏపీఓ మురళీధర్, ఈసీ వెంకటరమణ, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

పని హక్కు కాలరాయొద్దు'

ఉరవకొండ: కేంద్రం ఉపాధి హామీ పథకం పేరు మార్చి కూలీల పని హక్కును కాలరాసే కుట్ర చేయడం తగదని సీపీఐ, సీపీఎం అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, కృష్ణమూర్తి మంగళవారం ఆరోపించారు. పాత విధానంలోనే కొనసాగించాలనే డిమాండ్‌తో 27న 'చలో లోక్‌భవన్' కార్యక్రమానికి మద్దతు తెలపాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు రంగారెడ్డి, వెంకటేశ్, సుల్తాన్, మల్లేశ్ పాల్గొన్నారు.

అవీ.. ఇవీ.. అన్నీ..

మహిళల సంక్షేమమే లక్ష్యం

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమంపై శ్రద్ధ తీసుకుంటోందని డీఆర్‌డీఏ వెలుగు డీపీఎం గంగాధర్ తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. మిల్లెట్స్ మేళా, పుస్తక నిర్వహణ, లైసెన్సు అంశాలు చర్చించి మండలాల ప్రగతి సాధించాలని సూచించారు. ఐదు మండలాల ఏపీఎంలు గోవిందప్ప, గంగన్న, ఆంజనేయులు, నారాయణస్వామి, రామకృష్ణ, ఎల్‌సీలు, సీసీలు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు గంగమ్మ మృతి

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: ఓబుళాపురానికి చెందిన శతాధిక వృద్ధురాలు కొండాపురం గంగమ్మ(106) సోమవారం రాత్రి మృతిచెందారు. ఆమెకు నలుగురు కుమారులు, ముగ్గురు కూతుళ్లు. ఉమ్మడి కుటుంబంలో మొత్తంగా ఆమె సుమారు 100 మందికిపైగా మనవళ్లు, ముని మనవళ్లు, ముని మనవరాళ్లను చూసినట్లు వారి కుమారులు చెప్పారు.

ఇన్‌స్ట్రక్టర్ల నియామకం

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం పట్టణం, మండలంలోని పాఠశాలలకు 27 మంది అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించినట్లు ఎంఈవో మహమ్మద్ ఇర్షాద్ మంగళవారం తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

అందజేసిన పుస్తకాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

విడపనకల్లు, న్యూస్‌టుడే: విఠల్ రుక్మిణి అనాథాశ్రమ వ్యవస్థాపకులు, విశ్రాంత ఉపాధ్యాయులు స్వర్గీయ ఎర్రిస్వామి జ్ఞాపకార్థం విడపనకల్లు మండలం పెద్దకొట్టాలపల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పుస్తకాలను మదమంచి ప్రసాద్-ఉషారాణి దంపతులు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శేషగిరి, ఉపాధ్యాయులు మృత్యుంజయ్య, షాలీ, గ్రామపెద్దలు శ్రీరాములు, విద్యాకమిటీ ఛైర్మన్ శ్రీరాముడు పాల్గొన్నారు.

కాలనీవాసులు ఇబ్బందులు పడకూడదు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరించి ఇబ్బందుల్లేకుండా చూస్తామని ఛైర్‌పర్సన్ గౌతమి పేర్కొన్నారు. మంగళవారం 12వ వార్డు వేంకటేశ్వర థియేటర్ సమీపంలో ప్రజలు మురుగుతో ఇబ్బందులు పడుతున్నారని తెలియడంతో డీఈ శ్రీకాంత్‌తో కలిసి వెళ్లి పరిశీలించారు.

● మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 24న సాధారణ కౌన్సిల్ సమావేశం ఉంటుందని కమిషనర్ వంశీకృష్ణభార్గవ తెలిపారు.

పుష్కర కాలంగా ఇదే తంతు!

కణేకల్లు మండల కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రం 12 ఏళ్ల కిందట మూతపడటంతో అందులోని లక్షల విలువైన శీతల యంత్ర సామగ్రి, బయట ఏర్పాటు చేసిన జనరేటర్ తుప్పు పడుతోంది. అయినా నేటికీ పునరుద్ధరణకు నోచుకోక నిరుపయోగంగా దర్శనమిస్తోంది. విలువైన ప్రజాధనం వృథా అవుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పాలశీతలీకరణ కేంద్ర సామగ్రి, పరికరాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

\- న్యూస్‌టుడే, కణేకల్లు

విద్యుత్తు స్తంభాన్ని మార్చండి

రాయదుర్గం పట్టణంలోని కృష్ణాశ్రమం సమీపంలోని వీధిలో రోడ్డు మధ్యలో విద్యుత్తు స్తంభం ఉండటంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో కనీసం ఆటోలు వెళ్లలేని పరిస్థితి నెలకొందని ఆ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు విద్యుత్తు స్తంభాన్ని మార్చాలని కోరుతున్నారు. దీనిపై ఏఈ బాలచంద్ర మాట్లాడుతూ స్తంభం మార్పునకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

\- న్యూస్‌టుడే, రాయదుర్గం

'అందరికి యేసుప్రభు ఆశీస్సులు'

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: క్రిస్మస్ పురస్కరించుకుని యేసు ప్రభు ఆశీస్సులు అందరికీ ఉండాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ గౌతమి పేర్కొన్నారు. మంగళవారం గోల్డెన్ బెల్స్ పాఠశాలలో నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో ఆమె మాట్లాడారు. ప్రిన్సిపల్స్ ఫాదర్ జీన్స్ జేవియర్, ఫాదర్ జాన్ పీటర్‌లకు శుభాకాంక్షలు తెలిపారు.

మురుగుతో ప్రయాణికుల ఇక్కట్లు

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: బొమ్మనహాళ్ నుంచి ఉరవకొండకు వెళ్లే ఆర్అండ్‌బీ రహదారిలో తారకాపురం గ్రామం వద్ద మురుగు నీరు రోడ్డుపైకి వదలడంతో గుంతలు పడి రాకపోలకు ఇబ్బందిగా మారింది. పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. బొమ్మనహాళ్, దర్గాహొన్నూరు, గోవిందవాడ, బొల్లనగుడ్డం గ్రామ ప్రజలు ఈ రోడ్డు వెంబడే ఉరవకొండ, అనంతపురం, గుంతకల్లుకు వెళ్తుంటారు. గ్రామంలో మురుగు కాలువలు లేకపోవడంతో చాలామంది ఇళ్లలోని వ్యర్థపు నీటిని ప్రధాన రోడ్డుపైకి వదిలేస్తున్నారు. ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకుని డ్రైనేజీల ద్వారా మురుగును మళ్లించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని 'న్యూస్‌టుడే' డీఈఈ రవిశంకర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు. డిప్యూటీ ఎంపీడీవో రమణ స్పందిస్తూ కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు.

బొమ్మనహాళ్-ఉరవకొండ దారి ఇలా...

యువకుడి బలవన్మరణం

క్రైమ్.. కార్నర్

కణేకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని యర్రగుంట గ్రామానికి చెందిన సుధాకర్(33) మంగళవారం సాయంత్రం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. డిగ్రీ చదివినా సరైన ఉపాధి లభించకపోవడంతోపాటు వివాహం కాకపోవడంతో మనస్తాపానికి గురైన సుధాకర్ కొన్నాళ్లుగా తాగుడుకు బానిసయ్యాడు. ఈ క్రమంలో మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో బలవన్మరణానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై నాగమధు వివరించారు.

హెచ్చెల్సీలో యువతి గల్లంతు

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: మైలాపురం సమీపంలో హెచ్చెల్సీ కాలువలో పడి ఓ యువతి గల్లంతైనట్లు తెలిసింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మైలాపురం గ్రామానికి చెందిన వరలక్ష్మి(25) సోమలాపురం వైపు నుంచి భర్త నవీన్‌తో కలసి ద్విచక్రవాహనంపై వస్తుండగా ప్రమాదవశాత్తు హెచ్చెల్సీ కాలువలో పడి గల్లంతైంది. ఇది ప్రమాదమా? లేక ఆత్మహత్యా? హత్యా? అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. గల్లంతైన వరలక్ష్మి కోసం బంధువులు, స్థానికులు గాలిస్తున్నారు.

వాహనం ఢీకొనడంతో విరిగిన స్తంభం

శెట్టూరు: శెట్టూరు అడవిగొల్లపల్లి మధ్య అటవీ ప్రాంతంలో మంగళవారం తెల్లవారుజామున టెంపో వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న స్తంభాన్ని ఢీకొనడంతో విరిగిపోయింది. ఈ సమయంలో విద్యుత్తు సరఫరా ఉన్నా.. స్తంభం కిందపడక పోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. స్తంభం విరగ్గొట్టినన వాహనదారుడు పరిహారం చెల్లించకుంటే కేసు పెడతామని అధికార్లు హెచ్చరించడంతో అందుకు డ్రైవర్ ఒప్పుకున్నాడు.

ఎర్రగుడిలో ఘనంగా జాతర

విగ్రహాలు ఊరేగిస్తున్న గ్రామస్థులు

బెళుగుప్ప, న్యూస్‌టుడే: ఎర్రగుడిలో జాతర సందర్భంగా మంగళవారం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మారెమ్మ, దేవమ్మ దేవతల విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు.

25న కణేకల్లులో హిందూ సమ్మేళనం

కణేకల్లు, న్యూస్‌టుడే: చిక్కణ్ణేశ్వర ఆలయంలో ఈనెల 25న నిర్వహించే హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. హిందువులంతా తరలిరావాలన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

బంగారు కుటుంబాలకు సాయం

ఆర్థిక సాయం చేసిన 'సుజలన్ కంపెనీ' ప్రతినిధులు

వజ్రకరూరు, న్యూస్‌టుడే: వజ్రకరూరు మండలం ఛాయాపురంలో పయ్యావుల సోదరుల సహకారంతో మంగళవారం సుజలన్ కంపెనీ ప్రతినిధులు రామకృష్ణ, శ్రీనివాసులు, ప్రవీణ్ కుమార్ 12 బంగారు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఒక్కొక్క కుటుంబానికి రూ.40 వేల చొప్పున అందజేశారు. తెదేపా నాయకులు మనోహర్, రంగారావు, రంగనాయకులు, నారాయణస్వామి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రకటన

చల్లా వెంకటనాయుడు S/o చల్లా నరసింహులు, D.No. 3-45, బ్రహ్మసముద్రం గ్రా॥, కణేకల్లు మం॥, అనంతపురం జిల్లా. Doct. No. 643/2024, సర్వే నం. 138A Open site చెక్కుబంది **తూర్పు:** రస్తా, **పడమర:** పంట కాలువ, **ఉత్తరం:** ఇతరుల స్థలం, **దక్షిణం:** D.మాబున్ని స్థలం, పై వివరాలుగల ప్లాటును రాయదుర్గం శ్రీరామ్ ఫైనాన్స్ లి॥, రాయదుర్గం బ్రాంచ్ నందు తాకట్టు పెట్టడం జరుగుచున్నది. ఎవరికైనా అభ్యంతరాలు, తకరారులు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల రాయదుర్గం బ్రాంచ్ మేనేజరును సంప్రదించండి.

కె.మల్లికార్జున, అడ్వకేటు, కళ్యాణదుర్గం

ప్రకటన

రాగే శరత్‌కుమార్, S/o రాగే ఆదినారాయణ, D.No. 1-78, H.సోదనపల్లి (V), నార్పల మం॥, అనంతపురం జిల్లా. Doct. No. 8421/2019, సర్వే నం. 87-1 లో 90వ ప్లాటుకు చెక్కుబంది **తూర్పు:** రోడ్డు, **పడమర:** 83వ ప్లాటు, **ఉత్తరం:** ఇతరుల భూమి, **దక్షిణం:** రోడ్డు, పై వివరాలుగల ప్లాటును రాయదుర్గం శ్రీరామ్ ఫైనాన్స్ లి॥, రాయదుర్గం బ్రాంచ్ నందు తాకట్టు పెట్టడం జరుగుచున్నది. ఎవరికైనా అభ్యంతరాలు, తకరారులు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల రాయదుర్గం బ్రాంచ్ మేనేజరును సంప్రదించండి.

కె.మల్లికార్జున, అడ్వకేటు, కళ్యాణదుర్గం

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

పన్ను వసూలుకు కదిలిన కమిషనరు

పన్ను వసూలు చేస్తున్న అధికారులు

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి పురపాలికలో ప్రైవేట్ కుళాయిల నుంచి నీటి పన్ను రాబట్టేందుకు అధికారులే రంగం దిగారు. సిబ్బందిపై వసూలు భారాన్ని మోపకుండా కమిషనర్ జబ్బార్‌మియా ముందుకు సాగారు. దీంతో ఆయన సిబ్బందితో కలిసి వీధుల్లో ఇంటింటికీ వెళుతూ నీటిపన్నును వసూలు చేస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.60లక్షలు వసూలు కావాల్సి ఉంది. ప్రతినెల రూ.75 చొప్పున వసూలు చేస్తున్నారు. ఏళ్లుగా బకాయిలు పేరుకుపోతుండటంతో కమిషనరే వసూలు పూనుకున్నారు. పన్ను వసూలులో పాల్గొంటూ సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపుతున్నారు.

జోనల్ పోటీలకు ఎంపిక

గుంతకల్లు, న్యూస్‌టుడే : రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో నిర్వహించిన డివిజన్ స్థాయి సాంస్కృతిక పోటీల్లో మొదటి స్థానం పొందిన వారు సికింద్రాబాద్‌లో జనవరి 8 నుంచి జరిగే జోనల్ స్థాయిలో పాల్గొంటారని రైల్వే అధికారులు తెలిపారు. పోటీల్లో విజయాలు సాధించిన వారి వివరాలను అధికారులు మంగళవారం విడుదల చేశారు. భరతనాట్యం బృందప్రదర్శనలో చిన్మయి, కావ్య, హయతి, వర్షిక, వెన్నెల ప్రథమ స్థానం పొందారని అన్నారు. ఒక్కొక్కరు ప్రదర్శించిన భరతనాట్యంలో సాయి చర్విత, సంగీతంలో రవీంద్రనాథ్, హిందుస్థాని సంగీతంలో తులసి, సంగీత వాద్యంలో ఏసురాజ్, నాటికలో రఘునాథ్, లోకాంత్, నవీన్‌కుమార్, మంజునాథ్, చేతన్, రాజేంద్ర, ఏకపాత్రాభినయంలో హుసేన్ పీరా ప్రథమంతోపాటు ద్వితీయ, తృతీయ స్థానాలు పలువురు పొందారని తెలిపారు.

ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీస్‌కు ఎంపిక



గుత్తి(గ్రామీణం), న్యూస్‌టుడే: గుత్తి మండలంలోని పేదొడ్డి గ్రామానికి చెందిన బెనకాల **వంశీధర్ రెడ్డి** ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీస్(సివిల్స్)కు ఎంపిక అయ్యాడు. గత రెండు రోజుల కిందట విడుదలైన పరీక్ష ఫలితాల్లో వంశీధర్ రెడ్డి 102వ ర్యాంకు సాధించాడు.

ప్రాణాలకు రక్షణ శిరస్త్రాణం

తాడిపత్రి, న్యూస్‌టుడే: ద్విచక్రవాహన దారులు రోడ్డు ప్రమాదాలకు గురైతే అటువంటి సమయంలో ప్రాణాలకు రక్షణగా శిరస్త్రాణం నిలుస్తుందని తాడిపత్రి ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి పేర్కొన్నారు. హెల్మెట్‌పై అవగాహన కల్పిస్తూ బైకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల జప్తు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పెన్నానది పరివాహక ప్రాంత గ్రామాల నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను జప్తు చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. కొండూరు గ్రామం నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న డ్రైవర్లు మహేశ్వరెడ్డి, శ్రీను, చిట్టూరు గ్రామం నుంచి ఇసుక తరలిస్తున్న రామచంద్ర లను అరెస్టు చేసి మూడు ట్రాక్టర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

'పంచాయతీని విడదీయకండి'

శింగనమల, న్యూస్‌టుడే: మండలంలోని రాచేపల్లి పంచాయతీని విడదీయొద్దని కొండూరు గ్రామస్థులు ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. దీనిపై సర్పంచ్ ఓబులేశు, వార్డు మెంబర్లు, ప్రజలతో ఎంపీడీవో ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. పంచాయతీని విడదీయొద్దని గ్రామస్థులు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ, నాగార్జున, ఓబిరెడ్డి పాల్గొన్నారు.

ఆవులను తరలిస్తున్న వాహనం పట్టివేత

శింగనమల, న్యూస్‌టుడే: అనంతపురంలోని గుత్తి రోడ్డులో ఆవులను కబేళాలకు తరలిస్తున్న వాహనాన్ని శింగనమల, గార్లదిన్నె పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గుత్తి రోడ్డు సమీపంలో మంగళవారం ఉదయం దొంగతనంగా 7ఆవులు, 2 దూడలను తరలిస్తుండగా సమాచారం అందుకున్న శింగనమల ఎస్సై అశోక్ వాహనాన్ని అడ్డుకున్నారు. ఇదే కేసులో డ్రైవర్ పాటు మరికొందరిపై కేసు నమోదు చేసి, ఆవులను గోశాలకు తరలించినట్లు గార్లదిన్నె ఎస్సై విజయకుమార్ తెలిపారు.

నగర సంకీర్తన వేడుకలు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: చిన్నవడుగూరులో మంగళవారం ఐఎన్ఈసీ చర్చి సభ్యులు నగర సంకీర్తను ఘనంగా నిర్వహించారు. చర్చి పాస్టర్ జాన్‌డేవిడ్ సభ్యులు రామలక్ష్మి, డేవిడ్, తదితరులు పాల్గొని చర్చిలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం గ్రామ వీధుల గుండా పాటలతో నగర సంకీర్తన చేపట్టారు. లక్షుంపల్లిలో నూతన యేరుసలెం ప్రార్థన మందిరం ఆవరణలో సెమిక్రిస్మస్ వేడుక నిర్వహించారు.

నిర్మాణాలు నాసిరకం.. నిర్వహణ అస్తవ్యస్తం

మురుగు కాలువలు శిథిలమై ప్రజలకు ఇక్కట్లు

బీసీకాలనీలో మురుగుకాలువ దుస్థితి

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి పురపాలికలో మురుగు కాలువల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. అవసరమైన కాలనీల్లో కొత్తగా కాలువలను నిర్మించడంలేదు. ఇప్పటికే నిర్మించిన వాటిలో నాణ్యత లోపించి అనతికాలంలోనే శిథిలమవుతున్నాయి. కోట్ల రూపాయలు ఖర్చు చేసి నాసిరకంగా పనులు చేస్తుండటంతో కనీసం రెండుమూడేళ్లు కూడా నిలవడంలేదు. పురపాలికలోని గుత్తి, గుత్తిఆర్.ఎస్., చెర్లోపల్లి, సూరశింగనపల్లిలలో 25వార్డులు ఉన్నాయి. రెండేళ్ల కిందట రూ.2కోట్లతో మురుగు కాలువలను ఏర్పాటు చేశారు. నిర్మాణాల్లో అక్రమాలకు పాల్పడిన గుత్తేదారులు నాణ్యతా ప్రమాణాలను గాలికి వదిలేశారు.

- చెర్లోపల్లి దళితవాడలో కాలువలు శిథిలమయ్యాయి. సుమారు రూ.20లక్షల సొమ్ముకు సార్థకత లేకుండాపోయింది.
- మారుతీ నగర్‌లో దిక్కులేకుండా నిర్మించగా వాటి పరిస్థితి కూడా ఇంతే. శిథిలమైన కాలువల వల్ల మురుగు నీరు రోడ్లు, ఇళ్లముందు ప్రవహిస్తోంది. దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.
- మూడేళ్ల కిందట స్పెషల్ కాలనీలో నిర్మించిన కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయి. రూ.50వేల విలువైన పనులను కౌన్సిలర్లకు అప్పగించారు. కౌన్సిలర్లు గుత్తేదారులు కుమ్మక్కై నాణ్యతాప్రమాణాలు తుంగలో తొక్కారు. ఫలితంగా అవి అధ్వానంగా మారాయి.

నాణ్యతగా నిర్మిస్తాం

పురపాలికలోని పలు కాలనీల్లో మురుగు కాలువలను నిర్మిస్తాం. ఇప్పటికే 19పనులను మంజూరు చేశాం. వాటికి టెండర్లు కూడా నిర్వహించాం. రూ.కోటితో పనులను త్వరలోనే చేపడతాం. నాణ్యతగా నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం. **-జబ్బార్‌మియా, కమిషనర్, గుత్తి**

ఇక్కడా అదే పరిస్థితి

పట్టణంలోని దాసరికాలనీ, గాంధీనగర్, చెర్లోపల్లికాలనీ, బండగేరి, కోట, అంబేడ్కర్ నగర్, గుత్తిఆర్.ఎస్. లోని జిల్లా బాలుర ఉన్నత పాఠశాలకు వెళ్లేదారిలోని కాలువలు సరిగా లేవు. హోరబ్‌చర్చి ప్రాంతంలోని వాటి పరిస్థితి కూడా అంతంత మాత్రమే. కనీసం ఏడాది కూడా నాణ్యతగా ఉండటంలేదు. పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించడంలోనూ జాప్యం నెలకొంటోంది. పురపాలికలో 16వేల నివాసగృహాలు ఉండగా మొత్తం 80మంది కార్మికులు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. పురపాలక ఉన్నతాధికారులు సిబ్బంది సంఖ్య పెంచడంలేదు.

పురపాలిక: గుత్తి | జనాభా: 58వేలు | మురుగుకాలువల పొడవు: 245.23 కిలోమీటర్లు | నిర్మించాల్సింది: 50కిలోమీటర్లు

కంప్యూటర్ల వితరణ

కంప్యూటర్లను ప్రారంభిస్తున్న డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా

గుంతకల్లు, న్యూస్‌టుడే : రైల్వే పించన్‌దార్లకు ఏవైనా సమస్యలుంటే వాటిని పరిష్కరించుకోవాలని డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, ఏడీఆర్ఎం సుధాకర్ అన్నారు. రైల్వే పెన్షనర్ల సంక్షేమ సంఘం కార్యాలయానికి భారతీయ స్టేట్ బ్యాంకు ప్రధానశాఖ అధికారులు అందజేసిన కంప్యూటర్లను, ప్రింటర్లను డీఆర్ఎం మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పించనుదారుల సింహభాగం ఖాతాలు ఎస్బీఐలోనే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో రైల్వే విశ్రాంత ఉద్యోగుల సమాఖ్య జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు సుంకప్ప, కోఆర్డినేషన్ శ్రీనివాస్, సీనియర్ డీఎఫ్ఎం సందీప్, డీపీఓ ప్రసాద్, బ్యాంకు చీఫ్ మేనేజరు సురేశ్‌కుమార్, సంఘం నాయకులు సత్యవిజయకుమార్, వీరన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అభిమాన సంఘం ఆధ్వర్యంలో చీరల పంపిణీ

పేద మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

గుంతకల్లు, న్యూస్‌టుడే : అభిమాన సంఘాల వారు సేవా కార్యక్రమాలను నిర్వహించినప్పుడే వాటికి సార్థకత ఉంటుందని వక్తలు అన్నారు. మంత్రి నారా లోకేశ్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు ఆనంద్‌రెడ్డి మంగళవారం పట్టణంలోని కల్వరి టెంపుల్‌లో క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని నిరుపేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సభలో పట్టణ తెదేపా ఇన్‌ఛార్జి నారాయణస్వామితో పాటు ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 8427 మంది పాస్టర్లకు ప్రభుత్వం గౌరవవేతనాన్ని అందిస్తోందని వివరించారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు రామన్న చౌదరి, డాక్టర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు హిమబిందు, తెదేపా నాయకులు నారాయణ, కేశప్ప, మెహరున్నిసా బేగం, రామలింగప్ప, విద్యారాణి, మాజీ సర్పంచ్ భగవంతప్ప, పాస్టర్ల సంఘం కార్యదర్శి జైపాల్, కోశాధికారి ఆంథోని, సీనియర్ పాస్టర్లు రోబెన్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రహదారులకు మరమ్మతులు చేయండి

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా మారాయని వెంటనే అధికారులు రోడ్లను బాగు చేయాలని మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ శ్రీదేవి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ ఏఈ హనీఫ్ మాట్లాడుతూ ప్రభుత్వం మరమ్మతుల నిధులను మంజూరు చేసిందన్నారు. మిడుతూరు నుంచి నిట్టూరు వరకు రూ.23లక్షలు, పెద్దవడుగూరు నుంచి నగరూరు వరకు రూ.24లక్షలు, పెద్దవడుగూరు నుంచి క్రిష్టిపాడు వరకు రూ.16.5లక్షల నిధులు విడుదలయ్యాయని తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు భాస్కర రెడ్డి, ఎంపీడీవో బారన్‌సాహెబ్, తహసీల్దారు ఉషారాణి, ఈవోఆర్‌డీ శ్రీదేవి, మండల విద్యాధికారి రాముడు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహసీల్దారు ఉషారాణి

కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చాలి

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18నెలలు అవుతున్న నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి ఇచ్చిన హామీల ఊసే లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వంద ఏళ్లైన అయిన సందర్భంగా మంగళవారం గుంతకల్లులో బీరప్ప సర్కిల్‌లో బైకు ర్యాలీ నిర్వహించారు. వీరు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ శత వేడుకలు జనవరి 18న ఖమ్మంలో పెద్ద ఎత్తున చేస్తున్నారు. గ్రామస్థాయి నుంచే కమ్యూనిస్టు జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం హామీలు ఇచ్చారు కానీ, అమలు విషయం మరిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీటీ ఫక్కీరప్ప, గోవిందు, వీరభద్రస్వామి, పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సీపీఐ నాయకులు గౌస్, ఈశ్వరయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

విద్యుత్తు మోటార్లను స్విచ్ ఆన్‌చేస్తున్న మున్సిపల్ అధ్యక్షురాలు భవానీ, తెదేపా నాయకుడు నారాయణస్వామి

గుంతకల్లు, న్యూస్‌టుడే : తాము ప్రారంభించిన నీటి పథకాన్ని అధికారులు సమర్థంగా పనిచేసి స్థానికులకు తాగునీటి ఇబ్బంది రాకుండా చూడాలని మున్సిపల్ అధ్యక్షురాలు భవానీ, తెదేపా పట్టణ ఇన్‌ఛార్జి నారాయణస్వామి అన్నారు. నీటి పంపింగ్ గదితో పాటు పలుచోట్ల నిర్మించిన ఉపరితల ట్యాంకులను వారు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం అమృత్ పథకం కింద రూ.10.98 కోట్లను వ్యయం చేసిందని తెలిపారు. దీంతో సమస్యకు పరిష్కారం దొరికిందరని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్య ఇంజినీరింగ్ విభాగం ఈఈ ఆదినారాయణ, డీఈ కేతన్‌కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నయీం అహమ్మద్, ఈఈ ఇంతియాజ్, డీఈ షబానా, ఏఈలు హరికృష్ణ, ప్రతాప్, సుదర్శన్, సింగిల్‌విండో అధ్యక్షుడు మస్తానప్ప, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్ వినతులపై విచారణ

వేములపాడులో అర్జీదారులతో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాసులు

యాడికి, న్యూస్‌టుడే: ప్రజా పరిష్కార వేదికలో వచ్చిన పలు అర్జీదారులపై గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసులు మంగళవారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. యాడికి మండలంలోని వేములపాడు సమీపంలో ఉన్న సర్వే నంబరు 139, 140లోని భూమిని ఏళ్ల నుంచి తాము సాగు చేసుకుంటున్నా ఆన్‌లైన్‌లో వివరాలు లేని కారణంగా ఇతరుల పేరిట బదలాయించే ప్రయత్నం చేస్తున్నారని బాధితులు రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. దీనిపై ఆర్డీవో క్షేత్రస్థాయికి వెళ్లి రికార్డులు పరిశీలించారు. సదరు భూమికి సంబంధించి ఎటువంటి మార్పులు జరగలేదని ధ్రువీకరిస్తూ, సమగ్ర వివరాలను బాధితులకు అందచేయాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే సీ.లక్షుంపల్లిలో శ్మశాన వాటిక దారిని పరిశీలించారు. గతంలో కేటాయించిన నాలుగు అడుగుల దారిలోనే పది అడుగుల కేటాయించాలని బాధితులు పట్టుబట్టారు. తహసీల్దార్ కె.ప్రతాప్‌రెడ్డి, ఆర్ఐ కిష్టప్ప, వీఆర్వో రమేశ్ పాల్గొన్నారు.

అజ్మేర్‌కు జేసీ సోదరుల చాదర్ అందజేత

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి, ఆయన సోదరుడు జేసీ పవన్‌కుమార్‌రెడ్డిలు ప్రతి ఏటా అజ్మీర్‌కు అందించే చాదర్‌ను ముస్లి సోదరులకు అందజేశారు. మంగళవారం స్థానిక జేసీ నివాసంలో ముస్లిం మతపెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి, చాదర్‌ను అందజేశారు. పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

చాదర్‌ను అందజేస్తున్న జేసీ అస్మిత్‌రెడ్డి, జేసీ పవన్‌కుమార్‌రెడ్డి

ఘనంగా రైతు దినోత్సవం

నార్పల, న్యూస్‌టుడే: జాతీయ రైతు దినోత్సవాన్ని పప్పూరు గ్రామంలో కృషి విజ్ఞన కేంద్రం(కేవీకే) వారు ఘనం నిర్వహించారు. ఈ కార్యక్రమం కేవీకే శాస్త్రవేత్త మల్లేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన దేశ ప్రధాని చౌధరి చరణ్ సింగ్ జయంతి పురస్కరించుకొని జాతీయ రైతు దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. అలాగే వ్యవసాయదారులకు లభించే సబ్సిడీ పథకాలను తెలియజేశారు. అనంతరం రైతులను సన్మానించి కేకు కటింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో డా.సుధారాణి, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త కిశోర్ రెడ్డి, చిన్న వీరయ్య స్వామి, వ్యవసాయ శాఖాధికారి రమేశ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు

తాడిపత్రి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో మాదిరిగానే తాడిపత్రిలో కూడా అనేక సేవలందించేందుకు రూఫ్ సర్వీస్ పేరుతో యాప్‌ను ప్రారంభిస్తునట్లు ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన తన నివాసంలో మాట్లాడుతూ ప్లంబర్, ఎలక్ట్రీషియన్, క్లీనింగ్, పేయింగ్ గెస్ట్, ఉడ్ వర్క్, వెహికల్ రిపేర్స్, ఏసీ రిపేర్స్, బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్, ఫుడ్ క్యాటరింగ్ వంటి సేవలు అందిస్తారని తెలిపారు. ఇందులో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కదిరి శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్త చట్టాన్ని రద్దు చేయండి

నార్పల, న్యూస్‌టుడే : బీవి జీ రామ్ జీ బిల్లు వెనక్కి తీసుకోవాలి అని రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం నార్పల మండలంలోని బండ్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పేరును మార్చడంతో కాంగ్రెస్ నాయకులు నిరసనలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం మొట్టమొదటి సారిగా ఈ ఊరిలోనే ప్రారంభించారని స్పష్టం చేశారు.

క్రీస్తు జీవిత ఘట్టాల ప్రదర్శన

బెత్లెహేం పట్టణ నమూనా

గుంతకల్లు, న్యూస్‌టుడే : క్రైస్తవుల ఆరాధ్య దైవమైన ఏసుక్రీస్తు పుట్టిన, తిరుగాడిన పట్టణాల నమూనాలు ఆకట్టుకుంటున్నాయి. రైల్వే విశ్రాంత ఉద్యోగి ఫెర్నాండెజ్, ఆయన సతీమణి నిర్మల క్రిస్మస్ పండుగకు ప్రత్యేకంగా నిర్మించిన గదుల్లో నమూనాలను ఏర్పాటు చేసి ప్రదర్శనకు ఉంచుతున్నారు. సందర్శనకు వచ్చిన చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ఇలా కొన్నేళ్లుగా ఏర్పాటు చేస్తూ, కావాల్సిన వస్తువులను దక్షిణాఫ్రికా, ముంబయి, బెంగళూరు, చెన్నైలలో కొనుగోలు చేస్తున్నామని వారు వివరించారు. అలాగే తమ వారసత్వం ఈ ఆనవాయితీని కొనసాగిస్తుందని తెలిపారు. చర్చిల ఫాదర్‌లూ వచ్చి ప్రార్థనలు చేస్తున్నారన్నారు. పలువురు ఈ నమూనాలను చూసి తమను అభినందిస్తుంటే చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.

రోడ్డు మధ్యలో స్తంభం

గుంతకల్లులో ఆలూరు రోడ్డు దగ్గర అలీపీరా కాలనీలో సీసీరోడ్డు మధ్యలో విద్యుత్తు స్తంభం ఉండటంతో స్థానికులు అవస్థ పడుతున్నారు. కాలనీలోని మున్సిపల్ ట్యాంకు పక్కన ఉన్న వీధిలో సిమెంటు రహదారిలో విద్యుత్తు స్తంభం ఉంది. స్థానికులు, వాహనదారులు తమ రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందని వాపోయారు. 4వీలర్ వాహనాలు లోపలికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతో స్తంభాన్ని మార్చాలని ట్రాన్స్‌కో అధికారులను కాలనీవాసులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, గుంతకల్లు

మురుగు తొలగించరూ!

యల్లనూరు మండలంలోని కొడుమూర్తి గ్రామంలో ప్రధాన రహదారి మురుగు కూపంగా మారింది. సైడ్ కాలువలు ఉన్నా ప్రయోజనం లేదు. మురుగు రహదారిపై నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో దోమలు ప్రబలి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. కొన్నేళ్లుగా ఈ సమస్య ఉన్నా అధికారులు పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి వెంకట నాయుడుని వివరణ కోరాగా.. క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యని పరిష్కరిస్తామని తెలిపారు.

-న్యూస్‌టుడే, యల్లనూరు

భక్తిశ్రద్ధలతో పెద్దమ్మతల్లి జాతర

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: 56 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత రెడ్డిపల్లి గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి జాతరను వైభవంగా నిర్వహించారు. మంగళవారం తెల్లవారు జామున నుంచే ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరకు భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బుక్కరాయసముద్రం సీఐ పుల్లయ్య బందోబస్తు చర్యలు నిర్వహించారు.

హిందూ సమ్మేళన సభ

తాడిపత్రి, న్యూస్‌టుడే: హిందువులందరిని ఒక్కటి చేసేందుకు హిందూ సమ్మేళన సభను నిర్వహిస్తున్నట్లు ఆర్ఎస్ఎస్, భాజపా, శ్రీరామ భక్త మండలి సభ్యులు పేర్కొన్నారు. స్థానిక గాంధీకట్ట నుంచి మంగళవారం పెద్దఎత్తున బైకుర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 27న సాయిబాబా దేవాలయంలో హిందూ సమ్మేళన సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గంగాధర్‌యాదవ్, రామాంజనేయులు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బైకుర్యాలీ నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎస్, శ్రీరామ భక్తమండలి సభ్యులు

పెద్దయక్కలూరును పరిశీలించిన ఆర్డీవో

కాలనీవాసులతో మాట్లాడుతున్న ఆర్డీవో కేశవనాయుడు

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దయక్కలూరులో ఎస్సీ కాలనీని ఆర్డీవో కేశవనాయుడు మంగళవారం పరిశీలించారు. ఏళ్లుగా కాలనీలో చాగల్లు జలాశయం కారణంగా ఊట జలంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసులు జాతీయ ఎస్సీ కమీషన్‌కు ఫిర్యాదు చేయడంతో ఆర్డీవో పరిశీలించారు. కాలనీ వాసులు పడుతున్న ఇబ్బందులను పరిశీలించారు. ఊట జలం కారణంగా అనేక ఇబ్బందులు పడుతున్నట్లు ఆర్‌డీవోకు స్థానికులు తెలిపారు. కాలనీలో నెలకొన్న సమస్యలను ఎస్సీ కమీషన్‌కు, ప్రభుత్వానికి నివేదించి సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని ఆర్డీవో తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దారు బాలాజీరాజు, ఎంపీడీవో రత్నాబాయి, కాలనీ వాసులు పుల్లయ్య, హరికృష్ణ, బాలసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏళ్లుగా పూర్తవ్వని వంతెన నిర్మాణం

పిల్లర్ల దశలో ఆగిన కత్రిమల - పి.కొత్తపల్లి గ్రామాల మధ్య పెన్నానదిలో చేపట్టిన వంతెన నిర్మాణాలు

పామిడి, న్యూస్‌టుడే: వంతెన నిర్మాణంతో పల్లె ప్రజల ప్రయాణ దూరాన్ని తగ్గించేందుకు అప్పటి తెదేపా ప్రభుత్వం కీలకమైన కత్రిమల-పి.కొత్తపల్లి గ్రామాల మధ్య పెన్నానదిపై వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అనంతరం వచ్చిన వైకాపా ప్రభుత్వం గుత్తేదారులకు నిధులివ్వకుండా నిర్లక్ష్యం చేసింది. ఫలితంగా ఏళ్లుగా వంతెన నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పనులు పునఃప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

రూ.6.18 కోట్ల ప్రజాధనం వృథా

పామిడి - గార్లదిన్నె మండల్లాలోని కత్రిమల, పి.కొత్తపల్లి గ్రామాల మధ్య పెన్నానదిపై లోలెవల్ కాజ్‌వే నిర్మించడానికి 2011లో అప్పటి ప్రభుత్వం పాలన అనుమతులిచ్చింది. అయినప్పటికి అప్పుడు పట్టాలెక్కలేదు. 2013లో లోలెవల్ కాజ్‌వేకు బదులుగా హైలెవల్ వంతెన నిర్మించాలని నిర్ణయించి రూ.14కోట్లతో అంచనాలు రూపొందించారు. 2014లో ఓ గుత్తేదారు సంస్థకు 2016 ఫిబ్రవరి నాటికి నిర్మాణం పూర్తి చేయాలనే నిబంధనతో రూ.10.92 కోట్లకు పనుల్ని అప్పగించారు. కానీ, పనులు జరగలేదు. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్మాణ గడువును 2017 మార్చికి పొడిగించారు. 2016 జూలై నాటికి పునాదుల దశ వరకు పూర్తి చేశారు. దీనికి రూ.6.18 కోట్లు ఖర్చు చేశారు. భూవివాదం కారణంగా పనులు నిలిచిపోయాయి. ఇంతలో ఎన్నికలు జరిగి ప్రభుత్వం మారింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో నిర్మాణ పనులను కొనసాగించడానికి అనుమతులు ఇవ్వలేదు. ఖర్చు చేసిన రూ.6.18 కోట్లు వృథాగా మారాయి.

ప్రస్తుత ప్రభుత్వంపై ఆశలు

భూసమస్య పరిష్కారమై దాదాపు ఏడేళ్లు గడుస్తున్నా పనులు పట్టాలెక్కలేదు. ఈ వంతెన నిర్మాణం పూర్తి చేస్తే గుంతకల్లు, శింగనమల నియోజకవర్గాల్లోని ప్రజల రాకపోకలకు అనుసంధానంగా ఉంటుంది. ప్రభుత్వాలు మారుతున్నా వంతెన నిర్మాణం పూర్తి కాకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడైనా వంతెన నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

క్రీడల్లో రాణించి.. పతకాలు సాధించాలి

గుంతకల్లు, న్యూస్‌టుడే : క్రీడాకారులు సాధించిన విజయాలను నిలుపుకుంటూ మరిన్ని ఉన్నతస్థాయి పురస్కారాలను అందుకోవాలని ఎస్ఎస్‌జీఎస్ ఎయిడెడ్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ కె.సి. హరి, ప్రధానాచార్యుడు వరప్రసాద్ అన్నారు. మంగళవారం విజయాలు సాధించిన మహిళలను అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కళాశాలకు చెందిన ఇంద్రలేఖ 400 మీటర్ల రిలే పరుగులో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం పొంది బంగారు పతకాలను సాధించినట్లు వారు తెలియజేశారు. ఈమె లక్నోలో జరిగిన జాతీయ స్థాయిలోనూ ప్రతిభ కనబరిచారు. మరో విద్యార్థి అంజుమ్ జిల్లా స్థాయిలో 100, 200 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ బహుమతిని పొందినట్లు వారు చెప్పారు. వారిని కార్యక్రమంలో సత్కరించి నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

GOVERNMENT POLYTECHNIC
TADIPATRI
NOTICE INVITING SEALED QUOTATIONS

No : GPT TADIPATRI/Equip/NBA/2025 Date : 23-12-2025

Sealed quotations are invited from reputed suppliers/manufacturers/dealers for the supply, installation and commissioning of laboratory equipment for Electronics and Communication Engineering (ECE) Diploma programme at Government Polytechnic, Tadipatri as part of preparations for the forthcoming NBA accreditation visit.

Interested firms may obtain the detailed list of required equipment and specifications from the concerned Head of ECE Department during office hours on all working days from 26-12-2025 to 06-01-2026.

https://govtpolytadipatri.ac.in/ Cell : 7901620198

(c) eenadu

అనంతపురం

•అనంతపురం •రాప్తాడు

'వాయిస్ ట్రాకింగ్ పరికరాల సంగతి తేల్చండి'

అనంత నేరవార్తలు: ఇటీవల డీఎస్పీ స్థల వివాదం విషయంలో ఆత్మహత్యకు ప్రయత్నించిన గాగున మెహతాజ్ కుటుంబానికి సంబంధించిన ఆటోలో అనుమానాస్పద వాయిస్ ట్రాకింగ్ పరికరాల ఏర్పాటు ఘటనపై విచారణ జరిపించాలని యునైటెడ్ జాయింటు యాక్షన్ కమిటీ సభ్యులు జాఫర్, వసీం, అలీపీరా తదితరులు డీఎస్పీ శ్రీనివాసరావును కోరారు. డీఎస్పీకి వినతిపత్రం అందజేశారు. స్థానిక మార్కెట్టు యార్డు వద్ద ఉన్న డీఎస్పీకు చెందిన స్థలంలో మెహతాజ్ బంకు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తోందని, స్థల వివాదం విషయంలో ఆమె ఆత్మహత్యాయత్నం చేసింది. సమస్యను సామరస్యంగా ముందుకు తీసుకెళ్తున్న క్రమంలో బాధితురాలి కుమారునికి చెందిన ఆటోలో గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా వాయిస్ ట్రాకింగ్, రికార్డింగ్ పరికరాలు అమర్చినట్లు గుర్తించారన్నారు.

ఎస్కేయూ నూతన ఉద్యోగుల సంఘం ఏర్పాటు

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో పనిచేస్తున్న ల్యాబ్ అసిస్టెంట్లు, ప్రోగ్రామర్లు కలిసి నూతన సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు విజయభాస్కర్ ఆధ్వర్యంలో ఈ సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఎస్కేయూ ఇంజినీరింగ్, ఫార్మాస్యూటికల్ సైన్సెస్ టెక్నికల్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ అని ఆ సంఘాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా రవిమోహన్, ఉపాధ్యక్షుడిగా మారుతికుమార్, కార్యదర్శి క్రాంతికుమార్, సహాయ కార్యదర్శి శేఖర్, కోశాధికారి భాస్కరరావులను ఎన్నుకున్నారు. 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నా టైంస్కేల్ వర్తింపచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

శ్రీనివాస్‌నగర్ : 8008573000
మూడోరోడ్డు : 8008573002
ఆజాద్‌నగర్ : 9652620265

సమస్య: ఆదర్శనగర్ డోర్ నంబరు 12-4-554 వద్ద చెత్తను వేయకూడదని ఎన్నిసార్లు చెప్పినా పారబోస్తున్నారు. **- రామిరెడ్డి**

సమాధానం: చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం.

సమస్య: కమలానగర్ సాయి డిగ్రీ కళాశాల వద్ద మురుగు దుర్వాసన వస్తోంది. **- మారుతి**

సమాధానం: కాలువలో పూడిక తీయిస్తాం.

(ప్రశ్నలకు నగరపాలక ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి పావని సమాధానాలు ఇచ్చారు.) - న్యూస్‌టుడే, అశోక్‌నగర్

సమస్య: రాప్తాడు మండలం బొమ్మేపర్తి పంచాయతీ లింగనపల్లిలో రోడ్డుపై ప్రవహిస్తోన్న మురుగు. **- రాజశేఖర్‌రెడ్డి, బొమ్మేపర్తి**

సమాధానం: రోడ్డుపై మురుగు నిల్వ లేకుండా చూస్తాం. **- మహబూబ్‌జాన్, పంచాయతీ కార్యదర్శి, బొమ్మేపర్తి - న్యూస్‌టుడే, రాప్తాడు**

అధికారుల్లేకుండా ప్రణాళిక ఎలా?

న్యూస్‌టుడే, అశోక్‌నగర

పట్టణ 'ప్రణాళిక' లేకుండా సాగుతోంది. నిత్యం నగరంలో ఏదో ఒక సమస్య ఎదురవుతుండగా అధికారుల్లేక విలవిల్లాడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇంటి నిర్మాణం చేయాలన్నా, పాత ఇంటిని తొలగించాలన్నా, ఎక్కడైనా రోడ్డుకు అడ్డంగా నిర్మాణం చేసినా, రోడ్డు, మురుగు కాలువలు వేసే సమయంలో రోడ్డు విస్తరణ తదితర అంశాలకు సంబంధించి పట్టణ ప్రణాళిక అధికారులు పరిశీలన తప్పనిసరి. ప్రస్తుతం నగరంలో అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉంటుంది. మరోవైపు నగరంలో చేపట్టిన నక్ష ద్వారా వివరాలన్నీ ఆన్‌లైన్‌లో పొందుపరచాల్సి ఉంటుంది.

దీర్ఘకాలిక సెలవుపై ఏసీపీ

పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ నీరజాక్షి నెల రోజుల దీర్ఘకాలిక సెలవు పెట్టారు. నగరపాలకలో అనుమతులకు సంబంధించి ఏసీపీ లాగిన్‌కు వెళతాయి. ఏసీపీ లేకుండా పనులు సాగడం సాధ్యం కాదు. రెండు నెలల క్రితమే ఆమె అనంతపురానికి వచ్చారు. పట్టణ ప్రణాళికలో నెలకొన్న పరిస్థితులు, ఇతరత్రా ఒత్తిళ్లకు ఆమె ఉండలేకపోయారు. దీర్ఘకాలిక సెలవులో వెళ్లి మరో ప్రాంతంలో విధుల్లో చేరేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. నగరానికి ఇద్దరు ఏసీపీలు ఉండాల్సి ఉండగా ఒక్కరూ లేకుండా ఎలా పట్టణ ప్రణాళిక సాగుతుందన్నది ప్రశ్నార్థకంగా మారింది.

టీపీఎస్‌ల తీరు అంతే!

నగరపాలకలో నలుగురు టీపీఎస్‌లు ఉండాలి. ప్రస్తుతం ఇద్దరు ఉండగా ఆ ఇద్దరి కొనసాగింపు ఊగిసలాడుతోంది. ధర్మవరానికి బదిలీ అయిన టీపీఎస్ గత రెండు నెలల నుంచి ఇక్కడే విధులు నిర్వహిస్తున్నారు. మరో టీపీఎస్‌ను గతంలోనే సరెండర్ చేయగా మళ్లీ అనంతపురానికి తీసుకురాగా మళ్లీ ఇక్కడ ఉండే అనుకూల పరిస్థితులు కన్పించడం లేదు. ఇద్దరి విధులకు సంబంధించి ప్రశ్నార్థకంగానే సాగుతోంది.

● పట్టణ ప్రణాళిక బిల్డింగ్ సూపర్‌వైజర్లు ఆరుగురు ఉండాలి. ప్రస్తుతం ఒక్కరూ లేరు.

● ఏళ్లుగా రెగ్యులర్ సర్వేయరు లేకపోవడంతో ఎవరో ఒకరు డిప్యుటేషన్ మీదే కొనసాగుతున్నా వారు కూడా లేరు. కొలతలు వేసే సమయంలో అందుబాటులో ఉండాల్సిన చైన్‌మ్యాన్‌లు ఐదు మంది ఉండాల్సి ఉండగా ఒక్కరు మాత్రమే ఉన్నారు.

సమస్య జఠిలంగా ఉంది

పట్టణ ప్రణాళికలో అధికారులు లేక సమస్య జఠిలంగా ఉంది. ఏసీపీ లేకపోవడంతో అనుమతులు అన్నీ నిలిచాయి. టీపీఎస్‌లు ఖాళీగా ఉన్నాయి. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతాం.

- బాలస్వామి, నగరపాలక సంస్థ కమిషనరు

స్తంభం అడ్డం.. మాకేం సంబంధం!

నగరంలోని సాయినగర్ అంబేద్కర్ భవన్ నుంచి జీసస్‌నగర్ వరకు సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టారు. రోడ్డుకు మధ్యలో టెలిఫోన్ స్తంభాలు ఉన్నాయి. వాటిని తొలగించి రోడ్డు వేస్తే రాకపోకలకు ఉపయుక్తంగా ఉంటుంది. ఇది ఏమీ పట్టించుకోకుండా సంబంధిత గుత్తేదారుకు నగరపాలక ఇంజినీరింగ్ అధికారులు వత్తాసు పలుకుతూ పనులు చేయిస్తున్నారు. రూ.18 లక్షలతో నగరపాలక సాధారణ నిధులతో సిమెంటు రోడ్డు నిర్మాణం చేస్తున్నారు. రోడ్డుకు అడ్డంగా రెండు టెలిఫోన్ స్తంభాలు తీయకుండానే రోడ్డు వేశారు. **- న్యూస్‌టుడే, అశోక్‌నగర్**

ప్రతిభా పాటవ పోటీలతో విజ్ఞానం

నారాయణ జూనియర్ కళాశాలలో బహుమతులు అందజేస్తున్న కోర్డినేటర్ బద్రీనాథ్, డీజీఎం వెంకటరామిరెడ్డి

కేశవరెడ్డి పాఠశాలలో బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ప్రతిభా పాటవ పోటీలు విజ్ఞానానికి సోపానాలని పలువురు ప్రధానాచార్యులు పేర్కొన్నారు. ఈనాడు ఆధ్వర్యంలో మంగళవారం సాయినగర్‌లోని నారాయణ జూనియర్ కళాశాల, మరువకొమ్మకాలనీలోని కేశవరెడ్డి పాఠశాల, బుడ్డప్ప నగర్‌లోని రాజేంద్రనగరపాలకోన్నత పాఠశాలలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా జనరల్ నాలెడ్జి, వర్తమాన అంశాలపై క్విజ్ పోటీలు జరిగాయి.

విజేతలు వీరే: నారాయణ జూనియర్ కళాశాలలో జరిగిన పోటీల్లో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఆఫ్రిన్ ప్రథమ, జయప్రకాష్‌రెడ్డి ద్వితీయ, సంతోష్ తృతీయ బహుమతులు దక్కించుకున్నారు. విజేతలకు కోర్డినేటర్ బద్రినాథ్, డీజీఎం వెంకటరామిరెడ్డి బహుమతులు అందజేశారు. ఏఓ చెన్నకేశవులు, ప్రిన్సిపల్ శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

● కేశవరెడ్డి పాఠశాలలో జరిగిన పోటీల్లో 9వ తరగతి విద్యార్థులు జ్ఞానవిశిష్ట ప్రథమ, నిఖిలేశ్వర్ ద్వితీయ, చరణ్ తృతీయ బహుమతులు సాధించారు. విజేతలకు ఏజీఎం ఎరుకలరెడ్డి బహుమతులు అందజేశారు.

● రాజేంద్రనగరపాలకోన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో 7వ తరగతి విద్యార్థులు చందు ప్రియ ప్రథమ, నూర్ జాస్మిన్ ద్వితీయ, చరణ్‌కుమార్ తృతీయ బహుమతులను దక్కించుకున్నారు. విజేతలకు ప్రధానోపాధ్యాయురాలు రేణుక చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

రాజేంద్రనగరపాలకోన్నత పాఠశాలలో బహుమతులు అందుకుంటూ

ఐదు విద్యుత్తు సబ్‌స్టేషన్లు మంజూరు చేయండి

మంత్రికి వినతి పత్రం అందిస్తూ..

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే : అనంతపురం నగరంలో విద్యుత్తు వినియోగం భారీగా పెరిగింది. లోఓల్టేజీతో నగర ప్రజలు సతమతమవుతున్నారు. నివాసాలు, వాణిజ్య సముదాయాలకు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేయాలంటే మరో అదనంగా ఐదు 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేయాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరారు. మంగళవారం అమరావతిలో రాష్ట్ర విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనంతపురం నగరం, గ్రామీణంలోని లక్ష్మీనగర్, ఆర్టీసీ బస్టాండ్, ఎ.నారాయణపురం, ప్రసన్నాయపల్లి రైల్వేస్టేషన్, కళ్యాణదుర్గం రోడ్డులోని విద్యుత్తు సబ్‌స్టేషన్ల కోసం ప్రతిపాదనలు పంపామన్నారు. అందుకు కావాల్సిన స్థలాలు, అవసరమైన అంచనాలు తయారు చేశామన్నారు. పెరుగుతున్న నగర జనాభా దృష్ట్యా భూగర్భ విద్యుత్తు కేబుల్ ఏర్పాటు చేయాలని కోరామని ఎమ్మెల్యే తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించారని, విద్యుత్తు సబ్‌స్టేషన్లు, భూగర్భ కేబుల్‌పై ప్రతిపాదనలు అధికారులతో చర్చించి నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

బోధన, పరిశోధనలపై దృష్టి సారించాలి

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: డిగ్రీ అధ్యాపకులు బోధనతో పాటు, పరిశోధనలపై దృష్టి కేంద్రీకరించాలని కళాశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు రవీంద్రనాథ్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో మంగళవారం జరిగిన అధ్యాపకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉన్నత విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. నూతన జాతీయ విద్యావిధానం విద్యార్థుల పురోగతికి ఎంతో తోడ్పడుతుందన్నారు. వివిధ అంశాల్లో విద్యార్థులను తీర్చిదిద్దేలా పాఠ్యాంశాలున్నాయన్నారు. అనంతరం కళాశాల ఆవరణంలో నిర్మిస్తున్న నూతన భవనాలు, వసతిగృహం పరిశీలించారు. నూతన భవనాల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం అధ్యాపకసంఘాల వార్షిక క్యాలండర్‌ను విడుదల చేశారు.

వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేస్తున్న నిరుద్యోగులు

అసాంఘిక వ్యక్తుల ఆగడాలను అరికట్టండి

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: సాంఘిక సంక్షేమ వసతిగృహంలో ఆశ్రయం పొందుతూ వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న నిరుద్యోగుల పట్ల కొందరు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన బాధిత నిరుద్యోగులతో కలిసి మంగళవారం ఒకటో పట్టణ సీఐ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశారు. ఎస్కే కాలేజ్ మేనేజిమెంట్ వసతిగృహంలో కొందరు నిరుద్యోగులు ఉంటున్నారు. ఆ హాస్టల్లోకి రాత్రివేళల్లో కొందరు రౌడీమూకలు చొరబడి మద్యం తాగుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. సోమవారం రాత్రి హాస్టల్ ఆవరణలోని ఎలక్ట్రికల్ మీటరు ధ్వంసం చేశారన్నారు. సింటెక్ ట్యాంకులను పగులగొట్టారన్నారు. నిరుద్యోగులపైన దాడులు చేశారన్నారు. ఆకతాయిలకు స్కియాడ్ వాచ్‌మెన్ మారుతీ సహకరిస్తున్నారని, రామకృష్ణ, నాగేంద్రలు అర్ధరాత్రి వరకు వీరంగం సృష్టిస్తున్నారన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయుల క్రికెట్ విజేతగా కళ్యాణదుర్గం జట్టు

అనంతపురం క్రీడలు: జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులకు నిర్వహించిన క్రికెట్ పోటీల్లో కళ్యాణదుర్గం జట్టు విజేతగా నిలిచింది. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన ఫైనల్ పోటీల్లో కళ్యాణదుర్గం జట్టు అనంతపురం జట్టుపై ఏడు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. అలాగే మహిళల విభాగంలో జరిగిన జిల్లాస్థాయి త్రోబాల్ పోటీల్లో గుంతకల్లు జట్టు విజేతగా నిలిచింది. ఈ జట్టు అనంతపురం, కళ్యాణదుర్గం జట్లపై విజయం సాధించి గుంతకల్లు జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. గుంతకల్లు డివిజన్ జట్టులోని లక్ష్మి ఉత్తమ క్రీడాకారిణిగా అవార్డు సొంతం చేసుకున్నారు.

రాష్ట్ర పోటీలకు ఎంపికైన క్రికెట్ జట్టు ఇదే: చంద్రమౌళి, రామాంజనేయులు, వెంకటేశ్వర రెడ్డి, మల్లిలేటి, రామానుజన్, వరప్రసాద్, అబ్బులేసావ్, మధు, చంద్రశేఖర్, హుస్సేన్ సాహెబ్, మహేష్ కుమార్, కార్తిక్, అక్రమ్‌బాష, ప్రవీణకుమార్, చంద్రారావు, చంద్రశేఖర్

త్రోబాల్ జట్టు

ఇందుమతి, సరస్వతి, నాగమ్మ, ప్రమీల, ఉదయశ్రీ, లక్ష్మీదేవి, వినీత, సునీత, వసంత, జ్యోతి, వరలక్ష్మి.

పచ్చదనం.. బూడిద

రాప్తాడు నుంచి బెంగళూరుకి వెళ్లే 44వ జాతీయ రహదారిపై ఆదివారం బొమ్మేపర్తి సమీపంలో డివైడర్ల మధ్య గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో చెట్లుకాలిపోయాయి. పచ్చదనం పెంచేందుకు పెంచిన చెట్లను గుత్తేదారులు నిర్వహణ పనులు చేపట్టకపోవడంతో ఎండు గడ్డి పెరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టినప్పుడు ఏటా వందలాది చెట్లు కాలిబూడిదవుతున్నాయి. జాతీయ రహదారుల విభాగం అధికారులు నిర్వహణ సక్రమంగా చేపడితే పచ్చదనం మరింత పెరిగే అవకాశముంది. జాతీయ రహదారిపై మంటలు రావడంతో ద్విచక్ర వాహనదారులకు ప్రమాదం తలెత్తే ఆస్కారం ఉంది.

- న్యూస్‌టుడే, రాప్తాడు

దర్గాగా.. పాదబాట ఆక్రమణ

జాతీయ రహదారిపై వాహనాలు రాకపోకలు అధికంగా ఉంటాయనే పాదచారుల కోసం ఫుట్‌పాత్‌లను నిర్మించారు. కానీ వాటిని కూడా కొంత మంది దర్జాగా ఆక్రమించుకొని నిర్మాణాలు ఏర్పాటు చేశారు. అనంతపురం-కదిరి వెళ్లే జాతీయ రహదారి టీవీ టవర్ వద్ద స్టీల్ దుకాణానికి చెందిన ఓ యజమాని షాప్ వారు దర్జాగా ఆక్రమించి ఫుట్‌పాత్‌పై అడ్డంగా నిర్మాణం చేపట్టారు. శివకోటి దేవాలయం నుంచి పంగల్‌రోడ్డు వరకు ఫుట్‌పాత్‌పై దుకాణంలోని సామగ్రిని పెడుతుండడంతో పాదచారులు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. **- న్యూస్‌టుడే, రాప్తాడు**



మలుపులో జరజాగ్రత్త!

వాహన రాకపోలకు అంతరాయం కలగకుండా రోడ్డు మధ్యలో ట్రాఫిక్ నియంత్రణ కోసం ఉపయోగించే బారికేడు ప్రమాదంగా మారింది. ఆదిమూర్తి నగర్ పర్యాటకశాఖ మ్యూజియం నుంచి ఆర్ అండ్ అతిథి భవనానికి వెళ్లే దారి మలుపులో రోడ్డుపై బారికేడు కిందపడింది. వాహనదారులు ఒక్కసారిగా మలుపులో వేగంగా వస్తూ గమనించకుండా ప్రమాదాల బారిన పడుతున్నారు. రాత్రిళ్లు పరిస్థితి దారుణంగా ఉంటోంది. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

-న్యూస్‌టుడే, కమలానగర్

చేనేతల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలి

తపోవనం (అనంత గ్రామీణం): ఆరుగాలం కష్టించి పనిచేసే చేనేత కార్మికులకు సంక్షేమ పథకాల అమలులో ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనరసింహులు విజ్ఞప్తి చేశారు. శిల్క్ కొనుగోలుకు రాయితీ శాతం పెంచి ఉచిత విద్యుత్తు అమలు తక్షణమే చేయాలని ఆయన కోరారు. మంగళవారం ఆర్ అండ్ బీ అతిథి గృహంలో చేనేత కులాల ఐక్యవేదిక నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతపురం నగరంలో నేతన్న విగ్రహం ఏర్పాటు స్థలం పరిశీలిస్తున్నామని తెలిపారు. చేనేత ఉపకులాలను ఏకతాటిపైకి తెచ్చి సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యం ఇచ్చేలా ప్రభుత్వం ఒత్తిడి తెస్తామన్నారు.

జూడో ఛాంపియన్లకు అభినందనల వెల్లువ

ఛాంపియన్లను అభినందిస్తున్న కలెక్టర్ ఆనంద్

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి జూడో ఛాంపియన్ షిప్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు పతకాల పంట పండించారు. ఓవరాల్ ఛాంపియన్ షిప్ టైటిల్‌ను అనంతపురం కైవసం చేసుకుంది. జూనియర్ బాలుర విభాగంలో అర్జున్, గోవర్ధన్, యువరాజులు, బాలికల విభాగంలో వెన్నెల, సాయిహర్షితలు క్యాడెట్ విభాగంలో సంతోష్, సాయిహర్షిత, యువరాజ్‌లు పతకాలు సాధించారు. రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించి జిల్లాకు సగర్వంగా వచ్చిన క్రీడాకారులను కలెక్టర్ ఓ. ఆనంద్ అభినందించారు. డీఎస్‌డీఓ ఎస్‌ఎం మంజుల, జూడో సంఘం కార్యదర్శి గోవిందు, సీనియర్ క్రీడాకారిణి పార్వతి తదితరులు పాల్గొన్నారు. జాతీయస్థాయికి ఎంపికైన వారు మరింత సాధన చేసి అక్కడ కూడా పతకాలు సాధించి రాష్ట్రానికి పేరు తేవాలని పిలుపునిచ్చారు.

క్రిస్మస్ వేడుకలకు చర్చిల ముస్తాబు

విద్యుద్దీపాలంకరణలో ఎస్‌ఐయూ చర్చి

క్రిస్మస్ సరంజామ కొనుగోలు చేస్తున్న క్రైస్తవులు

అనంత సాంస్కృతికం: కరుణామయుడి జన్మదినం సందర్భంగా అత్యంత వైభవంగా జరుపుకొనే క్రిస్మస్ వేడుకలకు ప్రతి చర్చిలో కళాత్మక రూపాలను ఏర్పాటు చేశారు. ప్రతిచోట స్టార్ గుర్తులను ఏర్పాటు చేసి క్రిస్మస్ వేడుకల సంకేతాలను తెలియచేస్తున్నారు. విద్యుద్దీపాలంకరణలో చర్చిలు కళకళలాడుతున్నాయి.

సీఐ శ్రీకాంత్‌కు నాయకుల పరామర్శ

తపోవనం, ఆర్కేనగర్:: ఓ ఉన్మాది దాడిలో గాయపడిన సీఐ శ్రీకాంత్ యాదవ్‌ను జనసేన రాష్ట్ర నాయకులు పరామర్శించారు. సీఐ నివాసానికి జనసేన రాష్ట్ర కార్యదర్శి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ భవానీ రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు జయరామిరెడ్డి, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఈశ్వరయ్య, నగర కమిటీ నాయకులు వెళ్లి పరామర్శించారు. మరోవైపు సీపీఐ నాయకులు, నగర కార్యదర్శి శ్రీరాములు శ్రీకాంత్‌ను పరామర్శించారు.

అవీ.. ఇవీ..

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ఆత్మకూరు: ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఎస్ఐ లక్ష్మణ రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మంగళవారం చట్టాలపై అవగాహన కల్పించారు. చిన్నారులు, మహిళల కోసం నేడు ప్రత్యేక చట్టాలు ఉన్నాయన్నారు. 18 సంవత్సరాల లోపు వివాహం చేయాలని చూసినా, ఎవరయినా వేధిస్తున్నా వెంటనే పోలీసు సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. ప్రధానంగా పోక్సో లాంటి చట్టాల గురించి తెలియక ఎంతోమంది తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని చెప్పారు.

చిన్నకదిరయ్య ఆలయ హుండీ లెక్కింపు

రాప్తాడు: రాప్తాడు మండలం మరూరు గ్రామంలోని చిన్నకదిరయ్య స్వామి దేవస్థానంలో మంగళవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. రూ.8,70,825 ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు, గుడికాపులు తెలియజేశారు. సంవత్సరంపాటు ఆలయానికి వచ్చే భక్తులు స్వామివారికి అందించిన రెండు హుండీలు ఉదయం నుండి సాయంకాలం దాకా లెక్కింపు ప్రక్రియ కొనసాగించారు

తాగునీటి యంత్రం వితరణ

ఆత్మకూరు: మండలంలోని పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ సేవలో ఎస్‌బీఐ పాల్గొనడం సంతోషంగా ఉందని డిప్యూటీ జనరల్ మేనేజర్ హేమ పేర్కొన్నారు. పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో తాగునీటి యంత్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఆత్మకూరు ఎస్‌బీఐ శాఖ ఆధ్వర్యంలో ఆలయానికి లక్షల రూపాయలు విలువ చేసే తాగునీటి యంత్రాన్ని అందించామన్నారు. ఎంతోమంది భక్తులు ఆలయానికి వచ్చినా తాగునీటికి ఇబ్బంది పడుతున్నారని వివరించారు. అతను అధికారులు విన్నపం మేరకు వెంటనే తాగునీటి యంత్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.

చేనేత కార్మికుడి విగ్రహం ఏర్పాటు చేయాలి

కమలానగర్ : అనంత నగరంలో చేనేత కార్మికుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చేనేత కులాల ఐక్య వేదిక కమిటీ నాయకులు లక్ష్మీనరసింహులు, బండి శ్రీనివాసులు, మారుతి గోవింద ప్రసాద్, సదాశివం పేర్కొన్నారు. మంగళవారం ఆర్ అండ్ అతిథి భవనంలో వారు మాట్లాడుతూ.. ఈనెల 25న నగరంలో ఉన్న మొదటి రోడ్డులో దేవాంగ కల్యాణ మండపంలో చేనేత కులాల ఐక్య వేదిక కమిటీ నాయకులు ఎన్నుకొని, చేనేతల అభివృద్ధిపై పోరాటాలు చేస్తామన్నారు.

ఆరోపణల్లో వాస్తవం లేదు

అరవిందనగర్, : మోటారు సైకిలు ట్యాంక్ కెపాసిటీకి మించి ఎక్కువ పెట్రోలు ఎలా వేస్తారని వాహనదారుడు ఒకరు చేసిన ఆరోపణలో వాస్తవం లేదని ఎంజీ పెట్రోలు బంక్ ప్రతినిధులు ప్రకటనలో తెలిపారు. ఈనెల 22న సోషల్ మీడియాలో యంజీ పెట్రోలు బంకుకు సంబంధించి వచ్చినియోపై ఆయన వివరించిన మేరకు ఏ పెట్రోలు ట్యాంక్‌లో అయినా కంపెనీ చెప్పిదాని కంటే కొంత ఎక్కువ పెట్రోలు పడుతుందని సోషల్ మీడియాలో వచ్చిన ప్రతీది వాస్తవం కాదని వినియోగదారులకు ఎలాంటి నష్టం జరగదని ఆయన హామీ ఇచ్చారు.

మొక్కల పెంపకంపై హర్షం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: మండలంలోని ముట్టాల సచివాలయం ఆవరణంలో మొక్కల పెంపకంపై జడ్పీ సీఈవో శివ శంకర్ హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని ముట్టాల పంచాయతీనికి మంగళవారం జడ్పీ సీఈవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామాల్లో చెత్త సేకరించేందుకు సిబ్బంది నిత్యం ఇంటింటా తిరగాలన్నారు. సేకరించిన చెత్తను విధిగా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి తరలించాలన్నారు.

మొక్కలను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో శివశంకర్

నిధుల మంజూరు, ఖర్చుపై ఎమ్మెల్యే ఆరా

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : పంచాయతీల్లో 15వ ఆర్థిక సంఘం నిధులు ఇష్టానుసారంగా ఖర్చు పెట్టి, ఖజానాను ఖాళీ చేయవద్దని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. మంగళవారం అనంతపురం క్యాంపు కార్యాలయంలో రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం గ్రామీణం మండలాల ఎమ్పీడీవోలు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పంచాయతీల వారీగా నిధులు ఎంత వచ్చాయి. ఇప్పటివరకు ఎంత ఖర్చు చేశారు. ఏఏ పనులకు ఎంత ఖర్చు చేశారన్న దానిపై ఎమ్మెల్యే ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులను కొంతమంది సర్పంచులు ఇష్టానుసారంగా నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలిసిందని, ఇది పద్ధతి కాదన్నారు.

వ్యవసాయంపైనే మక్కువ

కూలీలతో కలసి మిరపను తొలగిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, న్యూస్‌టుడే : వ్యవసాయంలో ఉన్న సంతృప్తి ఏ రంగంలోనూ లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని వెంకటాపురంలోని వ్యవసాయ క్షేత్రాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత ఉదయం 7 గంటలకే సందర్శించారు. అప్పుడే పనుల్లోకి వస్తున్న కూలీలతో మమేకమై వారితో ఎంతో ఆప్యాయంగా పలకరించి, వారితో కలసి పనుల్లో పాల్గొన్నారు. అంతకుముందు తన వ్యవసాయ పొలంలో సాగుచేసిన చీనీ, టమాటా, వంకాయ, సొరకాయ, ముల్లంగి, బంతిపూల సాగు, దిగుబడులను పరిశీలించారు. అనంతపురం జిల్లాలో వ్యవసాయం అంటే ఎంతో కష్టమని, అలాంటి చోట కష్టాలు, నష్టాలకు ఎదురొడ్డి వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. రైతులకు కూటమి ప్రభుత్వం ఎంతో సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.

ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గంలోకి ఎస్కేయూ విద్యార్థి

ఎస్కేయూ, న్యూస్‌టుడే: అఖిల భారత విద్యార్థి పరిషత్తు (ఏబీవీపీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎస్కేయూకి చెందిన రాజేష్‌నాయక్ ఎంపికయ్యారు. ఇటీవల ఒంగోలులో జరిగిన రాష్ట్ర మహాసభల్లో ఆయనను ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.

ప్రెస్‌క్లబ్ మూసివేత

కమలానగర్: నగరంలోని టవర్ క్లాక్ సమీపంలో ఉన్న ప్రెస్‌క్లబ్‌ను అధికారులు మంగళవారం సీజ్ చేశారు. జర్నలిస్ట్ సంఘాల నాయకులు ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి నోచుకోవడం లేదని, ప్రెస్‌క్లబ్ నిర్వహణకు చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు వినతిపత్రం అందించారు. ఈ నేపథ్యంలో ప్రెస్‌క్లబ్ నిర్వహణకు అవసరమైన కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, అంతవరకు ప్రెస్‌క్లబ్‌లో కార్యకలాపాలు ఆపాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

ఓవరాల్ ఛాంపియన్‌గా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: పాలిటెక్నిక్ కళాశాలల ప్రాంతీయ క్రీడా పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌గా అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నిలిచింది. ప్రాంతీయ పాలిటెక్నిక్ కళాశాలల-2025 క్రీడోత్సవాలు స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగాయి. మంగళవారం ఈ క్రీడా పోటీలు ముగిశాయి. ముఖ్య అతిథిగా సాంకేతికవిద్య ఉప సంచాలకులు ఎస్.వి.వి.రమణ హాజరయ్యారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

అనంత నగరపాలక: కుటుంబ న్యాయస్థానం ఏడో అదనపు జిల్లా జడ్జి కోర్టులో ఇద్దరిని కుటుంబ కౌన్సెలింగ్ సైకాలజిస్టుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. అభ్యర్థి న్యాయమూర్తి, ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రులై ఉండాలి. సామాజిక శాస్త్రం, మనస్తత్వశాస్త్రంలో చదివిన వారికి ప్రాధాన్యం ఇస్తారు. 35 ఏళ్ల నుంచి 65 ఏళ్ల లోపు వారు అర్హులు. వివరాలను పూర్తి చేసి 2026 జనవరి 20లోగా అందజేయాలన్నారు.

వ్యాయామ అధ్యాపకులపై చర్యలు తీసుకోవాలి

ఎస్కేయూ, న్యూస్‌టుడే: ఎస్కేయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి, కేఎస్ఎన్ మహిళా డిగ్రీ కళాశాల వ్యాయామ అధ్యాపకునిపై చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. డిగ్రీ విద్యార్థినులపై దురుసుగా ప్రవర్తిస్తున్న వ్యాయామ అధ్యాపకుడు, అందుకు సహకరిస్తున్న స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జి వీసీ అనిత, రిజిస్ట్రార్ రమేష్‌బాబు, ఆర్జేడీ రవీంద్రనాథ్‌లకు మంగళవారం వినతిపత్రాలు వేరువేరుగా సమర్పించారు. ఆ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌యాదవ్, పీఎస్ఎఫ్ఐ ఆలం, ప్రతిభా భారతి, కార్తికేయ, సోయబ్, శివ, ఫయాజ్ పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు అన్నమయ్య

అందాల తార.. అరుదెంచు వేళ

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: క్రిస్మస్ పర్వదినానికి జిల్లావ్యాప్తంగా చర్చిలను క్రైస్తవ సోదరులు ముస్తాబు చేశారు. రంగు రంగుల విద్యుత్ దీపాలతో చూడముచ్చటగా అలంకరించారు. కడప సీఎస్ఐ సెంట్రల్ చర్చిలో ఏర్పాటు చేసిన 21 అడుగుల క్రిస్మస్ ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వలయాకారంలో ఏసు పుట్టుకను తెలుపుతూ చిత్రాలతో కూడిన పశువుల పాకలను అందంగా ఏర్పాటు చేశారు. పలు చర్చిల్లో బుధవారం రాత్రి 11 గంటల నుంచి ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభం కానున్నాయి.

శాస్త్రోక్తంగా అధ్యయనోత్సవం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: పవిత్ర ధనుర్మాసంలో భాగంగా అయిదో రోజైన మంగళవారం ఒంటిమిట్ట కోదండ రామాలయంలో అధ్యయనోత్సవాల పూజలు శాస్త్రోక్తంగా సాగాయి. రంగ మండపంలో సీతారామలక్ష్మణ ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలు, ఆభరణాలు, పుష్పమాలికలతో సుందరంగా అలంకరించారు. మహిమాన్విత పురుషోత్తముడిని దర్శించుకున్న భక్తులు దివ్యానుభూతి పొందారు. ప్రాచీన కట్టడాలు, శిల్ప సోయగాన్ని చూసిన యాత్రికులు మురిసిపోయారు.

దయచేసి వినండి.. రైలు గడువు పొడిగించారు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: తిరుపతి నుంచి కడప మీదుగా హర్యానాలోని హిస్సార్‌కు వెళ్లే వారాంతపు ప్రత్యేక రైలును వచ్చే ఏడాది ఫిబ్రవరి 15 వరకు పొడిగించినట్లు కడప రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ తెలిపారు. తొలుత డిసెంబరు 24 వరకే నడపాలని అధికారులు నిర్ణయించారని, ప్రయాణికుల రద్దీ దృష్ట్యా పొడిగించినట్లు ఆయన పేర్కొన్నారు. తిరుపతిలో ప్రతి బుధవారం రాత్రి 11.30 గంటలకు బయలుదేరి రాజంపేటకు అదేరాత్రి 1.20కి చేరుకుంటుంది. కడపకు 2.30, ఎర్రగుంట్లకు 3.15 గంటలకు చేరుకుని.. గుంతకల్లు, కర్నూలు, కాచిగూడ, నిజామాబాద్, నాందేడ్, సూరత్, వడోదర, అజ్మీర్ మీదుగా హిస్సార్‌కు శనివారం మధ్యాహ్నం 2 గంటలకు చేరుకుంటుందని వివరించారు.

అర్జీ.. గాలికొదిలేసి..

ఫిర్యాదుల పరిష్కారంపై పెదవి విరుపు

రాష్ట్ర ప్రభుత్వం నుంచీ తీవ్ర అభ్యంతరాలు

- ఈనాడు, కడప

రెవెన్యూ శాఖలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) అత్యంత కీలకమైన వాటిలో ఒకటిగా ప్రభుత్వం భావిస్తోంది. క్షేత్రస్థాయిలో అధికారులు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పారదర్శకత లోపించిందంటూ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అర్జీదారుల నుంచి ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయాలు సేకరించగా దాదాపు 50 శాతం మంది పెదవి విరిచినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ప్రజలు అందించే అధిక శాతం అర్జీల విషయంలో పరిష్కారం చూపకపోయినా లెక్కల్లో మాత్రం చేసినట్లు నమోదు చేస్తుండడం పైనా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



రాయచోటి కలెక్టరేట్‌లో ఫిర్యాదులు అందిస్తున్న ప్రజలు

■ పుల్లంపేట మండలం అనంతసముద్రంలో వైకాపా ప్రజాప్రతినిధి ఒకరు ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారని, ప్రశ్నించిన వారిపై దాడులు చేశారని, అటవీ భూముల్నీ కాజేశారంటూ అదే గ్రామానికి చెందిన సుభాష్‌రెడ్డి అర్జీని సీఎంకు అందజేశారు. పరిశీలించిన ఆయన చర్యలకు ఆదేశించారు. అందుకు సంబంధించిన ఆదేశాలు జిల్లా స్థాయి నుంచి మండలానికి అందినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

■ మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయ దస్త్రాల దహనం అనంతరం అప్పటి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోదియా బాధితులను కలిశారు. ఆర్జీలు స్వీకరించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికీ వాటిలో సింహభాగం అపరిష్కృతంగానే ఉన్నాయి. జేసీ కోర్టులోని పలు కేసులదీ ఇదే పరిస్థితి. ఘటన చోటుచేసుకుని ఏడాదిన్నర కావస్తున్నా నిందితులను పట్టుకోకపోగా.. బాధితులకూ న్యాయం చేయలేదు.

అట్టడుగున అన్నమయ్య

■ రాష్ట్ర వ్యాప్తంగా జాయింట్ ఎల్‌పీఎంల సంఖ్య 4,90,804 ఉన్నట్లు అధికారిక గణాంకాలు తెలుపుతుయి. వీటిలో అత్యధికంగా విజయనగరం జిల్లా(1,15,095)లో ఉండగా.. ఆ తర్వాత అన్నమయ్య(44,993) జిల్లాలో ఉన్నాయి.

■ జాయింట్ ఎల్‌పీఎంలపై మొత్తం 2,54,794 దరఖాస్తులు అందితే తిరస్కరణ శాతం పరంగా రాష్ట్ర సగటు 18.25 ఉంటే.. అన్నమయ్య జిల్లాలో 46.18%. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వం సూచించింది.

■ 22ఏ జాబితా నుంచి తొలగింపునకు సంబంధించి గత జూన్ 15 నుంచి ఈ నెల 12 వరకు మీసేవా/జీఎస్‌డబ్ల్యూఎస్ ద్వారా 6,846 దరఖాస్తులు అందగా.. ఇప్పటి వరకు 809 దరఖాస్తులు(11.8%) మాత్రమే పరిష్కారమయ్యాయి. 6,017 అపరిష్కృతంగా ఉన్నట్లు అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ఈ విషయంలోనూ రాష్ట్రంలో అన్నమయ్య(572) రెండోస్థానంలో నిలిచింది.

● **పరిష్కారం దిశగా అడుగులు:** తిరస్కరించిన దరఖాస్తులపై కఠిన ఆడిట్ ప్రక్రియ అమలుకు ప్రభుత్వం ఇటీవల కలెక్టర్ల సదస్సులో నిర్ణయించింది. ఈ మేరకు సీసీఎల్ఏ/ జిల్లా కలెక్టర్ ఆడిట్ బృందాలు యాదృచ్ఛికంగా తిరస్కరించిన కేసులు పరిశీలించనున్నాయి. ఆడిట్ చేసిన కేసుల్లో పరిష్కారానికి సంబంధించిన ప్రతి అంశాన్ని సమగ్రంగా అంచనా వేయనున్నారు. తద్వారా పరిష్కారాల్లో పారదర్శకత, బాధ్యత మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. అధికారులు, సిబ్బందిలోనూ జవాబుదారీతనం పెంచే దిశగా చర్యలు మొదలయ్యాయి.

పోలీసుల ఆట ముగిసింది

విధి నిర్వహణలో నిత్యం తలమునకలై ఉండే పోలీసులు క్రీడాకారులుగా మారారు. గెలుపు కోసం నువ్వా నేనా అన్నట్లు వివిధ పోటీల్లో తలపడ్డారు. వార్షిక క్రీడా పోటీల్లో భాగంగా రాయచోటి జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలోని పరేడ్ మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ క్రీడలు మంగళవారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలను అభినందించారు. **- న్యూస్‌టుడే, రాయచోటి**

ఓహో ముస్తాబు అదిరింది

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో పలు మార్పులు చేపట్టింది. వంద శాతం ఉత్తీర్ణత సాధనతో పాటు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. తాజాగా వ్యక్తిగత పరిశుభ్రతకూ పెద్దపీట వేస్తోంది. అందులో భాగంగా ముస్తాబు కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈ నెల 20న కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు.

కంభంవారిపల్లె పాఠశాలలో ఏర్పాటు చేసిన ముస్తాబు సామగ్రి

- జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు: 2,177
- అందులోని విద్యార్థుల సంఖ్య: 1,33,626 మంది
- జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు: 554
- మొత్తం విద్యార్థులు: 1,07,400 మంది

● **ఆరోగ్యానికి పెద్దపీట:** సాధారణంగా పరిశుభ్రత పాటించకనే విద్యార్థులు అనారోగ్యానికి గురవుతుంటారు. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది. ప్రతి తరగతి గదిలో ముస్తాబు కార్నర్ ఏర్పాటుకు ఆదేశించింది. ఇంటి వద్ద సరిగా తయారై రాని పిల్లలను ఉపాధ్యాయులు ముస్తాబు కార్నర్‌కు పంపించి ముఖం కడుక్కొని, తల దువ్వుకున్నాకే తరగతి గదిలోకి అనుమతిస్తారు. పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రతను అలవాటుగా మార్చుకోవడం ఆరోగ్యంగా ఉండటంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని నిపుణులు చెబుతున్నారు. కార్యక్రమం అమలులో భాగంగా ఇప్పటికే ప్రతి తరగతి గది, వసతి గృహంలో ముస్తాబు కార్నర్ ఏర్పాటు చేశారు. అక్కడ దువ్వెన, తువ్వాలు, సబ్బు, నెయిల్ కట్టర్, హ్యాండ్ వాష్, నీటి బకెట్ ఉంచారు. అద్దం, ముస్తాబు సామగ్రి కూడా ఏర్పాటు చేశారు.

సకల జనుల కాంక్ష ఎగిసింది

రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని కోరుతూ మంగళవారం తలపెట్టిన బంద్ విజయవంతమైంది. ఐకాస నాయకుల పిలుపు మేరకు ప్రజా సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు జిల్లా సాధన పోరులో భాగస్వాములయ్యారు. వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసి వేశారు. మహిళలు గొబ్బిళ్లు ఆడుతూ నిరసన తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసు అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

- న్యూస్‌టుడే, రాజంపేట

లేడీ ప్రొఫెసర్.. అమ్మో యమ డేంజర్

కడపలో పీజీ వైద్య విద్యార్థులకు వేధింపులు

కడప, సర్వజన ఆసుపత్రి, న్యూస్‌టుడే: ఆమె కడప ప్రభుత్వ వైద్య కళాశాలలో ఓ ప్రొఫెసర్. ఇంట్లో నుంచి అడుగు తీసి బయట పెట్టినప్పటి నుంచి తనకు సకల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఏదేని పని నిమిత్తం వేరే ప్రాంతానికి వెళ్లాల్సి వస్తే కారు.. అక్కడ బస చేసేందుకు ఖరీదైన హోటలు.. తినేందుకు రుచికరమైన ఆహార పదార్థాలు ఉండాలంటూ హుకూం జారీ చేస్తున్నారు. అందుకుగాను తన వద్ద విద్యనభ్యసించే పీజీ వైద్య విద్యార్థులను తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారు. విసిగి వేసారి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు ఉండకపోవడంతో మరింత రెచ్చిపోతున్నారు.

● **మార్కులేయనంటూ బెదిరింపులు:** పీజీ విద్యార్థులను సదరు మహిళా ప్రొఫెసర్ పురుగుల్లా చూస్తున్నారు. ఇటీవల కర్నూలులో నిర్వహించిన ఓ కార్యక్రమానికి ఆమె వెళ్లాల్సి వస్తే చందాలతో అద్దె కారు, ఖరీదైన హోటల్‌లో గది, అక్కడ ఉన్నన్ని రోజులు అవసరమైన వసతులను చూసుకున్నారు. ఈ విషయాలపై ముగ్గురు ప్రొఫెసర్లతో ఓ కమిటీ విచారించినా ఎలాంటి చర్యలు లేవు. విధుల పరంగా ఎలాంటి బాధ్యతలు అప్పగించినా చేస్తామని.. అలా కాకుండా మానసికంగా వేధింపులకు గురిచేస్తుండటాన్ని భరించలేపోతున్నామని చెబుతున్నారు. రానున్న పరీక్షల్లో మార్కులు వేయనంటూ బెదిరిస్తుండటంతో ఏంచేయాలో పాలుపోవడం లేదని ఆందోళనకు గురవుతున్నారు. విధి లేక గవర్నర్, డీఎంఈని, వైద్యశాఖ బోర్డును కలిసేందుకు సిద్ధమవుతున్నారు.

ప్రిన్సిపల్ ఏమంటున్నారంటే..: మహిళా ప్రొఫెసర్ వేధింపుల విషయాన్ని ఆ కళాశాల ప్రిన్సిపల్ జమున వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించింది. ఇందుకు ఆమె మాట్లాడుతూ.. అందరినీ విచారించి నివేదిక రూపొందించామన్నారు. సదరు విచారణ నివేదిక డీఎంఈ వద్ద ఉందని చెప్పారు. ప్రొఫెసర్‌పై చర్యలు తీసుకునే అధికారం తనకు లేదని తెలిపారు.

ఈసారైనా అమృత్ అందేనా!

అసంపూర్తిగానే పథకం పనులు

త్వరితగతిన పూర్తికి ఆదేశాలు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: మదనపల్లె పురపాలక సంఘం జనాభా రెండు లక్షలు. వీరికి తాగునీరు అందించేందుకు పట్టణ శివారు ప్రాంతంలో రెండు వేసవి జలాశయాలను గతంలో నిర్మించారు. వీటిని హెచ్ఎన్ఎస్ఎస్ కాలువకు అనుసంధానం చేశారు. బెంగళూరు రోడ్డు చిప్పిలి సమీపంలో ఒకటి, పుంగనూరు రోడ్డు గుంటివారిపల్లె వద్ద ఒక వేసవి జలాశయాలను నిర్మించారు. కృష్ణా జలాలను హంద్రీనీవా కాలువ ద్వారా తెచ్చి వేసవి జలాశయాలను నింపి పట్టణ ప్రజలు దాహార్తి తీర్చాలని నిర్ణయించారు. వేసవి జలాశయాల్లో ఇన్‌టెక్‌వెల్, మొరవ పనులు ఆగిపోయాయి.

మదనపల్లె మండలం చిప్పిలి వద్ద నిర్మించిన వేసవి జలాశయంలో పెండింగ్‌లో ఉన్న ఇన్‌టెక్‌వెల్

● **ఆరు నెలల్లో పూర్తికి ఆదేశం:** ఈ నేపథ్యంలో గత నవంబర్ 29న ఈఎన్‌సీ ప్రభాకరరావు మదనపల్లె వచ్చారు. చిప్పిలి వేసవి జలాశయాన్ని సందర్శించారు. ఆరు నెలల్లో ఇన్‌టెక్‌వెల్, డబ్ల్యూటీపీ పెండింగ్ పనులు పూర్తి చేయాలని స్థానిక ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో అమృత్ 2.0 కింద రూ. 29.98 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రొక్యూర్‌మెంటు పద్ధతిలో టెండర్లు నిర్వహించి పనులు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించారు.

ఏళ్లతరబడి నిరుపయోగం

చిప్పిలి వేసవి జలాశయంలో పెండింగ్‌లో ఉన్న ఇన్‌టెక్‌వెల్ నిర్మాణంతో పాటు డబ్ల్యూటీపీ పనుల పూర్తికి ప్రజారోగ్య శాఖ ఆధ్వర్యంలో టెండర్లు నిర్వహించారు. చిప్పిలి సమీపంలో గుట్టపైన ఒకటి, పుంగనూరు రోడ్డు నవోదయ విద్యాలయం వద్ద ఒక డబ్ల్యూటీపీ నిర్మించారు. చెన్నైకు చెందిన ఒక సంస్థ ట్రయల్ రన్ కూడా నిర్వహించి ప్రజారోగ్య శాఖకు అప్పగించింది. అయితే వేసవి జలాశయాల పనులు పూర్తికాకపోవడంతో ఇవి సంవత్సరాల తరబడి నిరుపయోగంగా ఉండిపోతున్నాయి.

మొక్కే కదా అని వదిలేయొద్దు

కలవర పరుస్తున్న వయ్యారి భామ

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: వయ్యారి భామ అనేది ఓ కలుపు మొక్క. శాస్త్రీయ నామం పార్థీనియం. పూలు ఆకర్షణీయంగా ఉంటాయి. చిన్నారులు సరదాగా ముక్కు పుడకలా పెట్టుకుని ముచ్చట పడతారు. చామంతి ఆకులను పోలి ఉంటాయి. గాలికి అటూ ఇటూ ఊగుతూ వయ్యారం ఒలకబోస్తున్నట్లుంటాయి. అందుకే వయ్యారి భామగా పిలుస్తుంటారు. వాస్తవానికి ఇదో కలుపు మొక్క. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అంతమొందించాలని ఎన్ని ప్రయత్నాలు చేసిన మళ్లీ మళ్లీ పుట్టుకొస్తూనే ఉంది.

నిలువెల్లా విషం

వయ్యారి భామ మొక్క అన్ని భాగాల్లో పార్థినిస్ అనే విష పదార్థం ఉంటుంది. తద్వారా మనుషులకే కాకుండా పశువులకూ ఆరోగ్య సమస్యలు తెస్తుంది. సుమారు రెండు మీటర్ల ఎత్తు పెరుగుతుంది. మొలకెత్తిన నాలుగు నుంచి ఆరు వారాల్లోనే పూత దశకు చేరుకుంటుంది. 10 వేల నుంచి 25 వేల విత్తనాలను ఉత్పత్తి చేస్తుంది. దీని విత్తనాలు గాలిలో సుమారు మూడు కిలో మీటర్ల వరకు వ్యాపిస్తాయి.

● **ఆరోగ్యానికి హానికరం:** మొక్కల పుప్పొడి అనారోగ్య సమస్యలు తెస్తోంది. శ్వాసకోశ, చర్మ వ్యాధులకు కారణమవుతుంది. విష జ్వరాలు, కళ్లు ఎర్రబడటం, ఉబ్బసం, కళ్ల వాపులు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. గడ్డితో పాటు మేస్తే పశువుల్లోనూ ఊపిరితిత్తుల వ్యాధులు, తీవ్ర జ్వరంతో పాటు వెంట్రుకలు రాలిపోవడం, పాల ఉత్పత్తి తగ్గడానికి కారణమవుతాయి. రైతులు వయ్యారి భామ మొక్కల నిర్మూలనకు ఏటా చాలా శ్రమిస్తుంటారు. రసాయనాలు వాడినా నిర్మూలన అంతంత మాత్రమే. ఈ మొక్కను పీకేసిన తర్వాత ఎండబెట్టి దహనం చేయాలి. ఎక్కడ కనిపించినా వేర్లతో సహా పీకి కాల్చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

జనంబాట పట్టిన కరెంటోళ్లు

పుట్టావాండ్లపల్లెలో సీఎండీ పర్యటన

పీలేరు, న్యూస్‌టుడే: విద్యుత్తు సక్రమంగా సరఫరా అవుతుందా! విద్యుత్తు తీగలు తక్కువ ఎత్తులో ఎక్కడైనా వేలాడుతున్నాయా! సిబ్బంది మరమ్మతులు సకాలంలో చేస్తున్నారా! అని ఎస్పీడీసీఎల్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్(సీఎండీ) శివశంకర్ ఆరా తీశారు. కరెంటోళ్ల జనంబాట కార్యక్రమంలో భాగంగా పీలేరు మండలం గూడరేవుపల్లె పంచాయతీ పుట్టావాండ్లపల్లెలో ఆయన మంగళవారం పర్యటించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మరమ్మతుల్లో జాప్యం చోటుచేసుకుంటే ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ సీఎండీకి తెలపాలని సూచించారు. పొలాల వద్దకు వెళ్లి వ్యవసాయ బోర్ల వద్ద మీటర్ల ఏర్పాటులో ఏమైనా ఆలస్యమవున్నదీ లేనిదీ తెలుసుకున్నారు. రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్‌లు, స్మార్ట్ మీటర్లపై అవగాహన కల్పించారు. గ్రామంలో తన దృష్టికి వచ్చిన పద్నాలుగు సమస్యల్లో ఐదింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన వాటికి త్వరలో పరిష్కారం చూపించాలని అధికారులను ఆదేశించారు. సీఎండీ వెంట ఎస్పీడీసీఎల్ ఈఈ వై. చంద్రశేఖరరెడ్డి, డీఈఈ అమీర్‌బాషా, రూరల్ ఏఈ రామ్మూర్తి, సీనియర్ సహాయకులు రఫీ ఉన్నారు.

గూడరేవుపల్లె పంచాయతీ పుట్టావాండ్లపల్లెలో ప్రజలతో మాట్లాడుతున్న సీఎండీ శివశంకర్

గుర్రంకోటలో శునకాలకూ సమాధులు

కోటలో చెక్కు చెదరని నిర్మాణం

రాయచోటి, గుర్రంకొండ, న్యూస్‌టుడే: రాజుల చరిత్ర రాళ్లు, కట్టడాల రూపంలో ఇంకా కళ్లెదుటే సాక్షాత్కరిస్తోంది. ఇందుకు గుర్రంకొండ కోట ఓ నిదర్శనంగా నిలుస్తోంది. ఈ కోట నుంచి విజయనగర రాజులు, నవాబులు, నిజాంలు పాలన సాగించారు. ఇక్కడి కోటను ఎత్తైన కొండపై నిర్మించడంతో నిలువుగా ఉండే ప్రాంతానికి గుర్రాల పైనే చేరుకోవాల్సి వచ్చేది. ఈ క్రమంలో గుర్రంకొండగా ప్రసిద్ధి చెందిందంటారు చరిత్రకారులు. గుర్రాలు సేద తీరేందుకు కొండ తొలి గడపలోని రంగిణీ మహల్ వద్ద అన్ని వసతులతో కూడిన విడిది గదులు ఇప్పటికీ ఇక్కడ కనిపిస్తుంటాయి. రంగిణి మహల్‌కు కాపలాగా శునకాలను ఉంచేవారు. వీటిపై పాలకులకు అత్యంత నమ్మకం ఉండేది. శునకాలు చనిపోతే మహల్ పక్కనే ఖననం చేసి సమాధులు నిర్మించేవారు. ఆ ఆనవాళ్లు నేటికీ కోటలో కనిపిస్తుంటాయి. గుర్రంకొండ కోటను సందర్శించే పర్యాటకులు శునక సమాధులు, గుర్రాల విడిది భవనాలను చూసి ముగ్ధులవుతుంటారు.

గుర్రంకొండ నవాబుల కోటలో నేటికీ కనిపిస్తున్న శునకం సమాధి

వ్యాపారం ప్రారంభిస్తారా!

రిజిస్ట్రేషన్ పత్రం ఇలా..

కలకడ, న్యూస్‌టుడే: కొత్తగా వ్యాపారం ప్రారంభిస్తున్న వారిలో చాలామందికి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్(ఆర్‌సీ) ఎక్కడ పొందాలనే విషయం తెలియక ఇబ్బందులు పడుతుంటారు. జీఎస్టీ అమలుకు ముందు ఈ ప్రక్రియ క్లిష్టతరంగా ఉండేది. ప్రస్తుతం ఈ ప్రక్రియను కేంద్రం సులభతరం చేసింది. పత్రం పొందేందుకు చేయాల్సిందల్లా...

- అద్దె చిరునామా, ఆధార్, పాన్ నంబర్లతో పాటు ఇంటి యజమాని ఆధార్ నంబరు, ఆ ఇంటి తాలూకు మున్సిపల్ పన్ను రసీదు వివరాలను జీఎస్టీ రిజిస్ట్రేషన్ సైట్‌లో పొందుపరచాలి.
- అనంతరం దరఖాస్తుదారుడి ఫోన్ నంబరుకు వచ్చిన ఓటీపీని జీఎస్టీ రిజిస్ట్రేషన్ సైట్‌లో నమోదు చేయాలి.
- తర్వాత ఆన్‌లైన్‌లో కాంపోజిషన్ డీలర్ లేదా రెగ్యులర్ డీలర్(జీఎస్టీ వ్యాపారం) అని ఎంపిక చేసుకోవాలి.
- నెలకు రూ. 2.50 లక్షల్లోపు ఐటీసీ(ఇన్‌టాక్స్ క్రెడిట్) కోరే వ్యాపారులైతే కాంపోజిషన్ డీలర్‌గా.. రూ. 2.50 లక్షలకు మించి ఐటీసీ కోరే వారైతే రెగ్యులర్ డీలర్(జీఎస్టీ)గా లైసెన్స్ తీసుకోవాలి.
- ఏ తరహా వ్యాపారం చేయనున్నారు, విక్రయించే సరుకులు, దుకాణ చిరునామా వివరాలు పొందుపర్చాలి.
- దరఖాస్తు చేసిన వారం లోగా లైసెన్స్ మంజూరవుతుంది.
- కాంపోజిషన్ డీలర్ అయితే ప్రతి మూడు నెలలకోసారి అమ్మకాలపై ఒక శాతం పన్ను చెల్లిస్తూ ఆన్‌లైన్‌లో రిటర్న్స్ దాఖలు చేయాలి.
- రెగ్యులర్ డీలర్ అయితే ప్రతి నెలా 20వ తేదీలోగా గత నెలలో సాగించిన అమ్మకాలు, కొనుగోళ్ల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచి జీఎస్టీ చెల్లిస్తూ రిటర్న్స్ దాఖలు చేయాలి. లేకుంటే రూ. 2,500 వరకు జరిమానా విధిస్తారు.

అంత్యక్రియలు

కీ॥శే॥ శ్రీమతి బసిరెడ్డి బాలనాగమ్మ గారు

మరణం : 23.12.2025

మా తల్లిగారైన శ్రీమతి బసిరెడ్డి బాలనాగమ్మ గారు 23.12.2025వ తేదీ స్వర్గస్థులైనారు. వీరి అంత్యక్రియలు 24.12.2025వ తేదీ మధ్యాహ్నం 3 గం॥ల నుండి మా స్వగ్రామం బలిజపల్లె, వంగిమల్ల గ్రామం, వీరబల్లి మం॥, అన్నమయ్య జిల్లా నందు జరుగును.

ఇట్లు : కుమారుడు

బసిరెడ్డి జయరామిరెడ్డి, SE, R&B (Rtd).,

కడప, Cell : 8919530539

(c) eenadu

టాస్ వేస్తున్న మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సుబ్బరాయుడు

విజయం సాధించిన ఆనందంలో కేవోఆర్ఎం డిప్లొమా జట్టు

రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడాకారుల సంబరం

విజయ సంకేతం చూపుతున్న శ్రీచైతన్య కళాశాల క్రీడాకారులు

విజయోత్సవంలో ఎస్ఆర్ఐటీ డిప్లొమా జట్టు ఆటగాళ్లు

ఆకాశమే హద్దు.. చెలరేగే యువ క్రికెటర్లు

కడప క్రీడలు, న్యూస్‌టుడే : కడపలోని కేఎస్ఆర్ఎం, కేఓఆర్ఎం క్రికెట్ మైదానాల్లో మంగళవారం ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రెజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025' జూనియర్స్ పురుషుల విభాగం క్రికెట్ పోటీలు జరిగాయి. మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ బి. సుబ్బరాయుడు టాస్ వేసి పోటీలు ప్రారంభించారు. యువ క్రికెటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. బ్యాట్స్‌మెన్లు బంతులను బౌండరీలకు తరలిస్తుండగా... బౌలర్లు వికెట్లను తీస్తూ వచ్చారు. కేఎస్ఆర్ఎం, కేఓఆర్ఎం మైదానాల్లో స్టార్ ఆఫ్ ది క్రికెటర్‌లుగా దినేష్, కల్యాణ్ నిలిచారు. మంగళవారం జరిగిన క్రికెట్ మ్యాచ్‌ల వివరాలు ఇలా ఉన్నాయి.

నేటి మ్యాచ్‌లు (24-12-2025)

జూనియర్ మెన్స్ (KSRM Ground)	
SBSYM ఇంటర్ కాలేజి, మైదుకూరు x అన్నమాచార్య డిప్లొమా కాలేజి, కడప	7.30 A.M.
టాప్ మైండ్ జూనియర్ కాలేజి, ప్రొద్దుటూరు x శ్రీ కృష్ణారెడ్డి సిద్ధార్థరెడ్డి జూ॥ కాలేజి, మదనపల్లె	10.00 A.M.
KORM డిప్లొమా, కడప x CBIT డిప్లొమా కాలేజి, ప్రొద్దుటూరు	1.00 P.M.
జూనియర్ మెన్స్ (KORM)	
మేధా జూనియర్ కాలేజి, మైదుకూరు x PVSRM జూనియర్ కాలేజి, కమలాపురం	7.30 A.M.
ప్రభుత్వ జూనియర్ కాలేజి, కడప x RGUKT, ఆర్.కె. వ్యాలీ	10.00 A.M.
SRIT డిప్లొమా, ప్రొద్దుటూరు x శ్రీ చైతన్య జూనియర్ కాలేజి, కడప	1.00 P.M.

దినేష్ దూకుడు.. కేవోఆర్ఎం విజయం..!

కేఓఆర్ఎం డిప్లమో (కడప) బ్యాట్స్‌మెన్ దినేష్ దూకుడుగా ఆడి 47 పరుగులు (20 బంతులు, 6 ఫోర్లు, 3 సిక్సులు) సాధించడం.. అతనికి అండగా మల్లికార్జున 22 పరుగులు చేయడంతో కేఓఆర్ఎం జట్టు పది ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 115 పరుగులు సాధించింది. వీఆర్ జూనియర్ కళాశాల (కడప) బౌలర్ సుమంత్ చక్కగా బౌలింగ్ చేసి 3 వికెట్లు తీసుకున్నాడు. ఆపై వీఆర్ జూనియర్ కళాశాల జట్టు బ్యాటింగ్ చేసి 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 60 పరుగులు మాత్రమే చేసింది. జట్టులో నవీన్‌కుమార్‌రెడ్డి 21 పరుగులు చేశారు. ఈ మ్యాచ్‌లో కేఓఆర్ఎం కళాశాల జట్టు 55 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

● ప్రభుత్వ ఐటీఐ (చక్రాయపేట) జట్టు రాకపోవడంతో ప్రత్యర్థి జట్టు సీబీఐటీ డిప్లొమా (ప్రొద్దుటూరు) జట్టును విజేతగా అంపైర్లు ప్రకటించారు.

విజేతగా నిలిచిన సీబీఐటీ డిప్లొమా జట్టు

విజేతగా రాజంపేట ప్రభుత్వ కళాశాల జట్టు

తొలుత బ్యాటింగ్ చేసిన ప్రగతి జూనియర్ కళాశాల (కమలాపురం) జట్టు పది ఓవర్లలో 48 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల (రాజంపేట) బౌలర్లు గణేశ్, కిరణ్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. ఆపై బ్యాటింగ్ చేసిన రాజంపేట ప్రభుత్వ కళాశాల జట్టు 3.3 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 51 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. బౌలింగ్‌లో రాణించిన గణేశ్ బ్యాటింగ్‌లోనూ 23 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో రాజంపేట ప్రభుత్వ కళాశాల జట్టు 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

ఎస్ఆర్ఐటీ కళాశాల జట్టుదే జయం

మొదట బ్యాటింగ్ చేసిన విజ్ఞాన్ జూనియర్ కళాశాల (కడప) జట్టు పది ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 69 పరుగులు చేసింది. యోగేశ్వర్ 27 పరుగులు చేశారు. ఎస్ఆర్ఐటీ బౌలర్లు స్పందన్‌రాజు, నజీర్‌అలీ, సలీం తలా ఒక్కో వికెట్ తీసుకున్నారు. అనంతరం ఎస్ఆర్ఐటీ బ్యాటింగ్ చేసి 8 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 70 పరుగులు చేసింది. జట్టులో సుధాకర్ 16 పరుగులు చేశారు. ఎస్ఆర్ఐటీ కళాశాల జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని సాధించింది.

Title Sponsor
Dhanik Bharat Educational Institutions
The Lloyd Group Initiative
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ
(Non-Govt. Public Charitable Trust)
Beverage Partner
CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor
MITS DEEMED TO BE UNIVERSITY
MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner
TV Partner
Organised by

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ స్టార్ ఆఫ్ ది డే

దినేష్

భారీ స్కోరు సాధించిన సాయి సిద్ధార్థ

తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీసాయి సిద్ధార్థ జూనియర్ కళాశాల (మదనపల్లె) జట్టు నిర్ణీత పది ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 123 పరుగులతో భారీ స్కోరు చేసింది. జట్టులో లిఖిత్ 19, ఉదయ్ 16 పరుగులు చేశారు. మను డిప్లొమా కళాశాల బౌలర్ ఉమర్ 3, తారక్ 2 వికెట్లు తీసుకున్నారు. తరువాత మను జట్టు బ్యాటింగ్ చేసి 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 82 పరుగులు చేసింది. జట్టులో పాబుద్దీన్ 37, అఫ్రిద్‌ఖాన్ 29 పరుగులు చేశారు. శ్రీసాయి సిద్ధార్థ జూనియర్ కళాశాల బౌలర్ గురు సుశాంత్ హ్యాట్రిక్ వికెట్లు తీసుకున్నారు. శ్రీసాయి సిద్ధార్థ జూనియర్ కళాశాల 41 పరుగుల తేడాతో మన విజయం సాధించింది.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ స్టార్ ఆఫ్ ది డే

కల్యాణ్

గెలుపొందిన శ్రీసాయి సిద్ధార్థ కళాశాల బృందం

కల్యాణ్ రాణింపు.. చైతన్య గెలుపు

శ్రీచైతన్య జూనియర్ కళాశాల (కడప) జట్టు బౌలర్ కల్యాణ్ ఒక ఓవర్‌లో మూడు వికెట్లు తీసుకోవడంతో ఆర్ఈఎస్ జూనియర్ కళాశాల (మైదుకూరు) జట్టు నిర్ణీత పది ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 71 పరుగులకు మాత్రమే పరిమితమైంది. ఆర్ఈఎస్ జట్టుకు చెందిన అశోక్ 37, జబీవుల్లా 15 పరుగులు చేశారు. ఆపై శ్రీచైతన్య కళాశాల జట్టు 9 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 77 పరుగులు చేసింది. జట్టులో చరణ్‌నాయక్ 33, మెహతాబ్ 17 పరుగులు చేశారు. ఆర్ఈఎస్ బౌలర్ వెంకటచరణ్ 2 వికెట్లు తీసుకున్నారు. శ్రీచైతన్య జూనియర్ కళాశాల జట్టు 6 వికెట్ల తేడాతో గెలుపొందింది.

స్వర్ణ పంచాయతీతో డిజిటల్ సేవలు

సమావేశంలో మాట్లాడుతున్న డీపీవో రాధమ్మ

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: వివాదాలకు అవకాశాలు లేకుండా స్వామిత్వ సర్వేను చేపట్టాలని డీపీవో రాధమ్మ చెప్పారు. మంగళవారం డీడీవో కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామ సర్వేయర్లను, వీఆర్వోలను సమన్వయం చేసుకుని స్వామిత్వ సర్వే జనవరిలోపు పూర్తిచేయాలని కార్యదర్శులను ఆదేశించారు. స్వర్ణ పంచాయతీ యాప్‌ద్వారా పంచాయతీ పన్నులను ప్రజలు చెల్లించేలా చూడాలని, ఈ యాప్ ద్వారా డిమాండ్ నోటీసులు, చెల్లించిన బిల్లులను పంపిణీ చేయాలన్నారు. వీటిపై ఆరోపణలు వస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో 501 పంచాయతీలకు గాను 286 పంచాయతీల్లో స్వామిత్వ సర్వేపూర్తి చేశామన్నారు. అదే విధంగా జిల్లాలో 439 సంపద కేంద్రాలున్నాయని, వీటిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రతి రోజు గ్రామాల్లో ఇంటింటా చెత్తసేకరణ చేపట్టి సంపద కేంద్రాలకు తరలించాలని, పంచాయతీ ఆదాయ వనరులు పెంపొందించాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణపై డిప్యూటీ ఎంపీడీవోలతో పాటు డీఎల్‌పీవోలు, డీఎల్‌డీవోల పర్యవేక్షణ ఉండాలని, వీడియోకాల్ ద్వారా కార్యదర్శుల పని తీరుపై పరిశీలించాలన్నారు. ఐవీఆర్ఎస్ ద్వారా పనితీరుపై పర్యవేక్షణ ఉందని, పంచాయతీలో మెరుగైన సేవలందించాలన్నారు. కార్యక్రమంలో డీఎల్‌డీవో అమరనాథ్‌రెడ్డి, డీఎల్‌పీవో నాగరాజు, మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాల్లోని డిప్యూటీ ఎంపీడీవోలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం.. అందివచ్చిన పురస్కారం

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట మండలం హస్తవరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు వరప్రసాద్‌ను నవయుగ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేసి మంగళవారం ఘనంగా సన్మానించారు. 23 సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయం చేయడంతో పాటు, విద్యార్థులు, రైతులకు శిక్షణ, అవగాహన కల్పించడం, వివిధ రకాలు పండ్ల తోటలు, కూరగాయలు, తేనెటీగల పెంపకం, అంతర పంటల సాగు, వంటి అంశాలతో కూడా పంటలను సాగు చేయడంతో ఈ పురస్కారం దక్కింది. గతంలో ఆదర్శ రైతుగా రాష్ట్రపతి చేతులు మీదుగా పురస్కారం అందుకున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటి వరకు జాతీయ స్థాయిలో రెండు అవార్డులు, రాష్ట్ర, జిల్లా స్థాయిలో 14 పురస్కారాలు అందుకున్నట్లు చెప్పారు.

యువ రైతుకు దక్కిన గుర్తింపు

రామాపురం: మండలంలోని నల్లగుట్టపల్లె పంచాయతీ కొత్తపల్లెకు చెందిన యువ రైతు సూరం సునీల్‌కుమార్‌రెడ్డికి తెలంగాణ ప్రభుత్వం పుడమి పుత్ర పురస్కారం అందజేసింది. నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో శ్రీనివాస కల్యాణ మండపంలో మంగళవారం తెలంగాణ వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ కోదండ రామిరెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందించి ఘనంగా సత్కరించారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జ్ఞాన ప్రతిష్ఠ సంస్థ ఏటా జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఈ అవార్డులు అందజేస్తోంది. ప్రకృతి వ్యవసాయంలో మంచి పురోగతి సాధించి ఆదర్శంగా నిలుస్తుండడంతో సునీల్‌కుమార్‌రెడ్డికి ఈ అవార్డు అందింది.

పుడమి పుత్ర పురస్కారం అందుకుంటున్న సూరం సునీల్‌కుమార్‌రెడ్డి

డైరీని ఆవిష్కరిస్తున్న జిల్లా 5వ అదనపు న్యాయమూర్తి కృష్ణన్‌కుట్టి, న్యాయమూర్తి సుయోధన, న్యాయవాదులు

చట్టాలపై అవగాహనతోనే కక్షిదారులకు సత్వర న్యాయం

రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడు కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందని జిల్లా 5వ అదనపు కోర్టు న్యాయమూర్తి కృష్ణన్‌కుట్టి తెలిపారు. కోర్టు ప్రాంగణంలో మంగళవారం భారత న్యాయవాదుల సంఘం రూపొందించిన డైరీలను న్యాయవాదులతో కలిసి ఆవిష్కరించారు. కార్య నిర్వాహక వ్యవస్థలను సరైన మార్గంలో నడిపించి ప్రజాస్వామ్య విలువలను, ప్రజల హక్కులను కాపాడుతున్న న్యాయ వ్యవస్థను కాపాడగలిగేది న్యాయవాదులేనని ఆయన తెలిపారు. ఐపీసీ, బీఎన్ఎస్ చట్టాలను పోల్చుతూ ఐఏఎల్ తీసుకొచ్చిన న్యూ క్రిమినల్ లాస్ పుస్తకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుయోధన తెలిపారు.

★ భారత స్వాతంత్ర పోరాటంలో, రాజ్యాంగ రచనలో న్యాయవాదుల పాత్ర కీలకంగా ఉంటూ వస్తోందని, భవిష్యత్తులో కూడా అలాంటి పాత్రను న్యాయవాదులు కొనసాగించాలని లక్కిరెడ్డిపల్లె న్యాయమూర్తి భరత్‌కమల్ అన్నారు. మంగళవారం న్యాయాలయ ఆవరణలో భారత న్యాయవాదుల సంఘం ఉమ్మడి కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈశ్వర్, ఉపాధ్యక్షుడు ఆనందకుమార్ అధ్యక్షతన డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

★ కార్యక్రమంలో భారత న్యాయవాదుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ టి. ఈశ్వర్, ఉపాధ్యక్షుడు ఆనంద్‌కుమార్, రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రెడ్డిబాష, ఉపాధ్యక్షుడు ధనంజయకుమార్, కోశాధికారి ఆదిరెడ్డినాయక్ టి. వి. రమణ, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

రాత్రి వేళ 104 ఉద్యోగుల నిరసన

కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న 104 ఉద్యోగులు

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటిలోని కలెక్టరేట్ ఎదుట మంగళవారం రాత్రి 104 ఉద్యోగులు నిరసన తెలియజేశారు. ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండు చేశారు. అయిదేళ్ల సర్వీసు పూర్తైన డ్రైవర్లకు స్లాబ్ మార్చి వేతనాలివ్వాలన్నారు. కనీస వేతనం రూ.20 వేలు ఇవ్వాలని డిమాండు చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సస్పెన్షన్ ఎత్తి వేయాలని నినదించారు. పగటి వేళ నిరసన తెలియ చేస్తే ఇబ్బందులు వస్తాయని రాత్రి వేళ చేయాల్సి వచ్చిందని వారు తెలిపారు. ప్రభుత్వం తమ గోడు వినిపించుకొని న్యాయం చేయాలని కోరారు. యూనియన్ నాయకులు వినయ్‌కుమార్, నాగార్జున, రమేష్ బాబు, రాము, రాజు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హార్సిలీహిల్స్‌లో కఠినమైన ఆంక్షలు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బి.కొత్తకోట మండలం పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌లో కొత్త సంవత్సర వేడుకలను పురస్కరించుకుని కఠినమైన ఆంక్షలను అమలు చేయనున్నట్లు మదనపల్లె డీఎస్పీ మహేంద్ర వెల్లడించారు. మంగళవారం బి.కొత్తకోట పోలీసు స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 31, వచ్చే నెల ఒకటో తేదిల్లో కొండపైకి భారీగా పర్యాటకులు వచ్చే అవకాశం ఉన్నందువల్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. ఘాట్‌రోడ్డు వద్ద చెక్‌పోస్టును ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తామని, మద్యం రవాణాను అనుమతించబోమని వివరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగి గొడవలు చేస్తే కేసులు నమోదు చేస్తామని వివరించారు. కొండపై ఉన్న కీలక ప్రదేశాల్లో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు. రహదారిపై వాహనాల పార్కింగ్‌ను క్రమబద్ధీకరించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని స్థానిక సీఐ గోపాల్ రెడ్డిని డీఎస్పీ ఆదేశించారు.

పోలీసు క్రీడల్లో ఓవరాల్ ఛాంపియన్ ఏఆర్ జట్టు

● ఆటలను జీవితంలో భాగంగా చేసుకోవాలన్న డీఐజీ

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన రాయచోటిలోని జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలోని కవాతు మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహించిన పోలీసు వార్షిక క్రీడా పోటీలు మంగళవారం రాత్రి ఘనంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని వివిధ క్రీడల్లో రాణించిన క్రీడా జట్లను ఆయన అభినందించారు. క్రీడలు పోలీసుల విధి నిర్వహణలో ఒత్తిడిని తగ్గించి మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. మైదానంలో ప్రదర్శించిన పట్టుదల రేపటి నుంచి నేరాల నియంత్రణలోనూ చూపాలని ఆయన పోలీసు క్రీడాకారులకు తెలియజేశారు. పోలీసు విధుల్లో ఫిట్‌నెస్ చాలా ముఖ్యమని ప్రతి ఒక్కరూ క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సూచించారు. ముగింపు సందర్భంగా నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ అధికారులను ఆకట్టుకుంది. జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం. వెంకటాద్రి వందన సమర్పణ చేశారు.

★ మూడు రోజుల పాటు సాగిన వివిధ క్రీడా పోటీల్లో అన్ని విభాగాల్లో ఆధిక్యం సాధించిన ఏఆర్ జట్టు ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీని కైవశం చేసుకొంది. వివిధ పోటీల్లో ప్రతిభ కనపరిచిన ఏఆర్ పీసీ శ్రీను నాయక్ వ్యక్తిగత విభాగంలో విజేతగా నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నారు.

★ అత్యంత ఉత్కంఠగా సాగిన టగ్ ఆఫ్ వార్ (తాడు లాగు) పోటీ ఫైనల్లో ఏఆర్ జట్టు విజేతగా నిలిచింది. విజేతలకు బహుమతులు, షీల్డ్‌ను డీఐజీ కోయ ప్రవీణ్, ఎస్పీ ధీరజ్ కునుబిల్లిలు అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీలు ఎం. ఆర్. కృష్ణమోహన్, మహేంద్ర, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, పోలీసు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విజేత టీంతో డీఐజీ కోయ ప్రవీణ్, ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, పోలీసు అధికారులు

కరెంటోళ్ల జనం బాట ప్రారంభం

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజలు, రైతులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించే విధంగా స్థానిక ప్రజలు నుంచి వస్తున్న ఇబ్బందులను గుర్తించి వాటిని పరిష్కరించేలా చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కరెంటోళ్ల.. జన బాటలో కార్యక్రమం మంగళవారం పెనగలూరు మండలం నరసింగరాజుపురంలో రాజంపేట విద్యుత్ శాఖ ఈఈ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యమైన నిరంతర విద్యుత్, ప్రజల సమస్యలు గుర్తించేలా ప్రతి మంగళవారం, శనివారం రోజుల్లో జనబాట జరుగుతుందన్నారు. 11 కేవీ, ఎల్‌టీ, వ్యవసాయ విద్యుత్ లైన్ల పరిశీలన, కిందకు వేలాడే విద్యుత్ తీగలను గుర్తించడం, పడిపోయే ప్రమాదం ఉన్న విద్యుత్ స్తంభాలను గుర్తించి వాటికి మరమ్మతులు చేయడం, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ నియంత్రికలను ఎక్కువ ఎత్తులో ఏర్పాటు చేస్తామని ఆయన వెల్లడించారు. గ్రామాల్లోకి విద్యుత్ అధికారులు వచ్చినప్పుడు ఇలాంటి సమస్యలుంటే తెలపాలని ఆయన చెప్పారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

గాలివీడులో దస్త్రాలు స్వాధీనం చేసుకున్న ఏసీబీ

గాలివీడు, న్యూస్‌టుడే: గాలివీడు విద్యుత్తు శాఖ కార్యాలయంలోని విద్యుత్తు నియంత్రికల దరఖాస్తులను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాయచోటిలో సోమవారం రైతు నుంచి రూ.15 వేలు లంచం తీసుకున్న కేసులో ఇప్పటికే ఏఈఈ సత్యమూర్తి, ఆయన కారు డ్రైవర్ శ్రీనివాసులును అరెస్టు చేశారు. విచారణలో భాగంగా మంగళవారం గాలివీడుకు చేరుకున్న ఏసీబీ అధికారుల బృందం కమిరిమరెడ్డిగారిపల్లె వద్ద ఉన్న విద్యుత్తు ఉప కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడే ఉన్న కార్యాలయంలోని పలు దస్త్రాలను తనిఖీ చేశారు. అనంతరం విద్యుత్తు నియంత్రిక ఏర్పాటుకు రైతులు చేసుకున్న దరఖాస్తులను వెంట తీసుకువెళ్లారు. విచారణ నిమిత్తం అవసరమైన పత్రాలను స్వాధీనం చేసుకున్నామని రిజిష్టరులో ఏసీబీ అధికారులు నమోదు చేసినట్లు సిబ్బంది తెలిపారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

గుర్రంకొండ, న్యూస్‌టుడే: హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు వాల్మీకిపురం సీఐ రాఘవరెడ్డి మంగళవారం చెప్పారు. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గుర్రంకొండ మండలం ఖండ్రికకు చెందిన అన్నదమ్ములు సాధిక్ (27), మహమ్మద్ రఫిక్ (19)లు ఈ నెల 20న మద్యం తాగి గొడవ పడ్డారు. ఈ క్రమంలో మద్యం మత్తులో మహమ్మద్ రఫిక్ తన అన్న సాధిక్‌పై కత్తితో దాడి చేయడంతో అతను మృతి చెందినట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సీఐ రాఘవరెడ్డి చెప్పారు.

వివరాలు తెలుపుతున్న సీఐ రాఘవరెడ్డి, పోలీసులు

ఐకాస నిరసన గళం.. బంద్ సంపూర్ణం

● కదిలిన జనం.. ప్రజా సంఘాలు
● తెరుచుకోని దుకాణాలు.. కదలని బస్సులు

రాజంపేట, రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మునుపెన్నడూ లేని విధంగా రాజంపేట జిల్లా సాధనకు బంద్ నిర్వహించారు. ప్రజలు, వ్యాపారులు, ఆటో డ్రైవర్లు, విద్యా సంస్థలు ఇలా ఒకటేమిటి అన్ని వర్గాలు సంపూర్ణ మద్దతు తెలుపుతూ పోరాటంలో భాగస్వాములు కావడంతో జిల్లా సాధనకు మంగళవారం చేపట్టిన సకల జనుల బంద్ రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో విజయవంతమైంది.

★ తెల్లవారుజాము నుంచే ఐకాస నాయకులు రోడ్డపైకి వచ్చారు. ఆర్టీసీ బస్టాండుకు వెళ్లి బస్సులను నిలిపి వేశారు. రాజంపేట బైపాస్‌లోని ఎన్టీఆర్ కూడలిలో జాతీయ రహదారిపై బైటాయించి నిరసన తెలిపారు. దీంతో రాకపోకలు స్తంభించాయి. ఐకాస ఆధ్వర్యంలో యువకులు, పెద్దలు బృందాలుగా ఏర్పడి బంద్‌ను పర్యవేక్షిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తూ ప్రభుత్వ పాఠశాలలు, బ్యాంకులను మూయించేశారు. వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసి వేసి బంద్‌కి సంపూర్ణ మద్దతు పలికారు. పాత బస్టాండు కూడలిలో ఐకాస నాయకులు, ప్రజలు మానవహారంగా ఏర్పడి నిరసన గళం వినిపించారు. మహిళలు చేయీ చేయీ కలిపి పిడికిలి బిగించి రాజంపేటను జిల్లా చేయాలని నినదించారు. గొబ్బెమ్మ పాటలు పాడుతూ నిరసన తెలిపారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిచేసి రాజంపేటను జిల్లా కేంద్రం చేయాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని ఐకాస నాయకులు కోరారు. అన్నమయ్య నడయాడిన గడ్డను జిల్లా కేంద్రం చేయడం ద్వారా కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని తెలిపారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో పుల్లంపేట, చిట్వేలి, రైల్వేకోడూరు బంద్‌కు కదిలి రహదారులపై బైటాయించి తమ గళాన్ని వినిపించారు.

రాజంపేట బంద్ సందర్భంగా పాతబస్టాండు కూడలిలో మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేస్తున్న ఐకాస, ప్రజలు

మార్కెట్ వద్ద రోడ్డుపై బైటాయించి నిరసన తెలుపుతున్న వ్యాపారులు

EENADU Classifieds

BUSINESS SERVICES
ప్రముఖ కంపెనీలో ఫుడ్ డెలివరీ జాబ్స్, డ్రైవర్స్ కార్ & బైక్ నడుపుటకు అర్జెంటుగా కావలెను. Ph: 8978670153.

BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

FACULTY/ TEACHERS
Wanted Physical Science teacher to teach upto 10th (IIT also) EXP. Min. 3 Years. Send Resumes to Whatsapp 9441011084. UshaKiran High School, Vempalli, Kadapa Dist.

JOBS
RK Service (Servise Partner to Amazon) Supervisor - Porumamilla, Delivery Boys - Porumamilla, Badvel, Vempalli, Proddatur, Mydukur. Contact: 9666011667, 9010120150.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ॥ 350/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఉపాధ్యాయ హక్కుల సాధనకు పోరాటం

రామసముద్రం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ హక్కుల సాధనకు యూటీఎఫ్ నిరంతర పోరాటం సాగిస్తుందని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి హేమలత తెలిపారు. మదనపల్లె జిల్లా యూటీఎఫ్ ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన హేమలతను మంగళవారం సంఘ నాయకులు అభినందించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ ముందంజలో ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి హేమలతను అభినందిస్తున్న సంఘ నాయకులు

మదనపల్లె

•మదనపల్లె • పీలేరు • తంబళ్లపల్లె

వెబ్‌ల్యాండ్ సమస్యల పరిష్కారానికి చర్యలు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: వెబ్‌ల్యాండ్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు జేసీ ఆదర్శ్‌రాజేంద్రన్ చెప్పారు. మంగళవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో డివిజన్‌లోని వెబ్‌ల్యాండ్‌కు సంబంధించిన పెండింగ్ ఫైళ్లపై విచారణ చేశారు. మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గాల నుంచి వచ్చిన దరఖాస్తులపై రెవెన్యూ దస్త్రాలు, బాధితుల వద్ద ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. వివాదాలకు తావులేకుండా భూముల వివరాలు సక్రమంగా ఉండాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డివిజన్‌లోని తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులతో విచారిస్తున్న జేసీ ఆదర్శ్ రాజేంద్రన్

డీఈవో కార్యాలయానికి భవనాల పరిశీలన

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: మదనపల్లె జిల్లా ప్రకటన నేపథ్యంలో జిల్లా కార్యాలయాల కోసం అధికారులు గత కొన్ని రోజులుగా భవనాలను పరిశీలిస్తున్నారు. ఇందులో భాగంగానే అన్నమయ్య జిల్లా డీఈవో సుబ్రహ్మణ్యం, సమగ్రశిక్ష ఏపీసీ అనురాధ మంగళవారం మదనపల్లెకు విచ్చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హాకీ మైదానం వద్ద నిర్మించిన తరగతి గదులను పరిశీలించారు. డీఈవో కార్యాలయంతో పాటు సమగ్రశిక్ష కార్యాలయానికి అవసరమైన వసతులను పరిశీలించారు. తరగతి గదులతో పాటు నాడు నేడు కింద నిర్మించి అసంపూర్తిగా ఉన్న భవనాలను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీవైఈవో లోకేశ్వర్‌రెడ్డి, ఎంఈఓలు ప్రభాకర్‌రెడ్డి, పద్మావతి, జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి, బసినికొండ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

భవనాల పరిశీలనకు వచ్చిన డీఈవో సుబ్రహ్మణ్యం, సమగ్రశిక్షా ఏపీసీ అనురాధ తదితరులు

రోబో తయారీకి ఒప్పందం

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: మానవ లక్షణాలున్న(హ్యూమనాయిడ్) రోబో తయారీకి మదనపల్లెకు చెందిన బెల్లు ఏఐ సంస్థతో మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయం మంగళవారం ఒప్పందం చేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్ తెలిపారు. ఈ సందర్భంగా బెల్లు ఏఐ సంస్థ సీఈఓ సంతోష్‌నాయక్ మాట్లాడుతూ మానవ లక్షణాలున్న రోబో అభివృద్ధి కోసం మిట్స్, బెల్లు సంస్థలు కలిసి పనిచేస్తున్నాయన్నారు. ఈ పరిశోధన ప్రాజెక్టు కోసం దేశ వ్యాప్తంగా డేటా సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా ప్రాజెక్టుపై ఆసక్తి చూపే విద్యార్థులకు చెల్లింపు గల ఇంటర్న్‌షిప్‌లు, వారు చేసిన పనికి ప్రయోజనాలు అందిస్తున్నామన్నారు. విభాగాధిపతి ఎం.శ్రీదేవి, సమన్వయకర్త డాక్టర్ ఆర్.నిత్య, సహ సమన్వయకర్త బి.తంగరసన్, టి.ముత్తుగురునాదన్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మదనపల్లె డివిజన్‌లో కలపాలని వినతి

గుర్రంకొండ, న్యూస్‌టుడే: కొత్తగా ఏర్పడే పీలేరు డివిజన్‌లో కాకుండా మదనపల్లె డివిజన్‌లో గుర్రంకొండ మండలాన్ని కలపాలని స్థానిక నేతలు, ప్రజలు మంగళవారం మదనపల్లె సబ్‌కలెక్టర్ చల్లా కల్యాణికి కలిసి వినతి పత్రం ఇచ్చారు. పీలేరుకు వెళ్లాలంటే గుర్రంకొండ మండలంలోని 15 పంచాయతీల్లోని ప్రజలు రెండు లేక మూడు బస్సులు మారాల్సి వస్తుందని వారు వివరించారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని గుర్రంకొండ మండలాన్ని మదనపల్లె రెవెన్యూ డివిజన్‌లో కలపాలని కోరారు.

అభివృద్ధి గురించి మాట్లాడే నైతికహక్కు వైకాపాకు లేదు

మదనపల్లె పట్టణం: వైకాపా కౌన్సిలర్లకు అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కులేదని తెదేపా బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోడెం సిద్ధప్ప, ప్రసన్న వేంకటరమణస్వామి ఆలయం ఛైర్మన్ నవీన్‌చౌదరి, బాలుస్వామి అన్నారు. మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయంలో మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌ఛార్జిలతో కలిసి సమావేశం నిర్వహించారు. వైకాపా పాలనలో పట్టణం ఏ స్థాయిలో అభివృద్ధి జరిగిందో ప్రజలకు తెలుసునన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అభివద్ధే లక్ష్యంగా రాష్ట్రంలో సీఎం చంద్రబాబు, మదనపల్లెలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పనిచేస్తున్నారన్నారు. వైకాపా నాయకులకు దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి గిట్టదని విమర్శించారు. మదనపల్లెలో వారి ఐదేళ్ల పాలనలో జరిగిన భూకబ్జాలే సాక్ష్యాలన్నారు.

హిందువులపై దాడిని ఖండిస్తూ నిరసన ర్యాలీ

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన దాడిని ఖండిస్తూ మంగళవారం మదనపల్లెలో విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. పట్టణంలోని గొల్లపల్లె రింగ్‌రోడ్డు నుంచి చిత్తూరు బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. విదేశాల్లో హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు.

పెండింగ్ బకాయిల మంజూరుకు విజ్ఞప్తి

పీలేరు గ్రామీణ: పాఠశాలల్లో ఆయాలుగా పని చేసున్న వారికి పెండింగ్ వేతన బకాయిలు వెంటనే మజూరు చేయాలని ఏఐటీయూసీ నియోజవర్గ ప్రధాన కార్యదర్శి కోరారు. ఈ మేరకు మంగళవారం పీలేరులో మాట్లాడుతూ ఆయాలకు ఉద్యోగ భద్రత కల్పించి, సమ దుస్తులు, గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు.

పీలేరు బస్టాండ్‌కు మహర్దశ

● ప్రారంభమైన అభివృద్ధి పనులు
● హర్షం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు

పీలేరు, న్యూస్‌టుడే: పీలేరు ఆర్టీసీ డిపోకు రోజుకు రూ.14 లక్షల వరకు ఆదాయం వస్తుంది. అయినా ఎన్నో ఏళ్లుగా ఈ డిపో ప్రాంగణంలో ఉన్న బస్టాండ్‌కు మౌలిక వసతులు కల్పించడంలో గత పాలకులు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పీలేరు బస్టాండులోని సౌకర్యాలకు మోక్షం వచ్చింది. ఈ బస్టాండు నుంచి రోజుకు సుమారు 60 వేల మంది వరకు ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. వీరికి గతంలో సరైన మరుగుదొడ్లు అందుబాటులో లేక అవస్థలు పడేవారు. కేవలం పురుషులకు నాలుగు, మహిళలకు నాలుగు మరుగుదొడ్లు మాత్రమే ఏర్పాటు చేశారు. దీంతో కాలకృత్యాలు తీర్చుకునేందుకు ప్రయాణికులు ఇబ్బంది పడేవారు. బస్టాండులో మొత్తం 14 ప్లాట్ ఫాంలు ఉండగా మదనపల్లె బస్సులు నిలిచే ఎనిమిదో ప్లాట్‌ఫాం వరకు బస్టాండు 1985లో నిర్మించారు. అనంతరం తెదేపా హయాంలో జీవీ శ్రీనాథరెడ్డి ఎమ్మెల్యేగా 1998లో మరో ఆరు ప్లాట్ ఫాంలు నిర్మించడంతో ప్రస్తుతం 14 ప్లాట్‌ఫాంలలో బస్సులు నిలుస్తున్నాయి. ఎనిమిది ప్లాట్ ఫాంల వరకు పైకప్పు పాతది కావడంతో చిన్న పాటి వర్షానికే ఉరుస్తోంది. డిపో కార్యాలయం పరిస్థితి కూడా ఇలానే ఉంది. వర్షాల వేళ కార్యాలయంలోని దస్త్రాలు తడవకుండా ప్లాస్టిక్ కవర్లు కప్పేవారు. బస్టాండు ప్రాంగణంలో వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు వీలు లేకపోవడంతో ఆ నీరంతా బయటకు వెళ్లలేక ప్లాట్ ఫారాల వద్ద నిలిచి చెరువును తలపించేది.

కల్పించిన వసతులు ఇవే..

● ఆర్టీసీ డిపో కార్యాలయంపైకప్పుకు మరమ్మతుకు రూ.ఐదు లక్షలు, రూ.ఎనిమిది లక్షలతో బస్టాండు, క్యాంటీన్, దుకాణాలు, కార్గో కార్యాలయం పైకప్పు కూడా దెబ్బతిన్న సిమెంటు పెచ్చులను తొలగించి కొత్తగా పైకప్పు వేశారు. ● బస్టాండులో ప్రయాణికులు కూర్చునేందుకు కొత్త ఇనుప కుర్చీలతో పాటు కొత్త పంకాలు కూడా ఏర్పాటు చేశారు. ● బస్టాండులో ప్రస్తుత మరుగుదొడ్లకు ప్రత్యామ్నాయంగా రూ.45 లక్షలతో కొత్త మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు. నిర్మాణాలు కూడా 75శాతం పూర్తయ్యాయి.

బస్టాండ్‌లో వేగంగా సాగుతున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులు

● వర్షాలకు బస్టాండులో నిలిచే నీరు త్వరగా వెలుపలకు వెళ్లేందుకు వెడల్పుగా రూ.ఎనిమిది లక్షలతో కాలువ నిర్మించనున్నారు. ఇందుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయింది. బస్టాండులో సమస్యలు దీర్ఘకాలికంగా ఉన్నా కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత ఆర్టీసీ ఈడీగా పనిచేసిన చెంగల్‌రెడ్డి, రాయచోటి ప్రజా రవాణా అధికారి ఎం.రాము వచ్చి బస్టాండును పరిశీలించి ప్రతిపాదనలు పంపడంతో నిధులు మంజూరుకు మార్గం సుగమం అయింది.

వైభవంగా కల్యాణోత్సవం

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలో వెలసిన ప్రసన్న వేంకటరమణ స్వామికి గోవిందమాల భక్తుల ఆధ్వర్యంలో మంగళవారం కల్యాణోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామి వారిని ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధనభట్టార్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. కల్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై తిలకించారు. కార్యక్రమంలో రమేష్, దుర్గరాజు అమరనాథ్, దుర్గరాజు, తెలుగు యువత రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబు, రాష్ట్ర నాయకులు దొరస్వామి నాయుడు, ఆలయ కమిటీ ఛైర్మన్ గంగాధర్ నవీన్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణోత్సవంలో వేంకటరమణస్వామి

ఎస్టీయూ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ములకలచెరువు: ఉపాధ్యాయులే విద్యా వ్యవస్థకు మూలస్తంభాలని ఎంఈవో వెంకటరమణ, ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ అమరనాథరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో 2026 ఎస్టీయూ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలన్నారు.

సాధించాలంటే ప్రణాళిక ముఖ్యం

గుర్రంకొండ, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులంతా మంచి మార్కులు సాధించడమే లక్ష్యంగా చదవాలని డీఈవో సుబ్రహ్మణ్యం చెప్పారు. మంగళవారం స్థానిక ఎంపీయూపీ సమీపంలోని గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులతో మాట్లాడారు. మంచి మార్కులు సాధించాలంటే ప్రణాళికతో పాఠ్యాంశాల్లోని ప్రతి విషయాన్ని నేర్చుకోవాలన్నారు. ఎంఈవోలు సురేంద్రబాబు, సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ సుమిత్ర పాల్గొన్నారు.

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే పరీక్షలకు సన్నద్ధమైతే తప్పకుండా వందశాతం ఉత్తీర్ణత సాధించవచ్చని జిల్లా సమగ్రశిక్షా అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ అనురాధ అన్నారు. మంగళవారం మండలంలోని కస్తూర్బా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు తరగతి గదిలో చెప్పే పాఠాలను పూర్తిగా అవగాహన చేసుకుని చదివితే ఉత్తమ ఫలితాలు సాధించగలమన్నారు. కార్యక్రమంలో ఎంఈవో పద్మావతి, ప్రిన్సిపల్ ముని వెంకటమ్మ పాల్గొన్నారు.

సూచనలిస్తున్న సమగ్రశిక్షా అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ అనురాధ

విజేతలతో శ్రీ సిద్ధార్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమణారెడ్డి, ఏఓ హేమంత్, అధ్యాపకులు

శ్రీసాయి చైతన్య జూనియర్ కళాశాలలో విజేతలతో ఛైర్మన్ నిర్మల్‌కుమార్‌రెడ్డి, అధ్యాపకులు

ప్రతిభకు పురస్కారం

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: మదనపల్లె పట్టణంలోని శ్రీ సిద్ధార్థ జూనియర్ కళాశాలలో మంగళవారం 'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా వారికి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు బి.గగన్‌సాయినరసింహా, ఎస్.మహమ్మద్‌గౌస్, పి.జి. పవన్‌పురంజన్‌రామ్‌లు విజేతలుగా నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ రమణారెడ్డి, ఏఓ హేమంత్, అధ్యాపకులు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు.

● మదనపల్లె పట్టణంలోని శ్రీ సాయిచైతన్య జూనియర్ కళాశాలలో 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఎ.యశ్వంత్‌కుమార్, ఎ.హరిత, జి.అస్మితలు విజేతలుగా నిలిచారు. వీరికి ఛైర్మన్ నిర్మల్‌కుమార్‌రెడ్డి, సీఈఓ రాజేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపల్ ధనుంజయ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ నరసింహ, ఏఓ ఆనంద్‌రెడ్డిలు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

వినియోగదారుల చట్టాలపై అవగాహన

కలికిరి, న్యూస్‌టుడే: వినియోగదారుల చట్టాలపై విద్యార్థులకు అవగాహన ఉంటే అన్యాయాలను ధైర్యంగా ప్రశ్నించవచ్చని ఎంఈవో నాగార్జున చెప్పారు. కలికిరి బాలికోన్నత పాఠశాలలో కన్స్యూమర్ హక్కులపై ప్రధానోపాధ్యాయని జయమ్మ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. చిన్న వయస్సు నుంచే వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించడం అవసరమని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కన్స్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షుడు జాముల్లా, పీలేరు శాఖ అధ్యక్షుడు భానుప్రకాష్, లీగల్ న్యాయమూర్తి రవిశంకర్, ఏఎస్సై నరసింహులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న జిల్లా కన్స్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షుడు జాముల్లా

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

కలకడ: ఉపాధి హామీ పథకం సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలని డ్వామా పీడీ వెంకటరత్నం సూచించారు. కలకడలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రజావేదికలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీలోను ఉపాధి కూలీల సంఖ్య బాగా తగ్గిందని, క్షేత్రసహాయకులు కూలీలను చైతన్యపరచి పనులు చేయించాలన్నారు. వచ్చే వారం నుంచి కూలీల సంఖ్య పెంచి పనులు చేయించకపోతే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో జరిగిన ఉపాధిహామి పథకం సామాజిక తనిఖీలో రూ.19,179 రికవరీ చేసినట్లు పీడీ వెంకటరత్నం తెలిపారు. 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు జరిగిన పనలపై తనిఖీలు చేశారు. పలు మస్టర్లలో సంతకాలు లేవని, బోర్డులు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయలేదన్నారు. అందుకు రికవరీతో పాటు సిబ్బందికి రూ.6,500 అపరాధ రుసుం విధించినట్లు పేర్కొన్నారు.

ప్రజావేదికలో డ్వామా పీడీ వెంకటరత్నం, వివరాలు వెల్లడిస్తున్న తనిఖీ సిబ్బంది

రహదారి నిర్మాణానికి సహకరించండి

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: రహదారి నిర్మాణానికి సహకరించాలని జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ నిర్వాసితులను కోరారు. మంగళవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఎన్‌హెచ్ 71కు సంబంధించి పోతబోలు పంచాయతీ ఆరోగ్యవరం గ్రామానికి చెందిన నిర్వాసితులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి పనులకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ చల్లాకల్యాణి, తహసీల్దారు కిషోర్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

రామసముద్రం, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా చాంపియన్‌గా నిలిచిన రామసముద్రం త్రోబాల్ మహిళ ఉపాధ్యాయ జట్టు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ మేరకు ఆదర్శ పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన అభినందన సభకు డీఈవో సుబ్రహ్మణ్యం, మదనపల్లె డీవైఈవో లోకేశ్వర్‌రెడ్డి హాజరై వారిని అభినందించారు. ఎంఈవోలు హేమలత, ఆంజనేయులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మునిస్వామినాయక్, చిట్టిబాబు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: తెదేపాకు చేసిన సేవలకు గాను పఠాన్‌ఖాదర్ ఖాన్‌కు తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పదవి దక్కిందని భాజపా సీనియర్ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి, విజయభారతి విద్యాసంస్థ అధినేత ఎన్.సేతు అన్నారు. ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన సందర్భంగా భాజపా నాయకులు మదనపల్లెలో ఆయన్ని కలిసి సన్మానించారు. కష్టపడి పనిచేసే వారికి ఏ పార్టీలోనైనా సముచిత స్థానం లభిస్తుందనడానికి పఠాన్‌ఖాదర్‌ఖాన్ నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాజపా నాయకులు డాక్టర్ అజ్మతుల్లాఖాన్, యల్లంపల్లె ప్రశాంత్, ఆకుల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పఠాన్‌ఖాదర్‌ఖాన్‌ను సన్మానిస్తున్న భాజపా నాయకులు

ప్రజలకు అందుబాటులో ఉంటాం

కంభంవారిపల్లి (న్యూస్‌టుడే): అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటామని రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. గ్రామాల్లోని వైకాపా కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

బి.కొత్తకోట: బి.కొత్తకోట మండల పరిషత్తు కార్యాలయంలో ఈ నెల 24వ తేదిన ఉదయం 10.30 గంటలకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు స్థానిక ఎంపీడీవో అబ్దుల్ షుకూర్ ఓ ప్రకటనలో తెలిపారు. రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డిలు వివిధ సమస్యలపై ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తారని వివరించారు.

విద్యుత్తు సమస్యల పరిష్కారానికే కరెంటోళ్ల జనంబాట

రామసముద్రంలో పర్యటిస్తున్న ఎస్ఈ సోమశేఖర్‌రెడ్డి

కలికిరి, న్యూస్‌టుడే: విద్యుత్తు సమస్యలపై వినియోగదారుల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించి పరిష్కారిస్తామని విద్యుత్తు ఎస్పీడీసీఎల్ డీఈఈ శివయ్య అన్నారు. ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో కలికిరి మండలం మర్రికుంటపల్లెలో 'కరెంటోల్ల జన బాట' ఆయన ప్రారంభించారు.

మదనపల్లె అర్బన్: విద్యుత్తు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిల్లా పర్యవేక్షక, మదనపల్లె ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు కే.సోమశేఖర్‌రెడ్డి, ఎం.గంగాధరం తెలిపారు. 'కరెంటోళ్ల జనబాట' పేరుతో రామసముద్రం మండలంలోని మినికిలో, మదనపల్లె టౌన్ సెక్షన్లలోని కోళ్లబైలు పంచాయతీల్లో కార్యక్రమాన్ని ఎస్ఈ, ఈఈ మంగళవారం వేర్వేరుగా ప్రారంభించారు. అధికారులు మాట్లాడుతు జిల్లాలోని రాజంపేట, రాయచోటి, మదనపల్లె డివిజన్లలోని 40 సెక్షన్లలో కార్యక్రమం ప్రారంభమైందన్నారు.

రామసముద్రం: విద్యుత్తు సమస్యల పరిష్కారానికే 'కరెంటోళ్ల జనంబాట' కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని జిల్లా విద్యుత్‌శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజినీరు సోమశేఖర్‌రెడ్డి అన్నారు. రామసముద్రం మండలం మినికి గ్రామంలో ప్రారంభమైన కరెంటోళ్ల జనం బాట కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.

వాల్మీకిపురం: గ్రామాలకే వచ్చి విద్యుత్తు సమస్యలను పరిష్కారిస్తామని స్థానిక ట్రాన్స్‌కో ఏఈ రాజశేఖర్ అన్నారు. 'కరెంటోళ్ల జన బాట' కార్యక్రమంలో భాగంగా మండలంలోని మూరేవాండ్లపల్లెలో ట్రాన్స్‌కో సెక్షన్ సిబ్బంది బృందం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యుత్తు సమస్యలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

క్షేత్రస్థాయిలో పర్యటించిన కమిషనర్

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: ఇటీవల నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఒకటో వార్డు కౌన్సిలర్ శ్రీనివాసులు తన వార్డులో పైపులైను ఏర్పాటు చేయలేదని, రోడ్లు, కాలువలు నిర్మించలేదని ప్రస్తావించారు. దీనిపై స్పందించిన కమిషనర్ ప్రమీల మంగళవారం కౌన్సిలర్ శ్రీనివాసులతో కలిసి వార్డులో పర్యటించారు. పైపులైను ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాన్ని పరిశీలించారు. అలాగే స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటికి ఇబ్బందిగా ఉందని స్థానికులు కమిషనర్‌కు విన్నవించారు. తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరించాలని వెంట ఉన్న డీఈఈ శ్రావణి, ఏఈఈ రవీంద్రనాయక్‌ను ఆదేశించారు. పైపులైను లేని చోట పురపాలక సంఘం ట్యాంకర్‌ను పంపాలని సూచించారు.

మండల సర్వసభ్య సమావేశం నేడు

కలకడ, న్యూస్‌టుడే: మండల సర్వసభ్య సమావేశం స్థానిక కార్యాలయంలో బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భానుప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు. మండల ఆయా శాఖల అధికారులు, సిబ్బంది సమగ్ర నివేదికలతో సమావేశానికి రావాలని ఆదేశించారు.

ఆర్టీసీ ఉద్యోగి మృతికి సంతాపం

మదనపల్లె అర్బన్, మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: గుండె పోటుతో మదనపల్లె ఆర్టీసీ 1వ డిపోకు చెందిన ఏడీసీ డి.కృష్ణప్ప (61) మృతి చెందినట్లు ఆర్టీసీ సిబ్బంది మంగళవారం తెలిపారు. ములకలచెరువు మండలం దేవులచెరువు పంచాయతీ రాజుగారిపల్లెకు చెందిన కృష్ణప్ప సోమవారం రాత్రి అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారని చెప్పారు. విషయం తెలుసుకున్న 1వ డిపో మేనేజరు ఎం.వి.రమణారెడ్డితో పాటు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి పూల శ్రీనివాసులు, యూనియన్ సభ్యులు, సిబ్బంది కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కోతుల దాడిలో చిన్నారికి గాయాలు

రామసముద్రం, న్యూస్‌టుడే: కోతులు దాడి చేయడంతో ఓ చిన్నారి గాయపడ్డ ఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని చెంబకూరుకు చెందిన శ్రీకాంత్, సోని దంపతుల కుమార్తె అన్విక(02) వీధిలో ఆడుకుంటుండగా కోతులు దాడి చేసి గాయపరిచాయి. దాడిలో గాయపడిన చిన్నారిని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.

కల్వర్టులు.. కలవర పెడుతున్నాయి

● ఇళ్ల మధ్యనే నిలుస్తున్న మురుగు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని చాలా ప్రాంతాల్లో కల్వర్టులు లేక మురుగు పారడం లేదు. పలు ప్రాంతాల్లో మురుగు ప్రవహించేందుకు వీలులేక ఇళ్ల మధ్యనే నిలిచిపోతోంది. మరికొన్ని ప్రాంతాల్లో కాలువలపై కల్వర్టులు ఏర్పాటుచేయలేదు, రహదార్లు దాటాలంటే ప్రజలు అవస్థలు పడాల్సిన పరిస్థితి. పలు గ్రామాల్లో రహదార్ల అనుసంధానం చేయడానికి గతంలో నిర్మించిన కల్వర్టులు పూడిపోయి ప్రమాదకరంగా మారాయి.

ఇదీ పరిస్థితి

●మండలంలోని చాల గ్రామాల్లో కాలువలు నిర్మించి కల్వర్టులు ఏర్పాటుచేయకపోవడంతో ఇళ్ల నుంచి వచ్చే మురుగు రహదార్లపై, ఇళ్ల మధ్యనే నిలిచిపోతున్నాయి. కొత్తిండ్లు పంచాయతీలోని రంగారెడ్డికాలనీ, తాళ్లసుబ్బన్నకాలనీల నుంచి అనుసంధాన మార్గాల్లో గతంలో కాలువలపై నిర్మించిన కల్వర్టులు పూడిపోగా, కొన్ని ప్రాంతాల్లో గండిపడ్డాయి. రాత్రివేళ ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ప్రమాదాలబారిన పడుతున్నారు.

● కోళ్లబైలు పంచాయతీ బయ్యారెడ్డి కాలనీలో కాలువ నిర్మించి కల్వర్టు నిర్మించకుండా వదిలేశారు. దీంతో రోడ్డుదాటాలంటే ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. కాట్లాటపల్లె రోడ్డు ఇందిరమ్మ కాలనీలో కాలువలు, కల్వర్టులు లేకపోవడంతో ఇళ్ల నుంచి వస్తున్న మురుగు రహదార్లపై నిలిచిపోతుంది. కొండామర్రిపల్లె పంచాయతీ పారిశ్రామికవాడ నుంచి ఇసుకనూతిపల్లెకు వెళ్లే మార్గంలోని సత్యసాయి కాలనీ, టీఎన్ఆర్ కాలనీలకు సంబంధించిన మురుగు కాలువలపై కల్వర్టులు నిర్మించకపోవడంతో కాలనీవాసుల వాహనాలు రోడ్డుదాటేందుకు ఇబ్బందిపడుతున్నారు. ఇసుకనూతిపల్లె ప్రాంతంలో కల్వర్టులు లేక మురుగు నిలిచి దుర్వాసన వస్తోంది. కొన్ని ప్రాంతాల్లో స్థానికులే బండరాళ్లను ఏర్పాటుచేసుకుని రోడ్డు దాటాల్సిన పరిస్థితి నెలకొంది. ఇరవై ఏళ్ల కిందట నిర్మించిన కల్వర్టులు కూలిపోయి గండ్లు పడ్డాయి. మరమ్మతు పనులు చేపట్టడంలో పంచాయతీ ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. గత ప్రభుత్వాలు దీనిపై దృష్టి పెట్టలేదని, ఇప్పటికైన కూటమి ప్రభుత్వం స్పందించి మురుగు కాలువలపై కల్వర్టులు నిర్మించాలని గ్రామీణ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

తాళ్లసుబ్బన్నకాలనీలో ప్రమాదకరంగా ఇలా..

బాబుకాలనీలో కల్వర్టులేని అంతర్గత రహదారి

చర్యలు తీసుకుంటాం

మురుగు కాలువలపై కల్వర్టుల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటాం. క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రతిపాదనలు పెట్టాలని కార్యదర్శులను ఆదేశిస్తాం. తాత్కాలికంగా మురుగు ఇళ్ల మధ్య నిలబడకుండా పారిశుద్ధ్య పనులు చేపడతాం.

- తాజ్‌మస్రూర్, ఎంపీడీవో, మదనపల్లె

In the Court Additional Senior Civil Judge, Madanapalle

I.A. No.231/2021, I.A. No. 232/2021, I.A. No.828/2017

O.S. No.286/2017

వాది: Kolle Ramachandra

ప్రతివాదులు: Jonna Prasad Rao and others

To R10: N.D.Kennedy, S/o K.Isreal, D.No.16-210, Shanwaz Street, Madanapalle.
R11: John Immanuel, S/o J.D.Matthew, D.No.9-139, Ravindra Nagar, Madanapalle.
R12: N.Siva Reddy, S/o Thimma Reddy, D.No.13-6-6-H, Peddakapu Layout, Tirupati.
R13: J.Marry Nirmala, W/o Late John Immanuel,
R14: J.Deva Prasad, S/o Late John Immanuel,
R15: J.David Prathap Babu, S/o Late John Immanuel,
R13 to R15 are residing at D.No.9-139, Ravindra Nagar, Madanapalle.

పై దావా వాయిదా **30.12.2025**వ తేదీ తమరు హాజరు అగుటకు వున్నది. మీకు ఎలాంటి అభ్యంతరములు ఉన్నా తమరు సదరు వాయిదాకు సమక్షంలో గానీ లేదా తమరి న్యాయవాది ద్వారా గానీ తెలుపుకోవలెను. లేనంతట తమరి పరోక్షంలో తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

By Order of the Court

S.VIJAYA KUMAR, B.Com., LL.B., Advocate, Madanapalle.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80080 01768

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 91771 11468

(c) eenadu

పోస్టాఫీసులో ఆధార్ సేవలు

సంబేపల్లె సబ్ పోస్టాఫీసులో బాలుడి ఆధార్ నమోదు చేస్తున్న సిబ్బంది

సంబేపల్లె, న్యూస్‌టుడే: సంబేపల్లె మండల కేంద్రంలోని సబ్ పోస్టాఫీసులో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పోస్టుమాస్టర్ శ్రీరాములు మంగళవారం తెలిపారు. కేంద్రంలో బాల ఆధార్, ఫోన్ నంబరు లింక్ చేయడం, చిరునామా మార్పు తదితర ప్రక్రియలను నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆధార్ కార్డు తప్పనిసరి అయినందున పోస్టాఫీసులో సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామ సచివాలయాల్లో కాకుండా పూర్తిస్థాయిలో ప్రజలకు సేవలందిస్తుందని ఆయన చెప్పారు.

రాయచోటి
• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

కరెంటోళ్ల జనం బాట

పుల్లంపేట, న్యూస్‌టుడే: విద్యుత్తు సమస్యలపై జనంబాట పట్టినట్లు ఏఈ రవినాయుడు తెలిపారు. మంగళవారం పుల్లంపేట మండల పరిధిలోని అనంతసముద్రం పంచాయతీలో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఇంటింటికీ వెళ్లి విద్యుత్తు సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించామని చెప్పారు. 85 సమస్యలను గుర్తించామని వాటిని సత్వరం పరిష్కరిస్తామన్నారు. విద్యుత్తు సిబ్బంది పాల్గొన్నారు.

అనంతసముద్రంలో వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న విద్యుత్తు సిబ్బంది

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన రాయచోటిలోని రాజుల కాలనీ విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో బుధవారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈస్ట్ సెక్షన్ ఏఈ నాగేశ్వరరావు ప్రకటనలో తెలిపారు. 11 కేవీ విద్యుత్తు లైన్ మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేట పట్టణం సాతపల్లికి చెందిన జద జయమ్మ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.3 లక్షల సీఎం సహాయ నిధి చెక్కును తెదేపా కార్యాలయంలో మంగళవారం పార్టీ పట్టణ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు బాధిత కుటుంబానికి అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ క్లస్టర్ ఇన్‌ఛార్జి కొల్లి రెడ్డయ్య నాయుడు, శివకుమార్ పాల్గొన్నారు.

కూటమి పాలనతోనే అభివృద్ధి

రాయచోటి, న్యూస్‌టుడే: కూటమి పాలనతోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా తెలిపారు. తెదేపా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైకాపా పాలనలో రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రానికే అగ్రస్థానమన్నారు. కూటమి ప్రభుత్వం 18 నెలల పాలనలో రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి వైకాపా నాయకులు ఓర్వలేకపోతున్నారని ఆయన విమర్శించారు. కోటి సంతకాల సేకరణ అంతా బూటకమని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు అబ్దుల్ రెడ్డి, జయరామిరెడ్డి, సాంబశివారెడ్డి, వెంకటరెడ్డి, రమణారెడ్డి, రోషా, కాసీం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ సామాజిక తనిఖీ నేడు

సుండుపల్లి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో 20వ విడత సామాజిక తనిఖీలో భాగంగా బుధవారం మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో ఉదయం 10 గంటలకు సామాజిక తనిఖీ బహిరంగా చర్చావేదిక జరుగుతుందని ఏపీవో మాలిక్‌బాషా తెలిపారు. బుధవారం జిల్లా అధికారుల నేతృత్వంలో జరుగుతుందని చెప్పారు.

సత్వర న్యాయం.. పోలీసులతోనే సాధ్యం

'ఈనాడు' కార్యక్రమానికి విశేష స్పందన ఫోన్-ఇన్

డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్

రాయచోటి, న్యూస్‌టుడే: బాధితులకు సత్వర న్యాయం అందించేది పోలీసులే విధి.. సమాచారం అందిస్తే చాలు సేవలందిస్తామని రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్ తెలిపారు. ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 'ఫోన్-ఇన్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫోన్ ద్వారా అందిన సమస్యలను సావధానంగా విని సమాధానాలు ఇచ్చారు. వచ్చిన సమస్యలన్నింటికీ తగిన పరిష్కారం చూపుతామని తెలియజేశారు. కొన్నింటిని అప్పటికప్పుడే సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలియచేసి పరిష్కారానికి చొరవ తీసుకున్నారు. రాయచోటి డివిజన్ పరిధిలోనే కాకుండా మదనపల్లె, రాజంపేట డివిజన్ పరిధిలోని బాధితులు ఫోన్-ఇన్ కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. ఆఖరి ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత పోలీసు ఠాణాల అధికారులకు తెలియజేశారు. బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని తెలియజేశారు. ఆయా సమస్యల వివరాలివి..

ప్రశ్న: రాయచోటి పట్టణంలోని నేతాజీ కూడలిలో ప్రతి రోజు ఉదయం దినసరి కూలీలు రోడ్డుపైనే గుంపులుగా నిలబడి ఉండడంతో ఆ మార్గంలో వెళ్లే వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి? **- వెంకటసాయికుమార్, రాయచోటి**

సమాధానం: ప్రధాన కూడళ్లలో రోజూ ఉదయం 8 గంటలకే ట్రాఫిక్ పోలీసులు విధుల్లో ఉంటున్నారు. సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి రహదారులపై జనాలు గుంపులుగా లేకుండా చూడాలని సిబ్బందికి సూచించాం. నేతాజీ కూడలిలో నిలబడే కూలీలను కళాశాల మైదానంలోకి వెళ్లేలా ఏర్పాట్లు చేస్తాం.

?: రైల్వేకోడూరులోని చిట్వేలి రోడ్డులో సచివాలయం-2 వద్ద ప్రధాన రహదారిపై రోజూ ఉదయం 7-9 గంటల మధ్య అడ్డా కూలీలు రాకపోకలు సాగిస్తున్న వారికి ఇబ్బందులు కలిగిస్తున్నారు? **- రామచంద్రస్వామి, రైల్వేకోడూరు**

✓: రైల్వేకోడూరులోని ఆ ప్రాంత పరిధిలో ఉన్న పోలీసు అధికారులకు సమస్యను తెలియజేస్తాం. రహదారిపై అడ్డదిడ్డంగా నిలబడి ఇబ్బందులు కలిగించే వారిని అక్కడ నుంచి ఇతర ప్రదేశాలకు పంపేలా చర్యలు తీసుకుంటాం.

?: మదనపల్లె పట్టణంలోని ఏసస్సు డ్వాక్రా గ్రూప్‌లో రుణం తీసుకున్నాను. ఇటీవల నా భర్త అనారోగ్యానికి గురి కావడంతో రాయచోటి పట్టణం తిరుపతినాయుడుకాలనీకి వచ్చాం. రుణం చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నాం. గ్రూప్ సభ్యులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. సంఘ మిత్రతో మాట్లాడి న్యాయం చేయాలి? **- బి.రమణమ్మ, మదనపల్లె**

✓: బ్యాంకు నుంచి తీసుకున్న రుణం చెల్లింపుల విషయం సంఘ మిత్ర రమాదేవితో మాట్లాడి చెల్లించాల్సిన అప్పు మొత్తం, ఖాతాలోని పొదుపు వివరాలు తెలుసుకొని సమస్య పరిష్కారానికి చర్యలు తగిన తీసుకొంటాం.

ప్రశ్న: గాలివీడు మండలం గరుగుపల్లి పంచాయతీ చామకూరివాండ్లపల్లెలో పంట పొలంలో దౌర్జన్యంగా పశువులను మేపారు. దారి సమస్య పరిష్కారానికి ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నాం? అయినా పరిష్కారం కాలేదు? **- కె.రెడ్డెయ్య, చామకూరివాండ్లపల్లె, గాలివీడు(మం)**

సమాధానం: ఈ సమస్య మా దృష్టికి కూడా వచ్చింది. లక్కిరెడ్డిపల్లె సీఐ, గాలివీడు ఎస్సైలతో చర్చించి దారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం. కుదరని పక్షంలో కావడంలో సర్దుకుపోతే పరిష్కారం సులభంగా లభిస్తుంది.

?: పీలేరు శివారు ప్రాంతాల్లో మందుబాబుల ఆగడాలు ఎక్కువయ్యాయి. మద్యం సేవించి బాటిళ్లను సీసాలు వ్యవసాయ పొలాల్లో పగలగొడుతున్నారు. మందు బాబుల ఆగడాలు అరికట్టి ఇబ్బందులు లేకుండా చూడాలి? **- ఆనంద్, పీలేరు**

✓: ఆరు బయట మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. పీలేరు పట్టణ పోలీసులు సాయంత్రం, రాత్రి 8 గంటల తర్వాత శివారు ప్రాంతాల్లో మొబైల్ పార్టీలతో పర్యవేక్షణ చేయించి ఆరు బయట మద్యం సేవించే వారిని కట్టడి చేస్తాం. సమస్యను పరిష్కరిస్తాం.

?: కలకడలోని గుర్రంకొండ మార్గంలో ఆక్రమణలు పెరిగిపోయి రహదారి కుంచించుకుపోయింది. వాహనాల రద్దీ ఎక్కువ కావడంతో ట్రాఫిక్ తరచూ స్తంభిస్తోంది. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి? **- సయ్యద్‌బాషా, కలకడ**

✓: కలకడ-గుర్రంకొండ మార్గంలో కూరగాయలతో వచ్చే వాహనాల సంఖ్య పెరిగింది. గ్రామ పంచాయతీ సిబ్బందితో చర్చించి రహదారిపై ఉన్న ఆక్రమణలను తొలగింప చేయిస్తాం. వాహనాలను క్రమ పద్ధతిలో నిలిపేలా చర్యలు తీసుకొని సమస్యకు పరిష్కారం చూపుతాం.

యార్డు సమస్యలపై కమిషనర్‌కు వినతి

కమిషనర్‌కు సమస్యను వివరిస్తున్న షఫీ నాయక్

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డును అభివృద్ధి బాటలో నడిపించాలని మార్కెట్ యార్డు కమిషనర్ విజయసునీత సూచించారు. మంగళవారం స్థానిక మార్కెట్ యార్డును సందర్శించి పలు సమస్యలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఏఎంసీ ఛైర్మన్ షఫీనాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మార్కెట్ యార్డులు అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో నడుస్తున్నాయని, లక్కిరెడ్డిపల్లె యార్డును కూడా మరింత ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. గత 30 ఏళ్లుగా మార్కెట్ యార్డు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేదని ప్రస్తుతం తాను ఛైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ప్రతి మంగళవారం జీవాల సంత జరిగేలా ఏర్పాటు చేశామని, సంతకు వచ్చే రైతులు, ప్రజలకు, వ్యాపారులకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని కమిషనర్‌కు వివరించారు.

డెయిరీ ఫారం నిర్వాహకుడికి సన్మానం

సుండుపల్లి, న్యూస్‌టుడే: జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా జనసేన నాయకుడు రామా శ్రీనివాసులు ఆధ్వర్యంలో చెన్నంశెట్టిపల్లెకు చెందిన డెయిరీ ఫారం నిర్వాహకుడు పసుపులేటి నాగేశ్వర్‌ను సన్మానించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాయని యువతరం సద్వినియోగం చేసుకొని అభివృద్ధి బాటలో పయనించాలని పేర్కొన్నారు. నాగేశ్వర డెయిరీ ఫారం ఏర్పాటు చేసి పాలలో గడ్డి పెంపకం పాడి ద్వారా ఆదాయం గడిస్తుండటం అభినందనీయమని పేర్కొన్నారు.

వేడుకగా శ్రీవారి గ్రామోత్సవం

సుండుపల్లి, న్యూస్‌టుడే: శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలకు సుండుపల్లిలో గత రాత్రి వేడుకగా గ్రామోత్సవం నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజాము వరకు మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల్లో ఊరేగింపు నిర్వహించారు. కోలాటాలు, గోవింద మాలధారుల భజనల మధ్య గోవింద నామస్మరణతో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్‌ఆర్ఐల ఆర్థిక సాయం

శిరీష కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న ఎన్‌ఆర్ఐలు అజయ్, దర్బార్ బాషా

వీరబల్లి, న్యూస్‌టుడే: మండలంలోని మద్దెలమాలపల్లికి చెందిన శిరీష ఇటీవల కువైట్‌లో మృతి చెందారు. ఆమె కుటుంబానికి ఎన్‌ఆర్ఐ అజయ్ కువైట్‌లో తన మిత్ర బృందంతో కలిసి రూ.2 లక్షలు మంగళవారం ఆర్థిక సాయంగా అందజేశారు. శిరీష కుటుంబ ఆర్థిక పరిస్థితులు సక్రమంగా లేకపోవడంతో సాయాన్ని అందజేశారు. బాధితురాలి కుమార్తె చరిత పేరు మీద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. దాతలకు శిరీష భర్త మల్లికార్జున కృతజ్ఞతలు తెలిపారు. పోస్టు మాస్టర్ మనోహర్‌రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దెల వెంకట్రమణ పాల్గొన్నారు.

నడి రోడ్డుపై స్తంభం.. నడిపేదెలా వాహనం

నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ప్రదేశాలను ప్రమాద రహితంగా రహదారులు తీర్చిదిద్దాలి. అలాంటి దారిలో రోడ్డుకు అడ్డంగా విద్యుత్తు స్తంభాలను కూడా తొలగించకుండానే సీసీ దారులు వేసి చేతులు దులుపుకొంటున్నారు. రాయచోటి పురపాలకలో వెలువడే చెత్తను నిల్వ చేసే డంపింగ్ యార్డుకు రోజూ భారీ వాహనాలు చెత్తతో వెళ్తుంటాయి. స్తంభం నడి రోడ్డులో అడ్డంగా ఉండడమే కాకుండా విద్యుత్తు తీగల బరువుకు ఒక వైపునకు ఒరిగింది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్తుశాఖ అధికారులు ప్రమాదం జరగక ముందే స్తంభాన్ని తొలగించాల్సిన అవసరం ఉంది. **- న్యూస్‌టుడే, రాయచోటి**

ఆరుతడికి తుంపర జడి

తుంపర పరికరాల (స్ప్రింక్లర్ల) ద్వారా ఆరుతడి పంటలకు నీటి సరఫరా మంచి ఫలితాలు ఇస్తుందని నీటి పొదుపుతో పాటు పంట పొలం బాగా తడిచేలా ఉపయోగ పడుతుందని మండల వ్యవసాయాధికారి మహబూబ్‌బాషా తెలిపారు. కాలువల ద్వారా అందించే నీటి కన్నా స్ప్రింక్లర్ల ద్వారా తడులు ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలతో పాటు, మంచి దిగుబడులు, నీటి పొదుపు అవుతుందని ప్రభుత్వం స్ప్రింక్లర్లకు రాయితీ వెసులుబాటు కల్పించిందని రైతులు సంప్రదాయ నీటి తడుల స్థానంలో సాంకేతికత వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. **- న్యూస్‌టుడే, సుండుపల్లి**

బురద మడుగు.. నడిచేదెలా అడుగు

పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో ట్యాంకు నిర్మించారు. దీని ద్వారా పట్టణంలోని వివిధ ప్రాంతాలకు తాగునీటి సరఫరా జరుగుతోంది. రోజూ ట్యాంకును వెలిగల్లు నుంచి వచ్చే నీటితో నింపుతారు. అయితే.. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ట్యాంకు నిండి కళాశాల ప్రాంగణం మొత్తం నీరు చేరి చెరువును తలపిస్తోంది. బురదమయంగా మారుతోంది. దీంతో విద్యార్థినులు జారిపడి గాయాలపాలవుతున్నారు. రోజూ వేలాది లీటర్ల నీరు వృథా అవుతోంది. ఏడాదిగా అధికారులకు సమస్యను వివరిస్తున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని విద్యార్థినులు డిమాండ్ చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ**

కుక్కల బెడద నుంచి కాపాడండి

చిన్నమండెం, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన చిన్నమండెంలో కుక్కల బెడద నుంచి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. మెయిన్ బజారుతో పాటు ఉర్దూ ప్రాథమిక పాఠశాల నుంచి స్టేట్ బ్యాంకు వరకు, అక్కడి నుంచి దర్గా కాలనీ వరకు, బస్టాండు ప్రాంతంలో వీటి బెడద అధికంగా ఉందని వాపోతున్నారు. రాత్రి 8 గంటలు దాటితే గుంపులుగా కుక్కలు రహదారులపై తిరుగుతూ ద్విచక్ర వాహనాల్లో వెళ్లే వారు, పాదచారులపై అరుస్తూ మీదికొస్తున్నాయని చెబుతున్నారు. ఈ మధ్యనే దర్గా కాలనీలో ఏడేళ్ల బాలుడిపై దాడి చేసి గాయపరచడమే ఇందుకు ఉదాహరణగా చెబుతున్నారు. ఎక్కువగా చికెన్ సెంటర్ల దగ్గర ఇవి మాటు వేసి ఉంటున్నాయని ప్రజలు చెబుతున్నారు. ఈ మేరకు మంగళవారం పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేసి కుక్కల నుంచి ప్రజలను కాపాడాలని పలువురు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ భూములు రక్షించాలని వినతి

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని మండల పరిధిలోని గద్దగుండ్లరాచపల్లెకు చెందిన ప్రజలు మంగళవారం రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు క్రాంతికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. గద్దగుండ్లరాచపల్లెకు సమీపంలో సర్వే నంబరు 623లో ప్రభుత్వ స్థలం ఉందని, దానిని కొంతమంది ఆక్రమించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని ఆ స్థలం ఆక్రమణకు గురికాకుండా చూడాలన్నారు. పదేళ్లుగా సర్వేనంబరు 623లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించాలని చూస్తున్నారని ఆగ్రహించిన వారు రాయచోటిలోని కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి జేసీని కలిసి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. స్పందించిన తహసీల్దారు స్థలం ఆక్రమణకు గురికాకుండా కంచె వేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తున్న పాఠశాల కరస్పాండెంట్ నాగేశ్వరరావు

విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదాశివరెడ్డి

సృజనకు పదును

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: రాయచోటి పట్టణంలోని దివ్యతేజ హైస్కూల్‌లో ఈనాడు ఆధ్వర్యంలో విద్యార్థులకు కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు (క్విజ్) నిర్వహించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఎనిమిదో తరగతికి చెందిన కౌశిక్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, తొమ్మిదో తరగతికి చెందిన అఫ్సానా ఖానం విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ నాగేశ్వరరావు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి కిషోర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

✦ రాయచోటి పట్టణంలోని రాజు హైస్కూల్‌లో ఈనాడు ఆధ్వర్యంలో విద్యార్థులకు కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు (క్విజ్) నిర్వహించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఏడో తరగతికి చెందిన అఖిల్, జస్వంత్ ఎనిమిదో తరగతికి చెందిన కీర్తన విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదాశివరెడ్డి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఫాతిమా, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సుగవాసిని కలిసిన బుల్లితెర నటుడు సద్దాం

సుగవాసి ప్రసాద్‌బాబుతో సద్దాం, నాయకులు

రాయచోటి, న్యూస్‌టుడే: బుల్లితెర నటుడు సద్దాం మంగళవారం రాయచోటిలో రాజంపేట పార్లమెంట్ తెదేపా అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్‌బాబును కలిసి ఘనంగా సత్కరించారు. బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతిగా జిల్లాలో తెదేపా బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. జిల్లాలోని ఇతర ప్రాంతాల నుంచి తెదేపా నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి ప్రసాద్‌బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీని బలోపేతం చేసేందుకు కలిసికట్టుగా అందరు కృషి చేయాలని కార్యకర్తలకు ఆయన తెలియజేశారు. పాల ఏకిరి సంఘం రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్‌నాయుడు, తంబళ్లపల్లె తెదేపా నాయకులు రెడ్డెప్పరెడ్డి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి చేయాలి

రాయచోటి, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని వీఆర్‌డీఎస్ సంస్థ ఛైర్మన్ సురేంద్రారెడ్డి పేర్కొన్నారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం దిగువ అబ్బవరంలో వేరుసెనగ పంట సాగు చేసిన రైతులు గోపాల్, చంద్రశేఖర్ నాయుడులను వారు సత్కరించారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జనార్దన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ రాయచోటి 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
MVOP No. 18/25

1. మద్దిరాల్ల రమాదేవి, భర్త అమరనాథరెడ్డి, హిందూ, వయస్సు 51 సం॥లు.
2. మద్దిరాల బయారెడ్డి, తండ్రి అమరనాథరెడ్డి, 26 సం॥లు, సాకిన్ డి.నెం. 51/142-21, రాజు హైస్కూల్ దగ్గర, కొత్తపేట వీధి, రాయచోటి టౌన్ & మం. **- పిటీషనర్లు**

Vs

R2. షేక్ జాకీర్ అలి, తండ్రి అబ్దుల్ జబ్బార్, వయస్సు 29 సం॥లు, డ్రైవర్, R/o అలీమాబాద్ వీధి, రాయచోటి టౌన్ & మం. **- 2వ రెస్పాండెంటు**

నోటీసు ప్రకటన

పై నెంబరు దావాలో పిటీషనర్లు 2వ రెస్పాండెంటు అయిన నీపైన మరియు మిగతా రెస్పాండెంట్లపైన నష్టపరిహారం కొరకు MVOP పిటీషన్ను దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీరు **26.12.2025** తేదీన ఉదయం 10.30 గం॥లకు ఋద్దున గానీ, వకీలు గారి ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెల్పుకోవలయును. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును.

ఇట్లు : శ్రీ డి.రామ్‌కుమార్, B.Sc., LL.B., పిటీషనర్ల పరం అడ్వకేట్, రాయచోటి.

కోడి పందెం రాయుళ్ల అరెస్ట్

రామాపురం, న్యూస్‌టుడే: మండలంలోని కుమ్మరిపల్లె పంచాయతీ మన్నేరువాండ్లపల్లె సమీపంలోని మామిడి తోటలో మంగళవారం జూదం, కోడి పందాలు ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.2,300 నగదు, రెండు కోడి పుంజులు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.

● **డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తి అరెస్టు :** కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై మంగళవారం బండపల్లె పంచాయతీ గన్‌షీదా సమీపంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. నల్లగుట్టపల్లెకు చెందిన గుంటి సుబ్బరాయుడు మద్యం సేవించి ఆటో నడుపుతూ ఉండగా పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.

నిరసనకారులపై కేసు నమోదు

పుల్లంపేట: తొమ్మిది మంది నిరసనకారులు, మరి కొందరిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై చిన్నరెడ్డప్ప తెలిపారు. మంగళవారం పుల్లంపేట జాతీయ రహదారిపై రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని నిరసన కారులు బైటాయించి రాకపోకలను గంటపాటు ఆపివేసి అంబులెన్స్‌లోని రోగులకు ఇబ్బందులు కల్పించిన వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గంట పాటు రాకపోకలు ఆగిపోవడంతో పలువురు ప్రయాణికులు ఇబ్బందులకు గురైనట్లు తెలిపారు.

రైల్వే లైన్‌కు రాష్ట్ర వాటా చెల్లించాలి

మిథున్‌రెడ్డి రాకతో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వైకాపా శ్రేణులు

రాయచోటి, న్యూస్‌టుడే: కడప-బెంగళూరు రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సుముఖంగా ఉందని ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన రాయచోటిలో పర్యటించారు. ఈ సందర్భంగా వైకాపా శ్రేణులు రింగ్ రోడ్డు కూడలి నుంచి ద్విచక్ర వాహనాలపై నినాదాలు చేస్తూ హల్‌చల్ చేశారు. మైనార్టీ నాయకుడు బేపారి మహమ్మద్ ఇంటి వరకు వెళ్లారు. ఇటీవల పార్లమెంట్ సమావేశాల సందర్భంగా వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి రాసిన లేఖ ఆధారంగా కేంద్ర రైల్వేశాఖ మంత్రిని కలిసి కడప-బెంగళూరు రైల్వే లైన్ పనులపై చర్చించడం జరిగిందన్నారు. కేంద్రం సిద్ధంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం వాటా చెల్లింపు విషయంలో జాప్యం జరుగుతోందన్న అభిప్రాయం వ్యక్తం చేశారన్నారు. ఇప్పట్లో ఈ లైన్ పనులు ప్రారంభం కాకపోతే భవిష్యత్తులో నిర్మాణ వ్యయం భారీగా పెరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ఎస్.ఫయాజ్‌ఖాన్, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

గర్భకోశ వ్యాధులకు చికిత్స

నందలూరు: రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో మండలంలోని ఎర్రిపాపయ్యగారి పల్లెలో మంగళవారం గర్భకోశ వ్యాధులకు ఉచిత చికిత్సలు, దూడలకు నట్టల నివారణ మందులు తాగించినట్లు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఉపసంచాలకులు డాక్టర్ తిమ్మారెడ్డి తెలిపారు. శిబిరంలో పాడి రైతులకు ఉచితంగా ఖనిజ మిశ్రమాల ప్యాకెట్లు అందించినట్లు తెలిపారు. రాజంపేట ఏడీ డాక్టర్ ప్రతాప్, పాటూరు, నందలూరు పశువైద్యులు ఈశ్వర్ ప్రసాద్, మాధవిలత, నాయకులు పాల్గొన్నారు.

రాజంపేట జిల్లా కోసం బంద్

రైల్వేకోడూరు, చిట్వేలి, పుల్లంపేట, నందలూరు, రాజంపేట: రాజంపేటను జిల్లా కేంద్రంగా చేయాలని ఐకాస మంగళవారం తలపెట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. రైల్వేకోడూరు, చిట్వేలి, పుల్లంపేట, నందలూరు, రాజంపేట ప్రాంతాల్లో ఐకాస నాయకులు జాతీయ రహదారిపై బైటాయించి నిరసన చేపట్టారు. రోడ్డుకు అడ్డంగా కూర్చోవడంతో కిలోమీటర్ల కొద్దీ వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. దీంతో పోలీసులు రంగంలోకి దిగి వారికి నచ్చజెప్పి ఆగిన వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. అనంతరం పోలీసులు, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. రైల్వేకోడూరులో మంగళవారం బంద్ పాటించారు. ఐకాస నాయకులు, జేఏసీ సభ్యులు ముత్యాల పెంచలయ్య, నార్జాల హేమరాజ్, డాక్టర్ సయ్యద్ అహ్మద్, రాష్ట్ర జనసేన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర తదితరుల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై టైర్లు కాల్చి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎద్దుల విజయసాగర్, జంగంశెట్టి సుబ్బయ్య, మోడపోతుల రాము, రేవూరి వేణుగోపాల్, అమీర్ కొట్టే హరి, గురివిగారి వాసు, ఇబ్బు, మధు, తాటి సుబ్బరాయుడు, వెంకట సుబ్బయ్య, సుదర్శన్, మస్తాన్ రాయల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పుల్లంపేట : జాతీయ రహదారిపై బారులుతీరిన వాహనాలు

రైల్వేకోడూరు : జాతీయ రహదారిపై టైర్లు కాల్చి నిరసన తెలుపుతున్న ఐకాస నాయకులు

సబ్ కలెక్టర్‌కు విన్నపం

రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్యవైశ్యులు దుకాణాలను మూత వేసి పిల్లలతో సహా అమ్మవారిశాల నుంచి పాతబస్టాండు మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. రాజంపేటను జిల్లా అయ్యేలా చూడాలని కోరుతూ సబ్ కలెక్టర్ హెచ్.ఎస్.భావనకు పిల్లలతో సహా పెద్దలు విన్నవించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468



(c) eenadu

అదుపు తప్పితే అధోగతే

కారంచేడు-కుంకలమర్రు రోడ్డులో కొమ్మమూరు కాలువ యూటీ వంతెన రక్షణ గోడలు దెబ్బతిని విరిగిపోయాయి. యూటీ వద్ద పైన కొమ్మమూరు కాలువ వెళ్తుండగా కింద పర్చూరు వాగు ప్రవహిస్తోంది. వాహనదారులు వేగంగా వచ్చే క్రమంలో ఏ మాత్రం అదుపు తప్పినా వాగు, కాలువలో పడి ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుంది. ప్రమాదాన్ని హెచ్చరిస్తూ రాత్రుళ్లు కనిపించేలా కనీసం రేడియం స్టిక్కర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. వచ్చే వేసవిలోనైనా కొత్త వంతెన నిర్మించేలా జలవనరుల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. సమస్యను మురుగునీటిపారుదల శాఖ ఈఈ మురళీకృష్ణ దృష్టికి తీసుకెళ్లగా యూటీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపి నిధులు, అనుమతి రాగానే టెండర్ పిలిచి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, బాపట్ల**

బాపట్ల రైల్వేస్టేషన్@126 ఏళ్లు

బాపట్ల: విజయవాడ-చెన్నై ప్రధాన రైల్వే మార్గంలో 1899లో బాపట్ల రైల్వేస్టేషన్ నిర్మించారు. కాలక్రమంలో మార్గాన్ని విస్తరించారు. డబుల్‌లైన్, విద్యుదీకరణ పనులు చేపట్టారు. మూడో రైల్వే లైన్ నిర్మాణాన్ని 2015లో చేపట్టి ఇటీవల పూర్తి చేశారు. ప్రస్తుతం స్టేషన్లో రోజూ 36 రైళ్లు ఆగుతున్నాయి. రోజూ రెండున్నర వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. అమృత్ భారత్ స్టేషన్ కింద రూ.100 కోట్లు కేటాయించి చేపట్టిన అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయి. నాలుగు, ఐదు ప్లాట్‌ఫాంలు నిర్మించి కాలినడక వంతెన పొడిగించారు. బాపట్ల కేంద్రంగా ఏర్పడిన నూతన జిల్లాను ఇటీవలే కేంద్రం గుర్తించింది. జిల్లా, లోక్‌సభ కేంద్రం కావటంతో కొత్తగా సూపర్‌ఫాస్ట్ రైళ్ల స్థానిక రైల్వే స్టేషన్లో ఆగటానికి అవకాశం ఏర్పడింది.

ముదిమి ప్రాయం... పతకాలు ఖాయం

బహుమతి సాధించిన వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: ఐలవరం జడ్పీ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాసరెడ్డి బాల్యం నుంచే క్రీడలంటే ఇష్టం. చదువు పూర్తయ్యాక 1998లో వ్యాయామ ఉపాధ్యాయుడి ఉద్యోగం సాధించారు. పలు క్రీడలతో పాటు యోగాలోనూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. 60 ఏళ్ల వయసులోనూ పోటీల్లో పాల్గొని సత్తా చాటుతున్నారు. మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చూపి జాతీయ స్థాయిలో ఆడే అవకాశాన్ని దక్కించుకున్నారు. ఇప్పటివరకు జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో బంగారు పతకాలు.. జాతీయ స్థాయిలో వెండి పతకాలు సాధించారు. లాంగ్‌జంప్, ట్రిపుల్ జంప్, వంద మీటర్ల పరుగు పోటీల్లో ప్రతిభ చాటి అందరి ప్రశంసలు పొందారు. బాపట్లలో ఈ నెల 13న జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు.

ఏ స్థాయిలో ఆడినా బహుమతే.. పోటీ ఏదైనా శ్రీనివాసరెడ్డి పాల్గొంటే కచ్చితంగా బహుమతి సాధించాల్సిందే. 2005 నుంచి పోటీల్లో పాల్గొంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో జాతీయ స్థాయిలో మధ్యప్రదేశ్, పంజాబ్, న్యూఢిల్లీ, బెంగళూరు, కేరళ, చండీగఢ్, గోవా, హరియాణా, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఆడి పతకాలను కైవసం చేసుకున్నారు. 2026 జనవరిలో రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో జరిగే పోటీల్లో పాల్గొననున్నారు.

కనిపించకుండా కలిపేసుకుంటున్నారు!

న్యూస్‌టుడే, పర్చూరు, మార్టూరు

దశాబ్దాలుగా వరదలను తట్టుకుని రైతులకు తోడ్పాటుగా నిలిచిన ఉప్పుటూరు - పోతుకట్ల వాగు నేడు ఆక్రమణలకు గురైంది. అధిక వర్షాల సమయంలో గ్రామాలను ముంచెత్తుతోంది. పొలాల్లోని పంటలు దెబ్బతిని, రైతులు నష్టపోతున్నారు.

పర్చూరు వాగు నుంచి చీలి ఉప్పుటూరు - పోతుకట్ల వాగుగా రూపాంతరం చెంది, పోతుకట్ల గ్రామం మీదుగా దిగువకు 15 కిలోమీటర్ల మేర ప్రవహిస్తోంది. కీలకమైన డ్రైనేజీ మార్గంగా ఉండటంతో పాటు ఎగువ నుంచి వచ్చే వరద నీటిని సురక్షితంగా కొమ్మమూరు కాలువ, సాకి వాగులో కలిసేలా చేస్తోంది. పర్చూరు తహసీల్దార్ కార్యాలయం వెనుక పిడుగురాళ్ల-వాడరేవు జాతీయ రహదారి 167(ఎ)పై ఉప్పుటూరు గ్రామ పరిధిలో ఈ వాగు ఆక్రమణలకు గురైందని రైతులు చెబుతున్నారు. ఇటీవల జాతీయ రహదారి నిర్మాణ సమయంలో నిర్మాణ సంస్థ అధికారులు ఈ వాగును పరిగణనలోకి తీసుకోలేదు.

మాయమవుతున్న పోతుకట్ల వాగు

ఈ ప్రాంతం నుంచే ఉప్పుటూరు-పోతుకట్ల వాగు ప్రవహించేది

ఆక్రమణలు ఇలా..

పర్చూరు వాగుకు ఎడమ కట్టపై ఉప్పుటూరు గ్రామ సర్వే నంబరుతో మొదలయ్యే ఈ వాగు సుమారు రెండు కిలోమీటర్ల మేర సర్వే నంబరు 8, 12, 13-1, 4, 6, 21-3, 30-1లోని సుమారు 45 ఎకరాలకు పైగా ఆక్రమణలకు గురైనట్లు తెలుస్తోంది. ఈ సర్వే నంబర్లలోని భూమి అడంగల్‌లో పూర్తిగా వాగు భూమిగా ఉందని రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. వాగు ఆక్రమణలకు గురవడంతో ఇటీవల మొంథా తుపాను కారణంగా పర్చూరు రెవెన్యూ కార్యాలయం సైతం వరద ముంపునకు గురైంది.

కల్వర్టు పరిమాణం పెంచాలంటున్న రైతులు

ఇటీవల మొంథా తుపానుకు పర్చూరు, నాగులపాలెం గ్రామాలను వరద నీరు పోటెత్తడంతో కలెక్టర్ వినోద్‌కుమార్ ఉప్పుటూరు వాగు రహదారిపై 24.1, 25 కిలోమీటర్ల వద్ద రెండువైపులా భారీ గండ్లు కొట్టించారు. దీంతో వరదనీరు రెండుగంటల్లోనే దిగువకు వెళ్లింది. ఆ సమయంలో వరద ప్రాంతాలను పరిశీలించిన మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ ప్రాంతంలో కల్వర్టులు నిర్మించాలని జాతీయ రహదారి నిర్మాణ సంస్థ ప్రతినిధులకు సూచించారు. ప్రస్తుతం హైవేపై 24.1 కిలోమీటరు వద్ద భూమికి సమాంతరంగా నిర్మిస్తున్న కల్వర్టులో వరదనీరు ఎక్కువ శాతం కిందకు వెళ్లే పరిస్థితి లేదని, మరింత ఎత్తుగా కట్టాలని, లేదా పరిమాణం పెంచాలని రైతులు కోరుతున్నారు. ఇదిలా ఉంటే ఉప్పుటూరు వాగు ఆక్రమణలపై సర్వే చేసి తొలగించాలని కర్షకులు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కలెక్టర్ స్పందించి ఉప్పుటూరు - పోతుకట్ల వాగును పునరుద్ధరించి ఆక్రమణలకు గురైన కోట్లాది రూపాయల భూములను పరిరక్షించాలని కర్షకులు కోరుతున్నారు.

పెద్ద గంట.. మేల్కొలిపేనంట

రెంటచింతల లూథరన్ చర్చిలో 1903లో పెద్ద గంట ఏర్పాటు చేశారు. జర్మనీకి చెందిన జాన్స్ గొర్జి విలియం ఆల్బర్ట్ 1862 నుంచి 1942 వరకు రెంటచింతలలో నివసించారు. ఆ సమయంలో చలువ రాళ్లతో చర్చిని నిర్మించారు. సుమారు 4.5 టన్నుల బరువున్న ఇత్తడి గంటను జర్మనీలో తయారుచేయించి ఓడలో తెప్పించారు. 75 అడుగుల ఎత్తులో చర్చి ప్రాంగణంలో ఏర్పాటు చేయించారు. ఆసియాలోనే పెద్ద గంటగా ఇది రికార్డుల్లోకి ఎక్కింది. నిత్యం చర్చిలో ప్రార్థనల ముందు తెల్లవారుజామున 4 గంటలకు తాడు సాయంతో గంట మోగించేవారు. ఆ శబ్దం మండలంలోని చాలా గ్రామాలకు వినిపించేది. తెల్లవారిందని గ్రహించి అందరూ నిద్ర లేచేవారు. గత కొన్నాళ్లుగా గంటను ఉపయోగించడం లేదు. చర్చిలోని గంటను చూసేందుకు పర్యాటకులు వస్తున్నారు. **- న్యూస్‌టుడే, రెంటచింతల**

వికటకవి బహూకరించిన విగ్రహం

దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగు భాష గొప్పదనం విజయనగరరాజు శ్రీకృష్ణదేవరాయలు తన ఆముక్తమాల్యదలో పేర్కొన్నారు. ఆయన ఆస్థాన కవులను అష్టదిగ్గజాలుగా పిలుస్తారు. వీరిలో ఒకరు తెనాలి రామకృష్ణ కవి. ఆయనను వికటకవి అంటారు. రామకృష్ణ కవి తన ఆరాధ్య దైవమైన ఈశ్వరుడి విగ్రహాన్ని స్వయంగా తయారు చేయించి.. తన జన్మస్థలమైన తెనాలిలోని గంగానమ్మపేటలో కొలువైన రామేశ్వరస్వామి దేవస్థానానికి బహూకరించారు. ప్రాముఖ్యత కలిగిన ఆ విగ్రహానికి ప్రతి మహాశివరాత్రి పర్వదినాన ఐదు రోజుల పాటు కనుల పండువగా కల్యాణం చేస్తారు. **- తెనాలి (కొత్తపేట)**

గురువుల నిలయం స్వర్ణ

ఒకే గ్రామంలో 70 మంది ఉపాధ్యాయులు

స్వర్ణ (కారంచేడు), పర్చూరు, న్యూస్‌టుడే

పేరులోనే బంగారు ఉంది. మండలంలోని మేజర్ పంచాయతీ. 7వేలకు పైగా జనాభా.. పూర్తిగా వ్యవసాయాధారిత గ్రామం.. అదే స్వర్ణ. గ్రామంలోని కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లల్ని మంచిగా, క్రమశిక్షణతో పెంచి ఉపాధ్యాయులను చేయాలనుకున్నారు. దాంతో కష్టపడి పిల్లల్ని చదివించారు. 1994 నుంచి ఈ మార్పు ప్రారంభమైంది. దీంతో సుమారు 70 మందికి పైగా గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు ప్రస్తుతం జిల్లాలోని పలు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు. వీరుకాక కొందరు ఇప్పటికే ఉద్యోగ విరమణ చేసినవారు ఉన్నారు. ఇప్పటికే కొలువులు సాధించిన కొందరు, ఎంఈవోలుగా మరికొందరు పక్క మండలాల్లో పని చేస్తూ గ్రామంలోని యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. అంతేగాకుండా ఈ ఊరికి చెందిన అనేకమంది యువత న్యాయవాదులు, సబ్‌రిజిస్ట్రార్లు, బ్యాంకింగ్ రంగంలోనూ రాణిస్తూ ప్రభుత్వ, ప్రైవేట్ విభాగాల్లో సేవలు అందిస్తున్నారు. ఇటీవల గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు స్వర్ణ టీచర్స్ అసోసియేషన్‌గా ఏర్పడి తమకు చదువుకు చెప్పిన గురువులైన విశ్రాంత ఉపాధ్యాయులు 30 మందిని సన్మానించారు.

స్వర్ణలోనే చదువుకున్నా. 1994 డీఎస్సీలో ఉపాధ్యాయ కొలువు సాధించాను. తల్లిదండ్రులు, గురువులు చూపిన మార్గంలో నడవడంతోనే ప్రభుత్వ ఉద్యోగం సాధించాను. గ్రామంలో ఎక్కువగా యువత ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకోవటం ఆనందంగా ఉంది. సొంత మండలంలోనే ఎంఈవో-2గా విధులు నిర్వహిస్తుండటం గర్వంగా ఉందని **ఎం.వెంకటేశ్వర్లు** *చెప్పారు.*

విద్యాభ్యాసమంతా గ్రామంలోనే జరిగింది. చిన్నప్పటి నుంచి ఉపాధ్యాయ వృత్తి అంటే ఎంతో ఇష్టం. పిల్లలతో మమేకం కావడంతోపాటు వారి భవిష్యత్తుకు ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమని గుర్తించాను. 1996 డీఎస్సీలో ఉద్యోగం సాధించాను. పర్చూరు మండలం అడుసుమల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నట్లు **శ్రీరాం శ్రీనివాసరావు** *తెలిపారు.*

ఈ-పాన్ పొందండిలా

రేపల్లె అర్బన్, తుమ్మలపాలెం, (చెరుకుపల్లి(గ్రామీణ) న్యూస్‌టుడే: పెట్టుబడులు, ఐటీ రిటర్న్, బ్యాంకు కార్యకలాపాలతోపాటు ఎలాంటి ఆర్థిక లావాదేవీలు జరపాలన్నా పాన్ కార్డు తప్పని సరి. కొత్తగా పొందాలంటే దరఖాస్తు చేసిన నాటి నుంచి కొన్ని రోజుల వరకు వేచి చూడక తప్పదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రత్యామ్నాయంగా అత్యవసర సమయాల్లో పాన్‌కార్డు నంబరు కావాలంటే ఆదాయ పన్ను విభాగం ఈ-పాన్ సదుపాయం కల్పించింది. కొద్ది నిమిషాల్లోనే ఈ-పాన్ పొందవచ్చు. ఈ-పాన్ అనేది ఐటీశాఖ ఎలక్ట్రానిక్ ఫార్మెట్‌లో జారీ చేస్తుంది. దీనిపై డిజిటల్ సంతకం కూడా ఉంటుంది. ఇది పూర్తిగా ఉచితం. ఎలాంటి ఛార్జీలు ఉండవు. ఆధార్ నంబరుకు ఫోను నంబరు అనుసంధానమైతే ఈ-పాన్ జనరేట్ అవుతుంది.

దరఖాస్తు ఇలా.. గూగుల్ బ్రౌజర్‌లో ఈ-పాన్ కార్డు అని టైప్ చేయగానే ఇన్‌కం టాక్స్ డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్ కనిపిస్తుంది. అందులో ఇన్‌స్టంట్ ఈ-పాన్ అనే ఐచ్ఛికంపై క్లిక్ చేయాలి. తరువాత గెట్ న్యూ ఈ-పాన్ కార్డు ఆప్షన్ ఎంచుకోవాలి. ఆధార్ నంబరు నమోదు చేయగానే జనరేట్ ఓటీపీ సూచిస్తుంది. దానిపై క్లిక్ చేయగానే ఆధార్‌తో అనుసంధానమైన ఫోన్ నంబరుకు ఓటీపీ వస్తుంది. ఓటీపీ నమోదు చేస్తే ఆధార్‌లోని వ్యక్తిగత వివరాలు ప్రత్యక్షమవుతాయి. సరి చూసుకుని కంటిన్యూపై క్లిక్ చేయాలి. అనంతరం ఎక్‌నాలెడ్జిమెంట్ నంబరు వస్తుంది. దాన్ని జాగ్రత్తగా నోట్ చేసుకోవాలి. ఫోను నంబరుకు సందేశం వస్తుంది. తరువాత వెబ్‌సైట్ తెరిచి ఇన్‌స్టంట్ ఈ-పాన్ ఎంచుకుని ఓటీపీ నమోదు చేయగానే మీ అప్‌డేట్‌కు సంబంధించిన వివరాలు కనిపిస్తాయి. డౌన్‌లోడ్‌పై క్లిక్ చేసి ఓటీపీ నమోదు చేయగానే పాన్ కార్డు ఫైల్ రూపంలో డౌన్‌లోడ్ అవుతుంది. ఆ ఫైల్‌ను తెరవాలంటే పుట్టిన తేదీని నమోదు చేయాలి.

అనుమతి సై బీమా నై

న్యూస్‌టుడే, బాపట్ల

రొయ్యల సాగును గతంలో మత్స్యశాఖ జోన్లుగా విభజించి అనుమతి పత్రాలు మంజూరు చేసేది. అనుమతి ఉంటేనే ప్రభుత్వ రాయితీలు అందేవి. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ విధానాన్ని అమలు చేస్తున్నారు. సాధారణ భూముల్లో చెరువులు తవ్వితే ఏపీ అక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ (అప్సడా), సముద్రతీరం, ఉప్పుటేరు, కృష్ణానది సమీప ప్రాంత భూముల్లో అయితే కోస్టల్ ఆక్వాకల్చర్ రెగ్యులేటరీ అథారిటీ ద్వారా అనుమతి పొందాల్సి ఉంది. రిజిస్ట్రేషన్ లేకుండా అనధికారికంగా సాగు చేస్తున్న చెరువులకు బీమా, విద్యుత్తు రాయితీ సౌకర్యాలు వర్తించవని మత్స్యశాఖ స్పష్టం చేస్తోంది.

జిల్లాలో ఆక్వా సాగు విస్తీర్ణం: 27,558 ఎకరాలు
సీఏఏ, మత్స్యశాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేసిన చెరువుల విస్తీర్ణం: 16 వేలు
అనుమతి తీసుకోవాల్సిన చెరువులు: 6,558 ఎకరాలు
వాన్‌పిక్ భూముల్లో చెరువులు: 5 వేల ఎకరాలు

ప్రత్యేక యాప్‌లో నమోదు.. అనుమతి పొందిన చెరువులు, వాటిలో ఉత్పత్తి చేస్తున్న రొయ్యలను నమోదు చేయటానికి మత్స్యశాఖ ప్రత్యేక యాప్ తెచ్చింది. దీనిలో నమోదు చేసిన వారికి విశిష్ట సంఖ్య, క్యూఆర్ కోడ్ కేటాయిస్తున్నారు. రొయ్య ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతి చేయాలంటే తప్పనిసరిగా యాప్‌లో నమోదై ఉండాలి. రొయ్యల చెరువులకు రిజిస్ట్రేషన్ చేసి సాగుకు అనుమతి పత్రాలు జారీకి మత్స్యశాఖ నాలుగు నెలలు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించింది. ఇంకా అనుమతి తీసుకోనివి వేల ఎకరాల్లో ఉన్నాయి.

వాన్‌పిక్ భూముల్లో అక్రమంగా సాగు

నిజాంపట్నం, వేటపాలెం, చినగంజాం మండలాల్లో వాన్‌పిక్ భూముల్లో ఆక్వా సాగు చేస్తున్నారు. కొందరు బడా, చోటా నేతలు వాన్‌పిక్ భూములను అడ్డాగా మార్చుకున్నారు. సొంతంగా సాగు చేయటం లేకుంటే కౌలుకు ఇచ్చి ఆదాయం పొందుతున్నారు. నిబంధనల ప్రకారం వీటిలో రొయ్యల సాగుకు రిజిస్ట్రేషన్ చేయరాదు. వందల ఎకరాల్లో మడ అడవులను సైతం ఆక్రమించి రొయ్యల చెరువులుగా తవ్వారు. ఈ చెరువులకు అనుమతి రాదు. రిజిస్ట్రేషన్ లేకుండా అక్రమ పద్ధతుల్లో కరెంటు కనెక్షన్లు తీసుకుంటున్నారు. కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా వ్యవసాయ భూముల్లో చెరువులు తవ్వేశారు. ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకుంటే మండలస్థాయి అధికారుల కమిటీ పరిశీలించి నిబంధనల ప్రకారం ఉంటే డివిజన్ స్థాయి ఆమోదం కోసం పంపిస్తుంది. ఈ కమిటీ అనుమతి ఇస్తుంది. దీనిపై మత్స్యశాఖ డీడీ గాలిదేవుడు మాట్లాడుతూ చెరువులకు రిజిస్ట్రేషన్, యాప్‌లో వివరాల నమోదు చేయకుంటే విద్యుత్తు రాయితీ, బీమా సౌకర్యం ఉండదు. సీఆర్‌జెడ్, వాన్‌పిక్, అటవీ భూములు, కోర్టు కేసుల్లో ఉన్న వాటికి అనుమతి ఇచ్చేది లేదు. అసైన్డ్, సొసైటీ భూములకు రెవెన్యూ అధికారుల నుంచి అనుమతి పత్రాలు తీసుకుని సమర్పించాల్సి ఉంటుంది.

కర్లపాలెం మండలంలోని అసైన్డ్ భూముల్లో రొయ్యల చెరువులు

నిబంధనలు.. అధికారికి వర్తించవా!

బొల్లాపల్లి టోల్‌ప్లాజా వద్ద ఓ అధికారి నిలిపిన నంబరు లేని కారు

బొల్లాపల్లి (మార్టూరు), న్యూస్‌టుడే: ప్రజలు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని, లేకపోతే భారీగా చలానాలు విధించే ఓ శాఖకు చెందిన అధికారి ఇష్టానుసారం వ్యవహరించడంపై ప్రజలు విమర్శిస్తున్నారు. సాధారణ, మధ్య తరగతి వారికేనా ప్రభుత్వ నిబంధనలు.. ఆ అధికారికి వర్తించవా అని ప్రశ్నిస్తున్నారు. మార్టూరు మండలం బొల్లాపల్లి వద్ద జిల్లా ఉన్నతాధికారి పర్యటన పురస్కరించుకుని మరో శాఖకు చెందిన చీరాల ప్రాంత అధికారి అక్కడికి కారులో వచ్చారు. ఆ కారు వెనుక ఎలాంటి నంబరు ప్లేటు లేకపోవడం గమనార్హం. ఆయన మాత్రం రోడ్లపై నిబంధనలు పాటించని వారికి భారీగా అపరాధ రుసుం విధించడం పరిపాటి అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

IREP CREDIT CAPITAL
We are Hiring!
Walk-in Drive 24th & 25th Dec
Walk-in Timing 10:00 AM to 5:00 PM
LAP Sales Officer / Sr. Sales Officer
Narasaraopet
11-31-64/1, Balayya Nagar, Ravipadu Road, Opp. Leo TVS Showroom, Narasaraopet, Palnadu (Dist.), PIN Code: 522601
Krishna Suman
8106993338
Addanki, Bapatla, Narasaraopet, Piduguralla, Vinukonda
Requirements
- LAP Sales Exprerience with Banks/ NBFC
- Any Graduate/ Post-Graduate/ Undergraduate
- DL & Two Wheeler Mandatory
- Carry copy of past 3 months pay slips & Aadhar & PAN Card for instant offer
Benefits
- Salary best in the industry
- Attractive Performance Incentive
- PF/ ESIC/ Medical Insurance
- Accidental & Life Insurance Coverate
- Career Growth
IREP Credit Capital never charges money for jobs or authorizes anyone to do so. Stay cautious. Report suspicious activity to hr@irepglobal.com

దారి వెతుక్కొని వాహనం నడపాల్సిందే!

న్యూస్‌టుడే, కొల్లూరు

కొల్లూరు-ఈపూరు మధ్య కరకట్ట రహదారి

కొల్లూరు- ఈపూరు మధ్య కరకట్టపై కిలోమీటరు దూరం రహదారి బాగు చేయడానికి అధికారులకు ఏళ్లు పడుతోంది. వాహనదారుల ప్రాణాలు పోతున్నా వారికి చెవికెక్కడం లేదు. దశాబ్దాల క్రితం విజయవాడ-దోనేపూడి మధ్య కృష్ణానది పశ్చిమ కరకట్టపై తారు రోడ్డు నిర్మించారు. అనంతరం డబుల్‌గా విస్తరించారు. భూసేకరణకు సంబంధించి న్యాయపర అవరోధాల కారణంగా కొల్లూరు- ఈపూరు మధ్య కిలోమీటరు దూరం రహదారి విస్తరణకు నోచుకోలేదు. దీంతో ఏటా ప్రమాదాలు నిత్యకృత్యమవుతున్నాయి. రహదారి దెబ్బతినడంతో ఎక్కడ దారి ఉందో వెతుక్కోవాల్సిన దుస్థితి నెలకొంది. రహదారి సమస్యపై ఆగస్టులో 'ఈనాడు'లో 'కరకట్ట రహదారి.. యమపురికి దగ్గరగా మారి' శీర్షికతో కథనం రావడంతో నదిపరిరక్షణశాఖాధికారులు ఆ మరుసటి రోజే స్పందించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి రూ.10 లక్షల వ్యయంతో వారం రోజుల్లో రహదారి మరమ్మతులు పూర్తి చేస్తామని ప్రకటించారు. నెలలు గడిచినా గుప్పెడు మట్టివేసిన పాపాన పోలేదు. దీంతో ప్రమాదాల పరంపర కొనసాగుతూనే ఉంది. నదిపరిరక్షణ విభాగం జేఈ విజయరాజు మాట్లాడుతూ నాలుగు నెలల క్రితమే గుత్తేదారును నియమించినా కరకట్ట రహదారి పనుల నిర్వహణలో జాప్యం జరిగిందన్నారు. సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు.

బాపట్లలో కొనేలా.. కాకినాడలో మిల్లింగ్ చేసేలా..

బాపట్ల, న్యూస్‌టుడే

ధాన్యం సేకరణ వేగవంతానికి ప్రభుత్వం చర్యలు

జిల్లాలో రైతుల నుంచి పౌరసరఫరాల సంస్థ కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లింగ్‌కు కాకినాడలోని మిల్లులకు కేటాయిస్తున్నారు. గతేడాది ఖరీఫ్ ధాన్యం సేకరణ లక్ష్యం 50 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ఉంది. ప్రైవేటు మార్కెట్లో ధాన్యం కొనుగోళ్లు తక్కువగా ఉండటంతో అదనంగా అనుమతి తీసుకుని 92 వేల మెట్రిక్ టన్నులు కొన్నారు. ఈ ఏడాది సేకరణ లక్ష్యాన్ని రెండు లక్షల మెట్రిక్ టన్నులకు పెంచారు. జిల్లాలో మంగళవారం సాయంత్రానికి 62.50 వేల మెట్రిక్ టన్నులు కొన్నారు. జిల్లా మిల్లర్లు రూ.68 కోట్ల వరకు బ్యాంకు పూచికత్తులు(బీజీ) సమర్పించారు. పౌరసరఫరాల సంస్థ ఉన్నతాధికారులు సంక్రాంతి నాటికి 1.25 లక్షల మెట్రిక్ టన్నులు కొనాలని నిర్ణయించారు. మిల్లరు రూ.లక్ష విలువైన బీజీ సమర్పిస్తే మిల్లింగ్‌కు రూ.2 లక్షల విలువైన ధాన్యం ఇచ్చేలా అనుమతి ఇచ్చారు.

మిల్లర్లు ముందుకు రావడంతో.. కాకినాడ జిల్లాకు చెందిన పెద్దమిల్లర్లు రూ.80 నుంచి 100 కోట్ల వరకు బీజీలు సమర్పించారు. తమకు ధాన్యం కేటాయిస్తే మిల్లింగ్ చేసి బియ్యం ఇస్తామని ముందుకు వచ్చారు. గుంటూరు జిల్లాలో తెనాలి ప్రాంతం నుంచి 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైలు వ్యాగన్లలో కాకినాడకు రవాణా చేసి సీఎంఆర్ కింద మర ఆడించి బియ్యాన్ని ప్రభుత్వానికి సరఫరా చేసే ప్రక్రియకు ఇటీవల శ్రీకారం చుట్టారు. జిల్లాలోని వేమూరు నియోజకవర్గం నుంచి 1500 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కాకినాడ మిల్లర్లకు పౌరసరఫరాల అధికారులు కేటాయించారు. రైలు, రోడ్డు మార్గంలో ఇక్కడి నుంచి ధాన్యాన్ని పంపిస్తున్నారు. 70 నుంచి 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తీసుకోవటానికి కాకినాడ మిల్లర్లు ఆసక్తి చూపారు. వేమూరు, రేపల్లె నియోజకవర్గాల్లో యంత్రాలతో నూర్పిడి చేసిన ధాన్యాన్ని వీరికి కేటాయిస్తున్నారు. దీంతో ధాన్యం సేకరణ వేగవంతం కానుంది. ఎక్కువ ధాన్యం జిల్లా మిల్లర్లకే కేటాయించాలని ఉన్నతాధికారులను కోరతామని రైస్‌మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఇనగంటి గాంధీ తెలిపారు. పౌరసరఫరాల డీఎం శ్రీలక్ష్మి మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లు వేగంగా చేయటానికి మిల్లింగ్ కోసం కొంత కాకినాడ మిల్లర్లకు కేటాయించినట్లు పేర్కొన్నారు.

ఏటా డీఎస్సీతో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ

నూతన తరగతి గదుల భవనాన్ని ప్రారంభిస్తున్న ఇన్‌ఛార్జి మంత్రి పార్థసారథి, ఎంపీ కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే నరేంద్రవర్మ

బాపట్ల, కర్లపాలెం, న్యూస్‌టుడే: ఏటా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయనున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. పురపాలక ఉన్నత పాఠశాలలో రూ.2.13 కోట్లతో నిర్మించిన నూతన తరగతుల భవనాన్ని మంగళవారం ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మతో కలిసి ఆయన ప్రారంభించారు. కర్లపాలెం నుంచి గణపవరం-పెదపులుగువారిపాలెం వరకు రూ.4.75 కోట్లతో నిర్మించనున్న రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. పురపాలక ఉన్నత పాఠశాలలో 2024 డిసెంబరు 7న నిర్వహించిన మెగా పీటీఎం సమావేశానికి వచ్చిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తరగతి గదుల నిర్మాణాన్ని పూర్తి చేయడానికి కావాల్సిన నిధులు మంజూరు చేయించారన్నారు. ఎంపీ తెన్నేటి మాట్లాడుతూ ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.పది లక్షలతో పాఠశాలలో కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ సీఎం, విద్యాశాఖ మంత్రి ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రూ.కోటిన్నర నిధులు విడుదల చేసి భవనాన్ని పూర్తి చేయించి విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారన్నారు. కలెక్టర్ వినోద్‌కుమార్, బావుడా ఛైర్మన్ రాజశేఖరబాబు, జనసేన సమన్వయకర్త శివనారాయణ, డీఈవో శ్రీనివాస్, ఆర్డీవో గ్లోరియా, తహసీల్దారు సలీమా, పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డి, హెచ్ఎం రాజశ్రీ, తెదేపా నేతలు పాల్గొన్నారు.

(c) eenadu

'జగనన్న మహిళా మార్టు'పై విచారణ

మెప్మా కార్యాలయం వద్ద విచారిస్తున్న జిల్లా అధికారులు

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి మెప్మా కార్యాలయం వద్ద వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్వహించిన 'జగనన్న మహిళా మార్టు' నిర్వహణపై మెప్మా జిల్లా స్థాయి అధికారుల బృందం విచారణ జరిపింది. సాంకేతిక నిపుణుడు ఇంగర్‌సార్, అకౌంటెంట్ భవానీ హాజరై గతంలో పనిచేసిన సీఎంఎం. ఫణికుమారి, సిబ్బందిని కార్యాలయం వద్ద విచారించారు. వారి వద్ద గల బిల్లులు చూశారు. నగదు లావాదేవీల్లో నిబంధనలు పూర్తిగా విస్మరించారని తేల్చారు. వస్తువుల కొనుగోలులో చెక్కులు ఇవ్వాల్సి ఉండగా నేరుగా నగదుతో కొనుగోలు చేసినట్లుందని బృందం వెల్లడించారు. సహకార సంఘం చట్టం ప్రకారం వస్తువులు కొన్నా, అమ్మినా డిజిటల్ విధానాలు అమలు చేయాల్సి ఉండగా వాటిని పూర్తిగా విస్మరించినట్లు గుర్తించామని అధికారుల బృంద సభ్యులు తెలిపారు. తాము చేపట్టిన విచారణ నివేదికను మెప్మా మిషన్ సంచాలకులకు, కలెక్టర్‌కు అందజేయనున్నట్లు వెల్లడించారు. 2022 ఫిబ్రవరిలో అద్దంకిలో 'జగనన్న మహిళా మార్టు' ప్రారంభించారు. 2024 ఎన్నికలు ముగిసే వరకు వ్యాపార లావాదేవీలు కొనసాగించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మార్టు నిర్వహణపై అందులో పని చేసిన సిబ్బంది రాష్ట్ర, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. పొదుపు మహిళల సొంత నిధులతో ఏర్పాటు చేసిన మార్టులో మూలనిధి, లాభాలను సభ్యులకు పంపిణీ చేయలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. నాటి నుంచి అనేకసార్లు విచారణ జరిగింది. ఈ మార్టు ద్వారా సుమారు రూ.10,58,777 సరైన లెక్కలు చూపలేదని సభ్యుల ఆరోపణ. ఈసారైనా పొదుపు మహిళల పెట్టుబడి, లాభాలు వారికి అందిస్తారా అనే చర్చ పట్టణంలో జరుగుతుంది.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

కేకు తినిపిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

మేదరమెట్ల, న్యూస్‌టుడే: ప్రపంచానికి ప్రేమ, శాంతి, సేవ సందేశాలు అందించిన క్రీస్తు బోధనలు అనుసరణీయమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కొరిశపాడు మండలం మేదరమెట్లలో మంగళవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. పతుల కాలనీలో రూ.3.70 లక్షలతో నిర్మించిన నూతన చర్చిని ప్రారంభించారు. అనంతరం ఎన్టీఆర్ నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. కేకు కోసి అందరికి పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. క్రిస్మస్ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. క్రైస్తవులు మతపరమైన కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అవసరమైన స్థలాన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తానని తెలిపారు. తెదేపా మండల అధ్యక్షుడు సింబోతు సత్యనారాయణ, మేదరమెట్ల శ్రీనివాసరావు, ఎల్ఐసీ డీవో ప్రసాద్, బ్రహ్మయ్య, పూర్ణచంద్రరావు, సంఘ పెద్దలు చిట్టిబాబు, నెహెమ్యా పాల్గొన్నారు.

విద్యుత్తు నియంత్రిక అపహరణపై కేసు

గోవాడ(అద్దంకి), న్యూస్‌టుడే: మండలంలోని గోవాడలో బిగించిన విద్యుత్తు నియంత్రిక అపహరణపై మంగళవారం కేసు నమోదైంది. గ్రామీణ ఏఈ ఆర్.వి.ఎస్.శివప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ డి.రవి తెలిపారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
ANDHRA PRADESH EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION, GUNTUR DISTRICT
E-PROCUREMENT TENDER NOTICE
Nit No. SE/AE2/APEWIDC/56 to 58/2025-26 Dated: 22.12.2025
Downloading commencement on 26.12.2025 and closing date may be viewed in e-procurement.gov.in
Tenders are invited for certain Civil Works in Prakasam & Bapatla Districts with an Estimate cost ranging from Rs. 45.00 Lakhs to Rs. 70.00 Lakhs
Further details may be viewed at http://tender.apeprocurement.gov.in.
Contact APEWIDC Circle Office, Guntur - Mobile No.9703336838
Note: Changes/ amendments If any will only be communicated through above e-procurement platform.
Sd/- Superintending Engineer, APEWIDC, Guntur.

స్వల్పకాలిక టెండర్ నోటీసు
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థవారి ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా నందు నిర్వహించు సరస్ 2026 ఎగ్జిబిషన్ (ది.03.01.2026 నుండి 15.01.2026) కొరకు క్రింద తెలపబడిన పనులకు సీల్డ్ కొటేషన్లు కోరుతున్నారు. భోజన సదుపాయాలు మరియు ప్రచార కార్యక్రమాలుకు సంబంధించిన టెండర్ షెడ్యూలును తేది.24-12-2025 నుండి పథక సంచాలకులు, డి.ఆర్.డి.ఎ., గుంటూరు వారి కార్యాలయము నుండి టెండర్ షెడ్యూలు ధర చెల్లించి పొందవచ్చును. పూర్తి చేసిన టెండర్ షెడ్యూలును పథక సంచాలకులు, డి.ఆర్.డి.ఎ., గుంటూరు వారి ఆఫీసు నందు తేది.26.12.2025 సాయంత్రం గం.04.00ల లోపు సమర్పించగలరు. అదే రోజు (26.12.2025) సాయంత్రం గం.5.00 లకు టెండరు ప్రక్రియ పూర్తిచేయబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 7032821999.
ఇట్లు: సం/- జిల్లా సమాఖ్య – గుంటూరు.

బౌండరీలు దాటిన ఉత్సాహం

గుంటూరు క్రీడలు, తాడికొండ, న్యూస్‌టుడే

EENADU SPORTS LEAGUE 2025
Aster Ramesh HOSPITALS We'll Treat You Well

ఈనాడు ఆధ్వర్యంలో మోతడకలోని చలపతి ఇంజినీరింగ్ కళాశాల హిల్‌వ్యూ మైదానంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)-2025 క్రికెట్ పోటీల్లో క్రీడాకారులు ప్రతిభ చాటుతున్నారు. ఒకరిని మించి మరొకరు ఉత్సాహంగా బంతులను బౌండరీలు దాటిస్తున్నారు. రెండోరోజు మంగళవారం వివిధ కళాశాలల జట్ల మధ్య మ్యాచ్‌లు జరిగాయి.

గ్రౌండ్-1 ఉత్కంఠ పోరులో 'హిందూ' జయభేరి

మొదటి మ్యాచ్ హిందూ డిగ్రీ కళాశాల(గుంటూరు)- చలపతి ఇంజినీరింగ్ కళాశాల(లాం) జట్ల మధ్య జరిగింది. హిందూ డిగ్రీ కళాశాల టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన చలపతి ఇంజినీరింగ్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 77 పరుగులు చేసి 7 వికెట్లు కోల్పోయింది. 78 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన హిందూ డిగ్రీ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. రానీ అమోల్ 8 బంతుల్లో నాలుగు ఫోర్లు, ఒక సిక్స్ కొట్టి 32 పరుగులు చేసి జట్టును గెలిపించాడు.

దంచికొట్టిన సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు

రెండో మ్యాచ్ సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల(చీరాల)-చలపతి ఫార్మసీ కళాశాల (మోతడక) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన చలపతి ఫార్మసీ కళాశాల జట్టు బౌలింగ్ ఎంచుకుంది. సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల నిర్ణీత 10 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 141 పరుగులు చేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన చలపతి ఫార్మసీ కళాశాల జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 49 పరుగులే చేయడంతో 92 పరుగుల తేడాతో సెయింట్ ఆన్స్ కళాశాల భారీ విజయాన్ని సాధించింది. ఈ జట్టులో వెంకటేష్ 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 38 పరుగులు చేయడంతోపాటు మూడు వికెట్లు పడగొట్టి ఆల్‌రౌండ్ ప్రతిభ కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

సత్తా చాటిన చేబ్రోలు హనుమయ్య కళాశాల బృందం

మూడో మ్యాచ్ కొత్త హనుమయ్య లక్ష్మీ కోటమ్మ డిగ్రీ కళాశాల(పిడుగురాళ్ల)- చేబ్రోలు హనుమయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్స్ కళాశాల(చౌడవరం) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన చేబ్రోలు హనుమయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్స్ కళాశాల జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 10 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 86 పరుగులు చేసింది. కొత్త హనుమయ్య లక్ష్మీ కోటమ్మ డిగ్రీ కళాశాల జట్టు 84 పరుగులకే పరిమితమవడంతో 2 పరుగుల తేడాతో చేబ్రోలు హనుమయ్య జట్టు విజయాన్ని సొంతం చేసుకుంది. శ్రీకాంత్ 3 కీలకమైన వికెట్లు తీసి జట్టును గెలిపించాడు.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Regional Sponsor: CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రానీ అమోల్ | వెంకటేష్ | శ్రీకాంత్ | ఉమామహేష్ | గోపి | వంశీ

గ్రౌండ్-2 ఏడు పరుగుల తేడాతో 'ఆర్‌వీఆర్ జేసీ' విజయబావుటా

నాలుగో మ్యాచ్ ఆర్‌వీఆర్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల (గుంటూరు), విజ్ఞాన్ విశ్వవిద్యాలయం(వడ్లమూడి) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన ఆర్‌వీఆర్ జేసీ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 10 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 78 పరుగులు చేసింది. బరిలోకి దిగిన విజ్ఞాన్ విశ్వవిద్యాలయం జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 71 పరుగులు చేసింది. 7 పరుగుల తేడాతో ఆర్‌వీఆర్‌జేసీ కళాశాల జట్టు విజయం సాధించింది. ఉమామహేష్ రెండు వికెట్లు తీసి జట్టు విజయానికి దోహదపడ్డాడు.

కళ్లం హరనాథరెడ్డి జట్టు గెలుపు

ఐదో మ్యాచ్ వీవీఐటీ విశ్వవిద్యాలయం(నంబూరు)- కళ్లం హరనాథరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల(చిలకలూరిపేట) జట్ల మధ్య జరిగింది. కళ్లం హరనాథరెడ్డి జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. 10 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 99 పరుగులు చేసింది. బరిలోకి దిగిన వీవీఐటీ విశ్వవిద్యాలయం 6 వికెట్లు కోల్పోయి 72 పరుగులకే పరిమితమైంది. 27 పరుగుల తేడాతో కెహెచ్ఐటీ కళాశాల విజయం సాధించింది. గోపి 2 వికెట్లు తీయడంతోపాటు రెండు క్యాచ్‌లు పట్టి జట్టు విజయంలో కీలకంగా వ్యవహరించాడు.

'చలపతి' విజయ దళపతి

ఆరో మ్యాచ్ చలపతి ఇంజినీరింగ్ కళాశాల(మోతడక)- చైతన్య భారతీ డిగ్రీ కళాశాల(చీరాల) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన చైతన్యభారతి జట్టు బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన చలపతి ఇంజినీరింగ్ కళాశాల జట్టు 10 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 102 పరుగులతో లక్ష్యాన్ని నిర్దేశించింది. బరిలోకి దిగిన చైతన్యభారతి జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 64 పరుగులు మాత్రమే చేసింది. చలపతి కళాశాల జట్టు 38 పరుగుల తేడాతో గెలిచింది. వంశీ తన బౌలింగ్‌తో మూడు వికెట్లు తీసి జట్టుకు భారీ విజయం అందించాడు.

నేడు జరిగే మ్యాచ్‌లు..

వేదిక: చలపతి ఇంజినీరింగ్ కళాశాల, మోతడక

గ్రౌండ్-1: ★ ఉదయం 8 గంటలకు జేసీ లా కళాశాల (గుంటూరు)- కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల (వింజనంపాడు) ★ ఉదయం 11 గంటలకు టీజేపీఎస్ కళాశాల (గుంటూరు)- కేబీఆర్ డిగ్రీ కళాశాల (నరసరావుపేట) ★ మధ్యాహ్నం 2 గంటలకు ఎ.ఎమ్.రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల (నరసరావుపేట)- ఎస్.కె.బి.ఆర్ డిగ్రీ కళాశాల (మాచర్ల)

గ్రౌండ్-2: ★ ఉదయం 8 గంటలకు వాగ్దేవి డిగ్రీ కళాశాల(నరసరావుపేట)- జేకేసీ డిగ్రీ కళాశాల(గుంటూరు) ★ ఉదయం 11 గంటలకు కిట్స్ అక్షర ఇంజినీరింగ్ కళాశాల(యనమదల)-నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల (నరసరావుపేట) ★ మధ్యాహ్నం 2 గంటలకు కె.ఎల్ విశ్వవిద్యాలయం(వడ్డేశ్వరం)-జేఎన్‌టీయూ(నరసరావుపేట)

ప్రీ-కమిషనింగ్ కోర్సు పూర్తి చేసిన సుష్మ

బాపట్ల, న్యూస్‌టుడే: ఫార్మసీ కళాశాలల ఎన్‌సీసీ అధికారి సుష్మ యార్లగడ్డ మధ్యప్రదేశ్ గ్వాలియర్‌లోని అధికారుల శిక్షణ కేంద్రంలో 75 రోజుల ప్రీ-కమిషనింగ్ కోర్సును విజయవంతంగా పూర్తి చేశారు. ఆమె మాట్లాడుతూ ఆయుధాల వినియోగం, భావ వ్యక్తీకరణ, నాయకత్వ లక్షణాల అభివృద్ధి, శారీరక దృఢత్వం, ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొని సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యంపై కఠిన శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఎన్‌సీసీ క్యాడెట్లను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతానని ఆమె పేర్కొన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

రైతు బాంధవుడు చౌదరి చరణ్‌సింగ్

బాపట్ల టౌన్: రైతాంగ సంక్షేమానికి అహర్నిశలు శ్రమించి రైతు బాంధవుడిగా మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ పేరు గడించారని బాపట్ల వ్యవసాయ కళాశాల ఇన్‌ఛార్జి అసోసియేట్ డీన్ డా.ఎస్.ఆర్.కోటేశ్వరరావు అన్నారు. వ్యవసాయ కళాశాలలో మంగళవారం జాతీయ రైతు దినోత్సవం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అధ్యాపకులు రమాదేవి, రవీంద్రరెడ్డి, అబ్దుల్ సలాం, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక బృందాలు

ఎస్పీ ఉమామహేశ్వర్

మార్టూరు: సూచనలు చేస్తున్న ఉమామహేశ్వర్

మార్టూరు, మేదరమెట్ల, న్యూస్‌టుడే: జాతీయ రహదారులపై ప్రమాదాలను అదుపు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని, నియంత్రణకు ఎన్‌హెచ్ 16, 216తో పాటు నామ్ రహదారులపై 'గుడ్ సేఫ్టీ టీమ్స్' పేరుతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు. మంగళవారం మార్టూరు మండలం డేగరమూడి నుంచి బొల్లాపల్లి వరకు విస్తరించిన చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై పరిశీలించారు. హైవేపై వివిధ చోట్ల ఆగి పరిస్థితులను పరిశీలించారు. సూచిక బోర్డులు, బ్లాక్ స్పాట్‌ల ఏర్పాటు, వేగ నియంత్రణ సూచికలు ఉండేలా చూడాలన్నారు. చోదకులు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేసి ప్రమాదాలు తగ్గించేందుకు చర్యలు చేపడతామన్నారు. డేగరమూడి, కూరగాయల మార్కెట్, జొన్నతాళి కూడలి, ఇసుకదర్శి, శ్రీరంగక్షేత్రం, కోలలపూడి క్రాస్‌రోడ్డు ప్రాంతాలను పరిశీలించారు. ఆయా శాఖల అధికారులతో ప్రమాదాల తీవ్రత తగ్గించేందుకు చేపట్టాల్సిన అంశాలను చర్చించారు.

★ కొరిశపాడు మండలం మేదరమెట్ల పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా దస్త్రాలను పరిశీలించారు. మహిళ కానిస్టేబుళ్లతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ ద్విచక్రవాహన చోదకులు శిరస్త్రాణం తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. గత రెండు నెలల్లో 2007 ప్రైవేటు బస్సులను తనిఖీ చేసినట్లు తెలిపారు. జాతీయ రహదారిపై రాత్రి వేళల్లో 'స్టాప్ ఫేస్ వాష్' కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జె.పంగులూరు మండలం అలవలపాడు క్రాస్ రోడ్డు వద్ద బ్లాక్‌స్పాట్లను ఎస్పీ పరిశీలించారు. డీఎస్పీలు జి.రామాంజనేయులు, మొయిన్, సీఐలు శ్రీనివాసరావు, మల్లికార్జునరావు, ఎస్సైలు మహమ్మద్ రఫీ, సురేష్‌బాబు, వినోద్‌కుమార్, ఎన్‌హెచ్ఏఐ, రవాణా అధికారులు పాల్గొన్నారు.

27 నుంచి జాతీయ యోగా పోటీలు

పోటీల గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ, సంఘ అధ్యక్షుడు హరినాథరెడ్డి

బాపట్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లెళ్లమూడిలో ఈ నెల 27 నుంచి 29 వరకు జాతీయ యోగాసన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వేగేశన నరంద్రవర్మ తెలిపారు. పట్టణంలోని తన గృహంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పోటీల ఆహ్వాన, గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. వేగేశన మాట్లాడుతూ పోటీల నిర్వహణకు జిల్లెళ్లమూడి విశ్వజననీ పరిషత్ ట్రస్టు సహకారం అందిస్తోందన్నారు. మొత్తం 16 విభాగాల్లో జరిగే పోటీల్లో అన్ని రాష్ట్రాల నుంచి 600ల మంది క్రీడాకారులు పాల్గొంటున్నట్లు తెలిపారు. పోటీలను రాష్ట్ర యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. 16 ఏళ్ల తర్వాత జాతీయ పోటీలు నిర్వహించే అవకాశం ఆంధ్రప్రదేశ్‌కు దక్కిందన్నారు. యోగా అసోసియేషన్ రాష్ట్ర ఛైర్మన్ కళ్లం హరినాథరెడ్డి, వివేకా సర్వీస్ సొసైటీ కార్యదర్శి అంబటి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తి చాటాలి

పోటీలో తలపడుతున్న క్రీడాకారిణులు

కొండమంజులూరు (జె.పంగులూరు), న్యూస్‌టుడే: క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకొని క్రీడాస్ఫూర్తిని చాటాలని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని కొండమంజులూరులో మంగళవారం తెలుగు యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి మహిళ కబడ్డీ పోటీలను ప్రారంభించారు. తొలుత చిత్తూరు- విజయనగరం జట్ల మధ్య పోటీ జరిగింది. పోటీలను మంత్రి వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. నేతలు చింతల సహదేవుడు, బత్తుల వెంకట్రావు, అట్లూరి విజయ్‌కుమార్, సందిపోగు శరత్, కొలకలూరి సుబ్బయ్య, బొబ్బ వెంకటేశ్వర్లు, బొప్పూడి నాగేశ్వరరావు, కుక్కపల్లి ఏడుకొండలు, కె.వి.సుబ్బారావు పాల్గొన్నారు. మొత్తం తొమ్మిది జట్లు రాగా, తొలి రోజు పోటీల్లో చిత్తూరుపై విజయనగరం, గుంటూరుపై ప్రకాశం జట్లు విజయం సాధించినట్లు న్యాయనిర్ణేతలు వెల్లడించారు.

యువతకు ఉపాధి కల్పన

బాపట్ల, న్యూస్‌టుడే: యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఈనెల 30న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి మాధవి, ఉపాధి కల్పనాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తులసి మొక్కల సాగుపై అవగాహన

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: వెదుళ్లపల్లిలో తులసి మొక్కలు సాగు చేస్తున్న రైతులను ఏపీ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ అధికారి కె.ప్రదీప్‌కుమార్ మంగళవారం కలిశారు. ఆయన రైతులతో మాట్లాడుతూ ఔషధ పరంగా తులసి ఎంతో ప్రయోజనకరం అన్నారు. తులసి మొక్కలను ఏడాది పొడవునా సాగుచేసి మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు.

జాతీయస్థాయి బాక్స్ లంగడి పోటీలకు ఎంపిక

చెరుకుపల్లి: నెల్లూరులో ఈనెల 21, 22 తేదీలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-17 బాక్స్ లంగడి పోటీలో చెరుకుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పి.లీలాకృష్ణ, ఎం.తపస్విని పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ప్రధానోపాధ్యాయుడు కాటూరి లక్ష్మీనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు విద్యార్థులను అభినందించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 140, రిటైల్ ధర - 167, చికెన్ విత్‌స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్ - 276.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 147, 156, 167 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

మనస్తాపంతో యువతి బలవన్మరణం

చుండూరు, న్యూస్‌టుడే: అనారోగ్య సమస్యతో యువతి బలవన్మరణానికి పాల్పడిన ఘటన చుండూరు మండలం యడ్లపల్లిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బండారు జ్యోతి(29) స్థానికంగా ఉన్న ప్రాథమిక వైద్యశాలలో కాంట్రాక్టు పద్ధతిలో ఎఫ్ఎన్‌వోగా ఉద్యోగం చేస్తూ మూడు నెలల క్రితం మానేసింది. ఆమెకు తండ్రి లేరు తల్లి, ఇద్దరు చెల్లెళ్లు ఉన్నారు. ఆమెకు అనారోగ్య సమస్య తీవ్రం కావడంతో మనస్తాపానికి గురై సోమవారం ఇంట్లో ఉరేసుకుంది. గమనించిన తల్లి వీరమ్మ, చుట్టుపక్కల వారు జ్యోతిని కిందకు దించి వైద్య సేవల నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకు వెళ్లారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు సర్వజన ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. జ్యోతి చెల్లి శ్రావణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఆనందరావు తెలిపారు.

సెమీక్రిస్మస్ వేడుకలకు వెళ్లొస్తూ..

కర్లపాలెం, న్యూస్‌టుడే: సెమీ క్రిస్మస్ వేడుకలకు వెళ్లొస్తూ యువకుడు దుర్మరణం చెందిన ఘటన మండల పరిధిలో సోమవారం అర్ధరాత్రి తర్వాత చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. చీరాల మండలం పేరాలకు చెందిన హర్షవర్ధన్(25) పేరలిలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నాడు. వేడుకల అనంతరం ద్విచక్ర వాహనంపై స్వగ్రామం వెళ్తుండగా పేరలి మంచినీటి చెరువు సమీపంలోని విద్యుత్తు స్తంభాన్ని బలంగా ఢీకొని పక్కనే ఉన్న పొలాల్లో పడి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవీంద్ర తెలిపారు.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

EENADU eClassifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph :81422 92071.
బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

REAL ESTATE
PLOT FOR SALE
GENERAL
గుంటూరు, పేరేచర్ల NRI IT కాలేజి ప్రక్కన ORRకి మధ్య APCRDA ప్లాట్లు కలవు. ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ. 77290 75959, 99591 27008.

TO LET
WANTED
మంగళగిరి నందు ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహమును నిర్వహించుటకు వంద మందికి సరిపడు అద్దె భవనము కావలెను. ✆ 99480 58692.
ప్రభుత్వ బీసీ కళాశాల బాలికల వసతి గృహము పొన్నూరు వారికీ అద్దెకు భవనము కావలెను. ఫోన్ నెంబరు 92903 08672.

JOBS
Wanted Sales Officer for Oxyrich pdw bottles Guntur, Tenali, Tadepalli with 2-5 yrs of beverage/FMCG Exp. ✆ 99632 44411.
ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు డేటాఎంట్రీ ఆపరేటర్లు కావలెను. కంప్యూటర్‌నాలెడ్జి ఉండి ఇంటర్ ఆపైన. అనుభవంబట్టి జీతం: 98486 52221. గుంటూరు.
కిరణ్ షోరూమ్ అరండల్‌పేట 3/1 నందు పనిచేయుటకు లేడీ హౌస్ కీపింగ్ కావలెను. ఆకర్షణీయమైన శాలరీ కలదు. సంప్రదించండి: ✆ 93479 39555.
ప్రముఖ యూనివర్సిటీ అనుబంధ విద్యాసంస్థలో పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత: డిగ్రీ, వయసు 20 to 30 సం|| సంప్ర: 83098 07959.
గుంటూరు జిల్లాలోని మా కంపెనీ వర్క్‌సైట్‌లకు అనుభవం గల సూపర్‌వైజర్లు/సివిల్ సూపర్‌వైజర్లు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 86869 35606.
అమరావతి ఇండస్ట్రీయల్ స్పేర్స్ పేరేచర్ల ఆఫీసు నందు పనిచేయుటకు 1) సేల్స్ & మార్కెటింగ్ 2) కార్ డ్రైవింగ్ అనుభవం గల ఉద్యోగులు కావలెను. 9812334678.
గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌ఛార్జీస్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జీస్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము : 14000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. అర్హతలు : ఇంటర్ నుండి పి.జి వరకు. వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. సంప్ర|| 91000 69089.
ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టార్గెట్ లేదు, కనీస జీతం 10K+ ఇన్సెంటివ్‌లు మరియు ప్రయాణ భత్యాలు. ✆ 91770 56787.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

బాపట్ల
• బాపట్ల • రేపల్లె • వేమూరు

26న మెగా ఉద్యోగ మేళా

నగరం, న్యూస్‌టుడే: శ్రీ వెలగపూడి రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఈనెల 26న మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చియ్య చౌదరి, ప్రిన్సిపల్ అనగాని హరికృష్ణ మంగళవారం తెలిపారు. గ్రామీణ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో టాటా ఎలక్సి, మాస్టర్ మైండ్స్, టెక్నాలజీస్, శ్రీరామ్ ఫైనాన్స్ మరో మూడు ప్రముఖ కంపెనీలు సుమారు 120 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన వారితో పాటు చివరి సంవత్సరం డిగ్రీ చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన అవసరమని ప్రిన్సిపల్ రవిచంద్ర కుమార్ అన్నారు. రేపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించారు. వినియోగదారుల రక్షణ చట్టం, నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేయడం, మోసపూరిత ప్రకటనలు, వస్తు సేవల్లో లోపాలు ఫిర్యాదు చేసే విధానంపై వక్తలు వివరించారు. క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో అధ్యాపకులు మట్టా బుజ్జిబాబు, దాసు, మురళీ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM
బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

? పిట్టలవానిపాలెం నుంచి మన్నెంవారిపాలెం వెళ్లే రహదారి పంట కాలువ మలుపు వద్ద వ్యర్థాలు వేయడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. -వెంకట్రావు, మన్నెంవారిపాలెం

✔ పరిశీలించి చెత్త తొలగించి అక్కడ వేయకుండా చూస్తాం. -ప్రసాదరావు, కార్యదర్శి, పీవీపాలెం -న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం

? జంగాలంకకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు వెలగడం లేదు. రేపల్లె ఆర్టీఓబీ రోడ్డు నుంచి లంకకు పోవాలంటే ఇబ్బందిగా ఉంటోంది. -సుబ్బారెడ్డి, అగ్రహారం

✔ రహదారిలో వెలగని దీపాలను తొలగించి కొత్త దీపాలు ఏర్పాటు చేయిస్తాం. -జానకి, కార్యదర్శి, బోయినవారిపాలెం -న్యూస్‌టుడే, నగరం

స్పందనకు వందనం.. డ్రైయిన్ పూడికతీత.. చెరుకుపల్లి, న్యూస్‌టుడే: చెరుకుపల్లి నుంచి బలుసులపాలెం వెళ్లే రోడ్డులో డ్రైయిన్ పూడి దుర్గంధం వ్యాపిస్తుందన్న సమస్యపై ఈ నెల 23న మేమున్నాం మీకు తోడుగా శీర్షికన ఈనాడులో వార్త ప్రచురితమైంది. స్పందించిన డిప్యూటీ ఎంపీడీవో కేజేవీ శ్రీనివాసన్ పంచాయతీ సిబ్బందికి పూడిక తీయాలని ఆదేశించారు. ఆమేరకు పారిశుద్ధ్య సిబ్బంది బుధవారం డ్రెయిన్‌లో పూడికతీత పనులను ప్రారంభించారు.

ముళ్లపొదలపై మందు పిచికారీ.. పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే : సంగుపాలెం రక్షిత మంచినీటి పథకం చెరువు కట్టపై ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను స్థానికులు ఈనెల 15న ఈనాడు దృష్టికి తీసుకురాగా మేమున్నాం.. మీకు తోడుగా శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన కార్యదర్శి సుజాత సిబ్బందితో ముళ్లపొదలపై మందు పిచికారీ చేయించారు.

సొంత భవనాలు లేవు.. అవస్థలు తీరవు

ఇరుకు గదుల్లో అంగన్‌వాడీ చిన్నారుల ఇబ్బందులు

వేతపూడి(రేపల్లె అర్బన్), కూచినపూడి, అడవులదీవి, (నిజాంపట్నం), న్యూస్‌టుడే: రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లో పలు అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు సమకూరలేదు. దీంతో చాలీచాలని అద్దె గదుల్లో సరైన సదుపాయాలు లేని ఇళ్లలో కొనసాగుతున్నాయి. ఇరుకు గదుల్లో చిన్నారులకు విద్య అందించడంతోపాటు సామగ్రి భద్రపర్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. సరైన సదుపాయాలు లేక కార్యకర్తలు, పిల్లలు అవస్థలు పడుతున్నారు.

అద్దె భవనంలో అంగన్‌వాడీ కేంద్రం

గత ప్రభుత్వం నిర్లక్ష్యం

చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం అద్దె భవనాలతో నీరుగారుతోంది. కొన్నిచోట్ల కూర్చునేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఆరోగ్యం తదితర అంశాలపై పూర్తిస్థాయిలో అధికారులు అవగాహన కల్పించే అవకాశం లేకుండా పోతోంది. 2022లో గత ప్రభుత్వం కేంద్రాలకు కొత్త భవనాలు నిర్మిస్తామని చెప్పింది. సకాలంలో నిధులు మంజూరు చేయక నేటికీ పలుచోట్ల అసంపూర్తిగా మిగిలాయి.

ప్రాజెక్టు	కేంద్రాలు	సొంతం	అద్దె	ఉచిత
రేపల్లె	192	72	78	42
వల్లపట్ల	141	78	35	28
అమృతలూరు	308	119	110	79

మానసిక ఉల్లాసానికి దూరం

మూడేళ్ల చిన్నారుల నుంచి ఆరేళ్ల వయసున్న పిల్లలకు ఆటపాటలతో విద్యాభ్యాసం చేయించాలన్న ఆశయం ఆచరణకు నోచుకోవడం లేదు. చదువు సంగతి ఎలా ఉన్నా ఆటలు ఆడించేందుకు ఇరుకు గదుల్లో అవకాశం లేదు. చిన్నారులు మానసిక ఉల్లాసానికి దూరమవుతున్నారు. సరైన వసతులు లేకపోవడంతో తల్లిదండ్రులు సైతం కేంద్రాలకు పంపేందుకు ఆసక్తి చూపడంలేదు. ఈ క్రమంలో పలు కేంద్రాల్లో పిల్లల సంఖ్య తగ్గుతూ వస్తోంది. తాము పడుతున్న ఇబ్బందులు కూటమి ప్రభుత్వం తీరుస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారు. సమస్యపై రేపల్లె సీడీపీవో సుచిత్ర మాట్లాడుతూ అద్దె భవనాల్లో కొనసాగుతున్న కేంద్రాల్లో ఉన్నతలో మెరుగైన సదుపాయాలు కల్పించేలా దృష్టి సారించామని, అసంపూర్తిగా నిలిచిన అంగన్‌వాడీ భవనాల విషయాన్ని ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

పొలంబాట పట్టి.. రైతులుగా మారి

బాపట్ల, బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా నారాయణ ఉన్నత పాఠశాల విద్యార్థులు పొలంబాట పట్టారు. చిన్నారులు వ్యవసాయదారులుగా మారారు. పంటలు ఎలా పండిస్తున్నారు.. ఏ ఏ సామగ్రి వినియోగిస్తున్నారు..

మహిళా రైతుల వేషధారణలో చిన్నారులు

ఎరువులు చల్లే విధానం.. కోతలు కోసి నూర్పిడి చేస్తున్న తీరును విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. బాపట్ల మండల పరిధిలోని బేతపూడిలోని వివేక విద్యాశ్రమమ్‌లో మంగళవారం జాతీయ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

మినుము సాగుతో అధిక లాభాలు

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: మినుము సాగులో యాజమాన్య పద్ధతులను కచ్చితంగా పాటించిన రైతులు మంచి లాభాలు పొందుతారని ఏవో సత్యానంద్ అన్నారు. ఖాజీపాలెంలో మంగళవారం మినుము సాగులో మెలకువలపై రైతులకు అవగాహన కల్పించారు. విత్తన శుద్ధి తప్పనిసరిగా చేపట్టాలని, తెగుళ్లకు ఎప్పటికప్పుడు సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఏ దశలో ఏ విధమైన తెగుళ్లు ఆశిస్తాయన్న దానిపై అవగాహన కల్పించారు.

నూరుశాతం వ్యాక్సినేషన్‌తో పోలియో నిర్మూలన

బాపట్ల, న్యూస్‌టుడే: నూరు శాతం వ్యాక్సినేషన్ ద్వారానే పోలియో నిర్మూలన సాధ్యమవుతుందని డీఎంహెచ్‌వో విజయమ్మ అన్నారు. పట్టణంలోని బేతనీ కాలనీలో ఆమె మంగళవారం పర్యటించి పల్స్‌పోలియో చుక్కల మందులు చిన్నారులకు వేయించాలని స్థానికులకు అవగాహన కల్పించారు.

అపరాల సాగులో కలుపు నివారణ చర్యలు తీసుకోండి

ఆళ్లవారిపాలెం (చెరుకుపల్లి గ్రామీణ): రబీ సీజన్‌లో అపరాల సాగులో కలుపును సకాలంలో నివారించుకోవాలని ఏడీఏ ఎ.లక్ష్మి రైతులకు సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ఆళ్లవారిపాలెం, రాజోలు గ్రామాల్లో రైతులతో ఆమె సమావేశాలు నిర్వహించారు. మినుము, పెసర పొలాలను పరిశీలించి సూచనలు చేశారు. కలుపు నివారణకు ఎకరాకు 10 శాతం ఇమజితావిర్‌ను 250ఎంఎల్‌ను తగిన నీటిలో కలిపి పైరు నాటిన 20 నుంచి 25 రోజుల దశలో పొలంలో పిచికారీ చేసుకోవాలన్నారు. ఏవో ఫరూక్, ఏఈవోలు, వీపీఏలు, రైతులు పాల్గొన్నారు.

పైరు పరిశీలిస్తున్న ఏడీఏ లక్ష్మి, ఏవో ఫరూక్ తదితరులు

జాతీయ రహదారిపై ధర్నా

కర్లపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని తిమ్మారెడ్డిపాలెం వద్ద ఉన్న రొయ్యల కంపెనీ వ్యర్థ జలాలతో భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని స్థానికులు మంగళవారం 216 జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఏడాదికి మూడు పంటలు పండించే భూములు కలుషిత నీరు వల్ల పంటలు పండే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న దమ్మానవారిపాలెం, తిమ్మారెడ్డిపాలెం గ్రామస్థులతో తహసీల్దారు షాకీర్ పాషా, రూరల్ సీఐ హరికృష్ణ మాట్లాడి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామని చెప్పడంతో ధర్నా విరమించారు.

నిరసనకారులతో మాట్లాడుతున్న తహసీల్దార్ షాకీర్ పాషా, సీఐ హరికృష్ణ

ఉపాధ్యాయినుల ఆటల పోటీల్లో విజేతలు వీరే

ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: మండలంలోని ఖాజీపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయినుల జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. త్రోబాల్‌లో బాపట్ల డివిజన్ కర్లపాలెం జట్టుకు చీరాల డివిజన్ సంతమాగులూరు మధ్య జరిగిన హోరాహోరీ పోటీలో కర్లపాలెం జట్టు ప్రథమ స్థానం సాధించింది. క్రికెట్‌లో రేపల్లె జట్టు మార్టూరు జట్టుపై విజయం సాధించింది. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు పోటీలను ప్రారంభించారు. విజేతలకు ఖాజీపాలెం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శివప్రసాద్ బహుమతులు అందజేశారు.

కప్పుతో త్రోబాల్ విజేతలు

సృజనతో మెరిశారు.. బహుమతులు గెలిచారు

బాపట్ల, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో బాపట్ల పబ్లిక్ స్కూల్, కర్లపాలెం హైవెండ్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. బాపట్ల పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు సుదీప్ ప్రథమ, ఈశ్వర్ సాయి ద్వితీయ, ఫయాజ్ అహ్మద్ తృతీయ స్థానం సాధించారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ సుబ్బరామయ్య, ఉపాధ్యాయులు రామకృష్ణ, రాజకుమారి బహుమతులు ప్రదానం చేశారు. హైవెండ్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో రాణించిన విద్యార్థులు గణేష్ ప్రథమ, రహీమున్నీసా ద్వితీయ, అనాస్ తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ఛైర్మన్ ఉదయచంద్రరావు, ఎండీ సాయిమహేంద్రబాబు బహుమతులు అందజేశారు.

బాపట్ల పబ్లిక్ స్కూల్‌లో విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ప్రిన్సిపల్ సుబ్బరామయ్య

విజేతలకు బహుమతులు అందజేస్తున్న పాఠశాల ఛైర్మన్ ఉదయచంద్ర

సాగుభూములపై హక్కు కల్పిస్తాం

బాపట్ల, న్యూస్‌టుడే: స్టూవర్టుపురంలో ఎస్టీలకు రక్షణ సైన్యం అందజేసిన సాగు భూములపై హక్కులు కల్పిస్తామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్టూవర్టుపురంలో మన ఊరు- మన ఎమ్మెల్యే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సమస్యలపై ప్రజల నుంచి అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు. వెయిట్‌లిఫ్టింగ్ అకాడమీని ఏర్పాటు చేసే అంశాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానన్నారు. అర్హులకు త్వరలో కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. తెదేపా పరిశీలకుడు శివారెడ్డి, జనసేన సమన్వయకర్త శివనారాయణ, తెదేపా మండల అధ్యక్షుడు శివ, తెలుగు యువత అధ్యక్షుడు నిజాం, ఎంపీడీవో బాబూరావు, నేతలు పాల్‌రాజ్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

ఏకీకృత కుటుంబ సర్వేకు సహకరించండి

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలు అర్హులకు సక్రమంగా అందజేయడం కోసం ప్రభుత్వం నూతనంగా చేపట్టిన ఏకీకృత కుటుంబ సర్వేకు ప్రతిఒక్క కుటుంబం సహకరించాలని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభానీ కోరారు. సర్వేలో కుటుంబ ఆర్థిక, సామాజిక, విద్యా, ఉద్యోగ సంబంధిత సమగ్ర సమాచారం సేకరిస్తారని ఆయన తెలిపారు. అపోహలు వీడి ప్రభుత్వ సిబ్బందికి వాస్తవ సమాచారం అందించాలని ఆయన కోరారు.

ప్రకృతి వ్యవసాయంతో ఉపయోగాలు

భట్టిప్రోలు: మండల పరిషత్తు కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయం విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయం చేస్తే కలిగే ఉపయోగాలను వివరించారు. నిత్యం మనకు లభించే ఆవుపేడ, మూత్రంతో కషాయం తయారు చేసుకొని వాడుకోవాలని సూచించారు. ఎంపీడీవో ఎస్.వి.రమణ, తహసీల్దారు శ్రీనివాసరావు, ఏపీఎం శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

నేడు వైద్యశాల నిర్మాణానికి శంకుస్థాపన

భట్టిప్రోలు: భట్టిప్రోలులో నూతన ఆయుర్వేద వైద్యశాల భవన నిర్మాణానికి రూ.35 లక్షలు నిధులు మంజూరయ్యాయని తెదేపా రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు. బుధవారం భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు శంకుస్థాపన చేస్తారన్నారు. కూటమి నాయకులు హాజరుకావాలని కోరారు.

రక్షిత మంచినీటి పథకం పునరుద్ధరించండి

నగరం: గ్రామీణ ప్రజలకు రక్షిత తాగునీరు అందించే లక్ష్యంతో ధూళిపూడిలో నిర్మించిన రక్షిత మంచినీటి పథకాన్ని పునరుద్ధరించాలని కాంగ్రెస్ నాయకులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. గ్రామం మధ్యలో రూ.లక్షల ఖర్చుతో నిర్మించిన పథకాన్ని నిర్వీర్యం చేశారని ఆరోపించారు. పథకం మూలన పడటంతో పేదలకు మంచినీరు భారమైందన్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి పథకాన్ని పునరుద్ధరించాలని కోరారు.

50 మీటర్లూ అవస్థలే

చావలి ఉన్నత పాఠశాలకు వెళ్లే దారిలో 50మీటర్ల మేర ఉన్న మట్టి రోడ్డుతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. రోడ్డు నిర్మించాలని అనేకసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకున్న నాథుడు లేడని తల్లిదండ్రులు వాపోతున్నారు. అధికారులు చొరవ తీసుకుని సిమెంటు రోడ్డు వేయాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఎంఈవో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. - న్యూస్‌టుడే, చావలి (వేమూరు)

నిర్మించారు.. నిరుపయోగంగా వదిలేశారు

మండల కేంద్రం పిట్టలవానిపాలెంలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం అలంకారప్రాయంగా మారింది. పనులు పూర్తై రెండేళ్లు అయినా పట్టించుకునే నాథుడే లేకుండా పోయారని స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం సచివాలయ సిబ్బంది పంచాయతీ భవనంలో ఇబ్బందులు పడుతూ విధులు నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో శేఖర్ వద్ద ప్రస్తావించగా ఉన్నతాధికారులకు తెలియజేసి వినియోగంలోకి తీసుకోస్తామన్నారు. -న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం



కాలువలో గుర్రపుడెక్క తొలగించండి

ఇటీవల కురిసిన వర్షాలకు బేతపూడి, వెదుళ్లపల్లి, బోయినవారిపాలెం పరిధిలో వందల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఆ గ్రామాల పరిధిలో ఉన్న మురుగు కాలువ అధ్వానంగా ఉండటంతో మురుగు త్వరగా ప్రవహించక రైతులు ఇబ్బంది పడ్డారు. మళ్లీ సుమారు 300 ఎకరాల్లో రైతులు నాట్లు వేశారు. వర్షాలు వస్తే మరోసారి పంటలు ముంపునకు గురవుతాయని ఆందోళన చెందుతున్నారు. అధికారులు మురుగు కాలువలో గుర్రపుడెక్క, జమ్ము తొలగించాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, బాపట్ల టౌన్

పంట వ్యర్థం.. తగులబెడితే అనర్థం

న్యూస్‌టుడే, ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం), నిజాంపట్నం

పంట వ్యర్థాలను తగలబెట్టడం ద్వారా భూమిలో ఉన్న సూక్ష్మ పోషకాలు నశించి నష్టం వాటిల్లుతుందని, రైతులు అలా చేయరాదని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. కానీ రైతులు మాత్రం తమ పని తాము చేసుకుపోతున్నారు. ఖరీఫ్‌లో వరి కోతలు దాదాపు పూర్తి కావస్తున్నాయి. ప్రస్తుతం రైతులు ఎక్కువగా యాంత్రీకరణ ద్వారా వరి కోతలు చేపడుతున్నారు. దీంతో వరి కంకులు కోయగా మిగిలిన మోడులను పొలంలోనే వదిలేసి రైతులు నిప్పు పెడుతున్నారు. భూమిలో ప్రధానంగా నత్రజని భాస్వరం, వంటి సూక్ష్మ పోషకాలు మెండుగా లభిస్తాయి. వరి మోడులను తగలబెట్టడం ద్వారా భూమి సారాన్ని పెంచే వాన పాములు, పంటకు మేలు చేసే సూక్ష్మక్రిములు భూమిలోనే నశిస్తాయి. తద్వారా పంట దిగుబడిపై కూడా ప్రభావం చూపుతుంది.

ఖాజీపాలెంలో కాలుతున్న పంట వ్యర్థాలు

మంటలతో వాయుకాలుష్యం

పంట వ్యర్థాలను, పంటల తర్వాత మిగిలిన గడ్డిని తగలబెట్టడం ద్వారా ఏర్పడే బూడిదతో పాటూ చెలరేగే మంటల ద్వారా వాయు కాలుష్యం ఏర్పడుతోంది. ప్రతి సీజన్లో రైతులకు ఈ మేరకు అవగాహన కల్పిస్తున్నా అవేమి పట్టడం లేదు. పురుగుమందులు పిచికారీ చేస్తూ నేలను నిస్తేజంగా మారుస్తున్నారు. ఇలా కూడా చేయడంతో భూమిలో ఎరువులు పురుగు మందుల శాతం పెరిగి భావితరాల వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని పలువురు శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

సహజత్వాన్ని పరిరక్షించాలి

ఎరువులు, పురుగుమందులు వినియోగాన్ని తగ్గించి భూమి సహజత్వాన్ని పరిరక్షించాలి. వరి మోడులను తగలబెట్టకుండా దుక్కిలోనే కలియదున్నాలి. దీనివల్ల భూమి సారవంతంగా తయారై సహజంగానే పంటకు కావలసిన పోషకాలు ఉత్పత్తి అవుతాయి. - సత్యానంద్, ఏవో పీవీపాలెం

ధనుర్మాస పూజలు

అలంకరణలో స్వామి

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: ధనుర్మాసం.. తిరుమల వేంకటేశ్వరస్వామి జన్మ నక్షత్రమైన శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని మంగళవారం చెరుకుపల్లి చెన్నకేశవస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు చేశారు. మహిళలు సామూహికంగా తిరుప్పావై పారాయణం చేశారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

పరివార దేవతల విగ్రహాలకు..

వెల్లటూరు (భట్టిప్రోలు), న్యూస్‌టుడే: మండలంలోని వెల్లటూరు గ్రామదేవత కట్లమ్మ పరివార దేవతల విగ్రహాల పునఃప్రతిష్ఠ 13వ వార్షికోత్సవం పురస్కరించుకొని మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. సద్ది నైవేద్యాలను దేవతామూర్తులకు చెల్లించారు. అర్చకులు వేదమంత్రాలతో విగ్రహాల వద్ద పూజలు చేశారు. దేవస్థానం కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

చిన్నారులకు ప్రోత్సాహకాలు అందజేత

అమృతలూరు, న్యూస్‌టుడే: దేవాదాయశాఖ, రామస్వామి ఆలయ ట్రస్టు సంస్థల ఆధ్వర్యంలో చిన్నారులకు ప్రోత్సాహకాలు అందజేశారు. 6, 7 తరగతుల నుంచి ముగ్గురు చొప్పున రూ.2వేలు, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు రూ.3 వేలు చొప్పున స్కాలర్ షిప్ అందజేసినట్లు కోగంటి హైస్కూల్ కమిటీ అధ్యక్షుడు కిశోర్ తెలిపారు. కుమారస్వామి, వెంకటేశ్వరరావు, ఈవో శివరామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పనిచేసే విధానాన్ని వివరిస్తున్న విద్యార్థి

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె డాక్టర్ చలపతిరావు ఎడ్యుకేషనల్ సొసైటీ రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మంగళవారం ప్రీ-ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులతో లెర్నర్స్ లెడ్ కాన్ఫరెన్స్ 2.0 కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన ఫైర్‌లెస్ కుకింగ్, సూర్యచంద్ర గ్రహణాలు, భూభ్రమణం, పరిభ్రమణం, సీజనల్ క్లాత్స్, ప్రథమ చికిత్స, ట్రాఫిక్ సిగ్నల్స్, సేఫ్టీ రూల్స్ నమూనాలు ఆకర్షణగా నిలిచాయి. కరస్పాండెంట్ కుర్రా అపర్ణ మాట్లాడుతూ విద్యార్థులు చూడడం, చదవడం ద్వారా నేర్చుకున్న దానికంటే స్వయంగా చేయడం వల్ల ఎక్కువ విషయాలు తెలుసుకుంటారని తెలిపారు. నమూనాల పనితీరును చిన్నారులు వీక్షకులకు వివరించారు.

సమస్యలు పరిష్కరించాలని ఆందోళన

బాపట్ల, న్యూస్‌టుడే: భవ్య సంస్థ 104 ఉద్యోగులకు వేధింపులకు గురిచేస్తోందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మజుందార్ ఆరోపించారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 104 ఉద్యోగులు కలెక్టరేట్ వద్ద మంగళవారం ధర్నా, ఆందోళన చేశారు. కలెక్టర్ వినోద్‌కుమార్‌ను కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు ఉన్న 15 సెలవులను రద్దు చేయడం అన్యాయమన్నారు. ఉద్యోగుల వేతనాన్ని తగ్గిస్తున్నారని పేర్కొన్నారు. నాయకులు సురేందర్ నాయుడు, పవన్‌కుమార్, హరిబాబు, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

కలెక్టర్ వినోద్‌కుమార్‌కు సమస్యలు వివరిస్తున్న ఉద్యోగులు

ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ, బావుడా అధ్యక్షుడు రాజశేఖరబాబు

క్రీస్తు జననం లోకానికి సుదినం

బాపట్ల, న్యూస్‌టుడే: ఏసుక్రీస్తు జననం లోకానికి సుదినమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పట్టణంలోని విద్యానగర్ కాలనీలో ఎలిజబెత్ బారీ పాఠశాలలో, వెంగళ్ విహార్‌లో మంగళవారం నిర్వహించిన సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొని సామూహిక ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ కేకు కోశారు. వేగేశన మాట్లాడుతూ క్రైస్తవుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ క్రీస్తు బోధించిన శాంతి, ప్రేమ, కరుణ, దయా గుణాలను అందరూ కలిగి ఉండాలన్నారు. బావుడా అధ్యక్షుడు సలగల రాజశేఖరబాబు మాట్లాడుతూ మానవులను పాపాల నుంచి విముక్తి చేయడానికి భూమిపై క్రీస్తు జన్మించారన్నారు. తెదేపా నేతలు, పాస్టర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విశ్రాంత సైనికుడి మృతి

బాపట్ల, న్యూస్‌టుడే: ఆగి ఉన్న ఇసుక టిప్పర్‌ను ద్విచక్ర వాహనం వెనుక నుంచి ఢీకొట్టిన ఘటనలో విశ్రాంత సైనికుడు మృతిచెందిన ఘటన చింతావారిపాలెం అడ్డరోడ్డు సమీపంలో సూర్యలంక రోడ్డులో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు మత్తాయపాలేనికి చెందిన లుక్కా శ్రీను వరప్రసాద్(40) మంగళవారం రాత్రి ద్విచక్రవాహనంపై స్వగ్రామం నుంచి బాపట్ల వైపు వెళ్తుండగా లారీకి పార్కింగ్ లైట్లు వేయకపోవడంతో చీకట్లో కనిపించక వేగంగా వచ్చి వెనుక నుంచి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. ద్విచక్ర వాహనం వెనుక కూర్చొన్న రామ్‌నగర్‌కు చెందిన యువకుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. మృతదేహన్ని బాపట్ల ప్రాంతీయ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. బాపట్ల గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేశారు.

కుమార్తెల అదృశ్యంపై ఫిర్యాదులు

చెరుకుపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: ఇంటి నుంచి వెళ్లిన తమ కుమార్తెలు తిరిగి రాకపోవడంపై కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన 20ఏళ్ల యువతి బీటెక్ చివరి ఏడాది చదువుతోంది. మంగళవారం కళాశాలకు వెళ్లిన ఆమె సాయంత్రమైనా ఇంటికి రాకపోవడంతో తల్లి చెరుకుపల్లి పోలీసులకు కుమార్తె కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. ✦ మండలంలోని ఓ గ్రామానికి చెందిన చెందిన 20ఏళ్ల యువతి బాపట్లలో ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. మంగళవారం తల్లిదండ్రులు ఆమె సెల్‌ఫోన్‌కు కాల్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. ఇంటికి వస్తుందేమో అనుకున్నారు. రాత్రైనా రాకపోయే సరికి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు ఘటనల్లో ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై టి.అనిల్‌కుమార్ తెలిపారు.

మహారాజశ్రీ తెనాలి 11వ అదనపు జిల్లా కోర్టులో
E.P. 3/2024 in O.S. 2/2018

Between: కటకం రామారావు ...DHR
రిప్రజెంటెడ్ బై జి.పి.ఎ. ఏజెంట్ కటకం వెంకట ప్రసాదరావు
Vs.
1. కొలసాని రమణమూర్తి
2. కొలసాని కృష్ణకుమారి ...JDRs

ఈ దిగువ తెలియపరచిన 2వ JDR తాలుకు షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టు వారు ది: 21-01-2026న ఉదయం గం॥ 10.30 ని॥ల లగాయతు పై కోర్టులో బహిరంగ వేలము వేయుటకు పలయు వారు పాడుకొనవచ్చును.

షెడ్యూలు

ITEM 1(a): గుంటూరు జిల్లా (ప్రస్తుతం బాపట్ల జిల్లా) - కొల్లూరు సబ్‌డి॥ ఈమని తాలుకా - ఈమని పంచాయితీ సమితి ఏరియా - చిలుమూరు గ్రామ పంచాయితీ - చిలుమూరు గ్రామం - in D.No. 104-5 య. 1-64 శెంట్లు, in D. No. 102-3, య. 1-37 శెంట్లలో య. 0.28 శెంట్లు రెండు నెంబర్ల మింజుమలె య. 1-02 శెంట్లు, అందులోని 1/3 వంతు య. 0-34 శెంట్ల మాగాణి భూమికి హద్దులు. తూర్పు: కన్నెగంటి ధనలక్ష్మి గారి భూమి; దక్షిణం: కూరపాటి వెంకటేశ్వరరావు గారి భూమి; పడమర: కూరపాటి వెంకటేశ్వరరావు గారి భూమి; ఉత్తరం: ధూళిపూడి రంగనాయకమ్మ వగైరాల భూమి. పై నాలుగు హద్దుల మధ్య య. 0-34 శెంట్ల మాగాణి భూమి. DHR Value: 2,50,000/- 2nd JDR Value - 16,00,000/-, టెస్ట్ వారెంట్ ప్రకారం అమీనా విలువ: 5,78,000/-

ITEM 1(b): గుంటూరు జిల్లా - (ప్రస్తుతం బాపట్ల జిల్లా) - కొల్లూరు సబ్‌డి॥ ఈమని తాలూకా - ఈమని పంచాయితీ సమితి ఏరియా - చిలుమూరు గ్రామ పంచాయితీ - చిలుమూరు గ్రామం in D.No. 104-5 య. 1-64 శెంట్లు, in D.No. 102-3, య. 1-37 శెంట్లు రెండు నెంబర్ల మొత్తం భూమి య. 3-01 శెంట్లు భూమిలో య. 0-22 2/3 శెంట్లు మాగాణి భూమికి హద్దులు. తూర్పు: కొలసాని తులశి విష్ణుప్రసాద్ గారి భూమి; దక్షిణం: సాగిరి వెంకట సుబ్బారావు గారి వద్ద కొలసాని కృష్ణకుమారి గారు కొన్న భూమి; పడమర: కూరపాటి వెంకటేశ్వరరావు గారి భూమి; ఉత్తరం: కూరపాటి వెంకటేశ్వరరావు గారి భూమి. పై నాలుగు హద్దుల మధ్య య. 0.22 2/3 శెంట్లు మాగాణి భూమి, DHR Value ... [illegible]

ITEM 2, ITEM 3, ITEM 4 ... [illegible]

E.P. షెడ్యూలు Item 1 (a), 1 (b)కి సంబంధించినవి కావు.

మాన్యువల్ E.C. దాఖలా 1వ అన్యాక్రాంతము ఈ నెంబరు 2వ JDR అయిన కొలసాని కృష్ణకుమారి గారు E.P. షెడ్యూలు దాఖలా Item 2 ఆస్తిని ది: 07-09-1983న ద.నెం. 1472/1983 దస్తావేజు క్రింద కొనుగోలు చేసినదై వున్నది. అలాగే Computerised EC లో వున్న అన్యాక్రాంతము లేవి EP షెడ్యూలు ఆస్థి మరియు Item 2కి సంబంధించినవి కావు.

E.C. దాఖలా 26వ అన్యాక్రాంతము ఈ నెంబరు 2వ JDR అయిన కొలసాని కృష్ణకుమారి గారు E.P. షెడ్యూలు Item-3 ఆస్తిని ది. 02-11-1989న ద.నెం. 1897/1989 దస్తావేజు క్రింద కొనుగోలు చేసినదై వున్నది. E.C. దాఖలా ఇతర అన్యాక్రాంతములేవి E.P. షెడ్యూలు ఆస్థికి సంబంధించినవి కావు.

మాన్యువల్ E.C. దాఖలా 1వ అన్యాక్రాంతము ఈ నెంబరు 2వ JDR అయిన కొలసాని కృష్ణకుమారి గారు E.P. షెడ్యూలు దాఖలా Item-4 ఆస్థిని ది. 27-10-1989న ద.నెం. 1473/1989 దస్తావేజు క్రింద కొనుగోలు చేసినదై వున్నది. మాన్యువల్ E.C. దాఖలా 3వ అన్యాక్రాంతము మరియు Computerised E.C. దాఖలా అన్యాక్రాంతము లేవీ E.P. షెడ్యూలు ఆస్తికి సంబంధించినవి కావు. E.C. దాఖలా మరెట్టి అన్యాక్రాంతములు లేవు. E.P. షెడ్యూలు ఆస్థి Item 1 to 4 లు 2వ JDR యొక్క సర్వ సంపూర్ణ హక్కు భుక్త స్వాధీనములో వున్న ఆస్తులై ఉన్నవి.

వేలం వాయిదా: 21-01-2026, ఫర్దర్ హియరింగ్: 28-01-2026

పి.తరుణ్‌కుమార్, ఎ.కాశీవిశ్వనాథరాజు,
DHR తరపు అడ్వకేట్స్, తెనాలి. Ph : 92907 04348, 92908 58934

(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: ? తోటవారిపాలెం కుందేరు అంచులో వ్యర్థాలు పోగుచేసి కాల్చివేయడంతో సమీపంలోని ఇళ్లల్లోకి పొగ వ్యాపిస్తోంది. అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.- **స్థానికులు** ✔ చెత్త ఏరుకునే వారు వ్యర్థాలకు నిప్పు పెడుతున్నట్లు తెలిసింది. అది జరగకుండా చర్యలు తీసుకుంటాం.- **భారతి, కార్యదర్శి**

వేటపాలెం, న్యూస్‌టుడే: ? దేశాయిపేట మార్కెట్ వెనుక శారదా కాలనీ ఎదురు చాలా వరకు మట్టిరోడ్లు ఉన్నాయి. దీనివల్ల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - **ఉమామహేశ్వరరావు, స్థానికుడు** ✔ నిధుల సౌలభ్యం బట్టి రహదారులు నిర్మిస్తున్నాం. కొత్త వాటిని ప్రతిపాదించే సమయంలో దీనికి ప్రాధాన్యం ఇస్తాం. - **పూర్ణ కుమారి, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి, దేశాయిపేట**

చీరాల, న్యూస్‌టుడే: ? సంఘం థియేటర్ వద్ద మురుగు ప్రవహించక దుర్వాసన వస్తుంది. - **సాంబశివరావు, స్థానికుడు** ✔ సిబ్బందిని పంపి పూడిక తీయిస్తాను. - **ప్రవీణ్, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్, చీరాల**

చినగంజాం, న్యూస్‌టుడే: ? సంతరావూరు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంతంలోని వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రులు రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. సమస్యను పరిష్కరించండి. **శ్రీనివాసరావు, సంతరావూరు** ✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి, రెండు రోజుల్లో వీధి దీపాలు వెలిగేలా సమస్యను పరిష్కరిస్తా. **కె.కృపారావు, గ్రామ కార్యదర్శి, సంతరావూరు**

లబ్ధిదారుకు మంజూరు పత్రం అందజేస్తున్న మంత్రి రవికుమార్

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

ఏల్చూరు (సంతమాగులూరు): ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన పెంపొందించుకుని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కోరారు. ఏల్చూరు మంత్రి అతిథి గృహంలో 47 మందికి మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు పత్రాలు అందించారు. నాయకులు చింతా రామారావు, శ్రీధర్‌బాబు, గమిడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పునరావాస కాలనీలకు నిధులు మంజూరు

కొటికలపూడి(అద్దంకి): గుండ్లకమ్మ జలాశయం ముంపు గ్రామం కొటికలపూడి, తిమ్మారెడ్డిపాలెం గ్రామాల్లో చేపట్టిన ఆలయాలకు, మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరైనట్లు నీటిపారుదల శాఖ ఈఈ ఆర్.వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కొటికలపూడి పునరావాస గ్రామం వేణుగోపాలపురంలో ఆయన పర్యటించారు. రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, ఆంజనేయస్వామి, గంగమ్మ, పోలేరమ్మ ఆలయాలు ప్రహరీలకు రూ.1.39 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. ఎస్సీ కాలనీలో నిర్మాణంలో ఉన్న అంకమ్మ తల్లి ఆలయం, ప్రహరీ నిర్మాణానికి రూ.47 లక్షలు, తిమ్మారెడ్డిపాలెం పునరావాస కాలనీలో కమ్యూనిటీ భవనం నిర్మాణం, పైడు కాలువల నిర్మాణానికి రూ.27 లక్షలు మంజూరయ్యాయన్నారు. వీటితో చేపట్టబోయే పనులు మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. సర్పంచి పూనాటి విక్రం, జలవనరుల డీఈ శివనాగరాజు, ఏఈ రామారావు, జయసుధ, గుత్తేదారు ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

పంట నమోదు తప్పనిసరి

జె.పంగులూరు: రబీలో సాగు చేసిన పంటలకు రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి డి.సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని జాగర్లమూడివారిపాలెం, అలవలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు.

నేటి నుంచి హరేరామ నామ సప్తాహం

వింజనంపాడు(యద్దనపూడి), న్యూస్‌టుడే: మండలంలోని వింజనంపాడులో ఈనెల 24 నుంచి అఖండ హరే రామ నామ సప్తాహం ప్రారంభమవుతుందని రామాలయం కమిటీ ప్రతినిధి కొల్లూరి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక శ్రీసీతారామస్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో బుధవారం ఉదయం నుంచి అఖండంగా 72వ సప్తాహం ఈనెల 31 వరకు సాగుతుందని చెప్పారు. భక్తులు సప్తాహ భజనకు విచ్చేసి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. నిత్యం అన్నదానం జరుగుతుందని తెలిపారు.

సెమీక్రిస్మస్ వేడుకలు

పర్చూరు, కారంచేడు, మేదరమెట్ల, వేటపాలెం, న్యూస్‌టుడే: ఐక్య క్రిస్మస్ వేడుకలు మంగళవారం నిర్వహించారు. కారంచేడు మండల మహిళా సమైక్య పరిధిలోని సంఘాల సభ్యులు, ఈసీ సభ్యులు, వీవోఏలు పాల్గొనగా ఎంపీడీవో కె.నేతాజీ కేకు కోశారు. ఆదిపూడిలో జరిగిన వేడుకల్లో తహసీల్దార్ జి.నాగరాజు కేక్ కోశా. పర్చూరు మండలం నూతలపాడులో జరిగిన వేడుకల్లో తహసీల్దార్ పి.బ్రహ్మయ్య, ఎస్సై పులి గోపి, పీఏసీఎస్ అధ్యక్షుడు విన్నకోట సతీష్‌లు కేకును కోశారు. పేదలకు దుప్పట్లు, చీరలు అందజేశారు. కొరిశపాడు మండలం మేదరమెట్లలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మేదరమెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి చిట్టిబాబు మాట్లాడారు. కేకు కోసి అందరికీ పంచారు. సంస్థ డైరెక్టర్ బీవీ సాగర్ పాల్గొన్నారు. వేటపాలెం పోలీసు స్టేషనులో ఎస్సై పి.జనార్దన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. గ్రామీణ సీఐ శేషగిరిరావు, ఈపురుపాలెం ఎస్సై చంద్రశేఖర్ పాల్గొన్నారు.

తగరం నిషేధం.. ప్రకటనలకే పరిమితం

యథేచ్ఛగా ప్లాస్టిక్ సంచుల వినియోగం

న్యూస్‌టుడే, కారంచేడు గేట్, ఎంజీసీ కాలనీ, పాపరాజుతోట (చీరాల)

పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం దృష్ట్యా ఒకసారి వాడి పడేసే తగరం వస్తువులు, 50 మైక్రాన్లకంటే తక్కువ మందం కలిగిన సంచుల విక్రయాలను అక్టోబర్ రెండు నుంచి నిషేధిస్తున్నట్లు స్థానిక అధికారులు ప్రకటించారు. నిషేధిత సంచులు వాడితే జరిమానా విధిస్తామని చెప్పారు. ఇది మాటలకే పరిమితమైంది. ప్రస్తుతం గతంలో కంటే వినియోగం ఎక్కువైంది. కిరాణా దుకాణాలు మొదలు, పువ్వులు, టిఫిన్ బళ్లు, చిరుతిళ్ల వ్యాపారులు.. ఇలా ప్రతిఒక్కరు వీటిని యథేచ్ఛగా వినియోగిస్తున్నారు. పక్కనే ఉన్న బాపట్లలో వీటి వాడకంపై కొంత కఠిన వైఖరి అవలంబిస్తుండటంతో అక్కడి సంచులను చీరాలలోనే విక్రయిస్తున్నారు.

✦ గతంలో రాష్ట్రంలోనే తగరం రహిత పట్టణంగా చీరాల నిలిచింది. ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వ్యాపారులకు కొంత సమయం ఇచ్చి అమ్మకుండా చూశారు. తరువాత తనిఖీలు చేశారు. స్వచ్ఛంద సంస్థల సహాయంతో వాటికి ప్రత్యామ్నాయంగా నార సంచులు ఉచితంగా అందజేశారు. తరువాత ఎక్కడైన ప్లాస్టిక్ కనిపిస్తే జరిమానా విధించారు. తమ దగ్గరున్న తగరం తీసుకొస్తే ప్రత్యామ్నాయ వస్తువులు అందజేశారు. ఇవన్నీ ఫలించాయి. వ్యాపారులు, ప్రజలు సహకరించారు. ప్రస్తుతం ప్రకటన మాత్రమే చేసి అధికారులు చేతులు దులుపుకొన్నారు. అవగాహన కార్యక్రమాలు లేవు. తనిఖీలు అసలేలేవు. దీంతో పట్టణంలో ఎక్కడ చూసిన తగరం సంచులే దర్శనమిస్తున్నాయి. ఈ విషయమై పురపాలకసంఘం అధ్యక్షుడు మించాల సాంబశివరావును వివరణ కోరగా ప్రస్తుతం కార్యాలయాల్లో నిషేధం అమలు చేస్తున్నామని ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించి విడతల వారీగా అమలు చేస్తామన్నారు.

✦ ఇటీవల కాలంలో అనేక ఆవులు ఈ సంచులు తిని మృత్యువాత పడుతున్నాయి. ఇళ్లలో వినియోగించిన ప్లాస్టిక్ కవర్లు మురుగు కాల్వల్లో వేయడంతో ఇవి పెద్దఎత్తున పేరుకుపోయి పారుదల ఆగిపోతుంది. దీనివల్ల తుపానుల సమయంలో వరద నీరు బయటకు వెళ్లక పట్టణంలో నీరు నిలిచిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి.

ఎంపికైన ఉపాధ్యాయినుల జట్టు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

సంతమాగులూరు, న్యూస్‌టుడే: జనవరిలో జరిగే రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు సంతమాగులూరు మండలం నుంచి ఏడుగురు ఉపాధ్యాయినుల బృందం ఎంపికైనట్లు ఎంఈవో వి.కోటేశ్వరరావు తెలిపారు. పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన పోటీల్లో జిల్లా తరపున ఈ బృందం రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. ఎంపికైన వారిలో మన్నెం అరుణ, జొన్నలగడ్డ దాక్షాయిని, షేక్ నసీమా, షేక్ షాహనాజ్‌బేగం, దేవర లీలారాణి, ఏసమ్మ, షేక్ ఖాదర్‌బీ ఉన్నట్లు చెప్పారు.

పోటీపడ్డారు... గెలుపొందారు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా శ్రీమేధావి జూనియర్ కళాశాలలో మంగళవారం ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు బాల వెంకటేశ్వరరావు, వెంకటేష్, సాయిలు కైవసం చేసుకున్నారు. వీరికి 'ఈనాడు' తరపున జ్ఞాపికలను డైరెక్టర్ ఎం.వి.దుర్గారావు, ప్రిన్సిపల్ సత్యనారాయణ అందజేశారు. ఉప ప్రిన్సిపల్ అహ్మద్, అధ్యాపకులు అవినాష్, రాంబాబు ఉన్నారు. కొత్తపేటలోని బీఆర్‌కే హైస్కూల్‌లో జరిగిన పోటీల్లో జ్యోషిని, వర్షిత రెడ్డి, తన్వీ ఆద్యలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ బి.రాధాకృష్ణారెడ్డి 'ఈనాడు' తరపున బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులు రమేష్, మధుసూదనరావు, అయ్యప్ప పాల్గొన్నారు.

విజేతలకు జ్ఞాపికలు అందజేస్తున్న శ్రీ మేధావి జూనియర్ కళాశాల ప్రతినిధులు

బీఆర్‌కే పాఠశాలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న ప్రతినిధులు

ఓటర్ల నమోదు సజావుగా చేపట్టాలి

పర్చూరు, న్యూస్‌టుడే: ఓటర్ల నమోదు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎస్.లవన్న సూచించారు. మంగళవారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల తహసీల్దార్లు, రాజకీయ పార్టీల నాయకులతో ఓటర్ల నమోదు ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాలో తప్పులు వెంటనే సరి చేయాలన్నారు. నమోదులో అవకతవకలు జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. తహసీల్దార్లు పి.బ్రహ్మయ్య, జి.నాగరాజు, ప్రభాకరరావు, ఎ.వి.ఎస్.శ్రీనివాస్, కె.రవికుమార్, ప్రశాంతి పాల్గొన్నారు.

జాబితాలో పొరపాట్లు సవరించండి

అద్దంకి, న్యూస్‌టుడే: ఓటరు జాబితాలోని పొరపాట్లను జనవరి పదో తేదీ లోపు సరిచేయాలని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి సీహెచ్.విజయజ్యోతి కుమారి అన్నారు. రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం రాజకీయపార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఇంటి నంబర్లు, లింగం, బంధుత్వం వంటి పొరపాట్ల సవరణ ప్రక్రియ రెండురోజుల నుంచి జరుగుతుందన్నారు. రాజకీయ నాయకులు ఓటరు జాబితాలను పరిశీలించి పొరపాట్లను సరిచేయించుకోవాలన్నారు. తహసీల్దార్ జి.శ్రీకాంత్, ఎన్నికల ఉప తహసీల్దార్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పార్కులో ఆనవాళ్లే లేవాయె!

ఓవైపు ఎటుచూసిన పచ్చదనం... మరోవైపు ఆట పరికరాలతో చిన్నారుల ఆటలు... సాయంత్రం వేళ గ్రామస్థులు కూర్చొని సేదతీరేవారు. ఇది ఏడేళ్ల క్రితం నాటి మాట... ప్రస్తుతం ఆటువైపు ఎవరూ వెళ్లని పరిస్థితి. మండలంలోని మేజర్ పంచాయతీల్లో దేశాయిపేట ఒకటి. 2018లో ఉపాధి హామీ పథకం కింద రూ.4.5 లక్షల వ్యయంతో గ్రామానికి చెందిన సుమారు అరకిలం స్థలంలో విశేష పార్కు నిర్మించారు. ఇందులో పిల్లలు ఆడుకోవడానికి విలుగా గ్రామస్థుల సహకారంతో రూ.5 లక్షలతో పరికరాలు ఏర్పాటు చేశారు. దీని నిర్వహణ పంచాయతీకి అప్పగించారు. కాలక్రమేణా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం మానేశారు. ఫలితంగా పచ్చదనం పూర్తిగా కనుమరుగైంది. ఇక పరికరాలు తుప్పు పట్టి విరిగిపోయాయి. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి పార్కులో పచ్చదనం పెంపొందించి, చిన్నారుల ఆట పరికరాలను మరమ్మతులు చేసి, వినియోగంలోకి తీసుకురావాలనే అభిప్రాయం స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. సమస్యను ఎంపీడీవో ఎం.రాజేష్‌బాబు దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా వెంటనే పరిశీలించి, పార్కును వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, దేశాయిపేట (వేటపాలెం)

ప్రస్తుతం లోపల ఎండిపోయి ఇలా..

ఏలూరిని కలిసిన రాఘవ

చినగంజాం, న్యూస్‌టుడే: బాపట్ల జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన కడవకుదురుకు చెందిన నక్కల రాఘవ హైదరాబాద్‌లో పర్చూరు శాసనసభ్యుడు ఏలూరి సాంబశివరావును మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. రాఘవను ఏలూరి శాలువాతో సత్కరించి, అభినందించారు. బాపట్ల పార్లమెంటు తెదేపా వాణిజ్య విభాగం అధ్యక్షుడు కొండ్రగుంట శ్రీహరిరావు పాల్గొన్నారు.

మంత్రితో ఎమ్మెల్యే భేటీ

చీరాల, న్యూస్‌టుడే: సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామిని మంగళవారం చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక సమస్యలు మంత్రితో చర్చించారు. తన శాఖ పరిధిలోని పథకాలకు సంబంధించి పూర్తి సహకారం అందజేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

కళాశాలకు నీటి పరికరం అందజేత

పర్చూరు: స్థానిక బీఆర్ అండ్ టీఏ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం పెద నందిపాడు గ్రామానికి చెందిన దాత షేక్ జాకీర్ హుస్సేన్ తాగునీటి పరికరం మంగళవారం అందజేశారు. ఈ కళాశాలలో చదువుతున్న తన కుమారుడు అలీమ్‌హుస్సేన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అందించినట్లు తెలిపారు. జాకీర్ హుస్సేన్‌ను ప్రిన్సిపల్ ఎస్.శేషుకుమారి సన్మానించి, అభినందించారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd., Addanki Branch, Bapatla District issue the following notice to the general public.
My client intends to grant loan to the applicant **1. NANDAVARAPU VEERANJANEYULU S/o PEERUSAHER** R/o Panguluru Village, J.Panguluru Mandal, Bapatla District, Andhra Pradesh. 2. Korivipati Ramesh S/o Saidulu, R/o Kondalarayunipalem Village, Nuzendla Mandal, Palnadu District, Andhra Pradesh, submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents, I have submitted my legal opinion as follows for the property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the below address within 5 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.
SCHEDULE: Bapatla District Registration, Addanki Sub Registration, Addanki Mandal, Addanki Municipality, North Addanki Village Sy.No. 148/1, Sub divided as Sy.No.148/A1A1A. Northern side to Door No. 1-260, Eastern side to kalavakuru Road, an extent of Ac. 0.70 cents as per Plan Plot No. 6 covering an extent of 245.66 Sq.yards or 205.37 Sq.meters of vacant site bounded by **East :** Site in plot No.7 belongs to Baddigam Sambireddy - 66feet. **South :** Land of Chappidi Venkatrao and Chebrolu Venkataramarao- 33.6feet. **West :** Site in Plot No.5 belongs to Shaik Khasimsaida - 66feet. **North :** 30 feet wide Road left by executants and Kambhampati Nagajyothi- 33.6 feet.

Sd/ **M.S.S.PRASAD**
Advocate & Legal Advisor, AP/3706/2023
Shriram Finance Ltd., Ongole

వైవిధ్య వ్యవసాయం లాభదాయకం

సన్మానం పొందిన ఆదర్శ రైతులు జక్రయ్య, శ్రీకాంత్

ఇంకొల్లు,న్యూస్‌టుడే: వైవిధ్య వ్యవసాయ విధానం లాభదాయకమని ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా అదనపు ప్రాజెక్టు మేనేజర్ జె. మోహన్ పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. తేలికపాటి దుక్కులు దున్నుకుని దేశవాళీ విత్తనాలు విత్తుకోవాలన్నారు. వ్యవసాయాధికారిణి మేరమ్మ మాట్లాడారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఆదర్శ రైతులు జక్రయ్య, శ్రీకాంత్‌లను సత్కరించారు. వెలుగు ఏపీఎం అనూరాధ, మాస్టర్ ట్రైనర్లు వెంకటస్వామి, వెంకటరత్నం, ఐసీడీఎస్ పర్యవేక్షకులు లీలావతి పాల్గొన్నారు.

సంతమాగులూరు: సంతమాగులూరు ఇండస్ వ్యాలీ పబ్లిక్ పాఠశాలలో రైతు దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. రైతుల వేషధారణలో విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల నిర్వాహకులు శివారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

వేటపాలెం: స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రకృతి వ్యవసాయం కింద కిచెన్ గార్డెన్స్ చేపట్టి, తద్వారా వారి పొలాల్లో ఈ విధానంలో పంటలు పండించాలని మాస్టర్ ట్రెయినీ భారతి పేర్కొన్నారు. వెలుగు కార్యాలయంలో మంగళవారం ప్రకృతి సాగుపై మండల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏపీఎం అంజిబాబు, ఏఈవోలు జస్వంత్ మిశ్రా, గోపి, వినయ్ ఉన్నారు.

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని గుంటూరు మార్కెటింగ్ శాఖ సంచాలకుడు కిరణ్ ప్రభు సూచించారు. చీరాల మండలం తోటవారిపాలెంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఉత్తమ రైతు లేళ్ల వెంకట రమణ మాట్లాడారు. నాగరాజు, ధనుంజయ పాల్గొన్నారు. ✦ ప్రకృతి విధానంలో సాగు చేస్తున్న రామిశెట్టి వీరబ్రహ్మం, షడ్రక్‌లను చీరాల వెలుగు కార్యాలయంలో సత్కరించారు.

అద్దంకి: రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో స్థానిక రోటరీ కార్యాలయం వద్ద జరిగిన రైతు దినోత్సవంలో చౌదరి చరణ్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాచిన శివధర పూర్ణచంద్రరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, చిన్ని కామేశ్వరరావు, ఊటుకూరి రామకోటేశ్వరరావు, ఉబ్బా దేవపాలన, చప్పిడి వీరయ్య పాల్గొన్నారు.

జె.పంగులూరు: డ్వాక్రా సభ్యులు తమ ఇంటి పరిసరాల్లో ప్రకృతి సేద్య విధానంలో పండించినవి వినియోగించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని మండల వ్యవసాయాధికారి డి.సుబ్బారెడ్డి అన్నారు. వెలుగు కార్యాలయంలో ఏపీఎం సి.హెచ్.కోటేశ్వరరావు అధ్యక్షతన ప్రకృతి సేద్యంపై అవగాహన కార్యక్రమం జరిగింది.

మోదేపల్లి మేజరులో వారబందీ విధానం

కొటికలపూడి (అద్దంకి), న్యూస్‌టుడే: మోదేపల్లి మేజరు కాలువలో సాగర్ నీటి సరఫరా కోసం అధికారులు వారబందీ విధానాన్ని అమలు చేస్తున్నారు. కొటికలపూడి, కుంకుబాడు గ్రామాల్లో రైతులు 500 ఎకరాల్లో పొగాకు, కంది, మొక్కజొన్న వంటి వాణిజ్య పంటలు సాగు చేశారు. ఇంతకాలం వర్షాధారంగానే పంటలు పండించారు. జలాశయాల్లో నీరు పుష్కలంగా ఉండటంతో వాటిని పొలాలకు అందించేందుకు రైతులు ఏకతాటిపై నిలిచి ముందుకొచ్చారు. ఈక్రమంలో కాలువలో చిల్లచెట్లు తొలగించారు. లీకులు నియంత్రించారు. నిరంతరం కాలువపై పర్యటిస్తూ ఎగువ రైతుల్ని సమన్వయం చేసుకున్నారు. ఫలితంగా శివారు భూములకు నీరు అందింది. గత శుక్ర, శనివారాల్లో ఆయకట్టుకు నీరు విడుదల చేయగా ఆదివారం వారబందీ ప్రకటించారు. నీరు అవసరం ఉన్న రైతులు కాలువకు అడ్డుకట్ట వేసి ఆయిల్ ఇంజిన్లతో నీటి తడులు జరుపుకొంటున్నారు. ఈవిషయమై ముండ్లమూరు ఎన్నెస్పీ డీఈ పూర్ణచంద్‌ను వివరణ కోరగా నాలుగు రోజుల్లో మరోసారి వారబందీ అమలు చేసి నీటి సరఫరా చేస్తామన్నారు.

రేకులు అడ్డుగా పెట్టి.. నీటిని తోడుకుంటూ..

వాలీబాల్ జట్టుకు ఎంపికైన విద్యార్థికి చేయూత

రావినూతల (మేదరమెట్ల), న్యూస్‌టుడే: కొరిశపాడు మండలం రావినూతల గ్రామానికి చెందిన జి.నిరీక్షణ్ అనే విద్యార్థి అండర్-19 జాతీయ వాలీబాల్ జట్టుకు ఎంపికయ్యాడు. ఇండో-నేపాల్ యువ సిరీస్‌లో భాగంగా ఈ నెల 26 నుంచి 30వ తేదీ వరకు నేపాల్‌లో జరిగే టోర్నమెంట్‌లో పాల్గొననున్నాడు. నిరీక్షణ్‌కు ఏపీ మాల కార్పొరేషన్ ఛైర్మన్ పెదపూడి విజయ్‌కుమార్ రూ.25వేల ఆర్థిక సాయాన్ని మంగళవారం అందించారు. జనసేన నాయకులు కంచర్ల శ్రీకృష్ణ, ఎస్సీ కమిషన్ సభ్యుడు డాక్టర్ గౌతమ్ పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నం కేసులో జైలు శిక్ష

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: ఆత్మహత్యాయత్నం కేసులో పలు నేరాలతో సంబంధం ఉన్న నిందితుడికి న్యాయస్థానం నెల రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ మంగళవారం తీర్పు చెప్పింది. ఈపూరుపాలెం ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాల మేరకు.. వేటపాలెం మండలం అక్కాయిపాలెం పరిధిలోని లక్ష్మీపురానికి చెందిన మల్లి రాజేష్‌పై పలు కేసులు ఉన్నాయి. చీరాల ఒకటో పట్టణ పరిధిలో నమోదైన మోసం కేసులో ఇతన్ని అరెస్టు చేయడానికి పోలీసులు వెళ్లగా.. చీరాల సీఈసీ వద్ద బ్లేడుతో గొంతు కోసుకుంటానని వారిని బెదిరించాడు. వెంటనే ఆసుపత్రిలో చేర్చిన పోలీసులు ఈపూరుపాలెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. దీనిపై తుది విచారణ చేపట్టిన చీరాల న్యాయస్థానం నిందితుడికి నెల రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది.

సిగ్నల్స్ స్తంభం పడటంతో మహిళకు తీవ్ర గాయాలు

చక్రాయపాలెం(అద్దంకి), న్యూస్‌టుడే: నామ్ రహదారిపై ట్రాఫిక్ సిగ్నల్స్ స్తంభం పైన పడటంతో మహిళ కీర్తన తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మంగళవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. పోలీసులు అందించిన సమాచారం మేరకు.. మద్దిపాడు మండలం పెద్దకొత్తపల్లికి చెందిన వెంకట్రావు-కీర్తన దంపతులు తమ ఇద్దరు బిడ్డలతో కలిసి ద్విచక్ర వాహనంపై స్వగ్రామం బయల్దేరారు. చక్రాయపాలెం శివారు శాంతినగర్ వద్ద రహదారి మరమ్మతుల కారణంగా ఒకే దిశలో వాహనాలు ప్రయాణిస్తున్నాయి. నామ్ గుత్తేదారు సంస్థకు చెందిన సంచార ట్రాఫిక్ సిగ్నల్స్ వాహనం వెనక్కు మళ్లుతూ విభాగినిపై ఉన్న ఇనుప స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో అది కాస్తా కిందకు జారుతూ బండిపై కూర్చున్న కీర్తన తలపై పడింది. దీంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు ఆమెను ఆటోలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు విచారణ జరిపారు.

జనరల్ నోటీస్

మహారాజశ్రీ శ్రీయుత సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, చీరాల
ఎస్.ఓ.పి: 8/2025

మధ్యలో: కనమర్లపూడి జయలక్ష్మి ...పిటీషనర్
మరియు
దీ బ్రాంచ్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చినగంజాం బ్రాంచ్, చినగంజాం. ...రెస్పాండెంట్

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్ అయిన కనమర్లపూడి జయలక్ష్మీ గారి అక్క అయిన తడికమళ్ళ రాజేశ్వరి గారు బాపట్ల జిల్లా, చినగంజాం గ్రామంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు నందు రాజేశ్వరి తన బంగారు నగలు తాకట్టు పెట్టి లోను తీసుకొని యున్నారు. సదరు గోల్డ్ లోనుకు నామినీగా తన చెల్లెలు అయిన కనమర్లపూడి జయలక్ష్మీ గారిని నియమించుకొనియున్నారు. రాజేశ్వరి గారు తేది 18.09.2022న మరణించియున్నారు. సదరు బంగారు నగలు బ్యాంకు వారి నుండి తీసుకొనుటకు కనమర్లపూడి జయలక్ష్మీ గారిని రాజేశ్వరిగారి వారసురాలిగా ప్రకటించుటకొరకు సక్సేషన్ సర్టిఫికెట్ కొరకై పైన తెలిపిన గౌరవ కోర్టు నందు పిటీషన్ దాఖలు చేసుకొని యున్నారు.

సదరు విషయమై ఎవరికైన అభ్యంతరములు ఉన్నయెడల సదరు అభ్యంతరములను తేది 08.01.2026న ఉదయం 10.30ని॥లకు గౌరవ కోర్టువారి ఎదుట స్వయముగా గానీ, లాయరు గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో పరోక్షమున కేసు తీర్మానము చేయబడును అని ఇందుమూలముగా తెలుసుకొనగలరు.

షెడ్యూలు: బాపట్ల జిల్లా, చినగంజాం మండలం, చినగంజాం గ్రామం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో తాకట్టు పెట్టబడిన బంగారు నగలు వివరాలు.
1. లోను ఖాతా సంఖ్య: 40927093484 (47.42 గ్రాముల బంగారం)
2. లోను ఖాతా సంఖ్య : 41003398478 (35.85 గ్రాముల బంగారం)

ఇట్లు/- పొందూరి పద్మనాగరాజు
బి.వి.యస్. శ్రీనివాసరావు
చీరాల పిటీషనర్ తరపు న్యాయవాదులు, చీరాల,
తేది: 23.12.2025 ఒంగోలు. సెల్ నెం.8030403048

అవీ ఇవీ

పిచ్చిమొక్కల తొలగింపు

పర్చూరు: మండలంలోని నూతలపాడు నుంచి పర్చూరు వరకు రోడ్డు వెంబడి ఉన్న పిచ్చిమొక్కల తొలగింపు పనులను మంగళవారం ప్రారంభించారు. గ్రామంలో పనులకు తహసీల్దార్ పి.బ్రహ్మయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు విన్నకోట సతీష్‌లు పచ్చజెండా ఊపి, ప్రారంభించారు. సుమారు ఏడు కిలోమీటర్ల మేర రహదారి వెంబడి ముళ్ల చెట్లను తొలగించనున్నట్లు చెప్పారు. వాహనదారులకు ఇబ్బందులు లేకుండా సొంత నిధులతో ఈ పనులు చేస్తున్నామని నాయకులు తెలిపారు.

ప్రభువు మార్గం అనుసరణీయం

చీరాల: ప్రభువు చూపిన మార్గంలో పయనిస్తూ శాంతి, పరోపకారం కలిగి ఉండాలని వక్తలు పేర్కొన్నారు. రమేష్ డయాగ్నోస్టిక్స్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కేకు కోసి, శుభాకాంక్షలు తెలిపారు. కాలమానిని ఆవిష్కరించారు. ఐఎంఏ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ భవానీ ప్రసాద్, బైబిల్ మిషన్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు వై.జాన్సన్, ఎస్సైలు రాజేశ్వరి, వాణిశ్రీ, జనసేన జిల్లా కార్యదర్శి గూడూరి శివరామప్రసాద్, రమేష్, జడ్సన్, మనోజ్, హరిమానస పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో ప్రతిభ

వేటపాలెం, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు ప్రథమ స్థానం కైవసం చేసుకున్నట్లు కళాశాల వ్యాయామోపాధ్యాయుడు అన్నం శ్రీనివాసరావు తెలిపారు. ప్రకాశం జిల్లాలో ఇటీవల జరిగిన పోటీల్లో 16 జట్లపై పోటీ పడి, విజయాన్ని కైవసం చేసుకుందన్నారు. విజేతలను కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు అభినందించారు.

జూమ్ సమావేశంలో సీఎంతో విద్యార్థులు

వేటపాలెం: క్వాంటమ్ కంప్యూటింగ్ నాలెడ్జిని ఉపయోగించి ఏదైనా సాధించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఇది ఎకోసిస్టమ్స్, గ్రీన్ ఎనర్జీ రంగంలో ప్రముఖ పాత్ర పోషిస్తోందన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్‌పై మంగళవారం సీఎం నిర్వహించిన జూమ్ సమావేశంలో సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రధానాచార్యుడు డాక్టరు కె.జగదీష్‌బాబు, ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టరు సీహెచ్ హరికిషన్ పాల్గొన్నారు.

రూ.5 లక్షలతో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు

పోతినవారిపాలెం (ఇంకొల్లు), న్యూస్‌టుడే: పోతినవారిపాలెంలో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. ఎన్టీఆర్ అభిమానులు, గ్రామస్థులు సమకూర్చిన రూ.5 లక్షలతో దగ్గుబాడు చీరాల రహదారి పక్కన విగ్రహ నిర్మాణం పూర్తి చేశారు. జనవరి 18న ఆవిష్కరించనున్నట్లు విగ్రహ నిర్మాణ కమిటీ తెలిపింది.

పశు వైద్య శిబిరం

బల్లికురవ: పశువులను శుభ్రమైన వాతావరణంలో పెంచడం ద్వారా గర్భకోశ వ్యాధులు తలెత్తకుండా ఉంటాయని డీఎల్‌డీఏ ఈవో మురళీకృష్ణ అన్నారు. మండలంలోని వైదనలో మంగళవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. 37 గేదెలకు గర్భకోశ పరీక్షలు నిర్వహించారు. నట్టల వ్యాధి నివారణ మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారి పావని, ఉమామహేశ్వరరావు, గ్రామ నేత పోగుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఉక్కుమనిషి పటేల్‌కు నివాళి

అద్దంకి, న్యూస్‌టుడే: ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అని స్వయం జ్యోతి మహిళా మండలి ప్రతినిధి బి.కీర్తన అన్నారు. స్థానిక విశ్వభారతి జూనియర్ కళాశాల, చైతన్య టెక్నో పాఠశాలలో మంగళవారం పటేల్ జయంతి నిర్వహించారు. ఆయనపై నిర్వహించిన ప్రసంగం, వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ప్రిన్సిపల్ మాగులూరి శివారెడ్డి, బండారు ఆదినారాయణ, కె. రవీంద్రబాబు పాల్గొన్నారు.

గర్భాశయ క్యాన్సర్‌పై అవగాహన

ద్రోణాదుల, బొబ్బేపల్లి, కోలలపూడి (మార్టూరు), న్యూస్‌టుడే: మండలంలోని ద్రోణాదుల, బొబ్బేపల్లి, కోలలపూడి ఉన్నత పాఠశాల బాలికలకు మంగళవారం గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ సోకకుండా చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. మార్టూరు రోటరీ క్లబ్ నేతృత్వంలో నిపుణులు వారిలో వ్యాధిపై అవగాహన కల్పించారు. జనవరి 7న నిర్వహించే వ్యాక్సినేషన్‌ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాంబశివరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు. మార్టూరు విజయ్‌నగర్ కాలనీలో పేదలకు దాతల సహకారంతో దుస్తులు పంపిణీ చేశారు.

కళాశాలలోనే భవిష్యత్తుకు పునాది

ఉడ్‌నగర్ (చీరాల), న్యూస్‌టుడే: కళాశాలలోనే మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని గౌతమీ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎం.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శ్రీగౌతమి బాలికల జూనియర్ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలు మంగళవారం జరిగాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ రవీంద్రబాబు, వలివేటి మురళీకృష్ణ, భాగ్యలక్ష్మి, శ్యామ్‌ప్రసాద్, శ్రీనివాసరావు, వరప్రసాద్, రాజేంద్ర పాల్గొన్నారు.

జడ్పీ పాఠశాలలో ఎన్నికలు

మేదరమెట్ల, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే ఎన్నికల ప్రాధాన్యం తెలుసుకోవాలని ప్రధానోపాధ్యాయిని టి.అంజనీదేవి అన్నారు. కొరిశపాడు మండలం మేదరమెట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో 'బాల్ సంపద్ చిల్డ్రన్స్ పార్లమెంట్' కోసం ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యాయులు ఎ.శ్రీనివాసాచారి, పి.ప్రసాద్ పాల్గొన్నారు.

క్రిస్మస్ సెలవులకు గురుకులం విద్యార్థినులు

శింగరకొండ (అద్దంకి), న్యూస్‌టుడే: క్రిస్మస్ పండగ సెలవులకు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థినులు స్వస్థలాలకు బయల్దేరారు. శింగరకొండ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో మొత్తం 612 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు సెలవులు ప్రకటించడంతో వారి తల్లిదండ్రుల వెంట విద్యార్థినులు స్వగ్రామాలకు బయల్దేరారు. దీంతో విద్యాలయంలో సందడి తగ్గినట్లయింది.

భారీ వాహనం కిందకు దూసుకెళ్లిన కారు.. ఇద్దరికి గాయాలు

కోలలపూడి, కోనంకి(మార్టూరు), న్యూస్‌టుడే: చెన్నై-కోల్‌కతా 16వ నంబరు జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న కారు బ్రేకులు ఫెయిల్ కావడంతో ముందెళుతున్న భారీ వాహనం కిందకి దూసుకెళ్లిన సంఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. మంగళవారం కోలలపూడి క్రాస్ రోడ్డు- కోనంకి మధ్య ఈ ప్రమాదం జరిగినట్లు హైవే అధికారులు తెలిపారు. చెన్నై నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు తడ నుంచి ఛత్తీస్‌గఢ్‌కి భారీ యంత్రంతో ప్రయాణిస్తున్న భారీ ట్రాలీ కిందకి దూసుకెళ్లింది. కారులో ప్రయాణిస్తున్న విజయవాడకు చెందిన పి.విజయ్‌కుమార్, మరో మహిళకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను వైద్యసేవలకు మార్టూరు తరలించారు.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఇ.పి.నెం.20/2023 ఇన్ ఓ.యస్.నెం.128/2017

బిట్వీన్:
దామా సుధారాణి – డి.హెచ్.ఆర్
వర్సెస్
బత్తుల కళ్యాణచక్రవర్తి – జె.డి.ఆర్

పై నెంబరు ఇ.పి.దాఖలా డి.హెచ్.ఆర్ తన డిక్రీ బాకీ రాబట్టుకొను నిమిత్తం జె.డి.ఆర్ తాలుకు ఈ దిగువ షెడ్యూలు స్థిరాస్తిని వేలపు యిస్తిహారు షరతులకు లోబడి ది.21-01-2026న ఉదయం 10.30 గంటల లగాయితు పై కోర్టు నందు బహిరంగ వేలము జరుపబడును. కావున సదరు వేలంపాటలో పాల్గొన దలిచిన వారు పై కోర్టులో పైన తెలిపిన సమయమునకు హాజరై వేలం షరతులు తెలుసుకొని వేలంలో పాల్గొనవలయును.

షెడ్యూలు: బాపట్ల జిల్లా- గత ప్రకాశం జిల్లా - బాపట్ల డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ - అద్దంకి సబ్‌రిజిస్ట్రేషన్ - కొరిశపాడు మండలం - మేదరమెట్ల గ్రామము, మేదరమెట్ల గ్రామ పంచాయితీ ఏరియా హామ్లెట్ ఆఫ్ బొడ్డువానిపాలెం - సర్వేనెంబరు 745 డోర్‌నెంబరు 6-30కి సమీపంలో గల బి.సి.కాలనీ నందు గల 217.8 చదరపు గజములు అనగా య.0.04 1/2 సెంట్లు ఖాళీస్థలముకు హద్దులు: **తూర్పు:** వడ్లమూడి చంద్రయ్యగారి భూమి, **దక్షిణం:** గురిజాల కోటేశ్వరమ్మ ఇల్లు - స్థలం, **పడమర:** బజారు, **ఉత్తరం:** బత్తుల చిరంజీవి స్థలం.
పై ఆస్తిని శ్రీ కోర్టువారు జప్తుచేయునాటికి ఇ.సి.దాఖలా డి.హెచ్.ఆర్ పేరున గల 31-5-2011వ తేది రిజిష్టర్ మార్టిగేజ్ తప్ప ఇతర అన్యాక్రాంతములు లేవు.

డి.హెచ్.ఆర్ విలువ: రూ.2,00,000–00
అమీనావిలువ : రూ.4,50,000–00
మార్కెట్ విలువ: రూ.6,53,400–00
వేలం తేదీ: 21-01-2026
ఫరదర్ హియరింగ్ : 27-01-2026
"శ్రీ కోర్టువారి అనుమతితో"

పంచాగ్నుల రమేష్
డి.హెచ్.ఆర్.తరుపు అడ్వకేట్
అద్దంకి - బాపట్ల జిల్లా
అద్దంకి
22-12-2025 సెల్ నెంబర్: 9948788290

వినూత్నం.. విజయానికి మార్గం

పట్టుగూళ్లతో తయారు చేసిన ఫ్లవర్ బొకేలతో విద్యార్థినులు

వ్యాపారంలో రాణించాలనే ఆలోచనా విధానంలో మార్పు.. ప్రజలను ఆకట్టుకోవడంలో వినూత్న పద్ధతి కీలకం. స్టార్టప్ శానిక్ ఆధ్వర్యంలో రెండురోజుల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రదర్శన మంగళవారం ప్రారంభమైంది. విద్యార్థినులు పట్టు గూళ్లతో తయారు చేసిన బొకేలు, పూలకుట్టలు ఆకట్టుకున్నాయి. విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య ఉమ ఇతర అధికారులు పాల్గొని దిశానిర్దేశం చేశారు. విద్యార్థినుల నైపుణ్యాన్ని తిలకించి మెచ్చుకున్నారు. - న్యూస్‌టుడే, తిరుపతి(మహిళా వర్సిటీ)

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే): శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. సోమవారం శ్రీవారిని 60,764 మంది దర్శించుకున్నారు. రూ.4.01 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

■ **వేల టోకెన్ల జారీ:** శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు 11 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీటికి బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం జరగనుంది. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు మరో రెండు వేల టోకెన్లు జారీ చేశారు.

విచ్చలవిడి కల్తీ.. వీసమెత్తయినా లేని కట్టడి

అరకొర జరిమానాలతో సరిపెడుతోన్న అధికారులు

ఈనాడు డిజిటల్, తిరుపతి: పుణ్యక్షేత్రమైన తిరుపతితోపాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భక్తులు, యాత్రికులు, స్థానికుల ఆరోగ్యంపై కల్తీ పంజా విసురుతోంది. హోటళ్లలో దొరికే రంగుల స్వీట్లు, ఘుమఘుమలాడే బిర్యానీల వెనుక మృత్యువు పొంచి ఉంది.

రంగుల రూపంలో దాడి

రంగులు చిల్లీ చికెన్, మంచూరియా, బజ్జీల వంటి పదార్థాల్లో కలిపి నేరుగా మరిగే నూనెలో వేస్తున్నారు. 80-100 డిగ్రీల వేడి వద్ద ఈ కృత్రిమ రంగులు రసాయన చర్యకు గురై తీవ్రమైన విషతుల్యాలుగా మారుతున్నాయి. ఆహార భద్రతా చట్టం ప్రకారం టార్టజిన్, సన్‌సెట్ ఎల్లో వంటి రంగులు 100-200 పీపీఎం మించకూడదు. పరీక్షల్లో ఈ మోతాదు రెట్టింపు స్థాయిలో ఉంటున్నట్లు తేలింది. కిడ్నీలు, లివర్ దెబ్బతినడానికి, చిన్నారుల్లో నాడీవ్యవస్థ బలహీనపడటానికి కారణమవుతున్నాయి.

పాడైన బిర్యానీ.. కొత్తగా వడ్డన

ఒకసారి వండిన ఆహారాన్ని నిల్వ ఉంచడం నేరం. కానీ తిరుపతిలోని అనేక హోటళ్లలో మిగిలిపోయిన బిర్యానీలు, కూరలు ఫ్రిజ్‌లో దాచి మరుసటి రోజు మళ్లీ వేడి చేసి వినియోగదారులకు అంటగడుతున్నారు. నగరంలో ఎప్పుడు తనిఖీలు నిర్వహించినా నిల్వఉంచిన మాంసాహారం పెద్దఎత్తున వెలుగుచూస్తోంది. ఇటీవల పలు హోటళ్లను, రేణిగుంటలో బేకరీ యూనిట్‌ను సీజ్ చేశారు.

తిరుపతిలోని విక్రయశాలలో వంటసామాను తనిఖీ

దాడులు సరే.. మార్పు ఎక్కడ?

ఏడాదిలో ఇన్ని కేసులు నమోదు చేశామని అధికారులు చెబుతున్నా కల్తీ వ్యాపారం తగ్గకపోవడం క్షేత్రస్థాయిలో పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. హోటళ్లకు కేవలం నోటీసులు ఇచ్చి వారం రోజుల్లో మళ్లీ తెరిచేందుకు అనుమతించడంపై విమర్శలు వస్తున్నాయి. కనీసం లైసెన్సులు లేవని, అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఏడాదిలో ఇప్పటివరకు నమోదైన కేసులు 80, అందులో క్రిమినల్ కేసులు 25

ప్లాస్టిక్ కవర్లలో పొంచిన మృత్యువు

ఫలహారశాలలు, రోడ్డు పక్కన బండ్ల వద్ద ప్లాస్టిక్ వినియోగం మరీ దారుణంగా ఉంది. వేడివేడి ఇడ్లీలు, సాంబార్, టీ వంటివాటిని పార్సిల్ చేస్తుండటంతో అందులోని రసాయనాలు నేరుగా ఆహారంలో కలుస్తున్నాయి. 25 మైక్రాన్ల కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ వాడకూడదని చెబుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదు. 80 డిగ్రీల కంటే ఎక్కువ వేడిగల పదార్థాలు వాటిలో ఉంచడం వల్ల నేరుగా కడుపులోకి విషాన్ని పంపడమేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం

సమన్వయంతో కేసులు నమోదు చేశాం. రంగుల వాడకం చాలావరకు తగ్గింది. 'మొబైల్ వ్యాన్ల' ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నాం. నిబంధనలు అతిక్రమిస్తే రూ.25 వేల వరకు జరిమానాతోపాటు జైలుశిక్ష తప్పదు. **- జగదీష్, ఆహార భద్రతా విభాగం అధికారి, తిరుపతి**

నాణ్యమైన వైద్యానికి మార్గం

వేలూరు, చిత్తూరు సీఎంసీల మధ్య ఒప్పందం

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా వేలూరు సీఎంసీ, చిత్తూరు సీఎంసీ క్యాంపస్ మధ్య పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానంలో అవగాహన ఒప్పందం కుదిరింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున కలెక్టర్ సుమిత్‌కుమార్, సీఎంసీ డైరెక్టర్ డా.విక్రమ్ మ్యాథ్యూస్ ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఎంవోయూ కుదుర్చుకున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, వేలూరు సీఎంసీ ఆసుపత్రి ప్రతినిధులు

పదేళ్లలో విస్తరణ

వేలూరు సీఎంసీ ఆసుపత్రి యాజమాన్యం చిత్తూరులోని చీలాపల్లెలో 2012లో క్యాంపస్ ప్రారంభించింది. ఇక్కడ 2025-35 మధ్య బోధనాసుపత్రి, వైద్యకళాశాల విస్తరణ నిమిత్తం రూ.1,728 కోట్ల పెట్టుబడులు పెట్టేలా నవంబరులో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఎంవోయూ జరిగింది. దీంతో వేలాది మందికి ప్రత్యక్ష, పరోక్ష విధానంలో ఉపాధి లభించనుంది.

మిట్టూరులో ప్రత్యేక సేవలు

పట్టణ ప్రాంతాల్లో డయాబెటిస్, హైపర్ టెన్షన్ వంటి అసంక్రమణ వ్యాధులు ప్రజారోగ్యానికి సవాలు విసురుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రైమరీ- సెకండరీ హెల్త్‌కేర్‌ను బలోపేతం చేయనున్నారు. దీనిలో భాగంగా మిట్టూరులోని ప్రభుత్వ ప్రసూతి కేంద్రంలో వైద్యసేవలు అందించేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. దీని ప్రకారం.. ఇక్కడ సీఎంసీ వైద్యులను నియమించి ఓపీ సేవలు, వైద్య సలహాలు, చికిత్స, సమన్వయ సేవలు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు.

వ్యవసాయం.. సమీకృతం

వర్షాధార అభివృద్ధి పథకానికి అడుగులు

చిత్తూరు (వ్యవసాయం), న్యూస్‌టుడే: రైతులకు బహుళ ప్రయోజనం చేకూర్చే వర్షాధార అభివృద్ధి పథకాన్ని ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జిల్లాలోని 11 మండలాల్లో అమలు చేయనున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే నిధులు మంజూరు చేశారు. ఆయా ప్రాంతాల్లో రైతుల ఎంపిక సైతం పూర్తి చేశారు.

అమలయ్యే మండలాలు: చిత్తూరు, పూతలపట్టు, వెదురుకుప్పం, పెద్దపంజాణి, గంగవరం, సదుం, బైరెడ్డిపల్లె, కుప్పం, రామకుప్పం, గుడిపల్లె, శాంతిపురం.

- ■ **క్లస్టర్లు:** 35
- ■ **రైతులు:** 700 మంది
- ■ **నిధులు:** రూ. 59 లక్షలు
- ■ **ప్రాధాన్యం:** వ్యవసాయం, ఉద్యాన, పాడి పరిశ్రమతో పాటు ఎరువు తయారీ, గొర్రెలు, మేకలు

ప్రోత్సాహకాలు..

ఎంపిక చేసిన మండలాల్లో గుర్తించిన క్లస్టర్ల పరిధిలో రైతులతో సమీకృత వ్యవసాయం చేయిస్తారు. వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే పథక లక్ష్యం. ఎంపికైన రైతులకు ప్రోత్సాహక నగదుగా రూ.30 వేలు అందజేస్తారు. జిల్లాలో పథకాన్ని పటిష్ఠంగా అమలు చేయనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖాధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు.

భక్తిదాసన్

కోయంబత్తూరు జిల్లా సింగరాంపాలెంకు చెందిన శక్తిదాసన్(63) తిరుమల శ్రీవారి దర్శనార్థం సైకిల్‌యాత్ర చేపట్టారు. మంగళవారం చంద్రగిరి జాతీయ మార్గంలోని శ్రీనాగాలమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. 42 ఏళ్లుగా ఏటా శ్రీవారి దర్శనార్థం సైకిల్‌పై సుమారు 400 కి.మీ.కు పైగా ప్రయాణం చేస్తున్నానని చెప్పారు. మంగళవారం రాత్రి శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకుని అక్కడే బస చేయనున్నట్లు చెప్పారు. బుధవారం అలిపిరి మార్గంలో తిరుమల చేరుకుని స్వామివారిని దర్శించుకుని తిరిగి సైకిల్‌పై స్వగ్రామానికి చేరుకుంటానన్నారు. 63 ఏళ్ల వయసున్న శక్తిదాసన్ 1986లో 56 రోజుల పాటు కన్యాకుమారి నుంచి కశ్మీర్, తమిళనాడులోని సేలం వరకు సైకిల్‌పై ఆధ్యాత్మిక యాత్ర చేసినట్లు వెల్లడించారు. **- న్యూస్‌టుడే, చంద్రగిరి**

విన్నారు.. వదిలేశారు

పీజీఆర్ఎస్‌పై ప్రజల అసంతృప్తి

సోమవారం వచ్చిందంటే చాలు.. అధికారులను కలిసేందుకు మారుమూల గ్రామాల నుంచి.. వందల్లో ఖర్చు చేస్తూ ప్రజలు సమస్యల గోడు వినిపించుకునేందుకు కలెక్టరేట్‌కు తరలివస్తున్నారు. పురపాలికలు, మండలాల్లోనూ అధికారులకు అర్జీలు అందజేస్తున్నారు. వారిలో కొందరికే పరిష్కారం దొరుకుతోంది. మరికొందరికి న్యాయం చేయకుండానే చేసినట్లు అధికారులు చూపుతున్నారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన ఐవీఆర్ఎస్ సర్వేలో ఈ వివరాలు వెల్లడయ్యాయి.
న్యూస్‌టుడే, చిత్తూరు కలెక్టరేట్

83% సాధించినట్లు లెక్కలు

ప్రతి సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపాలని రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి, జిల్లాస్థాయిలో కలెక్టర్ అధికారులకు ఆదేశాలు ఇస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో కొందరు బాధ్యతగా వ్యవహరించడం లేదని స్వయానా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చిన నుంచి ఈనెల 22 వరకు జిల్లాలో 70,273 మంది వినతులు ఇచ్చారు. వాటిలో అధికారులు 58,883 ఫిర్యాదులకు పరిష్కారం చూపినట్లు పేర్కొన్నారు. అంటే 83 శాతం లక్ష్యాలు సాధించినట్లే. కానీ ప్రభుత్వం నిర్వహించిన ఆడిట్‌లో మాత్రం చాలా మంది పరిష్కారం పొందిన అర్జీదారులు మాత్రం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

పీజీఆర్ఎస్‌కు వచ్చిన అర్జీదారులు

■ 1-3-2025 నుంచి 22-12-2025 వరకు 32,317 అర్జీలకు అధికారులు పరిష్కారం చూపారు. 25,408 పరిష్కారంపై ఉన్నతాధికారులు ఆడిట్ చేశారు. 18,617 మంది సంతృప్తి వ్యక్తం చేయగా.. 6,791 మంది అసంతృప్తి వ్యక్తంచేశారు.

ప్రీ ఆడిట్‌లో గుర్తించిన లోపాలు..

- ఫిర్యాదుదారుతో నేరుగా మాట్లాడకపోవడం
- వ్యక్తిగతంగా ఎండార్స్‌మెంట్ ఇవ్వకపోవడం
- సరైన పరిష్కారం లేకుండా ఫిర్యాదులు మూసేయడం,
- రెవెన్యూ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, ఇంజినీరింగ్ శాఖల్లో ఎక్కువగా పెండింగ్ ఫిర్యాదులు న్నాయి. ఈ క్రమంలో ఎండార్స్‌మెంట్ జారీలో నిర్లక్ష్యంగా వ్యవహరించేవారిపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలిచ్చారు.

ఏడు కొలువులు వద్దనుకొని..

రాజా పవన్‌కుమార్

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే: ప్రజాసేవ చేయడం ఆ యువకుడి లక్ష్యం. ఆ తోవలో పలు ఉద్యోగాలు వరించినా సంతృప్తి చెందలేదు. చివరకు అనుకున్న ఎస్సై ఉద్యోగం సాధించారు. ఆయనే చిన్నగొట్టిగల్లు ఎస్సై రాజా పవన్‌కుమార్. సొంతూరు అన్నమయ్య జిల్లా కలకడ. తల్లిదండ్రులు రాణి, వెంకటరమణ. ముగ్గురు అక్కలు. మూడెకరాల వ్యవసాయ భూమే ఆధారం. జేఎన్‌టీయూఏ నుంచి బీటెక్ (ఈసీఈ) పూర్తిచేశారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా మూడు కంపెనీల్లో పనిచేసినా సంతృప్తి కనిపించలేదు. దీంతో ప్రభుత్వ ఉద్యోగాలపై గురిపెట్టారు. శిక్షణ లేకుండానే 2022లో ఆదాయపన్ను శాఖలో ట్యాక్స్ అసిస్టెంట్‌గా, తరువాత సీబీడీటీలో హవాల్దారుగా, కుప్పం కోర్టులో, 2023లో రెవెన్యూశాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించి కొంతకాలం పనిచేశారు. అదే ఏడాది ఎస్సై నియామక ప్రకటన విడుదలవడంతో పట్టుదలతో చదివి అనుకున్నది సాధించారు. పీఎస్సైగా శిక్షణ పూర్తి చేసుకోగా ఇటీవల తొలి పోస్టింగ్ పొందారు.

పది మందికి ఉపయోగపడాలనే..

ప్రజలకు సేవతో పదిమందికి ఉపయోగపడాలన్నదే నా ఆశయం. పోటీ పరీక్షల విద్యార్థులకు మార్గదర్శనం చేయడం ఇష్టం. **- పవన్‌కుమార్**

ఇన్‌ఛార్జులే ఇష్టం.. ప్రజలకేమో కష్టం

తిరుచానూరు, న్యూస్‌టుడే: ఏటా కోట్లాది రూపాయల ఆదాయం.. 35 వేలమంది జనాభా కలిగిన తిరుచానూరును ఇన్‌ఛార్జుల పాలన వీడటం లేదు. గత ప్రభుత్వంలో ఐదేళ్లు ఇన్‌ఛార్జుల పాలన సాగగా.. ప్రస్తుతం అదేకోవలో నెట్టుకువస్తున్నారు. ఉన్నతాధికారులు పంచాయతీని తమకు ఆదాయవనరుగా మార్చుకుని... ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఎనిమిదినెలల కిందట రేణిగుంటలో పనిచేస్తున్న మణిని నియమించారు. ఇటీవల ఆయన డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతిపై తిరుపతి గ్రామీణ మండలంలో బాధ్యతలు చేపట్టడంతోపాటు ఇక్కడా ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారులు తమ చక్రం తిప్పడం, పంచాయతీపై పట్టు కోసం సంవత్సరాలుగా ఇన్‌ఛార్జులనే కొనసాగించడంపై విమర్శలు లేకపోలేదు. గ్రామ ప్రజలు వివిధ ధ్రువపత్రాల కోసం వస్తుండగా సిబ్బంది కార్యదర్శి లేరంటూ రోజులతరబడి తిప్పి పంపివేయడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఇళ్ల అప్రూవల్, పన్నుల మదింపు వంటివి వస్తే మాత్రం ఆగమేఘాలపై జారీ చేస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. సమస్యలు, ఫిర్యాదుల నేపథ్యంలో త్వరలో కొత్త కార్యదర్శిని నియమిస్తామని డివిజనల్ పంచాయతీ అధికారి సురేష్‌నాయుడు తెలిపారు.

క్రిస్మస్ వెలుగులు

విద్యుత్తు కాంతులతో ధగధగలాడుతున్న తిరుపతి సెయింట్ పీటర్స్ లూథరన్ చర్చి ఇది. క్రిస్మస్‌కు జిల్లాలోని చర్చిలు, ప్రార్థనా మందిరాలు ముస్తాబయ్యాయి. క్రైస్తవులు ప్రార్థనలు చేసుకోవడానికి అన్ని ఏర్పాటు పూర్తి చేశారు. - ఈనాడు, తిరుపతి

సౌర సైకిల్.. ఔరా!

సైకిల్‌తో వెంకటేష్

పుత్తూరు పట్టణానికి చెందిన ఎం.ఎస్.వెంకటేష్ మెప్పించాడు. తక్కువ ఖర్చుతో పాత పరికరాలు వినియోగించి సోలార్‌తో నడిచే సైకిల్ తయారు చేశాడు. ఇటీవల నాయుడుపేటలో జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు తీసుకువెళ్లి జిల్లా అధికారుల అభినందనలు అందుకున్నాడు. ఉత్తమ ప్రాజెక్టుగా ఎంపిక కావడంతో డీఈవో కేవీఎన్.కుమార్ జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధ్యాన విద్యార్థి ప్రాజెక్టు కోఆర్డినేటర్ నాగరాజు నగదు బహుమతి ఇచ్చారు. హెచ్‌ఎం మంగపతి, ఉపాధ్యాయులు బాలుడిని ప్రశంసించారు. **- న్యూస్‌టుడే, పుత్తూరు**

కొబ్బరి రైతులకు భారీ ప్రోత్సాహం

చిత్తూరు (వ్యవసాయం): కొబ్బరి సాగు విస్తరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాయి. కొత్తగా సాగు ప్రారంభించే రైతులకు భారీ ప్రోత్సాహకం ప్రకటించాయి. గతంలో హెక్టారుకు రూ.6 వేలు ఉండగా ప్రస్తుతం రూ.56 వేలకు పెంచాయి. ఈ మొత్తాన్ని రెండేళ్లకుగాను నిర్వహణ ఖర్చుల కింద రైతులకు అందజేస్తామని ఉద్యానశాఖ డీడీ మధుసూదనరెడ్డి పేర్కొన్నారు. హెక్టారుకు 150 మొక్కలు నాటాలని సూచించారు. పొలాల శివార్లలో, గట్లపై లేదా పొలం మొత్తం సాగుచేసే రైతులకు పథకం వర్తింపజేస్తామన్నారు. జిల్లాలో 300 హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేసేలా లక్ష్యం నిర్దేశించుకున్నట్లు చెప్పారు. వివరాలకు రైతుసేవా కేంద్రం ఉద్యాన సహాయకులను సంప్రదించాలన్నారు.

క్యాన్సర్ వైద్యమా.. ఆగాల్సిందే

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: రుయా సర్వజన ఆస్పత్రిలో క్యాన్సర్ వైద్యసేవలు పూర్తిస్థాయిలో నోచుకోవడం లేదు. జిల్లాలో స్విమ్స్, టాటా కేర్ ఆస్పత్రుల్లో సేవలు అందుతున్నప్పటికీ రుయాకు రోగుల తాకిడి తక్కువేమీ కాదు. రోజుకు సరాసరి 30 ఓపీ నమోదవుతోంది. 40 పడకల వార్డు సరిపోవడం లేదు. ఆరోగ్యశ్రీ

■ రుయాలో కొరవడిన సేవలు

కార్డు లేనివారు.. ఇతర రాష్ట్రాలకు చెందిన రోగులు శస్త్రచికిత్సల నిమిత్తం ఎదురు చూస్తున్నారు. మెడికల్, సర్జికల్ సేవలు మాత్రమే నడుస్తున్నాయి. రేడియేషన్ వైద్యం అందక రోగులు ఇబ్బంది పడుతున్నారు.

యంత్రం లేక ప్రైవేటుకు..

విభాగంలో ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు మాత్రమే ఉన్నారు. అసోసియేట్, ప్రొఫెసర్లతోపాటు సిబ్బంది.. పరికరాల కొరత ఉంది. సెంట్రల్ ల్యాబ్‌లో పరీక్షలు చేసుకుంటున్నా తప్పని పరీక్షల నిమిత్తం ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఇద్దరు వైద్యులు మెడికల్, సర్జికల్ క్యాన్సర్‌కు సంబంధించి ఓపీ, ఐపీ రోగులకు చికిత్స అందిస్తున్నారు. రెండుమూడో దశల్లో గుర్తించిన క్యాన్సర్ నియంత్రణకు రేడియేషన్ చికిత్స అవసరం. రుయాను ఆశ్రయించే రోగుల్లో ఇలాంటివారే ఎక్కువగా ఉన్నారు. వారికి చికిత్స అందించేందుకు యంత్రం లేకపోవడంతో ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తున్నారు.

రెండునెలల నిరీక్షణ

క్యాన్సర్ సర్జరీలు అవసరమైన వారికి వెంటనే చేస్తే కోలుకుంటారు. రుయాలో ఓటీల కొరత.. నిరీక్షణ కారణంగా శస్త్రచికిత్సల్లో జాప్యం నెలకొంటోంది. వారానికి రెండు టేబుల్ ఆపరేషన్ల సదుపాయమే విభాగానికి ఇస్తున్నారు. దీంతో నెలకు 20 శస్త్రచికిత్సలు మాత్రమే జరుగుతున్నాయి. ప్రస్తుతం ఫిబ్రవరి వరకు గడువు ఇస్తున్నారు. మరో రెండు రోజులు ఓటీ కేటాయిస్తే సమస్యలు ఉండవు. ముఖ్యంగా శస్త్రచికిత్సల కోసం ఎదురు చూస్తున్నవారిలో చిన్నపిల్లలు ఉంటున్న నేపథ్యంలో ప్రభుత్వం రేడియేషన్ మిషన్‌తోపాటు వసతులు సమకూర్చితే బాధితులకు సాంత్వన చేకూరుతుంది.

కరెంటోళ్ల జనబాటకు 2,117 వినతులు

చిత్తూరు (మిట్టూరు), గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. తొలిరోజు 2,117 సమస్యలు అధికారుల దృష్టికి వచ్చాయని జిల్లా విద్యుత్తు శాఖ ఎస్‌ఈ ఇస్మాయిల్ అహ్మద్ తెలిపారు. తీగలు కిందకు ఉండటం, నియంత్రికల దిమ్మెల ఎత్తు పెంచడం, మార్పు, ఎల్‌టీ, సర్వీసు లైన్ల సమస్యలు తదితరాలను గుర్తించామన్నారు. 75 సమస్యలను తక్షణమే పరిష్కరించినట్లు చెప్పారు. మిగిలినవి గడువులోపు పరిష్కరిస్తామన్నారు. ● గ్రామాల్లో నిరంతర వెలుగులు అందిస్తామని ఈఈ మునిచంద్ర పేర్కొన్నారు. చిత్తూరు మండలంలోని తాళంబేడులో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు.

సమస్యలపై విచారణ చేపడుతున్న ఈఈ మునిచంద్ర

104FM Tirupati ఈ FM 104 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

అందరికీ శుద్ధజలం.. అందని ద్రాక్ష

నిధులు మంజూరైనా నామమాత్రంగా మరమ్మతులు

కుప్పం డీకేపల్లిలోని మదర్ ప్లాంట్

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: దేవుడు కరుణించినా.. సామెతలా తయారైంది ఎన్టీఆర్ సుజల ప్రాజెక్టు పరిస్థితి. గత ప్రభుత్వం పథకంపై నిర్లక్ష్యం వహించడంతో శుద్ధజల కేంద్రాలు చాలాచోట్ల మూతపడ్డాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటి నిర్వహణ, యంత్రాల మరమ్మతుకు నిధులు మంజూరు చేసింది. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ కొరవటంతో పనులు నెమ్మదించాయి. అందరికీ శుద్ధజలం అందని ద్రాక్షలా మారింది.

కుప్పంలో సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవతో పైలట్ ప్రాజెక్టుగా పదేళ్ల కిందట ఎన్టీఆర్ సుజల ప్రాజెక్టును ప్రారంభించారు. అప్పట్లో రూ.22 కోట్లతో 16 మదర్ ప్లాంట్ల నిర్మాణం చేపట్టి వాటి ద్వారా నియోజకవర్గంలోని 202 పంపిణీ కేంద్రాల ద్వారా ప్రజలకు రూ.2కే 20 లీటర్ల శుద్ధ జలం అందించేవారు. వైకాపా అధికారంలోకి వచ్చాక పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. పథకానికి పేరు మార్చి పార్టీ రంగులు పూశారు. రూ.2కే అందే నీటిని రూ.5కు పెంచారు. యంత్రాలు మరమ్మతుకు గురైనా పట్టించుకోకపోవడంతో క్రమంగా పంపిణీ కేంద్రాలన్నీ మూతపడ్డాయి.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సుజల ప్రాజెక్టుకు పూర్వవైభవం తీసుకురావడానికి రూ.10.32 కోట్లు మంజూరు చేసింది.

ఏజెన్సీకి రెన్యూవల్..

పథకం నిర్వహణను ఏసర్ కంపెనీకి ప్రభుత్వం అప్పగించింది. రూ.2కే 20 లీటర్ల నీటిని ఇవ్వడంతో నష్టపోయామని చెప్పడంతో మరో సంవత్సరం పర్యవేక్షణ బాధ్యతలను ప్రభుత్వం ఇచ్చింది. పెండింగ్‌లో ఉన్న రూ.5.5 కోట్లను మంజూరు చేసింది. ప్రస్తుతం 16 మదర్ ప్లాంట్లలో 11 ప్లాంట్లకు మరమ్మతులు చేసి, 202 శుద్ధజల పంపిణీ కేంద్రాల్లో 71 బాగుచేసి సరఫరా చేస్తున్నారు.

5జీకి ప్రతిపాదనలు.. నియోజకవర్గంలోని శుద్ధజల పంపిణీ కేంద్రాల్లో ఉపయోగిస్తున్న సాఫ్ట్‌వేర్‌ను 2జీ నుంచి 5జీకి మార్చేందుకు, ప్లాంటు పెయింటింగ్, మరమ్మతులు, లోగో ఏర్పాటుకు మరో రూ.2 కోట్లకు అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. జనవరిలోపు పూర్తిస్థాయిలో బాగుచేసి ప్రజలకు శుద్ధజలం అందేలా చర్యలు తీసుకుంటామని ఆర్‌డబ్ల్యూఎస్, డీఈ పురుషోత్తం పేర్కొన్నారు.

శ్రీవారి ఆలయంలో ఆళ్వార్ తిరుమంజనం

ఆలయ ధ్వజస్తంభాన్ని శుభ్రం చేస్తున్న తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్. చిత్రంలో తితిదే బోర్డు సభ్యులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయంలో ఈనెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఆలయం వెలుపల ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 3500 మంది పోలీసులు, 1150 మంది తితిదే విజిలెన్స్ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు. తితిదే బోర్డు సభ్యులు సదాశివరావు, నరేష్‌కుమార్, భానుప్రకాష్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి, పనబాక లక్ష్మి, జానకీదేవి, ఎస్వీ సుబ్బరాయుడు, తితిదే సీవీఎస్‌వో మురళీకృష్ణ పాల్గొన్నారు.

భళా.. బాలిక

రికార్డులు చూపుతున్న హేత్విక

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: నగరంలోని ఒకటో తరగతి విద్యార్థిని పి. హేత్విక వైల్డ్ వరల్డ్ రికార్డు సాధించిందని వైస్‌వాన్ టీవీ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు రెడ్డి శేఖర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. తమిళనాడు రాష్ట్రం వేలూరులో ఆదివారం నిర్వహించిన స్కిల్ మారథాన్ పోటీల్లో నాలుగు నిమిషాల్లో అక్షర దోషాలు లేకుండా 50 ఆంగ్ల పదాలు చెప్పిందన్నారు. నృత్య ప్రదర్శనలోనూ ప్రతిభ కనబర్చి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సాధించిందన్నారు.

ఆకలి తీర్చి.. ఆనందం చేకూర్చి

పేద పిల్లల ఆకలి తీర్చి వారిలో ఆనందం నింపుతున్నారు స్వయంభు ఆశ్రమ నిర్వాహకులు అంబలిస్వామి. శ్రీకాళహస్తి సమీపంలోని వేడాం మిట్టకండ్రిగ, భరద్వాజ గిరిజన కాలనీల్లో అందరూ కూలీలే. ఉదయాన్నే కూలీ పనుల నిమిత్తం వెళ్లే కుటుంబీకులు పొద్దుపోయాక ఇళ్లకు చేరతారు. వారి పిల్లలకు రోజూ పాలు, బిస్కట్లు, అరటి పండ్లు పంపిణీ చేస్తున్న అంబలిస్వామి... వారి పుట్టిన రోజులకు కేకు కోయించి ఇలా సంబరాలు జరుపుతున్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

నటుడు రిషబ్ శెట్టి దంపతులు, తితిదే బోర్డు సభ్యురాలు సుచిత్ర ఎల్ల

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, అనిత దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో ఆలయ వద్దకు చేరుకున్న మంత్రులకు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, అదనపు ఈవో వెంకయ్యచౌదరి స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఛైర్మన్ శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరితోపాటు కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ, సినీనటుడు రిషబ్ శెట్టి దంపతులు, తితిదే బోర్డు సభ్యురాలు సుచిత్ర ఎల్ల, సినీ నిర్మాత సూర్యదేవర నాగవంశీ కూడా స్వామిని దర్శించుకున్నారు.

ధనుర్మాసంలో ఇక్కడ ఓ ప్రత్యేకత

కొత్తయిండ్లులో భజనలు చేస్తున్న గ్రామస్థులు

సూర్యుడు ధనురాశిలో ప్రవేశించగానే ధనుర్మాసం ప్రారంభమై.. మకరరాశిలోకి ప్రవేశించే సంక్రాంతి రోజుతో ధనుర్మాసం ముగుస్తుంది. ఏటా డిసెంబరులో మొదలయ్యే ఈ ధనుర్మాసంలో... కుప్పం మండలంలోని కొత్తయిండ్లు, కంగుంది, మిట్టపల్లె గ్రామాల్లో నెలంతా భజనలు చేస్తారు. ఆయా గ్రామాల్లో ఈనెల 16 నుంచి తెల్లవారుజామున 5 గంటలకు, రాత్రి 7 గంటలకు భజనలు ప్రారంభించారు. ఈ ఆచారం ఏళ్లుగా సాగుతోందని నేటికీ తూచా తప్పకుండా ఆచరిస్తున్నామని గ్రామస్థులు చెబుతున్నారు.

- న్యూస్‌టుడే, కుప్పం గ్రామీణ

వసతిగృహాల్లో ఆరోగ్యం ఎక్కడ?

❖ కనిపించని రక్తనమూనాల సేకరణ ❖ కొన్నింట్లోనే ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు

'సంక్షేమ వసతిగృహాలు, గురుకులాల్లో అన్నీ సక్రమంగా ఉండాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటాం. పారిశుద్ధ్యంతో పాటు ప్రతి వసతిగృహంలో ఆర్వో ప్లాంట్‌ను అందుబాటులోకి తేవాలి.'
- సీఎం చంద్రబాబు సంక్షేమ శాఖల అధికారులకు చేసిన హెచ్చరిక

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: ఏడాదిన్నర కిందట చిత్తూరులోని ఓ సంక్షేమ వసతిగృహంలో 8వ తరగతి బాలిక తీవ్ర అనారోగ్యానికి గురైంది. వార్డెన్లు ప్రాథమిక చికిత్సతో సరిపెట్టారు. ఆమె అస్వస్థతకు గురికావడంతో తల్లిదండ్రులు ప్రైవేటుగా వైద్యం చేయించినా బాలిక మృతి చెందింది. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారి రక్త నమూనాలు సేకరించాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రతి విద్యార్థికి డిజిటల్ కార్డు రూపొందించాలని పేర్కొన్నా రక్త నమూనాల సేకరణ పూర్తిస్థాయిలో జరగడం లేదు.

జిల్లాలో వసతిగృహాలు

శాఖ	వసతిగృహాలు	విద్యార్థులు
ఎస్సీ	57	3,500
బీసీ	38	2,382
ఎస్టీ	4	320

వైకాపా హయాంలో సంక్షేమ వసతిగృహాలు అధ్వానంగా మారాయి. ఆర్వో ప్లాంట్లు, మరుగుదొడ్లు, వైద్య శిబిరాల నిర్వహణ లేదు. కూటమి ప్రభుత్వం రాగానే వసతిగృహాలు బాగు చేసే పని ప్రారంభించింది. నిధులు మంజూరు చేయడంతో పాటు కలెక్టర్ ద్వారా సీఎస్ఆర్ నిధులతో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతిగృహాల్లో మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం, గదుల పెచ్చులు ఊడకుండా బాగు చేయడం, తలుపులు, కిటికీలకు మెష్‌లు ఏర్పాటు చేశారు. జిల్లాలో ఏడు వసతి గృహాల్లో రూ.2 లక్షలతో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు. మిగిలిన వాటిలో ఏర్పాటు చేయాల్సి ఉంది.

తీవ్రతను బట్టి పరీక్షలు

వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాత్రం సాధారణ జబ్బులైన జ్వరం, దగ్గు, జలుబు, దంత, చర్మం వంటి వ్యాధులకు ప్రాథమిక చికిత్స అందిస్తున్నామని, తీవ్రతను బట్టి రక్త నమూనాలు సేకరించి తగిన వైద్య సేవలు అందిస్తున్నట్లు చెబుతున్నారు. డిజిటల్ హెల్త్ కార్డుల ప్రక్రియను ప్రారంభించినట్లు స్పష్టం చేశారు.

నిత్యం పర్యవేక్షిస్తున్నాం..

వసతిగృహాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నాం. వార్డెన్లతో సమీక్షించి పరిస్థితులు తెలుసుకుంటున్నాం. నేరుగా తనిఖీలు చేస్తున్నాం. జిల్లాలో ఏడు వసతిగృహాల్లో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయి. మిగిలిన వాటిలోనూ ఏర్పాటు చేయిస్తాం.

- విక్రమ్‌కుమార్‌రెడ్డి, సాంఘిక సంక్షేమాధికారి

ఆగమశాస్త్రం ప్రకారం గణనాథుని సేవలు

హరిజవహర్‌లాల్‌కు ప్రసాదం అందజేస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్, ఛైర్మన్ మణినాయుడు, ఈవో కిశోర్

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో ఆగమశాస్త్రం ప్రకారం స్వామివారి కైంకర్యాలు చేపట్టాలని, లోపాలు లేకుండా చూడాలని రాష్ట్ర దేవాదాయశాఖ ప్రధాన కార్యదర్శి హరిజవహర్‌లాల్ ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ కె.మురళీమోహన్‌తో కలిసి అధికారులు, అర్చకులు, వేద పండితులతో మంగళవారం సమీక్షించారు. ఆన్‌లైన్ సేవల్లో భాగంగా టికెట్లు, ప్రసాదం, వసతి తదితర విభాగాల్లో నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించాలన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఛైర్మన్ ఎం.మణినాయుడు, ఈవో పి.కిశోర్, డిప్యూటీ ఈవో సాగర్‌బాబు, ఈఈ వెంకటనారాయణ, ఏసీ చిట్టెమ్మ, సభ్యుడు శివప్రసాద్, ఏఈవోలు రవీంద్రబాబు, ప్రసాద్, ధనపాల్, ధనుంజయ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ సేవలపై చైతన్యం అవసరం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఆలయాల సందర్శనకు వచ్చే భక్తులు ఇక్కడున్న ఆన్‌లైన్ సేవలపై చైతన్యం కల్పించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి హరిజవహర్‌లాల్ సూచించారు. మంగళవారం ముక్కంటి దర్శనానికి వచ్చిన ఆయన ఆలయంలో అందుబాటులోని ఆన్‌లైన్, ఇతర సేవల గురించి ఆరా తీశారు. అనంతరం వాయులింగేశ్వరున్ని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ ఈవో బాపిరెడ్డి స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలతో పాటు జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఏఈవోలు విద్యాసాగర్‌రెడ్డి, మోహన్, హేమమాలిని, లోకేష్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు సంబంధం, కరుణ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకే ప్రాధాన్యం

కిట్ అందజేస్తున్న మంత్రులు అనిత, అనగాని సత్యప్రసాద్, ఆనం రామనారాయణరెడ్డి తదితరులు

రేణిగుంట, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల నివారణకే అత్యంత ప్రాధాన్యమని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మంగళవారం స్థానిక విమానాశ్రయం వద్ద జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 10 హైవే రోడ్ సేఫ్టీ మొబైల్ వాహనాలకు బ్రీత్ అనలైజర్ పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో జాతీయ, రాష్ట్ర రహదారులు విస్తారంగా ఉన్నందున భద్రతపై ప్రత్యేక దృష్టి సారించడంలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపడంతో అనేక కుటుంబాలు నష్టపోతాయని, హెల్మెట్ వినియోగం, వేగ నియంత్రణ, నిబంధనలు పాటించడం వంటి అంశాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి, అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.

28న రాష్ట్రస్థాయి ఓపెన్ చెస్ టోర్నీ

చిత్తూరు (క్రీడలు), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి ఓపెన్ చెస్ టోర్నీని ఈ నెల 28న చిత్తూరు ఆర్‌కే ఇంటర్నేషనల్ పాఠశాల వేదికగా నిర్వహించనున్నట్లు ఏపీ చెస్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ఆర్‌బీ ప్రసాద్ పేర్కొన్నారు. చిత్తూరులో మంగళవారం జరిగిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 27లోగా క్రీడాకారులు www.apchess.org వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 90004 75799, 98493 13676 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఎన్‌హెచ్‌ఏఐ స్టాండింగ్ కౌన్సిల్‌గా నియామకం

అజయ్ కుమార్

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: ఎన్‌హెచ్‌ఏఐ (నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా) జాతీయ రహదారుల అధికార సంస్థ నూతన స్టాండింగ్ కౌన్సిల్‌గా తిరుపతి సీనియర్ న్యాయవాది కొత్తపల్లి అజయ్‌కుమార్ నియమితులయ్యారు. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా తరపున దాఖలైన అన్ని కేసులను ల్యాండ్ ఆక్విజేషన్, మధ్యవర్తిత్వ కోర్టుల్లో వాదించనున్నారు. ఏడాది పాటు కొనసాగేలా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఛాంపియన్‌గా పద్మావతి పాలిటెక్నిక్ కళాశాల

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న బాలికల ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ మంగళవారం ముగిసింది. అత్యుత్తమ ప్రతిభ చాటి పద్మావతి పాలిటెక్నిక్ కళాశాల క్రీడాకారిణులు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకున్నారు. స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ ఫర్ గర్ల్స్, గేమ్స్ ఛాంపియన్‌షిప్ ఫర్ గర్ల్స్ కూడా ఈ కళాశాలకే దక్కింది. తితిదే పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి విద్యార్థినులకు ట్రోఫీ అందజేశారు.

ట్రోఫీ అందుకుంటున్న విద్యార్థినులు

గణనాథుని సేవలో న్యాయమూర్తులు

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్‌కుమార్, త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రామచంద్రరావులకు చిత్రపటం అందజేస్తున్న ఈవో కిశోర్

కాణిపాకం, న్యూస్‌టుడే: కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్‌కుమార్, త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎస్.రామచంద్రరావు కుటుంబ సమేతంగా వేర్వేరుగా మంగళవారం దర్శించుకున్నారు. ఈవో పెంచల కిశోర్, అర్చకులు రాజగోపురం వద్ద స్వాగతం పలికారు. మూలవిరాట్ దర్శనానంతరం న్యాయమూర్తులకు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్ వాసు, సీఐ శ్రీధర్‌నాయుడు, ఎస్సై నరసింహులు, చిత్తూరు న్యాయస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రసన్న వెంకన్నకు పీవీ సింధు పూజలు

ఆలయ ఆవరణలో పీవీ సింధు దంపతులు

వడమాలపేట, న్యూస్‌టుడే: వడమాలపేట మండలంలోని అప్పలాయగుంట ప్రసన్న వెంకటేశ్వరస్వామిని బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు దంపతులు మంగళవారం దర్శించుకున్నారు. వీరికి తితిదే అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో పండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసదాలు అందజేశారు. ఆలయ విశిష్టత గురించి అర్చకులు వివరించారు. ఆలయాధికారి వేణుగోపాల్ రాజు, అర్చకులు తిప్పాచార్యులు, సూర్యకుమారాచార్యులు పాల్గొన్నారు.

EENADU Classifieds

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ✆ 93812 87629.

MARRIAGE SERVICES

Reddy Boy, B.Tech (M) 7.2 LPA, 32 Yrs, Bharani, Wheatish, Employed in Chennai, Propertied wants Graduate Girl of Non-IT, Unemployed, Middle Class, Telugu Speaking Reddy/ Naidu (Second Marriage with Genuine Background is Acceptable). Ct- BCB. Reddy. ✆ 9444391787.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

చంద్రగిరి-తిరుపతిలో అంతర్భాగంగా గ్రేటర్ తిరుపతిలో కలవబోతున్న చంద్రగిరి టౌన్‌లో ఒకవైపు కాలేజ్ మరొకవైపు అమ్మవారి టెంపుల్‌కి దగ్గరలో 100 అడుగుల రోడ్డుకు TUDA అప్రూవల్స్ లేఅవుట్ నందు వెంటనే హౌస్, అపార్ట్‌మెంట్ కట్టుకునే PLOTS అమ్మబడును. 9505502346.

JOBS

Wanted Male Counselors as Admin Staff Qualification any Degree, Age Limit: 25 to 45 years (Must be Married) having experience in Educational organisations will be preferable. Salary upto: 18,000/-. Working Location. Master Minds College, Tirupati. Contact: 89781 80843.

శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ తిరుపతి & అనంతపురం జిల్లాల్లో ఫీల్డ్ నందు Filed Technician - ITI Electrician/ Elec Mechanics/ Electr & Welder కావలెను. Q: 2 వీలర్, డ్రైవింగ్ లైసెన్స్, జీతం, TA, DA, PF, ESI & Bonus, career@shreejamilk.com. ✆ 91542 82113.

SECURITY GUARDS

కుప్పంలోని మా సంస్థ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. 8 గం|| డ్యూటీ 11500 జీతం+ ESI+ PF ✆72879 17477, 91829 64173.

EENADU THE WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

'అసత్య ప్రచారాలు నమ్మొద్దు'

మాట్లాడుతున్న తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు

తిరుమల, న్యూస్‌టుడే: వైకుంఠ ద్వార దర్శనాలపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న అసత్య ప్రచారాన్ని నమ్మొద్దని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఛైర్మన్ క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. 'ఈ నెల 30, 31, జనవరి 1వ తేదీలకు ఈ-డిప్ ద్వారా భక్తులకు టోకెన్లు కేటాయించాం. ఈ రోజుల్లో టోకెన్ ఉన్నవారినే దర్శనాలకు అనుమతిస్తాం. అవి లేనివారూ తిరుమల రావచ్చు.. దర్శనాలు లేకపోవడంతో ఇబ్బంది పడే అవకాశం ఉంది. ఇలాంటి వారికి జనవరి 2 నుంచి 8వ తేదీ వరకు సర్వదర్శనం క్యూలైన్ ద్వారా వైకుంఠ ద్వార దర్శనాలు చేసుకునేందుకు ఏర్పాట్లు చేశాం. ఈ విషయమై అన్ని మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం' అని ఛైర్మన్ వివరించారు.

విజ్ఞాన సమ్మేళనం ఏర్పాట్లపై సమీక్ష

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: తిరుపతి జాతీయ సంస్కృత వర్సిటీలో ఈ నెల 26 నుంచి నాలుగు రోజులు జరిగే ఏడో భారతీయ విజ్ఞాన సమ్మేళనంపై వర్సిటీలో మంగళవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. సైన్స్ బుక్ ఫెయిర్, సైన్స్ మ్యాజిక్ షో ఏర్పాటు చేయనున్నారు.

మోహన్ భగవత్ పర్యటనపై..

రేణిగుంట: ఈ నెల 25, 26వ తేదీల్లో ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్ మోహన్ భగవత్ పర్యటన పకడ్బందీగా నిర్వహించాలని ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. ఆయన పర్యటనపై మంగళవారం విమానాశ్రయంలో ముందస్తు భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు.

'పెద్ద కుంభకోణానికే పాల్పడ్డారు'

మాట్లాడుతున్న కిరణ్ రాయల్

తిరుపతి(భవానీనగర్,తితిదే): వైకాపా హయాంలో గోవిందరాజస్వామి గర్భగుడి గోపురం తాపడం పనుల్లో 50 కిలోల బంగారాన్ని మాయం చేసి పెద్ద కుంభకోణానికి పాల్పడ్డారని జనసేన తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్ ఆరోపించారు. మంగళవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. 'నాటి తితిదే ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి ఆధ్వర్యంలో జ్యోతి అనే కాంట్రాక్టర్‌కు అప్పగించారు. చెన్నైకి చెందిన సయ్యద్ కరీమ్, రెహ్మతుల్లా బాబు పేరిట సబ్ కాంట్రాక్ట్ ఇచ్చినట్లు సమాచారం ఉంది. ఈ కేసులో అరెస్ట్ అయిన ఇద్దరినీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి జోక్యంతో పోలీసులు విడిచిపెట్టారు' అని కిరణ్‌రాయల్ పేర్కొన్నారు. ● బంగారు తాపడం పనుల అవినీతిలో ఎవరినీ వదిలిపెట్టమని తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

ఉత్తమ మహిళా పారిశ్రామికవేత్త పురస్కారం ప్రదానం

పలమనేరు, న్యూస్‌టుడే: గంగవరం మండలం గండ్రాజుపల్లె పారిశ్రామికవాడలో విశ్వా అపరెల్స్(దుస్తుల పరిశ్రమ) నిర్వహిస్తున్న మైథిలికి ఉత్తమ మహిళా పారిశ్రామికవేత్త అవార్డు లభించింది. 2023-25 సంవత్సరానికి గాను అత్యధిక ఎగుమతులు చేయడంతో ఆమె ఈ పురస్కారం లభించింది. ఈ నెల 20న దిల్లీలో నిర్వహించిన ఎక్స్‌లెన్స్ అవార్డుల వేడుకలో ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నట్లు మంగళవారం ఆమె తెలిపారు.

పురస్కారం అందుకుంటున్న మైథిలి

వృద్ధుడిని ఏమార్చి.. ఏటీఎంలో నగదు స్వాహా

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏటీఎంలో నగదు డ్రా చేసేందుకు వెళ్లిన ఓ వృద్ధుడిని మోసగించి నగదు స్వాహా చేసిన ఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు.. పుంగనూరులోని కొత్తయిండ్లుకు చెందిన రామచంద్రయ్య.. చౌడేపల్లె తహసీల్దారు కార్యాలయంలో టైపిస్టు. నగదు తీసుకురావాలని ఈయన కుమార్తె ఛాయాదేవి ఈ నెల 6న ఏటీఎం కార్డు ఇచ్చారు. ఆయన స్థానిక గోకుల్ కూడలిలోని ఇండియన్ బ్యాంకు ఏటీఎంలో నగదు డ్రా చేస్తుండగా గుర్తుతెలియని వ్యక్తి వెనుక నిల్చొని తొందరపెట్టాడు. గాబరాపడిన వృద్ధుడు వెనుక ఉన్న వ్యక్తికి కార్డు ఇచ్చి నగదు తీసివ్వాలన్నారు. పిన్ నంబరు తెలుసుకున్న అతను మరో కార్డును ఏటీఎంలో పెట్టి నగదు రాలేదని వృద్ధుడిని పంపించేశాడు. ఆ తర్వాత నిందితుడు ఏటీఎంలో రూ.50 వేలు డ్రా చేశాడు. అనంతరం తిరుపతిలోని ఓ నగల దుకాణంలో రూ.70 వేలకు బంగారం కొనుగోలు చేశాడు. బాధితులు బ్యాంకు అధికారులకు విషయం తెలిపి కార్డును బ్లాక్ చేయించారు. వారి ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశులు తెలిపారు.

డైట్‌లో అన్యమత ప్రచారం

వేదికపై ప్రసంగిస్తున్న పాస్టర్

కార్వేటినగరం, న్యూస్‌టుడే: చిత్తూరు జిల్లాలోని కార్వేటినగరంలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)లో మంగళవారం క్రిస్మస్ ముందస్తు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ అన్యమత ప్రచారకుడు(రెవరెండ్)ను ఆహ్వానించి బైబిల్‌లోని అంశాలను చదివి వినిపించడంతో పాటు మత ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో ఛాత్రోపాధ్యాయులు, అధ్యాపకులు ఆందోళన చెందారు. ఏటా కళాశాలలో కులమతాలకు అతీతంగా పండగలను విద్యార్థులే నిర్వహించుకుంటారు. కానీ ఈసారి కొందరు ఉద్యోగులు క్రైస్తవ మత ప్రచారకుడిని ఆహ్వానించి బోధనలు చేపట్టారు. ఈఘటనలో సూపరింటెండెంట్‌పై విమర్శలు వస్తున్నాయి. డైట్‌లో రెగ్యులర్ ప్రిన్సిపల్, అధ్యాపకులు లేకపోవడం, డిప్యుటేషన్‌పై వచ్చిన కొందరు స్కూల్ అసిస్టెంట్ల ప్రవర్తన సక్రమంగా ఉండటం లేదని విద్యార్థులు వాపోతున్నారు. జిల్లాస్థాయి అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతున్నారు.

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు చిత్తూరులోని వీసీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని అక్షిత ఎంపికైంది. ఇటీవల విశాఖలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటి జట్టు రజతం సాధించడంలో కీలక పాత్ర పోషించింది. ఈ సందర్భంగా బాలికను పాఠశాలలో డీఈవో రాజేంద్రప్రసాద్, హెచ్ఎం పూర్వాణి, పీడీ దేవానంద్, ఉపాధ్యాయులు సత్కరించారు. త్వరలో హరియాణాలో జాతీయ స్థాయి పోటీలు ఉంటాయని చెప్పారు.

అక్షితను సత్కరిస్తున్న డీఈవో రాజేంద్రప్రసాద్

రాయితీపై మామిడి మొక్కలు

చిత్తూరు (వ్యవసాయం), న్యూస్‌టుడే: రాయితీపై బేన్నీషా మామిడి మొక్కలు అందజేస్తున్నట్లు జిల్లా ఉద్యాన శాఖ డీడీ మధుసూదనరెడ్డి తెలియజేశారు. బేన్నీషా మామిడి మొక్క పూర్తి ధర రూ.45.. రాయితీపై రూ.27కు అందజేస్తామన్నారు. శ్రీకాళహస్తి సమీపంలోని ఉద్యాన శాఖ క్షేత్రంలో 10 వేల మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. రైతు వాటా చెల్లించి పొందవచ్చని, వివరాలకు సమీప ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు.

అభయారణ్యంలో మొక్కల తొలగింపు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి మండలం సింహాచలకండ్రిగ గ్రామానికి సమీపంలోని అభయారణ్యం (రిజర్వు ఫారెస్టు)లో మొక్కల తొలగింపు వివాదాస్పదంగా మారింది. ఈ ఘటనపై స్థానిక అధికారులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఇక్కడున్న భూములపై సమీపంలోని గ్రామస్థులు, అటవీశాఖ అధికారులకు వివాదం కొనసాగుతోంది. అది అటవీశాఖ భూమి అని హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. అయితే ఇక్కడి వాళ్లకు ఇచ్చిన పట్టాలు రద్దు చేయకపోవడంతో గ్రామస్థులు ఆ భూములు తమకు చెందుతాయని పోరాడుతున్నారు.

మొక్కలు ధ్వంసం..: రాష్ట్ర ప్రభుత్వ సూచనతో ఈ అభయారణ్యంలో అటవీశాఖ సంరక్షణలో పరిహార అటవీకరణ నిధి నిర్వహణ, ప్రణాళిక అథారిటీ (సీఏఎంపీఏ) ద్వారా మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టింది. ఎర్రచందనం, వేప, తెల్లమద్ది తదితర మొక్కలను ఇటీవల నాటించారు. భూముల విషయమై వివాదం జరుగుతున్న నేపథ్యంలో తాజాగా సోమ, మంగళవారాల్లో ఈ అటవీ భూముల్లో నాటిన నాలుగు ఎకరాల్లోని మొక్కలను 70 నుంచి 80 మంది సమూహంగా వచ్చి ధ్వంసం చేసినట్లు అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. మొక్కల తొలగింపుతో పాటు ఉద్యోగులను బెదిరింపులకు గురిచేయడంపై అటవీశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. పేదలైన జనసమూహం వెనుక ఉండి నడిపించిన అదృశ్య శక్తులు ఎవరన్న విషయమై చర్చ కొనసాగుతోంది.

అటవీశాఖ భూముల్లో మొక్కలు తొలగిస్తున్న జనసమూహం

అరుణపై క్రమశిక్షణ చర్యలు నిలిపివేత

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థకు సంబంధించి ఫాగింగ్, గడ్డికోత యంత్రాల కొనుగోలులో పూర్వ కమిషనర్ అరుణ నిబంధనలు పాటించలేదని ఆరోపణలు వచ్చాయి. పలువురు ఫిర్యాదులు సైతం చేశారు. వీటిని కొట్టేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. అరుణ ఇచ్చిన వివరణ సహేతుకంగా ఉందని, ఆమెపై క్రమశిక్షణ చర్యలను నిలిపి వేస్తున్నట్లు పేర్కొంది.

(c) eenadu

చిత్తూరు

● చిత్తూరు ● పూతలపట్టు ● గంగాధరనెల్లూరు ● నగరి

గొల్లపల్లి పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేసిన హెచ్‌ఎం శ్రీహరి

స్వామి వివేకానంద ఆంగ్ల మాధ్యమ పాఠశాల కరస్పాండెంట్ సదాశివంతో విద్యార్థులు

క్విజ్‌లో రాణించి.. విజేతలుగా నిలిచి

పుత్తూరు పట్టణంలోని స్వామి వివేకానంద ఆంగ్ల మాధ్యమ, గొల్లపల్లి ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాలల్లో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గొల్లపల్లి పాఠశాలలో భరత్, పూర్ణప్రకాశ్, సమిత విజేతలుగా నిలవగా హెచ్‌ఎం శ్రీహరి, ఉపాధ్యాయులు భారతి, మురుగేషన్, వాసు, సుబ్రహ్మణ్యం బహుమతులు ఇచ్చారు. ● వివేకానంద పాఠశాలలో హర్ష, రాజేష్, ప్రదీప్‌కుమార్ విజేతలుగా నిలవగా కరస్పాండెంట్ సదాశివం, ఉపాధ్యాయులు భాస్కర్, ప్రశాంత్, జరీనా, నదియా ప్రశంసాపత్రాలు ఇచ్చారు. – న్యూస్‌టుడే, పుత్తూరు

విజేతలతో కణ్ణన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్‌మౌలా, అధ్యాపకులు

కృష్ణవేణి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సరిత, అధ్యాపకులతో విజేతలు

సమాధానాలకు ప్రశంసలు

పోటీల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొని విజేతలుగా నిలవాలని కణ్ణన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్‌మౌలా సూచించారు. 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో నగరంలోని కణ్ణన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రతిభా పాటవ పోటీలు మంగళవారం నిర్వహించారు. పలువురు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కె.అక్షయ, పి.సల్మాన్, సి.నందిని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి ప్రిన్సిపల్ ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. * నగరంలోని కృష్ణవేణి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. ఎం.శ్రీనిధి, ఎస్.కావ్య, పి.గణలక్ష్మి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి కళాశాల ప్రిన్సిపల్ సరిత, అధ్యాపకులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. –న్యూస్‌టుడే, చిత్తూరు విద్య

పరిసరాలు శుభ్రం

స్పందనకు వందనం

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహం పరిసరాల్లో పనికిరాని మొక్కలను తొలగించారు. ఇక్కడ సమస్యతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని 'ఈనాడు'లో వార్త ప్రచురించగా వార్డెన్ రాజేంద్రప్రసాద్ స్పందించారు.

కానరాని అనుమతులు.. లెక్కలేని అక్రమాలు

చిత్తూరు (జిల్లా పంచాయతీ), యాదమరి, న్యూస్‌టుడే: మట్టి అక్రమ తవ్వకాలు ఆగడం లేదు. ప్రశ్నించే వారూ లేకపోవడంతో కొందరు చెరువులు, గుట్టలు తవ్వేస్తూ లేఅవుట్లకు యథేచ్ఛగా తరలిస్తున్నారు. అధికారులు కనీస చర్యలు చేపట్టకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు వాపోతున్నారు.

గుట్టలు కనుమరుగు..

ఇటీవల కురిసిన వర్షాలతో చెరువులు నిండాయి. వాటిలో తవ్వకాలకు వీలులేకపోవడంతో మెట్ట ప్రాంతాలు, కట్టల సమీపాల్లో తవ్వుతున్నారు. గుట్టలను కనుమరుగు చేస్తున్నారు. చిత్తూరు నగరంలోని కాజూరు సమీపం నుంచి నిత్యం ట్రాక్టర్లలో మట్టి తరలిస్తున్నారు. కార్వేటినగరం మండలం టీకేఎం పేట. నిశ్శంకదుర్గం, ఎల్‌ఆర్‌పేట, ఆర్‌కేవీబీపేట, యాదమరి మండలం కమ్మారాయనిమిట్ట సమీప ప్రాంతాల్లో నిరంతరం మట్టి ట్రాక్టర్లు తిరుగుతున్నాయి.

కాజూరు వైపు నుంచి ఇరువారం మీదుగా మట్టితో వెళ్తున్న ట్రాక్టర్లు

తమిళనాడుకు తరలింపు..

చిత్తూరు, పూతలపట్టు, జీడీనెల్లూరు, నగరి నియోజకవర్గాల పరిధిలో 1,363 చెరువులు, 58,846 ఎకరాల ఆయకట్టు భూములున్నాయి. జలవనరుల శాఖ నుంచి అనుమతి పొంది నిబంధనల మేరకు మీటరు లోతు మాత్రమే తవ్వాలి. కానీ అలాంటివి పట్టించుకోకుండా మట్టి తవ్వి తరలిస్తున్నారు. ఎక్కువ ధర పలకడంతో కొందరు తమిళనాడు తరలిస్తున్నారు. అనుమతులు లేకుండా తవ్వినా, విక్రయించినా చర్యలు చేపడతామని ఈఈ మురళీకుమార్ రాజు తెలిపారు.

నియోజకవర్గంలో వివరాలు..

మండలం	చెరువులు	ఆయకట్టు (ఎకరాల్లో)
చిత్తూరు	173	7,516
జీడీనెల్లూరు	599	24,093
పూతలపట్టు	470	16,592
నగరి	121	10,645

స్వామిత్వకు సహకారం అవసరం

తవణంపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని ఎగువమారేడుపల్లి పంచాయతీలో స్వామిత్వ సర్వేకు ప్రజలు సహకరించాలని డీపీవో సుధాకర్‌రావు, ఆర్డీవో శ్రీనివాసులు కోరారు. వైకాపా పాలనలో జరిగిన రీసర్వేలో భూముల వివరాలు తప్పుగా నమోదైనట్లు చెప్పారు. ప్రస్తుతం సరిచేయనున్నట్లు తెలియజేశారు. తహసీల్దారు మాధవరాజు, ఎంపీడీవో హరిప్రసాద్‌రెడ్డి, తెదేపా మండలాధ్యక్షుడు వెంకటేశ్వరచౌదరి తదితరులు ఉన్నారు.

ఏనుగుల దాడులతో నష్టాలు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మండలంలోని మడుపోలూరు, కాటప్పగారిపల్లె, ఎద్దులవారిపల్లెల్లోని పంట పొలాలపై 14 ఏనుగుల దాడులు కొనసాగిస్తున్నాయి. సోమవారం రాత్రి కొబ్బరి, మామిడి, అరటి చెట్లను విరిచేశాయని రైతులు కల్యాణి, కుమార్, ఉమాపతినాయుడు, దేవసేననాయుడు, చంద్రయ్యనాయుడు, దామోదర్‌నాయుడు, రమేష్ ఆవేదన చెందారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

? గంగమాంబపురం పంచాయతీ పరిధిలో ఉన్న తాగునీటి ట్యాంకు శుభ్రం చేయడం లేదు. కలుషిత నీరు సరఫరా అవుతోంది. **- సుధాకర్** ● ట్యాంకు శుభ్రతకు చర్యలు చేపడతాం. **- సత్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో** – న్యూస్‌టుడే, పాలసముద్రం

? చిత్తూరులోని గిరింపేట భజనగుడి ఆలయం నుంచి వేలూరు రోడ్డుకు వెళ్లే మార్గంలో ఇళ్ల మధ్య వ్యర్థాలు వేస్తున్నారు. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. **- స్థానికులు** ● పారిశుద్ధ్య సిబ్బందితో వ్యర్థాలు తొలగిస్తాం. **- లోకేశ్, నగరపాలక ఆరోగ్యాధికారి** – న్యూస్‌టుడే, చిత్తూరు నగరం

? పెనుమూరు సాయినగర్‌లోని ఓ వీధి చివర సిమెంటు రోడ్డు లేదు. పనికిరాని మొక్కలు పెరగడంతో ఇబ్బందులు పడుతున్నాం. **- స్థానికులు** ● సిబ్బంది దృష్టికి సమస్య తీసుకెళ్లి పరిష్కరిస్తాం. **- అజీజ్, ఇన్‌ఛార్జి కార్యదర్శి** – పెనుమూరు

? కృష్ణాజమ్మాపురం పంచాయతీ ఆది ఆంధ్రవాడ వీధుల్లో మురుగు నిలిచిపోతోంది. దోమలు, దుర్వాసనతో సమస్యలు ఎదురవుతున్నాయి. **- సుబ్బయ్య** ● పరిసరాలు శుభ్రం చేయిస్తాం. **- జయశంకర్, కార్యదర్శి** – న్యూస్‌టుడే, పాలసముద్రం

? నీలంపల్లిలో మురుగు కాలువలో వ్యర్థాలు, మొక్కలను తొలగించాలి. **- స్థానికులు** ● తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. **- హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో** – న్యూస్‌టుడే, తవణంపల్లె

? సామనత్తం పరిసరాల్లో విద్యుత్తు స్తంభాలు ఒరిగిపోయాయి. ఎప్పుడు కూలిపోతాయో తెలియక భయాందోళనగా ఉంది. సరి చేయాలి. **- స్థానికులు** ● పరిశీలించి స్తంభాలు సరిచేయిస్తాం. **- నరసింహులు, ఏఈ** – న్యూస్‌టుడే, పూతలపట్టు

? భూమిరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతున్నాం. **- స్థానికులు** ● సిబ్బందికి చెప్పి బాగు చేయిస్తాం. **- గుర్రప్ప, ఏఈ విద్యుత్తు శాఖ** – న్యూస్‌టుడే, యాదమరి

? సంతపేట విజయలక్ష్మి కాలనీలోని మురుగు కాలువ అధ్వానంగా ఉంది. దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. **- స్థానికులు** ● కాలువను శుభ్రం చేయించి మలాథియాన్ పిచికారీ చేస్తాం. **- లోకేశ్, నగరపాలక ఆరోగ్యాధికారి** – చిత్తూరు నగరం

అధికారుల దృష్టికి విద్యుత్తు సమస్యలు

పూతలపట్టు, నింద్ర, న్యూస్‌టుడే: విద్యుత్తు లోవోల్టేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, అదనపు నియంత్రిక ఏర్పాటు చేయాలని అమ్మేపల్లె గ్రామస్థులు కోరారు. కరెంటోళ్ల జనబాటలో భాగంగా అమ్మేపల్లె, సామనత్తం, నాగిరెడ్డిపల్లె గ్రామాల్లో ఏఈ నరసింహులు, సిబ్బంది పర్యటించారు. తరచూ సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు వాపోయారు. స్తంభాలు సైతం పాడైనట్లు చెప్పారు. ● నింద్రలో ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, ట్రాన్సుకో సిబ్బంది, తెదేపా నాయకులు పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు.

ఎమ్మెల్యేలను కలిసిన షణ్ముగం రెడ్డి

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు షణ్ముగం రెడ్డి చిత్తూరు ఎమ్మెల్యే జి.జగన్మోహన్, పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే మురళీమోహన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు.

తలుపులు పక్కన పెట్టారేంటి సారూ!

పెనుమూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇటీవల నిర్మించిన మరుగుదొడ్ల అధ్వానంగా మారాయి. విద్యార్థినుల సౌకర్యార్థం గతంలో నాలుగు మరుగుదొడ్లు నిర్మించారు. వాటికి నీటి సౌకర్యం సైతం కల్పించారు. ప్రస్తుతం వాటికి అమర్చిన తలుపులు పూర్తిగా దెబ్బతిన్నాయి. అవి ఊడిపోవడంతో పక్కన పడేశారు. విద్యార్థినులు మలమూత్ర విసర్జన సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. - న్యూస్‌టుడే, పెనుమూరు

ఊరికి.. దారేది..?

చిత్తూరు నుంచి కాణిపాకం వెళ్లేమార్గంలో పట్నం సమీపంలో ఆర్‌అండ్‌బీ అధికారులు బోర్డు ఏర్పాటు చేశారు. కాణిపాకం, అర్ధగిరి, అరగొండ వంటి పుణ్యక్షేత్రాలకు ఎలా వెళ్లాలి. . అక్కడి నుంచి ఎంత దూరం ఉందో రాశారు. కాని బోర్డును పనికిరాని మొక్కలు కమ్మేయడంతో ఊర్ల పేర్లు కనిపించటం లేదు. వాటి దూరం సైతం తెలియటంలేదు. దీంతో బోర్డు ఉన్నా ఉపయోగం లేకపోవటంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. - ఈనాడు, చిత్తూరు

ప్రయాణం.. ప్రమాదకరం

అసలే ఆ మార్గం గుంతలమయం. పెనుమూరు మండలంలోని పాళ్యం యానాది కాలనీకి వెళ్లే దారిలో కొంచెం అజాగ్రత్తగా ఉన్నా వాహనాలు అదుపుతప్పే పరిస్థితి నెలకొంది కానీ ఇక్కడ ఆటోల్లో కొందరు ప్రమాదకర ప్రయాణాలు చేస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. లగేజీ ఆటోల్లో కూలీలు ఇలానే పనులకు వెళ్తున్నారు. వాహనం వెనుక భాగంలో కమ్మీ పట్టుకుని కొందరు ఇలా వెళ్తూ కనిపించారు. - న్యూస్‌టుడే, పెనుమూరు

పేదలకు అండగా సీఎం సహాయ నిధి

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న పేదలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తోందని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు అన్నారు. మంగళవారం నగరంలోని ఎంపీ కార్యాలయంలో రూ.7,52,780 విలువైన చెక్కులను పలువురు లబ్ధిదారులకు అందజేశారు.



చెక్కు అందజేస్తున్న ఎంపీ ప్రసాదరావు

మాట్లాడుతున్న రాస్ కేవీకే అధికారి సుధాకర్

ఆర్థిక వ్యవస్థకు రైతులే వెన్నెముక

పుత్తూరు, న్యూస్‌టుడే: దేశ ఆర్థిక వ్యవస్థకు రైతులే వెన్నెముక అని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రమౌళి, రాస్ కేవీకే అధికారి సుధాకర్ పేర్కొన్నారు. కళాశాల, కేవీకేలో జాతీయ రైతు దినోత్సవం నిర్వహించారు. రైతులు ఆధునిక వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని అధికారులు సూచించారు. ఉత్తమ రైతులు సుబ్బారెడ్డి (తిరుమణ్యం), రాజేష్ (పత్తిపుత్తూరు), గోపి (నారాయణవనం), రాజా (పిచ్చాటూరు)ను సత్కరించారు. ఏవో తులసీరాం, వైస్ ప్రిన్సిపల్ కోటేశ్వరయ్య, ఆర్థికశాస్త్రం విభాగాధిపతి నరసింహులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే తనిఖీ

గుడిపాల, న్యూస్‌టుడే: మండలంలో జరుగుతున్న పల్స్ పోలియో 2025 ఇంటింటి సర్వేను ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డాక్టర్ అరుణ మంగళవారం తనిఖీ చేశారు. గుడిపాల పీహెచ్‌సీ ఉపకేంద్రం పరిధిలోని బసవాపల్లె, వసంతాపురంలలో పర్యటించి పిల్లల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. గత మూడు రోజులుగా పీహెచ్‌సీ పరిధిలో 7936 ఇళ్ల వద్దకు వెళ్లి 3088 పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి సంధ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి చంద్రమహేష్, సీహెచ్‌ఓ బాలసూర్యనారాయణ, సూపర్‌వైజర్ విజయ తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న నరసింహాపురం గ్రామస్థులు

గ్రామాలను ఐక్యంగా ఉంచాలని నిరసన

పాలసముద్రం, న్యూస్‌టుడే: ఎన్నో ఏళ్లుగా నరసింహాపురం పంచాయతీ ప్రజలు కలిసిమెలిసి ఉంటున్నాం. విడదీసి గ్రామాల్లో ఐక్యతను పోగొట్టరాదని గ్రామస్థులు గ్రామ సచివాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామప్రజలు ఎంపీడీవో సతీష్‌రాజుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ కన్వీనర్‌పై వేటు

నగరి, న్యూస్‌టుడే: నగరి పురపాలికకు చెందిన తెదేపా ఎస్సీసెల్ కన్వీనర్ అల్లిముత్తును పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్ ప్రకటించారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు. . అనివార్య కారణాలతో ఆయనను సస్పెండ్ చేయాలని అధిష్ఠానం ఆదేశించినట్లు చెప్పారు. మండలాధ్యక్షుడు జవహర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసన్, బాలాజీ, వేణు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించి.. పతకాలు సాధించి

గుడిపాల, న్యూస్‌టుడే: నిరంతర సాధన, పట్టుదలతో విజయాలు సాధించవచ్చని నిరూపిస్తున్నారు బాలికలు. పీడీలు గురుప్రసాద్, రవి ప్రోత్సాహంతో పతకాలు సాధిస్తున్నారు మండలంలోని నరహరిపేట జడ్పీఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు. రాష్ట్ర స్థాయి బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్, కుస్తీ, ఫెన్సింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు.

జాతీయ స్థాయి గుర్తింపు లక్ష్యం..

పాపసముద్రం గ్రామానికి చెందిన దీక్ష 8వ తరగతి చదువుతోంది. తండ్రి మురళి వాహన చోదకుడు. ఏడో తరగతి నుంచే బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్, కుస్తీ పోటీల్లో సత్తా చాటుతోంది. బేస్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని రజతం సాధించింది. దిల్లీలో జరగనున్న పోటీల్లో రాష్ట్రం తరఫున పాల్గొననుంది. జాతీయ స్థాయిలో గుర్తింపే లక్ష్యమని బాలిక చెబుతోంది.

ఎస్సై కావడమే ధ్యేయం..

బండపల్లెకి చెందిన ఆశ 9వ తరగతి చదువుతోంది. ఆమెకు క్రీడల్లో ఉన్న ఆసక్తిని గుర్తించిన తల్లిదండ్రులు ప్రోత్సహించారు. ఆరో తరగతి నుంచి బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్, ఫెన్సింగ్‌ల్లో శిక్షణ తీసుకుంది. అండర్ 14 బేస్‌బాల్ రాష్ట్ర జట్టులో సత్తా చాటి రజతం సాధించింది. ఎస్సై ఉద్యోగం సాధించి, ప్రజలకు సేవ చేయాలని ఉందని ఆశ చెబుతోంది.

ఫెన్సింగ్‌లో దిట్ట..

కిలారిపల్లెకు చెందిన దీక్షిత 9వ తరగతి చదువుతోంది. ఫెన్సింగ్ పోటీల్లో ఆసక్తిని గమనించి తండ్రి హరి ప్రోత్సహిస్తున్నారు. అండర్ 17 రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ స్కూల్ గేమ్స్‌లో కాంస్యం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. మహారాష్ట్రలో జరిగే పోటీల్లో రాష్ట్రం తరపున పాల్గొననుంది.

వైభవంగా వెంకన్న కల్యాణం

వడమాలపేట, న్యూస్‌టుడే: అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామికి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు చేసి వివిధ పుష్పాలు, పట్టు వస్త్రాలతో అలంకరించారు. శ్రీదేవి, భూదేవి, ప్రసన్న వెంకన్న ఉత్సవమూర్తులను ఊరేగించి కల్యాణం నిర్వహించారు. అధికారి వేణుగోపాల్‌రాజు, అర్చకులు తిప్పాచార్యులు ఉన్నారు.

కబ్జాదారులపై చర్యలకు డిమాండ్

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: పాఠశాల స్థలాన్ని కబ్జా చేసిన జనసేన నేతపై చర్యలు తీసుకోవాలని దివిటివారి పల్లెకు చెందిన మునికుమార్ డిమాండ్ చేశారు. తిరుపతిలో మాట్లాడారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకున్నందుకు కక్షతో పాఠశాల అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారని ఆయన అన్నారు.

గంజాయి పట్టివేత

నర్సీపట్నం అర్బన్: ఆర్టీసీ బస్సులో గంజాయి తరలిస్తున్న ఇద్దరిని నర్సీపట్నం పోలీసులు అరెస్టు చేశారు. సీఐ షేక్ గఫూర్ వివరాల మేరకు.. చింతపల్లి నుంచి వస్తున్న బస్సును తనిఖీ చేయగా చిత్తూరు జిల్లాకు చెందిన షేక్ అబీద్, షేక్ మహమ్మద్ ఇర్ఫాన్ 6.4 కిలోల గంజాయితో పట్టుబడ్డారని వివరించారు. వారి వద్ద రెండు చరవాణులు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

భూ పరిహారం అందించాలి

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: గాలేరు నగరి సుజల స్రవంతి కాలువ నిర్మాణం కోసం 2008లో 5.55 ఎకరాల భూమి సేకరించి 2.05 ఎకరాలకు పరిహారం చెల్లించారని పుత్తూరు మండలం తడుకుకు చెందిన టి.ఆనందయ్య అన్నారు. మిగిలిన పరిహారం అందజేయాలని కోరారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

పెనుమూరు, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వంద రోజుల ప్రత్యేక కార్యక్రమం విజయవంతం చేయాలని ప్రత్యేకాధికారి శ్రావణ్‌కుమార్ సూచించారు. మంగళవారం సాయంత్రం పెనుమూరు ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించారు. విద్యార్థులకు సూచనలు చేశారు.

104 ఉద్యోగుల నిరసన

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని 104 ఉద్యోగులు మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. కనీస వేతనాలు అమలు చేయాలని, సెలవులు మంజూరు చేయాలన్నారు. కలెక్టరేట్ ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశారు.

కరాటేలో శ్వేతకు స్వర్ణాలు

చిత్తూరు (సంతపేట), న్యూస్‌టుడే: జిల్లా స్థాయి గోజు-ర్యూ కరాటే పోటీల్లో బీవీరెడ్డి పాఠశాల నాలుగో తరగతి విద్యార్థిని శ్వేత మూడు స్వర్ణ పతకాలు సాధించింది. ఇటీవల చిత్తూరులో జరిగిన పోటీల్లో వ్యక్తిగత, టీం కటా, కుమితే కటా విభాగాల్లో సత్తా చాటింది. బాలికను ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అభినందించారు.

అంగన్‌వాడీ వ్యవస్థ బలోపేతంపై దృష్టి

పుత్తూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ వ్యవస్థ బలోపేతంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టాయని ఎమ్మెల్యే జి.భానుప్రకాశ్ పేర్కొన్నారు. మండలంలోని రామసముద్రం, పట్టణంలోని ఆర్టీసీ కాలనీ, కట్టకింద రామకృష్ణాపురం కేంద్రాల్లో సహాయకులుగా ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. బాలింతలు, గర్భిణులు, పిల్లలకు బలవర్ధక ఆహారం అందించాలని సూచించారు. చిత్తూరు పార్లమెంటు తెదేపా అధ్యక్షుడు షణ్ముగరెడ్డి, పుత్తూరు ఏఎంసీ ఛైర్మన్ గణేష్, సీడీపీవో సంధ్య తదితరులున్నారు.

సహాయకురాలికి నియామక పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే భానుప్రకాశ్, షణ్ముగరెడ్డి

ఏపీటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ బంగారుపాళ్యం మండల కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. అధ్యక్షుడిగా రవీంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు- మురళి, ఆశా, ఇబ్రహీం, సునీత, చిరంజీవి, కార్యదర్శులు- శ్రీనివాసులు, ఉమ, దేవరాజులు, శివరంజని, గౌరవాధ్యక్షుడు- వాసుదేవయ్య, కోశాధికారి- విద్యాసాగర్, గౌరవ సలహాదారులుగా రవికుమార్, ఆదిలక్ష్మిని ఎన్నుకున్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తామని సభ్యులు తెలిపారు.

జెండాలు ప్రదర్శిస్తున్న సభ్యులు

డిగ్రీ పరీక్ష ఫలితాల విడుదల

నగరి, న్యూస్‌టుడే: నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) తృతీయ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదల చేశారు. ప్రిన్సిపల్ డా. వేణుగోపాల్ మాట్లాడుతూ.. 190 మంది విద్యార్థులు హాజరవగా 172 మంది ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. 91 శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు. వైస్ ప్రిన్సిపల్ డా. భాస్కరరాజు, పరీక్షల కంట్రోలర్ పి.వేణుగోపాల్, అధ్యాపకులు రమేష్, రామాంజులు, స్వాతి, భాస్కర్, జగదీష్ ఉన్నారు.

ప్రకటన

చిత్తూరు జిల్లా, తవణంపల్లి మండలం, దిగువతడకర పంచాయతీ, గల్లావాళ్ళవూరు గ్రామంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం మరియు శ్రీ సిద్ధి వినాయక ఆలయంను దేవదాయ శాఖ నందు సెక్షన్ 43 ప్రకారం రిజిస్టర్ చేయదలిచాము. ఇందుకు ఏదైనా అభ్యంతరములు వున్న ఎడల సహాయ కమిషనర్, దేవదాయ శాఖ, చిత్తూరు వారి కార్యాలయము నందు 15 రోజులు లోపు తెలియజేయగలరు.

ఆలయ నిర్వాహకులు, గల్లావాళ్ళవూరు గ్రామం, తవణంపల్లి మండలం, చిత్తూరు జిల్లా.

లారీ బోల్తా, చోదకుడికి గాయాలు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మొగిలిఘాట్ రోడ్డులో లారీ బోల్తా పడింది. బెంగళూరు నుంచి చెన్నైకి అల్యూమినియం సామగ్రి తరలిస్తున్న లారీ అదుపు తప్పి రోడ్డు పక్కనున్న రెయిలింగ్‌ను ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. చోదకుడు మురుగేషన్‌కు గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు.

చెక్కు బౌన్స్ కేసులో 4 నెలల జైలు

తిరుపతి(లీగల్): చెక్కు బౌన్స్ కేసులో చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం బ్రాహ్మణపల్లికి చెందిన ఆటో డ్రైవర్ ఎం.సురేష్‌కు 4 నెలలు జైలుశిక్ష విధిస్తూ తిరుపతి నాల్గో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి గ్రంధి శ్రీనివాస్ మంగళవారం తీర్పు వెలువరించారు. రూ.లక్ష పరిహారం కింద చెల్లించాలని ఆదేశించారు.

ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

గుడిపాల: మండలం నుంచి తమిళనాడుకు ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్‌చేసి నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. కమ్మతిమ్మయ్య పల్లెకు చెందిన ఇద్దరు ట్రాక్టర్లతో నరసింగరాయనిపేట రేవు నుంచి రాత్రి వేళల్లో ఇసుకను తరలిస్తున్నట్లు తెలిపారు.

శిరస్త్రాణ ధారణతో ప్రాణాలకు రక్ష

బంగారుపాళ్యం, పూతలపట్టు, చిత్తూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరిస్తే ప్రమాదాల సమయంలో ప్రాణాలతో బయటపడతారని డీఈవో రాజేంద్రప్రసాద్, సీఐ శ్రీనివాసులు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత ఉన్నత పాఠశాల నుంచి ర్యాలీ నిర్వహించారు. ఎంఈవో నాగేశ్వరరావు, హెచ్‌ఎం రాజేంద్ర, ఎస్సైలు ప్రసాద్, మల్లప్ప, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ● పూతలపట్టులో సీఐ గోపి అవగాహన కల్పించారు. జాతీయ రహదారిపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించారు. ● చిత్తూరు నగరంలో వాహనదారులకు ట్రాఫిక్ సీఐ లక్ష్మీనారాయణ, పట్టణ సీఐ నెట్టికంటయ్య అవగాహన కల్పించారు.

ర్యాలీలో పాల్గొన్న డీఈవో రాజేంద్రప్రసాద్, పోలీసులు

గ్రామాల్లో స్వచ్ఛ పరిసరాలే లక్ష్యం

వెదురుకుప్పం, న్యూస్‌టుడే: ఇళ్ల నుంచి చెత్త సేకరణ సజావుగా చేపట్టేలా ప్రభుత్వం ఈ-ఆటోలు అందజేసిందని ఎంపీడీవో పురుషోత్తం, తెదేపా మండలాధ్యక్షుడు మోహన్‌మురళి పేర్కొన్నారు. మంగళవారం పాతగుంటలో ఆటోలను ప్రారంభించారు. గ్రామాల్లో స్వచ్ఛతే లక్ష్యంగా పారిశుద్ధ్య సిబ్బంది పనిచేయాలన్నారు. పాతగుంట, కురివికుప్పం, వెదురుకుప్పం, అగ్గిచేనుపల్లె పంచాయతీలకు ఆటోలు ఇచ్చారన్నారు. సర్పంచి భువనేశ్వరి పాల్గొన్నారు. ● కార్వేటినగరం: కొటార్వేడు, కేఎంపురం, కత్తెరపల్లిలో పారిశుద్ధ్య పనులకు ఈ-ఆటోలు అందజేశారని తెదేపా మండల అధ్యక్షుడు రాజా, ఎంపీడీవో చంద్రమౌళి తెలియజేశారు.

ఈ ఆటోలు ప్రారంభిస్తున్న అధికారులు



పలమనేరు

•పలమనేరు •కుప్పం •పుంగనూరు

నేడు అగస్త్యలో జిజ్ఞాస విజ్ఞాన

గుడుపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని అగస్త్య విజ్ఞాన కేంద్రంలో జిజ్ఞాస విజ్ఞాన ప్రదర్శన పోటీలు బుధవారం నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు సురేష్ తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని మండలాలతో పాటు వి.కోట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 103 మంది విద్యార్థులు పాల్గొంటున్నట్లు వివరించారు.

కూటమితోనే గ్రామీణాభివృద్ధి

రామకుప్పం, న్యూస్‌టుడే: కూటమితోనే గ్రామీణాభివృద్ధి సాధ్యమని రాష్ట్ర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ మునస్వామి పేర్కొన్నారు. మంగళవారం బల్ల గ్రామ సచివాలయంలో ఆటోమెటిక్ ఎల్ఈడీ విద్యుత్తు దీపాలను పంపిణీ చేశారు. నాయకులు నాగభూషణం, మునిరత్నం, శ్రీనివాసులు, హనుమంతు, ఎర్రప్ప, శంకర్ పాల్గొన్నారు.

సత్కారం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా యూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఇటీవల నగరిలో ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా గాలి సురేష్ మూడోసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు బుధవారం ఆయనను సత్కరించారు. మండల అధ్యక్షుడు రామసుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి నారాయణ స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరీక్షలకు సన్నద్ధం చేయాలని ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పలు విషయాలు చర్చించారు. ఎంఈవో శ్రీనివాసులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

రామకుప్పం, న్యూస్‌టుడే: సమస్య: తిమ్మసముద్రం వీధుల్లో మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. – మణి

సమాధానం: డ్రైనేజీ పనులపై ఉన్నతాధికారులకు నివేదికలు పంపాం. అనుమతులు వచ్చిన వెంటనే పరిష్కారం చూపుతాం. – సోమశేఖర్, ఈవో, రామకుప్పం

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని మదనపల్లె రోడ్డులో గుండుబావి పరిసరాల్లో కాలువలు అధ్వానంగా ఉన్నాయి. – సురేష్

సమాధానం: సిబ్బందిని పంపి కాలువలు శుభ్రం చేయిస్తాం. – ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సమస్య: కుమ్మరగుంటలో కాలువలు శుభ్రం చేయాలి. – స్వామి

సమాధానం: సమస్యను పరిష్కరిస్తాం. – సుబ్రహ్మణ్యం, కార్యదర్శి

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: కుప్పం-దళవాయికొత్తపల్లె మార్గంలోని శాంతి లే-అవుట్‌లో తాగునీటి బోరు మరమ్మతులకు గురైంది. – రమేష్, కుప్పం

సమస్య: కొత్తపేటలోని ఎంపీపీ ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల వసతి గృహం పరిసరాల్లో వీధిదీపాలు లేవు. బాలికలు ఇబ్బందులు పడుతున్నారు. – సోము

సమాధానం: పరిశీలించి బోరుకు మరమ్మతులు, వసతి గృహ పరిసరాల్లో దీపాలు ఏర్పాటు చేయిస్తాం. – శ్రీనివాసరావు, కమిషనర్

సోమల, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని పెద్దఉప్పరపల్లెలో కాలువలు అధ్వానంగా ఉన్నాయి. – స్వామినాథ

సమాధానం: కాలువలు శుభ్రం చేసేందుకు చొరవ తీసుకుంటాం. – జగదీష్, కార్యదర్శి

చెక్‌డ్యాం.. ధమాల్..!

● నిల్వ ఉండని నీరు ● మరమ్మతులు చేపట్టని అధికారులు

వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలను పెంచేందుకు నిర్మించిన చెక్‌డ్యాంలపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. ఫలితంగా పలు చోట్ల నిర్మాణాలు ధ్వంసమయ్యాయి. కురిసిన కాస్త వర్షపునీరు నిల్వ ఉండకుండా దిగువకు వెళ్లడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, గంగవరం, బైరెడ్డిపల్లె

కైగల్ ఏటిలో..

బైరెడ్డిపల్లె మండలం కైగల్ ఏటిలో నాలుగేళ్ల కిందట కురిసిన వర్షాలకు చెక్‌డ్యాం కొట్టుకుపోయింది. దీంతో పాటు కైగల్ వంతెనకు ఎగువ ప్రాంతంలో ఉన్న మరి కొన్ని చెక్‌డ్యాంలు ధ్వంసమయ్యాయి. వైకాపా ప్రభుత్వం వీటిపై దృష్టిసారించకపోవడంతో చుక్కనీరు నిల్వని పరిస్థితి ఏర్పడింది. విషయాన్ని పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయిందని స్థానిక రైతులు కోరుతున్నారు.

కౌండిన్య నదిపై ఇలా..

గంగవరం మండలం మేలుమాయి వద్ద కౌండిన్య నదిపై నిర్మించిన చెక్‌డ్యాంలు కొట్టుకుపోవడంతో నీరంతా వృథాగా పోతోంది. ఏళ్ల క్రితం నిర్మించిన చెక్‌డ్యాంలు వర్షాలకు కొట్టుకుపోయాయి. నిల్వ ఉండాల్సిన నీరంతా దిగువకు వెళ్లడంతో రైతులు, ప్రజలు నీటి కొరత ఏర్పడుతోంది. చెక్‌డ్యాంలో నీరు నిల్వ ఉంటే భూగర్భజలాలు కూడా పెరిగే అవకాశముందని రైతులు పేర్కొంటున్నారు. ఇది విడిగా దండపల్లెకు వెళ్లే రోడ్డులో ఉన్న కాజ్‌వే కూడా ఇటీవల వర్షాలకు దెబ్బతింది.

పట్టణంలో శుభ్రత పనులు

స్పందనకు వందనం

పలమనేరు: పట్టణంలోని అన్న క్యాంటీన్ పరిసరాల్లోని కాలువలను మున్సిపల్ సిబ్బంది శుభ్రం చేశారు. కాలువలు అపరిశుభ్రంగా ఉండటంతో 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైంది. * పట్టణంలోని బీసీ కాలనీలో దోమల నివారణ కోసం అధికారులు ఫాగింగు చేశారు.

వెలిగిన వీధి దీపాలు

సోమల, న్యూస్‌టుడే: నంజంపేట జగనన్న కాలనీలోని వీధి దీపాలను కార్యదర్శి మునికుమార్ బాగు చేయించారు. ✦ గుంతచెరువుపల్లెలో పాడైన బోరును కార్యదర్శి విశ్వమాళిని మరమ్మతు చేయించారు.

కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు

ఈనాడు కథనానికి స్పందన

కల్లూరు, న్యూస్‌టుడే: కల్లూరు కొత్తకాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో పరిస్థితిపై 'ఈనాడు'లో 'కాలనీలు మురుగుతున్నాయ్' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు కాలనీలో రూ.30లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని మండల ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ఛార్జి ఏఈ భుజంగం, కార్యదర్శి రమణయ్య తెలిపారు. మంగళవారం కొత్తకాలనీలోని వీధుల్లో బ్లీచింగ్ చల్లించారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీవో భవాని అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

మాట్లాడుతున్న నోడల్ అధికారి కృష్ణారెడ్డి

విద్యుత్తు సమస్యలు వెంటనే పరిష్కరిస్తాం

కల్లూరు, న్యూస్‌టుడే: జనబాట కార్యక్రమం ద్వారా విద్యుత్తు సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని ఎస్పీడీసీఎల్ జిల్లా నోడల్ అధికారి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన పులిచెర్ల మండలంలోని పది గ్రామాల్లో నెలకొన్న విద్యుత్తు సమస్యలను తనిఖీ చేశారు. జనబాట కార్యక్రమాన్ని ప్రతి మంగళ, శుక్రవారం నిర్వహిస్తామన్నారు. ఎలాంటి విద్యుత్తు సమస్యలున్నా తెలపాలన్నారు. ఏఈ పురుషోత్తం, ఎల్ఐ రాజు, లైన్‌మెన్ జానీబాషా పాల్గొన్నారు. **సోమల:** విద్యుత్తు సమస్యలు పరిష్కరించేందుకు మేము మీ ముందుకు వచ్చామని విద్యుత్తు శాఖ ఏఈ మహేంద్ర రెడ్డి పేర్కొన్నారు. కరెంటోళ్ల జనబాటలో భాగంగా మంగళవారం వల్లిగట్ల పంచాయతీలో పర్యటించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

విజేతలతో నారాయణ ఉన్నత పాఠశాల అధ్యాపకులు

పోటీల్లో పాల్గొని.. బహుమతులు అందుకుని

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, నారాయణ ప్రైవేటు ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 'ప్రతిభా పాటవ' పోటీల్లో భాగంగా క్విజ్ నిర్వహించారు. జూనియర్ కళాశాలలో మొదటి ఏడాది చదువుతున్న చరణ్, గణేశ్, రెండో ఏడాది చదువుతున్న నితిన్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. ప్రిన్సిపల్ కన్నయ్య బహుమతులు పంపిణీ చేశారు. ● నారాయణ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు ఊహశ్రీ, తేజేష్ ప్రథమ, తృతీయ 8వ తరగతి విద్యార్థిని దేదీప్య ద్వితీయ బహుమతి అందుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు ధరణీకుమార్ బహుమతులు అందించారు.

ప్రకృతి సాగు ఎంతో లాభదాయకం

పెద్దపంజాణి: ప్రకృతి వ్యవసాయం ఎంతో లాభదాయకమని శిక్షణ కలెక్టర్ నరేంద్రపడాల్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయంపై గ్రామ సమాఖ్య లీడర్లు, సంఘ మిత్రలకు అవగాహన కల్పించారు. **శాంతిపురం:** కుప్పం నియోజకవర్గంలో ప్రకృతి వ్యవసాయం విస్తరణకు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది సమష్టి కృషి సాగించాలని ప్రాజెక్టు మేనెజరు అమృతవల్లి పేర్కొన్నారు. ● **కల్లూరు:** ప్రకృతి సాగు ఉత్పత్తులతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీడీవో రాజశేఖర్‌బాబు, ఎంఈవో సిద్ధరామయ్య, మండల వ్యవసాయాధికారి లీలాకుమారి, ఎంహెచ్‌వో సంతోష్‌కుమారి తెలిపారు. పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు

సోమల, న్యూస్‌టుడే: స్థానిక నూతన మార్కెట్ కమిటీ యార్డులో మరుగుదొడ్ల నిర్మాణానికి, విద్యుత్తు సౌకర్యానికి రూ.50లక్షలు మంజూరైనట్లు మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పరమేశ్వరనాయుడు మంగళవారం తెలిపారు.

ఎంపీడీవో సేవలు అభినందనీయం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: బైరెడ్డిపల్లె ఎంపీడీవోగా పని చేసి బదిలీపై వెళ్లిన రాజేంద్రబాలాజీ సేవలు అభినందనీయమని ప్రస్తుత ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం రాజేంద్రబాలాజీని కార్యాలయ ఉద్యోగులు సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నాగార్జునరెడ్డి, ఏవో ఆనందబాబు, ఎంఈవోలు మహబూబ్‌బాషా, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రాజేంద్రబాలాజీని సత్కరిస్తున్న ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి

ట్యాంకు పెచ్చులూడుతోంది..!

నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ఉన్న ట్యాంకు పెచ్చులూడుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చౌడేపల్లె లోని వారపు సంత వద్ద సచివాలయం-1 ఎదుట ఉన్న ఈ ట్యాంకు పిల్లర్లు దెబ్బతిన్నాయి. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. అధికారులు స్పందించి ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. - **న్యూస్‌టుడే, చౌడేపల్లె**

పలమనేరులో కాసం ఫ్యాషన్స్ ప్రారంభం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని మదనపల్లె రోడ్డులో కాసం ఫ్యాషన్స్ షోరూమ్‌ను యాంకర్ అనసూయ భరద్వాజ్ మంగళవారం ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే అమరనాథరెడ్డికి నిర్వాహకులు స్వాగతం పలికారు. ఇప్పటివరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో 24 స్టోర్స్‌ను నిర్వహిస్తున్నట్లు కాసం డైరెక్టర్లు నమశ్శివాయ, మల్లికార్జున్, కేదారినాథ్, శివప్రసాద్ తెలిపారు.

షోరూంను ప్రారంభిస్తున్న అనసూయ

కుప్పంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

కుప్పం కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. బీసీఎన్ విద్యా సంస్థల అధినేత బీసీ నాగరాజ్ వేడుకలను ప్రారంభించారు. క్రీస్తు జననంపై విద్యార్థినుల నాటక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. కళాశాల ఛైర్‌పర్సన్ శాంతానాగరాజ్, కార్యదర్శి సాగర్ రాజ్, ప్రిన్సిపల్ విమల పాల్గొన్నారు. ● పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ముందస్తు క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు నాగరాజు, కౌన్సిలర్ సునిత ఆధ్వర్యంలో ఈ వేడుకలు చేపట్టారు. ఈ సందర్భంగా కేక్ కోసి మున్సిపల్ కార్మికులకు, పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు.

- **న్యూస్‌టుడే, కుప్పం పట్టణం, పలమనేరు**

కుప్పం కాలేజీ ఆఫ్ నర్సింగ్‌లో..

చంద్రబాబు హయాంలోనే అంగన్‌వాడీల అభివృద్ధి

పలమనేరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు కాలంలోనే అంగన్‌వాడీ వ్యవస్థ అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలకు చరవాణులు పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిధిలోని 483 మందికి ఫోన్లు అందించినట్లు తెలిపారు. కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి పాల్గొన్నారు.

చరవాణి అందజేస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

అంకితభావంతో పనిచేస్తా

అంకితభావంతో పార్టీ కోసం పనిచేస్తానని చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడిగా నియమితులైన షణ్ముగరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డిని కలిసి సత్కరించారు.

రూ.92.50 లక్షలకు పరిపాలన అనుమతి

చౌడేపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని రోడ్ల అభివృద్ధికి ఉపాధి హామీ నిధులు రూ.92.50లక్షలకు డ్వామా పీడీ నుంచి మంగళవారం పరిపాలనా అనుమతులు వచ్చాయి. నియోజకవర్గ బాధ్యుడు చల్లా రామచంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి చేసిన ప్రతిపాదనలతో ఈ నిధులు మంజూరయ్యాయి. కొండయ్యగారిపల్లె, దుర్గసముద్రం, కాటిపేరి, కొండామర్రి, వెంగళపల్లె, ఆమినిగుంట పంచాయతీల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.59.50లక్షలు, అగస్తిగానిపల్లె చక్కెర పరిశ్రమ రోడ్డు నుంచి వ్యవసాయ కళాశాల వరకు బీటీ రోడ్డు వేయడానికి రూ.33లక్షలు మంజూరయ్యాయి.

పార్టీలో చేరిన వారితో కంచర్ల శ్రీకాంత్, మునిరత్నం

తెదేపాలో చేరికలు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని ఎంకేనూరు, ఇందిరా నగర్ గ్రామాలకు చెందిన 25 కుటుంబాలు మంగళవారం వైకాపాను వీడి తెదేపాలో చేరాయి. వారికి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెదేపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, పీకేఎం ఉడా ఛైర్మన్ సురేష్‌బాబు, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

'వైకాపా అరాచకాలను ఎండగట్టాలి'.. శాంతిపురం, న్యూస్‌టుడే: వైకాపా అరాచకాలను ప్రజల్లో ఎండగట్టాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పీకేఎం ఉడా ఛైర్మన్ సురేష్‌బాబు తెదేపా శ్రేణులను కోరారు. మంగళవారం మండల తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ప్రసంగించారు. కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని జీర్ణించుకోలేని వైకాపా నాయకులు గ్రామాల్లో అలజడులు సృష్టించేందుకు యత్నిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉదయ్ కుమార్, మంజునాథ్, మాజీ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు డైరెక్టర్ విశ్వనాథనాయుడు తదితరులు పాల్గొన్నారు.

'రాజ్యాంగేతర శక్తిగా లోకేశ్'

పుంగనూరు, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నారని బీసీవైపీ జాతీయ అధ్యక్షుడు బి.రామచంద్ర యాదవ్ ఆరోపించారు. పుంగనూరులో మంగళవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లోకేశ్ హోంమంత్రా..? లేక విద్యాశాఖ మంత్రా..? తెలియడం లేదని.. ఎస్పీ కార్యాలయాలకు లోకేశ్ నోట్‌ఫైల్స్ పంపుతున్నారన్నారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాలను చాక్లెట్లు, బిస్కెట్ల రూపంలో విక్రయిస్తున్నారని ఆరోపించారు. విద్యాశాఖ సమస్యలను పరిష్కరించడంలో లోకేశ్ విఫలమయ్యారన్నారు. తన కుమారుడైపై ఆకతాయిలు ఇటీవల అల్లరి చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. గత ప్రభుత్వంలో తనపై 30 అక్రమ కేసులు బనాయించారని, వాటిపై అసెంబ్లీలో చర్చిస్తామని నాడు చంద్రబాబు చెప్పారన్నారు. కానీ నేటి కూటమి ప్రభుత్వంలోనూ అదే తరహాలో కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు.

మాట్లాడుతున్న రామచంద్రయాదవ్

భూసేకరణను వ్యతిరేకిస్తూ.. కోర్టును ఆశ్రయించిన రైతులు..!

కుప్పం, న్యూస్‌టుడే: శాంతిపురం మండలంలో విమానాశ్రయంతో పాటు పరిశ్రమల స్థాపన కోసం ప్రభుత్వం చేపడుతున్న భూసేకరణకు వ్యతిరేకంగా కొందరు రైతులు హైకోర్టును ఆశ్రయించినట్లు సమాచారం. దండికుప్పం రెవెన్యూ పరిధిలో 29 మంది రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన వివరాలతో కూడిన ఫ్లెక్సీలను భూసేకరణ ప్రతిపాదిత భూముల్లో ఏర్పాటు చేశారు. దీనిపై స్పందించిన రెవెన్యూ అధికారులు మంగళవారం రైతులతో మాట్లాడారు.

బోనమందలో జంట ఏనుగులు

సోమల, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దఉప్పరపల్లె సమీపంలోని దుర్గంకొండ అడవీ ప్రాంతంలో జంట ఏనుగులు మకాం వేశాయి. సుబ్రహ్మణ్యానాయుడుకు చెందిన 30 మామిడి చెట్లు, ఎకరా టమాటాను నాశనం చేశాయి. చిన్నకమ్మపల్లెకు చెందిన మహేష్‌నాయుడు టెంకాయ చెట్లను ధ్వంసం చేశాయి.

ఆకస్మిక తనిఖీ

చౌడేపల్లె, న్యూస్‌టుడే: స్థానిక పీహెచ్‌సీని మంగళవారం జోనల్ మలేరియా అధికారి నిర్మల్ అలెగ్జాండర్ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ఇద్దరు వైద్యుల్లో ఒకరు డిప్యుటేషన్‌లో ఉండటం... ఉన్న ఒక్క వైద్యురాలు సైతం ఇతర పనులపై వెళ్లడం విచారకరమన్నారు. పోస్టును భర్తీ చేయడానికి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

వినియోగానికి దూరమై.. దుస్థితికి చేరువై..!

కుప్పం, చౌడేపల్లె, న్యూస్‌టుడే: కుప్పం, పలమనేరు, పుంగనూరు నియోజకవర్గాల పరిధిలో ఏళ్ల కిందట నిర్మించిన బస్టాండ్లు దుస్థితికి చేరుతున్నాయి. అప్పట్లో ఒక్కో బస్టాండుకు రూ.20 లక్షల వంతున ఖర్చు చేశారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం.. నిర్వహణ లోపంతో నిర్మాణాలు దెబ్బతింటున్నాయి. ప్రయాణికులు కూర్చొనేందుకు నిర్మించిన చలువరాతి బండలు దెబ్బతిన్నాయి. మరుగుదొడ్లు, మూత్రశాలల పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది.

• అలంకార ప్రాయంగా బస్టాండులు
• ప్రయాణికులకు తప్పని తిప్పలు

గుడుపల్లెలో నిరుపయోగంగా ఆర్టీసీ బస్టాండు

కుప్పంలో...: కుప్పం నియోజకవర్గంలోని గుడుపల్లె బస్టాండు నిర్వహణ లేక శిథిలావస్థకు చేరింది. ప్రయాణికులు బస్సుల కోసం ఆర్టీసీ బస్టాండుకు ఎదురుగా ప్రధాన రహదారిపై నిరీక్షించాల్సి వస్తోంది. రెండున్నర దశాబ్దాల కిందట ఆర్టీసీ నిధులు రూ.20లక్షలతో నిర్మాణం చేపట్టారు. బస్సులు బస్టాండులోకి రాకపోవడంతో అలంకారప్రాయంగా మారింది.

పుంగనూరులో..: పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లెలోని ఆర్టీసీ బస్టాండు అధ్వానంగా దర్శనమిస్తోంది. పుంగనూరు-తిరుపతి, పీలేరు మార్గంలోని బస్సులను ప్రధాన రహదారిపైనే నిలుపుతున్నారు. పలమనేరు-చౌడేపల్లె మార్గంలోని బస్సులు మాత్రమే బస్టాండులోకి వస్తున్నాయి. స్థానికులు బస్టాండును ఇతరత్రా అవసరాలకు వినియోగించుకొంటున్నారు.

ఈ మండలాల్లోనూ ఇంతే..

రామకుప్పం, బైరెడ్డిపల్లె, పెద్దపంజాణి బస్టాండ్లు అలంకారప్రాయమై.. దుస్థితికి చేరువయ్యాయి. వి.కోటలోని బస్టాండులో కనీస వసతులు లేవు. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బల్లలు, మూత్రశాలలు లేనందున అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. శాంతిపురంలో బస్టాండు నిర్మాణం ప్రతిపాదనలు, అధికారుల పరిశీలనకే పరిమితం కావడంతో స్థానికులకు ఇబ్బందులు తప్పడంలేదు. ప్రభుత్వం స్పందించి బస్టాండ్‌ల వసతికి చర్యలు చేపట్టాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

ఎన్నికలు ఏకగ్రీవం

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఎస్టీయూ పట్టణ నూతన కార్యవర్గం మంగళవారం ఏర్పాటైంది. తెలిపారు. పట్టణ అధ్యక్షుడిగా శ్రీరాములురెడ్డి, గౌరవాధ్యక్షుడిగా సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శిగా దేవకుమార్, కోశాధికారి మంజుల, మహిళాధ్యక్షురాలు వాణిలక్ష్మి, మహిళా కన్వీనర్ రాణిని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి బుడ్డన్న తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గుడుపల్లె, న్యూస్‌టుడే: గుడుపల్లె-సంగనపల్లె ప్రధాన మార్గంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిన్నపర్తికుంటకు చెందిన నగేష్(38) చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నగేష్ (పాత చిత్రం)

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా! నా కక్షిదారు మెస్సర్స్ శ్రీరాం ఫైనాన్స్ లి. V.Kota Branch మేనేజరు వారు ఇచ్చిన భోగట్టా ప్రకారం ఈ క్రింది కనిన షెడ్యూలు దాఖలా M.Damodhar Reddy, S/F Late M.Papi Reddy, residing at Door No.1-87, Mudaramdoddi Village and post, V.Kota Mandal, Chittoor District, Andhra Pradesh గారికి చెందిన స్థిరాస్తి సదరు ఆస్తి రిజిస్టరు తనఖా చేయించుకుని సదరు M.Damodhar Reddy, S/F Late M.Papi Reddy గారికి రుణము ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారము సంబంధించి ఈ క్రింద కనిన షెడ్యూల్ దాఖలా ఆస్తిపై ఎటువంటి జప్తులు, ఛార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 7 దినములలోగా క్రింద కనిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా కక్షిదారు బాధ్యులు కారు.

SCHEDULE OF PROPERTY

Chittoor Registration District - Palamaner Sub-Registration District - Venkatagiri Kota Mandal and Mandal Parishad- Nernipalli Gram Panchayathi -Nernipalli Village Account Nernipalli village -Vacant site in plot No.64 -in Sy.No. 139/2 -out of Ac.4.66 Cents - Vacant site measuring:-**East-West:** on northern side: 16 feet (or) 4.876 meters. **East-West:** on southern side: 40 feet (or) 12.192 meters. **North-South:** on eastern side: 31 feet (or) 9.448 meters. **North-South:** on western side: 35 feet (or)(10.668 meters. Total extent: 924 Sq. feet (or) 102.66 Sq. yards of vacant site situated within the following boundaries: **East:** Road; **West:** Compound wall; **North:** Compound wall; **South:** Vacant site in plot No.63

P.V.MADHUSUDHAN, B.Com, L.L.B.,
Advocate & Legal Adviser
Cell No.: 9441391603

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా కక్షిదారు మెసర్స్ శ్రీరాం ఫైనాన్స్ లి. Kuppam Branch మేనేజరు వారు ఇచ్చిన భోగట్టా ప్రకారం ఈ క్రింది కనిన షెడ్యూలు 1) S.Anjali, wife of Late R.Siva, 2) Siva Avinash, son of Late R.Siva all are residing at Door No.19-74, Jai Parakash Road, Kuppam Town, Post and Mandal, Chittoor District, Andhra Pradesh, గారికి చెందిన స్థిరాస్తి, సదరు ఆస్తి రిజిస్టరు తనఖా చేయించుకుని సదరు S.Anjali, wife of Late R.Siva, గారికి రుణము ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారము సంబంధించి ఈ క్రింది కనిన షెడ్యూల్ దాఖలా ఆస్తిపై ఎటువంటి జప్తులు, ఛార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 7 దినములలోగా క్రింది కనిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియచేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా కక్షిదారు బాధ్యులు కారు.

SCHEDULE-1

Chittoor Registration District - Kuppam Sub Registration District - Kuppam Mandal - Kuppam Grama Panchayati area, now Kuppam Municipality - 128 Kuppam Revenue village - Sy.No.153/1 Dalavai Kothapalli Road Residential area - 19th Block - 19th Ward - RCC roofed residential building bearing Door No.19-74
Site area: East to West: 15 1/2 ft (4.72 meters); **North to South:** 60 ft (18.29 meters); **Total:** 930 Sq.ft or 104 Sq.yards
Boundaries: East: Vacant site of G.N.Bhagyalakshmi; **West:** Vacant site and house of R.Siva; **North:** Road; **South:** House of G.N.Bhagyalakshmi;

SCHEDULE-2

Chittoor Registration District - Kuppam Sub Registration District - Kuppam Mandal - Kuppam Grama Panchayati area, now Kuppam Municipality - 128 Kuppam Revenue village - Sy.No.153/1 Dalavai Kothapalli Road Residential area - 19th Block - 19th Ward - RCC roofed residential building bearing Door No.19-74-1, 2,3'4
Site area: East to West: 17 ft (5.18 meters); **North to South:** 89 ft (27.14 meters); **Total:** 1513 Sq.ft or 168.11 Sq.yards
Boundaries: East: Vacant site of R.siva; **West:** Vacant site of Raghu & Others; **North:** Road; **South:** Noogulu Banda.
Constructed area: Shop: 16.95 Sq. meters, House: 202.06 Sq. meters

P.V.MADHUSUDHAN
B.Com, L.L.B., Advocate & Legal Adviser.
Cell No.: 9441391603

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా కక్షిదారు మెసర్స్ శ్రీరాం ఫైనాన్స్ లి. Kuppam Branch మేనేజరు వారు ఇచ్చిన భోగట్టా ప్రకారం ఈ క్రింది కనిన షెడ్యూలు M.Shantha, wife of J.S.Munaswamy, residing at Mitturu village H/o Gudupalli, Gudupalli Post and Mandal, Chittoor District, Andhra Pradesh గారికి చెందిన స్థిరాస్తి సదరు ఆస్తి రిజిష్టరు తనఖా చేయించుకుని సదరు M SASIKALA D/o J.S.Munaswamy గారికి రుణము ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారము సంబంధించి ఈ క్రింది కనిన షెడ్యూల్ దాఖలా ఆస్తిపై ఎటువంటి జప్తులు, ఛార్జీలు, క్లైములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి 7 దినములలోగా క్రింది కనిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియచేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా కక్షిదారు బాధ్యులు కారు.

SCHEDULE OF PROPERTY

Chittoor Registration District - Kuppam Sub Registration District - Gudupalli Mandal - Gudupalli Gram Panchayathi area - land situated at Gudupalli village - land bearing Sy.No.51-1- Dry - Ac.0.14 Cents = 0.057 Hectares situated within the following boundaries:-
East and North: Remaining land of M.V.Chandrappa, **West:**Road, **South:** Land of Ramappa.
Within this RCC Roofed residential Building measuring:
East-West: 40 feet and **North-South:** 30 feet = 1200 sq.feet bearing Door No.3-24 and Assessment No.714.

P.V.MADHUSUDHAN,
B.Com., L.L.B, Advocate & Notary
Court Road, Kuppam - 517 425.
Chittoor District.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా! నా కక్షిదారు మెస్సర్స్ శ్రీరాం ఫైనాన్స్ లి. Kuppam Branch మేనేజరు వారు ఇచ్చిన భోగట్టా ప్రకారం ఈ క్రింది కనిన షెడ్యూలు దాఖలా S.Kanchana, Wife of M.Sankar, residing at Door No.22-29, Urban Colony, Dalavayakothapalli Village, Kuppam post and Mandal, Chittoor District, Andhra Pradesh గారికి చెందిన స్థిరాస్తి సదరు ఆస్తి రిజిస్టరు తనఖా చేయించుకుని సదరు S.Kanchana, Wife of M.Sankar గారికి రుణము ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారము సంబంధించి ఈ క్రింద కనిన షెడ్యూల్ దాఖలా ఆస్తిపై ఎటువంటి జప్తులు, ఛార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 7 దినములలోగా క్రింద కనిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా కక్షిదారు బాధ్యులు కారు.

SCHEDULE OF PROPERTY

Chittoor Registration District - Kuppam Sub-Registration District - Kuppam Mandal - Previously Dalavayakothapalli Grama Panchayathi, now Kuppam Municipality area - vacant site situated at No.128 Kuppam town, Kothapeta, Jayaprakash Road, Residential area, 19th ward, 19th Block, in Sy.No.150/1 nearest Door No.19-79- Vacant site measuring - **East-West:** 30 feet (9.14 meters); **North-South:** 40 feet (12.19 meters) = 1200 Sq. feet (or) 133.33 Sq. yards of vacant site situated within the following boundaries:- **East:** House of Sekhar bearing Door No. 19-75/3 **West:** 5 feet width common way; **North:** House of Vignesh bearing Door No.19-78/1 **South:** Vacant site of Narasimhulu.

P.V.MADHUSUDHAN, B.Com, L.L.B.,
Advocate & Legal Adviser
Cell No.: 9441391603

IN THE COURT OF THE 2nd ADDITIONAL DISTRICT JUDGE, MADANAPALLE

E.P.No. 29 /2023
O.S.No: 78 of 2015

D.Hr/Petitioner: D.Mahaboob Basha
Vs
Respondents: 1.P.Purushotham Reddy
2.V.Parvathamma

To (J.Drs)
1.P.Purushotham Reddy,
S/o Narayana Reddy, aged about 55 years.
2.V.Parvathamma, W/o Purushotham Reddy, aged about 65 years. Both are Hindus, residing at D.No.28-83-2-8-1 Kothapeta, Punganur town and Mandal, Chittoor District.

NOTICE

This is to inform you that the decree holder filed the above execution petition for sale of E.P schedule property. The said E.P is posted to 19.01.2026 towards sale notice to raise your objections if any, hence you can appear either in person or through your counsel before the above Hon'ble court on 19.01.2026 at 10.30 A.M, failing which exparte orders will follows.

(By order of the court)

VARADAM SATHYA BABU, B.Com.,B.L.,
Advocates, Madanapalle. Cell No.9441576999

(c) eenadu

బంగ్లాదేశ్ తీరుపై నిరసనాగ్రహం

అమలాపురం పట్టణం: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు, అత్యాచారాలు, హత్యలను అరికట్టాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్), విశ్వహిందూ పరిషత్(వీహెచ్‌పీ), బజరంగ్‌దళ్ నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. అమలాపురం గడియారస్తంభం కూడలిలో మంగళవారం రాత్రి కాగడాలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో మత హింసను ఆపాలంటూ నినాదాలు చేశారు.

ర్యాలీ నిర్వహిస్తున్న వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ నాయకులు, కార్యకర్తలు

ఈ రోజు కనిపిస్తే.. రేపు కనుమరుగు

ఉప్పాడలో కోతకు గురైన గృహం

గ్రామంలోని ఇబ్బందులు తాళలేక వలసపోతున్న కుటుంబాలను లెక్క వేస్తూ.. 'శ్రీమంతుడు' చిత్రంలో 521 అంటూ నటుడు శివాజీరాజా వ్యాఖ్యానిస్తాడు. ప్రస్తుతం యు.కొత్తపల్లి మండలంలోని తీరప్రాంత గ్రామాల్లో గృహాల పరిస్థితి దీనికి సరిపోతుంది. సముద్రాన్ని ఆనుకుని ఉన్న గ్రామాల్లో ఈ రోజు కనిపిస్తున్న ఇళ్లు మరుసటి రోజుకి కనుమరుగవుతున్నాయి. రోజురోజుకి సముద్ర గర్భంలో కలిసిపోతున్న గృహాల సంఖ్య పెరిగిపోతుంది. రెండేళ్లుగా కెరటాల ప్రభావంతో కోత సమస్య తీవ్రంగా మారింది. ఇప్పటికైనా రక్షణ కవచం నిర్మించి మిగిలిన గ్రామాలను కాపాడాలని మత్స్యకారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కొత్తపల్లి

పకడ్బందీగా సాగునీటి సరఫరా..!

ముఖాముఖి

పి.గన్నవరం: రబీ సీజన్ మార్చి 31తో ముగించాలి. ఏప్రిల్ 20 నాటికిగాని కోతలు పూర్తికాని పరిస్థితి. పూర్తిస్థాయి ఆయకట్టుకు సాగునీరు సరఫరా చేస్తామని అధికారులు చెబుతున్నారు. జిల్లాలో రబీలో ఆయకట్టు సుమారు 2.72 లక్షల ఎకరాలకు సాగునీటి ఎద్దడి వస్తుంది. ఈ నేపథ్యంలో వంతులవారీ విధానం అమలు తదితర అంశాలపై గోదావరి మధ్యడెల్టా ఈఈ కె.వెంకటేశ్వరరావు 'న్యూస్‌టుడే'కు వివరించారు.

రూ.2.65 కోట్లతో కార్యాచరణ

సాగునీటి సరఫరాకు రూ 2.65 కోట్లతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించాం. 2.72లక్షల ఎకరాల్లో సుమారు 29 వేల ఎకరాలు శివారు ఆయకట్టుగా ఉంది. ఇది అత్యధింగా కోనసీమ ప్రాంతంలో ఉంది. ఈ ప్రాంత రైతులకు ఆయిల్ ఇంజిన్లు ఏర్పాటుచేసుకునేందుకు డీజిల్ ఖర్చులు చెల్లిస్తాం.

ఫిబ్రవరి నుంచి వంతులవారీ విధానం

ఫిబ్రవరి నుంచి వంతులవారీ విధానం అమలు చేస్తాం. లాకు నుంచి లాకును ప్రాతిపదికంగా చేసుకుని ఈ విధానం అనుసరిస్తాం. లాకుల వద్ద లీకులు లేకుండా చర్యలు చేపడతాం.

ప్రస్తుతం మధ్యడెల్టాకు రెండు వేల క్యూసెక్కులు

మధ్య డెల్టా మెయిన్‌కెనాల్‌కు 186, గన్నవరం ప్రధాన పంట కాలువకు 400, ముక్తేశ్వరం మెయిన్ కెనాల్‌కు 958, అమలాపురం మెయిన్‌కెనాల్‌కు 456 క్యూసెక్కుల చొప్పున సరఫరా చేస్తున్నాం.

ఏప్రిల్ 15 వరకు సరఫరా

రైతులు ఆలస్యంగా నాట్లు వేస్తున్న కారణంగా ఏప్రిల్ 15 వరకు సాగునీటి సరఫరా చేస్తాం. అనంతరం కాలువలు మూసేస్తాం. ప్రస్తుతం సాగునీటికి కొరత లేదు.

పురపాలికను పంచుకున్నారు!

ఈనాడు, అమలాపురం; న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం: గత ప్రభుత్వంలో వైకాపా నేతలు అమలాపురం పురపాలక సంఘంలో ఇష్టారీతిన వ్యవహారాలు సాగించారు. ఖజానాలో ఉన్న అరకొర నిధులను ఖాళీ చేయించేశారు. తమ అనుచరులకు ఇంటి, నీటి పన్నుల నుంచి మినహాయింపు ఇప్పించారు. వారికి వాణిజ్య దుకాణాలను కట్టబెట్టి అద్దె, లీజు సొమ్ములకు గండి గొట్టారు. ఇవన్నీ ఇప్పుడు వెలుగులోకి వస్తున్నాయి.

నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టి..

పురపాలికలో సాధారణ, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టే పనుల్లో నిబంధనలు పాటించ లేదు. కొన్నింటికి సింగిల్ టెండర్లకు అనుమతులిచ్చేశారు. మరికొన్నింటిని అనుయాయులకు నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టేశారు. వాస్తవానికి రూ.10 వేలు మించిన పనికి టెండర్ పిలవాలి. కౌన్సిల్‌లో అత్యవసరమంటూ ప్రతిపాదన పెట్టడం, పనులు జరిగిన మూడు నాలుగు నెలలకు గాని ఎం.బుక్‌లో నమోదు చేయకపోవడం గమనార్హం.

అమలాపురంలో నాడు అన్నీ అడ్డగోలు వ్యవహారాలే

నిధులు మళ్లించేసి..

అమలాపురంలో రూ.లక్షల బకాయిలు ఉన్న వాణిజ్య సముదాయం

పన్నుల రూపంలో చెల్లించిన సొమ్మును ప్రజా సమస్యల పరిష్కారానికే వినియోగించాలి. 2023-24లో పురపాలక నిధుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ పథకాల పేరిట వైకాపా ప్రచారానికి రూ.25.27 లక్షలు మళ్లించేశారు. కూటమి సర్కారు వచ్చాక పాత బకాయిలపై దృష్టిసారించి నోటీసులు జారీచేస్తున్నారు. బీపీఎస్, ఎల్ఆర్ఎస్ పథకాలతో అక్రమాలను సక్రమం చేసుకునే వెసులుబాటు కల్పించారు. ఇటీవల అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణకు కొందరు ముందుకు వచ్చారు.

ఆదాయానికి ఎసరు..

అమలాపురం మున్సిపల్ వాణిజ్య సముదాయంలో సగం దుకాణాలు వైకాపా నేతల అనుచరులకే ఇచ్చి లీజు, అద్దె సక్రమంగా వసూలు చేయలేదు. ■ షాపింగ్ కాంప్లెక్స్ నుంచి రూ.24.92 లక్షల అద్దె రావాలి. ■ హోటళ్లు, వాణిజ్య అవసరాలకు తాగునీరు సరఫరా చేశారు. నీటి పన్ను బకాయి రూ.1.88 కోట్లు ఉంది. ■ 1 నుంచి 14 వార్డుల్లో 2,106 ఖాళీ స్థలాలున్నాయి. వీఎల్‌టీ రూపేణా రూ.3.10 కోట్లు రావాల్సి ఉన్నా నేతల ఒత్తిళ్లతో రాలేదు.. ■ 27 అనధికార లేఅవుట్ల నుంచి ఓపెన్ స్పేస్, పది శాతం భాగస్వామ్య ఛార్జీలు రూ.9.52 కోట్లు రావాలి. వాటిలో ఎక్కువ వైకాపా నేతలవే.

సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

వైభవంగా సంక్రాంతి ఉత్సవాలు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో సంక్రాంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో అధికారులతో దీనిపై సమీక్ష చేశారు. జనవరి 11వ తేదీ ఉదయం 7 గంటల నుంచి ఆత్రేయపురం లాకుల వద్ద ఈత పోటీలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. అదే రోజు అక్కడే మహిళలకు రంగోలీ, అనంతరం గాలి పటాల పోటీలు నిర్వహిస్తామన్నారు. 12, 13 తేదీల్లో లొల్ల లాకుల వద్ద డ్రాగన్ పడవ పోటీలు జరుగుతాయన్నారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల నుంచి 28 బృందాలు పాల్గొనే అవకాశం ఉందన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రెండు స్పీడ్ బోట్లను అందుబాటులో ఉంచుతామన్నారు. ఆ రోజుల్లో సాధారణ ప్రయాణికులకు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా వాహనాల రాకపోకలను నియంత్రించాలని పోలీసులకు సూచించారు. కొత్తపేట ఆర్డీవో శ్రీకర్, పర్యాటక శాఖ అధికారి అన్వర్ పాల్గొన్నారు.

బైపాస్.. ప్రమాదాలు రయ్ రయ్

216 జాతీయ రహదారిలోని కొత్త బైపాస్‌లో మామిడికుదురు మండలం పాశర్లపూడి నుంచి రాజోలు మండలం శివకోటి వరకు 21 కిలోమీటర్ల మధ్యలో గ్రామాల్లోని క్రాసింగ్ రోడ్ల వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి. గెద్దాడ, మామిడికుదురు వద్ద మూడ్రోజుల సమయంలో నాలుగు ప్రమాదాలు జరిగి గాయాలతో బాధితులు బయటపడ్డారు. ఎన్‌హెచ్ అధికారులు మామిడికుదురు, గెద్దాడలో వేగనియంత్రణ కోసం రేడియం స్టిక్కర్లు అతికించిన పీపాలను పెట్టారు. కొందరు రహదారి పక్కన తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేశారు. పాశర్లపూడి వై.జంక్షన్ వద్ద ఆక్రమణల్లో ఉన్న పూరిళ్లు పూర్తిగా తొలగకపోవడంతో వాహనచోదకులు హడలెత్తిపోతున్నారు. ఈ విషయాన్ని ఎన్.హెచ్. ఏఈఈ వెంకటరమణ దృష్టికి తీసుకువెళ్లగా ప్రమాదాలు జరిగే అవకాశాలున్న చోట్ల రక్షణ చర్యలు చేపట్టామన్నారు. -న్యూస్‌టుడే, మామిడికుదురు

వాహనానికి చలానాలు ఎన్ని ఉన్నాయో తెలుసా..?

మీ కోసం

రహదారి భద్రతా నియమాలతోపాటు నిబంధనలను ఉల్లంఘించిన వాహన చోదకులపై రవాణాశాఖ అధికారులు చలానాలు విధిస్తున్నారు. వీటి గురించి తెలుసుకునేందుకు కొందరు వాహనదారుల్లో అవగాహన కొరవడుతోంది. పరివాహన్ వెబ్‌సైట్‌లో తెలుసుకునే వెసులుబాటు ఉంది. దీని కోసం http:///parivahan.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఇ-చలాన్ పేమెంట్‌పై క్లిక్ చేస్తే అందులో వాహనం నంబరు అడుగుతుంది. నమోదు చేసి క్లిక్ చేస్తే మీ వాహనంపై ఉన్న చలానాలు కనిపిస్తాయి. రవాణా శాఖతో పాటు పోలీసులు నమోదు చేసిన చలానాలు ఇక్కడ తెలుసుకోవచ్చు. చలానాలు ఎన్ని ఉన్నాయో..? తెలుసుకుంటే పేమెంట్ ఆప్షన్ ద్వారా ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చు. -న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

కొవ్వూరు స్టేషన్‌లో తిరుమల ఎక్స్‌ప్రెస్‌కు జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎంపీ పురందేశ్వరి

తిరుమల ఎక్స్‌ప్రెస్‌కు కొవ్వూరులో హాల్ట్

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: కొవిడ్ సమయంలో కొవ్వూరులో రద్దు చేసిన తిరుమల ఎక్స్‌ప్రెస్ హాల్టును మంగళవారం నుంచి పునరుద్ధరించారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, రుడా ఛైర్మన్, జిల్లా తెదేపా అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరితో కలసి రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి జెండా ఊపి ప్రారంభించారు. ఎంపీ మాట్లాడుతూ ప్రజాభీష్టం మేరకు ముఖ్య రైళ్లు కొవ్వూరులో నిలుపుదల చేసే ప్రణాళికకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రైల్వే మంత్రి అశ్విని శ్రీవైష్ణవ్, బోర్డు ఉన్నతాధికారులతో పలుమార్లు కొవ్వూరులో రైళ్ల హాల్ట్ అంశాన్ని ప్రస్తావించానన్నారు.

అధిక ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు

ప్రైవేట్ బస్ ఆపరేటర్లతో డీటీవో

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ నేపథ్యంలో బస్ టికెట్ ఛార్జీలు ఇష్టారాజ్యంగా పెంచితే చర్యలు తప్పవని జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు హెచ్చరించారు. అమలాపురంలోని కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలకు పలు సూచనలు చేశారు. బస్ ఫిట్‌నెస్ సక్రమంగా ఉండటంతోపాటు భద్రతా ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత డ్రైవర్లపై ఉందన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రైవింగ్ లైసెన్స్‌లు సస్పెండ్ చేస్తామన్నారు.

25న ప్రభల ఉత్సవ కమిటీతో సమావేశం

అంబాజీపేట: ఏకాదశ రుద్రులు కొలువైన సంక్రాంతి ప్రభల ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రతినిధులు, గ్రామస్థులతో ఈ నెల 25 మధ్యాహ్నం 2 గంటలకు గంగలకుర్రుఅగ్రహారంలో సమావేశం నిర్వహించనున్నట్లు ఆహ్వాన కమిటీ తెలిపింది. సూచనలు, సలహాలు ఇవ్వాల్సిందిగా కమిటీ ప్రతినిధులు కోరారు. 11 గ్రామాల ప్రభల కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొనాలని కోరారు.

రైతేరాజు అన్నదాతకు అండగా నిలిచేందుకు విభిన్న కథనాల సమాహారం -6లో

హోప్ ఐలాండ్‌లో అంధకారం

న్యూస్‌టుడే, తాళ్లరేవు

మూడేళ్లుగా అందని సౌర విద్యుత్తు

నిరుపయోగంగా సోలార్ సిస్టమ్..

అద్భుతమైన దీవుల్లో హోప్ ఐలాండ్ ఒకటి. పర్యాటకులను ఆకట్టుకునేలా సముద్రానికి మధ్యలో ఉంది. ఇక్కడ 70 ఇళ్లు, 231 కుటుంబాలు ఉన్నాయి. వీరంతా చేపల వేటపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. కొన్ని పాకలు, మరికొన్ని పక్కా ఇళ్లు ఉన్నాయి. 2012లో ఎంపీ, నెడ్ క్యాప్ నిధులు రూ.10.72 లక్షలతో సౌర పలకాలు ఏర్పాటు చేసి విద్యుత్తు సదుపాయం కల్పించారు. అయిదేళ్ల పాటు సక్రమంగా పని చేయగా.. మూడేళ్ల నుంచి మూలకు చేరాయి. వీటికి చెందిన 50 బ్యాటరీలను తీసి పక్కన పెట్టేశారు. సౌర విద్యుత్తు అందుబాటులో ఉన్నప్పుడు ఊరంతా వెలుగులతో కళకళలాడేదని, ఇప్పుడు చీకట్లో మగ్గుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు మాత్రం వ్యక్తిగతంగా సౌర విద్యుత్తు ఏర్పాటు చేసుకోగా.. మిగిలినవాళ్లు అంధకారంలోనే ఉంటున్నారు.

అధికారులు వచ్చినా ఫలితంలేదు..

ఇక్కడ ఎవరికి ఏ ఆపద వచ్చినా బయట ప్రపంచానికి తెలియదు. ఊరంతా చీకట్లో ఉంది. మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. సోలార్ కరెంట్‌ను అందుబాటులోకి తెస్తే బాగుంటుంది. ఆరు నెలల కిందట అధికారులు వచ్చి వెళ్లినా.. సమస్య పరిష్కారం కాలేదు.

-మచ్చా భాగరాజు, గ్రామ పెద్ద

నడి సంద్రంలో పడినా ప్రాణాలు దక్కాయి

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

తాళ్లరేవు: కాకినాడ నుంచి కోరింగ పంచాయతీ పరిధిలోని హోప్ ఐలాండ్‌కు వెళ్లే ఫైబర్ బోటులో ప్రయాణిస్తున్న నలుగురు సముద్రంలో పడిపోయినా.. చివరకు ప్రాణాలతో బయటపడ్డారు. బాధితుల్లో ఒకరు తెలిపిన వివరాల ప్రకారం.. రెండు వారాల క్రితం హోప్ ఐలాండ్‌కు పది మంది ఫైబర్ బోటులో బయలుదేరారు. సముద్రంలో లోడుతో వెళ్తున్న పంటు ప్రభావంతో వచ్చిన భారీ అలలకు ఫైబర్ బోటు తీవ్ర కుదుపులకు గురైంది. ఆ సమయంలో అందులోని అంగన్‌వాడీ కార్యకర్త భూనాచారి, ఆమె నాలుగేళ్ల కుమారుడు భూసిరాజు, సంగాడి దివ్య, మచ్చా భాగరాజు సముద్రం మధ్యలో నీటిలో పడి మునిగిపోయారు. అదే బోటులో ఉన్న పాలెపు భైరవస్వామి, సంగాడి ధర్మారావు వెంటనే సముద్రంలోకి దూకి నలుగురినీ రక్షించారు.

ఆ ఒక్కటి తప్ప.. ఏ ఒక్కటీ లేదు..!

పీహెచ్‌సీ గ్రేడ్లలో వెనుకబాటు

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

జిల్లాలోని పీహెచ్‌సీల్లో సేవలు సన్నగిల్లుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ర్యాంకుల్లో జిల్లాకు ఆశించిన స్థాయిలో మార్కులు లభించలేదు. రోగుల నుంచి ప్రజాభిప్రాయం సేకరించగా మిశ్రమ స్పందన వ్యక్తమైంది.

ఒక్కదానికే 'ఏ' గ్రేడ్

ఓపీ, ఇన్‌పేషెంట్, ల్యాబ్ పరీక్షలు, ఆసుపత్రి పరిసరాలు, వైద్యులు, సిబ్బంది సేవలు, ప్రవర్తన తీరు తదితర అంశాలపై సర్వే నిర్వహించారు. వీటికి తోడు గణాంకాల ఆధారంగా గ్రేడ్లు కేటాయించారు. 46 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు ఉండగా వాటిలో అక్టోబరు, నవంబరు నెలలకు సంబంధించి ఒక్క పీహెచ్‌సీ మాత్రమే 'ఏ' గ్రేడ్ సాధించింది. పలు పీహెచ్‌సీల్లో ఉద్యోగులు, సిబ్బందిలో వర్గపోరు శ్రుతిమించుతోందనే ఆరోపణలు ఉన్నాయి.

ప్రసవాలు అంతంత మాత్రమే

ప్రతినెలా పీహెచ్‌సీలో 10 ప్రసవాలు నిర్వహించాలని ప్రభుత్వం లక్ష్యం నిర్ణయించింది. అక్టోబరు, నవంబరులో 26 పీహెచ్‌సీలలో కనీసం ఒక్క ప్రసవమూ జరగలేదు. జిల్లాలో ప్రతినెలా 460 ప్రసవాలు చేయాల్సి ఉండగా అక్టోబరులో 24, నవంబరులో 28 మాత్రమే చేశారు.

పీహెచ్‌సీల గ్రేడ్లు ఇలా..

నెల	ఎ	బి	సి	డి
అక్టోబరు	1	27	14	4
నవంబరు	1	29	11	5

ఇదీ పరిస్థితి..

✦ అక్టోబరులో పేరూరు పీహెచ్‌సీ 4 మార్కులు సాధించి ఎ గ్రేడ్ సాధించింది. 2,503 ఓపీ, 102 మంది ఇన్‌పేషెంట్స్, ఒక ప్రసవం, 3,796 రక్త పరీక్షలతో ప్రథమ స్థానంలో నిలిచింది. ✦ ద్వారపూడి 1.7, రాయవరం 1.6, కుందూరు 1.6, అత్యుతాపురం 1.3 మార్కులతో చివరి నాలుగు స్థానాల్లో నిలిచాయి. ✦ నవంబరులో 4.2 మార్కులతో అంగర పీహెచ్‌సీ ప్రథమ స్థానంలో ఉంది. ఇక్కడ ఓపీ 2,784లో మంది, ఇన్‌పేషెంట్లుగా 109 మంది సేవలు పొందారు. 2 ప్రసవాలు జరిగాయి. 3,663 మందికి రక్తపరీక్షలు చేశారు. ✦ అత్యుతాపురం 1.8, ద్రాక్షారామ 1.8, కుందూరు 1.5, తాటిపాక 1.14, ముక్కామల 1 మార్కుతో చివరి అయిదు స్థానాల్లో నిలిచాయి.

సేవలు మెరుగుపరుస్తాం..

జిల్లాలో పీహెచ్‌సీల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను మరింతగా మెరుగుపరుస్తాం. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ర్యాంకుల్లో కొంత మేర వెనుకబడ్డాం. మెరుగైన సేవల ద్వారా మంచి ర్యాంకులు సాధించేందుకు కృషి చేస్తాం. రోగులకు అవసరమైన అన్ని సేవలను అందించాలని వైద్యులకు సూచించాం.

-దుర్గారావు దొర, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి

మడిలో బడి పాఠాలు

జాతీయ రైతు దినోత్సవాన్ని మామిడికుదురులోని దీప్తి పాఠశాల విద్యార్థులకు మంగళవారం విజ్ఞానాత్మకంగా నిర్వహించారు. వరి చేలల్లోకి తీసుకువెళ్లి అక్కడ రైతులు వేసిన నారుమడులు చూపించారు. సాగు విధానాన్ని వివరించారు. పలువురు ఉత్సాహంగా నాట్లు వేశారు. నారుమడి మొదలు కోత కోసి మాసూళ్ల వరకు ఉన్న వివిధ దశల గురించి ఉపాధ్యాయులు వారికి వివరించారు. -న్యూస్‌టుడే, మామిడికుదురు

వేసవి డిమాండ్‌కు సన్నద్ధం

విద్యుత్తు అంతరాయాల నివారణకు ఉప కేంద్రాల నిర్మాణం

మండపేట, రామచంద్రపురం, న్యూస్‌టుడే: వేసవిలో ఎదురయ్యే విద్యుత్తు డిమాండ్‌ను అధిగమించేందుకు అధికారులు ఇప్పటి నుంచే సమాయత్తమవుతున్నారు. సబ్‌స్టేషన్ల వారీగా సరఫరాలో అంతరాయాల నివారణకు జిల్లా వ్యాప్తంగా 500 సబ్‌స్టేషన్ల నిర్మాణాలు చేపట్టారు. ఇవి అందుబాటులోకి వస్తే పరిశ్రమలు, వ్యవసాయ, గృహావసరాలకు నాణ్యమైన విద్యుత్తును నిరంతరం సరఫరా చేసే అవకాశం ఉంటుంది.

మండపేటలో నిర్మాణంలో ఉన్న సబ్‌స్టేషన్

పెరుగుతున్న వినియోగం..

జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు వ్యవసాయ విద్యుత్తుతో పాటు గృహావసరాలు, పరిశ్రమలకు దాదాపుగా ఒకే ట్రాన్స్‌ఫార్మర్ నుంచి సరఫరా చేస్తున్నారు. పెరుగుతున్న అవసరాలు, డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఇకపై మూడు విభాగాలుగా విభజించి సరఫరా చేయనున్నారు. పట్టణ ప్రాంతాల్లో సరఫరా చేస్తున్నట్లే నిరంతరాయంగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా విద్యుత్తును అందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రీవాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం (ఆర్డీఎస్ఎస్) అమలు చేస్తోంది. ఈ పథకంలో జిల్లా వ్యాప్తంగా 500 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను బిగించే పనులు చేపట్టినట్లు విద్యుత్తు శాఖ సూపరింటెండింగ్ ఇంజినీర్ రాజేశ్వరి చెప్పారు. పట్టణాలు, గ్రామాల్లో అవసరమైన చోట్ల ఒక్కోటి 5 ఎంవీ సామర్థ్యంతో 33/11 కేవీ సబ్‌స్టేషన్లు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. వీటిలో పాటు అదనంగా 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు వేసి త్రీ ఫేజ్ కనెక్షన్లు ఇస్తారు.

సూర్యఘర్ పథకంలో..

థర్మల్, హైడ్రో విద్యుత్ సరఫరాతో పాటు సూర్యఘర్ పథకంలో కేంద్ర ప్రభుత్వం రాయితీలు అందించి ప్రోత్సహిస్తోంది. ఇంతవరకు ఈ పథకంలో అర్హులుగా 8,965 మందిని గుర్తించాం. త్వరలోనే యూనిట్లు ఏర్పాట్లు చేస్తామని ఈఈ కె.రత్నాలరావు చెప్పారు.

పారిశ్రామిక ప్రాంతంలో..

పారిశ్రామిక ప్రాంతమైన మండపేట పట్టణంలో 3 విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉండగా కొత్తగా మరో సబ్‌స్టేషన్ వాటర్ వర్క్స్ వద్ద నిర్మిస్తున్నారు. తాజాగా సత్యశ్రీరోడ్డులోని వాటర్ వర్క్స్ ప్రాంతంలో 5 ఎంవీ సామర్థ్యంతో నిర్మాణం ప్రారంభించారు.

పిల్లల్లోనూ ఆధ్యాత్మిక భావన అవసరం

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: పిల్లలకు చిరు ప్రాయం నుంచీ ఆధ్యాత్మిక భావనలు, దేశభక్తిని అలవర్చాలని శ్రీకృష్ణ తత్వ ప్రచారకులు, అభయ హిందూసేన వ్యవస్థాపకులు రాధా మనోహర్ దాస్ అన్నారు. ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఐ.పోలవరం మండలం జి.వేమవరంలో మద్దింశెట్టి గంగారావు రైస్ మిల్లు వద్ద చెరుకూరి కృష్ణంరాజు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన హిందూ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బత్తుల అశోక్, కృష్ణంరాజు, కంతేటి సునీత రామలక్ష్మి, నల్లా సుదర్శనరావు, లంకలపల్లి దుర్గాదేవి, మునిరాజు, పెంట రవి ప్రసాద్, చిక్కాల శ్రీనివాస్, పెన్మత్స గోపాలకృష్ణంరాజు, రెల్లు గంగాధరం, చోడిశెట్టి బ్రహ్మానందం, పురుషోత్తం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాధా మనోహర్‌దాస్

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

అమృతమూర్తికి అశ్రునివాళి

శ్రీమతి కానుమిల్లి సూర్య వెంకటలక్ష్మీదేవి గారు
W/o (లేటు) కానుమిల్లి మాధవరావు గారు,
మరణం: 13-12-2025, రాజమండ్రి

ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను పంచి, మా ఉన్నతికై అహర్నిశలు శ్రమించిన మీ మరణం మాకు తీరని లోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కుమారుడు: డా॥ కానుమిల్లి శ్రీనివాసరావు - కోడలు: కానుమిల్లి రాజశ్రీ
కుమార్తెలు: జంపాల పద్మశ్రీ - అల్లుళ్లు: డా॥ సదాశివబ్రహ్మం జంపాల
చింతమనేని మాధవిరాణి - డా॥ చింతమనేని సురేష్

పెద్దకార్యం: ది.29-12-2025 సోమవారం, రాజమండ్రి, J.N.రోడ్‌లో సూర్య కన్వెన్షన్ హాల్‌నందు జరుగును. ఫోన్: 98482 91098

(c) eenadu

నడిసంద్రంలో బోటు మొరాయిస్తే గల్లంతే!

తమిళనాడు తరహాలో రెండు ఇంజిన్లతో మేలు

● గతంలో ఉప్పాడ, రంగాపేటకు చెందిన 12 మంది మత్స్యకారులు బోటుపై వేటకెళ్లారు. నడిసంద్రంలో ఇంజిన్ మరమ్మతులకు గురైంది. సముద్రంలో గాలివాటానికి ఆ బోటు ఎటుపోయిందో కూడా తెలియదు. చివరకు 12 రోజుల తర్వాత మత్స్యకారుల ఆచూకీ లభ్యమైంది.

● ఆర్థిక క్రితం ఎనిమిది మంది మత్స్యకారులు వేటకెళ్లగా ఇంజిన్ డెడిపోయి బోటు నిలిచిపోయింది. వెంట తీసుకెళ్లిన ఆహార పదార్థాలు అయిపోవడంతో రోజులో ఒక్కపూట మాత్రమే తింటూ ఆరోగ్యం క్షీణించి ఒడ్డుకి చేరుకున్నారు.

● ఇటీవల ఇక్కడి మత్స్యకారులు తమిళనాడు, కేరళ వెళ్లి అక్కడ బోటు మీద వేట విధానాలను పరిశీలించి వచ్చారు. తమిళనాడులో మాదిరిగా మెకనైజ్డు బోటుకు రెండు ఇంజిన్లు అవసరమని అంటున్నారు.

న్యూస్‌టుడే – కొత్తపల్లి

సముద్రంలోకి వెళ్లి వేటాడిన చేపలు తెచ్చుకుని అమ్ముకుంటేగాని మత్స్యకారులకు జీవనం గడవదు. వీరు సముద్రంలోకి వెళ్లి తిరిగి వచ్చే వరకు నమ్మకం లేని జీవితాలుగా మారాయి. విపత్తులు, కెరటాల ఉద్ధృతి తదితర కారణాలు వల్ల ప్రమాదాలు చోటుచేసుకుని మత్స్యకారులు గల్లంతు, ప్రాణాలు కోల్పోవడం వంటివి మనకు తెలిసిందే. నడిసంద్రంలో బోటుకు ఉన్న ఇంజిను మరమ్మతులకు గురైతే అది ఎటుపోతుందో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. గతంలో ఇలా ఇంజిను మొరాయించిన ఘటనలో

తమిళనాడులో రెండు ఇంజిన్లు ఉన్న బోటు

జిల్లాలో ఇదీ పరిస్థితి..	
మత్స్యకార కుటుంబాలు	30 వేలు
సముద్రంపై ఆధారపడిన	25 వేలు
సంప్రదాయ బోట్లు	419
మోటారు బోట్లు	3802
మెకనైజ్డ్ బోట్లు	489

బోట్లు ఒడిశా, పూరీ తదితర ప్రాంతాలకు వెళ్లిపోయాయి. ఎన్నో రోజుల తర్వాత మత్స్యకారులు స్వగ్రామాలకు చేరుకున్నారు.

కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో..

కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో బోట్లకు రెండు ఇంజిన్లు ఉంటాయి. ఒక ఇంజిన్ డెడిపోయినా రెండో దాన్ని వినియోగించి సురక్షితంగా ఒడ్డుకి చేరుకుంటారు. మన రాష్ట్రంలో ఈ విధానం లేకపోవడంతో మత్స్యకారులు గల్లంతు సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఇక్కడ కూడా రెండు ఇంజిన్ల విధానం పాటిస్తే సముద్రంలోకి వెళ్లే మత్స్యకారులు ధైర్యంగా ఉండొచ్చని మత్స్యశాఖ అధికారులు చెబుతున్నారు. ఉదయం వేటకెళ్లి సాయంత్రానికి వచ్చే చిన్నపాటి పడవలకు రెండు ఇంజిన్లు అవసరం ఉండదు. రోజుల తరబడి సముద్రంలో ఉండే మోటారు బోట్లు, మెకనైజ్డ్ బోట్లకు తప్పనిసరిగా రెండు ఇంజిన్లు ఉంటే మంచిది.

అంతరపంట.. ఆదాయమేనంట

న్యూస్‌టుడే, ఆత్రేయపురం

ఉద్యాన శాస్త్రవేత్తల సూచనలు, సలహాలతో పాటు తన అనుభవం జోడించి తక్కువ పెట్టుబడితో బొప్పాయి సాగు చేసి లాభాలు ఆర్జిస్తున్నారు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ఉచ్చిలి గ్రామానికి చెందిన భూపతిరాజు వెంకట సుబ్బరాజు. రసాయన ఎరువుల వాడకం గణనీయంగా తగ్గించి కంపోస్టు, ఇతర సేంద్రియ ఎరువులు వాడి భూమిని సారవంతం చేశారు. పసుపులో అంతర పంటగా బొప్పాయి వేశారు. పసుపు తీత అయ్యాక బొప్పాయి పంట చేతికొస్తుంది.

బొప్పాయి తోటలో భూపతిరాజు వెంకట సుబ్బరాజు

పెట్టుబడులు.. లాభాలు

సమాన దూరం ఉండేలా ఎకరాకు 250 మొక్కలు నాటారు. తైవాన్ రకానికి, గొర్రెల ఎరువుకు, కలుపు తీయడానికి, వాటి సంరక్షణకు కలిపి మొత్తం రూ.70 వేలు వెచ్చించారు. 8 నెలలకు పంట చేతికొచ్చింది. ఒక్కో చెట్టు నుంచి 40 కిలోల వరకు దిగుబడి వచ్చింది. మొత్తం మీద రూ.1.80 లక్షల వరకు ఆదాయం వచ్చింది. పెట్టుబడి రూ.40 వేలు పోను రూ.1.40 లక్షలు ఆదాయం వచ్చింది. ముందుగా వేసిన పసుపు పంట ద్వారా ఎకరాకు రూ.లక్ష వరకు ఆదాయం వచ్చింది.

స్ఫూర్తి

ఏటా పంటమార్పిడి

తోటలో నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటారు. బొప్పాయి సాగుకు డ్రిప్ ఇరిగేషన్ మంచి ఉపయోగకారిగా ఉంటుంది. ఏటా పంటమార్పిడి పద్ధతులు అవలంబిస్తుంటారు. కంద పంట సాగులో అధిక దిగుబడులు సాధించినందుకు త్రివేండ్రం దుంప పంటల పరిశోధన స్థాన అధికారుల నుంచి నాలుగేళ్ల క్రితం ఉత్తమ రైతు అవార్డు అందుకున్నారు.

రైతేరాజు

విత్తనశుద్ధితో ప్రయోజనాలు

తెలుసుకుందాం..

నల్లజర్ల, న్యూస్‌టుడే: ప్రస్తుతం దాళ్వా వరిసాగు రైతులు సమాయత్తమవుతున్నారు. ఈ క్రమంలో ముందుగా విత్తనశుద్ధి చేయడం ద్వారా నేల నుంచి సంక్రమించే తెగుళ్లు, పురుగు నుంచి పంటను రక్షించుకోవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం (వెంకట్రామన్నగూడెం) ప్రధాన శాస్త్రవేత్త విజయలక్ష్మి పేర్కొన్నారు. ప్రధానంగా అగ్గితెగులు, మాగుడు తెగులు నివారించుకోవచ్చు. మొలక దశలో కీటకాలు, రసంపీల్చే పురుగుల బారి నుంచి పంటను సమర్థంగా రక్షిస్తుంది. శుద్ధి చేసిన విత్తనాలు త్వరగా ఏకరీతిగా మొలకెత్తుతాయి. దీనివల్ల ఆరోగ్యకరమైన మొక్కలు వస్తాయి. తొలిదశలో ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకుని బలంగా పెరగడానికి సహాయపడతాయి. పంట ఆరోగ్యంగా పెరగడం వల్ల పెట్టుబడి తగ్గి అధిక, నాణ్యమైన దిగుబడి సాధించొచ్చు.

విత్తనశుద్ధి చేసిన ధాన్యం

పొలం గట్టుపై చిన్నారి రైతులు

పొలంలో ముద్దులొలికిన చిన్నారులు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: చిన్నారులు రైతుబిడ్డలుగా ఆకట్టుకున్నారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రామచంద్రపురంలోని రత్నంపేట బ్రహ్మం పాఠశాల విద్యార్థులు రైతుల వేషధారణతో పొలంలో పంటలు సాగుచేశారు. ప్రిన్సిపల్ పి.భాస్కరరావు చిన్నారులను పొలానికి తీసుకువెళ్లారు. సాగులో రైతులు పడే కష్టాలు, వారి పనితీరుపై అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారి రైతులు కాసేపు పొలం పనిలో నిమగ్నమయ్యారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ జి.శాంతి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

అమరావతికి మాజీ ప్రధాని వాజ్‌పేయీ విగ్రహం

కొత్తపేట, న్యూస్‌టుడే: ఈ నెల 25న అమరావతిలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేతుల మీదుగా ప్రారంభించనున్న మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటకు చెందిన శిల్పి డి.రాజకుమార్ వుడయార్ రూపొందించారు. మంగళవారం ఆయన కొత్తపేట శిల్ప కళారామంలో వివరాలు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరు విగ్రహాలు ప్రముఖ ప్రాంతాల్లో ప్రతిష్ఠించాలని భాజపా నాయకులు సంకల్పించారని, వాటిని రూపొందించే అవకాశం తనకు అందించడం గర్వకారణంగా ఉందన్నారు. వీటిని తయారు చేయడానికి నెల రోజుల సమయం పట్టిందని, ఇప్పటికే 5 విగ్రహాలు అందించామన్నారు. 14 అడుగుల ఎత్తు, 2 టన్నుల బరువు గల కాంస్య విగ్రహాన్ని తయారు చేసి పంపామన్నారు. దీన్ని ఈ నెల 25న అమరావతిలో కేంద్ర మంత్రి అమిత్‌షా ఆవిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు పాలూరి సత్యానందం, సంపతి కనకేశ్వరరావు, పాలూరి జయప్రకాష్, పాలాటి మాధవ స్వామి తదితరులు పాల్గొన్నారు.


14 అడుగుల కాంస్య విగ్రహం

సాగులో నూతన ఒరవడి

లక్ష్మణ ఫలం చెట్ల పెంపకం

రావులపాలెం గ్రామీణం: మెట్ట భూముల మైదాన ప్రాంతంలో కూడా లక్ష్మణ ఫలం సాగు చేయొచ్చని నిరూపిస్తున్నారు రావులపాలెం మండలం రావులపాడుకు చెందిన యువరైతు నెక్కంటి ధనశేఖర్. తండ్రి అమ్మినేటితో కలిసి రెండేళ్ల క్రితం కడియపులంక నుంచి 50 మొక్కలు తెచ్చి నాటారు. గతేడాది మొదటి దశలో కొంత మేర కాయలు రాగా ప్రస్తుతం పూర్తిస్థాయిలో పూత దిగింది. ఈ పంటకి మార్కెట్‌లో డిమాండ్ ఉండటంతో చెన్నై, కేరళ వంటి ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటారు. ఒక కాయ కేజీ నుంచి రెండు కేజీల వరకు బరువు ఉంటుంది. డిమాండ్‌ను బట్టి కేజీ రూ.300-400 వరకు ధర వస్తుంది. ఒక చెట్టు ఏడాదికి సుమారు 40 వరకు కాయలు దిగుబడి ఇస్తుంది. దీనిద్వారా ఖర్చులన్నీ పోను ఒక చెట్టు ద్వారా ఏడాదికి రూ.9 వేల వరకు ఆదాయం వస్తుందని రైతు చెబుతున్నారు.

గంగలకుర్రులో వరి దుబ్బులకు నిప్పు

కాల్చేయొద్దు.. కలియదున్నండి

మీ కోసం

అంబాజీపేట, న్యూస్‌టుడే: వరి పంటను కోసిన తరువాత మిగిలిన దుబ్బులకు చాలా మంది నిప్పు పెడుతున్నారు. ఇలా కాల్చడంతో కలియదున్నాలని అంబాజీపేట వ్యవసాయాధికారి కె.భర్గవ సాద్ సూచించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలో కర్బన శాతం తగ్గిపోతుంది. నేల ఉపరితలం నుంచి లోపలి వరకు 8 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగి పంటకు మేలుచేసే బ్యాక్టీరియా, ఫంగస్ నాశనమవుతాయి. కార్బన్‌డైఆక్సైడ్, మీథేన్, నైట్రస్ లేదా వంటి వాతావరణంలో వేడి అధికమవుతుంది. ఒక టన్ను పంట వ్యర్థాలను కాల్చడం వల్ల నేల ఉపరితలంలో 5 కిలోల నత్రజని, 2 కిలోల భాస్వరం, 2.5 కిలోల పొటాష్, కిలో సేంద్రియ కర్బనం నష్టపోతాం. రైతులు దీన్ని దృష్టిలో ఉంచుకుని వరిదుబ్బులను కాల్చకుండా కలియదున్నాలి.

పొగాకు తోటలో పురుగు నివారిద్దాం

గోపాలపురం, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని పలు గ్రామాల్లో వర్జీనియా పొగాకు నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే 90 శాతం పైబడి పూర్తి చేశారు. మొక్కలు పెద్దవయ్యే సమయంలో తోటలకు పురుగులు పట్టే అవకాశం ఉంది. సరైన యాజమాన్య పద్ధతులు పాటించకుంటే వీటి ఉద్ధృతి ఎక్కువై రైతు నష్టపోయే పరిస్థితి ఉందని గోపాలపురం, దేవరపల్లి వేలం నిర్వహణాధికారులు మీనా, హేమసుందర్ పేర్కొన్నారు. నాట్లు వేసిన తరువాత తోట చుట్టూ బంతి మొక్కలు నాటుకుంటే రెక్కల పురుగులు పొగాకుపై కాకుండా బంతి పువ్వులపై గుడ్లు పెడతాయి. హెక్టారుకు 12 చొప్పున లింగాకర్షక బుట్టలు పెట్టాలి. లద్దె పురుగు నివారణకు వేపగింజల కషాయాన్ని లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 5 ఎస్‌జీని పది లీటర్ల నీటిలో 5 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలి. శనగపచ్చ పురుగుల ఉద్ధృతి ఎక్కువగా ఉంటే ఫ్లూబెండియమైడ్ 480 ఎస్‌సీని 2.5 మి.లీ.ను పది లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఈ నెల చివరి వారం, జనవరి మొదటి వారం నాటికి కొన్ని పొలాల్లో పొగాకు రెలుపులు మొదలవుతాయి.

గోపాలపురంలో వర్జీనియా పొగాకు తోట

ముగిసిన జిల్లాస్థాయి ఉపాధ్యాయ క్రీడోత్సవం

కొత్తపేట: ఉపాధ్యాయులు విద్యా బోధనతో పాటు క్రీడల్లోనూ ముందుండటం అభినందనీయమని జిల్లా సమగ్రశిక్షా కోఆర్డినేటర్ జి.మమ్మి అన్నారు. మంగళవారం కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి ఉపాధ్యాయ క్రీడోత్సవాలు ముగిశాయి. ఆమె మాట్లాడుతూ మహిళల త్రోబాల్‌లో పి.గన్నవరం మండలం గెలుపొందగా అమలాపురం మండలం రన్నర్‌గా నిలిచారని, పురుషుల క్రికెట్‌లో ఉప్పలగుప్తం మండలం గెలుపొందగా కపిలేశ్వరపురం మండలం రన్నర్‌గా నిలిచారని తెలిపారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ మిద్దె ఆదినారాయణ, కొత్తపేట ఉపవిద్యాధికారి లక్ష్మణమూర్తి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

విజేత జట్టుతో అధికారులు, క్రీడాకారులు

యార్డు ఉన్నా రోడ్డుపైనే విక్రయాలు

రావులపాడు అరటి మార్కెట్ యార్డులో గెలల విక్రయాలు చేసుకునేందుకు విశాలమైన స్థలం ఉంది. కానీ కొందరు వ్యాపారులు రోడ్డుపై రైతులను ఆపి బేరాలు సాగిస్తున్నారు. దీంతో రాకపోకలు సాగించేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఇలా చేస్తే జరిమానా విధించేవారు. యార్డు సిబ్బంది దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లగా ఆవరణలోనే గెలలవిక్రయాలు జరిపేలా చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, రావులపాలెం గ్రామీణం**

రహదారి భద్రత నియమాలు పాటించాలి: డీటీవో

అంబాజీపేట, న్యూస్‌టుడే: రహదారి భద్రత నియమాలు పాటించాలని జిల్లా రవాణాశాఖాధికారి డి.శ్రీనివాసరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి ఎ.ఉదయభాస్కర్ కోరారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జడ్పీ ఉన్నత పాఠశాలలో కోనసీమ వినియోగదారుల సమాఖ్య ఛైర్మన్ అరిగెల బలరామ్మూర్తి అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రహదారి నియమాలతో పాటు తూనికలు, కొలతలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా మార్కెటింగ్‌శాఖ అధికారి కె.విశాలాక్షి మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. తొలుత రవాణాశాఖాధికారి విద్యార్థుల తల్లిదండ్రులు కొందరికి శిరస్త్రాణాలు అందించారు. వివిధ పోటీల్లో విజేతలకు ఏఈ కవిత, సబ్‌ఇంజినీరు మోహన్‌లు బహుమతులు అందజేశారు. స్థానిక ఉపాధ్యాయుడు డి.వెంకటరామారావును సత్కరించారు. సమగ్రశిక్షా ఏపీడీ జి.మమ్మి, ఎంపీపీ డి.వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు వరలక్ష్మి, ఏఎంసీ కార్యదర్శి రమేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా రవాణాశాఖాధికారి డి.శ్రీనివాసరావు

ప్రగతి రథచక్రం పొదుపు మంత్రం

విద్యుత్తు వినియోగంలో రాజోలు డిపో ఆదర్శం

న్యూస్‌టుడే, రాజోలు, మామిడికుదురు

ఇంధనం ఏదైనా పొదుపుగా వాడితే అన్నివిధాల మేలు. విద్యుత్తు ఆదాలో రాజోలు ఆర్టీసీ డిపో రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకాన్ని కైవసం చేసుకుంది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్ నుంచి రాష్ట్ర శక్తి పరిరక్షణ మిషన్(ఏపీఎస్ఈసీఎం) ద్వారా పురస్కారాన్ని అందుకుంది.

ఇలా సాధించారు..

ఇంధన పొదుపు, సామర్థ్యాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శక్తి పరిరక్షణ మిషన్ లక్ష్యాల సాధన దిశగా రాష్ట్ర స్థాయిలో పురస్కారాలతో ప్రోత్సాహాన్ని ఇస్తోంది. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ, స్టేట్ డిజిగ్నేటెడ్ ఏజెన్సీలు శక్తి ప్రమాణాలను నిర్దేశించి పునరుత్పాదక ఇంధన అభివృద్ధికి తోడ్పడుతున్నాయి. రాజోలు ఆర్టీసీ డిపో, బస్టాండ్‌లో గతంలో సోడియం, మెర్క్యురీ దీపాలు 10, 30 వరకు పాత ట్యూబు లైట్లు, పంకాలతో ఎక్కువ విద్యుత్తు ఖర్చయ్యేది. వాటి స్థానంలో ఎల్ఈడీ దీపాలు, తక్కువ విద్యుత్తు వినియోగంతో తిరిగే పంకాలను వాడుతున్నారు. 2022-23లో 3,916 యూనిట్ల వినియోగం ఉంటే 2024-25లో 2,458కి తగ్గగా 1,458 యూనిట్లు ఆదా అయ్యాయి.

పురస్కారంతో ఆర్టీసీ డిపో మేనేజర్ జేమ్స్‌కుమార్

దోహదపడిన అంశాలు..

డిపో, బస్టాండ్ ఆవరణను రోజూ శుభ్రంగా ఉంచడం, గాలి, వెలుతురు ప్రసరించేలా చేయడం, పార్కింగ్ స్థలాన్ని చక్కగా ఉపయోగించుకోవడం వల్ల ఆవరణ అంతా తక్కువ దీపాల వెలుతురులోనూ స్పష్టంగా కనిపిస్తోంది. అలానే మొక్కలు నాటడం, చెట్ల పెంపకం ద్వారా పర్యావరణ సమతుల్యంతో చక్కని వాతావరణం ఏర్పడింది.

ఆదాయం వృద్ధి..

రాజోలు డిపోలో 23 పల్లెవెలుగు, 16 హైటెక్, 7 ఏసీ, 2 అల్ట్రా సర్వీసులు వెరసి 48 బస్సు సర్వీసులు ఉన్నాయి. గతేడాది 4.91 లక్షల మంది ప్రయాణించగా, ఈ ఏడాది నవంబరు వరకు 5.30 లక్షల మంది ప్రయాణాలు చేశారు. ఆ ప్రకారం 61 నుంచి 73 శాతానికి ప్రయాణికుల సంఖ్య పెరిగింది. ఆదాయం పరంగా చూస్తే గత ఏడాది కిలోమీటరుకు (ఈపీకే) రూ.39.54 ఉండగా, ఈ ఏడాది రూ.42.26కి వృద్ధి చెందింది.

అందరి సమన్వయంతో..

డిపోలో విద్యుత్తు పొదుపులో అందరి సహకారంతో రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో నిలిచి పురస్కారాన్ని అందుకున్నాం. ఇదే స్ఫూర్తితో ఇంధన వనరులను అన్నివిధాల మరింత పొదుపు చేసేందుకు కృషి చేస్తాం.

-జి.జేమ్స్‌కుమార్, డీఎం, రాజోలు

దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక రైతన్న: మంత్రి సుభాష్

రామచంద్రపురం, న్యూస్‌టుడే: దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక రైతన్నేనని పేర్కొంటూ జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా అన్నదాతలకు మంత్రి వాసంశెట్టి సుభాష్ మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. రైతుల శ్రమే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని, రైతులకు దేశం రుణపడి ఉందన్నారు. అన్నదాత శ్రమకు తగిన గౌరవం, పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే కూటమి ప్రభుత్వ బాధ్యతని పేర్కొన్నారు.

నేడు క్రాస్‌కంట్రీ ఛాంపియన్‌షిప్

పెద్దాపురం, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం పెద్దాపురం పట్టణంలో ఏపీ రాష్ట్ర క్రాస్‌కంట్రీ ఛాంపియన్‌షిప్-2025 నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు టీవీఎస్ రంగరావు తెలిపారు. ఈ పోటీల్లో వివిధ జిల్లాల నుంచి సుమారు 400 మంది క్రీడాకారులు పాల్గొంటారన్నారు. అండర్ 16, 18, 20 బాలబాలికలు, 20 సంవత్సరాలు దాటిన మహిళలు, పురుషుల విభాగాల్లో 2 కేఎం, 4 కేఎం, 6 కేఎం, 8కేఎం, 10 కేఎం పరుగు పోటీలు లూథరన్ ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభమై కట్టమూరు రహదారి వరకు సాగుతాయన్నారు. ఎంపికైన క్రీడాకారులు జనవరిలో ఝార్ఖండ్‌లోని రాంచీలో జరిగే జాతీయస్థాయి పోటీలకు హాజరవుతారన్నారు.

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

LIC HFL LIC HOUSING FINANCE LTD

#36-10-25/1, మొదటి అంతస్తు, సూర్య ప్రైమ్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) యొక్క అధీకృత అధికారిగా క్రింద సంతకందారు ఆస్తిక ఆస్తులు యొక్క సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(12) క్రింద అందించబడిన అధికారములను అమలు చేయుటకు రూల్ 3 ని చదవండి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని క్రింది ఋణగ్రహీతలు / తనఖాదారులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. కావున ఋణగ్రహీతలు / తనఖాదారులు తెలియజేసిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున క్రింది సంతకందారుడు పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించి ఈ క్రింది ఆస్తిని భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు.

1 ఋణగ్రహీత పేరు : శ్రీ కట్టా అప్పల సురేష్ బాబు & శ్రీ కట్టా సత్య బాబా (సహ-ఋణగ్రహీత)
లోన్ ఖాతా నెం.: 711200004506 ఏరియా ఆఫీస్: రాజమండ్రి
ఆస్తి చిరునామా మరియు వివరములు : ఆంధ్రప్రదేశ్, అంబేడ్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం, కమనగరువు, గణేష్ నగర్ వద్ద గల విస్తీర్ణం 164.66 చ॥గ॥లు లోని డి.నెం.2-225తో ఉన్న నివాస యోగ్యమైన ఇల్లు. హద్దులు: ఉత్తరం : 14 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: కుంచె గారికి చెందిన భూమి, తూర్పు : దొమ్మేటి సత్యనారాయణ గారి స్థలం, పడమర : కొనుగోలుదారుని యొక్క మిగిలిన స్థలం.

బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Account Number : LHFLVK711200004506, IFSC Code : HDFC0004011
Bank : HDFC Bank, Seethammadhara, VSP, Beneficiary Name : LIC Housing Finance Ltd Colections AC CMS1, Visakhapatnam

రిజర్వు ధర : రూ.47,90,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ.4,79,000/-

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://www.bankeauctions.com
ఆస్తి తనిఖీ కొరకు తేదీ & సమయం	08.01.2026 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ మధ్యన
టెండరు / బిడ్ సమర్పించుటకు చివరి తేదీ	27.01.2026 సా॥ 04.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేదీ మరియు సమయం	28.01.2026 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ వరకు

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / ఆస్తి (SARFAESI, ACT 2002 నందు నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వారు సీల్డ్ కవర్/లు లేదా ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తిని "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఆహ్వానించుచున్నారు.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ చెప్పబడినవి

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించ వీలులేని", ప్రాతిపదిక పై మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లి., వారిచే ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి., వారిచే నిర్వహించబడును.
2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ https://www.bankeauctions.com నందు నమోదు చేసుకొనవలెను మరియు వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఉచితముగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తి గల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడరు మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి., ప్లాట్ నెం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గురుగ్రాం 122003, హెల్ప్‌లైన్ సపోర్ట్ టీమ్ : 91-7191981124/25/26, శ్రీ ధరణీ కృష్ణ, ఫోన్ నెం.99481 82222, ఇ-మెయిల్ : andhra@c1india.com సంప్రదించగలరు.
3) బిడ్ పెంపుదల కొరకు ఒక్కొక్క బిడ్‌కు రూ.10,000/- పొడిగింపబడును.
4) పైన పేర్కొన్న తేదీలలో ముందస్తు అపాయింట్‌మెంట్ కొరకు పైన పేర్కొన్న అస్తుల తనిఖీని చేసుకోవచ్చు. ఇతర వివరములకు కొరకు సంప్రదించుటకు ఫోన్ నెం. : 9348222077 & 9000056563

ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి"., at https://www.bankeauctions.com వారి వెబ్‌సైట్ దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును.

తేది : 23.12.2025, ప్రదేశం : రాజమండ్రి సం/- అధీకృత అధికారి, LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

విద్యార్థుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 8 నుంచి 10 తరగతులు, ఇంటర్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌కు సంబంధించిన మూడోదశ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉన్నత విద్య తర్వాత తమ అభిరుచికి తగిన ఉద్యోగాలు సాధించేందుకు ఉన్న అవకాశాలను వివరించి తగిన విధంగా సంసిద్ధులను చేస్తామన్నారు. ప్రతి నెల జరిగే తల్లిదండ్రుల కమిటీ సమావేశంలో ఈ విషయాలను వివరించి, వారి అభిప్రాయాలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

కొబ్బరి ఆధారిత పరిశ్రమల స్థాపనకు కృషి

అమలాపురం కలెక్టరేట్: జిల్లాలో కాయర్ ఆధారిత పరిశ్రమ స్థాపనకు అవకాశాలు మెండుగా ఉన్నాయని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో పరిశ్రమలు, ఉద్యాన శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలన్నారు. కొబ్బరితో 44 రకాల ఉత్పత్తులను తయారు చేయవచ్చునని అన్నారు. ఉద్యాన శాఖ అధికారి రమణ, ఏపీఐఐసీ అధికారి రమణారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	17,000
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో	
ఫారం రేటు	135-00
రిటైల్ లైవ్	162-00
డ్రెస్డ్	235-00
స్కిన్‌లెస్	267-00

ఏడేళ్ల తర్వాత హత్య కేసు నిందితుల అరెస్ట్

రాజోలు, న్యూస్‌టుడే: హత్య జరిగిన ఏడేళ్ల తర్వాత నిందితులు పోలీసులకు చిక్కిన ఘటన రాజోలు మండలం సోంపల్లిలో చోటుచేసుకుంది. వివరాలను సీఐ టి.వి.నరేష్‌కుమార్, ఎస్సై బి.రాజేష్‌కుమార్ మంగళవారం వెల్లడించారు. సోంపల్లికి చెందిన కామాడి వీరరాఘవులు(46) 2018 ఏప్రిల్ 5న హత్యకు గురయ్యాడు. ఇతను చెడు వ్యసనాలకు బానిసై ఇంట్లో వస్తువులు అమ్మి మద్యం తాగుతుండేవాడు. గ్రామానికి చెందిన కొప్పాడి శ్రీనివాస్ ఇంట్లోని దుప్పటిని మృతుడు దొంగిలించాడు. ఈ విషయమై కొప్పాడి శ్రీనివాస్, కొప్పాడి శ్రీను, జగతాని పల్లపరాజుతో ఘర్షణ జరిగింది. కొప్పాడి శ్రీనివాస్ మద్యం సీసాతో వీరరాఘవులు తలపై కొట్టడంతో గాయమైంది. కోమాలోకి వెళ్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని పూడ్చి పెట్టిన 20 రోజుల తర్వాత అనుమానం వచ్చి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దేహాన్ని వెలికితీసి శవపంచనామా నిర్వహించారు. అప్పటి నుంచి నిందితులు ముగ్గురూ చరవాణులు వాడకుండా హైదరాబాద్, ఇతర ప్రాంతాల్లో పనిచేసుకుంటూ జీవిస్తున్నారు. ఇటీవల ఎస్పీ రాహుల్‌మీనా ఆదేశాల మేరకు కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్ పర్యవేక్షణలో కేసు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ క్రమంలో సోంపల్లి రేవులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. మూడవ నిందితుడు పల్లపరాజు గతంలోనే మృతిచెందాడు. కేసును ఛేదించిన సీఐ, ఎస్సై, కానిస్టేబుళ్లు కిశోర్, రమణ, అప్పలరాజు, కుమార్‌ను ఎస్పీ అభినందించారు.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact

9000180626, 9989993175

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph :81422 92071.

బంగారం బ్యాంకుల్లో, ముత్తూట్, మనప్పురం ఏ ప్రైవేట్‌సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్‌క్యాష్ ✆ 9849138626

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీకి పర్సనల్‌లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ 7386201191

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, Saripalli Rajendra, W/o. Vithanala Appa Rao, R/o:17-6-12, 1st St. Sanjay Nagar, Kakinada, Kakinada Dist. A.P. I have changed my name after marriage From Saripalli Rajendra (old name) to Vithanala Indira (new name) for all record purposes.

JOBS

జై గణేష్ సెక్యూరిటీ తణుకులో విజిలెన్స్ ఆఫీసర్ 7గురు(Ex Service only) జీతం:28,000/- గన్ మేన్ 3 మెంబర్స్ జీతం: 33,000/- వయసు 50సం॥లోపు, PF & ESI W/H, 8 గం॥ డ్యూటీ ✆ 95818 58667

కాకినాడ జిల్లాలో MNC లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థకు, న్యూఏజెంట్స్ రిక్రూట్‌మెంట్ చేయడానికి 2సం॥ మార్కెటింగ్ అనుభవం కలిగిన ఫీల్డ్‌ఎగ్జిక్యూటివ్స్ (M/F) (ఫుల్/పార్ట్ టైం), టెలీకాలర్(F)-1 ఫుల్ టైం కావలెను. 9515238261

రాజు న్యూరో హాస్పిటల్, రాజమండ్రినందు పనిచేయుటకు హాస్పిటల్ సూపర్‌వైజింగ్‌లో అనుభవం కలిగిన ★సూపర్‌వైజర్లు డే షిఫ్ట్ మరియు నైట్ షిఫ్ట్‌లోకి కావలెను. ✆ 9885396111

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-95 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

తీరంలో తాగునీటి వెతలు రానివ్వం: ఎమ్మెల్యే వరప్రసాద్

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: తీరప్రాంత గ్రామాలకు తాగునీటి ఇబ్బంది రానివ్వమని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. అంతర్వేది దేవస్థానం, కేశవదాసుపాలెంలో మంజూరైన నాలుగు తాగునీటి ట్యాంకుల నిర్మాణానికి మంగళవారం భూమిపూజ చేశారు. అంతర్వేది దేవస్థానం నంబర్ రూ.17.88 కోట్లతో ఆర్‌డబ్ల్యూఎస్ ప్రాజెక్టు తయారైందని, దీనిని వచ్చే నెలలో ప్రారంభించడానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. స్థానికులతో పాటు పల్లిపాలెం, అంతర్వేదికర, గొంది గ్రామాలకు చెందిన సుమారు 30 వేల మంది దాహార్తి తీరనుందని చెప్పారు. అనంతరం స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సాయి బాబారాజు, పెదపూడి, చినబాబురాజు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

అంతర్వేది, న్యూస్‌టుడే: గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఛైర్మన్ ఈశ్వరరాజువర్మ(సాయిబాబారాజు) అన్నారు. రాజోలు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్యతో కలిసి అంతర్వేది లక్ష్మీనరసింహస్వామిని మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదాశీర్వచనం పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముప్పర్తి నాని, పోతురాజు కృష్ణ, పోతాబత్తుల శ్రీను, మానుపాటి సూరిబాబు, తాడి సత్యనారాయణ, ఎస్.నాని, తాడి మోహన్ పాల్గొన్నారు.

త్రోబాల్ జిల్లాస్థాయి విజేత 'పి.గన్నవరం'

పి.గన్నవరం మండల మహిళా ఉపాధ్యాయుల త్రోబాల్ జట్టు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. మంగళవారం కొత్తపేటలో జరిగిన పోటీల్లో విజయం సాధించారు. సమగ్రశిక్షా ఏపీసీ జి.మమ్మి, డీవైఈవో రామలక్ష్మణమూర్తి చేతుల మీదుగా కప్పును అందుకున్నారు. జట్టు కెప్టెన్‌గా ముంగండ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని దామిశెట్టి గీతాకల్యాణి వ్యవహరించారు. – న్యూస్‌టుడే, పి.గన్నవరం

బాల్య వివాహ రహిత రాష్ట్రమే లక్ష్యం

బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌పై అవగాహన కార్యక్రమాన్ని ఇరుసుమండ జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలు ప్లకార్డులు పట్టుకుని గ్రామంలో ర్యాలీ, మానవహారం ఏర్పాటు చేశారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ప్రధానోపాధ్యాయుడు బి.మెహర్‌మూర్తి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సరోజిని, డి.హైమవతి, విజయభారతి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, మలికిపురం

అన్నదాతలను ప్రతిఒక్కరూ గౌరవించాలి

రైతులను ప్రతిఒక్కరూ గౌరవించాలని కళాశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పోతంశెట్టి కనకరెడ్డి అన్నారు. రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ రైతు దినోత్సవం నిర్వహించారు. పంట ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పలువురిని సత్కరించారు. ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, పెచ్చేటి చిన్నారావు, గెద్దం శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ అధికారి అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం

రైతుల ఖాతాల్లో వడ్డీ రాయితీ జమ

మామిడికుదురు, న్యూస్‌టుడే: 2024-25 సంవత్సరానికి వ్యవసాయ రుణాలను సకాలంలో చెల్లించిన 104 మంది రైతులకు వడ్డీ రాయితీగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.2.85 లక్షలు వారి ఖాతాల్లో జమ చేసినట్లు నగరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఛైర్మన్ అలీ శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. సొసైటీలో అన్ని రకాల ఎరువులను సిద్ధం చేసినట్లు చెప్పారు. పశువుల దాణా కూడా అందుబాటులో ఉంచామన్నారు.

జీవనప్రమాణ పత్రాలు అందజేయాలి

రాజోలు: ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, కుటుంబ పింఛనుదారులు తమ వార్షిక జీవన ప్రమాణ ధ్రువపత్రాలను జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28 లోపు అందజేయాలని రాజోలు సబ్ ట్రెజరీ అధికారి యం.డి.అహ్మద్‌వలీ కోరారు. జీవన్ ప్రమాణ్ పోర్టల్, వ్యక్తిగత సీఎఫ్ఎంఎస్ లాగిన్ గాని ద్వారా లేకుంటే ఖజానా కార్యాలయంలో స్వయంగా గాని సమర్పించాలన్నారు.

29న పాలకమండలి ప్రమాణస్వీకారం

ఆత్రేయపురం: ఈ నెల 29న వాడపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానం నూతన పాలకమండలి ప్రమాణస్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు కోరారు. మంగళవారం తెదేపా కార్యకర్తలు, నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అధ్యక్షతన నిర్వహించే కార్యక్రమానికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ఆత్రేయపురం: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌లోని నిజాంపేటకు చెందిన బొందిలి భరద్వాజ్‌సింగ్ కుటుంబ సభ్యులు రూ.36 వేలు, నిడదవోలు మండలం సమిశ్రగూడెం గ్రామానికి చెందిన విజ్ఞాన్ వికాస్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ అధినేత రూ.25 వేలు విరాళం మంగళవారం అందజేశారు. వీరికి దేవస్థానం అధికారులు స్వామి వారి చిత్రపటం అందజేసి అభినందించారు.

డిగ్రీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

మలికిపురం: స్థానిక ఎమ్వీఎన్, జేఎస్ అండ్ ఆర్వీఆర్ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. నాలుగు సంస్థల ప్రతినిధులు హాజరై బీఏ, బీకాం, బీఎస్సీ, బీసీఏ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. 164 మంది ఉద్యోగాలు సాధించినట్లు ప్రిన్సిపల్ కె.ఆనందమహాని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట:90323 93884

దోమల నివారణకు చర్యలు

స్పందనకు వందనం

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: కొమరాజులంకలో దోమలు పెరిగిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వారి సమస్యను పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి దృష్టికి తీసుకుని వెళ్లగా దోమల నివారణకు మందు చల్లించారు.

వెండి సాయి ప్రతిమ బహూకరణ

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఆత్రేయపురం మెరకవీధి సాయిబాబా ఆలయానికి గ్రామానికి చెందిన గాదిరాజు జోగేష్‌వర్మ, భావనలక్ష్మి దంపతులు మంగళవారం రూ.1.25 లక్షల విలువగల వెండి సాయిబాబా ప్రతిమను బహూకరించారు. ఆలయ కమిటీ సభ్యుడు ఇసుకపల్లి సుబ్బరాజు పాల్గొన్నారు.

కమనీయం.. శ్రీవారి కల్యాణం

ఆత్రేయపురం: లక్ష్మీ వేంకటేశ్వరస్వామి, ర్యాలి జగన్మోహినీ కేశవ స్వామివార్ల మాసకల్యాణ మహోత్సవం మంగళవారం ఉదయం కమనీయంగా జరిగాయి. ఈ సందర్భంగా కంకణ, సూత్ర, యజ్ఞోపవేత ధారణ, తలంబ్రాల క్రతువును అర్చకస్వాములు నిర్వహించారు. దేవస్థానం అధికారులు గోరింట వినయ్ కుమార్‌రాజు, బీవీ రమణమూర్తి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు.

యువ.. సేవకు తోవ

రామరాజులంకకి చెందిన సందీప్ కుటుంబానికి సాయం అందిస్తున్న బెటర్‌లైఫ్ సంస్థ సభ్యులు
– న్యూస్‌టుడే, మలికిపురం, రాజోలు

తమ చదువు, తెలివితేటలు సమాజానికి ఉపయోగపడేలా.. అభాగ్యులకు ఆసరాగా నిలిచేలా తమవంతు బాధ్యత నిర్వహిస్తున్నారు రాజోలు నియోజకవర్గానికి చెందిన పలువురు యువత. గ్రామాల్లో సంఘాలుగా ఏర్పడి స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారు. నిరుపేదలను ఆర్థికంగా ఆదుకుంటూ ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

బెటర్‌లైఫ్ సర్వీస్ పేరుతో..

మలికిపురం మండలం శంకరగుప్తం గ్రామానికి చెందిన ఆచంట పండు, సాగిరెడ్డి గణేశ్, ఆచంట దుర్గాకృష్ణప్రసాద్, ఆచంట రమేశ్ తదితర ఏడుగురు యువకులు కలిసి 2021లో బెటర్‌లైఫ్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేశారు. కరోనా సమయంలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు, కష్టాల నేపథ్యంలో కుటుంబాలను ఆదుకోవడానికి నడుం బిగించారు. వారితో పాటు బంధువులు, స్నేహితులు ఇళ్లల్లో పెళ్లిళ్లు, పుట్టినరోజు, బారసాల వంటి శుభకార్యాలను పురస్కరించుకుని ఇచ్చే నగదును సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. ఏదైనా అనారోగ్యానికి గురైే, ప్రమాదాల్లో అవయవాలు కోల్పోయిన వారికి రూ.10 వేల చొప్పున అందిస్తున్నారు. ఇప్పటివరకు 243 కుటుంబాలకు రూ.23.50 లక్షలు అందించారు. తమ అసోసియేషన్‌కు బ్యాంకు ఖాతాలో రూ.లక్ష ఫిక్స్‌డ్ డిపాజిట్ ఉందని సభ్యులు తెలిపారు.

ఆర్థిక సాయం అందిస్తున్న గల్ఫ్ శెట్టిబలిజ యువ శక్తి సేవా సంస్థ సభ్యులు

నిరుపేదల వైద్య సేవలో..

పేద ప్రజల వైద్యానికి ఆర్థిక సాయం అందిస్తూ సమాజ సేవలో ముందడుగు వేస్తోంది గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవా సంస్థ. ఏడు సంవత్సరాల క్రితం కట్టా భాస్కర్ దీన్ని స్థాపించి అధ్యక్షుడిగా ఉన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఇప్పటివరకు 110 కార్యక్రమాలు చేపట్టారు. రూ.80 లక్షల వరకు పేద కుటుంబాల వైద్య ఖర్చుల నిమిత్తం అందించారు. 40 మందితో ఏర్పాటైన సంస్థలో ఇప్పుడు 80 మంది(గల్ఫ్ దేశాల్లోని వారితో సహా) సభ్యులు ఉన్నారు. కేశనకుర్రులో ఓ నిరుపేద కుటుంబానికి చెందిన యువతికి రూ.50 వేలు కట్నంగా ఇచ్చి పెళ్లి చేశారు. అన్ని కులాల్లోని పేదలందరికీ ఆర్థిక సాయం అందజేస్తున్నామని సంస్థ ఆర్గనైజర్లు గుబ్బల శ్రీనివాస్, బైరిశెట్టి వెంకటరమణ తెలిపారు.

ధాన్యం మిల్లుల కాలుష్యంపై పరిశీలన

ఆలమూరు, న్యూస్‌టుడే: ఆలమూరులోని పాపయ్యకాలనీ, పరిసర ప్రాంతాల్లో ధాన్యం మిల్లుల నుంచి వెలువడుతున్న పొగ, కాలుష్యంపై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ ఎం.బి.ఎస్.శంకరరావు, ఏఈ శ్రీప్రణీత పరిశీలించారు. కాలనీ వాసులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని అంశాలు పరిశీలించామని, ఉన్నతాధికారులకు నివేదించి తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

యూరియా పంపిణీ

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: రైతులకు అందించేందుకు యూరియా సమృద్ధిగా ఉందని ఆత్రేయపురం సహకార సంఘం అధ్యక్షుడు ముదునూరి రామభద్రరాజు తెలిపారు. మంగళవారం పలువురు రైతులకు పంపిణీ చేశారు. మండలంలోని అన్ని సహకార సంఘాల్లో యూరియా అందుబాటులో ఉంచారని చెప్పారు. కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం ఛైర్మన్ వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా మురుగు కాలువ పనులు

అంబాజీపేట, న్యూస్‌టుడే: పుల్లేటికుర్రు-ఇరుసుమండ గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న మురుగుకాలువ పనులను మంగళవారం చేపట్టారు. ఇక్కడి సమస్యను ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ దృష్టికి సర్పంచి అక్కిశెట్టి నాగమణి తీసుకెళ్లారు. ఆయన సహకారంతో జగ్గన్నతోట ప్రభల తీర్థం జరిగే ప్రాంతం నుంచి పుల్లేటికుర్రు, ఇరుసుమండ ఎగువ కౌశిక నది నుంచి మురుగునీరు దిగేందుకు పెద్దతూరలతో పాటు పైపులైన్లు ఏర్పాటు చేశారు. మురుగు కాలువలో చెత్త, వ్యర్థాలు, తూడు పెరిగిపోయి నీరు వెళ్లేందుకు ఆస్కారం లేకుండా ఉండేది. శుభ్రం చేసి నీరు మళ్లించేందుకు సిద్ధం చేశారు. సర్పంచులు నాగమణి, జల్లి బాలరాజు, మాజీ సర్పంచి నూకపెయ్యి చిన్న, అక్కిశెట్టి వీరవెంకటసత్యనారాయణ(పెద్ద) తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారి

నందంపూడి పంచాయతీ పరిధి అమ్మవారితోట రహదారి అధ్వానంగా మారింది. నిర్మించిన కొన్నాళ్లకే పాడైపోయింది. అర కిలోమీటరు మేర దిగబడిపోయింది. దీంతో ప్రయాణికులతో పాటు ప్రజలు రాకపోకలు సాగించేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై సర్పంచి పితాని మంగాదేవిని వివరణ కోరగా రహదారి అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేసి పంపుతామన్నారు.
– న్యూస్‌టుడే, అంబాజీపేట

అసంపూర్తి భవనం.. అందని వైద్యం

సఖినేటిపల్లి పీహెచ్‌సీ భవనం అసంపూర్తిగా నిలిచిపోయింది. గత ప్రభుత్వ హయాంలో రూ.1.5 కోట్లతో పనులు ప్రారంభించారు. 70 శాతం పూర్తికాగా మిగిలిన గుత్తేదారునికి నిధులు అందకపోవడంతో మధ్యలో నిలిపేశారు. ప్రస్తుతం గృహనిర్మాణ శాఖ భవనంలో వైద్యులు సేవలందిస్తున్నారు. దీనిపై ఆర్‌అండ్‌బీ జేఈ సురేష్ వివరణ కోరగా నిధులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. – న్యూస్‌టుడే, సఖినేటిపల్లి

తెగిపడిన విద్యుత్తు తీగ

లొల్ల గ్రామ పంటపొలాల్లో మంగళవారం ఉదయం 11 కేవీ విద్యుత్తు తీగ అకస్మాత్తుగా తెగిపడింది. సాయంత్రమైనా సరిచేయలేదు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని ఆ శాఖ సిబ్బందికి తెలియజేసినా పట్టించుకోలేదని రైతు సిద్ధిరెడ్డి వాపోయారు. ప్రమాదం వాటిల్లకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై ఏఈ అశోక్ మాట్లాడుతూ తీగను సరిచేస్తామని చెప్పారు.
– న్యూస్‌టుడే, ఆత్రేయపురం

కాలువ పొంగి.. రోడ్డు జలమయం

రాజోలు కోర్టు వీధిలో మురుగు కాలువ పొంగడంతో రోడ్డు జలమయమైంది. వ్యర్థాలు అడ్డుపడి మురుగు పారక ఈ పరిస్థితి ఏర్పడింది. ఆ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతోంది. ప్రజలు, విద్యార్థులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి రెహ్మాన్‌ను వివరణ కోరగా డ్రెయిన్‌లో పేరుకుపోయిన పూడికను తొలగిస్తామన్నారు. – న్యూస్‌టుడే, రాజోలు

ఎక్కడ చూసినా కుక్కల గుంపులే..

పి.గన్నవరం మంగళవారపు సంతలో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఎవరైనా చూసుకోకుండా వాటిపై అడుగువేస్తే అంతే సంగతులు. ఎక్కడపడితే అక్కడ గుంపులుగా పెరిగిపోయి ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. రెండు రోజుల వ్యవధిలో పి.గన్నవరం మండలంలో ఏకంగా 21 మందిని కరవడంతో వారంతా స్థానిక సామాజిక ఆసుపత్రిలో చికిత్స పొందారు. వీటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అంతా కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పి.గన్నవరం

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

సత్యనారాయణ, శ్రీనివాసరావు

మామిడికుదురు, న్యూస్‌టుడే: పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శిగా యెరుబండి వెంకటసత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిలర్‌గా మట్టా శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, విద్యాభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని మామిడికుదురులో మంగళవారం వారు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ మండల శాఖ నాయకులు వారికి అభినందనలు తెలిపారు.

అభ్యసన సామగ్రి పంపిణీ

మలికిపురం, న్యూస్‌టుడే: గూడపల్లిపల్లిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన దొంగ మహేశ్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను సమకూర్చారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో వీటిని అందజేశారు. దొంగ దుర్గాప్రసాద్, సర్పంచి పెచ్చెట్టి నరసింహస్వామి, ప్రధానోపాధ్యాయుడు ఎ.రామచంద్రరావు, యూటీఎఫ్ నాయకులు రత్నకుమార్ పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు చేయూత

పి.గన్నవరం, న్యూస్‌టుడే: పోతవరం శివారు మాతవారిపేటలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన కుటుంబాలకు యూటీఎఫ్ మండల శాఖ చేయూతనిచ్చింది. మాత చంద్రరావు, మాత మీరయ్య కుటుంబాలకు దుస్తులు, బియ్యం, నిత్యావసర సరకులు అందించారు. నాయకులు కె.సురేష్‌కుమార్, నక్కా వీరవెంకటప్రసాద్, డి.రామకృష్ణ పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు వినతి

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా నియమితులైన ముంగండ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ అంబటి భూలక్ష్మి మంగళవారం అమలాపురంలో కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌ను కలిసి సత్కరించారు. చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

రెడ్డి సుబ్రహ్మణ్యానికి సత్కారం

పుష్పగుచ్ఛం ఇస్తున్న పల్లంరాజు

కొత్తపేట, న్యూస్‌టుడే: తెదేపాను మరింత బలోపేతం చేయాలని పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం కొత్తపేటలోని స్వగృహంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలుసుకుని సత్కరించారు. బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ రెడ్డి అనంతకుమారి, చిక్కాల గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సాయం అభినందనీయం

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పేదలకు సాయం చేయడం అభినందనీయమని పలువురు వక్తలు అన్నారు. రావులపాలేనికి చెందిన అక్షయ సేవా సంస్థ రెండవ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మంది విద్యార్థులకు క్రీడా టీషర్టులు, వంద మంది వృద్ధులకు దుప్పట్లు, ప్రత్యేక ప్రతిభావంతులకు టీషర్టులు, దుప్పట్లు అందించారు. ప్రతినెలా తమ సంపాదనలో కొంత నగదు సంస్థకు కేటాయిస్తున్న సభ్యులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో వైద్యుడు మోహిత్, ప్రధానోపాధ్యాయులు కె.వి.శేఖర్, చింతా శ్యామ్‌కుమార్, మదర్‌థెరెసా సంస్థ అధ్యక్షుడు దిడ్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

చివరి మజిలీకి చిక్కులే..

ఇరుసుమండ శ్మశానవాటికలో సమస్యలు తిష్ఠవేశాయి. అంత్యక్రియలు జరుపుకునేందుకు జాగా లేకపోవడంతో నరకం చూడాల్సి వస్తోంది. గ్రామ పంచాయతీకి చెందిన వార్డుసభ్యుడు పిండి నాగేశ్వరరావు మంగళవారం మృతిచెందారు. దహనసంస్కారాల కోసం వెళితే తుప్పలు, డొంకలు, వ్యర్థాలతో ఆ ప్రాంతం నిండిపోయి ఇబ్బందులు పడ్డారు. దీనిపై కార్యదర్శి రాయి ఏడుకొండలుచంటి వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

అదృశ్యమైన బాలికల గుర్తింపు

నాలుగు గంటల్లోనే తల్లిదండ్రులకు అప్పగింత

మలికిపురం, న్యూస్‌టుడే: అదృశ్యమైన ఇద్దరు బాలికలను నాలుగు గంటల్లోనే గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. ఇందుకు సంబంధించిన వివరాలను మలికిపురం పోలీస్‌స్టేషన్లో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ సుంకర మురళీమోహన్ వెల్లడించారు. రాజోలులో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఇద్దరు బాలికలు తాము సరిగా చదవలేకపోతున్నామని, చదువు మానేసి ఏదైనా వస్త్ర దుకాణంలో పనిచేయాలని నిర్ణయించుకుని మంగళవారం ఉదయం ఇంటినుంచి వెళ్లిపోయారు. విషయాన్ని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే కేసు నమోదు చేసుకుని సీఐ టి.వి.నరేశ్‌కుమార్, ఎస్సై రాజేశ్‌లు దర్యాప్తు ప్రారంభించారు. రాజమహేంద్రవరంలో ఉన్నట్లు గుర్తించి తీసుకొచ్చారు. క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. వీరిలో ఒక బాలిక తల్లి గల్ఫ్ దేశంలో ఉంటున్నట్లు తెలిపారు. పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు.

రథం శకలాల నిమజ్జనం సరికాదు

మలికిపురం: అంతర్వేది రథం దగ్ధం కేసులో ఎటువంటి పురోగతి లేకుండానే శకలాల నిమజ్జనం సరికాదని హిందూ ధర్మరక్షా సమితి జిల్లా కార్యవర్గ సమావేశం అభ్యంతరం వ్యక్తం చేసింది. కేశనపల్లిలో రాష్ట్ర కార్యదర్శి అడబాల నరసింహారావు అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. దోషులను బయటపెట్టి వారిని అరెస్టు చేయాలని పలువురు కోరారు. శకలాలను పురావస్తు కేంద్రానికి అప్పగించాలని సూచించారు. ప్రయాగ నరసింహమూర్తి, యాతం కృష్ణ, గుబ్బల ప్రసాద్, రేకపల్లి వెంకటేశ్వరరావు, అడబాల రాజేశ్, కలవకొలను తాతాజీ పాల్గొన్నారు.

గాంధీ పేరుతోనే పథకాన్ని కొనసాగించాలి

మలికిపురం: మహాత్మాగాంధీ పేరుతోనే ఉపాధిహామీ పథకాన్ని కొనసాగించాలని సీపీఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, మానవహక్కుల వేదిక జిల్లా కార్యవర్గ సభ్యుడు ముత్యాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని వీబీ-జీరామ్‌జీ పేరుతో తీసుకురావడానికి వ్యతిరేకంగా లక్కవరంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేయాలన్న దురుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఉందని ఆరోపించారు.

కరాటే, కుంగ్‌ఫూలో పతకాలు

మామిడికుదురు, న్యూస్‌టుడే: సామర్లకోటలో జరిగిన కరాటే, కుంగ్‌ఫూ జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పతకాలు, ప్రశంసాపత్రాలు సాధించిన మామిడికుదురు మండలం నగరంలోని శ్రీగీతాంజలి పాఠశాల విద్యార్థులకు మంగళవారం అభినందన కార్యక్రమం జరిగింది. ఉపాధ్యాయినులు, తల్లిదండ్రులు, కోచ్ మట్టా శ్రీనివాస్ పాల్గొన్నారు.

'దేవరకొండ'కు పురస్కారం

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలు మండలం శివకోటి జడ్పీ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు దేవరకొండ శ్రీనివాసవెంకట రమణారావు అంబాజీపేటకు చెందిన అరిగెల సాహితీ కళాపీఠం నుంచి ఉత్తమ కవి పురస్కారం అందుకున్నారు. ఆయన రచించిన దేవరకొండ సున్నా శతకము, నా మనసారా, నా సీసాలు గ్రంథాలు, అనంతసాహితీయం కవితలు, నేటి పద్యాలు, కథా రమణీయాలు, లోకం తీరు రచనలకు గాను కళాపీఠం అధ్యక్షుడు అరిగెల బలరామ్మూర్తి నుంచి మంగళవారం ఈ పురస్కారం అందుకున్నారు. ఆయనను పలువురు అభినందించారు.

జ్ఞాపిక అందుకుంటున్న రమణారావు

శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం
అయినవిల్లి గ్రామం & మండలం, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

టెండర్ ప్రకటన

లేఖ సంఖ్య: ఎ1/165/2025 తేది: 22-12-2025

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం మరియు గ్రామములో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ముక్కోటి ఏకాదశి (డిసెంబర్-30) మరియు భోగి (జనవరి-14) తేదీలలో శ్రీ స్వామి వారి ప్రధాన ఆలయం, తూర్పు, దక్షిణ ద్వారములు, ఉపాలయములు, ముఖ మండపములు, తాజా పువ్వులతో అలంకరణలు కొరకు సంక్రాంతి మూడు రోజులు కావలసిన పూల దండలు, విడి పువ్వులు, ప్రభలు అలంకరణలకు, ఉపాలయములకు దండలు, వి.ఐ.పి.లకు సాధారణ దండలు రవాణా ఛార్జీలతో కలిపి సరఫరా చేయుటకు అనుభవజ్ఞులైన వ్యాపార సంస్థలు నుండి సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సీల్డ్ టెండర్ 26-12-2025 శుక్రవారం ఉ.11.00 గం.లోపు టెండర్ బాక్స్ నందు సమర్పించవలెను. దేవదాయ-ధర్మదాయ శాఖ అధికారులు సమక్షములో సీల్డ్ టెండర్లు తెరుపబడును.

- దేవస్థానంనకు స్వయముగా వచ్చి ఆలయ అధికారులు సూచించిన అలంకరణలు పరిశీలించి టెండర్ వేయవలెను.
- ధరావత్తు రూ.5,000/-లు సమర్పించవలెను. ఆమోదపు టెండర్‌దారు ఆఖరి బిల్ చెల్లింపు సమయములో ధరావత్తు తిరిగి ఇవ్వబడును.
- టెండర్ షెడ్యూల్ ది.24-12-2025 తేది బుధవారం ఉదయం 10.00 గం.ల నుండి ది.26-12-2025 శుక్రవారం ఉదయం 10.30 గం.ల వరకు విక్రయించబడును. రూ.500/-లు చెల్లించి టెండర్ షెడ్యూల్ పొంది వారి ఆధార్ కార్డ్ జిరాక్స్ కార్యాలయం నందు సమర్పించవలెను.

మిగతా వివరములకు : 94902 25812 / eoainavilli@gmail.com

సం/- సహాయ కమిషనర్ & కార్యనిర్వహణాధికారి

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

బాలికా చట్టాలపై అవగాహన

కాట్రేనికోన, న్యూస్‌టుడే: బలుసుతిప్ప జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం పీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎస్సై అవినాష్ విద్యార్థులకు బాలికా చట్టాలు, సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కల్పించారు. శ్రీనివాసరావు, పోలీసు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ పునర్ నిర్మాణానికి సహకరించాలి

ఐ.పోలవరం: శైవ క్షేత్రంగా అత్యంత విశిష్టత కలిగిన మురమళ్లలోని శ్రీభద్రకాళీ సమేత వీరేశ్వర స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని.. దాతలు ముందుకు రావాలని ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిబాబు కోరారు. ఛైర్మన్ దాట్ల రామకృష్ణంరాజు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ఆలయ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు రూ. 4 కోట్లు మంజూరు చేశారన్నారు. ఆలయాన్ని పూర్తిగా రాతి కట్టడంతో నిర్మించాలని తలపెట్టినట్లు తెలిపారు. ఆలయ అర్చకులు యనమండ్ర సత్య సీతారామ శర్మ, అసిస్టెంట్ కమిషనర్, ఈఓ వి.సత్యనారాయణ, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, మాజీ ఛైర్మన్లు, దేవాదాయ శాఖ ఏఈ పాల్గొన్నారు.

పోటీలతో విజ్ఞాన వికాసం

'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

పరీక్ష రాస్తున్న విద్యార్థులు

అమలాపురం పట్టణం న్యూస్‌టుడే: పోటీలతో విద్యార్థుల్లోని విజ్ఞానం వికసిస్తుందని నారాయణ ఈ-టెక్నో పాఠశాల ఏజీఎం ఎస్.శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. అమలాపురం కె.అగ్రహారంలోని నారాయణ ఈ-టెక్నో పాఠశాలలో విద్యార్థులకు 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు గురువారం నిర్వహించారు. 7, 8, 9 తరగతుల విద్యార్థులు కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్, తదితర అంశాలపై నిర్వహించిన రాత పోటీల్లో పాల్గొన్నారు. జి. గౌతమ్ సౌర్య, ఎం.అభిలేష్, ఎస్.నిఖిలేలు తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను, ప్రశంసా పత్రాలను ప్రిన్సిపల్ సి.రామచంద్రం, డీన్ ఆకెళ్ల వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు మురళీకృష్ణ, సత్యవేణి, సత్యనారాయణ అందజేశారు.

విజేతలతో ప్రిన్సిపల్ సి.రామచంద్రం, డీన్ వెంకటేశ్వరరావు, ఏవో మురళీకృష్ణ, సత్యవేణి

బాస్కెట్‌బాల్ పోటీల్లో యానాం జట్టు

యానాం: చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో మంగళవారం ప్రారంభమైన సౌత్‌జోన్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో యానాం క్రీడాకారులు ముగ్గురు పాల్గొంటున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వి.భాస్కరరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ కొప్పనాతి రమేష్ తెలిపారు. ఎస్ఆర్‌కే కళాశాలలో చదువుతున్న జి.ప్రసాద్(ఎంఏ), కేఎంవీఎస్ తేజా(బీఏ), పీఎన్‌కేవీ వెంకట్(బీఎస్సీ) పుదుచ్చేరి యూనివర్సిటీ జట్టు తరపున పాల్గొంటున్నట్లు చెప్పారు.

మేధస్సు.. సమాజ శ్రేయస్సు

ఆకట్టుకున్న విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలు

జిల్లా స్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన సైన్స్ నమూనాలు ఆకట్టుకున్నాయి. వివిధ సమస్యలకు పరిష్కార మార్గాలను ఇందులో వివరించి న్యాయనిర్ణేతలను మెప్పించారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికలు, ఆరోగ్యం, పరిశుభ్రత, వ్యవసాయం, వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలు, నీటి సంరక్షణ, నిర్వహణ తదితర అంశాలపై పోటీలు నిర్వహించారు. అమలాపురం జడ్పీ బాలుర పాఠశాలలో సోమవారం నిర్వహించిన ప్రదర్శనలో 22 మండలాలు నుంచి 150 ప్రాజెక్టులు ప్రదర్శించారు. –న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

సుస్థిర వ్యవసాయంతో లాభం

సుస్థిర వ్యవసాయం పర్యావరణానికి హాని చేయకుండా, సహజ వనరులను సంరక్షిస్తూ ప్రస్తుత, భవిష్యత్తు తరాల అవసరాలను తీర్చేలా పంటలు పండించవచ్చు. పంటల వైవిధ్యం, సేంద్రియ ఎరువుల వాడకం, నీటి సంరక్షణ, జీవ వైవిధ్యాన్ని పెంచవచ్చు. దీని వల్ల ఆరోగ్యకరమైన ఆహారం, ఆర్థిక లాభాలు, సామాజిక సమానత్వం లభిస్తాయి. నేల ఆరోగ్యం మెరుగుపడుతుంది. -వి.మనస్విని, ఎన్.ప్రసన్న, తాండవరం జడ్పీ ఉన్నత పాఠశాల

సోలార్ ప్యానల్స్‌తో లాభం..

సౌర విద్యుత్తుతో పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ విధానంలో ప్రతి కుటుంబం 300 యూనిట్లు విద్యుత్తును పొందవచ్చు. రావులపాలెం మండలం ఊబలంక జడ్పీ పాఠశాలలో సోలార్ ప్యానెల్స్ ఉపయోగించాలని నమూనా తయారు చేశా. -పవన్ సాయి, ఈశ్వర్, తొమ్మిదో తరగతి

తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్తు

కాలుతో తొక్కడం ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసే 'ఫుట్ ప్రెస్ పవర్ జనరేటర్' పరికరాన్ని తయారు చేశాం. దీనిపై నడిచేటప్పుడు లేదా నొక్కినప్పుడు కలిగే యాంత్రిక శక్తిని విద్యుత్తు శక్తిగా మార్చవచ్చు. మేం అమలాపురం మహాత్మాగాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాం. -ఎన్.ప్రవీణ్, సిద్ధార్థ

మధుమేహం నియంత్రించేలా..

మధుమేహం నియంత్రణలో క్షేమం కీలక పాత్ర వహిస్తుంది. కాకరకాయ, మెంతులు, తృణధాన్యాలు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తాయి. ఇవి ఎలా సహాయపడతాయో శాస్త్రీయంగా వివరించాం. మామిడికుదురు మండలం ఎదరాడ జడ్పీ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాం. -వేణుశ్రీ, సుజిత

పల్లంకుర్రు పంచాయతీ విభజనకు ఆమోదం

మాట్లాడుతున్న నాయకులు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: కాట్రేనికోన మండలంలోని పల్లంకుర్రు పంచాయతీ విభజనకు ప్రజాభిప్రాయ సేకరణ కోసం సర్పంచి నాతి అబేలి అధ్యక్షతన మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. మూడు పంచాయతీలుగా విభజించేందుకు ప్రజలు, నాయకులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. పంచాయతీ విభజనకు ఇటీవల గ్రామ సభ నిర్వహించగా మూడు పంచాయతీలు కావాలని కొందరు, కలిసే ఉండాలని మరి కొందరు చెప్పడంతో వాగ్వాదం నడుమ ముగిసింది. మంగళవారం భలో మొల్లేటి మొగ, పోర సహా ఇతర గ్రామాల ప్రజలు పంచాయతీని విభజించాలని కోరారు. కార్యాలయం పనులు, ఇతర సంతకాల నిమిత్తం రావాలంటే తమకు నిత్యం తీవ్ర ఇబ్బందిగా ఉంటుందన్నారు. దీంతో నాయకులు విభజనకు అంగీకారం తెలిపారు. పంచాయతీ తీర్మానాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని డిప్యూటీ ఎంపీడీవో ఎస్.శంకర నారాయణ తెలిపారు. అనంతరం నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

తొలగించిన ఓటర్ల జాబితాల అప్పగింత

యానాం, న్యూస్‌టుడే: కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు డిసెంబరు 14 వరకు నిర్వహించిన ఓటర్ల ప్రత్యేక విస్తృత తనిఖీ (ఎస్ఐఆర్)లో తొలగించిన ఓటర్ల వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు యానాం పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ అందజేశారు. యానాంలో గత అక్టోబరు నాటికి జాబితాలో 40,043 మంది ఓటర్లు ఉన్నారు. అనంతరం 33 పోలింగ్ కేంద్రాలలో చేపట్టిన విస్తృత తనిఖీ సందర్భంగా గైర్హాజరైన, చనిపోయిన, ఇతర ప్రాంతాలకు తరలిపోయిన 3,011 మందిని గుర్తించి, జాబితా నుంచి తీసేశారు. వార్డుల వారీగా తీసేసిన పేర్ల వివరాల్ని పార్టీల ప్రతినిధులకు అంకిత్‌కుమార్ అందజేశారు. కార్యక్రమంలో భాజపా అధ్యక్షుడు కనకాల రాజు, అన్నాడీఎంకే కార్యదర్శి మంచాల సత్యసాయికుమార్, డీఎంకే కన్వీనర్ ఎస్ఎమ్‌టీ భాషా, డిప్యూటీ తహసీల్దార్లు బాలశ్రీ, రత్నరాణి పాల్గొన్నారు.

సిద్ధార్థను అభినందిస్తున్న హెచ్‌ఎం కనకదుర్గ, తదితరులు

గొల్లవిల్లి విద్యార్థి ప్రతిభ

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: ఇటీవల అమలాపురం సూర్యనగర్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కెరీర్ ఎక్స్‌పో పోటీల్లో గొల్లవిల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి గుత్తుల సిద్ధార్థ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచాడు. విద్యార్థిని హెచ్‌ఎం జి.కనకదుర్గ, ట్రైనర్ మధుబాల, ఉపాధ్యాయులుత మంగళవారం అభినందించారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: మరమ్మతుల నిమిత్తం బుధవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని అమలాపురం విద్యుత్తు శాఖ ఈఈ కె.రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. టి.చల్లపల్లి, ఎస్.యానాం, వాసాలతిప్ప, నక్కారామేశ్వరం గ్రామాలకు బుధవారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకూ సరఫరా ఉండదని పేర్కొన్నారు

గొంతెండుతున్నా.. పట్టించుకోరా..!

అమలాపురం దిగువ సావరం కార్మికనగర్‌లో మంచినీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రోజులుగా మంచినీరు రావడంలేదని, మురుగుకాలువ పక్కనే కొళాయిలు ఉండటంతో దుర్వాసన వస్తోందన్నారు. రోజూ వాటర్ టిన్‌లు కొనుక్కుని తాగుతున్నామన్నారు. రోజుకు ఒకసారైనా వాటర్‌ట్యాంకులు పంపించాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

ముంపు దిగాలంటే చమురు వదలాల్సిందే

రబీ సీజన్ ప్రారంభం కావడంతో మండల వ్యాప్తంగా అన్నదాతలు ఎక్కడికక్కడ పనులు చేపట్టారు. ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు, వరదలతో ముంపునీటి సమస్య కారణంగా చాలాచోట్ల చేలలో నీరు ఉండటంతో అన్నదాతలకు ఇబ్బందిగా మారింది. పల్లంకుర్రు శివారు గ్రామాలు సహా పలుచోట్ల ఖరీఫ్ సాగు చేపట్ట లేదు. అటువంటి వారంతా రబీసాగుకు చేపట్టేందుకు చేలల్లో నెలల తరబడి ఉన్న నీటిని అదనపు ఖర్చులు వెచ్చించి ఇంజిన్లతో తోడుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఏటా అదనపు ఖర్చు తప్పడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. –న్యూస్‌టుడే, కాట్రేనికోన

రోడ్డుకు అడ్డంగా స్తంభాలు

అమలాపురం పట్టణం కాలేజీ రోడ్డులో ఆసుపత్రికి వెళ్లే మార్గంలో రోడ్డుకు అడ్డంగా స్తంభాలు ఉన్నాయి. ఆ మార్గంలో వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు. ఆ వీధిలోకి పెద్ద వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను నిర్మల్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా త్వరలోనే తీసివేస్తామని చెప్పారు. –న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

భవనం ప్రారంభించేదెన్నడో..!

అమలాపురం మండలం సవరప్పాలెంలోని రైతు సేవా కేంద్రం భవనమిది. ఏడాది క్రితమే ఈ భవనానికి సంబంధించిన పనులు పూర్తయినప్పటికీ అందుబాటులోకి తీసుకురావడం లేదు. అరకొర వసతుల మధ్యనే వ్యవసాయ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. అధికారులు చొరవ తీసుకుని ఈ భవనాన్ని త్వరితగతిన ప్రారంభించాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

పుదుచ్చేరి విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు

యానాం, న్యూస్‌టుడే: విద్యార్థులకు ఉచిత ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేయడానికి చర్యలు చేపట్టినట్లు విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ ఏఎస్ శివకుమార్ తెలిపారు. పుదుచ్చేరి విద్యాశాఖలో 2022-23లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం, 2025-26లో ఇంటర్ ప్రథమ ఏడాది చదువుతున్న విద్యార్థులకు వీటిని అందజేస్తారన్నారు. ఒక్కొక్కటి రూ. 38వేల చొప్పున రూ.57 కోట్లతో 15,783 ల్యాప్‌టాప్‌లు కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు.

రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

తాగునీటి సమస్యపై ఆందోళన

యానాం, న్యూస్‌టుడే: మంచినీటి కొళాయిల నుంచి మురుగు సరఫరాను అరికట్టకపోవడంతో సావిత్రినగర్ గ్రామస్థులు మంగళవారం ఆందోళనకు దిగారు. తీరప్రాంత గ్రామం సావిత్రినగర్‌కు మూడేళ్ల నుంచి రక్షిత కొళాయిల ద్వారా మురుగునీరు వస్తోంది. దీనిని పరిష్కరించాలంటూ అధికారులకు పలుమార్లు విజ్ఞప్తులు చేశారు. ఎంతకూ సమస్య తీరక రాస్తారోకో చేపట్టారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు గ్రామస్థుల వద్దకు వెళ్లి మాట్లాడారు. పైపులైన్ నిర్మాణం కోసం రూ.25 లక్షలు మంజూరయ్యాయని, పరిష్కారానికి అయిదు రోజులు గడువు ఇవ్వాలని కోరినట్లు గ్రామ యువత అధ్యక్షుడు మల్లాడి రాజు తెలిపారు.

యానాంలో రైతు దినోత్సవం



కొండబాబుని సత్కరిస్తున్న సత్యభాస్కర్, అంకిత్‌కుమార్

యానాం, న్యూస్‌టుడే: రైతు సమస్యల్ని తమ దృష్టికి తెస్తే పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ అన్నారు. యానాం వ్యవసాయ, రైతు సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ చిక్కాల జోగిరాజు, రైతు ఉత్పాదక సంస్థ అధ్యక్షుడు మాజేటి సత్యభాస్కర్ అధ్వర్యంలో సర్వశిక్షాభియాన్ సమవేశ మందిరంలో మంగళవారం జాతీయ రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్లు కోన కొండబాబు, మొలగజ్జల ఆనందరావు, రైతు నాయకులు తిరుకోటి నాగేశ్వరరావు, ఈలప్రోలు విష్ణువర్ధనరావు, కొండమూరి భాస్కరరావు తదితరులను సత్కరించారు.

గంజాయి తరలిస్తున్న ముఠా పట్టివేత

పామర్రు, న్యూస్‌టుడే: కోటిపల్లి శివారు గోదావరి గట్టుపై గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరు యువకులను మంగళవారం సాయంత్రం అరెస్టు చేసినట్లు పామర్రు ఎస్సై గుబ్బల సోమేంద్ర చెప్పారు. యానాం నుంచి కోటిపల్లివైపు గట్టు మార్గంలో గంజాయి రవాణా జరుగుతోందని అందిన సమాచారంతో తనిఖీలు చేపట్టామన్నారు. కోటిపల్లి శివారులో పోలీసు వాహనాన్ని చూసిన ఇద్దరు యువకులు హడావుడిగా పారిపోవడానికి ప్రయత్నించగా వెంబడించి పట్టుకున్నామని, వారి నుంచి 180 గ్రాముల గంజాయితో పాటు రూ.2500 నగదు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కె.గంగవరం మండలం బ్రహ్మపురికి చెందిన మేడా కుమారిస్వామి (20), యానాం సావిత్రినగర్‌కు చెందిన మల్లాడి వెంకట కార్తిక్ (21) గంజాయి రవాణా చేస్తున్నట్లు గుర్తించామన్నారు.

వేధింపులపై ఫిర్యాదు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: కాట్రేనికోనలో అద్దెకు ఉంటున్న తనను పక్క ఇంట్లో నివాసం ఉండే వ్యక్తి మానసికంగా, లైంగికంగా వేధిస్తున్నాడని ఓ మహిళ కాట్రేనికోన పోలీసులకు ఫిర్యాదు చేశారు. గుంటూరుకు చెందిన తాను భర్తతో కలిసి మూడేళ్ల క్రితం కాట్రేనికోనకు వలసవచ్చి హోటల్ నడుపుతూ జీవనం సాగిస్తున్నామన్నారు. ఇంటి పక్కన నివాసం ఉండే వ్యక్తి రెండేళ్ల నుంచి వేధింపులకు గురిచేస్తున్నాడన్నారు. దీనిపై ఎస్సై అవినాష్‌ను వివరణ కోరగా ఇద్దరూ పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారని విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చెత్త సమస్యకు పరిష్కారమేదీ..?

ఏళ్ల తరబడి ప్రజలకు తప్పని ఇక్కట్లు

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

ముమ్మిడివరం నగర పంచాయతీలో సేకరించిన చెత్త వేయడానికి తగినంత స్థలం లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. 25వేల మందికి పైగా జనాభా.. 20 వార్డులు ఉన్న నగర పంచాయతీకి ముమ్మిడివరంలో మార్కెట్ శివారు కొత్తలంక రోడ్డులో కంపోస్టుయార్డు ఒక్కటే ఉంది. పారిశుద్ధ్య సిబ్బంది నిత్యం సేకరించిన చెత్త వేయడానికి పూర్తి స్థాయిలో స్థలం లేక రోడ్డు చెంతనే పడేస్తున్నారు. యార్డుకు ఓ వైపు మార్కెట్ ప్రాంతం నుంచి కొత్తలంక వెళ్లడానికి ఆర్అండ్‌బీ రహదారి ఉండగా.. మరో వైపు గంటావీధి నుంచి కొత్తలంక ఆర్అండ్‌బీ రోడ్డులో కలిసే మరో రహదారి ఉంది. అక్కడి చెత్త రహదారులపైకి చేరడంతో వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. మరో వైపు వృద్ధ గౌతమి డ్రెయిన్ చెంతనే చెత్త వేస్తుండటంతో కాలువ పూడిపోయే పరిస్థితి ఏర్పడింది.

భూసేకరణే అసలు సమస్య..

ముమ్మిడివరంలో కంపోస్టుయార్డు సమస్య పరిష్కారానికి భూసేకరణ విధిగా చేపట్టాలి. ఇదే ప్రధాన సమస్యగా మారింది. గతంలో కంపోస్టుయార్డు ఏర్పాటు కోసం అయిదు ఎకరాల భూమిని సేకరించాలని కౌన్సిల్ తీర్మానంతో అధికారులు ప్రతిపాదనలు పంపారు. దీనికి సంబంధించిన ప్రక్రియ ముందుకుసాగుతున్న దాఖలాలు కనిపించడం లేదు. ఇటీవల కౌన్సిల్ మరో తీర్మానాన్ని ఆమోదించింది. ఎక్కడ కంపోస్టు యార్డు ఏర్పాటు చేయాలన్నా.. ఆయా ప్రాంతాల్లోని ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమయ్యే పరిస్థితి ఉండటంతో సమస్యల జటిలంగా మారుతోంది. ప్రస్తుతం నగర పంచాయతీ పరిధిలో 20 వార్డులు ఉండగా.. పట్టణ పరిధిలోని వార్డుల్లో మాత్రమే చెత్త సేకరణ జరుగుతోంది. అన్ని చోట్ల నుంచి చెత్త సేకరించి కంపోస్టు యార్డుకు తరలిస్తే.. ఇక్కడ వేయడానికి జాగా లేని పరిస్థితి.

ముమ్మిడివరంలో వృద్ధ గౌతమి డ్రెయిన్ చెంతన పేరుకుపోయిన చెత్త

చర్యలు తీసుకుంటున్నాం..

డంపింగ్ యార్డులో వేసిన చెత్త రోడ్డుమీదకు రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. పట్టణంలో సేకరించిన చెత్తను యార్డులోపలకు వెళ్లి వేసేలా ఏర్పాట్లు చేశాం. నగర పంచాయతీలో డంపింగ్ యార్డు కోసం భూసేకరణకు గతంలోనే ప్రతిపాదనలు పంపాం.

-పి.రవివర్మ, కమిషనర్, ముమ్మిడివరం నగర పంచాయతీ

పల్లంరాజుకు ఎంపీ అభినందన

అమలాపురం పట్టణం: తెలుగు దేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గంధం పల్లంరాజు మంగళవారం అమలాపురంలో ఎంపీ గంటి హరీష్ మాధుర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా పల్లంరాజును ఎంపీ అభినందించారు. అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు పాల్గొన్నారు.

దూసుకెళ్లిన లారీ

విరిగిన విద్యుత్తు స్తంభం

అల్లవరం, న్యూస్‌టుడే: కొమరగిరి పట్నం మహాలక్ష్మీ అమ్మవారి ఆలయం సమీపంలో ఇసుక లారీ విద్యుత్తు స్తంభాన్ని బలంగా ఢీకొనడంతో నేల కొరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కొమరగిరిపట్నం రెవెన్యూ పరిధిలో రాత్రి సమయాల్లో అనధికారికంగా ఇసుక రవాణా జరుగుతోంది. ఓ టిప్పర్ అర్ధరాత్రిపూట అతివేగంగా వెళ్తూ మలుపులోని స్తంభాన్ని ఢీకొనడంతో విద్యుత్తు తీగలు తెగి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. సరఫరాలో ఒక్కసారిగా హెచ్చుతగ్గులు రావడంతో చుట్టు పక్కల ఇళ్లలోని గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. సుమారు 18 గంటల పాటు ఊటగుంట సావరం, గుర్రంవారి వీధి ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. తీరం వెంబడి అనధికారిక ఇసుక తవ్వకాలను నిలువరించడంలో స్థానిక అధికారులతో సహా, ఉన్నతాధికారులు విఫలమవుతున్నారని ఈ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు.

గాడిలంకలో సాయిని కలిసి అభినందనలు చెబుతున్న నాయకులు

గుత్తుల సాయిని కలిసిన నాయకులు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన గుత్తుల సాయిని పలువురు పార్టీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు మంగళవారం కలిసి అభినందనలు తెలిపారు. తెదేపా విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షుడు జంపన రామభద్రరాజు, నియోజకవర్గ అధ్యక్షులు జొన్నాడ రాజు తదితరులు సాయిని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ముమ్మిడివరం, ఐ.పోలవరం, కాట్రేనికోన, అయినవిల్లి, అమలాపురం మండలాల నుంచి పార్టీ నాయకులు, అభిమానులు సాయిని కలిశారు.

గోశాలను సందర్శించిన రాధామనోహర్ దాస్

మల్లాడిని అభినందిస్తున్న మనోహర్‌దాస్

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి ప్రభుత్వం ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు తన ఇంటి ప్రక్కన నూతనంగా నిర్మించిన వైఎస్సార్ స్మృతి మందిరం, గోశాలలను హిందూ ధర్మ ప్రచారకర్త రాధా మనోహర్ దాస్ మంగళవారం సందర్శించారు. ఆవులకు గడ్డి, పండ్లు తినిపించారు. ఈ సందర్భంగా మల్లాడి కృష్ణారావును సత్కరించారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలు

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతో ప్రజల ఆరోగ్యానికి, భూమికి మేలు జరుగుతుందని ఏవో గుత్తుల కుమార్‌బాబు అన్నారు. ఉప్పలగుప్తం మండల మహిళా సమాఖ్య భవనంలో రైతు సాధికారత సంస్థ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు ప్రకృతి వ్యవసాయం సాగువిధానం, ఉపయోగాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఏపీసీఎన్ఎఫ్ డివిజన్ ఇన్‌ఛార్జి ఎం.సూరిబాబు, ఏపీఎం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కూనవరంలో క్రిస్మస్ వేడుకలు

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: కూనవరంలో సర్పంచి వాకపల్లి ఈశ్వరి ఆధ్వర్యంలో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాస్టరు పండు డేవిడ్ రాజు, విజయకుమారి దంపతులను గ్రామస్థులు సన్మానించారు. వాకపల్లి సత్యనారాయణ, పండు ప్రసాద్, సత్యానందం, శ్రీరామూర్తి, చిట్టిబాబు, సింహాద్రి, వేణుబాబు, సంఘసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు విజయలక్ష్మి బ్యాంకు బాధితుల వినతి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: పైసాపైసా కూడబెట్టిన సొమ్ము విజయలక్ష్మి బ్యాంకులో డిపాజిట్ చేసి తీవ్రంగా నష్టపోయామని.. తమను ఆదుకోవాలని బాధితులు ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబుకు వినతిపత్రం అందజేశారు. బ్యాంకు బోర్డు తిప్పేయడం జరిగి ఏళ్లు గడుస్తున్నా.. తమకు న్యాయం జరగలేదని.. తమ గోడును ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి డిపాజిట్లను బాధితులకు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఉమా సూర్యేశ్వరస్వామి గ్రామోత్సవం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరంలోని ఉమా సూర్యేశ్వరస్వామి గ్రామోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కొత్తలంక సూరిబాబు ఆధ్వర్యంలో స్వామి, అమ్మవారి ఉత్సవ విగ్రహాలను నంది వాహనంపై ఊరేగించారు.

బెండమూర్లంకలో పూజలు

అల్లవరం, న్యూస్‌టుడే: బెండమూర్లంకలోని బంగారు తిరుపతిలో ధనుర్మాసం సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రవణా నక్షత్ర పూజల్లో భాగంగా స్వామివారి పలు రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు అన్నసమారాధన చేశారు

నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి

మాట్లాడుతున్న జిల్లా పరిశ్రమల శాఖ అధికారిణి అరుణ

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పీఎం విశ్వకర్మ పథకం లబ్ధిదారులు మార్కెటింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని జిల్లా పరిశ్రమల శాఖ అధికారిణి అరుణ సూచించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం సహకారంతో పీఎం విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు అమలాపురం కిరాణా మర్చంట్స్ హాల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన అధికారులు డిజిటల్ మార్కెటింగ్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. సమావేశంలో రాజ్‌కుమార్, సత్యప్రసాద్, మహాలక్ష్మి, సత్యనారాయణ, చంద్రమౌళి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్వదేశానికి గల్ఫ్‌బాధితురాలు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏజెంట్ చేతిలో మోసానికి గురై గల్ఫ్‌లో ఇబ్బందులు పడుతున్న మహిళను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చినట్లు కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్(కేసీఎం) నోడల్ అధికారి కె. మాధవి తెలిపారు. కాట్రేనికోనకు చెందిన నల్లా దుర్గాభవాని అదే ప్రాంతానికి చెందిన ఏజెంట్ తొత్తరమూడి చంటిబాబు మాయ మాటలు నమ్మి ఉపాధి నిమిత్తం ఈ ఏడాది ఆగస్టులో ఆమె మస్కట్ వెళ్లారు. అక్కడ సరైన ఉపాధి చూపక పోవడం, సమయానికి తిండి, ఇతర సదుపాయాలు కల్పించక పోవడంతో తన దుస్థితిని కుటుంబ సభ్యులకు తెలుపగా వారు కేసీఎం కేంద్రాన్ని ఆశ్రయించారు. భారత రాయబార కార్యాలయం అధికారులను సంప్రదించి దుర్గాభవానిని మంగళవారం సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చినట్లు మాధవి తెలిపారు. ఉపాధి కోసం ఇతర దేశాలకు వెళ్లాలనుకునేవారు తమ కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

(c) eenadu

మండపేట

• మండపేట • రామచంద్రపురం

సౌరశక్తి యూనిట్ ప్రారంభం

ప్రారంభోత్సవంలో కమిషనర్ రంగారావు, లబ్ధిదారులు

మండపేట: సూర్యఘర్ పథకంలో భాగంగా పేదలైన లబ్ధిదారుల ఇంటిపై ఏర్పాటుచేసిన సౌరశక్తి యూనిట్లను మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు మంగళవారం ప్రారంభించారు. మెప్మా ఆర్పీల ద్వారా 32 మంది లబ్ధిదారులను ఎంపికచేసినట్లు వివరించారు. ఈ పథకంలో ఏర్పాటు చేసే యూనిట్లకు ప్రభుత్వ రాయితీ పొందవచ్చన్నారు. మెప్మా టీఎంసీ సుజాత, ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన వెలగతోడు విద్యార్థులు

మండపేట గ్రామీణం: వెలగతోడు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో అమలాపురంలో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శనలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని హెచ్‌ఎం కొంపెల్ల శ్రీనివాసరావు తెలిపారు. సీహెచ్.నాగదుర్గ జయంత్, పిల్లా తేజ, మోర్ల రాజశేఖర్ రూపొందించిన వరస్ట్ క్లీనింగ్ యంత్రం తయారు చేసిన ప్రదర్శన ప్రథమ బహుమతి అందుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కపిలేశ్వరపురం: 97044 16418, పామర్రు: 80085 74228
ఉ. 10 - మ. 1

శునకాలతో బెంబేలు

సమస్య: పట్టణంలోని కాకినాడ రోడ్డు, ద్వారపూడి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కోర్టు వీధి తదితర ప్రాంతాల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. - ప్రసాద్, ద్వారపూడి

సమాధానం: పట్టణంలోని వీధి కుక్కలను త్వరలోనే పట్టించి దూరంగా వదిలేసేలా చర్యలు తీసుకుంటున్నాం. - దేవీరాజు, శానిటరీ తనిఖీదారు

- న్యూస్‌టుడే, రామచంద్రపురం

మంచినీటి గొట్టానికి మరమ్మతులు

సమస్య: ద్వారపూడి బంగారమ్మ కాలనీ మూడో వీధిలో రక్షిత మంచినీటి గొట్టానికి రంధ్రం ఏర్పడింది. దీంతో తాగునీరు వృథాగా పోతోంది. - పి.సుదర్శన్, ద్వారపూడి

పరిష్కారం: సమస్యపై పంచాయతీ కార్యదర్శి ఆకుల రమణ స్పందించారు. సిబ్బందిని పంపించి మంచినీటి గొట్టానికి మరమ్మతులు చేయించారు.

- న్యూస్‌టుడే, ద్వారపూడి

ఉద్యానంలో వెలుగులు

మండపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని వైఎస్సార్ ఉద్యానవనంలో వెలగని దీపాలకు మున్సిపల్ అధికారులు మరమ్మతులు చేయించారు. మంగళవారం 'ఈనాడు'లో నడకదారిలో అంధకారం శీర్షికన ప్రచురించిన చిత్ర కథనానికి మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు స్పందించారు. ఆయన ఆదేశాలతో డీఈ కె.శ్రీనివాస్, ఏఈ పవన్ పర్యవేక్షణలో దీపాలకు మరమ్మతులు చేసి వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

ఈవీ.. వినియోగంలో ఏవీ..?

• పట్టణాల్లో నిరుపయోగంగా విద్యుత్తు వాహనాలు • మండపేట పురపాలక స్థాయి పెరిగినా పట్టించుకోని వైనం

మండపేట, రామచంద్రపురం, న్యూస్‌టుడే: పట్టణాల్లో పేరుకుపోయే చెత్తను శరవేగంగా తరలించడానికి అనువైన పారిశుద్ధ్య పరిస్థితుల కోసం పురపాలక సంఘాలకు అందించిన విద్యుత్తు వాహనాలు (ఈవీ) నిర్వహణ కొరవడి మూలకు చేరాయి. వీటిని గత ప్రభుత్వం ఎన్నికల ముందు 2024 ఫిబ్రవరి నెలలో మున్సిపాలిటీలకు సరఫరా చేసింది. కాలుష్య రహితంగా విద్యుత్తు బ్యాటరీతో పనిచేసే ఈ-ఆటోలు రెండేళ్లుగా వినియోగానికి దూరంగా మిగిలాయి. మూలకు చేరిన వాటిలో కొన్ని వాహనాలు తుప్పుపట్టే స్థితికి చేరగా మరికొన్ని వాహనాల బ్యాటరీలు పూర్తిగా డెడ్ అయ్యాయి.

✦ ప్రస్తుతం విద్యుత్ వాహనాల యుగం నడుస్తోంది. ద్విచక్ర వాహనాలు, కార్లు, బస్సులు అన్నీ ఈవీలే కనిపిస్తున్నాయి. వీటిని వాడటానికి ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలు ఆసక్తి చూపుతుండగా మండపేట, రామచంద్రపురం పట్టణాల్లో ఈవాహనాలను గ్రహణం పట్టింది. మండపేట మున్సిపాలిటీ స్పెషల్ గ్రేడ్ స్థాయికి చేరినా ఆ మేరకు సౌకర్యాలు ఇంకా కల్పించలేదు. భవిష్యత్‌లో పట్టణం మరింత విస్తరించే అవకాశం ఉంది. ఇందుకు కారణం అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా డీజిల్, పెట్రోల్ బదులుగా విద్యుత్‌తో నడిచే వాహనాలను ప్రోత్సహిస్తోంది. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వినియోగానికి కేంద్ర ప్రభుత్వం కూడా భారీగా రాయితీలిస్తోంది.

రెండు పట్టణాల్లో ఇదీ పరిస్థితి..

మండపేట, రామచంద్రపురం రెండు పట్టణాల్లో కలిపి 58 వార్డులు 1.25 లక్షలకు పైగా జనాభా ఉన్నారు. రెండు సంవత్సరాల క్రితం వైకాపా ప్రభుత్వం క్లీన్ ఏపీ కార్యక్రమంలో భాగంగా ఆధునాతన వాహనాలను అందించింది. ప్రతి నిత్యం పోగయ్యే 58 టన్నుల చెత్తను తరలించేందుకు మండపేటలో 14 సచివాలయాలకు 10 ఈఆటోలు, రామచంద్రపురం పట్టణంలో 12 సచివాలయాలకు 8 మొత్తంగా 18 చెత్త తరలించే ఈఆటోలు సరఫరా చేశారు. వీటి వినియోగంపై పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడం, డ్రైవర్ల నియామకాలు చేపట్టకపోవడం, వాహనాలకు కీలకమైన బ్యాటరీలకు ఛార్జింగ్ చేసేందుకు ప్రత్యేక విద్యుత్తు తీగలు, ప్లగ్ పాయింట్లు ఏర్పాటు చేయక వాహనాలను మూలనపెట్టేశారు. ప్రస్తుతం ఈ వాహనాలు ఎండి వానకు తడిసి తుప్పుపట్టి నిరుపయోగంగా మారుతున్నాయి. సద్వినియోగం చేసుకుంటే తడి, పొడిచెత్తను డంపింగ్‌యార్డుకు తరలించి అక్కడ సేంద్రియ ఎరువు తయారీకి అవకాశం ఉంటుంది.

మండపేటలో నిరుపయోగంగా వదిలేసిన ఈఆటోలు

త్వరలో అందుబాటులోకి..

ప్రస్తుతం మండపేట గొల్లపుంత టిడ్కో కాలనీలో రెండు ఈవాహనాలు వినియోగిస్తున్నాం. కొన్ని వాహనాల బ్యాటరీలు పోయాయి. కొత్త బ్యాటరీలు, ప్లగ్ పాయింట్లు ఏర్పాటుచేసి డ్రైవర్లను నియమించాల్సి ఉంది. త్వరలోనే వీటిని రాత్రి సమయాల్లో ప్రధాన రహదారుల్లో వ్యర్థాల తరలింపు సేవల్లో వినియోగిస్తాం. రామచంద్రపురంలో ప్రస్తుతం రెండు ఆటోలు వినియోగిస్తున్నారు.

- టీవీ రంగారావు, మున్సిపల్ కమిషనర్, మండపేట

తెదేపా బలోపేతానికి కృషి

కాజులూరు: ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ పార్టీలు సమాజాభివృద్ధికి దిశానిర్దేశం చేసేలా ఉండాలని, అలాంటి పార్టీల్లో తెదేపా ఒకటని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు అన్నారు. ఆ పదవికి ఎంపికైన సందర్భంగా మంగళవారం కోలంకలో బొండా కృష్ణ ఆధ్వర్యంలో ఆయన్ను సత్కరించారు. ఈ సందర్భంగా పల్లంరాజు మాట్లాడారు. తెదేపా బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలన్నారు. పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేస్తూ ప్రజల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుందన్నారు. కార్యక్రమంలో మారెళ్ల నరసింహమూర్తి, బొండా వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రావు, గణపతిరెడ్డి, బూరెల పల్లపురాజు తదితరులు పాల్గొన్నారు.

26న ఉపాధి సామాజిక తనిఖీ సమావేశం

మండపేట గ్రామీణం: ఉపాధి హామీ పథకంలో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేసిన పనులపై ఈనెల 26న సామాజిక తనిఖీ వేదిక నిర్వహిస్తామని ఎంపీడీవో కె.సత్యనారాయణ మూర్తి తెలిపారు. సామాజిక తనిఖీ వేదిక నిర్వహణపై మంగళవారం మండల సమావేశ మందిరంలో తనిఖీ బృందం ఎస్ఆర్‌సీ పంతం సింహాద్రి అధ్యక్షతన సమన్వయ సమావేశం జరిగింది. గ్రామాల్లో రూ.8.51 కోట్ల విలువైన 1,877 పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కార్యక్రమ అదనపు అధికారి కె.విజయభారతి, పంచాయతీ రాజ్ శాఖ ఇంజినీరింగ్ అధికారి నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా లక్ష తులసి పూజ

అంగర: కపిలేశ్వరపురం మండలం వాకతిప్పలో కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత కేశవ స్వామి, వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస వ్రతం సందర్భంగా మంగళవారం లక్ష తులసిపూజ ఘనంగా నిర్వహించారు. అర్చకులు అంగర అంజనీకుమారాచార్యులు ఆధ్వర్యంలో పంచామృత స్నపనం, మహాశాంతి హోమం, లక్ష తులసీదళార్చన, అమ్మవార్లకి కుంకుమార్చన, మహా పూర్ణాహుతి, శాంతికల్యాణం శాస్త్రోక్తంగా జరిపించారు. ఆలయ ఛైర్‌పర్సన్ గొడవర్తి వీర వెంకటలక్ష్మి, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి..

అంగరలోని కొలువైన అలివేలుమంగ, గోదాదేవి సమేత శ్రీవైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణ తిథిని పురస్కరించుకుని ప్రధాన అర్చకులు కె.బాలబాలాజీ ఆచార్యులు ఆధ్వర్యంలో పంచామృతాలతో అభిషేకాలు, విశేష తులసిదళ, నామార్చానలు జరిపించారు.

వాకతిప్పలో లక్షతులసి పూజ నిర్వహిస్తున్న అర్చకులు

సీసీరోడ్డు, డ్రైయిన్ నిర్మాణానికి భూమిపూజ

పామర్రు: ప్రముఖ శైవక్షేత్రం కోటిపల్లిలో ఎంపీ నిధులతో నిర్మించే సీసీరోడ్డు, డ్రైయిన్ పనులకు రామచంద్రపురం వైకాపా ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్ మంగళవారం భూమిపూజ చేశారు. రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ నిధులు మంజూరుచేశారు. సర్పంచి పెమ్మాడి బేబీ, కూళ్ల సర్పంచి నాగేశ్వరరావు, కర్రి చిట్టిబాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ఎమ్మెల్యే వేగుళ్ల

వివిధ పోటీల్లోని విజేతలకు ఎమ్మెల్యే అభినందన

మండపేట: ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఇటీవల విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల్లో విజేతలను ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అభినందించారు. విద్యుత్ శాఖ డీఈఈ సీహెచ్.శ్రీధర్, ఏఈ ముని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికల వసతి గృహంలో తనిఖీ

ఎమ్మెల్యే వేగుళ్ల మంగళవారం బీసీ బాలికల వసతిగృహాన్ని ఆకస్మికంగా తనిఖీచేశారు. విద్యార్థినుల సమస్యలు, భోజనవసతిపై ఆరాతీశారు. భోజనం వేడిగా ఉన్నపుడే అందించాలని వార్డెన్ సౌజన్యకు సూచించారు.

చలో అమలాపురం జయప్రదం చేయాలి

పామర్రు: రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని, రెవెన్యూ డివిజన్‌ను కొనసాగించాలనే ప్రధాన డిమాండ్లతో ఈనెల 27న నిర్వహించే చలో అమలాపురం, చలో కలెక్టరేట్ ఆందోళనలను జయప్రదం చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు పిలుపునిచ్చారు. కె.గంగవరంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో నాయకులు వెంటపల్లి భీమశంకరం, బి.సిద్దూ, కూర్మా కొండయ్య, జనిపెల్ల ప్రసాద్, చెల్లే లక్ష్మి, మల్లిడి జార్జి, పాము బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

చకచకా రాశారు.. విజేతలయ్యారు

మండపేట, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని జవహర్ లాల్ మున్సిపల్ పాఠశాలలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. జాతీయ, అంతర్జాతీయ సంఘటనలు, వ్యక్తుల నియామకాలు, పదవులకు రాజీనామాలు, క్రీడలు, విజేతలు, ప్రముఖుల మరణాలు, పుస్తకాలు, రచయితలు, సినిమాలు, ముఖ్య దినోత్సవాలు, ఎబ్రివేషన్లు, రాష్ట్రాలు వాటి రాజధానులు ఇతర జనరల్ నాలెడ్జికి సంబంధించిన క్విజ్‌లో విద్యార్థులు మేధస్సుకు పదును పెట్టారు. 9వ తరగతికి చెందిన పి.మహేష్‌కుమార్ ప్రథమ, పి.నవ్య ద్వితీయ, 8వ తరగతి విద్యార్థి ఎస్ఎస్ఎన్‌డీ ప్రసాద్ తృతీయ బహుమతులు అందుకున్నారు. వీరికి 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లిపూడి ఇందిర అందజేశారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా జీఎస్ లక్ష్మి, వి.సూర్యలత, టి.లక్ష్మి వ్యవహరించారు.

క్విజ్‌లో పాల్గొన్న జవహర్‌లాల్ మున్సిపల్ పాఠశాల విద్యార్థులు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో హెచ్‌ఎం మల్లిపూడి ఇందిర

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

శ్రీశాంతి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో..

స్థానిక శ్రీశాంతి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీలకు 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు. పలు జాతీయ, అంతర్జాతీయ ఘటనలు, క్రీడలు, ప్రముఖుల మరణాలు, పుస్తకాలు, రచయితలు, సినిమాలు, ముఖ్య దినోత్సవాలు, ఎబ్రివేషన్లు, రాజధానులు వాటి వివరాలు, ఇతరత్రా జనరల్ నాలెడ్జికి సంబంధించిన క్విజ్ పోటీలో ప్రతిభతో సమాధానాలు రాశారు. వీరిలో 10వ తరగతి విద్యార్థి అశోక్‌కుమార్ ప్రథమ, 9వ తరగతి విద్యార్థిని కె.ప్రకీర్తి ద్వితీయ, 8వ తరగతి విద్యార్థిని ఎన్.దీపిక తృతీయ బహుమతి సాధించారు. పాఠశాల కరస్పాండెంట్ గంధ్రోతుల రామకృష్ణ 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను విజేతలకు అందజేశారు. కె.హేమాద్రిశాస్త్రి, బి.సురేఖ, కె.సూర్యకళ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

క్విజ్ పోటీలో శ్రీశాంతి ఆంగ్లమాధ్యమ పాఠశాల విద్యార్థులు

బహుమతులు అందించిన కరస్పాండెంట్ గంధ్రోతుల రామకృష్ణ

ఉత్సాహంగా ముందస్తు క్రిస్మస్

రాయవరం: క్రీస్తు రాకను స్వాగతిస్తూ క్రిస్మస్ ముందస్తు వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. రాయవరం సాయితేజా విద్యా నికేతన్‌లో మంగళవారం సంబరాలు ఉత్సాహంగా సాగాయి. శాంతాక్లాజ్ వేషధారణల్లో క్రైస్తవారాధకులు ప్రార్థనలు నిర్వహించి, చిన్నారులకు బహుమతులు అందించారు. క్రీస్తు జనన సందేశాన్ని తెలియజేసే భక్తి గీతాలు ఆలపించారు. ప్రేమ, శాంతి, సోదరభావం విలువలను తెలియజేయడమే కార్యక్రమ ఉద్దేశమని పాఠశాల అకడమిక్ డైరెక్టర్ కర్రి భానురేఖ తెలిపారు. కరస్పాండెంట్ కర్రి సందీప్‌రెడ్డి, డైరెక్టర్ కర్రి పద్మావతి, పీఆర్వో పోలిమాటి జేమ్స్ శ్యామ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సుబ్రహ్మణ్యానికి సత్కారం

కొత్తపేట, న్యూస్‌టుడే: తెదేపాను మరింత బలోపేతం చేయాలని పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం కొత్తపేటలోని స్వగృహంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలుసుకుని సత్కరించారు. బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ రెడ్డి అనంతకుమారి, చిక్కాల గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యావతారంలో వేంకటేశ్వరస్వామి

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరంలోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న దశావతార మహోత్సవాల్లో రెండో రోజు మంగళవారం ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయ అర్చకులు అంగర శోభనాచార్యులు ఆధ్వర్యంలో వైదికులు స్వామివారి మూలవిరాట్‌కు విశేష అలంకరణలు చేసి పూజలు నిర్వహించారు. అభిషేకాలు, అర్చనల అనంతరం మత్స్యావతారంలో తీర్చిదిద్ది భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వెంకటేశ్వర భక్త సంఘం సభ్యులు ప్రసాద వితరణ చేశారు.

విలీనానికి భాజపా మద్దతు

ద్రాక్షారామ, రామచంద్రపురం, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లాలో రామచంద్రపురం నియోజకవర్గాన్ని విలీనం చేయాలని చేపట్టిన ఉద్యమాలకు భాజపా మద్దతు తెలిపింది. ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ విలీనానికి పూర్తి మద్దతు ప్రకటించినట్లు నియోజకవర్గం ఇన్‌ఛార్జి దూడల శంకర నారాయణ మంగళవారం తెలిపారు. ఇప్పటికే కాజులూరు మండలం కాకినాడ జిల్లాలో ఉందని, మిగిలిన రెండు మండలాలను కలిపితే పరిపాలన సౌలభ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐకాస కన్వీనరు మాగాపు అమ్మిరాజు తదితరులు శంకర నారాయణ, పార్టీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జి రొక్కాల సత్తిబాబును సత్కరించారు. భాజపా మండల అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ పాల్గొన్నారు.

పూర్వ నేరాలపై సాంకేతిక విశ్లేషణ

మండపేట, న్యూస్‌టుడే: గతంలో ఎలాంటి నేరాలు ఎక్కువ జరిగాయి, వాటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు, ప్రస్తుతం ఎలాంటి నేరాలు జరుగుతున్నాయో అంచనాలు తయారు చేస్తున్నామని, పూర్తి సాంకేతిక సామర్థ్యంతో విశ్లేషణ చేస్తున్నామని రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం పట్టణ పోలీసు స్టేషన్‌ను ఆయన తనిఖీచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతిభద్రతల అదుపునకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత సంవత్సరంలో జరిగిన వివిధ రకాల నేరాలపై ఆరా తీశారు. భవిష్యత్‌లో అలాంటి ఘటనలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై చర్చించారు. అసాంఘిక కార్యకలాపాలు, మత్తు పదార్థాల విక్రయాలు, అనుమానిత వ్యక్తుల సంచారంపై సమాచారం అందించాలని కోరారు. సీఐ దారం సురేష్, ఎస్సై రాము ఆయనతో ఉన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న డీఎస్పీ రఘువీర్

గంజాయి తరలిస్తున్న ముఠా పట్టివేత

పామర్రు, న్యూస్‌టుడే: కోటిపల్లి శివారు గోదావరి గట్టుపై గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరు యువకులను మంగళవారం సాయంత్రం అరెస్టు చేసినట్లు పామర్రు ఎస్సై గుబ్బల సోమేంద్ర చెప్పారు. యానాం నుంచి కోటిపల్లివైపు గట్టు మార్గంలో గంజాయి రవాణా జరుగుతోందని అందిన సమాచారంతో తనిఖీలు చేపట్టామన్నారు. కోటిపల్లి శివారులో పోలీసు వాహనాన్ని చూసిన ఇద్దరు యువకులు హడావుడిగా పారిపోవడానికి ప్రయత్నించగా వెంబడించి పట్టుకున్నామని, వారి నుంచి 180 గ్రాముల గంజాయితో పాటు రూ.2500 నగదు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కె.గంగవరం మండలం బ్రహ్మపురికి చెందిన మేడా కుమారిస్వామి (20), యానాం సావిత్రినగర్‌కు చెందిన మల్లాడి వెంకట కార్తిక్ (21) గంజాయి రవాణా చేస్తున్నట్లు గుర్తించామన్నారు.

రైతులకు విద్యార్థుల పాదపూజ

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా తాపేశ్వరంలోని చైతన్య పాఠశాలలో మంగళవారం రైతులకు పాదపూజ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల్లో వ్యవసాయం చేసేవారిని ఆహ్వానించి పిల్లలతో వారికి పాదపూజ చేయించారు. కొందరు విద్యార్థులు రైతు, మహిళా రైతుల వేషధారణల్లో విచ్చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ద్రాక్షారామ శ్రీ చైతన్య పాఠశాలలో రైతులకు పాదపూజ చేసిన విద్యార్థులు

ద్రాక్షారామ: జాతీయ రైతు దినోత్సవాన్ని రామచంద్రపురం మండలంలో వ్యవసాయశాఖ అధికారి మణిదీప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తడిపల్లి, కందులపాలెం గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమాలను నిర్వహించారు. యూరియ కొరతలేదని, 314 టన్నులు అందుబాటులో ఉందని ఏవో తెలిపారు.

● ద్రాక్షారామ శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులతో రైతులకు పాదపూజ చేయించారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పేరిచర్ల శేఖర్ ఆధ్వర్యంలో డ్రోన్ ద్వారా ఎరువుల పిచికారీపై ఇంజినీరింగ్ విద్యార్థి శీలం అనిల్‌కుమార్ డ్రోన్ ఎగరేసి ప్రయోగాత్మకంగా వివరించారు. హసనబాదలో సర్పంచి, రాష్ట్ర భాజపా కిసాన్‌మోర్చ కార్యదర్శి నాగిరెడ్డి సతీష్‌రావు మాట్లాడారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

మండపేట: వ్యవసాయంపై 80 శాతం వరకు ఆధారపడిన గోదావరి ప్రాంతంలో రైతులకు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారని కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కామన ప్రభాకరరావు అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, ఎరువులు, విత్తనాలు రాయితీపై అందించి బ్యాంకుల ద్వారా సకాలంలో రుణాలు అందించాలని కోరారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన పలువురు రైతులను సత్కరించారు. కార్యక్రమంలో రైతు ప్రతినిధులు గంధ్రోతుల రామచంద్రరావు, మాదాసు సత్తిబాబు, అలమండ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు క్రీడా పరికరాల అందజేత

అంగర, న్యూస్‌టుడే: రామచంద్రపురం డివిజన్ తరపున ఉపాధ్యాయుల క్రీడా పోటీల్లో విజయాలతో దూసుకుపోతున్న కపిలేశ్వరపురం మండల ఉపాధ్యాయ క్రికెట్ జట్టుకు పలువురు ప్రధానోపాధ్యాయులు, యూటీఎఫ్ నాయకులు సంయుక్తంగా క్రీడా పరికరాలు, దుస్తులు అందించారు. సర్వారాయ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వంగా శ్రీనివాస్, ఎస్వీ నాగరాజు, యూటీఎఫ్ నేత డీవీరాఘవులు, మండల సభ్యులు మంగళవారం వీటిని అందజేశారు. కొత్తపేటలో జరిగే ఫైనల్‌లో విజయం సాధించి రాష్ట్ర పోటీలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఎంవీ రమణారావు, శీలం సత్యనారాయణ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు అందిస్తున్న యూటీఎఫ్ నాయకులు

సమాజంలో ఉన్నతంగా జీవించాలి

కళాకారులకు జ్ఞాపికలు అందజేస్తున్న పూర్వజానంద సరస్వతి

మండపేట, న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి ఒక్కరూ ఉన్నతంగా జీవించాలని, మెరుగైన జీవన విధానం అలవర్చుకోవాలని ఏలూరుకు చెందిన చిన్మయ మిషన్ పీఠాధిపతి పూర్వజానంద సరస్వతి అన్నారు. విశ్వహిందూ పరిషత్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం సూర్య కన్వెన్షన్ హాలులో నిర్వహించిన హిందూ సమ్మేళనంలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. బుద్ధిబలంతో జ్ఞానాన్ని పెంపొందించుకుని ప్రశాంత జీవనాన్ని అలవాటుగా చేసుకోవాలన్నారు. ఆర్ఎస్ఎస్ గోదావరి విభాగ్ కార్యకారిణి సభ్యుడు వాడ్రేవు మాణిక్యాలరావు మాట్లాడుతూ హిందూ సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు వందల సంవత్సరాలుగా విదేశీ శక్తులు కుట్రలు చేస్తూనే ఉన్నాయని, హిందువులంతా ఐక్యంగా ఎదుర్కొంటూ ధర్మాన్ని కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, స్థానిక ప్రతినిధులు వల్లూరి చిన్నారావు, విజయానంద పార్థసారథి, కేవీవీ సాయిరాం, కోన సత్యనారాయణ, రామానుజన్ విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన సభికులను ఆకట్టుకుంది. ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులకు పూర్వజానంద సరస్వతి జ్ఞాపికలు అందించి అభినందించారు. పారిశ్రామికవేత్త చంద్రు అగస్త్రిరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

హిందూ సమ్మేళనానికి ఏర్పాట్లు

రామచంద్రపురం: పట్టణంలోని వీఎస్ఎం కళాశాల ప్రాంగణంలో ఈనెల 25న మధ్యాహ్నం 2.30 గంటలకు జరిగే హిందూ సమ్మేళన కార్యక్రమానికి ఆహ్వాన కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. సంఘచాలక్, ఆర్టోస్ ఎండీ అడ్డూరి సంతోష్‌వర్మ ఆధ్వర్యంలో ఏవీ హనుమంతరావు, సీహెచ్.గణేష్‌శర్మ, పి.ఎస్.రాఘవేంద్రరావు, దొడ్డా దుర్గాప్రసాద్ తదితరులు పట్టణ ప్రముఖులు, అన్ని పార్టీల నాయకులను సమ్మేళనానికి రావాలని మంగళవారం ఆహ్వానించారు. జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్‌కు ఆహ్వానపత్రిక అందించారు. కార్యక్రమానికి ప్రధానవక్తగా ఆర్ఎస్ఎస్ ప్రాంత సహ సంయోజక్ వడ్డాది వెంకటసుబ్బారావు, పరిపూర్ణానంద సరస్వతి స్వామీజీ శిష్యులు రామచంద్ర శేఖరస్వామీజీ తదితరులు విచ్చేస్తున్నారని కమిటీ సభ్యులు తెలిపారు.

పత్రికా ప్రకటన (శ్రీ కోర్టు వారి ఉత్తర్వులుతో)

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE ALAMURU

E.P.No.52/2023 in O.S. 62/2008

Between:
Sankhabathula Gandhi ...D.H.R
And
Gudimetla Sai Krishna ...J.D.R.
S/o. Satyanarayana, Hindu,
Age 53 years, Business, R/o Angara,
Kapileswarapuram (M),
Dr. B.R. Ambedkar Konaseema District,
Alamuru DMC,

పై నెంబర్ గ్రంధంలో పై వాది పరిహారం నిమిత్తం పై కోర్టులో మీపై E.P ను దాఖలు చేయగా, సదరు కోర్టు వారు అనేక పర్యాయములు U/or 21 Rule 37 నోటీసులు కోర్టు నుండి పంపగా మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. అందు పై శ్రీ కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా మీకు U/or 21 Rule 37 నోటీసులు అమలు జరుపుటకు ది.వి 30-12-2025 తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు గాని, మీ తరపున ప్లీడరు గాని శ్రీ కోర్టు వారి ఏదుట ది.వి 30-12-2025న ఉదయం 10-30 ని॥ లకు హాజరై మీ తరపున అక్షేపణలు ఏమైనా ఉంటే దాఖలు చేయగలరు. లేనియడల మీ తరపున శ్రీ కోర్టు వారు పరోక్షము ఉత్తర్వులు చెయ్యగలరు.

రామచంద్రపురం, తేది: 23-12-2025.
K. Govinda Rajulu, Advocate
Kunduru, K. Gangavaram Mandal సెల్: 98664 70830

వేలం ప్రకటన

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No.72/2023 in O.S.No.40/2020

Between:
మీనవల్లి వెంకటలక్ష్మి, W/o సూర్యనారాయణ
హౌస్‌వైఫ్, హిందూ, వయస్సు 44 సం॥లు
R/o వల్లూరు గ్రామం, కపిలేశ్వరపురం మండలం
గతంలో తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం Dr. B.R.అంబేద్కర్
కోనసీమ జిల్లా, ఆలమూరు JCJC, A.P. ... DHR/వాది
And
దంగేటి రామకృష్ణ, S/o లేటు సుబ్బారావు,
హిందూ. వ్యవసాయం, వయస్సు 46 సం॥లు
R/o వల్లూరు గ్రామం, కపిలేశ్వరపురం మండలం,
గతంలో తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం
Dr. B.R.అంబేద్కర్ కోనసీమ జిల్లా,
ఆలమూరు మండలం JCJC, A.P. ... JDR/ప్రతివాది

పై నెంబరు E.P. దావా గ్రంధమునకు సంబంధించి ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీ కోర్టువారి ఎదుట ది. 9-1-2026 ఉదయం గం.10.30 ని॥ల నుండి బహిరంగ వేలం ద్వారా అమ్ముటకు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున ఆసక్తిగల కొనుగోలుదార్లు సదరు పై కోర్టువారి ఎదుట పైన చెప్పిన సమయమునకు హాజరై వేలంపాటలో పాడుకొనగలరు.

షెడ్యూలు

తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం Dr. B.R.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట సబ్‌రిజిస్ట్రీ, కపిలేశ్వరపురం మండలం, వల్లూరు గ్రామం ఖాళీ నివేశ్న స్థలం in R.S.No.226/3/B, సమీప డోర్ నెం. 1-120 గల స్థలంకు హద్దులు:
తూర్పు: జాలుమూరి సుబ్బారావు గారి స్థలం 33-06 Feet
పడమర: రోడ్డు స్థలం 34-00 Feet
ఉత్తరం: రోడ్డు స్థలం 38-03 Feet
దక్షిణం: వాసా ధనలక్ష్మి స్థలం 38-03 Feet
పైన పేర్కొన్న హద్దులు మధ్యస్థ స్థలం 143-43 Sq.Yards సమస్త హక్కులతో సహా
DHR విలువ రూ.2,16,000/-, అమీనా విలువ రూ.7,20,000/-
JDR విలువ రూ. Nil, SRO విలువ రూ. 5,02,005/-

వేలం తేది: 9-1-2026
Further Hearing తేది: 19-1-2026

ఆలమూరు, ది:24-12-2025
టి.విజయకుమార్, B.Com., B.L., DHR తరపు అడ్వకేట్
మండపేట, Cell No.9949135866

ఈనాడు
తూర్పుగోదావరి
బుధవారం డిసెంబరు 24, 2025 5

మైమరపించే రుచులు.. ఆకట్టుకునే సొబగులు..!

పడిపోయిన చెట్టు కాండంపై పూలమొక్క ఇలా..

రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థులు నిర్వహిస్తున్న అరకు కాఫీ హౌస్‌లో కాఫీ రుచులతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించవచ్చు. గత ఏడాది ఏర్పాటు చేసిన ఈ హౌస్‌ను ప్రస్తుతం రోజుకు సుమారు 500 మంది సందర్శిస్తున్నారు. ఇక్కడ ఏర్పాటుచేసిన బల్లలు, కుర్చీలకు కూడా ఒక చరిత్ర ఉంది. ఆంగ్లేయుల కాలంలో నాటిన మహాగని చెట్టు కూలిపోగా ఆ చెక్కతో సుమారు రూ.50 వేలు ఖర్చు చేసి ఆరు బల్లలు, 12 కుర్చీలు తయారు చేయించి ఇక్కడ ఏర్పాటు చేశారు. అలాగే పక్కనే ఉన్న అంతర్జాతీయ విద్యార్థుల అధ్యయన కేంద్రానికి ఇరువైపులా ఉన్న చెట్లు చెదపట్టి పడిపోగా వాటిని సుందరంగా తీర్చిదిద్దారు. కాండాన్ని మధ్యలోకి నరికివేసి దానిపై అలంకారంగా కాగిత మొక్కలు ఏర్పాటు చేశారు. ఆ విధంగా పడిపోయిన చెట్లు వృథాగా పోకుండా వాటిని పనికివచ్చే అలంకార వస్తువులుగా తీర్చిదిద్దటం విశేషం. - న్యూస్‌టుడే, దేవీచౌక్

రంగుల బల్లలు, టేబుళ్లు

భరోసా సరే.. చెత్త నిర్వహణ అంతంతే

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం: ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపడుతున్నా ప్రజలకు నూరుశాతం సంతృప్తి ఇవ్వలేని పరిస్థితి. జిల్లా ఉన్నతాధికారులు తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నా పౌర సేవలు మాత్రం మెరుగుపడట్లేదు. కొందరు కిందిస్థాయి అధికారులు, సిబ్బంది పనితీరు సంతృప్తి స్థాయి పెంచట్లేదు. దీంతో వివిధ ప్రభుత్వ శాఖలు అందించే సేవల విషయంలో అసంతృప్తి వ్యక్తమవుతూనే ఉంది. ఐవీఆర్ఎస్ ద్వారా ప్రభుత్వం ప్రజాభిప్రాయం సేకరిస్తోంది. 30 రోజుల్లో (ఈనెల 11 వరకు) ఐవీఆర్ఎస్ విశ్లేషణలో జిల్లాలో ఈ అంశాలు గుర్తించారు.

ప్రజాభిప్రాయ విశ్లేషణ (శాతాల్లో)

ప్రశ్నలు ఏమడిగారంటే	అవును	లేదు
మీ ఇంటి నుంచి చెత్త సేకరణ జరుగుతుందా?	74.19	25.9
రేషన్ సరకుల నాణ్యత బాగుందా?	83	17
పింఛను మీ ఇంటి వద్ద ఇచ్చారా?	95.2	4.8
ఆర్టీసీలో ప్రయాణం సురక్షితమని భావిస్తున్నారా?	75.1	24.9
ధాన్యం నాణ్యతకు తగ్గ ధర లభించిందా?	86.9	13.1

అంశం	ర్యాంకు
చెత్త సేకరణ	6
రిజిస్ట్రేషన్	10
గ్యాస్(దీపం-2)	5
ఆర్టీసీ	23
రేషన్ పంపిణీ	5
ధాన్యం సేకరణ	3
పింఛన్లు	4

25న ప్రభల ఉత్సవ కమిటీతో సమావేశం

అంబాజీపేట: ఏకాదశ రుద్రులు కొలువైన సంక్రాంతి ప్రభల ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రతినిధులు, గ్రామస్థులతో ఈ నెల 25 మధ్యాహ్నం 2 గంటలకు గంగలకుర్రు అగ్రహారంలో సమావేశం నిర్వహించనున్నట్లు ఆహ్వాన కమిటీ తెలిపింది. సూచనలు, సలహాలు ఇవ్వాల్సిందిగా కమిటీ ప్రతినిధులు కోరారు. 11 గ్రామాల ప్రభల కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొనాలని కోరారు.

బిల్లు కావాలా.. రూ.1000 ఇచ్చుకోండి..!

ఇసుక రవాణాలోనూ సవ'రేటు'

నిడదవోలు, చాగల్లు, న్యూస్‌టుడే

నిలిచిన ఇసుక తవ్వకాలు

ఉచిత ఇసుక మాటున.. లోడింగ్ ఛార్జీల పేరిట రేవుల్లో ఇష్టారాజ్యంగా దోస్తున్నారు. బిల్లు ఇస్తే ఒక ధర.. లేకపోతే మరో ధరకు ఇసుక లోడింగ్ చేస్తున్నారు. ర్యాంపుల నుంచి రవాణాదారులపైకి ఇసుక లోడుతో వస్తున్న లారీలపై కేసులు నమోదు చేసి భారీగా జరిమానాలు విధిస్తున్నారు. దీనిపై ఆగ్రహించిన లారీ యజమానులు రెండు రోజులుగా నిరసన చేపట్టి ఇసుక కోసం ర్యాంపులకు వెళ్లడం మానేశారు. దీంతో తవ్వకాలు నిలిచిపోయాయి.

చెల్లించాల్సింది రూ.1900.. వసూలు రూ.5,500..

పెండ్యాల-కానూరు ఇసుక ర్యాంపులో ఆరు యూనిట్ల లారీకి టన్నుకు రూ.95 చొప్పున లోడింగ్ ఛార్జీలు రూ.1900 తీసుకోవాలి. బిల్లు కావాలంటే లోడింగ్ ఛార్జీ రూ.5,500, బిల్లు లేకుండా అయితే రూ.4,500 వసూలు చేస్తూ ర్యాంపుల నిర్వాహకులు దోపిడీకి పాల్పడుతున్నారు.

ఆర్డీవోకు ఫిర్యాదు..

ఇసుక ర్యాంపుల వద్ద జరుగుతున్న అక్రమాలు, అనధికారిక వసూళ్లను నిలువరించడం చేసి లారీలపై జరిమానాలు విధించకుండా చర్యలు తీసుకోవాలని కొవ్వూరు సీతంపేట, విజ్జేశ్వరం గట్టు సత్తెమ్మ లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్డీవో రాణి సుస్మితకు వినతిపత్రాన్ని అందించారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఉచిత ఇసుక విధానంలో బిల్లు రాస్తే ప్రభుత్వానికి టన్నుకు రూ.23 తీసుకుంటున్నారు. బిల్లు లేకుండా ఇసుక తరలిస్తున్న లారీలకు రూ.25 వేల వరకు అపరాధ రుసుము విధిస్తున్నారని వాపోయారు. ప్రతి లారీకి కనీసం రోజుకు ఆన్‌లైన్‌లో గాని, ఆఫ్‌లైన్‌లో గాని రెండు ట్రిప్పులు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

తిరుమల ఎక్స్‌ప్రెస్‌కు కొవ్వూరులో హాల్ట్

తిరుమల ఎక్స్‌ప్రెస్‌కు జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు తదితరులు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: కోవిడ్ సమయంలో కొవ్వూరులో రద్దు చేసిన తిరుమల ఎక్స్‌ప్రెస్ హాల్టును మంగళవారం నుంచి పునరుద్ధరించారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, రుడా ఛైర్మన్, జిల్లా తెదేపా అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరితో కలిసి రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి జెండా ఊపి ప్రారంభించారు. ఎంపీ మాట్లాడుతూ ప్రజాభీష్టం మేరకు ముఖ్య రైళ్లు కొవ్వూరులో నిలుపుదల చేసే ప్రణాళికకు శ్రీకారం [illegible]. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, బోర్డు ఉన్నతాధికారులతో పలుమార్లు కొవ్వూరులో రైళ్ల హాల్ట్ అంశాన్ని ప్రస్తావించానన్నారు. అందరి ఆకాంక్ష నెరవేరే క్రమంలో ముందుగా మచిలీపట్నం- విశాఖపట్టణం, తిరుమల ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ సౌకర్యం వచ్చిందన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి, [illegible], భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పరిమి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

✦ కొవ్వూరులో అన్ని రైళ్ల హాల్ట్‌లను పునరుద్ధరించాలని పోరాటం చేస్తున్న రైల్వే పరిరక్షణ సమితి ప్రతినిధులు సంబరాలు నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకే స్టేషనుకు చేరుకుని ఎంపీని సన్మానించి ముఖ్య రైళ్లు త్వరలో ఆగేలా కృషి చేయాలని కోరారు.

అనపర్తిలో జన్మభూమికి ..

అనపర్తి గ్రామీణం: జనవరి 6 నుంచి జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌కు అనపర్తిలో హాల్టు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మంగళవారం తెలిపారు.

ఈ కూడలి.. ఎలా దాటాలి

● హైవేపై ప్రత్తిపాడు సమీపంలో కానరాని రక్షణ

● సుప్రీంకోర్టు దృష్టికీ వెళ్లిన ఇక్కడి ప్రమాద ఘటన

న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

జిల్లా మీదుగా సాగుతున్న పదహారో నంబరు జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అనేక మంది ప్రాణాలు కోల్పోతుండగా మరికొందరు అవయవాలను కోల్పోయి జీవశ్చవాలుగా మారిన దయనీయత. ఈ హైవేలోని ప్రమాదకర ప్రాంతాల్లో ప్రత్తిపాడు సమీపంలోని సంతోషిమాత గుడి-పుత్ర చెరువు మధ్య కూడలి ఒకటి.. గతంలో ఇక్కడ జరిగిన ఓ ఘటన దేశ అత్యున్నత న్యాయస్థానం దృష్టికీ వెళ్లడంతో ఆర్టీసీకి రూ.కోట్లలో జరిమానా విధించింది.

ప్రమాదకరంగా మారిన ప్రత్తిపాడు సమీపంలోని పుత్రచెరువు కూడలి

నిర్మించినప్పటి నుంచి అదే దుస్థితి

ప్రత్తిపాడు గ్రామంలోకి వెళ్లే ఈ కూడలి హైవే నిర్మించినప్పటి నుంచి ప్రమాదకరంగా(బ్లాక్ స్పాట్)గానే ఉంది. ప్రత్తిపాడు-రాజమహేంద్రవరం, పెట్రోలు బంకు, పుత్రచెరువు గట్టు నుంచి పొలాల్లోకి వెళ్లేవారు ఈ కూడలి దాటాలి. గ్రామానికి చెందిన 40 శాతం జనాభా నిత్యం సాహసం చేయాల్సిందే. ఇక్కడ విభాగిని సైతం సన్నగా ఉంది. అటు నుంచి ఇటు వాహనాలు మారడం చిక్కుముడే! రాత్రి వేళ ఇక్కడ గాఢాంధకారం! . గత పదేళ్లలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇరవై రోజుల క్రితం ఓ కారు అదుపు తప్పి అయిదుగురు గాయాలతో బయటపడ్డారు. గతనెల 28న విజయవాడ వెళ్తున్న కారు ఎదురుగా ఉన్న వాహనాన్ని ఢీకొట్టడంతో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు.

2009 జూన్ 13న ఈ కూడలి వద్ద జరిగిన ఓ ఘటన సుప్రీంకోర్టుకూ వెళ్లింది. ప్రవాస భారతీయురాలు లక్ష్మి నాగళ్ల, భర్త శ్యామ్‌ప్రసాద్, ఇద్దరు కుమార్తెలతో ఆ రోజు కారులో అన్నవరం నుంచి రాజమహేంద్రవరం వెళ్తున్నారు. ప్రత్తిపాడులోని సంతోషిమాత ఆలయ కూడలి వద్ద గ్రామంలోకి వస్తున్న ఆర్టీసీ బస్సు వీరి కారును ఢీకొంది. ప్రమాదంలో లక్ష్మి మృతి చెందారు.

భారీ పరిహారం చెల్లించాలంటూ తీర్పు

ఆమె భర్త సికింద్రాబాద్‌లోని మోటార్ యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌లో కేసు వేయగా 2014లో రూ.8.5కోట్లు పరిహారం చెల్లించాలని తీర్పు వచ్చింది. తెలంగాణ హైకోర్టులో ఆర్టీసీ యాజమాన్యం సవాలు చేయడంతో రూ.5.75 కోట్లకు మార్పుచేస్తూ తీర్పు వెలువడింది.. అమెరికాలో శాశ్వత నివాసిగా ఉన్న తన భార్య సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిగా నెలకు 11600 డాలర్లు సంపాదించే వారని.. ఆ మేరకు పరిహారం ఇవ్వాలని శ్యామ్‌ప్రసాద్ దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ఆర్టీసీ రూ.9.6కోట్లు చెల్లించాలని 2025 ఫిబ్రవరిలో తీర్పు వచ్చింది. హైవేపై ఉన్న ఇటువంటి కూడళ్లలో తక్షణం రక్షణ చర్యలు చేపట్టాలన్న అభిప్రాయాలు వాహనదారుల నుంచి వ్యక్తమవుతున్నాయి.

హైవే అథారిటీ అధికారులకు తెలిపాం

ప్రత్తిపాడు సీఐ బి.సూర్యఅప్పారావు మాట్లాడుతూ ఈ కూడలి వద్ద వేగ నియంత్రణ చర్యలతో పాటు రహదారి ఇంజినీరింగ్ లోపాలను సరిచేయాల్సి ఉందన్నారు. కూడలిపై అప్రమత్తం చేసేలా ఎర్ర దీపాలు అవసరమన్నారు. ప్రత్తిపాడు గ్రామంలోకి రాకపోకలు సాగించేవారి కోసం భద్రతా పరంగా చేపట్టాల్సిన చర్యలపై హైవే అథారిటీకి నివేదించామన్నారు.

క్రిస్మస్ కాంతులు..!

బాలాజీపేట కూడలిలో బొమ్మలతో అలంకరణ

క్రిస్మస్ పండగ నేపథ్యంలో నగరంలోని పలు ప్రార్థనాలయాలు విద్యుద్దీపాలంకరణలు, ఆకట్టుకునే బొమ్మలతో ముస్తాబయ్యాయి. క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు క్రీస్తు సందేశాల ఔన్నత్యాన్ని వివరించారు. పలు పాఠశాలల్లోనూ వేడుకలు నిర్వహించారు. దుకాణాల వద్ద శాంతాక్లాజ్ చిత్రాలు అలరిస్తున్నాయి. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

రైతేరాజు — అన్నదాతకు అండగా నిలిచేందుకు విభిన్న కథనాల సమాహారం -6లో

చైతన్యం వైపు సాగు..!

ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన

అనపర్తి(బిక్కవోలు), న్యూస్‌టుడే: పంటల సాగులో యూరియా అధిక వినియోగం తగ్గించేలా సర్కారు 'ధాత్రి మాతా బచావో అభియాన్ (భూమాత పరిరక్షణ కార్యక్రమం) చేపట్టింది. దీని ద్వారా రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పిస్తారు. ఇప్పటికే జిల్లాలో అధికంగా యూరియా వినియోగించే గ్రామాలు గుర్తించారు. దాదాపు 100 గ్రామాల్లో ఈ కార్యక్రమం చేపట్టనున్నారు.

కమిటీల నియామకం

▪ గ్రామ స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు కమిటీలు వేశారు. గ్రామస్థాయిలో సర్పంచి, పంచాయతీ కార్యదర్శి, ఇద్దరు ఆదర్శరైతులు, వ్యవసాయ సహాయకులు, సొసైటీ డైరెక్టర్లు సభ్యులుగా ఉంటారు.

▪ మండల స్థాయిలో తహసీల్దారు, డివిజను స్థాయిలో ఆర్డీవో జిల్లా స్థాయిలో కలెక్టర్ ఉంటారు. వీరంతా రైతులకు అవగాహన కల్పించడంతో పాటు, ఎరువులు అధిక ధరలకు విక్రయించకుండా, నల్లబజారుకు తరలించకుండా చర్యలు తీసుకుంటారు.

'అధిక ఎరువుల వినియోగం తగ్గించాల్సిన అవసరం ఉంది. దీని వల్ల భూసారం దెబ్బతింటోంది. సమపాళ్లలో రసాయన ఎరువుల వల్ల భూమి సారవంతం అవుతుంది. అధిక దిగుబడి వస్తుంది.' అని జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు అన్నారు.

	2024 ఖరీఫ్		2024 రబీ	
రకం	వాడాల్సింది	వాడింది	వాడాల్సింది	వాడింది
యూరియా	27,457	28,458	53,522	54,272
డీఏపీ	5469	4367	8,564	8,471
ఎంవోపీ	4806	5518	5,814	7,567
ఎన్‌పీకే	20,687	20,553	34,307	44,124

అన్నవరం ఆలయానికి నెయ్యి సరఫరాకు టెండర్లు ఖరారు

అన్నవరం: అన్నవరం ఆలయంలో ప్రసాదం, మహా నివేదనకు అవసరమైన స్వచ్ఛమైన ఆవు నెయ్యి సరఫరాకు ఎట్టకేలకు టెండర్లు ఖరారయ్యాయి. కేజీ నెయ్యి రూ. 639.90కు సరఫరా చేసేందుకు సంగం డెయిరీ టెండర్లు దాఖలు చేయగా, రూ.660కు విజయ డెయిరీ ముందుకొచ్చింది. దీంతో తక్కువ ధరకు సరఫరా చేయడానికి ముందుకొచ్చిన (లోయస్టు టెండరు) సంగం డెయిరీకి అధికారులు అనుమతి ఇవ్వనున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

నేత్రపర్వం గోదాదేవి కల్యాణం



బలభద్రపురంలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం గోదాదేవి కల్యాణం నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, తోమాల సేవ అనంతరం భక్తులతో చతుర్ విన్నతి పేరుతో కేశవనామాలు చెబుతూ రుత్వికులు ఆలయం చుట్టూ 24 సార్లు ప్రదక్షిణ చేయించారు. సహస్ర కలశాభిషేకానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. మహిళాభక్తులు కలశాలతో మూలవిరాట్టుకు అభిషేకం చేయించారు. అనంతరం చక్రస్నానం చేయించి, గోదాదేవి కల్యాణ కార్యక్రమం జరిపించారు. సాయంత్రం రథోత్సవం జరిగింది. - న్యూస్‌టుడే, బిక్కవోలు

ఏం చేశారు.. ఏం తేల్చారు..?

కొలిక్కిరాని 'భాస్కర్' భూముల వ్యవహారం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: భాస్కర్‌నగర్ కాలనీ భూముల వ్యవహారం ఇప్పటికీ కొలిక్కి రాలేదు. ఇక్కడ భూముల క్రయవిక్రయాలపై అనేక అవకతవకలు చోటు చేసుకున్నాయి. దీనిపై ప్రభుత్వం విచారణకు ఆదేశించి, ఏడాది దాటింది. ప్రాథమిక నివేదికను ఆర్డీవో కృష్ణనాయక్ కలెక్టర్‌కు అందజేశారు. గత ప్రభుత్వ అధికారులు సొసైటీగా ఏర్పడి భూములు కొనుగోలు చేశారు. ఆ తర్వాత కొందరు ఉద్యోగులు ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లారు. దీంతో వీటిపై అక్రమార్కుల కన్ను పడింది. ఒక్కొక్క ప్లాట్ రూ.కోట్లు విలువ చేస్తుండటంతో భూ మాఫియా రెచ్చిపోయింది. ఈ భూముల్లో భవన నిర్మాణాలకు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు ఇవ్వడం గమనార్హం.

బినామీ పత్రాలతో అక్రమాలు

వాస్తవానికి సొసైటీలో 254 ప్లాట్‌లకు గాను 130కు పత్రాలు సక్రమంగా ఉన్నట్లు ప్రాథమిక విచారణలో తేల్చారు. గత సర్వేయర్లు, ప్లానింగ్ అధికారులు భూ మాఫియాలో భాగంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏకంగా 480 గజాల చొప్పున 36 స్థలాలకు ఎన్‌వోసీలు జారీ చేసేశారు. ఇవి ఇవ్వాలంటే సంబంధిత పత్రాలు ఎవరి పేరుతో ఉన్నాయి. వాళ్లు బతికే ఉన్నారా, లేదా, ఉంటే వారికి ప్రభుత్వ ఉద్యోగం ఉందా అనే విషయాలు తేల్చాల్సి ఉంది. బినామీల పేర్లతో నకిలీ పత్రాలనే ఆధారంగా చేసుకుని, ఎన్‌వోసీ ఇచ్చేశారన్న విమర్శలున్నాయి. వీటి ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసేశారు.

అదుపు తప్పుతున్న హార్మోన్లు..!

పెరుగుతున్న పీసీవోడీ బాధితులు

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం వైద్యం

మహిళలను తరచూ ఎక్కువగా ఇబ్బంది పెడుతున్న ఆరోగ్య సమస్య పీసీవోడీ (పాలీసిస్టిక్ ఓవరీ డిసీజ్). ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితులు, మహిళల్లో పని ఒత్తిడి, అధిక బరువు, జన్యులోపంతో పీసీవోడీ బాధితులు ఆసుపత్రులకు పెరుగుతున్నారు.

ఇదీ పరిస్థితి..: ◗ రాజమహేంద్రవరం సర్వజన ఆసుపత్రిలోని మాతాశిశు విభాగంలో గర్భిణులు, బాలింతలు కాకుండా కేవలం గైనిక్ ఓపీ 50-60 కేసులుంటాయి. దీనిలో 10-15 శాతానికి పైగా మహిళలు పీసీవోడీతో ఓపీకి వస్తున్నారని వైద్యులు చెబుతున్నారు.

◗ ఈ నెల 1 నుంచి 22 తేదీల మధ్య ఎంసీహెచ్ విభాగానికి 145 మంది ఓపీకి వచ్చి చికిత్స తీసుకున్నారు. వీరిలో అధిక బరువు, హార్మోన్ల అసమతుల్యత, హైపరో యాంటోజనిక్ స్థితి, అండాశయంలో నీటిబుడగలుండడం వల్ల ఈ సమస్యను ఎదుర్కొంటున్న వారే అధికం.

◗ రాజమహేంద్రవరంలో సుమారు 50కి పైగా గైనిక్ ఆసుపత్రులుంటే ప్రతిరోజు ఓపీలో పది మంది వరకు ఇలాంటి బాధితులే ఉన్నారు.

జీవనశైలే కారణం..

పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థినులు గతంలో సైకిళ్లు, నడిచే వెళ్లే క్రమంలో కొంత శారీరక శ్రమ ఉండేది. ప్రస్తుతం బస్సుల్లో సొంత వాహనాల్లో వెళుతుండడంతో శారీరక శ్రమ ఉండడం లేదు. దానికి తోడు విద్యాసంస్థల్లో మైదానాలు సక్రమంగా లేక ఆటలాడే పరిస్థితి దాదాపు లేదు. దీనివల్ల 16 ఏళ్ల బాలికల నుంచే పీసీవోడీ సమస్యకు గురవుతున్నారు. జిల్లాలోని మహిళల్లో 30 శాతం ఊబకాయులున్నారని 2021లో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన కుటుంబ, ఆరోగ్య సర్వేలో వెల్లడైంది.

సకాలంలో సంప్రదించాలి

సకాలంలో వైద్యులను సంప్రదిస్తే స్కానింగ్, హార్మోన్ల పరీక్షలు చేసి చికిత్స చేస్తారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. మంచి జీవనశైలిని అలవర్చుకోవాలి. నిత్య వ్యాయామం లేదా సైక్లింగ్ చేస్తే మేలు.

- చాందిని కోట్ల, కాస్మోటిక్ గైనకాలజిస్ట్, రాజమహేంద్రవరం

ఈ రోజు కనిపిస్తే.. రేపు కనుమరుగు

గ్రామంలోని ఇబ్బందులు తాళలేక వలసపోతున్న కుటుంబాలను లెక్కవేస్తూ.. 'శ్రీమంతుడు' చిత్రంలో 521 అంటూ నటుడు శివాజీరాజా వ్యాఖ్యానిస్తాడు. ప్రస్తుతం యు.కొత్తపల్లి మండలంలోని తీరప్రాంత గ్రామాల్లో గృహాల పరిస్థితి దీనికి సరిపోతుంది. సముద్రాన్ని ఆనుకుని ఉన్న గ్రామాల్లో ఈ రోజు కనిపిస్తున్న ఇళ్లు మరుసటి రోజుకి కనుమరుగవుతున్నాయి. రోజురోజుకి సముద్ర గర్భంలో కలిసిపోతున్న గృహాల సంఖ్య పెరిగిపోతుంది. రెండేళ్లుగా కెరటాల ప్రభావంతో కోత సమస్య తీవ్రంగా మారింది. ఇప్పటికైనా రక్షణ కవచం నిర్మించి మిగిలిన గ్రామాలను కాపాడాలని మత్స్యకారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కొత్తపల్లి

అమృతమూర్తికి అశ్రునివాళి

శ్రీమతి కానుమిల్లి సూర్య వెంకటలక్ష్మీదేవి గారు
W/o (లేటు) కానుమిల్లి మాధవరావు గారు,
మరణం: 13-12-2025, రాజమండ్రి

ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను పంచి, మా ఉన్నతికై అహర్నిశలు శ్రమించిన మీ మరణం మాకు తీరని లోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కుమారుడు: డా॥ కానుమిల్లి శ్రీనివాసరావు - కోడలు: కానుమిల్లి రాజశ్రీ
కుమార్తెలు: జంపాల పద్మశ్రీ - అల్లుళ్లు: డా॥ సదాశివబ్రహ్మం జంపాల
చింతమనేని మాధవిరాణి - డా॥ చింతమనేని సురేష్

పెద్దకార్యం: ది.29-12-2025 సోమవారం, రాజమండ్రి, J.N.రోడ్‌లో సూర్య కన్వెన్షన్ హాల్‌నందు జరుగును. ఫోన్: 98482 91098

(c) eenadu

పద్యంతో తెలుగు భాష వికాసం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: వ్యవసాయ కుటుంబంలో పుట్టిన దువ్వూరి వెంకట నరసింహ సుబ్బారావు (మిస్సన్న) వృత్తి రీత్యా బ్యాంకు ఉద్యోగి. సాహిత్యంపై అభిమానంతో గ్రంథాలు చదవడం, అంతర్జాలంలో నిర్వహించే సాహితీ వేదికల్లో పాల్గొనడం ద్వారా పద్యం రాయడం నేర్చుకుని పద్యకవిగా పేరొందారు. ఆయన రాసిన శతకం ఇటీవల పురస్కారానికి ఎంపికైంది. ఈ సందర్భంగా ఆయన న్యూస్‌టుడేతో మాట్లాడారు.

పద్యరచన చేస్తున్న వెంకట నరసింహ సుబ్బారావు

నాన్న స్ఫూర్తి.. ముమ్మిడివరం సమీపంలోని ఐనాపురం మా సొంతూరు. నాన్న దువ్వూరి కృష్ణమూర్తి వ్యవసాయం చేసేవారు. తీరిక సమయంలో ఎక్కువగా పుస్తకాలు చదివేవారు. మహనీయులు రాసిన పద్యాలను అలవోకగా ఆలపించేవారు. అప్పటి నుంచి నాకు పద్యంపై ఎనలేని ఇష్టం ఏర్పడింది. బీకాం పూర్తి చేశాక స్టేట్ బ్యాంకు అధికారిగా ఉద్యోగం వచ్చింది. పద్యంపై ఆసక్తితో తీరిక సమయంలో సాహిత్యాన్ని సాధన చేసేవాణ్ని. అంతర్జాలంలో సాహితీ ప్రసంగాలు, ఉపన్యాసాలు, పద్య శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా మరింత పట్టు సాధించా. దత్త శతకం పద్య కావ్యం పూర్తి చేశా. 'మిస్సన్న శతకం' పేరుతో పద్య శతక సంపుటి ప్రచురించా. విశాఖపట్నానికి చెందిన ప్రసన్న భారతి ట్రస్ట్ నిర్వహించిన శతక పద్య పోటీల్లో పాల్గొన్నా. వేము లక్ష్మీకాంతమ్మ ఉత్తమ శతక పురస్కారానికి 'మిస్సన్న శతకం' పద్య శతక సంపుటి ఎంపికైంది. నా పద్యాలు చదివిన మిత్రులు పద్య కవిగా గుర్తించారు. ఉద్యోగ విరమణ తర్వాత కొంతమందికి రులో స్థిరపడ్డా. చదవడం ఓ వరం. దీని ద్వారా విజ్ఞాన సముపార్జన చేయవచ్చు.

- దువ్వూరి వెంకట నరసింహ సుబ్బారావు (మిస్సన్న)

అహల్యాబాయి స్మారక నాణెం

అమలాపురం పట్టణం: మరాఠా సామ్రాజ్య మహారాణి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వం ఈ ఏడాది విడుదల చేసింది. అమలాపురానికి చెందిన నాణేల సేకరణకర్త పుత్సా కృష్ణ కామేశ్వర్ ప్రత్యేక ఆర్డర్ ద్వారా తెప్పించారు. రూ.300 ముఖ విలువతో ఉండే దీని బరువు 35 గ్రాములు కాగా.. వెండి 50 శాతం, రాగి 40 శాతం, నికెల్, జింక్ చెరో 5 శాతం చొప్పున వినియోగించి తయారు చేశారు. రూ.5,686కు కొనుగోలు చేసినట్లు ఆయన చెప్పారు.

నాణెం ముందు, వెనుక భాగాలు

హోప్ ఐలాండ్‌లో అంధకారం

తాళ్లరేవు: అద్భుతమైన దీవుల్లో హోప్ ఐలాండ్ ఒకటి. పర్యాటకులను ఆకట్టుకునేలా సముద్రానికి మధ్యలో ఉంది. ఇక్కడ 70 ఇళ్లు, 231 కుటుంబాలు ఉన్నాయి. వీరంతా చేపల వేటపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. 2012లో ఎంపీ, నెడ్‌క్యాప్ నిధులు రూ.10.72 లక్షలతో సౌర ఫలకాలు ఏర్పాటు చేసి విద్యుత్తు సదుపాయం కల్పించారు. ఆయిదేళ్ల పాటు సక్రమంగా పని చేయగా.. మూడేళ్ల నుంచి మూలకు చేరాయి. వీటికి చెందిన 50 బ్యాటరీలను తీసి పక్కన పెట్టేశారు.

అమరావతికి మాజీ ప్రధాని వాజ్‌పేయీ విగ్రహం

కొత్తపేట, న్యూస్‌టుడే: ఈ నెల 25న అమరావతిలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేతుల మీదుగా ప్రారంభించనున్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ విగ్రహాన్ని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటకు చెందిన శిల్పి డి.రాజకుమార్ వుడయార్ రూపొందించారు. మంగళవారం ఆయన కొత్తపేట శిల్ప కళారామంలో వివరాలు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరు విగ్రహాలను ప్రముఖ ప్రాంతాల్లో ప్రతిష్ఠించాలని భాజపా నాయకులు సంకల్పించారని, వాటిని రూపొందించే అవకాశం తనకు అందించడం గర్వకారణంగా ఉందన్నారు. వీటిని తయారు చేయడానికి నెల రోజుల సమయం పట్టిందని, ఇప్పటికే 5 విగ్రహాలు అందించగా తాజాగా 14 అడుగుల ఎత్తు, 2 టన్నుల బరువు గల కాంస్య విగ్రహాన్ని తయారు చేసి పంపించామన్నారు. దీన్ని ఈ నెల 25న అమరావతిలో కేంద్ర మంత్రి అమిత్‌షా ఆవిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు పాలూరి సత్యానందం, సంపత్ కనకేశ్వరరావు, పాలూరి జయప్రకాష్, పాలూరి మాధవస్వామి తదితరులు పాల్గొన్నారు.

14 అడుగుల కాంస్య విగ్రహం

వచ్చే నెల 1 నుంచి రైళ్ల సమయాల్లో మార్పులు

వి.ఎల్.పురం: వచ్చే నెల 1 నుంచి రైళ్ల సమయాల్లో మార్పులు ఉంటాయని రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. రైళ్ల సమాచారం అంటూ స్టేషన్లలో అందుబాటులో ఉంటుందన్నారు. రైలు ఆగే సమయాల కొరకు ఎన్‌టీఈఎస్ వెబ్‌సైట్, నేషనల్ ట్రైన్ ఎంక్వైరీ సిస్టమ్(ఎన్‌టీఈఎస్)ను సందర్శించవచ్చన్నారు.

నేడు క్రాస్‌కంట్రీ ఛాంపియన్‌షిప్

పిఠాపురం: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ఏపీ రాష్ట్ర క్రాస్‌కంట్రీ ఛాంపియన్‌షిప్-2025 నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు టీవీఎస్ రంగారావు తెలిపారు. అండర్ 16, 18, 20 బాలబాలికలు, 20 సంవత్సరాలు దాటిన మహిళలు, పురుషుల విభాగాల్లో 2 కేఎం, 4 కేఎం, 6 కేఎం, 8కేఎం, 10 కేఎం పరుగు పోటీలు లూథరన్ పాఠశాల నుంచి ప్రారంభమై కట్టమూరు రహదారి వరకు సాగుతాయన్నారు.

రైతుల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రైతుల ఆర్థికాభివృద్ధికి వ్యవసాయాన్ని వాణిజ్య తరహాలో చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని రాజమహేంద్రవరం జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధన సంస్థ(నిర్కా) డైరెక్టర్ డాక్టర్ ఎం.శేషుమాధవ్ అన్నారు. కలవచర్ల కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) ఆధ్వర్యంలో జాతీయ రైతుల దినోత్సవాన్ని మంగళవారం స్థానిక నిర్కా సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్కా డైరెక్టర్ మాట్లాడుతూ తమ సంస్థ వ్యవసాయ రంగంలోని అన్ని రకాల భాగస్వాములతో పనిచేస్తున్నా.. రైతులకు తొలిప్రాధాన్యం ఇస్తూ వాణిజ్య వ్యవసాయం ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాలపై పలు సూచనలు, సలహాలు ఇస్తూ తోడ్పాటు అందిస్తున్నారు.

మాట్లాడుతున్న నిర్కా డైరెక్టర్ శేషుమాధవ్, చిత్రంలో డీఏవో మాధవరావు, కేవీకే అధికారులు

కలవచర్ల కేవీకే హెడ్ డాక్టర్ వి.ఎస్.జి.ఆర్. నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్) (వీబీ-జీ రామ్ జీ) చట్టం-2025 ప్రయోజనాలు వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు మాట్లాడుతూ పంటల సాగులో ఆదాయాన్ని పెంచే విధంగా ఆధునిక విధానాల్లో వ్యవసాయం చేయాలని వివరించారు. మార్టేరు వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సి.హెచ్.శ్రీనివాసరావు, డాట్ సెంటర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నరసింహారావు, ఏపీసీఎంఎఫ్ డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ తాతారావు, పలువురు రైతులు, కేవీకే అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంతరపంట.. ఆదాయమేనంట

న్యూస్‌టుడే, ఆత్రేయపురం

ఉద్యాన శాస్త్రవేత్తల సూచనలు, సలహాలతో పాటు తన అనుభవం జోడించి తక్కువ పెట్టుబడితో బొప్పాయి సాగు చేసి లాభాలు ఆర్జిస్తున్నారు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ఉచ్చిలి గ్రామానికి చెందిన **భూపతిరాజు వెంకట సుబ్బరాజు**. రసాయన ఎరువుల వాడకం గణనీయంగా తగ్గించి కంపోస్టు, ఇతర సేంద్రియ ఎరువులు వాడి భూమిని సారవంతం చేశారు. పసుపులో అంతర పంటగా బొప్పాయి వేశారు. పసుపు తీత అయ్యాక బొప్పాయి పంట చేతికొస్తోంది.

పెట్టుబడులు.. లాభాలు

సమాన దూరం ఉండేలా ఎకరాకు 250 మొక్కలు నాటారు. తెగుళ్ల నివారణకు, గొప్పులు తవ్వడానికి, కలుపు తీయడానికి, వాటి సంరక్షణకు కలిపి మొత్తం రూ.70 వేలు వెచ్చించారు. 8 నెలలకు పంట చేతికొచ్చింది. ఒక్కో చెట్టు నుంచి 40 కిలోల వరకు దిగుబడి వచ్చింది. మొత్తం మీద రూ.1.80 లక్షల వరకు ఆదాయం వచ్చింది. పెట్టుబడి రూ.40 వేలు పోను రూ.1.40 లక్షలు ఆదాయం వచ్చింది. ముందుగా వేసిన పసుపు పంట ద్వారా ఖర్చులు పోను రూ.లక్ష వరకు ఆదాయం వచ్చింది.

బొప్పాయి తోటలో భూపతిరాజు వెంకట సుబ్బరాజు

స్ఫూర్తి

ఏటా పంటమార్పిడి

తోటలో నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటారు. బొప్పాయి సాగుకు డ్రిప్ ఇరిగేషన్ మంచి ఉపయోగకారిగా ఉంటుంది. ఏటా పంటమార్పిడి పద్ధతులు అవలంబిస్తుంటారు. కంద పంట సాగులో అధిక దిగుబడులు సాధించినందుకు త్రివేండ్రం దుంప పంటసాగు పరిశోధన స్థానం అధికారుల నుంచి నాలుగేళ్ల క్రితం ఆదర్శ రైతు అవార్డు అందుకున్నారు.

రైతేరాజు

విత్తనశుద్ధితో ప్రయోజనాలు

తెలుసుకుందాం..

నల్లజర్ల, న్యూస్‌టుడే: ప్రస్తుతం దాళ్వా వరిసాగుకు రైతులు సమాయత్తమవుతున్నారు. ఈ క్రమంలో ముందుగా విత్తనశుద్ధి చేయడం ద్వారా నేల నుంచి సంక్రమించే తెగుళ్లు, పురుగుల నుంచి పంటను రక్షించుకోవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం (వెంకట్రామన్నగూడెం) ప్రధాన శాస్త్రవేత్త విజయలక్ష్మి పేర్కొన్నారు. ప్రధానంగా అగ్గితెగులు, మాగుడు తెగులు నివారించుకోవచ్చు. మొలక దశలో కీటకాలు, రసంపీల్చే పురుగుల బారి నుంచి పంటను సమర్థంగా రక్షిస్తుంది. శుద్ధి చేసిన విత్తనాలు త్వరగా ఏకరీతిగా మొలకెత్తుతాయి. దీనివల్ల ఆరోగ్యకరమైన మొక్కలు వస్తాయి. తొలిదశలో ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకుని బలంగా పెరగడానికి సహాయపడతాయి. పంట ఆరోగ్యంగా పెరగడం వల్ల పెట్టుబడి తగ్గి అధిక, నాణ్యమైన దిగుబడి సాధించొచ్చు.

విత్తనశుద్ధి చేసిన ధాన్యం

సాగులో నూతన ఒరవడి
లక్ష్మణ ఫలం చెట్ల పెంపకం

రావులపాలెం గ్రామీణం: మెట్టకు దీటుగా మైదాన ప్రాంతంలో కూడా లక్ష్మణ ఫలం సాగు చేయొచ్చని నిరూపిస్తున్నారు రావులపాలెం మండలం రావులపాడుకు చెందిన **యువరైతు నెక్కంటి ధనశేఖర్.** తండ్రి అమ్మినీడుతో కలిసి రెండేళ్ల క్రితం కడియపులంక నుంచి 50 మొక్కలు తెచ్చి నాటారు. గతేడాది మొదటి దశలో కొంత మేర కాయలు రాగా ప్రస్తుతం పూర్తిస్థాయిలో పూత దిగింది. ఈ ఫలానికి మార్కెట్‌లో డిమాండ్ ఉండటంతో చెన్నై, కేరళ వంటి ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటారు. ఒక కాయ కేజీ నుంచి రెండు కేజీల పరిమాణం ఉంటుంది. డిమాండ్‌ను బట్టి కేజీ రూ.300-400 వరకు ధర వస్తుంది. ఒక చెట్టు ఏడాదికి సుమారు 40 వరకు కాయల దిగుబడి ఇస్తుంది. దీనిద్వారా ఖర్చులన్నీ పోను ఒక చెట్టు ద్వారా ఏడాదికి రూ.9 వేల వరకు ఆదాయం వస్తుందని రైతు చెబుతున్నారు.

గంగలకుర్రులో వరి దుబ్బులకు నిప్పు

కాల్చేయొద్దు.. కలియదున్నండి

మీ కోసం

అంబాజీపేట, న్యూస్‌టుడే: వరి పంటను కోసిన తరువాత మిగిలిన దుబ్బులకు చాలా మంది నిప్పు పెడుతున్నారు. ఇలా కాల్చకుండా కలియదున్నాలని **అంబాజీపేట వ్యవసాయాధికారి కె.ధర్మప్రసాద్** సూచించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలో కార్బన్ శాతం తగ్గిపోతుంది. నేల ఉపరితలం నుంచి లోపలి వరకు 8 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగి పంటకు మేలుచేసే బ్యాక్టీరియా, ఫంగస్ నాశనమవుతాయి. కార్బన్‌డైఆక్సైడ్, మీథేన్, నైట్రస్ వెలువడి వాతావరణంలో వేడి అధికమవుతుంది. ఒక టన్ను పంట వ్యర్థాలను కాల్చడం వల్ల నేల ఉపరితలంలో 5 కిలోల నత్రజని, 2 కిలోల భాస్వరం, 2.5 కిలోల పొటాష్, కిలో సేంద్రియ కర్బనం నష్టపోతాం. రైతులు దీన్ని దృష్టిలో ఉంచుకుని వరిదుబ్బులను కాల్చకుండా కలియదున్నాలి.

పొగాకు తోటలో పురుగు నివారిద్దాం

గోపాలపురం, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని పలు గ్రామాల్లో వర్జీనియా పొగాకు నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే 90 శాతం పైబడి పూర్తిచేశారు. మొక్కలు పెద్దవయ్యే సమయంలో తోటలకు పురుగులు పట్టే అవకాశం ఉంది. సరైన యాజమాన్య పద్ధతులు పాటించకుంటే వీటి ఉద్ధృతి ఎక్కువై రైతు నష్టపోయే పరిస్థితి ఉందని గోపాలపురం, దేవరపల్లి వేలం నిర్వహణాధికారులు మీనా, హేమస్మిత పేర్కొన్నారు. నాట్లు వేసిన తరువాత తోట చుట్టూ బంతి మొక్కలు నాటుకుంటే రెక్కల పురుగులు పొగాకుపై కాకుండా బంతి పువ్వులపై గుడ్లు పెడతాయి. హెక్టారుకు 12 చొప్పున లింగాకర్షక బుట్టలు పెట్టాలి. లద్దె పురుగు నివారణకు వేపగింజల కషాయాన్ని లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 5 ఎస్‌జీని పది లీటర్ల నీటికి 5 గ్రాములు చొప్పున కలిపి పిచికారీ చేయాలి. శనగపచ్చ పురుగుల ఉద్ధృతి ఎక్కువగా ఉంటే ఫ్లూబెండియమైడ్ 480 ఎస్‌సీని 2.5 మి.లీ.ను పది లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఈ నెల చివరి వారం, జనవరి మొదటి వారం నాటికి కొన్ని పొలాల్లో పొగాకు రెలుపులు మొదలవుతాయి.


గోపాలపురంలో వర్జీనియా పొగాకు తోట

ధ్రువపత్రాలు లేకుండా రుణాలు
బ్యాంకు అధికారులు, రుణ గ్రహీతలకు జైలు, జరిమానా

విశాఖ లీగల్: అధికార దుర్వినియోగంతో పాటు, మోసపూరిత విధానాలకు పాల్పడిన బ్యాంకు అధికారులకు, ఇతర నిందితులకు జైలు, జరిమానా విధిస్తూ విశాఖ సీబీఐ కేసుల ఒకటో అదనపు ప్రత్యేక ప్రధాన న్యాయస్థానం న్యాయమూర్తి పి.విజయదుర్గ తీర్పు ఇచ్చారు. మంగళవారం సీబీఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. 2010-11 మధ్య కాలంలో అనపర్తిలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచి మేనేజర్‌గా సీహెచ్.చలపతిరావు, సహాయ బ్రాంచి మేనేజర్‌గా పి.సుబ్బారావు విధులు నిర్వహించారు. వారు సరైన ధ్రువపత్రాలు తీసుకోకుండానే ఎస్.సత్యనారాయణరెడ్డి, టి.శ్రీనివాస్ రెడ్డి, ఎన్.వెంకటనారాయణరెడ్డి, ఎంవీ.నారాయణరెడ్డి, ఎంవీ.కనకదుర్గ ప్రసాద్‌రెడ్డి, ఎంవీ.ఝాన్సీలక్ష్మి, సీహెచ్.శ్రీలక్ష్మీదేవిలకు రుణాలు మంజూరు చేశారు. సమాచారం అందుకున్న సీబీఐ అధికారులు విచారణ చేసి, బ్యాంకుకు రూ.2.37 కోట్ల మేర నష్టం వాటిల్లినట్టు లెక్క తేల్చారు. నిందితులపై కేసు నమోదు చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి... బ్యాంకు అధికారులకు అయిదేళ్ల చొప్పున, ఎస్.సత్యనారాయణరెడ్డి, టి.శ్రీనివాస్‌రెడ్డి, ఎన్.వెంకటనారాయణరెడ్డి, ఎంవీ.నారాయణరెడ్డికి రెండేళ్ల చొప్పున జైలుశిక్షతో పాటు ఒక్కొక్కరికీ రూ.1.10లక్షల జరిమానా విధించారు. ఎంవీ.కనకదుర్గ ప్రసాద్‌రెడ్డి, ఎంవీ.ఝాన్సీలక్ష్మి, సీహెచ్.శ్రీలక్ష్మీదేవికి రెండేళ్ల చొప్పున జైలుశిక్షతో పాటు అందరూ కలిసి రూ.45 వేలు జరిమానా చెల్లించాలని న్యాయమూర్తి ఆదేశించారు.

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
LIC HFL — LIC HOUSING FINANCE LTD
#36-10-25/1, మొదటి అంతస్తు, సూర్య ప్రైమ్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) యొక్క అధీకృత అధికారిగా క్రింద సంతకందారు ఆస్తిక ఆస్తులు యొక్క సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(12) క్రింద అందించబడిన అధికారములను అమలు చేయుటకు రూల్ 3 ని చదవండి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని క్రింది ఋణగ్రహీతలు / తనఖాదారులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. కావున ఋణగ్రహీతలు / తనఖాదారులు తెలియజేసిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున క్రింది సంతకందారుడు పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించి ఈ క్రింది ఆస్తిని **భౌతికంగా స్వాధీనం** చేసుకున్నారు.

1 ఋణగ్రహీత పేరు : శ్రీమతి మన్నే పద్మ (ఋణగ్రహీత) & శ్రీ మన్నే గోవిందరాజులు (సహ-ఋణగ్రహీత)
లోన్ ఖాతా నెం.లు: 711200005539 & 711200005672 — ఏరియా ఆఫీస్: రాజమండ్రి
ఆస్తి చిరునామా మరియు వివరములు: ఆంధ్రప్రదేశ్, తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి రూరల్, కొంతమూరు, భవానీపురం వద్ద 143.60 చ॥గ॥లలో సమీప డి.నెం.10-371/8/1తో క్రింది అంతస్తుతో గల నివాస ఇంటికి హద్దులు: తూర్పు: 12 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.4 స్థలం, పడమర : శ్రీ అయనంపూడి లలిత ప్రసాద్ గారు ఇతరులకు అమ్మిన ఆస్తి, ఉత్తరం : గుత్తి హరిప్రసాద్ గారికి చెందిన స్థలం యొక్క ప్లాట్ నెం.6 మిగిలిన భాగం.
బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Account Number : LHFLVK711200005539, IFSC Code : HDFC0004011 Bank : HDFC Bank, Seethammadhara, VSP, Beneficiary Name : LIC Housing Finance Ltd Colections AC CMS1, Visakhapatnam
రిజర్వు ధర : రూ.34,50,000/- — ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ.3,45,000/-

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://www.bankeauctions.com
ఆస్తి తనిఖీ కొరకు తేదీ & సమయం	08.01.2026 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ మధ్యన
టెండరు / బిడ్ సమర్పించుటకు చివరి తేదీ	27.01.2026 సా॥ 04.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	28.01.2026 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ వరకు

2 ఋణగ్రహీత పేరు : శ్రీమతి గింజల అరుణ (ఋణగ్రహీత) & శ్రీ గింజల శ్రీనివాసరావు (సహ-ఋణగ్రహీత)
లోన్ ఖాతా నెం.లు: 711200003915 — ఏరియా ఆఫీస్: రాజమండ్రి
ఆస్తి చిరునామా మరియు వివరములు : తూర్పుగోదావరి జిల్లా, పిడింగొయ్య సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ అధికార పరిధిలో, రాజమండ్రి రూరల్, పిడింగొయ్య పంచాయితీ, మోరంపూడి నందు 45.31 చ॥గ॥లు లేదా 20.067 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "ఐశ్వర్య రెసిడెన్సీ" అను పేరు గల అపార్ట్‌మెంట్ రెండవ అంతస్తు నందు 1050 చ॥అ॥ల ఏరియాతో (కామన్ ఏరియాలతో సహా), డోర్ నెం.3-11-16/1తో ఉన్న మరియు కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.ఎస్-1. ఆస్తికి హద్దులు: తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : లిఫ్ట్ & ఓపెన్ టు స్కై.
బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Account Number : LHFLVK711200003915, IFSC Code : HDFC0004011 Bank : HDFC Bank, Seethammadhara, VSP, Beneficiary Name : LIC Housing Finance Ltd Colections AC CMS1, Visakhapatnam
రిజర్వు ధర : రూ.26,50,000/- — ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ.2,65,000/-

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://www.bankeauctions.com
ఆస్తి తనిఖీ కొరకు తేదీ & సమయం	08.01.2026 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ మధ్యన
టెండరు / బిడ్ సమర్పించుటకు చివరి తేది	27.01.2026 సా॥ 04.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	28.01.2026 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ వరకు

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / ఆస్తి (SARFAESI, ACT 2002 నందు నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వారు సీల్డ్ కవర్/లు లేదా ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తిని **"ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే"** ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఆహ్వానించుచున్నారు.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ చెప్పబడినవి

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించ వీలులేని", ప్రాతిపదిక పై మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లి., వారిచే ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి., వారిచే నిర్వహించబడును.
2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ https://www.bankeauctions.com నందు నమోదు చేసుకొనవలెను మరియు వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఉచితముగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తి గల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడరు మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి., ప్లాట్ నెం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గురుగ్రాం 122003, హెల్ప్‌లైన్ సపోర్ట్ టీమ్ : 91-7191981124/25/26, శ్రీ ధరణి కృష్ణ, ఫోన్ నెం.99481 82222, ఇ-మెయిల్ : andhra@c1india.com సంప్రదించగలరు.
3) బిడ్ పెంపుదల కొరకు ఒక్కొక్క బిడ్‌కు రూ.10,000/- పొడిగింపబడును.
4) పైన పేర్కొన్న తేదీలలో ముందస్తు అపాయింట్‌మెంట్ కొరకు పైన పేర్కొన్న ఆస్తుల తనిఖీని చేసుకోవచ్చు. ఇతర వివరములకు కొరకు సంప్రదించుటకు ఫోన్ నెం. : 9348222077 & 9000056563

ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి"., at https://www.bankeauctions.com వారి వెబ్‌సైట్ దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును.

తేది : 23.12.2025, ప్రదేశం : రాజమండ్రి — సం/- అధీకృత అధికారి, LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతే లక్ష్యం

కొవ్వూరు పట్టణం: మహిళలు ఆర్థిక, సామాజిక సాధికారత సాధించాలన్నది ప్రభుత్వ సంకల్పమని పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) అదనపు సంచాలకులు మహిత అన్నారు. కొవ్వూరు మండల సమాఖ్య కార్యాలయంలో ఈ-నారీల ఎంపిక ప్రక్రియపై మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల సమాఖ్యల పురోభివృద్ధిలో ఈ-నారీల పాత్ర కీలకమని, మన డబ్బులు- మన లెక్కలు పేరుతో చేపట్టే కార్యక్రమంలో వీరిని ఎంపిక చేస్తున్నామన్నారు. ఎంపికైన వారికి జీవనోపాధులపై శిక్షణ ఇచ్చి ప్రతి మూడు మహిళా బృందాలకు ఒకరిని నియమించాల్సి ఉందన్నారు. ప్రతి ఇంట్లో ఓ మహిళ పారిశ్రామికవేత్త కావాలన్న సంకల్పాన్ని నెరవేర్చే క్రమంలో ఈ-నారీ, సీఆర్పీలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఏపీడీ వై.సత్యంనాయుడు మాట్లాడుతూ సంఘాల ఆర్థిక లావాదేవీలన్నీ ఒకేచోట నివేదిక రూపంలో తీర్చిదిద్దాలన్నారు. ఈ-నారీ ఎంపిక, చేయాల్సిన విధులు, సాధించాల్సిన లక్ష్యాలను వివరించారు. ఏపీఎం ఐబీ ఇ.శ్రీనివాస్ బాబు, కొవ్వూరు ఏపీఎం కె.నిర్మలకుమారి, సీసీలు, సీఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సెర్ప్ అదనపు సంచాలకులు మహిత

మృత్యు శకటం
వాహనం కింద పడి యువకుడి దుర్మరణం

రాజానగరం, న్యూస్‌టుడే: ఆ యువకుడు శిరస్త్రాణం ధరించి ద్విచక్రవాహనంపై రాజమహేంద్రవరం వస్తున్నాడు. 20 నిమిషాల్లో గమ్యస్థానం చేరుకుంటాడనగా జరిగిన ప్రమాదంలో దుర్మరణం చెందాడు. వివరాలిలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం పెద్దిపాలెం గ్రామానికి చెందిన పైలా షణ్ముఖ సాయి(22) ద్విచక్రవాహనంపై రాజమహేంద్రవరం వస్తున్నాడు. రాజానగరం జీఎస్ఎల్ ఆసుపత్రి సమీపంలో అతనికి ఓ పక్క నుంచి ఆర్టీసీ బస్సు వెళ్తుంది. మరో పక్క లారీ వేగంగా వెళ్తోంది. ఈ క్రమంలో సాయి లారీ కింద పడిపోయాడు. తలకు శిరస్త్రాణం ఉన్నా శరీరంపై నుంచి చక్రాలు వెళ్లడంతో మృత్యువాతపడ్డాడు. సీఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తాళాలు పగులగొట్టి చోరీ

నల్లజర్ల, న్యూస్‌టుడే: నల్లజర్లలో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రెండు ఇళ్ల తాళాలు పగలగొట్టి 6.5 కాసుల బంగారు ఆభరణాలు, వెండి వస్తువులతో పాటు కొంత నగదు దొంగిలించారు. ఎస్సై దుర్గాప్రసాద్ వివరాలివీ.. నల్లజర్ల ప్రధాన కూడలి సమీపంలో మందుల దుకాణ యజమాని మురళీకి చెందిన ఇంట్లోని ఒక గదిలో వల్లూరి శ్రీలక్ష్మి, వేరే గదుల్లో వట్టికూటి వెంకటేశ్వరరావు దంపతులు అద్దెకు ఉంటున్నారు. శ్రీలక్ష్మి ఇంటికి తాళాలు వేసి స్థానికంగా నిర్మాణంలో ఉన్న నూతన గృహం వద్ద ఉండిపోయారు. వెంకటేశ్వరరావు దంపతులు విజయవాడలోని ఒక ఆసుపత్రికి వెళ్లి చీకటిపడిపోవడంతో చీపురుగూడెంలోని బంధువుల ఇంటి వద్ద ఉండిపోయారు. మంగళవారం ఉదయం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి, బీరువా తాళాలు పగలగొట్టి దుస్తులన్నీ చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. శ్రీలక్ష్మి ఇంటి వద్ద ఉన్న సీసీ కెమెరాలు, డీవీఆర్ బాక్స్‌ను సైతం దుండగులు ఎత్తుకెళ్లారు. ముగ్గురు వ్యక్తులు ముఖాలకు మాస్కులు, చేతికి గ్లౌజులు వేసుకుని ఇంటి వద్దకు రావడం సమీపంలోని సీసీ కెమెరాలో రికార్డు అయింది. సీఐ రాంబాబు, ఎస్సై దుర్గాప్రసాద్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. రాజమహేంద్రవరం నుంచి క్లూస్ బృందం వచ్చి వేలిముద్రలు సేకరించారు. దీనిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

చోరీ స్థలంలో చెల్లాచెదురుగా దుస్తులు, సామగ్రి

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	17,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	135-00
రిటైల్ లైవ్	162-00
డ్రెస్డ్	235-00
స్కిన్‌లెస్	267-00

ఆగి ఉన్న లారీని ఢీకొన్న మరో వాహనం
డ్రైవర్‌కు తీవ్రగాయాలు

తాళ్లపూడి, న్యూస్‌టుడే: రహదారి పక్కన ఆగి ఉన్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీకొంది. ఈ ఘటనలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం సాయంత్రం జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసుల వివరాల ప్రకారం తాళ్లపూడి మండలం అన్నదేవరపేట సమీపంలోని ఓ కర్మాగారం నుంచి బీరు సీసాలతో కర్నూలు బయలుదేరిన లారీ సాంకేతిక సమస్యలతో గ్రామ శివారులో నిలిచిపోయింది. ఏలూరు జిల్లా పోలవరం మండలం పట్టిసీమ నుంచి ధాన్యం బస్తాల లోడు లారీ ఒకటి అన్నదేవరపేట వద్ద ఆగి ఉన్న లారీని వెనక నుంచి ఢీకొట్టింది. దీంతో ముందుభాగం దెబ్బతిని దివాన్‌చెరువుకు చెందిన డ్రైవర్ అప్పలరాజు రెండు కాళ్లు ఇరుక్కుపోయాయి. ఘటనా స్థలానికి ఎస్సై రామకృష్ణ, సిబ్బంది చేరుకున్నారు. క్షతగాత్రుడిని బయటకు తీసి 108 వాహనంలో గోపాలపురం ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరంలోని ఓ ఆసుపత్రికి తరలించారు.

లారీలో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను బయటకు తీస్తున్న పోలీసులు

92.7 FM Rajamahendravaram (ఈ FM 92.7 Mee FM)
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph :81422 92071.

బంగారం బ్యాంకుల్లో, ముత్తూట్, మనప్పురం ఏ ప్రైవేట్‌సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్‌క్యాష్ ✆ 9849138626

కాకినాడ జిల్లాలో MNC లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థకు, న్యూఏజెంట్స్ రిక్రూట్‌మెంట్ చేయడానికి 2సం|| మార్కెటింగ్ అనుభవం కలిగిన ఫీల్డ్‌ఎగ్జిక్యూటివ్స్ (M/F) (ఫుల్/పార్ట్ టైం), టెలీకాలర్(F)-1 ఫుల్ టైం కావలెను. 9515238261

రాజు న్యూరో హాస్పిటల్, రాజమండ్రినందు పనిచేయుటకు హాస్పిటల్ సూపర్‌వైజింగ్‌లో అనుభవం కలిగిన ★సూపర్‌వైజర్లు డే షిఫ్ట్ మరియు నైట్ షిఫ్ట్‌లోకి కావలెను. ✆ 9885396111

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లోGovt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీకి పర్సనల్‌లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ 7386201191

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **6-95** పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, Saripalli Rajendra, W/o. Vithanala Appa Rao, R/o:17-6-12, 1st St. Sanjay Nagar, Kakinada, Kakinada Dist. A.P. I have changed my name after marriage From Saripalli Rajendra (old name) to Vithanala Indira (new name) for all record purposes.

EENADU for Advertisement Contact: **8008597607**

JOBS

జై గణేష్ సెక్యూరిటీ తణుకులో విజిలెన్స్ ఆఫీసర్ 7గురు(Ex Service only) జీతం:28,000/- గన్ మేన్ 3 మెంబర్స్ జీతం: 33,000/- వయసు 50సం||లోపు, PF & ESI W/H, 8 గం|| డ్యూటీ ✆ 95818 58667

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాజమహేంద్రవరం

పి.వి.నరసింహారావు సేవలు చిరస్మరణీయం

రాజమహేంద్రవరం సాంస్కృతికం : ప్రధానిగా నిస్వార్థ సేవలందించిన పి.వి.నరసింహారావు తెలుగు జాతికి గర్వకారణమని ఆంధ్రకేసరి యువజన సమితి సభ్యులు కొనియాడారు. కోటిపల్లి బస్టాండ్‌లోని స్వాతంత్ర్య సమరయోధుల పార్కులో ఆయన వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నరసింహారావు చిత్రపటం ఉంచి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఆంధ్రకేసరి యువజన సమితి సభ్యులుగా పి.వి సేవలందించారని గుర్తు చేసుకున్నారు.

వ్యాపార సంస్థలకు సెలవు రేపు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే : క్రిస్మస్ పండగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రకారం ఈ నెల 25న వ్యాపార సంస్థలకు సెలవు దినమని రాజమహేంద్రవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. వ్యాపారులంతా ఆ రోజు తమ దుకాణాలను మూసివేయాలని మంగళవారం ఆయన ఒక ప్రకటనలో కోరారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), టీ.నగర్: క్రీస్తు బోధనలు అనుసరణీయమని బైబిల్ మిషను-సియోను ప్రార్థన మహిమ మందిరం పి. ఎర్నెస్ట్ మోజస్ పేర్కొన్నారు. వెంకటపురంలోని చర్చి వద్ద క్రిస్మస్ వేడుకలు ఉత్సాహంగా సాగాయి. సంఘ వ్యవస్థాపకులు గారపాటి మేరీ ఎలిజిబెత్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి సందేశాన్నిచ్చారు. ● మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలో మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు.

స్కాన్ చేయండి.. సమస్య తెలపండి..!

ఆర్టీసీ బస్టాండ్లలో కొత్త క్యూఆర్ కోడ్‌లు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం : ఆర్టీసీ బస్టాండ్లలో మౌలిక సదుపాయాలపై ప్రయాణికుల అభిప్రాయ సేకరణకు గతంలో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ల స్థానంలో కొత్త క్యూఆర్ కోడ్ స్టిక్కర్లు ఏర్పాటు చేశారు. బస్టాండ్లలో పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మూడు అంశాలకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే ఎవరి వద్దకు వెళ్లి ఫిర్యాదు చేయనక్కర్లేదు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి చరవాణి ద్వారా సమస్యలు, లోపాలపై ఏపీ సర్వే సైట్‌లో నేరుగా తెలియజేయవచ్చు. ఆయా అంశాలపై ప్రయాణికుల అభిప్రాయాల(ఫీడ్‌బ్యాక్ సర్వే) ఆధారంగా అధికారులు చర్యలు చేపట్టి సమస్యలు పరిష్కరిస్తారు. నిర్వహణ లోపాలుంటే సరిదిద్దుతారు.

అంశాలు కుదించి..

అభిప్రాయ సేకరణకు రాజమహేంద్రవరం ప్రధాన బస్టాండ్‌లో ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ప్రత్యేక క్యూఆర్ కోడ్ విధానాన్ని అమలు చేశారు. ఇప్పటి వరకు బస్టాండ్ ప్రాంగణంలో పరిశుభ్రత, తాగునీరు, కుర్చీలు, మూత్రశాలలు, బస్సుల సమాచారం ఇలా అయిదు అంశాలపై అభిప్రాయాలు సేకరించారు. ప్రస్తుతం అయిదు అంశాలపై కాకుండా బస్టాండ్‌లో లోపాలపై మూడు అంశాలకు సంబంధించి అభిప్రాయ సేకరణ చేస్తున్నారు. పాత క్యూఆర్ కోడ్‌ల స్థానంలో కొత్త స్టిక్కర్లు అందుబాటులోకి తెచ్చారు. ● ప్రధాన బస్టాండ్‌లో పలుచోట్ల ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌లను ప్రయాణికులు తమ చరవాణిలో స్కాన్ చేస్తే ఏపీఎస్ఆర్టీసీ అనే లింక్ తెరుచుకుని ఆర్టీసీ బస్టాండ్‌పై ఫీడ్ బ్యాక్ సర్వే అంటూ మూడు ప్రశ్నలు కన్పిస్తాయి. బస్టాండ్‌లో పరిశుభ్రత, నిరీక్షణ ప్రదేశాల నిర్వహణతో సంతృప్తిగా ఉన్నారా..? మంచినీటి సౌకర్యం అందుబాటులో ఉందా ? మరుగుదొడ్ల సౌకర్యం అందుబాటులో ఉందా? అనే ప్రశ్నలకు 'అవును.. కాదు.. ఉంది.. లేదు' సమాధానాలు సబ్‌మిట్ చేయాల్సి ఉంటుంది. ఇది నేరుగా ఏపీ సర్వే సైట్‌కు చేరుతుంది. ఏ అంశాలపై ఎక్కువ మంది ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేశారో వాటిపై దృష్టి సారించి ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ డీఎం మాధవ్ తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ నరసింహకిషోర్, అధికారులు

రౌడీషీటర్లు మారకుంటే కఠిన చర్యలు

శ్యామలాసెంటర్ : మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, పాత నేరస్థులకు ఎస్పీ నరసింహకిషోర్ మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు. అవసరమైతే నగర బహిష్కరణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తుల వివరాలు పోలీస్ డేటాబేస్‌లో నమోదు చేసి వారి కార్యకలాపాలపై పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎవిఎల్ మురళీకృష్ణ, డీఎస్పీ (ఎస్బీ) బి.రామకృష్ణ, నార్త్‌జోన్ డీఎస్పీ వై.శ్రీకాంత్, ఇన్‌స్పెక్టర్ వి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

భావి చైతన్యం

దేవీచౌక్, న్యూస్‌టుడే: జాతీయ వినియోగదారుల అవగాహన వారోత్సవాల్లో భాగంగా రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వినియోగదారుల క్లబ్, వాణిజ్య నిర్వహణ శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వినియోగదారుల అవగాహన ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు, జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యుడు గొట్టుముక్కల అనంతరావు, అధ్యాపకులు డాక్టర్ పీవీబీ సత్యనారాయణ, డాక్టర్ ఎ.వి.అన్నపూర్ణ, హెచ్.ఎస్.పవన్‌కుమార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మురుగు కాలువలను ఆధునికీకరిస్తాం : ఎమ్మెల్యే

టీ.నగర్, న్యూస్‌టుడే: పుష్కరాల రేవులో నగరంలో మురుగునీటి వ్యవస్థ ప్రక్షాళన దిశగా పనులు చేపడుతున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం 15వ డివిజన్‌లో పర్యటించారు. స్థానికులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పారిశుద్ధ్యం, కాలువల నిర్వహణ, పూడిక తొలగింపు, వీధి దీపాల సమస్యలపై ఆయనకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవసరమైన చోట్ల నూతనంగా కాలువలు, రోడ్లు నిర్మాణం చేపడతామన్నారు. నిత్యం ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

కాలువను పరిశీలిస్తున్న ఆదిరెడ్డి శ్రీనివాస్

సంగీత, నృత్య పాఠశాల స్వర్ణోత్సవం

రాజమహేంద్రవరం సాంస్కృతికం : రాజమహేంద్రవరం విజయశంకర ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల స్వర్ణోత్సవాలు జనవరి 2,3,4 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ పసుమర్తి శ్రీనివాసశర్మ తెలిపారు. 1976లో పాఠశాల ప్రారంభమైందని, 2026కు 50వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మూడురోజుల వేడుక జరుగుతుందన్నారు. సంగీత, నృత్య, వాయిద్య అంశాల్లో వివిధ రంగాల్లో నిష్ణాతులకు పురస్కారాలు ప్రదానం చేస్తున్నామన్నారు.

వసతులపై ఆరా

కోటగుమ్మం, న్యూస్‌టుడే : జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్రీలక్ష్మి మంగళవారం రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని సందర్శించి వసతులపై ఆరా తీశారు. విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మంచి చెడుల స్పర్శల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. వసతి గృహంలో సమస్యలు ఉంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలని అవసరమైతే 15100 నంబరుకు ఫోన్ చేయాలని సూచించారు.

విద్యార్థినులతో మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీలక్ష్మి

పనులు పరిశీలిస్తున్న కమిషనర్ రాహుల్ మీనా

ఆహ్లాదకరంగా ఉద్యానాలు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ : నగరంలోని పార్కులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతున్నట్లు కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. మంగళవారం గాదాలమ్మనగర్, సాయి దీపక నగర్, మోరంపూడి వద్ద నిర్మాణంలో ఉన్న పార్కులను ఆయన పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్కుల్లో రక్షణ గోడలతోపాటు, టాయిలెట్లు, వాకింగ్ ట్రాక్, అవసరమైన బెంచీలు, పిల్లలకు ఆటవస్తువులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఆధ్యాత్మిక సంబరం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : విష్ణువుకు అత్యంత ప్రీతిపాత్రమైన ధనుర్మాసంలో వచ్చిన శ్రవణా నక్షత్రం సందర్భంగా వైష్ణవాలయాల్లో విశేష పూజలు జరిగాయి. మంగళవారం తెల్లవారుజామున సీతంపేట రామాలయంలో స్వామి, అమ్మవార్లకు అభిషేకం, పట్టువస్త్రాలు, వివిధ రకాల పూలతో విశేషంగా అలంకరించి హారతి సమర్పించారు. భక్తమహిళలు తిరుప్పావై, విష్ణు సహస్రనామ స్తోత్రం పఠించారు. నల్లమందు సందులోని ఆలయంలో శ్రీవారి మూలవిరాట్‌కు సుగంధ ద్రవ్యాలు, పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. తులసి మాలలు, వివిధ రకాల పూలతో అలంకరించి పూజలు చేశారు.

క్విజ్ పోటీలతో మేధో వికాసం..!

'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

విజేతలతో బొప్పన సావిత్రమ్మ పాఠశాల యాజమాన్యం

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే : హుకుంపేటలోని బొప్పన సావిత్రమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఈనాడు ఈటీవీ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీఎన్‌వీఎస్ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్విజ్ పోటీల్లోనూ పాల్గొనాలన్నారు. అప్పుడే విషయ పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. వి.హరిష్ (9వ తరగతి), ఎ.సుకన్య (10వ తరగతి), సీహెచ్. ప్రియ కాత్యాయిని (9వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను హెచ్ఎం బీఎన్‌వీఎస్ మూర్తి, స్టాఫ్ కార్యదర్శి రమణ అందించారు. న్యాయనిర్ణేతగా ఎన్.రోషెట్టి వ్యవహరించారు.

ప్రగతి పాఠశాలలో..

శ్రీరాంనగర్ ప్రగతి స్కూల్లో క్విజ్ పోటీలు మంగళవారం నిర్వహించారు. సీహెచ్.వినయ్ (9వ తరగతి), జి.పవన్‌కుమార్ (9వ తరగతి), జె.గ్రీష్మ (8వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను ప్రిన్సిపల్ ఎస్‌డీ అబ్దుల్ రెహమాన్, కరస్పాండెంట్ ఎన్. పూర్ణచంద్రరావు అందించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా ఎ.నిర్మల వ్యవహరించారు.

బహుమతులు సాధించిన విద్యార్థులతో ప్రగతి స్కూల్ యాజమాన్యం

పోటీ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ఆస్తి పన్ను చెల్లించండి

టీ.నగర్, న్యూస్‌టుడే : ఇంటి పన్ను, ఖాళీ స్థలం పన్నులను వడ్డీ లేకుండా ఈ నెల 31 లోపు చెల్లించాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. నగరపాలక సంస్థ ట్రెజరీ విభాగంలో పన్నులు చెల్లించాలన్నారు. ఉదయం 7 నుంచి రాత్రి 9 గంటల వరకూ ట్రెజరీ కార్యాలయం పని చేస్తుందన్నారు.

కుక్కలతో భయం భయం

స్థానిక కాతేరు, కొంతమూరు అడ్డు రోడ్డు ప్రాంతంలో స్థానికులు ఒంటరిగా సంచరించాలంటే బెంబేలెత్తుతున్నారు. ఈ ప్రాంతంలో ప్రధాన రహదారిపై కుక్కలు గుంపులుగా సంచరిస్తూ వాహనదారులు, పాదచారులపై దాడులకు దిగుతూ భయాందోళనకు గురి చేస్తున్నాయి. వాటిని తప్పించుకునే క్రమంలో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. శునకాల బెడద నివారణకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

బయటకొచ్చేటప్పుడు జర భద్రం

ఇది రాజమహేంద్రవరంలోని ఎస్‌కేవీటీ పాఠశాల గేటు వద్ద పరిస్థితి. మురుగు కాలువపై ఏర్పాటు చేసిన పలక కొంత దెబ్బతిని ప్రమాదకరంగా ఉంది. ఈ పాఠశాలలో సుమారు 500 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు బయటకు రావడానికి ఏకైక ద్వారం ఇదే. పాఠశాలా విడిచిపెట్టే సమయంలో విద్యార్థులు ఇళ్లకు వెళ్లాలనే ఆతృతలో ఒక్కసారిగా పరుగెత్తుకు వస్తుంటారు. ఆ సమయంలో ఏమాత్రం అప్రమత్తంగా లేకపోయినా కాలువలోపడిపోయే ప్రమాదముందని తల్లిదండ్రులు వాపోతున్నారు. మురుగు కాలువపై సరైన పలక ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోటగుమ్మం

మూత సరే.. శిథిలాల మాటేమిటి..?

స్థానిక మున్సిపల్ స్టేడియం ప్రాంతంలోని పాత కల్యాణ మండపం వద్ద రోడ్డు మలుపులో డ్రెయినేజీపై పలక సరిగా లేక పోవడంతో పాతది తొలగించి కొత్తది ఏర్పాటు చేశారు. ఇది జరిగి వారంపైనే అవుతోంది. పలక శిథిలాలను మాత్రం ఇంత వరకు తొలగించలేదు. వాహనదారులు సమీపంలోకి వచ్చిన తర్వాతగాని గుర్తించలేకపోతున్నారు. దీనివల్ల ప్రమాదాలకు ఆస్కారం కలుగుతోంది. సంబంధిత అధికారులు స్పందించి శిథిలాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

మార్గం..అధ్వానం

స్థానిక పేపరు మిల్లు నుంచి దేవీచౌక్ వెళ్లే మార్గంలో రోడ్డంతా బురదగా మారి వాహనారులకు ఇబ్బందిగా మారింది. ప్రధాన రహదారికి అనుకుని ఉన్న వీధులు బురదమయంగా మారాయి. మంగళవారం మురుగు కాలువలో వ్యర్థాలు తొలగించే సందర్భంలో బురద రోడ్డుపై పడింది. దీంతో ద్విచక్ర వాహనదారులు జారి పడిపోయే ప్రమాదం ఉంది. –న్యూస్‌టుడే, దేవీచౌక్

గీజర్లు అందిస్తున్న విజయలక్ష్మి తదితరులు

గీజర్ల వితరణ

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : రాజమహేంద్రవరం లాలాచెరువు రోడ్డులోని గౌతమీ జీవకారుణ్య సంఘంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులు, రోగులకు వేడినీటి సౌకర్యం నిమిత్తం చలసాని వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థంగా ఆయన భార్య విజయలక్ష్మి రెండు గీజర్లను సంఘం ఛైర్మన్ వర్రే శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో వర్రే శ్రీనివాసరావు మాట్లాడుతూ వృద్ధులు, రోగులకు చలికాలంలో ఇబ్బంది పడకుండా వేడినీటి సౌకర్యం కల్పించిన దాత సేవలను కొనియాడారు. ఈవో తారకేశ్వరరావు, డైరెక్టర్లు మిస్సా జోగినాయుడు, కందికొండ అనంతరావు, గూటాల సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే సుపరిపాలన : జేసీ

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: సమష్టి కృషితోనే సుపరిపాలన(గుడ్ గవర్నెన్స్) సాధ్యమని జేసీ వై.మేఘాస్వరూప్ అన్నారు. పీజీఆర్ఎస్ అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి గుడ్ గవర్నెన్స్, పీజీఆర్ఎస్ తదితర అంశాలపై క్షేత్రస్థాయి అధికారులతో దూరదృశ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ● అర్జీదారులకు సరైన సమయంలో స్పష్టమైన సమాధానం ఇవ్వాలని జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్వో) సీతారామమూర్తి అధికారులను ఆదేశించారు. భూవిస్తరణ, సర్వేలు, భూవివాదాలు వంటి సమస్యల పరిష్కారం విషయంలో కీలకంగా వ్యవహరించాలన్నారు.

అధికారులకు దిశానిర్దేశం చేస్తున్న మేఘాస్వరూప్

ప్రదర్శనలు భళా..!

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: భాష్యం బ్లూమ్స్ గ్లోబల్ పాఠశాలలో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా స్ట్రీమ్ ఎక్స్‌పో కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంగ్లిష్, ఆర్ట్స్, మ్యాథ్స్ అంశాలపై జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు 75 ప్రాజెక్టులు ప్రదర్శించారు. ముఖ్య అతిథి జీఎస్ఎల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించారు.

రైతులకు ఉపయోగపడేలా ఆవిష్కరణలు

రాజానగరం: గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ స్థిరత్వానికి దోహదపడే రైతు కేంద్రిత ఆవిష్కరణలపై విద్యార్థులు నిరంతరం పని చేయాలని వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డా.పి.సి.వెంగయ్య సూచించారు. జీజీయూలోని స్కూల్ ఆఫ్ సైన్సెస్ రైతులు దేశ ఆర్థిక వ్యవస్థకు, ఆహారభద్రతకు అందిస్తున్న అమూల్యమైన సేవలను స్మరించుకుంటూ మంగళవారం అకడమిక్, ఔట్‌రీచ్ కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయం ప్రాముఖ్యతపై విద్యార్థులలో అవగాహన కల్పించడం, భవిష్యత్తు వ్యవసాయ నిపుణులను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. డా.వెంగయ్య మాట్లాడుతూ సంప్రదాయ వ్యవసాయ పద్ధతులు, ఆధునిక వ్యవసాయంలో వాటి ప్రాధాన్యం, ప్రస్తుతం యువ వ్యవసాయ నిపుణుల పాత్ర గురించి వివరించారు. వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. రిజిస్ట్రార్ పి.ఎం.ఎం.ఎస్.శర్మ, స్కూల్ ఆఫ్ సైన్సెస్ డీన్ కె.మాధవి కోటి, ఇంజినీరింగ్ కళాశాల డీన్ కె.ప్రభాకరరావు, విభాగాధిపతి బి.వి.వి.బాలరాం భాగవత్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీవో నగర అధ్యక్షుడిగా అనిల్‌కుమార్

టీ.నగర్, న్యూస్‌టుడే: ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నగర శాఖ ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. మంగళవారం ఎన్జీవో కార్యాలయంలో ఎన్నిక ప్రక్రియ జరిగింది. నగర అధ్యక్షుడిగా పిచ్చుక అనిల్ కుమార్ (మున్సిపల్) ఎన్నికయ్యారు. కార్యదర్శిగా రాజేష్ , కోశాధికారిగా ప్రతాప్, సహ అధ్యక్షుడిగా యర్రంశెట్టి సత్యమూర్తి, ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ రాజు, ఛటర్జీ, రాఘవరావు, కుమార్ , మహిళా ఉపాధ్యక్షులుగా సత్యవతి, కార్యనిర్వాహక కార్యదర్శిగా వెంకట్రావు, సంయుక్త కార్యదర్శులు జగ్గారావు, రోజా రాణి, ఎస్‌కే సహానా, వి రత్నకుమార్, టి శ్రీనివాస్ , మహిళ సంయుక్త కార్యదర్శిగా కామేశ్వరి ఎన్నికయ్యారు. అనంతరం అభినందన కార్యక్రమం నిర్వహించారు.

'వానర' సందడి..!

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే : నూతన సంవత్సరంలో 'వానర' చిత్రం విజయవంతమవుతుందని చిత్ర హీరో, దర్శకుడు అవినాష్ అన్నారు. చిత్ర ప్రచారంలో భాగంగా మంగళవారం రాజమహేంద్రవరంలో షెల్టన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో హీరోయిన్ సిమ్రాన్ చౌదరితో కలిసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత నేపథ్యంతో కథ ఉంటుందన్నారు. జనవరి 1న విడుదలయ్యే ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని కోరారు.

మాట్లాడుతున్న చిత్ర హీరో, హీరోయిన్

పరిమళిస్తున్న మానవత్వం

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం

మనిషి పుట్టినప్పుడు భువిపైకి ఒంటరిగానే వస్తాడు. నిష్క్రమణంలోను ఒంటరిగానే వెళ్తాడు. రెండింటి మధ్య కాలంలో వారు చేసిన సత్కార్యాలు మాత్రమే శాశ్వత కీర్తిని మిగుల్చుతాయి. బతకడంలో పేదరికం అంతగా బాధించకపోయినా అంతిమ వేళలో కనీస సంస్కారం చేయలేని స్థితి ఎదురైనప్పుడు కలిగే బాధ వర్ణనాతీతం. అటువంటి కష్టం ఎవరికీ రాకూడదనే భావనతో మానవత స్వచ్ఛంద సేవాసంస్థ 2004లో జంగారెడ్డిగూడెంలో ఎన్.రామచంద్రారెడ్డి వ్యవస్థాపకుడిగా ఆవిర్భవించింది. నేడు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది. రాజమహేంద్రవరం నగరంలో 12 ఏళ్లుగా సంస్థ ద్వారా అందిస్తున్న సేవలు తెలుసుకుందాం. ఏం చేస్తున్నారంటే...

● పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటడం, ప్లాస్టిక్ నిషేధంపై ప్రచారం. ● రక్తదాన శిబిరాలు, గ్రూపు నిర్ధారణ జాబితా తయారు చేయడం, అవసరార్థులకు రక్తదానం చేయడం. ● ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక సాయం, ప్రశంసా పత్రాలు అందించడం. ● నైతిక విలువల బోధన ద్వారా శాంతి సమాజ నిర్మాణానికి బాటలు వేయడం. ● అవసరమైన వారికి ఉచితంగా ఫ్రీజరు బాక్సులు అందజేయడం. ● కుటుంబ సభ్యుల కోరిక మేరకు పార్థివదేహం తరలించేందుకు శాంతి రథం సమకూర్చడం. ● మానవత ఉచిత ఆహార పథకం ద్వారా నిరుపేదలకు సహకారం.

● ముఖ్యమైన రోజుల్లో నిరుపేదలకు అన్నదానం, వస్త్రదానం

● పర్యావరణ హితంలో భాగంగా మొక్కలు నాటడం, సంరక్షించడం, రోగులకు మందులు పంపిణీ, ఆర్థిక సాయం అందించడం, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యార్థులకు వస్తువుల పంపిణీ సంస సేవల్లో ప్రధానంగా చేస్తున్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న మానవత సభ్యులు

సేవతోనే సంతృప్తి...

రాజమహేంద్రవరం సరస్వతీఘాట్‌లోని అరటిపండ్ల మార్కెట్ సమీపంలో మానవత సంస్థ కార్యాలయం ఉంది. 12 ఏళ్లుగా సంస్థ ద్వారా 20 వేల మందికి పైగా సేవలందించాం. మా సంస్థలో 600 మంది వరకు సభ్యులున్నారు. మేమంతా ప్రతి నెలా సమావేశమై తదుపరి కార్యాచరణపై చర్చిస్తాం. అవసరమైన డబ్బు సమకూర్చుకుంటాం.

- బూరగడ్డ మురళి, అధ్యక్షుడు, మానవత స్వచ్ఛంద సేవాసంస్థ, రాజమహేంద్రవరం

ఆఖరి ప్రయాణంలోనూ వీడని బంధం

✦ తొమ్మిది రోజుల వ్యవధిలో దంపతుల మృతి

కడియం : భర్త మృతిచెందిన తొమ్మిది రోజులకు భార్య కూడా మృత్యువాతపడిన దయనీయ ఘటన కడియం మండలం కడియపులంక పరిధిలోని బుర్రిలంకలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన పాఠంశెట్టి రామారావు(98), వెంకటలక్ష్మి(90) దంపతులకు ముగ్గురు కుమారులు, ఆరుగురు కుమార్తెలు. రామారావు స్థానికంగా శివరామ నర్సరీని నిర్వహిస్తున్నారు. వయోభారంతో ఈ నెల 15న మృతిచెందారు. అప్పటి నుంచి వెంకటలక్ష్మి మానసికంగా మనోవేదనకు గురయ్యారు. కుటుంబ సభ్యులంతా పెద్దకర్మ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. అంతలో మంగళవారం ఉదయం ఆమె సైతం మృత్యువాతపడ్డారు.

రామారావు, వెంకటలక్ష్మి (పాత చిత్రం)

ఇంట్లో చొరబడి బంగారు ఆభరణాల చోరీ

చాగల్లు : తలుపులు వేయకుండా నిద్రిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి బంగారు ఆభరణాలు అపహరించిన ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై కె.నరేంద్ర వివరాల ప్రకారం బ్రాహ్మణగూడేనికి చెందిన బి.కృష్ణమూర్తి, అతని భార్య అన్నపూర్ణమ్మ ఈనెల 21న ఇంటి తలుపులు వేయకుండా నిద్రపోయారు. ఇదే అదనుగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి బంగారు ఉంగరం, పుస్తెల తాడు పట్టుకుపోయారు.

ప్రకటన

మా క్లయింట్ రాజమహేంద్రవరము కాపురస్థులు కర్రి వరహాల రెడ్డి గారి కుమారుడు కర్రి అప్పారెడ్డి గారు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా:

షెడ్యూల్ ఆస్తిలో మా క్లయింట్‌కు మరియు ఇతరులకు కూడా హక్కులు కలవు.

దిగువ షెడ్యూల్ ఆస్తిపై తమ హక్కు డిక్లేర్ చెయ్యమని కోరుతూ కర్రి జగదీశ్వర్ రెడ్డి గారు వారి కుమారులు వంశీకృష్ణారెడ్డి & రామిరెడ్డి గార్లు మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా 9వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో O.S.No.57/2025 రు దాఖలు చేసి ఉన్నారు, అది పెండింగులో ఉంది. సదరు దావా విషయం కప్పిపుచ్చి దిగువ షెడ్యూల్ ఆస్తిని ఇతరులకు అన్యాక్రాంతము చేయుటకు మరియు బ్యాంకులకు తనఖా పెట్టుటకు ప్రయత్నం చేయుచున్నారు అని మా క్లయింట్‌కు రూఢీగా తెలియవచ్చినది.

కావున దిగువ షెడ్యూల్ ఆస్తి గూర్చి సదరు కర్రి జగదీశ్వర్ రెడ్డి, వంశీకృష్ణారెడ్డి & రామిరెడ్డి గార్లతో ఎవరు ఏవిధమైన లావాదేవీలు జరపరాదని, జరిపినను నష్టపోవుదురని, దావా డిక్రీకి లోబడునని మరియు మా క్లయింట్ తీసుకొనబోవు సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూల్: తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ప్రకాష్ నగర్, D.No: 74-9-9/1 రు దాఖలు చ.గ. 273 ల స్థలం అందుగల G+2 బిల్డింగు.

మద్దూరి సాయి భాస్కర్ శంకర్, అడ్వకేట్
మద్దూరి హనుమంతరావు వీధి,
రాజమహేంద్రవరం, దానవాయిపేట, రాజమహేంద్రవరం
23-12-2025. సెల్: 98482 57690

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం
• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

రౌడీషీటర్లు మారకుంటే కఠిన చర్యలు

శ్యామలాసెంటర్ : మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, పాత నేరస్థులకు ఎస్పీ నరసింహకిషోర్ మంగళవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు. అవసరమైతే నగర బహిష్కరణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీషీటర్లు, పాత నేరస్థుల వివరాలు పోలీస్ డేటాబేస్‌లో నమోదు చేసి వారి కార్యకలాపాలపై పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎస్‌బీఎం మురళీకృష్ణ, డీఎస్పీ (ఎస్‌బీ) బి.రామకృష్ణ, నార్త్ జోన్ డీఎస్పీ వై.శ్రీకాంత్, ఇన్‌స్పెక్టర్ వి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

బిక్కవోలు, న్యూస్‌టుడే: కట్టెలపొయ్యిపై వంటలు చేయకూడదనే ఉద్దేశంతోనే ప్రధాని మోదీ ప్రధానమంత్రి ఉజ్వల 3.0 కార్యక్రమం కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇస్తున్నారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. అనపర్తి నియోజకవర్గ ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లు ఇచ్చే కార్యక్రమానికి మంగళవారం బిక్కవోలులో శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఏపీలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు దీపం పథకం పేరుతో ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారని గుర్తు చేశారు. అధికారులతో పాటు పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ధవళేశ్వరం: 91212 29057, కడియం: 91212 29062, అనపర్తి: 95333 66637

పూడికలు నిండిపోయి..

సమస్య: బాలాజీపేట రోడ్డులో కాలువలో పూడికలు పేరుకుపోయాయి. నీరు కాలువలో నిలిచిపోయి దుర్వాసన వస్తుంది. చెత్త, చెదారం అందులో వేస్తున్నారు. - కృష్ణ, స్థానికుడు

సమాధానం: పూడికలు తీయమని సిబ్బందిని ఆదేశిస్తాం. కాలువ శుభ్రం చేయిస్తాం. - కాశీ, గ్రామకార్యదర్శి, బొమ్మూరు

– న్యూస్‌టుడే, బొమ్మూరు

రుణాలతో ఉపాధి బాట.. కుటుంబాలకు బాసట

హుకుంపేట, బొమ్మూరు, న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారు వ్యాపారం చేయాలంటే పెట్టుబడి పెద్ద సవాలుగా ఉండేది. చాలీచాలని సొమ్ముతోనే పెట్టాల్సిన పరిస్థితి. అలాంటి వారికి డ్వాక్రా రుణాలు ఎంతో అండగా నిలుస్తున్నాయి. చిరు వ్యాపారులు తమ వ్యాపారాన్ని పెద్దది చేసుకునేందుకు సైతం రుణాలు ఇస్తున్నారు. రూ.2వేల నుంచి రూ.2లక్షల వరకు వ్యక్తిగత రుణం పొందుతున్నారు. అలా ఆదాయ వనరులు పెంచుకుంటూ కుటుంబానికి అండగా నిలుస్తున్నారు.

ఆర్థికంగా అండగా..

డ్వాక్రా ద్వారా 2019లో గ్రూపు సభ్యులు ఒక్కొక్కరికి రూ.50 వేలు తీసుకుని వైర్లతో బుట్టల తయారీ వ్యాపారం పెట్టాం. రోజుకు మూడు సంచులు చేస్తాం. వ్యాపారులు, తాపీ పనిచేసే వాళ్లు, కూలీలు ఎక్కువగా మా దగ్గర కొంటారు. పరిమాణం బట్టి ఖరీదు ఉంటుంది. ఒక్కోటి రూ.60 నుంచి రూ.350 వరకు విక్రయిస్తాం. ఇపుడు రూ.2లక్షలు రుణం తీసుకునే స్థాయికి వచ్చాను. కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటున్నా.

- సూర్యకుమారి, బొమ్మూరు

మా కుటుంబానికి ఆధారం..

మెడికల్ షాపు ద్వారా జీవనోపాధి పొందుతున్నాం. డ్వాక్రా ద్వారా రూ.60 వేలు రుణం తీసుకున్నాం. 2023లో రూ.1.50లక్ష రుణం పొందాను. మొదట్లో లాభాలు తక్కువగా ఉన్నా వ్యాపారం కొనసాగించాం. ఇపుడు నెలకు సుమారు రూ.30 వేల నుంచి రూ.40వేలు వస్తుంది. ప్రస్తుతం మా కుటుంబానికి ఇదే ఆధారం. వ్యాపారాన్ని అభివృద్ధి చేసేందుకు ఎల్‌హెచ్‌పీ (లైవ్‌లీ హుడ్ ప్రాజెక్టు) ద్వారా రూ.2లక్షలు రుణం తీసుకునేందుకు కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించింది. - లక్ష్మి, పిడింగొయ్యి

రోజుకు రూ.1,000

డ్వాక్రా సంఘం ద్వారా రూ.2వేలతో టైలరింగ్ ఇంట్లో ప్రారంభించాను. కుటుంబ సహకారంతో వృద్ధి చేసుకుంటూ వచ్చాను. కొత్త మోడల్స్ కుట్టడం ఎప్పటికప్పుడు నేర్చుకుంటున్నా. బయట షాపునకు వేలల్లో అద్దె కట్టాలి. అందుకుని ఇంటి దగ్గరే జీవనోపాధి పొందుతున్నా. వచ్చే ఆదాయం ఇంటి ఖర్చులకు ఉపయోగపడుతుంది. వివాహాలు, శుభకార్యాలు, పండగ సమయాల్లో రోజుకు రూ.1000 వస్తుంది. మామూలు రోజుల్లోనూ లాభదాయకంగానే ఉంటుంది. - రమాదేవి, రాజవోలు

ఆర్ఐపై అసహనం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే

ప్రజా సమస్యలు నిర్లక్ష్యం చేయొద్దు: నల్లమిల్లి

రంగంపేట, న్యూస్‌టుడే: ప్రజా అవసరాలకు ప్రాధాన్యతను ఇచ్చి వాటిని సకాలంలో అందేలా చేయాలని, నిర్లక్ష్యం చేస్తే సహించనని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రంగంపేట మండల పరిషత్తు కార్యాలయంలో ప్రజా దర్బార్‌లో ప్రజావినతులను ఎమ్మెల్యే స్వీకరించారు. తాము అంతర్జాలంలో ఓ ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకుని నెలల తరబడి అధికారుల చుట్టూ తిరుగుతున్నా ప్రయోజనం చేకూరలేదని, మామూళ్లు డిమాండు చేశారని ఒకరు ఫిర్యాదు చేశారు. దరఖాస్తు విషయమై ఆర్ఐ గోపీని వివరణ కోరగా కొద్దిసేపు కంప్యూటర్‌లో పరిశీలించగా చివరకు దరఖాస్తు ఏ స్థాయిలో ఉందో తెలపలేకపోవడంతో ఎమ్మెల్యే పైవిధంగా స్పందించారు. తహసీల్దార్ కె.అనసూయను ఈ అంశంపై ఎమ్మెల్యే ప్రశ్నించారు. విద్యుత్తు సమస్య తలెత్తి, నీటి సరఫరా నిలిచిపోయినప్పుడు స్థానిక ఏఈ దృష్టికి తెలిపినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మర్రిపూడి గ్రామస్థులు ఫిర్యాదు చేయగా విద్యుత్తు ఏఈ శిరీషను ప్రశ్నించారు. జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి ఆళ్ల గోవిందు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జుత్తుగ సూర్యకుమారి, ఆత్మ కమిటీ ఛైర్మన్ ఎలుబండి సత్తిబాబు, తెదేపా, జనసేన మండల అధ్యక్షులు ఉద్దండ్రావు శ్రీనివాసరావు, గిరిజాల సత్తిబాబు పాల్గొన్నారు.

రైతులకు ఉపయోగపడేలా పరిశోధనలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న అతిథులు

రాజానగరం: గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ స్థిరత్వానికి దోహదపడే రైతు కేంద్రిత ఆవిష్కరణలపై విద్యార్థులు నిరంతరం పనిచేయాలని వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డా.పి.సి.వెంగయ్య సూచించారు. జీజీయూలోని స్కూల్ ఆఫ్ సైన్సెస్ రైతులు దేశ ఆర్థిక వ్యవస్థకు అందిస్తున్న అమూల్యమైన సేవలను స్మరించుకుంటూ మంగళవారం అకడమిక్, ఔట్‌రీచ్ కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ ప్రాముఖ్యతపై విద్యార్థులలో అవగాహన కల్పించడం, భవిష్యత్తు వ్యవసాయ నిపుణులను ప్రోత్సాహించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యంగా నిర్వహించారు. డా.వెంగయ్య మాట్లాడుతూ సంప్రదాయ వ్యవసాయ పద్ధతులు, ఆధునిక వ్యవసాయంలో వాటి ప్రాధాన్యం, ప్రస్తుతం యువ వ్యవసాయ నిపుణుల పాత్ర గురించి వివరించారు. వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. రిజిస్ట్రార్ పి.ఎం.ఎం.ఎస్.శర్మ, స్కూల్ ఆఫ్ సైన్సెస్ డీన్ కె.మాధవి కోటి, ఇంజినీరింగ్ కళాశాల డీన్ కె.ప్రభాకరరావు, విభాగాధిపతి బి.వి.వి.బాలరాం భాగవత్ తదితరులు పాల్గొన్నారు.

సనాతన ధర్మం గొప్పతనం తెలుసుకోవాలి

బిక్కవోలు, న్యూస్‌టుడే: మాధవుడు మానవుడిగా మారిన రామాయణం గొప్పతనం గురించి ఆధ్యాత్మిక గురువు వివేకానంద బోధించారు. బలభద్రపురంలో నిర్వహిస్తున్న ట్రూత్ వివేకామృతం ఆధ్యాత్మిక కార్యక్రమం నాలుగో రోజుకు చేరింది. మాండూక్యోపనిషత్తు గురించి వివరిస్తూ మన సనాతన సంప్రదాయాన్ని తెలుసుకోవటానికి, ఒడిసి పట్టడానికి విదేశీయులు కూడా మొగ్గు చూపుతున్నారని అన్నారు. ఆస్ట్రేలియా, అమెరికా, ఇంగ్లాండ్ దేశాల నుంచి కూడా సాధకులు వచ్చి ఈ జ్ఞానాన్ని నేర్చుకుంటున్నారని తెలిపారు. తొలుత సాధకులు, శిష్యులు, నృత్య గీతికలు, మేళతాళాల నడుమ ఆయనకు స్వాగతం పలికారు.

పి.వి.నరసింహారావు సేవలు చిరస్మరణీయం

రాజమహేంద్రవరం సాంస్కృతికం : దేశ ప్రధానిగా నిస్వార్థ సేవలందించిన పి.వి.నరసింహారావు తెలుగు జాతికి గర్వకారణమని ఆంధ్రకేసరి యువజన సమితి సభ్యులు కొనియాడారు. మంగళవారం కోటిపల్లి బస్టాండ్‌లోని స్వాతంత్ర్య సమరయోధుల పార్కులో ఆయన వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నరసింహారావు చిత్రపటం ఉంచి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఆంధ్రకేసరి యువజన సమితి సభ్యులుగా పి.వి సేవలందించారని గుర్తు చేసుకున్నారు. మాదిరాజు శ్రీనివాస్, దూర్వాసుల సత్యనారాయణ, గుడిపూడి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార సంస్థలకు సెలవు రేపు

వి.ఎల్.పురం: క్రిస్మస్ పండగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రకారం ఈనెల 25న వ్యాపార సంస్థలకు సెలవు దినమని రాజమహేంద్రవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. వ్యాపారులంతా ఆరోజు తమ దుకాణాలను మూసివేయాలని మంగళవారం ఆయన ఒక ప్రకటనలో కోరారు.

బాల.. ఆవిష్కరణలు భళా..

రాజానగరం, సీతానగరం, న్యూస్‌టుడే: శాస్త్ర, సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోంది. ఏఐ, ఎంఎల్ వినియోగం పెరుగుతోంది. కానీ గ్రామీణ, పట్టణ స్థాయిలో నేటికీ అనేక సమస్యలు వేధిస్తున్నాయి. తమకు రోజూ కనిపించే ఇబ్బందులపై ఆ చిన్నారులు దృష్టి పెట్టారు. తమదైన శైలిలో పరిష్కారం చూపించి, అందరి ప్రశంసలు అందుకున్నారు. ఇటీవల మండల, జిల్లావ్యాప్తంగా జరిగిన పాఠశాల స్థాయి సైన్స్ ప్రదర్శనల్లో పలువురు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయా పోటీల్లో తమ ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు.

● ప్రాజెక్టు పేరు: హైడ్రాలిక్ లిఫ్ట్
✦ తయారు చేసిన విద్యార్థి: పలివెల అక్షర
✤ ఉపయోగం: వృద్ధులు, ఆర్థరైటిస్ బాధితులు మెట్లు ఎక్కలేరు. చాలాచోట్ల చక్రాల కుర్చీతో వెళ్లే సదుపాయం ఉండదు. ఈ క్రమంలో చాలాచోట్లకు వెళ్లలేని పరిస్థితి. అలాంటి వారికి హైడ్రాలిక్ లిఫ్ట్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. దీనిని ఏర్పాటు చేసుకోవడం కూడా సులభమే. ఈ ప్రాజెక్టుకు జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి లభించింది.

● : సుస్థిర వ్యవసాయం
✦ : షణ్ముఖ ప్రియ, యు.సాయి శరణ్య
✤ : జిల్లాలో ఎక్కువమంది వరి పండిస్తారు. ఇటీవల కాలంలో ఆరోగ్య కారణాల దృష్ట్యా వరి బియ్యం తినేవారి సంఖ్యలో మార్పు వస్తుంది. అదే తులసి రకం వరిలో అయితే అనేక పోషకాలు ఉంటాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు సైతం తినవచ్చు. రైతులకు రెట్టింపు ఆదాయం లభిస్తుంది.

● : ఎమర్జింగ్ టెక్నాలజీ ✦ : కె.వంశీభాను, కె.ఈశ్వర్
✤ : చాలా ప్రమాదాల్లో ఆలస్యం కారణంగా ప్రాణాలు పోతున్న ఘటనలు ఉన్నాయి. ఎమర్జింగ్ టెక్నాలజీతో తయారుచేసిన డిటెక్టర్‌తో ప్రమాద స్థలాన్ని వెంటనే గుర్తించొచ్చు. క్షతగాత్రులకు వెంటనే వైద్యసేవలు అందించి, ఆసుపత్రికి తరలించడం ద్వారా ప్రాణ నష్టాన్ని తగ్గించొచ్చు. జాతీయ రహదారులపై జనరద్దీ ఎక్కువగా లేని ప్రాంతాల్లో ఉపయుక్తం.

నియామకం

టి.నగర్: ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నగర శాఖ ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. మంగళవారం ఎన్జీవో కార్యాలయంలో ఎన్నిక ప్రక్రియ జరిగింది. నగర అధ్యక్షుడిగా పిచ్చుక అనిల్ కుమార్ (మున్సిపల్) ఎన్నికయ్యారు.

మహారాజశ్రీ రాజోలు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
S.O.P.NO. 5/2025
బిట్వీన్:
పొన్నమండ దుర్గా ప్రసాద్
పొన్నమండ రమేష్ కుమార్
ఆడదాడి నాగలక్ష్మి ...పిటీషనర్లు
మరియు
ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, మోరంపూడి, రాజమండ్రి రిప్రజెంటేడ్ బై ఇట్స్ మేనేజరు ... రెస్పాండెంట్
పై నంబరు పిటీషన్‌లో పిటీషనర్లుకు రావలసిన వారి తల్లి తాలూకు ప్రావిడెంట్ ఫండ్ సొమ్ము రాబట్టుకొనుటకు Successors అయిన పిటీషనర్లు Succession Certificate కొరకు దరఖాస్తు చేసినందున రెస్పాండెంట్ ది.22-01-2026 తేదీన ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెనని ఇందు మూలముగా తెలియజేయడమైనది.
నీతిపూడి సత్యనారాయణ
పిటీషనర్లు తరపు అడ్వకేట్, రాజోలు

చలికి గజగజ.. సదుపాయాలు వెలవెల

హుకుంపేట, బొమ్మూరు, న్యూస్‌టుడే: అసలే శీతాకాలం.. చలి రోజురోజుకూ పెరుగుతోంది. పారిశుద్ధ్య కార్మికులు ఉదయం 6 గంటల నుంచే చలిలో సేవలందిస్తున్నారు. సరైన రక్షణ ఏర్పాట్లు లేక నానా అవస్థలు పడుతున్నారు. చిన్న చలిమంట వేసుకుని, కొంతసేపు సేదతీరిన తర్వాత మళ్లీ విధుల్లో నిమగ్నమవుతున్నారు. మున్సిపాలిటీల్లో చేతి తొడుగులు అందుబాటులో ఉన్నాయి. పంచాయతీలో లేవు. రాజమహేంద్రవరం గ్రామీణం నియోజకవర్గంలో సుమారు 550 మంది పంచాయతీ ట్రాక్టర్ల డ్రైవర్లు, చెత్త తీసేవారు, సూపర్‌వైజర్లు, రిక్షా వారు పనులు చేస్తున్నారు. ఆ ప్రభావం పని మీద కూడా పడే అవకాశం ఉంది.

గ్లౌజులు, మాస్కులు లేకుండా విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు

వ్యాధుల కాలం: అపరిశుభ్ర వాతావరణాల్లో పనిచేసే క్రమంలో బూట్లు, గ్లౌజులు, మాస్కులు వంటివి అవసరం. ఇవేమీ ఇవ్వట్లేదు. దీనికితోడు శీతాకాలంలో త్వరగా వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంది. కనీస సామగ్రి అందుబాటులో ఉండట్లేదు. జీతాలు వెంటనే ఇవ్వట్లేదు. రెండు నెలలకు ఓసారి ఇస్తున్నారు. దీంతో స్వెటర్లు వంటివి కొనుక్కోవాలన్నా కష్టంగా ఉందని వారు వాపోతున్నారు. దగ్గు, జలుబు, తలనొప్పి వంటి వాటితో సతమతం అవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి, ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

వరాహావతారంలో భజేనారాయణుడు

రంగంపేట, న్యూస్‌టుడే: దశావతార మహోత్సవాలతో రంగంపేటలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీభజేనారాయణ స్వామి ఆలయం భక్తులతో కళకళలాడుతుంది. మంగళవారం భజేనారాయణుడు వరాహావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో రాంబాబు రెడ్డి, ఆలయ కమిటీ ఛైర్మన్ మలిరెడ్డి శ్రీనివాస్ పర్యవేక్షించారు.

సుబ్రహ్మణ్యేశ్వరునికి పూజలు

బిక్కవోలు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీకుమార సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి మంగళవారం 160 కాలసర్పదోష నివారణా పూజలు జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు హాజరై స్వామివారికి కాలసర్పదోష నివారణా పూజలు, స్వామివారికి అభిషేకాలు చేశారు. భక్తులకు దేవస్థాన ఉచిత భోజన సౌకర్యం కల్పించింది.

సైకతాలతో చైతన్యం అభినందనీయం

రంగంపేట: సమాజంలో చైతన్యం కలిగించేలా సైకతాలను రూపొందిస్తున్న దేవిన సిస్టర్స్ అభినందనీయులని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని రంగంపేటలో దేవిన శ్రీనివాస్ కుమార్తెలు సోహిత, ధన్యత రూపొందించిన సైకతాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. సమాజానికి ఉపయోగపడేలా సైకతాలను రూపొందిస్తున్న తీరును అభినందించారు. జిల్లా తెదేపా ప్రధానకార్యదర్శి ఆళ్ల గోవిందు, ఎలుబండి సత్తిబాబు, ఉద్దండ్రావు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

బొమ్మూరు: తెదేపా వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవిరామ్ కిరణ్ పుట్టినరోజు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, తెదేపా జిల్లా అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొని రవిరామ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జీఎస్ఆర్ ఫౌండేషన్, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా నిర్వహించిన శిబిరంలో 100 మంది రక్తదానం చేశారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి సేవా స్ఫూర్తితో గోరంట్ల శాంతారావు ఫౌండేషన్ స్థాపించి పేద విద్యార్థులకు చదువు, ఆపదలో ఉన్నవారికి సాయం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, మండల నాయకులు పాల్గొన్నారు.

కిరణ్‌కు కేకు తినిపిస్తున్న ఎంపీ పురందేశ్వరి, బీవీఆర్

చక్కని మార్గం.. అంచున ప్రమాదం

కోరుకొండ, సీతానగరం, న్యూస్‌టుడే: కోరుకొండ- రాజమహేంద్రవరం ప్రధాన రహదారిలో అడుగడుగునా చూసుకోవాలి. అతివేగంగా వెళ్లినా, ఆదమరిచినా ప్రమాదమే. వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు. రెండు వరుసల మార్గంలో ఇరువైపులా తుప్పలు పెరిగిపోయి ప్రమాదకరంగా ఉంది. పిచ్చి మొక్కలు పెరిగిపోయి వాటి కొమ్మలు అడ్డుగా ఉన్నాయి. విమానాశ్రయం ప్రహరీకి ఆనుకుని చెట్లు పెరిగిపోవడంతో రహదారిపైకి వాలుతున్నాయి. విమానాశ్రయంలో ప్రయాణికులను చేరవేసేందుకు వచ్చే వాహనాల పార్కింగ్‌తో ప్రమాదాన్ని తెచ్చిపెడుతున్నాయి. రోడ్డుకు ఆనుకుని కాలిబాటలో, మార్గంలో వాహనాలు నిత్యం నిలిచే ఉంటున్నాయి. ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయడంతో రాత్రిపూట ఇబ్బందులు తప్పట్లేదు. ఎన్నో ఏళ్లుగా రోడ్డు వెంబడి ఉన్న విద్యుత్తు స్తంభాలు ప్రమాదాన్ని సూచిస్తున్నాయి. గతంలోనూ ఓ యువతి కారులో నుంచి తల బయటికి పెడితే విద్యుత్తు స్తంభానికి తగిలి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన తెలిసిందే. ప్రస్తుతం కొత్త విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేస్తున్న తరుణంలోనైనా పాత స్తంభాలను తొలగించి, ప్రమాదం పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు కోరుతున్నారు.

రహదారిపై అడ్డుగా ఉన్న తుప్పలు

రైతులకు సత్కారం

రంగంపేట: ప్రకృతి విపత్తులను ఎదుర్కొని పంటలను సాగు చేసే కష్టం ఎనలేనిదని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్వీఎస్ పాఠశాల విద్యార్థులు గ్రామంలో పర్యటించారు. రంగంపేట పొలాల్లోని రైతులను కలుసుకుని పూలమాలలతో సత్కరించారు.

PUBLIC NOTICE
On Instructions by my Client M/s Shriram Finance Ltd., Rajamahendravaram-1 Branch, E.G.Dt. issue this Notice to General Public. My Client Intends to Sanction loan to Doddi Nandini Devi, W/o Veera Venkata Satyanarayana, D.No.62-7-17, Barma Colony, Sriram Nagar, Rajahmundry on the Security of the below mentioned property belongs to them by way of registered equitable mortgage.
SCHEDULE OF THE PROPERTY
East Godavari District, Korukonda Mandal, Korukonda Sub-Registry, Butchempeta Gram Panchayathi and village in R.S.No.107/3C, in it ac.0-08 cents in R.S.No.107/1D in it ac.0-32 cents, in R.S.No.107/1A in it ac.0-01 cents totaling to ac.0-41 cents made layout in it layout Plot No.17 consisting of 101.11 square yards of site bounded and measured by: EAST : 18.0 ft width road 26.0 ft; SOUTH: Site of layout Plot No.18 35.0 ft; WEST : Site of layout Plot No.22 -26.0 ft; NORTH: Site of layout Plot No.16 35.0 ft
Within the above boundaries site consisting of 101.11 square yards of site and along with all usual and easumentary rights etc.
K.S.Laxmi Narayana, B.Com., B.L., Advocate
D.No: 68-13-1, State Bank Colony, Lalacheruvu Rajahmundry, RAJAMAHENDRAVARAM-533105,
Dt. 23-12-2025. Cell. 98480 33710

అన్నసమారాధనకు విరాళం

కోరుకొండ: స్థానిక సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి ఆలయం వద్ద మంగళవారం నిర్వహించిన అన్నసమారాధనకు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు రూ.లక్ష విరాళం అందజేశారు. ఇటీవల స్వామివారి షష్ఠి ఉత్సవాలు ముగిసిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని భక్తులకు వడ్డించారు. అంతకు ముందు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కంబాలకు ఘనస్వాగతం పలికారు.

అన్నసమారాధనలో కంబాల శ్రీనివాసరావు

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

అనపర్తి పాతవూరులోని లావణ్య కాన్వెంట్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శాంతాక్లజ్ వేషధారణలో అలరించారు. కరస్పాండెంట్ నాగార్జున చిన్నారులకు క్రీస్తు గురించి వివరించారు. బడిలో క్రిస్మస్ చెట్టు, స్టార్లు, బుడగలతో అలంకరించారు.

– న్యూస్‌టుడే, అనపర్తి గ్రామీణం

ఆఖరి ప్రయాణంలోనూ వీడని బంధం

✦ తొమ్మిది రోజుల వ్యవధిలో భార్యాభర్తల మృతి

కడియం, న్యూస్‌టుడే: భర్త మృతిచెందిన తొమ్మిది రోజులకు భార్య కూడా మృత్యువాతపడిన దయనీయ ఘటన కడియం మండలం కడియపులంక పరిధిలోని బుర్రిలంకలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన పాతంశెట్టి రామారావు(98), వెంకటలక్ష్మి(90) దంపతులకు ముగ్గురు కుమారులు, ఆరుగురు కుమార్తెలు. రామారావు స్థానికంగా శివరామ నర్సరీని నిర్వహిస్తున్నారు. వయోభారంతో ఈ నెల 15న మృతిచెందారు. అప్పటి నుంచి వెంకటలక్ష్మి మానసికంగా మనోవేదనకు గురయ్యారు. కుటుంబ సభ్యులంతా రామారావు పెద్దకర్మ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తుండగా మంగళవారం ఉదయం ఆమె సైతం మృత్యువాతపడ్డారు. ఇంటి పెద్దలు ఇద్దర్నీ ఒకేసారి కోల్పోవడంతో కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

రామారావు, వెంకటలక్ష్మి (పాత చిత్రం)

మౌలిక వసతులు మృగ్యం

కాలనీ కష్టాలు

కొంతమూరు, న్యూస్‌టుడే: కొంతమూరు డాక్టర్స్ కాలనీ, అఫిషియల్ కాలనీ, భవానీ నగర్, అగ్రహారం ప్రాంతాల్లో కనీస మౌలిక వసతులు లేవు. ఈ ప్రాంతాల్లో సుమారు 15వేలకు పైగా జనాభా నివసిస్తోంది. కనీసం డ్రెయిన్లు కూడా లేకపోవడంతో గృహాల్లోని వాడుక నీరు, మురుగు రోడ్డుపైకి వచ్చి నిలిచిపోతోంది. వీధి దీపాలు కూడా లేవు. రహదారి లేదు, మట్టి మార్గమే గతి. ఈ ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు ఎక్కువగా ఉండటంతో పాముల సంచారం ఎక్కువగా ఉంది. రాత్రిపూట ఇటుగా ప్రయాణం ప్రమాదకరంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. కనీస సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

కొంతమూరు అగ్రహారంలో రహదారుల దుస్థితి

పాముల సంచారం పెరిగింది..

కొంతకాలంగా వీధి దీపాలు ఏర్పాటు చేయకపోవడంతో పాముల సంచారం పెరిగిపోయింది. పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినా ఫలితం కనిపించట్లేదు. రాత్రిపూట బయట తిరగాలంటే భయమేస్తుంది. అధికారులు స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలి. -ఎస్‌కే అక్బర్ బాబు, కొంతమూరు

అనుమతులు వస్తే..

కొంతమూరు గ్రామంలో ప్రతి వీధిలో విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేశాం. కొన్ని అనధికార లేఔట్లు ఉన్నచోట స్తంభాలకు మూడోలైన్ లేకపోవడంతో ఏర్పాటు చేయలేదు. రోడ్లు, మురుగు కాలువల సమస్యను ఉన్నతాధికారుల దృష్టిలో పెట్టాం. పుష్కర గ్రాంటు మంజూరు చేసే అవకాశం ఉంది. అనుమతులు లభించిన తరువాత పనులు ప్రారంభిస్తాం. - డి.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి

ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD
ఇండియన్ బ్యాంక్
మోరంపూడి బ్రాంచ్
రాజమండ్రి, తూ. గో.జిల్లా
స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం – 2002 (క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు – 2002 ... 13(12) క్రింద సంక్రమించిన అధికారములను ... బ్రాంచ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు ...
[illegible]
తేది: 18-12-2025 సం/-అధీకృత అధికారి
ప్రదేశం: మోరంపూడి ఇండియన్ బ్యాంక్

కేశవ స్వామికి పూజలు

ఉండ్రాజవరం: ఉండ్రాజవరంలో కొలువైన భూదేవి, శ్రీదేవి సమేత కేశవస్వామికి ధనుర్మాసం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, విశేష అలంకరణ చేశారు. మోర్త, వేలివెన్ను, తాడిపర్రు, వెలగదుర్రు, పాలంగిలో గోపాల, వేంకటేశ్వరస్వామి వార్లను భక్తులు దర్శించుకున్నారు.

సేవే ధ్యేయంగా బుద్ధవిహార్

ఉండ్రాజవరం: ఉండ్రాజవరంలోని బుద్ధవిహార్ సేవే ధ్యేయంగా పని చేస్తోందని పీఠాధిపతి ఆనాలయ తెలిపారు. విహార్ వద్ద ఉభయ గోదావరి, కోనసీమ జిల్లాలు, తెలంగాణా ప్రాంతాల నుంచి విచ్చేసిన ఉపాసకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. త్వరలో నిర్వహించనున్న బుద్ధ విహార కళ ప్రతిష్ఠ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లపై చర్చించారు. బుద్ధుని మందిరం వద్ద ప్రత్యేక ఆరాధన చేశారు.

కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

బాల్య వివాహాలతో అనర్థాలు

నిడదవోలు: బాల్య వివాహాలు అనేక అనర్థాలకు దారి తీస్తాయని ఐసీడీఎస్ సీడీపీవో ఎం.ఆశారోహిణి అన్నారు. నిడదవోలు జడ్పీ బాలికోన్నత, పురుషోత్తపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలు, సమిశ్రగూడెం బీసీ వసతి గృహంలో మంగళవారం బాల్ వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సులు నిర్వహించారు. వ్యక్తిగత శుభ్రత, నైతిక విలువలు తదితర అంశాలపైనా అవగాహన కల్పించారు.

ఉపాధి పనులపై ప్రజావేదిక

కొవ్వూరు పట్టణం: కొవ్వూరు మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో టీవీవీ రమణ ఆధ్వర్యంలో మంగళవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. డ్వామా పీడీ నాగమహేశ్వరరావు, ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ హాజరవగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై అభిప్రాయాలను సేకరించారు. ఉపాధి పథకంలో 1370, పంచాయతీరాజ్ ద్వారా 37, గ్రామీణ నీటి సరఫరా విభాగం ద్వారా ఒక పని చేపట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి రత్నకుమారి, ఏపీవో జేవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కోనసీమ తిరుపతి వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌లోని నిజాంపేటకు చెందిన బొండిలి భరద్వాజ్‌సింగ్ కుటుంబ సభ్యులు రూ.36 వేలు, నిడదవోలు మండలం సమిశ్రగూడెం గ్రామానికి చెందిన విజ్ఞాన్ విహార్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ అధినేత రూ.25 వేలు విరాళం మంగళవారం అందజేశారు. వీరికి దేవస్థానం అధికారులు స్వామివారి చిత్రపటం అందజేసి అభినందించారు.

చరవాణులు అందజేత

నల్లజర్ల: స్థానిక తెదేపా కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లకు 242 చరవాణులను ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అందజేశారు. సీడీపీవో మమ్మీ, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కొవ్వూరు: 80085 74497
నిడదవోలు: 80085 74501, గోపాలపురం: 91212 29084

దీపాలు వెలిగాయి..

కొవ్వూరు పట్టణం: కొవ్వూరు పట్టణ పరిధి బొర్రాయిగూడెం, సత్యవతినగర్‌లో పలుచోట్ల వీధి దీపాలు వెలగపోవడంతో రాత్రి వేళల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయం పురపాలక సంఘ ఏఈ జి.సందీప్ దృష్టికి తీసుకెళ్లగా విద్యుత్తు విభాగ సిబ్బందిని పంపించి సుమారు 8 చోట్ల వీధి దీపాలు వేయించారు.

కాలువ శుభ్రం..

తాళ్లపూడి: మండలంలోని మలకపల్లిలోని నాలుగో వార్డులోని డ్రెయిన్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారడం లేదు. స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను సర్పంచి రాపాక రాజేశ్వరి, ఇన్‌ఛార్జి కార్యదర్శి కామేశ్వరి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి కాలువను శుభ్రం చేయించారు.

చెత్త పేరుకుపోయి ఇక్కట్లు..

సమస్య: దేవరపల్లిలోని యాదవోలు వెళ్లే రహదారిలో మంచినీటి ట్యాంకు సమీపంలో చెత్తచెదారం పేరుకుపోయింది. శునకాలు, పందులు వ్యర్థాలను రోడ్డు మీదకు లాగడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. – స్థానికులు

సమాధానం: సమస్యను పరిశీలించి రెండు రోజుల్లో పరిష్కరిస్తాం.

– ఎన్.రవికిషోర్, కార్యదర్శి, దేవరపల్లి

సమస్య: పట్టణ పరిధిలోని సద్గురు పాఠశాల సమీపంలో విద్యుద్దీపాలు వెలగక చీకట్లో తీవ్ర ఇబ్బంది ఎదురవుతోంది.

– కె.ఆర్.రాజు, స్థానికుడు

సమాధానం: విద్యుద్దీపాల నిర్వహణపై దృష్టి సారించి సమస్యను పరిష్కరిస్తాం.

– సీహెచ్ వెంకటేశ్వర్లు, పురపాలక కమిషనర్, కొవ్వూరు

– న్యూస్‌టుడే, దేవరపల్లి, కొవ్వూరు పట్టణం

ఎరువు.. ధర బరువు

50 కేజీల బస్తాకు రూ.100 నుంచి రూ. 500 వరకు పెరుగుదల

న్యూస్‌టుడే, పెరవలి, తాళ్లపూడి

రబీ సీజన్లో మిశ్రమ ఎరువుల ధరలు అన్నదాతలకు భారంగా మారాయి. కేంద్ర ప్రభుత్వం పూర్తి రాయితీ ఇవ్వడం వల్ల యూరియా, డీఏపీ ధర మాత్రమే నిలకడగా ఉంది. మిగిలినవి సార్వా సీజన్‌తో పోలిస్తే 50 కిలోల బస్తా ధర రూ.100 నుంచి రూ.500 వరకు పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లో ఎరువుల తయారీకి ఉపయోగించే ముడిసరకుల ధరలు విపరీతంగా పెరగడమే ఇందుకు కారణంగా కనిపిస్తోంది. మిశ్రమ ఎరువులు ఏది కొనాలన్నా... రూ.1350 నుంచి

1950 వరకు పలుకుతోంది. ముఖ్యంగా వరికి నామమాత్రంగా మద్దతు ధర పెంచిన కేంద్రప్రభుత్వం ఎరువులపై రాయితీ పెంచకపోవడంతో ఎమ్మార్పీ ధరలు ఆకాశాన్నంటాయి. ఎకరాకు పెట్టుబడి రెట్టింపు కావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

పెరుగుదల ఇలా(రూ.ల్లో)..

ఎరువు	ఖరీఫ్‌లో..	రబీలో..
20–20–0–13	1350	1450
28–28–0–18	1800	1900
14–35–14	1850	1950
15–15–15	1450	1650
10–26–26	1450	1920

గత ఖరీఫ్ నుంచి రబీ వరకు కంపెనీలు ఎమ్మార్పీ ధరలను వినియోగదారులకు నొప్పి తెలియకుండా రూ.50 చొప్పున పెంచుకుంటూ వచ్చాయి.

వాసవీక్లబ్ అంతర్జాతీయ అడ్మినిస్ట్రేటివ్ ఉపాధ్యక్షుడిగా భాస్కరం

నిడదవోలు, న్యూస్‌టుడే : నిడదవోలుకు చెందిన మడిపల్లి భాస్కరం వాసవీ క్లబ్ అంతర్జాతీయ అడ్మినిస్ట్రేటివ్ ఉపాధ్యక్షుడిగా ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమంలో బాధ్యతలు స్వీకరించారు. విద్యారంగాభివృద్ధికి అందించిన సేవలకు విద్యాసంకల్ప బిరుదు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

తెదేపా ప్రతిష్ఠ మరింత పెంచుతా

కొవ్వూరు పట్టణం : రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాకారం కానుందని.. తెదేపా ప్రతిష్ఠ మరింతగా పెంచే కార్యాచరణ చేపడతానని పార్టీ నూతన అధ్యక్షుడు బొడ్డు వెంకట రమణ చౌదరి అన్నారు. ఆయన మంగళవారం సాయంత్రం కొవ్వూరు విచ్చేసి నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ పురోభివృద్ధిపై ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుతో చర్చించారు. ఏఎంసీ ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, ద్విసభ్య కమిటీ సభ్యుడు కంఠమణి రామకృష్ణ, సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, కొవ్వూరు పట్టణ, మండల, తాళ్లపూడి పార్టీ అధ్యక్షులు అర్జెల్లి రామకృష్ణ, బేతిన నారాయణ తదితరులు సత్కరించారు.

హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలి

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: ప్రపంచంలోనే పరిపూర్ణమైన, శాశ్వతమైన, ఆధ్యాత్మికమైన ధర్మం హిందుత్వం మాత్రమేనని దత్త పీఠాధిపతి(శృంగవృక్షం) సాయిదత్త నాగానంద సరస్వతిస్వామిజీ ఉద్బోధించారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల ఉత్సవాల్లో భాగంగా చివటం పరిధిలోని కమ్మకల్యాణ మండపంలో మంగళవారం హిందూ సమ్మేళనం నిర్వహించారు. స్వామిజీ మాట్లాడుతూ హిందూ సమాజాన్ని చైతన్యం చేసి, సమైక్య పరిచి దేశాన్ని విశ్వగురువుగా నిలపాలన్నారు. ప్రతి ఒక్కరు హిందూ ధర్మపరిరక్షణకు పాటుపడాలన్నారు. ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ప్రతినిధి ఓలేటి సత్యనారాయణ, మద్దిపాటి రాజశేఖర్, సత్తిరాజు సుబ్రహ్మణ్యం, పారిశ్రామికవేత్త ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్, భాజపా రాష్ట్ర కార్యదర్శి ముళ్లపూడి రేణుక, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, నాయకులు అక్కిన గోపాలకృష్ణ, వావిళాల సరళాదేవి, చిలుకూరి లక్ష్మీసుజాత తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న దత్త పీఠాధిపతి సాయిదత్త నాగానంద సరస్వతి స్వామిజీ

ప్రతిభ చూపి.. బహుమతి సాధించి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో కొవ్వూరులోని శ్రీసద్గురు పాఠశాలలో మంగళవారం ప్రతిభా పోటీలు నిర్వహించారు. 'జనరల్ నాలెడ్జి, కరెంట్ అఫైర్స్' అంశాలపై విద్యార్థులకు క్విజ్ పోటీలు ఆహ్లాదకర వాతావరణంలో జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొని సమాధానాలను రాసి ప్రతిభ చాటారు. ఎండీ అర్ఫ ఆలీఖాన్ (7వ తరగతి), జి.సత్యధీరజ్‌కృష్ణ (8వ తరగతి), డి.వాసంతి (7వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. పాఠశాల కరస్పాండెంట్ పాలెంపాటి వెంకటరత్నం, ప్రిన్సిపల్ కంఠమణి కీర్తిశ్రీ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.

క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో శ్రీసద్గురు పాఠశాల కరస్పాండెంట్ వెంకటరత్నం, ప్రిన్సిపల్ కీర్తిశ్రీ

సేవ, త్యాగానికి ప్రతీక క్రిస్మస్

నల్లజర్ల: దూబచర్లలోని ఎలైట్ కళాశాలలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొన్నారు. క్రిస్మస్ కేవలం పండగ కాదని సేవ, త్యాగం, ప్రేమ యొక్క సందేశమన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా క్యాన్సర్ బాధితుల సంరక్షణార్థం కొవ్వూరులోని ఆశ్రయ ఫౌండేషన్‌కు ఎలైట్ విద్యాసంస్థలు సమీకరించిన రూ.1,59,999 నగదు చెక్కుతోపాటు ఎమ్మెల్యే వెంకటరాజు రూ.25 వేల విరాళాన్ని నిర్వాహకులు పల్లవి, విజయ్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, యాజమాన్య సభ్యులు ప్రభాకరరావు, సుదర్శనరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురం, దేవరపల్లి : పెద్దగూడెంలోని లూథరన్ దేవాలయంలో మంగళవారం యూత్ క్రిస్మస్,

యర్నగూడెంలోని జోసెఫ్ పాఠశాలలో కేకు కోస్తున్న ఉపాధ్యాయులు, తెదేపా నాయకులు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఉండ్రాజవరం : తాడిపర్రులో బైబిలు మిషన్ చర్చిలో జరిగిన వేడుకల్లో సంఘకాపరి కత్తుల కృపదాసు తదితరులు దైవసందేశమిచ్చారు. యువతీ, యువకులు, చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు.

వాదాలకుంటలోని షాలెం ప్రార్థన మందిరం, యర్నగూడెంలో జోసెఫ్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు వైభవంగా నిర్వహించారు. తెదేపా నాయకులు, పాఠశాల యాజమాన్యం కేకు కోశారు. సిబ్బంది, విద్యార్థుల సహకారంతో సేకరించిన రూ.40 వేలను ఎర్రపాలెంలోని కరుణా నిలయం వృద్ధాశ్రమానికి విరాళంగా ఇచ్చారు.

కోత.. ప్రమాదాల వాత

మండలంలోని ఉండ్రాజవరం, తణుకు వెళ్లే మార్గంలోని పెట్రోలుబంకు సమీపంలో రహదారి కోతకు గురై గుంత ఏర్పడింది. ఇక్కడ వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. నిత్యం వాహనాల రాకపోకల రద్దీతో ఉండే ఈ రహదారిలో గుంత కారణంగా రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పరిశీలించి అభివృద్ధి చేయిస్తామని ర.భ.శాఖ ఏఈ శ్రీనివాస్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

పుంత రోడ్డులో అవస్థలు

పెరవలి మండలం ఖండవల్లిలో కాలువకు వెళ్లే పుంతరోడ్డు అడుగడుగునా గుంతలతో అధ్వానంగా తయారైంది. దీనివల్ల పొలాలకు విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సామగ్రి తీసుకెళ్లాలన్నా.. అక్కడ నుంచి పంట ఉత్పత్తులు బయటకు తేవాలన్నా ఇబ్బందులు తప్పడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పుంత రోడ్డు దుస్థితిని పంచాయతీరాజ్ ఏఈ భగవన్నాయణ దృష్టికి తీసుకువెళ్లగా పరిశీలించి అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, పెరవలి

మురుగు పారక ఇక్కట్లు..

దేవరపల్లి చంద్రబాబునాయుడు కాలనీలోని వినాయక గుడి ఎదురుగా ఉన్న కాలువలో చెత్తచెదారం పేరుకుపోయింది. మురుగు పారడం లేదు. వ్యర్థాలు కుళ్లి దుర్వాసన వ్యాపిస్తోంది. సమీపంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఉండడంతో విద్యార్థులు ఇదే రహదారిలో రాకపోకలు సాగిస్తుంటారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి రవికిషోర్‌ని సంప్రదించగా కాలువను శుభ్రం చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, దేవరపల్లి

లీకు.. నీటి సరఫరాకు షాకు

నిడదవోలు మండలం కలవచర్లలో గ్రామ శివారున ఉన్న పైపులైన్ వద్ద గత కొద్ది రోజులుగా నీరు లీకవుతోంది. గ్రామస్థులకు తాగునీరు పూర్తిస్థాయిలో అందడం లేదు. రక్షిత నీరు వృథాగా పోతున్నా అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. నీటి వృథాను అరికట్టాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నిడదవోలు

తాడిపర్రులో డ్రమ్ముసీడర్‌పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

సమీకృత పోషక యాజమాన్యం ముఖ్యం

ఉండ్రాజవరం: వ్యవసాయంలో సమీకృత పోషక యాజమాన్యం ఎంతో ముఖ్యమని జీవనియంత్రణశాఖ సహాయ సంచాలకులు పి.చంద్రశేఖర్ తెలిపారు. కాల్దరి తదితర గ్రామాల్లో రైతులకు అవగాహన, ప్రదర్శన కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. తాడిపర్రులో డ్రమ్ముసీడర్ వినియోగం, విత్తనాలు వెదజల్లే పద్ధతులను రైతులకు వివరించారు. సర్పంచి కరుటూరి నరేంద్రబాబు, సొసైటీ అధ్యక్షుడు కోమట్లపల్లి రామదాసు ఏవో బి.రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

పెరవలి: డ్రమ్ సీడర్ ద్వారా సాగువిధానాన్ని రైతులు అలవరుచుకోవాలని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు పరిపాలనాధికారి రామకృష్ణ అన్నారు. కాపవరంలో డ్రమ్‌సీడర్‌తో రైతుల చేత విత్తనాలు వేయించారు. ఈ విధానం వల్ల ఖర్చు తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లో చొరబడి బంగారు ఆభరణాల చోరీ

చాగల్లు, న్యూస్‌టుడే: తలుపులు వేయకుండా నిద్రిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి బంగారు ఆభరణాలు అపహరించిన ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై కె.నరేంద్ర వివరాల ప్రకారం మండలంలోని బ్రాహ్మణగూడేనికి చెందిన బి.కృష్ణమూర్తి, అతని భార్య అన్నపూర్ణమ్మ ఈనెల 21న ఇంటి తలుపులు వేయకుండా నిద్రపోయారు. ఇదే అదనుగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి బంగారు ఉంగరం, పుస్తెల తాడు పట్టుకుపోయారు. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ద్విచక్ర వాహనం..

కొవ్వూరు పట్టణం : కొవ్వూరులోని బొల్లా వారి వీధికి చెందిన కూనపురెడ్డి శివ సుబ్బారావు ఈనెల 22న ద్విచక్ర వాహనాన్ని ఇంటి వద్ద పెట్టారు. తర్వాత రోజు ఉదయం చూసేసరికి కనిపించలేదు. వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా హెడ్‌కానిస్టేబుల్ సత్యనారాయణ కేసు నమోదు చేశారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళతాం: ఎంపీ

నల్లజర్ల, న్యూస్‌టుడే: గోపాలపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళతామని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. దూబచర్ల పంచాయతీ పరిధిలోని గాంధీకాలనీలో రోడ్డు నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళుతుందో ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే వెంకటరాజు తన దృష్టికి తీసుకొస్తున్న నియోజకవర్గంలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నామన్నారు. ఇటీవల ఎమ్మెల్యేతోపాటు దిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి జాతీయ రహదారులపై ఉన్న సమస్యాత్మక కూడళ్లు, ప్రమాదాలు ఎక్కువ జరిగే ప్రదేశాలు, ఇప్పటి వరకు జరిగిన ప్రమాదాల్లో ఎంతమంది చనిపోయారనే విషయాలను వివరించగా సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, తెదేపా జిల్లా అధ్యక్షుడు బొడ్డు వెంకట రమణ చౌదరి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు, హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మీరాసాహెబ్, తెదేపా మండలశాఖ అధ్యక్షుడు తాతిన సత్యనారాయణ, సర్పంచి తాడిగడప బాలయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు కాకర్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరణలో ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే వెంకటరాజు, తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ చౌదరి, నాయకులు

చిన వెంకన్న సేవలో ఎంపీ

ద్వారకాతిరుమల : ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మంగళవారం సందర్శించారు. ఆమెకు అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె, స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, తెదేపా తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరితో కలిసి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వారికి ఆలయ అర్చకులు, పండితులు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈవో ఎన్‌వీఎస్ఎన్ మూర్తి ఆమెకు శ్రీవారి చిత్రపటాన్ని బహూకరించారు.

● ద్వారకాతిరుమల మండలం వెంకటకృష్ణాపురంలో రూ.23 లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని ఎంపీ పురందేశ్వరి ప్రారంభించారు. రూ.20 లక్షలతో డ్రెయినేజీ, రూ.70 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.

పంటల బీమా.. దరఖాస్తు చేస్తే ధీమా

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం, గోపాలపురం

ఫలసాయం చేతికొచ్చే సమయంలో ప్రకృతి విపత్తుల కారణంగా రైతన్నలు కుదేలవుతున్నారు. ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంటను కోల్పోయి డీలా పడిపోతున్నారు. ఇలాంటి సాగు కష్టనష్టాల నుంచి కొంత మేర ఉపశమనం కల్పించడానికి పంటకు బీమా చేయడం శ్రేయస్కరం. ఎప్పటి నుంచో ఈ సౌకర్యం ఉన్నా అన్నదాతలు ఖరీఫ్ కాలానికే బీమాపై మొగ్గు చూపుతుంటారు. రబీ కాలంలోనూ రైతాంగానికి బీమా వర్తించేలా ప్రభుత్వం శ్రద్ధ చూపుతోంది. కావాలనుకునే రైతులు ప్రత్యేకంగా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది.

డివిజన్లో సాగువిస్తీర్ణం..

కొవ్వూరు డివిజన్లోని 9 మండలాల పరిధిలో వరి 85,106 హెక్టార్లు, మినుములు 253, మొక్కజొన్న 6061, వేరుశనగ 218, అరటి 4758 హెక్టార్లు, జీడి మామిడి 9593.17, మామిడి 2524.15 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ప్రస్తుత రబీ సాగులో వరి, మినుములు, మామిడి, జీడిమామిడి పంటలకు మాత్రమే బీమా సౌకర్యం కల్పించనున్నారు.

మామిడికి బీమా వర్తింపుపై అవగాహన కల్పిస్తున్న ఉద్యాన అధికారి

నమోదు కోసం..

రైతులు సీఎస్‌సీ కేంద్రాల్లో ఆధార్ పత్రం, భూమి పత్రం, కౌలు రైతుల ధ్రువ పత్రం, పంట సాగు చేసినట్లు పత్రం, బ్యాంకు ఖాతా వివరాలు అందజేసి బీమా వర్తించేలా పేరు నమోదు చేయించుకోవాలి.

చెల్లించాల్సింది ఇలా (రూ.ల్లో)..

పంట	ఎకరానికి రైతు వాటా
వరి	630
మినుములు	540
మామిడి	2000
జీడిమామిడి	1500

రబీ సీజనులో నిర్దేశించిన వ్యవసాయం, ఉద్యాన పంటలకు బీమా వర్తించే ప్రక్రియపై బ్యాంకులు, బీమా సంస్థల ప్రతినిధులు, ఆర్ఎస్‌కేల సిబ్బందితో కలసి అవగాహన కల్పిస్తున్నామని కొవ్వూరు ఏడీఏ సీహెచ్ శ్రీనివాస్, ఉద్యాన అధికారి డి.సుధీర్‌కుమార్ తెలిపారు.

PUBLIC NOTICE

On Instructions by my Client M/s Shriram Finance Ltd., Nidadavole branch, E.G.Dt. issue this Notice to General Public. My Client Intends to Sanction loan to **Sri Ketha Krishna, S/o Sri Ketha Anandarao** Chikkalapalem Village & GP Chagallu (m) EGDt on the Security of the below mentioned property belongs to them by way of registered equitable mortgage.

SCHEDULE OF THE PROPERTY/TIES

East Godavari District, Nidadavole Sub-Registrar, Chagallu Mandal, Chikkala Vilage & Gram Panchayath, R.S.No. 1147/8, an extent of Ac 0-10 Cents (OR). 40 Hectors within the following boundaries: EAST:Road; SOUTH :Puntha; WEST:Owner's(Yantrapragada Krishnavenis) Land; NORTH: Land belongs to Pilli Venkateswarlu & Others together with all easement rights (As per Regd. Sale Deed Dt: 09-08-2006, (Vide Doc. No.3217/2006,))

PURAMSETTI SATYA RAMESH
K.VENKATA LAKSHMI, ADVOCATES, 79-21-08-6, Sri Lakshmi APt.-1, Law College Road, Rajahmundry, 99666 18871
Dt.23-12-2025, RAJAMAHENDRAVARAM.

PUBLIC NOTICE

On Instructions by my Client M/s Shriram Finance Ltd., Nidadavole branch, E.G.Dt. issue this Notice to General Public. My Client Intends to Sanction loan to **Smt Bontha Santhi Lakshmi, W/o Bontha Venkata Ramana,** D.No7-12/19, Nidadavole EGDt on the Security of the below mentioned property belongs to them by way of registered equitable mortgage.

SCHEDULE OF THE PROPERTY/TIES

East Godavari District, Nidadavole Sub-Registrar, Chagallu Mandal, Chikkala Vilage & Gram Panchayath, R.S.No. 1147/8, an extent of Ac 0-10 Cents (OR). 40 Hectors within the following boundaries: EAST:Wall of Anisetti Krishna & Others (57'); SOUTH: House of Gudla Venkateswararao (29'); WEST: Remaining Owner's (Uppalapati Visweswarara Rudramani Devara Land (54' 6"); NORTH: Muncipal Road (29' 3") together with all easement rights (As per Regd. Sale Deed Dt: 09-08-2006, (Vide Doc. No.3217/2006,))

PURAMSETTI SATYA RAMESH
K.VENKATA LAKSHMI, ADVOCATES, 79-21-08-6, Sri Lakshmi APt.-1, Law College Road, Rajahmundry, 99666 18871
Dt.23-12-2025, RAJAMAHENDRAVARAM.

PUBLIC NOTICE

On Instructions by my Client M/s Shriram Finance Ltd., Nidadavole branch, E.G.Dt. issue this Notice to General Public. My Client Intends to Sanction loan to **Smt Patha Kokala Jamuna, W/o Sri Nageswararao,** R/o I Pangidi, Kovvuru Mandal EGDt on the Security of the below mentioned property belongs to them by way of registered equitable mortgage.

SCHEDULE OF THE PROPERTY/TIES

Item No.1: East Godavari District, Kovvuru Sub-Registrar, Kovvuru Mandal, I.Pangidi Village & Gram Panchayath, Ward No. 1, Revision Survey No. 172/1, Nearest Door.No.1-134 an extent of 126 Sq. Yards (OR) 105.084 Mtrs vacant site within the following boundaries:EAST: Site & House of Balasani Someswara Rao (30'); SOUTH:Site of Balasani Satyanarayana (37' 8"); WEST: Site belongs to Thota Ayyanna (30'); NORTH: Site & House of Pathakokala Nageswara Rao (37' 8") together with walkway, Drainage & Water and all easement rights (As per Regd. Sale Deed Dt: 08-02-2017, (Vide Doc. No.406/2017,))

Item No.2: East Godavari District, Kovvuru Sub-Registrar, Kovvuru Mandal, I.Pangidi Village & Gram Panchayath, Ward No. 1, R.S.No. 40, Nearest Door. No. 1-110, an extent of 56 Sq. Yards (OR) 47.04 Mtrs vacant site within the following boundaries: EAST: Site & House of Kasimsetti Veerraju (24'); SOUTH: Site of Balasani Nageswara Rao (21'); WEST: Site & House of Thota Srinivasa Rao (30'); NORTH: Site & House of Vemana Ramulu (37' 8") together with all easement rights (As per Regd. Sale Deed Dt: 12-02-2009, (Vide Doc. No.408/2009,))

PURAMSETTI SATYA RAMESH
K.VENKATA LAKSHMI, ADVOCATES, 79-21-08-6, Sri Lakshmi APt.-1, Law College Road, Rajahmundry, 99666 18871
Dt.23-12-2025, RAJAMAHENDRAVARAM.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
కొవ్వూరు బ్రాంచ్ (00860), కొవ్వూరు, తూర్పు గోదావరి జిల్లా. ఫోన్ : 08813-236235

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(అనుబంధం – IV చట్టంలోని రూల్ 9 క్రింద)

ఇందుమూలముగా, భారతీయ స్టేట్ బ్యాంక్, కొవ్వూరు బ్రాంచ్, కొవ్వూరు, తూర్పు గోదావరి జిల్లా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం–2002 ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 9తో చదువుకొనవలసిన సెక్షన్ 13(2) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొంటూ నోటీసులో తెలిపిన ఋణం మొత్తం తేది.**22.08.2025** నాటికి అస్సెట్ బ్యాక్డ్ అగ్రికల్చరల్ లోన్ ఖాతా నెం.**38346891071** బకాయి **రూ.61,21,582.78 పై. (అక్షరాల అరవై ఒక్క లక్షల ఇరవై ఒక్క వేల ఐదు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే)** మరియు + **తేది.23–08–2024** నుండి భవిష్య వడ్డీ, ఖర్చులతో సహా తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత : **శ్రీ గోలి శ్రీనివాస చక్రవర్తి,** డి.నెం. 13–4–11, సాగివారి వీధి, వార్డు నెం.19, కొవ్వూరు, తూర్పు గోదావరి జిల్లా –534350 వారిని కోరుతూ **తేది.23.08.2024 న డిమాండ్ నోటీసును** జారీచేయడమైనది. సదరు తేది నుండి 60 రోజులలోపుల్లో చెల్లించవలసినదిగా కోరియున్నారు.

ఋణగ్రహీత బకాయి సొమ్మును చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ యొక్క రూల్ "9"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద తనకు లభించిన అధికారాలను వినియోగించుకొంటూ దిగువ వివరించిన ఆస్తి ఋణగ్రహీతకు చెందిన ఆస్తిని **తేది.18.12.2025** న దిగువ సంతకందారు **నిర్మాణాత్మక స్వాధీనత** తీసుకొన్నారని ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా, సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైననూ ప్రస్తుత ఋణం మొత్తం **తేది.18.12.2025 నాటికి అస్సెట్ బ్యాక్డ్ అగ్రికల్చరల్ లోన్ ఖాతా** నెం.**38346891071** బకాయి **రూ.8,13,052.69 పై. (అక్షరాల ఎనిమిది లక్షల పదమూడు వేల యాభై రెండు రూపాయల అరవై తొమ్మిది మాత్రమే)** + **తేది.19–12–2025** నుండి వడ్డీ, ఖర్చులు మొ॥నవి కలిపి **భారతీయ స్టేట్ బ్యాంక్, కొవ్వూరు బ్రాంచ్, కొవ్వూరు, తూర్పు గోదావరి జిల్లా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఆస్తి షెడ్యూల్

పూర్వం పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, కొవ్వూరు మండలం, కొవ్వూరు టౌన్, ఆర్.యస్.నెం.643/1 లోని 280 చ.గ.లు విస్తీర్ణం గల స్థలముగా ఏర్పడిన భూమిలో డోర్ నెం.13–4–11తో గల ఆర్‌సిసి భవనము యావదాస్థి శ్రీ గోలి శ్రీనివాస చక్రవర్తి గారికి చెందినది. **హద్దులు : తూర్పు** : 56' అడుగులు మెయిన్ రోడ్డు, **దక్షిణం** : 42' అడుగులు మెయిన్ రోడ్డు, **పడమర** : 58'6" గూడపాటి సుబ్బారావు మరియు ఇతరులు ఇల్లు మరియు స్థలము, **ఉత్తరం** : 46'0" మెయిన్ రోడ్డు.
అన్ని యాజిమెంటరీ హక్కులతో కలదు.

తేది : 18.12.2025 | సం/–అధీకృత అధికారి,
ప్రదేశం : కొవ్వూరు | భారతీయ స్టేట్ బ్యాంక్

(c) eenadu

బ్రెడ్ ముక్కల్లో కొకైన్!

రూ.1.20 కోట్ల సరకు సీజ్

నిందితురాలు ఎస్తార్.. జప్తు చేసుకున్న మాదక ద్రవ్యం

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకలకు వేళవుతోంది.. బెంగళూరులో డిమాండు బాగా ఉంటుందని ముంబయి నుంచి ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో వస్తూ 121 గ్రాముల కొకైన్‌ను తీసుకువచ్చిన ఒలా జిడె ఎస్తార్ అనే నైజీరియా మహిళను సీసీబీ పోలీసులు మంగళవారం కటకటాల వెనక్కి నెట్టారు. ఆ మాదకద్రవ్యం విలువను రూ.1.20 కోట్లుగా అంచనా వేస్తున్నారు. బ్రెడ్ ముక్కల మధ్య పొట్లంలో మాదకద్రవ్యాన్ని దాచి తీసుకువస్తున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. విద్యాభ్యాసానికి వీసా తీసుకుని గత ఏడాది దిల్లీకి వచ్చిన ఆమె ఎక్కడా చదవకుండా, ముంబయిలోని ఘట్‌కోపర్, అంబావాడి, నల్లాసోపారా తదితర ప్రాంతాల్లో కొద్ది రోజులు గడిపింది. బెంగళూరు పరిధి వర్తూరులో బాడుగకు ఇంటిని తీసుకుంది. ముంబయి నుంచి తరచూ మాదకద్రవ్యాలను బెంగళూరుకు తీసుకువచ్చి విక్రయిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో గుర్తించారు. ఆమె నుంచి జప్తు చేసుకున్న చరవాణి కాల్ డేటా, వాట్సప్ సందేశాల ఆధారంగా తదుపరి విచారణను వర్తూరు ఠాణా పోలీసులకు అప్పగించారు.

విక్రేతల అరెస్టు..

బెంగళూరు (సదాశివనగర): కేరళ నుంచి మాదకద్రవ్యాలు తీసుకువచ్చి నగరంలో విక్రయిస్తున్న నిజిల్ రాజ్ (30), మెల్విన్ మోన్సి (23) అనే యువకులను జాలహళ్లి ఠాణా పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. కాళింగరావు కూడలి వద్ద మాదకద్రవ్యాలను విక్రయించేందుకు వేచి చూస్తున్న సమయంలో పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. వీరి నుంచి 247 గ్రాముల హైడ్రో గంజాయి, 19 గ్రాముల ఎండీఎంఏ జప్తు చేసుకున్నారు. వీటి విలువలను రూ.26.90 లక్షలుగా అంచనా వేశామని నగర పోలీసు కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ తెలిపారు.

బిడ్డకు జన్మనిచ్చిన బాలిక

హాసన, న్యూస్‌టుడే : జిల్లాలోని ఒక ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బాలిక (16) ఒక మగబిడ్డకు జన్మనిచ్చింది. అదే పాఠశాలలో వాహనం డ్రైవరుగా ఉన్న రంజిత్ ఆమెపై గత తొమ్మిది నెలలుగా లైంగిక దౌర్జన్యానికి పాల్పడుతున్నట్లు గుర్తించారు. ఆమెకు చాక్లెట్లు, తినుబండారాలు ఇస్తూ తన వాంఛను తీర్చుకున్నాడని తేలింది. బాలిక గర్భం దాల్చిన విషయాన్ని కొద్ది రోజుల కిందటే కుటుంబ సభ్యులు గుర్తించి చెన్నరాయపట్టణ ఠాణాలో ఫిర్యాదు చేశారు. పరారీలో ఉన్న నిందితుడ్ని పోలీసులు అరెస్టు చేసి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

ప్రియురాలిపై దాడి

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : తనను ప్రేమించి, మరో యువతితో వివాహం చేసుకున్న శరత్ అనే యువకుడ్ని బేలూరుకు చెందిన అశ్విని ప్రశ్నించింది. తనకు తెలియకుండా చిక్కమగళూరులో డిసెంబరు 14న శరత్ వివాహం చేసుకున్నాడు. వివాహాన్ని నిలిపేందుకు ఆమె ప్రయత్నించగా, శరత్ బంధువులు ఆమెపై దాడి చేశారు. ఆమె ఫిర్యాదుతో శరత్‌తో కలిపి, మరో ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. బెయిలుపై బయటకు వచ్చిన శరత్ మళ్లీ తనపై దాడి చేశాడని ఆమె మళ్లీ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

మాస్టారూ.. ఇదేం పని?

కలబురగి, న్యూస్‌టుడే : ఆళంద తాలూకా నింబాళ గ్రామంలోని భీమనగర ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్యం తాగి వచ్చాడు. ఇతర ఉపాధ్యాయుల నుంచి సమాచారం అందుకుని అతణ్ని స్థానికులు ప్రశ్నించారు. 'తాగే వచ్చాను. ఏం చేసుకుంటారో చేసుకోండి' అంటూ అతను నిర్లక్ష్యంగా బదులిచ్చాడు. ఇప్పుడు ఆ వీడియో స్థానికంగా వైరల్‌గా మారింది. దీనిపై దర్యాప్తునకు ఆదేశించామని బీఈఓ తెలిపారు.

దారితప్పిన పీఠాధిపతి

కలబురగి, న్యూస్‌టుడే : గాల్లోకి తూటాలు పేల్చిన ఆరోపణలపై శాంతలింగ శివాచార్యను అఫ్జలపుర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. ఉడచాణ గ్రామంలోని హిరే మఠానికి ఆయన పీఠాధిపతి. ఏడాది కిందట మద్యం తాగి, వాహనాన్ని నడిపి, గ్రామంలో పెద్దలతో గొడవ పడ్డాడు. గ్రామస్థులు ఆయన తీరును తప్పుపట్టడంతో పీఠాన్ని విడిచి వెళ్లాడు. తీరు మార్చుకున్నట్లు గుర్తించి, మళ్లీ పీఠం నిర్వహణకు గ్రామ పెద్దలు ఆయనను ఆహ్వానించారు. గత శనివారం రాత్రి పీఠం ఆవరణలో తుపాకీతో గాల్లోకి కాల్పులు జరిపారని ఆరోపణలు వచ్చాయి. స్థానికుల ఫిర్యాదుతో పోలీసులు ఆయనను అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

రోడ్డుప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : కేజీహళ్లి ట్రాఫిక్ ఠాణా పరిధిలో మంగళవారం వేకువ జామున సంభవించిన రోడ్డు ప్రమాదంలో సచిన్ (21), పురుషోత్తమ్ (22) అనే యువకులు మంగళవారం మరణించారు. నాగవారకు చెందిన సచిన్ గూడ్సు ఆటో డ్రైవరు. వినోభానగరకు చెందిన పురుషోత్తమ్ ఫుట్‌పాత్ వ్యాపారి. వీరిద్దరూ తమ స్నేహితుడు మంజునాథ్ పుట్టిన రోజును పురస్కరించుకుని అతని నివాసానికి సోమవారం రాత్రి వెళ్లి, అక్కడే ఉన్నారు. ఉదయం బైకుపై వస్తుండగా, ఎదురుగా వచ్చిన లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించారు.

తప్పుడు దాఖలాలతో పాస్‌పోర్టు

మంగళూరు, న్యూస్‌టుడే : పాస్‌పోర్టు చేయించుకునేందుకు తప్పుడు దాఖలాలు ఇచ్చిన శక్తిదాస్, అతనికి సహకారాన్ని అందించిన కానిస్టేబుల్ ప్రదీప్‌ను దక్షిణ కన్నడ జిల్లా విట్ల ఠాణా పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. శక్తిదాస్‌ను బంగ్లాదేశ్‌కు చెందిన వ్యక్తిగా అనుమానిస్తున్నారు. భారత పాస్‌పోర్టు కోసం ఈ ఏడాది ఫిబ్రవరిలో దరఖాస్తు చేసుకున్నాడు. చిరునామా సరిపోకపోవడంతో దాన్ని తిరస్కరించారు. మరోసారి జూన్‌లో అతను దరఖాస్తు చేసుకున్నాడు. కొత్త చిరునామా కోసం ప్రదీప్ తప్పుడు దాఖలాలను అందించేందుకు సహకారాన్ని అందించాడు. శక్తిదాస్‌కు పాస్‌పోర్టు అందిన తర్వాత దాఖలాలను ప్రదీప్ నాశనం చేశాడు. వీరిద్దరినీ అరెస్టు చేసి, న్యాయనిర్బంధానికి పంపించామని జిల్లా ఎస్పీ డాక్టర్ అరుణ్ కుమార్ తెలిపారు.

మనసు విప్పి.. మాట్లాడుదాం

చెడు అలవాట్లను దూరం చేద్దాం

అవగాహనతోనే అలవాట్లకు విరుగుడు

ఈనాడు, బెంగళూరు : భారతీయుల సిలికాన్‌వ్యాలీ.. బెంగళూరు వంటి ఆధునిక సంప్రదాయాలు, భిన్న సంస్కృతుల నగరంలో యువత బాగుపడాలన్నా, చెడిపోవాలన్నా ఎంతో సమయం పట్టదు. కొత్త అనుభవాల వైపు సులువుగా ఆకర్షితులయ్యే యువత లక్ష్యంతో బెంగళూరు నగరంతో పాటు మంగళూరు, మైసూరు, హుబ్బళ్లి, ధార్వాడ, కార్వార వంటి ప్రాంతాల్లో మాదకద్రవ్యాల మాఫియా చెలరేగిపోతోందని ఇటీవలే హోంమంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్ వెల్లడించారు. ఈ రెండేళ్లలో నమోదైన డ్రగ్స్ కేసుల్లో 300 మంది విద్యార్థులున్నట్లు హోంశాఖ వెల్లడించిన నివేదిక ఆందోళన కలిగించే అంశమే. కొత్త సంవత్సరాన్ని స్వాగతించే వేళ రాష్ట్రానికి విదేశీ మాదక ద్రవ్యాల తరలింపు ప్రక్రియ జోరందుకుంటోంది. ఆ రోజున అలవాటైతే అదే యువత భవితను చిదిమేసే దురలవాటుగా మారుతుందని మానసిక ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. బాలల మానసిక, శారీరక మార్పులతో పాటు వారి ప్రవర్తనను దగ్గరుండి పరిశీలించే తల్లిదండ్రులకు హోంశాఖతో పాటు ఇంటిగ్రేటెడ్ రిహ్యాబిలిటేషన్ సెంటర్స్ ఫర్ అడిక్ట్స్ (ఐఆర్‌సీఏఎస్), మేక్ ఏ చేంజ్ ఫౌండేషన్, యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్‌లు సంయుక్తంగా రూపొందించిన సలహాలిలా ఉన్నాయి.

అలా.. ఓ కన్నేయండి

కొత్త సంవత్సరాన్ని స్వాగతించే సందర్భాల్లో పిల్లలకు విచ్చలవిడి స్వేచ్ఛ ఇవ్వరాదు. ఒక వేళ వెళ్లినా వారితోటి స్నేహితులు, వారి కుటుంబ నేపథ్యాలు, చదువుల్లో వారి ప్రతిభపై ఆరా తీయాలి. అర్ధరాత్రి దాటేంత వరకు వారు తిరిగిరాకున్నా, వచ్చాక వారి ప్రవర్తనలో మార్పులు గుర్తించినా వెంటనే ఆరా తీయండి. వీలైతే దగ్గరిలోని యాంటీడ్రగ్స్ టాస్క్‌ఫోర్స్‌లు, నిపుణుల సలహాలు తీసుకునేందుకు వెనకాడకూడదు.

ఒత్తిడి దరిచేయనీయొద్దు

పిల్లలు చెడు అలవాట్లకు సులువుగా ఆకర్షితులయ్యేందుకు ప్రధాన కారణం ఒత్తిడి. చదువులు, ర్యాంకులు, ఇతర పోటీల పేరిట వారిపై ఒత్తిడి పెరిగితే తల్లిదండ్రులే నివారణోపాయాలు వెతకాలి. వారితో తరచూ మాట్లాడుతూ ఆందోళనను దూరం చేసే ప్రయత్నం చేయాలి. వారి అభిప్రాయాలు, లక్ష్యాలేవున్నా వాటిని ప్రశాంతంగా విని స్పష్టమైన సలహాలివ్వాలి. వారి అభిప్రాయాలతో విభేదించే ప్రయత్నం చేయకూడదు.

మనమే ఆదర్శంగా..

తల్లిదండ్రుల జీవనశైలి పిల్లలు సులువుగా ఒంటబట్టించుకుంటారు. తల్లిదండ్రులే ధూమపానం, మద్యపానం, విలాసాలు గడిపే పిల్లలు అంతకు మించిన అలవాట్లకు ఆకర్షితులవుతారు. ఈ సమయంలో పెరిగే పిల్లల వద్ద మన చెడు అలవాట్లు కనిపించకుండా జాగ్రత్తపడాలి. తల్లిదండ్రుల తగవులాటలు కూడా పిల్లల్లో మానసిక అభద్రతకు గురి చేస్తాయి. పిల్లల ముందు మన ఉద్వేగాలు వీలైనంతగా అణచుకునే ప్రయత్నం చేయాలి. ఇంట్లోనే కాకుండా కళాశాలల్లో పిల్లల వ్యవహారాల శైలిని తరచూ వారి బోధకులు, కళాశాలల యాజమాన్యం నుంచి సేకరించాలి.

సాయం తీసుకోండి

రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యంపై జీరో టాలరెన్స్‌ను ప్రకటించింది. ఇందు కోసం యాంటీనార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ విభాగం, అందుకు ఓ ఏడీజీపీనీ నియమించింది. తల్లిదండ్రులు వారి శ్రేయోభిలాషులెవరైనా ఈ దురలవాటుకు బానిసలుగా మారిన వారిపై ఫిర్యాదు చేయాలంటే టెలి మానస్-14416, 18008914416 లేదా దగ్గరి పోలీసు స్టేషన్లలో సన్మిత్ర హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలి. వీటితో పాటు అఖిల కర్ణాటక జనజాగృతి వేదిక, సీజన్స్ రిహ్యాబ్ కేంద్రం, నిమ్హాన్స్‌లోనూ నేరుగా ఈ దురలవాట్ల నుంచి విముక్తి పొందే సూచనలు తీసుకునే వీలుంది.

ఒంటరిగా ఉండనివ్వొద్దు

విద్యార్థులు ఒంటరిగా ఉండేందుకు ఎక్కువగా ప్రయత్నిస్తుంటే తల్లిదండ్రులు అప్రమత్తం కావాల్సిందే. వారితో ఎక్కువగా మాట్లాడే ప్రయత్నం చేయటం, సంగీతం, క్రీడలు, కళల వంటి ప్రక్రియల్లో పాల్గొనేలా చేయాలి. వారిని బంధువులు, స్నేహితుల ఇళ్లకు తామే స్వయంగా తీసుకెళ్లి ఎక్కువగా వారితో కలిసేలా చేయాలి. ఈ సమయంలో మొబైళ్లకు దూరంగా ఉంచాలి.

విద్యార్థులతో జాగృతి.. తెచ్చేను మానసిక ప్రగతి

లోకాయుక్త దాడులు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ఆదాయంతో పొంతన లేని ఆస్తులు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది నివాసాలపై లోకాయుక్త అధికారులు మంగళవారం ఉదయం ఏకకాలంలో దాడి చేశారు. బాగలకోటె, విజయపుర, ఉత్తర కన్నడ, రాయచూరు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో దాడులు కొనసాగాయి. రాత్రి పొద్దుపోయేంత వరకు సోదాలు చేశారు. బాగలకోటె జిల్లా పంచాయతీ ప్రణాళిక విభాగం డైరెక్టర్ శ్యామ్ సుందర్ కాంబళె, బాగేవాడి వ్యవసాయ శాఖ సహాయ డైరెక్టర్ మల్లప్ప, సింధనూరులో గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ ఏఈఈ బి.విజయలక్ష్మి, ఉత్తర కన్నడ జిల్లా సిద్ధాపురలో ముఖ్య కార్యనిర్వహణ అధికారి యశ్వంత మాళవి నివాసాలపై దాడులు జరిగాయి. మొత్తం పది చోట్ల దాడులు నిర్వహించి, లెక్కలోకి రాని రూ.కోట్ల విలువైన ఆస్తులను గుర్తించారు. వీరి బ్యాంకు ఖాతాలు, లాకర్లను పరిశీలించవలసి ఉందని లోకాయుక్త అధికారులు తెలిపారు.

ఇంజినీరుకు రూ.50 వేల జరిమానా

ధార్వాడ, న్యూస్‌టుడే : ఒకే పనికి రెండుసార్లు టెండరు పిలిచిన హావేరి గ్రామీణాభివృద్ధి శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఒకరికి రూ.50 వేల జరిమానా విధిస్తూ జస్టిస్ ఎం నాగప్రసన్న ఆదేశాలు జారీ చేశారు. కొత్త టెండరును రద్దు చేసి, గతంలో పిలిచిన టెండరు కొనసాగుతుందని స్పష్టం చేశారు. పాత టెండరు జారీలో ఉన్నప్పుడే మరోసారి టెండరు పిలవడాన్ని ప్రశ్నిస్తూ గుత్తేదారు గోపీ గొల్లర్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

విశ్రాంత యోధుడి ఆత్మహత్య

హాసన, న్యూస్‌టుడే : మానసిక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న విశ్రాంత సైనికుడు జీకే కల్లేశ్ (60) పిస్తోలుతో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. బేలూరు తాలూకా హళేబీడు హోబళ ఘట్టదహళ్లి గ్రామంలో ఆత్మహత్య చేసుకున్నాడు. రెండు రోజులుగా.. ఆత్మహత్య చేసుకుంటానని భార్య వద్ద చెబుతూ వచ్చాడు. భార్య వంట పనుల్లో ఉన్న సమయంలో బలవన్మరణానికి పాల్పడ్డాడు. హళేబీడు ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

సమావేశంలో పాల్గొన్న వాయుసేన అధికారులు

వాయుసేనకు మెరుపు శిక్షణ

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : భారతీయ వాయుసేనలో శిక్షణ విభాగం కమాండర్లకు నిర్వహించిన సదస్సు మంగళవారం ముగిసింది. శిక్షణ, మారుతున్న అవసరాలకు వినియోగించకుంటున్న సాంకేతికత, పాలన విభాగం నుంచి తీసుకోవలసిన చర్యలపై ఎయిర్ మార్షల్ తేజిందర్ సింగ్ అధికారులతో సమీక్షించారు. ఎప్పటికప్పుడు కొత్త మార్గాలను ఎంచుకుని, మెరుగైన శిక్షణ కొనసాగించాలని నిపుణులకు సూచించారు. శిక్షణ సమయంలో ఎదురవుతున్న సవాళ్లను పరిష్కరించుకునే విధానాలను సీనియరు సభ్యులు వివరించారు. ఎయిర్ వారియర్లు, వారి కుటుంబాలకు అందుబాటులో ఉన్న సంక్షేమ కార్యక్రమాలను వినియోగించుకోవాలని తేజిందర్ సింగ్ ఇదే సందర్భంలో సిబ్బందికి సూచించారు.

ఎరక్కపోయి.. ఇరుక్కుపోయి

బోనులో రైతన్న విలవిల

చామరాజనగర, న్యూస్‌టుడే : చామరాజనగర తాలూకా గంగవాడి గ్రామంలో చిరుతను బంధించేందుకు ఉంచిన బోనులో ప్రమాదవశాత్తు కిట్టి అనే రైతు మంగళవారం ఉదయం చిక్కుకుపోయాడు. మూడు గంటల అనంతరం అక్కడకు వచ్చిన అటవీశాఖ సిబ్బంది బోను నుంచి అతనికి విముక్తి కల్పించారు. గ్రామంలో మూడు ఆవులపై చిరుత దాడి చేసి చంపడంతో రుద్ర అనే వ్యక్తి పొలంలో బోను ఏర్పాటు చేశారు. బోనులోకి చిరుత వస్తే ఎలా ఇరుక్కుంటుందో కుతూహలం కొద్దీ.. కిట్టి దాని లోపలకు వెళ్లాడు. వెంటనే బోను తలుపులు మూసుకుపోవడంతో అందులో చిక్కుకుపోయాడు.

బోనులో కిట్టి

పట్టాలెక్కిన కొత్త మెట్రో

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాజధాని నగర పరిధి పసుపు పచ్చ నడవా (ఎల్లో కారిడార్) ఆర్‌వీ రోడ్డు- బొమ్మసంద్ర మధ్య ఆరో పైలెట్ రహిత మెట్రో రైలు సంచారం మంగళవారం ఉదయం ప్రారంభమైంది. ఈ మార్గంలో ప్రస్తుతం ఈ తరహా ఐదు రైళ్లు పరుగులు తీస్తున్న విషయం తెలిసిందే. ఆరో రైలు సంచారం ప్రారంభంతో ఇకపై 13 నిమిషాలకు ఓ రైలు అందుబాటులోకి రానున్నట్లు బీఎంఆర్‌సీఎల్ అధికారులు తెలిపారు. ఇదివరకు 15 నిమిషాలు పట్టేది.

ఆర్‌వీరోడ్డు నుంచి బయలుదేరిన కొత్త రైలు

జోహాన్.. ఓ జ్ఞాన కెరటం!

మంగళూరు, న్యూస్‌టుడే : మంగళూరుకు చెందిన జోహాన్ ఓఝిల్ వయస్సు కేవలం ఒక ఏడాదిపై పది నెలలే! ఇప్పటికే మూడు రికార్డులను తన ఖాతాలో వేసుకుని ఔరా.. అనిపించాడు. అశోకనగర నివాసులు మహ్మద్ తంజిల్, మెహ్రోజ్ దంపతుల కుమారుడు జోహాన్‌కు చక్కని జ్ఞాపకశక్తి ఉంది. ఒక విషయాన్ని వింటే చాలు దాన్ని జ్ఞాపకం ఉంచుకుని, అడిగినప్పుడు ఠక్కున చెబుతాడు. అతనికి 14 నెలల వయసు ఉన్నప్పుడు బాలుని జ్ఞాపకశక్తిని దంపతులు గుర్తించారు. అతనికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చేందుకు ఫ్లాష్ కార్డులు, కొన్ని పుస్తకాలను ఇంటికి తెచ్చుకున్నారు. వాటిని చూస్తూ ఆయా దేశాలు, గ్రహాలు, ప్రపంచంలోని వింతలు, ఆయా రంగాలకు చెందిన ప్రముఖులు, ప్రకృతి చిత్రాలు, హిందీ, ఆంగ్ల అక్షరమాలను ఠక్కున గుర్తుపడుతూ వచ్చాడు. ఇతని ప్రతిభను గుర్తించిన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, నోబుల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రమాణ పత్రాలు అందజేశాయి. ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు జోహాన్‌ను 'సూపర్ ట్యాలెంటెడ్ కిడ్- వన్ ఇన్ ఏ మిలియన్' అని ప్రశంసించింది.

తల్లిదండ్రులతో జోహాన్ ఓఝిల్

సినిమా పండగకు సన్నాహాలు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : బెంగళూరు అంతర్జాతీయ 17వ చలన చిత్రోత్సవాలు జనవరి 29 నుంచి ఫిబ్రవరి 6 వరకు నిర్వహిస్తామని, ఉత్సవాల ప్రచార రాయబారిగా బహుభాషా నటుడు ప్రకాశ్‌రాజ్ వ్యవహరిస్తారని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. ఉత్సవాలకు సంబంధించి విధానసౌధలో మంగళవారం సంబంధిత ఉన్నతాధికారులతో ఆయన చర్చించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. విధానసౌధ ముందు అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలను ప్రారంబిస్తామన్నారు. ఈసారి ఉత్సవాల్లో మహిళా సబలీకరణ అంశాన్ని ఎంచుకుని కొనసాగిస్తామన్నారు. రాజాజీనగర లులు మాల్‌లో సినీ పోలీస్ 11 తెరపై ఆసియా, భారతీయ, కన్నడ సినిమాలను ప్రదర్శిస్తారని తెలిపారు. ఈసారి 110 చిత్రాలు ప్రదర్శించే అవకాశం కల్పిస్తామన్నారు. చిత్రప్రదర్శనకు లులు మాల్‌తో పాటు డాక్టర్ రాజ్‌కుమార్ భవన్, చామరాజపేట కళావిదర సంఘ, బనశంకరి సుచిత్ర ఫిలిం సొసైటీ తదితర చోట్ల ఎంపిక చేసిన చిత్రాలను ప్రదర్శిస్తారని తెలిపారు. పోలెండ్ సినీదర్శకుడు ఆంద్రం వాజ్దా వందో జయంతి సందర్భంగా ఎంపిక చేసిన చిత్రాలను ప్రదర్శిస్తామన్నారు. ఉత్సవాల నిర్వహణకు రూ.7 కోట్లు కేటాయించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఈ సందర్భంగా ఉత్సవాల ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో చలనచిత్ర అకాడమీ అధ్యక్షుడు సాధుకోకిల, ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి అంజుం పర్వేజ్, ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి రితేశ్‌కుమార్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచార పత్రాలను ఆవిష్కరిస్తున్న సిద్ధరామయ్య, సాధుకోకిల తదితరులు

బెంగళూరులోని చిన్నస్వామి క్రికెట్ ప్రాంగణం

చిన్నస్వామికి పెద్ద కష్టం

క్రికెట్ పోటీకి నిరాకరణ

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : రాజధాని నగర నడిబొడ్డున చిన్నస్వామి క్రీడాప్రాంగణానికి పట్టిన గ్రహణం.. ఇంకా వీడనేలేదు. బుధవారం నుంచి ప్రారంభం కావాల్సిన విజయ్ హజారే ట్రోఫీ క్రికెట్ పోటీ నిర్వహణకు ఈ ప్రాంగణాన్ని ఎంచుకున్న క్రికెట్ సంఘానికి చేదు అనుభవం ఎదురైంది. పోటీలకు అనుమతి ఇవ్వలేమని బెంగళూరు నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్ మంగళవారం స్పష్టం చేశారు. క్రికెట్ పోటీల నిర్వహణపై గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) ముఖ్య కమిషనర్ మహేశ్వరరావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన సమితి.. 'చిన్నస్వామి'లో పోటీల నిర్వహణకు అనుమతి ఇవ్వకూడదని తీర్మానించింది. సోమవారం సాయంత్రం జీబీఏ కమిషనర్ మహేశ్వరరావు, పోలీసు, అగ్నిమాపకదళం, పీడబ్ల్యూడీ, బెస్కాం అధికారులు స్టేడియం పరిశీలించి, లోపాలను గుర్తించారు. సౌకర్యాలు సరిగాలేవని, భద్రత దృష్ట్యా పోటీలను నిర్వహించేందుకు అనుమతి అసాధ్యమని తేల్చారు. ప్రేక్షకులు లేకుండానే పోటీలు నిర్వహించేందుకు కర్ణాటక క్రికెట్ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్‌ప్రసాద్ ప్రతిపాదించినా.. భద్రత కారణాల దృష్ట్యా అంగీకరించలేదు. ఈ కారణంగా విజయ్‌హజారే క్రికెట్ పోటీలు దేవనహళ్లి మైదానంలో బుధవారం ప్రారంభిస్తారు. తొలిపోటీ ఆంధ్రప్రదేశ్- దిల్లీ జట్ల మధ్య మొదలవుతుంది. రిషభ్‌పంత్ నాయకత్వంలో దిల్లీ జట్టు తరపున విరాట్‌కోహ్లీ, తదితర స్టార్ ఆటగాళ్లు పాల్గొంటున్నారు.

బిక్లు శివ కేసులో అభియోగపత్రం దాఖలు

బెంగళూరు (రామమూర్తినగర): రామమూర్తినగర ఠాణాలో రౌడీషీటరు బిక్లు శివ హత్య కేసులో సీఐడీ పోలీసులు న్యాయస్థానంలో అభియోగపత్రాన్ని దాఖలు చేశారు. ఎమ్మెల్యే, మాజీ మంత్రి భైరతి బసవరాజ్ మినహా మరో 18 మంది పేర్లను అభియోగపత్రంలో చేర్చారు. కోకా చట్టం కింద కేసు నమోదు చేయడాన్ని ప్రశ్నిస్తూ నిందితులు వేసుకున్న అర్జీని ఉన్నత న్యాయస్థానం ఇప్పటికే పరిగణనలోకి తీసుకుంది. గత జులైలో భారతినగరలో వీజీ శివప్రకాశ్ అలియాస్ బిక్లు శివ (40)ని ప్రత్యర్థులు హత్య చేశారు. కిత్తగనూరు వద్ద ఉన్న భూ వివాదానికి సంబంధించి హత్య జరిగిందని గుర్తించారు. ప్రధాన నిందితుడు జగదీశ్ పద్మనాభ అలియాస్ జగ ఏ1 కాగా, ఎమ్మెల్యే బసవరాజ్‌ను ఏ5గా చేర్చారు.

ముడా విచారణ వాయిదా

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : మైసూరు నగరాభివృద్ధి సంస్థ (ముడా)లో అక్రమాలకు సంబంధించి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆయన భార్య పార్వతిపై నమోదైన కేసు విచారణను చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానం వచ్చే ఏడాది జనవరి 5కు వాయిదా వేసింది. ఈ కేసులో లోకాయుక్త ఇప్పటికే బి-రిపోర్టు దాఖలు చేసింది. దీన్ని ప్రశ్నిస్తూ సహ కార్యకర్త స్నేహమయి కృష్ణ అర్జీ వేసుకున్నారు. దీనిపై ఇప్పటికే ఇరు వర్గాల వాదనలు పూర్తయ్యాయి.



జప్తు చేసుకున్న నగదు.. కరగబెట్టిన బంగారం

పగలు రెక్కీ.. రాత్రి చోరీలు

కీలక కేసుల్లో నిందితుడికి కటకటాలు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతూ, తప్పించుకుని తిరుగుతున్న మెహబూబ్ ఖాన్ పఠాన్ అనే నిందితుడ్ని జేపీనగర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఈ నిందితుడు కొన్నేళ్లుగా నాగవారలోనే ఉంటున్నాడు. నిందితుడి నుంచి రూ.4.6 లక్షల నగదు, రూ.65.28 లక్షల విలువైన 478 గ్రాముల బంగారం, 1.550 కిలోల వెండిని జప్తు చేసుకున్నామని నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్ సింగ్ మంగళవారం ఇక్కడ తెలిపారు. జేపీనగరలోని ఒక మేకప్ ఆర్టిస్ట్, ధారావాహికల్లో నటించే తన భర్తతో కలిసి ఉంటోంది. మార్చి 11న ఆమె భర్త చిత్రీకరణ కోసం చెన్నైకు వెళ్లారు. ఆమె ఇంటి తాళాన్ని చెప్పుల స్టాండ్‌లోని ఒక పెట్టెలో పెట్టి, హొసకోటెలో ఉంటున్న తన అత్తింటికి వెళ్లింది. భర్త హొసకోటెకు రాకుండా చెన్నైలో మరోచోట చిత్రీకరణకు వెళ్లినట్లు తెలుసుకుని, తన స్నేహితురాలికి ఫోన్ చేసింది. వివరాలు చెప్పి డొంజో ద్వారా హొసకోటెకు తాళాన్ని తెప్పించుకుంది. అత్తింటి నుంచి తరువాత రోజు ఇంటికి వచ్చి చూడగా ఆభరణాలు, నగదు దొంగతనమైనట్లు గుర్తించారు. పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడ్ని అరెస్టు చేశారు. పగటి వేళల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్లను గుర్తించి, రాత్రుళ్లు దొంగతనాలకు పాల్పడేవాడు. ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటకలో అతనిపై 32 కేసులు ఉన్నాయని గుర్తించారు. దొంగిలించిన ఆభరణాలు, వెండి వస్తువులను కరిగించి, ముద్దలు, బిస్కెట్ల రూపంలో దాచి ఉంచుకున్నాడు. అతని అరెస్టుతో జేపీనగర, బాల్కి, మళవళ్లి, హుళసూరు, సంతెమారనహళ్లి ఠాణాల్లో నమోదైన ఏడు కేసులు పరిష్కారమయ్యాయి. నిందితుడ్ని అరెస్టు చేసిన సిబ్బందిని సీమంత్ కుమార్ సింగ్ అభినందించారు. పఠాన్ నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు విచారణ తీవ్రం చేశామని ఇన్‌స్పెక్టర్ హరీశ్ తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

మల్నాడుదుర్గమ్మకు కొల్హాపురి మహాలక్ష్మీ అలంకరణ

రజతకవచ అలంకరణలో గణపయ్య

మల్నాడు దుర్గమ్మతల్లికి.. ధనుర్మాస పూజలు

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: ధనుర్మాసం పురస్కరించుకుని మల్నాడుదుర్గమ్మ ఆలయంలో మంగళవారం అమ్మవారికి అభిషేకాలు తదితర పూజలు నిర్వహించారు. కొల్హాపురి మహాలక్ష్మీ అమ్మవారి రూపంలో అలంకరించారు. భక్తులు పాల్గొని లలితా సహస్రనామపఠనం చేశారు. భక్తులందరికీ ప్రసాద వితరణ చేశారు. నాగేశ్వర ఆలయంలో వరసిద్ధి వినాయకుడికి విశేష పూజలు జరిపారు. రజతకవచం, పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో కార్మికుడు దుర్మరణం

హొసపేటె, న్యూస్‌టుడే: వర్క్‌షాప్‌లో వెల్డింగ్ పనులు చేస్తున్న కార్మికుడు రిజ్వాన్(17) పట్టుకున్న ఇనుపచువ్వ విద్యుత్తు తీగను తాకడంతో తీవ్ర విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతిచెందిన ఘటన మంగళవారం పట్టణ పరిధి మార్కండేశ్వర ఆలయం వద్ద చోటు చేసుకుంది. దుకాణం ముందు ఇనుప చువ్వలకు వెల్డింగ్ చేస్తుండగా, చేతిలో పట్టుకున్న చువ్వ విద్యుత్తుతీగను తాకడంతో దుర్ఘటన జరిగింది. దీనిపై బడావణె ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆదర్శ రైతులకు పురస్కారాల ప్రదానం

సంతను ప్రారంభిస్తున్న లోక్‌సభ సభ్యుడు తుకారామ్, చిత్రంలో రాజశేఖర్, పల్లేద ప్రభులింగనగౌడ, తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: దేశం కోసం ఎలాంటి కోరిక లేకుండా కష్టపడి ఆహార పదార్థాలను పండించే రైతుల సేవ చిరస్మరణీయమని బళ్లారి తాలూకా వ్యవసాయ సమాజ్ అధ్యక్షుడు, బళ్లారి నగర పాలికె మేయర్ పూజారి గాదెప్ప పేర్కొన్నారు. బళ్లారి తాలూకా హగరి వ్యవసాయ విజ్ఞాన పరిశోధన కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతుల నిస్వార్థ సేవకు విలువ కట్టలేమన్నారు. ఆచార్యుడు డా.రమేష్ మాట్లాడుతూ రైతులు స్థిరమైన వ్యవసాయంపై దృష్టి సారించాలని, అధిక దిగుబడి పొందడం ద్వారా వారి ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవాలన్నారు. భూమి పొరలను కాపాడుకోవడానికి వారు సహజ వ్యవసాయంపై ఆధారపడాలన్నారు. హగరి వ్యవసాయ విజ్ఞాన కేంద్రం భూసార శాస్త్రవేత్త డా.రవి మాట్లాడుతూ నేల రైతుల కన్ను అన్నారు. ప్రపంచం మట్టి నుంచే ఉద్భవించింది. రాబోయే తరానికి మనం నేలను కాపాడుకోవాలి. రసాయనాల మితిమీరిన వాడకాన్ని నివారించి, స్థిరమైన వ్యవసాయం వైపు అడుగులు వేయాలన్నారు. తాలూకా వ్యవసాయ శాఖ సంచాలకుడు గర్జప్ప మాట్లాడారు. శాస్త్రవేత్త రవిశంకర్ నేల, నీరు సంరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. కారేకల్లు గ్రామానికి చెందిన ఆదర్శ రైతులు భోగారెడ్డి, ఎత్తిన బూదిహాళ్ గ్రామానికి చెందిన గాలెప్ప, దమ్మూరు గ్రామానికి చెందిన నితీష్ ఇబ్రహీంపూర్‌కు చెందిన రవికుమార్ మాట్లాడారు. తాలూకా స్థాయి వ్యవసాయ పురస్కారానికి ఎంపికైన లక్ష్మీపుత్రప్ప, కుంబళప్ప, రాజశేఖర్‌రెడ్డి, నిర్మల, కవితాలకు పురస్కారాలు అందజేశారు.

నేడు బళ్లారికి రానున్న మంత్రి సుధాకర్

ఉన్నత విద్యాశాఖ మంత్రి ఎం.సి.సుధాకర్

బళ్లారి, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఎం.సి.సుధాకర్ ఈ నెల 24న ఉదయం బళ్లారికి రానున్నట్లు వ్యక్తిగత కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. 24న ఉదయం 10 గంటలకు బెంగళూరు నుంచి ప్రత్యేక విమానంలో ఉదయం 11.45 గంటలకు కిష్కింద విశ్వవిద్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం కిష్కింద విశ్వవిద్యాలయం స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు బెంగళూరుకు బయలుదేరి వెళ్లనున్నారు.

రేవునగరిలో మహా నౌక

పోర్టుకు వచ్చిన విలాసవంతమైన క్రూయిజ్

మంగళూరు, న్యూస్‌టుడే : నవ మంగళూరు బందరు ప్రాధికారంలోని పోర్టుకు ఈ సీజన్‌లో మొదటి విలాసవంతమైన క్రూయిజ్ ఎంఎస్ సెవెన్ సీస్ న్యావిగేటర్ మంగళవారం ఉదయం పర్యాటకులతో చేరుకుంది. ఈ క్రూయిజ్‌లో 360 మంది సిబ్బంది, 450 మంది ప్రయాణికులు ఉన్నారు. మంగళూరు కస్టమ్స్ కమిషనర్ వినితా శేఖర్, ఇతర అధికారులు విదేశీ ప్రయాణికులకు స్వాగతం పలికారు. సెల్ఫీలు తీసుకునేందుకు పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన మంగళూరు యక్షగాన కళాకారుని చిత్రం, ఆయుష్ సచివాలయం నెలకొల్పిన ధ్యాన కేంద్రం, రేవులో అందుబాటులోకి తీసుకువచ్చిన వైఫై సదుపాయాలను పర్యాటకులు వినియోగించుకున్నారు. కార్కళలోని గోమతేశ్వరుడు, మూడుబిదరి వెయ్యి స్తంభాల బసది, సోన్స్ ఫార్మ్, పిలికుళ నిసర్గధామ, హస్తకళా గ్రామం, కుద్రోళి గోకర్ణనాథ దేవాలయం, సెయింట్ అలోషియస్ చాపెల్, స్థానిక విపణి వీధులు, ట్రినిటీ హౌస్ తదితర ప్రాంతాలకు పర్యాటకులను బస్సుల్లో తీసుకువెళ్లారు. సాయంత్రానికి వారు పోర్టుకు చేరుకోగా.. ఇక్కడి నుంచి క్రూయిజ్ కొచ్చిన్ వైపు బయలుదేరి వెళ్లింది.

కుడతిని సంత ప్రారంభం

కుడతిని(బళ్లారి), న్యూస్‌టుడే: బళ్లారి తాలూకా ఎంటర్‌ప్రైజస్ నిధులతో కుడతిని పట్టణంలో నిర్మించిన మార్కెట్, నూతన దివ్యాంగుల భవనాన్ని లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్ మంగళవారం సాయంత్రం ప్రారంభించి మాట్లాడారు. తమ యూపీఏ ప్రభుత్వంలో స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మాగాంధీ పేరు మీద తీసుకుని వచ్చిన నరేగా పేరు మార్చడమే కాకుండా నిధులు తగ్గించి పేదలు, వ్యవసాయ కూలీల కడుపు కొడుతున్నారని విమర్శించారు. ఆర్ఎస్ఎస్ రిమోట్‌తో పనిచేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భాజపా ప్రభుత్వం స్వాతంత్ర్యం తీసుకుని వచ్చిన మహాత్మాగాంధీని అవమానపరిచిందని ధ్వజమెత్తారు. భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగం మార్పు చేయడానికి ప్రయత్నాలు చేస్తోందన్నారు. సూర్య, చంద్రులు ఉన్నంత వరకు రాజ్యాంగం మార్పు చేయడం సాధ్యం కాదన్నారు. కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రైతులు రుణాలు మాఫీ చేసిందన్నారు. చెరకు, కంది, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు వివరించారు. కరిగనూరు, బళ్లారి, కుడతిని, ఫ్లైఓవర్, హొసపేటె- చిత్రదుర్గం మార్గం క్యాసనకెరె సమీపంలోని రహదారి నిర్మాణానికి అనుమతి లభించిందన్నారు. సిద్ధమ్మనహళ్లి - కుడతిని ఫ్లైఓవర్‌ను ఉగాదికి ప్రారంభిస్తామని భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎల్.స్వామి, పార్టీ సభ్యులు ఏకాంబ్రప్ప, లక్ష్మణ, పల్లేద ప్రభులింగనగౌడ, విఠలాపురం రాజశేఖర్, సత్యప్ప, పంపాపతి, వెంకటరమణబాబు, బీసప్ప, చంద్రప్ప, చంద్రాయి, దొడ్డ బసప్ప, ఎర్రిస్వామి, దొడ్డప్ప, రామలింగప్ప, కామేశ, బసవరాజు, రామాంజిని, గంగాధర పాల్గొన్నారు.

సంతను ప్రారంభిస్తున్న లోక్‌సభ సభ్యుడు తుకారామ్, చిత్రంలో రాజశేఖర్, పల్లేద ప్రభులింగనగౌడ, తదితరులు

మహిళా రైతు మృతికి ఎమ్మెల్యే సంతాపం

కానిమిల్లి సత్యవతి

సిరివార(మాన్వి): జాలాపూర్(సూర్యనారాయణ) క్యాంపునకు చెందిన మహిళా రైతు, కమ్మవారి సంఘం సంచాలకుడు [illegible] తల్లి కానిమిల్లి సత్యవతి (78) కన్నుమూశారు. ఆమె గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం మధ్యాహ్నం ఆసుపత్రిలో చికిత్స ఫలించక మృతి చెందారు. ఆమె మృతి పట్ల ఎమ్మెల్యే హంపయ్యనాయక్, జిల్లాలోని వివిధ కమ్మసంఘాల అధ్యక్షులు, సభ్యులు, తెలుగు ప్రముఖులు సంతాపం ప్రకటించారు. బుధవారం ఉదయం ఆమె అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

పిల్లల అపహరణపై ప్రత్యేక నిఘా

హాజరైన వివిధ శాఖల అధికారులు

గోడపత్రికలను విడుదల చేస్తున్న న్యాయమూర్తి రాజేష్ ఎన్.హోసమని, ఎస్పీ రవికుమార్, తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లాలో పిల్లల అపహరణ కేసులు పెరిగిపోతున్నాయి.. చాలా సందర్భాల్లో వారిని గుర్తించడం సాధ్యం కాలేదు. వాటిని తీవ్రంగా పరిగణించి కేసులను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ సభ్యులు, న్యాయమూర్తి రాజేష్ ఎన్.హోసమని అధికారులను ఆదేశించారు. జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ, జిల్లా పోలీస్‌శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఎస్పీ కార్యాలయం సభాభవనంలో తప్పిపోయిన పిల్లలను గుర్తించడానికి స్పెషల్ టాస్క్‌ఫోర్స్ కమిటీ త్రైమాసిక సమావేశానికి న్యాయమూర్తి అధ్యక్షత వహించి మాట్లాడారు. జిల్లాలో అపహరణ, తప్పిపోయిన పిల్లల గురించి వివిధ విభాగాలతో సమీక్ష నిర్వహిస్తున్నారు. ప్రతి నెలా కర్ణాటక లీగల్ సర్వీసెస్ అథారిటీకి పెండింగ్ కేసులపై సమాచారాన్ని అందించడానికి జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తప్పిపోయిన, గుర్తించని పిల్లల జాబితాను సిద్ధం చేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఏళ్లతరబడి పరిష్కారం కాని కేసులను కొలిక్కి తేవడానికి జిల్లా స్థాయిలో ప్రత్యేక ప్రచారాలను ప్రారంభించి, వివిధ శాఖల సమన్వయంతో పర్యవేక్షించాలని అయన సూచించారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో మహిళ, శిశు నిఘా సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ఏఎస్పీ రవికుమార్ మాట్లాడుతూ అన్ని పోలీస్‌స్టేషన్లలో పోలీసు అధికారులు గుర్తించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పోక్సో సమాచారాలు దొరికితే తక్షణం ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. అవగాహన కల్పించడానికి పోలీస్ శాఖ అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పిల్లల సహాయవాణి 1098 లేదా 112కు 18 ఏళ్లలోపు పిల్లలు తప్పిపోతే కేసులు నమోదు చేస్తున్నట్లు ఏఎస్పీ వివరించారు. అధికారి ఈశ్వర్‌రావు, కృష్ణప్ప, గౌసియా, రెష్మామారుతి, తిప్పేస్వామి, హనుమంతప్ప, హొన్నూరప్ప, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతుల సమావేశం గోడపత్రికలను విడుదల చేస్తున్న రైతు సంఘం ప్రముఖులు

చక్కెర మిల్లు సాధనకు 29న బృహత్ సమావేశం

హొసపేటె, న్యూస్‌టుడే: స్థానికంగా చక్కెర మిల్లు ఏర్పాటు చేయాలి, సాగు భూములకు హక్కు పత్రాలు వితరణ చేయాలన్న పలు డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ నెల 29న హొసపేటెలో రైతుల జిల్లా స్థాయి బృహత్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు కర్ణాటక రైతు సంఘం, హరిత సేన జిల్లాధ్యక్షుడు సి.ఎ.గాళెప్ప వెల్లడించారు. మంగళవారం జిల్లా ప్రెస్‌క్లబ్‌లో చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానికంగా చక్కెరమిల్లు మూతబడి దాదాపు పదేళ్లవుతోంది. హొసపేటె తాలూకాలో సుమారు 5 లక్షల టన్నుల చెరకు పండిస్తున్నారు. మిల్లు మూతపడిన తరువాత చెరకు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. మిల్లు ఏర్పాటులో కూడా రాజకీయాలు చేస్తూ రైతుల సహనాన్ని పరీక్షిస్తున్నారని దుయ్యబట్టారు. వెంటనే ఈ ప్రాంతంలో చక్కెర మిల్లు ఏర్పాటు చేయాలన్న వినతి పత్రాన్ని వేదికపైన జిల్లా బాధ్యమంత్రి జమీర్ అహ్మద్ ఖాన్‌కు సమర్పిస్తామని తెలిపారు. రైతుల దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి జిల్లావ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రైతులు, రైతు మహిళలు పాల్గొంటారని తెలిపారు. ప్రముఖులు రేఖా, రమేశ్, దురుగప్ప, హాలేశ్, పరశురామ, పవిత్ర, హనుమక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశం గోడపత్రికలను విడుదల చేశారు.

పథకాలను సద్వినియోగం చేసుకోండి

ఉత్తమ రైతులను సన్మానిస్తున్న సిరుగుప్ప శాసనసభ్యుడు బి.ఎం.నాగరాజు, అధికారులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆర్థికాభివృద్ధి చెందాలని శాసనసభ్యుడు బి.ఎం.నాగరాజు పిలుపునిచ్చారు. పట్టణ శివార్లలో వ్యవసాయ పరిశోధన కేంద్రంతో మంగళవారం రైతు దినోత్సవ కార్యక్రమాన్ని అధికారులతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు వరి పంటనే ఎక్కువగా సాగు చేస్తున్నారు. దీనికి తోడు ఉద్యానవన, సిరి ధాన్యాల సాగు, పశుపోషణ, చేపల , గొర్రెల పెంపకం వంటి వాటికి ప్రభుత్వం రాయితీలు అందిస్తుందన్నారు. ఇలాంటివి సాగు చేస్తున్న రైతుల అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పొంది సాగు చేస్తే ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారు. తాలూకా, జిల్లా స్థాయి ఉత్తమ రైతులుగా ఎంపికైన లింగాల శంకర్, ఎస్.నాగరాజు, విక్రమాదిత్య, ప్రేమ్‌కుమార్, ఆర్.సదాశివ, బసయ్య స్వామి, మంజునాథ రెడ్డిని శాసనసభ్యుడు, అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి మంజునాథ రెడ్డి, సహాయక అధికారులు బాలాజీనాయక్, పురుషోత్తమ్, తదితరులు పాల్గొన్నారు.

విజయలక్ష్మి సేవలందిస్తున్న కార్యాలయంలో సోదాలు చేస్తున్న లోకాయుక్త అధికారులు

విజయలక్ష్మి సేవలందిస్తున్న కార్యాలయంలో సోదాలు చేస్తున్న లోకాయుక్త అధికారులు

ఏఈఈ ఆస్తులపై లోకాయుక్త దాడి

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరులో గడచిన ఏడాది కాలంగా గ్రామీణ తాగునీటి సరఫరా, పరిశుభ్రత కార్యాలయంలో ఏఈఈగా సేవలందిస్తున్న బి.విజయలక్ష్మి ఆస్తులు, ఈమె విధులు అందించే కార్యాలయంపై మంగళవారం ఉదయాన్నే లోకాయుక్త బృందాలు దాడి చేశాయి. ఈమె తెలుగు మహిళా అధికారిణి. రాయచూరు వాసి. ఈమె వద్ద ఆదాయానికి మించి ఆస్తులున్నాయనే ఆరోపణపై ఈ దాడులు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. రాయచూరు, బళ్లారి, కొప్పళ, యాదగిరి, ధారవాడ తదితర 49 చోట్ల ఆమె ఆస్తులపై ఏకకాలంలో అయిదు బృందాలు ఈ దాడులు జరిపాయి. దాడులు జరుగుతున్న సమయంలో విజయలక్ష్మి సింధనూరు నుంచి ధార్వాడ వెళ్తున్నారు. గర్భిణిగా ఉన్న వీరి కోడలు ధార్వాడలోని ఆసుపత్రిలో బిడ్డను ప్రసవించిందన్న విషయం తెలుసుకుని ఈమె ధార్వాడకు పయనమై వెళ్లారు.

కేంద్ర కారాగారంలో చరవాణులు స్వాధీనం

స్వాధీనం చేసుకున్న చరవాణులు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి కేంద్ర కారాగారంలో చేసిన తనిఖీల్లో నిషేధిత వస్తువులు కనిపించాయి. వాటిని స్వాధీనం చేసుకున్నట్లు జైలు ముఖ్య అధికారిణి రేఖ తెలిపారు. జైలు సంస్కరణలు, ప్రచారం కింద రాష్ట్ర జైళ్ల శాఖ డీజీపీ అలోక్‌కుమార్ ఆదేశాల మేరకు బళ్లారి కేంద్ర కారాగారం ముఖ్య అధికారిణి రేఖ, ఇతర అధికారులు, సిబ్బందితో ఆదివారం రాత్రి 10 నుంచి అర్ధరాత్రి 12.10 వరకు జైల్లో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఆరు ప్యాడ్ చరవాణులు, రెండు ఛార్జీలు, నిషేధిత వస్తువులు లభించాయని తెలిపారు. నిషేధిత వస్తువులను జైల్లోకి రవాణా చేసిన వారు, దీనికి సహకరించిన వారు, ఉపయోగించిన వారిపై బ్రూస్‌పేటె పోలీసులు కేసు నమోదు చేసుకున్నట్లు చెప్పారు. వస్తువులను స్వాధీనం చేసుకున్న జైలు అధికారులను అభినందించి రూ.10వేలు నగదు బహుమతి అందజేస్తున్నట్లు ప్రకటించారు.

పత్రాల జారీలో జాప్యం చేయొద్దు

మాట్లాడుతున్న డీసీ కె.నాగేంద్రప్రసాద్, చిత్రంలో ఏఎస్పీ నవీన్‌కుమార్, అధికారులు

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లాలో పంట కోతలు, జననాలు, మరణాల నమోదులో జాప్యం చేయకూడదు. సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని జిల్లా పాలనాధికారి కె.నాగేంద్రప్రసాద్ అధికారులకు సూచించారు. జిల్లా పాలనాధికారి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని డీసీ ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో జననాలు, మరణాలను నిర్ణీత సమయంలోపు తప్పకుండా నమోదు చేయాలి. సంబంధిత కుటుంబాలకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేయాలన్నారు. వారిని కార్యాలయం చుట్టూ తిరిగే విధంగా చూడకూడదన్నారు. నాలుగు నెలల్లో బళ్లారి వైద్య కళాశాలలో 125 మంది జనన, మరణ ఘటనలు నమోదు చేయడంలో జాప్యం జరిగిందన్నారు. వీటిని నిర్ణీత సమయంలోపు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. సండూరు, సిరుగుప్ప తాలూకాలోని తోరణగల్లు, బండ్రి, చోరునూరు, తారానగర, కరూరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జనన, మరణ సంఘటనలను నమోదు చేయడంలో జాప్యం జరిగినట్లు గుర్తించాం. సంబంధిత తాలూకా ఆరోగ్య శాఖాధికారుల కారణం అడిగి వారికి తాఖీదులు జారీ చేయాలని డీసీ గట్టిగా సూచించారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజలను తిప్పకూడదు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, జిల్లాలో 21 రోజులకు బదులుగా 21 గంటల లోపు కుటుంబాలకు పత్రాలు అందజేయాలన్నారు. మరణం సంభవిస్తే పట్టణ స్థానిక సంస్థల సిబ్బంది మూడు రోజుల్లోపు ఇంటిని సందర్శించి పత్రాలను ఇవ్వాలన్నారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలపై ప్రతి నెలా తహసీల్దార్లు సమావేశం నిర్వహించి వివరాలను ఉన్నతాధికారులకు వివరించాలన్నారు. పంటల కోతల వివరాలను కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. సమావేశంలో ఏఎస్పీ నవీన్‌కుమార్, జిల్లా గణాంక అధికారి ఎన్.కె.పాత్రిబసప్ప, వ్యవసాయశాఖాధికారి సోమసుందర్, జిల్లా ఆసుపత్రి బాధ్యుడు డా.ఎన్.బసరెడ్డి, వివిధశాఖాధికారులు పాల్గొన్నారు.

ఉపాధి మార్పుపై పోరాటబాట

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : మహాత్మా గాంధీ జాతీయ ఉద్యోగ హామీ పథకాన్ని రద్దు చేసి, వికసిత భారత ఉద్యోగ హామీ, అజీవికా మిషన్ అమలులోకి తీసుకురావడం దళిత వ్యతిరేక విధానమని ఏఐసీసీ ఎస్సీ విభాగం జాతీయ సంయోజకుడు డాక్టర్ ఆనంద్ కుమార్ తప్పుబట్టారు. దళితులు, వెనుకబడిన వర్గాల నేతలు, కార్యకర్తలతో కలిసి కర్ణాటక, మహారాష్ట్రల్లో కేంద్రానికి వ్యతిరేకంగా పోరాటాన్ని ప్రారంభిస్తామని ప్రకటించారు. పథకాన్ని రద్దు చేసి, కొత్త పథకాన్ని అమలులోకి తీసుకురావడం ద్వారా దేశంలో కోట్లాది మంది దళితులు, వెనుకబడిన వర్గాల కార్మికుల ఉపాధికి భంగం కలుగుతోందని చెప్పారు. రాజ్యాంగం, పేదల రక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఏఐసీసీ జాతీయ కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, తీర్మానాలకు అనుగుణంగా ప్రజా పోరాటాన్ని చేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నామని ఆయన మంగళవారం బెంగళూరుకులో విలేకరులకు తెలిపారు.

ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బీడీసీసీఐ అధ్యక్షుడు అవ్వారు మంజునాథ, ఎస్పీ డా.శోభారాణి తదితరులు, హాజరైన వ్యాపారులు, స్థానిక ప్రజలు

బళ్లారి, న్యూస్‌టుడే: నేరాలు నియంత్రించడానికి ప్రజల సహకారం చాలా అవసరమని జిల్లా పోలీస్‌శాఖాధికారి డా.శోభారాణి కోరారు. బళ్లారి జిల్లా వాణిజ్య, పరిశ్రమల, జిల్లా పోలీస్ శాఖ సంయుక్తంగా నేరాల నియంత్రణ, ప్రజల నుంచి విజ్ఞప్తుల స్వీకరణ కార్యక్రమం మంగళవారం వాణిజ్య, పరిశ్రమల సభాభవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సీసీ కెమెరాలు, డీవీఆర్‌లను ఉపయోగించాలి. గూగుల్ డ్రైవ్‌ను ఐక్లౌడ్‌కు అనుసంధానం చేయడం వల్ల రికార్డ్‌తో పాటు సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. ఏదైనా దర్యాప్తు సంస్థలు విచారణ చేయడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. ఆన్‌లైన్‌లో సీబీఐ, ఈడీ, పోలీసులు, ఆన్‌లైన్‌లో డిజిటల్ అరెస్టు వంటివి జరగవన్నారు. ఇలాంటి ఘటనలు జరిగిన వెంటనే సమీపంలోని పోలీసులను సంప్రదించాలన్నారు. ట్రాఫిక్ సీఐ అయ్యన్న గౌడ పాటీల్ మాట్లాడుతూ పిల్లల భద్రత కోసం మైనర్లతో వాహనాలను నడపనివ్వకూడదన్నారు. వారికి వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులకు జరిమానా విధిస్తామన్నారు. నగరంలోని ఐదు కూడళ్లలో సిగ్నల్ లైట్లను ఏర్పాటు చేశాం. మిగిలిన రెండు కూడళ్లలోనూ లైట్లను ఏర్పాటు చేస్తామన్నారు. విద్యా సంస్థలు నిర్వహించే వాహనాలు, నిత్యావసర వస్తువులను తీసుకెళ్లే వాహనాలు సహా ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చెప్పారు. జిల్లా వాణిజ్య పరిశ్రమల సంస్థ అధ్యక్షుడు అవ్వారు మంజునాథ మాట్లాడుతూ 24 గంటలపాటు విధుల్లో ఉండే పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. సమావేశంలో సీనియర్ ఉపాధ్యక్షుడు దొడ్డనగౌడ, ఉపాధ్యక్షులు సొంత గిరిధర, గౌరవ కార్యదర్శి కె.సి.సురేష్‌బాబు, సభ్యులు మల్లికార్జున, రామచంద్ర, మాజీ అధ్యక్షులు యశ్వంత్‌రాజ్ నాగిరెడ్డి, మహారుద్రగౌడ, డీఎస్పీ మాలతేష్ కోనబేవు, సభ్యులు పాల్గొన్నారు.

తుంగభద్ర రక్షణకు బృహత్ పాదయాత్ర

వేదికపై మాట్లాడుతున్న రంభాపురి శాఖామఠం సోమనాథ శివాచార్యులు

సింధనూరు, న్యూస్‌టుడే: ప్రజల జీవనాడి తుంగభద్ర జలాశయం రక్షణకు బృహత్ పాదయాత్ర ప్రారంభం కాబోతోంది. సింధనూరు టౌన్ హాల్‌లో మంగళవారం జరిగిన ముందస్తు సమావేశంలో వివిధ పార్టీల నాయకులు, మఠాధిపతులు, అనేక వర్గాల ప్రజలు దీని రూపురేఖల అంశాలపై సుదీర్ఘ చర్చలు జరిపి నిర్ణయం తీసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే బాదర్లి హంపనగౌడ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. కలుషితమై పోతూ, అంతరించిపోవడానికి అంచున ఉన్న తుంగభద్రను రక్షించుకుంటూ తదుపరి తరానికి దీనిపై అవగాహన కల్పించాలన్నదే ప్రథమ కర్తవ్యంగా చర్చించారు. నిర్మల తుంగభద్ర అభియాన్ పేరిట 'జల జాగృతి-జన జాగృతి పాదయాత్ర'ను ఈ నెల 27న గంగావతి సమీపంలోని కిష్కింద నుంచి ప్రారంభించి జనవరి నాలుగున మంత్రాలయంలో ముగిసేలా ప్రణాళిక సిద్ధం చేశారు. సింధనూరుకు ఈ యాత్ర 29న ప్రవేశించి 30న ముందుకు సాగుతోంది. దిల్లీకి చెందిన రాష్ట్రీయ స్వాభిమాన ఆందోళన, శివమొగ్గకు చెందిన పర్యావరణ ట్రస్ట్, నిర్మల తుంగభద్ర అభియాన్ సమితి ఈ యాత్రను విజయవంతం చేయాలని యోచిస్తున్నాయి. దీనికి అందరి సహకారం కావాలని ఎమ్మెల్యే బాదర్లి, మాజీ ఎంపీ కె.విరుపాక్షప్ప సింధనూరు కార్యక్రమంలో ప్రజలను అభ్యర్థించారు. రంభాపురి శాఖామఠం సోమనాథ శివాచార్యులు మాట్లాడుతూ ఈ ఏడాది రెండో పంటకు సాగునీరు లేకుండా చేసి, పరిశ్రమలకు మాత్రం ఏడాది పూర్తిగా జలాశయంలోని నీటిని అందించడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు వినియోగించే పురుగు మందుల ప్రమాదం కంటే తుంగభద్ర నదిలోకి పరిశ్రమలు వదిలే వ్యర్థాలే అత్యంత ప్రమాదంగా మారాయని.. ఇవన్నీ ఈ ఆందోళనలో భాగం కావాలని గుర్తు చేశారు. ప్రముఖులు యద్దలదొడ్డి మహాస్వామి, బెళగుర్కి హనుమాన్ గౌడ, బసవరాజ్ పాటిల్ వీరాపూరు, ఆర్.తిమ్మయ్యనాయక్, బూరుగుపల్లి శ్రీహర్ష పాల్గొన్నారు.

తుంగభద్ర పాదయాత్ర ప్రచార పత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బాదర్లి, మాజీ ఎంపీ కేవీ

మహిళలపై దౌర్జన్యాలకు అడ్డుకట్ట ఎన్నడు?

సమావేశంలో గోడపత్రికలను విడుదల చేస్తున్న మంజుల, ఈశ్వరి, తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: అంతరిక్ష పరిశోధనలు మొదలుకొని విశ్వ క్రికెట్ వరల్డ్ కప్ సాధన వరకు మహిళలు ప్రతిభ కనబరుస్తున్నా వారిపై దౌర్జన్యం, లైంగిక వేధింపులు తప్పడంలేదని అఖిల భారత మహిళా సాంస్కృతిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మంజుళ ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలపై దౌర్జన్యాల నివారణకు రాష్ట్ర వ్యాప్తంగా నవంబరు 25 నుంచి వచ్చే ఏడాది నవంబరు 25 వరకు వివిధ దశల్లో ఆందోళనలు చేపడుతున్నట్లు వెల్లడించారు. మంగళవారం స్థానిక పత్రికాభవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంజుళ మాట్లాడుతూ 21వ శతాబ్దంలో సాంకేతికత, విజ్ఞానం, నైపుణ్యంపై ముందు వరుసలో ఉంటున్నా.. ఆరోగ్యం, ఉద్యోగ భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ఎన్‌సీబీఆర్ నివేదిక ప్రకారం 2022లో 4.45 లక్షల మంది మహిళలపై దౌర్జన్యాలు జరిగాయి. 2019-2024 మే వరకు మొత్తం 2.99 లక్షల మంది బాలికలపై దౌర్జన్యాల (పోక్సో) కేసులు నమోదయ్యాయి. కర్ణాటకలో 2023-25 జులై వరకు 16,273 లైంగిక దౌర్జన్యాలు, 5,456 వరకట్న వేధింపులు, 10,510 పోక్సో కేసులు, 417 బాల్య వివాహాలతో కలిపి 43,052 కేసులు నమోదయ్యాయని వివరించారు. మండ్య, మైసూరు, బెంగళూరులో రెండేళ్లలో 900 భ్రూణహత్యలు జరగడం దారుణమన్నారు. బాలల ఆరోగ్య పోర్టల్లో వివరాల ప్రకారం 80,813 మంది బాలికలు గర్భం దాల్చారని పేర్కొందన్నారు. 2019-2021 మధ్య కాలంలో 40వేల మంది బాలికలు అదృశ్యమయ్యారని మంజుల గుర్తుచేశారు. ఇలాంటి కేసులు నివారించడానికి బాలికలు, యువతి, మహిళలకు అవగాహన కల్పించడానికి సంఘం తరపున జనాందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2026 జనవరి 7న బెంగళూరు గాంధీభవనంలో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి హేమలత మహర్షి, శ్రీదేవి కుమార్, సుధాకామత్, రామేశ్వరి వర్మ, ఉమా తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రతినిధులు కె.ఎం.ఈశ్వరి, పద్మ, గిరిజ, సౌమ్య, అభిలాష, పార్వతమ్మ, సుజాత, విద్యా పాల్గొన్నారు.

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

ఆకట్టుకున్న ప్రతిభా పోటీలు

వివిధ వేషధారణల్లో ఉన్న చిన్నారులతో ఉపాధ్యాయులు

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి భారతీ శిశు విద్యాలయంలో 8వ వార్డు క్లస్టర్ స్థాయి ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల ప్రతిభా కారంజి, కళోత్సవ పోటీలు మంగళవారం జరిగాయి. 41 పోటీల్లో 31 పాఠశాలలకు చెందిన 400 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. చిన్నారుల వివిధ వేషధారణలు, నృత్యాలు, జానపద గీతాల పోటీలు ఆకట్టుకున్నాయి. విద్యా సంస్థ అధ్యక్షుడు కల్లుగిడి విశ్వనాథ్, ఉపాధ్యాయులు ఎ.గంగాధర్, సుజాత, దొడ్డ బసప్ప, ఎం.ఎ.నాగన గౌడ, హనుమంతప్ప, సునీత పూజారి, టి.ఎం.బసవరాజ్ పాల్గొన్నారు.

కల్యాణ వైభోగమే!

ఒక్కటవుతున్న నూతన జంటలు

సిరివార,(మాన్వి): నాగడదిన్ని యరమరస్‌లోని వీరభద్రయ్య తాత 39వ జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని ఉచిత సామూహిక వివాహాలు నిర్వహించారు. నీలగల్ బృహన్మఠం డాక్టర్ పంచాక్షరి శివాచార్య స్వామీజీ నూతన జంటలను ఉద్దేశించి మాట్లాడుతూ దాంపత్య జీవితంలోకి అడుగిడుతున్న కొత్త జంటలు ఆదర్శ సంసార జీవనాన్ని సాగించాలన్నారు. పెద్దల పట్ల గౌరవంతో నడుచుకోవాలన్నారు. ప్రముఖులు బెట్టప్పతాత, మంత్రతాతయ్య, అమరేశప్ప, భీమనగౌడ, బసవరాజప్ప, శరణబసవ, మహాదేవప్ప, రామణ్ణ, హంపనగౌడ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో సదుపాయాలు కల్పించరూ

మాట్లాడుతున్న శికారి రాము

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి ఎండీ క్యాంపు అలెమారి గ్రంథాలయంలో బళ్లారి, విజయనగర జిల్లాల అలెమారి గ్రంథాలయాల గ్రంథ పాలకుల సమావేశం మంగళవారం జరిగింది. స్థానిక అలెమారి గ్రంథాలయ గ్రంథ పాలకుడు శికారి రాము మాట్లాడుతూ గ్రంథాలయాల్లో దిన పత్రికల కొనుగోలు కోసం ప్రతి నెలా ఇస్తున్న 400 ను రూ.వెయ్యికి పెంచాలి. కంప్లి, హొసపేటె, చిక్క మ్యాగళగేరి అలెమారి గ్రంథాలయాలకు భవనాలు నిర్మించాలి. గ్రంథ పాలకుల ఉద్యోగాలను పర్మినెంటు చేసి ప్రతి నెలా 5వ తేదీ లోపు వేతనం ఇవ్వాలన్నారు. అనంతరం రెండు జిల్లాల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అలీపుర హనుమప్ప, గౌరవ అధ్యక్షుడిగా కంప్లి శికారి రాము, ఉపాధ్యక్షుడిగా హొసపేటె పక్కీరప్ప, ప్రధాన కార్యదర్శిగా బళ్లారి గుడారనగర సుంకణ్ణ, సహ కార్యదర్శిగా కురుగోడు మంగళ గౌరి, కోశాధికారిగా చిక్క మ్యాగళగేరి పరశురాం, ఇతర సభ్యులు నియమితులయ్యారు.

గగనాడులో విదేశీ విహంగాల కనువిందు

మంగోలియా, సైబీరియా దేశాల నుంచి రాక

బళ్లారికి వచ్చిన వలస పక్షులు

పైన ఎగురుతున్న బార్ హెడెడ్ గూస్

మంచి నీళ్లు చెరువులో బార్ హెడెడ్ గూస్ పక్షులు

బళ్లారి, న్యూస్‌టుడే: విదేశాల నుంచి ఎలాంటి పాస్‌పోర్ట్, వీసాలు లేకుండా ఎత్తైన హిమాలయాలను దాటుకుని ఆహారం కోసం బళ్లారి జిల్లాకు అపురూప విదేశీ పక్షులు వచ్చేశాయ్. వీటిని ఛాయాగ్రాహకులు తమ కెమెరాల్లో బంధించడానికి ఎముకలు కొరికే చలిని లెక్కచేయకుండా వస్తున్నారు. బళ్లారి తాలూకా లోని మోకా, శివపుర, అశోక్‌నగర చుట్టుపక్కల ప్రాంతాల్లో వరి పొలాలు, హెచ్చెల్సీ కాలువ, నీరు నిలిచిన ప్రదేశాలు, చెరువుల్లో కనిపిస్తున్నాయి. ఈ అపురూప బార్ హెడెడ్ గూస్ పక్షులను చూడటానికి ఆసక్తి చూపుతున్నారు.

ఇవీ ప్రత్యేకతలు

మంగోలియా, సైబీరియా దేశాలతోపాటు మన దేశంలోని లద్దాఖ్ ప్రాంతంలో ఉండే ఎత్తైన సరస్సులు, నీటి వనరుల్లో బార్ హెడెడ్ గూస్ పక్షులు ఉంటున్నాయి. ఇవి ఏటా అక్టోబరు నుంచి బళ్లారి జిల్లాలో వరి కోతలు, వేరుసెనగ కోతలు ప్రారంభమయ్యే సమయానికి వచ్చి వాలిపోతాయి. వరి గింజలు, వేరుసెనగ, గోధుమలంటే ఈ పక్షులకు ఇష్టం.. అక్టోబరులో విదేశాల నుంచి హిమాలయాలను దాటుకుంటూ బళ్లారికి వస్తాయి. గంటకు 100 కిలోమీటర్లు, రోజుకు 1500 కిలోమీటర్లు దూరం ప్రయాణిస్తాయి. ఈ పక్షులు 29,500 అడుగుల కంటే ఎత్తులో ఎగురుతాయని అధికారులు పేర్కొంటున్నారు. ఈ ఎత్తులో అతి తక్కువ ఆక్సిజన్ లభ్యమవుతుంది. ఇంతటి క్లిష్టమైన వాతావరణ పరిస్థితుల్లోనూ ప్రయాణించే శక్తి కలిగిన ప్రత్యేకత ఈ పక్షులకు ఉంటుంది. గూస్ పక్షులు రాత్రంతా ఆహారం తీసుకుంటాయి. పగటి పూట పూర్తిగా విశ్రాంత తీసుకుంటాయి. సాయంత్రం 5 గంటలకు ఆహారానికి బయలుదేరుతాయి. అక్టోబరు నుంచి మార్చి వరకు ఇక్కడ లభించే ఆహారం తీసుకుని తిరిగి వచ్చిన ప్రదేశాలకు చేరుకుని సంతానోత్పత్తి చేసుకుంటాయి. అనంతరం పిల్లలతో పాటు అక్టోబరు ఇక్కడికి బయలుదేరి వస్తాయి.

ఆడామగ ఒకేలా ఉంటాయి

బి.జి.కెరె పరమేశ్

బార్ హెడెడ్ గూస్ పక్షులు శీతాకాలంలో వ్యవసాయ ప్రాంతాల్లో గోధుమ, వేరుసెనగ, వరి గింజలు ప్రధాన ఆహారం. బూడిద రంగు రెక్కల ఈకలు, నారింజ రంగు ముక్కు ఉంటుంది. తల, మెడపై నల్లటిచారలు కనిపిస్తాయి. తెలుపు, బూడిద రంగు కాళ్లు, మగ, ఆడ ఒకేలా ఉండటం ప్రత్యేకత. ఆడపక్షులు, మగ పక్షులు కంటే కొంచెం చిన్నవిగా ఉంటాయని విశ్రాంత అధ్యాపకులు, ప్రముఖ ఫొటోగ్రాఫర్ బి.జి.కెరె పరమేశ్ 'న్యూస్‌టుడే'కి తెలిపారు.

గురుస్వామికి సత్కారం

గురుస్వామిని సత్కరిస్తున్న విశ్రాంత అధికారి ముద్దయ్య, జౌళిశాఖ అధికారి శ్రీధర్‌నాయక్, తదితరులు

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: చేనేత కార్మికుడు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారరత్న పురస్కారం అందుకున్న గురుస్వామిని మంగళవారం స్థానిక కార్యాలయంలో కావేరి హ్యాండ్‌లూమ్స్ విశ్రాంత అధికారి ముద్దయ్య, జౌళిశాఖ సంయుక్త సంచాలకుడు శ్రీధర్ నాయక్, ఉపసంచాలకుడు మహంతేష్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముద్దయ్య మాట్లాడుతూ గురుస్వామి నేత కార్మికుడిగా, గురుతిప్పేరుద్ర చేనేత సహకారం సంఘం డైరెక్టరుగా సహకారం రంగంలో విశేష సేవలందించారన్నారు. రాజ్యోత్సవ పురస్కార గ్రహీత డా. విరుపాక్షప్ప, సహకార సంఘం అధ్యక్షుడు కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

భూసార సంరక్షణతోనే అధిక దిగుబడి

కంప్లి తాలూకా ఉత్తమ రైతు బళ్లాపుర బసవ రాజ స్వామి దంపతులకు సన్మానం

కంప్లి, న్యూస్‌టుడే: భూసార సంరక్షణతోనే అధిక పంట దిగుబడి సాధించవచ్చని కంప్లిలోని జిల్లా వ్యవసాయ శిక్షణ కేంద్రం సహాయ నిర్దేశకుడు ఎం. దయానంద్ తెలిపారు. కేంద్రంలో మంగళవారం జరిగిన రైతు దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి రైతులు సేంద్రియ సాగుపై దృష్టి సారించాలని సూచించారు. కృషిక సముదాయ తాలూకా అధ్యక్షుడు విప్రద నారాయణప్ప మాట్లాడుతూ రైతులు వివిధ సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రభుత్వం వారిని ఆదుకోవాలన్నారు. అయిదేళ్లుగా సేంద్రియ సాగు చేస్తున్న బళ్లాపుర రైతు ఎం.ఎం.బసవదరాజ స్వామిని తాలూకా ఉత్తమ రైతుగా ఎంపిక చేసి పురస్కారం అందించి దంపతులు ఇద్దరినీ సత్కరించారు. వ్యవసాయ శాఖ అధికారులు సోమశేఖర్, విద్యావతి, రైతు నాయకులు కె. దొడ్డ బసప్ప, పి.నారాయణ రెడ్డి, జ్యోతి, నవ్య, రైతులు పాల్గొన్నారు.

కంప్లిలో రైతు దినోత్సవం

రైతు దినోత్సవంలో పాల్గొన్న రైతు సంఘం నాయకులు

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి వ్యవసాయ ఉత్పన్న విక్రయ సహకార సంఘం ఎదురుగా ఉన్న ప్రొఫెసర్ నంజుండ స్వామి కూడలిలో రైతు సంఘం, హసిరు సేన నాయకులు మంగళవారం రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. కూడలిలో నంజుండ స్వామి చిత్ర పటానికి పూలమాల వేసి పూజలు జరిపారు. రైతు సంఘం రాష్ట్ర కార్యాధ్యక్షుడు బి.వి.గౌడ, తాలూకా అధ్యక్షుడు వి.వీరేశ్, నాయకులు కొట్టూరు రమేశ్, తిమ్మప్ప నాయక్, చల్లా వెంకటనాయుడు, మురారి, గంగణ్ణ, వి.టి.రాజు పాల్గొన్నారు.

దేశానికి వెన్నెముక రైతు

పురస్కారగ్రహీతలతో నిర్వాహకులు

కారటగి: దేశానికి వెన్నెముక రైతు బాగుంటేనే ప్రజలందరం బాగుంటామని కారటగి ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీ విశ్వ విద్యాలయ ప్రతినిధి రేఖాజీ తెలిపారు. ఈశ్వరీ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం, జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆరోగ్యవంత జీవనం కోసం ప్రతి ఒక్కరూ రోజూ యోగా, ధ్యానం చేయాలన్నారు. వ్యవసాయ అధికారి నాగరాజ్ ప్రభుత్వం నుంచి రైతులకు అందుతున్న వివిధ సదుపాయాలను వివరించారు. రైతులు తొండిహాళ లింగప్ప, వీరభద్రప్ప హచ్చొళి బూదగుంప, జగదీశ్ సోమనాళ, సిద్ధనగౌడ యరడోణ, దేవి క్యాంపు శ్రీనివాస్, యోగా సాధకులు బసవరాజప్ప కోల్కర్‌ను సత్కరించారు. డాక్టర్ బసప్ప మాలి పాటిల్, అక్క మహాదేవి, రాధ పాల్గొన్నారు.

అవినీతిని అరికట్టాలని ధర్నా

జానేకల్ తాలూకా పంచాయతీ వద్ద ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

మాన్వి,న్యూస్‌టుడే: జానేకల్ గ్రామ పంచాయతీ పరిధిలో 15వ ఆర్థిక యోజన కింద చేపట్టిన పనుల్లో అవకతవకలపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాలు, గ్రామస్థుల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అవినీతికి పాల్పడిన పంచాయతీ అభివృద్ధి అధికారిణి శారదను విధుల నుంచి తొలగించాలన్నారు. ఆమె నుంచి ప్రభుత్వ సొత్తు రాబట్టాలని కోరారు. ఇతర పంచాయతీల పరిధిలో చేపట్టిన 15వ ఆర్థిక యోజన కింద చేసిన పనులపై తనిఖీ చేపట్టాలని డిమాండ్ చేశారు. దేవిపుత్ర గవిగట్, రమేశ్ కరేగుడ్డ, కరియప్ప నక్కుంది, భీమరాయ, ముత్తణ్ణ, హుసేనప్ప, మారేశ్, అమరేశ్‌నాయక్, బుడకప్ప, నాగరాజ్, శాంతకుమార్, చన్నప్ప, మౌనేశ్, మరిస్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పీయూసీ ఉత్తమ ఫలితాలే లక్ష్యం

మాన్వి, న్యూస్‌టుడే: జిల్లా పంచాయతీ, తాలూకా పంచాయతీల ఆధ్వర్యంలో బాగలవాడ ప్రభుత్వ పదవీ పూర్వ కళాశాల్లో పీయూసీ ఫలితాల మెరుగు కార్యశాలను నిర్వహించారు. విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకునేందుకు క్రమబద్ధంగా అభ్యసించడం, ముఖ్యాంశాలు రాసిపెట్టుకోవడం, బృంద అధ్యయనం తదితరాలు చేపట్టాలన్నారు. తాలూకా సంయోజకురాలు డాక్టర్ జ్ఞానసుందరి, డాక్టర్ శివరాజ్, ప్రిన్సిపల్ కస్తూరప్పశెట్టి, గురుబసవ విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.

అక్రమార్కులపై చర్యలేవీ?

మాన్వి, న్యూస్‌టుడే: రూ.కోట్ల విలువ చేసే కంకరను అక్రమంగా సుచితా మిలేనియం ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్‌కు కట్టబెట్టిన జిల్లా గనులు భూగర్భ శాఖాధికారులపై చర్యలు తీసుకోవాలని సదరు క్వారీలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సామాజిక కార్యకర్త గురురాజ్ నాగలాపూర్ డిమాండ్ చేశారు. స్థానిక పత్రికాభవనంలో ఆయన వివిధ సంఘాలు, సంస్థల నిర్వాహకులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తాలూకా లోని నీర్‌మాన్వి సమీపంలో బెట్టదూరు వద్ద సుచితా సంస్థకు మైనింగ్ నిమిత్తం 3ఎకరాలను కేటాయించగా ఇప్పటికే 7ఎకరాలకు పైగా తవ్వేశారని దీనిపై అనేకసార్లు ఫిర్యాదు చేయగా రాష్ట్ర అధికారులు వచ్చి తనిఖీ చేశారన్నారు. ఈ క్రమంలో రూ.1,88,30,000 మేరకు జరిమానా విధించారన్నారు. సదరు సంస్థ కేవలం రూ.32 లక్షలు మాత్రమే చెల్లించి యథావిధిగా అక్రమంగా మైనింగ్ చేస్తుందని దీనికి జిల్లా అధికారులు సహకరిస్తున్నారని ఆరోపించారు. అధికారులు ముత్తప్ప, గోపీకృష్ణపై చర్యలు తీసుకోవాలని, సుచితా సంస్థ క్వారిమైనింగ్ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

బిసిలహళ్లి బడిని రక్షించాలని ఆందోళన

నిరసన తెలుపుతున్న ఏఐడీఎస్‌వో సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి తాలూకా బిసిలహళ్లి ప్రభుత్వ పాఠశాలను రక్షించాలని కోరుతూ ఏఐడీఎస్‌వో నేతృత్వంలో విద్యార్థులు, తల్లిదండ్రులు సోమవారం సాయంత్రం పాఠశాల ముందు నిరసన తెలిపారు. ఏఐడీఎస్‌వో రాష్ట్ర కోశాధికారి సుభాష్ బెట్టదెకూప్ప మాట్లాడుతూ బిసిలహళ్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పేదలు, వ్యవసాయ కూలీలు, రైతులు మాత్రమే విద్యాభ్యాసం చేస్తున్నారు. కేపీఎస్ మ్యాగ్నెట్ పాఠశాల పేరుతో మూసివేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఐదేళ్ల పిల్లలు కిలోమీటర్లు దూరం వెళ్లడానికి ఇబ్బందిగా ఉంటుంది. 150 మందికిపైగా విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈ పాఠశాలను కొనసాగించాలన్నారు. లేకుంటే ఆందోళన పెద్ద ఎత్తున చేయాల్సి వస్తుందని గట్టిగా హెచ్చరించారు. సభ్యులు నిహారికా, కాంతేష్, తిప్పేస్వామి, ఎస్‌డీఎంసీ అధ్యక్షుడు హనుమేశ్, గ్రామస్థులు శహజాన్, కంబళి మంజునాథ్ నాగరాజ్ పాల్గొన్నారు.

ఆదర్శ జీవనం సాగించాలి

వివిధ రంగాల్లో సాధకులకు సన్మానం

కంప్లి, న్యూస్‌టుడే: విద్య, పరిసరాల స్వచ్ఛత, క్రమశిక్షణతో ఆదర్శ జీవనం సాగించాలని శ్రీక్షేత్ర ధర్మస్థల గ్రామాభివృద్ధి యోజన బీసీ ట్రస్టు కల్యాణ కర్ణాటక ప్రాంత నిర్దేశకుడు కె.చంద్రశేఖర్ సూచించారు. స్థానిక వీరశైవ భవనంలో ట్రస్టు మహిళా జ్ఞాన వికాస కార్యక్రమంలో భాగంగా మంగళవారం జరిగిన తాలూకా స్థాయి మహిళా విచార గోష్ఠిలో ఆయన మాట్లాడారు. ధర్మస్థల గ్రామాభివృద్ధి రాష్ట్రంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. పిల్లల హక్కుల రక్షణ కమిషన్ రాష్ట్ర సమితి సభ్యుడు హెచ్.సి.రాఘవేంద్ర, పిల్లల రక్షణాధికారి చెన్న బసప్ప పాటిల్ 'మహిళలు, పిల్లల చట్టాలు - ప్రభుత్వ సదుపాయాల'పై మాట్లాడారు. వివిధ రంగాల్లో సాధకులను సత్కరించారు. శివాణి మహిళా జ్ఞాన వికాస కేంద్రం అధ్యక్షురాలు నిర్మల అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ట్రస్టు జిల్లా యోజనాధికారి రోహితాక్ష, తాలూకా యోజనాధికారి రాఘవేంద్ర, డాక్టర్ శారదా హిరేమఠ, వెంకటేశ్, రామాంజనేయులు, వాగేశ్, ఉమా మహేశ్వరి పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

23-12-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1612.98	1628.17
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	120	933
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	16,338	7,409
నీటి నిల్వ (టి.ఎం.సి)	43.787	87.346

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

భాజపాది కక్షసాధింపు రాజకీయం

మాట్లాడుతున్న అఖిల భారత రైతు కృషి కార్మికర సంఘం రాష్ట్ర కార్యదర్శి భగవాన్‌రెడ్డి

బళ్లారి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతుంది. నేడు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును వీబీ- జీ రామ్ జీగా మార్పు చేసి ఉపాధి కూలీలు కడుపు కొడుతోందని అఖిల భారత రైతు కృషి కార్మికర సంఘం రాష్ట్ర కార్యదర్శి భగవాన్‌రెడ్డి ఆరోపించారు. సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గతంలో ప్రధాని మన్మోహన్ సింగ్ అధికారంలో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మహాత్మాగాంధీ పేరు మీద.. కూలీలు వలస వెళ్లకుండా ఉన్న చోటే పని కల్పించడానికి ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టారన్నారు. మొత్తం కేంద్ర ప్రభుత్వమే భారాన్ని భరించే విధంగా నిబంధనలు తీసుకొచ్చిందన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఉపాధిహామీ పథకం కింద నిధులు తగ్గించడం, రాష్ట్ర ప్రభుత్వాలను భాగస్వామ్యం చేయడం సరికాదన్నారు. జిల్లా అధ్యక్షుడు గోవిందు ఉపాధి హామీ పథకంతో కూలీలు నష్టపోతున్న వైనాన్ని వివరించారు. సభ్యులు హనుమంతప్ప, గురళ్లి రాజ, బసణ్ణ, మారెప్ప, పంపనగౌడ, మల్లప్ప, హనుమంతప్ప, హొన్నూరప్ప, బసవనగౌడ, బసవరాజ్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ కూడలిలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఐసీసీ కార్యదర్శి గోపినాథ్ పళనియప్ప

హొసపేటె: కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగం చేసుకుని, కాంగ్రెస్ అగ్రనాయకులను లేనిపోని వేధింపులకు గురిచేస్తోంది. యావత్ భారత ప్రజలు ఈ నాటకాన్ని చూస్తున్నారు, రాబోయే రోజుల్లో భాజపాకు సరైన గుణపాఠం నేర్పుతారని ఏఐసీసీ కార్యదర్శి గోపినాథ్ పళనియప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలకు న్యాయస్థానం క్లీన్‌చిట్ ఇచ్చినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఈడీని అడ్డుపెట్టుకుని విచారణలు, సోదాల పేరిట వేధిస్తుండటం ముమ్మాటికీ కుటిల రాజకీయాలకు నిదర్శనమన్నారు. ఈ ఆటలు ఎన్నో రోజులు సాగవు, రాబోయే ఎన్నికల్లో ఈ పార్టీ మట్టికరుస్తుందని జోస్యం పలికారు. జాతిపిత పేరును తొలగించిన వీరికి ఎంత దేశభక్తి ఉందో ఇట్టే తెలుస్తుందని దెప్పిపొడిచారు. మాజీ మంత్రి పరమేశ్వరనాయక్, కూడ్లిగి ఎమ్మెల్యే డాక్టర్ శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షుడు సిరాజ్ షేక్, నింబగల్లు రామకృష్ణ, భరత్‌కుమార్ పాల్గొన్నారు.

(c) eenadu

రేవునగరిలో మహా నౌక

పోర్టుకు వచ్చిన విలాసవంతమైన క్రూయిజ్

మంగళూరు, న్యూస్‌టుడే : నవ మంగళూరు బందరు ప్రాధికారలోని పోర్టుకు ఈ సీజన్‌లో మొదటి విలాసవంతమైన క్రూయిజ్ ఎంవీ సెవెన్ సీస్ న్యావిగేటర్ మంగళవారం ఉదయం పర్యాటకులతో చేరుకుంది. ఈ క్రూయిజ్‌లో 360 మంది సిబ్బంది, 450 మంది ప్రయాణికులు ఉన్నారు. మంగళూరు కస్టమ్స్ కమిషనర్ వినీత శేఖర్, ఇతర అధికారులు విదేశీ ప్రయాణికులకు స్వాగతం పలికారు. సెల్ఫీలు తీసుకునేందుకు పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన మంగళూరు యక్షగాన కళాకారుని చిత్రం, ఆయుష్ సమాచారం సెంటర్లలో ధ్యాన కేంద్రం, రేవులో అందుబాటులోకి తీసుకువచ్చిన వైఫై సేవలను పర్యాటకులు వినియోగించుకున్నారు. కార్కళలోని గోమటేశ్వరుడు, మూడబిదరి వెయ్యి స్తంభాల బసది, సోన్స్ ఫార్మ్, పిలికుళ నిసర్గధామ, హస్తకళా గ్రామం, కద్రీ గోకర్ణనాథ దేవాలయం, సెయింట్ అలోషియస్ చాపెల్, స్థానిక విపణి వీధులు, ట్రినిటీ హౌస్ తదితర ప్రాంతాలకు పర్యాటకులను బస్సుల్లో తీసుకువెళ్లారు. సాయంత్రానికి వారు పోర్టుకు చేరుకోగా.. ఇక్కడి నుంచి క్రూయిజ్ కొచ్చిన్ వైపు బయలు దేరి వెళ్లింది.

బంగ్లాలో దాడులకు నిరసన

నినాదాలు చేస్తున్న హిందూ రాష్ట్ర సంయమ సమితి సభ్యులు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : బంగ్లాదేశ్‌లో హిందువులపై కొనసాగుతున్న దాడులను అడ్డుకునేందుకు కేంద్రం తక్షణ చర్యలు చేపట్టాలని హిందూ రాష్ట్ర సంయమ సమితి సభ్యులు డిమాండ్ చేశారు. జిల్లాధికారి కార్యాలయం వద్ద సమితి సభ్యులు ధర్నా దిగారు. ధర్నా అనంతరం జిల్లాధికారి కార్యాలయ అధికారికి వినతిపత్రాన్ని అందించారు. వాటిని రాష్ట్రపతి, ప్రధాని, కేంద్ర హోం మంత్రికి పంపించాలని కోరామని సమితి ప్రతినిధులు తెలిపారు.

శ్రీరంగపట్టణ వాకిట మోగిన ప్రార్థన గంట

● చరితకే తలమానికం ● 225 ఏళ్ల నాటి 'అబ్బేదుబాయిస్'

శ్రీరంగపట్టణలో ఉన్న అబ్బేదుబాయిస్ చర్చి భవనం

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: మండ్య జిల్లా శ్రీరంగపట్టణలోని అబ్బేదుబాయిస్ రోమన్ క్యాథలిక్ చర్చికి 225 ఏళ్లు నిండాయి. క్రిస్మస్ వేడుకలకు ఈ చర్చి ముస్తాబు అవుతోంది. వేడుకలకు హాజరయ్యేందుకు రోమన్ క్యాథలిక్‌లు భారీ సంఖ్యలో రానున్నారు. నాల్గో ఆంగ్లో-మైసూరు యుద్ధంలో టిప్పు సుల్తాన్ బ్రిటిష్ సైనికుల తుపాకీ గుళ్లకు బలయ్యారు. మరుసటి ఏడాది 1800లో ఫ్రాన్స్ మిషనరీ (ఎంఈపీ) రోమన్ క్యాథలిక్‌కు చెందిన ఫాదర్ అబ్బేదుబాయిస్ చర్చిని నిర్మించారు. తొలుత పెంకుటింట్లో ప్రారంభమైన ఈ చర్చి కొద్ది రోజుల తర్వాత ఆంగ్ల భాష టీ ఆకారంలో ఫ్రెంచ్ వాస్తు శైలి-గ్రీక్ శైలిలో నిర్మించారు. లోపల మూడు పీఠాలు నెలకొల్పారు. మధ్య భాగంలో ఏసుక్రీస్తు సిలువ వేసిన విగ్రహం, పైన మేరీమాత విగ్రహాన్ని చూడొచ్చు. బాల ఏసు తదితర విగ్రహాలను ఫ్రాన్స్ నుంచి తెచ్చారు. అవి నేటికీ చెక్కుచెదరలేదు. చర్చి ఆవరణలో దేవుడు బోధించిన పది ఆజ్ఞలతో కూడిన చిత్రాలను గీశారు. ఏసుక్రీస్తు, మరణశిక్ష చిత్రాలు, మేరీమాతతో ఉన్న ఏసు, ఏసు మోస్తున్న క్రీస్తు తదితర చిత్రాలు ఇక్కడ కొలువుదీరాయి. 25 అడుగుల ఎత్తులో చర్చి గంట ప్రత్యేకం. అబ్బేదుబాయిస్ క్రైస్తవ మిషన్ పనులపై ఇక్కడికి వచ్చారు. కన్నడభాష నేర్చుకుని స్థానికులతో కలిసి కాషాయ దుస్తులు ధరించి సంచరించారు. అనంతరం చర్చి నిర్మించారు. ఆరోగ్య, ప్లేగ్, కలరా తదితర రోగాలు నియంత్రణకు ప్రత్యేక చికిత్స చేపట్టి, 25వేల మందికి టీకాలు వేయించారు. దీంతో ప్రజల్లో నమ్మకం పెరిగి చర్చికి రావడం ప్రారంభించారు. గంజాం ప్రాంతంలో బాలల కోసం పాఠశాలలు, కళాశాలలతో పాటు ఆసుపత్రి ఏర్పాటు చేసి సేవలు అందించారు.

చర్చిలో మేరీమాత విగ్రహం

చర్చి పీఠం వద్ద సిలువ వేసిన క్రీస్తు విగ్రహం

ప్రారంభంలో పెంకుటింట్లో ప్రారంభమైన చర్చి

ఊరంతా.. భక్తితాండవం!

గూకుంటిలో 170 ఏళ్ల నాటి పురాతన చర్చి

170 ఏళ్లనాటి ప్రసిద్ధ చర్చి

ముళబాగిలు, న్యూస్‌టుడే: హాల్లీలో ఏకైక క్రైస్తవ గ్రామం గూకుంటి క్రిస్మస్ సంబరాలకు ప్రసిద్ధి. 170 ఏళ్ల క్రితం నిర్మితమైన చర్చి ప్రసిద్ధి చెందింది. ఇక్కడి నివాసితులు 100 శాతం క్రైస్తవులు. ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లా రామసముద్రం..ముళబాగిలుకు 20 కిలోమీటర్ల దూరంలో ఉంది. గూకుంటిలోకి ప్రవేశించగానే క్రిస్మస్ చెట్టు, చర్చిలు, మతపరమైన చిహ్నాలు, వివిధ రంగుల్లో ఆకట్టుకొనే విగ్రహాలు స్వాగతిస్తాయి.దేశ స్వాతంత్ర్యానికి పూర్వం సెయింట్ ఫ్రాన్సిస్ నివాసానికి, అభివృద్ధి పరిచేందుకు ఈ గ్రామాన్ని ఎంచుకున్నారు. అప్పటి నుంచి క్రైస్తవ ఆచారాలు, ఆలోచనలు, సంస్కృతి, సంప్రదాయాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. 60 ఏళ్ల క్రితం గ్రామంలో విద్యాసంస్థలను ప్రారంభించిన సెయింట్ ఆన్స్ విద్యా సంస్థ నాణ్యమైన విద్యకు ప్రాధాన్యమిస్తోంది. క్రిస్మస్ వేడుకలు ఇక్కడ ఎంతో ఘనంగా జరుగుతాయి. తిలకించేందుకు బెంగళూరు, హొకోటి, చింతామణి, చిక్కబళ్లాపురం, పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని రామసముద్రం, పుంగనూరు, మదనపల్లి, శివాడి, మర్లపల్లి తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఇక్కడికి వస్తుంటారు.

ఆనందోత్సాహాలతో ప్రారంభ వేడుకల్లో పాల్గొన్న జనం

అపూర్వ స్మృతివేదిక.. అమర్ చిత్రకథ

'అమర్ చిత్రకథ' సంచికతో యదువీర్, సునీల్, అధికారులు

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : హిందూస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ ఆనాటి మైసూరు రాష్ట్ర ఘన వారసత్వాన్ని ఇప్పటికీ కొనసాగిస్తున్నట్లు రాజ వంశస్థుడు, లోక్‌సభ సభ్యుడు యదువీర్ కృష్ణదత్త చామరాజ్ ఒడెయర్ పేర్కొన్నారు. హెచ్‌ఏఎల్ 86వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థ ఆవరణలో జయచామరాజేంద్ర ఒడెయరు విగ్రహాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ప్రత్యేకంగా రూపొందించిన తపాలా బిళ్లను, హెచ్‌ఏఎల్ అమర చిత్రకథ సంచికను ఆవిష్కరించి మాట్లాడారు. జయచామరాజేంద్ర ఒడెయరుకు 21 ఏళ్ల వయసున్నప్పుడు హెచ్‌ఏఎల్‌కు పునాదులు వేశారని గుర్తు చేసుకున్నారు. భారత వైమానిక, రక్షణ శాఖకు కావలసిన హెలికాప్టర్లు, తేలికపాటి యుద్ధ విమానాలు, ఇతర పరికరాల తయారీలో వెన్నెముకగా సంస్థ కొనసాగుతోందని ప్రశంసించారు. సాంకేతికత ద్వారా మాత్రమే కాకుండా, సామర్థ్యాలను పెంపొందించే నాయకత్వంతోనే సంస్థలు నిలదొక్కుకుంటాయని హెచ్‌ఏఎల్ సీఎండీ డాక్టర్ డీకే సునీల్ పేర్కొన్నారు. ఐటీ, కృత్రిమ మేధస్సుకు అనుగుణంగా సంస్థ ప్రయాణంలో మార్పులు చేసుకుంటోందని వివరించారు. కార్యాచరణ నైపుణ్యాన్ని పెంచుకుంటూ, పూర్తిగా దేశీయ సాంకేతికతను అలవర్చుకుంటున్నామని వివరించారు. బోర్డు సభ్యులు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారులు, మాజీ సీఎండీలు, ఉద్యోగులు వార్షికోత్సవంలో పాల్గొన్నారు.

సీనియరు అధికారులతో యదువీర్, సునీల్

ఉద్యమాలకే మార్గదర్శి.. పుట్టణ్ణయ్య

మండ్య, న్యూస్‌టుడే : రైతు నాయకుడు, దివంగత ఎమ్మెల్యే కేఎస్ పుట్టణ్ణయ్య ప్రతి ఒక్కరికీ ఆదర్శవంతుడని ప్రముఖ సాహితీవేత్త, చిత్రదర్శకుడు నాగతిహళ్లి చంద్రశేఖర్ పేర్కొన్నారు. మేలుకోటెలోని పుతిన రంగమందిరంలో పుట్టణ్ణ స్మరణార్థం ఏర్పాటు చేసిన నాటకోత్సవాలను ఆయన సోమవారం రాత్రి ప్రారంభించి మాట్లాడారు. రైతులు, యువత, స్థానికులు, మహిళలు, కార్మికుల సమస్యలపై ఆయన జీవితాంతం పోరాడారని గుర్తు చేశారు. అధికారంతో సంబంధం లేకుండా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ వచ్చారని తెలిపారు. ఆయన పుట్టిన రోజును పురస్కరించుకుని డిసెంబరు 23న రైతు దినోత్సవాన్ని ఆచరించడం అర్థవంతంగా ఉందన్నారు. రైతు నాయకురాలు సునీత పుట్టణ్ణయ్య, వేర్వేరు రంగాలకు చెందిన సంతోశ్ కౌలగి, హరవు దేవేగౌడ, విజయకుమార్, ఎంకే కెంపేగౌడ, జ్ఞానేశ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సత్కారం అందుకుంటున్న నాగతిహళ్లి చంద్రశేఖర్

విద్యార్థులను అడ్డగించి దోపిడీ

బెంగళూరు (కృష్ణరాజపురం) : హొసకోటెలో బిర్యానీ తిని నగరానికి తిరిగి వస్తున్న నలుగురు ఇంజినీరింగ్ విద్యార్థులు దారి దోపిడీకి గురయ్యారు. కొందరు దుండగులు సోమవారం అర్ధరాత్రి వారిని తమతో తీసుకువెళ్లి మేడహళ్లి వద్ద ఒక షెడ్డులో బంధించారు. వారి నుంచి రూ.1.5 లక్షలను నిందితులు తమ డిజిటల్ వ్యాలెట్లకు బదిలీ చేయించుకుని విడిచి పెట్టి పరారయ్యారు. ఆవలహళ్లి ఠాణా పోలీసులు కార్యాచరణ చేపట్టి ఒకరిని అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితుల కోసం గాలింపు తీవ్రం చేశారు.

కత్తితో పొడిచి పరారీ

శివమొగ్గ, న్యూస్‌టుడే : చరవాణులు మరమ్మతు చేసే సయ్యద్ బర్కత్ (32) అనే వ్యక్తిపై ఇద్దరు ఆగంతకులు కత్తితో దాడి చేసి పరారయ్యారు. బాధితుడ్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. అమీర్ అహ్మద్ కూడలిలోని దుకాణంలో ఒంటరిగా ఉన్న అతనిపై నిందితులు సోమవారం రాత్రి దాడి చేశారు. ఛాతీ, కడుపు, పక్కటెముకలు, చేతులు, వేళ్లకు గాయాలయ్యాయి. రెండు రౌడీ గ్రూపుల మధ్య ఉన్న వివాదమే దాడికి కారణమని అనుమానిస్తున్నారు.

ఫిర్యాదుదారుడే.. నిందితుడు

చామరాజనగర, న్యూస్‌టుడే : గుండ్లుపేట తాలూకా మాడుగూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఈ నెల 16న రాత్రి దొంగలు పడ్డారని వ్యవసాయ సంఘం కార్యదర్శి చంద్రశేఖర్ ఫిర్యాదు చేశాడు. కార్యాలయంలో రూ.14.12 లక్షలు దొంగతనమైనట్లు పేర్కొన్నాడు. దర్యాప్తు పూర్తి చేసిన తెరకణాంబి ఠాణా పోలీసులు చంద్రశేఖర్‌నే అరెస్టు చేసి, రూ.8 లక్షలు జప్తు చేసుకున్నారు. ఇతనితో కలిసి దొంగతనానికి పాల్పడిన ఇతర నిందితుల కోసం గాలింపు చేపట్టామని ఎస్పీ డాక్టర్ బీటీ కవిత తెలిపారు. ఫిర్యాదుదారుడే నిందితుడని తేలడంతో అధికారులు అవాక్కయ్యారు.

కేంద్ర కారాగారంలో చరవాణులు స్వాధీనం

స్వాధీనం చేసుకున్న చరవాణులు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి కేంద్ర కారాగారంలో చేసిన తనిఖీల్లో నిషేధిత వస్తువులు కనిపించాయి. వాటిని స్వాధీనం చేసుకున్నట్లు జైలు ముఖ్య అధికారిణి రేఖ తెలిపారు. జైలు సంస్కరణలు, ప్రచారం కింద రాష్ట్ర జైళ్ల శాఖ డీజీపీ అలోక్‌కుమార్ ఆదేశాల మేరకు బళ్లారి కేంద్ర కారాగారం ముఖ్య అధికారిణి రేఖ, ఇతర అధికారులు, సిబ్బందితో ఆదివారం రాత్రి 10 నుంచి అర్ధరాత్రి 12.10 వరకు జైల్లో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఆరు ప్యాడ్ చరవాణులు, రెండు ఛార్జీలు, నిషేధిత వస్తువులు లభించాయని తెలిపారు. నిషేధిత వస్తువులను జైల్లోకి రవాణా చేసిన వారు, దీనికి సహకరించిన వారు, ఉపయోగించిన వారిపై బ్రూస్‌పేటె పోలీసులు కేసు నమోదు చేసుకున్నట్లు చెప్పారు. వస్తువులను స్వాధీనం చేసుకున్న జైలు అధికారులను అభినందించి రూ.10వేలు నగదు బహుమతి అందజేస్తున్నట్లు ప్రకటించారు.

రహదారిపై కారు బుగ్గి

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : చిక్కమగళూరులోని మల్లేగౌడ ఆసుపత్రి వద్ద వెళుతున్న కారు ఒకటి ఉన్నట్లుండి మంటల్లో చిక్కుకుపోయింది. ఆసుపత్రికి రోగిని తీసుకువస్తున్న సమయంలో కారు ఇంజినులో మంటలు చెలరేగాయి. అంబులెన్సు డ్రైవర్లు, స్థానికులు అప్రమత్తమై రోగిని కారు నుంచి కిందకు దించారు. అగ్ని మాపకదళ సిబ్బంది అక్కడకు వచ్చేలోగా కారు సగానికి పైగా కాలిపోయింది. ఇంజిన్‌లో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తోనే మంటలు చెలరేగాయని ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు.

బాగల్‌కోటెలో 'పుంగనూరు' సందడి!

బాగలకోటె, న్యూస్‌టుడే : ఉద్యానవన శాఖ బాగల్‌కోటె నగరంలో నిర్వహిస్తున్న మేళాలో పుంగనూరు జాతి ఆవులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పుంగనూరులోని నాడీపతి గోశాల నుంచి పుంగనూరు, న్యానో, మైక్రో, మినియేచర్ పేర్లున్న పొట్టి ఆవులను తీసుకువచ్చారు. ఇవి 90 సెం.మీ. నుంచి 110 సెం.మీ. ఎత్తులో ఉండగా, వీటి ధరలు రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు పలుకుతున్నాయి. సుమారు 18 ఏళ్ల అధ్యయనం అనంతరం ఈ జాతి ఆవులను బ్రీడ్ చేశామని పశు వైద్యుడు పి.కృష్ణన్ తెలిపారు. కర్ణాటకలోనూ ఈ జాతి ఆవులను కొనుగోలు చేసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారని చెప్పారు. శ్రీమంతులు, నటులు ఎక్కువగా వీటిని కొనుగోలు చేసుకున్నారని గోశాల సంచాలకుడు శ్రీనివాసమూర్తి తెలిపారు. మేళాలో వీటితో పాటు కిలారి ఎద్దు, కిలారు మేక, సాహేవాల్, ముర్రా జాతి గేదెలు, ఆవులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

పుంగనూరు ఆవుల్ని చూస్తున్న సందర్శకులు

రామేశ్వరం కెఫే కేసు.. స్టే ఇచ్చిన హైకోర్టు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలోని రామేశ్వరం కెఫే హోటల్‌కు సంబంధించిన కేసు విచారణపై ఉన్నత న్యాయస్థానం స్టే ఇచ్చింది. కెఫే మేనేజరు సుమంత్, యజమానులు రాఘవేంద్రరావు, దివ్య వేసుకున్న అర్జీలపై జస్టిస్ మహ్మద్ నవాజ్ స్టే ఇచ్చారు. దీనిపై ఆక్షేపణ వ్యక్తం చేసేందుకు ప్రభుత్వం, అర్జీదారునికి న్యాయమూర్తి నోటీసులు జారీ చేసి, విచారణను వాయిదా వేశారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	70
క్యారెట్-	60
బీరకాయలు-	55
క్యాబేజి-	50
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	70
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	55
టమాటా(సాధారణ)-	45
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	45
ఉల్లి(మేలురకం)-	40
ఉల్లి(సాధారణ)-	35
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	120

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	265
గ్రీన్ ఆపిల్-	325
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	95
బత్తాయి-	65

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

రామ్‌ప్రసాత్ మనోహర్‌ను సత్కరిస్తున్న నిర్మలానందనాథ స్వామి

వ్యక్తిత్వ వికాసంతో కలల సాకారం

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : విద్యార్థి దశలో ఆకర్షణలకు లోనై భవిష్యత్తును చెడగొట్టుకోవద్దని బెంగళూరు జలమండలి అధ్యక్షుడు, సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ వి.రామ్ ప్రసాత్ మనోహర్ యువతను హెచ్చరించారు. లక్ష్యాలను నిర్దేశించుకుని, దానికి అనుగుణంగా కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని సూచించారు. బీజీఎస్ అంతర్జాతీయ గురుకుల కళాశాలలో మంగళవారం విద్యార్థులకు డిగ్రీ పట్టాలు ప్రదానం చేసి మాట్లాడారు. ఉద్యోగం లభించడం ఒక్కటే జీవిత పరమావధిగా భావించవద్దని ఉద్బోధించారు. అధ్యయనానికి, ఉన్నత విద్యకు, పరిశ్రమలను నెలకొల్పి వందల మందికి ఉపాధి కల్పించే అంశంపై దృష్టి సారించాలని సూచించాచు. తనకు చిన్నతనం నుంచి వైద్యుడిని కావాలని కోరిక ఉండేదని, చివరికి ఐఏఎస్‌గా మారానని చెప్పారు. పీహెచ్‌డీ చేసి, తన పేరు ముందు డాక్టర్ చేర్చుకున్నానని తెలిపారు. కలలను సాకారం చేసుకోవడం అనేది భౌతికాంశం కాదని, అది వ్యక్తిత్వ వికసన అని వివరించారు. దైహిక, మానసిక ఆరోగ్యాలను కాపాడుకోవాలని విద్యార్థులకు హితవుపలికారు. అనంతరం విద్యార్థులతో ఆయన ముఖాముఖి మాట్లాడి, అనుమానాలు తీర్చారు. ఆదిచుంచనగిరి మఠాధిపతి నిర్మలానందనాథ స్వామి, గ్రూపు డైరెక్టర్ డాక్టర్ ప్రకాశనాథ స్వామి, బోధకులు, ఇతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆహారధాన్యాల ఉత్పత్తిలో ఘన సాధన

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : ఆహార ధాన్యాల ఉత్పత్తిలో దేశం సమృద్ధి సాధించిందని బెంగళూరు వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ కులపతి కె.నారాయణగౌడ సంతోషం వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని దివంగత చరణ్‌సింగ్ వర్ధంతి సందర్భంగా మంగళవారం బెంగళూరు శివారు హెసరుఘట్టలోని భారతీయ ఉద్యానవనాల పరిశోధన సంస్థ ఆవరణలో నిర్వహించిన జాతీయ రైతు దినోత్సవాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. దేశానికి అన్నం పెడుతున్న రైతులు, దేశ సరిహద్దులను కాపాడుతున్న సైనికులకు మాజీ ప్రధాని దివంగత లాల్‌బహద్దూర్ శాస్త్రి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. చరణ్‌సింగ్ వ్యవసాయంతోపాటు రైతుల సంక్షేమానికి అనేక పథకాలు అమలులోకి తెచ్చారని తెలిపారు. స్వాతంత్ర్యానికి ముందు 25 మిలియన్ టన్నులుగా నమోదైన ఉద్యానవనాల పంటల ఉత్పత్తులు.. ప్రస్తుతం 365 మిలియన్ టన్నులకు పెరిగినట్లు ప్రకటించారు. మట్టి సంరక్షణ, నీటి నిర్వహణకు ఎక్కువ ప్రాధాన్యమివ్వాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ డాక్టర్ తుషార్‌కాంతి బెహరా, స్వచ్ఛభారత్ సమితి నోడల్ అధికారి డాక్టర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ వేదికపై పలువురు అభ్యుదయ రైతులను సత్కరించారు.

అభ్యుదయ రైతులను సత్కరించిన డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ తుషార్ కాంతి బెహరా తదితరులు

కారాగారంలో కూడబలుక్కుని.. నేరాలబాట

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతూ, తప్పించుకు తిరుగుతున్న బాలరాజ్, గౌరవ్, ప్రణీత్ అనే చోరులను సిద్ధాపుర ఠాణా పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వేర్వేరుగా దొంగతనాలు చేసి, వీరు కారాగారానికి చేరారు. కారాగారంలో ఒకరితో మరొకరికి పరిచయమైంది. బెయిలుపై బయటకు వచ్చిన అనంతరం మళ్లీ పాతవృత్తిని కొనసాగించారని గుర్తించినట్లు కొత్వాలు సీమంత్‌కుమార్ సింగ్ తెలిపారు. ఇటీవలే గ్రామీ పురస్కార విజేత రికీ కేజ్‌కు చెందిన ఇందిరానగర నివాసంలోనూ వీరు దొంగతనం చేశారని విచారణలో గుర్తించారు. వీరి నుంచి రూ.31.27 లక్షల విలువైన 257 గ్రాముల ఆభరణాలను జప్తు చేసుకున్నారు.

సిద్ధాపుర: జప్తు చేసుకున్న ఆభరణాలను పరిశీలిస్తున్న కొత్వాలు

చెప్పేది పాఠాలు.. చేసేది చోరీలు

పోలీసుల అదుపులో నిందితురాలు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : వివాహ, శుభ కార్యక్రమాలకు బంధువులా వెళ్లి ఆభరణాలు, నగదు దొంగిలిస్తున్న రేవతి అనే మహిళను బసవనగుడి ఠాణా పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. కేఆర్‌పురానికి చెందిన ఆమె వృత్తి రిత్యా గెస్ట్ లెక్చరర్. బెళ్లందూరులోని ఒక ప్రైవేటు కళాశాలలో కన్నడ బోధించేది. ఆదివారం, సెలవు రోజుల్లో వివాహాలు, శుభ కార్యక్రమాలు జరుగుతున్న చోటుకు వెళ్లేది. అక్కడ ఎవరో ఒకరిని పరిచయం చేసుకుని ఆత్మీయంగా మాట్లాడేది. నగదు, ఆభరణాలు ఉంచిన గదులకు వెళ్లి దొంగతనం చేసి చల్లగా జారుకునేది. నిందితురాలి నుంచి రూ.32 లక్షల విలువైన ఆభరణాలను జప్తు చేసుకున్నారు. ఇటీవల బసవనగుడి ఠాణా పరిధిలోని ఒక కల్యాణ మండపంలో దొంగతనం చేసి దొరికిపోయింది. విచారణలో మరో మూడు చోట్ల చేసిన దొంగతనాలు వెలుగులోకి వచ్చాయి.

ఉపాధి మార్పుపై పోరాటబాట

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : మహాత్మా గాంధీ జాతీయ ఉద్యోగ హామీ పథకాన్ని రద్దు చేసి, వికసిత భారత ఉద్యోగ హామీ, అజీవికా మిషన్ అమలులోకి తీసుకురావడం దళిత వ్యతిరేక విధానమని ఏఐసీసీ ఎస్సీ విభాగం జాతీయ సంయోజకుడు డాక్టర్ ఆనంద్ కుమార్ తప్పుబట్టారు. దళితులు, వెనుకబడిన వర్గాల నేతలు, కార్యకర్తలతో కలిసి కర్ణాటక, మహారాష్ట్రల్లో కేంద్రానికి వ్యతిరేకంగా పోరాటాన్ని ప్రారంభిస్తామని ప్రకటించారు. పథకాన్ని రద్దు చేసి, కొత్త పథకాన్ని అమలులోకి తీసుకురావడం ద్వారా దేశంలో కోట్లాది మంది దళితులు, వెనుకబడిన వర్గాల కార్మికుల ఉపాధికి భంగం కలుగుతోందని చెప్పారు. రాజ్యాంగం, పేదల రక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఏఐసీసీ జాతీయ కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, తీర్మానాలకు అనుగుణంగా ప్రజా పోరాటాన్ని చేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నామని ఆయన మంగళవారం బెంగళూరుకులో విలేకరులకు తెలిపారు.

అంకుర సాంకేతికతతో నీటి సద్వినియోగం

బెంగళూరు (యలహంక) : నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరా వృథా నియంత్రణ చర్యలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధతో అమలు చేసేందుకు నూతనంగా అంకుర సంస్థలను ఏర్పాటు చేస్తున్నట్లు భారత్-నార్వే సంయుక్త ఆధ్వర్యంలోని 'ఎల్మెంటో ఝూ' సంస్థ నిర్వాహకులు వెల్లడించారు.

ఏఈఈ ఆస్తులపై లోకాయుక్త దాడి

సింధనూరు : సింధనూరులో గడచిన ఏడాది కాలంగా గ్రామీణ తాగునీటి సరఫరా, పరిశుభ్రత కార్యాలయంలో ఏఈఈగా సేవలందిస్తున్న బి.విజయలక్ష్మి ఆస్తులు, కార్యాలయంపై మంగళవారం ఉదయాన్నే లోకాయుక్త బృందాలు దాడి చేశాయి. ఈమె తెలుగు మహిళా అధికారిణి. రాయచూరు వాసి. ఆదాయానికి మించి ఆస్తులున్నాయనే ఆరోపణపై దాడులు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. రాయచూరు, బళ్లారి, కొప్పళ, యాదగిరి, ధారవాడ తదితర 49 చోట్ల ఆమె ఆస్తులపై ఏకకాలంలో అయిదు బృందాలు ఈ దాడులు జరిపాయి.

(c) eenadu

బెంగళూరు
● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

ఘనంగా నూర్‌తడా ఉత్సవం

అలంకరణలో ఉత్సవమూర్తులు

మండ్య, న్యూస్‌టుడే : మేలుకోటె చెలువ నారాయణస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు ఘనంగా నూర్‌తడా ఉత్సవాన్ని నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా దేవతలను అలంకరించి క్షీరాన్నం నైవేద్యంగా అర్పించారు. ఆలయం అంతర్ ప్రాకారంలో ఉత్సవ మూర్తులను ఊరేగించారు. ఉత్సవాల సమయంలో ఆలయానికి వాహనాల్లో వచ్చే భక్తులు పార్కింగ్ స్థలం దొరక్కపోవడంతో ఇబ్బంది పడ్డారు. ఆలయానికి సమీపంలో వాహనాలను నిలుపుకునేందుకు పార్కింగ్ లాట్‌ను అభివృద్ధి చేయాలని భక్తులు కోరారు.

చిన్నారులకు కేకులు, దుప్పట్లు పంపిణీ

చిన్నారులతో తార, రాగిణి ద్వివేది, రాజ్‌వర్ధన్

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కాక్స్‌టౌన్ దొడ్డిగుంట వద్ద అనాథాశ్రమంలో బాలలకు సీనియరు నటి తారా అనూరాధ, నటి రాగిణి ద్వివేది, నటుడు రాజ్‌వర్ధన్‌లు కేకులు, దుప్పట్లు అందజేశారు. భారతీ నగర నివాసుల సంఘం అధ్యక్షుడు సురేంద్ర రవి, ఇతర సభ్యులు నిర్వహించిన వేడుకల్లో వారు పాల్గొన్నారు. మూడు దశాబ్దాలుగా భారతీనగర నివాసుల సంఘం చేపడుతున్న సేవా కార్యక్రమాలను తారా అనూరాధ ప్రశంసించారు.

హో సూ రు క బు ర్లు

కార్మికులకు న్యాయం చేయాలని ఆందోళన

మాట్లాడుతున్న మనోహరన్, తదితరులు

హోసూరు, న్యూస్ టుడే : హోసూరు తాలూకా బాగలూరులో 1982లో తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం, టిట్కో కలిసి ఏషియన్ బేరింగ్స్ కంపెనీ పరిశ్రమను ప్రారంభించారు. కొన్నేళ్ల పాటు మంచి లాభాలను ఆర్జించిన ఈ పరిశ్రమను నష్టాల సాకుతో 20 ఏళ్ల క్రితం లాకౌట్ చేశారు. అప్పటి నుంచి కార్మికులకు ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించలేదు. యాజమాన్యం కార్మికులను మోసం చేసింది. న్యాయం కావాలని కార్మిక సంఘాలు పోరాటాలు చేస్తూ వస్తున్నాయి. ఫలితం శూన్యం. యాజమాన్యం న్యాయస్థానాల ఉత్తర్వులను గౌరవించలేదు, ప్రభుత్వానికి భయపడటం లేదు. కార్మికులకు పీఎఫ్ చెల్లించమని యాజమాన్యం తెగేసి చెప్పడం దారుణం. కార్మికులను న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఐ.ఎన్.టి.యు.సి. కార్మిక సంఘం నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కె.ఎ. మనోహరన్ నేతృత్వంలో కంపెనీ ఎదుట ఆందోళన చేశారు. 20 ఏళ్లుగా బకాయిలు ఇవ్వకపోవడంతో 600 మంది కార్మికుల్లో వంద మంది చనిపోయారని, కొందరు ఆత్మహత్య చేసుకున్నారని మనోహరన్ ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు న్యాయం జరగకపోతే ఆందోళన బాటపడతామని, హోసూరు బంద్‌కు పిలుపు ఇస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, ప్రముఖులు చొక్కనాథ రాజు, ఎ.క్రిస్తునాథన్, ఎ.అతావుల్లా, శ్రీధర్, నెపోలియన్, ఎస్.ఎ. సుందరం, ఎం.దేవరాజ్, మునియప్ప, మురళీ, సత్యమూర్తి, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

పీజీల్లో కొనసాగుతున్న తనిఖీలు

వైట్‌ఫీల్డ్ లేఅవుట్‌లో తనిఖీ చేస్తున్న అధికారులు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : నగరంలోని ప్రైవేట్ వసతి గృహాల్లో (పీజీ) గ్రేటర్ బెంగళూరు ప్రాధికార అధికారుల తనిఖీలు కొనసాగుతున్నాయి. ప్రధానంగా అక్కడ నివసిస్తున్న వ్యక్తులకు వండిపెడుతున్న ఆహార పదార్థాలను గురించి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా వివిధ నగర పాలికెల పరిధిలో ఉన్న ఆరోగ్యాధికారులు తనిఖీలు చేపట్టారు. వంట గదుల్లో ఉన్న కూరగాయలు, ఫ్రిజ్‌లో ఆహార పదార్థాలను అధికారులు పరిశీలించారు. ప్రధానంగా కాడుగోడి ప్రాంతంలోని వైట్‌ఫీల్డ్ లేఅవుట్ ప్రాంతంలో ఉన్న అన్ని పీజీలను తనిఖీలు చేశారు. బయటి ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు, ఉద్యోగులు పీజీల్లో నివసిస్తున్న విషయం తెలిసిందే. కొన్ని పీజీలకు అనుమతులు లేని అంశాన్ని అధికారులు గుర్తించారు. పన్నులు చెల్లించని పీజీలతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వాటిని మూత వేయించారు. నాశిరకం ఆహార పదార్థాలు, కుళ్లిన కూరగాయలు వినియోగించే పీజీలను గుర్తించి నోటీసులు ఇచ్చి అనంతరం మూసివేస్తామని హెచ్చరించారు. అన్ని ప్రాంతాల్లో ఉన్న పీజీలను తనిఖీ చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

వీధి కుక్కల సంరక్షణ కేంద్రాలు

ఒక వీధిలో సంచరిస్తున్న కుక్కలు

బెంగళూరు (యలహంక) : సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు వీధి కుక్కలకు ప్రత్యేక సంరక్షణ కేంద్రాల ఏర్పాటుకు గ్రేటర్ బెంగళూరు ప్రాధికార నిర్ణయించింది. అందులో భాగంగా ప్రతి కుక్కకు ఆహారం కింద ఏడాదికి రూ. 3035 వ్యయం చేయాలని తీర్మానించారు. వీధి కుక్కలను గుర్తించి బంధించి ఆ కేంద్రాలకు తరలిస్తారు. అందు కోసం బెంగళూరు దక్షిణ నగర పాలికె టెండర్లను ఆహ్వానించింది. కేంద్రాల నిర్వహణకు ఎన్‌జీఓ సంస్థల నుంచి టెండర్ల ఆహ్వానించినట్లు అధికారులు తెలిపారు. ప్రాధికార అధికారులు వెల్లడించిన ప్రకారం నగరంలో 2.79 లక్షల వీధి కుక్కలు సంచరిస్తున్నాయి. వాటిల్లో సగం కుక్కలను బంధించి సంరక్షణ కేంద్రాలకు తరలించే పథకం సిద్ధం చేస్తున్నారు. ఆ కేంద్రాల వద్ద పశువైద్యులు, ఆహారం అందించే సిబ్బంది తదితరులను నియమిస్తారు. ప్రతి రోజు వీధి కుక్కకు ఆహారం అందించేందుకు రూ. 25 వ్యయం చేస్తారు. రెండు పూటలా ఆహారంలో కోడి మాంసం అందిస్తారు. సంరక్షణ కేంద్రాలను ఆయా నగర పాలికెల పరిధిలో గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

విశ్వవిద్యాలయాల్లో శాశ్వత ఉద్యోగాల భర్తీ

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రులు సుధాకర్, కృష్ణబైరేగౌడ తదితరులు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : విశ్వవిద్యాలయాల్లో శాశ్వత ఉద్యోగాలను త్వరలోనే భర్తీ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని ఉన్నత విద్యాశాఖ మంత్రి ఎం.సి.సుధాకర్ తెలిపారు. మంగళవారం బెంగళూరు నగర విశ్వవిద్యాలయం స్నాతకోత్తర కేంద్రాన్ని మంత్రులు సుధాకర్, కృష్ణబైరేగౌడ ప్రారంభించారు. ప్రభుత్వ పీయూ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శిలాఫలకాన్ని ప్రారంభించిన మంత్రి సుధాకర్ మాట్లాడారు. విశ్వవిద్యాలయంలో మౌలిక సౌకర్యాలను కల్పిస్తామని ఆయన తెలిపారు. మంత్రి కృష్ణబైరేగౌడ మాట్లాడుతూ నూతన స్నాతకోత్తర కేంద్రానికి స్థలం కేటాయిస్తామని, ఆసుపత్రి, క్రీడాప్రాంగణం నిర్మాణాలపై దృష్టి పెట్టామని తెలిపారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి బి.రమేశ్ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి విద్యార్థులకు చక్కని నాణ్యతతో ఉన్నత విద్య కోసం స్నాతకోత్తర కేంద్రం విద్యార్థులకు ఉపకరిస్తుందన్నారు. కొత్తగా జ్ఞాన శాల సృష్టికి విశ్వవిద్యాలయం పెద్ద పీట వేస్తున్నామన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్లు ఎ.నవీన్ జోసెఫ్, బి.రమేశ్‌కుడేనట్టి, ఆర్థికాధికారి ఎం.వి.విజయలక్ష్మి, స్నాతకోత్తర కేంద్రం డైరెక్టర్ రితికాసిన్హా, సిండికేట్ సభ్యులు, బాగలూరు గ్రామపంచాయతీ అధ్యక్షుడు ఎ.కెంపేగౌడ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాతికతతోనే మానసిక ప్రశాంతత

స్వామీజీ ఆశీర్వాదం పొందుతున్న హోంమంత్రి పరమేశ్వర్

తుమకూరు, న్యూస్ టుడే: భౌతికమైన జీవనానికి కేవలం సంపద మాత్రమే ముఖ్యం కాదని దానికి తోడు శివజ్ఞానం, జాగరూకత, ఆచరణలు ముఖ్యమని బాళెహొన్నూరు రంభాపురి వీర సోమేశ్వర జగద్గురువు అభిప్రాయపడ్డారు. నగరంలోని విశాలాక్షమ్మ, సదాశివయ్య సభాభవనంలో జగద్గురు పంచాచార్యుల సేవాట్రస్ట్ ఆశ్రయంలో ప్రారంభమైన ధనుర్మాస ఇష్టలింగ మహాపూజ జన జాగృతి ధార్మిక సమారంభానికి దివ్యసాన్నిధ్యం వహించి ఆశీర్వచనం పలికారు. సమారంభం ప్రారంభోత్సవంలో పాల్గొని స్వామీజీ ఆశీర్వాదం స్వీకరించిన రాష్ట్ర హోంమంత్రి, జిల్లా బాధ్యమంత్రి జి. పరమేశ్వర్ మాట్లాడుతూ మానసిక ప్రశాంతతకు ఆధ్యాత్మిక భావనలు అత్యావశ్యకమన్నారు. కార్యక్రమంలో నగర ఎమ్మెల్యే జ్యోతిగణేశ్, జగద్గురు పంచాచార్య సేవాట్రస్ట్ అధ్యక్షుడు టి.ఆర్.సదాశివయ్య అఖిల వీరశైవ మహాసభ జిల్లాధ్యక్షుడు ఎస్ పరమేశ్, విద్యావాహిని విద్యాసంస్థ కార్యదర్శి ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ సంరక్షణకు మారథాన్

విలేకర్లతో మాట్లాడుతున్న బల్లాళ్, వెంకటేశ్ తదితరులు

బెంగళూరు (క్రీడలు) : మణిపాల్ అకాడమీ ఆధ్వర్యంలో 2026 ఫిబ్రవరి 8న పచ్చదనం కాపాడేందుకు మారథాన్ పరుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని మణిపాల్ ఉప కులపతి జనరల్ ఎం.డి.వెంకటేశ్, ప్రొ ఛాన్సిలర్ హెచ్.ఎస్. బల్లాళ్ విలేకరులకు తెలిపారు. దేశ నలుమూలల నుంచి 20 వేల మంది, వారిలో వంద మంది అంతర్జాతీయ అథ్లెట్లు పాల్గొంటారన్నారు. రూ.25 లక్షల నగదు బహుమతి నిర్ణయించామన్నారు. ఐదు విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. 42 కిలోమీటర్ల ఫుల్ మారథాన్, 21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్, పది, ఐదు, మూడు కిలోమీటర్ల పరుగు పోటీలు, దివ్యాంగులకు ప్రత్యేక పోటీలు నిర్వహిస్తామన్నారు. ఇంగ్లాండ్, ఇథియోపియా, జర్మనీ, కెన్యా, మలేషియా, నేపాల్, శ్రీలంక నుంచి అథ్లెట్లు పాల్గొంటారని వారు వివరించారు.

మధుగిరి పాల శీతలీకరణ కేంద్రం పరిశీలన

తుమకూరు జిల్లా మధుగిరి తాలూకాలోని పాల శీతలీకరణ కేంద్రం, నందినీ ఉప కేంద్రాన్ని మంగళవారం తుముల్ అధ్యక్షుడు, పావగడ ఎమ్మెల్యే హెచ్.వి. వెంకటేశ్ సందర్శించి పాల నాణ్యత పరిశీలించారు. పాల ఉత్పత్తిదారులైన రైతులకు రబ్బర్ మ్యాట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మధుగిరి తుముల్ డైరెక్టర్ బి.నాగేశ్‌బాబు, పావగడ డైరెక్టర్ చంద్రశేఖరరెడ్డి, మాజీ కె.ఎం.ఎఫ్ డైరెక్టర్ కాంతరాజు తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, పావగడ

దొడ్డ బొమ్మయ్య సంతాప సభ

నివాళులర్పిస్తున్న పాత్రికేయులు

పావగడ, న్యూస్ టుడే : సంజెవాణి దినపత్రిక సీనియర్ పాత్రికేయుడు పావగడ తాలూకా రొప్పం గ్రామానికి చెందిన దొడ్డ బొమ్మయ్య శనివారం బెంగళూరులో గుండెపోటుతో కన్నుమూసిన విషయం తెలిసిందే. మంగళవారం స్థానిక విశ్రాంతి భవనంలో పావగడ పాత్రికేయులు, వివిధ సంఘ సంస్థల నాయకులు సంతాపసభ ఏర్పాటు చేశారు. దొడ్డ బొమ్మయ్య చిత్రపటానికి పుష్పార్చన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఆయన చిత్రపటాన్ని ఊరేగింపుగా అంబేద్కర్ విగ్రహం వరకు వెళ్లి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విలేకరులతో పాటు వివిధ సంఘ సంస్థల నాయకులు పాల్గొన్నారు.

దశల వారీగా ఉద్యోగ నియామకాలు : సీఎం

ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇస్తున్న పదాధికారులు

బెంగళూరు (యశ్వంత పుర), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఏర్పడిన ఉద్యోగ ఖాళీలను దశలవారీగా భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హామీ ఇచ్చారు. మంగళవారం ఇక్కడ విధానసౌధలో ప్రభుత్వ ఉద్యోగుల సాధన, నిరుద్యోగ పోరాట సమితి పదాధికారులు ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగ సమస్య పరిష్కారించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగ నియామకాల హామీ అమలు చేయాలని, వయోపరిమితి పెంచాలని ముఖ్యమంత్రిని కోరారు. రెండు లక్షల ఖాళీలను భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. ఉద్యోగ నియామకాలకు ఉన్న వయోపరిమితిని పొడిగిస్తామని స్పష్టం చేశారు.

'ప్రభుత్వం కన్నడ భాషకు ప్రాధాన్యమిస్తోంది'

ఈశ్వరఖండ్రేను సత్కరిస్తున్న మనోహర్, అనిత తదితరులు

బెంగళూరు (కెంగేరి) : కర్ణాటక నాడునుడి, జల, నేల సంరక్షణ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని అటవీశాఖ మంత్రి ఈశ్వర్‌ఖండ్రే తెలిపారు. మంగళవారం నగరంలోని మైసూరు ఎలెక్ట్రికల్ పరిశ్రమంలో నిర్వహించిన కన్నడ రాజ్యోత్సవాలను ఈశ్వరఖండ్రే, నిర్మాత సారా.గోవిందు, సీనియర్ సాహితీవేత్త తలకాడు చిక్కరంగేగౌడ, గ్యారంటీ పథకాల సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూరజ్‌హెగ్డె, పరిశ్రమ అధ్యక్షుడు ఎస్.మనోహర్, వ్యవస్థాపక డైరెక్టర్ సి.అనిత, కేపీసీసీ అధికార ప్రతినిధి లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాతృభాష తల్లితో సమానమని, ఆంగ్లభాష కావాలి.. కానీ మాతృభాషను మరువకూడదన్నారు. ఇక్కడ ప్రభుత్వం కన్నడభాషకు ప్రాధాన్యతనిస్తోందన్నారు. పాలనా వ్యవహారాలు కన్నడలోనే జరుగుతున్నాయన్నారు. దేశంలో ఏనుగుల సంఖ్య అధికంగా ఉన్న రాష్ట్రం కర్ణాటక, రెండో స్థానంలో పులులు, మూడో స్థానంలో చిరుతలు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర ఖండ్రేను నిర్వాహకులు సత్కరించారు. కేపీసీసీ సభ్యుడు జయసింహా, జనార్ధన్, కాంగ్రెస్ నాయకులు పరిసర రామకృష్ణ, సుధాకర్, ఆనంద్, ప్రకాశ్ పాల్గొన్నారు.

వినూత్న రీతిలో రైతు దినోత్సవం

రైతును సన్మానిస్తున్న మానం శశికిరణ్, ఉపాధ్యాయులు

పావగడ, న్యూస్ టుడే : జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలోని హెల్ప్ సొసైటీ, సేవా ట్రస్టు, అక్షయ బ్లూ జమ్ మాంటిస్సోరీ పాఠశాల ఆధ్వర్యంలో వినూత్న రీతిలో రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులను తాలూకాలోని కరెక్యాతనహళ్లి పొలాల్లోకి తీసుకెళ్లి పంటల సాగుకు రైతులు పడే కష్టాలను ప్రత్యక్షంగా తిలకించే అవకాశం కల్పించారు. రైతులు కె.పి.మల్లికార్జున, కెంపయ్య, దాసప్ప, అంజినప్ప లీలావతిలను పొలాల్లో సత్కరించారు. కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు మానం శశికిరణ్, పాఠశాల కార్యదర్శి మానం సంధ్యా శశికిరణ్, ఉపాధ్యాయురాలు భవ్య, నజరీన, సీమ, గానశ్రీ, అక్షర, విమల తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఇంటి ముందు ధర్నా చేస్తాం

విలేకర్లతో మాట్లాడుతున్న అతిథి అధ్యాపక ప్రతినిధులు

తుమకూరు, న్యూస్‌టుడే : కోర్టుకు ఇచ్చిన హామీని సైతం లెక్క చేయకుండా సుమారు 6000 మందిని తొలగించడం అన్యాయం..గత 20 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న తమ పట్ల నిర్లక్ష్య ధోరణి తగదని అతిథి అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ప్రతికాభవన్‌లో వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తమ పట్ల రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ చర్యలను తీవ్రంగా ఖండిస్తూ 2026 జనవరి 5న అతిథి అధ్యాపకుల సంక్షేమాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో సీఎం సిద్ధరామయ్య ఇంటి ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఫస్ట్‌గ్రేడ్ కళాశాలల అతిథి అధ్యాపకులతో పాటు ప్రాథమిక పాఠశాలల్లో కేపీఎస్ మ్యాగ్నట్ శాలల పేరిట వీధిలో పడిన 70 వేల మంది అతిథి ఉపాధ్యాయులతో కలసి ఐక్య పోరాటం చేయనున్నట్లు సంఘం ప్రతినిధులు లోకేష్, మంజునాథ్, రంగస్వామి, మనోహర్ తదితరులు తెలిపారు.

విద్యార్థులకు నైపుణ్య శిక్షణ కార్యశాల

కార్యశాలలో విద్యార్థులు, బోధకులు

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : విశ్వేశ్వరయ్య సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలోని ఇంజినీరింగ్ కళాశాలల మొదటి సెమిస్టర్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ కార్యశాలలను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ జి.శివమూర్తి తెలిపారు. సోమవారం నిర్వహించిన కార్యశాలలో ఆయన మాట్లాడుతూ విమర్శనాత్మక ఆలోచన, సంభాషణ చాతుర్యం, నాయకత్వం, స్వీయ నిర్వహణ, భావోద్వేగ మేధస్సు, వ్యక్తిత్వ వికాసం తదితరాలను విద్యార్థులు పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి పనినీ బాధ్యతగా స్వీకరించి, పూర్తి చేయడం, ఆబ్జెక్టివ్ విశ్లేషణ, సమయ పాలనకు పెద్దపీట వేయాలని సూచించారు. భారతీయ విజ్ఞాన సంస్థ ఆచార్యుడు కిరణ్ రమేశ్, కో-ఆర్డినేటర్లు గౌతమి, భవ్యశ్రీ, ఆచార్యులు, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

గవర్నర్‌తో అవార్డు అందుకుంటున్న గారపాటి రామకృష్ణ

గోవా గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం

బెంగళూరు (గ్రామీణం) : గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు చేతుల మీదుగా అఖిల భారత తెలుగు అకాడమీ అధ్యక్షుడు గారపాటి రామకృష్ణ సెలబ్రిటీ పురస్కారాన్ని అందుకున్నారు. కర్ణాటకలో తెలుగు ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నాలుగు దశాబ్దాలుగా సామాజిక, భాషా పరమైన కార్యక్రమాలను ఆయన నిర్వహిస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి కుల, మత, ప్రాంత బేధాలు లేకుండా విద్యా, ఆరోగ్య సామాజిక, ధార్మిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. వీరి సేవలను గుర్తించిన ప్రజాడైరీ పత్రిక గోవా గవర్నరు చేతుల మీదుగా అక్కడి లోక్ భవన్‌లో పురస్కారాన్ని ప్రదానం చేశారు. కార్యక్రమంలో పత్రిక ప్రతినిధి సురేశ్, ప్రతినిధులు పాల్గొన్నారు.

నేటి నుంచి నమోదు ప్రక్రియ

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : మద్దతు ధర కింద కందిని విక్రయించుకునే రైతులు బుధవారం నుంచి పేర్లు నమోదు చేసుకోవచ్చని జిల్లాధికారి పీఎన్ రవీంద్ర తెలిపారు. 80 రోజుల పాటు పేర్లు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఇక్కడ విలేకరులతో ఆయన మాట్లాడుతూ మరో 15 రోజుల్లోగా కంది కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. ప్రతి నాలుగు ఎకరాలకు ఒక క్వింటాల్ చొప్పున, సాగు విస్తీర్ణానికి అనుగుణంగా కందుల్ని కొనుగోలు చేస్తామని తెలిపారు. కొనుగోలుకు గరిష్ఠ పరిమితి ఉండదన్నారు. వివరాలకు చిక్కబళ్లాపురలోని కర్ణాటక రాష్ట్ర సహకార సమాఖ్యను సంప్రదించాలని ఆయన సూచించారు.

క్రికెట్‌కు కృష్ణప్పగౌతమ్ గుడ్‌బై

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : కర్ణాటక క్రీడాకారుడు కృష్ణప్పగౌతమ్ క్రికెట్‌కు నివృత్తి ప్రకటించారు. దేశీయ క్రికెట్ పోటీలతో పాటు భారత జట్టులో పాల్గొన్న ఈయన ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ప్రేక్షకుల మెప్పు పొందారు. కర్ణాటక క్రికెట్ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్‌ప్రసాద్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గౌతమ్ తన నిర్ణయాన్ని ప్రకటించారు. 37 ఏళ్ల గౌతమ్ 14 ఏళ్ల పాటు క్రికెట్ రంగంలో వివిధ పోటీల్లో పాల్గొన్నారు.

యేసుక్రీస్తు లోక సంరక్షకుడు

కేకు కోస్తున్న స్వామి డేనియేల్, సభ్యులు

బెంగళూరు (జాలహళ్లి), న్యూస్ టుడే : యేసుక్రీస్తు లోక రక్షణకు జన్మించిన చరితార్థుడని, అహింస, శాంతి సందేశాలతో మనుషులను తీర్చిదిద్దారని చర్చి వ్యవస్థాపకుడు రెవరెండ్ జి.బి. స్వామి డేనియేల్ పేర్కొన్నారు. కె.ఆర్. పుర సమీపంలోని టి.సి.పాళ్యలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ క్రీస్తు చూపిన మార్గంలో నడవాలన్నారు. తెలుగు క్రైస్తవ భక్తిగీతాలకు చిన్నారులు నృత్యంతో ప్రేక్షకులను అలరించారు. మేరీ డేనియన్ చక్కని పాటలను పాడారు. పేదలకు చీరలు, చిన్నారులకు బహుమతులు అందజేశారు.

రంగమందిరంలో గజ్జెపూజ నృత్య ప్రదర్శన

శ్రావ్యా కుమార్

బెంగళూరు (కెంగేరి) : నృత్య చూడామణి వైజయంతికాశి కూచిపూడి శిష్యురాలు చైనాకు చెందిన శ్రావ్యాకుమార్ గజ్జెపూజ నృత్య ప్రదర్శన ఈనెల 26న సాయంత్రం ఏడీఏ రంగమందిరంలో జరగనుంది. గజ్జెపూజ రంగప్రవేశానికి ముందు చేసే నృత్య కార్యక్రమం. సీనియర్ కూచిపూడి గురు నర్తకి పండితురాలు సాంస్కృతిక రాయబారి వైజయంతి కాశి మార్గదర్శకం వహిస్తారు. దశాబ్దాల పాటు ప్రదర్శనలు, బోధన, నృత్య దర్శకతం, కర్ణాటకలో కూచిపూడి నృత్యాన్ని ప్రాచుర్యంలోకి తీసుకోరావడంలో ఆమె ప్రధానపాత్ర పోషిస్తున్నారు.

482 మంది విదేశీ వలసదారులు

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : వేర్వేరు కారణాలతో కర్ణాటకలో తలదాచుకున్న 482 మంది విదేశీ వలసదారులను పోలీసులు గుర్తించారు. బెంగళూరు (344), బెంగళూరు గ్రామీణ జిల్లా (49), మంగళూరు (41), శివమొగ్గ (12), కోలారు (12), ఉడుపి (10), చిత్రదుర్గ (6), ఉత్తర కన్నడ (4), ధార్వాడ (2), తుమకూరు, కొడగులో ఒక్కొక్కరు చొప్పున దొరికిపోయారు. వారిని న్యాయస్థానాల ముందు హాజరు పరచి వారి దేశాలను పంపించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.

మారణాయుధాలతో దాడి

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : మన ఇద్దరి మధ్య వివాహేతర సంబంధం వద్దు అన్నందుకు దీప అనే మహిళ, తన అనుచరులతో కలిసి కార్తిక్ అనే వ్యక్తిపై మారణాయుధాలతో దాడి చేయించింది. దాడిలో తీవ్రంగా గాయపడిన కార్తిక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుని ఫిర్యాదుతో దీప, గీత అనే మహిళతో పాటు మరో వ్యక్తిని దొడ్డబెళవంగల ఠాణా పోలీసులు అరెస్టు చేసి, పరారీలో ఉన్న ఇతర నిందితుల కోసం గాలిస్తున్నారు.

పులుల గాలింపు నిలిపివేత

చామరాజనగర, న్యూస్‌టుడే : చామరాజనగర జిల్లాలోని గ్రామాల్లోకి పులులు వస్తున్నప్పటికీ, వాటిని గాలించే ప్రక్రియను అటవీశాఖ సిబ్బంది తాత్కాలికంగా నిలిపివేసింది. పులులను బంధించేందుకు బిళిగిరి రిజర్వ్ అటవీ విభాగం సిబ్బంది సిద్ధంగా ఉన్నప్పటికీ, జిల్లాలో ఇద్దరే పశు వైద్యులు ఉండడంతో గాలింపును నిలిపి వేశారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE: HINDUPUR
E.A. 31/2025 in E.P. 25/2020 IN O.S. 65/2015
Between:
H. Ravi Kumar ...DECREE HOLDER
AND
H.Thimmappa ...JUDGMENT DEBTOR
NOTICE TO RESPONDENTS No. 2 & No. 3
To,
R.2) Nethravathi D/o Late H.Thimmappa, W/o B.V.Thirmmaraju.
R.3) H.T.Manasa D/o Late H.Thimmappa, Both are R/o Balya Village, Puravara Hobli, Madhugiri Taluk, Karnataka State.
Where as the D.Hr have filed the above petition against the J.Dr by name H.Thimmappa. The said H.Thimmappa died on 18-3-2025. You No.2 & No.3 are legal heirs of said H.Thimmappa. Hence D.Hr added you No.2 & No.3 in this matter. The respondents No.2 & No.3 mentioned above residing in the given address. If you No.2 & No.3 have got any objection you No.2 & No.3 are may appear before this court at 10.30 A.M. On 02-01-2026 either in person or through an advocate and file you No. 2 & No. 3 objection. If you No.2 & No.3 fail to do so the matter will be decided exparte.
By order of the court
Counsel for the D.Hr.
H.Narasimha Murthy
Advocate, Hindupur

'దేశాభివృద్ధికి యువత సేవలందించాలి'

మంత్రి సంతోశ్‌లాడ్‌ను సత్కరిస్తున్న స్వామీజీలు, ప్రతినిధులు

చిత్రదుర్గం, న్యూస్‌టుడే : నేటి యువత సామాజిక మాధ్యమాలతో సమయాన్ని వృథా చేస్తున్నారని కార్మికశాఖ మంత్రి సంతోశ్‌లాడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఇక్కడ వాల్మీకి భవనంలో సంజీవని జీవరక్షక ట్రస్టు నిర్వహించిన కార్యక్రమంలో జీవరక్షక ప్రశస్తి స్వీకరించి మాట్లాడారు. యువతీ యువకులు అభివృద్ధి పనుల్లో పాల్గొనడం ద్వారా వ్యక్తిగతంగా ప్రగతి, దేశాభివృద్ధికి దోహదం చేయగలరన్నారు. చేతనైన విధంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో ఆధ్యాత్మిక గురువులు పండితారాధ్య స్వామీజీ, ఇమ్మడి సిద్ధరామస్వామీజీ, దినేశ్ అమ్మినమట్టు, సంజీవని జీవరక్షక ట్రస్టు అధ్యక్షుడు రంగస్వామి, కార్యదర్శి సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హారతి మహోత్సవం

ఆంజనేయస్వామి దర్శనానికి హారతులతో వస్తున్న భక్తులు

శిర (తుమకూరు), న్యూస్‌టుడే : స్థానిక ఆంజనేయ స్వామి, దుర్గాదేవి పాదాల దర్శనానికి మంగళవారం భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేశారు. దర్శనంతో పాటు పూజా కైంకర్యాలు నెరవేర్చి హారతులిచ్చి మొక్కుకున్నారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి సైతం డిసెంబరు మూడోవారం ఆంజనేయస్వామి దేవాలయంలో హారతి మహోత్సవం అత్యంత వైభవంగా ఆచరించి తరించారు. స్వామికి, దుర్గమ్మ తల్లి పాదాలకు ప్రత్యేకమైన పూజా కైంకర్యాలు సమర్పించారు. శిర, చుట్టుపక్కల గల గజమారనహళ్లి, కల్లుకోటే, ఓజుగుంటే, ఆదలూరు, కొట్ట, రంగాపుర, బూతప్పన గుడి, వన్నేనహళ్లి, మేకేరహళ్లి చిక్కనహళ్లి యలియూరు కడవిగెరె తదితర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు.

GRB Sign of purity presents
51st ANNUAL CAKE SHOW
12th Dec to 4th Jan 2026 | Tripura Vasini, Palace Grounds, Bengaluru

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

ఒక్కటవుతున్న నూతన జంటలు

కల్యాణ వైభోగమే!

సిరివార,(మాన్వి): నాగడదిన్ని యరమరాస్‌లోని వీరభద్రయ్య తాత 39వ జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని ఉచిత సామూహిక వివాహాలు నిర్వహించారు. నీలగల్ బృహన్మఠం డాక్టర్ పంచాక్షరి శివాచార్య స్వామీజీ నూతన జంటలను ఉద్దేశించి మాట్లాడుతూ దాంపత్య జీవితంలోకి అడుగిడుతున్న కొత్త జంటలు ఆదర్శ సంసార జీవనాన్ని సాగించాలన్నారు. పెద్దల పట్ల గౌరవంతో నడుచుకోవాలన్నారు. ప్రముఖులు బెట్టప్పతాత, మంత్రతాతయ్య, అమరేశప్ప, భీమనగౌడ, బసవరాజప్ప, శరణబసవ, మహాదేవప్ప, రామణ్ణ, హంపనగౌడ తదితరులు పాల్గొన్నారు.

అధ్యయన విభాగం కోసం వినతి

రాయచూరు, న్యూస్‌టుడే: వాల్మీకి విశ్వవిద్యాలయంలో ఆదికవి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని, అధ్యయన విభాగాన్ని, వస్తు సంగ్రహాలయాన్ని స్థాపించాలని వాల్మీకి నాయక్ సమితి విభాగం అధ్యక్షుడు వెంకటేష్ నాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన మంగళవారం పత్రికా భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేటి తరానికి రామాయణం గురించి తెలుసుకునేందుకు బాల, అయోధ్య, అరణ్య, కిష్కింద, సుందర, ఉత్తర కాండల పుస్తకాలు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ డిమాండ్ల పట్ల సర్కారు వేగంగా స్పందించేందుకు జిల్లాలోని ఎస్టీ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిపై ఒత్తిడి తేవాలని విన్నవించారు. సమావేశంలో ప్రతినిధులు రాఘవేంద్ర, సిద్ధలింగ, మహదేవ, వీరేశ్, కాశి పాల్గొన్నారు.

లబ్ధిదారుల జాబితా పంపడంలో జాప్యం

న్యాయం చేయాలంటూ నినాదాలిస్తున్న మహిళలు

రాయచూరు, న్యూస్‌టుడే: ప్రత్యేక వర్గం పరిధిలోని పేదలకు స్థలాల మంజూరులో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ 'రాయచూరు మురికివాడ నివాసితుల వేదిక' ధర్నాకు దిగింది. జిల్లా పాలనాధికారి కార్యాలయం వద్ద మంగళవారం చేపట్టిన ఆందోళనలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. అధ్యక్షుడు జనార్దన్ హళ్లిబెంచి, ఘటనా కార్యదర్శి బసవరాజ హాసూరు మాట్లాడుతూ ఇళ్లల్లో పనిచేసే మహిళలు, వితంతువులు, వీధి వ్యాపారులు, దివ్యాంగులు, సఫాయి కర్మచారులు, అలెమారిల్లో సొంత గృహం లేని వారికి స్థలాలు కేటాయించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు వెల్లడించారు. దీంతో నిరుపేదలు 17 నెలల క్రితం నగర పాలక సంస్థకు దరఖాస్తు చేశారని, అయితే ఇంత వరకూ అతీగతీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారుల జాబితాను జిల్లా పాలనా యంత్రాంగానికి అధికారులు పంపక ఉదాసీన వైఖరిని అవలంబిస్తున్నారని వాపోయారు. అర్హుల పేర్లను తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు. సమగ్రంగా పరిశీలించి త్వరగా జాబితాను పంపాలని, ప్రభుత్వ స్థలం అందుబాటులో లేకపోతే ప్రైవేటు భూమిని కొనుగోలు చేసి వేగంగా స్థలాలను పంపిణీ చేయాలని జిల్లా పాలనాధికారిపై ఒత్తిడి తెచ్చారు. ప్రతినిధులు నూరజాన్, మహేశ్, పవన్, మాధవరెడ్డి, రాజశేఖర్, నితీన్, జంబణ్ణ, చంద్రశేఖర్, నాగరాజ్ హాజరయ్యారు.

తుంగభద్ర రక్షణకు మహా పాదయాత్ర

సింధనూరు, న్యూస్‌టుడే: ప్రజల జీవనాడి తుంగభద్ర జలాశయం రక్షణకు బృహత్ పాదయాత్ర ప్రారంభం కాబోతోంది. ఈ మేరకు సింధనూరు టౌన్ హాల్‌లో మంగళవారం జరిగిన ముందస్తు సమావేశంలో వివిధ పార్టీల నాయకులు, మఠాధిపతులు, అనేక వర్గాల ప్రజలు దీని రూపురేఖల అంశాలపై సుదీర్ఘ చర్చలు జరిపి నిర్ణయం తీసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే బాదర్లి హంపనగౌడ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. తీవ్రంగా కలుషితమైపోతున్న తుంగభద్రను రక్షించుకోవడం తక్షణ కర్తవ్యం. తదుపరి తరానికి దీనిపై అవగాహన కల్పించాలన్న దానిపై సుదీర్ఘంగా చర్చించారు. నిర్మల తుంగభద్ర అభియాన్ పేరిట 'జల జాగృతి-జన జాగృతి పాదయాత్ర'ను ఈ నెల 27న గంగావతి సమీపంలోని కిష్కింద నుంచి ప్రారంభించి జనవరి నాలుగున మంత్రాలయంలో ముగిసేలా ప్రణాళిక సిద్ధం చేశారు. సింధనూరుకు ఈ యాత్ర 29న ప్రవేశించి 30న ముందుకు సాగుతోంది. దిల్లీకి చెందిన రాష్ట్రీయ స్వాభిమాన్ ఆందోళన, శివమొగ్గకు చెందిన పర్యావరణ ట్రస్ట్, నిర్మల తుంగభద్ర అభియాన్ సమితి ఈ యాత్రను విజయవంతం చేయాలని యోచిస్తున్నాయి. దీనికి అందరి సహకారం కావాలని ఎమ్మెల్యే బాదర్లి, మాజీ ఎంపీ కె.విరుపాక్షప్ప సింధనూరు కార్యక్రమంలో ప్రజలను అభ్యర్థించారు. రంభాపురి శాఖామఠం సోమనాథ శివాచార్యులు మాట్లాడుతూ ఈ ఏడాది రెండో పంటకు సాగునీరు లేకుండా చేసి, పరిశ్రమలకు మాత్రం ఏడాది పూర్తిగా జలాశయంలోని నీటిని అందించడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు వినియోగించే పురుగు మందుల ప్రమాదం కంటే తుంగభద్ర నదిలోకి పరిశ్రమలు వదిలే వ్యర్థాలే అత్యంత విషపూరితంగా మారాయని.. ఇవన్నీ ఈ ఆందోళనలో భాగం కావాలని గుర్తు చేశారు. ప్రముఖులు యద్దలదొడ్డి మహాస్వామి, బెళగుర్కి హనుమాన్ గౌడ, బసవరాజ్‌పాటిల్ వీరాపూరు, ఆర్.తిమ్మయ్యనాయక్, బూరుగుపల్లి శ్రీహర్ష పాల్గొన్నారు.

తుంగభద్ర పాదయాత్ర ప్రచార పత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బాదర్లి, మాజీ ఎంపీ కేవీ

ఏఈఈ కార్యాలయం, ఇళ్లల్లో లోకాయుక్త తనిఖీలు

ఐడీఎస్ఎంటీ లేఅవుట్లోని ఇంట్లో సోదా

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లాలో లోకాయుక్త అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించారన్న ఫిర్యాదులు రావడంతో మంగళవారం ఉదయం గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ (సింధనూరు) అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ) విజయలక్ష్మి పనిచేసే కార్యాలయం, నివాసంపై దాడులు చేశారు. రాయచూరులో ఆమె నివసిస్తున్న ఐడీఎస్ఎంటీ లేఅవుట్, గంగా పరమేశ్వరి లేఅవుట్లోని రెండు గృహాల్లో సోదాలు చేశారు. చర స్థిరాస్తులు, భూములు, బంగారు ఆభరణాల దాఖలాలు, బ్యాంకు ఖాతాలను పరిశీలించారు. వివిధ ప్రాంతాల్లో భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. రాయచూరు లోకాయుక్త ఎస్పీ సతీష్ మార్గదర్శకంలో కొప్పళ అధికారులు తనిఖీలు నిర్వహించారు. సోదాల వివరాలు వెల్లడించేందుకు ఇన్‌స్పెక్టర్లు నిరాకరించారు. దాడుల సమయంలో ఆమె రాయచూరులో లేరని సమాచారం.

ఏఈఈ విజయలక్ష్మి

ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలు నేర్పే క్రీడ

రాయచూరు, న్యూస్‌టుడే: రాయచూరు తాలూకా శక్తినగర్ బసవ కల్యాణ మంటపంలో 'పెన్‌కాక్ సిలాట్' జిల్లా స్థాయి టోర్నీ మొదలైంది. కేపీసీఎల్(కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్) సహాయక కార్యనిర్వాహక ఇంజినీర్ మహేశ్ పోలీస్ పాటిల్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆగ్నేయ ఆసియా ప్రాంతంలోని సంప్రదాయ కళగా గుర్తింపు పొందిన పెన్‌కాక్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆత్మరక్షణకే కాక శారీరక దృఢత్వం, ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలను నేర్పే ఈ ఆటను పిల్లలు ఆడేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. పెన్‌కాక్ సిలాట్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు లక్ష్మి మాట్లాడుతూ అంతర్జాతీయ, జాతీయ ఆటల్లో ఈ క్రీడను చేర్చినట్లు వెల్లడించారు. ఉపాధ్యక్షురాలు సుజాత, సంయుక్త కార్యదర్శి బసవనగౌడ, కేపీసీఎల్ కెమిస్ట్ విభాగం అధ్యక్షుడు గౌతమ్ కట్టమని, గుత్తేదార్ శరణగౌడ పాల్గొన్నారు. ముదగల్ రెహమాన్, లక్ష్మి ఫిటనెస్ బృందం, డీఏవీ పాఠశాల, గంజళ్లి, యడ్లాపూరు ప్రభుత్వ బడులు విద్యార్థుల మధ్య రసవత్తర పోరు సాగింది.

పోటీకి సిద్ధమైన విద్యార్థులు

అవినీతిని అరికట్టాలని ధర్నా

జానేకల్ తాలూకా పంచాయతీ వద్ద ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

మాన్వి,న్యూస్‌టుడే: జానేకల్ గ్రామ పంచాయతీ పరిధిలో 15వ ఆర్థిక యోజన కింద చేపట్టిన పనుల్లో అవకతవకలపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాలు, గ్రామస్థుల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అవినీతికి పాల్పడిన పంచాయతీ అభివృద్ధి అధికారిణి శారదను విధుల నుంచి తొలగించాలన్నారు. ఆమె నుంచి ప్రభుత్వ సొత్తు రాబట్టాలని కోరారు. అదే విధంగా ఇతర పంచాయతీల పరిధిలో చేపట్టిన 15వ ఆర్థిక యోజన కింద చేసిన పనులపై తనిఖీ చేపట్టాలని డిమాండ్ చేశారు. దేవిపుత్ర గవిగట్, రమేశ్ కరేగుడ్డ, కరియప్ప నక్కుంది, భీమరాయ, ముత్తణ్ణ, హుసేనప్ప, మారేశ్, అమరేశ్‌నాయక్, బుడకప్ప, నాగరాజ్, శాంతకుమార్, చన్నప్ప, మౌనేశ్, మరిస్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పీయూసీ ఉత్తమ ఫలితాలే లక్ష్యం

మాన్వి, న్యూస్‌టుడే: జిల్లా పంచాయతీ, తాలూకా పంచాయతీల ఆధ్వర్యంలో బాగలవాడ ప్రభుత్వ పదవీ పూర్వ కళాశాల్లో పీయూసీ ఫలితాల బలవర్ధన మార్గదర్శన కార్యశాలను నిర్వహించారు. విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకునేందుకు క్రమబద్ధంగా అభ్యసించడం, ముఖ్యాంశాలు రాసిపెట్టుకోవడం, బృంద అధ్యయనం తదితరాలు చేపట్టాలన్నారు. తాలూకా సంయోజకురాలు డాక్టర్ జ్ఞానసుందరి, డాక్టర్ శివరాజ్, ప్రిన్సిపల్ కస్తూరప్పశెట్టి, గురుబసవ విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.

అక్రమార్కులపై చర్యలేవీ?

మాన్వి, న్యూస్‌టుడే: రూ.కోట్ల విలువ చేసే కంకరను అక్రమంగా సుచితా మిలేనియం ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్‌కు కట్టబెట్టిన జిల్లా గనులు భూగర్భ శాఖాధికారులపై చర్యలు తీసుకోవాలని సదరు క్వారీలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సామాజిక కార్యకర్త గురురాజ్ నాగలాపూర్ డిమాండ్ చేశారు. స్థానిక పత్రికాభవనంలో ఆయన వివిధ సంఘాలు, సంస్థల నిర్వాహకులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తాలూకా లోని నీర్‌మాన్వి సమీపంలో బెట్టదూరు వద్ద సుచితా సంస్థకు మైనింగ్ నిమిత్తం 3ఎకరాలను కేటాయించగా ఇప్పటికే 7ఎకరాలకు పైగా తవ్వేశారని దీనిపై అనేకసార్లు ఫిర్యాదు చేయగా రాష్ట్ర అధికారులు వచ్చి తనిఖీ చేశారన్నారు. ఈ క్రమంలో రూ.1,88,30,000 మేరకు జరిమానా విధించిందన్నారు. సదరు సంస్థ కేవలం రూ.32 లక్షలు మాత్రమే చెల్లించి యథావిధిగా అక్రమంగా మైనింగ్ చేస్తుందని దీనికి జిల్లా అధికారులు సహకరిస్తున్నారని ఆరోపించారు. అధికారులు ముత్తప్ప, గోపీకృష్ణపై చర్యలు తీసుకోవాలని, సుచితా సంస్థ క్వారీమైనింగ్ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

మహిళా రైతు మృతికి ఎమ్మెల్యే సంతాపం

కానిమిల్లి సత్యవతి

సిరివార,(మాన్వి): జాలాపూర్(సూర్యనారాయణ) క్యాంపునకు చెందిన మహిళా రైతు, కమ్మవారి సంఘం సంచాలకుడు మార్కండేయులు తల్లి కానిమిల్లి సత్యవతి (78) కన్నుమూశారు. ఆమె గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం మధ్యాహ్నం ఆసుపత్రిలో చికిత్స ఫలించక మృతి చెందారు. ఆమె మృతి పట్ల ఎమ్మెల్యే హంపయ్యనాయక్, జిల్లాలోని వివిధ కమ్మసంఘాల అధ్యక్షులు, సభ్యులు, తెలుగు ప్రముఖులు సంతాపం ప్రకటించారు. బుధవారం ఉదయం ఆమె అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

జోహాన్.. ఓ జ్ఞాన కెరటం!

తల్లిదండ్రులతో జోహాన్ ఓఝిల్

మంగళూరు, న్యూస్‌టుడే : మంగళూరుకు చెందిన జోహాన్ ఓఝిల్ వయస్సు కేవలం ఒక ఏడాదిపై పది నెలలే! ఇప్పటికే మూడు రికార్డులను తన ఖాతాలో వేసుకుని ఔరా.. అనిపించాడు. అశోకనగర నివాసులు మహ్మద్ తంజిల్, మెహ్రోజ్ దంపతుల కుమారుడు జోహాన్‌కు చక్కని జ్ఞాపక శక్తి ఉంది. ఒక విషయాన్ని వింటే చాలు దాన్ని జ్ఞాపకం ఉంచుకుని, అడిగినప్పుడు ఠక్కున చెబుతాడు. అతనికి 14 నెలల వయసు ఉన్నప్పుడు బాలుని జ్ఞాపకశక్తిని దంపతులు గుర్తించారు. అతనికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చేందుకు ఫ్లాష్ కార్డులు, కొన్ని పుస్తకాలను ఇంటికి తెచ్చుకున్నారు. వాటిని చూస్తూ ఆయా దేశాలు, గ్రహాలు, ప్రపంచంలోని వింతలు, ఆయా రంగాలకు చెందిన ప్రముఖులు, ప్రకృతి చిత్రాలు, హిందీ, ఆంగ్ల అక్షరమాలను ఠక్కున గుర్తు పడుతూ వచ్చాడు. ఇతని ప్రతిభను గుర్తించిన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, నోబుల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రమాణ పత్రాలు అందజేశాయి. ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు జోహాన్‌ను 'సూపర్ ట్యాలెంటెడ్ కిడ్-వన్ ఇన్ ఏ మిలియన్' అని ప్రశంసించింది.

NOBEL WORLD RECORDS
CERTIFICATE
"YOUNGEST CHILD DEMONSTRATING EXCEPTIONAL COGNITIVE AND LINGUISTIC ABILITIES BY IDENTIFYING MORE THAN 250 FLASHCARDS INCLUDING OBJECTS, ANIMALS,NATURE,COUNTRIES, AND DAILY LIFE CONCEPTS AT THE AGE OF 1 YEAR AND 8 MONTHS"
was achieved by
MR. ZOHAN OZIL (Age: 2 yrs)
from Mangaluru, Karnataka, India on
21st OCTOBER 2025
Considered as New World Record and registered in the Nobel World Records registry.
AMAZING

రికార్డు ప్రమాణ పత్రం

నేడు వినియోగదారుల దినోత్సవం

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బుధవారం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఆచరించనున్నట్లు ఆహార పౌర సరఫరాల శాఖ ఉప నిర్దేశకుడు నజీర్ అహ్మద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల భవనంలో ఉదయం 10 గంటలకు జిల్లా పాలనాధికారి నీతిష్ ప్రారంభిస్తారని, వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు సురేంద్రకుమార్ అధ్యక్షత వహిస్తారని తెలిపారు. ముఖ్య అతిథులుగా జడ్పీ సీఈవో ఈశ్వరకుమార్, జిల్లా న్యాయసేవల ప్రాధికార సభ్య కార్యదర్శి సాత్విక్, నగర పాలక సంస్థ కమిషనర్ జుబిన్ మహాపాత్ర హాజరుకానున్నారని వివరించారు.

తాలూకాలో ఈ-పోతి ఆందోళన

రాయచూరు, న్యూస్‌టుడే: తాలూకా పరిధిలో బుధవారం ఈ-పోతి(ఆస్తి బదలాయింపు) ఆందోళన నిర్వహిస్తామని తహసీల్దార్ సురేష్ వర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయచూరులోని తహసీల్దార్ కచేరి, దేవసూగూరు, కల్మల, చంద్రబండ, యరగేరా, గిల్లేసూగూరు నాడా కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని వెల్లడించారు. ప్రజలు అవసరమైన దాఖలాలతో హాజరు కావాలని సూచిస్తున్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

23-12-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1612.98	1628.17
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	120	933
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	16,338	7,409
నీటి నిల్వ (టి.ఎం.సి)	43.787	87.346

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

పట్టాలెక్కిన కొత్త మెట్రో

ఆర్‌వీరోడ్డు నుంచి బయలుదేరిన కొత్త రైలు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాజధాని నగర పరిధి పసుపు పచ్చ నడవా (ఎల్లో కారిడార్) ఆర్‌వీ రోడ్డు-బొమ్మసంద్ర మధ్య ఆరో పైలెట్ రహిత మెట్రో రైలు సంచారం మంగళవారం ఉదయం ప్రారంభమైంది. ఈ మార్గంలో ప్రస్తుతం ఈ తరహా ఐదు రైళ్లు పరుగులు తీస్తున్న విషయం తెలిసిందే. ఆరో రైలు సంచారం ప్రారంభంతో ఇకపై 13 నిమిషాలకు ఓ రైలు అందుబాటులోకి రానున్నట్లు బీఎంఆర్‌సీఎల్ అధికారులు తెలిపారు. ఇదివరకు 15 నిమిషాల గడువు పట్టేది. 19.5 కిలోమీటర్ల పరిధి ఐటీ- బీటీ కారిడార్ ప్రాంతంలో సంచరిస్తున్న మెట్రో రైల్లో నిత్యం లక్ష మంది ప్రయాణిస్తున్నారు. సమయం తక్కువ కావడంతో ప్రయాణికుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. వీటికి అనుగుణంగా ఆయా మెట్రో స్టేషన్ల నుంచి బీఎంటీసీ వివిధ ప్రాంతాలకు బస్సులు నడుపుతోంది.

చిన్నస్వామికి పెద్ద కష్టం

క్రికెట్ పోటీకి నిరాకరణ

బెంగళూరులోని చిన్నస్వామి క్రికెట్ ప్రాంగణం

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : రాజధాని నగర నడిబొడ్డున చిన్నస్వామి క్రీడాప్రాంగణానికి పట్టిన గ్రహణం.. ఇంకా వీడనేలేదు. బుధవారం నుంచి ప్రారంభం కావాల్సిన విజయ్‌హజారే ట్రోఫీ క్రికెట్ పోటీ నిర్వహణకు ఈ ప్రాంగణాన్ని ఎంచుకున్న క్రికెట్ సంఘానికి చేదు అనుభవం ఎదురైంది. పోటీలకు అనుమతి ఇవ్వలేమని బెంగళూరు నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్ మంగళవారం స్పష్టం చేశారు. క్రికెట్ పోటీల నిర్వహణపై గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) ముఖ్య కమిషనర్ మహేశ్వరరావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన సమితి.. 'చిన్నస్వామి'లో పోటీల నిర్వహణకు అనుమతి ఇవ్వకూడదని తీర్మానించింది. సోమవారం సాయంత్రం జీబీఏ కమిషనర్ మహేశ్వరరావు, పోలీసు, అగ్నిమాపకదళం, పీడబ్ల్యూడీ, బెస్కాం అధికారులు స్టేడియం పరిశీలించి, లోపాలను గుర్తించారు. సౌకర్యాలు సరిగాలేవని, భద్రత దృష్ట్యా పోటీలను నిర్వహించేందుకు అనుమతి అసాధ్యమని తేల్చారు. ప్రేక్షకులు లేకుండానే పోటీలు నిర్వహించేందుకు కర్ణాటక క్రికెట్ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్‌ప్రసాద్ ప్రతిపాదించినా.. భద్రత కారణాల దృష్ట్యా అంగీకరించలేదు. దాంతో విజయ్‌హజారే క్రికెట్ పోటీలు దేవనహళ్లి మైదానంలో బుధవారం ప్రారంభిస్తారు. తొలి పోటీలో ఆంధ్రప్రదేశ్-దిల్లీ జట్లు తలపడతాయి. రిషబ్‌పంత్ నాయకత్వంలో దిల్లీ జట్టు తరపున విరాట్‌కోహ్లీ, తదితర స్టార్ ఆటగాళ్లు పాల్గొంటున్నారు.

రేవునగరిలో భారీ నౌక

పోర్టుకు వచ్చిన విలాసవంతమైన క్రూయిజ్

మంగళూరు, న్యూస్‌టుడే : నవ మంగళూరు బందరు ప్రాధికారలోని పోర్టుకు ఈ సీజన్‌లో మొదటి విలాసవంతమైన క్రూయిజ్ ఎంఎస్ సెవెన్ సీస్ న్యావిగేటర్ మంగళవారం ఉదయం పర్యాటకులతో చేరుకుంది. ఈ క్రూయిజ్‌లో 360 మంది సిబ్బంది, 450 మంది ప్రయాణికులు ఉన్నారు. మంగళూరు కస్టమ్స్ కమిషనర్ వినితా శేఖర్, ఇతర అధికారులు విదేశీ ప్రయాణికులకు స్వాగతం పలికారు. సెల్ఫీలు తీసుకునేందుకు పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన మంగళూరు యక్షగాన కళాకారుని చిత్రం, ఆయుష్ సచివాలయం నెలకొల్పిన ధ్యాన కేంద్రం, రేవులో అందుబాటులోకి తీసుకువచ్చిన వైఫై సదుపాయాలను పర్యాటకులు వినియోగించుకున్నారు. కార్కళలోని గోమతేశ్వరుడు, మూడుబిదరి వెయ్యి స్తంభాల బసది, సోన్స్ ఫార్మ్, పిలికుళ నిసర్గధామ, హస్తకళా గ్రామం, కుద్రోళి గోకర్ణనాథ దేవాలయం, సెయింట్ అలోషియస్ చాపెల్, స్థానిక విపణి వీధులు, ట్రినిటీ హౌస్ తదితర ప్రాంతాలకు పర్యాటకులను బస్సుల్లో తీసుకువెళ్లారు. సాయంత్రానికి వారు పోర్టుకు చేరుకోగా.. ఇక్కడి నుంచి క్రూయిజ్ కొచ్చిన్ వైపు బయలుదేరి వెళ్లింది.

వాయుసేనకు మెరుపు శిక్షణ

సమావేశంలో పాల్గొన్న వాయుసేన అధికారులు

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : భారతీయ వాయుసేనలో శిక్షణ విభాగం కమాండర్లకు నిర్వహించిన సదస్సు మంగళవారం ముగిసింది. శిక్షణ, మారుతున్న అవసరాలకు వినియోగించకుంటున్న సాంకేతికత, పాలన విభాగం నుంచి తీసుకోవలసిన చర్యలపై ఎయిర్ మార్షల్ తేజిందర్ సింగ్ అధికారులతో సమీక్షించారు. ఎప్పటికప్పుడు కొత్త మార్గాలను ఎంచుకుని, మెరుగైన శిక్షణ కొనసాగించాలని నిపుణులకు సూచించారు. శిక్షణ సమయంలో ఎదురవుతున్న సవాళ్లను పరిష్కరించుకునే విధానాలను సీనియరు సభ్యులు వివరించారు. ఎయిర్ వారియర్లు, వారి కుటుంబాలకు అందుబాటులో ఉన్న సంక్షేమ కార్యక్రమాలను వినియోగించుకోవాలని తేజిందర్ సింగ్ ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు.

(c) eenadu

రెండు రాష్ట్రాలకూ న్యాయం జరగాలి

సింగ్‌దేవ్ అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం సమావేశం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మహానదిపై ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లకు సమాన హక్కులున్నాయని, రెండు రాష్ట్రాలకూ సమాన న్యాయం జరగాలని మంత్రివర్గ ఉపసంఘం అభిప్రాయపడింది. మహానది జల వివాదం పరిశీలనకు రాష్ట్ర ప్రభుత్వం ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్ అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. మంగళవారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవాభవన్‌లో సమావేశం జరిగింది. సింగ్‌దేవ్‌తోపాటు మంత్రులు సురేష్‌పూజారి, పృథ్వీరాజ్ హరిచందన్, సంపద్ స్వయిన్, ప్రభుత్వ చీఫ్‌విప్ సరోజ్‌కుమార్ ప్రధాన్, ఎమ్మెల్యేలు నిరంజన్ పూజారి (బిజద), సోఫియా ఫిర్దోస్ (కాంగ్రెస్), జయనారాయణమిశ్ర (భాజపా)లు పాల్గొన్నారు. అయిదు అంశాలపై స్థూలంగా చర్చ జరిగింది. వేసవిలో పొరుగు రాష్ట్రం నీరు ఆపకూడదని, ఏకపక్షంగా ఆనకట్టల నిర్మాణాలు చేపట్టరాదని, వ్యవసాయం, మంచినీటి సరఫరా తర్వాతే పరిశ్రమలకు నీరు విడుదల చేయాలని, వానాకాలంలో అవగాహన, ముందస్తు సూచనల మేరకు జలాశయాల గేట్లు తెరవాలని సభ్యులు సూచించారు. ప్రస్తుతం వివాదం ట్రైబ్యునల్ పరిశీలనలో ఉన్నందున రెండు రాష్ట్రాలు అవగాహనతో ముందుకెళ్లాలని, ఏకాభిప్రాయానికి వచ్చి ట్రైబ్యునల్‌కు తెలియజేయాలని సమావేశంలో నిర్ణయించారు. రాజకీయ పరిష్కారం ఉత్తమమని, ఇచ్చిపుచ్చుకునే రీతిలో రెండు రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవాలని కోరుతూ తీర్మానించారు.

బాల్యవివాహాలు, మూఢాచారాలపై ఉద్యమించాలి

వేదికపై ఉపముఖ్యమంత్రి ప్రభాతికి మొక్క అందజేస్తున్న శోభాశర్మ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంలో బాల్య వివాహాలు, చేతబడుల పేరిట మహిళలపై వేధింపులు అత్యంత దురదృష్టకరమని, మహిళా స్వయం సహాయక సంఘాలు (ఎస్‌హెచ్‌జీ) దీనిపై చైతన్యపరిచి ఉద్యమించాలని మహిళా, శిశు సంక్షేమశాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ పిలుపునిచ్చారు. మంగళవారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్ కన్వెన్షన్ హాల్‌లో బాల్యవివాహాలు, మూఢాచారాల నిర్మూలనకు సంబంధించి ఎస్‌హెచ్‌జీ మహిళలకు శిక్షణ శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభాతి మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో వ్యాధులు సోకితే మంత్రగాళ్లను ఆశ్రయిస్తున్నారని, మహిళలు చేతబడి చేస్తున్నారని ఆరోపిస్తూ వారిని హింసిస్తున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయన్నారు. మరోవైపు అవగాహన లేమితో బాల్య వివాహాలూ జరుగుతున్నాయని, అన్నిరంగాల్లో ముందంజ వేస్తున్న ఎస్‌హెచ్‌జీలు దీన్ని సవాల్‌గా తీసుకుని అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శోభాశర్మ, సహాయ కార్యదర్శి సుచిత్రా పట్నాయక్, సంచాలకురాలు మోనాక్షి బెనర్జీ, శిశు సంక్షేమశాఖ నిపుణులు పాల్గొన్నారు.

కొత్త మున్సిపాలిటీలు, ఎన్‌ఏసీలకు ఉత్తర్వులు

భువనేశ్వర్, బ్రహ్మపుర బజారు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 7 మున్సిపాలిటీలు, 24 ఎన్‌ఏసీలను ఏర్పాటు చేస్తామని ఈ ఏడాది ఆగస్టు 31న ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి ప్రకటించారు. ఇందుకు అనుగుణంగా సోమవారం రాత్రి ఉత్తర్వులు విడుదల అయ్యాయి. జనవరి 1 నుంచి అమల్లోకి రానుంది.

గంజాం జిల్లాలో మూడు పురపాలక సంఘాలు

గంజాం జిల్లాలోని అస్కా, ఛత్రపురం, కవిసూర్యనగర్, భంజనగర్, పొలసరా ఎన్‌ఏసీ ప్రాంతాలు మున్సిపాలిటీలవుతాయని ఇదివరకు ప్రకటించారు. తర్వాత జీఓలో ఛత్రపురం, అస్కాలను మినహాయించారు. మయూర్‌భంజ్‌లోని కరంజియా, బౌద్ధ్ జిల్లా కేంద్రం మున్సిపాలిటీ హోదా పొందాయి. దీంతో జిల్లాలో మున్సిపాలిటీల సంఖ్య అయిదుకు చేరింది.

24 ఎన్‌ఏసీలు

24 కొత్త ఎన్‌ఏసీల్లో గంజాం జిల్లాలోని పాత్రపురం, జగన్నాథప్రసాద్, అనుగుల్‌లోని పలలహడ, బాలేశ్వర్‌లోని సములియా, బరగఢ్‌లోని సొహెలా, భద్రక్‌లోని తిహిడి, ధుసురి, కటక్‌లోని సాలెపూర్, బడాంబ, నరసింగపూర్, ఢెంకనాల్‌లోని గొందియా, కలహండిలోని నర్లా, జయపట్నా, ఖుర్దాలోని టాంగి, కొరాపుట్‌లోని బొరిగుమ్మ, మయూర్‌భంజ్‌లోని బెతనటి, బంగిరిపోషి, చిత్రాడ, కప్తిపద, రాసగోవిందపూర్, రాయగడలోని బిసంకటక్, సంబల్‌పూర్‌లోని బమ్రా, రెంగాలి, సోన్‌పూర్‌లోని బీరమహారాజపూర్‌లున్నాయి.

పొలసర ఎన్‌ఏసీ కార్యాలయం

పునర్విభజన పనులిక ముమ్మరం

మున్సిపాలిటీ, ఎన్‌ఏసీలకు సంబంధించి జీఓ జారీ కావడంతో ఆయా ప్రాంతాల్లో వార్డుల పునర్విభజన, రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి. కొన్ని పంచాయతీల గ్రామాలు విలీనం కానుండగా, కార్యాలయ భవనాలు, కార్యనిర్వహణ అధికారుల (ఈఓలు) నియామకాలు జరుగుతాయి. పట్టణాభివృద్ధి శాఖ కేటాయింపులపైనే ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు ఆధారపడి ఉన్నాయి.

మద్దతు ధర పెంచండి... రైతుకు ఆనందం పంచండి

☛ ధాన్యం అమ్మకాల్లో ఇబ్బందులపై కాంగ్రెస్ ఆందోళన

సబ్ కలెక్టర్ అనూప్ పండాకు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే దాశరథి

కలెక్టర్ కార్యాలయం సమీపంలో రహదారిపై ఎమ్మెల్యే దాశరథి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ఆందోళన

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లాలోని మోహన, రాయగడ, గుసాని, కాశీనగర్ ప్రాంతాల్లో కొత్తగా మండీలు ప్రారంభించాలని కాంగ్రెస్ నాయకులు నిరసన చేపట్టారు. పీసీసీ అధ్యక్షుడు భక్తచరణ్ దాస్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా అధ్యక్షుడు, మోహన ఎమ్మెల్యే దాశరథి గమాంగ్ అధ్యక్షతన పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ ప్రాంతంలో ఉన్న ముఖ్య రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలపై రాసిన వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్ అనూప్ పండాకు అందజేశారు. దాశరథి మాట్లాడుతూ ఏటా ధాన్యం అమ్మకాలకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జిల్లాలో ఐదు చోట్ల మండీలు ఏర్పాటు చేస్తే రైతులకు సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. క్వింటాకు కేంద్ర ప్రభుత్వం రూ.69 పెంచిందని, అదనంగా రూ.300 పెంచాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా తేమ పేరుతో అదనపు ధాన్యం తీసుకోకుండా చూడాలని, సంచులు ఇవ్వాలని, ధాన్యం మండీల వద్దకు తీసుకెళ్లే వరకు ఖర్చు ప్రభుత్వం భరించాలని, సరకు సొసైటీకి అప్పగించిన 24 గంటల్లో రైతు ఖాతాల్లో సొమ్ము జమ చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలులో రైతులకు సమస్యలుంటే పరిష్కరించే వరకు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసనలో పట్టణ అధ్యక్షుడు బసంత్ పండా, కున్న మాఝి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పరబ్ వేడుకలు

పాలనాధికారి మనోజ్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యేలు

డ్రోన్‌తో తీసిన పరబ్ వేడుకల ఫొటో

సిమిలిగుడ, కొరాపుట్, న్యూస్‌టుడే: ఆదివాసీ కళా సంస్కృతి పరిరక్షణ ఉద్దేశంతో నిర్వహించే ఐదు రోజుల పరబ్ ముఖ్య వేడుకలు సోమవారం రాత్రితో ముగిశాయి. చివరిరోజు ముగ్గురు ఎమ్మెల్యేలు అతిథులుగా పాల్గొన్నారు. పరబ్ వేడుకల నిర్వహణకు సంబంధించి బహుమతులు ప్రకటించగా సిమిలిగుడ సమితికి ప్రథమ బహుమతి లభించింది. సమితి అధ్యక్షురాలు లిల్లీ అంత బిరియా, ఇతర ప్రజాప్రతినిధులు బహుమతులు అందుకున్నారు. పరబ్ వేడుకలకు కృషిచేసిన పాలనాధికారి మనోజ్ సత్యవాన్ మహాజన్, ఎస్పీ రోహిత్ వర్మ, ఇతర బృందాలు, అధికారులను సత్కరించారు. ఎమ్మెల్యేలు రఘురామ్ మచ్చో, రామ్‌చంద్ర కడం, పవిత్ర శాంత, జిల్లా పరిషత్తు అధ్యక్షురాలు సస్మిత మెలకా పాల్గొన్నారు. పరబ్‌లో సుమారు రూ.15 కోట్ల వ్యాపారం జరిగింది.

రోడ్డు ప్రమాదంలో 20 మందికిపైగా విద్యార్థులకు గాయాలు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: వన భోజనానికి (పిక్నిక్) వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సు ట్రాక్టర్‌ను ఢీకొట్టడంతో 20 మందికి పైగా విద్యార్థులకు గాయాలయ్యాయి. సోన్‌పూర్ జిల్లాలో ఎన్‌హెచ్-126పై మంగళవారం జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బరగఢ్ నుంచి 40 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది కలిసి పిక్నిక్ కోసం సోన్‌పూర్ బయలుదేరారు. బస్సు డుంగురిపల్లి పోలీసుస్టేషన్ పరిధి సదాపల్లి గ్రామ సమీపంలో ధాన్యం బస్తాల లోడుతో వెళుతున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో 20 మందికిపైగా విద్యార్థులు తీవ్రంగా గాయపడగా, కొందరికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు స్థానికుల సహకారంతో సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను డుంగురుపల్లి సీహెచ్‌సీకి తరలించి చికిత్స అందిస్తున్నారు.

అన్ని ప్రాంతాలకు అంబులెన్స్ సేవలు

- సీఎం మోహన్

108 అంబులెన్స్ సేవలు ప్రారంభిస్తున్న సీఎం, పక్కన మంత్రి మహాలింగ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బాధితులను సకాలంలో ఆసుపత్రులకు చేర్చడం, అత్యవసర వైద్యసేవలు అందించడంలో కీలకమైన అంబులెన్స్‌లు అన్ని ప్రాంతాలకు విస్తరింపజేస్తున్నామని, ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. రూ.111 కోట్ల వ్యయంతో ప్రభుత్వం 428 అంబులెన్స్‌లు కొనుగోలు చేసింది. ఇందులో 150 వాహనాలు సేవలకు సిద్ధంగా కాగా, వాటికి భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియంలో జెండా ఊపి సీఎం శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం, మౌలిక సౌకర్యాలకు పెద్దపీట వేసిన ప్రభుత్వం ఆసుపత్రుల ఆధునికీకరణ, ఆధునిక యంత్ర సామగ్రి, అంబులెన్స్ సేవలు, ఖాళీల భర్తీ దిశగా దృష్టి సారించామని, ఇదంతా దశలవారీగా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆరోగ్యశాఖ మంత్రి ముఖేష్ మహాలింగ, భువనేశ్వర్-ఏకామ్ర ఎమ్మెల్యే బాబూసింగ్, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి అశ్వథి.ఎన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సౌకర్యాలు పెరిగాయి.. బాధలు తీరాయి...

పోస్టులో అమర్చిన కూలింగ్ ఫ్యాన్, దీపాలు

టాటాబెంజి కూడలిలో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోస్టు

బ్రహ్మపురలోని వివిధ కూడళ్లలో ఉన్న ట్రాఫిక్ పోస్టులకు కొత్త సొబగులు సంతరించుకున్నాయి. ఎన్నోఏళ్ల నుంచి ఆయా కూడళ్లలో మరమ్మతులకు గురై పాడైనవాటికి మోక్షం కలిగింది. బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) చొరవతో స్థానిక కొమ్మాపలి, కోర్టుపేట, టాటాబెంజి, గేటుబజారు, పీవీఎన్‌రావు తదితర ప్రధాన కూడళ్లలో కొత్తగా ట్రాఫిక్ పోస్టులు ఏర్పాటయ్యాయి. నిత్యం రాకపోకలతో ట్రాఫిక్ నియంత్రణతో బిజీగా ఉండే ఆ ప్రాంతాల్లో పోస్టులు పాడవడంతో ట్రాఫిక్ పోలీసులు రోడ్డుపై, పక్కన నిలబడి వాహనాల రాకపోకలను నియంత్రించేవారు. తాజా సౌకర్యాలతో పరిస్థితి మెరుగైందని ట్రాఫిక్ పోలీసులు అంటున్నారు. బీఈఎంసీ తరపున ఏర్పాటు చేసిన పోస్టులలో కూలింగ్ ఫ్యాన్, దీపాలు అమర్చారు. వీటి ఏర్పాటుకు రూ.పది లక్షల వ్యయమైనట్లు సిటీ ఇంజినీరు మనోజ్‌కుమార్ పాత్ర 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

–న్యూస్‌టుడే, బ్రహ్మపుర బజారు

మంచినీటి సరఫరాకు ప్రాధాన్యం

అధికారులతో మాట్లాడుతున్న మంత్రి కృష్ణచంద్రపాత్ర్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పట్టణ ప్రాంతాల్లో మంచి నీటికి కొరత రానీయకుండా చర్యలు తీసుకోవాలని, కుళాయి కనెక్షన్లు ఉన్న వినియోగదారుల సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని మంచినీటి సరఫరా, గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి కృష్ణచంద్రపాత్ర్ ఆదేశించారు. మంగళవారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో మంత్రి అధ్యక్షతన రాష్ట్ర మంచినీటి సరఫరా బోర్డు (ఓడబ్ల్యుఎస్ఎస్‌బీ) సమావేశం జరిగింది. 24 అంశాలపై కూలంకషంగా చర్చించారు. ప్రజారోగ్య శాఖ కార్యాలయాల్లో వినియోగదారుల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించాలని, ఆయాచోట్ల బాక్సులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అన్నిచోట్లా నీటిని శుద్ధి చేసి సరఫరా చేయాలని, పన్ను వసూలుకు స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలకు ప్రాధాన్యమివ్వాలని మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఉషాపాఢి, అధికారులు, ఓడబ్ల్యుఎస్ఎస్‌బీ ప్రతినిధులు పాల్గొన్నారు.

1 నుంచి వాహన తనిఖీలు ముమ్మరం

అమితాబ్ ఠాకూర్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వాహనాల తనిఖీలు ముమ్మరం చేస్తామని, మోటార్ వెహికిల్ చట్టాలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రవాణా కమిషనర్ అమితాబ్ ఠాకూర్ చెప్పారు. సోమవారం రాత్రి భువనేశ్వర్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పొల్యూషన్ కంట్రోల్ ధ్రువపత్రాలు లేనిదే రోడ్డుపై వాహనాలు తిరగరాదన్న నిబంధన కట్టుదిట్టంగా అమలవుతుందని, ఈ దిశగా అన్ని జిల్లాల అధికారులకు ఉత్తర్వులు జారీ అయినట్లు ఠాకూర్ తెలిపారు.

నృత్యాలు జగన్నాథ సంస్కృతిలో అంతర్భాగం

వేడుకలు ప్రారంభిస్తున్న సభాపతి సురమాపాఢి

మహిషాసుర మర్ధిని ఒడిస్సీ నృత్యరూపకం

గోపాలపూర్, న్యూస్‌టుడే: శాస్త్రీయ గానం, నృత్యాలు జగన్నాథ సంస్కృతిలో అంతర్భాగమని, గతంలో ఇవి పూరీ శ్రీక్షేత్రంలో స్వామి పవళింపు సేవ సమయంలో ప్రదర్శితమయ్యేవని శాసనసభాపతి సురమాపాఢి చెప్పారు. పూరీ గుండిచా ఆలయానికి చేరువలో శారదాబలి వద్ద 'శ్రీకళా నృత్యోత్సవాలు-2025' మూడు రోజుల కార్యక్రమం సోమవారం రాత్రి సభాపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేడుకలకు నిలయమైన సంబల్‌పూరీలో శ్రీకళా నృత్యోత్సవాలు సందర్శకులను అలరిస్తాయన్నారు. కార్యక్రమంలో ఆర్థికశాఖ మాజీ మంత్రి పంచానన్ కానుంగో, దిగపొహండి ఎమ్మెల్యే, సినీ హీరో సిద్ధాంత్ మహాపాత్ర్, ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు. అనంతరం ప్రదర్శితమైన ఒడిస్సీ, గొట్టిపులొ నృత్యాలు అలరించాయి.

శ్రీక్షేత్ర భద్రతకు 60 ప్లటూన్ల బలగాలు

గోపాలపూర్, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో పూరీ శ్రీక్షేత్రానికి లక్షలాది మంది భక్తులొస్తారన్న అంచనాతో పోలీసు యంత్రాంగం జనవరి 1న 60 ప్లటూన్ల బలగాలతో బందోబస్తు చేపట్టాలని నిర్ణయించింది. మంగళవారం పూరీ జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ప్రతీక్‌సింగ్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. బొడొదండొలో రద్దీ నియంత్రణ, వాహనాల పార్కింగ్‌పై కూలంకషంగా చర్చ జరిగింది. అనంతరం ఎస్పీ విలేకర్లతో మాట్లాడుతూ మరీచికోట్ (మార్కెట్ కూడలి) నుంచి ఆలయం వరకు బారికేడ్ వ్యవస్థ ఉంటుందని, భక్తులు సింహద్వారం మీదుగా ఆలయ ప్రవేశం చేయాలని సూచించారు. మిగతా మూడు ద్వారాల ద్వారా వెలుపలకు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని, శ్రీక్షేత్రం లోపల, వెలుపల జవానులు నియమితులవుతారని చెప్పారు.

పోలీసు అధికారులతో సమీక్షిస్తున్న ఎస్పీ ప్రతీక్‌సింగ్

గుండెపోటు, కేన్సర్ తస్మాత్ జాగ్రత్త
డాక్టర్ రెడ్డి టోటల్ బాడీ చెకప్ సెంటర్
కలక్టర్ ఆఫీస్ జంక్షన్, కోస్టల్ బేటరీ రోడ్డు, కెనరా బ్యాంక్ ప్రక్కనవున్న LUCID బిల్డింగ్, 4వ అంతస్తు, విశాఖపట్నం
శరీరంలో సైలంట్‌గా దాగిఉన్న గుండెపోటును మరియు కేన్సర్‌ను 6 నెలల ముందుగానే గుర్తించే టోటల్ బాడీ చెకప్

రూ. 7,500/- విలువచేయు పరీక్షలు కేవలం 3,500/- కే
ప్రముఖ హృద్రోగ నిపుణులు, చికిత్సరత్న డా॥ జి. శివప్రసాద్‌రెడ్డి గారి పర్యవేక్షణలో చేయబడును.
9393752255, 9393122525
ఈ పథకం 10 రోజులు మాత్రమే | ప్రతీ ఆదివారం శెలవు

కలగానే గ్రామీణ ప్రాంత తపాలా సేవలు

- పంచాయతీ భవనాలకు కార్యాలయాల తరలింపుపై మీనమేషాల లెక్కింపు
- కేవలం 15 శాతం పూర్తితో కానరాని పురోగతి

శిథిలావస్థలో తపాలా కార్యాలయం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలకు తపాలా సేవలు విస్తరించాలన్న సర్కారు నిర్ణయం కలగానే మిగులుతోంది. పంచాయతీ భవనాలకు గ్రామీణ బ్రాంచ్ కార్యాలయాల తరలింపుపై అధికారులు మీనమేషాలు లెక్కిస్తుండటం వినియోగదారులకు శాపంగా మారుతోంది. దీనిపై సర్కారు నిర్ణయం తీసుకొని 6 నెలలు పూర్తయినా కేవలం 15 శాతం పనులు మాత్రమే పూర్తి కావడం తపాలా సేవలను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. రాష్ట్రంలోని 573 గ్రామీణ బ్రాంచ్ తపాలా కార్యాలయాలను తరలించాలని రాష్ట్ర సర్కారు, భారత తపాల శాఖ సంయుక్తంగా నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ అహుజా అధ్యక్షతన జూన్‌లో జరిగిన సమావేశంలో రెండు నెలల్లోగా వీటిని పంచాయతీ కేంద్ర భవనాలకు తరలించాలని దిశానిర్దేశం చేశారు. నవంబరు పూర్తి నాటికి కేవలం 71 కార్యాలయాలకు మాత్రమే మోక్షం కలిగించడం గమనార్హం. ఆనాటి సమావేశంలో చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ నిర్మలాజిత్‌సింగ్ మాట్లాడుతూ తపాలాశాఖ కార్యాలయాలకు పునరావసం కల్పించాలన్న నిర్ణయం ఎంతో మేలు కలిగిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తపాల సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా, భద్రతతో కూడిన ఆర్థిక (పోస్టల్ బ్యాంకింగ్) సేవలకు ఇది దోహదపడనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పొలాల మధ్య రేకుల షెడ్డులో నిర్వహిస్తున్న తపాలాశాఖ కార్యాలయం

బాలేశ్వర్‌లో అత్యధికం

బాలేశ్వర్‌లో అత్యధికంగా 110 కార్యాలయాలు తరలించాల్సి ఉన్నప్పటికీ ఇతర జిల్లాల్లోనూ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. జాజ్‌పూర్, అస్కా, సంబల్‌పూర్‌లలో మాత్రమే లక్ష్యం పూర్తయినట్లు దస్త్రాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో వీటిని పాఠశాలలు, అంగన్‌వాడీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్యకేంద్రాలు తదితర ప్రభుత్వ భవనాలకు మార్చాలని పంచాయతీ రాజ్ శాఖ నిర్ణయించినట్లు సమాచారం.

వివిధ జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న కార్యాలయాల తరలింపు వివరాలను ఓసారి పరిశీలిస్తే...

జిల్లా/డివిజన్	కార్యాలయాలు
బాలేశ్వర్	110
కేంద్రపడ	69
రవుర్కెలా	65
రాయిరంగపూర్	56
సుందర్‌గఢ్	47
నయాగఢ్	33
రాయగడ	32
కటక్ సిటీ	28
భువనేశ్వర్	20
కటక్ సౌత్	19
కలహండి	11

- రాష్ట్ర తపాలా సర్కిల్ పరిధిలో తపాలా కార్యాలయాలు: 8,912
- ప్రధాన కార్యాలయాలు: 35
- ప్రాంతీయ: 35
- ఉప కార్యాలయాలు: 1,150
- బ్రాంచ్‌లు: 7,692
- కొత్తగా ఏర్పాటుకు సంకల్పించిన బ్రాంచ్ కార్యాలయాలు: 300

ఎస్‌ఓజీల సాహస కృత్యాలు

ఉత్తమ కమాండోకు షీల్డు అందజేస్తున్న సంజీవ్‌పండా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కటక్‌లోని పోలీసు శాఖ ముఖ్య కార్యాలయంలో మంగళవారం స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ (ఎస్‌ఓజీ) 8వ బెటాలియన్ కమాండోలు తమ శిక్షణ (ప్రాక్టీస్)లో భాగంగా సాహస కృత్యాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని మరో 17 పోలీసు బెటాలియన్ల కమాండోలూ పాల్గొన్నారు. మావోయిస్టుల ఆపరేషన్ డీజీ సంజీవ్ పండా ముఖ్య అతిథిగా పాల్గొని కమాండోలకు సమగ్ర అవగాహన కల్పించారు. మావోయిస్టుల వ్యూహాలు ఎలా తిప్పికొట్టాలి, వారి కదలికలు ఎలా పసిగట్టాలి, మందుపాతర్ల అన్వేషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఎస్పీ రాజాప్రసాద్, డిప్యూటీ కమాండెంట్ పాయల్ దయాల్ తదితరులు పాల్గొన్నారు. ఇటీవల కాలంలో మావోయిస్టుల ఆపరేషన్లో క్రియాశీలంగా వ్యవహరించిన కమాండోలను సంజీవ్ పండా సత్కరించారు.

ఓయూఏటీ పరిశోధకుల నిరాహార దీక్ష

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఒడిశా వ్యవసాయ, సాంకేతిక విశ్వవిద్యాలయం (ఓయూఏటీ) పీజీ విద్యార్థులు, పరిశోధకులు సోమవారం నుంచి పాలనా కార్యాలయం ఆవరణలో నిరాహార దీక్ష చేపట్టారు. ఇతర రాష్ట్రాల్లో వ్యవసాయ వర్సిటీ పరిశోధకులు, పీజీ విద్యార్థులకు స్టైపెండ్ అమల్లో ఉండగా, ఓయూఏటీలో వర్తింపజేయాలని పరిశోధకుల సంఘం ప్రతినిధి నిహారికా దాస్ మంగళవారం విలేకర్ల వద్ద చెప్పారు. తమ డిమాండ్ ఆమోదించే వరకు దీక్ష కొనసాగిస్తామన్నారు.

ఓయూఏటీ ప్రాంగణంలో విద్యార్థుల దీక్ష

హైకోర్టుకు ఏఎస్ఐ ప్రమాణపత్రం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పురావస్తుశాఖ (ఏఎస్ఐ) యంత్రాంగం మంగళవారం పూరీ శ్రీక్షేత్రానికి సంబంధించి హైకోర్టుకు ప్రమాణపత్రం (సత్యపాఠం) దాఖలు చేసింది. జగన్నాథుని రత్నభాండాగారం మరమ్మతులు పూర్తయ్యాయని, పనులు జరిగిన రహస్య గదుల తాళం చెవులు శ్రీక్షేత్ర అధికారులకు అప్పగించినట్లు ఏఎస్ఐ కోర్టుకు తెలిపింది. మరోవైపు ఏజీ పీతాంబర ఆచార్య న్యాయస్థానానికి మరో ప్రమాణ పత్రం సమర్పించారు. త్వరలో భాండాగారం సంపద లెక్కింపు జరుగుతుందని తెలిపారు.

గణతంత్ర వేడుకల శకటాలు ప్రగతికి అద్దం పట్టాలి

వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతున్న హేమంతశర్మ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: గణతంత్ర వేడుకల్లో (జనవరి 26) భువనేశ్వర్‌లోని గాంధీమార్గ్‌లో ప్రదర్శితమయ్యే ప్రభుత్వ శాఖల శకటాలు రాష్ట్ర గౌరవం, వైభవం పెంచేలా ఉండాలని సమాచార, ప్రజాసంబంధాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి హేమంతశర్మ సూచించారు. మంగళవారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో గణతంత్ర ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన సమీక్ష సమావేశం శర్మ అధ్యక్షతన జరిగింది. అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు. ఆయా శాఖల ప్రగతికి అద్దం పట్టేలా శకటాలుండాలని, ఈ వివరాలు జనవరి 5 లోగా సమాచారశాఖకు తెలియపర్చాలని శర్మ పేర్కొన్నారు.

మధ్యప్రదేశ్‌పై ఒడిశా గెలుపు

ఒడిశా, మధ్యప్రదేశ్ క్రీడాకారుల ఆట

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్‌లోని అకేషియం ఆశ్రమం మైదానంలో 79వ సీనియర్ పురుషుల సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ పోటీలు-2025 జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇందులో ఒడిశా క్రీడాకారులు తమ ఆటతో మొదటి మ్యాచ్ గెలుపొందారు. సోమవారం నిర్వహించిన మ్యాచ్‌లో ఒడిశా 4-0 గోల్స్ తేడాతో మధ్యప్రదేశ్‌పై గెలుపొందారు.

జాతీయ షూటింగ్ పోటీల్లో మోహిత్‌కు కాంస్యం

మోహిత్ కుమార్ పాత్సాన్

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: భోపాల్ (మధ్యప్రదేశ్)లో జరుగుతున్న 68వ జాతీయ రైఫిల్ షూటింగ్ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారుడు పతకం గెలుచుకున్నాడు. ఇందులో సోమవారం నిర్వహించిన మూగవారి కేటగిరిలో క్రీడాకారుడు మోహిత్ కుమార్ పాత్సాన్ పది మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్ అంశంలో తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకం గెలుచుకున్నాడు.

సహీద్ ఈశ్వర్ విగ్రహ ప్రారంభోత్సవం

జయపురం, న్యూస్‌టుడే: విధుల్లో ఉంటూ బాంబు పేలుడులో మృతిచెందిన సైనికుడి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవ సంగ్రామంలో జరిగింది. కొరాపుట్ జిల్లా బోయిపరిగుడ సమితి కెందుగుడ పంచాయతీ బడాగుడ గ్రామానికి చెందిన దివంగత ఈశ్వర్ తాలియా 2021లో సైన్యంలో చేరారు. గత దాది రాజస్థాన్‌లో జరిగిన బాంబు పేలుడులో మృతిచెందారు. ఆయన జ్ఞాపకార్థం విగ్రహాన్ని ఏర్పాటు చేసి మంగళవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే రఘురాం మచ్చో, మాజీ ఎంపీ జిన్నా హిక్కాక, మాజీ ఎమ్మెల్యే రఘురాం పడాల, కొట్పాడ్ మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ మాఝి పాల్గొన్నారు.

కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఈశ్వర్ కుటుంబ సభ్యులు

గోల్ కీపింగ్‌పై శిక్షణ శిబిరం

శిబిరంలో తర్ఫీదు పొందిన బాలబాలికలు, చిత్రంలో కోచ్‌లు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర క్రీడాశాఖ సహకారంతో ఒడిశా నేవల్ టాటా హాకీ హెచ్‌పీసీ కేంద్రం ఆధ్వర్యంలో ఇటీవల భువనేశ్వర్‌లోని కళింగ మైదానంలో 11 రోజుల హాకీ గోల్ కీపింగ్ శిక్షణ శిబిరం జరిగింది. ఇందులో వివిధ పాఠశాలలు, క్రీడాసంస్థలకు చెందిన బాలబాలికలు పాల్గొని తర్ఫీదు పొందారు. ఆధునిక మెలకువలతో ఆట ఎలా ఆడాలి, ప్రత్యర్థి జట్టు గోల్‌లను ఎలా అడ్డుకోవాలి తదితరాలపై శిక్షణ అందించారు.

ట్రాక్ సైక్లింగ్‌లో స్వస్తికి మరో పసిడి

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: రుద్రపూర్ (ఉత్తరాఖండ్)లో జరుగుతున్న 77వ సీనియర్ జాతీయ ట్రాక్ సైక్లింగ్ పోటీల్లో రాష్ట్ర మహిళా సైక్లిస్టు స్వస్తిసింగ్ మరో పసిడి పతకం సాధించింది. పోటీల్లో భాగంగా సోమవారం నిర్వహించిన మహిళా ఎలైట్ సీనియర్ కేటగిరీలో స్వస్తి వ్యక్తిగత ఒమ్నియమ్ రేస్ అంశంలో పోటీపడి సైక్లింగ్ చేసి మొదటిస్థానంలో నిలిచి పసిడి పతకం గెలుచుకుంది. దీంతో స్వస్తి ఈ పోటీల్లో మూడు పసిడి పతకాలు తన ఖాతాలో జమచేసుకుంది. రాష్ట్ర క్రీడాశాఖ ఆ వివరాలను 'ఎక్స్' వేదికగా పోస్టు చేసి ఆమెకు అభినందనలు తెలిపింది.

పసిడి పతకంతో స్వస్తి సింగ్

పాఠశాలలో సైన్స్, ఆర్ట్ ప్రదర్శన

ప్రాజెక్టును చూస్తున్న ప్రియంబదా పాత్ర్, కాంచన

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సిమిలిగుడ పట్టణంలో సత్యనగర్‌లో ఉన్న లిటిల్ ఫ్లవర్ ప్రీమియం స్కూల్లో మంగళవారం సైన్స్, ఆర్ట్/క్రాఫ్ట్ ప్రదర్శన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సమితి విద్యాధికారిని ప్రియంబదా పాత్ర్ పాల్గొని ప్రదర్శనను ప్రారంభించి చిన్నారుల ప్రతిభను ప్రశంసించారు. స్కూల్ వ్యవస్థాపకులు సంజీబ్ భత్రా, దీప్తిఖా భత్రా, ప్రధానోపాధ్యాయురాలు కాంచన్ భత్రా తదితరులు పాల్గొన్నారు.

ఏఐ, రోబోటిక్స్‌పై అవగాహన అవసరం

కొత్త సైన్స్ ల్యాబ్‌లో ఎంపీ సప్తగిరి ఉలక

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయంలో కొరాపుట్ ఎంపీ సప్తగిరి ఉలక నృసింహ నంద బ్రహ్మ అంతరిక్ష ప్రత్యేక ల్యాబొరేటరీని ప్రారంభించారు. అనంతరం పరిశోధనలు, ఏఐ, రోబోటిక్స్ పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు.

నూతన కాలమానిని ఆవిష్కరణ

రాయగడ, న్యూస్‌టుడే: స్థానిక జగన్నాథ మందిర ప్రాంగణంలో నూతన క్యాలెండరు ఆవిష్కరణ జరిగింది. మంగళవారం రాయగడ జిల్లా ఒడియా బ్రాహ్మణ సేవా సమాజం వారు ఏర్పాటు చేసిన న్యాయవాది మదన్‌మోహన్ పాడి, కిషోర్ పండా, కార్యవర్గ సభ్యులు ఆవిష్కరించారు.

అభాగ్యులకు రగ్గులు అందజేత

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: గుణుపురం పట్టణానికి చెందిన నిర్మాణ ట్రస్ట్ సభ్యులు అభాగ్యులకు రగ్గులు అందజేశారు. సోమవారం రాత్రి వివిధ కూడళ్లు, బస్టాండ్, రైల్వేస్టేషన్లల్లో పలువురికి వీటిని అందజేశారు.

జనవరి 3 నుంచి ఖరగ్‌పూర్ పుస్తకమేళా

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ప్రతిష్ఠాత్మక ఖరగ్‌పూర్ పుస్తకమేళా 2026 జనవరి 3 నుంచి 11వ తేదీ వరకు జరుగుతుందని దేబాసిస్ చౌదరి ఓ కార్యక్రమంలో తెలిపారు. ఇక్కడ బెంగాలీ, ఇంగ్లిషు, హిందీ పుస్తక స్టాల్స్ ఉంటాయి.

ఆరోగ్య సేవల్లో ఆశా కార్యకర్తల పనితీరు భేష్

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: జిల్లాస్థాయి ఆశాగావ్ కల్యాణ సమితి, జన ఆరోగ్య సమితి సమ్మేళనం మంగళవారం జరిగింది. స్థానిక బిజు కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ ఫాల్గుణ మాఝి, అతిథిగా సబ్ కలెక్టర్ అనూప్ పండా హాజరయ్యారు. మాఝి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. జిల్లా ముఖ్య వైద్యాధికారి ఎంఎం అలీ, అదనపు జడ్పీ కార్య నిర్వహణ అధికారి పృథ్వీరాజ్ మండల్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తకు చెక్కు అందజేస్తున్న అధికారి

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలోని రాజా వీధిలో ప్రాంతంలో ఉన్న జగన్నాథ మందిర నిర్మాణం పనులు జోరుగా సాగుతున్నాయి. పట్టణ శివారులోని ఫారెస్ట్ కూడలి రామ్‌విహార్‌లో నివాసముంటున్న బిసికేసన్ మహాపాత్ర్ రూ.లక్ష చెక్కు కమిటీ సభ్యులకు అందజేశారు.

ఆరోగ్యకేంద్ర భవనం ప్రారంభం

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కొట్పాడ్ ఆరోగ్య కేంద్రం నూతన భవనం మంగళవారం ఎమ్మెల్యే రూపుబొత్ర చేతుల మీదుగా ప్రారంభమైంది. ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. రంజితాదాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎన్‌ఏసీ అధ్యక్షుడు శంకరరావు, సమితి అధ్యక్షురాలు కమలాబొత్ర తదితరులు పాల్గొన్నారు.

భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రూపుబొత్ర

వరి పంట దగ్ధం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంట క్షణాల్లో కాలి బూడిదైంది. గజపతి జిల్లా రాయగడ సమితి సునాపూర్ గ్రామంలో ఈ ఘటన సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఐదుగురు రైతులు పండించిన ఆరు ఎకరాల వరి చేనును కుప్పలుగా ఉంచారు. అకస్మాత్తుగా మంటలు చెలరేగి పంట మొత్తం బూడిదైంది. అగ్నిమాపక సిబ్బంది చేరుకొని మంటలు అదుపు చేసే సమయానికి పంట బూడిదైంది. రెవెన్యూ అధికారిణి సంధ్యారాణి నష్ట పరిహారం అందించేందుకు కృషి చేస్తామన్నారు.

టైటిల్‌తో ఐఐటీ విద్యార్థులు

ఖరగ్‌పూర్ ఐఐటీకి స్వర్ణం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఇంటర్ ఐఐటీ టెక్ మీట్ 14.0లో ఐఐటీ ఖరగ్‌పూర్ ఛాంపియన్‌గా నిలిచింది. ఈ పోటీలు ఐఐటీ పట్నాలో జరిగాయని ఐఐటీ ఖరగ్‌పూర్ ప్రకటించింది. ఇది వరుసగా 5వ స్వర్ణం, మొత్తం 8వ టైటిల్.

ఘనంగా హాల్ 86వ వార్షికోత్సవం

కొరాపుట్, న్యూస్‌టుడే: హిందూస్థాన్ ఏరోనాటిక్స్ 86వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హాల్ యాజమాన్యం ప్రాంగణంలో గల సేఠ్‌వాల్ చాంద్ హిరచాంద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మద్యం విక్రయాలు నిలిపివేయాలంటూ వినతి

జయపురం, నవరంగపూర్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కొట్పాడ్ సమితిలో మద్యం విక్రయాలు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఘుమర పంచాయతీ సరిగావ్ గ్రామానికి చెందిన తేజస్విని స్వయం సహాయక బృందం ఎస్పీని ఉద్దేశిస్తూ ఠాణాధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. ● నవరంగపూర్ కలెక్టర్ కార్యాలయం వద్ద దండకారణ్య వికాస్ మోర్చా సభ్యులు ఆందోళన చేశారు. మోర్చా సభ్యుడు గౌరచంద్ర త్రిపాఠి నేతృత్వంలో కార్యాలయం ఎదుట బైఠాయించారు. నవరంగపూర్ వాసులకు తాగునీరు, విద్య, ఆరోగ్యం వంటి ప్రాథమిక సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులను ప్రోత్సహిస్తే రాణిస్తారు

రాయగడ, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థిలోనూ ప్రతిభ ఉంటుందని దానిని గుర్తించి ప్రోత్సహిస్తే తప్పక రాణిస్తారని అదనపు కలెక్టర్ నవీన్‌చంద్ర నాయక్ అన్నారు. మంగళవారం పితామహల్ సెంచూరియన్ వర్సిటీ ప్రాంగణంలో సెంచూరియన్ పబ్లిక్ స్కూల్ 15వ వార్షికోత్సవ సభలో ప్రసంగించారు. ప్రిన్సిపల్ ఆర్కే మహాపాత్ర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు విద్యాధికారి భజన్‌లాల్ మాఝి, వర్సిటీ ప్రాంతీయ సంచాలకుడు డాక్టర్ రాజేష్ కుమార్ పాఢి పాల్గొన్నారు.

విజేతలకు జ్ఞాపిక అందిస్తున్న అతిథులు

జిల్లాస్థాయి స్వపరిపాలన దినోత్సవం

సమావేశంలో పాల్గొన్న ఫాల్గుణ మాఝి, ఇతర అధికారులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పాలనాధికారి కార్యాలయంలోని మంగళవారం అదనపు కలెక్టర్ ఫాల్గుణ మాఝి అధ్యక్షతన 'గావ్ కి వ్లో శిక్షణ' జిల్లాస్థాయి స్వపరిపాలన దినోత్సవ వర్క్‌షాప్ నిర్వహించారు. ఆరోగ్యం, విద్య, పిల్లల అభివృద్ధి, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంతో సహా జిల్లాలోని వివిధ పథకాలను వివరంగా చర్చించారు. డిప్యూటీ కలెక్టర్ మిథాలి మధుస్మిత పాఢి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

జాతీయస్థాయిలో జయపురం టాప్

జయపురం, న్యూస్‌టుడే: దిల్లీలో బ్రిటానియా ఎడ్యుకేషన్ నిర్వహించిన జాతీయస్థాయి యువ వ్యాసరచన పోటీల్లో జయపురానికి చెందిన యువతి తైజసి శాంతా మొదట స్థానంలో నిలిచింది. స్థానిక కేబీఎస్‌డీ రోడ్డులో నివాసం ఉంటున్న ఉత్కళ్, అభితాల కుమార్తె తైజసి పోటీల్లో పాల్గొని సత్తా చాటుకుంది. మొదటి స్థానంలో నిలిచిన తైజసికి సీనియర్ పోలీసు అధికారిణి కిరణ్‌బేడీ చేతుల మీదుగా అవార్డు, జ్ఞాపిక అందుకుంది.

కిరణ్‌బేడీ చేతుల మీదుగా జ్ఞాపిక అందుకుంటున్న తైజసి

చెక్‌డ్యామ్ పనులు నిలిపివేయాలి

కలెక్టరేట్ వద్ద కాశీపూర్ సమితి, కొరాపుట్ జిల్లా నుంచి వచ్చిన ప్రజలు

రాయగడ, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా కాశీపూర్ సమితి కన్నారిగుడ వద్ద ఆదిత్య అల్యూమినా పరిశ్రమ యాజమాన్యం పల్లెసభ నిర్వహించకుండా, గ్రామస్థుల అనుమతి లేకుండా నిర్మిస్తున్న చెక్ డ్యామ్ పనులు నిలిపి వేయాలని స్థానికులు కోరారు. సోమవారం కాశీపూర్ సమితి, కొరాపుట్ జిల్లా నుంచి వచ్చిన గ్రామస్థులు అదనపు కలెక్టర్ నవీన్‌చంద్ర నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

పేపర్‌మిల్లు తెరిచేలా చర్యలు తీసుకోండి

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణం గగనాపూర్ ప్రాంతంలో ఉన్న పేపరుమిల్లు తెరిచేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ, బాలర్‌పుట్ ఇండస్ట్రీస్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు, మాజీ మంత్రి రబినారాయణ నందో నేతృత్వంలో సోమవారం సాయంత్రం ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝికి వినతిపత్రాన్ని అందజేశారు. మిల్లు యాజమాన్యంతో చర్చించి చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రికి వినతిపత్రాన్ని అందజేస్తున్న రబినారాయణ నందో

ఉత్సాహంగా పుష్పుణి ఫిల్మ్ ఫెస్టివల్

కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు, అతిథులు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో ఓ థియేటర్‌లో పుష్పుణి ఫిల్మ్ ఫెస్టివల్ మంగళవారం జరిగింది. ఇందులో భాగంగా ఎనిమిది చలన చిత్రాలను ప్రదర్శించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన కొరాపుటియా ఫిల్మ్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు రబీంద్రపాత్ర్, ఆబ్కారీ రిటైర్డ్ ఎస్పీ రబీంద్ర పాత్ర్ చేతుల మీదుగా ప్రదర్శించారు.

గుండెపోటుతో సర్పంచి మృతి

నిరంజన్ మల్లిక్

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: గుండెపోటుతో సర్పంచి మృతిచెందిన ఘటన భద్రక్ జిల్లాలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. భద్రక్ సమితి పరిధి కలేయి పంచాయతీలో **నిరంజన్ మల్లిక్** సర్పంచిగా విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం రాత్రి ఇంట్లో నిద్రపోయిన నిరంజన్‌ను మంగళవారం ఉదయం కుటుంబ సభ్యులు లేపేందుకు ప్రయత్నించగా, ఆయనలో ఎలాంటి కదలిక కనిపించలేదు. హుటాహుటిన జిల్లా కేంద్రాసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సునాబెడ-సిమిలిగుడ మార్గంలో హాల్ అతిథి భవనం వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పోలీసుల అందించిన వివరాల ప్రకారం.. సిమిలిగుడకు చెందిన అనిల్ (34) సునాబెడకు స్కూటీపై వెళ్లి తిరిగి వస్తుండగా హాల్ అతిథి భవనం వద్ద ఎదురుగా వచ్చే ద్విచక్ర వాహనంతో ఎదురెదురుగా ఢీకొనడంతో రెండు ద్విచక్ర వాహనాలపై ఉన్న ముగ్గురు గాయపడ్డారు. గాయపడిన వారిని స్థానికులు కొరాపుట్ లక్ష్మణ్ నాయక్ వైద్య కళాశాలకు తరలించారు. అప్పటికే అనిల్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. గాయపడిన వారి వివరాలు తెలియాల్సి ఉంది.

తమిళనాడులో గంజాం వలస కార్మికుడి మృతి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ఉపాధి కోసం రాష్ట్రేతర ప్రాంతాలకు వలస వెళుతున్న గంజాం జిల్లా కార్మికులు ఆయా చోట్ల వివిధ ప్రమాదాలు అనారోగ్య సమస్యలతో మృతిచెందుతున్నారు. తాజాగా జిల్లాలోని సన్నాఖెముండి సమితిలో టి.గోబిందపూర్ పంచాయతీలోని నువాగావ్ గ్రామానికి చెందిన అరఖిత నాయక్ (19) అనే వలస కార్మికుడు తమిళనాడులో సోమవారం మృతి చెందినట్లు గ్రామంలోని కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. ఉపాధి కోసం అరఖిత మూడు నెలల కిందట తిరుప్పూర్ జిల్లా కంగియమ్ (తమిళనాడు)లోని ఓ పరిశ్రమ నిర్మాణం పనులకు వెళ్లాడు. సోమవారం అక్కడ ప్రహరీ గోడ నిర్మాణ సమయంలో విద్యుదాఘాతానికి గురయ్యాడు. ఆయనను తోటి కార్మికులు అక్కడి ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అరఖిత తండ్రి అలేఖ్ నాయక్ కొన్నేళ్ల కిందట మృతిచెందగా, గ్రామంలో ఆయన తల్లి, నలుగురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు. ఇంటికి ఏకైక ఆధారమైన అరఖిత మృతితో ఆ కుటుంబం రోడ్డున పడిందని సర్పంచి ప్రతినిధి మంగళా గమాంగ్ మంగళవారం విలేకరులకు చెప్పారు. వలస కార్మికుడి మృతదేహాన్ని సొంతూరు తెచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని, బాధిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొనేందుకు చర్యలు తీసుకోవాలని గంజాం పాలనాధికారి, సన్నాఖెముండి బీడీవో, తహసీల్దారును కోరినట్లు ఆయన పేర్కొన్నాడు.

రెండు లారీలు ఢీకొని ఒకరికి గాయాలు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: మంచు ప్రభావం తీవ్రంగా ఉండటంతో ఘాట్ రోడ్డుపై మార్గం కనిపించక రెండు లారీలు ఢీకొని చోదకుడు తీవ్రంగా గాయపడ్డాడు. పొట్టంగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పొట్టంగి-సుంకీ ఘాట్ రోడ్డులో సోమవారం విశాఖపట్నం నుంచి జయపురానికి రెండు లారీలు వెళ్తుండగా పడల్‌గుడ కూడలి వద్ద మంచుతో మార్గం కనిపించకపోవడం ఒక లారీ మరో లారీని వెనుక నుంచి ఢీకొంది. దీంతో డ్రైవర్ గంగాధర్ ట్రక్షి (45) వాహనంలో ఇరుక్కుపోయాడు. పొట్టంగి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకొని ఆయన్ను పొట్టంగి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

పెడికోనలో గుర్తు తెలియని మృతదేహం

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా కల్యాణ సింగుపూర్ పోలీసు స్టేషన్ నారాయణపూర్ పంచాయతి పెడికోన గ్రామంలో గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని పోలీసులు మంగళవారం గుర్తించారు. ఐఐసీ నీలకంఠ బెహర తెలిపిన వివరాల మేరకు.. గ్రామస్థులు సమాచారం మేరకు పెడికోన పాఠశాల సమీపంలో మహిళ మృతదేహం ఉన్నట్లు తెలియడంతో అక్కడికి చేరుకున్నామని, మృతురాలికి సుమారు 45 ఏళ్లు ఉంటాయని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

విద్యుత్తు తీగలు తగిలి చోదకుడి దుర్మరణం

రాయగడ గ్రామీణం, మునిగూడ, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా చంద్రపూర్‌లో విద్యుత్తు తీగలు తగిలి లారీ డ్రైవరు ప్రశాంత జెనా (38) మృతి చెందాడు. మంగళవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి ఐఐసీ మనోరంజన్ బిస్వాల్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రపూర్‌లో జరుగుతున్న రోడ్డు పనులకు సంబంధించి రాళ్ల లోడుతో లారీ వచ్చింది. వాటిని అన్‌లోడ్ చేస్తుండగా పైన ఉన్న కరెంటు తీగలు లారీకి తాకాయి. దీంతో వాహనంలో ఉన్న చోదకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృత్యువాత

జయపురం, న్యూస్‌టుడే: బంధువును ఆసుపత్రిలో పరామర్శించేందుకు వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ఇద్దరు గాయపడిన ఘటన కొరాపుట్ జిల్లా బొయిపరిగుడ సమితిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుప్తేశ్వర పంచాయతీ హల్దికుండ్ గ్రామానికి చెందిన బనమాలిగౌడ (23), రామ్ దరువా, నీలకంట ఖల్ ద్విచక్ర వాహనంపై మంగళవారం రామగిరి ఆసుపత్రిలో బంధువును పరామర్శించి తిరిగి వస్తుండగా, గ్రామానికి సమీపంలో నీటి ట్యాంకును ఢీకొనడంతో ముగ్గురూ తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానిక ఆసుపత్రికి తరలించగా, బనమాలి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

పేలిన గ్యాసు సిలిండరు.. తీవ్ర గాయాలు

ధ్వంసమైన ఇల్లు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ఓ ఇంట్లో ప్రమాదవశాత్తూ వంటగ్యాసు సిలిండరు పేలడంతో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన గంజాం జిల్లా నిమ్మఖండి ఠాణా పరిధిలోని బొరిగావ్‌లో సోమవారం రాత్రి జరిగింది. గ్రామంలోని ఇంట్లో ఒంటరిగా ఉన్న ప్రఫుల్ల రౌత్ అనే వ్యక్తి వంట చేస్తున్న సమయంలో సిలిండరు నుంచి మంటలు చెలరేగి పేలిపోయింది. సమాచారం అందుకున్న బ్రహ్మపుర అగ్నిమాపక కేంద్రం సిబ్బంది గ్రామానికి చేరుకుని మంటలను నియంత్రించారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ రౌత్‌ను ఎమ్కేసీజీ ఆసుపత్రిలో చికిత్సకు చేర్పించారు. ఆయన పరిస్థితి విషమించడంతో అర్ధరాత్రి దాటిన తర్వాత రౌత్‌ను కటక్‌లోని ఎస్సీబీ ఆసుపత్రికి తరలించారు. పేలుడు ధాటికి రౌత్ ఇంటితోపాటు పొరుగున మరో రెండు ఇళ్ల గోడలు, పైకప్పులు దెబ్బతిన్నాయి. ఆయా ఇళ్లలోని సామగ్రి చెల్లాచెదురుగా పడింది.

ఏనుగు దాడిలో యువకుడికి గాయాలు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ మిద్నాపూర్ జిల్లా సాల్బోని అటవీ ప్రాంతంలో చౌసాలి ప్రాంతానికి దగ్గరలో 6 ఏనుగులు బీభత్సం సృష్టించాయి. గ్రామస్థులు, అటవీ శాఖ సిబ్బంది ఏనుగులను అడవిలోకి పంపించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఓ ఏనుగు అభిజిత్ మహతోను గాయపరిచింది. స్థానికులు ఆయన్ను ఆసుపత్రికి తరలించారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా ఛత్రపురం ఠాణా పరిధిలోని కాలేజ్ కూడలి వద్ద 16వ నెంబరు జాతీయ రహదారిపై మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం... జాతీయ రహదారిపై ఓ ద్విచక్ర వాహనాన్ని (బుల్లెట్) లారీ ఢీకొంది. దీంతో దానిపై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు అదుపుతప్పి కింద పడిపోయారు. ఒకరు మరణించగా, మరొకరికి గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రుడ్ని ఛత్రపురంలోని ఆసుపత్రికి తరలించారు. వీరిద్దరూ కళ్లికోట పోలీసు స్టేషన్ పరిధిలోని బధినువాపల్లి గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

గంజాయి స్వాధీనం: నలుగురి అరెస్టు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా ధారాకోట ఠాణా పరిధిలో ధవుగావ్ మెయిన్ రోడ్డు పెట్రోలు బంకు వద్ద మంగళవారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తున్న ఆబ్కారీ నిఘా విభాగం (బ్రహ్మపుర) అధికారులు అనుమానంతో ఓ కారును ఆపారు. అందులో ఉన్నవారిని ప్రశ్నించగా, వెనుక మరో కారు (బొలెరొ)లో గంజాయి రవాణా జరుగుతోందని, ఆ వాహనానికి తమ వాహనం ఎస్కార్ట్‌గా వ్యవహరిస్తోందని అందులో ఉన్నవారు తెలిపారు. దీంతో బొలెరొను ఆపి సోదాలు చేసిన అధికారులు 52 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి బస్తాలతోపాటు రెండు కార్లు, చరవాణులు తదితరాలు స్వాధీనం చేసుకున్నారు. ఓ యువతి (29) సహా మొత్తం నలుగుర్ని అరెస్టు చేసి న్యాయస్థానానికి తరలించామని ఆ విభాగం ఉప సూపరింటెండెంటు శ్రుతికాంత్ రౌత్ విలేకరులకు చెప్పారు. నిందితులంతా కొంధమాల్ జిల్లాలోని బలిగుడ, దారింగిబాడి ఠాణాల పరిధుల్లోని ప్రాంతాలకు చెందినవారన్నారు.

కలకలం రేపిన మానవ అస్థి పంజరం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా నిమ్మఖండి ఠాణా పరిధిలోని హుగులాపటా-గురుంటి గ్రామాల మధ్యలోని ఓ సాగునీటి కాలువలో మంగళవారం వెలుగు చూసిన మానవ అస్థి పంజరం కలకలం రేపింది. ఉదయం వరి కోతలకు వెళుతున్న హుగులాపటా వాసులు ఇది గమనించారు. సమాచారం అందుకున్న ఠాణా అధికారి కృష్ణ షాహ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. అస్థి పంజరంపై టీషర్టు, ట్రాక్ ప్యాంటు ఉండటంతో అది పురుషుడిదిగా నిర్ధారించారు. సుమారు 30-35 ఏళ్ల వయసు గల యువకుడిదని ఠాణా అధికారి షాహ విలేకరులకు చెప్పారు. ఇది నెలన్నర నుంచి రెండు నెలల కిందటిదని పోలీసులు అనుమానిస్తున్నారు. పరిసర గ్రామాల్లో ఇటీవల ఆచూకీ తెలియని యువకుల వివరాల కోసం వారు ఆరా తీశారు.

పోలీసుల అదుపులో అంతర్రాష్ట్ర ముఠా సభ్యులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ గ్రామీణ పోలీసులు 16 నెంబర్ జాతీయ రహదారి బసంతపూర్ దగ్గర అంతర్రాష్ట్ర ముఠాకు చెందిన ఏడుగురిని అరెస్టు చేశారని ఎస్డీపీవో ధీరజ్ ఠాకూర్ తెలిపారు. వారి నుంచి స్కార్పియో, ఓ ట్రక్కు, ఏడు నకిలీ నెంబరు ప్లేట్లు, 23 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు. దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

డయాగ్నోస్టిక్ కేంద్రాల్లో సోదాలు

భువనేశ్వర్, రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: కటక్‌లోని మంగళాబాగ్ ప్రాంతంలో డయాగ్నోస్టిక్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. అనుమతులు (లైసెన్సులు) లేకుండా ఆయాచోట్ల రోగులకు పేథాలజీ పరీక్షలు నిర్వహిస్తున్నారు. కొన్నిచోట్ల అల్ట్రాసౌండ్ (గర్భనిర్ధారణ) పరీక్షలూ చేపట్టి సొమ్ము పిండుకుంటున్నారన్న అభియోగాల మేరకు మంగళవారం ఆరోగ్యశాఖ అధికారులు సోదాలు చేశారు. ఆ సంచాలకుడు డా. నీలకంఠ మిశ్ర విలేకర్లతో మాట్లాడుతూ అడ్డగోలుగా కేంద్రాలను ప్రారంభిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటున్నామని, ఇటీవల కాలంలో కొన్ని సీల్ వేశామన్నారు.

నలుగుర్ని కాపాడిన లైఫ్ గార్డులు

గోపాలపూర్, న్యూస్‌టుడే: పూరీ స్వర్గద్వార తీరంలో మంగళవారం సముద్ర స్నానాలు చేస్తున్న నలుగురు పశ్చిమబెంగాల్ పర్యాటకులు బలమైన కెరటం తాకిడిలో కొట్టుకుపోయారు. ఘాట్ వద్ద ఉన్న లైఫ్‌గార్డులు వారిని కాపాడి ఒడ్డుకు తెచ్చారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు.

(c) eenadu

కొనసాగుతున్న రైతుల ఆందోళన

రాయిఘర్‌లో రహదారిపై మొక్కజొన్న కంకులు వేసి ఆందోళన

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా రాయిఘర్, జోరిగావ్, ఉమ్మర్‌కోట్, చందాహండి సమితుల్లో సోమవారం ప్రారంభమైన అన్నదాతల ఆందోళన మంగళవారం కొనసాగింది. నాలుగు సమితుల్లో వాహనాలు రహదారులకు ఇరువైపులా నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మండీలు ప్రారంభమై వారం రోజులు గడిచినా నేటికీ ధాన్యం కొనుగోలు చేయలేదు. మొక్కజొన్న మండీ ధరను పూర్తిగా తగ్గించడంతో రైతులు నష్టపోతున్నారు. వారి సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ప్రతిరోజూ ఆందోళన చేస్తామని, రైతులకు అండగా ఉంటామని బిజద, కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. పలుచోట్ల రైతులకు అండగా ఆందోళనలో భైఠాయించారు.

జాతీయ రైతు దినోత్సవం

రైతుకు మొక్కలు అందజేస్తున్న వర్సిటీ సిబ్బంది

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గుసాని సమితి ఆర్.సీతాపురం వద్ద ఉన్న సెంచూరియన్ వర్సిటీలో మంగళవారం జాతీయ రైతు దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయానికి చెందిన వ్యవసాయ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది సమాజంలో రైతుల పాత్రను తెలియజేస్తూ ఒక అవగాహన ర్యాలీ నిర్వహించారు. సమీప గ్రామాలకు చెందిన 50 మందికి పైగా రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంఎస్ స్వామినాథన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ డీన్, ప్రొఫెసర్ సాగర్ మైత్రా, హెచ్ఓడీ డాక్టర్ తన్మయ్ శంకర్, ప్రొఫెసర్ సుప్రదీప్ సర్కార్, ప్రొఫెసర్ వై.సంజాగిరెడ్డి, ప్రొఫెసర్ బి.చక్రపాణి సహా విశ్వవిద్యాలయ సీనియర్ అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు.

ఉత్తిపోతల పథకం..

సాగునీటికీ తప్పని అవస్థలు

– న్యూస్‌టుడే, సోంపేట

మూతపడిన రుషికుద్ద ఎత్తిపోతల పథకం

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో మూలన పడిన ఎత్తిపోతల పథకాలను వినియోగంలోకి తీసుకురాకపోవడంతో రైతులు సాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. సోంపేట, కంచిలి, కవిటి మండలాల పరిధిలో ఐదు ఎత్తిపోతల పథకాలు ఉండగా ఏళ్లుగా మూలన పడ్డాయి. నీరు అందించే పథకాలు మూత పడటంతో రైతులు సాగుకు దూరమయ్యారు. అనంతరం వైకాపా ప్రభుత్వం వీటికి మరమ్మతులు చేయించక విస్మరించడంతో ఇబ్బందులు నెలకొన్నాయి.

★ తిత్లీ తుపాను సమయంలో మోటార్లు, వద్దిన ఇతర పరికరాలు నాశనం కావడంతో బెంకిలి, రుషికుద్ద, కుత్తుమ, ఈదుపురం ఎత్తిపోతల పథకాలు మరమ్మతులకు గురికావడంతో సాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఖరీఫ్, రబీల్లో 2,500 ఎకరాల పంటపొలాలకు సాగు...

★ అప్పట్లో రూ.10 లక్షల వ్యయం చేసి ఉంటే మోటార్లు, ఇతర మరమ్మతులు చేపట్టి వీటిని వినియోగంలోకి తీసుకొచ్చే అవకాశం ఉన్నప్పటికీ పట్టించుకోకపోవడంతో మరిన్ని పరికరాలు పాడయ్యాయి. ఈదుపురం పథకం పునరుద్ధరణకు రూ.2 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ఏడాది కిందట సీఎం చంద్రబాబు ప్రకటించగా తరువాత నెలకొన్న పరిణామాలతో నిధులు విడుదల కాలేదు.

అనుమతులు వస్తే ప్రారంభిస్తాం..

ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణతో పాటు నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించాం. త్వరలో అనుమతులు వస్తే పనులు ప్రారంభిస్తాం. - కామరాజు డీఈ, నీటిపారుదల అభివృద్ధి సంస్థ

ఆదాయం పెరగాలి.. ఆదర్శంగా నిలవాలి

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, జేసీ యశ్వంత్‌కుమార్, డీఆర్వో హేమలత తదితరులు

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో సాగుతున్న పౌరుల ఆదాయం పెరగాలి, కార్యక్రమాల నిర్వహణ, ప్రణాళికల అమలులో అందరికీ ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన సుపరిపాలనపై జిల్లాస్థాయి కార్యశాలలో అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రగతిలో పాలకొండ మండలం 'బి' గ్రేడులో ఉందని, మిగిలిన 14 మండలాలు 'ఏ' గ్రేడులో ఉన్నాయన్నారు. వ్యవసాయ పంటల కంటే ఉద్యాన పంటలు లాభదాయకమని రైతులకు వివరించాలని నిర్దేశించారు. పెరిగేలా కార్యక్రమాలు రూపొందించాలని, ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో రాయితీలతో ప్రోత్సహించాలని పేర్కొన్నారు. రైతులు అంశాల వారీగా వాట్సప్ గ్రూపుల్లో చేర్చి, అవసరమైన సమాచారాన్ని అందించాలని పేర్కొన్నారు. జిల్లా సహకారశాఖాధికారిణి శైలజ 'ఈ-ఆఫీస్' ద్వారా దస్త్రాలను వేగంగా పరిష్కరించడంలో నైపుణ్యం ప్రదర్శించారని కలెక్టర్ ప్రశంసించారు. జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, సబ్‌కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఆర్.వైశాలి, డీఆర్వో హేమలత, డీఆర్‌డీఏ పీడీ సుధారాణి, డ్వామా పీడీ రామచంద్రరావు, ఎస్‌డీసీ ధర్మచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్త వంగడం.. దిగుబడి అద్భుతం

ఫలించిన యువ రైతు కృషి

న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కళకళలాడుతున్న వరి పైరు

వరిలో కొత్త వంగడం సాగుతో ఇచ్ఛాపురానికి చెందిన యువ రైతు అద్భుతం సృష్టించారు. ఆన్‌లైన్‌లో చూసి వరంగల్ నుంచి విత్తనాలు తెప్పించి సాగు చేయగా మంచి దిగుబడి వచ్చింది. పట్టణ పరిధి బెల్లుపడకు చెందిన కర్షకుడు నిక్కు వెంకటరమణ పంట పొలాన్ని పరిశీలించిన వ్యవసాయాధికారులు అభినందించారు. ఈ వంగడం రకం కేఎన్‌ఎం 12472. దీన్ని కూనారం సన్నాలు అని కూడా పిలుస్తారు. పంట కాలం 145 రోజులు. విత్తనం కిలో రూ.55కు కొనుగోలు చేశారు. రసాయనాలు వినియోగించకుండా పశువుల వ్యర్థాలను ఎరువుగా వినియోగించారు. ఎకరాకు 35 బస్తాల దిగుబడి వచ్చింది. రైతు వెంకటరమణ చేసిన ప్రయోగం మంచి ఫలితమిచ్చిందని ఇచ్ఛాపురం వ్యవసాయాధికారి పీవీవీ ఆదిత్యకుమార్ తెలిపారు. రైతులు, వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తే మంచి ఫలితాలు పొందొచ్చునని ఆయన వివరించారు.

15 ఏళ్లుగా మట్టిదారే!

– న్యూస్‌టుడే, కాశీబుగ్గ

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలోని నర్సిపురం కాలనీలో మౌలిక వసతుల కల్పన ప్రశ్నార్థకమవుతోంది. కాలనీ రూపాంతరం చెంది 15 ఏళ్లు దాటుతోంది. 20 ఏళ్ల క్రితం జిరాయితీ భూములను సేకరించి సుమారు 400 మందికి ఇక్కడ ఇళ్ల స్థలాలు కేటాయించారు. అప్పట్లో ఈ ప్రాంతానికి రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడేవారు. దీంతో సుమారు 10 ఏళ్ల కాలం పాటు లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి ఆసక్తి చూపడం లేదు.

★ గత పదేళ్లుగా ఒక్కొక్కరు ముందుకు వచ్చి ప్రస్తుతం 80 ఇళ్ల వరకు నిర్మాణాలు ఏర్పాటుచేసుకుని నివసిస్తున్నారు. వర్షం పడితే ఈ కాలనీకి రావాలంటే తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోంది. దారులన్నీ నీటితో నిండి రాకపోకలకు ఇబ్బందులు పడుతుంటారు.

★ రెండు వీధులకు తప్ప మిగతా చోట్ల సిమ్మెంటు రహదారులు సైతం లేవు. గత పాలకులు కనీసం కంకర రోడ్లయినా ఏర్పాటు చేసిన పాపానపోలేదు. నర్సిపురం కాలనీ పురపాలక సంఘం పరిధిలో ఉన్నా మారుమూల పల్లెలు కన్నా దారుణంగా ఇక్కడ పరిస్థితి ఉంది.

★ కాలనీలో వీధి దీపాలు సైతం కొన్నిచోట్ల నామ మాత్రంగానే వెలుగుతున్నాయి. రాత్రి వేళల్లో విష సర్పాల బారిన పడుతున్నామని స్థానికులు పేర్కొంటున్నారు.

★ ప్రధానంగా రైల్వే గేటు నుంచి కాలనీకి రావాలంటే చెరువు గట్టే ఆధారం. ఈ మార్గం గుంతలతో అధ్వానంగా ఉంది.

★ కాలనీలో ప్రభుత్వ పరంగా ఇంత వరకు తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయలేదు. ఇంటింటి కుళాయిలు లేవు. కనీసం ఇళ్లలో వాడుక నీరంతా బయటకు వెళ్లే పరిస్థితి లేక ఇంటి ముందు నిలుస్తోంది. దీంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు.

నర్సిపురం కాలనీకి వెళ్లే దారి దుస్థితి

పనులు చేస్తాం..

నర్సిపురం కాలనీకి ప్రత్యేకంగా నిధులు కేటాయింపు జరగలేదు. ఉన్నతాధికారులతో మాట్లాడి నిధుల లభ్యత మేరకు అవసరమైన పనులు చేయిస్తాం. - కనక రాజు, మున్సిపల్ డీఈ

జీడి కర్మాగారాల్లో నిలిచిన పనులు..!

సకాలంలో అందని విదేశీ పిక్కలు

న్యూస్‌టుడే, కాశీబుగ్గ

విదేశీ జీడి పిక్కలు సకాలంలో దిగుమతి కాకపోవడంతో జిల్లాలో సగం వరకు కర్మాగారాల్లో పనులు నిలిచిపోయాయి. ప్రస్తుతం పిక్కల ధర గిరాకీ పెరిగింది. గతేడాదితో పోల్చితే బస్తా ధర రూ.వెయ్యి వరకు పెరిగింది. పప్పు ఎగుమతులు ఆశించిన మేరకు లేకపోవడంతో ధరలు యథాతథంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం కర్మాగారాల్లో పనులు లేకపోవడంతో సంక్రాంతి ముందు కార్మికులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని ఆయా వర్గాల ప్రతినిధులు చెబుతున్నారు.

జీడి పిక్కల్ని భద్రపరుస్తున్న కార్మికులు

★ గత నెలాఖరులో టాంజానియా నుంచి పిక్కలు రావాలి. ఇటీవల అక్కడ ఎన్నికలు జరగడం, వియత్నాంకు చెందిన వ్యాపారులు ఈ ఏడాది ఎక్కువ శాతం కొనుగోలు చేయడంతో సకాలంలో పిక్కలు దిగుమతి కాని పరిస్థితి నెలకొంది.

★ సంక్రాంతి ముందు కర్మాగారాల్లో పనులు నిలిచిపోవడంతో ఈ ప్రభావం కార్మికులపై పడే అవకాశం ఉంది.

నెల రోజులు ఆలస్యం

★ ఏటిలో జరిగే వ్యాపారంలో 70 శాతం వరకు విదేశీ జీడి పిక్కలపైనే కర్మాగారాలు ఆధారపడతాయి.

★ ఏడాది పొడవునా సీజన్ ప్రకారం వివిధ దేశాల నుంచి పిక్కలు దిగుమతి చేసుకుంటాయి.

★ జనవరి నాటికి వచ్చే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. సకాలంలో రాకపోవడంతో 50 శాతం వరకు కర్మాగారాల్లో తాత్కాలికంగా పనులు నిలిచిపోయాయి.

జీడిపప్పు రకం	కిలో ధర (రూ.ల్లో)
400	660
320	690
240	720
210	760
జంబో	850
జేహెచ్	700
కే	660

★ ఎక్కువ శాతం పిక్కలు నిల్వ ఉంచుకున్న వ్యాపారులు కర్మాగారాలను కొనసాగిస్తున్నారు.

★ ప్రస్తుతం విదేశీ పిక్కల (80 కిలోలు) బస్తా ధర రూ.12 వేల నుంచి 12,800 వరకు కొనసాగుతోంది.

మద్యం మత్తులో బస్సు నుంచి దూకిన ప్రయాణికుడు

నక్కపల్లి, న్యూస్‌టుడే: బస్సు నుంచి మద్యం మత్తులో ఓ ప్రయాణికుడు కిందకు దూకిన సంఘటన ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి మన్యం జిల్లా నక్కపల్లి మండలం కాగిత వద్ద చోటుచేసుకుంది. ఒడిశాలోని కొరాపుట్ జిల్లా జడపట్టు గ్రామానికి చెందిన ఆర్.ఆర్.దాము కుటుంబ సభ్యులతో కలిసి విజయవాడ నుంచి విజయనగరానికి ప్రైవేటు బస్సులో బయలుదేరాడు. ఈ బస్సు మంగళవారం కాగిత చేరుకోగా, మద్యం మత్తులో ఉన్న ఇతడు కిటికీనుంచి కిందకు దూకాడు. ఈ క్రమంలో తలకు తీవ్రగాయాలయ్యాయి. ఇతనిని కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో నక్కపల్లి ప్రభుత్వా సుపత్రికి, అనంతరం కేజీహెచ్‌కు తరలించారు.

కష్టాలు కనండి.. ధాన్యం కొనండి..!

దోచుకోవడానికి పన్నాగమా..?

బీజీల ఆలస్యంతో అన్నదాతల అవస్థలు

మెళియాపుట్టి తహసీల్దారు కార్యాలయానికి రైతులు తీసుకొచ్చిన ధాన్యం ట్రాక్టర్లు

ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, కంచిలి గ్రామీణం, మెళియాపుట్టి

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతోంది. మిల్లర్లు ఇప్పటివరకు కట్టిన బ్యాంకు గ్యారెంటీల (బీజీ) లక్ష్యం పూర్తవడంతో అదనంగా చెల్లించడానికి ముందుకు రావడం లేదు. ఈక్రమంలో రైతు సేవా కేంద్రాలు (ఆర్ఎస్‌కే), మిల్లుల వద్ద అన్నదాతలు పడిగాపులు కాస్తూ అవస్థలు పడుతున్నారు. పంటను ఎప్పటికి విక్రయించుకోగలమనే ఆందోళనలో ఉన్నారు.

● దళారుల ద్వారా రైతుల నుంచి ధాన్యాన్ని తక్కువ ధరకు కాజేయడానికి కొందరు మిల్లర్లు కావాలనే బీజీలు కట్టకుండా పరిస్థితి తీవ్రరూపం దాల్చేలా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

● బీజీలు కడితే అధికారుల నుంచి ఒత్తిడి, అర్ధరాత్రి ట్రక్‌షీట్లు జారీ చేయడానికి వీల్లేదని నిబంధనలు విధించడంతో ఒక్కసారిగా దారులు మూసుకుపోయాయి.

● రైతులు ఆర్ఎస్‌కేలకు వెళ్తే బీజీలు లేకపోవడంతో ట్రక్‌షీట్లు జనరేట్ చేయరు. ఈక్రమంలో సొమ్ము అత్యవసరమైన వారు దళారులను ఆశ్రయించి విక్రయించుకోవాల్సిందే.

● అదనపు తూకం, తక్కువ ధరకు పంటను అప్పగించి నష్టపోతున్నారు.

★ మెళియాపుట్టి మండలం శేఖరాపురానికి చెందిన ఆరుగురు రైతులు ధాన్యం బస్తాల్ని విక్రయానికి సిద్ధం చేశారు. ఇటీవల రైతు సేవా కేంద్రానికి వెళ్తే బీజీలు లేవని ట్రక్‌షీట్ చేయలేమని సిబ్బంది స్పష్టం చేశారు. నాలుగు రోజుల తర్వాత వెళ్లినా మరలా అదే సమాధానమిచ్చారు. ఈ నేపథ్యంలో సోమవారం తహసీల్దారు కార్యాలయానికి ధాన్యం ట్రాక్టర్లు తీసుకొచ్చారు. రెవెన్యూ, వ్యవసాయాధికారులు స్పందించి కోటబొమ్మాళి మండలానికి ట్రక్ షీట్లు మంజూరు చేయడంతో ఆందోళన విరమించారు.

★ కంచిలి మండలం మకరాంపురం కూడలిలో మిల్లు వద్ద ధాన్యం బస్తాలతో వాహనాలు బారులు తీరడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. బ్యాంకు గ్యారెంటీలు ఆలస్యం కావడంతో కొనుగోళ్ల ప్రక్రియలో జాప్యం నెలకొంది.

చర్యలు తీసుకుంటాం..

బీజీలు రెన్యువల్ చేయించుకోవాలని మిల్లర్లకు సూచించాం. రైతులకు ఇబ్బంది లేకుండా బీజీలు కట్టి అందుబాటులో ఉన్న మిల్లులకు ధాన్యం తరలించేలా చర్యలు తీసుకుంటున్నాం. క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. అన్నదాతలు ఇబ్బంది పడకుండా కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా పర్యవేక్షిస్తాం. – వేణుగోపాల్, జిల్లా మేనేజర్, పౌర సరఫరాల సంస్థ

ఇదీ పరిస్థితి

★ జిల్లాలో 268 మిల్లులు ఉండగా వాటిలో 201 బీజీలు ముగిసిపోయాయి. 9 మిల్లులు చెల్లించలేదు. 58 యాజమాన్యాలు మాత్రమే చెల్లించాయి.

★ చాలా మంది నెల రోజులకు సామర్థ్యం మేరకు బ్యాంకు గ్యారెంటీలు కట్టారు. బీజీలు ముగిసిన వాటిని పునరుద్ధరించుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నా ఎవరూ ముందుకు రావడం లేదు. ట్రక్‌షీట్లు జనరేట్ చేయకపోవడంతో ధాన్యం విక్రయాలు చేపట్టలేని పరిస్థితి నెలకొంది.

★ జిల్లాలో 6.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యం పెట్టుకోగా.. ఇప్పటికి 2.73 లక్షల మెట్రిక్ టన్ను ధాన్యాన్ని సేకరించారు.

★ ఎక్కువ శాతం ధాన్యం కల్లాల్లో, బస్తాలకు ఎత్తి విక్రయాలకు సిద్ధంగా ఉంది.

★ బీజీలు కట్టకపోయినా.. ట్రక్‌షీట్లు జనరేట్ చేయకపోయినా రైతులకు ఇబ్బందులు తప్పవు.

మండలానికో వనసమారాధన వేదిక

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రతి మండలానికి ఒక 'పిక్నిక్ స్పాట్' ఉండేలా ఎంపీడీవోలు గుర్తించి, వాటిని అభివృద్ధి చేయాలని కలెక్టర్ ప్రభాకర రెడ్డి ఆదేశించారు. మంగళవారం జరిగిన సమావేశంలో దిశానిర్దేశం చేశారు.

అడగలేవని అలుసా!

పశువైద్య కేంద్రాల్లో మందుల కొరత

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, గ్రామీణం

జిల్లాలోని రైతులకు వ్యవసాయం తర్వాత ఎక్కువ ఉపాధి పొందుతోంది పశు సంపదతోనే. లక్షల మంది పశువుల పెంపకంతో కుటుంబాలను పోషిస్తున్నారు. అంతటి ప్రాధాన్యమున్న మూగజీవాల వైద్యంపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం చూపుతున్నాయి. వాటికి జబ్బు వస్తే ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో మందుల్లేక బయట కొనుక్కోవాల్సిన దుస్థితి నెలకొంది.

పశువైద్య కేంద్రంలో సేవలు

జిల్లాలో ఇదీ పరిస్థితి..

- ప్రాంతీయ పశువైద్యశాలలు: 7
- పశువైద్య కేంద్రాలు: 38
- ● సహాయ కేంద్రాలు: 35
- పశువులు, గేదెలు: 2.74 లక్షలు
- ఇతరాలు: 3.85 లక్షలు

ప్రైవేటు దుకాణాలకు వెళ్లాల్సిందే

జిల్లాలోని 15 మండలాల పరిధిలో ఆవులు, ఎడ్లు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులు 8,46,060 ఉన్నాయి. ఇందులో పశువులు 2,28,681, గేదెలు 46,017, గొర్రెలు 2,07,451, మేకలు 1,73,110, పందులు 5,089 ఉన్నాయి. పాడి సంపద ఎక్కువగా ఉన్నా.. గత ప్రభుత్వ హయాంలో పశువైద్యశాలల అభివృద్ధి, నిర్వహణపై నిర్లక్ష్యం వహించారు. పశు వైద్యకేంద్రాలు, రైతు సేవా కేంద్రాల్లో సరిపడా మందులు అందుబాటులో లేక పశు పోషకులు ప్రైవేటు దుకాణాలను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారు.

నిలిచిన సరఫరా

ప్రతి ఆసుపత్రికి మూడు నెలలకు(క్వార్టర్లీ) ఇచ్చే మందుల సరఫరాను పశుసంవర్ధక శాఖ నిలిపివేసింది. ఇండెంట్ మేరకు ఆరు నెలలుగా సరఫరా ఊసేలేదు. ప్రస్తుతం ఆసుపత్రుల్లో ఒక్కొక్కటిగా నిండుకుంటున్నాయి. అత్యవసర సమయాల్లో మందులను సమీప ఆసుపత్రుల నుంచి తెస్తున్నారు. సంచార పశువైద్య వాహనాల్లోనూ ఇదే పరిస్థితి. యాంటీ బయాటిక్స్, సెలైన్లు, పాల దిగుబడిని పెంచే వివిధ మందులను ఏప్రిల్ తర్వాత కేంద్రాలకు ఇవ్వలేదు. షెడ్యూల్ ప్రకారం జూన్ లేదా అక్టోబరులో రావాల్సి ఉన్నా ఇప్పటికీ సరఫరా చేయలేదు.

త్వరలోనే వస్తాయి: జిల్లా వ్యాప్తంగా వైద్య కేంద్రాలకు ఏప్రిల్‌లో మందులు సరఫరా చేశాం. అవసరమైతే సర్దుబాటు చేయిస్తున్నాం. ఇండెంట్లు పెట్టాం త్వరలో వచ్చే అవకాశం ఉంది. - మన్మథరావు, జిల్లా పశువైద్యాధికారి

కంచె ఏర్పాటు చేయరూ..

మందస మండలం కొర్రాయిగేటు సమీపంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ప్రయాణికుల విశ్రాంతి భవనం వద్ద విద్యుత్తు నియంత్రికల చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ మార్గంలో విద్యార్థులు, వాహనదారులు, పశువులు రాకపోకలు సాగిస్తాయని రక్షణ చర్యలు తీసుకోవాలని చెబుతున్నారు. పరిశీలించి నియంత్రికల చుట్టూ కంచె వేయిస్తామని విద్యుత్తుశాఖ ఏఈ జీవీ రమణ తెలిపారు. - న్యూస్‌టుడే, హరిపురం (మందస)

ప్రమాదాలకు ఆస్కారం

కంచిలి మండలం మకరాంపురం నుంచి కత్తివరం వెళ్లే రహదారికి ఇరువైపులా పొదలు, పనికిరాని మొక్కలు ఏపుగా పెరగడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. మలుపులు వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలకు అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఈ విషయం పంచాయతీరాజ్ ఏఈ ధనంజయ వద్ద ప్రస్తావించగా సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

నిర్లక్ష్యం పేరుకుపోయింది..

ఇచ్ఛాపురం మండలం బూర్జపాడు గ్రామ సమీపంలో ఉన్న చెరువు గుర్రపు డెక్కతో నిండిపోయింది. స్థానికులు స్నానాలకు, పొలాలు, ఇతర అవసరాలకు ఉపయోగపడే కోనేరు ప్రస్తుతం నిరుపయోగంగా మారిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డెక్క తొలగించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయమై ఏవో కె.రామారావుకు వివరణ కోరగా పరిశీలించి త్వరలోనే సమస్య పరిష్కరిస్తామన్నారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

దారంతా దుర్వాసన

మందస మండలం హరిపురంలోని మాంసం దుకాణదారులు వ్యర్థాలను ప్లాస్టిక్ సంచుల్లో మూటలుగా కట్టి హరిపురం, కొర్రాయిగేటు మధ్య రహదారి పక్కన వ్యర్థాలు పడేస్తున్నారు. దీంతో దారంతా భరించలేని దుర్వాసన వ్యాపిస్తోందని, ముక్కు మూసుకుని వెళ్లాల్సి వస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హరిపురం, బాలిగాం సర్పంచులు జె.పురుషోత్తం, టి.చంద్రశేఖర్ తెలిపారు. - న్యూస్‌టుడే, హరిపురం (మందస)

అధ్వాన మార్గం..

ఇచ్ఛాపురం పుర పరిధి డబ్బూరివీధి మధ్యలో ఉన్న చిన్నవీధిలో రోడ్లు, కాలువలు అధ్వానంగా ఉన్నాయి. వాడుక నీరు సైతం బయటకు వెళ్లక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

లారీ నుంచి జారిపడి కళాసీ మృతి

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: లారీ నుంచి జారిపడి కళాసీ మరణించిన ఘటన పార్వతీపురంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నుంచి పార్వతీపురం మండలం గంగాపురం పంచాయతీ ఇందుపురానికి మంగళవారం ఉదయం లారీపై పశువుల దాణా తీసుకొచ్చారు. గ్రామ కూడలి వద్ద లోడు దించుతుండగా ఆమదాలవలస గ్రామానికి చెందిన కళాసీ పి.తారకేశ్వరరావు లారీపై నుంచి కిందపడి మృతిచెందాడు.

అమ్మలా పెంచుతా.. అనురాగం పంచుతా!

అభాగ్యులకు అండగా శిశుగృహం

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

అవాంఛిత గర్భం.. ఆర్థిక సమస్యలు.. కారణం ఏదైనా పొత్తిళ్లలో అమ్మ ప్రేమకు దూరమవుతున్న పసికందులు ఎందరో.. ముక్కు పచ్చలారని వారిని రోడ్ల పక్కన, ముళ్ల పొదల్లో వదిలేస్తున్న దయనీయ ఘటనలు ఇంకా ఉమ్మడి జిల్లాలో చోటుచేసుకుంటున్నాయి. ఇలాంటి చిన్నారులను ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న 'శిశు గృహం' అక్కున చేర్చుకుంటోంది. బిడ్డలు కావాలనుకునే తల్లిదండ్రుల వద్దకు చట్టబద్ధంగా చేర్చి.. వారి జీవితాల్లో వెలుగులు నింపుతోంది.

☛ ఇటీవల జామి మండలం భీమసింగి వద్ద ముళ్ల పొదల్లో ఆడశిశువును కొందరు వదిలేశారు. బిడ్డ గుక్కపెట్టి ఏడుస్తున్న శబ్దం విన్న స్థానికులు గుర్తించి శిశు గృహానికి అందించారు. సిబ్బంది ఇప్పుడు ఆలనాపాలనా చూస్తున్నారు.

పాపకు భోజనం తినిపిస్తున్న ఆయా

- ● ప్రస్తుతం శిశుగృహంలో ఉన్న పిల్లల సంఖ్య: 4
- ● బాలికలు 3
- ● బాలురు: 1
- ● దత్తతల సంఖ్య: 51
- ● దేశంలో..: 48
- ● ఇతర దేశాల్లో..: 3

గోప్యంగా వివరాలు..

2011లో విజయనగరంలో 'శిశుగృహం' ప్రారంభమైంది. ఇక్కడ బిడ్డను అప్పగించొచ్చు. కుటుంబీకుల వివరాలను గోప్యంగా ఉంచుతారు.

★ పిల్లలు వద్దనుకున్న వారి కోసం శిశుగృహ, వన్‌స్టాప్ కేంద్రం, ఘోషాసుపత్రిలో ప్రత్యేక ఊయలలను ఏర్పాటు చేశారు. అక్కడ శిశువును ఉంచి, వెళ్లిపోవచ్చు. పిల్లలు ఎక్కడ కనిపించినా.. తమకు సమాచారం ఇవ్వాలని, దత్తత తీసుకోవాలంటే సంప్రదించాలని బాలల సంరక్షణ జిల్లా అధికారిణి బీహెచ్ లక్ష్మి చెప్పారు.

చిన్నారులతో సిబ్బంది

గృహానికి అప్పగించండి: పిల్లల సంరక్షణ అందరి బాధ్యత. అనాథ పిల్లలు కనిపిస్తే శిశుగృహానికి అప్పగించండి. దీనిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. - టి.విమలారాణి, ఐసీడీఎస్ పథక సంచాలకురాలు

మెనూ ప్రకారం ఆహారం

చిన్న పిల్లల వైద్యులు సూచించిన మెనూ ప్రకారం శిశుగృహంలో భోజనం పెడుతున్నారు. ఆరునెలల లోపు పిల్లలకు పాలు, ఆరునెలల నుంచి ఆరేళ్ల లోపు వారికి వయసుకు తగ్గట్టు పాలతోపాటు ఇడ్లీ, గుడ్డు, తృణ ధాన్యాల జావ, కాయగూరలు, పండ్లు పెడుతున్నారు.

అనాథలుగా కనిపిస్తే.. ఫోన్ చేయండి

- ● డీసీపీవో అధికారిణి నంబరు: 94947 75411
- ● చైల్డ్ లైన్: 1098

ఆరేళ్ల వరకు ఇక్కడే..

శిశుగృహంలో ఆరేళ్లలోపు చిన్నారులు ఉంటారు. వీరికి భోజనం తినిపించడం, స్నానం చేయించడం, సంరక్షించడానికి ఆరుగురు ఆయాలున్నారు. అనారోగ్య సమస్య వస్తే ఆసుపత్రిలో ఉండి మరీ సపర్యలు చేస్తారు. ఆరేళ్లలోపు దత్తతకు వెళ్లకపోతే.. బాలికలను ఐసీడీఎస్ ఆధ్వర్యంలోని బాలసదన్‌లో, బాలురను జేజే చట్టం పరిధిలో నడుపుతున్న ప్రైవేటు సంరక్షణ గృహాలకు అప్పగిస్తారు.

7వ వర్ధంతి
మీ సంకల్పం, ఆశయం, క్రమశిక్షణ, మాకు స్ఫూర్తి. మీ మంచితనం, మీరు చూపే ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు మీరు స్వర్గస్థులై నేటికి 7సం॥ల కాలమైననూ మధురస్మృతులుగా మా మదిలో ఎల్లప్పుడూ ఉన్నాయి. మీ పవిత్ర ఆత్మ శాంతికై భగవంతుని స్మరిస్తూ...
కీ॥శే॥ లాడి జయరాములు గారు
జననం: 20.10.1920 స్వర్గప్రాప్తి: 24-12-2018
రాయగడ (ఒడిశా)
శ్రీమతి & శ్రీ లాడి చంద్రమౌళి & లతాకుమారి
మరియు కుటుంబ సభ్యులు

(c) eenadu

ఈనాడు తమిళనాడు
బుధవారం డిసెంబరు 24, 2025

ప్రజల అభ్యున్నతే లక్ష్యం

■ ఎన్డీయే అఖండ విజయం సాధిస్తుంది
■ కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

సైదాపేట, న్యూస్‌టుడే: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాడులో ఎడప్పాడి పళనిసామి నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అఖండ విజయం సాధిస్తుందని భాజపా తమిళనాడు ఎన్నికల ఇన్‌ఛార్జి, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. తమిళనాడు భాజపా ఎన్నికల ఇన్‌ఛార్జిగా నియమితులైన ఆయన మంగళవారం చెన్నై విచ్చేశారు. టీనగర్‌లోని కమలాలయంలో పార్టీ నిర్వాహకులతో క్షేత్రస్థాయి పరిస్థితులు, విజయావకాశాలు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి, పీయూష్ గోయల్ స్థానిక ఓ హోటల్‌లో భేటీ అయ్యారు. సుమారు గంటన్నర సేపు ఈ భేటీ జరిగింది. భాజపా తరఫున పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్, కేంద్ర సహాయ మంత్రి ఎల్.మురుగన్, అరవింద్ మేనన్ తదితరులు పాల్గొన్నారు. అన్నాడీఎంకే తరఫున దిండిగల్ శ్రీనివాసన్, కేపీ మునుసామి, వేలుమణి, తంగమణి హాజరయ్యారు. భాజపా పోటీ చేయాలనుకుంటున్న నియోజకవర్గాల జాబితాను అన్నాడీఎంకే నిర్వాహకుల వద్ద అప్పగించినట్లు సమాచారం. విజయ్ ప్రస్తావన కూడా వచ్చినట్లు తెలిసింది. విజయ్ కారణంగా ఎన్డీయే కూటమికి నష్టం లేకుండా ఎన్నికల పనులు చేయాలని ఇరు పార్టీల నేతలకు సూచించినట్లు సమాచారం.

భాజపా నేతల సమావేశంలో పీయూష్ గోయల్, నయినార్ నాగేంద్రన్, మురుగన్ తదితరులు

● భేటీ అనంతరం ఎడప్పాడి పళనిసామి విలేకర్లతో మాట్లాడుతూ ప్రజావ్యతిరేక డీఎంకేను ఇంటికి సాగనంపడంపై ప్రధానంగా చర్చించామని తెలిపారు. డీఎంకేపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారన్నారు.
● ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తామని పీయూష్ గోయల్ పేర్కొన్నారు. ప్రగతి, ఉపాధి కల్పించటమే భాజపా అజెండా అన్నారు.

కేంద్ర మంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఈపీఎస్

మొత్తం 234 నియోజకవర్గాల్లో అన్నాడీఎంకే 170, భాజపా 23, పీఎంకే 23, మిగిలిన 18లో డీఎండీకే 6, ఏఎంఎంకే 6, టీఎంసీ 3, ఓపీఎస్‌కు 3 అని ఉన్నట్లు సమాచారం. కూటమిపై పీఎంకే, డీఎండీకేతో తాము చర్చలు జరుపుతామని, ఓపీఎస్, టీటీవీ దినకరన్ వద్ద భాజపా చర్చించాలని ఎడప్పాడి పళనిసామి చెప్పినట్లు తెలిసింది.

కమలానికి 23 సీట్లు!

సైదాపేట: భాజపాకు 23 నియోజకవర్గాలు కేటాయించేలా జాబితాను అన్నాడీఎంకే తరఫున పీయూష్ గోయెల్‌కు సమర్పించినట్లు తెలిసింది.

నాలుగు రోజులు తేలికపాటి జల్లులకు అవకాశం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో గురువారం నుంచి నాలుగురోజులు తేలికపాటి జల్లులు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ పరిశోధన కేంద్రం తెలిపింది. కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో... దక్షిణ తమిళనాడు, దాని చుట్టుపక్కల అల్పస్థాయి ఉపరితల ఆవర్తనం కొనసాగుతుంది. ఈ కారణంగా దక్షిణ తమిళనాడు తీర జిల్లాలు, డెల్టా జిల్లాలు, కారైక్కాల్ ప్రాంతాల్లోని కొన్నిచోట్ల తేలికపాటి జల్లులు కురుస్తాయి. తమిళనాడు, పుదుచ్చేరిలో పొడి వాతావరణం ఉంటుంది. తెల్లవారుజామున కొన్నిచోట్ల తేలికపాటి మంచు కనిపిస్తుంది. బుధవారం తమిళనాడు తీరప్రాంతం, పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. తమిళనాడు అంతర్గత ప్రాంతాల్లో పొడి వాతావరణం ఉండే అవకాశం ఉంది, తెల్లవారుజామున ఒకటి లేదా రెండుచోట్ల తేలికపాటి పొగమంచు కురుస్తుందని పేర్కొంది. 25, 29 తేదీల్లో తమిళనాడులోని తీరప్రాంతాల్లో, పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు పడతాయని తెలిపింది. బుధవారం నీలగిరి జిల్లాలో కొన్నిచోట్ల రాత్రి, తెల్లవారుజామున పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది.

కబళిస్తున్న క్యాన్సర్ ముప్పు

■ రాష్ట్రంలో పెరుగుతున్న బాధితులు ■ మహిళల్లోనే ప్రభావం ఎక్కువ

దక్షిణ భారతంలో మరే రాష్ట్రంలోనూ లేనన్ని క్యాన్సర్ కేసులు తమిళనాడులో వెలుగులోకి వస్తున్నాయి. ప్రత్యేకించి పట్టణ ప్రాంతాల్లో బాధితులు పెరుగుతుండటం ఆందోళనకు గురిచేస్తోంది. ప్రజల్లో మెరుగైన చర్యల దిశగా వెళ్లే ముప్పును అరికట్టచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. **ఈనాడు-చెన్నై**

2025లో రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా నమోదైన క్యాన్సర్ బాధితుల సంఖ్య లక్షకు దగ్గరైంది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల్లో రాష్ట్రవ్యాప్తంగా 1,00,097 కేసులు నమోదైనట్లు అంచనా వేశారు. గత కొన్నేళ్ల కేసుల్ని గమనిస్తే.. యువతలో క్యాన్సర్ బాధితులు పెరుగుతున్నట్లు తాజా గణాంకాల్ని అనుసరించి వైద్యనిపుణులు వెల్లడిస్తున్నారు. కొందరిలో ఈ వ్యాధి తీవ్రమైన స్థాయిలో ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు.

జిల్లాల్లో ఇలా..

పేరు	2025లో కొత్త కేసులు
చెన్నై	8,505
కాంచీపురం, చెంగల్పట్టు	7,295
వేలూర్, రాణిపేట్	6,525
తిరువళ్లూర్	6,492
కోయంబత్తూర్	5,991
మదురై	5,048
సేలం	4,604
విళుపురం, కళ్లకురిచ్చి	3,982
ఈరోడ్	3,901
తిరుచ్చి	3,353

చెన్నై చుట్టూ తీవ్రత

ఉత్తర తమిళనాడు.. అందులోనూ చెన్నై చుట్టూ ఉండే జిల్లాల్లోనే ఎక్కువగా కొత్త క్యాన్సర్ కేసులు నమోదు కనిపిస్తోంది. చెన్నైతో పాటు కాంచీపురం, చెంగల్పట్టు, తిరువళ్లూర్, వేలూర్, రాణిపేట్ తదితర జిల్లాల్లో ఈ తీవ్రత ఎక్కువగా ఉంది. ఈ జిల్లాల్లో ప్రత్యేకించి మగవారిలో నోరు, నాలుక, ఊపిరితిత్తులు, పెద్దపేగు, కడుపు, ప్రోస్టేట్ క్యాన్సర్లు పెరుగుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఆడవారిలో రొమ్ము, గర్భాశయం, అండాశయం, థైరాయిడ్ క్యాన్సర్లు ఎక్కువగా నమోదయ్యాయి. అరియలూర్, నీలగిరి, పెరంబలూర్ జిల్లాల్లో అతి తక్కువ క్యాన్సర్ కేసులున్నట్లు ఆరోగ్యశాఖ తెలిపింది.

ఇక్కడే అధికం

2024లో తమిళనాడు వ్యాప్తంగా 98,386 క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి. 2019 నుంచి పెరిగిన కేసులతో పోల్చితే ఇది 20శాతం కన్నా ఎక్కువ. గత దశాబ్దకాలంలో చూస్తే.. 25 శాతం కేసులు పెరిగాయని ఐసీఎంఆర్-ఎన్‌సీఆర్‌పీ నివేదిక వెల్లడిస్తోంది. వారు విడుదలచేసిన గణాంకాల్ని విశ్లేషిస్తే దక్షిణభారత రాష్ట్రాల్లో నమోదైన క్యాన్సర్ కేసుల్లో తమిళనాడులోనే ఎక్కువగా ఉన్నాయి. ఆ తర్వాతి స్థానాల్లో కర్ణాటక(94,832), ఆంధ్రప్రదేశ్(76,708), కేరళ(61,175), తెలంగాణ(52,334) ఉన్నాయి.

జీవనశైలి మారడంతో..

గ్రామాలతో పోల్చితే పట్టణ ప్రాంతాల్లోనే క్యాన్సర్ బాధితులు ఎక్కువగా ఉన్నట్లు తేలింది. అందుకు జీవనశైలిలో మార్పు కారణమని వైద్యాధికారులు చెబుతున్నారు. ఆహార అలవాట్లు మారడం, వ్యాయామాలకు దూరమవడంలాంటివి కీలకంగా ఉన్నాయి. పర్యావరణానికి దూరంగా జీవిస్తున్నట్లు వెల్లడవుతోంది. వివిధరకాల ఇన్ఫెక్షన్లు, పొగాకు ఉత్పత్తులు వాడకంతో ఈ క్యాన్సర్‌లు ఎక్కువగా వస్తున్నట్లు చెబుతున్నారు. మగవారితో పోల్చితే బాధితుల్లో ఆడవారి సంఖ్య సగంకన్నా ఎక్కువగానే ఉందని వివరిస్తున్నారు. ప్రత్యేకించి రొమ్ము క్యాన్సర్ రోగుల సంఖ్య బాగా పెరుగుతోందన్నారు.

పెరిగిన ఆరోగ్య పరీక్షలు

క్యాన్సర్ నిర్ధరణ పరీక్షల్ని తమిళనాడులో పెంచిన కారణంగానే చాలా కేసులు పెరిగినట్లు కనిపిస్తున్నాయని, ఆయా రోగులు వైద్యుల పర్యవేక్షణలో ఉండటంతో ముప్పు తగ్గే అవకాశం ఉందని ఆరోగ్యశాఖ వెల్లడిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో క్యాన్సర్ కేసుల పర్యవేక్షణకు ప్రత్యేక రిజిస్ట్రీ నిర్వహిస్తున్న రాష్ట్రం కూడా తమిళనాడేనని అడయార్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్(డబ్ల్యూఐఏ)లోని ఎపిడెమియాలజీ, బయోస్టాటిస్టిక్స్, క్యాన్సర్ రిజిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ ఆర్. స్వామినాథన్ తెలిపారు. మరోవైపు క్యాన్సర్ కేసుల గుర్తింపును మరింత వేగవంతం చేయాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో వేచి ఉండే సమయం పెరుగుతుండటంతో కొందరికి వ్యాధి ముదురుతోందని, ఈ ముప్పును అధిగమించేలా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచిస్తున్నారు.

ప్రజా సమస్యలపై భాజపా పోరాడుతోందా?

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: విజయ్ ఎవరి కోసం పార్టీ ప్రారంభించారో భాజపాకు తెలుసని వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్ పేర్కొన్నారు. తిరుప్పరకుండ్రం దీపం వ్యవహారంలో మత సామరస్యాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ మదురైలోని పలగనాథం ప్రాంతంలో పార్టీ తరఫున ఆందోళన నిర్వహించారు. తిరుమావళవన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్నో ప్రజా సమస్యలు ఉన్నాయని, వాటి కోసం భాజపా, ఆర్ఎస్ఎస్, హిందూ సంఘాలు పోరాడుతున్నాయా అని ప్రశ్నించారు. భాజపా పాలనలో ముస్లిం, క్రైస్తవులకు భద్రత లేదన్నారు. తాము మత సామరస్యాన్ని కోరుతున్నామని, ఇక్కడున్న మైనారిటీలు తమ సొంతవాళ్లని తెలిపారు. తిరుప్పరకుండ్రాన్ని ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలా మార్చలేరని, అందుకు తాము ఒప్పుకోమని స్పష్టం చేశారు. డీఎంకేను ఓడించాలనుకునే ఆర్ఎస్ఎస్ కోసమే విజయ్ పార్టీ ప్రారంభించారని ఆరోపించారు.

మాట్లాడుతున్న తిరుమావళవన్

ఫాసిస్టుల కల ఫలించదు

చెన్నై, న్యూస్‌టుడే: ఫాసిస్టుల కల రాష్ట్రంలో ఫలించదని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. రచయిత తిరుమావేలన్ రాసిన 'దీరర్గళ్ కోట్టం డీఎంకే', 'ద్రావిడ అరసియల్ - ద్రావిడ అరసు ఇయల్', 'మురైసెయ్దు కాప్పాట్రుం ముదలమైచ్చర్' పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం అడయారులోని అన్నా సెంటినరీ గ్రంథాలయం ఆడిటోరియంలో జరిగింది. ముఖ్యమంత్రి స్టాలిన్ పాల్గొని పుస్తకాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ... అణచివేతకు గురైన ప్రజలను వృద్ధిలోకి తీసుకొచ్చే భావజాలానికి చిహ్నంగా ద్రావిడ ఉద్యమం ఉందన్నారు. ఇది ఆధిక్యవాదులకు, వారి బానిసలకు నచ్చడం లేదని, అణచివేతకు గురైనవారు వృద్ధిలోకి వస్తున్న విద్వేషం వారిలో కనిపిస్తోందని విమర్శించారు. అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలు కన్నా తమిళనాడు 20ఏళ్లు ముందంజలో పయనిస్తోందని పేర్కొన్నారు. తమిళ సమాజం పురోభివృద్ధి కోసం కృషి చేస్తోందన్నారు. కాలాలు, ప్రత్యర్థులు మారుతున్నా డీఎంకే మాత్రం గంభీరంగా నిలిచి ఉంటుందని తెలిపారు. తమను ఎలా ఇబ్బందులకు గురి చేయాలో అర్థం కాకుండా ప్రత్యర్థులు గందరగోళంలో ఉన్నారని పేర్కొన్నారు. పుస్తక పఠన అలవాటు అందరికీ తప్పకుండా ఉండాలని కోరారు. విజ్ఞాన జ్వాల ఆరకుండా ఉండటంతోనే ఇక్కడ కల్లోల నిప్పు పెట్టడానికి కొందరికి సాధ్యం కాలేదని తెలిపారు. తలెత్తుకున్న తమిళనాడు ఎన్నటికీ తల దించుకోబోదని పేర్కొన్నారు.

ప్రసంగిస్తున్న స్టాలిన్

అబద్ధాలు వల్లెవేస్తున్న ఈపీఎస్

చెన్నై, న్యూస్‌టుడే: 'భాజపాకు వకాల్తా పుచ్చుకుని మీ రాజకీయ జీవితం నిర్ణయాన్ని మీరే రాసుకుంటున్నారు' అంటూ అన్నాడీఎంకే ప్రధానకార్యదర్శి ఎడప్పాడి పళనిసామిని ముఖ్యమంత్రి స్టాలిన్ హెచ్చరించారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో.. ఎంజీఎన్ఆర్ఈజీఏ పథకాన్ని స్తంభింపచేయడానికి వ్యతిరేకంగా గళం విప్పే ధైర్యంలేక పచ్చి అబద్ధాలను ఎడప్పాడి పళనిసామి చెబుతున్నారని విమర్శించారు. ఏడాదికి 100 రోజులు ఉపాధి హామీ చట్టంగా ఉన్నప్పుడే దానిని అమలు చేయకుండా, కూలి ఇవ్వకుండా భాజపా ప్రభుత్వం ఇబ్బంది పెట్టిందన్నారు. ఇప్పుడు పలు నిబంధనలతో అమలు చేసే పథకం ద్వారా 125 రోజులు ఉపాధి కల్పిస్తారా అని ప్రశ్నించారు. దిల్లీని వ్యతిరేకించి ప్రశ్నించే దమ్ము ఎడప్పాడికి ఉంటుందని ఎవరూ ఆశించలేదన్నారు. దారిద్ర్య నిర్మూలనకు యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని భాజపా ప్రభుత్వం భూస్థాపితం చేయడానికి అన్నాడీఎంకే వకాల్తా పుచ్చుకుందని ఆరోపించారు.

మందుల నాణ్యతపై ఫిర్యాదుకు క్యూఆర్ కోడ్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: మందుల నాణ్యతలో లోపం ఉంటే ఫిర్యాదుకు క్యూఆర్ కోడ్ స్టిక్కర్‌ను అన్ని ఫార్మసీలలో అతికించాలని యజమానులకు తమిళనాడు డ్రగ్ కంట్రోల్ విభాగం ఆదేశించింది. ముఖ్యంగా మందులు తీసుకున్న తర్వాత రియాక్షన్ ఎదురైనా లేదా నకిలీ మందులు అమ్మితే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఫిర్యాదు దాఖలు చేయొచ్చని తమిళనాడు డ్రగ్ కంట్రోల్ విభాగం పేర్కొంది.

కేరళ సీఎంకు చెన్నైలో వైద్యపరీక్షలు

చెన్నై, న్యూస్‌టుడే: కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ సోమవారం ఉదయం చెన్నై గ్రీమ్స్‌రోడ్డులో ఉన్న అపోలో ఆస్పత్రిలో చేరారు. సాయంత్రం వరకు పలు దశలుగా ఆయనకు వైద్యపరీక్షలు నిర్వహించి సాయంత్రం డిశ్చార్జి చేశారు. ఆయన మాస్టర్ హెల్త్ చెకప్ చేయించుకున్నారని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి.

సెలవుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించకూడదు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: సెలవుల్లో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించకూడదని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర పాఠ్యాంశంలో చదువుతున్న విద్యార్థులకు అర్ధవార్షిక పరీక్షలు మంగళవారం ముగిశాయి. బుధవారం నుంచి జనవరి 4 వరకు సెలవులు ప్రకటించారు. 5న తిరిగి ప్రారంభమవుతాయని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కన్నప్పన్ తెలిపారు. విద్యార్థులు సెలవు దినాలలో సముద్రం, నది, చెరువు, సరస్సు, నీటి గుంటలు తదితర చోట్ల స్నానాలు చేయడానికి తల్లిదండ్రులు అనుమతించకూడదని సూచించారు. సమతుల ఆహారం అందించాలన్నారు. సంగీతం, నృత్యం, చిత్రలేఖనం తదితర వాటిపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు సెలవురోజుల్లో వాటిని నేర్చుకునే అవకాశాలు కల్పించాలని కోరారు.

డీఎంకే కార్యకర్తల కుటుంబాలకు ఆర్థికసాయం

చెన్నై, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల్లో మరణించిన డీఎంకే కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ ఆర్థిక సాయం అందించారు. ఆగస్టు 26న డీఎంకే నామక్కల్ తూర్పు జిల్లా కార్యదర్శి శరవణకుమార్, అక్టోబరు 25న విళుపురం మధ్య జిల్లా కార్యదర్శి రామదాస్ రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారు. ఈ కుటుంబాలకు డీఎంకే తరఫున రూ.10లక్షలు చొప్పున ఆర్థిక సాయాన్ని మంగళవారం బ్యాంకు చెక్కులుగా అన్నా అరివాలయంలో అందించారు. పార్టీ వ్యవస్థాపక కార్యదర్శి ఆర్.ఎస్.భారతి, మంత్రి కె.ఎన్.నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

శరవణకుమార్ కుటుంబానికి చెక్కు అందిస్తున్న స్టాలిన్

జనవరి 20 నుంచి అన్నా వర్సిటీ సెమిస్టర్ పరీక్షలు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: దిత్వా తుపాను, వర్షాల కారణంగా వాయిదాపడిన సెమిస్టర్ పరీక్షలు జనవరి 20 నుంచి నిర్వహించనున్నట్లు అన్నా వర్సిటీ ప్రకటించింది. అన్నా యూనివర్సిటీ పరిధిలోని ఇంజినీరింగ్ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలు నవంబరు, డిసెంబరు నెలల్లో జరిగాయి. తుపాను కారణంగా చెన్నై, తిరువళ్లూర్, చెంగల్పట్టు, కడలూర్, రాణిపేట్టై, కాంచీపురం, కళ్లకురిచ్చి, మయిలాడుదురై, నాగపట్టినం, తిరువారూర్, పెరంబలూర్, పుదుకోట్టై, శివగంగై, తెన్‌కాశీ, తిరునెల్వేలి తదితర 15 జిల్లాల్లో వరుసగా వర్షాలు కురవడంతో నవంబరు 24, 25, 26, డిసెంబరు 2, 3 తేదీలలో కళాశాలలకు సెలవు ప్రకటించారు. ఆ రోజులలో జరగాల్సిన యూజీ, పీజీ ఇంజినీరింగ్ సెమిస్టర్ పరీక్షలు వాయిదాపడ్డాయి. వాటిని జనవరి 20 నుంచి 24 వరకు నిర్వహించనున్నట్లు అన్నా యూనివర్సిటీ ప్రకటించింది.

తిరుత్తణి ఆలయంలో భక్తుల రద్దీ

తిరుత్తణి: తిరుత్తణిలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. కొండ దిగువన ఉన్న శరవణ పొయిగై పుష్కరిణిలో స్నానాలు ఆచరించి మెట్ల మార్గన, పర్వత మార్గంలో కొండపైన ఆలయానికి చేరుకున్నారు. అఖిలాండం వద్ద మహిళలు నెయ్యి దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.

అలంకరణలో శ్రీ వల్లీ దేవసేన సమేత స్వామివారు, ఆలయ ప్రాంగణంలో భక్తులు

పొంగల్ కానుక ఆకస్మికంగా ప్రకటిస్తాం

మంత్రి రఘుపతి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పొంగల్ కానుకపై ఆకస్మికంగా ప్రకటన విడుదల చేస్తామని గనులశాఖ మంత్రి రఘుపతి తెలిపారు. పుదుకోట్టైలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. సారూప్య అభిప్రాయాలు కలిగిన పార్టీలు ఐక్యంగా ఉండాలని ఎడప్పాడి పళనిసామి అంటున్నారని, మరి టీటీవీ దినకరన్, ఓపీఎస్‌ను చేర్చుకుంటానని ఎందుకు చెప్పడంలేదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అందరినీ ఏకం చేయడానికి వచ్చారని ఆయనకు తమిళనాడు రాజకీయ వాతావరణం తెలియదన్నారు. ఎన్ని జట్లు పోటీకి వచ్చినా డీఎంకే కూటమి ఘనవిజయం సాధిస్తుందన్నారు. తాము ఇవ్వబోయే పొంగల్ కానుక వివరాలు ప్రస్తుతానికి రహస్యంగానే ఉంటాయన్నారు. ఆకస్మికంగానే ప్రకటిస్తామన్నారు.

రూ.3 వేల నగదు!

విల్లివాక్కం: శాసనసభ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పొంగల్ కానుకపై ప్రజల అంచనాలు పెరుగుతున్నాయి. అర్హులైన కార్డుదారులకు సంక్రాంతి కానుక కిట్‌తో పాటు రూ.3 వేలు నగదు ఇచ్చేందుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిసింది. జనవరి మొదటివారంలో టోకెన్‌ల పంపిణీ ప్రారంభించే అవకాశం ఉంది. మంత్రివర్గం ఆమోదం తర్వాత స్పష్టమైన ప్రకటన వెలువడనుంది.

జనవరి 5, 6 తేదీల్లో ఉచిత చీర, ధోవతులు పంపిణీ

విల్లివాక్కం, న్యూస్‌టుడే: డీఎంకేను దుష్టశక్తి అన్నవారి జాడ తెలియలేదని శ్రీపెరుంబుదూర్ ఎంపీ టీఆర్ బాలు తెలిపారు. కాంచీపురం కలెక్టరేట్‌లో జిల్లా సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. చేనేత మంత్రి ఆర్.గాంధీ మాట్లాడుతూ.. ఈనెల 15న అన్ని రేషన్ కార్డుదారులకు అవసరమైన ఉచిత చీర, ధోవతులు అందజేశామన్నారు. జనవరి 5, 6వ తేదీ లోపు సంక్రాంతికి ఉచిత చీర, ధోవతులు పంపిణీ చేస్తామని చెప్పారు. గత 20 ఏళ్లలో ఇప్పుడే తొలిసారిగా డిసెంబరు నెలలోనే రెవెన్యూ శాఖకు అవసరమైన చీర, ధోవతులు అందజేసినట్లు పేర్కొన్నారు. కలెక్టర్ కలైసెల్వి, ఎంపీ సెల్వం, ఎమ్మెల్యేలు సుందర్, ఎళిలరసన్, అధికారులు పాల్గొన్నారు.

సైబర్ వలలో విశ్రాంత ఉద్యోగి

రూ.21 లక్షలు పోగొట్టుకున్న బాధితుడు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: సైబర్ మోసగాళ్లు విశ్రాంత ఉద్యోగిని బెదిరించి రూ.21 లక్షలను వారి ఖాతాలకు మళ్లించుకున్న ఘటన దిండిగల్ జిల్లాలో చోటుచేసుకుంది. వడమదురైకు చెందిన విశ్రాంత ప్రభుత్వ బస్సు కండక్టర్ గుణశేఖరన్(69)కు నవంబరు 26న వాట్సప్ కాల్ వచ్చింది. చెన్నై కమిషనర్ కార్యాలయం నుంచి మనోజ్‌కుమార్ మాట్లాడుతున్నట్లు పరిచయం చేసుకున్నాడు. ఫోన్, ఆధార్ నెంబర్లను ఉపయోగించి ఉగ్రవాదులకు 16సార్లు నగదు బదిలీ జరిగిందని, మరుసటి రోజు లఖ్‌నవూ పోలీసులు మాట్లాడతారని చెప్పి ఫోన్ పెట్టేశాడు. మరుసటిరోజున లఖ్‌నవూ ఉగ్రవాద నియంత్రణ విభాగ పోలీసులమంటూ ఫోన్ వచ్చింది. ఉగ్రవాదులతో సంభాషణలు జరిపారని, నగదు బదిలీ చేసినట్లు సైబర్ మోసగాళ్లు చెప్పారు. ఈ విషయం ఎవరికైనా చెబితే కుటుంబీకులను అరెస్ట్ చేస్తామని బెదిరించారు. సీనియర్ సిటిజన్ అయినందున ఆర్బీఐకు నగదు చెల్లిస్తే విచారణ ముగిసిన తర్వాత వడ్డీ సహా ప్రభుత్వ ఇస్తుందని నమ్మించారు. భయపడిన గుణశేఖరన్ నగలను తాకట్టు పెట్టి తొలుత రూ.16లక్షలు, మరుసటిరోజు రూ.5 లక్షలు వారు సూచించిన బ్యాంకు ఖాతాలకు పంపించాడు. అనంతరం వారిని గుణశేఖరన్ ఫోన్‌లో సంప్రదించగా 'మీ నగదు ఖాతాలో వేసేశామని' చెప్పి కట్ చేశారు. ఖాతా పరిశీలించగా నగదు లేకపోవడంతో మోసపోయినట్లు గ్రహించిన గుణశేఖరన్ దిండిగల్ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విజయ్ రాజకీయ ప్రయాణానికి చక్కటి ఆదరణ

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: టీవీకే నాయకుడు విజయ్ రాజకీయ ప్రయాణానికి చక్కటి ఆదరణ లభిస్తోందని ప్రముఖ తమిళ సినీ నటుడు అరుణ్‌విజయ్ తెలిపారు. రాజకీయాల్లోనే కాక అన్ని రంగాల్లో కొత్తవారిపై ఒత్తిడి ఉందని చెప్పారు. ఆయన ద్విపాత్రాభినయంలో గిరీష్ తిరుకుమరన్ దర్శకత్వం వహించి బాబీ బాలచంద్రన్ నిర్మించిన 'రెట్టై తల' చిత్రం గురువారం థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో అరుణ్‌విజయ్ మంగళవారం సేలం జిల్లాలోని ప్రసిద్ధ వెన్నంగోడి మునియప్పన్ ఆలయాన్ని సందర్శించారు.

మాట్లాడుతున్న నటుడు అరుణ్‌విజయ్

పుదువైలో దివ్యాంగులకు ఆర్థికసాయం పెంపు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలో దివ్యాంగులకు నెలవారీ సాయం పెంచి ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి రంగసామి ప్రకటించారు. పుదుచ్చేరి సాంఘిక సంక్షేమశాఖ తరఫున అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం మంగళవారం పుదుచ్చేరిలో జరిగింది. రంగసామి మాట్లాడుతూ.. దివ్యాంగుల స్కూటర్లకు ఇచ్చే 25 లీటర్ల పెట్రోల్‌ను 5 లీటర్లు పెంచామని చెప్పారు. నెలవారీ రూ.3వేలు అందుకునే వారికి రూ.3,500, రూ.4,800 తీసుకునేవారికి రూ.5,500గా పెంచుతామన్నారు. దివ్యాంగులకు ప్రస్తుతం 15 కిలోల బియ్యానికి నగదు నేరుగా బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తోందన్నారు. 20 కిలోల బియ్యానికి నగదు ఇస్తామన్నారు. ప్రస్తుతం 15కిలోల బియ్యానికి కిలోకు రూ.30 ఇవ్వడాన్ని రూ.40కి పెంచి నెలకు రూ.800 నగదు అందిస్తామని చెప్పారు. ఉచిత వస్త్రాలకు పండుగ సమయంలో ఇచ్చే రూ.500ను రూ.750కి పెంచుతామన్నారు. పెంచిన మొత్తాన్ని త్వరలో అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్జీ కైలాష్‌నాథన్, మంత్రి జయకుమార్, అధికారులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రంగసామి, ఎల్జీ కైలాష్‌నాథన్ తదితరులు

టీవీకే ప్రధాన కార్యాలయం వద్ద ఉద్రిక్తత

చెన్నై, న్యూస్‌టుడే: టీవీకే అసంతృప్తి కార్యకర్తల రాకతో ఆ పార్టీ ప్రధాన కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. తూత్తుకుడి మధ్య జిల్లాకు సామువేల్‌ను కార్యదర్శిగా ప్రకటించవచ్చని వార్తలు వినిపించిన నేపథ్యంలో అజిత నేతృత్వంలో పలువురు మంగళవారం పనైయూర్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. వారిని కార్యాలయానికి కొద్దిదూరంలోనే బౌన్సర్లు అడ్డుకుని అక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించారు. తిరుత్తురైపూండికి కొందరు కార్యకర్తలు కూడా అక్కడికి చేరుకుని పదవులు ఇవ్వకుండా తమను నిరాశకు గురిచేసినట్లు ఆరోపిస్తూ నినాదాలు చేశారు. ఆ సమయంలో అక్కడకు కారులో వచ్చిన విజయ్‌ను అడ్డుకోవడానికి ప్రయత్నించగా బౌన్సర్ల సాయంతో ఆయన పార్టీ కార్యాలయం లోపలికి వెళ్లారు. కొంతసేపు అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది.

తిరుప్పరంకుండ్రంలో ఇళ్లపై పసుపు జెండాలు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరుప్పరంకుండ్రం కొండపైనున్న దీపస్తంభంపై దీపం వెలిగించాలని డిమాండ్ చేస్తూ స్థానికులు తమ ఇళ్లపై మురుగన్, కోడి బొమ్మలు ఉన్న పసుపు జెండాలను వేలాడదీసి, ఇంటి ముంగిట దీపాలను వెలిగిస్తున్నారు. ఆదివారం కొండపై దర్గాలో గంధోత్సవాలకు ముస్లింలకు అనుమతిచ్చారని, దీపం వెలిగించడానికి అంగీకరించడంలేదని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వాళ్లను పోలీసులు అరెస్ట్ చేసి రాత్రి వదిలేశారు. దీపం వెలిగించాలని కోరుతూ రెండు వారాల ముందు కూడా తిరుప్పరంకుండ్రంలోని ఇళ్లపై పసుపు జెండాలు ఎగురవేశారు.

సీపీఐ ప్రత్యేక సంబరాలు 26న

పార్టీ సీనియర్ నేతలకు సత్కారం

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్రంలో సీపీఐ శతాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీరపాండియన్ తెలిపారు. ఆయన తన ప్రకటనలో.. అసమాన త్యాగాలు చేసిన ఈ పార్టీ ప్రారంభించి డిసెంబరు 26కి వందేళ్లు పూర్తి చేసుకుంటుందన్నారు. తమిళనాడులోని అన్ని జిల్లాల్లోనూ ప్రత్యేక సంబరాలకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. సీపీఐ సీనియర్ నేత నల్లకన్ను 101 జన్మదిన వేడుకలు, పార్టీని రాష్ట్రంలోకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన అమీర్ హైదర్‌ఖాన్ 36వ వర్ధంతి, పార్టీ అధ్యక్షుడు, కార్మిక సంఘం అధ్యక్షుడు తంగమణి 24వ వర్ధంతి కార్యక్రమాలూ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. చెన్నై, కాంచీపురం, చెంగల్పట్టు, తిరువళ్లూర్ జిల్లాలకు చెందిన 75ఏళ్లు దాటిన పార్టీ నేతలను సత్కరించనున్నట్లు తెలిపారు.

(c) eenadu

ఊటీలో చాక్లెట్ ఉత్సవం ప్రారంభం

ఆకట్టుకుంటున్న నీలగిరి చాక్లెట్ మలై

విల్లివాక్కం, న్యూస్‌టుడే: క్రిస్మస్, నూతన సంవత్సరాదిని ఆహ్వానించే విధంగా సోమవారం నీలగిరి జిల్లా ఊటీలో చాక్లెట్ ఉత్సవం ప్రారంభమైంది. నీలగిరిలో ప్రసిద్ధి చెందిన వర్గి, యూకలిప్టస్ తైలం, తేయాకు పొడి వరుసలో పర్యాటకులు ఎంతో ఇష్టంగా కొనుగోలు చేసేది 'హోంమేడ్ చాక్లెట్'. తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో పండించే కోకో గింజలను రుబ్బి వాటికి వెన్న, చెరకు పట్టించి ఇంట్లో చాక్లెట్లు తయారు చేస్తారు. ఈ నేపథ్యంలో క్రిస్మస్, నూతన సంవత్సరాదికి స్వాగతం పలకడానికి ఊటీలోని 'ఎం అండ్ ఎన్' మ్యూజియంలో 15 రోజులపాటు జరిగే చాక్లెట్ ఉత్సవం సోమవారం ప్రారంభమైంది. దీని గురించి సంస్థ ఎండీలు అబ్దుల్ రహ్మాన్, బసలూర్ రహ్మాన్ మాట్లాడుతూ.. పలు వస్తువుల మిశ్రమంతో 150 రకాల హోంమేడ్ చాక్లెట్లు ప్రదర్శనలో ఉంచినట్లు వివరించారు. 210 కిలోల చాక్లెట్‌ని నీలగిరి కొండల ఆకారంలో రూపొందించినట్లు తెలిపారు. రూ.60 నుంచి రూ.10వేల విలువ జేసే పలు చాక్లెట్లు విక్రయానికి ఉంచినట్లు పేర్కొన్నారు.

పెరిగిన విమాన ఛార్జీలు

వడపళని, న్యూస్‌టుడే: క్రిస్మస్, ఆంగ్ల నూతన సంవత్సరాది సెలవులు కలిసి రావడంతో చెన్నై నుంచి తూత్తుకుడి, మదురై, తిరుచ్చి, సేలం, కోయంబత్తూరు వెళ్లాల్సిన విమాన ప్రయాణికులు నేరుగా వెళ్లడానికి టికెట్లు దొరకట్లేదు. దీంతో తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. బుధ, గురువారాల్లో తూత్తుకుడి వెళ్లడానికి సరాసరి విమానాల్లో టికెట్లు పూర్తిగా బుక్ అయ్యాయి. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణికులు తిరువనంతపురం మీదుగా తూత్తుకుడికి టికెట్లు తీసుకున్నారు. ఈ మార్గంలో టికెట్లు బుక్ అయిపోవడంతో బెంగళూరు మీదుగా తిరువనంతపురం లేదా తూత్తుకుడికి టికెట్లు కొంటున్నారు. చెన్నై నుంచి మదురై, తిరుచ్చి, తూత్తుకుడి, సేలం, కోయంబత్తూరు మార్గాల్లో అదనపు సర్వీసులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. ● చెన్నై నుంచి తూత్తుకుడికి మామూలు రోజుల్లో రూ.4,100 ఉండగా వయా బెంగళూరు రూ.13,400, తిరువనంతపురం రూ.5,173 ఉండగా, బెంగళూరు మార్గంగా రూ.17,331, మదురైకి రూ.4,248 ఉండగా బెంగళూరు మీదుగా రూ.13,160, తిరుచ్చి రూ.4,121 ఉంటే బెంగళూరు మార్గంగా రూ.13,842, సేలం రూ.3,093 ఉండగా బెంగళూరు మీదుగా రూ.8,688, కోయంబత్తూరు రూ.4,147 ఉండగా పండుగ రద్దీ కారణంగా రూ.8.448గా ఉంది.

అనాథ బాలలకు అండగా..

చేయూత అందిస్తున్న ప్రపంచ బైబిల్ కళాశాల

దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు అందజేస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్ ● ఆశ్రమాల్లోని బాలబాలికలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ప్రపంచ బైబిల్ కళాశాల నిరుపేద పిల్లలు, అనాథలు, దివ్యాంగులకు అండగా నిలుస్తోంది. 1985 నుంచి చెన్నై, ఏపీలోని పలు ప్రాంతాల్లో ఉన్న తొమ్మిది అనాథాశ్రమాల్లో వందలాది మంది బాల, బాలికలకు ఆశ్రయం కల్పిస్తున్నారు. పేదలు, వితంతువులు సొంత కాళ్లపై నిలబడేలా కూరగాయలు, టిఫిన్ విక్రయించుకోడానికి తోపుడుబండ్లు, కుట్టుమిషన్లు, ఇస్త్రీ పెట్టెలు, మేకలు అందించారు. దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు, పేద విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ ఏడాది పలు ప్రాంతాల్లో 51 బోరుబావులు తవ్వించి నీటి సదుపాయం కల్పించారు. 9 టైలరింగ్ ఇన్‌స్టిట్యూట్‌లలో ఈ సంవత్సరం 1,281 మంది మహిళలకు శిక్షణ ఇచ్చారు. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. రెండు సీబీఎస్ఈ, మెట్రిక్యులేషన్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఏడాదికి రూ.90 లక్షల రుసుము చెల్లిస్తున్నారు. తుపాను లాంటి ప్రకృతి వైరీత్యాల సమయాల్లో పేదలను ఆదుకుంటున్నారు. కరోనా లాక్‌డౌన్ సమయంలో కళాశాల అందించిన సేవలు పలువురి ప్రశంసలందుకున్నాయి. పలు అవార్డులు కూడా వరించాయి. సామాజిక సేవలు కొనసాగించడంతోపాటు విస్తరిస్తామని వ్యవస్థాపక అధ్యక్షుడు రెవ.డాక్టర్ పాల్ రంగనాథన్ తెలిపారు. పేదల కష్టాలు తెలుసని, ఎందరో పిల్లలు చదువుకు దూరమై చిన్నవయసులోనే కూలీ పనులకు వెళ్లే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. అలాంటి వారిని చేరదీసి విద్య ద్వారా ప్రయోజకులను చేయడంతోపాటు ఉపాధి కల్పిస్తున్నట్లు వివరించారు. చెన్నై చూలైమేడులోని ప్రపంచ బైబిల్ కళాశాలలో ఉచిత బోధనతోపాటు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన చిన్నారులు తమను సంప్రదిస్తే ఆదుకుంటామని 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

విమానయాన భద్రతపై ఐఐటీఎంలో శిక్షణ

వడపళని, న్యూస్‌టుడే: దేశంలో విమానయాన భద్రతను పెంచడానికి ఐఐటీఎం ప్రవర్తక్ టెక్నాలజీస్ ఫౌండేషన్ ప్రత్యేక కృషి చేస్తోంది. ఈ క్రమంలో విమానయాన భద్రతా నిర్వహణలో శిక్షణ అందించేందుకు యూరప్‌లో ప్రముఖ విమానయాన విశ్వవిద్యాలయంగా పేరొందిన ఫ్రెంచ్ వర్సిటీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. 30మంది వరకు శిక్షణలో పాల్గొనే వీలుంది. రెండో బ్యాచ్ శిక్షణ ఫిబ్రవరిలో ప్రారంభమవుతుందని ఐఐటీఎం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. అభ్యర్థులు 2026 జనవరి 31లోగా <https:///digitalskills.iitmpravartak.org.inourse_details.php?courseID=402&cart=>/ dsa@iitmpravartak.net <mailto:dsa@iitmpravartak.net> లింకు ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలి. ప్రస్తుతం మొదటి బ్యాచ్ పురోగతిలో ఉందని ఐఐటీఎం ప్రవర్తక్ సీఈఓ డాక్టర్ ఎంజే శంకర్‌రామన్ పేర్కొన్నారు.

జనవరి 3న ఎన్టీకే బహిరంగ సభ

చెన్నై, న్యూస్‌టుడే: నామ్ తమిళర్ కట్చి బహిరంగ సభ జనవరి 3న మయిలాడుతురైలో జరగనుంది. పార్టీ ప్రధాన సమన్వయకర్త సీమాన్ తన 'ఎక్స్'లో... 'పెరియారై పోట్రువోం' పేరిట 2026 జనవరి 3వ తేదీ సాయంత్రం 4 గంటలకు మయిలాడుతురైలోని చిన్నకడై వీధిలో బహిరంగ సభ జరగనుందని వెల్లడించారు. ఆత్మాభిమానం కలిగిన తమిళులు ఇందులో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

రైలెక్కుతూ జారిపడిన ప్రయాణికురాలు

కాపాడిన టీటీఈ

మహిళను కాపాడేందుకు పరుగుదీస్తున్న నితీష్‌కుమార్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: తాంబరం రైల్వే స్టేషన్‌లో రైలు ఎక్కే క్రమంలో జారిపడిన మహిళా ప్రయాణికురాలిని రైల్వే ఉద్యోగి రక్షించిన వీడియోను దక్షిణ రైల్వే సామాజిక మాధ్యమంలో పోస్టు చేసి ప్రయాణికులు జాగ్రత్త వహించాలని సూచించింది. ఈ నెల 20వ తేదీ తాంబరం స్టేషన్‌లో బీచ్‌కి వెళ్తున్న రైలు ఎక్కే క్రమంలో ఓ మహిళ జారి ప్లాట్‌ఫారంపై పడటాన్ని అక్కడున్న ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్(టీటీఈ) గమనించారు. వెంటనే పరుగున వెళ్లి కాపాడారు. ఆయన్ను అక్కడున్న ప్రయాణికులు అభినందించారు.

తమిళం నేర్చుకోవడానికి వచ్చిన వారణాసి విద్యార్థులు

ఓ ఆలయం వద్ద విద్యార్థులు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కాశీ తమిళ సంగమం-4.0 కార్యక్రమం ముగింపు వేడుకల సందర్భంగా వారణాసి విద్యార్థులకు తమిళ భాష, సంస్కృతి, సాంప్రదాయాన్ని బోధించాలని నిర్ణయించారు. ఆ ప్రకారం 300 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. వీరు ఈ నెల 20వ తేదీ రాష్ట్రానికి చేరుకోగా గవర్నర్ ఆర్ఎన్ రవి, ఐఐటీఎం డైరెక్టర్ కామకోటి, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ క్లాసికల్ తమిళ్ స్టడీస్ డైరెక్టర్ చంద్రశేఖర్ స్వాగతం పలికారు. విద్యార్థులను బృందాలుగా విభజించి గాంధీగ్రామ్, శాస్త్ర, చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వవిద్యాలయం, కొంగునాడు, సుదర్శన్ జైన్ వంటి విద్యాసంస్థలకు పంపారు. ఈ కార్యక్రమం ఈ నెల 31వ తేదీ రామేశ్వరంలో పూర్తవుతుంది. ముగింపు కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పాల్గొంటారు.

'పీయూ'లో తమిళ భాషపై కార్యశాల

హాజరైన వారికి జ్ఞాపికలు అందజేస్తున్న వీసీ ప్రకాశ్‌బాబు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నైలోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్లాసికల్ తమిళ్ సహకారంతో కాశీ తమిళ్ సంగమం 4.0 కింద 'తమిళ కర్కలాం' (తమిళం నేర్చుకుందాం) పేరిట పాండిచ్చేరి వర్సిటీ పదిరోజుల కార్యశాలను మంగళవారం ప్రారంభించింది. సుబ్రహ్మణ్య భారతియార్ స్కూల్ ఆఫ్ తమిళ్ లాంగ్వేజ్ అండ్ లిటరేచర్‌లో జరిగిన కార్యక్రమాన్ని వర్సిటీ ఉపకులపతి, ఆచార్యులు పి.ప్రకాశ్‌బాబు ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్ నుంచి 30మంది విద్యార్థులు, అధ్యాపకులు హాజరయ్యారు. మైలం పొమ్మపుర ఆధీనం 20వ పాంటిఫ్ శ్రీ శివజ్ఞాన బాలయ్య స్వామిగళ్ తమిళం నేర్చుకోవడానికి వచ్చిన వారిని అభినందించారు. ఉపకులపతి, బాలయ్య స్వామిగళ్ హాజరైన వారిని జ్ఞాపికలతో సత్కరించారు.

జన్యు లోపంతో బాధపడుతున్న బాలిక

రూ.60 లక్షల ప్రభుత్వ సాయం

బాలిక తల్లిదండ్రులతో మాట్లాడుతున్న డీఎంకే నిర్వాహకులు

కాంచీపురం, న్యూస్‌టుడే: జన్యు లోపంతో బాధపడుతున్న బాలికకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.60 లక్షల ఆర్థికసాయం అందింది. కాంచీపురం తాయర్‌కొలం ప్రాంతానికి చెందిన సెల్వకుమార్, శశికళ దంపతుల కుమార్తె కౌశిక జన్యు లోపంతో బాధపడుతోంది. చెన్నై ఎగ్మూర్‌లోని ప్రభుత్వ చిన్నపిల్లల ఆసుపత్రిలో సుమారు ఏడాదిగా చికిత్స అందిస్తున్నారు. వారానికి రూ.2 లక్షల విలువైన ఇంజెక్షన్లు వేయాల్సి ఉంది. కొంతమేర కోలుకున్న కౌశికకు మళ్లీ సమస్య తలెత్తడంతో తల్లిదండ్రులు ఈనెల 16వ తేదీ జిల్లా కలెక్టరును కలిసి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. విషయం తెలుసుకున్న జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గాంధీ ప్రభుత్వానికి సిఫారసు చేశారు. ఆ మేరకు ప్రభుత్వం తరఫున అందిన రూ.60 లక్షల ఆర్థికసాయాన్ని డీఎంకే కాంచీపురం దక్షిణ జిల్లా కార్యనిర్వాహక కమిటీ సభ్యుడు సుకుమార్ సోమవారం బాలిక తల్లిదండ్రులకు అందజేశారు. మంగళవారం నుంచి బాలికకు చికిత్స ప్రారంభమైంది. కోలుకున్న తర్వాత ఓరిగైలోని భారతీదాసన్ పాఠశాలలో ఉచితంగా చదివించడానికి పలు స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకొచ్చాయి.

12 మంది జాలర్లను అరెస్టు చేసిన శ్రీలంక నావికాదళం

చెన్నై, న్యూస్‌టుడే: రామేశ్వరానికి చెందిన 12 మంది జాలర్లను శ్రీలంక నావికాదళం అరెస్టు చేసింది. రామేశ్వరం ఫిషింగ్ హార్బరు నుంచి సోమవారం మర బోటులో 12 మంది జాలర్లు వేటకు సముద్రంలోకి వెళ్లారు. తమ సముద్ర జలాల్లోకి అక్రమంగా చొరబడ్డారన్న ఆరోపణలతో వారిని మంగళవారం శ్రీలంక నావికాదళం అరెస్టు చేసి మరబోటునూ స్వాధీనం చేసుకుంది. అరెస్టైన జాలర్లను, వారి మరబోటును విడిపించడానికి అవసరమైన దౌత్యపరమైన చర్యలను చేపట్టాలంటూ కేంద్ర విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్‌ను ముఖ్యమంత్రి స్టాలిన్ కోరుతూ లేఖ రాశారు. ప్రస్తుతం రాష్ట్రానికి చెందిన 248 ఫిషింగ్ బోట్లు, 62 మంది జాలర్లు శ్రీలంక ప్రభుత్వ ఆధీనంలో ఉన్నట్లు వెల్లడించారు. ఆ జాలర్లు, బోట్లనూ విడిపించడానికి చర్యలు చేపట్టాలనీ కోరారు.

ఆండాళ్ సేవలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిణి

ఆలయం ఎదుట అర్చనా పట్నాయక్ తదితరులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ప్రసిద్ధ శ్రీవిల్లిపుత్తూర్ ఆండాళ్ ఆలయంలో మార్గళి మాస ఉత్సవాలు జరుగుతున్నాయి. ఉత్సవాల్లో నాలుగో రోజైన మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిణి అర్చనా పట్నాయక్ ఆలయాన్ని సందర్శించారు. ఆమెకు ఆలయం తరఫున స్వాగతం పలికి అమ్మవారి దర్శనానికి ఏర్పాట్లు చేశారు. ఆమె వెంట విరుదునగర్ జిల్లా కలెక్టర్ సుగపుత్ర, డిప్యూటీ కలెక్టర్ ముహ్మద్ ఇర్ఫాన్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో మళ్లీ ద్రావిడ మోడల్ పాలన

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ద్రావిడ మోడల్ పాలన కొనసాగుతుందని ఎంపీ కనిమొళి పేర్కొన్నారు. కోయంబత్తూరు విమానాశ్రయంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించేటప్పుడు ఎన్నికల మేనిఫెస్టో కమిటీ కోయంబత్తూరులో కార్యనిర్వాహకులతో సమావేశమై తేదీని నిర్ణయిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను సేకరిస్తుందని చెప్పారు. మహిళల భద్రతపై ప్రతిపక్షాల విమర్శలకు బదులిస్తూ.. కొంతమంది రాజకీయ కారణాలతో ఎన్నికల సమయంలో చాలా విమర్శలు చేస్తారని, తాను వాటన్నింటికీ సమాధానం చెప్పలేనని తెలిపారు.

నోటుతో ఓటు కొనాలనుకుంటున్న డీఎంకే

నయినార్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నగదు పంచి ఓట్లు పొందవచ్చు అని భావిస్తున్న డీఎంకే కలలు ఫలించవని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ తెలిపారు. కరూర్‌లో సోమవారం రాత్రి ప్రధాన కార్యదర్శి సామిదురై, ఉపాధ్యక్షుడు శక్తివేల్ మురుగన్ సమక్షంలో బహిరంగ సభ జరిగింది. దీనికి జిల్లా అధ్యక్షుడు వీవీ సెంథిల్‌నాథన్ అధ్యక్షత వహించారు. ఇందులో పాల్గొన్న నయినార్ మాట్లాడుతూ.. ఓటుకు నోటు, గ్రాము బంగారం తదితరాలు అందజేయడానికి నియోజకవర్గానికి రూ.250 కోట్లు ఖర్చు చేయడానికి డీఎంకే సిద్ధమైందని ఆరోపించారు. కానీ, డీఎంకే కలలు ఫలించవన్నారు. లౌకికవాదాన్ని పాటిస్తున్నామని చెబుతూ ఓ మతానికి చెందిన ఓటు బ్యాంకు కోసం ఆరాటపడుతున్నారని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడితే 17 మంది డీఎంకే మంత్రులకు శిక్ష తప్పదన్నారు.

రేపు ఆదివారం తరహాలో సబర్బన్ సేవలు

వడపళని, న్యూస్‌టుడే: గురువారం క్రిస్మస్ పర్వదినం కావడంతో చెన్నై సెంట్రల్ నుంచి అరక్కోణం, గుమ్మిడిపూండి, సూళ్లూరుపేట, చెన్నై బీచ్-చెంగల్పట్టు సెక్షనులో సబర్బన్ రైళ్లు ఆదివారం తరహాలో నడుస్తాయని దక్షిణ రైల్వే ఓ ప్రకటనలో పేర్కొంది. ● రిజర్వేషన్ కౌంటర్లు కూడా ఆ రోజు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మాత్రమే పనిచేస్తాయి.

25న 'తిరుప్పావై సదాస్'

వడపళని, న్యూస్‌టుడే: శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి సమక్షంలో శ్రీమత్ ఉభయ వేదాంతాచార్య పీఠం జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్.. 'తిరుప్పావై సదాస్' కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. డాక్టర్ ఎంకే వెంకట కృష్ణస్వామి, వేలుక్కుడి కృష్ణన్ స్వామి, రాజహంస స్వామి, కిడాంబి నారాయణస్వామి తదితరులు ఉపన్యాసంలో పాల్గొంటారు. గురువారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి చెన్నై టీనగర్‌లోని కోట శ్రీనివాసయ్య రామానుజ కూటం 'పద్మ నిలయం' వేదిక కానుంది. అందరూ ఆహ్వానితులేనని నిర్వాహకులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆవడి ట్యాంక్ ఫ్యాక్టరీకి బాంబు బెదిరింపులు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా ఆవడి సమీపం మిట్నమల్లిలో కేంద్ర రక్షణశాఖకు చెందిన ట్యాంక్ ఫ్యాక్టరీ ఉంది. ఇదిలా ఉండగా డ్రోన్ల సాయంతో కార్మాగారాన్ని పేల్చి వేస్తామని గుర్తు తెలియని వ్యక్తి మంగళవారం ఈ-మెయిల్ ద్వారా బెదిరించాడు. దీంతో పట్టాభిరాం పోలీసులు, బాంబు స్క్వాడ్ పరిశ్రమలో క్షుణ్ణంగా తనిఖీ చేపట్టారు. ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. ఈ ఏడాది ఆగస్టు 28న కూడా బాంబు బెదిరింపులు రావడం గమనార్హం.

'వైబ్ విత్ ఎంకేఎస్' ప్రోమో విడుదల

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్ర యువ ఛాంపియన్లతో 'వైబ్ విత్ ఎంకేఎస్' పేరిట ముచ్చటించిన ముఖ్యమంత్రి స్టాలిన్ దాని ప్రోమో వీడియోను తన 'ఎక్స్'లో విడుదల చేశారు. అందులో... 'క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నడవడికను క్రీడలు రూపొందిస్తున్నాయి. అలాంటి యువ చాంపియన్లతో అభిరుచి, ఒత్తిడి, పట్టుదల గురించి నా ప్రసంగం.. నేను రెడీ, మీరు రెడీనా!..” అని వెల్లడించారు.

రైతులకు సీఎం శుభాకాంక్షలు

చెన్నై, న్యూస్‌టుడే: జాతీయ రైతుల దినోత్సవం సందర్భంగా రైతులకు ముఖ్యమంత్రి స్టాలిన్ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఆయన తన 'ఎక్స్'లో... వ్యవసాయశాఖకు ప్రత్యేక బడ్జెట్, వ్యవసాయ వ్యాపార వేడుకలు, వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన, 'ఉళవన్' యాప్, వ్యవసాయ అభివృద్ధి పథకం, ఉచిత విద్యుత్తు కనెక్షన్లు వంటివాటిని రైతుల కోసం తమ ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. రైతులను వంచించే కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి రైతుల సంక్షేమాన్ని కాపాడుతోందని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి రైతు కూలీల కడుపుకొట్టే కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుధవారం ఆందోళనలు జరగనున్నాయని తెలిపారు.

స్టాలిన్ వ్యాఖ్యలపై అమిత్‌షాకు భాజపా లేఖ

సైదాపేట, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి స్టాలిన్ వ్యాఖ్యలపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు తమిళనాడు భాజపా అధికార ప్రతినిధి ఏఎన్ఎస్ ప్రసాద్ లేఖ పంపారు. తమిళులకు వ్యతిరేకమైన యుద్ధంలో తాము ఓడిపోమని, తమిళం, తమిళులపైన కేంద్రప్రభుత్వ ద్వేష పోరాటంలో తప్పకుండా గెలుస్తామని ముఖ్యమంత్రి స్టాలిన్ ఓ కార్యక్రమంలో మాట్లాడారన్నారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు సమైక్యంగా ఉన్న దేశంలో విభజనలు సృష్టించేలా ఉన్నాయని పేర్కొన్నారు. చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో కోరారు.

క్రిస్మస్ భద్రతా విధులకు 15 వేల మంది పోలీసులు

సైదాపేట, న్యూస్‌టుడే: క్రిస్మస్ సందర్భంగా చెన్నైలో 15 వేల మంది పోలీసులు భద్రతా విధులు నిర్వర్తించనున్నారు. ప్రార్థనాలయాల వద్ద రద్దీ నియంత్రణకు బుధవారం రాత్రి నుంచే నగరవ్యాప్తంగా భద్రత కొనసాగనుంది.

డీఎంకేలో చేరిక

శంకర్ ధరుమన్‌కు సభ్యత్వ పత్రాన్ని అందజేస్తున్న స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: కృష్ణగిరి జిల్లా కావేరిపట్టినంకు చెందిన సామాజిక కార్యకర్త శంకర్ ధరుమన్ మంగళవారం తేనాంపేటలోని అన్నా అరివాలయంలో డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్‌ను కలిసి ఆ పార్టీలో చేరారు. ఆయనకు సభ్యత్వ పత్రాన్ని స్టాలిన్ అందించారు. అలాగే తేని జిల్లా పళనిచెట్టిపట్టి పట్టణ పంచాయతీ అధ్యక్షుడు, ఏఎంఎంకే తేని యూనియన్ మాజీ కార్యదర్శి మిథున్ చక్రవర్తి నేతృత్వంలో కౌన్సిలర్లు పాండీశ్వరన్, చంద్ర, సుకన్య, పళనిచెట్టిపట్టి పేరూర్‌కు చెందిన అన్నాడీఎంకే సంయుక్త కార్యదర్శి సెల్వరాజ్ తదితరులూ స్టాలిన్ సమక్షంలో డీఎంకేలో చేరారు.

కాలుష్య నియంత్రణపై అవగాహన

మొక్కకు నీరు పోస్తున్న ప్రధానోపాధ్యాయిని పుంగుళలి

గిండి, న్యూస్‌టుడే: జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా చెన్నై ఎంజీఆర్ నగర్‌లోని ప్రభుత్వ హయ్యర్ సెకండరీ పాఠశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, వాతావరణమార్పుల శాఖతో కలిసి ఎక్స్‌నోరా గ్రేటర్ చెన్నై, చెన్నై లయన్స్ క్లబ్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. పర్యావరణహిత భవిష్యత్తుకోసం జీవితంలో పాటించాల్సిన సుస్థిర విధానాలపై పాఠశాల హెచ్ఎం పుంగుళలి, ఎక్స్‌నోరా గ్రేటర్ చెన్నై అధ్యక్షులు జి.గోవిందరాజ్, కార్యదర్శి ఫతేరాజ్ జైన్ తదితరులు విద్యార్థులకు వివరించారు. అనంతరం వారితో మొక్కలు నాటించారు.

హెచ్ఎం గది ఎదుట నిమ్మకాయలు

గది ఎదుట ఇలా..

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: ప్రధానోపాధ్యాయుడి గది ముందు పసుపు, కుంకుమ, నిమ్మకాయలు ఉంచడంపై పోలీసులకు ఫిర్యాదు అందింది. సేలం జిల్లా ఓమలూరు వద్ద కామాండపట్టిలోని ప్రభుత్వ ఉన్నత మాధ్యమిక పాఠశాలలో 500 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. హెచ్ఎం జాన్ బోస్కో కెన్నెడీ, 30మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. మంగళవారం ఉదయం పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రధానోపాధ్యాయుడి గది ముందు నిమ్మకాయలు, ముగ్గువేసి ఉండటంతో ఆందోళనకు గురయ్యారు. ఫిర్యాదు మేరకు ఓమలూరు పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. పాఠశాల పరిసర ప్రాంతాల నుంచి సీసీటీవీ దృశ్యాలు సేకరించారు.

కోర్టు ఆదేశాలు అమలు చేయరా?

మహిళలతో నటి కస్తూరి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరుప్పరకుండ్రం దీపస్తంభం 'సర్వే రాయి' అనడానికి కనిమొళి కేంద్ర పురావస్తు అధికారిణా అని నటి కస్తూరి ప్రశ్నించారు. మదురై తిరుప్పరకుండ్రం సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం భాజపా నేత, నటి కస్తూరి దర్శనం చేసుకున్నారు. కొండపై దీపం వెలిగించాలని ఆందోళన చేయడంతో అరెస్టైన గ్రామ మహిళలను కలిసి మాట్లాడారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. కొండపై దర్గాలో గంధోత్సవాలు జరుగుతుండటంతో కొండకు వెళ్లే మార్గాన్ని పోలీసులు తెరిచారన్నారు. కొండపై దీపం వెలిగించడానికి ప్రజలను అడ్డుకుంటున్నారన్నారు. కోర్టు ఆదేశాల అమలుకు డీఎంకే ప్రభుత్వం నిరాకరిస్తోందని విమర్శించారు.

శ్రవణానందం.. సంజయ్ గానం

గానం చేస్తున్న సంజయ్ సుబ్రహ్మణ్యం

వడపళని, న్యూస్‌టుడే: ప్రముఖ సంగీత విద్వాంసులు సంజయ్ సుబ్రహ్మణ్యం గాన విన్యాసం శ్రవణానందంగా ఉందని సంగీతాభిమానులు కొనియాడారు. ఇండియన్ ఫైనార్ట్స్ సొసైటీ ఆళ్వారుపేటలోని యతిరాజ కల్యాణ నిలయంలో ఈనెల 17 నుంచి 93వ వార్షిక సంగీతోత్సవాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగా సోమవారం రాత్రి సంజయ్ సుబ్రహ్మణ్యం గాత్ర కచేరి ఏర్పాటైంది. వయోలిన్‌పై ఎస్.వరదరాజన్, మృదంగంపై నైవేలి బి.వెంకటేశ్ వాద్య సహకారం అందించారు.

సమరయోధుల పింఛన్‌కు మళ్లీ దరఖాస్తు చేసుకోండి: హైకోర్టు

చెన్నై, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం విధించిన నిబంధనలు వర్తిస్తేనే స్వాతంత్ర్య సమరయోధుల పింఛన్ పొందేందుకు అర్హులని మద్రాసు హైకోర్టు పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వాతంత్ర్య సమరయోధుల పింఛన్ అందుకుంటున్న తనకు 'స్వతంత్ర సైనిక్ సమ్మాన్' కింద పింఛన్ అందించడానికి కేంద్ర ప్రభుత్వం నిరాకరించిందంటూ సోమసుందరం అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్ విచారణలో ఉండగానే సోమసుందరం మరణించగా ఆయన వారసురాలు రుక్మిణి పిటిషన్‌దారుగా కొనసాగారు. సింగిల్ జడ్జి తీర్పు పిటిషన్‌దారునికి అనుకూలంగా రావడాన్ని సవాల్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం అప్పీల్ చేసింది. న్యాయమూర్తులు జస్టిస్ ఎస్.ఎం.సుబ్రమణియం, జస్టిస్ సి.కుమరప్పన్‌లతో కూడిన ధర్మాసనం విచారించి సింగిల్ జడ్జి ఆదేశాలను రద్దు చేసింది. తగిన పత్ర ఆధారాలను సేకరించి మళ్లీ పింఛన్‌కు దరఖాస్తు చేసుకునేందుకు సోమసుందరం వారసులకు అనుమతిచ్చింది. పథకం నిబంధనలకు లోబడి దరఖాస్తును పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. కేంద్ర ప్రభుత్వం విధించిన నిబంధనలను పూర్తిచేసే స్వాతంత్ర్య సమరయోధులు మాత్రమే ఆ పింఛన్ పొందేందుకు అర్హులని తన ఆదేశాల్లో వెల్లడించింది.

వేలూరు సమీపంలోని శ్రీపురం నారాయణి పీఠాధిపతి శక్తి అమ్మ తన జన్మదినం సందర్భంగా 10వేల మంది మహిళలకు మంగళవారం పట్టు చీరలు పంపిణీ చేశారు.

\- న్యూస్‌టుడే, వేలూరు

ఆహారశాఖ కార్యకలాపాలపై మంత్రి సమీక్ష

సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి చక్రపాణి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఆహార, ఆహార వస్తువుల పంపిణీశాఖ మంత్రి చక్రపాణి మంగళవారం శాఖాధికారులతో సమీక్ష సమావేశం చెన్నై సచివాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ ఏడాది సంబా వరి సాగుకు అవసరమైన ముందస్తు చర్యలు, ప్రజా పంపిణీ, శాఖ పనుల తీరు గురించి చర్చించారు. సమావేశంలో సహకార, ఆహార, వినియోగదారుల భద్రతా శాఖ ముఖ్య కార్యదర్శి సత్యప్రద సాహు, పౌర సరఫరాల సంస్థ ఎండీ డాక్టర్ అన్నాదురై, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పాఠశాల మరుగుదొడ్డిలో జింక

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పొన్నేరి సమీపం ఉప్పళంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉంది. మంగళవారం ఉదయం పాఠశాల తెరవగా మరుగుదొడ్డిలో జింక కనిపించింది. సమాచారం మేరకు అటవీశాఖ అధికారులకు అక్కడకు చేరుకుని జింకను పట్టి చెన్నై వండలూరు జూకు తరలించారు.

ఘనంగా 'మీనాక్షి' వర్సిటీ స్నాతకోత్సవం

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురం సమీపం ఏనాత్తూర్‌లోని మీనాక్షి అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ డీమ్డ్ యూనివర్సిటీ (మెహర్)లో 2024-25 విద్యా సంవత్సరానికిగాను 19వ స్నాతకోత్సవం సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. కులపతి జయంతి రాధాకృష్ణన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న అగర్వాల్ కంటి ఆస్పత్రుల ఛైర్మన్ డాక్టర్ అమర్ అగర్వాల్ విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రదానం చేశారు. ప్రతిభ కనబర్చిన 103 మంది విద్యార్థులకు పతకాలు, ధ్రువపత్రాలు అందజేశారు. అదేవిధంగా వేలూర్ సీఎంసీ స్టెమ్ సెల్ రీసెర్చ్ కేంద్రం ఛైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ నిహాల్ థామస్‌కు ప్రత్యేక పురస్కారం అందజేశారు. గిరిజన పిల్ల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న తిరుప్పూర్ జిల్లా ఉడుమలైపేట ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అయ్యప్పన్‌కు జయంతి రాధాకృష్ణన్ అవార్డును అందజేశారు. అలాగే మెహర్‌లో వైద్య విద్య చదివి ప్రస్తుతం అనేక విభాగాల్లో రాణిస్తున్న 10మంది పూర్వ విద్యార్థులకు గోమతి రాధాకృష్ణన్ 'స్పెషల్ స్టూడెంట్-2025' అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో మెహర్ ఛైర్మన్ గోమతి, ఉప కులపతి డాక్టర్ శ్రీధర్, ప్రోఛాన్సలర్ డాక్టర్ కృత్తిక, రిజిస్ట్రార్ డాక్టర్ సురేఖ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేస్తున్న అమర్ అగర్వాల్

ప్రకృతి వైపరీత్యాల్లో ఎలా కాపాడుకోవాలి?

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కొండచరియలో చిక్కుకున్నవారిని ఎలా రక్షించాలో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం అవగాహన కల్పించింది. తేని జిల్లా వీరపాండిలోని ఓ ప్రైవేటు కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాల సమయాల్లో ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు.

మద్దతుదారులతో చర్చలు జరుపుతున్నా: శశికళ

సైదాపేట, న్యూస్‌టుడే: ఇకపై ప్రజలకు దూరంగా ఉండనని జయలలిత నెచ్చెలి శశికళ తెలిపారు. చెన్నై కీల్పాక్కంలోని ఓ అనాథాశ్రమంలో వృద్ధులతో కలిసి ఆమె మంగళవారం క్రిస్మస్ వేడుకలు జరుపుకొన్నారు. అనంతరం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ... జాతీయ ఉపాధి హామీ పథకం విషయంలో నిర్మాణాత్మక వాదనలు వినిపించకుండా పేరు మార్పుపై డీఎంకే ప్రస్తావించటంలో ప్రయోజనం ఉండదని తెలిపారు. రాబోయే శాసనసభ ఎన్నికలపై మద్దతు నిర్వాహకులతో చర్చలు జరుపుతున్నానని చెప్పారు.

నకిలీ మందుల వ్యవహారం

పుదుచ్చేరి పాలకులు రాజీనామా చేయాలి

మాజీ సీఎం నారాయణస్వామి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలో నకిలీ మందుల వ్యవహారంలో రూ.10వేల కోట్ల అవినీతి జరిగిందని, ముఖ్యమంత్రి, స్పీకర్, మంత్రి రాజీనామా చేయాలని మాజీ సీఎం నారాయణస్వామి డిమాండ్ చేశారు. నకిలీ మందుల వ్యవహారంపై లెఫ్టినెంట్ గవర్నర్ కైలాష్‌నాథన్ సీబీఐ, ఎన్ఐఏ విచారణకు సిఫారసు చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం నారాయణస్వామి విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే ఆదాయపనుపన్నుశాఖ, ఈడీ విచారణ జరుపుతున్నాయని గుర్తు చేశారు. ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారన్నారు. అసెంబ్లీ స్పీకర్ సెల్వంకు ఇందులో ప్రమేయముందని ఆరోపించారు. ముఖ్యమంత్రి, స్పీకర్, మంత్రి నమశ్శివాయం రాజీనామా చేయాలన్నారు.

(c) eenadu

వేదికపై చిత్రబృందం

సినిమా కోసం పేడ కూడా తీశాను

విక్రమ్ ప్రభు

చెన్నై, న్యూస్‌టుడే: విక్రమ్ ప్రభు ప్రధానపాత్రలో నటించిన 'సిరై' గురువారం విడుదల కానున్న నేపథ్యంలో ముందస్తు విడుదల కార్యక్రమాన్ని చెన్నై నగరంలో నిర్వహించారు. కార్యక్రమంలో నిర్మాత కలైపులి ఎస్.థాణు మాట్లాడుతూ... చిత్రం తనకు నచ్చడంతో చిత్రానికి పీఆర్వోగానే మారానన్నారు. నిర్మాత సురేశ్ కామాట్చి మాట్లాడుతూ... ముస్లింలకు ప్రాధాన్యత కల్పిస్తూ ఇప్పటివరకు చెప్పుకోదగిన చిత్రం తమిళంలో రాలేదని, ఆ కొరతను 'సిరై' తీరుస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ముస్లింల పట్ల ఉన్న దృక్పథాన్ని కూడా ఈ చిత్రం మారుస్తుందని తెలిపారు. దర్శకుడు ఆర్కే సెల్వమణి మాట్లాడుతూ... విక్రమ్ ప్రభు సినీ ప్రస్థానంలో ఇదో కీలక చిత్రంగా ఉంటుందన్నారు. దర్శకుడు ఎస్.ఎ.చంద్రశేఖర్ మాట్లాడుతూ... విజయ్ కోసం వెట్రిమారన్ ఓ చిత్రాన్ని రూపొందించాలనే ఆలోచన తనకు ఉండేదని, అదే ఆలోచన విజయ్‌కు కూడా ఉంటుందని భావిస్తున్నానని తెలిపారు. అది జరగకుండా పోయిందన్నారు. విక్రమ్ ప్రభు మాట్లాడుతూ... చిత్రంలో పశువుల పేడను ఎత్తానన్నారు. అప్పుడు తాము ఏనుగు పేడను ఎత్తినట్లు తంబి రామయ్య, అశ్విన్ చెప్పారని తెలిపారు. చిత్రీకరణ దాదాపు రాత్రి సమయాల్లో జరిగిందన్నారు. దర్శకుడు పా.రంజిత్ మాట్లాడుతూ... ఇది యదార్థ గాథ ఆధారంగా చిత్రీకరించిన సినిమా అని చెప్పారని, వాస్తవానికి పోలీసుశాఖలో అంతటి మంచివాళ్లు ఉంటారా? అనే అనుమానం తనకు కలిగిందని చెప్పారు. దర్శకుడు వెట్రిమారన్ మాట్లాడుతూ... చిత్రం విడుదలకు ముందే దర్శకుడికి నిర్మాత కారును బహూకరించారని చెప్పారు. దర్శకుడిపై ఉన్న నమ్మకమే అందుకు కారణమన్నారు. ఈ చిత్రంలో కథా రచయిత తమిళ్ తీహార్ జైలులో పనిచేశారని, ఆయన చెప్పేటప్పుడు పోలీసుశాఖలో ఇంతటి దారుణాలు జరుగుతాయా? అనిపించిందని పేర్కొన్నారు.

అనంత టీజర్ విడుదల

టీజర్‌ను విడుదల చేస్తున్న దుర్గా స్టాలిన్

చెన్నై: శ్రీ సత్య సాయిబాబా కృపతో ఐదుగురి జీవితంలో జరిగిన అద్భుతాలతో 'అనంత' చిత్రం రూపొందింది. సురేశ్ కృష్ణ దర్శకత్వంలో టాటా ఎండీ క్రిష్ కృష్ణమూర్తి ఈ చిత్రాన్ని నిర్మించారు. దేవా సంగీతం అందించారు. చెన్నైలో జరిగిన కార్యక్రమంలో చిత్రం టీజర్‌ను ముఖ్యమంత్రి స్టాలిన్ సతీమణి దుర్గా స్టాలిన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సురేశ్ కృష్ణ మాట్లాడుతూ... ఈ చిత్రం భక్తి నేపథ్యంతో రూపొందినా భారీ తెరకు అనుగుణంగా ఉత్కంఠకు లోటు ఉండదన్నారు. సత్య సాయిబాబా ఉన్నత బోధనలైన నిజమైన ప్రేమ, మానవత్వం, అందరికీ సహాయపడే గుణం వంటివి ఈ చిత్రంలో చోటుచేసుకున్నాయని తెలిపారు. కార్యక్రమంలో నటులు తలైవాసల్ విజయ్, నిళల్‌గళ్ రవి తదితరులు పాల్గొన్నారు. ఈ చిత్రాన్ని జనవరిలో జియో హాట్‌స్టార్ ఓటీటీ ప్లాట్‌ఫారంపై విడుదల చేయనున్నారు.

విత్ లవ్ ఫస్ట్ సింగిల్...



చెన్నై: 'టూరిస్ట్ ఫ్యామిలీ' దర్శకుడు అభిషన్ జీవింత్, అనస్వర రాజన్ జంటగా నటిస్తున్న చిత్రం 'విత్ లవ్'. బసిలియాన్ నజరేత్, మహేశ్‌రాజ్ బసిలియాన్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని సౌందర్య రజనీకాంత్‌కు చెందిన జియోన్, ఎంఆర్‌పీ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా సమర్పించనున్నాయి. షాన్ రోల్డన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం తొలి సింగిల్ 'అయ్యో కాదలే'ను సంగీత దర్శకుడు అనిరుధ్ తన సామాజిక మాధ్యమ పేజీలో విడుదల చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. మోహన్ రాజన్ రాసి విజయ్‌నరేన్ రాసిన ఈ పాటకు షాన్ రోల్డన్ సంగీతం అందించారు.

ఆది సాయికుమార్ చిత్రానికి పూజ

పూజా కార్యక్రమంలో చిత్రబృందం

చెన్నై: గురు శరవణన్ దర్శకత్వంలో సతీశ్‌కుమార్, ఆది సాయికుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. దీనిని ఎస్.జె.ఎస్ ప్రొడక్షన్స్ పతాకంపై జి.సురేశ్ నిర్మించనున్నారు. జిబ్రాన్ సంగీతం అందించనున్నారు. చిత్రీకరణ పనులు వచ్చే ఏడాది జనవరిలో ప్రారంభంకానున్న నేపథ్యంలో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో దర్శకులు ఆర్కే సెల్వమణి, కె.భాగ్యరాజ్, నటులు సతీశ్‌కుమార్, ఆది సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ చిత్రం ఎంటర్‌టైన్‌మెంట్ ఉండే కథా వస్తువుతో రూపొందుతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

జనవరి 1న ఓటీటీలోకి ఎల్‌బీడబ్ల్యూ

చెన్నై: క్రికెట్ కథావస్తువుగా రూపొందిన తమిళ వెబ్ సిరీస్ 'ఎల్‌బీడబ్ల్యూ-లవ్ బియాండ్ వికెట్'. హాట్‌స్టార్ రూపొందించిన ఈ వెబ్ సిరీస్ ద్వారా సినీ నటుడు విక్రాంత్ ఓటీటీ ప్లాట్‌ఫారంలోకి అడుగుపెట్టారు. ఈ వెబ్ సిరీస్ వచ్చే ఏడాది జనవరి 1 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఇటీవల జరిగిన జియో హాట్‌స్టార్ సౌత్ అన్‌బౌండ్ కార్యక్రమంలో దీనిని ప్రకటించడం గమనార్హం. విక్రాంత్ మాట్లాడుతూ... తనకు నచ్చిన క్రికెట్‌తో ఓటీటీ ప్లాట్‌ఫారంపైకి అడుగుపెట్టడం సంతోషంగా ఉందన్నారు. క్రికెట్‌తో ఉన్న అనుబంధాన్ని వెల్లడించడానికి 'ఎల్‌బీడబ్ల్యూ' అవకాశం కల్పించిందని తెలిపారు. అరుణా రాకి స్క్రీన్‌ప్లే రాసి గణేశ్ కార్తికేయన్ దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్‌లో సింధు, శ్యామ్, హరీశ్, అయాస్ ఖాన్, నవీన్, నిఖిల్ నాయర్ తదితరులు నటించారు.

సేలం సమావేశ నిర్ణయాలు పీఎంకేను నియంత్రించలేవు

అన్బుమణి

సైదాపేట, న్యూస్‌టుడే: సేలంలో ఈనెల 29న పీఎంకే సర్వసభ్య సమావేశం జరుగనున్నట్లు రామదాస్ ప్రకటించిన నేపథ్యంలో ఆ సమావేశ నిర్ణయాలు పీఎంకేను నియంత్రించలేవని అన్బుమణి తెలిపారు. ఆయన విడుదల చేసిన ప్రకటనలో... పీఎంకే సర్వసభ్య సమావేశం సేలం జరగనున్నట్లు వార్తలు వస్తున్నాయి, అయితే పార్టీ అధిష్ఠానం అలాంటి ప్రకటనేమీ చేయలేదన్నారు. పీఎంకే నిబంధనల ప్రకారం పార్టీ సర్వసభ్య సమావేశం ద్వారా ఎన్నికైన అధ్యక్షుడి నేతృత్వంలోనే సర్వసభ్య సమావేశం జరగాలన్నారు. మద్రాసు హైకోర్టు, సుప్రీంకోర్టులో ఓ వర్గం తరపున దాఖలు చేసిన పిటిషన్ పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి అని నిర్ధారించిందని చెప్పారు. కావున సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసేందుకు తనకే అధికారముందని తెలిపారు.

వసతిగృహంలో కలెక్టరు తనిఖీ

పళ్లిపట్టు, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పళ్లిపట్టు తాలూకా పొదటూరుపేటలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల విద్యార్థుల వసతిగృహంలో జిల్లా కలెక్టర్ ప్రతాప్ మంగళవారం తనిఖీ చేశారు. తాము కిలోమీటరు దూరంలోని బొమ్మరాజుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్నామని, మధ్యాహ్న భోజన విరామ సమయంలో కిలోమీటరు నడిచి వచ్చి హాస్టల్లో భోజనం చేసి వెళ్తున్నామని వాపోయారు. దీంతో హాస్టల్లో తయారు చేస్తున్న భోజనాన్ని జిల్లా పాఠశాలకే తీసుకెళ్లి వడ్డించాలని హాస్టల్ నిర్వాహకులను కలెక్టరు ఆదేశించారు. వెంట తిరుత్తణి ఆర్డీవో కనిమొళి, తిరుత్తణి తహసీల్దార్ కుమార్, పళ్లిపట్టు తహసీల్దార్ భారతి తదితరులు ఉన్నారు.

మున్సిపల్ సమావేశం రసాభాస

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పూందమల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్ల సమావేశం మంగళవారం జరిగింది. ఛైర్‌పర్సన్ కాంచన అధ్యక్షత వహించారు. మున్సిపాలిటీలో రూ.5 కోట్ల వ్యయంతో కొత్త రోడ్లు, బోరుబావులు నిర్మించేందుకు తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదించారు. అభివృద్ధి పనుల అమలుకు అధికారులు ఆయా ప్రాంత వార్డు కౌన్సిలర్లను సంప్రదించడంలేదని, సమావేశ ఆహ్వానపత్రిక కూడా సరిగా అందించడంలేదని ఆరోపిస్తూ డీఎంకే, అన్నాడీఎంకే కౌన్సిలర్లు సమావేశం నుంచి వాకౌట్ చేశారు.

పుదుచ్చేరి నిర్వాహకులతో స్టాలిన్ సమాలోచన

చెన్నై, న్యూస్‌టుడే: డీఎంకే పుదుచ్చేరి రాష్ట్ర నిర్వాహకులతో ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ సమాలోచన నిర్వహించారు. పుదుచ్చేరిలోని డీఎంకే ఎమ్మెల్యేలైన పుదుచ్చేరి ఆర్గనైజరు శివ, పుదుచ్చేరి-కారైకాల్ ఆర్గనైజరు నాజిం, పుదుచ్చేరి ఉప ఆర్గనైజరు అనిపాల్ కెనడి, కోశాధికారి సెంథిల్‌కుమార్, యువజన విభాగం ఆర్గనైజరు సంపత్ తదితరులు మంగళవారం అన్నా అరివాలయంలో స్టాలిన్‌ను కలిశారు. 2026 శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఆ రాష్ట్ర పరిస్థితులపై వారితో స్టాలిన్ సమాలోచన నిర్వహించారు.

డీఎంకేకు 'ఎన్‌ఎంఎంకే' మద్దతు

ముఖ్యమంత్రితో నమదు మక్కళ్ మున్నేట్ర కళగం నిర్వాహకులు

చెన్నై: రానున్న శాసనసభ ఎన్నికల్లో డీఎంకేకు 'నమదు మక్కళ్ మున్నేట్ర కళగం' మద్దతు ప్రకటించింది. ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్నాథ్ మిశ్రా, నిర్వాహకులు మంగళవారం అన్నా అరివాలయంలో డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్‌ను కలిశారు. 2026 శాసనసభ ఎన్నికల్లో డీఎంకేకు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. వెంట డీఎంకే ముఖ్య కార్యదర్శి కేఎన్ నెహ్రూ, వ్యవస్థాపక కార్యదర్శి ఆర్.ఎస్.భారతి, తేని ఉత్తర జిల్లా కార్యదర్శి తంగ తమిళ్‌సెల్వన్ ఉన్నారు.

రాష్ట్ర వాలీబాల్ జట్టుకు సభ్యుల ఎంపిక

జట్టు సభ్యులతో మనోజ్ తదితరులు

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: చెన్నైలో 47వ జాతీయ యూత్ వాలీబాల్ పోటీలు త్వరలో జరుగనున్నాయి. ఇందులో పాల్గొనడానికి రాష్ట్ర జట్టు సభ్యుల ఎంపిక తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సమీపం పెరువాయల్‌లోని టీజేఎస్ పబ్లిక్ పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి వంద మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. 18 మందితో కూడిన జట్టు సభ్యులను యువజన సంక్షేమం, క్రీడాశాఖ అధికారుల బృందం ఎంపిక చేసింది. ఎంపికైనవారిని పాఠశాల కరస్పాండెంటు మనోజ్, ప్రిన్సిపల్ కస్పార్ అభినందించారు.

జిల్లా పర్యవేక్షణ కమిటీ సమావేశం

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురం కలెక్టరు కార్యాలయంలో మంగళవారం జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం జరిగింది. ఎంపీ, దిశా ఛైర్మన్ టీఆర్ బాలు నేతృత్వంలో జరిగిన సమావేశంలో పలు శాఖల తరపున జిల్లాలో అమలు చేస్తున్న పథకాలు, చేపడుతున్న పనుల గురించి సమీక్షించారు. ఇందులో మంత్రి మంత్రి ఆర్.గాంధీ, కలెక్టరు కలైసెల్వి, కాంచీపురం ఎంపీ జి.సెల్వం, ఎమ్మెల్యేలు కె.సుందర్, సీపీఎంపీ ఎళిలరసన్, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

చెన్నై వడపెరుంబాక్కంలో పుళల్ మిగులు జలాల కాలువపై రూ.22.41 కోట్ల వ్యయంతో నిర్మించిన పైవంతెనను సోమవారం సాయంత్రం మంత్రి కె.ఎన్.నెహ్రూ ప్రారంభించారు. చిత్రంలో జీసీసీ మేయర్ ప్రియ, మాధవరం ఎమ్మెల్యే సుదర్శనం, డిప్యూటీ మేయర్ మహేశ్‌కుమార్, కమిషనరు కుమరగురుభరన్ తదితరులు ఉన్నారు. - చెన్నై, న్యూస్‌టుడే

ప్రారంభానికి నోచుకోని పోలీసు బూత్

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు సమీపం కాక్కళూరులో సుమారు 20 వేల మంది నివసిస్తున్నారు. ఈ ప్రాంతంలోని పారిశ్రామికవాడలో 200కు పైగా పరిశ్రమలు ఉన్నాయి. శాంతిభద్రతల పరిరక్షణకు ఆంజనేయపురంలో మూడేళ్ల కిత్రం పోలీసు బూత్ ఏర్పాటు చేశారు. అది ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు. నేరాలు జరిగితే 5 కి.మీ దూరంలోని తిరువళ్లూరు తాలూకా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాల్సి ఉంది. బూత్ ప్రారంభానికి జిల్లా ఎస్పీ వివేకానంద శుక్లా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

అధికార భాషా వారోత్సవాలు

ప్రసంగ పోటీ విజేతకు బహుమతి అందజేస్తున్న కలెక్టర్ ప్రతాప్

తిరుత్తణి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా కలెక్టరేట్‌లో తమిళాభివృద్ధి శాఖ తరపున మంగళవారం తమిళ అధికార భాషా వారోత్సవ ర్యాలీ ఏర్పాటైంది. జిల్లా కలెక్టర్ ప్రతాప్ ప్రారంభించారు. 200 మందికిపైగా విద్యార్థులు, తమిళ పండితులు, కవులు పాల్గొన్నారు. తర్వాత తిరుత్తణి అరుళ్‌మిగు సుబ్రహ్మణ్యస్వామి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో జిల్లా ఉపాధి, కెరీర్ గైడెన్స్ ఎగ్జిబిషన్, సదస్సును కలెక్టరు ప్రారంభించారు. ప్రసంగ పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు.

● **అరక్కోణం:** రాణిపేట నగరంలోని తిరువళ్లూరు విగ్రహం వద్ద తమిళాభివృద్ధి శాఖ తరపున అధికారిక భాషా వారోత్సవ అవగాహన ర్యాలీ మంగళవారం జరిగింది. జిల్లా కలెక్టర్ చంద్రకళ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షురాలు సుజాత, తమిళాభివృద్ధి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జయజ్యోతి, తమిళ పండితులు పాల్గొన్నారు.

మాజీ సైనికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రసంగిస్తున్న లెఫ్టినెంట్ జనరల్ శ్రీహరి

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు జిల్లా వేలూరు నగరం సమీపం కాట్పాడి వద్ద ఉన్న వీఐటీ విశ్వవిద్యాలయంలో మంగళవారం మాజీ సైనికుల సమస్యల పరిష్కార శిబిరం జరిగింది. దీనిని దక్షిణ భారత ఏరియా జనరల్ ఆఫీసర్ కామాండింగ్ (జీవోసీ) లెఫ్టినెంట్ జనరల్ శ్రీహరి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మాజీ సైనికుల సమస్యలు పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు కమిటీలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఆటో డ్రైవర్ల ఆందోళన

తిరుత్తణి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ తీరును ఖండిస్తూ ఆటో వర్కర్స్ ఫెడరేషన్ తరపున తిరువళ్లూరు జిల్లా తిరుత్తణిలో ఆటో డ్రైవర్లు మంగళవారం ఆందోళన చేపట్టారు. ఫెడరేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎం.చంద్రశేఖరన్ నేతృత్వం వహించారు. ఆటో, వాహన ఎఫ్‌సీ రుసుముల పెంపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

నీలగిరి జిల్లా ఊటీ రేస్‌కోర్స్ ప్రాంతంలో మంగళవారం మైనస్ 1 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఇక్కడి మైదానంలోని పచ్చికబయలుపై మంచు దుప్పటి పరిచినట్లు కనిపిస్తున్న దృశ్యం. - విల్లివాక్కం, న్యూస్‌టుడే

కారును అడ్డుకున్న ఏనుగు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్రం నొక్కనూర్ ప్రాంతానికి చెందిన మోహన్‌కుమార్ సోమవారం కారులో తన తల్లిదండ్రులతో కలిసి సత్యమంగళం బయల్దేరారు. కేర్‌మాళం అటవీ మార్గంలో వెళ్తుండగా అడవి నుంచి హఠాత్తుగా బయటకు వచ్చిన ఓ ఏనుగు కారును అడ్డగించింది. అందులోనివారు భయాందోళన చెందారు. కారును వెనుకకు నడిపారు. కాసేపు రోడ్డుపై నిలబడిన ఏనుగు మెల్లగా అడవిలోకి వెళ్లిపోయింది.

గ్రూప్-I అధికారులకు ఐఏఎస్ హోదా

సైదాపేట: తమిళనాడుకు చెందిన గ్రూప్-1 అధికారులు అబ్దుల్ రజాక్, నల్లశివన్‌లకు ఐఏఎస్ హోదా కల్పిస్తున్నట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించింది. సీనియారిటీ, 2024 జనవరి 1 నుంచి డిసెంబరు 31 వరకు ఖాళీ అయిన పోస్టుల ప్రాతిపదికన ఇచ్చినట్లు పేర్కొంది.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడే దొంగను అరెస్టు చేసినట్లు తిరుపతి తూర్పు పీఎస్ సీఐ శ్రీనివాసులు తెలిపారు. స్టేషన్ పరిధిలో జరిగే ద్విచక్ర వాహనాల దొంగతనాలపై ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టాయి. సమాచారం మేరకు పాత తిరుచానూరు రోడ్డులోని పరమేశ్వరి గుడి సమీపంలోని కంపచెట్లలో దాచి ఉంచిన ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అక్కడున్న తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లాకు చెందిన మారుముత్తు విజి(23)ని అరెస్టు చేశారు. అక్కడే ఉన్న బాలుడిని అదుపులోకి తీసుకుని హోమ్‌కు తరలించారు. పార్కింగ్‌లో ఉన్న వాహనాలు దొంగతనం చేసి విక్రయించేందుకు సిద్ధమవుతున్నట్లు నిందితుడు అంగీకరించారని తెలిపారు.

భార్యాభర్తల బలవన్మరణం

వేలూరు, న్యూస్‌టుడే: తిరుపత్తూరు జిల్లా జోలార్‌పేట సమీపం అమ్మయప్పన్ నగర్‌కు చెందిన సహదేవన్(50), మేరీ అలియాస్ దేవి(45) దంపతులు. చేపల దుకాణం నడుపుతున్న వీరికి ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తెకు వివాహమైంది. మిగిలిన ఇద్దరూ విదేశాల్లో చదువుతున్నారు. ఇదిలా ఉండగా సోమవారం రాత్రి దంపతులు ఇంట్లో నిద్రించారు. మంగళవారం ఉదయం పక్కింటివారు వచ్చిచూడగా ఇద్దరూ ఉరికి వేలాడుతూ విగతజీవులుగా కనిపించారు. సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

నూతన దంపతులు...

యువశ్రీ, విజయ్ (పాతచిత్రాలు)

విల్లివాక్కం: చెన్నై కుండ్రత్తూర్ సమీపంలోని మూండ్రాంకట్టళై దళపతి వీధిలో విజయ్(25) అనే యువకుడు అద్దెకుంటూ చెన్నైలోని ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో పనిచేస్తున్నారు. అక్కడ తన తోపాటు పనిచేస్తున్న యువశ్రీ(24)ని ప్రేమించి ఈ నెల 13వ తేదీ వివాహం చేసుకున్నారు. ఇద్దరు అదే ఇంట్లో కాపురముంటున్న నేపథ్యంలో సోమవారం రాత్రి యువశ్రీ చెల్లెలు వారి ఇంటికి వచ్చింది. తలుపు ఎంత సేపు తట్టినా తీయలేదు. వెంటనే కుండ్రత్తూర్ పోలీసులకు సమాచారం అందించింది. పోలీసులు వచ్చి తలుపులు పగులగొట్టి చూడగా మంచంపై యువశ్రీ, ఉరికి వేలాడుతూ విజయ్ విగతజీవులుగా కనిపించారు. మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

సీఐఎస్‌ఎఫ్ కానిస్టేబుల్...

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా అరక్కోణం సమీపం తక్కోళం నగరికుప్పం వద్ద కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం(సీఐఎస్ఎఫ్) శిక్షణ కేంద్రం ఉంది. ఇక్కడ రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌కు చెందిన శంకర్‌లాల్ జిత్(30) శిక్షణ పొంది మూడేళ్లుగా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన భార్య, ఇద్దరు పిల్లలు జైపూర్‌లోనే ఉంటున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి శంకర్‌లాల్ జిత్ తన గదిలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. తక్కోళం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

అప్పుల బాధతో ప్రైవేటు ఉద్యోగి...

గుమ్మిడిపూండి: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సమీపం కొత్త గుమ్మిడిపూండికి చెందిన శివరంజన్(44) ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగి. ఈయనకు భార్య, ఇద్దరు కమార్తెలున్నారు. శివరంజన్ ఈనెల 24న అదృశ్యమయ్యారు. కుటుంబీకులు పలుచోట్ల వెతికి సిప్కాట్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆయన గ్రామ పొలిమేరలోని చెరువు కట్ట వద్ద ఉన్న చెట్టుకు ఉరికి వేలాడుతుండటాన్ని పశువుల కాపర్లు గమనించారు. సమాచారం మేరకు అక్కడకు చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. మృతుడు పలువురి నుంచి అప్పు తీసుకున్నాడని, తిరిగి చెల్లించకపోవడంతో అప్పు ఇచ్చినవారు ఒత్తిడి చేయడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

రోడ్డు ప్రమాదంలో కళాశాల విద్యార్థి మృతి

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు సమీపం సత్తువాచ్చారి ప్రాంతానికి చెందిన ధర్మరాజ్ న్యాయవాది. ఈయన కుమారుడు హర్ష(19) వేలూరులోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతున్నాడు. ఇతను సోమవారం స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై ఏలగిరి పర్యాటకానికి బయలుదేరాడు. ఆంబూరు సమీపం ఓఏఆర్ జంక్షన్‌లో వెళ్తుండగా వాహనం అదుపుతప్పి కిందపడింది. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని స్థానికులు ఆంబూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం వేలూరులోని అడుకంపారై ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి హర్ష మృతి చెందాడు. ఆంబూరు పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో గాయపడిన ఇద్దరు...

అన్బు, అయ్యప్పన్ (పాతచిత్రాలు)

మామల్లపురం: చెంగల్పట్టు జిల్లా తాంబరం సమీపం పాత పెరుంగళత్తూర్‌కు చెందిన జనార్దనన్ పాత ఇంటికి ఈ నెల 18వ తేదీ మరమ్మతులు చేపట్టారు. చెన్నై తిరువొత్రియూర్ ప్రాంతానికి చెందిన అన్బు(50), అయ్యప్పన్(38) పనిలో ఉన్నారు. ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడిన ఇద్దరిని చెన్నై రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఇద్దరూ సోమవారం రాత్రి మృతి చెందారు. ఘటనపై పీర్కంగరణై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

భార్య, పిల్లలపై పెట్రోల్ పోసి హత్యాయత్నం

మంటలంటుకుని రెండో భర్తకూ గాయాలు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో భార్య, ఆమె మొదటి భర్త పిల్లలపై పెట్రోల్ పోసి నిప్పంటించిన వ్యక్తి కూడా మంటల్లో గాయపడిన ఘటన విరుదునగర్‌లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. శివకాశి పట్టణంలోని ముస్లిం ఓడై వీధికి చెందిన అలీ ఫాతిమా(35) భర్త 10ఏళ్ల క్రితం చనిపోవడంతో ఆమె తన కుమారులు ప్రవీణ్(18), బరూక్(13), అత్తతో కలిసి నివసిస్తోంది. నాలుగేళ్ల క్రితం అక్బర్ అలీ అనే వ్యక్తిని రెండో వివాహం చేసుకుంది. పిల్లలను అత్త చూసుకుంటుండగా వారు వేరు కాపురం పెట్టారు. ఇదిలా ఉండగా దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అలీ ఫాతిమాను భర్త కొట్టి హింసిస్తుండటంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు అక్బర్ అలీని అరెస్ట్ చేశారు. నాలుగు రోజుల క్రితం జైలు నుంచి బయటకు వచ్చిన అతను మంగళవారం తెల్లవారుజామున భార్యతో గొడవపడ్డాడు. ఆక్రోశంతో భార్య, ఆమె పిల్లలు, అత్తపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. దీంతో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. మంటలు అక్బర్ అలీకి కూడా అంటుకోవడంతో అతనూ గాయపడ్డాడు. క్షతగాత్రులు కాపాడాలని 100మీటర్ల దూరంలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు పరుగులు తీశారు. పోలీసులు వారిని శివకాశి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అందరూ 60శాతం గాయాలతో చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రైం కార్నర్

రూ.1.80 లక్షల దారి దోపిడీ

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు సమీపం కలింజూరుకు చెందిన 25ఏళ్ల యువతికి డబ్బులు అవసరం కావడంతో మంగళవారం తన అమ్మమ్మను వెంటబెట్టుకుని కాంగేయనల్లూలోని ఓ బ్యాంకుకు ఆటోలో వెళ్లింది. బ్యాంకులో నగలను తాకట్టు పెట్టి రూ.1.80 లక్షలు తీసుకుని కలింజూరుకు తిరిగి ఆటోలో బయలుదేరారు. ఇంటి సమీపంలో ఆటో దిగి నడుచుకుంటూ వెళ్తుండగా ద్విచక్ర వాహనంపై హెల్మెట్లు ధరించి వచ్చిన ఇద్దరు దుండగులు యువతి చేతిలో ఉన్న డబ్బు సంచిని లాక్కొని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

యువతి స్నానం చేస్తుండగా వీడియో తీసిన కానిస్టేబుల్ అరెస్టు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూరు జిల్లా పొళ్లాచ్చి తాలూకా పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వద్ద తెన్‌కాశి జిల్లాకు చెందిన మాధవకణ్ణన్ అనే కానిస్టేబుల్ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతను ఇన్‌స్పెక్టర్ కుటుంబంతో చనువుగా ఉంటాడు. ఇదిలా ఉండగా ఇన్‌స్పెక్టర్ తన కుమార్తెలను చూసుకునేందుకు బంధువైన ఓ యువతిని ఇంట్లో ఉంచినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రెండు రోజులుగా ఇన్‌స్పెక్టర్ ఇంటికి వెళ్లలేదు. భద్రత కోసం డ్రైవర్ మాధవకణ్ణన్‌ను పంపించారు. ఈ నేపథ్యంలో ఇన్‌స్పెక్టరు బంధువైన యువతి స్నానం చేస్తుండగా మాధవకణ్ణన్ తన సెల్‌ఫోన్‌లో వీడియో తీసినట్లు తెలుస్తోంది. గమనించిన ఆమె విషయాన్ని ఇన్‌స్పెక్టరుకు ఫోన్ చేసి చెప్పింది. ఆయన ఫిర్యాదు మేరకు మదుకరై పోలీసులు దర్యాప్తు చేపట్టి మాధవకణ్ణన్‌ను అరెస్టు చేశారు.

దోపిడీకి పాల్పడిన ఇద్దరు హిజ్రాలు...

అనుషికా, కయల్‌విళి

సైదాపేట: చెంగల్పట్టు జిల్లా మధురాంతకానికి చెందిన జగన్(30) తన కారుతో ఓ సంస్థ కింద క్యాబ్‌గా నిర్వహిస్తున్నారు. ఈనెల 19న అర్ధరాత్రి సంస్థ ఉద్యోగులను అంబత్తూరులో దించి చెంగల్పట్టు బయలుదేరాడు. వేకువజామున సుమారు 3 గంటల ప్రాంతంలో నిద్ర మత్తుగా ఉండటంతో మధురవాయల్ వంతెన కింద కారు ఆపి నిద్రించాడు. అప్పుడు అక్కడకు వచ్చిన ఇద్దరు హిజ్రాలు బెదిరించి సెల్‌ఫోన్ లాక్కొని తన బ్యాంకు ఖాతాలో ఉన్న రూ.11వేల నగదును జీపే ద్వారా తమ ఖాతాకు పంపుకుని సెల్‌ఫోన్ ఇచ్చేసి వెళ్లిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు వానగరం పోలీసులు దర్యాప్తు చేసి దోపిడీకి పాల్పడిన హిజ్రాలు కయళ్‌విళి (28), అనుషికా(19)లను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.8 వేల నగదు, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. సోమవారం కోర్టులో హాజరుపరిచి జైలుకు తరలించారు.

మరో కేసులో నిందితుడు...

వేలూరు: వేలూరు సమీపం ఒడుకత్తూరు పుదుమై ప్రాంతానికి చెందిన దేవరాజ్ భార్య మురుగమ్మాళ్, అదే ప్రాంతానికి చెందిన ఫిలోమినా అనే మహిళ ఆదివారం తెల్లవారుజామున వాకింగ్‌కు వెళ్లారు. ఓ యువకుడు మురుగమ్మాళ్ తలపై కర్రతో దాడిచేసి ఆమె మెడలోని మూడు సవర్ల బంగారు గొలుసు లాక్కెళ్లిన విషయం తెలిసిందే. గాయపడిన మురుగమ్మాళ్ ఆస్పత్రిలో చికిత్స పొంది పళ్లికొండ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు దర్యాప్తు చేసి ఫిలోమినా బంధువు ఇన్బకుమార్‌ని అరెస్టు చేసి దోపిడీ చేసిన గొలుసును స్వాధీనం చేసుకున్నారు.

హవాలా నగదు స్వాధీనం

స్వాధీనం చేసుకున్న నగదు, నిందితుడిని చూపుతున్న పోలీసులు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: తమిళనాడు-కేరళ రాష్ట్రాల సరిహద్దులోని వేలంతావళం చెక్‌పోస్ట్ వద్ద కందెకొండన్‌చావడి పోలీసులు మంగళవారం ఉదయం వాహన తనిఖీ చేపట్టారు. అప్పుడు కోయంబత్తూరు నుంచి కేరళ వైపు ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తి పోలీసులను చూసి వెనక్కి వేగంగా వెళ్లాడు. పోలీసులు వెంబడించి పట్టుకుని తనిఖీ చేశారు. సీటు కింద, పెట్రోలు ట్యాంకులో దాచిన రూ.56 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. కేరళకు చెందిన షఫీక్‌ను అరెస్టు చేశారు. నగదును ఆదాయపన్ను శాఖ అధికారులకు అప్పగించారు.

ప్రమాదానికి గురైన టిప్పర్



గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సమీపం పాతపాళ్యంలో ప్రైవేటు స్థలంలో ఏర్పడిన గుంత పూడ్చడానికి టిప్పర్ల ద్వారా మట్టి తోలుతున్నారు. అధిక లోడుతో వచ్చిన ఓ టిప్పర్ మట్టి ఎత్తుతుండగా ముందుభాగం పైకి లేచింది. డ్రైవర్ ధనంజయన్ వాహనం నుంచి కిందకు దూకి సురక్షితంగా బయటపడ్డాడు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: ఇళ్లపై సోలార్ యూనిట్ల ఏర్పాటుకు భారీగా రాయితీ అవకాశం కల్పిస్తున్నా సూర్యఘర్ పథకం అమలు తీరు నత్తనడకను సాగుతోంది. జిల్లాలో ఐదు ఆదర్శ గ్రామాలను ఎంపిక చేసి నూరు శాతం యూనిట్లు ఏర్పాటు లక్ష్యంతో ..రూ. కోటి నజరానా కూడా ప్రకటించిన విషయం విదితమే. అంతాబాగానే ఉన్నా..పథకం అమలులో అంతులేని జాప్యం వినియోగదారులు ముందడుగు వేయడానికి వెనకాడాల్సి వస్తోంది.

ఊరన్నారు.. నూరన్నారు

ఆదర్శ సూర్యఘర్ గ్రామాలపై నిర్లక్ష్యం

అవగాహన కల్పించడంలో నిర్లిప్తత

శతశాతం ఇళ్లపై సౌర వెలుగులు చిందించి మిగిలిన గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని ఐదు గ్రామాలను ఎంపిక చేశారు. సోలార్ యూనిట్ల ఏర్పాటుకు ఇంటికి రూ.78 వేలు వరకు రాయితీ ఇస్తుంది. అదే ఎస్సీ, ఎస్టీలకు పూర్తిగా ఉచితమే. బీసీలకు రూ.50 వేల వరకు అదనంగా రాయితీ కల్పిస్తున్నారు. నివాస గృహాలపైనే కాకుండా వాణిజ్య అవసరాలకు కూడా సౌర పలకల ఏర్పాటుకు ఈ రాయితీ వర్తిస్తుంది. ద్వారకాతిరుమలలో వాణిజ్య అవసరాలకు తొమ్మిది మంది, దుగ్గిరాల, చిననింద్రకొలనులో ఒకరుచొప్పున, కామవరపుకోటలో ఆరుగురు దరఖాస్తు చేసుకోగా సోలార్ యూనిట్లు బిగించారు.

మార్చిలోగా గడువు

ఆదర్శ గ్రామాల్లో సోలార్ యూనిట్లు ఏర్పాటుకు వచ్చే మార్చి గడువు. అయితే ఇప్పటికి 10 శాతం కూడా స్థాపించలేదు. కనీసం దరఖాస్తులు కూడా రాలేదు. ఇందుకు కారణం ప్రజలకు పూర్తి స్థాయిలో ఈ పథకంపై అవగాహన లేకపోవడమే. బ్యాంకులు కూడా సోలార్ పలకల ఏర్పాటుకు దరఖాస్తుదారులకు రుణాలు మంజూరు వేగవంతం చేయాల్సి ఉంది. 'యూనిట్ల స్థాపనకు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. మార్చిలోగా లక్ష్యాన్ని చేరుకునేలా కృషి చేస్తున్నాం. బ్యాంకుల వద్ద జాప్యం నివారణకు మాట్లాడుతున్నాం' అని ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ **సాల్మన్‌రాజు తెలిపారు.**

జిల్లాలో సౌర యూనిట్ల ఏర్పాటు ఎలా ఉందంటే...

ఆదర్శ గ్రామాలు	గృహ సర్వీసులు	దరఖాస్తులు	యూనిట్లు బిగించినవి
ద్వారకా తిరుమల	2181	100	18
దుగ్గిరాల	1450	82	27
చిననింద్రకొలను	1426	166	20
తడికలపూడి	2354	57	49
యర్రంపేట	1100	102	32

నేడు పునరావాస కాలనీకి పీపీఏ సీఈవో

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పీపీఏ) ముఖ్య కార్యనిర్వాహణాధికారి(సీఈవో) యోగేష్ పైథాన్కర్ బుధవారం కోండ్రుకోట పునరావాస కాలనీ సందర్శిస్తారని జలనరుల శాఖాధికారులు తెలిపారు. ఇందుకు పునరావాస కాలనీలో ఏర్పాట్లను అధికారులు చేపట్టారు.

పురోహితుల ఆట.. అదిరేనట!

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: భీమవరంలోని గన్నాబత్తుల వారి క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి పురోహిత క్రికెట్ లీగ్ పోటీలు మూడో రోజైన మంగళవారం ఉత్సాహభరితంగా జరిగాయి. నర్సీపట్నం జట్టుపై భీమవరం, ఆదోనిపై హైదరాబాద్, భీమవరంపై ఐ.భీమవరం, శ్రీకాకుళంపై ఖమ్మం జట్టు విజయకేతనం ఎగురవేసింది. వాడపల్లిపై రాజమహేంద్రవరం, నర్సీపట్నంపై హైదరాబాద్, రాజమహేంద్రవరంపై ఖమ్మం, వాడపల్లిపై గుడివాడ జట్లు గెలిచాయి. ప్రతి మ్యాచ్‌లో ఉత్తమ ఆటగాడికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందజేశారు.

పరిశీలన: వారానికోసారి పలకరింపుతో సరి!

ఆశ్రమ పాఠశాలల్లో మొక్కుబడిగా వైద్య పరీక్షలు

బుట్టాయగూడెం, పోలవరం, వేలేరుపాడు, న్యూస్‌టుడే: కేఆర్‌పురం ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ చర్యలు మొక్కుబడి తంతుగా ఉన్నాయి. పేరుకు నెలకోసారి వైద్యులు, ప్రతి గురువారం ఏఎన్ఎంలు సందర్శించి పిల్లల బాగోగులు అడిగి తెలుసుకోవడం తప్ప.. మధ్యలో ఎవరికైనా సుస్తీ చేస్తే అందుబాటులో ఉన్న మందు బిళ్లలు మింగించడం లేదా ఆసుపత్రులకు పరుగులు తీయడం మినహా మరో దారి లేదు. వైద్య పరీక్షలు చేసిన సందర్భాల్లో విద్యార్థుల వివరాలు నమోదు చేసుకోవడం తప్ప, తీవ్రమైన సమస్యలను గుర్తించలేకపోతున్నారు. రెసిడెన్స్ ఏఎన్ఎంలు లేక ఈ పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో 'న్యూస్‌టుడే బృందం' పరిశీలించగా పలు అంశాలు వెలుగు చూశాయి.

	బాలురు	బాలికలు
ఆశ్రమ పాఠశాలలు:	12	13
విద్యార్థుల సంఖ్య:	2,279	3,007

పాఠశాల ఇక్కడ.. పేరు అక్కడ

బుట్టాయగూడెం: వేలేరుపాడు మండలం కొయిదా గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల అదే మండలంలోని కాచారంలో ఉండేది. తరచూ గోదావరికి వరద వచ్చి మునిగిపోతుందని, దానిని 2022లో బుట్టాయగూడెం మండలం మారుమూల గ్రామమైన లంకపాకలలోని పాఠశాల భవన సముదాయంలోకి మార్చారు. పాఠశాల ఇక్కడకు మారినా పేరు ఆ మండలంలోనే ఉంది. కొయిదా పీహెచ్‌సీ పరిధిలో ఉండటంతో వైద్య సేవలు కష్టతరం అవుతుంది. అలివేరు హెల్త్ వెల్‌నెస్ సెంటర్ సిబ్బంది, దొరమామిడి పీహెచ్‌సీ సిబ్బంది విద్యార్థులను పరీక్షిస్తున్నారు. పాఠశాలలో 120 మంది విద్యార్థులు ఉన్నారు.

కుంకాల ఆశ్రమ పాఠశాలలో జ్వరం వచ్చిన బాలికకు మాత్రలు ఇస్తున్న ఉపాధ్యాయుడు

సుస్తీ చేస్తే..

పోలవరం: కుంకాల ఆశ్రమ పాఠశాలలో అనారోగ్యంతో బాధపడుతున్న ఒక విద్యార్థినిని సహాయకుడితో 8 కి.మీ. దూరంలోని ఎల్ఎన్డీపేట పీహెచ్‌సీకి పంపారు. నాల్గో తరగతి చదువుతున్న బాలికను తరగతి గది లోంచి తోటి విద్యార్థులు బయటకు తీసుకొచ్చి ఉపాధ్యాయుడికి జ్వరం వచ్చిందని చెప్పడంతో పాఠశాలలో ఉన్న మాత్రలు మింగించారు. ఈ నెల 5న మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సమావేశం రోజున పిల్లలకు స్క్రీనింగ్ పరీక్షలు చేసినట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. బోడిగూడెం బాలికల ఆశ్రమ పాఠశాల బాలికలు నాలుగు రోజుల కిందట జలుబు దగ్గుతో ఇబ్బంది పడటంతో ఉపాధ్యాయులు సహాయకులను ఇచ్చి 3 కి.మీ. దూరంలోని వింజరం పీహెచ్‌సీకి పంపారు.

వైద్యం అందనంత దూరం..

వేలేరుపాడు: శివకాశీపురం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో గత కొన్ని నెలలుగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు. ఏ చిన్నపాటి అనారోగ్యం వచ్చినా వేలేరుపాడు పీహెచ్‌సీకి తరలించాల్సి వస్తోంది. పాఠశాలలో ప్రస్తుతం పలువురు జ్వరంతో, మరికొందరు జలుబు, దగ్గు, చర్మ సంబంధిత వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారు.

★ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కేఆర్‌పురం ఇన్‌ఛార్జి డిప్యూటీ డీఎంహెచ్‌వో సురేశ్‌కుమార్ తెలిపారు.

నీటి బొట్టు.. ఒడిసి పట్టు

75 వేల ఇంకుడు గుంతలకు ప్రతిపాదనలు

ఈనాడు-ఏలూరు: జిల్లాలో భూగర్భ జలాలు, నీటి మట్టాల పెంపే లక్ష్యంగా పొలాల్లో ఇంకుడు గుంతలు, చెక్‌డ్యాంలు నిర్మించాలని భూగర్భ జలవనరులశాఖ ప్రతిపాదించింది. ఈ ఏడాది మేలో భూగర్భ జలాలను కొలవగా జిల్లా సగటు 18.85 మీటర్లు ఉంది. అప్పట్లో నీటి మట్టం పైకి ఉంది. జిల్లాలో నిల్వలు ఎంతెంత ఉన్నాయో తెలుసుకోవటానికి జిల్లా వ్యాప్తంగా పీజో మీటర్ల యంత్రాలు నిర్దేశించిన ప్రదేశాల్లో ఏర్పాటు చేశారు. వాటి వద్ద ఎప్పటికప్పుడు అధికారులు నీటి స్థాయిలు కొలిచి జిల్లా సగటు చూస్తారు. గతేడాది నవంబరులో జిల్లా సగటు 17.56 మీటర్లు ఉండగా ఈ ఏడాది నవంబరులో 16.22 శాతం వచ్చింది. గతేడాది నవంబరు, ఈ ఏడాది మే నెలలో సరాసరి జిల్లా సగటుతో పోల్చి చూస్తే భూగర్భజలాలు స్వల్పంగా తగ్గాయనేది స్పష్టమౌతోంది. దీంతో అధికారులు అప్రమత్తమై వాటి పెంపుదలకు సూచనలు చేశారు.

ప్రతినెలా 70 చోట్ల లెక్కలు

వర్షాకాలం, శీతాకాలం, వేసవికాలం..ఇలా అన్ని కాలాల్లో భూగర్భజలాలు ఎంత లోతులో ఉన్నాయో కొలుస్తారు. జిల్లా పరిధి అంతా వచ్చేలా 70 బోరుబావుల నుంచి ప్రతి నెలా నీటి లభ్యతను నిర్ధారిస్తారు. వర్షాకాలం నీటి వాడకం తక్కువగా ఉంటుంది. భూమిలోకి ఇంకవు. దీంతో ఆ సీజన్లో కొంతమేర భూగర్భ జలాలు తక్కువగానే ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ఎండా కాలంలో నీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఎక్కువశాతం తోడటంతో నీటి మట్టాలు కిందకు పడిపోతాయి. దాన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ భూముల్లో ఇంకుడు గుంతలు, చెక్‌డ్యాంల ఏర్పాటుతో జలాలు వృద్ధి చెందుతాయని అధికారులు తెలిపారు.

భూగర్భ జలాల లభ్యతను కొలిచే పీజో మీటరు

జలాల వృద్ధికి..

పలు చెరువుల్లో పూడికలు తీయడంతోపాటు 924 బోరుల్లోకి నీళ్లు పంపించి వాటిల్లో జలాలు వృద్ధి చెందటానికి చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించారు. 1619 చెక్ డ్యామ్‌లు, 75 వేల ఇంకుడుగుంతలు నిర్మించాలని ప్రతిపాదించారు. వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో ఇసుక నేలలు ఉండటంతో అక్కడ కొంత మేరకు జలాలు తక్కువగా ఉన్నాయి. ద్వారకాతిరుమల మండలంలోనూ ఇదే పరిస్థితి. కొయ్యలగూడెం తదితర మండలాల్లో నీటి లభ్యత బాగానే ఉందని, ఇక్కడ కొండగుట్టలు, అటవీ ప్రాంతం ఉండటమే ఇందుకు కారణంగా నిపుణులు చెబుతున్నారు.

సారెతో వచ్చి..మనసారా కొలిచి..

అమ్మవార్లకు సారెతో ఊరేగింపు

తూర్పువీధిలోని మేడలో కొలువైన అమ్మవార్లు

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఏలూరు తూర్పు, పడమర వీధుల్లో గంగానమ్మ జాతర మహోత్సవాల్లో మంగళవారం అమ్మవార్లు మేడల్లో కొలువైన సందర్భంగా...వేలాది మంది భక్తులు డప్పు వాయిద్యాలు, మేళతాళాలు, వందలాది రకాల నైవేద్యాలతో ఊరేగింపుగా వచ్చారు. భారీ ఎత్తున మహిళా భక్తులు సంప్రదాయ వస్త్రధారణలతో తరలిరావడంతో వీధులన్నీ ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నాయి. తూర్పువీధి గంగానమ్మ జాతర మహోత్సవంలో ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు సతీసమేతంగా పాల్గొని అమ్మవారికి సారె సమర్పించారు.

రామదూతం నమామి

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. స్వామికి తమలపాకులతో అష్టోత్తరం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఒక్కరోజే వివిధ సేవల రూపేణా రూ.2,29,649 ఆదాయం సమకూరినట్లు ఈవో ఆర్వీ చందన తెలిపారు.

వావ్.. కరాటేలో దూసుకెళ్తున్న సయ్యద్
భీమవరం బుల్లోడు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే : కరాటేలో పంచ్ విసిరితే పతకం దక్కాల్సిందే అనేలా విజయాలు సాధిస్తూ పిల్లలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాడు భీమవరం పట్టణానికి చెందిన సయ్యద్ ఆహిల్. వయసు 12 ఏళ్లు. ఏడో తరగతి చదువుతున్నాడు. ఈ నెల 13న ఇండోర్‌లో జరిగిన జాతీయ స్కూల్ గేమ్స్ పోటీల్లో అండర్-12 విభాగంలో 310 మందితో పోటీ పడి కాంస్య పతకం గెలుచుకున్నాడు. ఆగస్టులో విశాఖలో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో 112 మంది పోటీపడగా బంగారు పతకం దక్కించుకున్నాడు. ఫిబ్రవరిలో ముంబయిలో, డిసెంబరు 2024లో డెహ్రాడూన్‌లో జరిగిన పోటీల్లోనూ బంగారు పతకాలు పొంది అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఇప్పటి వరకు జాతీయ స్థాయిలో 18, రాష్ట్ర స్థాయిలో ఏడు స్వర్ణ పతకాలు సొంతం చేసుకున్నాడు. రెండు రజతం, ఐదు కాంస్య పతకాలు తన ఖాతాలో వేసుకున్నాడు. తండ్రి సుభాన్ క్రీడా శిక్షకుడు. తల్లి జరీనా రైఫిల్ షూటర్ కావడంతో ఆరో ఏట నుంచే ఈ కుర్రోడు క్రీడలపై ఆసక్తి పెంచుకున్నాడు.

ఒలింపిక్ పతకమే లక్ష్యం

కరాటేలో మరింతగా రాణించి భవిష్యత్తులో ఒలింపిక్ పతకం సాధించడంతో పాటు బాగా చదివి రా ఇంటెలిజెన్స్‌లో పని చేయాలన్నది తన కోరికని చెబుతున్నాడు సయ్యద్ ఆహిల్.

పైకం ఎక్కువ తూకం తక్కువ

- ఆగని మోసాలు... అడపాదడపా తనిఖీలు
- నష్టపోతున్న వినియోగదారులు

ఏలూరు వన్‌టౌన్, ఆకివీడు, న్యూస్‌టుడే :

● ఏలూరు చెందిన ఓ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుడు టూటౌన్‌లోని పండ్ల దుకాణంలో రూ.200కు కేజీ దానిమ్మ కొనుగోలు చేశాడు. తూకం వేసినప్పుడు కేజీకి వంద గ్రాములకు పైగా ఉన్నట్లు కాటాలో చూపించాడు. అతనికి తూకంపై అనుమానం వచ్చి పక్కన మరో దుకాణానికి వెళ్లి తూయిస్తే 850 గ్రాములే ఉంది. దీంతో కేజీకి ఆరు దానిమ్మ కాయలు రావాల్సి ఉండగా.. కాటాలో మోసంతో అతనికి అయిదు కాయలే వచ్చాయి.

● జంగారెడ్డిగూడెంలోని ఓ పాల దుకాణంలో ఓ యువకుడు అర లీటరు పాల ప్యాకెట్ కొన్నాడు. దానిపై ఎంఆర్‌పీ రూ.35 ఉంది. కానీ ఆ దుకాణాదారు అదనంగా మరో రూ.2 ఎక్కువ చెప్పి విక్రయిస్తున్నాడు. అదనంగా ఎందుకు తీసుకుంటున్నారని అడిగితే.. మాకు లాభం ఉండొద్దా అంటూ సమాధానమిచ్చాడు.

ఈ సమస్య వీరిద్దరిది కాదు. ఉమ్మడి జిల్లాలో చాలాచోట్ల కనిపిస్తోంది. ఎంఆర్‌పీ కంటే ఎక్కువగా అమ్ముతూ కొందరు సొమ్ము చేసుకుంటుండగా.. తక్కువ పరిమాణానికి ఎక్కువ కొలత చూపిస్తూ మరి కొందరు లాభపడుతున్నారు. ఇలా మోసపోతున్నా ఎవరికి ఫిర్యాదు చేయాలి? ఎక్కడ చేయాలి..ఎలా ముందుకెళ్లాలో తెలియక పలువురు వినియోగదారులు మిన్నకుండిపోతున్నారు. బుధవారం వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కథనం.

పర్యవేక్షణ అంతంత మాత్రమే!

ఉమ్మడి జిల్లాలో ఏలూరు, తాడేపల్లిగూడెం, భీమవరం, తణుకు, నరసాపురం, జంగారెడ్డిగూడెం, కొవ్వూరు, పాలకొల్లు వంటి ప్రధాన పట్టణాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో వేలాది దుకాణాలు ఉన్నాయి. రోజూ కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతోంది. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకునే అధికారం ఈ శాఖకు ఉంది. కానీ అధికారులు పర్యవేక్షణ అంతంత మాత్రమే కావడంతో వినియోగదారులకు ఇబ్బంది తప్పడం లేదు.

ఉమ్మడి జిల్లాలో 8 నెలల్లో నమోదైన	
కేసులు	838
అపరాధ రుసుము	57.79 లక్షలు

ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో అయిదుగురు ఇన్‌స్పెక్టర్లకు ముగ్గురు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. దీంతో సరిగా తనిఖీలు జరగట్లేదు. తూనికలు, కొలతల్లో తేడాలు, అధిక ధరల వసూళ్లు ఉంటే తమకు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని, ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తూనికలు, కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ సామ్యూల్‌రాజు తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్ 1915 నంబర్‌కు, 9398155656 ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని వివరించారు.

ఈ రోడ్లూ బాగు పడతాయ్!

ఉమ్మడి జిల్లాలో 15 పనులకు రూ.52.09 కోట్ల నిధులు



బోడిగూడెం మీదుగా గోపాలపురం మండలం రేగులకుంట వరకు 12.87కి.మీల వరకు పనులకు రూ.3.80 కోట్లు మంజూరయ్యాయి.

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో ర.భ.శాఖ పరిధిలోని మరిన్ని రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయి. జిల్లా ప్రధాన రహదారులు, రాష్ట్ర రహదారు(స్టేట్ హైవే)ల విభాగాల్లో ఏలూరు జిల్లాలో రూ.15.59 కోట్ల అంచనాతో కీలకమైన ఆరు పనులకు, పశ్చిమగోదావరిలో రూ.36.50 కోట్ల విలువైన తొమ్మిది పనులకు అనుమతి మంజూరైంది. వీటిలో వైకాపా ప్రభుత్వ హయాంలో చేపట్టిన పలు పనుల్లో సాంకేతిక ఇబ్బందుల కారణంగా రద్దయిన పనులున్నాయి. కూటమి ప్రభుత్వం ఆ సమస్యను పరిష్కరించి నిధులు మంజూరు చేయడంతో గ్రామీణ రహదారులకు మోక్షం లభించింది. పనులు టెండర్ల దశలో ఉన్నాయని ర.భ. శాఖాధికారులు తెలిపారు.

ఏలూరు జిల్లా ప్రధాన రహదారుల విభాగంలో..

జిలుగుమిల్లి మండలం బర్రింకలపాడు-పూచికపాడు రహదారికి 11.20 కి.మీల పనులకు రూ.3.60కోట్లు, కొయ్యలగూడెం మండలం బయ్యనగూడెం- రేగులకుంట రహదారిలో కిచ్చప్పగూడెం సమీపంలోని పులివాగు(భీముడు అడుగు) నుంచి దిప్పకాయలపాడు, మంగపతిదేవిపేట, పోలవరం మండలం రేపల్లెవాడ నుంచి పోలవరం తాలూకా కార్యాలయం వరకు 12.870కి.మీల వరకు రూ.3.30కోట్లు మంజూరయ్యాయి.

రాష్ట్ర రహదారులలో..

దెందులూరు-పంగిడిగూడెం(ఎస్‌హెచ్ 224)రహదారిలో 5.28 కి.మీల మేర పనులకు రూ.2 కోట్లు, నడుపూరు-వడపల్లి-కోరుకొల్లు(ఎస్‌హెచ్ 310) రహదారిలో 2.40కి.మీల పొడవున పనులకు రూ.1.55కోట్లు, ఏలూరు-మేడిశెట్టివారిపాలెం(ఎస్‌హెచ్ 020) రహదారికి రూ.1.34 కోట్లు మంజూరయ్యాయి.

భూవివాదంతో ఉద్రిక్తత

తహసీల్దార్‌పై కారంతో దాడి, వాహనాలు ధ్వంసం

6లో

రోజుకు కనీసం ఐదు వేల అడుగులైనా నడవండి : ఐజీ

విజేతలతో ఐజీ అశోక్‌కుమార్ తదితరులు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పోలీసులు ఆరోగ్యంగా ఉంటే సమాజానికి మెరుగైన సేవలందిస్తారని ఏలూరు రేంజ్ ఐజీ జి.వి.జి అశోక్ కుమార్ అన్నారు. ఏలూరులోని పోలీసు క్రీడా మైదానంలో మంగళవారం నిర్వహించిన ఏలూరు జిల్లా స్పోర్ట్స్ యాన్యువల్ మీట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రోజుకు 6 వేల అడుగులు నడవ గలిగితే చాలా మంచిదన్నారు. అలా కుదరని పక్షంలో కనీస 5 వేలు నడిస్తే గుండె, శరీరానికి ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ మాట్లాడుతూ శారీరక దృఢత్వం కోసం ప్రతి సబ్ డివిజన్‌లో క్రీడా పోటీలు నిర్వహించాలని డీఎస్పీలను ఆదేశించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

కొవ్వొత్తులు వెలిగించి వేడుకల్లో పాల్గొన్న వెట్రిసెల్వి, పద్మశ్రీ తదితరులు

ఇదిగో క్రీస్తు సందేశం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి అనుసరణీయమని కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. కలెక్టర్ నేతృత్వంలో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంగళవారం సెమిక్రిస్మస్ వేడుకల్లో భాగంగా హై టీ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ తదితరులతో కలిసి కలెక్టర్ కేక్ కోశారు. కొవ్వొత్తులు వెలిగించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. బిషప్, పాస్టర్లు క్రీస్తు జననం, ఆయన బోధనలు, క్రిస్మస్ విశిష్టత గురించి ప్రసంగించారు. వివిధశాఖల అధికారులతోపాటు బిషప్‌లు పొలిమేర జయరావు, యన్.జె.యస్.డి.రాజు, కారుపాటి శాంతి సాగర్, యం.ఎలీషా రాజు, బీరపోగు యోహాను, యాండ్రి డామినిక్, రాజా అహ్మద్, వివిధ చర్చిల మత పెద్దలు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల కొరత ఎదురైతే అధికారులపై చర్యలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో ఎక్కడైనా ఎరువుల కొరత ఎదురైతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెట్రిసెల్వి హెచ్చరించారు. పంపిణీ, ఎరువులు, విత్తనాల నాణ్యతపై వ్యవసాయ, అనుబంధశాఖల అధికారులతో మంగళవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రబీలో ఎరువుల కొరత లేకుండా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. కల్తీ ఎరువులు, విత్తనాల పంపిణీ కాకుండా ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఆకస్మిక తనిఖీలు చేసి వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ బాషా, ఉద్యానశాఖ అధికారి షాజా నాయక్, మైక్రో ఇరిగేషన్ అధికారి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వేగంలో కలిసిన ప్రాణాలు

- అదుపుతప్పి గోడను ఢీకొట్టిన బైక్
- ముగ్గురు మిత్రులు దుర్మరణం

పెనుమంట్ర, న్యూస్‌టుడే: ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు మిత్రుల సరదా ప్రయాణం విషాదాంతమైంది. అతి వేగం వారి పాలిట యమపాశమైంది. పెనుమంట్ర మండలం పొలమూరుకు చెందిన వీరు ముగ్గురూ కలిసి సోమవారం అర్ధరాత్రి వేళ ఒకేబైక్‌పై వెళ్తూ అదుపుతప్పి గోడను ఢీకొట్టి దుర్మరణం పాలయ్యారు. వీరంతా పొలమూరు వాసులే కావడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. వారి మృతదేహాల వద్ద కుటుంబ సభ్యులు గుండెలవిసేలా విలపిస్తున్న తీరు వర్ణనాతీతం.

ముచ్చటపడి కొనుక్కొని..

గ్రామానికి చెందిన ఏలేటి రాజు (18) స్థానిక పెట్రోలు బంకులో పని చేస్తున్నారు. కొద్ది రోజుల కిందట ఎంతో ముచ్చపడి స్పోర్ట్స్ బైక్ కొనుగోలు చేశారు. ఈ బైక్‌పైనే ఇద్దరు మిత్రలతో కలిసి ప్రయాణిస్తూ ప్రమాదానికి గురయ్యారు. ఇతడి తండ్రి భాస్కరరావు తాపీ మేస్త్రి, తల్లి ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లి కొద్ది కాలం క్రితం స్వగ్రామానికి తిరిగి వచ్చారు. అల్లారుముద్దుగా పెంచుకొన్న ఒక్క కొడుకు ఇక లేడనే నిజాన్ని ఆ కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు.

బిడ్డను చూసుకోకుండానే...

ఈ ప్రమాదంలో మృతి చెందిన అంజిబాబు(24) ట్రాక్టర్ చోదకుడిగా పనిచేస్తున్నారు. ఇతడికి రెండేళ్ల కిందట వివాహం జరగగా ఇటీవల కుమార్తె తొలి పుట్టిన రోజు వేడుక నిర్వహించారు. ప్రస్తుతం అతడి భార్య ఎనిమిది నెలల గర్భిణి. ఇతడికి అక్క, అన్నయ్య ఉన్నారు. ఇంట్లో చిన్నవాడు కావడంతో అంజిబాబును తల్లిదండ్రులు గారాబంగా పెంచారు. తల్లి, అన్న ఉపాధి నిమిత్తం గల్ఫ్‌లో ఉండగా, తండ్రి వెంకట్రావు తాపీమేస్త్రిగా పని చేస్తున్నారు. రాజు, అంజిబాబు కుటుంబాల మధ్య బంధుత్వం ఉంది.

ఇటీవలే స్వల్ప గాయాలతో బయటపడి..

ఈ ఘటనలో మృత్యువాత పడిన సత్యనారాయణ(20) ఇటీవల షష్ఠి తీర్థానికి అత్తిలి వెళ్తుండగా ప్రమాదానికి గురై స్వల్ప గాయాలతో బయటపడ్డారు. చికిత్స పొంది కొద్దిగా కోలుకున్న క్రమంలో స్నేహితులతో బయటకు వచ్చి మళ్లీ ప్రమాదానికి గురయ్యారు. ఇతడు తండ్రి నాగరాజుతో కలిసి రంగులు వేసే పని వెళ్తుంటారు. అందివచ్చిన కుమారుడి ఆకస్మిక మృతి ఆ కుటుంబంలో విషాదం నింపింది.

(c) eenadu

పులుల గణనలో జాగ్రత్తలు తప్పనిసరి

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: పులుల గణనలో అటవీ ఉద్యోగులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏలూరు డీఎఫ్‌వో పి.వి.సందీప్‌రెడ్డి సూచించారు. అఖిల భారత స్థాయిలో జరుగుతున్న జాతీయ పులుల గణనకు సంబంధించి శిక్షణ సదస్సును మంగళవారం స్థానిక టౌన్ హాల్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎఫ్‌వో సందీప్‌రెడ్డి పులుల గణనలో భాగంగా ట్రాప్ కెమెరాలు ఎలా అమర్చాలి..? ఎటువంటి జాగ్రత్తలు పాటించాలన్న అంశాలపై అవగాహన కల్పించారు. సబ్ డీఎఫ్‌వో వెంకటసుబ్బయ్య, జంగారెడ్డిగూడెం రేంజి అధికారి వి.దుర్గాకుమార్‌బాబు, రేంజి అధికారులు ఎస్.కె.వల్లి, కె.కృష్ణకుమారి, టి.సత్యనారాయణ, హరిగోపాల్, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అదే హోరు.. కొనసాగిన జోరు!

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ‘ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ ప్రజెంట్స్’ ‘ఈనాడు’ స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్ - 2025) క్రికెట్ పోటీలు ఏలూరు ఆశ్రం వైద్య కళాశాల క్రీడా మైదానంలో రెండో రోజు మంగళవారం ఉల్లాసంగా కొనసాగాయి.

ASRAM HOSPITALS

బై విధానంలో విజేతగా ప్రకటించిన హేలాపురి పాలిటెక్నిక్ కళాశాల, ఏలూరు జట్టు

ఏలూరు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ద్వితీయ మ్యాచ్‌లో విజేత జట్టు

మూడో మ్యాచ్‌లో విజేతగా నిలిచిన సీఆర్‌ఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ ఏలూరు బృందం

బౌలింగ్, బ్యాటింగ్‌లో ఆల్ రౌండర్‌గా సత్తాచాటిన విష్ణు

రెండో రోజు సత్తాచాటిన బౌలర్లు

ఉదయం తొలి మ్యాచ్‌లో హేలాపురి పాలిటెక్నిక్ కళాశాల, ఏలూరు × గవర్నమెంట్ ఐటీఐ కళాశాల, ఏలూరు తలపడాల్సి ఉండగా గవర్నమెంట్ ఐటీఐ కళాశాల జట్టు అనివార్య కారణాలతో రాలేదు. దీంతో హేలాపురి పాలిటెక్నిక్ కళాశాల, ఏలూరు జట్టును బై విధానంలో ఎంపైర్లు విజేతగా ప్రకటించారు.

సీఆర్‌ఆర్ ఇంజినీరింగ్ కాలేజ్, ఏలూరు విజయం...

సీఆర్‌ఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ (ఏలూరు), సీఎస్‌టీఎస్ ప్రభుత్వ కళాశాల (జంగారెడ్డిగూడెం) మధ్య మధ్యాహ్నం మూడో మ్యాచ్ నిర్వహించారు. సీఆర్‌ఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. 108 పరుగులు చేసి.. ప్రత్యర్థి ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. లక్ష్య ఛేదనలో..సీఎస్‌టీఎస్ ప్రభుత్వ కళాశాల జట్టు 8 వికెట్లు కోల్పోయి..51 పరుగులకే పరిమితమైంది. సీఆర్‌ఆర్ ఇంజినీరింగ్ కాలేజ్, ఏలూరు, క్రీడాకారుడు విష్ణు బ్యాటింగ్‌లో 37 పరుగులు.. బౌలింగ్‌లో 3 వికెట్లు తీసి ఆల్ రౌండర్ ప్రతిభతో సీఆర్‌ఆర్ ఇంజినీరింగ్ కాలేజ్, ఏలూరు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు.

ఏలూరు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఘన విజయం

ద్వితీయ మ్యాచ్‌లో ఏలూరు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఏలూరు), సీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల (ఏలూరు) మధ్య జరిగిన రెండో మ్యాచ్‌లో తొలుత టాస్ గెలిచిన ఏలూరు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్ చేసిన సీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల జట్టు ఏడు వికెట్లు కోల్పోయి.. 95 పరుగులు చేసింది. అత్యధికంగా తరుణ్ కుమార్ 30 పరుగులు సాధించాడు. ఏలూరు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ జట్టు క్రీడాకారుడు బాలు మూడు వికెట్లు తీసుకున్నాడు. బ్యాటింగ్‌లో బన్నీ అత్యధికంగా 38 పరుగులు చేయగా.. బౌలర్లు కూడా సత్తాచాటి ఏలూరు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ జట్టును విజయపథంలో నడిపారు.

మ్యాచ్‌ల వివరాలు

24-12-2025 (బుధవారం) ఆశ్రం మెడికల్ కాలేజ్, ఏలూరు గ్రౌండ్‌లో

ఉదయం 8 గంటలకు: సీఆర్‌ఆర్ జూనియర్ కాలేజ్, ఏలూరు X శ్రీ శారద జూనియర్ కాలేజ్, నూజివీడు
ఉదయం 11.00 గంటలకు: ఆశ్రం మెడికల్ కాలేజ్, ఏలూరు X రామచంద్ర ఇంజినీరింగ్ కాలేజ్, ఏలూరు
మధ్యాహ్నం 2 గంటలకు: ట్రిపుల్ ఐటీ జూనియర్ కాలేజ్, నూజివీడు X డీఎల్‌టీసీ ఐటీఐ కాలేజ్, ఏలూరు

25-12-2025 (గురువారం) ఆశ్రం మెడికల్ కాలేజ్, ఏలూరు గ్రౌండ్‌లో

ఉదయం 8 గంటలకు: సీఆర్‌ఆర్ పాలిటెక్నిక్ కాలేజ్, ఏలూరు X 24వ తేదీ మధ్యాహ్నం గెలిచిన జట్టు
ఉదయం 11.00 గంటలకు: సీఆర్‌ఆర్ ఇంజినీరింగ్ కాలేజ్, ఏలూరు X 24వ తేదీ 11 గంటలకు గెలిచిన జట్టు
మధ్యాహ్నం 2 గంటలకు: ట్రిపుల్ ఐటీ ఇంజినీరింగ్ కాలేజ్, నూజివీడు X ఏలూరు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, ఏలూరు

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL
Gift Partner: KL UNIVERSITY (DEEMED TO BE)
Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
Digital Partner: ఈనాడు.నెట్, ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తా : బడేటి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరు జిల్లాలో తెదేపా నాయకులందరని సమన్వయం చేసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తానని ఎమ్మెల్యే బడేటి చంటి చెప్పారు. సచివాలయంలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం చంద్రబాబునాయుడిని బడేటి మర్యాదపూర్వకంగా కలిశారు. తెదేపా జిల్లా అధ్యక్షునిగా నియమించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఏలూరు నియోజకవర్గ సమస్యలకు సంబంధించిన వినతిపత్రం అందజేశారు. ఈడా, రెవెన్యూ మధ్య సమన్వయం లోపించిందని ఈడా పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని కోరారు.


చంద్రబాబుకు వినతిపత్రం అందజేస్తున్న చంటి

ఇదేం పారిశుద్ధ్యం?

జీజీహెచ్‌లో సేవలు మెరుగు పడాలని ఆదేశం

ఈనాడు-ఏలూరు: ఏలూరు ప్రభుత్వ బోధనాసుపత్రిలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి సౌరబ్ గౌర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యసేవలు అందించే విషయంలో నిర్లక్ష్య ధోరణి తగదని, సేవలు మరింత మెరుగుపడేలా అవసరం ఉందని వైద్యులను స్పష్టం చేశారు. మంగళవారం రాత్రి ఆయన కలెక్టర్ వెట్రిసెల్వితో కలిసి ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డుల్లో వెళ్లి రోగులతో మాట్లాడారు. అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లలో శుభ్రతను పరిశీలించారు. నాణ్యమైన ఆహారం పెట్టాలని, రోగులకు లోపించిందని ఫిర్యాదులొస్తే బాధ్యులైన వైద్యులు, అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రిలో వైద్యసేవలు లోపిస్తున్నాయని, రోగులకు మందులు సరిగా ఇవ్వటం లేదని ఇటీవల ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసి పలు లోపాలను గుర్తించారు. పరిస్థితిలో మార్పు లేదని ప్రజలు బాగా ఇబ్బందులు పడుతున్నారని, కేసులను రిఫరల్ పంపకుండా అన్ని రకాల సేవలు ఇక్కడే అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల దృష్టికి ఎంపీ మహేశ్‌కుమార్ తీసుకెళ్లినట్లు తెలిసింది. అందులో భాగంగా రాత్రి సమయంలో తనిఖీలకు వచ్చినట్లు తెలిసింది.

సేవలపై వార్డులో ఆరా తీస్తున్న సౌరబ్ గౌర్, కలెక్టర్ వెట్రి సెల్వి, ఆసుపత్రి అధికారులు, వైద్యులు

జాతీయ యోగాసన పోటీలకు ఫార్మసీ అధికారి

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రి చీఫ్ ఫార్మసీ అధికారి ఇరపా అమ్మాజీ ఈ నెల 29 నుంచి జనవరి 3 వరకు మహారాష్ట్రలోని సంగమనేరు ధవ గ్లోబల్ స్కూల్‌లో జరగనున్న జాతీయ యోగాసన పోటీలకు ఎంపికయ్యారు. యోగాసన భారతి అనుబంధంగా యోగసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ సంస్థ ఆధ్వర్యంలో ఈ ఏడాది ఆగస్టు 21 నుంచి 24 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరిగాయి. వాటిలో సీనియర్ బి విభాగంలో అమ్మాజీ బంగారు పతకం సాధించి.. జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమెను ఆసుపత్రి సూపరింటెండెంట్ బేబి కమల, ఇతర వైద్యులు, అభివృద్ధి కమిటీ ప్రతినిధులు మంగళవారం అభినందించారు.


అమ్మాజీని అభినందిస్తున్న ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ బేబీ కమల

281 మంది జూదరులకు 41ఏ నోటీసులు

నూజివీడు, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి మండలం పోతవరప్పాడులోని మ్యాంగో బే రిక్రియేషన్ సొసైటీలో నిర్వహిస్తున్న భారీ జూదాలపై ఆదివారం రాత్రి పోలీసులు మెరుపు దాడులు చేసిన విషయం తెలిసిందే. 24 గంటల విచారణ అనంతరం పోలీసులు వారిని సోమవారం రాత్రి 12 గంటల తరువాత నూజివీడు ఫస్ట్‌క్లాస్ సీనియర్ సివిల్ జడ్జి ఒ.అనూష ఎదుట 281 మంది జూదరులను హాజరు పరిచారు. వారికి 41ఏ నోటీసులు ఇవ్వాలని న్యాయమూర్తి పోలీసులను ఆదేశించారు.

సృజన బాంధవులు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఈ విద్యార్థుల అభిమతం సమాజహితం. విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏలూరులోని సుబ్బమ్మదేవి పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ పోటీల్లో వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన బాలబాలికలు పలురకాల ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఇవి బాలల సృజనాత్మక ఆలోచనలను ప్రతిబింబింపజేశాయి. ప్రజలకు ఉపయోగకరమైన పలురకాల నమూనాలను వీరు రూపొందించారు.

నీటి సంరక్షణ

వాన నీటిని డాబాలపై నిల్వ చేసుకొని గృహావసరాలకు, మొక్కల పెంపకానికి వినియోగించుకునేలా కామవరపుకోట మండలం రావికంపాడు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం.మోహన్ పవన్‌కుమార్, ఎస్.చందు ప్రాజక్టు తయారు చేశారు.

ప్రమాదాల నుంచి రక్షించేందుకు

బస్సు ప్రమాదానికి గురై మంటలు, పొగ వ్యాప్తి చెందినపుడు సెన్సార్ ద్వారా గుర్తించి ప్రయాణికులను అప్రమత్తం చేస్తుంది. అంతేకాకుండా ప్రత్యేక గేర్ మోటారు ద్వారా బస్సు అత్యవసర ద్వారం తెరుచుకుంటుంది. దాని నుంచి ప్రయాణికులు సురక్షితంగా బయటకు చేరుకోవచ్చని చెబుతున్నారు ఈ ప్రాజెక్టును తయారు చేసిన ఏలూరు మండలం చాటపర్రు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన బి.గాయత్రి, ఎస్.శరణ్య.

హైడ్రాలిక్ స్టీరింగ్

సాధారణ రకపు స్టీరింగ్‌ను అత్యవసర పరిస్థితుల్లో, మలుపుల వద్ద వాడటం ఎంతో కష్టంతో కూడుకున్న పని. దీనికి ప్రత్యామ్నాయంగా హైడ్రాలిక్ స్టీరింగ్‌ను రూపొందించారు కొయ్యలగూడెం మండలం పరింపూడి జడ్పీ బాలికోన్నత పాఠశాలకు చెందిన ఎం.పూర్ణ, కె.హేమ. దీన్ని వాహనానికి అమర్చడం ద్వారా సులభంగా తిప్పడానికి వీలుంటుంది. తద్వారా ప్రమాదాలకు చెక్‌పెట్టొచ్చు.

ప్రకృతి వనరులతో విద్యుత్తు

బొగ్గు, నీరు వంటి ఇంధన వనరులతో కాకుండా ప్రకృతి వనరులతో విద్యుత్తును ఉత్పత్తి చేయడం ద్వారా పేదలకు తక్కువ ఖర్చుతో అందించేలా ఆగిరిపల్లి మండలం శోభనాపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం.దినేశ్ శోభన్ ఈశ్వర్, బి.వెంకట మణితేజ ప్రాజెక్టు రూపొందించారు. సూర్యరశ్మి, గాలి ద్వారా ఉత్పత్తి చేయడంతో సామాన్య ప్రజలకు సైతం తక్కువ ఖర్చుతో విద్యుత్తును అందించవచ్చనేది వీరి ప్రాజెక్టు ఉద్దేశం.

గిరిజన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో గిరిజనుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ షెడ్యూల్డు కమిషన్ సభ్యుడు హుస్సేన్ అక్టోబరులో జిల్లాలో పర్యటించినపుడు లేవనెత్తిన అంశాలపై సాధించిన ప్రగతి, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ఇతర సమస్యలపై మంగళవారం కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెట్రిసెల్వి మాట్లాడుతూ బుట్టాయగూడెం మండలంలోకి మోడెల గ్రామాన్ని కలిపేందుకు తీర్మాన ప్రతిపాదనలు పంపాలన్నారు. రెడ్డిగూడెం, రాజానగరం, కోటరామచంద్రపురంలో చరవాణులకు సిగ్నళ్లు లేవని ఫిర్యాదులు వస్తున్నందున అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సెల్ టవర్లకు మరమ్మతులు చేయించాలని, అవసరమైనచోట టవర్లు ఏర్పాటు చేయాలన్నారు. గిరిజనుల సమస్యలపై అలసత్వం వహించే అధికారులపై చర్యలుంటాయని హెచ్చరించారు. రహదారుల మరమ్మతులకు చర్యలు చేపట్టాలని, రక్షిత మంచినీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ సమావేశంలో డీఆర్వో విశ్వేశ్వరరావు, ఐటీడీఏ పీవో కె.రాములు నాయక్, జడ్పీ సీఈవో శ్రీహరి తదితర అధికారులు పాల్గొన్నారు.

గంగానమ్మ సేవలో అయ్యన్నపాత్రుడు

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఏలూరు దక్షిణపు వీధిలో కొనసాగుతున్న గంగానమ్మ జాతర మహోత్సవాల్లో మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారిని కొలుపుల కమిటీ సభ్యులు, నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు ఘనంగా సత్కరించారు. తొలుత కొలుపుల కమిటీ అధ్యక్షుడు అద్దేపల్లి శ్రీను ఆధ్వర్యంలో వారికి అపూర్వ స్వాగతం పలికి... ఘనంగా ఏర్పాట్లు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు కూటమి నాయకులు పాల్గొన్నారు. అనంతరం స్పీకర్ కళా బృందాలతో ఫొటోలు దిగి.. సందడి చేశారు.

నృత్య కళాకారులతో సభాపతి

భూవివాదంతో ఉద్రిక్తత

తహసీల్దార్‌పై కారంతో దాడి, వాహనాలు ధ్వంసం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలం ఇనుమూరు శివారున గిరిజన, గిరిజనేతరుల మధ్య నెలకొన్న భూవివాదం మంగళవారం ఉద్రిక్తతకు దారి తీసింది. 1/70, ఎల్‌టీఆర్ పరిధిలోని భూమిని తమ పూర్వీకుల నుంచి బాగు చేసుకుని సాగు చేసుకుంటున్నామని గిరిజనులు.. ఇది తమకు చెందిన భూమి అని గిరిజనేతరులు చెబుతున్నారు. ఈ క్రమంలో సత్యనారాయణ అనే గిరిజనేతర రైతు కొంత భూమికి రక్షణ కల్పించాలని ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు తెచ్చుకున్నారు. మంగళవారం తహసీల్దారు చలపతిరావు, పోలీసుల సహకారంతో సదరు భూమి వద్దకు వచ్చి గిరిజనులు సాగు చేస్తున్న మొక్కజొన్న పంటను దున్నేందుకు యత్నించారు. సమాచారం తెలుసుకున్న గిరిజనులు అక్కడకు చేరుకుని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. కాగా ఉత్తర్వులు అమలు చేయడానికి వెళ్లిన తమపై ఓ వర్గం వారు కారంతో దాడి చేసి, వాహనాలను ధ్వంసం చేసినట్లు తహసీల్దారు చలపతిరావు తెలిపారు. ఈ ఘటనపై పోలవరం డీఎస్పీ వెంకటేశ్వరరావు బుట్టాయగూడెం పోలీసుస్టేషన్‌లో సమీక్షించారు. వివరాలు తెలుసుకున్నారు. పొద్దుపోయే వరకు అధికారులపై దాడి ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని డీఎస్పీ తెలిపారు.

కలెక్టర్‌కు వినతి.. ఇనుమూరులో గిరిజనులపై అధికారులు అక్రమంగా దాడులు చేస్తున్నారని, ఇందుకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం పంపినట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి విలేకర్లకు తెలిపారు. ఎల్‌టీఆర్, 1/70 చట్టాల పరిధిలో ఉన్న భూముల్లో గిరిజనులను సాగు చేసుకోనివ్వకుండా అధికారులు అడ్డుకుంటున్నారని ఏపీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ ఆరోపించారు. గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న పురందేశ్వరి, ఎమ్మెల్యే వెంకటరాజు

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన: ఎంపీ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం పరిపాలన అందిస్తోందని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ద్వారకాతిరుమల మండలం వెంకటకృష్ణాపురంలో రూ.23 లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని ఆమె మంగళవారం ప్రారంభించారు. అలాగే రూ.20 లక్షలతో డ్రెయినేజీ నిర్మాణానికి, రూ.70 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆమెతో పాటు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, తెదేపా తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు బొడ్డు వెంకట రమణ చౌదరి ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఏదైతే చెప్పామో డబుల్ ఇంజిన్ సర్కార్ అని, దానికి అనుగుణంగానే కేంద్రం సంపూర్ణమైన సహకారం రాష్ట్రానికి అందిస్తూ.. అన్ని విధాలా వనరులను సమకూరుస్తోందన్నారు. కూటమి నాయకులు సమన్వయంతో పని చేస్తూ.. అభివృద్ధిలో దూసుకెళ్తామన్నారు.

నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి సుభాష్

శెట్టిబలిజలను వైకాపా అణగదొక్కే ప్రయత్నం చేసింది

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం శెట్టిబలిజలను అణగదొక్కే ప్రయత్నం చేసిందని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆరోపించారు. ఏలూరులోని నేరెళ్ల రాజా కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన ఏలూరు, పరిసర ప్రాంతాల శెట్టిబలిజ సంక్షేమ సంఘం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ, ఏలూరు జిల్లా శెట్టిబలిజ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అప్పటి మంత్రి జోగి రమేశ్ గౌడ సామాజిక వర్గానికి ప్రాధాన్యం దక్కేలా కుట్రపూరితంగా వ్యవహరించి శెట్టిబలిజలకు అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. ఒకప్పుడు గౌడ, శెట్టిబిలిజ, శ్రీశయన అందర్నీ గౌతు లచ్చన్న ఏకం చేశారన్నారు. జోగి రమేశ్ గత ప్రభుత్వ హయాంలో గౌడ (శెట్టిబలిజలను) పెట్టించి సామాజిక వర్గాన్ని విచ్ఛిన్నం చేశారని దుయ్యాబట్టారు. తమ సామాజిక వర్గానికి కూటమి ప్రభుత్వం అన్నింటా సముచిత న్యాయం చేస్తోందని వివరించారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం శెట్టిబలిజలను ఓసీలో చేర్చి తీరని అన్యాయం చేశారన్నారు. నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘానికి రూ.కోటి ఆర్థిక సాయం అందిస్తానని ప్రకటించారు. నూతన కార్యవర్గ సభ్యులు మంత్రిని ఘనంగా సన్మానించారు. సంఘం జిల్లా అధ్యక్షునిగా ఇళ్ల వరప్రసాద్, గౌరవ అధ్యక్షునిగా వనుము విజయనరసింహారావు, ప్రధాన కార్యదర్శిగా బండి తులసీరావు, సంయుక్త కార్యదర్శిగా బొక్కా వెంకటరావు, ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

కృత్రిమ కాళ్లతో ఆత్మవిశ్వాసం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: దివ్యాంగులకు కృత్రిమ కాళ్ల అమరికతో వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని ప్రముఖ సంఘ సేవకుడు ఆర్.రమేశ్ తెలిపారు. ఆగిరిపల్లి మండలం తోటపల్లిలోని హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో ‘చుండూరి కోటయ్య- రామశేషమ్మ’ ఛారిటబుల్ ట్రస్టు ఆర్థిక సహకారంతో ఏపీలోని పలు జిల్లాలకు చెందిన 15 మందికి కృత్రిమ కాళ్లను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా హీల్ సీఈవో కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఈ సంస్థ ఇప్పటి వరకు 67 మందికి కృత్రిమ అవయవాల ఏర్పాటుకు ఆర్థిక సహకారం అందించడం ప్రశంసనీయం అన్నారు. ఆర్థిక సాయం అందజేసిన చుండూరు మధుసూదనరావు, బుజ్జమ్మలను ఆయన అభినందించారు. హీల్ కృత్రిమ అవయవ కేంద్రం ద్వారా 838 మందికి కృత్రిమ కాళ్లను అమర్చినట్లు వెల్లడించారు. పిన్నమనేని మెడికల్ కళాశాల పూర్వ ప్రిన్సిపల్ మాధవరావు, సీహెచ్ పుష్ప, హీల్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోనేరు సత్యప్రసాద్, కార్యదర్శి లక్ష్మి పాల్గొన్నారు.

దివ్యాంగులతో సంఘ సేవకులు, హీల్ ప్రతినిధులు

వేతన సవరణ కోరుతూ శాంతియుత నిరసన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: వేతన సవరణ కోసం నూజివీడు ట్రిపుల్ ఐటీలో అధ్యాపకులు మంగళవారం శాంతియుత నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మకమైన సంస్థల్లో చదివి కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా 2010-14 మధ్యలో ట్రిపుల్‌ఐటీలో చేరి ఎనిమిది సంవత్సరాలుగా మార్పులేని జీవితాలను గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఎస్.అమరేంద్రకుమార్‌కు వినతి పత్రాన్ని అందించారు. జీతాలు సవరించే వరకు డైరెక్టర్ కార్యాలయం వద్ద సిట్ ఇన్ నిరసన తెలుపుతామని సంఘం తరపున నిర్ణయించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీతాపతి, వేణుగోపాల్, దుర్గాబాబు, వెంకటేశ్వర్లు, చింతం నాయుడు, గణేష్, జడ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ ఆధ్యాపకుల నినాదాలు

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 152, 161, 172 చికెన్ విత్ స్కిన్ - 294 చికెన్ స్కిన్‌లెస్ - 304.

నదిలో మునిగి జవాను మృతి

శిక్షణలో ఉండగా దుర్ఘటన

మార్టేరు, న్యూస్‌టుడే: పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం ఆలమూరు గ్రామానికి చెందిన ఆర్మీ జవాను సన్నాయల రాజశేఖర్ (26) పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ప్రమాదవశాత్తు నదిలో మునిగి మృతి చెందారు. మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. ఆలమూరు పరిధి ఇరగవరం రోడ్డు ప్రాంతానికి చెందిన గాంధీ, గోవర్ధన దంపతుల రెండో కుమారుడు రాజశేఖర్ ఐదేళ్ల కిందట భారత సైన్యంలో చేరారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో లాన్స్‌నాయక్ హోదాలో పనిచేస్తున్న ఆయన శిక్షణలో భాగంగా సోమవారం డార్జిలింగ్ సమీపాన తీస్తా నదిలో ఈతకు దిగి ప్రవాహ వేగానికి గల్లంతయ్యారు. అప్రమత్తమైన రెస్క్యూ టీమ్ గాలింపు చర్యలు చేపట్టి రాజశేఖర్ మృతదేహాన్ని వెలికితీసింది. ఆయన మృతదేహాన్ని ప్రత్యేక వాహనంలో స్వగ్రామానికి తీసుకువస్తున్నట్లు ఆర్మీ అధికారుల నుంచి కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. రాజశేఖర్ పెనుగొండ కళాశాలలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా ఆర్మీ కొలువు సాధించారు. అతడి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

రాజశేఖర్ (పాత చిత్రం)

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్ లోన్ సెంటర్ బ్రాంచ్ (64187)
మొదటి అంతస్తు, రవి కాంప్లెక్స్, డోర్ నెం.17-5-5, ఎ.ఎస్.ఆర్. స్టేడియం రోడ్డు, ఏలూరు, ఏలూరు జిల్లా, ఎ.పి-534005

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(1) క్రింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ... [illegible]

తేది : 18.12.2025
స్థలం : ఏలూరు
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU e Classifieds
BUSINESS SERVICES
JOBS
గమనిక
ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS
నెక్ సూచించిన కోడిగుడ్ల ధర ... ₹ 6.95 ... 08819-224254

ఏలూరు

● ఏలూరు ● దెందులూరు ● ఉంగుటూరు

అయ్యన్నపాత్రుడుని కలిసిన ఎమ్మెల్యే బడేటి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షునిగా నియమితులైన సందర్భంగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మంగళవారం శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడుని ఆయన ఛాంబరులో మర్యాదపూర్వకంగా కలిశారని ఎమ్మెల్యే విడిది కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు. తనకు అధిష్ఠానం జిల్లా పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో సమస్యలపై విన్నవించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక శాంతినగర్‌లోని ఏలూరు ఎంపీ విడిది కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 66 మందికి రూ.45 లక్షల విలువైన చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కార్యాలయ సిబ్బంది, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎంపీ కార్యాలయ సిబ్బంది

లోతట్టు వంతెన నుంచి మార్గం సుగమం

ఈనాడు కథనాలకు స్పందన

పవరుపేట (ఏలూరు అర్బన్), న్యూస్‌టుడే: స్థానిక పవరుపేటలోని లోతట్టు వంతెన (రాజీవ్ స్నేహవారధి) నుంచి రాకపోకలకు మార్గం సుగమం అయింది. ఈ మార్గంలో రహదారి గోతుల మయం కావడంతో వాహనదారులు పడుతున్న ఇబ్బందులను పలుమార్లు 'ఈనాడు'లో కథనాలుగా ప్రచురించారు. దీనిపై స్పందించిన నగరపాలక సంస్థ అధికారులు రహదారి మరమ్మతులు చేపట్టారు. పనుల నిర్వహణ కోసం సుమారు ఇరవై రోజులపాటు ఈ దారివెంట రాకపోకలను నిలువరించారు. ఎట్టకేలకు పూర్తికావడంతో మంగళవారం నుంచి ఈ మార్గాన్ని తెరిచారు. ఇప్పటి వరకు ట్రాఫిక్ తీవ్రతతో ఇబ్బంది పడిన నగర వాసులకు లోతట్టు వంతెనలో రాకపోకలు పునఃప్రారంభం కావడంతో కొంతవరకు ట్రాఫిక్ సమస్య తీరింది.

నిండిన చెరువు.. నిడమర్రు, న్యూస్‌టుడే: 'తగ్గిన నీరు.. తప్పని బేజారు' శీర్షికతో ఈ నెల 18న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పెదనిండ్రకొలను పంచాయతీ సిబ్బంది స్పందించి చెరువుకు నీటిని పెట్టారు. దీంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నియామక పత్రాలు అందుకున్నవారితో జడ్పీ ఛైర్‌పర్సన్ పద్మశ్రీ

కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేత

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉద్యోగి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, అటువంటి క్లిష్ట సమయంలో ప్రభుత్వం బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ఉందని జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. జిల్లా పరిషత్ పరిధిలో ఇటీవల మృతి చెందిన 13 మంది ఉద్యోగుల కుటుంబాలకు అండగా నిలుస్తూ వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక ఉత్తర్వులను మంగళవారం స్థానిక విడిది కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.

సీఐటీయూ ప్రచారం

నిడమర్రు (గ్రామీణం), న్యూస్‌టుడే: విశాఖలో జరిగే అఖిల భారత సీఐటీయూ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు రమణ కోరారు. చానమిల్లి, క్రొవ్విడి గ్రామాలలో మంగళవారం ఆయన ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కానూరు రాజు, కోన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రుచి.. శుచిపై నిరంతర పర్యవేక్షణ

అన్న క్యాంటీన్లలో నూతన కమిటీల ఏర్పాటుకు మార్గదర్శకాలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే శ్రామికులు, సామాన్యులు, కార్మికుల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు పునరుద్ధరించి అందుబాటులోకి తీసుకొచ్చింది. రూ.5కే రుచి, శుచి కరంగా ఆహారం అందించేందుకు చర్యలు చేపట్టింది. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందిస్తున్నారు. నగర, పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్ ఒక్కరే వాటిని పర్యవేక్షిస్తున్నారు. పాలనాపరమైన విధులు, బాధ్యతలు నిర్వర్తిస్తున్న కమిషనర్లు నామమాత్రంగా ఎప్పుడో ఒకసారి క్యాంటీన్లను సందర్శిస్తున్నారు. దీంతో క్షేత్రస్థాయిలో సమస్యలు తెలియడం లేదు. సరైన పర్యవేక్షణ లేక పోవడంతో క్యాంటీన్ల పరిసరాల శుభ్రతపై ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐవీఆర్ఎస్‌లో కొన్ని క్యాంటీన్ల నిర్వహణ సరిగా లేదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఈ క్రమంలో అన్న క్యాంటీన్లను మరింత పటిష్టంగా నిర్వహించేందుకు నూతన పర్యవేక్షక కమిటీల ఏర్పాటు కోసం ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది.

జిల్లా కేంద్రంలో ...

ఏలూరు నగరంలోని ఇండోర్ స్టేడియం, ఆర్ఆర్‌పేట వేంకటేశ్వరస్వామి ఆలయం, తంగెళ్ల మూడి, బాలాజీ థియేటర్ సమీపంలో అన్న క్యాంటీన్లు నడుస్తున్నాయి. ఒక్కో క్యాంటీన్‌లో నిత్యం మూడు పూటలా తినేవారు సుమారు 3 వేలు వరకు ఉంటున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వివిధ పనులు నిమిత్తం జిల్లా కేంద్రమైన ఏలూరు నగరానికి నిత్యం వేలాది మంది వస్తుంటారు. స్థానికంగా ఉండే సామాన్యులు, కార్మికులు, శ్రామికులతోపాటు దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఇవి ఎంతో ఉపయుక్తంగా ఉంటున్నాయి.

లోపాలు సరిచేసేలా..

అన్న క్యాంటీన్ల నిర్వహణ సలహాల కమిటీ ఛైర్మన్‌గా మున్సిపల్, నగరపాలక సంస్థ ఛైర్మన్, డివిజన్ కార్పొరేటర్ వ్యవహరిస్తారు. సచివాలయ పారిశుద్ధ్య కార్యదర్శి, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి, ఎన్జీవో ప్రతినిధి, డ్వాక్రా మహిళా, నోడల్ అధికారి సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీలు నిత్యం ఆహార నాణ్యత, శుభ్రత, మెనూ అమలును పర్యవేక్షించడంతోపాటు ఆహార పరీక్ష, సీసీటీవీ ఫుటేజీ, దస్త్రాలు, ఎఫ్ఆర్ఎస్ పరిశీలన, లబ్ధిదారుల నుంచి అభిప్రాయాల సేకరిస్తారు. నిశితంగా గమనించి లోపాలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి లోపాలు సరిచేసేందుకు చర్యలు చేపడతారు.

రైతును గౌరవించడం మనందరి బాధ్యత

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: వ్యవసాయశాఖ, రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏలూరులోని ఐఏడీపీ హాలులో రైతు దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ బాషా మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అయిన రైతు కష్టాన్ని గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా రైతులను ఘనంగా సత్కరించారు. రైతుల హక్కుల కోసం పోరాడిన మాజీ ప్రధాని చరణ్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డీపీఎం వెంకటేశ్, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

రత్నాజీని సత్కరించిన ఉపాధ్యాయులు

నారాయణపురంలో... ఉంగుటూరు, న్యూస్‌టుడే: నారాయణపురం శ్రీ అరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్థిక శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం వర్చువల్‌గా క్వాంటమ్ విద్యా సదస్సులో విద్యార్థులు పాల్గొన్నారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కొండా రవి, ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి గుమ్మడి నిర్మలజ్యోతి పాల్గొన్నారు. ఉంగుటూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాజీ రవీంద్ర ఆధ్వర్యంలో రైతు దినోత్సవం నిర్వహించారు. ఆదర్శ రైతు గద్దె వెంకట రత్నాజీని సత్కరించారు.

ఉంగుటూరులో... ఉంగుటూరు, న్యూస్‌టుడే: దేశానికి వెన్నెముక అన్నదాతని, వారు లేనిదే మానవ మనుగడ లేదని వెలుగు సంస్థ అధ్యక్షుడు పెనుగొండ సూర్యచంద్రరావు అన్నారు. ఉంగుటూరులో సంస్థ ఆధ్వర్యంలో రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులను సత్కరించారు. కార్యదర్శి పెనుగొండ బాలకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు సందక రాంబాబు, నిడదవోలు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్య సేవలకు ప్రాధాన్యం

దుగ్గిరాల(పెదవేగి) న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన విద్య, వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తోందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. మంగళవారం ఉదయం పలువురు కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రజల వద్ద వినతులు స్వీకరించి, వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రేమ, శాంతి, కరుణతో ఏసు క్రీస్తు చూపిన మార్గం అందరికీ అనుసరణీయమని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. మొండికోడులోని జీసస్ క్రైస్ట్ గాస్పెల్ ఫెలోషిప్ చర్చి రెండో వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు. క్రిస్మస్ కేక్ కోసి విశ్వాసులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

కేక్ కోస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

దెందులూరు, న్యూస్‌టుడే: వేగవరం విచారణ పరిధిలోని చల్లపల్లి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విశ్వాసులకు మిఠాయి కిట్లు పంపిణీ చేశారు.

పేదలకు అండగా సీఎం సహాయ నిధి

ఉంగుటూరు, న్యూస్‌టుడే: అత్యవసర సమయంలో అప్పు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు సీఎం సహాయ నిధి కొండంత అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. స్థానిక విడిది కార్యాలయంలో 21 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.24,65,134 విలువ చేసే చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ ఒక్కరూ ఇబ్బందులు పడకూడదని ఆశయంతో పని చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు 473 మంది రూ.3,97,31,010 మేర లబ్ధి పొందినట్లు వివరించారు. నాలుగు మండలాల కూటమి నాయకులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మరాజు

పల్లె అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

పిప్పర, అర్ధవరం, (గణపవరం), న్యూస్‌టుడే: పల్లెల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. పిప్పరలో జడ్పీ నిధులు రూ.75 లక్షలు, అర్ధవరంలో రూ.35 లక్షలతో నిర్మించబోయే సీసీ రహదారులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మాట్లాడారు. ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యమిస్తూ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఇందుకూరి రామకృష్ణంరాజు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్ధవరంలో సీసీ రహదారుల శిలాఫలకాన్ని ఆవిష్కరించిన నాయకులు

విజేతలతో ఏలూరు ప్రభుత్వ హైస్కూల్ ప్లస్, బాలికోన్నత పాఠశాల అధ్యాపకులు

బాలల మేధో వికాసం

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీ నిర్వహించారు. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్‌లో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు పాల్గొని నైపుణ్యాన్ని కనబరిచారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన పి.మహాలక్ష్మి, ఎ.శశిలత, ఎస్.కీర్తనలకు ప్రధానోపాధ్యాయిని త్రిపురసుందరీదేవి బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు శ్రీరామచంద్రమూర్తి, సుధాకర్ పర్యవేక్షించారు.

● స్థానిక ప్రభుత్వ హైస్కూల్ ప్లస్‌లో నిర్వహించిన క్విజ్ పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఆదిత్య గంగాదేవి, సాయిసౌజన్య, హేమ నిహారికలకు ప్రధానాచార్యురాలు త్రిపురసుందరీదేవి బహుమతుల ప్రదానం చేశారు. అధ్యాపకులు శ్రీనివాసరావు, లక్ష్మీసుధ, విజయలక్ష్మి పర్యవేక్షించారు.

పోగేసి.. పొగబెట్టి..!

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఏలూరు ప్రధాన రైల్వే స్టేషన్ నుంచి ఆశ్రం వైద్య కళాశాల వైపు వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా పెద్ద ఎత్తున చెత్త, పనికిరాని సామగ్రి నిల్వలు పేరుకుపోయి.. డంపింగ్‌యార్డును తలపిస్తున్నాయి. ఆకతాయిలు చెత్తకుప్పలకు నిప్పు పెట్టడంతో..పొగ కమ్మి, దుమ్ము రేగి ఆ మార్గంలో ప్రయాణం చేసే వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. దీంతో రహదారి ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ఆశ్రంలో.. రోగులకు ఉచిత ఆటో సౌకర్యం

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఏలూరు సమీప ఆశ్రం వైద్య కళాశాల యాజమాన్యం రోగుల సౌకర్యం కోసం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జిల్లా వ్యాప్తంగా వందలాది మంది రోగులు, వృద్ధులు నిత్యం వైద్యశాలకు వస్తుంటారు. వారి సౌకర్యార్థం వైద్యశాల సెక్యూరిటీ కార్యాలయం నుంచి ఉచిత ఆటో రవాణా సదుపాయం కల్పించారు.

ముక్కు మూసుకోవాల్సిందే..!

ఏలూరు న్యూస్‌టుడే: నగరంలో పారిశుద్ధ్యం క్షీణిస్తోంది. పారిశుద్ధ్య సిబ్బంది ఇంటింటా చెత్త సేకరణ సక్రమంగా చేయకపోవడంతో దారుల వెంబడి చెత్త, వ్యర్థాల నిల్వలు పేరుకుపోతున్నాయి. పారిశుద్ధ్య నిర్వహణకు నగరపాలక సంస్థ ఏటా రూ.కోట్లలో వ్యయం చేస్తున్నా. .క్షేత్రస్థాయిలో కుప్పలుగా పేరుకుపోతున్నాయి. చెత్త కుప్పల నుంచి దుర్వాసన వస్తుండటంతో అనారోగ్యాలకు గురవుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆగని జోరు.. మట్టి ట్రాక్టర్ల హోరు

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే : నిబంధనలు పాటించకుండా మట్టి ట్రాక్టర్లు తిరుగుతున్నాయి. ఊళ్లలో నుంచి ట్రాక్టర్లు వేగంగా వెళ్తుండటంతో ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. మట్టిగెడ్డలు రహదారిపై పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ పరిస్థితిపై ఎస్సై రమేష్ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా తగిన చర్యలు చేపడతామన్నారు.

నీటి వృథా.. అరికట్టేదెలా...

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే : స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల సమీపాన ఆంజనేయస్వామి దేవాలయం పక్కన పంచాయతీ కుళాయికి బిరడా లేదు. దీంతో నీరు వృథాగా పోతోందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి కుళాయికి మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

చదువుతోనే పేదరిక నిర్మూలన

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: చదువుతోనే పేదరిక నిర్మూలన సాధ్యపడుతుందని డీఆర్డీఏ పీడీ విజయరాజు అన్నారు. స్థానిక వైఎస్ఆర్ కాలనీలో పేద కుటుంబాల వారికి మంగళవారం ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. హిందూస్థాన్ కన్‌స్ట్రక్షన్ సంస్థ జనరల్ మేనేజరు సీహెచ్ వెంకటేశ్వరరావు ఆర్థిక సాయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయరాజు మాట్లాడారు. పిల్లలను పనికి పంపకుండా బడికి పంపాలని సూచించారు. సెట్‌వెల్ సీఈవో ప్రభాకరరావు మాట్లాడుతూ ఈ కాలనీలో కొందరికి ఆధార్ కార్డు లేదని తమ దృష్టికి వచ్చిందని వారందరికీ ప్రత్యేక డ్రైవ్ ద్వారా అవి అందేలా చర్యలు చేపడతామని చెప్పారు.

రైలు ఢీ కొని వ్యక్తి మృతి

దెందులూరు, న్యూస్‌టుడే: దెందులూరు మండలం సీతంపేటకు చెందిన ఖాళీ సందీప్ కుమార్ (24) అతని పొలం సమీపంలోని పట్టాలు దాటుతుండగా మంగళవారం రైలు ఢీ కొట్టిన ఘటనలో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానిక రైల్వే స్టేషన్ మాస్టర్ సమాచారం మేరకు జీఆర్‌పీ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	ఫైటర్స్
సాయి బాలాజీ	మోగ్లీ
బాలాజీ	అన్నగారు వస్తారు
సత్యనారాయణ 1	అవతార్ 3
సత్యనారాయణ 2	అఖండ 2
సత్యనారాయణ 3	మారియో
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	గుర్రం పాపిరెడ్డి
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	ఆంధ్రా కింగ్ తాలూకా
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	అఖండ 2
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	ఆంధ్రా కింగ్ తాలూకా
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	అఖండ 2
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	మోగ్లీ

బాల ఏసు రాకకు ముందే వెలుగులు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే : జిల్లాలో క్రిస్మస్ సందడి ప్రారంభమైంది. జిల్లా కేంద్రం ఏలూరు నగరంలో క్రిస్మస్ వేడుకల కోసం అన్ని చర్చిలను అందంగా ముస్తాబు చేస్తున్నారు. ఏఎస్ఆర్ స్టేడియం వద్ద ప్రాచీన ఐసీఎం చర్చి, రోమన్ కేథలిక్ మిషన్(ఆర్‌సీఎం) పరిధి ఏలూరు

ఆర్‌సీఎం పీఠాధిపతి జయరావు నివాస అతిథి గృహం

జేవియర్‌నగర్‌లో అమలోద్భవి కథెడ్రల్ చర్చి

జేవియర్ నగర్‌లోని అమలోద్భవి కథెడ్రల్ చర్చిని విద్యుత్తు దీపాలతో అలంకరించారు. గన్ బజార్‌లో సీఎస్ఐ, రక్షణ సైన్యం, అమీనాపేటలోని లూథరన్ చర్చి, శాంతినగర్‌లో మన్నా చర్చితోపాటు చిన్నచిన్న మందిరాలను కూడా విద్యుత్తు దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు.

మందలపర్రులో కొనసాగిన అతి రుద్రయాగం

నిడమర్రు, న్యూస్‌టుడే: నిడమర్రు మండలం మందలపర్రులో ఈ నెల 22 నుంచి జరుగుతున్న అతిరుద్ర మహా యజ్ఞం మంగళవారం 2వ రోజు కొనసాగింది. యజ్ఞదాత అక్కిన ప్రగడ రాఘవేంద్రసాయి శర్మ దంపతులు, పూడి పెద్ది నరసింహశర్మ, వింజమూరి సత్యనారాయణ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరుగుతోంది. యజ్ఞశాలలో ఏర్పాటు చేసిన హోమ గుండాలలో 66 మంది వేద పండితులు హోమం చేశారు. రావి సమిధలు, ఆవు నెయ్యి, 110 రకాలతో తయారు చేసిన పదార్థాలు హోమానికి వినియోగించారు. రాఘవేంద్రసాయి శర్మ ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకూ వీటిని నిర్వహించారు. యజ్ఞాన్ని వీక్షించటానికి చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.

విగ్రహాలకు అలంకరణ

వేంకన్న ఆలయ ఆదాయం రూ.7.33 లక్షలు

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఏలూరు రామచంద్రరావుపేటలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం హుండీలను తెరచి లెక్కించగా 68 రోజులకు రూ. 7,33,030 ఆదాయం చేకూరిందని ఈవో ఎన్.సతీశ్‌కుమార్ తెలిపారు. ఆలయ ఛైర్మన్ పాలడుగు రమాదేవి, సభ్యులు పాల్గొన్నారని చెప్పారు.

వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు

విజయరాయి(పెదవేగి) న్యూస్‌టుడే: పెదవేగి మండలం విజయరాయి వేంకటేశ్వర వేణు గోపాల స్వామి దేవస్థానంలో ధనుర్మాస మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం తెల్లవారు జామున ఉభయ దేవేరులకు పుష్పార్చన చేశారు. మహిళా బృందం విష్ణు సహస్ర నామ పారాయణ చేశారు.



క్రీస్తు బోధనలు ఆచరణీయం: గన్ని

భీమడోలు, న్యూస్‌టుడే: క్రీస్తు బోధనలు ఆచరణీయమని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు తెలిపారు. పోలసానిపల్లి లోని 3, 7 వార్డులలో పాస్టర్లు జాల ఎప్రాన్, ఏసయ్య ఆధ్వర్యంలో వేర్వేరుగా జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలు సందడిగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా గన్ని హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కేక్ కోశారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

సెమీక్రిస్మస్ వేడుకల్లో గన్ని

జన్మ వృత్తాంతాన్ని తెలిపే ప్రదర్శనలో బాలలు

ముందస్తు వేడుక

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక బీడీ కాలనీలోని సెయింట్ ఆంథోనీ పాఠశాలలో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుక నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రెవరెండ్ ఫాదర్ ఆంథోనిరాజు మాట్లాడుతూ క్రీస్తు జననం సర్వమానవాళికి సుభదాయకమని అన్నారు. అనంతరం క్రీస్తు జన్మవృత్తాంతాన్ని తెలిపేలా బాలబాలికలు ప్రదర్శన ఇచ్చారు. ఈ వేడుకలో చుక్కా కుమార్, తోట ఎడ్వర్డ్, పి.ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

శాంతి మార్గాన్ని అనుసరించాలి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: తోటివారి పట్ల ప్రేమ, కరుణ, దయతో మెలగాలని, క్రీస్తు బోధించిన శాంతి మార్గం ఆచరణలో చూపాలని రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చాగంటిపాటి జాన్ వెస్లీ తెలిపారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా మంగళవారం పేదలకు, యాచకులకు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

ఒత్తిడితోనే ఆరోగ్య సమస్యలు

నిడమర్రు, న్యూస్‌టుడే: విద్యార్థులు మనసు ప్రశాంతంగా ఉంచుకోవాలని ఏలూరు ప్రభుత్వా సుపత్రి మానసిక వైద్యురాలు కోమలి అన్నారు. పెదనిండ్రకొలను ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షకు 9 గంటల ముందు చదవకూడదన్నారు. ప్రస్తుతం విద్యార్థులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారని, దీనివల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. చరవాణీలకు విద్యార్థులను దూరంగా ఉంచాలని చెప్పారు. ఎవరికైనా అనుమానాలు సందేహాలు ఉంటే 14416 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోను చేసి వాటిని నివృత్తి చేసుకోవచ్చునని వెల్లడించారు.

పెదనిండ్రకొలనులో మాట్లాడుతున్న కోమలి

కొల్లేరు భూముల సరిహద్దుల సర్వే

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రెవెన్యూ, జలవనరులు, అటవీశాఖ సిబ్బంది సంయుక్తంగా మంగళవారం ఏలూరు మండలంలోని కొక్కిరాయిలంక, కలకుర్రు, శ్రీపర్రు గ్రామాల్లో కొల్లేరు భూముల సరిహద్దుల సర్వే చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు సర్వే చేపట్టినట్లు సిబ్బంది తెలిపారు.

నూనె గింజల సాగుతో రైతులకు లాభాలు

పెదపాడు, న్యూస్‌టుడే : సార్వా తర్వాత తక్కువ ఖర్చుతో నూనె గింజల పంటలను సాగు చేస్తే రైతులు లాభాలు పొందవచ్చని ఏలూరు ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త కె.ఫణికుమార్ తెలిపారు. పెదపాడు మండలం బురాయిగూడెంలో మంగళవారం నూనె గింజల పంటల సాగుపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నువ్వులు, వేరుశెనగ వంటి పంటల సాగు చేపట్టి తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. పెదపాడు మండల వ్యవసాయాధికారి షేక్ ఖాసిం, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బురాయిగూడెంలో ర్యాలీ నిర్వహిస్తున్న శాస్త్రవేత్తలు, రైతులు

దేవదాయ ధర్మదాయ శాఖ

శ్రీ అన్న వస్త్ర వైద్య విద్య దాన సమాజం, గడియారపు స్తంభం రోడ్డు, కుండి సెంటర్, ఏలూరు -1 షాపులలో వ్యాపారము చేసుకొను లైసెన్సు ఫీజు హక్కునకు టెండరు కమ్ బహిరంగ వేలం ప్రకటన

ఏలూరు జిల్లా, ఏలూరు మండలం, ఏలూరు నగరం గడియారపు స్తంభం రోడ్డు, కుండి సెంటర్‌లో గల శ్రీ అన్న వస్త్ర వైద్య విద్య దాన సమాజం తాలుకు రెండు షాపులు నెలసరి లైసెన్సు ఫీజు చెల్లించు పద్ధతిన అప్పగించిన నాటి నుండి 3 సంవత్సరములు కాలమునకు ది. 05-01-2026 తేదీన ఉదయం 10.00 గంటల నుండి సమాజం కార్యాలయము నందు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో టెండర్ కమ్ బహిరంగ వేలం పాట జరుగును. ఆసక్తి గలవారు కన్యకా పరమేశ్వరి సత్రం సమాజము కాంప్లెక్స్ డోర్ నెం. 3A-11-1(12X30)లో గల షాపు నెం. 05 డాబా షాపునకు రూ. 15,000/-లు దరావతుగా మరియు డోర్ నెం. 3A-1-65/2(13X45.9)లో గల డాబా షాపునకు రూ. 15,000/-లు దరావతులుగా చెల్లించి పాటలో పాల్గొనవలెను. పాట అనంతరం హెచ్చుపాటదారు 1 సంవత్సరము లైసెన్స్ ఫీజు అడ్వాన్సుగా చెల్లించవలెను. సమాజం హిందు ధార్మిక సంస్థ అయినందున పాటలో హిందువులు మాత్రమే పాల్గొనవలెను. షరతులు పాట సమయము నందు చదివి వినిపించబడును.

సం/- కార్యనిర్వహణాధికారి
ఏలూరు, శ్రీ అన్న వస్త్ర వైద్య విద్య దాన సమాజం,
ది. 10-12-2025 కుండి సెంటర్, ఏలూరు-1 సెల్: 72078 68973

(c) eenadu

పోలవరం
• పోలవరం • చింతలపూడి

చిన వేంకన్న సేవలో ఎంపీ

పురందేశ్వరికి శ్రీవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఈవో మూర్తి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాన్ని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మంగళవారం సందర్శించారు. ఆమెకు అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె, స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, తెదేపా తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు బొద్దు వెంకటరమణ చౌదరితో కలిసి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వారికి ఆలయ అర్చకులు, పండితులు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈవో ఎన్వీఎస్ఎన్ మూర్తి ఆమెకు శ్రీవారి చిత్రపటాన్ని బహూకరించారు.

శ్రీనివాసుడి గ్రామోత్సవం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా ద్వారకాతిరుమల శ్రీవారు ఉభయ దేవేరులతో కలిసి తొళక్కం వాహనంపై మంగళవారం ఊరేగారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గ్రామ వీధుల్లో వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను ధనుర్మాస మండపంలో కొలువు దీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొయ్యలగూడెంలోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి మహేంద్రవాడకు చెందిన తేతలి సత్యనారాయణరెడ్డి జ్ఞాపకార్థం భార్య వెంకటలక్ష్మి, కుమారుడు సుబ్బారెడ్డి, కోడలు పూనమ్ రూ.51 వేలను మంగళవారం అందజేశారు. ఆలయ చైర్మన్ తాతకొండ మురళీకృష్ణ మాట్లాడుతూ.. త్వరలోనే ఆలయ పునర్నిర్మాణం పూర్తి కానుందన్నారు.

శిరస్త్రాణం ఆవశ్యకతను వివరిస్తున్న కుటుంబరావు

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జంగారెడ్డిగూడెం ట్రాఫిక్ ఎస్సై కుటుంబరావు అన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాలు, రద్దీ కూడళ్లలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం తప్పకుండా ధరించాలన్నారు. తనిఖీల్లో భాగంగా శిరస్త్రాణం లేని చోదకులకు జరిమానాలు విధించకుండా వారితో శిరస్త్రాణాలు కొనుగోలు చేయించారు. అనంతరం వాటి ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరు ఆశ్రం ఆసుపత్రి వారి సహకారంతో బుధవారం రామవరంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు. కార్యక్రమం పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరుగుతుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోలవరం నుంచి బస్సులు నడపాలని విజ్ఞప్తి

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం నుంచి విశాఖపట్నం, విజయవాడకు బస్సులు నడపాలని కొవ్వూరు డిపో మేనేజర్ ఎన్.అబిరామ్‌కు కూటమి నాయకులు విజ్ఞప్తి చేశారు. పోలవరం నుంచి హైదరాబాద్‌కు కొవ్వూరు డిపో బస్సు నడుపుతున్నారని, టికెట్టు దొరక్క ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, రెండో సర్వీస్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం గ్రామానికి చెందిన కాపా రాంబాబు ఇచ్చిన వినతిపై డిపో మేనేజర్‌తో పాటు ఏడీసీ సూర్యచంద్రరావు మంగళవారం వచ్చి పరిశీలించారు. వారిని కూటమి నాయకులు కొంతాల ప్రసాద్, గుబ్బల చిన్ని, నల్లా రాంబాబు, బి.గోపి తదితరులు కలిసి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌కు రెండో సర్వీస్ కోసం రూట్ సర్వే చేసి ఉన్నతాధికారులతో పాటు తెలంగాణ అధికారుల అనుమతి కోసం లేఖ చూస్తున్నామన్నారు.

క్షేత్రస్థాయిలో తిరిగి.. సమస్యలు అడిగి

'ఈనాడు' ఆధ్వర్యంలో వాక్ విత్ కమిషనర్

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: పట్టణంలోని మారుతీనగర్, లక్ష్మీగణపతి టౌన్ షిప్‌లో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన వాక్ విత్ కమిషనర్ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ కె.వి.రమణ పాల్గొన్నారు. పలు వీధుల్లో పర్యటించి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రధానంగా మారుతీనగర్‌లో డ్రెయిన్, పైప్ లైన్, రహదారి సమస్యలు అధికంగా ఉన్నాయని, వీటి పరిష్కారానికి పురపాలక సంఘం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తున్నాను. తుప్పలతో నిండిన రహదారులను శుభ్రం చేయిస్తానని హామీ ఇచ్చారు.

లక్ష్మీగణపతి టౌన్ షిప్ వద్ద స్థానికులతో మాట్లాడుతున్న రమణ

పైప్‌లైన్ లేదు.. లక్ష్మీగణపతి టౌన్‌షిప్‌లోని మూడు, నాలుగు వీధుల్లో మంచి నీటి పైప్‌లైన్లు లేవు. ఫలితంగా వీధుల్లో నీటి సరఫరా జరగడం లేదు. **- కరణం రాంబాబు**

మౌలిక వసతులు కరవు... లక్ష్మీగణపతి టౌన్‌షిప్‌లో డ్రెయిన్లు, రహదారులు, ఇతర మౌలిక వసతుల సమస్య అధికంగా ఉంది. వీటిని పరిష్కరిస్తే ఈ ప్రాంతం ఇంకొంత శుభ్ర పడుతుంది. **- కొండయ్య, దిలీప్, వెంకటేశ్వరరావు**

20 ఏళ్లుగా.. నేను మారుతీనగర్‌లో 20 ఏళ్లుగా ఉంటున్నా. మా ఇంటి పరిసరాలు ఇంత వరకు కనీస అభివృద్ధి లేదు. సరైన రహదారి కూడా లేదు. ఇబ్బంది పడుతున్నాం. ఇప్పటి వరకు ఎవరూ ఇలా మా ప్రాంతానికి వచ్చి సమస్యలు అడిగింది లేదు. దయచేసి రోడ్డు నిర్మించండి. **- రామిరెడ్డి**

పార్కులో.. లక్ష్మీగణపతి టౌన్‌షిప్ లోని పార్కులో పిల్లలకు ఎటువంటి ఆట పరికరాలు లేవు. గతంలో మేము నాటిన మొక్కలు కూడా బతకలేదు. పార్కు చుట్టూ ప్రహరీ నిర్మించాలి. పురపాలక సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటితే మేము సంరక్షించుకుంటాం. **- గుమ్మడి రాజారావు, స్థానికుడు**

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? మోడల్ కాలనీలో రహదారి పక్కన చెట్ల కొమ్మలు కిందకు ఉన్నాయి. చెరువు గట్టు వెంబడి ఇదే పరిస్థితి ఉంది. **- నాగేశ్వరరావు**
✔ కిందకు ఉన్న చెట్ల కొమ్మలు తొలగించి సమస్య పరిష్కరిస్తాం. **- రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్**
? రేచర్ల ప్రభుత్వ పాఠశాల వెళ్లే రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు, గడ్డితో ప్రమాదకరంగా మారింది. **- రాములు**
✔ తొలగించి సమస్య పరిష్కరిస్తాం. **- కామేశ్వరి, ఎంపీడీవో**
? కొవ్వూరిగూడెం శివారులో పందుల సమస్య తీవ్రంగా ఉంది. పగలు, రాత్రి నివాసాల మధ్య సంచరిస్తూ.. పరిసరాలను అపరిశుభ్రంగా మారుస్తున్నాయి. **- రవికుమార్**
✔ పందుల యజమానులకు నోటీసులు ఇస్తాం. ఇబ్బంది లేకుండా చూస్తాం. **- రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్**

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ? రేపల్లిలో డ్రెయిన్లు, సీసీ రహదారులు లేక అవస్థలు పడుతున్నాం. **- స్థానికులు**
✔ ప్రతిపాదనలు పంపాం. మంజూరు కాగానే పనులు చేస్తాం. **- రామకృష్ణ, పంచాయతీ అభివృద్ధి అధికారి**

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ? జంగారెడ్డిగూడెం పట్టణం బుట్టాయగూడెం రోడ్డులో పద్మా థియేటర్ సమీపంలో పందుల సంచారం అధికంగా ఉంది. **- లక్ష్మి, స్థానికురాలు**
✔ నివారణకు చర్యలు తీసుకుంటాం. **- కేవీ రమణ, కమిషనర్**

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ? బయనేరు వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ కొద్ది రోజులుగా కాలుతోంది. పొగతో ఇబ్బంది పడుతున్నాం. **- రమేశ్, జంగారెడ్డిగూడెం**
✔ రెండు రోజుల కిందటే అగ్నిమాపక శాఖ మంటలు ఆర్పింది. ఆకతాయిలు నిప్పు పెడుతున్నారు. మళ్లీ పూర్తిగా మంటలు రాకుండా ఆర్పిస్తాం. **- కె.వి.రమణ, కమిషనర్**
? దేవులపల్లి నుంచి లక్కవరం వరకు వేసిన బీటీ రోడ్డుకు ఇరువైపులా అంచుల్లో గ్రావెల్ బదులు రోడ్డు పక్కనున్న మట్టి పోస్తున్నారు. **- వందనపు అప్పలరాజు, లక్కవరం**
✔ రహదారి అంచులను గ్రావెల్‌తోనే వేసేలా చర్యలు తీసుకుంటాం. **- హరికృష్ణ, డీఈ, ఆర్అండ్‌బీ**

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు: ఎమ్మెల్యే

అర్జీదారులతో మాట్లాడుతున్న బాలరాజు

టి.నరసాపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వరం చర్యలు చేపడతామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. టి.నరసాపురంలో మంగళవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో మండలం అభివృద్ధి కుంటు పడిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గడ్డమనుగు రవికుమార్, కరాటం సాయి, నాగరాజు, జయవరపు శ్రీరామమూర్తి, సేలం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మారుమూల గ్రామాలకు సౌర కాంతులు: ఎస్ఈ



సోలారు గ్రిడ్‌ను ప్రారంభిస్తున్న సాల్మన్‌రాజు, స్థానిక మహిళ

బుట్టాయగూడెం, వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ వేయడానికి వీలు లేని మన్యం ప్రాంతంలోని మారుమూల కొండరెడ్డి తెగ గిరిజనుల నివాసిత గ్రామాలకు ప్రధానమంత్రి జన్‌మన్ కార్యక్రమం కింద సౌరశక్తి అనుసంధానంతో పని చేసే యూనిట్ల ద్వారా విద్యుత్తు సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు విద్యుత్తు శాఖ ఎస్ఈ పి.సాల్మన్‌రాజు తెలిపారు. వేలేరుపాడు-బుట్టాయగూడెం మండలాల సరిహద్దున మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న మోదెల గ్రామంలో ఏర్పాటు చేసిన సోలార్ మినీ గ్రిడ్‌ను మంగళవారం స్థానికులతో కలిసి ఆయన ప్రారంభించారు. గ్రామానికి విద్యుత్తు సరఫరా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ గ్రిడ్‌కు అనుసంధానం చేసిన బ్యాటరీల ద్వారా 23 కుటుంబాలకు నిరంతరం విద్యుత్తు సరఫరా అవుతుందన్నారు. పీఎం జన్‌మన్ పథకం కొండరెడ్డి తెగ గిరిజనుల గ్రామాలకు ఎంతో ఉపయుక్తం అన్నారు. ఒక్కో ఇంటికి ఐదేసి చొప్పున ఎల్ఈడీ బల్బులు, ఒక ఫ్యాన్ అందజేశారు. జంగారెడ్డిగూడెం ఈఈ పీర్ అహ్మద్, ఏలూరు టెక్నికల్ ఈఈ శశిధర్, జీలుగుమిల్లి, కొయ్యలగూడెం డీఈఈలు కె.రమేశ్, వై.మధు, వేలేరుపాడు ఏఈ శ్రీనివాసవర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామస్థులు ఎస్ఈ సాల్మన్‌రాజు తదితరులను సన్మానించారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

చెక్కు అందించిన ఎమ్మెల్యే రోషన్‌కుమార్

కామవరపుకోట, న్యూస్‌టుడే: సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ మంగళవారం అందించారు. రామన్నపాలేనికి చెందిన ఉప్పలపాటి పుష్పావతికి రూ.1,25,000, గంటా నాగరాజుకు రూ.90,000 విలువైన చెక్కులను అందజేశారు.

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.4 లక్షల విలువైన చెక్కులను ఏడుగురు బాధితులకు మంగళవారం అందజేసినట్లు తెదేపా మండలాధ్యక్షుడు పారేపల్లి నరేశ్ తెలిపారు. ఏలూరులో ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ యాదవ్ క్యాంపు కార్యాలయం వద్ద బాధితులకు పంపిణీ చేశారన్నారు.

పైపులైన్‌కు మరమ్మతులు

పోలవరం, న్యూస్‌టుడే: మండలంలోని ఏజెన్సీ గ్రామాలకు వెళ్లే మార్గంలో బక్కాబండారుగూడెం, వింజరం సమీపంలో దెబ్బతిన్న పైపులైన్లకు సత్యసాయి మంచినీటి పథకం సిబ్బంది మరమ్మతులు చేశారు. 'ఈనాడు'లో ఈనెల 20న 'అయిదు రోజులుగా నీరు రాక అగచాట్లు', 21న 'తాగునీరు వృథా.. పట్టదా జనం వ్యథ' శీర్షికన వచ్చిన వార్తలపై సిబ్బంది స్పందించి సోమవారం పైపులైన్‌లు మరమ్మతులు చేసి నీరు ట్యాంకులకు ఎక్కించారు.

కల్వర్టుపై గొయ్యి పూడ్చివేత

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: దిప్పకాయలపాడు, కిచ్చప్పగూడెం రహదారిలో తూర్పు కాలువపై గల కల్వర్టుపై ఏర్పడిన గొయ్యిని ఆర్అండ్‌బీ అధికారులు పూడ్చడంతో సమస్యకు తాత్కాలికంగా ఉపశమనం కలిగింది. ఈ సమస్యపై 'సరిగ్గా చూడు.. గమ్యం చేరు' శీర్షికన గత నెల 11న, 'కల్వర్టుపై గొయ్యి' శీర్షికన ఈ నెల 15న 'ఈనాడు'లో చిత్ర వార్తలు ప్రచురితమైన సంగతి తెలిసిందే.

చర్చిల్లో క్రిస్మస్ వెలుగులు

టి.నరసాపురం, న్యూస్‌టుడే: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని క్రైస్తవ ప్రార్థన మందిరాలు మంగళవారం సుందరంగా ముస్తాబయ్యాయి. టి.నరసాపురం, తెడ్లం, బొర్రంపాలెం, మక్కినవారిగూడెం, వెలగపాడు గ్రామాల్లోని ఆర్సీఎం ప్రార్థనాలయాలను విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

బొర్రంపాలెంలో ఆర్సీఎం ప్రార్థనాలయం

వాహనం లేక.. ఎటూ వెళ్లలేక..

జంగారెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్‌కు జీపు సౌకర్యం లేకపోవడంతో సిబ్బంది విధి నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్టేషన్‌కు కేటాయించిన వాహనం కొద్ది నెలలుగా మరమ్మతులకు గురై మూలకు చేరింది. గతంలో పలుమార్లు అదే వాహనానికి మరమ్మతులు చేపట్టినా ఫలితం లేదు. పోలీస్‌స్టేషన్ పరిధిలో జంగారెడ్డిగూడెం పట్టణంతో పాటు మండలంలోని 11 గ్రామాలున్నాయి. అధిక విస్తీర్ణం, జనసాంద్రత ఉన్న పోలీస్‌స్టేషన్‌కు జీపు లేకపోవడంతో ఎస్సై, ఇతర సిబ్బంది సొంత వాహనాలను వినియోగించాల్సి వస్తోంది. విధులు నిర్వర్తించే సమయంలో వాహనం లేక ద్విచక్ర వాహనాలపైనే కానిస్టేబుళ్లు వెళ్తున్నారు. అలాగే జంగారెడ్డిగూడెం పట్టణానికి ఆనుకుని సుమారు 16 కి.మీ మేర 'దేవరపల్లి-తల్లాడ' జాతీయ రహదారి వెళుతోంది. దీనిపై ఏమైనా ప్రమాదం జరిగినా.. క్షతగాత్రులను అత్యవసర సమయాల్లో ఆసుపత్రులకు చేర్చాలన్నా.. ఇబ్బందులు తప్పడంలేదు. **- న్యూస్‌టుడే, జంగారెడ్డిగూడెం పట్టణం**

చెత్త.. బడి, గుడి చెంత

కొయ్యలగూడెంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల వెనుక వినాయకుని గుడి వద్ద చెత్త పేరుకుపోతుంది. చుట్టుపక్కల వారు కొందరు చెత్తను తీసుకొచ్చి.. అక్కడ పడేస్తున్నారు. దీంతో అది చెల్లాచెదురై.. పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. రోజుల తరబడి అక్కడే ఉండటంతో దుర్వాసన వస్తోంది. **- న్యూస్‌టుడే, కొయ్యలగూడెం**

ఇదైనా ఉంది.. లేదంటే..?

రైతులు పండించిన పంట ఉత్పత్తులను ఆరబెట్టడానికి కల్లాలు కరవయ్యాయి. ధాన్యం, మొక్కజొన్న వంటి ఉత్పత్తులను ఆరబెట్టేందుకు రైతులు అవస్థలు పడుతున్నారు. అవకాశం ఉన్న రైతులు సమీపంలోని రహదారులు, వంతెనలపై ఆరబెడుతున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రాక కోసమని ఇటీవల రాజవరం శివారులో హెలీప్యాడ్ ఏర్పాటు చేశారు. ఓ రైతు దానిని కల్లాంగా వాడుకుంటున్నారు. **- న్యూస్‌టుడే, కొయ్యలగూడెం**

26న పుష్కరాలపై సమీక్షా సమావేశం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: 2027లో జరగబోయే గోదావరి మహా పుష్కరాలకు సంబంధించి సంబంధిత ప్రభుత్వ శాఖలతో ఈ నెల 26న ఆర్డీవో కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు ఆర్డీవో ఎం.వి.రమణ మంగళవారం తెలిపారు. ఎన్ని స్నాన ఘట్టాలు ఏర్పాటు చేయాలి.. ఏఏ రహదారులను అభివృద్ధి చేయాలి.. ఎంత మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది.. ఇలా అన్ని అంశాలపైనా అధికారులతో సమీక్షిస్తామన్నారు.

కాలువ బాగు రైతు బాగు

రావికంపాడు సమీపంలో పూడిక తీసిన తర్వాత ఎర్రకాలువ ఇలా..

కాలువలను గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో అధ్వానంగా తయారయ్యాయి. శివారు భూములకు సాగు నీరు అందక.. రైతులు అవస్థలు పడ్డారు. కూటమి ప్రభుత్వం ఎర్రకాలువ పరిధిలోని పంట కాలువల పూడికతీత పనులకు రూ.కోటి మంజూరు చేసింది. జంగారెడ్డిగూడెం ఎర్రకాలువ జలాశయం నుంచి కామవరపుకోట మండలం రావికంపాడు, తూర్పుయడవల్లి గిరిమ్మ చెరువు ఎత్తిపోతలు, ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లి మీదుగా ఉన్న కాలువలో అవసరమైన ప్రాంతాల్లో పూడిక తొలగించే పనులు శరవేగంగా జరుగుతున్నట్లు ఎర్రకాలువ ఇరిగేషన్ ఏఈ ఎం.రాహుల్ భాస్కర్ తెలిపారు. దీంతో మెట్ట ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, కామవరపుకోట**

20 పడకలతో ప్రత్యేక వార్డు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ప్రాంతీయ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న ఆర్ఎంఓ క్వార్టర్‌ను 20 పడకలతో ప్రత్యేక వార్డుగా మార్చేందుకు అభివృద్ధి కమిటీ నిర్ణయించింది. కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రత్యేక వార్డుకు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఆసుపత్రికి వచ్చిన నిధులు రూ.5 లక్షలు వినియోగించాలని నిర్ణయించారు. మహాప్రస్థానం వాహనాన్ని వినియోగంలోకి తీసుకురానున్నారు. సూపరింటెండెంట్ బేబి కమల, అభివృద్ధి కమిటీ ప్రతినిధులు కంచర్ల గణేశ్, నాయుడు శ్రీను, కోటగిరి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

వివాదాలు లేని భూములు సేకరించాలని వినతి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు ఐటీడీఏ పరిధిలోని నిర్వాసితులకు సేకరిస్తున్న భూములపై వచ్చిన అభ్యంతరాల విచారణకు బుట్టాయగూడెం మండలం రెడ్డిగణపవరంలో చింతూరు ప్రత్యేక ఉప కలెక్టర్ ఆంజనేయులు మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు, సీపీఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ, ఆదివాసీ సేన పార్టీ మడకం వెంకటేశ్వరరావు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. నిర్వాసితులకు వివాదాలు లేని భూములను సేకరించాలని కోరారు. గ్రామసభల తీర్మానంతో భూములు సేకరించాలన్నారు. తహసీల్దారు పీవీ చలపతిరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

పోలీసు-ప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలు: సీఐ

ఆదివాసీలతో మాట్లాడుతున్న రమేష్‌బాబు, ఎస్సై రాజారెడ్డి

కుక్కునూరు, న్యూస్‌టుడే: కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా కుక్కునూరు సీఐ రమేష్‌బాబు, ఎస్సై రాజారెడ్డి మంగళవారం సాయంత్రం కొత్త నెమలిపేట గ్రామాన్ని సందర్శించారు. అక్కడ ఆదివాసీలతో సమావేశమై, గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోకి కొత్తగా వచ్చినా, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా.. వెంటనే పోలీసుస్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామంలోని పిల్లలకు విద్యా ప్రోత్సాహంగా పలకలు పంపిణీ చేశారు. ఈ తరహా కార్యక్రమాల ద్వారా పోలీసు-ప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలు బలపడతాయని సీఐ రమేష్‌బాబు తెలిపారు.

పెద్దింట్లమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ.6,60,853

కైకలూరు, న్యూస్‌టుడే: కొల్లేటికోటలోని పెద్దింట్లమ్మ దేవస్థానంలో హుండీల ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. దేవదాయ ధర్మాదాయశాఖ తనిఖీ అధికారి పర్యవేక్షణలో రెవెన్యూ, పోలీసు, పంచాయతీ అధికారుల సమక్షంలో ఈ ప్రక్రియ నిర్వహించారు. 97 రోజులకు గాను రూ.6,60,853 ఆదాయం సమకూరినట్లు ఈవో కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు.

పది ప్రత్యేక తరగతి

దత్తతతో నూరుశాతం ఉత్తీర్ణతకు కృషి

వేలేరుపాడు, న్యూస్‌టుడే: పదో తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కస్తూర్బాగాంధీ విద్యాలయాల ఉపాధ్యాయినులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. 'దత్తత' కార్యక్రమం ద్వారా జిల్లాలోని కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని మూడు విద్యాలయాల్లో వెనుకబడిన విద్యార్థినులు ఒత్తిడిని అధిగమించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా రోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి చదివిస్తున్నారు.

భూదేవిపేట: విద్యార్థినులను విభజించి చదివిస్తున్న ఉపాధ్యాయినులు

ఏం చేస్తున్నారంటే.. కుక్కునూరు, భూదేవిపేట, వేలేరు కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో పదో తరగతిలో మొత్తం 110 మంది విద్యార్థినులకు గాను, 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఒక్కో ఉపాధ్యాయిని ఐదుగురు విద్యార్థినులను దత్తత తీసుకున్నారు. వీరితో రోజుకో పరీక్ష రాయించడం, అందులో తప్పులు దిద్ది ఇవ్వడం చేస్తున్నారు. ఎక్కడ మార్కులు తగ్గాయి, ఏ విభాగంలో వెనుకంజలో ఉంటున్నారు వంటి అంశాలను బేరీజు వేసుకుని ప్రోత్సహిస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థినులను నాలుగు వర్గాలుగా విభజించి సీ డీ వర్గాలుగా ఉన్న విద్యార్థినులను బాగా చదివించి వారు ఉత్తీర్ణత సాధించేలా చేయడం, 'బీ' వర్గంలోని విద్యార్థినులకు చదివించి 'ఏ' వర్గంలో చేరేలా ప్రోత్సహిస్తున్నారు.

నూరు శాతమే లక్ష్యం.... వెనుకబడిన విద్యార్థినులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. సబ్జెక్టుల్లో కష్టమని భావించే అంశాలు అర్థమయ్యేలా ఒకటికి రెండు సార్లు చెప్పాలని ఉపాధ్యాయినులకు సూచించాం. గతేడాది మాదిరిగానే మూడు విద్యాలయాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేస్తున్నాం.' అని ఏలూరు జీసీడీవో నవీన తెలిపారు.

విద్యాలయాల వారీగా విద్యార్థినులు	
భూదేవిపేట	38
కుక్కునూరు	35
వేలేరు	37

రామకోటి సప్తాహ మహోత్సవాలకు ఏర్పాట్లు

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు, గ్రామస్థులు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: లక్కవరంలోని శ్రీరామ మందిరంలో 97వ రామకోటి సప్తాహ మహోత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నట్లు శ్రీరామచంద్ర ప్రార్థన సమాజం కన్వీనర్ టీవీబీఎస్ఆర్ గోపాలరావు తెలిపారు. లక్కవరంలోని రామమందిరం వద్ద ఉత్సవ కమిటీ, గ్రామస్థులు మంగళవారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 25 గురువారం నుంచి 31వ తేదీ వరకు సప్తాహ మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తామన్నారు. 97వ సప్తహాలు సందర్భంగా 26వ తేదీ సామూహిక లక్ష తులసి దళార్చన, 30న వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తామన్నారు.

శ్రీవారి ఆలయ ఉత్తర ద్వారానికి మెరుగులు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ముక్కోటి పర్వదినం పురస్కరించుకుని ఈ నెల 30న ద్వారకాతిరుమల శ్రీవారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఆ రోజు ఉదయం 5 గంటలకు ఉత్తర ద్వారాన్ని తెరచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. ఇందులో భాగంగా ఆలయ ఉత్తర ద్వారానికి మెరుగులు దిద్దుతున్నారు. పాలిష్ పెట్టి అందంగా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే ఆలయానికి విద్యుద్దీపాలంకరణలు చేశారు. అలాగే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలు ఏర్పాటు చేస్తున్నారు.

కొత్త ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలి

పోలవరం ఏటిగట్టు సెంటర్‌లో ప్రదర్శన

పోలవరం, న్యూస్‌టుడే: కొత్తగా కేంద్రం తీసుకొచ్చిన ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ మంగళవారం పోలవరంలో ప్రదర్శన నిర్వహించారు. ఏటిగట్టు సెంటర్‌లో రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ బాషా మాట్లాడుతూ.. కొత్త చట్టం మొత్తం ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా ఉందన్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మరింత పెరుగుతాయన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాసబాబుకు వినతిపత్రం అందజేశారు. రామారావు, రాంబాబు, రవిదొర తదితరులు పాల్గొన్నారు.

రైతును గౌరవించడం మనందరి బాధ్యత

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: వ్యవసాయశాఖ, రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏలూరులోని ఐఏడీపీ హాలులో రైతు దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ బాషా మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అయిన రైతు కష్టాన్ని గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఉత్తమ సేవలందించిన రైతులను ఘనంగా సత్కరించారు.

రాష్ట్ర స్థాయికి ఎంపిక

కలిదిండి, న్యూస్‌టుడే: ఏలూరులో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ఉపాధ్యాయ విభాగంలో కోరుకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయిని శ్రీలక్ష్మి బృందం ప్రదర్శించిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ఎన్.రాము తెలిపారు. పర్యావరణాన్ని మనం కాపాడుకుంటే.. అది మనల్ని ఏ విధంగా రక్షిస్తుందనే సందేశాన్ని అందించే విధంగా రూపొందించిన 'గ్రీన్ ఎనర్జీ' ప్రాజెక్టుకు న్యాయ నిర్ణేతల ప్రశంసలు దక్కినట్లు చెప్పారు.

వివాహితతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం పంచాయతీ పరిధి కృష్ణారావుపేటలోని వివాహితతో ఓ వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు అడ్డుకున్న భర్త, అత్తను దుర్భాషలాడిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. అదే గ్రామానికి చెందిన పూడి మహేశ్ మంగళవారం ఓ వివాహిత ఇంటికెళ్లి చేయి పట్టుకుని లాగడంతో పాటు అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

మహిళ బైండోవర్

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో సారా స్థావరాలపై దాడులు చేసినట్లు సీఐ అశోక్ మంగళవారం తెలిపారు. చింతలపూడి మండలం రేచర్ల గ్రామానికి చెందిన పాత ముద్దాయి దివ్యా అనే మహిళను తహసీల్దార్ ఎదుట హాజరుపరచగా.. ఆమెపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

జూద శిబిరంపై దాడి

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: సీతంపేట గ్రామ శివారులో జూద శిబిరంపై మంగళవారం దాడి చేసి మల్లాబత్తుల శ్రీను, చీదరబోయిన నరసింహారావు, కొండపల్లి సురేశ్‌లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై వి.చంద్రశేఖర్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.3 వేల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

(c) eenadu

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

దివ్యాంగులకు వ్యాయామం తప్పనిసరి

చిన్నారికి చికిత్స చేస్తున్న ప్రశాంతి

ముసునూరు, న్యూస్‌టుడే: ఉచిత ఫిజియోథెరపి శిబిరాన్ని ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఫిజియోథెరపిస్టు ప్రశాంతి అన్నారు. మంగళవారం ముసునూరు మండలం రమణక్కపేట మండల ప్రాథమిక పాఠశాల, భవిత కేంద్రంలో ఐఈఆర్పీలు డీఎంవీఎల్ నారాయణ రావు, నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో దివ్యాంగ చిన్నారులకు ఫిజియో థెరపి చేశారు. ఇంటి దగ్గర చేయించాల్సిన వ్యాయామ పద్ధతులను తల్లిదండ్రులకు చేసి చూపించారు.

ప్రతి విషయాన్ని గమనించాలి

భోజనం చేస్తున్న ఎంఈవో జమలయ్య

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పాఠశాలల్లో విద్యార్థుల విషయంలో ప్రతి విషయాన్ని ఉపాధ్యాయులు గుర్తించాలని నూజివీడు ఎంఈవో 2 ఎస్. జమలయ్య తెలిపారు. మంగళవారం నూజివీడులోని ఆర్ఆర్.పేట పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు : 80085 74698	ఆగిరిపల్లి: 9121229090
ముసునూరు : 93983 81268	చాట్రాయి: 8008574700
కైకలూరు : 73060 88555	మండవల్లి: 8106099008
కలిదిండి : 90594 84862	ముదినేపల్లి: 8008574693

ముసునూరు, న్యూస్‌టుడే: ? ముసునూరు ఎస్సీ కాలనీలో కొన్ని రోజుల నుంచి వీధి దీపం వెలగడం లేదు. రాత్రి సమయంలో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. **- పాడపాటి శ్రీనివాసరావు**

✔ చర్యలు తీసుకుంటాం. **-రామచంద్రరావు, ఇన్‌ఛార్జి కార్యదర్శి**

తొలగిన మురుగు.. తీరిన ఇక్కట్లు

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు ఆర్టీసీ బస్టాండు సమీపంలో డ్రెయినేజీ వ్యవస్థ పూడి పోయి మురుగు జాతీయ రహదారి 165పై 100 మీటర్ల మేర తిష్ఠ వేయడంతో వాహన దారులు, పాదచారులు, ప్రయాణికులు, విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారు. దీనిపై ఈనెల 21న 'ఈనాడు'లో వర్షం నీరు కాదు మురుగే' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై పంచాయతీ జూనియర్ అసిస్టెంటు శ్యామలరావు స్పందించి మట్టి పూడిక తీయించి సమస్యను పరిష్కరించారు.

ఏ కన్నూ చూడదు.. కొండలూ మిగలవు..!

నియోజకవర్గంలో విచ్చలవిడిగా గ్రావెల్ తవ్వకాలు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: నూజివీడు నియోజకవర్గంలో కొండలు, గుట్టల తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. రాత్రి సమయాల్లో, సెలవు రోజుల్లో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. కొండల దిగువ భాగంలో గుట్టచప్పుడు కాకుండా తవ్వకాలు చేస్తూ ట్రాక్టర్లు, లారీల్లో తరలించుకుపోతున్నారు. లే అవుట్లలో రహదారుల ఏర్పాటుకు, భూమి చదునుకు గ్రావెల్ తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఆగిరిపల్లి మండలం చొప్పరమెట్ల, ఈదుల గూడెం, అమ్మవారిగూడెం తదితర ప్రాంతాల్లో, నూజివీడు మండలం హనుమంతులగూడెం, సిద్ధార్థ నగర్, సిలువగట్టు, గొల్లపల్లి తదితర ప్రాంతాల్లో తవ్వకాలు జరుగుతున్నాయి. మట్టి, గ్రావెల్ అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. నిఘా పెంచుతున్నాం.. చర్యలు తీసుకుంటున్నామని అధికారులు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో అక్రమార్కులను అడ్డుకోవడంలో విఫలమవుతున్నారు.

చొప్పరమెట్లలో నెల్లుగట్టు దగ్గర తవ్వకాలు ఇలా..

ప్రభుత్వ ఆదాయానికి గండి.. సాధారణంగా తవ్వకాలు చేయాలంటే గనుల శాఖ నుంచి అనుమతి తీసుకోవాలి. సంబంధిత అధికారులు మట్టి, గ్రావెల్ తవ్వకం చేసే ప్రాంతాన్ని పరిశీలించి ఎంత లోతు తవ్వాలి, ఎన్ని ఘనపు అడుగుల మేర తవ్వకాలు చేయవచ్చు అనేది నిర్ధారిస్తారు. ఆ మేరకు రుసుం కట్టిస్తారు. ఆ తరువాతే తవ్వకాలకు అనుమతిస్తారు. ఇక్కడ మాత్రం అలాంటివి ఏమీ లేకుండా ట్రాక్టర్ గ్రావెల్ రూ.వెయ్యి నుంచి రూ.1200, టిప్పర్ గ్రావెల్‌ను రూ.10 వేల నుంచి రూ.12 వేల వరకు వసూలు చేసి జేబులు నింపుకొంటున్నారు.

చర్యలు తీసుకుంటాం.. అనధికార గ్రావెల్, మట్టి తవ్వకాలు చేపడితే వాహనాలు సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిఘా పటిష్ఠపరుస్తాం. కేసులు నమోదు చేస్తాం. **- బి.వినూత్న, సబ్‌కలెక్టర్, నూజివీడు**

మాట్లాడుతున్న సీడీపీవో దీప్తి, పక్కన ఎంపీపీ కృష్ణ, ఎస్సై శ్రీనివాస్

బాల్య వివాహాలతో అనర్థాలు

కైకలూరు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలతో అనర్థాలు తప్పవని, వీటి నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని సీడీపీవో వి.దీప్తి, ఎంపీపీ అడవి కృష్ణ, పట్టణ ఎస్సై ఆర్.శ్రీనివాస్ అన్నారు. సీడీపీవో ఆధ్వర్యంలో బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్తు సమావేశ మందిరంలో మంగళవారం అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులతో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్దిష్ట వయసు రాకుండా వివాహాలు చేస్తే బాలికలు ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో డీటీ వనజాక్షి, డిప్యూటీ ఎంపీడీవో అప్పారావు, ఎంఈవో శ్రీనివాస్, వెలుగు ఏపీఎం శ్రీరాములు పాల్గొన్నారు.

తాగునీటి చెరువులు నింపండి: ఎంపీపీ

మాట్లాడుతున్న రాము

మండవల్లి, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని తాగునీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపాలని ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ తెలిపారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఆయన అధ్యక్షతన సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో దోమల సమస్యను అరికట్టేందుకు పంచాయతీ, ఆరోగ్యశాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. గ్రామాల్లో సంపద కేంద్రాలను తిరిగి వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేట్టాలని కోరారు. పెనుమాకలంకలో ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను నిర్మించాలని సర్పంచి నాగరాజు కోరారు. అసంపూర్తిగా ఉన్న ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు పంచాయతీరాజ్ ఏఈ సాధిక్ తెలిపారు. కార్యక్రమంలో రమణబాబు, వైస్ ఎంపీపీలు ఆది[illegible], చాట్రగడ్డ సుధారాణి, ఏపీఎం రాజేశ్వరి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగబాబు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు లక్ష్యం ముఖ్యం

మండవల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు ముందస్తు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని, దానిని సాధించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని మానవత ఉమ్మడి కృష్ణాజిల్లా కెరియర్ గైడెన్స్ ఛైర్మన్ ప్రొఫెసర్ సూదాబత్తుల విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మండవల్లి మండలం చింతపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో 9, 10 తరగతుల విద్యార్థులకు కెరియర్ గైడెన్స్‌పై మంగళవారం అవగాహన కల్పించారు. 'హేలాపురి బాలోత్సవం'లో ప్రతిభను చాటిన జయశ్రీని, తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఇందులో హెచ్‌ఎం భాగ్యలక్ష్మి, సభ్యులు కిస్తిబాబు, ఏసుబాబు, గోపాలకృష్ణ, ఆనందబాబు, రామాంజనేయులు పాల్గొన్నారు.

చింతపాడులో బహుమతులతో విద్యార్థులు, మానవత సభ్యులు

చెరువు తవ్వకం పనుల అడ్డగింత

ముదినేపల్లి, న్యూస్‌టుడే: కొర్రగుంటపాలెం శివారు రాజానగరంలో అనుమతులు లేకుండా చేపట్టిన చెరువు తవ్వకం పనులను మంగళవారం రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. అక్రమ తవ్వకాలపై జిల్లా అధికారులకు ఫిర్యాదు వెళ్లడంతో తహసీల్దార్ ఆదీబ్ పాషా పరిశీలించారు. అనుమతులు లేకుండా తవ్వకాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. వీఆర్వో శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అధ్యయన సామాగ్రిని పంపిణీ చేసిన దాతలు

చదువుతోనే ఉత్తమ భవిష్యత్తు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 177 మంది విద్యార్థినులకు మంగళవారం అధ్యయన సామాగ్రి పంపిణీ చేశారు. నూజివీడు 15వ అదనపు కోర్టు జిల్లా విభాగ న్యాయవాద పరిషత్తు అధ్యక్షుడు రామినేని రామకృష్ణ తన తాత నారాయణ స్వామి జ్ఞాపకార్థం యూటీఎఫ్ రూపొందించిన అన్ని సబ్జెక్టుల అధ్యయన సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. న్యాయవాద పరిషత్తు కృష్ణా జిల్లా అధ్యక్షుడు వై.హరిబాబు మాట్లాడుతూ చదువుతోనే ఉత్తమ భవిష్యత్తు సాధ్యమని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా దాతలను ఉపాధ్యాయులు సత్కరించారు. ప్రధానోపాధ్యాయిని బి.అనూరాధ పాల్గొన్నారు.

మండవల్లి, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని యూటీఎఫ్ మండల శాఖ, పూర్వవిద్యార్థి చలమలశెట్టి గంగాధరరావు ఆర్థిక సహాయంతో ఇంగిలిపాకలంక, చింతపాడు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో 90 మంది విద్యార్థులకు నమూనా పరీక్షా పత్రాలను మంగళవారం పంపిణీ చేశారు.

ఐజీ, ఎస్పీల నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న వెంకటేశ్వరరావు

పరుగు పందెంలో కలిదిండి ఎస్సై ప్రతిభ

కలిదిండి, న్యూస్‌టుడే: పోలీసు వార్షిక క్రీడల్లో విశేష ప్రతిభ చాటిన కలిదిండి ఎస్సై వెంకటేశ్వరరావును పోలీసు ఉన్నతాధికారులు ప్రశంసించారు. పోలీసుశాఖ వార్షిక క్రీడా ఉత్సవాల్లో భాగంగా ఇటీవల ఏలూరులో నిర్వహించిన 5 కి.మీ. పరుగుపందెం పోటీలో ఎస్సై వెంకటేశ్వరరావు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా మంగళవారం ఏలూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ ప్రతాప్‌శివకిశోర్, అదనపు ఎస్పీ సూర్యచంద్రరావు, డీఎస్పీ శ్రావణ్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందించారు. ఈ మేరకు సర్కిల్ సీఐ రవికుమార్, నాలుగు మండలాల ఎస్సైలు, పోలీసు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

నూజివీడు చరిత్రకు మచ్చ తెచ్చారు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఇంత పెద్ద ఎత్తున జూద క్రీడలు జరిగిన దాఖలాలు నూజివీడు నియోజకవర్గంలో లేవని మాజీ ఎమ్మెల్యే ఎంవీ.ప్రతాప అప్పారావు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జూద క్రీడలు నిర్వహిస్తూ నూజివీడు చరిత్రకు మచ్చ తెచ్చారన్నారు. నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పోలీసు ఉన్నతాధికారులు స్పందించి ప్రజలు ప్రశాంత జీవనం గడిపేలా చర్యలు చేపట్టాలన్నారు.

తార మెరిసె.. ధరణి మురిసె!

పల్లెల్లో క్రిస్మస్ కాంతులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: క్రిస్మస్ సమీపిస్తుండటంతో నూజివీడు, కైకలూరు నియోజకవర్గాల్లోని పల్లెల్లో సందడి మొదలైంది. పలు ప్రాంతాల్లో చర్చిల వద్ద యువకులు, చర్చి నిర్వాహకులు క్రిస్మస్ స్టార్లు, పశువుల పాకలు, చర్చిలను విద్యుత్తు దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. పలువురు, మతాలకు అతీతంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తూ పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఐక్యతను చాటుతున్నారు. కొందరు తమ ఇళ్ల వద్ద, వీధుల్లో భారీ క్రిస్మస్ తారలను, క్రిస్మస్ ట్రీలను ఏర్పాటు చేశారు. పలు ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో క్రిస్మస్ కార్నివాల్ నిర్వహిస్తూ క్రీస్తు సందేశాలు చెబుతున్నారు.

ఈదరలో సందడి చేస్తున్న చిన్నారులు, యువత

ఊపందుకున్న వ్యాపారాలు.. క్రిస్మస్ పురస్కరించుకుని వస్త్ర, అలంకరణ, బేకరీ వ్యాపారాలు ఊపందుకున్నాయి. విజయవాడ, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి అలంకరణ సామగ్రి దిగుమతి చేసుకుని విక్రయాలు సాగిస్తున్నారు. వస్త్ర వ్యాపారులు సరికొత్త డిజైన్లలో దుస్తులను పలు ప్రాంతాల నుంచి తెప్పించి అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉంచుతున్నారు.

సీతనపల్లిలో సీబీసీఎన్‌సీ చర్చి

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు, ఆటపాక, జానంపేట, సీతనపల్లి, వరహాపట్నం, తామరకొల్లు, దొడ్డిపట్ల, రామవరం, వేమవరప్పాడు తదితర గ్రామాల్లో దేవుని ఆలయాలు పలు ఆకృతుల్లోని విద్యుత్తు దీపాలు మిరుమిట్లు గొల్పుతున్నాయి. ఇక చర్చి ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన మేరిమాత చిత్రాలు, నక్షత్ర పటాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి.

కైకలూరు పంచాయతీ ఈవోగా ఫణిరాజకుమారి

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు గ్రామ పంచాయతీ ఈవోగా వి.ఫణిరాజకుమారి నియమితులయ్యారు. ద్వారకాతిరుమల పంచాయతీ ఈవోగా పనిచేస్తున్న ఈమె సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడికి వచ్చారు.

సినిమాలు

నూజివీడు పట్టణం

సత్యనారాయణ	అఖండ 2
సత్యనారాయణ మినీ	....
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	....
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	అవతార్ ఫైర్ అండ్ యాష్
ద్వారక సినిమాస్ స్క్రీన్ 3	....
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	తెలుసు కదా
కైకలూరు: శ్రీవిజయలక్ష్మి జీ3	అవతార్
మాగంటి సినిమాస్	గుర్రం పాపిరెడ్డి
శ్రీవెంకటరమణ సినిమాస్	అఖండ-2
ముదినేపల్లి: పూర్ణిమ	అఖండ-2

శాంతి మార్గంలో పయనించండి

ముసునూరు, న్యూస్‌టుడే: శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ప్రధానోపాధ్యాయుడు కొప్పుల బాబూరావు సూచించారు. మంగళవారం ముసునూరు మండలం గోపవరం బీసీ మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఏసుక్రీస్తు జననాన్ని విద్యార్థులు నృత్యరూపకంలో ప్రదర్శించారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పెనుమల్లి శివారు సింగారంలో సీయోను ప్రార్థనా మందిరంలో పాస్టర్ టి.మరియదాసు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. మచిలీపట్నం క్రైస్ట్ ఫెలోషిప్ చర్చి పాస్టరు ఏసుపోగు రాజు వాక్యోపదేశం చేశారు. చిన్నారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. తెదేపా సీనియర్ నాయకుడు చలమయ్య పాల్గొన్నారు.

శిథిలమై ఉన్నా.. చితికిపోతున్నా

మండవల్లి, న్యూస్‌టుడే

శిథిల భవనాల చెంత చిన్నారుల భవిత బిక్కుబిక్కుమని సాగుతోంది. నిర్మాణాల్లో నాణ్యత లోపించడంతో భవనాలు నిర్మించి రెండు పదులు దాటకుండానే శిథిల స్థితికి చేరాయి. వాటిని కూల్చకపోవడం, చిన్నారులు నిత్యం అక్కడే ఆడుకుంటుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికే భవనాలను కూల్చివేయాలని పంచాయతీరాజ్ అధికారులు నివేదికలు ఇచ్చినా ఆ మేరకు చర్యలు తీసుకోలేదు. దీంతో దినదినగండంగా చిన్నారులు కాలాన్ని వెళ్లదీస్తున్నారు.

• ఉనికిలి ప్రాథమిక పాఠశాల ఆవరణలో అదనపు తరగతి గదులు పూర్తిగా పాడవ్వడంతో వాటిని మధ్యాహ్న భోజనం వండుతున్నారు. అవికూడా కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి.

• మండవల్లి మండలం చింతపాడు ప్రాథమిక పాఠశాల ఆవరణలో తరగతి గది రెండేళ్ల కిందటే శిథిలావస్థకు చేరింది. ఇప్పటికే అధికారులు కూల్చివేయాలని నివేదికలు ఇచ్చారు.

• కానుకొల్లు ఉన్నతపాఠశాల భవనం కూలిపోయే స్థితికి చేరుకోవడంతో ఉపాధ్యాయులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పంచాయతీరాజ్ డీఈ వెంకటేశ్వరరావును వివరణకోరగా శిథిల భవనాలను కూల్చేందుకు అధికారులకు నివేదికలు పంపించామని తెలిపారు. ఇప్పటికే కొన్ని టెండర్ దశలో ఉన్నాయన్నారు.

• చింతపాడు ఉన్నత పాఠశాలలో రెండంతస్తుల భవనాలు శిథిలావస్థకు చేరడంతో వాటిని తొలగించాలంటూ అధికారులు 4 ఏళ్ల కిందట నివేదికలు ఇచ్చారు. తరగతి గదులు లేకపోవడంతో ఇప్పటికీ తరగతులను పాడైన భవనాల్లోనే నిర్వహిస్తున్నారు.

• దెయ్యంపాడు ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రానికి సమీపంలోని తరగతి భవనం శ్లాబ్ పెచ్చులూడుతోంది. గోడల నుంచి మొక్కలు మొలుస్తున్నాయి. దీంతో ఇటీవలే తరగతి భవనాన్ని ఖాళీ చేయడంతోపాటు, అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలలను ఒకే తరగతి గదిలో నిర్వహిస్తున్నారు.

పెద్దింట్లమ్మ హుండీ ఆదాయం రూ.6.60 లక్షలు

కైకలూరు, న్యూస్‌టుడే: కొల్లేటికోటలోని పెద్దింట్లమ్మ దేవస్థానంలో హుండీల ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. దేవదాయ ధర్మాదాయశాఖ తనిఖీ అధికారి పర్యవేక్షణలో ఈ ప్రక్రియ నిర్వహించారు. 97 రోజులకు గాను రూ.6,60,853 ఆదాయం సమకూరినట్లు ఈవో కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు.

పబ్లిక్ ప్రకటన

ఇందుమూలముగా గ్రామ ప్రజలకు, భక్తులకు తెలియజేయునది ఏమనగా, ఏలూరు జిల్లా, నూజివీడు మండలం, పోలసానిపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామాలయమును ఆంధ్రప్రదేశ్ హిందూ దేవదాయ ధర్మదాయ శాఖ పరిధిలోనికి చేర్చి, చట్టం 30/87 నందలి సెక్షన్ 43 ప్రకారం రిజిస్ట్రేషన్ చేయుట మరియు సెక్షన్ 6 ప్రకారం పబ్లికేషన్ చేయుటకు గాను పై దేవాలయము కమిటీ మరియు అర్చకుల అభ్యర్థన మేరకు నిర్ణయించుట జరిగినది.

కావున యిందు విషయమై మీకు ఏమైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ ప్రకటన ఇచ్చిన తేది నుండి పది రోజుల్లో లిఖితపూర్వకముగా శ్రీయుత జిల్లా ఎండోమెంట్స్ ఆఫీసర్, దేవదాయ ధర్మదాయ శాఖ, ఏలూరు వారికి అందజేయవలెను.

సం/- **తనిఖీదారు,** దేవదాయ ధర్మదాయ శాఖ, గన్నవరం

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక

హేమశ్రీ తో ఉపాధ్యాయినులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ఆగిరిపల్లి మండలం శోభనాపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని నక్కన బోయిన హేమశ్రీ ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని ఎంఈవోలు ఎస్.హేబేలు, కె.ఆనంద్ కుమార్ తెలిపారు. ఇటీవల అహ్మదాబాద్ నుంచి లండన్ వెళుతున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదాన్ని ఆధారంగా చేసుకుని.. పైలట్ ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే ఐఆర్ ప్రాగ్జిమిటీ సెన్సార్‌ను ఉపయోగించి ప్రయాణికులను రక్షించిన విధానాన్ని 'ఎయిర్ డిజాస్టర్' ప్రాజెక్టుగా విద్యార్థిని ప్రదర్శించి ప్రతిభ చాటారని వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని యామిని కృష్ణప్రియ, సైన్సు ఉపాధ్యాయిని జి.సుధారాణి, ఉపాధ్యాయ సిబ్బందిని పలువురు అభినందించారు.

కలిదిండి ఏలూరులో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ఉపాధ్యాయ విభాగంలో కోరుకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయిని శ్రీలక్ష్మి బృందం ప్రదర్శించిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎన్.రాము తెలిపారు. పర్యావరణాన్ని మనం కాపాడుకుంటే.. అది మనల్ని ఏ విధంగా రక్షిస్తుందనే సందేశాన్ని అందించే విధంగా రూపొందించిన 'గ్రీన్ ఎనర్జీ' ప్రాజెక్టుకు న్యాయ నిర్ణేతల ప్రశంసలు దక్కినట్లు చెప్పారు. దీనికి సహకరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులను హెచ్‌ఎం అభినందించారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని అన్నవరం పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని విజయకుమారి విజేతలకు బహుమతులు అందించారు. ప్రథమ, ద్వితీయ బహుమతులను వరుసగా శ్రీనివాస రామానుజం, ఆర్యభట్ట బృందాలు సాధించాయి. వక్తృత్వ పోటీల్లో గౌతమ్, అనీఫ్ విజయం సాధించారు. లెక్కల ఉపాధ్యాయులు విజయకుమారి, నాగేంద్రరావులను జ్ఞాపికలతో సత్కరించారు.

చిన్నారులకు ఆటల పోటీలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణంలోని యానాది కాలనీలోని ప్రభుత్వ పాఠశాలతో పాటు పరిసర ప్రాంతాలను మంగళవారం నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 8 ఆధ్వర్యంలో శుభ్రం చేశారు. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఎస్.అమరేంద్రకుమార్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పీయూసీ డీన్ ఆఫ్ అకడమిక్ కె.రఘుకుమార్ విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమాన్ని భాను వినోలియా పర్యవేక్షించారు.

SALE

In The Court of The XI Addl. District and Sessions Judge, Krishna at Gudivada

EP 1/2023 in OS 47/2014

Between:

Ponnuru Jaya Syamala Rao S/o (Late) Narayana, Hindu, aged 63 Years R/o. Door No. 7-173, Near Brahmam Gari Temple, Kaikaluru, Krishna District at Present Eluru District ... **DHR**

And

Kandula Rama Parvathi W/o. Koteswara Rao, Hindu, aged about 68 Years R/o. D.No. 1-28, Syamalamba Puram Village, Kaikaluru Mandal, Krishna District at Present Eluru District ... **JDR**

యీ నెంబరులో డిక్రీ బాకీ వగైరాల ఖర్చులకు గాను JDR తాలూకు యీ దిగువ షెడ్యూలు ఆస్తి ఫైలు ఇష్ట కొలది వేలము నిమిత్తం ది. 8-1-2026వ తేదీకు వాయిదా ఉన్నది. కనుక వాయిదా రోజు ఉదయం 10-30 గం॥ లగాయితూ వేలము పై కోర్టువారి యెదుట జరుగును. కనుక పాటదారులు పాటలో పాల్గొనవచ్చును.

SCHEDULE

Item No-1 Krishna District Kaikaluru Sub- Registry Syamalamba Puram Gram Panchayat Covered by R.S. No. 4/1B & 4/3 an extent of A.C. 0-67 Cents and A.C. 0-55 Cents in Total A.C. 1-22 Cents which is bounded by: **East:** Land belongs to Burla Gandhi Ranga Rao, **South:** Murugu Bode, **West:** Land belongs to Kandula Rama Parvathi (JDR), **North:** Murugu Kaluva.

With in the above boundaries the Schedule Property is Situated.

DHR Value is about Rs. 12,00,000/-
Amina Value is Rs. 30,50,000/-
Sub Registrar Market Value per acre Rs. 13,00,000/-

N.B: కైకలూరు సబ్ రి॥ వారి ఆఫీసులో ది. 1-1-1996 to 26-6-2025వ తేదీ వరకు EP షెడ్యూలు Item No: 1 కు EC తీసుకోవడమైనది.

EC దాఖలా 2వ ఎంట్రీ ప్రకారము ది. 24-10-2016వ తేదీన Burla Ranga Rao మరియు దాఖలా 3వ ఎంట్రీ ప్రకారము ది. 24-10-2016వ తేదీన Burla Gandhi గార్లు JDR క్రయదస్తావేజు వ్రాయించి Item No. 1 ను రిజిస్టరు చేసినారు. సదరు రెండు క్రయ దస్తావేజులు ఇష్ట దర్మిలా అన్యాక్రాంతము చేసినందున లోబడనవసరము లేదు. Free of Encumbarance గా వేలము కావలెను. E.C. దాఖలా 4వ ఎంట్రీ ప్రకారము ది. 1-3-1997వ తేదీన Butcha Subba Rao, Venugopala Rao గారుల వద్ద JDR కొనుగోలు చేసి క్రయదస్తావేజు పొందుట ద్వారా JDRకు హక్కు సంక్రమించినందున Free of Encumbrance గా వేలము కావలెను.

వేలము తేది: 8-1-2026

గుడివాడ 23-12-2025

Sd/- **Shaik Mohammad Rafi,** M.A, LL.B
Advocate, D.No. 11/181, Eluru Road,
Gudivada - 521 301, **Cell No: 93916 31112**

చికిత్స పొందుతూ వివాహిత మృతి

కైకలూరు, న్యూస్‌టుడే: ఆత్మహత్యాయత్నం చేసిన ఓ వివాహిత చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటనపై కైకలూరు గ్రామీణ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఆలపాడుకు చెందిన అట్ల వెంకటరమణ(30)కు కృష్ణాజిల్లా బంటుమిల్లి మండలం చిన్నతుమ్మిడికి చెందిన నాగరాజుతో 2013లో వివాహమైంది. వీరికి కుమారుడు, కుమార్తె సంతానం. సుమారు మూడేళ్ల కిందట భర్త పిల్లలతో కలిసి ఆలపాడు వచ్చేశారు. అద్దింట్లో ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఈనెల 18న కుటుంబ సభ్యులపై కోపం చూపుతూ రాత్రి సమయంలో ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నం చేశారు. గమనించిన కుటుంబ సభ్యులు భీమవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. దీనిపై మృతురాలి సోదరుడు పడమట దుర్గారావు ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్సై రాంబాబు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మద్దాయికుంట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రైతు అనేక బాధలు అనుభవించి మనకు ఆహార పదార్థాలను అందిస్తున్నారని విద్యార్థులు స్కిట్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

గేమ్ డెవలప్‌మెంట్‌పై అవగాహన అవసరం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఆర్జీయూకేటీ సీఎస్ఈ విద్యార్థులకు గేమ్ డెవలప్‌మెంట్‌పై గేమ్ లూపింగ్ కాన్సెప్ట్‌లపై అవగాహన పెంపొందించుకోవాలని ఆక్యురైజ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండీ పాకనాటి రాజేశ్ తెలిపారు. మంగళవారం నూజివీడు ట్రిపుల్ ఐటీలో సీఎస్ఈ విద్యార్థులకు రెండు రోజుల పాటు గేమ్ డెవలప్‌మెంట్‌పై కార్యశాల నిర్వహించారు. విద్యార్థులతో మాడ్యూల్స్‌ను ఇన్‌స్టాల్ చేయించి వాటిని ప్రారంభించడం వంటి ప్రాథమిక అంశాలతో పాటు గేమ్ అభివృద్ధిలో హృదయం లాంటి గేమ్ లూపింగ్ కాన్సెప్ట్‌పై ప్రధాన దృష్టి సారించారు. సీఎస్ఈ విభాగ అధిపతి అంబటి ఉదయ్, రామకృష్ణ, శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం

చాట్రాయి, న్యూస్‌టుడే: రక్షిత మంచినీటి పథకం ద్వారా కలుషిత జలాలు సరఫరా చేసి ప్రజారోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని సీపీఐఎంఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం చిత్తపూరులో కార్యకర్తలు నిరసన తెలియజేశారు. ట్యాంకును చాలా కాలంగా శుభ్రం చేయడం లేదని వారు ఆరోపించారు. కార్యక్రమంలో ఎంఎల్ మండల కార్యదర్శి కలపాల వెంకటేశ్వరరావు, నాయకులు చాట్ల బాబూరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీ చెరువు సర్వే పూర్తి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఆక్రమణకు గురైన చినకామనపూడి పంచాయతీ చెరువు సర్వే చేసి సరిహద్దులు నిర్ధారించాలని సర్పంచి చిట్టూరి నాంచారయ్య, పాలకవర్గ సభ్యులు పీజీఆర్ఎస్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో మంగళవారం సర్వేయర్ రాజశేఖర్‌రెడ్డి సిబ్బందితో కలిసి సర్వే చేసి సరిహద్దు రాళ్లు పాతించారు. సర్వే చేసి విడగొట్టినట్లు తమకు పత్రం ఇవ్వాలని సర్వేయర్‌ను సర్పంచి కోరారు. నాయకులు దావు నాగరాజు, బొంగు రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అశ్రునివాళి

జననం: 18-11-2002 మరణం: 19-12-2025

కంచర్ల అభినయ్‌సాయి

చెదరని చిరునవ్వుతో అనురాగాలకు
ప్రతి రూపంగా నిలిచి,
మా నుండి ఆకస్మికంగా సుదూర తీరాలకేగిన
నీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..
శోకతప్త హృదయాలతో..

నాన్న - అమ్మ:
కంచర్ల అంజిబాబు - నాగ శిరోమణి
మరియు బంధుమిత్రులు

కార్యం: ది. 27-12-2025 స్థిరవారము ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామంలోని మా స్వగృహంనందు జరుపబడును.

(c) eenadu

చిన్నారి రైతులు..

జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా చిన్నారులు పొలం బాట పట్టారు. ధాన్యం ఏ విధంగా పండిస్తారో తెలుసుకున్నారు. పిఠాపురం భాష్యం పాఠశాల ఆధ్వర్యంలో చిన్నారులు రైతుల వేషధారణలో పొలాల్లో సందడి చేశారు. రైతే దేశానికి వెన్నెముకని, వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఉపాధ్యాయులు సూచించారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

చిట్టి శాంతాక్లాజ్‌లు

పాఠశాలల్లో క్రిస్మస్ వేడుకలు సందడిగా సాగుతున్నాయి. గొల్లప్రోలులోని మాధురీ విద్యాలయలో మంగళవారం విద్యార్థులు దేవదూతలు, శాంతాక్లాజ్ వేషధారణల్లో అలరించారు. అందరూ ప్రేమ, దయ కలిగిఉండాలనే క్రీస్తు సందేశాన్ని ఉపాధ్యాయులు వివరించారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

రామేశం మెట్టపై ఆగని అక్రమ తవ్వకాలు

జేసీబీతో టిప్పర్లలో మట్టి లోడింగ్

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం మండలం ఆనూరు గ్రామ పరిధి రామేశంపేట మెట్టలో అక్రమ మైనింగ్ సాగుతోంది. రేయింబవళ్లు గ్రావెల్ తరలిస్తున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే.. అధికారులు వచ్చి జేసీబీలు సీజ్ చేయడం, అపరాధ రుసుము విధించడం తప్ప సరైన చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీ కొన్నిరోజులకే అక్రమ తవ్వకాలు మొదలవుతున్నాయి. సుమారు 900 ఎకరాల మెట్టకుగాను ఇప్పటికే దాదాపు 500 ఎకరాలు తవ్వేశారు. దీనిపై పెద్దాపురం పట్టణం, మండలానికి చెందిన ఇద్దరు నాయకులు గనుల శాఖాధికారులకు, దిల్లీలోని ఎన్జీటీలో ప్రైవేటు కేసు వేశారు. అయినా అధికారులు తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో తవ్వకాలకు అడ్డూ అదుపు లేకుండా సాగిపోతోంది. అక్రమ మైనింగ్ చేసి టిప్పర్లు తిరుగుతున్నా అధికారులెవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్థులు గగ్గోలు పెడుతున్నారు. దీనిపై గనులశాఖ డీడీ జగన్నాథరావును వివరణ కోరగా, తవ్వకాలకు ఈ మధ్యకాలంలో ఎవరికీ ఎటువంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కూడలి.. ఎలా దాటాలి

- హైవేపై ప్రత్తిపాడు సమీపంలో కానరాని రక్షణ
- సుప్రీంకోర్టు దృష్టికీ వెళ్లిన ఇక్కడి ప్రమాద ఘటన

న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

జిల్లా మీదుగా సాగుతున్న పదహారో నంబరు జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అనేకమంది ప్రాణాలు కోల్పోతుండగా మరికొందరు అవయవాలను కోల్పోయి జీవశ్చవాలుగా మారిన దయనీయత. ఈ హైవేలోని ప్రమాదకర ప్రాంతాల్లో ప్రత్తిపాడు సమీపంలోని సంతోషిమాత గుడి-పుత్ర చెరువు మధ్య కూడలి ఒకటి.. గతంలో ఇక్కడ జరిగిన ఓ ఘటన దేశ అత్యున్నత న్యాయస్థానం దృష్టికీ వెళ్లడంతో ఆర్టీసీకి రూ.కోట్లలో జరిమానా విధించింది.

ప్రమాదకరంగా మారిన ప్రత్తిపాడు సమీపంలోని పుత్రచెరువు కూడలి

నిర్మించినప్పటి నుంచి అదే దుస్థితి

ప్రత్తిపాడు గ్రామంలోకి వెళ్లే ఈ కూడలి హైవే నిర్మించినప్పటి నుంచి ప్రమాదకరంగా(బ్లాక్ స్పాట్)గానే ఉంది. ప్రత్తిపాడు-రాజమహేంద్రవరం, పెట్రోలు బంకు, పుత్ర చెరువు గట్టు నుంచి పొలాల్లోకి వెళ్లేవారు ఈ కూడలి దాటాలి. గ్రామానికి చెందిన 40 శాతం జనాభా నిత్యం సాహసం చేయాల్సిందే. ఇక్కడ విభాగిని సైతం సన్నగా ఉంది. అటు నుంచి ఇటు వాహనాలు మారడం చిక్కుముడే! రాత్రి వేళ ఇక్కడ గాఢాంధకారం! .గత పదేళ్లలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇరవై రోజుల క్రితం ఓ కారు అదుపు తప్పి అయిదుగురు గాయాలతో బయటపడ్డారు. గతనెల 28న విజయవాడ వెళ్తున్న కారు ఎదురుగా ఉన్న వాహనాన్ని ఢీకొట్టడంతో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు.

2009 జూన్ 13న ఈ కూడలి వద్ద జరిగిన ఓ ఘటన సుప్రీంకోర్టుకూ వెళ్లింది. ప్రవాస భారతీయురాలు లక్ష్మి నాగళ్ల, భర్త శ్యామ్‌ప్రసాద్, ఇద్దరు కుమార్తెలతో ఆ రోజు కారులో అన్నవరం నుంచి రాజమహేంద్రవరం వెళ్తున్నారు. ప్రత్తిపాడులోని సంతోషిమాత ఆలయ కూడలి వద్ద గ్రామంలోకి వస్తున్న ఆర్టీసీ బస్సు వీరి కారును ఢీకొంది. ప్రమాదంలో లక్ష్మి మృతి చెందారు.

భారీ పరిహారం చెల్లించాలంటూ తీర్పు

ఆమె భర్త సికింద్రాబాద్‌లోని మోటార్ యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌లో కేసు వేయగా 2014లో రూ. 8.5కోట్లు పరిహారం చెల్లించాలని తీర్పు వచ్చింది. తెలంగాణ హైకోర్టులో ఆర్టీసీ యాజమాన్యం సవాలు చేయడంతో రూ. 5.75 కోట్లకు మార్పుచేస్తూ తీర్పు వెలువడింది.. అమెరికాలో శాశ్వత నివాసిగా ఉన్న తన భార్య సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిగా నెలకు 11600 డాలర్లు సంపాదించే వారని.. ఆ మేరకు పరిహారం ఇవ్వాలని శ్యామ్‌ప్రసాద్ దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ఆర్టీసీ రూ. 9.6కోట్లు చెల్లించాలని 2025 ఫిబ్రవరిలో తీర్పు వచ్చింది. హైవేపై ఉన్న ఇటువంటి కూడళ్లలో తక్షణం రక్షణ చర్యలు చేపట్టాలన్న అభిప్రాయాలు వాహనదారుల నుంచి వ్యక్తమవుతున్నాయి.

హైవే అథారిటీ అధికారులకు తెలిపాం

ప్రత్తిపాడు సీఐ బి.సూర్యఅప్పారావు మాట్లాడుతూ ఈ కూడలి వద్ద వేగ నియంత్రణ చర్యలతో పాటు రహదారి ఇంజినీరింగ్ లోపాలను సరిచేయాల్సి ఉందన్నారు. కూడలిపై అప్రమత్తం చేసేలా ఎర్ర దీపాలు అవసరమన్నారు. ప్రత్తిపాడు గ్రామంలోకి రాకపోకలు సాగించేవారి కోసం భద్రతా పరంగా చేపట్టాల్సిన చర్యలపై హైవే అథారిటీకి నివేదించామన్నారు.

అలక్ష్యం వీడు.. మందులు వాడు..!

చలికాలంలో పెరుగుతున్న చర్మవ్యాధులు

న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

జిల్లాలో గత కొన్నిరోజులుగా చలితీవ్రత పెరుగుతోంది. ఉష్ణోగ్రతలు కనిష్ఠస్థాయికి పడిపోతున్నాయి. మంచు తీవ్రంగా కురుస్తోంది. ఈ ప్రభావంతో చర్మ వ్యాధులు విజృంభిస్తున్నాయి. ఇటీవల కాలంలో జీజీహెచ్‌కు వచ్చే బాధితుల సంఖ్య పెరుగుతోంది. చర్మం పొడిబారిపోవడం, పగుళ్లు రావడం, దురదతో కూడిన ఎర్రటి మచ్చలు వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తుంటాయని నిపుణులు చెబుతున్నారు. వయస్సుతో సంబంధం లేకుండా చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకూ ఈ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

ఇవీ సమస్యలు

- రద్దీ ప్రదేశాల్లో, వసతి గృహాల్లో ఉండే వారికి చర్మ సమస్యలు(గజ్జి) ఒకరి నుంచి మరొకరికి వచ్చే అవకాశం ఉంది.
- చిన్నారుల్లో ఆటోపిక్ డెర్మటైటిస్ పుట్టుకతో వచ్చే ఒకరకమైన అలర్జీ. దాంతో ఈ కాలంలో ఎక్కువగా ఇబ్బంది పడతారు. బుగ్గలు, కాళ్లు, మోకాళ్ల కింద పొడిబారిపోయి పొలుసు కింద వచ్చేస్తుంది.
- చర్మం పొడిబారడంతో స్కిన్ అలర్జీ వస్తుంది. దురద ఎక్కువగా ఉంటుంది. గోకితే దద్దుర్లు ఏర్పడి మంట పుడుతుంది.

జీజీహెచ్‌లో ప్రత్యేక సౌకర్యాలు..

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలోని చర్మవ్యాధుల విభాగానికి రోజుకు 200 నుంచి 250 వరకూ అవుట్ పేషెంట్లు వస్తుంటారు. చలికాలం కావడంతో రోగుల తాకిడి పెరగడంతో మరో 50 వరకూ అదనంగా ఓపీకి వస్తున్నారు.

- ఐపీ విభాగంలో 10 మంచాలు అందుబాటులో ఉన్నాయి.

- సోరియాసిస్ బాధితులపై ప్రభావం ఎక్కువ
- తలలో చుండ్రు పెరుగుతుంది.
- కాళ్ల మడమలు, పెదాలు, చేతులపై పగుళ్లు ఏర్పడతాయి.

వెంటనే చికిత్స పొందాలి

చర్మవ్యాధులపై అశ్రద్ధ చేయొద్దు. వెంటనే వైద్యుడిని సంప్రదించి చికిత్స పొందాలి. లేకుంటే పరిస్థితి ప్రమాదకరంగా మారుతుంది. గోకడం లాంటివి అసలు చేయొద్దు. చలికాలంలో వెచ్చటి కాటన్ వస్త్రాలు ధరించాలి. బయటకు వెళ్లే సమయంలో పూర్తిగా చర్మాన్ని కప్పేలా దుస్తులు వేసుకోవాలి. సన్‌స్క్రీన్ క్రీమ్‌లు వాడాలి. గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి. ఆయిల్ మసాజ్ చేసుకోవాలి. వైద్యుల సలహా మేరకు సబ్బును వాడాలి. చర్మం తేమగా ఉండేలా ఒంటికి కొబ్బరి నూనె, కోల్డ్ మాయిశ్చరైజర్ రాసుకోవాలి. రోజుకు కనీసం 3-4 లీటర్ల నీరు తాగాలి. విటమిన్ సీ ఉండే ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి.

- డాక్టర్ జి.అజయ్‌కుమార్, ప్రొఫెసర్, చర్మవాధుల విభాగం, జీజీహెచ్

వాజ్‌పేయీ ఖ్యాతి చాటేలా..

ఈ నెల 25న అమరావతిలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆవిష్కరించనున్న మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయీ కాంస్య విగ్రహాన్ని కోనసీమ జిల్లా కొత్తపేటకు చెందిన శిల్పి డి.రాజ్‌కుమార్ వుడయార్ రూపొందించారు. ఇది 14 అడుగుల ఎత్తు, 2 టన్నుల బరువు ఉంది. – న్యూస్‌టుడే, కొత్తపేట

ఆస్తిపై హక్కు.. మీకే దక్కు

శరవేగంగా 'స్వామిత్వ సర్వే'

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

సర్వే చేస్తున్న సిబ్బంది

గ్రామ కంఠాల్లో నివసిస్తున్న ప్రజలకు.. ఆస్తిపై హక్కు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'స్వామిత్వ' సర్వేను నిర్వహిస్తోంది. మొదటి విడత సర్వే పూర్తి కాగా, ప్రస్తుతం రెండో విడత శరవేగంగా జరుగుతోంది. చాలామంది ప్రజలు గ్రామ కంఠాల్లో నివసిస్తున్నారు. ముత్తాతలు, తాతలు, తండ్రుల నుంచి సంక్రమించిన ఈ స్థలాల్లోనే వారు ఇళ్లు కట్టుకున్నారు. దశాబ్దాలుగా వారు అక్కడ ఉంటున్నా, వాటికి సంబంధించి ఎటువంటి హక్కు పత్రాలు లేవు. బ్యాంకులు నుంచి గాని, ఇతర సంస్థల నుంచి రుణాలు తీసుకునేందుకు అవకాశముండదు. ఇటువంటి వాటిపై 'స్వామిత్వ' సర్వే ద్వారా స్థల యజమానులకు హక్కు కల్పించనున్నారు.

ఇవీ లెక్కలు..

- జిల్లాలో పంచాయతీలు: 385
- రెవెన్యూ గ్రామాలు: 413
- మొదటి విడత సర్వే గ్రామాలు: 33
- రెండో విడత: 33
- మూడోవిడత జరుగుతున్నవి: 216

అయిదుగురి సభ్యులతో సర్వే

ప్రతి గ్రామంలో అయిదుగురు సభ్యుల బృందం సర్వే చేస్తోంది. గ్రామ పరిధిలో పంచాయతీ కార్యదర్శి, ఇంజినీరింగ్ అసిస్టెంట్, సర్వేయర్, డిజిటల్ అసిస్టెంట్, వీఆర్వో ఈ బృందంలో ఉంటారు. వీరు గ్రామంలో పర్యటించి భూముల లెక్క తేలుస్తారు.

డ్రోన్లతో పరిశీలన

గతంలో డ్రోన్ల ద్వారా సర్వే చేసి మ్యాప్‌లు సిద్ధం చేశారు. వీటి ఆధారంగా క్షేత్రస్థాయిలో నివాసాల కొలతలు సరిచూస్తున్నారు. గ్రామ కంఠంలో ఉన్న ప్రతి స్థలాన్ని స్వామిత్వలో నమోదు చేస్తారు. రెవెన్యూ గ్రామాల వారీగా నివాసాలు, జిరాయితీ, శ్మశానవాటికలు, ఇతర ప్రభుత్వ భూములన్నింటినీ సర్వే చేస్తారు. నివాస స్థలాల హక్కుదార్లకు యాజమాన్య కార్డులు జారీ చేస్తారు. జిరాయితీ భూముల్లోనూ పదికి మించి నివాసాలున్న వాటిని పరిగణనలోకి తీసుకుంటున్నారు.

మార్చికి ప్రక్రియ పూర్తి

స్వామిత్వ సర్వే ద్వారా గ్రామ కంఠ భూములు, ఆస్తులకు హక్కు కల్పించడం పేద ప్రజలకు మంచి అవకాశం. ఇకపై వారి ఆస్తులపై భరోసా కలుగుతుంది. వచ్చే మార్చి నాటికి మొత్తం సర్వే ప్రక్రియను పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం.

- రవికుమార్, డీపీవో, కాకినాడ

ఈ రోజు ఉన్నది.. రేపు ఉండదు

శ్రీమంతుడు చిత్రంలో 521 అని నటుడు శివాజీ ఊరు శివారులో దుకాణం నడుపుతూ గ్రామంలోని ఇబ్బందులు తాళలేక వలస పోతున్న కుటుంబాలను లెక్క వేస్తూ తెలియజేసే వ్యాఖ్య తెలిసిందే. ప్రస్తుతం యు.కొత్తపల్లి మండలంలోని తీరప్రాంత గ్రామాల్లో గృహాల పరిస్థితి దీనికి సరిపోతుంది. సముద్రాన్ని ఆనుకుని ఉన్న గ్రామాల్లో ఈ రోజు కనిపిస్తున్న ఇళ్లు మరుసటి రోజుకి కనుమరుగవుతున్నాయి. రోజురోజుకి సముద్ర గర్భంలో కలిసిపోతున్న గృహాల సంఖ్య పెరిగిపోతుంది. రెండేళ్లుగా కెరటాల ప్రభావంతో కోత సమస్య తీవ్రంగా మారింది. ఇప్పటికైనా రక్షణ కవచం నిర్మించి మిగిలిన గ్రామాలను కాపాడాలని మత్స్యకారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కొత్తపల్లి

హోప్ ఐలాండ్‌లో అంధకారం

మూడేళ్లుగా అందని సౌర విద్యుత్తు

న్యూస్‌టుడే, తాళ్లరేవు

నిరుపయోగంగా సోలార్ సిస్టమ్

అద్భుతమైన దీవుల్లో హోప్ ఐలాండ్ ఒకటి. పర్యాటకులను ఆకట్టుకునేలా సముద్రానికి మధ్యలో ఉంది. ఇక్కడ 70 ఇళ్లు, 231 కుటుంబాలు ఉన్నాయి. వీరంతా చేపల వేటపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. 2012లో ఎంపీ, నెడ్ క్యాప్ నిధులు రూ.10.72 లక్షలతో సౌర పలకాలు ఏర్పాటు చేసి విద్యుత్తు సదుపాయం కల్పించారు. అయిదేళ్ల పాటు సక్రమంగా పని చేయగా.. మూడేళ్ల నుంచి మూలకు చేరాయి. వీటికి చెందిన 50 బ్యాటరీలను తీసి పక్కన పెట్టేశారు. సౌర విద్యుత్తు అందుబాటులో ఉన్నప్పుడు ఊరంతా వెలుగులతో కళకళలాడేదని, ఇప్పుడు చీకట్లో మగ్గుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు మాత్రం వ్యక్తిగతంగా సౌర విద్యుత్తు ఏర్పాటు చేసుకోగా.. మిగిలిన వారు అంధకారంలోనే ఉంటున్నారు. 'ఇక్కడ ఎవరికి ఏ ఆపద వచ్చినా బయట ప్రపంచానికి తెలియదు. ఆరు నెలల కిందట అధికారులు వచ్చి వెళ్లినా.. సమస్య పరిష్కారం కాలేదు.' అని గ్రామ పెద్ద మచ్చా భాగరాజు తెలిపారు.

అమృతమూర్తికి అశ్రునివాళి

శ్రీమతి కానుమిల్లి సూర్య వెంకటలక్ష్మీదేవి గారు

W/o (లేటు) కానుమిల్లి మాధవరావు గారు,

మరణం: 13-12-2025, రాజమండ్రి

ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను పంచి, మా ఉన్నతికై అహర్నిశలు శ్రమించిన మీ మరణం మాకు తీరని లోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కుమారుడు: డా|| కానుమిల్లి శ్రీనివాసరావు - కోడలు: కానుమిల్లి రాజశ్రీ

కుమార్తెలు: జంపాల పద్మశ్రీ - అల్లుళ్లు: డా|| సదాశివబ్రహ్మం జంపాల

చింతమనేని మాధవిరాణి - డా|| చింతమనేని సురేష్

పెద్దకార్యం: ది.29-12-2025 సోమవారం, రాజమండ్రి, J.N.రోడ్‌లో సూర్య కన్వెన్షన్ హాల్‌నందు జరుగును. ఫోన్: 98482 91098

రైతేరాజు

అన్నదాతకు అండగా నిలిచేందుకు విభిన్న కథనాల సమాహారం -6లో

రబీ సాగుకు అందుబాటులో ఎరువులు

జిల్లా వ్యవసాయశాఖ జేడీ విజయకుమార్

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: రబీ పంటకు సంబంధించి జిల్లాలో ఎటువంటి ఎరువుల కొరత లేదని జిల్లా వ్యవసాయ శాఖ జేడీ డా. ఎన్. విజయకుమార్ తెలిపారు. ఇప్పటికే జిల్లాలో అవసరమైన ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిసెంబరు నాటికి 14,661 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటి వరకు 11,483 మెట్రిక్ టన్నులు సరఫరా చేశామన్నారు. అందులో భాగంగా ఈ నెల 22న నాటికి 6,048 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందన్నారు. రైతులు బస్తాపై ఉన్న ఎమ్మార్పీ ధరను చూసి కొనుగోలు చేయాలని, తప్పని సరిగా డీలరు నుంచి రసీదు అడిగి తీసుకోవాలని సూచించారు. సాంకేతికంగా అభివృద్ధి చేసిన నానో యూరియా, డీఏపీ ఎరువులు సైతం జిల్లాలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. వీటిని కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

(c) eenadu

తొలి జీతం.. ఉపాధ్యాయుల ఆనందం

కేవో మల్లవరంలో విద్యార్థులకు మిఠాయిలు అందజేస్తున్న ఉపాధ్యాయులు

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం చేపట్టిన డీఎస్సీ ద్వారా మొదటి జీతం అందుకున్న ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు, సిబ్బందికి మిఠాయిలు పంచారు. ప్రైవేటు స్కూల్‌లో నెలకు కేవలం రూ.15 వేలు జీతానికి పని చేసిన వీరు కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయ వృత్తిలోకి అడుగుపెట్టారు. సాంకేతిక కారణాల కారణంగా గత రెండు నెలలకు సంబంధించి జీతం సోమవారం అందుకున్నారు. స్కూల్ అసిస్టెంట్ దుర్గ, చిట్టిబాబు నెలకు రూ.55 వేల చొప్పున రెండు నెలల జీతం రూ.1.10 లక్షలు బ్యాంకు ఖాతాకు జమ కావడంతో హర్షం వ్యక్తం చేశారు.

ఏళ్లుగా గోదాముల్లోనే.. సీజ్ చేసిన రేషన్ బియ్యం..!

రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న సమయంలో స్థానిక అధికారులు దాడులు నిర్వహించి సీజ్ చేసిన బియ్యం నిల్వలు నాలుగేళ్లుగా గోదాముల్లో ముక్కిపోతూ అక్కరకు రాకుండా ఉంటున్నాయి. రేఖవానిపాలెం ప్రజాపంపిణీ సరకుల నిల్వల గోదాములోనే సుమారు 66 టన్నుల బియ్యం నిల్వలు పేరుకుపోయాయి. ఏళ్లతరబడి నిల్వఉండడంతో వినియోగానికి పనికిరావు. ఇలా జిల్లావ్యాప్తంగా సీజ్‌చేసిన బియ్యం నిల్వలు నిబంధనల ప్రకారం విక్రయిస్తే ప్రభుత్వానికి పెద్దఎత్తున ఆదాయం సమకూరనుంది. ఆ దిశగా ఉన్నతాధికారులు దృష్టిసారించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. **- న్యూస్‌టుడే, తుని గ్రామీణం**

రేఖవానిపాలెం ప్రజాపంపిణీ గోదాములో సీజ్‌చేసిన బియ్యం నిల్వలు

నడిసంద్రంలో బోటు మొరాయిస్తే గల్లంతే!

● గతంలో ఉప్పాడ, రంగూన్‌పేటకు చెందిన 12 మంది మత్స్యకారులు బోటుపై వేటకెళ్లారు. నడి సంద్రంలో ఇంజిన్ మరమ్మతులకు గురైంది. సముద్రంలో గాలివాటానికి ఆ బోటు ఎటుపోయిందో కూడా తెలియదు. చివరకు 12 రోజుల తర్వాత మత్స్యకారుల ఆచూకీ లభ్యమైంది.

● ఆర్నెల్ల క్రితం ఎనిమిది మంది మత్స్యకారులు వేటకెళ్లగా ఇంజిన్ చెడిపోయి బోటు నిలిచిపోయింది. వెంట తీసుకెళ్లిన ఆహార పదార్థాలు అయిపోవడంతో రోజులో ఒక్కపూట మాత్రమే తింటూ ఆరోగ్యం క్షీణించి ఒడ్డుకి చేరుకున్నారు.

● ఇటీవల ఇక్కడి మత్స్యకారులు తమిళనాడు, కేరళ వెళ్లి అతి కష్టం మీద వేట విధానాలను పరిశీలించి వచ్చారు. తమిళనాడులో మాదిరిగా మెకనైజ్డు బోట్లకు రెండు ఇంజిన్లు అవసరమని అంటున్నారు.

తమిళనాడు తరహాలో రెండు ఇంజిన్లతో మేలు

న్యూస్‌టుడే – కొత్తపల్లి

తమిళనాడులో రెండు ఇంజిన్లు ఉన్న బోటు

సముద్రంలోకి వెళ్లి వేటాడిన చేపలు తెచ్చుకుని అమ్ముకుంటేగానీ మత్స్యకారులకు జీవనం గడవదు. వీరు సముద్రంలోకి వెళ్లి తిరిగి వచ్చే వరకు నమ్మకం లేని జీవితాలుగా మారాయి. విపత్తులు, కెరటాల ఉద్ధృతి తదితర కారణాల వల్ల ప్రమాదాలు చోటుచేసుకుని మత్స్యకారులు గల్లంతు, ప్రాణాలు కోల్పోవడం వంటివి మనకు తెలిసిందే. నడిసంద్రంలో బోటుకు ఉన్న ఇంజిన్లు మరమ్మతులకు గురైతే అది ఎటుపోతుందో తెలియని పరిస్థితి అప్పుడప్పుడూ వారు ఎదుర్కొంటుంటారు. గతంలో ఇలా ఇంజిన్లు మొరాయించిన ఘటనల్లో బోట్లు ఒడిశా, పూరీ తదితర ప్రాంతాలకు వెళ్లిపోయాయి. ఎన్నో రోజుల తర్వాత మత్స్యకారులు స్వగ్రామాలకు చేరుకున్నారు.

కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో..

కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో బోట్లకు రెండు ఇంజిన్లు ఉంటాయి. ఒక ఇంజిన్ చెడిపోయినా రెండో దాన్ని వినియోగించి సురక్షితంగా ఒడ్డుకు చేరుకుంటారు. మన రాష్ట్రంలో ఈ విధానం లేకపోవడంతో మత్స్యకారుల గల్లంతు సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఇక్కడ కూడా రెండు ఇంజిన్ల విధానం పాటిస్తే సముద్రంలోకి వెళ్లిన మత్స్యకారులు ధైర్యంగా ఉండొచ్చని మత్స్యశాఖ అధికారులు చెబుతున్నారు. ఉదయం వేటకెళ్లి సాయంత్రానికి వచ్చే చిన్నపాటి పడవలకు రెండు ఇంజిన్ల అవసరం ఉండదు. రోజుల తరబడి సముద్రంలో ఉండే మోటారు బోట్లు, మెకనైజ్డ్ బోట్లకు తప్పనిసరిగా రెండు ఇంజిన్లు ఉంటే మంచిది.

జిల్లాలో ఇదీ పరిస్థితి..

మత్స్యకార కుటుంబాలు	30 వేలు
సముద్రంపై ఆధారపడినవి	25 వేలు
సంప్రదాయ బోట్లు	419
మోటారు బోట్లు	3802
మెకనైజ్డ్ బోట్లు	489

ప్రత్యేక మండల ఏర్పాటు ఐటీడీఏలో విలీనానికి హామీ

పెదమల్లాపురంలో పర్యటించిన ఎస్టీ కమిషన్ ఛైర్మన్ ఎన్.బొజ్జిరెడ్డి

వినతిపత్రాలు అందుకుంటున్న ఎస్టీ కమిషన్ ఛైర్మన్

శంఖవరం, న్యూస్‌టుడే: పెదమల్లాపురం మండల కేంద్రంగా ఐటీడీఏ ఏర్పాటుతోపాటు పలు ప్రధాన సమస్యలతో 59 గిరిజన గ్రామాల ప్రజలు నిత్యం పోరాడుతున్న విషయం తెలిసిందే. గత నెలలో ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌ను సైతం ఇక్కడి ప్రాంత వాసులు కలిసి తమ సమస్యలను తెలుపుతూ వినతిపత్రం అందజేశారు. మంగళవారం ఆయన పెదమల్లాపురంలో పర్యటించారు. గిరిజనులు ఏర్పాటు చేసిన సమావేశంలో పెదమల్లాపురం కేంద్రంగా ప్రత్యేక మండలం ఏర్పాటుతో పాటు ఐటీడీఏలో విలీనానికి హామీ ఇచ్చారు. ఏకలవ్య పాఠశాల, జూనియర్ కళాశాల, 108 వాహనం వంటివి త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. మైనింగ్ వల్ల గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి కచ్చితంగా పరిష్కరిస్తామన్నారు. గిరిజన సంప్రదాయ నృత్యాలను తిలకించారు. ఎంపీడీవో కిశోర్, తహసీల్దార్ తాతారావు, సభ్యులు బాలరాజు, ముసలయ్య, రౌతులపూడి ఎంపీపీ రాజ్యలక్ష్మి, సర్పంచి గుండు నాగదేవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు క్రాస్‌కంట్రీ ఛాంపియన్‌షిప్

పెద్దాపురం: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ఏపీ రాష్ట్ర క్రాస్‌కంట్రీ ఛాంపియన్‌షిప్-2025 నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు టీవీఎస్ రంగరావు తెలిపారు. ఈ పోటీల్లో వివిధ జిల్లాల నుంచి 400 మంది క్రీడాకారులు పాల్గొంటారన్నారు. అండర్ 16, 18, 20 బాలబాలికలు, 20 సంవత్సరాలు దాటిన మహిళలు, పురుషుల విభాగాల్లో 2 కేఎం, 4 కేఎం, 6 కేఎం, 8కేఎం, 10 కేఎం పరుగు పోటీలు లూథరన్ పాఠశాల నుంచి ప్రారంభమై కట్టమూరు రహదారి వరకు సాగుతాయన్నారు. ఎంపికైన క్రీడాకారులు జనవరిలో రాంచీలో జరిగే జాతీయస్థాయి పోటీలకు హాజరవుతారన్నారు.

అంతరపంట.. ఆదాయమేనంట

న్యూస్‌టుడే, ఆత్రేయపురం

బొప్పాయి తోటలో భూపతిరాజు వెంకట సుబ్బరాజు

ఉద్యాన శాస్త్రవేత్తల సూచనలు, సలహాలతో పాటు తన అనుభవం జోడించి తక్కువ పెట్టుబడితో బొప్పాయి సాగు చేసి లాభాలు ఆర్జిస్తున్నారు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ఉచ్చిలి గ్రామానికి చెందిన **భూపతిరాజు వెంకట సుబ్బరాజు.** రసాయన ఎరువుల వాడకం గణనీయంగా తగ్గించి కంపోస్టు, ఇతర సేంద్రియ ఎరువులు వాడి భూమిని సారవంతం చేశారు. పసుపులో అంతర పంటగా బొప్పాయి వేశారు. పసుపు తీత అయ్యాక బొప్పాయి పంట చేతికొస్తోంది.

పెట్టుబడులు.. లాభాలు

సమాన దూరం ఉండేలా ఎకరాకు 250 మొక్కలు నాటారు. తెగుళ్ల నివారణకు, గొప్పులు తవ్వడానికి, కలుపు తీయడానికి, వాటి సంరక్షణకు కలిపి మొత్తం రూ.70 వేలు వెచ్చించారు. 8 నెలలకు పంట చేతికొచ్చింది. ఒక్కో చెట్టు నుంచి 40 కిలోల వరకు దిగుబడి వచ్చింది. మొత్తం మీద రూ.1.80 లక్షల వరకు ఆదాయం వచ్చింది. పెట్టుబడి రూ.40 వేలు పోను రూ.1.40 లక్షలు ఆదాయం వచ్చింది. ముందుగా వేసిన పసుపు పంట ద్వారా ఖర్చులు పోను రూ.లక్ష వరకు ఆదాయం వచ్చింది.

స్ఫూర్తి

ఏటా పంటమార్పిడి

తోటలో నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటారు. బొప్పాయి సాగుకు డ్రిప్ ఇరిగేషన్ మంచి ఉపయోగకారిగా ఉంటుంది. ఏటా పంటమార్పిడి పద్ధతులు అవలంబిస్తుంటారు. కంద పంట సాగులో అధిక దిగుబడులు సాధించినందుకు త్రివేంద్రం దుంప పంటసాగు పరిశోధన స్థానం అధికారుల నుంచి నాలుగేళ్ల క్రితం ఆదర్శ రైతు అవార్డు అందుకున్నారు.

సాగులో నూతన ఒరవడి

లక్ష్మణ ఫలం చెట్ల పెంపకం

రావులపాలెం గ్రామీణం: మెట్టకు దీటుగా మైదాన ప్రాంతంలో కూడా లక్ష్మణ ఫలం సాగు చేయొచ్చని నిరూపిస్తున్నారు రావులపాలెం మండలం రావులపాడుకు చెందిన యాదవరెడ్డి నెక్కంటి ధనశేఖర్. తండ్రి అమ్మిరెడ్డితో కలిసి రెండేళ్ల క్రితం కడియపు లంక నుంచి 50 మొక్కలు తెచ్చి నాటారు. గతేడాది మొదటి దశలో కొంత మేర కాయలు రాగా ప్రస్తుతం పూర్తిస్థాయిలో పూత దిగింది. ఈ ఫలానికి మార్కెట్లో డిమాండ్ ఉండటంతో చెన్నై, కేరళ వంటి ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటారు. ఒక కాయ కేజీ నుంచి రెండు కేజీల వరకు బరువు ఉంటుంది. డిమాండ్ బట్టి కేజీ రూ.300-400 వరకు ధర పలుకుతుంది. ఒక చెట్టు ఏడాదికి సుమారు 40 వరకు కాయలు దిగుబడి ఇస్తుంది. దీనిద్వారా ఖర్చులు పోను ఒక చెట్టు ద్వారా ఏడాదికి రూ.9 వేల వరకు ఆదాయం వస్తుందని రైతు చెబుతున్నారు.

పొగాకు తోటలో పురుగు నివారిద్దాం

గోపాలపురంలో వర్జీనియా పొగాకు తోట

గోపాలపురం, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని పలు గ్రామాల్లో వర్జీనియా పొగాకు నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే 90 శాతం పైబడి పూర్తైంది. మొక్కలు పెద్దవయ్యే సమయంలో తోటలకు పురుగులు పట్టే అవకాశం ఉంది. సరైన యాజమాన్య పద్ధతులు పాటించకుంటే వీటి ఉద్ధృతి వల్ల రైతు నష్టపోయే పరిస్థితి ఉందని... నాట్లు వేసిన తరువాత తోట చుట్టూ బంతి మొక్కలు నాటుకుంటే రెక్కల పురుగులు పొగాకుపై కాకుండా బంతి పువ్వులపై గుడ్లు పెడతాయి. హెక్టారుకు 12 చొప్పున లింగాకర్షక బుట్టలు పెట్టాలి. లద్దె పురుగు నివారణకు వేపగింజల కషాయాన్ని లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 5 ఎస్‌జీ పది లీటర్ల నీటికి 5 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలి. శనగపచ్చ పురుగుల ఉద్ధృతి ఎక్కువగా ఉంటే ఫ్లూబెండియమైడ్ 480 ఎస్‌సీని 2.5 మి.లీ.ను పది లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఈ నెల చివరి వారం, జనవరి మొదటి వారం నాటికి కొన్ని పొలాల్లో పొగాకు రెలుపులు మొదలవుతాయి.

రైతేరాజు

విత్తనశుద్ధితో ప్రయోజనాలు

తెలుసుకుందాం..

నల్లజర్ల, న్యూస్‌టుడే: ప్రస్తుతం దాళ్వా వరిసాగుకు రైతులు సమాయత్తమవుతున్నారు. ఈ క్రమంలో ముందుగా విత్తనశుద్ధి చేయడం ద్వారా నేల నుంచి సంక్రమించే తెగుళ్లు, పురుగుల నుంచి పంటను రక్షించుకోవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం (వెంకట్రామన్నగూడెం) ప్రధాన శాస్త్రవేత్త విజయలక్ష్మి పేర్కొన్నారు. ప్రధానంగా అగ్గితెగులు, మాగుడు తెగులు నివారించుకోవచ్చు. మొలక దశలో కీటకాలు, రసంపీల్చే పురుగుల బారి నుంచి పంటను సమర్థంగా రక్షిస్తుంది. శుద్ధి చేసిన విత్తనాలు త్వరగా ఏకరీతిగా మొలకెత్తుతాయి. దీనివల్ల ఆరోగ్యకరమైన మొక్కలు వస్తాయి. తొలిదశలో ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకుని బలంగా పెరగడానికి సహాయపడతాయి. పంట ఆరోగ్యంగా పెరగడం వల్ల పెట్టుబడి తగ్గి అధిక, నాణ్యమైన దిగుబడి సాధించొచ్చు.

విత్తనశుద్ధి చేసిన ధాన్యం

గంగలకుర్రులో వరి దుబ్బులకు నిప్పు

కాల్చేయొద్దు.. కలియదున్నండి

మీ కోసం

అంబాజీపేట, న్యూస్‌టుడే: వరి పంటను కోసిన తరువాత మిగిలిన దుబ్బులను చాలా మంది నిప్పు పెడుతున్నారు. ఇలా కాల్చకుండా కలియదున్నాలని అంబాజీపేట వ్యవసాయాధికారి కె.దుర్గాప్రసాద్ సూచించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలో కర్బన శాతం తగ్గిపోతుంది. నేల ఉపరితలం నుంచి లోపలి వరకు 8 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగి పంటకు మేలుచేసే బ్యాక్టీరియా, ఫంగస్ నాశనమవుతాయి. కార్బన్‌డైఆక్సైడ్, మీథేన్, నైట్రస్ వెలువడి వాతావరణంలో వేడి అధికమవుతుంది. ఒక టన్ను పంట వ్యర్థాలను కాల్చడం వల్ల నేల ఉపరితలంలో 5 కిలోల నత్రజని, 2 కిలోల భాస్వరం, 2.5 కిలోల పొటాష్, కిలో సేంద్రియ కర్బనం నష్టపోతాం. రైతులు దీన్ని దృష్టిలో ఉంచుకుని వరిదుబ్బులను కాల్చకుండా కలియదున్నాలి.

కౌశల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కాకినాడ నగరం: ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన కౌశల్ పోటీల్లో విద్యార్థులు ప్రతిభచూపి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. జిల్లా వ్యాప్తంగా 3,084 మంది పాల్గొన్నారు. ప్రథమ స్థానం రూ.1500, ద్వితీయ స్థానం పొందిన వారికి రూ.1000ను మంగళవారం డీఈవో రమేష్ అందజేశారు. వీరు 27న తిరుపతిలో రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. ***విజేతలు వీరే..*** ● క్విజ్ ప్రథమ: ఎండీ ఆఫియా(పీఆర్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, కాకినాడ), జి.విజయలక్ష్మి, వి.కుసుమ (జడ్పీ ఉన్నత పాఠశాల పెద్దనపల్లి) ● ద్వితీయ: కె.శివగణేష్ (జడ్పీ ఉన్నత పాఠశాల, ఇంజరం), డీఎల్‌వీ ఎన్ఎస్ లహరి (ఏపీ మోడల్ స్కూల్, శంఖవరం), కె.కిషోర్ (జడ్పీ ఉన్నత పాఠశాల, తేటగుంట) ● పోస్టర్ ప్రజంటేషన్ - ప్రథమ: జి.మేఘన (సీతారామపురం, తుని, పీజీవీ ఆశ (ఏపీ మోడల్ స్కూల్, శంఖరం) ● ద్వితీయ:కె.గణేష్ (జడ్పీ పాఠశాల సర్పవరం), సీహెచ్ లోహిత (ఎ.కొత్తపల్లి) ● రీల్స్ - ప్రథమ: ఎం.లక్ష్మిపూర్ణియ (జడ్పీ పాఠశాల, నాయకంపల్లి) ● ద్వితీయ: ఎన్.తేజస్విని (జడ్పీ పాఠశాల, పవర).

విజేత విద్యార్థులతో అధికారులు

బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India BOI మధురానగర్ బ్రాంచ్

డి నెం.65-9-9B, జిపిటి రోడ్డు, మెహర్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా-533003.

ఫోన్: 0884-2375722, ఇ-మెయిల్: Madhuranagar.Visakhapatnam@bankofindia.bank.in

స్వాధీనత ప్రకటన

అపెండెక్స్-IV రూల్ నెం.8(1) (స్థిరాస్తి కొరకు)

[illegible]

స్థిరాస్తి వివరములు

[illegible]

తేది: 20.12.2025 సం/- అధీకృత అధికారి,

ప్రదేశం: కాకినాడ బ్యాంక్ ఆఫ్ ఇండియా

శాస్త్రీయ దృక్పథంతోనే సమస్యలకు పరిష్కారం

బహుమతులు అందుకున్న రాష్ట్రస్థాయి చెకుముకి విజేతలు

సాంబమూర్తినగర్ (కాకినాడ), న్యూస్‌టుడే: శాస్త్రీయ దృక్పథంతోనే సమాజంలోని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి అన్నారు. జేవీవీ ఆధ్వర్యంలో జేఎన్‌టీయూకేలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాల ముగింపు మంగళవారం నిర్వహించారు. జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు కేఎస్ లక్ష్మణరావు, తవ్వా సురేష్, డా.కాదా వెంకటరమణ, సీ పోర్టు సీవోవో ఎం.మురళీధర్, 'కోరమండల్' ప్రతినిధి వంశీకృష్ణ, జీఎస్‌హెచ్‌పీ వర్మ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు..

క్విజ్, రాత పరీక్ష తదితర పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు డీఈవో పి.రమేష్, లక్ష్మణరావు బహుమతులు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో కర్నూలు జిల్లాకు చెందిన ఏపీజే అబ్దుల్ కలాం మున్సిపల్ పాఠశాల ప్రథమ, గుంటూరు శ్రీనరసింహ పాఠశాల ద్వితీయ, శ్రీసత్యసాయి జిల్లా బుదిరెడ్డిపల్లి జడ్పీహెచ్ఎస్ బాలికోన్నత పాఠశాల తృతీయ స్థానంలో నిలిచాయి. ప్రైవేటు పాఠశాలల విభాగంలో దిఎతేనా స్కూల్ ప్రథమ, శ్రీసాయి విజ్ఞాన్ స్కూల్ ద్వితీయ, కాకినాడ ఆదిత్యపాఠశాల తృతీయస్థానం సాధించాయి.

5 కిలోల కణితి తొలగింపు

తుని పట్టణం, న్యూస్‌టుడే: తుని పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మహిళకు వైద్యులు శస్త్రచికిత్స చేసి 5 కిలోల బరువైన కణితిని తొలగించారు. పాయకరావుపేట మండలం దేవవరానికి చెందిన 55 ఏళ్ల మహిళ అండాశయం క్యాన్సర్ కణితితో బాధపడుతున్నారు. రాహుల్ లాప్రోస్కోపిక్ మెటర్నిటీ ఆసుపత్రి వైద్యుడు ఏ.వి.రమణ ఆమెకు మంగళవారం శస్త్ర చికిత్స చేసి కణితిని తొలగించారు. శస్త్రచికిత్సకు సుమారు మూడున్నర గంటలు సమయం పట్టిందని వైద్యులు తెలిపారు.

పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించండి

మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ బిందుమాధవ్

మసీదుసెంటర్(కాకినాడ): జిల్లాలోని పోలీసుస్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న వివిధ కేసులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ అన్నారు. మంగళవారం కార్యాలయంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్‌హెచ్‌వోలతో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా నిరంతరం నిఘా ఉంచాలని చెప్పారు. క్రైం డిటెక్షన్‌లో ప్రతిభ చూపిన పోలీసు అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఎస్‌డీపీవో మనిష్ దేవరాజ్ పాటిల్, ఏఆర్ ఏఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బీ డీఎస్పీ కేవీ సత్యనారాయణ, డీఎస్పీ శ్రీహరిరాజు, కార్యాలయ అడ్మినిస్ట్రేటర్ ఎంఎస్ మూర్తి పాల్గొన్నారు.

అన్నవరం ఆలయానికి నెయ్యి సరఫరాకు టెండర్లు ఖరారు

కేజీ రూ. 639.90కు ఇచ్చేలా ముందుకొచ్చిన సంగం డెయిరీ

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం ఆలయంలో ప్రసాదం, మహా నివేదనకు అవసరమైన స్వచ్ఛమైన ఆవు నెయ్యి సరఫరాకు ఎట్టకేలకు టెండర్లు ఖరారయ్యాయి. కేజీ నెయ్యి రూ. 639.90కు సరఫరా చేసేందుకు సంగం డెయిరీ టెండర్లు దాఖలు చేయగా, రూ. 660కు విజయ డెయిరీ ముందుకొచ్చింది. దీంతో తక్కువ ధరకు సరఫరా చేయడానికి ముందుకొచ్చిన (లోయస్టు టెండరు) సంగం డెయిరీకి అధికారులు అనుమతి ఇవ్వనున్నారు. నెయ్యిని ఈప్రొక్యూర్‌మెంట్‌లో టెండర్లు ద్వారా కొనుగోలు చేయాలని జులై 23న దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాలిచ్చారు. నాలుగు నెలలు గడిచినా టెండర్లు పిలవకుండా కొటేషన్ పద్ధతిలో కొనుగోలు చేయడంపై ఉన్నతాధికారులు గత ఈవోపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో హుటాహుటిన ఆరునెలల కాలానికి (జనవరి 1 నుంచి 2026 జూన్ 30 వరకు) ఆవు నెయ్యి సరఫరాకు గత నెల 30న టెండర్లు పిలిచారు. సంగం, విజయ డెయిరీలు దాఖలు చేసిన టెండర్లను మంగళవారం తెరచి పరిశీలించారు. దేవస్థానానికి నెలకు సుమారు 20 వేల కేజీల నెయ్యి అవసరం అవుతుందని అంచనా.

రిపబ్లిక్ డే పెరేడ్‌కు ఎంపిక

శ్వేత

తుని: వచ్చే రిపబ్లిక్ డే పెరేడ్‌కు డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎంపికైనట్లు శ్రీప్రకాష్ అనుబంధ స్పేసెస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.రామకృష్ణారెడ్డి తెలిపారు. విద్యార్థిని తుంపాల శ్వేత ఎన్‌సీసీ 3వ ఆంధ్రా బాలికల బెటాలియన్ నుంచి దిల్లీలో జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొంటుందన్నారు. ఇప్పటి వరకూ తమ విద్యార్థులు 11 మంది ఆర్మీ పెరేడ్‌కు ఎంపికయ్యారన్నారు. విద్యార్థిని శ్వేతను విద్యాసంస్థల అధినేత సీహెచ్‌వికె నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సీహెచ్ విజయ్‌ప్రకాష్, అధ్యాపకులు అభినందించారు.

విద్యార్థుల్లో దేశభక్తి పెంచేలా వీర బాలదివస్

వివరాలు తెలియజేస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు బిక్కిన, కార్యక్రమ రాష్ట్ర కన్వీనర్ పెద్దిరెడ్డి రవికిరణ్ తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: భరతమాత స్వేచ్ఛ, సంస్కృతి రక్షణ కోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన సిక్కుల పదో గురువు గురుగోవిందసింగ్ కుమారులు బాబా జోరావర్‌సింగ్, బాబా ఫతేసింగ్ ధైర్య సాహసాలు, త్యాగనిరతిని నేటి తరానికి తెలియజేసే సంకల్పంతో 27 వరకూ వీర బాల దివస్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు భాజపా జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు తెలిపారు. రామారావుపేటలోని భాజపా కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దేశభక్తి పెంచేలా వారం రోజులు పాఠశాలలు, కళాశాలల్లో.. ఆ చిన్నారుల త్యాగనిరతిని వివరిస్తూ సభలు, సమావేశాలు, ఫొటో ఎగ్జిబిషన్లు నిర్వహిస్తామన్నారు. వీర బాల దివస్ కార్యక్రమ రాష్ట్ర కన్వీనర్ పెద్దిరెడ్డి రవికిరణ్, జిల్లా కన్వీనర్ కె.సాయికుమార్ యాదవ్‌లు కార్యక్రమాల వివరాలు తెలియజేశారు. కో కన్వీనర్లు జ్యోతుల రాజేష్, గోడి సత్యవతి, ఏ.వీరమోహనరావు, లక్ష్మీసారథి, యార్లగడ్డ రాంకుమార్, రవీంద్ర పాల్గొన్నారు.

దుకాణంలో రూ.60 లక్షల చోరీ

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఓ దుకాణంలో ఉంచిన సుమారు రూ.60 లక్షలు చోరీకి గురైన ఘటనపై కాకినాడ ఒకటో పట్టణ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. హితేష్‌రాజ్ పురోహిత్ స్థానిక గంజాంవారివీధిలో అన్నపూర్ణ మార్కెటింగ్ పేరుతో బియ్యం హోల్‌సేల్ దుకాణం నిర్వహిస్తున్నారు. వచ్చే జనవరిలో వ్యాపారం ఎక్కువగా ఉంటుందని పంజాబ్ నుంచి బాస్మతి రైస్‌ను దిగుమతి చేసుకోవడానికి నిర్ణయించారు. దుకాణంలో అమ్మకం ద్వారా వచ్చిన డబ్బులతో పాటు అతని స్నేహితులు, రాజమహేంద్రవరంలోని బంధువుల నుంచి తీసుకున్న నగదు మొత్తం రూ.60 లక్షలు సోమవారం బ్యాంకులో జమ చేయడానికి తెచ్చారు. పని ఒత్తిడితో వెళ్లలేక దుకాణంలోనే ఉంచేసి, రాత్రి తాళాలు వేసి వెళ్లిపోయారు. హితేష్ రాజ్ మంగళవారం ఉదయం 9 గంటలకు షాపు తెరవడానికి వచ్చి చూడగా తాళాలు పగలకొట్టి ఉన్నాయి. లోపలకు వెళ్లి చూడగా క్యాష్ కౌంటర్‌లో ఉంచిన నగదు లేదు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఓ వ్యక్తి ముఖానికి మాస్కు ధరించి చోరీ చేయడం సీసీ కెమెరాల్లో రికార్డయిందని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఇటీవల చోరీలు ఎక్కువయ్యాయని, పోలీసులు నిఘా పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	17,000
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	135-00
రిటైల్ లైవ్	162-00
డ్రెస్డ్	235-00
స్కిన్‌లెస్	267-00

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph :81422 92071.

బంగారం బ్యాంకుల్లో, ముత్తూట్, మణప్పురం ఏ ప్రైవేట్‌సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్‌క్యాష్ ✆ 9849138626

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీకి పర్సనల్‌లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ 7386201191

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, Saripalli Rajendra, W/o. Vithanala Appa Rao, R/o:17-6-12, 1st St. Sanjay Nagar, Kakinada, Kakinada Dist. A.P. I have changed my name after marriage From Saripalli Rajendra (old name) to Vithanala Indira (new name) for all record purposes.

JOBS

జై గణేష్ సెక్యూరిటీ తణుకులో విజిలెన్స్ ఆఫీసర్ 7గురు(Ex Service only) జీతం:28,000/- గన్ మేన్ 3 మెంబర్స్ జీతం: 33,000/- వయసు 50సం||లోపు, PF & ESI W/H, 8 గం|| డ్యూటీ ✆ 95818 58667

కాకినాడ జిల్లాలో MNC లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థకు, న్యూఏజెంట్స్ రిక్రూట్‌మెంట్ చేయడానికి 2సం|| మార్కెటింగ్ అనుభవం కలిగిన ఫీల్డ్‌ఎగ్జిక్యూటివ్స్ (M/F) (ఫుల్/పార్ట్ టైం), టెలికాలర్(F)-1 ఫుల్ టైం కావలెను. 9515238261

రాజు న్యూరో హాస్పిటల్, రాజమండ్రినందు పనిచేయుటకు హాస్పిటల్ సూపర్‌వైజింగ్‌లో అనుభవం కలిగిన ★సూపర్‌వైజర్లు డే షిఫ్ట్ మరియు నైట్ షిఫ్ట్‌లోకి కావలెను. ✆ 9885396111

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-95 పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కాకినాడ

రైతుబజార్‌లో నిన్నటి కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్, న్యూస్‌టుడే: టమాట- 36, 38, వంకాయలు- 26, 36, 40, 46, బెండకాయలు- 58, పచ్చిమిర్చి- 42, 48, కాకరకాయ- 56, బీర- 60, 64, క్యాలీఫ్లవర్- 25, 30, క్యాబేజీ- 32, క్యారెట్- 28, దొండకాయలు- 42, బంగాళాదుంపలు- 22, 25, ఉల్లి- 28, 32, దోసకాయలు- 34, చిక్కుడు- 38, చేమదుంపలు- 30, బీట్‌రూట్- 28, కీరదోస- 36, బీన్సాయలు- 60, అల్లం- 68, క్యాప్సికం- 48, బొబ్బర్లు- 40, చిలకడదుంపలు- 35, ఒకటి చొప్పున అనపకాయ- 25, 30, పొట్లకాయ- 25, 30, అరటికాయ- 5, 7, మునగకాడ- 15, మామిడికాయ- 10, 15, నిమ్మకాయలు(డజన్) - 18, 24.

నగరంలో సినిమాలు

గాంధీనగర్: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- అవతార్ ఫైర్ అండ్ యాష్, అఖండ 2, దురంధర్, గుర్రం పాపిరెడ్డి, మిస్టీరియస్, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- అఖండ 2, ఫెయిల్యూర్ బాయ్స్, అవతార్ ఫైర్ అండ్ యాష్, రాజ్ వెడ్స్ రాంబాయి. లక్ష్మి- అఖండ 2, సత్యగౌరి - అవతార్ ఫైర్ అండ్ యాష్, తిరుమల- అఖండ 2, సీఅండ్‌సీ 1- అవతార్ ఫైర్ అండ్ యాష్, సీఅండ్‌సీ 2- మౌగ్లీ, శ్రీప్రియ - అవతార్ ఫైర్ అండ్ యాష్, పద్మప్రియ- అఖండ 2, సూర్య1(వాకలపూడి) - అఖండ 2, సూర్య 2.- అవతార్ ఫైర్ అండ్ యాష్.

క్రిస్మస్‌కు చర్చిల ముస్తాబు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: క్రిస్మస్ వేడుకలకు నగరంలోని పలు ప్రధాన చర్చిలు ముస్తాబవుతున్నాయి. విద్యుత్తు కాంతులతో ప్రకాశిస్తున్నాయి. జగన్నాథపురంలోని సెంటినరీ ఆంధ్రా బాప్టిస్ట్ చర్చి, బాలాజీచెరువు వద్ద క్రెగ్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చి, రామారావుపేటలోని సెయింట్ జాన్స్ లూథరన్ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

విద్యుత్తు వెలుగుల్లో క్రెగ్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చి

మహిళలకు చీరల పంపిణీ

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: క్రిస్మస్ సందర్భంగా శాస్త్రినగర్‌లో మంగళవారం మాజీ కార్పొరేటర్ వద్ది మణికుమార్.. నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మాజీ మంత్రి కురసాల కన్నబాబు, సిద్ధార్థనగర్, సురేష్‌నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు తోట సుబ్రహ్మణ్యం, గొల్లపల్లి సత్యనారాయణ(లాయర్ బుజ్జి), సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

సేవల్లో పారదర్శకతే లక్ష్యం

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

వాసుదేవరావు, డీడీవో

ముఖాముఖి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీరాజ్ శాఖలో పలు మార్పులు తెచ్చింది. రెవెన్యూ వ్యవస్థలో ఆర్డీవో స్థాయి మాదిరిగా పంచాయతీరాజ్‌లోనూ అదే మాదిరి వ్యవస్థను అమల్లోకి తెచ్చింది. డివిజన్ స్థాయిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి విభాగాల పర్యవేక్షణకు డీడీవోలను అధికారులుగా నియమించింది. వారికి ఆర్డీవోలకు ఉన్నట్లు ప్రత్యేక కార్యాలయాలను ఏర్పాటు చేశారు. కాకినాడ డీడీవోగా వి.వాసుదేవరావు నియమితులయ్యారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. వివిధ అంశాలపై డీడీవో 'న్యూస్‌టుడే'తో ముచ్చటించారు. వివరాలు ఆయన మాటల్లోనే..

సుపరిపాలన అందించేందుకే..

గ్రామాల్లో సుపరిపాలన అందించేందుకే కూటమి ప్రభుత్వం డీడీవోలకు ప్రత్యేక కార్యాలయాలను ఏర్పాటు చేసింది. గ్రామ పంచాయతీలు, వార్డు, గ్రామ సచివాలయాల్లో పాలనా పరమైన అంశాలను వేగవంతం చేయనున్నాం. ప్రజలకు అన్ని రకాల సేవలను పారదర్శకంగా అందేలా పర్యవేక్షిస్తాం. ప్రధానంగా ఉపాధి హామీ పనులను పూర్తిపారదర్శకంగా జరిగేలా పర్యవేక్షిస్తాం. అందరికీ సమప్రాధాన్యమిచ్చి పనులు దక్కేలా.. కుటుంబానికి వంద రోజులు పని కల్పించేలా చర్యలు తీసుకుంటాం.

సంపద కేంద్రాల సక్రమ నిర్వహణ..

గ్రామాలు, పట్టణాల్లో సంపద కేంద్రాల సక్రమ నిర్వహణకు చర్యలు తీసుకుంటాం. చెత్తను తడి, పొడిగా వేరు చేసి సేకరించేలా ప్రోత్సహిస్తాం. తడి చెత్త నుంచి ఎరువు తయారీకి చర్యలు చేపడతాం. పొడి చెత్తలో ప్లాస్టిక్, ఇనుము, ఇతర వ్యర్థాలను వేరుచేసి వాటిని విక్రయించటం ద్వారా ఆదాయాన్ని ఆర్జిస్తాం.

సచివాలయాల్లో సమన్వయం..

గ్రామ, వార్డు సచివాలయాల పర్యవేక్షణకు నూతనంగా డిప్యూటీ ఎంపీడీవోలను నియమించారు. వారిని ఎంపీడీవోలతో సమన్వయం చేస్తాం. అలాగే డిప్యూటీ ఎంపీడీవోల పరిధిలోని సచివాలయాల పూర్తి స్థాయి పర్యవేక్షణ బాధ్యతను వారికి అప్పగిస్తాం. అన్ని విభాగాల్లోను పనులు వేగవంతానికి ప్రత్యేక దృష్టి పెడతాం. ప్రజా ప్రతినిధులతోనూ సమీక్షలు నిర్వహించి, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటాం. పాలనా పరంగా ప్రతి 20 రోజులకు పర్యటనలు చేసి కలెక్టర్‌కు నివేదిస్తాం.

అక్రమాలు, ఆరోపణలపై విచారణ

పంచాయతీలు, మండల పరిషత్‌లు, గ్రామ, వార్డు సచివాలయాలకు సంబంధించి అక్రమాలు, అవినీతి ఆరోపణలపై విచారణ చేపడతాం. ప్రతి ఆరు నెలలకు మండల పరిషత్ కార్యాలయాలను తనిఖీ చేస్తాం. విచారణ నివేదికలను కలెక్టర్, సీఈవో, డీపీవోలకు నివేదిస్తాం.

కాకినాడ డీడీవో పరిధిలో ఇవీ లెక్కలు..

మండలాలు: 9 (గొల్లప్రోలు, కాజులూరు, కాకినాడ, కరప, పెదపూడి, పిఠాపురం, సామర్లకోట, తాళ్లరేవు, యు.కొత్తపల్లి

పుర, నగర పాలికలు..: కాకినాడ నగరపాలక సంస్థ, సామర్లకోట, పిఠాపురం పురపాలక సంఘాలు, గొల్లప్రోలు నగర పంచాయతీ.

మొత్తం పంచాయతీలు: 351
వార్డు సచివాలయాలు: 172
సిబ్బంది: 3,262 మంది

బలరాముడిగా వేణుగోపాలుడు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకుని నగరంలోని వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దేవాలయం వీధిలోని వేణుగోపాలస్వామి ఆలయంలో దశావతార అలంకారాల్లో భాగంగా మంగళవారం స్వామి బలరామావతారంలో దర్శనమిచ్చారు. మెయిన్‌రోడ్డు రామాలయంలో రాముడిని పరశురామావతారంలో అలంకరించారు.

బలరామావతారంలో దర్శనమిస్తున్న వేణుగోపాలస్వామి

తెదేపా మరింత బలోపేతం

సర్పవరం, న్యూస్‌టుడే: జిల్లా తెదేపా అధ్యక్షుడిగా జ్యోతుల నవీన్, కార్యదర్శిగా పెంకే శ్రీనివాసబాబాను మళ్లీ నియమించడం ద్వారా పార్టీ మరింత బలోపేతం అవుతుందని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి అన్నారు. మంగళవారం వలసపాకల కార్యాలయంలో నవీన్, బాబాను అనంతలక్ష్మి, సత్యనారాయణ మూర్తి సత్కరించి అభినందించారు.

ప్రజల సంక్షేమమే ధ్యేయం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు వార్డుల్లో ప్రజాదర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు. మంగళవారం ఉదయం రేచర్లపేటలోని 4, 5, 6, 7, 8 డివిజన్లు, మధ్యాహ్నం పర్లోవపేట ఏఎంజీ పాఠశాలలో 9, 10, 11, 12, 13 డివిజన్లకు సంబంధించి ప్రజా దర్బార్‌ను నిర్వహించారు. నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ, అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, తదితర అధికారులతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండబాబు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కొన్ని సమస్యలను అక్కడిక్కడే అధికారులను ఆదేశించి పరిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెదేపా, కూటమి పార్టీ నాయకులకు ఎన్నికల వరకే రాజకీయాలన్నారు. తరవాత ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయమని చెప్పారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఆయా డివిజన్ల పార్టీ నాయకులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కొండబాబు

పదిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

కాకినాడ నగరం: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతి పాఠశాల నూరు శాతం ఫలితాలు సాధించే దిశగా పనిచేయాలని జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) పిల్లి రమేష్ కోరారు. స్థానిక సమగ్ర శిక్ష సమావేశ మందిరంలో మంగళవారం డీవైఈవోలు, ఎంఈవోలతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. డీఈవో మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో వంద రోజుల ప్రణాళిక పక్కాగా అమలు కావాలన్నారు. రోజువారీ, వారంతపు పరీక్షలు సక్రమంగా నిర్వహించటంతో పాటు ఆయా పరీక్షల్లో వచ్చిన మార్కుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని చెప్పారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. డీసీఈబీ కార్యదర్శి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటారు.. బహుమతులు అందుకున్నారు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో కళాశాల స్థాయి ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. జాతీయ, అంతర్జాతీయ సంఘటనలు, నియామకాలు-రాజీనామాలు తదితర అంశాలపై నిర్వహించిన క్విజ్, జనరల్ నాలెడ్జ్ పోటీలో విద్యార్థినులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. కె.కావ్య ప్రథమ, జి.లీలా లహరి ద్వితీయ, బి.మేఘన తృతీయ బహుమతులు సాధించారు. ప్రిన్సిపల్ సిహెచ్ఎన్ మూర్తిరాజు, అధ్యాపకులు దుర్గాప్రసాద్, సత్యశ్రీదేవి, ధనకృష్ణారావు విజేతలకు బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు.

పరీక్ష రాస్తున్న విద్యార్థులు

విజేతలతో ప్రిన్సిపల్ మూర్తిరాజు, అధ్యాపకులు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ గొడారిగుంటలోని మదర్‌థెరిసా నగరపాలకోన్నత పాఠశాలలో మంగళవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో పాఠశాలస్థాయి ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. జాతీయ, అంతర్జాతీయ సంఘటనలు, నియామకాలు-రాజీనామాలు తదితర అంశాలపై నిర్వహించిన క్విజ్, జనరల్ నాలెడ్జ్ పోటీలో విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. పీడీ మణికంఠసాయి ప్రథమ, ఎస్‌కే కరీమున్నీసా ద్వితీయ, జె.మున్నా తృతీయ బహుమతులు సాధించారు. హెచ్ఎం ఎస్‌వీఎల్ రాజు, జి.మల్లికార్జున రావు, ఎండీ అఫ్సర్‌జహా విజేతలకు బహుమతులు అందజేశారు.

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో హెచ్ఎం ఎస్‌వీఎల్ రాజు, మల్లికార్జునరావు, అఫ్సర్ జహా

సామాజిక స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నగర పరిధిలో సామాజిక స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ హెచ్చరించారు. మంగళవారం ఆయన దుర్గా విద్యుత్ నగర్‌లో ఆక్రమణలకు గురైన సామాజిక స్థలాలను పరిశీలించారు. వాటి వద్ద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఆక్రమణలు ఖాళీ చేయకుండా ఉన్నవారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదనపు కమిషనర్ సుధాకర్, డీసీపీ కృష్ణారావు, ఏసీపీ శ్రీధర్, పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డు ఏర్పాటుచేసిన కమిషనర్ సత్యనారాయణ, అదనపు కమిషనర్ సుధాకర్ తదితరులు

కాలనీల్లో సదుపాయాల కల్పనకు కృషి

సర్పవరం :కార్పొరేషన్ పరిధిలోని కాలనీల్లో రహదారులు, మురుగు కాలువలు తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. కాకినాడ అర్బన్ 2వ డివిజన్ దుర్గా విద్యుత్తు నగర్‌లో మంగళవారం ఆయన అధికారులతో కలసి పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. కాలనీ సంఘం అధ్యక్షుడు కృష్ణమూర్తి, కార్యదర్శి వీవీఎస్ మూర్తి పాల్గొన్నారు.

రోడ్డెక్కిన మురుగు

కాకినాడ గాంధీనగర్ నగరపాలకోన్నత పాఠశాల వద్ద మురుగు నీరు రోడ్డుపైకి పారడంతో ప్రజలు రాకపోకల సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రాంతంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాఠశాలలో ఉన్న మరుగుదొడ్ల నుంచి వాడుక నీరంతా ఇలా నిత్యం రోడ్డుపైకి వస్తోందని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. —న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

అల్లుకున్న నిర్లక్ష్యం

కాకినాడ శ్రీనగర్ ప్రధాన రహదారి పక్కన విద్యుత్తు స్తంభానికి పిచ్చి మొక్కలు, తీగలు అలుకున్నాయి. గాలికి మొక్కలు.. విద్యుత్తు తీగలకు తగిలి నిప్పురవ్వలు వస్తున్నాయని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు దీపానికి అవి అడ్డుగా ఉండడంతో వెలుతురు లేక చీకట్లు అలముకుంటున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, మసీదు సెంటర్

అధ్వానంగా రహదారి

కాకినాడ టుటౌన్ సమీపంలోని ప్రధాన రహదారి అధ్వానంగా దర్శనమిస్తోంది. రోడ్డుపై మరమ్మతులు చేపట్టి, పైపైన పూడ్చి వదిలేశారు. దాంతో వాహనదారులు ఆ రహదారిపై రాకపోకలు సాగించేందుకు ఇక్కట్లు పడుతున్నారు. ఇరుకు రహదారి కావడంతో ట్రాఫిక్ సైతం అంతరాయం ఏర్పడుతోంది. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, మసీదు సెంటర్

వృథా.. పట్టించుకోకపోతే ఎలా?

కాకినాడ శశికాంత్‌నగర్ వాటర్ ట్యాంకుల రహదారిలో ఓ విద్యుత్తు స్తంభం వద్ద తాగునీరు నిత్యం వృథాగా పోతోంది. పైపులైన్ల కింద భాగాన లీకేజీ ఏర్పడటంతో పెద్దఎత్తున నీరు కాలువలో వృథాగా పోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైపులైను ఉన్న ప్రాంతంలోనే స్తంభం ఏర్పాటు చేయడంతో ఈ పరిస్థితి నెలకొన్నట్లు వారు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తాగునీటి వృథాను అరికట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. —న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్

మౌలిక వసతులు కల్పించాలని వినతి

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: టిడ్కో గృహ సముదాయాల వద్ద సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ ప్రాంత వాసులైన సుందరంపల్లి గోపాలకృష్ణ, కందికట్ల మణిబాబు, వనమాడి సురేష్, వి.సరోజని, సత్య, ఎస్‌కే పర్వీన్ తదితరులు మంగళవారం ఎమ్మెల్యే కొండబాబు, నగరపాలక అధికారులకు మొర పెట్టుకున్నారు. ఏఎంజీ పాఠశాలలో జరిగిన ప్రజా దర్బార్‌లో అధికారులకు వినతిపత్రం అందజేశారు. టిడ్కో గృహాల్లో కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. భవనాల వద్ద భూగర్భ మలమూత్ర వ్యర్థాల పైపులైను పూర్తిగా బ్లాక్ అయిందన్నారు. దీనివల్ల దుర్గంధం వ్యాపిస్తోందన్నారు కాలువలు పూర్తిస్థాయిలో శుభ్రం చేయడం లేదని, పందుల సంచారం ఎక్కువగా ఉందని దోమలతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వసతులు కల్పించాలని వారు మొరపెట్టుకున్నారు.

స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు పెంచాలి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: రానున్న స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పెంచాలని ఉమ్మడి జిల్లా శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు చొల్లంగి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని అన్ని రాజకీయ పార్టీలు పరిగణలోకి తీసుకోవాలని ఆయన కోరారు. స్థానిక రామారావుపేట శెట్టిబలిజ సామాజిక భవనంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ బీసీలను అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో కాకినాడ జిల్లాలో ఒక్క బీసీకి కూడా నామినేటెడ్ పదవి కేటాయించలేదన్నారు. గుత్తుల శ్రీనివాస్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వేణుగోపాల్

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కాకినాడ ట్రాఫిక్-1 సీఐ ఎన్.రమేష్ అన్నారు. స్థానిక టౌన్‌హాల్ సెంటర్ వద్ద వాహనదారులకు, పాదచారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహనాలు నడిపే ప్రతిఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ట్రిపుల్, మైనర్ డ్రైవింగ్, బైక్ స్టంట్స్ చేయొద్దని సూచించారు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

104 ఉద్యోగుల నిరసన దీక్ష

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో 104 ఉద్యోగులు మంగళవారం కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. సంఘం రాష్ట్ర, జిల్లా ప్రధాన కార్యదర్శులు చెట్ల రాంబాబు, త్రిమూర్తులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాల్సిన యాజమాన్యం ఉద్దేశపూర్వకంగా సంఘం నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సస్పెన్షన్ ఉత్తర్వులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మందులు, ఫిజికల్ రికార్డుల నిర్వహణపై శిక్షణ ఇవ్వకుండా అందులో జరిగే తప్పులకు ఉద్యోగులు ఎలా బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. అనంతరం ఆర్జేడీకి వినతి పత్రం అందజేశారు. నాయకులు జయరాం, ఎరుబండి చంద్రావతి, గెద్దాడ సత్యనారాయణ, దువ్వా శేషబాబ్జి, చెక్కల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షలో పాల్గొన్న ఉద్యోగులు

దేవాలయ భూములను పరిరక్షించండి

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: దేవాలయ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆర్డీవో మల్లిబాబు ఆదేశించారు. దేవాదాయశాఖ అధికారులు, తహసీల్దార్లతో మంగళవారం ఆర్డీవో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రీ సర్వే జరిగిన గ్రామాల్లో దేవాదాయశాఖ భూములకు సంబంధించి సాగు విస్తీర్ణాలకు తేడాలు ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. భూములు ఆక్రమణలకు గురికాకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. డిప్యూటీ కలెక్టర్ భారతి, జిల్లా అధికారి కనపర్తి నాగేశ్వరరావు, కార్యనిర్వహణాధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో మల్లిబాబు

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు అమానుషం

గాంధీనగర్, న్యూస్‌టుడే: బంగ్లాదేశ్‌లో ఇటీవల కాలంలో మైనార్టీలుగా ఉన్న హిందువులపై జరుగుతున్న మత పరమైన దాడులు, దేవాలయాలు, ఆస్తుల విధ్వంసం, మహిళలు, పిల్లలపై జరుగుతున్న హింసాత్మక ఘటనలు అమానుషమని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఆర్.రవిశంకర్ పట్నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం గాంధీనగర్‌లోని వీహెచ్‌పి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వీహెచ్‌పి నాయకులు మాట్లాడుతూ ఇటువంటి అమానుష చర్యలు కేవలం ఒక మతంపై జరిగిన దాడిగా కాకుండా మానవ హక్కులు, మత స్వేచ్ఛ, ప్రజాస్వామ విలువలకు వ్యతిరేకంగా జరుగుతున్న దాడులుగా పేర్కొన్నారు. దాడులకు పాల్పడిన దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి రుద్రశర్మ, కోశాధికారి ఉదయభానోజీరావు, రవివర్మ, చేతన్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ బాధ్యతల స్వీకరణ

గాంధీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్‌గా నియమితులైన భారతీయజనతా పార్టీ సీనియర్ నేత యెనిమిరెడ్డి మాలకొండయ్య మంగళవారం విజయవాడలోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయనను కూటమి నాయకులు అభినందించారు.

ప్రపంచ సాంకేతిక శక్తిగా ఆంధ్రప్రదేశ్

గాంధీనగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వం, అకాడమీ, యువత కలిసి పనిచేస్తే ఆంధ్రప్రదేశ్ ప్రపంచ సాంకేతిక శక్తిగా ఎదగడం ఖాయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి స్ఫూర్తిదాయక ప్రసంగాన్ని ఆన్‌లైన్‌లో వీక్షించిన జేఎన్‌టీయూకే విద్యార్థులు, అధ్యాపకులు హర్షధ్వానాలు ప్రకటించారు. వాషింగ్టన్ ఇనిస్టిట్యూట్ ఫర్ స్టెమ్, ఆంత్రప్రెన్యూర్షిప్ అండ్ రీసెర్చ్ (వైసర్)లో డీప్‌టెక్, ఏఐ, క్వాంటమ్ కోర్సుల్లో నమోదు చేసుకున్న విద్యార్థులతో మంగళవారం సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన ఆన్‌లైన్ సెషన్‌ను జేఎన్‌టీయూకే అలూమ్ని ఆడిటోరియంలో ప్రత్యక్ష ప్రసారం చేశారు. కార్యక్రమాన్ని అకడమిక్ డైరెక్టర్ ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్ సమన్వయం చేయగా, ప్రిన్సిపల్ మోహనరావు, డైరెక్టర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ముఖ్యమంత్రి సందేశాన్ని వీక్షించారు.

కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, డైరెక్టర్లు, అధ్యాపకులు

పెట్రోల్ బంకుల్లో అధికారుల తనిఖీలు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: వినియోగదారులు దినోత్సవం సందర్భంగా కాకినాడలోని భానుగుడి బీపీసీఎల్ పెట్రోల్ బంకు వద్ద లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు జనార్దన్‌రావు, సలీం మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా డిప్యూటీ కంట్రోలర్ మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ కొనుగోలు సమయంలో సరైన కొలతలు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని నిరంతరం పరిశీలిస్తామని చెప్పారు. అసిస్టెంట్ కంట్రోలర్ సలీం మాట్లాడుతూ తూనికలు, కొలతల విషయంలో ఎలాంటి అనుమానాలు ఉన్నా సంబంధిత అధికారులను వెంటనే సంప్రదించాలని వినియోగదారులకు సూచించారు. కొమ్మూరి శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్ సరోజ, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలతో సహవాసం

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ నగరంలోని పలు ప్రాంతాల్లో సమస్యలు తిష్ఠ వేస్తున్నాయి. దాంతో నగరవాసులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా నగర నడిబొడ్డున్న ఉన్న శ్రీనగర్‌లో అనేక కళాశాలలు, వ్యాపార దుకాణాలు, ఇతర విద్యాలయాలు, ఇనిస్టిట్యూట్‌లు వంటివి ఉన్నాయి. అంతటి ప్రాధాన్యం కలిగిన ఈ ప్రాంతంలో పలు సమస్యలతో స్థానికులు ఇక్కట్లు పడుతున్నారు. శ్రీనగర్ ప్రధాన రహదారి పక్కన కాలువ నిత్యం పూడికతో దర్శనమిస్తోంది. పక్కనే పాఠశాల ఉండటంతో విద్యార్థులు దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలువకు ఓ పక్క గట్టు ధ్వంసం అవ్వడంతో వర్షాకాలం నేపథ్యంలో మురుగు రహదారిపైకి చేరుతోంది. అదే విధంగా అదేప్రాంతంలోని ఓ కూడలి వద్ద స్లాబురాయికి రంధ్రం పడింది. ఆ రహదారి గుండా రాకపోకలు సాగించేందుకు పాదచారులు, ద్విచక్రవాహనాలు భయాందోళనకు గురవుతున్నారు. సేఫ్ ఆసుపత్రి ప్రధాన రహదారి వీధిలో ఉన్న విద్యుత్తుస్తంభానికి తీగలు అల్లుకున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం బారిన పడతామోనని స్థానికులు బిక్కు-బిక్కుమంటున్నారు. శ్రీనగర్ ఆదిత్య కళాశాల కూడలి వద్ద స్లాబురాయి పైకి లేచి ఎడుగుదిగుడుగా ఊగుతూ ప్రమాదకరంగా ఉంది. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

శ్రీనగర్ ప్రధాన రహదారి పక్కన అధ్వానంగా కాలువ

సమస్యలు పరిష్కరించాలి..

మా ప్రాంతంలో సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాం. రాకపోకలకు కష్టంగా ఉంది. వాణిజ్య సముదాయంగా ఉన్న ఈ ప్రాంతంపై ఇప్పటికైనా అధికారులు దృష్టిసారించి వసతులు కల్పించాలి. –శివాజీ, స్థానికుడు

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

ఎలక్ట్రానిక్ కాటా పనిచేయక రైతుల ఇక్కట్లు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: చేబ్రోలు పట్టు పరిశ్రమ కేంద్రంలోని పట్టుగూళ్ల మార్కెట్‌లో ఎలక్ట్రానిక్ కాటా మంగళవారం పనిచేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. మార్కెట్ కేంద్రం అధికారి సత్యనారాయణ తూనికలు, కొలతలుశాఖ అధికారులకు సమాచారం అందించడంతో సిబ్బంది చేబ్రోలు చేరుకుని మరమ్మతులు చేశారు. గతంలో ఈ మార్కెట్‌లో ఎలక్ట్రానిక్ కాటా తూకం తక్కువగా చూపుతుండడంతో నష్టపోయామని రెండు రోజులపాటు రైతులు ఆందోళన నిర్వహించారు. తూనికలు కొలతలుశాఖ అధికారులు తనిఖీచేసి వంద కేజీలకు 2.680 కేజీలు తక్కువగా చూపుతున్నట్లు గుర్తించి కేసు నమోదు చేసి జరిమానా విధించారు. కాటాను సరిచేసి సీలు వేసిన అనంతరం పట్టు పరిశ్రమశాఖ అధికారులకు అప్పగించారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

పిఠాపురం, న్యూస్‌టుడే: బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, మహిళలకు 18, పురుషుడికి 21 ఏళ్లు నిండాకే పెళ్లి చేయాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి సూచించారు. మంగళవారం కుమారపురంలోని ప్రభుత్వ పాఠశాలలో ముక్త భారత్ 100 రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే రెండేళ్ల జైలు, జరిమానా ఉంటుందన్నారు. బాల్య వివాహాలపై 1098, 181, 112కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణశ్రీ, హెచ్ఎం విజయ డేనియల్, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325
పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: గొల్లప్రోలు మార్కండేయపురం శివారున రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయి దుర్వాసన వెలువడుతోంది. **- స్థానికులు**

పరిష్కారం: ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్‌కు చెప్పగా సిబ్బందితో చెత్తను తొలగింపజేశారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: పెద్దాపురం బుక్కావారివీధిలో మురుగు కాలువ శుభ్రంగా లేకపోవడంతో దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం.
- నాగేశ్వరరావు, పెద్దాపురం

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలపగా కార్మికులను పంపి కాలువలు శుభ్రం చేయించారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

సమస్య: ఉప్పాడ పాతమార్కెట్ ప్రాంతంలో చెత్త పేరుకుపోయి దుర్వాసన భరించలేకపోతున్నాం. **- స్థానికులు**

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి నాగన్నదొర సిబ్బందిని పంపి చెత్తను తొలగింపజేశారు.
– న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: పిఠాపురంలోని సీతయ్యగారితోటలో మూడు రోజులుగా చెత్త తొలగించక పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయి. **- రాంబాబు**

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్‌కు చెప్పగా కార్మికులతో శుభ్రం చేయించారు.
– న్యూస్‌టుడే, పిఠాపురం

పనిదినాల పెంపు.. వేతనం మెరుగు

ఉపాధి హామీ పథకంలో మార్పులతో మేలు

న్యూస్‌టుడే – పిఠాపురం

పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ గ్రామీణ నియోజకవర్గాల్లోని పల్లెల్లో శ్రామికులు ఖరీఫ్, రబీ సీజన్ ముగిసిన తరువాత పనుల్లేక వలసలు వెళ్లేవారు. 2005లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇటువంటి వారికి పనులు కల్పించి ఆర్థికంగా తోడ్పాటు నందించింది. ఈ పథకం పేరును వీబీ-జీ రామ్‌జీ (వికసిత్ భారత్ రోజ్‌గార్ ఆజీవికా హామీ మిషన్(గ్రామీణ్)గా మార్చుస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో బిల్లును ఆమోదించింది. ఇప్పటివరకు వేతనదారులకు ఏడాదిలో 100 రోజులు పని కల్పించారు. కొత్త ప్రకారం ఏడాదికి 125 రోజులు... రోజుకు రూ.307 అందిస్తున్నారు. ప్రస్తుతం జాబ్ కార్డుకు 125 పనిదినాలు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీని వల్ల అదనపు ఆదాయం సమకూరనుంది. ఉపాధి హామీ పథకంలో కాలువలు, చెరువుల శుభ్రత, గ్రామాల్లో తుప్పలు తొలగింపు, మొక్కలు నాటే పనులు, భవనాలు, రహదారులు, డ్రెయినేజీల నిర్మాణం వంటి పనులు చేపడుతున్నారు.

మండలం	జాబ్ కార్డులు	వేతన శ్రామికులు
పిఠాపురం	13,594	20,614
గొల్లప్రోలు	10,382	15,634
కొత్తపల్లి	12,390	18,714
కరప	9,199	14,459
సామర్లకోట	9,439	13,581
పెద్దాపురం	12,670	17,453
కాకినాడగ్రామీణం	8,713	12,443
తాళ్లరేవు	8,590	12,830
కాజులూరు	9,788	16,287

మండలాల వారీగా వివరాలు

పని చేస్తున్న ఉపాధి శ్రామికులు

త్వరలో అమల్లోకి

కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మార్పుతోపాటు, కూలీలకు పని దినాలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో త్వరలోనే ఇది అమల్లోకి రానుంది. వ్యవసాయ పనులిస్తున్నపుడు గ్రామాల్లో పేద ప్రజల జీవనానికి ఈ పనులే ఆధారం. పని దినాల పెంపు వీరికి ఉపయోగకరంగా ఉంటుంది. **- పీవీ నాయుడు, ఏపీవో, పిఠాపురం**

చెరువులో నిర్మాణాలపై పరిశీలన

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు రంగప్ప చెరువు ఆక్రమణలపై అసిస్టెంట్ కలెక్టర్ (శిక్షణ) మనీషా మంగళవారం పరిశీలించారు. సర్వే నంబరు 560లో 13.12 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువు గర్భంలో డంపింగ్‌యార్డ్, 39 మంది ఆక్రమణదారులు ఇళ్లు నిర్మించుకుని ఉన్నట్లు గుర్తించారు. మండలంలోని చెరువులు, పంట కాలువల ఆక్రమణలపై అధికారులతో సమీక్షించారు. తహసీల్దార్ రామకుమార్, నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాసులు, ఆర్ఐ బాలకృష్ణ, టీపీవో నీలిమాదేవి, సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఆక్రమణలు పరిశీలిస్తున్న శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ మనీషా

డ్రెయిన్ ఆక్రమణలను తొలగించండి

కరప: డ్రెయినేజీ భూముల ఆక్రమణలను తొలగించేలా తగు చర్యలు తీసుకోవాలని జేసీ అపూర్వభరత్ ఆదేశించారు. వేళంగిలోని తుల్యభాగ డ్రెయిన్ భూమిలో ఆక్రమణలు, మురుగు కాలువలో పేరిగిన గుర్రపుడెక్కను మంగళవారం ఆయన కాకినాడ ఆర్డీవో మల్లిబాబుతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. గుర్రపుడెక్క, తొలగింపు పనులు వెంటనే చేపట్టి రైతులకు ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్ తుమ్మల దుర్గాప్రసాద్, ఆర్ఐ పవన్, డీఈ హేమలత, ఏఈలు కీర్తి, సుబ్బారావు పాల్గొన్నారు.

కాలువను పరిశీలిస్తున్న జేసీ, ఆర్డీవో

కుర్చీలకు మరమ్మతులు

ఈనాడు కథనానికి స్పందన

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం పురపాలక సంఘం కార్యాలయంలోని వరండాలో కుర్చీలను మంగళవారం మరమ్మతులు చేయించారు. కుర్చీల దుస్థితిపై 'అవి నిల్చోవు.. ఎవరూ కూర్చోరు' శీర్షికన ఈనెల 23న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి చర్యలు తీసుకున్నారు.

ఖోఖోలో జిల్లాకు పేరు తీసుకురావాలి

క్రీడాకారుడికి జెర్సీ అందజేస్తున్న డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి

పెద్దాపురం: రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో చక్కగా ఆడి జిల్లాకు పేరుప్రతిష్ఠలు తీసుకురావాలని డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి అన్నారు. చంద్రమాంపల్లి గ్రామానికి చెందిన 15 మంది ఖోఖో క్రీడాకారులు రాష్ట్ర జట్టుకు ఎంపికైన సందర్భంగా మంగళవారం వారికి జెర్సీలు అందజేశారు.

చేతిరాత మెరుగుకు పుస్తకాల పంపిణీ

గొల్లప్రోలు: చేతిరాత మెరుగుకు బ్రోస్ స్వచ్ఛంద సేవా సంస్థ సమకూర్చిన పుస్తకాలు, విద్యా సామగ్రిని గొల్లప్రోలులోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి మంగళవారం అందజేశారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకటశ్రీధర్, పాడా పీడీ శ్రీనివాస్, డీవైఈవో సత్యనారాయణ, జడ్పీ వైస్‌ఛైర్మన్ బుర్రా అనుబాబు, జనసేన జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్, హెచ్ఎం రాజ్యలక్ష్మి, సేవా సంస్థ ప్రతినిధులు శ్రీధర్, ఆనంద్ పాల్గొన్నారు.

సందడిగా ముందస్తు క్రిస్మస్

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: చేబ్రోలులోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ బుర్రా అనుబాబు జెండా ఊపి కేక్ కోశారు. విద్యార్థులు క్రిస్మస్ గీతాలకు నృత్యాలు, క్రీస్తు జనన వివరాన్ని తెలుపుతూ నాటిక ప్రదర్శించారు. కళాశాల ప్రాంగణంలో క్రిస్మస్ ట్రీ, క్రీస్తు జన్మ వృత్తాంతంతో కూడిన పశువులపాకను విద్యార్థులతో ఏర్పాటుచేశారు. కరస్పాండెంట్ బుర్రా అనురాధ, డైరెక్టర్ అభిషేక్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ వి.శ్రీనివాసరావు, డిప్లొమా కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు. ● చేబ్రోలులోని శ్రీగౌతమి ఆంగ్లమాధ్యమ పాఠశాలలో పశువులపాకలో బాల యేసు, దేవదూతలు, గొర్రెల కాపరులు, జ్ఞానులుగా విద్యార్థులు వేషధారణలో ప్రదర్శనలు నిర్వహించారు. కేకును కోసి పంచిపెట్టారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో అధ్యాపకులు, విద్యార్థులు

చేబ్రోలు శ్రీగౌతమి పాఠశాలలో..

ఉన్నత పాఠశాలలో తనిఖీ

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలులోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా ఉప విద్యాశాఖాధికారి సత్యనారాయణ మంగళవారం తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, పరీక్షల నిర్వహణ, మార్కుల నమోదు, పాఠశాల నిర్వహణకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించారు. తనిఖీ బృందంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి, సిహెచ్ సత్తిబాబు, నాగమణి, ఉపాధ్యాయులు ఉన్నారు.

జిల్లాలో తెదేపా మరింత బలోపేతం

సర్పవరం, న్యూస్‌టుడే: జిల్లా తెదేపా అధ్యక్షుడిగా జ్యోతుల నవీన్, కార్యదర్శిగా పెంకే శ్రీనివాసబాబును మళ్లీ నియమించడం ద్వారా పార్టీ మరింత బలోపేతం అవుతుందని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి అన్నారు. మంగళవారం వలసపాకల కార్యాలయంలో నవీన్, బాబాను అనంతలక్ష్మి, పిల్లి సత్యనారాయణమూర్తి సత్కరించి అభినందించారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాజులూరు : ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ పార్టీలు సమాజాభివృద్ధికి దిశానిర్దేశం చేసేలా ఉండాలని, అలాంటి పార్టీల్లో తెదేపా ఒకటని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు అన్నారు. ఆ పదవికి ఎంపికైన సందర్భంగా మంగళవారం కోలంకలో బొండా కృష్ణ ఆధ్వర్యంలో ఆయన్ను సత్కరించారు. మారెళ్ల నరసింహమూర్తి, బొండా వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రావు, గణపతిరెడ్డి, బూరెల పల్లపురాజు పాల్గొన్నారు.

నవీన్, బాబాను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి దంపతులు

రాష్ట్రస్థాయి కౌశల్ పరీక్షకు ఎంపిక

సామర్లకోట గ్రామీణం : మండలంలోని పవర జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని నిమ్మన తేజశ్రీ రాష్ట్రస్థాయి కౌశల్ పరీక్షకు ఎంపికయింది. మంగళవారం ఆమెను డీఈవో కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ ప్రశంసాపత్రం, జ్ఞాపిక, నగదు పురస్కారంతో సత్కరించారు. ఎంఈవో 1 వై.శివరామకృష్ణయ్య, హెచ్ఎం గోపాలరావు పాల్గొన్నారు. పలువురు ఆమెను అభినందించారు.

విద్యార్థిని తేజశ్రీని అభినందిస్తున్న డీఈవో రమేష్

అసాంఘిక కార్యకలాపాలపై నిఘా

పిఠాపురం, న్యూస్‌టుడే: అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచామని, యువత వ్యసనాలకులోనై జీవితాలు నాశనం చేసుకోవద్దని సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం పిఠాపురం పట్టణంలో జాతీయ రహదారి, టోల్ ప్లాజా, జగ్గయ్యచెరువు, రైల్వే స్టేషన్, బస్టాండు, మార్కెట్ యార్డు తదితర ప్రాంతాల్లో క్విక్ రెస్పాన్స్ బృందం బలగాలతో విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. వాహనాలు ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. డ్రైవర్లకు నీళ్లు ఇచ్చి ముఖం కడిగించి, సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. ఎస్సై లోకేశ్, తదితరులు పాల్గొన్నారు.

నీటితో డ్రైవర్ ముఖం కడిగిస్తున్న సీఐ శ్రీనివాస్

రాళ్లుతేలిన రహదారిపై కష్టాలు

పెద్దాపురం పట్టణ పరిధి ప్రసన్నాంజనేయస్వామి కాలనీ ప్రధాన రహదారి అధ్వానంగా ఉంది. రాళ్లు పైకితేలి వాహన చోదకులు పాట్లు పడుతున్నారు. రహదారి నిర్మాణానికి పురపాలక అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈ విషయాన్ని కమిషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా నిధులు విడుదలైన తరువాత నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

చెత్త.. తొలగక వ్యథ

గొల్లప్రోలు శివారు శివాలయ కాలనీ ఎదురుగా రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయి సమీప ప్రాంత ప్రజలు, వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. రోజుల తరబడి చెత్తను తొలగించకపోవడంతో దుర్వాసన, దోమల ఉద్ధృతితో రోగాలు ప్రబలే పరిస్థితులు ఏర్పడ్డాయి. చెత్తను తొలగించేందుకు చర్యలు చేపడతామని ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ తెలిపారు.– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సంపద కేంద్రం.. నిరుపయోగం

చెత్త సమస్యకు పరిష్కారంతోపాటు పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూర్చేందుకు ఏర్పాటు చేసిన సంపద కేంద్రాలు నిరుపయోగంగా మారాయి. పెద్దాపురప్పాడులోని కేంద్రాన్ని వినియోగించకపోవడంతో కుండీల్లో మొక్కలు మొలిచాయి. ఈ సమస్యను డిప్యూటీ ఎంపీడీవో ఎస్వీ శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లగా సంపద కేంద్రాన్ని వినియోగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. - **న్యూస్‌టుడే, కరప**

పైపులైన్ పగిలి తాగునీరు వృథా

పిఠాపురంలోని ఆర్‌ఆర్ పార్కు సమీపంలో గ్రంథాలయం ఎదురుగా తాటునీటి పైపులైన్ మరమ్మతులకు గురైంది. కొద్ది రోజులుగా నీరు వృథాగా పోతోందని, కలుషితమయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లీకేజీ కారణంగా సమీపంలో ఇళ్లకు నీరు సక్రమంగా సరఫరా కావడం లేదు. తాటునీటి సరఫరా పర్యవేక్షణాధికారి జనార్దన్‌కు చెప్పగా మరమ్మతులు చేయిస్తామన్నారు. – **న్యూస్‌టుడే, పిఠాపురం**

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

తాళ్లరేవు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ సాంకేతికతను అందిపుచ్చుకుని ఉద్యోగ విధుల్లో ముందుకు సాగాలని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. ఐసీడీఎస్ తాళ్లరేవు ప్రాజెక్టు పరిధిలోని తాళ్లరేవు, కాజులూరు, కరప మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లకు 168 చరవాణిలను మురమళ్లలో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు మంగళవారం అందజేశారు. తాళ్లరేవు సీడీపీవో శ్రీదేవి, సూపర్‌వైజర్లు భవానీ, నాగరత్నం, కనకరత్నం పాల్గొన్నారు.

చరవాణిలు అందజేస్తున్న ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు

రేషన్ సరకులు సక్రమంగా అందించండి

కరప, న్యూస్‌టుడే: రేషన్ దుకాణాల వద్ద నిత్యావసర సరకుల పంపిణీలో కార్డుదారులకు అసౌకర్యం లేకుండా చూడాలని పౌరసరఫరాల డీటీ జి.రామ వీరభద్రరావు సూచించారు. కరప తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం ఆయన మండల పరిధిలోని రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. డీలర్ల సంఘం అధ్యక్షుడు నల్లా వెంకటేశ్వరరావు, నక్కా నాగేశ్వరరావు, జెల్లా శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ రైతుకు పురస్కారం

గొల్లప్రోలు: ప్రకృతి వ్యవసాయం చేస్తున్న గొల్లప్రోలు మండలం దుర్గాడకు చెందిన రైతు గుండ్ర శివచక్రాన్ని పుడమిపుత్ర పురస్కారంతో సత్కరించారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మంగళవారం నల్గొండ జిల్లా నకిరేకల్‌లో హైదరాబాద్‌కు చెందిన గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు, స్వదేశీ మేళాలో ఆయనకు అవార్డును అందజేశారు. శివచక్రాన్ని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ అధికారులు, సిబ్బంది, రైతులు, స్థానిక ప్రతినిధులు అభినందించారు.

కృత్రిమ పరికరాల తయారీకి కొలతలు

తాళ్లరేవు, న్యూస్‌టుడే: కృత్రిమ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో లక్ష్మణరావు సూచించారు. తాళ్లరేవు మండల పరిషత్తు ఆవరణలో ఉమా ఎడ్యుకేషనల్, టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు కృత్రిమ పరికరాల తయారీ కోసం మొబైల్ కార్యశాలను మంగళవారం నిర్వహించారు. తాళ్లరేవు, కాజులూరు, యానాం ప్రాంతాల నుంచి దివ్యాంగులు అధిక సంఖ్యలో వచ్చారు. సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.పెద్దిరెడ్డి, దివ్యాంగుల పాఠశాల సమన్వయకర్త ఎంజె గోపాలరావు, మండల పరిషత్తు పరిపాలనాధికారి కె.సత్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో విజేవి రమణ, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ వుంగరాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మండల సమావేశానికి ఎంపీ, ఎమ్మెల్యేలు రావాలి

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం మండల పరిషత్తులో ప్రజాప్రతినిధుల పదవీ కాలం మరో మూడు నెలలో ముగుస్తుందని, ఒక్క సమావేశానికి కూడా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ హాజరుకాలేదని వైకాపా ఎంపీటీసీ సభ్యులు అన్నారు. మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీడీవో స్వప్న ఆధ్వర్యంలో ఎంపీపీ కన్నాబత్తుల కామేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. విరవాడ, మల్లాం ఎంపీటీసీ సభ్యులు అడపా రఘు, మేళం శ్రీను మాట్లాడుతూ శంకుస్థాపనలకు సభ్యులను పిలవడంలేదని, తమ పేర్లు కూడా వాటిపై ముద్రించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్ ఏఈ నూకరాజు మాట్లాడుతూ ఇకపై ఎంపీటీసీ సభ్యుల పేర్లు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు బుర్రా అనుబాబు మాట్లాడుతూ నియోజకవర్గానికి అధికంగా నిధులు మంజూరవుతున్నాయని, ప్రజాప్రతినిధుల వినతులను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి చేయాలన్నారు. పవన్ కల్యాణ్, ఎంపీలను సమావేశానికి ఆహ్వానిస్తామని చెప్పారు. ఐసీడీఎస్ సీడీపీవో దుర్గాదేవి, ఏపీవో నాయుడు, జలవనరుల శాఖ ఏఈ ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై వివరిస్తున్న ఏఈ నూకరాజు

కాలనీల్లో సదుపాయాల కల్పనకు కృషి

సర్పవరం : కాకినాడ కార్పొరేషన్ పరిధిలోని కాలనీల్లో రహదారులు, మురుగు కాలువలు తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. కాకినాడ అర్బన్ 2వ డివిజన్ దుర్గా విద్యుత్తు నగర్‌లో మంగళవారం ఆయన అధికారులతో కలిసి పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. కాలనీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఉద్యానాన్ని పరిశీలించి అభినందించారు. కాలనీ సంఘం అధ్యక్షుడు కృష్ణమూర్తి, కార్యదర్శి వీవీఎస్ మూర్తి పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ సత్యనారాయణ

విజయవంతంగా శస్త్రచికిత్స

సామర్లకోట గ్రామీణం, న్యూస్‌టుడే: అచ్చంపేట ఏడీబీ రోడ్డులోని మెడికవర్ ఆసుపత్రిలో న్యూరో సమస్యలున్న గర్భిణీకి ప్రసవంతోపాటు న్యూరో సర్జరీ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించినట్లు సెంటర్ హెడ్ శుభాకర్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైద్యులు మాట్లాడుతూ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలుకు చెందిన 9 నెలల గర్భిణీకి మెదడులో నీటి ఒత్తిడి పెరగటంతో వాంతులు, తలనొప్పి, చూపు మసకబారటం వంటి లక్షణాలతో ఆసుపత్రిలో చేరారన్నారు. ప్రసవంతోపాటు మెదడుకు శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించామన్నారు. వైద్యులు చందు లింగోలు, శ్రావణి సాక్షి తదితరులు పాల్గొన్నారు.

శిర్డీ సాయిబాబా ఆలయంలో నృత్య ప్రదర్శన

సామర్లకోట : సామర్లకోటకు చెందిన అంతర్జాతీయ కూచిపూడి నృత్యకారుడు అలమండ ప్రసాద్ శిర్డీలోని సాయిబాబా ఆలయంలో నృత్య ప్రదర్శన చేశారు. హైదరాబాద్‌లోని శ్రీనటరాజ కూచిపూడి డ్యాన్స్ అకాడమీ, భద్రాచలంలోని భద్రాద్రి సంస్కృతి వారధి సయుక్తంగా మహారాష్ట్రలో కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు నిర్వహించాయి. ప్రసాద్‌ను ఆలయ ట్రస్టు బోర్డు సభ్యుడు సచిన్‌దివాకర్ సత్కరించారు.

ముగిసిన టెన్నిస్ పోటీలు

పెద్దాపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని లిటరరీ అసోసియేషన్ హాలులో టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ జాతీయస్థాయి టెన్నిస్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. ఆర్డీవో కె.శ్రీరమణి ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ విభాగాల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. లిటరరీ అసోసియేషన్ అధ్యక్షుడు రాజాసూరిబాబురాజు, తెదేపా నాయకుడు రంగనాగ్, టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు పసల పద్మరాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతి అందజేస్తున్న ఆర్డీవో శ్రీరమణి

పది పరీక్షలపై ప్రత్యేక శ్రద్ధ

న్యూస్‌టుడే – తాళ్లరేవు

పది పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. సబ్జెక్టుల వారీగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికతో రోజూ ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. రోజూ సాయంత్రం పరీక్షలు నిర్వహిస్తున్నారు. వాటిలో విద్యార్థికి వచ్చిన మార్కులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేస్తూ విద్యార్థులకు తెలియజేస్తున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు దృష్టి సారిస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

తాళ్లరేవు మండలంలో తాళ్లరేవు, ఇంజరం, పిల్లంక, పి.మల్లవరం, గాడిమొగ, కోరింగ, లక్ష్మీపతిపురం, పటవల, జి.వేమవరం, చొల్లంగి, చొల్లంగిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో 2025-26లో పది పరీక్షలు రాసేందుకు 931 మంది సిద్ధమవుతున్నారు. ప్రస్తుతానికి ఎ, బి గ్రేడ్లలో 600 మంది ఉండగా సీ, డీ గ్రేడ్లల్లో 331 మంది ఉన్నారు. 2024-25లో తాళ్లరేవు మండలంలో 1034 మంది పది పరీక్షలు రాశారు. వీరిలో 725 మంది ఉత్తీర్ణత సాధించారు. సాయంత్రం జరిగే ప్రత్యేక తరగతుల్లో అభ్యసించే తమకు అల్పాహారం అందించాలని విద్యార్థులు కోరుతున్నారు. ప్రతి విద్యార్థి పది పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా సబ్జెక్టుల వారీ సాధన చేయిస్తున్నామని ఎంఈవో ఎ.మంగాయ్యమ్మ అన్నారు.

తాళ్లరేవులో విద్యార్థులను చదివిస్తూ..

మంచి మార్కులు సాధిస్తా..

నీలపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల చదువుతున్నా. రోజూ తెల్లవారుజాము నాలుగు గంటలకే నిద్ర లేచి ఆరు గంటల వరకు ఇంటి వద్దనే చదువుతున్నా. ఉపాధ్యాయులు నిర్వహించే ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నా. మండల స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించాలనే లక్ష్యంతో చదువుతున్నా. **- మామిడిశెట్టి సత్యవర్ధిని**

అభివృద్ధి పనులు చేపట్టాలి

సామర్లకోట, న్యూస్‌టుడే: సామర్లకోట పురపాలకసంఘంలో కౌన్సిల్, ఛైర్‌పర్సన్ మధ్య విభేదాలను పక్కనపెట్టి అభివృద్ధి పనులు పూర్తిచేసే విధంగా చూడాలని కోరుతూ కమిషనర్ శ్రీవిద్యకు మానవహక్కుల పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు నూతలపాటి అప్పలకొండ మంగళవారం వినతిపత్రం అందజేశారు. అభివృద్ధి పనులు చేపట్టకపోతే వచ్చిన నిధులు వెనకకు వెళ్లిపోయే ప్రమాదం ఉందన్నారు. సంఘం నాయకుడు కుంచే నానిబాబు పాల్గొన్నారు.

WANTED TEACHERS
CLASSES I TO V
ALL SUBJECTS
VICTORY EM HIGH SCHOOL
ESWAR NAGAR NEAR
3 APSP KAKINADA RURAL
CELL: 94414 63485

PASSPORT LOST
I, Bonagiri Yeswanth, S/o Bonagiri Bhaskara Rao, D.No: 5-1-44, Peddaveedhi, Gollaprolu, Gollaprolu (Mandal), Kakinada District - 533445. AP, India. I have lost my original Passport bearing No: V5432339 on 15-11-2025 while going from my house Gollaprolu to Pithapuram Railway Station was misplaced. Inspite of my best efforts I am unable to trace it is lost beyond recovery. If any one finds my Passport Please inform the above said address.
Cell:94923 86994

(c) eenadu

తుని

•తుని •ప్రత్తిపాడు •జగ్గంపేట

కోలాటం బృందాన్ని సత్కరిస్తున్న ఏఈవో తిరుమలేశ్వరరావు

సింహగిరిపై అలరించిన కోలాటం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం మహిళలు ప్రదర్శించిన కోలాటం నృత్యం అలరించింది. కాకినాడ జిల్లా తుని పట్టణానికి చెందిన శ్రీగౌరీ పాంచజన్యం భక్త బృందం సభ్యులు సింహగిరి మాడవీధుల్లో భక్తి సంకీర్తనలకు కోలాటం నృత్యం చేశారు. ఆలయ ఏఈవో కె.తిరుమలేశ్వరరావు, పర్యవేక్షకుడు బి.సత్యశ్రీనివాస్ భక్త బృందం సభ్యులను స్వామివారి ప్రసాదం, చిత్రపటం అందజేసి సత్కరించారు.

నీటి పొదుపు..మొక్కల పెంపకంపై ర్యాలీ

ప్రత్తిపాడు: మండలంలోని ధర్మవరం గ్రామంలో శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థులు నీటి పొదుపు..మొక్కల పెంపకంపై ర్యాలీ నిర్వహించారు. గ్రామ కూడళ్లలోని ప్రజలను చైతన్యపరుస్తూ లఘు నాటికలను ప్రదర్శించారు. జల, వన సంరక్షణతోనే మనిషి సౌకర్యంగా జీవించగలడని విద్యార్థులు ప్రదర్శన ద్వారా వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ దాసం శేషారావు, ఏవో నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో శ్రీప్రతిభ విద్యార్థులు

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

పరిసరాలను శుభ్రం చేయరూ..!

సమస్య: దానవాయిపేట ప్రాథమిక పాఠశాల పక్కనే ఉన్న పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. శుభ్రం చేయించాలి. **- రాము, గ్రామస్థుడు**

సమాధానం: పంచాయతీ సిబ్బందికి తెలియజేసి చెత్తకుప్పలు తీయించి శుభ్రం చేయిస్తాం. **- విశ్వాస్, పంచాయతీ కార్యదర్శి**

సాగునీరు వెళ్లేందుకు తూరలు అమర్చాలి

సమస్య : భద్రవరం పుంత రోడ్డును ఇటీవల అభివృద్ధి చేశారు. కానీ రహదారి మధ్యలో తూరలు వేయకపోవడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. సంబంధిత అధికారులు స్పందించాలి. **- అప్పారావు, రైతు.**

సమాధానం : త్వరలోనే తూరలు ఏర్పాటుచేయిస్తాం. **- రామరాజు వర్మ, డిప్యూటీ ఎంపీడీవో, ఏలేశ్వరం.**

పూడిక తీయించారు..

స్పందనకు వందనం

సమస్య: ఎస్.జగ్గంపేటలో ఉన్న ప్రధాన కాలువల్లో పూడిక తీయకపోవడంతో మురుగు కదలడం లేదు. **- నాగేశ్వరరావు, స్థానికుడు.** **సమాధానం:** సిబ్బందితో పూడిక తీయించాం. **- గౌతమిచంద్ర, కార్యదర్శి, ఎస్.జగ్గంపేట**

- న్యూస్‌టుడే, శంఖవరం

వాలుతున్నాయ్.. కూలుతున్నాయ్..

పరిశీలన

గండేపల్లి, న్యూస్‌టుడే: తుపాన్లు, ఈదురుగాలులకు ఒరిగిన (వాలిన) స్తంభాలు ప్రమాదకరంగా మారుతున్నాయి. గత ప్రభుత్వంలో విద్యుత్తు వ్యవస్థ అగమ్యగోచరంగా దర్శనమిచ్చిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా నేటికీ విద్యుత్తు శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఎక్కడి సమస్య అక్కడే ఉంటుందని ఆయా గ్రామాల వాసులు వాపోతున్నారు.

మండలం	విద్యుత్తు కనెక్షన్లు	ఉపకేంద్రాలు
గండేపల్లి	16,669	6
జగ్గంపేట	23,404	5
కిర్లంపూడి	18,708	3
రౌతులపూడి	15,650	1
తుని	20,404	3
ఏలేశ్వరం	23,485	3

గాలివీస్తే అంతే..!

ఏళ్ల నాటి స్తంభాలు, విద్యుత్తు తీగలతో చిన్నపాటి గాలులు వీచినా, చెట్లు విరిగినా గ్రామాల్లో అంధకారం అలముకుంటోంది. నెల రోజుల కిందట రామయ్యపాలెం వెళ్లేదారిలో 11 కేవీ విద్యుత్తు తీగలు తగిలి, వరి కోత మిషన్‌పై పనిచేసే ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఇదే తరహాలో గండేపల్లి, కిర్లంపూడి, జగ్గంపేట తదితర మండలాల్లోని గ్రామాల్లో సమస్యలు ఉన్నా... నేటికీ పరిష్కారం చూపలేని స్థానికులు విమర్శిస్తున్నారు.

జడ్.రాగంపేటలో గాలులకు ఒరిగిన స్తంభం

ఇదీ పరిస్థితి

● జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలో శ్మశానవాటిక సమీపాన, పొలాల్లోనూ, కాట్రావులపల్లి ప్రధాన రహదారి అనుకుని, కాండ్రేగుల హెచ్‌డీసీఎల్ పరిశ్రమ సమీపంలోని స్తంభాలు ఒరిగి, భయపెడుతున్నాయి. ● జగ్గంపేట శ్రీరామ్‌నగర్‌లో ఇళ్ల మధ్యలో, గుర్రప్పాలెం రోడ్డు, మల్లిశాల గ్రామాల్లో విద్యుత్తు తీగలు వేలాడుతూనే ఉన్నాయి. ● గండేపల్లి మండలంలో జడ్.రాగంపేట, సూరంపాలెం, తాళ్లూరు, కె.గోపాలపురం, నీలాద్రిరావుపేట, యల్లమిల్లి, తదితర గ్రామాల్లో ఒరిగిన స్తంభాలు ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి. ● నాయకంపల్లి, జడ్.రాగంపేట తదితర గ్రామాల్లో విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. 'కొత్త స్తంభాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాం. రబీ వరి కోతలు పూర్తయ్యాక పనులు ప్రారంభిస్తాం.' అని ఏడీ తెలిపారు.

ప్రభుత్వ కళాశాలలో 'ముస్తాబు'

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల కోసం 'ముస్తాబు' కార్యక్రమం ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ వేమగిరి శ్రీనివాసరావు తెలిపారు. బాలికల కోసం కళాశాల ఆవరణలో ప్రత్యేక అలంకరణ సామగ్రి అందుబాటులో ఉంచామన్నారు.

అన్నదానం

జగ్గంపేట గ్రామీణం: పేదప్రజలు ఆకలితో అలమటించకుండా అన్నదానం చేయడంలో సంతృప్తి ఉంటుందని భూపతి ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు. జగ్గంపేటలో పాతపోలీసు స్టేషన్ ఆవరణలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జనసైనికులు మాదారపు వీరబాబు, కురుమళ్ల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా చెట్లు నరికితే నేరం

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: అనుమతి లేకుండా చెట్లు నరికితే నేరమని ప్రభుత్వ నిబంధనల మేరకు అధికారులు చర్యలు తీసుకుంటారని కౌన్సిలర్ అలమండ చలమయ్య అన్నారు. ఏలేశ్వరంలో ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు, ప్రముఖ వైద్యుడు సఖిరెడ్డి విజయబాబు ఆధ్వర్యంలో మంగళవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో అకారణంగా చెట్లను నరుకుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తూ సంఘపరంగా అడ్డుకోవాలన్నారు. మొక్కలు నాటడం, పరిరక్షించడమే లక్ష్యంగా మరింత ఉత్సాహంగా ముందుకెళ్దామని డాక్టర్ విజయబాబు అన్నారు. సంఘ ప్రముఖులు డీవీవీ సత్యనారాయణ, గొల్ల నాగేశ్వరరావు, రౌతు సహదేవుడు, తాళ్లూరి గొల్లాజీరావు, వరుపుల చిట్టిబాబు, పెచ్చెట్టి కృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కౌన్సిలర్ చలమయ్య

బార్ అసోసియేషన్ క్రిస్మస్ వేడుకలు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్తిపాడులో మంగళవారం క్రిస్మస్ వేడుకలు జరిగాయి. జూనియర్ సివిల్ జడ్జి ఎల్.గోపీనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బార్ అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు, ఎంపీడీవో కుమార్ బాబు, ఏపీపీ రవీంద్రబాబు తదితరులతో కలిసి జడ్జి కేకు కోశారు. పాస్టర్ శామ్యూల్ క్రీస్తు బోధనలు వివరించారు. న్యాయవాదులు సీహెచ్.రామకృష్ణ, సి.పుల్లయ్య, నాగేంద్రరాజు, మధుబాబు, గంగాధర్, లింగంపల్లి శివ, మంజూష, సుజన తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో జడ్జి, ఎంపీడీవో

వేడుకలకు చర్చిలు సిద్ధం

తొండంగి, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న చర్చిలు క్రిస్మస్ వేడుకలకు సిద్ధమవుతున్నాయి. చర్చి పాస్టర్లు, యూత్ ఆధ్వర్యంలో చర్చిలను విద్యుత్తు దీపాలతో అందంగా అలంకరించారు. సిలువ, పశువులపాక, క్రిస్మస్ ట్రీ, స్టార్స్ ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్దారు. ఈ నెల 25 న క్రిస్మస్ వేడుకలు జరగనున్నాయి.

తొండంగి: అలంకరణలో చర్చి

సుబ్రహ్మణ్యేశ్వరునికి విశేష అర్చన

ప్రత్తిపాడు: రాచపల్లిలో శ్రీఅపీతకుచాంబ సమేత అరుణాచలేశ్వరస్వామి దేవస్థానంలో సుబ్రహ్మణ్యేశ్వరునికి మంగళవారం విశేష అర్చన జరిగింది. పంచామృతాభిషేకాలు చేసిన అనంతరం స్వామి ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. అరుణాచలేశ్వరునికి అభిషేకాలు, పూజలు చేశారు. ఆలయ వ్యవస్థాపకులు స్వామి రామానంద ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.

విష్ణు సహస్రనామార్చన

కిర్లంపూడి: ధనుర్మాసంలోని శ్రవణానక్షత్రం సందర్భంగా సోమవరం గ్రామంలోని కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వీహెచ్‌పీ సభ్యులు భగవద్గీత పారాయణం, విష్ణు సహస్రనామార్చన, హనుమాన్ చాలీసా పఠనం చేశారు. జిల్లా ప్రముఖ్ కె.కిరీటిబాబు, పాబోలు దేవి, ఇందిరా ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

30న ఉత్తర ద్వార దర్శనం

తుని పట్టణం: పాతబజారులో ఉన్న శ్రీవేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈనెల 30న భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఉంటుందని ఛైర్మన్ కుక్కడపు బాలాజీ తెలిపారు.

హైందవ ధర్మాన్ని పరిరక్షిద్దాం

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: హైందవ ధర్మాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వీహెచ్‌పీ ప్రముఖ్ ఆలమూరి సుబ్బారావు అన్నారు. లింగంపర్తి వేంకటేశ్వరస్వామి మందిరంలో మంగళవారం గ్రామంలో సంచరించే హరిదాసు నేలపాల ప్రసాద్‌ను భక్తులు సత్కరించారు. పెద్దకాపు, సత్యనారాయణ, రాంబాబు, రమణారావు తదితరులు పాల్గొన్నారు.

హిందూ సమ్మేళనం

ప్రత్తిపాడు: గజ్జనపూడి గ్రామంలో హిందూ సమ్మేళనం మంగళవారం జరిగింది. ఉత్తరకాశీ స్వామీజీ సూర్యభాస్కరేంద్ర సరస్వతి, శ్రీచక్రసమేత రాజరాజేశ్వరిదేవి పీఠం స్వామీజీ వరలక్ష్మీ నరసింహరాజు, ఆర్ఎస్ఎస్ గోదావరి విభాగ్ కుటుంబ సంయోజక్ పెమ్మరాజు సత్యరామచంద్రరావు ప్రసంగించారు. వివేకానంద యూత్ అధ్యక్షుడు ఎం.పద్మనాభరాజు, తేలు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతులను సత్కరిస్తున్న ప్రిన్సిపల్

అన్నదాతలతోనే భవిత

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మానవాళికి ఆహారం అందించే రైతన్నలు దేశానికి వెన్నెముక వారిని గుర్తుంచుకుంటేనే భావితరాలకు భవిష్యత్తు ఉంటుందని శ్రీచైతన్య ప్రిన్సిపల్ జి.శ్రీనివాసరావు అన్నారు. పాఠశాల ఆవరణలో మంగళవారం రైతు దినోత్సవం నేపథ్యంలో పలువురు రైతులను సత్కరించారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

పిఠాపురం, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, మహిళలకు 18, పురుషుడికి 21 ఏళ్లు నిండాకే పెళ్లి చేయాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి సూచించారు. మంగళవారం కుమారపురంలోని ప్రభుత్వ పాఠశాలలో ముక్త్ భారత్ 100 రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే రెండేళ్ల జైలు, జరిమానా ఉంటుందన్నారు. బాల్య వివాహాలపై 1098, 181, 113కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

హిందువులపై దాడులు ఖండిస్తూ నిరసన

శంఖవరం, న్యూస్‌టుడే: హిందువులపై దాడులు నశించాలంటూ పలువురు ఆర్ఎస్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్‌లో జరిగిన దాడిని నిరసిస్తూ కత్తిపూడిలో మంగళవారం శంఖవరం జంక్షన్ నుంచి బస్టాండు సెంటర్ మీదుగా బంకు జంక్షన్ వరకు ర్యాలీ చేసి నిరసన వ్యక్తం చేశారు. గంటా బాలుదొర, సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : బంగ్లాదేశ్‌లో దీపు చంద్రదాస్ అనే కార్మికుడిని సజీవ దహనం చేసిన ఉగ్రమూకలను కఠినంగా శిక్షించాలని భాజపా నియోజకవర్గ పూర్వ కన్వీనర్ గంటా బాలుదొర డిమాండ్ చేశారు. ఏలేశ్వరం కూడలిలో మంగళవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ సేన ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పొరుగుదేశంలో హిందువులకు రక్షణ కరవైందని, నాడు భారత్ సాయంతో బంగ్లాదేశ్ ఏర్పడిందనే చరిత్రను వారు మరిచిపోవడం క్షమించరాని నేరమన్నారు. మన దేశంలోనూ హిందువులకు రక్షణ కొరవడిందని, సీఏఏ, ఎన్ఆర్సీ చట్టాలను త్వరగా అమలు చేయాలని కోరారు. నాయకుడు గొల్లపూడి సత్యనారాయణ, గణేష్, రెడ్డి వరలక్ష్మి, మురళి, శైలజ, నాని, సత్యం, గట్టెం సీతారామ్, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వే రాళ్ల వాడకం ఇలాగేనా..!

భూములు రీ సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి కొనుగోలు చేసి తెచ్చిన సర్వే రాళ్లు ఎక్కడ పడితే అక్కడ చెల్లాచెదురుగా కనిపిస్తున్నాయి. ఎ.కొత్తపల్లి, శృంగవృక్షం, పీఈచిన్నాయిపాలెం, పీఅగ్రహారం తదితర గ్రామాల్లో ఈ రాళ్లు నిరుపయోగంగా కనిపిస్తున్నాయి. రోజూ రెవెన్యూ అధికారులు రాకపోకలు సాగించే అన్నవరం-తొండంగి ప్రధాన రహదారి మార్గంలో ఎ.కొత్తపల్లి వద్ద కొన్ని మట్టిలో మరికొన్ని రహదారి పక్కన పడి ఉన్నాయి. కొందరు ఈ రాళ్లను వంట చేసుకునేందుకు ఉపయోగిస్తుండగా మరి కొందరు ఇళ్ల పరిసరాల్లో రకరకాల పనులకు వాడుతున్నారు. **- న్యూస్‌టుడే, తొండంగి**

జాతీయ రహదారిపై వెలగని దీపాలు

జాతీయ రహదారిపై రాత్రి సమయాల్లో దీపాలు వెలగక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గండేపల్లి మండలం జడ్.రాగంపేట కూడలి వద్ద నిత్యం రద్దీగా ఉంటుంది. ఇక్కడ వెలగని దీపాలతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ విషయమై పలుమార్లు హైవే అథారిటీ సిబ్బందికి విన్నవించినా ఫలితం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి. **- న్యూస్‌టుడే, గండేపల్లి**

పరిమితి దాటి.. ప్రమాదకరంగా..

పరిమితికి మించిన లోడుతో వెళ్తున్న వాహనాలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. నిబంధనలకు మించి వాహనాలపై లోడును ఎత్తుగా వేయడం ద్వారా ముందు వచ్చే వాహనాలు కనిపించక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. తుని నియోజకవర్గ పరిధిలో హైవే వెంబడి ఆర్టీఏ చెక్‌పోస్టు, రూరల్ పోలీసు స్టేషన్ ఉన్నప్పటికి ఈ విధంగా నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు పరుగులు తీస్తున్నాయి. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తుని గ్రామీణం**

పకడ్బందీగా చెత్త సేకరించండి

గండేపల్లి, న్యూస్‌టుడే: ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించి సంపద సృష్టించాలని డిప్యూటీ సీఈవో రాంగోపాల్, డీఎల్పీవో బాలమణి అన్నారు. గండేపల్లి మండలం మల్లేపల్లి పంచాయతీని మంగళవారం డిప్యూటీ సీఈవో, డీఎల్పీవోలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ఎంపీడీవో హరికృష్ణసత్యరెడ్డి, సర్పంచి దొమ్మా శ్రీను, డిప్యూటీ ఎంపీడీవో, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాంగోపాల్

స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్

తుని పట్టణం, న్యూస్‌టుడే: తుని, పాయకరావుపేట విశ్వకర్మ స్వర్ణకార సంఘం నూతన అధ్యక్షుడిగా **లంక శ్రీనివాస్** ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బాడవతోటలో ఉన్న సంఘ భవనంలో జరిగిన సమావేశంలో ఈమేరకు సభ్యులు ఎంపిక చేశారు. మిగిలిన కార్యవర్గ సభ్యులను త్వరలో ఎన్నుకుంటామని సంఘ నాయకులు తెలిపారు.

విద్యార్థుల ప్రతిభ

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీప్రజ్ఞ విద్యా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రై ఇట్ పోటీ పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మూడు కేటగిరీల్లో ఈ నెల 14న నిర్వహించిన పరీక్షకు అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. కాండ్రేగుల ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థి ద్వారపూడి సన్యాసిరావుకు రూ.10 వేలు, రామిశెట్టి జాహ్నవికి రూ.5వేలు అందజేశారు. తెదేపా జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, మండలపార్టీ అధ్యక్షులు జీను మణిబాబు, కరస్పాండెంటు బండారు నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

నగదు బహుమతి అందిస్తున్న జ్యోతుల నవీన్

'ఉపాధి' పథకం పేరు మార్పుపై ఆందోళన

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై సీపీఐ(ఎం.ఎల్) లిబరేషన్, వ్యవసాయ కూలీ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. గోవిందపురంలో వ్యవసాయ కూలీ సంఘం కార్యదర్శి అర్జునరావు ఆధ్వర్యంలో గిరిజనులు, ఉపాధి కూలీలతో మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అర్జునరావు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ నిరంకుశపాలన కొనసాగుతుందన్నారు. పథకం పేరును యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. జగ్గంపూడి రాజు, నాగులపల్లి రమణ, అచ్చారావు, కోరుకొండ మరిడమ్మ తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

ఎరువుల కొరత లేకుండా చర్యలు

ఏలేశ్వరం, తొండంగి, న్యూస్‌టుడే : ప్రస్తుత సీజన్‌లో ఎరువులు కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోందని ఏలేశ్వరం ఏవో ఏవీ రాజేష్ అన్నారు. లింగంపర్తి రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్‌కే) వద్ద మంగళవారం రైతులకు యూరియా కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. భద్రవరం, పేరవరం, తిరుమాలి, లింగంపర్తి గ్రామాలకు 50 టన్నుల యూరియా సిద్ధంగా ఉందని ఏవో అన్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు మోహన్, తెదేపా నాయకులు పెంటకోట శ్రీధర్, నూకతాటి ఈశ్వరుడు పాల్గొన్నారు. ● రబీ పంటకు యూరియా కొరత లేకుండా చూస్తామని తెదేపా నాయకుడు యనమల రాజేష్, తుని డివిజన్ ఆత్మ కమిటీ ఛైర్మన్ నరహరశెట్టి సూర్యప్రకాష్ రైతులతో అన్నారు. ఏవో పద్మశ్రీ, ఏఈవో సతీష్‌ల ఆధ్వర్యంలో ఏవీనగరం, పీఈచిన్నాయిపాలెం రైతులతో మంగళవారం సమావేశమయ్యారు. రైతులకు కార్డులు అందించి ఆర్ఎస్‌కే, ప్రైవేటు ఎరువుల దుకాణాల ద్వారా సరఫరా చేస్తామన్నారు. బంటుపల్లి అన్వేష్, దూలం మురళి, కోడ వెంకటరమణ, బాబూరావు, వై.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా కార్డులు అందిస్తున్న ఏవో, నాయకులు.

వ్యాసరచన విజేతలకు బహుమతులు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: సత్యసాయి శతజయంతి పురస్కరించుకుని కిర్లంపూడి జోనల్ స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన తదితర పోటీల్లో విజేతలకు ప్రత్తిపాడు ఉన్నత పాఠశాలలో మంగళవారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు కొమ్ముల జయబాబు, ఎస్వీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ వల... చిక్కితే విలవిల

రౌతులపూడి, కోటనందూరు, శంఖవరం, న్యూస్‌టుడే:

● రౌతులపూడిలో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి చరవాణికి వచ్చిన లింక్‌ను ఓపెన్ చేశాడు. దఫాలుగా రూ.3.5 లక్షలు తన ఖాతాలో నుంచి మాయమయ్యాయి ● సామాజిక మాధ్యమంలో రూ.40 వేలకే కొత్త ద్విచక్రవాహనం అనే ప్రకటనను చూసి గుమ్మరేగుల గ్రామానికి చెందిన ఓ యువకుడు మోసపోయాడు. ● రోజూ కూలీ పనులు చేసుకునే శంఖవరానికి చెందిన ఒక వ్యక్తికి రూ.10 వేలు కడితే రూ.3500 లాభం వస్తుందని నమ్మించి సుమారు రూ.లక్ష వరకు కాజేశారు. ● ఆర్టీఏ చలానా పేరిట వచ్చిన యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకున్న రౌతులపూడికి చెందిన ఓ వ్యక్తి, తనకు చెందిన వివిధ ఖాతాల నుంచి రూ.1.8 లక్షలు పోగొట్టుకున్నాడు. అధికారులు అప్రమత్తం చేస్తున్నా... మోసం ఏదో రూపంలో జరుగుతూనే ఉంది. ఖాతాలు ఖాళీ అవుతూనే ఉన్నాయి.

యాప్‌లు, లింక్‌లు క్లిక్ చేస్తే...:

సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోనూ నిత్యం అనేక మంది వీటి బారిన పడుతున్నారు. దీని నుంచి తప్పించుకోవాలంటే అప్రమత్తతే మార్గమని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రజలు అధికంగా ఉపయోగిస్తున్న వాట్సాప్ ద్వారానే ఎక్కువగా సైబర్ మోసాలు జరుగుతున్నాయి. పీఎం కిసాన్, ఆర్టీఏ చలానా, కేవైసీ వంటి పేర్లతో ఏపీకే ఫైళ్లను, లింకులను పంపుతున్నారు. వీటిని ఇన్‌స్టాల్ చేసుకుంటే ఫోన్ హ్యాక్ అవుతుంది. కాంటాక్టులు, ఓటీపీల నియంత్రణ సైబర్ చోరుల చేతిలోకి పోతుంది. ప్రజలకు సులభంగా, అర్థమయ్యేలా అవగాహన కల్పించడం ద్వారా మరింత మంది మోసపోకుండా జాగ్రత్త పడవచ్చనే ఆలోచనతో ప్రభుత్వం పోలీసు శాఖ ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తోంది. రౌతులపూడి, కోటనందూరు పోలీసుస్టేషన్ల సిబ్బంది గ్రామాల, పాఠశాల, కళాశాలల వారీగా అవగాహన సదస్సులు ఇటీవల నిర్వహించారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రౌతులపూడి ఎస్సై

అప్రమత్తతతో ఆర్థిక మోసాలకు అడ్డుకట్ట:

డిజిటల్ అరెస్టు, క్రిప్టో కరెన్సీ మోసాలు, తక్కువ ధరకే వస్తువులు, వాహనాలు, ఆన్‌లైన్ లోన్‌యాప్‌లు, ఆధార్, బ్యాంకు ఖాతా వివరాల అనుసంధానం, తక్కువ పెట్టుబడితో అధిక లాభం వంటి అంశాలతో మోసాలు అధికంగా జరుగుతున్నాయి. బ్యాంకు క్రెడిట్‌కార్డు వివరాలు, ఓటీపీ వంటి వివరాలను ఇతరులతో పంచుకోకూడదు. చరవాణి వినియోగదారులు నిత్యం అప్రమత్తంగా ఉంటేనే ఆర్థిక మోసాలను అరికట్టేందుకు వీలవుతుంది. బాధితులు వెంటనే పోలీసులకు లేదా సైబర్ హెల్ప్‌లైన్ నంబరు 1930కి తెలియపరచాలి.

- టి.రామకృష్ణ, ఎస్సై, కోటనందూరు.

ముద్రగడను కలిసిన మాజీ మంత్రి అమర్‌నాథ్

కిర్లంపూడి: కిర్లంపూడిలోని మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభరెడ్డిని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ముద్రగడ అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

మాట్లాడుతున్న వాణిజ్య విభాగాధిపతి పాండురంగారావు

వినియోగదారుల హక్కులపై అవగాహన ఉండాలి

జగ్గంపేట గ్రామీణం,ఏలేశ్వరం, న్యూస్‌టుడే : జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాకినాడ పీఆర్ కళాశాల వాణిజ్య విభాగాధిపతి లెఫ్టినెంట్ జె.పాండురంగారావు హాజరై ప్రసంగించారు. వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ డా. చెన్నారావు, వైస్ ప్రిన్సిపల్ సీహెచ్.బాలరాజు తదితరులు పాల్గొన్నారు. ●జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య విభాగం అధ్యాపకులు వి.రామారావు, బంగార్రాజు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటైంది. ప్రిన్సిపల్ డి.సునీత అధ్యక్షత వహించి మాట్లాడుతూ వినియోగదారులమైన మనమంతా హక్కులపై ముందుగా అవగాహన పెంచుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి ప్రగడ ప్రయోగమూర్తి ఏఏ అంశాలపై వినియోగదారులు ఫిర్యాదు చేయవచ్చో వివరించారు. అధ్యాపకులు కె.సురేష్, శివప్రసాద్, శ్రీలక్ష్మి, మదీనా, మేరి తదితరులు పాల్గొన్నారు.

వైద్యుడు శేషగిరిరావు మృతి



తుని, న్యూస్‌టుడే: ప్రముఖ వైద్యుడు **ఏలూరి శేషగిరిరావు** (69) అనారోగ్యంతో విశాఖలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో సోమవారం రాత్రి కన్నుమూశారు. ఈయన కొన్నేళ్లుగా తుని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. దశాబ్దాలుగా తుని పరిసర ప్రాంతాల్లో జనరల్ మెడిసన్, పిల్లల వైద్యుడిగా మంచి పేరుంది. కొన్నేళ్ల కిందట విశాఖ వెళ్లారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. శేషగిరిరావు మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

(c) eenadu

ఈనాడు కర్నూలు

ఈఎస్‌ఎల్ క్రికెట్ పోరు

● అట్టహాసంగా ప్రారంభం
● తరలొచ్చిన యువతరం

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రెజెంట్స్ 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్-2025 క్రికెట్ టోర్నీ 15వ సీజన్ పోటీలు కర్నూలు నగరంలో అట్టహాసంగా ఆరంభమయ్యాయి. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ, సీనియర్ కేటగిరీల్లో డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ, మెడికల్, పాల్గా కళాశాలల జట్లు క్రికెట్ టోర్నీలో తమ అదృష్టం పరీక్షించుకోనున్నాయి. పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, వైద్య కళాశాల మైదానంలో తొలిరోజు మ్యాచ్‌లు ఆసక్తికరంగా సాగాయి. ఈ కార్యక్రమంలో 'ఈనాడు' కర్నూలు యూనిట్ ఇన్‌ఛార్జి అలీ, రెడ్ క్రాస్ ఛైర్మన్, క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. కేజీ గోవిందరెడ్డి, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం చెన్నకేశవరెడ్డిలు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు క్రీడా విభాగం

జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరిగిన ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రెజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్- 2025' ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న రెడ్‌క్రాస్ ఛైర్మన్, క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కేజీ గోవిందరెడ్డి. వేదికపై 'ఈనాడు' కర్నూలు యూనిట్ ఇన్‌ఛార్జి అలీ, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం డి. చెన్నకేశవరెడ్డి తదితరులు

రామచంద్రానగర్‌లో గృహిణులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిరి

నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

మంత్రాలయం గ్రామీణం, కోసిగి, న్యూస్‌టుడే: కోసిగిలోని బీసీ సంక్షేమ వసతిగృహంలో నిర్వహణ సరిగా లేకపోవడంతో జిల్లా కలెక్టర్ ఏ.సిరి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వసతిగృహాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులు వారికి అందిస్తున్న ఆహారం, తదితర సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సక్రమంగా భోజనం అందించనందుకు వార్డెన్ గోపాల్, విద్యార్థులపై దురుసుగా ప్రవర్తిస్తున్న వాచ్‌మెన్ రామయ్యలపై కఠిన చర్యలకు ఆదేశించారు. వసతిగృహ పర్యవేక్షణ సరిగా చేయని అసిస్టెంట్ బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసకు షోకాజ్ నోటీస్ జారీకి ఆదేశించారు. అనంతరం సచివాలయాన్ని తనిఖీ చేశారు. కోసిగి మండలంలోని చింతకుంట గ్రామంలో మౌలిక సదుపాయాలపై గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. నాలుగో గ్రామ సచివాలయాన్ని పరిశీలించారు. నేలకోసిగి గ్రామంలో హౌసింగ్ లేఅవుట్‌ను పరిశీలించారు.

పల్లె పద్దు పంచేసుకుందాం

● పసిగట్టిన ఉన్నతాధికారులు
● వైకాపా సర్పంచుల పన్నాగం

ఐదేళ్ల కిందట గ్రామ ప్రథమ పౌరుడిగా ఎన్నికయ్యారు.. వైకాపా నేతలు ఇతరులను భయపెట్టి పల్లె పీఠంపై కూర్చొన్నారు. మరో మూడు నెలల్లో పదవీ కాలం ముగియనుంది.. పదవిలో ఉండగానే పల్లె ఖజానా ఖాళీ చేసేలా పన్నాగం పన్నారు. . పసిగట్టిన పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు నిధుల ఖర్చు విషయంపై కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధులు డ్రా చేయెద్దని డీపీవో, గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. – న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం, కర్నూలు నగరం

టెండర్లు లేకుండానే ...

● ఎక్కడైనా రూ. 50 వేలకు పైబడిన పనులు చేసినా, కొనుగోళ్లు చేపట్టినా కచ్చితంగా టెండర్ పిలవాలి. నిధులు ఎక్కువగా ఉండే మేజర్ పంచాయతీల్లో ఎక్కడా ఈ నిబంధన పాటించడం లేదు. నకిలీ బిల్లులు పెడుతూ నిధులు ఇష్టారీతిన డ్రా చేశారు. పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు అధిక శాతం పర్సంటేజీలు తీసుకుని ఎం.బుక్‌లు చేశారనే ఆరోపణలున్నాయి. నాలుగు నెలల కిందట నిధులన్నీ విచ్చలవిడిగా ఖర్చు చేసినట్లు కమిషనరేట్‌కు ఫిర్యాదులు అందాయి. తాజాగా విడుదలైన నిధులనూ ఇలానే దారి మళ్లిస్తారనే ఉద్దేశంతో పంచాయతీరాజ్ అప్రమత్తమైంది.

ఖాతాలో రూ.100 కోట్లు

- కర్నూలు జిల్లాలో 482, నంద్యాల జిల్లాలో 487 గ్రామ పంచాయతీలకు నాలుగు నెలల కిందట 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 59.01 కోట్లు మంజూరయ్యాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తాజాగా రూ. 59.01 కోట్లు విడుదలయ్యాయి.
- కర్నూలుకు రూ. 30.48 కోట్లు, నంద్యాలకు రూ. 28.53 కోట్లు టైడ్, అన్‌టైడ్‌గా విభజించి మంజూరు చేశారు. ఇందులో 50 శాతం నిధులు పారిశుద్ధ్యం, మిగిలిన మొత్తాన్ని మంచినీరు ఇతర అభివృద్ధి పనులకు వెచ్చించాలి.

చిన్న పనులకు పెద్ద బిల్లు

పలువురు వైకాపా సర్పంచులు నాలుగు నెలల కిందట పంచాయతీల్లో యథేచ్ఛగా నిధులు స్వాహా చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు, గ్రామ కార్యదర్శులతో కుమ్మక్కై చిన్నచిన్న పనులకు పెద్ద 'బిల్లులు' వేశారు. రూ. వందల్లో ఖర్చుకు రూ. వేలల్లో బిల్లులు వేసి పంచుకున్నారు. వీధి దీపాలు, విద్యుత్తు ఉపకరణాలు వంటి వాటికి దొంగ రసీదులతో బురిడీ కొట్టించారు.

ఉమ్మడి జిల్లాలోని కోడుమూరు, పత్తికొండ, మంత్రాలయం, ఆలూరు, ఆస్పరి, వెల్దుర్తి, గోనెగండ్ల, రుద్రవరం, కానాల, అవుకు, కోవెలకుంట్ల, వెలుగోడుతోపాటు రిజర్వు పంచాయతీల్లో కొందరు నాయకులు సర్పంచులతో కలిసి అందినంత దోచుకున్నారు. పారిశుద్ధ్య పనులు పైపైనే చేసి 'లెక్కల్లో' పెద్దఎత్తున చూపారు. కొన్నిచోట్ల స్పెషల్ శానిటైజేషన్ పేరుతో బిల్లులు పెట్టారు.

పారిశుద్ధ్య పనులకు సాధారణ నిధులు(జనరల్ ఫండ్) 15 శాతం, 15వ ఆర్థిక సంఘం నుంచి 50 శాతం వరకు ఖర్చు చేసుకునే వెసులుబాటు ఉంది. దీన్ని అవకాశంగా కొందరు సర్పంచులు, కార్యదర్శులు కలిసి అక్రమాలకు పాల్పడ్డారు. మేజర్ పంచాయతీల్లో ఈ దందా ఎక్కువగా కొనసాగింది. పారిశుద్ధ్య పనులకు నిధులు ఖర్చు చేసినట్లు బిల్లులు చూపించారు.

భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శిబిరాలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రైతులకు సంబంధించిన భూముల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లాలోని అన్ని తహసీల్దారు కార్యాలయాల్లో ఈనెల 26 నుంచి 31వ తేదీ వరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ డా. ఎ.సిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చుక్కల భూములు, నిషేధిత జాబితాలో ఉండి రిజిస్ట్రేషన్ కాని భూములు, అడంగల్‌లో ప్రభుత్వ భూములుగా నమోదైన పట్టా భూములకు సంబంధించిన సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ప్రతిరోజు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రతి మండల కార్యాలయంలో తహసీల్దారు, సిబ్బంది పూర్తిస్థాయిలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు. స్వీకరించిన దరఖాస్తులను నిర్ణీత వ్యవధిలో విచారించి పరిష్కరించి.. వివరణాత్మక సమాధానం ఇవ్వాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భూ సంబంధిత సమస్యలు పరిష్కరించుకోవాలని కలెక్టర్ సూచించారు.

గుంతకల్లు- మార్కాపురం మార్గంలో కొత్త రైలు

కర్నూలు బి.క్యాంప్, న్యూస్‌టుడే : గుంతకల్లు రైల్వే డివిజన్ గుంతకల్లు నుంచి డోన్ మీదుగా మార్కాపూరం రోడ్డు స్టేషన్ మధ్య కొత్త రైలును నడపనున్నట్లు డివిజన్ అధికారులు మంగళవారం తెలిపారు. రైలును నడిపేందుకు రైల్వే మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపిందని, త్వరలో రైలు ప్రారంభమయ్యే తేదీ ఖరారు కానుందని అధికారులు వెల్లడించారు. రైలు(57407) గుంతకల్లులో సాయంత్రం 5.30కు బయలుదేరి డోన్ మీదుగా ప్రయాణించి మార్కాపూర్‌రోడ్డు స్టేషన్‌నకు రాత్రి 8.30కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు (57408) మార్కాపూర్‌రోడ్డు స్టేషన్‌లో తెల్లవారుజామున 4.30కు బయలుదేరి గుంతకల్లుకు ఉదయం 10.30కు చేరుకోనుంది. రైళ్లు మద్దికెర, పెండేకల్లు, డోన్, రంగాపురం, బేతంచెర్ల, పాణ్యం, నంద్యాల, గాజులపల్లి, దిగువమిట్ట, గిద్దలూరు, సోమిదేవిపల్లి, జగ్గంబొట్ల, కృష్ణాపురం, కంబం, తర్లుపాడు స్టేషన్లలో ఆగుతుందని అధికారులు పేర్కొన్నారు. పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి విజ్ఞప్తి మేరకు రైల్వే అధికారులు ఈ కొత్త రైళ్లను ప్రారంభిస్తున్నట్లు వివరించారు.

కర్నూలు నగరంలో క్రిస్మస్ సందడి నెలకొంది. పండగ సమీపిస్తుండటంతో చర్చిలను అందంగా ముస్తాబు చేశారు. క్రిస్మస్ సందర్భంగా ప్రార్థనలు నిర్వహించేందుకు ఆయా క్రీస్తు మందిరాలు సిద్ధమయ్యాయి. కోల్స్ చర్చి వద్ద ఏర్పాటుచేసిన 'పశువుల పాకలో క్రీస్తు జననం' అలంకరణ ఆకట్టుకుంటోంది. పలు చర్చిల ఆవరణలో భారీగా క్రిస్మస్ ట్రీ, నక్షత్రాలను సిద్ధం చేశారు.

చుక్కలు తొలగలేదు.. చిక్కులు తీరలేదు

ఏళ్లుగా నిషేధిత జాబితాలోనే భూములు ● రెవెన్యూ అధికారుల తప్పులతో రైతులకు కష్టాలు

" మహానంది మండలం గోపవరంలో 12 ఎకరాల పొలం ఉంది. పొలమంతా చుక్కల భూమి కిందకు చేర్చారు. 22 (ఏ) కింద భూముల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడంతో ఏడాదిన్నర కిందట అర్జీ పెట్టుకొన్నా. డబ్బుల్లేక భూమి అమ్ముకోలేక కుమార్తెల పెళ్లిళ్లకు అప్పులు చేయాల్సి వచ్చింది. "

- దొర్నిపాడు మండలం ఉమాపతినగర్‌కు చెందిన ఓ రైతు ఆవేదన

రీసర్వే పేరుతో రెవెన్యూ అధికారులు భూముల వివరాలను ఇష్టానుసారం మార్చేశారు. పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చేశారు. దీంతో రిజిస్ట్రేషన్లు జరగక.. ప్రభుత్వ పథకాలు వర్తించక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. ఈ సమస్య పరిష్కరించి తమకు న్యాయం చేయాలని రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. వీటి పరిష్కారంలో తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం, సీసీఎల్ఏ, కోర్టుల నుంచి వచ్చిన ఆదేశాలను కూడా లెక్క చేయడం లేదు. ఫలితంగా కర్షకుల కంట కునుకు కరవైంది.

– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

వైకాపా మెలికతో వ్యయప్రయాసలు

- ఉమ్మడి కర్నూలు జిల్లాలో 35 వేల ఎకరాల చుక్కల భూముల వెరిఫికేషన్‌కు గత వైకాపా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 2023 ఏప్రిల్ 10న గెజిట్ విడుదల చేసింది. ఉమ్మడి జిల్లాలోని 12,909 సర్వే నంబర్లలో ఉన్న 35,438.93 ఎకరాల్లోని చుక్కల భూములు పట్టా పొలాలని తగిన ఆధారాలతో రైతులు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగే జిల్లాస్థాయి పరిశీలన కమిటీ వద్ద నిరూపించుకోవాలని అప్పట్లో ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాస్థాయి కమిటీ సమ్మతిస్తేనే సదరు యజమానులకు సర్వ హక్కులు దక్కుతాయని మెలిక పెట్టింది.
- కర్నూలు జిల్లాలో 23,028 ఎకరాలు, నంద్యాల జిల్లాలో 32,454 ఎకరాలు కలిపి ఉమ్మడి జిల్లాలో 55,482 ఎకరాల ఇనాం భూములున్నాయి. గత వైకాపా ప్రభుత్వంలో రీసర్వే చేపట్టారు. అప్పట్లో రెవెన్యూ అధికారులు భూ దస్త్రాల స్వచ్ఛీకరణ పేరుతో పట్టా భూములను ఇనాం భూములుగా మార్చేసి.. నిషేధిత జాబితాలో చేర్చారు. నిషేధిత జాబితా నుంచి తమ భూములను తొలగించి పట్టాభూములుగా మార్చాలని వేలాదిమంది రైతులు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

పెద్ద సంఖ్యలో అర్జీలు పెండింగ్

- అర్హులైన రైతులు తగిన ఆధారాలతో దరఖాస్తు చేసుకుంటే కలెక్టర్ అధ్యక్షతన జరిగే జిల్లాస్థాయి స్క్రూటినీ కమిటీ (డీఎల్ఎస్‌సీ) సమగ్రంగా పరిశీలించి ఆ భూములను నిషిద్ధ జాబితా నుంచి తొలగించాల్సి ఉంది. కర్నూలు జిల్లాలో ఈ ఏడాది జూన్ వరకు 800 పైగా దరఖాస్తులు వచ్చాయి. వాటిలో 600కు పైగా దరఖాస్తులు పరిష్కారమైనట్లు రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. మరో 200 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.
- నంద్యాల జిల్లాలో జూన్ నాటికి 644 చుక్కల భూములకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయి. 384 పరిష్కరించగా మరో 260 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇక పీజీఆర్ఎస్ పోర్టల్‌లో వందల సంఖ్యలో చుక్కల పొలాలు, ఇనాం భూముల దరఖాస్తులు వస్తున్నాయి. తహసీల్దార్లు, ఆర్డీవో లేఖలతో వచ్చిన అర్జీలు జిల్లాస్థాయి కమిటీ ముందుకు వెళ్లడం లేదనే విమర్శలున్నాయి. దీంతో బాధిత రైతులు కలెక్టరేట్‌లో రెవెన్యూ సెక్షన్ల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.

దేవాదాయశాఖ పద్దులో చేర్చారు –ఎస్.ఆర్.ఈరన్న

కౌతాళం మండలం సుళేకేరి గ్రామానికి చెందిన కొందరు రైతుల భూములు అగసలదిన్నె రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్నాయి. సర్వే నంబరు 195లో 23 ఎకరాల భూమి ఉంది. ఇందులో 18.23 ఎకరాలను దేవాదాయశాఖ భూమిగా చూపి నిషేధిత జాబితాలో చేర్చారు. దీంతో రిజిస్ట్రేషన్లు చేయడం లేదు. మాకు సర్వే నంబరు 195/బి1ఏలో 5.41 ఎకరాల భూమి ఉంది. దాన్ని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని ఏళ్ల తరబడి రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నా స్పందన లేదు.

బీఈడీ ఫలితాలు విడుదల

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : రాయలసీమ విశ్వవిద్యాలయం పరిధిలో జరిగిన బీఈడీ 1వ సెమిస్టర్ ఫలితాలు విడుదల చేసినట్లు వీసీ వెంకటబసవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2,474 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 2,016 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఫలితాల కోసం ఆర్‌యూ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

నాణ్యతలేని ఆహార పదార్థాలు విక్రయిస్తున్న వారికి జరిమానాలు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో నాణ్యత లేని ఆహార పదార్థాల సరఫరాదారులు, విక్రయదారులకు జేసీ ఆధ్వర్యంలో రూ.1.85 లక్షల జరిమానాలు విధించినట్లు ఆహార భద్రతాధికారి కూర్మనాయుడు మంగళవారం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పలు సంస్థలపై ఆహార భద్రతాధికారులు దాడులు నిర్వహించి నమూనాలు సేకరించి పరీక్షలకు పంపినట్లు వెల్లడించారు. ఫలితాల్లో ఆరు ఏజెన్సీలు నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని తేలిందన్నారు. ఆదోనిలో ఓ సూపర్ మార్కెట్‌కు రూ.25 వేలు, ఎమ్మిగనూరులో నాగన్న కారం సరఫరా చేస్తున్న సంస్థకు రూ.10 వేలు, కర్నూలు వెంకటరమణకాలనీలో కాలం చెల్లిన జూనియర్ హార్లిక్స్ స్టాకు కలిగిన ఓ ఏజెన్సీకి రూ.50 వేలు, కామధేను హోటల్‌కు రూ.25 వేలు, నంది రెస్టారెంట్‌కు రూ.50 వేలు జరిమానా విధించినట్లు వివరించారు.

ఉప ఖజానా సీనియర్ అసిస్టెంట్‌కు రిమాండ్

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : డోన్ ఉప ఖజానా కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్‌నాయక్ జైలు పాలయ్యారు. ఈనెల 22న ఆయన రూ.30 వేల లంచం తీసుకుంటూ అవినీతి నిరోధకశాఖ అధికారులకు పట్టుబడిన విషయం విదితమే. కర్నూలు అనిశా కోర్టులో మంగళవారం నిందితుడిని హాజరుపరచగా న్యాయమూర్తి 2026 జనవరి 5వ తేదీ వరకు రిమాండ్ విధించారు. నిందితుడిని పట్టుకున్న సమయంలోనే మరో అధికారుల బృందం డోన్‌లోని లక్ష్మణ్‌నాయక్ ఇంట్లో సోదాలు నిర్వహించి రెండు స్థిరాస్తులకు సంబంధించిన పత్రాలను గుర్తించినట్లు తెలిసింది. ప్యాపిలి మండలం సీతమ్మ తండాకు చెందిన నిందితుడు 2018 గ్రూప్-2 ద్వారా ఉద్యోగంలో చేరారు.



(c) eenadu

బ్యాటింగ్ చేస్తున్న ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం డి.చెన్నకేశవరెడ్డి

బౌలింగ్‌చేస్తున్న డాక్టర్ కేజీ గోవిందరెడ్డి

మొదలైన క్రికెట్ సంబరం

■ తొలి రోజు ఉత్కంఠగా సాగిన పోటీలు ■ ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రెజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్- 2025' క్రికెట్ 15వ సీజన్ పోటీలు కర్నూలు నగరంలో మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మైదానం వేదికైంది. 'ఈనాడు' కర్నూలు యూనిట్ ఇన్‌ఛార్జి అలి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రెడ్ క్రాస్ ఛైర్మన్, క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. కేజీ గోవిందరెడ్డి, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం చెన్నకేశవరెడ్డిలు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాలని సూచించారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా 'ఈనాడు' క్రికెట్ టోర్నీ ప్రారంభమైందన్నారు. పలు కళాశాలల జట్ల మధ్య పోటీలు ఉంటాయన్నారు. అనంతరం కేజీ గోవిందరెడ్డి, క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. కర్నూలు మెడికల్ కళాశాలలో జరిగిన మ్యాచ్‌లను ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ రీజినల్ మేనేజర్ వెంకటేష్ టాస్ వేసి ప్రారంభించారు.

MEDICOVER HOSPITALS KURNOOL

మొదటిరోజు మంగళవారం జరిగిన మ్యాచ్‌లలో బ్యాటర్ల హవా కొనసాగింది. ఒత్తిడిని అధిగమించిన జట్లను విజయం వరించింది. బౌలర్లు కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ఆకట్టుకున్నారు. కొన్ని మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగాయి. తొలిరోజు క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి పరస్పరం కరచాలనాలు చేసుకుని మ్యాచ్‌లను ముగించారు. పోటీల సందర్భంగా క్రీడాకారులకు ప్రథమ చికిత్సలు అందించేందుకు మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం ముందుకొచ్చింది.

EENADU SPORTS LEAGUE 2025

పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో..

ఉర్దూ వర్సిటీ విజయభేరి

పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఉదయం. జి.పుల్లయ్య ఇంజినీరింగ్ కళాశాల (కర్నూలు), డా. అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం జట్ల మధ్య మొదటి మ్యాచ్ జరిగింది. టాస్ ఓడి బ్యాటింగ్ ఎంచుకున్న ఉర్దూ వర్సిటీ జట్టు 7 వికెట్ల నష్టానికి 110 పరుగులు చేసింది. ఇర్ఫాన్ 5 సిక్సులు, 4 ఫోర్లతో 54 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన పుల్లయ్య ఇంజినీరింగ్ కళాశాల జట్టు 7 వికెట్ల నష్టానికి 69 పరుగులు మాత్రమే చేసింది. 41 పరుగుల తేడాతో డా. అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం విజయం సాధించింది.

డా.అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ జట్టు విజయోత్సాహం

నంద్యాల ఎస్వీఆర్ కళాశాల జట్టు బోణీ

రెండో మ్యాచ్.. జీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (డోన్), ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల (నంద్యాల) జట్ల మధ్య జరిగింది. టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన ఎస్వీఆర్ కళాశాల జట్టు 6 వికెట్ల నష్టానికి 57 పరుగులు చేసింది. అరవింద్ 4 బంతుల్లో ఒక ఫోర్, ఒక సిక్స్‌తో 13 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన జీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు 5 వికెట్ల నష్టానికి 56 పరుగులు మాత్రమే చేసింది. నాలుగు వికెట్ల తేడాతో ఎస్వీఆర్ జట్టు విజేతగా నిలిచింది

గెలుపొందిన ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల నంద్యాల జట్టు

చెలరేగిపోయిన శాంతిరామ్ జట్టు

మూడో మ్యాచ్.. శాంతిరామ్ మెడికల్ కాలేజ్ (నంద్యాల), ప్రజ్ఞ డిగ్రీ కళాశాల (ఆళ్లగడ్డ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన శాంతిరామ్ జట్టు 4 వికెట్ల నష్టానికి 172 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఈ జట్టు ఆటగాళ్లు అనంత్, హర్షిత్ ఫోర్లు, సిక్సులతో చెలరేగిపోయారు. అనంత్ 22 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సులతో 62 పరుగులు చేశాడు. హర్షిత్ 24 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సులతో 57 పరుగులు సాధించాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన ప్రజ్ఞ డిగ్రీ కళాశాల జట్టు 48 పరుగులకే కుప్పకూలింది. 124 పరుగుల తేడాతో శాంతిరామ్ మెడికల్ కళాశాల జట్టు భారీ విజయం సాధించింది.

శాంతిరామ్ మెడికల్ కళాశాల జట్టు గెలుపు సందడి

Title Sponsor
Dhanik Bharat Educational Institutions
— The Lloyd Group Initiative —
Protein Partner
NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ
(Non-Govt. Public Charitable Trust)
"Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL
The joy of life
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Regional Sponsor
MITS DEEMED TO BE UNIVERSITY
www.mits.ac.in
MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner
ఈనాడు.నెట్
TV Partner
ETV BHARAT
ETV ఆంధ్రప్రదేశ్
Organised by
ఈనాడు

ప్రభుత్వ టౌన్ జూనియర్ కళాశాల శుభారంభం

మూడో మ్యాచ్.. ప్రభుత్వ టౌన్ జూనియర్ కాలేజ్ (కర్నూలు), కేవీ సుబ్బారెడ్డి జూనియర్ కళాశాల(ఆళ్లగడ్డ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన ప్రభుత్వ టౌన్ జూనియర్ కళాశాల జట్టు 4 వికెట్ల నష్టానికి 110 పరుగులు చేసింది. ఈ జట్టు ఆటగాడు మల్లికార్జున 30 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సులతో 75 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన కేవీ సుబ్బారెడ్డి జూనియర్ కళాశాల జట్టు 5 వికెట్లు కోల్పోయి 72 పరుగులే చేసింది. నరేంద్ర 20 బంతుల్లో 2 ఫోర్లతో 25 పరుగులు చేశాడు. ప్రభుత్వ టౌన్ జూనియర్ కళాశాల జట్టు విజయం సాధించింది.

ప్రభుత్వ టౌన్ మోడల్ జూనియర్ కాలేజ్ జట్టు విజయానందం

కర్నూలు మెడికల్ కళాశాల మైదానంలో..

శ్రీశంకరాస్ సత్తా

కర్నూలు మెడికల్ కళాశాల మైదానంలో ఉదయం మొదటి మ్యాచ్.. కేవీ సుబ్బారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (దూపాడు), శ్రీ శంకరాస్ డిగ్రీ కళాశాల (కర్నూలు) జట్ల మధ్య జరిగింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన శ్రీ శంకరాస్ డిగ్రీ కళాశాల జట్టు 8 వికెట్ల నష్టానికి 70 పరుగులు చేసింది. ప్రత్యర్థి జట్టు బౌలర్ మన్సూర్ 5 పరుగులిచ్చి 4 వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన కేవీ సుబ్బారెడ్డి కళాశాల జట్టు 9 వికెట్ల నష్టానికి 53 పరుగులే చేయగలిగింది. ప్రత్యర్థి జట్టు బౌలర్ వినోద్ 13 పరుగులు ఇచ్చి 5 వికెట్లు తీశాడు. శ్రీ శంకరాస్ జట్టు 17 పరుగుల తేడాతో గెలిచింది.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

☛ మల్లికార్జున 30 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సులతో 75 పరుగులు

ఎంజేపీఏపీబీసీడబ్ల్యూపీ జట్టు గెలుపు

ఎంజేపీఏపీబీసీడబ్ల్యూపీ జూనియర్ కళాశాల జట్టు సంబరాలు

రెండో మ్యాచ్‌లో.. ఎంజేపీఏపీబీసీడబ్ల్యూపీ జూనియర్ కళాశాల (బేతంచెర్ల), శ్రీవిద్యా సాయి జూనియర్ కళాశాల (మద్దికెర) జట్ల మధ్య జరిగింది. టాస్ ఓడిన ఎంజేపీఏపీబీసీడబ్ల్యూపీ జట్టు 6 వికెట్ల నష్టానికి 78 పరుగులు చేసింది. అకిరా 26 బంతుల్లో 31 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన శ్రీవిద్యా సాయి జూనియర్ కళాశాల జట్టు 56 పరుగులకే కుప్పకూలింది. ఎంజేపీఏపీబీసీడబ్ల్యూపీ జూనియర్ కళాశాల జట్టు 22 పరుగుల తేడాతో గెలుపొందింది.

24.12.2025 నేడు

పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో

- నేటి ఉదయం 8 గంటలకు డా॥ కె.వి.సుబ్బారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ, దూపాడు V/s గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ మెన్, కర్నూలు
- ఉదయం 10 గంటలకు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, ఆత్మకూరు V/s వైష్ణవి డిగ్రీ కాలేజ్, డోన్
- మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ సాయికృష్ణ డిగ్రీ కాలేజ్ V/s గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, శ్రీశైలం.

మెడికల్ కళాశాల మైదానంలో..

- నేటి ఉదయం 8 గంటలకు కె.వి.సుబ్బారెడ్డి జూనియర్ కాలేజ్, దూపాడు V/s నారాయణ జూనియర్ కాలేజ్, కర్నూలు
- ఉదయం 10 గంటలకు సీఎస్సీ కేవీఎస్సీ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, నంద్యాల V/s కె.వి.సుబ్బారెడ్డి పాలిటెక్నిక్ కాలేజ్, నంద్యాల
- మధ్యాహ్నం 12 గంటలకు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, దేవనకొండ V/s గవర్నమెంట్ ఐటీఐ కాలేజ్, డోన్.

విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలు

ఓబులాపురంలో అవగాహన కల్పిస్తున్న ఎస్ఈ ప్రదీప్‌కుమార్

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు వినియోగదారులకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించేందుకే 'కరెంటోళ్ల.. జనబాట' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ ఎస్ఈ ఆర్.ప్రదీప్‌కుమార్, కర్నూలు డివిజన్ ఈఈ శేషాద్రి తెలిపారు. జనబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం కల్లూరు మండలం ఓబులాపురంలో ఎస్ఈ ప్రదీప్‌కుమార్, నగరంలోని డీ2 సెక్షన్ పరిధిలోని పాతనగరం పెద్దపడకాన ప్రాంతంలో డీఈఈ చంద్రమోహన్, వెల్దుర్తి మండలం లింగాలపల్లె గ్రామంలో రూరల్ డీఈఈ సుబ్బన్న, జేఈ సుధన ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్ఈ మాట్లాడుతూ.. ప్రతి మంగళవారం, శుక్రవారాల్లో సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వినియోగదారులు, రైతుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యుత్తు సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, ధనుంజయుడు, రాముడు, కృష్ణ, నాగమద్దయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

శ్మశాన స్థలం పరిశీలన

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు పట్టణంలోని శ్మశాన స్థలాన్ని మంగళవారం ఆదోని సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్ పరిశీలించారు. మ్యాప్‌ను, దస్త్రాలను పరిశీలించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ..శ్మశాన స్థలంపై సర్వే చేయించి సరిహద్దు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

శ్మశాన స్థలం మ్యాప్‌ను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్

క్రీడాకారులతో ఆటలు

✦ కర్నూలు శాయ్ కేంద్రం తిరుపతికి తరలింపు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: వెనుకబడిన ప్రాంతమైన కర్నూలు జిల్లాలో ఏర్పాటైన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(శాయ్) కేంద్రాన్ని క్రీడాకారుల భద్రత కారణంగా తిరుపతి ఎస్వీయూకి తరలిస్తూ బెంగళూరు శాయ్ ఎన్ఎస్ఎస్సీ రీజినల్ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. సెంటర్ తరలింపు విషయంలో క్రీడా సంఘాల అభిప్రాయాన్ని తీసుకోకుండా ఎలా తరలిస్తారని క్రీడాకారులు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడి నుంచి శిక్షణ కేంద్రాన్ని తరలిస్తే తీవ్ర అన్యాయం జరుగుతుందని సీనియర్ క్రీడాకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' అందిస్తున్న ప్రత్యేక కథనం.

2001లో ఏర్పాటు..

వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో కర్నూలు కేంద్రంగా 2001లో శాయ్ ఏర్పాటు చేశారు. హాకీ, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, తైక్వాండో, హ్యాండ్‌బాల్ క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చింది. 2005లో ఆదరణ లేని కారణంగా హాకీ, బాస్కెట్‌బాల్ క్రీడలను తొలగించారు. క్రీడకు ఆదరణ ఉన్న ఫుట్‌బాల్ క్రీడను ఎత్తివేయడంతోనే స్పోర్ట్స్ వసతిగృహంలో నీలినీడలు అలుముకున్నాయి.

స్థానికులకు అన్యాయమే..

– సౌజన్య, జాతీయస్థాయి క్రీడాకారిణి

కర్నూలు శాయ్ కేంద్రంలో శిక్షణ తీసుకొని సీనియర్స్, జూనియర్స్, సబ్ జూనియర్స్ విభాగాల్లో జాతీయస్థాయి పోటీల్లో శిక్షణ పొందాను. ఇక్కడ శిక్షణ పొందిన తర్వాతనే క్రీడా నైపుణ్యం మెరుగుపడింది. క్రీడా ప్రతిభ ఆధారంగా నర్సింగ్ ఉద్యోగం సాధించాను. ఈ కేంద్రాన్ని తరలిస్తే ఇక్కడి క్రీడాకారులకు తీవ్రంగా నష్టం జరుగుతుంది. శిక్షణ కేంద్రాన్ని కొనసాగించాలి.

ఎంపీలు జోక్యం చేసుకోవాలి

– నాగరత్నమయ్య, క్రీడా సంఘం ప్రతినిధి

కేంద్రాన్ని తరలిస్తున్నారన్న విషయం తెలిసింది. ఈ విషయాన్ని కర్నూలు, నంద్యాల పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకెళ్తాం. కర్నూలు కేంద్రం తరలించకుండా చూడాల్సిన బాధ్యత ఎంపీలపై ఉంది. క్రీడాకారుల భవిష్యత్తు కోసం క్రీడాకారులు, అన్ని సంఘాలతో కలిసి తీవ్రంగా శ్రమిస్తాం. చివరి వరకు పోరాటం కొనసాగిస్తాం.

నివేదిక ఆధారంగా

- కొన్ని నెలల క్రితం కర్నూలు శాయ్ కేంద్రంలో ఇంజినీర్ల బృందం పర్యటించి.. క్రీడాకారులు ఉంటున్న వసతి గృహాన్ని పరిశీలించారు. భవనం శిథిలావస్థలో ఉందని, ఇందులో ఉండటం శ్రేయస్సు కాదన్న నివేదిక ఇవ్వడానికి సిద్ధమైనట్లు శాప్ కర్నూలు సెంటర్ నిర్వాహకులే చెప్పడం విశేషం. భవన నిర్మాణం పనులు పూర్తి అయ్యే వరకు కొత్తగా నిర్మించిన మల్టీపర్పస్ భవనంలో కొనసాగించాలని క్రీడా సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.
- క్రీడా కేంద్రం తరలించాలంటే.. కేంద్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రావాలి. అప్పుడు రాయలసీమలోని అన్ని క్రీడా సంఘాలు, సీనియర్ క్రీడాకారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలి. కర్నూలు కేంద్రానికి వచ్చిన శిక్షకుల్లో ఎక్కువ మంది తమిళనాడు రాష్ట్రానికి చెందిన వారే కావడంతో తరలింపులో ఎలాంటి అభ్యంతరం చెప్పడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వసతిగృహంలో ఉండే క్రీడాకారులతో గుట్టుచప్పుడు కాకుండా.. అభిప్రాయ సేకరించడం పలు విమర్శలకు తావిస్తోంది.
- శాయ్ కేంద్రానికి కేంద్ర ప్రభుత్వం ఏటా క్రీడా బడ్జెట్ కింద రూ.2 నుంచి 3 కోట్ల వరకు నిధులు విడుదల చేస్తుంది. క్రీడా వసతి గృహం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆవరణంలో ఉండటంతో.. అద్దె, విద్యుత్తు బిల్లులు సైతం డీఎస్ఏకు చెల్లిస్తున్నారు. వసతి గృహంలోని గదులు శిథిలావస్థకు చేరడంతో కొత్త భవన నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.50 లక్షల నిధులు మంజూరు చేసింది. బెంగళూరుకు చెందిన గుత్తేదారుకు నిర్మాణ పనులు అప్పజెప్పారు. భవన నిర్మాణం పూర్తయ్యే వరకు డీఎస్ఏ ప్రాంగణంలోని మల్టీపర్పస్ భవనంలోకి మార్చాలని క్రీడాకారులు కోరుతున్నారు. తిరుపతికి తరలిస్తే.. జిల్లాలో క్రీడాభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని రాజకీయ నాయకులను ప్రశ్నిస్తున్నారు.

రౌడీషీటర్ల లొకేషన్లను జియో ట్యాగ్ చేయండి

మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్‌పాటిల్

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచేందుకు వారి లొకేషన్లను జియో ట్యాగింగ్ చేయాలని ఎస్పీ విక్రాంత్‌పాటిల్ సిబ్బందికి ఆదేశించారు. కర్నూలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం జరిగిన జిల్లా స్థాయి నేర సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి రౌడీషీట్, సస్పెక్ట్ షీట్‌లకు సంబంధించిన సమగ్ర సమాచారం సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేయాలన్నారు. నేర ప్రవృత్తిని కొనసాగించే వారికి జిల్లా బహిష్కరణ విధించడంతో పాటు పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకునేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఉద్యోగాల పేరుతో మోసగించే వారిపైన కేసులు నమోదు చేయాలని సూచించారు. ఏబీసీడీ అవార్డు పొందిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. సమావేశంలో అదనపు ఎస్పీలు హుస్సేన్‌పీరా, కృష్ణమోహన్, న్యాయ సలహాదారు మల్లికార్జునరావు, డీఎస్పీలు బాబూప్రసాద్, వెంకట్రామయ్య, హేమలత, భార్గవి పాల్గొన్నారు.

ఏడుగురు సీఐలకు స్థాన చలనం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు రేంజ్ పరిధిలోని జిల్లాలో ఎనిమిది మంది సీఐలకు స్థాన చలనం జరిగింది. ఇందుకు సంబంధించి కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలో ఏడుగురు సీఐలు బదిలీ అయ్యారు.

సూపర్-10 మిర్చి గరిష్ఠ ధర రూ.20,025

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం సూపర్-10 రకం మిర్చి క్వింటా గరిష్ఠ ధర రూ.20,025, దేవనూరు డీలక్స్ రకం రూ.16,501, ఆర్మూర్ రకం రూ.14,801 ధర పలికాయి. వేరుసెనగ కాయలు క్వింటా రూ.8,510, పొద్దు తిరుగుడు విత్తనాలు రూ.6,319, ఆముదాలు రూ.6,062, మొక్కజొన్న రూ.1,861, కందులు రూ.7,151, కందుల వడకలు రూ.4,780, ఉల్లి రూ.1,789, కొర్రలు రూ.2,500, మినుములు రూ.7,159కు కొనుగోలు చేశారు.

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఆపాలి

ప్రధాన రహదారిపై నిరసన తెలుపుతున్న హిందూ సంఘాల నాయకులు, సభ్యులు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఆపేందుకు అంతర్జాతీయ సమాజం జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పర్రె కోటేశ్వరరావు పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం కర్నూలులోని వినాయక ఆలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు టీసీ మద్దిలేటి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ.. బంగ్లాదేశ్‌లో అధికార మార్పు జరిగిన తర్వాత హిందూ ఆలయాలు, వ్యాపార కేంద్రాలతో పాటు హిందువులైన ప్రభుత్వ ఉద్యోగులే లక్ష్యంగా దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీహెచ్‌పీ ఆందోళన నేపథ్యంతో విశ్వేశ్వరయ్య సర్కిల్ నుంచి కలెక్టరేట్, బుధవారపేట నుంచి కలెక్టరేట్ వరకు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కార్యక్రమంలో బజరంగ్ దళ్, దుర్గావాహిని, మాతృశక్తి, సేవికా సమితి, భాజపా, హిందూ చైతన్య వేదిక సంస్థల కార్యకర్తలు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పోరాడుదాం.. జిల్లా సాధించుకుందాం

కర్నూలు కలెక్టరేట్‌లో డీఆర్వో వెంకటనారాయణమ్మకు వినతి పత్రం అందిస్తున్న ఆదోని ఐకాస నాయకులు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధన కోసం ప్రజలంతా కలిసికట్టుగా పోరాడుదామని జిల్లా సాధన సమితి ఐకాస నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తిగౌడు, దస్తగిరినాయుడు, ఆదినారాయణరెడ్డి, లలితమ్మ, టి.వీరేశ్, కోదండ, ఏపీయూడబ్ల్యూజే అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లికార్జున, హుసేనీ, అరేకలు దేవదాసు తదితరులు పిలుపునిచ్చారు. ఆదోని జిల్లా సాధన సమితి ఐకాసా ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 38వ రోజుకు చేరాయి.

◆ రిలేనిరాహారదీక్షల్లో ఆదోని ఏపీయూడబ్ల్యూజే సంఘం నాయకులు కూర్చొని తమ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లికార్జున, హుసేని, సీనియర్ నాయకులు అరేకలు దేవదాసు, మూర్తిస్వామి, ప్రసాద్, దశరథరాముడు, రాము, వీరేశ్, నెట్టేకలు మహేశ్, రవి, వెంకటేశు, మూసానపల్లి రవి, తాహెర్ బాషా తదితరులు దీక్షలో కూర్చొన్నారు.

◆ ఆదోని జిల్లాగా ప్రకటించాలని కోరుతూ ఐకాస నాయకులు కర్నూలు కలెక్టరేట్ కార్యాలయంలో డీఆర్వో వెంకటనారాయణమ్మను కలిసి నాయకులు వినతి పత్రం అందించారు. ఐకాసా నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తిగౌడు మాట్లాడుతూ.. ఈ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆలూరు, మంత్రాలయం నియోజకవర్గాలను కలిపి ఆదోని జిల్లాగా ప్రకటించాలని కోరారు.

ఆలయాల ఆస్తులను కాపాడండి

ఈవోలతో సమావేశమైన ఉప కమిషనర్ గురుప్రసాద్, సహాయ కమిషనర్ సుధాకర్‌రెడ్డి

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత ఈవోలపై ఉందని కర్నూలు జోన్ ఉప కమిషనర్ గురుప్రసాద్ స్పష్టం చేశారు. కర్నూలు నగర శివారులోని దేవాదాయశాఖ నూతన కార్యాలయంలో మంగళవారం ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన సహాయ కమిషనర్లు, ఈవోలతో సమావేశం నిర్వహించారు. మాన్యం భూములు ఆక్రమణకు గురవకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు కబ్జా చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. రిజిస్టరు పుస్తకంలో ఆలయాలకు సంబంధించిన భూములు, నగదు, బంగారు, వెండి తదితర ఆభరణాల వివరాలు నమోదు చేయాలన్నారు. ఆలయాల్లో భక్తులకు వసతులు కల్పించడంపై శ్రద్ధ పెట్టాలని చెప్పారు. సమావేశంలో కర్నూలు సహాయ కమిషనర్ సుధాకర్‌రెడ్డి, నంద్యాల అధికారి మోహన్, డీసీ కార్యాలయ పర్యవేక్షకులు తిరుమలేష్‌రెడ్డి పాల్గొన్నారు.

వ్యవసాయ అనుబంధ రంగాలతో గ్రామీణ వికాసం

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యవసాయ అనుబంధ రంగాలతో ఆదాయంతో పాటు గ్రామీణ వికాసం సాధ్యమని కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రాఘవేంద్రచౌదరి అన్నారు. మంగళవారం బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో రైతు దినోత్సవం నిర్వహించారు. డాక్టర్ నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కోళ్ల పెంపకంతో మంచి ఆదాయం పొందవచ్చునని అన్నారు. మారి సంస్థ మేనేజర్ ఝాన్సీ మారి సంస్థ నిర్వహించే కార్యక్రమాలు, రైతులకు రాయితీపై అందించే పథకాలను గురించి తెలియజేశారు. శాస్త్రవేత్తలు డాక్టర్ మౌనిక, డాక్టర్ శ్రీచందన, పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష తీరు మారింది

ఇంటర్మీడియట్ సిలబస్‌తో పాటు పరీక్ష విధానంలో ఎన్‌సీఈఆర్‌టీ కొత్త నిబంధనల మేరకు సవరణలు చేశారు. దీంతో ఇంటర్‌లో విద్యార్థులు ఏ గ్రూప్ చదివినా.. నీట్, జేఈఈ రాసే అవకాశం ఉంటుంది. దీనిపై ఇప్పటికే కళాశాలల ప్రిన్సిపాళ్లు, పాఠ్యాంశ నిపుణులతో సమావేశాలు నిర్వహించారు. ఫిబ్రవరి 23వ తేదీ నుంచి మార్చి 23వ తేదీ వరకు ఇంటర్ పబ్లిక్ పరీక్షలు నిర్వహించే విధంగా రాష్ట్ర ఇంటర్ బోర్డు పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. దీనికి అనుగుణంగానే విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు విద్య



ప్రత్యేక తరగతిలో చదువుకుంటున్న విద్యార్థులు

ఏడాది	కర్నూలు	నంద్యాల
ప్రథమ	26,411	16,029
ద్వితీయ	22,253	15,524

గణితంలో వంద మార్కులు

గణిత పేపర్ 1990లో 150 మార్కులకు ఉండేది. తర్వాత దీన్ని గణితం-1ఎ, 1బిగా మార్చారు. ఒక్కో పేపర్‌కు 75 మార్కుల చొప్పున రెండు పేపర్ల విధానాన్ని ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారు. తాజాగా గణితంలో ఒకే పపర్ విధానం అమలు చేస్తున్నారు. దీన్ని వంద మార్కులకు కుదించడం గమనార్హం.

జవాబుల పత్రంలో పెరిగిన పేజీలు

- గతంలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు జవాబులు రాసేందుకు 24 పేజీల బుక్‌లెట్‌ను ఇచ్చే వారు. ఈ ఏడాది నుంచి ఈ బుక్‌లెట్‌లో పేజీల సంఖ్యను 32కు పెంచారు. ప్రశ్నల సంఖ్య పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.
- భౌతిక, రసాయనశాస్త్రాలకు కలిపి 85 మార్కుల ప్రశ్నపత్రం ఇస్తారు. ఇందులో 1, 2, 4, 8 మార్కుల ప్రశ్నలు ఉంటాయి. మిగిలిన 15 మార్కులు ప్రాక్టికల్స్‌కు ఉంటాయి. 85కు 29 మార్కులు వస్తే ఉత్తీర్ణత సాధించినట్లే.

సవరణ ఇలా..

- గతంలో ఎంపీసీలో గణిత 1ఎ, 1బి, 2ఎ, 2బి ప్రశ్నపత్రాలు ఉండేవి. వీటిలో ఒక్కో ప్రశ్నపత్రానికి 75 మార్కులు ఉండేవి. ఇలా మొదటి ఏడాది 150, రెండో ఏడాది 150 మార్కులు చొప్పున ఉండేవి. ప్రస్తుతం మొదటి ఏడాదికి వంద, రెండో ఏడాదికి 100 మార్కులకే ప్రశ్నపత్రాలు రూపొందించారు.
- బైపీసీలో బోటనీకి 60, జువాలజీకి 60 మార్కులు ఉండేవి. ఇప్పుడు రెండూ కలిపి (బోటనీకి 43 మార్కులు, జువాలజీకి 42 మార్కులు) 85 మార్కులకు పరిమితం చేశారు.
- ఫిజిక్స్‌కు 60, కెమిస్ట్రీకి 60 మార్కులకు చొప్పున ప్రశ్నపత్రం ఉండేది. ప్రస్తుతం రెండింటినీ 85 మార్కులకే ఇస్తారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో ప్రాక్టికల్స్‌కు 15 మార్కులు చొప్పున కేటాయించారు.
- గతంలో 2, 4, 8 మార్కుల ప్రశ్నలు ఇచ్చేవారు. ఇప్పుడు 1, 2, 4, 8 మార్కుల ప్రశ్నలు ఇచ్చేలా ప్రశ్నపత్రాలకు రూపకల్పన చేశారు.

EENADU Classifieds

BUSINESS SERVICES
BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 73821 14647.
ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు లేడీ టెలీకాలర్స్ (F) & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M) కావలెను. నెట్‌శాలరీ ఫిక్స్‌డ్ జీతం: 10,000/- నుండి 15,000/- మరియు ఇన్సెంటివ్స్. ✆ 93986 16991.
ఇనోవిజన్ సంస్థ నందు పనిచేయుటకు ఆఫీస్ బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, సర్వర్స్ కావలెను. ✆ 63090 10779, 80088 69176, 99896 85272.

REAL ESTATE
PROPERTY FOR SALE
కర్నూలు నగరంలో పార్కు రోడ్డు మెయిన్ రోడ్డుకు మలబార్ గోల్డ్ ఎదురుగా త్రీఫ్లోర్స్, కమర్షియల్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు సంప్ర: 94402 18999.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

JOBS
కర్నూలు జిల్లా కిమ్స్ హాస్పిటల్ నందు పేషెంట్ దగ్గర హెల్పర్గా ఉండే వార్డ్‌బాయ్‌గా పనిచేయుటకు అబ్బాయిలకు 4 పోస్టులు, హౌస్ కీపింగ్‌లో మహిళలకి 4 పోస్టులు, సెక్యూరిటీగా యువకులకు 6 పోస్టులు కలవు. వార్డ్ బాయ్స్‌కి చదువు అవసరం లేదు. జీతం 12 వేలు చేతికి వచ్చును. యుగంధర్: 99499 66477.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆదోని

•ఆదోని •ఆలూరు •పత్తికొండ

అన్నదాత శ్రమకు న్యాయం చేయాలి

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: అన్నదాత పడుతున్న శ్రమకు న్యాయం చేయాలని పలువురు అన్నారు. ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం జాతీయ రైతు దినోత్సవం నిర్వహించారు. డివిజన్‌లోని కడితోట, గవిగట్టు గ్రామాలకు చెందిన రైతులు ఉదయ్, మహేశ్వరప్పను మార్కెట్ యార్డు అధికారులు శాలువాతో సత్కరించి, పంట సాగు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో యార్డు కార్యదర్శి గోవిందు, యార్డు సహాయ కార్యదర్శి శాంతకుమార్, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వెల్దుర్తి, న్యూస్‌టుడే: స్థానిక హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ కార్యాలయంలో అధ్యక్షుడు హరినింహనాయుడు ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతులు మల్లెపల్లి కృష్ణ, గోవిలపాడు పెద్ద ఆంజనేయుడును మంగళవారం సన్మానించారు.

అమ్మవార్లకు బోనాల సమర్పణ

ఆమకతాడు (కృష్ణగిరి), న్యూస్‌టుడే: మండలంలోని అమకతాడు గ్రామంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న సుంకలమ్మ, కరెమ్మ దేవర మంగళవారం బోనాల సమర్పణతో ముగిసినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామంలోని భక్తులు అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై కృష్ణమూర్తి బందోబస్తు నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలోని పలువురు ఆస్పత్రి ముందు భాగంలో బహిరంగ మూత్ర విసర్జనతో దుర్వాసన వస్తోంది. స్వచ్ఛత పనులు చేయించాలి. - వర్మ, ఆదోని ✓: ప్రజారోగ్య విభాగం సిబ్బందికి సూచించి సమస్య పరిష్కరిస్తాం.
- కృష్ణ, కమిషనర్, ఆదోని పురపాలక సంఘం

మద్దికెర ?: పెరవలి చెరువు కట్టపై మూలమలుపు వద్ద చెట్లు పెరిగి వాహనదారులకు ఇబ్బందిగా మారింది. - మధు, పెరవలి ✓: పరిశీలించి తొలగింపు చర్యలు చేపడతాం.
- సుధాకర్, పంచాయతీ కార్యదర్శి, పెరవలి

రేగులపాడు(కృష్ణగిరి), న్యూస్‌టుడే: ?: రేగులపాడు గ్రామంలో వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. - శివ, రేగులపాడు ✓: సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం.
- మహదేవమ్మ, సర్పంచి, రేగులపాడు

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: చిప్పగిరిలో బస్టాండు కూడలిలో తాగునీటి పైపులైను కోసం తవ్విన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి. - రామచంద్ర, చిప్పగిరి ✓: రహదారికి మరమ్మతు చేయడం.
- దాసరి గోవిందరాజులు, సర్పంచి చిప్పగిరి

ఐక్యత కొరవడితే పార్టీకి నష్టం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: తెదేపా నాయకుల్లో ఐక్యత కొరవడితే పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్‌గౌడ్ అన్నారు. తెదేపా నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. తనపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. గ్రామంలో చేపట్టే అభివృద్ధికి సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు జయరాముడు, జయన్న, సూరి, మల్లికార్జున, హరి తదితరులు పాల్గొన్నారు.

దాడులు చేయడం తగదు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తాననే కారణంతో తనపై కొందరు దాడులకు పాల్పడుతున్నారని తెదేపా నాయకుడు భాస్కర్‌శెట్టి అన్నారు. తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలన్నారు. మొదటి నుంచి తెదేపాలో కొనసాగుతున్న తనకు రక్షణ లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కొనుగోలు చేసిన భూమిలోకి అక్రమంగా ప్రవేశించారని ఆరోపించారు.

రద్దీ ఇబ్బందులు తొలగించేందుకు సిగ్నల్

★ రూ.30లక్షల వ్యయంతో ఏర్పాటు ★ నిర్వహణపై దృష్టిసారిస్తేనే.. ఫలితం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు పురపాలక శాఖ, ట్రాఫిక్ పోలీసులు కసరత్తు ప్రారంభించారు. నిత్యం సమస్య తలెత్తే కూడళ్లలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. త్వరలోనే ట్రాఫిక్ సిగ్నల్స్ వినియోగంలోకి తెచ్చేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలో తలెత్తే రద్దీ ఇబ్బందులపై 'ఈనాడు'లో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి.

బైపాస్ రహదారి ప్రారంభమైనా..

ఆదోని పట్టణంలోని ప్రధాన రహదారులపై రోజురోజుకు ట్రాఫిక్ సమస్య అధికమవుతోంది. జాతీయ బైపాస్ రహదారి ప్రారంభమైనా.. పట్టణంలోని ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్య మాత్రం తగ్గడం లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఆదోని పురపాలక సంఘం ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆదోని డీఎస్పీ హేమలత, ట్రాఫిక్ సీఐ అబ్దుల్ గౌస్ తదితర శాఖల అధికారులు కలిసి లోటుపాట్లపై చర్చించారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో రూ.30 లక్షలు వెచ్చించి సిగ్నళ్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. పట్టణంలోని పోలీసు కంట్రోల్ రూమ్, కోట్ల కూడలిలో పనులు చేపట్టారు. అంబేడ్కర్ విగ్రహం కూడలిలో కూడా ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉన్నట్లు పురపాలక వర్గాలు చెబుతున్నాయి.

పట్టణం: ఆదోని
జనాభా: 2 లక్షలు
విస్తీర్ణం: 34 చ.కి.మీ.
రహదారుల దూరం: 240 కి.మీ.
ప్రధాన కూడళ్లు: 6

ఆదోని పట్టణంలోని భీమాస్ కూడలిలో ట్రాఫిక్ సిగ్నళ్లు

వేధిస్తున్న సిబ్బంది కొరత

ఆదోనిలో ట్రాఫిక్ పోలీసుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. సీఐ, ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు అందరూ కలిపి 51 మంది కాను 19 మంది మాత్రమే ఉన్నారు. వీరిలో ఒకరు కోర్టు, మరొకరు కంప్యూటర్ విధుల్లో ఉండటంతో 17 మందితో మాత్రమే విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. ట్రాఫిక్ సిబ్బంది కొరత కారణంగా ట్రాఫిక్‌ను అదుపు చేయలేకపోతున్నారు.

అమలుపై దృష్టిసారించాలి

పదేళ్ల కిందట ఆదోని పురపాలక సంఘం సహకారంతో పట్టణంలోని మూడు చోట్ల ట్రాఫిక్ సిగ్నళ్లు ఏర్పాటు చేశారు. ఇందుకోసం రూ.లక్షలు వెచ్చించారు. వీటి నిర్వహణను అప్పటి పోలీసు అధికారులు పట్టించుకోకపోవడంతో వారం రోజులకే వాటి పనితీరుకు 'రెడ్ సిగ్నల్' పడింది. ఆ తర్వాత అలంకారప్రాయంగా మిగిలాయి. మళ్లీ ఇప్పుడు రూ.30 లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన సిగ్నళ్ల నిర్వహణపై దృష్టిసారించాలని పురవాసులు కోరుతున్నారు.

రికార్డును పరిశీలిస్తున్న ఆర్డీవో భరత్‌నాయక్

పౌరసరఫరాల గోదాం తనిఖీ

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆలూరులోని పౌరసరఫరాల గోదాంను పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్ మంగళవారం తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించారు. అనంతరం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దారు స్వరూపరాణి, ఆర్ఐ బసవన్నగౌడ్, వీఆర్వోలు అమరేశ్వరరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏళ్ల తరబడి ఆరుబయటే

హొళగుంద జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో వంట నిర్వాహకులకు ఇబ్బంది తప్పడం లేదు. ఇక్కడ మొత్తం 1835 మంది విద్యార్థులు ఉన్నారు. ఇంత మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిమిత్తం ఆరుబయట కట్టెల పొయ్యిపై వంట చేస్తున్నారు. 16 సంవత్సరాలుగా ఇలాగే వంట చేస్తున్నామని, వర్షాకాలంలో చాలా ఇబ్బందిగా ఉంటోందని ఏజెన్సీ నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. షెడ్లు ఏర్పాటు చేస్తే వంట చేసేందుకు అనుకూలంగా ఉంటుందని కోరుతున్నారు. ఈ విషయాన్ని ప్రధానోపాధ్యాయుడు కబీర్ సాబ్‌తో ప్రస్తావించగా.. అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, హొళగుంద

ఎరక్కపోతే.. ఇరుక్కుపోవాల్సిందే

వెల్దుర్తి తహసీల్దారు కార్యాలయం సమీపంలోని రైల్వే భూగర్భ వంతెన కింద దెబ్బతిన్న రహదారిని గుర్తించలేక వాహనచోదకులు అలాగే వెళ్లి ప్రమాదంలో ఇరుక్కుపోతున్నారు. వంతెన కిందకు నీరు చేరడంతో దెబ్బతిన్న రహదారిని గుర్తించలేకపోతున్నారు. దీంతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. మంగళవారం సైతం వరిగడ్డితో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పడంతో ట్రాక్టర్‌లోని వరిగడ్డి మోపులు నీటిపాలయ్యాయి. వారం రోజుల కిందట సైతం భారీ వాహనం వంతెన కింద ఇరుక్కుపోయింది. రహదారి సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధులు సైతం పరిష్కరించకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. - న్యూస్‌టుడే, వెల్దుర్తి

సాంకేతిక సమస్యతో సతమతం

సబ్ రిజిస్ట్రార్‌కు సమస్య వివరిస్తున్న మండిగిరి, సాదాపురం వాసులు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని మండలం మండిగిరి, సాదాపురం గ్రామాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ 15 రోజులుగా నిలిచిపోయిందని, వెంటనే ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించి, ప్రారంభించాలని హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, గ్రామస్థులు రామాంజనేయులు, రఘు తెలిపారు. ఆదోని సబ్ రిజిస్ట్రార్ సునందను మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ గ్రామాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ దస్తావేజులకు ఆన్‌లైన్‌లో మున్సిపాలిటీ వార్డు చూపిస్తోందని, పంచాయతీకి, మున్సిపల్ వార్డుకు మార్కెట్ విలువ చాలా వ్యత్యాసం ఉందన్నారు. సాంకేతిక సమస్య ఉండటంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరగడం లేదన్నారు. సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే ఉపేక్షించొద్దు

చిప్పగిరి, న్యూస్‌టుడే: చట్టవ్యతిరేక కార్యాకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా సరే ఉపేక్షించొద్దని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసులకు సూచించారు. చిప్పగిరి మండలంలోని దేగలహాల్‌లో గంజాయి సాగును గుర్తించిన ఎస్సై సతీష్‌కుమార్, పోలీసులు ఖాదర్‌బాషా, షబ్బీర్, మహబూబ్‌బాషా, శంకర్‌ను ఆయన అభినందించారు. కర్నూలు ఎస్పీ కార్యాలయంలో మంగళవారం వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. గ్రామానికి చెందిన శివయ్య అనే వ్యక్తి తన కంది, మిరప పొలాల్లో అంతర పంటగా 300 పైగా గంజాయి మొక్కలను సాగు చేసిన విషయం తెలిసిందే. కార్యక్రమంలో ఏఎస్పీ హుస్సేన్ పీరా, పత్తికొండ డీఎస్పీ వెంకట్రామయ్య పాల్గొన్నారు.

చిప్పగిరి ఎస్సై సతీష్‌కుమార్‌కు ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎస్పీ, చిత్రంలో ఏఎస్పీ, డీఎస్పీ

జిల్లా ఏర్పాటుకు సహకరించాలని వినతి

ఫారుఖ్ షుబ్లీకి జ్ఞాపిక అందజేస్తున్న ముస్లిం మైనారిటీ నాయకులు

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, ప్రకటన చేయించేందుకు కృషి చేయాలని ఏపీ ఉర్దూ అకాడమీ ఛైర్మన్ మహమ్మద్ ఫారుఖ్ షుబ్లీకి ఆదోని జిల్లా సాధన సమితి నాయకులు విన్నవించారు. విజయవాడలోని మంగళవారం కలిశామని, ఆయన సానుకూలంగా స్పందించారని నాయకులు నూర్‌అహ్మద్ తెలిపారు.

పూర్తిస్థాయి సౌకర్యాలకు ప్రతిపాదిస్తాం

మద్దికెర, న్యూస్‌టుడే: నీతి ఆయోగ్ కింద ఎంపికైన మండలంలో పూర్తిస్థాయి సౌకర్యాల కల్పనే ధ్యేయంగా ప్రతిపాదనలు పంపుతామని ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం పరిశీలకులు, కేంద్ర ప్రభుత్వ అధికారి టి.బంగార్రాజు అన్నారు.

వైద్యుడు జిలానీతో మాట్లాడుతున్న నీతిఆయోగ్ పరిశీలకుడు బంగార్రాజు

పెరవలి రంగనాథస్వామి వారి దర్శనం అనంతరం ఆయన పత్తికొండ డీఎల్‌డీవో రామచంద్రారెడ్డి, ఎంపీడీవో కొండయ్య, ఎంఈవో రంగస్వామి తదితరులతో కలిసి వారు మద్దికెరలోని ప్రాథమిక వైద్యశాలను మంగళవారం పరిశీలించారు. అనంతరం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలను పరిశీలించారు. అనంతరం పశువైద్యశాల, సచివాలయాలను పరిశీలించిన అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులు సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.

సంక్షిప్త సమాచారం

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 25న నిర్వహించే ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటిశెట్టి, వ్యకాస జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు భూపేష్ పిలుపునిచ్చారు. ఆలూరులోని సిద్ధేశ్వర కాలనీలో మంగళవారం సీపీఐ శాఖ ఆధ్వర్యంలో వారు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి రామాంజినేయులు, చంద్రకాంత్‌రెడ్డి, రంగన్న, సిద్ధలింగ, ఉలిగప్ప, ఈరన్న, హనుమక్క, తులశమ్మ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

హొళగుంద, న్యూస్‌టుడే: తెదేపా బలోపేతానికి అహర్నిశలు కష్టపడి, మరింత బాధ్యతగా పనిచేస్తానని తెదేపా మండల మైనార్టీ అధ్యక్షుడు ముల్లా మొయిన్ పేర్కొన్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు ఆయనను అభినందించారు.

ఆస్పరి, న్యూస్‌టుడే: కస్తూర్బాగాంధీ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఎంపీడీవో గీతావాణి సూచించారు. ఆస్పరిలోని కస్తూర్బాగాంధీ పాఠశాలను ఆమె పరిశీలించారు.

దేవనకొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ముస్తాబు కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో జ్యోతి సూచించారు. స్థానిక కస్తూర్బాగాంధీ పాఠశాలలో మంగళవారం ముస్తాబుపై ఆమె విద్యార్థులకు అవగాహన కల్పించారు.

మద్దికెర, న్యూస్‌టుడే: పంచాయతీలు సొంతంగా ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలను అన్వేషించి అభివృద్ధి బాట పట్టాలని డిప్యూటీ ఎంపీడీవోలు విజయలక్ష్మి, శివకుమార్ అన్నారు. రాష్ట్రీయ గ్రామీణ స్వరాజ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మద్దికెరలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయాల సిబ్బందికి ఒక్క రోజు అవగాహన సదస్సు నిర్వహించారు.

తుగ్గలి, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీలు ఆదాయ వనరులు పెంచుకోవాలని ఎంపీడీవో విశ్వమోహన్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి అన్నారు. మండల పరిషత్తు సమావేశ భవనంలో మంగళవారం గ్రామ సచివాలయాల ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు.

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లాగా చేయాలని బీఎస్పీ జిల్లా కార్యదర్శి రామలింగయ్య, తాలూకా అధ్యక్షుడు కొమ్ము రమేష్ డిమాండు చేశారు. ఆలూరులో మంగళవారం బీఎస్పీ నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అన్ని వర్గాలు కలిసిరావాలన్నారు.

విద్యార్థులకు సాయం చేయడం హర్షణీయం

హత్తిబెళగల్(ఆలూరు గ్రామీణం), న్యూస్‌టుడే: హత్తిబెళగల్ గ్రామంలోని జిల్లా, మండల పరిషత్తు పాఠశాలలకు సామాజిక కార్యకర్త కమలాకర్‌నాయుడు ప్లేట్లు పంపిణీ చేయడం హర్షణీయమని మండల విద్యాధికారులు కోమలాదేవి, చిరంజీవిరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు గోవిందప్ప, ఉపాధ్యాయుడు కాలప్ప తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న మండల విద్యాధికారులు, కమలాకర్‌నాయుడు

కార్యకర్తలకు అండగా ఉంటా

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: తెదేపా కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆ పార్టీ కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ, జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. ఆదోనిలో మంగళవారం ఆమెను వివిధ మండలాల నాయకులు ఘనంగా సన్మానించారు. కర్నూలు జిల్లాలో తెదేపాను అన్ని విధాలా బలోపేతం చేస్తామన్నారు. కార్యక్రమంలో భాజపా జిల్లా నాయకులు విట్టా రమేష్, తెదేపా రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి గడ్డా ఫకృద్దీన్, ఆలూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్ గోపాల్, ఆదోని, మంత్రాలయం, హొళగుంద, ఆలూరు, తదితర ప్రాంతాల నుంచి తెదేపా నాయకులు పాల్గొన్నారు.

కృష్ణమ్మను సన్మానిస్తున్న మైనారిటీ నాయకులు

బాల్యవివాహాలతో ఎన్నో అనర్థాలు

దేవనబండ(పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: చిన్న వయసులోనే వివాహాలు చేసుకోవటం వల్ల అటు తల్లికి పుట్టబోయే బిడ్డకూ ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ఐసీడీఎస్ పర్యవేక్షణాధికారిణి అంబిక అన్నారు. దేవనబండ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని 18 ఏళ్లు పై బడిన ఆడపిల్లలకు వివాహాలు చేయాలన్నారు. సర్పంచి ప్రవీణ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని యాస్మిన్, అంగన్‌వాడీ కార్యకర్త రోజారమణి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సూపర్‌వైజర్ అంబిక

కులమతాలు ఇంటికే పరిమితం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: హిందూ కుటుంబాల్లోని ప్రతి ఒక్కరి కులం, మతం ఇంటికే పరిమితమని, గడప దాటితే మనమంతా హిందువులమని అచలానంద ఆశ్రమ పీఠాధిపతి విరజానందస్వామీజీ అన్నారు. పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం రాత్రి నిర్వహించిన హిందూ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వక్తలు సునీత, కృష్ణవేణి, మనోహర్, కార్యక్రమ నిర్వాహకులు కోట్రికె రామసుబ్బయ్య, రామలింగయ్య, బ్రహ్మయ్య, విజయ్, శేషు, గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న విరజానందస్వామీజీ

విద్యుత్తు సమస్యల పరిష్కారానికి జనబాట

వెల్దుర్తి, న్యూస్‌టుడే: గ్రామంలో విద్యుత్తు సమస్యల పరిష్కారానికి జనబాట కార్యక్రమం చేపట్టినట్లు ఏడీ సుబ్బన్న, ఏఈ వెంకటేశ్వర్లు అన్నారు. వెల్దుర్తి విద్యుత్తు కార్యాలయ సిబ్బంది మంగళవారం లింగాలపల్లి గ్రామంలో పర్యటించారు. కార్యక్రమంలో జేఈ సదానా తదితరులు పాల్గొన్నారు.

హంప(మద్దికెర), న్యూస్‌టుడే: హంపలో మంగళవారం కరెంటోళ్ల జనబాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్తు ఏఈ రఫీక్, ఇతర సిబ్బంది వారు స్థానికులతో మాట్లాడారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నాగరాజుస్వామి తెలిపారు.

పాఠశాలలో సపోజ్ క్రిస్మస్ వేడుకలు

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని వెస్లీ ఉనన్నత పాఠశాలలో మంగళవారం సపోజ్ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన ఏసుక్రీస్తు జననం నాటక ప్రదర్శన ఆకట్టుకుంది. చిన్నారులు వివిధ వేషధారణలతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శోభారాణి, ఉపాధ్యాయులు సుష్మ, అఫ్రీన్, సాదిక, ఉమ్మి కుల్సుమ్, కవిత, దేవిక, హలీమా, అస్మాత్ పాల్గొన్నారు.

పత్తికొండ ఆరోగ్య కేంద్రంలో కేకు కోస్తున్న వైద్యులు సిబ్బంది

పుచ్చకాయలమడ(పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: పుచ్చకాయలమడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. వైద్యాధికారులు రాఘవనాయుడు, సుజాత, రాణాప్రతాప్ ఆధ్వర్యంలో కేకు కోశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సాయిబాబా, ప్రకాశ్, గంగరత్నమ్మ, వరలక్ష్మి, ఉమామహేశ్వరి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదోని వెస్లీ పాఠశాలలో వివిధ వేషధారణలో చిన్నారులు

బాలుడి అపహరణపై కేసు

మద్దికెర, న్యూస్‌టుడే: మండలంలోని పెరవలికి చెందిన మూలింటి సోమశేఖర్ కుమారుడు 4వ తరగతి విద్యార్థి రాజును సోమవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయిన విషయం తెలిసిందే. అయితే బాలుడిని రాతన సమీపంలో స్థానికులు దుండగుల నుంచి బాలుడిని కాపాడారు. నిందితులు పరారయ్యారు. ఈ విషయమై మంగళవారం బాలుడి నాన్నమ్మ రంగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిత తెలిపారు.

మొక్కజొన్న కంకి తిని అస్వస్థత

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: పురుగు మందు పిచికారీ చేసిన మొక్కజొన్న కంకిని తినడంతో ఓ రైతు అస్వస్థకు గురయ్యాడు. ఈ ఘటన ఆదోని మండలం పెద్దతుంబళం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన రామాంజి అనే రైతు మొక్కజొన్న పంటపై పురుగు మందు పిచికారీ చేసిన విషయం తెలియక కంకిని తెంపి తినడంతో అస్వస్థకు గురయ్యాడు. గుర్తించి కుటుంబ సభ్యులు ఆదోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు.

మజరా గ్రామాలు.. మురుగు కూపాలు

★ బురదమయంగా గ్రామీణ రహదారులు
★ పల్లెల్లో రోగాల కుంపట్లు

మండలం: పత్తికొండ
మొత్తం జనాభా: 62 వేలు
మొత్తం గ్రామ పంచాయతీలు: 17
మజరా గ్రామాలు: 13

సమస్యలు ఉన్న గ్రామాలు: పులికొండ, చక్కరాళ్ల, పందికోన, కోతిరాళ్ల, ఆర్.మండగిరి, జూటూరు గ్రామ పంచాయతీలోని పలు గ్రామాల్లో నేటికీ కొన్ని కాలనీల్లో సీసీ రహదారులు, డ్రైనేజీ కాల్వలు లేక ఇబ్బందులు పడుతున్నారు.

మజరా గ్రామాలు ఇవే: మజరా గ్రామాల్లోని కొత్తపల్లి, అటికెలగుండు, దేవకుంట, జేఎం తండాల్లో వీధుల్లో నిత్యం మురుగు పారుతూ బురదమయంగా ఉండటంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. దోమల బెడదతో రోగాల బారిన పడుతున్నారు.

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ కేంద్రాలతో పోలిస్తే మజరా గ్రామాలు అధ్వానంగా మారాయి. వీధుల్లో రహదారులు, మురుగు కాల్వలు చూద్దామన్నా కనిపించవు. దారుల్లోనే మురుగు పరుగులు పెడుతోంది. దోమలకు ఆవాసాలు మారి ప్రజలకు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. నెలల తరబడి మురుగు పారకపోవడంతో రోగాలు ముసురుతున్నాయి. మజరా గ్రామాల్లో కనీసం తాగునీరు కూడా అందని పరిస్థితి నెలకొంది.

అటికెలగుండులో దారి మధ్యలో నిలిచిన మురుగునీరు

ఇదీ పరిస్థితి..

● పత్తికొండ మండంలోని పులికొండ గ్రామ పంచాయతీ పరిధిలోని మజరా గ్రామమైన కొత్తపల్లిలో నిత్యం మురుగు తాండవిస్తోంది. గ్రామంలో సుమారు 400లకు పైగా నివాసాలు, 1200లకు పైగా జనాభా ఉండగా ప్రధాన వీధులు సరైన రహదారులు లేక గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. ఇళ్ల నుంచి పొలాలకు రాకపోకలు సాగించాలంటే.. రైతులు, వాహనదారులు, మహిళా కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

● మండలంలోని నలకదొడ్డి గ్రామ పంచాయతీ మజరా గ్రామమైన అటికెలగుండు గ్రామంలోనూ ప్రధాన మార్గాలు మురుగు కూపాలుగా మారాయి. 2వేలకు పైగా జనాభా ఉన్న గ్రామంలో పరిస్థితులు అధ్వానంగా మారాయి. దీంతో ప్రజలకు పాట్లు తప్పటంలేదు.

రాకపోకలు సాగించలేకపోతున్నాం

- హులెప్ప, కొత్తపల్లి

గ్రామంలోని పలు కాలనీల్లో సీసీ రహదారులు లేవు. ఎక్కువ శాతం మట్టి దారులే ఉన్నాయి. అక్కడక్కడా సీసీ రహదారులు ఉన్నా.. మురుగు కాల్వలు లేక ఎక్కడికక్కడ నిలుస్తోంది. దీంతో మురుగులోనే రాకపోకలు సాగించాల్సి వస్తోంది. రాత్రి సమయాల్లో వృద్ధులు, మహిళలు దారుల్లో నడవాలంటే ఇబ్బందులు పడుతున్నారు.

సీసీ దారులు ఏర్పాటు చేయాలి

- శంకరయ్య, కొత్తపల్లి



ఏళ్ల తరబడి గ్రామంలో చాలా వీధుల్లో నేటికీ సీసీ రహదారులు లేవు. ఇళ్ల సమీపంలోనే బురదమయంగా ఉంటోంది. కాల్వలు మచ్చుకైనా కనిపించవు. దోమల బెడదతో అంటు రోగాల భయంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామంలో సీసీ రహదారులు, మురుగు కాల్వలు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి.

ఆధునికతను అందిపుచ్చుకోవాలి

ఆదోని విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు ఆధునికతను అందిపుచ్చుకోవాలని ఐడీబీఐ బ్యాంకు మేనేజర్ రాఘవేంద్రరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రవి అన్నారు. ఆదోని పట్టణంలోని ఆర్‌ఆర్ లేబర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాలకు ఐడీబీఐ బ్యాంకు నిర్వాహకులు రూ.లక్ష విలువ చేసే కంప్యూటరు పరికరాలు, టేబుళ్లు, కుర్చీలను మంగళవారం విరాళంగా అందించారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారి రఘు, ఉపాధ్యాయులు వీరచంద్రయాదవ్, శ్రీరాములు, హనుమంతు, మధుసుదన్, శివ, రామాంజి, వికాశ్ తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ పరికరాలు అందిస్తున్న ఐడీబీఐ బ్యాంకు నిర్వాహకులు

(c) eenadu

ఎమ్మిగనూరు
• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

మౌలిక సదుపాయాలు కల్పించాలి

రైతు నారాయణ సాగు చేసిన పంటను పరిశీలిస్తున్న కలెక్టర్ సిరి

మంత్రాలయం గ్రామీణం, కోసిగి, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధిదీపాల ఏర్పాట్లలో అధికారులు నిర్లక్ష్యం చేసినా, అలసత్వం వహించినా సహించేది లేదని కలెక్టర్ సిరి స్పష్టం చేశారు. కోసిగిలోని ప్రభుత్వ హౌసింగ్ లేఅవుట్‌లో సౌకర్యాల కల్పనకు అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. చింతకుంట గ్రామంలో రైతు నారాయణ సాగు చేస్తున్న ఉల్లి, వేరుశనగ పంటలను పరిశీలించారు. అంతకుముందు మంత్రాలయంలో రాఘవేంద్రస్వామిని కలెక్టర్ దర్శించుకున్నారు. అనంతరం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల నుంచి ఫల మంత్ర అక్షింతలు అందుకున్నారు. మంత్రాలయంలో రామచంద్రనగర్‌లో మౌలిక సదుపాయాలపై కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో మంత్రాలయం తెదేపా బాధ్యుడు రాఘవేంద్ర రెడ్డి, తహసీల్దారు వేణుగోపాల్, ఎంపీడీవో మెహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

కూడలి పనుల్లో నిర్లక్ష్యం వద్దు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణాన్ని సుందరీకరణ చేయాలన్న లక్ష్యంతో కూడలిలో చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలని, నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని పురపాలక కమిషనర్ గంగిరెడ్డి అన్నారు. పట్టణంలోని కర్నూలు రోడ్డులో చేస్తున్న పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గంగిరెడ్డి మాట్లాడుతూ ప్రధాన రహదారి కావడంతో కర్నూలు, గూడూరు వెళ్లే బస్సు సర్వీసులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. పనులను ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలన్నారు. కూడలిలో ఫౌంటెన్, పచ్చదనం పనులు చేయాలన్నారు. 15 రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యత విషయంలో రాజీ లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న కమిషనర్, ఇంజినీరింగ్ అధికారులు

ఆరేళ్ల నిరీక్షణ.. కనిపించని ఆధునికీకరణ

■ రూ.లక్షల ఆదాయం ఉన్నా.. సౌకర్యాలు శూన్యం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: జకాయతీ పేరుతో వ్యాపారులకు నరకం చూపించారు. వైకాపా హయాంలో కనీస వసతులు కల్పించకుండా అందినకాడికి దోచుకున్నారు. ఏటా రూ.లక్షలు దండుకుని వదిలేశారు. పట్టణంలో ఎమ్మిగనూరులోని వినియోగదారులు, వ్యాపారులు పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. ఆదాయం ఉన్నా.. సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. తెదేపా హయాంలో భూమి పూజ చేసిన పనులకు మోక్షం లభించలేదు. కూటమి సర్కార్ ఏర్పడి 18 నెలలు కావస్తున్నా మార్కెట్ ఆధునికీకరణ మాటే లేదు. వీటితో రూ.లక్షల్లో ఆదాయం వస్తున్నా మౌలిక వసతులు విస్మరించారు. ఎన్టీఆర్ కూరగాయల విపణి తాజా పరిస్థితిపై ప్రత్యేక కథనం.

మార్కెట్‌లో దందా..

వైకాపా హయాంలో మార్కెట్ ఆధునికీకరణ విషయంలో చేతులెత్తేశారు. ఎమ్మిగనూరు కూరగాయల మార్కెట్‌కు పదివేల మందికి పైగానే వ్యాపారం చేసేందుకు రాకపోకలు సాగిస్తున్నారు. కూరగాయలు, మాంసం, ఇతర వ్యాపారులు దాదాపు 600 మందికి పైగానే ఉన్నారు. రోజు సంతలో జకాయతీ కింద రూ.30 వసూళ్లు చేస్తారు. వీటి ద్వారా రూ.లక్షల్లో ఆదాయం సమకూరుతోంది. కానీ వ్యాపారులు కూర్చొనేందుకు సరైన కట్టడాలు లేకపోవడంతో నేలపై కూర్చొని అమ్ముకుంటున్నారు. వర్షం వస్తే చాలు బురదలో కూరగాయలు అమ్ముకోవాల్సిన పరిస్థితి. రోజూ రూ.లక్ష నుంచి రూ.రెండు లక్షలకు పైగానే వ్యాపారం సాగుతోంది. నెలకు దాదాపు రూ.కోటికి పైగానే లావాదేవీలు జరుగుతున్నాయి. వైకాపా హయాంలో ఐదేళ్లలో దాదాపు రూ.కోటికి పైగానే వేలం ద్వారా వసూళ్లు చేశారు. ఈ ఏడాది రూ.25లక్షలకు పైగానే వేలం తెదేపా నాయకులు దక్కించుకున్నారు.

కూరగాయల మార్కెట్ దుస్థితి

ఇదీ పరిస్థితి

- చెత్తాచెదారంతో నిండిపోవడంతో దుర్వాసన వస్తోంది.
- రోడ్డు మధ్యనే దుమ్ముధూళి మధ్య వ్యాపారాలు చేస్తున్నారు.
- వెజిటబుల్ మార్కెట్ వద్ద రోడ్డు పగుళ్లు ఇచ్చాయి.
- మార్కెట్‌లో తాగునీరు వసతిలేదు.
- రాత్రిపూట విద్యుత్తు దీపాలు సరిగా వెలగడం లేదు.
- మాంసం మార్కెట్ వద్ద అపరిశుభ్రత, ముళ్లపొదలు ఉన్నాయి.

మౌలిక వసతులు మరచి

మార్కెట్లను రూ.1.50కోట్లతో ఆధునికీకరణ చేస్తామని వైకాపా హయాంలో పనులు చేపట్టలేదు. తూతూ మంత్రంగా పనులు చేసి వదిలేశారు. మార్కెట్‌లో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఉన్నా వాటిని ఒకవైపు, ఇరు మార్గ పొడుపు, చెత్తను వదిలేశారు. కాల్వలు పూడికతో పూర్తిగా నిండిపోయాయి. దుకాణాలు, ఇతర సముదాయం నిర్మించాలని ఐదేళ్లలో ఏర్పాటు చేసిన వాటిపై అసలు పట్టించుకోవడం లేదు. కనీసం తెదేపా ప్రభుత్వం స్పందించి ఆధునికీకరణ చేపట్టాలని వ్యాపారులు కోరారు. అయితే మున్సిపల్ అధికారులు మాత్రం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

వేరుసెనగ క్వింటా రూ.8,470

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.8,470 మధ్యస్థ ధర రూ.7,200 కనిష్ఠ ధర రూ.3,708లకు వ్యాపారులు కొన్నారు. ఆముదాలు క్వింటా గరిష్ఠ ధర రూ.6,081 మధ్యస్థ ధర రూ.6,074 కనిష్ఠ ధర రూ.5,830 పలికింది. కందులు క్వింటా గరిష్ఠ, మధ్యస్థ ధర రూ.6,430కు కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: సాయినగర్‌లో మట్టి రోడ్డుతో ఇబ్బందులు పడుతున్నాం. సమస్య పరిష్కరించాలి. -శివారెడ్డి, కాలనీవాసి

✓: ముందుగా డ్రైనేజీలు నిర్మించి, రహదారిని వేస్తాం. -గంగిరెడ్డి, పురపాలక కమిషనర్

?: 17వ వార్డులో వీధి దీపం వెలగడం లేదు. రాత్రి చీకటిగా ఉంటోంది. -మహబూబ్‌బాషా, కాలనీవాసి

✓: కొత్త వీధి దీపం వేయిస్తాం. -నీరజ, డీఈ

?: మహబూబ్‌నగర్ కాలనీలో మురుగు కాల్వలు అధ్వానంగా ఉన్నాయి. -రంగన్న, కాలనీవాసి

✓: సిబ్బందిని పంపించి శుభ్రం చేయిస్తాం. -శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: కోడుమూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో కుళాయి పైపులైన్ లీకై నీరు నిలుస్తోంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి. -అయ్యన్న, స్థానికుడు

✓: సమస్య పరిష్కరిస్తాం. -మంజుల, ఏఈ

ఆదోని జిల్లాతోనే ఎమ్మిగనూరు అభివృద్ధి సాధ్యం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పశ్చిమ ప్రాంతంలో ఎమ్మిగనూరు అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లాతో సాధ్యమని ప్రజాసంఘాల నాయకుడు డాక్టర్ గఫార్ పిలుపునిచ్చారు. ఆదోని జిల్లా సాధన కోసం మంగళవారం దీక్షలు చేపట్టారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు శేఖర్, అఫ్రిది, గణేష్, సత్యారెడ్డి, ఉదయ్, బాజా, మహేంద్ర పాల్గొన్నారు.

కళ్లకు జాగ్రత్తలు తీసుకోవాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ కళ్లకు జాగ్రత్తలు తీసుకోవాలని మహాయోగి లక్ష్మమ్మ అవ్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మహబూబ్‌బాషా అన్నారు. కళాశాలలో మంగళవారం విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మహబూబ్‌బాషా మాట్లాడుతూ.. కంటి చూపు కోసం ఆకు కూరలు అధికంగా తీసుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కిరణ్‌కుమార్ గౌడ్, వైస్ ప్రిన్సిపల్ సుశీలమ్మ, డాక్టర్ అనూష పాల్గొన్నారు.

క్విజ్ పోటీలతో ప్రతిభకు పదును

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల మెదడుకు పదును పెట్టే.. క్విజ్ పోటీలు భవిష్యత్తులో దోహదపడతాయని గుడ్‌షెఫర్డ్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ జాన్‌మోజెస్ పేర్కొన్నారు. పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జాన్‌మోజెస్ ప్రసంగిస్తూ విద్యార్థులు అన్ని పోటీ పరీక్షల్లో పాల్గొనాలని సూచించారు. పోటీ పరీక్షతో ఉన్నత ఉద్యోగాలు సాధిస్తారని అన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను నందకిశోర్, యువాజ్, మణికంఠ సాధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమప్ప, సురేష్‌బాబు, అంజనేయులు, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ జాన్‌మోజెస్

క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

చేనేత కార్మికుల సమస్యలపై ఉద్యమాలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: చేనేత కార్మికుల సమస్యలపై సర్కార్ నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాలు చేస్తామని చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు లక్ష్మన్న అన్నారు. చేనేత కార్మికుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం తరువాత ఎక్కువ మంది కార్మికులు చేనేతపై ఆధారపడ్డారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగానికి బడ్జెట్‌లో సరైన నిధులు కేటాయించడం లేదన్నారు. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి నెరవేర్చకుండా విస్మరించారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం చేనేత కార్మికులకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్తు అందిస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదన్నారు. 50 ఏళ్లు నిండిన ప్రతి కార్మికుడికి పింఛను ఎంపిక చేస్తామని చెప్పి అమలు చేయలేదన్నారు. మూడు సెంట్ల స్థలం, పక్కా ఇల్లు వేయిస్తామని చెప్పి వదిలేశారని అన్నారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు కృష్ణ, శ్రీనివాసులు, కృష్ణమూర్తి, శివ, పలణీశ్, బసవరాజు, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై కరపత్రాలు విడుదల చేస్తున్న నేతలు

సామాజిక తనిఖీ ప్రజా వేదికలో రసాభాస

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక రసాభాసగా సాగింది. పథకం కార్యాలయం ఆవరణలో మంగళవారం కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. 2024-25 ఏడాదికి సంబంధించిన పనులను తనిఖీ బృందం పరిశీలించి నివేదికలు చదివి వినిపించారు. వెంకటగిరిలో పని చేయకుండానే బిల్లులు తీసుకుంటున్నారని గ్రామానికి చెందిన ఇరువర్గాల మధ్య సభలో వాగ్వాదం చోటు చేసుకుంది. ముదుమల గుర్రాల్లో ఒక ఉద్యానవనం కింద వంద తోటల సాగుకు దాదాపు రూ.20లక్షల బిల్లులు ఖర్చు చేసినా ఒక్క మొక్క కనిపించడం లేదని తనిఖీ బృందం వివరించింది. ద్వామా అదనపు పీడీ మాధవీలత మాట్లాడుతూ వెంకటగిరి, ముదుమలగుర్రాల్లో విచారణ చేయిస్తామన్నారు. మండలంలోని 13 గ్రామ పంచాయతీలకు సంబంధించి రూ.1,42,561లను తిరిగి వసూలు చేసేందుకు, రూ.73 వేలు జరిమానాలు వేసినట్లు తెలిపారు. జాబ్ కార్డుల పరిశీలన నకిలీవి తొలగించారు. సభలో టీడీవో పుణీలత, ఏపీడీ పద్మావతి, ఎంపీడీవో రాముడు, ఏపీవో ఆదినారాయణ పాల్గొన్నారు.

విచారణ చేస్తున్న ఏపీడీ

కోతకు గురై.. ప్రమాదానికి నెలవై

ఎమ్మిగనూరు-పత్తికొండ రహదారిపై ఎల్లెల్సీ కాలువ పరిధిలో వంతెన సమీపంలో ప్రమాదం పొంచి ఉంది. ఎల్లెల్సీ కాలువ నుంచి నీరు గాజులదిన్నె ప్రాజెక్టుకు చేరుతుంది. కాలువకు గుడేకల్లు సమీపంలో ఉన్న వంతెన వద్ద గట్టు కోతకు గురికావడంతో వాహనదారులు భయపడుతున్నారు. బెంగళూరుకు చెందిన వారు రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు ఈ రహదారిలో పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. బ్రిడ్జి పక్కనే కోతకు గురైన గట్టుతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. మట్టితో పూడ్చి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

నిరుపయోగంగా నీటి ట్యాంక్

మండలంలోని చనుగొండ్ల గ్రామం బీసీ కాలనీలో తాగునీటి ట్యాంకు నిరుపయోగంగా మారింది. తాగునీటి కోసం ఏర్పాటు చేసిన బోరు మోటారు కాలిపోయి నెలలు కావస్తున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. దాంతో మినీ ట్యాంకు నిరుపయోగంగా దర్శనమిస్తోంది. కాలనీవాసులు నిత్యం నీటి కోసం ఇతర కాలనీలను ఆశ్రయించే దుస్థితి ఏర్పడింది. సంబంధిత అధికారులు స్పందించి మోటారుకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం

ఆగిన గదుల నిర్మాణంతో అవస్థలు

మండలంలోని ఎస్.నాగలాపురం ఉన్నత పాఠశాలలో గదుల కొరతతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఇందులో 320మంది విద్యార్థులు చదువుతున్నారు. గదులు చాలక చదువులకు ఇబ్బందిగా మారింది. నాడు-నేడు కింద రూ.32లక్షలతో గ్రామం శివారులో గదుల నిర్మాణం చేపట్టారు. నాలుగు గదులు పైకప్పు వరకు నిర్మించి వదిలేశారు. దీంతో నిర్మాణ దశలోనే గదులు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. ప్రస్తుతం నిర్వహిస్తున్న పాఠశాల వద్ద విద్యార్థులకు ఆడుకొనేందుకు మైదానం లేదు. -న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణం

రక్షణ లేక.. ప్రమాదకరంగా

మండలంలోని కంబళదిన్నె ఎస్సీ పాఠశాల చుట్టూ ప్రహరీ నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. పాఠశాల ముందు ఉన్న వగరూరు రోడ్డు వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉంటుంది. విరామ సమయంలో విద్యార్థులు రోడ్డుపైకి వెళ్తుంటారు. ఆ సమయంలో ప్రమాదాలు చోటు చేసుకొనే అవకాశాలు ఉన్నాయి. ఈ సమస్యను పలుమార్లు గ్రామానికి వచ్చే అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకొనే నాథుడే లేరు. పాఠశాలలో 112 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. -న్యూస్‌టుడే, పెద్దకడబూరు

రూ.30 లక్షలతో భవిత కేంద్రం

భవిత కేంద్రానికి భూమి పూజ చేస్తున్న రాఘవేంద్రరెడ్డి

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: మంత్రాలయం మండల కేంద్రంలో భవిత కేంద్రానికి రూ.30లక్షలతో భవనం నిర్మాణానికి మంగళవారం మంత్రాలయం తెదేపా బాధ్యుడు రాఘవేంద్ర రెడ్డి భూమి పూజ చేశారు. భవిత కేంద్రం ద్వారా ప్రత్యేక అవసరాల పిల్లల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. భవిత సెంటర్ ద్వారా విద్య, శిక్షణ, థెరపి వంటి సేవలు అందించి వారిలో ఆత్మ విశ్వాసం పెంపొందించాలని అన్నారు.

నిరీక్షించి.. నీరసం పెంచి

◆ బస్సుల కోసం గంటల కొద్దీ ఎదురుచూపులు

బస్టాండులో వేచి చూస్తున్న ప్రయాణికులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పశ్చిమ ప్రాంతాలైన ఎమ్మిగనూరు, ఆదోని, మంత్రాలయం, బళ్లారి ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు కర్నూలు బస్టాండులో నరకయాతన పడుతున్నారు. జిల్లా కేంద్రంలో బస్సు సర్వీసులపై పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. మంగళవారం బస్టాండులో మధ్యాహ్నం 2 గంటల నుంచి 4:35 గంటల వరకు ఒక్క బస్సు రాలేదు. బస్సుల కోసం బస్టాండు బయట దాదాపు వెయ్యి మందికి పైగానే ప్రయాణికులు నిరీక్షించారు. బస్సుల కోసం పడిగాపులు కాసినా.. వేళకు రావడం లేదని వాపోయారు. సీటు కోసం పరుగులు తీయడంతో ప్రయాణికులు ప్రమాదాలకు గురై అవకాశం ఉంది. బస్సు సర్వీసు వివరాలపై అధికారులు కూడా సరైన సమాధానం ఇవ్వడం లేదని ప్రయాణికులు వాపోయారు. ఒక బస్సులో దాదాపు వంద మంది ప్రయాణికులు ఎక్కడంతో డ్రైవర్లు, కండక్టర్లకు సైతం అవస్థలు తప్పడం లేదు. ఎమ్మిగనూరు మీదుగా ప్రతి రోజూ దాదాపు 25వేల మందికిపైగానే ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ఎమ్మిగనూరు, ఆదోని డిపోలతో పాటు ఇతర డిపోల అధికారులు చొరవ తీసుకొని ఎమ్మిగనూరు, ఆదోని, మంత్రాలయానికి వచ్చే ప్రయాణికులకు కర్నూలు నుంచి వేళకు బస్సులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

కబ్జా చేస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా: జగన్‌మోహన్‌రెడ్డి

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: శ్మశాన స్థలం కబ్జా చేసినట్లు మాజీ ఎంపీ బుట్టా రేణుక చేసిన ఆరోపణలు సరికాదని.. కబ్జా చేసి ఉంటే రాజకీయ సన్యాసం తీసుకుంటానని మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి కుమారుడు వైకాపా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని స్వగృహంలో మాట్లాడుతూ "సర్వే 171లో 2.87ఎకరాలు ఉన్న మాట వాస్తవమే. చెన్నకేశవరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ స్థలం వివాదమైతే జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్, తహసీల్దారు విచారించి పట్టా భూమి అని ప్రకటించారు. 171ఏ, 172బీ సబ్ డివిజన్ చేసిన తర్వాత శ్మశాన స్థలం 72సెంట్లు, విద్యుత్తు సబ్ స్టేషన్‌కు 32 సెంట్లు, సీతారాముల దేవాలయానికి 72సెంట్లు, మైనార్టీ కాలనీకి వెళ్లే రహదారికి 40సెంట్లు ఇవ్వడం జరిగిందన్నారు. 171ఏలో 66సెంట్ల పట్టా స్థలాన్ని గంగమ్మ నుంచి ముగ్గురు కొన్నారు. తర్వాత తాము కొన్నట్లు" చెప్పారు. పట్టా స్థలం కొన్న రికార్డులు ఉన్నాయన్నారు.

అన్ని ఆధారాలున్నాయి: బుట్టా

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: తాను పార్టీ మారుతున్నానని భాజపా, జనసేనలోకి వెళ్తారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ ఎంపీ బుట్టా రేణుక అన్నారు. మంగళవారం పట్టణంలోని వైకాపా కార్యాలయంలో మాట్లాడుతూ.. శ్మశాన స్థలం కబ్జాకు గురైంది.. అన్యాయం జరిగిందని బాధితులు ఆశ్రయించడంతో అన్ని ఆధారాలు ఉండటంతోనే మీడియాతో మాట్లాడినట్లు తెలిపారు.

ఆదాయాల పెంపునకు సర్వే

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామ పంచాయతీల ఆదాయ వనరుల పెంపు కోసం స్వామిత్ర సర్వే ద్వారా ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని ఎంపీడీవో మణిమంజరి అన్నారు. మంగళవారం మండల పరిషత్తు సమావేశ భవనంలో సర్వేయర్లు, డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులకు ఆమె శిక్షణ ఇచ్చారు. గ్రామాల్లో సర్వే పనులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అనంతశయన ఉన్నారు.

ఆదోని జిల్లాతోనే అభివృద్ధి సాధ్యం

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లాతోనే పశ్చిమ ప్రాంత అభివృద్ధి సాధ్యమని ప్రజాసంఘాల నాయకుడు నాగన్న పేర్కొన్నారు. ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలంటూ బనవాసిలో మంగళవారం ప్రజాసంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లా ఏర్పాటుతో వలసలు ఆగిపోతాయన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తవుతాయన్నారు. స్థానికంగానే కూలీలకు ఉపాధి లభిస్తుందన్నారు.

26 నుంచి వినతుల స్వీకరణ

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే: రైతులకు సంబంధించి అపరిష్కృత భూరికార్డులు, తదితర సమస్యలు పరిష్కరించేందుకు ఈ నెల 26 నుంచి 31 వరకు మండల తహసీల్దారు కార్యాలయంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు వెంకటేష్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పంచాయతీ సొంత వనరులపై శిక్షణ

సి.బెళగల్, న్యూస్‌టుడే: ప్రతి సచివాలయం ఉద్యోగి సొంత ఆదాయ వనరులను సమకూర్చుకోవడంపై అవగాహన పెంచుకొని పంచాయతీ అభివృద్ధికి బాటలు వేయాలని ఎంపీడీవో రాణెమ్మ పేర్కొన్నారు. సి.బెళగల్‌లో

శిక్షణ సమావేశంలో పాల్గొన్న సచివాలయం సిబ్బంది

మంగళవారం డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరీ అధ్యక్షతన సచివాలయం సిబ్బంది శిక్షణ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వనరుల పెంపునకు స్వామిత్రపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అన్ని పంచాయతీల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీవీకి మంత్రి పదవి ఇవ్వాలి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మంత్రివర్గ విస్తరణలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డికి మంత్రి పదవి కల్పించాలని గోనెగండ్ల సింగిల్‌విండో అధ్యక్షుడు ఎన్వీ రామాంజినేయులు అన్నారు. మంగళవారం సహకార సంఘంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీవీ హయాంలోనే ఎమ్మిగనూరు నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ఇటీవలే గోనెగండ్ల మండలంలోని పంచాయతీరాజ్ రోడ్లకు రూ.9కోట్ల నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. జిల్లాలో తెదేపా నాయకులను ఏకతాటిపై తీసుకొచ్చే సత్తా బీవీకే ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వెంకటేశ్వర్లు, బాబునాయుడు పాల్గొన్నారు.

శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

సి.బెళగల్, న్యూస్‌టుడే: కస్తూర్బా పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి శతశాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంపీడీవో రాణెమ్మ పేర్కొన్నారు. సి.బెళగల్‌లో మంగళవారం ఆమె పాఠశాలను తనిఖీ చేశారు. 100 దినాల కార్యాచరణ ప్రణాళిక అమలు తీరుపై ఆరా తీశారు. పాఠశాల ప్రత్యేకాధికారి జ్యోతి ఉన్నారు.

చిలకలడోణలో ఊరి దేవర ఉత్సవం

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: మంత్రాలయం మండలంలోని చిలకలడోణ గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం వరకు గ్రామంలో ఊరిదేవర ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. గ్రామంలో వెలసిన మారెమ్మ, దేవమ్మ, తాయమ్మ అమ్మవార్లకు గ్రామస్థులు మొక్కులు చెల్లిస్తారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

తొలి వేతనంతో విద్యార్థులకు క్రీడా దుస్తులు

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మాధవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు వేణు తన తొలి వేతనంతో విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేశారు. వేణును తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

మంత్రాలయం పీఠాధిపతికి ఘన స్వాగతం

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కోడుమూరు పట్టణ శివారులో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్పస్వామి ఆలయాన్ని మంగళవారం మంత్రాలయం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు సందర్శించారు. ఆలయ సభ్యుల ఆహ్వానం మేరకు వచ్చిన పీఠాధిపతిని భక్తులు ప్రత్యేక

రథంలో ఊరేగింపుగా వస్తున్న పీఠాధిపతి

రథంలో ఉంచి శ్రీవాసవి కల్యాణ మండపం నుంచి అయ్యప్పస్వామి ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ ఎంపీ డా.సంజీవ్ కుమారులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

స్పందించక.. చేయూత అందక

• పింఛను రాక ఇబ్బందులు పడుతున్న దివ్యాంగులు

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: పింఛన్లు రాక పలువురు ఇబ్బందులు పడుతున్నారు. బుద్ధిమాంద్యంతో జన్మించిన చిన్నారులతో తల్లిదండ్రులు, అంగవైకల్యం ఉన్నవారు పింఛన్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఎన్ని సార్లు అర్జీలు పెట్టుకున్నా సమస్య పరిష్కారం కావడం లేదని వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి.. పింఛను అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

పాపను ఆదుకోండి

కోడుమూరు పట్టణంలోని తేరు బజారు వీధిలోని అబ్దుల్, ఫర్వీన్‌ల కుమార్తె ఆస్రా ఫాతిమాకు ఐదేళ్లు. బుద్ధిమాంద్యంతో జన్మించింది. ప్రస్తుతం పాప సెరిబ్రల్ పాల్సీతో బాధపడుతోంది. పాపకు 2021లో 64 శాతం వైకల్యం ఉందని సదరంలో ధ్రువీకరించారు. నా కూతురు ఆడుకొనే వయస్సులోనే మంచానికి పరిమితమైంది.. పాపకు 100 శాతం వైకల్యం కిందికి వస్తుందని పాప తండ్రి చెబుతున్నారు. గతంలో పింఛను కోసం కార్యాలయాల చుట్టూ తిరిగామని తెలిపారు. ప్రస్తుతం బాలిక తండ్రి టీ దుకాణం నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఉన్నతాధికారులు స్పందించి కుమార్తెకు పింఛను మంజూరు చేయాలని పాప తల్లి ఫర్వీన్ వేడుకుంటోంది.

పాపతో తల్లి ఫర్వీన్

ఎన్నిసార్లు తిరిగినా..

కోడుమూరుకు చెందిన తలమారి హనుమంతు ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదంలో ఆయన కాలు దెబ్బతింది. మధుమేహం ఉండడంతో కాలు తొలగించారు. ఈయనకు 2020 నుంచి 2021 వరకు వృద్ధాప్య పింఛను అందింది. వైకాపా ప్రభుత్వ హయాంలో తన పేరు మీద 1.7 ఎకరాలు, భార్య మాదేవి పేరు మీద 4 ఎకరాల భూమి ఎక్కువగా ఉందని కారణం చూపి పింఛను తొలగించారని హనుమంతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వారిద్దరి వద్ద కేవలం 1.7 ఎకరాల భూమి మాత్రమే ఉందని చెబుతున్నారు. 4 ఎకరాలు కుమారులు పంచుకున్నారని.. కూరగాయలు విక్రయించి జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఆయన వయస్సు 75 సంవత్సరాలు. సదరం ధ్రువీకరణ పత్రంలో 70 శాతం వైకల్యం ఉంది. పింఛను కోసం కార్యాలయాల చుట్టూ ఎన్ని సార్లు తిరిగినా సమస్య తీరలేదని, అధికారులు స్పందించి పింఛను మంజూరు చేయాలని కోరుతున్నారు.

తలమారి హనుమంతు

బస్సు ఢీకొని వ్యక్తి మృతి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని కైరవాడి-పుట్టపాశం గ్రామాల మధ్య ప్రధాన రహదారిలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాలు.. ఎమ్మిగనూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సు ఎమ్మిగనూరు నుంచి కర్నూలుకు వెళ్తుంది. మార్గం మధ్యలో ద్విచక్ర వాహనాన్ని అతి వేగంగా ఢీకొట్టడంతో పాటు కొంత దూరం వాహనాన్ని బస్సు ఈడ్చుకొని వెళ్లింది. దీంతో మృతుడి తల, కాలు పూర్తిగా దెబ్బతిని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహం వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని, వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

ఆలయంలో దొంగతనం

గోనెగండ్ల,న్యూస్‌టుడే: మండలంలోని గంజహళ్లి గ్రామ శివారులోని అడవి మారెమ్మ అవ్వ దేవాలయంలో సోమవారం రాత్రి దొంగతనం జరిగింది. గుర్తు తెలియని దుండగులు ఆలయం తాళాలతో పాటు హుండీని ధ్వంసం చేసి రూ.5 వేల నగదు తీసుకెళ్లినట్లు గ్రామస్థులు చెప్పారు. అలాగే అమ్మవారి విగ్రహంపై ఉన్న వెండి ఆభరణాలను దొంగిలించినట్లు పేర్కొన్నారు. దొంగతనంపై విచారణ చేపట్టాలని గ్రామస్థులు పోలీసులను కోరారు.

హుండీని ధ్వంసం చేసిన దుండగులు

(c) eenadu

కర్నూలు

•కర్నూలు •పాణ్యం

ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలి

లబ్ధిదారులతో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో నాసరరెడ్డి

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకుని గృహ ప్రవేశాలు చేయాలని జడ్పీ సీఈవో నాసరరెడ్డి సూచించారు. నన్నూరులోని లేఅవుట్ కాలనీని మంగళవారం ఆయన సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇళ్ల నిర్మాణాలకు భాగంగా ఉపాధిహామీ నిధులు జమ కాలేదని లబ్ధిదారులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధి సిబ్బందిని సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో నాగఅనసూయ, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

వడ్డెర సదస్సును జయప్రదం చేయాలి

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలో జనవరి 4న నిర్వహించే వడ్డెర హక్కుల సాధన సదస్సును జయప్రదం చేయాలని ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల లక్ష్మీకాంతయ్య పిలుపునిచ్చారు. మండలంలోని గుట్టపాడు, కన్నమడకల, ఓర్వకల్లు, ఉయ్యాలవాడ తదితర గ్రామాల్లో సదస్సుకు సంబంధించిన గోడపత్రాలను మంగళవారం విడుదల చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ : ?: చంద్రశేఖర్‌నగర్, గణేశ్‌నగర్‌లో మురుగునీటి కాలువలను శుభ్రం చేయాలి. కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. - రాజీవ్
?: విఠల్‌నగర్, దేవనగర్‌లో దోమల బెడద ఉంది. నియంత్రణ చర్యలు చేపట్టాలి. - మహేశ్
✓: సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తాం. - నగరపాలక అధికారులు

పోటీతత్వం.. ఉన్నతికి మార్గం

క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

బహుమతులు అందుకున్న విజేతలు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విద్యార్థి దశ నుంచే పోటీతత్వం అలవర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. నగరంలో ఉన్న బజెపీఎం పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం క్విజ్ పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలైన ఆశ్విని, తులసి, ప్రజ్ఞలకు ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

విజేతలైన విద్యార్థులతో అధ్యాపకులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విద్యార్థి దశ నుంచే ప్రతిభను పెంపొందించుకుంటే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా నగరంలోని కాంకర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో క్విజ్ పోటీలు జరిగాయి. ఇందు, సునీత, స్వరూపారాణి మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి కరస్పాండెంట్, అధ్యాపకులు బహుమతులు అందజేశారు.

పోటీల్లో పాల్గొన్న కాంకర్ కళాశాల విద్యార్థినులు

కరిగిన రూ.కోట్లు.. సాగని ఆటలు

- నిరుపయోగంగా మారిన క్రీడా మైదానాలు, వసతులు
- పట్టించుకోని నగరపాలక అధికారులు

రూ.2.16 కోట్లు దుర్వినియోగం

క్రికెట్ అకాడమీ చుట్టూ పెరిగిన కంచె

కర్నూలు వి.క్యాంపు, న్యూస్‌టుడే : నగరంలో క్రీడా వసతులు మెరుగుపర్చాలి.. ప్రజలను ఆటల దిశగా ప్రోత్సహించాలి.. ప్రతిభావంతులకు మెరుగైన శిక్షణ ఇచ్చి జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని నగరపాలక సంస్థ పాలకవర్గం నిర్ణయించింది. ఇందులో భాగంగా గత ప్రభుత్వ హయాంలో జొహరాపురం సమీపంలో రూ.కోట్లు వెచ్చించి ఇండోర్ స్టేడియం, క్రికెట్ అకాడమీ, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో పొందాలన్న ఉద్దేశంతో హడావుడిగా పూర్తి చేసి ప్రారంభించారు. మొదట్లో ప్రజలు, క్రీడాకారుల నుంచి మంచి స్పందన వచ్చింది. తర్వాత దీని నిర్వహణను అధికారులు గాలికొదిలేశారు. ఫలితంగా నిధులు ఖర్చయినా ప్రజలకు, క్రీడాకారులకు ఎలాంటి ప్రయోజనం లేకుండాపోయింది.

జొహరాపురం, రాష్ట్రపరియనగర్ పరిధిలో రూ.1.60 కోట్ల నగరపాలక నిధులతో క్రికెట్ అకాడమీ, లాన్ టెన్నిస్ కోర్టులు, కాలినడక వాసుల కోసం సుమారు 2 కి.మీ వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టారు. మైదానం చుట్టూ ఫెన్సింగ్ నిర్మించారు. ఫ్లడ్‌లైట్లు కూడా అమర్చారు. వీటికి సమీపంలోనే రూ.56 లక్షల ఎంపీ టీజీ వెంకటేశ్ నిధులతో ఇండోర్ స్టేడియం నిర్మించారు. 2023కు పనులు పూర్తిచేసి హడావుడిగా ప్రారంభించారు. వీటి నిర్వహణను కూడా వైకాపా నాయకుల అనుచరులకే అప్పగించారు. 2024 ఎన్నికల తర్వాత వీటిని పట్టించుకునే వారే కరవయ్యారు. నగరపాలక అధికారులు సైతం ఇటువైపు చూడటం లేదు.

క్రికెట్ నెట్ చుట్టూ పెరిగిన కంపచెట్లు

దెబ్బతిన్న నిర్మాణాలు

పనులు నాసిరకంగా చేపట్టడంతో రెండేళ్లకే క్రీడా వసతులు పనికిరాకుండాపోయాయి.

వాకింగ్ ట్రాక్ దుస్థితి

మైదానం చుట్టూ వేసిన జనప కంచె పూర్తిగా దెబ్బతింది. చుట్టూ కంపచెట్లు, పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి.

◆ క్రికెట్ నెట్ చెదిరిపోయింది. బ్యాడ్మింటన్ కోర్టుకు పగుళ్లు ఏర్పడ్డాయి. లాన్‌టెన్నిస్ కోర్టులకు అమర్చిన పోల్స్ ఊడిపోయాయి. ఫ్లడ్‌లైట్లు వెలగడం లేదు.

◆ వాకింగ్ ట్రాక్‌పై చెత్తాచెదారం పేరుకుపోయింది. పిచ్చిమొక్కలు పెరిగి అడుగుపెట్టలేనంత అధ్వానంగా మారింది. ఈ ఆవరణ మొత్తం చిట్టడవిని తలపిస్తోంది.

◆ మహిళా క్రీడాకారిణులు, మైదానానికి వచ్చే వారి కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్ల తలుపులు మాయమయ్యాయి. ఆఫీసు గది బేస్‌మెంట్ కుంగిపోయి కట్టడం శిథిలావస్థకు చేరింది.

మత సామరస్యానికి ప్రతీక కర్నూలు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కర్నూలు నగరం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ పేర్కొన్నారు. జాతీయ ఎస్సీ, ఎస్టీ ఐక్య సమితి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంబేడ్కర్ భవన్ సమీపంలో క్రిస్మస్ సందడే సందడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన టీజీ వెంకటేశ్ కేక్ కోసి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎస్పీ బెటాలియన్ డీఎస్పీ మహబూబ్‌బాషా, సమితి అధ్యక్షుడు రాజ్‌కుమార్, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ప్రేమ, శాంతి, సోదరభావాలకు క్రిస్మస్ పండగ ప్రతీక అని నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ ఆర్జీవీ కృష్ణ పేర్కొన్నారు. స్థానిక నగరపాలక కార్యాలయంలో క్రిస్మస్ పండగను పురస్కరించుకొని కర్నూలు డయాసిస్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ముందస్తు వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న టీజీ వెంకటేశ్, డీఎస్పీ మహబూబ్‌బాషా తదితరులు

జాతీయస్థాయి ఉషా పోటీలకు ఎంపిక

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : ఛత్తీస్‌గఢ్‌లో ఈనెల 24 నుంచి 30వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి ఉషా పోటీలకు జిల్లా క్రీడాకారులు యశితరెడ్డి, గౌతమి, రేవతి, ఖైరున్, చిన్మయి నికెట్, సాయిదామిని, నరేంద్ర ఎంపికయ్యారు. మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ మంగళవారం వీరిని నగరంలోని తన కార్యాలయంలో అభినందించారు. కార్యక్రమంలో జిల్లా ఉషా సంఘం కార్యదర్శి శ్రీనివాసులు, మాస్టర్లు శ్రీనివాస్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెదేపా నంద్యాల జిల్లా అధ్యక్షురాలు, ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి పేర్కొన్నారు. కర్నూలులోని ఆదిత్యా టెస్టు ట్యూబ్ బేబీ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ తిరుపాల్‌రెడ్డి దాతృత్వంతో గ్రామంలో 35 మంది మహిళలకు కుట్టు మిషన్లను ఎమ్మెల్యే చేతులమీదుగా మంగళవారం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు అందించే దాతల సహకారం మరువలేనిదన్నారు. వాటిని మహిళలు సద్వినియోగం చేసుకుని కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు నాగిరెడ్డి, మాజీ అధ్యక్షులు గోవిందరెడ్డి, నాయకులు పరమేశ్వరరెడ్డి, నాగముని పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

పౌష్టికాహారం సక్రమంగా అందజేయాలి

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ సిబ్బంది పౌష్టికాహారం సక్రమంగా అందజేయాలని ఎమ్మెల్యే గౌరుచరితా రెడ్డి సూచించారు. గడివేముల, పాణ్యం మండలాల అంగన్‌వాడీ సిబ్బందిలకు ప్రభుత్వం నుంచి వచ్చిన సెల్‌ఫోన్లు మాధవనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆమె అందజేశారు.

విద్యుత్తు చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : విద్యుత్తు చౌర్యానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్ షఫీఉల్లాఖాన్, చాంద్‌బాషా హెచ్చరించారు. కర్నూలు మండలం గొందిపర్ల గ్రామంలో మంగళవారం విజిలెన్స్ పోలీసులు విద్యుత్తు ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. విద్యుత్తు సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. అనంతరం విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలను వివరించే పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో విద్యుత్తు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్తు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న విజిలెన్స్ అధికారులు

అధికారులను బెదిరించడం గర్హనీయం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : తాము అధికారంలోకి వచ్చాక అధికారుల అంతుచూస్తానని వైకాపా అధ్యక్షుడు జగన్ బెదిరింపులకు పాల్పడటం గర్హనీయమని కుడా ఛైర్మన్, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. నగరంలోని తెదేపా జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ఐదేళ్లపాటు రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగించినందుకు 2024 ఎన్నికల్లో ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా జగన్‌కు ఇంకా బుద్ధిరాలేదని విమర్శించారు. జగన్‌రెడ్డి అధికారులను బెదిరించడం మానుకోవాలని హితవుపలికారు.

ప్రత్యామ్నాయ ఉపాధిపై సమన్వయ సమావేశం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : జిల్లాలో నాటుసారా తయారీదారులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించేందుకు మంగళవారం స్థానిక ఆబ్కారీశాఖ కార్యాలయంలో నవోదయం 2.0కు సంబంధించి ప్రభుత్వశాఖల అధికారుల సమన్వయ సమావేశం జరిగింది. ఆ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు జిల్లాలోని 246 మంది నాటుసారా తయారీదారులకు రాయితీ రుణాలు, స్వయం ఉపాధి నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించే అంశాలపై చర్చించారు. సమావేశంలో ఆబ్కారీ శాఖ జిల్లా అధికారి సుధీర్‌బాబు, మెప్మా పీడీ శ్రీనివాసులు, డీఆర్‌డీఏ పీడీ వెంకటరమణరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులసీదేవి, ఎస్టీ కార్పొరేషన్ ఈడీలు జాకీర్‌హుస్సేన్, సురేశ్, సహాయ పర్యవేక్షణాధికారులు రాజశేఖర్‌గౌడ్, రామకృష్ణారెడ్డి, సీఐలు చంద్రహాస్, సువర్ణలత, లలితాదేవి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో తిరుప్పావై పూజలు

గోదాదేవి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకొస్తున్న భక్తులు

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : నగర శివారులోని గోదాగోకుల క్షేత్రంలో నిర్వహిస్తున్న తిరుప్పావై పూజలు మంగళవారం ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా గోదాదేవిని పుష్పాలతో అలంకరించి భక్తులు ఊరేగింపుగా ఆలయంలోకి తీసుకొచ్చారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి 8వ పాశురాన్ని పారాయణం చేశారు. గోదాగోకులంలో ఈనెల 25న ఉదయం 10 గంటలకు తిరుప్పావడ సేవ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సర్వే సిబ్బందిపై విచారణకు డిమాండ్

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రీసర్వే పేరుతో రైతులను వేధిస్తున్న అవినీతి అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రాయలసీమ యువజన పోరాట సమితి అధ్యక్షుడు వి.వి.నాయుడు డిమాండ్ చేశారు. స్థానిక బిర్లా కాంపౌండ్‌లోని ఆ సమితి కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రీసర్వే తప్పిదాలు సరిచేసే క్రమంలో ఇద్దరు సర్వేశాఖ అధికారులు పెద్ద మొత్తంలో లంచాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. వారిపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

104 ఉద్యోగులపై వేధింపులు ఆపాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : 104 ఉద్యోగులపై గుత్తేదారు సంస్థ వేధింపులు ఆపాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు డిమాండ్ చేశారు. 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. అనంతరం ధర్నా చౌక్ వద్ద నిరసన దీక్షలు చేపట్టారు. డీఆర్వో వెంకటనారాయణమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 104 ఉద్యోగులకు క్యాజువల్ లీవులను పునరుద్ధరించాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్‌కు రూ.18500 వేతనం చెల్లించాలని కోరారు. వైకాపా నాయకులు నిరసన దీక్షలకు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే లక్ష్యాల సాధన

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : ఉద్యోగుల సమష్టితో కృషితోనే తపాలాశాఖ సులువుగా లక్ష్యాలు సాధించిందని ఏపీ సర్కిల్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ బి.పి. శ్రీదేవి పేర్కొన్నారు. ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు కర్నూలు ఆర్‌పీఎల్‌ఐ, పీఎల్‌ఐ ప్రీమియంలు అత్యధికంగా చేసి తపాలా శాఖకు రూ.1.51 కోట్ల ఆదాయం తెచ్చిన కర్నూలు డివిజన్ తపాలా ఉద్యోగులకు మంగళవారం నగరంలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు డివిజన్ తపాలా ప్రధాన పర్యవేక్షకులు కె.జనార్దన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఎక్కువ ప్రీమియం చేసిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రీజినల్ పోస్ట్ మాస్టర్ జనరల్ వెన్నం ఉపేందర్, పోస్టల్ అసిస్టెంట్ డైరెక్టర్లు బీపీ వెంకటరెడ్డి, నాగనాయక్, కర్నూలు డివిజన్ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆదోని సహాయ పర్యవేక్షకుడు శ్రీధర్‌కు బహుమతి అందజేస్తున్న ఏపీ సర్కిల్ చీఫ్ పోస్ట్‌మాస్టర్

పోలీసు రక్తదాతకు ఎస్పీ సత్కారం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు రెండో పట్టణ పోలీసుస్టేషన్ కానిస్టేబుల్ చిన్నసుంకన్న 50 సార్లు రక్తదానం చేసిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ సోమవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్‌ఆడిటోరియంలో అతణ్ని సత్కరించి జ్ఞాపిక అందజేసి అభినందించారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ అంజిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ఎస్టీయూ భవన్‌లో సీపీఐ శతజయంతి ముగింపు ఉత్సవాల్లో భాగంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప అధ్యక్షతన మంగళవారం 'వర్తమాన కాలంలో భారత రాజ్యాంగం.. ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సవాళ్లు' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ ఆంగ్లేయుల సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసిన చరిత్ర సీపీఐకి ఉందన్నారు. ప్రస్తుతం భాజపా ప్రభుత్వం గాంధీ, నెహ్రూ వంటి స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తోందని విమర్శించారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, రాష్ట్ర నాయకులు రమేష్, లలితమ్మ, రఘురామ్మూర్తి, సుంకయ్య, సీపీఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ అంజిరెడ్డి

సేవా దృక్పథం అలవర్చుకోవాలి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథం అలవర్చుకోవాలని వీసీ వెంకటబసవరావు పేర్కొన్నారు. కర్నూలు మండలం పి.రుద్రవరం, నూతనపల్లె గ్రామాల్లో ఆర్‌యూ ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుతో పాటు సామాజిక బాధ్యతతో మెలిగినప్పుడే పరిపూర్ణ వ్యక్తిత్వం సొంతమవుతుందన్నారు. రిజిస్ట్రార్ విజయ్‌కుమార్‌నాయుడు, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుందరానంద, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ నాగరాజు పాల్గొన్నారు.

పార్కు వివాదం పరిష్కారం

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలోని కిసాన్‌నగర్‌లో పార్కు అపరిశుభ్రత విషయమై నెలకొన్న వివాదాన్ని శాశ్వత లోక్ అదాలత్ పరిష్కరించింది. కాలనీకి చెందిన వెంకటరామిరెడ్డి ఇంటి ఎదుట నగరపాలక సంస్థ పార్కు ఉంది. నిర్వహణ సరిగా లేకపోవడంతో పార్కు మొత్తం కంపచెట్లు, పిచ్చిమొక్కలు పెరిగి పాములు, పందులు, దోమలకు ఆవాసంగా మారింది. ఈ సమస్యలపై గతేడాది సెప్టెంబరు 23న వెంకటరామిరెడ్డి స్పందనలో ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదు. దీంతో ఆయన శాశ్వత లోక్‌అదాలత్‌ను ఆశ్రయించి నగరపాలక సంస్థ అధికారులపై ఫిర్యాదు చేశారు. నోటీసులిచ్చి ఇరువర్గాలను పిలిపించుకున్న శాశ్వత లోక్‌అదాలత్ అధ్యక్షుడు వెంకటహరినాథ్, సభ్యుడు రాజుబాబు వాదనలు విన్నారు. ఇరువర్గాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం సూచించారు. పార్కును శుభ్రం చేసి సమస్య పునరావృతం కాకుండా చూసుకుంటామని అధికారులు హామీ ఇవ్వడంతో వెంకటరామిరెడ్డి కేసు ఉపసంహరించుకునేందుకు అంగీకరించారు.

ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గురువును సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : శ్రీశైలం ఏపీ గురుకుల పాఠశాల (బీసీ)లో 1994- 95 విద్యా సంవత్సరం పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కర్నూలు నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సందడిగా జరిగింది. 30 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ సంతోషంగా గడిపారు. అనంతరం తమకు చదువు చెప్పిన గురువులను సత్కరించారు. గురుకుల పాఠశాలకు రూ.70 వేలు విలువ చేసే పుస్తకాలు, క్రీడా పరికరాలు అందివ్వాలని, పదో తరగతిలో అధికా మార్కులు సాధించే విద్యార్థులకు ఏటా నగదు బహుమతులు అందించాలని నిర్ణయించినట్లు పూర్వ విద్యార్థులు నాగశేషులు, టీఎల్ నరసింహులు, విజయ, అరుణ తెలిపారు.

సంక్షిప్త సమాచారం

కర్నూలు నగరపాలకసంస్థ : సెలవు రోజుల్లో సైతం నగరపాలకసంస్థకు చెల్లించాల్సిన పన్నులను చెల్లించే సౌకర్యం కల్పించామని నగరపాలక మేనేజర్ చిన్నరాముడు తెలిపారు. ఆయన మంగళవారం పన్ను వసూళ్ల కేంద్రాన్ని పరిశీలించారు.

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కర్నూలు మండల పరిధి బి.తాండ్రపాడు సమీపంలోని టీటీడీసీ సమావేశ భవనంలో మంగళవారం పీఎంఎఫ్‌ఎంఈ-సీడ్ క్యాపిటల్ వినియోగంపై, సాధించాల్సిన లక్ష్యాలపై ఏపీఎంలు, సీసీలు, అకౌంటెంట్లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఆర్‌డీఏ పీడీ వైపీ రమణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఫుడ్‌ప్రాసెసింగ్ సొసైటీ ఈడీ ఎ.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే : నగరపాలక ఆప్కాస్ వర్కర్లు, డీసిల్ట్ వర్కర్లకు బకాయి వేతనాలను ఇవ్వాలని కోరుతూ కేఎంసీ టీఎన్‌టీయూసీ నాయకులు వైవీ రమణ ఆధ్వర్యంలో మంగళవారం నగరపాలక ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టారు.

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షురాలిగా నియమితులైన గుడిసె కృష్ణమ్మ ఈనెల 24న నగరానికి రానున్నారని పార్టీ సీనియర్ నాయకుడు పాలకుర్తి తిక్కారెడ్డి మంగళవారం తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు ఆమె తెదేపా జిల్లా కార్యాలయానికి చేరుకుంటారన్నారు.

పేకమేడలు.. పేదల హడలు

- శిథిలావస్థకు చేరిన రాజీవ్ గృహకల్ప సముదాయం

పెద్దపాడులోని రాజీవ్‌గృహకల్ప సముదాయం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కర్నూలు నగర శివారులోని పెద్దపాడు సమీపంలో నిర్మించిన రాజీవ్ గృహకల్ప భవన సముదాయం శిథిలావస్థకు చేరింది. ఇక్కడ 2010లో పేదలకు గృహాలు అందజేశారు. నిర్మాణాలు నాసిరకంగా చేపట్టడంతో కట్టడాలు దెబ్బతిన్నాయి. గోడలు నెర్రెలు చీలాయి. పైకప్పు పెచ్చులూడిపోతోంది. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిలో నివసిస్తున్న ప్రజలు భయం భయంగా కాలం వెళ్లదీస్తున్నారు. అధికారులు స్పందించి భవన సముదాయానికి మరమ్మతులు చేయించాలని నివాసితులు కోరుతున్నారు.

సౌకర్యాలూ కరవే..

రాజీవ్ గృహకల్ప సముదాయంలో సౌకర్యాల కొరత తీవ్రంగా ఉంది. కర్నూలు- బళ్లారి ప్రధాన రహదారి నుంచి సముదాయానికి వచ్చేందుకు రెండు మట్టిరోడ్లు ఉన్నాయి. ఇవి గుంతలు పడి ప్రమాదకరంగా మారాయి.

◆ రెండుమూడు రోజులకు ఒకసారి వచ్చే మంచినీళ్లు సరిపోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నాం. రోజూ నీరు సరఫరా చేయాలని కోరుతున్నారు.

◆ పరిసరాలు తీవ్ర అపరిశుభ్రంగా ఉన్నాయి. ఎటుచూసినా చెత్త, వ్యర్థాలు పేరుకుపోయాయి. నగరపాలక పారిశుద్ధ్య సిబ్బంది చెత్త సేకరణకు ఇటువైపు రావడం లేదని స్థానికులు వాపోతున్నారు.

15 ఏళ్లకే కాలం చెల్లాయి

గృహకల్ప సముదాయంలో 1,314 ఫ్లాట్లు నిర్మించారు. ప్రస్తుతం 2 వేల మంది వరకు ప్రజలు నివసిస్తున్నారు. 2010లో నిర్మించిన ఈ సముదాయంలోని భవనాలు ప్రమాదకరంగా మారాయి. 15 ఏళ్లకే శిథిలావస్థకు చేరాయి. సిమెంటు ఇటుకలు ఊడిపోతున్నాయి. పైకప్పు పెచ్చులూడి పడుతోంది. దీంతో ఇందులో నివసిస్తున్న వారు బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు.

దెబ్బతిన్న గోడలు, పెచ్చులూడిన స్లాబు

అక్రమ నోటీసులు రద్దు చేసే వరకు పోరాటం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : హంద్రీ పరివాహక ప్రాంతం ప్రజలకు అక్రమంగా ఇచ్చిన నోటీసులను రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్ పేర్కొన్నారు. కల్లూరు తహసీల్దారు కార్యాలయం ఎదుట మంగళవారం సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని రోజుల కిందట ముజఫర్‌నగర్, గంగావతినగర్, గోవర్ధన్‌నగర్, సుందరయ్య నగర్, కల్లూరు తదితర హంద్రీ పరివాహక కాలనీల ప్రజలకు అధికారులు ఇళ్లు ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చారని తెలిపారు. కొన్నేళ్లుగా నివాసం ఉంటున్న ప్రజలకు నోటీసులు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అన్నారు. అనంతరం తహసీల్దారు ఆంజనేయులుకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు టి.రాముడు, సుధాకరప్ప, ఆనంద్, హుస్సేన్ బాషా, ఏసు, భాస్కర్ పాల్గొన్నారు.

ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న గౌస్‌దేశాయ్

బ్యాంకులో చోరీకి విఫలయత్నం

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : మండలంలోని నన్నూరులో ఉన్న ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో చోరీ చేసేందుకు మంగళవారం తెల్లవారుజామున దొంగలు ప్రయత్నించారు. గ్రామస్థులు తెలిపిన సమాచారం మేరకు గుర్తు తెలియని వ్యక్తులు బ్యాంకు వెనుకభాగాన ఉన్న గోడను పగులకొట్టేందుకు ప్రయత్నిస్తుండగా స్థానికులు గుర్తించటంతో పారిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు దొంగల కోసం అన్వేషిస్తున్నారు.

అశ్రునివాళి
"జీవితంలో మీరు నేర్పిన విలువలు.. మాకు దారి దీపాలవుతాయి.."
"మీ సేవ, ప్రేమ, బదులు చెప్పలేని అనుబంధాలు.. ఇవి ఎప్పటికీ మాకు ప్రేరణగా నిలుస్తాయి."
జననం: 29-06-1938
మరణం: 11-12-2025
కీ॥శే॥ పిడతల రాంభూపాల్ రెడ్డి గారు
మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు
తేది: 25-12-2025 గురువారం రోజున పెద్దకర్మ గిద్దలూరులో మా స్వగృహము నందు జరుగును
సంస్మరణ సభ: శ్రీ సీతారామ కళ్యాణ మండపము, నరవ రోడ్డు, గిద్దలూరు
గురువారం మధ్యాహ్నం 12.00 గం॥లకు
ఇట్లు - భార్య: శ్రీమతి పిడతల భాగ్యలక్ష్మమ్మ గారు
కుమారుడు: ప్రవీణ్ కుమార్ రెడ్డి గారు
కోడలు: నివ్య
మనుమళ్లు: క్రిష్ణ భూపాల్ రెడ్డి, అభిరామ్ కార్తిక్‌రెడ్డి
కూతుర్లు - అల్లుళ్లు
రమాదేవి - శ్రీధర్ రెడ్డి
నిర్మల - ఇంద్రజిత్ రెడ్డి
కవిత - శ్రీనాథ్ రెడ్డి
మరియు కుటుంబసభ్యులు

(c) eenadu

ఈఎస్ఎల్ క్రికెట్ పోరు

- అట్టహాసంగా ప్రారంభం
- తరలొచ్చిన యువతరం

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ (ప్రెజెంట్స్) 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్-2025 క్రికెట్ టోర్నీ 15వ సీజన్ పోటీలు కర్నూలు నగరంలో అట్టహాసంగా ఆరంభమయ్యాయి. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ, సీనియర్ కేటగిరీల్లో డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ, మెడికల్, ఫార్మా కళాశాలల జట్లు క్రికెట్ బోర్డులో తమ అదృష్టం పరీక్షించుకొనున్నాయి. పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, వైద్య కళాశాల మైదానంలో తొలిరోజు మ్యాచ్‌లు ఆసక్తికరంగా సాగాయి. ఈ కార్యక్రమంలో 'ఈనాడు' కర్నూలు యూనిట్ ఇన్‌ఛార్జి అలి, రెడ్ క్రాస్ ఛైర్మన్, క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. కేజీ గోవిందరెడ్డి, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం చెన్నకేశవరెడ్డిలు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు క్రీడా విభాగం

జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరిగిన ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రెజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్- 2025' ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న రెడ్‌క్రాస్ ఛైర్మన్, క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కేజీ గోవిందరెడ్డి. వేదికపై 'ఈనాడు' కర్నూలు యూనిట్ ఇన్‌ఛార్జి అలి, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం డి.చెన్నకేశవరెడ్డి

ఊరంతా పండగ

ఆళ్లగడ్డ మండలం ఆకొట్కూరులో క్రిస్మస్‌ను ఊరంతా కలిసికట్టుగా నిర్వహించుకుంటారు. ఇక్కడ 150 కుటుంబాలున్నాయి. విభిన్న సామాజిక వర్గాల వారు ఉన్నారు.. క్రిస్మస్ వస్తే ఊరంతా ఒక్కటవుతారు. ఐదవ కాలం.. ఏళ్ల కిందట లండన్‌కు చెందిన హన్‌రాబ్ ఇక్కడికొచ్చి స్థిరపడ్డారు. నీటిబోసు బావులు తవ్వించారు. ఆర్థికంగా స్థిరపడేందుకు ఒక్కో ఇంటికి పదెకరాలు అందజేశారు. దీంతో గ్రామస్థులు ఆయన్ను దేవుడిలా కొలుస్తారు. గ్రామంలో హన్‌రాబ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఏటా క్రిస్మస్ రోజున ఆయన్ను స్మరించుకుంటూ సంబరాలు చేసుకుంటారు. డిసెంబరు 24వ తేదీ రాత్రి ప్రజలంతా కలిసి బియ్యం, కానుకలు ఊరేగింపుగా తీసుకెళ్లి చర్చిలో పాదరేకు అందజేస్తారు. 25వ తేదీన రాత్రి ఊరేగింపుగా మేళతాళాలతో హన్‌రాబ్ స్వామి సమాధి వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళి అర్పిస్తారు. రాత్రి 9 నుంచి ఉదయం 6 వరకు ప్రత్యేక గీతాలు, నృత్యాలతో ఆనందంగా గడుపుతారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

వైష్ణవి విజ్ఞానం భళా

నందికొట్కూరు మండలం కొణిదెలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న వైష్ణవి క్విజ్ పోటీల్లో దూసుకెళ్తోంది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కౌశల్ సైన్స్ క్విజ్ పోటీలకు ఈ విద్యార్థిని ఎంపికైంది. పాఠశాల, జిల్లా స్థాయి పోటీలు ఆన్‌లైన్‌లో నిర్వహించారు. ప్రతిభ కనబరిచి నంద్యాల జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఏకైక విద్యార్థిని ఈమె కావడం విశేషం. తిరుపతిలో ఈనెల 27వ తేదీన జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో సైంటిఫిక్ హెరిటేజ్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌పై రెండు నిమిషాల లఘు చిత్ర ప్రదర్శన ఇవ్వనుంది. గతేడాది ఈ పాఠశాలకు చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు.. ఈసారి మళ్లీ ఎంపిక కావడం ఆనందంగా ఉందని ప్రధానోపాధ్యాయుడు రామచంద్రమూర్తి తెలిపారు. – న్యూస్‌టుడే, నందికొట్కూరు

చుక్కలు తొలగలేదు.. చిక్కులు తీరలేదు

ఏళ్లుగా నిషేధిత జాబితాలోనే భూములు ● రెవెన్యూ అధికారుల తప్పులతో రైతులకు కష్టాలు

దేవాదాయశాఖ పద్దులో చేర్చారు
–ఎస్.ఆర్.ఈరన్న

కౌతాళం మండలం సుళేకేరి గ్రామానికి చెందిన కొందరు రైతుల భూములు అగసలదిన్నె రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్నాయి. సర్వే నంబరు 195లో 23 ఎకరాల భూమి ఉంది. ఇందులో 18.23 ఎకరాలను దేవాదాయశాఖ భూమిగా చూపి నిషేధిత జాబితాలో చేర్చారు. దీంతో రిజిస్ట్రేషన్లు చేయడం లేదు. మాకు సర్వే నంబరు 195/బి1 ఏలో 5.41 ఎకరాల భూమి ఉంది. దాన్ని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని ఏళ్ల తరబడి రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నా స్పందన లేదు.

" మహానంది మండలం గోపవరంలో 12 ఎకరాల పొలం ఉంది. పొలమంతా చుక్కల భూమి కిందకు చేర్చారు. 22 (ఏ) కింద భూముల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడంతో ఏడాదిన్నర కిందట అర్జీ పెట్టుకొన్నా. డబ్బుల్లేక భూమి అమ్ముకోలేక కుమార్తెల పెళ్లిళ్లకు అప్పులు చేయాల్సి వచ్చింది. "
- దొర్నిపాడు మండలం ఉమాపతినగర్‌కు చెందిన ఓ రైతు ఆవేదన

రీసర్వే పేరుతో రెవెన్యూ అధికారులు భూముల వివరాలను ఇష్టానుసారం మార్చేశారు. పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చేశారు. దీంతో రిజిస్ట్రేషన్లు జరగక.. ప్రభుత్వ పథకాలు వర్తించక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. ఈ సమస్య పరిష్కరించి తమకు న్యాయం చేయాలని రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. వీటి పరిష్కారంలో తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం, సీసీఎల్ఏ, కోర్టుల నుంచి వచ్చిన ఆదేశాలను కూడా లెక్క చేయడం లేదు. ఫలితంగా కర్షకుల కంట కునుకు కరవైంది.
– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

వైకాపా మెలికతో వ్యయప్రయాసలు

- ఉమ్మడి కర్నూలు జిల్లాలో 35 వేల ఎకరాల చుక్కల భూముల వెరిఫికేషన్‌కు గత వైకాపా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 2023 ఏప్రిల్ 10న గెజిట్ విడుదల చేసింది. ఉమ్మడి జిల్లాలోని 12,909 సర్వే నంబర్లలో ఉన్న 35,438.93 ఎకరాల్లోని చుక్కల భూములు పట్టా పొలాలని తగిన ఆధారాలతో రైతులు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగే జిల్లాస్థాయి పరిశీలన కమిటీ వద్ద నిరూపించుకోవాలని అప్పట్లో ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాస్థాయి కమిటీ సమ్మతిస్తేనే సదరు యజమానులకు సర్వ హక్కులు దక్కుతాయని మెలిక పెట్టింది.
- కర్నూలు జిల్లాలో 23,028 ఎకరాలు, నంద్యాల జిల్లాలో 32,454 ఎకరాలు కలిపి ఉమ్మడి జిల్లాలో 55,482 ఎకరాల ఇనాం భూములున్నాయి. గత వైకాపా ప్రభుత్వంలో రీసర్వే చేపట్టారు. అప్పట్లో రెవెన్యూ అధికారులు భూ దస్త్రాల స్వచ్ఛీకరణ పేరుతో పట్టా భూములను ఇనాం భూములుగా మార్చేసి.. నిషేధిత జాబితాలో చేర్చారు. పట్టా భూములుగా మార్చాలని వేలాదిమంది రైతులు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

పెద్ద సంఖ్యలో అర్జీలు పెండింగ్

- అర్హులైన రైతులు తగిన ఆధారాలతో దరఖాస్తు చేసుకుంటే కలెక్టర్ అధ్యక్షతన జరిగే జిల్లాస్థాయి స్క్రూటినీ కమిటీ(డీఎల్ఎస్‌సీ) సమగ్రంగా పరిశీలించి ఆ భూములను నిషిద్ధ జాబితా నుంచి తొలగించాల్సి ఉంది. కర్నూలు జిల్లాలో ఈ ఏడాది జూన్ వరకు 800 పైగా దరఖాస్తులు వచ్చాయి. వాటిలో 600కు పైగా దరఖాస్తులు పరిష్కారమైనట్లు రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. మరో 200 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.
- నంద్యాల జిల్లాలో జూన్ నాటికి 644 చుక్కల భూములకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయి. 384 పరిష్కరించగా మరో 260 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇక పీజీఆర్ఎస్ పోర్టల్‌లో వందల సంఖ్యలో చుక్కల పొలాలు, ఇనాం భూముల దరఖాస్తులు వస్తున్నాయి. తహసీల్దార్లు, ఆర్డీవో లేఖలతో వచ్చిన అర్జీలు జిల్లాస్థాయి కమిటీ ముందుకు వెళ్లడం లేదనే విమర్శలున్నాయి.

కల్యాణ వైభోగమే

డోన్ పట్టణంలో వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. – న్యూస్‌టుడే, డోన్

ముద్ద బంతిని ముంచిన మంచు

నందికొట్కూరుకు చెందిన బాషా రెండు ఎకరాల్లో బంతి పూల సాగు చేశారు. క్రిస్మస్, సంక్రాంతికి పూలు కోతకు వస్తాయని ఎకరానికి రూ.20వేలు పెట్టుబడి పెట్టారు. మంచు ఎక్కువవడంతో కోతకొచ్చిన పూలూ వాడిపోతున్నాయి.
–న్యూస్‌టుడే, నందికొట్కూరు

క్రిస్మస్ వెలుగులు

జిల్లాలో క్రిస్మస్ సందడి మొదలైంది. జి మార్కెట్‌లో క్రిస్మస్ నక్షత్రాలు, అలంకరణ వస్తువుల కొనుగోళ్లు జోరందుకున్నాయి. క్రైస్తవులు తమ ఇళ్లపై విద్యుద్దీపాలు, నక్షత్రాలతో అలకరించారు. ఈ సందర్భంగా చర్చీలను ముస్తాబు చేశారు. – న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

మానని వరద గాయం

ఈ ఏడాది కురిసిన భారీ వర్షాలకు రోడ్లు, వంతెనలు దెబ్బతిన్నాయి. సెప్టెంబరు 20వ తేదీన కురిసిన వర్షానికి ఎర్రవాగు ఉధృతంగా ప్రవహించడంతో దిగువన ఉన్న వంతెనలు కోతకు గురయ్యాయి. రూపనగుడి- బోడెమ్మనూరు గ్రామాల మధ్య ఉన్న వంతెనపై సిమెంటు, కంకర లేచి గోతులు పడ్డాయి. దీంతో రోడ్డు మార్గం నుంచి పెద్దయమ్మనూరు, కాకరవాడ, ఒంటెద్దుపల్లె గ్రామాలకు వెళ్లడానికి అవకాశం లేకుండా పోయింది. పంట ఉత్పత్తులు తరలింపునకు ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఉయ్యాలవాడ

జిల్లాకు రూ.389.44 కోట్ల పెట్టుబడులు

- 36,606 హెక్టార్లలో అదనంగా సాగు
- 158.47 కి.మీ జాతీయ రహదారులు
- 'ఈనాడు' ముఖాముఖిలో కలెక్టర్ రాజకుమారి

ఈనాడు, నంద్యాల : నంద్యాల జిల్లాకు రూ.389.44కోట్ల పెట్టుబడులు రానున్నట్లు కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి ప్రాజెక్టులపై కలెక్టర్ల సదస్సు సందర్భంగా ఇటీవల ముఖ్యమంత్రి సమీక్షించిన నేపథ్యంలో ఆయా ప్రాజెక్టుల గురించి వివరించారు. ఈ వివరాలు ఆమె మాటల్లోనే..

- జిల్లాకు పరిశ్రమలు, సంస్థలు రానున్నాయి. ఉన్న పరిశ్రమలు సామర్థ్యాన్ని విస్తరించడానికి ముందుకొచ్చాయి. ప్రస్తుతానికి ఎస్.ఎ.ఎస్. రెనెవబుల్ గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.121.44కోట్లతో కంప్రెస్డ్ బయోగ్యాస్ యూనిట్‌ను జిల్లాలో నెలకొల్పనుంది. ఈ సంస్థకు త్వరలోనే భూకేటాయింపు పూర్తిచేస్తాం. ఈ సంస్థ 102 మందికి ఉద్యోగాలు కల్పించనుంది.
- దైవిక్ హోటల్స్ సంస్థ రూ.53కోట్లతో శ్రీశైలం, సున్నిపెంట ప్రాంతంలో, వీటీఎస్ హోటల్స్ సంస్థ రూ.15కోట్లతో శ్రీశైలంలో హోటళ్లు నిర్మించనున్నాయి. వీటి ద్వారా 740 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి.
- కొలిమిగుండ్ల మండలం కల్వటాల గ్రామంలో ఉన్న రామ్‌కో సిమెంట్స్ సంస్థ రూ.200కోట్లతో పరిశ్రమ సామర్థ్యాన్ని విస్తరించనుంది. మరో 50మందికి ఉద్యోగాలు రానున్నాయి.
- ముచ్చుమర్రి నుంచి శ్రీశైలానికి 100 మంది సామర్థ్యంతో బోటు నిర్వహించాలన్న ప్రతిపాదన ఉంది. ముచ్చుమర్రి నుంచి వెలిగొండ టన్నెల్, కొలనుభారతి, వెలిగొండ టన్నెల్, అక్కమహాదేవి గుహల వద్ద ఆపుతూ శ్రీశైలం చేరేలా ప్రణాళికలు రచిస్తున్నాం.
- గుంటూరు-గుంతకల్లు రైలుమార్గంలో రెండో రైలుమార్గం ఏర్పాటుతోపాటు విద్యుదీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయి.
- రైతు బజార్లలో ప్రకృతి వ్యవసాయంతో పండించిన ఉత్పత్తుల విక్రయాల్ని ప్రారంభిస్తాం. కలెక్టరేట్‌లో తృప్తి క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నాం.

- జిల్లాలో ప్రస్తుత సంవత్సరం జాతీయ రహదారుల అభివృద్ధి భారీఎత్తున జరిగింది. 158.47కి.మీ మేర జాతీయ రహదారుల నిర్మాణానికి భూములు కేటాయించాం. కర్నూలు-ఆత్మకూరు, కల్వకుర్తి-నంద్యాల, నంద్యాల-జమ్మలమడుగు, సోమయాజులపల్లె-డోన్, వేంపల్లి-చాగలమర్రి జాతీయ రహదారులకు భూకేటాయింపులు చేశాం.
- పేదలకు గృహ యోగం కల్పించడానికి వీలుగా పెండింగులో ఉన్న నిర్మాణ పనులను పూర్తిచేయాలని ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. వచ్చే సంవత్సరం మార్చి నెలాఖరుకు మొత్తం 15,578 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయించి గృహప్రవేశాలు చేయించాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నాం.
- అహోబిలం ఆలయానికి వచ్చే భక్తుల కోసం కేంద్రం రూ.25కోట్లతో భారీఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుకు అనుమతులు ఇచ్చింది.

పాలన ఇక వేగవంతం

అధికారుల వద్ద దస్త్రాలు ఎక్కువ కాలం పెండింగులో ఉండకుండా వేగంగా సేవలు అందించడానికి వీలుగా 'ఆఫీస్ పర్ఫార్మెన్స్ ట్రాకింగ్ వ్యవస్థ' అందుబాటులోకి వస్తుంది. ఎవరెవరు ఏఏ ఫైళ్లను ఎంతకాలంలో పరిష్కరిస్తున్నారన్న విషయాలు ఆన్‌లైన్‌లో కనిపిస్తాయి. దీంతో సమస్యల పరిష్కారం వేగంగా, గణనీయంగా మెరుగుపడుతుంది.

గుంతకల్లు-మార్కాపురం మార్గంలో కొత్త రైలు

గుంతకల్లు నుంచి మార్కాపురానికి కొత్త ప్యాసింజర్ రైలు త్వరలో నడపనున్నట్లు ద.మ. రైల్వే అధికారులు తెలిపారు. మార్కాపురంలో రైలు నెం.57408 ఉదయం 4.30కు ప్రారంభమై 7.30కు నంద్యాలకు చేరుకుంటుంది. అక్కడి నుంచి 7.35కు బయల్దేరి 10.30 గంటలకు గుంతకల్లుకు చేరుకుంటుంది. గుంతకల్లులో రైలు నెం.57407 సాయంత్రం 5.30 గంటలకు బయల్దేరి రాత్రి 8.30కు నంద్యాలకు చేరుకుంటుంది. అక్కడి నుంచి 8.35 గంటలకు బయల్దేరి రాత్రి 11.30 గంటలకు మార్కాపురం చేరుకుంటుంది. – న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

ఎకరా వేరుసెనగ.. పంట రూ.2 లక్షలు

ఆళ్లగడ్డ మండలం ఆర్.కృష్ణాపురంలో వేరుసెనగ(విత్తనం) పంట ఎకరా రూ.1.7 లక్షల నుంచి రూ.2 లక్షలు పలుకుతోంది.. సాధారణంగా గింజలను క్వింటాళ్లలో కొనుగోలు చేస్తుంటారు.. కానీ ఏకంగా ఎకరాల చొప్పున పంట సేకరణకు వ్యాపారులు ముందుకొస్తున్నారు. రైతు ఇంటికొచ్చి ముందస్తుగా డబ్బులు చెల్లించిపోతున్నారు. ఈ గ్రామం విత్తనోత్పత్తికి పెట్టింది పేరు. ఇక్కడి రైతులు ఏటా రబీలో వేరుసెగన విత్తన పంట సాగు చేస్తుంటారు. మెలకువలు పాటిస్తుండటంతో మొలక శాతం 98 (100 గింజల్లో 98 గింజలకు మొలకలు వస్తాయి) ఉంటుంది. ఇతర ప్రాంతాల్లో 70-80 శాతానికే పరిమితమవుతుంది. దీంతో ఇక్కడ పండిన పంటను విత్తన వ్యాపారులు కొనుగోలు చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. ఈసారి రబీలో ఆరు వందల ఎకరాల్లో వేరుసెనగ సాగు చేశారు. జనవరిలో పంట చేతికొస్తుంది.. ప్రొద్దుటూరు, నంద్యాల తదితర ప్రాంతాలకు చెందిన వ్యాపారులు గ్రామానికొచ్చి బేరం కుదుర్చుకొని వెళ్తున్నారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

పల్లె పద్దు పంచేసుకుందాం

- వైకాపా సర్పంచుల పన్నాగం
- పసిగట్టిన అధికారులు

ఐదేళ్ల కిందట గ్రామ ప్రథమ పౌరుడిగా ఎన్నికయ్యారు.. వైకాపా నేతలు ఇతరులను భయపెట్టి పల్లె పీఠంపై కూర్చొన్నారు. మరో మూడు నెలల్లో పదవీ కాలం ముగియనుంది.. పదవిలో ఉండగానే పల్లె ఖజానా ఖాళీ చేసేలా పన్నాగం పన్నారు. . పసిగట్టిన పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు నిధుల ఖర్చు విషయంపై కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధులు డ్రా చేయొద్దని డీపీవో, గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. – న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం, కర్నూలు నగరం

టెండర్లు లేకుండానే..

- ఎక్కడైనా రూ.50 వేలకు పైబడిన పనులు చేసినా, కొనుగోళ్లు చేపట్టినా కచ్చితంగా టెండర్ పిలవాలి. నిధులు ఎక్కువగా ఉండే మేజర్ పంచాయతీల్లో ఎక్కడా ఈ నిబంధన పాటించడం లేదు. నకిలీ బిల్లులు పెడుతూ నిధులు ఇష్టారీతిన డ్రా చేశారు. పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు అధిక శాతం పర్సంటేజీలు తీసుకుని ఎం.బుక్‌లు చేశారనే ఆరోపణలున్నాయి. నాలుగు నెలల కిందట నిధులన్నీ విచ్చలవిడిగా ఖర్చు చేసినట్లు కమిషనరేట్‌కు ఫిర్యాదులు అందాయి. తాజాగా విడుదలైన నిధులనూ ఇలానే దారి మళ్లిస్తారనే ఉద్దేశంతో పంచాయతీరాజ్ అప్రమత్తమైంది.

ఖాతాలో రూ.100 కోట్లు

- కర్నూలు జిల్లాలో 482, నంద్యాల జిల్లాలో 487 గ్రామ పంచాయతీలకు నాలుగు నెలల కిందట 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.59.01 కోట్లు మంజూరయ్యాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తాజాగా రూ.59.01 కోట్లు విడుదలయ్యాయి.
- కర్నూలుకు రూ.30.48 కోట్లు, నంద్యాలకు రూ.28.53 కోట్లు టైడ్, అన్‌టైడ్‌గా విభజించి మంజూరు చేశారు. ఇందులో 50 శాతం నిధులు పారిశుద్ధ్యం, మిగిలిన మొత్తాన్ని మంచినీరు ఇతర అభివృద్ధి పనులకు వెచ్చించాలి.

చిన్న పనులకు పెద్ద బిల్లు

- పలువురు వైకాపా సర్పంచులు నాలుగు నెలల కిందట పంచాయతీల్లో యథేచ్ఛగా నిధులు స్వాహా చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు, గ్రామ కార్యదర్శులతో కుమ్మక్కై చిన్నచిన్న పనులకు పెద్ద 'బిల్లులు' వేశారు. రూ.వందల్లో ఖర్చుకు రూ.వేలల్లో బిల్లులు వేసి పంచుకున్నారు. వీధి దీపాలు, విద్యుత్తు ఉపకరణాలు వంటి వాటికి దొంగ రసీదులతో బురిడీ కొట్టించారు.
- ఉమ్మడి జిల్లాలోని కోడుమూరు, పత్తికొండ, మంత్రాలయం, ఆలూరు, ఆస్పరి, వెల్దుర్తి, గోనెగండ్ల, రుద్రవరం, కానాల, అవుకు, కోవెలకుంట్ల, వెలుగోడుతోపాటు రిజర్వు పంచాయతీల్లో కొందరు నాయకులు సర్పంచులతో కలిసి అందినంత దోచుకున్నారు. పారిశుద్ధ్య పనులు పైపైనే చేసి 'లెక్కల్లో' పెద్దఎత్తున చూపారు. కొన్నిచోట్ల స్పెషల్ శానిటైజేషన్ పేరుతో బిల్లులు పెట్టారు.
- పారిశుద్ధ్య పనులకు సాధారణ నిధులు(జనరల్ ఫండ్) 15 శాతం, 15వ ఆర్థిక సంఘం నుంచి 50 శాతం వరకు ఖర్చు చేసుకునే వెసులుబాటు ఉంది. దీన్ని అవకాశంగా కొందరు సర్పంచులు, కార్యదర్శులు కలిసి అక్రమాలకు పాల్పడ్డారు. పత్తికొండ, వెల్దుర్తి, కోడుమూరు వంటి మేజర్ పంచాయతీల్లో ఈ దందా ఎక్కువగా కొనసాగింది. పారిశుద్ధ్య పనులకు నిధులు ఖర్చు చేసినట్లు బిల్లులు చూపించారు.

కీళ్ల మొర ఆలకించండి

ఆళ్లగడ్డ సామాజిక ఆరోగ్య కేంద్రం ఘనంగా ప్రారంభమైంది. ఇందులో దాదాపు అన్ని రకాల వైద్య పరికరాలు, గదులు అందుబాటులోకి వచ్చాయి. ఎక్స్-రే ప్లాంట్ కూడా అందుబాటులోకి రావడం శుభపరిమాణం. అయితే ఈ సేవలను అధికంగా వినియోగించే ఆర్థోపెడిక్ వైద్యుడు లేకపోవడం విచారకరం. ఆళ్లగడ్డ సీహెచ్‌సీకి 2022లో డా.జఫ్రుల్లా సీఎస్ఎస్ ఆర్థోపెడిక్ రెగ్యులర్ వైద్యుడిగా బదిలీ అయ్యారు. పేరుకు ఆళ్లగడ్డలో వైద్యుడిగా ఉన్నా ఆయనకు నంద్యాల ఇన్‌ఛార్జి డీసీహెచ్ఎస్‌గా బాధ్యతలు అప్పగించారు. ఆళ్లగడ్డ సీహెచ్‌సీలో జీతం తీసుకుంటున్న మాటే గానీ ఆయన గత మూడేళ్ల కాలంలో కేవలం రెండు నెలలు మాత్రమే ఆళ్లగడ్డలో విధులు నిర్వహించారు. తర్వాత ఆయనను ఈ ఏడాది జులై 17 నుంచి డిప్యుటేషన్‌పై ఉమ్మడి కర్నూలు డీసీహెచ్ఎస్‌గా (ఎఫ్ఏసీ) బాధ్యతలు అప్పగించారు. ఆయన అటు నంద్యాల, ఇటు కర్నూలు డీసీహెచ్ఎస్‌గానే సేవలు అందించసాగారు. ఎక్కువ ప్రమాదాలు జరిగే 40వ జాతీయ రహదారిపై ఉన్న ఈ సీహెచ్‌సీకి ఆర్థోపెడిక్ వైద్యుడు ఎంతో అవసరం. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

రూ.కోటి ఖజానాకు కన్నం

- వైద్యాధికారులపై కేసు

ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: తప్పుడు బిల్లులు సమర్పించి అహోబిలం పీహెచ్‌సీ సీనియర్ సహాయకుడు ఇంతియాజ్ అలీ ఖాన్ రూ.1,00,16,901 పక్కదారి పట్టించారు. గతనెల 13వ తేదీ నుంచి ఈనెల 3వ తేదీ వరకు ఉప ఖజానా కార్యాలయంలో ఖాతాలు పరిశీలించారు. ఇంతియాజ్ అలీ ఖాన్ తప్పుడు బిల్లులతో నగదును ఒకే ఖాతాకు మళ్లించినట్లు తేలింది. దీంతో జిల్లా ఖజానా అధికారి లక్ష్మీదేవి ఫిర్యాదు చేశారు. దీంతో ఇంతియాజ్ అలీ ఖాన్‌తో పాటు, అహోబిలం వైద్యాధికారులుగా పనిచేసిన డా.ఎం.వాణి, డా.పి.నాగదాసయ్య, డా.డి.నాగమస్తాన్, నరసాపురం పీహెచ్‌సీ వైద్యాధికారిగా పనిచేసిన డా.డి.బాబు(మొత్తం ఐదుగురు) బాధ్యతాయుతమైన హోదాలో ఉండి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారంటూ కేసు నమోదు చేశారు.

సమీప బంధువు ఖాతాకు మళ్లింపు

మొదటి నిందితుడిగా ఉన్న ఇంతియాజ్ అలీ ఖాన్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులర్ రెమ్యునరేషన్ బిల్లులు, మాతృత్వ సెలవు దినాల జీతాలను వేర్వేరు లబ్ధిదారుల పేర్లతో 54 బిల్లులను ఆళ్లగడ్డ ఉప ఖజానా కార్యాలయంలో సమర్పించాడు. ఈ బిల్లుల మొత్తాన్ని ప్రొద్దుటూరులోని అతడి సమీప బంధువుకు చెందిన ఒక బ్యాంకు ఖాతాకే మళ్లించాడు. ఇన్ని బిల్లులు ఒకే ఖాతాకు వెళ్తున్నా ఎవరూ గుర్తించకపోవడం గమనార్హం.

ఇంటర్ పరీక్ష తీరు మారింది

ఇంటర్మీడియట్ సిలబస్‌తో పాటు పరీక్ష విధానంలో ఎన్‌సీఈఆర్‌టీ కొత్త నిబంధనల మేరకు సవరణలు చేశారు. దీంతో ఇంటర్‌లో విద్యార్థులు ఏ గ్రూప్ చదివినా.. నీట్, జేఈఈ రాసే అవకాశం ఉంటుంది. దీనిపై ఇప్పటికే కళాశాలల ప్రిన్సిపాళ్లు, పాఠ్యాంశ నిపుణులతో సమావేశాలు నిర్వహించారు. ఫిబ్రవరి 23వ తేదీ నుంచి మార్చి 23వ తేదీ వరకు ఇంటర్ పబ్లిక్ పరీక్షలు నిర్వహించే విధంగా రాష్ట్ర ఇంటర్ బోర్డు పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. దీనికి అనుగుణంగానే విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నారు.
– న్యూస్‌టుడే, కర్నూలు విద్య

ప్రత్యేక తరగతిలో చదువుకుంటున్న విద్యార్థులు

ఏడాది	కర్నూలు	నంద్యాల
ప్రథమ	26,411	16,029
ద్వితీయ	22,253	15,524

గణితంలో వంద మార్కులు

గణిత పేపర్ 1990లో 150 మార్కులకు ఉండేది. తర్వాత దీన్ని గణితం-1ఎ, 1బిగా మార్చారు. ఒక్కో పేపర్‌కు 75 మార్కుల చొప్పున రెండు పేపర్ల విధానాన్ని ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారు. తాజాగా గణితంలో ఒకే పేపర్ విధానం అమలు చేస్తున్నారు. దీన్ని వంద మార్కులకు కుదించడం గమనార్హం.

జవాబుల పత్రంలో పెరిగిన పేజీలు

- గతంలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు జవాబులు రాసేందుకు 24 పేజీల బుక్‌లెట్‌ను ఇచ్చే వారు. ఈ ఏడాది నుంచి ఈ బుక్‌లెట్‌లో పేజీల సంఖ్యను 32కు పెంచారు. ప్రశ్నల సంఖ్య పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.
- భౌతిక, రసాయనశాస్త్రాలకు కలిపి 85 మార్కుల ప్రశ్నపత్రం ఇస్తారు. ఇందులో 1, 2, 4, 8 మార్కుల ప్రశ్నలు ఉంటాయి. మిగిలిన 15 మార్కులు ప్రాక్టికల్స్‌కు ఉంటాయి. 85కు 29 మార్కులు వస్తే ఉత్తీర్ణత సాధించినట్లే.

సవరణ ఇలా..

- గతంలో ఎంపీసీలో గణిత 1ఎ, 1బి, 2ఎ, 2బి ప్రశ్నపత్రాలు ఉండేవి. వీటిలో ఒక్కో ప్రశ్నపత్రానికి 75 మార్కులు ఉండేవి. ఇలా మొదటి ఏడాది 150, రెండో ఏడాది 150 మార్కులు చొప్పున ఉండేవి. ప్రస్తుతం మొదటి ఏడాదికి వంద, రెండో ఏడాదికి 100 మార్కులకే ప్రశ్నపత్రాలు రూపొందించారు.
- బైపీసీలో బోటనీకి 60, జువాలజీకి 60 మార్కులు ఉండేవి. ఇప్పుడు రెండూ కలిపి (బోటనీకి 43 మార్కులు, జువాలజీకి 42 మార్కులు) 85 మార్కులకు పరిమితం చేశారు.
- ఫిజిక్స్‌కు 60, కెమిస్ట్రీకి 60 మార్కులకు చొప్పున ప్రశ్నపత్రం ఉండేది. ప్రస్తుతం రెండింటినీ 85 మార్కులకే ఇస్తారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో ప్రాక్టికల్స్‌కు 15 మార్కులు చొప్పున కేటాయించారు.
- గతంలో 2, 4, 8 మార్కుల ప్రశ్నలు ఇచ్చేవారు. ఇప్పుడు 1, 2, 4, 8 మార్కుల ప్రశ్నలు ఇచ్చేలా ప్రశ్నపత్రాలకు రూపకల్పన చేశారు.

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు
శుభాకాంక్షలు తెలపండి

జి.యస్.టి. 5% అదనం
మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో
సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా?
అయితే వారికి అందించండి అభినందన చందనాలు.
ఆకాంక్షించండి వారి భావిజీవిత సుఖమయ ఆనందాలు.
తెలియజేయండి ఈనాడు ద్వారా ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు.
పూర్తి వివరాలకు: కర్నూలు: 99899 97628, 80080 12489
నంద్యాల: 90007 66039, ఆదోని: 80087 09793

(c) eenadu

మొదలైన క్రికెట్ సంబరం

■ తొలి రోజు ఉత్కంఠగా సాగిన పోటీలు ■ ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు

బ్యాటింగ్ చేస్తున్న ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం డి.చెన్నకేశవరెడ్డి

బౌలింగ్‌చేస్తున్న డాక్టర్ కేజీ గోవిందరెడ్డి

పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో..

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రెజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్- 2025' క్రికెట్ 15వ సీజన్ పోటీలు కర్నూలు నగరంలో మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మైదానం వేదికైంది. 'ఈనాడు' కర్నూలు యూనిట్ ఇన్‌ఛార్జి అలి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రెడ్ క్రాస్ ఛైర్మన్, క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.కేజీ గోవిందరెడ్డి, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం చెన్నకేశవరెడ్డిలు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాలని సూచించారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా 'ఈనాడు' క్రికెట్ టోర్నీ ప్రారంభమైందన్నారు. పలు కళాశాలల జట్ల మధ్య పోటీలు ఉంటాయన్నారు. అనంతరం కేజీ గోవిందరెడ్డి, క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. కర్నూలు మెడికల్ కళాశాలలో జరిగిన మ్యాచ్‌లను ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ రీజనల్ మేనేజర్ వెంకటేష్ టాస్ వేసి ప్రారంభించారు.

MEDICOVER HOSPITALS KURNOOL

మొదటిరోజు మంగళవారం జరిగిన మ్యాచ్‌లలో బ్యాటర్ల హవా కొనసాగింది. ఒత్తిడిని అధిగమించిన జట్లను విజయం వరించింది. బౌలర్లు కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ఆకట్టుకున్నారు. కొన్ని మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగాయి. తొలిరోజు క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి పరస్పరం కరచాలనాలు చేసుకుని మ్యాచ్‌లను ముగించారు. పోటీల సందర్భంగా క్రీడాకారులకు ప్రథమ చికిత్సలు అందించేందుకు మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం ముందుకొచ్చింది.

ఉర్దూ వర్సిటీ విజయభేరి

పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఉదయం . జి.పుల్లయ్య ఇంజినీరింగ్ కళాశాల (కర్నూలు), డా.అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం జట్ల మధ్య మొదటి మ్యాచ్ జరిగింది. టాస్ ఓడి బ్యాటింగ్ ఎంచుకున్న ఉర్దూ వర్సిటీ జట్టు 7 వికెట్ల నష్టానికి 110 పరుగులు చేసింది. ఇర్ఫాన్ 5 సిక్సర్లు, 4 ఫోర్లతో 54 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన పుల్లయ్య ఇంజినీరింగ్ కళాశాల జట్టు 7 వికెట్ల నష్టానికి 69 పరుగులు మాత్రమే చేసింది. 41 పరుగుల తేడాతో డా.అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం విజయం సాధించింది.

డా.అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ జట్టు విజయోత్సాహం

నంద్యాల ఎస్వీఆర్ కళాశాల జట్టు బోణీ

గెలుపొందిన ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల నంద్యాల జట్టు

రెండో మ్యాచ్.. జీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (డోన్), ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల (నంద్యాల) జట్ల మధ్య జరిగింది. టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన ఎస్వీఆర్ కళాశాల జట్టు 6 వికెట్ల నష్టానికి 57 పరుగులు చేసింది. అరవింద్ 4 బంతుల్లో ఒక ఫోర్, ఒక సిక్స్‌తో 13 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన జీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు 5 వికెట్ల నష్టానికి 56 పరుగులు మాత్రమే చేసింది. నాలుగు వికెట్ల తేడాతో ఎస్వీఆర్ జట్టు విజేతగా నిలిచింది

చెలరేగిపోయిన శాంతిరామ్ జట్టు

శాంతిరామ్ మెడికల్ కళాశాల జట్టు గెలుపు సందడి

మూడో మ్యాచ్.. శాంతిరామ్ మెడికల్ కాలేజ్ (నంద్యాల), ప్రజ్ఞ డిగ్రీ కళాశాల (ఆళ్లగడ్డ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన శాంతిరామ్ జట్టు 4 వికెట్ల నష్టానికి 172 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఈ జట్టు ఆటగాళ్లు అనంత్, హర్షిత్ ఫోర్లు, సిక్సర్లతో చెలరేగిపోయారు. అనంత్ 22 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 62 పరుగులు చేశాడు. హర్షిత్ 24 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సర్లతో 57 పరుగులు సాధించాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన ప్రజ్ఞ డిగ్రీ కళాశాల జట్టు 48 పరుగులకే కుప్పకూలింది. 124 పరుగుల తేడాతో శాంతిరామ్ మెడికల్ కళాశాల జట్టు భారీ విజయం సాధించింది.

Title Sponsor
Dhanik Bharat Educational Institutions
The Lloyd Group Initiative
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ
(Non-Govt. Public Charitable Trust)
"Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL
The joy of life
Regional Sponsor
MITS DEEMED TO BE UNIVERSITY
MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner
ఈనాడు.నెట్
TV Partner
ETV BHARAT
ETV ఆంధ్ర ప్రదేశ్
Organised by ఈనాడు

ప్రభుత్వ టౌన్ జూనియర్ కళాశాల శుభారంభం

మూడో మ్యాచ్.. ప్రభుత్వ టౌన్ జూనియర్ కాలేజ్ (కర్నూలు), కేవీ సుబ్బారెడ్డి జూనియర్ కళాశాల(ఆళ్లగడ్డ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన ప్రభుత్వ టౌన్ జూనియర్ కళాశాల జట్టు 4 వికెట్ల నష్టానికి 110 పరుగులు చేసింది. ఈ జట్టు ఆటగాడు మల్లికార్జున 30 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 75 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన కేవీ సుబ్బారెడ్డి జూనియర్ కళాశాల జట్టు 5 వికెట్లు కోల్పోయి 72 పరుగులే చేసింది. నరేంద్ర 20 బంతుల్లో 2 ఫోర్లతో 25 పరుగులు చేశాడు. ప్రభుత్వ టౌన్ జూనియర్ కళాశాల జట్టు విజయం సాధించింది.

ప్రభుత్వ టౌన్ మోడల్ జూనియర్ కాలేజ్ జట్టు విజయానందం

కర్నూలు మెడికల్ కళాశాల మైదానంలో..

EENADU SPORTS LEAGUE 2025

శ్రీశంకరాస్ సత్తా

కర్నూలు మెడికల్ కళాశాల మైదానంలో ఉదయం మొదటి మ్యాచ్.. కేవీ సుబ్బారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (దూపాడు), శ్రీ శంకరాస్ డిగ్రీ కళాశాల (కర్నూలు) జట్ల మధ్య జరిగింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన శ్రీ శంకరాస్ డిగ్రీ కళాశాల జట్టు 8 వికెట్ల నష్టానికి 70 పరుగులు చేసింది. ప్రత్యర్థి జట్టు బౌలర్ మన్సూర్ 5 పరుగులిచ్చి 4 వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన కేవీ సుబ్బారెడ్డి కళాశాల జట్టు 9 వికెట్ల నష్టానికి 53 పరుగులే చేయగలిగింది. ప్రత్యర్థి జట్టు బౌలర్ వివేక్ 13 పరుగులు ఇచ్చి 5 వికెట్లు తీశాడు. శ్రీ శంకరాస్ జట్టు 17 పరుగుల తేడాతో గెలిచింది.

ఎంజేపీఏపీబీసీడబ్ల్యూపీ జట్టు గెలుపు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

☛ మల్లికార్జున 30 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 75 పరుగులు

రెండో మ్యాచ్‌లో.. ఎంజేపీఏపీబీసీడబ్ల్యూపీ జూనియర్ కళాశాల (బేతంచెర్ల), శ్రీవిద్యా సాయి జూనియర్ కళాశాల (మద్దికెర) జట్ల మధ్య జరిగింది. టాస్ ఓడిన ఎంజేపీఏపీబీసీడబ్ల్యూపీ జట్టు 6 వికెట్ల నష్టానికి 78 పరుగులు చేసింది. అకిరా 26 బంతుల్లో 31 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన శ్రీవిద్యా సాయి జూనియర్ కళాశాల జట్టు 56 పరుగులకే కుప్పకూలింది. ఎంజేపీఏపీబీసీడబ్ల్యూపీ జూనియర్ కళాశాల జట్టు 22 పరుగుల తేడాతో గెలుపొందింది.

ఎంజేపీఏపీబీసీడబ్ల్యూపీ జూనియర్ కళాశాల జట్టు సంబరాలు

24.12.2025 నేడు

పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో

- నేటి ఉదయం 8 గంటలకు డా॥ కె.వి.సుబ్బారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ, దూపాడు V/s గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ మెన్, కర్నూలు
- ఉదయం 10 గంటలకు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, ఆత్మకూరు V/s వైష్ణవి డిగ్రీ కాలేజ్, డోన్
- మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ సాయికృష్ణ డిగ్రీ కాలేజ్ V/s గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, శ్రీశైలం.

మెడికల్ కళాశాల మైదానంలో..

- నేటి ఉదయం 8 గంటలకు కె.వి.సుబ్బారెడ్డి జూనియర్ కాలేజ్, దూపాడు V/s నారాయణ జూనియర్ కాలేజ్, కర్నూలు
- ఉదయం 10 గంటలకు సీఎస్సీ కేవీఎస్సీ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, నంద్యాల V/s కె.వి.సుబ్బారెడ్డి పాలిటెక్నిక్ కాలేజ్, నంద్యాల
- మధ్యాహ్నం 12 గంటలకు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, దేవనకొండ V/s గవర్నమెంట్ ఐటీఐ కాలేజ్, డోన్.

బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి

డోన్, డోన్ పట్టణం, న్యూస్‌టుడే: బాల్యవివాహాలతో అనేక ఇబ్బందులు ఎదురవుతాయని, బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకటశేషాద్రి అన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో సీడీపీవో శంషాద్ బేగం అధ్యక్షతన మంగళవారం బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. బాలికల రక్షణ కోసం ఎన్నో చట్టాలు అమల్లో ఉన్నాయని తెలిపారు. వారిని ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పరమేశ్వరి, శోభారాణి, అరుణ, న్యాయవాది మాధవస్వామి, పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎంలు భారతి, లక్ష్మీనర్సమ్మ పాల్గొన్నారు. అనంతరం డోన్ సబ్‌జైలును పరిశీలించి వసతులపై ఆరాతీశారు. కార్యక్రమంలో డోన్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేటు జ్యోతి ఉన్నారు.

క్రీడాకారులతో ఆటలు

✦ కర్నూలు శాయ్ కేంద్రం తిరుపతికి తరలింపు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: వెనుకబడిన ప్రాంతమైన కర్నూలు జిల్లాలో ఏర్పాటైన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(శాయ్) కేంద్రాన్ని క్రీడాకారుల భద్రత కారణంగా తిరుపతి ఎస్వీయూకి తరలిస్తూ బెంగళూరు శాయ్ ఎన్‌ఎస్‌ఎస్‌సీ రీజినల్ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. సెంటర్ తరలింపు విషయంలో క్రీడా సంఘాల అభిప్రాయాన్ని తీసుకోకుండా ఎలా తరలిస్తారని క్రీడాకారులు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడి నుంచి శిక్షణ కేంద్రాన్ని తరలిస్తే తీవ్ర అన్యాయం జరుగుతుందని సీనియర్ క్రీడాకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' అందిస్తున్న ప్రత్యేక కథనం.

2001లో ఏర్పాటు..

వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో కర్నూలు కేంద్రంగా 2001లో శాయ్ ఏర్పాటు చేశారు. హాకీ, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, తైక్వాండో, హ్యాండ్‌బాల్ క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చింది. 2005లో ఆదరణ లేని కారణంగా హాకీ, బాస్కెట్‌బాల్ క్రీడలను తొలగించారు. క్రీడకు ఆదరణ ఉన్న ఫుట్‌బాల్ క్రీడను ఎత్తివేయడంతోనే స్పోర్ట్స్ వసతిగృహంలో నీలినీడలు అలుముకున్నాయి.

స్థానికులకు అన్యాయమే..

– సౌజన్య, జాతీయస్థాయి క్రీడాకారిణి

కర్నూలు శాయ్ కేంద్రంలో శిక్షణ తీసుకొని సీనియర్స్, జూనియర్స్, సబ్ జూనియర్స్ విభాగాల్లో జాతీయస్థాయి పోటీల్లో శిక్షణ పొందాను. ఇక్కడ శిక్షణ పొందిన తర్వాతనే క్రీడా నైపుణ్యం మెరుగుపడింది. క్రీడా ప్రతిభ ఆధారంగా నర్సింగ్ ఉద్యోగం సాధించాను. ఈ కేంద్రాన్ని తరలిస్తే ఇక్కడి క్రీడాకారులకు తీవ్రంగా నష్టం జరుగుతుంది. శిక్షణ కేంద్రాన్ని కొనసాగించాలి.

ఎంపీలు జోక్యం చేసుకోవాలి

– నాగరత్నమయ్య, క్రీడా సంఘం ప్రతినిధి

కేంద్రాన్ని తరలిస్తున్నారన్న విషయం తెలిసింది. ఈ విషయాన్ని కర్నూలు, నంద్యాల పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకెళ్తాం. కర్నూలు క్రీడా కేంద్రం తరలించకుండా చూడాల్సిన బాధ్యత ఎంపీలపై ఉంది. క్రీడాకారుల భవిష్యత్తు కోసం క్రీడాకారులు, అన్ని సంఘాలతో కలిసి తీవ్రంగా శ్రమిస్తాం. చివరి వరకు పోరాటం కొనసాగిస్తాం.

నివేదిక ఆధారంగా

- కొన్ని నెలల క్రితం కర్నూలు శాయ్ కేంద్రంలో ఇంజినీర్ల బృందం పర్యటించి.. క్రీడాకారులు ఉంటున్న వసతి గృహాన్ని పరిశీలించారు. భవనం శిథిలావస్థలో ఉందని, ఇందులో ఉండటం శ్రేయస్సు కాదన్న నివేదిక ఇవ్వడానికి సిద్ధమైనట్లు శాప్ కర్నూలు సెంటర్ నిర్వాహకులే చెప్పడం విశేషం. భవన నిర్మాణం పనులు పూర్తి అయ్యే వరకు కొత్తగా నిర్మించిన మల్టీపర్పస్ భవనంలో కొనసాగించాలని క్రీడా సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.
- క్రీడా కేంద్రం తరలించాలంటే.. కేంద్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రావాలి. అప్పుడు రాయలసీమలోని అన్ని క్రీడా సంఘాలు, సీనియర్ క్రీడాకారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలి. కర్నూలు కేంద్రానికి వచ్చిన శిక్షకుల్లో ఎక్కువ మంది తమిళనాడు రాష్ట్రానికి చెందిన వారే కావడంతో తరలింపులో ఎలాంటి అభ్యంతరం చెప్పడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వసతిగృహంలో ఉండే క్రీడాకారులతో గుట్టుచప్పుడు కాకుండా.. అభిప్రాయ సేకరించడం పలు విమర్శలకు తావిస్తోంది.
- శాయ్ కేంద్రానికి కేంద్ర ప్రభుత్వం ఏటా క్రీడా బడ్జెట్ కింద రూ.2 నుంచి 3 కోట్ల వరకు నిధులు విడుదల చేస్తుంది. క్రీడా వసతి గృహం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆవరణంలో ఉండటంతో.. అద్దె, విద్యుత్తు బిల్లులు సైతం డీఎస్ఏకు చెల్లిస్తున్నారు. వసతి గృహంలోని గదులు శిథిలావస్థకు చేరడంతో కొత్త భవన నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.50 లక్షల నిధులు మంజూరు చేసింది. బెంగళూరుకు చెందిన గుత్తేదారుకు నిర్మాణ పనులు అప్పజెప్పారు. భవన నిర్మాణం పూర్తయ్యే వరకు డీఎస్ఏ ప్రాంగణంలోని మల్టీపర్పస్ భవనంలోకి మార్చాలని క్రీడాకారులు కోరుతున్నారు. తిరుపతికి తరలిస్తే.. జిల్లాలో క్రీడాభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని రాజకీయ నాయకులను ప్రశ్నిస్తున్నారు.

పచ్చదనం.. బుగ్గిపాలు



నంద్యాల నుంచి ఆళ్లగడ్డకు వెళ్లే జాతీయ రహదారి మధ్యలోని విభాగినిలో అధికారులు మొక్కలు పెంచారు. గోవిందపల్లె గ్రామ సమీపంలో మొక్కల మధ్య ఏపుగా పెరిగిన గడ్డిని తొలగించకపోవడంతో ఎండిపోయింది. గుర్తు తెలియని వ్యక్తులు ఆ గడ్డికి నిప్పు పెట్టడంతో గడ్డితోపాటు మొక్కలు కూడా కాలిపోయాయి. దీంతో కళకళలాడాల్సిన మొక్కలు బుగ్గిపాలయ్యాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి జాగ్రత్తలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

మహానంది దేవస్థానానికి రూ.1.14 లక్షల ఆదాయం

మహానంది, న్యూస్‌టుడే: మహానంది దేవస్థానానికి రూ.1.14 లక్షల ఆదాయం వచ్చిందని ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి తెలిపారు. పోచా విశ్రాంతి భవనంలో మంగళవారం వేలాలు నిర్వహించారు. నంది వృత్తంలోని రెండు ఖాళీ స్థలాలకు వేలం నిర్వహించగా 43వ ప్లాట్‌కు రూ.30వేలు, 44వ ప్లాట్‌కు రూ.29 వేలతో దక్కించుకున్నారని తెలిపారు. చింతఫలసాయాన్ని రూ.25 వేలకు, పడిపోయిన చెట్లకు రూ.30 వేలకు దక్కించుకున్నారు. షాపింగ్ కాంప్లెక్స్‌లోని వ్యాపార దుకాణాలకు నిర్వహించాల్సిన వేలాలకు డిపాజిట్లు ఎవరూ చెల్లించకపోవడంతో వాయిదా వేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏఈవో ఎర్రమల మధు, పర్యవేక్షకులు శశిధరరెడ్డి, నీలకంఠరాజు, ప్రోటోకాల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్యతో పాటు పలువురు సిబ్బంది, పాటదారులు పాల్గొన్నారు.

వేలాల ప్రక్రియను పరిశీలిస్తున్న దేవస్థానం అధికారులు

గ్యాస్ కనెక్షను అందజేస్తున్న కలెక్టరు రాజకుమారి

గిరిజనుల సంక్షేమమే లక్ష్యం

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: గిరిజనులకు మౌలిక సదుపాయాలు మెరుగు పరచడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కలెక్టరు రాజకుమారి అన్నారు. కలెక్టరు దత్తత గ్రామమైన బండిఆత్మకూరు మండలంలోని జీసీపాలెం మజరా గ్రామమైన నెమిళ్లకుంట గిరిజన గూడెంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆమె పరిశీలించారు. నెమిళ్ల కుంట గిరిజన గూడెంలో పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. త్వరలోనే ఆర్వో ప్లాంట్, అంగన్‌వాడీ కేంద్రం భవనం నిర్మాణాల పనులు పునరుద్ధరణ చేపట్టినున్నట్లు చెప్పారు. కొంతమందికి ఆధార్‌కార్డులు, పింఛన్లు, బ్యాంక్ కాతాలు లేనట్లు గుర్తించామన్నారు. లబ్ధిదారులను గుర్తించి పింఛన్లు మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. భారత్ గ్యాస్ నిర్వాహకులు రాజంరెడ్డి రాం తారక్ మనోహర్‌రెడ్డి సహకారంతో 44 కుటుంబాలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. ఉప సర్పంచి కంచర్ల లింగారెడ్డి, తహసీల్దారు పద్మావతి, ఎంపీడీవో గాయత్రి పాల్గొన్నారు.

సామాన్య భక్తులకు వసతి గదులు నిర్మించాలి

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల మహాక్షేత్రంలోని గణేష్ సదన్ పక్కన సామాన్య భక్తులకు వసతి గదులు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ శ్రీశైలం ఈవోను ఆదేశించారు. ఆయన మంగళవారం దేవాదాయశాఖ ముఖ్య ఇంజినీరు జి.వి.ఆర్.శేఖర్, రాష్ట్రపతి పి.పరమేశ్వరప్ప, శిల్పి విభాగం సలహాదారు ఎస్.సుందర్‌రాజన్, ఈవో ఎం.శ్రీనివాసరావులతో కలిసి ఆలయ ప్రాంగణంలో పరిశీలనలు చేశారు. వృద్ధమల్లికార్జునస్వామి ఆలయ ముఖమండపం, నందిమండపం, అమ్మవారి ఆలయ ప్రవేశద్వార మండపాలను పరిశీలించి మరమ్మతులు పనులు చేయాలని ఆదేశించారు. దేవస్థానం జమా ఖర్చులు, పరిపాలన, ఆడిట్, అకౌంట్స్, ప్రసాదం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. రాబోయే 30 సంవత్సరాల రద్దీని అంచనా వేసి శాశ్వత క్యూకాంప్లెక్స్ నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేయాలని కమిషనర్ ఆదేశించారు.

అసంపూర్తిగా ఉన్న మండప నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ రామచంద్రమోహన్

సమస్యల పరిష్కారానికి కృషి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం తగదని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నట్లు వివరించారు.

సమస్యలు వింటున్న మంత్రి ఫరూక్

ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: పెండింగ్‌లో ఉన్న ఫార్మ్ 6, 7, 8 లను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని డీఆర్వో రామునాయక్ పేర్కొన్నారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. కలెక్టరేట్‌లోని డీఆర్వో ఛాంబర్‌లో మంగళవారం ఓటర్ల జాబితా రూపకల్పనపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. బీఎస్పీ నుంచి శ్రీనివాసులు, ఆమ్ ఆద్మీ నుంచి ప్రదీప్, సీపీఐ నుంచి నరసింహులు, కాంగ్రెస్ ప్రతినిధి సయ్యద్ రియాజ్ బాషా, తెదేపా ప్రతినిధి నరేంద్ర కుమార్‌రెడ్డి, వైకాపా నుంచి సాయిరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. డీఆర్వో మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాలో అస్పష్టమైన ఫొటోలు, ఒకరి స్థానంలో మరొకరి ఫొటోలు, ఓటర్లు లేని ఫొటోలను జనవరి 10వ తేదీలోగా సవరించాలని ఎన్నికల కమిషన్ ఆదేశించిందన్నారు.

సమావేశంలో డీఆర్వో రామునాయక్

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ఎ.కోడూరు(బండిఆత్మకూరు), న్యూస్‌టుడే: పురుగుల మందు తాగి ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ఎ.కోడూరు గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై జగన్‌మోహన్ తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన అశోక్‌కుమార్ రెడ్డి(38) గతేడాది తనకున్న ఏడెకరాలతో పాటు 20 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకున్నారు. పెట్టుబడుల కోసం చేసిన అప్పులను తీర్చలేక గ్రామ శివారులోని ఖదర్‌వలి దర్గా సమీపంలో సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. అదే గ్రామానికి చెందిన ఓ మహిళ మంగళవారం ఉదయం గుర్తించి సమాచారం తెలిపారు. మృతుని తల్లి రామేశ్వరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణ శివారులోని శిల్పానగర్ వద్ద విభాగినిని ఆటో ఢీకొనడంతో ప్రయాణికుడు మృతి చెందినట్లు ట్రాఫిక్ సీఐ చాన్‌బాషా తెలిపారు. సాంబవరం గ్రామానికి చెందిన మద్దిపల్లె రాజు(60) మంగళవారం బలపనూరు గ్రామానికి ఆటోలో బయలు దేరారు. ఆటో శిల్పానగర్‌లో విభాగినిని ఢీకొనడంతో కిందపడిన అతనిపై ఆటో పడటంతో తీవ్రగాయాలయ్యాయి. ట్రాఫిక్ సీఐ చాన్ బాషా ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

గెలుపు, ఓటములు సమానంగా తీసుకోవాలి: డీఈవో

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: క్రీడా పోటీల్లో గెలుపు, ఓటములు సమానంగా తీసుకొని క్రీడా పోటీలను విజయవంతం చేయాలని డీఈవో జనార్దన్‌రెడ్డి అన్నారు. స్థానిక ఎస్‌డీఆర్ పాఠశాల మైదానంలో ఉపాధ్యాయులకు జిల్లాస్థాయి త్రోబాల్, క్రికెట్ పోటీలు నిర్వహించారు. డీఈవో జనార్దన్‌రెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు విశ్వనాథ్, ఆశాజ్యోతి మాట్లాడుతూ క్రికెట్ విభాగంలో ఆత్మకూరు జట్టు మొదటి స్థానం, ద్వితీయ స్థానంలో డోన్ జట్టు నిలిచినట్లు తెలిపారు. త్రోబాల్ విభాగంలో నంద్యాల ప్రథమ, డోన్ రెండో స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఆర్ఐ మంజునాథ్, ఎంఈవోలు శివరాం ప్రసాద్, రమణారెడ్డి, రాఘవయ్య, సుబాన్, సుబ్రహ్మణ్యం, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: క్రీడలు విద్యార్థులను క్రమశిక్షణ గల వ్యక్తిగా తీర్చిదిద్దుతాయని నంద్యాల పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శైలేంద్రకుమార్ అన్నారు. స్థానిక ఈయస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రెండు రోజుల పాటు జరుగుతున్న కర్నూలు, నంద్యాల జిల్లా రీజనల్ 28వ ఐపీఎస్‌జీఎం క్రీడా పోటీలు మంగళవారం ముగిశాయి. గెలుపొందిన క్రీడాకారులకు కళాశాల పూర్వ విద్యార్థి రామ మద్దయ్య, కళాశాల ప్రిన్సిపల్ శైలేంద్ర కుమార్, ఈఈఈ విభాగాధిపతి రాజేష్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఓవరాల్ ఛాంపియన్‌షిప్ జీఎంఆర్ శ్రీశైలం కళాశాల దక్కించుకుందని, బాలికల విభాగంలో నంద్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌గా నిలిచిందని తెలిపారు. అధ్యాపకులు రమణప్రసాద్, రఘునాథరెడ్డి, డా.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

సమావేశాలు తప్పని సరిగా నిర్వహించాలి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: చిన్న, గ్రామ సంఘాలు, మహిళా సమాఖ్య సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని విజయవాడ సెర్ప్ అడిషనల్ సీఈవో ఆర్.శ్రీరాములు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సెంటనరీ హాల్‌లో మంగళవారం డీఆర్‌డీఏ-వెలుగు సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మన డబ్బులు-మన లెక్కలు కార్యక్రమంలో ప్రతి సభ్యురాలి డేటాను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఇప్పటివరకు 30,687 సంఘాలకు 14,716 సంఘాలకు హౌస్ హోల్డ్ లఫ్లీ హుడ్ ప్లాన్ తయారు చేయడం జరిగిందన్నారు. ఇందులో 1097 సంఘాలకు రూ.1,174 బ్యాంకులు రుణాలు అప్రూవ్ చేసినట్లు తెలిపారు. డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టరు శ్రీధర్‌రెడ్డి, డీపీఎంలు, మండలాల ఏపీఎంలు, సీసీలు, ఎల్‌సీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఈవో ఆర్.శ్రీరాములు

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 73821 14647.

ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు లేడీ టెలీకాలర్స్ (F) & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M) కావలెను. నోటార్గెట్ ఫిక్స్‌డ్ జీతం: 10,000/- నుండి 15,000/- మరియు ఇన్సెంటివ్స్. ✆ 93986 16991.

ఇనోవిజన్ సంస్థ నందు పనిచేయుటకు ఆఫీస్ బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, సర్వర్స్ కావలెను. ✆ 63090 10779, 80088 69176, 99896 85272.

REAL ESTATE

PROPERTY FOR SALE

కర్నూలు నగరంలో పార్కు రోడ్డు మెయిన్ రోడ్డుకు మలబార్ గోల్డ్ ఎదురుగా త్రీఫ్లోర్స్, కమర్షియల్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు సంప్ర: 94402 18999.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

JOBS

కర్నూలు జిల్లా కిమ్స్ హాస్పిటల్ నందు పేషెంట్ దగ్గర హెల్పర్గా ఉండే వార్డ్‌బాయ్‌గా పనిచేయుటకు అబ్బాయిలకు 4 పోస్టులు, హౌస్ కీపింగ్‌లో మహిళలకి 4 పోస్టులు, సెక్యూరిటీగా యువకులకు 6 పోస్టులు కలవు. వార్డ్ బాయ్స్‌కి చదువు అవసరం లేదు. జీతం 12 వేలు చేతికి వచ్చును. యుగంధర్: 99499 66477.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల

•నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

సీఎం సహాయ నిధి.. పేదలకు వరం

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. కొణిదేలమర్రి, దామగట్ల, కొణిదేల, పగిడ్యాల గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు 7.3 లక్షల సీఎం సహాయ నిధి కింద మంజూరు చేసిన చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆపదలో ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ప్రథమనందీశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్‌గా చలంబాబు

నంద్యాల గాంధీచౌక్: నంద్యాల పట్టణంలోని ప్రథమనందీశ్వర స్వామి ఆలయ ఛైర్మన్‌గా చలం బాబును నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. తనపై నమ్మకముంచి పదవి వచ్చేలా కృషి చేసిన మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) నందికొట్కూరు: 94403 61729 ఆత్మకూరు: 90149 09024 నంద్యాల: 98853 28120

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని రైతునగర్‌లో కోతులతో ఇబ్బందులు పడుతున్నాం. చిన్న పిల్లలను గాయపరుస్తున్నాయి. - **భూపాల్**

?: నంద్యాల పట్టణంలోని నందమూరినగర్‌లో, రాణి నగర్‌లో వీధికుక్కల బెడద అధికమైంది. బయటికెళ్లాలంటే భయంగా ఉంది. - **శంకర్, రాములు**

✔: త్వరలోనే కోతులు, కుక్కలను పట్టించి సమస్య పరిష్కరిస్తాం. - **లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్.**

మిడుతూరు: ?: మండలంలోని గుడిపాడులోని ట్యాంకు చుట్టూ అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. పరిసరాలను శుభ్రం చేయించాలి. - **శ్రీనివాసులు, గుడిపాడు.**

✔: ట్యాంకు చుట్టూ ఉన్న వ్యర్థాలు తొలగించి, పరిసరాలను శుభ్రం చేయించి చర్యలు తీసుకుంటాం. - **వినయ్, తాత్కాలిక కార్యదర్శి, గుడిపాడు.**

?: మిడుతూరు తహసీల్దారు కార్యాలయం పక్కనే ఉన్న మురుగు కాల్వ నిండి దుర్గంధం వ్యాపిస్తోంది. కాల్వను శుభ్రం చేయించాలి. - **రమణయ్య, మిడుతూరు.**

✔: మురుగు కాల్వను శుభ్రం చేయిస్తాం. కాల్వ చుట్టూ బ్లీచింగ్ చల్లిస్తాం. - **కల్యాణ్‌సింగ్, తాత్కాలిక కార్యదర్శి, మిడుతూరు.**

ఆత్మకూరు పట్టణం: ?: ఆర్టీసీ బస్టాండు ఎదురుగా ఉన్న సుందరీకరణ వీధి దీపాలు వెలగటం లేదు. మరమ్మతులు చేయాలి. - **రమణ, వ్యాపారి.** ✔: సుందరీకరణ దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. - **రమేష్‌బాబు, కమిషనర్.**

?: ఇందిరానగర్‌లో చెత్త వెనకవైపున సిమెంటు రహదారి పగులగొట్టి కాల్వ తవ్వారు. గుంత ఉండటంతో ప్రమాదకరంగా ఉంది. - **సుబ్బయ్య** ✔: కాల్వను పూడ్చి వేయిస్తాం. - **షాహీర్‌బాషా, పురపాలక ఏఈ.**

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ?: మండలంలోని తొగర్చేడు గ్రామంలో ఇళ్ల పక్కనే చెత్త వేస్తున్నారు. - **గురునాథ్** ✔: ఇళ్ల పక్కన చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం - **వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎంపీడీవో**

పోటీ పరీక్షలతో సామర్థ్యాలకు పదును

పోటీల్లో పాల్గొన్న శ్రీబాలాజీ విద్యా మందిర్ విద్యార్థులు

బహుమతులు అందుకున్న విజేతలతో ఉపాధ్యాయులు

నంద్యాల గాంధీచౌక్: పోటీ పరీక్షలతో విద్యార్థుల సామర్థ్యాలకు పదును పెట్టవచ్చని నంద్యాల శ్రీ బాలాజీ విద్యా మందిర్ పాఠశాల అధినేత వెంకటస్వామి అన్నారు. మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నంద్యాల గుడిపాటిగడ్డలోని శ్రీ బాలాజీ విద్యా మందిర్‌లో క్విజ్ పోటీలు నిర్వహించారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన సుకుమార్, తన్మయ్, సుచిత, గుడిశేఖరరావులకు పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజు, రామవెంకటరెడ్డి, షఫీ, శరత్‌చంద్ర బహుమతులు అందజేశారు.

నందికొట్కూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు పరీక్ష రాసి ప్రతిభ కనబరిచి బహుమతులను సాధించారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉప ప్రధానాచార్యుడు సురేష్‌బాబు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనాడు ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా క్విజ్ పోటీలు జరిగాయి. విద్యార్థులు యశస్వినిరెడ్డి, అభిజ్ఞ, రాజు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి కళాశాల ఉప ప్రధానాచార్యులతోపాటు వీడీ మహమ్మద్ రిజ్వాన్‌భాష, అధ్యాపకులు నరేంద్రకుమార్, వెంకటప్రసాద్ బహుమతులు అందజేశారు.

పరీక్ష రాస్తున్న జూనియర్ కళాశాల విద్యార్థులు

బహుమతులు పొందిన వారితో కళాశాల అధ్యాపకులు

అభాగ్యులకు అందని ఆసరా

★ పింఛను కోసం ఎదురు చూపులు

పండుటాకుల పింఛను నిలిపివేశారు. ఇదేమిటంటే మరో సాయం చేశామంటున్నారు. వయసు పెరుగుతున్నా.. మానసికంగా బుద్ధి వికసించని అభాగ్యుల పింఛను ఇప్పించమంటే కాలయాపన చేస్తున్నారు. పూర్తిగా మంచానికే పరిమితమైనా.. పెంచిన పింఛను అర్హత ఉన్నా.. అందించడం లేదు. అభాగ్యులు ఏళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా.. ఉపయోగం లేకపోగా వ్యయం, ప్రయాసలు తప్పడం లేదు. ఇప్పటికైనా తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.
– న్యూస్‌టుడే, మహానంది

మంచానికే పరిమితమయ్యాను - తియ్యగూర రత్నమ్మ

మహానంది మండలం బోయిలకుంట్ల మెట్ట సమీపంలోని అబ్బ దూత కాశిరెడ్డి శ్రీనాయక ఆశ్రమాన్ని నిర్వహిస్తున్న దివ్యాంగురాలు తియ్యగూర రత్నమ్మకు వైకల్యం ఉంది. సదరం ధ్రువపత్రాలు కూడా ఉన్నాయి. ఈమె ఎక్కడికి వెళ్లాలన్నా.. ఎవరో ఒకరు ఎత్తుకెళ్లాల్సిందే. ఈమెకు ప్రస్తుతం పింఛను రూ. 6వేలు మాత్రమే అందుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక పెంచిన రూ.15 వేల పింఛను పొందడానికి అవసరమైన పత్రాలను 2024 సెప్టెంబర్‌లో నంద్యాల జిల్లా వైద్యారోగ్యశాఖాధికారుల కార్యాలయంలో అందజేశారు. ఇప్పటివరకు పెంచిన పింఛను పొందడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తుంది.

రెండేళ్లుగా పింఛను రావడం లేదు - సిద్దంరెడ్డి లక్ష్మీదేవి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఉయ్యాలవాడ మండలం కొండుపల్లి గ్రామానికి చెందిన సిద్దంరెడ్డి లక్ష్మీదేవి(80)కి వృద్ధాప్య పింఛను వచ్చేది. మూత్రపిండాల రెండు మూత్రపిండాలు దెబ్బతినడంతో నంద్యాలలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేరింది. 17సార్లు డయాలిసిస్ చేయడంతో కోలుకుంది. ఆసుపత్రిలో ఉన్న సమయంలో కిడ్నీ బాధితులకు ఇచ్చే ఆర్థిక సహాయం అందింది. కోలుకున్న తర్వాత వృద్ధాప్య పింఛను నిలిచిపోయింది. రెండేళ్లుగా తహసీల్దారు కార్యాలయంతోపాటు వివిధ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోతోంది. పింఛను ఇప్పించాలని వేడుకుంటుంది.

తల్లికి భారమయ్యాను.. ఆదుకోండి - వెంకటరమణమ్మ

కొత్తపల్లె మండలం గోకవరం గ్రామానికి చెందిన వెంకటరమణమ్మ వయసు 40ఏళ్లు. 15ఏళ్ల వరకు అందరి మాదిరిగానే పెరిగింది. అప్పటి నుంచి క్రమంగా శరీరంలో మార్పులు వచ్చాయి. నడవడం కూడా కష్టంగా మారింది. కొద్ది దూరం నడిచిన తర్వాత కూర్చోవాల్సిందే. మాటలు కూడా సరిగ్గా రావు. బుద్ధిమాంద్యం పిల్లలు మాదిరిగా పరిస్థితి తయారైంది. దీంతో వివాహం కూడా కాలేదు. ఈమె తల్లి వెంకటసుబ్బమ్మ వద్దే ఉంటుంది. ఇటీవల తండ్రి మంచాన పడ్డారు. తల్లి కూలికి వెళ్లి కుటుంబాన్ని పోషిస్తుంది. పింఛను ఇప్పించి తనను ఆదుకోవాలని కోరుతుంది.

మంత్రి ఫరూక్‌ను ఆహ్వానిస్తున్న సీఎస్‌ఐ డయాసిస్ ప్రతినిధులు

మంత్రికి ఆహ్వానం

నంద్యాల పట్టణం: క్రిస్మస్ సందర్భంగా హోలీక్రాస్ కెథడాల్ చర్చిలో పాస్టర్ 1 నిర్వహించే వేడుకలకు, నంద్యాల డయాసిస్ బిషప్ ఏర్పాటు చేసే ప్రత్యేక విందుకు హాజరు కావాలని మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్‌ను ఆహ్వానించారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు.

కాలమానిని ఆవిష్కరణ

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: ఆలిండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం(ఏఐజీడీఎస్‌యూ) 2026 నూతన సంవత్సర కాలమానిని నంద్యాల తపాలా అధికారులు, ఏఐజీడీఎస్‌యూ నాయకులు ఆవిష్కరించారు. పట్టణంలోని ఆర్‌ఎస్ తపాలా కార్యాలయంలో మంగళవారం నంద్యాల తపాలా సూపరింటెండెంట్ అప్పలస్వామి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ పార్వతి చేతులమీదుగా కాలమానిని ఆవిష్కరించారు. మద్రిరెడ్డి, శశికుమార్, సుబ్బరాయుడు, షహీన్ షా, వియజలక్ష్మి, ప్రసాదప్ప పాల్గొన్నారు.

రహదారి దెబ్బతిని.. ప్రమాదకరంగా మారి

నంద్యాల కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారి దెబ్బతిని కుంగి ప్రమాదకరంగా మారింది. ఈ రహదారిపై నిత్యం వేలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రాత్రి సమయాల్లో దెబ్బతిన్న రహదారిని గమనించకుండా ప్రయాణిస్తూ ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రహదారికి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

జిల్లాను పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేయాలి

సమావేశంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాను పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా పర్యాటక అభివృద్ధి మండలి సమావేశం మంగళవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఛాలెంజ్ బస్ డేస్టినేషన్ కింద అహోబిళంలో రూ.25 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. పర్యాటక ప్రాంతాలు, వాటి ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించాలన్నారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డీఈవో జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రోత్సాహకాలు వినియోగించుకోవాలి

నంద్యాల వ్యవసాయం: ప్రభుత్వ ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. కలెక్టర్ కార్యాలయ పరిధిలోని పీజీఆర్‌ఎస్ హాల్‌లో మంగళవారం ఉద్యానవన శాఖ, అపేడా సంయుక్తంగా రైతులకు ఎగుమతి, దిగుమతి అవకాశాలపై రైతు ఉత్పత్తి సంస్థల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అపేడా బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ పెద్దస్వామి, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి నాగరాజు, పారిశ్రామికవేత్త రామసుబ్బారెడ్డి, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ప్రతినిధి కోటేశ్వరరావు తదితరులు పాల్గొని పలు విషయాలను వెల్లడించారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న అధికారిణి స్వప్నప్రియదర్శిని

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: బాల్య వివాహాల్లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఛైల్డ్ యాక్ట్, బాల్యవివాహ ముక్త్ భారత్ 100 రోజుల ప్రోగ్రాం జిల్లా బాలల సంరక్షణ అధికారిణి స్వప్నప్రియదర్శిని అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో కెపాసిటి బిల్డింగ్ ట్రైనింగ్‌లో భాగంగా బాల్య వివాహ కమిటీ సభ్యులకు ఒక్కరోజు శిక్షణ నిచ్చారు. పోస్టర్లు ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేయించారు. సీడీపీఓ కోటేశ్వరమ్మ, ఎంపీడీఓ నాగేంద్రబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నంద్యాల రైతునగరం: 104 వాహన ఉద్యోగులకు ప్రభుత్వం వేతనాలు పెంచాలని ఏపీ 104 ఎంఎంయూ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ డిమాండు చేశారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు మాస్ లీవ్‌లు పెట్టుకొని ధర్నా చేపట్టారు.

నంద్యాల నేరవిభాగం: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో పెచ్చులూడి పడటంతో సిబ్బంది తలకు గాయాలయ్యాయి. అతన్ని అధికారులు జీజీహెచ్‌కు తరలించారు.

గడివేముల: స్వామిత్వ సర్వేను సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో వాసుదేవగుప్తా తెలిపారు. గడివేములలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సర్వేయర్లు, ఇంజినీరు సహాయకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

నంద్యాల పట్టణం: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ఆటవస్తువులకు విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యర్రం విష్ణువర్ధన్‌రెడ్డి రూ.50 వేల ఆర్థిక సహాయం చేశారు.

ఆత్మకూరు పట్టణం: నంద్యాలలో 27న నిర్వహించే సీపీఐ శత వార్షికోత్సవాల జయప్రదానికి సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు పిలుపునిచ్చారు. పాత బస్టాండులోని సీపీఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

పగిడ్యాల: ప్రజాప్రతినిధులు, కార్యదర్శులకు గ్రామీణ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

కొత్తపల్లి: రీసర్వే పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ ఉమారాణి, రీ సర్వే ప్రత్యే ఉపతహసీల్దార్ పెద్దన్న అధికారులకు సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు.

నంద్యాల రైతునగరం: బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చకూడదని జీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్ అన్నారు. జీపీఎస్ కార్యాలయంలో నాయకులు గిరిజనుల ఆత్మీయ సమావేశానికి సంబంధించిన గోడపత్రికలు ఆవిష్కరించారు.

మహానంది: క్రమశిక్షణ గల జీవితంతోనే ఉత్తమ భవిష్యత్తు ఉంటుందని మండల విద్యాశాఖాధికారులు ఎం.రామసుబ్బయ్య, విజయకుమార్ పేర్కొన్నారు. మహానందిలోని రామకృష్ణ విద్యాలయంలో వ్యాయామోపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ చెందిన ఎస్వీ కృష్ణయ్య, శ్రీలక్ష్మీ దంపతులకు ఎస్వీఆర్ కల్యాణ మండపంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

గోపవరం(మహానంది): ప్రతి వ్యక్తిలో క్షమాగుణం పెరగాలని మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందారెడ్డి పేర్కొన్నారు. మహానంది మండలం గోపవరం సెయింటాన్స్ మనోవికాస కేంద్రంలో కాలేజ్ ఆఫ్ డీఎస్ఈ(ఎంఆర్) ప్రిన్సిపల్ సిస్టర్ రీనాజోష్ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ ఫ్రాన్సిస్ కల్యాణి, ఫాదర్ ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై పని ఒత్తిడి తగదు

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే : పదో తరగతి వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సెలవు రోజైన ఆదివారాల్లో

మాట్లాడుతున్న కేవీ శివయ్య

ఉపాధ్యాయులు పనిచేయాలని ఒత్తిడి చేయడం సబబు కాదని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామచంద్రారెడ్డి, కేవీ శివయ్య అన్నారు. జిల్లా కార్యాలయంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. జిల్లా గౌరవాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

యాక్షన్ ప్లాన్‌ను పక్కాగా అమలు చేయండి

గోస్పాడు, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు రూపొందించిన 100 రోజుల, ఇంటర్ విద్యార్థులకు 75 రోజుల యాక్షన్ ప్లాన్‌ను పక్కాగా అమలు చేయాలని కడప ఆర్‌జేడీ శామ్యూల్ ఆదేశించారు. ఆయన మంగళవారం డీఈవో జనార్దన్‌రెడ్డితో కలిసి గోస్పాడు ఆదర్శ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రిన్సిపల్ ఖాజాహుసేన్, అధ్యాపకులతో విద్యా కార్యక్రమాలు, బోధనా విధానాలు, విద్యార్థుల ప్రగతిపై సమీక్షించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

వెలుగోడు, బండిఆత్మకూరు: మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు రుచికరంగా అందజేయాలని ఆర్జేడీ శామ్యూల్ అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బండిఆత్మకూరులో..

భోజనం రుచి చూస్తున్న ఆర్జేడీ శామ్యూల్

స్థానిక ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంఈవో మోహన్‌రెడ్డి ఉన్నారు.

పాఠశాలల వద్ద పొగాకు అమ్మరాదు

బుక్కాపురం, (మహానంది), న్యూస్‌టుడే: పాఠశాలల దగ్గర పొగాకు అమ్మరాదని ఆశా నోడల్ ఆఫీసర్ చిన్నవీరన్న పేర్కొన్నారు. మండలంలోని బుక్కాపురంలో మంగళవారం తిమ్మాపురం 24 గంటల ఆసుపత్రి ఎంపీహెచ్ ఈవో బీసీ హుస్సేన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచి కందుల వరలక్ష్మమ్మ, ఏఎన్ఎం హేమలత, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తదితరులు

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

నందికొట్కూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పేర్కొన్నారు. ఆత్మకూరు డీఎస్పీ రామాంజినాయక్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాఠశాల నుంచి 'డ్రగ్ వద్దు బ్రో' నినాదంతో పటేల్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. బహిరంగ సమావేశంలో వారు మాట్లాడారు. పురపాలక కమిషనర్ బేబి, పట్టణ, గ్రామీణం సీఐలు, ఎక్సైజ్ సీఐ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

పగిడ్యాల: అనారోగ్యంతో బాధపడుతున్న పగిడ్యాలకు చెందిన బోయ వెంకటేశ్వర్లుకు సీఎంఆర్ఎఫ్ కింద మజూరైన రూ.4 లక్షల చెక్కును మంగళవారం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అందజేశారు.

వెదురు తరలింపుపై అటవీశాఖ విచారణ

మహానంది, న్యూస్‌టుడే: మహానంది మండలం చలమ అటవీరేంజ్ పరిధిలోని అడవి నుంచి వెదురును సేకరించి అల్లిన చంద్రికల తరలింపుపై అధికారులు విచారణను వేగవంతం చేశారు. నలుగురు వ్యక్తుల నుంచి మంగళవారం సమాచారం సేకరించినట్లుగా తెలుస్తోంది. వారిని బుధవారం అరెస్టు చేసే అవకాశం ఉందని సమాచారం. అక్టోబర్ 13న వెదురుతో అల్లిన చంద్రికలను తరలిస్తున్న లారీని ఇప్పటికే ఆధీనంలో ఉంచుకొని కేసు నమోదు చేయడం జరిగిందని తెలుస్తోంది.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీ

మాట్లాడుతున్న చింతామణి

ర్ణత సాధించాలని జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారిణి చింతామణి సూచించారు. బాలికల వసతి గృహంలో మంగళవారం ప్రేరణ తరగతులు నిర్వహించగా.. ఆత్మకూరు, పాములపాడు, జూపాడుబంగ్లా, పగిడ్యాల, మిడుతూరు విద్యార్థినీలు తరగతులకు హాజరయ్యారు. ఆత్మకూరు ఎఎస్‌డబ్ల్యూవో అంకన్న, వసతిగృహ సంరక్షకులు అనితమ్మ, సుధారాణి, విజయ్, మహేష్, రాజారావు, రాజు, రవి పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: క్రీడలతోనే మానసికోల్లాసం లభిస్తుందని ఎంఈవో సుబ్రహ్మణ్యం అన్నారు. పట్టణ శివారులోని ఎస్‌డీఆర్ పాఠశాల మైదానంలో మంగళవారం ఉపాధ్యాయులకు జిల్లాస్థాయి పోటీలను ఆయన ప్రారంభించారు. త్రోబాల్ పోటీల్లో డోన్ మండలంపై పాణ్యం మండలం జట్టు విజయం సాధించినట్లు తెలిపారు.

సాంకేతికతకు అనుగుణంగా నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలి

మాట్లాడుతున్న ఎన్‌ఎండీ.ఫయాజ్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా యువత నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలని తెదేపా నాయకులు ఎన్‌ఎండీ. ఫయాజ్ పేర్కొన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నేషనల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఫయాజ్ ప్రారంభించి ప్రసంగించారు. నేషనల్ విద్యాసంస్థల ఛైర్మన్ డా. ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ 22 కంపెనీల ప్రతినిధులు పాల్గొనగా 2,100 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు.

నూతన భవనానికి లభించని మోక్షం

★ నందికొట్కూరు పురపాలక కార్యాలయంపై నిర్లక్ష్యం

పిల్లర్ల స్థాయిలో నిలిచిన పురపాలక భవన నిర్మాణం

నందికొట్కూరు, న్యూస్‌టుడే : నందికొట్కూరు పురపాలక భవనం కల నెరవేరడం లేదు. దీని పనులు ఒక్క అడుగు ముందుకు. . ఆరు అడుగులు వెనక్కి అన్న చందంలా మారాయి. పాలకుల స్వార్థం, నిర్లక్ష్యం కారణంగా ముందుకు సాగడం లేదన్న విమర్శలున్నాయి. నూతన భవనం నిర్మాణం కోసం నిధులున్నా పనులు చేసుకోలేని దుస్థితి నెలకొంది.

మరమ్మతులకు రూ.50లక్షలు

నందికొట్కూరు 2011న మేజరు గ్రామ పంచాయతీ నుంచి పురపాలక సంస్థగా ఏర్పడింది. అప్పటి నుంచి నేటి వరకు గ్రామ పంచాయతీ భవనంలోనే పేరు మార్చుకొని విధులు నిర్వహిస్తున్నారు. పురపాలక శాఖలో అధిక శాఖలు ఉండటంతో భవనాలు సరిపోవడం లేదు. ఉన్న భవనాలకు మరమ్మతులు చేసుకొని శాఖలు నిర్వహిస్తున్నారు. మరమ్మతుల కోసం ఇప్పటి వరకు సుమారు రూ.50లక్షల వరకు వ్యయం చేశారన్న విమర్శలున్నాయి. ఆ నిధులతో నూతన భవనాన్ని నిర్మించవచ్చని అందరూ చర్చించుకుంటున్నారు.

వైకాపా నేతకు లబ్ధి చేకూరేలా..

2012న గ్రామ పురపాలక నూతన భవనానికి రూ.50 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఆ నిధులు నేటికీ ఖాతాలో మూలుగుతున్నాయి. గతేడాది వైకాపా ప్రభుత్వం పాలనలో నూతన భవన నిర్మాణానికి పాలకులు శ్రీకారం చుట్టారు. ఓ వ్యక్తి ఒక ఎకరం పొలాన్ని పురపాలకకు దానంగా ఇచ్చారు. ఆ పొలంలో కార్యాలయ భవన నిర్మాణం చేపట్టారు. దీని పక్కనున్న ఓ వైకాపా నేతకు సంబంధించి సుమారు 24 ఎకరాల భూమికి ధర వస్తుందని.. అక్కడ నిర్మాణం చేపట్టారన్న విమర్శలు వచ్చాయి. ఎన్నికలు రావడంతో నిర్మాణం పాదులు, పుట్టింగ్ వరకు చేపట్టి నిలిపేశారు. ప్రభుత్వం మారడంతో ఆ నిర్మాణం పూర్తిగా నిలిచిపోయింది.

కూటమి ప్రభుత్వంలో చర్యలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత స్థానికంగా ఉన్న కార్యాలయం సుమారు 50 సెంట్లలో ఉండటం, కార్యాలయానికి ఎదురుగా మరో 50 సెంట్లలో ఉన్న ఖాళీ స్థలంలో నిర్మాణం చేపట్టేందుకు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ తెదేపా బాధ్యుడు మాండ్ర శివానందరెడ్డి చర్యలు చేపట్టారు. స్థానికంగా ఏర్పాటు చేస్తే ప్రజలకు అందుబాటులో ఉంటుందని, వైకాపా ప్రభుత్వంలో స్వార్థ రాజకీయాల కారణంగా ప్రజలకు అందుబాటులో ఉండదని ప్లాన్ మార్చినట్లు తెలిసింది. గ్రౌండ్ ఫ్లోర్ వాహనాల పార్కింగ్, మొదటి అంతస్తు శాఖ కార్యాలయాలు, రెండో అంతస్తు పురపాలక సమావేశ మందిరం, ఛైర్మన్ ఛాంబర్, ఇతర శాఖలకు సంబంధించిన గదులతో ప్లాన్ తయారు చేసి అప్రూవల్ కోసం పంపినట్లు పురపాలక అధికారులు తెలిపారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

పగిడ్యాల,: మండలంలోని పలు ఎరువుల దుకాణాలను మంగళవారం మండల వ్యవసాయాధికారి మురళీధర్ తనిఖీ చేశారు. పలు దుకాణాల్లో అధిక మెత్తంలో నిల్వ ఉంచిన ఎరువులపై నోటీసులిచ్చారు. విక్రయించిన ఎరువులను ఈపాస్ మిషన్లో నమోదు చేయాలన్నారు.

వాహనాల వేలంలో రూ.1,19,534

నందికొట్కూరు: నందికొట్కూరు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పట్టుబడిన ద్విచక్ర వాహనాల వేలంలో రూ.1,19,534 వచ్చినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి రవికుమార్ తెలిపారు. స్టేషన్ ఆవరణలో మంగళవారం తొమ్మిది వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించారు. ప్రభుత్వ ధర రూ.90వేలు కాగా వేలంలో 1,01,300 రాగా అదనంగా జీఎస్టీ రూ.18,234 కలుపుకుని రూ.1,19,534 వసూలు చేశామన్నారు. సీఐ రామాంజనేయులు, ఎస్సై జప్రుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కొత్తపల్లి, న్యూస్‌టుడే: ముసలిమడుగు సమీపంలో సోమవారం సాయంత్రం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఎదురుపాడు కుమ్మరి నాగన్న(58) కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జయశేఖర్ వెల్లడించారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

నంద్యాల బ్రాంచ్

బస్టాండ్ రోడ్, MSR కాంప్లెక్స్, నంద్యాల-518501, మొబైల్ : 91542 85321

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి/ల కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువుకునే అనుబంధం 4 ప్రకారం)

ఇందుమూలముగా, బ్యాంక్ ఆఫ్ బరోడా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 యొక్క 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని రూల్ 3తో చదివే సదరు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో పేర్కొన్న బకాయి **రూ. 64,66,483/- (అక్షరాలా అరవై నాలుగు లక్షల అరవై ఆరు వేల నాలుగు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే)** ఒప్పందం ప్రకారం వడ్డీ రేటుతో అదనపు వడ్డీ మరియు దానిపై ఇతర ఛార్జీలు, అలాగే ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు వ్యయములు.కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ ప్లస్ కాస్ట్స్, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా

ఋణగ్రహీతలు : 1) శ్రీమతి పోలెం ప్రియాంక, నివాస చిరునామాలు 1) దోర్ నెం.331, క్రాంతినగర్, నంద్యాల - 518501, 2) దోర్ నెం.301, క్రాంతినగర్, నంద్యాల - 518501, 3) దోర్ నెం.3-6, సిఆర్ పట్టెడ, రేణిగుంట, గాజులమండ్యం, చిత్తూరు - 517520, 4) ప్రియాంక ప్లాస్టిక్స్, సర్వే నెం 236, ఏసునాథపురం, ఆళ్ళగడ్డ - 518543

వార్లను కోరుతూ **తేది.12-08-2025** న డిమాండ్ నోటీసు జారీచేసినారు.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ముఖ్యంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని చట్టము సందలి రూల్ 8 తో చదివే సదరు సెక్షన్ 13 సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది. 20-12-2025** న స్వాధీనం చేసుకున్నారు.

ముఖ్యంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైననూ **రూ.71,39,855/- (అక్షరాలా డబ్బై ఒక్క లక్ష ముప్పై తొమ్మిది వేల ఎనిమిది వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే) తేది.13.12.2025 నాటికి,** ఒప్పందం ప్రకారం వడ్డీ రేటు ప్లస్ కాస్ట్స్, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు:

నివాస ఇల్లు నంద్యాల జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ మరియు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల మున్సిపల్ పరిధిలో, నూనెపల్లె హేమ్లెట్, రైతు నగరం గ్రామ పొలాలు, రైతునగరం గ్రామ పంచాయితీ, అద్వైతం విల్లాస్ (కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ,L.P. No.16/2021/1017/KUDA/DPMS ద్వారా ఆమోదించబడినవి) ప్లాట్ నెం.75, సర్వే నెం.3బి/2బి,4/1,4/2, విస్తీర్ణం - ఎకరాలు, సెంట్లు, లింకులు పైరి ఎకరా.0.03 సెంట్లు.181 లింకులు, ప్లాట్ విస్తీర్ణం- చదరపు గజాలలో : 154 చ॥గ॥లు.

హద్దులు: తూర్పు: అద్వైతం విల్లాలలో ప్లాట్ నెం.70, **పడమర:** ప్రవేశం మరియు నిష్క్రమణ కోసం 40 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** అద్వైతం విల్లాలలో ప్లాట్ నెం.76, **దక్షిణం:** అద్వైతం విల్లాలలో ప్లాట్ నెం.74.

స్థలం కొలతలు: తూర్పు-పడమర : 42 అడుగులు, ఉత్తరం-దక్షిణం : 33 అడుగులు

తేది: 20.12.2025, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

ప్రతిభా పోటీలతో మెదడుకు పదును

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బహుమతులు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు ప్రసాదరావు అధ్యక్షతన మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీలు నిర్వహించగా దాదాపుగా 107 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 8వ తరగతి విద్యార్థిని చంద్రహాణి ప్రథమస్థానం, అక్షిత్ (10వ తరగతి), పిర్దోషీ (9వ తరగతి) ద్వితీయ, తృతీయస్థానాలు సాధించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న విజయనాగరాజు

క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: దిన పత్రికలను చదువుతూ వర్తమాన అంశాలను తెలుసుకోవాలని, మెదడుకు పదును పెట్టి మేధస్సును పెంపుకోవాలని కరస్పాండెంట్ విజయనాగరాజు విద్యార్థులకు సూచించారు. మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో పట్టణంలోని సుమేధ ఉన్నత పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించగా 7 నుంచి 10 తరగతుల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఎస్.సన (9వ తరగతి), టి.దివ్యధార్ (7వ తరగతి), ఎస్.బషీరున్ (8వతరగతి) వరుస స్థానాల్లో నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ విజయనాగరాజు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ మహేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిబ్బంది లేక.. పాలన పడక

◆ కీలక శాఖల్లో ఉద్యోగుల కొరత ◆ పనుల్లో తీవ్ర జాప్యం

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: మున్సిపల్ పరిధిలోని పలు విభాగాల్లో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది. తద్వారా ఆయా విభాగాల్లో పాలన అస్తవ్యస్తంగా మారింది. ప్రధాన విభాగాల్లో సైతం ఇన్‌ఛార్జిలతో కాలం వెల్లదీస్తున్నారు. దీంతో ఓ పక్క సమస్యలు పేరుకుపోతుండగా.. మరో వైపు ఉన్న ఉద్యోగులు, సిబ్బందిపై పనిభారం పడుతోంది.

పేరుకుపోయిన చెత్తా చెదారంతో అపరిశుభ్రత

★ **పారిశుద్ధ్య విభాగంలో..:** మున్సిపాలిటీలో ప్రధానమైన పారిశుద్ధ్య విభాగం. దీనికి సంబంధించి శానిటరీ అధికారి పోస్టు ఖాళీగా ఉంది. ఈ పోస్టులో 2024 సెప్టెంబర్ నుంచి రెగ్యులర్ అధికారి లేరు. ప్రస్తుతం సచివాలయంలో పని చేస్తున్న శానిటరీ సంక్షేమ కార్యదర్శి సునీల్‌కు ఇన్‌ఛార్జి బాధ్యతలను అప్పగిపారు. అలాగే ముగ్గురు రెగ్యులర్ మేస్త్రీలకు ఒక్కరే మాత్రమే ఉన్నారు. మేస్త్రీలు లేక ఔట్ సోర్సింగ్ పై పని చేస్తున్న ముగ్గురు పారిశుద్ధ్య కార్మికులను మేస్త్రీలుగా నియమించారు. ఇప్పటికైనా రెగ్యులర్ అధికారిని నియమించాల్సిన అవసరం ఉంది. అలాగే కార్మికులు (రెగ్యులర్ 16, ఒప్పంద పద్ధతి- 72, కోవిడ్ కింద 20) మొత్తం 108 మంది పని చేస్తున్నారు. పట్టణంలో 80 వేలకు పైగా జనాభా నివసిస్తోంది. ఇంకా 50 మంది దాకా అవసరం ఉంది.

★ **టౌన్‌ప్లానింగ్ సెక్షన్‌లో:** ఈ విభాగంలో ప్రధానమైన పోస్టు టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ (టీపీఎస్). ఇద్దరు అధికారులకు గాను ఒక్కరే ఉన్నారు. అలాగే మరో 5 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

★ **ఇంజినీరింగ్ సెక్షన్‌లో:** ఈ విభాగంలో ముగ్గురు ఏఈలకు గాను ఒక్కరే పనిచేస్తున్నారు. ఇంజినీరింగ్ పోస్టులు ఖాళీగా ఉండగా.. వార్డు అమినిటీ కార్యదర్శులతో కాలం వెళ్లదీస్తున్నారు. మరో ఐదు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 30 మంది సిబ్బంది సైతం అవసరమంది.

★ **ఆర్వో సెక్షన్‌లో:** రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ అధికారి పోస్టు ఖాళీగా ఉంది. ప్రస్తుతం దర్శిలో ఆర్వోగా పని చేస్తున్న వేదవతి డిప్యుటేషన్‌పై వచ్చి పని చేస్తున్నారు. అలాగే ఇప్పటివరకు ఆర్వో మోహన్ బేతంచెర్లకు బదిలీపై వెళ్లారు. ప్రస్తుతం కార్యాలయంలో పని చేస్తున్న రమణ ఇన్‌ఛార్జి ఆర్వోగా వ్యవహరిస్తున్నారు.

★ మున్సిపాలిటీలో ప్రధానమైన పోస్టు మున్సిపల్ మేనేజర్. పరిపాలనా విభాగం చూసే కీలకమైన పోస్టు. ఈ స్థానంలో ప్రస్తుతం గుత్తి నుంచి బదిలీపై వచ్చిన ఐమామహ్‌సేన్ పని చేస్తున్నారు. ఆయన కూడా ఈ నెల చివరిలో పదవీ విరమణ పొందనుండటంతో ఖాళీ ఏర్పడనుంది.

పల్స్ పోలియో వందశాతం పూర్తి

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలో పల్స్ పోలియో వంద శాతం పూర్తి చేసినట్లు అహోబిలం పీహెచ్‌సీ వైద్యాధికారులు స్వాతి, లిఖిత్‌రెడ్డి తెలిపారు. మొత్తం 2793 మంది ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో వ్యాక్సిన్ వేశామన్నారు. ఒటులుపం లైలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేసిన చిన్నారుల వివరాలను పరిశీలించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆళ్లగడ్డ: 8008 574916 డోన్ పట్టణం: 94408 57790 బనగానపల్లె: 80085 73763

బేతంచెర్ల, ?: పట్టణంలో ప్రధాన రహదారి పక్కన స్టేట్ బ్యాంకు సమీపంలో పైపు లీకేజీ కావడంతో రోడ్డు వెంట నీరు వృథాగా పారుతోంది. **- రాజేష్, బేతంచెర్ల**

✔: నగర పంచాయతీ సిబ్బందితో పైపు లీకేజీ మరమ్మతులు చేయిస్తాం. **- మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ ఏఈ**

?: బేతంచెర్ల పట్టణంలో పలు వీధుల్లో తాగునీరు వృథా చేస్తున్నారు. నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలి. **- పట్టణ ప్రజలు**

✔: వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటిని వృథా చేయకుండా ప్రజలకు సూచనలు ఇచ్చి అవగాహన కల్పిస్తాం. **- మధుతేజరెడ్డి, మున్సిపల్ ఏఈ**

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: ?: కోవెలకుంట్లలో వీధి కుక్కల సంచారంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. **- తిరుపతి, స్థానికుడు**

✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో**

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: మండలంలోని చెన్నూరు ఇసుకపల్లె బీటీ రహదారి దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందిగా మారింది. **- నరసయ్య**

✔: ప్యాచ్ వర్క్ పనులకు ప్రతిపాదనలు పంపించాం. **- రామచంద్ర, పంచాయతీ కార్యదర్శి**

డోన్‌పట్టణం, ?: కొత్తబస్టాండుకు ఎదురుగా ఉన్న కల్వర్టు వర్షాలు పేరుకుపోయాయి. దీంతో వర్షం కురిసినప్పుడు దారి పక్కన వెళ్లే జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. **- పుల్లయ్య, కొత్తబస్టాండు ఏరియా**

✔: కల్వర్టులోని వ్యర్థాలను పారిశుద్ధ్య సిబ్బందితో తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. **- సునీల్, ఇన్‌ఛార్జి శానిటరీ అధికారి**

?: శ్రీరామనగర్ బోర్డుకు సమీపంలో రహదారి పక్కనే వాల్వ్ లీకేజీకి గురై నీరు వృథా అవుతోంది. **- శ్రీనివాసులు, శ్రీరామనగర్**

✔: వాల్వ్‌కు మరమ్మతులు చేయించి లీకేజీని అరికడతాం. **- సురేష్, మున్సిపల్ ఏఈ**

ఆశయంతో ఆడితే విజయం తథ్యం

బనగానపల్లి, న్యూస్‌టుడే: ఆశయం, పట్టుదలతో ఆడితే విజయం తథ్యమని మాజీ సర్పంచి బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో మూడు రోజులపాటు నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం ముగిశాయి. బీసీ బాలతిమ్మారెడ్డి జ్ఞాపకార్థం ఆయన సోదరుడు బీసీ రాజారెడ్డి రూ.లక్ష విలువగా ఇచ్చి పోటీలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో గెలుపొందిన జట్లు, క్రీడాకారులు ఆయన బహుమతులు అందజేశారు. రాజారెడ్డి మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం, స్నేహ భావం అలవడుతాయని స్పష్టం చేశారు. విజేత జట్టుకు నగదు, మెమెంటోలను అందించి అభినందించారు. కార్యక్రమంలో బానుముక్కల సొసైటీ అధ్యక్షుడు కలాం, తెదేపా నాయకులు బొబ్బల మద్దిలేటి రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అల్తాఫ్ హుసేన్, నెహ్రూ పాఠశాల డైరెక్టర్ రవితేజారెడ్డి, డా.బిచ్చయ్య, సుబ్రహ్మణ్యం, డా.రామచంద్రారావు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న బీసీ రాజారెడ్డి

ముఖ్యమంత్రి సహాయనిధిచెక్కు పంపిణీ

కొలిమిగుండ్ల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పెట్నికోటలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కును తెలుగు యువత మండల అధ్యక్షుడు గొంగటి హుసేన్‌రెడ్డి పంపిణీ చేశారు. మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సహకారంతో గ్రామానికి చెందిన రామేశ్వరికి మంజూరైన రూ.27,818 చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఆపద వస్తే బీమానే అండ

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఏదైనా అనుకోని ఆపద ఎదురైతే వారి కుటుంబాలకు బీమా అండగా ఉంటుందని పోస్టల్ సూపరింటెండెంట్ జి.రామనాథ్ అన్నారు. పట్టణంలోని వడ్డెరులకు మంగళవారం ఆయన తపాలా శాఖ జీవిత బీమాపై అవగాహన కల్పించారు. ప్రమాదకర పనులు చేసే వారికి బీమా దీమానిస్తుందన్నారు. కార్యక్రమంలో పోస్టుమాస్టర్ గురవయ్య, భాస్కర్‌రావు, మహేంద్ర, దివ్యశ్రీ పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తాం

మైక్‌సెట్టును వితరణ చేస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే కర్రా సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం కర్రా సుబ్బారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ కర్రా తేజాంధర్‌రెడ్డి అన్నారు. కోవెలకుంట్లలోని ప్రభుత్వ ఉన్నత, జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలకు రూ.1.10 లక్షలు విలువైన మైక్‌సెట్లను ఫౌండేషన్ తరపున మంగళవారం వితరణ చేశారు. ఏపీఎస్ఐడీసీ మాజీ అధ్యక్షురాలు కర్రా గిరిజమ్మ చేతుల మీదుగా వీటిని ఆయా పాఠశాలలకు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో-2 వెంకటసుబ్బయ్య, డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, ప్రధానోపాధ్యాయిని అరుణకుమారి, వెంకటరాముడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోండి

యర్రగుంట్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: యర్రగుంట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డేటా అనలిస్ట్ శిక్షణ కార్యక్రమాన్ని నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని కళాశాల ప్రధానాచార్యురాలు ఇంద్రావతి తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆమె మంగళవారం మాట్లాడుతూ.. ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ యువత యువకులు డేటా అనలిస్ట్ కోర్సు చేసేందుకు అర్హులన్నారు.

రాత్రయితే ఆకతాయిల అడ్డా

మండలంలోని అహోబిలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో రక్షణ కరవైంది. రాత్రి వేళలో బడి మైదానం ఆకతాయిలకు అడ్డాగా మారుతోంది. మద్యం తాగి సీసాలు అలాగే వదిలేస్తున్నారు. దీంతో విద్యార్థులు ఆడేందుకు ఆటంకం కలుగుతోంది. మరుగుదొడ్లు, తలుపులు, నీటి ట్యాంకులకు భద్రత కరవైంది. అధికారులు ప్రహరీ నిర్మించేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం)**

పంటలకు ముప్పు.. కలిగేదెప్పుడు కనువిప్పు

మండలంలోని పేరుసోముల వాగు అభివృద్ధి గురించి అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో వాగు పూడికతో నిండటంతో పాటు కంపచెట్లు పెరిగిపోయి వరద నీరు సాఫీగా ప్రవహించేందుకు వీలు లేకుండా పోయింది. వరదనీరు వాగు గడ్డపైకెక్కి ప్రవహిస్తుండటంతో పరివాహక ప్రదేశంలోని పంట పొలాలు నీట మునుగుతున్నాయి. అధికారులు స్పందించి వాగులో మొలిచిన కంపచెట్లతో పాటు పూడికను తొలగించాలని కర్షకులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, సంజామల**

నీటి వృథా పట్టదా?

పట్టణంలోని కొండపేటలో మంచినీటి ట్యాంకుల పక్కన వాల్వ్‌లు లీకేజీకి గురై నీరు వృథాగా ప్రవహిస్తోంది. నెలలు గడుస్తున్నా.. ఇంజినీరింగ్ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. వృథా నీరంతా ఒక చోట గుంతలో నిలుస్తోంది. అవి వెనక్కి వచ్చి వాల్వ్ గుంతలో చేరితే తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. అధికారులు వాల్వ్‌ల లీకేజీలకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, డోన్‌పట్టణం**

ఆదమరిస్తే దిమ్మె తిరుగుతుంది

మండలంలోని సీసంగుంతల గ్రామ సమీపంలోని వంతెనకు ఇరువైపులా ఉన్న రక్షణ దిమ్మెలు కొన్ని పగిలి పోయాయి. మరికొన్ని వాలి పడిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి. రక్షణ గోడలు లేకపోవడంతో ఇరువైపులా వంక ఉండటంతో వాహనాలకు ప్రమాదం పొంచి ఉంది. అధికారులు రక్షణ దిమ్మెలను నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, డోన్ నేరవిభాగం**

సంక్షిప్త సమాచారం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్టాండు సమీపంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో దూడకు గాయాలయ్యాయి. పశువైద్య సిబ్బంది దూడకు చికిత్స అందించాలని ప్రజలు కోరుతున్నారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: సర్కారు బడుల్లో మధ్యాహ్న భోజన నిర్వహణ ఏజెన్సీలు నిబంధనలు పాటించాలని మండల విద్యాశాఖ అధికారి నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. స్థానిక జడ్పీ పాఠశాలలో పలు పాఠశాలల వంట ఏజెన్సీలకు మంగళవారం సమావేశం నిర్వహించారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పట్టణంలోని కేవీ సుబ్బారెడ్డి కళాశాలలో మంగళవారం సీఐ యుగంధర్ మత్తు పదార్థాల వినియోగంతో కలిగే నష్టాలపై అవగాహన సమావేశం నిర్వహించారు.

కోవెలకుంట్ల: కోవెలకుంట్లలోని శ్రీవాసవి బొమ్మిడాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వరరెడ్డి విద్యార్థులకు వినియోగదారుల చట్టాలపై అవగాహన కల్పించారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం కుట్ర పన్నుతోందని సీపీఎం జిల్లా నాయకులు సుధాకర్ అన్నారు. కోవెలకుంట్లలోని అమ్మవారిశాల దగ్గర గాంధీజీ విగ్రహం దగ్గర పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేశారు.

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాల సమాచారాన్ని లీప్ యాప్‌లో డోనర్ ఎస్టిమేషన్‌ను అప్‌లోడ్ చేయాలని మండల విద్యాధికారి ఎ.ప్రభాకర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మంగళవారం తెలిపారు.

★ పట్టణంలోని సచివాలయాల సంక్షేమ కార్యదర్శులకు ప్రభుత్వం అందిస్తున్న పలు రకాల సర్వేలపై మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సర్వేలకు సంబంధించి సంక్షేమ కార్యదర్శులకు దిశానిర్దేశం చేశారు.

దొర్నిపాడు: తన తల్లిదండ్రులు అనారోగ్యంతో బాధ పడుతున్నారని.. వారికి పింఛను మంజూరు చేయాలని అన్వర్ బాషా ఎంపీడీవో సావిత్రికి వినతిపత్రం అందించారు.

బేతంచెర్ల: ఆర్ఎస్ రంగాపురం సమీపంలో వెలసిన పుణ్యక్షేత్రం మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లను సీఐ వెంకటేశ్వరరావు, ఆలయ ఈవో రామాంజనేయులు పరిశీలించారు.

శిరివెళ్ల: గ్రామాల్లో రైతులకు భూసార పరీక్షలపై వ్యవసాయశాఖ అధికారులు అవగాహన కల్పించాలని ఏవో సుధాకర్ సూచించారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో వీపీఏలు, ఎంపీఈవోలకు సమావేశం నిర్వహించారు

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: గృహాల కొలతలు పారదర్శకంగా ఉండాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. కార్యాలయంలో మంగళవారం మాట్లాడారు.

వినియోగదారులు హక్కులను వినియోగించుకోవాలి

డోన్, న్యూస్‌టుడే: ప్రతి వినియోగదారుడు వారి హక్కులను తప్పకుండా వినియోగించుకోవాలని సమగ్ర వినియోగదారుల సంక్షేమ సంస్థ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి అన్నారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏదైనా వస్తువును కొనుగోలు చేసినప్పుడు మోసానికి గురైనప్పుడు సంబంధిత బిల్లుతో వినియోగదారుల కోర్టును ఆశ్రయించవచ్చన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మహమ్మద్‌రఫీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న రామకృష్ణారెడ్డి

గొప్ప ధార్మిక గ్రంథం రామాయణం

డోన్‌పట్టణం, డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: అన్ని వర్గాల ప్రజలు ఆచరించదగిన ధార్మిక జీవనాన్ని ప్రబోధించే మహత్తర గ్రంథం రామాయణమని ప్రముఖ ప్రవచనకర్త డా.తొగట సురేష్ బాబు పేర్కొన్నారు. తితిదే, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండలంలోని గోసానిపల్లెలోని రాఘవేంద్రస్వామి మఠంలో ధార్మిక కార్యక్రమాలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సురేష్‌బాబు, తితిదే ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డా.మల్లు వెంకటరెడ్డిలు రామాయణ విశిష్టతను, ధర్మబద్ధమైన జీవన విధానం గురించి వివరించారు.

మాట్లాడుతున్న ప్రవచనకర్త డా.సురేష్‌బాబు

గోదాదేవికి ప్రత్యేక పూజలు

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గోదాదేవి సన్నిధిలో అర్చకులు తిరుప్పావైలోని ఎనిమిదో పాశురాన్ని స్వామికి విన్నవించారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా ఆలయ గర్భగుడిలో ఆళ్వార్‌లను కొలువుంచి వేదప్రబంధ పారాయణాలు పఠించారు. ఆలయ ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్, మనియార్ సౌమ్యనారాయణన్ ఆధ్వర్యంలో పూజలు జరిపారు.

వైభవంగా పల్లకి ఉత్సవం

మూడురాళ్లపల్లె(చాగలమర్రి): శ్రవణ నక్షత్రం సందర్భంగా మండలంలోని మూడురాళ్లపల్లెలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో వేదపండితులు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం వెంకటేశ్వరస్వామి వ్రతాన్ని నిర్వహించారు. అనంతరం పల్లకి ఉత్సవాన్ని నిర్వహించారు. వాసవీ మహిళలు సహస్ర పారాయణం గావించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

పల్లకి ఉత్సవం నిర్వహిస్తున్న భక్తులు

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

చాగలమర్రి, న్యూస్‌టుడే: పట్టణంలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని స్మిత ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: క్రిస్మస్ పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ప్రిన్సిపల్ వై.సురేష్ బాబు, జి.సురేష్ బాబు పేర్కొన్నారు. బేతంచెర్ల గ్రామంలోని శ్రీనారాయణ ఉన్నత పాఠశాలలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. చిన్నారుల వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

చాగలమర్రి: సెమీ క్రిస్మస్ వేడుకల్లో విద్యార్థులు

సిద్ధమైన చర్చిలు

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లిలో క్రిస్మస్ వేడుకలకు చర్చిలను ముస్తాబు చేశారు. ఈ నెల 25న పండగ సందర్భంగా పట్టణంలోని సీఎస్ఐ చర్చి, మదర్ థెరిస్సా చర్చితో పాటు పలు చర్చిలకు విద్యుత్తు దీపాలతో అలంకరణ చేశారు. ఏసుక్రీస్తు జన్మించిన పశువుల పాకతో పాటు వివిధ రకాల బొమ్మలను సిద్ధం చేశారు.

పంచాయతీల్లో ఆదాయ వనరులను గుర్తించాలి

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీకి సొంత ఆదాయ వనరులను పెంచడానికి అమలు చేయాల్సిన సాంకేతిక వ్యూహాలపై ఆళ్లగడ్డ ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

మాట్లాడుతున్న సూపరింటెండెంట్ రామసుబ్బయ్య

పంచాయతీల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, సర్వేయర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వీఆర్వోలకు వివరించారు. ఎంపీడీవో నూర్జహాన్, డిప్యూటీ ఎంపీడీవో సరళమ్మ పాల్గొన్నారు.

చాగలమర్రి: చాగలమర్రిలోని ఎంపీడీవో సమావేశ భవనంలో ఎంపీడీవో తాహీర్‌హుసేన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. శిక్షకులు సుజాత, నరేంద్ర, నాగరాజు, హరిలు పలు అంశాలు వివరించారు.

సంజామల: గ్రామపంచాయతీలు సొంత నిధులు సమకూర్చుకోవాలని సూపరింటెండెంట్ రామసుబ్బయ్య చెప్పారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఆర్‌జీఎస్‌ఏ కార్యాచరణ ప్రణాళికపై పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, సర్వే అసిస్టెంట్లకు, గ్రామ రెవెన్యూ అధికారులు శిక్షణ నిర్వహించారు.

బిల్లులు మంజూరు చేయండి

దొర్నిపాడు, న్యూస్‌టుడే: ప్రభుత్వం గ్రామాల్లో చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు మండల సర్వసభ్య సమావేశంలో సభ దృష్టికి తీసుకొచ్చారు. స్థానిక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. మండల అభివృద్ధి, గ్రామాల్లోని మౌలిక వసతులపై చర్చ జరిగింది. ఎంపీడీవో సావిత్రి, జడ్పీటీసీ సభ్యురాలు శకుంతలమ్మ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అన్నదాత సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పెద్దపాయి (ప్యాపిలి), న్యూస్‌టుడే: అన్నదాతల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్ పేర్కొన్నారు. మండలంలోని పెద్దపాయి, వెంకటకొండాపురం గ్రామాల్లో మంగళవారం పర్యటించి రైతులతో మాట్లాడారు. రైతు నేస్తం ద్వారా ఇప్పటికే రెండు విడతలు రైతుల ఖాతాల్లోకి నిధులు జమయ్యాయని, మూడో విడత నిధులు త్వరలోనే విడుదల చేస్తారని తెలిపారు. అనంతరం గ్రామంలోని అమ్మవారి జాతరలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వెంకట్రాముడు, మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్

దేశానికి రైతులే వెన్నెముక

వెంగళాంపల్లె (ప్యాపిలి), న్యూస్‌టుడే: రైతులు దేశానికి వెన్నుముక లాంటివారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. జాతీయ సేవా పథకంలో భాగంగా మంగళవారం మండలంలోని వెంగళాంపల్లెలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పిచ్చిమొక్కలు తొలగించారు. రైతు దినోత్సవం సందర్భంగా బారిక లక్ష్మన్న, సుబ్బరత్నమయ్య, సుబ్బరాయుడులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో నవీనపాటి, అధ్యాపకులు వెంకటరమణ, సురేష్, ఓబులేసు, మురళిమోహన్, కృష్ణ, విజయ్‌కుమార్, శేషన్న తదితరులు పాల్గొన్నారు.

రైతును సన్మానిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం

శ్మశానవాటికలో ముళ్లపొదల తొలగింపు

శిరివెళ్ల: గ్రామంలోని హిందూ శ్మశానవాటికలో ముళ్లపొదలు, అపరిశుభ్రత నెలకొని ఉండడంతో అంత్యక్రియలు నిర్వహణకు ఇబ్బందికరంగా మారింది. విషయాన్ని డిప్యూటీ ఎంపీడీవో అశ్విన్ కుమార్ దృష్టికి గ్రామస్థులు మంగళవారం తీసుకువెళ్లారు. వెంటనే ఆయన హిందూశ్మశాన వాటికను పరిశీలించి జేసీబీ యంత్రాల సాయంతో కంపచెట్లను తొలగింపజేశారు.

పీహెచ్‌సీలు.. అరకొర ప్రసవాలు

■ నెలకు రెండు నమోదైతే గగనమే ■ సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రజలకు పాట్లు

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలు అరకొరగా జరుగుతున్నాయి. ప్రతి పీహెచ్‌సీలో నెలలో కనీసం ఐదు ప్రసవాలు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. కానీ క్షేత్రస్థాయిలో అందుకు భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రసవాల సంఖ్య పెంచాలని ఉన్నతాధికారులు చెబుతున్నా అమలు మాత్రం జరగడం లేదు. కనీసం ఒక ప్రసవం కూడా జరగని పీహెచ్‌సీలు ఉన్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

☛ ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం పీహెచ్‌సీలో నెలకు 1-2 జరుగుతున్నాయి. గతంలో నెలలో ఐదుకు పైగా జరిగేవి. పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాలు పట్టణానికి దగ్గరగా ఉండటంతో పాటు ప్రసవాల సమయంలో అహోబిలానికి వెళ్లడం దూరాభారం కావడంతో ఆళ్లగడ్డలోని సీహెచ్‌సీకి వెళ్తున్నారు. అహోబిలం, బాచేపల్లె, మిట్టపల్లె గ్రామాలకు చెందిన కేసులు మాత్రమే వస్తుండటంతో ప్రసవాలు ఆశించిన స్థాయిలో జరగడం లేదని వైద్యాధికారి స్వాతి తెలిపారు.

☛ చాగలమర్రి పీహెచ్‌సీలోనూ ఇదే పరిస్థితి. గతంలో 15 వరకు జరిగిన దాఖలాలు ఉన్నాయి. ఇద్దరు వైద్యులు ఉన్నా.. ఏ చిన్న సమస్య ఉన్నా ఆళ్లగడ్డ సీహెచ్‌సీకి సిఫార్సు చేస్తున్నారు. శస్త్రచికిత్స సౌకర్యం లేకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి ప్రజలు రూ.వేలల్లో ఖర్చు పెట్టాల్సి వస్తోంది.

అహోబిలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

☛ ఉయ్యాలవాడ మండలంలో పెద్దయమ్మనూరు, ఉయ్యాలవాడ, మాయలూరు గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ఇక్కడ సాధారణ కాన్పులు అసలు జరగకపోవడం గమనార్హం. అయినా వైద్యులు, నర్సులు కనీసం అవగాహన కల్పించడం లేదు. దీంతో ప్రజలు కోవెలకుంట్ల, ప్రొద్దుటూరు, ఆళ్లగడ్డ పట్టణాలకు వెళ్తున్నారు.

☛ శిరివెళ్ల మండలంలోని దోర్నిపాడు, రుద్రవరం పీహెచ్‌సీల్లో నెలకు మూడు వరకు కాన్పులు జరుగుతున్నాయి. యర్రగుంట్ల పీహెచ్‌సీలో మాత్రం సక్రమంగా జరగడం లేదు. ఇకరుద్రవరం మండలంలోని రుద్రవరం, నరసాపురం, ఆలమూరు నుంచి ప్రసవాల కేసులను అధికంగా ఆళ్లగడ్డకు తరలిస్తున్నారు.

సర్దుబాటు చేస్తే సమస్య తీరు

అహోబిలం పీహెచ్‌సీలో ముగ్గురు స్టాఫ్ నర్సులు ఉండగా ఒకరు ఆరు నెలల క్రితం బదిలీ అయ్యారు. ఉన్న ఇద్దరిలోనూ ఒకరు సెలవులో ఉండటంతో నరసాపురం పీహెచ్‌సీ నుంచి నర్సును డిప్యుటేషన్‌పై వేశారు. రెగ్యులర్ సిబ్బందిని నియమించకపోవడంతో నర్సులపై పని ఒత్తిడి పెరుగుతోంది. కాన్పులు జరగని కేంద్రాల్లోని సిబ్బందిని అవసరమైన చోట్ల నియమించేలా అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

(c) eenadu

కొత్తరకం వ్యాధులతో పాటు దీర్ఘకాలిక రోగాలు ముప్పేట దాడి చేస్తున్న తరుణంలో ప్రాచీన వైద్యానికి ప్రజల నుంచి ఆదరణ పెరుగుతోంది. శారీరక, మానసిక సమస్యలు, జీవనశైలిపరమైన లోపాల్ని సరిదిద్దుకునేందుకు ఆయుష్ సేవల్ని చాలామంది పొందుతున్నారు. ఆయుష్ పూర్వవైభవం తెచ్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. జాతీయ ఆయుష్ మిషన్(నామ్) కింద వైద్యశాలల భవనాల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి.

ప్రజలకు చేరువగా ప్రాచీన వైద్యం!

నరసరావుపేట, పిడుగురాళ్ల, న్యూస్‌టుడే

ఆసుపత్రుల నిర్మాణాలకు నిధులు

జిల్లాలో ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రులు 13, హోమియో వైద్యశాలలు రెండు ఉన్నాయి. యునాని, నేచురోపతి ఆసుపత్రులు లేవు.

ముప్పాళ్ల హోమియో వైద్యశాల. ఇక్కడ శాశ్వత భవనం నిర్మిస్తారు

❖ పిడుగురాళ్లలో మూడు సెంట్ల స్థలం అందుబాటులో ఉంది. అక్కడ శాశ్వత ఆయుర్వేద ఆసుపత్రి భవన నిర్మాణం చేపట్టనున్నారు. నకరికల్లుతో పాటు రొంపిచర్ల మండలం సంతగుడిపాడులో ప్రస్తుతమున్న భవనాల్ని కూల్చేసి కొత్తవి నిర్మించనున్నారు. భవనాల కూల్చివేత పరిపాలనాపరమైన అనుమతులు కూడా ఇచ్చారు. ముప్పాళ్ల పీహెచ్‌సీ భవనంలో ప్రస్తుతం ప్రభుత్వ హోమియో వైద్యశాల నడుస్తోంది. పీహెచ్‌సీ ఆవరణలోని ఖాళీ స్థలంలో శాశ్వత భవనం నిర్మించనున్నారు. నాలుగు గుంటల్లో ఒక్కో భవనానికి రూ.30 లక్షలు చొప్పున మంజూరు చేశారు.

నరసరావుపేటలో ఆయుష్ వింగ్

జిల్లా కేంద్రం నరసరావుపేటలో ఆయుర్వేద, హోమియో, యునాని, నేచురోపతి ఆసుపత్రుల్లో ఏ ఒక్కటి లేదు. పట్టణంలోని సుమారు రెండు లక్షల మంది ప్రజలు ప్రాచీన వైద్యం పొందాలంటే గ్రామీణ ప్రాంతాల్లోని ఆయుష్ ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. ఆ వైద్యాన్ని నరసరావుపేట వాసులకు చేరువ చేసేందుకు ఆయుష్ వింగ్(ఆయుర్వేద, హోమియో, యునానితో కలిపి) ఏర్పాటు చేయాలని జిల్లా నుంచి ఉన్నతస్థాయికి ప్రతిపాదనలు వెళ్లాయి. ఒకేచోట లేదా వేర్వేరుచోట ఆయా ఆసుపత్రులు ఏర్పాటుచేసే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది.

❖ జిల్లాలో ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రులు మూడు, ఒక హోమియో ఆసుపత్రి భవన నిర్మాణాలకు నిధులు మంజూరైనట్లు ఆయుష్ ఆసుపత్రుల జిల్లా సమన్వయకర్త డాక్టర్ రామకృష్ణ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

పెద్ద గంట.. మేల్కొలిపేనంట

రెంటచింతల లూథరన్ చర్చిలో 1903లో పెద్ద గంట ఏర్పాటు చేశారు. జర్మనీకి చెందిన జాన్స్ గొర్రి విలియం అల్బర్ట్ 1862 నుంచి 1942 వరకు రెంటచింతలలో నివసించారు. ఆ సమయంలో చలువరాళ్లతో చర్చిని నిర్మించారు. సుమారు 4.5 టన్నుల బరువున్న ఇత్తడి గంటను జర్మనీలో తయారుచేయించి ఓడలో తెప్పించారు. 75 అడుగుల ఎత్తులో చర్చి ప్రాంగణంలో ఏర్పాటు చేయించారు. ఆసియాలోనే పెద్ద గంటగా ఇది రికార్డులకెక్కింది. నిత్యం చర్చిలో ప్రార్థనల ముందు తెల్లవారుజామున 4 గంటలకు తాడు సాయంతో గంట మోగించేవారు. ఈ శబ్దం మండలంలోని చాలా గ్రామాలకు వినిపించేది. తెల్లవారిందని గ్రహించి అందరూ నిద్ర లేచేవారు. గత కొన్నాళ్లుగా గంటను ఉపయోగించడం లేదు. చర్చిలోని గంటను చూసేందుకు పర్యాటకులు వస్తున్నారు. - న్యూస్‌టుడే, రెంటచింతల

ఇంధన కల్తీ.. మీటర్ జంపింగ్

సత్తెనపల్లి, గురజాల - న్యూస్‌టుడే

మూడు రోజుల కిందట గురజాలలోని ఓ బంకులో స్థానికుడు రూ.100కు పెట్రోలు పోయించుకున్నారు. కల్తీ జరిగినట్లు గుర్తించి సామాజిక మాధ్యమాల్లో వీడియో పోస్ట్ పెట్టగా బంకు నిర్వాహకులు విషయం బయట కురాకుండా అతనితో రాజీ చేసుకున్నారు. ఇలాగే మాచవరంలోని ఓ బంకులోనూ పెట్రోలులో కల్తీ జరుగుతున్నట్లు గుర్తించారు.

మీటర్ రీడింగ్‌లో అక్రమాల్ని గుర్తించేందుకు జంపింగ్‌పై అవగాహన అవసరం

నరసరావుపేట, వినుకొండ, చిలకలూరిపేట, సత్తెనపల్లి పట్టణాల్లోని నాలుగు బంకులను అధికారులు తనిఖీ చేస్తే.. 5 లీటర్ల పెట్రోలుకు 30 మి.లీ. తక్కువగా పోస్తున్నట్లు గుర్తించి కేసులు నమోదు చేశారు. చిప్‌లు అమర్చి.. రావాల్సిన దానికంటే 10 శాతం తక్కువ ఇంధనం పోస్తున్నట్లు విజిలెన్స్ తనిఖీల్లో గుర్తించారు.

గమనించకుంటే అంతే.. చమురు కొట్టించేటప్పుడు మీటర్ జంప్‌ను పరిశీలించాలి. 0 నుంచి మొదలు పెట్టినా.. జంప్ ట్రిక్ పద్ధతిలో బురిడీ కొట్టించే అవకాశాలు ఎక్కువ. మీటర్ జంప్ 4-5 మధ్యలో కాకుండా ఒకేసారి 10, 20 నుంచి మొదలైనా లేదా ఇంధనం పట్టేటప్పుడు ధార వేగంగా ఉన్నా మోసం చేస్తున్నట్లే అనుమానించాలి.

రౌండ్ ఫిగర్.. రూ.100, రూ.200, రూ.500 విలువతో పెట్రోలు, డీజిల్ పోయించొద్దు. రూ.110, రూ.180, రూ.520 ఇలా పట్టిస్తే. . ప్రత్యేక చిప్‌లతో ఇంధనం తక్కువ వచ్చేలా చేసే అక్రమాలకు ఆదిలోనే అడ్డుకట్ట వేయవచ్చు.

జిల్లాలో పెట్రోలు బంకులు : 178

రోజువారీ పెట్రోలు వినియోగం : సుమారు 1.80 లక్షల లీటర్లు

డీజిల్ వినియోగం : సుమారు 2.30 లక్షల లీటర్లు

పెట్రోల్ బంకుల్లో మోసాలు

➺ ప్రతి బంకులో అత్యవసర ఫోన్ నంబర్లు, ధ్రువీకరణ తేదీలు, పౌరసరఫరాల శాఖ డీటీ, పెట్రోలియం సంస్థకు చెందిన సేల్స్ మేనేజర్ల నంబర్లు ఉండాలి. అవి లేకపోయినా.. మోసాల్ని గుర్తించినా వినియోగదారులు ఫిర్యాదులు, సూచనలు చేయొచ్చు.

ఫిర్యాదు చేసేందుకు టోల్‌ఫ్రీ నంబర్లు

ఇండియన్ ఆయిల్ :	భారత్ పెట్రోలియం :	రిలయన్స్ :
1800 23335555	1800 224344	1800 8919023

పెట్రోలు, డీజిల్ సరైన కొలత మేరకు ఉందో, లేదో పరిశీలించేందుకు ప్రతి బంకులో తూనికలు, కొలతల శాఖ ధ్రువీకరించిన 5 లీటర్లు, 2, ఒక లీటరు జార్లను అందుబాటులో ఉంచాలి. వినియోగదారుడికి సందేహం వస్తే జార్లలో ఇంధనం పరిమాణాన్ని చూపి అనుమానాల్ని నివృత్తి చేయాలి. ఈ ప్రక్రియ సరిగ్గా జరగట్లేదు. చాలా పెట్రోల్ బంకుల్లో వాహనాలకు గాలి నింపడం, మరుగుదొడ్ల వంటి సౌకర్యాలు లేవు.

పెట్రోలు బంకుల్లో మోసాలు, వసతుల లేమిపై అందిన ఫిర్యాదులపై మాచవరం, వినుకొండ, నరసరావుపేటలోని మూడు బంకులపై కేసులు నమోదు చేసినట్లు డీఎస్‌వో ప్రసాద్ తెలిపారు.

కూత పెడితే.. రికార్డుల మోతే

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే

ఇండియా కబడ్డీ జట్టు ప్రాబబుల్స్ శిబిరానికి ఎంపిక

ఇష్టంగా నేర్చుకున్న ఆటను పట్టుదలతో సాధన చేస్తూ విజయపథంలో దూసుకెళ్తున్నాడు. శిక్షకుడి సూచనలు, నేర్పిన మెలకువల్ని నిత్యం సాధన చేస్తూ కబడ్డీలో మెరుపులు మెరిపిస్తున్నాడు. జట్టు విజయంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. వివిధ ప్రాంతాల్లో జరిగిన రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటుతూ ట్రోఫీలు అందుకుంటూ తాజాగా ఇండియా కబడ్డీ జట్టు ఎంపికకు నిర్వహించిన ప్రాబబుల్స్ శిబిరంలో చోటు దక్కించుకుని లక్ష్యానికి ఒక మెట్టు దూరంలో ఉన్నాడు. అతనే పోట్ల గోపిచంద్. తాజాగా పల్నాడు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ పురుషుల జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. ఈ నెల 26 నుంచి కర్నూలు జిల్లా పంచలింగాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టుకు సారథిగా వ్యవహరించనున్నాడు.

ఇండియా జట్టులో స్థానమే లక్ష్యం.. నిరంతర సాధన.. సవాళ్లను ఎదుర్కొనే ఆత్మస్థైర్యం పిడుగురాళ్ల మండలం జానపాడుకు చెందిన పోట్ల గోపిచంద్ సొంతం. తండ్రి లేకున్నా.. చిన్నతనం నుంచి నాయనమ్మ ఇందిరమ్మ రెక్కలకష్టం వృథా కాకుండా.. గెలుపే గమ్యంగా ముందుకు సాగుతున్నాడు. డిగ్రీ పూర్తి చేశాడు.

భారత కబడ్డీ జట్టుకు ఎంపిక కావడంతో పాటు రైల్వేలో చేరాలనే లక్ష్యంతో ఉన్నాడు. సీనియర్ నేషనల్ కబడ్డీ పోటీల్లో రైడర్‌గా జట్టుకు అనేక విజయాలు అందించాడు. 2023లో హరియాణా, 2024లో మహారాష్ట్ర, 2025లో ఒడిశాలో జరిగిన సీనియర్ కబడ్డీ పోటీల్లో మెరిశాడు.

రైడర్‌గా సత్తా చాటుతున్న పోట్ల గోపిచంద్

మొక్కజొన్నకు జై

➺ అంచనాలకు మించి సాగు
➺ ఆశాజనకంగా రబీ పంటలు

నరసరావుపేట, సత్తెనపల్లి, న్యూస్‌టుడే

రెండు, మూడేళ్లుగా మొక్కజొన్న రైతులను ఆదుకుంటోంది. ఖరీఫ్‌లో వర్షాలు, విపత్తుల కారణంగా పంటలు నష్టపోయిన కర్షకులు మొక్కజొన్న సాగుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లోనూ కొందరు పంట సాగు చేశారు. దిగుబడులకు తోడు గిట్టుబాటు ధర లభిస్తుండటం.. తక్కువ శ్రమకు ఎక్కువ లాభాలు వస్తుండటంతో ప్రస్తుత రబీలో ఇప్పటికే అంచనాలకు మించి మొక్కజొన్న సాగులోకి వచ్చింది. సాధారణ విస్తీర్ణంతో పోల్చితే 185.3 శాతం అధికంగా సాగైంది. జిల్లాలో ఇతర పంటల సాగు కూడా ఆశాజనకంగా ఉంది. రబీలో వరి సాగు వద్దు.. ఆరుతడి పంటలు వేయమని ప్రభుత్వం చెబుతున్నట్లు ప్రత్యామ్నాయ పంటల వైపు చాలామంది చూస్తున్నారు. నీటి వనరుల లభ్యత దృష్ట్యా కొన్ని మండలాల్లో వరి సాగుకు అన్నదాతలు సిద్ధమయ్యారు. జిల్లాలో రబీ సీజన్లో పంటల సాగు సాధారణ విస్తీర్ణం 55,310 హెక్టార్లు కాగా.. ఇప్పటికే 27,116 హెక్టార్లు సాగులోకి వచ్చింది.

సాగు విస్తీర్ణం (హెక్టార్లలో) ఇలా..

పంట	సాధారణం	ఇప్పటివరకు
మొక్కజొన్న	10,826	20,064
వరి	22,875	1,070
కంది	3,004	482
మినుము	1,918	379
శనగ	11,452	4,732
పొగాకు	2,719	331

కల్వర్టుల నిర్మాణం చకచకా

సత్తెనపల్లి, రాజుపాలెం - న్యూస్‌టుడే

జాతీయ రహదారి విస్తరణ పనులు ముమ్మరం

పల్నాడు ప్రగతికి కీలకమైన పేరేచర్ల- కొండమోడు 167 ఏజీ జాతీయ రహదారి విస్తరణ ముమ్మరంగా సాగుతోంది. కల్వర్టుల నిర్మాణం చకచకా జరుగుతోంది. నిర్దేశిత గడువులోపు పనులు పూర్తయ్యేలా ఎన్‌హెచ్‌ఏఐ ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. రాజుపాలెం మండలం కొండమోడు నుంచి సత్తెనపల్లి మండలం కంటెపూడి వరకు కల్వర్టుల నిర్మాణానికి రూ.13 కోట్లు వెచ్చిస్తున్నారు. పైపు కల్వర్టులు 29కి 10.. సిమెంట్ కల్వర్టులు 33కి 9 పూర్తయ్యాయి. మిగిలిన వాటి నిర్మాణాలు తుదిదశలో ఉన్నాయి. కల్వర్టుల నిర్మాణం చేపట్టే సమయంలో రాకపోకలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు.

పేరేచర్ల నుంచి కొండమోడు వరకు 49.917 కిలోమీటర్ల రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించాల్సి ఉంది. ప్రస్తుత రోడ్డుకు ఇరువైపులా మట్టితో చదును చేశాక శాశ్వత మార్గం నిర్మాణం చేపడతారు. కొండమోడు నుంచి కంటెపూడి వరకు 16 కిలోమీటర్ల మేర మట్టి చదువు పనులు పూర్తి చేశారు. సత్తెనపల్లి నుంచి పేరేచర్ల వరకు రోడ్డు విస్తరణకు మార్కింగ్ మేరకు నిర్మాణాల తొలగింపు, విద్యుత్తు స్తంభాల ఏర్పాటు, మట్టి తవ్వకం పనులు చేపడుతున్నారు. పేరేచర్ల- కొండమోడు జాతీయ రహదారి విస్తరణ పనులు ఆశాజనకంగా సాగుతున్నాయని, నిర్దేశిత గడువులోపు పూర్తి చేస్తామని ఎన్‌హెచ్‌ఏఐ ఏఈఈ ప్రకాశం తెలిపారు.

ప్రణాళికతో చదువు.. విజయం వరించు

రఘురామ్‌నగర్ (సత్తెనపల్లి), న్యూస్‌టుడే

ఇంటర్మీడియట్, పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సమయం దగ్గర పడుతోంది. వంద రోజులు, 50 రోజుల ప్రణాళికలతో ఎస్‌ఎస్‌సీ, ఇంటర్ బోర్డు అధికారులు ముందుకెళ్తున్నారు. పబ్లిక్ పరీక్ష లంటే పిల్లల్లో తెలియని భయం ఉంటుంది. దాన్ని పోగొట్టేందుకు విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ర్యాంకుల వెంట పడకుండా.. ఒత్తిడి లేకుండా పిల్లలు మంచి మార్కులతో ఉత్తీర్ణులైతే చాలని చాలామంది తల్లిదండ్రులు భావిస్తున్నారు. ప్రణాళికతో చదివితే పబ్లిక్ పరీక్షల్లో విజయం వరిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

పరీక్షల వేళ ప్రతి క్షణం విలువైనదే

జిల్లాలో పదో తరగతి విద్యార్థులు : 26,766

ఇంటర్మీడియట్ విద్యార్థులు : 33 వేల మంది

నిపుణుల సూచనలు

☛ **ఆడుతూపాడుతూ ఇష్టంగా చదువు..** రోజుకు కనీసం 8 గంటల పాటు చదువుపై దృష్టి పెడితే సరిపోతుంది. ఉదయం, రాత్రి 2 గంటలు.. విద్యాలయాల్లో మరో నాలుగు గంటలు కేటాయించాలి. బట్టీ పట్టే విధానానికి స్వస్తి పలికి కాన్సెప్ట్ ఓరియంటెడ్‌గా చదవాలి. కఠిన అంశాలను సులభంగా నేర్చుకునే సూత్రాలు తెలుసుకోవాలి. ఏ సందేహమున్నా గురువుల వద్ద నివృత్తి చేసుకోవాలి. చదువుకు పోగా మిగిలిన 8 గంటలను ఇష్టమైన ఆటలకు, మనసుకు నచ్చిన సంగీతం వినేందుకు, ప్రకృతిలో ఆహ్లాదంగా కుటుంబ సభ్యులతో సరదాగా గడిపేందుకు కేటాయించాలి.

☛ **నిద్రను నిర్లక్ష్యం చేయొద్దు..** పగలంతా వేరే వ్యాపకాల్లో పడి రాత్రిళ్లు పుస్తకాలతో కుస్తీపడితే పాఠాలు మెదడుకు ఎక్కవు. చరవాణులతో సహవాసంతో నిద్రను నిర్లక్ష్యం చేస్తే అనారోగ్యం పాలవ్వాల్సి వస్తుంది. చరవాణి నీలి కాంతి కళ్లపై ప్రభావం చూపిస్తుంది. నిద్రకు ఆటంకం కలిగించడమే కాకుండా ఏకాగ్రతను దెబ్బతీస్తుంది. రోజూ కనీసం 7 నుంచి 8 గంటల పాటు తప్పనిసరిగా నిద్రపోవాలి.

కట్టమూరు పాఠశాలలో స్లిప్ టెస్టు రాస్తున్న పదో తరగతి విద్యార్థులు

☛ **ఒత్తిడి వద్దే వద్దు..** ప్రతిభ ఎంత ఉన్నా ఒత్తిడి బారిన పడితే సామర్థ్యాలు సన్నగిల్లుతాయి. అందుకే ఒత్తిడికి దూరంగా ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఇతరులతో పోల్చుకుంటూ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసుకోవద్దు. నేను బాగా చదవగలను.. మంచి మార్కులతో ఉత్తీర్ణుడు అవుతాననే నమ్మకాన్ని పెంచుకోవాలి. యోగా, ధ్యానానికి కొంత సమయం కేటాయించాలి

ఆరోగ్యంపై అశ్రద్ధ తగదు

ఆరోగ్యంపై అశ్రద్ధ చూపించకుండా ఇష్టంగా చదివితే పబ్లిక్ పరీక్షల్లో విజయం సాధించవచ్చు. కళ్లకు వీలైనంత విరామం ఇవ్వాలి. మానసిక సమస్యల బారినపడకుండా ఆటపాటల్లో పాల్గొనాలి. గురువులు, తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి పెంచకుండా ఉత్సాహభరిత వాతావరణంలో వారు చదువుకునేలా సహకరించాలి. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచితే వారు అద్భుతాలు ఆవిష్కరిస్తారు.
- డాక్టర్ బీవీ రంగారావు, పిల్లల వైద్య నిపుణుడు, ఉమ్మడి గుంటూరు జిల్లా డీసీహెచ్‌ఎస్

సరస్ జాతీయ ప్రదర్శనకు సన్నాహాలు

గుంటూరు, న్యూస్‌టుడే: గుంటూరు కేంద్రంగా నిర్వహించనున్న సరస్ జాతీయ ప్రదర్శనకు డీఆర్‌డీఏ, వెలుగు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. నగరంలోని కాకాని రోడ్డు మణిపురం వంతెన వద్దనున్న గ్రీన్ లీఫ్ టొబాకో థ్రెషోల్డ్ ప్రాంగణంలో 2026 జనవరి 3 నుంచి 15 వరకు ప్రదర్శన జరగనుంది. ఏపీతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 600 మంది ఎస్‌హెచ్‌జీ మహిళలు పాల్గొననున్నారు. వారు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శనతోపాటు విక్రయించేందుకు 250 స్టాళ్లను ఏర్పాటు చేయనున్నారు. మంగళవారం గ్రీన్ లీఫ్ కంపెనీ ప్రాంగణంలో పొక్లెయిన్లతో కాలువలు, పల్లపు ప్రాంతాన్ని చదును చేశారు.

IREP CREDIT CAPITAL

We are Hiring!

Walk-in Drive 24th & 25th Dec
Walk-in Timing 10:00 AM to 5:00 PM

LAP Sales Officer / Sr. Sales Officer

Narasaraopet
11-31-64/1, Balayya Nagar, Ravipadu Road, Opp. Leo TVS Showroom, Narasaraopet, Palnadu (Dist.), PIN Code: 522601

Krishna Suman
8106993338
Addanki, Bapatla, Narasaraopet, Piduguralla, Vinukonda

Requirements
- LAP Sales Exprerience with Banks/ NBFC
- Any Graduate/ Post-Graduate/ Undergraduate
- DL & Two Wheeler Mandatory
- Carry copy of past 3 months pay slips & Aadhar & PAN Card for instant offer

Benefits
- Salary best in the industry
- Attractive Performance Incentive
- PF/ ESIC/ Medical Insurance
- Accidental & Life Insurance Coverate
- Career Growth

IREP Credit Capital never charges money for jobs or authorizes anyone to do so. Stay cautious. Report suspicious activity to hr@irepglobal.com

సంక్షేమ ఫలాల్ని అడ్డుకునే వారిపై చర్యలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు మంచి చేయాలని చూస్తుంటే.. సంక్షేమ ఫలాలు వారికి అందకుండా అడ్డుకునే వారికి గుణపాఠం చెప్పాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో పీఎం సూర్యఘర్ పథకానికి సంబంధించి సౌర పలకల ధరలు తగ్గించి ఇవ్వకుండా కొందరు లబ్ధిదారులను ఇబ్బంది పెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో మంత్రి అధ్యక్షతన డీఆర్సీ సమావేశం జరిగింది. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఎక్కడ ఏర్పాటు చేస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందో గుర్తించాలని అధికారులకు మంత్రి సూచించారు. తమ పరిధిలోని బీటీ, ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, పనులు త్వరగా మొదలుపెట్టాలని ఎమ్మెల్యేలు కోరారు. కార్యక్రమంలో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, కలెక్టర్ కృతికా శుక్లా, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు అరవిందబాబు, బ్రహ్మారెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మంత్రి రవికుమార్, కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు

కల్వర్టు కుంగింది.. కష్టాలు మిగిల్చింది

శావల్యాపురం, న్యూస్‌టుడే: శావల్యాపురం - కారుమంచి మార్గంలో తలుపుల వాగుపై కల్వర్టు మంగళవారం తెల్లవారుజామున అకస్మాత్తుగా కుంగింది. గతంలోనే కొంతమేర కుంగడంతో నూతన వంతెన నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు పంపారు. ప్రభుత్వం రూ.90 లక్షలు మంజూరు చేసి ఆరు నెలలు గడుస్తున్నా గుత్తేదారు పనులు ప్రారంభించలేదు. అధికారులూ పట్టించుకోలేదు. ఇంతలో కల్వర్టు పూర్తిగా కుంగింది. మండలంలోని తొమ్మిది గ్రామాల ప్రజలు నిత్యం మండల కేంద్రం, నియోజకవర్గ, జిల్లా కేంద్రాలు వినుకొండ, నరసరావుపేట వెళ్లడానికి.. బొందిలిపాలెం, శానంపూడి, ముండ్రువారిపాలెం తదితర గ్రామాల విద్యార్థులు శావల్యాపురం జడ్పీ పాఠశాలకు రావడానికి ఇదే ప్రధాన మార్గం. సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలిని పరిశీలించారు. తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఆర్అండ్‌బీ డీఈఈ వెంకటేశ్వరరావు, ఏఈ కంచేటి నవ్య పనులను పర్యవేక్షించారు.

కారుమంచి మార్గంలో తలుపుల వాగు వద్ద ఇలా..

కొరత భయం.. కొనుగోళ్లు నిజం!

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, గురజాల, ఈపూరు, శావల్యాపురం, రెంటచింతల

యూరియాకు పెరిగిన డిమాండ్

యూరియా కోసం రైతులకు మళ్లీ ఎదురుచూపులు తప్పేలా లేవు. వ్యవసాయ శాఖ ముందస్తుగా మేల్కోకుంటే ఖరీఫ్‌లో పడ్డ ఇబ్బందులు రబీలోనూ ఎదురయ్యే అవకాశం కనిపిస్తోంది. నీటి లభ్యత కారణంగా జిల్లాలో వరితో పాటు భారీగా మొక్కజొన్న సాగు చేపట్టడంతో యూరియాకు డిమాండ్ పెరిగింది. నిల్వలు పరిమితంగా రావడంతో రైతులు అవసరాల కంటే అధికంగా కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వ పరంగా బస్తా రూ.265కు అందుతుండగా.. రెంటచింతల, గురజాల, మాచర్ల మండలాల్లో బహిరంగ మార్కెట్లో వ్యాపారులు రూ.450కు అమ్ముతున్నారు. రైతు సేవా కేంద్రాలకు సరఫరా లేనందున.. ప్రభుత్వ పంపిణీ కేంద్రాల్ని రైతులు ఆశ్రయిస్తున్నారు. ఉదయాన్నే చీటీలు రాయించుకుంటే మధ్యాహ్నం వరకు ఎదురుచూడాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు.

జిల్లాలో ఇలా.. (మె.ట.)

పది రోజులకు అవసరమయ్యేది: 4,689

ప్రస్తుత నిల్వ: 11,915

గురజాల గ్రోమోర్ కేంద్రం నుంచి యూరియా తీసుకెళ్తున్న రైతులు

ఇదే అదనుగా..

రైతులకు అవసరం లేకపోయినా చాలాచోట్ల ఇతర ఎరువులు కొనుగోలు చేస్తేనే యూరియా ఇస్తున్నారు. చేసేదేమీ లేక కొనుగోలు చేస్తున్నారు. కొన్నిచోట్ల రాజకీయ పలుకుబడి ఉపయోగించుకుని కొందరు యూరియాను పక్కదారి పట్టిస్తున్నారు.

❖ గురజాల సంతలోని ఏఎంసీలో మంగళవారం యూరియా అందుబాటులో లేదు. మిగిలిన ఎరువులు ఉండటంతో రైతులు వాటిని కొనుగోలుచేసి తీసుకెళ్తున్నారు. గురజాల గ్రోమోర్ కేంద్రంలో అన్ని రకాల ఎరువులు, యూరియా అందుబాటులో ఉన్నాయి. ఒక్కో రైతుకు ఆధార్ కార్డుపై రెండు బస్తాలు ఇస్తున్నారు.

❖ ఈపూరు, శావల్యాపురం మండలాల్లో మొక్కజొన్న సాగు చేశారు. బోర్ల కింద దాళ్వా వరి సాగుకు నార్లు పోసుకున్నారు. మొక్కజొన్న రైతులు ప్రస్తుత అవసరాలకు యూరియా కొనుగోలు చేస్తుండగా.. భవిష్యత్తులో కొరత వస్తుందేమోనని కొంతమంది వరి రైతులు ముందస్తుగా కొనుగోలు చేస్తున్నారు. ఈ నెల 20న ఈపూరు సొసైటీకి రెండు లారీల లోడు రాగా. . అదే రోజు అయిపోయింది. మొదటవచ్చిన వారికి 4 బస్తాలు, తర్వాత వచ్చిన వారికి ఒక్కో బస్తా ఇస్తున్నారని రైతులు చెబుతున్నారు.

❖ యూరియా కొరత లేదని, రైతులు ఆందోళన చెందనక్కర్లేదని జిల్లా వ్యవసాయశాఖ అధికారి జగ్గారావు తెలిపారు.

(c) eenadu

వరద నీటిని కృష్ణా జలాలుగా లెక్కిస్తే నష్టం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: వరదల సమయంలో సాగర్ జలాశయం నుంచి వదిలిన నీటిని కృష్ణా జలాల్లో వాటాగా లెక్కిస్తే నష్టపోతామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం మంత్రి అధ్యక్షతన జిల్లా సాగునీటి సలహా సంఘ సమావేశం జరిగింది. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మారెడ్డి, అరవిందబాబు, భాష్యం ప్రవీణ్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ హాజరయ్యారు. పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల పరిధిలో ఆయకట్టు, నీటి వినియోగం, వాస్తవ అవసరం తదితర అంశాలపై చర్చించారు. మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ సీపేజీ కారణంగా వెయ్యి క్యూసెక్కుల నీరు వృథా అవుతోందని, దీనిని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎత్తిపోతల పథకాలకు ట్రాన్స్‌ఫార్మర్లు మార్చాలని కోరారు. బుగ్గవాగు గేట్లకు మరమ్మతులు చేయించాలన్నారు. స్పందించిన కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ కాలువల్లో సీపేజీ ద్వారా నీటి వృథాను అరికట్టేందుకు వీలుగా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నిధులు రూ.60 లక్షలు మంజూరుకు అవకాశం ఉందన్నారు. అలాగే మిగిలిన పనులకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. మంత్రి రవికుమార్ మాట్లాడుతూ రైతుల నుంచి పన్నులు వసూలు చేసి కాలువల నిర్వహణను మెరుగుపరచాలని సూచించారు.

రుణ వితరణ లక్ష్యాలు పూర్తి చేయాలి: కలెక్టర్

సమీక్ష చేస్తున్న ఎంపీ లావు, కలెక్టర్ కృతికాశుక్లా

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో బ్యాంకర్లు అన్ని రకాల రుణ వితరణ లక్ష్యాలను ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ కృతికాశుక్లా ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం డీసీసీ, డీఎల్ఆర్‌సీ సమావేశం నిర్వహించారు. ఎంపీ, తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేంద్ర ఆర్థికమంత్రి సీతారామన్ ఫిబ్రవరిలో జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో సాధించాల్సిన లక్ష్యాలపై బ్యాంకర్లతో సమీక్ష చేశారు. జిల్లాలోని 527 గ్రామాల్లో ప్రజలను జీవన్ సురక్ష పథకం కిందకు తేవాలన్నారు. అలాగే ఏడు మున్సిపాలిటీల పరిధిలో వీధి వ్యాపారులను పీఎం స్వానిధి పథకం పరిధిలోకి తేవాలన్నారు. సూర్యఘర్ కింద మండలానికి ఒక గ్రామాన్ని ఆదర్శంగా చేయాలన్నారు. ఎంపీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని విద్యాలయాలకు అవసరమైన కంప్యూటర్లను సీఎస్ఆర్ కింద ఏర్పాటు చేయాలన్నారు. ఆర్థికమంత్రి పర్యటన సందర్భంలో బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఆర్‌బీఐ ఎల్‌డీవో అభిషేక్, నాబార్డ్ ఏజీఎం శరత్, బ్యాంకర్లు, అధికారులు పాల్గొన్నారు.

షూటింగ్‌బాల్ రాష్ట్ర జట్టుకు కావూరు విద్యార్థులు

కావూరు(చిలకలూరిపేట గ్రామీణ): కర్నూలులో ఈనెల 19 నుంచి 21 వరకు జరిగిన షూటింగ్‌బాల్ పోటీల్లో ప్రతిభ చాటి చిలకలూరిపేట మండలం కావూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు ఎ.అజయ్, బి.శ్యాంసన్, కె.మన్మథ, ఆర్.కుమారస్వామి, ఎస్కే రషీద్ రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు ఇన్‌ఛార్జి హెచ్ఎం ఆర్.వి.సుబ్బారావు, పీడీ బి.తిరుమలాబాయి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులతో కలిసి మంగళవారం అభినందించారు.

స్వల్పకాలిక టెండర్ నోటీసు

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థవారి ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా నందు నిర్వహించు సరస్ 2026 ఎగ్జిబిషన్ (ది.03.01.2026 నుండి 15.01.2026) కొరకు క్రింద తెలపబడిన పనులకు సీల్డ్ కొటేషన్లు కోరుతున్నారు. భోజన సదపాయాలు మరియు ప్రచార కార్యక్రమాలుకు సంబంధించిన టెండర్ షెడ్యూలును తేది.24-12-2025 నుండి పథక సంచాలకులు, డి.ఆర్.డి.ఎ., గుంటూరు వారి కార్యాలయము నుండి టెండర్ షెడ్యూలు ధర చెల్లించి పొందవచ్చును. పూర్తి చేసిన టెండర్ షెడ్యూలును పథక సంచాలకులు, డి.ఆర్.డి.ఎ., గుంటూరు వారి ఆఫీసు నందు తేది.26.12.2025 సాయంత్రం గం.04.00ల లోపు సమర్పించగలరు. అదే రోజు (26.12.2025) సాయంత్రం గం.5.00 లకు టెండరు ప్రక్రియ పూర్తిచేయబడును. సంప్రదించవలచిన ఫోన్ నెంబర్: 7032821999.

ఇట్లు: సం/- జిల్లా సమాఖ్య – గుంటూరు.

బౌండరీలు దాటిన ఉత్సాహం

గుంటూరు క్రీడలు, తాడికొండ, న్యూస్‌టుడే

ఈనాడు ఆధ్వర్యంలో మోతడకలోని చలపతి ఇంజినీరింగ్ కళాశాల హిల్‌వ్యూ మైదానంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ఈనాడు స్పోర్ట్స్ లీగ్(ఈఎస్ఎల్)-2025 క్రికెట్ పోటీల్లో క్రీడాకారులు ప్రతిభ చాటుతున్నారు. ఒకరిని మించి మరొకరు ఉత్సాహంగా బంతులను బౌండరీలు దాటిస్తున్నారు. రెండోరోజు మంగళవారం వివిధ కళాశాలల జట్ల మధ్య మ్యాచ్‌లు జరిగాయి.

Aster Ramesh HOSPITALS We'll Treat You Well

గ్రౌండ్-1 ఉత్కంఠ పోరులో 'హిందూ' జయభేరి

మొదటి మ్యాచ్ హిందూ డిగ్రీ కళాశాల(గుంటూరు)-చలపతి ఇంజినీరింగ్ కళాశాల(లాం) జట్ల మధ్య జరిగింది. హిందూ డిగ్రీ కళాశాల టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన చలపతి ఇంజినీరింగ్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 77 పరుగులు చేసి 7 వికెట్లు కోల్పోయింది. 78 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన హిందూ డిగ్రీ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. రానీ అమోల్ 8 బంతుల్లో నాలుగు ఫోర్లు, ఒక సిక్స్ కొట్టి 32 పరుగులు చేసి జట్టును గెలిపించాడు.

దంచికొట్టిన సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు

రెండో మ్యాచ్ సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల(చీరాల)-చలపతి ఫార్మసీ కళాశాల (మోతడక) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన చలపతి ఫార్మసీ కళాశాల జట్టు బౌలింగ్ ఎంచుకుంది. సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల నిర్ణీత 10 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 141 పరుగులు చేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన చలపతి ఫార్మసీ కళాశాల జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 49 పరుగులే చేయడంతో 92 పరుగుల తేడాతో సెయింట్ ఆన్స్ కళాశాల భారీ విజయాన్ని సాధించింది. ఈ జట్టులో వెంకటేష్ 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 38 పరుగులు చేయడంతోపాటు మూడు వికెట్లు పడగొట్టి ఆల్‌రౌండ్ ప్రతిభ కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

సత్తా చాటిన చేబ్రోలు హనుమయ్య కళాశాల బృందం

మూడో మ్యాచ్ కొత్త హనుమయ్య లక్ష్మీ కోటమ్మ డిగ్రీ కళాశాల(పిడుగురాళ్ల)-చేబ్రోలు హనుమయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్స్ కళాశాల(చౌడవరం) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన చేబ్రోలు హనుమయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్స్ కళాశాల జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 10 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 86 పరుగులు చేసింది. కొత్త హనుమయ్య లక్ష్మీ కోటమ్మ డిగ్రీ కళాశాల జట్టు 84 పరుగులకే పరిమితమవడంతో 2 పరుగుల తేడాతో చేబ్రోలు హనుమయ్య జట్టు విజయాన్ని సొంతం చేసుకుంది. శ్రీకాంత్ 3 కీలకమైన వికెట్లు తీసి జట్టును గెలిపించాడు.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions – The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.net
TV Partner: ETV
Organised by: ఈనాడు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రానీ అమోల్ | వెంకటేష్ | శ్రీకాంత్ | ఉమామహేష్ | గోపి | వంశీ

గ్రౌండ్-2 ఏడు పరుగుల తేడాతో 'ఆర్‌వీఆర్ జేసీ' విజయబావుటా

నాలుగో మ్యాచ్ ఆర్‌వీఆర్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల (గుంటూరు), విజ్ఞాన్ విశ్వవిద్యాలయం(వడ్లమూడి) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన ఆర్‌వీఆర్ జేసీ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని 10 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 78 పరుగులు చేసింది. బరిలోకి దిగిన విజ్ఞాన్ విశ్వవిద్యాలయం జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 71 పరుగులు చేసింది. 7 పరుగుల తేడాతో ఆర్‌వీఆర్‌జేసీ కళాశాల జట్టు విజయం సాధించింది. ఉమామహేష్ రెండు వికెట్లు తీసి జట్టు విజయానికి దోహదపడ్డాడు.

కళ్లం హరనాథరెడ్డి జట్టు గెలుపు

అయిదో మ్యాచ్ వీవీఐటీ విశ్వవిద్యాలయం(నంబూరు)-కళ్లం హరనాథరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల(చిలకలూరిపేట) జట్ల మధ్య జరిగింది. కళ్లం హరనాథరెడ్డి జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. 10 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 99 పరుగులు చేసింది. బరిలోకి దిగిన వీవీఐటీ విశ్వవిద్యాలయం 6 వికెట్లు కోల్పోయి 72 పరుగులకే పరిమితమైంది. 27 పరుగుల తేడాతో కెహెచ్‌ఐటీ కళాశాల విజయం సాధించింది. గోపి 2 వికెట్లు తీయడంతోపాటు రెండు క్యాచ్‌లు పట్టి జట్టు విజయంలో కీలకంగా వ్యవహరించాడు.

'చలపతి' విజయ దళపతి

ఆరో మ్యాచ్ చలపతి ఇంజినీరింగ్ కళాశాల(మోతడక)-చైతన్య భారతీ డిగ్రీ కళాశాల(చీరాల) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన చైతన్యభారతి జట్టు బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన చలపతి ఇంజినీరింగ్ కళాశాల జట్టు 10 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 102 పరుగులతో లక్ష్యాన్ని నిర్దేశించింది. బరిలోకి దిగిన చైతన్యభారతి జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 64 పరుగులు మాత్రమే చేసింది. చలపతి కళాశాల జట్టు 38 పరుగుల తేడాతో గెలిచింది. వంశీ తన బౌలింగ్‌తో మూడు వికెట్లు తీసి జట్టుకు భారీ విజయం అందించాడు.

నేడు జరిగే మ్యాచ్‌లు.. వేదిక: చలపతి ఇంజినీరింగ్ కళాశాల, మోతడక

గ్రౌండ్-1: ★ ఉదయం 8 గంటలకు జేసీ లా కళాశాల (గుంటూరు)- కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల (వింజనంపాడు) ★ ఉదయం 11 గంటలకు టీజేపీఎస్ కళాశాల (గుంటూరు)- కేబీఆర్ డిగ్రీ కళాశాల (నరసరావుపేట) ★ మధ్యాహ్నం 2 గంటలకు ఎ.ఎమ్.రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల (నరసరావుపేట)- ఎస్.కె.బి.ఆర్ డిగ్రీ కళాశాల (మాచర్ల)

గ్రౌండ్-2: ★ ఉదయం 8 గంటలకు వాగ్దేవి డిగ్రీ కళాశాల(నరసరావుపేట)- జేకేసీ డిగ్రీ కళాశాల(గుంటూరు) ★ ఉదయం 11 గంటలకు కిట్స్ అక్షర ఇంజినీరింగ్ కళాశాల(యనమదల)-నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల (నరసరావుపేట) ★ మధ్యాహ్నం 2 గంటలకు కె.ఎల్ విశ్వవిద్యాలయం(వడ్డేశ్వరం)-జేఎన్‌టీయూ(నరసరావుపేట)

వైకాపా, తెదేపా వర్గీయుల పరస్పర దాడులు

✧ ఎరువుల తరలింపుపై గొడవే కారణం ✧ జమ్మలమడకలో ఘటన

గాయపడిన అంజిరెడ్డి హరినాథ్‌రెడ్డి

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: రైతులకు అందించాల్సిన ఎరువుల విషయంలో చోటు చేసుకున్న గొడవ దాడులకు దారితీసింది. వైకాపా, తెదేపా వర్గీయులు ఒకరిపై ఒకరు దాడికి పాల్పడ్డారు. పోలీసులు, గ్రామస్థుల వివరాల మేరకు.. మాచర్ల మండలం జమ్మలమడక గ్రామంలోని రైతు భరోసా కేంద్రానికి 200 బస్తాల ఎరువు సోమవారం సరఫరా అయింది. ఆ బస్తాలను తెదేపాకు చెందిన గంటా నాగిరెడ్డి తరలించుకుపోయారు. విషయం తెలుసుకున్న రైతులు భరోసా కేంద్రం వద్దకు చేరుకుని అధికారులను నిలదీస్తుండగా.. అక్కడికి చేరుకున్న నాగిరెడ్డిని తెదేపాకే చెందిన దుర్గెంపూడి అంజిరెడ్డి ప్రశ్నించారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఈ వివాదాన్ని వైకాపా కార్యకర్త గాదె హరినాథ్‌రెడ్డి చరవాణిలో వీడియో తీస్తుండగా గమనించిన అంజిరెడ్డి అతడిపై దుర్భాషలాడాడు. అనంతరం ఎస్సై సంధ్యారాణి, సిబ్బంది రైతులు, నాయకులతో మాట్లాడి గొడవ సద్దుమణిగేలా చేశారు. ఇరువర్గాలపై బైండోవర్ కేసులు నమోదు చేసి తహసీల్దార్ కిరణ్‌కుమార్ ఎదుట హాజరుపరిచారు. అయితే మంగళవారం మధ్యాహ్న సమయంలో మాచర్ల నుంచి అంజిరెడ్డి ద్విచక్ర వాహనంపై జమ్మలమడక వస్తుండగా హరినాథ్‌రెడ్డి అడ్డుకుని వాదనకు దిగాడు. ఈ క్రమంలో వైకాపా కార్యకర్తలు గోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పోల్‌రెడ్డితో కలిసి గొడ్డళ్లు, కర్రలతో అంజిరెడ్డిపై దాడి చేసి గాయపరిచారు. విషయం తెలుసుకున్న అంజిరెడ్డి బంధువులు మారణాయుధాలతో హరినాథ్‌పై దాడికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న మాచర్ల గ్రామీణ సీఐ నఫీజ్ బాషా తన సిబ్బందితో గ్రామానికి వెళ్లి ఇరువర్గాలను చెదరగొట్టి క్షతగాత్రులను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇరువర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ వివరించారు. గ్రామంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

వైకాపా నాయకుడి అనుచరుడిపై పోక్సో కేసు

చిరుమామిళ్ల (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: బాలికకు మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేసిన యువకుడిని పోలీసులు పట్టుకున్నారు. దీనికి సంబంధించి గ్రామీణ ఎస్సై అనిల్‌కుమార్ తెలిపిన మేరకు వివరాలు.. నాదెండ్ల మండలం చిరుమామిళ్లకు చెందిన 17 ఏళ్ల బాలిక తల్లిదండ్రులతో కలిసి సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొనేందుకు ఈ నెల 14న అమ్మమ్మ ఊరైన చిలకలూరిపేట మండలం గోవిందపురం వెళ్లింది. వేడుకలు అయిపోగానే తల్లిదండ్రులు చిరుమామిళ్ల వెళ్లిపోయారు. బాలిక అమ్మమ్మ వద్ద ఉంది. ఈ నేపథ్యంలో చిరుమామిళ్ల గ్రామానికి చెందిన వైకాపా ప్రధాన నాయకుడికి అనుచరుడిగా ఉంటూ పెయింట్ పనులు చేసుకునే 23 ఏళ్ల కత్తి జోషి బాలికకు మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేశాడు. అన్నిచోట్ల వెతికిన అనంతరం ఈనెల 17న బాలిక తల్లిదండ్రులు చిలకలూరిపేట గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన ఎస్సై అనిల్‌కుమార్ యువకుడిని అరెస్టు చేశారు. బాలికను తల్లిదండ్రులకు అప్పగించారు. నిందితుడిని కోర్టులో హాజరు పర్చగా 14 రోజులు రిమాండ్ విధించారు.

ఉపాధ్యాయుల రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక



నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల క్రీడా పోటీల్లో భాగంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలకు జిల్లా క్రికెట్ జట్టును ఎంపిక చేశామని నిర్వాహకుడు చిరంజీవి తెలిపారు. జిల్లా స్థాయిలో ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలను స్థానిక కోడెల శివప్రసాదరావు స్టేడియంలో నిర్వహించి అందులో ప్రతిభ చూపిన వారికి ఈ జట్టులో చోటుకల్పించామన్నారు. ఉపాధ్యాయుల జట్టు సభ్యులు వీరే. . ఎన్.రవిచంద్ర (ఎంఈవో, నూజండ్ల), బి.వీరసేన, పి.బలరామ్ (జడ్పీ స్కూల్, శిరిగిరిపాడు), జాన్స్‌బాబు, వై.ప్రసాదరావు (జడ్పీ స్కూల్, గంగలకుంట), ఎం.రామారావు (జడ్పీ స్కూల్, నూజండ్ల), కె.వెంకటేశ్వర్లు (జడ్పీ స్కూల్, పాకాలపాడు), పి.వీరాంజనేయులు (జడ్పీ స్కూల్, వెల్దుర్తి), వి.గౌతమ్ శ్రీహర్ష (ఎంపీపీఎస్ స్కూల్, బీపీ తండా), ఎ.బాపూజీ (ఎంపీయూపీఎస్ స్కూల్, ముక్కెళ్లపాడు), గోపీకృష్ణ (ఎంపీపీఎస్ స్కూల్, కొనకంచివారి పాలెం), ఆర్.జి.ఎస్.సింగ్ (ఎంపీపీఎస్ స్కూల్, ఎల్ఎం పల్లి), పి.ప్రవీణ్‌బాబు (ఎంపీపీఎస్ స్కూల్, పీబీతండా), రూషేంద్రరెడ్డి (ఎంపీపీఎస్ స్కూల్, చింతలచెరువు), రమేష్ (ఎంపీపీఎస్ స్కూల్, భృగబండ), బి.వికాస్ (జడ్పీ స్కూల్, మందాడి).

91.9 FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 140, రిటైల్ ధర - 167, చికెన్ విత్‌స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్ - 276.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 147, 156, 167 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, చిరునామా : 4వ ఫ్లోర్, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ.-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)ల నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

[illegible]

ఇ-వేలం తేది&సమయము: 09-01-2026, ఉ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు

[illegible]

రిజర్వు ధర: రూ.2,42,00,000/-, ధరావత్తు: రూ.24,20,000/-, బిడ్ పెంపుదల: రూ.2,50,000/-

[illegible]

రిజర్వు ధర: రూ.53,00,000/-, ధరావత్తు: రూ.5,30,000/-, బిడ్ పెంపుదల : రూ.53,000/-

[illegible]

రిజర్వు ధర: రూ.51,11,000/-, ధరావత్తు: రూ.5,11,000/-, బిడ్ పెంపుదల: రూ.51,000/-

[illegible]

రిజర్వు ధర: రూ.2,07,36,000/-, ధరావత్తు: రూ.20,73,600/-, బిడ్ పెంపుదల: రూ.2,50,000/-

[illegible] www.unionbankofindia.co.in [illegible] https://baanknet.com [illegible] ID : arb.vijayawada@unionbankofindia.bank [illegible]

తేది : 23.12.2025
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్, విజయవాడ

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph :81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

గుంటూరు, పేరేచర్ల NRI IT కాలేజి ప్రక్కన ORRకి మధ్య APCRDA ప్లాట్లు కలవు. ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ. 77290 75959, 99591 27008.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

TO LET

WANTED

మంగళగిరి నందు ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహమును నిర్వహించుటకు వంద మందికి సరిపడు అద్దె భవనము కావలెను. ✆ 99480 58692.

ప్రభుత్వ బీసీ కళాశాల బాలికల వసతి గృహము పొన్నూరు వారికీ అద్దెకు భవనము కావలెను. ఫోన్ నెంబరు 92903 08672.

JOBS

Wanted Sales Officer for Oxyrich pdw bottles Guntur, Tenali, Tadepalli with 2-5 yrs of beverage/FMCG Exp. ✆ 99632 44411.

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు డేటాఎంట్రీ ఆపరేటర్లు కావలెను. కంప్యూటర్‌నాలెడ్జి ఉండి ఇంటర్ ఆపైన. అనుభవంబట్టి జీతం: 98486 52221. గుంటూరు.

కిరణ్ షోరూమ్ అరండల్‌పేట 3/1 నందు పనిచేయుటకు లేడీ హౌస్ కీపింగ్ కావలెను. ఆకర్షణీయమైన శాలరీ కలదు. సంప్రదించండి: ✆ 93479 39555.

ప్రముఖ యూనివర్సిటీ అనుబంధ విద్యాసంస్థలో పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత: డిగ్రీ, వయసు 20 to 30 సం॥ సంప్ర: 83098 07959.

గుంటూరు జిల్లాలోని మా కంపెనీ వర్క్‌సైట్‌లకు అనుభవం గల సూపర్‌వైజర్లు/సివిల్ సూపర్‌వైజర్లు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 86869 35606.

అమరావతి ఇండస్ట్రియల్ స్పేర్స్ పేరేచర్ల ఆఫీసు నందు పనిచేయుటకు 1) సేల్స్ & మార్కెటింగ్ 2) కార్ డ్రైవింగ్ అనుభవం గల ఉద్యోగులు కావలెను. 9812334678.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌ఛార్జిస్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జిస్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము : 14000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. అర్హతలు : ఇంటర్ నుండి పి.జి వరకు. వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. సంప్ర॥ 91000 69089.

ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టార్గెట్ లేదు, కనీస జీతం 10K+ ఇన్సెంటివ్‌లు మరియు ప్రయాణ భత్యాలు. ✆ 91770 56787.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

'పది'లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

వినుకొండ, న్యూస్‌టుడే: పదోతరగతి పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ చాటి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఎస్‌కే మహబూబ్‌సుబాని కోరారు. స్థానిక జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాలలో మంగళవారం పది విద్యార్థులకు వంద రోజుల ప్రణాళికకు సంబంధించి సీఈడీఎం రూపొందించిన ఉర్దూ స్టడీ మెటీరియల్‌ను ఉపాధ్యాయులతో కలిసి ఆయన విడుదల చేశారు. దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఉర్దూ అకాడమీ ఏర్పాటై 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, చేతిరాత పోటీల్లో విజేతలకు ధ్రువపత్రాలు అందించారు. మండల విద్యాశాఖాధికారి జఫ్రుల్లాఖాన్, ఉర్దూ అకాడమీ సిబ్బంది కరీంబాషా, హిమావలి తదితరులు పాల్గొన్నారు.

గొయ్యి పూడ్చారు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు నీటి ఉద్ధృతి ఎక్కువై మండలంలో అందుగుల కొత్తపాలెం ఎస్సీ కాలనీలోని సిమెంటు రోడ్డు అడుగున మట్టి కొట్టుకుపోయి రోడ్డు కింద గొయ్యి ఏర్పడింది. ఈ దారిలో పెద్ద వాహనాలు ప్రయాణిస్తే రోడ్డు ముక్కలయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ఈనెల 21న 'ప్రమాదం వేలాడుతోంది' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. కార్యదర్శి సందీప్ మట్టిని తోలించి జేసీబీతో రోడ్డు కిందకు పోసి పటిష్టం చేసే పనులు చేపట్టారు. దీంతో స్థానికులు ఆనందం వెలిబుచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156

యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలోని డైక్‌మెన్ కాలనీలో కొన్ని ఇళ్లకు మంచినీరు రావడం లేదు. దీంతో ఇబ్బంది పడుతున్నాం. - **కోటేశ్వరరావు**

✔ ట్యాంకర్లను పంపి నీటికి ఇబ్బంది లేకుండా చూస్తాం. పాత పైపులైన్లు తొలగించి కొత్త పైపులైన్లు వేసి నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూస్తాం. - **రహీం, పురపాలక సంఘ డీఈ**

- న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

చారిత్రక ఆలయాలకు మంచి రోజులు

స్తూపం సెంటర్ (వినుకొండ), న్యూస్‌టుడే

జీర్ణోద్ధరణకు రూ.11.51 కోట్లు మంజూరు

పూర్వీకులు నిర్మించిన ఆలయాల పునః నిర్మాణానికి భక్తులు నడుం బిగించారు. జీర్ణోద్ధరణకు ప్రభుత్వం అనుమతించి సీజీఎఫ్ (కామన్ గుడ్‌ఫండ్) నుంచి నిధులు మంజూరు చేసింది. దీంతో నియోజకవర్గంలో పలు ప్రసిద్ధ ఆలయాలు త్వరలో కొత్తరూపు దాల్చనున్నాయి. మొత్తం ఐదు క్షేత్రాలతో పాటు ఒక రాజగోపురం నిర్మాణానికి రూ.11.51 కోట్లు కేటాయించారు. ఇందులో 1/3 వంతు రూ.3.83 కోట్లు మ్యాచింగ్ గ్రాంట్‌గా ఆలయ అభివృద్ధి కమిటీ చెల్లించాల్సి ఉండగా ఒకటి మినహా మిగిలిన అన్నింటికి డిపాజిట్ పూర్తయింది. టెండర్ ప్రక్రియ పూర్తి చేసి త్వరలో పనులు చేపట్టనున్నారు.

ఇనిమెళ్ల సోమేశ్వరస్వామి ఆలయం

ఏయే ఆలయాలకు.. రాజుల కాలంలో నిర్మించిన ఈపూరు మండలం ఇనిమెళ్ల సోమేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి రూ.2.52 కోట్లు కేటాయించారు. సాంకేతిక అనుమతి పూర్తి చేసుకుని ఇది టెండర్ దశకు చేరింది. ఇదే గ్రామంలో భావన్నారాయణస్వామి ఆలయానికి వైకాపా పాలనలో అనుమతి ఇచ్చినప్పటికీ అడుగు ముందుకు పడలేదు. శాసనసభ్యుడు జీవీ ఆంజనేయులు స్వగ్రామం కావడంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక శ్రద్ధపెట్టి రూ.1.10కోట్లు మంజూరు చేయించడంతో అధికారులు టెండర్ ప్రక్రియ పూర్తి చేశారు. రాజావాసిరెడ్డి వెంకటాద్రినాయుడు పాలనలో నిర్మించిన బొల్లాపల్లి మండలం వెల్లటూరులోని సోమేశ్వరస్వామి ఆలయానికి రూ.2.35కోట్లు, వేణుగోపాలస్వామి గుడికి రూ.కోటి మంజూరు చేశారు. ఈరెండింటికి గ్రామస్థులు మ్యాచింగ్ గ్రాంట్ సొమ్ము చెల్లించారు. వినుకొండ మండలం మదమంచిపాడు వీరాంజనేయస్వామి గుడి రాజగోపురం నిర్మాణానికి రూ.55లక్షలు మంజూరు కాగా భక్తులు మ్యాచింగ్ గ్రాంట్‌తో పాటు మరికొంత ఎక్కువగా విరాళాలు సేకరించి నిర్మిస్తున్నారు. వినుకొండ పైన రామలింగేశ్వరస్వామి గుడి ప్రాకారం నిర్మాణానికి రూ.4కోట్లు తాజాగా మంజూరయ్యాయి. ఆయా పనులకు టెండర్లు పిలిచి శాస్త్రప్రకారం నిర్మిస్తామని దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి సుధాకరరెడ్డి తెలిపారు.

ఉత్తమ రైతుకు రూ.లక్ష బహుమతి

వినుకొండ, న్యూస్‌టుడే: ప్రతి సంవత్సరం నియోజకవర్గంలో ఉత్తమ రైతుకు రూ.లక్ష పారితోషికం అందిస్తానని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. రైతు దినోత్సవం సందర్భంగా ఉద్యాన, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు నిర్వహించిన విజ్ఞానయాత్రను మంగళవారం తన కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 90శాతం రాయితీపై సూక్ష్మ సేద్య పరికరాలను అందజేస్తుందని రైతులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పల్నాడు పండ్ల తోటలకు ఎంతో అనుకూలమని ఈఏడాది 50వేల ఎకరాలు సాగు చేయనున్నట్లు తెలిపారు. ఏడీఏ రవికుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎంపిక చేసిన రైతుల్లో ఓ బృందం ఉద్యానశాఖ ఆధ్వర్యంలో నరసరావుపేట మండలం ఉప్పలపాడులో డ్రాగన్, మునగ, బంతి తోటల సందర్శన, మరో బృందం గుంటూరులోని లాంఫాంలో పలు పంటల సాగు పరిశీలిస్తారన్నారు. కార్యక్రమంలో ఉద్యానాధికారి రసూల్, ఆయా మండల వ్యవసాయాధికారులు వరలక్ష్మి, అంకారావు, రామారావు, ఆంజనేయులు నాయక్, ఐడీసీ డైరెక్టర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జెండా ఊపి యాత్రను ప్రారంభిస్తున్న జీవీ ఆంజనేయులు

మైనార్టీలకు సముచిత గౌరవం

నరసరావుపేట అర్బన్, నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే మైనార్టీలు, బీసీ, ఎస్సీలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. నరసరావుపేట లోక్‌సభ నియోజకవర్గ తెదేపా అధ్యక్ష పదవికి ముస్లిం నేత షేక్ జానీసైదా ఎంపికే అందుకు నిదర్శనమన్నారు. తెదేపా జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన సైదా ఎమ్మెల్యేను నరసరావుపేటలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా హయాంలో అనేక అక్రమ కేసులు పెట్టినా పోరాడారని కితాబిచ్చారు.

జిలానీతో షేక్ జానీసైదా తదితరులు

★ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీని నరసరావుపేటలోని ఆయన నివాసంలో షేక్ జానీసైదా మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని పలువురు నాయకులు, కార్యకర్తలు సత్కరించారు. కూటమి బలోపేతానికి కృషి చేద్దామని వారు చర్చించుకున్నారు.

పోటీతత్వం అలవర్చుకోవాలి

నరసరావుపేట అర్బన్, చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థులు బాల్యం నుంచే పోటీతత్వం అలవర్చుకోవాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. పాఠశాల విద్యార్థులకు 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగుతున్నాయి. వర్తమాన అంశాలపై నరసరావుపేట మండలం ఇస్సపాలెంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీలో విద్యార్థులు ప్రతిభ చాటారు. పోటీల్లో రాణించి 9వ తరగతి విద్యార్థులు యశ్వంత్‌కుమార్, రవితేజ, సాయిసందీప్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు మొహిద్దీన్‌సాహెబ్, ఉపాధ్యాయుడు ఎండీ ఎస్.తబ్రేజ్ బహుమతులు అందజేసి అభినందించారు.

★ చిలకలూరిపేట పురుషోత్తపట్నం ఎస్‌టీఆర్‌కేఎం ఇంగ్లిష్ మీడియం స్కూల్లో విద్యార్థులు డి.రాజేష్, ఎస్‌కే జాన్ సైదా(9వ తరగతి), ఎ.విజయ దుర్గ (8వ తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి డైరెక్టర్ బి.చాముండేశ్వరి, ప్రిన్సిపల్ శ్యామ్‌సుందర్, వైస్ ప్రిన్సిపల్ సాంబశివరావు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు ఇ.హరికృష్ణ, ఎం.పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

చిలకలూరిపేట: బహుమతులు అందుకున్న విద్యార్థులతో పాఠశాల డైరెక్టర్ చాముండేశ్వరి, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

నరసరావుపేట: విజేతలైన బాలురతో ప్రధానోపాధ్యాయుడు మొహిద్దీన్ సాహెబ్, తదితరులు

ఇష్టానుసారం ఛార్జీలు పెంచితే చర్యలు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : క్రిస్మస్, జనవరి, సంక్రాంతి నేపథ్యంలో ప్రైవేటు బస్సుల ఛార్జీలు ఇష్టానుసారం పెంచితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంవీఐ ఎన్.గోపాల్ హెచ్చరించారు. చిలకలూరిపేటలోని తన కార్యాలయంలో ప్రైవేటు బస్సుల యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు. ప్రయాణికుల నుంచి నిబంధనల మేరకు మాత్రమే ఛార్జీలు వసూలు చేయాలన్నారు.

వాజ్‌పేయీ సేవలు స్మరించుకుందాం

ఈపూరు, న్యూస్‌టుడే: ప్రజల అభ్యున్నతికి మాజీ ప్రధాని వాజ్‌పేయీ అనేక పథకాలు ప్రవేశపెట్టారని భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం విజయ్‌కుమార్ అన్నారు. ఈనెల 25న రాష్ట్ర రాజధాని అమరావతిలో వాజ్‌పేయీ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో అభిమానులు, భాజపా కార్యకర్తలతో మంగళవారం ఈపూరులో సమావేశం నిర్వహించారు. విగ్రహావిష్కరణకు హాజరై వాజ్‌పేయీ సేవలను స్మరించుకుందాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్బారావు, మండల అధ్యక్షుడు కాకుమాను ఉదయ్‌భాస్కర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సందడిగా ఏఎంఆర్ హ్యాకథాన్

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: ఏఎంరెడ్డి స్మారక విద్యా సంస్థల ఆధ్వర్యంలో 24 గంటల ఏఎంఆర్ హ్యాకథాన్-2025 పోటీలను మంగళవారం ప్రారంభించారు. డి కోడ్ ఫ్రాంటియర్ అనే అంశంలో పోటీ నిర్వహిస్తున్నారు. పలు ప్రాంతాలకు చెందిన ఇంజినీరింగ్, డిప్లొమా, ఫార్మసీ కళాశాలలకు చెందిన 40 బృందాలు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నాయి. పోటీలను విద్యా సంస్థల ఛైర్మన్ అట్లూరి శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి అట్లూరి శాంతి జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆవిష్కారాత్మక ఆలోచనలు, బృంద కృషి, సమస్య పరిష్కార నైపుణ్యం, స్టార్టప్ తదితర అంశాలపై ప్రతిభను ప్రదర్శించే అవకాశం కలుగుతుందన్నారు. విద్యా సంస్థల ప్రిన్సిపల్స్ డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ భార్గవభూషణ్, విభాగాధిపతులు పాల్గొన్నారు.

పోటీలో పాల్గొన్న విద్యార్థి బృందాలు

గత తప్పిదాలే పునరావృతం

ప్రజావేదికలో బహిర్గతం

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: రికార్డుల్లో నమోదు చేసిన కొలతల ప్రకారం పనులు లేకపోవడం, కనీస పరిశీలన లేకుండా బిల్లులు చెల్లించడం, జియోట్యాగ్ చేయకపోవడం, తక్కువ కుటుంబాలకు వంద రోజుల పనులు కల్పించడం, సమాచార బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, అదనంగా వేతనాలు చెల్లించడం, మొక్కలు లేకపోవడం వంటి తప్పిదాలను సామాజిక తనిఖీల బృందాలు గుర్తించి ప్రజావేదికలో బహిర్గతం చేశారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులకు సంబంధించి 17వ విడత సామాజిక తనిఖీల ప్రజావేదిక వినుకొండ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి అధ్యక్షతన మంగళవారం జరిగింది. గత 16 విడతల్లో చేసిన తప్పిదాలే పునరావృతమైనట్లు కనుగొన్నారు. పంట కాలువ పనులతో పాటు వివిధ పనుల విషయంలో పలుమార్లు ఉపాధి హామీ సిబ్బంది, తనిఖీ బృందాలకు వాదనలు జరిగాయి. ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సిన ప్రజావేదిక సాయంత్రం 4.30 గంటలకు మొదలైంది. దీంతో రాత్రి వరకూ కొనసాగుతూనే ఉంది. బుధవారం అన్ని వివరాలు తెలియజేస్తామని పీడీ అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పుట్టారెడ్డి, ఏపీడీ బూసిరెడ్డి, విజిలెన్స్ ఏపీఈ విజయకుమారి, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి హీరాలాల్‌నాయక్, పీఆర్ ఏఈ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మస్టర్లు పరిశీలిస్తున్న పీడీ సిద్ధలింగమూర్తి

ఎడ్ల పోటీల గోడపత్రిక ఆవిష్కరణ

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: పట్టణంలోని కోడెల శివప్రసాదరావు స్టేడియంలో ఈనెల 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్న అఖిల భారత ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీల గోడ పత్రికను ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు పార్టీ నేతలతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు సంస్కృతిలో భాగమైన ఒంగోలు జాతి పశువుల గొప్పదనాన్ని చాటి చెప్పటం, పాడి రైతులను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి పోటీలను విజయవంతం చేయాలని కోరారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ పునాటి శ్రీనివాసరావు, కూటమి నేతలు పాల్గొన్నారు.

ఎడ్ల బలప్రదర్శన గోడపత్రిక ఆవిష్కరణలో ఎమ్మెల్యే చదలవాడ, పార్టీ నేతలు

క్షమాగుణం క్రిస్మస్ సందేశం

నరసరావుపేట అర్బన్, వినుకొండ, వినుకొండ రూరల్, చిలకలూరిపేట పట్టణం, శావల్యాపురం, న్యూస్‌టుడే: ప్రేమ, దయ, కరుణ, క్షమా గుణం క్రీస్తు జీవన మార్గమని వాటిని అందరూ పాటించాలని అదే క్రిస్మస్ సందేశం అని వక్తలు సూచించారు. నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాల్లో న్యాయస్థాన ప్రాంగణం, విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, భవిత కేంద్రాలు, పలు కాలనీల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాఠశాలల్లో చిన్నారులు భక్తిగీతాలు ఆలపించారు. క్రీస్తు జననం రూపకాలు ప్రదర్శించారు. వినుకొండ న్యాయస్థానం ప్రాంగణంలో ఇన్‌ఛార్జి న్యాయాధికారి ఆర్.ఆశీర్వాదంపాల్ కేక్ కోసి క్రిస్మస్ విశిష్టతను వివరించారు. సీనియర్ న్యాయవాది పీజే లూకా అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, కార్యదర్శి గౌస్‌మొహిద్దీన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు. లయోలా ఆంగ్లమాధ్యమ పాఠశాలలో కరస్పాండెంట్ ఫాదర్ ప్రసాద్ కేకు కోశారు. నాగిరెడ్డిపల్లిలోని నిర్మల బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సిద్ధార్థి ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించారు. వైద్య మిత్రల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాచర్ల బుజ్జి ఆధ్వర్యంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథి కౌన్సిలర్ షకీలా కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ దయానిధి, న్యాయవాది సైదారావు, బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పీవీ సురేష్, జిల్లా తెదేపా అధికార ప్రతినిధి దాసయ్య, పట్టణ టీడీపీ అధ్యక్షుడు బొంకూరి రోశయ్య పాల్గొన్నారు.

వినుకొండ: క్రీస్తు జననం రూపకం

వినుకొండ: కేకు కోస్తున్న న్యాయాధికారి ఆశీర్వాదంపాల్

నరసరావుపేట ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాల, ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలల్లో వేడుకలు నిర్వహించారు. శావల్యాపురం భవిత కేంద్రంలో ఎంఈవో మద్దిగుంట సాంబశివరావు కేక్ కోసి చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. చిలకలూరిపేట మోడరన్ స్టెల్లార్ పాఠశాలలో విద్యార్థులకు పండుగ విశిష్టత వివరించారు. విద్యాసంస్థల ఛైర్మన్ చేబ్రోలు మహేష్, ప్రత్యూష, ప్రిన్సిపల్ బి.విజయలక్ష్మి పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ.. చిలకలూరిపేట ఏఎంజీ సంస్థ ఆధ్వర్యంలో 250మంది దివ్యాంగులు, కుష్ఠు వ్యాధిగ్రస్తులకు దుస్తులు, దుప్పట్లను క్రిస్మస్ కానుకగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై పి.హజరత్తయ్య మాట్లాడుతూ ఏఎంజీ సంస్థ విద్య, వైద్యంతో పాటు అనేక రకాలుగా పేదలకు సాయం అందిస్తోందన్నారు. సంస్థ డైరెక్టర్ అరుణ్‌కుమార్ మహంతి, ఫార్‌కార్నర్ అధినేత డాక్టర్ జెస్సీ బర్నబాస్, బోర్డు సభ్యులు పి.సాంబయ్య, సీహెచ్ మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

అపీ ఇపీ

సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి

యడ్లపాడు, న్యూస్‌టుడే: రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించి సాగు ఖర్చులు తగ్గించుకోవడమే కాక నికర ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఏవో హరిప్రసాద్ అన్నారు. యడ్లపాడు రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సౌజన్యంతో రైతులకు వివిధ పంటల సాగుపై మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రసాయన ఎరువులు, క్రిమిసంహారక, తెగుళ్ల నివారణ మందులు సిఫార్సుకు మించి అధిక మోతాదులో వాడటంతో సాగు వ్యయం పెరగడమే కాక పర్యావరణ కాలుష్యం పెరిగి రసాయన అవశేషాలు పంట ఉత్పత్తులపై దీర్ఘకాలంగా ఉంటాయన్నారు. అనంతరం శనగ, మొక్కజొన్న పంట చేలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు.

కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

బొల్లాపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారి అంకారావు తెలిపారు. మండలంలో వెల్లటూరు, పలుకూరు, కనుమల చెరువు, సరికొండపాలెం, వడ్డెంగుంట, పేరూరిపాడు తదితర గ్రామాలకు చెందిన రైతుల నుండి ఇప్పటి వరకు 3500 క్వింటాళ్లు కొనుగోలు చేసినట్లు వివరించారు. నిబంధన ప్రకారం 17శాతం తేమతో కొనుగోలు చేస్తామని వివరించారు. లారీల కొరత సమస్య అధిగమించడం కోసం రైతుల ట్రాక్టర్లకు జి.పి.ఎస్ ఏర్పాటు చేయడంతో నేరుగా రైతులు ధాన్యం తరలించవచ్చని వివరించారు.

కృష్ణవేణి విభాగాధిపతికి డాక్టరేట్

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కృష్ణవేణి డిగ్రీ అటానమస్ కళాశాల కంప్యూటర్ విభాగాధిపతి నాతాని సురేఖకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. ఇంటెలిజెంట్ పార్కిన్‌సన్స్ డిసీజ్ డయాగ్నసిస్ బై యూజింగ్ మల్టీమోడల్ డేటా అండ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్స్ అనే అంశంపై ప్రొఫెసర్ ఆర్.శివరామప్రసాద్ మార్గదర్శనంలో పరిశోధన పత్రాన్ని సమర్పించారు. పరిశీలకుల సిఫారసు మేరకు విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను అందజేసింది. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

న్యాయవాదులు విధులకు గైర్హాజరు

నరసరావుపేట లీగల్, న్యూస్‌టుడే: స్థానిక న్యాయవాద సంఘ కార్యదర్శి శ్రీరామినేని ప్రసాద్‌ను తెదేపా అధికార ప్రతినిధి చల్లా సుబ్బారావు అసభ్య పదజాలంతో దూషించటాన్ని నిరసిస్తూ న్యాయవాదులు మంగళవారం విధులకు గైర్హాజరయ్యారు. దూషణపై వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై వన్‌టౌన్ సీఐ ఫిరోజ్‌ను వివరణ అడగ్గా ఫిర్యాదుపై కేసు నమోదుకు న్యాయాధికారి అనుమతి కోరనున్నామన్నారు.

సాగు.. పశుపోషణతో రైతులకు ఆదాయం

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : ఒకే వ్యవసాయ యూనిట్‌లో పంటల సాగు, పశుపోషణ, కోళ్లు, చేపలు, తేనెటీగల పెంపకం, వర్మీ కంపోస్టు తయారీ వంటి వ్యవసాయ కార్యకలాపాలను చేపట్టడం ద్వారా రైతు ఆదాయం పెరుగుతుందని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమలకుమారి అన్నారు. నాదెండ్ల మండలం ఇర్లపాడులో సమగ్ర వ్యవసాయ విధానంపై మంగళవారం రెండోరోజు రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రసాయనాల వినియోగం తగ్గించి భూసారం పెంపొందించడంలో ప్రకృతి వ్యవసాయం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. శిక్షణ కేంద్రం వ్యవసాయాధికారి అరుణ మాట్లాడుతూ సేంద్రియ పద్ధతుల్లో భూసారం పెంచుకోవాలంటే పచ్చి రొట్ట పైర్లను సాగుచేయాలని, పంట అవశేషాలను కాల్చకుండా కుళ్లబెట్టాలని సూచించారు.

వేప కషాయంతో శనగపచ్చ నివారణ

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : శనగలో శనగపచ్చ పురుగు ఆశించే అవకాశం ఉన్నందున నివారణకు ఐదుశాతం వేపగింజల కషాయం పిచికారీ చేసుకుని పురుగు ఉద్ధృతిని నియంత్రించుకోవచ్చునని మండల వ్యవసాయాధికారి సరిత రైతులకు సూచించారు. మండలంలో మిట్టపాలెం, నాగభైరువారిపాలెం గ్రామాల్లో క్షేత్రస్థాయిలో శనగ పంటను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. పచ్చ రబ్బరు పురుగు నివారణకు ముందస్తు చర్యగా పంట వేసిన 15 రోజులకు వేపనూనె 5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు.

రైతు దేశానికి వెన్నెముక

నూజండ్ల, న్యూస్‌టుడే: రైతు దేశానికి వెన్నెముక అని ప్రధానోపాధ్యాయుడు గంటా నాగేశ్వరరావు అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా పెద్దవరం పాఠశాలలో విద్యార్థులు నృత్య ప్రదర్శన నిర్వహించారు. మాజీ ప్రధాని చరణ్‌సింగ్ జయంతిని రైతు దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందని వివరించారు. మహిళా రైతులకు దుస్తులు అందించి సన్మానించారు. రైతుల వేషధారణలో విద్యార్థులు అలరించారు.

నీటి వృథా అరికట్టేదెవరు?

చిలకలూరిపేట పట్టణంలో అర్బన్ పోలీసుస్టేషన్ ఎదురు బజారులో సాయిబాబా గుడి వద్ద తాగునీటి పైపులైన్ లీకై నీరు వృథాగా రోడ్డుపై పారుతూ సమీప మురుగు కాలువలో కలుస్తోంది. ప్రజాధనం వెచ్చించి నీటిని శుభ్రం చేసి సరఫరా చేస్తుంటే అవి ప్రజలకు చేరకుండా నేలపాలవుతున్నాయి. దీంతో రాకపోకలకు కూడా ఇబ్బందిగా మారింది. సమస్యను పురపాలక సంఘ ఏఈ మణికుమార్ దృష్టికి తీసుకెళ్లగా లీకును పరిశీలించి వెంటనే పైపులైన్ మరమ్మతులు చేయిస్తామని చెప్పారు.

- న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

ఒరిగి వణికిస్తోంది



గుంటూరు - కర్నూలు జాతీయ రహదారిపై నరసరావుపేట బాలాజీ స్టీల్స్ సమీపంలో ఓ విద్యుత్తు స్తంభం పక్కకు ఒరిగి ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. అది కూలి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహన చోదకులు, స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై విద్యుత్తు శాఖ ఏఈ ఆనందయ్య వద్ద ప్రస్తావించగా ఆ ప్రాంతాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే కొత్త స్తంభం ఏర్పాటు చేస్తామన్నారు.

- న్యూస్‌టుడే, నరసరావుపేట టౌన్

స్వాముల సంతృప్తే ధ్యేయంగా..!

బొప్పూడి, మురికిపూడి (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే

23 ఏళ్లుగా సద్ది వితరణ

మండలంలో ప్రతి ఏటా అయ్యప్ప తదితర దీక్షలు స్వీకరించిన స్వాములకు బొప్పూడి ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ చేస్తున్నారు. ఏటా రెండు నెలల పాటు ఇది మహా యజ్ఞంలా కొనసాగుతోంది. ఈ ఏడాది అక్టోబరు 22న ప్రారంభమైన ఈ కార్యక్రమం వచ్చే నెల మొదటి వారంతో ముగియనుంది. ప్రతిరోజు సుమారు 2వేల మంది దీక్షాపరులకు ఇక్కడ సద్ది అందజేస్తారు. స్వాములకు ఇబ్బంది కలగకుండా అన్నప్రసాదం అందించే లక్ష్యంతో 23 ఏళ్ల క్రితం అప్పటి ఆలయ ప్రధాన అర్చకుడు మురికిపూడి సత్యనారాయణాచార్యులు చేతుల మీదుగా ఈ కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. ఆలయం వద్ద అయ్యప్పపీఠం ఏర్పాటు చేసి దాతలు, భక్తుల సహకారంతో ప్రత్యేక పూజలతో పాటు అన్నప్రసాద వితరణ చేస్తున్నారు. అయ్యప్ప సేవా సంఘం పేరుతో కమిటీని ఏర్పాటు చేసుకుని గురుస్వామి, మాజీ సర్పంచి పూసల హరిబాబు, ఆలయ అర్చకులు దివి పవనాచార్యులు, కరణం రంగారావు, మందపల్లి శేషయ్య, యర్రం లక్ష్మారెడ్డి, ఆలయ కమిటీ ఛైర్మన్ గుంటు కోటేశ్వరరావు తదితరుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతోంది.

బొప్పూడి ఆలయంలో అన్నప్రసాదం స్వీకరిస్తున్న స్వాములు

దిండిగల్‌లో ప్రేరణ పొంది.. : 23ఏళ్ల క్రితం శబరిమలకు వెళ్తున్న సమయంలో దిండిగల్ వద్ద భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్న విషయం గమనించాం. బొప్పూడి ఆలయంలో అన్నదానం ఏర్పాటు చేస్తే ఈ మార్గంలో శబరిమల వెళ్లే మాలధారులకు ఇబ్బందులు తొలగించినట్లు అవుతుందని భావించి సద్ది వితరణ ప్రారంభించాం. దాతల సహకారంతో నిరాటంకంగా సాగుతోంది.

- **పూసల హరిబాబు, గురుస్వామి, మాజీ సర్పంచి**

ఆశయాన్ని కొనసాగిస్తాం : శబరిమల వెళ్లే ఎంతో మంది భక్తులు ఆలయం వద్ద ఆగి సద్ది తీసుకుని సంతృప్తిగా వెళ్తుంటే ఎంతో సంతోషంగా ఉంటుంది. చిలకలూరిపేట, మార్టూరు పరిసర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు ఇక్కడ అన్న ప్రసాద వితరణ ప్రారంభమైన తర్వాత మాల ధరిస్తారు. మురికిపూడి సత్యనారాయణాచార్యులు ప్రారంభించిన ఈ మహా యజ్ఞాన్ని ఆయన లేకున్నా కొనసాగిస్తాం, ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. - **దివి పవనాచార్యులు, ఆలయ అర్చకుడు**

విధి నిర్వహణలో ఒప్పంద ఉద్యోగి మృతి

ఈవో వేధింపులే కారణమని బంధువుల ఆందోళన

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కోటప్పకొండపై త్రికోటేశ్వరస్వామి దేవస్థానంలో ఒప్పంద ఉద్యోగి చిరుమెళ్ల నాసరయ్య (38) మంగళవారం మృతి చెందారు. దేవస్థానం సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం ఆలయంలో కార్తికమాస పరోక్ష పథకం భక్తులకు పంపే ప్రసాదాన్ని ప్యాకింగ్ చేసే పనిలో ఉండగా అకస్మాత్తుగా గుండెనొప్పితో పడిపోయాడు. దీంతో దేవస్థానం సిబ్బంది హుటాహుటిన కోటప్పకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారు. కాగా ఈవో వేధింపుల కారణంగా మృతి చెందినట్లుగా అతని బంధువులు ఆరోపిస్తూ వైద్యశాల వద్ద ఆందోళన చేపట్టారు. విధులు సక్రమంగా చేయడం లేదని వారం క్రితం అతనికి ఈవో నోటీసు ఇచ్చారని చెబుతున్నారు. ఈ కారణంగా ఉద్యోగి ఆందోళనలో ఉన్నట్లు మృతుడి భార్య విలేకరులకు వివరించారు. ఎమ్మెల్యే అరవిందబాబు వైద్యశాలకు వచ్చి మృతదేహాన్ని పరిశీలించారు.

వేర్వేరు ప్రమాదాల్లో నలుగురికి గాయాలు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: రెండు చోట్ల ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనల్లో నలుగురికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వినుకొండ పట్టణానికి చెందిన షేక్ అబ్దుల్‌వలి, జాకీ షరీఫ్ వినుకొండ నుండి మార్కాపురం వైపు వెళ్తున్నారు. చీకటీగలపాలెంకు చెందిన షేక్ మౌలాలి స్వగ్రామం నుండి వినుకొండ వైపు వస్తున్నారు. వీరి వాహనాలు ఎస్.ఎస్.దాబా వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో ముగ్గురికీ తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వినుకొండలోని ప్రైవేటు వైద్యశాలకు, వైద్యుల సూచనల మేరకు మౌలాలిని గుంటూరు తరలించారు. కేసు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

★ శావల్యాపురం మండలం కొత్తలూరుకు చెందిన గాలి అబ్రహాం వెంకుపాలెంలో కుమార్తె వద్దకు వచ్చి ద్విచక్ర వాహనంపై స్వగ్రామం వెళ్తుండగా ద్వారకానగర్ పెట్రోల్ బంకు సమీపంలో బొల్లాపల్లి మండలం వెల్లటూరుకు చెందిన ముగ్గురు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వెళ్తూ ఇతని వాహనాన్ని ఢీకొన్నారు. దీంతో అబ్రహాంకు తీవ్ర గాయాలు కాగా వెల్లటూరుకు చెందిన వారికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతున్నాడు. దీనిపై ఎలాంటి కేసు నమోదు కాలేదని పోలీసులు తెలిపారు.

జూదరుల పట్టివేత

యడ్లపాడు, న్యూస్‌టుడే: కొండవీడు రిజర్వు ఫారెస్టులో జూదం ఆడుతున్న వారిని పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. ఏడుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.16,800 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివరామకృష్ణ తెలిపారు.

(c) eenadu

సత్తెనపల్లి
• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

నేడు గిరిజన పాఠశాల భవనాలకు భూమిపూజ

రెంటచింతల, న్యూస్‌టుడే: మిట్టగుడిపాడు సమీపంలో 5 ఎకరాల విస్తీర్ణంలో గిరిజన గురుకుల పాఠశాల భవనాల నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించనున్నట్లు డీఈఈ రియాజ్ తెలిపారు. 'అక్షరం పడక చదువు' శీర్షిక 'ఈనాడు'లో కథనం వెలువడిన విషయం తెలిసిందే. స్పందించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి స్థల సేకరణకు రెవెన్యూ అధికారులకు లేఖ రాశారు. మిట్టగుడిపాడు సమీపంలో అయిదెకరాల ప్రభుత్వ భూమిని గిరిజన శాఖకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు. తొలి విడతగా రూ.4.23 కోట్లు మంజూరు చేశారు. దీంతో భవన నిర్మాణానికి మార్గం సుగమం అయింది. ఎమ్మెల్యేతో పాటు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు భూమిపూజకు హాజరుకానున్నట్లు డీఈఈ పేర్కొన్నారు.

రక్తదాన శిబిరం నిర్వహణ బాగు

కారంపూడి, న్యూస్‌టుడే: రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన కారంపూడి తహసీల్దార్ వెంకటేశ్వరనాయక్‌ను కలెక్టర్ కృతికా శుక్లా అభినందించారు. నరసరావుపేటలోని కలెక్టర్ కార్యాలయంలో తహసీల్దార్‌కు అభినందన కార్యక్రమం నిర్వహించి, ప్రశంసా పత్రాన్ని అందించారు. తహసీల్దార్‌ను పలువురు అభినందించారు.

తహసీల్దారుకు ప్రశంసా పత్రం అందిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? అచ్చంపేట పంచాయతీ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు 8 నెలలుగా వేతనాలు లేక ఇబ్బంది పడుతున్నారు. - **పారిశుద్ధ్య సిబ్బంది**
✔ 20 రోజుల కిందట బిల్లులు పంపాం. త్వరలో వస్తాయి చూస్తాం. - **ప్రసాద్, పంచాయతీ కార్యాలయం ఇన్‌ఛార్జి - న్యూస్‌టుడే, అచ్చంపేట**

చెత్త తొలగింపు

స్పందనకు వందనం

అమరావతి: లేమల్లె గ్రామ పంచాయతీ నుంచి కర్లపూడి వెళ్లే మార్గంలో ఆర్‌అండ్‌బీ రహదారి, రిజర్వు ఫారెస్టు మధ్య స్థలం చెత్త చెదారంతో నిండి దుర్వాసన వస్తోందని స్థానికులు 'మేమున్నాం మీకుతోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై వార్త ప్రచురించగా అధికారులు స్పందించారు. కార్యదర్శి బి.రమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది స్థలాన్ని శుభ్రం చేయించి, బ్లీచింగ్ చల్లించారు.

కదలిక లేని ప్రతిపాదనలు!

సాగర్ పర్యాటకాభివృద్ధిపై నిర్లక్ష్యం

విజయపురిసౌత్, మాచర్ల, న్యూస్‌టుడే

పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ అభివృద్ధి ప్రతిపాదనలతో సరిపెడుతున్నారు. పాలక ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు మూటగట్టుకుంటున్నాయి. జపాన్ తదితర బౌద్ధ దేశాల ఆర్థిక సహకారంతో రూ.కోట్ల వ్యయంతో టూరిస్టు కాంప్లెక్సు నిర్మాణం చేయాలనే ప్రతిపాదనలకు కదలిక లేదు. జలాశయంలో జలక్రీడల ఏర్పాటు గురించి ప్రకటనలకే పరిమితం అయ్యాయి. 1981లో ప్రారంభించిన బుద్ధజ్యోతి పథకం అర్ధాంతరంగా నిలిచిపోయింది. సాగర్ వద్ద బుద్ధవిగ్రహం, టైగర్‌వ్యాలీ బొటానికల్ గార్డెన్‌గా అభివృద్ధి చేయడం, దక్షిణ విజయపురిలో ల్యాండ్‌స్కేప్ గార్డెన్, లోటస్ గార్డెన్, జలాశయం మధ్యలోని సింహగిరి కొండను ఆకర్షణీయంగా రూపొందించడం ఈ పథకంలో భాగం. కేంద్ర ప్రభుత్వాన్ని నిధుల కోసం రెండు దశాబ్దాలుగా కోరుతున్నా స్పందన లేదు.

లాంచీ స్టేషన్

రోప్‌వే ఏమైందో.. నాగార్జునకొండకు వెళ్లే యాత్రికుల కోసం రోప్‌వే ప్రతిపాదన కూడా అటకెక్కింది, మరుగునపడింది. చిల్డ్రన్ ట్రైన్‌ను విస్మరించారు. సాగర్-శ్రీశైలం మధ్య లాంచీ ప్రయాణం పెద్ద ఆకర్షణగా ఉన్నా, ఇందుకు యాత్రికులు నోచుకోవడం లేదు. ఈ విహారయాత్ర కూడా అందని ద్రాక్షలా మారింది. గతేడాది తెలంగాణ పర్యాటకశాఖ సాగర్ నుంచి శ్రీశైలానికి ప్రతి శనివారం లాంచీని నడిపింది. ఈ ఏడాదైనా శ్రీశైలానికి లాంచీని నడపాలని పర్యాటకులు కోరుతున్నారు.

★ నాగార్జునసాగర్ ప్రకృతి అందాలకు నిలయం. ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తే ఆదాయంతోపాటు ఆహ్లాదం పంచుతుంది. దీన్ని తీర్చిదిద్దితే మరో సూర్యలంకలా మారుతుంది. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని యాత్రికులు కోరుతున్నారు.

హోంగార్డు సేవలు అభినందనీయం

పెదకూరపాడు, న్యూస్‌టుడే: హోంగార్డు శ్రీధర్ సేవలు అభినందనీయమని డీఎస్పీ హనుమంతరావు అన్నారు. మంగళవారం పెదకూరపాడు పోలీస్‌స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. విధి నిర్వహణలో అంకితభావం కనబరిచిన హోంగార్డుకు క్రోసూరు సీఐ సురేష్‌తో కలిసి జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఎస్సైలు గిరిబాబు, అల్లారెడ్డి పాల్గొన్నారు.

శ్రీధర్‌కు జ్ఞాపిక అందిస్తున్న డీఎస్పీ హనుమంతరావు

ప్రజల భద్రతకు ప్రాధాన్యం.. బెల్లంకొండ, న్యూస్‌టుడే: మండలంలో పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించాలని, స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని సత్తెనపల్లి డీఎస్పీ హనుమంతరావు అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. స్టేషన్‌లోని పలు రికార్డులు పరిశీలించారు. సిబ్బంది పనితీరు, పరిపాలనా విధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర నియంత్రణ, ప్రజా భద్రతకు ప్రాధాన్యత ఇవాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చూడాలని సూచించారు.

మమతానురాగాలకు ప్రతిరూపం

★ 25న తాళ్లచెరువు చర్చి తిరునాళ్ల

తాళ్లచెరువు(అచ్చంపేట), న్యూస్‌టుడే: మమతానురాగాలకు ప్రతిరూపం అచ్చంపేట మండలం తాళ్లచెరువు బాలయేసు చర్చి. ఏటా క్రిస్మస్ రోజు (డిసెంబరు 25) తిరునాళ్ల నిర్వహిస్తున్నారు. 150 ఏళ్ల కిందట అటవీ ప్రాంతంగా ఉన్న తాళ్లచెరువులో హాలెండ్‌కు చెందిన ఫాదర్ అరుళానందస్వామి సిరిపురం విచారణలో పనిచేస్తూ వివిధ గ్రామాలకు చెందిన ఆర్‌సీఎం విశ్వాసులతో గ్రామాన్ని నిర్మించారు. 1950లో బాలయేసు చర్చిని నిర్మించారు. గతేడాది వజ్రోత్సవం నిర్వహించారు. జిల్లాలోని ఆర్‌సీఎం చర్చిల్లో ఇది ఒకటి. ఇటీవల రూ.2.50 కోట్లతో ఆధునికీకరించారు. గ్రామం నుంచి 25 మంది ఫాదర్లు, 50 మంది మఠకన్యలు వివిధ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక సేవలో ఉన్నారు.

బాలయేసు చర్చి

★ గత పదిరోజుల నుంచి క్రిస్మస్ పండగ పురస్కరించుకుని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 24న అర్ధరాత్రి ప్రత్యేక పూజ, 25న ఉదయం బిషప్ చిన్నాబత్తిన భాగ్యయ్య ఆధ్వర్యంలో దివ్యబలి పూజ కార్యక్రమం నిర్వహిస్తారు. 26న వివిధ ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు విచారణ గురువు తుమ్మా మర్రెడ్డి వివరించారు.

ప్రతిభ చూపి.. ప్రశంస పొంది

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని తిరుమల ఆక్స్‌ఫర్డు కళాశాల, పాఠశాల, జూలకల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తిరుమల ఆక్స్‌ఫర్డు పాఠశాలలో కె.విష్ణునాయక్, ఎన్.వి.వెంకట్, డి.సోమశేఖరరెడ్డి ప్రతిభ కనబరిచారు. ఇన్‌ఛార్జి జి.శ్రీనివాసరావు నుంచి బహుమతులు అందుకున్నారు. తిరుమల ఆక్స్‌ఫర్డు కళాశాలలో ఎస్.కె.హజరా, వి.అనూష, ఆర్.వైష్ణవి ప్రతిభ చాటి, ప్రిన్సిపల్ పి.పణికుమార్ నుంచి బహుమతులు స్వీకరించారు. జూలకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జి.సాయికిషోర్, ఆర్.మహిత, ఎస్.కె.నజ్మా వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రధానోపాధ్యాయుడు సుబ్బరామయ్య విజేతలకు బహుమతులు అందజేశారు.

తిరుమల ఆక్స్‌ఫర్డు పాఠశాలలో విజేతలు, ఉపాధ్యాయులు

తిరుమల ఆక్స్‌ఫర్డు కళాశాలలో..

జూలకల్లు పాఠశాలలో..

పీవీ ఆర్థిక సంస్కరణలు భేష్

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అమల్లోకి తెచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశాభివృద్ధికి కీలకంగా మారాయని బ్రాహ్మణ సంఘాల నాయకులు అన్నారు. పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులోని పీవీ నరసింహారావు విగ్రహం వద్ద మంగళవారం ఆయన వర్ధంతి నిర్వహించారు. నాయకులు రాజశేఖర్‌శర్మ, సత్యనారాయణ, మారుతి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఖోఖో జట్టుకు ఎంపిక

కారంపూడి: ఉమ్మడి గుంటూరు జిల్లా సీనియర్ ఖోఖో జట్టుకు ఒప్పిచర్ల ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు శౌరిబాబు తెలిపారు. నకరికల్లులో బాలికలు, బాలుర జట్లను ఎంపిక చేశారు. ఇందులో 9వ తరగతి విద్యార్థిని శివమణి, 8వ తరగతి చదువుతున్న కళ్యాణి ఎంపికయ్యారన్నారు.

25న వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: ఈనెల 25న రాజధాని అమరావతిలో మాజీ ప్రధాని వాజ్‌పేయీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నట్లు భాజపా నాయకుడు శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం మాచర్లలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

రూ.1.52 లక్షల ఎరువులు సీజ్

బెల్లంకొండ: మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను మంగళవారం ఏవో అరుణకుమారి తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని రూ.1,52,400 విలువైన 6.4 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలను నిలిపేశారు.

క్రిస్మస్, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో...
లక్ష్మీ మౌర్య ఫ్యామిలీ రెస్టారెంట్ A/c
పాత విజయబ్యాంక్ ప్రక్కన, NTR భవన్ రోడ్, సత్తెనపల్లి

హోటల్ రంగంలో గత 25 సం॥ అనుభవంతో
రుచికి, నాణ్యతకు పరిశుభ్రతకు పేరుగాంచిన
లక్ష్మీ మౌర్య ఫ్యామిలీ రెస్టారెంట్
సరికొత్తగా ది: 23-12-2025వ తేదిన
శ్రీ దరువూరి నాగేశ్వరరావు గారు
శ్రీ యెల్లినేడి రామస్వామి గారు,
ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా ధన్యవాదములు,
విచ్చేసిన అతిథులకు, ఆత్మీయులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ...
మౌర్య వెంకటేశ్వరరావు, మౌర్య దీపక్

పన్ను బకాయిలు వసూలు చేయండి

దుర్గి, న్యూస్‌టుడే: మండలంలో ఇంటి పన్ను బకాయిలు నెలాఖరులోగా రాబట్టాలని డివిజనల్ పంచాయతీ అధికారి డీజీ నాయక్ పంచాయతీ కార్యదర్శులు సూచించారు. ఇటీవల జరిగిన సమావేశంలో కలెక్టరు, డీపీవోలు ఇంటి పన్ను వసూళ్లలో దుర్గి మండలం వెనుకబడి ఉందని గుర్తు చేశారన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉప ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. స్వామిత్వ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవో సుగుణ, ఏవో శివప్రసాదు, ఉప ఎంపీడీవోలు పురుషోత్తమ రాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

28న యూటీఎఫ్ సమావేశం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: వినుకొండలో ఈనెల 28న జరిగే యూటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని మండల శాఖ అధ్యక్షుడు మరియదాసు, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మన్నెం పుల్లారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికలను నాయకులు ఆవిష్కరించారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు ఖాసింపీరా, పూర్వ ప్రధాన కార్యదర్శి విజయసారథి తదితరులు పాల్గొన్నారు.

27న రగ్బీ జిల్లా జట్ల ఎంపిక

సత్తెనపల్లి: జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 27న అచ్చంపేటలోని ఏపీ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో సబ్ జూనియర్ బాలబాలికల జిల్లా జట్ల ఎంపికలు జరుగుతాయని అసోసియేషన్ కార్యదర్శి డానియేలు తెలిపారు. 2010-12 మధ్య జన్మించిన వారు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు చరవాణి నంబరు 9182774886లో సంప్రదించాలని కోరారు.

ధనుర్మాస పూజలు

దాచేపల్లి: స్థానిక లక్ష్మీ రంగనాయకస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నిత్యం నగర సంకీర్తన సభ్యులు పురవీధుల్లో నారాయణ నామ స్మరణతో భజనలు చేస్తున్నారు.

తాడేపల్లిలో సత్తెనపల్లి వైకాపా పంచాయితీ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: సత్తెనపల్లి వైకాపా నాయకుల పంచాయితీ తాడేపల్లికి చేరింది. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుధీర్ భార్గవరెడ్డి నాయకత్వంపై నిరసన తెలియజేస్తున్న నాయకులందరూ మంగళవారం మూకుమ్మడిగా తాడేపల్లి బయలుదేరి వెళ్లారు. మర్రి సుబ్బారెడ్డిని సస్పెండ్ చేస్తూ పార్టీ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, పార్టీపరంగా తమకు సరైన గౌరవం దక్కేలా చూడాలని వైకాపా రీజనల్ ఇన్‌ఛార్జి వైవీ సుబ్బారెడ్డిని వారు కోరినట్లు తెలిసింది. అసంతృప్తిగా ఉన్న నాయకులతో మాజీ మంత్రి అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైకాపా సత్తెనపల్లి ఇన్‌ఛార్జి సుధీర్ భార్గవరెడ్డి సమక్షంలో వైవీ సుబ్బారెడ్డి మాట్లాడారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా 1)శ్రీమతి కుర్రా పద్మావతి, భర్త. వెంకటపతి, 2) శ్రీమతి మన్నవ సత్యవతి, భర్త. (లేటు)మల్లేశ్వరరావు, నివాసం:పెదమద్దూరు గ్రామం, అమరావతి(మం), గుంటూరు జిల్లా గారి సూచనలమేరకు సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, గుంటూరు జిల్లా అమరావతి(మం), పెదమద్దూరు గ్రామ పరిధి లోని సర్వే నెం.134/ఎలలో కల ఈ క్రింది దిగువ షెడ్యూలు దాఖలా భూమికి నా క్లయింటు యజమాని అయివున్నారు. అట్టి భూమిపై లేటు ప్రత్తిపాటి వెంకటేశ్వర్లు మరియు వారి వారసులు అక్రమంగా కాజేయుటకు ప్రయత్నించగా వారిపై నాక్లయింట్స్ శ్రీయుత 2వ అదనపు జిల్లా జడ్జి కోర్టు గుంటూరు నందు దావా ఓ.యస్. 14/2018గా టైటిల్ డిక్లరేషన్ దావా దాఖలుచేసి యున్నారు. పై దావా ఇంకా విచారణలో ఉన్నది. పై దావా పూర్తి అయ్యే వరకు షెడ్యూలు భూమిని ఏవిధమైన అన్యాక్రాంతం చేయుటకు వీలులేదు, అయిననూ ఎవరైననూ షెడ్యూలు దాఖలా భూమి విషయంలో ఎటువంటి అగ్రిమెంట్లు కుదుర్చుకున్ననూ అవి శ్రీయత కోర్టు వారి ఉత్తర్వులపై ఆధారపడి యున్నవి.

షెడ్యూలు: గుంటూరు జిల్లా, అమరావతి(మం), పెదమద్దూరు గ్రామ డి.నెం.134/ఎ వ్యవసాయ భూమి మొత్తములో ఉత్తరపుదరి య.1.71 శెంట్లు భూమి. కావున గమనించగలరు.

విజయకృష్ణ బొడ్డపాటి, న్యాయవాది
గుంటూరు. సెల్: 9948606341

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు (1) షేక్ షైజున్నిసా, భర్త: లేట్ మొహియుద్దీన్, వయస్సు: 38 సంవత్సరములు, వృత్తి: గృహిణి, (2) షేక్ నస్రీన్, తండ్రి: లేట్ మొహియుద్దీన్, వయస్సు: 18 సంవత్సరములు, వీరి ఇరువురి నివాసము ఇం.నెం. 18-1250, అశోకనగర్, మిర్యాలగూడ పట్టణం, నల్లగొండ జిల్లా, గారి సూచనల మేరకు ఈ దిగువ ప్రకటన జారీ చేయనైనది.

ఈ దిగువ షెడ్యూల్‌లో చూపినట్టి స్థిరాస్తిని నా క్లయింటు యొక్క భర్త (లేట్ మొహినుద్దీన్) మరియు, నా క్లయింటు మామ గారి ఉమ్మడి కుటుంబపు అస్తులు సదరు ఆస్తులలో నా క్లయింటుకు అవిభక్త వాటా కలదు.

నా క్లయింటు నెం.1 యొక్క మామగారు తండా అబ్దుల్ రసూల్ అతనికి ముగ్గురు కుమారులు (1) లేట్ సలీం, (2) మాబు, (3) లేట్ మొహినుద్దీన్ సదరు సలీం వారసులు జానమ్మ భార్య సాదిక్ కుమారుడు సదరు మొహినుద్దీన్ వారసులు నా క్లయింట్లు.

తేది: 03-01-2024 సదరు ఉమ్మడి కుటుంబం సభ్యులు అనగా అబ్దుల్ రసూల్, సాధిక్, మాబు, నస్రీన్ (నా క్లయింట్స్)ల మధ్య సదరు ఉమ్మడి కుటుంబపు ఆస్తుల గురించి ఫ్యామిలీ సెటిల్మెంట్ ఒప్పందము జరిగినది. సదరు ఒప్పందము ప్రకారము ఈ దిగువ పేర్కొన్న షెడ్యూల్ ఆస్తులలో నా క్లయింటుకు అవిభక్త వాటా కలదు. సదరు ఫ్యామిలీ సెటిల్మెంట్‌ను అమలు చేయకుండా, సదరు అబ్దుల్ రసూల్, మాబు, సాదిక్ వగైరాలు వివిధ కారణాలతో జాప్యం చేస్తున్నారు. సదరు ఆస్తులను ఇతరులకు విక్రయించాలని ప్రయత్నం చేస్తున్నారని నా క్లయింటు దృష్టికి వచ్చినది. సదరు ఆస్తులతో పైన పేర్కొన్న వ్యక్తులకు ఎటువంటి లావాదేవీలు జరపరాదని, ఇందులకు భిన్నముగా ఎవరైనా వ్యవహరించినచో వారిపై నా క్లయింటు తీసుకోబోయే చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు. మరియు సదరు ఆస్తులపై అట్టి వారికి ఎటువంటి హక్కులు సంక్రమించబోవని తెలియజేయనైనది.

షెడ్యూల్:
పల్నాడు జిల్లా, దాచేపల్లి మండలం, పొందుగల గ్రామ శివారులోని భూమి విస్తీర్ణము ఎ. 3.83 సెంట్లు, సర్వే నెంబరు: 530 (2) వాడపల్లి గ్రామ శివారులోని దామరచర్ల మండలం, నల్లగొండ జిల్లాలోని గృహము గల ధాని ఇంటి నెం. 1-317 (ముస్లిం బజారు లోనిది) మరియు సదరు ఇంటి వెనక వైపున ఉన్న ఖాళీ స్థలము.

తేది: 22-12-2025 ఇట్లు: సం/-
స్థలము: మిర్యాలగూడ.
(గౌరు భానుతేజ) అడ్వకేట్
ఇంటి నెం. 26-85,
మెయిన్ బజార్, మిర్యాలగూడ.
సెల్: 94413 21365

ఏసు మార్గంలో పయనిద్దాం

పలు విద్యాలయాలు, కార్యాలయాల్లో మంగళవారం సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రదర్శనలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. అధికారులు, నాయకులు కేకులు కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. మత బోధకులు పండగ సారాంశం తెలియజేశారు.

- న్యూస్‌టుడే, బృందం

సత్తెనపల్లి విద్యాకేంద్రం కళాశాలలో క్రీస్తు జననంపై నాటిక ప్రదర్శన

గురజాలలో కేకు కోస్తున్న న్యాయమూర్తులు

సత్తెనపల్లి ప్రగతి శ్రీవైష్ణవి కళాశాలలో..

క్రోసూరు పోలీసు స్టేషన్‌లో..

పిడుగురాళ్ల విద్యుత్తు సబ్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఈఈ సింగయ్య

మాచవరంలో కేకు కోస్తున్న ఎంపీపీ అంజమ్మ

రెంటచింతల ఫాతిమాలో చిన్నారుల నృత్యాలు

స్వాతంత్ర్య పోరాటంలో సీపీఐ పాత్ర కీలకం

అమరావతి, న్యూస్‌టుడే: దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో సీపీఐ కీలక భూమిక పోషించిందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ అన్నారు. సీపీఐకి వందేళ్లు నిండిన సందర్భంగా అమరావతిలో మంగళవారం ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద పార్టీ జెండాను నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. మండల పార్టీ కార్యదర్శి చెన్నకేశవరావు, ముని, యుగంధర్, మల్లేశ్వరి, జోజి, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో ప్రదర్శన

పవన్ కల్యాణ్ నిర్ణయం ప్రశంసనీయం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టుకు అమరజీవి జలధారగా నామకరణ చేయడం, పోలవరం ప్రాజెక్టుకు పొట్టి శ్రీరాములు పేరు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రతిపాదించడం ప్రశంసనీయమని ఆర్యవైశ్య సంఘాల నాయకులు తెలిపారు. పట్టణంలోని వాసవి అమ్మవారి కల్యాణ మండపంలో మంగళవారం అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కూటమి ప్రభుత్వం అమరజీవి త్యాగాన్ని భావితరాలు గుర్తుంచుకునేలా మంచి నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ కాశీవిశ్వనాథం, ఆర్యవైశ్య సంఘాల నాయకులు కొండలు, శ్రీనివాసరావు, బాలసుబ్రహ్మణ్యం, కల్యాణ్, రామమోహనరావు, రామకోటేశ్వరరావు, వెంకటరమణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘాల నాయకులు

నమో వేంకటేశాయ

సత్తెనపల్లి: స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారు ముకుంద అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వడ్డవల్లిలోని ఆలయంలో శ్రీవారు దశావతారంలో పూజలు అందుకున్నారు. పెద్దసంఖ్యలో భక్తులు పూజలు నిర్వహించారు.

శ్రీవారు

హార్దిక శుభాకాంక్షలు

శ్రీ చిన్ని వెంకటేశ్వరరావు (కొండలు) గారు
మాకు అత్యంత ఆత్మీయులు, సన్నిహితులు మా ప్రియమిత్రుడు
శ్రీ చిన్ని వెంకటేశ్వరరావు గారు ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌గా ఎంపికైన శుభసందర్భముగా వారికి మా హార్దిక శుభాకాంక్షలు...
బళ్ళారి ముక్కంటి
పి.జి.యు సత్యనారాయణ
డి.యు.సురేష్
కొత్త సుబ్బారావు
ఎమ్.వి.రామచంద్రరావు
జె.రాఘవరావు
గుడిపాటి శ్రీనివాసరావు
గుండా లింగయ్య
పచ్చ రమేష్
బి.వి.యస్ గణేష్
ఆకుల పిచ్చయ్య గుప్తా
కామిశెట్టి శ్రీనివాసరావు
కొత్త శ్రీనివాసరావు

శుభాకాంక్షలు

శ్రీ చిన్ని వెంకటేశ్వరరావు (కొండలు) గారు
స్నేహశీలి, సహృదయులు, మా అందరి ఆత్మీయులు
శ్రీ చిన్ని వెంకటేశ్వరరావు గారు
ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌గా ఎంపికైన శుభసందర్భంగా వారికి మా హార్దిక శుభాకాంక్షలు.
జె.ఎస్.శంకర్
కొత్త నరసింహారావు
జి.వి.మల్లిఖార్జునరావు
మాశెట్టి సుదర్శనరావు
మాశెట్టి శ్రీనివాసరావు
మాశెట్టి శివకుమార్
జెడ్డా అంజిరెడ్డి
ఎల్.వి.చంద్రారెడ్డి
ఆత్మకూరు అప్పారావు
ఆత్మకూరు నారాయణ
గుండా మురళీ
కొత్త సత్యనారాయణ
వెంపాటి అనిల్‌కుమార్
విడేల చెన్నకేశవరావు

(c) eenadu

జ్ఞానానికి ఓ ఇల్లు



తన ఇంట్లోని పుస్తకాల అర వద్ద నాలుగెస్సల రాజు

అక్కడ అడుగు పెట్టగానే పుస్తకాల సువాసన వెదజల్లుతుంది.. ఏ ర్యాక్ చూసినా.. ఏ కప్‌బోర్డు వైపునకు వెళ్లినా డజన్లకొద్దీ దర్శనమిస్తాయి. వందేళ్ల నాటి రచనలు, వివిధ భాషలకు చెందిన నవలలు, పిల్లలు, యువతలో ఆలోచన రేకెత్తించే ఇతిహాసాలు కనిపిస్తాయి. అలాగని అదేదో గ్రంథాలయం కాదండోయ్. ఓ న్యాయవాది ఇల్లు. మరిదంతా ఏంటి, ఎక్కడని అనుకుంటున్నారా.. భావితరాలకు పుస్తక పఠనం గొప్పదనాన్ని తెలియజేసేందుకు విజయనగరానికి చెందిన ఎస్ఎస్ఎస్ఎస్.వెంకట రమణమూర్తి రాజు(నాలుగెస్సల రాజు) ఎంచుకున్న మార్గమిది. 1971 నుంచి భద్రపరుస్తూ వస్తున్నారు. అప్పటి నుంచి విడుదలవుతున్న ఎన్నో పుస్తకాలను సేకరించారు. ఇప్పటికే ఆయన ఇంట్లో 15 వేలకు పైగా ఉన్నాయి.

పిల్లల కోసం..

అశోక్ బంగ్లా సమీపంలోని రమణమూర్తి ఇంట్లో పలు గదులను అద్దెకిచ్చే అవకాశముంది. కానీ ఆయన పుస్తకాలకే వాటిని కేటాయించారు. అరలు, బల్లలు, కబోర్డులను ప్రత్యేకంగా సిద్ధం చేశారు. ప్రస్తుతం గ్రంథాలయ సేవా సంఘం గౌరవాధ్యక్షుడిగా, జిల్లా రచయితల సంఘం గౌరవాధ్యక్షుడిగా ఉన్న ఆయన దాతల సహకారంతో పుస్తక హుండీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఏటా అన్ని రకాల నవలలు, కథలు, గేయాలు, ఆధ్యాత్మికత.. తదితర రకాలవి సేకరిస్తున్నారు. ఎవరెళ్లినా ఉచితంగా అందిస్తున్నారు. గ్రంథాలయాలు, విద్యార్థులకు ఇప్పటివరకు రూ.2.5 లక్షల విలువైనవి ఇచ్చారు. ఇంటర్ చదివే సమయంలోనే గీతాంజలి, పేకమేడలు చదివానని, అలాంటివి భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో దీనిని ప్రారంభించినట్లు చెబుతున్నారు. 1800 శతాబ్దం నాటివి కూడా ఉన్నాయన్నారు. సాగి జ్ఞానాంబ మెమోరియల్ బుక్ ట్రస్టు ద్వారా కొన్నింటిని ప్రచురిస్తున్నానని చెప్పారు. గత 20 ఏళ్లలో రూ.40 లక్షల పుస్తకాలను ప్రచురించి, అందించానన్నారు. 'రోజుకో గంటైనా చదవాలి. తద్వారా జీవితం, సమాజంపై అవగాహన పెరుగుతుంది. మంచి నడవడిక అలవడుతుంది. అందుకే ఈ ఇంటి గ్రంథాలయాన్ని నడిపిస్తున్నా' అని చెబుతున్నారాయన.

– న్యూస్‌టుడే, విజయనగరం మయూరికూడలి

1914 నాటి పుస్తకం

కోటలో వింటేజ్ వైబ్!!

బొబ్బిలి అనగానే ఠక్కున గుర్తొచ్చేది పురాతన కట్టడాలే. కోట, దర్బార్ మహల్, మ్యూజియం, బొబ్బిలి యుద్ధంలో వాడిన ఆయుధాలు ఉంటాయి. కానీ కాస్త జాగ్రత్తగా పరిశీలిస్తే ఆకట్టుకునే వాహనాలు సైతం దర్శనమిస్తాయి. గతంలో వాడిన వివిధ రకాల మోడళ్లు మనసును కట్టిపడేస్తాయి. పెదరాజా ఆర్వీజీకే రంగారావు కార్ల ప్రియుడు. మార్కెట్లోకి కొత్తది వస్తే వెంటనే కొనేవారని ఆయన వారసులు చెబుతుంటారు. ఆయన పూర్వీకులు వినియోగించినవి కూడా ఇక్కడున్నాయి. గతంలో హైదరాబాద్‌లో జరిగిన పాతకార్ల ప్రదర్శనలో వీరి వాహనమే ప్రథమ స్థానంలో నిలిచింది. నాటి జ్ఞాపకాలను పదిలంగా ఉంచేందుకు ప్రత్యేకంగా షెడ్ నిర్మించారు యువరాజా, ఎమ్మెల్యే బేబీనాయన. ప్రస్తుతం 20 వరకు అందుబాటులో ఉండగా.. ఎప్పటికప్పుడు బాగు చేస్తూ, ప్రదర్శనలో ఉంచుతున్నామని, కొన్నింటిని మ్యూజియంలో పెట్టామన్నారు. షెవర్లే, ఫోర్డ్, బెంజ్ తదితర రకాలున్నాయన్నారు.

– న్యూస్‌టుడే, బొబ్బిలి

1966 నాటి ఫోర్డ్ కారు

ఆకర్షణీయంగా ఆనాటి జీపు

నా అన్వేషణ

సీతంపేటలోని బాలుర ఆశ్రమ పాఠశాలలో మంగళవారం జరిగిన ఇన్‌స్పైర్ మనాక్ ప్రదర్శన ఆకట్టుకుంది. 53 పాఠశాలల నుంచి 300లకు పైగా ప్రాజెక్టులు తరలివచ్చాయి. ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ ప్రారంభించారు. విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకుని ముందుకెళ్లాలన్నారు. ఏపీవో జి.చిన్నబాబు, డిప్యూటీ డీఈవో జి.రామ్మోహనరావు, డీడీ ఎం.అన్నదొర, తెదేపా పాలకొండ నియోజకవర్గం ఇన్‌ఛార్జి పడాల భూదేవి తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, సీతంపేట

★ సవర లింగపురం విద్యార్థి ఎ.ఉదయకిరణ్ రూపొందించిన 'హిల్ రోప్ వే' ప్రాజెక్టు ఆకట్టుకుంది. కొండ ప్రాంతాలకు సులువుగా చేరుకునే విధానాన్ని తెలియజేశాడు.

మండలానికో వనసమారాధన వేదిక

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రతి మండలానికి ఒక వనసమారాధన వేదిక(పిక్నిక్ స్పాట్) ఏర్పాటు చేయాలని కలెక్టరు ప్రభాకరరెడ్డి ఆదేశించారు. మంగళవారం పార్వతీపురంలోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో దిశానిర్దేశం చేశారు. వన భోజనాలు, ఇతర సమయాల్లో జిల్లాకు చెందిన సుమారు 2 లక్షల మంది వివిధ కేంద్రాలను సందర్శించారని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రతి మండలంలో పర్యాటకులను ఆకర్షించేలా ప్రాంతాలను తీర్చిదిద్దాలన్నారు. రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం లక్ష్యం ఈ ఏడాది రూ.52 కోట్లు కాగా.. ఇప్పటివరకు రూ.32 కోట్లు మాత్రమే వచ్చిందన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌పై అవగాహన కల్పించాలని ఆదేశించారు.

మన్యంలో కమ్మని కాఫీ!

– న్యూస్‌టుడే, పాచిపెంట

అరకు కాఫీ అంటే ఇష్టపడని వారు ఎవరుంటారు చెప్పండి.. అంత అద్భుతంగా ఉంటుందా తేనీరు.. దానికి మించి రుచిని అందిస్తోంది మన మన్యం కాఫీ. ఇక్కడ పండే సతాబి, తంగలాం రకాల గింజల నుంచి వచ్చే పొడి.. పాలల్లో కలిసి ఘుమఘుమలు వెదజల్లుతోంది. మనమూ ఓ సారి తాగేద్దాం రండి.

'అరకు'కు మించిన రుచి

పంట సాగుకు ప్రోత్సాహం

పీవో చొరవతో..

దాదాపు రెండు దశాబ్దాల కిందట పార్వతీపురం ఐటీడీఏ పీవోగా పనిచేసిన దమయంతి పాచిపెంట మండలంలోని సతాబి, తంగలాం పంచాయతీల్లో ఉన్న పలు గిరిజన గ్రామాల్లో పర్యటించారు. అక్కడ కాఫీ సాగుకు అనుకూలంగా ఉంటుందని భావించారు. అప్పట్లో విత్తనాలు, నీడ నిచ్చే మొక్కలు సరఫరా చేశారు. అనంతరం పీవోగా వచ్చిన లక్ష్మీశ ప్రతిపాదన మేరకు 2019లో విశాఖ కాఫీ బోర్డు అధికారులు పర్యటించి, రకాలను గుర్తించారు. ఈ కొండ ప్రాంతాలు అన్నివిధాలా అనుకూలమని తేల్చారు.

ప్రస్తుతం ఇలా..

ఏటా నవంబరులో పూత ప్రారంభమై జనవరి నెలాఖరు వరకు దశలవారీగా పంట చేతికందుతుంది. ఎకరాకు 50 నుంచి 60 కిలోల గింజలు వస్తాయి. కొందరు స్థానికంగానే ప్రాసెసింగ్ చేస్తున్నారు. ఇంకొందరు అల్లూరి జిల్లాలోని పాటు అరకు, గుమ్మకోట, సుంకరమెట్ట, కాశీపట్నం సంతలకు తరలిస్తున్నారు.

సతాబి సమీపంలో విరగ్గాసిన కాఫీ తోట

వందల ఎకరాల్లో..

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకుకు సమీపంలో పాచిపెంట మండలంలోని తంగలాం, చిట్టిపురం, పనసలపాడు, మెట్టపాడు, జాకరమెట్ట, సతాబి, కరేబిళ్లి తదితర గిరిజన గ్రామాలున్నాయి. ఒక్కో చోట 25 నుంచి 30 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. గతేడాది ఐటీడీఏ 30 ఎకరాలకు సరిపడే మొక్కలిచ్చింది. ఈ ఏడాది మరో 20 ఎకరాలకు అందించనుంది. గింజల నుంచి వ్యర్థాలను వేరు చేసే పరికరాలను ఇప్పటికే సమకూర్చింది.

గింజల నుంచి వ్యర్థాలు వేరుచేస్తున్న గిరిజనులు

అన్నివిధాలా అనుకూలం: 'సతాబి, తంగలాం తదితర ప్రాంతాలు కాఫీ తోటల పెంపకానికి అనుకూలం. సముద్ర మట్టానికి 1000 నుంచి 1500 అడుగుల ఎత్తు మించకూడదు. సతాబి 900 అడుగుల దూరంలో ఉంది. దీంతో పుష్కలంగా గింజలు వస్తున్నాయి' అని ఉద్యానశాఖ ఏవో ప్రత్యూష తెలిపారు.

కొనుగోలు చేస్తాం..

'పంట సాగుచేస్తున్న గ్రామాలకు జీసీసీ(గిరిజన సహకార సంస్థ) సిబ్బందిని పంపిస్తాం. రైతుల వివరాలు, సాగు విస్తీర్ణం, ఆధార్, బ్యాంకు ఖాతా నంబర్లు సేకరిస్తాం. ప్రస్తుతం స్థానికంగా అరబిక్ చెర్రీ రకం అందుబాటులో ఉంది. నాణ్యత బట్టి ధర నిర్ణయించి కొనుగోలు చేస్తాం. నగదును నేరుగా ఖాతాల్లో జమచేస్తాం' అని **జీసీసీ డీఎం జె.రామారావు** తెలిపారు.

సమస్యలకే ఆశ్రయం!!

– న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం, పార్వతీపురం పట్టణం

ఆహ్లాదకర వాతావరణం, పచ్చని పరిసరాల మధ్య చదువు సాగించాల్సిన బాల్యం సమస్యలతో సావాసం చేస్తోంది. దోమల విజృంభణ, మురుగు తాండవంతో అష్టకష్టాలు పడుతోంది. దీంతో రోగాలు వెంటాడుతున్నాయి. పచ్చకామెర్లు పగబడుతున్నాయి. ఈక్రమంలో ముక్కుపచ్చలారని చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారు. మన్యంలో వరుసగా ఘటనలు జరుగుతున్నా అధికార యంత్రాంగం స్పందించడం లేదనే ఆరోపణలున్నాయి.

నిదర్శనమిదే..

ప్రస్తుత పరిస్థితికి గుమ్మలక్ష్మీపురం మండలం దొరజమ్ము గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల అద్దం పడుతోంది. ఇక్కడ 260 మంది చదువుతున్నారు. తరగతులకు 8, వసతికి 2 గదులే ఉన్నాయి. అయిదేళ్ల కిందట బంకర్ బెడ్లు అందించినప్పటికీ.. స్థలాభావం కారణంగా రెండు గదుల్లో కొన్ని మంచాలు మాత్రమే వేశారు. మిగిలినవి మెట్ల కింద నిరుపయోగంగా ఉన్నాయి. చాలామంది చిన్నారులు నేలపైనే నిద్రిస్తున్నారు. చలి తీవ్రతకు ఇబ్బందులు పడుతున్నారు. భోజనశాల లేకపోవడంతో ఆరుబయట, వరండాల్లో తింటున్నారు. వర్షాకాలం వచ్చిందంటే తడిసి ముద్దవ్వాల్సిందే. 21 మరుగుదొడ్లు ఉండగా.. స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా అదనంగా మరో 8 ఏర్పాటు చేసేందుకు వారం రోజుల కిందట పనులు ప్రారంభించి వదిలేశారు.

దొరజమ్ము ఆశ్రమ పాఠశాలలో ఒకే గదిలో విద్యార్థులు, సామగ్రి, బక్కెట్లు

అన్నిచోట్లా అంతే..

కురుపాం, పాచిపెంట, గుమ్మలక్ష్మీపురం, సాలూరు మండలాల్లోని పలు వసతిగృహాల్లో పలువురు విద్యార్థులు పచ్చకామెర్లతో ఇబ్బంది పడుతున్నారు. తాజా ఘటనలతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు **డీఎంహెచ్‌వో భాస్కరరావు** వెల్లడించారు. సదుపాయాలు లేకపోవడంతోనే బాలలు మృత్యువాత పడుతున్నారని గిరిజన సంక్షేమ సంఘం ఆరోపించింది. తగిన చర్యలు తీసుకోవాలని సంఘం నాయకుడు రంజిత్ కుమార్ డిమాండు చేశారు.

దోమతెరలేవీ?: దొరజమ్ము విద్యార్థులకు ఇప్పటివరకు దోమ తెరలు ఇవ్వలేదు. దీంతో రోగాల బారిన పడుతున్నారు. ఈనెల 13న పదో తరగతి విద్యార్థి మృతి చెందిన విషయం తెలిసిందే. అంతలోనే మరో నలుగురు పచ్చకామెర్ల బారిన పడ్డారు. వారి ఆరోగ్యం మెరుగుపడుతోందని, సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని ఏటీడబ్ల్యూవో రజనీ తెలిపారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టరు ప్రభాకరరెడ్డి

ఆదాయం పెరగాలి.. ఆదర్శంగా నిలవాలి

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో సగటున పౌరుల ఆదాయం పెరగాలని, కార్యక్రమాల నిర్వహణ, ప్రణాళిక అమలులో అందరికీ ఆదర్శంగా నిలవాలని కలెక్టరు ప్రభాకరరెడ్డి సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా స్థాయి కార్యశాలలో మాట్లాడారు. ప్రగతిలో పాచిపెంట మండలం 'బి' గ్రేడులో ఉందని, మిగిలిన 14 మండలాలు 'ఏ' గ్రేడులో కొనసాగుతున్నాయన్నారు. పాచిపెంట ముందుకు రావాలన్నారు. వ్యవసాయ పంటల కంటే ఉద్యాన సాగు లాభదాయకమని రైతులకు వివరించాలని నిర్ణయించారు. మత్స్య పరిశ్రమలో ఆదాయం పెరిగేలా కార్యక్రమాలు రూపొందించాలని, చేపల వినియోగం ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో రాయితీలతో ప్రోత్సహించాలని పేర్కొన్నారు. జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, సబ్‌కలెక్టర్లు పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఆర్.వైశాలి, డీఆర్వో హేమలత, డీఆర్డీఏ పీడీ సుధారాణి, డ్వామా పీడీ రామచంద్రరావు, ఎస్‌డీసీ ధర్మచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్‌ను పురస్కరించుకుని పార్వతీపురంలోని పలు ప్రాంతాలు వెలుగులీనుతున్నాయి. ఆర్సీఎం చర్చి వద్ద సందడి నెలకొంది. మంగళవారం అక్కడి ఆవరణను వివిధ రకాల బొమ్మలతో అలంకరించారు. లూథరన్ చర్చిపై విద్యుత్తు దీపాలు పెట్టారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

గుండెపోటు, కేన్సర్ తస్మాత్ జాగ్రత్త
డాక్టర్ రెడ్డి టోటల్ బాడీ చెకప్ సెంటర్
కలక్టర్ ఆఫీస్ జంక్షన్, కోస్టల్ బేటరీ రోడ్డు, కెనరా బ్యాంక్ ప్రక్కనఉన్న LUCID బిల్డింగ్, 4వ అంతస్తు, విశాఖపట్నం
శరీరంలో సైలంట్‌గా దాగిఉన్న గుండెపోటును మరియు కేన్సర్‌ను 6 నెలల ముందుగానే గుర్తించే టోటల్ బాడీ చెకప్

రూ. 7,500/- విలువచేయు పరీక్షలు కేవలం 3,500/- కే
ప్రముఖ హృద్రోగ నిపుణులు, చికిత్సరత్న డా॥ జి. శివప్రసాద్‌రెడ్డి గారి పర్యవేక్షణలో చేయబడును.
9393752255, 9393122525
ఈ పథకం 10 రోజులు మాత్రమే ప్రతీ ఆదివారం శెలవు

పూర్వోదయతో జలాభిషేకం

ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్లు

ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తూర్పు రాష్ట్రాల్లో మౌలిక వసతుల కల్పన, నైపుణ్యాభివృద్ధి, జీవన ప్రమాణాల పెంపే లక్ష్యంగా కేంద్రం 'పూర్వోదయ' పథకాన్ని రూపొందించింది. ఆ ప్రాంతాల్లోనే ఆకాంక్షిత జిల్లాలు ఎక్కువగా ఉండడంతో.. అమలుకు నిర్ణయించింది. సీఎం చంద్రబాబు దిల్లీ వెళ్లి నిధులు ఇవ్వాలని కోరారు. వచ్చే సొమ్ములో రూ.5 వేల కోట్లతో ఉత్తరాంధ్రలోని 11 ప్రాజెక్టులను పూర్తిచేయాలని ప్రతిపాదించారు. ఇదే జరిగితే 2,69,639 ఎకరాల కొత్త ఆయకట్టు, 2,69,690 ఎకరాల పాత ఆయకట్టు స్థిరీకరణ సాధ్యమవుతుంది. 'పూర్వోదయ'లో ఉమ్మడి జిల్లాలకు సంబంధించిన తోటపల్లి, జంఝావతి పథకాలతో పాటు నాగావళి-చంపావతి అనుసంధానం, మడ్డువలస జలాశయం, తారకరామతీర్థసాగర్ జలాశయాలు ఉన్నాయి.

– న్యూస్‌టుడే, పార్వతీపురం

గరుగుబిల్లి సమీపంలోని తోటపల్లి ప్రాజెక్టు

★ గజపతినగరం బ్రాంచి కెనాల్‌కు రూ.218 కోట్లు కావాలని ప్రతిపాదించారు. దీని కింద 15 వేల ఎకరాలుంది.

★ నాగావళి- చంపావతి నదుల అనుసంధానానికి రూ.21.53 కోట్లు అవసరం.

మిగిలిన చోట్ల..

★ తారకరామతీర్థ సాగర్ ప్రాజెక్టుకు రూ.808.36 కోట్లు ఇవ్వాలని కోరారు. దీంతో 16,538 ఎకరాల కొత్త, 8,172 ఎకరాల పాత ఆయకట్టుకు సాగునీరు అందుతుంది.

★ 11,627 ఎకరాలకు నీరు అందించేందుకు మడ్డువలస రిజర్వాయర్ ఫేజ్-2 పనులకు రూ.30.04 కోట్లు అవసరమని భావిస్తున్నామని తోటపల్లి ఈఈ హెచ్.మన్మథరావు, జంఝావతి ఈఈ ఢిల్లీశ్వరరావు తెలిపారు.

తోటపల్లికి..

తోటపల్లి జలాశయానికి రూ.1,187 కోట్లు అంచనా వేశారు. ఇప్పటికే రూ.868 కోట్లు ఖర్చు చేశారు. మిగిలిన పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచి, పనులు అప్పగించినా, ముందుకు సాగలేదు. దీంతో పూర్వోదయ కింద రూ.263.36 కోట్లు అవసరమని కేంద్రానికి నివేదించారు. ఈ ప్రక్రియ పూర్తయితే 47,188 ఎకరాలకు సాగునీరు అందించవచ్చు.

జంఝావతికి..

కొమరాడ, పార్వతీపురం, గరుగుబిల్లి, సీతానగరం మండలాలను సస్యశ్యామలం చేసేందుకు 1978లో చేపట్టిన జంఝావతి జలాశయం నుంచి పూర్తి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు రూ.59 కోట్లు అవసరమని ఇంజినీర్లు ప్రతిపాదించారు. ఈ నిధులు మంజూరైతే వన్‌ఆర్ డిస్ట్రిబ్యూటరీ, 200 పైచిలుకు నిర్మాణాలు పూర్తవుతాయి. ఏకంగా 11,627 ఎకరాలకు నీరు అందుతుంది.

ఒకటో పీరియడ్ కలుపుతీత

గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర ఉద్యాన కళాశాల వ్యవసాయ క్షేత్రంగా మారింది. ఇక్కడి విద్యార్థుల కోసం 20 ఎకరాలను సాగుకు కేటాయించారు. 'అనుభవ పూర్వక అభ్యసన' కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల పంటలు, పూల సాగు చేపడుతున్నారు. నర్సరీలు పెంచుతున్నారు. హరితగృహాల పేరిట షేడ్‌నెట్లు వేసి పూలు, పండ్ల మొక్కలు, కూరగాయలు పెంచుతున్నారు. 180 మంది విద్యార్థులను బృందాలుగా విభజించి, కలుపుతీత, నీటి తడులు, పార పని.. తదితర తరగతులు నిర్వహిస్తున్నారు. రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో పలుగు, పార పట్టుకుని పనుల్లోకి వెళ్తున్నారు. ఉత్పత్తుల్లో కొన్నింటిని బయట అమ్మగా.. మిగిలిన వాటిని స్థానికంగా ఉండే క్యాంటీన్‌కు అందిస్తున్నారు. పూర్తిస్థాయిలో సేంద్రియ పద్ధతులను పాటిస్తున్నట్లు డీన్ రాజ్యలక్ష్మి తెలిపారు.

– న్యూస్‌టుడే, గరుగుబిల్లి గ్రామీణం

ఉద్యాన కళాశాలలో ఏర్పాటు చేసిన హరితగృహంలో పంటల సాగు

మేలుకోనే సమయమిదే..!

నేడు జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం

– న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

వినియోగదారులే సంస్థలకు ఆర్థిక మూలస్తంభాలు. వ్యాపార సంస్థలు, పరిశ్రమలకు ప్రధాన ఆదాయ వనరులు. ఈక్రమంలో కొన్ని యాజమాన్యాలు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ.. తప్పుదోవ పట్టిస్తున్నాయి. మరికొన్ని నిలువునా దోచేస్తున్నాయి. ఇలాంటి అక్రమాలను వెలికితీసేందుకు, న్యాయం పొందేందుకు వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం అండగా నిలుస్తోంది.

ఏఏ విషయాల్లో..

కొనుగోలు చేసిన వస్తువులు సరిగా లేకున్నా.. గడువు ముగిసినా, పరికరాలు పనిచేయకున్నా, యంత్రాలు దెబ్బతిన్నా, కల్తీ సరకు అందినా, అధిక ధరలకు అమ్మినా, ఆర్థిక మోసాలు, బీమా, బ్యాంకు, వాహన, విమానయాన సేవల్లో లోపాలు, ఆన్‌లైన్ మాయాజాలం.. తదితర ఇబ్బందులుంటే నేరుగా వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేయొచ్చు.

రుసుము ఎంతంటే..

నష్టపరిహారం విలువ రూ.లక్ష వరకు ఉంటే రూ.100, రూ.5 లక్షలుంటే రూ.200, రూ.10 లక్షలైతే రూ.400, రూ.20 లక్షల వరకు రూ.500 రుసుం చెల్లించాలి. రూ.కోటి దాటితే రూ.5 వేల వరకు కట్టాలి. వినియోగదారుడు నిరుపేద అయితే రూ.లక్ష పరిమితి వరకు ఇవ్వాల్సిన పనిలేదు.

చరవాణి ఉంటే చాలు..

1800114000 లేదా 1915 టోల్‌ఫ్రీ నంబర్లకు ఫిర్యాదు చేయవచ్చు. వినియోగదారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉన్న నంబరుకు (8800001915) హాయ్ అని పంపిస్తే, వెంటనే అటు నుంచి వచ్చే సూచనల ప్రకారం సరైన వివరాలు అందించాలి. అనంతరం కేసు పరిష్కారం కోసం వినియోగదారుల కమిషన్‌ను సంప్రదించాలి.

విజయాలు ఇలా..

● కొత్తవలసకు చెందిన వ్యాపారి ఓ విమానాశ్రయానికి వెళ్లారు. విమానయాన సంస్థ తప్పుడు సమాచారంతో ఎక్కాల్సిన విమానాన్ని తప్పిపోయారు. దీంతో కేసు వేసి రూ.65 వేలు పొందారు.

● విజయనగరం జిల్లా కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి శస్త్రచికిత్స కోసం ప్రముఖ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ అందించిన సేవల్లో లోపాలు బయటపడ్డాయి. దీంతో బాధితుడు కమిషన్‌ను ఆశ్రయించాడు. ఈమేరకు యాజమాన్యం రూ.20 లక్షలు కట్టాలని తీర్పు ఇచ్చింది. వైద్యులు రూ.5 లక్షలు కట్టాలని స్పష్టం చేసింది.

● నగరపాలిక పరిధిలోని ఓ కారు చోదకుడు తన ఇంటి ముందు వాహనాన్ని పార్కింగ్ చేశారు. ఉన్నట్టుండి అగ్నికి ఆహుతైంది. బీమా కంపెనీకి దరఖాస్తు చేయగా తిరస్కరించారు. వినియోగదారుల కోర్టుకు వెళ్లడంతో బాధితుడికి రూ.11.80 లక్షలు చెల్లించాలని ఆదేశించింది.

అవగాహన కల్పిస్తున్నాం..

కమిషన్ ద్వారా సులువుగా సేవలు పొందవచ్చు. తగిన ఆధారాలు సమర్పిస్తే నిర్ణీత గడువులోగా న్యాయం జరుగుతుంది. లోపాలు, సంస్థల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా ధ్రువపత్రాలు, తగిన వివరాల రూపంలో తెలియజేయాలి. ఎలాంటి సందేహాలున్నా నంబర్లతో పాటు విజయనగరంలోని వీటీ.అగ్రహారంలో ఉన్న కార్యాలయానికి రావాలి.

- ఆర్.వి.నాగసుందర్, కమిషన్ అధ్యక్షుడు, బి.శ్రీదేవి, అశోక్‌కుమార్ శర్మ, సభ్యులు

ఇవి చూడాల్సిందే..

వస్తువులకు ఐఎస్ఐ, ఆభరణాలకు హాల్ మార్కు, ఆహార ఉత్పత్తులైతే ఎఫ్‌పీవో గుర్తులుంటాయి. వాటిని చూసి కొనాలి. బిల్లును తప్పనిసరిగా తీసుకోవాలి. వారంటీ, గ్యారెంటీ కార్డులను ఉంచుకోవాలి.



ఇసుక తవ్వకాలకు అడ్డుకట్ట

ఈనాడు కథనానికి స్పందన

పార్వతీపురం, కొమరాడ, న్యూస్‌టుడే: నాగావళిలో ఇసుక అక్రమ తవ్వకాల నేపథ్యంలో 'ఈనాడు'లో వచ్చిన కథనాలపై రెవెన్యూ అధికారుల్లో కదలిక వచ్చింది. మంగళవారం 'సారూ! మీరు కళ్లు మూసుకోండి చాలు' శీర్షికన వచ్చిన కథనానికి పార్వతీపురం సబ్‌కలెక్టరు ఆర్.వైశాలి స్పందించారు. తవ్వకాలు జరుగుతున్న ప్రాంతంలోకి వాహనాలు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దారును ఆదేశించారు. దీంతో రెవెన్యూ అధికారులు పలుచోట్ల రాత్రికి రాత్రే కందకాలు తవ్వే పనులు చేపట్టారు.

మధురమే..మధురమే..మధురమే..
ఈ క్షణములు ఇంకా మధురమే..
పదవీ విరమణ శుభాకాంక్షలు
మీ కుటుంబసభ్యులు, మీ బంధుమిత్రులు,
మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా!
అయితే వారికి అందించండి, అభినందన చందనాలు.
వారి భావి జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ,
ఈనాడు ద్వారా వారికి అందించండి,
పదవీ విరమణ శుభాకాంక్షలు.
మరిన్ని వివరాలకు :
9000866020
8008597609

40 గ్రామాల కల.. నెరవేరనున్న వేళ

వంతెన స్తంభాల వద్ద పొదలు తొలగించి చదును చేశారిలా..

ఈనాడు కథనానికి స్పందన

సంతకవిటి, న్యూస్‌టుడే: విజయనగరం జిల్లా సంతకవిటి మండలం వాల్తేరు, శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం ఇసుకలపేట గ్రామాల మధ్య నాగావళి నదిలో 2022లో రూ.87 కోట్లతో వంతెన పనులు ప్రారంభించారు. ఎనిమిది కాంక్రీటు స్తంభాలు నిర్మించారు. వైకాపా హయాంలో రూ.12 కోట్ల మేర బిల్లులు చెల్లించ కపోవడంతో 2023 నుంచి గుత్తేదారు పనులు నిలిపేశారు. ఈ వంతెన పూర్తికాక రెండు మండ లాల పరిధిలోని సుమారు 40 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో ప్రమాదకరంగా పడవ ప్రయాణం చేసి అవస్థలు ఎదుర్కొనేవారు. విద్యార్థులు, కూలీల కష్టాలు వర్ణనాతీతం. ప్రజల కష్టాలు తెలియజేస్తూ.. అక్టోబరులో 'బలసల రేవు వంతెన.. 40 గ్రామాల వేదన', జులైలో 'పారితే ఏరు.. పడవపై కన్నీరు'.. మేలో 'కష్టాల వారధి - దాటించు సారథి' శీర్షికలతో 'ఈనాడు' వరుస కథనాలు ప్రచురించింది. దీనిపై కూటమి ప్రభుత్వం స్పందించింది. ఇటీవలే బకాయి రూ.12 కోట్లు బిల్లులు చెల్లిం చారు. దీంతో వంతెన పనులు చేపట్టేందుకు అధి కారులు, గుత్తేదారులు ముందుకొచ్చారు. అవసర మైన ఇనుము, ఇతర సామగ్రిని తీసుకొచ్చారు. మూడేళ్లుగా విడిచిపెట్టిన వాహనాలకు మరమ్మ తులు చేస్తున్నారు. పనులు చేపట్టే ప్రాంతంలో తుప్పలు, పొదలను తొలగించి, చదును చేశారు. పనులు చేపట్టనున్నామని ర.భ.శాఖ ఏఈ ఆంజ నేయనాయకర్ తెలిపారు.

ప్రమాద సూచికల ఏర్పాటు

సంతకవిటి, న్యూస్‌టుడే: సంతకవిటి మండలం చిత్తా రపురం పంచాయతీ పరిధిలోని గార్నాయుడుపేట సమీ పంలో సాయన్నగెడ్డ వంతెనపై రాకపోకలు చేసే సమ యంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఆర్.గోపాలరావు సూచించారు. ప్రమాదకరంగా ఉన్న వంతెన విషయమై ఈనెల 23న 'ఈనాడు'లో 'బండి తడబడితే.. నీటి అడు గుకే' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందిం చారు. ప్రమాదకరంగా ఉన్న వంతెనను పరిశీలిం చారు. ఇసుక బస్తాలను అడ్డుగా పెట్టి, హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేశారు.

హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయిస్తున్న ఎస్సై

అటవీ ఉత్పత్తులకు అడ్వాన్స్ టెండర్లు

సీతంపేట, న్యూస్‌టుడే: గిరిజనుల నుంచి గిరిజన సహకార సంస్థ(జీసీసీ) సేకరించే అటవీ ఉత్పత్తులైన కొండ చీపుర్లు, పసుపు కొమ్ములు, కుంకుడు కాయలు, చింతపండు తదితర వాటికి అడ్వాన్స్ టెండర్లు నిర్వహించనున్నట్లు ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ తెలిపారు. సీతంపేట ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రతి 15 రోజులకోకసారి అడ్వాన్స్ టెండరింగ్ చేపడతామ న్నారు. ఆసక్తి గల వ్యాపారులు దీనిలో పాల్గొనాలన్నారు.

డ్రోన్ సాంకేతికతతో ఉపాధి అవకాశాలు

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: డ్రోన్ సాంకేతిక తపై అవగాహన ఉంటే మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని ప్రభుత్వ ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్ చలపతిరావు అన్నారు. మంగళవారం కళాశా లలో పీఎం ఉపాధి కార్యక్ర మంలో భాగంగా ఏరోస్ ఆగ్రో లిమిటెడ్(ముంబాయి) వారి అధ్వర్యంలో నిర్వహిస్తున్న అయిదు రోజుల శిక్షణ కార్యక్ర మాన్ని ప్రారంభించారు. సంస్థ ఆర్ఎం నర సింహాచారి, ప్రబంధకుడు నరేష్ డ్రోన్ తయారీ, ప్రయోజనాలు, వ్యవసాయ రంగంలో వినియోగంపై అవగాహన కల్పిం చారు. కళాశాలలో నిర్వహించిన జాబ్‌మే ళాకు 60 మంది విద్యార్థులు హాజరుకాగా సంస్థలు 20 మందిని ఎంపిక చేశాయి.

వినియోగంపై శిక్షణ పొందుతున్న విద్యార్థులు

క్వాంటమ్‌తో దేశానికే ఏపీ ఆదర్శం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని పార్ల మెంటు సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. అశోక్‌బంగ్లాలో మంగళ వారం విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ దేశంలో తొలిసారిగా రాష్ట్రం లోనే దీన్ని ప్రారంభించి, లక్ష మంది యువత భవితకు భరోసా ఇచ్చారని తెలిపారు. మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి తన పుట్టినరోజు వేడు కల పేరుతో రాష్ట్రంలో అల జడి సృష్టించే ప్రయత్నాలు చేశారని ఆయన ఆరోపిం చారు. అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే పారిశ్రామిక వేత్తలపై తీవ్ర చర్యలు ఉంటాయని బెదిరింపు రాజ కీయాలకు పాల్పడుతున్నార న్నారు. విశాఖలో కొందరు వైకాపా నాయకులు గెట్‌టు గెదర్ పేరుతో ఓ ఫంక్షన్‌హా లులో చేసిన అలజడి ఇందుకు నిదర్శనమన్నారు. ఒకసారి అవకాశమిస్తే ఏపీకి చరిత్ర లేకుండా చేశారని, ప్రజలు మరోసారి ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. తెదేపా జిల్లా ప్రధానకార్య దర్శి ప్రసాదుల వరప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

ఈఎస్‌ఎల్ క్రీడా సంబరానికి సై

నేటి నుంచి క్రికెట్ పోటీలు

విజయనగరం క్రీడలు, న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రీడల్లో సరికొత్త చరిత్ర సృష్టించిన 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్)-2025' కు రంగం సిద్ధమైంది. క్రికెట్‌లో ప్రతిభావంతుల్ని వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న 'ఈఎస్‌ఎల్' పండగకు సమయం ఆసన్నమైంది. వర్ధమాన క్రికెటర్ల ప్రతిభకు వేదికగా నిలుస్తూ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకున్న 'ఈనాడు క్రికెట్' బుధవారం ప్రారంభం కానుంది. విజయనగరం జిల్లా క్రికెట్ మ్యాచ్‌లకు విజ్జీ క్రీడా మైదానం వేదిక కానుంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ, సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ, మెడికల్, ఫార్మా కళాశాలల జట్లు క్రికెట్ టోర్నీలో తమ అదృష్టం పరీక్షించుకోనున్నాయి. తొలుత జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు జరుగుతాయి. అనంతరం ప్రాంతీయ స్థాయిలో మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు. రాష్ట్రస్థాయిలో కూడా ఈ పోటీలు జరగనున్నాయి.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

24.12.2025 నేడు

జూనియర్ విభాగంలో..

★ ఉదయం 9 గంటలకు: గాయత్రి జూనియర్ కళాశాల, రాజాం V/s శ్రీ వేదా జూనియర్ కళాశాల గరివిడి.

★ ఉదయం 11 గంటలకు: జీసీఎస్‌ఆర్ కళాశాల, జీఎంఆర్ రాజాం V/s వేదాంత జూనియర్ కళాశాల పార్వతీపురం మన్యం.

★ మధ్యాహ్నం 1 గంటకు: ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎస్.కోట, V/s శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, రామన్ భవన్ మధ్య పోటీ ఉంటుంది.

సీనియర్ విభాగంలో..

★ ఉదయం 9గంటలకు: ఎంవీజీఆర్, విజయనగరం V/s గాయత్రి డిగ్రీ కళాశాల విజయనగరం.

★ ఉదయం 11 గంటలకు: శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల, విజయనగరం V/s రాజా ఆర్ఎస్ఆర్‌కే రంగారావు కళాశాల బొబ్బిలి.

★ మధ్యాహ్నం 1 గంటకు: అవంతి సెయింట్ థెరెసా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, గరివిడి V/s శ్రీ జీసీఎస్ఆర్ కళాశాల, జీఎంఆర్, రాజాం.

25.12.2025 రేపు

జూనియర్ విభాగంలో..

★ ఉదయం 9 గంటలకు: శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, విద్యాభవన్, విజయనగరం V/s ప్రభుత్వ జూనియర్ కళాశాల గజపతినగరం

★ ఉదయం 11 గంటలకు: సాయి సిద్ధార్థ జూనియర్ కళాశాల, గజపతినగరం V/s శ్రీ జీసీఎస్ఆర్ కళాశాల, రాజాం, లేదా వేదాంత జూనియర్ కళాశాల, పార్వతీపురం మన్యం.

★ మధ్యాహ్నం 1 గంటకు: ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాచిపెంట V/s ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎస్.కోట, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, రామన్ భవన్.

సీనియర్ విభాగంలో..

★ ఉదయం 9 గంటలకు: జేఎన్‌టీయూ జీవీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, విజయనగరం V/s శ్రీ సాయి సిద్ధార్థ డిగ్రీ కళాశాల గజపతినగరం.

★ ఉదయం 11 గంటలకు: ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గజపతినగరం V/s రాజా ఆర్ఎస్ఆర్‌కే రంగారావు పీజీ కళాశాల, బొబ్బిలి.

★ మధ్యాహ్నం 1 గంటకు: మహారాజా కళాశాల, విజయనగరం V/s మహారాజా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (మిమ్స్), నెల్లిమర్ల.

నీటితీరువా.. చెల్లించవా!

జిల్లాలో రూ.16.30 కోట్ల బకాయిలు

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: పంట పొలాలకు సాగు నీరు అందిస్తున్నం దుకు గాను ప్రభు త్వానికి రైతులు ఏడాది ఒకసారి నీటితీరువా చెల్లిం చాలి. ఇది రెండు విభాగాల్లో ఉంటుంది. మెట్ట భూములకైతే రూ. వంద, పల్లం భూము లకు రూ.రెండు వందలు చొప్పున రెవెన్యూ అధికారులు వసూలు చేస్తారు. కానీ సకాలంలో చెల్లించక బకాయిలు పేరుకుపోతున్నాయి. సాగునీటి వనరులు మెరుగు పడడం లేదు.

సాగునీటి కాలువ

మండలం	ఖాతాలు	ఈ ఏడాది కట్టాల్సింది (రూ.లక్షల్లో)	బకాయిలు
పార్వతీపురం	23,900	7.58	59.94
సీతానగరం	21,567	8.98	67.13
బలిజిపేట	18,650	4.37	156.08
సాలూరు	8,634	1.78	52.22
పాచిపెంట	5,684	7.96	32.37
మక్కువ	15,773	10.18	115.48
కొమరాడ	5,649	18.87	3.43
గరుగుబిల్లి	18,478	6.39	155.68
జియ్యమ్మవలస	17,586	15.27	383.55
గుమ్మలక్ష్మీపురం	1,049	0.35	17.04
కురుపాం	2,403	0	1.60
పాలకొండ	21,191	29.66	348.83
సీతంపేట	6,195	0.60	4.29
భామిని	12,376	5.45	18.28
వీరఘట్టం	20,508	14.99	214.55

జిల్లాలో ఇదీ పరిస్థితి..

జిల్లాలోని 15 మండలాల పరిధిలో రైతులు రూ.16,30,54,598 నీటితీరువా బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఈ ఏడాదికి సంబంధించి ఇప్పటి వరకు రూ. 1,14,96,606 చెల్లించాల్సి ఉంది. ఈ మొత్తంలో 90 శాతం తిరిగి సాగునీటి సంఘాలకు జమవుతాయి. అవసరమైన పనులు చేసేందుకు ఈ నిధులు ఉప యోగపడతాయి. మిగిలిన పది శాతం గ్రామ పంచాయతీల అభివృద్ధికి కేటా యిస్తారు. కానీ సకాలంలో నీటి తీరువా చెల్లించక అసలుపై అదనంగా వడ్డీ పడుతోంది. ఇలా ఇప్పటి వరకు ఆరు శాతం వడ్డీ రూ.81.79 లక్షలుగా ఉంది. ఇవి రాక అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడుతోంది.

లక్ష్యాలు నిర్దేశించాం..

నీటితీరువా వసూళ్లకు సంబంధించి కార్యదర్శులకు లక్ష్యాలు నిర్దేశించాం. ప్రస్తుతం రైతులకు పంట చేతికి వచ్చిన నేపథ్యంలో రైతులతో మాట్లాడుతున్నాం.

- సీహెచ్ రాధాకృష్ణమూర్తి, తహసీల్దారు

డీసీసీబీ డిపాజిట్లు రూ.370 కోట్లు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ) డిపాజిట్లు రూ.370 కోట్లకు చేరాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పర్సన్ ఇన్‌ఛార్జిలను నియమించడంతో డిపాజిట్ల సేకరణపై ప్రత్యేక దృష్టి సారించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రూ. 54 కోట్ల డిపాజిట్లు వచ్చాయి. మార్చి నాటికి ఇంకో రూ.30 కోట్లు సేకరించే దిశగా చర్యలు తీసుకున్నారు. ఇందు కోసం కొత్త డిపాజిట్ పథకాలను రూపొందించారు.

ఉమ్మడి జిల్లాలో 24 సహకార బ్యాంకులు ఉన్నాయి. 19 విజయన గరం, 05 పార్వతీపురం మన్యం జిల్లాలో ఉన్నాయి. సొసైటీల ద్వారా డిపాజిట్లను పెంచేందుకు బ్యాంకు ఛైర్మ న్‌తో పాటు, అధికారులు పలు సొసైటీలను సందర్శిస్తున్నారు. సీడీ రేషియో (క్రెడిట్ టూ డిపాజిట్ నిష్పత్తి) ప్రకారం సుమారు రూ.800 కోట్ల డిపాజిట్లు ఉండాలి. గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రూ.316 కోట్లు ఉండేవి. తొమ్మిది నెలల వ్యవధిలో రూ.54 కోట్లు సేకరిం చారు. 2026 మార్చి నాటికి రూ.400కోట్లు డిపా జిట్లను లక్ష్యంగా పెట్టుకున్నారు.


డిపాజిట్ బాండ్‌ను అందజేస్తున్న ఛైర్మన్ నాగార్జున

బాల భవిష్యత్తు నిధి

పదేళ్లలోపు పిల్లల కోసం కొత్తగా 'బాల భవిష్యత్తు నిధి' పేరుతో కొత్త డిపాజిట్ పథ కాన్ని రూపొందించారు. నెలకు వెయ్యి నుంచి రూ.లక్ష వరకు ఆర్‌డీ చేసుకోవచ్చు. నెలకు రూ.1000 చొప్పున ఏడేళ్లు కడితే ఆరోని 21 ఏళ్లకు రూ.8లక్షలు చెల్లిస్తారు. ఈ నెలలో దీనిని ప్రారంభించారు. ఇప్పటికే 14 మంది డిపాజిట్ చేశారు. సీనియర్ సిటిజన్స్, సూపర్ సీనియర్ సిటిజన్లకు డిపాజిట్లపై వడ్డీ రేట్లను 0.60, 0.70 శాతం పెంచినట్లు బ్యాంకు ఛైర్మన్ కిమిడి నాగార్జున తెలిపారు. డిపాజిట్లు పెంచడంతో బ్యాంకుకు సొంత నిధులు పెరిగి తక్కువ వడ్డీకి రైతులకు రుణాలు ఇవ్వగల్గా న్నారు. సొసైటీ పరిధిలో ఉద్యోగులు, సంప న్నులు ఇతరత్రా వర్గాల నుంచి డిపాజిట్లు సేకరించి బలోపేతానికి కృషిచేస్తున్నామని పేర్కొన్నారు. మంగళవారం రూ.13.70 లక్షలు డిపాజిట్ చేసిన నలుగురు ఖాతాదారు లకు బాండ్లు అందజేశారు.

రహదారిపై తిరిగే పశువులు గోశాలకు

హెచ్చరించినా పట్టించుకోకపోవడంతో చర్యలు

రాజాం, న్యూస్‌టుడే: రాజాం ప్రధాన రహ దారులపై తిష్ఠ వేస్తున్న పశువులపై పుర పాలక సంఘం చర్యలు తీసుకుంటోంది. ఇటీవల యజ మానులతో సమావేశం నిర్వహించి, పశువులు రహదారులపైకి రావడంవల్ల ప్రమాదాలు జరు గుతున్నాయని, రహదారి వద్దకు రాకుండా హెచ్చరించినా వారిలో మార్పురాలేదు. దీంతో చర్యలకు ఉపక్రమించారు. పుర సిబ్బంది మంగళవారం రాజాం రోడ్లపై తిరుగుతున్న పశువులను గుర్తించారు. 12 పశువులను ప్రత్యేక వాహనంలో సింహాచలం గోశాలకు తరలించారు. నిరంతరం ప్రక్రియను కొనసాగి స్తామని, యజమానులు ఇప్పటికైనా తమ పశువులను బహిరంగంగా వదలవద్దని కమిష నర్ రామచంద్రరావు సూచించారు. సీఐ అశో క్‌కుమార్ పాల్గొన్నారు.

హుండీల దొంగ దొరికాడు

వేపాడ, న్యూస్‌టుడే: మండలంలోని బానాది పంచాయతీ పరిధి లో అయిదు దేవాలయాల్లోని హుండీలు ఈనెల 13న చోరీ చేసిన దొంగను పట్టుకున్నామని పోలీసులు మంగళవారం విలేకరులకు తెలిపారు. అతని వద్ద నుంచి రూ.42,130 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.కోట రూరల్ సీఐ అప్పలనాయుడు తెలిపారు. విశాఖ జిల్లా పెందుర్తి ప్రాంతానికి చెందిన పి.నాగరాజు మంగళవారం మండలంలోని కృష్ణారాయుడుపేట కూడలి వద్ద అనుమానాస్పదంగా తిరుగు తుండడంతో ఎస్సై సుదర్శన్ అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించాడన్నారు. నిందితుడిపై భీమిలి, ఆనందపురం, సబ్బవరం తదితర ప్రాంతాల్లో 10 కేసులు నమోదయ్యాయన్నారు.

బంగారు పుస్తెలతాడు చోరీ

సీతానగరం, న్యూస్‌టుడే: వృద్ధురాలి మెడలో బంగారు పుస్తెల తాడు చోరీ చేసిన ఘటన సీతానగరం మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. మక్కువ మండలం శంబర గ్రామానికి చెందిన టి.భూలక్ష్మి సీతానగరం మండలం కొత్త వలస గ్రామ సమీపంలో నడిచి వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్ర వాహనంపై వచ్చి మెడలోని బంగారు పుస్తెలతాడు, నల్ల పూసలు తెంచేందుకు ప్రయత్నించాడు. ఆమె అడ్డుకునేందుకు యత్నించగా చేతిలో నల్లపూసల దండ సగం ఉండిపోయింది. మిగి లిన సుమారు 3 తులాల ఆభరణాలు అపహరించాడు. బంధువుల ఇంటికి వెళ్తుండగా ఘటన జరిగినట్లు ఆమె ఫిర్యాదు చేశారని, కేసు నమోదు చేశామని ఎస్సై రాజేష్ తెలిపారు.

రెండు ద్విచక్ర వాహనాల ఢీ: ఒకరి మృతి

ముగ్గురికి గాయాలు

సీతంపేట, న్యూస్‌టుడే: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ముగ్గురు గాయపడిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీ సుల వివరాల మేరకు.. మండలంలోని చిన్నబగ్గ గ్రామానికి చెందిన పి. సోమేష్(53) మంగళవారం బైక్‌పై కొత్తూరు నుంచి వస్తుండగా, దారిలో ఎదురుగా వెళ్లిన మరో వాహనం ఢీకొట్టడంతో సోమేష్ మృతి చెందారు. ఈ ప్రమాదంలో జయరాజు, అర విందు, యుగంధర్ గాయపడటంతో సీతంపేట ఆసుపత్రికి తరలించారు. వారిలో కొత్తూరు మండలం జోగిపాడుకు చెందిన యుగంధర్ తలకు తీవ్ర గాయమవడంతో శ్రీకాకుళం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అమ్మనరావు తెలిపారు.

సోమేష్ (పాత చిత్రం)

ఘటనా స్థలంలో వివరాలు సేకరిస్తున్న సీతంపేట ఎస్సై

రెండేళ్ల క్రితమే భార్య మృతి..

సోమేష్ భార్య బుచ్చమ్మ రెండేళ్ల క్రితమే అనారోగ్యంతో మృతి చెందింది. ఇప్పుడు ఇంటి పెద్దదిక్కును కోల్పోయి ఆ కుటుంబం అనాథ అయింది. మృతుని కుమారుడు అరుణ్‌కుమార్ బీఫార్మసీ పూర్తి చేసి ఉద్యో గాన్వేషణలో ఉండగా, కుమార్తె కామేశ్వరి బీఎస్సీ నర్సింగ్ చివరి ఏడాది చదువుతోంది. రెండేళ్ల వ్యవ ధిలోనే తల్లిదండ్రులను పోగొట్టుకొని ఒంటరయ్యా రు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలో విషాదం అలముకుంది.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

గ్రామంలో విద్యార్థులు, అధికారుల ర్యాలీ

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాలు, చెడు వ్యస నాలకు దూరంగా ఉండాలని కురుపాం ఎక్సైజ్ ఎస్సై జె.రాజశేఖర్ అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం కార్య క్రమంలో భాగంగా మంగళవారం సీతంపేట గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. లక్ష్యం నిర్దేశించుకుని శ్రమిస్తే ఉన్నతంగా రాణించవచ్చని చెప్పారు. కురుపాం జూనియర్ కళా శాల ప్రిన్సిపల్ ఎం.కుమారస్వామి, ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రమేష్‌కు మార్, అధ్యాపకులు, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార లావాదేవీల లక్ష్యం రూ.66 కోట్లు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: గిరిజన సహకార సంస్థ పార్వతీపురం డివిజన్ పరి ధిలో రూ.66 కోట్ల వ్యాపార లావాదేవీలు లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు డీఎం రామారావు తెలిపారు. మంగళవారం గుమ్మలక్ష్మీపురం బ్రాంచి కార్యాలయం, గోదాములను సందర్శిం చారు. ఇప్పటివరకు రూ.29 కోట్లు పూర్తి చేశా మని, గ్రామస్థాయిలో అటవీ ఉత్పత్తులు కొను గోలు చేస్తున్నామన్నారు. 88 మందికి రూ.27 లక్షలు రుణాలు అందించినట్లు తెలిపారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రస్‌డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	140	250	260

అనుగ్రహం కోసం వెళ్లి... అపహరణ!

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: అమ్మవారి అనుగ్రహం కోసం వెళ్లిన ఓ యువ జంట అదను చూసి ఆ దేవత ఆభరణాలే అపహరించిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పాల కొండ శివారున ఆర్టీసీ డిపో సమీ పంలో కొండాపురం పంచాయతీ పరి ధిలో గాయిత్రీ మంత్రాలయం ఉంది. మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో ఓ యువ దంపతులు అమ్మవారి దర్శనానికి వచ్చారు. భక్తులు ఎవ్వరూ లేకపోవడంతో ప్రధాన అర్చకుడు చిట్టిబాబు అల్పాహారం కోసం ఆలయ ఆవర ణలో ఉన్న మరో గదిలోకి వెళ్లారు. ఇదే అదనుగా చేసుకొని వీరు గర్భగుడిలోకి ప్రవేశించి మొత్తం 24 గ్రాముల వరకు ఉన్న బంగారు ఆభరణాలు అపహరించారు. పని ముగించుకొని వచ్చిన అర్చకుడు ఇది గమనించి కేకలు వేశారు. ఆలయం సమీపం లోని దుకాణంలో ఉన్న ఓ యువకుడు వారిద్దరినీ గుర్తించి, ద్విచ క్రవాహనంపై శ్రీకాకుళం వైపు వెళ్తున్నట్లు సమాచారం ఇచ్చాడు. అర్చకుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెంటనే రంగంలోకి దిగి వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆలయంలో క్లూస్‌టీం ఆధారాలు సేకరించింది. సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ పనిచేయడంలేదని గుర్తించారు. ఎస్సై కె.ప్రయోగమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఘటనాస్థలిలో వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్‌టీం

లారీ నుంచి జారిపడి కళాసీ దుర్మరణం

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: లారీ నుంచి జారి పడి కళాసీ మరణించిన ఘటన పార్వతీపురంలో చోటుచేసు కుంది. పోలీసుల వివరాల మేరకు.. శ్రీకాకుళం జిల్లా ఆమ దాలవలస నుంచి పార్వతీపురం మండలంలోని ఇందుపురానికి మంగళవారం లారీపై పశువుల దాణా తీసుకొ చ్చారు. చోదకుడు, క్లీనర్, ఇద్దరు కళాసీలు వాహనం తోపాటు వచ్చారు. గ్రామ కూడలి వద్ద లోడు దించుతుండగా ఆమదాలవలసకు చెందిన కళాసీ పి. తారకేశ్వరరావు లారీపై నుంచి జారి బస్తాతోపాటు కింద పడిపోయాడు. తలకు తీవ్రగాయం కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. గ్రామీణ ఎస్సై సంతోషి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తారకేశ్వరరావు (పాత చిత్రం)

తల్లి లేదనే వేదనలో కుమార్తె మృతి

గుర్ల, గరివిడి, న్యూస్‌టుడే: తల్లి మృతిని తట్టుకో లేక కుమార్తె మరణించిన హృదయ విదారక ఘటన గుర్ల మండలం చింతపల్లిపే టలో చోటుచేసుకుంది. సోమురోతు అప్పలనర సమ్మ (56) అనారోగ్యంతో ఈనెల 21న మృతి చెందారు. విశాఖలో ఉంటున్న కుమార్తె కర్రి గౌరి (37) తన భర్త శంకర్, ఇద్దరు పిల్లలతో కలిసి చింతపల్లిపేట వచ్చారు. 22న అప్పలనరసమ్మకు దహన సంస్కారాలు నిర్వహిం చారు. తల్లి మరణాన్ని తట్టుకోలేక వేదనతో కుమార్తె గౌరి కుప్ప కూలిపోయింది. బంధువులు విజయనగరంలోని ఆసుపత్రికి తర లించగా, చికిత్స పొందుతూ.. సోమవారం రాత్రి కన్నుమూసింది. తల్లీ కుమార్తె మరణంతో గ్రామమంతా శోకసంద్రంగా మారింది.

తల్లి అప్పలనర్సమ్మ (పాత చిత్రం)

కుమార్తె గౌరి (పాత చిత్రం)

పోక్సో కేసులో నిందితుడికి జైలుశిక్ష

అయ్యన్నపేట, కొత్తవలస, న్యూస్‌టుడే: పోక్సో కేసులో నిందితుడికి ఇరవైఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వచ్చినట్లు సీఐ షణ్ముఖరావు తెలిపారు. ఆయన వివరాల మేరకు.. మండలంలోని జోడుమె రకకు చెందిన జోడు అప్పన్న (32) ఈ ఏడాది మేలో ఆరేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధి తుల ఫిర్యాదు మేరకు ఆయనపై పోక్సో కేసు నమోదు చేశారు. విజయనగరం డీఎస్పీ శ్రీనివాస రావు అతన్ని కోర్టులో హాజరు పర్చారు. నేరం రుజువు కావడంతో మంగళవారం న్యాయమూర్తి కె. నాగమణి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.2,500 జరిమానా విధించారు. బాధితురాలికి రూ.5లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలని ఆదేశించారు.

'రవాణా మోసంతో రూ.23 లక్షల నష్టం'

పూసపాటిరేగ: మండలంలోని కొత్త కొప్పెర్లలోని విజయనగరం బయోటెక్ ప్రైవేటు లిమిటెడ్ పరిశ్రమకు చెందిన సరకులు మహా రాష్ట్రకు చేరకపోవడంతో సుమారు రూ.23లక్షలు నష్టం వాటిల్లి నట్లు పరిశ్రమ ఏజీఎం రవిబాబు మంగళవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు. వివరాల ప్రకారం.. గత నెల 25, 26 తేదీల్లో విక్టర్ ఎక్స్‌ప్రెస్ లైన్స్‌కు చెందిన రెండు లారీల్లో రూ. 23 లక్షల విలువైన విజికాల్ మెటీరియల్‌ను మహారాష్ట్రలోని బిల్ట్ గ్రాఫిక్ పేపర్స్, ఆదిత్య పాలిమర్స్ పరిశ్రమలకు తరలించామ న్నారు. పది రోజులైనా సరకు రాలేదు. దీంతో ఆరా తీయగా రవాణా సంస్థ లారీ యజమానులకు అద్దె చెల్లించకపోవడంతో నిలిపేసినట్లు తెలిసిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. విక్టర్ సంస్థ సీఈవో ఎస్‌వీ గిరిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES
Individual Houses, అపార్ట్‌మెంట్ 2 BHK, 3 BHK flats, VUDA Plots బ్యాంకులోన్స్ చేయబడును. C:7207307421.

JOBS
ప్రముఖ కంపెనీల్లో కాంట్రాక్టు పద్ధతిలో (గ్రౌండ్ లెవల్ స్టాఫ్) ఎనీక్వాలిఫికేషన్, సిస్టమ్ ఆపరేటర్, సూపర్‌వైజర్, స్టోర్‌హెల్పర్స్. ✆ 8341177761, 9063222817.

REAL ESTATE
FLAT FOR SALE
2BHK Flat 2nd Floor at UDA Colony, Paul Nagar, 7th Lane, Near Muchalamma Gudi, Vizianagaram. Contact: 9778527106.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

(c) eenadu

ఏళ్లుగా అధ్వానం.. ఇంకెప్పుడు మోక్షం

మావుడి పంచాయతీ కేంద్రానికి వెళ్లే రహదారి ఏళ్లుగా అధ్వానంగా దర్శనమిస్తోంది. ఎరగెడ్డవలస నుంచి నంద గ్రామం వరకు ఉన్న మార్గం రాళ్లు తేలి, గోతులతో ప్రమాదకరంగా మారింది. ఈ దారిపై నుంచి రాకపోకలు సాగించాలంటే అవస్థలు పడాల్సి వస్తోందని గత ప్రభుత్వ హయాంలో పలుమార్లు స్థానికులు అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. త్వరలో రూ.1.2 కోట్లతో పనులు ప్రారంభిస్తామని పంచాయతీరాజ్ డీఈఈ శర్మ 'న్యూస్‌టుడే'కు చెప్పారు. - న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

మరమ్మతులు లేక నీరు వృథా

జియ్యమ్మవలస మండలంలో ప్రధాన సాగునీటి వనరు వట్టిగెడ్డ జలాశయం. జైకా నిధులున్నా.. పనులు జరగలేదు. ఇటీవల వర్షాలు కురవడంతో జలాశయానికి నీరు పుష్కలంగా వచ్చి చేరింది. ప్రస్తుతం 393.5 అడుగుల మేర ఉండగా వేసవి వచ్చేసరికి ఏటా ఎండిపోతోంది. ఖరీఫ్‌కు వర్షం కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి. కుడి, ఎడమ కాలువల షట్టర్లు దిగువన స్లూయిస్‌ల వద్ద అడుగు భాగంలో దెబ్బతినడంతో నీరు వృథాగా పోతోంది. చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

కల్వర్టు కష్టాలు

పాలకొండ పట్టణ పరిధిలోని శిర్లిపోతన్న వీధి కూడలిలో రహదారి మధ్య ఉన్న కల్వర్టుతో అవస్థలు తప్పడం లేదు. 2 నెలల కిందట పలకలు తొలగించి.. కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించారు. తిరిగి సరిగా వేయకపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు పడాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సరి చేయిస్తానని నగర పంచాయతీ ఏఈ రత్నరాజ్ తెలిపారు. - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

పండగలోనూ.. పరిశుభ్రత లేదు!

పాలకొండలో క్రిస్మస్ సందడి నెలకొంది. చర్చిలను అందంగా ముస్తాబు చేశారు. మరోవారం రోజుల్లో ఆంగ్ల నూతన సంవత్సరం సైతం రానుంది. దీంతో పండగ వాతావరణం కనిపిస్తున్నప్పటికీ వీధులన్నీ వ్యర్థాలతో అధ్వానంగా ఉన్నాయి. పలు ప్రాంతాల్లో చెత్త పేరుకుపోయింది. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య పనులు చేపడతామని నగర పంచాయతీ కమిషనర్ రత్నరాజ్ తెలిపారు. - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

నిధులు పోగేసి.. రోడ్డు చదును చేసి

చింతల బెలగాం కూడలి నుంచి దత్తివలస మీదుగా పరజపాడు వరకు సుమారు 3 కిలోమీటర్ల మేర గతంలో నిర్మించిన బీటీ రహదారి పూర్తిగా గోతులతో నిండింది. ఏళ్లుగా చోదకులు, పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతులు చేయాలని అనేకసార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో ఆయా గ్రామాల పెద్దలు నగదు పోగేశారు. జేసీబీ, ట్రాక్టర్లతో కంకర తీసుకొచ్చి గోతులు పూడ్చి బాగు చేసుకున్నారు. ఇప్పటికైనా రహదారి మంజూరు చేయాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

?: పాలకొండ టీచర్స్ కాలనీ కూడలిలో ఖాళీ కొబ్బరి బొండాలు పారబోస్తున్నారు. - **లక్ష్మీ ప్రసన్న, ఉద్యోగి** ● తగిన చర్యలు తీసుకుంటాం. - **దేవీవరప్రసాద్, ఏఈ** - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

?: బంగారమ్మపేట ఎస్సీ కాలనీలో రోడ్డు మధ్యలో విద్యుత్తు స్తంభం ఉంది. - **ఈశ్వరరావు, కౌన్సిలర్** ● చర్యలు చేపడతాం. - **నాగేశ్వరరావు, ఏఈ** - న్యూస్‌టుడే, సాలూరు

?: వీరఘట్టం-ఎవరమ్మపేట రోడ్డు రాళ్లు తేలి రవాణాకు ఇబ్బందిగా మారింది. అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు. - **రాజారావు, వీరఘట్టం** ● పరిశీలించి, చర్యలు తీసుకుంటాం. - **కె.సత్యం, ఎంపీడీవో** - న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

?: దర్శలక్ష్మీపురం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో ప్రహరీ నిర్మాణం మధ్యలో నిలిపేశారు. - **రామకృష్ణ, స్థానికుడు** ● సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. - **చంద్రబాబు, ఏటీడబ్ల్యూవో** - న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

?: జనార్దనవలస-అంపావల్లి రహదారి పలు చోట్ల గోతులతో నిండి ద్విచక్ర వాహనాలు అదుపు తప్పుతున్నాయి. - **ఎస్.విశ్వేశ్వరరావు, అంపావల్లి** ● గోతులు పూడ్చుతాం. - **రామ్మోహనరావు, ఏఈ** - న్యూస్‌టుడే, బలిజిపేట

?: వెంకటాపురంలో కాలువలు మురుగుతో నిండి దుర్గంధం వెదజల్లుతున్నాయి. - **అప్పారావు, స్థానికుడు** ● పూడిక తీస్తాం. - **ప్రసాద్, ఎంపీడీవో** - న్యూస్‌టుడే, సీతానగరం

?: ఉల్లిభద్రకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలి. స్తంభాలు, తీగలు పాడైపోయి, సమస్యలు వస్తున్నాయి. - **పోలారావు, ఉల్లిభద్ర** ● స్తంభాలు, తీగలు మార్చేందుకు ప్రతిపాదనలు పంపిస్తాం. - **శ్రీనివాసరావు, ఏఈ** - న్యూస్‌టుడే, గరుగుబిల్లి గ్రామీణం

?: పాలకొండ రామకళామందిర్ వీధి మార్గం రాళ్లు తేలి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **-వెంకటేష్, ఉద్యోగి** ● రానున్న పాలకవర్గ సమావేశంలో చర్చించి చర్యలు తీసుకుంటాం. **-రత్నరాజ్, నగర పంచాయతీ కమిషనర్** - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

?: గంగాడ గ్రామంలో రెండున్నరేళ్ల కిందట ప్రారంభించిన రైతు సేవా కేంద్ర భవన నిర్మాణం అసంపూర్తిగా ఉంది. - **స్థానికులు** ● గుత్తేదారుడు చనిపోవడంతో నిర్మాణం ఆగింది. తదుపరి చర్యలు తీసుకుంటాం. - **అంబేడ్కర్, పంచాయతీరాజ్ శాఖ జేఈ** - **న్యూస్‌టుడే, బలిజిపేట**

రోడ్డు పనులు ప్రారంభం

ఈనాడు కథనానికి స్పందన

సీతానగరం: సీతానగరం-అజ్జాడ రహదారి బూర్జ గ్రామ సమీపంలో అధ్వానంగా ఉండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు పడేవారు. దీనిపై 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు ప్రచురించడంతో అధికారులు స్పందించారు. రూ.50 లక్షలతో బూర్జ నుంచి పెదకలాం వరకు 2 కిలోమీటర్ల రహదారి పనులు జరుగుతున్నట్లు ఏఈ విజయకుమార్ తెలిపారు.

ప్రహరీ నిర్మాణానికి చర్యలు

వీరఘట్టం: వీరఘట్టంలో కొత్తగా ఏర్పడిన టైప్-4 కేజీబీవీ వసతిగృహానికి రక్షణగా ప్రహరీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఉపాధిహామీ ఏపీవో జి.సత్యంనాయుడు తెలిపారు. అంచనాలు సిద్ధం చేయాలని ఈసీ కృష్ణప్రసాద్‌కు ఆదేశించామన్నారు. త్వరలోనే కార్యాచరణ చేపడతామన్నారు.

రూ.70 లక్షలతో మరమ్మతులు

పాచిపెంట, న్యూస్‌టుడే: మండలంలో కోడికాళ్లవలస కూడలి నుంచి కేసలి మీదుగా మడవలస గ్రామం వరకు ఉన్న సుమారు 4 కి.మీ బీటీ రోడ్డు పనులు ఎట్టకేలకు చేపట్టారు. ఇక్కడ ప్రజల ఇబ్బందులపై 'ఈనాడు'లో పలుమార్లు వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. రూ.70 లక్షలతో పనులు చేపట్టారు.

పైసలు ఖర్చు చేయరు
పరిష్కారం చూపరు!

ఆర్థిక సంఘ నిధులకు గండం

పట్టణాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.కోట్లలో నిధులు కేటాయిస్తున్నా.. ప్రజా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. రహదారులు, కాలువలు ఒకటేంటి చాలా రకాల సమస్యలతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. గత ప్రభుత్వ పాలన నుంచి ఇప్పటివరకు సాలూరు పురపాలికలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని పలువురు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, సాలూరు, పాలకొండ

2020-21 నుంచి ఇప్పటివరకు పట్టణ అభివృద్ధికి కేంద్రం రూ.కోట్లలో నిధులు మంజూరు చేసింది. 2025-26 మార్చి నాటికి నిధులు వెచ్చించి పనులు చేపట్టాలి. కానీ, సాలూరులో 20 శాతం కూడా ఖర్చు చేయలేదు. పాలకొండ నగర పంచాయతీలో 40 శాతం నిధులు ఖర్చు చేయాల్సి ఉంది. చేసిన పనులకు బిల్లులు రాక గుత్తేదారు టెండర్లు వేసేందుకు, పనులు చేసేందుకు వెనకడుగు వేస్తున్నారు.

టెండర్లు ఖరారై అర్నెల్లు కావస్తున్నా నిర్మాణానికి నోచుకోని కోట వీధి రోడ్డు

మళ్లీ వెనక్కేనా..

సాలూరు పురపాలికకు 2021 నుంచి ఇప్పటివరకు రూ.11.32 కోట్లు ఆర్థిక సంఘ నిధులు మంజూరయ్యాయి. వీటితో 125 పనులు ప్రతిపాదించి, 4 ఏళ్ల 9 నెలల్లో రూ.2.20 కోట్లతో 39 పనులు పూర్తి చేశారు. రూ.85.48 లక్షలతో 22 పనులకు టెండర్లు పిలిచి ఖరారు చేశారు. పనులు ప్రారంభించలేదు. రూ.69.97లక్షలతో మరో 13 ప్రతిపాదనలు చేశారు. వీటికి పాలన, సాంకేతిక అనుమతులు వస్తే టెండర్లు పిలవాల్సి ఉంది. టెండర్ల ప్రక్రియ పూర్తయినా కార్యరూపం దాల్చడం లేదు.. దీంతో మిగిలిన పనులపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.4.30 కోట్లు సకాలంలో ఖర్చు చేయకపోవడంతో గతంలో వెనక్కి మళ్లాయి. ఈసారీ ఆ పరిస్థితి తప్పేలా లేదు.

మూడు నెలలు.. రూ.3 కోట్లు

పాలకొండ నగర పంచాయతీకి ఆర్థిక సంఘం నిధులు రూ.7.48 కోట్లు మంజూరు కాగా.. 95 పనులు ప్రతిపాదించారు. రూ.4.51 కోట్లు ఖర్చు చేసి 75 పనులు పూర్తి చేశారు. మిగిలిన రూ.2.97 కోట్లతో 20 పనులు జరగాల్సి ఉంది. ఉన్న మూడు నెలల్లో మార్చిలోపు పనులు చేయకపోతే నిధులకు గండం తప్పదు.

లక్ష్యం సాధించకే రాలేదు..

సాలూరు, పాలకొండ పట్టణాల్లో అధికారుల నిర్లక్ష్యంతో పనులు పురోగతి లేదు. ... 2024-25 ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేయలేదు. సాలూరు రూ.?కోట్లు, పాలకొండ రూ.?కోట్లు నిధులు మంజూరు కావాల్సి ఉన్నా విడుదల కాలేదు.

సకాలంలో పనులు

ఆర్థిక సంఘం నిధులతో ప్రతిపాదించిన పనులకు టెండర్లు పూర్తిచేసి, సకాలంలో పనులు జరిగేలా చర్యలు చేపడతామని సాలూరు, పాలకొండ కమిషనర్లు రత్నకుమార్, రత్నరాజు తెలిపారు.

ఆపదలో ఉన్నాం.. ఆదుకోండి

మంత్రికి వినతి ఇస్తున్న 108 వాహన సిబ్బంది

సాలూరు, న్యూస్‌టుడే: 'భవ్య మెడికల్ సర్వీస్ యాజమాన్యం వేధింపులు తట్టుకోలేక 108 వాహన సిబ్బంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను కూడా అమలు చేయడం లేదు. జీవో 49 ప్రకారం ప్రతి ఉద్యోగికి నెలకు రూ.4 వేలు చెల్లించాలి, కానీ అదీ జరగడం లేదు. ఒత్తిడికి గురిచేస్తున్నారు. ఆపదలో ఉన్నాం.. ఆదుకోండ'ని గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణికి 108 వాహన సిబ్బంది మంగళవారం వినతిపత్రం సమర్పించారు. కొన్ని నెలలుగా సక్రమంగా జీతాలు చెల్లించడం లేదని వాపోయారు.

అయిదేళ్లుగా అన్న ప్రసాద వితరణ

మాట్లాడుతున్న నాగభూషణరావు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా ఆసుపత్రి వద్ద రోగుల సహాయకులకు నిర్విరామంగా అయిదేళ్లపాటు అన్నప్రసాద వితరణ చేసిన జిల్లెళ్లమూడి అమ్మ సేవా సమితి సేవలు అభినందనీయమని డీసీహెచ్ఎస్ నాగభూషణరావు, సమితి గౌరవ అధ్యక్షుడు జి.గౌరునాయుడు అన్నారు. మంగళవారం ఆసుపత్రి వద్ద అమ్మ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం 1,600 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మాట్లాడారు. ఆసుపత్రి సూపరింటెండెంటు నాగ శివజ్యోతి, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు ఎం.శ్రీరాములు, సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి ఆరోగ్యమందిర్

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ పట్టణ ప్రజలకు మరో ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులోకి వచ్చింది. ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ పేరిట ప్రధాన రహదారిలో తమ్మినాయుడు విద్యా సంస్థ ఆనుకుని సేవలు ప్రారంభమయ్యాయి. ప్రతి రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సేవలు అందుతాయి. అన్నిరకాల వైద్యసేవలు, రక్త పరీక్షలు నిర్వహిస్తారు. సుమారు రూ.70 లక్షల అంచనా వ్యయంతో ఈ భవనాన్ని ఇటీవల నిర్మించారు.

ప్రతిభ చూపారు.. ప్రశంస పొందారు

సాలూరు: ప్రతిభా పరీక్ష రాస్తున్న జూనియర్ కళాశాల విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందించిన ప్రిన్సిపల్ సత్యవతి తదితరులు

పార్వతీపురం: విజేతలకు బహుమతులు అందజేసిన ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్

పాలకొండ: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. పార్వతీపురం పట్టణంలోని డీవీఎంఎం హైస్కూల్‌లో జరిగిన క్విజ్ పోటీల్లో డి.హేమాని, ఎస్.మహేష్, సీహెచ్ గ్రీష్మ (9వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రధానోపాధ్యాయుడు వి.శ్రీధర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. సాలూరు పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన పోటీల్లో జి.కుమార్, వి.కీర్తి, పి.ప్రవల్లిక ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ప్రిన్సిపల్ సత్యవతి, అధ్యాపకులు ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. పాలకొండలోని వివేకానంద పాఠశాలలో తొమ్మిదో తరగతికి చెందిన బి.కార్తీక్, ఆర్.గణేష్, ఐ.చైతన్య (ఏడో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రిన్సిపల్ జి.పారినాయుడు, అప్పలనాయుడు, ఉపాధ్యాయులు ధ్రువపత్రాలు, బహుమతులు అందించారు. - న్యూస్‌టుడే, పార్వతీపురం, సాలూరు, పాలకొండ

ప్రతి రోజు పండగే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయచంద్ర

పార్వతీపురం గ్రామీణం, పురపాలక, న్యూస్‌టుడే: రాష్ట్రంలో చంద్రబాబు పాలన అభివృద్ధి పథంలో సాగుతూ ప్రతి రోజూ పండగలా మారనుందని ఎమ్మెల్యే బి.విజయచంద్ర అన్నారు మంగళవారం తన గృహం వద్ద నిర్వహించిన మినీ క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడారు. కేకు కోసి అందరికీ పంచారు. నియోజకవర్గంలో అందరూ బాగుండాలని గురువులు ఆశీర్వదించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో ముందడుగు వేస్తోందని, రానున్న సంవత్సరం అన్ని వర్గాలు ఆనందంగా ఉంటాయన్నారు. భాజపా జిల్లా అధ్యక్షుడు డి.శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షుడు జీవీ నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ● పేదలు, మహిళలకు ఎమ్మెల్యే సతీమణి అనూష చీరలు పంపిణీ చేసి, భోజనాలు వడ్డించారు.

ఎమ్మెల్యే దృష్టికి ప్రజా సమస్యలు

వినతి పత్రం స్వీకరిస్తున్న జగదీశ్వరి

గుమ్మలక్ష్మీపురం, గరుగుబిల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తెలిపారు. మంగళవారం గుమ్మలక్ష్మీపురంలో వినతులు స్వీకరించారు. రహదారులు, సాగు, తాగు నీరు, ఇళ్ల మంజూరు కోసం వినతులు అందించారు. గరుగుబిల్లి మండలం చిలకాం పరిధిలో కొత్త పంచాయతీ గురించి గ్రామస్థులు విన్నవించారు. గ్రామసభలో పంచాయతీగా దత్తివలస, మధుర గ్రామంగా కారివలసను ఏకగ్రీవంగా ప్రజలు ఆమోదం తెలిపారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. నాయకులు సత్యనారాయణ తదితరులు ఉన్నారు. ● అరకు పార్లమెంటరీ అధ్యక్షురాలు మోజోరు తేజోవతి జగదీశ్వరిని మర్యాదపూర్వకంగా కలిశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రమాణ స్వీకారం చేస్తున్న వీరఘట్టం కార్యవర్గం

వీరఘట్టం, సీతంపేట, న్యూస్‌టుడే: వీరఘట్టం కోమటివీధి మండల పరిషత్తు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జరిగిన యూటీఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి మజ్జి పైడిరాజు తెలిపారు. గౌరవాధ్యక్షుడిగా ఎ.స్వామిబాబు, అధ్యక్షుడిగా బోనంగి దుర్గాప్రసాద్, సహాధ్యక్షుడిగా పి.కృష్ణమూర్తినాయుడు, ప్రధాన కార్యదర్శిగా కురమాన గోవిందరావుతోపాటు పలువురిని ఎన్నుకున్నారు. ● సీతంపేట మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కె.ఆనందరావు, బి.పకీర్, గౌరవాధ్యక్షుడిగా పాలక నారాయుడు, సహాధ్యక్షులుగా పి.చంద్రకళ, బాలేసు, జిల్లా కౌన్సిలర్‌గా బి.జయప్రకాష్‌తోపాటు పలువురిని ఎన్నుకున్నారు.

ప్రాథమిక దశ నుంచే సేవ

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే సామాజిక సేవలో ముందుండాలని పార్వతీపురం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టీయూ శైలజారాణి సూచించారు. మంగళవారం ఎమ్మార్ నగరం, వెంకంపేట, చినబొండపల్లి పంచాయతీల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వారం రోజులపాటు పారిశుద్ధ్య పనులు, పశు, ఆరోగ్య వైద్య శిబిరాలు, మహిళలకు అవగాహన వంటివి ఉంటాయని చెప్పారు. సర్పంచులు శంకరరావు, త్రినాథరావు, తీళ్ల కృష్ణారావు, ప్రోగ్రామ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తపాలా కార్యాలయాల్లో పార్సిల్ సర్వీసు

బెలగాం, న్యూస్‌టుడే: తపాలా కార్యాలయాల్లో పొదుపు ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, జీవిత బీమాలతోపాటు పార్సిల్ సర్వీసులు కూడా అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వినియోగించుకోవాలని పార్వతీపురం డివిజన్ సూపరింటెండెంటు ఆర్.బాబూరావు కోరారు. ఈనెల 22 నుంచి 27 వరకు 'పార్సిల్ సంకల్ప్ వారోత్సవాలు' నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 18 నుంచి 22 వరకు నిర్వహించిన పోస్టల్ జీవిత బీమా ప్రత్యేక మేళాలో 250 పైచిలుకు కుటుంబాలకు రూ.5.30 కోట్ల బీమా భరోసా కల్పించామని సహాయ సూపరింటెండెంటు ఎం.సత్యనారాయణ తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మండలంలోని కుదమ విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో బుధవారం సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆ శాఖ మండల ఏఈ శంకరరావు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు చినకుదమ, పెదకుదమ, కోటివాడ, టీఎన్‌వలస, నీచుకవలస, అంకవరం, జీటీవాడ, చింతలబెలగాం, గౌరీపురం గ్రామాలకు సరఫరా ఉండదని చెప్పారు.

సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యం

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: రైతులు సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వాలని బ్రహ్మకుమారీ పట్టణ శాఖ భవనం నిర్వాహకురాలు జ్ఞానరత్నం సూచించారు. మంగళవారం శివశక్తి భవన్‌లో జాతీయ రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులను సత్కరించి కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను అందజేశారు.

రైతుల ఆర్థిక సాధికారతే లక్ష్యం

ప్రసంగిస్తున్న ధ్రువ

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాల విస్తరణ, నైపుణ్యాభివృద్ధి, రైతుల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని కేవీకే సమన్వయకర్త ఎస్.ధ్రువ అన్నారు. మంగళవారం జాతీయ కిసాన్ దివస్‌ను పురస్కరించుకుని రస్తాకుంటుబాయి కేవీకేలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిపాదిత బిల్లు ద్వారా ఉపాధి సృష్టి, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాల ప్రోత్సాహం, మహిళా సాధికారత, స్థిరమైన జీవనోపాధుల కల్పనకు మార్గం సుగమం అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

30 మంది నమోదు

సీతంపేట, న్యూస్‌టుడే: కలెక్టరు సూచనలతో సీతంపేట ప్రాంతీయాసుపత్రిలో హెల్పింగ్ హ్యాండ్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి పర్యవేక్షకుడు బి.శ్రీనివాసరావు తెలిపారు. దీనిలో భాగంగా కొత్తూరు వెలుగు అసోసియేషన్, స్థానిక వాలంటీర్లు, డ్రైవర్లు కలిపి మొత్తం 30 మంది సభ్యులుగా నమోదు చేసుకున్నారన్నారు.

పంచాయతీ కేంద్రంగా ఏర్పాటు చేయాలి

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నార్లవలస పంచాయతీ పరిధి పెద్దవలసను పంచాయతీ కేంద్రంగా ఏర్పాటు చేయాలని స్థానిక గిరిజనం మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం అధికారులకు వినతి పత్రం అందించారు.

'వైకాపా అండతో కుట్ర'

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: వైకాపా నాయకుల అండతో పాలకొండ నియోజకవర్గంలో పలువురు కూటమిని విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నుతున్నారని జనసేన పార్టీ మండల నాయకులు లెంక అప్పలనాయుడు, ఎస్.జగదీష్, కె.రాజేష్, కె.శ్రీహరి తదితరులు పేర్కొన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పాలకొండ నియోజకవర్గంలో ప్రతి కార్యక్రమంలో మూడు పార్టీలకూ సమ ప్రాధాన్యత ఉన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు.

మినుము సాగుతో ఆదాయం

సీతంపేట, న్యూస్‌టుడే: అపరాల సాగులో భాగంగా మినుము పంట సాగు చేసుకుంటే రైతులకు మంచి ఆదాయం లభిస్తుందని సీతంపేట వ్యవసాయ పరిశోధనా స్థానం సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి పి.వెంకటరావు అన్నారు. పెద్దూరులో జరిగిన రైతు శిక్షణ కార్యక్రమంలో పలు విషయాలను తెలియజేశారు. మన్యం సహజ ఎఫ్‌పీవో సీఈవో బి.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

పాలకొండ గ్రామీణం: యరకారాయపురం గ్రామంలోని ఈసీఐ చర్చి ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు మంగళవారం నిర్వహించారు. 150 మందికి దుస్తులు పంపిణీ చేశారు. చర్చి ఛైర్మన్ జాకబ్, వాక్యోపదేశకులు గ్రేసీ విజయ, సిస్టర్ పుణ్యవతి, పాస్టర్లు ఎజ్రా, బాలరాజు, కన్నబాబు తదితరులు ఉన్నారు.

పట్టణ సీఐకి బదిలీ

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పట్టణ సీఐగా విధులు నిర్వహిస్తున్న కె.మురళీధరరావును బదిలీ చేస్తూ విశాఖ రేంజ్ డీఐజీ మంగళవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఆయన స్థానంలో అనకాపల్లి జిల్లా నుంచి బి.వెంకటరావు ఇక్కడికి వస్తున్నారు. గత ఏడాది నవంబరులో విధుల్లో చేరిన మురళీధరరావు బదిలీపై విశాఖ రేంజ్ కార్యాలయానికి వెళ్తున్నారు.

పేరు మార్పుపై ఆందోళన

రైతు కూలీ సంఘం నాయకుల నిరసన

కొమరాడ, మక్కువ, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకం పేరు మార్పు సరి కాదని, దాన్ని అలాగే కొనసాగించాలంటూ రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాస నాయుడు డిమాండు చేశారు. మంగళవారం కొమరాడలో ర్యాలీ నిర్వహించి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. జాతిపిత గాంధీ పేరునే కొనసాగించాలన్నారు. చోడి పెంటయ్య, ఎం.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వీబీజీరాంజీ ఉపాధి హామీ పథకాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి.అసిరి అన్నారు. మక్కువలో ధర్నా చేపట్టి, డిప్యూటీ ఎంపీడీవో ఎన్.సూర్యనారాయణ, ఏపీవో ఈశ్వరమ్మకు వినతులు సమర్పించారు.

116 మంది ఎంపిక

బ్యాడ్మింటన్‌లో పోటీపడుతున్న బాలికలు

సీతానగరం, న్యూస్‌టుడే: క్రీడా పాఠశాలలో ప్రతిభ కలిగిన క్రీడాకారులకు శిక్షణ అందించేందుకు నియోజకవర్గస్థాయి నుంచి 116 మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఇన్‌ఛార్జి డీటీ గాంధీ తెలిపారు. బూర్జ ఉన్నత పాఠశాల వేదికగా రెండు రోజుల పాటు యోగా, చదరంగం, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో నిర్వహించిన ఎంపికల్లో 420 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వాలీబాల్, అథ్లెటిక్స్‌కు 24 మంది చొప్పున, కబడ్డీ, ఖోఖోకు 20, యోగా, చదరంగానికి 10 చొప్పున, బ్యాడ్మింటన్‌కు ఎనిమిది మంది బాల బాలికలను ఎంపిక చేశారు. ఎంఈవో సూరిదేముడు, హెచ్ఎం సాంబశివరావు, పీఈటీలు, పీడీలు పర్యవేక్షించారు.

ఈ మందిరం.. పురాతనం

పాలకొండ పట్టణంలోని వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఆర్సీఎం ప్రార్థనా మందిరం క్రిస్మస్ వేడుకలకు సిద్ధమవుతోంది. ప్రతి ఏటా సమీప ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. చిన్నగా ఉన్న ఈ చర్చిని 15 ఏళ్ల కిందట పునర్నిర్మించారు. ఈనెల 24న అర్ధరాత్రి నుంచి జరగనున్న ప్రత్యేక ప్రార్థనలకు సంబంధించి ఫాదర్ పి.సుందరరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. పార్వతీపురంలోని లూథరన్ చర్చికి 130 ఏళ్ల చరిత్ర ఉంది. క్రిస్మస్ నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. - న్యూస్‌టుడే, పాలకొండ, పార్వతీపురం పట్టణం

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ - సీతంపేట

రేఖా సంఖ్య: 1/2024/PVTG VDVK/LH/TPMU తేది: 23-12-2025

షార్ట్ టెండర్ నోటీస్

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, సీతంపేట వారి ఆధ్వర్యంలో ఐ.టి.డి.ఎ. సీతంపేట వన్ ధన్ వికాస కేంద్రాలు కొరకు అవసరమగు యంత్ర పరికరములు సంబంధిత VDVK కేంద్రాలుకు సరఫరా చేయుటకు గాను ఆసక్తి గల సరఫరాదారుల నుండి సీల్డ్ కొటేషన్లు కోరబడుచున్నవి.

సదరు కొటేషన్లు మరియు ప్రాజెక్టు అధికారి, ఐటిడిఎ, సీతంపేట వారి పేరున రూ.25,000/-లు డి.డి(ఈ.యం.డి) లను తే 07-01-2026 ది సాయంత్రం 2.00 గంటలలోపు టెండర్ బాక్స్‌లో వేయవలెను. అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు టెండర్ తెరవబడును. ఎటువంటి కారణం లేకుండా టెండరును రద్దుచేయు అధికారం ఐటిడిఎ, ప్రాజెక్ట్ అధికారి వారికి కలదు. ఇతర వివరములకు ఐటిడిఎ నెం. 8008803873, 8008755529కు సంప్రదించగలరు.

సం/- ప్రాజెక్టు అధికారి
ఐటిడిఎ, సీతంపేట

(c) eenadu

క్రీడా సంబరం.. సందడిగా ప్రారంభం

మాట్లాడుతున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, వేదికపై 'ఈనాడు' ఒంగోలు యూనిట్ ఇన్‌ఛార్జి ఎ.ఎస్.చక్రవర్తి, సీఐ శ్రీకాంత్‌బాబు, వెంకటరమణ నర్సింగ్ హోం గుండె వైద్యనిపుణులు డాక్టర్ వరుణ్‌మిత్ర, ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏజీఎం గోగినేని రాఘవులు, డైరెక్టర్ కందిమళ్ల పూర్ణచంద్రరావు, చలపతి ఇన్‌స్టిట్యూషన్స్ అకడమిక్ అండ్ ఆపరేషన్స్ డీన్ కె.కిరణ్‌కుమార్, ట్రిపుల్‌ఐటీ కళాశాల ఎఫ్‌వో ఎస్.కె.మీరావలి తదితరులు

'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్' 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025' క్రికెట్ పోటీలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. సంతనూతలపాడులోని రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీస్ (ట్రిపుల్‌ఐటీ కళాశాల) క్రీడా మైదానంలో పోటీల ప్రారంభోత్సవానికి ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాపోటీల్లో గెలుపోటములు ముఖ్యం కాదని, వాటిల్లో ఆనందం వెతుక్కోవాలని పేర్కొన్నారు. **- న్యూస్‌టుడే, ఎస్‌ఎన్‌పాడు, ఒంగోలు క్రీడావిభాగం**

పంచాయతీల విభజనకు 70 ప్రతిపాదనలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామపంచాయతీల విభజన కోరుతూ 70 ప్రతిపాదనలొచ్చాయని డీపీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. పంచాయతీల విభజనపై నిషేధాన్ని తొలగించడంతోపాటు కొత్త పంచాయతీల నిమిత్తం ప్రతిపాదనల స్వీకరణకు ఈ నెల 22వ తేదీ వరకు గడువు విధించారు. ఒంగోలు డివిజన్ నుంచి 11, మార్కాపురం నుంచి 32, కనిగిరి నుంచి 27 ప్రతిపాదనలందినట్లు డీపీవో తెలిపారు.

వెంకన్నస్వామి.. మనసా స్మరామి

కంభం పట్టణంలో మంగళవారం రాత్రి వేంకటేశ్వరస్వామివారికి శత సహస్ర తులసీ దళార్చన ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, కంభం**

పడితే కన్ను.. మాయమే మన్ను!

- మార్కాపురంలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

కోలభీమునిపాడు సమీపంలో ముద్దసానమ్మ గండి వద్ద కొండ తవ్వకాలు

పశ్చిమ ప్రకాశంలోని మార్కాపురంలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. మన్ను కోసం అక్రమార్కులు బరితెగిస్తున్నారు. నిన్నటి మొన్నటి వరకు ఆయకట్టు చెరువులను కొల్లగొట్టి మట్టిని దోచుకున్న అక్రమార్కులు దేవాదాయ, అసైన్‌మెంట్ భూములు, కొండలను కొల్లగొడుతున్నారు. పొలాల సమీపంలో ఇష్టానుసారంగా తవ్వకాలు చేపడుతుండడంతో రాకపోకలకు దారే లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు. మట్టి తవ్వకాలతో పడిన భారీ గుంతల్లో చేరిన తమ పొలాలన ముంచెత్తుతున్నాయని కన్నీటి పర్యంతమవుతున్నారు. మట్టి తరలించేవారిని ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. **-న్యూస్‌టుడే, మార్కాపురం**

మా పొలాలకు దారి లేకుండాపోయింది : గోగులదిన్నె గ్రామపరిధిలోని వెలుగొండ నిర్వాసితుల కాలనీ సమీపంలో అక్రమార్కులు ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు చేస్తున్నారు. మా పొలాల పక్కనే తవ్వకాలు చేపడుతుండడంతో దారి కూడా లేకుండాపోయింది. మట్టి తవ్వకాలతో పడిన గుంతల్లో చేరిన నీరు మా పొలాలను ముంచెత్తుతోంది. అధికారులు స్పందించి మట్టి అక్రమ తవ్వకాలు నిలుపుదల చేయాలి. **- బత్తుల రమణారెడ్డి, రైతు**

దేవాదాయ భూముల్లోనూ...

మార్కాపురం మండలం గోగులదిన్నె పరిధిలోని సుంకేసుల వెలుగొండ నిర్వాసితుల కాలనీ సమీపంలో మార్కండేశ్వరస్వామి ఆలయానికి నాలుగెకరాలుండగా, దీని పక్కనే అసైన్‌మెంట్ భూమి మరో 2.50 ఎకరాలుంది. ఇక్కడ అక్రమార్కులు భారీగా మట్టి అక్రమ తవ్వకాలు సాగిస్తున్నారు. తవ్వకాలతో తమ పొలాలకు వెళ్లడానికి దారి లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెన్నరాయునిపల్లె-కేతగుడిపి రహదారి పక్కన 15 అడుగుల మేర మట్టి తవ్వకాలు చేపట్టినట్లు ఆందోళన చెందుతున్నారు.

గోగులదిన్నె గ్రామపరిధిలోని శివాలయం భూముల్లో మట్టి అక్రమ తవ్వకాలు

కరిగిపోతున్న కొండలు

మట్టి తవ్వకాలతో మార్కాపురంలో కొండలు, గుట్టలు తరిగిపోతున్నాయి. మార్కాపురం మండలం కోలభీమునిపాడు గ్రామ సమీపంలోని ముద్ద సానమ్మ గండి వద్ద ఉన్న కొండను ఇప్పటికే కొల్లగొట్టారు. పగలు రాత్రి అనే తేడా లేకుండా తవ్వకాలు జరుపుతున్నారు. ఇదే మండలం చింతకుంట నుంచి ఎల్‌బీఎస్ నగర్‌కు వెళ్లే రహదారిలోని కొండ వద్ద తవ్వకాలతో 320కేవీ విద్యుత్తు లైన్ ప్రమాదంలో పడింది. దరిమడుగు గ్రామసమీపంలోని నిర్వాసితుల కాలనీ వద్ద ఉన్న కొండను సైతం ఇష్టానుసారంగా తవ్వేశారు. దీనికి పక్కనే ఉన్న మాబుసాహెబ్ కుంటను సైతం చెరబట్టారు. మట్టి అక్రమ తవ్వకాల ద్వారా రోజుకు రూ.3 నుంచి రూ.4 లక్షల వరకు సంపాదిస్తున్నారు. టిప్పరుకు రూ.4 వేల నుంచి రూ.4,200 వరకు వసూలు చేస్తున్నారు.

పైన అందంగా.. లోన ప్రమాదంగా

ఇది మార్కాపురం పట్టణంలోని పట్టుపరిశ్రమశాఖ పట్టుగుడ్ల ఉత్పత్తి కేంద్రమిది. ముందువైపు చూడటానికి అందంగా ఉన్నా లోపల గదులన్నీ పెచ్చులూడిపోయి పైకప్పు కూలిపోయి దర్శనమిస్తున్నాయి. భవనానికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలని సర్వత్రా కోరుతున్నారు. **- ఈనాడు, ఒంగోలు**

తటాకాలకు పెద్దపీట

- సుందరీకరణకు ప్రభుత్వం శ్రీకారం
- జిల్లాలో తొలి విడతగా అయిదు ఎంపిక

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపాధిహామీ పథకం నిధులతో ఇప్పటికే పల్లెల్లో సీసీ, బీటీ, మట్టి రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులు చేపట్టింది. తాజాగా గ్రామాల్లోని చెరువుల అభివృద్ధిపై దృష్టి సారించింది. ఇందుకు వాటర్‌షెడ్ పథకం కింద నిధులు కేటాయించనుంది. ఇందులో భాగంగా జిల్లాలో ఎంపిక చేసిన అయిదు చెరువుల అభివృద్ధితోపాటు పార్కు, ఓపెన్ జిమ్, మొక్కల పెంపకం తదితర పనులతో సుందరంగా తీర్చిదిద్దనుంది. అనంతరం మిగతా చెరువులకు ప్రాధాన్యం ఇవ్వనుంది. **- న్యూస్‌టుడే, కలెక్టరేట్**

టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలో చెరువును పరిశీలిస్తున్న డ్వామా పీడీ జోసఫ్‌కుమార్, అధికారులు

ఒక్కోదానికి రూ.50 లక్షలు

సంప్రదాయ చెరువుల అభివృద్ధిలో భాగంగా 5 వేల జనాభా పైబడి, కనీసం పదెకరాల విస్తీర్ణం పైబడిన వాటిని గుర్తించారు. ఇందులో భాగంగా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం, కొత్తపట్నం, పామూరు, కొమరోలు, తర్లుపాడు పంచాయతీలను ఎంపిక చేశారు. టి.నాయుడుపాలెం మినహా, మిగతా వాటి ఎంపికకు సంబంధించి మండల కేంద్రాల్లో ప్రాధాన్యమిచ్చారు. వాకింగ్ ట్రాక్ ఏర్పాటుతోపాటు చెరువు పక్కనే పార్కు ఉండేవిధంగా ప్రణాళిక చేయనున్నారు. ప్రత్యేకంగా ఆహ్లాదకరంగా ఉండేలా మొక్కలు నాటడంతోపాటు సిమెంటు బల్లలు తదితర వసతులు కల్పించనున్నారు. పార్కు ఏర్పాటు ద్వారా గ్రామానికి కొత్త అందాలు రానున్నాయి. ఒక్కో చెరువును సుమారు రూ.50 లక్షలతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దనున్నారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో చేపట్టనున్న పనులకు జిల్లా నీటియాజమాన్య సంస్థ అధికారులు అంచనాలు తయారు చేశారు. దీని కోసం డ్వామా మండల, జిల్లా అధికారులు ముందుగా స్థానిక ప్రజాప్రతినిధులతో సంప్రదించి వారి సలహాలు తీసుకున్నారు. అనంతరం నిర్మాణ పనులను జిల్లా పంచాయతీ రాజ్‌శాఖకు అప్పగించనున్నారు. ఈ మేరకు త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు డ్వామా పీడీ జోషఫ్‌కుమార్ తెలిపారు.

సురక్షిత ప్రయాణమే లక్ష్యం

- 'న్యూస్‌టుడే'తో జిల్లా ప్రజా రవాణాధికారి సత్యనారాయణ

ముఖాముఖి

క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండగల నేపథ్యంలో ఆర్టీసీ ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా గమ్యస్థానాలకు సురక్షితంగా చేరే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణాధికారి జి.సత్యనారాయణ తెలిపారు. మంగళవారం 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. **- న్యూస్‌టుడే, అంజయ్య రోడ్డు (ఒంగోలు)**

?: దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు?

✓: జిల్లా నుంచి రద్దీ ఎక్కువగా ఉండే మార్గాలైన విజయవాడ, బెంగళూరు, శ్రీశైలం, చెన్నై, హైదరాబాద్‌లకు అదనంగా సర్వీసులు నడపడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. ఆయా సమయాల్లో ప్రయాణికుల డిమాండును బట్టి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్వీసులు నడుపుతాం.

క్రిస్మస్ పండగకు స్వస్థలాలకు వెళ్తున్న ప్రయాణికులతో ఒంగోలు ఆర్టీసీ బస్టాండులో రద్దీ

?: ప్రత్యేక సర్వీసుల్లో అదనపు రుసుంలుంటాయా?

✓: పండగల సందర్భంగా నడిపే ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులకు సాధారణ టిక్కెట్ ధరలనే వసూలు చేస్తాం. ఎలాంటి అదనపు రుసుములు ప్రయాణికుల నుంచి వసూలు చేయం. దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

?: వివిధ గ్రామాలకు తిరిగే బస్సులు తగ్గిపోయే అవకాశం ఉందా?

✓: గ్రామాలకు బస్సు సర్వీసులు యథావిధిగా నడుస్తాయి. ప్రస్తుతం ఉన్న సమయాల ప్రకారమే జిల్లాల్లోని గ్రామాలకు ఆర్టీసీ బస్సులు తిరుగుతాయి. రాకపోకల సమయాల్లో ప్రత్యేకంగా ఎటువంటి మార్పు ఉండదు.

?: ఆన్‌లైన్ పేమెంట్‌లో ఇబ్బందులను ఎలా అధిగమిస్తారు?

✓: బస్సుల్లో ఆన్‌లైన్ పేమెంట్ చేయవచ్చు. ఇందులో ఇబ్బందులు ఎదురైతే వెంటనే సరిచేస్తాం. ప్రయాణికులు కోరిన వెంటనే కండక్టర్లను స్కానర్ చూపే విధంగా చర్యలు చేపడతాం.

గుంతకల్లు నుంచి మార్కాపురానికి కొత్త రైలు

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లు నుంచి డోన్ మీదుగా మార్కాపురానికి కొత్త రైలును నడపనున్నట్లు డివిజన్ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో రైలు ప్రారంభమయ్యే తేదీ ఖరారు కానుందని వారు వెల్లడించారు. మద్దికెర, పెండేకల్లు, డోన్, రంగాపురం, బేతంచెర్ల, పాణ్యం, నంద్యాల, గాజులపల్లి, దిగువమిట్ట, గిద్దలూరు, సోమిదేవిపల్లి, జగ్గంబొట్ల, కృష్ణాపురం, కంభం, తర్లుపాడు రైలు నిలయాల్లో రైలు ఆగుతుందని రైల్వే శాఖ అధికారులు వివరించారు.

ఆక్రమణలు చూస్తే అచ్చెరువే!

ప్రభుత్వ భూములు కనిపిస్తే చాలు అక్రమార్కులు ఆక్రమించేస్తున్నారు. తమ సొంత భూముల్లా యథేచ్ఛగా వినియోగించుకుంటున్నారు. మార్కాపురం మండలం పెద్ద యాచవరం సమీపంలోని బోడపాడు చెరువు ఆక్రమణ చెరలో చిక్కుకుంది. చుట్టు పక్కల కొంత పట్టా భూమి ఉండడంతో దాన్ని చూపిస్తూ మరికొంత చెరువు భూమిని కూడా కలిపేసుకొని అనుభవిస్తున్నారు. గత ప్రభుత్వంలో ఆక్రమించిన వారు కొందరైతే ప్రస్తుతం మరికొందరు చెరువు భూములపై కన్నేశారు. మార్కాపురం జిల్లా కానున్న నేపథ్యంలో ఇక్కడి భూములకు రెక్కలొచ్చాయి. సర్వే సంఖ్యలు 719/3, 719/8, 719/9లలో సుమారు 80 ఎకరాల్లో చెరువు ఉంది. ఇందులో 719/3లో సుమారు 10 ఎకరాల వరకు కొంతమంది ఆక్రమించి కంచె సైతం ఏర్పాటు చేసుకుని బత్తాయి తోటలు సాగు చేస్తున్నారు. చెరువు చుట్టు పక్కల 20 ఎకరాలకుపైగా ఆక్రమణలకు గురైనట్లు స్థానికులు తెలిపారు. ఇక్కడ సమీపంలో సుమారు రెండెకరాల్లోని వాగు భూమిని సైతం ఓ వ్యక్తి ఆక్రమించుకోవడం గమనార్హం. నీటివనరులు ఆక్రమణకు గురవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. **- న్యూస్‌టుడే, మార్కాపురం అర్బన్**

నిధులిచ్చామని బడాయి.. నీరందించని కుళాయి

చిత్రంలో కనిపిస్తోంది పుల్లలచెరువులో కుళాయిలకు కనెక్షన్ ఇవ్వకుండా వదిలేసిన హెచ్‌డీపీఈ పైపులైన్. ఇంటింటికీ కుళాయిలతో తాగునీరందించేందుకు ఉద్దేశించిన 'జల జీవన్ మిషన్' పథకాన్ని అధికారులు వృథాగా మార్చేస్తున్నారు. రూ.కోట్లు ఖర్చుపెట్టి వేసిన పైపులైన్లు, కుళాయిలను గాలికొదిలేశారు. పుల్లలచెరువు పట్టణంలో చేపట్టిన పనులు అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా దర్శనమిస్తున్నాయి. పట్టణంలోని బీసీ కాలనీ, ప్రధాన రహదారి వెనుక వీధి, ఆర్చి ఎదురువీధి తదితర చోట్ల పథకం కింద హెచ్‌డీపీఈ పైపులు వేసి ప్రతి ఇంటి ముందు కుళాయి బిగించారు. దాదాపు ఏడాది కిందట చేపట్టిన ఈ పనులను ట్రయల్ రన్ వేసి వదిలేశారు. సాగర్ నీటి పైపులైన్‌కు గానీ పంచాయతీ పైపులైన్‌కు గానీ కనెక్షన్ ఇవ్వలేదు. నెలలు గడుస్తున్నా చుక్కనీరందించలేదు. కొన్ని నీటి కుళాయిలు తుప్పుడుతుండగా, మరికొన్ని ఊడిపోయాయి. ప్రభుత్వ లక్ష్యం మేరకు నిధులు ఖర్చు చేసి గుత్తేదారులకు మేలు చేసిన అధికారులు ప్రజలకు మాత్రం నీళ్లివ్వకుండా మరుగున పడేశారు. ప్రభుత్వ ఉద్దేశాన్ని నీరుగార్చుతుండడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, పుల్లలచెరువు (యర్రగొండపాలెం)**

ముంచేసిన నిర్లక్ష్యం

చిత్రంలో కనిపిస్తున్నవి యర్రగొండపాలెం మండలం గురిజేపల్లె చెరువులో ఇటీవల అధికారులు వేసిన విద్యుత్తు స్తంభాలు. ఆర్‌డీఎస్‌ఎస్ పనుల్లో భాగంగా పాత లైన్ల స్థానంలో కొత్త లైన్లు వేశారు. 11 కేవీ లైన్ జాతీయ రహదారి వెంట వేయ కుండా ఏకంగా చెరువు నడిబొడ్డున వేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులోకి భారీగా నీరు చేరడంతో స్తంభాలు పీకల్లోతు మునిగిపోయాయి. విద్యుత్తు స్తంభాల ఏర్పాటులో అధికారుల నిర్లక్ష్యం ఎండగడుతూనే, ఏదైనా సమస్య వస్తే మరమ్మతులు ఎలా చేస్తారని సర్వత్రా వినిపిస్తోంది. **- న్యూస్‌టుడే, వైపాలెం**

అధిక విస్తీర్ణంలో పొగాకు సాగు చేయొద్దు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: అంతర్జాతీయంగా మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా అధిక విస్తీర్ణంలో పొగాకు సాగు చేసి నష్టపోవద్దని బోర్డు ఈడీ బి.విశ్వశ్రీ సూచించారు. 'పొగాకు బోర్డు 50 సంవత్సరాల ప్రస్థానం'పై స్థానిక దక్షిణ బైపాస్‌లోని ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం రైతులు, క్షేత్రస్థాయి సిబ్బందికి కార్యశాల నిర్వహించారు. ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు దృష్టి సారించడంతోపాటు పంట నియంత్రణ ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో బోర్డు ఆర్‌ఎం రామారావు, ఎక్స్‌టెన్షన్ మేనేజర్ సురేఖ, ఎన్‌ఐఆర్‌సీఏ శాస్త్రవేత్త అనూరాధ పాల్గొన్నారు.

పశువుల మందుల కొనుగోలుకు రూ.2.62 కోట్లు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని 158 పశువైద్యశాలల్లో ఆరు నెలలకు సరిపడా మందులు కొనుగోలు నిమిత్తం రూ.2.62 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు త్వరలోనే మందులు సరఫరా కానున్నాయి.

వైద్యసేవలకు పరీక్షే

పీహెచ్‌సీల్లో రసాయనాల కొరత

రీఏజంట్స్ కిట్

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రక్త పరీక్షలకు అవసరమైన రసాయనాలు (రీఏజంట్స్) కొరతతో గత మూడు నెలలుగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నామమాత్రంగా జరుగుతున్నాయి. వైద్య, ఆరోగ్యశాఖ ఆదేశాల ప్రకారం 64 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాల్సి ఉండగా, సగం కూడా జరగడం లేదు. జిల్లాలో 60 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుండగా, కొన్నిచోట్ల అడపాదడపా రీఏజంట్ కిట్లు ఉండగా, మిగతాచోట్ల పూర్తిగా అయిపోయాయి. వైద్య, ఆరోగ్యశాఖ సెంట్రల్ స్టోర్ ద్వారా కొన్ని నెలలుగా అవసరం మేరకు సరఫరా జరగడంలేదు. త్రిపురాంతకం, బేస్తవార పేట, మోక్షగుండం, తిప్పాయిపాలెం, కృష్ణంశెట్టిపల్లి, జరుగుమల్లి, అమ్మనబ్రోలు పీహెచ్‌సీల్లో రసాయనాలు పూర్తిగా అయిపోయి రక్త పరీక్షలు జరగడం లేదు. గత ప్రభుత్వంలో ఎర్బా కంపెనీతో పీహెచ్‌సీలకు రక్త పరీక్షలు చేసే యంత్రాలు, రీఏజంట్స్ సరఫరా చేసేందుకు ఒప్పందం చేసుకున్నారు. ప్రభుత్వం మారాక ఆ కంపెనీ రీఏజంట్స్ సరఫరా సక్రమంగా చేయడంలేదు. దీంతో వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యామ్నాయంగా ఇతర కంపెనీల రీఏజంట్స్‌ను కొనుగోలు చేసి పీహెచ్‌సీలకు సరఫరా చేస్తోంది. ఎర్బా కంపెనీ సరఫరా చేసిన యంత్రంలో వేరే కంపెనీ రీఏజంట్లు కంప్యూటర్ ప్రోగ్రాం సపోర్టు చేయడం లేదని ల్యాబ్ టెక్నీషియన్లు చెబుతున్నారు. ఈ విషయాన్ని కంపెనీ ఇంజినీర్ దృష్టికి తీసుకురాగా తమ కంపెనీ రీఏజంట్లు వాడితేనే సపోర్టు చేస్తుందని చెబుతున్నారు. ప్రస్తుతం ప్రత్యామ్నాయంగా ఇచ్చిన ఇతర కంపెనీల కిట్లు కూడా అందుబాటులో లేక సిబ్బంది చేతులెత్తేస్తున్నారు. ఈ విషయమై డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇండెంట్ పెట్టిన వారందరికీ రీఏజెంట్స్ సరఫరా చేస్తున్నామన్నారు. పీహెచ్‌సీలకు మల్టీ మిషన్లు ఇచ్చారని, ఏ రీఏజంట్ కిట్ అయినా వినియోగించవచ్చునన్నారు.

(c) eenadu

ఆరంభం అదుర్స్

సంతనూతలపాడు, ఒంగోలు క్రీడా విభాగం, న్యూస్‌టుడే

క్రీడల్లో ఇతరులతో సత్సంబంధాలు ఏర్పడతాయని, నాయకత్వ లక్షణాలు, బృంద స్ఫూర్తి అలవడుతాయని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు తెలిపారు. మంగళవారం సంతనూతలపాడులోని ట్రిపుల్ ఐటీ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్' 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025' ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జీవితంలో క్రీడలు ఎంతో ముఖ్యపాత్ర పోషించాయని గుర్తు చేసుకున్నారు. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ డైరెక్టర్ కందిమళ్ల పూర్ణచంద్రరావు, ఏజీఎం గోగినేని రాఘవులు మాట్లాడుతూ.. ఆటల వల్ల శారీరక, మానసిక వికాసంతో పాటు చదువులో సైతం రాణించవచ్చని తెలిపారు. చలపతి ఇన్‌స్టిట్యూషన్స్ అకడమిక్ అండ్ ఆపరేషన్స్ డీన్ కె.కిరణ్‌కుమార్, వెంకటరమణ నర్సింగ్ హోమ్ వైద్యశాల గుండె వైద్య నిపుణులు డాక్టర్ వరుణ్‌మిత్రలు మాట్లాడుతూ.. ఎంతో మంది గొప్ప క్రీడాకారులను ఈనాడు తయారు చేసిందని తెలిపారు. ఈనాడు ఒంగోలు యూనిట్ ఇన్‌ఛార్జి ఎ.ఎస్.చక్రవర్తి మాట్లాడుతూ.. గ్రామీణ విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించడమే లక్ష్యంగా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం క్రీడాకారులను ఎస్పీ పరిచయం చేసుకున్నారు. ఆయన కాసేపు బ్యాటింగ్ చేయగా.. పూర్ణచంద్రరావు బౌలింగ్ వేశారు. కె.కిరణ్‌కుమార్ కూడా బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ట్రిపుల్‌ఐటీ కళాశాల ఎఫ్‌వో ఎస్.కె.మీరావలి పాల్గొన్నారు. తొలి రోజు జరిగిన మ్యాచ్‌ల వివరాలు ఇలా ఉన్నాయి.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

Medical Partner
వెంకటరమణ నర్సింగ్ హోమ్ (ప్రై) లిమిటెడ్
CARING YOUR LIFE

అదరగొట్టిన ఆంధ్రకేసరి జట్టు: ఆంధ్రకేసరి విద్యాకేంద్రం జూనియర్ కళాశాల జట్టు (ఒంగోలు), స్మార్ట్‌జెన్ జూనియర్ కళాశాల జట్టు (సింగరాయకొండ)పై 32 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత స్మార్ట్‌జెన్ జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్రకేసరి జట్టు 10 ఓవర్లకు 3 వికెట్లు కోల్పోయి 96 పరుగులు చేసింది. బ్యాటింగ్‌లో వెంకటేష్ 23 బంతుల్లో 33 పరుగులు చేయగా, ప్రేమ్ సాగర్ 29 బంతుల్లో 17 పరుగులు సాధించాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన స్మార్ట్‌జెన్ జట్టు 10 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 64 పరుగులు మాత్రమే చేసింది. ఎం.సునీల్‌కుమార్ 19 బంతుల్లో 15 పరుగులు, సిద్ధార్థ్ 14 బంతుల్లో 12 పరుగులు మాత్రమే చేశారు. 33 పరుగులు చేసిన ఎస్.వెంకటేష్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యారు.

గెలుపొందిన ఆంధ్రకేసరి విద్యాకేంద్రం జూనియర్ కళాశాల జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా

ఎస్.వెంకటేష్

26.12.2025 మ్యాచ్ వివరాలు

ఉదయం 9 గంటలకు..: శ్రీ నాగార్జున ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాల (ఒంగోలు) V/s శ్రీ హర్షిణీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల (ఒంగోలు)

ఉదయం 11 గంటలకు: పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (ఒంగోలు) V/s కృష్ణ చైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాల (మార్కాపురం)

మధ్యాహ్నం ఒంటి గంటకు: ప్రభుత్వ డిగ్రీ కళాశాల (యర్రగొండపాలెం) V/s ఎస్.ఎస్.ఎన్ డిగ్రీ కళాశాల (ఒంగోలు)

Title Sponsor
Dhanik Bharat Educational Institutions
The Lloyd Group Initiative
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ
(Non-Govt. Public Charitable Trust)
"Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL
Gift Partner
KL UNIVERSITY
Regional Sponsor
City Chalapathi Institute of Technology
AUTONOMOUS
MOTHADAKA CAMPUS
District Sponsor
QIS EDUCATIONAL INSTITUTIONS ONGOLE
Digital Partner
ఈనాడు.నెట్
TV Partner
Organised by ఈనాడు

మొదటి నుంచే 'పేస్' దూకుడు..: పేస్ పాలిటెక్నిక్ కళాశాల (ఒంగోలు) జట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాల (కంభం) జట్టుపై 41 పరుగుల తేడాతో గెలుపొందింది. తొలుత టాస్ గెలిచిన ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడాకారులు ఫీల్డింగ్ ఎంచుకోగా బ్యాటింగ్‌కు దిగిన పేస్ జట్టు ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించింది. 10 ఓవర్లకు 7 వికెట్లు కోల్పోయి 105 పరుగులు చేసింది. మోహన్ 12 బంతుల్లో 28 పరుగులు, సురేంద్ర 17 బంతుల్లో 26 పరుగులు, యశ్వంత్ 11 బంతుల్లో 14 పరుగులు చేశారు. బౌలింగ్‌లో జోయెల్ 2 ఓవర్లకు 11 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. వెంటనే బరిలోకి దిగిన ప్రభుత్వ కళాశాల జట్టు 10 ఓవర్లకు 8 వికెట్లు కోల్పోయి కేవలం 64 పరుగులు చేసి ఓటమి పాలైంది. అబ్దుల్లా మాత్రమే 14 బంతుల్లో 12 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో పేస్ జట్టు క్రీడాకారుడు జి.రాజేష్ ఒకే ఓవర్లో 3 పరుగులు ఇచ్చి వరుసగా 4 వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

విజయం సాధించిన పేస్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా

జి.రాజేష్

మత్స్యకారుల అభ్యున్నతే ముఖ్యమంత్రి లక్ష్యం

కొత్తపట్నం, న్యూస్‌టుడే: మత్స్యకార గ్రామాల్లో పేదరికం లేకుండా చేయాలన్నదే సీఎం చంద్రబాబునాయుడి ఉద్దేశమని రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు తెలిపారు. మంగళవారం కొత్తపట్నం మండలం కె.పల్లెపాలెంలో పర్యటించారు. మత్స్యకారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. చేపల విక్రయిస్తున్న మహిళల ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం తీర ప్రాంతాన్ని పరిశీలించారు. మత్స్యకారులకు రుణాలు అందజేస్తామని తెలిపారు. మహిళలు చేపల విక్రయించేందుకు వీలుగా ఎలక్ట్రిక్ వాహనాలను అందిస్తామన్నారు. మంత్రి లోకేశ్ మత్స్యకారుల పిల్లల కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట తెదేపా మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేవప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు నరసింహారావు, మత్స్యశాఖ ఏడీ శ్రీనివాసరావు, ఎఫ్‌డీవో ఆశా, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

కె.పల్లెపాలెంలో మత్స్యకారులతో మాట్లాడుతున్న పెద్దిరాజు, తెదేపా నాయకులు

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టిసారించాలని జేడీఏ ఎస్.శ్రీనివాసరావు సూచించారు. భారత మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక రంగా భవన్‌లో రైతు దినోత్సవం నిర్వహించారు. రంగా కిసాన్ సంస్థ అధ్యక్షుడు ఆళ్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొని సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, సుస్థిర వ్యవసాయంపై అవగాహన కల్పించారు. జేడీఏ మాట్లాడుతూ.. ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెరిగిందని, సురక్షితమైన ఆహారం కోరుకుంటున్నారన్నారు. రానున్న రోజుల్లో ప్రకృతి సేద్య ఉత్పత్తులకు గిరాకీ ఉంటుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకొని రైతులు ఆ వైపు దృష్టి సారించాలన్నారు. డ్వామా పీడీ జోసఫ్ కుమార్ మాట్లాడుతూ.. ఉపాధిహామీ పథకం ఆధ్వర్యంలో సేద్యానికి కొన్ని కేటాయింపులు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. పశుసంవర్ధకశాఖ జేడీ వెంకటేశ్వరరావు, ఏడీఏ రమేష్‌బాబు, డీడీ జయచంద్ర తదితరులు మాట్లాడారు. రంగా కిసాన్ సంస్థ ప్రతినిధులు మండవ శ్రీనివాసరావు, దూళిపాళ్ల వీరనారాయణ, చుండు శేషయ్య, డాక్టర్ చంద్రశేఖర్, ఆదినారాయణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతు దినోత్సవ సభలో మాట్లాడుతున్న జేడీఏ శ్రీనివాసరావు

సాగులో సాంకేతికత అవసరం

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: వ్యవసాయంలో సాంకేతిక పద్ధతులు అమలు చేయడంతోపాటు, రసాయనాల వినియోగాన్ని తగ్గించాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవన్ నుంచి మంగళవారం మండల స్థాయి వ్యవసాయ అనుబంధ అధికారులతో వీక్షణ సమావేశం నిర్వహించారు. నల్లబర్లీ పొగాకు సాగు వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మంచి లాభాలు వచ్చేలా పంట మార్పిడి వైపు రైతులను మళ్లించాలని సూచించారు. పశువులకు అవసరమైన దాణా పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పీఎం మత్స్య సంపద యోజన కింద పూర్తి స్థాయి ప్రయోజనాలు మత్స్యకారులకు అందించాలన్నారు. సమావేశంలో సీపీవో సుధాకర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ రాజాబాబు, అధికారులు

భైరవకోన పాలకమండలి నియామకం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రం, పర్యాటక కేంద్రమైన భైరవకోనకు ట్రస్టుబోర్డు ఛైర్మన్‌గా అయ్యలూరివారిపల్లికి చెందిన తెదేపా నాయకుడు సుందర్ శ్యామ్‌సుందర్‌రాజు నియమితులయ్యారు. భైరవకోన పాలకమండలిని నియమిస్తూ రాష్ట్ర దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పాలక మండలి సభ్యులుగా మద్దులూరి శ్రీనివాసరాజు, సారె వెంకటసుబ్బయ్య, గుమ్మళ్ల ఆదిలక్ష్మమ్మ, జక్కా లక్ష్మీ నరసయ్య, పారా శేష, జయమ్మ అంజమ్మ, కొంగని నాగమ్మ, పంచాంగుల సరళ, దర్శిగుంట్ల దానమ్మ, ఎక్స్‌అఫిషియో సభ్యుడిగా కంభంపాటి వెంకట నరసయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా శ్యామ్‌సుందర్‌రాజు మాట్లాడుతూ భైరవకోన అభివృద్ధికి ప్రత్యేకంగా కృషిచేస్తానన్నారు. భక్తుల సహకారంతో వసతులు కల్పిస్తానన్నారు.

సుందర్‌రాజు

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: వెలిగొండ గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఇబ్రహీం మంగళవారం తెలిపారు. శనివారం ప్రకాశం జిల్లాలో పొదిలిలో జరిగిన పోటీల్లో వెలిగొండ గురుకుల పాఠశాల విద్యార్థులు రగ్బీ అండర్ 15 విభాగంలో పోటీల్లో సత్తా చాటారు. విష్ణువర్ధన్, ఎడిసన్, వెంకట్రావు, సందీప్, మహేష్ విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ తెలిపారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
ANDHRA PRADESH EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION, GUNTUR DISTRICT
E-PROCUREMENT TENDER NOTICE
Nit No. SE/AE2/APEWIDC/56 to 58/2025-26 Dated: 22.12.2025
Downloading commencement on 26.12.2025 and closing date may be viewed in e-procurement.gov.in
Tenders are invited for certain Civil Works in Prakasam & Bapatla Districts with an Estimate cost ranging from Rs. 45.00 Lakhs to Rs. 70.00 Lakhs
Further details may be viewed at http://tender.apeprocurement.gov.in. Contact APEWIDC Circle Office, Guntur - Mobile No.9703336838
Note: Changes/ amendments if any will only be communicated through above e-procurement platform.
Sd/- Superintending Engineer, APEWIDC, Guntur.

దేవదాయ ధర్మదాయ శాఖ – ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
శ్రీ మదన వేణుగోపాల స్వామి & శ్రీ భుజంగేశ్వర స్వామి వార్ల దేవస్థానములు
పామూరు గ్రామము మరియు మండలం, ప్రకాశం జిల్లా.

ప్రకాశం జిల్లా, పామూరు మండలం మరియు గ్రామము నందు వేంచేసియున్న శ్రీ మదన వేణుగోపాల స్వామి మరియు శ్రీ భుజంగేశ్వర స్వామి వారి దేవస్థానమునకు హక్కు అనుభవము కలిగిన షెడ్యూలు దాఖలా దేవదాయ శాఖ చట్టము 30/1987 మరియు సవరించబడిన చట్టము 33/2007 ప్రకారము శ్రీయుత కమిషనరు, దేవదాయ ధర్మదాయ శాఖ, విజయవాడ వారి అనుమతి ఉత్తర్వులు K.Dis No.M2/COE-19022(32)/2/2025, K.Dis No.M2/COE-19022(32)/4/2025, తేది 01.12.2025 ప్రకారము సదరు సంస్థ ఖాళీ స్థలములకు తేదీ. 03.01.2026, శనివారము ఉదయం 11.00 గంటలకు సదరు సంస్థ ప్రాంగణము నందు 11 సంవత్సరములకు లీజుకు యిచ్చుటకు సంవత్సరము బాడుగ చొప్పున ఈటెండరు కమ్-సీల్డు టెండరు కమ్- బహిరంగ వేలంపాటలు ద్వారా 11 సం.ల కాల వ్యవధికి కరపత్రము నందు కనపరచిన షరతులకు లోబడి లైసెన్సు ఇవ్వబడును.

శ్రీ భుజంగేశ్వరస్వామి వారి దేవస్థానము యొక్క భూములు

సర్వే నెంబరు	విస్తీర్ణము ఏకరము/ సెంటు	భూములు ఉన్న గ్రామము పేరు	ప్రథమ ధరావత్తు	E.M.D. (పాటపాడే ఆస్తి విలువలో 3%)	సెక్యూరిటీ ధరావత్తు
424/6 Bit-1	0.37	పామూరు	రూ. 25,000/-	రూ. 13,000/-	ఆస్తి యొక్క ప్రాథమిక విలువలో 5%కి సమానమైన నగదు డిపాజిట్ లేదా ప్రాథమిక విలువలో 20%కి సమానమైన బ్యాంక్ గ్యారెంటీని (రద్దు చేయలేని) 10 సంవత్సరాలకు
429/1 Bit-1	1.68	పామూరు	రూ. 25,000/-	రూ. 60,000/-	
409/6 Bit-1	2.00	పామూరు	రూ. 25,000/-	రూ. 70,000/-	
329/2 Bit-1	1.20	పామూరు	రూ. 25,000/-	రూ. 3,50,000/-	
360/4 Bit-1	0.79	పామూరు	రూ. 25,000/-	రూ. 2,50,000/-	
442/3 Bit-3	2.00	పామూరు	రూ. 25,000/-	రూ. 5,00,000/-	

సర్వే నెం. 442/3లో మొత్తము విస్తీర్ణము 4.24 సెంట్ల గల భూమిలో 1.01 మానం సుబ్బులు అను వారు WP No. 4292/2025 ప్రకారము హైకోర్టు నందు పెండింగ్‌లో ఉన్నది. మిగిలిన 3.23 సెంట్లు భూమిలో య 2.00లు వేలం నిర్వహించుచున్నాము.

శ్రీ మదన వేణుగోపాల స్వామి వారి దేవస్థానము యొక్క భూములు

సర్వే నెంబరు	విస్తీర్ణము ఏకరము/ సెంటు	భూములు ఉన్న గ్రామము పేరు	ప్రథమ ధరావత్తు	E.M.D. (పాటపాడే ఆస్తి విలువలో 3%)	సెక్యూరిటీ ధరావత్తు
406/1c Bit-1	2.00	పామూరు	రూ. 25,000/-	రూ. 1,10,000/-	ఆస్తి యొక్క ప్రాథమిక విలువలో 5%కి సమానమైన నగదు డిపాజిట్ లేదా ప్రాథమిక విలువలో 20%కి సమానమైన బ్యాంక్ గ్యారెంటీని (రద్దు చేయలేని) 10 సంవత్సరాలకు
406/1A Bit-3	0.05	పామూరు	రూ. 25,000/-	రూ. 10,000/-	
382/2c Bit-2	2.00	పామూరు	రూ. 25,000/-	రూ. 1,10,000/-	

1. టెండరు ఫారంను కొనుగోలు చేయవలసిన వారు తేది. 24.12.2025 ఉదయం 10.00 గం॥ల నుండి తేది. 02.01.2026 సాయంత్రం 5.00 గం॥ల లోపు తీసుకొనగలరు. ఈ-టెండరు షెడ్యూలును https:/tender.apeprocurement.gov.in వెబ్సైట్ నందు తేది. 24.12.2025 రాత్రి 8.00 గం॥ల నుండి తేది 02.01.2026 మధ్యాహ్నం 01.00 గం॥లలోపు డౌన్లోడ్ చేసుకొనవచ్చును. ఈ-టెండరును తేది. 02.01.2026 మధ్యాహ్నం 04.00 గం॥ల లోపు అప్లోడ్ చేయవలెను.
2. దేవస్థానం/ సంస్థకు అనుకూలంగా (వడ్డీ లేని) ఆస్తి యొక్క ప్రాథమిక విలువలో 5%కి సమానమైన నగదు డిపాజిట్ లేదా సైట్ యొక్క ప్రాథమిక విలువలో 20%కి సమానమైన మొత్తానికి ఏదైనా షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి రద్దు చేయలేని గ్యారెంటీని 10 సంవత్సరాలకు సెక్యూరిటీ డిపాజిట్‌గా ఇవ్వవలెను. వేలం పర్యవేక్షణాధికారి అత్యధిక బిడ్డర్‌ను ప్రకటించిన వెంటనే, బిడ్డర్ పబ్లిక్ వేలం జరిగిన 72 గంటల లోపు ఒక సంవత్సరం ఫీజును సెక్యూరిటీగా చెల్లించాలి.
3. సదరు బహిరంగ వేలంపాట లైసెన్స్ వ్యవధి భూమి స్వాధీనం చేసిన తేదినాటి నుండి ఆరు నెలల తరువాత 11 (పదకొండు) సంవత్సరాలు మాత్రమే
4. లైసెన్స్ ఫీజు మొదటి మూడు (3) సంవత్సరాలకు ఒకే విధంగా ఉంటుంది మరియు ప్రతిమూడు సంవత్సరాలకు అప్పటికి ఉన్న ఫీజులపై 30% పెంపుదలతో చెల్లించు నిర్ణయం. మిగిలిన వివరములకు దేవస్థాన కార్యాలయము వద్ద సంప్రదించగలరు.

స్థలము: పామూరు
తేది:23.12.2025.

శ్రీ గిరిరాజు నరసింహబాబు
కార్యనిర్వహణాధికారి.

పిల్లలను పనిలో పెట్టొద్దు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: బాల కార్మిక నిర్మూలనలో భాగస్వాములు కావాలని బాలల సంక్షేమ కమిటీ ఛైర్మన్ వి.రామాంజనేయులు సూచించారు. ఒంగోలు, కనిగిరి, మార్కాపురం, దర్శి, కంభం ప్రాంతాల్లో చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ ద్వారా నలుగురు బాల కార్మికులను పట్టుకున్నారు. 14 సంవత్సరాలలోపు పిల్లలను పనుల్లో పెట్టకూడదని సూచించారు. సదరు యాజమాన్యంపైనా కేసు నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు.

కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టిన ఉద్యోగులు

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: దీర్ఘకాలంగా నెలకొన్న 104 వాహన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ 104 ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. 104 ఉద్యోగులకు వేతన పెంపుతోపాటు, రద్దు చేసిన క్యాజువల్ లీవులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. భవ్య యాజమాన్య వేధింపులతోపాటు, తొలగింపులు ఆపాలని కోరారు. అయిదేళ్ల సర్వీసు దాటిన డ్రైవర్లకు స్లాబ్ మార్చి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు అవసరమైన అత్యవసర మందులను 104 వాహనంలో అందుబాటులో ఉంచాలని విన్నవించారు. లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, సంఘం నాయకులు పాల్గొన్నారు. అనంతరం డీఆర్వో ఓబులేసుకు వినతిపత్రం అందజేశారు.

రైతు పొలంలో గంజాయి సాగు

◗ పట్టుకున్న పోలీసులు

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ఒక రైతు పొలంలో గంజాయిని సాగు చేస్తుండగా పోలీసులు రెవెన్యూ అధికారులతో కలిసి పట్టుకున్నారు. ఈ సంఘటన యర్రగొండపాలెం మండలం గంజివారిపల్లె పంచాయతీలోని గాంధీనగర్ గిరిజన గూడెం పక్కన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు నల్లమల అటవీ ప్రాంతమైన గాంధీనగర్ గిరిజన గూడెం పక్కన గంజివారిపల్లెకు చెందిన పిక్కిలి చినసుబ్బయ్య అనే రైతు కంది పొలం వేశాడు. దీన్లో ఒక సాలులో సుమారు 40 గంజాయి మొక్కలు సాగు చేస్తున్నాడు. పోలీసులకు అందిన సమాచారం మేరకు ఎస్సై చౌడయ్య తన సిబ్బందితో అక్కడి వెళ్లి పొలంలో ఉన్న మొక్కలను చూశారు. అంతేకాక కొంత కోసి పొలం పక్కనే దాచిన మూడు కేజీల గంజాయిని సైతం గుర్తించారు. స్థానిక తహసీల్దార్ మంజునాథ్ రెడ్డి సమక్షంలో కంది పొలంలోని గంజాయి మొక్కలను పెరికివేశారు. వీటి విలువ సుమారు రూ.10లక్షలు ఉంటుందని, పొలంలో దాచిన గంజాయి విలువ మరో రూ.5లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. సాగు చేసిన రైతు ప్రస్తుతం పరారీలో ఉన్నాడన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి మొక్కలను చూపుతున్న ఎస్సై చౌడయ్య, తహసీల్దార్ మంజునాథ్‌రెడ్డి తదితరులు.. కోసి దాచిన గంజాయి

గుండెపోటుతో హోంగార్డు మృతి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గుండెపోటుతో హోంగార్డు మృతి చెందిన సంఘటన గిద్దలూరు పట్టణంలోని అగ్నిమాపక శాఖ కార్యాలయంలో మంగళవారం చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన కొండా సుబ్బారెడ్డి (55) స్థానిక అగ్నిమాపక శాఖలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఉదయం విధులకు వచ్చిన ఆయన అస్వస్థతకు గురయ్యాడు. వైద్యం కోసం నంద్యాల తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు తెలిపారు.

యువకుడిపై పోక్సో కేసు నమోదు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: ఓ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన యువకుడిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. పట్టణ సీఐ సురేష్ కథనం మేరకు.. మండల పరిధిలోని వెంకటేశ్వరరెడ్డి అనే యువకుడు ప్రేమ పేరుతో ఓ విద్యార్థినితో పరిచయం పెంచుకుని, వెంటపడుతూ.. లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడు. దీనిపై విద్యార్థిని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని సీఐ తెలిపారు.

నేడు కబడ్డీ జట్ల ఎంపిక

ఒంగోలు క్రీడా విభాగం, న్యూస్‌టుడే: జిల్లా స్త్రీ, పురుషుల కబడ్డీ జట్ల ఎంపిక ఒంగోలులోని డాక్టర్ పి.ఆనంద్ మినీ స్టేడియంలో బుధవారం మధ్యాహ్నం 2.30 గంటలకు జరుగుతుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కుర్రా భాస్కరరావు, కార్యదర్శి వై.పూర్ణచంద్రరావు, కోశాధికారి రమేష్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో పాల్గొనే పురుషులు 85 కేజీల లోపు, స్త్రీలు 75 కేజీల లోపు బరువు ఉండాలని తెలియజేశారు. ఎంపికైన జిల్లా జట్టు ఈ నెల 26, 27, 28 తేదీల్లో కర్నూల్‌లో జరిగే అంతర్ జిల్లాల పోటీల్లో పాల్గొంటారని వివరించారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 140, రిటైల్ లైవ్ - 167, చికెన్ విత్ స్కిన్ - 242, చికెన్ స్కిన్‌లెస్- 276

అతివలకు శిక్షణ.. ఆర్థిక రక్షణ!

ప్రస్తుతం రోజురోజుకీ పెరిగిపోతున్న ఖర్చులతో ఇల్లు గడవడం కష్టంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో పది, ఇంటర్, డిగ్రీ తదితర చదువులు చదివిన గృహిణులు, యువతులు తమ కాళ్లపై తాము నిలబడేలా స్వయం ఉపాధి కోర్సులపై మొగ్గు చూపుతున్నారు. వీరికి ఎస్ఎన్ పాడు మండలంలోని ఎండ్లూరుడొంకలో గల మహిళా ప్రాంగణం వేదికగా నిలుస్తోంది. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, స్కిల్ హబ్ ఆధ్వర్యంలో మహిళలకు కంప్యూటర్‌లో ఎకౌంట్స్, టాలీ తదితర కోర్సులను నేర్పిస్తున్నారు. ఇప్పటి వరకు 13 బ్యాచ్‌ల్లో 410 మంది వరకు శిక్షణ పొందగా.. పలువురు ఉద్యోగాలు సాధించి విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం శిక్షణకు హాజరవుతున్న మహిళలు తమ అభిప్రాయాలను పంచుకున్నారిలా..

–న్యూస్‌టుడే, సంతనూతలపాడు

కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న మహిళలు

కంప్యూటర్ కోర్సులు నేర్చుకుంటున్నా..

నా పేరు బి.సరిత. మాది ఎండ్లూరు. డిగ్రీ పూర్తి చేసి ఇంట్లో ఖాళీగా ఉంటున్నాను. నా భర్త ప్రైవేటు జాబ్ చేస్తున్నారు. కుటుంబానికి నేను కూడా చేదోడుగా ఉండాలని భావించి శిక్షణలో చేరాను. గతంలో ఒక ఉద్యోగం కోసం ఇంటర్వ్యూకు వెళ్లాను. కంప్యూటర్ నాలెడ్జ్ ఉంటే బాగుంటుందని భావించి మహిళా ప్రాంగణంలో ఉచితంగా శిక్షణ అందిస్తున్నారనే సమాచారంతో మూడు నెలల పాటు టాలీ, అడ్వాన్స్ ఎక్సెల్, ఎకౌంట్స్ విభాగంలో తరగతులకు హాజరవుతున్నా.

బ్యూటీ పార్లర్ ఏర్పాటు చేస్తా..

నా పేరు ఎం.డి.నేహాబేగం, మాది చీమకుర్తి. డిగ్రీ వరకు చదువుకున్నా. నాతోపాటు పాటు మరికొంత మందికి ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ తీసుకుంటున్నాను. నా భర్త ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారు. ప్రస్తుతం మహిళా ప్రాంగణంలో ఉచితంగా ఇస్తున్న బ్యూటీషియన్ కోర్సులో రెండు వారాల నుంచి తరగతులకు హాజరవుతున్నా. ఇక్కడ బాగా నేర్చుకొని సొంతంగానే బ్యూటీపార్లర్ ఏర్పాటు చేస్తాను.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph :81422 92071.

ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీసు నందు టెలీకాలర్ జాబ్ చేయుటకు ఆడవారు కావలెను. ✆ 83744 23445.

JOBS

కావేరిగ్రాండ్ హోటల్ ఒంగోలు నందు పనిచేయుటకు అనుభవం గల లేడి రిసెప్షనిస్ట్ & నైట్ డ్యూటీ రిసెప్షనిస్ట్ (Male) కావలెను. ✆ 75692 35857.

JOHN DEERE ట్రాక్టర్ షోరూమ్, ఒంగోలు, అద్దంకి, కందుకూరు, ఇంకొల్లు డివిజన్‌లో మండలాల వారీగా పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 9177904555, 8712019197

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మార్కాపురం
• మార్కాపురం • గిద్దలూరు • యర్రగొండపాలెం

పొదిలి: విజేతలకు బహుమతులు అందజేస్తున్న వైస్ ప్రిన్సిపల్ సకీనాబీ, అధ్యాపకులు

బాలికల ఉన్నత పాఠశాలలో విజేతలతో ప్రధానోపాధ్యాయురాలు రోజారాణి, ఉపాధ్యాయులు

విజ్ఞానం ప్రదర్శించారు.. ప్రశంసలు పొందారు

'ఈనాడు' 'ప్రతిభ' పోటీల్లో రాణించిన విద్యార్థులు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు మంగళవారం నిర్వహించారు. వీటిలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రథమ ఎస్.మౌనిక, ద్వితీయ జి.ప్రసన్న లక్ష్మి, తృతీయ బహుమతి డి.పవన్‌కుమార్‌లు గెలుచుకున్నారు. వీరికి కళాశాల వైస్ ప్రిన్సిపల్ సకీనాబీ, అధ్యాపకులు రమణారెడ్డి, యేసయ్య, మహబూబ్ సుభాని, రమణారెడ్డి, సుజాత చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ● పొదిలి: పొదిలి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రథమ ఎ.దివ్యశ్రీ, ద్వితీయ ఎ.దీక్షిత, తృతీయ బహుమతి ఎం.జ్యోతిరబిందు గెలుచుకున్నారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.రోజారాణి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినులు ఆదిలక్ష్మి, పార్వతి, ప్రసన్న, తులసి, పద్మావతి, చాంద్‌బేగం, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు. ● కంభం: స్థానిక ఆల్ఫా పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్‌పై నిర్వహించిన క్విజ్ పోటీల్లో బి.నేత్ర (9వ తరగతి), డి.రేవతి (8వ తరగతి), ఎస్‌కే. కౌసర్ రఫియా (10వ తరగతి) మొదటి మూడు బహుమతులు వరుసగా సాధించారు. వారికి ఉపాధ్యాయులు మస్తాన్, భాగ్యలక్ష్మి, రంగారెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంభం: విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

పదోతరగతిలో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ పి.రాజాబాబు సూచించారు. జడ్పీ నిధులతో మంజూరు చేసిన ఉచిత విద్యా సామగ్రిని స్థానిక ప్రకాశం భవన్‌లో మంగళవారం జిల్లాలోని ఎస్సీ, బీసీ, ఎస్టీ సంక్షేమశాఖ వసతిగృహాలకు చెందిన 2,019 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. వసతిగృహాల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలనే సంకల్పంతో జిల్లా యంత్రాంగం ముందడుగు వేసిందన్నారు. డీఆర్వో ఓబులేసు, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ డీడీ ఎన్.లక్ష్మానాయక్ తదితరులు పాల్గొన్నారు. ఒక్కో విద్యార్థికి ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్‌తోపాటు, ఇతర సామగ్రి అందజేశారు.

ఏసు మార్గం.. అనుసరణీయం

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: ఏసుక్రీస్తు జన్మదినం.. మానవాళికి మహోదయమంటూ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గిద్దలూరు పట్టణంలోని ఏబీఎం పాలెంలో యునైటెడ్ ఫాదర్స్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్గొని కేకు కోసి క్యాండిల్స్ వెలిగించి మాట్లాడారు. మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బాలయ్య, సొసైటీ బ్యాంకు ఛైర్మన్ బాలఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు. ● తర్లుపాడు: మండలంలోని తుమ్మలచెరువులో క్రిస్మస్ వేడుకల సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ మహబూబ్ పేద మహిళలకు చీరలను అందించారు. ● మార్కాపురం పట్టణం: పట్టణంలోని సాయి బాలాజీ పాఠశాలలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాస్టర్ ఆండ్రూస్ మాట్లాడుతూ మేరీ క్రిస్మస్ విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పును తీసుకురావాలని ఆకాంక్షించారు.

కేకు కోస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

మార్కాపురం పట్టణం: క్రిస్మస్ తాత వేషధారణలో ఆకట్టుకున్న విద్యార్థులు

విద్యార్థిని చదువుకు ఆర్థిక సాయం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: పేద విద్యార్థిని ఉన్నత చదువుకు మేము సైతం సంస్థ సమకూర్చిన రూ.30 వేల చెక్కును జనసేన పార్టీ జిల్లా నాయకుడు, రవిప్రియమాల్ అధినేత కంది రవిశంకర్ చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. పొదిలికి చెందిన విద్యార్థిని ఇంటర్ చదువుతోంది. ఫీజులు చెల్లించడానికి ఇబ్బంది పడుతుండగా మేము సైతం సంస్థ చేయూత అందించింది. కార్యక్రమంలో ఆ సంస్థ వ్యవస్థాపకుడు శ్రీనివాస్, ఉమ్మడి ప్రకాశం జనసేన నాయకులు పాల్గొన్నారు.

పనిచేయని ప్లాంట్లు.. శుద్ధ జలానికి పాట్లు

అంగన్‌వాడీల్లో వృథాగా ఆర్వో యూనిట్లు

న్యూస్‌టుడే, కంభం:

చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు శుద్ధ జలం అందించే ఉద్దేశంతో అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం ఆర్వో ప్లాంట్లు సరఫరా చేసింది. కానీ నిర్వహణ సక్రమంగా లేక ఈ ప్లాంట్లు పనిచేయడం లేదు. దీంతో ఆయా కేంద్రాలకు వచ్చే వారికి మంచినీరు సక్రమంగా అందక అవస్థలు పడుతున్నారు.

42 కేంద్రాలకు పలు దశల్లో ఏర్పాటు

బేస్తవారపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో కంభం, బేస్తవారపేట, అర్ధవీడు మండలాలు ఉన్నాయి. 8 సెక్టార్ల పరిధిలో 185 మెయిన్, 14 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వాటిల్లో సొంత భవనాలున్న 42 కేంద్రాలకు రూ.లక్షలు వెచ్చించి పలు దశల్లో ఆర్వో ప్లాంట్లు అందజేశారు. వాటిల్లో చాలా వరకూ పనిచేయకున్నా పట్టించుకునే నాథుడే లేకపోయారు. ◆ మూడు మండలాల పరిధిలో 564 మంది గర్భిణులు, 611 మంది బాలింతలు ఉన్నారు. ◆ 6 నెలల నుంచి 3 ఏళ్లలోపు వారు, 3,236, మూడేళ్ల నుంచి 6 సంవత్సరాల్లోపు 2661 చిన్నారులున్నారు. గిద్దలూరు ప్రాజెక్టు పరిధిలో గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాలు ఉన్నాయి. ◆ మూడు మండలాల పరిధిలో 62 అద్దె భవనాలు, సొంత బిల్డింగులు 86, రెంటడ్ ఫ్రీ భవనాలు 51 ఉన్నాయి. కంభం, బేస్తవారపేట, అర్ధవీడుద మండలాల్లో కొన్నేళ్లుగా 38 అసంపూర్తి భవనాలు ఉన్నాయి.

కంభంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రంలో పాడైపోయిన ఆర్వోప్లాంట్

మరమ్మతులు చేయించేందుకు చర్యలు తీసుకుంటాం

ప్రాజెక్టు పరిధిలోని మూడు మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పాడైపోయిన ఆర్వోప్లాంట్లను బాగు చేయించేందుకు చర్యలు తీసుకుంటాం. వాటిని సరఫరా చేసిన కంపెనీల ప్రతినిధులతో మాట్లాడతాం. వచ్చే నెలలో వాటికి మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకువస్తాం. అసంపూర్తి భవనాలపై ఉన్నతాధికారులకు తెలియజేస్తాం. – కుమారి, సీడీపీవో, బేస్తవారపేట

ఖోఖోలో విద్యార్థిని ప్రతిభ

కప్పుతో లక్ష్మీపవిత్ర

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19నుంచి 21దాకా జె.పంగులూరులో 44వ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రకాశం జిల్లా తరపున వీరభద్రాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న ఎస్.లక్ష్మీపవిత్ర ఆడగా జిల్లా జట్టు రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థినిని, పీడీ పి.సుభాషిణి, ఎంఈవో పి.ఆంజనేయులు, హెచ్‌ఎం సీహెచ్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అభినందించారు.

మత్తుతో జీవితాలు చిత్తు

కంభం, న్యూస్‌టుడే : మత్తు పదార్థాల వినియోగంతో జీవితాలు చిత్తు అవుతున్నాయని ఎంఈవోలు అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు అన్నారు. ముస్లిం యూత్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంఈవో కార్యాలయంలో మత్తు పదార్థాల వినియోగంతో కలిగే నష్టాలను వివరించే గోడ పత్రాలను మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు.

గోడ పత్రాలు ఆవిష్కరిస్తున్న అబ్దుల్ సత్తార్

కూటమి పాలనతోనే అభివృద్ధి

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: వెనుకబడిన పశ్చిమ ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవేర్చిన వేళ మహిళలు చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని దరిమడుగు గ్రామంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి రైతులు, మహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి సాధిస్తుందని దీమా వ్యక్తం చేశారు. అనంతరం మహిళలు చంద్రబాబు, నారాయణ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు శ్రీనివాసులు, ఏఎంసీ ఛైర్మన్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ● తర్లుపాడు: రైతులు తాము పండించిన పంటలను మార్కెట్‌లో నేరుగా విక్రయించకుండా వినియోగదారులకు అవసరమైన ఉత్పత్తులుగా తయారు చేసి విక్రయిస్తే అధిక లాభాలు వస్తాయని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని గొల్లపల్లెలో జరిగిన 'రైతన్నా...మీ కోసం' కార్యక్రమానికి ముఖ్యాతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. అనంతరం రైతులు, మహిళలు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యేల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.

ఎమ్మెల్యే నారాయణరెడ్డితో మహిళలు

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం : 8008574135
యర్రగొండపాలెం : 8008552658

?: పట్టణంలోని భగత్‌సింగ్ కాలనీలోని స్లమ్ ఏరియాలో సరైన మౌలిక వసతులు లేక కాలనీ ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలి. – పి.దీపక్, కాలనీవాసి

✓: భగత్‌సింగ్ కాలనీలో సమస్యలపై దృష్టి సారిస్తున్నాం. ప్రస్తుతం నిధుల కొరత ఉంది. వీలును బట్టి సీసీరోడ్లు, సైడు కాలువలు తదితరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. – డీవీఎస్.నారాయణరావు, మున్సిపల్ కమిషనర్, మార్కాపురం

?: పొదిలి మండలంలోని ప్రధాన రహదారిపై పలుచోట్ల గుంతలు పడ్డాయి. మరమ్మతులు చేయించాలి. – వెంకటేశ్వర్లు, పొదిలి.

✓: ఆర్ అండ్ బీ రహదారుల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించాం. – గోపీకృష్ణ, ఆర్ అండ్ బీ డీఈ, పొదిలి.

?: రంగాపురంలోని ఎస్సీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. దీపాలు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలి. – నాగయ్య, రంగాపురం.

✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – ఖాశింపిరా, ఎంపీడీవో, అర్ధవీడు.

?: కొమరోలులోని పీహెచ్‌సీ వద్ద నూతనంగా సింగిల్ ఫేజ్ విద్యుత్తు పరివర్తకం ఏర్పాటు చేశారు. కానీ దానికి విద్యుత్తు సరఫరా ఇవ్వకపోవడంతో లోఓల్టేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. వెంటనే సమస్య పరిష్కరించాలి. – వెంకటేశ్వర్లు, స్థానికుడు.

✓: సంబంధిత విద్యుత్తు గుత్తేదారుడిని పంపిస్తాం. త్వరలోనే ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్తు సరఫరా అందించి సమస్య పరిష్కరిస్తాం. – శ్రీనివాసులు, ఏఈ. ట్రాన్స్‌కో.

?: సలనూతలలో ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఇచ్చినా నీటి సరఫరా చేపట్టలేదు. దీంతో గ్రామంలోని ట్యాంకు వద్ద పట్టుకోవాల్సి వస్తోంది. వెంటనే చర్యలు తీసుకోగలరు. – రమేష్, స్థానికుడు

✓: గ్రామంలో నివాసాలకు కుళాయిల ఏర్పాటు పూర్తి కాలేదు. అయిన వెంటనే సరఫరా చేపడతాం. అప్పటి వరకు ఇబ్బంది లేకుండా ట్యాంకు వద్ద కుళాయి ఏర్పాటు చేసి నీళ్లిస్తున్నాం. – జ్యోతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

?: మండలంలోని రాయవరం పంచాయతీ కొమురంభీం ఎస్టీ కాలనీలో ట్యాంకులోకి నీరు చేరే పైపు వాల్వు చెడిపోయి నీరు వృథాగా పోతోంది. అధికారులు మరమ్మతులు చేసి వృథాను అరికట్టాలి. – రాజేష్, కాలనీవాసి

✓: వెంటనే సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయిస్తాం – పెద్దిరాజు, ఇన్‌ఛార్జి పీడీవో, రాయవరం.

న్యూస్‌టుడే, మార్కాపురం పట్టణం, పొదిలి, అర్ధవీడు, కొమరోలు గ్రామీణం, కొనకనమిట్ల, మార్కాపురం గ్రామీణం,

కాలనీ దారి.. ప్రమాదకరంగా మారి..

పట్టణ పరిధిలోని అర్బన్ కాలనీకి వెళ్లే రహదారి గుంతలమయంగా మారి వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా గుంతల్లో నీరు చేరి అధ్వానంగా మారుతోంది. కాలనీలో సుమారు 5 వేల జనాభా ఉన్నారు. రోడ్డును బాగు చేయించాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్పంచితో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో వీరభద్రాచారి తెలిపారు. - న్యూస్‌టుడే, కంభం

నీరు కావాలంటే.. మరమ్మతులు చేయాల్సిందే..

దర్శి నుంచి పొదిలికి తాగునీటిని సరఫరాచేసే పైపులైను మల్లవరం గ్రామం వద్ద దెబ్బతింది. దీంతో తాగునీటి సరఫరా నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నారాయణస్వామి గుత్తేదారుడితో మాట్లాడి మరమ్మతులకు ఉపక్రమించారు. పైపులైను దెబ్బతిన్నచోట పొక్లయిన్‌తో గుంత తీయించారు. సాధ్యమైనంత త్వరగా మరమ్మతులు పూర్తిచేస్తామని గుత్తేదారుడు ముల్లా ఖుద్దూస్ తెలిపారు. - న్యూస్‌టుడే, పొదిలి

గుంతలు.. పడితే గాయం ఖాయం

రాచర్ల మండలంలోని ఆకవీడు ప్రాథమిక పాఠశాల సమీపంలో ఆరవీటి కోట - గిద్దలూరు ప్రధాన రోడ్డుపై ఇరువైపులా లోతైన గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలువురు ద్విచక్ర వాహనదారులు గుంతలు గుర్తించలేక గాయాల పాలవుతున్నారు. గుంతలు పూడ్చించాలని అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతలను పూడ్చించేందుకు చర్యలు తీసుకుంటామని రహదారులు భవనాల శాఖ డీఈ రాంబాబు తెలిపారు. - న్యూస్‌టుడే, రాచర్ల

నిబంధనలు మరిచి.. పరిమితికి మించి..

పొలాల నుంచి పంట దిగుబడి లేదా ఏదైనా పశు గ్రాసం లాంటివి ఇంటికి తీసుకెళ్లాలంటే ఎక్కువగా ట్రాక్టర్‌లు లేదా కొన్ని సందర్భాల్లో ఇతర ట్రాలీ వాహనాలు వాడుతుంటారు. కానీ త్రిపురాంతకంలోని వెల్లంపల్లి జాతీయ రహదారిపై ఓ వ్యక్తి మాత్రం ప్రయాణికులను తీసుకెళ్లే ఆటోలో ఏకంగా పరిమితికి మించి ఎత్తులో వరిగడ్డిని వేసి తరలించసాగారు. - న్యూస్‌టుడే, త్రిపురాంతకం

వంద రోజుల ప్రణాళిక పక్కా అమలు

ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల కోసం వంద రోజుల ప్రణాళిక పక్కాగా అమలు చేయాలని ఎంపీడీవో వెంకట్రామిరెడ్డి, ఎంఈవో గిరిధరశర్మ అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. - న్యూస్‌టుడే, రాచర్ల

ఆందోళన చేస్తున్న విద్యార్థులు, గ్రామస్థులు

చెరువు కట్టపై ఆక్రమణలు తొలగించాలని ధర్నా

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పుల్లలచెరువులో కాటి వీరన్న చెరువు కట్టపై ర.భ శాఖ రోడ్డు పక్కన అక్రమంగా ఏర్పాటు చేసిన బంకులు, దిబ్బలను తొలగించాలని గ్రామస్థులు, విద్యార్థులు మంగళవారం చెరువు కట్టపై ధర్నా చేశారు. రోడ్డుకు అడ్డంగా రెండు వరసల రాళ్లతో గోడలా పెట్టి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ధర్నాను కొనసాగించారు. దీంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. స్థానిక పోలీసులు, పంచాయతీ కార్యదర్శి నలగాటి ఆత్మ నందనాయుడు అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. రెండు రోజుల్లో ఆక్రమణలు తొలగిస్తామని హామీ ఇచ్చారు. దీంతో వారు ధర్నాను విరమించారు.

పంటలకు విలువలు జోడించాలి

కంభం, రాచర్ల, పొదిలి, న్యూస్‌టుడే: పంటలకు విలువలు జోడించి మార్కెట్ చేసుకోవాలని వ్యవసాయాధికారి ఎస్‌కే మహమ్మద్ అన్నారు. మండలంలోని దరగా గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. రాచర్ల మండలం ఆకవీడు గ్రామంలో వ్యవసాయాధికారి మహబూబ్ బాషా రైతులకు పలు సూచనలు చేశారు. ● రైతులు సాగుచేసిన పంటలను గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలిపి నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ విస్తరణాధికారి కె.అరుంధతి చెప్పారు. మంగళవారం మండలంలోని కొండాయపాలెం, మూగచింతల గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మాట్లాడారు. రైతులకు ప్రయోజనాలు రావాలంటే పంట నమోదు తప్పనిసరిగా ఉండాలన్నారు. కంది పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి అవగాహన కల్పించారు.

మిరపలో నల్లి నివారణతో అధిక దిగుబడి

మార్కాపురం గ్రామీణం: మిరప పంటలో సరైన సస్యరక్షణ చేపట్టి తెగుళ్లను నివారించి, అధిక దిగుబడులు సాధించవచ్చని మండల ఉద్యానశాఖాధికారి డి.రమేష్ అన్నారు. మంగళవారం తిప్పాయపాలెంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తామర పురుగులు, తెల్ల దోమల నియంత్రణకు రసాయన, సహజ పద్ధతులను వివరించారు. వీఏఏ శ్వేత, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఆకవీడులో మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి మహబూబ్‌బాషా

సంపద సృష్టిపై ప్రత్యేక దృష్టి

బేస్తవారపేట, న్యూస్‌టుడే: చెత్త సంపద కేంద్రాల్లో సంపద సృష్టిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అర్జున్‌రావు పేర్కొన్నారు. మంగళవారం బేస్తవారపేటలో ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా కలగొట్ల సమీపంలోని బేస్తవారపేట చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. అధికారులకు సూచనలు చేశారు. మండలానికి మొత్తం 29 చెత్త సేకరించే రిక్షాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రంగనాయకులు, డిప్యూటీ ఎంపీడీవో జిలానిబాష, పంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి పాల్గొన్నారు.

అధికారులకు సూచనలు చేస్తున్న డాక్టర్ అర్జున్‌రావు

విద్యతోనే ప్రగతి సాధ్యం

కంభం, న్యూస్‌టుడే: విద్యతోనే ప్రగతి సాధ్యమని తురిమెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కె.శ్రీనివాసులు అన్నారు. జాతీయ సేవా పథకం ప్రత్యేక క్యాంపులో భాగంగా మండలంలోని పెద్దనల్లకాలువ గ్రామంలో మంగళవారం కాలేజీ విద్యార్థులు అవగాహన ప్రదర్శన నిర్వహించగా ఆయన మాట్లాడారు.

ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

ఇళ్ల మధ్య గొలుసు దుకాణమా..

యర్రగొండపాలెం: పల్లెల్లో మద్యం గొలుసు దుకాణాలు మళ్లీ విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. పరిస్థితి చేయిదాటుతున్నా అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలొస్తున్నాయి. వీరభద్రాపురంలో గ్రామ సచివాలయం ఎదురుగానే ఓ బంకు ఏర్పాటు చేసి బహిరంగంగానే గొలుసు దుకాణం నిర్వహిస్తున్నారు. ఇదే దారిగుండా జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాకపోకలు సాగించాలి. మందుబాబుల కారణంగా చిన్నారులు భయాందోళనకు గురవుతున్నారు. తెల్లవారుజామునుంచి అర్ధరాత్రిదాకా యథేచ్ఛగా అమ్మకాలు సాగుతున్నాయి. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలొస్తున్నాయి.

పొదిలి- ఒంగోలు... వెళ్లిరాగలమా..?

● గుంతలు, దుమ్మూధూళితో ప్రయాణికుల అవస్థలు

న్యూస్‌టుడే, పొదిలి:

పొదిలి - ఒంగోలు ప్రధాన రహదారి ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోవడంలేదు. దీంతో పలుచోట్ల అధ్వానంగా ఉండటంతో వాహన చోదకులు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

మర్రిచెట్ల పాలెం నుంచి..చీమకుర్తి వరకు..

ప్రధానంగా మర్రిచెట్లపాలెం నుంచి చీమకుర్తి వరకు పలుచోట్ల రహదారి దెబ్బతిని గుంతలమయంగా మారింది. పెద్దవాహనాల వెనుక వెళ్లే వారికి దుమ్మూ ధూళి దెబ్బకు కళ్లు కనపడని పరిస్థితి నెలకొంది. పొదిలి-మర్రిచెట్లపాలెం మధ్యలో ఉన్న ముసీవంతెనపై రోడ్డు అసలే ఇరుగ్గా ఉండగా గుంతలతో దెబ్బతింది. రెండు నెలల క్రితం తాత్కాలిక మరమ్మతులు చేసినా మళ్లీ పరిస్థితులు మారిపోయాయి. వంతెన వస్తుందంటేనే బస్సుల్లోని ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నారు. ఇక వెనుక సీట్లలో కూర్చున్నవారి పరిస్థితి చెప్పనవసరం లేదు. ఈ మార్గంలోని కల్వర్టుల వద్ద సైతం రోడ్డు అంచులు ప్రమాదకరంగా మారినా అధికారులు ఎలాంటి మరమ్మతులు చేపట్టడంలేదు. దీనిపై తీవ్ర విమర్శలొస్తున్నాయి.

అనుసంధానంగా ఉన్నది ఇదొక్కటే..

పశ్చిమ ప్రాంతానికి అనుసంధానంగా ఉన్న ప్రధాన రహదారి ఇదొక్కటే కావడంతో నిత్యం వేలాది వాహనాలు తిరుగుతుంటాయి. జిల్లా కేంద్రం నుంచి కనిగిరి, యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాలకు వెళ్లాలంటే ఈ మార్గం గుండానే రాకపోకలు సాగించాల్సి ఉంది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశైలానికి నిత్యం రాష్ట్రవ్యాప్తంగా భక్తులు వస్తుంటారు. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ మార్గం ఏళ్లుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. తాత్కాలిక మరమ్మతులతో అధికారులు కాలయాపన చేస్తున్నారే తప్ప శాశ్వత చర్యలపై దృష్టి సారించడంలేదు. ఇంత ప్రాధాన్యం ఉన్న ఈ రహదారి అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఇరుకు వంతెనపై గుంతల దారి

చెన్నకేశవుడి హుండీ ఆదాయం రూ.7.11 లక్షలు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశస్వామి మూడున్నర నెలల హుండీ ఆదాయం రూ.7.11 లక్షలు వచ్చినట్లు ఆలయ ఈవో జి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు, మార్కాపురం డివిజన్ ఇన్‌స్పెక్టర్ ఆర్.చైతన్య హాజరై పర్యవేక్షణ చేశారు. అదే విధంగా 38గ్రాముల బంగారం, 1కేజీ 808గ్రాముల వెండి సైతం భక్తులు హుండీలో సమర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అప్పనాచార్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నగదు లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

వైభవంగా గోదాదేవి తిరుప్పావై సేవ

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలోని శ్రీరుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా గోదాదేవి అమ్మవారి తిరుప్పావై సేవా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం గోదాదేవి అమ్మవారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం

ఓం ఆధ్యాత్మికం

కంభం, న్యూస్‌టుడే: శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని స్థానిక కాప వీధిలో కొలువైన వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. మార్కాపురం: లక్ష్మీపద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి కల్యాణం మంగళవారం కనుల పండువగా జరిగింది. స్థానిక గుండికా నది తీరాన వెలసిన దేవాలయంలో స్వామి వారి జన్మ నక్షత్రమైన శ్రవణా నక్షత్రం సందర్భంగా అర్చకులు శ్రీనివాసాచార్యుల పర్యవేక్షణలో ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు మాలకొండ నరసింహారావు, రామకృష్ణ పాల్గొన్నారు.

దేశసేవ, ధర్మ పరిరక్షణ హిందువుల బాధ్యత

మార్కాపురం గ్రామీణం: హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ఉండాలని ఆధ్యాత్మిక గురువులు చిరంజీవి, కృష్ణ, రామకృష్ణబోధించారు. మార్కాపురం మండలంలోని తిప్పాయపాలెం మునీశ్వర దేవాలయ సన్నిధిలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా వారు మాట్లాడారు.

వేదికపై గురువులు రామకృష్ణ, చిరంజీవి, కృష్ణ స్వాములు

(c) eenadu

కనిగిరి

• కనిగిరి • దర్శి • కొండపి

దర్శిని సుందరంగా తీర్చిదిద్దుతాం

దుస్తులు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకురాలు లక్ష్మి

దర్శి, న్యూస్‌టుడే: దర్శి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని తెదేపా నియోజకవర్గ బాధ్యురాలు గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మంగళవారం దర్శి బొట్లపాలెం రోడ్డులో హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. దర్శిలో రూ.5 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో నాయకులు డా. లలితాసాగర్ తన సొంత నిధులతో మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే పాపారావు, నాయకులు సుబ్బారావు, శ్రీవెన్, సునీత దినకర్, తిరుపతిరావు, శ్రీను పాల్గొన్నారు.

విద్యార్థుల పరిజ్ఞానం అదుర్స్

దర్శి : జడ్పీ బాలికోన్నత పాఠశాలలో విజేతలతో ఉపాధ్యాయ బృందం

దర్శి, న్యూస్‌టుడే: 'ఈనాడు' క్విజ్ పోటీలు మంగళవారం దర్శి జడ్పీ బాలికోన్నత పాఠశాలలో జరిగాయి. 7 నుంచి 10వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన కె.చిన్మయి, కె.శివనాగలక్ష్మి, పి.కామాక్షిలకు హెచ్ఎం బాదరమ్మసాన్ బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు జైహింద్‌రెడ్డి, భారతి, విజయలక్ష్మి, నాగజ్యోతి పాల్గొన్నారు.

• కనిగిరి: కనిగిరి పట్టణంలోని ఎంహెచ్ఆర్ఎస్ హైస్కూల్లో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిభ చాటారు. వై.అరుణశ్ రెడ్డి (10వ తరగతి), బి.యోగేశ్ (7వ తరగతి), షేక్ ఆసిఫ్ (7వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. వారికి కరస్పాండెంట్ ఎం.హనుమంతరావు, డైరెక్టర్ పి.వరుణ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు ప్రవీణ్‌రెడ్డి, ప్రసన్నరెడ్డి, జాహ్నవి, డానియేల్ ప్రశంసాపత్రాలందజేశారు.

కనిగిరి : బహుమతులందజేస్తున్న ఎంహెచ్ఆర్ఎస్ హైస్కూల్ ఉపాధ్యాయులు

మహనీయుల బాటలో పయనిద్దాం

వేదికపై కృష్ణమాదిగ, ఆశా కిరణ్

టంగుటూరు: మహనీయులు చూపిన బాటలో పయనిద్దామని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ అన్నారు. జయవరంలో నూతనంగా ఏర్పాటుచేసిన అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టంగుటూరు బొమ్మల కూడలి నుంచి ఎంఆర్‌పీఎస్ నాయకులు, వివిధ సంఘాల నాయకులతో జయవరం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలో విగ్రహాలను ఆవిష్కరించి నివాళులర్పించారు. వంగవీటి ఆశా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్లాదభరితం.. ఆ నగరవనం

కనిగిరి పట్టణ శివారులోని నగరవనం పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. 180 ఎకరాల అటవీ ప్రాంతంలో నిర్మించిన ఈ ఎకో పార్కు, సర్కారు సుందరంగా రూపుదిద్దుకుంది. పశ్చిమ ప్రాంత పర్యాటక సిగలో ఇదో ఆకర్షణగా నిలుస్తోంది. అటవీశాఖ ఆధ్వర్యంలో రూ.1.40 కోట్లతో నిర్మించిన పార్కు ఎందరికో ఆహ్లాదం అందిస్తోంది. -న్యూస్‌టుడే, కనిగిరి

పార్కులో కనిగిరి ప్రాంతవాసుల సందడి

☛ ఆకట్టుకుంటున్న ఎకో పార్కు

కనిగిరి పురపాలక సంఘంలోని శ్రీరంగాపురంలో ఏర్పాటైన ఎకో పార్కులో అటవీ అందాలు సందర్శకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. ఇక్కడి విశ్రాంతి నిలయాలు, యోగా కేంద్రం, వ్యూ పాయింట్ టవర్ జనంతో కళకళలాడుతున్నాయి. వీటితో పాటు విలాసవంతమైన చెక్క కాటేజీలు, పిల్లల పార్కు, వాటర్‌షెడ్, కొలను, పెర్గోలాస్, బోర్డు వాక్ నిర్మించారు. జపాన్, చైనా, థాయిలాండ్, సింగపూర్, అరకు, తదితర ప్రాంతాలను తలపించేలా స్కై టవర్లు ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకునేందుకు చెక్కలతో తయారుచేసిన సభా వేదికలు..తెలుగు సంప్రదాయ చిహ్నాలు.. అనేక కళాకృతులు ఆకట్టుకుంటున్నాయి. పని ఒత్తిడితో సతమతమవుతున్న వారికి ఇదో ఆట విడుపుగా మారింది. నిత్యం పిల్లలు, మహిళలతో కళకళలాడుతోంది. దూరప్రాంతాల నుంచి వచ్చే వారి కోసం మరిన్ని వసతులు కల్పిస్తామని అటవీశాఖ అధికారి మహేశ్వరరెడ్డి తెలిపారు.

నగరవనం విహంగ వీక్షణం

సందర్శకులు సేద తీరేందుకు..

నేడు మంత్రి, ఎంపీ రాక

తాళ్లూరు, న్యూస్‌టుడే: తాళ్లూరు, కురిచేడు మండలాల్లో బుధవారం మంత్రి బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, దర్శి నియోజకవర్గ తెదేపా బాధ్యులు గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త లలితాసాగర్ పర్యటించనున్నారు. ముందుగా తాళ్లూరులో సుమారు రూ.రెండుకోట్ల నిధులతో నిర్మించిన బాలికల వసతి గృహాన్ని (కేజీబీవీ టైప్-4) వారు ప్రారంభించనున్నారు. తదుపరి కురిచేడు మండలం ఆవులమందలో నిర్మించిన సీసీ రహదారులు, గోకులం షెడ్లను ప్రారంభిస్తారు.

నెట్‌బాల్ జట్ల ఎంపికలు

దొనకొండ, న్యూస్‌టుడే: దొనకొండలోని జడ్పీ పాఠశాల మైదానంలో బుధవారం జిల్లా స్థాయి నెట్‌బాల్ సీనియర్ బాలుర, బాలికల జట్ల ఎంపికలు జరుగుతాయని నెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి కృష్ణారెడ్డి, రాజు చెప్పారు. జిల్లా నుంచి క్రీడాకారులు పాల్గొంటారని వారి ప్రతిభను బట్టి ఎంపిక చేస్తామన్నారు. వారికి శిక్షణ ఇచ్చి రాష్ట్రస్థాయిలో ఆడిస్తామన్నారు.

ఉత్సాహంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ తాత వేషధారణలో సందడి చేస్తున్న పిల్లలు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: కనుమళ్ల పీఎస్ఎస్ కార్యాలయం వద్ద మంగళవారం చైర్మన్ మోహనరావు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తహసీల్దార్ రాజేష్, సీఐ హజరత్తయ్య హాజరయ్యారు. తెదేపా నాయకుడు బ్రహ్మయ్య, డీటీ ప్రసాద్, ఎంపీడీవో జయమణి, ఎస్సై మహేంద్ర పాల్గొన్నారు.

• పామూరు: పామూరులోని స్టెనిక్ సెయింట్ మార్క్స్ స్కూల్లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాఠశాల అధినేత జయరాజు మార్ కేక్ కోశారు. విద్యార్థులు క్రీస్తు, క్రిస్మస్ తాత వేషధారణలో సందడి చేశారు.

• తాళ్లూరు: వెలుగువారిపాలెం ప్రాథమిక పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. హెచ్ఎం పి.సుబ్బారెడ్డితోపాటు బొద్దికూరపాడు జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం సుబ్బారావు, వీవీ పాలెం జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు, తదితర పెద్దలు కలిసి కేక్ కోసి అందరికీ పంచి పెట్టారు. పాస్టర్ సాల్మన్‌రాజు, విశ్రాంత ఉపాధ్యాయులు అంకులు, ఉపాధ్యాయుడు వరకాల మస్తాన్ పాల్గొన్నారు.

బాలల పార్లమెంట్ భలే!

ఎన్నికలను పర్యవేక్షిస్తున్న ఉపాధ్యాయులు

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్లో మంగళవారం పీపుల్ లీడర్, అసిస్టెంట్ స్కూల్ పీపుల్ లీడర్లను ఎన్నుకునే క్రమంలో బాలల పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించారు. ఎస్పీఎల్ స్థానానికి 5 మంది అభ్యర్థులు, అసిస్టెంట్ ఎస్పీఎల్ 6 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. ఎన్నికల అనంతరం నిర్వహించిన కౌంటింగ్‌లో ఎస్పీఎల్‌గా రేవంత్ సాయి, అసిస్టెంట్‌గా శి.తేజశ్రీ గెలిచారు. ప్రధానోపాధ్యాయిని తులసి పద్మావతి, ఉపాధ్యాయులు టి.రమణయ్య ,ఎ.మధుమతి, వెంకటేశ్వరరెడ్డి, సల్మా,స్కూల్ చైర్మన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జల సంరక్షణపై దృష్టి

గుదేవారిపాలెంలో చేతి పంపు నీటిని రుచి చూస్తున్న డీపీవో వెంకటేశ్వరరావు

పీసీపల్లి, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణతో పాటు జల సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని డీపీవో వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం నేరేడుపల్లి, గుదేవారి పాలెం గ్రామాల్లో పర్యటించి జల సంరక్షణ, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. తడి -పొడి చెత్తను విడివిడిగా సేకరించడంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు చెత్త నిల్వలు లేకుండా తొలగించాలని, మురుగు కాల్వలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. గుదేవారిపాలెంలో కేర్ ఇండియా సహకారంతో ఏర్పాటుచేసిన చేతి పంపు నీటిని తాగి పరిశీలించారు. నీరు వృథా కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటి పన్ను ఆన్‌లైన్ విధానం ద్వారా చెల్లించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంతకు ముందు నేరేడుపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో సమావేశమయ్యారు. ఎంపీడీవో జీవీ కృష్ణారావు, డిప్యూటీ ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

హెచ్‌ఎంపాడులోనే కొనసాగించాలి

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: మోరావారిపల్లిని హెచ్‌ఎంపాడులోనే కొనసాగించాలని గ్రామస్థులు కోరారు. ఈమేరకు వారు ఎంపీడీవో రంగసుబ్బారాయుడికి వినతిపత్రాన్ని అందజేశారు. ఇదే విషయాన్ని కలెక్టర్‌కు విన్నవిస్తామన్నారు. వార్డు సభ్యులు గంటా జయరామిరెడ్డి, ఎక్కంటి శ్రీనివాసరెడ్డి, ఆంజనేయులు, మల్లికార్జున పాల్గొన్నారు.

29 నుంచి క్రికెట్ పోటీలు

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్ఆర్‌కే యూత్‌ఫోర్స్ ఆధ్వర్యంలో ఈ నెల 29 నుంచి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నారు. ఈ నెల 24లోగా పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు నేతి రవికుమార్ తెలిపారు. మొదటి బహుమతి రూ.60 వేలు, రెండో బహుమతి రూ.30 వేలు ఉంటుందని, మిగతా ప్రోత్సాహక బహుమతులుంటాయన్నారు. వివరాలకు 912146 3338కు సంప్రదించాలన్నారు.

మానవతా సంస్థ సాయం

పామూరు, న్యూస్‌టుడే: పామూరులోని డీవీ పాలేనికి చెందిన మన్నె రమణయ్య ఆకస్మికంగా మృతిచెందడంతో బాధిత కుటుంబానికి రూ.5 వేలు, బోడవాడకు చెందిన రొడ్డా యోహాను కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని మానవత సంస్థ అందించింది.

తెదేపాలో చేరిక

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: నరసింహ నగర్‌కు చెందిన వైకాపా కార్యకర్త గరికపాటి నరసింహం మంగళవారం మండల తెదేపా అధ్యక్షుడు బ్రహ్మయ్య ఆధ్వర్యంలో తెదేపాలో చేరాడు. నాయకులు హరిబాబు, చంటి, మురళి పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s.Shriram Finance Ltd., Ongole-2, Branch, Prakasam District, issue the following notice to the general public.

My client intends to grant loan to the applicant Athuluri Gopi, S/o Chenna Krishnaiah, R/o. Tripurasundaripuram, Darsi Mandal, Prakasam District, Andhra Pradesh and Kotakatlavari Street, Chimakurthy, Prakasam District, Andhra Pradesh Submitted the Documents to Create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents. I have submitted my legal opinion as follows for the property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the below address within 5 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE: Prakasam District Registration, Chimakurthy Sub Registration, Chimakurthy Mandal, Budawada Grama Panchayat and Village, Sy.No. 188/2, out of an extent of 118.50 gadies in it northern side portion of an extent of 60.50 gadies or 484 sq. yards or 406.56 sq.meters of vacant site bounded by **East:** Road left by executants and Claimant. **South:** Site of Executant. **West:** House of G.Subba Reddy. **North:** Road.

Sd/- **M.S.S.PRASAD**
Advocate & Legal Advisor, AP/3706/2023
Shriram Finance Ltd., Ongole

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd., Ongole-2 Branch, Prakasam District issue the following notice to the general public.

My client intends to grant loan to the applicant **1.Velugu Venkata Lakshmi, W/o Guravaiah, and her children 2. Velugu Subbarao, 3.Budamgunta Tirupathamma** R/o. Ramachandrapuram, Darsi Mandal, Prakasam District, Andhra Pradesh and Kotakatlavari Street, Chimakurthy, Prakasam District, Andhra Pradesh submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents. I have submitted my legal opinion as follows for the property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the below address within 5 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE

ITEM NO.1 (As per registered Doc.No.1969/2005) Prakasam District Registration, Darsi Sub Registration, Darsi Mandal, Ramachandrapuram Gram Panchayath, Ramachandrapuram Village Accounts, Survey No:208/4, out of an extent of Ac.2.50 cents an extent of Ac.1.40 cents out of that (1) an extent of Ac.0.20 cents (or) 968 Sq.yrds, bounded on: **East :** Property of Ravinuthala Venkataiah **West :** Property of Nagirikanti Bala Narasaiah **North:** Property of Velugu Guravaiah **South:** Road.
(2) an extent of Ac.0.20 cents (or) 968sq.yrds bounded on: **East :** Property of Badam Anji Reddy **West :** Property of Velugu Guravaiah **North :** Property of Velugu Guravaiah **South :** Property of Ravinuthala Venkataiah

ITEM NO.2 (As per registered Doc.No.2477/2005) Prakasam District Registration, Darsi Sub Registration, Darsi Mandal, Ramachandrapuram Gram Panchayath, and Village, Survey No.208/4, out of an extent of Ac.1.30 cents an extent of Ac.0.23 1/2 cents of land bounded by **East :** Land of Badam Anjireddy **South :** Rajampalli Road **West :** Land of claimant **North :** Land of claimant

ITEM NO.3 (As per registered Doc.No.700/2005) Prakasam District Registration, Darsi Sub Registration, Darsi Mandal, Ramachandrapuram Grama Panchayath, and Village, Survey No.208/4, out of an extent of Ac.1.25 cents an extent of Ac.0.20 cents of land bounded by **East :** Land of Ravinuthala Venkataiah **South :** Land of Ravinuthala Yesaiah **West :** Land of Nagirikanti Bala Nasaraiah **North :** Land of claimant.

Sd/- **M.S.S.PRASAD**
Advocate & Legal Advisor, AP/3706/2023
Shriram Finance Ltd., Ongole

సొంత నిధులతో ప్రజా హితం

సీ.ఎస్.పురంలోని మాగాణి భూముల్లో ఉన్న దహన శ్మశాన వాటికను గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ జంగా వెంకట బాలసుబ్రహ్మణ్యం (బాలు) సొంత నిధులు వెచ్చించి బాగు చేయించారు. అక్కడ చెట్లు పెరిగి అపరిశుభ్రంగా ఉండడంతో దహన సంస్కారాలు నిర్వహించే సమయంలో కుటుంబసభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో బాలసుబ్రహ్మణ్యం జేసీబీ రప్పించి చెట్లు తొలగించి, చదును చేయించారు. మట్టి, చెట్లు, వ్యర్థాలను ట్రాక్టర్లతో బయటకు తరలించారు. అలాగే పూడిక ఇసుకను తోలించారు. రూ.1.5 లక్షలు వెచ్చించి పనులు చేసి వసతులు కల్పిస్తానన్నారు.

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే

గుంతలతో అవస్థల ప్రయాణం

దర్శి మండల పరిషత్ కార్యాలయం ముందు రోడ్డుపై భారీ గుంతలు పడి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. చౌటపాలెం, సామంతపూడి గ్రామాల నుంచి నిత్యం పలువురు దర్శికి రాకపోకలు సాగిస్తుంటారు. దర్శి పట్టణంలోని క్రిస్టియన్‌పాలెం, హ్యాపీ హోమ్స్ వైపు వెళ్లడానికి ఇది దగ్గరి దారి. వివిధ కార్యాలయాలకు వెళ్లాలన్నా ఇదే కీలకమైన మార్గం. అయితే గుంతలు పడటంతో వాహనచోదకులకు కష్టాలు తప్పడం లేదు. దీనిపై మున్సిపల్ అధికారులను వివరణ కోరగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.- దర్శి, న్యూస్‌టుడే

నీరు కావాలంటే.. మరమ్మతులు చేయాల్సిందే..

దర్శి నుంచి పొదిలికి తాగునీటిని సరఫరాచేసే పైపులైను మల్లవరం గ్రామం వద్ద దెబ్బతింది. దీంతో తాగునీటి సరఫరా నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నారాయణస్వామి గుత్తేదారుడితో మాట్లాడి మరమ్మతులకు ఉపక్రమించారు. పైపులైను దెబ్బతిన్నచోట పొక్లయిన్‌తో గుంత తీయించారు. సాధ్యమైనంత త్వరగా మరమ్మతులు పూర్తిచేస్తామని గుత్తేదారుడు ముల్లా ఖుద్దూస్ తెలిపారు. - న్యూస్‌టుడే, పొదిలి

అక్రమ మద్యం పట్టివేత

మద్దిపాడు, న్యూస్‌టుడే: జి. అగ్రహారంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కె. శ్రీనివాసరావు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని 10 సీసాలు స్వాధీన పరచుకున్నారు. అయ్యపురాజుపాలెంలో మరో వ్యక్తిని అదుపులోకి తీసుకుని 13 సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు.

కొండపి గ్రామీణం: నెన్నూరుపాడుకి చెందిన కళ్లగుంట గోవిందయ్య, మొగిచింతల గ్రామానికి చెందిన చిన్నకోటయ్యలను అదుపులోకి తీసుకుని 26 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ప్రేమ్‌కుమార్ తెలిపారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఉగ్ర

కనిగిరి,న్యూస్‌టుడే: రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని మంగళవారం రాత్రి ఎమ్మెల్యే, తెదేపా ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డీసీఎంఎస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి, నియోజకవర్గంలోని తెదేపా నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సందల్ వేడుక

పామూరు: పామూరు ఆకుల వీధిలోని దర్వాజా గల్లీలో వెలసిన హజరత్ మహబూబ్ సుభానీ దర్గా 50వ సందల్ (గంధోత్సవం) వేడుక మంగళవారం ఘనంగా జరిగింది. హిందూ, ముస్లిం భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఉప్పలపాటి, కటకం వారి ఇళ్ల నుంచి గంధాన్ని మేళతాళాలు, ఫకీర్ల గానాబజానాల నడుమ దర్గా వద్దకు తీసుకురాగా, భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?: తూమాడు గ్రామంలో చాలా రోజులుగా మురుగు కాలువల్లో పూడిక తీయలేదు. దీంతో మురుగు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. – రామయ్య, స్థానికుడు
✓: త్వరలో కాలువల్లో పూడిక తీయించి దుర్వాసన రాకుండా చర్యలు తీసుకుంటాం. –మౌనిక, పంచాయతీ కార్యదర్శి

?: వెంకటకృష్ణాపురం ఎస్సీ కాలనీలో బోరు పాడైపోవటంతో నీటికి ఇబ్బందిగా ఉంది. –స్థానికుడు, వెంకటకృష్ణాపురం
✓: బోరు మెకానిక్‌ను పంపి వెంటనే మరమ్మతులు చేయిస్తాం. – నాగూర్‌వలి, ఎంపీడీవో

?: మండలంలోని కొండారెడ్డిపల్లి పంచాయతీ పాతరసీదుపురంలో డీప్‌బోరు మరమ్మతులకు గురవ్వడంతో సాగర్ నీరు ట్యాంకుకు చేరడం లేదు. – వెంకటనారాయణ, గ్రామస్థుడు
✓: సర్పంచికి సూచనలిచ్చి మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరిస్తాం. – శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

జరుగుమల్లి, మద్దిపూడి, హనుమంతునిపాడు, న్యూస్‌టుడే

పకడ్బందీగా పది ప్రణాళిక అమలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: సీఎస్ పురం ఎంఈవోలు, మండలంలోని క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్‌ఎంటీలతో పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకులు ఎ.సుబ్బారెడ్డి మంగళవారం వెబెక్స్ నిర్వహించారు. ఎంఈవోలు ప్రసాదరావు, కొండారెడ్డి తదితరులతో మాట్లాడారు. ఆనికాలపల్లి ప్రాథమిక పాఠశాల అయిదో తరగతి విద్యార్థిని షేక్ అఫ్సానాను గణితానికి సంబంధించిన ప్రశ్నలు వేయగా సరైన సమాధానాలు చెప్పడంతో ఆయన అభినందించారు. పనితీరు బాగుందని ప్రశంసించారు. పదో తరగతి విద్యార్థుల వంద రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఎంఈవోల పర్యవేక్షణ సజావుగా ఉందని పేర్కొన్నారు.

మర్లపాడులో ఇల్లు దగ్ధం

టంగుటూరు: ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధమై సామగ్రి అగ్నికి ఆహుతైంది. ఈ సంఘటన మర్లపాడులో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బొంత నరసింహ, అతని భార్య ఇంటికి తాళం వేసి పొలం పనులకు వెళ్లారు. కొంతసేపటికి ఇంట్లోంచి మంటలు రాగా, అగ్ని మాపక సిబ్బందికి వచ్చి అదుపు చేశారు. రెండు ద్విచక్రవాహనాలు, సామగ్రి కాలిపోవడంతో రూ.4 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.

పల్లె వెలుగులే తప్ప.. ఎక్స్‌ప్రెస్‌లేవీ!

☛ ప్రయాణికుల పెదవి విరుపు

న్యూస్‌టుడే, టంగుటూరు

టంగుటూరు బస్సు ప్రాంగణం

బస్సులతో కళకళలాడిన టంగుటూరు బస్‌స్టేషన్‌పై గత పాలకులు శీతకన్ను వేశారు. గతంలో ఇక్కడికి పెద్ద సంఖ్యలో ఎక్స్‌ప్రెస్ బస్సులు వస్తుండేవి. దీంతో దూరప్రాంతాలకు వెళ్లేవారికి సౌకర్యంగా ఉండేది. అయితే తదనంతరం సర్వీసులను కుదించేయడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి.

ప్రస్తుతం టంగుటూరు మీదుగా 60కు పైగా పల్లె వెలుగు సర్వీసులు నడుస్తున్నాయి. అయితే సుదూర ప్రాంతాలకు వెళ్లాలంటే మాత్రం ప్రైవేటు ట్రావెల్స్‌నే ఆశ్రయించాల్సి వస్తోంది. జిల్లా కేంద్రమైన ఒంగోలుకు టంగుటూరు నుంచి నిత్యం వేల మంది పల్లె వెలుగు బస్సుల ద్వారా రాకపోకలు సాగిస్తుంటారు. కొండపి, జరుగుమల్లి, పొన్నలూరు, ఉలవపాడు, సింగరాయకొండ, కందుకూరు, గుడ్లూరు, వలేటివారిపాలెం, పామూరు, లింగసముద్రం, కావలి ప్రాంతాల నుంచి ఎక్కువ బస్సులు నడుస్తున్నాయి. జిల్లా విభజన అనంతరం ఎక్స్‌ప్రెస్ బస్సులకు మంగళం పాడారు. విభజనకు ముందు కందుకూరు-ఒంగోలు మధ్య 18 వరకు టూ స్టార్ ఎక్స్‌ప్రెస్ బస్సులు నడిచేవి. ప్రస్తుతం రెండు సర్వీసులు మాత్రమే నడుస్తున్నాయి. ఎక్స్‌ప్రెస్ బస్సులు లేక రోజంతా ప్రయాణానికే సరిపోతోందని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు.

ప్రైవేటుతో గండి..

హైదరాబాద్, చెన్నై, విజయవాడ, బెంగళూరు వంటి ప్రాంతాలకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ బస్సులు ఏళ్ల తరబడిగా టంగుటూరు బస్‌స్టేషన్‌కు రావడం లేదు. దీంతో టంగుటూరు, జరుగుమల్లి, కొండపి మండలాలకు చెందిన వారు గత్యంతరం లేక ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను ఆశ్రయిస్తున్నారు. ఇక్కడి నుంచి నిత్యం వేలమంది భారీ ఛార్జీలు చెల్లించి వెళ్లాల్సి వస్తోందని, పండుగల వేళ రేట్లు మరింత బెంబేలెత్తిస్తున్నాయని వారంటున్నారు. ప్రయాణికుల ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని ఒంగోలు ఆర్టీసీ డిపో మేనేజర్ జి.శ్రీనివాసరావు తెలిపారు.

26న సర్వసభ్య సమావేశం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: సి.ఎస్.పురం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఈ నెల 26న మధ్యాహ్నం 2 గంటలకు మండల పరిషత్తు కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో ప్రతాప్‌రెడ్డి తెలిపారు. సమావేశంలో శాఖల పనితీరు, అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై చర్చిస్తామన్నారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని సూచించారు.

పాఠశాలకు స్పీకర్ అందజేత

కురిచేడు, న్యూస్‌టుడే: బోధనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి ఇటీవల పదవీ విరమణ పొందిన కడియం పాపారావు తన గుర్తుగా రూ.16 వేలు విలువ చేసే ఆంప్లిఫయర్, స్పీకర్‌ను పాఠశాలకు బహూకరించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఆయనను అభినందించారు. ఉపాధ్యాయులు శ్రీను, వి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్వాములకు తప్పిన ముప్పు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం ఇక్కడకు చేరుకున్న అయ్యప్ప భక్తులు ఇంకాసేపట్లో దర్శనానికి వెళ్లాల్సి ఉండగా త్రుటిలో పెనుప్రమాదం నుంచి బయటపడ్డారు. ప్రమాద ఘటనను చూసి ఉలిక్కిపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. దర్శి, చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు ప్రైవేటు బస్సులో శబరిమలను దర్శించుకుని దారిలో పుణ్యక్షేత్రాలు సందర్శించుకుంటూ మంగళవారం శ్రీకాళహస్తికి చేరుకున్నారు. సువర్ణముఖి నది దాటుకుని పట్టణంలోకి ప్రవేశించే సమయంలో భక్తకన్నప్ప వంతెనపై బ్రేక్ ఫెయిల్ కావడంతో గోడను ఢీ కొంది. కాస్తంత ముందుకెళ్లి ఉంటే బస్సు నదిలో పడిపోయి ఉండేది. ఈ ఘటనలో అయ్యప్ప స్వామే తమను కాపాడారంటూ పలువురు భక్తులు భావోద్వేగానికి గురయ్యారు. ఈ ఘటనపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
ANDHRA PRADESH GRAMEENA BANK
(Scheduled Bank owned by Government)
ప్రాంతీయ కార్యాలయము – ఒంగోలు.
డోర్ నెంబర్:5/379, 1వ అంతస్తు, రావి ఆంజనేయులు వీధి, కర్నూల్ రోడ్డు, ఒంగోలు-523002.

బంగారు అభరణాల అప్రైజర్ ఎంపానెల్మెంట్ ప్రకటన

ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ఒంగోలు ప్రాంతీయ కార్యాలయం వారు నూతన గోల్డ్ అప్రైజర్స్/ప్రొఫెషనల్స్ నియామక జాబితా రూపొందించాలని భావిస్తున్నారు. ఒంగారు ఆభరణాల నాణ్యతా మదింపు ప్రక్రియలో సహాయం చేయుటకు దిగువ తెలిపిన శాఖల వద్ద వారు పనిచేయవలసి ఉంటుంది. అప్రైజర్ నియామకం అనునది పూర్తిగా కాంట్రాక్టుకు సంబంధించిన విషయం, భవిష్యత్తులో ఏ సమయంలోనైనా షార్ట్ టైమ్ లేదా పూర్తి కాలం అప్రైజర్‌గా ఉద్యోగం పొందుటకు ఎటువంటి క్లెయిము బ్యాంకు స్వీకరించదు. ప్రాథమికంగా అభరణాల అప్రైజర్ నియామక కాలం ఒక సంవత్సరం ఉంటుంది. ఇది 30 రోజుల అడ్వాన్స్ నోటీసు ఇచ్చుట ద్వారా బ్యాంక్ ఇచ్ఛికాన్ని బట్టి ఏదైనా కారణంతో తొలగించే విధానంలో ఉంటుంది. వినియోగదారుల ఫిర్యాదులు లేకుండా మరియు ఎటువంటి ఆడిట్ తప్పిదాలు లేకుండా సంతృప్తికరమైన పనితీరు కనబరచవలసి ఉంటుంది.

నూతన జాబితా కొరకు అర్హత:
1) వయస్సు: 30–60 సం॥ మధ్య ఉండవలెను.
2) కనీస విద్యార్హత 10 వ తరగతి కలిగి ఉండవలెను.
3) దరఖాస్తుదారు నైపుణ్యం కలిగిన స్వర్ణకారుడై సంబంధిత రంగంలో 3 సం॥ అనుభవం సర్టిఫికేట్ కలిగి ఉండవలెను.
4) దరఖాస్తుదారు బ్రాంచికు సమీప నివాసి అయి ఉండవలెను మరియు లావాదేవీలు/వ్యాపారం/వృత్తి అదే ప్రాంతంలో కలిగి కె.వై.సి ధృవీకరణ కలిగి ఉండవలెను. అప్రైజర్ గోల్డ్ ఆభరణాల తయారీ నాణ్యతలో కనీసం 3 సంవత్సరాలు అనుభవం కలిగి ఉండి నైపుణ్యం కలిగిన స్వర్ణకారుడు అయి ఉండవలెను.
5) గోల్డ్ స్మిత్ అసోసియేషన్ ద్వారా జారీ చేయబడిన అనుభవ సర్టిఫికేట్‌తో ఆభరణాల స్వర్ణకారుడుగా అనుభవం సర్టిఫికేట్ కలిగి ఉండవలెను.
6) దరఖాస్తుతో పాటు అతని అనుభవం మరియు పని ప్రదేశాన్ని తెలుపవలసి ఉంటుంది.
7) ఇతర బ్యాంక్/ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూట్ జాబితాలో ప్రస్తుతం ఉన్నట్టి అప్రైజర్ నిరభ్యంతర సర్టిఫికేట్ (NOC) తో దాఖలు చేసుకోవచ్చును. అయితే ప్రత్యేకంగా మా బ్యాంకు తో పని చేయుటకు ఆసక్తి మరియు అర్హత పొందిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.
8) దరఖాస్తుదారు నియమితులైన బ్యాంక్ శాఖ సిబ్బందితో ఎటువంటి రక్త సంబంధం / చుట్టరికం కలిగి ఉండరాదు.
9) ఏదైనా ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్లో దరఖాస్తుదారు డిఫాల్టర్ అయి ఉండకూడదు.
10) దరఖాస్తుదారు గతంలో జైలు శిక్షకు గురై మరియు ఏదైనా క్రిమినల్ నేరం చేసి ఉండరాదు.
11) దరఖాస్తుదారు గురించి మార్కెట్లో సంతృప్తి నివేదిక ఉండవలెను.
12) అప్రైసింగ్ చార్జెస్ అమలులోఉన్న బ్యాంక్ నిబంధనల ప్రకారం చెల్లించబడును, మరి ఏ ఇతర చార్జెస్/ఖర్చులు చెల్లించబడవు.
13) ఎంపిక చేయబడిన గోల్డ్ అప్రైజర్ అవసరమైన అగ్రిమెంట్ మరియు ఇండెమినిటీ బాండ్ సమర్పించవలసి ఉంటుంది. అప్రైజర్ బ్యాంక్ కు ఆమోదయోగ్యమైన ఇద్దరు హామీదారుల హామీ ఇవ్వవలసి ఉంటుంది. బ్యాంక్ నిబంధనల ప్రకారం సెక్యూరిటీ డిపాజిట్ ఇవ్వవలసి ఉంటుంది.
పై అర్హతలు కలిగి ఉన్న అభ్యర్థులు సంబంధిత దరఖాస్తు ఫారము కోసం మరియు పూర్తి సమాచారము కొరకు దిగువ పేర్కొన్న బ్యాంక్ శాఖలను సంప్రదించవలెను.

అప్రైజర్స్ కావలసిన ప్రాంతాలు:
1. పెట్లూరు శాఖ, కొండేపి మండలం
2. కొండేపి శాఖ, కొండేపి మండలం

ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఎటువంటి కారణాలు పేర్కొనకుండా స్వీకరించిన ఏదైనా లేదా అన్ని దరఖాస్తులను తిరస్కరించే హక్కును కలిగి ఉంటుంది. దీనికి సంబంధించి ఏ ఉత్తర ప్రత్యుత్తరాలు ఆమోదించబడవు.
ఇట్లు: రీజనల్ మేనేజర్, ప్రాంతీయ కార్యాలయము, ఒంగోలు.

ఒంగోలు

•ఒంగోలు •సంతనూతలపాడు

సందడిగా కళాశాల వార్షికోత్సవం

మద్దిపాడు, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మాల్యాద్రి హాజరయ్యారు. వక్తలు మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

విద్యార్థినుల నృత్య ప్రదర్శన

బండ్లమిట్ట రోడ్డులో ఆక్రమణల తొలగింపు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని బండ్లమిట్ట రోడ్డులో ఆక్రమణల తొలగింపు ప్రక్రియ ప్రారంభమైంది. మంగళవారం టౌన్‌ప్లానింగ్ సిబ్బంది పనులు చేపట్టగా పది ఆక్రమణలు తొలగించాక స్థానికులు కొందరు అడ్డుచెప్పి, వాగ్వాదానికి దిగారు. పోలీసులు వచ్చి సర్దిచెప్పే ప్రయత్నం చేసినా అంగీకరించలేదు. దానితో తాత్కాలికంగా పనులు ఆపారు. బుధవారం మరింత బందోబస్తుతో ఆక్రమణలు తొలగించాలని నిర్ణయించుకున్నారు. బండ్లమిట్ట కూడలి వద్ద నుంచి అద్దంకి బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం వరకు 60 అడుగులు రోడ్డు ఉండాలని, రెండు వైపులా తాత్కాలిక షెడ్లు వేయడం, ఇళ్లముందు మెట్లు, ర్యాంపుల వల్ల సుమారు పది అడుగులు ఆక్రమణకు గురైనట్లు కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు.

విజేతలతో ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

'ఈనాడు' క్విజ్ పోటీల్లో ప్రతిభ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు చేపట్టిన ప్రతిభాపాటవ పోటీల్లో భాగంగా మంగళవారం స్థానిక బండ్లమిట్టలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలు, జనరల్ నాలెడ్జిపై జరిగిన పోటీలో 7, 8, 9 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్.ప్రణితనాగ చంద్రిక ప్రథమ, సీహెచ్ వర్షభవాని ద్వితీయ, పి.కార్తీక తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల హెచ్‌ఎం కృష్ణకుమారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

విద్యార్థిని చదువుకు ఆర్థిక సాయం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: పేద విద్యార్థిని ఉన్నత చదువుకు మేము సైతం సంస్థ సమకూర్చిన రూ.30 వేల చెక్కును జనసేన పార్టీ జిల్లా నాయకుడు, రవిప్రియమాల్ అధినేత కంది రవిశంకర్ చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. పొదిలికి చెందిన విద్యార్థిని ఇంటర్ చదువుతోంది. ఫీజులు చెల్లించడానికి ఇబ్బంది పడుతుండగా మేముసైతం సంస్థ చేయూత అందించింది. కార్యక్రమంలో ఆ సంస్థ వ్యవస్థాపకుడు శ్రీనివాస్, ఉమ్మడి ప్రకాశం జనసేన నాయకులు పాల్గొన్నారు.

మూడు నెలలు.. రూ.50 లక్షలు!

▶ నగరంలో నీటి ట్యాంకర్లకు వెచ్చిస్తున్న నిధులు ▶ అయినా తీరని దాహం కేకలు

ఒంగోలు 2012లో నగర పాలక సంస్థగా ఆవిర్భవించింది. 3.20 లక్షల జనాభా ఉండగా, 34 వేల ఇంటి కుళాయిలు ఉన్నాయి. అయినా అందరికీ తాగునీరు సరిగా అందని పరిస్థితి నెలకొంది. నగరంలోని వేసవి చెరువుల నిండా ప్రస్తుతం నీరుంది. అయినప్పటికీ 20 శాతం ప్రజలకు తాగునీటి ఇక్కట్లు తప్పడం లేదు. దీర్ఘకాలంగా కొనసాగుతున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేకపోతున్నారు. కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేయడానికి పట్టణానికి చుట్టూ ఉన్న 8 గ్రామాలను విలీనం చేశారు. విస్తీర్ణం, ఇళ్లు, జనాభా పెరిగినా మౌలిక సౌకర్యాలు మాత్రం సమకూరలేదు. ఇప్పటికీ 15 కాలనీలకు ట్యాంకర్లే ఆధారం.

– న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

శివారు కాలనీలకు నీళ్లు అందించేందుకు నీటి శుద్ధి కేంద్రం వద్ద ఉన్న ట్యాంకర్లు

ఆ కాలనీల్లో తప్పని ఎదురుచూపులు

నగరంలో శివారు కాలనీలకు తాగునీరు అందించడానికి ప్రతి మూడు నెలలకు ఒకసారి రూ.50 లక్షలతో టెండర్లు పిలుస్తున్నారు. మదర్‌థెరిసా కాలనీ, వైఎస్ఆర్ కాలనీ, తుపాను నగర్, చెరువుకొమ్ముపాలెం ఎస్సీకాలనీ, అరవకాలనీ, బాలాజీ నగర్ ఎక్స్‌టెన్షన్, అశోక్‌నగర్, సరళాదేవికాలనీ, అరుణోదయ కాలనీ, లింగారెడ్డి కాలనీ, నేతాజీ కాలనీ తదితర ప్రాంతాలకు మూడురోజులకు ఒక్కసారే ట్యాంకర్ల ద్వారా నీరు అందిస్తున్నారు. గతంలో రంగారాయుడు చెరువు ఎదుటగల నీటి శుద్ధికేంద్రం నుంచి ట్యాంకర్లకు నీళ్లు పట్టేవారు. ఇప్పుడు రెండో ఎస్ఎస్ ట్యాంకు వద్దకు మార్చారు. దీంతో ట్యాంకర్లు సకాలంలో గమ్యస్థానాలకు చేరడం లేదు. మరో వైపు ఏడాది నుంచి బిల్లులు చెల్లించలేదని గుత్తేదారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అగ్రహారం రోడ్డులోగల అరవకాలనీ, అశోక్‌నగర్ ప్రాంతాలకు ఆరు రోజులకు ఒకసారే ఇస్తున్నారని, సరిపోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు తెలిపారు. నగరంలో ప్రస్తుతం 280 చదరపు కిలోమీటర్ల మేర పైపులైన్ వ్యవస్థ ఉంది. ఇంకా 200 కిలోమీటర్లు వేయాలని ప్రతిపాదించారు. రోజుకు ట్యాంకర్ల ద్వారా 230 ట్రిప్పులు సరఫరా చేస్తున్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నా ప్రజల అవసరాలు తీరడం లేదు.

అమృత్-2 ఒక్కటే ఆశాకిరణం..

పైపులైన్లు లేని కాలనీలకు వాటిని ఏర్పాటుచేసి, నీటి శుద్ధి కేంద్రాలు, ఓవర్ హెడ్ ట్యాంకులు, అంతర్గత పైపులైన్లు అమృత్-2 పథకంలో చేపట్టాలని నిర్ణయించారు. ఈ పథకం కింద రూ.480 కోట్లు మంజూరు చేశారు. ఇంకా టెండర్ల దశలోనే ఉంది. ఇది అయితేనే శివారు ప్రజలకు దప్పిక తీరేది. ఈలోగా రైల్వే లైన్ కింద గతంలో ప్రతిపాదించిన పైపు లైన్‌కు రూ.కోటి నిధులు కేటాయిస్తే అగ్రహారం రోడ్డులోని నాలుగు కాలనీలకు నీరందించవచ్చు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మరమ్మతుల దృష్ట్యా ఒంగోలు నగర పరిధిలోని కమ్మపాలెం 2వ లైన్, కాళికామాత గుడి ఎదుట ప్రాంతాల్లో బుధవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్తు శాఖ డీఈ పాండురంగారావు తెలిపారు.

పదిలో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యం

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ పి.రాజాబాబు సూచించారు. జడ్పీ నిధులతో మంజూరు చేసిన ఉచిత విద్యా సామగ్రిని స్థానిక ప్రకాశం భవన్‌లో మంగళవారం జిల్లాలోని ఎస్సీ, బీసీ, ఎస్టీ సంక్షేమశాఖ వసతిగృహాలకు చెందిన 2,019 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. వసతిగృహాల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలనే సంకల్పంతో జిల్లా యంత్రాంగం ముందడుగు వేసిందన్నారు. డీఆర్వో ఓబులేసు, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ డీడీ ఎస్.లక్ష్మానాయక్ తదితరులు పాల్గొన్నారు. ఒక్కో విద్యార్థికి ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్‌తోపాటు, ఇతర సామగ్రి అందజేశారు.

విద్యా సామగ్రి అందుకున్న విద్యార్థులతో కలెక్టర్ రాజాబాబు

కాలువ ఇలా.. నీరు పారేదెలా?

గుండ్లకమ్మ జలాశయం నుంచి పంట పొలాలకు నీరందించే కుడి కాలువ నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. తూడు, గుర్రపుడెక్కతో నిండిపోయాయి. గతంలో శుభ్రపరిచినప్పటికీ మళ్లీ మద్దిపాడు జాతీయ రహదారి సమీపంలో తారామ్మపురం వెళ్లే దారిలో కాలువ మొత్తం అస్తవ్యస్తంగా మారింది. దీనిపై జలవనరుల శాఖ ఎస్ఈ శ్రీనివాసరావు వివరణ కోరగా.. అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదించామని, నిధులు మంజూరు కాగానే కాలువలను శుభ్రం చేయిస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, మద్దిపాడు

నిలువెత్తునా అల్లేశాయ్..!

కొత్తపట్నం మండలం అల్లూరులోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల రోడ్డులో విద్యుత్తు స్తంభానికి పిచ్చితీగలు అల్లుకున్నాయి. స్తంభం నిలువెత్తునా వ్యాపించి విద్యుత్తు తీగల వరకు పాకాయి. దీనివల్ల నిత్యం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని గ్రామస్థులు వాపోతున్నారు. వర్షాలు, ఈదురు గాలులు వీచిన సందర్భాల్లో నిప్పురవ్వలు రాలుతున్నాయని భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి స్తంభానికి అల్లుకుపోయిన పిచ్చితీగలను తొలగించాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, కొత్తపట్నం

గుంత.. చూడకుంటే చింత!

ఒంగోలు నుంచి కొత్తపట్నం వెళ్లే ప్రధాన రహదారి ఇది. స్థానిక ఇందిరమ్మ కాలనీ వద్ద గుంతలు పడటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గం నిత్యం రద్దీగా ఉంటుంది. కొత్తపట్నం, రాజుపాలెం, మోటుమాల, పల్లెపాలెం తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారి ఇదే. రాత్రి సమయంలో గుంతల్లో పడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఒంగోలు కర్నూలు రోడ్డు

నో ఎంట్రీ.. ఎన్నాళ్లు..?

తుపానుకు ముందు వేసిన రోడ్డు వర్షాలకు దెబ్బతినడంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిపివేస్తూ నగరపాలక సంస్థ అధికారులు బోర్డు పెట్టారు. 25వ డివిజన్‌లోని పోలేరమ్మ గుడి మార్గంలో రోడ్డు ఛిద్రమైంది. దానికితోడు కల్వర్టు కుంగిపోవడంతో నాలుగు చక్రాల వాహనాలు వెళ్లకుండా వారం క్రితం బోర్డు ఏర్పాటు చేశారు. త్వరగా రిపేర్లు చేసి రాకపోకలు పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

ఆదిలోనే పెట్టుబడి భారం!

పొగాకు రైతులకు నీటి కష్టాలు మొదలయ్యాయి. రైతులు మొక్కలు నాటినప్పటి నుంచి ఇప్పటి వరకు వర్షం లేదు. ప్రస్తుతం మొక్కలకు నీటిశాతం తగ్గి ఎదుగుదల తగ్గుతుంది. దీంతో రైతులు చేసేదేమీ లేక ఎకరాకు రూ.5 వేలు అదనంగా వెచ్చించి నీటిని ట్యాంకర్ల ద్వారా తెప్పించుకుంటున్నారు. మంగళవారం మన్నంవారిపాలెనికి చెందిన రైతు శ్రీనివాసరావు పొగాకు తోటను కాపాడుకోనేందుకు ఇలా పైపులతో నీటిని అందిస్తున్నారు. –న్యూస్‌టుడే, సంతనూతలపాడు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

?: ఇస్లాంపేట మొదటి లైన్‌లో పాత ఇనుము, తుక్కు సామాన్లు కొనేవారు ఉంటున్నారు. తీసుకొచ్చిన వాటిని రోడ్డుమీద పోసి పెద్ద శబ్దంతో కొట్టడం వల్ల చుట్టుపక్కల ఇళ్ల వారికి చాలా ఇబ్బందిగా ఉంటుంది. –సాదిక్, ఇస్లాంపేట

✓: టౌన్‌ప్లానింగ్ సిబ్బందిని పంపించి పరిశీలించాక తగు చర్యలు తీసుకుంటాం.
–కె.వెంకటేశ్వరరావు, నగరపాలక కమిషనర్

?: కొత్తపట్నం మండలం గుండమాల గ్రామంలో రాత్రి పూట విపరీతంగా దోమలు ఉన్నాయి. ఇంటి నుంచి బయటకు రాలేకపోతున్నాం. దోమలు కుట్టడం వల్ల చిన్నారులు అనారోగ్యానికి గురవుతున్నారు. అధికారులు స్పందించి దోమల నివారణ చర్యలు తీసుకోవాలి. –గ్రామస్థులు

✓: గ్రామంలో వెంటనే దోమల నివారణ మందును పిచికారీ చేయిస్తాం.
–లావణ్య, పంచాయతీ కార్యదర్శి

?: నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు సాయిబాబా మందిరానికి వెళ్లే దారిలో చెత్త, చెదారం పారబోస్తున్నారు. దీంతో రాకపోకలు సాగించడానికి ఇబ్బందిగా ఉంటుంది.
– శామ్యూల్, గ్రామస్థుడు

✓: పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం.
– రవికుమార్, ఎంపీడీవో

- న్యూస్‌టుడే, ఒంగోలు నగరం, కొత్తపట్నం, నాగులుప్పలపాడు

చెత్త కుప్పల తొలగింపు

స్పందనకు వందనం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: గాంధీనగర్ మూడోలైన్‌లోని మరుగు కాలువల్లో పూడిక తీసి నాలుగురోజుల క్రితం రోడ్డుపై వేసి ఎత్తలేదని స్థానికుడు పులి శ్రీనివాసరావు 'ఈనాడు మేమున్నాం మీకుతోడుగా'కు తెలియజేశారు. ఈ విషయాన్ని మున్సిపల్ శానిటరీ ఇన్‌ఛార్జి సూపర్‌వైజర్ షేక్ బాజ్జి దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన వెంటనే స్పందించారు. రోడ్డుపై వేసిన పూడిక కుప్పలను తొలగింపజేయించారు.

వంతెనపై వెలుగులు

ఒంగోలు అంజయ్యరోడ్డు, న్యూస్‌టుడే: నగరంలోని రైల్వే వంతెనపై ఏర్పాటు చేసిన వీధి దీపాలు కొద్దీ రోజులుగా వెలగడం లేదు. దీంతో ఆ మార్గమంతా రాత్రి వేళ చీకట్లు అలముకుంటున్నాయి. దీనిపై ఈ నెల 22న 'ఈనాడు'లో 'వంతెనపై చీకట్లు' అనే శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన నగరపాలక అధికారులు వాటికి మరమ్మతులు చేయించారు.

ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం

సెమీ క్రిస్మస్ వేడుకల్లో మేయర్ సుజాత, మెప్మా పీడీ శ్రీహరి, కమిషనర్ వెంకటేశ్వరరావు తదితరులు

కొత్తపట్నంలో కేకు కోస్తూ సందడి..

ఒంగోలు కలెక్టరేట్: ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని మేయర్ గంగాడ సుజాత పేర్కొన్నారు. మెప్మా ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం భవన్‌లో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ప్రేమ, దయ, క్షమ అనేవి ఏసుక్రీస్తు చూపిన మార్గాలన్నారు. మెప్మా పీడీ శ్రీహరి, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఆర్పీలు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

▶ ఒంగోలు నగరం: స్థానిక క్విస్, శ్రీహర్షిణి ఇంజినీరింగ్ కళాశాలల్లో సెమీ క్రిస్‌మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. క్విస్ విద్యార్థులు క్రీస్తు జననం వివరిస్తూ చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. కళాశాల అధినేత నిడమానూరి కళ్యాణచక్రవర్తి, వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రిదేవి, ప్రిన్సిపల్ హనుమంతరావులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీహర్షిణి కళాశాలలో ఛైర్మన్ గోరంట్ల రవి కుమార్, డైరెక్టర్ హర్షిత్ పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

▶ సంతనూతలపాడు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సురేష్‌బాబు, ఎంపీపీ బి.విజయ, జడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ, తెదేపా మండల అధ్యక్షుడు హరిబాబులు కేకు కోశారు. తహసీల్దార్ నారాయణరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

▶ మద్దిపాడు: స్థానిక నాగార్జున హైస్కూల్‌లో కరస్పాండెంట్ సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది.

▶ కొత్తపట్నం: స్థానిక ఫ్రీడమ్ ఫైటర్స్ భవనంలో సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. కె.పల్లెపాలెం ఎంపీటీసీ సభ్యుడు నరసింహారావు, తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేవ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సంపత్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థుల ప్రదర్శన

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

H.M.O.P. No: 30/25

రవ్వా మహేశ్వరి - పిటీషనరు
Vs
రవ్వా మోహనకృష్ణ - రెస్పాండెంటు

To, రవ్వా మోహనకృష్ణ S/o వెంకటనాగ దుర్గాప్రసాదరావు, ప్లాట్‌నెం: 306 సూర్యహోమ్, మంగమూరు రోడ్డు, ఒంగోలు Town

పై నెంబరు పిటషనులో మీకు కోర్టుద్వారా నోటీసులను అనేకసార్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు మీ నోటీసు నిమిత్తం తేది: 21-1-2026న వాయిదా వేసియున్నారు. ఆరోజు మీరు స్వయంగాగానీ, లాయర్ ద్వారా గానీ, హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున పిటీషనును తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా: 21-01-2026, "కోర్టు వారి ఉత్తర్వులతో"

ఇట్లు/- **V. Ranga.** B.A.B.L.,
Advocate, Darsi, Prakasam Dt, Cell: 98495 67355

మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు నివాళి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: భారతరత్న, మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ప్రముఖులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక రంగారాయుడు చెరువు ఎదుట గల పీవీ విగ్రహం వద్ద బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు, కార్పొరేటర్ శాండిల్య, తెదేపా నాయకుడు టీవీ శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న బ్రాహ్మణ సంఘ నాయకులు తదితరులు

భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీవారి జన్మనక్షత్రం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని నగరంలో శ్రీగిరి గిరి ప్రదక్షిణ కార్యక్రమం మంగళవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సంబంధిత కమిటీ ఆధ్వర్యంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా బాపూజీ గోశాలలో గోపూజ నిర్వహించారు. లక్ష్మీపద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి వారిని సుందరంగా అలంకరించి పల్లకిలో ఊరేగిస్తూ ప్రదక్షిణ చేశారు. ఆలయం వద్ద డాక్టర్ బి.ఆర్. కిరణ్మయి అన్నమాచార్య సంకీర్తనలకు భర్తనాట్యంతో అలరించారు. ఈ కార్యక్రమంలో శ్రీగిరి గిరి ప్రదక్షిణ కమిటీ అధ్యక్షుడు జంధ్యం రాధా రమణగుప్తా, మల్లికార్జునరావు, బ్రహ్మయ్య, ధనిశెట్టి రామునాయుడు, విజయలక్ష్మి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం శ్రీవారి ఆస్థాన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గాయని ఫణి దీప్తి అన్నమయ్య సంకీర్తనలు ఆలపించారు.

వేడుకలో పాల్గొన్న భక్తులు, నగరవాసులు

మత్తుకు కావొద్దు చిత్తు!

గంజాయి వంటి మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల సమూల నిర్మూలన దిశగా జిల్లా పోలీసులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పర్యవేక్షణలో జిల్లా పోలీస్‌శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతుంది. ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గంజాయి అక్రమ రవాణాపై దృష్టి సారించి విస్తృత తనిఖీలు నిర్వహిస్తుంది.

–న్యూస్‌టుడే, ఒంగోలు నేరవిభాగం

రైళ్లపై ప్రత్యేక నిఘా

తనిఖీల్లో భాగంగా ఈ నెల 19 నుంచి మంగళవారం వరకు 6 గంజాయి కేసుల్లో 25 మంది నిందితులను అదుపులోకి తీసుకొని వారి నుంచి 9.87 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 5 నుంచి రైళ్లపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకుంటున్నారు. ఇప్పటి వరకు 10 కేసుల్లో 12 మందిని అరెస్టు చేసి వారి నుంచి 72.647 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రైలు మార్గం ద్వారా గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు.

నిర్భయంగా తెలియజేయండి..

గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా సమాజానికి పెద్ద ప్రమాదకరం. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంది. ఆ దిశగా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటుంది. రైల్వే మార్గాలు, బస్టాండ్లు, లాడ్జీలు, అనుమానాస్పద ప్రదేశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అపరిచిత వ్యక్తులు, పార్సిళ్లు, లగేజీలను క్షుణ్ణంగా తనిఖీ చేసేలా ఎస్పీ ఆదేశాలు జారీచేశారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు, నిల్వ చేయడం, వినియోగించే వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నట్లు అవగాహన కల్పిస్తున్నారు. వాటి నిర్మూలన, ఆరోగ్యకరమైన నేర రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రకాశం పోలీసు శాఖ పనిచేస్తుందని ఎస్పీ వెల్లడించారు. గంజాయి, మాదక ద్రవ్యాల సమాచారం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్లు 1972, 112, పోలీస్ వాట్సప్ నంబర్ 91211 02266 లకు తెలియజేయవచ్చని పేర్కొన్నారు.

బంగ్లాదేశ్‌లో దాడులపై ఆందోళన

ఒంగోలు అంజయ్యరోడ్డు, న్యూస్‌టుడే: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నగరంలో నిరసన చేపట్టారు. కర్నూల్ రోడ్డు పైవంతెన నుంచి ప్లకార్డులతో ర్యాలీగా బయలుదేరి ఎన్టీఆర్ కూడలి వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి ఈమని బలరామ్ మాట్లాడుతూ.. హిందువులంతా ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ర్యాలీలో నిరసనకారులు నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ, భాజపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ కూడలిలో మానవహారంగా ఏర్పడిన వీహెచ్‌పీ నాయకులు

మణిపాల్ క్లినిక్



ఇప్పుడు
మన ఒంగోలులో
మణిపాల్ హాస్పిటల్ విజయవాడ
నుండి
కాలేయ & జీర్ణకోశ వ్యాధుల
ప్రముఖ వైద్య నిపుణులు
డా॥ బత్తిని రాజేష్
Consultant - Medical Gastroenterologist
ప్రతి నెల 2వ & 4వ శుక్రవారం మ॥ 2.00గం॥ల - సా॥ 4.00గం॥ వరకు అందుబాటులో ఉంటారు.
శాంతి నర్సింగ్ హోమ్
సుందరయ్యభవన్ రోడ్, ఒంగోలు. ✆ 70933 52666
మణిపాల్ హాస్పిటల్ విజయవాడ
వారధి దగ్గర, తాడేపల్లి - 522 501
ఫోన్ : 08645 669966
https://www.manipalhospitals.com/vijayawada/
manipalhospitals
LIFE'S ON

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుమ్మడి అంజనీ సాయి ప్రసాద్ తండ్రి అంజయ్య మద్దిరాలపాడు గ్రామం, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా అనువారల సంజాయిషీ మేరకు తెలియజేయునది ఏమనగా నా క్లయింటు తల్లిగారు గుమ్మడి హైమావతి నా క్లయింటు సోదరులు శ్రీధర్ మరియు సురేష్ యనువారలు తేది 21.08.2025న రిజిష్టరు హక్కు విడుదల పత్రం నా క్లయింటు పేరిటకి వ్రాయడమైనది. హక్కు విడుదల పత్రం తాలూకు ఆస్థికి సంబంధించిన ఓరిజినల్ లింకు డాక్యుమెంటు తేది 19.07.1980 డాక్యుమెంట్ నెం. 1229/80 పోయినందున నా క్లయింటు ఈనాడు పత్రిక ద్వారా తేది. 02.12.2025న ప్రకటన యివ్వడమైనది. ఆ దర్మిలా ఒంగోలు తాలూకా పోలీసు వారికి ఫిర్యాదు చేయగా దస్తావేజు దొరకలేదని తేది. 16.12.2025న సర్టిఫికేట్ ఇచ్చియున్నారు. నా క్లయింటు ఇప్పుడు ఒంగోలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో లోను తీసుకొను నిమిత్తం షెడ్యూలు ఆస్థిని తనఖా పెట్టబోవుచున్నాడు. కావున సదరు ఆస్థిపై ఎవ్వరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల వారం రోజులలో యీ క్రింది అడ్రసుదారునికి తెలియపరిచేది లేని యెడల ఎటువంటి ఆక్షేపణలు లేవని నిర్ధారించబడును.

షెడ్యూలు:– ప్రకాశం డిస్ట్రిక్టు, ఒంగోలు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు అమ్మనబ్రోలు సబ్ డిస్ట్రిక్టు యిలాకా నాగులుప్పలపాడు మండలం, మద్దిరాలపాడు గ్రామం సదరు గ్రామ పంచాయితీ ఏరియాలో సర్వే నెం.5 రుగా వుండి ఆ దరిమిలా రీ సర్వే కాబడి రెవెన్యూ వారి రికార్డులలో నమోదు కాబడిన సర్వే నెం. 15/2రులో 8వ వార్డులో గల డోరు నెంబరు లేని ఆర్.సి.సి. డాబా ఇల్లు స్థలమునకు హద్దులు. **తూర్పు:** ఆర్ అండ్ బి రోడ్డు, **దక్షిణం:** బత్తినేని వెంకాయమ్మగారి రేకుల షెడ్డు స్థలం, **పడమర:** మండవ లక్ష్మీనారాయణగారి పెంకుటిల్లు స్థలం, **ఉత్తరం:** వద్దినేని వెంకట శేషయ్యగారి స్థలం.

యీ హద్దులలోని య. 0-1250 సెంట్లు అనగా 605 చదరపు గజములు స్థలమున్నూ సదరు స్థలములో నిర్మించియున్న ఆర్.సి.సి. డాబా గ్రౌండ్ ఫ్లోర్ 1000 చదరపు అడుగులున్నూ, ఫస్ట్ ఫ్లోర్ 1000 చదరపు అడుగులు మా క్లయింటుకు హక్కు గల 3/4 వంతు భాగమును అనగా 453.75 చదరపు గజముల స్థలమున్నూ, ఆర్.సి.సి. డాబా ఇంటిలో గ్రౌండ్ ఫ్లోర్ 750 చదరపు అడుగులున్నూ, ఫస్ట్ ఫ్లోర్ 750 చదరపు అడుగులున్నూ యీ హక్కు విడుదల దస్తావేజు ద్వారా మా క్లయింటు పరంగా వదులుకోవడమైనది. గనుక ఇంతటి నుంచి సదరు షెడ్యూలు ఆస్థి పూర్తి భాగము 605 చదరపు గజములు స్థలముకు, ఆర్.సి.సి. డాబా గ్రౌండ్ ఫ్లోర్ 1000 చదరపు అడుగులు, ఫస్ట్ ఫ్లోర్ 1000 చదరపు అడుగులుకు మా క్లయింటుకు హక్కులు కలవు.

ఇట్లు **చుండూరి వెంకట్రావు**, అడ్వకేటు
జిల్లా కోర్టు ఎదురు, గోల్డెన్ టవర్స్,
1వ ఫ్లోరు, ఒంగోలు. సెల్‌నెం. 94405 10269

ఒంగోలు,
తేది. 22.12.2025

(c) eenadu

హాయ్ చెబితే.. పోలీసు సేవలు

మీ వాహనానికి ఈ-చలానా ఉందా? ఎక్కడ చెల్లించాలో అర్థం కావడం లేదా! మీకు, మీ బంధువులకు సంబంధించి ఏదైనా కేసు పోలీసు స్టేషన్‌లో పెండింగ్‌లో ఉందా? వాటికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవాలనుకుంటున్నారా? రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన వాట్సప్ గవర్నెన్స్‌ను ఆశ్రయిస్తే సరి.

'మనమిత్ర' యాప్..

'మనమిత్ర' ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వివిధ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. 95523 00009 నంబరును సేవ్ చేసుకుని వాట్సప్‌లో 'హాయ్' అని పెడితే చాలు. అందులో పలు శాఖల సేవలు వస్తాయి. వాటిలో పోలీసుశాఖను ఎంపిక చేసుకుంటే.. ఎఫ్ఐఆర్, ఎఫ్ఐఆర్ స్థితి, ఈ-చలానా వివరాలు పొందడం అనే మూడు అంశాలు వస్తాయి. వాటిని ఎంపిక చేసుకుని ప్రయోజనాలు పొందొచ్చు. ఈ- చలానాతో వాహనం నంబరు నమోదు చేస్తే.. దానిపై ఉన్న కేసులవివరాలు తెలుస్తాయి.

నిబంధనలు వర్తిస్తాయి..

ఫిర్యాదిదారు, కేసులో పేర్కొన్న బాధితుడు.. లేదా చట్టబద్ధమైన హక్కు ఉన్న వ్యక్తులే డిజిటల్ రూపంలో ఎఫ్ఐఆర్ తీసుకోవచ్చు. కేసు దర్యాప్తులో గోప్యత దృష్ట్యా ఈ పద్ధతిని అనుసరిస్తున్నారు. కొన్ని స్టేషన్లలో కేసు పరిస్థితిని అనుసరించి కాపీ ఇస్తున్నారు. లైంగిక వేధింపులు, పిల్లలపై నేరాలు (పోక్సో), జాతీయ భద్రతకు సంబంధించి అంశాలు, కోర్టు ఆదేశాల మేరకు గోప్యంగా ఉంచాల్సిన కేసుల వివరాలు, ఎఫ్ఐఆర్ కాపీలు ఈ-సేవ ద్వారా తీసుకోలేరు. – న్యూస్‌టుడే, నెల్లూరు(వేదాయపాలెం)

వైభవం.. వేంకటేశ్వరుడి కల్యాణం

పొదలకూరు, న్యూస్‌టుడే: శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని పొదలకూరులోని శ్రీలక్ష్మీ, గోదా సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని తిలకించి పరవశించారు.

అవినీతి లోగిళ్లు.. అక్రమాల వాకిళ్లు

గోదాముల్లో మూలుగుతున్న రూ. కోట్ల విలువైన సామగ్రి

ఈనాడు, నెల్లూరు: 'నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు' పేరుతో వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన దోపిడీ అంతా ఇంతా కాదు. నాటి అధికార పార్టీ నాయకుల అక్రమాలు, అవినీతి కారణంగా ఇప్పటికీ లబ్ధిదారులు ఇబ్బంది పడుతూనే ఉన్నారు. ఆప్షన్-3లో కట్టిన ఇళ్లలో సుమారు 6వేలు నాసిరకంగా నిర్మించినట్లు తేల్చగా.. పూర్తి చేసిన వాటిలో అమర్చేందుకు సరఫరా చేసిన 13 రకాల వస్తువుల కొనుగోళ్లలోనూ భారీగానే అక్రమాలు చోటు చేసుకున్నాయి. జిల్లాలో అసలు ఇళ్లే పూర్తికాకపోవడం.. పూర్తయిన చోట్ల లబ్ధిదారులు వాటిని అమర్చుకునేందుకు ఆసక్తి చూపకపోవడంతో.. గత నాలుగేళ్లుగా అవి గోదాములకే పరిమితమయ్యాయి. తాజాగా వాటిని వదిలించుకునేందుకు యంత్రాంగం కసరత్తు చేస్తోంది.

సామగ్రిని పరిశీలిస్తున్న అధికారులు

అంటగట్టాలని...

పునాదులు పడకముందే వైకాపా ప్రభుత్వం 'అదర్ మెటీరియల్ పేరిట' సామగ్రిని కొనుగోలు చేసింది. వాటిలో డోర్ ఫ్రేమ్‌లు, డోర్ షట్టర్, ఎలక్ట్రిక్ పరికరాలు, పెయింట్ తదితర 13 రకాల వస్తువులు ఉండగా- లబ్ధిదారులకు ఇప్పిస్తామంటూ.. గోదాముల్లో భారీగా నిల్వ చేశారు. డోర్ ఫ్రేమ్ రూ. 5,964, డోర్ షట్టర్ రూ. 3,546, 19 రకాల ఎలక్ట్రికల్ పరికరాలు రూ. 5,730, పీవీసీ, సీపీవీసీ పైపులు రూ. 4,410, గాల్వాల్యూమ్ షీట్ రూ. 8,236, రంగులు(లీటర్ డబ్బా) రూ. 998 చొప్పున అధిక ధరలకు కొనుగోలు చేశారనే ప్రచారం జరిగింది.

వాటినేం చేస్తారో!

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. అధికారులు వాటిని లబ్ధిదారులకు అప్పగించాలని యోచించినా.. వ్యతిరేకత వస్తుందని భావించారు. స్థానిక ఇంజినీరింగ్ అసిస్టెంట్లు కూడా పంపిణీ చేయడానికి ముందుకు రాలేదు. దాంతో రూ. 15 కోట్ల విలువైన పరికరాలు నిరుపయోగంగా మారాయి. వీటిని పెట్టిన గోదాములకు అద్దె భారంగా మారింది. రంగులు పనికి రావని నిర్ధారించారు.

జిల్లాలో మొత్తంగా	కేటాయించిన పరికరాలు: 57,682	లబ్ధిదారులకు పంపిణీ చేసింది: 17,592	గోదాముల్లో నిల్వ: 40,090

అందరి సహకారంతో పార్టీ పటిష్ఠతకు కృషి: బీద

తెదేపా కార్యాలయంలో బీద రవిచంద్ర, చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డికి గజమాలతో సత్కారం

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: అందరి సహకారంతో పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తానని నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు బీద రవిచంద్ర తెలిపారు. మంగళవారం ఆయన జిల్లా తెదేపా కార్యాలయానికి చేరుకుని బాధ్యతలు చేపట్టారు. బీద రవిచంద్రతో పాటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డిలను నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో సత్కరించారు. వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, ఇన్‌ఛార్జి మేయర్ రూప్ కుమార్‌యాదవ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, జనసేన నాయకులు నూనె మల్లికార్జునయాదవ్ తదితరులు అభినందనలు తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలతో పార్టీ కార్యాలయం సందడిగా మారింది.

కందుకూరు కండల వీరుడు

మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీల్లో రాణింపు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: బరువు తగ్గుదామని జిమ్‌లో చేరిన ఆ యువకుడు.. సరదాగా కసరత్తులు ప్రారంభించి.. దాన్నే అభిరుచిగా మార్చుకున్నాడు. పట్టుదలతో బాడీ బిల్డర్‌గా ఎదగడంతో పాటు గత ఏడాది ఐబీబీఎఫ్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడంతో పాటు తాజాగా మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్‌లో ద్వితీయ స్థానంలో నిలిచి భళా అనిపించుకున్నాడు కందుకూరుకు చెందిన ఎంటెక్ విద్యార్థి షేక్ అలీం.

దిల్లీలో శిక్షణ తీసుకుని..

సంతోష్‌నగర్‌కు చెందిన కరీముల్లా, జబీన్ దంపతుల కుమారుడు అలీమ్. ప్రస్తుతం ఎంటెక్ చదువుతున్నాడు. 2019లో బరువు తగ్గాలని జిమ్‌లో చేరాడు. చదువుతో పాటు ఏదో ఒక కళ ఉంటే.. జీవితం ప్రశాంతంగా ఉంటుందన్న తండ్రి మాటతో బాడీ బిల్డర్ కావాలన్న లక్ష్యం పెట్టుకున్నాడు. దిల్లీ వెళ్లి అంతర్జాతీయ కోచ్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకున్నాడు. నెల్లూరు నగరంలోని మన్సూర్‌నగర్‌లో ఉంటూ. . సాధనలో నిమగ్నమయ్యారు.

ఐరన్ మ్యాన్‌గా..

ఇప్పటి వరకు అయిదు పోటీల్లో పాల్గొన్న అలీమ్.. నాలుగు సార్లు బహుమతులు సొంతం చేసుకున్నాడు. 2022, 2023ల్లో రెండు సార్లు తృతీయ స్థానం, 2024లో ఉత్తరప్రదేశ్‌లో ఇండియన్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో మొదటి పది మందిలో ఒకడిగా గుర్తింపు పొందారు. తాజాగా ఈ నెల 21న శ్రీకాకుళం జిల్లా తగరపువలసలో జరిగిన మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్‌లో 65 కిలోల విభాగంలో ద్వితీయ స్థానం సాధించి కందుకూరు ఐరన్ మ్యాన్‌గా అభినందనలు అందుకున్నారు. అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని దేశానికి బంగారు పతకం సాధించాలన్నదే నా లక్ష్యం అంటున్నారు.

ఆయుష్ పోయరే!

ఇరుకు గదిలో భద్రపరిచిన మందులు

ప్రాచీన ఆయుర్వేద వైద్యానికి ప్రజల్లో తిరిగి ఆదరణ పెరుగుతున్నా.. అందుకు అనుగుణంగా ఆయుష్ ఆసుపత్రులు మాత్రం మెరుగుపడటం లేదు. అందుకు నిదర్శనం మనుబోలు మండలం మడనూరులోని ఆయుర్వేద ఆసుపత్రి. విరువూరు, పెదపుత్తేడు, మాదరాజగూడూరు, చిన్నక్రాక, కోవూరు, కందుకూరుల్లోనూ ఇంచుమించు ఇదే దుస్థితి. మడనూరులోని ఈ భవనం పూర్తి శిథిలావస్థకు చేరి.. కూలేలా ఉండటంతో.. ప్రజలు వెళ్లేందుకూ సాహసించడం లేదు. దీనిపై వైద్యురాలు జగదీశ్వరి మాట్లాడుతూ.. నూతన భవనం నిర్మాణానికి రూ. 30 లక్షలు మంజూరయ్యాయన్నారు. త్వరలోనే టెండర్లు పిలుస్తారన్నారు. – న్యూస్‌టుడే, మనుబోలు

ఒక ఆశయం.. వందల మందికి ఉపశమనం

డయాలసిస్ కేంద్రంలో సేవలు

ఒక్క ఆలోచన.. ఒక్క ఆచరణ.. వందల మంది డయాలసిస్ బాధితులకు ఉపశమనంగా మారింది. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ కార్యవర్గం, దాతల సహకారంతో ఏర్పాటైన బయ్యా సరోజనమ్మ లయన్స్ పినాకినీ డయాలసిస్ సెంటర్ పేదలు, మధ్య తరగతి బాధితులకు ఎంతో ఊరటనిస్తోంది.

అలా ముందుకు...

కిడ్నీ సంబంధిత వ్యాధులు అధికమయ్యాయి. డయాలసిస్ చేయించుకునే వారి సంఖ్య పెరిగింది. అదే సమయంలో పలు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు సేవలు లేవు. నెల్లూరు జీజీహెచ్‌లో డయాలసిస్ కేంద్రం ఉందా అంటే.. అదీ లేదు. దాంతో పేద, మధ్య తరగతి అవసరార్థుల పరిస్థితి దయనీయంగా మారింది. దీన్ని గుర్తించిన లయన్స్‌క్లబ్ ఆఫ్ నెల్లూరు పినాకినీ జీజీహెచ్‌లో డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు ముందుకొచ్చింది.

ప్రత్యేక ట్రస్టు ఏర్పాటు

అప్పటి క్లబ్ అధ్యక్షుడు ఎస్. సుధీర్, కార్యదర్శి మెంటా శరత్, కోశాధికారి మోహన్‌కృష్ణ తదితరుల ఆధ్వర్యంలోని కార్యవర్గం డయాలసిస్ కేంద్రం ఏర్పాటు, నిర్వహణకు ప్రత్యేక ట్రస్టు ఏర్పాటు చేశారు. ఛైర్మన్ టీవీ కిషోర్‌కుమార్, కార్యదర్శి యుగంధర్, కోశాధికారి జనార్దన్‌రావు తదితరులు నిధుల సేకరణ ప్రారంభించారు. నాలుగేళ్లలో అనుమతులు, నిధుల సేకరణతో పాటు విదేశాల నుంచి అధునాతన పరికరాలు తీసుకొచ్చారు.

1.15 కోట్ల సొమ్ముతో..

జీజీహెచ్‌లోని ఓ విభాగంలో రూ. 1.15 కోట్లతో డయాలసిస్ కేంద్రాన్ని నెలకొల్పి.. ఆగస్టు 25, 2024న ప్రారంభించారు. ఆరు ఆధునాతన పరికరాలు తెప్పించారు. వైద్యులు, మందులు ప్రభుత్వం సమకూర్చుతుండగా- ప్రతి నెలా కేంద్రం నిర్వహణ, పరికరాలు, యంత్రాల మరమ్మతులు లయన్స్ పినాకినీ సమకూర్చుతోంది. ప్రస్తుత క్లబ్ అధ్యక్షుడు ఎ. భాస్కర్, కార్యదర్శి విశ్వనాథ్, కోశాధికారి అజయ్‌కుమార్ కార్యవర్గం దాతల సహకారంతో ప్రతి నెలా రూ. 35వేల వరకు వెచ్చిస్తోంది. కేంద్రం ద్వారా ప్రతి నెలా 180 నుంచి 200 మంది వరకు డయాలసిస్ సేవలు ఉచితంగా పొందుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట)

ప్రత్యామ్నాయ పంటలకు రుణపరిమితి పెంపు

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: జిల్లాలో ఖరీఫ్, రబీలో వరికి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిస్తూ రుణ పరిమితి పెంచుతున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఛాంబరులో వివిధ పంటలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఖరారు చేసేందుకు జిల్లా స్థాయి టెక్నికల్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. 2026 ఖరీఫ్, 2026-27 రబీ సీజన్లకు సంబంధించి జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఆధ్వర్యంలో సహకార సంఘాల ద్వారా రైతులకు పంట రుణాలు మంజూరుపై చర్చించారు. వేరుసెనగ పంటకు రూ. 50వేల నుంచి రూ. 55వేలు, మొక్కజొన్న రూ. 47 వేల నుంచి రూ. 52 వేలు, మల్లెసాగుకు రూ. 61 వేల నుంచి రూ. 65వేలు, మత్స్య పరిశ్రమ ద్వారా పీతల పెంపకానికి యూనిట్‌కు రూ. 5లక్షలు ఆర్థిక సాయం పెంచాలని సిఫార్సు చేశారు. పశుసంవర్ధకశాఖ ద్వారా ఆవుల యూనిట్‌కు రూ. 45వేలు, గేదెల యూనిట్‌కు రూ. 50వేలు, పౌల్ట్రీ (ఒక బాయిలర్)కు రూ. 120, ఒక లేయర్‌కు రూ. 260 పెంచాలని సిఫార్సు చేస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. డీఆర్వో విజయకుమార్, ఎన్‌డీసీసీ బ్యాంకు సీఈవో శ్రీనివాసరావు, సహకారశాఖ అధికారి బి. గురప్ప, వ్యవసాయశాఖ జేడీ సత్యవేణి, పశుసంవర్ధకశాఖ జేడీ రమేష్ నాయక్, రైతు సంఘాల నాయకుడు కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి జిల్లాలో కలిపితే కొత్త చిక్కులు

రాపూరులో బంద్ విజయవంతం

రాపూరులో విద్యార్థులు, ప్రజా సంఘాల ప్రదర్శన

రాపూరు, న్యూస్‌టుడే: రాపూరు, సైదాపురం, కలువాయి మండలాలను నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలంటూ మంగళవారం రాపూరులో ప్రజలు చేపట్టిన బంద్ విజయవంతమైంది. తొలుత శిద్దలయ్య దేవాలయం నుంచి ఆర్టీసీ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ విద్యార్థులతో మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి మాట్లాడుతూ... మండలంలోనే కండలేరు జలాశయం ఉన్నందున.. ఇక్కడి నుంచే కండలేరు, సోమశిల జలాలు ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాలకు ప్రవహిస్తూ ఉంటాయని, రాపూరును తిరుపతిలో కలిపితే రెండు జిల్లాల మధ్య తాగు, సాగునీటి వివాదాలతో పాటు రెవెన్యూ సమస్యలు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపార సంఘం అధ్యక్షుడు సురేశ్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో రాంకుమార్‌రెడ్డికి రాపూరు మండలంలో 500 పై చిలుకు ఓట్ల మెజార్టీ వస్తే.. తమకు మద్దతు ప్రకటించకుండా.. కలువాయికి మాత్రమే మద్దతిస్తూ.. అక్కడి సభలో పాల్గొనడం బాధాకరమన్నారు. జడ్పీ ఛైర్‌పర్సన్ అరుణమ్మ, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి రాపూరుపై వివక్ష చూపడం అన్యాయమన్నారు. వీరు ఇటువైపు కనీసం కన్నెత్తి చూడకపోవడం దారుణమన్నారు. అనంతరం తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించారు.

అన్నివర్గాలు తరలివచ్చి.. బంద్‌లో విద్యా సంస్థలు, వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థలు, పలు ప్రజా సంఘాల ప్రతినిధులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. మరోవైపు రిలే దీక్షలు మంగళవారంతో నాలుగో రోజుకు చేరాయి. జడ్పీ ఉపాధ్యక్షురాలు చిగురుపాటి ప్రసన్న, పెంచలకోన ఆలయ మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్‌రెడ్డి, మండల తెదేపా అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, జనసేన వీర మహిళ కస్తూరి తదితరులు పాల్గొన్నారు. మూడు మండలాలను జిల్లాలోనే ఉంచుతామన్న ప్రకటన ప్రభుత్వం నుంచి వచ్చే వరకు తమ ఆందోళనలు కొనసాగుతాయని ఐకాస నాయకులు పేర్కొన్నారు.

ఓటర్ల జాబితా.. స్వచ్ఛత సాధ్యమా!

నియోజకవర్గం	మొత్తం ఓటర్లు	ఇప్పటివరకు మ్యాపింగ్
కందుకూరు	2,29,262	1,43,539
కావలి	2,41,220	1,41,562
ఆత్మకూరు	2,16,155	1,15,289
కోవూరు	2,68,107	1,38,902
నెల్లూరు నగరం	2,39,761	87,525
నెల్లూరు గ్రామీణం	2,82,222	91,024
సర్వేపల్లి	2,33,058	1,37,882
ఉదయగిరి	2,42,635	1,25,243

మ్యాపింగ్ ఇలా..

కావలి, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా పరిశీలన మందకొడిగా సాగుతోంది. జనవరి 25వతేదీ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నూతన ఓటర్ల జాబితా సవరించి ప్రచురిస్తారు. ఇందుకు మరో నెల రోజుల సమయమే ఉండగా- ఈ లోపు పరిశీలన పూర్తయ్యేలా కనిపించడం లేదు. మ్యాపింగ్ ప్రక్రియ నత్తను తలపిస్తోంది. ఇప్పటి వరకు నాలుగో వంతు కూడా చేయలేదు. పట్టణ ప్రాంతాల్లో ఈ సమస్య మరింత సంక్లిష్టంగా ఉంది. నెల్లూరు నగర, గ్రామీణ నియోజకవర్గాలు చాలా వెనుకబడిపోవడం గమనార్హం.

2002 ఓటర్ల వివరాలను 2025 జాబితాతో మ్యాపింగ్ చేస్తున్నారు. అప్పట్లో 18 ఏళ్లకే ఓటుహక్కు పొందిన వారు ఇప్పుడు ఎక్కడ ఉంటున్నారనే వివరాలు సేకరిస్తున్నారు. 2003 నుంచి ఓటర్లైన వారి వివరాలను. . వారి తల్లిదండ్రులతో మ్యాపింగ్ చేయాలి. 60 రోజులుగా చేస్తున్న ఈ కార్యక్రమం నెమ్మదిగా సాగుతోంది. మరో 40 రోజులకుపైగా పడుతుందని అంచనా. ఆ తర్వాత కంప్యూటర్‌లో నమోదైన వివరాల ప్రకారం.. స్థానికంగా నివాసం ఉంటున్నారా? లేదా? అనేది ఇంటింటి సర్వేలో బీఎల్వోలు నిర్ధారించాల్సి ఉంది. ఇదంతా ఇప్పట్లో పూర్తయ్యేలా కనిపించడం లేదు.

పొట్టేపాలెం కలుజుపై వంతెన నిర్మాణానికి సర్వే

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: నెల్లూరు రూరల్ మండలం పొట్టేపాలెం కలుజుపై వంతెన కార్యరూపం దాల్చనుంది. జనవరి అయిదో తేదీ పనులకు శంకుస్థాపన చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఆ మేరకు మంగళవారం సర్వే చేశారు. కలుజుపై ఏళ్లుగా వంతెన లేక పలు మండలాల ప్రజలు ఇబ్బంది పడుతుండగా- కూటమి ప్రభుత్వం ఎట్టకేలకు రూ. 4 కోట్లు మంజూరు చేసింది. నిర్మాణం పూర్తయితే నరసింహకొండ, జొన్నవాడ పుణ్యక్షేత్రాలకు వచ్చే భక్తులతో పాటు నెల్లూరు రూరల్ మండలం, బుచ్చిరెడ్డిపాళెం, సంగం, ఆత్మకూరు, ఏఎస్‌పేట తదితర మండలాల ప్రజలకు సౌకర్యం కానుంది. ఎనిమిది నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

మా నిపుణులను సంప్రదించండి- అపోలో చెన్నై ఆర్థోస్కోపి & మోకాలి మార్పిడి క్లినిక్ @ నెల్లూరు
Apollo HOSPITALS CHENNAI
లక్షణాలు/రుగ్మతలు
- మోకాలు & తుంటి కీళ్ల సమస్యలు
- మోకాలు & తుంటి మార్పిడి శస్త్రచికిత్స కొరకు అభిప్రాయం కోరడం
డాక్టర్ మదన్‌మోహన్ రెడ్డి
MS (Ortho), FRCS (UK), M.D (France),
మోకాలి మార్పిడి, ఆర్థోస్కోపి & రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జన్
చీఫ్ ఆర్థోపెడిక్ సర్జన్
డా.కార్తీక్‌రెడ్డి పమ్మి, డా.ప్రవీణ్ J & బృందం
అపోలో హాస్పిటల్స్, చెన్నై
ఆదివారం, 28 డిసెంబర్ 2025
ఉ.10.00 గం - మ.1.00 గం
అపోలో స్పెషాలిటి హాస్పిటల్స్ ముత్తుకూరు రోడ్ నెల్లూరు-ఏపి
అపాయింట్‌మెంట్లకు కాల్ చేయండి 73581 00952/99854 22583

ఏళ్ల కల.. కన్నీళ్లు ఇలా..!

చేజర్ల, న్యూస్‌టుడే: పనులు చేపడితే ఏళ్ల సమస్య పరిష్కారమవుతుందని ఆశించారు. ఇక తమకు తాగు, సాగునీటి ఇబ్బందులు తీరినట్లేనని ఆనందించారు. కానీ, 15 ఏళ్ల కిందట చేపట్టిన పనులు 60శాతంతోనే ఆగిపోగా- ఇప్పటికీ కొలిక్కి రాక.. సమస్య పరిష్కారం కాక 20 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వమైనా మిగిలినవి పూర్తి చేసి.. తమ ఇబ్బందులు తీర్చాలని కోరుతున్నారు.

2018 నుంచి..

పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ఇంకా నాలుగు చెరువులు, 80 కి.మీ. మేర పంట కాలువల నిర్మించాల్సి ఉంది. చెరువుల మట్టి పనులు కాగా.. తూములు, అలుగులు చేపట్టాల్సి ఉంది. ప్రధాన కాలువల నిర్మాణం 70 శాతం మేర పూర్తి కాగా.. రహదారుల వద్ద వంతెనలు, వాగుల వద్ద అక్విడెక్టులు, రెగ్యులేటర్లు, ఉప కాలువలు కొలిక్కి తేవాల్సి ఉంది. గతంలో నిర్మించిన చెరువులు, తవ్విన కాలువలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరాయి. వీటిని పునరుద్ధరిస్తే చేజర్ల, కలువాయి మండలాల్లోని 20 గ్రామాల్లో మెట్ట భూములకు నీటి వసతి కలుగుతుంది.

- పథకం: ఎస్ఎస్ఎల్‌సీ ప్యాకేజీ నంబరు 12
- లక్ష్యం: సోమశిల దక్షిణ కాలువ– కండలేరు వరద కాలువ మధ్య గ్రామాలకు సాగు, తాగునీటి సరఫరా
- మంజూరు: 2009
- అంచనా వ్యయం: 28 కోట్లు (నాటి అంచనాల ప్రకారం)
- ఆయకట్టు: 14వేల ఎకరాలు

తాజా అంచనాలతో...

గతంలో పనులు పొందిన గుత్తేదారులు పూర్తి చేయని కారణంగా.. ప్రస్తుత ప్రభుత్వం నాటి ఒప్పందాలను రద్దు చేసింది. తాజాగా ప్రారంభించేందుకు అంచనాలు వేసి.. నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపించాం. మంజూరైన వెంటనే చేపట్టి పూర్తి చేస్తాం. – అనీల్‌కుమార్ రెడ్డి, ఈఈ జలవనరుల శాఖ, తెలుగుగంగ విభాగం



రాళ్లు జారి.. గుండెల్లో గుబులు

నెల్లూరు- ముంబయి జాతీయ ప్రధాన రహదారిపై.. సంగం కొండ వద్ద ప్రయాణం బిక్కుబిక్కుమంటూ సాగించాల్సి వస్తోంది. ఈ కొండను తొలగించి మధ్య నుంచి మార్గం వేయగా.. వర్షానికి మట్టి కరిగి రాళ్లు జారి పడటం సాధారణంగా మారింది. తిరుపతి తరహాలో ఇక్కడ భద్రతా చర్యలు చేపట్టాలన్న ప్రతిపాదనలు ఉండగా.. వాటిని త్వరితగతిన పట్టాలు ఎక్కించాలని ప్రజలు కోరుతున్నారు. – ఈనాడు, నెల్లూరు

అసంపూర్తి భవనాలు.. అవస్థలకు నిలయాలు

రామతీర్థంలో అసంపూర్తిగా సచివాలయ భవనం

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ): వైకాపా ప్రభుత్వ పాలకులు గొప్పగా ప్రచారం చేసుకున్న గ్రామ సచివాలయ భవనాల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. వ్యవస్థ అమల్లోకి వచ్చి ఏళ్లు గడిచినా.. జిల్లాలోని 37 మండలాల్లో నిర్మాణాలు ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వంలో బిల్లులు సకాలంలో ఇవ్వకపోవడంతో ఎక్కడికక్కడ ఆపేశారు. వాటిని ఇన్నేళ్లు అలాగే వదిలేయడంతో సమస్యలు జటిలమయ్యాయి. మరోవైపు అద్దె, ఇరుకు గదుల్లో నడుస్తున్న కార్యాలయాల్లో ఉద్యోగులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. దీంతో అందరి చూపు కూటమి ప్రభుత్వంపైనే ఉంది. దీనిపై జిల్లా పంచాయతీరాజ్ ఎస్ఈ వై.కోటేశ్వరరావు వివరణ కోరగా... వివిధ కారణాలతో గ్రామ సచివాలయ భవన నిర్మాణాలు ఆలస్యమయ్యాయి. రాష్ట్ర ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు తదుపరి నిర్ణయం తీసుకుంటాం. బిల్లులు అంశంలో ఆందోళన అవసరం లేదు. భవనాలు పూర్తి చేసి.. ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా చూస్తాం అన్నారు.



సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
జన్మదిన శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి: 800 800 1790

(c) eenadu

మహిళలకు బస్సుల్లో ఉచిత సౌకర్యం కల్పించడంతో ఓఆర్ పెరిగింది. చేజర్ల, కలువాయి మండలాల నుంచి నెల్లూరు వైపు వెళ్లే బస్సులు ఉదయం రద్దీగా ఉంటున్నాయి. కళాశాలలకు వెళ్లాల్సిన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. కలువాయి-నెల్లూరు మధ్య సర్వీసులు తగ్గడంతో విద్యార్థులు సమయం మించితే ఇంటికి వెళ్లాల్సి వస్తోంది. తిరుగు ప్రయాణంలోనూ పాట్లు తప్పటం లేదు. ఉన్నతాధికారులు స్పందించి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, చేజర్ల

పురాతన వంతెన.. ప్రమాదం చెంతన

పొదలకూరు-రాపూరు ప్రధాన రహదారిపై బ్రిటీష్ కాలంలో నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరుకుంది. వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. అధికలోడుతో వాహనాలు వెళుతుండటంతో ఎప్పుడు కూలుతుందోనని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఆర్‌అండ్‌బీ డీఈఈ సురేశ్ మాట్లాడుతూ రెండు వరుసల వంతెనకు రూ.7 కోట్ల అంచనాలతో ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామన్నారు. - న్యూస్‌టుడే, పొదలకూరు

చూడకుంటే చింతే

కోవూరు మండలం పడుగుపాడు వద్ద ప్రధాన రహదారి కొన్నినెలలుగా అసంపూర్తిగా ఉండడంతో పనులు చేస్తున్నారు. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే మార్గంలో రోడ్డు అంచున గుంత ప్రమాదకరంగా ఉంది. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ఆసుపత్రికి వెళ్లడం ఖాయమని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు పరిశీలించి పూడ్చాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కోవూరు

క్రీస్తు జయంతి.. ప్రేమ స్రవంతి

క్రిస్మస్ సందర్భంగా పట్టణాల నుంచి పల్లెల వరకు ప్రార్థన మందిరాలను విద్యుత్తు దీపాలతో అలంకరించారు. మంగళవారం నుంచి కోడూరులోని వేళాంగణి మందిరంతోపాటు చిన్నచెరుకూరు, చింతోపు, తోటపల్లిగూడూరులోని ప్రార్థన మందిరాలను అందంగా అలంకరించి ముస్తాబు చేశారు. - న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

తిప్ప భూముల్లో ఎవరికీ పట్టాలివ్వొద్దు

చేజర్ల, న్యూస్‌టుడే: గ్రామంలో ప్రజలు పశువులు, జీవాల మేతకు ఉపయోగపడే తిప్ప భూముల్లో ఎవరికీ పట్టాలివ్వవద్దని ఉలవపల్లి గ్రామస్థులు అధికారులకు విన్నవించారు. ఒక నేల, ఒక ఊరు, నాలుగు సందర్శనల్లో భాగంగా మంగళవారం ఉలవపల్లిలో నిర్వహించిన గ్రామసభలో ప్రజలు వినతి పత్రాలు అందజేశారు. పట్టాలు లేకుండా చాలా మంది జీవనోపాధిని కోల్పోతారని డీటీ మల్లికార్జునకు వివరించారు. తిమ్మాయిపాళేనికి సంబంధించిన ఎఫ్‌ఎంబీలు ఆన్‌లైన్‌లో కనిపించడం లేదని పలువురు తెలిపారు. పట్టాదారు పాసు పుస్తకాలు, సాదాబైనామా అంశాలపై వినతులిచ్చారు.

మత్స్యశాఖకు మస్కా..!

ఏడు మండలాల పరిధిలో ఎక్కువగా..

ముత్తుకూరు, బుచ్చి, సంగం, పొదలకూరు, కోవూరు, వెంకటాచలం, విడవలూరు మండలాల్లో సమస్య తీవ్రంగా ఉంది. సంగం మండలంలోని 20 పంచాయతీల పరిధిలో 14 గ్రామాల్లో 1400 ఎకరాల్లో చేపల సాగు జరుగుతోంది. పెన్నానది తీర ప్రాంతంతో పాటు, సమీప గ్రామాల్లోను, సాగు నీటి కాలువల ఆధారంగా చెరువులకు నీటిని తరలించేందుకు అవసరమైన విద్యుత్తు పంపు సెట్లను ఏర్పాటు చేసేందుకు డిస్కం నుంచి 384 కనెక్షన్లు పొందారు. బొచ్చ, గండి వంటి రకాలు అనుమతులు పొంది వనామీ, రూపేంద్ర సాగు చేస్తూ కోళ్ల వ్యర్థాలు ఇష్టారాజ్యంగా వేస్తున్నారు. సాగుదారులు ఎకరానికి కేవలం రూ.వెయ్యి మాత్రమే రుసుము చెల్లిస్తూ ఆదాయం సాధిస్తున్నారు. జల, భూమి, వాయు కాలుష్యం మితి మీరి, పర్యావరణానికి ఎనలేని హాని కలుగుతోంది. అవి తిన్న ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు.

సంగంలో అక్రమార్కులకు రూ.49.8 లక్షల మేర విద్యుత్తు రాయితీ

సంగం మండలంలోని చేపల చెరువులో కోళ్ల వ్యర్థాలు

మండలంలో ఆక్వాసాగు
సుమారు 1400 ఎకరాలు
నీటి సరఫరాకు విద్యుత్తు కనెక్షన్లు – 384
నెలకు విద్యుత్తు వినియోగం – 2,10,665 యూనిట్లు
ఇందుకు వ్యయం – రూ.11.3లక్షలు
సాగుదారుల చెల్లింపు – రూ. 7.16లక్షలు
మత్స్యశాఖ రాయితీ – రూ. 4.15లక్షలు
ఈ మేరకు ఏడాదికి – రూ.49.8లక్షలు

సంగం, ముత్తుకూరు, న్యూస్‌టుడే: ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే హక్కు ఎవ్వరికీ లేదు. చేపల చెరువుల్లో కోళ్ల వ్యర్థాలు వేయడం నిబంధనలకు విరుద్ధమని అధికారులు హెచ్చరిస్తున్నా క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పు ఉండడం లేదు. విచ్చలవిడిగా సాగు చేస్తూ ఇబ్బడిముబ్బడిగా ఆదాయం పొందుతున్నారు. సాగుదారులు మత్స్యశాఖ ఏదిచ్చి ఎకరానికి రూ.వెయ్యి చెల్లించి రాయితీ రూపంలో భారీగా లాభపడుతున్నారు. సంగం మండలంలో ఏటా రూ.49.8 లక్షల మేర విద్యుత్తు బిల్లుల్లో రాయితీ పొందుతున్నారు.

భారీగా విద్యుత్తు వినియోగం..

చేపల చెరువులకు సాగునీటి తరలింపు, అక్కడ నుంచి కలుషిత జలాలను తిరిగి కాలువల్లోకి వదలడం, ఆ ప్రాంతంలో విద్యుత్తు దీపాల ఏర్పాటుకు వినియోగం భారీగా పెరిగింది. నెలలో 2,10,665 యూనిట్ల మేర వ్యయమవుతోంది. రూ.11.3 లక్షలు చెల్లించాల్సి ఉండగా, మత్స్యశాఖ రూ.4.15 లక్షల మేర రాయితీ చెల్లిస్తుండడంతో, కేవలం రూ.7.16 లక్షలు మాత్రమే యజమానులు భరిస్తున్నారు. వారికి భారం తగ్గగా, ప్రజాధనం దుర్వినియోగమవుతుండడం గమనార్హం.

● మత్స్యశాఖ జేడీ శాంతి మాట్లాడుతూ ఇప్పటి వరకు తాము చేసిన తనిఖీల్లో గుర్తించిన చెరువుల యజమానులకు సంగం మండలంలో రూ. లక్ష వంతున జరిమానా విధించామన్నారు. మిగిలిన వాటిని పరిశీలిస్తామని, తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

గొలుసు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు

పొదలకూరు: మద్యాన్ని ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని, గొలుసు దుకాణాలు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ శంకరయ్య అన్నారు. మంగళవారం పొదలకూరులో కార్యాలయాన్ని తనిఖీ చేశారు. పొదలకూరు, చేజర్ల, రాపూరు, సైదాపురం మండలాలకు చెందిన 17 లైసెన్సు దుకాణ యజమానులతో సమావేశం నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా నాటుసారా తయారీపైన గ్రామాల్లో నిఘా పెంచాలని అధికారులను ఆదేశించారు.

ఆలస్యంగా సింహపురి ఎక్స్‌ప్రెస్ రాక

బిట్రగుంట: సికింద్రాబాద్ నుంచి గూడూరు వచ్చే 12710 సింహపురి ఎక్స్‌ప్రెస్ మంగళవారం బిట్రగుంటకు 2.20 గంటలు ఆలస్యంగా వచ్చింది. ఉదయం 6.34 గంటలకు బదులు 8.53కు వచ్చింది. దీంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురయ్యారు.

టెట్ నుంచి సీనియర్ ఉపాధ్యాయులను మినహాయించాలి

నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: టెట్ నుంచి సీనియర్ ఉపాధ్యాయులను మినహాయించాలని కోరుతూ సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ తక్షణమే దాఖలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవకోటేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం పలు సమస్యలపై కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టెట్ పరీక్షకు హాజరైన ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ ప్రకటించాలని, జూన్‌లో బదిలీ అయిన వారిని రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. సింగిల్ టీచర్ స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయులకు సెలవుల మంజూరులో కలుగుతున్న ఇబ్బందులను తొలగించాలన్నారు. వంద రోజుల ప్రణాళిక నుంచి ఆదివారం, రెండో శనివారం, పండగ దినాలను మినహాయించాలని, ప్రతిరోజూ పదో తరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహించాలనే నిబంధన తొలగించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శేషులు, చలపతి శర్మ, గౌరవాధ్యక్షుడు ఎస్‌కే ఖాజావలి, కార్యదర్శులు కుమార్, శైలజ, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

తుపాను ప్రభావిత గ్రామాల్లో యుద్ధప్రాతిపదికన సౌకర్యాలు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఇటీవల జిల్లాలో సంభవించిన మొంథా తుపాను ప్రభావిత గ్రామాల్లో గుర్తించిన కుటుంబాలకు అన్ని సౌకర్యాలు యుద్ధప్రాతిపదికన కల్పించాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో మొంథా ప్రభావిత గ్రామాల బాధితులకు కల్పించాల్సిన మౌలిక వసతులపై ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తుపాను సమయంలో 3,520 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించి, వారు నివాసముంటున్న గ్రామాల్లో మౌలిక వసతులు, ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన సంక్షేమ కార్యక్రమాలను గుర్తించినట్లు తెలిపారు. వారిలో 780 మందికి ఆధార్ కార్డులు, 820 మందికి రేషన్‌కార్డులు లేవని.. జనవరి 31వ తేదీలోగా అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 1400 మంది మహిళలను పొదుపు సంఘాల్లో సభ్యులుగా చేర్పించాలని సూచించారు. 1300 మందికి బ్యాంకు అకౌంట్లు ప్రారంభించాలని ఎల్‌డీఎంకు తెలిపారు. 1800 మందికి ఇళ్ల స్థలాలు, వెయ్యి మందికి ఇళ్లు, ఇళ్ల మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. డీఆర్వో విజయకుమార్, జడ్పీ సీఈవో శ్రీధర్‌రెడ్డి, డీపీవో వసుమతి, డీఆర్‌డీఏ, మెప్మా పీడీలు నాగరాజకుమారి, గంగాభవాని, ఎల్‌డీఎం మణిశేఖర్, ఫిషరీస్ జేడీ డాక్టర్ శాంతి, మెప్మా పీడీ లీలారాణి పాల్గొన్నారు.

విజయవాడలో దొరికిన రాజేష్ కారు

● ఎగ్జిక్యూటివ్ క్లబ్‌లో వదిలి పరారీ
● తేజకు రిమాండ్ విధించిన న్యాయస్థానం

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - పటమట: ఎండీఎంఏ కేసులో పోలీసులకు పట్టుబడి మాచవరం స్టేషన్ నుంచి కారులో పరారైన రాజేష్ వాహనం దొరికింది. రమేష్ ఆసుపత్రి జంక్షన్ సమీపంలోని ఎగ్జిక్యూటివ్ క్లబ్ వద్ద మంగళవారం కారును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం పోలీసు స్టేషన్ నుంచి పరారై.. అమ్మ కల్యాణ మండపం మీదుగా వెళ్లి ఎగ్జిక్యూటివ్ క్లబ్‌లో కారు పార్క్ చేశాడు. రమేష్ ఆసుపత్రి జంక్షన్ వద్దకు నడిచి వెళ్లి ద్విచక్ర వాహనదారుడిని లిఫ్ట్ అడిగి రామవరప్పాడు రింగ్ వద్ద దిగాడు. ఆపై ఆటోలో రామవరప్పాడు పైవంతెన మీదుగా గొల్లపూడి వరకు వెళ్లాడు. అక్కడ కిరాయికి కారు మాట్లాడుకున్నాడు. కానీ రాజేష్ కంగారు చూసి కారు డ్రైవర్ కిరాయికి నిరాకరించాడు. దీంతో చేసేది లేక నిందితుడు అక్కడ నుంచి నడిచి వెళ్లిపోయాడు. గొల్లపూడి సెంటర్ వరకు వెళ్లినట్లు సీసీ కెమెరాల్లో నమోదైంది. అక్కడ నుంచి ఎటు వెళ్లాడనేది ఆచూకీ దొరకలేదు. రాజేష్ కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాలు గాలిస్తున్నాయి.

తొమ్మిది మంది నిందితులు..

బెంగుళూరు ఎండీఎంఏ కాంటాక్టును ఇచ్చిన తేజను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. మంగళవారం కోర్టులో హాజరుపరిచారు. నిందితుడికి న్యాయాధికారి 14 రోజులు రిమాండ్ విధించడంతో నెల్లూరు కేంద్ర కారాగారానికి పంపారు. ఈ కేసులో జగదీష్ కుమార్, అఖిలేష్, రాజేష్, తేజను నిందితులుగా చేర్చారు. మరికొందరినీ చేర్చే వీలుంది. బెంగళూరులో వీరికి ఎండీఎంఏ ఇచ్చిన వారు.. విజయవాడలో జగదీష్ కుమార్ గ్యాంగ్‌లో మరికొందరి ప్రమేయాన్ని గుర్తించారు. మొత్తం తొమ్మిదిమంది నిందితుల జాబితాలోకి ఎక్కనున్నారు. నిందితుడు తేజ నుంచి పోలీసులు కీలక విషయాలు రాబట్టి ఆమేరకు తదుపరి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న కారు

మాట్లాడుతున్న బాలల సంరక్షణాధికారి సురేష్

చిన్నారులను పనుల్లో పెట్టుకుంటే చర్యలు

నెల్లూరు(విద్య): బాల కార్మికులతో పనులు చేయించడం చట్టరీత్యా నేరమని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.సురేష్ హెచ్చరించారు. నగరంలోని అంబేడ్కర్ భవన్‌లో మంగళవారం బాల కార్మిక వ్యవస్థపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకార్మికులు ఉంటే 1098కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడీ చాన్‌బాషా, అధికారులు సత్యనారాయణ పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: వినియోగదారుల్లో సంతృప్తి శాతం 90కి పైగా ఉండేలా పనిచేయాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి సూచించారు. విద్యుత్తు శాఖ కందుకూరు డివిజన్ సమావేశం మంగళవారం పట్టణంలోని కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆర్‌డీఎస్ఎస్ పనులు వచ్చే ఏడాది మార్చిలోపు పూర్తి చేయాలని సూచించారు. వ్యవసాయ సర్వీసుల కోసం వచ్చిన దరఖాస్తులకు వెంటనే కనెక్షన్లు మంజూరు చేయాలని ఆదేశించారు. సిబ్బంది హెడ్ క్వార్టర్‌లో ఉండి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. వినియోగదారుల్లో సంతృప్తి శాతం కందుకూరు పట్టణంలో అత్యధికంగా 71 శాతం ఉండగా, అత్యల్పంగా గుడ్లూరు మండలంలో 61 శాతం ఉంది. కార్యక్రమంలో సాంకేతిక డైరెక్టర్ మురళీకృష్ణ, ఎస్ఈ కె. వెంకటేశ్వర్లు, ఈఈ ఎ.వీరయ్య, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

సిబ్బందితో సమీక్షిస్తున్న సీఎండీ పి.పుల్లారెడ్డి

విద్యలో కళలు అంతర్భాగం కావాలి

వెంకటాచలం, న్యూస్‌టుడే: విద్యా బోధనలో కళలను అంతర్భాగం చేస్తే... విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు, మానసిక వికాసాన్ని పెంపొందించవచ్చని విశాఖ ఒరిగామి కళా అకాడమి ప్రతినిధి ఆచార్య సీతాపతి అన్నారు. వీఎస్‌యూలో జరుగుతున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి మంగళవారం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కష్టమైన పాఠ్యాంశాలను సైతం కళల ద్వారా సులభంగా, ఆసక్తికరంగా బోధించవచ్చని చెప్పిన ఆయన.. . అధ్యాపకులకు ఒరిగామి, కిరిగామి, మండల ఆర్ట్, వార్లి ఆర్ట్, ఫింగర్ ప్రింట్ వంటి కళారూపాలపై ప్రయోగాత్మక శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఆచార్యులు మధుమతి, విజయ, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ● వెబ్‌రైటింగ్, సోషల్ మీడియా మెలకువలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 'క్రియేటివ్ రైటింగ్, ప్రొఫెషనల్ కంటెంట్ డెవలప్‌మెంట్' సర్టిఫికెట్ కోర్సులో భాగంగా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కందుకూరు టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంగ్ల అధ్యాపకులు రాజగోపాల్ బాబు, భగవాన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వివిధ కళారూపాలతో ఆచార్యులు, విద్యార్థులు

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న జేసీ వెంకటేశ్వర్లు, అధికారులు

చౌకధరల దుకాణాల్లో రూ.20కే గోధుమ పిండి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జనవరి నుంచి నెల్లూరు నగరపాలిక పరిధిలో ఉన్న చౌకధరల దుకాణాల్లో గోధుమ పిండిని పంపిణీ చేస్తున్నట్లు డీఎస్వో లీలారాణి పేర్కొన్నారు. కిలో రూ.20కే అందించనున్నట్లు తెలిపారు. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జేసీ వెంకటేశ్వర్లు అవగాహన గోడ ప్రతులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ అర్జున్‌రావు, సహాయ సహకార అధికారి లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదాయ వనరు విస్మరించారు

కోవూరు మండల పరిధిలోని చెర్లోపాలెంలో కట్ట కింద ఉన్న సుమారు అయిదెకరాల దొరువు నిరుపయోగంగా మారింది. గతంలో ఇక్కడ చేపల పెంపకం నిర్వహిస్తుండగా పంచాయతీకి అదనపు ఆదాయం సమకూరేది. కొన్నేళ్లుగా ఎవరూ పట్టించుకోకపోవడంతో పిచ్చి మొక్కలు పెరిగి నిరుపయోగంగా మారింది. మండల అధికారులు స్పందించి చేపల పెంపకం చేపట్టి.. ఆదాయం పెంపుపై దృష్టిపెట్టాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కోవూరు

ఆర్టీసీ డ్రైవర్, వాచ్‌మ్యాన్ లడాయి

కలిగిరి, న్యూస్‌టుడే: బస్టాండ్‌లోకి బస్సు రాకపోవడంపై డ్రైవర్, వాచ్‌మ్యాన్ మధ్య వివాదం జరిగిన ఘైనమిది. మంగళవారం నెల్లూరు నుంచి పామూరు వెళుతున్న ఆర్టీసీ బస్సు కలిగిరిలోని బస్‌స్టేషన్‌లోకి రాలేదు. రోడ్డుపై నిలిపి ప్రయాణికులను రావాలని డ్రైవర్ సైగలు చేస్తూ కేకలు వేశారు. అక్కడున్న వాచ్‌మ్యాన్ మాలకొండయ్య డ్రైవర్‌ను ప్రశ్నించారు. లోపలకు తీసుకొచ్చి ప్రయాణికులను ఎక్కించుకోవాలని సూచించారు. దీంతో వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. చివరకు బస్‌స్టేషన్‌లోకి వచ్చి ప్రయాణికులను ఎక్కించుకున్నారు. రేపట్నుంచి బస్‌స్టేషన్‌లోకి వచ్చేది లేదని, లోనికి రావాలని పిలవొద్దని డ్రైవర్ మాట్లాడడాన్ని పలువురు తప్పుబట్టారు.

అమ్మవారి ఉత్సవానికి మొదటి చాటింపు

అమ్మవారి దేవాలయం వద్ద మొదటి చాటింపులో విష్ణువర్ధన్‌రెడ్డి

అల్లూరు, న్యూస్‌టుడే: గ్రామ దేవత పోలేరమ్మ ఉత్సవానికి మొదటి చాటింపు మంగళవారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో వేశారు. గ్రామపెద్దల సమక్షంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం ప్రధాన ద్వారం వద్ద జనవరి ఆరో తేదీ ఉత్సవం నిర్వహించనున్నట్లు చాటింపు వేశారు.

భూ ఆక్రమణపై చర్యలు తీసుకోండి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: సంగం మండలం తలుపురుపాడులో భూఆక్రమణపై చర్యలు తీసుకోవాలని మంగళవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో పావనికి వినతి పత్రం అందజేశారు. గ్రామంలో మహమ్మద్ రఫీకి చెందిన భూమి ఆక్రమణకు గురైందని సర్వే చేయించి సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ ఆత్మకూరు పట్టణ కార్యదర్శి నాగరాజు, సీపీఐ జిల్లా కమిటి సభ్యురాలు అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 13,081
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 1,04,648
వెండి గ్రాము :	రూ. 221. 40

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	158
లేయర్	118
బ్రాయిలర్స్	274
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	302
లేయర్ మాంసం	200

మద్యం మత్తులో మితిమీరిన వేగం

ప్రయాణికులు ఫిర్యాదుతో పోలీసుల కేసునమోదు

కలువాయి, న్యూస్‌టుడే: కలిగిరి నుంచి బెంగళూరుకు కలువాయి మీదుగా వెళుతున్న ఒక ప్రైవేట్ బస్సు డ్రైవర్ సోమవారం మద్యంమత్తులో మితిమీరిన వేగంతో వెళుతుండగా ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. బస్సులో లైట్లు వెలగడం లేదని తోపుగుంట సమీపంలో నిలిపేశారు. అనుమానంతో డ్రైవర్‌ను పరిశీలించగా మద్యం మత్తులో ఉన్నట్లు గుర్తించి, వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటనా స్థలం చేరుకొని ప్రయాణికులను మరో వాహనంలో కలువాయికి తరలించారు. ఎస్సై కోటయ్య మాట్లాడుతూ డ్రైవర్‌పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసునమోదు చేశామన్నారు. బస్సుకు రూ. 2వేలు జరిమానావిధించారు.

గోతిలో దిగి ఆగిన బస్సు

చేజర్ల: పెంచలకోన నుంచి నెల్లూరు వెళుతున్న బస్సు ఆదూరుపల్లి సమీపంలో రహదారిపై ఉన్న గోతిలో దిగి మరమ్మతులకు గురైంది. ఛాసిస్ ఇరుసుకు మధ్యలో ఉన్న బెడ్ విరగడంతో ఒక్కసారిగా ఆగిపోయింది. ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులకు మరో బస్సు ఎక్కించి గమ్యాలకు చేర్చారు.

99.21శాతం మంది పిల్లలకు పోలియో చుక్కలు

నెల్లూరు(నవాబుపేట): పల్స్ పోలియో కార్యక్రమం మంగళవారం మూడోరోజు కూడా జరిగింది. ఇంటింటా కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ, అంగన్‌వాడీ సిబ్బంది 2,71,184 గృహాలను సందర్శించి.. 4,628 మంది ఐదేళ్లలోపు చిన్నారులకు చుక్కలు వేశారు. మూడు రోజుల్లో 99.21 శాతం మందికి చుక్కలు వేసినట్లు డీఎంహెచ్‌వో వి. సుజాత ప్రకటనలో తెలిపారు. మిగిలిన వారందరి కోసం వారం రోజులు సిబ్బంది పనిచేస్తారని వివరించారు.

Andhra Pradesh Medical Services & Infrastructure Development Corporation
CMS Building, 1st Floor, Govt. General Hospital Compound, Nellore - 524004 Cell: 94930 29545
Auction Notice No. 01/APMSIDC/NLR/2025-26/ Dated: 23-12-2025

Sealed bids are hereby invited from interested and eligible bidders for **"Dismantling & Disposal of Serviceable and Unserviceable Materials of Old Existing Ayush Dispensary Buildings"** located in various villages of SPS Nellore District. Nellore Urban (M), Madaraja Gudur(V), Nellore Rural (M), Pedaputhedu (V), Dagadarthi (M), Ramannapalem (V), Kodavalur (M), Kovur (V) & (M), Mudivarthi (V), Vidavalur (M) in SPS Nellore District.

The Participants has to pay an amount of Rs. 2,000/- as application fee (non-refundable) infavour of EE/APMSIDC/ Nellore and EMD amount of Rs. 5,000/- infavour of Executive Engineer, APMSIDC, Nellore and bid documents will be issued on 26-12-2025 and 27-12-2025 during office hours i.e., 11.00 AM to 05.00PM Auction will be conducted on 29-12-2025@ 03.00 PM at APMSIDC Division Office, Nellore. For further details please contact at A.P.M.S.I.D.C. Division Office, Nellore.

Executive Engineer
APMSIDC Division, Nellore.

పేదింటి బిడ్డలు.. క్రీడల్లో ప్రతిభావంతులు

న్యూస్‌టుడే, సంగం

సంగంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ఆటల్లో ప్రతిభావంతులుగా రాణిస్తున్నారు. కేవలం ఒక దానికే పరిమితం కాకుండా పలు రకాల క్రీడల్లో సత్తా చాటుతున్నారు. చదువులోను మంచి ఫలితాలు సాధిస్తూ.. భవిష్యత్తులో తాము ఎంచుకున్న రంగాల్లో ఉన్నత స్థానాలను అధిరోహించే లక్ష్యంతో కొనసాగుతుండడం ప్రశంసనీయం.

నాలుగు క్రీడల్లో..

ఆత్మకూరు మండలం అప్పారావుపాళేనికి చెందిన నరహరి, శివలక్ష్మి దంపతులు పేద కుటుంబానికి చెందినవారు. డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. పదోతరగతి చదువుతున్న **హరిప్రియ** బీచ్ వాలీబాల్, వాలీబాల్, షూటింగ్‌బాల్, సెపక్‌తక్రాలో ఈ ఏడాది బాపట్ల, కొవ్వూరు, కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలకు హాజరై ప్రతిభావంతురాలిగా గుర్తింపు పొందారు.

సర్వీస్ చేస్తే ప్రత్యర్థి చిత్తు..

తిరుపతి జిల్లా నాయుడుపేటకు చెందిన **హన్సిక** తల్లితండ్రులు పద్మజ, రమేశ్ నిరుపేద కుటుంబానికి చెందినవారు. వీరి కుమార్తె త్రోబాల్‌లో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. సర్వీస్ చేస్తే ప్రత్యర్థి జట్టు చిత్తవ్వాల్సిందే. పలమనేరులో జరిగిన వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీల్లోను రాణించి ప్రత్యేక గుర్తింపు పొందారు.

వివిధ విభాగాల్లో..

సంగం మండలం మక్తాపురంనకు చెందిన **హరిత** పదోతరగతి చదువుతున్నారు. తల్లిదండ్రులు ప్రసన్న, అజయ్‌బాబు వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. పలమనేరు, కర్నూలు, ఏలూరు, రైల్వేకోడూరు, ఒంగోలులో జరిగిన పోటీలకు హాజరై నెట్‌బాల్‌లో ప్రథమ, క్యారమ్స్‌లో ద్వితీయ స్థానంలో నిలవడం అభినందనీయం.

పోటీ ఏదైనా ఆల్ రౌండర్ ...

మర్రిపాడు మండలం నాయుడుపల్లికి చెందిన **అక్షర** సీనియర్ ఇంటర్ ఎంపీసీ చదువుతున్నారు. తల్లిదండ్రులు సుజాత, రవి వ్యవసాయం చేస్తూ చదివిస్తున్నారు. అయిదో తరగతి నుంచి సంగంలోనే విద్యాభ్యాసం చేస్తున్న అక్షర త్రోబాల్, వాలీబాల్, నెట్‌బాల్, హ్యాండ్‌బాల్, సెపక్‌తక్రా పోటీల్లో ఆడుతుంటారు. త్రోబాల్‌లో గతేడాది జాతీయస్థాయిలో ఇండోర్‌లో జరిగిన పోటీల్లో రాష్ట్ర జట్టు తరపున సత్తాచాటారు. సెపక్‌తక్రాలో ఈ ఏడాది అనంతపురంలో, హ్యాండ్‌బాల్‌లో సింగరాయకొండలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపారు.

EENADU Classifieds
PERSONAL CLASSIFIEDS
REAL ESTATE
CHANGE OF NAME

I, Pattan Sunera D/o Ghouse Basha Pattan, R/o 9-20-48, Kavali, Sri Potti Sriramulu Nellore, Andhra Pradesh-524201, that name of my father is wrongly written as P Gouse Khan in my 10th, 12th, Graduation and Post Graduation documents. The actual name of my father is Ghouse Basha Pattan.

I, Afroze Khan Pathan S/o Nazeer Khan Pathan, R/o House No 9-20-48, Kavali, Kavali, Sri Potti Sriramulu Nellore, Andhra Pradesh-524201, that names of mine and my father are wrongly written as P Afroze Khan and P Nazeer Khan in my 10th, 12th Class and my name as Afroze Khan P in my Graduation (B.Sc, B.Tech, Avionics) documents. The actual names of mine and my father are Afroze Khan Pathan and Nazeer Khan Pathan respectively.

PLOT FOR SALE

Nellore, Ramnagar, Dargamitta, M.G.B. Mall ఎదురుగా 3వ వీధిలో 35 అంకణముల స్థలము అమ్మబడును. Contact Number ✆ 9849802947

JOBS

నెల్లూరు, వీర వృద్ధుల ఆశ్రమంలో పనిచేయుటకు నర్స్ (CUM) సూపర్‌వైజర్ (Female) కావలెను. Age: 40 సం||ల పైవారు, భోజనము + వసతి ✆ 95424 45666

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... వివరాలకు..
B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయ రాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కావలి

• కావలి • ఉదయగిరి • కందుకూరు

చెరువుకు హద్దులు ఏర్పాటు చేస్తాం

చెరువులో రైతులతో మాట్లాడుతున్న జేఈ

గుడ్లూరు: మండలంలోని పూరేటిపల్లి చెరువుకు హద్దులు ఏర్పాటుచేస్తామని జలవనరుల శాఖ జేఈ సీతారామయ్య తెలిపారు. మంగళవారం గ్రామంలో సాగునీటి చెరువును పరిశీలించారు. ఇది సుమారు 200 ఎకరాల వరకు ఉంటుంది. చెరువులోపల 60 ఎకరాల్లో కొందరు పేదలు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పది రోజుల క్రితం చుట్టుపక్కల పొలాల వారితో వీరికి వివాదం జరిగింది. దీంతో జేఈ పరిశీలించారు. చెరువుకు హద్దులు ఏర్పాటు చేసి ఎవరూ ప్రవేశించకుండా చర్యలు తీసుకుంటామన్నారు. జేఈ వెంట తెదేపా నాయకులు సుబ్బారావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

కేవీకేలో రైతు దినోత్సవం

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని కేవీకేలో మంగళవారం రైతు దినోత్సవం నిర్వహించారు. ఇందులో మిరప, వరి, మినుము, మామిడి, పొగాకు పంటల్లో ఆధునిక యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణకు డ్రోన్ వినియోగంపై ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జి.ప్రసాద్‌బాబు రైతులకు అవగాహన కల్పించారు. ఉత్తమ మహిళా రైతులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పశు విజ్ఞాన, సస్యరక్షణ శాస్త్రవేత్తలు వెంకటేష్, జ్యోతి, మయాంక్, వివేక్ పాల్గొన్నారు.

మహిళా ప్రశంసాపత్రం అందజేస్తున్న కేవీకే శాస్త్రవేత్త

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698
కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: రేషన్ కార్డులో కుటుంబసభ్యులను విడదీస్తూ కొత్త కార్డు కోసం దరఖాస్తు చేస్తుంటే, సచివాలయంలో వీలుపడదంటున్నారు. – బత్రకాగొల్లు వెంకటేశ్వర్లు, కావలి

సమాధానం: ప్రస్తుతం చిరునామా మార్పు, ఇతర సవరణలు మాత్రమే చేస్తున్నాం. కొత్త కార్డులకు ప్రభుత్వం అవకాశం ఇవ్వలేదు. – జి.శ్రావణ్‌కుమార్, కమిషనర్, కావలి పురపాలక – న్యూస్‌టుడే, కావలి

? స్థానిక బస్టాండు కూడలిలో రాజుపాలెం రోడ్డు మలుపులో గ్రావెల్ లేచిపోవడంతో గోతులు పడ్డాయి. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. –చరణ్‌బాబు

✓ గోతులు పూడ్చిస్తాం. –నరేశ్, పంచాయతీ కార్యదర్శి. – న్యూస్‌టుడే, గుడ్లూరు

? వెలుపోడు గ్రామానికి బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నాం. బస్సు తిరిగేలా చర్యలు తీసుకోవాలి. –వెంకటేశ్వర్లు, స్థానికుడు

✓ ఆర్టీసీ అధికారులకు తెలియజేసి బస్సు నడిచేలా చూస్తాం. – వెంకటేశ్వర్లు, ఎంపీడీవో –న్యూస్‌టుడే, దగదర్తి

? పట్టణంలో పైప్‌లైన్ లీకేజీలతో చాలా చోట్ల నిత్యం నీరు వృథాగా పోతోంది. -లక్ష్మీరాజ్యకుమారి, జనతాపేట కూడలి

✓ ఎప్పటికప్పుడు లీకులపై చర్యలు తీసుకుంటున్నాం. ఒకటి రెండు రోజుల్లో సమస్యను పూర్తిగా పరిష్కరిస్తాం. – శ్రావణ్‌కుమార్, కమిషనర్ – న్యూస్‌టుడే, కావలి

సౌర విద్యుత్తు అందదే!

న్యూస్‌టుడే, కొండాపురం

కొమ్మి విద్యుత్తు ఉపకేంద్రం

రైతులకు నిరంతర విద్యుత్తు అందించే కుసుమ్ పథకం అమలు అడుగు ముందుకు నాలుగడుగులు వెనక్కు అన్నచందంగా తయారైంది. సీజనులో విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయి. దీంతో పంటలకు నీరు అందక రైతులు నష్టపోతున్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం పరిష్కారం చూపాలని నిర్ణయించింది. తొమ్మిది గంటల సరఫరాలో అంతరాయం లేకుండా చూసేందుకు సౌర విద్యుత్తు అందించాలని చర్యలు తీసుకుంది. 'పీఎం కుసుమ్' పథకం ద్వారా పనులు ప్రారంభించింది. ఇందులో భాగంగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటుచేస్తారు. అక్కడి నుంచి విద్యుత్తు ఉపకేంద్రాలకు సరఫరా జరుగుతుంది. నిరంతరం సరఫరా చేసేందుకు వీలుగా చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా కావలి, ఉదయగిరి తదితర నియోజకవర్గాల్లోని అటవీ ప్రాంతాలను గుర్తించారు. మండలాల్లో విద్యుత్తు ఉపకేంద్రాల సమీపంలో భూసేకరణకు అధికారులు సమాయత్తమవుతున్నారు.

ఉన్నతాధికారులతో చర్చలు జరిపాం

– కృష్ణమోహన్, ఏడీ

పథకం ప్రారంభమైతే రైతుల కష్టాలు తీరినట్లే. కొన్ని సమస్యల కారణంగా భూసేకరణ పనులు నిలిచిపోయాయి. ఇంకా 300 ఎకరాలు అవసరం. వీలైనంత త్వరలో సేకరించేందుకు చర్యలు చేపడుతున్నాం.

ఒక్క ప్లాంటుకు 25 ఎకరాలు

నియోజకవర్గంలో ఉన్న విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో ఒక్కో సోలార్ ప్లాంటు ఏర్పాటుకు 25 ఎకరాలు అవసరమవుతుంది. ఇందుకోసం అధికారులు భూసేకరణ ప్రారంభించారు. సుమారు 500 ఎకరాలు అవసరమవుతుంది. కానీ కొన్ని మండలాల్లో సమస్యలు తలెత్తాయి. పట్టా, పంచాయతీ భూముల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. 25 ఏళ్ల లీజుకు తీసుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఎకరాకు రూ. 31 వేలు చొప్పున ఏడాదికి లీజుగా చెల్లిస్తారు. పట్టా భూమి అయితే నేరుగా రైతు ఖాతాకు, పంచాయతీ భూమి అయితే పంచాయతీ ఖాతాకు జమచేస్తారు. ప్రస్తుతం 200 ఎకరాలు మాత్రమే సిద్ధం చేయగలిగారు. క్షేత్రస్థాయిలో తలెత్తిన సమస్యల కారణంగా భూమిని సేకరించే పనులు నిలిచిపోయాయి. త్వరితగతిన పూర్తి చేసి పంటల సాగుకు అంతరాయం లేకుండా సరఫరా ఇవ్వగలిగితే రైతులకు మేలు జరుగుతుంది. పనులు వేగవంతం చేసి పథకం అందుబాటులోకి తీసుకురావాలని రైతన్నలు కోరుతున్నారు.

వెలిగొండతోనే మెట్ట ప్రాంతాలకు జీవం

ఉదయగిరి, న్యూస్‌టుడే : వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే నెల్లూరు, కడప, ప్రకాశం జిల్లాల్లోని మెట్ట ప్రాంతాలు సస్యశ్యామలమవుతాయని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు డాక్టర్ జి.సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. వెనుకబడిన ప్రాంత అభివృద్ధి వేదిక, జనవిజ్ఞాన వేదిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక షాదీమంజిల్‌లో రాష్ట్రంలోని జలాశయాల స్థితిగతులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా పోలవరం, వెలిగొండ, పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్, సోమశిల హైలెవెల్ కెనాల్ పరిస్థితుల గురించి వివరించారు. రెవెన్యూ డివిజన్ల పునర్విభజనలో సైతం ఉదయగిరికి తీరని అన్యాయం చేశారన్నారు. వచ్చే నెల 24న నిర్వహించే ప్రాంతీయ సదస్సుపై కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీవీవీ, జేవీవీ నాయకులు నారాయణరెడ్డి, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ శ్యాంప్రసాద్, దస్తగిరి అహ్మద్, శ్రీనివాసులురెడ్డి, లక్కు ప్రసాద్, న్యాయవాది శేషారెడ్డి, బసిరెడ్డి మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వీవీవీ, జేవీవీ నాయకులు

సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయాలి

గుడ్లూరు, న్యూస్‌టుడే: ఈ నెల 31 నుంచి జనవరి నాలుగో తేదీ వరకు విశాఖలో నిర్వహించనున్న సీఐటీయూ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకులు జి.వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాలలో మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు పాటిస్తున్నాయని వాటిని నిరసిస్తూ కార్మిక సంఘాలు ఈ సభలను నిర్వహిస్తున్నాయన్నారు. కార్మిక సోదరులు అందులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పలువురు సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

ఎరువుల డీలర్లకు నోటీసులు

కందుకూరు గ్రామీణం,న్యూస్‌టుడే: యూరియా అధిక ధరలకు అమ్మకాలు చేస్తున్నారని 'ఈనాడు'లో సోమవారం వచ్చిన కథనంపై వ్యవసాయాధికారి అబ్దుల్‌రహీం స్పందించారు. పట్టణంలో ఎరువుల అమ్మకాల అనుమతులు ఉన్న 10 మంది యజమానులకు మీపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో మూడురోజుల్లో సమాధానం ఇవ్వాలని నోటీసులు ఇచ్చారు.

విజ్ఞానంలో మెరిసిన బాలలు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పామూరు రోడ్డులో ఉన్న బీలర్ ఆర్ఫర్డ్ పాఠశాలలో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వీటిలో భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జి.జాహ్నవి, ఎన్.కె.సాదిక్, జి.గగన్‌రక్షిత్ విజేతలుగా నిలిచారు. వారికి పాఠశాల ఛైర్మన్ ఉన్నం భాస్కర్, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు జి.బాబుప్రసాద్, బి.నరేంద్ర బహుమతులు అందజేశారు.

బహుమతులిస్తున్న ఉపాధ్యాయుడు

ఉత్తమ ఫలితాలే లక్ష్యం: సబ్‌కలెక్టర్

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి, పక్కా ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాలని, తద్వారా ఉత్తమ ఫలితాలు సాధించాలని సబ్‌కలెక్టర్ డి.హిమవంశీ సూచించారు. పట్టణంలోని జడ్పీ బాలుర పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు జరుగుతున్న 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని మంగళవారం పరిశీలించారు. సమయాన్ని వృథా చేసుకోకుండా పట్టుదలతో చదవాలని వివరించారు. అనంతరం జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో కె.సుబ్బారెడ్డి, డీటీ వెంకటరామయ్య పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ హిమవంశీ

మంచి మార్కులు సాధించాలి

కొండాపురం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని కందుకూరు డిప్యూటీ డీఈవో పి.పి.నరసింహారావు సూచించారు. మండలంలోని ఆదర్శ, నేకునాంపేట పాఠశాలలను మంగళవారం తనిఖీ చేశారు. పదోతరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు. కార్యాచరణ ప్రణాళికపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. డి గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ఆనందరావు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఖాదర్‌బాషా, వి.వెంకటరమణ పాల్గొన్నారు.

గ్రామీణ వికాసానికి ముప్పు

కలిగిరి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తూ జీ రాంజీ పేరుతో కొత్తగా తీసుకొచ్చిన చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని రైతు కూలీ సంఘం, ఏపీఎస్ టీయూ, స్త్రీవిముక్తి సంఘటన నాయకులు పి.మాల్యాద్రి, ఎల్.లక్ష్మీరెడ్డి, ఎల్.శ్యామల కోరారు. కొత్త చట్టాన్ని వ్యతిరేకిస్తూ కలిగిరిలో మంగళవారం వారు నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆయా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి పేరు మార్చొద్దు

కావలి: ఉపాధి హామీ పథకం పేరు మార్చడం తగదని వామపక్షాల నాయకులు పసుపులేటి పెంచలయ్య, దామా అంకయ్య, కె.నాగరాజు, కరవాది భాస్కర్, తదితరులు కోరారు. మంగళవారం కావలి ఆర్డీవో ఎం.సన్నీవంశీకృష్ణకు ఈమేరకు వినతి పత్రం అందజేశారు.

నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాల సభ్యులు

రైల్వే ఆసుపత్రికి నీటి శుద్ధి యంత్రం బహూకరణ

బిట్రగుంట, న్యూస్‌టుడే: బిట్రగుంట రైల్వే ఆసుపత్రికి దివంగత రైల్వే ఇన్‌స్టిట్యూట్ కార్యదర్శి ఎస్‌పీ సలీమ్ జ్ఞాపకార్థం మంగళవారం రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ సమకూర్చిన నీటి శుద్ధి యంత్రాన్ని స్థానిక స్టేషన్ మేనేజర్ శ్రీనివాస మురళీధర్‌రెడ్డి అందజేశారు. రైల్వే డాక్టర్ ఐవీ రమణారెడ్డి వారిని అభినందించారు. బిట్రగుంట రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ కార్యదర్శి పి.రాజశేఖర్, రైల్వే ఇన్‌స్టిట్యూట్ కార్యదర్శి మల్లికార్జున, వివిధ విభాగాల ఇంజినీర్లు విజయవర్ధన్, వెంకటేష్, బాబురావు, బీఎమ్మార్ యువసేన అధ్యక్షుడు సమీవుల్లా పాల్గొన్నారు.

డాక్టర్ రమణారావుకు ఆర్వో మిషన్ అందిస్తున్న స్టేషన్ మేనేజర్ శ్రీనివాసమురళీధర్‌రెడ్డి తదితరులు

భవనం నిరుపయోగం.. సేవలకు కష్టం

మండలంలోని వెలిగండ్ల సచివాలయ భవనం నిర్మాణం పూర్తయినా ప్రారంభానికి నోచుకోలేదు. ఏళ్లుగా ఇలాగే ఉండడంతో చుట్టూ పిచ్చిమొక్కలు మొలిచి శిథిల భవనాన్ని తలపిస్తోంది. మరోవైపు అధికారులు సౌకర్యాలు లేని భవనంలో ఇబ్బందులు పడుతున్నారు. – న్యూస్‌టుడే, కొండాపురం

బస్‌షెల్టర్ లేక ఇక్కట్లు

మండలంలోని గుండుపల్లి ఎస్సీ కాలనీ సమీపంలో షెల్టర్ లేకపోవడంతో బస్సుల కోసం నిరీక్షించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమీపంలో జాతీయరహదారి ఏర్పాటైంది. బస్సులు ఈమార్గంలో వెళుతున్నాయి. గ్రామం నుంచి బెంగళూరుకు ఎక్కువ మంది వెళుతుంటారు. ఈనేపథ్యంలో షెల్టర్, దీపాలు ఏర్పాటు చేయాలని సర్పంచి చప్పిడి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయరహదారిపై మంగళవారం నిరసన తెలిపారు. – న్యూస్‌టుడే, సీతారామపురం

ప్రాంగణమంతా గోతులు.. నడిస్తే గాయాలు

గ్రామంలోని మండల కార్యాలయాల ప్రాంగణం గోతుల మయంగా మారింది. నడిచేందుకు కూడా ఇబ్బందిగా ఉంది. ఇక్కడ తహసీల్దారు, విద్యావనరుల కేంద్రం, మండల పరిషత్, సంఘమిత్ర, హౌసింగ్, వ్యవసాయ శాఖల కార్యాలయాలున్నాయి. పంచాయతీ పైపులైన్ల మరమ్మతుల సమయంలో తీసిన కాలువలు, ఎన్‌హెచ్ మెరక కావడం.. తదితర కారణాలతో ప్రాంగణం అధ్వానంగా తయారైంది. - న్యూస్‌టుడే, కలిగిరి

మలుపు.. ప్రమాదాలకు పిలుపు

మండలంలోని మబ్బుగుంటపాలెం, కామినేనిపాలెం గ్రామాలకు వెళ్లే రహదారిలో మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. రహదారి దెబ్బతినడంతో పాటు ఇరువైపులా పిచ్చిచెట్లు పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారులు స్పందించి చెట్లను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో వెంకటేశ్వర్లు స్పందిస్తూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, దగదర్తి

ఉద్యానవనం.. ఏదీ ఆహ్లాదం?

ఈ చిత్రం కావలి పట్టణం తుపాన్‌నగర్ పార్కు. కొన్నేళ్లుగా నిరుపయోగంగా ఉంది. పట్టణంలో పార్కులన్నీ బాగుచేస్తామన్న పాలకుల మాటలు ఆచరణ కావడం లేదు. దీంతో సరదాగా గడిపేందుకు పట్టణవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై పురపాలక కమిషనర్ శ్రావణ్‌కుమార్ స్పందిస్తూ దాతల సహకారంతో పార్కుల్ని బాగుచేసేందుకు కృషి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, కావలి

జీవన ఎరువులతో అధిక దిగుబడులు

జలదంకి, న్యూస్‌టుడే : సాగులో జీవన ఎరువులు వినియోగిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ సి.మారుతీదేవి సూచించారు. మంగళవారం మండలంలోని గట్టుపల్లి, చినక్రాకలో భూసార పరీక్షల ఫలితాల ద్వారా ఎరువుల వినియోగం, సస్యరక్షణపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. మండల వ్యవసాయాధికారిణి ఎం.శ్రీవాణి, ఏఈవోలు జి.చరణ్, ఎన్.శిల్పకళ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఏడీఏ, ఏవోలు

విచక్షణారహితంగా మందులు వాడరాదు

వలేటివారిపాలెం : పొగాకు పంటకు విచక్షణారహితంగా ఎరువులు, పురుగుమందులు వాడితే మందుల అవశేషాలతో ఉత్పత్తులకు ధరలు రావని ఏవో శేషారెడ్డి అన్నారు. కొండసముద్రం, జమీన్ ఉప్పలపాడులో మంగళవారం పొగాకు తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి, కంది, మిరప, తదితర వాటిలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది రవి, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కొండాయపాలెంలో రెవెన్యూ గ్రామసభ

ఉదయగిరి, న్యూస్‌టుడే : మండలంలోని కొండాయపాలెం పంచాయతీ గానుగపెంటపల్లి సచివాలయంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి వన్ మంత్- వన్ విలేజ్- ఫోర్ విజిట్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తహసీల్దారు రామ్మోహన్ గ్రామసభ నిర్వహించారు. వివిధ భూ సమస్యలపై 22 అర్జీలు అందజేశారని, వారి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ అబ్బాస్‌అలీ, వీఆర్వో మాల కొండయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలకు సత్వర పరిష్కారం

గుడ్లూరు: మండలంలోని చెమిడిదిపాడులో మంగళవారం జరిగిన గ్రామసభలో ఆరు సమస్యలను పరిష్కరించినట్లు తహసీల్దారు బాలకిశోర్ తెలిపారు. 41 అర్జీలు వచ్చాయని వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో వీఆర్వో ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

బీదకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

ఉదయగిరి: తెదేపా నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడిగా నియమితులైన ఎమ్మెల్సీ బీద రవిచంద్రను మంగళవారం నెల్లూరులోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. శుభాకాంక్షలు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

కరెంటోళ్ల జన బాటలో 50 సమస్యలు

గ్రామస్థులతో మాట్లాడుతున్న ఏఈ శ్రీహరి

వింజమూరు, న్యూస్‌టుడే : మండలంలోని గుండెమడకల విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో కరెంటోళ్ల జన బాట కార్యక్రమం డిస్కం ఏఈఈ షేక్ నాగూర్‌వలి తన సిబ్బందితో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దెబ్బతిన్న స్తంభాలు, విద్యుత్తు తీగలకు చెట్లు తగులుతున్నాయని తదితర 50 సమస్యలు వచ్చాయన్నారు. వాటిని పరిష్కరిస్తామని ప్రకటించారు.

సీతారామపురం : గ్రామాల్లోని విద్యుత్తు సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కరెంటోళ్ల జనబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల ఏఈ శ్రీహరి తెలిపారు. మండలంలోని చిన్నాగంపల్లిలో కరెంటోళ్ల జనబాట కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.

26న మండల సర్వసభ్య సమావేశం

వింజమూరు, న్యూస్‌టుడే : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో కె.శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఎంపీపీగా ఉన్న ఇనగనూరి మోహన్‌రెడ్డిపై సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గిన విషయమై అధికారులకు పంపిన నివేదిక ఆధారంగా ఆయన్ను తొలగిస్తూ పంచాయతీరాజ్ శాఖ నుంచి ఉత్తర్వులు వచ్చాయన్నారు. ఉపాధ్యక్షులుగా ఉన్న ఆనంగి రమణయ్య, బసిరెడ్డి సుమలతలో ఒకరు శుక్రవారం సభ నిర్వహిస్తారన్నారు.

ఆటో ఢీకొని గాయాలు

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనదారుడ్ని ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొట్టగా గాయాలయ్యాయి. ఈఘటన మంగళవారం జరిగింది. గ్రామీణ ఎస్సై బాలమహేంద్రనాయక్ వివరాల మేరకు. . ఒంగోలుకు చెందిన వి.రాజేష్ కందుకూరు వచ్చి తిరిగి వెళుతుండగా జాతీయ రహదారిపై మాల్యాద్రి కాలనీ దగ్గర ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజేష్‌కు గాయాలవగా.. స్థానిక ప్రాంతీయ వైద్యశాలలో చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు.

గేదెలు అడ్డు రావడంతో..

సీతారామపురం, న్యూస్‌టుడే : ద్విచక్ర వాహనానికి గేదెలు అడ్డు రావడంతో వాటిని ఢీకొని బోల్తా పడిన సంఘటన సీతారామపురం మండలం బసినేనిపల్లి టోల్‌ప్లాజా సమీపంలోని డాబా వద్ద మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. మర్రిపాడు మండలంలోని రాజుపాలెం గ్రామానికి చెందిన ప్రసన్నకుమార్ మండలంలోని దేవమ్మ చెరువుకు ద్విచక్రవాహనంపై వెళుతున్నారు. ఈక్రమంలో గేదెలు అడ్డురావడంతో ఢీకొని అదుపుతప్పి కిందపడ్డారు. అతన్ని 108 వాహనంలో ఉదయగిరి ఆసుపత్రికి తరలించారు.

పంచాయతీ కార్యదర్శి హఠాన్మరణం

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని బడేవారిపాలెం పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసులు గుండెపోటుతో మృతి చెందారు. మంగళవారం విధులు ముగించుకుని ఒంగోలుకు వెళ్లారు. అక్కడ ద్విచక్రవాహనంపై ఇంటికెళుతుండగా.. సుందరయ్య రోడ్డులో కింద పడిపోయారు. ఈసమాచారంతో ఎంపీడీవో వై.శంకరయ్య వెళ్లి వైద్యశాలకు తరలించగా అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

దగదర్తి,న్యూస్‌టుడే: ద్విచక్రవాహనంపై వెళుతూ ప్రమాదవశాత్తు కింద పడి వ్యక్తి గాయపడిన సంఘటన మండలంలోని లయన్స్‌నగర్ వద్ద మంగళవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. బోగోలు మండలం జక్కేపల్లిగూడూరుకు చెందిన బాలిరెడ్డి ద్విచక్రవాహనంపై నెల్లూరు వెళుతుండగా.. అదుపు తప్పి లయన్స్ నగర్ సమీపంలోని జాతీయ రహదారిపై పడి పోగా గాయాలయ్యాయి. హైవే మొబైల్ సిబ్బంది ప్రాథమిక చికిత్స చేసి నెల్లూరులోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

సుపరిపాలన వారోత్సవాలు జయప్రదం చేయండి

వింజమూరు, న్యూస్‌టుడే : సుపరిపాలన వారోత్సవాలు జయప్రదం చేయాలని భాజపా ఏబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్కు రాధాకృష్ణ గౌడ్ కోరారు. వింజమూరులో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ వాజ్‌పేయీ తీసుకొచ్చిన సంస్కరణలతో దేశం అభివృద్ధి దిశగా పయనిస్తోందన్నారు. కార్యక్రమంలో భాజపా మండల శాఖ అధ్యక్షుడు అంబటి ఈశ్వర్‌రెడ్డి, ఎనిమిది మండలాల భాజపా నాయకులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో ఓటర్ల జాబితా

అల్లూరు, న్యూస్‌టుడే : ఓటర్ల జాబితా తప్పులు లేకుండా తయారుచేసేందుకు అందరూ సహకరించాలని తహసీల్దారు లక్ష్మీనారాయణ కోరారు. మంగళవారం గ్రామంలోని తన కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్వోలు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ ఉమామహేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగులు.. క్రీడల్లో ధీరులు

న్యూస్‌టుడే, బిట్రగుంట

దశాబ్దాలుగా క్రీడల్లో బిట్రగుంటకు ప్రత్యేక గుర్తింపు ఉంది. గతంలో ఈప్రాంతంలో జాతీయస్థాయిలో పోటీలు జరిగేవి. ఫుట్‌బాల్ క్రీడలో ఎంతోమంది జాతీయ క్రీడాకారులు ఉన్నారు. వారి బాటలోనే పలువురు ఉద్యోగులు సాగుతున్నారు. వయసు పైబడినా క్రీడల్లో రాణిస్తున్నారు. పతకాలు సొంతం చేసుకుంటున్నారు.

జాతీయ స్థాయి పోటీలకు: గురుమూర్తి, అధ్యాపకుడు

జిల్లా కేంద్రమైన నెల్లూరులో ఇటీవల జరిగిన వెటరన్ క్రీడాకారుల పోటీల్లో పరుగు పందెం, ట్రిపుల్ జంప్, లాంగ్‌జంప్ పోటీల్లో విజేతగా నిలిచి పతకాలు సొంతం చేసుకుంటున్నారు. ఉపాధ్యాయుడైన ఇతను ఈనెల 28, 30 తేదీల్లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఒకవైపు అర్చకుడిగా, మరోవైపు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే క్రీడల్లో సాధన చేస్తున్నారు. పోటీల్లో సత్తా చాటుతున్నారు. బరిలో దిగితే పతకాలను తన ఖాతాలో వేసుకోవాల్సిందేనన్న స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పటి వరకు వివిధ పోటీల్లో తొమ్మిది పతకాలు సాధించారు.

ప్రత్యర్థులకు వణుకే

విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణిస్తున్నారు. రైల్వే లోకోపైలెట్‌గా క్రమశిక్షణ కలిగిన ఉద్యోగిగా పేరు తెచ్చుకున్నారు. వెటరన్ క్రీడా పోటీలు ఎక్కడ జరిగినా పాల్గొంటున్నారు. పతకాలు సాధిసున్నారు. ఇతను బరిలోకి దిగితే ప్రత్యర్థులకు వణుకు పుడుతుంది. ఇటీవల నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో 45 సంవత్సరాల విభాగంలో 800 కిలోమీటర్ల రిలే పరుగు, అయిదు కిలోమీటర్ల నడక పందెంలో విజేతగా నిలిచి బిట్రగుంటకు గుర్తింపు తెచ్చారు. ఇప్పటి వరకు నాలుగు బంగారు పతకాలు సొంతం చేసుకున్నారు.

సరకుల రవాణా వాహనం బోల్తా

కలిగిరి, న్యూస్‌టుడే: జాతీయ రహదారి 167 బీజీపై మండలంలోని వీరారెడ్డిపాలెం కూడలిలో మంగళవారం ఆన్‌లైన్ వ్యాపార సంస్థ మీషో సరకుల రవాణా వ్యాను అదుపు తప్పి పడిపోయింది. ఈ ప్రమాదంలో కడప జిల్లా సిద్ధవటం ప్రాంతానికి చెందిన వ్యాను డ్రైవర్ మధు కేశవరెడ్డికి గాయాలయ్యాయి. వివరాల మేరకు కడప నుంచి కావలికి సోమవారం రాత్రి సరకులతో వ్యాను బయలుదేరింది. కావలిలో దిగుమతి చేసి మంగళవారం ఉదయాన్నే కడపకు తిరిగి వెళుతుంది. డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో అదుపుతప్పి కాలువలోకి వెళ్లి బోల్తా కొట్టింది. కొంచెం ముందు అయితే దుకాణాల్లోకి వెళ్లేదని, పెనుప్రమాదం జరిగేదని స్థానికులు తెలిపారు. 108 అంబులెన్స్ సిబ్బంది మహ్మద్‌బాషా, ఖాజామహ్మద్ డ్రైవర్‌కు ప్రాథమిక చికిత్స చేసి, కలిగిరిలోని ఆసుపత్రికి తరలించారు.

తూముల మరమ్మతులకు నిధులు

అల్లూరు, న్యూస్‌టుడే : డెల్టాలో తూముల మరమ్మతులకు నిధులు మంజూరైనట్లు జలవనరుల శాఖ ఏఈ సుధీర్ వెల్లడించారు. మొదటి పంట పూర్తి కాగానే పనులు చేస్తామని వివరించారు. ఉప కాలువల తూముల షట్టర్లు దెబ్బతిన్న కారణంగా చాలా కాలంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతులతో నీటి నిర్వహణలో సమస్యలు తీరుతాయని పేర్కొన్నారు.



శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానము
కొండబిట్రగుంట గ్రామము, బోగోలు మండలము,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

తేది: 20-12-2025

పై దేవస్థానము నందు తేది: 23-11-2025న ప్రకటన ప్రకారము తేది: 01-12-2025న జరిగిన (బ్రహ్మోత్సవములు మరియు తదుపరి కాలమునకు) వేలంపాటలు మరియు టెండర్లు, కొటేషన్‌లలో వాయిదా పడినవి తేది: 29-12-2025న మరల జరుగును. కనుక ఆసక్తి కలిగిన వారు ఆఫీసు పనివేళలలో ఈ క్రింది నెంబరులను సంప్రదించగలరు.

కార్యనిర్వహణాధికారి: 99662 17689, ఆఫీసు నెం: 94416 29725

ఇట్లు: కార్యనిర్వహణాధికారి

(c) eenadu

శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

మనుబోలు : పదో తరగతి విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యమని ఎంఈవో నరేశ్‌కుమార్ తెలిపారు. పాఠశాలల్లో అమలవుతున్న వంద రోజుల కార్యక్రమం తనిఖీ చేసి, పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. అక్కంపేట ఉన్నత పాఠశాలకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కవిసాయి, వీరంపల్లి ఉన్నత పాఠశాలకు ఎంఈవో, మనుబోలు జడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలకు ఎంపీడీవో జలజాక్షి, తమిళిగుంట పశువైద్యాధికారి రమాదేవిని, బద్దెవోలు ఉన్నత పాఠశాలకు పంచాయతీరాజ్ ఏఈ విజయభాస్కర్, మడమనూరు ఉన్నత పాఠశాలకు డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావులను నియమించినట్లు పేర్కొన్నారు.

కష్టపడి చదివితే భవిత

రాపూరు, న్యూస్‌టుడే: మండలంలోని గోనుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం విజ్ఞానం ఉపాధ్యాయుడు నారాయణరావు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివితే ఉజ్వల భవిత ఉంటుందన్నారు.

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

పాఠశాలల్లోనే మధ్యాహ్న భోజనం తినాలి

మనుబోలు, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి పాఠశాలల్లోనే మధ్యాహ్న భోజనం తినాలని ఎంఈవో నరేశ్‌కుమార్ పేర్కొన్నారు. మనుబోలు మండల పరిధిలోని పిడూరులోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. విద్యా బోధన ఎలా చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ భోజనాన్ని వృథా చేయొద్దని సూచించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య : ఏఎస్‌పేట మండలం హసనాపురంలోని కమ్యూనిటీ భవనం వద్ద పైడు కాలువలు సక్రమంగా లేక సిమెంట్ రోడ్డు పైన నీళ్లు నిలుస్తున్నాయి. – భూదర్‌వసీ

సమాధానం : పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – షరీఫ్, పంచాయతీ కార్యదర్శి

? పొదలకూరు రూరల్ పరిధిలోని అయ్యగారిపాలెం- అమ్మవారిపాలెం మధ్య మలుపులు వద్ద సూచికలు లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. –సెంచలకృష్ణ, స్థానికుడు

✓ ఏర్పాటుచేస్తాం. –శ్రీనివాసులు,ఆర్‌అండ్‌బీ ఏఈ

? సంగం మండలం పెరమన నుంచి నెల్లూరు- ముంబయి జాతీయ రహదారికి వెళ్లే మార్గంలో కల్వర్టు వద్ద రక్షణ ఏర్పాట్లు లేక ప్రమాదకరంగా ఉంది. – అవినాష్, పెరమన

✓ ఇనుప స్తంభాలను రక్షణగా ఏర్పాటు చేస్తాం. – మల్లికార్జున, పీఆర్ ఏఈ

? తోటపల్లిగూడూరు మండలం మండపం పంచాయతీ చంద్రశేఖరపురం రోడ్డు అధ్వానంగా ఉంది. – హరికృష్ణ, స్థానికుడు

✓ చర్యలుతీసుకుంటాం. –రమేష్,పీఆర్ ఏఈ

? తోటపల్లిగూడూరు మండలం తోటపల్లి పంచాయతీలో మురుగు కాలువలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. – కృష్ణయ్య, స్థానికుడు

✓ పారిశుద్ధ్య సమస్య పరిష్కరిస్తాము. – లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో

? మర్రిపాడు మండలం ఏపిలగుంటలో రూ. లక్షల వ్యయంతో నిర్మించిన ట్యాంకు నిరుపయోగంగా ఉంది. – వెంకటేశ్వర్లు

✓ పరిశీలించి ట్యాంకును వినియోగంలోకి తీసుకొస్తాం.–కృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

? ఇందుకూరుపేట మండలం జేవీఆర్‌పేట పంచాయతీ కార్యాలయం ఎదుట ఉన్న మురుగు కాలువలను శుభ్రం చేయక దుర్వాసనతో సతమతమవుతున్నాం. – రమేష్

✓ శుభ్రం చేయిస్తాం.– పవన్, ఈవోఆర్డీ

? పొదలకూరు మండలం నరసింహకొండ ప్రాథమిక పాఠశాలలోకి చిన్న వర్షానికే కూడా నీరునిలుస్తోంది.– శ్రీనివాసులు

✓ తొలగిస్తాం.– శోభన్, ఎంఈవో

? అనంతసాగరం మండలం గొరవరం సమీపంలోని మలుపు వద్ద ముళ్ల చెట్లు పెరిగి రోడ్డుపైకి రావడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. –రాజా,గ్రామస్థుడు

✓ తొలగించేలా చర్యలు చేపడతాం. –సూర్యప్రకాశ్‌రెడ్డి, ఏఈ,అనంతసాగరం

వర్తమాన అంశాల్లో విద్యార్థుల ప్రతిభ

వెంకటాచలం, న్యూస్‌టుడే: వెంకటాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం 'ఈనాడు' ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించారు. కళాశాల స్థాయిలో వర్తమాన అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించగా సురేంద్ర (ప్రథమ), వెంకట కిరణ్ (ద్వితీయ), దినేష్ (తృతీయ) స్థానాలు సాధించారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ వరప్రసాదరావు బహుమతులు అందజేశారు.

బహుమతులు అందుకున్నవారితో ప్రిన్సిపల్ వరప్రసాద్

అదానీ ఫౌండేషన్ చొరవతో ప్రగతి వేగవంతం

వాహనాలకు పూజలు చేస్తున్న సోమిరెడ్డి, పోర్టు అధికారులు

వెంకటాచలం, పొదలకూరు, న్యూస్‌టుడే: అదానీ ఫౌండేషన్ చొరవతో కృష్ణపట్నం, ముత్తుకూరు పంచాయతీల్లో ప్రగతి పనులు ఊపందుకున్నాయని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. సీఎస్ఆర్ కింద అదానీ ఫౌండేషన్ నుంచి ముత్తుకూరు, కృష్ణపట్నం పంచాయతీలకు నాలుగు వాహనాలు అందజేశారు. మంగళవారం వాటిని ప్రారంభించిన సోమిరెడ్డి... అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ... వెంకటాచలం వద్ద రెండెకరాల్లో వైద్య విజ్ఞానవృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పోర్టు సీఈవో జగదీష్‌పటేల్, సీఎస్ఆర్ హెడ్ రాజేశ్ రంజన్, రామ్ తదితరులు పాల్గొన్నారు. ● అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం అన్నివిధాలా సహకారం అందిస్తోందని సోమిరెడ్డి అన్నారు. పొదలకూరు మండల పరిషత్తు కార్యాలయంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వం మంజూరు చేసిన చరవాణులు పంపిణీ చేశారు. అంకుపల్లి గిరిజన కాలనీ పిల్లల కోసం రూ.26 లక్షలతో పాఠశాల భవనం మంజూరు చేశామన్నారు. సీడీపీవో విజయలక్ష్మి, ఎంపీడీవో నరసింహారావు, సొసైటీ అధ్యక్షులు మస్తాన్‌బాబు, మల్లికార్జున్‌నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది ఉండడం లేదని ఆగ్రహం

విడవలూరు, న్యూస్‌టుడే: గ్రామ సచివాలయాల్లో సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని, వారేం చేస్తున్నారో తెలియడం లేదని ఎంపీటీసీ సభ్యులు నిలదీశారు. విడవలూరు ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ శేషమ్మ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు వారి శాఖల పరిధిలో చేసిన అభివృద్ధి పనులు, పథకాల గురించి వివరించారు. సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ఎంపీడీవో నరేశ్‌కుమార్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఇఫ్కో ఛానల్ డీసీ చైర్మన్ పాశం శ్రీహరిరెడ్డి, విడవలూరు పీఏసీఎస్ అధ్యక్షుడు పురందర్‌రెడ్డి, డీసీసీబీ సభ్యుడు శ్రీనివాసులురెడ్డి, పంచాయతీ అభివృద్ధి అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

ఏడేళ్లుగా జాప్యం... క్రీడలకు దూరం

న్యూస్‌టుడే, విడవలూరు, కోవూరు: చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా గత తెదేపా ప్రభుత్వం అప్పట్లో క్రీడా వికాస కేంద్రాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. సగం వరకు పనులు పూర్తయ్యాయి... అంతలోనే ఎన్నికల నేపథ్యంలో అవి అసంపూర్తిగా నిలిచిపోయాయి... 2019లో ఎన్నికల్లో వైకాపా గెలిచాక పట్టించుకున్న దాఖలాలు లేవు.. మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక క్రీడలకు పెద్దపీట వేసింది. గ్రామీణ క్రీడాకారుల అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పూర్తిచేయాలని కోరుతున్నారు. కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి నియోజకవర్గాల్లో అనేక ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా మైదానాలు లేక విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు.

విడవలూరులో అసంపూర్తిగా మినీ స్టేడియం

త్వరగా పూర్తి చేయాలని మంత్రికి వినతి..

కూటమి ప్రభుత్వంపై విద్యార్థులు ఆశలు పెట్టుకున్నారు. ఇటీవల క్రీడాశాఖ మంత్రి రాంప్రసాదరెడ్డిని కలిసి క్రీడాభివృద్ధికి సహకరించాలని, కొన్నేళ్లుగా అసంపూర్తిగా ఉన్నవాటిని పూర్తి చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి విన్నవించారు. ఇందుకూరుపేటలోని ఎంకేఆర్ హైస్కూల్ గ్రౌండ్‌లో క్రీడా సముదాయం నిర్మాణానికి రూ.4 కోట్లు కేటాయించాలని కోరారు. హైస్కూల్‌లో క్రీడా ప్రాంగణ నిర్మాణానికి 5.70 ఎకరాలు భూమి అందుబాటులో ఉందని, అందులో 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్, బాస్కెట్ బాల్, వాలీబాల్, ఫుట్‌బాల్, ఖోఖో, కబడ్డీ తదితర క్రీడల కోసం ప్రత్యేక సమగ్ర క్రీడా ప్రాంగణాన్ని నిర్మించాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఇందుకూరుపేట, విడవలూరు మండలాల పరిధిలోని తీర ప్రాంతంలోని పలు గ్రామాలకు చెందిన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు పతకాలు సాధించారు. పూర్తి స్థాయిలో క్రీడా వసతులు కల్పిస్తే ఎంతో మంది ఆణిముత్యాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని క్రీడా నిపుణులు సూచిస్తున్నారు.

ఉన్నతాధికారులు స్పందించి..

కోవూరు నియోజకవర్గ పరిధిలోని విడవలూరు జడ్పీ హైస్కూల్‌లోని రూ.50 లక్షలతో చేపట్టిన ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం పూర్తికాక విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు. కొడవలూరులోని గిరిజన గురుకుల పాఠశాలలో రూ.20 లక్షలతో చేపట్టిన స్టేడియం, ఆట స్థలాల పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గంలోని అనేక ఉన్నత పాఠశాలల్లో క్రీడా మైదానాలు, వసతుల్లేక ఇబ్బందులు పడుతున్నారు.

కొనసాగిస్తారనే నమ్మకంతో విరామం

సైదాపురంలో మాట్లాడుతున్న ఐకాస నాయకులు పోలయ్య

సైదాపురం, కలువాయి, న్యూస్‌టుడే: సైదాపురం మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగిస్తారనే నమ్మకంతో రిలే దీక్షలకు విరామం ప్రకటిస్తున్నట్లు ఐకాస కన్వీనర్ పోలయ్య అన్నారు. సైదాపురంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న రిలేదీక్షలకు మంగళవారం విరామాన్ని ప్రకటించారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మూడు మండలాల సమస్యను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. మూడు మండలాలను నెల్లూరు జిల్లాలోనే కొనసాగిస్తారనే నమ్మకంతో రిలేదీక్షలను నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ● కలువాయి మండలాన్ని జిల్లాలోనే కొనసాగించాలని ఐకాస సభ్యులు మంగళవారం తెదేపా జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్‌ను కలిశారు. కలువాయి మండలాన్ని తిరుపతిలో కలిపితే ప్రజలు పడే ఇబ్బందుల గురించి ఆయనకు వివరించారు.

నాణ్యమైన విద్యుత్తు సరఫరానే లక్ష్యం

వెంగారెడ్డిపాళెంలో డిస్కం సిబ్బంది

మనుబోలు, కోవూరు, విడవలూరు, ఇందుకూరుపేట, సంగం, న్యూస్‌టుడే: కరెంటోళ్ల జనం బాట కార్యక్రమం సంగం మండలం వెంగారెడ్డిపాళెంలో మంగళవారం ప్రారంభించగా ప్రజల నుంచి స్పందన లభించింది. డిస్కం ఏఈ మస్తద్‌రావు తన సిబ్బందితో కలసి గ్రామంలో అన్ని ప్రాంతాలు తిరుగుతూ మైక్ ద్వారా ప్రచారం చేస్తుండగా 74 సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. వాటిలో వెల్లకొమ్ములు, ఇతర అవరోధాలతో సరఫరా అంతరాయాల వంటి 12 సమస్యలను వెంటనే పరిష్కరించారు. మిగిలిన 62 సమస్యలను యాప్ ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ● మనుబోలు డిస్కం ఏఈ అనిల్‌కుమార్, సిబ్బంది అక్కంపేటలో పర్యటించారు. వాలిన స్తంభాలు, తీగలను సరిచేయడం, ఎల్‌టీ లైన్లను, తక్కువ ఎత్తులో ఉన్న నియంత్రికలను గుర్తించామన్నారు. ● కోవూరు మండల పరిధిలోని గంగవరం, గుమ్మళ్లదిబ్బ, చెర్లోపాలెం గ్రామాల్లో సిబ్బంది పర్యటించారు. ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తు అందించడమే లక్ష్యమని కోవూరు డిస్కం డీఈఈ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ● విడవలూరు మండలంలో ముదివర్తిలో డిస్కం ఏఈ విజయకుమారి, ఇందుకూరుపేట మండలం ముదివర్తిపాళెంలో ఏఈ నరసింహులు ప్రతి స్తంభాన్ని పరిశీలించి అడ్డుగా ఉన్న తీగలను, చెట్లకొమ్మలను తొలగించారు.

ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా..!

మండలంలోని రాపూరువారికండ్రిగ సమీపంలో నరుకూరు రోడ్డుకు కల్వర్టు గోడ లేదు. నిత్యం వాహనాలు తిరిగే రోడ్డులో పక్కనే ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. చిన్న రోడ్డు కావడం దీనికితోడు గుంత ఏర్పడడంతో ప్రమాదం పొంచి ఉంది. వాహనాలు ఏమాత్రం అదుపుతప్పినా ప్రమాదం తప్పదని, అధికారులు స్పందించి మరమ్మతులు చేసి గోడ నిర్మించాలని స్థానికులు విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

శిథిలం.. ప్రమాదకరం

సోమశిలలోని కలువాయి రోడ్డులోని పీర్ వద్ద తాగునీటి ట్యాంకు శిథిలావస్థకు చేరింది. మూడు దశాబ్దాల క్రితం 60 వేల లీటర్ల సామర్థ్యంతో తాగునీటి ట్యాంకు నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం ఆధ్వాన్నంగా మారడంతో సమీపంలో ఉన్న కుటుంబాలవారు భయభ్రాంతులకు గురవుతున్నారు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని, ఏదైనా ప్రమాదం జరిగితే గాని అధికారులు పాలకులు స్పందించరా అంటూ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. న్యూస్‌టుడే, అనంతసాగరం

విద్యుత్తు స్తంభం సరిచేయరూ..

బుచ్చి మండలం దామరమడుగు అరుంధతీ కాలనీలో విద్యుత్తు స్తంభం కూలేలా ఉంది. ఈ మార్గంలో స్థానికులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. గాలులకు ఎప్పుడు కూలుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. పలుమార్లు పంచాయతీ సిబ్బంది, డిస్కం అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. డివిజన్ అధికారులు స్పందించి నూతన స్తంభం వేయాలని స్థానికులు విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం

యథేచ్ఛగా ఇసుక తరలింపు

కోవూరు పట్టణం మీదుగా అనుమతి లేకుండా వివిధ గ్రామాలకు ఇసుక అక్రమంగా తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇనమడుగు రైల్వేగేటు సమీపంలో ట్రాక్టర్ల ద్వారా నిత్యం ఇసుక రవాణా చేస్తుండగా రోడ్లు ధ్వంసమవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఇసుక అక్రమ రవాణా అడ్డుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోవూరు

దుమ్ముతో ఉక్కిరిబిక్కిరి

వరదయపాడు నుంచి వెంకటేశ్వరపురం వంతెన సమీపంలో రోడ్డు పనులు నత్తనడకన జరుగుతున్నాయి. పనులు చేస్తున్న వారు నీరు చల్లకపోవడంతో వందల సంఖ్యలో వాహనాల రాకపోకలతో పలు గృహాల వారు, దుకాణదారులు సతమతమవుతున్నారు. ద్విచక్రవాహనదారుల కళ్లల్లో దుమ్ము పడుతోందని వాపోతున్నారు. సంబంధిత అధికారులు పరిశీలించి దుమ్ము లేవకుండా నిత్యం నీరు చల్లాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోవూరు

అదుపుతప్పి ద్విచక్రవాహనాలను ఢీకొన్న కారు

కాలువలోకి వెళ్లిన కారు

సంగం, న్యూస్‌టుడే: తరుణవాయి సమీపంలో జాతీయరహదారిపై మంగళవారం సంగం వైపు వస్తున్న కారు అదుపు తప్పి పక్కనే ఉన్న రెండు ద్విచక్రవాహనాలను ఢీకొంది. పొదలకూరు మండలం విరువూరుకు చెందిన గౌతమ్ కారులో తీవ్ర గాయమైంది. కారు రోడ్డు నుంచి కిందకు దూసుకెళ్లి కాలువ వద్ద ఆగింది. బాధితుడిని వైద్యశాలకు తరలించారు. దీనిపై తమకెలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో భయాందోళన

మనుబోలు, న్యూస్‌టుడే : స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్నం ఒక్కసారిగా విద్యుదాఘాతం సంభవించింది. అయితే ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పాఠశాలలోని అన్ని గదులకు విద్యుత్తు సరఫరా ఉంది. ఒక్కసారిగా పెద్ద శబ్దంతో స్విచ్ బోర్డులు కాలిపోయి మంటలు రావడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే విద్యుత్తు సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో పరిశీలించారు. స్విచ్ బోర్డుల వద్ద విద్యుదాఘాతం జరిగినట్లుగా గుర్తించారు.

అవే సమస్యలు.. మళ్లీ వినతులు

కోవూరు, విడవలూరు, చేజర్ల, సంగం, న్యూస్‌టుడే: గతంలో ఇచ్చిన వినతులు పరిష్కరించకపోవడంతో మళ్లీ అవే వినతులు గ్రామసభలో వస్తున్నాయి. రెవెన్యూ సంబంధిత సమస్యలపై దృష్టి సారించామని సంగం తహసీల్దారు సోమ్లానాయక్ సూచించారు. చెర్లోవంగల్లులో మంగళవారం జరిగిన గ్రామసభలో మాట్లాడుతూ... తొమ్మిది సమస్యలను తమ దృష్టికి తెచ్చారని, వాటిలో ఆధార్ సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించామన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన భూములను వారసులకు మార్చాలని, కొనుగోలు చేసిన అర్హులకు ఇవ్వాలని వినతులు వస్తున్నాయని చెప్పారు. చెర్లోవంగల్లులో రీసర్వే ప్రారంభమవుతుందని వినియోగించుకోవాలన్నారు. రఘురామయ్య, సర్వేయర్ రాజారావు, వీఆర్వో సునీల్, రాధాకృష్ణ హాజరయ్యారు. ● విడవలూరు మండలం దండిగుంట గాదెలదిన్నె సచివాలయంలో నిర్వహించిన గ్రామ సభలో నాలుగు వినతులు వచ్చాయని తహసీల్దారు చంద్రశేఖర్ తెలిపారు. ● కోవూరు మండలం గంగవరంలో నిర్వహించిన గ్రామసభలో భూ సమస్యలపై ఎనిమిది వినతులు వచ్చినట్లు తహసీల్దారు సుబ్బయ్య పేర్కొన్నారు. ● భూముల రీసర్వేపై అధికారులు పాతపాడులో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. రైతులందరూ తమ భూములకు సంబంధించి పత్రాలు సమర్పించి అధికారులకు సహకరించాలని కోరారు. వచ్చే నెలలో పాతపాడు, కోటితీర్థం, కాకివాయి, వావిలేరు గ్రామాల్లో భూముల సర్వే చేయనున్నట్లు వివరించారు.

చెర్లోవంగల్లులో గ్రామసభకు హాజరైన ప్రజలు

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

పొదలకూరు మండలం మొగళ్లూరు అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పిల్లలతో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. సిబ్బంది మాట్లాడుతూ చిన్నతనం నుంచే పిల్లల్లో మన సంస్కృతి, సంప్రదాయాలు, పండగలు వాటి ప్రత్యేకత తెలుసుకునేలా వారికి అర్థమయ్యేలా బొమ్మల రూపంలో గుర్తుపెట్టుకునేలా ఏర్పాటు చేసినట్లు వివరించారు. – న్యూస్‌టుడే, పొదలకూరు

యూరియా కోసం రైతుల ఆందోళన

ఏవో కార్యాలయం వద్ద నినాదాలు చేస్తున్న రైతులు

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: ఉన్నతాధికారులు యూరియా ఇవ్వమని చెప్పినా ఆదేశాలు లేవంటూ స్థానిక వ్యవసాయాధికారిణి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీపీఎం మండల కార్యదర్శి లక్ష్మయ్య ఆరోపించారు. మంగళవారం తోటపల్లిగూడూరులోని కామాక్షినగర్ రైతు సేవా కేంద్రం నుంచి మండల వ్యవసాయ కార్యాలయం వరకు రైతులు నిరసన ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ కార్యాలయానికి తాళాలు వేసి ఉండడంతో ఆందోళన చేపట్టారు. సీపీఎం నాయకులు మాట్లాడుతూ యూరియా పంపిణీపై జిల్లా వ్యవసాయశాఖ జేడీకి వినతి పత్రమివ్వగా ఏవోను సంప్రదిస్తే యూరియా పంపిణీ చేస్తారని చెప్పారన్నారు. కామాక్షినగర్‌లోని ఆర్ఎస్కే వద్దకెళ్తే తమకెలాంటి ఆదేశాలు లేవని యూరియా ఇవ్వలేమని తెల్చిచెప్పారు. మండల వ్యవసాయ కార్యాలయానికి వస్తే తాళాలు వేసుకొని వెళ్లిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఎం మండల కార్యదర్శి లక్ష్మయ్య, నాయకులు బండి శౌరి, మారుబోయిన రాజా, రాధయ్య, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

రాకపోకలకు అంతరాయం కలిగిస్తే చర్యలు

సంగం, న్యూస్‌టుడే: రహదారులపై ఆటోలను నిలిపివేసినా ఆపి రాకపోకలకు అంతరాయం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సంగం సీఐ శ్రీనివాసులురెడ్డి మంగళవారం సూచించారు. సంగం-పొదలకూరు రహదారిలో ఆటోవాలాలతో ఆయన మాట్లాడుతూ బస్టాండు కూడలిలో ఆటోల నిలిపివేత గురించి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయన్నారు. నిబంధనలకు అనుగుణంగా ప్రయాణికులను తీసుకెళ్లాలని, మితిమీరితే జరిమానా విధిస్తామన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.

ఎట్టకేలకు చెత్త తొలగించారు

కోవూరు, న్యూస్‌టుడే: కోవూరు మండలం పడుగుపాడు ప్రధాన రోడ్డు ద్వారా హోమ్స్‌కు వెళ్లే మార్గంలో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలు పంచాయతీ సిబ్బంది తొలగించి శుభ్రం చేశారు. చెత్త పేరుకుపోయి వ్యాధులు ప్రబలుతున్నాయని 'ఈనాడు'లో ఈ నెల 22న 'వ్యాధులు ప్రబలుతున్నా పట్టించుకోరా' శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు చెత్త తొలగించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

గౌరవ సీనియర్ సివిల్ జడ్జి ఆత్మకూరు వారి కోర్టులో

H.M.O.P.No: 15 / 2025

ఒంగోలు వెంకటరెడ్డి ..పిటిషనర్

Vs

గువ్వల ప్రతిభ ..రెస్పాండెంట్

R- **గువ్వల ప్రతిభ**
W/o **ఒంగోలు వెంకట రెడ్డి,**
D/o **చిన నరసారెడ్డి,** ఖాదర్‌పూర్ గ్రామము, మర్రిపాడు మండలము, SPSR నెల్లూరు జిల్లా.

పై కేసులో గౌరవ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తము తే: **06-01-2026**దిన వాయిదా వేసియున్నారు. కావున ఆ దినం మీరు ప్రత్యక్షముగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టు ముందు హాజరై మీ సమాధానమును దాఖలు పర్చుకోగలరు. అట్లుకాని యెడల పై కేసు మీకు పరోక్షముగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు : **షేక్ సుభాన్ బాషా,** M.A., L.L.B., పిటీషనర్ తరపు న్యాయవాది.

జిల్లాస్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం

విజేతలను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పొదలకూరు, న్యూస్‌టుడే: జిల్లా స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో పొదలకూరు మండలం అమ్మవారిపాళెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి ద్వితీయ స్థానం సాధించారు. దుత్తలూరులోని సీడ్స్ (సోషల్ ఎంపవర్‌మెంట్ అండ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ సొసైటీ) వారు ఆదివారం జిల్లాలోని 38 మండలాల పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. అమ్మవారిపాళెం పాఠశాలకు చెందిన వెంకటచరిత్, పెంచల కిషోర్, నవదీప్, ప్రియాంక, పెంచల చాణక్యలకు వ్యవస్థాపకులు చంద్రమౌళీశ్వర్‌రెడ్డి రూ.15000 నగదు, పతకాలు, బ్యాగులు, అందజేశారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించి మిఠాయిలు అందజేశారు.

విద్యార్థులకు సెలవు రోజుల్లోనూ భోజనం

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రత్యేక చర్యలు చేపట్టింది. మార్చిలో జరగనున్న పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా విద్యార్థులకు వంద రోజుల పాటు ప్రత్యేక తరగతులను పక్కాగా నిర్వహిస్తోంది. తాజాగా సెలవు రోజుల్లో సైతం తరగతులకు హాజరయ్యే వారికి మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆదివారం మధ్యాహ్న భోజనం అందించారు.

నియోజకవర్గాల వారీగా పాఠశాలలు, విద్యార్థుల వివరాలు..

● నియోజకవర్గం	● ఉన్నత పాఠశాలలు	● విద్యార్థులు
కోవూరు	39	5830
సర్వేపల్లి	37	5180
వెంకటగిరి	15	1950

● వంద రోజులు ప్రత్యేక తరగతుల ప్రణాళిక కొనసాగుతోంది. కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల్లో ఈనెల 6 నుంచి సెలవు రోజుల్లో ప్రారంభమయ్యాయి. ప్రతి రోజూ ఉదయం 8 నుంచి 9 వరకు, సాయంత్రం 4 నుంచి 5 వరకు మరో రెండు గంటలు అదనంగా నిర్వహిస్తున్నారు. సెలవు రోజుల్లో సైతం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు తరగతులు ఉండడంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. అనంతరం విద్యార్థులను ఇళ్లకు పంపుతారు. భోజనంలో కోడిగుడ్డు, పప్పుకూర వడ్డించారు.

మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు

● ఎంఈవో-2 శోభనాద్రి మాట్లాడుతూ... వంద రోజుల పాటు నిర్వహించనున్న తరగతులకు ప్రతి విద్యార్థి కచ్చితంగా వచ్చేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించామన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చేవారికి మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్దేశించిన మెనూ పక్కాగా అమలు చేయాలని పేర్కొన్నారు.

ఉత్తరక్రియలు

మా కోసం అహర్నిశలు శ్రమించి మా ఉన్నతికి కారకులైన మా ఇంటిదైవం **శ్రీ పుల్లా సుబ్బారెడ్డి** గారు తేది: 13-12-2025న స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ శ్రీ పుల్లా సుబ్బారెడ్డి గారు

కుమారుడు: పుల్లా కిషోర్ రెడ్డి, కోడలు: పుల్లా అనిత

మనుమళ్లు: యశ్వంత్, యోగిత్

పెద్దకర్మ: తేది: 25-12-2025న గురువారం ఉదయం పెద్దకర్మ ముత్తుకూరు, బి.సి.కాలనీలోని మా స్వగృహం నందు జరుగును. కావున బంధు, మిత్రులకు తెలియజేయడమైనది.

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

రాజమన్నార్ అలంకారంలో రంగనాథస్వామి

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు శ్రీ తల్పగిరి రంగనాథస్వామి ఆలయంలో పగల్‌పత్తు ఉత్సవాలు వేడుకగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీదేవి, భూదేవి సమేతంగా రంగనాథస్వామి రాజమన్నార్ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

వివాదాస్పదంగా మారిన ఫ్లెక్సీల తొలగింపు

నెల్లూరు(పొదలకూరురోడ్డు), న్యూస్‌టుడే: బీద రవిచంద్ర నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడిగా మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు మినీబైపాస్‌రోడ్డులో కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించడం వివాదాస్పదమైంది. కార్పొరేషన్ అధికారులు వీటిని తొలగించడంపై విమర్శలు వచ్చాయి. అధికార పార్టీకి చెందిన ఓ నేత కార్పొరేషన్ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి వాటిని తీయించారని పలువురు తెదేపా నేతలు తెలిపారు.

నగరంలో తొలగిస్తున్న ఫ్లెక్సీలు

విజ్ఞానంతో మెరిసి.. పోటీల్లో గెలిచి..

బహుమతులతో వీబీఆర్ హైస్కూల్ విద్యార్థులు.. ప్రతిభ చూపిన రత్నం ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని పలు హైస్కూళ్లలో మంగళవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు 'ప్రతిభ పాటవ పోటీలు' జరిగాయి. అందులో భాగంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. ధనలక్ష్మీపురంలోని వీబీఆర్ హైస్కూల్ విద్యార్థులు ఎం.నరేంద్ర ప్రథమ, జి.దేదీప్య ద్వితీయ, పి.హేమశ్రీ తృతీయ బహుమతులు సాధించగా.. పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులురెడ్డి ప్రిన్సిపల్ కె.మాధవి, పీఈటీ కృష్ణారావు బహుమతులు అందజేశారు. ● హరనాథపురంలోని రత్నం ఇంగ్లిష్ మీడియం హైస్కూలు విద్యార్థులు ఎ.తేజశ్రీ ప్రథమ, ఎస్‌కే అమ్రీన్ ద్వితీయ, బి.రామచంద్ర తృతీయ బహుమతులు సాధించారు. వీరికి ఆ పాఠశాల కరస్పాండెంట్ వేణుగోపాల్, ప్రిన్సిపల్ అమీన్, ఎ.శ్రీదేవి బహుమతులు ప్రదానం చేశారు.

సమస్యల లోగిళ్లు.. కన్నీళ్లు

గత వైకాపా పాలనలో ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో అయిదేళ్లు టిడ్కో ఇళ్లు నిరుపయోగంగా మారాయి. ఇక్కడ పూర్తిస్థాయిలో వసతులు సమకూరలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర పూర్తయినా సమస్యలు నేటికీ పరిష్కారానికి నోచుకోలేదు. నీటి పైపులైన్లు పగిలిపోవడం.. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతినడం వంటి సమస్యలతో పలు ఇళ్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. –న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

మూతపడిన దుకాణాలు

రాష్ట్రంలోనే మొదట నెల్లూరులోని వెంకటేశ్వరపురంలో టిడ్కో ఇళ్ల సముదాయాన్ని పూర్తి చేసి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభించారు. 4,800 గృహాలను అన్ని వసతులతో నిర్మించారు. నేడు పరిస్థితి చూస్తే పలు సమస్యలతో లబ్ధిదారులు నివాసాలు ఉండలేక అల్లాడిపోతున్నారు. గృహ సముదాయంలో పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, ఆసుపత్రి, మార్కెట్‌తో పాటు నిత్యావసర సరకుల దుకాణాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. అవేమీ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అంగన్‌వాడీ కేంద్రం లేక పిల్లలను ఇళ్లవద్దే ఉంచుకుంటున్నారు. ప్రాథమిక పాఠశాల కూడా లేదు. దీంతో పిల్లలు చదువులకు దూరమవుతున్నారు. ఇక్కడ పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. అదీ కార్యరూపం దాల్చలేదు. వెంకటేశ్వరపురంలోని పట్టణ ఆరోగ్య కేంద్రానికి వెళ్లాల్సిందే.

డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీటి నిల్వలు

ఏదీ రవాణా వసతి

ముఖ్యంగా రవాణా వసతి లేదు. నగరంలోకి వెళ్లాలంటే రెండు ఆటోలు మారాలి. అక్కడకు వెళ్లి రావడానికి ఒకరికి వంద రూపాయలు ఖర్చవుతోంది. అందుకే ఇక్కడి ఇళ్లల్లో చేరడానికి ముందుకు రావడం లేదు. దాంతో ఖాళీగా దర్శనమిస్తున్నాయి. సముదాయంలో పూర్తిస్థాయిలో జనం నివాసం ఉండక.. వ్యాపార దుకాణాలు మూతపడ్డాయి.

పోలీసుల రక్షణ లేక..: గంజాయి తాగే

టిడ్కో సముదాయాల్లో అరకొర వసతులు

వారు, మందుబాబులకు ఇళ్లు అడ్డాగా మారాయి. గతంలో ఇక్కడ గంజాయి మొక్కలు పెంచుతూ ఒకరిద్దరు దొరికారు. అంతేకాదు ఇక్కడి ఇళ్లల్లో అద్దెకు ఉండి వెళ్లిపోయేవారు కుళాయిలు, విద్యుత్తు సామగ్రి అపహరించి అమ్ముకున్న సంఘటనలు ఉన్నాయి. ఇళ్లలో నివాసాలు ఉన్న వారిపై మందుబాబులు దాడికి తెగబడుతున్నారు. అసభ్యంగా మాట్లాడుతున్నారంటూ మహిళలు కన్నీళ్లు పెడుతున్నారు.

పోలీసు రక్షణ లేక ఇవన్నీ జరుగుతున్నాయి. నగరపాలక సంస్థ అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యార్థులకు ముగ్గుల పోటీలు

విద్యార్థినికి బహుమతి అందిస్తున్న ఉపాధ్యాయులు

నెల్లూరు(విద్య): నెల్లూరు నగరం దర్గామిట్టలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని జ్యోతిర్మయి మాట్లాడుతూ విద్యార్థులు మన సంస్కృతి సంప్రదాయాలను పాటించాలని తెలిపారు. అనంతరం విజేత విద్యార్థినులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సరికొత్త ఆలోచనలతో నుడాకు గుర్తింపు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: నుడాకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేలా సరికొత్త ఆలోచనలతో, వినూత్నంగా పని చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. మంగళవారం నెల్లూరు వేదాయపాలెంలోని కార్యాలయంలో నుడా అథారిటీ సమావేశాన్ని నిర్వహించారు. అజెండాలోని పలు అంశాలపై కమిటీ సభ్యులు చర్చించి ఆమోదం తెలిపారు. నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ చిరకాలం నిలిచిపోయే అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. సమావేశంలో జేసీ, నుడా వైస్‌ఛైర్మన్ మొగిలి వెంకటేశ్వర్లు, కార్యదర్శి అల్లంపాటి పెంచలరెడ్డి, ప్లానింగ్ అధికారులు హిమబిందు కాలేషా, ఏవోలు హేమలత, ఈశ్వర్‌రాజు, ఈఈ చంద్రయ్య, విద్యుత్తుశాఖ ఎస్‌ఈ రాఘవేంద్రం, టూరిజం అధికారిణి ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

నివాస స్థలాల సమస్యకు పరిష్కారం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: సాంకేతిక లోపం వల్ల నెల్లూరురూరల్ నియోజకవర్గం 38వ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో నివాస స్థలాలు దేవాదాయశాఖకు చెందినట్లు ఆన్‌లైన్‌లో చూపుతోంది. ఈ కారణంగా పలువురికి రిజిస్ట్రేషన్లు కాక ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి దృష్టికి తీసుకురావడంతో దేవాదాయశాఖ అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. 22-ఎ కింద నుంచి వాటిని తొలగించి ప్రొసీడింగ్స్‌ను పంపిణీ చేశారు. దీంతో స్థానికులు మంగళవారం కార్యాలయంలో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, భానుశ్రీ పాల్గొన్నారు.

రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని సత్కరిస్తున్న 38వ డివిజన్ వాసులు

రూ.6.35 కోట్లతో అభివృద్ధి

నెల్లూరు(పొదలకూరురోడ్డు): కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 23వ డివిజన్‌లో రూ.6.35 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం 23వ డివిజన్ పడారుపల్లిలోని శ్మశాన వాటికను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి కనపర్తి గంగాధర్, కార్పొరేటర్ శ్రీనివాసులురెడ్డి, నాయకులు పుల్లారెడ్డి, సుధాకర్‌రెడ్డి, మధు పాల్గొన్నారు.

సామాజిక భద్రతా పథకాల్లో చేరితే ప్రయోజనం

బీమా క్లెయిమ్‌లను లబ్ధిదారులకు అందజేస్తున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఆర్‌ఎం మోహన్‌రెడ్డి తదితరులు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: సామాజిక భద్రతా పథకాల్లో చేరితే ఎంతో ప్రయోజనం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఆర్‌ఎం మోహన్‌రెడ్డి అన్నారు. ఆ బ్యాంకు నెల్లూరు ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో అధికారుల సమీక్షా సమావేశం నగరంలోని జడ్పీ సమావేశ మందిరంలో మంగళవారం జరిగింది. బ్యాంకు ద్వారా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన(పీఎంజేజేబీవై) పథకం పొంది మరణించిన ఖాతాదారుల ఒక్కొక్క కుటుంబానికి రూ.2లక్షల చొప్పున మొత్తం నాలుగు కుటుంబాలకు రూ.8లక్షల బీమా క్లెయిమ్‌లు అందజేశారు. ఏపీజీబీ చీఫ్ మేనేజర్ సి.ఆంజనేయులు, సీనియర్ మేనేజర్ పి.బాలాజీ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌కు స్పందన

నెల్లూరు(నగరపాలకసంస్థ): ప్రజా సమస్యలు తెలుసుకుని తక్షణమే పరిష్కారమార్గం చూపేందుకు ప్రజా దర్బార్ సహాయ పడుతుందని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ తెలిపారు. మంత్రి నారాయణ సూచనల మేరకు మంగళవారం నగరంలోని 3, 10, 39, 48 డివిజన్లలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రజలు అందించిన 326 అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు తాళ్లపాక అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

చోదకా.. జరభద్రం

నెల్లూరు కనకమహల్ సెంటర్ వద్ద ప్రధాన రోడ్డు అధ్వానంగా తయారైంది. రహదారి మధ్యలో గుంతగా మారడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రధాన రోడ్డు కావడంతో నిత్యం వేలాది వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. ఆదమరిస్తే వాహనదారులు అదుపు తప్పి గాయాల పాలవుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు (మార్కెట్ సెంటర్)

కార్యాలయం.. అపరిశుభ్రతకు నిలయం

రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్‌లో భాగంగా అన్ని కార్యాలయాలు, పరిసరాల్లో స్వచ్ఛత పాటించేలా పలు కార్యక్రమాలు చేపడుతున్నా.. నగరంలోని డీఈవో కార్యాలయంలో అపరిశుభ్రత నెలకొంది. ఇక్కడ భారీగా చెత్త, ఎండిన చెట్లకొమ్మలు గుట్టలుగా నిల్వ ఉంచారు. దీనివల్ల కార్యాలయ గదుల్లోకి పాములు, విషపురుగులు వస్తున్నాయని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(ఏసీ నగర్)

అప్పుడే కాలిపోయాయ్!

పొదలకూరురోడ్డును అందంగా తీర్చిదిద్దారు. రోడ్డును వెడల్పు చేయడంతో పాటు మధ్యలో డివైడర్‌ను నిర్మించి రంగురంగుల పూలమొక్కలు పెంచారు. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో అందంగా తయారైంది. కానీ నాసిరకం లైట్ల కారణంగా డైకస్‌రోడ్డు సెంటరు నుంచి బట్వాడిపాలెం వరకు దాదాపు 30 లైట్లు వరకు కాలిపోయాయి. అక్కడక్కడ ఒక్కొక్కటి వెలుగుతోంది.

– న్యూస్‌టుడే, నెల్లూరు(పొదలకూరురోడ్డు)

అభివృద్ధి పేరుతో ధ్వంసం

లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన సిమెంటు రోడ్లను.. అభివృద్ధి పనుల పేరుతో ధ్వంసం చేస్తున్నారు. రెండేళ్లు కూడా కాకుండానే జేసీబీలతో తవ్వేశారు. మూలాపేట అలంకార్ సెంటరులో తాగునీటి పైపులైను పనుల కోసం రోడ్డు పగులగొట్టారు. యథాప్రకారం మరమ్మతులు చేపట్టాల్సి ఉండగా.. శిథిలాలతో పూడ్చేస్తున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు(పొదలకూరురోడ్డు)

పీవీ విగ్రహం ఏర్పాటుకు కృషి

పీవీ నరసింహారావు చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నుడా ఛైర్మన్

నెల్లూరు (మార్కెట్ సెంటర్): నెల్లూరు నగరంలో పీవీ నరసింహారావు విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా నగరంలోని బాలాజీనగర్‌లో మంగళవారం ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఉచ్చి భువనేశ్వర ప్రసాద్, పీవీ అభిమానులు పాల్గొన్నారు.

పోలీసు క్వార్టర్స్‌లో తనిఖీలు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: పోలీస్ క్వార్టర్స్‌లో గంజాయి బ్యాచ్ అకృత్యాలు అంటూ స్థానిక డివిజన్ వైసీపీ ఇన్‌ఛార్జి బాబీ భగత్ చేసిన ఆరోపణలు అవాస్తవమని ఏఆర్ డీఎస్పీ చంద్రమోహన్ స్పష్టం చేశారు. చిన్నబజారు ఇన్‌స్పెక్టర్ చిట్టెం కోటేశ్వర రావుతో కలిసి మంగళవారం పోలీసు క్వార్టర్స్‌ను పరిశీలించారు. ఇక్కడ అలాంటి పరిస్థితి లేదన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
నెల్లూరు, గ్రామీణం
80085 50332
80085 74001

సమస్య: గుప్తాపార్కు కంసాలివీధిలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. గుంపులుగా చేరి ప్రజలపై దాడులు చేస్తున్నాయి. రాత్రిపూట ఒంటరిగా రావాలంటే భయమేస్తోంది. – సతీష్

సమాధానం: కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, నగరపాలక సంస్థ వెటర్నరీ అధికారి

? గాంధీనగర్‌లో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. – పర్వీన్, స్థానికురాలు

? నగరంలోని బాలాజీనగర్ 14వ డివిజన్ నిర్మల నగర్‌లో కాలువలు పూడికతో నిండిపోయాయి. మురుగు ముందుకు కదలడం లేదు. ఇబ్బంది పడుతున్నాం. – రమేష్, స్థానికుడు

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం.
– డాక్టర్ కనకాద్రి, ఆరోగ్యాధికారి

? స్టోన్‌హౌస్‌పేట ఉడ్‌హౌస్‌పేట - ప్రకాష్‌నగర్‌ల మధ్య ప్రధాన మార్గంలో పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు.– లక్ష్మి, స్థానికురాలు

✓ విద్యుద్దీపాలను ఏర్పాటు చేస్తాం.
– ముజాహిద్దీన్, నగరపాలక సంస్థ డీఈ

– న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్, స్టోన్‌హౌస్‌పేట)

పన్నులు చెల్లించని వారిపై చర్యలు

నెల్లూరు(నగరపాలకసంస్థ): నగరపాలకసంస్థకు రూ.11 కోట్లకు సంబంధించి బకాయిదారులకు 1868 నోటీసులు జాతీయ అదాలత్ ద్వారా పంపించగా అందులో పది శాతం రూ.కోటి మాత్రమే వసూలయ్యాయని, మిగిలిన నోటీసులు అందుకుని చెల్లించని వారిపై తక్షణమే చర్యలు చేపట్టాలని కమిషనర్ వైవో నందన్ ఆర్వోలు, ఆర్ఐలను ఆదేశించారు. మంగళవారంకార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో రెవెన్యూ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కుళాయి పన్నులకు సంబంధించి రూ.35 లక్షలు వసూలయ్యాయని, కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. **నెల్లూరు(పొదలకూరురోడ్డు):** స్మార్ట్ స్ట్రీట్‌బజార్ ప్రాంగణంలో నిర్మిస్తున్న ప్రజా మరుగుదొడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ ఆదేశించారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

నెల్లూరు(నగరపాలకసంస్థ): ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నగర నియోజకవర్గం 117 పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి విలువైన సూచనలు ఆహ్వానిస్తున్నట్లు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, కమిషనర్ వైవో నందన్ తెలిపారు. మంగళవారం నగరపాలకసంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు.

కాంగ్రెస్ నాయకుల ఆందోళన

నెల్లూరు(మార్కెట్ సెంటర్): మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్పును ఖండిస్తూ మంగళవారం నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ వద్ద కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేపట్టారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్, నాయకులు సుధీర్, ఇర్ఫాన్, హనీఫ్, సుజాత, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

నెల్లూరు(మార్కెట్ సెంటర్): నెల్లూరు నగరం ప్రగతినగర్‌లో మంగళవారం ప్రీక్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బాల సుధాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేసి, అన్నదానం చేశారు. **నెల్లూరు (వేదాయపాలెం):** చిన్నబజారు పోలీసు స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ చిట్టెం కోటేశ్వర రావు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఎస్సై అయ్యప్ప, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నెల్లూరు(ఏసీ నగర్): నగరంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో ఆ కళాశాల హాబీ క్లబ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు నిర్వహించారు.

దుస్తుల పంపిణీ

నెల్లూరు(పొదలకూరురోడ్డు): నెల్లూరులోని తెదేపా జిల్లా కార్యాలయంలో వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, ఏపీ ఇన్లాండ్ వాటర్ వేస్ట్ అథారిటీస్ ఛైర్మన్ జడ్.శివప్రసాద్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రార్థనలు నిర్వహించి పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేశారు.

సీనియర్ న్యాయవాది సుబ్బరామయ్య మృతి

నెల్లూరు(లీగల్), న్యూస్‌టుడే: నెల్లూరు బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్ న్యాయవాది ములుముడి సుబ్బరామయ్య మంగళవారం మృతి చెందారు. 50 సంవత్సరాలుగా నెల్లూరులో న్యాయవాదిగా సివిల్ కేసులు వాదించడంలో పేరు సంపాదించారు. నగరంలోని స్టోన్‌హౌస్‌పేట స్వగృహంలో ఆయన భౌతికకాయాన్ని పలువురు న్యాయవాదులు సందర్శించి నివాళులర్పించారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు, బార్ అసోసియేషన్ నాయకులు సంతాపం ప్రకటించారు.

నగరంలో మద్యం విక్రేతల అరెస్టు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: నెల్లూరు సీఆర్‌పీ డొంక ప్రాంతానికి చెందిన లక్ష్మణ్ కుమార్ గతంలో ఓ దుకాణంలో పనిచేశారు. అతని అవసరాలకు సరిపడా నగదు రాకపోవడంతో వివిధ మద్యం దుకాణాల్లో మద్యం కొనుగోలు చేసి ఏసీ కూరగాయల మార్కెట్ సమీపంలో విక్రయిస్తున్నాడు. మంగళవారం తెల్లవారు జామున ఓ బార్ సమీపంలోని ఆటోస్టాండు వద్ద మద్యం విక్రయిస్తుండగా చిన్నబజారు పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 18 మద్యం సీసాలు, అయిదు బీర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు.

సేవలు విస్తృతం చేయాలి

నెల్లూరు(పొదలకూరురోడ్డు), న్యూస్‌టుడే: జిల్లాలో సాల్వేషన్ ఆర్మీ సేవలు విస్తృతం చేసి పేదలకు మరింతగా అందించాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. మంగళవారం దర్గామిట్టలోని డీహెచ్‌క్యూ ప్రాంగణంలో సాల్వేషన్ ఆర్మీ తరఫున పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సాల్వేషన్ ఆర్మీ డివిజనల్ కమాండ్ డి.జోసెఫ్, సుశీలమ్మ, జయకుమార్, రత్నం, ప్రశాంత్‌కుమార్, జ్యోతి, టి.బాలసుధాకర్, విజయకుమార్, భారతి తదితరులు పాల్గొన్నారు.

సుందరకాండను ఆచరిస్తే జీవితం ఆనందం

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: సుందరకాండను అర్థం చేసుకుని ఆచరిస్తే జీవితం ఆనందదాయకంగా ఉంటుందని గిరిజన సంక్షేమ శాఖ విశ్రాంత ఉప సంచాలకులు వరప్రసాద్ అన్నారు. నెల్లూరు టౌన్‌హాల్ వర్ధమాన సమాజం రీడింగ్ రూంలో మంగళవారం చేతన సంగీత, సాహిత్య, సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో నిస్వార్థం, నిర్భయత్వం అనే అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది. విశ్రాంత ఏఆర్ ఏఎస్పీ శ్రీనివాసరావు, ప్రపంచ తెలుగు సమాఖ్య రీజినల్ కోఆర్డినేటర్ బలరామయ్యనాయుడు, బాలభవన్ డైరెక్టర్ సుభద్రాదేవి, శ్రీలక్ష్మి, చేతన కార్యవర్గ సభ్యులు సుబ్బారాయుడు, బుజ్జయ్య, విశ్వనాథం ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో అతిథిని సత్కరిస్తున్న నిర్వాహకులు

ప్రమాదంలో భారత రాజ్యాంగం

నెల్లూరు (విద్య): ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ కార్యాలయంలో జిల్లా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంకుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ, రాజ్యాంగ స్వతంత్ర సంస్థలను తమ జేబు సంస్థలుగా మార్చుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విశిష్ట రకం వేరుసెనగ విత్తనాల పంపిణీ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: నెల్లూరు కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో జాతీయ ఆహార భద్రతా మిషన్‌లో కంచెరపాలెం గ్రామ రైతులకు విశిష్ట రకం వేరుసెనగ విత్తనాలు పంపిణీ జరిగింది. కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ జి.లలిత శివజ్యోతి, సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ డి.విజయ్‌కుమార్ నాయక్, పలువురు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

కోవూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

E.P. No. 25 / 2023

O.S.No. 302/ 2019

మన్నేపల్లి విజయమ్మ ..D.Hr.

Vs

చెరుకూరు నగేష్ ..J.Dr.

O. 21 R. 46 Notice

J.Dr. సాకిన్

Cherukuru Nagesh,
S/o. Ramakrishna Rao,
Mechanic, Vijaya Dairy Milk,
Venkateswara Puram (V),
Nellore Rural (M),
SPSR Nellore District.

పై నెంబరు E.P.లోని Decree Holder తన బాకీని రాబట్టుకొనుటకై J.Dr.కు సంబంధించిన జప్తు చేయబడిన Leave salary amountను send for చేయమని E.P. దాఖలు చేసియున్నందున మీకు నోటీసు నిమిత్తం తేది **30-12-2025**కి వాయిదా వేసియున్నారు. ఆదినం మీరు స్వయంగా కానీ, వకీలు ద్వారా కానీ పై కోర్టుకు ఉదయం 10.30 ని॥లకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకునేది. లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానించెదరు.

పి.సునీల్‌కుమార్
D.Hr., వకీలు.

సమస్యలే సమస్తం.. తీరక నిస్తేజం

న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

నెల్లూరు వెంకటేశ్వరపురం సమీపంలోని గాంధీ గిరిజన కాలనీ సమస్యలకు నిలయంగా మారింది. కాలనీ దగ్గర పెట్రోల్ బంకు దిగువ ప్రాంతం దారుణంగా ఉంది. రోడ్లు అస్తవ్యస్తంగా ఉండగా, సరైన డ్రైనేజీ సౌకర్యం లేదు. దశాబ్దాల కాలంగా ప్రజలు నివాసం ఉంటున్నా కనీస మౌలిక సౌకర్యాలు కొరవడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెన్నా నదికి వరద వస్తే ఈ ప్రాంతం ముంపునకు గురవుతోంది. ఎక్కువగా పేద, మధ్య తరగతి ప్రజలే ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. రోడ్లు మట్టి, రాళ్లతో నిండి ఉండటంతో రాకపోకలు సాగించలేని పరిస్థితి నెలకొంది. వర్షాకాలం బురదమయంగా మారుతుండటంతో రహదారిపై నడవాలంటే అవస్థలు పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు. ద్విచక్రవాహనాలు అదుపుతప్పి పడిపోతుండగా.. నడిస్తే రాళ్లు గుచ్చుకుంటున్నాయని వాపోతున్నారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి పక్క నుంచి ఈ ప్రాంతానికి వెళ్లే రోడ్డు ఎత్తు పల్లాలుగా ఉండటంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. సక్రమంగా కాలువలు కూడా నిర్మించలేదు.

కాలనీలో రహదారి దుస్థితి

నీటి కష్టాలు : పెన్నా నది పక్కనే ఉన్నా నీటి కష్టాలు తప్పడం లేదు. కుళాయిల్లో ఒక్కపూటే నీరు వదులుతున్నా అవి కూడా మురికిగా వస్తున్నాయి. కలుషిత నీరు తాగలేక స్థానికులు క్యాన్ నీటిపైనే ఆధారపడుతున్నారు. రాజీవ్‌గాంధీ కాలనీలో వీధిలైట్లు సక్రమంగా వెలగకపోవడంతో అంధకారం నెలకొంది. రైల్వే ట్రాక్, వెంకటేశ్వరపురం ప్రధాన రోడ్డు మధ్యలో ఉండే పెట్రోల్ బంకు దిగువ ప్రాంతంలో నివాసం ఉండేవారికి మరో ప్రాంతంలో స్థలాలు కేటాయిస్తామని గతంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రకటించినా కార్యరూపం దాల్చలేదు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

సేవా కార్యక్రమాలతో గుర్తింపు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు వాకర్స్ క్లబ్ నిర్వహించిన వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలకు ఉత్తమ మెడికల్ అవార్డు వచ్చిందని వాకర్స్ ఎలెక్ట్ గవర్నర్ బలరామయ్యనాయుడు చెప్పారు. వైజాగ్‌లో ఈ నెల 20, 21 తేదీల్లో జరిగిన వాకర్ ఇంటర్నేషనల్ కార్నివాల్‌లో అవార్డు అందించారని తెలిపారు. ఈ సందర్భంగా నెల్లూరు వాకర్స్ క్లబ్‌లో మంగళవారం అభినందన సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను గుర్తించి అవార్డు ఇవ్వడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు శింగంశెట్టి మురళీమోహన్‌రావు, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, కోశాధికారి హరనాథరెడ్డి, గౌరవాధ్యక్షుడు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అవార్డుతో వాకర్స్ క్లబ్ నాయకులు

జనరల్ నోటీసు

నా క్లయింట్ శ్రీ షేక్ ఖాదర్ బాష S/o షేక్ ఇమామ్ సాహెబ్, మాగుంట లేఅవుట్, నెల్లూరు అనువారి అనుమతి మేరకు యావన్మందికి తెలియజేయడం ఏమనగా! నా క్లయింట్ ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిని **పడుచూరి వెంకట సత్యనారాయణ,** తండ్రి **పడుచూరి సూర్యనారాయణ,** శంకరన్ కాలనీ, అయ్యప్పగుడి సెంటర్, నెల్లూరు అనువారి నుండి కొనుగోలు చేయుటకు నిర్ణయించుకున్నారు. సదరు వారలు ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిని **వేలిరెడ్డి గురునాథ్ రెడ్డి,** తండ్రి **వేలిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి** వద్ద నుండి రిజిస్టర్డ్ విక్రయపత్రం తేది: 20.08.2025, డాక్యుమెంట్ నెంబర్ 3334/2025 కొనుగోలు చేసినారని, సదరు **వేలిరెడ్డి గురునాథ్ రెడ్డి** షెడ్యూల్ దాఖలా ఆస్తిని **షేక్ షకీలా బేగం, షేక్ అబ్దుల్ హసీబ్, షేక్ హసీమ్** అనువారల నుండి రిజిస్టర్డ్ విక్రయపత్రం తేది: 22.04.2019, డాక్యుమెంట్ నెంబర్ 929/2019 కొనుగోలు చేసినారని, సదరు **షేక్ షకీలా బేగం భర్త షేక్ అబ్దుల్ హఫీజ్ మరియు షేక్ అబ్దుల్ హసీబ్, షేక్ హసీమ్ గార్ల తండ్రిగారైన షేక్ అబ్దుల్ హఫీజ్ గారు** ఈ షెడ్యూలు దాఖలు దాఖలా ఆస్తిని **శివునిగుంట మునిశేఖర్,** తండ్రి **లేట్ మునిస్వామి ఆచారి** వద్ద నుండి రిజిస్టర్డ్ విక్రయపత్రం తేది: 11.03.2010, డాక్యుమెంట్ నెంబర్ 712/2010 కొనుగోలు చేసినారని, సదరు **శివునిగుంట మునిశేఖర్** గారికి షెడ్యూల్ దాఖలా ఆస్తి వారి తండ్రిగారి తదనంతరం వారి కుటుంబ సభ్యుల నుండి రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ పత్రం తేది : 31.05.2005, డాక్యుమెంట్ నెంబర్ 7654/2005, సదరు సెటిల్‌మెంట్ పత్రమునకు సరియగు సవరణ పత్రం తేది: 06.05.2011, డాక్యుమెంట్ నెంబరు : 2854/2011 ద్వారా సంక్రమించినదని, సదరు **శివునిగుంట మునిశేఖర్** గారి తండ్రిగారైన **శివునిగుంట మునెయ్య** ఆచారి గారు, షెడ్యూల్ దాఖలా ఆస్తిని మహావీర్ రియల్ ఎస్టేట్స్, నెల్లూరు, రెప్రెజెంటెడ్ బై మేనేజింగ్ పార్టనర్ : శ్రీ **బొమ్మిశెట్టి సత్యనారాయణ,** పార్టనర్ : **తాళ్లూరు నరసింహం,** వీరివల్ల జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఏజెంట్: 1వ వారు శ్రీ **బొమ్మిశెట్టి సత్యనారాయణ** అనువారల నుండి రిజిస్టర్డ్ విక్రయపత్రం తేది : 23.04.1996, డాక్యుమెంట్ నెంబర్ 2536/1996 ద్వారా కొనుగోలు చేసినారని చెప్పుచున్నారు. మరియు ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిపై ఎటువంటి పరాధీనములు, ఆడుమానములు, వ్యవహారములు, క్లెయిమ్‌లు, లీజులు, జప్తులు, అగ్రిమెంట్లు లేవని చెప్పుచున్నారు. కావున ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికేని ఎటువంటి ఆక్షేపణలు ఉన్న ఈ పత్రికా ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజులలోగా ఈ క్రింది అడ్రస్సుకు లిఖితపూర్వకముగా సరియగు ఆధారములతో తెలుపుకొనవలెను. తదుపరి వచ్చు ఆక్షేపణలు నా క్లయింట్‌ని బద్ధగించవు.

ఆస్తి షెడ్యూలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రి॥ డి॥ యిలాకా బుజబుజనెల్లూరు స॥రి॥లో చేరిన, వెంకటాచలం మండలం, కాకుటూరు రెవెన్యూలో చేరిన, కాకుటూరు గ్రామ పంచాయతీలో చేరిన, చెముడుగుంట మజరా కాకుటూరు గ్రామములోని యల్.పి.యమ్.నెం. 1293 రుకు సరియగు సర్వే నెం. 414/ఎ4 & 414/ఎ3 ర్ల భూమి లే-అవుట్ చేయబడి అప్రూవ్డ్ కాబడిన ప్లాను దాఖలా ప్లాట్లలో నెం. 859 రు ప్లాటు విస్తీర్ణం 33 అంకణములా 24 చదరపు అడుగులు లేక 266.66 చదరపు గజములు స్థలమునకు హద్దులు. **తూర్పు:** నెం. 804 రు ప్లాటు, **దక్షిణం:** నెం. 860 రు ప్లాటు, **పడమర:** లే-అవుట్ రోడ్డు, **ఉత్తరం :** నెం. 858 రు ప్లాటు.

పెనుబాక గంగాధర రెడ్డి, B.Com., B.L.,
అడ్వకేట్, రమేష్‌రెడ్డినగర్, నెల్లూరు-3, సెల్ : 98493 49333

(c) eenadu

అంత చేసి.. ఇంతేనా తేల్చింది!

ఈనాడు, పుట్టపర్తి, అనంత నేర వార్తలు, హిందపూరం, న్యూస్‌టుడే: చిలమత్తూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై నవంబరు 5, 6 తేదీల్లో ఏసీబీ అధికారులు దాడులు చేశారు. సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్‌బాబుతోపాటు మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న ప్రైవేటు వ్యక్తి తలారి సోమశేఖర్‌పై అనుమానాలు రావడంతో రాత్రంతా విచారణ చేశారు. కొన్ని దస్త్రాలు సైతం పట్టుకెళ్లారు. సోమశేఖర్ ఫోన్‌పే ద్వారా పెద్దఎత్తున లావాదేవీలు జరిగాయని గుర్తించినట్లు ప్రచారం జరిగింది.

చిలమత్తూరులోని సోమశేఖర్ ఇంట్లో దస్త్రాలు పరిశీలిస్తున్న ఆనిశా సీఐ జయమ్మ, అధికారులు

గంటలపాటు విచారణ చేసినా.. నాడు పట్టుబడిన మొత్తం రూ.4 వేలే. ఆ తర్వాత ఏసీబీ అధికారులు సబ్ రిజిస్ట్రార్, ప్రైవేట్ వ్యక్తి వ్యవహారంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారి సూచన మేరకు కేసు నమోదు చేశారు.

రెండోసారీ.. అంతే

ఈ ఇద్దరు వ్యక్తుల ఇళ్లలో సోదాలు చేసేందుకు అనుమతి కోసం కోర్టుకెళ్లి సెర్చ్ వారెంట్లు తీసుకొచ్చారు. ఈ మేరకు మంగళవారం చిలమత్తూరులో సోమశేఖర్, అనంతపురంలో ప్రసాద్‌బాబు ఇళ్లల్లో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సోదాలు నిర్వహించినా.. రూ.47 వేలు మాత్రమే దొరికింది. అలాంటప్పుడు ఇంతమంది అధికారులు, సిబ్బంది రెండు దఫాల్లో మూడ్రోజులపాటు సోదాలు చేసినా.. ఏదీ తేల్చలేకపోవడంపై విమర్శలొస్తున్నాయి. మొదటిసారి తనిఖీలు చేసిన తర్వాత రెండోసారి చేయడానికి మధ్య 45 రోజుల సమయం ఉంది. ఇంత సమయం దొరికితే ఎవరైనా.. సర్దుకోకుండా ఉంటారా? అన్న అనుమానాలు కలుగుతున్నాయి. మరి సర్దుకోవడానికి ఇంత సమయం లభిస్తే వారు ఊరికే ఉంటారా? అన్న ప్రశ్న తలెత్తుతోంది. అంత చేసి.. ఇంతేనా తేల్చింది అని ప్రజలు పెదవి విరుస్తున్నారు.

★ ఈ విషయంపై ఏసీబీ డీఎస్పీ ప్రసాద్‌రెడ్డిని వివరణ కోరగా.. నవంబరులో సర్‌ప్రైజ్ దాడులు చేశామని, నాడు అనుమానం రావడంతో ప్రస్తుతం ఇళ్లల్లో సోదాలు చేసినట్లు తెలిపారు. చట్టపరంగా అనుమతులు తీసుకున్న తర్వాతే సోదాలు నిర్వహించాల్సి రావడంతోనే గడువు వచ్చిందని వివరించారు.

అనంత క్రికెటోత్సాహం

ఓ వైపు పరుగుల ప్రవాహం..మరోవైపు కుప్పకూలుతున్న వికెట్లు.. వెరసి పోటాపోటీగా తలపడుతున్న యువ క్రికెట్‌జట్లు. ఇందుకు అనంత క్రీడా గ్రామం వేదికైంది. 'వనిక్ భారత్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్' సమర్పణలో ఈనాడు క్రికెట్ లీగ్ పోటీలు సందడిగా సాగుతున్నాయి. మంగళవారం పలు జట్లు క్వార్టర్, సెమీ ఫైనల్స్‌కు చేరాయి. – న్యూస్‌టుడే, అనంత క్రీడలు

వివరాలు 6లో..

బోగస్ జనన ధ్రువపత్రాల పరంపర

➤ మూడురోజుల్లో 2,555 జారీ ➤ ఆగని దందా

ఈనాడు, పుట్టపర్తి: శ్రీసత్యసాయి జిల్లాలో బోగస్ జనన ధ్రువపత్రాలజారీ కొనసాగుతోంది. అగళి మండలం కొమరేపల్లి పంచాయతీలో 3,892 బోగస్ పత్రాలు జారీ అయినట్లు ఈనెల 2న బయటపడింది. పదిహేను రోజులు గడవకముందే బత్తలపల్లి మండలం పోట్లమర్రి పంచాయతీ నుంచి 41 రోజుల్లో 1,982 పత్రాలు జారీ అయ్యాయి. ఇంత జరుగుతున్నా.. మళ్లీ అగళి మండలం రామనపల్లి పంచాయతీ నుంచి మూడ్రోజుల్లోనే 2,555 ధ్రువపత్రాలు జారీ కావడం సంచలనంగా మారింది. మంగళవారం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. జిల్లాలో వరుస ఉదంతాలు జరుగుతున్నా పంచాయతీ అధికారులు మేల్కొన్నట్లు కనిపించడం లేదు. సైబర్ నేరగాళ్లు గ్రామ సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్స్ ఐడీలను హ్యాక్ చేసి దుర్వినియోగానికి పాల్పడి ఉంటారని ఉన్నతాధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు సమాచారం. రెండు వరుస ఘటనలతోపాటు మరిన్ని పంచాయతీల్లోనూ ఇదే పరిస్థితి ఉండటంపై 'ఈనాడు' వరుస కథనాలు ప్రచురించింది. దీనిపై వైద్య, ఆరోగ్యశాఖ జనన, మరణాల నమోదు విభాగం స్టాటిస్టికల్ అధికారి కళాధర్ ఆధ్వర్యంలో ఓ బృందం విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదించింది. జనన మరణాల నమోదు విభాగం ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బోగస్ పత్రాలన్నిటినీ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అనుమానాలున్న 14 జిల్లాల అధికారులను అప్రమత్తం చేశారు.

సమగ్ర విచారణ జరిగితేనే..

మహారాష్ట్రలోని యవత్మాల్ జిల్లా శేందూర్‌సనీ గ్రామ పంచాయతీలో మూడు నెలల్లోనే 27 వేల జననాలు నమోదైనట్లు ఇటీవల వెలుగు చూసింది. కేవలం 1,500 జనాభా ఉన్న గ్రామంలో అన్ని జననాలు నమోదు కావడంపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. అందునా.. ఒకే వర్గానికి చెందినవారి పేర్లమీదే అత్యధికంగా జారీ అయినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అక్రమ వలసదారులు స్థానిక, ఓటరు నమోదు కోసం పెద్దఎత్తున దుర్వినియోగం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై సమగ్ర విచారణ చేయాల్సిన అవసరం ఉంది.

★ ఈ విషయంపై జనన, మరణాల నమోదు విభాగం రాష్ట్ర డిప్యూటీ చీఫ్ రిజిస్ట్రార్ శ్రీనివాసరావును వివరణ కోరగా.. ఈ వ్యవహారంపై ఎప్పటికప్పుడు విచారణ చేస్తూ.. బోగస్ పత్రాల రద్దుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేశామని, కారణాలు విచారణలో వెలుగుచూసే అవకాశం ఉందన్నారు.

ఏళ్ల తరబడి ఒకే పాస్‌వర్డుతో..

పంచాయతీ కార్యదర్శులు తమ గ్రామ సచివాలయానికి సంబంధించిన లాగిన్, పాస్‌వర్డులను తప్పనిసరిగా క్రియేట్ చేసుకోవాలి. కొమరేపల్లి, పోట్లమర్రి, రామనపల్లి పంచాయతీలు 2020లో కొత్తగా ఏర్పడ్డాయి. నాటి నుంచి ఆ గ్రామాల కార్యదర్శులు లాగిన్ ఐడీ, పాస్‌వర్డులు క్రియేట్ చేసుకోలేదు. వారి పాత పంచాయతీ నుంచే కొనసాగించారు. మిగతా వారూ.. ఏళ్ల తరబడి వారి పేరుపక్కన 1234 ఉండేలా.. సాధారణ పాస్‌వర్డులను కొనసాగించడం.. ఒకరికొకరు షేర్ చేసుకోవడంతో వాటిని హ్యాక్ చేయడం అక్రమార్కులకు సులువైంది. ఈనేపథ్యంలో జిల్లాలోని 582 కేంద్రాల్లో నమోదు ప్రక్రియను ప్రక్షాళన చేయాలని.. లాగిన్ ఐడీ, పాస్‌వర్డులను రద్దు చేసి కొత్తవి సృష్టించాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశించారు.

తోలుబొమ్మల కళకు జాతీయ గౌరవం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: భారతీయ ప్రాచీన సంప్రదాయ తోలుబొమ్మల కళకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం జిల్లాకే గర్వకారణం అని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అన్నారు.

శివమ్మకు జ్ఞాపిక అందజేస్తున్న కలెక్టర్

నిమ్మలకుంటకు చెందిన తోలుబొమ్మల కళాకారిణి శివమ్మ 9న దిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా శిల్ప గురు అవార్డు అందుకున్న సందర్భంగా ఆయన మంగళవారం కలెక్టరేట్‌లో ఆమెను ఘనంగా సత్కరించి అభినందించారు. తోలుబొమ్మ ఆమె రూపొందించిన విష్ణుచరితం, విశ్వరూప హనుమాన్ అంశాలకు అవార్డు వరించిన విషయం తెలిసిందేన్నారు. సంప్రదాయ కళల పునరుద్ధరణకు ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

గుంతకల్లు నుంచి మార్కాపురానికి కొత్త రైలు

గుంతకల్లు, న్యూస్‌టుడే: గుంతకల్లు రైల్వే డివిజన్ గుంతకల్లు నుంచి డోన్ మీదుగా మార్కాపురం రోడ్డు స్టేషన్ మధ్య కొత్త రైలును నడపనున్నట్లు డివిజన్ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైలును నడిపేందుకు రైల్వే మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపిందని, త్వరలో రైలు ప్రారంభమయ్యే తేదీ ఖరారు కానుందని అధికారులు వెల్లడించారు. రైలు(57407) గుంతకల్లులో సాయంత్రం 5.30కు బయలుదేరి డోన్ మీదుగా ప్రయాణించి మార్కాపూర్‌రోడ్డు స్టేషన్‌కు రాత్రి 11.30కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు (57408) మార్కాపూర్‌రోడ్డు స్టేషన్‌లో తెల్లవారుజామున 4.30కు బయలుదేరి గుంతకల్లుకు ఉదయం 10.30కు చేరుకోనుంది. రైళ్లు మద్దికెర, పెండేకల్లు, డోన్, రంగాపురం, బేతంచెర్ల, పాణ్యం, నంద్యాల, గాజులపల్లి, దిగువమిట్ట, గిద్దలూరు, సోమిదేవిపల్లి, జగ్గంబొట్ల, కృష్ణాపురం, కంబం, తర్లుపాడు స్టేషన్లలో ఆగుతుందని అధికారులు పేర్కొన్నారు. పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి విజ్ఞప్తి మేరకు రైల్వే అధికారులు ఈ కొత్తరైళ్లను ప్రారంభిస్తున్నట్లు వివరించారు.

27 నుంచి హిందూపురంలో ఆగనున్న వందేభారత్

హిందూపురం, న్యూస్‌టుడే: ఈ నెల 27 నుంచి హిందూపురం రైల్వే స్టేషన్‌లో యశ్వంత్‌పూర్ కాచిగూడ యశ్వంత్‌పూర్ వందేభారత్ (20704/20703) రైలు రెండు నిమిషాలు ఆగుతుందని సౌత్ వెస్ట్రన్ రైల్వే డిప్యూటీ సీవోఎం ఎన్.రాజ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న ఆ రోజు కాచిగూడ నుంచి వచ్చే రైలుకు పూజలు చేసి హిందూపురం నుంచి జెండా ఊపి ప్రారంభిస్తారని స్థానిక రైల్వే అధికారులు తెలిపారు. రోజూ ఉదయం 5.45కి కాచిగూడ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు హిందూపురం, 2 గంటలకు యశ్వంత్‌పూర్‌కు చేరుకుంటుందన్నారు. మళ్లీ అక్కడి నుంచి మధ్యాహ్నం 2.45కి బయలుదేరి 3.35 గంటలకు హిందూపురం చేరుకొని కాచిగూడకు వెళ్తుందన్నారు.

అతివలు వ్యాపారవేత్తలుగా రాణించాలి

మాట్లాడుతున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, సమాఖ్య ప్రతినిధులు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: నేటి పోటీ ప్రపంచంలో మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించేందుకు కృషి చేయాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పిలుపునిచ్చారు. సాయిఆరామంలో మంగళవారం సత్యసాయి జిల్లా సమాఖ్య 4వ వార్షిక మహాజన సభ జరిగింది. జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రాజేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ స్త్రీ సంఘం సభ్యుల దార్శనికతను కొనియాడారు. సంఘాల ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంస్థలను మరిన్ని ఏర్పాటు చేయాలని, ఉమ్మడి కొనుగోళ్లు, అమ్మకాలు, ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనతో వ్యాపారాన్ని వృద్ధి చేయాలన్నారు. జీవనోపాధి రంగంలో బయోచార్, సూర్యఘర్, బయోవేస్ట్ నిర్వహణ, వక్క చెట్లతో ప్లేట్ల తయారీ తదితరాలపై దృష్టి సారించాలన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకొని సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. మహిళా సంఘాల ప్రగతికి జిల్లా యంత్రాంగం అన్నివిధాలుగా సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. డీఆర్‌డీఏ పీడీ నరసయ్య మాట్లాడుతూ జిల్లాలో పోషణ, వాణిజ్య, అక్షర వనిత తదితర కార్యక్రమాలను జిల్లా సమాఖ్య అనుమతితో ముందుకు తీసుకెళతామన్నారు. చెత్తతో సంపద సృష్టి, స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాల విజయానికి మహిళా సంఘాల పాత్ర కీలకమని డీపీవో సమత తెలిపారు. అనంతరం 2024-25 ఆర్థిక ఏడాదికి సంబంధించి జిల్లా సమాఖ్య ఆడిట్ నివేదిక, జమాఖర్చులు, ఆదాయ వ్యయాలు, ఆస్తి పట్టికలు, ప్రగతి అజెండాను సమాఖ్య జిల్లా కార్యదర్శి రాములమ్మ వివరించారు. కార్యక్రమంలో అధికారులు సత్యనారాయణ, రామ్మోహన్, అరుణతో పాటు ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.

విద్యార్థి.. పొలం బాట

ధర్మవరం పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం జాతీయ రైతు దినోత్సవం ఘనంగా జరిగింది. పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు కర్షకులు, రైతు కూలీల వేషధారణతో పొలం బాట పట్టడం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వారికి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. కాకతీయ విద్యానికేతన్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో చిన్నారుల నృత్యం అలరించింది. **-న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం**

నెట్టికంటయ్య స్వామి ఆన్‌లైన్ సేవలు ప్రారంభం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆన్‌లైన్ సేవలను మంగళవారం ఉదయం ఆలయ డిప్యూటీ కమిషనరు విజయరాజు ప్రారంభించారు. ప్రధాన రాజగోపురం వద్ద వేదపండితులు, అర్చకులు ఆన్‌లైన్ సేవ బుకింగ్ కౌంటరుకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ స్వామివారి దర్శనం, ప్రసాదం, వసతి గదులు, వివిధ సేవలను బుకింగ్ చేసుకోవచ్చని భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయాధికారులు, భక్తులు పాల్గొన్నారు.

ఏసు సందేశం.. విశ్వశాంతికి సోపానం

నాటికలో ఓ సన్నివేశం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రేమ, కరుణ, క్షమ, నిస్వార్థ సేవతో విశ్వశాంతి వైపు పయనించాలనే సందేశంతో చిన్నారులు ప్రదర్శించినసంగీత నృత్య నాటిక అలరించింది. మంగళవారం సాయికుల్వంత్ మందిరంలో జరుగుతున్న క్రిస్మస్ వేడుకల్లో భాగంగా సత్యసాయి గ్లోబుల్‌కు చెందిన చిన్నారులు 'గాడ్ లివ్స్ విథిన్' అనే నృత్య నాటిక వేశారు. ఏసు చివరి దశలో సత్యరక్షణకు పాటుపడిన తీరు, పొందిన జ్ఞానం తదితర ఘట్టాలతో కూడిన ఈ నాటిక భక్తులకు కనువిందు చేసింది. సత్యసాయి, ఏసు విశ్వ మానవాళికి ఆధ్యాత్మిక సందేశాలు అందించి సన్మార్గం వైపు నడిపించారంటూ భక్తులు కీర్తిస్తూ గీతాలు ఆలపించారు. అనంతరం ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జేరత్నాకర్ దంపతులు విదేశీ భక్తులకు దుస్తులు పంపిణీ చేశారు. వేలాదిమంది భక్తులు సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల నృత్య నాటిక

అసైన్డ్ భూమికి రిజిస్ట్రేషన్

న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి

సమస్య : స్థిరాస్తి వ్యాపారులు, రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులంతా కలిసి అసైన్డ్ భూమిని రిజిస్ట్రేషన్ చేసి పట్టాగా మార్చారు.

నిదర్శనం: సమాజంలో పలుకుబడి ఉండి, క్షేత్రస్థాయి అధికారులకు అమ్యామ్యాలిస్తే... ఎంత పెద్ద పనైనా ఇట్టే అయిపోతుందనడానికి ఇది ఉదాహరణ

ఎక్కడ జరిగింది?: చెన్నేకొత్తపల్లిలో 44వ జాతీయ రహదారి పక్కన సర్వే నంబరు 107-3లో మొత్తం 14.76 ఎకరాల అసైన్డ్ భూమి ఉంది. ఇందులోని ఏడెకరాల భూమిలో 2011లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు నివాస పట్టాలు ఇచ్చింది. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇదే సర్వే నంబరులోని ముగ్గురు దళితులకు చెందిన 5.80 ఎకరాల భూమిని అధికార పార్టీ (వైకాపా) నేతలు కొనుగోలు చేశారు. తదుపరి దీనిని రెట్టింపు ధరకు స్థిరాస్తి వ్యాపారులకు అమ్మకం చేయగా.. తదుపరి వారు ఎన్‌ఓసీ తెచ్చుకుని నివాస స్థలాలుగా మార్చి క్రయవిక్రయాలు చేశారు. మరో వ్యక్తికి చెందిన 1.10 ఎకరాల భూమిని షబ్బీర్ కొనుగోలు చేశాడు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సర్వే నంబరును సబ్ డివిజన్ చేసి రెవెన్యూ దస్త్రాల్లో 107-3(ఏ)గా నమోదు చేసి యథేచ్ఛగా రిజిస్ట్రేషన్లు చేశారు. సబ్ డివిజన్ సమయంలో సమీపంలోని రైతులకు సమాచారం ఇవ్వలేదని చుట్టుపక్కల అన్నదాతలు ఆరోపిస్తున్నారు. ఇలా రిజిస్ట్రేషన్ అయిన భూమిని ఇప్పుడు ఒక్కో సెంటు ధర రూ.4 నుంచి 5 లక్షలకు విక్రయిస్తుండటం గమనార్హం.

చర్యలు తీసుకుంటాం: సురేష్‌కుమార్, తహసీల్దార్, చెన్నేకొత్తపల్లి

107-3 సర్వే నంబరు రెవెన్యూ దస్త్రాలు పరిశీలించి.. ఆ స్థలం ఏవిధంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారో విచారిస్తాం. సర్వే, రెవెన్యూ దస్త్రాల్లో వివరాల నమోదులో అవకతవకలు జరిగినట్లు తేలితే అధికారులకు తాఖీదులు జారీ చేసి చర్యలకు ఉపక్రమిస్తాం.

వరికోత.. అన్నదాత వ్యథ

☛ సిండికేట్‌గా మారిన ఏజెంట్లు
☛ తప్పని ఆర్థికభారం

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: అన్నదాత ఎంతో కష్టపడి పండించిన వరి పంటను కోత కోసేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. ధరలు ఆకాశాన్నంటడంతో మిగిలేదేమీలేకుండా పోతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో ఖరీఫ్‌లో వరి 9,802 హెక్టార్లలో సాగైంది. ప్రస్తుతం కోతలు సాగుతున్నాయి. ఐదేళ్ల క్రితం ఎకరం పొలంలో వరి సాగు చేయాలంటే రూ.30 వేల నుంచి రూ.40 వేలు పెట్టుబడి ఖర్చు అయ్యేది. కాలక్రమేణా వ్యయం పెరగడంతో రూ.50 వేల నుంచి రూ.60 వేలు పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది రైతులు వాపోతున్నారు. దిగుబడి మాత్రం ఎకరానికి 25 నుంచి 30 బస్తాలు (50 కిలోల చొప్పున) మాత్రమే వస్తున్నాయి. సాగు ఖర్చులు, నూర్పిడి యంత్రాల ధరలు పెరగడంతో అన్నదాతపై ఆర్థికభారం పడుతోంది.

ముదిగుబ్బలో కొనసాగుతున్న వరి కోతలు

వారి చెప్పిందే ధర..

గ్రామస్థాయిలో ఏజెంట్లంతా సిండికేట్‌గా మారి... వారు చెప్పిందే ధర ఇవ్వాల్సి వస్తోంది. తమిళనాడు, కర్ణాటకకు చెందిన వరికోత నూర్పిడి యంత్రాలు కోతలకు వస్తున్నాయి. పదుల సంఖ్యలో అందుబాటులో ఉన్నాయి. పొరుగు రాష్ట్రాలకు చెందిన వారు కావడంతో స్థానికంగా గ్రామాల్లో ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని ధరలను నిర్ణయిస్తున్నారు. తొలి గంటకు రూ.2వేల నుంచి ప్రారంభించి.. రూ.3,700 వరకు వసూలు చేస్తున్నారు. ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

నెమ్మదిగా నడిపేలా... ఎకరంలో వరిపంట కోతకోయాలంటే గతంలో గంట నుంచి గంట25 నిమిషాల్లోపు పూర్తి అయ్యేది. అధునాతన యంత్రాలు అందుబాటులోకి వచ్చినా గంటన్నర నుంచి గంట45 నిమిషాల వరకు తీసుకుంటున్నారు. అందులోనూ చైన్ మిషన్లు వెడల్పు తక్కువగా ఉండటంతో అధిక సమయం పడుతోంది. కొందరు యంత్రాలను నెమ్మదిగా నడుపుతూ ఆలస్యం చేస్తుండటంతో కోత పూర్తయ్యేసరికి రైతుకు ఖర్చులు అధికమవుతున్నాయి. ఏజెంట్లకు మాత్రం గంటకు రూ.200 చొప్పున వసూలు చేసుకుంటున్నారు. ఒకేసారి కోతలు, నూర్పిడి చేస్తుండటంతో అత్యధిక శాతం మంది యంత్రాలవైపే మొగ్గుచూపుతున్నారు. రైతుల అవసరాన్ని ప్రైవేట్ వ్యక్తులు ఆసరాగా చేసుకుని ధరలు ఇష్టారాజ్యంగా పెంచుతున్నారు.

నియంత్రణకు కృషి చేస్తాం - క్రిష్ణయ్య, ఇన్‌ఛార్జి జేడీఏ

వరికోత నూర్పిడి యంత్రాల యజమానులు, ఏజెంట్లతో సమావేశం నిర్వహించి ఇష్టారాజ్యంగా ధరలు పెంచకుండా నియంత్రించేలా కృషి చేస్తాం. రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటాం.



నాన్నా... చంపొద్దు!

ఇద్దరు కుమార్తెలపై తండ్రి కర్కశత్వం

నిందితుడు కల్లప్ప

బొమ్మనహాళ్, ఉరవకొండ, న్యూస్‌టుడే: ఆదివారం పాఠశాలకు సెలవు కావడంతో ఆలయానికి తీసుకెళ్తున్నానని తండ్రి చెప్పడంతో కూతుర్లిద్దరు ఎగిరి గంతేశారు. కన్నతండ్రి చేయి పట్టుకొని వెంట నడిచారు. కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్నతండ్రి కాలయముడవుతాడని అభంశుభం తెలియని చిన్నారులకు తెలియదు. నమ్మించి.. కాలువలో తోసేయడంతో ఒకరు మృతి చెందగా.. మరొకరు గల్లంతయ్యారు. మద్యానికి బానిసై.. భార్య మీద అనుమానం పెంచుకున్నాడు బొమ్మనహాళ్ మండలం నేమకల్లుకు చెందిన కల్లప్ప. వారికి సింధు, అనూష కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కూతుర్లు ఇద్దరూ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. ఆలయానికి తీసుకెళతానని శిరిగేరి క్రాస్‌లోని తుంగభద్ర ఎల్ఎల్‌సీలో సింధును తోసేశాడు. అంతలోనే అనూష అప్రమత్తమై తప్పించుకోవడానికి పరుగు తీయగా వదలిపెట్టలేదు. వెంటాడి పట్టుకుని కాలువలోకి నెట్టాడు. సింధు విగతజీవిగా కనిపించింది. అనూష గల్లంతు అయింది.

నేమకల్లులో విషాదం

ఇద్దరు చిన్నారుల పాలిట తండ్రే కాలయముడు కావడంతో నేమకల్లులో విషాదం నెలకొంది. తల్లి శిల్ప రోదనలు మిన్నంటాయి. పిల్లలిద్దరూ పాఠశాలలో చక్కగా చదుకునేవారని, అందరితో మంచిగా ఉండేవారని ఉపాధ్యాయులు చెప్పుకొచ్చారు. కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, బొమ్మనహాళ్ ఎస్సై నబీరసూల్ నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

కదిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలని యూటీఎఫ్ జిల్లా నాయకులు శ్రీనివాసులు, సుబ్బారెడ్డి కోరారు. స్థానిక ఎన్జీవో హోంలో మంగళవారం సమాఖ్య సమావేశంలో వారు మాట్లాడారు. మధ్యంతర భృతి ప్రకటించాలని, పీఆర్సీ కమిటీని నియమించాలన్నారు. వందరోజుల ప్రణాళిక కార్యాచరణలో పండగ సెలవులు ఇవ్వాలని, ఇన్ సర్వీసు ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం అమడగూరు మండల కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా ఉమాపతి, అధ్యక్షురాలిగా రజని, ఉపాధ్యక్షులుగా కె.రెడ్డిప్రసాద్, శ్రీవాణి, ప్రధాన కార్యదర్శిగా ఎస్.షఫివుల్లా, కోశాధికారిగా ఎన్.ఖాజావలి, జిల్లా కౌన్సిల్ సభ్యుడుగా మహల్ ఖాజాపీర్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా టి.శ్రీనివాసులు, కార్యదర్శులుగా వేణుగోపాల్, రోజా, సాయిప్రశాంతి, ప్రశాంత్, నరేష్ ఎన్నికైన వారిలో ఉన్నారు. సమావేశంలో సమాఖ్య జిల్లా కార్యదర్శి తాహిర్‌వలి, నాయకులు మల్లికార్జున, ఆజమ్‌బాషా, సునీల్‌కుమార్, సుధాకర్, రవివర్ధన్‌రెడ్డి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

క్వాంటం టెక్నాలజీతోనే భవిత

మాట్లాడుతున్న జేఎన్‌టీయూ విద్యార్థిని సుమప్రభ

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: క్వాంటం టెక్నాలజీలో అవకాశాలు అందిపుచ్చుకొంటే విద్యార్థులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. క్వాంటం టెక్నాలజీపై ముఖ్యమంత్రి మంగళవారం జేఎన్‌టీయూ విద్యార్థులతో వర్చువల్ విధానంలో మాట్లాడారు. క్వాంటం టెక్నాలజీ విద్యార్థులకు పరిచయం చేయడానికి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. జేఎన్‌టీయూలో కంప్యూటర్‌సైన్స్ ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని సుమప్రభ క్వాంటం టెక్నాలజీపై ముఖ్యమంత్రితో వర్చువల్ విధానంలో మాట్లాడింది. క్వాంటం టెక్నాలజీ అంటే మాకు తెలిసేదికాదు. శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నప్పటి నుంచి ఎన్నో విషయాలు తెలుసుకుంటున్నాం. తరగతి గదిలో, వసతి గృహంలో, క్యాంటీన్‌లో కూడా క్వాంటంపై చర్చించుకుంటున్నామన్నారు. రూ.500లకే శిక్షణ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపకులపతి సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, ప్రిన్సిపల్ చెన్నారెడ్డి, ఫ్యూచర్‌స్కిల్స్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ శోభాబిందు పాల్గొన్నారు.

అనంత ఏఎంసీ ఛైర్‌పర్సన్‌గా బల్లా పల్లవి

బల్లా పల్లవి

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన కమిటీని నియమించారు. ఛైర్‌పర్సన్‌గా బల్లా పల్లవి నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ఎక్స్ అఫిషియో ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజశేఖర్ జీవో నంబరు 1092 జారీ చేశారు. గౌరవాధ్యక్షుడుగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ హర్షదుల్లా, డైరెక్టర్లుగా జాంబవంతుడు, బోయపాటి బాలప్ప, ఆర్.రవికుమార్, వడ్డె మారెక్క, లక్ష్మీదేవి, పి.మంజుల, కంఠాదేవి, కె.వెంకటేశ్, బి.లక్ష్మీ రమణమ్మ, ఎం.వి.శాంతి సుధ, పువ్వాడ లావణ్య, విజయ్‌కుమార్, ఎం.కృష్ణ, రుద్రంపేట ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షుడు, నగర మేయర్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి, అనంతపురం డివిజన్ ఏడీఏ ఒకరు చొప్పున డైరెక్టర్లుగా ఉంటారు. మార్కెట్ యార్డు కమిటీ సభ్యులు ఇప్పటి నుంచి ఏడాదిపాటు పదవిలో కొనసాగుతారని జీవోలో పేర్కొన్నారు. పార్టీలో మాకు గుర్తింపునిచ్చి అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్‌తోపాటు ఇతర డైరెక్టర్లుగా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్‌కు ప్రత్యేకంగా బల్లా పల్లవి, ఇతర డైరెక్టర్లంతా కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ యార్డు అభివృద్ధితో పాటు రైతులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు.

వీఆర్వో సస్పెన్షన్

ఈనాడు, అనంతపురం: పాపంపేట భూవివాదంలో అధికారులు చర్యలకు ఉపక్రమించారు. గతంలో పాపంపేట వీఆర్వోగా పనిచేసిన రమయ్యను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఆనంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, ఉన్నతాధికారులకు పక్కదారి పట్టించారనే కారణాలతో అనంతపురం ఆర్డీవో ఇచ్చిన నివేదిక ప్రకారం అతనిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు.

ఉద్యోగావకాశాలు అందిపుచ్చుకోవాలి

జాబ్‌మేళాలో 182 మంది ఎంపిక

నియామక పత్రాలందుకున్న అభ్యర్థులతో ఎమ్మెల్యే సింధూరారెడ్డి తదితరులు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: యువత తమ నైపుణ్యాలను మెరుగుపరచుకొని ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవాలని పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూరారెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువులోని శివసాయి డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మెగా జాబ్‌మేళా జరిగింది. కలెక్టర్‌తో పాటు ఎస్పీ సతీష్‌కుమార్, ఎమ్మెల్యే సింధూర, జిల్లా కళాశాల కరస్పాండెంటు ఆదిశేషయ్య, శివసాయి విద్యాసంస్థల ఏవో కావ్య, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3వేల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎస్పీ మాట్లాడుతూ విద్యావంతులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వ్యసనాల జోలికి వెళ్లొద్దని సూచించారు. ఎమ్మెల్యే సింధూరారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగంతోనే గౌరవం లభిస్తుందన్నారు. సీఎం చంద్రబాబు, విద్యా మంత్రి లోకేశ్ ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం 21 కంపెనీల ప్రతినిధులు జరిపిన ముఖాముఖిలో ఎంపికైన 182 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్, శ్రీకాకుళ్ళ[?], దేవాలయ బోర్డు సభ్యుడు సి.లక్ష్మీనారాయణ, సీడ్ యాప్ జేఎండీ సూర్యనారాయణ, సహకార సంఘం అధ్యక్షుడు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వాయిదా పడిన పరీక్ష 27న నిర్వహణ

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో విద్యార్థిని మృతిచెందడం వల్ల వాయిదా పడిన పరీక్షలు ఈ నెల 27న నిర్వహిస్తున్నట్లు పరీక్షల విభాగం సంచాలకులు జీవీ రమణ తెలిపారు. 22న పీజీ మూడో సెమిస్టర్, ఎంబీఏ కోర్సుల పరీక్షలు జరగాల్సి ఉంది. ఆ పరీక్షలు 27న నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

హాకీ విజేత ధర్మవరం డిగ్రీ కళాశాల జట్టు

ఎస్కేయూ పరిధిలో జరిగిన అంతర్ కళాశాలల హాకీ టోర్నీ విజేతగా ధర్మవరం పట్టణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిలిచింది. మంగళవారం ఈమేరకు కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాలలో మూడు రోజులుగా హాకీ టోర్నమెంట్ జరిగిందన్నారు. గ్రూప్ సీ విభాగం నుంచి ఫైనల్స్‌కు చేరుకున్న తమ విద్యార్థుల జట్టు ఆర్ట్స్ కళాశాల జట్టుపై ఘన విజయం సాధించి ట్రోఫీ దక్కించుకుందన్నారు. ఎస్కేయూ పీడీ జెస్సీ విజేత జట్టు కెప్టెన్ లోకేశ్‌కు ట్రోఫీ అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు, పీడీ ఆనంద్‌ను అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

-న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం

కబడ్డీ జిల్లా జట్ల ఎంపిక

కదిరి, న్యూస్‌టుడే: పట్టణంలో మంగళవారం శ్రీసత్యసాయి జిల్లా కబడ్డీ సంఘం ఆధ్వర్యంలో జిల్లా పురుష, మహిళా జట్ల ఎంపిక పోటీలు జరిగాయి. వంద మంది పురుష, 60 మంది మహిళా క్రీడాకారులు హాజరయ్యారు. పోటీలను పీడీలు, సంఘం ప్రధాన కార్యదర్శి సుహాసిని, కార్యదర్శి బి.వెంకటరమణ, సెలక్షన్ కమిటీ పీడీలు వినోద్, పద్మ, సంధ్యారాణి పర్యవేక్షించారు.

ఎంపికైన జట్లు ఇవే.. పురుషులు: బి.నవీన్, మోహన్, నరేష్, శ్రీనివాసులు, రాజశేఖర్, శివమణి, మారుతి, మణిదీప్, శశిధర్, వేణు, రోహిత్ కుమార్, ప్రసాద్, నారాయణస్వామి, శ్రీహరి. **మహిళలు:** ఆయేషా, మెస్బి, జయశ్రీ, గీతాంజలి, గంగమ్మ, గంగోత్రి, మంజుల, స్వామి, అశ్విని, తేజశ్విణి, తన్మయి, వాణి, వర్షిత, రూతమ్మ, అనూష.

హత్యకేసులో నిందితుడి అరెస్టు

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల రాజీవ్‌కాలనీలో సోమవారం మధ్యాహ్నం చంద్రశేఖర్‌ను కిరాతకంగా హత్య చేసిన ఘటనలో నిందితుడు నాగరాజును అరెస్టు చేశారు. స్థానిక ఆర్టీసీ బస్టాండు రోడ్డులో మంగళవారం పట్టుకొని రిమాండ్‌కు పంపినట్లు సీఐ శేఖర్ తెలిపారు. ఈఘటనపై మృతుడి కుమార్తె ప్రభావతి ఇచ్చిన ఫిర్యాదుతో కేసున మోదు చేసినట్లు తెలిపారు. నాగరాజు భార్య ఏడు నెలల కిందట గొడవపడి వెళ్లిపోయింది. ఇందుకు చంద్రశేఖర్ కారణమని అనుమానించి కక్షతో హత్యకు ఒడిగట్టాడని సీఐ వివరించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/ షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

REAL ESTATE

FLAT FOR SALE

క్రిస్మస్, నూతన సంవత్సర స్పెషల్ ఆఫర్ 3 BHK, 2BHK ఫ్లాట్స్ ఆధునిక సౌకర్యాలతో అనంతపురం నడిబడ్డున గల మీనాక్షి అపార్ట్‌మెంట్ నందు కొన్ని ఫ్లాట్స్ మాత్రమే కలవు. సెల్: 7416560179, 9515651111

TO LET

COMMERCIAL

Com Building G+1 for rent at Adimurthy Nagar, Subhash Road, Anantapur for Offices, schools, hospitals etc. M: 9515719529

JOBS

FACULTY/ TEACHERS

Wanted Physical Science teacher to teach upto 10th (IIT also) EXP. Min. 3 Years. Send Resumes to Whatsapp 9441011084. UshaKiran High School, Vempalli, Kadapa Dist.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU Classifieds

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

పరుగులు వరదలై.. విజయాల కేరింతలై

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: కేవలం 10 ఓవర్లలో 196 పరుగులు, ఒక వికెట్ కోల్పోయి సాధించిన భారీ స్కోరు అది. ఓవర్‌కు సగటున 10.96 పరుగులు చేయడమంటే అరుదే. బ్యాటర్లు బౌలర్లకు పగలే చుక్కలు చూపించారు. తొలి బంతి నుంచి సిక్సర్ల మోత, బౌండరీల జోరుతో అనంతపురం ఎన్‌ఆర్‌ఐ జూనియర్ కళాశాల భారీ విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. 'ధనిక్ భారత్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్' సమర్పణలో మంగళవారం ఆర్డీటీ ఫుట్‌బాల్ మైదానంలో జరిగిన రెండో రౌండు పోటీలు ఏకపక్షంగా జరిగాయి. ఎన్‌ఆర్‌ఐ కళాశాల జట్టు హిందూపురం బాలాజీ విద్యావిహార్ జూనియర్ కళాశాల జట్టును 167 పరు

విజయానందంలో శ్రీసాయిబాబా నేషనల్ కళాశాల (ఎస్ఎస్‌బియన్) జట్టు ఆటగాళ్లు

గుల తేడాతో చిత్తుచేసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఎన్‌ఆర్‌ఐ కళాశాల జట్టు 10 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 196 పరుగుల భారీస్కోరు నమోదు చేసింది. నందకిశోర్ (76; 25 బంతుల్లో), సాత్విక్ (75*; 35 బంతుల్లో)లు బ్యాటింగ్‌లో కదం తొక్కడంతో స్కోరు బోర్డు పరుగులు తీసింది. ప్రత్యర్థి బౌలింగ్‌ను తుత్తునీయలు చేసిన నందకిశోర్ 'ధనిక్ భారత్' స్టార్ ఆఫ్ ది డేగా ప్రకటించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన హిందూపురం జట్టు ఆరు వికెట్లు కోల్పోయి కేవలం 29 పరుగులు మాత్రమే చేసి ఘోర పరాజయం చవిచూసింది. ● ఇదే మైదానంలో జరిగిన మరో పోటీలో కదిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు 8 వికెట్ల తేడాతో పెద్దపప్పూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టుపై అతి సునాయసంగా గెలిచి క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పెద్దపప్పూరు జట్టు నగేష్ (33) బ్యాటింగ్ నైపుణ్యంతో 10 ఓవర్లలో 5 వికెట్లకు 81 పరుగులు చేయగా.. కదిరి జట్టు కేవలం 4.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 82 పరుగులు చేసింది. ఇదే మైదానంలో జరిగిన మరో పోటీలో గుంతకల్లు శస్త్ర జూనియర్ కళాశాల జట్టు అనంతలక్ష్మి డిప్లొమా కళాశాల జట్టును 8 వికెట్ల తేడాతో ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన అనంత లక్ష్మి జట్టు విక్రమ్ కుమార్ (42) ఒంటరి పోరు కొనసాగించడంతో 10 ఓవర్లలో 6 వికెట్లకు 93 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన శస్త్ర కళాశాల జట్టు 8.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి క్వార్టర్‌కు దూసుకెళ్లింది. బ్యాటరు హరికిషన్ (30; 10 బంతుల్లో) అద్వితీయ ప్రతిభను ప్రదర్శించి జట్టును విజయతీరాలకు చేర్చాడు.

హర్షిత
"మంచి చికిత్సకోసం అనువైన భరోసా" మల్టీస్పెషాలిటి హాస్పిటల్
1వ క్రాస్, మారుతి నగర్, అనంతపురం.

పోరాడి గెలిచిన నారాయణ జూనియర్ కళాశాల జట్టు

● విన్సెంట్ మైదానంలో ఉదయం జరిగిన పోటీలో అనంతపురం నారాయణ జూనియర్ కళాశాల జట్టు ధర్మవరం జూనియర్ కళాశాల జట్టుపై 9 పరుగుల తేడాతో నెగ్గింది. తొలుత బ్యాటింగ్ చేసిన నారాయణ కళాశాల జట్టు దినేష్ కార్తీక్ (26) రాణింపుతో 10 ఓవర్లలో 6 వికెట్లకు 69 పరుగులు మాత్రమే చేసింది. స్వల్ప విజయలక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన ధర్మవరం జట్టు 9.2 ఓవర్లలో 60 పరుగులే చేసి ఓటమిపాలైంది. ముగ్గురు రనౌట్లు కావడంతో ధర్మవరం జట్టుకు విజయం దూరమైంది. నారాయణ కళాశాల ఆల్‌రౌండర్ వరుణ్ సాయినాయుడు 3 వికెట్లు, 10 పరుగులు చేసి విజయంలో కీలకపాత్ర పోషించాడు.

● ఇదే మైదానంలో మధ్యాహ్నం జరిగిన పోటీలో అనంతపురం శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాల జట్టు తలుపుల ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టును 5 వికెట్ల తేడాతో చిత్తుచేసింది. మొదట బ్యాటింగ్ చేసిన తలుపుల జట్టు 10 ఓవర్లలో 9 వికెట్లకు 48 పరుగులు మాత్రమే చేయగా శ్రీ సత్యసాయి జట్టు 7.3 ఓవర్లలో 5 వికెట్లు చేజార్చుకుని లక్ష్యాన్ని ఛేదించింది. సుదర్శన్ (16) బాధ్యతాయుతంగా ఆడి జట్టును గెలిపించి క్వార్టర్స్‌కు చేర్చాడు.

నారాయణ జూనియర్ కళాశాల జట్టు ఆనందహేల

క్వార్టర్ ఫైనల్లో ఎస్ఎస్‌బీఎన్..

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ద మ్యాచ్

నందకిషోర్ 76 (25 బంతుల్లో)

ఉదయం హాకీ మైదానంలో జరిగిన పోటీలో ఎస్ఎస్‌బీఎన్ జూనియర్ కళాశాల జట్టు గుంతకల్లు ఎస్ఎస్‌జీఎస్ జట్టుపై 53 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ఎస్ఎస్‌బీఎన్ జట్టు తొలుత బ్యాటింగ్ చేసి నిర్ణీత 10 ఓవర్లలో ఒక వికెట్‌కు 125 పరుగులు చేసింది. టి.భానుప్రసాద్ (48) చక్కటి బ్యాటింగ్‌తో జట్టుకు భారీస్కోరు అందించాడు. తర్వాత బ్యాటింగ్ చేసిన గుంతకల్లు జట్టు 10 ఓవర్లలో 4 వికెట్లకు 72 పరుగులు మాత్రమే చేసి పోటీల నుంచి నిష్క్రమించింది. ● అదే మైదానంలో మధ్యాహ్నం జరిగిన పోటీలో పెనుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జట్టుపై 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పెనుకొండ జట్టు 10 ఓవర్లలో 4 వికెట్లకు సరిగ్గా 100 పరుగులు చేయగా.... పాలిటెక్నిక్ కళాశాల జట్టు 10 ఓవర్లలో 2 వికెట్లకు 94 పరుగులు మాత్రమే చేసిన గెలుపు ముందర బోర్లాపడింది. పాలిటెక్నిక్ జట్టుకు వికెట్లు చేతిలో ఉన్నా.. ఓపెనర్లు మందకొడిగా బ్యాటింగ్ చేయడంతో ఓటమి నుంచి గట్టెక్కలేక పోయింది. పాలిటెక్నిక్ కళాశాల బౌలరు అమీర్‌బాషా 4 వికెట్లు తీశాడు. ఉమేష్ (37) బ్యాటింగ్‌లో ఒంటరిగా పోరాడినా ఫలితాన్ని ప్రభావితం చేయలేకపోయాడు.

డిఫెండింగ్ ఛాంపియన్ ఓటమి

● మధ్యాహ్నం జరిగిన పోటీలో డిఫెండింగ్ ఛాంపియన్ అనంతపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు ఓటమి చవి చూసి ఇంటిదారి పట్టింది. హాకీ మైదానంలో జరిగిన పోటీలో కంబదూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు అనంతపురం జూనియర్ కళాశాల జట్టుపై 7 వికెట్ల తేడాతో సంచలన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన అనంతపురం జట్టు 7 ఓవర్లలో 4 వికెట్లకు 47 పరుగులు చేయగా.. కంబదూరు జట్టు 6.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. ఈ పోటీ చివరి వరకు ఉత్కంఠగా సాగింది. జూనియర్ విభాగం క్వార్టర్ ఫైనల్ పోటీలు బుధవారం నిర్వహిస్తారు.

హాకీ మైదానంలో నేడు జరిగే క్వార్టర్, సెమీఫైనల్ పోటీలు.. ఇలా..

● ఉదయం 9: పెనుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల x అనంతపురం నారాయణ జూనియర్ కళాశాల ● ఉదయం 11: ఎస్ఎస్‌బీఎన్ జూనియర్ కళాశాల x కదిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ● మధ్యాహ్నం 3 గంటలకు ఉదయం 11 గంటలకు జరిగే క్వార్టర్ ఫైనల్ పోటీల్లో గెలిచిన జట్లకు సెమీఫైనల్ పోటీ

ఫుట్‌బాల్ మైదానంలో జరిగే క్వార్టర్, సెమీఫైనల్ పోటీలు

● ఉదయం 9: అనంతపురం శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాల x అనంతపురం ఎన్‌ఆర్‌ఐ జూనియర్ కళాశాల ● ఉదయం 11: గుంతకల్లు సస్త్ర జూనియర్ కళాశాల x కంబదూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ● మధ్యాహ్నం 3 గంటలకు ఉదయం 11 గంటలకు జరిగే క్వార్టర్స్ విజేతలకు సెమీఫైనల్ పోటీ

నేటి నుంచి సీనియర్ విభాగం పోటీల వివరాలు

● మధ్యాహ్నం 1: జేఎన్‌టీయూ కళాశాల x తాడిపత్రి సీవీ రామన్ కళాశాల (ఫుట్‌బాల్ మైదానం) ● మధ్యాహ్నం 3: గోరంట్ల బెస్ట్‌యూనివర్సిటీ x రైపర్ కళాశాల(ఫుట్‌బాల్ మైదానం) **విన్సెంట్ మైదానంలో..** ● ఉదయం 9: పుట్టపర్తి సంస్కృతీ బీటెక్ కళాశాల x శింగనమల ఎస్‌ఆర్‌ఐటీ కళాశాల ● ఉదయం 11: ధర్మవరం శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల x అనంతపురం ఎస్వీ డిగ్రీ కళాశాల ● మధ్యాహ్నం 11 : గుంతకల్లు ఎస్కేపీ డిగ్రీ కళాశాల x అనంతపురం శ్రీ వాణి డిగ్రీ కళాశాల ● మధ్యాహ్నం 3 : పెనుకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల x అనంతపురం పీవీకేకే బీటెక్ కళాశాల

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor
Dhanik Bharat Educational Institutions
The Lloyd Group Initiative

Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ
(Non-Govt. Public Charitable Trust)

Beverage Partner
CMR SHOPPING MALL
The joy of life

Regional Sponsor
MITS DEEMED TO BE UNIVERSITY
MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)

Digital Partner
ఈనాడు.నెట్

TV Partner
ETV BHARAT
ETV ఆంధ్రప్రదేశ్

Organised by
ఈనాడు

విద్యుత్తు సమస్యలకు తక్షణ పరిష్కారం చూపండి

గాండ్లపర్తిలో విద్యుత్తు సమస్యలు తెలుసుకుంటున్న ఎస్ఈ శేషాద్రి శేఖర్

అనంతపురం (విద్యుత్తు), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు కరెంటోళ్లు పల్లె బాట పట్టారు. రైతులు, విద్యుత్తు వినియోగదారులు ఎదుర్కొంటున్న విద్యుత్తు సమస్యలను తెలుసుకుని వారి సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్తు అధికారులు, ఉద్యోగులను స్థానిక ప్రాంతాలకు వెళ్లేలా రంగం సిద్ధం చేసింది. అధికారుల నుంచి ఉద్యోగుల వరకూ పట్టణాలు, పల్లెలకు ప్రతి మంగళవారం, శుక్రవారం వెళ్లాలి. అక్కడ వినియోగదారులు, గ్రామస్థులను కలిసి వారు ఎదుర్కొంటున్న విద్యుత్తు సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి. మంగళవారం అనంతపురం జిల్లా విద్యుత్తుశాఖ ఎస్ఈ శేషాద్రిశేఖర్ పలు మండలాల పరిధిలోని గ్రామాల్లో అధికారులు, ఉద్యోగులతో కలిసి పర్యటించారు. స్థానిక ప్రజలు, రైతులతో విద్యుత్తు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతపురం, గుత్తి, కళ్యాణదుర్గం డివిజన్ల పరిధిలో పల్లెబాట కార్యక్రమంలో భాగంగా 4281 విద్యుత్తు సమస్యలు వినియోగదారుల నుంచి వచ్చాయని ఎస్ఈ తెలిపారు. వీటిలో విద్యుత్తులైన్లు ప్రమాదకరంగా ఉన్నాయని, లైన్లు పక్కకు మార్చాలని, నియంత్రికలు సకాలంలో విడుదల చేయలేదని, కాలిన నియంత్రికలను నిబంధనల ప్రకారం మార్చటం లేదన్న ఫిర్యాదులు ఉన్నాయని తెలిపారు. కరెంటోళ్ల పల్లెబాట కార్యక్రమం మూడు నెలల పాటు కొనసాగుతందన్నారు.

ఆర్టీసీ బస్సులో 15 తులాల నగల చోరీ

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళ నుంచి దొంగలు బంగారు నగలను కాజేసిన ఘటన అనంతపురం నగరంలో చోటు చేసుకుంది. అన్నమయ్య జిల్లా పెద్ద తిప్పసముద్రం ప్రాంతానికి చెందిన షబానా పరీక్ష రాయడానికి వెళ్తున్న తన కుమార్తె వెంట డోన్ పట్టణానికి వెళ్లింది. పరీక్ష అనంతరం పట్టణంలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరుగు ప్రయాణమైంది. డోన్ నుంచి అనంతపురం ఆర్టీసీ బస్టాండుకు చేరుకుంది. అనంతపురం నుంచి కదిరికి వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కిన షబానా టికెట్ తీసుకునే క్రమంలో ఆధార్ కార్డు కోసం బ్యాగులో చేయి పెట్టగా అందులో ఉన్న 15 తులాల బంగారు నగలు కనిపించకపోవడంతో ఆందోళనకు గురైంది. వెంటనే డయల్-100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసింది. బస్సును నగరంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఆపి పోలీసులు ప్రయాణికులను, బ్యాగులను తనిఖీ చేశారు. బస్సులోనూ వెతికారు. అయితే నగలు కనిపించలేదు. దీంతో బాధితురాలు కన్నీటి పర్యంతమైంది. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ముగిసిన పాలిటెక్నిక్ కళాశాలల మహిళా జోనల్ పోటీలు

హిందూపురం కళాశాల జట్టు సభ్యుల విజయానందం

హిందూపురం, న్యూస్‌టుడే: స్థానిక మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజులుగా కొనసాగిన పాలిటెక్నిక్ కళాశాల మహిళా జోనల్‌స్థాయి క్రీడలు మంగళవారం రాత్రి ముగిశాయి. కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా స్టేట్‌బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ డిప్యూటీ సెక్రెటరీ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎంఈవో ఏహెచ్ గంగప్ప, కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కృష్ణమనాయుడు, ఇన్‌ఛార్జి పీడీ వెంకటరాములు, సత్యం పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. పోటీల్లో హిందూపురం మహిళా పాలిటెక్నిక్ క్రీడాకారులు ఓవర్ ఆల్ ఛాంపియన్‌గా, స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌ను అనంతపురం ప్రభుత్వ మహిళా కళాశాల క్రీడాకారులు దక్కించుకున్నారు. వ్యక్తిగత విభాగంలో అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పూజిత, ప్రత్యేక కేటగిరిలో హిందూపురం పళని నిలిచారు. వీరిని అతిథులు ప్రత్యేకంగా అభినందించారు.

విజేతలు వీరే : వాలీబాల్ - ప్రథమ (అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల), ద్వితీయ (మహిళా పాలిటెక్నిక్ కళాశాల హిందూపురం)

● ఖోఖో - ప్రథమ (ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అనంతపురం), ద్వితీయ (హిందూపురం మహిళా పాలిటెక్నిక్ కళాశాల)

● బ్యాడ్మింటన్ డబుల్స్- ప్రథమ సానియా, గీత, ద్వితీయ త్రివేణి, పూజిత, సింగిల్స్ సానియా, ద్వితీయ నక్షత్ర.

● టేబుల్ టెన్నిస్ డబుల్స్ - ప్రథమ వెన్నెల, మనోజ్ఞ, సింగిల్ - ప్రథమ మీనాక్షి, ద్వితీయ వెన్నెల

● చెస్ - ప్రథమ ఐశ్వర్య, ద్వితీయ హారిక రాణించారు.

కేబుల్ ఆపరేటర్‌కు జైలుశిక్ష

రొద్దం, న్యూస్‌టుడే : పెనుకొండ ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేటు కోర్టులో జడ్జి బొజ్జప్ప వెలువరించిన తీర్పులో మంగళవారం రొద్దానికి చెందిన నారాయణరెడ్డి అనే కేబుల్ ఆపరేటర్‌కు ఆరు నెలలు జైలు శిక్ష విధించారు. ఎస్ఐ వీరాంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. రొద్దకంపల్లి గ్రామంలో 2015లో ఓ రైతు పొలంలో ఏర్పాటు చేసిన 11 కేవీ విద్యుత్తు లైన్ల కిందే కేబుల్ వైర్లను అమర్చాడు.. దీంతో కేబుల్ వైర్ల నుంచి విద్యుత్తు సరఫరా కావడంతో.. ఇదే గ్రామానికి చెందిన గొర్రెల కాపరి నారాయణప్ప పశువు గ్రాసం కోసం కేబుల్ వైర్ల కిందే వెళ్లడంతో ఆయన మృతి చెందాడు. ఈఘటనపై అప్పట్లో దస్తగిరి ఎస్సై కేసు దర్యాప్తు చేసి, ఛార్జ్ షీటు వేశారు. కోర్టులో నేరం రుజువు కావడంతో ఆరునెలలు జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

కందికోత యంత్రంలో పడి యువకుడి దుర్మరణం



చినరాజు

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: గొడశలపల్లి గ్రామానికి చెందిన చినరాజు(24) కందికోత మిషన్‌లో పడి మృతిచెందినట్లు గ్రామస్థులు, పోలీసులు తెలిపారు. మంగళవారం సాయంత్రం చినరాజు గొడశలపల్లి గ్రామ సమీపంలోని కంది చేనులో మిషన్ ద్వారా కోత కోస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. ప్రథమ చికిత్స నిమిత్తం తరలించగా.. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

వైకాపా నాయకుల వికృత చేష్టలపై కేసులు

విడపనకల్లులో జాతీయ రహదారిపై నడిపిస్తున్న పోలీసులు

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కూడేరు మండలం చోళసముద్రంలో ఫ్లెక్సీకి జంతుబలి ఇచ్చిన వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పెట్టిన 8 మంది నిందితులను పోలీసులు గుర్తించి కేసు నమోదు చేశారు. వారిలో విష్ణు, నాగేంద్ర, రంగస్వామి, సాయి, గంగాధర్, మహేశ్, దేవేంద్ర, నీలకంఠతోపాటు మరింత మంది ఉన్నారు. వీరిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుస్తామని సీఐ రాజు పేర్కొన్నారు.

విడపనకల్లు: విడపనకల్లులో జగన్ ఫ్లెక్సీ వద్ద పొట్టేళ్లను బలిచ్చిన ఘటనలో నిందితులు రుద్ర, ఇంద్ర, గంగాధర్, రాజు, సంతోష్‌ను మంగళవారం పోలీస్‌స్టేషన్ నుంచి బస్టాండు వరకు దారిలో నడిపించారు. అనంతరం వాహనంలో వారిని గుంతకల్లు కోర్టుకు తీసుకెళ్లి హాజరుపరిచినట్లు ఎస్సై ఖాజాహుసేన్ పేర్కొన్నారు..

ధర్మవరం, న్యూస్‌టుడే: జగన్ పుట్టిన రోజు సందర్భంగా 21న వైకాపా నాయకులు, కార్యకర్తలు మూగజీవాలను వేటకొడవళ్లతో నరికి, జగన్ ఫ్లెక్సీలకు రక్తాభిషేకం చేశారు. ఈ ఘటనపై రెండో పట్టణ పోలీసులు మంగళవారం తొమ్మిది మందిపై కేసు నమోదు చేశారు. వీరిలో కౌన్సిలర్ చందమూరి నారాయణరెడ్డితో పాటు నాయకులు భాస్కర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మరో ఆరుగురు ఉన్నట్లు రెండో పట్టణ సీఐ రెడ్డెప్ప తెలిపారు.

చికిత్స పొందుతూ వసతిగృహ విద్యార్థి మృతి



లక్ష్మీనరసింహులు

గోరంట్ల, ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రి చికిత్సపొందుతూ ఓబుళదేవరచెరువులోని బాలుర సమీకృత వసతిగృహ విద్యార్థి లక్ష్మీనరసింహులు (14) మంగళవారం మృతి చెందాడు. మృతుడు గోరంట్ల మండలం కమ్మవారిపల్లిలో నిరుపేద కుటుంబానికి చెందిన వ్యవసాయకూలీ శివానంద కుమారుడు. వసతిగృహంలో ఉంటూ తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. ఈనెల 14న ద్విచక్రవానంలో మిత్రుడితో కలిసి రోడ్డు దాటుతుండగా కారు ఢీకొనడంతో ఇద్దరూ గాయపడ్డారు. ఈక్రమంలో అనంతపురంలో చికిత్స పొందుతూ లక్ష్మీనరసింహులు మృతిచెందాడు. తమ బిడ్డ మృతికి వసతిగృహ సిబ్బందే కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. వసతి గృహాల్లో బయటి ఆహార పదార్థాలు అనుమతించకూడదు. అయినా సదరు విద్యార్థి చేత ఆహారాన్ని తెప్పించుకుని తర్వాత వాటి సామాన్లు వెనక్కి ఇచ్చేందుకు ద్విచక్రవాహనంలో వెళ్తూ ప్రమాదంలో గాయపడి మృతిచెందాడు. మరో విద్యార్థి కోలుకుంటున్నాడు. బాధిత కుటుంబాన్ని శ్రీసత్యసాయి జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఇన్‌ఛార్జి డీడీ రెడ్డిబాలాజీ అనంతపురంలోని ఆసుపత్రికి వెళ్లి పరామర్శించాడు.

అజయ్‌పై హత్యాయత్నం కేసు నమోదు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం టూటౌన్ సీఐ శ్రీకాంత్‌తోపాటు, ఆటోడ్రైవర్‌పై హత్యాయత్నం చేసిన నిందితుడు అజయ్‌పై ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మరువమ్మ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ పఠాన్ బాబా ఫక్రుద్దీన్ సోమవారం టూటౌన్ పోలీసులను నిందితుడు ఉన్న శికారీ కాలనీకి ఆటోలో తీసుకెళ్లాడు. 'పోలీసులకు నన్ను పట్టిస్తావా? అంటూ బాబాపై అజయ్ కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

హిందూపురం
•హిందూపురం •పెనుకొండ •మడకశిర

26న హిందూ సమ్మేళనం

గోడ పత్రాలు ఎస్సై రమేష్‌బాబుకు అందజేస్తున్న హిందూ కమిటీ సభ్యులు

సోమందేపల్లి, న్యూస్‌టుడే : స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో ఈనెల 26వ తేదీ శుక్రవారం సాయంత్రం హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మంగళవారం హిందూ కమిటీ సభ్యులు తెలిపారు. సమ్మేళనానికి హాజరై తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం ఎస్పై రమేష్‌బాబును పలువురు సభ్యులు కలిసి విన్నవించారు. ముఖ్య అతిథులుగా కమలానంద భారతి స్వామి, దత్తానందగిరి స్వాములు హాజరు కానున్నారు, ప్రతిఒక్క హిందూ బంధువులందరూ తప్పక పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

సెమీ క్రిస్మస్ సంబరాలు

బాలయేసు విద్యాలయ విద్యార్థుల ప్రదర్శన

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే : నింకంపల్లి రోడ్డులోని బాలయేసు విద్యాలయంలో మంగళవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ సంబరాల్లో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కరాటేలో గిన్నిస్ వరల్డ్ రికార్డు అవార్డు పొందిన స్థానిక ప్రముఖ గ్రాండ్ మాస్టర్ ఎ.రామచంద్రను మున్సిపల్ వైస్ ఛైర్మన్ బలరామిరెడ్డి శాలువా, జ్ఞాపిక అందజేసి సత్కరించారు. అనంతరం సాంస్కృతిక నృత్యాలు, వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

నాలుగు గ్రామాలతో ప్రత్యేక పంచాయతీ ఏర్పాటుచేయండి

గోరంట్ల, న్యూస్‌టుడే: మండలంలోని వడిగేపల్లి పంచాయతీలో ఉన్న గొల్లపల్లి, బోయలపల్లి, బీఎన్‌తండా, బత్తలపల్లి గ్రామాలతో ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని కోరుతూ నాలుగు గ్రామాల ప్రజలు మంగళవారం ఎంపీడీవో కమలాబాయికి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఆయా గ్రామాల నుంచి ప్రస్తుత పంచాయతీ గ్రామమైన వడిగేపల్లికి వెళ్లాలంటే సుమారు 8 నుంచి 12 కిలోమీటర్లు వ్యయప్రయాసలతో ప్రయాణించాల్సి ఉన్నట్లు ఎంపీడీవోకు వివరించారు. వడిగేపల్లికి చేరుకోవాలంటే రెండు జాతీయ రహదారులు దాటాల్సి ఉందని పేర్కొన్నారు. వినతి ఇచ్చిన వారిలో పంచాయతీ సర్పంచి నరసింహమూర్తి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు చంద్రానాయక్, తెదేపా నాయకులు హరీష్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రవికుమార్‌రెడ్డి, సాలప్ప మరికొంతమంది ఉన్నారు.

పంచాయతీ విభజించాలని వినతి ఇస్తున్న వడిగేపల్లి ప్రజలు

నదీ తీరాల్లో సుబ్రహ్మణ్య షష్ఠి ఉత్సవాలు

రేపు వైభవంగా ప్రారంభం

హిందూపురం గ్రామీణం, పరిగి, న్యూస్‌టుడే : హిందూపురం సమీపం, కర్ణాటక సరిహద్దులో పెన్నానది, జయమంగళి, కుముద్వతి నదుల తీరాల్లో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు తమ కోర్కెలు తీరాలని పూజలు చేయడంతో విశేషంగా పరిగణిస్తారు. కాలమాన ప్రకారం సంవత్సరంలో ప్రతి నెల 15రోజులకోసారి షష్ఠి తిథి వస్తుంది. పుష్య(ధనుస్సంక్రమణం) మాసంలో వచ్చే షష్ఠి రోజున అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రజలు సుబ్రహ్మణ్యషష్ఠి జరుపుకొంటారు. ఈనెల 25న మహోత్సవాలు ప్రారంభమై 3 నుంచి 7 రోజుల వరకు జాతర నిర్వహిస్తారు. కర్ణాటకాంధ్ర సరిహద్దు ప్రాంతాల్లోని నదీ పరీవాహక ప్రాంతాల్లోనే ఈ కోవెలలు కొలువు తీరడంతో అన్ని జాతులవారు సంప్రదాయలు, ఆచారాల ప్రకారం ఉపవాసాలు ఉండి స్వామిని దర్శించుకుంటారు.

కర్ణాటకలోని కుక్కె, పట్టణం, దొడ్డబళ్లాపుర తాలూకాలోని ఘాటి, పావగడ తాలూకాలోని నాగలమడక గ్రామం, మధుగిరి తాలూకాలోని తెరియూరు గ్రామాల్లోని సుబ్రహ్మణ్యస్వాములను వేలాది భక్తులు దర్శించి పూజలు చేయించి రథోత్సవాన్ని తిలకిస్తారు.

ఉత్సవాలు గ్రామాలు ముస్తాబు

● పరిగి మండలం పైడేటి గ్రామ సమీపంలో ప్రవహించే పెన్నానది ఒడ్డునున్న సుబ్రహ్మణ్యేశ్వర ఆలయ ప్రాంగణంలో బుధవారం ఉదయం స్వామి బ్రహ్మరథోత్సవం, హోమాలు, మధ్యాహ్నం అన్న సంతర్పణ, గ్రామస్థులచే మైలారి జరుపుతారు. మూడు రోజులు జాతర, చివరి రోజు ఈనెల 28న గ్రామోత్సవం నిర్వహిస్తారు.

● హిందూపురం రోడ్డులో జయమంగళి నదీ తీరంలో వెలసిన సుబ్రహ్మణ్యస్వామి ఆలయ రథోత్సవం, రెండు రోజుల పాటు ప్రత్యేక పూజలు, జాతర నిర్వహిస్తారు.

పరిగి మండలం పైడేటి గ్రామంలో పెన్నానది ఒడ్డున వెలసిన సుబ్రహ్మణ్యేశ్వరాలయం

● పోచనపల్లికి వెళ్లే రోడ్డులో పెన్నానది ఒడ్డున సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో షష్ఠి విశేష పూజలు చేస్తారు.

● పట్టణంలోని మున్సిపల్ ఆఫీసు రోడ్డులో రథోత్సవం, ప్రత్యేక షష్ఠిపూజలు, అన్నదానం కార్యక్రమాలు జరుగుతాయి.

ఆంజనేయస్వామి ఆలయానికి విరాళం

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలోని సూగూరు ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న 45 అడుగుల ఏకశిల ఆంజనేయస్వామి విగ్రహానికి మంగళవారం స్థానికంగా ఉన్న గోవిందు, ప్రభాకర్‌రెడ్డి రూ.25 వేలు విలువైన 75 సిమెంటు బస్తాలను విరాళంగా అందించారు.

బహిరంగ ప్రకటన

పరిగి తహసిల్దార్ తరపున ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా దూదేకుల పాపు సాబ్ S/o చిన్న పీరు సాబ్ R/o పైడేటి గ్రామము, పరిగి మండలం వాస్తవ్యులు అనువారు తెలియజేయడము ఏమనగా ఈ క్రింద కనపరచిన పైడేటి గ్రామ పొలం సంబంధిచిన సర్వే నెం. 116-2, 053 సెంట్లు 121-2, 025 సెంట్లకు గాను సంబంధిత పరిగి తహసిల్దార్ వారికి పై తెలుపబడిన వారు పట్టాదారు పాస్‌బుక్ కొరకు అర్జీ ఇవ్వడం జరిగినది. కావున ఈ సర్వే నంబర్లు అభ్యంతరములు కానీ, కోర్టు వ్యవహారములు కానీ, బ్యాంక్ రుణములు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలోపు పరిగి మండలం తహసిల్దార్‌కు కానీ, క్రింద తెలిపిన న్యాయవాదికి కానీ వ్రాత పూర్వకంగా తగు ఆధారాలతో సమర్పించ వలయునని తెలియజేయడమైనది

C.Murali, B.Com., L.L.B., Advocate
Hindupur. Cell: 9666453555 & 9052831086

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE HIND UPURAM
E.A. 57/2025 E.P. 2/2024 IN O.S. 147 /2019

Between:
B.C.Govindarajulu ...DECREE HOLDER
AND
S.Rajanikanth ...JUDGEMENT DEBTOR
To
NOTICE TO THE JUDGEMENT DEBTOR

S.Rajanikanth S/o Late S.Adinarayana, Aged 45 years, Transport Business, D.No.26-4-1855, Near Ganesh Temple, RTC Colony, Hindupuram, Sri Sathyasai Dist.

The Decree Holder filed the above E.P. 2/2024 against you on the file of Hon'ble Additional Junior civil judge court, Hindupuram and the same is posted to 29-12-2025 for your appearance in person or through an advocate. If you failed to appear on that day you will be set ex-parte and the matter will be decided in your absence.

By the order of court

C.RAMACHANDRA REDDY, C.NAGARAJU, ADVOCATES FOR DECREE HOLDER, HINDUPURAM

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: శంకరగల్లు ఇందిరమ్మ కాలనీలో వీధి దీపాలు లేక ఇబ్బందిగా ఉంది. -హనుమంతరాయప్ప
సమాధానం: వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం.
-జయమ్మ, సర్పంచి, శంకరగల్లు

సమస్య: నాచేపల్లి రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తోంది. -శివకుమార్
సమాధానం: హరితరాయబారుల ద్వారా తొలగిస్తాం. -తిప్పేస్వామి, సర్పంచి, మోరుబాగల్.
–న్యూస్‌టుడే, గుడిబండ

సమస్యలకు పరిష్కారం

స్పందనకు వందనం

హిందూపురం సాంస్కృతికం: పట్టణంలోని వివిధ కాలనీల్లో నెలకున్న సమస్యలను 'ఈనాడు'లో మేమున్నాం.. మీకు తోడుగా శీర్షికన ప్రచురితం కావడంతో సంబంధిత అధికారి స్పందించారు. పెనుకొండ రోడ్డు నుంచి రైతుబజార్‌కు వెళ్లే రహదారిలోని చెత్తను, గాంధీ సర్కిల్ నుంచి కూరగాయల మార్కెట్ వరకు వెళ్లే రహదారి వద్ద కాలువను మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ కార్మికులతో శుభ్రం చేయించారు.

హిందూపురం గ్రామీణం : 'కాలువను శుభ్రం చేయాలి' శీర్షికతో శనివారం 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్రకథనానికి మున్సిపల్ పారిశుద్ధ్య విభాగాధికారి శంకర్ స్పందించారు. వెంటనే సిబ్బందిని సింగిరెడ్డిపల్లికి పంపి మురుగు, చెత్తచెదారం తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.

హిందూపురం గ్రామీణం: ''అపరిశుభ్రం ఉంటే... దోమలు వెన్నంటే'' శీర్షికన 'ఈనాడు'లో ఆదివారం ప్రచురితమైన కథనానికి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున అదే రోజు స్పందించారు. ఆదేశాలతో పారిశుధ్య విభాగాధికారి శంకర్ పర్యవేక్షణలో సిబ్బంది అప్రమత్తమై అపరిశుభ్రంగా కాలనీల్లోకి వెళ్లి చెత్తాచెదారం తొలగించి, నిల్వున్న మురుగునీటిని శుభ్రం చేశారు. ఖాళీస్థలాల్లో, నివాస గృహాల సమీపాల్లో పెరిగిన కంపచెట్లు, పిచ్చిమొక్కలను యంత్రాల సహాయంతో తొలగించారు. మురుగుకాలువల్లో ఆయిల్‌బాల్స్ వేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించి శుభ్రంగా ఉంచారు.

వ్యాసరచన పోటీల్లో ప్రతిభ

జేసీ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న విద్యార్థిని, చిత్రంలో డీఈవో

గోరంట్ల, న్యూస్‌టుడే : జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గోరంట్ల మండలం కోరేవాండ్లపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని వందన జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం సాధించింది. ఈసందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన బహుమతుల పంపిణీ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ మౌర్యభరద్వాజ్, జిల్లా విద్యాశాఖాధికారి కిష్టప్ప చేతుల మీదుగా పురస్కార పత్రం, ప్రోత్సాహక నగదు అందుకుంది. పాఠశాల హెచ్‌ఎం సుధాకరరెడ్డి పాల్గొన్నారు.

నేత్రపర్వంగా శ్రీనివాసుడికి పుష్పయాగం

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే : పట్టణంలోని గోవిందమాల భక్త బృందం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి శ్రీనివాసుడి మహాపుష్పయాగాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివిధ రకాల పుష్పాల గంపలతో మెయిన్‌బజార్‌లో ఉన్న పేట వెంకటరమణుడి ఆశీస్సులు అందుకుని వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించిన పూలపల్లకిలో శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీనివాసుడిని ఉత్సవమూర్తులను ఉంచి మంగళవాయిద్యాలు, డప్పులమోత, కీలుగుర్రాలు, కళాకారుల నృత్యప్రదర్శనలు, అశేష భక్తుల జనసమూహం నడుమ మాలధారణ చేసిన గోవిందులు 'పుర' వీధుల గుండా ఊరేగించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న శ్రీనివాసుని ఆలయంలో ప్రదక్షిణలు చేశారు. మహోత్సవాన్ని తిలకించడానికి వచ్చిన భక్తాదులందరికీ పుష్పాలు, అన్నదానం చేశారు. మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, గోవిందమాల భక్త బృందం నిర్వాహకులు మాజీ కాణిపాకం ట్రస్ట్ బోర్డు సభ్యుడు రవీంద్రుడు, గురుస్వామి మురళీమోహన్, సభ్యులు శివకుమార్, విశ్వనాథ్, రమేశ్, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

పూల గంపలతో ఊరేగింపుగా వస్తున్న మున్సిపల్ ఛైర్మన్, గోవిందమాల భక్త బృందం నిర్వాహకులు, మహిళలు

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

పెనుకొండ,న్యూస్‌టుడే: స్థానిక ప్రగతి, గ్లోబల్‌జెన్ పాఠశాలల్లో మంగళవారం కరస్పాండెంట్ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. ఈసందర్భంగా మొదట శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలామాల వేసి అంజలి ఘటించారు. పాఠశాల విద్యార్థులు 250 నమూనాలు తయారు చేసి ప్రదర్శించారు. డీవైఈవో జాన్‌రెడ్డి, ఎంఈవో సుధాకర్,నెల్లూరు సబ్‌కలెక్టర్ పద్మావతి, ప్రభుత్వ జూనియర్‌కళాశాల ప్రిన్సిపల్ సుదర్శన్ తదితరులను ఘనంగా సత్కరించారు.

నమూనాలను పరిశీలిస్తున్న డీవైఈవో జాన్‌రెడ్డి తదితరులు

వక్తృత్వ పోటీల్లో ప్రథమ స్థానం

గుడిబండ, న్యూస్‌టుడే: గుడిబండ మహాత్మాజ్యోతిబా బాలికల పాఠశాలలో చదువుతున్న బి.కుసుమకు వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో మండలస్థాయిలో ప్రథమ, జిల్లాస్థాయిలో తృతీయ స్థానంలో నిలిచింది. మంగళవారం జాయింట్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప చేతుల మీదుగా బహుమతి, ప్రశంసపత్రం అందుకున్నారు. ప్రిన్సిపల్ ఆర్.వరలక్ష్మి, ఎస్‌ఎంసీ కమిటీ ఛైర్మన్ జగదీశ్, ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని అభినందించారు.

బహుమతి అందుకుంటున్న కుసుమ, ప్రిన్సిపల్ వరలక్ష్మి

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయడము ఏమనగా మా క్లైయింటు అయిన శ్రీమతి ఎ.జరీనా, W/o హెచ్.ఎం.అల్లాబకష్, డి.నెం. 5/10/103, రహమత్‌పురం, హిందూపురం అనువారు తన భర్తగారైన హెచ్.ఎం.అల్లాబకష్ గారి పేరుమీద గల ఒరిజినల్ విక్రయపత్రం నెంబరు 116/1987, మడకశిర S.R.O. లో రిజిస్టరు అయిన పత్రాన్ని పోగొట్టుకొన్నారు. సదరి విషయాన్ని గోరంట్ల పోలీస్ స్టేషను అధికారి గారికి ఫిర్యాదు చేసినారు. సదరి విషయమై గోరంట్ల పోలీసు వారు Doc. No. 116/1987 గుర్తించబడలేదు అని ధృవీకరించినారు. కనుక ఎవరికైననూ ఒరిజినల్ Doc. No. 116/1987 గుర్తించిన యెడల క్రింది తెలిపిన న్యాయవాదికి తెలుపగలరు మరియు క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనను ఎటువంటి ఆక్షేపణలుగాని, ఎటువంటి తాకట్టుగాని, బ్యాంకు రుణములు గాని, కోర్టు వ్యవహారములు గాని ఉన్నయెడల క్రింద కనబరిచిన న్యాయవాదికి 10 రోజుల లోపు తెలియజేయవలెను.

షెడ్యూలు

శ్రీసత్యసాయి జిల్లా మరియు రిజిష్టరు ఆస్తి, మడకశిర సబ్.రి.డి., అమరాపురం గ్రామ పొలం, అమరాపురం పంచాయతిలో గల ఆస్తి
సర్కారు తరి సర్వే నెం. 659-3 పైకి A.C. 0.50 పైకి A.C. 0.37 1/2
ఇందుకు చెక్కబుంది: తూర్పు: రస్తా, **పడమర:** రుద్రకుంట తిమ్మన్న జమీను, **ఉత్తరం:** రస్తా, **దక్షిణం:** అబ్దుల్ సుబహాన్ ఆస్తి

పి.వి.శ్రీనివాసరెడ్డి, అడ్వకేట్
డి.నెం. 26-4-1361/1, భవానిశంకర్ నగర్, మేళాపురం, హిందూపురం. Ph: 9440746213

తిరుప్పావై, మణిద్వీపవర్ణ పారాయణ పఠనం

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే : ఏటా ధనుర్మాసంలో నిర్వహించే విధంగా పట్టణంలోని చిన్నమార్కెట్ సర్కిల్‌లో ఉన్న సత్యనారాయణస్వామి ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికలో కుసుమపుత్రి మహిళామండలి, సత్యనారాయణ మహిళా మండలి సభ్యులు సమదుస్తులు ధరించి తిరుప్పావై, మణిద్వీపవర్ణ, శ్రీసూక్తం పారాయణం పఠించారు. అనంతరం స్వామికి నవమహారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సీఎం ఆదినారాయణగుప్తా, కుసుమపుత్రి మహిళామండలి అధ్యక్షురాలు కే.రూప, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

సత్యనారాయణుడికి, గోదాదేవికి హారతులు, పుష్పాలు సమర్పిస్తున్న ఆర్యవైశ్య మహిళలు

28న యూటీఎఫ్ మహాసభలు

గుడిబండ, న్యూస్‌టుడే: యూటీఎఫ్ జిల్లా 4వ మహాసభను విజయవంతం చేయాలని యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కే.భూతన్న, గుడిబండ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివానాయక్, కదురన్నలు కోరారు. గుడిబండ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గోవిందప్ప చేతుల మీదుగా ఈ నెల 28న మడకశిర ఆర్అండ్‌బీ విశ్రాంతి భవనంలో జరుగు యూటీఎఫ్ 4వ జిల్లా మహాసభల గోడపత్రాలు విడుదల చేశారు. యూనియన్ నాయకులు నరసింహప్ప, మాలింగప్ప, జోగప్ప తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల మండల పరిధిలోని మిషన్‌తండా సమీపంలో 44వ నంబరు జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. కర్నూలు, అనంతపురానికి చెందిన ఇద్దరు బీటెక్ విద్యార్థులు బెంగళూరులో పరీక్షలు రాయడానికి ద్విచక్రవాహనంలో బయలుదేరారు. వీరి వాహనాన్ని వెనుక నుంచి వచ్చిన కారు ఢీ కొట్టింది. దీంతో ద్విచక్రవాహనంలో ఉన్న వీరు నడుచుకుంటూ వెళ్తున్న నేపాల్‌కు చెందిన రమేష్‌సునార్, జునేసునార్ లను ఢీకొన్నారు. ఈఘటనలో నలుగురూ గాయపడ్డారు. బాధితులను హైవే అంబులెన్స్‌లో పెనుకొండ ఆసుపత్రికి తరలించారు.

తెదేపా శ్రేణుల సందడి

పరిగి, న్యూస్‌టుడే : శ్రీసత్యసాయి జిల్లాకు నూతనంగా పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పరిగికి చెందిన వడ్డే హనుమప్ప మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి అనంతపురంలో ఉంటున్న హిందూపురం తెదేపా పార్లమెంటరీ స్థానం అధ్యక్షుడు ఎం.ఎస్.రాజును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీ బీకే పార్థసారథి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరాంను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సంఘం కార్యదర్శి లక్ష్మణరావు, పెనుకొండ నియోజకవర్గం నాయకులు వెంకటగిరి పాలెం శ్రీనివాసులు, రమేష్, యువ నాయకులు వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఎం.ఎస్.రాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమప్ప. పార్టీ నాయకులు

ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎన్నిక

చిలమత్తూరు, న్యూస్‌టుడే : ఏపీటీఎఫ్ 1938 యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని పొట్టిశ్రీరాములు జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సాయి శంకర్ తెలిపారు. మంగళవారం ఏపీటీఎఫ్ 1938 యూనియన్ కార్యదర్శి సురేంద్ర ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. రాష్ట్ర కౌన్సిలర్‌గా సాయి శంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో నాయకులు గోపాల్‌రెడ్డి, అలీముల్లా, పాపిరెడ్డి, విశ్వనాథరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, శ్రీనివాసురెడ్డి, ఉపేంద్ర, మహిళ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తాం

చిలమత్తూరు, న్యూస్‌టుడే: యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎంపిక మంగళవారం ఎమ్మార్సీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల పరిశీలకులుగా యూటీఎఫ్ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షుడు సి.హెచ్ బాబు, చెన్నకేశవ సమీక్షంలో నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా లక్ష్మీనరసింహప్ప, అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి లక్ష్మీపతి, కోశాధికారి మల్లెపోగుల ముత్యాలప్పను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండలంలోని ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తామని నూతన కార్యవర్గం హామీ ఇచ్చింది.

విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు

విజేతలతో ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయినులు

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 'వర్తమాన అంశాలు, జనరల్ నాలెడ్జి' అనే అంశంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో 7వ తరగతి చదువుతున్న కె.అలీషామహీనా ప్రథమ, 9వ తరగతికి చెందిన బీటీ హర్షిత ద్వితీయ, 8వ తరగతి చదువుతున్న ఎస్.జోహరఅఫ్రీన్ తృతీయ స్థానంలో నిలిచారు. వీరికి పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు ఎం.రమాదేవి, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

● పట్టణంలోని ఏపీఎస్‌డబ్ల్యూఆర్ విద్యాలయంలో మంగళవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 'వర్తమాన అంశాలు, జనరల్ నాలెడ్జి' అనే అంశంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో 10వ తరగతి చదువుతున్న పవన్‌కల్యాణ్ ప్రథమ, 9వ తరగతికి చెందిన భువనేశ్వర్ ద్వితీయ, 10వ తరగతి చదువుతున్న చేతన్ తృతీయ స్థానంలో నిలిచారు. వీరికి విద్యాలయం ప్రిన్సిపల్ ఆనంద్‌కుమార్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

ఏపీఎస్‌డబ్ల్యూఆర్ విద్యాలయంలో విజేతలతో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

మడకశిర : విజేతలతో ప్రధానోపాధ్యాయిని సునీత, ఉపాధ్యాయులు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని సిద్ధగిరి జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. 10వ తరగతి ఆర్.బాను ప్రసాద్ ప్రథమ, ఎన్.నందిని ద్వితీయ, 7వ తరగతి కె.చరణి తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని సునీత, ఉపాధ్యాయులు ఉమేశ్, రమేశ్‌ల చేతుల మీదుగా బహుమతులు అందజేసి అభినందించారు.

వాగ్వాదాలతో కౌన్సిల్ సమావేశం

అధికారులపై వైకాపా కౌన్సిలర్ల దురుసు ప్రవర్తన

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే : అజెండాలోని అంశాలపై డీసెంటు తెలిపే పత్రాన్ని రాయడంలోనూ, మాట్లాడటంలోనూ వైకాపా కౌన్సిలర్లు అసభ్య పదజాలం వాడటంతో, మున్సిపల్ అధికారులందరూ ముకుమ్మడిగా కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించడంతో తీవ్ర వివాదానికి దారితీసింది. మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం ఛైర్మన్ రమేశ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. వైకాపా కౌన్సిలర్లు స్పందిస్తూ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ల్లోని గదులను అద్దెకు కేటాయించే వేలం పాటల్లో తెదేపా నాయకులు, అధికారులు ఏకమై దోచుకొన్నారని మాట్లాడుతూ, అసభ్య పదజాలాన్ని వాడటంతో మున్సిపల్ అధికారులు అభ్యంతరం తెలిపారు. తాము పని చేయలేమని చెబుతూ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. తెదేపా నాయకులు.. అధికారులకు మద్దతు ప్రకటించి, ఏదైనా సరే నిబంధనల ప్రకారం వ్యవహరించాలని వైకాపా కౌన్సిలర్లకు సూచించారు. వైకాపా పక్షనేత అసిఫ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు బలరామిరెడ్డి, జబివుల్లా తదితరులు కౌన్సిలర్ల తరపున క్షమాపణలు చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. నిబంధనల ప్రకారమే వేలం పాటలు నిర్వహించామని, నెలకు రూ.53 వేలు అద్దె వస్తుందని అంచనా వేస్తే ఏకంగా రూ.1.13 లక్షలు వచ్చిందని గుర్తు చేశారు. పట్టణాభివృద్ధికి ఎమ్మెల్యే బాలకృష్ణ రూ.92.5 కోట్లు తీసుకురావడంపై అభినందన తీర్మానాన్ని ఛైర్మన్ ప్రవేశపెట్టారు. దీన్ని ప్రతిపక్ష నేత అసిఫ్ స్వాగతించారు. టెండర్ల విషయంలో వైకాపా, తెదేపా సభ్యుల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం జరిగింది. తెదేపాపై ఆరోపణలు చేయడం సరికాదని, వైకాపా అవినీతికి, అక్రమాలకు బ్రాండ్ అంబాసిండర్ అని ఆపార్టీ కౌన్సిలర్లు దుయ్యబట్టారు. ఇలా ఆరోపణలు, ప్రత్యారోపణలతో సమావేశం గరంగరంగా సాగింది. వివాదాల నడుమ అజెండాలోని అంశాలకు ఆమోదం తెలిపారు.

వాదులాడుకొంటున్న తెదేపా, వైకాపా కౌన్సిలర్లు

సమావేశాన్ని బహిష్కరిస్తామని ప్రకటిస్తున్న అధికారులు

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం • కదిరి •రాప్తాడు

హాకీ జోనల్ లీగ్ రన్నర్స్‌గా పుట్టపర్తి

ధర్మవరం పట్టణంలోని ఆర్డీటీ మైదానంలో జరిగిన హాకీ జోన్ లీగ్ మ్యాచ్‌లో పుట్టపర్తికి చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల జట్టు రన్నర్స్‌గా నిలిచింది. ఫైనల్స్‌లో గొట్లూరు జట్టుతో హోరాహోరీగా తలపడిన పుట్టపర్తి జట్టు రెండో స్థానంతో సంతృప్తి చెందింది. అనంతపురం ఆర్డీటీ మైదానంలో త్వరలో జరగనున్న ఉమ్మడి జిల్లా హాకీ పోటీల జట్టుకు పుట్టపర్తి విద్యార్థులు కొందరు ఎంపికయ్యారు. వారిని ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, పీడీ సూర్యనారాయణ అభినందించారు. –న్యూస్‌టుడే, పుట్టపర్తి

భక్తిశ్రద్ధలతో సత్యసాయి నగర సంకీర్తన

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: సత్యసాయి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని చెన్నేకొత్తపల్లి గ్రామంలో సత్యసాయి సేవాదళ్ సభ్యులు, భక్తులు మంగళవారం నగర సంకీర్తన నిర్వహించారు. స్వామివారి చిత్రపటాన్ని అలంకరించి విశేష పూజలు చేశారు. గ్రామ పురవీధులలో సత్యసాయి భక్తిపాటలతో భజన చేస్తూ ఊరేగించారు.

ఊరేగింపులో సత్యసాయి సేవాదళ్ సభ్యులు, భక్తులు

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: చెన్నేకొత్తపల్లి ఉన్నత పాఠశాల పక్కన వీధులలోని నివాసాల వారు తమ ఇళ్లలో నిర్మించుకున్న సంపులు నిండి నీరు దారిపైకి వస్తున్నాయి. - **రాము, స్థానికుడు.**

***సమాధానం:** వీధులలో పర్యటించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. **అశోక్ నాయక్, ఈఓఆర్డీ**

– న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి

మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

పుట్టపర్తి: నియోజకవర్గంలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఆరోగ్య సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి తెలిపారు. ఆమె మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో వివరాలు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నియోజకవర్గానికి రూ.6.31 కోట్లతో 25 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, 2 బ్లాక్ ప్రజా ఆరోగ్య యూనిట్లు మంజూరైనట్లు చెప్పారు. త్వరలో నిర్మాణ పనులు మొదలవుతాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె పీఎం మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రి సత్యకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

విల్లులా వంచి.. జాతీయస్థాయికి ఎదిగి

కఠిన ఆసనాలతో మెప్పిస్తున్న విద్యార్థులు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బలోని శాంతిఆనంద ఎడ్యుకేషన్ సొసైటీ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న మహిధర్, లక్ష్మీనారాయణలు యోగాసనాల్లో రాణిస్తున్నారు. క్రమశిక్షణ, కఠోర సాధనతో పన్నెండేళ్లకే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఈ నెల 12 నుంచి 14 వరకు అనంతపురంలోని పీవీకేకే కళాశాలలో యోగా క్రీడ సంఘం ఆధ్వర్యంలో అండర్-14 సబ్-జూనియర్స్ విభాగంలో జరిగిన రాష్ట్ర స్థాయి రిథమిక్ పెయిర్ యోగాసన పోటీల్లో అద్భుత ప్రదర్శన చేశారు. 29న మహారాష్ట్రలోని సంఘ మేయర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో తలపడేందుకు ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్, పీడీ ప్రభావతి పర్యవేక్షణలో తీవ్ర సాధన చేస్తున్నారు. వారి మాటల్లోనే విజయగాథ చదివేద్దాం రండి.

ఆత్మస్థైర్యం పెరిగింది

నిరలంబవాతాయానసనం..

యోగా నేర్చుకోవడంతో నాలో ఆత్మస్థైర్యం పెరిగింది. ఇప్పటికి రెండు సార్లు రాష్ట్రస్థాయిలో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపికయ్యా. ఇటు అమ్మానాన్నలు సరోజ, శ్రీనివాసుల ప్రోత్సాహం అటు ఉపాధ్యాయుల శిక్షణతో కఠినమైన ఆసనాలు సులభంగా వేయడం వచ్చింది. ఏకపాదశిరకండ, ఏకపాద వక్షమయూర, నిరలంబవాతాయ, ఏకపాద చక్రగరుడ తదితర ఆసనాలతో చక్కటి గుర్తింపు వచ్చింది. 2016లో ఆరో తరగతి చదివేటప్పుడు హిందూపురంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో మొదటి స్థానంలో నిలిచా. కర్నూలులో రాష్ట్రస్థాయిలో పాల్గొన్నా. ఇప్పుడు మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పతకం తేవాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నా. -**గుర్రం మహిధర్, పొడరాళ్లపల్లి**

చాలా ఆనందంగా ఉంది

అంతగుల్పహస్తనటరాజ ఆసనం..

మొదటిసారి జాతీయ స్థాయి యోగాసనాల పోటీలకు ఎంపిక వడం ఎంతో సంతోషంగా ఉంది. చక్కగా రాణించాలని కఠోర సాధన చేస్తున్నా. నాన్న శ్రీనివాసులు ఎలక్ట్రీషియన్. అమ్మ పద్మిని బ్యూటీ పార్లర్ నడుపుతున్నారు. ఆరో తరగతి నుంచే వ్యాయామ ఉపాధ్యాయిని వద్ద ప్రత్యేక శిక్షణ తీసుకోవడంతో కఠినమైన ఆసనాలు వేయడం సులభంగా వచ్చింది. అంతగుల్పహస్త నటరాజ, పద్మనాభ, పించ మయూర, ఉపవిష్టకోణతో పాటు మరో పదిహేను కఠిన ఆసనాలు వేస్తా. యోగాసనాల సాధనకు పాఠశాలలో రోజు గంట సమయం కేటాయిస్తారు. జాతీయ స్థాయిలో రాణించడమే ధ్యేయం. -**సదనపు లక్ష్మీనారాయణ ఆచారి, ముదిగుబ్బ**

పోటీపడ్డారు.. ప్రతిభచాటారు

విజేతలను అభినందిస్తున్న ప్రిన్సిపల్ ప్రశాంతి తదితరులు

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మంగళవారం ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా వర్తమాన అంశాలు, జనరల్ నాలెడ్జ్‌పై పెట్టిన పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ చూపారు. ఎన్.నవీన్‌కుమార్, ఎం.రెడ్డి లోకేష్, డి.అశోక్ అనే విద్యార్థులు వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి ప్రిన్సిపల్ ప్రశాంతి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. అధ్యాపకులు నాగరాజు, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్ విజేతలను అభినందించారు.

జలాలపురం పెద్దమ్మకు బోనాల సమర్పణ

మండలంలోని జలాలపురంలో మంగళవారం పెద్దమ్మ తల్లికి గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా పూజారులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్, పార్టీ నాయకులు పెద్దమ్మను దర్శించుకొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. -**న్యూస్‌టుడే, బత్తలపల్లి**

24 గంటల్లో సమస్యకు పరిష్కారం

నల్లమాడ, న్యూస్‌టుడే: మండలంలోని చౌటకుంటపల్లిలో ముస్లిం, ఎస్సీ వర్గాల ఏళ్లుగా శ్మశానం అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై గ్రామస్థులు ప్రజావేదిక ద్వారా రెవెన్యూ అధికారుల దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన వారు శ్మశానానికి ప్రభుత్వ స్థలం కేటాయించి 24 గంటల్లోనే పరిష్కారం చూపారు. కృతజ్ఞతగా గ్రామస్థులు రెవెన్యూ అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ సువర్ణ మాట్లాడుతూ ప్రజావేదిక ద్వారా వచ్చిన ఫిర్యాదులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సమస్యను పరిష్కరించిన తహసీల్దారు మనోజ్ కుమార్‌రెడ్డి, గ్రామ వీఆర్వో గంగాధర్‌ను ఆమె అభినందించారు.

బాలల సంరక్షణకు అధిక ప్రాధాన్యం

అధికారులతో సమీక్షిస్తున్న జేసీ మౌర్యభరద్వాజ్

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జిల్లాలోని బాలల సంరక్షణ గృహాల్లోని పిల్లల భద్రత, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జేసీ మౌర్యభరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన మంగళవారం కలెక్టరేట్‌లో బాలల వసతి గృహాల తనిఖీ బృందం సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని తొమ్మిది బాలల వసతిగృహాల్లో పరిస్థితులపై బృంద సభ్యుల నుంచి తెలుసుకున్నారు. తనిఖీల సమయంలో మెనూ ప్రకారం పిల్లలకు పోషకాహారం, విద్యా సదుపాయాలు, రికార్డుల నిర్వహణ తదితరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. నివేదికను కలెక్టర్‌కు అందజేయాలని సూచించారు. సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు ఇన్‌ఛార్జి డైరెక్టర్ నాగమల్లేశ్వరి, మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి జిల్లా కోఆర్డినేటర్ గీతాబాయి, జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్, వైద్యులు మని చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టాలపై అవగాహన అవసరం: వినియోగదారుల హక్కులు, చట్టాలపై పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు అవగాహన కల్పించాలని జేసీ మౌర్యభరద్వాజ్ అన్నారు. ఆయన కలెక్టరేట్‌లో జరిగిన జాతీయ వినియోగదారుల దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. ఏదైనా సమస్యలొస్తే జాతీయ వినియోగదారుల సహాయ కేంద్రం టోల్‌ఫ్రీ నంబరు 14404, 1915 ద్వారా ఫిర్యాదు చేసి పరిష్కారం పొందవచ్చన్నారు. అనంతరం ఆయన వినియోగదారుల దినోత్సవంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.

సత్యసాయి స్ఫూర్తితోనే సేవలు

తాడిమర్రి: సింగపూర్ సత్యసాయి సేవా సమితి నిర్మించిన వాటర్ ప్లాంట్ భవనం

తాడిమర్రి, న్యూస్‌టుడే: సత్యసాయి బాబా ఆశీస్సులతో 30 ఏళ్లుగా వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, ముఖ్యంగా విద్యపై దృష్టి పెడుతున్నామని సింగపూర్ సత్యసాయి సేవా సమితి ప్రతినిధి సెబాస్టియన్ పో తెలిపారు. మండలంలోని పిన్నదరి గ్రామంలో గ్రామస్థులు, ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడేలా ఆయన తన కుటుంబ సభ్యుల సహకారంతో శుద్ధజల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం దాన్ని ఆయన ప్రారంభించారు. అంతకు ముందు గ్రామస్థులు వారికి డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులకు అల్పాహార క్యారేజీలు, మిఠాయి బాక్సులు పంపిణీ చేశారు. గ్రామస్థులకు ఉచితంగా 200 కొబ్బరి మొక్కలు, శుద్ధజల నీటిని తీసుకెళ్లే క్యాన్లు అందజేశారు. కార్యక్రమంలో సాయి భక్తులు పుల్లరెడ్డి సురేష్, గోసుగుంట హరి, జగదీష్, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కొత్తచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని నారాయణపురంలో న్యూజెర్సీకి చెందిన సత్యసాయి భక్తులు నిర్మించిన వాటర్ ప్లాంటును ఆర్‌జే రత్నాకర్ ప్రారంభించారు. నాలుగు గ్రామాలకు మినరల్ వాటర్ పంపిణీ చేయాలన్న లక్ష్యంతో విదేశీ భక్తులు దాదాపు రూ.8లక్షలు వెచ్చించి శుద్ధ జల కేంద్రంతో పాటు బోరు, పైపులైను వేసినట్లు రత్నాకర్ తెలిపారు. అనంతరం ఉన్నూరప్పపల్లిలో జీర్ణోద్ధరణ పనులు చేసిన కోదండ రామస్వామి ఆలయాన్ని, లోచర్లలో ఆధునికీకరించిన సత్యసాయి కల్యాణ మండపాన్ని ప్రారంభించారు. ఉన్నత పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ వైస్ ఛైర్మన్ జంధ్యాల, జాతీయ అధ్యక్షుడు ఆయిగుంటకుమార్, ఉపాధ్యాయుడు మహేష్, సాయి భక్తులు పాల్గొన్నారు.

కొత్తచెరువు: రిబ్బన్ కత్తిరించి వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న ఆర్‌జే రత్నాకర్ తదితరులు

సైకిల్ పోలో పోటీలకు ఎంపిక

జాతీయ స్థాయిలో జరిగే సైకిల్ పోలో గేమ్ పోటీల్లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు పట్టణంలోని యశోద పాఠశాల విద్యార్థులు ఐదుగురు ఎంపికయ్యారు. ఈమేరకు ఆ పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్ మంగళవారం తెలిపారు. ఈ నెల 26 నుంచి 29 వరకు బిహార్‌లో జరిగే జాతీయ స్థాయి సైకిల్ పోలో గేమ్స్ పోటీల్లో తమ విద్యార్థులు ఆడతారని చెప్పారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను సైకిల్ పోల్ గేమ్ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ, కార్యదర్శి రేవంత్, ప్రిన్సిపల్ అనూప్‌కుమార్, పీడీలు అభినందించారు. –న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం

నల్లమాడ ఎస్సై బాధ్యతల స్వీకారం

నల్లమాడ, న్యూస్‌టుడే: మండల కొత్త ఎస్సైగా ఎం.సతీష్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు జిల్లాకు చెందిన ఆయన పరిగి మండలంలో శిక్షణ ఎస్సైగా పనిచేశారు. అక్కడి నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.

నేటి నుంచి తాగునీటి సరఫరా

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: నేటి నుంచి పట్టణానికి తాగునీటి సరఫరా పునరుద్ధరిస్తున్నట్లు పురపాలక ఇన్‌ఛార్జి కమిషనర్ సాయికృష్ణ తెలిపారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ చిత్రావతి జలాశయం నుంచి తంబాపురం వాటర్ ఫిల్టర్ కేంద్రానికి తాగునీరు సరఫరా అవుతోందన్నారు. ఇక్కడి నుంచి పట్టణంలోని తిక్కస్వామి గుడి వద్దనున్న పాయింట్ ద్వారా సరఫరా జరుగుతుందన్నారు. తంబాపురం ప్లాంట్ వద్దనున్న వాటర్ వేస్ట్ ఎంఎస్ మ్యాన్‌హోల్ దెబ్బతిని నిరంతరం వృథాగా పోతోందన్నారు. పలితంగా సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో కొత్తది నిర్మించినట్లు చెప్పారు. అందువల్ల మూడు రోజులుగా తాగునీటి సరఫరా బంద్ చేసినట్లు ఆయన వివరించారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు.

జనన, మరణ నమోదు వివరాల తనిఖీ

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి మండలంలోని కుమ్మరవాండ్లపల్లి సచివాలయం, కదిరి పురపాలిక కార్యాలయంలో జనన, మరణ నమోదు వివరాలను గణాంక శాఖ అధికారులు తనిఖీ చేశారు. మంగళవారం గణాంక శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా అధికారి కళాధర్ కదిరి పురపాలిక కార్యాలయానికి వెళ్లి జనన, మరణాల నమోదు రికార్డులను పరిశీలించారు. అక్కడి నుంచి కుమ్మరవాండ్లపల్లి సచివాలయానికి చేరుకొని రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: మండలంలోని దిగువతూపల్లి, సారంగుపల్లి గ్రామాల్లో మంగళవారం జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి ఆ గ్రామాల్లో పర్యటించారు. వేరుసెనగ పంట పొలాలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. పంట దిగుబడులు పెరిగేందుకు ప్రతి కర్షకుడు యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. పూత దశకు చేరుకున్న సమయంలో జిప్సం వేసుకోవాలని చెప్పారు. స్ప్రే మందులు తక్కువగా పిచికారీ చేయాలని, డీఏపీ మందులు తక్కువ మోతాదులో వాడాలన్నారు. కార్యక్రమంలో రైతులు మహేశ్వరరెడ్డి, రాజారెడ్డి, ఆదినారాయణ, ప్రసాద్, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు, న్యూస్‌టుడే: రైతులు తప్పనిసరిగా పంట వివరాలు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి భారతి సూచించారు. ఆమె టీ.సదుం గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మొక్కజొన్న, వేరుసెనగ పంటలను పరిశీలించారు. ఆయా రైతు సేవా కేంద్రాల పరిధిలోని అన్నదాతలు వ్యవసాయ శాఖ సిబ్బందిని కలిసి పంట వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. వేరుసెనగ, మొక్కజొన్న పంటల్లో చేపట్టాల్సిన సస్య రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు.

తనకల్లు: రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయాధికారి భారతి

పోలీస్ ప్రతిష్ఠను మరింత పెంచాలి

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: హోంగార్డులు పోలీస్ శాఖ ప్రతిష్ఠను మరింత పెంచేలా పనిచేయాలని హోంగార్డ్స్ కమాండెంట్ రాయలసీమ ప్రాంతీయ ఇన్‌ఛార్జి ఎం.మహేష్‌కుమార్ సూచించారు. ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాలతో మంగళవారం జిల్లా పోలీస్ మైదానంలో హోంగార్డుల పరేడ్ జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహేష్‌కుమార్ పరేడ్‌ను పర్యవేక్షించి మాట్లాడారు. శిక్షణ సమయంలో నేర్చుకున్న అంశాలను విధుల్లో అమలు చేయాలన్నారు. అనంతరం దర్బార్ నిర్వహించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఎస్పీ దృష్టికి వాటిని తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్ఐలు వలి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయం పైనే మక్కువ: పరిటాల సునీత

మిరపను కూలీలతో కలసి తొలగిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, న్యూస్‌టుడే : వ్యవసాయంలో ఉన్న సంతృప్తి ఏ రంగంలోనూ లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని వెంకటాపురంలోని వ్యవసాయ క్షేత్రాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత ఉదయం 7 గంటలకే సందర్శించారు. అప్పుడే పనుల్లోకి వస్తున్న కూలీలతో మమేకమై వారితో ఎంతో ఆప్యాయంగా పలకరించి, వారితో కలసి పనుల్లో పాల్గొన్నారు. అంతకముందు తన వ్యవసాయ పొలంలో సాగుచేసిన చీనీ, టమోటా, వంకాయ, సొరకాయ, ముల్లంగి, బంతిపూల సాగు, దిగుబడులను పరిశీలించారు. అనంతపురం జిల్లాలో వ్యవసాయం అంటే ఎంతో కష్టమని, అలాంటి చోట కష్టాలు, నష్టాలకు ఎదురొడ్డి వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. రైతులకు కూటమి ప్రభుత్వం ఎంతో సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.

గ్రామ పాలన బలోపేతమే లక్ష్యం

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

పుట్టపర్తి, న్యూస్‌టుడే: గ్రామ స్థాయిలో పాలనను మరింత బలోపేతం చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు తీసుకెళ్లడమే లక్ష్యంగా కేంద్రం 'ప్రశాసన్ గావ్‌కీ ఓర్' కార్యక్రమం నిర్వహిస్తోందని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లో ఈ కార్యక్రమంపై జరిగిన జిల్లాస్థాయి వర్క్‌షాపులో ఆయన అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో సమగ్ర గ్రామీణాభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి క్షేత్రస్థాయిలో పర్యటనలు చేపట్టాలన్నారు. దీనివల్ల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. శాఖల మధ్య సమన్వయం ఉండాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జేసీ మౌర్యభరద్వాజ్, డీఆర్‌ఓ సూర్యనారాయణరెడ్డి, ఆర్డీవో సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నిబంధనల ఉల్లంఘింపు.. ఫ్లెక్సీ తొలగింపు

ధర్మవరం, న్యూస్‌టుడే: మండలంలోని కత్తేకొట్టాల గ్రామంలో అంగన్వాడీ కేంద్రం వద్ద మాజీ సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా వైకాపా శ్రేణులు కట్టిన ఫ్లెక్సీపై స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అక్కడికి చేరుకొని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు తగదని చెప్పడంతో వైకాపా శ్రేణులు తొలగించారు. గ్రామంలో ఇతర పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు ఉన్నాయని, వాటినీ తీయించాలని వైకాపా నాయకులు, కార్యకర్తలు గుంపుగా చేరి నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న ధర్మవరం గ్రామీణ సీఐ ప్రభాకర్, ఎస్సై రాజశేఖర్ పోలీసులతో అక్కడికి చేరుకొని గుంపును చెదరగొట్టారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తప్పవని సీఐ హెచ్చరించడంతో వివాదం సద్దుమణిగింది.

నేత్రపర్వంగా శ్రీనివాసుడికి పుష్పయాగం

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే : పట్టణంలోని గోవిందమాల భక్త బృందం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి శ్రీనివాసుడి మహాపుష్పయాగాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివిధ రకాల పుష్పాల గంపలతో మెయిన్‌బజార్‌లో ఉన్న పేట వెంకటరమణుడి ఆశీస్సులు అందుకుని వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించిన పూలపల్లకిలో శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీనివాసుడిని ఉత్సవమూర్తులను ఉంచి మంగళవాయిద్యాలు, డప్పులమోత, కీలుగుర్రాలు, కళాకారుల నృత్యప్రదర్శనలు, అశేష భక్తుల జనసమూహం నడుమ మాలధారణ చేసిన గోవిందులు 'పుర' వీధుల గుండా ఊరేగించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న శ్రీనివాసుని ఆలయంలో ప్రదక్షిణలు చేశారు.

సోలార్ కంచె.. చేనుకు రక్ష

నిగ్గిడి గ్రామంలో ఓ పొలం చుట్టూ లాగిన తీగలు

తలుపుల, నంబులపూలకుంట, న్యూస్‌టుడే: ఆరుగాలం కష్టపడి పండించే రైతన్నకు ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడలతోనే కాకుండా కోతులు, పందులు, నెమళ్లతోనూ తిప్పలు తప్పడం లేదు. పంట చేతికొచ్చే సమయానికి అవి పొలంలోకి దూరి పంటను తినేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు వాటి నుంచి పంటను రక్షించుకోవడానికి పొలం చుట్టూ సోలార్ కంచెను బిగించుకుంటున్నారు. ఒకప్పుడు కంచెకు విద్యుత్తు సరఫరా చేసేవారు. వాటితో జీవాలతో పాటు మనుషుల ప్రాణాలకు ముప్పు కలుగుతుండటంతో సోలార్ కంచె వైపునకు మళ్లారు. వీటివల్ల ప్రాణహాని కలగదు. ఒకసారి పెట్టుబడి పెడితే రెండు, మూడేళ్ల పాటు పనిచేస్తుందని అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆ తర్వాత బ్యాటరీ మార్చుకుంటే సరిపోతుందంటున్నారు. పొలం చుట్టూ లాగిన సోలార్ తీగల సమీపంలోకి ఏదైనా జంతువు వస్తే ఓ విధమైన శబ్దం వస్తుందని, తీగను తాకిన వెంటనే చిన్నపాటి విద్యుత్తు షాక్‌కు గురవుతాయన్నారు. మళ్లీ ఆ జంతువులు ఇటువైపు రావడం లేదని సంతోషంగా చెబుతున్నారు. ప్రస్తుత రబీ సీజన్‌లో సాగుచేసిన వేరుసెనగ పంటకు చాలామంది రైతులు సోలార్ కంచెను ఏర్పాటు చేసుకోవడం కదిరి నియోజకవర్గంలో కనిపిస్తోంది.

రూ.10వేలతో సౌర ఫలకం

వేరుసెన దిగుబడి వచ్చే సమయానికి పంట పొలంపై పగలు కోతులు, నెమళ్లు.. రాత్రివేళల్లో అడవి పందుల దాడితో నిద్ర మానుకొని కాపలా కాయాల్సి వచ్చేది. ఈ బాధ భరించలేక ఏడెకరాల పొలం చుట్టూ కంచె వేసి సోలారు పవరుతో అనుసంధానించా. రూ.10వేలతో సోలార్ ఫలకం కొన్నా. దాని ద్వారా కంచెకు విద్యుత్తు సరఫరా అవుతుంది. కోతులు, నెమళ్లు, పందులు పొలంలోకి వెళ్లాలంటే షాక్ కొడుతుంది. వాటి ప్రాణాలకు ప్రమాదం ఉండదు. ఒకసారి షాక్‌కు గురైతే మళ్లీ పొలం వైపు రావు. **-మహేశ్వరరెడ్డి, రైతు, దిగువతూపల్లి**

28న యూటీఎఫ్ మహాసభలు

గుడిబండ, న్యూస్‌టుడే: యూటీఎఫ్ జిల్లా 4వ మహాసభను విజయవంతం చేయాలని యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కే.భూతన్న, గుడిబండ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివానాయక్, కదురన్నలు కోరారు. గుడిబండ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గోవిందప్ప చేతుల మీదుగా ఈ నెల 28న మడకశిర ఆర్ అండ్‌బీ విశ్రాంతి భవనంలో జరుగు యూటీఎఫ్ 4వ జిల్లా మహాసభల గోడపత్రాలు విడుదల చేశారు. యూనియన్ నాయకులు నరసింహప్ప, మాలింగప్ప, జోగప్ప తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

వృద్ధుడి మృతి అనుమానాస్పదం

కొత్తచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని పోతులకుంటకు చెందిన వృద్ధుడు వెంకటరెడ్డి(80) అనుమానాస్పద మృతిపై కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలు.. వెంకటరెడ్డి మంగళవారం ఉదయం 11 గంటలకు ఇంటి నుంచి గ్రామ సమీపంలోని సొంత పొలానికి వెళ్లారు. మధ్యాహ్నం ఆయన భోజనానికి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఫోన్ చేశారు. స్పందన లేకపోవడంతో వారు పొలానికి వెళ్లి చూడగా వెంకటరెడ్డి విగతజీవిగా కనిపించారు. గొంతు, మెడ చుట్టూ కమిలిన గాయాలు కనిపించడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. డీఎస్పీ విజయకుమార్, సీఐ మారుతిశంకర్ డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం, ఐఎఫ్ఎస్ బృందాలతో అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మృతికి కారణాలు దర్యాప్తులో వెల్లడి కావాల్సి ఉందని, మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

ప్రమాదంలో కానిస్టేబుల్‌కు తీవ్రగాయాలు

బత్తలపల్లి, న్యూస్‌టుడే: బత్తలపల్లి సమీపంలో కొత్తగా వేసిన రింగ్‌రోడ్డు మలుపు వద్ద మంగళవారం సాయంత్రం ఆటో, ద్విచక్రవాహనం ఢీకొన్న ప్రమాదంలో కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడ్డారు. ధర్మవరం మండలంలోని గొట్లూరుకు చెందిన కానిస్టేబుల్ రామాంజనేయులు వ్యక్తిగత పనిపై ద్విచక్రవాహనంలో అనంతపురం వెళ్లారు. పని ముగించుకొని తిరిగివస్తూ రింగ్‌రోడ్డు మలుపు వద్దకు చేరుకుంటుండగా, రాంగ్ రూట్‌లో వేగంగా వస్తున్న ఆటో ఢీకొంది. వాహనం పైనుంచి కిందపడిన రామాంజినేయులు తీవ్రంగా గాయపడ్డారు. స్పందించిన స్థానికులు ఆయనను చికిత్స నిమిత్తం ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సోమశేఖర్ తెలిపారు.

దాడిపై పోలీసులకు ఫిర్యాదు

ధర్మవరం, న్యూస్‌టుడే: తాను పొలం వద్ద ఉండగా అంజనేయులు, రాజశేఖర్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి అనే వ్యక్తులు దాడి చేశారని ధర్మవరం మండలం సీతారామ్‌పల్లికి చెందిన రైతు హనుమంతరెడ్డి మంగళవారం ఫిర్యాదు చేసినట్లు గ్రామీణ పోలీసులు తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడి నుంచి గ్రామీణ పోలీసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ వివాదమే దాడికి కారణమని పోలీసులు తెలిపారు.

కోళ్ల కోసం రెండు కుటుంబాల ఘర్షణ

తనకల్లు, న్యూస్‌టుడే: మారప్పగారిపల్లిలో రెండు కుటుంబాల మధ్య మంగళవారం జరిగిన ఘర్షణలో ఒకరు తీవ్రంగా గాయపడినట్లు ఎస్సై తెలిపారు. ఇళ్ల వద్ద కోళ్ల గురించి మౌలా, ఆరిఫ్ కుటుంబాల మధ్య నెలకొన్న వివాదం ఘర్షణకు దారితీసింది. ఆరిఫ్ కుటుంబ సభ్యులు దాడి చేయడంతో మౌలా కుమారుడు మస్తాన్ తలకు తీవ్ర గాయమైంది. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం తనకల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనతో బాధితుడిని కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం కదిరి ప్రాంతీయ వైద్యశాలకు తీసుకెళ్లారు.

ద్విచక్ర వాహన ప్రమాదంలో రైతు దుర్మరణం

ఎన్ఎస్‌గేట్ (చెన్నేకొత్తపల్లి), న్యూస్‌టుడే: ద్విచక్ర వాహన ప్రమాదంలో రైతు దుర్మరణం చెందారు. ఈ సంఘటన చెన్నేకొత్తపల్లి మండలం ఎన్ఎస్‌గేట్ సమీపంలో రామగిరికి వెళ్లే రహదారిపై మంగళవారం జరిగింది. ఎస్సై సత్యనారాయణ తెలిపిన మేరకు.. రామగిరి మండలం శేషంపల్లికి చెందిన రైతు సంజీవ(45), పంటకు పిచికారీ చేసే పురుగుల మందుల కోసం ఎన్ఎస్‌గేట్‌కు వచ్చాడు. వాటిని తీసుకుని తిరిగి వెళ్లే క్రమంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రహదారి వంతెనను ఢీ కొంది. వాహనంతో పాటు సంజీవ వంతెన కిందకి పడిపోయాడు. సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వివరించారు. మృతుడికి భార్య నాగలక్ష్మమ్మ, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

(c) eenadu

దళారులను నమ్మొద్దు..!

● అన్నదాతలకు జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ సూచన

● 'ఈనాడు' ఫోన్ ఇన్‌కు విశేష స్పందన

ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే కలెక్టరేట్

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అదనపు తూకం పేరిట అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించబోమని.. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి గింజను కొనుగోలు చేస్తామని సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ స్పష్టం చేశారు. ధాన్యం విక్రయానికి అన్నదాతలు పడుతున్న ఇబ్బందులపై మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. పలువురు క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులను జేసీ దృష్టికి తీసుకెళ్లారు.

? మిల్లుల వద్ద దళారీలు ప్రలోభపెడుతున్నారు. – శ్రీనివాసరావు, రైతు టెక్కలి

● ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే విక్రయించండి. దళారులను నమ్మొద్దు

? ఈ-క్రాప్‌లో ఖాతా సంఖ్య తప్పుగా నమోదైంది. ధాన్యం తీసుకోవడం లేదు – సత్యారావు, శ్రీకాకుళం ● తప్పు సరి చేస్తాం.

? ధాన్యం నాణ్యంగా లేదని అదనపు తూకం వేస్తున్నారు. తక్కువ ధరకు కొనుగోలు చేస్తామంటున్నారు. – అప్పారావు, రైతు, దేవరవలస గ్రామం, జి.సిగడాం మండలం

జేసీ: అదనపు తూకం ఇవ్వాల్సిన అవసరం లేదు. అధికారులను ఆదేశించి సమస్య పరిష్కరించేలా చూస్తాం.

? తేమ శాతం ఎక్కువగా ఉందని.. పగిలిన ధాన్యమని తీసుకోవడానికి నిరాకరిస్తున్నారు. – నారాయణరావు, దన్నానపేట, ఆమదాలవలస మండలం

● ట్రక్‌షీట్ జారీ చేసిన తర్వాత వెనక్కి తీసుకోకూడదు. మిల్లర్లతో మాట్లాడతాం.

? సరుబుజ్జిలి మండలంలో మిల్లులకు బీజీల లక్ష్యం పూర్తయిందని తీసుకోవడం లేదు. – ఈశ్వరరావు, సరుబుజ్జిలి

● బీజీలు రెండు రోజుల్లో కడతారు. ఇబ్బంది లేకుండా బీజీలున్న మిల్లుకు తరలిస్తాం.

? ఎనిమిది కిలోలు అదనంగా ఇస్తేనే తీసుకుంటామని మిల్లర్లు చెబుతున్నారు. – రాజు, పలాస

● గింజ కూడా అదనంగా ఇవ్వాల్సిన అవసరం లేదు. సంబంధిత మిల్లుపై చర్యలు తీసుకుంటాం.

? 40 క్వింటాల ధాన్యం ఉంది. రైతు సేవా కేంద్రంలో ట్రక్‌షీట్ జారీ చేయడం లేదు. – సూరిబాబు, ధర్మవరం, ఎచ్చెర్ల మండలం ● సంబంధిత సిబ్బందికి తెలియజేస్తాం. సమస్య లేకుండా పర్యవేక్షిస్తాం.

26న రథసప్తమి నిర్వహణపై ప్రజాభిప్రాయ సేకరణ

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: అరసవల్లిలో కొలువైన సూర్యనారాయణస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు వారం పాటు నిర్వహించాలని నిర్ణయించిన విషయం విదితమే. భక్తుల మనోభావాలకు అనుగుణంగా చేపట్టడానికి ఈ నెల 26న జిల్లా పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో అభిప్రాయ సేకరణ చేయనున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వారం పాటు చేపట్టాల్సిన కార్యక్రమాలు, ఏర్పాట్లపై చర్చించనున్నట్లు తెలిపారు. వచ్చే నెల 25న రథసప్తమిని రాష్ట్ర పండగగా నిర్వహించడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని పేర్కొన్నారు.

ఉప్పొంగింది.. ఉసూరుమనిపించింది

ఇచ్ఛాపురం వద్ద బాహుదా నది ప్రస్తుతం పిల్ల కాలువను తలపిస్తోంది. రెండు నెలల కిందట 50 వేల క్యూసెక్కుల వరద చేరడంతో తీరాన ఉన్న సుమారు 20 అడుగుల ఎత్తయిన శివుడి విగ్రహం తల భాగం వరకు మునిగిపోయింది. ఈ దృశ్యాన్ని చూసిన వారు రానున్న వేసవిని సులభంగా గట్టెక్కవచ్చని భావించారు. కొంత కాలానికే మళ్లీ పూర్వ స్థితికి వచ్చింది. నది ఆధారంగానే పలు గ్రామాలకు, పురపాలక సంఘానికి తాగు, సాగునీరు అందుతుండటంతో ఎద్దడి తీవ్రంగా ఉండే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. అధికారులు ముందుగానే స్పందించి కార్యాచరణ రూపొందించాలని కోరుతున్నారు. ఈ విషయమై ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

నువ్వే కర్షకుడివి..కార్మికుడివి..!

సారవకోట సమీపంలో 300 ఎకరాలు విస్తీర్ణం కలిగిన రంగసాగరంలో నీరుండటంతో ఆయకట్టు రైతులు రబీలో వరి సాగు చేపట్టారు. పదమటి కాలువలో పూడిక, పనికిరాని మొక్కలు పెరిగిపోవడంతో శివారు భూములకు నీరు అందదని భావించారు. ముందుగానే బాగు చేసుకుంటే మంచిదని యోచించారు. ఈ నెల 20న అగదల, కొత్తూరు, రైవాడ, గోపాలపురం, సారవకోటకు చెందిన 30 మంది పనులు ప్రారంభించారు. మంగళవారం నాటికి 4 కి.మీ. మేర కాలువను బాగు చేసుకున్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఏఈ లోకేశ్ తెలిపారు. – న్యూస్‌టుడే, సారవకోట

మత్తు వదిలితే మహోన్నత జీవితం

మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభ్యుదయం సైకిల్ యాత్రకు విశేష స్పందన లభిస్తోంది. మెళియాపుట్టి మండలం చాపరలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు సలాన మోహనరావు మాట్లాడారు. మత్తు వదిలితే మహోన్నత జీవితం సాకారమవుతుందని సూచించారు. విద్యార్థులు భారీగా పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సీఐ సన్యాసినాయుడు, తహసీల్దారు పాపారావు, ఎంపీడీవో నరసింహప్రసాద్ పండా పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, మెళియాపుట్టి

ఇంత దారుణమా..?

ఆమదాలవలస మండలం గాజులకొల్లివలస సమీపంలో సంగమేశ్వరస్వామి కొండ వద్ద అక్రమ తవ్వకాలను శ్రీకాకుళం ఆర్డీవో ప్రత్యూష, డీఎస్పీ వివేకానంద మంగళవారం పరిశీలించారు. ఇక్కడి పరిస్థితిపై 'ఈనాడు'లో ఈ నెల 17న 'గుండె అదురుతోంది... కొండ కరుగుతోంది' శీర్షికతో ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించి క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చారు. ఆ సమయంలో ఇక్కడ వాహనాలు, తవ్వకాలు చేపడుతున్న వారి జాడ కనిపించలేదు. 'ఇంత దారుణంగా తవ్వకాలు చేపట్టినా ఎందుకు పట్టించుకోవడం లేదు' అని స్థానిక అధికారులపై ఆర్డీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా ఎలా తవ్వేస్తున్నారని ప్రశ్నించారు. వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారి వెంట రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

48 గంటల్లో బీజీలు కట్టాల్సిందే..!

● మిల్లర్లకు మంత్రి అచ్చెన్న ఆదేశం

ఈనాడు కథనానికి స్పందన

మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం: జిల్లాలోని 211 మిల్లులు 48 గంటల్లో బ్యాంకు గ్యారెంటీలు తప్పనిసరిగా కట్టాల్సిందేనని.. లేని పక్షంలో ఇతర జిల్లాలకు ధాన్యం తరలించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతులు ధాన్యం విక్రయించుకోవడానికి పడుతున్న ఇబ్బందులపై 'ఈనాడు'లో ఈ నెల 23న 'కష్టాలు కనండి.. ధాన్యం కొనండి'..! శీర్షికతో ప్రచురితమైన కథనంపై మంత్రి స్పందించారు. శ్రీకాకుళం నగరంలోని జిల్లా పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం మిల్లర్లు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అన్నదాతలను ఇబ్బందులకు గురిచేస్తే ఎవర్నీ ఉపేక్షించం. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతుల ఖాతాలకు సొమ్ము జమ చేయడానికి రూ.12 కోట్లు సిద్ధం చేశాం. చాలా మంది మిల్లర్లు ఏడు నుంచి ఎనిమిది కిలోల వరకు అదనపు తూకం వేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులు వస్తున్నాయి. వాటిపై ఆర్డీవోలు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలి' అని ఆదేశించారు.

కంట్రోల్ రూంల ఏర్పాటు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ధాన్యం విక్రయాల్లో రైతులకు ఇబ్బందులు, సమస్యలు తలెత్తినా కంట్రోల్ రూంకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వొచ్చని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ డివిజన్ల వారీగా అన్నదాతలు సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. మిల్లర్లు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

డివిజన్	సంప్రదించాల్సిన ఫోన్ నంబరు
శ్రీకాకుళం	94942 33490
టెక్కలి	97040 33093
పలాస	73861 89275

నిగ్గదీసి అడుగు.. చైతన్యంతో ముందడుగు..!

నేడు జాతీయ వినియోగదారుల దినోత్సవం

● టెక్కలికి చెందిన కూన సింహాచలం అక్కడి బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖలో 2024 మేలో గృహ నిర్మాణానికి రూ.51 లక్షలు రుణం పొంది ఓ బీమా పాలసీ తీసుకున్నారు. కొంతకాలానికి మృతి చెందగా బ్యాంకు అధికారులు ఆయన భార్యను వాయిదా చెల్లించాలని ఒత్తిడి తీసుకురావడంతో ఆమె వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించారు. బకాయిలు బీమా సంస్థ చెల్లించాలని.. బాధితురాలికి రూ.లక్ష పరిహారం ఇవ్వాలని గత నెల 12న న్యాయస్థానం తీర్పు ఇచ్చింది.

● శ్రీకాకుళం నగరం జీటీ రోడ్డులో నివాసం ఉంటున్న కె.రామ్మోహనరావు విజయవాడలోని ఓ సంస్థకు ఇంటీరియర్ పని అప్పగించారు. మొత్తం సొమ్ము తీసుకున్న ఆ సంస్థ ప్రతినిధులు పనిని మధ్యలోనే ఆపేసి వెళ్లిపోయారు. బాధితుడు వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించగా మిగిలిపోయిన పని విలువ మొత్తానికి 9 శాతం వడ్డీ, రూ.10 వేలు పరిహారం, మరో రూ.10 వేలు కోర్టు ఖర్చుల కింద ఆ సంస్థ చెల్లించాలని న్యాయస్థానం అక్టోబరు 17న తీర్పు వెల్లడించింది.

న్యూస్‌టుడే, పాతశ్రీకాకుళం, పాతబస్టాండ్

'వినియోగదారులే మా దేవుళ్లు' అంటూ వివిధ సంస్థలు ప్రకటనలు ఇస్తుంటాయి. సేవల విషయానికి వచ్చే సరికి కొన్ని కొర్రీలు వేస్తూ వినియోగదారులను ముప్పుతిప్పలు పెడుతుంటాయి. సొమ్ము తీసుకున్నా నిబంధనల పేరిట వేధిస్తుంటాయి. అలాంటి సంస్థల ఆగడాలను కట్టడి చేసి సామాన్యులకు ఉపశమనం కలిగించేదే వినియోగదారుల కమిషన్. బుధవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా 'న్యూస్‌టుడే' కథనం.



ఫిర్యాదు ఇలా..

నాసిరకమైన వస్తువులు, సేవల్ని అందించినా.. ముద్రిత ధర కంటే ఎక్కువ వసూలు చేసినా, తూనికలు..కొలతల్లో తేడా వచ్చినా ఆరోపణ చేయగానే ఫిర్యాదుగా పరిగణిస్తారు.

● ఓ కాగితంపై వినియోగదారు ఇబ్బందులు, నష్టం, ఫిర్యాదుకు కారణం, ఎలాంటి పరిహారాన్ని కోరుతున్నారో రాయాలి. ఫిర్యాదిదారు, ప్రతివాదుల పేర్లు, చిరునామా పేర్కొని స్వయంగా/రిజిస్టర్డ్ పోస్టులో పంపాలి.

● వస్తువు కొనుగోలు చేసిన రోజు నుంచి రెండేళ్ల లోపే ఫిర్యాదు చేయాలి. సందేహాల నివృత్తికి శ్రీకాకుళం నగర పరిధి బలగ ప్రాంతంలో ఏసీబీ కార్యాలయం దాటాక వినియోగదారుల ఫోరం కార్యాలయంలో సంప్రదించాలి.

ఇంటి నుంచే కేసు వేయొచ్చు

● వినియోగదారుల రక్షణకు కేంద్రం 2019లో తీసుకొచ్చిన కొత్త చట్టం ప్రకారం వినియోగదారులు ఇంటి నుంచే కేసు వేయొచ్చు.

● గతంలో రూ.20 లక్షల నష్టం వరకు జిల్లా కోర్టులో కేసు వేయడానికి వీలుండగా ప్రస్తుతం రూ.50 లక్షలకు పెంచారు.

● ప్రజారోగ్యాన్ని హరించే ఉత్పత్తులపై సుమోటోగా కేసు నమోదు చేసే అధికారం ఫోరానికి ఉంది.

అవగాహనతోనే రక్షణ...

వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన లేకపోవడం, సేవ, నాణ్యత లోపాలపై చైతన్యం లేకపోవడంతో నష్టపోతున్నారు. కొత్త చట్టం ప్రకారం ఆన్‌లైన్ కొనుగోళ్లలో మోసపోయినా ఫోరంలో ఫిర్యాదు చేసి పరిహారం పొందడానికి అవకాశం ఉంది. – రఘుపాత్రుని చిరంజీవి, అధ్యక్షుడు, వినియోగదారుల కమిషన్, శ్రీకాకుళం

సంక్రాంతికి కందిపప్పు ఉడికేనా..?

న్యూస్‌టుడే, లావేరు, వజ్రపుకొత్తూరు

రేషన్ డిపోల్లో సరఫరా నిలిచిపోవడంతో పేదలపై భారం

జిల్లాలోని రేషన్ డిపోల్లో కందిపప్పు సరఫరా నిలిచిపోవడంతో కార్డుదారులపై ఆర్థిక భారం పడుతోంది. బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.130 నుంచి రూ.160 వరకు విక్రయిస్తున్నారు. గతంలో పౌర సరఫరాల సంస్థ ద్వారా కిలో రూ.67కే అందించేవారు. వైకాపా పాలనలో కొన్ని నెలలు పంపిణీ చేసి నిలిపివేశారు. బియ్యం, పంచదార మాత్రమే అందజేశారు. కూటమి ప్రభుత్వం దృష్టి సారించి సంక్రాంతికి కందిపప్పు పంపిణీ చేయాలని కోరుతున్నారు. గోధుమ పిండి, రాగి పండి, చింత పండు, వంట నూనె అందజేస్తే ఉపశమనం కలుగుతుందని అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం..

కందిపప్పు, ఇతర సరకులు పంపిణీ చేయాలని కార్డుదారులు కోరుతున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం. ఇప్పటికే పలుచోట్ల నుంచి వినతులు వస్తున్నాయి. – సూర్యప్రకాశరావు, డీఎస్‌వో, శ్రీకాకుళం

జిల్లాలో రేషన్ డిపోలు	కార్డులు	లబ్ధిదారులు	నెలవారీ అవసరమైన కందిపప్పు
1,603	6,60,739	24 లక్షలు	660 మెట్రిక్ టన్నులు

స్వర్ణాంధ్ర సాకారానికి బాటలు వేద్దాం

ప్రసంగిస్తున్న 20 సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్ లంకా దినకర్

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: వికసిత భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్, ఆజీవికా మిషన్ (గ్రామీణ్) ద్వారా స్వర్ణాంధ్ర సాకారానికి బాటలు వేద్దామని 20 సూత్రాల కార్యక్రమ అమలు ఛైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి విద్య, వైద్య లక్ష్య సాధనలో జిల్లా ముందుండాలని ఆకాంక్షించారు. శ్రీకాకుళం నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలపై సమీక్షించారు. ఈ ఏడాది నవంబరు వరకు 17,213 మంది, గతేడాది 28,846 మంది ప్రభుత్వ ఆసుపత్రుల్లో శిశువులు జన్మించారన్నారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కింద ప్రతి 15 రోజులకు స్కానింగ్‌లు, రక్త పరీక్షలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఐదు కేంద్రాల్లో డయాలసిస్ సేవలు అందిస్తున్నామన్నారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, ఎన్.ఈశ్వరరావు, డీఎంహెచ్‌వో అనిత, సీపీవో లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

కాళ్లకు చక్రాలు.. ఖాతాలో పతకాలు

స్కేటింగ్‌లో రాణిస్తున్న వైద్య విద్యార్థిని

న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

అయిదేళ్ల వయసు నుంచి కాళ్లకు చక్రాలు కట్టుకుని ప్రతిభ కనబరుస్తోంది. రాష్ట్ర, జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీల్లో ఇప్పటివరకు 188 పతకాలు సాధించింది. శ్రీకాకుళం నగరంలోని సర్వజనాసుపత్రిలో ఎంబీబీఎస్ నాలుగో సంవత్సరం విద్యార్థిని రెడ్డి వెంకట రమ్యశ్రీ. ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్-2025లో సత్తా చాటి అంతర్జాతీయ పోటీలకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా ఆమెను 'న్యూస్‌టుడే' పలకరించగా 'వైద్యురాలిగా సమాజానికి సేవ చేయడం.. క్రీడాకారిణిగా దేశానికి పేరు తీసుకురావడం రెండింటినీ సమానంగా కొనసాగించడమే నా లక్ష్యం' అని పేర్కొంది.

స్కేటింగ్ చేస్తున్న రెడ్డి వెంకట రమ్యశ్రీ

క్రీడా కోటాలో సీటు

● ఏలూరుకు చెందిన వివేకానందస్వామి 25 ఏళ్ల కిందట విశాఖపట్నంలో స్థిరపడ్డారు. తల్లి అనూష గృహిణి. వారి కుమార్తె రమ్యశ్రీ 2008లో స్కేటింగ్ సాధన ప్రారంభించింది. అప్పట్నుంచి వివిధ పోటీల్లో సత్తా చాటుతోంది. క్రీడా కోటాలో వైద్య కళాశాలలో సీటు సొంతం చేసుకుంది.

● ఇప్పటివరకు 17 జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంది. అఖిల భారత విశ్వవిద్యాలయ పోటీల్లో రెండు స్వర్ణ పతకాలు సాధించింది.

విజయాలు

● ప్రపంచ రోలర్ గేమ్స్ (2019)లో పాల్గొని డౌన్‌హిల్ ఈవెంట్‌లో 15వ స్థానంలో నిలిచింది.

● జాతీయ స్థాయి పోటీల్లో 7 స్వర్ణ, 7 రజత, 4 కాంస్య పతకాలు సొంతం చేసుకుంది.

● రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీల్లో 16 స్వర్ణ, 5 రజత, 6 కాంస్య పతకాలు సాధించింది.

● ఇటీవల విశాఖపట్నంలో జరిగిన 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ పోటీల్లో ఆల్పైన్ ఈవెంట్‌లో స్వర్ణం, డౌన్‌హిల్‌లో కాంస్య పతకాలు సాధించి మరోసారి అంతర్జాతీయ పోటీలకు అర్హత సాధించింది.

● 2009 నుంచి ఇప్పటి వరకు జరిగిన ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ పోటీల్లో ఏటా పతకాలు సాధిస్తోంది. ఆల్పైన్, డౌన్‌హిల్, రింక్, రోడ్ ఈవెంట్లలో విశేష ప్రతిభతో ప్రత్యేకంగా నిలిచింది.

ఒడిశా ధాన్యం కట్టడికి చెక్‌పోస్టు

ఆంధ్రా మిల్లులకు ఒడిశా నుంచి ధాన్యం రాకుండా సరిహద్దులో మంగళవారం తనిఖీ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తహసీల్దారు ఎన్.వెంకటరావు తెలిపారు. పోలీసు, రెవెన్యూ సిబ్బంది ధాన్యం లారీలను గుర్తించి పత్రాలను తనిఖీ చేస్తారని వెల్లడించారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

అన్యాక్రాంతమైన భూములు వెనక్కి తీసుకోవాల్సిందే

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో తప్పుడు పత్రాలు సృష్టించి రూ.కోట్ల విలువైన భూములను అన్యాక్రాంతం చేశారని.. వాటిని తిరిగి వెనక్కి తీసుకునేలా తక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. శ్రీకాకుళం నగరంలో మంగళవారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీవోలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడారు. 'అన్యాక్రాంతమైన భూములకు సంబంధించిన పత్రాలు ప్రభుత్వం వద్ద ఉన్నాయి. దస్త్రాల్ని తారుమారు చేసిన అధికారులపై చర్యలు తప్పవు. టెక్కలిలో రైతుబజారు, 20 ఎకరాల ప్రభుత్వ భూమికి సంబంధించిన వివరాలు మార్చేశారు. స్వర్ణకారుల సంఘానికి సంబంధించిన చింతలగార సర్వే నంబరు 7లో 20 ఎకరాలను వెంటనే స్వాధీనం చేసుకోవాలి. నిషేధిత భూములకు సంబంధించి అభియోగాలపై ఈ నెల 26న జిల్లా పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో వినతులు స్వీకరించడానికి 'మీ చేతికి మీ భూమి' కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. అర్జీలను రెవెన్యూ అధికారులు పరిశీలించి బాధితులకు న్యాయం చేస్తారు' అని స్పష్టం చేశారు.

పీఎంశ్రీ పాఠశాలల్లో పనులు వేగవంతం చేయాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: పీఎంశ్రీ పాఠశాలల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని పాఠశాల విద్య శాఖ ఆర్జేడీ విజయభాస్కర్ ఆదేశించారు. శ్రీకాకుళం నగరంలోని స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యాలయంలో మంగళవారం పీఎంశ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో చేపట్టిన పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. నిధుల ఖర్చుకు సంబంధించి ఎప్పటికప్పుడు బిల్లులు అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. 41 పాఠశాలల హెచ్‌ఎంలు పనుల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

మాట్లాడుతున్న ఆర్జేడీ విజయభాస్కర్

పట్టణాల్లో చాయ్ రస్తాలు..!

● స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక భరోసా

న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులు స్వావలంబన సాధించేలా చాయ్ రస్తా పేరిట టీ దుకాణాల ఏర్పాటుకు మెప్మా అడుగులు వేస్తోంది. ఆసక్తి కనబరిచిన వారికి బ్యాంకు రుణం అందించి ఆర్థిక భరోసా కల్పించేలా ప్రణాళిక సిద్ధం చేసింది. శ్రీకాకుళం నగరపాలక సంస్థ, ఆమదాలవలస, పలాస-కాశీబుగ్గ, ఇచ్ఛాపురం పురపాలక సంఘాల పరిధిలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

బ్రాండ్ ఇమేజ్

● వివిధ సంస్థలకు తగినట్లుగా బ్రాండ్ ఇమేజ్‌తో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేస్తారు.

● బటన్ నొక్కితే టీ, కాఫీ వచ్చేలా యంత్రాలను అందుబాటులోకి తీసుకొస్తారు.

● పెట్టుబడి రూ.6.60 లక్షలు, ముడి సరకుకు రూ.50 వేలు అవసరం.

● తొలి విడతలో 56 యూనిట్లు ఏర్పాటు చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

వెంగళరావుకాలనీలో డ్వాక్రా సంఘం సభ్యురాలు ఏర్పాటు చేసిన టీ దుకాణం

పురపాలక సంఘం	సంఘాలు	సభ్యులు
ఆమదాలవలస	750	8,700
పలాస-కాశీబుగ్గ	1,198	12,317
ఇచ్ఛాపురం	2,880	30,011
శ్రీకాకుళం నగరపాలక సంస్థ	813	8,482

తయారీ, నిర్వహణపై శిక్షణ

● శిక్షణ కేంద్రాల్లో పలు రకాల పానీయాల తయారీ, తక్కువ ధరకే అందుబాటులోకి తీసుకొచ్చేలా తర్ఫీదు ఇస్తారు. ● ఒక్కో ఔట్‌లెట్‌ను నలుగురు మహిళలు కలిసి నిర్వహించుకునేలా సిద్ధం చేస్తారు. ● 80-100 అడుగుల స్థలంలో కంటెయినర్ స్టాల్ అందుబాటులోకి తీసుకొస్తారు. 18-55 ఏళ్ల వయసు కలిగి ఉండి ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలి.

● దరఖాస్తు చేసుకున్న స్వయం సహాయక సంఘాల సభ్యులకు దుకాణం నిర్వహణపై మూడు రోజుల పాటు గుంటూరు, విజయవాడలో శిక్షణ ఇస్తారు.

సద్వినియోగం చేసుకోవాలి

చాయ్ రస్తా యూనిట్ల ఏర్పాటుతో మంచి లాభాలు వస్తాయి. పెట్టుబడికి అవసరమైన నిధి బ్యాంకు నుంచి రుణంగా ఇప్పిస్తాం. సాంకేతికత, ఇతర సాయం సంబంధిత సంస్థ అందిస్తూ నిరంతరం పర్యవేక్షిస్తుంది. – ఎస్.వెంకటరావు, పీడీ, మెప్మా, శ్రీకాకుళం

(c) eenadu

కాశీబుగ్గ డీఎస్పీగా అహ్మద్

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: కాశీబుగ్గ డీఎస్పీగా షేక్ సహబాజ్ అహ్మద్ నియమితులయ్యారు. ఈమేరకు ప్రభుత్వం సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీచేసింది. ఆయన పాడేరులో శిక్షణ డీఎస్పీగా పనిచేస్తూ బదిలీపై వస్తున్నారు. గతంలో డీఎస్పీగా ఉన్న వి.వెంకట అప్పారావుకు బదిలీ అయిన విషయం తెలిసిందే. సుమారు నాలుగు నెలలుగా టెక్కలి డీఎస్పీ లక్ష్మణరావు కాశీబుగ్గకు ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు.

ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులపై వివక్ష తగదు

పలాస(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించకుండా వివక్ష చూపడం తగదని ఆదర్శ పాఠశాలల రెగ్యులర్ టీచర్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు బడగల సురేష్ అన్నారు. సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు మానసిక ఉల్లాసానికి నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల క్రికెట్ పోటీల్లో మండల, డివిజన్ స్థాయిలో విజేతలుగా నిలిచిన ఉపాధ్యాయులు జిల్లాస్థాయిలో ఆడే అవకాశం కల్పించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. మండల, డివిజన్ స్థాయిలో అవకాశం కల్పించి జిల్లా స్థాయిలో పక్కన పెట్టడం ఎంత సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయమై జిల్లా విద్యాశాఖాధికారిని వివరణ కోరగా నిర్వాహకులు, ఉపాధ్యాయులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు.

ప్రిన్సిపల్ కృష్ణవేణికి పుస్తకాన్ని అందిస్తున్న రమణమాదిగ

పుస్తక రూపంలో పోరాటయోధుల చరిత్ర

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: భారత దేశ స్వాతంత్ర్య స్వర్ణోత్సవంలో భాగంగా 2021-2022లో ఈనాడు పత్రికలో స్వాతంత్ర్య సమరయోధుల పటిమను ప్రజలకు తెలియాలనే ఉద్దేశంతో ప్రతి రోజు ప్రచురించిన అజాదీ కా అమృత్ మహోత్సవం కథనాలను సేకరించి వాటిని పుస్తక రూపంలో తయారు చేసినట్లు తెదేపా ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి రమణ మాదిగ తెలిపారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణికి మంగళవారం అందజేశారు.

ఈఎస్ఎల్ క్రీడా సంబరానికి సై

నేటి నుంచి క్రికెట్ పోటీలు

శ్రీకాకుళం (క్రీడలు), న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రీడల్లో సరికొత్త చరిత్ర సృష్టించిన 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025'కు రంగం సిద్ధమైంది. క్రికెట్‌లో ప్రతిభావంతుల్ని వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న 'ఈఎస్ఎల్' పండగకు సమయం ఆసన్నమైంది. వర్ధమాన క్రికెట్ ప్రతిభ వేదికగా నిలుస్తూ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డుల్లో స్థానం దక్కించుకున్న 'ఈనాడు క్రికెట్' బుధవారం ప్రారంభం కానుంది. శ్రీకాకుళం జిల్లా క్రికెట్ మ్యాచ్‌లకు సీనియర్ టీమ్‌లకు ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానం, శ్రీకాకుళం, జూనియర్ టీమ్‌లకు శ్రీ శివానీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల, చిలకపాలెం మైదానాలు వేదిక కానున్నాయి. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ, సీనియర్ డిగ్రీలో డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ, మెడికల్, ఫార్మా కళాశాలల జట్లు తమ అదృష్టం పరీక్షించుకోనున్నాయి. తొలుత జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు జరుగుతాయి. అనంతరం ప్రాంతీయ స్థాయిలో మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు. రాష్ట్రస్థాయిలో కూడా పోటీలు జరుగనున్నాయి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions – The Lloyd Group Initiative

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"

Beverage Partner: CMR Shopping Mall – The joy of life

Regional Sponsor: GGU Godavari Global University, Rajamahendravaram, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in

Gift Partner: KL University (Deemed to be University)

Digital Partner: ఈనాడు.నెట్, ETV Bharat

TV Partner: ETV ఆంధ్రప్రదేశ్

Organised by ఈనాడు

శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో(సీనియర్స్) – 24.12.2025 నేడు

★ **ఉదయం 8:30 గంటలకు:** సాయిడెంటల్ కళాశాల(శ్రీకాకుళం) V/s శ్రీ వెంకటేశ్వర ఫార్మసీ కళాశాల (ఎచ్చెర్ల)

★ **ఉదయం 10:30 గంటలకు:** శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల (ఎచ్చెర్ల) V/s ప్రభుత్వ డిగ్రీ కళాశాల(టెక్కలి)

★ **మధ్యాహ్నం 12:30 గంటలకు:** శాంతినికేతన్ డిగ్రీ కళాశాల(రణస్థలం) V/s జెఎమ్ కళాశాల(టెక్కలి).

శ్రీ శివానీ ఇంజినీరింగ్ కళాశాల(చిలకపాలెం) మైదానంలో(జూనియర్స్)

★ **ఉదయం 8:30 గంటలకు:** ఆర్కిడ్స్ జూనియర్ కళాశాల(ఎచ్చెర్ల) V/s శాంతినికేతన్ జూనియర్ కళాశాల(రణస్థలం)

★ **ఉదయం 10:30 గంటలకు:** మహేంద్ర జూనియర్ కళాశాల(పాతపట్నం) V/s శ్రీ ఆదిత్య జూనియర్ కళాశాల (శ్రీకాకుళం)

★ **మధ్యాహ్నం 12:30 గంటలకు:** శ్రీరామ జూనియర్ కళాశాల (హిరమండలం) V/s శ్రీ సంపత్‌సాయి జూనియర్ కళాశాల (నరసన్నపేట).

శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో(సీనియర్స్) – 25.12.2025 రేపు

★ **ఉదయం 8:30 గంటలకు:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పాతపట్నం) V/s శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల (ఎచ్చెర్ల)

★ **ఉదయం 10:30 గంటలకు:** మహేంద్ర డిగ్రీ కళాశాల (పాతపట్నం) V/s ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల(శ్రీకాకుళం)

★ **మధ్యాహ్నం 12:30 గంటలకు :** శ్రీ రామేశ్వరి డిగ్రీ కళాశాల (హిరమండలం) V/s కొంచాడ రాజేశ్వరరావు డిగ్రీ కళాశాల(సోంపేట).

శ్రీ శివానీ ఇంజినీరింగ్ కళాశాల(చిలకపాలెం) మైదానంలో(జూనియర్స్)

★ **ఉదయం 8:30 గంటలకు:** పద్మావతి జూనియర్ కళాశాల (నరసన్నపేట) V/s మహేంద్ర జూనియర్ కళాశాల (పాతపట్నం) లేదా శ్రీ ఆదిత్య జూనియర్ కళాశాల, శ్రీకాకుళం.

★ **ఉదయం 10:30 గంటలకు:** ప్రభుత్వ జూనియర్ కళాశాల (టెక్కలి) V/s కార్మల్ జూనియర్ కళాశాల(సారవకోట)

★ **మధ్యాహ్నం 12:30 గంటలకు:** శ్రీ శివానీ పాలిటెక్నిక్ కళాశాల (చిలకపాలెం) V/s ప్రభుత్వ జూనియర్ కళాశాల(సోంపేట).

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032. Website: http://www.shriramfinance.in./auction

జోనల్ కార్యాలయం : సరస్వతీ కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం బ్రాంచ్ మరియు శ్రీకాకుళం -1 బ్రాంచ్

శ్రీమతి గురువు పద్మావతి గారికి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) & 8(6)కి సంబంధించిన నిబంధనతో పాటు ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్స్ కింద స్థిరాస్తుల విక్రయం కోసం ఈ-వేలం అమ్మకం ప్రకటన.

రుణదాత సెక్యూరిటీగా ఉంచిన దిగువ వివరించిన స్థిరాస్తి తనఖాగా/ఛార్జ్ చేయబడిందని, 28.01.2026 తేదీన ఉ॥ 11.00 నుండి మ॥ 1.00 వరకు "ఉన్నట్లే", "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ప్రాతిపదికన విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి హామీదారు మరియు తనఖాదారుకు రికవరీ కోసం నోటీసు ఇవ్వబడింది. బకాయి రూ.35,68,040/- (రూపాయిలు ముప్పై ఐదు లక్షల అరవై ఎనిమిది వేల నలభై మాత్రమె) 07.12.2023 నాటికి వడ్డీ కలుపుకొని, (శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ ప్రకారం తేదీ 06.12.2023 నుండి ఇతర ఛార్జీలు మరియు ఖర్చులు. క్రింద పేర్కొన్న రుణగ్రహీత/గ్యారంటర్(లు)కి SARFAESI చట్టం యొక్క U/S 13(2) నోటీసు జారీ చేయబడింది.

1. గురువు పద్మావతి W/o గురువు శ్రీనివాసరావు ఇంటి నెంబర్ 2-1, యారగాం గ్రామం, సరుబుజ్జిలి మండలం, శ్రీకాకుళం జిల్లా, పిన్ :532001, ఫోన్ :8985994789. (ఋణ గ్రహీత)
2. గురువు శ్రీనివాసరావు S/o గురువు వెంకటరమణయ్య గురువు ఇంటి నెంబర్ 2-1, యారగాం గ్రామం, సరుబుజ్జిలి మండలం శ్రీకాకుళం జిల్లా, ఫోన్ : 8852026885. (హామీదారు)
3. రమేష్ బాబు పాగోటి, C/o పాగోటి చిన్న తవిటియ్య, దీర్ఘాసి గ్రామం పోలాకి మండలం శ్రీకాకుళం జిల్లా. ఫోన్. 9441939921. (హామీదారు)

గురువు పద్మావతి గారికి చెందిన స్థిరాస్తి వివరములు

1వ ప్రతి: డాక్యుమెంట్ నెంబర్2115/2014 ప్రకారము గల ఆస్తి

శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం మండలం, శ్రీకాకుళం ఉప జిల్లా, సింగుపురం గ్రామపంచాయతీ మరియు గ్రామ లెక్క దాఖలాలో గల సర్వేనెంబర్ 498/9 లే అవుట్ ప్లాన్ ప్రకారం73/1998, ఆదర్శనగర్ అనే పేరు గల లే-ఔట్ ప్లాట్ నెంబర్ 9 కొలతలు : తూర్పు నుండి పడమరకు 35 అడుగులు లేదా 10.668 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణముకు 60 అడుగులు లేదా 18.288 మీటర్లు మొత్తం విస్తీర్ణము 233.34 చదరపు గజాలు 195.10 చదరపు మీటర్లు గల ఖాళీ స్థలముకు హద్దులు : **తూర్పు:** ప్లాట్ నెంబర్ 10 గల స్థలం, **దక్షిణం:** ప్లాట్ నెంబర్ 12 గల స్థలం, **పడమర:** ప్లాట్ నెంబర్ 8 గల స్థలము. **ఉత్తరం:** లేఔట్ రోడ్డు.

2వ ప్రతి: (డాక్యుమెంట్ నెంబరు 1886/2014 ప్రకారం గల ఆస్తి)

శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం మండలం శ్రీకాకుళం ఉప జిల్లా, సింగుపురం గ్రామపంచాయతీ మరియు గ్రామ లెక్క దాఖలాలో గల సర్వేనెంబర్ 496/9 లే అవుట్ ప్లాన్ ప్రకారం73/1998, ఆదర్శనగర్ అనే పేరు గల లే-ఔట్ ప్లాట్ నెంబర్ 68 కొలతలు : తూర్పు నుండి పడమరకు 66 అడుగులు లేదా20.116 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణముకు 30 అడుగులు లేదా 09.144. మీటర్లు మొత్తం విస్తీర్ణము 220 చదరపు గజాలు 183.95 చదరపు మీటర్లు గల ఖాళీ స్థలముకు హద్దులు : **తూర్పు:** ప్లాట్ నెంబర్ 54 గల స్థలం, **దక్షిణం:** ప్లాట్ నెంబర్ 67 గల స్థలం, **పడమర:** లే -ఔట్ రోడ్డు **ఉత్తరం:** ప్లాట్ నెంబర్ 69గల స్థలం

3వ ప్రతి: డాక్యుమెంట్ నెంబర్ 2685/2015 ప్రకారము గల ఆస్తి

శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం మండలం శ్రీకాకుళం ఉప జిల్లా, సింగుపురం గ్రామపంచాయతీ మరియు గ్రామ లెక్క దాఖలాలో గల సర్వేనెంబర్ 498/12 మరియు 496/6 లే అవుట్ ప్లాన్ ప్రకారం73/1998, ఆదర్శనగర్ అనే పేరు గల లే-ఔట్ ప్లాట్ నెంబర్ 30 కొలతలు : తూర్పు నుండి పడమరకు 33 అడుగులు లేదా10.058 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణముకు 60 అడుగులు లేదా 18.288 మీటర్లు మొత్తం విస్తీర్ణము 220 చదరపు గజాలు 183.95 చదరపు మీటర్లు గల ఖాళీ స్థలముకు హద్దులు : **తూర్పు:** ప్లాట్ నెంబర్29 గల స్థలం, **దక్షిణం:** ప్లాట్ నెంబర్ 44 గల స్థలం, **పడమర:** ప్లాట్ నెంబర్ 31, **ఉత్తరం:** లే - అవుట్ రోడ్డు.

ఎటువంటి వివాదాలు లేవు

అగ్రిమెంట్ నెం.	స్థిరాస్తి కోసం రిజర్వ్ ధర	EMD ధరావత్తు	EMD సమర్పించు మార్గం	BID అమౌంట్ రెట్టింపు	వేలం తేది	EMD సమర్పించు తేది	స్థిరాస్తి పరిశీలనా తేది
SRKL2TF2001310007	ఐటమ్-1: రూ. 16,33,000/- రూపాయలు పదహారు లక్షల ముప్పై మూడు వేలు మాత్రమే) అత్యధిక వాల్యుయేషన్ నివేదిక మొత్తం ఐటమ్-2: రూ. 15,40,000/- (రూపాయలు పదిహేను లక్షల నలభై వేలు మాత్రమే) ఐటమ్-3: రూ. 15,40,000 /- (రూపాయలు పదిహేను లక్షల నలభై వేలు మాత్రమే)	అంశం-1: రూ. 1,63,300 /- రూపాయలు ఒక లక్షా అరవై మూడు వేల మూడు వందలు మాత్రమే) అంశం-2: రూ.1,54,000/- (రూపాయలు ఒక లక్షా యాభై నాలుగు వేలు మాత్రమే) అంశం-3: రూ. 1,54,000/- (రూపాయలు ఒక లక్షా యాభై నాలుగు వేలు మాత్రమే)	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ సమర్పించవలెను	Rs.25000/-	28-01-2026	27-01-2026	24-01-2026

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్వర్డ్ క్రియేట్ చేసుకోవడానికి, డేటాను అప్లోడ్ చేయడం, బిడ్ను సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ, మొదలైనవాటిలో సహాయం కొరకు మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ వారిని సంప్రదించవచ్చును. పేరు: శ్రీ గౌరవ్ నంబూదిర్, ఫోన్ నెం. 9833922941, Email id: gaurav.n@samil.in మరియు ఆస్తికి సంబంధించిన వివరాలు కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి జి.సురేష్ గారిని ఫోన్: 989824246 నందు ఆఫీసు పనిదినములలో పనివేళల నందు సంప్రదించవచ్చును. ఎట్టి కారణములు చూపకుండానే ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్లైన్ వేలం మా వేలం ఏజన్సీ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్ సైట్ (https:/leauctions Samil.in/home) పై నిర్వహించబడును, టెండరు దాఖలు/ బిడ్ ఫారం పొందుటకు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్సైట్ https://eauctions Samil.in/home ను చూడగలరు. అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల వివరాలకై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్సైట్ ఇవ్వబడిన లింకు https://www.shriramfinhance.in/ఆక్షన్ ను చూడగలరు

గమనిక: ఇందుమూలంగా తెలియజేయునది. "తేది 30.11.2022 నాటి NCLT చెన్నై యొక్క ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం చేయబడింది. తదనంతరం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడింది. తెలియజేయడమైనది.పేరు మార్పుకు అనుగుణంగా ఇన్కార్పొరేషన్ సర్టిఫికేట్ 30.11.2022 ప్రకారం.

స్థలం : శ్రీకాకుళం. తేది : 19-12-2025 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

దుష్ప్రచారం చేయడం తగదు

మాట్లాడుతున్న కలమట వెంకట రమణ

కొత్తూరు, న్యూస్‌టుడే: తాను రాజకీయాలకు దూరమవుతున్నట్లు కొంతమంది కావాలనే దుష్ప్రచారం చేయడం తగదని మాజీ ఎమ్మెల్యే, తెదేపా శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కలమట వెంకటరమణ పేర్కొన్నారు. మాతల గ్రామంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో తనపై జరిగిన కుట్ర మాదిరిగానే మరో కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. తన కుటుంబం 60 ఏళ్లుగా పాతపట్నం నియోజకవర్గ రాజకీయాల్లో ఉండి, ఈ ప్రాంత ప్రగతికి ఎనలేని కృషి చేసినట్లు తెలిపారు. గత ఎన్నికల్లో టికెట్ రాకపోయినా పార్టీ విజయానికి కృషి చేసినట్లు గుర్తు చేశారు. త్వరలో ఐదు మండలాల్లో పర్యటించి, ప్రజలను కలుస్తామన్నారు. తాను జిల్లా పార్టీ అధ్యక్ష పదవిని మాత్రమే వద్దనుకున్నానని, తెదేపాను, రాజకీయాలను వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

హోరాహోరీగా సాగుతున్న పోటీలు

పరుగు పందెంలో పాల్గొన్న క్రీడాకారులు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాకు సంబంధించి ప్రాంతీయస్థాయి అంతర్ పాలిటెక్నిక్ కళాశాలల క్రీడా పోటీలు రెండో రోజు మంగళవారం కూడా కొనసాగాయి. క్రీడలతో పాటు ఆటలు (అథ్లెటిక్స్) పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో... టేబుల్ టెన్నిస్ బాలికలు డబుల్స్ విభాగంలో ప్రభుత్వ మహిళా, శ్రీ వెంకటేశ్వర పాలిటెక్నిక్ కళాశాలల జట్లు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. టేబుల్ టెన్నిస్ బాలురు డబుల్స్ విభాగంలో శ్రీకాకుళం ప్రభుత్వ, శ్రీ వెంకటేశ్వర పాలిటెక్నిక్ కళాశాలల జట్లు, టేబుల్ టెన్నిస్ సింగిల్ బాలుర విభాగంలో శ్రీ వెంకటేశ్వర, శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల పాలిటెక్నిక్ కళాశాలల జట్లు, టేబుల్ టెన్నిస్ సింగిల్ బాలికల విభాగంలో ప్రభుత్వ మహిళా, శ్రీ వెంకటేశ్వర పాలిటెక్నిక్ కళాశాలల జట్లు విజేతలుగా నిలిచాయి. మరోవైపు 800 మీటర్ల పరుగు పందెంలో శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు రాజేష్, సాగర్‌లు ప్రథమ, ద్వితీయస్థానాల్లో నిలిచారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	155	265	285

చెత్త మాది.. వస్తువు మీది..!!

జి.సిగడాం, న్యూస్‌టుడే: ఇంట్లో చెత్త పారవేయకండి.. ఆ చెత్తతో మీకు కావాల్సిన వస్తువులు తీసుకోండంటూ కూటమి ప్రభుత్వం పిలుపునిస్తోంది. ప్రతి ఇంటికి స్వచ్ఛ రథాలను పంపించనుంది. సిబ్బందికి చెత్త ఇస్తే బియ్యం, కొబ్బరి నూనె, సబ్బు, షాంపు, పప్పులు, గోధుమ, జొన్న, రాగి పిండి, చక్కెర, ఉప్పు బెల్లం తదితర వస్తువులు అందిస్తారు.

★ జిల్లాలో స్వచ్ఛరథాలు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. జిల్లాలో 30 మండలాలకు 912 పంచాయతీలకు గాను మొదటి దశలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 8 నియోజకవర్గాలకు 8 స్వచ్ఛరథాలు అందిస్తారు. రెండో విడతలో ఎనిమిది నియోజకవర్గంలో 12 స్వచ్ఛరథాలు, మూడో విడతలో అన్ని మండలాలకు స్వచ్ఛరథాలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది.

జి.సిగడాం మండలం ఆనందపురం గ్రామంలో శుభ్రతపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

జిల్లాకు రానున్న స్వచ్ఛ రథాలు

★ పట్టణ, గ్రామాల్లో కొత్తగా స్వచ్ఛరథాలు రావడం వల్ల కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్, ఇతర ఘన వ్యర్థాలు తగ్గే అవకాశం ఉంటుంది.

★ స్వచ్ఛరథాలు ఒప్పందం చేసుకున్న ఆపరేటర్ చెత్తను తీసుకుని నిత్యావసరాలు ఇవ్వాల్సి ఉంటుంది.

★ వాహనానికి జీపీఎస్ పరికరం అమర్చకపోతే రోజుకు రూ.వెయ్యి, చెత్తను సేకరించికపోయినా తక్కువ సేకరించినా ఒక్కో తప్పునకు రూ.5వేల నుంచి రూ. 10వేలు, నెలలో ఆరు రోజులు వరుసగా నడపకపోయినా, 25 రోజులకు తక్కువగా వాహనం నడిపినా రోజుకు రూ.2వేలు, సరిగా చెత్తను తరలించకపోతే ఒక్కో తప్పునకు రూ. 100 నుంచి రూ. 1000 జరిమానా విధిస్తారు.

★ స్వచ్ఛరథాలతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శుభ్రత నెలకొంటోందని పంచాయతీ వనరుల కేంద్రం జిల్లా సమన్వయ కర్త కె. నిశ్చల తెలిపారు.

వలలో చిక్కుకుని మత్స్యకారుడి మృతి

కర్రి విశ్వనాథం

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: సముద్రంలో చేపల వేటకు వెళ్లి ఓ యువకుడు మృతి చెందిన ఘటన కవిటి మండలం కొత్తపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. కొత్తపాలేనికి చెందిన కర్రి విశ్వనాథం (35) సోమవారం రాత్రి 10 మందితో కలిసి సముద్రంలో బోటుపై వేటకు వెళ్లారు. వల విసిరి అనంతరం తాడు పట్టుకొని కొద్ది సేపటికి ఆ ప్రదేశానికి వెళ్లగా బోటు ఓ పక్క వరిగిపోవడంతో కింద పడిపోయాడు. తోటి మత్స్యకారులు రక్షించే ప్రయత్నం చేశారు. అప్పటికే ఆయన వలలో చిక్కుకుని బోటు కింద ఫ్యాన్ తగలడంతో గాయాలపాలై అక్కడిక్కడికే మృతి చెందాడు. తోటి మత్స్యకారులు ఆయన్ని ఒడ్డుకు తీసుకొచ్చారు. విశ్వనాథానికి భార్య మహేశ్వరి, ఇద్దరు కుమారులు ప్రసాద (3వ తరగతి), వినయ్ (1వ తరగతి) ఉన్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాల ఢీ: ఒకరి మృత్యువాత

సీతంపేట, న్యూస్‌టుడే: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ముగ్గురు గాయపడిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఇప్పగూడకు చెందిన పి.సోమేష్(53) మంగళవారం బైకుపై కొత్తూరు వస్తుండగా, దారిలో ఎదురుగా వెళ్లిన మరో వాహనం ఢీకొట్టడంతో సోమేష్ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో జయరాజు, అరవింద్, యుగంధర్ గాయపడడంతో సీతంపేట ఆసుపత్రికి తరలించారు. వారిలో కొత్తూరు మండలం జోగిపాడుకు చెందిన యుగంధర్ తలకు తీవ్ర గాయమవడంతో శ్రీకాకుళం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అమ్మనరావు తెలిపారు.

ఆక్రమణల తొలగింపు

స్పందనకు వందనం

జలుమూరు, న్యూస్‌టుడే: లింగాలవలస రెవెన్యూ పరిధిలోని రావిచెరువు ఆక్రమణలకు గురవడంపై ఈనాడులో సోమవారం 'రావి చెరువు.. ఆక్రమణలకు నెలవు' శీర్షికతో వార్త వెలువడింది. దీంతో తహసీల్దారు జె.రామారావు స్పందించారు. ఆక్రమణలు తొలగించారు. అనంతరం వీఆర్వో కె.అర్జునరావు, సిబ్బంది ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే చర్యలు తప్పవంటూ బోర్డులు ఏర్పాటు చేశారు. సమస్య పరిష్కారం కావడంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ - సీతంపేట

రేఖా సంఖ్య: 1/2024/PVTG VDVK/LH/TPMU తేది: 23-12-2025

షార్ట్ టెండర్ నోటీస్

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, సీతంపేట వారి ఆధ్వర్యంలో ఐ.టి.డి.ఎ. సీతంపేట వన్ ధన్ వికాస కేంద్రాలు కొరకు అవసరమగు యంత్ర పరికరములు సంబంధిత VDVK కేంద్రాలుకు సరఫరా చేయుటకు గాను ఆసక్తి గల సరఫరాదారుల నుండి సీల్డ్ కొటేషన్లు కోరబడుచున్నవి.

సదరు కొటేషన్లు మరియు ప్రాజెక్టు అధికారి, ఐటిడిఎ, సీతంపేట వారి పేరున రూ.25,000/-లు డి.డి(ఈ.యం.డి) లను తే 07-01-2026 ది సాయంత్రం 2.00 గంటలలోపు టెండర్ బాక్స్‌లో వేయవలెను. అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు టెండర్ తెరవబడును. ఎటువంటి కారణం లేకుండా టెండరును రద్దుచేయు అధికారం ఐటిడిఎ, ప్రాజెక్ట్ అధికారి వారికి కలదు. ఇతర వివరములకు ఐటిడిఎ నెం. 8008803873, 8008755529కు సంప్రదించగలరు.

సం/- ప్రాజెక్టు అధికారి ఐటిడిఎ, సీతంపేట

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032. Website: http://www.shriramfinance.in./auction

జోనల్ కార్యాలయం : సరస్వతీ కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం మరియు శ్రీకాకుళం - II బ్రాంచ్

శ్రీ శ్రీనివాసరావు గురువు &శ్రీమతి పద్మావతి గురువు గారికి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) & 8(6)కి సంబంధించిన నిబంధనతో పాటు ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్స్ కింద స్థిరాస్తుల విక్రయం కోసం ఈ-వేలం అమ్మకం ప్రకటన.

రుణదాత సెక్యూరిటీగా ఉంచిన దిగువ వివరించిన స్థిరాస్తి తనఖాగా/ఛార్జ్ చేయబడిందని, 28.01.2026 న ఉదయం 11.00.00 నుండి మధ్యాహ్నం 1.00 గం॥ వరకు "ఉన్నట్లే", "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ప్రాతిపదికన విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి హామీదారు మరియు తనఖాదారుకు రికవరీ కోసం నోటీసు ఇవ్వబడింది. బకాయి రూ.61,83,816/- (రూపాయిలు అరవై ఒక్క లక్షా ఎనభై మూడు వేల ఎనిమిది వందల పదహారు మాత్రమె 06.12.2023 నాటికి మరిన్ని వడ్డీని కలుపుకొని, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటోర్ ప్రకారం తేదీ 2023 ప్రకారం 07.12.2023 నుండి ఇతర ఛార్జీలు మరియు ఖర్చులు. క్రింద పేర్కొన్న రుణగ్రహీత/గ్యారంటర్(లు)కి SARFAESI చట్టం యొక్క U/S 13(2) నోటీసు జారీ చేయబడింది.

1. గురువు శ్రీనివాసరావు S/o గురువు వెంకటరమణయ్య గురువు, ఇంటి నెంబర్ 2-1, యారగాం గ్రామం, సరుబుజ్జిలి మండలం, శ్రీకాకుళం జిల్లా, ఫోన్ : 8852026885.
2. గురువు పద్మావతి W/o గురువు శ్రీనివాసరావు ఇంటి నెంబర్ 2-1, యారగాం గ్రామం, సరుబుజ్జిలి మండలం శ్రీకాకుళం జిల్లా, ఫోన్ :8985994789.
3. గురువు మురళీమోహన్ S/o గురువు వెంకట రమణయ్య గురువు ఇంటి నెంబర్ 2-110, యారగాం గ్రామం, సరుబుజ్జిలి మండలం శ్రీకాకుళం జిల్లా, ఫోన్.9440512930

శ్రీ గురువు శ్రీనివాసరావు గారు & శ్రీమతి గురువు పద్మావతి గారికి చెందిన స్థిరాస్తి వివరములు

1 వ ప్రతి : (గురువు శ్రీనివాసరావు తండ్రి లేట్ వెంకటరమణయ్య పేరున ఉన్న డాక్యుమెంట్ నెంబరు 2346/2017 ప్రకారం గల ఆస్తి)

శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం మండలం శ్రీకాకుళం ఉప జిల్లా, సింగుపురం గ్రామపంచాయతీ మరియు గ్రామ లెక్క దాఖలాలో గల సర్వేనెంబర్ 498/9 లే అవుట్ ప్లాన్ ప్రకారం73/1998, ఆదర్శనగర్ అనే పేరు గల లే-ఔట్ ప్లాట్ నెంబర్ 187 కొలతలు : తూర్పు నుండి పడమరకు 33 అడుగులు లేదా10.058 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణముకు 60 అడుగులు లేదా 18.288.మీటర్లు మొత్తం విస్తీర్ణము220. చదరపు గజాలు 183.92 చదరపు మీటర్లు గల ఖాళీ స్థలముకు హద్దులు : **తూర్పు:**ప్లాట్ నెంబర్ 186 గల స్థలం, **దక్షిణం:** ప్లాట్ నెంబర్ 196 గల స్థలం, **పడమర:** ప్లాట్ నెంబర్ 188 గల స్థలం. **ఉత్తరం:** లే -ఔట్ రోడ్డు.

2 వ ప్రతి : (గురువు శ్రీనివాసరావు తండ్రి లేట్ వెంకటరమణయ్య పేరున ఉన్న డాక్యుమెంట్ నెంబరు 6100/2016 ప్రకారం గల ఆస్తి)

శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం మండలం శ్రీకాకుళం ఉప జిల్లా, సింగుపురం గ్రామపంచాయతీ మరియు గ్రామ లెక్క దాఖలాలో గల సర్వేనెంబర్ 498/9 లే అవుట్ ప్లాన్ ప్రకారం73/1998, ఆదర్శనగర్ అనే పేరు గల లే-ఔట్ ప్లాట్ నెంబర్ 188 కొలతలు 220 చదరపు. గజాలు. లేదా 183.94 చదరపు మీటర్లు ఖాళీ స్థలం కు సరిహద్దులు: **తూర్పు:**ప్లాట్ నెంబర్ 187గల స్థలం, 60అడుగులు లేదా 18.288 మీటర్లు, **దక్షిణం:** ప్లాట్ నెంబర్ 195 గల స్థలం, 33 అడుగులు లేదా 10.058 మీటర్లు, **పడమర:**ప్లాట్ నెంబర్:189 గల స్థలం, 60అడుగులు లేదా18.288 మీటర్లు, **ఉత్తరం:** లే -ఔట్ రోడ్డు. 33అడుగులు లేదా 10.058

3వ ప్రతి : (గురువు శ్రీనివాసరావు తండ్రి లేట్ వెంకటరమణయ్య పేరున ఉన్న డాక్యుమెంట్ నెంబరు 2075/2021 ప్రకారం గల ఆస్తి)

శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం మండలం శ్రీకాకుళం ఉప జిల్లా, సింగుపురం గ్రామపంచాయతీ మరియు గ్రామ లెక్క దాఖలాలో గల సర్వేనెంబర్ 498/9 లే అవుట్ ప్లాన్ ప్రకారం73/1998, ఆదర్శనగర్ అనే పేరు గల లే-ఔట్ ప్లాట్ నెంబర్ 41 కొలతలు : తూర్పు నుండి పడమరకు 33 అడుగులు లేదా10.058 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణముకు 60 అడుగులు లేదా 18.288.మీటర్లు మొత్తం విస్తీర్ణము220. చదరపు గజాలు 183.95 చదరపు మీటర్లు గల ఖాళీ స్థలముకు హద్దులు : **తూర్పు:**ప్లాట్ నెంబర్ 42 గల స్థలం, **దక్షిణం:** లే- అవుట్ రోడ్డు, పడమర:ప్లాట్ నెంబర్ 40 గల స్థలం. **ఉత్తరం:** ప్లాట్ నెంబర్ :32 గల స్థలం.

4 వ ప్రతి: (గురువు పద్మావతి W/o గురువు శ్రీనివాసరావు పేరున ఉన్న డాక్యుమెంట్ నెంబరు 6848/2020 ప్రకారం గల ఆస్తి)

శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం మండలం శ్రీకాకుళం ఉప జిల్లా, సింగుపురం గ్రామపంచాయతీ మరియు గ్రామ లెక్క దాఖలాలో గల సర్వేనెంబర్ 498/7P & 14P, లే అవుట్ ప్లాన్ ప్రకారం73/1998, ఆదర్శనగర్ అనే పేరు గల లే-ఔట్ ప్లాట్ నెంబర్ 176 కొలతలు విస్తీర్ణం 220 చదరపు. గజాలు. లేదా 183.94 చదరపు మీటర్లు ఖాళీ స్థలం కు సరిహద్దులు: **తూర్పు:**ప్లాట్ నెంబర్ 160గల స్థలం, 33 అడుగులు లేదా 10.058 మీటర్లు, **దక్షిణం:** ప్లాట్ నెంబర్:175 గల స్థలం, 60 అడుగులు లేదా 18.288 మీటర్లు **పడమర:** ప్లాట్ నెంబర్:లే -అవుట్ రోడ్, 33అడుగులు లేదా10.058 మీటర్లు, **ఉత్తరం:** ప్లాట్ నెంబర్ :177 గల స్థలం, 60 అడుగులు లేదా 18.288 మీటర్లు.

ఎటువంటి వివాదాలు లేవు

అగ్రిమెంట్ నెం.	స్థిరాస్తి కోసం రిజర్వ్ ధర	EMD ధరావత్తు	EMD సమర్పించు మార్గం	BID అమౌంట్ రెట్టింపు	వేలం తేది	EMD సమర్పించు తేది	స్థిరాస్తి పరిశీలనా తేది
SRKLMTF2103220001	ఐటమ్-1: అంశం-1: రూ. 15,40,000/- (రూపాయలు పదిహేను లక్షల నలభై వేలు మాత్రమే) అత్యధిక విలువ నివేదిక మొత్తం ఐటమ్-2: రూ. 15,40,000/- (రూపాయలు పదిహేను లక్షల నలభై వేలు మాత్రమే) ఐటమ్-3: రూ. 15,40,000/- (రూపాయలు పదిహేను లక్షల నలభై వేలు మాత్రమే) ఐటమ్-4: రూ. 15,40,000/- (రూపాయలు పదిహేను లక్షల నలభై వేలు మాత్రమే)	ఐటమ్-1: అంశం-1: రూ. 1,54,000/- (రూపాయలు ఒక లక్ష యాభై నాలుగు వేలు మాత్రమే) ఐటమ్-2: రూ. 1,54,000/- (రూపాయలు ఒక లక్ష యాభై నాలుగు వేలు మాత్రమే) ఐటమ్-3: రూ. 1,54,000/- (రూపాయలు ఒక లక్ష యాభై నాలుగు వేలు మాత్రమే) ఐటమ్-4: రూ. 1,54,000/- (రూపాయలు ఒక లక్ష యాభై నాలుగు వేలు మాత్రమే)	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ సమర్పించవలెను	Rs.25000/-	28-01-2026	27-01-2026	24-01-2026

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్వర్డ్ క్రియేట్ చేసుకోవడానికి, డేటాను అప్లోడ్ చేయడం, బిడ్ను సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ, మొదలైనవాటిలో సహాయం కొరకు మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ వారిని సంప్రదించవచ్చును. పేరు: శ్రీ గౌరవ్ నంబూదిర్, ఫోన్ నెం.9833922941, Email id: gaurav.n@samil.in మరియు ఆస్తికి సంబంధించిన వివరాలు కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి జి.సురేష్ గారిని ఫోన్: 9849824246 నందు ఆఫీసు పనిదినములలో పనివేళల నందు సంప్రదించవచ్చును. ఎట్టి కారణములు చూపకుండానే ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్లైన్ వేలం మా వేలం ఏజన్సీ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్ సైట్ (https:/leauctions Samil.in/home) పై నిర్వహించబడును, టెండరు దాఖలు/ బిడ్ ఫారం పొందుటకు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్సైట్ https://eauctions Samil.in/home ను చూడగలరు. అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల వివరాలకై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్సైట్ ఇవ్వబడిన లింకు https://www.shriramfinhance.in/ఆక్షన్ ను చూడగలరు

గమనిక: ఇందుమూలంగా తెలియజేయునది. "తేది 30.11.2022 నాటి NCLT చెన్నై యొక్క ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం చేయబడింది. తదనంతరం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడింది. తెలియజేయడమైనది.పేరు మార్పుకు అనుగుణంగా ఇన్కార్పొరేషన్ సర్టిఫికేట్ 30.11.2022 ప్రకారం.

స్థలం : శ్రీకాకుళం. తేది : 19-12-2025 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97609

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80081 11237

EENADU Classifieds

JOBS

ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగి, 35సం॥లు లోపు ఉన్న పురుష అభ్యర్థులు శ్రీకాకుళం టౌన్ వారు మాత్రమే కావలెను. ✆ 9985558662

ప్రముఖ కంపెనీల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో (గ్రౌండ్ లెవల్ స్టాఫ్) ఎనీక్వాలిఫికేషన్, సిస్టమ్ ఆపరేటర్, సూపర్‌వైజర్, స్టోర్‌హెల్పర్స్. ✆ 8341177761, 9063222817.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

మీ ఇంటి వద్ద నుండి పార్ట్/ఫుల్‌టైం చేస్తూ అధిక ఆదాయం. అందరూ అర్హులే. వీక్లీ 5000 to 10000 సంపాదించుకునే అవకాశం. ✆ 99664 29946.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

ఇరుకు.. ఆపై శిథిలం

ఇచ్ఛాపురం మండలం పరిధి ఇన్నేసుపేట సమీపంలో దశాబ్దాల నాటి ఇరుకు వంతెన శిథిలావస్థకు చేరడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ మార్గంలో ఇన్నేసుపేట, ధర్మపురం, తులసిగాం, కొఠారి, ఈదుపురం తదితర ప్రాంతాల ప్రజలు రాకపోకలు సాగిస్తారు. ఇరువైపులా రక్షణ గోడలు పూర్తిగా మరమ్మతులకు గురవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతోందనని అందోళ వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఆర్అండ్‌బీ ఏఈ విక్రమ్‌ను వివరణ కోరగా నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

సందడిగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

ఇచ్ఛాపురం జ్ఞానభారతి విద్యాలయంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంస్థ కార్యదర్శి జోహర్‌ఖాన్ అధ్యక్షతన మంగళవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు శాంటాక్లాజ్ వేషధారణతో పాటలకు అనుగుణంగా నృత్యాలతో అలరించారు. ప్రిన్సిపల్ ఐబీ పండా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వజ్రపుకొత్తూరు మండలం డోకులపాడులో లవ్ గాడ్ లవ్ పీపుల్ సంఘం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం, వజ్రపుకొత్తూరు

రూ.1.20 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

డంపింగ్‌యార్డు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ప్రభుత్వ విప్ అశోక్

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే : ఇచ్ఛాపురం పురపాలక సంఘంలో దీర్ఘకాలంగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాల్లో రోడ్లు, కాలువలు, మంచినీటి పథకాల నిర్మాణాలకు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ శ్రీకారం చుట్టారు. రూ.1.20 కోట్లతో చేసే పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. పురాధ్యక్షురాలు పిలక రాజలక్ష్మి, కౌన్సిలర్లు, రెడ్డిక కార్పొరేషన్ అధ్యక్షుడు కొండ శంకర్‌రెడ్డి, తహసీల్దారు ఎన్.వెంకటరావు, కమిషనర్ ఎన్.రమేష్, పీహెచ్ శాఖ డీఈఈ రామకృష్ణ పాల్గొన్నారు. రత్తకన్నలో మహిళలు సంప్రదాయబద్ధమైన ఉలాలు వేస్తూ విప్ అశోక్‌కు స్వాగతం పలికారు.

ఆకలి తీర్చారు..

విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు అందించిన ఎంఈవో 2 చిట్టిబాబు

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: డీజీపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మండల విద్యాధికారి-2 కె.చిట్టిబాబు మంగళవారం బిస్కెట్ పాకెట్లను పంపిణీ చేశారు. ఈ నెల 19న 'ఈనాడు'లో ప్రచురితమైన 'సత్తువ లేకుండా సత్తా చాటేదెలా' కథనానికి ఆయన స్పందించి మంగళవారం తన సొంత ఖర్చులతో నాలుగు రోజులకు సరిపడా ప్యాకెట్లను అందించారు.

విద్యుత్తు సదుపాయం కల్పించాలి

సోంపేట, న్యూస్‌టుడే: గొల్లగండి కాలనీ నుంచి తీరం వరకు విద్యుత్తు సదుపాయం కల్పించాలని, కూలేందుకు సిద్ధంగా ఉన్న స్తంభాలు మార్చేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ ప్రతినిధులు కోరారు. ఈమేరకు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌కు వినతి పత్రం అందజేశారు. మాజీ ఎంపీటీసీ సభ్యుడు నిట్ట గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రుణాలు పొంది రాణిస్తున్నారు..

– న్యూస్‌టుడే, పలాస గ్రామీణం, హరిపురం(మందస)

అతివలు వ్యాపార, వాణిజ్య రంగాలలో రాణించేందు కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోంది. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు తక్కువ వడ్డీలకే రుణాలు, రాయితీలను ప్రకటించింది. వీటిని పొంది పలువురు కిరాణా, గాజులు, టైలరింగ్, కూరగాయల దుకాణం, చికెన్, ఆవులు, గొర్రెలు, మేకలు, పూజ సామగ్రి క్రయవిక్రయాలు, మిల్లుల నిర్వహణ తదితర వ్యాపారాలు చేస్తున్నారు.

★ వజ్రపుకొత్తూరు మండలం అనంతగిరికి చెందిన కప్ప చంద్రవతి శ్రీ రాధాకృష్ణ స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా ఉన్నారు. ఆమె ఈ ఏడాది ఎనిమిదో నెలలో ప్రధాన మంత్రి ఫుడ్ మేనేజ్‌మెంట్ ఎంటర్‌ప్రెన్యూర్ (పీఎంఎఫ్ఎంఈ) పథకం కింద రూ.8.19 లక్షలు రుణం తీసుకున్నారు. ఆ డబ్బులతో సొంత గ్రామంలోనే ఆయిల్ మిల్లును ఆమె ప్రారంభించారు. వేరుశనగ, నువ్వులు, కొబ్బరి నూనెలు ఉత్పత్తి చేసే నెలకు ఆమె సుమారు రూ.10 వేల నుంచి రూ. 12 వేలు సంపాదిస్తున్నారు.

★ మందసకు చెందిన గోరు ధనలక్ష్మి సింహాద్రి అప్పన్న గ్రూప్‌లో సభ్యురాలు. ఈమెకు స్త్రీ నిధి ద్వారా మూడు నెలల కిందట రూ.50 వేలు రుణం అందించారు. ఆ డబ్బులతో పూజ సామగ్రి, కూరగాయలు, పండ్ల దుకాణం పెట్టారు. వ్యాపారం బాగానే సాగుతోంది. నెలకు రూ. 10 వేలు వరకు ఆదాయంతో తన కుటుంబానికి ఆర్థిక దన్నుగా ఉంటున్నారు.

మందసలో దుకాణం నిర్వహిస్తున్న ధనలక్ష్మి

★ పలాస మండలం మామిడిపల్లికి చెందిన వంకల జీవిత శ్రీ మంజునాథ స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా ఉన్నారు. ఆమె సుమారు రెండేళ్ల కిందట ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ (పీఎంఈజీపీ) పథకం కింద రూ.5 లక్షలు రుణం తీసుకున్నారు. ప్రభుత్వం 35 శాతం రాయితీ కూడా ఇచ్చింది. జీడి పిక్కలు కట్ చేసే మిషన్లు కొనుక్కుని వాటి ద్వారా సుమారు 30 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. నెలకు సుమారు రూ.25 వేలు వరకు అర్జిస్తున్నారు.

మండలం	డ్వాక్రా సంఘాలు	పొదుపు మహిళలు
పలాస	1,091	12,206
వజ్రపుకొత్తూరు	1,985	22,851
మందస	2,006	22,030

జీవనోపాధి పెంపొందించుకోండి

రుణాలు పొంది వ్యాపారాలు చేస్తూ మహిళలు ఆర్థికంగా బలపడి జీవనోపాధిని పెంపొందించుకుంటున్నారు. డిజిటల్ ఎంసీపీ ప్రకారం డ్వాక్రా మహిళలను వ్యాపారవేత్తలుగా తయారు చేస్తున్నాం. విజయవంతమైన వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి మహిళా ఏదైనా చిన్న వ్యాపారం ప్రారంభించాలని కోరుతున్నాం.

– గొడబ ప్రసాదరావు, సెర్ప్ ఏపీఎం, వజ్రపుకొత్తూరు మండలం

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

సమస్య: పలాస మండలం వీరభద్రాపురం కాలనీలో మూడు వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి- **స్థానికులు**

● **సమాధానం:** త్వరలోనే సమస్య పరిష్కరిస్తాం: **రేవతీపతి, పంచాయతీ కార్యదర్శి, అమలకుడియా** – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

? ఇచ్ఛాపురం పట్టణంలోని నీలకంఠేశ్వరవీధి నుంచి కృష్ణసాగర్‌బావికి వెళ్లే మార్గంలో వీధి దీపాల వెలగడం లేదు. **-వి. రామరాజు, ఇచ్ఛాపురం** ● పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-వీర కిశోర్, ఏఈ, ఇచ్ఛాపురం** –న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

? కవిటీలోని పలు కాలువల్లో మురుగు ఉండటంతో ప్రజలు దోమలు, దుర్వాసనతో ఇబ్బందుల పడుతున్నారు. **- పి.లోహిదాసు, యువకుడు, కవిటి గ్రామం** ● ప్రతి వారం కాలువలు శుభ్రం చేస్తున్నాం. పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- ఎం.రవి, ఈవో, కవిటి పంచాయతీ**

? కంచిలి మండలం శమళ్లపుట్టుగ కాలనీలో గతంలో ఏర్పాటు చేసిన శుద్ధ జల ట్యాంకు మరమ్మతులకు గురైంది. **- ఎస్.రవి, శమళ్లపుట్టుగ** ● పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- మోహన్, జేఈ, ఆర్‌డబ్ల్యూఎస్, కంచిలి.**

– న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

ఇళ్ల మధ్య మురుగు తిష్ఠ

పలాస మండలం గోపీవల్లభాపురం పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీలో జనావాసాల మధ్య మురుగు నిలిచి ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దుర్వాసన వ్యాపిస్తోందని, దోమలు వ్యాప్తి చెంది రోగాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి రవి దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని చెప్పారు.

– న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

ప్రమాదాల కూడలి

ఇచ్ఛాపురం మండలంలో బలరాంపురం, రాజపురం తదితర ప్రాంతాలకు వెళ్లే మలుపు వద్ద నిత్యం ప్రమాదాలే. ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కానరాక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మూడు రోడ్ల కూడలి కావడం, మరో వైపు రోడ్డుపై రాళ్ల తేలి వేగ నియంత్రికలు లేకపోవడం తరచూ ప్రమాదాలకు గురవుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ జేఈ ధనంజయను వివరణ కోరగా ప్రతిపాదనలు పంపించామని, మంజూరుకాగానే సమస్య పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

బావి నీరు కలుషితం..

ఇచ్ఛాపురం కోటవీధిలో ఉన్న మంచి నీటి బావి మందుబాబుల అడ్డాగా మారింది. ఒకప్పుడు పరిసర ప్రాంతాల వారు ఇక్కడ నుంచే తాగేనీటిని సేకరించుకుని వెళ్లేవారు. ప్రస్తుతం రాత్రివేళ పలువురు మద్యం సీసాలు తాగేసి నూతిలో పడేయడంతో నీరు కలుషితం అవుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ సమస్యను పుర కమిషనర్ రమేష్ వద్ద ప్రస్తావించగా, పోలీసుల సహకారంతో బావిని సంరక్షిస్తామని తెలిపారు.

–న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

వృథాగా పోతోంది..

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో తాగునీరు లీకులతో వృథాగా పోతోంది. కోసంగిపురం కూడలి నుంచి పారిశ్రామిక వాడ మధ్యలో పైపులైన్ల నుంచి నీరు లీకవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఏఈ కిరణ్‌కుమార్ వద్ద ప్రస్తావించగా సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, పలాస

కాలువ నిర్మించండి..

స్వేచ్ఛావతి అమ్మవారి వీధిలోని ప్రధాన కాలువ అభివృద్ధికి నోచుకోవడం లేదు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఇదే పరిస్థితి ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. వర్షం పడితే రోడ్డుపైకి మురుగంతా ప్రవహిస్తోందని చెబుతున్నారు. ఈ సమస్యను పుర కమిషనర్ నల్లి రమేష్ వద్ద ప్రస్తావించగా త్వరలో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

–న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ప్రతి కొనుగోలుపై బిల్లు తప్పనిసరి

వజ్రపుకొత్తూరు: అవగాహన కల్పిస్తున్న వినియోగదారుల సమాఖ్య అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు

వజ్రపుకొత్తూరు, పలాస పట్టణం, సోంపేట,న్యూస్‌టుడే: ప్రతి వస్తువు కొనుగోలుపై బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎంఈవో బీవీ రమణ అన్నారు. నగరంపల్లి ఉన్నత పాఠశాలలో స్థానిక ప్రధానోపాధ్యాయుడు హేమరావు అధ్యక్షతన గ్రామీణ వినియోగదారుల సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు దువ్వాడ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులు-బాధ్యతలపై అవగాహన కల్పించారు. సంఘం ప్రతినిధులు మూల ఉపేంద్ర, భోజరాజు, పురుషోత్తం, కూర్మారావు, విద్యార్థులు పాల్గొన్నారు. వస్తువులను కొనుగోలు చేసే సమయంలో వాటి నాణ్యత, గడువు తదితరాలను పరిశీలించాలని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జె.వెంకటలక్ష్మి, అధ్యాపకులు అన్నారు. ★ బారువలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.రామారావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

మిల్లర్ల దోపిడీపై చర్యలు తీసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామారావు

సోంపేట, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలులో మిల్లర్లు రైతులను యథేచ్ఛగా దోపిడీ చేస్తున్నారని, బస్తాకు అదనంగా 8 కిలోల వరకు ధాన్యం తీసుకుంటున్నారని మండల సమావేశంలో సభ్యులు ఆరోపించారు. మంగళవారం సోంపేట మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఎన్.దాసు అధ్యక్షతన జరిగింది. ఎమ్మెల్సీ నర్తు రామారావు, జడ్పీటీసీ సభ్యురాలు తడక యశోధ, ఎంపీడీవో ఈశ్వరమ్మ, వైస్ ఎంపీపీలు గుర్రాల శ్రీను, ప్రేమకుమారి తదితరులు పాల్గొని మాట్లాడారు. కేళీ విత్తనాలకు సంబంధించి కొందరు రైతులకు పరిహారం చెల్లించడంపై సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. సోంపేట చెరువుల ఆక్రమణలపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేస్తామని జోగారావు, కామేశ్ తదితరులు హెచ్చరించారు. ప్రత్యేక ఆహ్వానితుడు ఐ.లక్ష్మీనారాయణ, ఏవో నర్సింహమూర్తి, ఈవో శాంతికుమారి, అధికారులు పాల్గొన్నారు.

సేవా గుణం అలవర్చుకోండి

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరిలో సేవా గుణం ఉండాలని పలువురు అన్నారు. ఉద్దానం హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని తేరపల్లిలో రక్తదానం శిబిరం నిర్వహించారు. అమలపాడులో నిరుపేద కుటుంబానికి చెందిన బొడ్డు రమేష్‌కు నిత్యావసర సరకులతో పాటు కుమార్తె పేరిట నెలకు రూ.500 చొప్పున తపాలాలో జమ చేయనున్నట్లు వారు చెప్పారు.

రూ. 30 వేలతో గేటు ఏర్పాటు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కవిటి మండలం నెలవంక పాఠశాలకు బైరెడ్డిపుట్టుగ గ్రామానికి చెందిన బుడత రజిని రూ.30 వేలతో గేటును ఏర్పాటు చేసి మంగళవారం ప్రారంభించారు. పాఠశాల వరండాకు గేటు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతుండటంపై ఆమె స్పందించారు. పంచాయతీలో పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల అందజేత

వజ్రపుకొత్తూరు: పల్లిసారధి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ ప్రచురించిన పరీక్ష నమూనా పత్రాల పుస్తకాలను అందజేశారు. ప్రణాళికాబద్ధంగా చదివితే మంచి ఫలితాలు సాధించగలరని ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు గుంట కోదండరావు అన్నారు. పీఎంసీ ఛైర్మన్ కవితి, హేమంత్, లక్ష్మణరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి అభినందన

పలాస క్రీడలు: నియోజకవర్గస్థాయి గ్రిగ్స్ పోటీల్లో 100 మీటర్ల పరుగులో తృతీయస్థానాన్ని సాధించిన స్థానిక సాయికాలనీ ఉన్నత పాఠశాల 7వ తరగతి విద్యార్థిని ఎస్.స్నేహితను పాఠశాలలో అభినందించారు. ప్రధానోపాధ్యాయురాలు బి.కల్యాణి, వ్యాయామోపాధ్యాయులు రాంజీ, తిరుమల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతో ఆర్థిక ప్రగతి

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: ప్రజల భాగస్వామ్యంతో పంచాయతీలు ఆర్థిక ప్రగతిని సాధించగలవని సర్పంచి వడ్డి సరిత అన్నారు. మండలంలోని డోకులపాడు, గరుడభద్ర సచివాలయంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వామిత్ర కార్యక్రమంపై గ్రామసభ నిర్వహించి మాట్లాడారు. ఎంపీటీసీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవం

కవిటి మండలంలో మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జయంతి సందర్భంగా జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కల్యాణి, జాడూపూడి ఆర్‌ఎస్ పాఠశాలల్లో విద్యార్థులు అన్నదాతల వేషధారణల్లో ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు రైతుల గొప్పతనాన్ని తెలియజేశారు.

– నూస్‌టుడే, కవిటి గ్రామీణం

ఖోఖో పోటీలకు పయనం

సిక్కోలు ఖోఖో జట్టు రాష్ట్ర పోటీల్లో పాల్గొనేందుకు మంగళవారం పయనమైంది. గుడివాడలో ఈనెల 24 నుంచి 26 వరకూ పోటీలు జరగనున్నాయి. జట్టులో 15 మంది సభ్యులుండగా, అందులో 9 మంది పలాస క్రీడాకారులు ఉన్నారు. వీరంతా ఈనెల 14న జిల్లాలో జరిగిన పోటీల్లో సత్తాచాటారు. – న్యూస్‌టుడే, పలాస క్రీడలు

లీకులు అరికట్టరూ...

కంచిలి మండలం ఎంఎస్ పల్లి ప్రధాన వీధిలో తాగునీరు అందించే పైపులైను మరమ్మతులకు గురికావడంతో లీకులు ఏర్పడి రహదారిపైకి చేరుతోంది. అధికారుల స్పందించి నీటి వృథాను అరికట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

మంత్రి దుర్గేష్ దృష్టికి సమస్యలు

కవిటి మండలంలో మత్స్యకార గ్రామమైన కపాసుకుద్ది బీచ్ రోడ్డు, కవిటి, ఈదుపురం కలుపుతూ మంజూరైన రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని ఇచ్ఛాపురం ఏఎంసీ డైరెక్టర్ బడే రాజు కోరారు. ఈమేరకు మంగళగిరి జనసేన కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్‌కు వినతిపత్రం అందజేశారు. చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

అతిథి గృహానికి మోక్షం

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: కాశీబుగ్గలోని అటవీశాఖకు చెందిన అతిథి గృహానికి ఎట్టకేలకు మోక్షం లభించింది. అటవీ రేంజర్ కార్యాలయం ఆవరణలో 20 ఏళ్ల కిందట నిర్మించిన గృహం మరమ్మతులకు గురికావడంతో అధికార యంత్రాంగం దృష్టిసారించింది. తలుపులు, కిటికీలు, నీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. రంగులు వేస్తున్నారు. దీనిపై అటవీశాఖ రేంజర్ మురళీకృష్ణ నాయుడు మాట్లాడుతూ గతంలో స్వాధీనం చేసుకున్న ఎర్ర చందనాన్ని తిరుపతి నిల్వ కేంద్రానికి తరలించామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మరమ్మతుల పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.

స్కేటింగ్‌లో చిన్నారుల సత్తా

రాష్ట్రస్థాయి స్పీడ్ స్కేటింగ్ పోటీలకు పలాస గోపిచంద్ రోలర్ స్కేటింగ్ క్లబ్ క్రీడాకారులు అర్హత సాధించారు. ఇటీవల సోంపేటలో జరిగిన ఎంపికల్లో ఎనిమిదేళ్ల లోపు విభాగంలో జక్కుల తోషినీరాయ్, అట్టాడ అయ్యాన్, నారాయణశెట్టి పార్థసాయి ఎంపికయ్యారని జిల్లా స్కేటింగ్ సంఘ కార్యదర్శి ఎ.షణ్ముఖరావు ఒక ప్రకటనలో తెలిపారు. వీరు తిరుపతిలో జరగనున్న రాష్ట్రపోటీల్లో పాల్గొంటారని వివరించారు. – న్యూస్‌టుడే, పలాస క్రీడలు

తెదేపాలో పనిచేసే వారికే పదవులు

విఠల్‌రావును సన్మానిస్తున్న తెదేపా శ్రేణులు

మందస, న్యూస్‌టుడే : తెదేపా బలోపేతం కోసం చిత్తశుద్ధితో కష్టపడే కార్యకర్తలకు పదవులు వస్తాయని, అందుకు నిదర్శనమే పీరికట్ల విఠల్‌రావు నియామకమని బీసీ కార్పొరేషన్ డైరెక్టరు బి.దుర్యోధనరావు అన్నారు. మందసలో మంగళవారం విఠల్‌రావును మండల పార్టీ నాయకులు సన్మానించారు. మాజీ సర్పంచి డి.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

మైక్‌సెట్ వితరణ

సోంపేట, న్యూస్‌టుడే: ఎర్రముక్కాం ప్రాథమిక పాఠశాలకు శాస్త్రవేత్త రిక్క వల్లభరావు తన తల్లి మోహినమ్మ పేరిట రూ.25 వేలు విలువైన మైక్‌సెట్ ఇతర పరికరాలు సమకూర్చారు. గ్రామ సంఘ అధ్యక్షుడు పి.రాజ్‌కుమార్, కోశాధికారి కె.హేమచంద్ర, ఎంపీటీసీ ప్రతినిధి, ప్రధానోపాధ్యాయుడు పి.ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్విజ్ విజేత కుసుంపురం జట్టు

కవిటి మండలం నెలవంకలో యువజన సంఘం ఆధ్వర్యంలో రామానుజన్ జయంతి సందర్భంగా నియోజకవర్గ స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో కుసుంపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విజేతగా నిలిచారు. మొత్తం 70 పాఠశాలల జట్లు పాల్గొన్నాయి. ఇందులో కుసుంపురం, నర్తుపుట్టుగ, కొండిపుట్టుగ పాఠశాలలు వరుస మూడు స్థానాల్లో నిలిచాయి. విజేతలకు జ్ఞాపికలతో పాటు, నగదు బహుమతులు అందించారు. ఎంఈవోలు ధనంజయ మజ్జి. ఎస్.రామకృష్ణ, సర్పంచి గౌతమి కుమార్ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

కూలేందుకు సిద్ధం.. విస్మరిస్తే అనర్థం

ఇచ్ఛాపురంలో శిథిలావస్థకు చేరిన వాణిజ్య సముదాయం

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

రహదారి విస్తరణ పనుల్లో భాగంగా 1997లో ఇచ్ఛాపురం బస్టాండు వద్ద ఉన్న వాణిజ్య సముదాయాలను తొలగించి నిర్మించిన భవనాలు నేడు దయనీయస్థితికి చేరాయి. పెద్ద ఎత్తున వ్యాపార లావాదేవీలు, జనాలతో కిటకిటలాడే దుకాణాలు ప్రమాదపు అంచుల్లో చిక్కుకున్నాయి. వీటి ఆదాయాన్ని రూ.లక్షల్లో పొందుతున్న పురపాలక అధికారులు నిర్వహణ బాధ్యతను విస్మరించారని స్థానికుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇచ్ఛాపురం బస్టాండు వద్ద వాణిజ్య సముదాయం దుస్థితి

● రెండో భాగంలో యు ఆకారంలో 16 దుకాణాలను నిర్మించారు. వాటి పరిస్థితి ఇబ్బందికరమైనా అది దిగువ అంతస్తు మాత్రమే కావడంతో పెద్ద ప్రమాదం ఏం ఉండదు. బస్టాండు వద్ద శిథిలావస్థకు చేరిన దుకాణంపై కోతులు పరుగుతీసినా, దిగువ ఉన్న వ్యాపారులు వణుకుతున్నారు.

● పాతికేళ్ల గడువు పూర్తయ్యిందని మళ్లీ వేలం వేయాలన్న చర్చ పాలకుల్లో జరిగింది తప్ప శిథిలమైన వాటిని నిర్వహించకుంటే ఆర్థిక వనరు దెబ్బతింటుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● ఇచ్ఛాపురం పురపాలక సంఘానికి ఉన్న ఆదాయ వనరుల్లో ఇది ప్రధానమైనది. పట్టణం మధ్య జాతీయరహదారి విస్తరించేందుకు ఇరువైపులా దుకాణాలు తొలగించారు. వ్యాపారులు గగ్గోలు పెట్టడంతో వారి ఆవేదన గుర్తించిన అప్పటి ప్రభుత్వం కాదా లక్ష్మీ కాంతమ్మ బాలికోన్నత పాఠశాల సమీపంలో స్థలాన్ని వ్యాపారుల కోసం కేటాయించారు.

● ప్రత్యేక నిధులతో బస్టాండు వద్ద దుకాణాలను నిర్మించారు. బాధితులకు కేటాయించగా మిగిలినవి వేలం వేసి లీజుకు అప్పగించారు. ప్రస్తుతం ఏడాదికి రూ.16.10 లక్షలు ఆదాయం సమకూరుతోంది.

ప్రతిపాదనలు పంపాం..

వాణిజ్యసముదాయం పునర్నిర్మాణం కోసం సుడా ఉపాధ్యక్షులు ప్రతిపాదనలు చేసి, రాష్ట్ర పుర పరిపాలన శాఖ కార్యాలయానికి పంపించారు. వారు అనుమతి లభించిన తరవాత పనులు చేపడతాం.

–ఎన్.రమేష్, పుర కమిషనర్, ఇచ్ఛాపురం

వైద్య శిబిరానికి స్పందన

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రకృతి ఆక్యుపంక్చర్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, రామ్‌కోటి ఈ శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన దేవేందర్, సహాయకులు మహేందర్, మహా సేవలందించారు.

పబ్లిక్ నోటీసు

YAVVARI HEMAKUMAR
ADVOCATE, PALASA-532221
Cell: 9440592204, 8186869808

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

?: నందిగాం మండలం గనియావూరు గ్రామంలోని చిన్న తరహా రక్షిత మంచినీటి పథకం మోటారు మరమ్మతులకు గురైంది. ఆరు నెలలుగా తాగునీటికి ఇక్కట్లు ఎదుర్కొంటున్నాం. సంబంధిత అధికారులు స్పందించాలి. – సవర లక్ష్మి, స్థానికురాలు

★ క్షేత్రస్థాయిలో పరిశీలించి, సిబ్బందికి తెలియజేస్తాం. మోటారు బాగు చేయించి, తాగునీరు అందజేస్తాం.
– సంతోష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి, దిమ్మిడిజోల
- న్యూస్‌టుడే, నందిగాం

నేరాలకు దూరంగా ఉండండి

నరసన్నపేట, న్యూస్‌టుడే: ఖైదీలు నేరాలకు దూరంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు సూచించారు. స్థానిక సబ్ జైలును మంగళవారం ఆయన పరిశీలించారు.

టెక్కలి

●టెక్కలి ●నరసన్నపేట ●పాతపట్నం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జేకేసీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉద్యోగ మేళాలో 10 మంది అభ్యర్థులకు కొలువులు దక్కాయని ప్రిన్సిపల్ టి.గోవిందమ్మ తెలిపారు. జీఎమ్మార్ సెక్యూరిటీ సర్వీసెస్ ఆధ్వర్యంలో జరిగిన మేళాకు 30 మంది హాజరుకాగా, ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించారు. సంస్థ ప్రతినిధులు చింతాడ సురేష్, డి.సత్యనారాయణ పాల్గొన్నారు.

10 మందికి ఉద్యోగావకాశాలు

ఎంపికైన వారిని అభినందిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

సాధనతోనే సత్ఫలితాలు

టెక్కలిలోని అరుణా విద్యాలయంలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలపై జరిగిన క్విజ్ పోటీల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సాధనతోనే సత్ఫలితాలు సాధించొచ్చని డైరెక్టర్ టి.ఆనందరావు పేర్కొన్నారు. జి.జతిన్‌సాయి (7వ తరగతి), ఎస్.సాయిదీక్షిత్ (9వ తరగతి), వి.వంశీకృష్ణ (10వ తరగతి) విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నారు. విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు.
– న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

మళ్లీ వస్తోంది మహిళా మార్టు

– న్యూస్‌టుడే, నరసన్నపేట

రెండేళ్లుగా దివాలా దిశగా నడిచిన నరసన్నపేట మహిళా మార్టు నేడు పునఃప్రారంభానికి సిద్ధమైంది. ఈసారి ఆర్థికపరమైన జవసత్వాలు కూడగట్టుకుని వెలుగు మహిళా మార్టుగా రూపుదిద్దుకుంది. జిల్లాలో తొలిసారిగా నరసన్నపేటలో 2022 డిసెంబరు 14న అప్పటి ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ దీనికి శుభారంభం చేశారు. 22 వేల మంది మహిళా సంఘాల సభ్యుల నుంచి రూ.18 లక్షల మేరకు షేర్ ధనం సేకరించి రూ.24 లక్షలతో దీన్ని ఏర్పాటు చేశారు. నిర్మాణానికి రూ.9 లక్షల వరకు ఖర్చు చేయగా, మిగిలిన సొమ్ముతో సరకులు కొనుగోలు చేసి వ్యాపారం ప్రారంభించారు.

పునఃప్రారంభానికి ముస్తాబైన నరసన్నపేట మహిళా మార్టు

ప్రత్యేక ఆకర్షణగా సంక్రాంతి కిట్లు

మహిళా మార్టు ద్వారా సంక్రాంతి కిట్లను పంపిణీ చేసేందుకు ఎంఎంఎస్ సన్నద్ధం చేస్తోంది. రూ.1,000లకే రాయితీతో కూడిన నిత్యావసర సరకులు ఇందులో ఉంటాయి. ఈనెల 25న క్రిస్మస్ నుంచి శ్రీకాకుళం, నరసన్నపేట మహిళా మార్టుల ద్వారా వెయ్యి కిట్లను జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో అందుబాటులోకి తీసుకురానుంది. ఇందులో భాగంగా బుధవారం ప్రారంభించాలన్న యోచనలో డీఆర్డీఏ ఉంది. ఇటీవల ఆ శాఖ పీడీ కిరణ్‌కుమార్, ఎంఎంఎస్ అధ్యక్షురాలు పుచ్చల కల్పన, ఇతర అధికారులు పరిశీలన చేశారు.

నిర్వహణ లోపంతో నష్టాలు

అనతి కాలంలోనే నిర్వహణ లోపాల కారణంగా నష్టాల ఊబిలో చిక్కుకుపోయింది. దీనిపై మహిళా మార్టు మూతపడనుందని ఈనాడులో ఈ ఏడాది ఆరంభంలోనే కథనం ప్రచురితమైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూత పడిన దీన్ని తెరిపించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టింది. అధికారులు భవనానికి మరమ్మతులు చేయించి పునఃప్రారంభానికి సిద్ధం చేశారు. దీంతో పాటు అప్పట్లోనే ఆరంభమైన శ్రీకాకుళం మహిళా మార్టు ప్రస్తుతం విజయవంతంగా కొనసాగుతోంది. వెలుగు మహిళా మార్టుకు జిల్లా మహిళా సమాఖ్య నుంచి రూ.5 లక్షలు సమకూర్చగా, పలువురు గుత్త వ్యాపారులతో ఎంఎంఎస్ ఒప్పందం కుదుర్చుకుని సరకులను రప్పిస్తోంది.

సస్యరక్షణతో అధిక దిగుబడులు

జలుమూరు, నరసన్నపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సస్యరక్షణతో అధిక దిగుబడులు సాధించొచ్చని వ్యవసాయశాఖ ఏడీ ఎల్.వి.మధు అన్నారు. జలుమూరు మండలం బడివాడలో మంగళవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రస్తుతం అపరాల పంట పూత దశలో ఉందని, రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయాధికారి కె.రవికుమార్, ఉద్యానశాఖ అధికారిణి కె.సునీత ఉన్నారు. ★ మొక్కజొన్న పైరులో కత్తెర పురుగుపై అన్నదాతలు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయాధికారిణి సూర్యకుమారి తెలిపారు. చెన్నాపురంలో మొక్కజొన్న పైరును ఆమె పరిశీలించారు. ఉద్యానవన సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బసివాడలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

వేడుకల నిర్వహణపై అభ్యంతరం

నరసన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అనుమతి లేకుండా యాజమాన్యం వేడుకలు నిర్వహించడంపై వీహెచ్‌పీ నేతలు అభ్యంతరం తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం కళాశాలకు చేరుకుని యాజమాన్యాన్ని ప్రశ్నించారు. దీనిపై ప్రిన్సిపల్ లత వివరణ ఇస్తూ పరీక్షలు ముగియడంతో ఒకే చోట భోజనాలు చేశామన్నారు.

అవకాశాలు అందిపుచ్చుకుంటేనే భవిష్యత్తు

నందిగాం జడ్పీ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలపై జరిగిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అవకాశాలు అందిపుచ్చుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని ఇన్‌ఛార్జి హెచ్‌ఎం పి.ఉషారాణమ్మ పేర్కొన్నారు. ఎస్.తనిష్ (8వ తరగతి), ఎస్.చైతన్య (7వ తరగతి), ఎస్.ప్రణీత్ (7వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు.
– న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

ప్రతిభను వెలికి తీసేందుకే పరీక్షలు

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు పోటీ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని పాతపట్నంలోని రవీంద్రభారతి పాఠశాల ప్రిన్సిపల్ బి.ప్రభాకరరావు అన్నారు. పాఠశాలలో మంగళవారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో సమకాలీన అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఎ.ఆదర్శ్ (8వ తరగతి), జె.ఆయుష్‌కుమార్ (8వ తరగతి), పి.నందగోపాల్ (10వ తరగతి) విజేతలుగా నిలిచారు. ప్రిన్సిపల్‌తో పాటు ఉపాధ్యాయులు కె.మీనాక్షి, బి.దీప్తి, ఎల్.ప్రజ్యులత, డి.వినీత, కె.జ్యోత్స్న విజేతలకు బహుమతులు అందించారు.
– న్యూస్‌టుడే, పాతపట్నం

అల్పాహారం అందజేత

ఈనాడు కథనానికి స్పందన

సారవకోట, జలుమూరు, టెక్కలి, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, పోలాకి, నరసన్నపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వంద రోజుల ప్రణాళికలో భాగంగా పదో తరగతి విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలలకే పరిమితమవుతున్నారు. సాయంత్రం అల్పాహారం లేక ఇబ్బందులు పడుతుండటంపై 'ఈనాడు'లో ఈ నెల 19న 'సత్తువ లేకుండా సత్తా చాటేదెలా' శీర్షికతో వార్త ప్రచురితం కావడంతో దాతలు ముందుకొచ్చారు. సారవకోట ఉన్నత పాఠశాల విద్యార్థులకు బోయిన రవికుమార్ మంగళవారం అల్పాహారం పంపిణీ చేశారు. కరవంజ ఆదర్శ పాఠశాలలో జలుమూరు నీటి సంఘం అధ్యక్షుడు బత్తు అప్పలనాయుడు, తలగాం ఎట్ నౌపడ ఆర్ఎస్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం పేడాడ అమ్మన్నమ్మ, ఉపాధ్యాయులు బిస్కెట్లు అందించారు. కోటబొమ్మాళి బాలికల ఉన్నత పాఠశాలలో వసతిగృహ సిబ్బంది రాజు, వల్లేవలస జడ్పీ ఉన్నత పాఠశాలలో మానవత ఆర్గనైజేషన్, వి పర్ నీడి సభ్యులు పిల్లల ఆకలి తీర్చారు. దీర్ఘాశి ఉన్నత పాఠశాలలో పీపీఎస్ మూర్తి, బాడాం ఉన్నత పాఠశాలలో కింతలి విశ్వనాథం అల్పాహారం ఇచ్చారు.

తలగాం ఎట్ నౌపడ ఆర్ఎస్ ఉన్నత పాఠశాలలో అల్పాహారం పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

దీర్ఘాశి ఉన్నత పాఠశాలలో బిస్కెట్ ప్యాకెట్లు చూపిస్తున్న విద్యార్థులు

ఉద్దానం- 2 ప్రాజెక్టు పనుల పరిశీలన

హిరమండలం గొట్టా బ్యారేజీ కూడలి సమీపంలో జరుగుతున్న ఉద్దానం- 2 ప్రాజెక్టు పనులను [illegible] మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు 2.17 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రాజెక్టు కోసం మంజూరు చేశారన్నారు. కలెక్టర్ అటవీశాఖ అనుమతుల కోసం కృషి చేస్తున్నారని, త్వరలో అనుమతులు వస్తాయని చెప్పారు. ఇంతవరకు 250 కి.మీ. పొడవున పైపులైన్ పనులు జరిగాయన్నారు. ఏఈఈ చైతన్య పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, హిరమండలం

రేపు రగ్బీ జట్ల ఎంపిక

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఈనెల 25న జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్స్ విభాగంలో బాలబాలికల జిల్లా జట్లను ఎంపిక చేయనున్నట్లు సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొంకాన రామకృష్ణ, పొన్నాడ పార్థశివ తెలిపారు. క్రీడాకారులు ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రాలు తీసుకుని హాజరుకావాలని కోరారు. ఎంపికైన వారు ఈనెల 29, 30 తేదీల్లో కర్నూలులో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని సంఘ కార్యనిర్వాహక కార్యదర్శి బాడాన నారాయణరావు తెలిపారు.

లైంగిక వేధింపులకు పాల్పడితే చర్యలు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని శ్రీకాకుళం సర్వజనాస్పత్రి వైద్యులు సురేష్, ఇన్‌ఛార్జి ఎండీవో కిల్లారి నారాయణరావు అన్నారు. కోటబొమ్మాళిలో మంగళవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆరంగి అప్పన్న, ఐసీడీఎస్ పీవో హైమావతి పాల్గొన్నారు.

సందడిగా స్నాతకోత్సవం

హిరమండలం కార్మెల్ జూనియర్ కళాశాలలో మంగళవారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల స్నాతకోత్సవ కార్యక్రమం సందడిగా జరిగింది. విద్యార్థులకు కళాశాల నిర్వాహకులు పట్టాలు ప్రదానం చేశారు. ఎంఈవో కె.రాంబాబు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, హిరమండలం

రుణ వినియోగంలో చైతన్యం అవసరం

నరసన్నపేట, న్యూస్‌టుడే: మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్ సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం వీవోల సమావేశం జరిగింది. ఎంఎంఎస్ అధ్యక్షురాలు పుచ్చల కల్పన పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో పనిచేయాలి

సారవకోట, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం ఆట వస్తువులు, ప్రీస్కూల్ కిట్లు, చరవాణులు అందజేసిందని, సిబ్బంది మరింత చిత్తశుద్ధితో పనిచేసి మెరుగైన సేవలందించాలని పీవో వంశీప్రియ సూచించారు. సారవకోటలో మంగళవారం జరిగిన ప్రాజెక్టు సమావేశంలో ఆమె మాట్లాడారు. సెక్టారు పర్యవేక్షకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మట్టిదారికి మోక్షమెప్పుడు..?

నందిగాం మండలం కృష్ణరాయపురం కూడలి నుంచి కణితివూరు వరకు సుమారు 3 కి.మీ. మట్టి రహదారి అధ్వానంగా మారింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే అవస్థలు తీవ్రమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే బీటీ రహదారి వేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రతిపాదనలు పంపించామని పీఆర్ ఏఈ సంతోష్‌కుమార్ పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, నందిగాం

చివరి దశలోనూ ఇక్కట్లే..!

కొత్తూరు మండలం వసపలో ధాన్యం అమ్మకాలకు రైతులు వారం రోజులుగా ఎదురు చూస్తున్నారు. మిల్లర్లు బస్తాకు అదనంగా 2- 3 కిలోల వరకు అడుగుతుండటంతో ఏం చేయాలో దిక్కుతోచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించాలని కోరుతున్నారు. దీనిపై పౌరసరఫరాల శాఖ డీటీ భీమారావు మాట్లాడుతూ.. రైతులకు ఇబ్బందుల్లేకుండా చూస్తామన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

పట్టు తప్పితే ఏంటి పరిస్థితి..?

ప్రభుత్వం విద్యార్థుల కోసం మంజూరు చేసిన ఆట వస్తువులు పాఠశాల సముదాయాలకు చేరాయి. అక్కడి నుంచి ఉపాధ్యాయులు వాటిని తీసుకెళ్తున్నారు. సారవకోట నుంచి ఓ ఉపాధ్యాయుడు మంగళవారం ఆట వస్తువులు ద్విచక్రవాహనంపై తరలించారు. విద్యార్థి వాహనం వెనక సీట్లో కూర్చొని ప్రమాదకరంగా క్యారమ్ బోర్డ్ పట్టుకున్నాడు. సూచనలు చేస్తామని ఎంఈవో- 2 భూలక్ష్మి చెప్పారు. – న్యూస్‌టుడే, సారవకోట

మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. లుకులాం నుంచి నరసన్నపేట మీదుగా శ్రీకాకుళం వెళ్లే ఆర్టీసీ సర్వీసును మంగళవారం ఆయన ప్రారంభించారు. శ్రీకాకుళం ఒకటో డీఎం హెచ్.అమరసింహుడు, తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

స్వామిత్వ సర్వే తనిఖీ

హిరమండలం, న్యూస్‌టుడే: హిరమండలం మేజర్ పంచాయతీలో మంగళవారం టెక్కలి డీఎల్‌పీవో ఐవీ రమణ స్వామిత్వ సర్వేను తనిఖీ చేశారు. ఇంటింటికి వెళ్లి వివరాలు ఏ విధంగా నమోదు చేస్తున్నారో పరిశీలించారు. ఇంటి పన్నులు త్వరగా చెల్లించాలని కోరారు. ఇన్‌ఛార్జి ఈవో శివాజీ పాల్గొన్నారు.

విశ్రాంతి భవనం నిర్మించాలి: పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం ఆర్టీసీ సముదాయంలో సిబ్బందికి ఉపయోగపడేలా విశ్రాంతి భవనం నిర్మించాలని వైకాపా నాయకులు, జిల్లా చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు బి.నారాయణమూర్తి అన్నారు. మంగళవారం జిల్లా ప్రజారవాణాధికారి సీహెచ్.అప్పలనారాయణ, శ్రీకాకుళం రెండో డిపో మేనేజర్ కె.ఆర్.ఎస్.శర్మను కలిసి సమస్యను వివరించారు.

డ్రగ్స్‌రహిత సమాజ నిర్మాణానికి కృషి

టెక్కలి, న్యూస్‌టుడే: డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషిచేద్దామని ఏఎంసీ ఛైర్మన్ బగాది శేషగిరిరావు అన్నారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అభ్యుదయం సైకిల్‌యాత్ర మంగళవారం టెక్కలి మండలంలోకి ప్రవేశించింది. నర్సింగపల్లి వద్ద వారికి ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో సీఐ విజయ్‌కుమార్, ఎస్ఐ రాము, హనుమంతు రామకృష్ణ, పోలాకి షణ్ముఖరావు, జి.సత్యనారాయణ, రాము, శంకరరావు, తిరుపతిరావు, పాపారావు పాల్గొన్నారు.

అభ్యుదయం సైకిల్‌యాత్రకు స్వాగతం పలుకుతున్న ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు

పరిశుభ్రతకు అక్షయ పాత్ర మచ్చుతునక

నరసన్నపేట, న్యూస్‌టుడే: ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం సరఫరా చేస్తున్న అక్షయ పాత్ర కేంద్రాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం పరిశీలించారు. పరిశుభ్రతకు అక్షయ పాత్ర మచ్చుతునకని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం.పవన్, అధ్యాపకులు రాంప్రసాద్, రవి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం కేంద్రం వద్ద విద్యార్థులు

ఇండోర్ స్టేడియం పనుల్లో కదలిక

నరసన్నపేట, న్యూస్‌టుడే: ఏడేళ్లుగా నత్తనడకన సాగుతున్న స్థానిక ఇండోర్ స్టేడియం పనులు ఎట్టకేలకు మళ్లీ ప్రారంభమయ్యాయి. ఈ మేరకు మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఉడెన్ ఫ్లోరింగ్ నిర్మాణం ప్రారంభించారు. వచ్చే సంక్రాంతి నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. తెదేపా నియోజకవర్గ కన్వీనరు బగ్గు అర్చన, డీఎస్‌డీవో మహేష్, డీఈఈ సింహాచలం, రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ అధ్యక్షుడు రోణంకి కృష్ణంనాయుడు పాల్గొన్నారు.

షోకాజ్ నోటీసు జారీ

హిరమండలం, న్యూస్‌టుడే: హిరమండలం ఏఎంసీ అధ్యక్షుడు ఎం.రామకృష్ణ కుమారుడు జనసేన పార్టీ నాయకుడు మామిడి బాబ్జికి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్ మంగళవారం షోకాజ్ నోటీసు జారీ చేశారు. పార్టీ నియమావళిని ఉల్లంఘించి వైకాపా కార్యక్రమంలో పాల్గొనడంపై వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు.

విజయాల వాకిట్లో అవస్థల పాఠాలు

సీతాపురం ఉన్నత పాఠశాలలో కానరాని సౌకర్యాలు

గదుల కొరతతో ఆరుబయట తరగతుల నిర్వహణ

– న్యూస్‌టుడే, టెక్కలి

సీతాపురం ఉన్నత పాఠశాలకు టెక్కలి మండలంతో పాటు జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. దశాబ్ద కాలంగా పదో తరగతిలో ఏటా 90 శాతానికి పైగా ఉత్తీర్ణత సాధిస్తుండటంతో పాటు ట్రిపుల్ ఐటీలో ఏడాదికి 5కు తగ్గకుండా ఇక్కడి విద్యార్థులు సీట్లు సాధిస్తున్నారు. టెక్కలి పట్టణంలో పలు ఉన్నత పాఠశాలలున్నా విద్యార్థులు సీతాపురం వచ్చి విద్యను అభ్యసిస్తున్నారంటే ఇక్కడి ప్రాముఖ్యతను అర్థం చేసుకోవచ్చు. అంతవరకు బాగానే ఉన్నా ఈ విద్యాలయంలో కనీస సౌకర్యాలు లేవు. విద్యార్థులకు సరిపడా తరగతి గదులు అందుబాటులో లేకపోవడంతో ఆరుబయట పాఠాలు బోధిస్తున్నారు. రోజూ ప్రార్థన చేసుకునేందుకు సైతం సరిపడా స్థలం లేదు. ఇరుకు స్థలంలో మధ్యాహ్న భోజనం చేస్తున్నారు. 581 మంది విద్యార్థులకు కేవలం ఆరు మరుగుదొడ్లు మాత్రమే ఉండటంతో పిల్లలు నానా అవస్థలు పడుతున్నారు.

★ పేరు: జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, సీతాపురం
★ విద్యార్థుల సంఖ్య: 581
★ అవసరమైన తరగతి గదులు: 15
★ అందుబాటులో ఉన్నవి: 7
★ మరుగుదొడ్లు: 6

నాడు- నేడు.. అదే గోడు

గత ప్రభుత్వం నాడు-నేడులో భాగంగా పాఠశాలలో మొదటి, రెండో అంతస్తులో పనులు చేపట్టారు. శ్లాబ్ వేసి గోడలు కట్టి వదిలేశారు. ఫ్లోరింగ్ సహా ఇతర పనులేవీ పూర్తికాలేదు. దీంతో తరగతుల నిర్వహణకు వీలుకావడం లేదు. పాఠశాలలో సిబ్బంది కూర్చునేందుకు, సైన్స్ ప్రయోగాలకు సంబంధించి పరికరాలు ఉంచేందుకు అనువైన గదులు లేవు. ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల క్రమశిక్షణ, కష్టపడే తత్వంతో ఉన్నత ఫలితాలు సాధిస్తున్నా.. ప్రభుత్వం వైపు నుంచి వారికి తోడ్పాటు లేకపోవడంతో అవరోధాలు ఎదురవుతున్నాయి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

ఏళ్లుగా పాఠశాలలో సమస్యలు వేధిస్తున్నాయి. జిల్లా ఉన్నతాధికారులకు వీటిని విన్నవించాం. రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సైతం విద్యాలయాన్ని సందర్శించారు. ప్రభుత్వం తోడ్పాటు అందిస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తాం.
– టి.పద్మావతి, ప్రధానోపాధ్యాయురాలు

కెరీర్ ఎక్స్‌పో ఎగ్జిబిషన్‌లో సత్తా

హరితకు బహుమతి అందిస్తున్న డీఈవో రవిబాబు, సమగ్ర శిక్షా ఏఎంవో సుధాకర్

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: శ్రీకాకుళం బాలుర డిగ్రీ కళాశాలలో సోమవారం రాత్రి జరిగిన కెరీర్ ఎక్స్‌పో జిల్లా ఎగ్జిబిషన్ పోటీల్లో కొత్తపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఎనిమిదో తరగతి బాలిక పంగ హరిత ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. 8, 9వ తరగతులకు చెందిన జ్ఞానశ్రీ, ప్రియాంక సంయుక్త ప్రదర్శనలో ద్వితీయ స్థానం, అక్షయ తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. డీఈవో రవిబాబు, సమగ్ర శిక్షా ఏఎంవో సుధాకర్ విజేతలకు బహుమతులు అందచేశారు.

ముందస్తు క్రిస్మస్ శోభ

పాతపట్నం: నృత్యం చేస్తున్న చిన్నారులు

కురిగాంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు, తెదేపా నాయకులు

పాతపట్నం, టెక్కలి పట్టణం, కొత్తూరు, న్యూస్‌టుడే: పాతపట్నం జేసీపీఎం చర్చి ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం డా.బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాల, నవజీవన్ ఆశ్రమంలో పాస్టర్ జి.ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ★ టెక్కలి పట్టణం తెంబూరు రోడ్డులోని లివింగ్‌స్టోన్ చర్చి, అంబేడ్కర్ కూడలిలోని ఆంధ్ర బాప్టిస్టు ఆలయంతో పాటు ఆదిఆంధ్రావీధి, రోటరీనగర్, అంబేడ్కర్‌వీధి, భవానీనగర్, అయ్యప్పనగర్, ఎన్టీఆర్‌నగర్ ప్రాంతాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ★ ఉన్న దాంట్లో పేదలకు చేయూతనిస్తే సంతృప్తి అని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. కొత్తూరు మండలం కురిగాం గ్రామంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో భాగంగా చింతాడ తేజ్‌మోహన్ ఆధ్వర్యంలో వీటిని అందించారు. ఉప ఎంపీపీ ఎల్.తులసీవరప్రసాద్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు ఎ.అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

(c) eenadu

సత్తా చాటారు.. ప్రశంసలు పొందారు

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: ఆమదాలవలస పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్ మెట్టక్కివలసలో మంగళవారం ఈనాడు ఆధ్వర్యంలో 7, 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆర్. దేవిక(8వ తరగతి), ఎస్. నిఖిల్(9వ తరగతి), జి. మాధవి(9వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. తులసీబాయి, ఉపాధ్యాయులు వి. గోపీకృష్ణ, శ్యామలరావు, శారద, శ్రీధర్, గౌరీశ్వరరావు, రాజారావు, బి. జనార్దనరావు, టి. సూర్యనారాయణ, ఎ. విష్ణుమూర్తి విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించి, అభినందనలు తెలిపారు.

విద్యార్థుల ప్రతిభ..!

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో నగరంలోని గీతాంజలి పాఠశాలలో మంగళవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 7వ తరగతి చదువుతున్న పి. జయరాం ప్రథమ, 8వ తరగతి చదువుతున్న బి.పవిత్ర ద్వితీయ, సీహెచ్. గిరిధర్ తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ రాజు, ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి తదితరులు బహుమతులు అందజేశారు.

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

బోధన.. సామాజిక సేవ..

చినమంగళాపురంలో ఉపాధి నిమిత్తం గొర్రెలు అందజేసిన ఫాదర్లు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని చర్చిల్లో సభ్యులు తమవంతు సామాజిక సేవలు చేస్తున్నారు. ఓ పక్క ఆధ్యాత్మికత, మరోవైపు సామాజిక సేవాతత్పరత చాటుతూ సమాజ సేవలో భాగస్వాములవుతున్నారు.

● నగరంలో ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల రహదారిలో ఉన్న సహాయమాతాలయంలో జెస్విట్ సోషల్ సర్వీస్ సొసైటీ శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోని పలు గ్రామాలు, గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్య, సామాజిక సేవలు అందిస్తున్నారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు, పుస్తకాలు పంపిణీ, యువతులకు కుట్టు, నర్సింగ్ శిక్షణ, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు ఫాదర్ పసల జయపాల్ తెలిపారు.

● టౌన్ హాలు సమీపంలోని సెయింట్ థామస్ పారిష్ చర్చిలో పేదలకు వస్త్ర, అన్నదాన కార్యక్రమాలు, సమైక్యంగా ఉంచేందుకు క్రీడాపోటీలు నిర్వహిస్తారు. క్రిస్మస్ పర్వదినాన ప్రతి ఏటా పేదలకు బియ్యం, దుస్తులు పంపిణీ చేస్తారు.

● ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల రహదారిలో క్రీస్తు ఆరాధన కేంద్రానికి సంబంధించిన జాన్‌గోడి మెమోరియల్ హోం ఉంది. అనాథ బాలలు, వితంతువులు, పేదలకు ఆర్థికసాయం, అన్నదానం, వస్త్రాల పంపిణీ చేస్తున్నారు.

● చిన్నబజారులో తెలుగు బాప్టిస్ట్ చర్చి 1846 సంవత్సరంలో నిర్మించారు. ఆంధ్ర క్రైస్తవ పద కవిత పితామహుడు పురుషోత్తం చౌదరి పాస్టరుగా పనిచేశారు. సుమారు వంద పదాలు రచించారు. చర్చిలు, అనుబంధ సంస్థల ద్వారా ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

పూర్తి వేతనం చెల్లించాలి. కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: తగ్గించిన వేతనాలను సవరించి 104 ఉద్యోగులకు పూర్తి వేతనాలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ 104 ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు నారాయణరావు, కిరణ్‌లు డిమాండు చేశారు. మంగళవారం జ్యోతిరావు పూలే పార్కు వద్ద ధర్నా క్యాజువల్ లీవ్‌లు వెంటనే పునరుద్ధరించాలన్నారు.

రాష్ట్రస్థాయి పురస్కారానికి ఎంపిక



పాతశ్రీకాకుళం, న్యూస్‌టుడే: జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో పురస్కారానికి జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు, న్యాయవాది బగాది రామ్మోహనరావును ప్రభుత్వం ఎంపిక చేసింది. బుధవారం విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా అందుకోనున్నారు.

బుద్ధుడి విగ్రహానికి రంగులు

శ్రీకాకుళం నగరంలోని గుడివీధిలో ఉమారుద్రకోటేశ్వరాలయం నాగావళి నది తీరంలో బుద్ధుడి విగ్రహానికి రంగులు వేశారు. దీంతో రాకపోకలు చేసే ప్రయాణికులు, స్థానికులను ఆకట్టుకుంటోంది. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9502198883 8008552704

?: గేదెలవానిపేట గ్రామానికి వెళ్లే రహదారిపై కొందరు బహిరంగ మలవిసర్జన చేస్తున్నారు. - రవి, స్థానికుడు ❖ పరిశీలించి, చర్యలు చేపడతాం. -జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస

?: సప్తపురాలకు తాగునీరు రోజూ అందటం లేదు. - వాసుదేవరావు, స్థానికుడు ❖ రోజూ తాగునీరు అందేలా చూస్తాం. -టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస - న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

పైపులైనుకు మరమ్మతులు

స్పందనకు వందనం

గార, న్యూస్‌టుడే: శాలిహుండం రక్షిత నీటి పథకం పైపులైను పగుళ్లు ఏర్పడటంతో వేలాగోపాలపురం వద్ద నీరు వృథాగా పోతోంది. ఈ నెల 19న 'మేమున్నాం... మీకు తోడుగా'లో ఫిర్యాదు రావడంతో స్పందించిన ఏఈ చంద్రశేఖర్ మరమ్మతు పనులు చేపట్టి సమస్య పరిష్కరించారు. స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కిమిడి నాగార్జునతో రజక కార్పొరేషన్ డైరెక్టరు భేటీ

రణస్థలం, న్యూస్‌టుడే: తెదేపా పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడిగా రెండోసారి నియామకమైన కిమిడి నాగార్జునను రజక కార్పొరేషన్ డైరెక్టరు గురజాపు రాము టీడీపీ కార్యాలయంలో కలిసి సత్కరించి, అభినందనలు తెలిపారు. తెదేపా బలోపేతానికి మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పలువురు రజక సంఘ నాయకులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటిస్తే దిగుబడి బాగు

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయాధికారులు, రైతులు

గార (తండ్యాలపేట), న్యూస్‌టుడే: రైతులు సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధ్యమని వ్యవసాయశాఖ ఏ.డి. బగ్గు రజని అన్నారు. గార మండలం తండ్యాలపేటలో ఏవో పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో మంగళవారం పాల్గొన్నారు. ఆ ప్రాంతంలో వేరు శనగ, డ్రాగన్ ఫ్రూట్ పంటలను పరిశీలించారు. సాగు పద్ధతులు, ఎరువుల యాజమాన్యంపై అవగాహన కల్పించారు.

రాగోలు పాఠశాలలో గణిత దశావధానం

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: రాగోలులో జిల్లా పరిషత్తు పాఠశాలలో శ్రీనివాస్ రామానుజన్ జయంతి సందర్భంగా మంగళవారం జరిగిన గణిత దశావధాన కార్యక్రమం ఆకట్టుకుంది. బూరగాంకు చెందిన మద్దు తిరుపతిరావు గణిత అవధానిగా పాల్గొని విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు, క్షణాల్లో సమాధానం ఇచ్చి అబ్బురపరిచారు. సరైన పద్ధతిలో బోధిస్తే సులభంగా అర్థమవుతుందన్నారు.

విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్న దాతలు

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: ఆమదాలవలస మండలం అక్కులపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో 10 తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వారికి ఎటువంటి అల్పాహారం ఇవ్వకపోవడంతో ఈనాడులో ఈనెల 19న 'సత్తువ లేకుండా సత్తా చాటేదెలా..?' వచ్చిన కథనానికి దాతలు స్పందించారు. మంగళవారం అదే గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు అమ్మినాయుడు విద్యార్థులకు సమోసా, శీతల పానీయాలను అందించడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి ఉన్నారు.

విషసర్పాలతో భయం.. భయం

ఆమదాలవలస మండల పరిషత్తు కార్యాలయం చుట్టూ పరిసరాలు మొక్కలతో పాటు పుట్టలు ఉండటంతో విషసర్పాలు సంచరిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్కడ సమావేశాలు జరుగుతున్న సమయంలో కూడా పాములు కనిపిస్తున్నాయని పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు అంటున్నారు. అధికారులు స్పందించి వీటిని తొలగించాలని కోరుతున్నారు. చర్యలు చేపడతామని ఎంపీడీవో రామ్మోహన్ తెలిపారు. - న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

వ్యర్థజలాలు వీధుల్లోకి...

ఎచ్చెర్ల మండలం శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న నారాయణపురం కుడి కాలువ గట్టుపై తినుబండారాల వ్యాపారాలు సాగిస్తున్నారు. వీటి నుంచి వ్యర్థ జలాలను నివాస స్థలాల్లోకి వదిలేయడంతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. దుర్వాసన, దోమలు బెడద ఎక్కువవుతోందన్నారు. శ్రీకాకుళం నగరపాలక కమిషనర్ శానిటేషన్ సూపర్‌వైజర్ పూజారి జనార్దనరావు దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి, చర్యలు తీసుకుంటామని చెప్పారు.- న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

పూర్తిచేసి... సేవలు ప్రారంభించండి..!

జి.సిగడాం మండలం టంకాలదుగ్గివలస గ్రామ సమీపంలో రైతు సేవా కేంద్రం నిర్మించారు. గుత్తేదారుకు నిధులు మంజూరు కాకపోవడంతో చివరి దశలో భవనం లోపల పనులు నిలిచిపోయాయి. పూర్తి చేసి ఎప్పుడు సేవలందిస్తారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కేంద్రాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై స్థానిక ఎంపీడీవో రామకృష్ణ వద్ద ప్రస్తావించగా సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, జి.సిగడాం

నమ్మండి.. ఇది కాలువే

పొందూరు మండలం మొదలవలస గ్రామంలో ప్రధాన వీధిలో కాలువ అధ్వానంగా దర్శనమిస్తోంది. దీంతో మురుగు నీరు వెళ్లక దుర్వాసన, దోమల బెడదతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్నామని అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి, సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

తీరని తాగునీటి కష్టాలు..!

శ్రీకాకుళం నగరంలోని నగరపాలక సంస్థ పరిధిలోని ఏసీమహారాజుపేటకు తాగునీటి పైపులైను లేక స్థానికులు నీటి కోసం అవస్థలు పడుతున్నారు. తాగునీటి ట్యాంకర్‌తో ఇబ్బందులు పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైపులైను ఏర్పాటు చేసి నిరంతరాయంగా అందించాలని కోరుతున్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు వివరణ కోరగా త్వరలోనే పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

ఆదిత్యుని సేవలో చాగంటి కోటేశ్వరరావు దంపతులు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: అరసవల్లి సూర్యనారాయణస్వామిని ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు, సుబ్రమణేశ్వరి దంపతులు మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, సిబ్బంది స్వాగతం పలికారు. స్వామికి ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ అనివెట్టి మండపంలో ఆలయ ప్రధాన అర్చకుడు ఇప్పిలి శంకరశర్మ వేద ఆశీర్వచనాలు, స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈవో కె.ఎన్.వి.డి.వి.ప్రసాద్ స్వామి చిత్రపటాన్ని బహూకరించారు.

స్వామివారి చిత్రపటాన్ని బహూకరిస్తున్న ఆలయ ఈవో ప్రసాద్

నేడు చాగంటి ప్రవచన కార్యక్రమం

రణస్థలం, న్యూస్‌టుడే: రణస్థలంలోని ఎన్ఈఆర్ స్కూలు ఆవరణలో చాగంటి కోటేశ్వరరావుతో ప్రవచన కార్యక్రమం బుధవారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఎన్. ఈశ్వరరావు తెలిపారు. కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని కోరారు.

వినియోగదారుల్లో చైతన్యం పెరగాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: వినియోగదారులు మోసపూరిత ఆన్‌లైన్ మార్కెట్ ప్రలోభాలకు గురి కావొద్దని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జి.సూర్యప్రకాశరావు పేర్కొన్నారు. ● మునసబుపేట గాయత్రి కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రిన్సిపల్ కె.వి.వి. సత్యనారాయణ పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటామని సరుబుజ్జిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి సాహితీ ప్రియదర్శిని అన్నారు. 'చిగురువలసలో అతిసారం విజృంభన' శీర్షికతో ఈనెల 22న ఈనాడులో ప్రచురించిన కథనానికి వైద్యాధికారులు స్పందించారు. మంగళవారం ఆ గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు.

ఘనంగా రైతు దినోత్సవం

కలెక్టరేట్(శ్రీకాకుళం), శ్రీకాకుళం గ్రామీణం, రణస్థలం, జి.సిగడాం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం, ఆమదాలవలస, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్ జన్మదినం సందర్భంగా జాతీయ రైతు దినోత్సవం మంగళవారం ఘనంగా జరుపుకొన్నారు. పలు చోట్ల వక్తలు మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో రైతుల సమస్యలు వాటి పరిష్కార మార్గాలను వివరించారు.

కార్యక్రమంలో పాల్గొన్న రైతులు

తలసీమియా బాధితులను ఆదుకోండి

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: యువత రక్తదానం చేసి తలసీమియా బాధితులను ఆదుకోవాలని జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ ఛైర్మన్ పి. జగన్మోహన్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో మంగళవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న యువత రక్తదానం చేశారు. సంస్థ డైరెక్టర్ ఎన్.రామ్‌జీ, పెంకి చైతన్య, కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: బాల్యంలో వివాహం బాలికల్లో అనారోగ్య పరిస్థితులకు దారి తీస్తుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు అన్నారు. మంగళవారం నగరంలోని గుజరాతీపేటలోని వరం హైస్కూల్లో నల్సా 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. బాల్య వివాహాలు సమాజానికి శాపమన్నారు.

పతకాలు అందుకున్న బాక్సర్లు భవానీ, సుధారాణి

పంచ్ అదిరింది

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా పిఠాపురంలో ఈ నెల 20, 21 తేదీల్లో జరిగిన 8వ రాష్ట్ర స్థాయి ఎలైట్ ఉమెన్ అండ్ యూత్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులు సత్తా చాటి పతకాలు సాధించారు. డీఎస్ఏ బాక్సింగ్ కోచ్ ఉమామహేశ్వరరావు, సీనియర్ కోచ్ సాంబ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన భవానీ రజతం సాధించగా, సుధారాణి కాంస్యం అందుకున్నారు.

పుస్తకావిష్కరణ

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: సంతకవిటి మండలం మందరాడకు చెందిన వేణునాయుడు రైతు బాంధవుడని, విలువలతో కూడిన గ్రామీణ నేపథ్యం ఉన్న ఆయన ఎంతో మందికి ఆదర్శమని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు తెలిపారు. మంగళవారం పెద్దపాడు సమీపంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో జగన్నాథం నాయుడు రాసిన బంధుత్వాలు-బాంధవ్యాలు పుస్తకాన్ని ఆవిష్కరించారు.

తీర గ్రామాల్లో సముద్ర ఇసుక తవ్వకాలపై అవగాహన

గార (శ్రీకూర్మం), న్యూస్‌టుడే: గార మండలం శ్రీకూర్మం పంచాయతీ గ్రామాలైన పడపానపేట, చుక్కపేట, నగిరెడ్లపేట, మత్స్యలేశం, నీలాపుపేట, పరపతివానిపేట గ్రామాల్లో రెండు రోజులు పాటు సముద్ర ఇసుక తవ్వకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తహసీల్దారు చక్రవర్తి తెలిపారు. తహసీల్దారు, వ్యవసాయ, గనులు, భూగర్భజల ఇతర శాఖలు బుధవారం, 26న పర్యటిస్తారన్నారు.

బ్యాంకును తరలిస్తే ఉద్యమిస్తాం

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: సరుబుజ్జిలి మండలంలోని షలంత్రి గ్రామంలో ఉన్న ఇండియన్ బ్యాంకు తరలింపునకు ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన బ్యాంకు అధికారులకు చేదు అనుభవం ఎదురైంది. షలంత్రి గ్రామంలో ఉన్న ఈ బ్యాంకును ఎక్కడికీ తరలించొద్దని ఖాతాదారులు ఆందోళన చేశారు. డీసీసీబీ ఛైర్మన్ శివ్వాల సూర్యనారాయణను ఆశ్రయించగా మంగళవారం ఇండియన్ బ్యాంకు డిప్యూటీ జోనల్ మేనేజర్ శివకుమార్ ఆధ్వర్యంలో స్థానిక సచివాలయం వద్ద ప్రజాభిప్రాయం సేకరణ గ్రామసభ నిర్వహించారు. ఈ బ్యాంకును తరలిస్తే తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.

స్టార్ వాకర్స్ క్లబ్‌కు బహుమతులు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ సేవా క్లబ్‌గా నగరానికి చెందిన స్టార్ వాకర్స్‌క్లబ్ ఎంపికైందని స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు జి.ఇందిరాప్రసాద్, పీజీ.గుప్తా, జోగినాయుడులు ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్టణంలో వుడా పిల్లల ఉద్యాన వనంలో ఈ నెల 20, 21 తేదీల్లో జరిగిన వాకర్స్ అంతర్జాతీయ 34వ వార్షిక సమావేశం జరిగిందని, సమావేశంలో సుమారు 1,600 క్లబ్‌లు ప్రతినిధులు పాల్గొన్నారని క్లబ్ సభ్యులు తెలిపారు.

శ్రీవారి ఆదాయం రూ.1,90,895

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలో చిన్నబజారులో దేవాదాయశాఖ పరిధిలో వెంకటేశ్వరాలయంలో మంగళవారం ఆలయ హుండీ ఆదాయ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఆలయ అర్చకులు ఆర్.వి.శ్రీనివాసాచార్యులు, ఈవో మాధవి, పర్యవేక్షణాధికారి ఎం.సుకన్యలు, భక్తుల సమక్షంలో హుండీలను తెరిచినట్లు ఆలయ ఈవో మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. హుండీల లెక్కింపు ద్వారా శ్రీవారికి రూ.1,90,895లు ఆదాయం వచ్చినట్లు ఆమె పేర్కొన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రెండో ఏడాది డిగ్రీ చదువుతున్న సీహెచ్ గాయత్రి రాష్ట్రస్థాయిలో రెండు బంగారు పతకాలను కైవసం చేసుకోవడంతో కళాశాల ప్రిన్సిపల్ కె.సూర్యచంద్రరావు అభినందించారు. ఒలింపియాడ్ అసోసియేషన్ తగరపువలసకు చెందిన రవి ప్రో ఫిట్నెస్ జోన్ విశాఖపట్నం నిర్వహించిన పవర్ లిఫింగ్ పోటీల్లో గాయత్రి ఈ ఘనత సాధించింది.

శతశాతం ఉత్తీర్ణతే సంకల్పంగా..

ప్రైవేటు కళాశాలలకు దీటుగా కార్యాచరణ

– న్యూస్‌టుడే, బూర్జ

ఆహ్లాదకరమైన వాతావరణం, మౌలిక సౌకర్యాల నడుమ ఈ ఏడాది ప్రణాళికాబద్ధంగా పాఠాలు బోధిస్తున్నారు. ఫిబ్రవరిలో జరగనున్న వార్షిక పరీక్షలకు అన్ని విధాలుగా విద్యార్థులను సంసిద్ధులను చేస్తున్నారు. వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

నియోజకవర్గంలో వివరాలిలా..		
మండలం	ప్రథమ సంవత్సరం	ద్వితీయ సంవత్సరం
బూర్జ	48	58
సరుబుజ్జిలి	100	56
ఆమదాలవలస	410	362
పొందూరు	169	371

పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా చర్యలు చేపడుతున్నారు. నియోజకవర్గంలోని బూర్జ, సరుబుజ్జిలి, ఆమదాలవలస, పొందూరు మండలాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన విద్య అందించి, శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. జిల్లా అధికారి సూచనల మేరకు ప్రైవేటు కళాశాలలకు దీటుగా బోధన చేపట్టి మెరుగైన ఫలితాలు వచ్చేలా విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తున్నారు. ఫిబ్రవరి 1 నుంచి 10 వరకు ప్రయోగ పరీక్షలు, 23 నుంచి మార్చి 23 వరకు వార్షిక పరీక్షలు జరగనున్నాయి. దీంతో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు వారిపై ప్రత్యేక దృష్టి సారించామని సంబంధిత ప్రధానాచార్యులు చెబుతున్నారు. ఇప్పటికే వారికి అవసరమైన పాఠ్యపుస్తకాలతో పాటు నోటు పుస్తకాలు తదితర విద్యా సామగ్రి అందించి కూటమి ప్రభుత్వం మరింత ప్రోత్సహిస్తుందని వివరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలతో పాటు బూర్జ, ఆమదాలవలస, పొందూరు మండలాల్లో కేజీబీవీ, గురుకులం, ఆదర్శ కళాశాల విద్యార్థులను కార్యాచరణలో భాగంగా సన్నద్ధం చేస్తున్నారు.

బూర్జలో ప్రధానాచార్యులు, అధ్యాపకుల పరిశీలనలో చదువుతున్న విద్యార్థులు

ప్రణాళిక అమలు చేస్తాం..

సంకల్ప్- 2026లో భాగంగా పరీక్షల్లో విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతం పెంచే దిశగా కృషి చేస్తున్నాం. నాణ్యమైన విద్య, పోటీ పరీక్షలకు సన్నద్ధతకు కృషి. ప్రభుత్వం, ఉన్నతాధికారుల ఆదేశాలతో 50 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేసి శతశాతం ఉత్తీర్ణతకు కృషి చేస్తున్నాం. **- సుష్మా, పద్మావతి, వర్మ, శ్యామసుందరరావు, ఇందిరా, నాలుగు మండలాల ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రధానాచార్యులు**

కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు కనీస వేతనాలు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావును ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. తిరుపతిరావు కోరారు. పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లతో కలిసి ఆయన మంగళవారం శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

కమిషనర్ ప్రసాదరావుకు వినతి పత్రం అందిస్తున్న తిరుపతిరావు తదితరులు

వివాహిత ఆచూకీ లభ్యం

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: నగరంలోని ఓ వీధికి చెందిన వివాహిత మహిళ ఈ నెల 19న తన తల్లితో పాటు పెద్దమార్కెట్లో కూరగాయలు కొనుక్కునేందుకు వచ్చి తప్పి పోయింది. అదే రోజున భర్త నగరంలోని ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో గాలింపు చేపట్టారు. నగరంలోని సీసీ ఫుటేజీని పరిశీలించి ఆచూకీ లభ్యకాకపోవడంతో ఆరు బృందాలుగా ఏర్పడి ఎచ్చెర్ల, శ్రీకాకుళం మండలాల్లో గ్రామీణ ప్రాంతాల్లో గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో ఎచ్చెర్ల మండలం ఏజేపేట జాతీయ రహదారి పక్కన చలిలో వణుకుతూ కనిపించింది. ఒకటో పట్టణ ఎస్సై హరికృష్ణ రాత్రి ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రణస్థలం, న్యూస్‌టుడే: మండలంలోని పైడిభీమవరానికి చెందిన సీహెచ్.పురుషోత్తం(54) ఈనెల 21న టానిక్‌తో పాటు రూమ్‌స్ప్రే కలిపి తాగడంతో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పురుషోత్తంకు మూడేళ్ల కిందట గుండెపోటు రావడంతో పాటు పక్షవాతానికి గురై మంచం పట్టారని, మతిస్థిమితం సరిగాలేక రూమ్‌స్ప్రే తాగేశాడని చెప్పారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

టిడ్కో కలలకు రంగుల కళ

న్యూఎన్టీఆర్ రాజీవ్‌నగర్‌లో రంగులతో కళకళలాడుతున్న సముదాయం

టిడ్కో సముదాయాల గ్రహణం క్రమేణా వీడుతోంది. గత తెదేపా పాలనలో తలపెట్టిన వాటిని ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టిన జగన్ ప్రభుత్వం పైపెచ్చు రూ.కోట్లతో వైకాపా రంగులు పులిమింది. దీనిపై అప్పట్లోనే జనం నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉగాదికి వీలైనన్ని ఎక్కువ ఇళ్లను లబ్ధిదారులకు అందజేయాలని లక్ష్యంగా చేసుకుంది. ఈక్రమంలో నిర్మాణం పూర్తయిన ఇళ్ల సముదాయాలను ఆకట్టుకునే రీతిలో రంగులు వేసి ముస్తాబు చేస్తున్నారు. త్వరలో తమ కల నెరవేరనుందంటూ లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

వినూత్నం..

వ్యాపారంలో రాణించాలంటే ఆలోచనా విధానంలో మార్పు, ప్రజలను ఆకట్టుకోవడంలో వినూత్న పద్ధతి కీలకం. 'స్టార్టప్ శాన్విక' ఆధ్వర్యంలో రెండురోజుల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రదర్శన మంగళవారం ప్రారంభమైంది. విద్యార్థినులు పట్టుగూళ్లతో తయారు చేసిన బొకేలు, పూలబుట్టలు ఆకట్టుకున్నాయి. - న్యూస్‌టుడే, తిరుపతి (మహిళా వర్సిటీ)

విజయవాడ-గూడూరు నాలుగో లైన్?

- 293 కి.మీ. ట్రాక్ నిర్మాణానికి సన్నాహాలు
- సెమీ హైస్పీడ్ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు

నాయుడుపేట, గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రయాణికులు, సరకు రవాణా రద్దీని దృష్టిలో ఉంచుకొని విజయవాడ-గూడూరు మధ్య సెమీ హైస్పీడ్ ప్రాజెక్టులో భాగంగా నాలుగో రైల్వేలైన్ నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్నాయి. గూడ్స్ రవాణాలో విజయవాడ డివిజన్ కీలకం కాగా ప్యాసింజర్ రైళ్లతో కలిపి రోజుకు సగటున 170 వరకు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. రద్దీని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికే విజయవాడ-గూడూరు మధ్య రూ.6,238 కోట్లతో 280 కి.మీ. మూడో లైను నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇందులో 260 కి.మీ. పూర్తయ్యాయి. త్వరలో మూడోలైను వినియోగంలోకి వచ్చే అవకాశం ఉంది.

తయారవుతున్న డీపీఆర్

తీరం వెంబడి సరకు రవాణా మరింత పెంచడం కోసం కేంద్రం పారిశ్రామిక కారిడార్లకు రూపకల్పన చేసింది. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని సెమీ హైస్పీడ్ ప్రాజెక్టులో భాగంగా నాలుగో రైల్వేలైను నిర్మాణానికి రైల్వేశాఖ డీపీఆర్ సిద్ధం చేస్తోంది. రానున్న బడ్జెట్‌లో కేంద్రం ఇందుకు నిధులు కేటాయించే అవకాశం ఉంది. వందే భారత్ వంటి హైస్పీడ్ రైళ్లు పెరగనున్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని విజయవాడ-గూడూరు మధ్య మూడో లైన్ వెంబడి 293 కి.మీ. మేర కొత్తగా నాలుగో లైన్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

ప్రయాణం సులభతరం

మూడు, నాలుగు లైన్ల నిర్మాణం పూర్తయితే విజయవాడ-గూడూరు మధ్య ప్రయాణ సమయం మరింతగా తగ్గనుంది. గూడ్స్ రైళ్లు సాఫీగా వెళ్లే అవకాశం ఉంది. హైస్పీడ్ రైళ్లు గంటకు 200 కి.మీ. వరకు వేగంతో పరుగులు తీయనున్నాయి. ప్రస్తుతం మూడోలైను పక్కనే నాలుగోలైను అవసరాలకు అనుగుణంగా వంతెనలు, ఆర్వోబీలు నిర్మిస్తున్నారు. దీంతో నాలుగోలైన్ కార్యరూపం దాల్చితే ట్రాక్ పనులు వేగంగా జరిగే అవకాశం ఉంటుంది.

విచ్చలవిడి కల్తీ.. వీసమెత్తయినా లేని కట్టడి

- అరకొర జరిమానాలతో సరిపెడుతోన్న అధికారులు

ఈనాడు డిజిటల్, తిరుపతి : పుణ్యక్షేత్రమైన తిరుపతితోపాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భక్తులు, యాత్రికులు, స్థానికుల ఆరోగ్యంపై కల్తీ పంజా విసురుతోంది. హోటళ్లలో దొరికే రంగుల స్వీట్లు, ఘుమఘుమలాడే బిర్యానీల వెనుక మృత్యువు పొంచి ఉంది.

రంగుల రూపంలో దాడి

రంగులు చిల్లీ చికెన్, మంచూరియా, బజ్జీలు వంటి పదార్థాల్లో కలిపి నేరుగా మరిగే నూనెలో వేస్తున్నారు. 80-100 డిగ్రీల వేడి వద్ద ఈ కృత్రిమ రంగులు రసాయన చర్యకు గురై విషతుల్యంగా మారుతున్నాయి. ఆహార భద్రతా చట్టం ప్రకారం టాట్రజిన్, సన్‌సెట్ ఎల్లో వంటి రంగులు 100-200 పీపీఎం మించకూడదు. పరీక్షల్లో ఈ మోతాదు రెట్టింపు స్థాయిలో ఉంటున్నట్లు తేలింది. కిడ్నీలు, లివర్ దెబ్బతినడానికి, చిన్నారుల్లో నాడీవ్యవస్థ బలహీనపడటానికి కారణమవుతున్నాయి.

పాచిన బిర్యానీ.. కొత్తగా వడ్డన

ఒకసారి వండిన ఆహారాన్ని నిల్వ ఉంచడం నేరం. కానీ తిరుపతిలోని అనేక హోటళ్లలో మిగిలిపోయిన బిర్యానీలు, కూరలు ఫ్రిజ్‌లలో దాచి మరుసటి రోజు మళ్లీ వేడి చేసి వినియోగదారులకు అంటగడుతున్నారు. నగరంలో ఎప్పుడు తనిఖీలు నిర్వహించినా నిల్వ ఉంచిన మాంసాహారం పెద్దఎత్తున వెలుగుచూస్తోంది. ఇటీవల పలు హోటళ్లను, రేణిగుంటలో బేకరీ యూనిట్‌ను సీజ్ చేశారు.

తిరుపతిలోని విక్రయశాలలో వంటనూనె తనిఖీ

దాడులు సరే.. మార్పు ఎక్కడ?

ఏడాదిలో ఇన్ని కేసులు నమోదు చేశామని అధికారులు చెబుతున్నా కల్తీ వ్యాపారం తగ్గకపోవడం క్షేత్రస్థాయిలో పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. హోటళ్లకు కేవలం నోటీసులు ఇచ్చి వారం రోజుల్లో మళ్లీ తెరిచేందుకు అనుమతించడంపై విమర్శలు వస్తున్నాయి. కనీసం లైసెన్సులు లేవని, అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ప్లాస్టిక్ కవర్లలో పొంచిన మృత్యువు

ఫలహారశాలలు, రోడ్డు పక్కన బండ్ల వద్ద ప్లాస్టిక్ వినియోగం మరీ దారుణంగా ఉంది. వేడివేడి ఇడ్లీలు, సాంబార్, టీ వంటివాటిని పార్సిల్ చేస్తుండటంతో అందులోని రసాయనాలు నేరుగా ఆహారంలో కలుస్తున్నాయి. 25 మైక్రాన్ల కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ వాడకూడదని చెబుతున్నా యథేచ్ఛగా ఉపయోగిస్తున్నారు. 80 డిగ్రీల కంటే ఎక్కువ వేడిగల పదార్థాలు వాటిలో ఉంచడం అంటే నేరుగా కడుపులోకి విషాన్ని పంపడమేనని హెచ్చరిస్తున్నారు.

అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం

సమన్వయంతో కేసులు నమోదు చేశాం. రంగుల వాడకం చాలావరకు తగ్గింది. 'మొబైల్ వ్యాన్ల' ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నాం. నిబంధనలు అతిక్రమిస్తే రూ.25 వేల వరకు జరిమానాతోపాటు జైలుశిక్ష తప్పదు. - జగదీష్, ఆహార భద్రతా విభాగం అధికారి, తిరుపతి

ఏడాదిలో ఇప్పటివరకు నమోదైన కేసులు 80, అందులో క్రిమినల్ కేసులు 25

సౌర సైకిల్.. ఔరా!

పుత్తూరు పట్టణానికి చెందిన ఎం.ఎస్.వెంకటేష్ మెప్పించాడు. తక్కువ ఖర్చుతో పాత పరికరాలు వినియోగించి సోలార్‌తో నడిచే సైకిల్ తయారు చేశాడు. ఇటీవల నాయుడుపేటలో జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు తీసుకువెళ్లి జిల్లా అధికారుల అభినందనలు అందుకున్నాడు. ఉత్తమ ప్రాజెక్టుగా ఎంపిక కావడంతో డీఈవో కేవీఎన్.కుమార్ జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధ్యాన విద్యార్థి ప్రాజెక్టు కోఆర్డినేటర్ నాగరాజు నగదు బహుమతి ఇచ్చారు. హెచ్ఎం మంగపతి, ఉపాధ్యాయులు బాలుడిని ప్రశంసించారు. - న్యూస్‌టుడే, పుత్తూరు

ఊరికో రేవు.. ఉచితం కరవు

- స్వర్ణముఖిని తోడేస్తున్న ఇసుకాసురులు

నాయుడుపేట, పెళ్లకూరు, న్యూస్‌టుడే: రెవెన్యూ, పోలీసు శాఖల వైఫల్యంతో స్వర్ణముఖిలో విచ్చలవిడిగా ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. కొందరు నాయకుల అండతో మాఫియాదారులు రెచ్చిపోతున్నారు. అడ్డుకుంటున్న స్థానికులపై దౌర్జన్యానికి దిగుతున్నారు. స్థానిక అవసరాలకు మాత్రమే నదీతీరంలోని రేవుల్లో ఉచితంగా ఇసుక తీసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. భారీ భవంతులు, ప్రాజెక్టులు, ఇతర వాణిజ్య అవసరాలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికార ఇసుక యార్డుల నుంచి తీసుకోవాల్సి ఉంటుంది. కలవకూరు, గూడలి ప్రాంతాల్లో అధికారికంగా తీసిన ఇసుక ఓవైపు పొరుగు రాష్ట్రాలకు అక్రమంగా పంపిస్తుండగా అనధికారికంగా మరికొందరు తరలిస్తున్నారు.

చిగురుపాడు వద్ద ఇసుక నింపుకొంటున్న ట్రాక్టర్

నెలనెలా మామూళ్లు

ఉచిత ఇసుకను ఆసరాగా చేసుకొని కొందరు నాయకులు గ్రామాల పరిధిలో ఎవరికి వారు అనధికార రీచ్‌లు ఏర్పాటు చేసుకుంటున్నారు. అధికారులు నెలనెలా మామూళ్లు తీసుకొని తవ్వకాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. ఇందులో కొందరు పోలీసుల ప్రమేయం ఉందన్నది వాస్తవం. నది పొర్లుకట్టలు ధ్వంసం చేసి బాటలు ఏర్పాటు చేసుకుంటున్నారు. నదీ తీరంలోని ఫిల్టర్ పాయింట్లు ధ్వంసం చేస్తున్నారు. అక్రమ తవ్వకాల గురించి పెళ్లకూరు తహసీల్దారు హరికృష్ణతో ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

తవ్వకాలు ఇక్కడే

- **నాయుడుపేట :** చిగురుపాడు, భీమవరం, అయ్యప్పరెడ్డిపాళెం, మూర్తిరెడ్డిపాళెం, మర్లపల్లి, అన్నమేడు, తుమ్మూరు, ఎల్.ఏ.సాగరం పాత బీడీ కాలనీ తిమ్మాజీకండ్రిగ కాజ్‌వే ప్రాంతాలు
- **పెళ్లకూరు :** పెన్నేపల్లి, దిగువచావాలి, పెళ్లకూరురాణిగారితోట, యడపూడి పెరుమాళ్లపల్లి, కలవకూరు చింతపూడి, పుల్లూరు, రావులపాడు.

ఏడు కొలువులు వద్దనుకొని..

రాజా పవన్‌కుమార్

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే: ప్రజా సేవ చేయడం ఆ యువకుడి లక్ష్యం. ఆ తోవలో పలు ఉద్యోగాలు వరించినా సంతృప్తి చెందలేదు. చివరకు అనుకున్న ఎస్సై ఉద్యోగం సాధించారు. ఆయనే చిన్నగొట్టిగల్లు ఎస్సై రాజా పవన్‌కుమార్. సొంతూరు అన్నమయ్య జిల్లా కలకడ. తల్లిదండ్రులు రాణి, వెంకటరమణ. ముగ్గురు అక్కలు. మూడెకరాల వ్యవసాయ భూమే ఆధారం. జేఎన్‌టీయూఏ నుంచి బీటెక్ (ఈసీఈ) పూర్తిచేశారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా మూడు కంపెనీల్లో పనిచేసినా సంతృప్తి కనిపించలేదు. దీంతో ప్రభుత్వ ఉద్యోగాలపై గురిపెట్టారు. శిక్షణ లేకుండానే 2022లో ఆదాయపన్ను శాఖలో ట్యాక్స్ అసిస్టెంట్‌గా, తరువాత సీబీడీటీలో హవాల్దారుగా, కుప్పం కోర్టులో, 2023లో రెవెన్యూశాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించి కొంతకాలం పనిచేశారు. అదే ఏడాది ఎస్సై నియామక ప్రకటన విడుదలవడంతో పట్టుదలతో చదివి అనుకున్నది సాధించారు. పీఎస్సైగా శిక్షణ పూర్తి చేసుకోగా ఇటీవల తొలి పోస్టింగ్ పొందారు.

పదిమందికి ఉపయోగపడాలనే..

ప్రజలకు సేవతో పదిమందికి ఉపయోగపడాలన్నదే నా ఆశయం. పోటీ పరీక్షల విద్యార్థులకు మార్గదర్శనం చేయడం ఇష్టం. - పవన్‌కుమార్

'భక్తి'దాసన్

తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు జిల్లా సింగరాంపాలెంకు చెందిన శక్తిదాసన్(63) తిరుమల శ్రీవారి దర్శనార్థం సైకిల్ యాత్ర చేపట్టారు. మంగళవారం చంద్రగిరి జాతీయ మార్గంలోని శ్రీనాగాలమ్మ దేవాలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయన మాట్లాడుతూ 42 ఏళ్లుగా ఏటా శ్రీవారి దర్శనార్థం సైకిల్‌పై సుమారు 400 కి.మీ.కు పైగా ప్రయాణం చేస్తున్నానని చెప్పారు. మంగళవారం రాత్రి తిరుచానూరులో శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకుని అక్కడే బసచేసినట్లు చెప్పారు. బుధవారం ఉదయం తిరుపతి నుంచి అలిపిరి మార్గంలో కాలినడకన తిరుమల చేరుకుని స్వామివారిని దర్శించుకుని తిరిగి సైకిల్‌పై స్వగ్రామానికి చేరుకుంటానన్నారు. 63 ఏళ్ల వయసున్న శక్తిదాసన్ 1986 అక్టోబరు 16 నుంచి 56 రోజుల పాటు కన్యాకుమారి నుంచి కశ్మీర్, తమిళనాడులోని సేలం వరకు సైకిల్‌పై ఆధ్యాత్మిక యాత్ర విజయవంతంగా పూర్తిచేసినట్లు వెల్లడించారు. తన ఒంట్లో శక్తి ఉన్నంత వరకు ఏటా సైకిల్‌పై వచ్చి స్వామిని దర్శించుకుంటానని తెలిపారు.

- న్యూస్‌టుడే, చంద్రగిరి

క్యాన్సర్ వైద్యమా.. ఆగాల్సిందే

- రుయాలో కొరవడిన సేవలు

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: రుయా సర్వజన ఆస్పత్రిలో క్యాన్సర్ వైద్యసేవలు పూర్తిస్థాయిలో నోచుకోవడం లేదు. జిల్లాలో స్విమ్స్, టాటా కేర్ ఆస్పత్రుల్లో సేవలు అందుతున్నప్పటికీ రుయాకు రోగుల తాకిడి తక్కువేమీ కాదు. రోజుకు సరాసరి 30 ఓపీ నమోదవుతోంది. 40 పడకల వార్డు సరిపోవడం లేదు. ఆరోగ్యశ్రీ కార్డు లేనివారు.. ఇతర రాష్ట్రాలకు చెందిన రోగులు శస్త్రచికిత్సల నిమిత్తం ఎదురు చూస్తున్నారు. మెడికల్, సర్జికల్ సేవలు మాత్రమే నడుస్తున్నాయి. రేడియేషన్ వైద్యం అందక రోగులు ఇబ్బంది పడుతున్నారు.

యంత్రం లేక ప్రైవేటుకు..

విభాగంలో ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు మాత్రమే ఉన్నారు. అసోసియేట్, ప్రొఫెసర్లతోపాటు సిబ్బంది.. పరికరాల కొరత ఉంది. సెంట్రల్ ల్యాబ్‌లో పరీక్షలు చేసుకుంటున్నా తప్పని పరీక్షల నిమిత్తం ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఇద్దరు వైద్యులు మెడికల్, సర్జికల్ క్యాన్సర్‌కు సంబంధించి ఓపీ, ఐపీ రోగులకు చికిత్స అందిస్తున్నారు. రెండుమూడో దశల్లో గుర్తించిన క్యాన్సర్ నియంత్రణకు రేడియేషన్ చికిత్స అవసరం. రుయాను ఆశ్రయించే రోగుల్లో ఇలాంటివారే ఎక్కువగా ఉన్నారు. వారికి చికిత్స అందించేందుకు యంత్రం లేకపోవడంతో ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తున్నారు.

రెండునెలల నిరీక్షణ

క్యాన్సర్ సర్జరీలు అవసరమైన వారికి వెంటనే చేస్తే కోలుకుంటారు. రుయాలో ఓటీల కొరత.. నిరీక్షణ కారణంగా శస్త్రచికిత్సల్లో జాప్యం నెలకొంటోంది. వారానికి రెండు టేబుల్ ఆపరేషన్ల సదుపాయమే విభాగానికి ఇస్తున్నారు. దీంతో నెలకు 20 శస్త్రచికిత్సలు మాత్రమే జరుగుతున్నాయి. ప్రస్తుతం ఫిబ్రవరి వరకు గడువు ఇస్తున్నారు. మరో రెండు రోజులు ఓటీ కేటాయిస్తే సమస్యలు ఉండవు. ముఖ్యంగా శస్త్రచికిత్సల కోసం ఎదురు చూస్తున్నవారిలో చిన్న పిల్లలు ఉంటున్న నేపథ్యంలో ప్రభుత్వం రేడియేషన్ మిషన్‌తోపాటు వసతులు సమకూర్చితే బాధితులకు సాంత్వన చేకూరుతుంది.

విద్యుత్తు కాంతులతో ధగధగలాడుతున్న తిరుపతి సెయింట్ పీటర్స్ లూథరన్ చర్చి ఇది. క్రిస్మస్‌కు జిల్లాలోని చర్చిలు, ప్రార్థనా మందిరాలు ముస్తాబయ్యాయి. క్రైస్తవులు ప్రార్థనలు చేసుకోవడానికి అన్ని ఏర్పాటు పూర్తి చేశారు. -ఈనాడు, తిరుపతి

ఇన్‌ఛార్జులే ఇష్టం.. ప్రజలకేమో కష్టం

తిరుచానూరు, న్యూస్‌టుడే: ఏటా కోట్లాది రూపాయల ఆదాయం.. 35 వేలమంది జనాభా కలిగిన తిరుచానూరును ఇన్‌ఛార్జుల పాలన వీడటం లేదు. గత ప్రభుత్వంలో ఐదేళ్లు ఇన్‌ఛార్జ్‌ల పాలన సాగగా.. ప్రస్తుతం అదేకోవలో నెట్టుకువస్తున్నారు. ఉన్నతాధికారులు పంచాయతీని తమకు ఆదాయవనరుగా మార్చుకుని... ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఎనిమిదినెలల కిందట రేణిగుంటలో పనిచేస్తున్న మణిని నియమించారు. ఇటీవల ఆయన డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతిపై తిరుపతి గ్రామీణ మండలంలో బాధ్యతలు చేపట్టడంతోపాటు ఇక్కడా ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారులు తమ చక్రం తిప్పడం, పంచాయతీపై పట్టు కోసం సంవత్సరాలుగా ఇన్‌ఛార్జ్‌లనే కొనసాగించడంపై విమర్శలు లేకపోలేదు. గ్రామ ప్రజలు వివిధ ధ్రువపత్రాల కోసం వస్తుండగా సిబ్బంది కార్యదర్శి లేరంటూ రోజులతరబడి తిప్పి పంపివేయడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఇళ్ల అప్రూవల్, పన్నుల మదింపు వంటివి వస్తే మాత్రం ఆగమేఘాలపై జారీ చేస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. సమస్యలు, ఫిర్యాదుల నేపథ్యంలో త్వరలో కొత్త కార్యదర్శిని నియమిస్తామని డివిజనల్ పంచాయతీ అధికారి సురేష్‌నాయుడు తెలిపారు.

2,117 విద్యుత్తు సమస్యల గుర్తింపు

చిత్తూరు (మిట్టూరు), (గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. తొలిరోజు 2,117 సమస్యలు అధికారుల దృష్టికి వచ్చాయని జిల్లా విద్యుత్తు శాఖ ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ తెలిపారు. తీగలు కిందకు ఉండటం, నియంత్రికల దిమ్మెల ఎత్తు పెంచడం, మార్పు, ఎల్‌టీ, సర్వీసు లైన్ల సమస్యలు తదితరాలను గుర్తించామన్నారు. 75 సమస్యలను తక్షణమే పరిష్కరించినట్లు చెప్పారు. మిగిలినవి గడువు లోపు పరిష్కరిస్తామన్నారు.

సమస్యలపై విచారణ చేపడుతున్న ఈఈ మునిచంద్ర

- గ్రామాల్లో నిరంతర వెలుగులు అందిస్తామని ఈఈ మునిచంద్ర పేర్కొన్నారు. చిత్తూరు మండలంలోని తాళంబేడులో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు.

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. సోమవారం శ్రీవారిని 60,764 మంది దర్శించుకున్నారు. రూ.4.01 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

104FM Tirupati

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact

8008555167, 9154991499

నాణ్యమైన వైద్యానికి మార్గం

- మిట్టూరులో ప్రత్యేక సేవలు
- వేలూరు, చిత్తూరు సీఎంసీల మధ్య ఒప్పందం

ఎంవోయూ కుదుర్చుకున్న సీఎంసీ ప్రతినిధులతో కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు కలెక్టరేట్: రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. వేలూరు సీఎంసీ, చిత్తూరు సీఎంసీ క్యాంపస్ మధ్య పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానంలో అవగాహన ఒప్పందం కుదిరింది. కలెక్టర్ సుమిత్‌కుమార్, సీఎంసీ డైరెక్టర్ డా.విక్రమ్ మాథ్యూస్ సంతకాలు చేశారు.

వేలూరు సీఎంసీ ఆసుపత్రి యాజమాన్యం చిత్తూరులోని చీలాపల్లెలో 2012లో క్యాంపస్ ప్రారంభించింది. ఇక్కడ 2025-35 మధ్య బోధనాసుపత్రి, వైద్యకళాశాల విస్తరణ నిమిత్తం రూ.1,728 కోట్ల పెట్టుబడులు పెట్టేలా నవంబర్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఎంవోయూ జరిగింది. దీంతో వేలాదిమందికి ప్రత్యక్ష, పరోక్ష విధానంలో ఉపాధి లభించనుంది. ● పట్టణ ప్రాంతాల్లో డయాబెటిస్, హైపర్ టెన్షన్ వంటి అసంక్రమణ వ్యాధులు ప్రజారోగ్యానికి సవాలు విసురుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రైమరీ- సెకండరీ హెల్త్‌కేర్‌ను బలోపేతం చేయనున్నారు. మిట్టూరులోని ప్రసూతి కేంద్రంలో ఇకపై వైద్యసేవలు అందించనున్నారు.

ఆశల గూడు గల్లంతు

- నేటికీ కోలుకోని రాయలచెరువు బాధితులు

కేవీబీపురం, న్యూస్‌టుడే: రాయలచెరువుకు గండిపడి రెండునెలలు కావస్తోంది. అప్పటి పెనుప్రమాదం ప్రతిఒక్కరి జీవితాలపై పెను ప్రభావం చూపింది. సర్వం ఊడ్చేసి వందలమంది ఆశల గూడు గల్లంతు చేసింది. పీజీ చేసిన యువత మొదలు వృద్ధాప్యంలో ఎక్కడికీ వెళ్లలేనివారి వరకు బాధితులుగా మారిపోయారు. ప్రమాద ఘటనతో బతుకుజీవనమే కష్టంగా మారిందని, తమ కష్టాలు తీర్చాలంటూ బాధితులు గోడు వెల్లబోసుకుంటున్నారు.

గృహోపకరణాలు దెబ్బతిని..

కూలి పనులకు వెళ్లి సంపాదించిన సొమ్ముతో గృహోపకరణాలు సమీకరించుకున్నాం. టీవీ, వాషింగ్ మిషన్, కూలర్, బీరువా, సిలిండర్ వంటివి కొట్టుకుపోయి ఇంటిగోడలు మాత్రమే మిగిలాయి. ఫ్రిజ్ కొంత దూరంలో కంపకు తగిలి ఆగిపోయింది. వరదతో రూ.4 లక్షల వరకు నష్టం వాటిల్లింది. - హేమావతి, బాధితురాలు

సాగు దూరమైంది



కుమార్తె మానసవీణ డిగ్రీ చదివి ఉన్నత చదువుల కోసం వేచి ఉంది. వరదలో రికార్డులు మొత్తం దెబ్బతిన్నాయి. బోర్లు కొట్టుకుపోయి సాగు దూరమై వీధిన పడ్డాం. మాకు ఎవరు భరోసా. - ఉదయ్‌కుమార్

విద్యార్హత పత్రాలు లేవు



ఆ రోజు ఏడుగంటలకే వరదనీరు ఇంటిని చుట్టేయడంతో నా ఇద్దరి బిడ్డలు, భార్యతో కలిసి మేడ మీదకు ఎక్కేశాం. ప్రాణాలు కాపాడుకునే ప్రయత్నంలో ఎంఏ, బీఈడీ రికార్డులన్నీ నీటిలో కలిసిపోయాయి. ప్రైవేటు ఉపాధ్యాయుడిగా పనిచేసుకుంటూ జీవిస్తున్నా. భార్యాబిడ్డలను ఎలా పోషించాలో తెలియడం లేదు. - వెంకటేష్, కళత్తూరు బాధితుడు

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

ఆలయ దర్శిని

కాణిపాకం వరసిద్ధి వినాయక ఆలయంలో

నిజరూప దర్శనం: ఉ: 7-7.30, 8.30-9.00, 10.30-11.00, సా: 4.30- 5.00 గం.
సర్వదర్శనం: ఉ: 6- 7, 8-8.30, 9.30 -10.30, మధ్యాహ్నం: 12.00 సాయంత్రం: 4.30, రాత్రి: 7-9 గంటలు.

నిత్య సేవలు
సుప్రభాతసేవ, గోపూజ: వేకువజామున 4.00 వినాయకుని అభిషేకం: 4.30 పంచామృతాభిషేకాలు: ఉ.5.30 ప్రథమ, 9.00 ద్వితీయ, 11.00 తృతీయ కాలాభిషేకాలు క్షీరాభిషేకం: ఉదయం 7.30, సాయంత్రం 5.45 ప్రమాణం: సాయంత్రం 5.00 గంటలు. నిత్య కల్యాణం: 11.00 గంటలకు (ప్రత్యేక మండపంలో)
- న్యూస్‌టుడే, కాణిపాకం

తిరుమల శ్రీవారి ఆలయంలో

నిత్యోత్సవాలు
రోజూ తెల్లవారు జామున 3 గంటలకు తిరుప్పావై పారాయణం నిర్వహిస్తారు. మంగళ, బుధ, గురువారం ఉ.3.45కు తోమాలసేవ, 4.45కు అర్చన, మ.12కు కల్యాణోత్సవం, 2 డోలోత్సవం, 3 ఆర్జిత బ్రహ్మోత్సవం, సా.5 సహస్ర దీపాలంకార సేవ నిర్వహిస్తారు. **సర్వదర్శనం:** తెల్లవారుజాము 3.30-5.45, ఉ.8-9.30 గంటలకు, మధ్యాహ్నం 12 నుంచి రాత్రి వరకు సర్వదర్శనానికి అనుమతిస్తారు.

వారోత్సవాలు
ప్రతి సోమవారం విశేషపూజ (ఏకాంతం), మంగళవారం అష్టదళ పాదపద్మారాధన సేవను ఉదయం 9 గంటలకు నిర్వహిస్తారు. బుధవారం సహస్ర కలశాభిషేకం తిరిగి రద్దు చేసింది. గురువారం ఉదయం 6.30 గంటలకు తిరుప్పావడ సేవ, శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు శ్రీవారికి అభిషేకం నిర్వహిస్తారు.
- న్యూస్‌టుడే, తిరుమల

ముక్కంటి ఆలయంలో

ఉదయం: 3.00: సుప్రభాతసేవ, గోపూజ, 4.00: మంగళవాయిద్యాలు, 4.15: గోమాత పూజ, తిరుమంజనం, 5.00: ప్రథమకాల అభిషేకం (ఏకాంతం), 6.00: ద్వితీయ కాలాభిషేకం, 7.00: పరివార దేవతలకు నివేదన, 7.30: గొబ్బిదేవత పురవీధుల ఉత్సవం, 10.30: ఉచ్ఛికాల అభిషేకం **సాయంత్రం:** 5.00:ప్రదోష కాలాభిషేకం 6.30: నిరాజన మంత్రపుష్పం **సర్వదర్శనం:** ఉదయం 5 నుంచి రాత్రి 8.30 గంటల వరకు.

రాహు, కేతు పూజలు
ఉ. 6 నుంచి సా. 5 గంటల వరకు **అభిషేకాలు:** శ్రీమృత్యుంజయ శివలింగానికి (సోమవారం), కాలభైరవునికి (మంగళవారం), శ్రీమేధా దక్షిణామూర్తికి (గురువారం), శనీశ్వరునికి (శనివారం), సూర్యనారాయణమూర్తికి (ఆదివారం). **శుక్రవారం:** మహోన్నతకి ఊంజల్‌సేవ
● శుక్ర, శని, ఆది, సోమవారాల్లో రాత్రి 9.00 గంటలకు, మంగళ, బుధ, గురువారాల్లో రాత్రి 8.30కు పల్లకీయ పూజ నిర్వహిస్తారు.
- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

వ్యర్థాలు శుభ్రం

ఈనాడు కథనానికి స్పందన

శ్రీకాళహస్తీశ్వరాలయ ప్రవేశ ద్వారం నాలుగో గేటు ఆర్చి వద్ద వ్యర్థాలను ఎట్టకేలకు పారిశుద్ధ్య విభాగ కార్మికులు శుభ్రం చేశారు. పైప్‌లైన్ దెబ్బతినడంతో వ్యర్థాలన్నీ రోడ్డుపై రావడం, అవి తొక్కుకుంటూ భక్తులు లోపలకు వెళ్లాల్సిన పరిస్థితిపై 'వ్యర్థాలు తొక్కుకుంటూనే' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు వేకువజామున వ్యర్థాలన్నీ శుభ్రం చేశారు. దుర్గంధం రాకుండా భక్తులకు ఇబ్బందులు తప్పించారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

శ్రీవారి సేవలో ప్రముఖులు

నటుడు రిషబ్ శెట్టి దంపతులు, తితిదే బోర్డు సభ్యురాలు సుచిత్ర ఎల్ల

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, అనిత దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో ఆలయం వద్దకు చేరుకున్న మంత్రులకు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, అదనపు ఈవో వెంకయ్యచౌదరి స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా తితిదే ఛైర్మన్ శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరితోపాటు కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ, సినీనటుడు రిషబ్ శెట్టి దంపతులు, తితిదే బోర్డు సభ్యురాలు సుచిత్ర ఎల్ల, సినీ నిర్మాత సూర్యదేవర నాగవంశీ కూడా స్వామిని దర్శించుకున్నారు.

ఎన్‌హెచ్‌ఏఐ స్టాండింగ్ కౌన్సిల్‌గా నియామకం

అజయ్ కుమార్

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: ఎన్‌హెచ్‌ఏఐ (నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా) జాతీయ రహదారుల అధికార సంస్థ నూతన స్టాండింగ్ కౌన్సిల్‌గా తిరుపతి సీనియర్ న్యాయవాది కొత్తపల్లి అజయ్‌కుమార్ నియమితులయ్యారు. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా తరపున దాఖలైన అన్ని కేసులను ల్యాండ్ ఆక్విజేషన్, మధ్యవర్తిత్వ కోర్టుల్లో వాదించనున్నారు. ఏడాది పాటు కొనసాగేలా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

వసతిగృహాల్లో ఆరోగ్యం ఎక్కడ?

❖ కనిపించని రక్తనమూనాల సేకరణ ❖ కొన్నింట్లోనే ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు

'సంక్షేమ వసతిగృహాలు, గురుకులాల్లో అన్నీ సక్రమంగా ఉండాలి.. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటాం. పారిశుద్ధ్యంతో పాటు ప్రతి వసతిగృహంలో ఆర్వో ప్లాంట్‌ను అందుబాటులోకి తేవాలి.'
– సీఎం చంద్రబాబు సంక్షేమ శాఖల అధికారులకు చేసిన హెచ్చరిక

తిరుపతి (గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ నిర్వాకంతో వసతిగృహాల్లో ఆర్వో ప్లాంట్లు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, వైద్య శిబిరాల నిర్వహణ మూలకు చేరింది. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రత్యేక చొరవ తీసుకుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతిగృహాల్లో మరుగుదొడ్లు, ప్రహరీ, పైపెచ్చులు, విద్యార్థులు ఉండే గదులకు తలుపులు, కిటికీలు, వాటికి మెస్‌లు వంటి పనులు చేపట్టారు. కాగా ఆర్వో ప్లాంట్లు మాత్రం కొన్ని చోట్లే ఏర్పాటు చేశారు.

జిల్లాలోని వసతిగృహాల సమాచారం..

శాఖ	వసతిగృహాలు	విద్యార్థులు
ఎస్సీ	59	4,991
ఎస్టీ	16	4,072
బీసీ	65	5,600

క్షేత్రస్థాయిలో కానరాని అమలు

ప్రభుత్వం ప్రతి విద్యార్థి రక్తనమునాలు సేకరించాలని ఆదేశాలు జారీ చేసింది. వారి అనారోగ్య సమస్యలను గుర్తించి డిజిటల్ హెల్త్ కార్డు రూపొందించేందుకు చర్యలు తీసుకుంది. కానీ క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు. ఎస్టీ గురుకులాల్లో 80 శాతం పూర్తి చేసినట్లు గిరిజన సంక్షేమాధికారి రాజా సోము తెలిపారు. ఎస్సీ, బీసీ వసతిగృహాల్లోని విద్యార్థుల రక్తనమునాలు సేకరించాల్సి ఉంది. జ్వరం, దగ్గు, జలుబులకు వార్డెన్‌లు ఇచ్చే మందులతో విద్యార్థులు సరిపెట్టుకుంటున్నారు. తీవ్రత అధికమైతే తల్లిదండ్రులు ప్రైవేట్ ఆసుపత్రులకు తీసుకెళ్తున్నారు.

నెలాఖరులోగా పూర్తి స్థాయిలో..

విద్యార్థుల సంక్షేమానికి సంబంధించి రోజూ ఏఎస్‌డబ్ల్యూవోలు, వార్డెన్‌లతో సమీక్షిస్తున్నాం. నేరుగా వెళ్లి తనిఖీలు చేస్తున్నాం. చిన్నపొరపాటు జరిగినా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే కొన్ని చోట్ల ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశాం. ప్రభుత్వం ఇటీవల అదనంగా నిధులు కేటాయించడంతో మిగిలిన వాటిల్లో నెలాఖరులోగా ఏర్పాటు చేస్తాం.
- విక్రమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమాధికారి

15 రోజులకోసారి వైద్యశిబిరాలు

ప్రభుత్వ ఆదేశాల మేరకు పదిహేను రోజులకోసారి వసతిగృహాల్లో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నాం. జ్వరం, దగ్గు, జలుబు, దంత, చర్మ వంటి వ్యాధులకు ప్రాథమిక చికిత్స అందిస్తున్నాం. తీవ్రత బట్టి రక్తనమునాలు సేకరించి తగిన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటాం. అలాగే డిజిటల్ హెల్త్ కార్డుల ప్రక్రియ ప్రారంభించాం.
- బాలకృష్ణ నాయక్, జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి

ఆన్‌లైన్ సేవలపై చైతన్యం అవసరం

హరిజవహర్‌లాల్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ఈవో బాపిరెడ్డి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఆలయాల సందర్శనకు వచ్చే భక్తులు ఇక్కడున్న ఆన్‌లైన్ సేవలపై చైతన్యం కల్పించాలని రాష్ట్ర దేవాదాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి హరిజవహర్‌లాల్ సూచించారు. మంగళవారం ముక్కంటి దర్శనానికి వచ్చిన ఆయన ఆలయంలో అందుబాటులోని ఆన్‌లైన్, ఇతర సేవల గురించి ఆరా తీశారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ ఈవో బాపిరెడ్డి స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలతో పాటు జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఏఈవోలు విద్యాసాగర్‌రెడ్డి, మోహన్, హేమమాలిని, లోకేశ్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు సంబంధం, కరుణ తదితరులు పాల్గొన్నారు.

ఆగమశాస్త్రం ప్రకారం గణనాథుని సేవలు

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో ఆగమశాస్త్రం ప్రకారం స్వామివారి కైంకర్యాలు చేపట్టాలని, లోపాలు లేకుండా చూడాలని రాష్ట్ర దేవాదాయశాఖ ప్రధాన కార్యదర్శి హరిజవహర్‌లాల్ ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ కె.మురళీమోహన్‌తో కలిసి అధికారులు, అర్చకులు, వేద పండితులతో మంగళవారం సమీక్షించారు. ఆన్‌లైన్ సేవల్లో భాగంగా టికెట్లు, ప్రసాదం, వసతి తదితర విభాగాల్లో నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించాలన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఛైర్మన్ ఎం.మణినాయుడు, ఈవో పి.కిశోర్, డిప్యూటీ ఈవో సాగర్‌బాబు, ఈఈ వెంకటనారాయణ, ఏసీ చిట్టెమ్మ, సభ్యుడు శివప్రసాద్, ఏఈవోలు రవీంద్రబాబు, ప్రసాద్, ధనపాల్, ధనుంజయ పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకే ప్రాధాన్యం

కిట్ అందజేస్తున్న మంత్రులు అనిత, సత్యప్రసాద్, ఆనం రామనారాయణరెడ్డి తదితరులు

రేణిగుంట, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల నివారణకే అత్యంత ప్రాధాన్య మిస్తున్నామని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మంగళవారం స్థానిక విమానాశ్రయం వద్ద జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 10 హైవే రోడ్ సేఫ్టీ మొబైల్ వాహనాలకు బ్రీత్ అనలైజర్ పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో జాతీయ, రాష్ట్ర రహదారులు విస్తారంగా ఉన్నందున భద్రతపై ప్రత్యేక దృష్టి సారించడంలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపడంతో అనేక కుటుంబాలు నష్టపోతాయని, హెల్మెట్ వినియోగం, వేగ నియంత్రణ, నిబంధనలు పాటించడం వంటి అంశాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి, అదనపు ఎస్పీలు, డీఎస్పీలు పాల్గొన్నారు.

28న రాష్ట్రస్థాయి ఓపెన్ చెస్ టోర్నీ

మాట్లాడుతున్న ఎస్‌ఆర్‌బీ ప్రసాద్

చిత్తూరు (క్రీడలు): రాష్ట్రస్థాయి ఓపెన్ చెస్ టోర్నీని ఈ నెల 28న చిత్తూరు ఆర్‌కే ఇంటర్నేషనల్ పాఠశాల వేదికగా నిర్వహించనున్నట్లు ఏపీ చెస్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్‌ఆర్‌బీ ప్రసాద్ పేర్కొన్నారు. చిత్తూరులో మంగళవారం జరిగిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. వివరాలకు 90004 75799, 98493 13676 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

కొబ్బరి రైతులకు భారీ ప్రోత్సాహం

చిత్తూరు (వ్యవసాయం): కొబ్బరి సాగు విస్తరణ పెంపుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాయి. కొత్తగా కొబ్బరి సాగు ప్రారంభించే రైతులకు భారీ ప్రోత్సాహకం అందిస్తున్నాయి. గతంలో హెక్టారుకు రూ.6 వేలు చొప్పున అందజేసేవారు. ప్రస్తుతం రూ.56 వేలకు పెంచారు. ఈ మొత్తాన్ని రెండేళ్లపాటు కొబ్బరి చెట్ల నిర్వహణ కింద ఏడాదికి రూ.28 వేలు చొప్పున రైతులకు అందజేస్తామని ఉద్యాన శాఖ డీడీ మధుసూదనరెడ్డి పేర్కొన్నారు. హెక్టారుకు 150 కొబ్బరి మొక్కలు నాటాలని సూచించారు. పొలాల శివార్లలో, గట్లపై లేదా పొలం మొత్తం సాగు చేసే రైతులకు పథకం వర్తింపజేస్తామన్నారు. జిల్లాలో 300 హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేసేలా లక్ష్యం నిర్దేశించుకున్నట్లు చెప్పారు. సాగు ప్రోత్సాహకాలకు ఉద్యాన శాఖ అధికారులు, రైతుసేవా కేంద్రం ఉద్యాన సహాయకులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

శ్రీవారి ఆలయంలో ఆళ్వార్ తిరుమంజనం

ఆలయ ధ్వజస్తంభాన్ని శుభ్రం చేస్తున్న తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్. చిత్రంలో తితిదే బోర్డు సభ్యులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయంలో ఈనెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఆలయం వెలుపల ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశికి పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామన్నారు. 3500 మంది పోలీసులు, 1150 మంది తితిదే విజిలెన్స్ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు. తితిదే బోర్డు సభ్యులు సదాశివరావు, నరేష్‌కుమార్, భానుప్రకాష్‌రెడ్డి, దివాకర్ రెడ్డి, పనబాక లక్ష్మి, జానకీదేవి, ఎస్పీ సుబ్బరాయుడు, తితిదే సీవీఎస్‌వో మురళీకృష్ణ పాల్గొన్నారు.

భళా.. బాలిక

రికార్డులు చూపుతున్న హేత్విక

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: నగరంలోని ఒకటో తరగతి విద్యార్థిని పి.హేత్విక ఎలైట్ వరల్డ్ రికార్డు సాధించిందని వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు రెడ్డి.శేఖర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. తమిళనాడు రాష్ట్రం వేలూరులో నిర్వహించిన స్పెల్ మారథాన్ పోటీల్లో నాలుగు నిమిషాల్లో అక్షర దోషాలు లేకుండా 50 ఆంగ్ల పదాలు చెప్పిందన్నారు. నృత్య ప్రదర్శనలోనూ ప్రతిభ కనబర్చి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సాధించిందన్నారు.

ఆకలి తీర్చి.. ఆనందం చేకూర్చి

పేద పిల్లల ఆకలి తీర్చి వారిలో ఆనందం నింపుతున్నారు స్వయంభు ఆశ్రమ నిర్వాహకులు అంబలిస్వామి. శ్రీకాళహస్తి సమీపంలోని వేడాం మిట్టకండ్రిగ, భరద్వాజ గిరిజన కాలనీల్లో అందరూ కూలీలే. ఉదయాన్నే కూలీ పనుల నిమిత్తం వెళ్లే కుటుంబీకులు పొద్దుపోయాక ఇళ్లకు చేరతారు. వారి పిల్లలకు రోజూ పాలు, బిస్కెట్లు, అరటి పండ్లు పంపిణీ చేస్తున్న అంబలిస్వామి.. వారి పుట్టిన రోజులకు కేకు కోయించి ఇలా సంబరాలు జరుపుతున్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

రాయితీపై మామిడి మొక్కలు

చిత్తూరు (వ్యవసాయం): రాయితీపై బేన్నీషా మామిడి మొక్కలు అందజేస్తున్నట్లు జిల్లా ఉద్యాన శాఖ డీడీ మధుసూదనరెడ్డి తెలిపారు. బేన్నీషా మామిడి మొక్క ధర రూ.45.. రాయితీపై రూ.27కు అందజేస్తామన్నారు. సమీప ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు.

లారీ డ్రైవర్స్ కావలెను
చెన్నై నుండి తిరుమలకు నడుపుటకు హెవీ లైసెన్స్ గల లారీ డ్రైవర్స్ కావలెను.
నివేదిత ట్రాన్స్‌పోర్ట్ సర్వీసు
7/77, ప్రకాశం రోడ్డు-నగరి
Cell: 94407 37905

ఛాంపియన్‌గా పద్మావతి పాలిటెక్నిక్ కళాశాల

ట్రోఫీ అందుకుంటున్న విద్యార్థినులు

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న బాలికల ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ మంగళవారం ముగిసింది. అత్యుత్తమ ప్రతిభ చాటి పద్మావతి పాలిటెక్నిక్ కళాశాల క్రీడాకారిణులు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకున్నారు. స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ ఫర్ గర్ల్స్, గేమ్స్ ఛాంపియన్‌షిప్ ఫర్ గర్ల్స్ కూడా ఈ కళాశాలకే దక్కింది. తితిదే పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే నాని సతీమణి సుధారెడ్డి, ఎస్‌బీటీఈటీ డిప్యూటీ కార్యదర్శి వెంకటసుబ్బయ్య, సంయుక్త కార్యదర్శి లక్ష్మణ్ విద్యార్థినులకు ట్రోఫీ అందజేశారు.

వృద్ధుడిని ఏమార్చి.. ఏటీఎంలో నగదు స్వాహా

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏటీఎంలో నగదు డ్రా చేసేందుకు వెళ్లిన ఓ వృద్ధుడిని మోసగించి నగదు స్వాహా చేసిన ఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు.. పుంగనూరులోని కొత్తయిండ్లుకు చెందిన రామచంద్రయ్య.. చౌడేపల్లె తహసీల్దారు కార్యాలయంలో టైపిస్టు. నగదు తీసుకురావాలని ఈయన కుమార్తె ఛాయాదేవి ఈ నెల 6న ఏటీఎం కార్డు ఇచ్చారు. ఆయన స్థానిక గోకుల్ కూడలిలోని ఇండియన్ బ్యాంకు ఏటీఎంలో నగదు డ్రా చేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి వెనుక నిల్చొని తొందరపెట్టాడు. గాబరాపడిన వృద్ధుడు వెనుక ఉన్న వ్యక్తికి కార్డు ఇచ్చి నగదు తీసివ్వాలన్నారు. పిన్ నంబరు తెలుసుకున్న అతను మరో కార్డును ఏటీఎంలో పెట్టి నగదు రాలేదని వృద్ధుడిని పంపించేశాడు. ఆ తర్వాత నిందితుడు ఏటీఎంలో రూ.50 వేలు డ్రా చేశాడు. అనంతరం తిరుపతిలోని ఓ నగల దుకాణంలో రూ.70 వేలకు బంగారం కొనుగోలు చేశాడు. బాధితులు బ్యాంకు అధికారులకు విషయం తెలిపి కార్డును బ్లాక్ చేయించారు. వారి ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశులు తెలిపారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
హెల్త్ డిపార్ట్‌మెంట్
ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
Roc.No.TTD-33021(40)/3/2025-HEALTH-TPT తేది: 23-12-2025
విపిపి బంగ్లాలకు 04 నెలల కాలంపాటు అనగా డిసెంబరు-2025 నుంచి మార్చి-2026 వరకు పంపిణీ చేయుటకుగాను స్పెషల్ శానిటరీ అయిటమ్స్ సేకరణ కొరకు తి.తి.దే., తిరుపతి హెల్త్ డిపార్ట్‌మెంట్ వారిచే టెండరు ఐడి:879089 మరియు NIT No:TTD-33021(40)/3/2025(2) ప్రకారం షార్ట్ ఈ-టెండర్స్ (2వ పిలుపు) ఆహ్వానించడమైనది. తదుపరి వివరాల కొరకు లాగాన్ అవ్వవలసిన తితిదే వెబ్‌సైట్: www.tirumala.org లేదా https://tender.apeprocurement.gov.in.
TTD-40021/10/2025-PRO SEC (Adv.No.333), Dt: 23.12.2025. కార్యనిర్వహణాధికారి

DhanlaxmiBank established 1927
TUDA లేఔట్, ఆర్.సి.రోడ్, తిరుపతి, ఎ.పి.
ఇ-మెయిల్ ఐడి: dlb.guntur@dhanbank.co.in, వెబ్‌సైట్: www.dhanbank.com
ప్రాంతీయ కార్యాలయం: హైదరాబాద్, తెలంగాణ. కార్పొరేట్ కార్యాలయం: త్రిస్సూర్, కేరళ
అనుబంధం-IV-A (రూల్ 8(6) యొక్క నిబంధన చూడండి)
స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటరు(ల)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ ఛార్జిచేయబడినట్టి, ధన్‌లక్ష్మి బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే సంభావితంగా స్వాధీనపర్చుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తి, శ్రీ వేచం సుబ్రమణ్యం, డి.నెం.1-40సి, విప్పమానుపట్టెడ గ్రామం, సూరప్పకాశం పోస్ట్, చిత్తూర్, ఆంధ్రప్రదేశ్ - 517551 మరియు ఎంఎస్. వి.యశోధ భర్త శ్రీ వేచం సుబ్రమణ్యం, డి.నెం.1-40సి, విప్పమానుపట్టెడ గ్రామం, సూరప్పకాశం పోస్ట్, చిత్తూర్, ఆంధ్రప్రదేశ్ - 517551 వారి నుండి సెక్యూర్డ్ క్రెడిటారు అయిన ధన్‌లక్ష్మి బ్యాంక్‌కు 16.12.2025 నాటికి బకాయి రూ.26,46,377.70 (ఇరవైఆరు లక్షల నలభైఆరువేల మూడువందల డెబ్బైఏడు రూపాయల డెబ్బై పైసలు మాత్రమే) లను రాబట్టుకొనుటకు 30-1-2026న "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును. రిజర్వు ధర దిగువతెల్పిన విధంగా ఉన్నది:

క్ర సంఖ్య	అమ్మకానికి ప్రతిపాదిత ఆస్తి వివరం
1	ఎ.పి., చిత్తూరు జిల్లా, వడమాలపేట్ మండలం, పాచికల్వ గ్రామపంచాయితీ, పతిపుత్తూర్ గ్రామం, రాఘవేంద్రనగర్ "అభయ వెంకటేశ్వర గార్డెన్స్" వద్ద సర్వే నెం.11/1 మరియు 12/1లో 229.80 చ.గ. విస్తీర్ణంగల ఖాళీ సైటు యొక్క ఐఎం.
	రిజర్వు ధర: రూ.9,76,000/- ధరావతు: రూ.97,600/-
2	ఎ.పి., చిత్తూరు జిల్లా, వడమాలపేట్ మండలం, పాచికల్వ గ్రామపంచాయితీ, పతిపుత్తూర్ గ్రామం, రాఘవేంద్రనగర్ "అభయ వెంకటేశ్వర గార్డెన్స్" వద్ద సర్వే నెం.11/1 మరియు 12/1లో 186.89 చ.గ. విస్తీర్ణంగల ఖాళీ సైటు యొక్క ఐఎం.
	రిజర్వు ధర: రూ.5,60,000/- ధరావతు: రూ.56,000/-

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు ధన్‌లక్ష్మి బ్యాంక్ వెబ్‌సైట్ అనగా www.dhanbank.com లో ఇచ్చిన లింక్‌ను చూడండి.
ప్రదేశం: హైదరాబాద్, తేది: 18.12.2025 సం/- అధీకృత అధికారి, ధన్‌లక్ష్మి బ్యాంక్ లిమిటెడ్

'అసత్య ప్రచారాలు నమ్మొద్దు'

మాట్లాడుతున్న తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు

తిరుమల, న్యూస్‌టుడే: వైకుంఠ ద్వార దర్శనాలపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న అసత్య ప్రచారాన్ని నమ్మొద్దని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఛైర్మన్ క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. 'ఈ నెల 30, 31, జనవరి 1వ తేదీలకు ఈ-డిప్ ద్వారా భక్తులకు టోకెన్లు కేటాయించాం. ఈ రోజుల్లో టోకెన్ ఉన్నవారినే దర్శనాలకు అనుమతిస్తాం. అవి లేనివారూ తిరుమల రావచ్చు.. దర్శనాలు లేకపోవడంతో ఇబ్బంది పడే అవకాశం ఉంది. ఇలాంటి వారికి జనవరి 2 నుంచి 8వ తేదీ వరకు సర్వదర్శనం క్యూలైన్ ద్వారా వైకుంఠ ద్వార దర్శనాలు చేసుకునేందుకు ఏర్పాట్లు చేశాం. ఈ విషయమై అన్ని మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం' అని ఛైర్మన్ వివరించారు.

విజ్ఞాన సమ్మేళనం ఏర్పాట్లపై సమీక్ష

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: తిరుపతి జాతీయ సంస్కృత వర్సిటీలో ఈ నెల 26 నుంచి నాలుగు రోజులు జరిగే ఏడో భారతీయ విజ్ఞాన సమ్మేళనంపై వర్సిటీలో మంగళవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. సైన్స్ బుక్ ఫెయిర్, సైన్స్ మ్యాజిక్ షో ఏర్పాటు చేయనున్నారు.

మోహన్ భగవత్ పర్యటనపై..

రేణిగుంట: ఈ నెల 25, 26వ తేదీల్లో ఆర్‌ఎస్‌ఎస్ సర్ సంఘచాలక్ మోహన్ భగవత్ పర్యటన పకడ్బందీగా నిర్వహించాలని ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. ఆయన పర్యటనపై మంగళవారం విమానాశ్రయంలో ముందస్తు భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు.

'పెద్ద కుంభకోణానికే పాల్పడ్డారు'

మాట్లాడుతున్న కిరణ్ రాయల్

తిరుపతి(భవానీనగర్,తితిదే): వైకాపా హయాంలో గోవిందరాజ స్వామి గర్భగుడి గోపురం తాపడం పనుల్లో 50 కిలోల బంగారాన్ని మాయం చేసి పెద్ద కుంభకోణానికి పాల్పడ్డారని జనసేన తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్ ఆరోపించారు. మంగళవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. 'నాటి తితిదే ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి ఆధ్వర్యంలో జ్యోతి అనే కాంట్రాక్టర్‌కు అప్పగించారు. చెన్నైకి చెందిన సయ్యద్ కరీమ్, రెహ్మతుల్లా బాబు పేరిట సబ్ కాంట్రాక్ట్ ఇచ్చినట్లు సమాచారం ఉంది. ఈ కేసులో అరెస్ట్ అయిన ఇద్దరినీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి జోక్యంతో పోలీసులు విడిచిపెట్టారు' అని కిరణ్‌రాయల్ పేర్కొన్నారు. ● బంగారు తాపడం పనుల అవినీతిలో ఎవరినీ వదిలిపెట్టమని తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

అభయారణ్యంలో మొక్కల తొలగింపు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి మండలం సింహాచలకండ్రిగ గ్రామానికి సమీపంలోని అభయారణ్యం (రిజర్వు ఫారెస్టు)లో మొక్కల తొలగింపు వివాదాస్పదంగా మారింది. ఈ ఘటనపై స్థానిక అధికారులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఇక్కడున్న భూములపై సమీపంలోని గ్రామస్థులు, అటవీశాఖ అధికారులకు వివాదం కొనసాగుతోంది. అది అటవీశాఖ భూమి అని హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. అయితే ఇక్కడి వాళ్లకు ఇచ్చిన పట్టాలు రద్దు చేయకపోవడంతో గ్రామస్థులు ఆ భూములు తమకు చెందుతాయని పోరాడుతున్నారు.

మొక్కలు ధ్వంసం..: రాష్ట్ర ప్రభుత్వ సూచనతో ఈ అభయారణ్యంలో అటవీశాఖ సంరక్షణలో పరిహార అటవీకరణ నిధి నిర్వహణ, ప్రణాళిక అథారిటీ (సీఏఎంపీఏ) ద్వారా మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టింది. ఎర్రచందనం, వేప, తెల్లమద్ది తదితర మొక్కలను ఇటీవల నాటించారు. భూముల విషయమై వివాదం జరుగుతున్న నేపథ్యంలో తాజాగా సోమ, మంగళవారాల్లో ఈ అటవీ భూముల్లో నాటిన నాలుగు ఎకరాల్లోని మొక్కలను 70 నుంచి 80 మంది సమూహంగా వచ్చి ధ్వంసం చేసినట్లు అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. మొక్కల తొలగింపుతో పాటు ఉద్యోగులను బెదిరింపులకు గురిచేయడంపై అటవీశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. పెద్దలైన జనసమూహం వెనుక ఉండి నడిపించిన అదృశ్య శక్తులు ఎవరన్న విషయమై చర్చ కొనసాగుతోంది.

అటవీశాఖ భూముల్లో మొక్కలు తొలగిస్తున్న జనసమూహం

EENADU Classifieds

EDUCATION
LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ✆ 93812 87629.

MARRIAGE SERVICES
Reddy Boy, B.Tech (M) 7.2 LPA, 32 Yrs, Bharani, Wheatish, Employed in Chennai, Propertied wants Graduate Girl of Non-IT, Unemployed, Middle Class, Telugu Speaking Reddy/ Naidu (Second Marriage with Genuine Background is Acceptable). Ct- BCB. Reddy. ✆ 9444391787.

REAL ESTATE
PLOT FOR SALE
GENERAL
చంద్రగిరి-తిరుపతిలో అంతర్భాగంగా గ్రేటర్ తిరుపతిలో కలవబోతున్న చంద్రగిరి టౌన్‌లో ఒకవైపు కాలేజ్ మరొకవైపు అమ్మవారి టెంపుల్‌కి దగ్గరలో 100 అడుగుల రోడ్డుకు TUDA అప్రూవల్స్ లేఅవుట్ నందు వెంటనే హౌస్, అపార్ట్‌మెంట్ కట్టుకునే PLOTS అమ్మబడును. 9505502346.

JOBS
Wanted Male Counselors as Admin Staff Qualification any Degree, Age Limit: 25 to 45 years (Must be Married) having experience in Educational organisations will be preferable. Salary upto: 18,000/-. Working Location. Master Minds College, Tirupati. Contact: 89781 80843.

శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ తిరుపతి & అనంతపురం జిల్లాల్లో ఫీల్డ్ నందు Filed Technician - ITI Electrician/ Elec Mechanics/ Electr & Welder కావలెను. Q: 2 వీలర్, డ్రైవింగ్ లైసెన్స్, జీతం, TA, DA, PF, ESI & Bonus, career@shreejamilk.com. ✆ 91542 82113.

SECURITY GUARDS
కుప్పంలోని మా సంస్థ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. 8 గం|| డ్యూటీ 11500 జీతం+ ESI+ PF ✆72879 17477, 91829 64173.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తిరుపతి

•తిరుపతి •చంద్రగిరి

బ్యానర్ ఏర్పాటుపై వివాదం

తిరుపతి(బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: స్థానిక టౌన్‌క్లబ్ గోడలపై చూపరులను ఆకర్షించేలా ఏడుకొండల పెయింటింగ్ వేశారు. ఇందులో శ్రీవేంకటేశ్వరస్వామి, గరుత్మంతుడి చిత్రాలున్నాయి. ఈ పెయింటింగ్ పైన ఏర్పాటు చేసిన ప్రచార బ్యానర్‌లో ఓ సినీ హీరో కాళ్లకు పాదరక్షలు ధరించి.. కాలు మోపినట్లు ఉండటాన్ని భక్తులు తప్పుపడుతున్నారు. వెంటనే బ్యానర్ తొలగించాలని శ్రీవారి భక్తులు కోరుతున్నారు.

ముగిసిన క్రీడా పోటీలు

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: తిరుపతి వేదికగా ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న క్రీడా పోటీలు మంగళవారం ముగిశాయి. గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ ద్వారకనాథరెడ్డి బహుమతులు అందజేశారు.

ఛత్తీస్‌గఢ్ బృందం పర్యటన

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: మిట్టకండ్రిగ, కుప్పం బాదూరు, గంగిరెడ్డిపల్లి, కమ్మకండ్రిగ గ్రామ పంచాయతీల్లో జరిగిన వీబీ-జీరామ్‌జీ పనులను ఛత్తీస్‌గఢ్ ఈజీఎస్ బృందం సభ్యులు మంగళవారం పరిశీలించారు. పీడీ శ్రీనివాసప్రసాద్, చంద్రగిరి ఏపీడీ రెడ్డెప్ప పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

తిరుపతి(గ్రామీణం), న్యూస్‌టుడే: గాంధీపురం పంచాయతీ ధనలక్ష్మీనగర్ 7వ క్రాస్‌లో వీధి దీపాలు వెలగడం లేదు. సాయంత్రం అయితే స్థానికులు రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడుతున్నారు. **-రాజు, స్థానికుడు**

సమాధానం: ఇటీవలే పంచాయతీలో పలు వీధుల్లో దీపాలు ఏర్పాటు చేశాం. పరిశీలించి దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. **- లతశ్రీ, పంచాయతీ కార్యదర్శి**

తాగునీటి పైపుల ఏర్పాటు

స్పందనకు వందనం

చంద్రగిరి, న్యూస్‌టుడే: తొండవాడ పంచాయతీ అరుణకాలనీలో వాహనాల తాకిడికి విరిగిన పైపులను తొలగించి కొత్తవి అమర్చారు. సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో వచ్చిన వార్తకు పంచాయతీ కార్యదర్శి నాగరాజు స్పందించారు. ● విద్యుత్తుశాఖ సిబ్బంది స్తంభాన్ని బాగు చేసి సరఫరా పునరుద్ధరించారు.

అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు

పీవీ సింధు దంపతులు తదితరులు

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతీ అమ్మవారిని మంగళవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జస్టిస్ అరవింద్‌కుమార్, సింగపూర్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రమేష్ కన్నన్, ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు, సినీనటుడు రిషబ్‌శెట్టి కుటుంబ సభ్యులతో వేర్వేరుగా దర్శించుకున్నారు. వీరికి ఆలయం వద్ద డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, ప్రసాద్ తదితరులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

తిరుమలలో సింగపూర్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి దర్శనార్థం సింగపూర్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కన్నన్ రమేష్ మంగళవారం తిరుమలకు చేరుకున్నారు. సాయంత్రం శ్రీపద్మావతి అతిథిగృహం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి తితిదే ఓఎస్డీ సత్రేనాయక్ స్వాగతం పలికి బస ఏర్పాట్లు చేశారు. న్యాయమూర్తి సోమవారం ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు.

శ్రీవారి సేవలో తెలంగాణ మంత్రి వివేక్ వెంకటస్వామి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని మంగళవారం ఉదయం తెలంగాణ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణ దర్శించుకున్నారు.

విద్యార్థుల ప్రతిభకు సత్కారం

విద్యార్థులను సత్కరిస్తున్న కూటమి నాయకులు, అధికారులు

చంద్రగిరి, న్యూస్‌టుడే: జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఏపీఎస్పీడీసీఎల్ నిర్వహించిన ఎనర్జీ ఎగ్జిబిషన్‌లో తొండవాడ ప్రాథమిక పాఠశాల ఐదో తరగతికి చెందిన విద్యార్థినులు ప్రతిభ, కె.లాస్యప్రియ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారు. మంగళవారం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో విద్యార్థినులను ఘనంగా సత్కరించారు. తెదేపా నాయకుడు మోహన్‌రెడ్డి, ఎంఈవోలు లలితకుమారి, భాస్కర్‌బాబు, నాయకులు ఉమాపతిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సుబ్రహ్మణ్యంయాదవ్ పాల్గొన్నారు.

మత్తులో నడిపితే.. జైలులో తేలుడే

తనిఖీ చేస్తున్న అధికారులు

అధిక శాతం రోడ్డు ప్రమాదాలు మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల సంభవిస్తున్నాయి. మద్యం మత్తులో ముందున్న వాహనాలు, డివైడర్లు, చెట్లను ఢీకొనడం.. అదుపు తప్పి బోల్తా పడటంతో ప్రమాదాల జరుగుతున్నాయి. మృతుల్లో 15-40 ఏళ్ల లోపు వారు ఎక్కువగా ఉంటున్నారు. 60 శాతం మరణాలు మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల జరుగుతున్నాయి. విజుబుల్ పోలీసింగ్, దాడులు చేస్తున్నా ఈ తరహా ప్రమాదాల సంఖ్య పెరుగుతూనే ఉంది. దీంతో జిల్లా పోలీసు శాఖ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పేరుతో కొరఢా ఝులిపుతోంది. తాగి బండెక్కి దొరికితే.. కోర్టుకు పంపి రూ.పది వేలు జరిమానా పడేలా చేస్తున్నారు. తరచూ పట్టుబడ్డా.. తీవ్రంగా తాగి నడిపినట్లు న్యాయమూర్తి భావిస్తే జైలు శిక్ష విధిస్తున్నారు. **న్యూస్‌టుడే, తిరుపతి(నేరవిభాగం)**

ప్రతి స్టేషన్ పరిధిలో

మద్యం తాగి వాహనం నడిపే వారిని నిర్ధారించుకుని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తున్నారు. ఇటీవల జిల్లాకు అందిన బ్రీత్ అన్‌లైజర్లను ప్రతి స్టేషన్‌కు ఇచ్చారు. రాత్రి విధుల్లో ఉన్న పోలీసులు మందు తాగి వాహనం నడిపే వారిని తనిఖీ చేసి చర్యలు తీసుకుంటున్నారు. కేసు నమోదు చేసి మరుసటి రోజు కోర్టులో న్యాయమూర్తి ముందు నిలబెడుతున్నారు. మొదటి తప్పిదం అయితే రూ.పది వేలు జరిమానా విధిస్తున్నారు. అతిగా మద్యం తాగి వాహనం నడిపినట్లు రీడింగ్ పేర్కొన్నా.. తరచూ తాగి వాహనం ఎక్కినట్లు తెలుసుకున్నా 2 నుంచి 7 రోజుల వరకు జైలు శిక్ష విధిస్తున్నారు.

మెదడుపై ప్రభావం

మద్యం తాగి వాహనం నడిపితే మెదడుపై నేరుగా ప్రభావం చూపుతోంది. వాహనంపై పట్టు తప్పుతారు. కళ్లు బైర్లు కమ్మడం వల్ల ముందు ఏమి ఉందో సరిగ్గా గుర్తించలేరు. మనుషులు, వాహనాలను ఢీకొడతారు. ముఖ్యంగా యువకులు మత్తులో అతి వేగంగా వెళుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. తిరుపతి గరుడ వారధిపై డివైడర్లను ఢీకొని మృతి చెందిన ఘటనలు ఉన్నాయి.

డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు

వివరాలు	2024	2025 (ఆగస్టు వరకు)
డ్రంక్ అండ్ డ్రైవ్	1080	4,250
బహిరంగంగా తాగడం	21,883	18,755
జైలు శిక్ష	-	110

ఉద్యోగ నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: విద్యార్థినులు ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఎస్వీయూ ఎంప్లాయ్‌మెంట్ బ్యూరో డిప్యూటీ చీఫ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో రోటరీ క్లబ్, కెరీర్ గైడెన్స్, వొకేషనల్ సర్వీసెస్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థినులకు కెరీర్ స్ట్రాటజీస్ అంశంపై కార్యశాల నిర్వహించారు.

రచనా శైలి అలవరచుకోవాలి

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: పరిశోధక విద్యార్థినులు రచనా శైలి అలవరచుకోవాలని అమెరికాకు చెందిన ఇంగ్లిష్ లాంగ్వేజ్ ఫెలో ఏంజెలా సూసన్‌బకులా పేర్కొన్నారు. శ్రీపద్మావతి మహిళా వర్సిటీ ఆంగ్ల విభాగం, సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం పరిశోధక విద్యార్థినులకు పరిశోధనా రచనలపై కార్యశాల నిర్వహించారు. ఆంగ్ల విభాగం ఆచార్యులు హరిపద్మారాణి, పరిశోధక విద్యార్థినులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ముందస్తు క్రిస్మస్

తిరుపతి(కలెక్టరేట్), న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలను మంగళవారం నిర్వహించారు. జిల్లాలోని 175 దళిత గ్రామాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అనేక అభివృద్ధి పనులు చేసినట్లు కలెక్టర్ వెంకటేశ్వర్ వివరించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మైనార్టీల అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ కలెక్టర్ సందీప్ రఘువాన్షీ, మైనార్టీ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

సీఎం ప్రసంగం వీక్షించిన విద్యార్థులు

తిరుపతి(ఎస్వీయూ), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు క్వాంటమ్ సాంకేతికత కోర్సులో చేరిన విద్యార్థులనుద్దేశించి మంగళవారం వర్చువల్‌గా ప్రసంగించారు. ఎస్వీయూలో 450 మంది విద్యార్థులు సీఎం ప్రసంగాన్ని విన్నారు. వీసీ నరసింగరావు, ఆచార్యులు పాల్గొన్నారు.

బహుమతి అందుకుంటున్న విద్యార్థినులు

యువజనోత్సవాల్లో విద్యార్థినుల సత్తా

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: ఈ నెల 19 నుంచి 23 వరకు చెన్నైలోని హిందుస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ వర్సిటీలో జరిగిన 39వ అంతర్ వర్సిటీ యువజనోత్సవాల్లో శ్రీపద్మావతి మహిళా వర్సిటీ విద్యార్థినులు ప్రతిభ చాటారు. సాంస్కృతిక, నాటక, లలిత కళా విభాగాల్లో 9 బహుమతులు సాధించినట్లు వర్సిటీ అధ్యాపకురాలు శైలేశ్వరి మంగళవారం తెలిపారు. వన్‌యాక్ట్‌ప్లేలో తృతీయ, రంగోలిలో తృతీయ, స్కిట్, ఫోక్‌డ్యాన్స్, గ్రూప్‌సాంగ్, క్లాసికల్ డ్యాన్స్, కల్చరల్ ర్యాలీ విభాగాల్లో 5వ బహుమతి సాధించినట్లు పేర్కొన్నారు. వీరు మార్చిలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. వీసీ ఉమ, రిజిస్ట్రార్ రజని విద్యార్థినులకు అభినందనలు తెలిపారు.

హిందీ సలహా కమిటీలో చోటు

పీసీ రాయల్

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: తిరుపతికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త డాక్టర్ పీసీ రాయల్‌ను కేంద్ర ప్రభుత్వం హిందీ సలహా కమిటీలో సభ్యుడిగా నియమించింది. ఆయన గతంలో పలు కేంద్ర మంత్రిత్వ శాఖల విభాగాల్లో సభ్యుడిగా పనిచేశారు.

రైతులకు నష్ట పరిహారం పంపిణీ

బాధితుడికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే నాని

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాల్లో ఏనుగుల దాడిలో పంట నష్టపోయిన రైతులకు మంగళవారం ఎమ్మెల్యే పులివర్తి నాని ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. స్థానిక నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 43 మంది రైతులకు రూ.6.82 లక్షల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఏనుగుల దాడిలో పంటలు నష్టపోయిన రైతులకు మంజూరు చేసిన పరిహారాన్ని సైతం స్వాహా చేశారని ఆరోపించారు. కూటమి పాలనలో నియోజకవర్గంలో నష్టం వివరాలను ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన వెంటనే స్పందించి బాధితులకు పరిహారం అందించి ఆదుకున్నారన్నారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

ప్రముఖులతో ఆత్మీయ సభ

జయచంద్రారెడ్డిని సత్కరించిన సుధారెడ్డి

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ మాజీ ఛైర్మన్, వ్యాపారవేత్త సైకం జయచంద్రారెడ్డి ఆత్మీయ సభ ఘనంగా జరిగింది. ఆయన పుట్టిన రోజు పురస్కరించుకుని మంగళవారం పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సైకం జయచంద్రారెడ్డిని పలువురు సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నాని సతీమణి సుధారెడ్డి, రాష్ట్ర యాదవ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.

అలిపిరిలో అడ్డదిడ్డంగా వాహనాలు

తిరుపతి అలిపిరి సప్తగిరి తనిఖీ కేంద్రం వద్ద అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనాల కారణంగా ట్రాఫిక్ స్తంభిస్తోంది. భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ బస్సులు వెళ్లే సర్వీసు రోడ్డు వైపు కార్లు వస్తుండటంతో బస్సులు నిలిచిపోతున్న కారణంగా టోల్‌గేటు వద్ద తనిఖీ కోసం భక్తులు దూరం నుంచి కాలినడకన

తవ్వారు.. చదును మరిచారు

మంగళం పరిధిలోని తుడా క్వార్టర్స్‌కు వెళ్లే రెండో ప్రధాన మార్గాన్ని ఇటీవల తెలుగుగంగ పైపులైన్ల ఏర్పాటులో భాగంగా తవ్వేశారు. రోడ్డుకు మరోవైపు కేబుల్ ఏర్పాటు పనుల నిమిత్తం ప్రైవేటు వ్యక్తులు యంత్రాలతో తవ్వారు. రెండువైపులా పనులు పూర్తయినా మట్టి చదును పనులను సక్రమంగా చేయలేదు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. **-న్యూస్‌టుడే, తిరుపతి(మంగళం)**

కంకర తేలి.. ప్రమాదకరంగా మారి

తితిదే పరిపాలన భవనంలోని ఉద్యోగుల క్వార్టర్స్‌కు వెళ్లే గేటు వద్ద రహదారి దుస్థితి ఇది. తిరుపతి ప్రకాశం పార్కు వద్ద సప్తగిరి గంగమ్మ ఆలయానికి వెళ్లే మార్గంలోనూ రహదారి రాళ్లుతేలి ప్రమాదకరంగా మారింది. ఆర్టీసీ మార్గంలో హెడ్ పోస్టాఫీసు వద్ద వాల్ మ్యాన్‌హోల్ పైకప్పు లేదు. సంబంధిత అధికారులు పర్యవేక్షించి మరమ్మతు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. **-ఈనాడు, తిరుపతి**

గమ్యం చేరాలంటే.. బురద తొక్కాల్సిందే

దామలచెరువు నుంచి మంగళంపేటకు బురదలో వెళ్లాల్సిన పరిస్థితి. గతంలో కురిసిన వర్షాలకు దామలచెరువు రైల్వే స్టేషన్ వద్ద వంతెన కింద రహదారికి ఇరువైపులా నీరు నిలిచింది. వర్షం ఆగి పది రోజులైనా మురుగునీరు వెళ్లేందుకు మార్గం లేక బురద పేరుకుపోయింది. ఏదైనా వాహనం వస్తే పక్కకు వెళ్లే లోపు బురద పడుతోంది. అధికారులు పట్టించుకోకపోవడంతో కష్టాలు తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు. **-న్యూస్‌టుడే, పాకాల**

మురుగు నిల్వ.. దోమల వ్యాప్తి

రాయలపురం పంచాయతీలో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. వీధులకు ఇరువైపులా ఉన్న కాలువలు పూర్తిగా దెబ్బతిని మురుగు రోడ్లపైకి చేరుతోంది. దోమలు వ్యాప్తి చెందాయి. ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. గ్రామానికి తూర్పు వైపు నిర్మించిన నీటి కాల్వ అసంపూర్తిగా ఉండటంతో ప్లాస్టిక్ వ్యర్థాలు చేరి దుర్వాసన వస్తోంది. కాలువలను శుభ్రం చేయించాలని ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, చంద్రగిరి**

కోర్టు డైరీ ఆవిష్కరణ

డైరీ ఆవిష్కరిస్తున్న న్యాయవాద సంఘం నాయకులు, గుమస్తాలు

తిరుపతి(లీగల్), న్యూస్‌టుడే: తిరుపతి న్యాయవాదుల సంఘం లైబ్రరీ భవనం ఎదుట ఐఏఎల్(ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్) సంఘం నాయకులు కోర్టు డైరీ, క్యాలెండర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఐఏఎల్ రాష్ట్ర అధ్యక్షుడు చలసాని అజయ్ కుమార్ తయారుచేసి పంపిన ఐఏఎల్ కోర్టు డైరీ, క్యాలెండర్‌లను రాష్ట్ర కార్యదర్శి సీనియర్ న్యాయవాది భాస్కర్‌నాయుడు, జిల్లా కార్యదర్శి నెల్లూరు యోగానంద్ పర్యవేక్షణలో ఆవిష్కరించి న్యాయవాదులు, కోర్టు గుమస్తాలు, కక్షిదారులకు అందజేశారు.

పచ్చదనంతో సీఎంకు స్వాగతం

ఈ నెల 26న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాలతో నూతన డీపీవో ముందు వివిధ చెట్లు, ఔషధ మొక్కలు నాటి సంరక్షిస్తున్నారు. దీంతో కవాతు మైదానం నూతన కళను సంతరించుకుంది. **-ఈనాడు, తిరుపతి**

సాంకేతిక పద్ధతులతో అధిక దిగుబడి

మాట్లాడుతున్న డీసీసీబీ ఛైర్మన్ రాజశేఖర్‌రెడ్డి

తిరుపతి(గ్రామీణం), న్యూస్‌టుడే: రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని శాస్త్రవేత్తల ద్వారా అందిపుచ్చుకుని అధిక దిగుబడి సాధించాలని డీసీసీబీ ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక రాస్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం నిర్వహించారు. 130 మంది రైతులకు రూ.1.03కోట్ల రుణాన్ని అందించారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రైతులకు సన్మానం, ప్రశంసాపత్రాలు అందించారు. ప్రత్యేక ప్రతిభావంతులకు వీల్ ఛైర్లు, వృద్ధులకు చేతికర్రలు, మహిళలకు ఆటోలు పంపిణీ చేశారు. రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకటరత్నం, రాస్ కేవీకే విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు, పొదుపు సంఘాల సంచాలకులు నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

తిరుపతి(గ్రామీణం), న్యూస్‌టుడే: తిరుపతి గ్రామీణ మండలం అడపారెడ్డిపల్లికి చెందిన రైతు ప్రహ్లాదరెడ్డిని నవయుగ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో సన్మానించారు.

విజేతలతో ప్రిన్సిపల్ ప్రకాష్ బాబు, అధ్యాపకులు | బహుమతులందుకున్న వారితో ప్రిన్సిపల్ భువనేశ్వరిదేవి, అధ్యాపకులు

ప్రతిభతో రాణించి.. బహుమతి పొంది

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలని ఎస్వీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రకాష్ బాబు, శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి దేవి పేర్కొన్నారు. మంగళవారం ఈ రెండు కళాశాలల్లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఎస్వీ జూనియర్ కళాశాలలో యశ్వంత్ భాస్కర్(ప్రథమ), వేణు(ద్వితీయ), వెంకటేష్(తృతీయ), ఎస్పీడబ్ల్యూ జూనియర్ కళాశాలలో జ్ఞానశ్రీ(ప్రథమ), హీనా కౌసర్(ద్వితీయ), పూజశ్రీ(తృతీయ) స్థానాల్లో నిలిచి బహుమతులు అందుకున్నారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడే దొంగను అరెస్టు చేసినట్లు తిరుపతి తూర్పు పీఎస్ సీఐ శ్రీనివాసులు తెలిపారు. స్టేషన్ పరిధిలో జరిగే ద్విచక్ర వాహనాల దొంగతనాలపై ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టాయి. సమాచారం మేరకు పాత తిరుచానూరు రోడ్డులోని పరమేశ్వరి గుడి సమీపంలోని కంపచెట్లలో దాచి ఉంచిన ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అక్కడున్న తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లాకు చెందిన మారుముత్తు విజి(23)ని అరెస్టు చేశారు. అక్కడే ఉన్న బాలుడిని అదుపులోకి తీసుకుని హోమ్‌కు తరలించారు. పార్కింగ్‌లో ఉన్న వాహనాలు దొంగతనం చేసి విక్రయించేందుకు సిద్ధమవుతున్నట్లు నిందితుడు అంగీకరించారని తెలిపారు.

చెక్కు బౌన్స్ కేసులో నాలుగు నెలల జైలు

తిరుపతి(లీగల్), న్యూస్‌టుడే: చెక్కు బౌన్స్ కేసులో చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం బ్రాహ్మణపల్లికి చెందిన ఆటో డ్రైవర్ ఎం.సురేష్‌కు 4 నెలలు జైలుశిక్ష విధిస్తూ తిరుపతి నాల్గో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి గ్రంధి శ్రీనివాస్ మంగళవారం తీర్పు వెలువరించారు. రూ.లక్ష పరిహారం కింద చెల్లించాలని ఆదేశించారు.

విధులకు రావొద్దని ఆచార్యుడికి ఆదేశాలు

తిరుపతి(ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూలో విద్యార్థినుల ర్యాగింగ్ అంశంలో సస్పెన్షన్‌కు గురై, ఇటీవల విధుల్లోకి వచ్చిన ఆచార్య విశ్వనాథరెడ్డికి.. సోమవారం నుంచి విధులకు హాజరు కావద్దని మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో ఆయన రెండు రోజులుగా తరగతి గదులకు హాజరు కావడం లేదు.

బజరంగ్‌దళ్, స్కాలర్ గొడవ

తిరుపతి(ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూలో మంగళవారం స్కాలర్‌గా చదువుతున్న ఓ విద్యార్థి క్రిస్మస్ ముందస్తు వేడుకలను పురస్కరించుకొని శాంతాక్లాజ్ వేషధారణలో బైక్‌పై తిరుగుతుండగా బజరంగ్ దళ్ నేతలు అతన్ని అడ్డగించారు. శ్రీవేంకటేశ్వర స్వామి పేరుతో నడుస్తున్న విశ్వవిద్యాలయంలో అన్యమత వేషధారణ ధరించి ఎలా తిరుగుతున్నారంటూ ప్రశ్నించారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. పలు విద్యార్థి సంఘాల నేతలు ఆ విద్యార్థికి అండగా నిలిచారు. రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. పరిపాలన భవనం ఎదుట నిరసన తెలిపారు.

ఛాంపియన్‌గా ఎస్వీ విశ్వవిద్యాలయం

తిరుపతి(ఎస్వీయూ): చెన్నైలోని హిందూస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో జరిగిన 39వ సౌత్ ఇండియన్ యూత్ ఫెస్టివల్-2025లో శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రతిభ కనబరిచి ఫైనార్ట్స్ కేటగిరిలో ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు వీసీ నరసింగరావు, రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు అభినందనలు తెలియజేశారు.

విశిష్ట సేవా పురస్కారం

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు కేవీ చౌదరి వివిధ రంగాల్లో చేసిన సేవలకు గానూ విశిష్ట పురస్కారాన్ని గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు సోమవారం గోవా రాజభవన్‌లో అందజేశారు. ప్రజాడైరీ మాస పత్రిక 25 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా పలు రంగాల్లో ఆయన సేవలకు గానూ అవార్డుకు ఎంపికయ్యారు.





శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు

గంధోత్సవానికి ఆహ్వానం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని బి.పి.అగ్రహారంలో కొలువుదీరిన హజరత్ జుంలేషా పీర్ దర్గా ఉరుసు ఉత్సవాల్లో భాగంగా 26వ తేదీన నిర్వహించే గంధోత్సవానికి రావాలంటూ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌ను ఆహ్వానించారు. కలెక్టరేట్‌లో మంగళవారం ఆయనతో పాటు డీఆర్‌వో, టాస్క్‌ఫోర్స్ ఎస్పీలను కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. కార్యక్రమంలో దర్గా ఉరుసు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రైతులకు లబ్ధిపై అవగాహన

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మార్కెట్ కమిటీల ద్వారా రైతులకు చేయాల్సిన లబ్ధిపై చర్చ జరిగిందని శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ ఛైర్మన్ రంగినేని చెంచయ్యనాయుడు అన్నారు. కడపలో రాయలసీమ స్థాయిలో నిర్వహించిన మార్కెట్ కమిటీ ఛైర్మన్ల సమావేశానికి ఈయన హాజరయ్యారు. రైతులకు చేపట్టే ప్రయోజనాలపై సమావేశంలో వివరించినట్లు తెలిపారు.

విమానాశ్రయంలో పల్స్‌పోలియో

రేణిగుంట, న్యూస్‌టుడే: విమానాశ్రయంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని డీఎంహెచ్‌వో బాలకృష్ణనాయక్ పరిశీలించారు. ఆయన ఆధ్వర్యంలో మంగళవారం ఇక్కడ పల్స్ పోలియో శిబిరం ఏర్పాటు చేశారు.

శుభస్వీకరణ

జననం 01-07-1948 మరణం 15-12-2025

కీ॥శే॥ శ్రీమతి ఎస్. పుష్పాంజలి గారు
Retd. Teacher, A Rangampeta

కాళికాదేవి ఆలయానికి రూ.2.5లక్షల వితరణ

చెక్కును ఆలయ పెద్దలకు అందజేస్తున్న దాత ఆర్యమన్‌వర్మ తదితరులు

శ్రీకాళహస్తి గ్రామీణ(ఏర్పేడు), న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి మండలంలోని వేడాం దక్షిణ కాళికాదేవి ఆలయానికి పంజాబ్ రాష్ట్రంలోని లుథియానాకు చెందిన స్క్వేర్ కార్పొరేషన్ కంపెనీ సీఈవో ఆర్యమన్‌వర్మ రూ.2.5లక్షలు విరాళంగా అందజేశారు. మంగళవారం ఆలయ నిర్వాహకులకు దాత ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో అందించారు. విరాళం నగదును ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాల్సిందిగా ఆర్యమన్‌వర్మ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమారుడు ఆకర్షరెడ్డి, అన్షజైన్, నిపున్‌కన్నా, అభిషేక్‌గారాని పాల్గొన్నారు.

ఆలత్తూరు రహదారికి తాత్కాలిక మరమ్మతులు

పనులు పర్యవేక్షిస్తున్న గ్రామ కూటమి నాయకులు

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: ఆలత్తూరు రహదారికి గ్రామ యువత ఆధ్వర్యంలో తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టారు. శ్రీకాళహస్తి-తడ రహదారి నుంచి ఆలత్తూరు వరకు రహదారి అధ్వానంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ కూటమి నాయకుల ఆధ్వర్యంలో విజేష్, బీఎస్‌ఎన్, ఎస్‌ఐపీఎల్, సాయిబాబా, యంపెరికల్ స్టోన్ క్రషర్ల యజమానుల సహకారంతో రహదారిపై గుంతలు పూడ్చి చదును చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు ఆళ్వారు విజయ్, చంద్రమౌళి, మోహన్‌రెడ్డి, జగన్నాథం, గురునాథం, గ్రామ కమిటీ అధ్యక్షులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ధనంజయ • శ్రీనివాసరావు • జిలానీ పీరా • మనోహర్‌రెడ్డి • హేమంత్‌కుమార్

పోలీసులకు పతకాలు

రేణిగుంట, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన వారికి త్వరలో పతకాలు అందించనుంది. రేణిగుంట డివిజన్‌లోని గాజులమండ్యం హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న ధనంజయకు డీజీపీ సిల్వర్ డిస్క్ పతకం వరించగా, రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు, రేణిగుంట పట్టణ ఏఎస్సై జిలానీ పీరా, గాజులమండ్యం కానిస్టేబుల్ మనోహర్‌రెడ్డి, రేణిగుంట పట్టణ పోలీసుస్టేషన్‌కు చెందిన హేమంత్‌కుమార్‌కు బ్రాంజ్ పతకాలకు ఎంపిక చేశారు. వీరు త్వరలో డీజీపీ నుంచి ఈ పతకాలను అందుకోనున్నారు.

విద్యార్థులతో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మాధవీలత

పట్టు సాధించి.. విజేతలై నిలిచి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' సంయుక్త ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు మంగళవారం నిర్వహించారు. పాఠశాలకు చెందిన గుణశ్రీ, పూర్ణశ్రీ, మహేశ్వరి, స్వరూప ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ మాధవీలత బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ జయశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ● పట్టణంలోని శ్రీచైతన్య ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాల బ్రాంచి-2 ఆవరణలో క్విజ్ పోటీలు జరిగాయి. సుదీప్, సస్యరెడ్డి, డింపుల్‌సాయి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. పాఠశాల ప్రిన్సిపల్ రూపాదేవి బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఉపాధ్యాయులు శ్రీహరి, కృష్ణవేణి పాల్గొన్నారు.

విద్యార్థులతో శ్రీచైతన్య ఇంగ్లిషు మీడియం పాఠశాల ప్రిన్సిపల్ రూపాదేవి

రైల్వే మట్టి.. వెంచర్‌కు తరలించి

చోద్యం చూస్తున్న అధికారులు

తవ్వుతున్న దృశ్యం

రేణిగుంట, న్యూస్‌టుడే: రైల్వే పనులకు తవ్విన మట్టిని ప్రైవేటు వెంచర్లకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. కిలోమీటర్ దూరంలో రైల్వేశాఖకు సంబంధించిన పనులు జరుగుతున్నాయి. ఇక్కడ తవ్వి తరలించే ప్రతి మూడు టిప్పర్లో రెంటిని ప్రైవేట్ వెంచర్లకు తరలిస్తున్నారు.

మధ్యవర్తుల ద్వారా తరలింపు

ఇక్కడ తీసిన మట్టిని రైల్వే పనులకు మాత్రమే వినియోగించాలి. లేనిపక్షంలో నిల్వ చేసుకోవాల్సి ఉంది. అయితే ఇక్కడ కొందరు మధ్యవర్తుల అవతార మెత్తారు. ఎక్కడ వెంచర్లు వెలుస్తున్నాయో గుర్తిస్తారు. వారికి అవసరమైన మట్టిని రైల్వే పనులు జరుగుతున్న చోటు నుంచి వెంచర్లకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. రేణిగుంట సీబీఐడీ కాలనీ సమీపంలో ఇటీవల నూతనంగా గూడ్స్ షెడ్ నిర్మాణం చేపట్టారు. ఇందుకు సంబంధించి పనులు జరుగుతున్నాయి. అయితే ఇక్కడ మట్టిని ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.

టిప్పర్ రూ.10వేలు

రేణిగుంట పంచాయతీకి చెందిన ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రం వద్ద రైల్వే శాఖ పనులు చేపట్టింది. ఇక్కడ భూమిని చదును చేయాల్సి ఉండగా సీబీఐడీ కాలనీ సమీపంలో తవ్వకాలు చేపట్టిన మట్టిని వడమాలపేట మండలంలో ప్రైవేట్ వెంచర్లకు తరలిస్తున్నారు. సుమారు టిప్పర్ రూ.10 వేల చొప్పున విక్రయిస్తున్నారు. రోజుకు 30 టిప్పర్లు తరలిస్తున్నారు. అంటే రోజుకు అటు కేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి రుసుం చెల్లించకుండా రూ.మూడు లక్షల వరకు సంపాదిస్తున్నారు. వారం రోజులుగా ఈ పనులు సాగుతున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ అంశంపై రైల్వే అధికారులను వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

తొట్టంబేడు, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని జ్ఞానాంబకండ్రిగలో విద్యుత్తు స్తంభాలకు వీధి దీపాలు వెలగడంలేదు. సాయంత్రమైతే గ్రామంలో అంధకారం నెలకొనడంతో ఇబ్బందులు పడుతున్నాం. - **హరిత**

సమాధానం: పరిశీలించి, వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. - **సురేంద్రనాథ్, ఎండీవో**

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: సమస్య: పిచ్చాటూరులోని చర్చి సమీపంలో తాగునీటి పైపులైన్ లీకేజీతో నీటి వృథా జరుగుతోంది. లీకేజీని అరికట్టాలి. - **మణి**

సమాధానం: త్వరితగతిన మరమ్మతులు చేయిస్తాం. - **మునివాసులు, ఈవో, పిచ్చాటూరు**

ఇద్దరు రైతులకు ఉత్తమ రైతు పురస్కారం

ప్రశంసా పత్రం అందుకుంటున్న రైతులు చంగల్‌రాయుడు, జయచంద్ర

రేణిగుంట: రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల సలహాలు, సూచనలతో వ్యవసాయంలో ప్రతిభ చాటి ఆదర్శంగా నిలిచిన రైతులకు రాస్ సంస్థ 'ఉత్తమ రైతు పురస్కారం' అందజేసి సన్మానించింది. మంగళవారం తిరుపతిలోని రాస్ ప్రధాన కార్యాలయంలో 'కిసాన్ సమ్మాన్ దివస్' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రేణిగుంట మండలంలోని గుత్తివారిపల్లెకు చెందిన చంగల్‌రాయుడు పట్టుపురుగుల పెంపకం, మల్బరీ సాగులో విశేష ప్రతిభ కనబరిచినందుకు ఈ పురస్కారాన్ని అందజేశారు. గొల్లపల్లికి చెందిన రైతు జయచంద్ర సంపంగి 'ఆత్మ' ప్రాజెక్టు రకం సాగు, విస్తరణ తదితర అంశాల్లో రాణించడంతో ఈ పురస్కారాన్ని అందజేశారు. డీసీసీబీ ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి, రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం చేతుల మీదుగా రైతులకు ఈ పురస్కారాలను అందజేశారు. రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు, శాస్త్రవేత్తలు, రాస్ పొదుపు సంఘాల డైరెక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

అమృత్ సరోవర్‌ను సందర్శించిన బృందం

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని బందారుపల్లిలో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన అమృత్ సరోవర్‌ను ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన బృందం సందర్శించింది. మంగళవారం గ్రామంలో పర్యటించిన ప్రత్యేక సభ్యుల బృందం ఇక్కడి ఉపాధి హామీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు, సీసీ రోడ్లను పరిశీలించింది. అధికారులను అడిగి వివరాలను తెలుసుకున్నారు.

రాష్ట్ర డైరెక్టర్ భాస్కరన్‌కు సన్మానం

నారాయణవనం, న్యూస్‌టుడే: రాష్ట్ర మొదలియార్ సంఘం డైరెక్టర్ భాస్కరన్‌ను జడ్పీటీసీ సభ్యుడు కోనేటి సుమన్‌కుమార్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. తెదేపా కోసం అంకిత భావంతో కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పదవులు తప్పక వరిస్తాయని పేర్కొన్నారు.

నాణ్యమైన విద్యుత్తు అందించడమే లక్ష్యం

విద్యుత్తు సమస్యలను పరిష్కరిస్తున్న ఏఈ వంశీకృష్ణారెడ్డి

ఏర్పేడు, న్యూస్‌టుడే: నిరంతరం విద్యుత్తు సిబ్బంది అందుబాటులో ఉండి నాణ్యమైన విద్యుత్తు అందించడమే సంస్థ లక్ష్యమని ఆశాఖ ఏఈ వంశీకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పెనగలంలో మంగళవారం 'కరెంటోళ్ల జన బాట' కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. సిబ్బందితో కలిసి ఇంటింటా తిరిగి విద్యుత్తు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో విద్యుత్తు కనెక్షన్, విద్యుత్తు భద్రత, ప్రమాదాల నివారణ చర్యలపై క్షుణ్ణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించామన్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. తొట్టంబేడు మండలంలోని కారాకొల్లులో విద్యుత్తుశాఖ ఏఈ బాలాజీ పాల్గొని విద్యుత్తు సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకుని పరిష్కరించారు.

భారీ వాహనాలతో రోడ్డు ధ్వంసం.. సత్యవేడు: క్వారీ యజమానులు నిబంధనలు అతిక్రమించడంతో భారీ వాహనాలు, టిప్పర్లు పరిమితికి మించి అధిక లోడ్ కారణంగా రోడ్లు ధ్వంసం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దాసరి జనార్దన్, కార్యదర్శి రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. కన్నావరం, జడేరి, అల్లపురం, చమర్తికండ్రిగ, రాజగోపాలపురం కేడీపీపురంలోని పెండం ఊరు నుంచి పిచ్చాటూరు వరకు రోడ్డు అధ్వానంగా మారాయన్నారు.

భాజపా యువమోర్చా మండల అధ్యక్షుడిగా శ్రీకాంత్.. రేణిగుంట: భాజపాను క్షేత్ర స్థాయి నుంచి బలోపేతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ తెలిపారు. రేణిగుంటకు చెందిన శ్రీకాంత్‌ను మండల యువమోర్చా అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా రేణిగుంటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం పలువురు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తేజావతి, కిసాన్ మోర్చా నాయకుడు చంద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తక్కువ పెట్టుబడి.. అధిక దిగుబడి.. వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించడంతో తక్కువ వ్యయంతో అధిక దిగుబడి సాధించవచ్చని ఏడీ సుబ్రహ్మణ్యం తెలిపారు. మండలంలోని సంతవేలూరు, సాతంబేడులో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా నూతన సాగు యాజమాన్యపద్ధతులను గురించి అవగాహన కల్పించారు. అనంతరం రైతు సేవా కేంద్రంలో యూరియా నిల్వలను తనిఖీ చేశారు. ఏవో ప్రవీణ, విస్తరణాధికారి ప్రవీణ్, భరత్ పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవం.. వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: దేశానికి వెన్నెముక అయిన రైతు లేనిదే ఆహారం దొరకదు. మానవ మనుగడే అసాధ్యమని వ్యవసాయ సహాయకులు అంజయ్య తెలిపారు. స్థానిక వరదయ్యపాళెం రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం కార్యాలయంలో ఛైర్మన్ నీలావతి అధ్యక్షతన మంగళవారం జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆధునిక వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. మాజీ సర్పంచి చిన్నా, సంఘ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో శ్రీలంక దేశీయులు.. శ్రీకాళహస్తి: వాయులింగేశ్వరుని దర్శనార్థం శ్రీలంక దేశీయులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. 68 మంది భక్తులతో కూడిన బృందం మంగళవారం రాత్రి ఆలయం మూత వేసే సమయంలో శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. ఆలయ ప్రత్యేక ఆహ్వానితులు వెంకటరామానాయుడు దగ్గరుండి దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు.

తెదేపా నేతకు పరామర్శ

నాగలాపురం, న్యూస్‌టుడే: మండలంలోని ఈశ్వరపురానికి చెందిన మునిశేఖర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆయనను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మంగళవారం పరామర్శించి ఆరోగ్యపరిస్థితిని వాకబు చేశారు. తెదేపా నేతలు, కార్యకర్తలకు వైద్య సంబంధ విషయంలో తాను ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన వెంట ఏఎంసీ మాజీ ఛైర్మన్ జగన్నాథనాయుడు ఉన్నారు.

ఎన్నాళ్లే కష్టాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: వ్యక్తిగత స్వార్థంలో వైకాపా పెట్టిన కేసులపై వాయిదాలకు న్యాయస్థానం చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందని తెదేపా నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్దేశపూర్వకంగా నమోదు చేసిన కేసుల విషయమై తెదేపా నియోజకవర్గ నేతలు మంగళవారం తిరుపతి ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానానికి హాజరయ్యారు. కక్షపూరితంగా పెట్టిన కేసుల నుంచి ఎప్పుడు విముక్తి లభిస్తుందోనని ఆవేదనకు గురయ్యారు. తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, పలువురు నేతలు హాజరయ్యారు.

అధికారులు ఎలాగూ చేయించరు

నాగలాపురం, న్యూస్‌టుడే: నాగలాపురం బజారు వీధిలో రహదారి గుంతలమయంగా ఉన్నా కనీస మరమ్మతులపట్ల ర.భ. అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారు. స్థానిక వైద్యుడు దామోదరం తన శిష్యుడితో కలిసి గుంతను పూడ్చించారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

తొట్టంబేడు, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య పనులు చేస్తున్న పురపాలక సిబ్బంది కుళ్లిన గుర్తు తెలియని మృతదేహాని మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలో గుర్తించారు. పోలీసుల కథనం మేరకు.. స్థానిక బంగారమ్మ గుడి సమీపంలోని బస్‌షెల్టర్ సిబ్బంది గోనె సంచిలో కుళ్లిన మృతదేహాన్ని గుర్తించారన్నారు. మృతదేహం మహిళదా లేక పురుషుడిదా గుర్తించ లేకపోతున్నట్లు తెలిపారు. రెండో పట్టణ పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్మికుడి మృతి

క్రైం కార్నర్

రేణిగుంట: పంచాయతీలో సేకరించిన చెత్తను తరలిస్తున్న సమయంలో లారీ ట్రాక్టర్‌ను ఢీ కొనడంతో ట్రాక్టర్ నడుపుతున్న చోదకుడు కింద పడి మృతి చెందాడు. రేణిగుంట గ్రామ పంచాయతీలో ట్రాక్టర్ చోదకుడిగా జీవనం సాగిస్తున్న చిన్నయ్య(58) మంగళవారం ఉదయం రేణిగుంట పంచాయతీలో సేకరించిన చెత్తను సహాయకుడు సుధాకర్‌తో పాటు బయలుదేరి డంప్ చేసి తిరిగి వస్తుండగా చెక్‌పోస్టు పెద్ద కూడలి సమీపంలో కడప మార్గంలో కడప-రేణిగుంటకు వస్తున్న లారీ ట్రాక్టర్‌ను ఢీ కొంది. దీంతో చిన్నయ్య కిందపడి తలకు బలమైన గాయం కావడంతో అతన్ని ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సహాయకుడు సుధాకర్ ప్రస్తుతం తిరుపతిలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. రేణిగుంట పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అయ్యప్పే కాపాడాడు..

ఉలిక్కిపడ్డ భక్తులు

గోడను ఢీ కొన్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం ఇక్కడకు చేరుకున్న అయ్యప్ప భక్తులు ఇంకాసేపట్లో దర్శనానికి వెళ్లాల్సి ఉండగా తృటిలో పెనుప్రమాదం నుంచి బయటపడ్డారు. ప్రమాద ఘటనను చూసి ఉలిక్కిపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ప్రకాశం జిల్లా దర్శి నియోజక వర్గానికి చెందిన భక్తులందరూ ప్రైవేటు బస్సులో శబరిమలను దర్శించుకుని దారిలో పుణ్యక్షేత్రాలు సందర్శించుకుంటూ మంగళవారం శ్రీకాళహస్తికి చేరుకున్నారు. సువర్ణముఖి నది దాటుకుని పట్టణంలోకి ప్రవేశించే సమయంలో భక్తకన్నప్ప వంతెనపై కారును తప్పించబోయిన వాహన చోదకుడు బస్సును పక్కకు తిప్పేందుకు ప్రయత్నించాడు. ఇంతలో బ్రేక్ ఫెయిల్ కావడంతో బస్సు వంతెన గోడను ఢీ కొంది. కాస్తంత ముందుకెళ్లి ఉంటే బస్సు నదిలో పడిపోయి ఉండేది. నదిలో అనేక వాహనాలను పార్కింగ్ చేసి ఉన్నారు. అంతేకాకుండా ఎప్పుడూ రద్దీగా ఉన్న ఈ ప్రదేశంలో ప్రమాదం జరిగిన సమయంలో ఎవ్వరూ లేక పోవడంతో ప్రాణ నష్టం తప్పింది. ఈ ఘటనలో అయ్యప్ప తమను కాపాడాలంటూ పలువురు భక్తులు భావోద్వేగానికి గురయ్యారు. ఈ ఘటనపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ముక్కంటి ఆలయానికి నష్ట పరిహారాన్ని చెల్లింపు చేయడంతో బస్సును వదలిపెట్టినట్లు పట్టణ సీఐ ప్రకాష్‌కుమార్ తెలిపారు.

మద్యంతాగి వాహనం నడిపిన డ్రైవరుకు జైలు

వరదయ్యపాళెం: మద్యంతాగి లారీ నడిపిన డ్రైవరుకు సత్యవేడు న్యాయమూర్తి రెండు రోజుల జైలుశిక్ష, రూ.12 వేల జరిమానా విధించినట్లు ఎస్సై మల్లికార్జున్ తెలిపారు. శ్రీకాళహస్తి-తడ రహదారి మార్గంలో సోమవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా మద్యం మత్తులో లారీ నడుపుతున్న సెల్వరాజ్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మంగళవారం సత్యవేడు కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఈ మేరకు తీర్పు ఇచ్చినట్లు తెలిపారు.

గంజాయి స్మగ్లర్‌పై పీడీ యాక్ట్

తిరుపతి(నేర విభాగం) : గంజాయి అక్రమ తరలింపు, విక్రయాలు సాగిస్తున్న ఏర్పేడు మండలం మన్నసముద్రం గ్రామానికి చెందిన కొండా ముని భరణిపై పీడీ యాక్ట్ నమోదు చేశారు. జిల్లాలోని సెబ్, అలిపిరి, ఏర్పేడు పోలీసు స్టేషన్లో పరిధిలో నిందితుడిపై ఐదు కేసులు నమోదు చేశారు. అదే సమయంలో 54 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇతను ముందస్తు నిర్బంధంలో ఉంచాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం గుర్తించి చర్యలు చేపట్టింది.

మానసిక ప్రశాంతతకు ధ్యానం ఒక్కటే మార్గం

నారాయణవనం : మానసిక ప్రశాంతతకు, ఏకాగ్రతను సాధించడానికి 'ధ్యానం' ఒక్కటే మార్గమని ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ డి.నాగరాజు తెలిపారు. మంగళవారం నారాయణవనం బాలుర ఉన్నత పాఠశాలలో ధ్యాన విద్యార్థి ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు సులోచన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టిమయం.. ప్రదక్షిణ మార్గం

శ్రీకాళహస్తీశ్వరాలయం తరపున వచ్చే నెల 16వ తేదీన కైలాసగిరి ప్రదక్షిణ మహోత్సవం జరగనుంది. అయితే రాజీవ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో ప్రదక్షిణ మార్గం ఆనుకుని పైప్‌లైన్ల ఏర్పాట్ల పనుల నిమిత్తం గుంతలు తీశారు. పనులు పూర్తయినా మట్టి కుప్పలు అలాగే రోడ్డుపై ఉండి పోయాయి. అంతేకాకుండా ఒక వైపున రోడ్డు మట్టి నిల్వలతో అధ్వానంగా మారింది. గిరిప్రదక్షిణ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా మట్టి నిల్వలు తొలగించడంతో పాటు రోడ్లను శుభ్రం చేయించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది. - **న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

PUBLIC NOTICE

This is to inform the general public that the Corporation (A.P.S.F.C) sanctioned A Term Loan of **Rs.710.00 Lakhs** (Rupees Seven Hundred and Ten Lakhs Only) to **M/s.Stabilitas Innovative Chemicals Pvt.Ltd.,** a Private Limited Company, represented by its Managing Director Sri M. Kalyana Sundaram Venkatesh, unit located at Plot Nos 8-16 and 8-26, Sy.Nos.70Part and 73 Part, Attivaram Village, Industrial Park APIIC, Ozili Mandal, Tirupati District. The Corporation is calling for objections in respect of below mentioned properties being offered to the Corporation as Collateral Security for the above loan.

Description of Collateral Security Properties:

Item No.1: Freehold Interest in Plot No.8 admeasuring 151.58 Sq.yards in Sy.Nos.93/4,93/6,94/13 and 94/14 and is **bounded by North:** 40 feet wide Layout road; **South:** Layout compound wall; **East:** Site in plot No.9; **West:** Site in Plot No.8A;

Item No.2: Freehold Interest in Plot No.15 admeasuring 150.16 Sq.yards in Sy.Nos.92/1A, 92/1B, 92/1C, 93/10,93/11,93/12&93/13 and is **bounded by : North :** Site in Plot No.14; **South :** Layout compound wall; **East :** 33 feet wide layout road; **West :** Layout compound wall;

Item No.3 : Freehold Interest in Plot Nos.27 and 28 admeasuring 330.00 Sq.yards in Sy.Nos.91/8, 91/9A, 91/9B, 91/9C, 92/5,92/6A, 92/6B, 92/6C and 92/13 and is **bounded by North :** Site in Plot No.29; **South :** Site in Plot No.26; **East :** Site in Plot Nos.31 and 32; **West :** 33 feet wide layout road;

Item No.4: Freehold Interest in Plot No.49 admeasuring 172.33 Sq.yards in Sy.Nos.92/7, 92/8, 92/8B, 92/9, 92/10, 92/11C, 92/12A, 92/12B and 92/12C and is **bounded by : North :** Site in Plot No.50; **South :** 40 feet wide layout road; **East :** Site in Plot No.48; **West :** 33 feet wide layout road;

Item No.1 to 4 plots are located at "Amaravathi Tech Homes Layout" (Amaravathi Highway Township), Nacchaneri Village, Krishnapalli Survey Group, Yerpedu Mandal, Tirupati District. These plots belongs to Smt.R.C.Reddi Rani, W/o.Sri G.V.Pradheep Kumar, resident of Door No.853-B, Bhavani Nagar, Tirupati Town, Tirupati District and she acquired them by virtue of registered partition deed document No.766/2019, dated 08.02.2019 with Sub Registrar Office, Tirupati Rural. Now she is depositing the said document together with its link documents by way of memorandum of deposit of title deed by offering the above properties as collateral security to the Corporation in consideration of the aforesaid Term Loan of Rs.710.00 Lakhs sanctioned to M/s. Stabilitas Innovative Chemicals Pvt.Ltd.

If any person / any institution having any right, title, claim or objections over the above properties, they may contact the undersigned with written representation along with the documentary evidence within seven days, failing which the Corporation will proceed further. We further inform that no body shall enter into any kind of agreement of sale for the above property during the subsistence of the loan sanctioned by this Corporation.

Date : 23-12-2025, **Sd/- Senior Branch Manager, A.P.State Financial Corporat**
Place: Nellore Plot No.B12A,GNT Road,Nellore,S.P.S.R.Nellore District

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda **బ్యాంక్ ఆఫ్ బరోడా**
నంద్యాల బ్రాంచ్
బస్టాండ్ రోడ్,MSR కాంప్లెక్స్, నంద్యాల-518501, మొబైల్ : 91542 85321

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి/ల కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువుకునే అనుబంధం 4 ప్రకారం)

ఇందుమూలముగా, బ్యాంక్ ఆఫ్ బరోడా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 యొక్క 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 3తో చదివే సదరు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో పేర్కొన్న బకాయి **రూ.64,66,483/- (అక్షరాలా అరవై నాలుగు లక్షల అరవై ఆరు వేల నాలుగు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే)** ఒప్పందం ప్రకారం వడ్డీ రేటుతో అదనపు వడ్డీ మరియు దానిపై ఇతర ఛార్జీలు, అలాగే ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు వ్యయములు.కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ ప్లస్ కాస్ట్స్, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా

ఋణగ్రహీతలు : 1) శ్రీమతి పోలెం ప్రియాంక, నివాస చిరునామాలు 1) డోర్ నెం.331, క్రాంతినగర్, నంద్యాల - 518501, 2) డోర్ నెం.301, క్రాంతినగర్, నంద్యాల - 518501, 3) డోర్ నెం.3-6, సిఆర్ పట్టెడ, రేణిగుంట, గాజులమండ్యం, చిత్తూరు - 517520, 4) ప్రియాంక ప్లాస్టిక్స్, సర్వే నెం 236, ఏసునాథపురం, ఆళ్ళగడ్డ - 518543

వార్లను కోరుతూ తేది.**12-08-2025** న డిమాండ్ నోటీసు జారీచేసినారు.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ముఖ్యంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని చట్టము నందలి రూల్ 8 తో చదివే సదరు సెక్షన్ 13 సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.20-12-2025 న స్వాధీనం** చేసుకున్నారు.

ముఖ్యంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైననూ **రూ.71,39,855/- (అక్షరాలా డెబ్బై ఒక్క లక్ష ముప్పై తొమ్మిది వేల ఎనిమిది వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే) తేది.13.12.2025 నాటికి,** ఒప్పందం ప్రకారం వడ్డీ రేటు ప్లస్ కాస్ట్స్, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు:

నివాస ఇల్లు నంద్యాల జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ మరియు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల మున్సిపల్ పరిధిలో, నూనెపల్లె హేమ్లెట్, రైతు నగరం గ్రామ పొలాలు, రైతునగరం గ్రామ పంచాయితీ, అద్వైతం విల్లాస్ (కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ,L.P. No.16/2021/1017/KUDA/DPMS ద్వారా ఆమోదించబడినవి) ప్లాట్ నెం.75, సర్వే నెం.3బి/2సి,4/1,4/2, విస్తీర్ణం - ఎకరాలు, సెంట్లు, లింకులు పైరి ఎకరా.0.03 సెంట్లు.181 లింకులు, ప్లాట్ విస్తీర్ణం- చదరపు గజాలలో : 154 చ॥గ॥లు.

హద్దులు: తూర్పు: అద్వైతం విల్లాలలో ప్లాట్ నెం.70, **పడమర:** ప్రవేశం మరియు నిష్క్రమణ కోసం 40 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** అద్వైతం విల్లాలలో ప్లాట్ నెం.76, **దక్షిణం:** అద్వైతం విల్లాలలో ప్లాట్ నెం.74.

స్థలం కొలతలు: తూర్పు-పడమర : 42 అడుగులు, ఉత్తరం-దక్షిణం : 33 అడుగులు

తేది: 20.12.2025, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda **బ్యాంక్ ఆఫ్ బరోడా**
శ్రీకాళహస్తి శాఖ
1-2109/3, శ్రీ జయరాం రావు వీధి, శ్రీకాళహస్తి.-517644

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి/ల కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువుకునే అనుబంధం 4 ప్రకారం)

ఇందుమూలముగా, బ్యాంక్ ఆఫ్ బరోడా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (2002 యొక్క 54) లోని రూల్ 3తో చదివే సదరు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో పేర్కొన్న బకాయి **తేది.13.05.2025 నాటికి రూ.3,69,024.36 పై. (అక్షరాల మూడు లక్షల అరవై తొమ్మిది వేల ఇరవై నాలుగు రూపాయల ముప్పై ఆరు పైసలు మాత్రమే)** + అదనంగా వడ్డీ మరియు ఛార్జీలు, వడ్డీ, కాంట్రాక్చువల్ రేటు ప్రకారం కాస్ట్స్, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా

ఋణగ్రహీతలు : శ్రీ ఆనంద్ కుబేరన్, తండ్రి : హెచ్.కుబేంద్రన్, డి.నెం.3/535, బజార్ వీధి, శ్రీకాళహస్తి-517644
సహ-ఋణగ్రహీత : శ్రీ కె.దామోదరం, తండ్రి : హెచ్.కుబేరన్, డి.నెం.3/535, బజారు వీధి, శ్రీకాళహస్తి-517644,
సహ-ఋణగ్రహీత : శ్రీ కె.మోహన్, తండ్రి : హెచ్.కుబేంద్రన్, డి.నెం.3/535, బజారు వీధి, శ్రీకాళహస్తి-517644
హామీదారులు : 1) శ్రీమతి యామిని ఆనంద్, భర్త : శ్రీ ఆనంద్ కుబేరన్, డి.నెం.3/535, బజారు వీధి, శ్రీకాళహస్తి -517644
2) శ్రీమతి పెనల శైలజ కుమారి, భర్త : శ్రీ కె.దామోదరన్, డి.నెం.3/535, బజారు వీధి, శ్రీకాళహస్తి-517644

వార్లను కోరుతూ **తేది.13-05-2025** న డిమాండ్ నోటీసు జారీచేసినారు.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ముఖ్యంగా ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని చట్టము నందలి రూల్ 8 తో చదివే సదరు సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.19-12-2025 న స్వాధీనం** చేసుకున్నారు.

ముఖ్యంగా ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైననూ **తేది.19.12.2025 నాటికి రూ.3,81,145.54 పై (అక్షరాల మూడు లక్షల ఎనభై ఒక్క వేల నూట నలభై ఐదు రూపాయల యాభై నాలుగు పైసలు మాత్రమే)** మరియు తిరిగి చెల్లించే వరకు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ ప్లస్ కాస్ట్స్, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

అమ్మకం దస్తావేజు నెం.27/2009, తేది.09-06-2009 ప్రకారం : చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి శ్రీకాళహస్తి సబ్ జిల్లా, శ్రీ కాళహస్తి మండలం, శ్రీకాళహస్తి టౌన్ బజారు వీధి, సర్వే నెం.227, వార్డు నెం.3, పాత డోర్ నెం.3-360, పాత అసెస్‌మెంట్ నెం.4535, క్రొత్త డోర్ నెం.3-535, క్రొత్త అసెస్‌మెంట్ నెం.101101897, క్రింద అంతస్తు, మొదటి అంతస్థు మరియు రెండవ అంతస్థులతో గల ఆర్‌సిసి టెర్రాస్ ఇల్లు.

కొలతలు : తూర్పు నుండి పడమర : 9 అడుగులు లేదా 2.74 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం : 56 1/2 అడుగులు లేదా 17.22 మీటర్లు.

మొత్తం 508 1/2 చ.అ.లు లేదా 56 1/2 చ.గ.లు లేదా 47.23 చ.మీ.లు

వీటి మధ్య 508 1/2 చ.అ.లు లేదా 56 1/2 చ.గ.లు లేదా 47.23 చ.గ.లు వీటి మధ్య 508 1/2 చ.అ.లలో నిర్మించిన జి+2 తో గల ఆర్‌సిసి టెర్రాస్ ఇల్లు, తలుపులు, ద్వారబంధములు, కరెంట్ సర్వీస్ నెం.6375, 6401, 25817 మరియు 25188 మరియు వాటర్ ట్యాప్ కనెక్షన్ నెం.1944, బోరు, బోరు మోటరు మొదలగునవాటితో సహా కలదు.

హద్దులు : తూర్పు : భూపతి గారికి చెందిన ఇల్లు, **దక్షిణం :** బజారు వీధి, **పడమర :** ఓరుగంటి చెంగయ్య శ్రేష్ఠి చౌల్ట్రీ, **ఉత్తరం :** హెచ్.బాబు గారికి చెందిన ఇల్లు.

తేది: 19.12.2025, ప్రదేశం : శ్రీకాళహస్తి సం/-అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

(c) eenadu

గూడూరు
•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వాలని వినతి

నాయుడుపేట, సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ అమరావతిలోని సచివాలయంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యంలు సీఎం చంద్రబాబును కలిసి వినతి పత్రాలు అందజేశారు. తడ మండలంలో వాటంబేడు డ్రెయిన్ నిర్మాణం, అటకానితిప్ప నుంచి పేర్నాడు వరకు రహదారి, చెంగాళమ్మ ఆలయ సమీపంలో కాళంగి నదిపై బ్రిడ్జి నిర్మాణం, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

సీఎంతో చర్చిస్తున్న ఎమ్మెల్యే

యంత్రాలతో తొలగిస్తున్న అధికారులు

అనుమతులు లేని కట్టడాల తొలగింపు

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలో పురపాలిక అనుమతి లేకుండా నిర్మించిన కట్టడాలను తొలగించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. మంగళవారం మన్నారుపోలూరు, సూళ్లూరుపేటలో పలుచోట్ల నిర్మాణాలు తొలగించారు. పట్టణ పరిధిలో మొత్తం 130 అక్రమ నిర్మాణాలు ఉన్నాయని వీటికి బీపీఎస్ అనుమతులు తీసుకోకపోతే తొలగిస్తామని టీపీవో బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామకృష్ణ

రూ.3 కోట్లతో గృహాలు

వెంకటగిరి, న్యూస్‌టుడే: శ్రీనివాసన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎస్సీలకు రూ.3 కోట్లు వెచ్చించి గృహ నిర్మాణాలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే రామకృష్ణ అన్నారు. మంగళవారం గంధ్యసముద్రం ఎస్సీ కాలనీలో నిర్మాణాలను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్కొక్క గృహ నిర్మాణానికి రూ. 11.50 లక్షలు ఖర్చు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో 25 మందికి నూతన గృహాలు నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. శివారెడ్డి, బాబు, ప్రసాద్, కోటి, ట్రస్ట్ ప్రతినిధి జైసింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

బీదకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

బీదను కలిసిన ఎమ్మెల్యే

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: నెల్లూరు లోక్‌సభ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్సీ బీద రవిచంద్రను ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. నెల్లూరులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీల్‌కుమార్ పాల్గొన్నారు. **నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే:** నెల్లూరు తెదేపా పార్లమెంటు అధ్యక్షుడు బీద రవిచంద్ర యాదవ్‌ను మంగళవారం నాయుడుపేట తెదేపా, యాదవ సంఘం నాయకులు కలిసి సన్మానించారు. తెదేపా పట్టణాధ్యక్షుడు కందల కృష్ణారెడ్డి, పేరంశెట్టి శ్రీరామ్‌ప్రసాద్, అత్తికాయల సుబ్రహ్మణ్యం, నాయకులు పాల్గొన్నారు.

కలవకూరులో అసైన్డ్ భూముల సర్వే

పెళ్లకూరు, న్యూస్‌టుడే: కలవకూరు రెవెన్యూలో సర్వే నంబరు-1లో ఉన్న అసైన్డ్ భూములను తహసీల్దారు హరికృష్ణ, రెవెన్యూ అధికారులు మంగళవారం పరిశీలించి సర్వే చేశారు. గతంలో పట్టాలు పొందిన వ్యక్తులు భూములకు హద్దు చూపించాలంటూ మంత్రి లోకేశ్‌ను కలిసి పీజీఆర్ఎస్‌లో కొన్ని నెలల క్రితం వినతి పత్రం ఇచ్చారు. తహసీల్దారు సర్వే నంబరు-1లో ప్రభుత్వ భూములు సర్వేచేసి సాగులో ఉన్న వ్యక్తులు వివరాలు సేకరించారు.

దస్త్రం ఎక్కడ ఉందో తెలియదట?

- ఎటూ తేలని 90 సెంట్ల భూమి వ్యవహారం
- 18 ఏళ్లుగా కొలిక్కిరాని సమస్య

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడు, కోట, చిట్టమూరు మండలాలకు చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ వాకాడులో 33 ఏళ్లుగా కొనసాగుతోంది. అయితే పక్కనే నెల్లిపూడి రెవెన్యూలోని సర్వే నంబరు 61-2బీలో గూడూరు- దుగరాజపట్నం రోడ్డు పక్కనే 0.90 సెంట్ల విలువైన ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో రైతు బజారు, గోదాము, దుకాణ సముదాయాలు నిర్మించాలని 2007లో అప్పటి కమిటీ పాలకులు నిర్ణయించారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా పంపారు. 90 సెంట్ల ప్రభుత్వ భూమిని మార్కెట్ కమిటీకి కేటాయించినట్లు రెవెన్యూ అధికారుల నుంచి లిఖితపూర్వక ఒప్పందం కూడా జరిగింది. అయితే నేటి వరకు రెవెన్యూ దస్త్రాల్లో మాత్రం మిగులు ప్రభుత్వ భూమిగానే చూపుతున్నారు. దీంతో కమిటీకి నిధులు ఉన్నా, భూమిలో పనులు చేపట్టలేని పరిస్థితి. ప్రభుత్వాలు మారుతున్నా రెవెన్యూ దస్త్రాల్లో నేటికీ భూమిని కమిటీ పేరుపై మార్చేలా పాలకులు ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదు.

నిధులు వెనక్కి

కమిటీకి కేటాయించిన భూమిలో రైతు బజారు, గోదాము, దుకాణాలు నిర్మించడానికి కమిటీలో ప్రస్తుతం రూ.10 కోట్ల వరకు నిధులున్నాయి. ఐదేళ్ల కిందట భూమిలో ప్రహరీ నిర్మాణానికి మార్కెటింగ్ శాఖ ద్వారా రూ.10 లక్షల నిధులు విడుదలయ్యాయి. భూమి కమిటీకి సంబంధించినట్లుగా దస్త్రాల్లో లేకపోవడంతో నిధులు వెనక్కి వెళ్లాయి.

రైతు బజారుకు కేటాయించిన స్థలం

విమర్శలకు తావిచ్చేలా

18 ఏళ్లుగా రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. లిఖితపూర్వకంగా మార్కెటింగ్ శాఖకు భూమిని అప్పగించినా, మార్కెటింగ్ శాఖ పేరుపై రెవెన్యూ దస్త్రాల్లో నేటికీ మార్చకపోవడం గమనార్హం. భూమిని మార్చేందుకు ఉన్నతాధికారులకు అప్పట్లో పంపిన ప్రతిపాదనల దస్త్రం వాకాడు, జిల్లా, డివిజన్ కేంద్ర కార్యాలయాల్లోనూ కనిపించడం లేదని సాక్షాత్తు రెవెన్యూ అధికారులు చెబుతుండటం విమర్శలకు తావిస్తోంది. ఈ విషయమై తహసీల్దారు ఇర్ఫాన్‌ను వివరణ కోరగా అప్పటి ఫైల్ కార్యాలయంలో కనిపించడం లేదని నెల్లూరు, తిరుపతిలో ఉందా అనేది కూడా తెలియడం లేదని చెప్పారు. ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వ భూమిగా వెబ్‌ల్యాండ్‌లో చూపిస్తోందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

గూడూరు: 85002 02046
నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 88979 08890
వెంకటగిరి: 80085 73966
సమయం 10 AM TO 1 PM

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని స్వతంత్రపురంలోని ఆర్‌కే పాఠశాల సమీపంలోని రహదారి పక్కన మురుగు కదలక దుర్వాసన వస్తోంది.
– మనోహర్, స్థానికుడు

సమాధానం: మురుగును సిబ్బందితో వెంటనే తొలగించేలా చర్యలు తీసుకుంటాం. – చిన్నయ్య, కమిషనర్

కోట, న్యూస్‌టుడే: సమస్య: కోట దాదాయిగుంట కూడలిలో రేడియం సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రిపూట రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.
– చంద్ర, స్థానికుడు

సమాధానం: పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం.
– మల్లికార్జునరావు, ఇన్‌ఛార్జి ఏఈ

ఏర్పాట్లపై చర్చిస్తున్న పలు శాఖల అధికారులు

పక్షుల పండగ నిర్వహణపై సమీక్ష

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: మండలంలోని నేలపట్టు పక్షుల సంరక్షణ కేంద్రం వద్ద మంగళవారం పక్షుల పండగ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీ టూరిజం, రీజనల్ డైరెక్టర్ డా.రమణ ప్రసాద్, డీఎఫ్‌వో హారిక, డీఎస్పీ చెంచుబాబు సమావేశానికి హాజరై శాంతి భద్రతలు, రవాణా, వివిధ ఏర్పాట్లపై చర్చించారు. రేంజ్ అధికారి సౌజన్య, తహసీల్దార్ శైలకుమారి, ఎస్సై అజయ్ కుమార్ పాల్గొన్నారు. **సూళ్లూరుపేట, న్యూస్‌టుడే:** పట్టణంలోని జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో మంగళవారం ఫ్లెమింగో ఫెస్టివల్‌కు సంబంధించి ఏపీ టూరిజం, రీజనల్ డైరెక్టర్ డా. రమణ ప్రసాద్, ఆర్డీవో కిరణ్మయి, డీఎఫ్‌వో హారిక, డీఎస్పీ చెంచుబాబు ముందస్తు ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు.

రోడ్డు పనుల పరిశీలన

బాలాయపల్లి, న్యూస్‌టుడే: వెంకటగిరి-గూడూరు మధ్య రోడ్డు విస్తరణ పనులను ర.భ శాఖ డీఈ శ్రీనివాసులు, ఏఈ డాక్టర్ బాబు సిబ్బందితో కలిసి మంగళవారం పరిశీలించారు. వెట్‌మిక్స్‌లో కంకర పరిమాణం, నిర్ణీత మోతాదులో వినియోగం తదితరాలను ఆరాతీశారు. అమ్మపాళెం నుంచి మాటుమడుగు మధ్య పనులు వేగంగా పూర్తి చేసేలా కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

నెల్లిపూడి ఇన్‌ఛార్జిగా హరీష్‌నాయుడు

వాకాడు: నెల్లిపూడి పంచాయతీ తెదేపా ఇన్‌ఛార్జిగా కల్లూరు హరీష్‌నాయుడును నియమించినట్లు ఆ పార్టీ వర్గాలు మంగళవారం పేర్కొన్నాయి.

కోర్టు విధులు బహిష్కరించిన న్యాయవాదులు

గూడూరులో బంద్ ప్రశాంతం

గూడూరు పట్టణం: గూడూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఐకాస నాయకులు చేపట్టిన నియోజకవర్గ బంద్ మంగళవారం విజయవంతం అయింది. పట్టణంలోని దుకాణాలు, పాఠశాలలు, బ్యాంకులన్నీ మూతపడ్డాయి. ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఐకాస నాయకులు బైఠాయించడంతో కొంత సేపు బస్సులు నిలిచిపోయాయి. గూడూరు కోర్టు ఆవరణంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. బార్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాసులు, న్యాయవాదులు పాల్గొన్నారు. **కోట, న్యూస్‌టుడే:** కోట, చిట్టమూరు మండలాల్లో మంగళవారం గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యాన బంద్ నిర్వహించారు. గాంధీబొమ్మ సెంటర్ నుంచి అడ్డరోడ్డు మీదుగా విద్యానగర్ వరకు జేఏసీ నాయకులు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

బ్రాయిలర్ (రైతు ధర)	158
లేయర్	118
బ్రాయిలర్స్	274
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	302
లేయర్ మాంసం	200

గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం: కేజీ రూ. 12 నుంచి రూ. 15 వరకు
రెండో రకం: కిలో రూ. 20 నుంచి రూ. 12 వరకు

'నూతన ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలి'

వెంకటగిరి, న్యూస్‌టుడే: కేంద్రం నూతనంగా ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీవీ రమణయ్య అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వినతిపత్రం అందించారు. సుబ్బరాయుడు, కృష్ణారెడ్డి, తిరుపాల్, పెంచలయ్య, రైతులు పాల్గొన్నారు.

వేనాడు పాఠశాల స్థాయి పెంపు పరిశీలిస్తాం

తడ, న్యూస్‌టుడే: వేనాడు ప్రాథమిక పాఠశాలను స్థాయి పెంచి ప్రాథమికోన్నత పాఠశాలగా మార్చేందుకు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని విద్యాశాఖ జేడీ అబ్రహం అన్నారు. వేనాడు పాఠశాలను మంగళవారం ఆయన పరిశీలించారు. స్థానిక తెదేపా నాయకులు, ప్రముఖ న్యాయవాది సుదర్శన్ రావు ఆధ్వర్యంలో పలువురు గ్రామ ప్రజలు పాఠశాల స్థాయి పెంచాల్సిందిగా జేడీని కోరారు.

కూడలి.. చీకట్లు అలుముకొని

తడకండ్రిగ పంచాయతీ బోడిలింగాలపాడు జాతీయ రహదారి కూడలి ప్రమాదాలకు కేంద్రంగా మారింది. ఇక్కడ సెంట్రల్ లైటింగ్ వెలగడం లేదు. దాంతో చీకట్లు అలుముకున్నాయి. తిరుపతి, శ్రీకాళహస్తి నుంచి చెన్నైకు వెళ్లే వాహనాలు ఇక్కడే మలుపు తిరుగుతుంటాయి. నిత్యం రద్దీగా ఉండే కూడలిలో సరైన వెలుతురు లేకపోవడంతో చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. **- న్యూస్‌టుడే, తడ**

పాతది కూల్చి.. కొత్తది మరచి

నలభై సంవత్సరాల కిందట కోటలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మించారు. కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు మండలాల ప్రయాణికులు ఎప్పుడు వందల సంఖ్యలో ప్రయాణిస్తుంటారు. పాత భవనం దెబ్బతినడంతో అదనపు భవనం నిర్మించారు. ఐదేళ్ల కిందట పాత భవనాన్ని కూల్చి వేశారు. తర్వాత భవన నిర్మాణాన్ని మరిచారు. వాకాడు ఆర్టీసీ డీఎం చినపెంచలయ్యను వివరణ కోరగా ప్రతిపాదనలు పంపుతామని చెప్పారు. **- న్యూస్‌టుడే, కోట**

నేటికీ అదే చిత్రం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా నేటికీ మాజీ సీఎం జగన్ చిత్రాలతో ఉన్న బోర్డులు అలాగే దర్శనమిస్తున్నాయి. చింతగుంట సచివాలయం వద్ద మాజీ సీఎం జగన్ చిత్రం నేటికీ దర్శనమిస్తోంది. సోమవారం మాజీ సీఎం జగన్ ముఖచిత్రంతో ఉన్న బోర్డును గమనించి ఎమ్మెల్యే రామకృష్ణ వెంటనే బోర్డులు మార్పించాలని ఎంపీడీవో గుణశేఖర్‌కు సూచించారు. **- న్యూస్‌టుడే, వెంకటగిరి**

సంపద కేంద్రం.. నిరుపయోగం

మండలంలో శిరసనంబేడు గ్రామ పంచాయతీలో చెత్త సేకరణ అటకెక్కింది. రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన చెత్త సేకరణ కేంద్రం నిరుపయోగంగా మారింది. మంగళంలో పెద్ద గ్రామ పంచాయతీ అయినప్పటికీ పారిశుద్ధ్య కార్యక్రమాలు అమలు కావడం లేదు. ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేస్తుండటంతో వీధుల్లో అపరిశుభ్రత తాండవిస్తోంది. సంపద కేంద్రం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. **- న్యూస్‌టుడే, పెళ్లకూరు**

నేడు కార్యదర్శుల సమావేశం

బాలాయపల్లి, న్యూస్‌టుడే: స్థానిక కార్యాలయం వద్ద బుధవారం గ్రామ కార్యదర్శులతో డీఎల్‌డీవో వాణిరెడ్డి ఐవీఆర్ఎస్, స్వామిత్వ, ఇంటి పన్నుల వసూళ్ల తదితర అంశాలపై సమీక్షిస్తారని డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు.

TRACTOR FOR SALE
Swaraj 843XM
2024 model
AP-39-UX-4082
Sundaram Finance LTD
Cell No: 90594 39944
85007 38018

గ్రామాల్లో విద్యుత్తు సమస్యలపై ఆరా

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

సూళ్లూరుపేట గ్రామీణం, తడ, వెంకటగిరి, దొరవారిసత్రం, న్యూస్‌టుడే: పట్టణంలోని సాయినగర్, కుదిరి గ్రామంలో ఎస్సీ కాలనీలో విద్యుత్తు శాఖ అధికారులు మంగళవారం జనబాట కార్యక్రమం నిర్వహించారు. ఈఈ శ్రీనివాసులు, డీఈ శేఖర్, ఏఈ మురళి, జూనియర్ ఇంజినీర్ సుజని పాల్గొన్నారు. పెరియవరం ప్రాంతంలో డిస్కం డీఈఈ సీనయ్య, కారూరులో డిస్కం ఏఈ మురళి, పూలతోటలో ఏఈ జగదీష్, వాకాడులో ఏపీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో కరెంటోళ్ల జనబాట కార్యక్రమం నిర్వహించారు.

సాగులో సాంకేతికతను వినియోగించాలి.. వెంకటగిరి, న్యూస్‌టుడే: వ్యవసాయ సాగులో పెట్టుబడులు తగ్గించేందుకు సాంకేతికతను వినియోగించుకోవాలని కేవీకే సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ అన్నారు. మంగళవారం కేవీకేలో జాతీయ రైతు దినోత్సవం నిర్వహించారు. **చిల్లకూరు:** చింతవరం రేస్ పాఠశాలలో మంగళవారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పిల్లలతో పొలాల్లో వరినాట్లు వేయించారు.

ఏఎంసీల అభివృద్ధిపై దృష్టి

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: కడప వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ విజయ సునీత ఆధ్వర్యంలో పలు జిల్లాల ఏఎంసీ ఛైర్మన్‌ల అవగాహన సదస్సు జరిగింది. వ్యవసాయ మార్కెట్ నిర్వహణ, రైతులకు అందాల్సిన సౌకర్యాలు, లావాదేవీల పారదర్శకత, మౌలిక వసతుల అభివృద్ధి అంశాలపై ఆమె చర్చించారు. సూళ్లూరుపేట, వెంకటగిరి, శ్రీకాళహస్తి ఏఎంసీ ఛైర్మన్లు ఆకుతోట. రమేష్, మురుగ నాయుడు, చెంచయ్య నాయుడు పాల్గొన్నారు. **వాకాడు:** వాకాడు వ్యవసాయ మార్కెటింగ్ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టాలని ఛైర్మన్ మద్రి ప్రమీల, మార్కెటింగ్ శాఖ రాష్ట్ర కమిషనర్ విజయ సునీతను కోరారు.

పాల్గొన్న ఏఎంసీ ఛైర్మన్‌లు

శ్యాంసుందరపురంలో చోరీ

కోట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని శ్యాంసుందరపురంలో హసీనా ఇంట్లో 24 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.40 వేల నగదు చోరీకి గురైనట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై పవన్‌కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఎస్సై వివరాల మేరకు హసీనా స్నానానికి వెళ్లింది. తర్వాత వచ్చి చూడగా బీరువాలోని 24 గ్రాముల బంగారు ఆభరణాలు, 40 వేల నగదు మాయమైంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పొలం ఆక్రమించారని ఫిర్యాదు

డక్కిలి, న్యూస్‌టుడే: పాతనాలపాడులోని తన అయిదు సెంట్ల భూమిలో వేరొకరు వరినాట్లు వేశారని జి.శ్రీనివాసులు ఆరోపించారు. వారసత్వంగా వచ్చిన తన ఈ పొలానికి సరిహద్దు రాళ్లను తొలగించి ఆక్రమించడంపై రెండు రోజుల క్రితం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు మంగళవారం తెలిపారు.

హౌస్ డాక్యుమెంట్ పోయినది
మదసాని లక్ష్మి W/o శ్రీనివాసరావు స్వతంత్రపురం, సూళ్ళూరుపేట టౌన్, తిరుపతి జిల్లా వారికి సంబంధించిన హౌస్ డాక్యుమెంట్ తేది:21-12-2025న (No:3150/2008) హౌస్ మారు తుండగా పోయినది. దొరికిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించి ఇవ్వగలరు. ఇచ్చినవారికి తగిన పారితోషికం ఇవ్వబడును.
Cont: 94466 81666

కోడి పందెం స్థావరాలపై దాడి

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: వేలుకాడులో కోడి పందేలు నిర్వహిస్తున్న స్థావరంపై మంగళవారం ఎస్సై అజయ్‌కుమార్ సిబ్బందితో కలిసి దాడి చేశారు. దాడుల్లో తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రెండు కోళ్లు, అయిదు మోటారు సైకిళ్లు, రూ. 10,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

RS మొబైల్స్ MOBILE SHOWROOM
షాపు నెం. 17, NTR కాంప్లెక్స్, పాత బస్టాండ్, గూడూరు. ఫోన్ : 08624-221789
మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు క్రిస్మస్, నూతన సంవత్సర & సంక్రాంతి శుభాకాంక్షలు
15 వ వార్షికోత్సవం సందర్భముగా మా కష్టమర్లకు అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ ఛాలెంజింగ్ ధరలతో ఆఫర్స్
డిసెంబర్ 24వ తేది నుండి బంపర్ ఆఫర్
ప్రతి కాంబో ఆఫర్ మొబైల్ కొన్నవారికి బంపర్ ఆఫర్
32 inch LED
కాంబో ఆఫర్స్
32 Inch ఆండ్రాయిడ్ టి.వి. with రేంజర్ సైకిల్
రూ॥ 11,999/-
రూ॥ 9,999/- vivo oppo realme 4G, 5G
మొబైల్ కొనుగోలుపై ట్రావెల్ బ్యాగ్ ఉచితం
ఇయర్ బర్డ్స్ రూ॥ 299/-
వార్షికోత్సం సందర్భంగా తేది. 24.12.2025న ఈ ఆఫర్
నెక్ బ్యాండ్ రూ॥ 149/-
ప్రతి మొబైల్ కొనుగోలుపై ఒక గిఫ్ట్ కూపన్ ఇవ్వబడును.
● మావద్ద అన్నిరకముల మొబైల్స్ హోల్‌సేల్ రేట్లకే రిటైల్‌గా లభించును.
26.01.2026 రిపబ్లిక్‌డే సందర్భముగా మా షోరూమ్ నందు రాత్రి 7.00 గంటలకు లక్కీ డ్రా తీయబడును. లక్కీడ్రాలో గెలుపొందిన విజేతలకు మా షోరూమ్ ద్వారా ఈ క్రింది బహుమతులు ఇవ్వబడును
మొదటి బహుమతి 3 రేంజర్ సైకిళ్లు (10 సం॥) ముగ్గురికి
రెండవ బహుమతి 2 హోం థియేటర్ ఇద్దరికి
మూడవ బహుమతి One Year warranty 2 కీప్యాడ్ మొబైల్ ఇద్దరికి
మరియు 10 మంది కష్టమర్స్‌కి కన్‌సలేషన్ బహుమతులు ఇవ్వబడును
షరతులు వర్తిస్తాయి

సాధన చేస్తూ.. లక్ష్యం దిశగా అడుగేస్తూ

- క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: కష్టపడితే విజయం వరిస్తుందని వారు నిరూపిస్తున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్ క్రీడల్లో ఇస్తున్న తర్ఫీదుతో సాధన చేస్తూ వారు లక్ష్యం వైపు అడుగులు వేస్తున్నారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపుతూ విజయాలు సాధిస్తున్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని చూసి చదువుతో పాటు, క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు. వీరు ఇటీవల జరిగిన ఎస్‌జీఎఫ్ క్రీడల్లో కొందరు రాష్ట్రస్థాయిలో, మరికొందరు జిల్లాస్థాయిలో సత్తా చాటారు. వివరాలిలా..

■ : విద్యార్థి పేరు, ◆ : తరగతి, ❖ : తల్లిదండ్రులు, ● : ఊరు, ❍ : ప్రతిభ, ❑ : లక్ష్యం

కబడ్డీలో కూత పెట్టి

■ : పి.జాషువా ◆ : 10వ తరగతి
❖ : ప్రభావతి, పెంచలయ్య
● : అరుంధతీయపాలెం (గూడూరు) ❍ : 2025లో కబడ్డీలో రాష్ట్రస్థాయికి ఎంపిక
❑ : పోలీస్ కావడం

వాలీబాల్‌లో నేర్పు



■ : ఎస్‌కే. యాకూబ్‌అలీ ◆ : 9వ తరగతి ❖ : రిజ్వాన్, రఫీ ● : బనిగీసాహెబ్‌పేట (గూడూరు)
❍ : రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక
❑ : ప్రభుత్వ కొలువు సాధించడం

పరుగులో మేటి

■ : వి.సుబ్రహ్మణ్యం ◆ : 9వ తరగతి ❖ : విమల, కోటేశ్వరరావు
● : సత్రపువీధి (గూడూరు)
❍ : 1500 మీటర్ల పరుగు పందెంలో డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానం ❑ : వైద్య వృత్తి చేపట్టడం

పట్టుదలతో ప్రణీత్

■ : జే.ప్రణీత్ ◆ : 8వ తరగతి
❖ : పద్మావతి, రాజు ● : బూదనం (చిల్లకూరు) ❍ : అండర్-14లో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక
❑ : సైనికుడు కావడం

స్మృత్యంజలి
Z.P. ఛైర్మన్‌గా వేలాది కుటుంబాలలో వెలుగులు నింపిన మహనీయులు స్వర్గీయ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి గారి జయంతి సందర్భంగా మా స్మృత్యంజలి
స్వర్గీయ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి గారు Ex-MLA., వెంకటగిరి
Dr. G.N.రావ్ MBBS., కోట

శ్రీ సొల్లేటి పెద్దకొండయ్య శ్రేష్ఠి గారు
కోట
ఉత్తరక్రియలు
సహృదయులు, మా కుటుంబ మార్గదర్శి శ్రీ సొల్లేటి పెద్దకొండయ్య శ్రేష్ఠి గారు 7-12-2025 న స్వర్గస్థులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ..
ఉత్తరక్రియలు: తేది: 24-12-2025 బుధవారం శిలాప్రతిష్ట
తేది: 25-12-2025 గురువారం బ్రాహ్మణ బియ్యాలు
కోటలోని (అరుణ థియేటర్ వీధి), మా స్వగృహమున జరుగునని తెలియజేయడమైనది.
భార్య: సొల్లేటి సావిత్రమ్మ
కుమారులు: సొల్లేటి వెంకట భాస్కరరావు, సొల్లేటి వెంకటరమణయ్య
కోడళ్లు: అమ్మణ్ణి, లక్ష్మి
కుమార్తె: భాగ్యలక్ష్మి
అల్లుడు: సోమిశెట్టి సత్యనారాయణ
మనుమలు, మనుమరాండ్రు: సుదీప్త, వెలుగొండస్వామి, సాయి సునయని

(c) eenadu

అడవి నుంచి అద్భుతాల వైపు!

ఆర్చరీలో పతకాలు సాధిస్తున్న గిరిజన క్రీడాకారులు

ఈనాడు-విశాఖపట్నం, గురుద్వారా-న్యూస్‌టుడే: ఈ గిరిపుత్రులకు అడవే గురువు. సహజ నైపుణ్యం, అపార ఓర్పు, కఠిన సాధనతో ఆర్చరీలో మెరికల్లా మారారు. సరైన వసతులు లేకపోయినా, పరిమిత అవకాశాల మధ్యే గిరిజన యువత బాణాలు లక్ష్యం వైపు సంధించి సత్తా చాటుతున్నారు. విశాఖలో జరుగుతున్న పెసా మహోత్సవ్‌కు 8 రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు 70 మీటర్ల దూరంలోని లక్ష్యాలను గురి తప్పకుండా కొట్టి ఔరా అనిపించారు. ఈ సందర్భంగా కొందరు గిరిజన క్రీడాకారులు ‘ఈనాడు- ఈటీవీ’తో మాట్లాడారు.

ఒలింపిక్స్‌లో పతకమే లక్ష్యం

రోజుకు నాలుగు గంటలకు పైగా సాధన చేస్తుంటాను. మొదట పాఠశాల స్థాయిలో జిల్లాకు ఎంపికయ్యాను. అప్పటి నుంచి ఆటలో మెలకువలను నేర్చుకొని అంచెలంచెలుగా విజయాలు సాధిస్తున్నా. గతంలో కామన్‌వెల్త్‌కు ఎంపికయ్యాను. జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించాను. ఒలింపిక్స్‌లో పతకం సాధించడమే నా లక్ష్యం.
-అంబికా పాండే (ఒడిశా), పెసాలో కాంస్య పతక విజేత

ఐదు జాతీయ పతకాలు సాధించా

పన్నెండో ఏట నుంచే ఆర్చరీలో సాధన ప్రారంభించా. ఐదుసార్లు జాతీయ పోటీల్లో పతకాలు సాధించాను. పెసా మహోత్సవ్‌లో పాల్గొనడం ఆనందంగా ఉంది. నా రాణింపులో కుటుంబ సభ్యులు, గురువుల ప్రోత్సాహం ఉంది. వసతి గృహంలో ఉంటూ డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతూ సాధన చేస్తున్నాను.
- విజయ్ మాఢీ, ఒడిశా

దేశం గర్వించేలా ఎదగాలనుంది

కుటుంబపరంగా కొన్ని బాధలున్నా దిగమింగుకుని ఆర్చరీ సాధన చేశాను. 2022లో ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువు వచ్చింది. అటు విధులు నిర్వర్తిస్తూనే సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ సాధన చేస్తున్నా. సీనియర్, జూనియర్ జాతీయ స్థాయి పోటీల్లో బంగారు, రజత పతకాలు గెలుచుకున్నా. దేశం గర్వించదగ్గ క్రీడాకారుడిగా ఎదిగి ఆర్చరీపై ఆసక్తి ఉన్న వారికి శిక్షణ ఇవ్వాలనేది కోరిక. -జి.బైరాగినాయుడు, పాడేరు

జోరుగా.. హుషారుగా

పెసా మహోత్సవ్ నేపథ్యంలో నగరంలో రెండు రోజుల ప్రత్యేక కార్యక్రమాలు మంగళవారం ఆరంభించారు. ఇందులో భాగంగా తెల్లవారుజామున బీచ్ రోడ్డులో నిర్వహించిన 10కే రన్ ప్రారంభోత్సవంలో నిర్వహించిన డ్యాన్స్ జోరును చిత్రంలో చూడొచ్చు. -న్యూస్‌టుడే, పెదవాల్తేరు

జగదాంబకూడలిలో ట్రినిటీ లూథరన్ చర్చికి విద్యుత్తు దీపాల అలంకరణ

క్రిస్మస్ వెలుగులు

క్రిస్మస్ సందర్భంగా నగరంలో చర్చిలను విద్యుత్తు దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. క్రీస్తు జనన వృత్తాంతం తెలిపేలా నమూనాలు ఏర్పాటు చేశారు. ప్రత్యేక ప్రార్థనలకు ఏర్పాట్లు చేస్తున్నారు.
-న్యూస్‌టుడే, జగదాంబ కూడలి, జ్ఞానాపురం

జ్ఞానాపురంలో..

గ్యాస్‌తో ‘ఉక్కు’రి బిక్కిరి

కార్మికుడిని వైద్యానికి తరలిస్తున్న సిబ్బంది

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : ‘విశాఖ ఉక్కు కర్మాగారంలో ఎల్పీజీ ఇన్‌స్టాలేషన్-1 వద్ద ఎల్పీజీ లీకేజీ జరిగింది. గ్యాస్ ప్రభావానికి నలుగురు కార్మికులు స్పృహ తప్పి పడిపోయారు. అత్యవసర సైరన్ మోగింది. ప్రభావిత ప్రాంతాన్ని వెంటనే ఖాళీ చేయించారు. వెంటనే స్ప్రింక్లర్ల వ్యవస్థను అమలు చేశారు. లీక్ అయిన గ్యాస్‌ను చెదరగొట్టడానికి రిమోట్‌గా ఆసిలేటింగ్ మానిటర్లను ఉపయోగించారు. సీఐఎస్ఎఫ్ అగ్నిమాపక సిబ్బంది వాటర్ స్ప్రే ఆపరేషన్లను ప్రారంభించారు. స్పృహతప్పిన వారిలో ఓ కార్మికుడిని ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి సాధారణ స్థితికి వచ్చిన తరువాత ఆల్ క్లియర్ సైరన్ మోగించారు’.. అయితే ఇదంతా నిజంగా జరిగిన ప్రమాద సంఘటన కాదు. ఒకవేళ కర్మాగారంలో ఇలాంటి ప్రమాదమే జరిగితే ఎలా అప్రమత్తంగా ఉండాలనే అంశంపై మంగళవారం నిర్వహించిన మాక్‌డ్రిల్‌లో భాగం. కర్మాగారంలో ఇటీవల తరచూ ప్రమాద సంఘటనలు జరుగుతున్నందున మాక్‌డ్రిల్ నిర్వహించారు. దీనిని హెచ్ఆర్, అడ్మినిస్ట్రేషన్, సేఫ్టీ ఈఎంఎస్, ఈఎన్ఎండీ, యుటిలిటీస్, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ అధికారులతో పాటు సేఫ్టీ జీఎంలు, ఇతర అధికారులు పర్యవేక్షించారు.

స్పృహతప్పి పడిపోయిన కార్మికులు

ధర చూసి.. ‘గుడ్లు’తేలేస్తున్నారు!!

కోడిగుడ్ల కౌంటర్ వద్ద వరుసలో

గోపాలపట్నం, న్యూస్‌టుడే: రైతుబజార్లలో సాధారణంగా టమాటాలు, ఉల్లిపాయల వద్ద క్యూలు చూస్తుంటాం. ప్రస్తుతం కోడిగుడ్ల కౌంటర్ల వద్ద క్యూలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే కోడిగుడ్ల దరలు పైపైకి పోతున్నాయి. గుడ్డు ధర ఒకటి రూ.6 వరకు ఉంటేనే ఎక్కువగా ఉందని భావిస్తారు. కానీ ఇప్పుడు రైతుబజార్లలోనే రూ.7కుపైగా ఉంది. గోపాలపట్నం రైతుబజారులో మంగళవారం రూ.7.27 చొప్పున విక్రయించారు. బయటి మార్కెట్‌లో రూ. 8 నుంచి రూ.9 వరకు అమ్ముతున్నట్లు సమాచారం. డజను చొప్పున తీసుకుంటే రూ. 10కి పైగా తేడా వస్తుండటంతో వినియోగదారులు రైతుబజార్లకు వచ్చి క్యూ కడుతున్నారు. అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

‘పట్టా’ నిరీక్షణ.. ఫలించే దిశగా..!

★ వడివడిగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ
★ ఇప్పటి వరకు 39వేల మంది దరఖాస్తు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: చంద్రన్న పట్టా లబ్ధిదారుల ఐదేళ్ల ఎదురుచూపులు ఎట్టకేలకు ఫలిస్తున్నాయి. ఆయా పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు మార్గం సుగమం కావడంతో పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇప్పటికే 39వేల మందికిపైగా దరఖాస్తు చేసుకున్నారు. తెదేపా ప్రభుత్వ హయాం(2014-19)లో ప్రభుత్వ భూముల్లో ఉన్న పేదల నివాసాలను క్రమబద్ధీకరిస్తూ (100 చదరపు గజాల్లోపు) 296 జీవో, (100 నుంచి 500 చ.గజాల్లోపు) 388జీవో విడుదల చేసింది.

★ 100 చదరపు గజాల లోపు ఆక్రమణలకు ఉచితంగా చంద్రన్న పట్టాలు జారీ చేశారు. ఆపైన ఉన్న వాటికి ఆయా ప్రాంతాల్లోని మార్కెట్ ధరను అనుసరించి చెల్లించాల్సి ఉంటుంది. రెండేళ్ల తరువాత పట్టాలకు రిజిస్ట్రేషన్ చేయాలని నిర్ణయించారు. కానీ తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం వాటిని గాలికి వదిలేసింది. దీంతో లబ్ధిదారులు తీవ్ర నిరాశలో మునిగిపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆయా పట్టాలను రిజిస్ట్రేషన్ చేయాలని నిర్ణయించింది.

100 గజాల్లోపు.. (296జీవో)

దరఖాస్తు చేసిన వారు: 83,891	పెండింగ్‌లో ఉన్నవి: 493	పరిశీలన దశలో మరికొన్ని ఉన్నాయి.
పట్టాలు పొందిన వారు: 46,526	తిరస్కరించినవి: 35,082	

101 నుంచి 500 గజాలలోపు (388 జీఓ)..

దరఖాస్తు చేసిన వారు: 53,347	పట్టాలు పొందిన వారు: 7,030
నగదు చెల్లించిన వారి సంఖ్య: 8,687	పెండింగ్‌లో ఉన్నవి: 493

రిజిస్ట్రేషన్‌కు వచ్చిన దరఖాస్తులు: 39,157

గడువు: ఈ నెలాఖరు వరకు

రిజిస్ట్రేషన్ ఛార్జీ: రూ. 510

సమాచారం ఇచ్చాం: సచివాలయాల వారీగా వీఆర్వోల ద్వారా లబ్ధిదారులకు సమాచారం ఇచ్చాం. 90 శాతం వరకు ప్రక్రియ పూర్తయింది. ఈ నెలాఖరు కల్లా పట్టాల రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఎప్పటి కప్పుడు వెబ్‌సైట్‌ను నవీకరిస్తున్నాం. - పాల్ కిరణ్, తహసీల్దారు, చినగదిలి మండలం

నేవీ సేవల్లో అంజదీప్ చేరిక

సింధియా, న్యూస్‌టుడే : భారత నౌకాదళ అవసరాల కోసం నిర్మించిన యాంటీ సబ్‌మెరైన్ వార్ఫేర్ షాలో వాటర్‌క్రాఫ్ట్ (ఏఎస్‌డబ్ల్యూ ఎస్‌డబ్ల్యూసీ) మూడో నౌక ‘అంజదీప్’ నౌకాదళ సేవల్లో చేరిందని నేవీ వర్గాలు తెలిపాయి. ఈనెల 22న చెన్నైలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కమిషనింగ్ జరిపారు. ఈ నౌకలు మొత్తం ఎనిమిదింటిని నిర్మించాల్సి ఉండగా ఇప్పటికే రెండు నౌకలు సేవలు అందిస్తున్నాయి. పూర్తిగా అడ్వాన్స్ టెక్నాలజీ పరిజ్ఞానంతో పనిచేసేలా రూపొందించడమైందని నేవీ వర్గాలు వెల్లడించాయి. ఈ నౌకను కోల్‌కతాలోని జీఆర్ఎస్ఈ సంస్థలో పీపీపీ విధానంలో నిర్మించారన్నారు. ప్రారంభం కార్యక్రమంలో నేవీ అధికారులు పాల్గొన్నారు.

ఐఎన్ఎస్ అంజదీప్ నౌకపై నేవీ అధికారులు

వీఎంఆర్డీఏ ఉద్యోగి సస్పెన్షన్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: సిరిపురం వీఎంఆర్డీఏ బాలల ప్రాంగణంలో రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టడం నిబంధనలకు విరుద్ధమని, ఆదివారం వైకాపా నాయకులు అలాంటి కార్యకలాపాలు నిర్వహిస్తున్నా అధికారులకు సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వై.కిరణ్‌కుమార్‌ను సస్పెండ్ చేసినట్లు వీఎంఆర్డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ తెలిపారు. ఏపీ సివిల్ సర్వీస్ రూల్స్ 1991 ప్రకారం ప్రాంగణం నిర్వహణలో విఫలమైనందున ఆ చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

IREP CREDIT CAPITAL
We are Hiring!
Walk-in Drive 24th & 25th Dec
Walk-in Timing 10:00 AM to 5:00 PM
LAP Sales Officer / Sr. Sales Officer
Visakhapatnam
45-47-19/1, 2nd Floor, 80 Feet Road, Akkayyapalem, Opp. Puttabangaramma Temple, Visakhapatnam, PIN Code: 530016
Eswara Rao Duppati
9000823388
Anakapalle, Bobbili, Tuni, Visakhapatnam
Requirements
• LAP Sales Exprerience with Banks/ NBFC
• Any Graduate/ Post-Graduate/ Undergraduate
• DL & Two Wheeler Mandatory
• Carry copy of past 3 months pay slips & Aadhar & PAN Card for instant offer
Benefits
• Salary best in the industry
• Attractive Performance Incentive
• PF/ ESIC/ Medical Insurance
• Accidental & Life Insurance Coverate
• Career Growth
IREP Credit Capital never charges money for jobs or authorizes anyone to do so. Stay cautious. Report suspicious activity to hr@irepglobal.com

అటెండర్ ఆస్తుల విలువ రూ.కోటి!

★ జూనియర్ అసిస్టెంట్ ఇంట్లోనూ భారీగా గుర్తింపు
★ సబ్‌రిజిస్ట్రార్ నివాసంలో స్థిరాస్తుల పత్రాలు..
★ అనిశా తనిఖీల్లో కీలక దస్త్రాలు స్వాధీనం

ఈనాడు, విశాఖపట్నం: అవినీతి నిరోధక శాఖ (అనిశా) గత నెలలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో చేపట్టిన తనిఖీల దర్యాప్తు కొనసాగించగా విస్తుపోయే అంశాలు బయటపడ్డాయి. మంగళవారం కొందరు ఉద్యోగుల ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించగా భారీగా స్థిర, చరాస్తులను గుర్తించారు. సూపర్‌బజార్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో పని చేస్తున్న బి.ఆనందకుమార్ ఇంట్లో రూ.కోటి విలువైన ఆస్తులను గుర్తించారు. ఆ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రియదర్శిని సుదర్శన్ ఇంట్లో రూ.కోటి విలువైన స్థిర, చరాస్తుల పత్రాలను కనుగొన్నారు. సబ్‌రిజిస్ట్రార్ మోహనరావు ఇంట్లో స్థిరాస్తులు, మోటారు వాహనాలకు సంబంధించిన పలు ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. రోజంతా జరిగిన తనిఖీల్లో కొంత నగదు, బంగారు ఆభరణాలు కొన్ని కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

సబ్‌రిజిస్ట్రార్ ఇంట్లో ఆస్తుల పత్రాలతో అనిశా అధికారులు

ఏకకాలంలో.. నాలుగు చోట్ల: సూపర్‌బజార్ కార్యాలయంతో పాటు పెదగంట్యాడ, మధురవాడల్లో గత నెల 5న అనిశా ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఆ సమయంలో సూపర్‌బజార్ కార్యాలయంలో లెక్కచూపని రూ. 10 వేలు స్వాధీనం చేసుకున్నారు. అప్పట్లో వరుసగా రెండు రోజుల పాటు అధికారులు ఆయా కార్యాలయాల నుంచి డాక్యుమెంట్లు, పత్రాలు సేకరించి దర్యాప్తు కొనసాగించారు. ఇందులో భాగంగా సూపర్‌బజార్ రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది ఇళ్లల్లో నాలుగు చోట్ల ఈ సోదాలు చేపట్టారు. మంగళవారం ఉదయం అటెండర్ కార్యాలయం తాళాలు తీసి తలుపులు తెరవాలి. ఆయన రాకపోవడం, ఫోన్‌లో సంప్రదించినా స్పందించకపోవడంతో అనిశా అధికారులు తీసుకువెళ్లినట్లు తెలిసింది. ఉదయమే అనిశా అధికారులు ఉద్యోగుల ఇళ్లకు చేరుకున్నారు. సబ్‌రిజిస్ట్రార్ ఇంట్లో వెళ్లిన బృందం కొన్ని స్థిరాస్తుల పత్రాలు గుర్తించింది. పత్రాలు, ‘డాక్యుమెంట్లను’ రెండు మూటల్లో అక్కడి నుంచి తరలించారు. వీరిపై అనిశా క్రిమినల్ కేసులు నమోదు చేసింది. అందులో భాగంగానే ఈ సోదాలు జరిపినట్లు ప్రకటనలో తెలిపింది. వీటికి సంబంధించి దర్యాప్తు కొనసాగుతుందని పేర్కొంది.

★ అప్పట్లో తనిఖీలు జరిగిన మిగిలిన కార్యాలయాలకు సంబంధించి రెండు, మూడు రోజుల్లో అనిశా విచారణ చేపట్టనున్నట్లు సమాచారం.

★ సూపర్‌బజార్ కార్యాలయంలో రెండేళ్ల వ్యవధిలో మూడుసార్లు అనిశా ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. గతంలో చేసిన సోదాల్లో కొన్ని డిజిటల్ ‘సేమ’ టైను గుర్తించి నాటి అధికారులు మీద చర్యలు తీసుకున్నారు.

టీడీఆర్‌ల తనిఖీకి బృందాల ఏర్పాటు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : సింహాచలం గోశాల నుంచి అడవివరం వరకు నిర్మించిన బీఆర్‌టీఎస్ రహదారి విస్తరణలో ఆస్తులు కోల్పోయిన వారికి జారీ చేసిన టీడీఆర్ (ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్) పత్రాల తనిఖీకి బృందాలను ఏర్పాటు చేస్తూ.. మంగళవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ ఆదేశాలు ఇచ్చారు. టీడీఆర్‌ల జారీలో అవకతవకలు జరిగాయని జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్ గతంలోనే జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీప్లానింగ్ (డీటీసీపీ)కి ఫిర్యాదులు చేశారు. డీటీసీపీ సూచనల మేరకు టీడీఆర్ వివరాల తనిఖీకి నాలుగు బృందాలను ఏర్పాటు చేశారు. ఒక్కో బృందంలో నలుగురు వార్డు కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, అధికారులు ఉంటారు. నాలుగు బృందాలు కలిసి మొత్తం 205 టీడీఆర్‌లను పరిశీలిస్తాయి. వారు ఇచ్చే నివేదికలను సహాయ ప్రణాళికాధికారులు, చినగదిలి మండల తహసీల్దార్ మరోసారి పరిశీలన చేస్తారు. పరిశీలన తర్వాత తుది నివేదిక అందిస్తారు.

‘షెఫాలీ’కి ఎదురేది.. విజయం వచ్చింది ఎదురేగి!!

రెండో ‘టీ-20’లో భారత్ ఘన విజయం

69 పరుగులు చేసిన భారత బ్యాటర్ షెఫాలీవర్మ

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : భారత మహిళల క్రికెట్ జట్టు విజయాల పరంపర కొనసాగిస్తోంది. విశాఖలో శ్రీలంకతో జరిగిన రెండో టీ-20 మ్యాచ్‌లో పైచేయి సాధించి, సత్తా చాటింది. మంగళవారం రాత్రి అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో శ్రీలంక జట్టు 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 128 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన భారత క్రీడాకారిణులు చెలరేగి ఆడారు. షెఫాలీ వర్మ స్వైరవిహారం చేసింది. 69 (11×4, 1×6) పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. ఆమె బ్యాట్‌తో విజృంభించిన ప్రతిసారీ అభిమానులు ఉత్సాహంగా జాతీయ జెండాలు ఊపారు. జెమీమా కూడా చూడచక్కని బౌండరీలు కొట్టి, 26 పరుగులు సాధించింది. భారత జట్టు 11.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది.

విజయానందంలో..

అభిమానుల సందడి

ప్రయోగశాలల్లో ప్రతిభాన్వేషణ

దేశ వ్యాప్తంగా విజ్ఞాన్ ఐడియా ల్యాబ్‌కు 5వ ర్యాంకు

కూర్మన్నపాలెం (దువ్వాడ), న్యూస్‌టుడే: ఒక్క ఐడియా జీవితాన్ని మార్చేస్తుందో లేదో గాని విజ్ఞాన్ ఐడియా ల్యాబ్ విద్యార్థులు రూపొందించిన ఆవిష్కరణలు దేశవ్యాప్తంగా 419 ఇన్నోవేషన్ ల్యాబ్‌లలో టాప్-5లో నిలిపాయి. విద్యార్థుల్లో నేర్చుకునే ప్రక్రియ వేగవంతం చేయడానికి ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) ఈ ల్యాబ్‌ల ఏర్పాటును ప్రోత్సహించింది.

టాప్-5లో ఎందుకు నిలిచిందంటే...

★ నైపుణ్య ఆధారిత అభ్యాసం, పరిశ్రమ ఆధారిత సాంకేతిక వినియోగంలో సంస్థ ప్రదర్శించిన అసాధారణ ప్రతిభ.

★ వివిధ సంస్థలు, పాఠశాల కోసం ఏడాది పొడవునా కార్యశాలలు, బూట్ క్యాంపులు, హ్యాకథాన్ పోటీల నిర్వహణ.

★ పారిశ్రామిక అవసరాల ఆధారంగా ఉత్పత్తి, స్మార్ట్ సోలార్ ప్యానల్ క్లీనర్, ఆటోమేటిక్ వెండింగ్ మెషిన్, స్మార్ట్ కూలింగ్ హెల్మెట్, ఉప్పు నీటిని స్వచ్ఛమైన తాగునీటిగా మార్చే పరికరం, చెరుకు వ్యర్థాలతో తయారు చేసిన పర్యావరణ అనుకూల ఇటుక, ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్, మెడికల్ కిట్ క్యారీ డ్రోన్స్ వంటివి ఐడియా ల్యాబ్‌లో విజయవంతంగా రూపొందించారు.

ల్యాబ్ స్థాపన ఇలా...

★ ప్రధాని ప్రకటించిన జాతీయ విద్యా విధానం 2020 తర్వాత విద్యార్థులు, అధ్యాపకుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఐడియా ల్యాబ్‌లు వేదికగా మారాయి. ల్యాబ్ ఏర్పాటుకు అవసరమైన నిబంధనలన్నీ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల కలిగి ఉండడంతో అర్హత పొందింది. ★ ఏఐసీటీఈ మార్గదర్శకాల ప్రకారం 3వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ల్యాబ్ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించింది. ఏఐసీటీఈ, విజ్ఞాన్ యాజమాన్యం భాగస్వామ్యంతో మార్చి 2022లో ల్యాబ్ అందుబాటులోకి వచ్చింది.

ఆవిష్కరణలతో విద్యార్థులు

ఉక్కులో అప్రెంటీస్ ప్రకటన విడుదల

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: విశాఖ ఉక్కులో గ్రాడ్యుయేట్ అప్రెంటీస్‌షిప్ ట్రైనింగ్, టెక్నికల్ అప్రెంటీస్‌షిప్ ట్రైనింగ్‌ల కోసం ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, నాన్ గ్రాడ్యుయేట్లు, డిప్లమో హోల్డర్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రకటన విడుదల చేశారు. 2023, 2024, 2025 సంవత్సరాల్లో ఉత్తీర్ణులు మాత్రమే అర్హులన్నారు. ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ అభ్యర్థులు 150 మంది, డిప్లమో వారు 50 మందికి అవకాశం ఉన్నట్టు తెలిపారు. నిర్ణీత స్టైఫండ్ కూడా చెల్లించనున్నారు. అభ్యర్థులు ఎంహెచ్ఆర్డీ ఎన్ఏటీఎస్ 2.0 పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

ఉత్పత్తితో ముడిపెట్టిన ఉత్తర్వులను రద్దుచేయాలి

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : ఉక్కు యాజమాన్యం ఉత్పత్తితో ఉద్యోగుల జీతాలను ముడిపెడుతూ గత నెల 15న విడుదల చేసిన ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని.. లేకుంటే జరిగే పరిణామాలకు యాజమాన్యమే బాధ్యత వహించాల్సి వస్తుందని సిటూ ప్రధాన కార్యదర్శి జె.అయోధ్యరామ్ ఓ వీడియోలో హెచ్చరించారు. ముడిసరకు, విడిభాగాలు సరఫరా చేయలేని యాజమాన్యం, ప్రభుత్వం, కార్మికులను దోషులుగా చూపేందుకు ప్రయత్నిస్తుందన్నారు. బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 9866027578

ఇ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 9(1)తో చదువబడు 8(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) “ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే” మరియు “అక్కడ ఏమున్నదో అదే” పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : 1) మెస్సర్స్ తాన్యా ఎనర్జీ ఎంటర్‌ప్రైజస్, డోర్ నెం.50-121-54/1/ఎ, డబుల్ రోడ్డు, బాలయ్య శాస్త్రి లేఅవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013. 2) మెస్సర్స్ తాన్యా ఎనర్జీ ఎంటర్‌ప్రైజస్, డోర్ నెం.25-40/1/ఎ-ఎ, ప్లాటు నెం.21, సోమ హౌస్, వీధి నెం.1, అనంత సరస్వతి నగర్, ఈస్ట్ ఆనందభాగ్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ-500047. 3) శ్రీ ఎ.ఎల్.ఎన్.వర్మ, తండ్రి: ఎ.సీతరామచంద్రరాజు, డోర్ నెం.49-54-16/3, ఫ్లాట్ నెం.502, మాధురి రెసిడెన్సీ, బాలయ్య శాస్త్రి లేఅవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013. (మెస్సర్స్ తాన్యా ఎనర్జీ ఎంటర్‌ప్రైజస్ యొక్క మేనేజింగ్ పార్టనర్ మరియు హామీదారు), 4) శ్రీ ఎ.ఎల్.ఎన్.వర్మ, తండ్రి: శ్రీ ఎ.సీతారామచంద్రరాజు, డోర్ నెం.49-54-15/53/1, ఫ్లాట్ నెం.101, వినాయక రెసిడెన్సీ, బి.ఎస్.లేఅవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013. (మెస్సర్స్ తాన్యా ఎనర్జీ ఎంటర్‌ప్రైజస్ యొక్క మేనేజింగ్ పార్టనర్ మరియు హామీదారు), 5) శ్రీమతి ఎ.సువర్ణ, భర్త : శ్రీ ఎ.ఎల్.ఎన్.వర్మ, డోర్ నెం.49-54-16/3, ఎఫ్.502, మాధురి రెసిడెన్సీ, బాలయ్య శాస్త్రి లేఅవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013. (మెస్సర్స్ తాన్యా ఎనర్జీ ఎంటర్‌ప్రైజస్ యొక్క పార్టనర్ మరియు హామీదారు), 6) శ్రీమతి ఎ.సువర్ణ, భర్త : శ్రీ ఎ.ఎల్.ఎన్.వర్మ, డోర్ నెం.49-54-15/53/1, ఫ్లాట్ నెం.101, వినాయక రెసిడెన్సీ, బి.ఎస్.లేఅవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013. (మెస్సర్స్ తాన్యా ఎనర్జీ ఎంటర్‌ప్రైజస్ యొక్క పార్టనర్ మరియు హామీదారు), 7) శ్రీ ఎ.సీతారామచంద్రరాజు, తండ్రి: గోపాల కృష్ణంరాజు, డోర్ నెం.8-54, అంతర్వేదిపాలెం, చిన్నపాలెం, వి.వి.మెరక, సఖినేటిపల్లి, తూర్పు గోదావరి జిల్లా-533251. (మెస్సర్స్ తాన్యా ఎనర్జీ ఎంటర్‌ప్రైజస్ యొక్క పార్టనర్ మరియు హామీదారు), 8) శ్రీమతి అల్లూరు రంగ వర ప్రసాద్ రమాదేవి, భర్త : శ్రీ ఎ.సీతారామచంద్రరాజు, డోర్ నెం.8-54, అంతర్వేదిపాలెం, చిన్నపాలెం, వి.వి.మెరక, సఖినేటిపల్లి, తూర్పు గోదావరి జిల్లా-533251. (మెస్సర్స్ తాన్యా ఎనర్జీ ఎంటర్‌ప్రైజస్ యొక్క పార్టనర్ మరియు హామీదారు), 9) శ్రీమతి జి.వి.యస్.పద్మావతి, భర్త : శ్రీ జి.వి.వి.ఆర్.పి.వర్మ, డోర్ నెం.25-40/1/1ఎ-ఎ1, సోమ హౌస్, యస్‌టి-1, అనంత సరస్వతి నగర్, ఆనందభాగ్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ-500047 (మెస్సర్స్ తాన్యా ఎనర్జీ ఎంటర్‌ప్రైజస్ యొక్క పార్టనర్ మరియు హామీదారు అలాగే లేట్ శ్రీ జివివిఆర్‌పి వర్మ, హామీదారు గారి లీగల్ వారసులు).10) శ్రీమతి జి.సురేఖ, భర్త: శ్రీ.జి.సృజన్, 25-40/1/1ఎ-ఎ1, సోమ హౌస్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ-500047. (మెస్సర్స్ తాన్యా ఎనర్జీ ఎంటర్‌ప్రైజస్ యొక్క హామీదారు లేట్ శ్రీ జివివిఆర్‌పి వర్మ గారి లీగల్ వారసులు). డిమాండ్ నోటీసు తేది: 05-08-2017
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.30.07.2017 నాటికి రూ.7,67,79,435/- + తేది.31.07.2017 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.30-11-2025 నాటికి రూ.22.41 కోట్లు + తేది.01.12.2025 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:
ఐటమ్ నెం.1: విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం యస్ఆర్ఓ, భీమునిపట్నం మండలం, చేపల ఉప్పాడ గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.16/2ఎలోని మొత్తం విస్తీర్ణం ఎ.1.57 సెంట్లులో ఎ.0.26 సెంట్లు లేదా 0.104 హెక్టార్ల (వాస్తవంగా 1258.40 చ॥గ॥లు కలదు) ఖాళీ ప్లాటు యావధాస్తి సేల్ డీడ్ నెం.4161/2014, తేది:23.08.2014 ప్రకారం శ్రీ అల్లూరి లక్ష్మీనరసింహవర్మ, తండ్రి: సీతారామచంద్ర రాజుగారికి చెందినది. హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: శ్రీమతి ఎఆర్‌విపి రమాదేవిగారి భూమి, పడమర : రాస్తా మరియు టి.నూకన్న మరియు ఇతరుల డ్రై భూమి, ఉత్తరం: డా॥ఎ.సువర్ణ గారి భూమి.
ఐటమ్ నెం.2: విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం యస్ఆర్ఓ, భీమునిపట్నం మండలం, చేపల ఉప్పాడ గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.16/2ఎలోని మొత్తం విస్తీర్ణం ఎ.1.57 సెంట్లులో ఎ.0.26 సెంట్లు లేదా 0.104 హెక్టార్ల (వాస్తవంగా 774.40 చ॥గ॥లు కలదు) ఖాళీ ప్లాటు యావధాస్తి సేల్ డీడ్ నెం.4159/2014, తేది:23.08.2014 ప్రకారం శ్రీమతి అల్లూరు సువర్ణ, భర్త: అల్లూరి లక్ష్మీనరసింహవర్మగారికి చెందినది. హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: డా॥ఎ.ఎల్.ఎన్.వర్మగారి భూమి, పడమర : రాస్తా మరియు టి.నూకన్న మరియు ఇతరుల డ్రై భూమి, ఉత్తరం: రోడ్డు.
ఐటమ్ నెం.3: విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం యస్ఆర్ఓ, భీమునిపట్నం మండలం, చేపల ఉప్పాడ గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.16/2ఎలోని మొత్తం విస్తీర్ణం ఎ.1.57 సెంట్లులో ఎ.0.26 సెంట్లు లేదా 0.104 హెక్టార్ల (వాస్తవంగా 774.40 చ॥గ॥లు కలదు) ఖాళీ ప్లాటు యావధాస్తి సేల్ డీడ్ నెం.4157/2014, తేది:23.08.2014 ప్రకారం శ్రీ అల్లూరి సీతారామచంద్ర రాజుగారికి చెందినది. హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: రోడ్డు, పడమర : జివివిఆర్‌పి వర్మ & పద్మావతి గార్ల డ్రై భూమి, ఉత్తరం: శ్రీమతి ఎఆర్‌విపి రమాదేవిగారి భూమి.
ఐటమ్ నెం.4: విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం యస్ఆర్ఓ, భీమునిపట్నం మండలం, చేపల ఉప్పాడ గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.16/2ఎలోని మొత్తం విస్తీర్ణం ఎ.1.57 సెంట్లులో ఎ.0.26 సెంట్లు లేదా 0.104 హెక్టార్ల (వాస్తవంగా 1258.40 చ॥గ॥లు కలదు) ఖాళీ ప్లాటు యావధాస్తి సేల్ డీడ్ నెం.4156/2014, తేది:23.08.2014 ప్రకారం శ్రీమతి అల్లూరి రంగా వర ప్రసాద్ రమాదేవి, భర్త: అల్లూరు సీతారామచంద్ర రాజుగారికి చెందినది. హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: శ్రీ ఎ.ఎస్.రాజు గారి భూమి, పడమర : టి.నూకన్న & నాగరత్నం గార్ల డ్రై భూమి, ఉత్తరం: శ్రీ ఎఎల్ఎన్ వర్మగారి భూమి.
ఐటమ్ నెం.1, 2, 3 & 4 ల ఆస్తి విస్తీర్ణం ఎ.1.04 సెంట్లు (వాస్తవంగా 84 సెంట్లు లేదా 4065.60 చ॥గ॥లుగా కలదు) కలిపి ఒకే లాట్‌గా అమ్మబడును.
గమనిక : భీమునిపట్నం సివిల్ కోర్టులో మూడవ పార్టీ O.S నెం.118/2020 దాఖలు చేసినారు. బ్యాంకుల ద్వారా సెక్యూర్డు ఆస్తిపై తనఖా హక్కులు అమలులో ఉన్నాయి.
రిజర్వు ధర : రూ.3,66,00,000/- ధరావత్తు : రూ.36,60,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-
ఇ-వేలం తేదీ : 09-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:24-12-2025 నుండి 08-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క “వాలెట్”లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
తేది:19-12-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

అప్పన్న సన్నిధిలో ఏపీఎల్ఏ కమిటీ ప్రతినిధులు

సింహాచలం, న్యూస్‌టుడే: ఏపీ శాసనసభ కమిటీ (అధీన చట్టాలు) ప్రతినిధులు మంగళవారం సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. కమిటీ ఛైర్మన్ తోట త్రిమూర్తులు, సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ ఏఈవో తిరుమలేశ్వరరావు, అధికారులు స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణ చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అధికారులు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

కప్పస్తంభం వద్ద మొక్కుతున్న తోట త్రిమూర్తులు, బండారు శ్రావణి శ్రీ

ప్రభుత్వ జీవోలనూ నిలిపేస్తారా..?

జీవీఎంసీ అధికారులను ప్రశ్నించిన ఎమ్మెల్సీ గంటా

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ఆదివరం (సింహాచలం), న్యూస్‌టుడే: ప్రభుత్వం జీవో జారీ చేసినా ఉత్తర్వులను అమలు చేయకుండా నిలిపేస్తారా అంటూ భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను గట్టిగా ప్రశ్నించారు. మంగళవారం పాత ఆదివరం - శొంఠ్యాం బృహత్తర ప్రణాళిక రోడ్డు పరిశీలనకు విచ్చేసిన ఆయనను ఆదివరం గ్రామ బీఆర్టీఎస్ బాధితులు కలిశారు. 98వ వార్డు కార్పొరేటర్ పీవీ నరసింహం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సమస్యలు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ పత్రికల్లో వ్యతిరేక వార్తలు ప్రచురితమయ్యాయని ప్రభుత్వ ఉత్తర్వులను ఎలా నిలిపేస్తారని టీపీవీ హరిదాసును ప్రశ్నించారు. జీవో అమలు చేయకపోవడంపై కార్పొరేటర్ ఆధ్వర్యంలో బాధితులు గంటాకు ఫిర్యాదు చేశారు. జీవో విషయం తెలియదని జీవీఎంసీ కమిషనర్ చెబుతుంటే ఆదే కమిషనర్ డీటీటీలను పునఃపరిశీలన చేయాలని ఆదేశించినట్లు ప్రణాళిక అధికారులు చెబుతున్నారని ఎమ్మెల్యే కార్పొరేటర్ వివరించారు. జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఫిర్యాదుతో ప్రభుత్వ జీవో అమలు నిలిపివేయడం అన్యాయమని వాపోయారు. రెండేళ్ల క్రితం కమిటీ పూర్తిస్థాయి విచారణ చేసిన తర్వాత ప్రభుత్వం జీవో విడుదల చేసిందని గుర్తు చేశారు. తొలుత బీఆర్టీఎస్ బాధితులు ఎమ్మెల్యే గంటాను సత్కరించారు. టీడీఆర్‌లు జీవో తక్షణమే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సింహాద్రి వర్గ సంఘం ప్రతినిధులు, ఆదివరం గ్రామస్థులు ఎమ్మెల్యేను కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వీఎం ఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్, భీమిలి ఆర్డీవో సంగీత్‌మాధుర్, తెదేపా వార్డు అధ్యక్షుడు పందర్ల శ్రీనివాస్, తది తరులు పాల్గొన్నారు.

జనవరిలో గోధుమ పిండి పంపిణీ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో రేషన్‌కార్డుదారులకు జనవరి నెలలో బియ్యం, పంచదార, రాగులతో పాటు గోధుమపిండి పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని జేసీ మయూర్‌అశోక్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి కార్డుకు కిలో పిండిని రూ.18కి అందిస్తామన్నారు.

జనవరి 18వరకు ఏయూకు సెలవులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయానికి బుధవారం నుంచి జనవరి 18వ తేదీ వరకు సెలవులు ప్రకటించారు. వరుసగా క్రిస్మస్, సంక్రాంతి పండగలు రావటంతో ఏయూ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. బుధవారం నుంచి వసతి గృహాలను మూసి వేయనున్నామని రెక్టార్ ఆచార్య పి.కింగ్ తెలిపారు. కొందరు ఆఫ్ విద్యార్థులు తాము పోటీ పరీక్షలు రాయనున్నందున వసతిగృహం తెరిచి ఉంచాలని కోరగా వీసీ నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.

జూలో నెమలి ఎన్‌క్లోజర్ ప్రారంభం

ఎన్‌క్లోజర్‌ను ప్రారంభిస్తున్న ప్రధాన అటవీ సంరక్షణ అధికారి చలపతిరావు

ఎండాడ, న్యూస్‌టుడే: విశాఖ ఇందిరాగాంధీ జూలాజికల్ పార్కులో నూతనంగా అభివృద్ధి చేసిన నెమలి ఎన్‌క్లోజర్‌ను ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (పీసీసీఎఫ్) డా.పి.వి.చలపతిరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా.. ఈ ఎన్‌క్లోజర్‌లో 40 నెమళ్లు వరకు నివాసం ఉంచవచ్చన్నారు. వాటి సంక్షేమం, సంరక్షణ సహజ వాతావరణం ఉంటుందన్నారు. జంతు ఎన్‌క్లోజర్లను మెరుగుపరచడం, సందర్శకుల అవగాహన పెంపొందించడంలో జూ సిబ్బంది చేసిన కృషిని అభినందించారు. ఇషాన్వి మనస్వి అనే ఇద్దరు అక్కచెల్లెలు 15 నెమళ్లను దత్తత తీసుకున్నట్లు క్యూరేటర్ తెలిపారు. ఇందుకు ఒక్కో ఖర్చును రూ.45 వేల అంద జేశారన్నారు. కార్యక్రమంలో అదనపు పీసీసీఎఫ్ శాంతి ప్రియాపాండే, ఎం. దివాన్ మైదీన్, క్యూరేటర్ జి. మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

జెడ్సీ సింహాచలంపై సస్పెన్షన్ ఎత్తివేత

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మధురవాడ జోనల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన పోతూరు సింహాచలంపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేస్తూ మంగళవారం మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ.ని.శా అధికారులు 2024 నవంబరులో ఆయన ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నట్లు కేసు నమోదు చేశారు. అప్పట్లో నిర్వహించిన దాడుల్లో రూ.2.23 కోట్ల మేర ఆస్తులు కూడబెట్టినట్లు ఆ.ని.శా గుర్తించింది. ఇప్పుడు సింహాచలానికి ప్రాధాన్యం లేని పోస్టు ఇవ్వాలని ఆ.ని.శా అధికారులు సీడీఎంఏ (కమిషనర్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్)ను ఆదేశించారు.

కొరాపుట్ వరకే కిరండూల్ రైలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: కేకే లైన్‌లో చేపడుతున్న భద్రతాపరమైన ఆధునికీకరణ పనుల నేపథ్యంలో బుధవారం పలు రైళ్ల గమ్యాలను కొరాపుట్ వరకే కుదించనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. విశాఖ- కిరండూల్ (58501/02) రైలు కొరాపుట్ వరకే రాకపోకలు సాగిస్తుంది. జగదల్‌పూర్‌లో బయలుదేరాల్సిన జగదల్‌పూర్- భువనేశ్వర్ (18448) హిరాఖండ్ ఎక్స్‌ప్రెస్ కొరాపుట్ నుంచి బయలుదేరుతుందన్నారు.

బ్యాంకు అధికారులు, రుణ గ్రహీతలకు జైలు, జరిమానా

విశాఖ లీగల్, న్యూస్‌టుడే: అధికార దుర్వినియోగంతో పాటు, మోసపూరిత విధానాలకు పాల్పడిన బ్యాంకు అధికారులకు, ఇతర నిందితులకు జైలు, జరిమానా విధిస్తూ విశాఖ సీబీఐ కేసుల ఒకటో అదనపు ప్రత్యేక ప్రధాన న్యాయస్థానం న్యాయమూర్తి పి.విజయదుర్గ తీర్పు ఇచ్చారు. మంగళవారం సీబీఐ అధికారులు తెలిపిన వివరాల మేరకు.. 2010-11 మధ్య కాలంలో తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి మేనేజర్‌గా పి.వెంకటేశ్వరరావు, సహాయ బ్రాంచి మేనేజర్‌గా పి.సుబ్బారావు విధులు నిర్వహించారు. వారు సరైన పత్రాలు తీసుకోకుండానే.. ఎస్.సత్యనారాయణరెడ్డి, డి.శ్రీనివాస్‌రెడ్డి, ఎన్.నాగేశ్వరరావు, ఎ.సత్యనారాయణరెడ్డి, ఎం.వి.నారాయణరెడ్డి, ఎం.వి.కనకదుర్గ ప్రసాద్‌రెడ్డి, ఎంపీ.యూన్నిలక్ష్మి, సీహెచ్.శ్రీలక్ష్మీదేవికి రుణాలు మంజూరు చేశారు. సమాచారం అందుకున్న సీబీఐ అధికారులు విచారణ చేసి, బ్యాంకుకు రూ.2.97 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు లెక్క తేల్చారు. నిందితులపై కేసు నమోదు చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి.. బ్యాంకు అధికారులకు ఐదు సంవత్సరాల చొప్పున, ఎస్.సత్యనారాయణరెడ్డి, డి.శ్రీనివాస్‌రెడ్డి, ఎన్.నాగేశ్వరరావు, ఎ.సత్యనారాయణరెడ్డి, ఎం.వి.నారాయణరెడ్డికి రెండు సంవత్సరాల చొప్పున జైలుశిక్షతో పాటు ఒక్కొక్కరికీ రూ.1.10లక్షల జరిమానా విధించారు. ఎం.వి.కనకదుర్గ ప్రసాద్‌రెడ్డి, ఎంపీ.యూన్నిలక్ష్మి, సీహెచ్.శ్రీలక్ష్మీదేవికి రెండేళ్ల చొప్పున జైలుశిక్షతో పాటు అందరూ కలిసి రూ.45 వేల జరిమానా చెల్లించాలని న్యాయమూర్తి ఆదేశించారు.

అదృశ్యమైన మహిళ పుష్కర కాలం తర్వాత ప్రత్యక్షం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: పదమూడేళ్ల క్రితం ఇంటి నుంచి అదృశ్యమైన మహిళ కేసును న్యూపోర్ట్ పోలీసులు మంగళవారం ఛేదించారు. తెలంగాణలో ఉన్న ఆమెను తీసుకొచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. సీఐ కామేశ్వరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెదగంట్యాడకు చెందిన మహిళ(39) పదమూడేళ్ల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదు. దీనిపై అప్పట్లో న్యూపోర్ట్ పోలీసులకు తండ్రి ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఆనాటి నుంచీ ఆమె ఆచూకీ దొరక్కపోవడంతో కేసును పక్కన పెట్టేశారు. కుటుంబ సభ్యులు కూడా ఆమెపై ఆశలు వదులుకున్నారు. ఐదేలాంటి.. పెండింగ్ కేసులపై విచారణ జరుపుతున్న పోలీసులకు మహిళ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నట్లు సమాచారం అందడంతో ప్రత్యేక బృందాలు అక్కడికి వెళ్లి ఎట్టకేలకు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం న్యూపోర్ట్ పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

చికెన్ ధరలు

(కేజీ - రూ.లలో)

	విత్ స్కిన్	బ్యాగ్
ఫారం గేటు	121	120
లైవ్	148	140
డ్రెస్డ్	215	250
స్కిన్‌లెస్	244	260

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, డి.నెం.14-1-1/2బి, 2వ ఫ్లోర్, మోర్ ఎదురుగా, మహారాణిపేట, విశాఖపట్నం - 530002

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద ... శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ... కంపెనీస్ యాక్ట్ 2013 క్రింద ... సెక్షన్ 13(4) క్రింద ... తేదీ 22.12.2025న స్వాధీనం చేసుకున్నారు.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి
1.అంగా సూర్య లక్ష్మి, భర్త: ఏ.అప్పలరాజు, ఫ్లాట్ నెం.441, ఆర్.హెచ్.కాలనీ, కొత్త దిబ్బపాలెం గ్రామం, పెదగంట్యాడ మండలం, విశాఖపట్నం-530044. 2.అంగా అప్పలరాజు, తండ్రి: ఎ.అప్పారావు, ఫ్లాట్ నెం.441, ఆర్.హెచ్.కాలనీ, కొత్త దిబ్బపాలెం గ్రామం, పెదగంట్యాడ మండలం, విశాఖపట్నం-530044. 3.అంగా ప్రసాదరావు, తండ్రి: ఎ.అప్పలరాజు, ఫ్లాట్ నెం.441, ఆర్.హెచ్.కాలనీ, కొత్త దిబ్బపాలెం గ్రామం, పెదగంట్యాడ మండలం, విశాఖపట్నం-530044. 4.కంబాల రాజు, తండ్రి: కె.రాజు, హెచ్.నెం.15-03-206, కలంగి వారి వీధి, రామాలయం రోడ్, గంగవరం, విశాఖపట్నం-530044	ఋణ ఖాతా నెం. VZGCTTF2212290005 డిమాండ్ నోటీసు క్రింద రూ.23,74,423.95/- ... డిమాండ్ నోటీసు తేది : 19-09-2025

పెదగంట్యాడ సబ్ రిజిస్ట్రార్, డాక్యుమెంట్ నెం.6995/2022 ప్రకారం అంగా సూర్య లక్ష్మి గారి స్థిరాస్తి వివరములు: ... ప్లాటు నెం.441లోని 160 చ.గజాలు లేదా 133.78 చ.మీటర్లు ... తూర్పు: 20 అడుగుల వెడల్పు రోడ్డు - 80 అడుగులు లేదా 10.47 మీటర్లు, దక్షిణం: ... పడమర: ... ఉత్తరం: ...

ప్రదేశం : విశాఖపట్నం, తేది : 22-12-2025 అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 కార్యాలయ చిరునామా:- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, డోర్ నెం.14-1-1/2బి, 2వ అంతస్తు, మోర్ ఎదురుగా, మహారాణిపేట, విశాఖపట్నం-530002.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) క్రింద 30 రోజుల తర్వాత అమ్మకం గురించి సమాచారమిస్తూ ఋణగ్రహీతకు ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

టు :

క్రమ సంఖ్య	ఋణగ్రహీతలు/హామీదారులు వివరములు
1.	పుష్పూరు దుర్గా ప్రసాద్, తండ్రి : విజయకుమార్, డి.నెం.5-7-162, ఫ్లాట్ నెం.201, ఓవెన్ హిల్ల ఎక్కువగ అపార్ట్మెంట్, పాండురంగాపురం, బీచ్ రోడ్, విశాఖపట్నం (ఋణగ్రహీత).
2.	పుష్పూరు క్రాంతి కుమారి, భర్త : పుష్పూరు దుర్గా ప్రసాద్, ఫ్లాట్ నెం.101, బి బ్లాక్, ఫార్చ్యూన్ హైట్స్, ... సూర్యబాగ్, విశాఖపట్నం-530046 (హామీదారు).
3.	కోడూరు శ్రీనివాసరావు, తండ్రి : కాశయ్యలు, డి.నెం.13-10-2/1, విసి రోడ్, అయ్యప్ప లార్డ్ దగ్గర, విశాఖపట్నం. (హామీదారు).
4.	కోడూరు సత్య లక్ష్మి, భర్త : కోడూరు శ్రీనివాసరావు, డి.నెం.13-10-2/1, విసి రోడ్, అయ్యప్ప లార్డ్ దగ్గర, విశాఖపట్నం. (హామీదారు).

అయ్యా/అమ్మా,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద ... ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

Ref: ఋణ అగ్రిమెంట్ నెం. MRNPTTF2101200003

మేము M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి చెన్నై, తేది 9-11-2022, C.P. No: 69-76 ఆఫ్ 2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం ...) ... తేది 26.06.2023 నాటికి రూ.47,49,631/- ... 15.02.2024 ...

షెడ్యూలు ఆస్తి వివరములు

యలమంచిలి సబ్-రిజిస్ట్రార్, డాక్యుమెంట్ నెం. 610/2021 ప్రకారం పుష్పూరు క్రాంతి కుమారి గారికి చెందిన, తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు: ఆస్తి వివరములు: విశాఖపట్నం జిల్లా, యలమంచిలి సబ్-జిల్లా, అచ్యుతాపురం మండలం, దుప్పిటూరు గ్రామ పంచాయితీ మరియు గ్రామ ఖాతాలు జిరాయితీ మెట్ట భూమి సర్వే నెం.396/9 భాగం నందు విస్తీర్ణం 2000 చ॥గ॥లు లేదా 1672.27 చ॥మీ॥లులోని భూమి. కొలతలు మరియు హద్దులు: తూర్పు: దాతకు చెందిన భూమి, దక్షిణం: దాత వదిలిన 30 అ॥ల రోడ్డు మరియు APIIC వారి భూమి, పడమర: దాత వదిలిన 30 అ॥ల రోడ్డు మరియు ముద్దపాటి సురేంద్ర గారి భూమి, ఉత్తరం: దేశంశెట్టి వెంకట రమణ @ డి. శ్రీనివాస రావు మరియు ఇతరులకు చెందిన భూమి.

తేది: 22.12.2025, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 కార్యాలయ చిరునామా:- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, డోర్ నెం.14-1-1/2బి, 2వ అంతస్తు, మోర్ ఎదురుగా, మహారాణిపేట, విశాఖపట్నం-530002.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) క్రింద 30 రోజుల తర్వాత అమ్మకం గురించి సమాచారమిస్తూ ఋణగ్రహీతకు ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

టు :

క్రమ సంఖ్య	ఋణగ్రహీతలు/హామీదారులు వివరములు
1.	ఉరిటి ప్రవీణ్ యాదవ్, తండ్రి: సోమి నాయుడు, డోర్ నెం. 5-10, దిబ్బపాలెం, కృష్ణా ఆలయం దగ్గర, అగనంపూడి, ఆర్ హెచ్ కాలనీ, పెదమడక, విశాఖపట్నం-530046. (ఋణగ్రహీత)
2.	ఉరిటి సంతోష్ మణి, భర్త: సోమి నాయుడు, డోర్ నెం. 5-10, దిబ్బపాలెం, కృష్ణా ఆలయం దగ్గర, అగనంపూడి, ఆర్ హెచ్ కాలనీ, పెదమడక, విశాఖపట్నం-530046. (హామీదారు)
3.	ఉరిటి సోమి నాయుడు, తండ్రి: అప్పన్న, డోర్ నెం. 5-10, దిబ్బపాలెం, కృష్ణా ఆలయం దగ్గర, అగనంపూడి, ఆర్ హెచ్ కాలనీ, పెదమడక, విశాఖపట్నం-530046. (హామీదారు).

అయ్యా/అమ్మా,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కి రావాల్సిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు హామీదారు ఉరిటి సోమి నాయుడు గారికి చెందిన ఆస్తుల అమ్మకం గురించి ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

Ref: ఋణ అగ్రిమెంట్ నెం. VZGCTTF1809250001

మేము M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి చెన్నై, తేది 9-11-2022, C.P. No: 69-76 ఆఫ్ 2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పుననుసరించి కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ యొక్క రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ ద్వారా ధృవీకరించబడిన ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది. రిజిస్టర్ ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 ... 20.09.2022 నాటికి రూ.78,89,429/- ... 20.09.2022 ... 30.01.2023 ... 25.08.2025 ...

షెడ్యూలు ఆస్తి వివరములు

నబ్బపరం సబ్-రిజిస్ట్రార్, డాక్యుమెంట్ నెం. 4003/2018 ప్రకారం ఉరిటి సోమి నాయుడు పేరున గల స్థిరాస్తి వివరములు: ఆస్తి వివరములు: విశాఖపట్నం జిల్లా, సబ్బవరం సబ్-జిల్లా, దువ్వాడ గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాలు, సర్వే నెం.3/1బి, 3/2బి, 3/3 నుండి 6, 3/7బి, 3/8బి, 3/9 నుండి 12, 3/14 నుండి 18, పంచాయతీ ఆమోదించిన లేఅవుటు నందు ప్లాట్ నెం.8 లోని 300 చ॥గ॥ లేదా 250.72 చ॥మీ॥కు కొలతలు మరియు హద్దులు: తూర్పు వైపున: 30 అ॥ రోడ్డు, పడమర వైపున: ప్లాట్ నెం.2 స్థలం, ఉత్తరం వైపున : ప్లాట్ నెం.7 స్థలం, దక్షిణంవైపున: ప్లాట్ నెం.9 స్థలం. కొలతలు: తూర్పు నుండి పడమరకు: 60 అ॥ లేదా 18.29 మీ॥, ఉత్తరం నుండి దక్షిణంకు: 45 అ॥ లేదా 13.72 మీ॥.

తేది: 22.12.2025, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

LIC HFL — LIC HOUSING FINANCE LTD

బ్యాక్ ఆఫీస్, 4వ అంతస్తు, ఉత్తర విభాగం, జీవన్ సమృద్ధి, న్యూ ఇన్వెస్ట్‌మెంట్ భవనం, ఎల్ఐసి ఎనెక్స్ భవనం, తిక్కన్న రోడ్డు, విశాఖపట్నం - 530004.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) యొక్క అధీకృత అధికారిగా క్రింద సంతకందారు ఆర్థిక ఆస్తులు యొక్క సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(12) క్రింద అందించబడిన అధికారములను అమలు చేయుటకు రూల్ 3 ని చదవండి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని క్రింది ఋణగ్రహీతలు / తనఖాదారులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. కావున ఋణగ్రహీతలు / తనఖాదారులు తెలియజేసిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున క్రింది సంతకందారుడు పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించి ఈ క్రింది ఆస్తిని భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు.

1 ఋణగ్రహీత పేరు : శ్రీ కూరాడ సత్యనారాయణ మూర్తి (మరణించినారు) & శ్రీమతి కూరాడ సుజాత (సహ-ఋణగ్రహీత మరియు మరణించిన ప్రిన్సిపల్ ఋణగ్రహీత కూరాడ సత్యనారాయణ మూర్తి గారి భార్య)

లోన్ ఖాతా నెం.: 711700000708 & 711700003739 ఏరియా ఆఫీస్: విశాఖపట్నం

ఆస్తి చిరునామా మరియు వివరములు : విశాఖపట్నం జిల్లా, గాజువాక సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, గాజువాక మండలం, కూర్మన్నపాలెం గ్రామం, సర్వే నెం.22/1 పార్ట్ లోని ఎల్.పి.నెం.18/2007 ప్రకారం వుడా లే అవుట్, పి.ఆర్.నెం.6/70 లోని లే అవుట్ ప్లాట్ నెం.63 మరియు 64, ఫేజ్-4, మాతృశ్రీ నగర్ లోని 600 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 59 చ॥గ॥లు లేదా 49.331 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "సాయి సఫైర్" క్రింది అంతస్తు నందు 1490 చ॥అ॥లు (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) విస్తీర్ణంతో గల నివాస ఫ్లాట్ నెం.ఎ-1. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.68 & 69, దక్షిణం : ప్లాట్ నెం.62, పడమర : 30 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.65. క్రింది అంతస్తు నందు గల నివాస ఫ్లాట్ నెం.ఎ-1 కు హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం : 6.9" కామన్ కారిడార్, లిఫ్ట్ మరియు ఫ్లాట్ నెం.ఎ-2, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Account Number : LHFLVK711700000708, IFSC Code : HDFC0004011 Bank : HDFC Bank, Seethammadhara, VSP, Beneficiary Name : LIC Housing Finance Ltd Colections AC CMS1, Visakhapatnam

రిజర్వు ధర : రూ.32,20,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ.3,22,000/-

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://www.bankeauctions.com
ఆస్తి తనిఖీ కొరకు తేదీ & సమయం	08.01.2026 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ మధ్యన
టెండరు / బిడ్ సమర్పించుటకు చివరి తేది	27.01.2026 సా॥ 04.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	28.01.2026 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ వరకు

2 ఋణగ్రహీత పేరు : శ్రీ కొండలరావు కోటపల్లి & శ్రీమతి కోటపల్లి పుష్పలత (సహ-ఋణగ్రహీత)

లోన్ ఖాతా నెం.: 7003150002828 ఏరియా ఆఫీస్: విశాఖపట్నం

ఆస్తి చిరునామా మరియు వివరములు : విశాఖపట్నం జిల్లా, గోపాలపట్నం ఎస్ఆర్ఓ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, వేపగుంట, సర్వే నెం.13/1, ఎల్.ఆర్.సి. ఫీల్డ్ స్కెచ్ ప్రకారం సర్వే నెం.13/పార్ట్, పట్టా నెం.74, ప్లాట్ నెం.22 లోని 300 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 30 చ॥గ॥లు లేదా 25.083 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "ఈశ్వర్ ఎన్‌క్లేవ్-2" మూడవ అంతస్తు నందు 1000 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల నివాస ఫ్లాట్ నెం.302. మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు : 30 అ॥ల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.21, పడమర : ప్లాట్ నెం.3, ఉత్తరం : ప్లాట్ నెం.23. మూడవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.302 నకు హద్దులు: తూర్పు: ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, దక్షిణం : ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, పడమర : కామన్ కారిడార్, మెట్లు & లిఫ్ట్, ఉత్తరం : ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్.

బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Account Number : LHFLVK7003150002828, IFSC Code : HDFC0004011 Bank : HDFC Bank, Seethammadhara, VSP, Beneficiary Name : LIC Housing Finance Ltd Colections AC CMS1, Visakhapatnam

రిజర్వు ధర : రూ.42,10,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ.4,21,000/-

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://www.bankeauctions.com
ఆస్తి తనిఖీ కొరకు తేదీ & సమయం	08.01.2026 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ మధ్యన
టెండరు / బిడ్ సమర్పించుటకు చివరి తేది	27.01.2026 సా॥ 04.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	28.01.2026 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ వరకు

3 ఋణగ్రహీత పేరు : శ్రీ తర్మంగి అర్జున్ & శ్రీమతి తర్మంగి కామమ్మ (సహ-ఋణగ్రహీత)

లోన్ ఖాతా నెం.: 711700008956 ఏరియా ఆఫీస్: గాజువాక

ఆస్తి చిరునామా మరియు వివరములు : విశాఖపట్నం జిల్లా, పెందుర్తి ఎస్ఆర్ఓ పరిధి, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, సరిపల్లి గ్రామం, సర్వే నెం.లు 257-1-ఎ, 257-1-బి లోని 0.1825 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో 144.5 చ॥గ॥లు లేదా 120.820 చ॥మీ॥ల భాగం స్థల విస్తీర్ణంలో క్రింది అంతస్తు నందు 1160 చ॥అ॥ల విస్తీర్ణంతో గల ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: హక్కుదారునికి చెందిన 114.5 చ॥గ॥ల విస్తీర్ణం, పడమర : ఇతరుల భవనం, ఉత్తరం : ఇతరుల భూమి.

బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Account Number : LHFLVK711700008956, IFSC Code : HDFC0004011 Bank : HDFC Bank, Seethammadhara, VSP, Beneficiary Name : LIC Housing Finance Ltd Colections AC CMS1, Visakhapatnam

రిజర్వు ధర : రూ.38,20,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ.3,82,000/-

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://www.bankeauctions.com
ఆస్తి తనిఖీ కొరకు తేదీ & సమయం	08.01.2026 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ మధ్యన
టెండరు / బిడ్ సమర్పించుటకు చివరి తేది	27.01.2026 సా॥ 04.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	28.01.2026 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ వరకు

4 ఋణగ్రహీత పేరు : శ్రీ వెంకట నాగ శేషు గొల్లి & శ్రీమతి పద్మావతి గొల్లి (సహ-ఋణగ్రహీత)

లోన్ ఖాతా నెం.: 711500013742 ఏరియా ఆఫీస్: విశాఖపట్నం

ఆస్తి చిరునామా మరియు వివరములు : విశాఖపట్నం డిస్ట్రిక్ట్ & రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, పెద గంట్యాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, గాజువాక మండలం, చిన గంట్యాడ గ్రామం, సర్వే నెం.143 పార్ట్ లోని పెద గంట్యాడ ఫేజ్ - 2, వుడా లే అవుట్ లోని ప్లాట్ నెం.ఎల్ఐజి-65 వద్ద పెద గంట్యాడ మండలం, పెద గంట్యాడ గ్రామం, సర్వే నెం.143 లోని పెద గంట్యాడ వుడా లే అవుట్ లోని ప్లాట్ నెం.ఎల్ఐజి-64 లోని 200 + 200 = 400 చ॥గ॥లు లేదా 334.452 చ॥మీ॥లు విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : 30 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : పెద గంట్యాడ లే అవుట్ లోని ఎల్ఐజి ప్లాట్ నెం.63, పడమర : పెద గంట్యాడ లే అవుట్ లోని ఎల్ఐజి ప్లాట్ నెం.లు 80 & 81, ఉత్తరం : పెదగంట్యాడ లే అవుట్ లోని ఎల్ఐజి ప్లాట్ నెం.66.

షెడ్యూలు-బి: ఐటమ్ నెం.1: షెడ్యూలు ఎ ఆస్తి 400 చ॥గ॥ల మొత్తంలో 40 చ॥గ॥లు లేదా 33.44 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థలంతో "గౌరి హైట్స్" నాల్గవ అంతస్తు నందు 1145 చ॥అ॥లు (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) విస్తీర్ణంతో మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల నివాస ఆర్‌సిసి ఫ్లాట్ నెం.501. హద్దులు : తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్.

ఐటమ్ నెం.2: షెడ్యూలు ఎ ఆస్తి 400 చ॥గ॥ల మొత్తంలో 40 చ॥గ॥లు లేదా 33.44 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థలంతో "గౌరి హైట్స్" నాల్గవ అంతస్తు నందు 1145 చ॥అ॥లు (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) విస్తీర్ణంతో మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల నివాస ఆర్‌సిసి ఫ్లాట్ నెం.502. హద్దులు : తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం : కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Account Number : LHFLVK711500013742, IFSC Code : HDFC0004011 Bank : HDFC Bank, Seethammadhara, VSP, Beneficiary Name : LIC Housing Finance Ltd Colections AC CMS1, Visakhapatnam

రిజర్వు ధర : రూ.78,40,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ.7,84,000/-

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://www.bankeauctions.com
ఆస్తి తనిఖీ కొరకు తేదీ & సమయం	08.01.2026 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ మధ్యన
టెండరు / బిడ్ సమర్పించుటకు చివరి తేది	27.01.2026 సా॥ 04.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	28.01.2026 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ వరకు

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / ఆస్తి (SARFAESI, ACT 2002 నందు నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వారు సీల్డ్ కవర్/లు లేదా ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తిని "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఆహ్వానించుచున్నారు.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ చెప్పబడినవి

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించ వీలులేని", ప్రాతిపదిక పై మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లి., వారిచే ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి., వారిచే నిర్వహించబడును.

2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ https://www.bankeauctions.com నందు నమోదు చేసుకొనవలెను మరియు వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఉచితముగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తి గల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడరు మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి., ప్లాట్ నెం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గురుగ్రాం 122003, హెల్ప్‌లైన్ సపోర్ట్ టీమ్ : 91-7191981124/25/26, శ్రీ ధరణి కృష్ణ, ఫోన్ నెం.99481 82222, ఇ-మెయిల్ : andhra@c1india.com సంప్రదించగలరు.

3) బిడ్ పెంపుదల కొరకు ఒక్కొక్క బిడ్‌కు రూ.10,000/- పొడిగింపబడును.

4) పైన పేర్కొన్న తేదీలలో ముందస్తు అపాయింట్‌మెంట్ కొరకు పైన పేర్కొన్న ఆస్తుల తనిఖీని చేసుకోవచ్చు. ఇతర వివరములకు కొరకు సంప్రదించుటకు ఫోన్ నెం. : 9392222077 & 9490738398

ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి"., at https://www.bankeauctions.com వారి వెబ్‌సైట్ దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును.

తేది : 23.12.2025, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

BUSINESS OFFER

ఎలక్ట్రికల్ వర్క్ సబ్ కాంట్రాక్టర్లు కావలెను

నర్సీపట్నం అడ్డురోడ్డు వద్ద జరుగుతున్న అపార్ట్‌మెంట్ ప్రాజెక్టు కొరకు ఎలక్ట్రికల్ వర్క్ సబ్ కాంట్రాక్టర్లు కావలెను.

V.R. Nirman (P) Ltd. Seethammadhara, VSP-13 Contact: 9490240735

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదాలేదా నెలవారీవడ్డీకి పర్సనల్‌లోన్స్ ఇప్పబడును. ఆయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ 7386201191.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ మం. గోవిందపురం రోడ్డు, హైవేకి 1/2km తా.రోడ్డు ఫేసింగ్, 9ఎకరాలు కొబ్బరితోట &13ఎకరాలు 100' రోడ్డు ఉన్న స్థలం అమ్మకం. 9440255187

PLOT FOR SALE

SUJATHANAGAR

సుజాతనగర్‌లో 167గ॥లు వుడా LP & చినముషిడివాడలో 170గ॥లు వుడా N/F స్థలంలు అమ్మకం. ✆ 6281307400/ 9985049722.

SHOP FOR SALE

GENERAL

10'x11' shop at Anuratna Commercial Complex, Dwarakanagar, Vizag. Contact: 9885969483.

WANTED

GENERAL

వైజాగ్ RTC కాంప్లెక్స్ 25KM పరిధిలో 15,000- 40,000 Sft. వరకు Rent/ Purchase/Long Leaseకు కావలెను. ✆ 7989494916.

TO LET

GENERAL

3BHK for Rent, East Point Colony, Main Road facing balcony with bird Net, First Flr, No car parking, only 2Wheeler. Contact: 9000249472

JOBS

Tele Callers (F) & Office Executive (M) for reputed Bank Loans DSA at Akkayyapalem. Qlf: Inter & above. Cont: 7386116699.

Wanted Marketing Executives & Auto Drivers for Well Reputed FMCG Products work at Sagarnagar, Vizag. Cont: 9030147666.

అయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్ వైజాగ్‌లో పనిచేయుటకు * లోన్ ఆఫీసర్స్ M/F కావలెను. కంప్యూటర్‌లో అనుభవం కలిగిన Female అభ్యర్థినులు కావలెను. జీతం: 18,000 to 25,000 నోటార్గెట్స్, ఇన్సెంటివ్. 2 వీలర్ మస్ట్ ✆ 7093267891

FACULTY/ TEACHERS

గాజువాకలో విశాఖ డిఫెన్స్ అకాడమీ కొరకు టెలీకాలర్స్ ఇంటర్/ డిగ్రీ. 8K. 9AM-6PM & సా॥ JL's 6.30PM-9.30PM. B.Sc./ B.Tech. 4K. 9848577745/ 9666694545.

BANKING/ INSURANCE

Wanted telecallers for banking products. Fixed salary+Incentives. Contact: 9704440087, 9491553557.

SECURITY GUARDS

మధురవాడలో ప్రముఖ డిగ్రీ కాలేజ్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూ: 12 గం॥. జీ: 14,000/-, 10th క్లాస్, వ॥ 45 సం॥లోపు & వైజాగ్ సిటీ ఏరియాలో గార్డ్స్ కావలెను. 7997895389, 6303364553, 7893197794.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1: **అఖండ-2**
స్క్రీన్-2: **అవతార్ ఫైర్ అండ్ యాష్**

'పది'లో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: ఈ ఏడాది పదో తరగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈఓ ఎన్.ప్రేమకుమార్ సూచించారు. పెందుర్తి మండలం రాంపురం జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన మంగళవారం సందర్శించారు. వంద రోజుల ప్రణాళిక అమలు తీరుపై ప్రధానోపాధ్యాయుడు రాముని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి చదువు పురోగతిపై ఆరా తీశారు. ముస్తాబు కార్యక్రమంపై నిర్లక్ష్యం వహించవద్దని ఆదేశించారు.

ఎకరానికి 25 బస్తాల దిగుబడి

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలో ఈ ఏడాది వరి పంట ఎకరానికి 25 బస్తాల దిగుబడి వచ్చిందని మండల సహాయ గణాంకశాఖ అధికారిణి కె.రామలక్ష్మి తెలిపారు. మండలంలోని రైతులు 1387 హెక్టార్లలో వరి సాగు చేశారన్నారు. మొత్తం మీద 42 పంట కోత ప్రయోగాలు చేశామన్నారు. చిట్టి ముత్యాలు రకం వరి దిగుబడి తగ్గినట్లు గుర్తించామన్నారు. అయితే ధాన్యాన్ని విక్రయించుకోవాలంటే కొనుగోలు కేంద్రాలు తెరవడం లేదని రైతులు వాపోయారు. సార్టెక్స్ ధాన్యాన్ని నిలువ చేసుకోవడం కష్టంగా ఉందని, వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరవాలని కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం నాయుడుపాలెం, వాడచీపురుపల్లి గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. – **రమణ, స్థానికుడు.** ✓: త్వరలో సిబ్బందిని పంపించి కుక్కల నియంత్రణకు కృషి చేస్తాం. – **మల్లికార్జునరావు, డిప్యూటీ ఎంపీడీవో**

వేపగుంట, న్యూస్‌టుడే: దుర్గానగర్ ప్రధాన రహదారి ఎగుడు దిగుడుగా మారడంతో ఇబ్బందులు పడుతున్నాం. – **అప్పారావు, స్థానికుడు.** ✓: పరిశీలించి తగుచర్యలు తీసుకుంటాం. – **దిలీప్‌కుమార్, వర్క్సువిభాగ ఈఈ.**

సబ్బవరం, న్యూస్‌టుడే: ఆరిపాక శివారు లగిశెట్టిపాలెం శ్మశానవాటిక తుప్పలతో నిండిపోయింది. – **ఎం.మహేష్, ఆరిపాక**
✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
– **పాలిశెట్టి పద్మావతి, సర్పంచి**

గుల్లేపల్లిలోని కాలువలు వ్యర్థాలతో నిండిపోయాయి. మురుగు పారుదల కావడం లేదు. – **బీఎన్ నాయుడు, గుల్లేపల్లి.**
✓: వెంటనే సిబ్బందితో పూడిక తీయిస్తాం.
– **బండారు మంగ, గ్రామ సర్పంచి.**

ఈత కొలనులో వి'జయ'విహారం!

పరవాడ, న్యూస్‌టుడే

పరవాడ మండలం పి.భోనంగిలోని ఓ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థి జంగం జయదీప్ ఈత పోటీల్లో దూసుకుపోతున్నాడు. ఒక పక్క చదువు.. మరో పక్క ఈత సాధన చేస్తున్నాడు. కోచ్‌లు మధుబాబు, హరినాథరెడ్డి పర్యవేక్షణలో కఠోరంగా శిక్షణ పొందుతున్నాడు. జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి ఈత పోటీల్లో పతకాల పంట పండిస్తున్నాడు. తాజాగా కర్ణాటక రాష్ట్రం మంగుళూరులో జరిగిన జాతీయస్థాయి ఫిన్ స్విమ్మింగ్ 50 మీటర్ల అప్నియా విభాగ పోటీల్లో సత్తా చాటి రజత పతకం కైవసం చేసుకుని ప్రశంసలు అందుకుంటున్నాడు.

కుటుంబ నేపథ్యం: స్వగ్రామం తిరుపతి. తండ్రి కేశవులు వ్యాపారం చేస్తుంటారు. తల్లి జ్యోత్స్న గృహిణి. కుమారుడికి ఈతపై ఉన్న ఆసక్తిని చూసిన తల్లిదండ్రులు ప్రోత్సహించారు. కోచ్‌ల వద్ద శిక్షణ ఇప్పించారు. పి.భోనంగి పాఠశాలలో చదువు, క్రీడల్లో శిక్షణ ఇస్తున్నారని తెలిసి ఇక్కడ చేర్పించారు. కోచ్‌ల ఆధ్వర్యంలో గత మూడేళ్లుగా క్రమం తప్పకుండా తర్ఫీదు పొంది నైపుణ్యాలు పెంచుకున్నాడు.

రజత పతకంతో జయదీప్

సాధించిన విజయాలు: ఈ ఏడాది నవంబరులో విశాఖలో జరిగిన రాష్ట్ర స్థాయి ఫిన్ స్విమ్మింగ్ 100మీటర్లు, 200 మీటర్లు, 50మీటర్ల బైఫిన్ విభాగ పోటీల్లో 3 స్వర్ణ పతకాలు, 50 మీటర్ల అప్నియా విభాగంలో స్వర్ణం, 50 మీటర్ల సర్ఫేస్ విభాగంలో కాంస్య పతకం సాధించాడు ★ నవంబరులో నరసరావుపేటలోని జరిగిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ ఈత పోటీల్లో కాంస్యం సాధించి ఈనెల 10న దిల్లీలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాడు. ★ 2024 జులైలో విశాఖలో జరిగిన ఫిన్ స్విమ్మింగ్ పోటీల్లో 100మీటర్లు, బైఫిన్‌లో 100 మీటర్ల సర్ఫేస్, 50మీటర్ల అప్నియా విభాగంలో మూడు రజత పతకాలు కైవసం చేసుకున్నాడు. దిల్లీలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో నాలుగోస్థానంలో నిలిచాడు. అదే ఏడాది నరసరావుపేటలో జరిగిన ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో కాంస్యం సొంతం చేసుకున్నాడు. ★ 2024 జులైలో కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి మోడరన్ పెంటాథ్లాన్ పోటీల్లో 2 కాంస్య పతకాలు సాధించి ఉత్తరాఖండ్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ★ 2023లో విశాఖలో జరిగిన రాష్ట్రస్థాయి ఫిన్ స్విమ్మింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించి పుణెలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాడు.

అంతర్జాతీయ స్థాయిలో పతకాలే లక్ష్యం:
'జాతీయస్థాయిలో రజత పతకం సాధించడం ఎంతో సంతోషాన్నిచ్చింది. 24 మంది క్రీడాకారులతో పోటీపడి విజయం సాధించా. ఆదే స్ఫూర్తితో మున్ముందు మరింత కఠోర సాధన చేసి అంతర్జాతీయస్థాయిలోనూ పతకాలు సాధించాలనే లక్ష్యంతో సాగుతున్నాన'ని జయదీప్ తెలిపాడు.

ప్రశ్నావళి ఛేదించి.. బహుమతులు సాధించి..!

'ఈనాడు-ఈటీవీ' ప్రతిభా పాటవ పోటీలకు విశేష స్పందన

పురుషోత్తపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 95వ వార్డు పురుషోత్తపురంలోని మహతి పాఠశాలలో మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై జరిగిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారిలో పి.ఐశ్వర్య ప్రథమ, ఆర్.దివ్యశ్రీ ద్వితీయ, కె.హర్షిత తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ కె.కె.వంశీమోహన్, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో మహతి పాఠశాల ప్రిన్సిపల్ వంశీమోహన్, ఉపాధ్యాయులు

చేతిబోరు ప్రారంభం

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డు లంకెలపాలెం శివారు గొర్లెపేటలో జీవీఎంసీ నిధులతో చేతి బోరు ఏర్పాటు చేశారు. మంగళవారం వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు బోరును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీటిని అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు ఎల్లా కోటేశ్వరరావు, దాసరి రామారావు, గణేష్, జి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చేతిబోరును ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు

భూకబ్జాకు యత్నించిన వ్యక్తి అరెస్టు

పరవాడ, న్యూస్‌టుడే: మండలంలోని తిక్కవానిపాలెం గ్రామంలో ఓ భూమికి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి కబ్జా చేయడానికి ప్రయత్నించిన వ్యక్తిని మంగళవారం అరెస్టు చేసినట్లు సీఐ మల్లికార్జునరావు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తికి తిక్కవానిపాలెం గ్రామంలో 6.86 ఎకరాల భూమి ఉంది. అదే గ్రామానికి చెందిన తిక్కాడ సత్యనారాయణ దానికి తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి విక్రయించడంతో పాటు భూకబ్జా చేయడానికి ప్రయత్నించాడని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సత్యనారాయణను అరెస్టు చేసి అనకాపల్లి న్యాయస్థానంలో హాజరు పరచగా రిమాండ్ విధించారని సీఐ తెలిపారు.

రైతులకు ఘన సత్కారం

చినముషిడివాడ(పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో మంగళవారం జాతీయ రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులను ఆహ్వానించి శాలువాలు కప్పి సత్కరించారు. రైతుల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో డీన్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ ఎల్లంనాయుడు, ఏవో జగదీష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులతో అధ్యాపకులు, విద్యార్థులు

వృక్షమా.. స్తంభమా..!

దర్పణం

సత్తివానిపాలెం(వేపగుంట), న్యూస్‌టుడే: సత్తివానిపాలెం శివారు పెట్రోల్ బంక్ సమీపంలోని ఓ స్తంభానికి తీగ మొక్క అల్లుకుపోయింది. ఎంతలా అంటే స్తంభం కూడా కనిపించడం లేదు. కేవలం దీపం మాత్రమే బయటకు కనిపిస్తోంది. విద్యుత్తు తీగలకు మొక్క తగిలితే సరఫరాలో హెచ్చుతగ్గులు వస్తున్నాయని, స్తంభాన్ని పట్టుకుంటే విద్యుదాఘాతం పొంచి ఉందని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పైపైన పనులు..ఛిద్రమవుతున్న దారులు..!

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: నరవ ప్రధాన రహదారిపై పడిన గుంతలకు ఆర్‌అండ్‌బీ అధికారులు మరమ్మతులు చేయిస్తున్నా అవి మూణ్నాళ్ల ముచ్చటగానే ఉంటున్నాయి. మంగళవారం మరోసారి బీటీ తారువేసి గుంతలు పూడ్చించారు. కొద్ది రోజులకే అది లేచిపోయి గుంతలు తేలుతున్నాయి. కోట నరవ, సత్తివానిపాలెం ప్రధాన రహదారిలో పెద్ద పెద్ద గోతులు పడి ప్రమాదకరంగా మారాయి. జీవీఎంసీ అధికారులు పరిశీలించి నాణ్యతతో మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రధాన రహదారిలో ప్యాచ్‌వర్కు చేసిన దృశ్యం

మురుగు సమస్యకు మోక్షమెప్పుడో..?

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం దుర్గానగర్ కాలనీలో మురుగు సమస్య ప్రజలను వేధిస్తోంది. కాలువలు లేక మురుగు నిలిచిపోయి దుర్వాసన వ్యాపించడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కాలుష్య కాసారంగా చెరువు

పరవాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రం పరవాడ పైడిమాంబ ఆలయానికి సమీపంలోని పైడమ్మబంద చెరువు అధ్వానంగా మారింది. చెరువుగట్టు వెంబడి చెత్తచెదారం పేరుకుపోయింది. నిర్వహణను గత కొంతకాలంగా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ దుస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. మున్ముందు ఇదే స్థితి కొనసాగితే చెరువు కాలుష్య కాసారంగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఫొటోగ్రాఫర్ల ఆత్మీయ కలయిక

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం దుర్గమాంబ ఫొటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనం మంగళవారం ఇరువాడ భీమలింగేశ్వర ఆలయ సమీపంలోని ఓ రిసార్ట్‌లో నిర్వహించారు. జిల్లా ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్ మధు మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్ల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేయాలన్నారు. అనకాపల్లి, గాజువాక, పెందుర్తి, చోడవరం, విశాఖపట్నంకు చెందిన అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు హాజరయ్యారు. ఫొటోగ్రఫీ కార్యశాలలు ఎక్కడ నిర్వహించినా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఫొటోగ్రాఫర్లు

పూర్ణామార్కెట్‌లో అగ్నిప్రమాదం

విద్యుదాఘాతంతో దుకాణాలు దగ్ధం

పూర్ణామార్కెట్(అల్లిపురం), న్యూస్‌టుడే: నగరంలోని పూర్ణామార్కెట్‌లో మంగళవారం తెల్లవారుజామున విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. పసుపు, కుంకుమ, ఇతర పూజాసామగ్రి, ముగ్గులో వేసే రంగులు విక్రయించే 15 దుకాణాలకు మంటలు వ్యాపించి, సామగ్రి మొత్తం దగ్ధమైంది. దట్టమైన పొగ కమ్మేయడంతో స్థానికులు అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది అక్కడకు చేరుకుని మంటల్ని అదుపు చేశారు. రూ.50 లక్షల మేర నష్టం వాటిల్లిందని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. ఉదయం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఘటనాస్థలిని పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వ్యాపారులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వన్‌టౌన్ సీఐ వరప్రసాద్ కేసు నమోదు చేశారు. జెడ్సీ ఎం.మల్లయ్యనాయుడు, తహసీల్దార్ పాత్రుడు, స్థానిక కూటమి నాయకులు ప్రమాద స్థలిని పరిశీలించారు.

ఇద్దరు విద్యార్థుల మాల్‌ప్రాక్టీస్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: నగరంలోని డాక్టర్ వి.ఎస్.కృష్ణ కళాశాలలో జరుగుతున్న ఏయూ దూర విద్య పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడుతూ పట్టుబడ్డారు. రెక్టార్ ఆచార్య కె.కింగ్, దూరవిద్య కేంద్రం సంచాలకులు ఆచార్య డి.ఎ.నాయుడు మంగళవారం ఆ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇద్దరు విద్యార్థులు చూచిరాతకు పాల్పడుతుండగా గుర్తించి డిబార్ చేశారు. అనైతికతకు పాల్పడే విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పరీక్షల నిర్వహణలో కేంద్రాల నిర్వాహకులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

మధ్యాహ్న భోజన పథకం తనిఖీ

వేపగుంట, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖాధికారి ఎం.ప్రేమకుమార్ మంగళవారం వేపగుంట జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట శాలలోకి వెళ్లి మధ్యాహ్న భోజనం రుచి చూశారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు అమలుచేస్తున్న 100రోజుల ప్రణాళిక అమలు తీరుని పరిశీలించారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు అహర్నిశలు కష్టపడాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు కమలకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం ముస్తాబు కార్యక్రమం అమలు తీరును డీఈఓ పరిశీలించారు. ఓ విద్యార్థి తల సరిగా దువ్వుకొని రాకపోవడాన్ని గమనించిన ఆయన అతని తల దువ్వి రోజూ శుభ్రంగా రావాలని సూచించారు.

కూరను పరిశీలిస్తున్న డీఈవో ప్రేమకుమార్

కల్యాణ వేంకన్నకు లక్ష తులసీదళార్చన

సుజాతనగర్(పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ హరిహర క్షేత్రంలో కొలువైన కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం లక్ష తులసీదళార్చన సంప్రదాయబద్ధంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు ముప్పిరాల అనంతాచార్యులు నేతృత్వంలో అర్చకులు శ్రీవారికి సహస్రనామాలతో అర్చన చేశారు. ఉదయం తిరుప్పావై సేవాకాలం నిర్వహించారు. అనంతరం శ్రీవారి సన్నిధిలో పాశుర విన్నపం చేశారు.

తులసీదళార్చన చేస్తున్న అర్చకులు

గోదాదేవి అమ్మవారు.

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ఫార్మాసిటీలోని కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు స్వామివారికి ఆలయ ధర్మకర్త, మెట్రోకెమ్ ఫార్మా ఎండీ ఎన్.వెంకటేశ్వరరావు చేతుల మీదుగా సిందూర అభిషేకం, అష్టోత్తర పుష్ప సిందూర అర్చన చేశారు.

పెందుర్తి, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీనివాసుడి సన్నిధిలో మంగళవారం తిరుప్పావై సేవాకాలం సంప్రదాయబద్ధంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్షి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు శ్రీవారికి వేకువజామున ప్రాతఃకాల ఆరాధనలు జరిపారు. హారతులిచ్చి తిరుప్పావై ఎనిమిదవ పాశురాన్ని విన్నపం చేశారు.

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: రవినగర్ శేషాద్రి శిఖరంపైగల కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస పూజలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి సేవాకాలం, తిరుప్పావై, పాశుర విన్నపం, భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిపారు. లక్ష్మీపురం పోర్టు కాలనీలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కూడా ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు.


శ్రీనివాసుడికి హారతి సమర్పిస్తున్న అర్చకుడు

సబ్బవరం, న్యూస్‌టుడే: ధనుర్మాసం పురస్కరించుకుని సబ్బవరం దుర్గమాంబ ఆలయంలో మంగళవారం వేకువ జామున దుర్గమ్మ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున కళాకారులు వీధుల్లో నగర సంకీర్తనలు, అన్నమయ్య గీతాలు ఆలపిస్తూ మేల్కొలుపు చేపట్టారు. ఈ కార్యక్రమం సబ్బవరంలో రోజుకో వీధిలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కోరాడ శ్రీను అన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి అప్పలస్వామి

చిరుధాన్యాల పంటలతో ఆహార భద్రత

గొరపల్లి(పెందుర్తి), న్యూస్‌టుడే: దేశంలో అధిక జనాభా వరి, గోధుమలపై ఆధారపడటం వల్ల ఆహార భద్రతకు ప్రమాదం వాటిల్లుతోందని విశాఖ జిల్లా వ్యవసాయాధికారి కె.అప్పలస్వామి అన్నారు. ఆహార భద్రత మిషన్‌లో భాగంగా మంగళవారం ఆయన పెందుర్తి మండలం గొరపల్లి గ్రామంలోని రైతుసేవ కేంద్రంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు వరి, గోధుమలకు ప్రత్యామ్నాయంగా రాగి, ఇతర చిరుధాన్యాలను పండించాలని సూచించారు. చిరుధాన్యాలతో ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలను వివరించారు. మండల వ్యవసాయాధికారిణి చంద్రావతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ ఏడీ మాణిక్యాంబ, రైతులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు చర్చిల ముస్తాబు

పెందుర్తి, న్యూస్‌టుడే: క్రిస్మస్ పర్వదినానికి నియోజకవర్గంలోని చర్చిలు ముస్తాబయ్యాయి. పాత పెందుర్తిలోని ఇండియన్ పెంతెకోస్టల్ చర్చిని మంగళవారం విద్యుద్దీపాలతో అలంకరించారు. క్రిస్మస్ రోజున ప్రత్యేక ప్రార్థనలకు సన్నాహాలు చేశారు.

జాజులవానిపాలెంలో..

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ, చింతలగొర్లెవానిపాలెం, రావాడ, నమ్మిదొడ్డి, జాజులవానిపాలెం, దేశపాత్రునిపాలెం, తానాం, లంకెలపాలెం, పెదముషిడివాడ, దీపాంజలినగర్, పందివానిపాలెం తదితర గ్రామాల్లోని చర్చిలను సుందరంగా ముస్తాబు చేశారు. చర్చిల్లో బుధవారం నుంచే వేడుకలు ప్రారంభమవుతాయని, గురువారం క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయని పాస్టర్లు తెలిపారు.

వేపగుంట, న్యూస్‌టుడే: సూర్యచంద్రనగర్ కొండపైన, ముత్యమాంబ కాలనీ, వేపగుంట, నాయుడుతోట, బంటా కాలనీ, వరలక్ష్మీనగర్‌లోని చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

విద్యుద్దీపాల అలంకరణలో ఇండియన్ పెంతెకోస్టల్ చర్చి

మృతుడి నేత్రాల దానం

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తికి చెందిన సాయి హెల్పింగ్ హ్యాండ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ అవయవదానంపై కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాలతో స్ఫూర్తి పొందిన ఓ కుటుంబం మరణించిన వ్యక్తి నేత్రాలను దానం చేసింది. ట్రస్టు అధ్యక్షుడు దాడి శ్రీను తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. పాత డైరీ ఫారం దరి వివేకానందనగర్‌కు చెందిన అమనాపు సత్యం(80) సోమవారం రాత్రి వృద్ధాప్య సమస్యలతో మరణించారు. ఆయన కుమారులు శ్రీను, గోవింద్ సాయిట్రస్ట్ సభ్యుడు ములగాడ సూర్యభానుని సంప్రదించి నేత్రదానానికి అంగీకారం తెలిపారు.

ప్రతి విద్యార్థి సేవా భావం అలవరచుకోవాలి

సబ్బవరం, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచే సేవా భావం అలవరచుకోవాలని సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.శంకర్ సూచించారు. ఎన్ఎస్ఎస్ విభాగం యూనిట్-1 ప్రత్యేక సేవా శిబిరాన్ని సబ్బవరం మండలం నక్కవానిపాలెంలో మంగళవారం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ సుమారు 7 రోజులపాటు ఈ శిబిరం కొనసాగుతుందన్నారు. బ్రాండ్ ఆర్క్ సేవ్ ఎనర్జీ ఫౌండేషన్ గ్రామంలోని సుమారు 200మందికి గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా ఇచ్చారన్నారు. సంస్థ ప్రతినిధి ఎస్.సత్యవతి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి సోలార్, గ్యాస్ ఆధారిత వంటలను ప్రోత్సహించాలని కోరారు. ఎంపీటీసీ కె.అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రిన్సిపల్ శంకర్

హక్కులపై అవగాహన ఉంటేనే రక్షణ

వాడచీపురుపల్లి(పరవాడ), న్యూస్‌టుడే: ఆకర్షణీయమైన ప్రకటనలు చూసి వినియోగదారులు మోసపోవద్దని జిల్లా పౌరసరఫరాల అధికారి కె.వి.ఎల్.ఎన్.మూర్తి అన్నారు. కన్జ్యూమర్ రైట్స్ సేఫ్ గార్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో వాడచీపురుపల్లి జడ్పీ హైస్కూల్లో మంగళవారం జాతీయ వినియోగదారుల హక్కుల వారోత్సవాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ షాపింగ్‌లో ఎదురయ్యే సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కొనుగోలు చేసిన ప్రతివస్తువుకు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. నాసిరకం వస్తువులు ఇస్తే జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల కమిషన్లను ఆశ్రయించాలన్నారు. కన్జ్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ.. బాధిత వినియోగదారులు హెల్ప్‌లైన్ నెంబరు 1915ను సంప్రదించాలన్నారు. సంఘం అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ, సూరాడ రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న డీసీఎస్‌వో మూర్తి

ఆకట్టుకున్న ఎక్స్‌పో ప్రదర్శన

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: నరవ విశాఖ ఇంజినీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ విద్యార్థులు 'విట్ ఉత్సవ్ - 2కె25' పేరిట మంగళవారం ప్రాజెక్ట్స్ ఎక్స్‌పో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎన్ఎస్‌టీఎల్ శాస్త్రవేత్త మధుకిరణ్ హాజరై ప్రదర్శనను ప్రారంభించారు. విద్యార్థులు పుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని ఉత్తమ ఇంజినీర్లుగా తయారుకావాలని సూచించారు. యల్లపువానిపాలెం, ప్రహ్లాదపురం, సింహాచలం పరిసర ప్రాంతాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు హాజరై ప్రదర్శనను తిలకించారు. ఉత్తమ ప్రాజెక్టులను గుర్తించి మధుకిరణ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాళ్లు డి.వి.ప్రదీప్‌వర్మ, పి.ప్రసాద్, ఏవో పి.సుబ్బరాజు, ఓఎస్‌డీ గాయత్రి రామ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎన్ఎస్‌టీఎల్ శాస్త్రవేత్త మధుకిరణ్

'రాష్ట్రంలో హెచ్ఐవీ కేసులు తగ్గాయి'

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో హెచ్ఐవీ కేసులు తగ్గాయని రాష్ట్ర అసెంబ్లీ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ ఛైర్మన్ తోట త్రిమూర్తులు అన్నారు. మంగళవారం ఆయన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో శాఖాధికారులతో సమావేశమై, పలు అంశాలపై సమీక్షించారు. అనంతరం కేజీహెచ్‌లోని ప్రసూతి విభాగాన్ని సందర్శించారు. వైద్యులు, వార్డుల్లో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి... సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం పీజీ వైద్య విద్యార్థులు పదేళ్ల పాటు గ్రామీణ ప్రాంతాల్లో లేదా, ప్రభుత్వ శాఖల్లో పని చేయాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే అర్హత ధ్రువీకరణ పత్రాలు రద్దవుతాయని, రూ.50 లక్షల జరిమానా విధించే అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు బండారు శ్రావణి, కన్నా లక్ష్మీనారాయణ, వి.విశ్వనాథం, ఏపీఎల్ఏ సహాయ కార్యదర్శి డాక్టర్ వి.విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

స్టిక్కర్లు ఉంటేనే అనుమతి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూలో భద్రత కట్టుదిట్టం చేయడానికి యంత్రాంగం పలు చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు ప్రాంగణంలోకి ప్రవేశించే అధీకృత వాహనాలకు వెహికల్ ఎంట్రీ స్టిక్కర్‌లను జారీ చేయనున్నారు. స్టిక్కర్ ఉన్న వాహనాలను మాత్రమే ప్రాంగణంలోకి ప్రవేశించడానికి అనుమతిస్తారు. క్యాంపస్‌లో భద్రతను పెంచడానికి, అనధికారిక ప్రవేశాన్ని నిరోధించడానికి చర్యలు తీసుకున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు తెలిపారు.

(c) eenadu

'అయిలా'..
వైజ్ఞానిక ప్రయోగాలు చేయగలిగేలా..

- శాస్త్రవేత్తలకు చేదోడుగా కృత్రిమ మేధ

దిల్లీ: కృత్రిమ మేధ రోజురోజుకూ అనూహ్య పురోగతి సాధిస్తోంది. ఇప్పటివరకూ చాట్ జీపీటీ వంటి కృత్రిమ మేధ నమూనాలు వివిధ రకాల పత్రాల రచనలో, ప్రశ్నలకు సమాధానం చెప్పడంలో, డేటాను విశ్లేషించడంలో సహాయపడుతూ వచ్చాయి. దిల్లీ ఐఐటీ శాస్త్రవేత్తలు డెన్మార్క్, జర్మనీలకు చెందిన శాస్త్రవేత్తలతో కలిసి 'ఆర్టిఫిషియల్లీ ఇంటెలిజెంట్ ల్యాబ్ అసిస్టెంట్' (అయిలా) అనే సరికొత్త కృత్రిమ మేధ పరికరాన్ని రూపొందించారు. శాస్త్రవేత్తల మాదిరిగానే వైజ్ఞానిక ప్రయోగాలను నిర్వహించే సామర్థ్యం వీటికి ఉంటుంది. "అయిలా నా దైనందిన ప్రయోగాల్లో ఎంతో సాయపడుతోంది. గతంలో మైక్రోస్కోపు సాయంతో హై రిజల్యూషన్ చిత్రాలు తీసేందుకు ఒకరోజు పట్టేది. ఇప్పుడా పనిని కేవలం 7 నుంచి 10 నిమిషాల్లో పూర్తి చేస్తున్నాం" అని స్కూల్ ఆఫ్ ఇంటర్ డిసిప్లినరీ రీసెర్చ్‌కు చెందిన పీహెచ్‌డీ స్కాలర్ ఇంద్రజీత్ మండల్ తెలిపారు. అతి సూక్ష్మస్థాయిలో పదార్థాలను విశ్లేషించే అటామిక్ ఫోర్స్ మైక్రోస్కోప్‌పై అయిలా సాయంతో పరిశోధన నిర్వహించారు. అయిలా అత్యంత సంక్లిష్టమైన ఈ పరికరాన్ని సమర్థంగా ఉపయోగించ గలుగుతోంది. పరిశోధనల సమయంలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోగలుగుతోంది.



3 వేల డాలర్లు తీసుకోండి
అమెరికా నుంచి వెళ్లిపోండి

అక్రమ వలసదారులకు అగ్రరాజ్యం ఆఫర్

ఇంటర్నెట్ డెస్క్: అక్రమ వలసదారులను అమెరికా నుంచి పంపించేసేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తున్న ట్రంప్ యంత్రాంగం.. తాజాగా మరో కీలక ప్రకటన చేసింది. అమెరికాను స్వచ్ఛందంగా వీడేవారికి ప్రోత్సాహకంగా ఇచ్చే స్టైపెండ్‌ను మూడు వేల డాలర్లకు (సుమారు రూ.2.68 లక్షలు) పెంచుతున్నట్లు తెలిపింది. స్వదేశానికి వెళ్లిపోయేందుకు ఉచితంగా కల్పించే విమాన ప్రయాణ సదుపాయానికి ఇది అదనమని పేర్కొంది. ఈ ఏడాది చివరికల్లా అమెరికాను వీడేవారికే ఈ ఆఫర్ వర్తిస్తుందని వెల్లడించింది. ఇప్పటివరకూ ఈ స్టైపెండ్ కేవలం వెయ్యి డాలర్లుగా ఉన్న సంగతి గమనార్హం. ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోకుండా అమెరికాలోనే ఉంటే. . అక్రమ వలసదారులపై అరెస్టు, బహిష్కరణల రూపాల్లో కొరడా ఝుళిపిస్తామని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంలాండ్ సెక్యూరిటీ (డీహెచ్‌ఎస్) అధికారులు హెచ్చరిస్తున్నారు.

నా భార్యను తిడితే ఖబడ్దార్
కామెంటేటర్లకు వాన్స్ హెచ్చరిక

వాషింగ్టన్: భారత సంతతికి చెందిన తన భార్య ఉషా వాన్స్‌ను తిట్టేవారికి అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. 'నేను ఒకటే స్పష్టం చేయదలుచుకున్నా. నా భార్యపై విమర్శల దాడి చేసే వారు.. జెన్ సాకీగానీ, నిక్ ఫ్యూయెంటెస్‌గానీ.. వారు ఎవరైనాగానీ అశుద్ధం తినొచ్చు. అమెరికా ఉపాధ్యక్షుడిగా అది నా అధికారిక విధానం' అని వాన్స్ పేర్కొన్నారు. ఇటీవల తన పాడ్‌కాస్ట్‌లో ఉషను జాతిపరంగా కించపరిచేలా.. ఉపాధ్యక్షుడిని జాతి ద్రోహిగా పేర్కొంటూ నిక్ విమర్శలు చేశారు. దీనిపై వాన్స్ స్పందించారు. 'ప్రజలను జాతిపరంగా, సంస్కృతిపరంగా జడ్జ్ చేసేవారిపట్ల నా వైఖరి ఇలాగే ఉంటుంది. వారు యూదులైనా, శ్వేతజాతీయులైనా అంతే. మనం అలా వ్యవహరించకూడదు' అని స్పష్టం చేశారు.

ప్రజా జీవిత నియమాలు

✦ యువతను కలిసినప్పుడు వారిలో స్ఫూర్తి నింపాలి. ✦ చిన్నారులతో మమేకం అయినప్పుడు వారికి జ్ఞానం అందించాలి. ✦ వృద్ధులను కలిసినప్పుడు వారికి సాయం చేయాలి. ✦ మేధావులతో సమావేశమైనప్పుడు వారిని అధ్యయనం చేయాలి. ✦ నాయకులతో భేటీ అయినప్పుడు వారిని గౌరవించాలి. ✦ మూర్ఖులు ఎదురైనప్పుడు వారిని తప్పించుకోవాలి. ✦ వినయశీలురతో భేటీని విలువైనదిగా భావించాలి. ✦ మంచి మనసున్న వారిని కలిసినప్పుడు వారిలా వ్యవహరించేందుకు ప్రయత్నించాలి.

– జార్జ్, సీఈవో

అమెరికాలో
ట్రంప్ శ్రేణి యుద్ధనౌకలు

- శత్రుభీకరంగా నిర్మించనున్నట్లు దేశాధ్యక్షుడి ప్రకటన

వాషింగ్టన్: అమెరికా నౌకాదళాన్ని మరింత శక్తిమంతంగా మార్చబోతున్నట్లు దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటించారు. ఇందులో భాగంగా శత్రుభీకరమైన భారీ యుద్ధనౌకలను నిర్మిస్తామని వెల్లడించారు. ఈ 'ట్రంప్ శ్రేణి' యుద్ధ నౌకలు ప్రపంచంలోకెల్లా అత్యంత వేగవంతమైనవిగా, పెద్దవిగా ఉంటాయన్నారు. చరిత్రలో ఇప్పటివరకూ నిర్మించిన ఏ యుద్ధనౌకతో పోల్చినా.. తాము నిర్మించబోయేవి 100 రెట్లు ఎక్కువ శక్తిమంతమైనవిగా ఉంటాయని చెప్పారు. అమెరికా నౌకాదళం కోసం సిద్ధం చేస్తున్న 'గోల్డెన్ ఫ్లీట్'లో ఇవి భాగమవుతాయని పేర్కొన్నారు. ఫ్లోరిడాలోని తన మార్-ఎ-లాగో రిసార్ట్‌లో ట్రంప్ ఈ మేరకు నౌకాదళ ఆధునికీకరణ ప్రణాళికలను వివరించారు. పరిమాణంలో చిన్నగా ఉండే కొత్త యుద్ధనౌకలను నిర్మించాలన్న ప్రణాళికలను దాదాపు నెల రోజుల కిందటే అమెరికా నౌకాదళం ఉపసంహరించుకున్న సంగతి గమనార్హం.

'అయోవా' కంటే పొడవుగా, పెద్దగా..

అమెరికా అధ్యక్షుడు వెల్లడించిన వివరాల ప్రకారం- 'ట్రంప్ శ్రేణి' యుద్ధనౌకల్లో మొదటి దానికి 'యూఎస్‌ఎస్ డెఫియంట్'గా నామకరణం చేస్తారు. అది రెండో ప్రపంచ యుద్ధ కాలం నాటి అయోవా తరగతి భారీ యుద్ధ నౌకల కంటే పొడవుగా, పెద్దగా ఉంటుంది. దానిలో హైపర్‌సోనిక్ క్షిపణులు, అణు సామర్థ్యమున్న క్రూజ్ క్షిపణులు, రెయిల్ గన్‌లు, అత్యంత శక్తిమంతమైన లేజర్లను మోహరిస్తారు. ట్రంప్ శ్రేణి యుద్ధనౌకల డిజైనింగ్ పనులు ప్రస్తుతం సాగుతున్నాయని, 2030ల తొలినాళ్లలో వాటి నిర్మాణ ప్రక్రియ మొదలవుతుందని అమెరికా అధికారి ఒకరు తెలిపారు.

జ్ఞానపీఠ్ గ్రహీత వినోద్‌కుమార్ కన్నుమూత

రాయ్‌పుర్: ప్రముఖ హిందీ రచయిత, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత వినోద్‌కుమార్ శుక్లా (88) ఇక లేరు. వయోభారం సంబంధిత అనారోగ్య సమస్యల కారణంగా ఆయన మంగళవారం తుదిశ్వాస విడిచారు. శుక్లా 1937 జనవరి 1న ప్రస్తుత ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్‌లో జన్మించారు. హిందీ సాహిత్యంలో ఆయనకు ప్రత్యేక స్థానం ఉంది. నౌకర్ కీ కమీజ్, ఖిలేగా తో దేఖేంగే, దీవార్ మే ఏక్ ఖిర్కీ రహతీ థీ, ఏక్ చుప్పీ జగాహ్ వంటి నవలలను రచించి అందరి ప్రశంసలు పొందారు. సాధారణ వ్యక్తుల భావోద్వేగాలను తన రచనల్లో కళ్లకు కట్టినట్లు వివరిస్తారని శుక్లాకు పేరుంది. 'దీవార్ మే ఏక్ ఖిర్కీ రహతీ థీ'కిగాను 1999లో సాహిత్య అకాడమీ అవార్డును ఆయన పొందారు. ఈ ఏడాది నవంబరులో 59వ జ్ఞానపీఠ్ అవార్డుకు ఎంపికయ్యారు. శుక్లా ఈ నెల 2న ఊపిరి తీసుకోవడంలో బాగా ఇబ్బందిపడటంతో రాయ్‌పుర్ ఎయిమ్స్‌లో చేర్పించామని, అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం కన్నుమూశారని ఆయన కుమారుడు శశ్వంత్ తెలిపారు. శుక్లా మరణంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. హిందీ సాహిత్యానికి ఆయన చేసిన సేవ ఎప్పటికీ గుర్తుండిపోతుందని మోదీ పేర్కొన్నారు.



95 లక్షల మంది ఓటర్ల తొలగింపు

దిల్లీ: ఎన్నికల సంఘం మంగళవారం ప్రచురించిన ఓటర్ల జాబితాల ముసాయిదాల్లో 95 లక్షల మంది పేర్లు లేవు. మధ్యప్రదేశ్‌లో 5.74 కోట్ల మంది ఓటర్ల నుంచి 42.74 లక్షల మందిని తొలగించారు. కేరళలో 2.78 కోట్ల మంది నుంచి 24.08 లక్షల మందిని, ఛత్తీస్‌గఢ్‌లో 2.12 కోట్ల మంది నుంచి 27.34 లక్షల మంది ఓటర్లను తీసేశారు. అండమాన్ నికోబార్‌లో 3.10 లక్షల ఓటర్లలో సుమారు 64 వేల మందిని తొలగించారు. ఈ మేరకు ఓటర్ల జాబితాలు సవరించారు.

నైపుణ్యాలు, వేతనం ఎక్కువుంటేనే హెచ్-1బీ!

- ఫిబ్రవరి 27 నుంచి అమల్లోకి కొత్త విధానం
- వీసాల జారీలో లాటరీ పద్ధతికి స్వస్తి చెప్పనున్న అమెరికా

న్యూయార్క్, వాషింగ్టన్: హెచ్-1బీ వీసాల జారీ ప్రక్రియలో కీలక మార్పు చేపట్టేందుకు అమెరికా సిద్ధమైంది. ప్రస్తుతమున్న ర్యాండమ్ లాటరీ విధానానికి స్వస్తి పలికి.. అధిక నైపుణ్యాలు, ఎక్కువ వేతనాలు ఉన్న వ్యక్తులకు ఆ వీసాల జారీలో ప్రాధాన్యమిచ్చే సరికొత్త వ్యవస్థను దాని స్థానంలో ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్‌ఎస్) మంగళవారం ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ కొత్త పద్ధతికి సంబంధించిన నిబంధన వచ్చే ఏడాది ఫిబ్రవరి 27 నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది. 2027 ఆర్థిక సంవత్సరం హెచ్-1బీ క్యాప్ రిజిస్ట్రేషన్ సీజన్‌కు కూడా ఇదే వర్తిస్తుందని వెల్లడించింది. అమెరికా కార్మికుల ఉద్యోగ అవకాశాలతో పాటు పని పరిస్థితులు, వేతనాలను పరిరక్షించేందుకే నూతన నిబంధనను అమల్లోకి తీసుకొస్తున్నట్లు పేర్కొంది. హెచ్-1బీ వీసాల జారీకి ప్రస్తుతమున్న లాటరీ విధానాన్ని దుర్వినియోగం చేస్తూ చాలా కంపెనీలు విదేశాల నుంచి తక్కువ వేతనాలకే ఉద్యోగులను రప్పించుకుంటున్నాయని గుర్తుచేసింది.

అస్సాంలోని కర్బీలో మళ్లీ హింస

- ఇద్దరి మృతి

డిఫు, గువాహటి: అస్సాంలోని కర్బీ ఆంగ్‌లాంగ్ జిల్లాలో మళ్లీ అల్లర్లు చెలరేగాయి. ఆందోళనలు నిర్వహిస్తున్న రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఇద్దరు మృతి చెందారు. 38 మంది పోలీసులుసహా 45 మంది గాయపడ్డారు. ఖెరోనీ మార్కెట్ ప్రాంతంలో సోమవారం అల్లరిమూక కొన్ని దుకాణాలకు నిప్పు పెట్టింది. దీంతో మహిళలు, పిల్లలతో కలిసి బాధితులు మంగళవారం నిరసనకు దిగారు. ఆక్రమణదారులను ఖాళీ చేయించాలని డిమాండు చేశారు. అదే సమయంలో మరో గ్రూపూ ఆందోళనకు దిగింది. ఈ సందర్భంగా ఘర్షణ చోటుచేసుకుంది. ఇరు వర్గాలు రాళ్లు రువ్వుకున్నాయి. అంతకుముందు ఆందోళనకారులు రెండు మోటారు సైకిళ్లకు నిప్పు పెట్టారు. ఘర్షణల నేపథ్యంలో కర్బీ ఆంగ్‌లాంగ్, పశ్చిమ కర్బీ ఆంగ్‌లాంగ్ జిల్లాల్లో ఇంటర్నెట్ సేవలను ప్రభుత్వం నిలిపేసింది. కర్ఫ్యూ అమలవుతోంది. ఘర్షణలు సద్దుమణిగిన తర్వాత 25 ఏళ్ల సురేశ్ దేయ్ అనే దివ్యాంగుడి మృతదేహం లభ్యమైంది. ఘర్షణలో అథీక్ తైమూంగ్ అనే వ్యక్తి మృతి చెందారు.

కర్బీఆంగ్‌లాంగ్‌లో పోలీసుల పహరా

ప్రియాంక ఏదో ఒకరోజు
ఉన్నత పదవికి వెళ్లడం ఖాయం: వాద్రా

దిల్లీ: తన భార్య, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ ఏదో ఒకరోజు రాజకీయాల్లో ఉన్నత పదవిని చేరే (ప్రధానమంత్రి అయ్యే) సమయం వస్తుందని రాబర్ట్ వాద్రా ఆశాభావం వ్యక్తంచేశారు. ఇందిరాగాంధీలా ప్రియాంక కూడా బలమైన ప్రధాని అవుతారని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ చేసిన వ్యాఖ్యపై పీటీఐ వార్తాసంస్థ వాద్రా స్పందనను కోరింది. ప్రియాంకకు రాజకీయాల్లో ఉజ్వల భవిత ఉందని ఆయన చెప్పారు. 'ప్రియాంక కూడా తన నానమ్మ (ఇందిరాగాంధీ) నుంచి చాలా నేర్చుకుని ఉంటుందనుకుంటున్నాను. అలాగే తండ్రి (రాజీవ్‌గాంధీ), తల్లి (సోనియాగాంధీ), సోదరుడు (రాహుల్‌గాంధీ) నుంచి కూడా చాలా విషయాలు తెలుసుకుని ఉంటుంది. ప్రజలు ఆమెను ఆరాధిస్తున్నారు. ఆమె హృదయాంతరాళాల నుంచి మాటలు వస్తాయి. దేశానికి నిజంగా అవసరమైన అంశాలపై ఆమె చర్చిస్తుంటుంది. ఆమెలో సత్తా ఉందని, చెప్పాలనుకున్న విషయాన్ని స్పష్టంగా చెబుతుందని ప్రజలకు తెలుసు. ఆమె మంచి స్థాయికి చేరుతుంది. దేశంలో కావాల్సిన మార్పుల్ని తీసుకువస్తుంది. నేనైతే అలాగే అనుకుంటున్నా. తన సిద్ధాంతాలనే కాకుండా అందరి సమ్మతిని ఆమె దృష్టిలో పెట్టుకుంటుంది. ఎలాంటి మార్పులు రావాలో ప్రజలకు ఆలోచనలు ఉన్నాయి. ముందుముందు ఇవి జరుగుతాయి. తప్పదు' అని వాద్రా చెప్పారు. ప్రస్తుతం ప్రియాంక దృష్టి ప్రజా సమస్యలపైనే ఉందన్నారు.

పోటీలో ఆసక్తికర దృశ్యం

అటు అర్ధశతకం... ఇటు 'హ్యాట్రిక్'

ఉత్సాహంగా 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్)-2025'

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : ఆంధ్ర మెడికల్ కళాశాల మైదానంలో 'ఈనాడు- ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో జరుగుతున్న 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్' ప్రజెంట్స్ 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025 (ఈఎస్ఎల్)' టోర్నీలో మంగళవారం వివిధ జట్ల క్రీడాకారులు మెరుగైన ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ అండ్ పీజీ (రుషికొండ) జట్టు క్రీడాకారుడు జె.అఖిల్ 'ధనిక్ భారత్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే'గా ఎంపికయ్యాడు.

◆ **ఆదర్శ్ డిగ్రీ కాలేజ్ (విశాఖ) 'వర్సెస్' బెహరా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (నరవ) :** తొలుత ఆదర్శ్ డిగ్రీ కళాశాల జట్టు 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 58 పరుగులు చేసింది. జట్టులో ఎస్.హేమచంద్ 13, టి.ప్రశాంత్ 10 పరుగులు చేశారు. బెహరా కాలేజ్ బౌలర్ దినేష్ రెండు వికెట్లు తీశాడు. అనంతరం బెహరా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లు నష్టానికి 55 పరుగులు చేసింది. జట్టులో మహేష్ 13, కార్తిక్ 12 పరుగులు చేశారు. ఆదర్శ్ కాలేజ్ జట్టు బౌలరు టి.ప్రశాంత్ 2 వికెట్లు తీశాడు.

గెలుపొందిన ఆదర్శ్ డిగ్రీ కాలేజ్ జట్టు

◆ **గీతం కాలేజ్(రుషికొండ) 'వర్సెస్' ఆదిత్య డిగ్రీ కాలేజ్ (గోపాలపట్నం) :** మొదట గీతం కాలేజ్ జట్టు 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 128 పరుగులు చేసింది. జట్టులో ప్రదినీష్‌సాయి 51(24 బంతుల్లో, 4×4, 4×6) అర్ధ శతకం చేశాడు. ఎస్కే.తస్లీం 17 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఆదిత్య జట్టు బౌలర్లు సాయిదినేష్, మోహన్‌కుమార్, చంద్రమౌళి తలో వికెట్ తీశారు. తర్వాత ఆదిత్య డిగ్రీ కాలేజ్ జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 49 పరుగులు మాత్రమే చేసింది. జట్టులో ఎస్.లలితానంద 19, బి.సాయితేజ 17 పరుగులు చేశారు. గీతం కాలేజ్ బౌలర్లు ఎస్.రాహుల్ 3, మణికంఠ 2 వికెట్లు తీశారు.

విజయానందంలో గీతం కాలేజ్ జట్టు

ప్రదినీష్‌సాయి(51)

◆ **గాయత్రి విద్యా పరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ అండ్ పీజీ (రుషికొండ) 'వర్సెస్' విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ (దువ్వాడ) :** తొలుత గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ జట్టు 10 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 99 పరుగులు చేసింది. జట్టులో జె.అఖిల్ 49, ఎండీ.సల్మాన్ 28 పరుగులు చేశారు. విజ్ఞాన్ జట్టు 10 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 37 పరుగులు చేసింది. డి.ఆనంద్ 10 పరుగులు చేశాడు. గాయత్రి విద్యాపరిషత్ జట్టు బౌలర్లు వి.దుర్గాప్రసాద్ 9 పరుగులు ఇచ్చి, హ్యాట్రిక్ వికెట్లు తీయగా, జె.అఖిల్ 2 వికెట్లు పడగొట్టాడు.

గెలుపొందిన గాయత్రి విద్యాపరిషత్ డిగ్రీ అండ్ పీజీ జట్టు

EENADU SPORTS LEAGUE 2025

'ధనిక్ భారత్' స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే

జె.అఖిల్ (49 పరుగులు, 2 వికెట్లు)

★ **నేటి మ్యాచ్‌లు (24-12-25): ★ ఉదయం 8 గంటలకు :** విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (దువ్వాడ) × శ్రీ కశ్యప్ డిగ్రీ కళాశాల (విశాఖ). ★ **10 గంటలకు :** ప్రిజమ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల (విశాఖ) × వీడీప డిగ్రీ కాలేజ్ (న్యూ గాజువాక). ★ **మధ్యాహ్నం 12 గంటలకు :** బాబా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ × ఆదిత్య డిగ్రీ కాలేజ్(అనకాపల్లి).

25న మ్యాచ్‌లు లేవు

26న జరిగే మ్యాచ్‌లు: ★ ఉదయం 8 గంటలకు : గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ అండ్ పీజీ కోర్సెస్- అటానమస్ (ఎంవీపీకాలనీ) × అలెయన్స్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ ★ **10 గంటలకు :** డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ × అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ★ **మధ్యాహ్నం 12 గంటలకు:** ఏవీఎన్ డిగ్రీ కాలేజ్ × ఉషోదయ డిగ్రీ కాలేజ్ (చోడవరం).

Title Sponsor
Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor
GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
TV Partner
ETV ఆంధ్రప్రదేశ్
Digital Partner
ఈనాడు.నెట్ ETV BHARAT
Dolphin Diagnostic Services
District Sponsor
TIRUMALA విద్యాసంస్థలు
Organised by ఈనాడు ఈతరం క్లబ్

ఫరెవర్ మిస్ యూనివర్సిటీ ఇండియాగా సృజనదేవి

సృజన దేవి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: రాజస్థాన్ రాష్ట్రం జైపుర్‌లో ఇటీవల నిర్వహించిన ఫరెవర్ మిస్ యూనివర్సిటీ ఇండియా-2025 గ్రాండ్ ఫినాలే పోటీల్లో నగరానికి చెందిన డాక్టర్ ఎం.సృజనదేవి(30) కిరీటాన్ని దక్కించుకున్నారు. బీచ్‌రోడ్డులోని ఓ హోటల్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ పోటీలకు సుమారు 10వేల మంది హాజరయ్యారని తెలిపారు. అందులో 100 మందిని తుది పోటీలకు ఎంపిక చేశారన్నారు. ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వం, మేధస్సు, సామాజిక అవగాహన అంశాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన తనను ఫరెవర్ మిస్ యూనివర్సిటీ ఇండియా విజేతగా న్యాయనిర్ణేతలు ఎంపిక చేశారని వెల్లడించారు. సృజనదేవి నగరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో ఎనస్తీషియా వైద్యురాలిగా పనిచేస్తున్నారు. తండ్రి స్టీల్‌ప్లాంట్ ఉద్యోగి.

ఆరోగ్య కేంద్రాలకు ఎన్టీపీసీ ఆర్థిక సాయం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లాలో ఆరోగ్య కేంద్రాల్లో వసతుల కల్పనకు కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద ఎన్టీపీసీ రూ. 1.21 కోట్లు కేటాయించింది. ఈ సంస్థ ఏజీఎం బి.బి.పాత్ర, సీఎస్ఆర్ సెక్షన్ ఉద్యోగులు ప్రకాశరావు, శివం, ప్రతాప్ సింగ్ మంగళవారం కలెక్టర్ విజయకృష్ణన్‌కు చెక్ అందించారు. పోలీసు శాఖ కంట్రోల్ రూం నిర్మాణానికి మరో రూ. 50 లక్షలు అందించారు.

ఉత్సాహంగా 'పెసా' పరుగు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెసా మహోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం ఉదయం బీచ్‌రోడ్డులో 10కే పరుగు నిర్వహించారు. ప్రముఖ ఆర్చరీ క్రీడాకారిణి, అర్జున అవార్డు గ్రహీత జ్యోతి సురేఖ జెండా ఊపి పరుగును ప్రారంభించారు. కాళీమాత ఆలయం నుంచి తెన్నేటి పార్కు వరకు, అక్కడి నుంచి తిరిగి కాళీమాత ఆలయం వరకు పరుగు కొనసాగింది. పలు రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులతో పాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ముక్తా శేఖర్, ఏపీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ కృష్ణతేజ, ఏపీఎస్ఐఆర్‌డీ కమిషనర్ ముత్యాలరాజు పాల్గొన్నారు.

విజేతలు వీరే: పోటీల్లో మహారాష్ట్రకు చెందిన అతుల్ చిత్తోడ్ విజేతగా నిలిచారు. ద్వితీయ స్థానంలో సురజ్ మాషి, తృతీయ స్థానంలో మనోజ్ హిలిన్ నిలిచారు. మహిళా విభాగంలో రాజస్థాన్‌కు చెందిన రాజకుమారి విజేతగా నిలిచారు. ద్వితీయ స్థానంలో ఝార్ఖండ్‌కు చెందిన హీరా సంఘ, తృతీయ స్థానంలో హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన ప్రియ నిలిచారు. జెడ్పీ సీఈవో నారాయణమూర్తి, డి.ఎస్.డి.ఒ. జూన్ గ్యాలియట్, పంచాయతీ రాజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ★ అలాగే పోర్టు స్టేడియంలో పెసా మహోత్సవ్ కార్యక్రమాలు అలరించాయి. బుధవారం జరిగే కొన్ని పోటీలకు క్రీడాకారులు సాధన చేశారు.

పరుగు పోటీలో పాల్గొన్న క్రీడాకారులు

కబడ్డీ పోటీలో..

స్వాగతతోరణాలుగా గిరిజనుల తయారీ సామగ్రి

మల్లఖంబ్ పోటీకి సాధనలో..

సాంకేతిక ప్రగతితో నూతన అవకాశాలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాంకేతిక రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను అర్థం చేసుకుని యువత తదనుగుణంగా తమ కెరీర్‌ను మలచుకుంటే నూతన అవకాశాలను దక్కించుకోవచ్చని ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ మాజీ ఛైర్మన్, ఎండీ రామ్‌కుమార్ రామమూర్తి పేర్కొన్నారు. గీతం డీమ్డ్ వర్సిటీలో మంగళవారం నిర్వహించిన 'ఛేంజ్ మేకర్స్' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. కొవిడ్ సమయంలో వైద్యరంగంతో పాటు సాంకేతిక రంగంలో వచ్చిన కొత్త పుంతలు దృష్ట్యా భారతదేశానికి పలు నూతన అవకాశాలను సృష్టించాయన్నారు. కృత్రిమమేధ, డేటాసైన్స్ వంటివి ప్రస్తుత డిజిటల్ యుగంలో కొత్త ఐటీ ఆధారిత సంస్థల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తున్నాయన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా భారత్‌లో పలు బహుళజాతి కంపెనీలు తమ గ్లోబల్ కెపాసిటీ సెంటర్ (జీసీసీ)లను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయన్నారు ★ ఎంపీ, గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ ఏఐ ప్రభావం అన్ని రంగాలపైనా ఉందన్నారు. యువత తాము ఎంచుకున్న కోర్సులతో పాటు ఇతర శాస్త్రాల్లో వస్తున్న మార్పులను సైతం అర్థం చేసుకుంటూ ఎదగాలని సూచించారు. గీతం వీసీ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా, ప్రొ-వీసీ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, డీన్ ప్రొఫెసర్ రాజాఫణి పప్పు తదితరులు సత్కరించారు.

రామ్‌కుమార్‌ను సత్కరిస్తున్న వీసీ ఎరోల్ డిసౌజా, చిత్రంలో ఎంపీ శ్రీభరత్

బలవంతపు భూసేకరణ సరికాదు

కొత్తూరు (అనకాపల్లి): పరిశ్రమల పేరిట బలవంతంగా భూసేకరణ చేస్తూ రైతులకు నరకం చూపిస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జె.వి.సత్యనారాయణమూర్తి ఆరోపించారు. అనకాపల్లిలో మంగళవారం సీపీఐ శత వార్షికోత్సవ కార్యక్రమాల్లో భాగంగా 'పరిశ్రమల పేరుతో బలవంతపు భూసేకరణ' అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన ప్రసంగించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆచార్య రామచంద్రయ్య, ఆర్.అప్పలరాజు, బాలేపల్లి వెంకటరమణ, రావు జగ్గారావు, కె.రాధాకృష్ణ, వై.ఎన్.భద్రం పాల్గొన్నారు.

భీమిలి

27న జాబ్ మేళా

భీమునిపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వివిధ కంపెనీల్లో ఉద్యోగాల కల్పన నిమిత్తం భీమిలి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఈనెల 27న జాబ్‌మేళా నిర్వహిస్తున్నారు. ఇందులో ట్రయినీ అకౌంటెంట్, కస్టమర్ సపోర్ట్ అసోసియేట్, డిజిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, ప్రొడక్షన్ ఆపరేటర్, ల్యాబ్ కెమిస్ట్, బిజినెస్ ఎనలిస్ట్, జూనియర్ టెక్నీషియన్, ఫిట్టర్, హౌస్ కీపింగ్ సూపర్‌వైజర్, సెక్యూరిటీ గార్డ్, లాండ్‌స్కేప్ టెక్నీషియన్, బ్రాంచ్ మేనేజరు, అసిస్టెంట్ మేనేజరు, పేషెంట్ కేర్‌టేకర్, నర్సింగ్ వంటి ఉద్యోగాల కోసం ఆసక్తి కల్గిన వారు దరఖాస్తు చేసుకోవాలి. మరిన్ని వివరాలకు 9988853335, 9014758949 నంబర్లను సంప్రదించాలని సంస్థ ప్రతినిధి రమేష్ సూచించారు.

చంద్రంపాలెం క్రీడామైదానం పనుల పరిశీలన

కొమ్మాది, న్యూస్‌టుడే: దివీస్ సంస్థ ఆర్థిక సహాయంతో తొలిదశలో రూ.40 లక్షల నిధులతో సాంకేతిక పద్ధతులతో చంద్రంపాలెం ఉన్నత పాఠశాల క్రీడామైదానం పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఆయా పనుల పురోగతిని మంగళవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పరిశీలించారు. వర్షపునీరు నిలిచిపోకుండా మైదానం చుట్టూ ఏర్పాటు చేస్తున్న కాలువ పనులను పరిశీలించారు. నాణ్యతతో పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. మంచినీటి సమస్యతో పాటు అదనపు తరగతులు అసంపూర్తిగా నిలిచిపోయి ఉన్నాయని, మరుగుదొడ్లు సరిపడా లేవని తదితర సమస్యలను గంటా దృష్టికి తీసుకువెళ్లారు. మంచినీరు వెంటనే ఏర్పాటు చేయాలని జెడ్పీ అయ్యప్పనాయుడుకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటరావు, ఛైర్మన్ అచ్యుత్‌రావు, 6వ వార్డు అధ్యక్షులు గరేగురునాథ్, దాసరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ మన్యాల సోంబాబు, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ నాగోతి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మైదానంలో వర్షపునీరు వెళ్లేందుకు ఏర్పాటు చేస్తున్న కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గంటా

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: సాయిరాం కాలనీ (మధురవాడ)లో కనీస మౌలిక వసతులు లేక అవస్థలు పడుతున్నాం. – కాలనీ వాసులు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – కనకమహాలక్ష్మి, జెడ్సీ

?: మారికవలస (మధురవాడ) సర్వీస్ రోడ్డులో ఎక్కడికక్కడ వాహనాలు నిలిపివేయడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. – రవివర్మ, మారికవలస ✓: ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూస్తాం. – పీఎంపాలెం ట్రాఫిక్ పోలీసులు

?: ఎండాడ 100 మార్గంలో భారీ వాహనాలతో కాంక్రీట్ వ్యర్థాలను పడేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. – రిషికాంత్, ఎండాడ ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – అయ్యప్పనాయుడు, జెడ్సీ

అపరిమిత కనెక్షన్లు.. అవస్థలు

తరచూ లోఓల్టేజీ, విద్యుత్తు సమస్యలు

సంగివలస (తగరపువలస), న్యూస్‌టుడే: తగరపువలస, చిట్టివలస, సంగివలస పట్టణ ప్రాంతాల్లో విద్యుత్తు వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. నగరంలో నివాసిత ప్రాంతంగా అభివృద్ధి చెందుతుండటంతో జనావాసాలు శరవేగంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో డిమాండ్‌కి తగ్గట్టుగా విద్యుత్తు స్తంభాలు లేక లోఓల్టేజీ, తదితర సమస్యలు ఏర్పడుతున్నాయి.

✦ **ఒక్కో స్తంభానికి వందల కనెక్షన్లు..:** తగరపువలస ఆదర్శనగర్, రాజవీధి, రామవీధి, బంగ్లామెట్ట, సత్యనారాయణపేట, చిట్టివలస, సంతపేట, కొత్తపేట, కొండపేట, సంగివలస ప్రాంతాల్లోని పలు కాలనీల్లో ఒక్కొక్క విద్యుత్తు స్తంభానికి వందకి పైగా గృహ అవసరాలకు వినియోగించే విద్యుత్తు కనెక్షన్లు ఉంటున్నాయి. ఈ క్రమంలో కొన్నిచోట్ల వాణిజ్యపరమైన, కమర్షియల్ కనెక్షన్లు కూడా ఇదే స్తంభాలకు అమర్చుతున్నారు. దీంతో వినియోగం అమాంతంగా పెరిగి లోడ్ ఎక్కువై ట్రిప్ అవడం, ఓల్టేజీ సంబంధిత సమస్యలు తలెత్తుతున్నాయి.

తగరపువలస ఆదర్శనగర్‌లో ఒకే విద్యుత్తు స్తంభానికి వంద వరకూ ఉన్న కనెక్షన్లు

✦ **కొత్త సబ్‌స్టేషన్ ఏర్పాటు..:** తగరపువలస-భీమిలి రోడ్డులోని చిట్టివలస చెరువును ఆనుకుని ఉన్న చాకలి సంతపేట వద్ద నూతన విద్యుత్తు సబ్‌స్టేషన్ నిర్మాణం జరుగుతోంది. ఇది త్వరలోనే వినియోగంలోకి రానుంది. దీంతో చిట్టివలస విద్యుత్తు ఉపకేంద్రంపై సగం భారం తగ్గనుంది. తద్వారా వినియోగదారులకు మరింత మెరుగైన విద్యుత్తు సేవలు అందుబాటులోకి రానున్నాయి. – సాయిసుధాకర్ (విద్యుత్తుశాఖ డీఈ, భీమిలి సబ్ డివిజన్)

విద్యుత్తు కనెక్షన్ల సంఖ్య

✦ చిట్టివలస విద్యుత్తు కేంద్రంలో : 17,569

✦ భీమిలి సబ్ స్టేషన్ పరిధిలో : 17,409

✦ **ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి..:** తగరపువలస, చిట్టివలస, సంగివలస ప్రాంతాల్లోని అన్ని కాలనీలకు చిట్టివలస విద్యుత్తు ఉపకేంద్రమే ఆధారంగా ఉండేది. వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సంతపేటలో ఓ విద్యుత్తు ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అయితే బహుళ అంతస్తుల భవనాలు పెరగడంతో కనెక్షన్లు కూడా పెరుగుతున్నాయి. వినియోగానికి తగ్గట్టుగా ట్రాన్స్‌ఫార్మర్లను పెంచాల్సి ఉంది. విద్యుత్తు స్తంభాలను నివాసాలకు తగ్గట్టుగా వేస్తే లోడ్ రిలీఫ్ ఉంటుందని పలువురు చెబుతున్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

ఆనందపురం, న్యూస్‌టుడే: బోయిపాలెం, వెల్లంకి విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం పలుచోట్ల విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ మండల అప్పలనాయుడు మంగళవారం వెల్లడించారు. ఉదయం 9 నుంచి 2 గంటల వరకు బోయపాలెం, గంభీరం ఎస్సీ కాలనీ, గంభీరం బీసీ కాలనీ, జేఎన్ఎంఆర్ కాలనీ, కల్లివానిపాలెం, కాపులుప్పాడ, యాత పేట తదితర ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

పర్యాటక కుటీరం దగ్ధం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ బీచ్‌లోని పర్యాటక కుటీరం మంగళవారం ఉదయం జరిగిన అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. టూరిజం సిబ్బంది సమాచారం మేరకు అగ్నిమాపక వాహనం వచ్చేలోపు కుటీరం పూర్తిగా కాలిపోయింది. మంటలు వ్యాప్తి చెందకుండా సహాయక చర్యలు చేపట్టారు. ఆకతాయిల చేష్టల కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు భావిస్తున్నారు. పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

వ్యవసాయరంగ అభివృద్ధిలో బార్క్ కీలకపాత్ర

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: భారత్‌లో అణుపరిజ్ఞానాన్ని ఉపయోగించి వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడంలో బాబా అటామిక్ రీసెర్చి సెంటర్ (బార్క్) సాంకేతిక పరిజ్ఞానం కీలకపాత్ర పోషిస్తుందని శాస్త్రవేత్తలు ఎస్‌టీ కడమ్, స్వప్నోనిల్ బెనర్జీ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ వర్సిటీ జీ-టెక్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన 'ఆగ్రో లీడర్స్ కెపాసిటీ సమ్మిట్'లో వీరు మాట్లాడారు. బార్క్ వ్యవసాయపరిజ్ఞానం దేశంలో ఉత్పాదకత పెరగడం, జాతీయ ఆహారభద్రతను బలోపేతం చేయడం వంటి అంశాల్లో గణనీయంగా దోహదపడుతుందన్నారు. జీ-టెక్ సెంటర్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ రాజాఫణి పప్పు మాట్లాడుతూ బార్క్ అభివృద్ధి చేసిన వ్యవసాయ సాంకేతికతలను నేరుగా రైతులకు చేరవేయడమే సదరు కేంద్రం లక్ష్యమన్నారు. ఐపీఎస్ మాజీ అధికారి, మార్కెటింగ్, ట్రైబుల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ టి.బాబూరావునాయుడు, పలు సంస్థల ప్రతినిధులు కృష్ణబాలాజీ, పి.వెంకట్, డాక్టర్ భరణిచంద్రకుమార్, డాక్టర్ ప్రదీప్, ప్రొఫెసర్ షేక్ ఖాసిం బీబీ, డాక్టర్ యోగేశ్వరరావు, ఎ.కె.ప్రసాదరావు మాట్లాడారు. డ్రోన్ టెక్నాలజీ రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు. ఏపీలోని పలు జిల్లాల నుంచి వచ్చిన దాదాపు 120 మంది రైతు సంఘాలను [illegible] చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు

వాజ్‌పేయీ శత జయంతి ఉత్సవాలు

పద్మనాభం, న్యూస్‌టుడే: అటల్ బిహారీ వాజ్‌పేయీ శత జయంతి స్థానిక గోస్తనీ విద్యాపీఠ్ హైస్కూల్లో మంగళవారం నిర్వహించారు. రూపాకుల విశాలాక్షి ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ రూపాకుల రవికుమార్ నేతృత్వంలో నిర్వహించిన వేడుకలకు పద్మనాభం తహశీల్దార్ కె.ఆనందరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వాజ్‌పేయీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. మండల భాజపా అధ్యక్షులు టి.నాగమణి, నాయకులు ఆర్.శ్రీనివాసరావు, ఉప్పాడ అప్పారావు, పి.కృష్ణారావు, ఎం.సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

గడువులోగా రహదారి పూర్తి

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: అన్ని శాఖల సమన్వయంతో నిర్దేశించిన గడువులోగా బృహత్తర ప్రణాళిక రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని వీఎంఆర్‌డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, రెవెన్యూ అధికారులతో కలిసి అడివివరం-గండిగుండం బృహత్తర ప్రణాళిక రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గంటా అధికారులతో మాట్లాడుతూ వేగంగా పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని సూచించారు. తేజ్ భరత్ మాట్లాడుతూ నాణ్యతలో రాజీపడకుండా అడ్డంకులు, అవరోధాలు లేని చోట పనులు వేగవంతం చేస్తామన్నారు. అనంతరం ఆనందపురం మండలం రామవరం, శొంఠ్యాం ప్రాంతాల్లో అభివృద్ధి చేస్తున్న లేఅవుట్ల పురోగతిని తేజ్ భరత్ పరిశీలించారు. లేఅవుట్లలోని పార్కుల్లో పచ్చదనం అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో భీమిలి ఆర్డీవో సంగీత్‌మాథుర్, వీఎంఆర్‌డీఏ ప్రధాన ఇంజినీరు భవానీశంకర్, ఎస్ఈ మధుసూదనరావు, ఈఈలు వరుణ్ కార్తిక్, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జూద శిబిరాలపై దాడి

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలిలోని చిలకావారి వీధిలో ఒక ఇంటి వద్ద ఖాళీస్థలంలో నిర్వహించిన జూద శిబిరంపై మంగళవారం సాయంత్రం టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడిచేసి ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వీరి నుంచి రూ.12,150 నగదును స్వాధీనం చేసుకున్నారు. విశాఖ సిటీ టాస్క్‌ఫోర్స్ ఎస్.ఐ.హరీశ్ ఇతర సిబ్బంది ఈ దాడిలో పాల్గొన్నారు. కేసు నమోదు చేసి భీమిలి స్టేషనుకు అప్పగించారు.

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: తగరపువలస పరిధిలోని వలందపేట శివారుల్లోని ఓ లేవుట్‌లో నిర్వహిస్తున్న జూద శిబిరంపై భీమిలి పోలీసులు మంగళవారం దాడి చేశారు. సీఐ తిరుమలరావు ఆధ్వర్యంలో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. రూ.23 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు.

సీపీఐ శత వసంతాల వేడుకలు

కొమ్మాది, న్యూస్‌టుడే: 5వ వార్డు శివశక్తినగర్‌లో సీపీఐ శత వసంతాల వేడుకలు మంగళవారం నిర్వహించారు. సీనియర్ నాయకులు బి.కేశవయ్య సీపీఐ జెండాను ఎగురవేశారు. ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు మరుపిళ్ల పైడిరాజు మాట్లాడుతూ 1994లో పెందుర్తి ఎమ్మెల్యేగా ఉన్న మానం ఆంజనేయులు కృషితో శివశక్తినగర్ ఏర్పాటైందని, దినదినాభివృద్ధి చెందుతూ మరింతగా విస్తరిస్తుందన్నారు. శుక్రవారం విశాఖ సరస్వతీ పార్కు నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు నిర్వహించే శత వార్షికోత్సవాల ప్రజాప్రదర్శనకు తరలిరావాలని కోరారు. మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.బేగమ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు జె.డి.నాయుడు, ఏరియా కార్యదర్శి వి.సత్యనారాయణ, ఎస్.కె.సల్మా, పి.అన్నాజీరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ జెండాను ఆవిష్కరిస్తున్న కేశవయ్య

పోక్సో చట్టంపై అవగాహన

ఆనందపురం, న్యూస్‌టుడే: వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో విప్రో కేర్ ఫౌండేషన్ సహకారంతో పిల్లలపై పోక్సో చట్టంపై మంగళవారం మండల పరిషత్తు కార్యాలయం సముదాయంలో అవగాహన కల్పించారు. అడ్వకేట్ పి.ప్రసాద్ మాట్లాడుతూ.. పోక్సో చట్టంలోని నిబంధనలు, ఫిర్యాదు విధానం, బాధిత చిన్నారులకు లభించే చట్టపరమైన రక్షణ చర్యలను వివరించారు. మానసిక వైద్యుడు జి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. పిల్లల మానసిక ఆరోగ్యం, లైంగిక దాడికి గురైయిన పిల్లలకు ఆత్మవిశ్వాసం నింపాలన్నారు.

తాబేళ్ల సంరక్షణకు చర్యలు

ఎండాడ, న్యూస్‌టుడే: అటవీశాఖ ఆధ్వర్యంలో ట్రీ ఫౌండేషన్ సహకారంతో మంగళవారం ఇందిరాగాంధీ జూ పార్కులో ఉన్న బయోస్కోప్‌లో తాబేళ్ల సంరక్షణపై కార్యశాల నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పీసీసీఎఫ్ చలపతిరావు, అడిషనల్ పీసీసీఎఫ్ డాక్టర్ శాంతిప్రియా పాండే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. సముద్రంలో మత్స్యకారుల వలలకు చిక్కి ఆలివ్ రిడ్లే తాబేళ్లు చనిపోతున్నాయన్నారు. దీనిపై ఆయా శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. రాష్ట్ర తీరంలో 73 ఆలివ్‌రిడ్లే తాబేళ్ల హేచరీలుండగా, గతేడాది 6.80 లక్షల గుడ్లు పొందింది 2.40 లక్షల పిల్లలను వివిధ ప్రాంతాల సముద్రంలో విడిచిపెట్టామన్నారు. * అడవుల సమీపంలో పలు హోటళ్ల వద్ద మిగిలిపోయిన ఆహారాన్ని బయట పడేయడంతో అడవి జంతువులు జనావాసాల్లోకి చేరుతోందన్నారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఏనుగులు ద్వారా పంటల నష్టం జరగకుండా కుంకీ ఏనుగులను తీసుకురావడం జరుగుతుందన్నారు. విశాఖలో జాతీయ రహదారిపైకి కంబాలకొండ నుంచి వన్యప్రాణులు రాకుండా సుమారు రెండు కిలోమీటర్ల మేర కంచె ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో విశాఖ సర్కిల్ సీఎఫ్ బి.ఎం.దివాన్ మైథీన్, జూ క్యూరేటర్ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల ప్రారంభం

కొమ్మాది, న్యూస్‌టుడే: విశాఖ (బక్కన్నపాలెం) ఏపీఎస్పీ 16వ బెటాలియన్ క్రీడామైదానం వేదికగా రెండురోజుల పాటు నిర్వహించే మాలతాంబ విద్యానికేతన్ వార్షిక క్రీడా సంబరాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా బెటాలియన్ కమాండెంట్ అరుణ్‌బోస్, డిప్యూటీ డీఈవో ఎ.సోమేశ్వరరావు బెలూన్లు ఎగుర వేసి పోటీలను ప్రారంభించారు. ఫిజికల్ డైరెక్టర్లు బి.హరీష్, టి.బాలాజీ, సరస్వతి పర్యవేక్షణలో విద్యార్థులు పిరమిడ్లు, యోగా, కరాటే, కవాతుతో పాటు సాహస విన్యాసాలు చేశారు. వాలీబాల్, కబడ్డీ, త్రోబాల్‌తో పాటు అథ్లెటిక్స్ తదితర క్రీడల్లో విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించారు. అతిథులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవడం వల్ల క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం అధ్యక్షులు, మాలతాంబ విద్యానికేతన్ అధినేత సునీల్‌మహంతి, అదనపు కమాండెంట్లు శ్రీనివాసరావు, రామకృష్ణ, ప్రిన్సిపల్ బి.శ్రీదేవి, వైస్ ప్రిన్సిపల్ సీహెచ్.అనురాధ, మేనేజర్ జి.పి.ఆర్.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బెలూన్లు ఎగురవేసి క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న బెటాలియన్ కమాండెంట్ అరుణ్‌బోస్ తదితరులు

ద్విచక్రవాహనంతో విద్యార్థుల విన్యాసం

రైతులు దేశానికి వెన్నెముక

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి బ్యాంక్‌కాలనీ సమీపంలో ఉన్న బ్లూమింగ్ స్టార్స్ పాఠశాలలో మంగళవారం జాతీయ రైతు దినోత్సవం నిర్వహించారు. పాఠశాల ఛైర్మన్ వై.వి.వి.ఎస్. రామకృష్ణారావు, డైరెక్టర్ సుకుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి తెదేపా యువనాయకుడు గంటా రవితేజ, రాష్ట్ర కాలుష్య మండలి డైరెక్టర్, భీమిలి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. పాఠశాల ప్రాంగణంలో వ్యవసాయ క్షేత్రాన్ని ఏర్పాటు చేసి పంటల సాగు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన రైతులను సత్కరించి జ్ఞాపికలు అందించారు. విద్యార్థులు రైతుల వేషధారణలతో అలరించారు. ఉద్యానవన సంయుక్త సంచాలకులు బి.శ్యామల, జీవీఎంసీ కార్పొరేటర్ జి.చిన్నికుమారి లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు జి.వెంకటప్పడు, టి.ఎస్.ఎస్.కె.పాత్రో, కొంగర రమేష్ పాల్గొన్నారు.

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పీఎంపాలెంలో ఉన్న శ్రీచైతన్య కళాశాలలో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దేశానికి వెన్నెముక అయిన రైతుల సేవలను ప్రిన్సిపల్ కిరణ్‌కాంత్ కొనియాడారు. ఏవో పద్మజతో పాటు అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భీమిలిలో రైతును సత్కరిస్తున్న గంటా రవితేజ, పంచకర్ల సందీప్, తదితరులు

శ్రీచైతన్య కళాశాలలో..

పదిలో మెరుగైన ఫలితాలు సాధించాలి

పద్మనాభం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా వంద రోజుల ప్రణాళిక అమలుపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని దేవాదాయశాఖ సహాయ కమిషనర్ టి.అన్నపూర్ణ సూచించారు. రేవిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం సందర్శించారు. తరగతిలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.శంకరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుడిని నడిరోడ్డుపై విడిచారు

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం మండలంలో సింహాచలం-విజయనగరం రోడ్డులో గిడిజాల సమీపంలో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని ఓ దివ్యాంగుడిని ఎవరో విడిచిపెట్టి వెళ్లిపోయారు. స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఆధారాలు లేకపోవడం, అతడు పూర్తిగా మాట్లాడలేని స్థితిలో ఉండటంతో పెందుర్తి సమీపంలోని ఓ అనాధ ఆశ్రమానికి తీసుకెళ్లారు. అతడు పూర్తిగా అంగవైకల్యం కావడంతో కూర్చోలేని స్థితిలో ఉన్నట్లు సీఐ వాసునాయుడు వెల్లడించారు.

శ్రీరాముని విగ్రహం పురావస్తుశాఖ అధికారుల పరిశీలన

మధురవాడ, న్యూస్‌టుడే: వాంబేకాలనీ నుంచి సుద్దగెడ్డ మీదుగా వెళ్లే మాస్టర్‌ప్లాన్ రహదారి విస్తరణలో ఈ నెల 19న బయటపడిన శ్రీరాముని విగ్రహాన్ని మంగళవారం పురావస్తు, ప్రదర్శనశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.ఫల్గుణరావు తన బృందంతో పరిశీలించారు. విగ్రహం గ్రానైట్‌తో చేయబడిందని, 16వ శతాబ్దానికి చెందినదిగా గుర్తించారు. రోడ్డు విస్తరణ పనుల్లో విగ్రహం సగభాగమే లభించిందని, మిగతా సగభాగంతో పాటు సీతాదేవి, లక్ష్మణుడు, ఆంజనేయ స్వామి విగ్రహాలు కూడా అదే ప్రాంతంలో లభ్యమయ్యే అవకాశం ఉందన్నారు. స్థానిక ప్రజలు సైతం అదే స్థలంలో శ్రీరాముని ఆలయం నిర్మించి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని కోరుతున్నారన్నారు. పూర్తి నివేదికను కమిషనర్‌కు నివేదించి తదుపరి చర్యలు తీసుకుంటామని ఫల్గుణరావు తెలిపారు.



రోడ్డు విస్తరణలో బయటపడిన విగ్రహం

పిక్నిక్‌లో మద్యపానం, జూదం నిర్వహణపై కేసు

కె.నగరపాలెం (గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: భీమిలి బీచ్‌రోడ్డులోని మంగమారిపేట కూడలి వద్దనున్న ఓ రిసార్ట్‌లో ఆదివారం జరిగిన పిక్నిక్‌లో బహిరంగ మద్యపానం, జూద శిబిరాలపై పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. వైజాగ్‌పటం క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన వనభోజనాలకు నగరానికి చెందిన ఓ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ వేడుకలో కొందరు సభ్యులు బహిరంగంగా భారీ మొత్తంలో బెట్టింగ్ పెడుతూ జూదం నిర్వహించారు. డబ్బులు లెక్కపెట్టేందుకు ఆటోమేటిక్ మనీ కౌంటింగ్ మిషన్లను సైతం ఇందులో వినియోగించారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్ కావడం, కొందరు ఈ అంశాన్ని నగర పోలీసు కమిషనరు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన దీన్ని తీవ్రంగా పరిగణించారు. ఈ నేపథ్యంలో 11 మందిపై ప్రాథమికంగా కేసు నమోదు చేసి మరింత లోతుగా కేసును విచారిస్తున్నామని సీఐ తిరుమలరావు చెప్పారు.

దాకమర్రిలో ముగ్గురి అరెస్టు

దాకమర్రి (తగరపువలస), న్యూస్‌టుడే: భీమిలి మండలం దాకమర్రి వద్దనున్న ఓ లేఅవుట్ సమీపంలో మంగళవారం జరిగిన సంతలో గుండాట నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులను భీమిలి సీఐ తిరుమలరావు అదుపులోకి తీసుకున్నారు. వారినుంచి రూ.2100 నగదును స్వాధీనం చేసుకున్నారు.

ఆక్రమిత స్థలంలో హెచ్చరిక బోర్డు

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం మండలం శొంఠ్యాం గ్రామంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిలో రెవెన్యూ యంత్రాంగం మంగళవారం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసింది. 30 సెంట్లు ప్రభుత్వ భూమి ఆక్రమణ నేపథ్యంలో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి స్పందించారు. తహసీల్దార్ శ్రీనుబాబు ఆదేశాల మేరకు శొంఠ్యాం వీఆర్వో దేవరాజ్ సంబంధిత స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఇటువంటి ఆక్రమణలకు పాల్పడితే క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు.

ఈనాడు కథనానికి స్పందన

ఆక్రమిత స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

విద్యుద్దీప అలంకరణలో చర్చిలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని భీమిలిలోని పలు పురాతన చర్చిలను విద్యుత్తు తోరణాలతో అందంగా అలంకరించారు కాంతులతో శోభాయమానంగా ప్రకాశిస్తున్నాయి. చర్చిలు, ప్రార్థనా మందిరాల్లో ఈనెల 25న ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

శోభాయమానంగా పగల్ పత్తు సేవలు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి దేవాలయంలో జరుగుతున్న అధ్యయనోత్సవాల్లో భాగంగా పగల్ పత్తు సేవలు శోభాయమానంగా జరుగుతున్నాయి. మంగళవారం అయ్యవారి సేవ సంప్రదాయబద్ధంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని చూడముచ్చటగా అలంకరించి బంగారు తొళక్కియాన్ పల్లకిలో కొలువుదీర్చారు. దేవతామూర్తులను ఆలయ బేడామండపంలో ఊరేగించారు. భక్తులు తిరువీధిలో పాల్గొని స్వామిని సేవించారు.

స్వామి, అమ్మవార్లు

సింహగిరిపై అలరించిన కోలాటం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం మహిళలు ప్రదర్శించిన కోలాటం నృత్యం అలరించింది. కాకినాడ జిల్లా తుని పట్టణానికి చెందిన శ్రీగౌరీ పాంచజన్యం భక్త బృందం సభ్యులు సింహగిరి మాడవీధుల్లో భక్తి సంకీర్తనలకు కోలాటం నృత్యం చేసి స్వామిని సేవించారు. ఆలయ ఏఈవో కె.తిరుమలేశ్వరరావు, పర్యవేక్షకుడు బి.సత్యశ్రీనివాస్ భక్త బృందం సభ్యులను స్వామివారి ప్రసాదం, చిత్రపటం అందజేసి సత్కరించారు.

కోలాటం బృందాన్ని సత్కరిస్తున్న ఏఈవో

కేకు కోస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

పద్మనాభంలో కేకు కోస్తున్న తహసీల్దార్ ఆనందరావు

క్రీస్తు బోధనలు ఆచరణీయం

కొమ్మాది, న్యూస్‌టుడే: యేసుక్రీస్తు బోధనలు మానవాళికి ఆచరణీయమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఆళ్వార్ దాస్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్స్‌కు చెందిన సిమ్స్, ఎన్‌వీపీ న్యాయకళాశాల, సీఎంటీబి-పాఠశాల విద్యార్థులు, అధ్యాపక బృందం కలిసి సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆనందం, శాంతి, ఐక్యతతో కలిసి ఉండటమే క్రిస్మస్ అని ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ యు.లారెన్స్, డాక్టర్ అలక్‌చంద్రుడు, డాక్టర్ డి.అర్చన, సిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వి.సాయిలు పేర్కొన్నారు. అనంతరం కేకు కోసి సంబరాలు చేశారు. విద్యార్థులు నృత్యప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభం తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ కె ఆనందరావు సిబ్బందితో కలిసి కేకు కోసి వేడుకలు నిర్వహించారు. డీటీలు చంద్రశేఖర్, శ్రీనివాసరావు, ఆర్ఐ శ్యామల, పలువురు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజన సేవ

ఎండాడ, న్యూస్‌టుడే: రుషికొండలో మహాలక్ష్మీ గోదాదేవి సహిత వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజన సేవ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ నెల 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం సంప్రదాయాన్ని అనుసరించి ముందుగా వచ్చిన మంగళవారం నాడు ఈ శుద్ధి కార్యక్రమం చేపట్టారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సుగంధ ద్రవ్యాలతో శ్రీవారి ఆలయం, హనుమాన్, మహాలక్ష్మి గోదాదేవి ఆలయాలను శుద్ధి చేసిన అనంతరం మధ్యాహ్నం నుంచి భక్తులకు సర్వదర్శనాలు కల్పించారు. ఆలయ ఏఈవో జగన్మోహనాచార్యులు, సూపరింటెండెంట్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రేపు చేపలుప్పాడలో హిందూ సమ్మేళనం

చేపలుప్పాడ(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: రాష్ట్రీయ స్వయం సేవక్ (ఆర్ఎస్ఎస్) దిబ్బడిపాలెం శాఖ ఆధ్వర్యంలో ఈనెల 25న హిందూ సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు సమితి ప్రతినిధి కె.ముల్లయ్య తెలిపారు. చేపలుప్పాడ కూడలిలోని మైదానంలో గురువారం ఉదయం 10 గంటలకు ఈ వేడుక ప్రారంభం కానుందన్నారు. అధ్యాత్మిక గురువు విశ్వసాయి, విశాఖ విభాగం ప్రచారక్ వెంకటరమణ, తదితరులు హాజరుకానున్నారన్నారు.

వినియోగదారుల హక్కుల దినోత్సవం

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కుల దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ప్రిన్సిపల్ డా.శ్రీవాణి మాట్లాడుతూ ఏటా డిసెంబరు 24వ తేదీన ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. వినియోదారులకు నష్టం జరిగితే టోల్ ఫ్రీ నంబర్లు 1800114000 లేదా 1915 కి డయల్‌చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. వాణిజ్యశాస్త్ర అధ్యాపకురాలు విజయలక్ష్మి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ శ్రీవాణి

PUBLIC NOTICE

Under the instructions of my client **M/s. SHRIRAM FINANCE LIMITED, Dwarakanagar Branch, Visakhapatnam,** I issue the following notice to general public. My client intends to grant loan **Mr. EMANDI SURI BABU** S/o Late E Narayana by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one has any claims, charges, mortgages, Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices, otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Visakhapatnam District, Greater Visakhapatnam Municipal Corporation Area, Madhurawada Sub-District, Madhurawada Gram panchayat and village accounts dry land covered by S. No.22-1 an extent of 555.6 Sq. yards after an extent of 182 Sq. yards for road remaining extent of 373.6 Sq. yards or 312.37 Sq. meters site together with Shed thereon is bounded by: **EAST:** NH-5 Road leading from Visakhapatnam to Vizianagaram; **SOUTH :** Site Neeli Prakasa Rao; **WEST:**Site of D Sankara Raju; **NORTH :**10 feet width road

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar, Seethammadhara, Visakhapatnam-13.
VISAKHAPATNAM Dt.18.12.2025. **Cell No.9885166648** Mail: sreenivaskoduri@gmail.com

(c) eenadu

విశాఖ తూర్పు

పూర్ణామార్కెట్‌లో అగ్నిప్రమాదం

పూర్ణామార్కెట్(అల్లిపురం), న్యూస్‌టుడే: నగరంలోని పూర్ణామార్కెట్‌లో మంగళవారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. పసుపు, కుంకుమ, ఇతర పూజాసామగ్రి, ముగ్గుల్లో వేసే రంగులు విక్రయించే 15 దుకాణాలకు మంటలు వ్యాపించి, సామగ్రి మొత్తం దగ్ధమైంది. దట్టమైన పొగ కమ్మేయడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది అక్కడకు చేరుకుని మంటల్ని అదుపు చేశారు. రూ.50 లక్షల మేర నష్టం వాటిల్లిందని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. ఉదయం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఘటనాస్థలిని పరిశీలించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ.10 నుంచి మ. ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 12వ వార్డు పెదగదిలి కొండ ప్రాంతంలో వీధి దీపాలు రెండు వారాలుగా వెలగడం లేదు. -విజయలక్ష్మి, పెదగదిలి ✓: సమాధానం: సిబ్బందిని పంపి వెలగని వీధి దీపాల స్థానంలో కొత్తవి అమర్చుతాం. - ఎం.రామకృష్ణ, వీధి దీపాల పర్యవేక్షకుడు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: 15వ వార్డు సీతమ్మధార అంబేడ్కర్‌వీధి, ఎంఎంటీసీకాలనీ ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. - ఆర్.అరుణ, అంబేడ్కర్‌వీధి (సీతమ్మధార) ✓: తక్షణమే సిబ్బందిని పంపించి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. - డాక్టర్ నరేష్‌కుమార్, జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: జోడుగుళ్లపాలెం అవుట్‌పోస్టు నుంచి హనుమంతువాక కూడలి వరకు ప్రధాన రహదారిలో గోతులు పడ్డాయి. రాత్రుళ్లు వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. - బెంజిమెన్, ఇందిరా ప్రియదర్శిని కాలనీ ✓: మరమ్మతులకు నివేదికలు పంపాం. అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తాం. - వెంకటరావు, జీవీఎంసీ డీఈ

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: పాతడెయిరీఫారం కూడలిలోని సామాజిక మరుగుదొడ్డి మూతపడింది. ప్రయాణికులు, చిరువ్యాపారుల దృష్టిలో ఉంచుకుని వినియోగంలోకి తీసుకు రావాలి. - కల్యాణ్, పాత డెయిరీఫారం ✓: మరుగుదొడ్డిని పరిశీలించి అందుబాటులోకి తెస్తాం. - శివస్వామి నాయుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: డాక్టర్స్ కాలనీ రామాలయం కాలనీ పార్కుల్లో చెత్త పేరుకుపోయింది. దోమలు, ఈగలు వృద్ధి చెందుతున్నాయి. -ప్రసాద్, స్థానికులు ✓: వెంటనే సిబ్బందితో చెత్తను తొలగిస్తాం. - ప్రకాష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

స్పందనకు వందనం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 23వ వార్డు చైతన్యనగర్‌లో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని మంగళవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ స్పందించారు. వెంటనే సిబ్బంది చేత వ్యర్థాలు తీయించి పరిసరాలను శుభ్రం చేయించారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: పాతడెయిరీఫారం కూడలి పరిధి వెటర్నరీ కాలనీలోని పలు వీధులలో వీధి దీపాలు వెలగడం లేదని, చిల్లర దొంగల బెడద అధికంగా ఉందని మంగళవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి వీధి దీపాల పర్యవేక్షకుడు రామ్‌శంకర్ స్పందించి సిబ్బందితో దీపాలకు మరమ్మతులు చేయించి వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

67 అనధికార దుకాణాల తొలగింపు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జోన్-3 పరిధిలో రహదారులు, నడకమార్గాలు ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలు, బడ్డీలు, తోపుడుబళ్లను మంగళవారం జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది తొలగించారు. సిరిపురంకూడలి, ఏయూ మొయిన్‌గేట్ ప్రాంతం, పోలమాంబ ఆలయం మార్గం, పెదవాల్తేరు ఆర్టీసీ డిపో, మద్దిలపాలెం జాతీయ రహదారి, సత్యంకూడలి ప్రాంతాల్లో సుమారు 67 దుకాణాలను తొలగించామని జోన్-3 ఏసీపీ మధుసూదనరావు తెలిపారు.

సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి

ఆరిలోవ, న్యూస్‌టుడే: ఈనెల 26న జరిగే సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ రెహమాన్ తెలిపారు. ఆరిలోవ పాత పోలీస్ స్టేషన్ దగ్గర మంగళవారం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అత్తిలి విమల, ఆరిలోవ ప్రాంత కార్యదర్శి కొమరం సందీప్, కె.లక్ష్మణరావు, బి.పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

గాజు వంతెనకు సందర్శకుల తాకిడి

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ఇటీవల కైలాసగిరిపై ఏర్పాటుచేసిన గాజువంతెనను మంగళవారం సాయంత్రం 5.30 గంటల వరకు 1289 మంది సందర్శించారని వీఎంఆర్డీఏ అధికారులు తెలిపారు. ఒకసారి 40 మంది ఎక్కేందుకు వీలున్నా భద్రత దృష్ట్యా ఒకసారి 20 మందినే పంపిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ధర రూ.250 అయినా పర్యాటకులు ఈ కొత్త అనుభవాన్ని పొందేందుకు ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. నగర వాసులతో పాటు ఇతర రాష్ట్రాల పర్యాటకులు అధికంగా వస్తున్నారని పేర్కొన్నారు.

దూరవిద్య పరీక్షల్లో ఇద్దరు విద్యార్థుల మాల్‌ప్రాక్టీస్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: నగరంలోని డాక్టర్ వి.ఎస్.కృష్ణ కళాశాలలో జరుగుతున్న ఏయూ దూరవిద్య పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడ్డారు. రెక్టార్ ఆచార్య పి.కింగ్, దూరవిద్య కేంద్రం సంచాలకులు ఆచార్య డి.వి.నాయుడు మంగళవారం ఆ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇద్దరు విద్యార్థులు చూచిరాతకు పాల్పడుతుండగా గుర్తించి డిబార్ చేశారు. అనైతికంగా పాల్పడే విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పరీక్షల నిర్వహణలో కేంద్రాల నిర్వాహకులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

పక్షవాత రోగులకు వరం.. స్ట్రోక్ యూనిట్!

◆ రెండు గంటల్లో తీసుకొస్తే సత్వర చికిత్స
◆ రూ.40వేల విలువ చేసే ఇంజెక్షన్ ఉచితం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే

◆ ఆరిలోవకు చెందిన సుబ్బారావుకు స్ట్రోక్ వచ్చి మూతి, చేతులు వంకరపోయాయి. కుటుంబసభ్యులు విమ్స్ ఆసుపత్రి తీసుకురాగా, వైద్యులు వెంటనే అతనికి రూ.40 వేల విలువ చేసే ఇంజెక్షన్ ఇచ్చారు. గంటల వ్యవధిలో చేతుల్లో కదలికలు వచ్చి రెండో రోజే పూర్తి ఆరోగ్యవంతుడిగా మారి డిశ్చార్జ్ అయ్యారు. ఇప్పటికీ ఆరోగ్యంగానే జీవిస్తున్నారు.

◆ జనుకతోటకు చెందిన రాజారావుకు పక్షవాతం రాగానే కుటుంబసభ్యులు దగ్గరలోని ఓ క్లినిక్‌కు తీసుకెళ్లారు. అక్కడ చికిత్సలో తాత్సారం చేశారు. రెండో రోజు విమ్స్‌కు తీసుకొచ్చారు. సమయం దాటిపోవడంతో చికిత్స అందించినా ఫలితం రాలేదు. కాళ్లు, చేతులు పనిచేయకపోగా మాట కూడా సరిగా రాలేదు.

పక్షవాత రోగికి ఇంజెక్షన్ ఇస్తున్న వైద్యులు

◆ పక్షవాత బాధితులకు విమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందుబాటులో ఉంది. పక్షవాతం వచ్చిన రెండు గంటలలో విమ్స్‌కు తీసుకుని రాగలిగితే ప్రభుత్వం అందిస్తున్న రూ.40వేల విలువ చేసే ఇంజెక్షన్ ఉచితంగా అందిస్తారు. తరువాత చికిత్స ప్రారంభిస్తారు. ఫిజియోథెరపీ చేసి సామాన్య స్థితికి తీసుకొస్తారు. వైద్యులు పరిశీలించి 24 గంటలు ఉంచి, పరిస్థితి బాగుందని నిర్ధారించుకున్నాక డిశ్చార్జ్ చేశారు. తర్వాత కూడా ఫిజియోథెరపీ అవసరమా, మందులు ఎన్ని రోజులు వాడాలి తదితర అంశాలను కుటుంబ సభ్యులకు వివరిస్తారు.

నరాల విభాగంలో ఓపీ, ఐపీ ఇలా..

నెల	ఓపీ	ఐపీ
సెప్టెంబర్	1521	124
అక్టోబరు	1193	93
నవంబరు	1496	96

పక్షవాత బాధితులకు ఇచ్చిన ఇంజెన్లు

సెప్టెంబర్: 53, అక్టోబరు: 51, నవంబరు: 38

★ వైద్యుల సంఖ్య: 2
★ వైద్య సిబ్బంది: 15

■ ఈ వ్యాధులకు చికిత్స: విమ్స్ నరాల విభాగంలో పక్షవాతంతో పాటు, ఫిట్స్, వణుకు, మతిమరుపు, నరాల బలహీనత, తిమ్మిర్లు, మూతి వంకరపోవడం, తలనొప్పి, నడవటం, తల తిరగడం, మాట తడబడటం, ఆందోళన తదితర నరాల వ్యాధులకు చికిత్స అందిస్తున్నారు. పక్షవాతం వచ్చిన వారికి ప్రత్యేక విభాగం, వార్డు ఏర్పాటు చేశారు. బాధితులను కుటుంబసభ్యులు వెంటనే విమ్స్‌కు తీసుకురాగలిగితే ఆరోగ్యవంతులుగా ఇంటికి పంపించే బాధ్యత తీసుకుంటున్నామని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు తెలిపారు.

క్విజ్‌లో మేటి.. బహుమతులు చేతపట్టి..!

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం విశాలాక్షినగర్ వీవీకే జూనియర్ కళాశాలలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై జరిగిన క్విజ్ పోటీల్లో ఇంటర్ ఎంపీసీ, బైపీసీ, ఎంఎల్‌టీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎం. మణికంఠ (ఎంఎల్‌టీ, ద్వితీయ సంవత్సరం) ప్రథమ, పి.గిరీష్ (ఎంపీసీ ప్రథమ సంవత్సరం) ద్వితీయ, పి.గణేష్ (ప్రథమ సంవత్సరం ఎంఎల్‌టీ) తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ రమా అచంట బహుమతులందించి అభినందించారు.

విజేతలతో కళాశాల ప్రిన్సిపల్ రమా అచంట

నాయీబ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విశాఖ దక్షిణ నియోజకవర్గం నాయీబ్రాహ్మణ సేవా సంఘం దాబాగార్డెన్స్ జోన్ నూతన కమిటీని మంగళవారం శివాజీపార్కులో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా సతీష్, కార్యదర్శిగా నాగేశ్వరరావు, కోశాధికారిగా సింహాద్రిలను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ సంఘ సభ్యుల సంక్షేమం కోసం పాటుపడతామన్నారు. ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా కృషి చేస్తామన్నారు. సీనియర్ సభ్యులు సత్యనారాయణ, ప్రసాద్, సూరిబాబు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

సీఎం సహాయనిధి మంజూరు పత్రాల అందజేత

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైంది. మంగళవారం ఎంవీపీకాలనీలోని కార్యాలయంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొని వార్డ గోవిందరావు (టీటీపీపాయింట్)కు రూ. 80,045, బొట్టా శ్రీనివాస్ (టీసీకాలనీ, ఆరిలోవ)కు రూ. 1,00,358 మంజూరు పత్రాలను అందజేశారు. నాయకులు వెలగపూడి ప్రతాప్‌రెడ్డి, మూగిద రాజారావు, రాగతి అమృతరావు, రాజు, అప్పారావు, కృష్ణంరాజు, గాడి సత్యం, ఒమ్మి అప్పలరాజు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి తదితరులు

మాజీ ప్రధాని పీవీ సేవలు మరువలేనివి

పీవీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు వర్ధంతిని మంగళవారం గవర్నర్ బంగ్లా వద్ద నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కాండవ గాయత్రి, తూర్పు, దక్షిణ నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు ప్రియాంక దండి, సూర్యనారాయణ, సీనియర్ నాయకులు పాల్గొని పీవీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి అందించిన సేవలను కొనియాడారు.

ముగిసిన ఉపాధ్యాయుల జిల్లా స్థాయి క్రీడాపోటీలు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: విశాలాక్షినగర్ కైలాసగిరి ఏఆర్ క్రీడామైదానంలో ఉపాధ్యాయుల అంతర మండల జిల్లా స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలు ముగిశాయి. త్రోబాల్ మహిళా విభాగం పోటీల విజేతగా ఆనందపురం మండలం భీమిలి డివిజన్ నిలిచింది. విశాఖ డివిజన్ పెందుర్తి మండలం రెండోస్థానంలో నిలిచింది. పురుషుల విభాగంలో క్రికెట్ విజేతగా ఆనందపురం మండలం భీమిలి డివిజన్ నిలిచింది. విశాఖపట్నం డివిజన్ ములగాడ మండలం రెండో స్థానంలో నిలిచింది. విజేతలకు జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమకుమార్ బహుమతులందించి అభినందించారు. ఎంఈఓ మధుమూర్తి, స్కూల్ గేమ్స్ సెక్రటరీ కార్యదర్శి టి. నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు ట్రోఫీ అందిస్తున్న డీఈఓ ప్రేమకుమార్

క్వాంటమ్ కంప్యూటింగ్‌తో అద్భుత ఫలితాలు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం విజయవాడలో ఏర్పాటు చేసిన క్వాంటమ్ టాక్ కార్యక్రమాన్ని ఏయూ అధికారులు, ఆచార్యులు, విద్యార్థులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యార్థులు, అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ఏయూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్, రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి.శశి భూషణరావు, మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పద్మశ్రీ, తదితరులు పాల్గొన్నారు. ఏయూ విద్యార్థిని ఆర్.జి.పూజిత తన ఆలోచనలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ఆమె మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా క్వాంటమ్ కంప్యూటింగ్ గురించి మాట్లాడుకుంటున్నారని, దానికి బలమైన కారణం ఉందన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్ వినియోగంతో పరిశోధనల సమయం తగ్గుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో పలు మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. మొదటిసారిగా క్వాంటమ్ కంప్యూటింగ్‌లో బీటెక్ కోర్సును ఏయూ ఇంజినీరింగ్ కళాశాలలోని ఈసీఈ విభాగంలో ప్రవేశపెట్టడం గర్వంగా ఉందన్నారు. ఈ కోర్సులో 60శాతం హార్డ్‌వేర్, 40శాతం సాఫ్ట్‌వేర్ అంశాలున్నాయని తెలిపింది.

ముఖ్యమంత్రితో తన ఆలోచనలను పంచుకుంటున్న ఏయూ విద్యార్థిని ఆర్.జి.పూజిత

ఆధార్ నవీకరణకు నేడే ఆఖరు

మాధవధార, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా నిర్వహిస్తున్న ఆధార్ నవీకరణకు విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటికే పలు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాల్లో కొందరు విద్యార్థులు తమ ఆధార్ వివరాలను నవీకరించుకున్నారు. దీంతో పాటు బయో మెట్రిక్ అప్‌డేట్ (ఎంబీయూ) చేపడుతున్నారు. ఇప్పటి వరకు 70 శాతం పూర్తయినట్లు అధికారులు తెలిపారు.

వైద్య కళాశాలలను ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నిర్వహించాలి: బొత్స

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కొత్తగా నిర్మించే వైద్య కళాశాలలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలన్నదే వైకాపా డిమాండ్ అని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. విశాఖ బీచ్‌రోడ్డులోని క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాము అధికారంలోకి వస్తే వైద్య కళాశాలల ప్రైవేటీకరణను రద్దు చేయడంతోపాటు స్కాంలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భాషపై తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. గోదావరి జిల్లాల్లో విచ్చలవిడిగా జూద క్లబ్‌లు నిర్వహిస్తున్నారని, సీపోర్టు ద్వారా లక్షల టన్నుల పీడీఎఫ్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రూ.2.66 లక్షల కోట్లు అప్పుచేసినా విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంటు బకాయిలు, నెట్‌వర్క్ ఆసుపత్రులకు బిల్లులు చెల్లించలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, పార్టీ జిల్లా అధ్యక్షులు కె.కె.రాజు, ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బొత్స సత్యనారాయణ చిత్రంలో గుడివాడ అమర్‌నాథ్ తదితరులు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: 20వ వార్డు రజక సామాజిక భవనంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హాజరై కేక్ కోసి పిల్లలకు పంచిపెట్టారు. తెదేపా నాయకులు పీతల అమరేంద్ర, మురళీ పాల్గొన్నారు.

✦ సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో మంగళవారం సాయంత్రం మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఏపీ గ్రోవెర్స్ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ పాల్గొన్నారు. సెయింట్ లూక్స్ కళాశాల విద్యార్థులు క్రిస్మస్ గీతాలను ఆలపించారు. ✦ వీఎంఆర్డీఏ కార్యాలయంలో వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్ కేక్ కోశారు. ఏసు ప్రభువు ఇచ్చిన సందేశాన్ని ప్రతిఒక్కరు ఆచరించాలన్నారు. ప్రధాన ఇంజినీర్ భవానీశంకర్, పర్యవేక్షక ఇంజినీరు మధుసూదనరావు, శామ్యూల్ ప్రసాద్ పాల్గొన్నారు. ✦ మద్దిలపాలెం, న్యూస్‌టుడే: క్రిస్మస్ వేడుకల్లో భాగంగా న్యూరేసపువానిపాలెంలో ఉన్న క్యూఎంబీ చర్చిని మంగళవారం సాయంత్రం విద్యుత్తు కాంతులతో తీర్చిదిద్దారు.

కేక్ కోస్తున్న గ్రోవెర్స్ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

కేక్ కోస్తున్న వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్

సీఐటీయూ ఫొటో ఎగ్జిబిషన్‌కు స్పందన

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జిల్లాలో కార్మిక ఉద్యమాలకు సీఐటీయూ సారథిగా నిలిచిందని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్వీకుమార్ అన్నారు. మంగళవారం సీఐటీయూ మద్దిలపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సుస్టాప్ వద్ద విశాఖ కార్మికోద్యమాలు, జాతీయోద్యమ పోరాటాలతో కూడిన చిత్రాలతో ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 31నుంచి జనవరి 4వరకు సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభలు విశాఖలో జరుగుతున్న నేపథ్యంలో ఫొటో ఎగ్జిబిషన్‌ను అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈనెల 27 నుంచి జనవరి 2 వరకు బీచ్‌రోడ్డులోని ఏయూ ఎగ్జిబిషన్ మైదానంలో సాంస్కృతిక, కళాప్రదర్శనలు, పుస్తకప్రదర్శన నిర్వహిస్తామన్నారు. మద్దిలపాలెం జోన్‌కమిటీ నాయకులు వి.కృష్ణారావు, పి.వెంకటరావు, ఎం.సి.హెచ్.అప్పడు, ఎ.సీతాలక్ష్మి, పీఎస్ నారాయణ, కె.కుమారి, అప్పారావు, సింహాచలం పాల్గొన్నారు.

ప్రదర్శనను తిలకిస్తున్న ఆర్కేఎస్వీ కుమార్, తదితరులు

మహిళా కళాశాలలో గ్రంథాలయం ఏర్పాటు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రూ.6 లక్షలతో గ్రంథాలయం ఏర్పాటు చేశారు. రామ్‌నగర్ లయన్స్ కమ్యూనిటీ హాల్లో మంగళవారం జరిగిన సమావేశంలో లయన్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల అవసరాన్ని గుర్తించి ఈ గ్రంథాలయాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. క్లబ్ గవర్నర్ సూర్యప్రకాష్ చేతుల మీదుగా ప్రారంభించారు.

'రాష్ట్రంలో హెచ్‌ఐవీ కేసులు తగ్గాయి'

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రాష్ట్రంలో హెచ్‌ఐవీ కేసులు తగ్గాయని రాష్ట్ర అసెంబ్లీ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ ఛైర్మన్ తోట త్రిమూర్తులు అన్నారు. మంగళవారం ఆయన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో శాఖాధికారులతో సమావేశమై, పలు అంశాలపై సమీక్షించారు. అనంతరం కేజీహెచ్‌లోని ప్రసూతి విభాగాన్ని సందర్శించి సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం పీజీ వైద్య విద్యార్థులు పదేళ్ల పాటు గ్రామీణ ప్రాంతాల్లో లేదా, ప్రభుత్వ శాఖల్లో పని చేయాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే అర్హత ధ్రువీకరణ పత్రాలు రద్దవుతాయని, రూ.50 లక్షల జరిమానా విధించే అవకాశం ఉంటుందన్నారు. కమిటీ సభ్యులు బండారు శ్రావణి, కన్నా లక్ష్మీనారాయణ, వి.విశ్వనాథం, ఏపీఎల్ఏ సహాయ కార్యదర్శి డాక్టర్ వి.విశ్వనాథం, ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ సంచాలకులు డాక్టర్ కె.పద్మావతి, ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కేజీహెచ్ వైద్యులతో మాట్లాడుతున్న కమిటీ సభ్యులు

PUBLIC NOTICE

Under the instructions of my client **M/s. SHRIRAM FINANCE LIMITED, Dwarakanagar Branch, Visakhapatnam,** I issue the following notice to general public. My client intends to grant loan **Mr. EMANDI SURI BABU** S/o Late E Narayana by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one has any claims, charges, mortgages, Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices, otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Visakhapatnam District, Greater Visakhapatnam Municipal Corporation Area, Madhurawada Sub-District, Madhurawada Gram panchayat and village accounts dry land covered by S. No.22-1 an extent of 555.6 Sq. yards after an extent of 182 Sq. yards for road remaining extent of 373.6 Sq. yards or 312.37 Sq. meters site together with Shed thereon is bounded by: **EAST:** NH-5 Road leading from Visakhapatnam to Vizianagaram; **SOUTH :** Site Neeli Prakasa Rao; **WEST:**Site of D Sankara Raju; **NORTH :**10 feet width road

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar, Seethammadhara, Visakhapatnam-13.
VISAKHAPATNAM Dt.18.12.2025. **Cell No.9885166648** Mail: sreenivaskoduri@gmail.com

ఇంజినీరింగ్ కళాశాలలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం

కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజినీరింగ్ విభాగంలో శిలాఫలకం ప్రారంభిస్తున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ తదితరులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో అభివృద్ధి పనులు నత్తతో పోటీపడుతున్నాయని చెప్పడానికి ఆర్వో ప్లాంట్లు ఒక ఉదాహరణ. కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్)లో భాగంగా దివీస్ లేబొరేటరీ సంస్థ ఏయూకు 2024 డిసెంబరులో సుమారు రూ.3.6 కోట్లతో 72 ఆర్వోప్లాంట్లు ఉచితంగా అందజేసింది. 8నెలల తర్వాత వాటిని 2025 ఆగస్టు 16న వివిధ విభాగాల్లో అమర్చే పనులు చేపట్టారు. ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజినీరింగ్ విభాగంలో అమర్చిన ఆర్వో ప్లాంట్‌ను మంగళవారం వీసీ ప్రారంభించారు. దీంతో ఒక ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించడానికి ఏడాది సమయం పట్టిందనే విమర్శలు వస్తున్నాయి. అదే విభాగం వద్ద 15కార్లకు పార్కింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దివీస్ లేబొరేటరీస్ సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ జగదీష్ పాల్గొన్నారు. వర్సిటీ తరపున ఆయన్ను వీసీ రాజశేఖర్ సత్కరించారు. రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ప్రిన్సిపల్ ఆచార్య జి.శశిభూషణరావు, ఆచార్య కె.సీతామాణిక్యం, ఆచార్య జి.గిరిజా శంకర్, ఆచార్య పద్మశ్రీ, విభాగాధిపతి ఆచార్య కె.వెంకటరావు, ఆర్వో ప్లాంట్ సమన్వయకర్త ఆచార్య కె.బసవయ్య పాల్గొన్నారు.

ఏయూ సమాచారం

ఆంగ్ల విభాగంలో పుస్తకావిష్కరణ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలోని మోడల్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకులుగా పనిచేస్తున్న డాక్టర్ విల్లూరి ఉమామహేశ్వరరావు 'హిస్టారికల్ కాన్షస్‌నెస్ ఇన్ ద వర్క్స్ ఆఫ్ అమితావ్ ఘోష్' పుస్తకం రచించారు. ఏయూ ఆంగ్ల విభాగాధిపతి ఆచార్య సాల్మన్ బెన్ని మంగళవారం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆంగ్ల భాష సాహిత్యంలో ఇటువంటి మంచి పుస్తకాన్ని రచించిన ఉమామహేశ్వరరావును అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్.రవి విన్సెంట్, బి.లక్ష్మయ్య, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏయూ మహిళల బాస్కెట్‌బాల్ జట్టు ఎంపిక

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: దక్షిణ మండల అంతర విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొనే ఏయూ మహిళల బాస్కెట్‌బాల్ జట్టును మంగళవారం ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారిణులను ఏయూ క్రీడలు, వ్యాయామ విద్య సంచాలకులు ఆచార్య ఎన్.విజయమోహన్, విభాగాధిపతి ఆచార్య ఎ.పల్లవి అభినందించారు. ఈ నెల 29 నుంచి 31వరకు బెంగళూరు క్రైస్ట్ విశ్వవిద్యాలయంలో దక్షిణ మండల అంతర విశ్వవిద్యాలయాల మహిళల బాస్కెట్‌బాల్ పోటీలు జరగనున్నాయన్నారు. అలాగే చెన్నైలో జరగనున్న బాస్కెట్‌బాల్ పోటీలకు పురుషుల జట్టు వెళ్లినట్లు వెల్లడించారు. కోచ్ రామచంద్ర పాల్గొన్నారు.

క్రీడాకారిణులతో ఆచార్య ఎన్.విజయమోహన్, ఆచార్య ఎ.పల్లవి

భారతీయ గణిత శాస్త్రవేత్తల కృషి ఎనలేనిది

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: భారతీయ గణిత శాస్త్రవేత్తల కృషిని నేటితరం తెలుసుకోవాలని ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ సూచించారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ఏయూ గణితశాస్త్ర, అనువర్తిత గణితశాస్త్ర విభాగాలు సంయుక్తంగా 'గణిత శాస్త్రంలో ప్రస్తుత ధోరణులు' అంశంపై మంగళవారం జాతీయ సదస్సు నిర్వహించారు. వీసీ పాల్గొని మాట్లాడారు. కోల్‌కతా ఆర్‌కేఎంవీఈఆర్ఐ వర్సిటీ ఆచార్యులు సుకుమార్, విభాగ డీన్ ఆచార్య రాజేంద్రప్రసాద్, ఆచార్య పి.డి.ఎస్.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించారు.

విద్యార్థినికి ప్రశంసా పత్రం అందిస్తున్న వీసీ ఆచార్య రాజశేఖర్

స్టిక్కర్లు ఉంటేనే వాహనాలకు అనుమతి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూలో భద్రత కట్టుదిట్టం చేయడానికి యంత్రాంగం పలు చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు ప్రాంగణంలోకి ప్రవేశించే అధీకృత వాహనాలకు వెహికల్ ఎంట్రీ స్టిక్కర్‌లను జారీ చేయనున్నారు. స్టిక్కర్ ఉన్న వాహనాలను మాత్రమే ప్రాంగణంలోకి ప్రవేశించడానికి అనుమతిస్తారు. క్యాంపస్‌లో భద్రతను పెంచడానికి, అనధికారిక ప్రవేశాన్ని నిరోధించడానికి, వ్యవస్థీకృత ట్రాఫిక్ వ్యవస్థను నిర్వహించడానికి ఈ చర్యలు తీసుకున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు పేరిట ఒక సర్క్యులర్ విడుదలైంది. ఈ మేరకు బోధన, బోధనేతర సిబ్బంది, డే స్కాలర్ విద్యార్థులు, పరిశోధన స్కాలర్‌లు వాహనాల వివరాలు సమర్పించాలని పేర్కొన్నారు.

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

మర్యాదపూర్వక కలయిక

పట్టాభిరామ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి దంపతులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ లోక్‌సభ నియోజకవర్గం తెదేపా అధ్యక్షునిగా ఎంపికైన చోడె పట్టాభిరామ్‌ను మంగళవారం ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే దంపతులు ఎంవీపీకాలనీ తెదేపా కార్యాలయంలో పట్టాభిని సత్కరించారు. తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే : తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ఈతలపాక సుజాత మంగళవారం పట్టాభిరామ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. తెదేపా నాయకులు జి.వీరబాబు, ఈశ్వరరావు పాల్గొన్నారు.

స్టిక్కర్లు ఉంటేనే వాహనాలకు అనుమతి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూలో భద్రత కట్టుదిట్టం చేయడానికి యంత్రాంగం పలు చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు ప్రాంగణంలోకి ప్రవేశించే అధీకృత వాహనాలకు వెహికల్ ఎంట్రీ స్టిక్కర్లను జారీ చేయనున్నారు. స్టిక్కర్ ఉన్న వాహనాలను మాత్రమే ప్రాంగణంలోకి ప్రవేశించడానికి అనుమతిస్తారు. క్యాంపస్‌లో భద్రతను పెంచడానికి, అనధికార ప్రవేశాన్ని నిరోధించడానికి, వ్యవస్థీకృత ట్రాఫిక్ వ్యవస్థను నిర్వహించడానికి ఈ చర్యలు తీసుకున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు పేరిట ఒక సర్క్యులర్ విడుదలైంది. ఈ మేరకు బోధన, బోధనేతర సిబ్బంది, డే స్కాలర్ విద్యార్థులు, పరిశోధక స్కాలర్లు వాహనాల వివరాలు సమర్పించాలని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ?: రామటాకీస్ సమీప శ్రీనగర్‌లో రహదారి పక్కన ఏర్పడిన పెద్ద గొయ్యిలో నీరు చేరి దోమలు వ్యాప్తి చెందడంతో పాటు, తీవ్ర దుర్వాసన వస్తోంది. - ఎన్.చంద్రశేఖర్రావు ✓: పరిశీలించి, గొయ్యిని పూడ్చిస్తాం. - జోనల్ కమిషనర్.

మురళీనగర్, న్యూస్‌టుడే: ?: సెక్టార్-8 ప్రాంతంలో స్తంభం 86 బిల్డింగ్‌కు ఉన్న వీధి దీపం వెలగడం లేదు. - వి.ప్రమీల ✓: తక్షణమే సిబ్బందిని పంపి సమస్య పరిష్కరిస్తాం. - అర్జున, విద్యుత్‌శాఖ ఏఈ

మాధవధార, న్యూస్‌టుడే: ?: 51వ వార్డు రామస్వామికాలనీలో ఉన్న గెడ్డ వ్యర్థాలతో నిండిపోయింది. - పి.అర్జున్, స్థానికుడు ✓: సిబ్బందిని పంపి కాలువలను శుభ్రం చేయిస్తాం. - వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

అల్లిపురంలో కల్వరి బాప్టిస్టు చర్చి...

జ్ఞానాపురంలో వ్యాకులమాత మండపం

వి.టి.వి జంక్షన్ వద్ద...

క్రీస్తు ఆరాధనలో విశ్వాసులు

క్రీస్తు రాకకు వేళాయే...

నేటి అర్ధరాత్రి నుంచి క్రిస్మస్ ప్రార్థనలు

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : క్రిస్మస్ సందర్భంగా జ్ఞానాపురం వ్యాకులమాత చర్చి, వడ్డాది వీధిలో, పడవల వీధిలో, రత్నగిరి ముఖద్వారం సమీప వ్యాకులమాత మండపం వద్ద, అల్లిపురం కల్వరి బాప్టిస్ట్ చర్చి వద్ద విద్యుత్తు దీపాల అలంకరణతో పాటు, పెద్ద పెద్ద స్టార్స్ ఏర్పాటు చేశారు. నగరంలో చాలా చోట్ల ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. ★ జ్ఞానాపురం సమీప పునీత పేతురు ప్రధాన దేవాలయం ఆధ్వర్యంలో 16వ తేదీ నుంచి రోజూ తెల్లవారు జామున 4 గంటలకు కొవ్వొత్తులతో ప్రదక్షిణ చేస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. విశాఖ ఆర్చిడియోసిస్ ఉడుముల బాల పీఠాధిపతి కార్యక్రమాల్లో పాల్గొంటూ, విశ్వాసులను ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. పలు చర్చిల్లో యువతీ, యువకులు ఉత్సాహంగా కేక్ మిక్సింగ్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బాప్టిస్టు, పెంతెకోస్తు సీఎస్ఐ చర్చి ప్రతినిధులు సమావేశాలు ఏర్పాటు చేసి క్రిస్మస్ ఏర్పాట్లు పూర్తి చేశారు. మాధవధార, న్యూస్‌టుడే: మురళీనగర్, మర్రిపాలెం, ఐటీఐ జంక్షన్, తాటిచెట్లపాలెం, అక్కయ్యపాలెం పరిసర ప్రాంతాల్లో పలు చర్చిల్లో క్రీస్తు జననం తెలిపేలా పశువుల పాకలు, నక్షత్రాలు, ప్రార్థన మందిరాలను విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

ఉత్సాహంగా కేక్ మిక్సింగ్

ఆధార్ నవీకరణకు నేడే ఆఖరు

మాధవధార, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా నిర్వహిస్తున్న ఆధార్ నవీకరణ జబ విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటికే పలు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాల్లో కొందరు విద్యార్థులు తమ ఆధార్ వివరాలను నవీకరించుకున్నారు. దీంతో పాటు బయోమెట్రిక్ అప్‌డేట్ (ఎంబీయూ) చేపడుతున్నారు. ఇప్పటి వరకు 70 శాతం పూర్తయినట్లు అధికారులు తెలిపారు.

★ నియోజకవర్గంలో మొత్తం 9 ప్రైవేటు పాఠశాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు. బుధవారం ఆఖరి రోజు కావడంతో ఇంకా ఏదైనా పాఠశాల్లో విద్యార్థులకు పెండింగ్ ఉంటే సమీపంలో ఉన్న శిబిరాల్లో వివరాలను నవీకరించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 860 మంది విద్యార్థులు ఈ అవకాశం వినియోగించుకున్నారు. సీతమ్మధార వద్ద నున్న ఎస్ఎఫ్ఎస్, లిటిల్ ఏంజెల్స్, కె.కె.ఆర్. గౌతమ్, శ్రీ భావన నికేతన్ విద్య, శ్రీ విశ్వ హైస్కూల్, టిమ్‌పని స్కూల్, ద్వారకానగర్ వద్ద నున్న పోలార్స్, అక్కయ్యపాలెం వద్దనున్న పెన్, ఎన్ఎస్‌జీటీఎస్ కాలనీ నారాయణ స్కూల్లో ఈ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

విద్యార్థుల వివరాలను నమోదు చేస్తున్న సిబ్బంది

● మత్స్యకారుల విడుదలకు విన్నపం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : బంగ్లాదేశ్‌లో చిక్కుకున్న ఉత్తరాంధ్ర మత్స్యకారులను ఆదుకునేందుకు నగరానికి చెందిన మత్స్యకార సంఘం నాయకుడు వాసుపల్లి జానకిరామ్ అభ్యర్థన చేశారు. అక్కడ జైల్లో ఉన్న 9 మంది మత్స్యకారులను కొంత నగదు అందజేశారు. అనంతరం బంగ్లాదేశ్‌లోని భారత హైకమిషన్ కార్యాలయం అధికారులను కలిశారు. మత్స్యకారుల విడుదలకు అవసరమైన ప్రక్రియను వేగవంతం చేయాలని వినతి పత్రం అందించారు. బాధితులకు వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకురావాలని విన్నవించారు.

భారత హైకమిషన్ అధికారులతో జానకిరామ్

● 30న సత్యనారాయణ స్వామి వ్రతం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ఈనెల 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా పాతనగరం వాసవీ కన్యకా మండపంలో శ్రీ వెంకటేశ్వర స్వామి భక్త మండలి ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించనున్నట్లు భక్తమండలి అధ్యక్షులు వెంకట నూకరాజు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

● పురస్కారానికి ఎంపిక

సీతంపేట, న్యూస్‌టుడే : ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు, కవి రొక్కం కామేశ్వరరావు రాసిన 'అంతర్ముఖం' కవితా సంపుటిని దిల్లీకి చెందిన సాహిత్య స్పార్క్స్ అవార్డ్ సంస్థ 'ఎడిషన్ విన్నర్ పోయట్రీ -2026'కి ఎంపిక చేసింది. తెలుగులో ఉన్న అంతర్ముఖం కవితా సంపుటిని డాక్టర్ పీసీ వసంత హిందీలోకి అనువదించారు. ఈ సందర్భంగా కామేశ్వరరావును నగరానికి చెందిన రచయితలు ఆచార్య వెలమల సిమ్మన్న, డాక్టర్ డీవీ.సూర్యారావు, ఎస్.హనుమంతరావు, అడపా రామకృష్ణ తదితరులు అభినందించారు.

● వైద్య శిబిరానికి స్పందన

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతపోస్టాఫీస్ ఫెర్రీ స్ట్రీట్‌లో నేచర్ స్వచ్ఛంద సంస్థ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ జనరల్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఎస్‌బీఐ జనరల్ మేనేజర్ సంజీత్‌కుమార్ శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం పలువురికి వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. వైద్యులు మధు, డి.చంద్రకళ, నేచర్ సిబ్బంది పి.మౌళిక, పి.పార్వతి, డి.కరుణ, కె.వాసు తదితరులు పాల్గొన్నారు.

● ఆలయ వార్షికోత్సవం

మురళీనగర్, న్యూస్‌టుడే: న్యూబర్మాకాలనీ 49వ వార్డులో కొలువై ఉన్న అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానికులు సమకూర్చిన విరాళాలతో ఆలయం నిర్మించి 7 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు చేపట్టారు. ఉదయం ఉత్సవమూర్తులకు పంచామృత అభిషేకం, వడమాలతో అర్చన అనంతరం సుందరకాండ పారాయణం చేశారు.

● బాధ్యతల స్వీకరణ

మాధవధార, న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన ఎస్సైల బదిలీల్లో భాగంగా కంచరపాలెం, ఎయిర్‌పోర్టు, కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా నియమించిన పలువురు ఎస్సైలు మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. కంచరపాలెం లా అండ్ ఆర్డర్ అప్పలనాయుడు, అజేయ్‌కుమార్, అరుణ.. ఎయిర్‌పోర్టు లా అండ్ ఆర్డర్‌కు సి.హెచ్.కార్తిక్, బి.నాగమణి, ఎయిర్‌పోర్టు క్రైంకు కె.రవికిషోర్, కంచరపాలెం ట్రాఫిక్‌కు షేక్ ఖాదర్ బాషా బాధ్యతలను స్వీకరించి విధులకు హాజరయ్యారు.

● ఆంగ్ల విభాగంలో పుస్తకావిష్కరణ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలోని మోడల్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకులుగా పనిచేస్తున్న డాక్టర్ విల్లూరి ఉమామహేశ్వరరావు 'హిస్టారికల్ కాన్షస్‌నెస్ ఇన్ ద వర్క్స్ ఆఫ్ అమితావ్ ఘోష్' పుస్తకం రచించారు. ఏయూ ఆంగ్ల విభాగాధిపతి ఆచార్య సాల్మన్ బెన్ని మంగళవారం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆంగ్ల భాష సాహిత్యంలో ఇటువంటి మంచి పుస్తకాన్ని రచించిన ఉమామహేశ్వరరావును అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్.రవి విన్సెంట్, బి.లక్ష్మయ్య, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్ణామార్కెట్‌లో అగ్నిప్రమాదం

విద్యుదాఘాతంతో దుకాణాలు దగ్ధం

పూర్ణామార్కెట్(అల్లిపురం), న్యూస్‌టుడే : నగరంలోని పూర్ణామార్కెట్‌లో మంగళవారం తెల్లవారుజామున విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. పసుపు, కుంకుమ, ఇతర పూజాసామగ్రి, ముగ్గులో వేసే రంగులు విక్రయించే 15 దుకాణాలకు మంటలు వ్యాపించి, సామగ్రి మొత్తం దగ్ధమైంది. దట్టమైన పొగ కమ్మేయడంతో స్థానికులు అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది అక్కడికి చేరుకుని మంటల్ని అదుపు చేశారు. రూ.50 లక్షల మేర నష్టం వాటిల్లిందని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. ఉదయం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వ్యాపారులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వన్‌టౌన్ సీఐ వరప్రసాద్ కేసు నమోదు చేశారు. జెడ్సీ ఎం.మల్లయ్యనాయుడు, తహసీల్దార్ పాత్రుడు, స్థానిక కూటమి నాయకులు ప్రమాద స్థలిని పరిశీలించారు.

బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

సామగ్రి కాలిపోయిన దృశ్యం

'రాష్ట్రంలో హెచ్ఐవీ కేసులు తగ్గాయి'

వన్‌టౌన్, సీతంపేట, న్యూస్‌టుడే : రాష్ట్రంలో హెచ్ఐవీ కేసులు తగ్గాయని రాష్ట్ర అసెంబ్లీ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ ఛైర్మన్ తోట త్రిమూర్తులు అన్నారు. మంగళవారం ఆయన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో శాఖాధికారులతో సమావేశమై, పలు అంశాలపై సమీక్షించారు. అనంతరం కేజీహెచ్‌లోని ప్రసూతి విభాగాన్ని సందర్శించారు. వైద్యులు, వార్డులో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి సౌకర్యాలపై ఆరా తీశారు. హెచ్ఐవీ బాధితులకు క్రమం తప్పకుండా మందులు ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం పీజీ వైద్య విద్యార్థులు పదేళ్ల పాటు గ్రామీణ ప్రాంతాల్లో లేదా, ప్రభుత్వ శాఖల్లో పని చేయాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే అర్హత ధ్రువీకరణ పత్రాలు రద్దవుతాయని, రూ.50 లక్షల జరిమానా విధించే అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు బండారు శ్రావణి, కన్న లక్ష్మీనారాయణ, వి.విశ్వనాథం, ఏపీఎంఐడీసీ సహాయ కార్యదర్శి డాక్టర్ వి.విశ్వనాథం, ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ సంచాలకులు డాక్టర్ కె.పద్మావతి, ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కేజీహెచ్ వైద్యులతో మాట్లాడుతున్న కమిటీ సభ్యులు

నీరంతా నేలపాలు..!

దర్పణం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖ రైల్వేస్టేషన్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వెళ్లే మార్గంలో రైల్వే కల్యాణ మండపం కూడలిలో భూగర్భ పైప్‌లైన్ పగిలిపోయి నీరంతా వృథాగా పోతుంది. వారం రోజుల నుంచి ఇదే పరిస్థితి ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆ ప్రదేశంలో ద్విచక్ర వాహన చోదకులుజారి పడకుండా, హెచ్చరికగా ఓ చెట్టు కొమ్మను ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

ఇద్దరు విద్యార్థుల మాల్‌ప్రాక్టీస్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: నగరంలోని డాక్టర్ వి.ఎస్.కృష్ణ కళాశాలలో జరుగుతున్న ఏయూ దూరవిద్య పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడుతూ పట్టుబడ్డారు. రెక్టార్ ఆచార్య పి.కింగ్, దూరవిద్య కేంద్రం సంచాలకులు ఆచార్య డి.ఎ.నాయుడు మంగళవారం కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఇద్దరు విద్యార్థులు చూచిరాతకు పాల్పడుతుండగా గుర్తించి డిబార్ చేశారు.

4న గీత కులాల వనసమారాధన

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి ఆధ్వర్యంలో జనవరి 4న విశాఖలో ఏర్పాటు చేసే ఉత్తరాంధ్ర గీత కులాల వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమితి అధ్యక్షులు రాజుగౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం జగదాంబకూడలి సమీప సంఘం కార్యాలయంలో గీత కులాల ఐక్యవేదిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజుగౌడ్ మాట్లాడుతూ వనభోజనాల కార్యక్రమానికి మంత్రులు వాసంశెట్టి సుభాష్, అనగాని సత్యప్రసాద్, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ తదితరులు హాజరవుతారన్నారు. అనంతరం రాజుగౌడ్‌ను గీత కులాల సంఘం సభ్యులు సత్కరించారు. సభ్యులు నాయుడు, రమేష్, కనకరాజు పాల్గొన్నారు.

ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి : సిటూ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, కార్మిక చట్టాలను కాలరాసే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) విశాఖ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎన్.మాధవి, వై.సత్యవతి డిమాండ్ చేశారు. మంగళవారం సంఘం ఆధ్వర్యంలో జగదాంబకూడలిలో నిర్వహించిన నిరసనలో వారు మాట్లాడారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తున్న సీఐటీయూ మహాసభలు ఈనెల 31 నుంచి విశాఖలో జరుగుతాయని, ఆ సభలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఐద్వా సభ్యులు బి.పద్మ, డి.కొండమ్మ, ఆర్.విమల, బి.రమణి, వి.ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

జగదాంబకూడలిలో నిరసన తెలుపుతున్న ఐద్వా మహిళలు

ఉత్సాహంగా క్రిస్మస్ వేడుకలు

కేక్ కట్ చేస్తున్న ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కృష్ణకుమారి, తదితరులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : పాతనగరం ఏవీఎన్ కళాశాలలో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ పి.కృష్ణకుమారి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. క్రీస్తు బోధనలు అనుసరణీయమని, ప్రతి ఒక్కరూ సమాజ సేవకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సిస్టర్ సోనీ, కళాశాల వైస్ ఛైర్మన్ అదీప్ భానోజీరావు, అధ్యాపకులు ప్రసన్నకుమార్, సురేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

● గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

సమావేశంలో సూర్యప్రకాశ్, తదితరులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ డి.సూర్యప్రకాశ్ అన్నారు. ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సుమారు రూ.4 లక్షలు వెచ్చించి గ్రంథాలయాన్ని ఆధునికీకరించామన్నారు. రూ.50 వేలు ఖర్చు చేసి పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచామన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులను కళాశాల ప్రిన్సిపల్ జె.విజయ అభినందించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు దుర్గాప్రసాద్, ప్రసాదరావు, కేవీ.రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్య వ్యాయామంతో ఆరోగ్యం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 26వ వార్డు ఎన్‌జీజీఓఎస్‌కాలనీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు మంగళవారం ఉదయం బీచ్‌రోడ్డులో జరిగిన 10కె రన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ అధికారి విశ్వనాథం మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ నిత్యం వ్యాయామంతో పాటు పరుగు, నడక సాధన చేస్తే ఆరోగ్యంగా ఉంటారన్నారు. సాధన చేసే వారు తరచూ ఇలాంటి పరుగు పోటీల్లో పాల్గొంటే మరింత ఉత్సాహం వస్తుందన్నారు. క్యాడెట్లు, సీతమ్మధార మండలం ఎంఈఓ డి.రామారావు పాల్గొన్నారు.

బీచ్‌రోడ్డులో ధ్రువపత్రాలతో ఎన్‌సీసీ విద్యార్థులు

అల్పాక్షరాలతో అనంతభావం

గజల్స్‌ను వినిపిస్తున్న చల్లా రాంబాబు

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-13 భరద్వాజక్షేత్రంలో మంగళవారం అడబాల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన అమరావతి విశ్వసాహితీ కవి సమ్మేళనం అలరించింది. ఆయన మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే సాహిత్యం కవుల రచనల్లో ఉండాలని పేర్కొన్నారు. అనంతరం కవి చల్లారాంబాబు గజల్ ప్రక్రియ అరబ్ నుంచి వచ్చిందని, అల్పాక్షరాలతో అనంత భావాన్ని సూటిగా చెప్పేదే గజల్ అని వివరించారు. పి.ఎల్వీ.ప్రసాద్ కవి సమ్మేళనం నిర్వహించగా కవులు పిల్లా అర్జునుడు, రొంగలి రాములు, రెడ్డి రామకృష్ణ, జీవీఎస్ ఎన్.మూర్తి, దుర్గాప్రసన్న, డి.ఎస్.కుమార్, బి.వెంకటేశ్వరరావు, కె.వి.రావు, పి.సింహాచలం కవితాలాపనలతో సభను ఆహ్లాదపరిచారు.

పొదుపు పాటిస్తే ప్రయోజనం

మాట్లాడుతున్న డాక్టర్ ఎం.శ్రీను

సీతంపేట, న్యూస్‌టుడే : నేటి యువత పొదుపు అలవాటు చేసుకుంటే, భవిష్యత్తులో ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ఆర్థికరంగ నిపుణులు డాక్టర్ ఎం.శ్రీను అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ ప్రిజమ్ కళాశాలలో విద్యార్థులకు 'ఫైనాన్స్ స్థాయి - వినియోగదారుల పెట్టుబడులు' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీను అనేక ఆర్థికపరమైన అంశాలపై మాట్లాడారు. కళాశాల కరస్పాండెంట్ డి.సత్యనారాయణ, కార్యదర్శి విజయ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భారతీయ గణిత శాస్త్రవేత్తల కృషి ఎనలేనిది

విద్యార్థినికి ప్రశంసా పత్రం అందిస్తున్న వీసీ ఆచార్య రాజశేఖర్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: భారతీయ గణిత శాస్త్రవేత్తల కృషిని నేటితరం తెలుసుకోవాలని ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ సూచించారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ఏయూ గణితశాస్త్ర, అనువర్తిత గణితశాస్త్ర విభాగాలు సంయుక్తంగా 'గణిత శాస్త్రంలో ప్రస్తుత ధోరణులు' అంశంపై మంగళవారం జాతీయ సదస్సు నిర్వహించారు. వీసీ పాల్గొని మాట్లాడారు. కోల్‌కతా ఆర్‌కేఎంవీఈఆర్ఐ వర్సిటీ ఆచార్యులు సుకుమార్, విభాగ డీన్ ఆచార్య రాజేంద్రప్రసాద్, ఆచార్య పి.డి.ఎస్.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించారు.

హార్బర్ ఏసీపీ బదిలీ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నగరంలోని హార్బర్‌స్టేషన్ ఏసీపీ కాళిదాస్‌ను మంగళగిరి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు బదిలీ చేస్తూ రాష్ట్ర డీజీపీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. దాదాపు తొమ్మిది నెలల కిందటే కాళిదాస్ ఇక్కడి స్టేషన్‌లో విధుల్లో చేరారు. తక్కువ కాలంలోనే బదిలీ కావడం గమనార్హం.

ఏయూ మహిళల బాస్కెట్‌బాల్ జట్టు ఎంపిక

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: దక్షిణ మండల అంతర విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొనే ఏయూ మహిళల బాస్కెట్‌బాల్ జట్టును మంగళవారం ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారిణులను ఏయూ క్రీడలు, వ్యాయామ విద్య సంచాలకులు ఆచార్య ఎన్.విజయమోహన్, విభాగాధిపతి ఆచార్య ఎ.పల్లవి అభినందించారు. ఈ నెల 29 నుంచి 31వరకు బెంగళూరు క్రైస్ట్ విశ్వవిద్యాలయంలో దక్షిణ మండల అంతర విశ్వవిద్యాలయాల మహిళల బాస్కెట్‌బాల్ పోటీలు జరగనున్నాయన్నారు. అలాగే చెన్నైలో జరగనున్న బాస్కెట్‌బాల్ పోటీలకు పురుషుల జట్టు వెళ్లినట్లు వెల్లడించారు. కోచ్ రామచంద్ర పాల్గొన్నారు.

క్రీడాకారిణులతో ఆచార్య ఎన్.విజయమోహన్, ఆచార్య ఎ.పల్లవి

క్యాంటమ్ కంప్యూటింగ్‌తో అద్భుత ఫలితాలు

మాట్లాడుతున్న ఏయూ విద్యార్థిని పూజిత

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం విజయవాడలో ఏర్పాటు చేసిన క్వాంటమ్ టాక్ కార్యక్రమాన్ని ఏయూ అధికారులు, ఆచార్యులు, విద్యార్థులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యార్థులు, అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ఏయూ ఆచార్య జీపీ రాజశేఖర్, రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి.శశిభూషణరావు, మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పద్మశ్రీ, తదితరులు పాల్గొన్నారు. ఏయూ విద్యార్థిని ఆర్.జి.పూజిత తన ఆలోచనలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ఆమె మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా క్వాంటమ్ కంప్యూటింగ్ గురించి మాట్లాడుకుంటున్నారని, దానికి బలమైన కారణం ఉందన్నారు. క్లాసికల్ కంప్యూటర్లతో పోలిస్తే క్వాంటమ్ కంప్యూటింగ్ అందించే అద్భుతమైన ప్రయోజనాలే దీనికి కారణమన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్ వినియోగంతో పరిశోధనల సమయం తగ్గుతుందన్నారు. మొదటిసారిగా క్వాంటమ్ కంప్యూటింగ్‌లో బీటెక్ కోర్సును ఏయూ ఇంజినీరింగ్ కళాశాలలోని ఈసీఈ విభాగంలో ప్రవేశపెట్టడం గర్వంగా ఉందన్నారు.

అంచెలంచెలుగా అభివృద్ధి పనులు

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-8లో ఉన్న వాకర్స్‌క్లబ్‌లో మంగళవారం ప్రత్యేక అభినందన సభ జరిగింది. భానుప్రకాష్ అధ్యక్షతన ఈ సంవత్సరం క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలను చర్చించారు. అలాగే నూతన వాకింగ్‌ట్రాక్ ఏర్పాటు, విద్యుత్‌దీపాలు, ప్రహరీ నిర్మాణానికి అనుమతి పొందినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో క్లబ్ మాజీ అధ్యక్షులు, ప్రస్తుత గవర్నర్ కె.ద్వారకానాథ్‌కు ఉత్తమ గవర్నర్ అవార్డు లభించినందుకు ఆయన్ను సత్కరించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ అడిషనల్ సెక్రటరీ జనరల్ ఆర్.సత్యనాథం గత మూడు దశాబ్దాలుగా పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు ఎన్.బుచ్చయ్య, వి.ప్రమీల, వనితావాకర్స్‌క్లబ్, మహిళావాకర్స్ క్లబ్‌తో పాటు నగరంలో పలుక్లబ్‌ల సభ్యులు పాల్గొన్నారు.

క్లబ్ గవర్నర్‌ను సత్కరిస్తున్న దృశ్యం

అనధికార దుకాణాల తొలగింపు

ఈస్ట్ పార్క్ వద్ద బడ్డీలను తొలగిస్తూ...

మాధవధార, న్యూస్‌టుడే: జీవీఎంసీ 50, 51 వార్డు పరిధిలోని మాధవధార, కళింగనగర్, ఈస్ట్ పార్క్, ప్రధాన రహదారిలో అక్రమంగా ఏర్పాటు చేసిన బడ్డీలను మంగళవారం జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు తొలగించారు. గత నెల రోజులు క్రితమే ఆపరేషన్ లంగ్స్ కార్యక్రమంలో భాగంగా తొలగించినా మళ్లీ పలువురు యథాస్థితిలో ఏర్పాటు చేశారు. దీంతో జీవీఎంసీ అధికారులు క్రేన్ల సహాయంలో 18 బడ్డీలను తొలగించారు. అయితే కొన్ని ప్రాంతాల్లోనే బడ్డీలను తొలగిస్తున్నారని, ప్రజా ప్రతినిధులు సిఫార్సులు చేస్తున్న వాటిని అలాగే ఉంచుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

(c) eenadu

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

కళాశాలలో కొనసాగుతున్న పనులు

కళాశాలలో తుప్పల తొలగింపు

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం పరిశుభ్రతా పనులు చేపట్టారు. ఆవరణలో భవనానికి చుట్టూ పెరిగిపోయిన పిచ్చి తుప్పలను జేసీబీతో తొలగించి నేలను చదును చేశారు. స్థానిక కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పనులను పర్యవేక్షించి సిబ్బందికి సూచనలు చేశారు. తెదేపా వార్డు అధ్యక్షుడు కరణం జగదీష్, నాయకులు రుద్రకుమార్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సేవలకు తప్పక గుర్తింపు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: విధుల్లో బాధ్యతాయుతంగా సేవలందించి పారిశ్రామికవేత్తలు, ఉద్యోగుల సంక్షేమానికి కృషిచేసిన బీపీఏబీ ప్రభాకర్ కుమార్ సేవలకు తప్పక గుర్తింపు లభిస్తుందని ఆటోనగర్ వాసీ అధ్యక్షులు పాండురంగ ప్రసాద్ అన్నారు. ఈనెల 31న పదవీ విరమణ చేయబోతున్న ఎంఎస్ఎంఈ ఏడీను మంగళవారం వాసీ సమావేశ మందిరంలో వాసీ, ఆటోనగర్ ఎస్సీ, ఎస్టీ పరిశ్రమల ప్రతినిధులు సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో వాసీ ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ సంఘ ప్రతినిధులు, సీనియర్ పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ ఏడీ ప్రభాకర్‌ను సత్కరిస్తున్న వాసీ ప్రతినిధులు

హక్కులు తెలుసుకుంటే.. చిక్కులు తొలిగినట్లే..

నేడు జాతీయ వినియోగదారుల దినోత్సవం

గాజువాక, న్యూస్‌టుడే: తూనికలు.. కొలతల్లో తేడాలు, ప్యాకింగుల్లో మోసాలు, నాణ్యతలో లోపాలు... ఇవన్నీ సగటు వినియోగదారునికి నిత్యం ఎదురయ్యే చిక్కు సమస్యలే. ఆ పరిస్థితికి అడ్డుకట్ట వేయడానికి తూనికలు-కొలతలశాఖ ప్రత్యేక కార్యాచరణతో అడుగులు ముందుకు వేస్తోంది. గాజువాక కేంద్రంగా తరచూ దుకాణాలు, ఇతర వ్యాపార సంస్థలపై దాడులు, తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు, జరిమానాలు విధిస్తూనే ఉంది. అయితే నేటికీ పరిస్థితిలో మార్పు రావడంలేదు. వినియోగదారులు చైతన్యవంతులైతేనే హక్కులను పరిష్కరించుకోవచ్చు. నేడు జాతీయ వినియోగదారుల దినం సందర్భంగా ప్రత్యేక కథనం..!!

చట్టాలపై అవగాహన కలిగిస్తున్న అసిస్టెంట్ కంట్రోలర్ ఎస్ఎం రాధాకృష్ణ, ఇన్‌స్పెక్టర్లు

తెలుసుకో.. మసలుకో...: 1986 డిసెంబరు 24న దేశంలో వినియోగదారుల హక్కుల చట్టం అమల్లోకి వచ్చింది. ప్రతి స్థాయిలోనూ వినియోగదారుడు మోసపోతూనే ఉన్నాడు. వారిలో చైతన్యం నింపడానికి ఈసారి 'జాగ్రత్తగా కొనండి.. హక్కులను తెలుసుకోండి.. న్యాయం కోరండి..' అన్న నినాదంతో ఈ వినియోగదారుల దినం నిర్వహిస్తున్నారు.

★ గాజువాక కేంద్రంగా 9 మండలాల పరిధిలో లీగల్ మెట్రాలజీ శాఖ తన సేవలందిస్తోంది. కూరగాయల మార్కెట్లు, కిరాణా, జనరల్ స్టోర్స్, రైతుబజార్లలో వ్యాపారులు విధిగా ఎలక్ట్రానిక్ తూనిక యంత్రాలు వినియోగించాలి. ఘనపదార్థాలను కేజీల్లోనూ, ద్రవపదార్థాలను లీటర్లలో విక్రయించాల్సి ఉంటుంది. అలా కాకుండా విక్రయిస్తే లీగల్ మెట్రాలజీ విభాగానికి (0891-2799551)కు ఫిర్యాదు చేయవచ్చు.

★ గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేసినప్పుడు డెలివరీబాయ్ వద్ద స్ప్రింగ్ కాటాలో తూకం వేసి సరిపడ బరువు ఉన్నదీ లేనిదీ చూసుకోవాలంటూ ఆ శాఖ ఇన్‌స్పెక్టర్లు విస్తృత ప్రచారం, అవగాహన కలిగిస్తున్నారు. ఈనెల 18 నుంచి పారిశ్రామిక ప్రాంతంలో లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ ఎస్ఎం.రాధాకృష్ణ పర్యవేక్షణలో సదస్సులు నిర్వహించి వినియోగదారుల చట్టాలపై అవగాహన కలిగిస్తున్నారు. ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తుండడంతో మోసాలకు అడ్డుకట్ట పడుతోందని, అయితే ఇంకా వినియోగదారుల్లో చైతన్యం రావల్సి ఉందని ఆశాఖ ఇన్‌స్పెక్టర్లు తెలిపారు. ప్రతిరోజు తనిఖీల పరంపర కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు.

జరిమానాల వడ్డన..

★ గాజువాక కేంద్రంగా ఈ ఏడాది కాలంలో 1212 చోట్ల తనిఖీలు జరపగా నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులు, సంస్థలపై 332 కేసులను లీగల్ మెట్రాలజీ విభాగం నమోదు చేసింది. రూ.26.85 లక్షలు కాంపౌండింగ్ ఫీజు వసూలు చేశారు.

★ అలాగే స్టాంపింగ్ నిబంధనలు పాటించని వ్యాపారులపై 416 కేసులు నమోదు చేయగా, స్టాంపింగ్ ఫీజు కింద రూ.59.62 లక్షలు, కాంపౌండింగ్ ఫీజు కింద రూ. 32.08లక్షలు వసూలు చేశారు.

పారదర్శకంగా జీవోల అమలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు

గాజువాక, న్యూస్‌టుడే : జీవో నెంబర్లు 45, 30 అమల్లో రెవెన్యూ సిబ్బంది పారదర్శకంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం గాజువాక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. భూ సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకురావడానికి ఈ జీవోలు తెరముందుకు తెచ్చామన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్, తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ విధానం ఆరోగ్యకరం

కూర్మన్నపాలెం (తిరుమలనగర్) న్యూస్‌టుడే : సేంద్రియ పద్ధతిలో మొక్కల పెంపకం ఆరోగ్యకరమని తిరుమలనగర్ సంక్షేమ సంఘం ప్రతినిధి పరమానందం అన్నారు. మంగళవారం కాలనీలోని చిల్డ్రన్ పార్కులో కాలనీ సంఘం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో నివాసముంటున్న నగేష్ సేంద్రియ విధానంలో పెంచిన డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు పంపిణీ చేసేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు విశ్వేశ్వరరావు, భాస్కరరావు, వసంతరెడ్డి, సన్యాసిరావు, రాధాకృష్ణ, కామరాజు, గౌరీశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రాగన్ మొక్కలతో తిరుమలనగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు, నివాసితులు

ఈనెల 26న వినియోగదారుల అవగాహన సదస్సు

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి సీడబ్ల్యూసీలో ఈనెల 26న మధ్యాహ్నం 3 గంటలకు వినియోగదారుల హక్కులు, సమాజ హితం అనే అంశంపై సదస్సు నిర్వహించనున్నట్టు వినియోగదారుల హక్కుల పరిరక్షణ సమితి కన్వీనర్ పట్టా రామఅప్పారావు తెలిపారు. మంగళవారం సీడబ్ల్యూసీలో ఏర్పాటైన కార్యక్రమంలో గోడపత్రికను ఆవిష్కరించారు. సంఘం ప్రతినిధులు మోటూరు వెంకటరమణ, ఉమామహేశ్వరరావు, కాసా పద్మరాజు, బలిరెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ

సమస్య: గాజువాక 65వ వార్డు భానోజీతోట రోడ్డు నెంబర్లు 6, 7, 8లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. -నారాయణరావు, మోహనరావు, బీసీరోడ్డు, **సమాధానం:** పరిశీలించి రహదారిని పునరుద్ధరిస్తాం. -శేషాద్రి, జెడ్సీ, **?:** చిట్టినాయుడుపాలెంలో కాలువలు చెత్తతో నిండాయి. -రాంబాబు, పాతగాజువాక, **✔:** ప్రత్యేక శుభ్రతా పనులు చేపడతాం. -కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్

గోపాలపట్నం, న్యూస్‌టుడే: **?:** జీవీఎంసీ 90వ వార్డు వెంకటాద్రినగర్ గోతుల రోడ్డును మరమ్మతులు చేపట్టాలి. - కోమలి, వెంకటాద్రినగర్, **✔:** రోడ్డు మంజూరుకు కృషిచేస్తాం. - వెంకటలక్ష్మీ, పనుల విభాగం డీఈ, **?:** గోపాలపట్నం నుంచి సింహాచలం బీఆర్టీఎస్‌రోడ్డుపై డంపర్‌బిన్‌ను తొలగించాలి.- సత్తిబాబు, గోపాలపట్నం, **✔:** అక్కడి నుంచి డంపర్ బిన్ తొలగిస్తాం. - గోపి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

సౌజన్యకు పుడమిపుత్ర పురస్కారం

నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న సౌజన్య

గాజువాక, న్యూస్‌టుడే : పర్యావరణ పరిరక్షణ, మిద్దె పంటలను ప్రోత్సహిస్తున్న గాజువాకకు చెందిన నేచర్ గార్డెనర్స్ (ప్రకృతి ఒడి) సభ్యురాలు లింగమనేని సౌజన్యకు మంగళవారం పుడమి పుత్ర అవార్డు వరించింది. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా నల్గొండ జిల్లా నకిరేకల్‌లో మహాత్మాగాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సులో ఆమె స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ రామిరెడ్డిల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. సౌజన్య కృషిని నేచర్ గార్డెనర్స్ వ్యవస్థాపకులు మాసవరపు ఐశ్వర్య తదితరులు అభినందించారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

అగనంపూడి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 85వ వార్డు పరిధి గొన్నవానిపాలెం ఏబీఎస్ పబ్లిక్ పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రజ్ఞన్ సైన్స్ ఫెయిర్ ఆకట్టుకుంది. పరవాడ ఎంఈవో ఎం. దివాకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రదర్శనను ప్రారంభించారు. 300 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నమూనాలను ప్రదర్శించారు. విజేతలను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ఎస్.ఐ మల్లికార్జున్, పరవాడ ఎంఈవో-2 జి.సాయిశైలజ, విశ్రాంత ఎంఈవో పీఎన్ దాసు, పాఠశాల వ్యవస్థాపకుడు పి.ఎం. కొండయ్య, ప్రిన్సిపల్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

నమూనాలను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

విజ్ఞానం వికసించి.. బహుమతులు వరించి

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న శ్రీసూర్యతేజ్ పాఠశాల ఉపాధ్యాయులు; క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

గాజువాక, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో పాతగాజువాకలోని శ్రీసూర్యతేజ్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో కరెంట్ అఫైర్స్ కింద 18 మార్కులు, జనరల్ నాలెడ్జికి 7 మార్కులు ఇవ్వగా బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన కె.హర్షిత, సారూప్య, తనుజశ్రీలకు పాఠశాల డైరెక్టర్ సీహెచ్ రవికుమార్, ఉపాధ్యాయులు డి.కేశవరావు, బీటీ నాయుడు, సీహెచ్ వెంకటనాయుడు చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

గాజువాక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో..

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : గాజువాక శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జి కింద 25 మార్కులు ఇవ్వగా అభ్యర్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన షణ్ముఖరావు, భాను ప్రసాద్, నయనా దేవిలకు ఏజీఎం శ్రీనివాస్, తదితరుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న శ్రీచైతన్య జూనియర్ కళాశాల ప్రతినిధులు; క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

డీసీసీబీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఛైర్మన్ కోన తాతారావు, బ్యాంకు సిబ్బంది, తదితరులు

కరాస, న్యూస్‌టుడే: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు 2026 సంవత్సర క్యాలెండరును డీసీసీబీ బ్యాంకు ఛైర్మన్ కోన తాతారావు మద్రిపాలెం డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు నోడల్ అధికారి డీజీఎం ఆప్కాబ్ కె.నరసింహనాయుడు, ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేవీ క్వార్టర్స్‌లో నాగుపాము కలకలం..!

మల్కాపురం, న్యూస్‌టుడే : మల్కాపురం ఏరియాలో నౌసేనాబాగ్ నేవీ క్వార్టర్స్‌లో నాగపాము మంగళవారం కలకలం రేపింది. దీన్ని గుర్తించిన స్థానికులు పాములు పట్టే నాగరాజుకు సమాచారం అందించారు. అతను చాకచక్యంగా బంధించి జన సంచారం లేని ప్రదేశంలో విడిచిపెట్టారు. పాము సుమారు ఆరు అడుగుల వరకు ఉన్నట్లు **నాగరాజు** తెలిపారు.

హెడ్‌కానిస్టేబుల్‌కి అభినందనలు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: గోపాలపట్నం పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న **బోనేల వీర్రాజు..** ప్రతిష్టాత్మకమైన డీజీపీ కమెండేషన్ డిస్క్ అవార్డుకు ఎంపిక కాగా.. స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లెంక సన్యాసినాయుడు మంగళవారం అభినందించారు. పలు కేసుల దర్యాప్తులో ప్రతిభ కనబరిచినందుకు ఈ అవార్డుకు ఎంపిక చేశారన్నారు.

వైద్య సిబ్బందికి..

గాజువాక, న్యూస్‌టుడే: పల్స్‌పోలియో కార్యక్రమం ద్వారా కొత్తగాజువాక యూపీహెచ్‌సీ నుంచి లక్ష్యానికి మించి చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన వైద్య సిబ్బందిని వైద్యాధికారి డాక్టర్ పైడి హేమలత, విశ్రాంత అధికారి చాపా ఈశ్వరుడు అభినందించారు. 3 రోజుల్లో 2385 మందికి చుక్కల మందు వేయడంలో సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపారని కొనియాడారు. పలువురు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

తెదేపా నాయకునికి ఎమ్మెల్యే పరామర్శ

అగనంపూడి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 79వ వార్డు పరిధి పాత అగనంపూడికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు సింగిడి సింహాచలంను మంగళవారం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పరామర్శించారు. గుండెపోటుతో షీలానగర్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను ఎమ్మెల్యే కలిసి ధైర్యం చెప్పారు. 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, తెదేపా అధ్యక్షుడు కర్రి దశేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు రిఫైనరీ వద్ద అఖిలపక్ష ధర్నా

సింధియా, న్యూస్‌టుడే: హెచ్‌పీసీఎల్ రిఫైనరీలో అనధికార కార్మిక సంఘాల వ్యవహారశైలిని నిరసిస్తూ ఈనెల 24న గేటు వద్ద అఖిలపక్ష కార్మిక సంఘాలు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపాయి. ఇంటక్, సిటూ, ఏఐటీయూసీ, బీఎంఎస్‌తోపాటు ప్రాంతీయ కార్మిక సంఘాలైన టీఎన్‌టీయూసీ, వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్లు ఈ ధర్నాలో పాల్గొంటాయన్నారు. ధర్నా విజయవంతం చేయాలన్నారు.

మిన్నంటిన క్రిస్మస్ సంబరాలు

లక్ష్మీనగర్‌లో..



ఆర్కేపురంలో..

ఉక్కునగరంలో..

ఎన్ఏడీకూడలి, గోపాలపట్నం, మల్కాపురం, సింధియా, గాజువాక, న్యూస్‌టుడే : క్రిస్మస్ సంబరాలు గాజువాక, పశ్చిమ నియోజకవర్గాల్లో సందడిగా సాగుతున్నాయి. చర్చిలను ముస్తాబు చేశారు. ఇళ్లమీద స్టార్‌లను అలంకరించారు. పురాతన చర్చిలను ప్రత్యేకంగా అలంకరించారు. పలు పాఠశాలల్లోనూ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. క్రీస్తు బోధనలు అనుసరణీయమని వక్తలు పేర్కొన్నారు.

★ పారిశ్రామిక ప్రాంతం 58వ వార్డు గుల్లలపాలెంలో మంగళవారం శానిటరీ, మలేరియా విభాగాల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను జరిపారు. ఏడు వార్డుల మలేరియా విభాగం తనిఖీ అధికారి డి.రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేకును కోసి సిబ్బందికి పంచారు. వేడుకల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సునీల్, స్థానిక తెదేపా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి పక్కన శాంతాక్లాజ్, క్రిస్మస్ ట్రీ బొమ్మల విక్రయం

★ జీవీఎంసీ 92వ వార్డు మేహాద్రిగెడ్డలోని డాక్టర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో మంగళవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మృదులప్రియదర్శిని, సిబ్బంది పాల్గొన్నారు.



మల్కాపురంలో..

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు, పాఠశాల సిబ్బంది

అరబిందో ఐడియల్ హైస్కూలులో..

ఉక్కునగరం, (స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : ఉక్కునగరం అరబిందో ఐడియల్ హైస్కూల్‌లో మంగళవారం క్రిస్మస్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రియదర్శిని ఎడ్యుకేషనల్ అకాడమీ కరస్పాండెంట్, కార్యదర్శి డాక్టర్ వి.రామారావు, పాఠశాల సమన్వయకర్త టి.ఎల్లేశ్వరరావు, ప్రిన్సిపల్ సూరిబాబు, జంగం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పీవీ రావు సేవలు మరువలేనివి

మల్కాపురం, న్యూస్‌టుడే : రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు దివంగత పీవీ రావు సేవలు మరువలేనివని మాటూరి చిన్నారావు అన్నారు. జీవీఎంసీ 62వ వార్డు పరిధి ప్రకాష్‌నగర్‌లో మాటూరి చిన్నారావు నివాసంలో మంగళవారం పీవీ రావు 20వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పలువురు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు దేవా గాంధీ, గుడాల ఈశ్వరరావు, సబ్బవరపు శ్రీను, హనుమంతురావు, ఉల్లి రమణ, నరసింహమూర్తి, శంకరావు పాల్గొన్నారు.

పీవీ రావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సభ్యులు

అర్జీలపై జవాబుదారీతనం ఉండాలి

గోపాలపట్నం, న్యూస్‌టుడే : ప్రజాసమస్యలు, అర్జీల పట్ల సచివాలయ సిబ్బంది జవాబుదారీతనంతో వ్యవహరించాలని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. గోపాలపట్నంలోని పశ్చిమ కార్యాలయంలో జీవీఎంసీ 90, 91వ వార్డుల సచివాలయ సిబ్బంది, కూటమి శ్రేణులతో మంగళవారం రాత్రి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ప్రజాసంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషిచేయాలన్నారు. అనంతరం ఉద్యోగులు, పార్టీ నాయకులకు భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జెడ్సీలు శంకరరావు, రాము, కార్పొరేటర్ బొమ్మిడి రమణ, మంచినీటి విభాగం డీఈ వీరయ్య, నగర భాజపా మోర్చా మహిళా అధ్యక్షురాలు ఎన్.జ్యోతి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గణబాబు

స్టిక్కర్లు ఉంటేనే వాహనాలకు అనుమతి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూలో భద్రత కట్టుదిట్టం చేయడానికి యంత్రాంగం పలు చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు ప్రాంగణంలోకి ప్రవేశించే అధీకృత వాహనాలకు వెహికల్ ఎంట్రీ స్టిక్కర్‌లను జారీ చేయనున్నారు. స్టిక్కర్ ఉన్న వాహనాలను మాత్రమే ప్రాంగణంలోకి ప్రవేశించడానికి అనుమతిస్తారు. క్యాంపస్‌లో భద్రతను పెంచడానికి, అనధికారిక ప్రవేశాన్ని నిరోధించడానికి, వ్యవస్థీకృత ట్రాఫిక్ వ్యవస్థను నిర్వహించడానికి ఈ చర్యలు తీసుకున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు పేరిట ఒక సర్క్యులర్ విడుదలైంది. ఈ మేరకు బోధన, బోధనేతర సిబ్బంది, డే స్కాలర్ విద్యార్థులు, పరిశోధన స్కాలర్‌లు వాహనాల వివరాలు సమర్పించాలని పేర్కొన్నారు.

పోలీసు విధులపై అవగాహన పెంచుకోవాలి

సింధియా, న్యూస్‌టుడే: వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళా సంరక్షణ ఉద్యోగులంతా పోలీసు విధులపట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని మల్కాపురం సీఐ గొలగాని అప్పారావు అన్నారు. మంగళవారం స్టేషన్‌లో మహిళా సంరక్షణ ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భవిష్యత్తులో మరింతగా పౌర సేవలకు కట్టుబడి పనిచేసేందుకు సచివాలయాల ఉద్యోగులు దోహదపడేలా పనిచేయాల్సి ఉంటుందన్నారు.

సచివాలయాల మహిళా పోలీసులకు అవగాహన కల్పిస్తున్న సీఐ గొలగాని అప్పారావు

యువతకు ఉపాధి అవకాశాలు

చినగంట్యాడ(గాజువాక), న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఏపీ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ అసోసియేషన్ అండగా ఉంటుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళవారం శ్రీనగర్‌లో సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ కలయిక పేరుతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కరణం కనకారావు మాట్లాడుతూ వెల్డింగ్ ఇన్‌స్టిట్యూట్ల ద్వారా ఇప్పటికి వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. సంఘం ప్రతినిధులు బొండా అచ్చిబాబు, చట్టి వెంకటరమణ, సభ్యులు పాల్గొన్నారు. అనంతరం కనకారావును సత్కరించారు.

డంపింగ్ యార్డులో కొండలా చెత్త

ఫోకస్

గాజువాక, న్యూస్‌టుడే: స్వతంత్ర నగర్‌ని జీవీఎంసీ చెత్త బదిలీ కేంద్రం(యార్డు)లో గత 5 రోజులుగా వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోయాయి. ప్రతిరోజు టన్నులకొద్దీ వ్యర్థాలను నగరంలోని కాపులుప్పాడ డంపింగ్ యార్డుకు తరలించాల్సి ఉంది. వాహనాల కొరత, గుత్తేదారుల అలసత్వం కారణంగా పట్టించుకున్నవారులేక ప్రస్తుతం 700టన్నుల చెత్త పోగుపడింది. జనావాసాల మధ్య ఈ యార్డును తరలించాలని ఒక వైపు నివాసితులు ఆందోళనలు సాగిస్తుంటే ఇప్పుడు చెత్త గుట్టలు కొండలను తలపించడంతో సర్వత్రా ఆందోళన నెలకుంటోంది. రోజూ గాజువాక జోన్ నుంచి 250 టన్నులు, మల్కాపురం ప్రాంతం నుంచి మరో 45టన్నుల చెత్త యార్డుకు వస్తుంది. 5 టిప్పర్ల ద్వారా ఏరోజుకారోజు చెత్తను తరలించేవారు. ప్రస్తుతం తరలింపునకు రెండే వాహనాలు ఉండడంతో అరకొరగా చెత్త వెళ్తోంది. తక్షణం చెత్త నిల్వలను ఖాళీ చేయించాలని వీరంతా కోరుతున్నారు.

13 ఏళ్లుగా పరారీ.. ఎట్టకేలకు అరెస్టు

భార్యపై వేధింపుల కేసులో భర్తకు రిమాండ్



గాజువాక, న్యూస్‌టుడే: కట్టుకున్న భార్యను వరకట్న వేధింపులకు గురిచేసిన కేసులో 13 ఏళ్లుగా పరారీలో ఉన్న భర్తను ఎట్టకేలకు న్యూపోర్టు పోలీసులు గాలించి పట్టుకున్నారు. మంగళవారం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ కామేశ్వరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. 2012లో పెదగంట్యాడకు చెందిన సత్యవతి తన భర్త **పెదపూడి కనకరాజు** (45) వేధింపులపై అప్పట్లో న్యూపోర్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. బెయిల్‌పై విడుదలై ఆనాటి నుంచీ కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా పరారీలో ఉన్నాడు. అతనిపై నాన్‌బెయిలబుల్ వారెంటు ఉంది. నగర సీపీ శంఖబ్రతబాగ్చి పెండింగ్ కేసులపై ప్రత్యేక ఆదేశాలు ఇవ్వడంతో న్యూపోర్టు పోలీసులు కనకరాజుపై నిఘా ఉంచారు. నిందితుడు తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల పరిసర ప్రాంతాల్లో మకాం పెట్టినట్లు తెలుసుకుని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని న్యూపోర్టు పీఎస్‌కు తీసుకొచ్చి అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. సీఐ కామేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఈనెల 26 ప్రదర్శనకు సన్నాహాలు

సింధియా, న్యూస్‌టుడే: భారత కమ్యూనిస్టు (సీపీఐ) పార్టీ శత వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం 61వ వార్డు గ్రామ మండలి వద్ద పార్టీ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పశ్చిమ నియోజకవర్గ నాయకులు కాండ్రేగుల సత్యాంజనేయ హాజరై మాట్లాడారు. ఈనెల 26న నగరంలోని సరస్వతి పార్కు నుంచి మహాత్మాగాంధీ విగ్రహం వరకు భారీ ప్రదర్శన చేపడుతున్నట్టు తెలిపారు. తొలుత పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు గుడాల రాంబాబు, శ్రీనివాసరావు, గ్రామీణశాఖ నుంచి మధుసూదన్‌గాంధీ, త్రినాధ్, గోపి, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పతాకాన్ని ఎగురవేస్తున్న సీపీఐ నాయకులు సత్యాంజనేయ, రాంబాబు తదితరులు

సిటూ మహాసభల విజయవంతానికి పిలుపు

ర్యాలీలో పాల్గొన్న సిటూ నాయకులు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: నగరంలో జరగనున్న సిటూ ఆల్‌ఇండియా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ.. గోపాలపట్నం సిటూ జోన్ ఆధ్వర్యంలో స్థానిక పెట్రోల్‌బంకు కూడలి నుంచి ఎన్ఏడీకూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు, బి.వెంకట్రావు, అనసూయ, సత్యనారాయణ, జగన్, తోపుడు బండ్లు, భవన నిర్మాణ, ముఠా కార్మికులు పాల్గొన్నారు.

హార్బర్ ఏసీపీ బదిలీ

జగదాంబకూడలి: హార్బర్‌స్టేషన్ ఏసీపీ కాళిదాస్‌ను మంగళగిరి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు బదిలీ అయ్యారు. 9 నెలల కిందటే కాళిదాస్ ఇక్కడి స్టేషన్‌లో విధుల్లో చేరారు. తక్కువ కాలంలోనే బదిలీ కావడం గమనార్హం.

LOSS OF DOCUMENT

I, SMT Hanumanthu Vanitha D/o Hanumanthu Kondala Rao residing at Door No. 14-12-18/1, Bhanoji Thota Gajuwaka, Visakhapatnam- 530026 when i was travelling on Auto 15-12-2025 from Bhanojithota to Gajuwaka. I lost my Property Original Link Documents Bearing Doc No. 11042/2023 SRO Gajuwaka. If anybody found please return the above address. Contact Number: 9441089385

(c) eenadu

గన్నీకి కన్నం.. అయినా కనం

లోగిశలోని ఆర్‌ఎస్‌కే వద్ద గోనె సంచుల దుస్థితి

జిల్లాలో ధాన్యం అమ్మకాలు మందకొడిగా సాగుతున్నాయి. ట్రక్‌షీట్ల జారీలో జాప్యంతో పాటు వాహనాలు అందుబాటులో లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. తాజాగా గన్నీ సంచుల కొరత వెంటాడుతోంది. కొంతమేర సమకూరినా రంధ్రాలు ఉండడంతో తీసుకునేందుకు అన్నదాతలు ముందుకు రావడం లేదు. బయట మార్కెట్‌లో కొంటే ఒక్కోటి రూ.12 వరకు ఉంటోంది. దీంతో ప్రభుత్వం రూ.9.60కే అందిస్తోంది. మిల్లర్లు రైతు సేవా కేంద్రాల ద్వారా వీటిని సరఫరా చేస్తున్నారు. అయితే చాలావరకు పాడయ్యాయి. మరోవైపు దళారులకు మాత్రం నార సంచులు, బాగున్నవి ఇస్తున్నారనే ఆరోపణలున్నాయి. గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, మెంటాడ మండలాల్లో ఈ పరిస్థితి కనిపిస్తోంది. ఇప్పటి వరకు మిల్లర్లు 9 లక్షల సంచులు ఇచ్చినప్పటికీ, పాతవి కావడంతో 6 లక్షల నుంచి 7 లక్షలు మాత్రమే వినియోగించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ సమస్యను సీఎస్‌డీ తిరుపతిరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించాకే పంపిస్తున్నామని, ఎక్కడైనా రంధ్రాలు పడినవి ఉంటే వెనక్కి తీసుకుంటామని చెప్పారు. సకాలంలో ధాన్యం కొనుగోళ్లు జరిగేలా చూస్తామన్నారు. – న్యూస్‌టుడే, గజపతినగరం

జ్ఞానానికి ఓ ఇల్లు


తన ఇంట్లోని పుస్తకాల అర వద్ద నాలుగెస్సల రాజు

అక్కడ అడుగు పెట్టగానే పుస్తకాల సువాసన వెదజల్లుతుంది.. ఏ ర్యాక్ చూసినా.. ఏ కప్‌బోర్డు వైపునకు వెళ్లినా డజన్లకొద్దీ దర్శనమిస్తాయి. వందేళ్ల నాటి రచనలు, వివిధ భాషలకు చెందిన నవలలు, పిల్లలు, యువతలో ఆలోచన రేకెత్తించే ఇతిహాసాలు కనిపిస్తాయి. అలాగని అదేదో గ్రంథాలయం కాదండోయ్. ఓ న్యాయవాది ఇల్లు. మరిదంతా ఏంటి, ఎక్కడని అనుకుంటున్నారా.. భావితరాలకు పుస్తక పఠనం గొప్పదనాన్ని తెలియజేసేందుకు విజయనగరానికి చెందిన ఎస్ఎస్ఎస్ఎస్.వెంకట రమణమూర్తి రాజు(నాలుగెస్సల రాజు) ఎంచుకున్న మార్గమిది. 1971 నుంచి భద్రపరుస్తూ వస్తున్నారు. అప్పటి నుంచి విడుదలవుతున్న ఎన్నో పుస్తకాలను సేకరించారు. ఇప్పటికే ఆయన ఇంట్లో 15 వేలకు పైగా ఉన్నాయి.

పిల్లల కోసం..

1914 నాటి పుస్తకం

అశోక్ బంగ్లా సమీపంలోని రమణమూర్తి ఇంట్లో పలు గదులను అద్దెకిచ్చే అవకాశముంది. కానీ ఆయన పుస్తకాలకే వాటిని కేటాయించారు. అరలు, బల్లలు, కబోర్డులను ప్రత్యేకంగా సిద్ధం చేశారు. ప్రస్తుతం గ్రంథాలయ సేవా సంఘం గౌరవాధ్యక్షుడిగా, జిల్లా రచయితల సంఘం గౌరవాధ్యక్షుడిగా ఉన్న ఆయన దాతల సహకారంతో పుస్తక హుండీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఏటా అన్ని రకాల నవలలు, కథలు, గేయాలు, ఆధ్యాత్మిక కత.. తదితర రకాలవి సేకరిస్తున్నారు. ఎవరెళ్లినా ఉచితంగా అందిస్తున్నారు. గ్రంథాలయాలు, విద్యార్థులకు ఇప్పటివరకు రూ.2.5 లక్షల విలువైనవి ఇచ్చారు. ఇంటర్ చదివే సమయంలోనే గీతాంజలి, పేకమేడలు చదివానని, అలాంటివి భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో దీనిని ప్రారంభించినట్లు చెబుతున్నారు. 1800 శతాబ్దం నాటివి కూడా ఉన్నాయన్నారు. సాగి జ్ఞానాబ మెమోరియల్ బుక్ ట్రస్టు ద్వారా కొన్నింటిని ప్రచురిస్తున్నామని చెప్పారు. గత 20 ఏళ్లలో రూ.40 లక్షల పుస్తకాలను ప్రచురించి, అందించానన్నారు. 'రోజుకో గంటైనా చదవాలి. తద్వారా జీవితం, సమాజంపై అవగాహన పెరుగుతుంది. మంచి నడవడిక అలవడుతుంది. అందుకే ఈ ఇంటి గ్రంథాలయాన్ని నడిపిస్తున్నా' అని చెబుతున్నారాయన.

– న్యూస్‌టుడే, విజయనగరం మయూరికూడలి

లంచాలకో డైరీ.. అదే పట్టించింది మరి

– ఈనాడు, విజయనగరం, న్యూస్‌టుడే, అయ్యన్నపేట, భోగాపురం

జిల్లాలో అనిశా దాడులు

భారీగా సొత్తు స్వాధీనం

ఆ కార్యాలయంలో పనికో రేటు. వ్యక్తి, వ్యవహారాన్ని బట్టి రూ.వేలు డిమాండు చేస్తారు. ఆ లెక్కలన్నీ ఓ డైరీలో రాస్తారు. ఇదంతా ఎక్కడో కాదు. భోగాపురంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనే సాగుతోంది. అధికారులతోడు ఓ ప్రైవేటు వ్యక్తి రంగప్రవేశం చేసి వసూళ్లకు పాల్పడుతున్నాడు. దీంతో గతనెల 5, 6వ తేదీల్లో ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. పలు రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. వాటిని పరిశీలించి, ఆరుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. తాజాగా ప్రభుత్వ అనుమతితో అనిశా అధికారులు వారి ఇళ్లల్లో సోదాలు చేపట్టారు. పెద్దఎత్తున సొత్తు స్వాధీనం చేసుకున్నారు.

రామకృష్ణ ఇంట్లో తనిఖీలు చేస్తున్న అధికారులు

ఆరు బృందాలుగా..

సబ్ రిజిస్ట్రార్ పి.రామకృష్ణ, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, ఒక సీనియర్ అసిస్టెంట్, సిబ్బంది ఒకరు, ఓ ప్రైవేటు వ్యక్తి నివాస గృహాల్లో మంగళవారం ఏకకాలంలో సోదాలు చేశారు. విజయనగరంలోని వీఎస్ఎన్ గార్డెన్, ప్రదీప్‌నగర్, కంటోన్మెంట్, దాసన్నపేట పరిధిలోని కుమ్మరివీధి, వీటీ.అగ్రహారం, భోగాపురంలో ఆరు బృందాలు దాడులు చేశాయి. అనిశా విజయనగరం డీఎస్పీ రమ్య, సీఐ మహేష్, శ్రీకాకుళం, ఏలూరు, రాజమహేంద్రవరం నుంచి వచ్చిన మరికొంత మంది.. అక్రమార్కుల ఇళ్లల్లో జల్లెడ పట్టారు. రామకృష్ణ తన అత్తవారి పేరిట కూడబెట్టిన స్థిరాస్తులు, ఇతర ఆస్తులకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రైవేటు వ్యక్తి కనకరాజు ఇంట్లో రూ.18.10 లక్షల నగదు, 522.88 గ్రాముల బంగారం, రామకృష్ణ నివాసంలో 100 గ్రా. బంగారం, రూ.50 వేల నగదు గుర్తించారు. భోగాపురంలో అక్రమ కార్యకలాపాలు నిర్వహించేందుకు నియమితుడైన కనకరాజు వసూళ్లకు సంబంధించి డైరీ రాసేవాడు. ఆ మండల కేంద్రంలో ఓ గదిలోనే ఉండేవాడు. ఇటీవల అది పట్టుబడడంతో అసలు విషయం బయటకు వచ్చినట్లు తెలుస్తోంది.

మహాపాపం కదూ!!

● ఆదుకోని మహాప్రస్థానం ● చివరి మజిలీలో బేరాలు

– ఈనాడు, విజయనగరం

'విజయనగరంలోని మహారాజా ప్రభుత్వ ఆసుపత్రిలోని శవాగారం నుంచి సోమవారం మధ్యాహ్నం 1.30కు మూడు మృతదేహాలను బాధితుల ఇళ్లకు తరలించాల్సి వచ్చింది. ఒక్కటే మహాప్రస్థానం వాహనం ఉండడంతో వేర్వేరు ప్రాంతాలకు వెళ్లి రావడంతో ఆయా కుటుంబ సభ్యులు గంటల తరబడి వేచి చూశారు. ఒకవేళ ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తే రూ.వేలల్లో ముట్టజెప్పాల్సిన పరిస్థితి'

ఒకరి అవసరం.. మరొకరు దండుకునే అవకాశంగా మారింది. ఆప్తులను కోల్పోయి విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను వేధించే అంబులెన్స్ మాఫియాకు ప్రభుత్వం చెక్ పెట్టేలా మహాప్రస్థానం వాహనాలను అందుబాటులోకి తెచ్చింది. ఉచితమైనప్పటికీ మృతదేహాలను తీసుకెళ్లేందుకు రూ.వేలు డిమాండు చేస్తున్నారు. నేరుగా సిబ్బందే వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

గత మూడు నెలల్లో

మాసం	మరణాలు	తరలింపు
సెప్టెంబరు	130	68
అక్టోబరు	121	59
నవంబరు	161	63

● ఈనెలలో ఇప్పటివరకు 46 మృతదేహాలను తీసుకెళ్లారు

● జనవరి నుంచి ఆగస్టు వరకు మహాప్రస్థానం 478 ట్రిప్పులు తిరిగింది

పునరుద్ధరించినా..

గత ప్రభుత్వం మహాప్రస్థానాలను పక్కన పెట్టింది. కూటమి ప్రభుత్వం పునరుద్ధరించింది. విజయనగరంలోని మహారాజా సర్వజన ఆసుపత్రిలో వివిధ కారణాలతో సగటున రోజుకు అయిదుగురు వరకు మృతి చెందుతున్నారు. మృతదేహాలను తరలించడానికి కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ ఒకటే వాహనముంది. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే సేవలు అందిస్తోంది. ఒక మృతదేహాన్ని తీసుకెళ్లి తిరిగొచ్చే వరకు ఎదురుచూడక తప్పని పరిస్థితి. ఎన్ని మృతదేహాలున్నా సాయంత్రం ఆరు తర్వాత పట్టించుకోరు. దూరాన్ని బట్టి కొందరి నుంచి డబ్బులు అడుగుతున్నారు.

ప్రభుత్వాసుపత్రిలో మహాప్రస్థానం

కఠిన చర్యలు తప్పవు..: సర్వజన ఆసుపత్రి పరిధిలో మహాప్రస్థానం ఒక్కటే ఉండడంతో పూర్తిస్థాయిలో సేవలు అందించలేకపోతున్నాం. మరో రెండింటిని సమకూర్చాలని కలెక్టర్‌ను కోరాం. వస్తే ఇబ్బంది ఉండదు. మా సిబ్బంది గానీ, ప్రైవేటు అంబులెన్సుల చోదకులు గానీ అధికంగా డిమాండు చేస్తే చర్యలు తీసుకుంటాం. బాధితులు ఫిర్యాదు చేయవచ్చు.

– అల్లు పద్మజ, ఆసుపత్రి సూపరింటెండెంట్

వారూ అంతే..

మరోవైపు శవాగారం సమీపంలోనే ప్రైవేటు వాహనదారులు తిష్ట వేశారు. మహాప్రస్థానం అందుబాటులో లేనప్పుడు తాము తీసుకెళ్తామని చెప్పి పెద్దమొత్తంలో అడుగుతున్నారు. అడిగినంత ఇవ్వకపోతే అక్కడ నుంచి కదలనివ్వరు. ఇటీవల నగరపాలక సంస్థకు చెందిన ఓ వ్యక్తి మృతదేహాన్ని తరలించేందుకు వారి వద్దకు వెళ్లాడు. ఎక్కువగా డిమాండు చేయడంతో వద్దని చెప్పాడు. తనకు తెలిసిన చోదకుడ్ని పిలిచాడు. అంతే.. భారీ ధర్నా నిర్వహించారు. అక్కడి నుంచి కదలనివ్వకుండా చేశారు. తామే తీసుకెళ్తామని, బయట వారిని రానివ్వమని తేల్చిచెప్పారు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికెళ్లినా స్పందన లేదు.

ఏసు మార్గం అనుసరణీయం

కేకు కోస్తున్న ఎంపీ, కలెక్టర్, ఎమ్మెల్సీ తదితరులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఏసు చూపిన మార్గం అనుసరణీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. విజయనగరం కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి కేకు కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసు చూపిన ప్రేమ, దయ, త్యాగం ప్రజలకు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, మైనార్టీ సంక్షేమశాఖ ఈడీ షేక్ మహబూబ్ షరీఫ్, క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షుడు పి.ప్రేమానందం, క్రైస్తవ ప్రతినిధులు పాల్గొన్నారు.

కోటలో వింటేజ్ వైబ్!!

బొబ్బిలి అనగానే ఠక్కున గుర్తొచ్చేది పురాతన కట్టడాలే. కోట, దర్బార్ మహల్, మ్యూజియం, బొబ్బిలి యుద్ధంలో వాడిన ఆయుధాలు ఉంటాయి. కానీ కాస్త జాగ్రత్తగా పరిశీలిస్తే ఆకట్టుకునే వాహనాలు సైతం దర్శనమిస్తాయి. గతంలో వాడిన వివిధ రకాల మోడళ్లు మనసును కట్టిపడేస్తాయి. పెదరాజా ఆర్‌వీజీకే రంగారావు కార్ల ప్రియుడు. మార్కెట్‌లోకి కొత్తది వస్తే వెంటనే కొనేవారని ఆయన వారసులు చెబుతుంటారు. ఆయన పూర్వీకులు వినియోగించినవి కూడా ఇక్కడున్నాయి. గతంలో హైదరాబాద్‌లో జరిగిన పాతకార్ల ప్రదర్శనలో వీరి వాహనమే ప్రథమ స్థానంలో నిలిచింది. నాటి జ్ఞాపకాలను పదిలంగా ఉంచేందుకు ప్రత్యేకంగా షెడ్లు నిర్మించారు యువరాజా, ఎమ్మెల్యే బేబినాయన. ప్రస్తుతం 20 వరకు అందుబాటులో ఉండగా.. ఎప్పటికప్పుడు బాగు చేస్తూ, ప్రదర్శనలో ఉంచుతున్నామని, కొన్నింటిని మ్యూజియంలో పెట్టామన్నారు. షెవర్లే, ఫోర్డ్, డెసోటో తదితర రకాలున్నాయన్నారు.

1966 నాటి ఫోర్డ్ కారు

ఆకర్షణీయంగా ఆనాటి జీపు

– న్యూస్‌టుడే, బొబ్బిలి

ఉప్పొంగిన ఉత్సాహం

వేదికపై నృత్యం చేస్తున్న విద్యార్థినులు

నగర పంచాయతీ పరిధి నెల్లిమర్ల ప్రాంతంలో ఉన్న విజయనగరం డిగ్రీ కళాశాలలో మంగళవారం స్వాగత, వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ కె.రేఖ మాట్లాడుతూ లక్ష్యంతో చదువులు కొనసాగించాలన్నారు. అనంతరం విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. – న్యూస్‌టుడే, నెల్లిమర్ల

26 నుంచి క్రికెట్ ఎంపికలు

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి 31 వరకు విజయనగరంలోని విజ్జీ మైదానంలో ట్యాలెంట్ హంట్(ఎంపికలు) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి పి.సీతారామరాజు తెలిపారు. 26, 27వ తేదీల్లో అండర్-12, 14కు, 28, 29వ తేదీలలో అండర్-16, 19 విభాగాలు, 30, 31వ తేదీల్లో 19 ఏళ్లు పైబడిన, సీనియర్ విభాగాల్లోని క్రీడాకారుల ఎంపికలు ఉంటాయన్నారు. పాల్గొనే వారంతా జనన ధ్రువీకరణ, ఆధార్‌కార్డు, ఫొటోలు, పత్రాలతో హాజరుకావాలని కోరారు.

ఆకట్టుకున్న క్రిబ్

క్రిబ్‌లో బాలయేసు ప్రతిమ

ఏసుక్రీస్తు ఆరాధకుల్లో క్రిస్మస్ సందడి మొదలైంది. ఇప్పటికే సెమీ క్రిస్మస్ వేడుకల్ని నిర్వహిస్తున్నారు. చలిని లెక్కచేయకుండా ప్రార్థనల్లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా క్రీస్తు జన్మించిన పశువులశాలను గుర్తు చేసుకుంటూ క్రిబ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. కొత్తవలస మండలం గొల్లలపాలెం గ్రామ సమీపంలోని కొండడాబాలు వ్యాకులమాత పుణ్యక్షేత్రంలో క్రిబ్(పశువుల శాల)ను తీర్చిదిద్దారు. దీంట్లో బాలయేసు ప్రతిమను పెట్టి విద్యుత్తు దీపాలతో అలంకరించి పూజిస్తున్నారు. ఈ క్రిబ్ సందర్శకుల్ని ఆకట్టుకుంటోంది. – న్యూస్‌టుడే, కొత్తవలస

గొప్ప లక్ష్యం.. శిలలే సాక్ష్యం

రంగనాథం

సేకరించిన శిలా రూపాలు

శిలారూపాలు మన పూర్వీకుల జీవన విధానాన్ని తెలియజేస్తాయి.. మన ఆచార, వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి.. అలాంటి వాటిని వెలికితీసి, నేటి తరానికి వివరించేందుకు కంకణం కట్టుకున్నారు రాజాం పట్టణానికి చెందిన గార రంగనాథం. శిలలను గుర్తిస్తున్నారు. వందల, ఏళ్ల నాటి చరిత్రను వెలుగులోకి తెస్తూ గొప్ప లక్ష్యంతో ముందుకెళుతున్నారు.

ఏం చేస్తారంటే.. మనది రాజులేలిన నేల. దీంతో ఎన్నో కట్టడాలు, విగ్రహాలు భూమిలో లీనమయ్యాయి. వాటిని వెలికి తీయడమే రంగనాథం ధ్యేయం. తన బృంద సభ్యులతో కలిసి ఎప్పటికప్పుడు వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తుంటారు. స్థానికులు సమాచారం ఇచ్చినా వెళతారు. పురావస్తు శాఖ సహకారంతో విగ్రహాలు, శిల్పాలను గుర్తిస్తారు. సాంకేతికత సహకారంతో అవి ఏనాటివో తెలుసుకుంటారు. ఇప్పటివరకు బయటపడిన వాటి వివరాలతో 280 పేజీల పుస్తకాన్ని రాస్తున్నారు. అది భావితరాలకు ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. –న్యూస్‌టుడే, రాజాం

కొన్ని ఇలా..

- సంతకవిటి మండలం వాసుదేవపట్నంలో సతీసహగమన శిల
- పొగిరిలో సప్తమాతృకుల్లో ఒక్కటైన చాముండి విగ్రహం. ప్రస్తుతం రాజరాజేశ్వరి దేవిగా పూజలందుకుంటోంది
- రాజయ్యపేట కల్లాల సమీపంలో రాళ్లపై గోతులు
- నల్లశేనపు రాళ్లు
- అమ్మవార్ల రూపాలు
- కత్తి, బాణం పట్టిన దేవతామూర్తులు
- మద్దువలస, అరసాడ, మంతినలో వీరుల విగ్రహాలు దొరికాయి

పంచాయితీ తేలింది..!

న్యూస్‌టుడే– రాజాం

కొత్తగా 28 పంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలు

జిల్లాలో కొత్తగా మరిన్ని పంచాయతీలు ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. చేర్పులు, మార్పులు, కొత్తవాటి ఏర్పాటు ప్రతిపాదనలకు ప్రభుత్వం ఇచ్చిన గడువు ఈనెల 22తో ముగిసింది. కొత్త పంచాయతీలు ఏర్పాటు చేయాలని వచ్చి ప్రతిపాదనల్లో నిబంధనల మేరకు 28 ఉన్నట్లు గుర్తించారు. వీటిని ప్రభుత్వానికి నివేదించారు. ఆమోదం లభిస్తే ప్రస్తుతం ఉన్న 777 పంచాయతీలు 805కు చేరుతాయి. కొత్తవి ఏర్పాటు ప్రతిపాదనలు కలెక్టర్ ఆమోదంతో ప్రభుత్వానికి నివేదించామని డీపీవో మల్లికార్జునరావు తెలిపారు.

15 మండలాల నుంచి..

జిల్లాలో 27 మండలాలకు గానూ 14 మండలాల్లో కొత్త పంచాయతీల కోసం ప్రతిపాదనలు చేశారు. అత్యధికంగా దత్తిరాజేరు నుంచి 5, బొబ్బిలి, రామభద్రపురం, పూసపాటిరేగ నుంచి మూడేసి, గజపతినగరం, మెరకముడిదాం, రేగిడి నుంచి రెండేసి, బాడంగి, వంగర, గంట్యాడ, బొండపల్లి, గరివిడి, తెర్లాం, గుర్ల, ఎస్.కోట మండలాల నుంచి ఒక్కొక్కటి చొప్పున కొత్తవి ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. ఎస్.కోట, పూసపాటిరేగ, మెరకముడిదాం మండల కేంద్ర పంచాయతీలు విభజనతో చిన్నవి కాబోతున్నాయి.

ప్రతిపాదనలు ఇలా.. (పాత పంచాయతీ- కొత్తగా ప్రతిపాదించినది) ★ బాడంగి మండలం: పి.వెంకంపేట - కొత్తగా జీకేఆర్ పురం ★ బొబ్బిలి: సీహెచ్ బొడ్డవలస- కొయ్యకొండవలస, కమ్మవలస- ముత్తాయవలస, కసిందొరవలస- దొంగురువలస ★ రామభద్రపురం: కె.శిర్లాం- పడివానివలస, సోంపురం- ఎస్.చింతలవలస, రావివలస- ఎనబరువు ★ గజపతినగరం: కాలమరాజుపేట- డోలపాలెం, జిన్నాం- మల్లునాయుడుపేట ★ మెరకముడిదాం: మెరకముడిదాం- ఎం.పాలెం, కొండలావేరు- బాడాం ★ వంగర: కొప్పర- కొప్పరకొత్తవలస ★ గంట్యాడ: రామవరం- కరకవలస ★ బొండపల్లి: అంబటివలస- రొల్లవాక ★ పూసపాటిరేగ: గుంపాం- తొత్తడాం, పూసపాటిరేగ- గొల్లపేట, పతివాడ- బర్రిపేట ★ దత్తిరాజేరు: మరడాం- మర్రివలస, ★ వంగర- పోలవంగర, సికారుగంజి- పాపయ్యవలస, పి.లింగాలవలస- జగన్నాథపురం, చినచామలపల్లి- గదబవలస ★ గరివిడి: ఏనుగువలస- కందిపేట ★ రేగిడి: నాయరాలవలస- రెడ్డిపేట, వెంకంపేట- మీసాల డోలపేట ★ తెర్లాం: పూనువలస- పెదపాలవలస ★ గుర్ల: పకీరుకిత్తలి- బూర్లిపేట ★ ఎస్.కోట: ఎస్.కోట- సీతంపేట

గుండెపోటు, కేన్సర్ తస్మాత్ జాగ్రత్త
డాక్టర్ రెడ్డి టోటల్ బాడీ చెకప్ సెంటర్
కలక్టర్ ఆఫీస్ జంక్షన్, కోస్టల్ బేటరీ రోడ్డు, కెనరా బ్యాంక్ ప్రక్కనఉన్న LUCID బిల్డింగ్, 4వ అంతస్తు, విశాఖపట్నం
శరీరంలో సైలెంట్‌గా దాగిఉన్న గుండెపోటును మరియు కేన్సర్‌ను 6 నెలల ముందుగానే గుర్తించే టోటల్ బాడీ చెకప్
రూ. 7,500/- విలువచేయు పరీక్షలు కేవలం 3,500/- కే
ప్రముఖ హృద్రోగ నిపుణులు, చికిత్సరత్న డా॥ జి. శివప్రసాద్‌రెడ్డి గారి పర్యవేక్షణలో చేయబడును.
9393752255, 9393122525
ఈ పథకం 10 రోజులు మాత్రమే ప్రతీ ఆదివారం శెలవు

మేలుకొనే సమయమిదే..!

– న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

నేడు జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం

వినియోగదారులే సంస్థలకు ఆర్థిక మూలస్తంభాలు. వ్యాపార సంస్థలు, పరిశ్రమలకు ప్రధాన ఆదాయ వనరులు. ఈక్రమంలో కొన్ని యాజమాన్యాలు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ.. తప్పుదోవ పట్టిస్తున్నాయి. మరికొన్ని నిలువునా దోచేస్తున్నాయి. ఇలాంటి అక్రమాలను వెలికితీసేందుకు, న్యాయం పొందేందుకు వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం అండగా నిలుస్తోంది.

ఏఏ విషయాల్లో..

కొనుగోలు చేసిన వస్తువులు సరిగా లేకున్నా.. గడువు ముగిసినా, పరికరాలు పనిచేయకున్నా, యంత్రాలు దెబ్బతిన్నా, కల్తీ సరకు అందినా, అధిక ధరలకు అమ్మినా, ఆర్థిక మోసాలు, బీమా, బ్యాంకు, వాహన, విమాన యాన సేవల్లో లోపాలు, ఆన్‌లైన్ మాయాజాలం.. తదితర ఇబ్బందులుంటే నేరుగా వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేయొచ్చు.

రుసుము ఎంతంటే..

నష్టపరిహారం విలువ రూ.లక్ష వరకు ఉంటే రూ.100, రూ.5 లక్షలుంటే రూ.200, రూ.10 లక్షలైతే రూ.400, రూ.20 లక్షల వరకు రూ.500 రుసుం చెల్లించాలి. రూ.కోటి దాటితే రూ.5 వేల వరకు కట్టాలి. వినియోగదారుడు నిరుపేద అయితే రూ.లక్ష పరిమితి వరకు ఇవ్వాల్సిన పనిలేదు.

చరవాణి ఉంటే చాలు..

1800114000 లేదా 1915 టోల్‌ఫ్రీ నంబర్లకు ఫిర్యాదు చేయవచ్చు. వినియోగదారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉన్న నంబరుకు (88000 01915) హాయ్ అని పంపిస్తే, వెంటనే అటు నుంచి వచ్చే సూచనల ప్రకారం సరైన వివరాలు అందించాలి. అనంతరం కేసు పరిష్కారం కోసం వినియోగదారుల కమిషన్‌ను సంప్రదించాలి.

అవగాహన కల్పిస్తున్నాం..

కమిషన్ ద్వారా సులువుగా సేవలు పొందవచ్చు. తగిన ఆధారాలు సమర్పిస్తే నిర్ణీత గడువులోగా న్యాయం జరుగుతుంది. లోపాలు, సంస్థల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా ధ్రువపత్రాలు, తగిన వివరాల రూపంలో తెలియజేయాలి. ఎలాంటి సందేహాలున్నా నంబర్లతో పాటు విజయనగరంలోని వీటీ.అగ్రహారంలో ఉన్న కార్యాలయానికి రావాలి.

– ఆర్.వి.నాగసుందర్, కమిషన్ అధ్యక్షుడు, బి.శ్రీదేవి, అశోక్‌కుమార్ శర్మ, సభ్యులు

విజయాలు ఇలా..

● కొత్తవలసకు చెందిన వ్యాపారి ఓ విమానాశ్రయానికి వెళ్లారు. విమానయాన సంస్థ తప్పుడు సమాచారంతో ఎక్కాల్సిన విమానాన్ని తప్పిపోయారు. దీంతో కేసు వేసి రూ.65 వేలు పొందారు.

● విజయనగరం జిల్లా కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి శస్త్రచికిత్స కోసం ప్రముఖ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ అందించిన సేవల్లో లోపాలు బయటపడ్డాయి. దీంతో బాధితుడు కమిషన్‌ను ఆశ్రయించాడు. ఈమేరకు యాజమాన్యం రూ.20 లక్షలు కట్టాలని తీర్పు ఇచ్చింది. వైద్యులు రూ.5 లక్షలు కట్టాలని స్పష్టం చేసింది.

● నగరపాలిక పరిధిలోని ఓ కారు చోదకుడు తన ఇంటి ముందు వాహనాన్ని పార్కింగ్ చేశారు. ఉన్నట్టుండి అగ్నికి ఆహుతైంది. బీమా కంపెనీకి దరఖాస్తు చేయగా తిరస్కరించారు. వినియోగదారుల కోర్టుకు వెళ్లడంతో బాధితుడికి రూ.11.80 లక్షలు చెల్లించాలని ఆదేశించింది.

ఇవి చూడాల్సిందే..

వస్తువులకు ఐఎస్ఐ, ఆభరణాలకు హాల్‌మార్కు, ఆహార ఉత్పత్తులైతే ఎఫ్‌పీవో గుర్తులుంటాయి. వాటిని చూసి కొనాలి. బిల్లును తప్పనిసరిగా తీసుకోవాలి. వారంటీ, గ్యారెంటీ కార్డులను ఉంచుకోవాలి.



(ఈ ఏడాదిలో ఇప్పటివరకు)

ఆక్రమణలపై నివేదికివ్వండి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రతి నెలా 30న అన్ని మండలాల్లో పౌరహక్కుల దినోత్సవాన్ని తహసీల్దార్ల ఆధ్వర్యంలో నిర్వహించాలని కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి ఆదేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఈ ఏడాది 17 అట్రాసిటీ కేసులు నమోదు కాగా, 14 విచారణలో ఉన్నాయన్నారు. అక్టోబరు నుంచి ఈ నెల 15 వరకు రూ.58.54 లక్షల పరిహారం బాధితులకు చెల్లించామన్నారు. ఎస్సీ కాలనీల్లో శ్మశానాల ఆక్రమణలు గుర్తించి, వెంటనే నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు.

మధురమే..మధురమే..మధురమే..
ఈ క్షణములు ఇంకా మధురమే..
పదవీ విరమణ శుభాకాంక్షలు
మీ కుటుంబసభ్యులు, మీ బంధుమిత్రులు,
మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా!
అయితే వారికి అందించండి, అభినందన చందనాలు.
వారి భావి జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ,
ఈనాడు ద్వారా వారికి అందించండి,
పదవీ విరమణ శుభాకాంక్షలు.
మరిన్ని వివరాలకు :
9000866020
8008597609

(c) eenadu

40 గ్రామాల కల.. నెరవేరనున్న వేళ

వంతెన స్తంభాల వద్ద పొదలు తొలగించి చదును చేశారిలా..

సంతకవిటి, న్యూస్‌టుడే: విజయనగరం జిల్లా సంతకవిటి మండలం వాల్తేరు, శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం ఇసుకలపేట గ్రామాల మధ్య నాగావళి నదిలో 2022లో రూ.87 కోట్లతో వంతెన పనులు ప్రారంభించారు. ఎనిమిది కాంక్రీటు స్తంభాలు నిర్మించారు. వైకాపా హయాంలో రూ.12 కోట్ల మేర బిల్లులు చెల్లించకపోవడంతో 2023 నుంచి గుత్తేదారు పనులు నిలిపేశారు. ఈ వంతెన పూర్తికాక రెండు మండలాల పరిధిలోని సుమారు 40 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో ప్రమాదకరంగా పడవ ప్రయాణం చేసి అవస్థలు ఎదుర్కొనేవారు. విద్యార్థులు, కూలీల కష్టాలు వర్ణనాతీతం. ప్రజల కష్టాలు తెలియజేస్తూ.. ‘ఈనాడు’లో ‘బలంగా రేవు వంతెన.. 40 గ్రామాల వేదన’, జులైలో ‘పారితే ఏరు.. పడవపై కస్సిరు’.. మేలో ‘కష్టాల వారధి - దాటించ సారథి’ శీర్షికలతో ‘ఈనాడు’ వరుస కథనాలు ప్రచురించింది. దీనిపై కూటమి ప్రభుత్వం స్పందించింది. ఇటీవలే బకాయి రూ.12 కోట్లు బిల్లులు చెల్లించారు. దీంతో వంతెన పనులు చేపట్టేందుకు అధికారులు, గుత్తేదారులు ముందుకొచ్చారు. అవసరమైన ఇనుము, ఇతర సామగ్రిని తీసుకొచ్చారు. మూడేళ్లుగా విడిచిపెట్టిన వాహనాలకు మరమ్మతులు చేస్తున్నారు. పనులు చేపట్టే ప్రాంతంలో తుప్పలు, పొదలను తొలగించి, చదును చేశారు. పనులు చేపట్టనున్నామని ర.భ.శాఖ ఏఈ ఆంజనేయనాయకర్ తెలిపారు.

ఈనాడు కథనానికి స్పందన

ప్రమాద సూచికల ఏర్పాటు

సంతకవిటి, న్యూస్‌టుడే: సంతకవిటి మండలం చిత్తారపురం పంచాయతీ పరిధిలోని గార్యాయుడుపేట నుంచి పంలో సాయన్నగెడ్డ వంతెనపై రాకపోకలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఆర్.గోపాలరావు సూచించారు. ప్రమాదకరంగా ఉన్న వంతెన విషయమై ఈనెల 23న ‘ఈనాడు’లో ‘బండి తడబడితే.. నీటి అడుగుకే’ శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించారు. ప్రమాదకరంగా ఉన్న వంతెనను పరిశీలించారు. ఇసుక బస్తాలను అడ్డుగా పెట్టి, హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేశారు.

హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయిస్తున్న ఎస్సై

ఈఎస్‌ఎల్ క్రీడా సంబరానికి సై

నేటి నుంచి క్రికెట్ పోటీలు

విజయనగరం క్రీడలు, న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రీడల్లో సరికొత్త చరిత్ర సృష్టించిన ‘ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజెంట్స్ ‘ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్)-2025’కు రంగం సిద్ధమైంది. క్రికెట్‌లో ప్రతిభావంతుల్ని వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ‘ఈఎస్‌ఎల్’ పండగకు సమయం ఆసన్నమైంది. వర్ధమాన క్రికెటర్ల ప్రతిభకు వేదికగా నిలుస్తూ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకున్న ‘ఈనాడు క్రికెట్’ బుధవారం ప్రారంభం కానుంది. విజయనగరం జిల్లా క్రికెట్ మ్యాచ్‌లకు విజ్జీ క్రీడా మైదానం వేదిక కానుంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ, సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ, మెడికల్, ఫార్మా కళాశాలల జట్లు క్రికెట్ టోర్నీలో తమ అదృష్టం పరీక్షించుకోనున్నాయి. తొలుత జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు జరుగుతాయి. అనంతరం ప్రాంతీయ స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. రాష్ట్రస్థాయిలో కూడా ఈ పోటీలు జరుగనున్నాయి.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR Shopping Mall — The joy of life
Regional Sponsor: GGU Godavari Global University, Rajamahendravaram, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Gift Partner: KL (Deemed to be University)
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV Bharat, ETV ఆంధ్రప్రదేశ్
Organised by: ఈనాడు

జూనియర్ విభాగంలో.. — 24.12.2025 నేడు

★ ఉదయం 9 గంటలకు: గాయత్రి జూనియర్ కళాశాల, రాజాం V/s శ్రీ వేద జూనియర్ కళాశాల గరివిడి.

★ ఉదయం 11 గంటలకు: జీసీఎస్ఆర్ కళాశాల, జీఎంఆర్ రాజాం V/s వేదాంత జూనియర్ కళాశాల పార్వతీపురం మన్యం.

★ మధ్యాహ్నం 1 గంటకు: ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎస్.కోట, V/s శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, రామన్ భవన్ మధ్య పోటీ ఉంటుంది.

సీనియర్ విభాగంలో..

★ ఉదయం 9 గంటలకు: ఎంవీజీఆర్, విజయనగరం V/s గాయత్రి డిగ్రీ కళాశాల విజయనగరం.

★ ఉదయం 11 గంటలకు: శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల, విజయనగరం V/s రాజా ఆర్ఎస్ఆర్‌కే రంగారావు కళాశాల బొబ్బిలి.

★ మధ్యాహ్నం 1 గంటకు: అవంతి సెయింట్ థెరెసా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, గరివిడి V/s శ్రీ జీసీఎస్ఆర్ కళాశాల, జీఎంఆర్, రాజాం.

జూనియర్ విభాగంలో.. — 25.12.2025 రేపు

★ ఉదయం 9 గంటలకు: శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, విద్యాభవన్, విజయనగరం V/s ప్రభుత్వ జూనియర్ కళాశాల గజపతినగరం

★ ఉదయం 11 గంటలకు: సాయి సిద్ధార్థ జూనియర్ కళాశాల, గజపతినగరం V/s శ్రీ జీసీఎస్ఆర్ కళాశాల, రాజాం, లేదా వేదాంత జూనియర్ కళాశాల, పార్వతీపురం మన్యం.

★ మధ్యాహ్నం 1 గంటకు: ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాచిపెంట V/s ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎస్.కోట, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, రామన్ భవన్.

సీనియర్ విభాగంలో..

★ ఉదయం 9 గంటలకు: జేఎన్‌టీయూ జీవీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, విజయనగరం V/s శ్రీ సాయి సిద్ధార్థ డిగ్రీ కళాశాల గజపతినగరం.

★ ఉదయం 11 గంటలకు: ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గజపతినగరం V/s రాజా ఆర్ఎస్ఆర్‌కే రంగారావు పీజీ కళాశాల, బొబ్బిలి.

★ మధ్యాహ్నం 1 గంటకు: మహారాజా కళాశాల, విజయనగరం V/s మహారాజా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (మిమ్స్), నెల్లిమర్ల.

‘ఆవకాయ్’ ఉత్సవాలకు యువకవికి అవకాశం

మెంటాడ: వచ్చే నెల 8 నుంచి 10 వరకు అమరావతిలో జరగనున్న ‘ఆవకాయ్-అమరావతి’ సాంస్కృతిక ఉత్సవాలకు మెంటాడకు చెందిన యువకవి పాయల మురళీకృష్ణకు ఆహ్వానం లభించినట్లు తెలిపారు. తెలుగు సినిమా, సాహిత్యం చాటిచెప్పేలా విజయవాడ వేదికగా కృష్ణానది ఒడ్డున పున్నమిఘాట్, భవానీ ఐలాండ్‌లో జనవరి 9 రాత్రి 8.15 - 9.45 మధ్య జరిగే కవితా సమ్మేళనానికి హాజరు కావాలని కోరుతూ ఆహ్వానం పంపినట్లు ఆయన చెప్పారు.

క్వాంటమ్‌తో దేశానికే ఏపీ ఆదర్శం

మాట్లాడుతున్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని పార్లమెంటు సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. అశోక్‌బంగ్లాలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో తొలిసారిగా రాష్ట్రంలోనే దీన్ని ప్రారంభించి, లక్ష మంది యువత భవితకు భరోసా ఇచ్చారని తెలిపారు. మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి తన పుట్టినరోజు వేడుకల పేరుతో రాష్ట్రంలో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేశారని ఆయన ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే పారిశ్రామిక వేత్తలపై తీవ్ర చర్యలు ఉంటాయని బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. విశాఖలో కొందరు వైకాపా నాయకులు గెట్ టుగెదర్ పేరుతో ఓ ఫంక్షన్‌హాలులో చేసిన అలజడి ఇందుకు నిదర్శనమన్నారు. ఒకసారి అవకాశమిస్తే ఏపీకి చరిత్ర లేకుండా చేశారని, ప్రజలు మరోసారి ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. తెదేపా జిల్లా ప్రధానకార్యదర్శి ప్రసాదుల వరప్రసాద్ పాల్గొన్నారు.

यूनियन बैंक Union Bank of India
ప్రాంతీయ కార్యాలయం, విజయనగరం, శ్రీ లలితా టవర్స్, ఫ్లాటు నెం. 301, స.నెం. 14/4, బొడ్డార రోడ్, కనపాక, విజయనగరం-535 003
E-mail: rso.rovizianagaram@unionbankofindia.bank.in Website: www.unionbankofindia.com

నమోదు చేయుటకు (ఎమ్ ప్యానల్‌మెంట్) ప్రకటన

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఒక ప్రముఖ జాతీయ బ్యాంకు వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయనగరం ప్రాంతంలోని వారి శాఖలు/కార్యాలయాలు / ఏటీఎంల కోసం సీసీటీవి, సెక్యూరిటీ అలారం, ఫైర్ అలారం, టైమ్ లాక్ & బయోమెట్రిక్ యాక్సెస్ సిస్టమ్ వంటి భద్రతా పరికరాల సరఫరా, సంస్థాపన మరియు నిర్వహణ కోసం విక్రేతలు / సంస్థలను ఎంప్యానెల్ చేయాలని కోరుకుంటోంది. ఆసక్తి గల సంస్థలు / విక్రేతలు/ సరఫరాదారులు మరిన్ని వివరాలు మరియు పత్రాల డౌన్‌లోడ్ కోసం మా బ్యాంకు వెబ్‌సైటు: www.unionbankofindia.co.in లేదా ప్రభుత్వ టెండర్ల వెబ్‌సైటు https://eprocure.gov.in ను సందర్శించవచ్చు. ఏ ఒక్క కారణం చూపకుండా అన్ని దరఖాస్తులను నిరాకరించుటకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి సర్వ హక్కులు గలవు.

24 డిసెంబరు, 2025. అసిస్టెంట్ జనరల్ మేనేజర్

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	140	250	260

LIC HFL — LIC HOUSING FINANCE LTD

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

బ్యాక్ ఆఫీస్, 4వ అంతస్తు, ఉత్తర విభాగం, జీవన్ సమృద్ధి, న్యూ ఇన్వెస్ట్‌మెంట్ భవనం, ఎల్ఐసి ఎనెక్స్ భవనం, తిక్కన్న రోడ్డు, విశాఖపట్నం-530004. ఫోన్ : 0891-2746480.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) యొక్క అధీకృత అధికారిగా క్రింద సంతకందారు ఆర్థిక ఆస్తులు యొక్క సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(12) క్రింద అందించబడిన అధికారములను అమలు చేయుటకు రూల్ 3 ని చదవండి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని క్రింది ఋణగ్రహీతలు / తనఖాదారులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. కావున ఋణగ్రహీతలు / తనఖాదారులు తెలియజేసిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున క్రింది సంతకందారుడు పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అపదించబడిన అధికారాలను ఉపయోగించి ఈ క్రింది ఆస్తిని లాంఛనంగా స్వాధీనం చేసుకున్నారు.

ఋణగ్రహీతల పేర్లు : శ్రీ శైల పద్మరాజు & శ్రీమతి నత్తల స్నేహలత.
లోన్ ఖాతా నెం : 720200003119 ఏరియా ఆఫీస్ : విజయనగరం
ఆస్తి వివరములు: విజయనగరం జిల్లా, బొబ్బిలి మున్సిపాలిటీ, 1వ లైన్, స్వామి వారి వీధి, సమీప డి.నెం. 10-85 వద్ద మొత్తం 268.33 చ॥గ॥లు లేదా 224.352 చ॥మీ॥ల విస్తీర్ణంలోఅవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 22.36 చ॥గ॥లు లేదా 18.69 చ॥మీ॥ల స్థలంతో "డ్రీమ్ హోమ్స్" గ్రౌండ్ ఫ్లోర్‌లో 850 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో (ఉమ్మడి ఏరియాలు కలుపుకుని) గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. 102 మరియు మొత్తం ఆస్తి హద్దులు: తూర్పు: ఎం. ప్రసాద్‌రావు, పి. ఆదినారాయణ ప్రహరీ గోడ, పడమర: ఎస్. సురేంద్ర కుమార్ అమ్మిన ఖాళీ స్థలం, దక్షిణం: 40 అ॥ల వెడల్పు రోడ్డు మరియు స్వామి వారి వీధి ప్రక్క కాలువ, ఉత్తరం: మున్సిపల్ సిసి రోడ్ సైడ్ కాలువ. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.102 హద్దులు: తూర్పు: ఉమ్మడి వరండా, పడమర: శూన్యాకాశం, దక్షిణం: లిఫ్ట్ మరియు మెట్లు, ఉత్తరం: ఫ్లాట్ నెం.103.

బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన) : Account Number : LHFLVK720200003119, IFSC Code : HDFC0004011
Bank : HDFC Bank, Seethammadhara, VSP Beneficiary Name : LIC Housing Finance Ltd Collections AC CMS1 Visakhapatnam

రిజర్వు ధర రూ. 21,50,000/-	ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ. 2,15,000/-
ఇ-వేలం యొక్క వెబ్ సైట్	https://www.bankeauctions.com
ఆస్తి తనిఖీ కొరకు తేదీ & సమయం	08-01-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ల మధ్యన
ఆన్‌లైన్ టెండరు / బిడ్ సమర్పించుటకు చివరి తేదీ	28-01-2026 సా॥ 04.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేదీ మరియు సమయం	29-01-2026 ఉ॥ 11.00 గంల నుండి మ॥ 1.00 గంల వరకు

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / ఆస్తి (SARFAESI, ACT 2002 నందు నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వార్డు సీల్డ్ కవరు/లు లేదా ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తిని "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఆహ్వానించుచున్నారు.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ చెప్పబడినవి

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించ వీలులేని", ప్రాతిపదిక మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం LIC హౌసింగ్ ఫైనాన్స్ లి., ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "M/s. C1 India Pvt Ltd" వారిచే నిర్వహించబడును.
2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్‌నందు నమోదు చేసుకొనవలెను మరియు https://www.bankeauctions.com వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితముగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తి గల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడర్లు "M/s. C1 India Pvt Ltd" ప్లాట్ నెం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గురుగ్రాం-122003, హెల్ప్ లైన్ సపోర్ట్ టీమ్ : 91-7191981124/25/26, శ్రీ ధరణి కృష్ణ, ఫోన్ నెం.99481 82222, ఇ-మెయిల్ : andhra@c1india.com సంప్రదించగలరు.
3) బిడ్ పెంపుదల కొరకు ఒక్కొక్క బిడ్‌కు రూ.10,000/- పొడిగించబడును.
4) పైన పేర్కొన్న తేదీలలో ముందస్తు అనుమతి తీసుకుని పైన పేర్కొన్న ఆస్తులను తనిఖీ చేసుకోవచ్చు. ఇతర వివరములకు కొరకు సంప్రదించుటకు ఫోన్ నెం : 9392222077 & 94907 38398.

ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "M/s. C1 India Pvt Ltd" at https://www.bankeauctions.com వారి వెబ్‌సైట్ దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును.

తేది: 23.12.2025, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

డీసీసీబీ డిపాజిట్లు రూ.370 కోట్లు

డిపాజిట్ బాండ్‌ను అందజేస్తున్న ఛైర్మన్ నాగార్జున

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ) డిపాజిట్లు రూ.370 కోట్లకు చేరాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పర్సన్ ఇన్‌ఛార్జిలను నియమించడంతో డిపాజిట్ల సేకరణపై ప్రత్యేక దృష్టి సారించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రూ.54 కోట్ల డిపాజిట్లు వచ్చాయి. మార్చి నాటికి ఇంకో రూ.30 కోట్లు సేకరించేదిశగా చర్యలు తీసుకున్నారు. ఇందుకోసం కొత్త డిపాజిట్ పథకాలను రూపొందించారు.

ఉమ్మడి జిల్లాలో 24 సహకార బ్యాంకులు ఉన్నాయి. 19 విజయనగరం, 05 పార్వతీపురం మన్యం జిల్లాలో ఉన్నాయి. సొసైటీల ద్వారా డిపాజిట్లను పెంచేందుకు బ్యాంకు ఛైర్మన్‌తో పాటు, అధికారులు పలు సొసైటీలను సందర్శిస్తున్నారు. సీడీ రేషియో (క్రెడిట్ టూ డిపాజిట్ల నిష్పత్తి) ప్రకారం సుమారు రూ.800 కోట్ల డిపాజిట్లు ఉండాలి. గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రూ.316 కోట్లు ఉండేవి. తొమ్మిది నెలల వ్యవధిలో రూ.54 కోట్లు సేకరించారు. 2026 మార్చి నాటికి రూ.400కోట్లు డిపాజిట్లను లక్ష్యంగా పెట్టుకున్నారు.

బాల భవిష్యత్తు నిధి

పదేళ్లలోపు పిల్లల కోసం కొత్తగా ‘బాల భవిష్యత్తు నిధి’ పేరుతో కొత్త డిపాజిట్ పథకాన్ని రూపొందించారు. నెలకు వెయ్యి నుంచి రూ.లక్ష వరకు ఆర్‌డీ చేసుకోవచ్చు. నెలకు రూ.1000 చొప్పున ఏడేళ్లు కడితే వారికి 21 ఏళ్లకు రూ.3లక్షలు చెల్లిస్తారు. ఈ నెలలో దీనిని ప్రారంభించారు. ఇప్పటికే 14 మంది డిపాజిట్ చేశారు. సీనియర్ సిటిజన్లు, సూపర్ సీనియర్ సిటిజన్లకు డిపాజిట్‌పై వడ్డీ రేట్లను 0.60, 0.70 శాతం పెంచినట్లు బ్యాంకు ఛైర్మన్ కిమిడి నాగార్జున తెలిపారు. డిపాజిట్లు పెంచడంతో బ్యాంకుకు సొంత నిధులు పెరిగి తక్కువ వడ్డీకి రైతులకు రుణాలు ఇవ్వచ్చాన్నారు. సొసైటీ పరిధిలో ఉద్యోగులు, సంపన్నులు ఇతరత్రా వర్గాల నుంచి డిపాజిట్లు సేకరించి బలోపేతానికి కృషిచేస్తున్నామని పేర్కొన్నారు. మంగళవారం రూ.13.70 లక్షలు డిపాజిట్ చేసిన నలుగురు ఖాతాదారులకు బాండ్లు అందజేశారు.

రహదారిపై తిరిగే పశువులు గోశాలకు

హెచ్చరించినా పట్టించుకోకపోవడంతో చర్యలు

రాజాం, న్యూస్‌టుడే: రాజాం ప్రధాన రహదారులపై తిష్ఠ వేస్తున్న పశువులపై పుర అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇటీవల యజమానులతో సమావేశం నిర్వహించి, పశువులు రహదారులపైకి రావడంవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, రాకుండా కట్టడి చేయాలని హెచ్చరించినా వారిలో మార్పురాలేదు. దీంతో చర్యలకు ఉపక్రమించారు. పుర సిబ్బంది మంగళవారం రాజాం రోడ్లపై తిరుగుతున్న పశువులను గుర్తించారు. 12 పశువులను ప్రత్యేక వాహనంలో సింహాచలం గోశాలకు తరలించారు. నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామని, యజమానులు ఇప్పటికైనా తమ పశువులను బహిరంగంగా వదలవదని కమిషనర్ రామచంద్రరావు సూచించారు. సీఐ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాల ఢీ: ఒకరి మృతి

ముగ్గురికి గాయాలు

ఘటనా స్థలంలో వివరాలు సేకరిస్తున్న సీతంపేట ఎస్సై

సోమేష్ (పాత చిత్రం)

సీతంపేట, న్యూస్‌టుడే: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ముగ్గురు గాయపడిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఇప్పగూడకు చెందిన పి.సోమేష్(53) మంగళవారం బైకుపై కొత్తూరు నుంచి వస్తుండగా, దారిలో ఎదురుగా వెళ్లిన మరో వాహనం ఢీకొట్టడంతో సోమేష్ మృతి చెందారు. ఈ ప్రమాదంలో జయరాజు, అరవింద్, యుగంధర్ గాయపడడంతో సీతంపేట ఆసుపత్రికి తరలించారు. వారిలో కొత్తూరు మండలం జోగిపాడుకు చెందిన యుగంధర్ తలకు తీవ్ర గాయమవడంతో శ్రీకాకుళం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అమ్మనరావు తెలిపారు.

రెండేళ్ల క్రితమే భార్య మృతి..

సోమేష్ భార్య బుచ్చమ్మ రెండేళ్ల క్రితమే అనారోగ్యంతో మృతి చెందింది. ఇప్పుడు ఇంటి పెద్దదిక్కును కోల్పోయి ఆ కుటుంబం అనాథ అయింది. మృతుని కుమారుడు అరుణ్‌కుమార్ బీఫార్మసీ పూర్తి చేసి ఉద్యోగాన్వేషణలో ఉండగా, కుమార్తె కామేశ్వరి బీఎస్సీ నర్సింగ్ చివరి ఏడాది చదువుతోంది. రెండేళ్ల వ్యవధిలోనే తల్లిదండ్రులను పోగొట్టుకొని ఒంటరయ్యారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలో విషాదం అలముకుంది.

కంకర అక్రమ తవ్వకాలపై దాడులు

తవ్వకాల ప్రాంతంలో కొలతలు వేస్తున్న అధికారులు

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి మండలం బాగువలస గ్రామ పరిధిలోని సర్వే నంబరు 205లో ప్రభుత్వ భూముల్లో జరుగుతున్న అక్రమ కంకర తవ్వకాలపై మంగళవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, భూగర్భ గనులు, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా దాడులు జరిపారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కె.ప్రభాకర్ ఆదేశాల మేరకు ఆ శాఖ అసిస్టెంట్ జియాలజిస్టు సురేష్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ సతీష్‌కుమార్, గనుల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఎలాంటి అనుమతి లేకుండా 1,469 క్యూబిక్ మీటర్ల మేర కంకర తవ్వకాలు చేసినట్లు గుర్తించారు. సువ్వాడ అప్పలరాజుతో పాటు మరో ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. మూడు ట్రాక్టర్లు, ఓ పొక్లెయిన్‌ను స్వాధీనం చేసుకుని, గరివిడి పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. కేసును భూగర్భ గనుల శాఖకు విజిలెన్స్ అధికారులు అప్పగించారు.

హుండీల దొంగ దొరికాడు

వేపాడ, న్యూస్‌టుడే: మండలంలోని బానాది పంచాయతీ పరిధిలో అయిదు దేవాలయాల్లోని హుండీలు ఈనెల 13న చోరీ చేసిన దొంగను వల్లంపూడి పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి రూ.42,130 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.కోట రూరల్ సీఐ అప్పలనాయుడు తెలిపారు. విశాఖ జిల్లా పెందుర్తి ప్రాంతానికి చెందిన పి.నాగరాజు వేపాడ మండలంలోని కృష్ణారాయుడుపేట కూడలి వద్ద అనుమానాస్పదంగా తిరుగు తుండడంతో ఎస్సై సుదర్శన్ అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించాడన్నారు. నిందితుడిపై భీమిలి, ఆనందపురం, సబ్బవరం తదితర ప్రాంతాల్లో 10 కేసులు నమోదయ్యాయన్నారు.

తల్లి లేదనే వేదనలో కుమార్తె మృతి

తల్లి అప్పలనర్సమ్మ (పాత చిత్రం) కుమార్తె గౌరి (పాత చిత్రం)

గుర్ల, గరివిడి, న్యూస్‌టుడే: తల్లి మృతిని తట్టుకోలేక కుమార్తె మరణించిన హృదయ విదారక ఘటన గుర్ల మండలం చింతపల్లిపేటలో చోటుచేసుకుంది. సోమురోతు అప్పలనరసమ్మ (56) అనారోగ్యంతో ఈనెల 21న మృతి చెందారు. విశాఖలో ఉంటున్న కుమార్తె కర్రి గౌరి (37) తన భర్త శంకర్, ఇద్దరు పిల్లలతో కలిసి చింతపల్లిపేట వచ్చారు. 22న అప్పలనరసమ్మకు దహన సంస్కారాలు నిర్వహించారు. తల్లి మరణాన్ని తట్టుకోలేక వేదనతో కుమార్తె గౌరి కుప్పకూలిపోయింది. బంధువులు విజయనగరంలోని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ.. సోమవారం రాత్రి కన్నుమూసింది. తల్లీ కుమార్తె మరణంతో గ్రామమంతా శోకసంద్రంగా మారింది.

‘రవాణా మోసంతో రూ.23 లక్షల నష్టం’

పూసపాటిరేగ: మండలంలోని కొత్త కొప్పెర్లలోని విజయనగరం బయోటెక్ ప్రైవేటు లిమిటెడ్ పరిశ్రమకు చెందిన సరకులు మహారాష్ట్రకు చేరకపోవడంతో సుమారు రూ.23లక్షలు నష్టం వాటిల్లినట్లు పరిశ్రమ ఏజీఎం రవిబాబు మంగళవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు. వివరాల ప్రకారం.. గత నెల 25, 26 తేదీల్లో విక్టర్ ఎక్స్‌ప్రెస్ లైన్స్‌కు చెందిన రెండు లారీల్లో రూ.23 లక్షల విలువైన విజికాల్ మెటీరియల్‌ను మహారాష్ట్రలోని బిల్ట్ గ్రాఫిక్ పేపర్స్, ఆదిత్య పాలిమర్స్ పరిశ్రమలకు తరలించామన్నారు. పది రోజులైనా సరకు రాలేదు. దీంతో ఆరా తీయగా రవాణా సంస్థ లారీ యజమానులకు అద్దె చెల్లించకపోవడంతో నిలిపేసినట్లు తెలిసిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. విక్టర్ సంస్థ సీఈవో ఎస్వీ గిరిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పోక్సో కేసులో నిందితుడికి జైలుశిక్ష

అయ్యన్నపేట, కొత్తవలస, న్యూస్‌టుడే: పోక్సో కేసులో నిందితుడికి ఇరవైఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వచ్చినట్లు సీఐ షణ్ముఖరావు తెలిపారు. ఆయన వివరాల మేరకు.. మండలంలోని జోడుమెరకకు చెందిన జోడు అప్పన్న (32) ఈ ఏడాది మేలో ఆరేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితుల ఫిర్యాదు మేరకు ఆయనపై పోక్సో కేసు నమోదు చేశారు. విజయనగరం డీఎస్పీ శ్రీనివాసరావు అతన్ని కోర్టులో హాజరు పర్చారు. నేరం రుజువు కావడంతో మంగళవారం న్యాయమూర్తి కె.నాగమణి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.2,500 జరిమానా విధించారు. బాధితురాలికి రూ.5లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలని ఆదేశించారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
కార్యాలయ చిరునామా:- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, డోర్ నెం.14-1-1/2బి, 2వ అంతస్తు, మోర్ ఎదురుగా, మహారాణిపేట, విశాఖపట్నం-530002.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) క్రింద 30 రోజుల తర్వాత అమ్మకం గురించి సమాచారమిస్తూ ఋణగ్రహీతకు ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

క్రమ సంఖ్య	ఋణగ్రహీతలు/హామీదారుల వివరములు
1.	పాలిన వెంకటేష్, C/o మహేష్, రాజీవ్‌నగర్, [illegible] విజయనగరం-535183. (ఋణగ్రహీత)
2.	[illegible] మహేష్, [illegible] విజయనగరం-535183. (హామీదారు)
3.	సి.హెచ్. గంగమ్మ, C/o సి.హెచ్. [illegible] విజయనగరం-535183. (హామీదారు).

Ref: లోన్ అగ్రిమెంట్ నెం. VZMVPTF2304260007

[illegible]

షెడ్యూలు ఆస్తి వివరములు

[illegible]

తేది: 22.12.2025, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU eClassifieds

BUSINESS SERVICES

Individual Houses, అపార్ట్‌మెంట్ 2 BHK, 3 BHK flats, VUDA Plots బ్యాంకులోన్స్ చేయబడును. C:7207307421.

JOBS

ప్రముఖ కంపెనీల్లో కాంట్రాక్టు పద్ధతిలో (గ్రౌండ్ లెవల్ స్టాఫ్) ఎనీక్వాలిఫికేషన్, సిస్టమ్ ఆపరేటర్, సూపర్‌వైజర్, స్టోర్‌హెల్పర్స్. ✆ 8341177761, 9063222817.

REAL ESTATE

FLAT FOR SALE

2BHK Flat 2nd Floor at UDA Colony, Paul Nagar, 7th Lane, Near Muchalamma Gudi, Vizianagaram. Contact: 9778527106.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

బొబ్బిలి

●బొబ్బిలి ●రాజాం ●గజపతినగరం ●చీపురుపల్లి

అదుపుతప్పితే గుంతలోకే..!

రాజాం పట్టణ పరిధిలోని శ్యాంపురం ప్రధాన రహదారిలో మేదరవీధి జంక్షన్ స్వర్ణధామం వద్ద కల్వర్టు ఒక పక్క కూలి పోయింది. దీనికి సమీపంలోనే ఎమ్మెల్యే కార్యాలయం ఉండ టంతో నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. సమస్యను ఆర్‌అండ్‌బీ జేఈ నాగభూషణం వద్ద ప్రస్తావించగా.. కల్వర్టు పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

సాగునీటి సమస్యలు పరిష్కరించాలి

గరివిడి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని సాగునీటి సమస్యలన్నింటిని సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం రాజాంలోని క్యాంపు కార్యాలయంలో నీటిపారుదలశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. తోటపల్లి నీరు చివరి ఆయకట్టు వరకు అందేలా చర్యలు తీసుకోవాలని, కాలువల పూడికతీత పనులు వేగవంతం చేయాలని సూచించారు. పెండింగ్ పనులపై ఆరా తీశారు. ఇరిగేషన్ డీఈ గోవిందరావు, జేఈలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కళా వెంకటరావుకు పనుల స్థితి వివరిస్తున్న ఇరిగేషన్ అధికారులు

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి - 80085 74348

?: ఎం.సీతారాంపురం గ్రామంలో వీధి దీపాలు నిత్యం వెలుగుతూనే ఉన్నాయి. - స్థానికులు ❖: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి, చర్యలు తీసుకుంటాం. - రాజారావు, ఎంపీడీవో – న్యూస్‌టుడే, వంగర

?: పెదమానాపురం నుంచి రేషన్ బియ్యాన్ని అక్రమంగా ఆటోల్లో సమీప రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. - స్థానికులు ❖: సేకరించేవారిని గుర్తించి, చర్యలు చేపడతాం. - మూర్తి, సీఎస్ డీటీ – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

సమస్య: తెర్లాం మేజర్ పంచాయతీలో తాగునీటి సమస్య అధికంగా ఉంది. కాలువల్లో చెత్త పేరుకుపోయింది. బోను వీధిలో దీపాలు సక్రమంగా వెలగడం లేదు. రామమందిరం వద్ద మద్యం దుకాణంతో ఇబ్బందులు పడుతున్నాం.- పి.కృష్ణ
డీడీవో: కార్యదర్శితో మాట్లాడతాం. చెత్త తొలగించాలని, దీపాలు వెలిగేలా చూడాలని ఆదేశిస్తాం.

?: తెర్లాం మండలం లింగాపురం పంచాయతీలోని అట్లవారను విడదీసి వేరే పంచాయతీగా ఏర్పాటు చేయాలి. - చిన్నంనాయుడు ❖: తీర్మానం పరిశీలించి, చర్యలు తీసుకుంటాం.

?: బొబ్బిలి మండలం గోపాలరాయుడుపేట పంచాయతీ మోసయ్యవలస, బట్టివలసకు రహదారి సౌకర్యం లేదు. విద్యార్థులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. అంబులెన్సు కూడా రాలేని పరిస్థితి. - నీలోసు, రాము ❖: ఉపాధిహామీ నిధులతో ప్రతిపాదనలు పంపించాం. అటవీశాఖ అభ్యంతరం తెలియజేయడంతో బట్టివలస రహదారి పనులు చేయలేకపోతున్నాం. సంబంధిత అధికారులతో మాట్లాడతాం.

?: బొండపల్లి మండలం గొల్లుపాలెంలో 2018-19లో కమ్యూనిటీ భవనం మంజూరు చేశారు. 70 శాతం పనులు జరిగాయి. బిల్లులు చెల్లించకపోవడంతో పూర్తి చేయలేదు. - జి.శంకరరావు ❖: సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

బొబ్బిలి, గ్రామీణం, న్యూస్‌టుడే: బొబ్బిలి రెవెన్యూ డివిజన్ పరిధిలోని గ్రామాల్లో ఉన్న సమస్యలన్నీ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని డివిజన్ డెవలప్‌మెంట్ అధికారి (డీడీవో) కిరణ్‌కుమార్ అన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో డీడీవోతో నిర్వహించిన 'ఫోన్ ఇన్' కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. ప్రజలు తమ గ్రామాల్లోని సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అన్నింటినీ పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

సమస్యలు విన్నాం.. పరిష్కారం చూపుతాం

?: బొబ్బిలి మండలం కమ్మవలస పంచాయతీలో సచివాలయ ఉద్యోగులు సమయానికి రావడంలేదు. చెత్త సేకరణ సక్రమంగా చేయడం లేదు. - బలగ ఆదిత్యకుమార్ ❖: ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోను సచివాలయానికి పంపించి, పరిశీలిస్తాం. సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం.

?: గోపాలరాయుడుపేట పంచాయతీ ఒడ్డువలసలో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం. కుళాయిలు ఉన్నప్పటికీ నీరు సక్రమంగా రావడంలేదు. రహదారి సౌకర్యం కూడా లేదు. - ఎస్.భాను ❖: ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈని పంపించి, తాగునీటి సమస్య పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటాం.

?: దత్తిరాజేరు మండలం సరయావలసలో జల్‌జీవన్ మిషన్‌లో ఇంటింటి కుళాయిలు వేయలేదు. - పాపారావు, సర్పంచి ❖: ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి, సమస్య పరిష్కరిస్తాం.

?: మెంటాడ మండలం కొండలింగాలవలస పంచాయతీ శీర్లవలసకు తాగునీరు లేదు. ఊట నీరు తెచ్చుకుని వాడుకుంటున్నాం. 8 ఇళ్లు ఉన్నాయి. 25 మంది నివసిస్తున్నాం. - సోములు ❖: అక్కడి తాగు నీటి సరఫరాశాఖ అధికారులతో మాట్లాడతాం.

?: బాడంగి మండలం కోడూరు బీసీ కాలనీలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైంది. వీఆర్వోకు చెప్పినా పట్టించుకోలేదు. - ఎస్.శ్రీనివాసరావు ❖: తహసీల్దారుతో మాట్లాడి, ఆక్రమించిన స్థలాన్ని పరిశీలించాలని చెబుతాం.

?: మెంటాడ మండలం పిట్టాడ పంచాయతీ వనజ గ్రామంలో వీధి దీపాలు వెలగడం లేదు. చాలా కాలంగా సమస్య ఉంది. - బి.శ్రీనివాసరావు ❖: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడతాం. వీధి దీపాలు వెలిగేలా చూస్తాం.

?: గజపతినగరం మండలం కాలంరాజుపేట పంచాయతీ డోలపాలెంకు నీరు రావడంలేదు. జల్‌జీవన్ మిషన్‌లో ఇంటింటి కుళాయిలు వేస్తామన్నారు. ఇంతవరకు వేయలేదు. - బి.వెంకటరమణ ❖: ఎందుకు కుళాయిలు వేయలేదో తెలుసుకుంటాం.

మెరుగైన సేవలు అందించాలి

అంగన్‌వాడీ కార్యకర్తలకు ఫోన్లు అందిస్తున్న ఎమ్మెల్యే కోండ్రు

రాజాం గ్రామీణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ సూచించారు. మంగళవారం రాజాం మండలం శ్యాంపురం క్యాంపు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలకు కొత్త స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. పనితీరు మరింత మెరుగుపర్చేందుకు ప్రభుత్వం వీటిని అందజేసిందన్నారు. నియోజకవర్గంలో 339 ఫోన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.

35 మంది బాలికలకు సైకిళ్ల పంపిణీ

రామభద్రపురం, న్యూస్‌టుడే: విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలకు చెందిన తల్లిదండ్రుల్లేని 35 మంది బాలికలకు మంగళవారం రామభద్రపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో వీకే ట్రస్ట్, రాజస్థాన్‌కు చెందిన కోర్గ్ర ఫైనాన్స్ సహకారంతో సైకిళ్లు అందజేశారు. బాలికా విద్యను ప్రోత్సహించేందుకు ఆరో తరగతి నుంచి పదో తరగతి చదువుతున్న అమ్మాయిలకు అందజేసినట్లు తెలిపారు. ఎంఈవోలు తిరుమల ప్రసాద్, హెచ్.భాస్కరరావు, హెచ్‌ఎం గోపాలనాయుడు, ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు.. రాజాం గ్రామీణం: పట్టణంలోని పాతబస్టాండు ఎదురుగా ఉన్న నవదుర్గ అమ్మవారి ఆలయ హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. 60 రోజులకు రూ.93,493 వచ్చినట్లు ఈవోలు మాధవరావు, శ్యామలరావు తెలిపారు. ఆలయ ధర్మకర్త, సిబ్బంది పాల్గొన్నారు.

బీచ్ వాలీబాల్‌లో పతకాలు

రేగిడి, న్యూస్‌టుడే: రేగిడి మండలం ఏపీ పురం విద్యార్థినులు రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చూపారు. గుంటూరు జిల్లా బాపట్లలో ఈనెల 18, 19 తేదీల్లో జరిగిన అండర్-14 పోటీల్లో సీహెచ్.హరిప్రియ, పి.దివ్య తృతీయ స్థానం సాధించారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యే అవకాశముందని పీడీ రామచంద్రుడు తెలిపారు. వి.పవన్‌కల్యాణ్, జె.అభిషేక్ నాల్గోస్థానం సాధించారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

గుర్ల, న్యూస్‌టుడే: గుర్ల మండలం గరికివలస ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్.పూజిత, ఎస్.లక్ష్మీప్రసన్న ఈనెల 24 నుంచి 26 వరకు గుడివాడలో జరగనున్న రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పీడీ బి.మల్లికార్జునరావు మంగళవారం తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

అమోఘం.. విషయ పరిజ్ఞానం

రాజాం పట్టణంలోని సన్ పాఠశాలలో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో "ప్రతిభా పాటవ పోటీలు" జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు 434 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. క్విజ్ పోటీలో ప్రతిభ కనబర్చారు. కె.యశ్వంత్‌కుమార్ (8వ తరగతి), ఎల్.జయవర్ధిని (10వ తరగతి), పి.సాయిహర్షిణి (10వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రిన్సిపల్ వై.భారతి, ఉపాధ్యాయులు ఆర్.పరశునాయుడు, ఎస్.సుమన్ విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, రాజాం

ప్రతిభ చూపారు.. ప్రశంస పొందారు

గజపతినగరం మండలం లోగీశ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మంగళవారం "ఈనాడు" ఆధ్వర్యంలో "ప్రతిభా పాటవ పోటీలు" జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్విజ్ పోటీల్లో ప్రతిభ చూపారు. పి.నవదీప్ (10వ తరగతి), జి.అభిరామ్ (10వ తరగతి), ఎల్.దినేష్‌కుమార్ (8వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం కె.గీతాలక్ష్మి, ఉపాధ్యాయులు విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, గజపతినగరం

బొబ్బిలిలో ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలు

బొబ్బిలి, న్యూస్‌టుడే: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 4న బొబ్బిలి రాజా కళాశాలలో శతాబ్ది ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ప్రతినిధులు ఆర్.వాసుదేవరావు, జి.మానస, పి.మనోజ్‌కుమార్, యన్నా బాబు తెలిపారు. మంగళవారం సంబంధిత గోడప్రతులను బొబ్బిలిలో ఆవిష్కరించారు. ఉత్సవాలకు అంతా హాజరుకావాలని కోరారు.

ముగిసిన షటిల్ టోర్నమెంట్

విజేతలతో ఎమ్మెల్యే బేబినాయన తదితరులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలిలోని ఇండోర్ స్టేడియంలో రెండు రోజులుగా జరుగుతున్న ఉమ్మడి జిల్లా షటిల్ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. అండర్-17లో విజేతలుగా బొబ్బిలికి చెందిన సాయికుమార్, రేవంత్ బృందం, ద్వితీయస్థానంలో సూర్య, శేఖర్ బృందం నిలిచాయి. వెటరన్ విభాగంలో సాలూరుకు చెందిన మనోహర్, సుధీర్ విజేతలుగా, బొబ్బిలికి చెందిన ఈశ్వరరావు, నాని ద్వితీయస్థానంలో నిలిచారు. ఎమ్మెల్యే బేబినాయన చేతులమీదుగా బహుమతులు అందజేశారు. యువ క్రీడాకారుడు ఎ.ఉదయరాజ్ జ్ఞాపకార్థం ఈ పోటీలు జరిగాయి. గ్రామీణ సీఐ నారాయణరావు, అభ్యుదయ పాఠశాల ప్రిన్సిపల్ శారద పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు స్ఫూర్తిదాయకం

రాజాం, న్యూస్‌టుడే: ఏసు మార్గం అనుసరణీయమని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. రాజాం వీఆర్‌వో అబ్బాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మంగళవారం పాల్గొని కేకు కోశారు. క్రీస్తు బోధనలు స్ఫూర్తిదాయకమన్నారు. క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. పాస్టర్లు, సేవకులు, పేదలకు అబ్బాస్ సమకూర్చిన రూ.55 వేలు విలువైన రగ్గులు, వస్త్రాలు పంపిణీ చేశారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గురవాన నారాయణరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

త్రోబాల్‌లో ఉపాధ్యాయినుల సత్తా

గుర్ల, న్యూస్‌టుడే: సెంచూరియన్‌లో జరుగుతున్న ఉపాధ్యాయుల జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో గుర్ల మండల ఉపాధ్యాయినుల జట్టు త్రోబాల్‌లో ద్వితీయ స్థానంలో నిలిచింది. డి.గౌరీదేవి (చింతలపేట), ఎం.భవానీ (గరికివలస), బి.రమణమ్మ (పాలవలస), ఎం.మణి (వల్లాపురం) రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాలవలస పీడీ కుసుమకుమారి తెలిపారు. ఎంఈవోలు భానుప్రకాష్, శ్రీనివాసరావు అభినందించారు.

తెదేపాలో 20 కుటుంబాల చేరిక

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: దత్తిరాజేరు మండలం షికారుగంజి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు తెదేపా మండల కన్వీనరు చప్ప చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం తెదేపాలో చేరాయి. పార్టీ బలోపేతానికి గ్రామంలోని కార్యకర్తలందరూ కృషి చేయాలని ఆయన సూచించారు. మండల ప్రధాన కార్యదర్శి చెల్లూరి సత్యారావు, మాజీ కన్వీనరు బోడసింగి సత్యంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు చేయాలి

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి

గజపతినగరం, న్యూస్‌టుడే: యాజమాన్య పద్ధతులను తెలియజేస్తూ.. పంటలన్నింటినీ ఈ-పంట యాప్‌లో నమోదు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి వి.టి.రామారావు ఆదేశించారు. గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, మెంటాడ మండలాలకు చెందిన వీఏఏలతో మంగళవారం గజపతినగరంలో సమావేశం నిర్వహించారు. మినుము, పెసర పంటల పరిస్థితిపై రైతులకు అవగాహన కల్పించి, అధిక దిగుబడులు సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏడీఏ నిర్మలజ్యోతి, వ్యవసాయాధికారులు గోవిందమ్మ, కిరణ్‌కుమార్ నాయుడు, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన.. బొబ్బిలి గ్రామీణం: బొబ్బిలి మండలం కృష్ణాపురంలో ఏవో శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అపరాల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. సాగు పెంచాలని సూచించారు. జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పట్టణంలోని సారథి రహదారిలో కోనేరు పార్కు వద్ద మంగళవారం గుర్తుతెలియని వ్యక్తి ఆయాసంతో బాధపడుతూ అపస్మారక స్థితికి చేరడంతో స్థానికులు గమనించారు. 108లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి, అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. స్థానికంగా భిక్షాటన చేస్తూ ఉండేవాడని స్థానికులు చెప్పినట్లు పోలీసులు పేర్కొన్నారు.

పెన్సింగ్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

రాజాం గ్రామీణం, న్యూస్‌టుడే: రాజాం మండలం పొగిరి ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి గౌతమ్ రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు త్రినాథరావు, సంతోషిమాత మంగళవారం తెలిపారు. ఇటీవల శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్రస్థాయి పెన్సింగ్ పోటీల్లో జిల్లాస్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: దత్తిరాజేరు మండలం కోమటిపల్లి విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ ఆదిత్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

డీలర్లు సక్రమంగా పనిచేయాలి

బొండపల్లి, న్యూస్‌టుడే: రేషన్ డీలర్లు సక్రమంగా పనిచేయాలని, లేదంటే విధుల నుంచి తప్పుకోవాలని గజపతినగరం సీఎస్ డీటీ కె.తిరుపతిరావు అన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం డీలర్లతో సమావేశం నిర్వహించారు. ప్రతినెలా జరుగుతున్న సమావేశాలకు హాజరుకాని డీలర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారు.

వేగనియంత్రికలు ఏర్పాటు చేయాలని వినతి

గజపతినగరం, న్యూస్‌టుడే: గజపతినగరం బైపాస్ రహదారి కూడలి వద్ద ప్రమాదాలు జరిగే అవకాశముందని, వేగనియంత్రికలు ఏర్పాటుచేయాలని భాజపా మండలాధ్యక్షుడు భాస్కరరావు కోరారు. మంగళవారం ఎస్సై కిరణ్‌కుమార్ నాయుడుకు వినతి పత్రం అందజేశారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎస్సై తెలిపారు.

అధునాతన పద్ధతితో మేలు

గజపతినగరం, న్యూస్‌టుడే: అధునాతన పద్ధతుల్లో సాగు చేస్తే వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించవచ్చని మాజీ ఎంపీపీ, మండల తెదేపా అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి అన్నారు. మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం జరిగింది. రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించి, సత్కరించారు. కళాశాల ప్రధానాచార్యుడు సత్యనారాయణ, వృక్షశాస్త్ర విభాగాధిపతి మాధవరావు, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణాలకు పెద్దపీట

రేగిడి, న్యూస్‌టుడే: తితిదే ఆధ్వర్యంలో శ్రీవాణీ ట్రస్ట్ గ్రామాల్లోని ఆలయాల నిర్మాణాలకు పెద్దపీట వేస్తోందని జిల్లా తితిదే ప్రోగ్రాం అధికారి జె.శ్యాంసుందర్ అన్నారు. మంగళవారం సంకిలిలో నిర్మాణంలో ఉన్న రామాలయాన్ని పరిశీలించారు. కమిటీ సభ్యులు నివేదిక అందించారు. ఇంతవరకు జిల్లాలోని 30 ఆలయాలకు ఆర్థిక సాయం కోసం ప్రతిపాదనలు పంపినట్లు ఆయన వివరించారు. విగ్రహాలు, మైక్‌సెట్, ఇతర సామగ్రి ట్రస్ట్ ద్వారా అందజేయనున్నట్లు తెలిపారు. తితిదే సహాయకుడు ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు తవిటినాయుడు, వెంకటేష్ పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి అవంతీస్ సెయింట్ థెరెసా ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రెవరన్ సువార్త రాజు పాల్గొన్నారు. క్రీస్తు సందేశాన్ని విద్యార్థులకు ఉపదేశించారు. కొవ్వొత్తులు వెలిగించి, ప్రార్థనలు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ జె.బాలభాస్కరరావు, ఉప ప్రిన్సిపల్ వెంకటరమణ, ఏవో అనిల్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సేవా గుణం అవసరం

ర్యాలీలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు

బాడంగి, న్యూస్‌టుడే: విద్యార్థులకు సేవా గుణం ముఖ్యమని ఎంఈవో లక్ష్మణ దొర అన్నారు. మంగళవారం బాడంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పూడివలసలో సేవా శిబిరం ఏర్పాటు చేశారు. పరిసరాలను శుభ్రం చేశారు. ఈనెల 29 వరకు పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ పీవో సూర్యనారాయణ, ఉపాధ్యాయులు బోగి లక్ష్మి, గంటా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అలజంగి పంచాయతీలో జల్‌జీవన్ మిషన్‌లో ఇంటింటి కుళాయిలు వేయకుండానే అక్రమాలకు పాల్పడి, రూ.లక్షలు తినేసినట్లు కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఢిల్లీశ్వరరావుకు సర్పంచి భద్రమ్మ, భర్త బుజ్జి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అన్యాయంగా తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాపోయారు. చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో నిధులు మంజూరైనా టెండర్లు జరగకపోవడంతో పనులు రద్దు చేశారని డీఈ అన్నారు. పంచాయతీ కార్యదర్శి రఘునాథరావు ఉన్నారు.

రక్షణ కల్పించాలి

గరివిడి, న్యూస్‌టుడే: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ విశ్వ హిందూ పరిషత్తు, భాజపా కలిసి మంగళవారం గరివిడిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండు చేశారు. గీతా ప్రకాష్ స్వామి, వీహెచ్‌పీ ధర్మ రక్షక్ కె.శంకరరావు, భాజపా నేతలు ఎం.శ్రీనివాసరావు, ఎస్.దుర్గాప్రసాద్, త్రినాథ్, జనసేన నాయకుడు వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గరివిడిలో కొవ్వొత్తుల ర్యాలీ

బదిలీ ఉపాధ్యాయుడికి సత్కారం

వంగర, న్యూస్‌టుడే: కొప్పర ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేసి ఇటీవల బదిలీపై వీరఘట్టం మండలం వెళ్లిన ఉపాధ్యాయుడు ఉదయాన శ్రీనివాసరావును కొప్పరలో మంగళవారం ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. శ్రీనివాసరావు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం పి.పోలినాయుడు, యు.ప్రమోద్ తదితరులు ఉన్నారు.

సురక్షిత తాగునీరుతోనే ఆరోగ్యం.. గంట్యాడ గ్రామీణం: సురక్షిత తాగునీటితో వ్యాధుల బారిన పడకుండా ఉంటామని మహాత్మా జ్యోతిబా పులే గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయిని రమణమ్మ అన్నారు. నరవ గ్రామంలోని సంక్షేమ పాఠశాలలో ఏర్పాటుచేసిన శుద్ధజల ప్లాంట్‌ను పాఠశాల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. తాగునీటి సమస్యలు దూరమవుతాయని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

నీటి వనరులపై నిర్లక్ష్యం తగునా?

ఉద్యానాలుగా మారిస్తే ఉపయోగకరం

న్యూస్‌టుడే– రాజాం

రాజాం పట్టణం శరవేగంగా విస్తరిస్తోంది. జనాభా ఏటికేడు పెరుగుతోంది. మౌలిక వసతుల కల్పనలో మాత్రం తీసికట్టుగా ఉంటోంది. ఉన్న వనరులను అభివృద్ధి చేస్తే ఉపయోగకరంగా ఉంటుందని తెలిసినా.. ఆ దిశగా అడుగులు పడటంలేదు. పంచాయతీల నుంచి పట్టణ రూపు సంతరించుకుని 20 ఏళ్లయినా అందరికీ ఉపయోగపడేలా ఒక్క ఉద్యానవనమూ తీర్చిదిద్దలేదు. పట్టణంలో చాలా కోనేర్లు ఉన్నాయి. వాటినీ పట్టించుకోవడంలేదు.

మురుగు కూపాలుగా కనిపిస్తున్నాయ్..

డోలపేటలోని కోనేరు దశాబ్దాలుగా నిరుపయోగంగా ఉంది. పూర్వం దీన్ని మంచినీటి కోసం తవ్వారు. కాలక్రమంలో చెరువు చుట్టూ ఉన్న గట్టు ఇళ్లుగా మారిపోయింది. మధ్యలో కోనేరు చిక్కిపోతోంది. నీరు బయటకు పోయే మార్గం లేకపోవడంతో దుర్గంధం రాజ్యమేలుతోంది. దీన్ని ఉద్యానంగా మార్చేందుకు అప్పట్లో ప్రతిపాదనలు చేశారు. తరువాత మరిచిపోయారు. ❖ మేదరవీధి కోనేరు పట్టణం నడిబొడ్డులో ఉంది. దీని చుట్టూ నివాసాలు ఏర్పాటయ్యాయి. నీళ్ల రంగు మారి మురుగు కూపంలా కనిపిస్తోంది. రాజాం- రణస్థలం రహదారిని దాదాపు రూ.40 కోట్లతో అప్పట్లో విస్తరించారు. చినచెరువు గట్టుపై ఇళ్ల నిర్మాణాలు తొలగించాల్సి రావడంతో అక్కడ పనులు చేపట్టలేదు. ఇరుకుగా రహదారి మిగిలిపోయింది.

అధ్వానంగా మేదరవీధి కోనేరు

నిరుపయోగంగా...

మెంటిపేట వద్ద కోనేరు నిరుపయోగంగా ఉంది. చీపురుపల్లి- రాజాం ప్రధాన రహదారి నుంచి అమ్మవారి కాలనీ మీదుగా రాజాం-బొబ్బిలి రహదారికి చేరేందుకు కోనేరు గట్టుపై ఏర్పాటు చేసిన రోడ్డు కీలకం. దీన్ని ఉద్యానంగా మార్చితే ఈ ప్రాంతానికి మరింత శోభ సంతరించుకుంటుంది. ప్రజలకు దుర్గంధం బాధ తప్పుతుంది. ❖ ఎర్రచెరువును రూ.1.05 కోట్లతో ఉద్యానంగా తీర్చిదిద్దే పనులు చేపట్టారు. అర్ధాంతరంగా నిలిపేశారు. చుట్టూ పనికిరాని మొక్కలు పెరిగిపోయాయి. పోలీసుస్టేషన్ రహదారిలో పిల్లల పార్కును మరింత తీర్చిదిద్దితే కొంత ప్రయోజనం ఉంటుంది. కొత్తవలస, గోపాలపురం, సారథిల్లో ఉద్యానవనాలు ఏర్పాటు చేయాలని అక్కడి వారు కోరుతున్నారు.

ప్రతిపాదనలు తయారుచేస్తాం..

రాజాం పట్టణంలో కోనేరుల అభివృద్ధికి ప్రతిపాదనలు తయారుచేస్తాం. ఎమ్మెల్యే సహకారంతో ప్రత్యేక నిధుల కోసం ప్రయత్నిస్తాం. కోనేరులు లోతట్టుగా ఉండడంతో వాటిలో నీరు బయటకు పోయే మార్గాలు లేక దుర్గంధంగా మారుతున్నాయి. వీటిపై ప్రత్యేకంగా దృష్టి పెడతాం.

– ఆకురాతి రామచంద్రరావు, కమిషనర్



(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

ఉత్సాహంగా పాల్గొని.. విజేతలుగా నిలిచి

విజయనగరంలోని రింగు రోడ్డు ఫోర్ట్‌సిటీ పాఠశాలలో మంగళవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 7,8,9,10 చదువుతున్న విద్యార్థులు క్విజ్ పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించారు. ఎ.ప్రసీధ(ఎనిమిదో తరగతి), ఎల్.గుణవాత్సల్య(తొమ్మిదో తరగతి), ఆర్.తేజశ్రీ (ఎనిమిదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. డైరెక్టర్ టి.మధు, ప్రిన్సిపల్ డా.రొయినాఖాన్, ఉపాధ్యాయుడు జి.సుబ్రహ్మణ్యం, విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. - న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

ఉపన్యాసాన్ని.. ఆసక్తితో తిలకించి

ఉపన్యాసం వింటున్న జేఎన్‌టీయూ వీసీ, ఇతర, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైజర్ కోర్సులో చేరిన విద్యార్థులతో దూరదృశ్య సమావేశంలో ఉపన్యసించారు. ఈ సందర్భంగా వ్యాలీ ప్రాముఖ్యత, సాంకేతికత, భవిష్యత్తు అవకాశాలు, వాటి వినియోగంపై సీఎం ప్రసంగించారు. వీటిని జేఎన్‌టీయూ వీసీ వి.వి.సుబ్బారావు, రిజిస్ట్రార్ జి.జయసుమ, డైరెక్టర్లు, ప్రధానాచార్యులు ఆర్.రాజేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు వీక్షించారు. ఆధునిక సాంకేతిక విద్య ద్వారా విద్యార్థులను శక్తిమంతం చేయడంలో ప్రభుత్వ కృషిలో జేఎన్‌టీయూ జీవీ భాగస్వామ్యం కాబోతుందని ఉపకులపతి సుబ్బారావు పేర్కొన్నారు.

తైక్వాండోలో కానిస్టేబుల్ ప్రతిభ

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: గత నెలలో హైదరాబాద్‌లో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్-2025 పోటీలో విజయనగరం ట్రాఫిక్ కానిస్టేబుల్ బీహెచ్‌ఎన్ మూర్తి ప్రతిభ చాటి కాంస్య పతకం సాధించారు. మంగళవారం ఎస్పీ ఏఆర్.దామోదర్ తన కార్యాలయంలో ఆయనను అభినందించారు. ట్రాఫిక్ సీఐ సూరినాయుడు, ఎస్బీ సీఐ లీలారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడానైపుణ్యాలు అవసరం

క్రీడాజ్యోతి వెలిగిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయనగరం కోరుకొండ ది వైజాగ్ ఇంటర్నేషనల్ స్కూల్లో మంగళవారం టీపీఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పాఠశాల ఛైర్మన్ కె.సీతయ్య, డైరెక్టర్లు వి.వీరాస్వామి, కె.విజయలక్ష్మి, ప్రిన్సిపల్ బి.లక్ష్మణమూర్తి, సన్యాసిరావు క్రీడాజ్యోతి వెలిగించి పోటీలు ప్రారంభించారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు చాలా అవసరమని వారు చెప్పారు.

మతిస్థిమితం లేక మహిళ మృతి

అయ్యన్నపేట: మతిస్థిమితం లేక మహిళ మృతి చెందిన ఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. రెండో పట్టణ ఎస్సై కనకరాజు వివరాల ప్రకారం.. దువ్వి సునీత(31) దాసన్నపేట, గొల్లవీధిలో తన తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. మతిస్థిమితం బాగోలేకపోవడంతో మంగళవారం తెల్లవారుజాము మూడు గంటలకు ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. అయ్యకోనేరులో ఆమె మృతదేహం స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు తెలిపారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

ఈవీఎం గోదాం తనిఖీ

నెల్లిమర, న్యూస్‌టుడే: నెల్లిమర్లలోని ఈవీఎం గోదాంను కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. గదులను, ఈవీఎం పెట్టెలు, దస్త్రాలు పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్షించారు. డీఆర్వో ఇ.మురళీ, ఆర్డీవో డి.కీర్తి, తహసీల్దార్ కె.శ్రీకాంత్ పి.లక్ష్మీవరప్రసాదరావు, ఎస్.రామారావు, ఆర్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

త్రోబాల్ పోటీల్లో ఉపాధ్యాయుల సత్తా

నెల్లిమర్ల, గుర్ల, న్యూస్‌టుడే: సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి త్రోబాల్ పోటీల్లో గుర్ల మండలం ఉపాధ్యాయులు సత్తా చాటారు. విజయనగరం జట్టు ప్రథమస్థానం సాధించగా, వీరు ద్వితీయ స్థానంలో నిలిచారు. ఉత్కంఠతో సాగిన ఈ మ్యాచ్‌లో అయిదు పాయింట్ల తేడాతో గుర్ల జట్టు పరాజయం పాలైంది. ఉపాధ్యాయులు డి.గౌరీదేవి, ఎం.భవానీ, బి.రమణమ్మ, ఎం.రమణమ్మ, ఎం.మణి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని ఎంఈవో ప్రశంసించారు.

సేంద్రియ సాగుపై దృష్టిసారించాలి

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: రైతులంతా సేంద్రియ వ్యవసాయంపై దృష్టిసారించాలని జిల్లా వనరుల కేంద్రం సమన్వయకర్త కె.భారతి, ఏరువాక కేంద్రం సమన్వయకర్త లక్ష్మణరావు సూచించారు. మంగళవారం అలుగోలులో రైతులకు పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణ నిర్వహించారు. అనంతరం గుర్తింపు కార్డులు అందజేశారు. వ్యవసాయాధికారిణి పి.కమల, ఏవో పి.శ్రీలక్ష్మి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Vizianagaram Branch-II, Vizianagaram,** I issue the following notice to general public. My client intends to grant loan to **SMT. UPPALAPATI ROJA** W/o UVJR Raju D/o K Tirupathi Raju by keeping the below mentioned schedule property of **SMT. KAKARLAPUDI VIJAYA LAKSHMI** W/o K Thirupathi Raju as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Vizianagaram District, Nellimarla Mandalam, Nellimarla Sub-District, Nellimarla Nagar Panchayat and village accounts Khata No.5012, S. No.330-2D3-1-A2 out of an extent of Ac.2.00 cents an extent of Ac.1.50 cents of land is bounded by: **EAST :** Remaining land of donors; **SOUTH:** Bullock cart way; **WEST :** Bullock cart way; **NORTH:** Dry land of Uppalapati Appala Narasimha Raju.

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu bazar, Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam **Mobile No.9885166648**
Dt.23.12.2025 **Mail: sreenivaskoduri@gmail.com**

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED GAJUWAKA Branch, Gajuwaka, Visakhapatnam,** I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. CHELLURI KIRAN KUMAR** S/o Ch Venkat Rao by keeping the below mentioned schedule property of **Mr. AYANAPARTHI SATYANARAYANA** S/o A Appa Rao as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

All that site measuring an extent of 90 Sq. yards or 75.262 Sq. meters bearing **Plot no.706** in LUCKIE TOWNSHIP approved by VUDA vide LP No.147/2016 (This revises LP No.53/2016) covered by S. No.4-20 of Ganivada Revenue Village and Gedelavanipalem Gram panchayat, Lokkavarapukota Mandalam, Kothavalasa Sub-District, Vizianagaram District is measured and bounded by:
Measurements:**East to West on Northern side:** 45 feet or 13.716 meters; **East to West on Southern side** : 45 feet or 13.716 meters ; **North to South on Eastern side** : 18 feet or 5.486 meters; **North to South on Western side :** 18 feet or 5.486 meters
Bounded by: **EAST:** Plot No.712 site; **SOUTH :** Plot No.705 site; **WEST:** 24 feet layout road; **NORTH :** Plot No.707 site

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar, Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam **Cell No.9885166648**
Dt.23.12.2025 **Mail: sreenivaskoduri@gmail.com**

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Madhurawada Branch, Visakhapatnam,** I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. PATTIGILLI HARI KRISHNA** S/o P Ram Babu by keeping the below mentioned schedule property of **M/s. SRI VIJAYA LAKSHMI METAL INDUSTRIES** a proprietary concern represented by its proprietor **Mr. PATTIGILLI HARI KRISHNA** S/o P Ram Babu as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY

Vizianagaram District, Vizianagaram Sub-District, Vizianagaram Municipal Corporation area, Vantitadi Agraharam, Industrial area, Western side of Industrial Estate Layout, covered by S. No.109/2C, Plot No.6E, site measuring East to West 155 feet or 47.24 meters and North to South 53 feet or 16.15 meters totaling 913 sq. yards or 763.268 Sq. meters together with Cement Sheet shed measuring 38 ¾ X 78 =3022.5 SFT another Cement sheet shed measuring 38 X 58 = 2204 SFT is bounded by: **EAST:**40 feet wide road; **SOUTH:** Compound wall of Aruna Jute Mill; **WEST:** Plot No.E-4 site; **NORTH:** Plot no.F-5 site

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam **Mobile No.9885166648**
Dt.22.12.2025. **Mail: sreenivaskoduri@gmail.com**

చెరువులుండేవని చెప్పుకోవాల్సిందేనా?

శృంగవరపుకోట, న్యూస్‌టుడే

ఆక్రమణ తర్వాత కిత్తమాను చెరువు పరిస్థితి

ఎస్.కోట మండలంలో ఒకప్పుడు ఇక్కడో చెరువుండేది అని భావి తరాలకు చెప్పుకొనే పరిస్థితి దాపురిస్తోంది. పర్యవేక్షణ లేక అక్రమార్కులు సాగునీటి వనరులు చెరబడుతున్నారు. కిల్తంపాలెం పంచాయతీలో పరిస్థితి మరీ దారుణం. రికార్డుల్లో తప్ప క్షేత్రస్థాయిలో ఒక్కటీ కనిపించడం లేదు. దీనివల్ల భవిష్యత్తు తరాలకు భూగర్భ జలాలు అందవు. ఇక్కడి సాగునీటి వనరుల ఆక్రమణలపై ఇటీవల ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే లలితకుమారికి ఫోకస్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు కె.గౌరి నాయుడు, భవానీనగర్‌కు చెందిన కె.నర్సింగరావు ఫిర్యాదు చేశారు.

ఇదీ పరిస్థితి..

★ పంచాయతీ శివారు అడ్డతీగ గ్రామానికి వెళ్లే దారిలో జిందాల్ గోడ పక్కన మూడెకరాల విస్తీర్ణంలో కిత్తమాను బంద ఉంది. దీన్ని ఓ వ్యక్తి ఆక్రమించుకుని భవనం నిర్మించేశాడు. చుట్టూ మొక్కలు వేశాడు. దీనిపై గతంలో 'ఈనాడు'లో కథనం వెలువడడంతో రెవెన్యూ అధికారులు పరిశీలించినా చర్యలు తీసుకోలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ★ భర్తాపురం సమీపం సర్వే నంబర్ 22-1లో మూడెకరాల విస్తీర్ణంలో ఉన్న ఎర్రబందను చదును చేసి పంటలు పండించుకుంటున్నారు. చెరువు ఆనవాళ్లు లేకుండా చేసేశారు. మదుములు, చప్టా పూడ్చేసి గట్టును రోడ్డుగా మార్చేశారు. 'ఈనాడు'లో వార్తలు రావడంతో హెచ్చరిక బోర్డులు పెట్టి చేతులు దులిపేసుకున్నారు. ★ దొర్లపాలెంలో సర్వే నంబర్ 107లో 6.15ఎకరాల అల్లవాని చెరువును చెరబట్టారు. ఏళ్ల క్రితమే ఇది ఇళ్ల నిర్మాణం, తోటలు, పొలాలుగా మారిపోయింది. ★ కాపు సోంపురంలోని బొడ్డువారి చెరువు, భర్తాపురం సమీపంలో కూర్మయ్య చెరువు, రాయవానిపాలెం పిల్లివాని చెరువు, గోరీపురం వద్ద కొక్కిరి చెరువు, అంబాడాసుపాలెం సమీపంలో పొట్టిబంద, బొర్లండి వాని చెరువు, మొగలాయి బంద (మంగళి బంద), అమర్లబంద, అమ్మ చెరువులు ఆక్రమణ చెరలో కొట్టుమిట్టాడుతున్నాయి.

రికార్డుల్లో ఉన్నా క్షేత్రంలో మాయం

ఆక్రమిస్తున్నా కానరాని చర్యలు

సర్వే చేస్తాం..

చెరువుల ఆక్రమణపై వచ్చిన ఫిర్యాదుల మేరకు పరిశీలించి సర్వే చేస్తాం. మండల సర్వేయరు, వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి రికార్డులతో హాజరు కావాలని ఆదేశించాం. అనంతరం ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం.

- డి.శ్రీనివాసరావు, తహసీల్దార్, శృంగవరపుకోట.

విద్యాప్రగతికి దోహదం

అసెంబ్లీలో కూర్చున్న స్పీకరు, మంత్రులు, ఎమ్మెల్యేలు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ఎల్.కోట ఆదర్శ పాఠశాలలో పాఠ్యాంశంలో భాగంగా మంగళవారం మాక్ అసెంబ్లీ నిర్వహించారు. విద్యార్థులు స్పీకరు, మంత్రులు, ఎమ్మెల్యే పాత్రలు పోషించి ఆకట్టుకున్నారు. ఇది వారి విద్యాప్రగతికి దోహదపడుతుందని ఉపాధ్యాయులు అన్నారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఖోఖో పోటీలకు జిల్లా జట్టు పయనం

బాబామెట్ట, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా గుడివాడలో 24 నుంచి ప్రారంభం కానున్న రాష్ట్రస్థాయి సీనియర్స్ స్త్రీ, పురుషుల ఖోఖో పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టు పయనమైనట్లు ఖోఖో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కమలనాభరావు, గోపాల్ మంగళవారం తెలిపారు. పురుషుల జట్టుకు వజ్రపు శ్రీను, స్త్రీల జట్టుకు సత్య కళాశాలలు సౌజన్యంతో క్రీడా దుస్తులను అందజేశారు.

వాకర్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా తిరుపతిరావు

కంటోన్మెంట్: వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 102 డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా ఆరికతోట తిరుపతిరావు నియమితులయ్యారు. ఈ మేరకు విశాఖలో ఆదివారం జరిగిన వాకర్స్ ఇంటర్నేషనల్ 34వ వార్షిక సమావేశంలో తిరుపతిరావు పేరును 2026 ఏడాదికి గవర్నర్‌గా ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు ఎం.ప్రభావతి అధికారికంగా ప్రకటించారు.

పదో తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: రానున్న పదో తరగతి వార్షిక పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని డీఈవో మాణిక్యంనాయుడు సూచించారు. మంగళవారం మొయిద ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. దస్త్రాలను పరిశీలించారు. డీఈవో మాట్లాడుతూ వంద రోజుల ప్రణాళికను ఎలా అమలు చేస్తున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక తరగతులను కచ్చితంగా నిర్వహించాలన్నారు. ప్రధానోపాధ్యాయురాలు బేతా మహాలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో మాణిక్యంనాయుడు

ఐసీడీఎస్ సేవలు కీలకం

చరవాణులు అందజేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తదితరులు

లక్కవరపుకోట, జామి, న్యూస్‌టుడే: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పని చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తల సేవలు కీలకమని ఎమ్మెల్యే లలితకుమారి, ఎమ్మెల్సీ ఇ.రఘురాజు అన్నారు. మంగళవారం ఎల్.కోటలో 5జీ స్మార్ట్‌ఫోన్ల పంపిణీ, ఉద్యోగోన్నతి పొందిన కార్యకర్తలకు నియామక పత్రాలు అందజేశారు. బాల్య వివాహాల నివారణకు సంబంధించి గోడప్రతులు ఆవిష్కరించారు. ఎంపీపీ జి.శ్రీనివాసరావు, ప్రాజెక్టు అధికారిణి ఉమాదేవి, అదనపు ప్రాజెక్టు అధికారిణి లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు ముందుకురావాలి

మాట్లాడుతున్న ఏడీ రామకృష్ణ

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: యువత, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పరిశ్రమల స్థాపనకు ముందుకురావాలని పరిశ్రమల శాఖ ఏడీ బి.రామకృష్ణ కోరారు. మంగళవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. మీరు స్థాపించే చిన్న, మధ్యతరహా, భారీ పరిశ్రమల ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రాయితీలు అందిస్తామన్నారు. పరిశ్రమల ప్రోత్సాహక అధికారి శశికళ వ్యాపార సంస్థలు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ చేసుకుంటే కలిగే లాభాలు వివరించారు.

పనుల పరిశీలన

విజయనగరం పట్టణం: నగరంలో వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను కమిషనర్ పి.నల్లనయ్య పరిశీలించారు. నాణ్యతాలోపాన్ని సహించబోమన్నారు. ఈఈ ప్రసాద్, డీఈఈ శ్రీనివాసరావు, ఏఈలు పాల్గొన్నారు.

మర్యాదపూర్వక కలయిక

అయ్యన్నపేట: విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఎస్పీ ఏఆర్.దామోదర్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులదేనని చెప్పారు.

డిజిటల్ మోసాలపై అప్రమత్తం కండి

ఉడాకాలనీ: డిజిటల్ మోసాలపై బాధ్యత గల వినియోగదారునిగా విద్యార్థులు వ్యవహరించాలని పౌరవేదిక జిల్లా అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చైతన్య సదస్సు నిర్వహించారు. ముందుగా స్వర్గీయ పీవీ నర్సింహారావు చిత్రపటానికి నివాళులర్పించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రభాకరరావు, రామచంద్రరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయ సేవా కమిటీ నియామకం

జామి, న్యూస్‌టుడే: జామి యల్లారమ్మ ఆలయ సేవా కమిటీని నియమించినట్లు ఎమ్మెల్యే లలితకుమారి తెలిపారు. అధ్యక్షుడిగా ఎ.ఎర్నిబాబు, సభ్యులుగా సీహెచ్ అర్జున, కె.రంజిత్ దాసరి శ్రీను, జి.సూర్యనారాయణ, బి.రవి, సీహెచ్ అప్పన్న, వి.వెంకటసత్యనారాయణ, జె.లక్ష్మి, కె.నాగరాజు నియామకమయ్యారని తెలిపారు.

వైభవంగా లక్ష తులసి పూజ

జామి, న్యూస్‌టుడే: భీమసింగి సహకార చక్కెర కర్మాగార పరిధిలోని కుమరాం కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం లక్ష తులసిపూజ నిర్వహించారు. కర్మాగార ఎండీ వేమలి సన్యాసినాయుడు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీలు ఏర్పాటు చేయండి

శృంగవరపుకోట: మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల్లో రెడ్‌క్రాస్ సొసైటీలు ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వులు తప్పనిసరిగా అమలు చేయాలని ఆ సంస్థ ఛైర్మన్ డాక్టరు పి.వరలక్ష్మి అన్నారు. దీనిపై ఎంఈవో నర్సింగరావుకు సర్క్యులర్ అందజేశారు.

సహకారం అందించేందుకు సిద్ధం

నెల్లిమర్ల: రైతులకు సహకారం అందించేందుకు సెంచూరియన్ విశ్వవిద్యాలయం సిద్ధంగా ఉందని బ్రెడ్స్ సీఈవో రామకృష్ణరాజు అన్నారు. జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం వర్సిటీలో కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రబంధకుడు ఆనందరావు, డీన్ డీజేఎంఎస్ ఎన్.వేద, ప్రొఫెసర్ పుష్పలత పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఉడాకాలనీ: సమస్యలు పరిష్కరించాలని 104 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ.రామరాజు, డి.జగన్‌మోహన్ కోరారు. మంగళవారం కలెక్టరేట్ వద్ద సంబంధిత ఉద్యోగులు మాస్ లీవ్ పెట్టి శిబిరంలో నిరసన తెలియజేశారు. జ్యోతి, శ్రీనివాస్, ఆర్.ఎస్.నాయుడు, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలు

విజయనగరం పట్టణం: మాజీ డిప్యూటీ స్పీకరు కోలగట్ల వీరభద్రస్వామి నివాసంలో వైకాపా క్రైస్తవ మైనార్టీ క్రిస్టియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు మంగళవారం నిర్వహించారు. కోలగట్ల మాట్లాడుతూ జీసస్ బోధనలు అనుసరణీయమైనవన్నారు. డిప్యూటీ మేయరు శ్రావణి, ఈశ్వర్‌కౌశిక్ పాల్గొన్నారు. ★ కొత్తవలస: గొల్లలపాలెం కొండదాబాలు వ్యాకులమాత పుణ్యక్షేత్రంలో విచారణకర్త డా.గొంగాడ రాజు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే లలితకుమారి పాల్గొన్నారు.

బాధ్యతాయుతమైన సేవలు అవసరం

సదస్సు ప్రారంభిస్తున్న ఉప కులపతి శ్రీనివాసన్

విద్యావిభాగం, న్యూస్‌టుడే: పరిపాలనలో నిబంధనలు, పారదర్శకత, క్రమశిక్షణ ముఖ్యమని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఉప కులపతి టి.శ్రీనివాసన్ పేర్కొన్నారు. కార్యాలయ విధానాలు, ప్రవర్తనా నియమావళిపై మంగళవారం బోధన, బోధనేతర సిబ్బందికి నిర్వహించిన కార్యశాలలను ప్రారంభించారు. ఐఐఎస్ఈఆర్ బ్రహ్మపుర రిజిస్ట్రార్ ప్రదీప్‌కుమార్ రే మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగులు బాధ్యతాయుత సేవలు అందించాలన్నారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ జితేంద్ర మోహన్ మిశ్ర, ఆర్థిక అధికారి ప్రతాప్ కేసరిదాస్, డీన్ శరత్‌చంద్రబాబు, సుప్రియదాస్, విభాగాధిపతులు, పరిపాలనా సిబ్బంది పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Kothavalasa Branch, Vizianagaram District,** I issue the following notice to general public. My client intends to grant loan to **SMT. NAGIREDDY KOTA LAKSHMI** W/o N Srinivasa Rao by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY

Vizianagaram District, Srungavarapukota Sub-District, Srungavarapukota Mandalam, Kottam Gram panchayat and village accounts consisting of five items are bounded by:
Item no.01: S. No.425-10 an extent of Ac.0.30 cents or 0.121 hectors of dry land is bounded by:
EAST: Dry land of Dasari Narayanamma; **SOUTH:**Dry land of Bodaballa Satyam and Kota Rao; **WEST:** Dry land of Nanduri Anandcharyulu; **NORTH:**Dry land of Gurajapu Simhadri
Item No.02: S. No.425-8 an extent of Ac.0.19 cents or 0.076 hectors of dry land is bounded by:
EAST: Dry land of Bodaballa Kota Rao; **SOUTH:**Dry land of Juttada Krishna and Lakshmana; **WEST:** Dry land of Nanduri Anandcharyulu; **NORTH:**Dry land of Bodaballa Vishnu
Item no.03: S. No.425-7 an extent of Ac.0.15 cents or 0.121 hectors of dry land is bounded by:
EAST: Dry land of Nunnagoppala Venkata Swamy; **SOUTH:** Dry land of Juttada Krishna and Lakshmana; **WEST:** Dry land of Nanduri Anandcharyulu ; **NORTH:** Dry land of Bodaballa Kota Rao
Item No.04: S. No.425-11 an extent of Ac.0.32 cents or 0.129 hectors of dry land is bounded by:
EAST: Dry land of Juttada Mutyala Naidu; **SOUTH:** Dry land of Bodaballa Vishnu; **WEST:** Dry land of Padala Adi Lakshmi; **North:** Dry land of Bandaru Suryanarayana
Item No.05: S. No.425-9A1 an extent of Ac.0.26.5 cents or 0.109 hectors of dry land is bounded by:
EAST: Dry land of Bodaballa Gangamma; **SOUTH:** Dry land of Padala Adi Lakshmi ; **WEST:** Dry land of Padala Adi Lakshmi **NORTH:** Dry land of Padala Adi Lakshmi
Item Nos. 1 to 5 totaling Ac.1.22.5 cents converted for non-agriculture purpose an extent of 5953 Sq. yards 4977.46 Sq. meters of land with following present boundaries is measured and bounded by:
EAST: 30 feet road - 250 feet; **SOUTH:** Others property - 214 feet; **WEST:** 30 feet road-250 feet; **NORTH:** Property of Bodaballa Kota Rao-214 feet

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam **Mobile No.9885166648**
Dt.23.12.2025. **Mail: sreenivaskoduri@gmail.com**

సమస్యల స్వాగతం.. రోగాలు ఖాయం

పెద్దచెరువు అదనపు నీటి పారుదల కాలువ దుస్థితి

నగరంలోని 31వ డివిజన్ పరిధిలోని భగవాన్ నగర, నటరాజ్ కాలనీ, షిర్డీసాయి కాలనీ, సింహాద్రినగర్, వినాయకనగర్, సంపత్ వినాయకనగర్, నాయుడు కాలనీలో సమస్యలు తిష్ఠ వేశాయి. ★ భగవాన్‌నగర్‌లో ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైంది. పార్కు స్థలం కనుమరుగైందనే ఆరోపణలు ఉన్నాయి. ★ పెద్దచెరువు అదనపు నీటి పారుదల కాలువ మురుగుమయమైంది. చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. ★ భగవాన్‌నగర్, వినాయకనగర్, నాయుడు కాలనీ, సింహాద్రినగర్‌లలో పురాతన డ్రైనేజీ వ్యవస్థే ఉంది. ఆధునికీకరణకు నోచుకోలేదు. రహదారులు నిర్మించాల్సి ఉంది. ★ నటరాజ్‌కాలనీ, షిర్డిసాయినగర్‌లలో పార్కు స్థలాలకు ప్రహరీలు లేవు. ★ నాయుడు కాలనీ నుంచి వినాయకనగర్ మీదుగా వేగ నియంత్రికలు వేయాలని స్థానికులు కోరుతున్నారు. ★ ఖాళీ స్థలాల్లో చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయి. ★ డివిజన్ పరిధిలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని కమిషనర్ పి.నల్లనయ్య తెలిపారు. - న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

రక్షణ కరవు.. దీపాలు వెలగవు..!

కాళీఘాట్ కాలనీలో ప్రమాదకరంగా నియంత్రిక

నగరంలోని 42వ డివిజన్‌లోని కాళీఘాట్ కాలనీ, దండు మారమ్మ కాలనీ, కామాక్షినగర్‌లో రహదారులు, తాగునీరు, కాలువల సమస్యలు ఉన్నాయి. ★ సచివాలయం వెనక, సన్‌షైన్ స్కూల్ దారిలోని పార్కు అభివృద్ధి చేయాల్సి ఉంది. ★ కాళీఘాట్ కాలనీ, కామాక్షినగర్‌లో తాగునీటి పైపులైన్లు లేవు. దూరంగా ఉన్న పబ్లిక్ కుళాయిల నుంచి నీరు తెచ్చుకుంటున్నారు. ★ దండుమారమ్మ రెసిడెన్సీలో రోడ్డు అధ్వానంగా ఉంది. వీధి దీపాలు వెలగక రాత్రుళ్లు ఇబ్బంది పడుతున్నారు. దండుమారమ్మ కోవెల వెనక కాళీఘాట్ కాలనీలో కల్వర్టు విరిగిపోయి రాకపోకలకు అవస్థలు పడుతున్నాం. మట్టిదారులే దర్శనమిస్తున్నాయి. ★ కుక్కలు, పందుల బెడద ఉందన్నారు. ★ కాళీఘాట్ కాలనీ శ్రీ వెంకటేశ్వర రెసిడెన్సీ ప్రాంతంలో విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. నిధుల లభ్యత మేరకు ప్రాధాన్యతా క్రమంలో సమస్యలు పరిష్కరిస్తామని కమిషనర్ పి.నల్లనయ్య తెలిపారు.

- న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

పీఆర్‌టీయూ కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

కొత్తవలస, న్యూస్‌టుడే: ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్(పీఆర్‌టీయూ) కొత్తవలస మండల కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు చుక్క ఈశ్వర అప్పారావు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా టి.బ్రహ్మాజీ, గౌరవ అధ్యక్షుడిగా ఎం.నాగభూషణం, అసోసియేట్ అధ్యక్షుడిగా బి.నాయుడుబాబు, ఐఎస్ఎన్ రవికుమార్, పి.శంకర, కె.వెంకటరావు(ఉపాధ్యక్షులు), జి.శ్రీదేవి, పి.సునీత(మహిళా ఉపాధ్యక్షులు), ఎస్.సుధా నిర్మల(మహిళా కార్యదర్శి), బి.జగన్నాథరావు, బి.రవికుమార్, వై.ఎన్.ఎ. పైడిరాజు, ఎన్.అంజనేయులు, ఎ.చంద్రశేఖర్(కార్యదర్శులు), ఇతర సభ్యులు ఎన్నికయ్యారు.

యూటీఎఫ్ మండల శాఖ ఏర్పాటు

సోంపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో యూటీఎఫ్ కార్యవర్గ సభ్యులు

వేపాడ, న్యూస్‌టుడే: మండలంలోని సోంపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో యూటీఎఫ్ మండల కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జే.ఎ.వి.ఆర్.కె.ఈశ్వరరావు సారథ్యంలో గౌరవ అధ్యక్షుడిగా ఆర్.రామసత్యం, అధ్యక్షుడిగా ఎం.తాతనాయుడు, ప్రధాన కార్యదర్శిగా పి.చిరంజీవి, సహాధ్యక్షులుగా పి.నాయుడు, డి.సత్యవతి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - దేవదాయ-ధర్మదాయ శాఖ

టెండర్ - కమ్ - బహిరంగ వేలం ప్రకటన

ఆర్.సి.నెం. 10/2025

విజయనగరం జిల్లా, జామి మండలం, జామి గ్రామంలో గల శ్రీ యల్లారమ్మ అమ్మవారి దేవస్థానమునకు భక్తులచే సమర్పింపబడు కొబ్బరికాయలలో సగభాగం తీసుకొనెడి హక్కు(లైసెన్స్)కు గాను టెండర్-కమ్-బహిరంగ వేలం పాటను తేది. 09-01-2026 మధ్యాహ్నం 03:00 గంటల నుండి సదరు ఆలయ ప్రాంగణంలో టెండర్-కమ్-బహిరంగ వేలం పాటను నిర్ణయించడమైనది. కావున ఆసక్తి గల వ్యక్తులు టెండర్-కమ్-బహిరంగ వేలం పాటలో పాల్గొనవచ్చును.

వ.నెం.	పాట వివరం	ప్రథమ ధరావత్తు రూ॥	పాట కాలం
1.	శ్రీ అమ్మవారికి భక్తులచే సమర్పింపబడు కొబ్బరికాయలలో సగభాగం తీసుకొనెడి హక్కు (లైసెన్స్)	రూ. 50,000/-లు	పండుగ మూడు రోజులు మరియు మరుసటి వారం 3 రోజులు మాత్రమే

★★ షరతులు వర్తిస్తాయి

సం/- కార్యనిర్వాహణాధికారి, శ్రీ యల్లారమ్మ అమ్మవారి దేవస్థానం, జామి గ్రామం, సెల్: 7729046978

(c) eenadu

ఈనాడు
పశ్చిమగోదావరి
బుధవారం డిసెంబరు 24, 2025

ఈ రోడ్లు బాగు పడతాయ్!

ఉమ్మడి జిల్లాలో 15 పనులకు రూ.52.09 కోట్ల నిధులు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో ర.భ. శాఖ పరిధిలోని మరిన్ని రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయి. జిల్లా ప్రధాన రహదారులు, రాష్ట్ర రహదారు(స్టేట్ హైవే)ల విభాగాల్లో ఏలూరు జిల్లాలో రూ. 15.59 కోట్ల అంచనాతో కిలోమీటర్ల ఆరు పనులు, పశ్చిమగోదావరిలో రూ. 36.50 కోట్ల విలువైన తొమ్మిది పనులకు అనుమతి మంజూరైంది. వీటిలో వైకాపా ప్రభుత్వ హయాంలో చేపట్టిన పలు పనుల్లో సాంకేతిక ఇబ్బందుల కారణంగా రద్దయిన పనులు న్నాయి. కూటమి ప్రభుత్వం ఆ సమస్యను పరిష్కరించి నిధులు మంజూరు చేయడంతో గ్రామీణ రహదారులకు మోక్షం లభించింది. పనులు టెండర్ల దశలో ఉన్నాయని ర.భ. శాఖాధికారులు తెలిపారు.

జిల్లా ప్రధాన రహదారుల విభాగంలో..

పశ్చిమ గోదావరి జిల్లాలో వినిమిళ్లిపాడు- మాలవానితిప్ప రహదారిలో 5.345 కి.మీల పనులకు రూ.3.40కోట్లు, వీరవల్లి-పట్టిసీమ పాడు రహదారిలో 5.0608కి.మీలకు రూ.3 కోట్లు, సిద్ధాంతం-పెదపుల్లేరు రహదారి 10.330 కి.మీలకు రూ.7.80 కోట్లు, విజయవాడ-విశాఖపట్నం(4 వరుసల) రహదారిలో 2.710 కి.మీలకు రూ.4.30 కోట్లు, దువ్వ-ఆరుళ్ల రహదారి పనులకు రూ.3.770 కి.మీలకు రూ.4 కోట్లు, కన్నాపొలపాడు- గణపవరం, ఆకుటీగలపాడు మీదుగా బోడపాడు రహదారిలో 9.480 కి.మీలకు రూ.4.20 కోట్లు, పెదతాడేపల్లి-వెంకటరామన్నగూడెం రోడ్డు 8.990 కి.మీలు, ఎల్.అగ్రహారం మీదుగా పుల్లాయగూడెం వరకు 4.430 కి.మీలకు రూ.4.50కోట్లు నిధులకు అనుమతి మంజూరైంది.

రాష్ట్ర రహదారుల్లో..

చించినాడ మీదుగా మేడపాడు-నరసాపురం(ఎస్‌హెచ్ 308) రహదారిలో 2.297 కి.మీల పనులకు రూ.2.70 కోట్లు, ఇదే రహదారిలో మరో 2.750 కి.మీల పనులకు రూ.2.60కోట్లు మంజూరు చేశారు.

పురోహితుల ఆట.. అదిరేనట!

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: భీమవరంలోని గన్నాబత్తుల వారి క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి పురోహిత క్రికెట్ లీగ్ పోటీలు మూడో రోజైన మంగళవారం ఉత్కంఠభరితంగా జరిగాయి. నర్సీపట్నం జట్టుపై భీమవరం, ఆదోనిపై హైదరాబాద్, భీమవరంపై ఐ.భీమవరం, శ్రీకాకుళంపై ఖమ్మం జట్టు విజయకేతనం ఎగురవేసింది. వాడపల్లిపై రాజమహేంద్రవరం, నర్సీపట్నంపై హైదరాబాద్, రాజమహేంద్రవరంపై ఖమ్మం, వాడపల్లిపై గుడివాడ జట్లు గెలిచాయి. ప్రతి మ్యాచ్‌లో ఉత్తమ ఆటగాడికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందజేశారు.

అరణ్యంలోకి వెళ్లు.. అక్కడే ఇల్లు!!

అయిదేళ్లలో కనీస వసతులు శూన్యం

➤ చిలుకూరులో కాలనీకి ఆనుకుని ఉన్న ఆక్వా చెరువుల్లోని మురుగు ముందుకు వెళ్లక పోవడంతో దోమల స్థావరంగా మారింది. దుర్వాసన వస్తుందని స్థానికులు వాపోతున్నారు.

ఉండి, భీమవరం అర్బన్, పాలకోడేరు, న్యూస్‌టుడే

ఈనాడు ఈటీవీ ఆంధ్రప్రదేశ్ పరిశీలన

'అర్హులందరికీ స్థలాలిచ్చి ఇళ్లు నిర్మిస్తున్నాం. అవి కాలనీలు కావు. నూతనంగా ఏర్పాటు చేసే ఊళ్లు.' గత ప్రభుత్వ పెద్దల ఊకదంపుడు ప్రసంగాలు. తీరా.. ఎక్కడా మౌలిక వసతులు కల్పించకుండానే అయిదేళ్లూ గడిపేశారు. నివాసయోగ్యం కాని భూములను ఎక్కువ ధరకు కొనడంతో పాటు వాటిని చాలాచోట్ల పూడ్చకుండా అక్కడే లేఅవుట్లు వేసి స్థలాలు అప్పగించారు. కనీసం సరైన దారీ.. తెన్నూ లేని అక్కడ జీవనం ఎలా సాగించాలో అర్థం కావడం లేదని లబ్ధిదారులు కన్నీరు పెట్టుకుంటున్నారు.

➤ భీమవరం మండలం గొల్లవానితిప్పకాలనీలో 146 మందికి 52 మంది ఇళ్లు నిర్మించుకున్నారు. అంతర్గత రహదారులు నిర్మించకపోవడంతో మురుగునీరు నిలిచిపోతోంది. వర్షం కురిస్తే అడుగుతీసి అడుగేయలేని పరిస్థితి నెలకొంది.

ఇల్లు నిర్మించుకోకపోతే స్థలం రద్దు చేస్తామనే నాటి ప్రభుత్వం హెచ్చరికలతో కాలనీలోకి వెళ్లేందుకు దారి లేకపోయినా, నిర్మాణ సామగ్రిని మోసుకెళ్లి కొందరు పునాదులు నిర్మించారు. మిగిలిన పనులు చేపట్టేందుకు మౌలిక వసతులు కల్పించాలని మొరపెట్టుకున్నా ఏ నాయకుడూ అటువైపు చూడలేదు.

ఎన్నో వ్యయ ప్రయాసలతో అప్పులపాలై అక్కడక్కడా విసిరేసినట్లు నిర్మించుకున్న ఇళ్లలోంచి రాత్రి పూట బయటకు రావాలంటే విష సర్పాల బెడద వెంటాడుతోంది. ఖాళీస్థలాల్లో కిక్కిస, పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. సరైన డ్రెయినేజీ లేక మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. కూటమి ప్రభుత్వం రహదారులు, తాగునీరు, డ్రెయినేజీ వంటి సౌకర్యాలు కల్పించాలి.

➤ పాలకోడేరులోని కోడిగట్టు కాలనీలో 100 మంది వరకూ ఇళ్లు నిర్మించుకుని నివాసముంటున్నారు. కనీస మౌలిక వసతులు లేకపోవడంతో ఇక్కడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

☛ రహదారులు, మంచినీటి సౌకర్యానికి కావాల్సిన నిధులు : సుమారు రూ.310 కోట్లు

☛ మట్టి పూడిక, డ్రెయినేజీ సౌకర్యాలకు అంచనా: రూ.180 కోట్లు

జిల్లాలో లేఅవుట్లు :	630
మంజూరైన ఇళ్లు:	49,802
రద్దు:	19,496
నిర్మాణాలు చేపట్టిన లేఅవుట్లు :	570
వాటిలో లబ్ధిదారుల సంఖ్య :	30,306
పూర్తయిన పక్కా గృహాలు :	11,935
ప్రారంభానికి నోచుకోనివి :	6,250
వివిధ దశల్లో నిర్మాణాలు:	12,121

ప్రతిపాదనలు చేస్తున్నాం.. కాలనీల్లో లబ్ధిదారులు త్వరగా గృహాలు నిర్మించుకునేందుకు మౌలిక వసతుల కల్పనకు అంచనాలు తయారవుతున్నాయి. స్థానిక సంస్థల నిధులతో కొన్ని చోట్ల రహదారుల నిర్మాణం జరుగుతోంది.
- జి.పిచ్చయ్య, పీడీ, గృహ నిర్మాణ సంస్థ, భీమవరం

వావ్.. కరాటేలో దూసుకెళ్తున్న సయ్యద్
భీమవరం బుల్లోడు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే : కరాటేలో పంచ్ విసిరితే పతకం దక్కాల్సిందే అనేలా విజయాలు సాధిస్తూ పిల్లలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాడు భీమవరం పట్టణానికి చెందిన సయ్యద్ ఆహిల్. వయసు 12 ఏళ్లు. ఏడో తరగతి చదువుతున్నాడు. ఈ నెల 13న ఇండోర్‌లో జరిగిన జాతీయ స్కూల్ గేమ్స్ పోటీల్లో అండర్-12 విభాగంలో పోటీ పడి కాంస్య పతకం గెలుచుకున్నాడు. ఆగస్టులో విశాఖలో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో 112 మంది పోటీపడి బంగారు పతకం దక్కించుకున్నాడు. ఫిబ్రవరిలో ముంబయిలో, డిసెంబరు 2024లో డెహ్రాడూన్‌లో జరిగిన పోటీల్లోనూ బంగారు పతకాలు పొంది అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఇప్పటి వరకు జాతీయ స్థాయిలో 18, రాష్ట్ర స్థాయిలో ఏడు స్వర్ణ పతకాలు సొంతం చేసుకున్నాడు. రెండు రజతం, ఐదు కాంస్య పతకాలు తన ఖాతాలో వేసుకున్నాడు. తండ్రి సుభాన్ క్రీడా శిక్షకుడు. తల్లి జరీనా రైఫిల్ షూటర్ కావడంతో ఆరో ఏట నుంచే ఈ కుర్రోడు క్రీడలపై ఆసక్తి పెంచుకున్నాడు.

ఒలింపిక్ పతకమే లక్ష్యం కరాటేలో మరింతగా రాణించి భవిష్యత్తులో ఒలింపిక్ పతకం సాధించడంతో పాటు బాగా చదివి రా ఇంటెలిజెన్స్‌లో పని చేయాలన్నది తన కోరికని చెబుతున్నాడు సయ్యద్ ఆహిల్.

వేగంలో కలిసిన ప్రాణాలు

- అదుపుతప్పి గోడను ఢీకొట్టిన బైక్
- ముగ్గురు మిత్రుల దుర్మరణం

పెనుమంట్ర, న్యూస్‌టుడే: ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు మిత్రుల సరదా ప్రయాణం విషాదాంతమైంది. అతి వేగం వారి పాలిట యమ పాశమైంది. పెనుమంట్ర మండలం పొలమూరుకు చెందిన వీరు ముగ్గురూ కలిసి సోమవారం అర్ధరాత్రి వేళ ఒకేబైక్‌పై వెళ్తూ అదుపుతప్పి గోడను ఢీకొట్టి దుర్మరణం పాలయ్యారు. వీరంతా పొలమూరు వాసులే కావడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. వారి మృతదేహాల వద్ద కుటుంబ సభ్యులు గుండెలవిసేలా విలపిస్తున్న తీరు వర్ణనాతీతం.

బైక్‌ను పరిశీలిస్తున్న పోలీసులు

ఇటీవలే స్వల్ప గాయాలతో బయటపడి.. ఈ ఘటనలో మృత్యువాత పడిన సత్యనారాయణ(20) ఇటీవల షష్ఠి తీర్థానికి అత్తిలి వెళ్తుండగా ప్రమాదానికి గురై స్వల్ప గాయాలతో బయటపడ్డారు. చికిత్స పొంది కొద్దిగా కోలుకున్న క్రమంలో స్నేహితులతో బయటకు వచ్చి మళ్లీ ప్రమాదానికి గురయ్యారు. తండ్రి నాగరాజుతో కలిసి రంగులు వేసే పని వెళ్తుంటారు. అందివచ్చిన కుమారుడి ఆకస్మిక మృతి ఆ కుటుంబంలో విషాదం నింపింది.

ముచ్చటపడి కొనుక్కొని.. గ్రామానికి చెందిన ఏలేటి రాజు (18) స్థానిక పెట్రోలు బంకులో పని చేస్తున్నారు. కొద్ది రోజుల కిందట ఎంతో ముచ్చటపడి స్పోర్ట్స్ బైక్ కొనుగోలు చేశారు. ఈ బైక్‌పైనే ఇద్దరు మిత్రులతో కలిసి ప్రయాణిస్తూ ప్రమాదానికి గురయ్యారు. తండ్రి భాస్కరరావు తాపీ మేస్త్రి, తల్లి ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లి కొద్ది కాలం క్రితం స్వగ్రామానికి తిరిగి వచ్చారు. అల్లారుముద్దుగా పెంచుకొన్న ఒక్క కొడుకు ఇక లేడనే నిజాన్ని ఆ కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు.

బిడ్డను చూసుకోకుండానే... ఈ ప్రమాదంలో మృతి చెందిన అంజిబాబు(24) ట్రాక్టర్ చోదకుడిగా పనిచేస్తున్నారు. ఈయనకు రెండేళ్ల కిందట వివాహం జరగగా ఇటీవల కుమార్తె తొలి పుట్టిన రోజు వేడుక నిర్వహించారు. భార్య ఎనిమిది నెలల గర్భిణి. ఇతడికి అక్క, అన్నయ్య ఉన్నారు. ఇంట్లో చిన్నవాడు కావడంతో అంజిబాబును తల్లిదండ్రులు గారాబంగా పెంచారు. తల్లి, అన్న ఉపాధి నిమిత్తం గల్ఫ్‌లో ఉండగా, తండ్రి వెంకట్రావు తాపీమేస్త్రిగా పని చేస్తున్నారు. రాజు, అంజిబాబు కుటుంబాల మధ్య బంధుత్వం ఉంది.

➤ భీమవరం- తాడేపల్లిగూడెం ప్రధాన రహదారిలో దుర్గాపురం సమీపాన రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొట్టుకున్న ఘటనలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. ఈ ఘటన జరిగి కొన్ని నెలలు గడుస్తున్నా వారి కుటుంబాలు ఇప్పటికీ కోలుకోలేదు.

➤ ఈ ఏడాది నవంబరులో పాలకోడేరు మండలం విస్సాకోడేరుకు చెందిన యువకుడు భీమవరం నుంచి బైక్‌పై ఇంటికి వెళ్తుండగా లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు.

➤ పాలకొల్లు మండలం దిగమర్రులో ఈ ఏడాది అక్టోబరులో జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఏకైక కుమారుడి మృతితో ఆ కుటుంబం విషాదంలో కూరుకుపోయింది.

➤ పేరుపాలెం బీచ్ నుంచి లక్ష్మణేశ్వరం వైపు బైక్‌పై వెళ్తున్న యువకుడు అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టి దుర్మరణం చెందాడు. జీవనాధారమైన కుమారుడి మృతితో ఆ కుటుంబం రోడ్డున పడింది.

కుర్రాళ్లకు సరదా.. కన్నోళ్లకు వ్యథ

భీమవరం పట్టణం, పాలకొల్లు మార్కెట్, నరసాపురం, న్యూస్‌టుడే: అతివేగం..మద్యం మత్తు.. నిర్లక్ష్యం.. జిల్లాలో అధికశాతం రహదారి ప్రమాదాలకు ఇవే ప్రధాన కారణాలు. ప్రమాదాల్లో ద్విచక్ర వాహనాల కారణంగా జరిగినవి ఎక్కువ కాగా.. మృతులు, క్షతగాత్రుల్లో 70 శాతానికి పైగా యువతే ఉంటున్నారని పోలీసులు చెబుతున్నారు. తాజాగా పెనుమంట్ర మండలం పొలమూరులో సోమవారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో ముగ్గురు యువకులు దుర్మరణం చెందారు.

నష్టం పూడ్చగలమా!.. నిర్లక్ష్యంగా కారణంగా అనుకోని ఘటన జరిగితే ఆ కుటుంబానికి ఏర్పడే నష్టాన్ని ఎవరూ పూడ్చలేరు. కానీ కొందరు అజాగ్రత్తగా, శిరస్త్రాణాలు ధరించకుండా ద్విచక్రవాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ప్రమాదాల్లో బిడ్డలను కోల్పోయిన కుటుంబాల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోంది. వాహనాలను వేగంగా నడిపే ముందు ఒక్క క్షణం ఆలోచించి మన కోసం తపించే కుటుంబం ఉందనే విషయాన్ని జ్ఞప్తికి తెచ్చుకుంటే ప్రమాదాలను నివారించవచ్చని పోలీసులు సూచిస్తున్నారు.

జిల్లాలో సంవత్సరాల వారీగా ప్రమాదాలు	
2023	569
2024	538
2025	472

ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్న వారిలో 72 శాతం వరకు యువత ఉన్నట్లు అంచనా.

ముచ్చటగా ముస్తాబు!

విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత పెంపొందించేలా పాఠశాలల్లో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముస్తాబు కిట్లను చిన్నారులు సద్వినియోగం చేసుకుంటున్నారు. విరామ సమయాల్లో సబ్బు, దువ్వెన, పౌడరు ఉపయోగించుకుంటూ ముచ్చటగా కనిపిస్తున్నారు. యలమంచిలి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ముస్తాబవుతున్న దృశ్యమిది.
- న్యూస్‌టుడే, యలమంచిలి

ఢీ.. కబడ్డీ

ప్రధాని మోదీ పిలుపులో భాగంగా పాలకోడేరు ఉన్నత పాఠశాల ఆవరణలో సంసద్ ఖేల్ మహోత్సవ్ క్రీడా పోటీలు మంగళవారం జరిగాయి. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఆధ్వర్యంలో జరిగిన కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో జిల్లాలోని ఏడు నియోజకవర్గాల క్రీడాకారులు పాల్గొన్నారు. విజేతలకు ఈ నెల 25న బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
- న్యూస్‌టుడే, పాలకోడేరు

విత్తుకొద్దీ పంట.. సారం కొద్దీ దిగుబడి

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ శ్రీనివాస్

మార్టేరు, న్యూస్‌టుడే: వరి సాగులో విత్తన ఎంపిక, యాజమాన్య పద్ధతులతో మంచి దిగుబడులు సాధించవచ్చని మార్టేరులోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకుడు(ఏడీఆర్) టి. శ్రీనివాస్ వెల్లడించారు. రబీకి అనువైన వరి వంగడాల ఎంపిక, పాటించాల్సిన పద్ధతులపై ఆయన రైతులకు ఆయన పలు సూచనలు చేశారు. వివరాలు ఇవీ..

● నేల, వాతావరణ పరిస్థితులకు అనువైన వంగడాలను ఎంపిక చేసుకొంటే మంచి ఫలితాలు సాధించవచ్చు. రబీలో 120- 125 రోజుల పంట కాలం, దోమపోటు, అగ్గి తెగుళ్లను తట్టుకునే రకాలను ఎంచుకోవడం ఉత్తమం.

● సాధారణ నేలల్లో శ్రీధృతి (ఎంటీయూ 1121), చంద్ర (ఎంటీయూ 1153), తరంగిణి (ఎంటీయూ 1156), ప్రభాత్ (ఎంటీయూ 3626), నెల్లూరి మసూరి (ఎన్ఎల్ఆర్ 34449), ఎన్ఎల్ఆర్ రైస్ 3238, కాటన్ దొర సన్నాలు (ఎంటీయూ 1010) రకాలను సాగు చేసుకోవచ్చు. ● చౌడు భూములకు ఎంటీయూ రైస్ 1293, నెల్లూరి మసూరి (ఎన్ఎల్ఆర్ 34449) రకాలు ఎంచుకోవాలి. ● దోమపోటును శ్రీధృతి (ఎంటీయూ 1121), చంద్ర (ఎంటీయూ1153), తరంగిణి (ఎంటీయూ 1156),కాటన్ దొర సన్నాలు(ఎంటీయూ 1010) రకాలు తట్టుకుంటాయి.

నిద్రావస్థ తొలగింపు.. ఖరీఫ్‌లో పండించిన విత్తనాలను రబీలో వేయాల్సి వస్తే నిద్రావస్థ తొలగించి అధిక మొలక శాతం రాబట్టేందుకు లీటరు నీటికి 6.3 మి.లీ. గాఢ నత్రికామ్లం కలిపి 24 గంటలు నానబెట్టి, మరో 24 గంటలు మండి కట్టి నారుమడిలో చల్లుకోవాలి.

ఇక్కడ డొక్కు రోడ్డు ఉంది

నిత్యం రద్దీగా ఉండే కాళ్ల మండలం కాళ్లకూరు మలుపులో జాతీయ రహదారిపై భారీ గొయ్యి గత కొంత కాలంగా బెంబేలెత్తిస్తోంది. కొత్తగా వచ్చే వారికి ఇది తెలియక రాత్రి సమయంలో ప్రమాదాలకు గురవుతున్నారు. అక్కడ ఓ చిన్న డొక్కును హెచ్చరికగా ఏర్పాటు చేయడం గమనార్హం. **- న్యూస్‌టుడే, కాళ్లకూరు (కాళ్ల)**

అన్నదాతల అభ్యున్నతి, సంక్షేమమే ధ్యేయంగా పాలన

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొలిశెట్టి

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: అన్నదాత బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మే ప్రభుత్వం తమదని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. వెంకట్రామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో జాతీయ రైతు దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాతల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ఉద్యాన వర్సిటీ వీసీ ధనంజయరావు మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలే లక్ష్యంగా వర్సిటీ పని చేస్తోందన్నారు. భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జి, భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఈతకోట తాతాజీ మాట్లాడారు. రైతులకు పలు అంశాలపై కేవీకే ప్రధాన శాస్త్రవేత్త విజయలక్ష్మి అవగాహన కల్పించారు. అనంతరం పలువురు అభ్యుదయ రైతులను సత్కరించారు. వర్సిటీ విస్తరణ సంచాలకుడు గోవిందరాజులు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

క్రిస్మస్ శోభ

క్రిస్మస్ పండగ నేపథ్యంలో జిల్లాలోని క్రైస్తవ దేవాలయాలు ముస్తాబయ్యాయి. ఆకివీడు ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి విద్యుద్దీపాలంకరణతో కాంతులీనుతున్న దృశ్యమిది.
- న్యూస్‌టుడే, ఆకివీడు

రామదూతం నమామి

గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. స్వామికి తమలపాకులతో అష్టోత్తరం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఒక్కరోజే వివిధ సేవల రూపేణా రూ.2,29,649 ఆదాయం సమకూరినట్లు ఈవో ఆర్వీ చందన తెలిపారు.
- న్యూస్‌టుడే, జంగారెడ్డిగూడెం గ్రామీణ

విద్యాశక్తి.. కార్యక్రమాన్ని బహిష్కరించిన ఉపాధ్యాయ సంఘాలు
గురువుల్లో అనాసక్తి!

పాలకొల్లు, న్యూస్‌టుడే: ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో రాణించేలా శిక్షణ ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం 'విద్యాశక్తి' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. రూ.లక్షలు వెచ్చిస్తే గానీ లభించని శిక్షణను ఆన్‌లైన్ ద్వారా 6 నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు అందించేలా మద్రాస్ ఐఐటీతో ఒప్పందం చేసుకుంది. నిపుణులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా లేదా రికార్డు చేసి పాఠ్యాంశాలతో బోధన సాగించేలా ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమం అమలులో జిల్లా పూర్తిగా వెనుకబడింది. పలు ఉపాధ్యాయ సంఘాలు ఈ కార్యక్రమాన్ని బహిష్కరించడమే దీనికి కారణంగా కనిపిస్తోంది.

137 పాఠశాలల్లో.. ప్రతి మండలంలో మూడు లేదా నాలుగు చొప్పున జిల్లా వ్యాప్తంగా 137 ఉన్నత పాఠశాలలను ఈ కార్యక్రమానికి ఎంపిక చేశారు. రోజూ సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య, లేదా ఉదయం వేళ తరగతులకు ముందు డిజిటల్ తెరపై నిపుణులు బోధించే పాఠాలను విద్యార్థులు వినాల్సి ఉంటుంది. ప్రతి తరగతికి నిత్యం రెండు సబ్జెక్టులు ఎంపిక చేసి వాటిలో అంశాలను బోధిస్తారు.



ఆన్‌లైన్ పాఠాలు వింటున్న విద్యార్థులు

అదనపు భారమని.. విద్యాశక్తి కార్యక్రమం అమలును కొందరు ఉపాధ్యాయులు అదనపు భారంగా భావిస్తున్నారు. తెరపై నిపుణుల బోధన సమయంలో పర్యవేక్షణ విధులతో పాటు దానికి సంబంధించిన ఫీడ్‌బ్యాక్‌ను యాప్‌లో పొందుపరచడం, ఫొటోలు తీయడం, విద్యార్థుల స్పందనను ఆన్‌లైన్ చేయడం వంటి పనులు చేయాల్సి వస్తోందని యూటీఎఫ్ జిల్లా కోశాధికారి క్రాంతి కుమార్ చెబుతున్నారు.

ఇలా చేస్తే మేలు.. ఆన్‌లైన్‌లో బోధనకు నోచుకోని విద్యార్థుల కోసం విద్యాశక్తి పాఠ్యాంశాలకు సంబంధించిన లింకులను ఏరోజుకారోజు తరగతుల వారీగా ఉన్న వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేయడం మేలని యలమంచిలి ఎంఈవో కేవీఆర్ కృష్ణంరాజు పేర్కొన్నారు. వీటిని అనుసరించి ఖాళీ సమయాల్లో విద్యార్థులు తరగతులు వినాలని సూచించారు. కనీసం దీన్నైనా ఉపాధ్యాయులు పర్యవేక్షిస్తే కొంత వరకు ఫలితాలు బాగుండే అవకాశం ఉంది. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారించాల్సి ఉంది.

92.93 శాతం పల్స్‌పోలియో

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో ఈ నెల 21 నుంచి 23 వరకు నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమంలో 92.93 శాతం మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశామని డీఎంహెచ్‌వో జి.గీతాబాయి తెలిపారు. అయిదేళ్ల లోపు చిన్నారులు 1,87,204 మంది కాగా 1,73,975 మందికి పోలియో చుక్కలు వేసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

28న కేంద్ర మంత్రి పర్యటన ఖరారు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఈనెల 28న పెదమైనివానిలంక గ్రామానికి రానున్నట్లు కలెక్టర్ నాగరాణి తెలిపారు. ఆమె పర్యటన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. వివిధ అభివృద్ధి, సంక్షేమ, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారని చెప్పారు. ముఖ్యంగా ప్రోటోకాల్ పాటించడంలో ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని చెప్పారు.

(c) eenadu

విజేతగా నిలిచిన భీమవరం విష్ణు ఇంజినీరింగ్ కళాశాల జట్టు, భారీ స్కోరుతో గెలిచిన ఎస్ఆర్‌కేఆర్ జట్టు, విజయం సాధించిన ఎస్.వి.కె.పి అండ్ డాక్టర్ కె.ఎస్.రాజు డిగ్రీ కళాశాల జట్టు

మ్యాచ్‌ల వివరాలు

24-12-2025 (బుధవారం) ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజినీరింగ్ కాలేజ్, భీమవరం గ్రౌండ్‌లో

ఉదయం 8 గం॥లకు: కె.జి.ఆర్.ఎల్. డిగ్రీ కాలేజ్, భీమవరం X శ్రీవిష్ణు ఫార్మసీ కాలేజ్, భీమవరం
ఉదయం 11.00 గం॥లకు: డీఎన్ఆర్ డిగ్రీ కాలేజ్, భీమవరం X ఎస్.సీ.ఐ.ఎం. గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, తణుకు
మధ్యాహ్నం 2 గం॥లకు: డీఎన్ఆర్ ఇంజినీరింగ్ కాలేజ్, భీమవరం X ఎస్.వి.కె.పి. & డా॥ కె.ఎస్.రాజు డిగ్రీ కాలేజ్, పెనుగొండ

25-12-2025 (గురువారం) ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజినీరింగ్ కాలేజ్, భీమవరం గ్రౌండ్‌లో

ఉదయం 8 గం॥లకు: స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కాలేజ్, నరసాపురం X 24వ తేదీ ఉదయం 8 గంటలకు గెలిచిన జట్టు
ఉదయం 11.00 గం॥లకు: ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కాలేజ్, భీమవరం X విష్ణు ఇంజినీరింగ్ కాలేజ్, భీమవరం
మధ్యాహ్నం 2 గం॥లకు: శ్రీవాసవి ఇంజినీరింగ్ కాలేజ్, తాడేపల్లిగూడెం X 24వ తేదీ 11 గంటలకు గెలిచిన జట్టు

పరుగుల ప్రవాహం.. విజయాల సమాహారం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో రెండో రోజు మంగళవారం 'ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ప్రజెంట్స్, ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025' క్రికెట్ పోటీలు ఉత్కంఠభరితంగా జరిగాయి. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ జీఎం ఎలిశెట్టి శ్రీకాంత్, ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు పర్యవేక్షించారు.

తొలి మ్యాచ్‌లో పాలకొల్లు ఎ.ఎస్.ఎన్.ఎం డిగ్రీ కళాశాల-భీమవరం విష్ణు ఇంజినీరింగ్ కళాశాల జట్లు తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేసిన విష్ణు క్రీడాకారులు నిర్ణీత 10 ఓవర్లలో అయిదు వికెట్ల నష్టానికి 113 పరుగులు చేశారు. ఎ.ఎస్.ఎన్.ఎం జట్టు 94 పరుగులే చేసింది. హర్షవర్ధన్ 43 పరుగులతో పాటు రెండు కీలక వికెట్లను పడగొట్టి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందుకున్నాడు.

మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌కు ఎంపికైన విష్ణుసూర్య, వినయ్

భారీ లక్ష్యం.. రెండో మ్యాచ్ పాలకొల్లు బీఆర్ఆర్ అండ్ జి.కె.ఆర్ ఛాంబర్ డిగ్రీ కళాశాల-భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ జట్ల మధ్య జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్‌కేఆర్ నిర్ణీత 10 ఓవర్లలో 214 పరుగులతో భారీ లక్ష్యాన్ని ప్రత్యర్థి జట్టు ముందు ఉంచింది. ఆ జట్టు 8 వికెట్లు కోల్పోయి కేవలం 41 పరుగులే చేసింది. ఎస్ఆర్‌కేఆర్ క్రీడాకారుడు ఎస్.ఎం.పి.విష్ణుసూర్య 29 బంతుల్లో 97 పరుగులతో అజేయంగా నిలవడంతో పాటు జట్టుకు భారీ విజయాన్ని అందించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కించుకున్నాడు. 11 సిక్సర్లు, 5 ఫోర్లతో బంతిని మైదానం అవతలికి కొట్టాడు. బౌలింగ్‌లో నాలుగు వికెట్లను పడగొట్టి ఆల్‌రౌండ్ ప్రతిభ చాటాడు.

అవలీలగా ఛేదన.. మూడో మ్యాచ్ భీమవరం ఇంజినీరింగ్ కాలేజీ (బైట్)-పెన్నాడ, ఎస్.వి.కె.పి అండ్ డాక్టర్ కె.ఎస్.రాజు డిగ్రీ కళాశాల-పెనుగొండ మధ్య జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన బైట్ 8 వికెట్ల నష్టానికి 76 పరుగులు చేసింది. తర్వాత బరిలోకి దిగిన ఎస్.వి.కె.పి అండ్ డాక్టర్ కె.ఎస్.రాజు డిగ్రీ కళాశాల జట్టు ఇంకా 4 వికెట్లు, 11 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించి విజయం సొంతం చేసుకుంది. ఈ జట్టులో వినయ్ 32 పరుగులు, ఒక వికెట్ తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ పొందాడు.

VISHNU UNIVERSAL LEARNING

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు క్రీడా

హస్తకళల రంగం విస్తరణకు కృషి

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: హస్తకళల రంగం విస్తరణకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. రుస్తుంబాదలోని లేసు ట్రేడ్ సెంటర్‌లో జాతీయ హస్తకళల ఎగుమతుల ప్రోత్సాహక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శనను ఆయన రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణతో కలిసి మంగళవారం రాత్రి సందర్శించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు రూపొందించిన ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ దేశంలోని విభిన్న వర్గాల సంస్కృతి, సంప్రదాయాలను ఇనుమడింపజేసే హస్తకళల ఉత్పత్తుల ప్రదర్శనను నరసాపురంలో ఏర్పాటు చేయడం ద్వారా సంస్థ సభ్యుడు కల్వకొలను నాగతులసీరావు ఈ ప్రాంతానికి వన్నె తీసుకువచ్చారని కొనియాడారు. రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం హస్తకళ రంగానికి తగిన చేయూత ఇస్తోందన్నారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, ఈపీసీహెచ్ ఈడీ రాకేశ్ శర్మ, లేసు ఎగుమతిదారుడు కల్వకొలను తాతాజీ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఉత్పత్తులను పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల, ఎంపీ పాకా

ఎరువులకు ఆందోళన చెందొద్దు : జేసీ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రబీ సీజన్‌కు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులెవరూ ఆందోళన చెందొద్దని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి సూచించారు. వ్యవసాయ సంబంధిత అంశాలపై ఆ శాఖాధికారులు, ఆర్ఎస్‌కేల సిబ్బందితో ఆయన మంగళవారం కలెక్టరేట్ నుంచి గూగుల్ మీట్ నిర్వహించారు. ఎరువులకు ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి కూడా అదనంగా చెల్లించొద్దని, ఈ అంశంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పలు మండలాల రైతులతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. మీ వద్ద ఎరువుల లభ్యత ఎలా ఉందంటూ ఆరా తీశారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పైకం ఎక్కువ తూకం తక్కువ

- ఆగని మోసాలు... అడపాదడపా తనిఖీలు
- నష్టపోతున్న వినియోగదారులు

ఏలూరు వన్‌టౌన్, ఆకివీడు, న్యూస్‌టుడే :

● ఏలూరు చెందిన ఓ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుడు టూటౌన్‌లోని పండ్ల దుకాణంలో రూ.200కు కేజీ దానిమ్మ కొనుగోలు చేశాడు. తూకం వేసినప్పుడు కేజీకి వంద గ్రాములకు పైగా ఉన్నట్లు కాటాలో చూపించాడు. అతనికి తూకంపై అనుమానం వచ్చి పక్కన మరో దుకాణానికి వెళ్లి తూయిస్తే 850 గ్రాములే ఉంది. దీంతో కేజీకి ఆరు దానిమ్మ కాయలు రావాల్సి ఉండగా.. కాటాలో మోసంతో అతనికి అయిదు కాయలే వచ్చాయి.

● జంగారెడ్డిగూడెంలోని ఓ పాల దుకాణంలో ఓ యువకుడు అర లీటరు పాల ప్యాకెట్ కొన్నాడు. దానిపై ఎంఆర్‌పీ రూ.35 ఉంది. కానీ ఆ దుకాణదారు అదనంగా మరో రూ.2 ఎక్కువ చెప్పి విక్రయిస్తున్నాడు. అదనంగా ఎందుకు తీసుకుంటున్నారని అడిగితే.. మాకు లాభం ఉండొద్దా అంటూ సమాధానమిచ్చాడు.

ఈ సమస్య వీరిద్దరిది కాదు. ఉమ్మడి జిల్లాలో చాలాచోట్ల కనిపిస్తోంది. ఎంఆర్‌పీ కంటే ఎక్కువగా అమ్ముతూ కొందరు సొమ్ము చేసుకుంటుండగా.. తక్కువ పరిమాణానికి ఎక్కువ కొలత చూపిస్తూ మరి కొందరు లాభపడుతున్నారు. ఇలా మోసపోతున్నా ఎవరికి ఫిర్యాదు చేయాలి? ఎక్కడ చేయాలి..ఎలా ముందుకెళ్లాలో తెలియక పలువురు వినియోగదారులు మిన్నకుండిపోతున్నారు. బుధవారం వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కథనం.

పర్యవేక్షణ అంతంత మాత్రమే!

ఉమ్మడి జిల్లాలో ఏలూరు, తాడేపల్లిగూడెం, భీమవరం, తణుకు, నరసాపురం, జంగారెడ్డిగూడెం, కొవ్వూరు, పాలకొల్లు వంటి ప్రధాన పట్టణాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో వేలాది దుకాణాలు ఉన్నాయి. రోజూ కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతోంది. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకునే అధికారం ఈ శాఖకు ఉంది. కానీ అధికారులు పర్యవేక్షణ అంతంత మాత్రమే కావడంతో వినియోగదారులకు ఇబ్బంది తప్పడం లేదు.

ఉమ్మడి జిల్లాలో 8 నెలల్లో నమోదైన కేసులు	838
అపరాధ రుసుము	57.79 లక్షలు

ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో అయిదుగురు ఇన్‌స్పెక్టర్లకు ముగ్గురు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. దీంతో సరిగా తనిఖీలు జరగట్లేదు. తూనికలు, కొలతల్లో తేడాలు, అధిక ధరల వసూళ్లు ఉంటే తమకు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని, ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తూనికలు, కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ సామ్యూల్‌రాజు తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్ 1915 నంబర్‌కు, 9398155656 ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని వివరించారు.

సమస్యల పరిష్కారానికి సమయం కేటాయించండి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రతి రోజూ కొంత సమయాన్ని ప్రత్యేకంగా కేటాయించాలని కలెక్టర్ నాగరాణి సూచించారు. వివిధ అంశాలపై రెవెన్యూ అధికారులతో ఆమె మంగళవారం పీజీఆర్ఎస్ మందిరంలో సమావేశం నిర్వహించారు. పీజీఆర్ఎస్, 22ఎ కేసుల పరిష్కారంపై తహసీల్దార్లు శ్రద్ధ చూపాలన్నారు. అర్జీలపై పూర్తిస్థాయిలో క్షేత్ర పరిశీలన చేయాలని, ఫిర్యాదులో ఎంత నిజముందనేది మొదట గుర్తించాలని సూచించారు. జనవరి నుంచి ప్రతి వారం మండలాల్లో పర్యటించి సమస్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని పేర్కొన్నారు. కాలువ గట్లు, రహదారి అంచుల్లో ఆలయాలు, విగ్రహాలు ఏర్పాటు చేసే వారికి అనుమతి ఇవ్వొద్దని ఆదేశించారు. జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెలా 1-15 వరకు ఐదు చౌక దుకాణాలను తనిఖీ చేసి సరకుల పంపిణీ విధానం, నాణ్యతను పరిశీలించాలన్నారు. సచివాలయాలకు వచ్చే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, నిరాకరించే వారిపై చర్యలు తప్పవన్నారు.

వేతన సవరణ కోరుతూ శాంతియుత నిరసన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: వేతన సవరణ కోసం నూజివీడు ట్రిపుల్ ఐటీలో అధ్యాపకులు మంగళవారం శాంతియుత నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మకమైన సంస్థల్లో చదివి కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా 2010-14 మధ్యలో ట్రిపుల్‌ఐటీలో చేరి ఎనిమిది సంవత్సరాలుగా మార్పులేని జీవితాలను గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఎస్.అమరేంద్రకుమార్‌కు వినతి పత్రాన్ని అందించారు. జీతాలు సవరించే వరకు డైరెక్టర్ కార్యాలయం వద్ద సిట్ ఇన్ నిరసన తెలుపుతామని సంఘం తరపున నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

హ్యాండ్‌బాల్ విజేత భీమవరం జట్టు

పాలకొల్లు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలు మంగళవారంతో ముగిశాయి. యలమంచిలి మండలం మేడపాడులో మహిళా ఉపాధ్యాయులకు హ్యాండ్‌బాల్ పోటీలు నిర్వహించగా యలమంచిలి-భీమవరం మండలాలు ఫైనల్స్‌లో తలపడ్డాయి. ఈ పోటీలో భీమవరం జట్టు విజయం సాధించింది. ఇదే మండలం ఇలపకుర్రు ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన క్రికెట్ ఫైనల్స్‌లో పెంటపాడు-ఆచంట మండలాల జట్లు తలపడ్డాయి. పెంటపాడు జట్టు విజయం సాధించింది. ఫైనల్స్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జట్టుకు ఎంపిక చేసినట్లు క్రికెట్ సెలక్షన్ కమిటీ సభ్యుడు రేలంగి రామకృష్ణ తెలిపారు. నరసాపురం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి మురళీ సత్యనారాయణ విజేతలకు బహుమతులు అందించారు. వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా కార్యదర్శి ఎండీ ఖుర్షీద్, స్కూల్‌గేమ్స్ కార్యదర్శి మల్లేశ్వరరావు, దాసరి సునీత, పెంటపాడు ఎంఈవో రామకృష్ణరావు పాల్గొన్నారు.

విజయం సాధించిన బృందం

గంగానమ్మ సేవలో అయ్యన్నపాత్రుడు

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఏలూరు దక్షిణపు వీధిలో కొనసాగుతున్న గంగానమ్మ జాతర మహోత్సవాల్లో మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారిని కొలుపుల కమిటీ సభ్యులు, నగర పాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు ఘనంగా సత్కరించారు. తొలుత కొలుపుల కమిటీ అధ్యక్షుడు అద్దేపల్లి శ్రీను ఆధ్వర్యంలో వారికి అపూర్వ స్వాగతం పలికి...ఘనంగా ఏర్పాట్లు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు కూటమి నాయకులు పాల్గొన్నారు. అనంతరం స్పీకర్ కళా బృందాలతో ఫొటోలు దిగి..సందడి చేశారు.

నృత్య కళాకారులతో సభాపతి

నదిలో మునిగి జవాను మృతి

శిక్షణలో ఉండగా దుర్ఘటన

మార్టేరు, న్యూస్‌టుడే: పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం ఆలమూరు గ్రామానికి చెందిన ఆర్మీ జవాను సన్నాయల రాజశేఖర్ (26) పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ప్రమాదవశాత్తు నదిలో మునిగి మృతి చెందారు. మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. ఆలమూరు పరిధి ఇరగవరం రోడ్డు ప్రాంతానికి చెందిన గాంధీ, గోవర్ధన దంపతుల రెండో కుమారుడు రాజశేఖర్ ఐదేళ్ల కిందట భారత సైన్యంలో చేరారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో లాన్స్‌నాయక్ హోదాలో పనిచేస్తున్న ఆయన శిక్షణలో భాగంగా సోమవారం డార్జిలింగ్ సమీపాన తీస్తా నదిలో ఈతకు దిగి ప్రవాహ వేగానికి గల్లంతయ్యారు. అప్రమత్తమైన రెస్క్యూ టీమ్ గాలింపు చర్యలు చేపట్టి రాజశేఖర్ మృతదేహాన్ని వెలికితీసింది. ఆయన మృతదేహాన్ని ప్రత్యేక వాహనంలో స్వగ్రామానికి తీసుకువస్తున్నట్లు ఆర్మీ అధికారుల నుంచి కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. రాజశేఖర్ పెనుగొండ కళాశాలలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా ఆర్మీ కొలువు సాధించారు. అతడి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.



రాజశేఖర్ (పాత చిత్రం)

భూవివాదంతో ఉద్రిక్తత

తహసీల్దార్‌పై కారంతో దాడి, వాహనాలు ధ్వంసం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలం ఇనుమూరు శివారున గిరిజన, గిరిజనేతరుల మధ్య నెలకొన్న భూవివాదం మంగళవారం ఉద్రిక్తతకు దారి తీసింది. 1/70, ఎల్‌టీఆర్ పరిధిలోని భూమిని తమ పూర్వీకుల నుంచి బాగు చేసుకుని సాగు చేసుకుంటున్నామని గిరిజనులు.. ఇది తమకు చెందిన భూమి అని గిరిజనేతరులు చెబుతున్నారు. ఈ క్రమంలో సత్యనారాయణ అనే గిరిజనేతర రైతు కొంత భూమికి రక్షణ కల్పించాలని ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు తెచ్చుకున్నారు. మంగళవారం తహసీల్దారు చలపతిరావు, పోలీసుల సహకారంతో సదరు భూమి వద్దకు వచ్చి గిరిజనులు సాగు చేస్తున్న మొక్కజొన్న పంటను దున్నేందుకు యత్నించారు. సమాచారం తెలుసుకున్న గిరిజనులు అక్కడకు చేరుకుని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. కాగా ఉత్తర్వులు అమలు చేయడానికి వెళ్లిన తమపై ఓ వర్గం వారు కారంతో దాడి చేసి, వాహనాలను ధ్వంసం చేసినట్లు తహసీల్దారు చలపతిరావు తెలిపారు. ఈ ఘటనపై పోలవరం డీఎస్పీ వెంకటేశ్వరరావు బుట్టాయగూడెం పోలీసు స్టేషన్‌లో సమీక్షించారు. వివరాలు తెలుసుకున్నారు. పొద్దుపోయే వరకు అధికారులపై దాడి ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని డీఎస్పీ తెలిపారు.

కలెక్టర్‌కు వినతి.. ఇనుమూరులో గిరిజనులపై అధికారులు అక్రమంగా దాడులు చేస్తున్నారని, ఇందుకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం పంపినట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి విలేకర్లకు తెలిపారు. ఎల్‌టీఆర్, 1/70 చట్టాల పరిధిలో ఉన్న భూముల్లో గిరిజనులను సాగు చేసుకోనివ్వకుండా అధికారులు అడ్డుకుంటున్నారని ఏపీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ ఆరోపించారు. గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు.

'శెట్టిబలిజలను వైకాపా అణగదొక్కే ప్రయత్నం చేసింది'

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం శెట్టిబలిజలను అణగదొక్కే ప్రయత్నం చేసిందని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆరోపించారు. ఏలూరులోని నేరెళ్ల రాజా కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన ఏలూరు, పరిసర ప్రాంతాల శెట్టిబలిజ సంక్షేమ సంఘం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ, ఏలూరు జిల్లా శెట్టిబలిజ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అప్పటి మంత్రి జోగి రమేశ్ గౌడ సామాజిక వర్గానికి ప్రాధాన్యం దక్కేలా కుట్రపూరితంగా వ్యవహరించి శెట్టిబలిజలకు అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. ఒకప్పుడు గౌడ, శెట్టిబలిజ, శ్రీశయన అందర్ని గౌతు లచ్చన్న ఏకం చేశారన్నారు. జోగి రమేశ్ గత ప్రభుత్వ హయాంలో గౌడ (శెట్టిబలిజలను) పెట్టించి సామాజిక వర్గాన్ని విచ్ఛిన్నం చేశారని దుయ్యబట్టారు. తమ సామాజిక వర్గానికి కూటమి ప్రభుత్వం అన్నింటా సముచిత న్యాయం చేస్తోందని వివరించారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం శెట్టిబలిజలను ఓసీలో చేర్చి తీరని అన్యాయం చేశారన్నారు. నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘానికి రూ.కోటి ఆర్థిక సాయం అందిస్తానని ప్రకటించారు. నూతన కార్యవర్గ సభ్యులు మంత్రిని ఘనంగా సన్మానించారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235, చికెన్ స్కిన్‌లెస్ - 267. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 152, 161, 172 చికెన్ విత్ స్కిన్ - 294 చికెన్ స్కిన్‌లెస్ - 304.

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
LIC HFL LIC HOUSING FINANCE LTD
#36-10-25/1, మొదటి అంతస్తు, సూర్య ప్రైమ్, ఇన్నిస్‌పేట, రాజమండ్రి

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) యొక్క అధీకృత అధికారిగా క్రింద సంతకందారు ఆస్తిక ఆస్తులు యొక్క సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(12) క్రింద అందించబడిన అధికారములను అమలు చేయుటకు రూల్ 3 ని చదవండి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని క్రింది ఋణగ్రహీతలు / తనఖాదారులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. కావున ఋణగ్రహీతలు / తనఖాదారులు తెలియజేసిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున క్రింది సంతకందారుడు పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించి ఈ క్రింది ఆస్తిని భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు.

1 ఋణగ్రహీత పేరు : శ్రీ తాడిపర్తి దుర్గా వెంకట శివ జానకి రామ్, డోర్ నెం.3-51-5/2, రామారావు పేట, తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా.
లోన్ ఖాతా నెం.లు: 711200001274 ఏరియా ఆఫీస్: రాజమండ్రి
ఆస్తి చిరునామా మరియు వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం, సుబ్బారావుపేట, బాలాజీదాస్ రోడ్డు, డోర్ నెం.3-11-16/1, సాయివెంకటరామ ప్లాజా, నాల్గవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.404. హద్దులు: తూర్పు: ఓపెన్ స్పేస్ మరియు మెట్లు కొంత మేర, పడమర : కామన్ కారిడార్ మరియు ఓపెన్ స్పేస్ కొంతమేర, ఉత్తరం : కామన్ కారిడార్, దక్షిణం : దంగాటి శ్రీరామమూర్తి గారి స్థలం.
బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన): Account Number : LHFLVK711200001274, IFSC Code : HDFC0004011 Bank : HDFC Bank, Seethammadhara, VSP, Beneficiary Name : LIC Housing Finance Ltd Colections AC CMS1, Visakhapatnam
రిజర్వు ధర : రూ.13,00,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ.1,30,000/-

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://www.bankeauctions.com
ఆస్తి తనిఖీ కొరకు తేదీ & సమయం	08.01.2026 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ మధ్యన
టెండరు / బిడ్ సమర్పించుటకు చివరి తేది	27.01.2026 సా॥ 04.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	28.01.2026 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ వరకు

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / ఆస్తి (SARFAESI, ACT 2002 నందు నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వారు సీల్డ్ కవర్/లు లేదా ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తిని "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఆహ్వానించుచున్నారు.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ చెప్పబడినవి

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించ వీలులేని", ప్రాతిపదిక పై మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లి., వారిచే ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి., వారిచే నిర్వహించబడును.
2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ https://www.bankeauctions.com నందు నమోదు చేసుకొనవలెను మరియు వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఉచితముగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తి గల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడరు మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి., ప్లాట్ నెం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గురుగ్రాం 122003, హెల్ప్‌లైన్ సపోర్ట్ టీమ్ : 91-7191981124/25/26, శ్రీ ధరణి కృష్ణ, ఫోన్ నెం.99481 82222, ఇ-మెయిల్ : andhra@c1india.com సంప్రదించగలరు.
3) బిడ్ పంపుదల కొరకు ఒక్కొక్క బిడ్‌కు రూ.10,000/- పొడిగింపబడును.
4) పైన పేర్కొన్న తేదీలలో ముందస్తు అపాయింట్‌మెంట్ కొరకు పైన పేర్కొన్న ఆస్తుల తనిఖీని చేసుకోవచ్చు. ఇతర వివరములకు కొరకు సంప్రదించుటకు ఫోన్ నెం. : 9348222077 & 9000056563

ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి"., at https://www.bankeauctions.com వారి వెబ్‌సైట్ దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును.

తేది : 23.12.2025, ప్రదేశం : రాజమండ్రి సం/- అధీకృత అధికారి, LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
ప్రధాన కార్యాలయం : లెవెల్ - 3, ఒకహార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబాయి - 400051. ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : http://www.shriramfinance.in./auction
జోనల్ కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 22బి-13-8, 2వ ఫ్లోర్, వెంకట రామ పవర్ ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు - 534002 మరియు బ్రాంచ్ ఆఫీస్ : చింతలపూడి

అనుబంధం - IV-A (రూల్ 8(6) r/w 9(1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) r/w 9(1) నందలి నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు తెలియజేయునది ఏమనగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన / ఛార్జి చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"(గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనపర్చుకోబడినవి మరియు పట్టికలో ఇవ్వబడిన విధంగా సదరు రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు తేది.29-01-2026న ఉ॥ 11.00 గం. నుండి మ.1.00 గం. మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును. రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల వివరాలు, బకాయి సొమ్ము, స్థిరాస్తి సంక్షిప్త వివరం మరియు తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు, స్వాధీనత రకం, రిజర్వు ధర మరియు ధరావతు మరియు పెంపుదల దిగువనీయబడినవి :

ఋణగ్రస్తులు/సహ ఋణగ్రస్తులు / గ్యారంటీదారులు / మార్టిగేజిదారుల పేరు	తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు	డిమాండ్ నోటీసు తేది	ఆస్తి వివరాలు (శ్రీ నల్లమిల్లి వెంకట శ్రీనివాస్ గారికి చెందినది)	ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించబడాల్సిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1. నల్లమిల్లి వెంకట శ్రీనివాస్, తండ్రి : ఈగేశ్వరరావు, డి.నెం.1-155, రవి తేజ స్కూల్ దగ్గర, నూరి అప్పారావు వీధి, పెంటపాడు, పశ్చిమ గోదావరి జిల్లా - 534166. 2. నల్లమిల్లి సుజాత, భర్త : వెంకట శ్రీనివాస్, డి.నెం.1-155, రవి తేజ స్కూల్ దగ్గర, నూరి అప్పారావు వీధి, పెంటపాడు, పశ్చిమ గోదావరి జిల్లా - 534166. 3. నల్లమిల్లి [illegible]	చెల్లించాల్సిన మొత్తం రూ.59,71,009/- (అక్షరాల యాభై తొమ్మిది లక్షల డెబ్బై ఒక్క వేల తొమ్మిది రూపాయలు మాత్రమే) తో పాటు రుణ ఒప్పందం నెం. CTLPITF1805290003 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ [illegible]	28-01-2023	పశ్చిమ గోదావరి జిల్లా, పెంటపాడు సబ్ డిస్ట్రిక్ట్, పెంటపాడు మండలం, పెంటపాడు గ్రామ పంచాయితీ మరియు గ్రామ ఖాతాలో జిరాయితీ మెట్ట భూమి ఆర్.ఎస్.నెం.118 లోని ఎ.0.50 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో 216.6 చ॥గ॥లు లేదా 180.9 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం అందు అసెస్మెంట్ నెం.2733తో గల ఆర్‌సిసి భవనం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : ఇరిగేషన్ ఛానల్ మరియు ముక్కు గంగమ్మ గారు అమ్మిన ఆస్తి - 45 అ॥లు, దక్షిణం : సత్తి కనకమ్మ గారికి అమ్మిన ఆస్తి - 41 అ॥లు, పడమర : 15 అ॥ల వెడల్పు దారి - 49 అ॥లు, ఉత్తరం : 15 అ॥ల వెడల్పు దారి - 42 అ॥లు., రిజర్వు ధర మొత్తం : రూ.38,56,000/- ఇఎండి మొత్తం : రూ.3,85,600/- బిడ్ పెంపుదల : రూ.10,000/- [illegible] బిడ్ సమర్పించుటకు చివరి తేది : 27-01-2026, సమయం : [illegible] 10.00 [illegible] గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు అనుకూలంగా డిడి	29 జనవరి, 2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి మ॥ 1.00 గం॥ల వరకు	అధీకృత అధికారి శ్రీ ఆర్. పెద్దబ్బాయి, 9652519891 కస్టమర్ కేర్ : 022 -40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 24-01-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

[illegible] తేది.29-01-2026 [illegible] (https://eauctions.Samil.in/home) [illegible] https://www.shriramfinance.in/auction [illegible] Mr. GAURAV NAMBOODIRI [illegible] 9652519891 [illegible]

ప్రదేశం : ఏలూరు, తేది : 23-12-2025 అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph :81422 92071.

JOBS

జై గణేష్ సెక్యూరిటీ తణుకులో విజిలెన్స్ ఆఫీసర్ 7గురు(Ex Service only) జీతం:28,000/- గన్ మేన్ 3 మెంబర్స్ జీతం:33,000/- వయసు 50సం॥లోపు, PF&ESI W/H, 8 గం॥ డ్యూటీ ✆ 95818 58667

రాజు న్యూరో హాస్పిటల్, రాజమండ్రినందు పనిచేయుటకు హాస్పిటల్ సూపర్‌వైజింగ్‌లో అనుభవం కలిగిన ★ సూపర్‌వైజర్లు డే షిఫ్ట్ మరియు నైట్ షిఫ్ట్‌లోకి కావలెను. ✆ 9885396111

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.95 పైI
తణుకు ఆఫీసు: 08819-224254

భీమవరం

•భీమవరం •ఉండి

విద్యార్థులతో ఆదిత్య పాఠశాల ఉపాధ్యాయులు

బహుమతులు అందజేస్తున్న జీవీఆర్ కళాశాల ప్రిన్సిపల్

చక్కగా చెప్పారు.. బహుమతి పట్టారు

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలను భీమవరంలోని ఆదిత్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. క్విజ్ పోటీలో పి.నిఖిలేశ్ (9వ తరగతి), ఎ.ఎస్.ఎం.ఎస్.డి.ఎ.వీర్ (9వ తరగతి), ఎ.కేశవ మెరియన్ (8వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించగా డైరెక్టర్ ఎస్.కృష్ణంరాజు ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాసు, బి.యుగసుధ బహుమతులు అందజేశారు. ● జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీహెచ్ చంద్రతేజరెడ్డి (ద్వితీయ హెచ్ఈసీ), డి.ఎస్.ఆర్.ఎల్ సాహితీ (ద్వితీయ సీఈసీ), కె.వెంకటగణేశ్ (ప్రథమ, ఎంపీసీ) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు. వారికి ప్రిన్సిపల్ యు.రామచంద్రరాజు, అధ్యాపకుడు ఎ.ఎస్.వి గోపాలకృష్ణరావు బహుమతులు ఇచ్చారు.

క్రైస్తవ దేవాలయాలకు క్రిస్మస్ శోభ

ఉండి, న్యూస్‌టుడే: క్రిస్మస్ సందర్భంగా ఉండి, ఎన్నార్పీఅగ్రహారం, యండగండి, మహదేవపట్నం, వెలివర్రు, చెరుకువాడ, కలిసిపూడి, కలిగొట్ల, వాంద్రం, చిలుకూరు, పాములపర్రు కోలమూరు, ఆకివీడు మండలంలోని పలు గ్రామాల్లోని చర్చిలు విద్యుత్తు దీపాలతో శోభాయమానంగా కనిపిస్తున్నాయి. అన్ని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు.

ఆకివీడులో విద్యుత్తు దీపాల వెలుగులో సీబీసీఎన్‌సీ చర్చి

ప్రేమకు ప్రతిరూపం క్రీస్తు.. **భీమవరం అర్బన్:** ఏసుక్రీస్తు అంటేనే ప్రేమ..దయకు ప్రతిరూపమని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. తెదేపా పట్టణ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో భీమవరంలోని అంబేడ్కర్ భవన్‌లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కేకు కోసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచమంతా ఆయన చూపిన శాంతి మార్గంలో పయనిస్తే అందరూ సంతోషంగా ఉంటారన్నారు. కృష్ణబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ గంటా త్రిమూర్తులు, తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, వేండ్ర శ్రీనివాస్, యాళ్ల వెంకటేశ్వరరావు, బజ్జీబాబు, ఎద్దు ఏసుపాదం, తెదేపా పట్టణాధ్యక్షుడు మద్దుల రాము, ప్రధాన కార్యదర్శి చెల్లబోయిన గోవింద్ పాల్గొన్నారు.

కేకు కోస్తున్న సీతారామలక్ష్మి, నాయకులు

సైనిక సంక్షేమ నిధికి విరాళం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: సాయుధ దళాల జెండా దినోత్సవంలో భాగంగా డీఎన్నార్ కళాశాల ఎన్‌సీసీ సీనియర్ డివిజన్ క్యాడెట్ల ఆధ్వర్యంలో సైనిక సంక్షేమ నిధికి రూ.46,116 సేకరించారు. 19వ ఆంధ్రా బెటాలియన్ నాయక్ సుబేదార్ అప్పలనాయుడు మంగళవారం ఆ నగదు చెక్కు రూపంలో అందజేసినట్లు ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ ఎ.వీరయ్య తెలిపారు. ప్రిన్సిపల్ జి.మోజెస్, పరిపాలన అధికారి పి.రామకృష్ణంరాజు పాల్గొన్నారు.

బెటాలియన్ అధికారులకు చెక్కు అందజేస్తున్న డీఎన్నార్ యాజమాన్యం

అందుబాటులో యూరియా నిల్వలు



తనిఖీ చేస్తున్న ఏడీఏ ప్రతాప్‌జీవన్

ఆకివీడు, న్యూస్‌టుడే: యూరియా నిల్వలు రైతులకు అందుబాటులో ఉన్నాయని ఏడీఏ ప్రతాప్ జీవన్ తెలిపారు. మంగళవారం ఆయన ఆకివీడు, చినమిల్లిపాడు తదితర గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలు, దస్త్రాలను పరిశీలించారు. దాళ్వా సాగులో రైతులకు ఇబ్బంది లేకుండా ముందస్తుగానే ఎరువులు సహకార సంఘాల్లో, ప్రైవేటు డీలర్ల వద్ద ఉండేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. యూరియా బస్తాకు రూ.266.50 మాత్రమే రైతులు చెల్లించాలని, అంతకన్నా ఎక్కువ అడిగిన వారిపై చర్యలు తీసుకుంటామని ఏడీఏ హెచ్చరించారు.

వాకర్స్ సంఘానికి అవార్డులు

అందుకుంటున్న ప్రతినిధులు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఈ నెల 20, 21న విశాఖలో జరిగిన వాకర్స్ అంతర్జాతీయ కన్వెన్షన్ కార్యక్రమంలో తమ సంఘానికి నాలుగు విభాగాల్లో అవార్డులు లభించినట్లు భీమవరం డీఎన్నార్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కటికల పల్లారావు, కార్యదర్శి పాకలపాటి సీతారామరాజు తెలిపారు. అవార్డులు రావడం పట్ల డీఎన్నార్ కళాశాల సహాయ కార్యదర్శి ఆర్.రామకృష్ణంరాజు, సంఘ ప్రతినిధులు అభినందించారు.

చేయాలి మీరు.. పారాలి నీరు

కాలువల ప్రక్షాళనతోనే సాగు

పాలకోడేరు, న్యూస్‌టుడే

రబీ సీజన్ వచ్చిందంటే మోగల్లు, వేండ్ర పరిధిలో పంట పొలాలకు సాగునీటి కష్టాలు మొదలవుతాయి. గత వైకాపా హయాంలో ఐదేళ్లు నీటి సంఘాలు లేక కాలువలను పట్టించుకున్న నాథుడు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గత రబీలో నీటి సంఘాల కృషి ఫలితంగా సాగునీటి ఇబ్బందులు పెద్దగా లేకుండా గట్టెక్కారు. ఈ ఏడాది కూడా శివారు ప్రాంత పొలాలకు సైతం నీరు చేరే విధంగా కాలువల ప్రక్షాళనకు ముందుగానే చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

మోగల్లు నీటి సంఘం పరిధిలో సుమారు 5 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. సుమారు 15 పంట కాలువలు, మురుగు కాలువలపై ఆధారపడి సాగు చేయాల్సి ఉంది. ఇటీవల జరిగిన నీటి సంఘం సమావేశంలో సభ్యులతో పాటు, రైతులు కాలువల ప్రక్షాళన చేపట్టాలని ముక్తకంఠంతో అధికారులను కోరారు. పూడికతీత, గుర్రపుడెక్క, కర్రనాచు తొలగింపు పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. ఆయా కాలువల ప్రక్షాళన పూర్తయితేనే రబీ, వచ్చే ఏడాది ఖరీఫ్ పంటలు చేతికొస్తాయని రైతులంటున్నారు.

పెద్దపుంత మైనరు కాలువ

● రైతుల సూచనల మేరకు 15 పంట కాలువల ప్రక్షాళన చేయాలని తీర్మానం చేసి సంఘం తరఫున ప్రభుత్వానికి పంపినట్లు నీటి సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి సూర్యనారాయణరాజు తెలిపారు. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతామని అన్నారు.

ఈ పనులు అవసరం

● రేలంగి ఛానల్ 14.00 కి.మీ నుంచి 16.00 కి.మీ వరకు పూడికతీత, 13.665 కి.మీ నుంచి 23.00 కి.మీ వరకు కర్రనాచు తొలగింపు, 20.00 కి.మీ నుంచి 21.00 కి.మీ వరకు కుడి గట్టు పటిష్టం చేయాల్సి ఉంది. ● మోగల్లు బ్రాంచ్ ఛానల్ 0.00 కి.మీ నుంచి 4.269 కి.మీ టైలెండ్ వరకు మట్టి పూడిక తీత పనులు, 13.665 కి.మీ నుంచి 23.00 కి.మీ వరకు కర్రనాచు తొలగింపు చేపట్టాలి.

● కోరుకొల్లు డ్రెయిన్, మధ్యపుంత మైనరు డ్రెయిన్, వీర్రాజు కోడు, ఊరకోడు, పెద్దపుంత, గేదలకోడు, బొర్రకోడు, బంగారాజు కోడు మైనరు డ్రెయిన్లలో పూడిక తీయాల్సి ఉంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	భీమవరం గునుపూడి: 80085 74474
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: ? మెంటే వారితోటలోని గ్రంధి చల్లారావు నగర్‌లో వీధి దీపాలు గత వారం రోజులుగా వెలగడం లేదు. రాత్రి సమయంలో నానా అవస్థలు పడుతున్నాం. - వెంకట్రావు, స్థానికులు
✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - సాంబశివ, విద్యుత్తు పురపాలక ఏఈ

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ? రాయలం బైపాస్‌రోడ్డు వెంబడి కొందరు చెత్త వేస్తున్నారు. దానిని తొలగించాలి. - సత్యనారాయణ
✔ వెంటనే తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. - వీర్రాజు, పంచాయతీ కార్యదర్శి

పాలకోడేరు, న్యూస్‌టుడే: ? కోరుకొల్లు ఎస్సీ కాలనీ సమీపంలో ఏర్పాటు చేసిన పేదల కాలనీల్లో రోడ్లు, డ్రెయినేజీ సౌకర్యాలు కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. - ఎం.నాగేశ్వరరావు, కోరుకొల్లు
✔ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు చేశాం. నిధులు మంజూరు కావాల్సి ఉంది. - నరసింహారావు, ఏఈ, గృహ నిర్మాణశాఖ, పాలకోడేరు

ఆకివీడు, న్యూస్‌టుడే: ? పెదకాపవరం గ్రామ పరిధిలో కొన్నిచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతున్నాం. - సతీష్, గ్రామస్థుడు
✔ పాడైన వీధి దీపాలను తొలగించి వాటి స్థానంలో కొత్త దీపాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. - వెంకన్న, పంచాయతీ కార్యదర్శి

సుపరిపాలన అందించాలి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: నిబంధనలు పాటిస్తూనే ప్రజలకు సుపరిపాలన అందించాలని కలెక్టర్ నాగరాణి సూచించారు. సుపరిపాలన వారోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో ఆమె కార్యశాల నిర్వహించి మాట్లాడారు. ఎవరు ఓపికగా ప్రజల సమస్యల వింటారో వారు మంచి పరిపాలన అధికారిగా పేరు తెచ్చుకుంటారని అన్నారు. ప్రజలకు నిస్వార్థంగా సేవలందించాలన్నారు.

బ్యాడ్మింటన్‌లో విజయం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డీఎన్నార్ కళాశాల ఆవరణలో ఈ నెల 21న జరిగిన పోటీల్లో భీమవరం విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు జి.వెంకటచరణ్, బి.యశ్వంత్‌కుమార్ విజేతగా నిలిచారని ప్రిన్సిపల్ జి.శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ ఎం.శ్రీలత్న, అధ్యాపకులు మంగళవారం వారిని అభినందించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: వేతనాల ఆలస్యం ఇబ్బందులు తొలగించాలని కోరుతూ 1998 ఎంటీఎస్ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.సాయిశ్రీనివాసుకు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగ విరమణను 62 ఏళ్లకు పెంచి కనీస పింఛను విధానాన్ని అమలు చేసేలా చూడాలని, తమ ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విన్నవించారు.

వెంకట్రామయ్య సేవలు చిరస్మరణీయం

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: దివంగత మాజీ ఎమ్మెల్యే నాచు వెంకట్రామయ్య పట్టణానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. వెంకట్రామయ్య వర్ధంతి సందర్భంగా నాచువారి కూడలిలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణంలో పురపాలక సంఘ కార్యాలయానికి, హౌసింగ్ బోర్డు కాలనీకి భూమిని సేకరించిన ఆయన సేవా రంగాల్లో విశిష్ట సేవలు అందించారని కొనియాడారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు, నాయకులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం మాజీ శాసనసభ్యుడు నాచు వెంకట్రామయ్య వర్ధంతి సందర్భంగా పురపాలక కార్యాలయ ఆవరణలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, నాచు శేషగిరిరావు, పురపాలక సహాయ కమిషనర్ ఎ.రాంబాబు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ

రాయకుదురు (వీరవాసరం), న్యూస్‌టుడే: ఇటీవల వీరవాసరం ఎంఆర్‌కె జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో రాయకుదురు జడ్పీ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులు జె.సాయిజశ్వంత్, డి.జయసాయిశ్రీనివాసులు జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు కానుకొలను శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిన వీరిని స్ఫూర్తిగా తీసుకోవాలని తోటి విద్యార్థులకు సూచించారు. గైడ్ ఉపాధ్యాయులు పి.నగేంద్రప్రసాద్, పి.తులసీరత్నమణి, ఆకుల శ్రీనివాస్, ల్యాబ్ ఉపాధ్యాయులు వంటి ఉపాధ్యాయులు కాయల వీరాస్వామి, సాకా వరప్రసాద్, సుబ్బరాజు, ప్రసాద్ అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో నారాయణ, డీవైఈవో రమేష్

కలవపూడి చెరువులో తగ్గిన నీరు

ఒక్కపూటే తాగునీటి సరఫరా

కలవపూడి (కాళ్ల), న్యూస్‌టుడే: వేసవికి ముందే కలవపూడిలో తాగునీటి చెరువు అడుగంటింది. దీంతో రోజుకు ఒక్క పూట మాత్రమే సరఫరా చేస్తున్నారు. పంచాయతీ పరిధిలో మామిడిపూడి, వావిలాలపాడు అనుబంధ గ్రామాలు ఉన్నాయి. ఇక్కడ సుమారు 6 వేల మందికి పైగా జనాభా ఉన్నారు. ఇరిగేషన్ సమస్య కారణంగా చెరువుకు నీరెక్కక ఇబ్బంది తలెత్తిందని, త్వరలో పూర్తిస్థాయిలో నింపి రెండు పూటలా అందించేందుకు ప్రయత్నిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పవి తెలిపారు.

రంగసాయికి పరామర్శ

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: సంఘ సేవకుడు చెరుకువాడ రంగసాయి ఇటీవల హైదరాబాద్‌లో గుండెకు ఆపరేషన్ చేయించుకున్నారు. ఆయనను మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.ఐజక్‌బాబు, తోట భోగయ్య, కె.శ్రీనివాస్ పరామర్శించారు.

పెద్దల ఆక్రమణలు కనిపించవా?

కోళ్లపర్రు (ఆకివీడు), న్యూస్‌టుడే: పేదల ఇళ్లు తప్ప పెద్దల ఆక్రమణలు అధికారులకు, ప్రజాప్రతినిధులకు కనిపించడం లేదా? అని సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్‌వీ గోపాలన్ ప్రశ్నించారు. కోళ్లపర్రు పరిధిలో చినకాపవరం డ్రెయిన్ గట్టు వెంబడి ఉన్న ఇళ్లను తొలగించాలని అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈ అంశంపై మంగళవారం గోపాలన్ ఆ ప్రాంత వాసులను కలిశారు. ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకోకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. సీపీఎం ఏరియా కార్యదర్శి కె.తవిటి నాయుడు, సాకా కిసింజర్ పాల్గొన్నారు.

పంచాయతీలో అవకతవకలపై ఫిర్యాదు

సీసలి (కాళ్ల), న్యూస్‌టుడే: సీసలి పంచాయతీలో అవకతవకలపై డీపీవోకు ఫిర్యాదు చేసినట్లు మాజీ సర్పంచి కట్రెడ్డి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గ్రామంలో అనధికారికంగా పైపులైను కనెక్షన్లు ఇచ్చి రూ.లక్షలు వసూలు చేసి పంచాయతీకి జమ చేయలేదని ఆరోపించారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా పంచాయతీ అధికారులతో పాటు ఉప సభాపతి రఘురామ కృష్ణరాజు, కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు శ్రీనివాసరావు చెప్పారు.

అదనపు కట్నంపై కేసు

వెలివర్రు (ఉండి), న్యూస్‌టుడే: అదనపు కట్నం కోసం తన భర్త వేధిస్తున్నాడని వెలివర్రులోని ముక్కువానిచెరువు (గరువు)కు చెందిన ఒక వివాహిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైందని ఉండి పోలీసులు తెలిపారు.

పదవులకు వన్నె తెచ్చేలా శ్రమించాలి

ఉణుదుర్రు (ఉండి), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ పదవులకు వన్నె తెచ్చేలా శ్రమించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ జుత్తిగ నాగరాజు సూచించారు. ఉణుదుర్రులో భూనీల రాజ్యలక్ష్మి సమేత కేశవస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా వానపల్లి రామలక్ష్మణరావు, ట్రస్టీగా దాట్ల వెంకటేశ్వరరావు, సభ్యులుగా తిప్పర్తి వెంకట సాయి దుర్గా ప్రసాద్, మజ్జి శ్రీలక్ష్మి, దొంతర జ్యోతి, పలకెట్టి శివ, అల్లూరి పార్వతీదేవి, కరికెట్టి రత్నకుమారి, చేబోలు సత్యనారాయణలతో ఆలయ కార్యనిర్వహణాధికారి తోట శ్రీనివాసరావు మంగళవారం ప్రమాణ స్వీకారం చేయించారు. సర్పంచి పిన్నంరాజు నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో జుత్తిగ శ్రీనివాస్, బండారు రాఘవులు, బండారు సాయి, మాండ్రు సందీప్ తదితరులు పాల్గొన్నారు. ● పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ సభ్యులుగా తిప్పర్తి సురేష్, దాట్ల ఆంజనేయరాజు, గోవర్ధనం విజయలక్ష్మి, గంగిశెట్టి నాగమణి, పైలా వెంకటరమణ, పెనుమజ్జి దుర్గా నాగలక్ష్మి, బండారి నాగేశ్వరరావు, పప్పల శివనారాయణలు ప్రమాణ స్వీకారం చేశారు.

ఆలయ కమిటీతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఈవో శ్రీనివాసరావు

రద్దీ మార్గం.. ఎప్పుడు విస్తరణకు మోక్షం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: భీమవరం నుంచి జువ్వలపాలెం వెళ్లేందుకు ఉన్న రెండు మార్గాల్లో ఒకటి ఈ రోడ్డు. ఈ మార్గంలో ఎక్కడ రైల్వే గేటు లేకపోవడంతో పట్టణంలోని జువ్వలపాలెం రోడ్డు మీదుగా నిత్యం వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. జిల్లా కేంద్రం ఆయ్యాక రద్దీ మరింత ఎక్కువైంది. దానికి అనుగుణంగా రోడ్డును విస్తరించాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. రెండేళ్ల కిందట అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణకు ప్రధాని మోదీ భీమవరం వచ్చినప్పుడు రోడ్డును అభివృద్ధి చేస్తారని ప్రచారం జరిగింది. అధికారులు కూడా కొలతలు వేసి హడావుడి చేశారు. తర్వాత ఆ విషయమే మర్చిపోయారు. కళ్ల, సీసలి, జువ్వలపాలెం, ఏలూరుపాడు మీదుగా కలిదిండి, గుడివాడ, విజయవాడ వెళ్లేందుకు ఇది ఎంతో అనువైన రహదారి. ఇక్కడే సమీపంలో రైస్ మిల్లులు, ఎస్సీ బంగ్లాలు ఉన్నాయి.

ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల వద్ద జువ్వలపాలెం రోడ్డు దుస్థితి

ఈ సారైనా ఉంటుందా?.. భీమవరంలో రోడ్ల వెంబడి ఉన్న ఆక్రమణలపై కలెక్టర్ నాగరాణి ఇటీవల ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వాటిని తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. పట్టణంతో పాటే చినఅమిరం పంచాయతీ పరిధిలో ఉన్న ఈ రహదారి వెంబడి ఉన్న ఆక్రమణలు తొలగించారు. ఈసారైనా ఇక్కడ రహదారిని విస్తరించి అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే మళ్లీ ఆక్రమణలు పెరిగిపోతాయని అంటున్నారు. రోడ్డు అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేస్తున్నామని ర.భ.శాఖ ఏఈ రాజశేఖర్ తెలిపారు.

శ్రీవారికి శాంతి కల్యాణం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: జువ్వలపాలెం రోడ్డులోని దిజేశర్ సత్రం అనుబంధ సంస్థ పద్మావతీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసం, స్వామి జన్మ నక్షత్రమైన శ్రవణ సందర్భంగా ఉదయం స్వామి, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, లక్ష తులసి అర్చన, కుంకుమార్చన, శాంతి కల్యాణం నేత్రపర్వంగా నిర్వహించారు.

ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవాలు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: గునుపూడి నాచువారి కూడలి సమీపాన ఉన్న పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ 9వ వార్షిక మహోత్సవాలు బుధవారం నుంచి 30 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. రోజూ ఉదయం స్వామికి విశేష పూజలు, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు దాతల సహకారంతో జరుగుతాయి.

దానాంజనేయస్వామికి పూజలు.. **పాలకోడేరు, న్యూస్‌టుడే:** మోగల్లులో సువర్చల సమేత దానాంజనేయస్వామికి అర్చకులు నాగరాజశర్మ తమలపాకు, సిందూర పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు.

నేటి నుంచి మండోదరమ్మ జాతర

గుమ్ములూరు (ఆకివీడు), న్యూస్‌టుడే: గుమ్ములూరు గ్రామ దేవత మండోదరమ్మ జాతర బుధవారం నుంచి జనవరి 21 వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మూడేళ్లకోసారి జరిగే ఈ జాతరను బుధవారం సాయంత్రం 3.15 గంటలకు ప్రారంభించనున్నట్లు ఉత్సవ కమిటీ ఛైర్మన్ కోపల్లి సాయిబాబు తెలిపారు.

ఆదర్శ రైతుకు సన్మానం

జగపతిరాజును సన్మానిస్తున్న ప్రిన్సిపల్ మురళీకృష్ణంరాజు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: సేంద్రియ విధానంలో పంటలు సాగు చేస్తున్న ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ ఎం.జగపతి రాజును ప్రిన్సిపల్ కె.వి.మురళీకృష్ణంరాజు, అధ్యాపకులు సన్మానించారు. రైతు నుంచి నేరుగా కొనుగోలుదారులకు ఉత్పత్తులు చేరాలని, ఇందుకు మరింత సాంకేతికత చేరువ చేసేలా యువత ఆలోచనలు ఉండాలని వక్తలు అన్నారు.

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం కాపు వనిత క్లబ్, కాపు సర్వీస్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి రైతులను క్లబ్ సభ్యులు సత్కరించి పండ్లు అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు గుండా రామకృష్ణ, వనిత క్లబ్ అధ్యక్షురాలు బి.లక్ష్మీకళ్యాణి, సభ్యులు పాల్గొన్నారు.

మాటతీరు బాగుండాలి

సమావేశంలో పాల్గొన్న రేషన్ డీలర్లు, అధికారులు

ఆకివీడు, న్యూస్‌టుడే: ప్రజలకు నాణ్యమైన సేవలందించాలని డీఎస్‌వో సరోజిని, ఏఎస్‌వో శివశంకర్ సూచించారు. ఆకివీడు తహసీల్దార్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రేషన్ డీలర్లతో వారు సమావేశం నిర్వహించారు. కొందరు దుకాణం నిర్వహణ, వ్యవహరిస్తున్న తీరుపై ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. మాట తీరు బాగుండాలని, లబ్ధిదారులు అడిగిన సందేహాలకు అర్థమయ్యేలా సమాధానం చెప్పాలని సూచించారు. డీఎస్‌వో, ఏఎస్‌వో మాట్లాడుతూ జిల్లాలో 26,398 స్మార్ట్‌కార్డులు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. తహసీల్దార్ ఫరూక్, ఆర్ఐ ఆంజనేయులు పాల్గొన్నారు.

తాగునీటి చెరువు అభివృద్ధి



మహదేవపట్నం (ఉండి), న్యూస్‌టుడే: చాలాకాలం తర్వాత మహదేవపట్నంలో మంచినీటి చెరువు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. సుమారు 20 రోజుల కిందట ఆరగట్టిన ఈ చెరువులో ఆఖరి నీటి చుక్క సైతం బయటకు పోయేలా పొక్లెయిన్‌తో బాటలు తీస్తున్నారు. సుమారు 30 ఏళ్ల కిందట అభివృద్ధి చేశారు. తర్వాత నిర్వహణ లోపంతో గట్లు జారిపోయి మట్టి, ఇతర వ్యర్థాలతో నిల్వ సామర్థ్యం బాగా తగ్గిపోయింది. పైగా నీరు పెట్టిన కొన్ని రోజులకే రంగుమారుతున్నాయి. ప్రజల సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని సర్పంచి వనిమా నాగ వెంకట సుబ్బలక్ష్మి శ్రీనివాస్ తెలిపారు. మైక్రో ఫిల్టర్ల ద్వారా శుద్ధి చేసిన తాగునీటిని కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్నామని, వాటిని పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రైతు సేవా కేంద్రం పరిశీలన

మహదేవపట్నం (ఉండి), న్యూస్‌టుడే: మహదేవపట్నంలో రైతు సేవా కేంద్రం భవనాన్ని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎన్.మోహన్‌దాస్, ఎంపీడీవో శ్రీనివాస్, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి జేవీటీ నాయుడు పరిశీలించారు. కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశాలతో డీఎస్‌డీవో కార్యాలయానికి అనువైన భవనం కోసం పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ఆర్ఎస్కే భవనం బాగుందనే విషయాన్ని కలెక్టర్‌కు తెలియజేస్తామని మోహన్‌దాస్ వివరించారు.

పెట్టుబడిని తగ్గించి దిగుబడిని పెంచండి

ఉండి, న్యూస్‌టుడే: సాగులో పెట్టుబడిని తగ్గించుకొని దిగుబడి పెంచుకునే దిశగా రైతులు కృషి చేయాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎన్.మల్లికార్జునరావు సూచించారు. ఉండి కేవీకేలో జాతీయ రైతు దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ఉండి మత్స్య పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త చంద్రశేఖర్ మాట్లాడుతూ మత్స్య రైతులను ప్రోత్సహించేందుకు దేశీయ మార్కెట్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. కేవీకే శాస్త్రవేత్తలు ఎన్.డెబోరా మెస్సియానా, ఎ.శ్రీనివాస్, వినయలక్ష్మి పాల్గొన్నారు.

బడి లేని ఊరు మాది

పాఠశాల మంజూరు చేయాలని విన్నవిస్తున్న సర్పంచి వెంకటరామరాజు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులో మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ కరారి జయలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. రాజులపేట సర్పంచి నల్లపురాజు వెంకట రామరాజు మాట్లాడుతూ తమ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను పిల్లలు తక్కువగా ఉన్నారని, కొత్తచెరువు ప్రాంతంలోని సీబీసీఎస్‌సీ పాఠశాలను విద్యార్థులు ఉన్నా నిర్వహణ లేక సుమారు 4 ఏళ్ల క్రితం రద్దు చేశారు. దీంతో 45 మంది పిల్లలు నిత్యం 3 కిలోమీటర్ల దూరంలోని కాళింగగూడెం పాఠశాలకు వెళ్లి చదువుకుంటున్నారని ఆవేదన చెందారు. కొత్తచెరువు ప్రాంతంలోనైనా బడిని మంజూరు చేయాలని కొన్నేళ్లుగా అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవిస్తూనే ఉన్నానన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎంఈవో సీతారామయ్య, ఎంపీడీవో బాబురావు చెప్పారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME భీమవరం బ్రాంచ్ (18200)
మల్టీప్లెక్స్ ఎదురుగా, ఉండి రోడ్, భీమవరం, ప.గో.జిల్లా., ఆం.ప్ర.-5342, ఫోన్ : 08816-231833

[రూల్ 8(1)] **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

CC Loan Account No: 42142411111

ఇందుమూలముగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **SME భీమవరం బ్రాంచ్ (18200), మల్టీప్లెక్స్ ఎదురుగా, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.54 ఆఫ్ 2002) ప్రకారము మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 నందలి రూలు 3తో చదివే సదరు సెక్షన్ 13 (2) ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు : 1. మెస్సర్స్ వినయ్ అక్వా, ప్రొప్రయిటర్: శ్రీ గుద్దటి వినయ్, తండ్రి : యేడుకొండలు,** డోర్ నెం.27-3-71, నేతాజీ వీధి, సపోట లాడ్జి, శ్రీరామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534202. **2. ప్రొప్రయిటర్ చిరునామా : శ్రీ గుద్దటి వినయ్, తండ్రి : యేడుకొండలు, ప్రొప్రయిటర్ : వినయ్ అక్వా,** డోర్ నెం.24-11-26, దివ్య సాయి అపార్ట్‌మెంట్ యస్1, బియస్‌యన్‌యల్ ఆఫీస్ దగ్గర, శ్రీరామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534202. **హామీదారు : శ్రీ గుద్దటి వినయ్, తండ్రి : యేడుకొండలు,** డోర్ నెం.24-11-26, దివ్య సాయి అపార్ట్‌మెంట్ యస్1, బియస్‌యన్‌యల్ ఆఫీస్ దగ్గర, శ్రీరామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534202. వారి బకాయి మొత్తం **తేది.19-08-2025 నాటికి రూ.81,77,880.00 (అక్షరాలా ఎనభై ఒక్క లక్షల డెబ్బై ఏడు వేల ఎనిమిది వందల ఎనభై రూపాయలు మాత్రమే) +** వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.20.08.2025** న సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు / హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని రూల్సు నందలి రూల్ 8 లతో చదివే సదరు సెక్షన్ 13(4) ప్రకారము **ది.22.12.2025** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకామునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత & హామీదారులు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) లోని నిబంధనలు గమనించగలరు.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **రూ.81,77,880.00** మరియు **తేది.20.08.2025** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME భీమవరం బ్రాంచ్ (18200), మల్టీప్లెక్స్ ఎదురుగా, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతల/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరములు

పశ్చిమ గోదావరి జిల్లా, ఉండి యస్ఆర్ఓ, కాళ్ళ మండలం, సీసాలి గ్రామం, ఆర్.నెం.243/3 లోని ఎ.0.26 సెంట్లు దానికి సమానమైన 1258.28 చ.గ.లు రెసిడెన్షియల్ ఖాళీ స్థలము శ్రీ గుద్దటి వినయ్, తండ్రి : యేడుకొండలు గారికి రిజిష్టర్డు అమ్మకం దస్తావేజు నెం.2536/2021, తేది.15-12-2021 ప్రకారం చెందినది. **హద్దులు : ఉత్తరం :** ఆర్.యస్.నెం.243/3బి లోని భూమి, **దక్షిణం :** ఇతరుల చేపల చెరువు, **తూర్పు :** రామాయణం నాగ విష్ణు సతీష్ గారి ఖాళీ భూమి & "33" అడుగులు ఉమ్మడి నడకమార్గము. **పడమర :** ఆర్.యస్.నెం.243/3 లోని భూమి.

తేది : **22.12.2025**
ప్రదేశం : భీమవరం

సం/-అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

ఆలయ అభివృద్ధికి సమష్టి కృషి

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ధర్మక ర్తల మండలి సమావేశం ఛైర్మన్ మీసాల రామచంద్రరావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అభివృ ద్ధిపై సభ్యులు, అర్చకులు మాట్లాడారు. ఆలయ అభివృద్ధికి, భక్తులకు అవసరమయ్యే సదుపాయాల కల్పనకు అంతా సమష్టిగా పనిచేయాలని ఛైర్మన్ సూచించారు.

సమావేశంలో పాల్గొన్న పాలకమండలి సభ్యులు, అర్చకులు

మార్టేరులో క్రీడా పోటీలు

మార్టేరు, న్యూస్‌టుడే: సంసద్ ఖేల్ మహోత్సవ్‌లో భాగంగా మార్టేరులోని ఎస్వీజీ క్రీడా ప్రాంగణంలో మంగ ళవారం బాస్కెట్‌బాల్ పోటీలు నిర్వహించారు. క్రీడా స్ఫూర్తిని, యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే దిశగా కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని నిర్వాహ కులు తెలిపారు. వివిధ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.

ఉప వైద్యాధికారి పరిశీలన

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాల కొల్లు మండలం లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడో రోజు పల్స్ పోలియో, ఇంటింటి సర్వే కార్యక్రమాల తీరును డిప్యూటీ డీఎంహెచ్‌వో వి.వరప్ర సాద్ పరిశీలించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

క్షీరారామంలో శివ సహస్రనామార్చనలు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయ అభిషేక మండ పంలో మంగళవారం శివ సహస్రనామార్చనలు నిర్వ హించారు. సప్త సోమవారం ప్రదక్షిణలు పూర్తి చేసిన భక్తులతో ప్రధాన అర్చ కులు భమిడిపాటి వెంకన్న, కిష్టప్పలు పూజలు చేయించారు.

పూజల్లో పాల్గొన్న భక్తులు

హనుమకు తమలపాకుల పూజ

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసా పురం పట్టణంలోని కపిల మల్లేశ్వరస్వామి దేవ స్థానం ప్రాంగణంలో ఉన్న ఉపాలయంలో ఆంజనే యస్వామికి మంగళవారం క్షీరాభిషేకాలు, తమల పాకుల పూజలు నిర్వహించారు.

దైవ నాయకస్వామిగా లక్ష్మీనారాయణుడు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లులోని అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ధనుర్మా సోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళ వారం ఉదయం స్వామిని దైవ నాయక స్వామిగా అలంకరించి పూజలు చేశారు.

సుబ్రహ్మణ్యేశ్వరుడికి అభిషేకాలు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: నత్తారామేశ్వరంలో కొలువైన సుబ్రహ్మణ్యే శ్వర స్వామికి మంగళవారం పంచామృతాలతో అభిషేకాలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు.

ప్రేమతత్వమే క్రీస్తు మార్గం

మొగల్తూరు, న్యూస్‌టుడే: ఏసు క్రీస్తు బోధించిన ప్రేమత త్వాన్ని అలవరుచుకోవాలని నరసాపురం ఆర్డీవో దాసి రాజు సూచించారు. మొగల్తూ రులోని పాలపర్తివారిపేటలో ఉన్న లూథరన్‌పర్సి-2లో మంగళవారం రాత్రి నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సంఘ సీనియర్ పెద్దలు లాజరు, సంఘస్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్డీవో రాజు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: రుస్తుంబాద శివారు మంగళ గుంట పాలెం సెయింట్ పాల్స్ లూథరన్ చర్చి వార్షికోత్సవం మంగళ వారం జరిగింది. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఈ వేడుకలో పాల్గొని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు ఎస్ఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యా ర్థులు క్రిస్మస్ గీతాలు ఆలపించి సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు.

సుపరిపాలన అందించాలి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: నిబంధనలు పాటిస్తూనే ప్రజలకు సుప రిపాలన అందించాలని కలెక్టర్ నాగరాణి సూచించారు. సుపరిపాలన వారో త్సవాల్లో భాగంగా కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో ఆమె కార్యశాల నిర్వ హించి మాట్లాడారు. ఎవరు ఓపికగా ప్రజల సమస్యలు వింటారో వారు మంచి పరిపాలన అధికారిగా పేరు తెచ్చుకుంటారని అన్నారు.

ప్రజారోగ్యం ప్రశ్నార్థకం!

అధ్వానంగా పారిశుద్ధ్య నిర్వహణ

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. డ్రెయిన్లలో పూడికను సక్రమంగా తొలగించడం లేదు. దీంతో వ్యర్థాలు అడ్డుపడి మురుగు రహదారులపైకి చేరుతోంది. నిత్యం దుర్వాసన, దోమల బెడదతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.

కచ్చా డ్రెయిన్లే దిక్కు..

● పట్టణ పరిధిలోని పొన్నపల్లి, మాధవాయిపాలెం, జంపావారి వీధి, దేవుని తోట, రాయపేట, శనివారపు వీధి, శివాలయం వీధి ప్రాంతాల్లో నేటికీ కచ్చా డ్రెయిన్లు దర్శనమి స్తున్నాయి. వీటిలో మురుగు నిలిచిపోతోంది. పందుల సంచారంతో డ్రెయిన్లు పూడిపోయి సమస్య తీవ్ర రూపం దాలుస్తోంది. ● సిద్ధాని వారి వీధి, మునసబు వారి వీధుల్లో డ్రెయిన్ల నుంచి ప్రధాన కాలువకు వెళ్లే మార్గాల్లో కల్వర్టులు దెబ్బతిన్నాయి. దీంతో మురుగు రహదారిపైకి చేరు తోంది. మరోవైపు చెత్తను ఎప్పటికప్పుడు తొలగించక పోవడంతో అవి డ్రెయిన్లలోకి చేరుతున్నాయి. ● పట్టణ పరిధిలో ప్రధాన ప్రాంతాల్లోని మురు గును మళ్లించాల్సిన ప్రధాన డ్రెయిన్‌లోనూ పూడికను పూర్తి స్థాయిలో తొల గించడం లేదు. మురుగు నిలిచిపో వడంతో దోమల బెడద పెరిగి వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నామని పట్టణ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సిద్ధానివారి వీధిలో రోడ్డుపైకి చేరిన వ్యర్థాలు, మురుగు

పరిష్కరిస్తాం: పట్టణంలో డ్రెయిన్ల ప్రక్షాళన పనులు చేపట్టాం. సమస్య ఉన్న ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తాం. దోమల నివారణకు చర్యలు చేపడతాం.
- ఎం. అంజయ్య, పురపాలక కమిషనర్

పట్టణంలో ఇలా.. ✪ జనాభా: 70 వేలు ✪ వార్డులు: 31 ✪ డ్రెయిన్ల పొడవు: 125 కి.మీ.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	:80085 74504	ఆచంట	:90631 44737
పాలకొల్లు	:80085 74510	పెనుగొండ	:80085 74469
పోడూరు	:90631 44741	పెనుమంట్ర	:91212 29087

నరసాపురం, పట్టణం, న్యూస్‌టుడే: ? పార్కురోడ్డు, ఇతర ప్రధాన రహదారుల పక్కన చెత్త పేరుకుపోయి పారిశుద్ధ్యం క్షీణి స్తోంది. - గాదిరెడ్డి వనమయ్య, నరసాపురం
? బస్టాండ్ సమీపాన చెత్త పేరుకుపోయింది. - శ్రీనివాసరావు
✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - పాత్రుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్
పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ? 23వ వార్డు పరిధి పోలీ స్‌స్టేషన్ సమీపాన గోరింటాడ బాక్స్ ఛానల్‌పై, రహదారుల్లో చెత్తను సరిగా శుభ్రం చేయడం లేదు. - మంగామణి, పాలకొల్లు
✔ పరిశీలించి శుభ్రం చేయిస్తాం. - లక్ష్మణ్, ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య అధికారి
? చిత్రాయచెరువు వద్ద వీధి దీపాలు వెలగడం లేదు. - లక్ష్మి
✔ పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. - రాజ్‌కుమార్, పురపాలక డీఈ
పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? యాళ్లవానిగరువు పరిధి ఐశ్వర్య నగర్‌లో వీధిదీపాలు వెలగడం లేదు. - పెద్దిరాజు, స్థానికుడు
✔ మరమ్మతులు చేయిస్తాం. - పి.శ్రీనివాస్, ఇన్‌ఛార్జి కార్యదర్శి
మొగల్తూరు, న్యూస్‌టుడే: ? కొండావారిపాలెం కాలనీలో వీధిదీపాలు సక్రమంగా వెలగడంలేదు. రాత్రి వేల రాకపోక లకు ఇబ్బంది పడుతున్నాం. - ప్రసాద్, మొగల్తూరు
✔ మరమ్మతులకు చర్యలు చేపడతాం. - వై.మహేశ్, ఇన్‌ఛార్జి కార్యదర్శి

వ్యర్థాల తొలగింపు.. పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండ సంతమార్కెట్ ఆవర ణలో చెత్త సమస్యపై ఈ నెల 21న 'ఈనాడు- మేమున్నాం. మీకు తోడుగా'లో ప్రచురితమైన వార్తకు సర్పంచి శ్యామలా సోని, ఎంపీడీవో సూర్యనారాయణమూర్తి స్పందించి పారిశు ద్ధ్య పనులు చేయించారు.

శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాయకర్

ఉచిత వైద్య సేవలు అభినందనీయం

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: దాతలు, సంస్థలు పేదల కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. సీతారామపురం సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు కల్యాణం తాతాజీ, పాలక వర్గాన్ని అభినందించారు.

అందుబాటులో యూరియా నిల్వలు

ఆకివీడు, న్యూస్‌టుడే: యూరియా నిల్వలు రైతులకు అందుబాటులో ఉన్నాయని ఏడీఏ ప్రతాప్ జీవన్ తెలిపారు. మంగళవారం ఆయన ఆకివీడు, చినమిరపాడు తదితర గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలు, దస్త్రాలను పరిశీలించారు. దాళ్వా సాగులో రైతులకు ఇబ్బంది లేకుండా ముందస్తు గానే ఎరువులను సహకార సంఘాల్లో, ప్రైవేటు డీలర్ల వద్ద ఉండేలా చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు. యూరియా బస్తాకు రూ.266.50 మాత్రమే రైతులు చెల్లించాలని, అంతకన్నా ఎక్కువ అడిగిన వారిపై చర్యలు తీసుకుంటా మని ఏడీఏ హెచ్చరించారు.

వర్తమాన అంశాలపై అవగాహన అవసరం

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు వర్తమాన అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఉపా ధ్యాయులు సూచించారు. నరసాపురం పట్టణంలోని శ్రీ సూర్య ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'వర్త మాన అంశాలు- జనరల్ నాలెడ్జ్'లలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో పైలాబత్తుల రోషిత (తొమ్మిదో తరగతి), మైలాబత్తుల భవిత (ఎనిమిదో తరగతి), బొడ్డు ఉమా నాగసాయి(పదో తరగతి) వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ, ఉపాధ్యాయులు బోయి రామచంద్రారెడ్డి, డి. శ్రీకళ, ఆర్.సతీశ్, ఎం. రాజేశ్, కె.నాగ శ్రీను, సూర్య కుమారిలు బహుమతులు అందజేశారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఆదిత్య పాఠశాలలో.. నరసాపురం ఆదిత్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వ ర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో చెల్లబోయిన ధరణి సస్య (ఎనిమిదో తరగతి), అందే ప్రణతి నాగసాయి (ఏడో తరగతి), ఆకుల సతీశ్‌కుమార్ (తొమ్మిదో తరగతి) వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. ప్రధానోపా ధ్యాయుడు రాజశేఖర్‌వర్మ, ఉపాధ్యాయులు విజేతలకు బహుమతులు అందజేశారు.

ఎస్ఎన్ఎస్ పురపాలక పాఠశాలలో.. పట్టణంలోని ఎస్ఎన్ఎస్ పురపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహిం చారు. 'వర్తమాన అంశాలు, జనరల్ నాలెడ్జ్'లలో నిర్వ హించిన క్విజ్ పోటీల్లో కె. ఐశ్వర్య(ఎనిమిదో తరగతి), ఎండీ సుమయ్య (తొమ్మిదో తరగతి), అల్లూరి హర్షిత(ఏడో తరగతి) విజేతలుగా నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయురాలు యు. పెద్దిరాజు, ఉపాధ్యాయులు కె.భవాని, బి.శారద, ఆర్.భారతీదేవి, కె.నాగరాజు బహుమతులు అందజేశారు.

పాలకొల్లులో.. పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు ఎల్ఆర్‌పేట మాంటిస్సోరీస్ జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో 35 మంది విద్యార్థులు పాల్గొనగా ఎల్బీవీఎస్ పవన్(ఎంపీసీ), జీ.నన దీప్ (ఎంపీసీ), పి.పూజిత(ఎంపీసీ)లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ ఎన్.షణ్ముఖసాయి, అధ్యాపకురాలు యు.శైలజ బహుమ తులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

పంట కాలువలో అవరోధాలు

వడలి(పెనుగొండ), న్యూస్‌టుడే: రబీ సాగుకు రైతులు సన్నద్ధమ వుతున్న తరుణంలో వడలి- వెంకట్రామపురం పంట కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి ప్రవాహానికి అవరోధంగా మారాయి. కాలువ వెంబడి చెత్త పేరు కుపోవడంతో పెనుగొండ- సిద్ధాంతం రహదా రిలో రాకపోకలు సాగించే వాహన చోదకులు, ప్రయా ణికులు దుర్వాస నతో ఇబ్బంది పడుతున్నారు.

కాలువ ద్వారా వ్యర్థాలు పొలాల్లోకి చేరి వ్యవసాయ పనులు చేసే సమయంలో గాయాలవుతున్నాయని, శివారు ప్రాంతాలకు తగిన స్థాయిలో జలాలు చేరడం లేదని రైతులు వాపోతున్నారు. పంట కాలువలో చెత్త వేయకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈ అంశంపై ఎంపీడీవో టి.సూర్యనారాయణమూర్తి స్పందిస్తూ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.

ఝాన్సీ సీరియల్ చిత్రీకరణ

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: 'ఈటీవీ'లో ప్రసారమవుతున్న ఝాన్సీ సీరియల్ చిత్రీకరణ మంగళవారం ఉదయం సిద్ధాంతంలో గోదావరి తీర ప్రాంతంలో జరిగింది. నది మధ్యలో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిం చారు. చిత్రీకరణను వీక్షించేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

ఆక్రమణల తొలగింపు

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూ రులో ప్రధాన సాగునీటి కాలువ గట్టుపై ఆక్రమణల తొలగింపు పనులను మంగ ళవారం పంచాయతీ యంత్రాంగం చేపట్టింది. తొలి దశలో గట్టుపై చెత్త, చెట్లు, పాకలు తొలగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

రైతు సేవా కేంద్రం పరిశీలన

మహదేవపట్నం (ఉండి), న్యూస్‌టుడే: మహదేవపట్నంలో రైతు సేవా కేంద్రం భవనాన్ని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎన్.మోహన్‌దాస్, ఎంపీడీవో శ్రీనివాస్, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి జేవీటీ నాయుడు పరిశీలించారు. కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశాలతో డీఎస్ డీవో కార్యాలయానికి అనువైన భవనం కోసం పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

మద్యం ఇప్పించలేదని దాడి

నరసాపురం, న్యూస్‌టుడే: మద్యం ఇప్పించలేదని ఆగ్రహించి ఓ వ్యక్తిపై దాడికి పాల్పడిన ఇద్దరు నిందితులపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు నరసాపురం పట్టణ ఎస్సై సీహెచ్ జయలక్ష్మి తెలిపారు. ఆమె తెలిపిన సమా చారం ప్రకారం.. చినమామిడిపల్లికి చెందిన నిప్పులేటి పోతురాజు ఈ నెల 22న పట్టణంలో బార్‌వద్ద మద్యం తాగుతుండగా అక్కడకు వచ్చిన పప్పుల సాయి, దుర్గారావులు వారికి కూడా మద్యం ఇప్పించాలని కోరారు. తనవద్ద డబ్బు లేదని పోతురాజు చెప్పడంతో వారు ఆగ్రహించి అతడిపై దాడిచేసి గాయపరిచారు. పోతురాజు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అక్కడి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

దోపిడీ కేసులో నిందితుడికి జైలు శిక్ష

నరసాపురం, న్యూస్‌టుడే: రాత్రి వేళ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వారిపై దాడిచేసి నగదు లాక్కెళ్లిన కేసులో నిందితుడికి న్యాయమూర్తి ఏడాది జైలు శిక్ష విధించారు. పట్టణ సీఐ బి.యాదగిరి తెలిపిన సమాచారం ప్రకారం.. భీమవరం మండలం దిర్సుమర్రుకు చెందిన గూడవల్లి కులశేఖర్ సుమారు పది నెలల కిందట తన మిత్రులతో కలిసి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా పట్ట ణానికి చెందిన తిరుమాని చంద్రశేఖర్ (చక్రధర్), గొల్ల వివేక్ రాజులు దాడి చేసి రూ.వెయ్యి నగదు, చరవాణి లాక్కెళ్లారు. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసు స్టేషన్లో కేసు నమోదైంది. విచారణ అనంతరం నింది తుడు చంద్రశేఖర్‌పై నేరం రుజువు కావడంతో అతడికి ఏడాది కఠిన కారా గార శిక్ష విధిస్తూ అదనపు సివిల్‌జడ్జి ఎస్.రాజ్యలక్ష్మి తీర్పు చెప్పారు. వివేక్ రాజ్‌పై అభియోగం రుజువు కాకపోవడంతో అతడ్ని విడుదల చేశారు. ప్రాసి క్యూషన్ తరపున ఏపీపీ బీర సిద్ధార్థ వాదనలు వినిపించారు.

రోడ్డు ప్రమాదంపై విచారణ

పెనుమంట్ర, న్యూస్‌టుడే: పెనుమంట్ర మండలం పొలమూరులో జరి గిన రోడ్డు ప్రమాదంపై త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో విచారణ చేయాలనే కలెక్టర్ ఆదేశాల మేరకు పోలీసు, రవాణా, ఆర్‌అండ్‌బీ శాఖల అధికారులు మంగళవారం ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఆర్‌అం డ్‌బీ డీఈ విజయలక్ష్మి, ఇన్‌ఛార్జి ఎస్సై కట్టా వెంకటరమణ, తణుకు రవాణా శాఖాధికారి శ్రీనివాస్ తదితరులు ప్రమాదానికి కారణాలపై ఆరా తీశారు. ఈ ప్రమాదంపై మృతుడు రాజు తండ్రి భాస్కరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఎస్సై వెంకటర మణ తెలిపారు. ఏలేటి రాజు, అంజిబాబు, కోళ్ల సత్యనారాయణ మృతదే హాలకు తణుకు ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్తి చేశారు. రాజు, సత్యనారాయణల అంత్యక్రియలు మంగళవారం రాత్రికి పూర్తయ్యాయి.

హస్తకళ.. ఆకట్టుకునేలా!

రుస్తుంబాదలో ఉత్పత్తుల ప్రదర్శన

నరసాపురం, గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం మండలం రుస్తుంబాదలోని ఇంటర్నేషనల్ లేసు ట్రేడింగ్ సెంటర్ ఆవరణలో జాతీయ హస్తకళల ప్రోత్సాహక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన విభిన్న ఉత్పత్తులకు వేది కగా నిలుస్తోంది. రాజస్థాన్, తమిళ నాడు, కర్ణాటక, హరియాణా, మధ్య ప్రదేశ్, మహారాష్ట్రలతో పాటు ఏపీలో పలు జిల్లాలకు చెందిన చేతి వృత్తిదా రులు రూపొందించిన ఉత్పత్తులు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ఈ నెల 20న ప్రారంభమైన ఈ ప్రద ర్శన బుధవారంతో ముగియనుంది.

ఎంతో ప్రయోజనం..

ఇలాంటి ప్రద ర్శనలు చేతివృత్తి దారులకు ప్రయోజనకరంగా ఉంటాయి. నేను పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ప్రదర్శ నల్లో లేసు ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ ఉపాధి పొందుతున్నా. జిల్లాలోనూ జాతీయస్థాయి ప్రదర్శన ఏర్పాటు చేయడం శుభ పరిణామం. స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా ప్రజలు ఇక్కడకు తరలివస్తున్నారు. - పులపర్తి మహాలక్ష్మి, పసలదీవి

ఆదాయం బాగుంది

నేను టెక్స్‌టైల్ డిజై నింగ్ (హ్యాండ్‌బ్లాక్ ప్రింటింగ్)లో డిప్లొమా పూర్తిచేసి సొంతంగా తయారీ యూనిట్ నెల కొల్పా. నాతో పాటు మరో నలుగురికి ఉపాధి లభిస్తుంది. గత ఏడేళ్లుగా జాతీయ స్థాయి ప్రదర్శనల్లో స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నా. వీటి ద్వారా మంచి ఆదాయం సమకూరుతోంది. ఇలాంటి ప్రదర్శనల ద్వారా తక్కువ ధరలకే నాణ్యమైన ఉత్పత్తులు వినియోగదారులకు లభి స్తాయి. - ముత్యం సింధు, విశాఖపట్నం

లేసు ఉత్పత్తులను తిలకిస్తున్న మహిళలు

వృత్తిదారులకు ప్రోత్సాహం



కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు చేతివృత్తిదారులను ప్రోత్సహించేలా కృషి చేస్తు న్నాయి. రుస్తుంబాదలో అంతర్జాతీయ లేసుట్రే డింగ్ సెంటరుకు జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంది. ఇక్కడ జాతీయ స్థాయి ప్రదర్శనలకు అవస రమైన సౌకర్యాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో వృత్తిదారులను ప్రోత్సహించే దిశగా గత రెండేళ్లుగా ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నాం.
- కల్వకొలను నాగతులసీరావు, ఐఎల్‌టీసీ కన్వీనర్, జాతీయ హస్తకళల ఎగుమతి ప్రోత్సాహక సంస్థ డైరెక్టర్

వేగంగా రహదారి విస్తరణ పనులు

పోడూరు, న్యూస్‌టుడే: జిన్నూరు- జిన్నూరుపాలెం రహదారి విస్తరణ, అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. పదేళ్ల నుంచి ఈ రహదారి మరమ్మతులకు నోచుకోకపోవ డంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో మంత్రి నిమ్మల రామానాయుడు చొరవ తీసుకొని రూ.2.50 కోట్లు మంజూరు చేయించడంతో మూడు కిలో మీటర్ల మేర రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టారు. జిన్నూరులో శాఖా గ్రంథా లయం నుంచి రమణ మహర్షి ఆశ్రమం వరకు 700 మీటర్ల మేర సీసీ రహ దారి, 800 మీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మించనున్నారు. ప్రస్తుతం సీసీ రోడ్డు పనులు చేపట్టారు. వచ్చే ఏడాది మార్చి నాటికి పనులు పూర్తి చేయను న్నట్లు పంచాయతీరాజ్ (స్పెషల్) ఏఈ సూర్యకుమార్ తెలిపారు.

వనితా క్లబ్‌కు ఉత్తమ అవార్డు

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట మండల వనితా క్లబ్‌కు అంతర్జాతీయ వాకర్స్ క్లబ్ ఉత్తమ అవార్డు లభించినట్లు భీమలాపురం గ్రామానికి చెందిన కొత్త కనకరత్నమాల మంగళవారం తెలిపారు. విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షురాలు ఎం.ప్రభావతి నుంచి ఈ అవార్డు అందుకున్నట్లు పేర్కొన్నారు.

యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తా మని యూటీఎఫ్ నాయకులు తెలిపారు. ఆ సంఘం పాల కొల్లు పట్టణ శాఖ కార్యవర్గ ఎన్నికలను స్థానిక ఎంఎంకేఎస్‌ఎం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జిల్లా కోశాధికారి పి.క్రాంతికుమార్ పర్యవేక్షణలో మంగళవారం నిర్వ హించారు. పట్టణ అధ్యక్షుడిగా ఎంవీఎస్‌ఆర్‌సీహెచ్ శ్రీనివాసరావు, ప్రధాన కార్యద ర్శిగా కె.త్రినాథ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు క్రాంతికుమార్ తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా జె.జయదుర్గారావు, ఉపాధ్యక్షులుగా కె.గోపీకృష్ణ, శ్రీలక్ష్మి, కోశాధికారిగా పి.నాగేశ్వరరావులతో పాటు సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

అనధికార లేఅవుట్లలో స్థలాలు కొనొద్దు

మొగల్తూరు, న్యూస్‌టుడే: అనధికార లేఅవుట్‌లలో స్థలాలు కొనుగోలు చేయొ ద్దని పంచాయతీ కార్యదర్శి వై.మహేశ్ ప్రజలకు సూచించారు. మొగల్తూరులో అనుమతి లేని లేఅవుట్లలో ఆయన మంగ ళవారం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయించారు. ఇలాంటి లేఅవుట్లలో స్థలా లను ఎల్‌ఆర్‌ఎస్‌లో క్రమబద్ధీకరించుకోవా లని సూచించారు.

హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

ఆధునిక పద్ధతులతో సాగు బాగు

మార్టేరు, న్యూస్‌టుడే: సాగులో ఆధునిక పద్ధతులను పాటిస్తే వ్యయాన్ని తగ్గించుకొని, దిగుబడులు పెంచుకోవచ్చని ప్రాంతీయ వ్యవసాయ పరిశో ధన స్థానం(మార్టేరు) ఏడీఆర్ టి.శ్రీని వాస్ పేర్కొన్నారు. జాతీయ రైతు దినో త్సవాన్ని పరిశోధన స్థానంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ఆత్మ బంధువు చౌదరి చరణ్‌సింగ్ జయంతిని జాతీయ రైతు దినోత్సవంగా నిర్వస్తున్నట్లు చెప్పారు. ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు రైతుల సామాజిక, ఆర్థిక ప్రగతికి దోహద పడ్డాయ న్నారు. అనంతరం పలువురు రైతులను సత్కరించి వ్యవసాయ పంచాంగం పుస్తకాలు అందజేశారు.

రైతులకు వ్యయసాయ పంచాంగం పుస్తకాలు అందజేస్తున్న ఏడీఆర్ శ్రీనివాస్

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

యలమంచిలి, న్యూస్‌టుడే: బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని ఐసీడీఎస్ పాలకొల్లు ప్రాజెక్టు అధికారిణి డి.ఉమ అన్నారు. బాల్య వివాహాల నివారణకు చేపట్టిన వంద రోజుల కార్యక్రమంలో భాగంగా యలమంచిలి మండలం చించినాడ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకుని తల్లిదం డ్రులు, గురువులతో గౌరవంగా మెలగాలని సంస్థాగత సేవల రక్షణా ధికారి పి.మమతశ్రీ సూచించారు. ఎవరికైనా సమస్య ఏర్పడితే 1098 నంబరుకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని చెప్పారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

పుంత దారి.. అధ్వానంగా మారి!

వడలి(పెనుగొండ), న్యూస్‌టుడే: వడలి- దొంగరావిపాలెం పుంత రహదారి అధ్వానంగా మారడంతో రైతులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు మూడు కిలోమీటర్ల మేర ఉన్న ఈ మార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట ఉత్పత్తుల రవా ణాలకు ప్రయాసలు తప్పడం లేదని, కొన్ని సార్లు వాహనాలు దిగబడి పోతున్నాయని చెబుతున్నారు. ఈ మార్గంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులు కూడా అవస్థలు పడుతున్నారు. ఈ అంశంపై మార్కెట్ యార్డు కార్యదర్శి పి.రామారావును వివరణ కోరగా త్వరలోనే పుంత మార్గాల అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు.

ఎనిమిదేళ్లుగా ఇలాగే..!

పోడూరు, న్యూస్‌టుడే: పోడూరులోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో మండల సమాఖ్య భవన నిర్మాణం ఇలా అసంపూర్తిగా నిలిచిపోయింది. 2017-18లో డ్వాక్రా మహిళలు ధాన్యం విక్రయించగా వచ్చిన కమీషన్ సొమ్ముతో మండల, గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణాలు చేపట్టారు. అప్పట్లో ఒక్కో భవనానికి రూ. 13 లక్షలు కేటా యించారు. చాలా గ్రామాల్లో వీటికి శ్లాబ్ వేసి వది లేశారు. పోడూ రులో మండల సమాఖ్య భవ నానిదీ ఇదే పరి స్థితి. ప్రస్తుతం ఈ భవనం చుట్టూ వృక్షాలు, పొదలు పెరిగిపోయి పాములు, విష కీటకాలకు ఆవాసంగా మారింది. వద్దిపర్రు, రావిపాడు, తూర్పుపాలెం, కవిటం గ్రామాల్లో మాత్రం భవన నిర్మాణాలు 90శాతం పూర్తయ్యాయి. కొద్దిపాటి పనులు చేస్తే వీటిని వినియోగంలోకి తెచ్చే అవకాశం ఉంటుంది. అసంపూర్తి భవనాలపై ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు ఏపీఎం సుభాషిణి తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: వేతనాల ఆలస్యం ఇబ్బం దులు తొలగించాలని కోరుతూ 1998 ఎంటీఎస్ ఉపాధ్యాయులు ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.సాయిశ్రీనివాసుకు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగ విరమణను 62 ఏళ్లకు పెంచి కనీస పింఛను విధానాన్ని అమలు చేసేలా చూడాలని, తమ ఇబ్బంది లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విన్నవించారు.

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

ప్రతిభ మెరిసె.. సృజన విరిసె

బహుమతులు అందుకున్న తణుకు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు

తణుకు, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పీఎంశ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన అంశాలు, సాధారణ పరిజ్ఞానం, క్విజ్‌పై నిర్వహించిన పోటీల్లో ఏడు నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనబరచిన వి.ప్రవళ్లిక, జి.ఉమాపద్మశ్రీ, ఎండీ.షాహేర వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఎంఈవో-2 బి.ఆంజనేయులు, పాఠశాల ప్రిన్సిపల్ కె.పద్మావతి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, కుమారి, శ్రీరామ్మూర్తి, రాజు పాల్గొన్నారు.

ఇరగవరం : విజేతలతో ఉపాధ్యాయులు

● ఇరగవరంలోని పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో నిత్యశ్రీ, ప్రసాద్, సత్యశ్రీ క్రమంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని జి.నాగమణి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు కె.మునీంద్ర, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న బాజ్జీ, నాయకులు

ముత్యాలంబపురం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ముత్యాలమ్మ ఆలయ నూతన కమిటీ ఛైర్మన్‌గా అన్నెంనీడి శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా ఏపీ భవన, ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాజ్జీ పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, భాజపా నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ ఆలయ ఛైర్మన్‌ను సత్కరించారు. పెదతాడేపల్లి సర్పంచి పోతుల అన్నవరం, ఏపీ దర్జీల సమాఖ్య ఛైర్మన్ ఆకాశపు స్వామి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లోక కల్యాణమే హిందూధర్మ పరమావధి

మాట్లాడుతున్న సాయిదత్త నాగానంద సరస్వతి స్వామీజీ

తణుకు, న్యూస్‌టుడే: హిందూధర్మం లోక కల్యాణం కోరుకుంటుందని, తమ ధర్మాన్ని పరిరక్షించుకోవాలని శృంగేరి పీఠానికి చెందిన దత్త పీఠం సాయిదత్త నాగానంద సరస్వతి స్వామీజీ పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం స్థానిక భోగవల్లి బాపయ్య అన్నపూర్ణమ్మ కమ్మ కల్యాణ మండపంలో నిర్వహించిన హిందూ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. దేశ సమైక్యత కోసం ఆర్‌ఎస్‌ఎస్ సేవకులు వందేళ్లు తమ జీవితాలు అర్పించారని.. వారి జీవితాల నుంచి స్ఫూర్తి పొందాలన్నారు. ప్రధాన వక్త ఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర కార్యకారిణి సభ్యుడు ఓలేటి సత్యనారాయణ మాట్లాడుతూ హిందూ సమాజం శక్తిమంతం అవుతుందన్నారు. ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు. స్వదేశీ వస్తు వినియోగం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలన్నారు. హిందూ సమ్మేళన అధ్యక్షుడు ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్ (హరిబాబు) అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిలుకూరి లక్ష్మీసుజాత, సన్నిధి ప్రసాద్, మద్దిపాటి రాజశేఖర్, సత్తిరాజు సుబ్రహ్మణ్యం, వివిధ హిందూ సంఘాలు, వివిధ ప్రాంతాలకు చెందిన హిందువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రత్యేకం.. అర్ధాకలితో సతమతం

అల్పాహారం లేక పదో తరగతి విద్యార్థుల అవస్థలు

న్యూస్‌టుడే, తణుకు: ప్రభుత్వ పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత పాఠశాలల్లో వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు సాయంత్రం వేళ అల్పాహారం అందించకపోవడంతో నీరసించిపోతున్నారు.

నియోజకవర్గంలో 1662 మంది

తణుకు నియోజకవర్గంలో తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాలకు సంబంధించి 30 ఉన్నత పాఠశాలలున్నాయి. వాటిలో ఈ ఏడాది 1,662 మంది పదో తరగతి చదువుతున్నారు. ఈ విద్యాసంవత్సరంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంగా డిసెంబరు 6 నుంచి మార్చి 15 వరకు వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఉదయం 8 గంటలకు పాఠశాలలకు వస్తున్నారు. సాయంత్రం 4.15 నుంచి 5.15 వరకు ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి.



ప్రత్యేక తరగతుల్లో బాలలు

మండలాల వారీగా పదో తరగతి విద్యార్థులు			
మండలం	పాఠశాలలు	బాలురు	బాలికలు
తణుకు	11	389	387
ఇరగవరం	8	219	221
అత్తిలి	11	192	254

జిల్లా పరిషత్తు నిధులు వచ్చేనా?

గతంలో ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు జిల్లా పరిషత్తు నుంచి నిధులు కేటాయించేవారు. స్టడీ మెటీరియల్ కూడా అందించేవారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిధులు కేటాయించకపోవడంతో విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారు. ఉదయం ఇంటి వద్ద ఆహారం తిని వచ్చేవారికి మధ్యాహ్న భోజనం తప్ప ఇతర ఆహారం అందడం లేదు. దీంతో ఖాళీ కడుపుతోనే ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నారు. పలు పాఠశాలల్లో దూర ప్రాంతాలు, వసతి గృహాల నుంచి వచ్చే వారి పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ప్రత్యేక తరగతులు ముగించుకొని ఇళ్లకు వెళ్లే సరికి చీకటి పడిపోవడంతో విద్యార్థులు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. ఆకలి వేస్తుండడంతో ఏకాగ్రత కోల్పోయి చదువుపై శ్రద్ధ చూపలేకపోతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖాధికారులు స్పందించి సాయంత్రం వేళ అల్పాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్రభుత్వంతో పాటు దాతలు, స్వచ్ఛంద సంస్థలు చొరవ తీసుకోవాలని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ముక్కోటికి ఉత్తర ద్వార దర్శనం

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : ఈ నెల 30న ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని బల్లిపాడులోని మదనగోపాల స్వామికి తెల్లవారుజాము 5 గంటలకు విశేష అభిషేకాల అనంతరం ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్ఎల్ శ్రీనివాస్ తెలిపారు. అనంతరం స్వామికి గ్రామోత్సవం నిర్వహిస్తామని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	99488 53114
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402
అత్తిలి	91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లిగూడెం నవ్వారుపేటలో కల్వర్టు పలకలు పగిలి రాకపోకలకు ప్రమాదకరంగా మారింది - **శ్రీనివాస్**

✔ మరమ్మతులు చేపట్టి నూతన పలకలు ఏర్పాటు చేయిస్తాం - **ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్**

? జీవిత బీమా కార్యాలయం రోడ్డులో మురుగుబోదె పేరుకుపోయి భరించలేని దుర్వాసన వస్తోంది - **వెంకట్**

✔ వ్యర్థాలు తొలగించి నీరు సాఫీగా ముందుకు సాగేలా చర్యలు చేపడతాం - **సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

విద్యార్థుల ప్రతిభ

విజేతలతో పద్మావతి

తణుకు, న్యూస్‌టుడే: జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యుత్తు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్ర లేఖనం, వ్యాసరచన పోటీల్లో పీఎంశ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.పద్మావతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిత్రలేఖనం పోటీల్లో సీనియర్ విభాగంలో పి.శృతి, వ్యాసరచనలో యు.నాగసాయి భార్గవ్, జూనియర్లలో చిత్రలేఖనంలో టి.నాగత్యశ్రీ, వ్యాసరచనలో ఎస్.కె.యషిక ప్రథమ స్థానాల్లో నిలిచారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను, చిత్రలేఖన ఉపాధ్యాయులు చింతపల్లి దుర్గాప్రసాద్‌ను అభినందించారు.

జాతీయ స్థాయిలో రాణించడం అభినందనీయం

క్రీడాకారులను అభినందిస్తున్న రాధాకృష్ణ

తణుకు, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి క్రీడల్లో స్థానిక మాంటిస్సోరీ విద్యార్థులు రాణించడం అభినందనీయమని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కొనియాడారు. ఇటీవల విశాఖలో జరిగిన 63వ నేషనల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన మాంటిస్సోరీ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీకి చెందిన ఏడుగురు విద్యార్థులను మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ వారిని అభినందించారు. మరింత సాధన చేసి అంతర్జాతీయ స్థాయిలో రాణించి పాఠశాలతో పాటు, తణుకు కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. స్కూల్ డైరెక్టర్ అనపర్తి ప్రభాకరావు, ప్రధానోపాధ్యాయిని ఎం.లక్ష్మి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో 8 పతకాలు మా పాఠశాల రావడం గర్వకారణమన్నారు. విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన కోచ్‌తోపాటు పాఠశాల యాజమాన్యాన్ని రాధాకృష్ణ అభినందించారు.

ఆంజనేయుడికి తమలపాకుల సేవ

అలంకరణలో పంచముఖ ఆంజనేయుడు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : అత్తిలి నుంచి పెద్ద వంతెనకు వెళ్లే మార్గంలోని పంచముఖ ఆంజనేయుడికి మంగళవారం ఆలయ అర్చకుడు వాడపల్లి రామాచార్యులు ఆధ్వర్యంలో విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిని సుగంధ ద్రవ్యాలు, రకరకాల పుష్పాలు, తమలపాకులతో విశేష అభిషేకాలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఘనంగా ఆత్మీయ సమావేశం

వీర మహిళలతో ఎమ్మెల్యే బొలిశెట్టి

ఏపీనిట్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ఏపీనిట్ సమీపంలోని కొండాలమ్మ ఆలయం సమీపంలో మంగళవారం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఆత్మీయ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వచ్చిన వారికి విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, జనసేన జిల్లా నాయకుడు గోవిందరావు, నియోజకవర్గ కూటమి నాయకులు తోట గోపి, ఈతకోట తాతాజీ, బొలిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయికి పెంటపాడు ఉపాధ్యాయుల క్రికెట్ జట్టు

ఎంపికైన క్రీడాకారుల బృందం

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో యలమంచిలి మండలం ఇలపకుర్రులో మంగళవారం జరిగిన మండలస్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటీల్లో పెంటపాడు మండలానికి చెందిన ఎంఈవో-2 రామకృష్ణ జట్టు సత్తా చాటి జిల్లాస్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా జట్టు సభ్యులు శేఖర్‌బాబు, షరీఫ్, సతీష్, వెంకటరత్నం, కుదుళ్ల నారాయణరావు, సాయి, పోశయ్య, పాలూరి రామకృష్ణ, కిరణ్, శివ, గణేష్‌ను పలువురు అభినందించారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం బల్లిపాడు ప్రాథమిక పాఠశాలలో గ్రామ జనసేన నాయకుడు ఆకుల రామచంద్రరావు ఆర్థిక సహాయంతో విద్యార్థులకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించారు. 271 మంది విద్యార్థులకు నిడదవోలు రాజేశ్వరీ రామకృష్ణ లయన్స్ నేత్ర వైద్యాలయం నేతృత్వంలో నేత్ర పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. తరాని వెంకట సుబ్బారావు, లయన్స్ అధ్యక్షుడు శిరిగిని నాగేశ్వరరావు, వర్ధినీడి వెంకట శివ, ఆకుల రామచంద్రరావు, కొనెరెడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పౌష్టికాహారం అందజేత

రామారావుపేట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం 3ఎఫ్ వారి స్వాభిమాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్షయ బాధితులకు పట్టణ ఆరోగ్య కేంద్రంలో మంగళవారం పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు 50 మందికి పౌష్టికాహారం అందించారు. జి.శ్రీనివాస్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదం తొంగి చూస్తోంది

కొడేరు-నల్లజర్ల రోడ్డులో మార్కెట్ ఏరియాలో రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్తు స్తంభం, నియంత్రిక ఒరిగిపోయి ప్రమాదకరంగా మారాయి. ఆ ప్రాంతంలోని దుకాణాల యజమాని షాపులను తొలగించి చదును చేయిస్తూ డ్రెయినేజీపై ఉన్న పలకలు కూడా తొలగించారు. దీంతో నియంత్రిక కింద ఉన్న బేస్‌మెంట్ ఒరిగిపోయింది. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ప్రమాదం పొంచి ఉండడంతో స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి స్తంభాన్ని నియంత్రికను సరి చేయించాలని కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, తాడేపల్లిగూడెం అర్బన్**

వంతెన మలుపు.. ప్రమాదాలకు పిలుపు

కొవలిపురం - ఇరగవరం రహదారిలో జీఎండ్‌వీ కాలువ వంతెన వద్ద మలుపు ప్రమాదకరంగా ఉంది. ఇక్కడ వేగ నియంత్రికలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. వంతెన వద్ద మూడు రహదారుల కూడలిగా ఉండడంతోపాటు ఎత్తు పల్లంగా ఉండడం ప్రమాదాలకు తావిస్తోందని చెబుతున్నారు. వేగ నిరోధకాల ఏర్పాటుతోపాటు, కాలువ వెంబడి రెయిలింగ్ ఏర్పాటు చేయాలని వాహనచోదకులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, ఇరగవరం**

కాలువ గట్టు మార్గం.. బాగుచేస్తే శ్రేయస్కరం

అయితంపూడి లాకుల నుంచి ఏలేటిపాడు వంతెనకు చేరే నర్సాపురం కాలువ గట్టు మార్గాన్ని అభివృద్ధి చేయాలని వాహన చోదకులు కోరుతున్నారు. పెరవలి నుంచి పెనుగొండ ప్రధాన రహదారిలో వాహనాల రద్దీ అధికంగా ఉండడంతో ఏలేటిపాడు, అయితంపూడి ప్రాంతాల్లో తరచూ వాహన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. కాలువ గట్టు మార్గాన్ని అభివృద్ధి చేయడం ద్వారా ప్రధాన రహదారిలో వాహనాల రద్దీ కొంత మేర తగ్గుతుందని స్థానికులు చెబుతున్నారు. - **న్యూస్‌టుడే, ఇరగవరం**

పల్స్‌పోలియో విజయవంతం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణ పరిధిలో పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతమైందని తాడేపల్లిగూడెం అర్బన్ నోడల్ అధికారి డాక్టర్ కె.రవికుమార్ వెల్లడించారు. కడకట్ల పరిధిలోని వార్డుల్లో నిర్వహిస్తున్న పల్స్‌పోలియో మూడో రోజు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ముఖ్యపాత్ర పోషించిన క్షేత్రస్థాయి సిబ్బంది, పర్యవేక్షకులు, ఏఎన్ఎంలు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, వాలంటీర్లను అభినందించారు.

క్రిస్మస్ సందడి

విద్యుత్తు వెలుగుల్లో కంచుమర్రు పెదపేట ప్రార్థనాలయం

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : క్రిస్మస్ పురస్కరించుకొని అత్తిలి మండలంలోని ప్రార్థనాలయాలను రంగు రంగుల విద్యుత్తు దీపాలు, పెద్ద నక్షత్రాలతో ముస్తాబు చేశారు. మంగళవారం కంచుమర్రు పెదపేటలో ప్రార్థనాలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. కంచుమర్రు చినపేట ప్రార్థనాలయంలో రాత్రి సమయంలో విశ్వాసులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

ప్రేమ స్వరూపుడు ఏసుప్రభువు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ఎదుటి వ్యక్తిని ప్రేమతో ఆదరించినప్పుడే ప్రపంచంలో శాంతి వెల్లివిరుస్తుందని, ఇదే సూక్తిని ఏసుక్రీస్తు బోధించాడని మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు అన్నారు. మంగళవారం తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలను కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేకు కోశారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఆర్డీవో ఖతీమ్ కౌసర్ బానో, ఎమ్మార్వో సునీల్‌కుమార్, పురపాలక సంఘ ఉద్యోగులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మానవత సభ్యులకు సత్కారం

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : క్రిస్మస్ ప్రార్థనల్లో భాగంగా మానవత స్వచ్ఛంద సంస్థ ద్వారా అందించిన సేవలకు గాను అత్తిలి మానవత సభ్యులను మంగళవారం సత్కరించారు. అత్తిలి చినపేట క్రిస్మస్ యూత్ సభ్యులు మాట్లాడుతూ దయ, జాలి, శాంతి, ప్రేమ కలిగి ఉండాలన్నారు. సభ్యులు పొనుగు వినయ్ బాబు, కుసుమే రాజు, మురాల రాము, తాటిపాక మధు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ క్షేత్రాల సందర్శన

రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ సహాయ సంచాలకుడు గంగాధర్ తదితరులు

జగన్నాథపురం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: జగన్నాథపురంలో వ్యవసాయ క్షేత్రాలను తాడేపల్లిగూడెం వ్యవసాయ సహాయ సంచాలకుడు ఆర్. గంగాధర్ మండల వ్యవసాయ అధికారి ఆర్.నారాయణరావుతో కలిసి సందర్శించి రైతులతో మాట్లాడారు. ఖరీఫ్ సీజన్‌లో యూరియా వాడకాన్ని ప్రస్తుతం వచ్చిన నిల్వలను ఆయన రైతులకు వివరించారు. యూరియా కొరత లేదని.. ఆర్‌ఎస్‌కేల్లో, సొసైటీల్లో నిల్వలు ఉన్నాయన్నారు.

లక్ష్య సాధనకు కృషి

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు

తణుకు, న్యూస్‌టుడే: విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాని సాధనకు నిత్యం కృషి చేయాలని మానవత సంస్థ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కెరీర్‌గైడెన్స్ కమిటీ ఛైర్‌పర్సన్ కోడూరి రాధాపుష్పావతి పేర్కొన్నారు. మానవత సంస్థ జిల్లా కెరీర్‌గైడెన్స్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఇరగవరం మండలం రేలంగిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని ఆర్.మణి భారతి అధ్యక్షతన కెరీర్‌గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. తణుకు మండలం అధ్యక్షుడు కడించర్ల రాజరాజేశ్వరరావు, కమిటీ డైరెక్టర్ కటారి శారదాదేవి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాలు, పదో తరగతి తర్వాత ఏ కోర్సులుంటాయి తదితర వాటిపై అవగాహన కల్పించారు.

ఎంపికైన విద్యార్థులతో నిర్వాహకులు

మేళాలో 120 మందికి ఉద్యోగాలు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: స్థానిక యువతకు ఉద్యోగాల కల్పనలో భాగంగా రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ కెరీర్ సర్వీస్ సంయుక్తాధ్వర్యంలో మంగళవారం వాసవీ జీఎమ్‌ఆర్ డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా నిర్వహించామని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి పి.లోకమన్ తెలిపారు. ఈ మేళాలో యాక్సిస్ బ్యాంకు, కియో మోటార్స్, సత్యనారాయణ స్పిన్ మిల్స్, ఇన్నోవ్ సోర్స్ సర్వీసెస్, ముత్తూట్ ఫైనాన్స్, టాటా ఎలక్ట్రానిక్స్, అపోలో ఫార్మా, ఎంఆర్ఎఫ్, ఎల్ఐసీ, రాజేంద్ర ఎనర్జీపవర్, హీరో మోటార్ తదితర కంపెనీలు పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూ చేసి 120 మందిని ఎంపిక చేశారు. ఉపాధి కల్పనాధికారి ఎం.కిషోర్ రెడ్డి, శ్రీవాసవి జీఎమ్‌ఆర్ కళాశాల ఛైర్మన్ గ్రంధి సత్యనారాయణ, కార్యదర్శి వీవీఎన్ లక్ష్మీనారాయణ, డైరెక్టర్ నరసింహారావు, ప్రిన్సిపల్ వీఎస్ఎన్ శ్రీనివాస్, ఏపీఎస్ఎస్‌డీసీ సమన్వయకర్త టి.ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతో మెలిగితే అధిక దిగుబడులు

ఇరగవరం, న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో నారుమడి దశ నుంచి అవగాహనతో మెలిగితే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి వై.రాఘవేంద్రరావు అన్నారు. కె.ఇల్లిందలపర్రులో పొలం పిలుస్తోంది మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకుమడిలో కలుపు నివారణ ముఖ్యమన్నారు. సొసైటీ అధ్యక్షుడు రెడ్డి రామకృష్ణ గణేశ్వరరావు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

'ఆటో కార్మికులను ఆదుకోండి'

తణుకు, న్యూస్‌టుడే: స్త్రీ శక్తి పథకంపై అఖిల భారత సీఐటీయూ మహాసభలో చర్చిస్తామని సీఐటీయూ జిల్లా నాయకుడు కామన మునిస్వామి పేర్కొన్నారు. సీఐటీయూ మహాసభల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇరగవరం మండలం రేలంగిలో సభలను విజయవంతం చేయాలని ఆటో కార్మికులను కోరుతూ మాట్లాడారు. మోదీ ప్రభుత్వం వచ్చిన నుంచి కార్మిక చట్టాలను మార్పులు చేస్తూ కార్మికుల పొట్టకొడుతోందని విమర్శించారు. స్త్రీ శక్తి పథకం వల్ల ఆటో కార్మికులకు కిరాయిలు లేక పస్తులతో కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. ప్రతి నెలా ఆటో కార్మికులకు రూ.3 వేలు ఉపకారవేతనం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. సత్యనారాయణ, నాగరాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు తీగలు తెగి గడ్డివామి దగ్ధం

తణుకు, న్యూస్‌టుడే: విద్యుత్తు తీగలు తెగి అగ్నిప్రమాదం చోటుచేసుకున్న ఘటన మంగళవారం తణుకు శివారున చోటుచేసుకుంది. అజ్జరం కాలనీకి వెళ్లే రహదారిలో వీఎల్ఎం మూర్తి సముద్రం అనే వ్యక్తి డైరీ ఫారమ్ నిర్వహిస్తుంటారు. అతడికి చెందిన 20 ఎకరాల గడ్డివామిపై విద్యుత్తు తీగలు తెగి పడడంతో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. స్థానికులు అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించడంతో వెంటనే వచ్చి మంటలు అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.70వేల వరకు ఆస్తి నష్టం ఉండొచ్చని అగ్నిమాపక అధికారి అజయ్ తెలిపారు.

మురుగు పారదు.. సమస్య తీరదు

గోస్తనీ కాలువలోకి చేరుతున్న మురుగు

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: తణుకు పురపాలక సంఘం పరిధి హౌసింగ్ బోర్డు కాలనీ నాలుగు దశాబ్దాల కిందట ఏర్పడింది. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఈ కాలనీలో 1, 28, 29 వార్డులున్నాయి. సుమారు 4 వేల మంది ప్రజలు జీవిస్తున్నారు. స్థానికులు వినియోగించిన నీటిని గోస్తనీ కాలువలోకి మళ్లిస్తుండడంతో డ్రెయినేజీ ఎగదన్ని మురుగంతా రోడ్డుపైకి చేరుతోంది.

● కల్వర్టుల వద్ద పాలిథిన్ కవర్లు, ఇతర వ్యర్థాలు అడ్డుపడి మురుగు ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతోంది.

● పలు వీధుల్లో దీపాలు వెలగక రాత్రి పూట అవస్థలు పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు.

● కొన్ని వీధుల్లో డ్రెయిన్లు ఆక్రమణలకుగురై ఎక్కడి మురుగు అక్కడే స్తంభించి దుర్వాసనతోపాటు దోమలు విజృంభించి రోగాల బారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● కాలనీలో 25 ఏళ్ల క్రితం ప్రభుత్వం నిర్మించిన సుమారు 150 గృహాలు శిథిలావస్థకు చేరడంతో పాటు తుప్పలు పెరిగి, డ్రెయినేజీలు కుంగిపోయి అపరిశుభ్రత తాండవిస్తోంది.

● దీనిపై తణుకు మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా పారిశుద్ధ్య సమస్య పరిష్కరించి వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తామన్నారు.

కాలనీ కష్టాలు

'ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేయొద్దు'

శ్రామికులు, నాయకుల నినాదాలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని రాష్ట్ర కౌలు రైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేతా గోపాలన్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బళ్ల చిన వీరభద్రుడు అన్నారు. మంగళవారం బల్లిపాడు గ్రామంలో ఉపాధి హామీ పేరు మార్పునకు తీసుకొచ్చిన బిల్లు కాపీలను దగ్ధం చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా అమలు చేయాలన్నారు. ప్రతి కుటుంబానికి రెండు వందల పని దినాలు కల్పించాలన్నారు. తానికొండ సుష్మ, జోషీబాయ్, మార్తమ్మ, ప్రేమావతి, కొల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రైతే దేశానికి వెన్నెముక

తణుకు, న్యూస్‌టుడే: రైతు దేశానికి వెన్నెముక అని సాహితీ సామ్రాజ్యం వ్యవస్థాపకుడు తాడినాడ భాస్కరరావు పేర్కొన్నారు. సాహితీ సామ్రాజ్యం తెలుగు భాషా సాంస్కృతిక కళల వేదిక ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రైతుబజార్‌లో భాస్కరరావు అధ్యక్షతన రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని చరణ్ సింగ్ జయంతిని రైతు దినోత్సవంగా నిర్వహించుకుంటామన్నారు. ఈ సందర్భంగా రైతు పిల్లి సత్యనారాయణ రాజును నిర్వాహకులు సత్కరించారు.

పాస్‌పోర్టు పోయినది

మండా తనయ్, S/o. బ్రహ్మానందరావు, D.No. 4-37-1, 301, పూజానివాస్, సుబ్బారావుపేట, ఆదిత్య కాలేజ్ దగ్గర, తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్: 534101 చెందిన పాస్‌పోర్టు నెం. M8228369 (issued by passport office, Visakhapatnam) గల ఒరిజినల్ పాస్‌పోర్టు ది. 20-11-2025న జిరాక్స్ నిమిత్తం ఇంటి నుండి తాలూకా ఆఫీసు సెంటర్‌కు వెళ్ళుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. తరువాత ఎంత వెదికినా దొరకలేదు. దొరికినవారు పై అడ్రసుకు లేదా క్రింది సెల్ నెంబరుకు ఫోన్‌చేసి అందజేయగలరు.

సంప్ర: 95539 95757

(c) eenadu

అందాల తార.. అరుదెంచు వేళ

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: క్రిస్మస్ పర్వదినానికి జిల్లావ్యాప్తంగా చర్చిలను క్రైస్తవ సోదరులు ముస్తాబు చేశారు. రంగు రంగుల విద్యుత్తు దీపాలతో చూడముచ్చటగా అలంకరించారు. కొంగొత్త కాంతులతో ఆలయాలు దేదీప్యమానంగా వెలుగులు విరజిమ్ముతున్నాయి. కడప సీఎస్‌ఐ సెంట్రల్ చర్చిలో ఏర్పాటు చేసిన 21 అడుగుల క్రిస్మస్ ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పలువురు ఏసు పుట్టుకను తెలుపుతూ చిత్రాలతో కూడిన పశువుల పాకలను అందంగా ఏర్పాటు చేశారు. పలు చర్చిల్లో బుధవారం రాత్రి 11 గంటల నుంచి ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభం అవుతాయని మత ప్రబోధకులు తెలిపారు.

శాస్త్రోక్తంగా అధ్యయనోత్సవం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: పవిత్ర ధనుర్మాసంలో భాగంగా అయిదో రోజైన మంగళవారం ఒంటిమిట్ట కోదండ రామాలయంలో అధ్యయనోత్సవాల పూజలు శాస్త్రోక్తంగా సాగాయి. రంగ మండపంలో సీతారామలక్ష్మణ ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలు, ఆభరణాలు, పుష్పమాలికలతో సుందరంగా అలంకరించారు. మహిమాన్విత పురుషోత్తముడిని దర్శించుకున్న భక్తులు దివ్యానుభూతి పొందారు. ప్రాచీన కట్టడాలు, శిల్ప సోయగాన్ని చూసిన యాత్రికులు మురిసిపోయారు.

లేడీ ప్రొఫెసర్.. అమ్మో యమ డేంజర్

◆ కాలు కదిపితే కావాలంట కార్లు.. హోటళ్లు

◆ కడపలో పీజీ వైద్య విద్యార్థులకు వేధింపులు

కడప, సర్వజన ఆసుపత్రి, న్యూస్‌టుడే: ఆమె కడప ప్రభుత్వ వైద్య కళాశాలలో పని చేసే ప్రొఫెసర్. గురుతర బాధ్యతల్లో ఉండి పెద్దరికం బదులు చిన్న బుద్ధులు ప్రదర్శిస్తున్నారు. ఇంట్లో నుంచి అడుగు తీసి బయట పెట్టినప్పటి నుంచి తనకు సకల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఏదేని పని నిమిత్తం వేరే ప్రాంతానికి వెళ్లాల్సి వస్తే కారు.. అక్కడ బస చేసేందుకు ఖరీదైన హోటలు.. తినేందుకు రుచికరమైన ఆహార పదార్థాలు ఉండాలంటూ హుకూం జారీ చేస్తున్నారు. అందుకుగాను తన వద్ద విద్యనభ్యసించే పీజీ వైద్య విద్యార్థులను తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారు. విసిగి వేసారి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు ఉండకపోవడంతో మరింత రెచ్చిపోతున్నారు.

కడప రిమ్స్ వైద్యకళాశాలలో 18 మంది పీజీ విద్యార్థులున్నారు. తమను సదరు మహిళా ప్రొఫెసర్ పురుగుల్లా చూస్తున్నారని వారంతా వాపోతున్నారు. ఇటీవల కర్నూలులో నిర్వహించిన ఓ కార్యక్రమానికి ఆమె వెళ్లాల్సి వస్తే

మార్కులేయనంటూ బెదిరింపులు

తామంతా చందాలతో అద్దె కారు, ఖరీదైన హోటల్‌లో గది, అక్కడ ఉన్నన్ని రోజులు అవసరమైన వసతులను తామే చూసుకోవాల్సి వచ్చిందంటున్నారు. ఈ విషయాలపై ముగ్గురు ప్రొఫెసర్లతో ఓ కమిటీ విచారించినా ఎలాంటి చర్యలు లేకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు. విధుల పరంగా ఎలాంటి బాధ్యతలు అప్పగించినా చేస్తామని. అలా కాకుండా మానసికంగా వేధింపులకు గురిచేస్తుండటాన్ని భరించలేపోతున్నామని చెబుతున్నారు. రానున్న పరీక్షల్లో మార్కులు వేయనంటూ బెదిరిస్తుండటంతో ఏంచేయాలో పాలుపోవడం లేదని ఆందోళనకు గురవుతున్నారు. విధి లేక గవర్నర్, డీఎంఈని, వైద్యశాఖ బోర్డును కలిసేందుకు సిద్ధమవుతున్నారు.

ప్రిన్సిపల్ ఏమంటున్నారంటే

మహిళా ప్రొఫెసర్ వేధింపుల విషయాన్ని ఆ కళాశాల ప్రిన్సిపల్ జమున వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించింది. ఇందుకు ఆమె మాట్లాడుతూ.. అందరినీ విచారించి నివేదిక రూపొందించామన్నారు. సదరు విచారణ నివేదిక డీఎంఈ వద్ద ఉందని చెప్పారు. ప్రొఫెసర్‌పై చర్యలు తీసుకునే అధికారం తనకు లేదని తెలిపారు.

ఇన్‌ఛార్జి జేసీగా విశ్వేశ్వరనాయుడు

కడప ఈనాడు, కడప: జిల్లా ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్‌గా ఎం.విశ్వేశ్వరనాయుడును నియమిస్తూ కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జేసీగా పని చేస్తున్న అదితిసింగ్ ఈ నెల 22 నుంచి వైద్య పరమైన కారణాలతో సెలవుపై వెళ్లారు. దీంతో పరిపాలనా సౌలభ్యానికి గాను ప్రత్యేక శ్రేణి డిప్యూటీ కలెక్టర్ హోదాలో ఉన్న జిల్లా రెవెన్యూ అధికారికి జేసీ బాధ్యతలు అప్పగించారు.

గండికోట జలంలోకి 34.30 లక్షల పుష్పాలు

కొండాపురం, న్యూస్‌టుడే: మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెదేపా కడప పార్లమెంట్ అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాత సుగుమంచిపల్లె గ్రామ సమీపంలోని గండికోట వెనుక జలాల్లో మత్స్యశాఖ జిల్లా అధికారి రవికుమార్, ఎన్డీయే కూటమి మండల ఇన్‌ఛార్జి శివనారాయణరెడ్డితో కలిసి 34.30 లక్షల చేపపిల్లలను మంగళవారం నీటిలో వదిలారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మత్స్యకారులకు ప్రభుత్వం రాయితీ రుణాలు, సామగ్రి, బీమా, పింఛన్లు అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో సాయిశ్రీ, ఎంపీడీవో నాగప్రసాద్, తహసీల్దారు గుర్రప్ప, పరిశీలకుడు వీవీఆర్ బాబు, మత్స్యశాఖ అధికారులు బాలరాజు, కిరణ్‌కుమార్, పెద్దబాబునాయక్, లక్ష్మీనారాయణ, మల్లేశ్వరి, కామాక్షి, వైష్ణవి, పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

చేప పిల్లలను వదులుతున్న భూపేష్‌రెడ్డి, అధికారులు, నాయకులు

మనకూ ఉంది ఓ దోమీనార్

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: చార్‌మినార్ అనగానే గుర్తుకొచ్చేది హైదరాబాద్. ప్రముఖ పర్యాటక ప్రాంతమైన గండికోటకూ అటువంటి గుర్తింపే ఒకటుంది. అదే కోనేరు ఎదుటి భాగం, ధాన్యాగారం పక్కన ఉండే జుమ్మా మసీదు. మీర్ జుమ్లా అనే నవాబు నిర్మించారు. కోటలో చూడచక్కని నిర్మాణాల్లో ఇదీ ఒకటి. మసీదు చుట్టూ బయట వైపు 33 గదులుంటాయి. వీటిని గుర్రపుశాలలుగా నాడు ఉపయోగించేవారు. లోపల వైపు 64 గదులున్నాయి. మసీదు పైకప్పు గచ్చుతో నిర్మితమైంది. లోపలి ప్రాంతం విశాలంగా ఉండి ఒకేసారి 400 మంది నమాజు చేసుకునేలా ప్రాంగణం ఉంటుంది. మసీదును ఎత్తుగా రెండు మినార్‌లు, పైకి చేరుకునేందుకు రాతి మెట్లతో నిర్మించారు. మసీదు ఎదురుగా నీటి తొట్టె నిర్మించి రాయల చెరువు నుంచి నీరు లోపలికి వచ్చేలా, వెలుపలికి వెళ్లేలా ఏర్పాట్లు కూడా చేశారు. చూడచక్కని ఈ నిర్మాణాన్ని దోమీనార్‌గా పిలుచుకుంటుంటారు.

గెలుపు చేరు వరకు లేదు అలుపు

కడప ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్ మంగళవారంతో ముగిసింది. జిల్లావ్యాప్తంగా 220 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో నిర్వహించిన క్రీడా పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపారు. పరుగు పందెంలో హోరాహోరీ తలపడుతున్న బాలికలను చిత్రంలో చూడొచ్చు. - న్యూస్‌టుడే, మారుతీనగర్(కడప)

ఇళ్ల వాకిట గరళం

కడప పారిశ్రామికవాడలోని కొన్ని రసాయన కంపెనీలు నిబంధనలు పాటించడం లేదు. రసాయన వ్యర్థాలను ట్యాంకర్ల ద్వారా తరలించాలని చెబుతున్నా పట్టించుకోవడం లేదు. సమీప కాలువలోకి వదిలేస్తుండడంతో రాజీవ్ గృహకల్ప వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రసాయనాల ఘాటుతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. భూగర్భ జలం కలుషితం కావడంతో పాటు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి రసాయన వ్యర్థాల నిర్వహణలో నిబంధనలు పాటించేలా చూడాలని కోరుతున్నారు. - ఈనాడు, కడప

దయచేసి వినండి.. రైలు గడువు పొడిగించారు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: తిరుపతి నుంచి కడప మీదుగా హర్యానాలోని హిస్సార్‌కు వెళ్లే వారాంతపు ప్రత్యేక రైలును వచ్చే ఏడాది ఫిబ్రవరి 15 వరకు పొడిగించినట్లు కడప రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ తెలిపారు. తొలుత డిసెంబరు 24 వరకే నడపాలని అధికారులు నిర్ణయించారని, ప్రయాణికుల రద్దీ దృష్ట్యా పొడిగించినట్లు ఆయన పేర్కొన్నారు. తిరుపతిలో ప్రతి బుధవారం రాత్రి 11.30 గంటలకు బయలుదేరి రాజంపేటకు అదేరాత్రి 1.20కి చేరుకుంటుంది. కడపకు 2.30, ఎర్రగుంట్లకు 3.15 గంటలకు చేరుకుని.. గుంతకల్లు, కర్నూలు, కాచిగూడ, నిజామాబాద్, నాందేడ్, సూరత్, వడోదర, అజ్మీర్ మీదుగా హిస్సార్‌కు శనివారం మధ్యాహ్నం 2 గంటలకు చేరుకుంటుందని వివరించారు.

ఇంతింతై.. ఆర్టీసీకి ఆదాయమై

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు ఆర్టీసీ డిపో ఎక్కువ ఆదాయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈపీకే, ఓఆర్‌లోనూ మొదటి స్థానం సాధించింది. గత నవంబరు నెలలో ఈ ఘనత పొందింది. ఈ విషయమై డీఎం చైతన్య నిరంజన్ మాట్లాడుతూ.. ప్రగతి సాధనకు స్త్రీ శక్తి పథకం అమలూ ఒక కారణం అన్నారు. ఉద్యోగులు, సిబ్బంది సమష్టి కృషితో ఇతర డిపోలకంటే ఆదాయం, ఓఆర్, ఈపీకేలో ముందు నిలిచినట్లు తెలిపారు.



ఈ సారైనా ఫలితాలు ప్లస్సా! మైనస్సా!!

కడప విద్య, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో పేరు గొప్ప ఊరు దిబ్బ చందంగా హైస్కూల్ ప్లస్ మొదైలంది. అధ్యాపకుల నియామకం, వసతుల కల్పన లేకుండానే కాగితాలపై వీటిని ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అవి అలాగే కొనసాగుతున్నాయి. జిల్లావ్యాప్తంగా 14 హైస్కూల్ ప్లస్‌లను ఏర్పాటుచేయగా.. ఎక్కడా పూర్తిస్థాయిలో అధ్యాపకులు, ప్రయోగశాలలు లేవు.

చిత్రంలో కనిపిస్తున్నది బద్వేలు హైస్కూల్ ప్లస్ తరగతి గదిలోని విద్యార్థులు. ఇక్కడ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 38 మంది, రెండో సంవత్సరంలో తొమ్మిది మంది చదువుతున్నారు. ఎంపీసీ, బైపీసీ గ్రూపులకు ఏడుగురు అధ్యాపకులు అవసరం. ఇక్కడ మొత్తంగా కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ, తెలుగు సబ్జెక్టులకు అధ్యాపకులే లేరు.

- ఇంటర్మీడియట్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి(ఆర్ఐవో) వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అధ్యాపకులు, ల్యాబ్‌ల వసతుల కొరత ఉన్న హైస్కూల్ ప్లస్‌లలో సమీప కళాశాలల నుంచి అధ్యాపకులను పంపించడం, ల్యాబ్‌లకు వెళ్లి పరిజ్ఞానం పెంచుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఫలితాల మెరుగుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
- రాజుపాళెం, చింతకొమ్మదిన్నె, కలసపాడు, సిద్దవటం, బి.మఠంలో ఈ విద్యాసంవత్సరం ఒక్కరూ చేరలేదు.
- జిల్లావ్యాప్తంగా ఈ ఏడాది ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 217 మంది, ద్వితీయలో 257 మంది విద్యార్థులున్నారు
- గత విద్యాసంవత్సరం కమలాపురం హైస్కూల్ ప్లస్ విద్యార్థులందరూ పరీక్షల్లో అనుత్తీర్ణులయ్యారు. ప్రస్తుతం అక్కడ మొదటి సంవత్సరంలో 21 మంది, రెండో సంవత్సరంలో 23 మంది మొత్తంగా 44 మంది విద్యార్థులున్నారు. వృక్షశాస్త్ర అధ్యాపక పోస్టు ఖాళీగా ఉంది. దీంతో ఈ విద్యాసంవత్సరం ఫలితాలు ఏ విధంగా వస్తాయో అనే విషయమై సర్వత్రా చర్చ సాగుతోంది.

రాజంపేట బంద్ సంపూర్ణం

రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని కోరుతూ మంగళవారం తలపెట్టిన బంద్ విజయవంతమైంది. ఐకాస నాయకుల పిలుపు మేరకు ప్రజా సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు జిల్లా సాధన పోరులో భాగస్వాములయ్యారు. వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసి వేశారు. మహిళలు గొబ్బిళ్లు ఆడుతూ నిరసన తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసు అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు. - న్యూస్‌టుడే, రాజంపేట

వ్యాపారం ప్రారంభిస్తారా! రిజిస్ట్రేషన్ పత్రం ఇలా..

కలకడ, న్యూస్‌టుడే: కొత్తగా వ్యాపారం ప్రారంభిస్తున్న వారిలో చాలామందికి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్(ఆర్‌సీ) ఎక్కడ పొందాలనే విషయం తెలియక ఇబ్బందులు పడుతుంటారు. జీఎస్టీ అమలుకు ముందు ఈ ప్రక్రియ క్లిష్టతరంగా ఉండేది. ప్రస్తుతం ఈ ప్రక్రియను కేంద్రం సులభతరం చేసింది. పత్రం పొందేందుకు చేయాల్సిందల్లా..

- అద్దె చిరునామా, ఆధార్, పాన్ నంబర్లతో పాటు ఇంటి యజమాని ఆధార్ నంబరు, ఆ ఇంటి తాలూకు మున్సిపల్ పన్ను రసీదు వివరాలను జీఎస్టీ రిజిస్ట్రేషన్ సైట్‌లో పొందుపరచాలి.
- అనంతరం దరఖాస్తుదారుడి ఫోన్ నంబరుకు వచ్చిన ఓటీపీని జీఎస్టీ రిజిస్ట్రేషన్ సైట్‌లో నమోదు చేయాలి.
- తర్వాత ఆన్‌లైన్‌లో కాంపోజిషన్ డీలర్ లేదా రెగ్యులర్ డీలర్(జీఎస్టీ వ్యాపారం) అని ఎంపిక చేసుకోవాలి.
- నెలకు రూ. 2.50 లక్షల్లోపు ఐటీసీ(ఇన్‌టాక్స్ క్రెడిట్) కోరే వ్యాపారులైతే కాంపోజిషన్ డీలర్‌గా.. రూ. 2.50 లక్షలకు మించి ఐటీసీ కోరే వారైతే రెగ్యులర్ డీలర్(జీఎస్టీ)గా లైసెన్స్ తీసుకోవాలి.
- ఏ తరహా వ్యాపారం చేయనున్నారు, విక్రయించే సరుకులు, దుకాణ చిరునామా వివరాలు పొందుపర్చాలి.
- దరఖాస్తు చేసిన వారంలోగా లైసెన్స్ మంజూరవుతుంది.
- కాంపోజిషన్ డీలర్ అయితే ప్రతి మూడు నెలలకోసారి అమ్మకాలపై ఒక శాతం పన్ను చెల్లిస్తూ ఆన్‌లైన్‌లో రిటర్న్స్ దాఖలు చేయాలి.
- రెగ్యులర్ డీలర్ అయితే ప్రతి నెలా 20వ తేదీలోగా గత నెలలో సాగించిన అమ్మకాలు, కొనుగోళ్ల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచి జీఎస్టీ చెల్లిస్తూ రిటర్న్స్ దాఖలు చేయాలి. లేకుంటే రూ. 2,500 వరకు జరిమానా విధిస్తారు.

కుర్చీలో కూర్చోకుండానే బదిలీ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలో ఇటీవల కాలంలో చేపట్టిన పోలీసుల బదిలీలపై అటు పోలీసులు.. ఇటు ప్రజలు అవాక్కవుతున్నారు. ఇదేం తీరంటూ విస్తుపోతున్నారు. ఓ సీఐని కడపకు పంపారు. సరిగ్గా వారం తిరగకుండానే.. మళ్లీ బదిలీ చేశారు. మరో ఎస్సైది కూడా ఇదే తీరు. తాజాగా నాలుగు రోజుల కిందట కర్నూలు రేంజ్ పరిధిలోని సీఐలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రొద్దుటూరు రెండో పట్టణ సీఐగా పని చేస్తున్న సదాశివయ్యను కడప రెండో పట్టణ ఠాణాకు పంపారు. ఆయన ఇంకా బాధ్యతలు కూడా స్వీకరించలేదు. ఇంతలోనే ఎస్‌బీ-1కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో గోనెగండ్ల ఠాణా సీఐగా పని చేస్తున్న జి.ప్రసాద్‌రావును నియమిస్తూ అధికారులు మంగళవారం ఉత్తర్వుల జారీ చేశారు. కుర్చీలో కూర్చోకుండానే బదిలీపై పోలీసుల వర్గాల్లో చర్చ సాగుతోంది.



జిల్లాలో స్మార్ట్ కార్డులు	పంపిణీ చేసినవి	ఇంకా మిగిలినవి
5,73,675	5,27,085	46,590

వీరి వీరి గుమ్మడి.. లబ్ధిదారులేరీ!

పంపిణీకి నోచని 46,590 స్మార్ట్ కార్డులు

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతకు కూటమి సర్కారు కృషి చేస్తోంది. సంక్షేమ పథకాల పంపిణీలో అక్రమాలకు ఆస్కారం లేకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా నిత్యావసర సరకుల పంపిణీలో ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులకు సాంకేతిక సొబగులద్ది స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తెచ్చింది. మూడు నెలల క్రితం సచివాలయాల ద్వారా, అనంతరం వాటిని చౌకధరల దుకాణ డీలర్ల ద్వారా లబ్ధిదారులకు అందించేలా ఏర్పాట్లు చేసింది. అయినప్పటికీ ఇంకా చాలా మంది స్మార్ట్ కార్డులు తీసుకోలేదు. మిగులు వాటిని త్వరలోనే ప్రభుత్వానికి సరెండర్ చేయనున్నారు. ఈ విషయమై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రఘురాం మాట్లాడుతూ.. వేలిముద్ర, ఐరిస్, ఓటీపీ సంఖ్యలు చెప్పడం ద్వారా స్మార్టు కార్డులను తీసుకోవచ్చున్నారు. వీటి పంపిణీకి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు చెప్పారు. కార్డులు డీలర్లు, వీఆర్వోల వద్ద ఉన్నాయని.. క్షేత్రస్థాయిలో పరిశీలించి మిగిలిన వాటిని ఆయా మండలాల తహసీల్దార్ కార్యాలయాలకు పంపిస్తామని తెలిపారు.

(c) eenadu

టాస్ వేస్తున్న మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సుబ్బరాయుడు

విజయం సాధించిన ఆనందంలో కేఓఆర్ఎం డిప్లొమా జట్టు

రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడాకారుల సంబరం

విజయ సంకేతం చూపుతున్న శ్రీచైతన్య కళాశాల క్రీడాకారులు

విజయోత్సవంలో ఎస్ఆర్ఐటీ డిప్లొమా జట్టు ఆటగాళ్లు

ఆకాశమే హద్దు.. చెలరేగే యువ క్రికెటర్లు

కడప (క్రీడలు), న్యూస్‌టుడే : కడపలోని కేఎస్ఆర్ఎం, కేఓఆర్ఎం క్రికెట్ మైదానాల్లో మంగళవారం ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ (లెజెండ్) 'ఈనాడు స్పోర్ట్స్ లీగ్-2025' జూనియర్స్ పురుషుల విభాగం క్రికెట్ పోటీలు జరిగాయి. మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.సుబ్బరాయుడు టాస్ వేసి పోటీలు ప్రారంభించారు. యువ క్రికెటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. బ్యాట్స్‌మెన్లు బంతులను బౌండరీలకు తరలిస్తుండగా.. బౌలర్లు వికెట్లను తీస్తూ వహ్వా.. కేఎస్ఆర్ఎం, కేఓఆర్ఎం మైదానాల్లో స్టార్ ఆఫ్ ది క్రికెటర్లుగా దినేష్, కల్యాణ్ నిలిచారు. మంగళవారం జరిగిన క్రికెట్ మ్యాచ్‌ల వివరాలు ఇలా ఉన్నాయి.

దినేష్ దూకుడు.. కేఓఆర్ఎం విజయం..!

కేఓఆర్ఎం డిప్లొమా (కడప) బ్యాట్స్‌మెన్ దినేష్ దూకుడుగా ఆడి 47 పరుగులు (20 బంతులు, 6 ఫోర్లు, 3 సిక్సర్లు) సాధించడం.. అతనికి అండగా మల్లికార్జున 22 పరుగులు చేయడంతో కేఓఆర్ఎం జట్టు పది ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 115 పరుగులు సాధించింది. వీఆర్ జూనియర్ కళాశాల (కడప) బౌలర్ సుమంత్ చక్కగా బౌలింగ్ చేసి 3 వికెట్లు తీసుకున్నారు. ఆపై వీఆర్ జూనియర్ కళాశాల జట్టు బ్యాటింగ్ చేసి 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 60 పరుగులు మాత్రమే చేసింది. జట్టులో నవీన్‌కుమార్‌రెడ్డి 21 పరుగులు చేశారు. ఈ మ్యాచ్‌లో కేఓఆర్ఎం కళాశాల జట్టు 55 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

ప్రభుత్వ ఐటీఐ (వక్కలపేట) జట్టు రాకపోవడంతో ప్రత్యర్థి జట్టు సీబీఐటీ డిప్లొమా (ప్రొద్దుటూరు) జట్టును విజేతగా అంపైర్లు ప్రకటించారు.

విజేతగా నిలిచిన సీబీఐటీ డిప్లొమా జట్టు

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV Bharat, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

నేటి మ్యాచ్‌లు (24-12-2025)

జూనియర్ మెన్స్ (KSRM Ground)	
SBSYM ఇంటర్ కాలేజ్, మైదుకూరు x అన్నమాచార్య డిప్లొమా కాలేజ్, కడప	7.30 A.M.
టాప్ మైండ్ జూనియర్ కాలేజ్, ప్రొద్దుటూరు x శ్రీ కృష్ణారెడ్డి సిద్ధారెడ్డి జూ॥ కాలేజ్, మదనపల్లె	10.00 A.M.
KORM డిప్లొమా, కడప x CBIT డిప్లొమా కాలేజ్, ప్రొద్దుటూరు	1.00 P.M.
జూనియర్ మెన్స్ (KORM)	
మేధా జూనియర్ కాలేజ్, మైదుకూరు x PVSRM జూనియర్ కాలేజ్, కమలాపురం	7.30 A.M.
ప్రభుత్వ జూనియర్ కాలేజ్, కడప x RGUKT, ఆర్.కె. వ్యాలీ	10.00 A.M.
SRIT డిప్లొమా, ప్రొద్దుటూరు x శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, కడప	1.00 P.M.

విజేతగా రాజంపేట ప్రభుత్వ కళాశాల జట్టు

తొలుత బ్యాటింగ్ చేసిన ప్రగతి జూనియర్ కళాశాల (కమలాపురం) జట్టు పది ఓవర్లలో 48 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల (రాజంపేట) బౌలర్లు గణేష్, కిరణ్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. ఆపై బ్యాటింగ్ చేసిన రాజంపేట ప్రభుత్వ కళాశాల జట్టు 3.3 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 51 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. బౌలింగ్‌లో రాణించిన గణేష్ బ్యాటింగ్‌లోనూ 23 పరుగులు చేశారు. ఈ మ్యాచ్‌లో రాజంపేట ప్రభుత్వ కళాశాల జట్టు 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ ఆఫ్ ది డే

దినేష్

భారీ స్కోరు సాధించిన సాయి సిద్ధార్థ

తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీసాయి సిద్ధార్థ జూనియర్ కళాశాల (మదనపల్లె) జట్టు నిర్ణీత పది ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 123 పరుగులతో భారీ స్కోరు చేసింది. జట్టులో లిఖిత్ 19, ఉదయ్ 16 పరుగులు చేశారు. మను డిప్లొమా కళాశాల బౌలర్ ఉమర్ 3, తారిక్ 2 వికెట్లు తీసుకున్నారు. తరువాత మను జట్టు బ్యాటింగ్ చేసి 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 82 పరుగులు చేసింది. జట్టులో పాలుద్దీన్ 37, అఫ్రిదీఖాన్ 29 పరుగులు చేశారు. శ్రీసాయి సిద్ధార్థ జూనియర్ కళాశాల బౌలర్ గురు సుశాంత్ హ్యాట్రిక్ వికెట్లు తీసుకున్నారు. శ్రీసాయి సిద్ధార్థ జూనియర్ కళాశాల 41 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ ఆఫ్ ది డే

కల్యాణ్

ఎస్ఆర్ఐటీ కళాశాల జట్టుదే జయం

మొదట బ్యాటింగ్ చేసిన విజ్ఞాన్ జూనియర్ కళాశాల (కడప) జట్టు పది ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 69 పరుగులు చేసింది. యోగేశ్వర్ 27 పరుగులు చేశారు. ఎస్ఆర్ఐటీ బౌలర్లు సుందర్‌రాజు, నజీర్‌అలీ, సలీం తలా ఒక్కో వికెట్ తీసుకున్నారు. అనంతరం ఎస్ఆర్ఐటీ బ్యాటింగ్ చేసి 8 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 70 పరుగులు చేసింది. జట్టులో సుధాకర్ 16 పరుగులు చేశారు. ఎస్ఆర్ఐటీ కళాశాల జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని సాధించింది.

గెలుపొందిన శ్రీసాయి సిద్ధార్థ కళాశాల బృందం

కల్యాణ్ రాణింపు.. చైతన్య గెలుపు

శ్రీచైతన్య జూనియర్ కళాశాల (కడప) జట్టు బౌలర్ కల్యాణ్ ఒక ఓవర్‌లో మూడు వికెట్లు తీసుకోవడంతో ఆర్ఈఎస్ జూనియర్ కళాశాల (మైదుకూరు) జట్టు నిర్ణీత పది ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 71 పరుగులకు మాత్రమే పరిమితమైంది. ఆర్ఈఎస్ జట్టుకు చెదిన అశోక్ 37, జబీవుల్లా 15 పరుగులు చేశారు. ఆపై శ్రీచైతన్య కళాశాల జట్టు 9 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 77 పరుగులు చేసింది. జట్టులో చరణ్‌నాయక్ 33, మోక్షిత్ 17 పరుగులు చేశారు. ఆర్ఈఎస్ బౌలర్ వెంకటచరణ్ 2 వికెట్లు తీసుకున్నారు. శ్రీచైతన్య జూనియర్ కళాశాల జట్టు 6 వికెట్ల తేడాతో గెలుపొందింది.

పులివెందులలో మాజీ సీఎం జగన్

ప్రజలకు అభివాదం చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

పులివెందుల, న్యూస్‌టుడే : క్రిస్మస్ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం బెంగళూరు నుంచి పులివెందులకు చేరుకుని తన క్యాంపు కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో మాట్లాడారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం తన నివాసానికి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, సతీమణి వైఎస్ భారతి, కుమార్తెలు, తల్లి వైఎస్ విజయమ్మ, వైఎస్ జార్జిరెడ్డి, వైఎస్ రవీంద్రారెడ్డి కుటుంబ సభ్యులు, వైఎస్ భారతి సోదరుడు డాక్టర్ ఈసీ దినేష్‌రెడ్డి, ఇంకా జిల్లాలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు చేరుకున్నారు.

క్రికెట్, త్రోబాల్ విజేతలుగా కడప, బి.కోడూరు

జిల్లా స్థాయి లీప్ టీచర్ల టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన కడప మండలం జట్టు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: బద్వేలు పట్టణంలోని ఎస్ బీవీఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో సోమ, మంగళ వారాల్లో జరిగిన కడప జిల్లా స్థాయి లీప్ టీచర్ల టోర్నమెంట్ - 2025లో క్రికెట్ పోటీల్లో కడప మండలం జట్టు, త్రోబాల్ పోటీలో బి.కోడూరు మండల జట్టు విజయం సాధించినట్లు జిల్లా నోడల్ అధికారి సునీల్‌కుమార్ తెలిపారు. విజేతలను డీఈవో షంషుద్దీన్, డీడీఈవో రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

త్రోబాల్ పోటీలో విజేతగా నిలిచిన బి.కోడూరు

నేటి నుంచి ఆంధ్రా - సౌరాష్ట్ర జట్ల క్రికెట్ మ్యాచ్

కడప (క్రీడలు), న్యూస్‌టుడే : కూచ్ బెహార్ అండర్-19 క్రికెట్ పోటీల్లో భాగంగా ఈ నెల 24 నుంచి 27వ తేదీ వరకు కడప నగరంలోని వైఎస్ఆర్-ఏసీఏ క్రికెట్ స్టేడియంలో ఆంధ్రా - సౌరాష్ట్ర జట్ల మధ్య ప్రీ క్వార్టర్ క్రికెట్ మ్యాచ్ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి జిల్లా క్రికెట్ సంఘం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇరు జట్లు మంగళవారం సాధన చేశాయి. ఈ మ్యాచ్‌లో గెలుపొందిన లేదా ఆధిక్యం సాధించిన జట్టు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుతుంది.

ఆభరణాల గోల్ మాల్!
ప్రొద్దుటూరు శివాలయంలో అధికారుల చేతివాటం

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పట్టణ నడిబొడ్డున ఉన్న శివాలయం దేవతామూర్తుల బంగారు ఆభరణాల తనిఖీలో బంగారం, వెండి ఆభరణాల లెక్కల్లో ఫుల్ అధికారుల చేతివాటాన్ని గుర్తించారు. దేవాదాయశాఖ రాయలసీమ జోనల్ బంగారు ఆభరణాల తనిఖీ అధికారి పాండురంగారెడ్డి, ఈవో వెంకటసుబ్బయ్య తెలిపారు. సోమ, మంగళవారాల్లో ఆభరణాల తనిఖీ, రికార్డు పట్టికలను పరిశీలించిన తర్వాత తనిఖీ అధికారి మాట్లాడుతూ 28.300 గ్రాముల బంగారం, 264.900 గ్రాముల వెండి ఆభరణాలు కనబడడం లేదని గుర్తించామన్నారు. 4 విష్ణుపాదాలు, హారతి పలక, నాగపడక, 1.100 కేజీల వెండి నగలు, 1.29 కేజీల బంగారం నగలు, హుండీలో భక్తులు వేసిన వస్తువులకు రశీదులు లేనట్టు గుర్తించామన్నారు. ఇందులో 16.420 గ్రాముల బంగారం, 253 గ్రాముల వెండి నగలను తన ముందు ఉన్న ఈవో శంకరబాలాజీ ఇవ్వలేదని ఈ విషయంపై రికార్డుల్లో ఆయన సంతకం చేయలేదని విశ్రాంత ఈవో రామచంద్రాచార్యులు తనిఖీ అధికారికి చెప్పారు. దీనిపై శంకరబాలాజీతో మాట్లాడగా ఆరు మాసాల కిందట తానిచ్చానని ఇప్పుడు అడిగితే ఎలా అని అన్నారన్నారు. ఈ ఘటనలో శంకరబాలాజీ, రామచంద్రాచార్యులు ఇద్దరూ బాధ్యులేనని 15 రోజుల్లోగా తేల్చకుంటే ఇరువురిపై పోలీసు కేసు నమోదు చేయాలని ఈవో వెంకటసుబ్బయ్యను ఆదేశించామన్నారు.

మాట్లాడుతున్న ఆలయ ఈవో వెంకటసుబ్బయ్య, పక్కన బంగారు ఆభరణాల తనిఖీ అధికారి పాండురంగారెడ్డి, ఆలయ ఛైర్మన్ నారాయణరెడ్డి తదితరులు

వరద కాలువల నిర్మాణానికి సత్వర చర్యలు

కడప నగరపాలక, న్యూస్‌టుడే : నగరంలో ప్రకాశ్‌నగర్, ఆర్టీసీ బస్టాండు, ద్వారకానగర్, మినీబైపాస్ రోడ్డు తదితర ప్రాంతాల్లో చేపట్టిన వరద కాలువల నిర్మాణానికి ఎదురైన అడ్డంకులను వెంటనే పరిష్కరించాలని మేయర్ పాకా సురేశ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాలువల నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్తు స్తంభాలను తొలగించడానికి రూ.1.5 కోట్ల మేర జనరల్ ఫండ్ నుంచి నిధులు కేటాయించాలన్న అంశంపై చర్చించారు. వరద కాలువల నిర్మాణం ప్రతిపాదనలు సిద్ధం చేసిన సంస్థ.. ఈ వ్యయాన్ని అంచనాలో ఎందుకు కలపలేదని సభ్యులు ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తాగునీటిని ప్లాస్టిక్ బాటిళ్లలో అందించడం స్వస్తి పలికి గాజు సీసాల ద్వారా అందించాలని తీర్మానించారు. నగర పాలక సంస్థ క్రీడా మైదానం అద్దె అంశంపై సభ్యులు మల్లికార్జున అభ్యంతరం వ్యక్తం చేశారు. సెలవు దినాల్లో మైదానాన్ని ఎవరికీ లీజుకు ఇవ్వద్దని సూచించారు. నగరపాలక సంస్థ మూడేళ్ల కిందట కొనుగోలు చేసిన వైకుంఠ రథాలను మానవత, ఇతర మత సంస్థలకు అప్పగించాలని తీర్మానించారు. కమిషనర్ మనోజ్‌రెడ్డి, ఏడీసీ రాకేశ్ చంద్రం, ఎస్ఈ చెన్నకేశవరెడ్డి, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, సభ్యులు చెన్నయ్య, అజ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.


స్టాండింగ్ కౌన్సిల్‌లో పాల్గొన్న మేయర్ పాకా సురేశ్, కమిషనర్ మనోజ్‌రెడ్డి తదితరులు

స్మార్ట్ కిచెన్ పనుల పరిశీలన

స్మార్ట్ కిచెన్ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

ఖాజీపేట, న్యూస్‌టుడే: మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ పనులను జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మంగళవారం పరిశీలించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద చేపడుతున్న కిచెన్ షెడ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించిన కలెక్టర్ కిచెన్ షెడ్ నిర్మాణానికి సంబంధించిన ఇంజినీరింగ్ అధికారులకు కీలక సూచనలు చేశారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం స్లాబ్ లెవెల్‌లో ఉన్న పనుల్లో అవసరమైన మార్పులు చేర్పులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర గ్రంథాలయ డైరెక్టర్ లక్ష్మీరెడ్డి, మండల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

షెడ్ల నిర్మాణంపై సమీక్ష...

జిల్లా సచివాలయం: జిల్లాలో మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి నిర్మిస్తున్న స్మార్ట్ కిచెన్ షెడ్లపై కలెక్టర్ శ్రీధర్ సంబంధిత అధికారులతో సమీక్ష చేపట్టారు. మంగళవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్ నుంచి క్షేత్ర స్థాయిలోని నియోజకవర్గం, మండల ప్రత్యేక అధికారులతో దృశ్య మాధ్యమంలో సమీక్ష నిర్వహించి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ రాజ్యలక్ష్మి, డీఈవో షంషుద్దీన్, నోడల్ అధికారి విజయకుమార్, కడప కమిషనర్ మనోజ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్య లేకుండా చూడండి

చెన్నూరు: మండలంలోని బయనపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్మార్ట్ కిచెన్ భవన నిర్మాణ పనులను మంగళవారం కలెక్టర్ శ్రీధర్ పరిశీలించారు. భవన నిర్మాణ పని తీరు, సౌకర్యాలు, వసతి, తాగునీటి ఏర్పాటు, రోడ్డు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు లేకుండా, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం రామనపల్లె గ్రామంలోని వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. సేకరించిన ధాన్యం వివరాలు, నిధుల జమ వివరాలు అడిగి తెలుసుకున్నారు. తహసీల్దారు సరస్వతి, ఎంఈవో గంగిరెడ్డి, పాఠశాల హెచ్ఎం రమణయ్య పాల్గొన్నారు.

319 విద్యుత్తు సమస్యలు పరిష్కారం
కరెంటోళ్ల జన బాటలో గుర్తించిన లోపాలు 623

ఒంటిమిట్ట ఎస్సీ కాలనీలో వినియోగదారులతో మాట్లాడుతున్న ఎస్ఈ రమణ

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : క్షేత్ర స్థాయిలో నెలకొన్న విద్యుత్తు సమస్యలు గుర్తించి పరిష్కరించేదుకు ఎస్పీడీసీఎల్ అధికారులు చేపట్టిన 'కరెంటోళ్ల జన బాట' కార్యక్రమంలో తొలిరోజు మంగళవారం జిల్లా వ్యాప్తంగా 73 ప్రాంతాలను సిబ్బంది సందర్శించి 623 లోపాలు గుర్తించారు. అందులో 319 లోపాలను తక్షణమే పరిష్కరించారు. మిగిలినవి 15 రోజుల్లోగా పూర్తి చేయాలని ఆయా డివిజన్ ఇంజినీరింగ్ అధికారులను ఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఎస్.రమణ ఆదేశించారు. మంగళవారం ఒంటిమిట్ట ఎస్సీ కాలనీ, సిద్దవటం నేకనాపురంలో 'కరెంటోళ్ల జన బాట' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఎస్ఈ రమణ మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది జనం చెంతకు వెళ్లడానికి ప్రణాళిక రూపొందించామన్నారు. వేలాడుతున్న తీగలను గుర్తించి సరిచేస్తామని చెప్పారు. వాలిన, ప్రమాదకరంగా, శిథిలావస్థలో ఉన్న స్తంభాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. విద్యుత్తు నియంత్రికల చుట్టూ ఆకుజాతి తీగలు ఉంటే తొలగిస్తామన్నారు. కార్యక్రమంలో డీఈ సుబ్రహ్మణ్యం, బాధ్య ఏఈ ఆశాజ్యోతి, లైన్‌మెన్ జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

హవ్వ.. 30 కేసులున్న వ్యక్తి యుగ పురుషుడా?

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: 20 నుంచి 30 కేసులు ఉన్న వ్యక్తి యుగపురుషుడు ఎలా అవుతాడని వైఎస్ జగన్ గురించి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి విమర్శించారు. ఆయనపై అన్ని కేసులుంటే యుగపురుషుడు ఎలా అవుతాడో ఆయనపై కథనం రాసిన భూమన కరుణాకర్‌రెడ్డిని అడగాల్సిందేనని ఎద్దేవా చేశారు. మంగళవారం జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయంలోని సభా భవనంలో ఎల్‌డీఎం జనార్దన్ ఆధ్వర్యంలో జరిగిన బ్యాంకర్ల సమావేశానికి హాజరైన ఆయన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఆయన కింద పనిచేయడం అద్భుతం, అద్వితీయం, అపూర్వం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తిరుపతి లడ్డూ, నెయ్యి, పరకామణిలో దోపిడీ జరిగిందని, తిరుమల దేవున్ని సైతం కబ్జా చేశారని వ్యాఖ్యానించారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు రూ.70 లక్షల కోట్లు అప్పు ఉంటే, మన రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల అప్పు పెట్టిన ఏకైక వ్యక్తి జగన్‌రెడ్డి అని దుయ్యబట్టారు. వైకాపా రౌడీల గురించి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు సరైనవని సమర్థించారు. వైకాపా ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి చెప్పిన మాటలపై స్పందిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు పదవులు ఇప్పించారా అని ప్రశ్నించారు. తన హయాంలో తన అన్నకు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని, ఇప్పుడు భూపేష్‌రెడ్డి తెదేపా కడప పార్లమెంట్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారని చెప్పారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి

సాంకేతిక నైపుణ్యాలపై పోలీసులు పట్టు సాధించాలి : ఎస్పీ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : పోలీసులు ప్రస్తుత కాలానికి తగినట్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని జిల్లా పోలీసు అధికారి నచికేత్ విశ్వనాథ్ పిలుపునిచ్చారు. మంగళవారం కడప పోలీసు కార్యాలయంలోని పెన్నార్ సమావేశ మందిరంలో పోలీసు సిబ్బందికి ఐటీ ఆధారిత అప్లికేషన్ల నైపుణ్యం పెంపొందించే రిఫ్రెషర్ కోర్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సీసీటీఎన్ఎస్, సీడీఆర్ ఎనాలిసిస్, టవర్ డంప్ ఎనాలిసిస్, ఏపీ-కాప్స్, ఈ-సాక్ష్య తదితర సాంకేతిక పరమైన దర్యాప్తు నైపుణ్యాలపై పట్టు సాధించాలన్నారు. పూర్తి స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానం సాధించాలన్నారు. ఏవైనా సందేహాలుంటే అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. వృత్తిపరమైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సైబర్ ఠాణా సీఐ మధుమల్లేశ్వర రెడ్డి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి పక్కన వానరాల కళేబరాలు

బద్వేలు, పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: వానరాలను ఎక్కడో చంపేసి వాహనంలో తీసుకొచ్చి రోడ్డుపక్కన పడేసిన హృదయవిదారక ఘటన పోరుమామిళ్ల మండలం టేకూరుపేట ఫారెస్ట్ చెక్‌పోస్టు సమీపంలో మంగళవారం సాయంత్రం వెలుగుచూసింది. పశువులను మేపేందుకు వెళ్లిన కాపర్లు రోడ్డుపక్కన 21 వానరాలు విగతజీవులుగా పడిఉండటాన్ని చూసి పోరుమామిళ్ల అటవీశాఖ అధికారులకు మొబైల్‌లో తెలియజేశారు. బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం స్థానికులు కళేబరాలను పరిశీలించగా.. వానరాలు విద్యుదాఘాతానికి గురైన ఆనవాళ్లు కనిపించాయి. అవన్నీ ఎక్కడో చనిపోయి ఉండొచ్చని, ఆటోలో తీసుకొచ్చి రహదారిపై పడేసినట్లు అనుమానిస్తున్నారు. అనంతరం కప్పలపల్లి యువకులు వానరాల కళేబరాలకు పూజలు చేశారు. జేసీబీతో గుంత తీసి పూడ్చివేశారు. టేకూరుపేట ఫారెస్ట్ చెక్‌పోస్టు సమీపంలోనే ఇంత హడావుడి జరిగినా అటవీ శాఖ అధికారులు ఆ దరిదాపుల్లోకి కూడా రాలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

అరటి ప్రాసెసింగ్ యూనిట్‌ను వాడుకలోకి తెచ్చేందుకు కృషి

పులివెందులలోని అరటి ప్రాసెసింగ్ యూనిట్‌ను పరిశీలిస్తున్న మార్కెటింగ్‌శాఖ కమిషనర్ విజయ సునీత

పులివెందుల, న్యూస్‌టుడే : పులివెందులలోని అరటి ప్రాసెసింగ్, శీతలగిడ్డంగిని వాడుకలోకి తెచ్చేందుకు కృషి చేస్తామని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయసునీత అన్నారు. మంగళవారం ఆమె పులివెందులలోని అరటి ప్రాసెసింగ్ యూనిట్, పులివెందుల మార్కెట్ యార్డును పరిశీలించారు. ఇక్కడున్న పరిస్థితులను ప్రభుత్వానికి నివేదిస్తామని ఆమె తెలిపారు. పులివెందుల మార్కెట్ యార్డులో ఈ-నామ్ వ్యవస్థను అమలు చేయడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈప్రాంత రైతులకు గిట్టుబాటు ధర లభించేందుకు చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌కు అనుసంధానంగా ఉంటుందన్నారు. పులివెందుల ప్రాంత అరటికి అంతర్జాతీయంగా మంచి గుర్తింపు ఉందన్నారు. విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా రైతులకు ఆదాయం చేకూర్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో పులివెందుల మార్కెట్ యార్డు ఛైర్మన్ గడ్డం అమర్నాథ్‌యాదవ్, జడ్పీటీసీ సభ్యురాలు లతారెడ్డి, మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు, డీడీ లావణ్య, ఏడీఎం అంజాద్‌వల్లీ, మార్కెట్‌యార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కూలీ మృతి

మైలవరం, న్యూస్‌టుడే: జమ్మలమడుగు-తాడిపత్రి రోడ్డులోని కర్మలవారిపల్లె గ్రామ సమీపంలోని రహదారిలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్నం యేసురత్నం (39) మృతి చెందారని జమ్మలమడుగు రూరల్ సీఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. పోలీసుల వివరాల మేరకు.. చిన్నకొమెర్లకు చెందిన ఏసురత్నం జమ్మలమడుగుకు కూలీ పనులు కోసం వెళ్లి ద్విచక్ర వాహనంలో రాత్రి ఇంటికి తిరిగి వెళ్తుండగా కర్మలవారి పల్లె గ్రామ సమీపంలో కిందపడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

కుక్కల దాడిలో నెమలి...

మైదుకూరు, న్యూస్‌టుడే : కుక్కల దాడిలో మైదుకూరులోని ఎల్లంపల్లెలో జాతీయ పక్షి నెమలి మృతి చెంది ఉండడాన్ని మంగళవారం ఉదయం గ్రామస్థులు గుర్తించి అటవీ అధికారులకు చెప్పారు ఐదారేళ్లుగా గ్రామంలో తిరుగుతున్న ఈ నెమలిని సోమవారం రాత్రి కుక్కలు దాడి చేసి ఉంటాయని అధికారులు భావిస్తున్నారు. నెమలి కళేబరానికి అటవీ, రెవెన్యూ అధికారులు మైదుకూరు పశు వైద్యశాలలో పోస్టుమార్టం చేయించి దహనం చేశారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

ప్రముఖ కంపెనీలో ఫుడ్ డెలివరీ జాబ్స్, డ్రైవర్స్ కార్ & బైక్ నడుపుటకు అర్జెంటుగా కావలెను. Ph: 8978670153.

JOBS

RK Service (Servise Partner to Amazon) Supervisor - Porumamilla, Delivery Boys - Porumamilla, Badvel, Vempalli, Proddatur, Mydukur. Contact: 9666011667, 9010120150.

FACULTY/ TEACHERS

Wanted Physical Science teacher to teach upto 10th (IIT also) EXP. Min. 3 Years. Send Resumes to Whatsapp 9441011084. UshaKiran High School, Vempalli, Kadapa Dist.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ॥ 350/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

చర్చి వీధిలో రంగురంగు దీపాల మధ్య వెలుగుతున్న నక్షత్రం

క్రిస్మస్ సందడి

జిల్లాలో క్రిస్మస్ సందడి మొదలైంది. ఏసు రాకను స్వాగతిస్తూ ప్రార్థనా మందిరాలను విద్యుద్దీపాలతో అలంకరిస్తున్నారు. మైదుకూరు పట్టణం సాయినాథపురం సీఎస్ఐ టౌన్ చర్చితో పాటు వీధి ప్రవేశం నుంచి రంగురంగుల విద్యుద్దీపాలతో ముస్తాబు చేసి నక్షత్రాన్ని నెలకొల్పారు. ప్రత్యేక ఆకర్షణగా మారాయి. -న్యూస్‌టుడే, మైదుకూరు

తెదేపాను బలోపేతం చేద్దాం

మాట్లాడుతున్న తెదేపా నాయకుడు రితేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

కలసపాడు, న్యూస్‌టుడే: తెదేపాను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని తెదేపా నాయకులు రితేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తెలిపారు. మంగళవారం కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 25న దివంగత మంత్రి బిజివేముల వీరారెడ్డి 25వ వర్ధంతి సభకు నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. నాయకులు రోశన్న, రంతా, పట్టాభిరెడ్డి, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, రోశిరెడ్డి, హరికృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విధుల కేటాయింపులో సమన్వయం అవసరం

కలసపాడు, న్యూస్‌టుడే: సచివాలయ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని యునైటెడ్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి.సిద్ధేశ్వరరెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిషత్తు కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో మురళీమోహన్‌కు పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఉద్యోగులకు విధుల కేటాయింపులో సమన్వయం ఉండేలా చూడాలని తెలిపారు. వేతన బిల్లులు సకాలంలో సమర్పించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాజేష్, యశ్వంత్‌సాయి, ప్రసాద్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవో మురళీమోహన్‌కు వినతిపత్రం అందజేస్తున్న సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు సిద్దేశ్వరరెడ్డి

కొబ్బరికాయ కొట్టారు.. భూసేకరణ మరిచారు

కొలిక్కి రాకనే ఏడాది కిందట శంకుస్థాపన

చాగలమర్రి-వేంపల్లె జాతీయ రహదారి దుస్థితి

-న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం

చాగలమర్రి-వేంపల్లె జాతీయ రహదారి విస్తరణ పనులకు సకాలంలో భూసేకరణ చేపట్టడం లేదు. కర్నూలు నుంచి చిత్తూరు మీదుగా తమిళనాడు రాష్ట్రానికి తక్కువ దూరంలో వెళ్లడానికి అనువుగా ఈ రహదారి నిర్మించనున్నారు. 80 కిలోమీటర్ల దూరం ఉండగా అంతా రెండు వరుసల రహదారిగా ఉంది. వాహనాల రద్దీ అధికంగా ఉండడం వలన ప్రయాణం ఆలస్యంగా మారింది. ఈ రహదారి నుంచి కర్నూలు జిల్లా చాగలమర్రి, ఒకప్పుడు రాజుపాలెం, ప్రొద్దుటూరు, ఎర్రగుంట్ల, వీరపునాయునిపల్లె, వేంపల్లె మండలాలు ఉన్నాయి. ఈ ఏడాది జనవరిలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ వీడియో ద్వారా పనులకు శంకుస్థాపన చేశారు. ఏడాది అవుతున్నా భూసేకరణ లక్ష్యం సకాలంలో అమలు కావడం లేదు. ఆరు మండలాల్లో 280 హెక్టార్ల భూసేకణ లక్ష్యం కాగా 88 హెక్టార్ల ప్రభుత్వ భూమి ఉంది. ఎకరాకు రూ.12 లక్షల నుంచి రూ. 80 లక్షల దాకా నష్టపరిహారాన్ని భూ యజమానులకు అందజేశారు. ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ పరిధిలోనే ఎకరా రూ.2.60 కోట్ల భూపరిహారాన్ని అధికారులు అందజేసినట్లు జాతీయ రహదారి అధికారులు తెలిపారు. 60 హెక్టార్ల భూమికి రూ.30 కోట్లు డబ్బులను చెల్లించారు. వంద హెక్టార్ల భూమికి అవార్డు ఎంక్వైరీ సర్వేలు చేయనున్నారు. 80 కిలోమీటర్ల దూరంలో నాలుగు వరుసల రహదారిగా మారనున్నది. ప్రొద్దుటూరు మండలంలో డీమార్ట్ నుంచి ఎర్రగుంట్లలోని వేంపల్లెరోడ్డులో ఉన్న విద్యుత్తు సబ్ స్టేషన్ వరకు నాలుగు వరుసలు 18 కిలో మీటర్ల మేర ఈ పనులు చేపట్టనున్నారు. జాతీయ రహదారి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని 15 ఏళ్ల క్రితం ప్రణాళికను రూపొందించినా నేటికీ అమలు కాలేదు. రహదారి విస్తరణ పనులకు టెండర్ పనులు పూర్తయ్యాయి. భూసేకరణ పూర్తి అయితే మార్చిలోగా పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని జాతీయ రహదారుల విభాగం ఏఈ సురేంద్రనాథ్‌రెడ్డి 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

పొట్టదుర్తి సమీపంలో ఉన్న దేవాలయం వద్ద రెండు వరుసల రహదారి

బ్యాంకు అధికారులు రుణాలు ఇవ్వాల్సిందే

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలతోపాటు వ్యవసాయ, విద్యార్థులు, మహిళలు, హౌసింగ్ రుణాలు ఇవ్వాల్సిందేనని బ్యాంకు అధికారులను సూచించారు. మంగళవారం జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయంలోని సభా భవనంలో ఎల్‌డీఎం జనార్దన్ ఆధ్వర్యంలో జరిగిన బ్యాంకర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. లబ్ధిదారులు కూడా రుణాలు తీసుకున్న తర్వాత సకాలంలో బాధ్యతగా చెల్లించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా కడప పార్లమెంట్ అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి, ఆర్డీవో సాయిశ్రీ, డీఆర్‌డీఏ పీడీ రాజ్యలక్ష్మి, మెప్మా పీడీ కిరణ్‌కుమార్, ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్ చాందబాషా తదితరులు పాల్గొన్నారు.

అన్ని మతాలను కలిపేదే హిందూ సమ్మేళనం

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: అన్ని మతాలను కలిపేదే హిందూ సమ్మేళనమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అన్నారు. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి వందేళ్లయిన సందర్భంగా ప్రొద్దుటూరు హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీరాములపేటలో మంగళవారం సాయంత్రం హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. విశ్వ హిందూ పరిషత్ నాయకుడు నాగార్జున అధ్యక్షత వహించారు. హిందూ జాగరణ్ మంచ్ అఖిల భారత సహ సంపర్క కార్యదర్శి దేవేంద్ర హాజరై హిందుత్వం గొప్పదనాన్ని వివరించారు. బ్రహ్మపుత్ర పీఠాధిపతి, విశ్వధర్మ పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమాచార్య, శివదర్శనానంద సరస్వతి మాతా మాట్లాడారు. ఈ సందర్భంగా వేదికపై కూచిపూడి నృత్యం, కోలాటం, చిన్నారుల వేషధారణలు, నృత్యాలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎన్జీఓ 'ఆరోగ్య వర్ధిని' ఉచిత సభ్యుడు, ప్రొద్దుటూరు హిందూ సమ్మేళన సమితి సమన్వయకర్త డాక్టర్ వరలక్ష్మీ రెడ్డి, సంస్కృతి సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసులురెడ్డి, భాజపా నాయకులు, కార్యకర్తలు, హిందువులు హాజరయ్యారు.

తెదేపా, వైకాపా వర్గాల ఘర్షణ

కొండాపురం: పొట్టిపాడులో సోమవారం రాత్రి తెదేపా, వైకాపా వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుందని మంగళవారం ఎస్సై ప్రతాప్‌రెడ్డి తెలిపారు. పొట్టిపాడుకు చెందిన వైకాపా వర్గానికి చెందిన సత్యనారాయణస్వామి వర్గాన్ని అదే గ్రామానికి చెందిన తెదేపా వర్గానికి చెందిన సుమంత్‌రెడ్డి వర్గీయులు తెదేపా కండువా కప్పుకోవాలని కోరగా మాటామాట పెరిగి సత్యనారాయణస్వామి వర్గీయులపై దాడికి పాల్పడ్డారు. తెదేపా వర్గానికి చెందిన సుమంత్‌రెడ్డి అనుచరుడు శ్రీను తెదేపాలో తిరగవద్దని, వైకాపాలోకి రావాలని ఆ పార్టీకి చెందిన సూర్యనారాయణ, అతని వర్గీయులు బెదిరిస్తుండగా అక్కడికి చేరుకున్న సుమంత్‌రెడ్డి వర్గీయులపై వైకాపాకు చెందిన వారు దాడికి పాల్పడ్డారు. ఇరువర్గాల్లోని ఆరుగురికి గాయాలయ్యాయి. మూడు ద్విచక్ర వాహనాలు ధ్వంసం అయ్యాయి. ఇరు వర్గాల్లోని 13 మందిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ చెప్పారు.

ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు జగన్ కుట్ర

మాట్లాడుతున్న తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగారెడ్డి పక్కన నాయకులు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు మాజీ సీఎం జగన్ కుట్ర పన్నుతున్నారని మాజీ ఎమ్మెల్యే, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి ఆరోపించారు. మంగళవారం ప్రొద్దుటూరులోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దీని కోసం జగన్ మాజీ ఐపీఎస్ అధికారులను ఎంపిక చేసుకున్నారన్నారు. సస్పెండ్ అయిన సీఐడీ డీజీపీ సునీల్‌కుమార్ సామాజిక వర్గాల మధ్య చిచ్చులు పెట్టే విధంగా వ్యాఖ్యలు చేయడంతో ఈ విషయం స్పష్టమవుతోందన్నారు. దేశ ఐకమత్యానికే చేటుచేసే విధంగా వారు ప్రవర్తిస్తున్నారన్నారు. నాయకులు కామిశెట్టి బాబు, టప్పా బాషా, షామీర్ బాషా పాల్గొన్నారు.

యూరియా ప్రైవేట్ దుకాణాల్లో కొంటున్నాం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, పక్కన రామచంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: మండలంలో యూరియా కొరత రాకుండా చూడాలని ప్రజాప్రతినిధులు కోరారు. మంగళవారం బ్రహ్మంగారిమఠం ఎంపీపీ వీరనారాయణరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత ఉందని వ్యవసాయాధికారి దృష్టికి తెచ్చారు. ప్రైవేటు దుకాణాల్లో అధిక రేట్లకు యూరియా కొనుగోలు చేస్తున్నామని, వీటిని రైతు సేవా కేంద్రాల ద్వారా అందించాలని కోరారు. ఎంపీపీ మాట్లాడుతూ త్వరలో మల్లేపల్లె సమీపంలో 70 మెగా వాట్ల సోలార్ ప్రాజెక్టు, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో రూ.25 లక్షలతో సమావేశ భవనం, కేంద్ర నిధులతో చౌదరివారిపల్లె - సిద్దయ్యగారిమఠం, చౌదరివారిపల్లె-బ్రహ్మంగారిమఠం వరకు రెండు వరుసల రహదారికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు.

విభజన హామీల అమలుకు డిమాండ్

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: విభజన హామీలను అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు. ఆ పార్టీ వందేళ్ల వారోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తిరుపతిరెడ్డికాలనీలో పార్టీ జెండాను ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. నాయకులు కేశవ, వీరశేఖర్, బాలు, పిడుగు మస్తాన్, ఇమ్మానియేల్, రమణ, రవికుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

జెండా ఎగురవేస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర

ఘనంగా రైతు దినోత్సవం

రైతు దినోత్సవంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు, రైతులు

మైదుకూరు : వనిపెంట కేవీకేలో మంగళవారం జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీనియర్ శాస్త్రవేత్త ఎం. బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాజీ ప్రధాని చరణ్‌సింగ్ రైతులకు చేసిన సేవలను గుర్తింపుగా నిర్వహిస్తున్న రైతు దినోత్సవం ప్రాధాన్యాన్ని వివరించారు. ఆరోగ్యకర పంట ఉత్పత్తులను సాధనకు తీసుకోవాల్సిన చర్యలను ఈ సందర్భంగా రైతులకు వివరించారు. ముగ్గురు ఆదర్శ రైతులను సత్కరించారు.

క్విజ్ పోటీల్లో విద్యార్థుల సత్తా

విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఆర్ఈఎస్ఎస్‌వీ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు సుధాకర్ రెడ్డి, పక్కన ఉపాధ్యాయులు రామలక్ష్మి, పార్వతీబాయి

ఖాజీపేట, మైదుకూరు, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో పలు విద్యాలయాల్లో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. అంతర్జాతీయ, జాతీయ సంఘటనలతోపాటు కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జి అంశాలపై క్విజ్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో ఖాజీపేట మండలంలో రవీంద్ర ఎడ్యుకేషనల్ సొసైటీ శ్రీ వేంకటేశ్వరా జూనియర్ కళాశాల విద్యార్థులు ఎం.సందీప్, (ద్వితీయ సంవత్సరం), బి.వైష్ణవి (మొదటి సంవత్సరం), ఎస్.మహేష్ (మొదటి సంవత్సరం) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు రామలక్ష్మి, పార్వతీబాయి ధ్రువీకరణ పత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు. ❖ ఖాజీపేట మండలంలోని శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థులు పి.అనూహ్య (10వ తరగతి), ఎస్.రామ తులసి (10వ తరగతి), కె.రామ చైతన్య (9వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు మహబూబ్ బాషా, నజ్మ సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ❖ మైదుకూరు పట్టణంలోని లిటిల్ స్కాలర్స్ పాఠశాల విద్యార్థులు బి.పూజిత, జి.నందివర్ధన్ రెడ్డి, సి.గురుకౌశిక్ వరుస విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ ఎ.వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయుడు ఎ.జయరాముడు బహుమతులతోపాటు ప్రశంసాపత్రాలను అందజేశారు.

విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న శ్రీచైతన్య హైస్కూల్ హెచ్‌ఎం శ్రీనివాసులు, పక్కన హెచ్‌ఎం లక్ష్మీదేవి

విజేతలతో మైదుకూరులోని లిటిల్ స్కాలర్స్ పాఠశాల కరస్పాండెంట్ ఎం.వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యాయుడు ఎ.జయరాముడు

దాడి ఘటనపై కేసు నమోదు

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు విద్యానగర్‌లో అశోక్ కుటుంబ సభ్యులపై జరిగిన దాడి ఘటన కేసుకు సంబంధించి ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు మంగళవారం పట్టణ పోలీసులు తెలిపారు. స్థానిక వెంకటయ్య నగర్‌కు చెందిన లక్ష్మీరేఖ, తిరుమలయ్య మరో ఐదుగురు కలిసి అశోక్ ఇంటిపైకి వెళ్లి కుటుంబ సభ్యులపై దాడి చేసినట్లు తెలిపారు.

వేర్వేరు ప్రాంతాల్లో చోరీలు : పెద్దముడియం: దిగువ కల్వటాలలో సోలార్ పనులు జరుగుతున్నాయి. వీటికి సంబంధించిన రూ.9500 విలువ చేసే ఇనుప కంచె చుట్టలను ఈనెల 22న రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. మంగళవారం సోలార్ కంపెనీ సెక్యూరిటీ సూపర్వైజర్ నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ.సుబ్బారావు తెలిపారు.

కొండాపురం: మండల పరిధిలోని టి.కోడూరు గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న సోలార్ ప్లాంటులో రాగి తీగలు చోరీ జరిగినట్లు ఎస్సై అనిల్ కుమార్ మంగళవారం తెలిపారు. ఎస్సై వివరాల మేరకు సోలార్ ప్లాంట్‌లో సుమారు రూ.6 లక్షలు విలువ జేసే రాగి తీగలు చోరీ జరిగినట్లు సెక్యూరిటీ అధికారి మహేశ్వరరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

కోడి పందేలరాయుళ్ల అరెస్ట్ : మైదుకూరు : బసాపురం టోల్‌ప్లాజా సమీపంలో మంగళవారం కోడి పందేలు ఆడుతున్న ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు సీఐ రమణారెడ్డి తెలిపారు. వీరి నుంచి ఒక కోడి, రూ.2,800 నగదు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

పొలాల్లో దొంగలు : జమ్మలమడుగు: పెద్దముడియం మండలం మేడిదిన్నె ప్రాంతంలో కరివేపాకు తోటలో దొంగలు పడి స్టార్టర్, ఫీజు కేరియర్, విద్యుత్తు తీగలను ఎత్తుకెళ్లినట్లు జమ్మలమడుగు మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన బాధిత రైతు హరికుమార్ బాధపడ్డారు. ఈ నెల 22వ తేదీ రాత్రి తన పొలంలో దొంగతనం జరిగిందని సుమారు రూ.10 వేలు నష్టం జరిగిందన్నారు.

వినూత్న రీతిలో బ్యానర్ ఏర్పాటు

స్థానికులు ఏర్పాటు చేసిన బ్యానర్

కలసపాడు, న్యూస్‌టుడే: మండలంలోని దూలంవారి పల్లెను విడదీయకుండా కొత్త గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలంటూ స్థానికులు మంగళవారం వినూత్నరీతిలో గ్రామంలో బ్యానరు ఏర్పాటు చేశారు. జీవో ప్రకారం తెల్లపాడు పంచాయతీని విభజించి రెండో పంచాయతీని ఏర్పాటుచేసే ప్రక్రియ కొనసాగుతుందని స్థానికులు తెలిపారు. ఇందులో ఉన్న దూలంవారిపల్లెలోని ఎస్సీ, బీసీ కాలనీలను విడదీయాలని చూస్తున్నారన్నారు. ఇలా కాకుండా దూలంవారిపల్లెను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి సంబంధించి డీపీవోకు వినతిపత్రం పంపినట్లు పేర్కొన్నారు.

నూతన గ్రామ పంచాయతీలకు ప్రతిపాదనలు : చాపాడు: చాపాడు మండలంలో జనాభా ప్రాతిపదికన నూతన గ్రామపంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు ఎంపీడీవో వీరకిషోర్ తెలిపారు. గుంతచీపాడును పంచాయతీ కేంద్రంగా రేపల్లె, చెరుంకోన్‌పల్లె, వడ్డెర కాలనీ, తిప్పిరెడ్డిపల్లె కేంద్రంగా తూర్పుఅనంతపురం, పడమర అనంతపురం, వి.రాజుపాళెం కేంద్రంగా నరహరిపురాన్ని ఎంపికచేశారు. అన్నవరం పంచాయతీలో ఉన్న వెంగలాయపల్లెను దువ్వూరు మండలం బుక్కాయపల్లెలోకి మార్చుతూ పంపినట్లు ఎంపీడీవో చెప్పారు.

బాలలు.. చిచ్చరపిడుగులు

తాడాటలో సర్కారు విద్యార్థుల ప్రతిభ

న్యూస్‌టుడే,చాపాడు : విద్యార్థుల్లో శక్తి సామర్థ్యాలు, ఆత్మస్థైర్యం, సమయస్ఫూర్తి నింపడం కోసం పిరమిడ్ విన్యాసాలు ఉపయోగపడుతున్నాయి. చాపాడు మండలం అయ్యవారిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉన్న వసతులతోనే విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణిస్తున్నారు. జంప్‌రోప్, వెయిట్ లిఫ్టింగ్, ఫెన్సింగ్‌లో బహుమతులు సాధించారు. పాఠశాల నుంచి పూర్వ విద్యార్థులు క్రీడా కోటాలో ఉన్నత చదువులకు జేఎన్‌టీయూలో స్థానం సంపాదించడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబరు 4 ప్రకారం క్రీడా కోటాలో మూడు శాతం ఉద్యోగావకాశాలు కల్పిస్తోందని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ పీడీ శివారెడ్డి ప్రోత్సహిస్తున్నారు.

క్రీడల్లో రాణిస్తున్న బాలికలు

రాష్ట్ర స్థాయిలో బహుమతి

బుచ్చిరెడ్డిపాళెంలో జరిగిన అండర్-14 ఫిన్సింగ్ రాష్ట్ర స్థాయి క్వార్టర్ ఫైనల్ వరకు వెళ్లా. భీమవరంలో జరిగిన స్కిప్పింగ్ పోటీలో రాణించా. బద్వేలులో జరిగిన రాష్ట్ర స్థాయి స్కిప్పింగ్‌లో సిల్వర్ పతకం సాధించా. భవిష్యత్తులో పోలీసు కావాలని ఉంది. -గోవర్ధన్, 10వ తరగతి

డాక్టర్ కావాలని లక్ష్యం

తల్లి కష్టార్జితంతోనే చదువులు కొనసాగుతున్నాయి. స్కిప్పింగ్‌లో సింగిల్, డబుల్, డెమో చేస్తాం. రాజమండ్రిలో జరిగిన ఫెన్సింగ్‌లో ప్రశంసాపత్రాలు అందుకున్నాం. డాక్టర్ కావాలని ఉంది. -పల్లవి, 9వ తరగతి

క్రీడల్లో బహుముఖ నైపుణ్యం

ఇంటి, వ్యవసాయ పనుల్లో బరువులు తేలికగా ఎత్తడంతో షాట్‌పుట్‌లో రాణిస్తున్నా. ఏలూరు జిల్లా పెద్దవేగులో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యామర్‌త్రోలో విజేతగా నిలిచి ప్రశంసాపత్రం అందుకున్నా. కబడ్డీ పోటీల్లో బహుమతులు సాధించా. టీచర్ కావాలని ఉంది. -సమీర, 9వ తరగతి

వేతనాలు చెల్లించాలని డిమాండ్

ప్రొద్దుటూరు పట్టణం: పురపాలక సంఘ కార్యాలయం పరిధిలో కరోనా, నగరదీపిక కార్మికులకు వేతనాలను చెల్లించాలని పురపాలక కార్యాలయం ఎదుట పురపాలక యూనియన్ నాయకులు ధర్నా చేశారు. కమిషనర్ రవిచంద్రారెడ్డి, సహాయక కమిషన్ డి.కొండయ్యకు వినతి పత్రం ఇచ్చారు.

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

బాలల చట్టాలపై విస్తృత ప్రచారం

ప్రసంగిస్తున్న ఐసీడీఎస్ పీడీ రమాదేవి, చిత్రంలో డీసీపీవో సుభాష్‌యాదవ్

జిల్లా సచివాలయం: బాలల చట్టాలు, హక్కులపై విస్తృత ప్రచారం చేయాలని స్త్రీ, శిశు సంక్షేమశాఖ జిల్లా పథక సంచాలకులు రమాదేవి సూచించారు. మంగళవారం కడప కలెక్టరేట్‌లోని డీఆర్‌సీసీ సమావేశ మందిరంలో బాలల చట్టాలు, మిషన్ వాత్సల్య అందిస్తున్న సేవలపై సచివాలయ మహిళా పోలీసులకు కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో మహిళా పోలీసులు స్థానికంగా ఉన్న మహిళలు, ఆడపిల్లలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మిషన్ శక్తి సమన్వయకర్త శోభారాణి, ఎస్ఐ శాంత, డీసీపీవో సుభాష్‌యాదవ్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ మహాసభల కరపత్రాలు ఆవిష్కరణ

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : స్థానిక కడప రైల్వేస్టేషన్‌లోని గూడ్స్‌షెడ్ హమాలీ యూనియన్ కార్యాలయంలో మంగళవారం ఏఐటీయూసీ జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కేసీ బాదుల్లా, మహబూబ్‌బాషా మాట్లాడుతూ... జనవరి 25 నుంచి 27వ తేదీ వరకు ఏఐటీయూసీ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు గంగయ్య, నాగేంద్ర, సూరి, మల్లి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

కమలాపురం : రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో దాదాపు రూ. 1.50 లక్షలకు పైగా ఉపాధ్యాయ, అధ్యాపకులుగా పనిచేస్తున్నారని, వారి ఉద్యోగ, ఆరోగ్య, జీవన భద్రత కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రైవేట్ ఉపాధ్యాయ, అధ్యాపక ఐక్య వేదిక సమన్వయకర్త గంగా సురేశ్ కోరారు. వచ్చే నెల 11న కడపలో నిర్వహిస్తున్న సదస్సు కరపత్రాలను మంగళవారం కమలాపురంలో విడుదల చేసి ఆయన మాట్లాడారు. సదస్సుకు ఉపాధ్యాయులు, అధ్యాపకులు హాజరు కావాలని కోరారు.

ముందుంది ప్రమాదం సుమీ!

కడప రిమ్స్‌కు వెళ్లే మార్గంలో నడిరోడ్డుపై ప్రమాదం పొంచి ఉంది. కడప ఆర్ట్స్ కళాశాల నుంచి రిమ్స్‌కు వెళ్లే మార్గంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్ మార్గంలో నడిరోడ్డుపై ప్రమాదకర స్థితిలో గొయ్యి ఉంది. సంబంధిత అధికారులు తాత్కాలికంగా గొయ్యిని మట్టితో పూడ్చారు. కానీ మట్టి ఎత్తుగా వేసి ఉండటంతో వేగంగా వెళ్తున్న చోదకులు.. దాన్ని గ్రహించక ప్రమాదాలబారిన పడుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి రహదారిలోని మట్టి పూర్తిగా తొలగించి ప్రమాదాలు నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, అరవిందనగర్ (కడప)

కార్గోలో అడుగడుగునా నిర్లక్ష్యమే మరి!

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే : ఆర్టీసీకి ఆదాయం తీసుకొచ్చే వాటిలో కార్గో ఒకటి. రోజూ జిల్లా వ్యాప్తంగా రూ.లక్షల్లో ఆదాయం సమకూరుస్తున్న కార్గో నిర్వహణలో అడుగడుగునా నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఇలాగే కొనసాగితే వినియోగదారులు ప్రత్యామ్నాయ మార్గాల వైపు మొగ్గు చూపే ఆస్కారముంది. కడప ఆర్టీసీ కార్గోలో సామగ్రి బుకింగ్ చేసే సిబ్బంది మంగళవారం ఉదయం 9 గంటలకు విధులు ముగించుకుని వెళ్లిపోయారు. నిబంధనల ప్రకారం మరో ఉద్యోగి వచ్చేంత వరకు ఉండాలి. అలా చేయకుండా వెళ్లిపోవడంతో పలువురు వినియోగదారులు బుకింగ్ కోసం వచ్చి ఎవరూ లేక వెనుదిరిగారు. కనీసం అక్కడున్న సిబ్బంది సరైన సమాధానం కూడా ఇవ్వలేదు. అలానే సిబ్బంది అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' ఆర్టీసీ కార్గో అధికారి జనార్దన్‌ను వివరణ కోరగా. . తమ దృష్టికి రాలేదని, మరోసారి ఇలా జరగకుండా చూస్తామన్నారు.

కడప ఆర్టీసీ కార్గో కార్యాలయంలో కంప్యూటర్లు ఆన్‌లో పెట్టి అరగంటసేపు రాని సిబ్బంది

ఉన్నాయ్.. కానీ వెలుగులేవీ!

నిత్యం వందల వాహనాలు వెళ్లే కడప రిమ్స్, రాయచోటి రహదారుల్లో పలుచోట్ల వీధి దీపాలు వెలగక జనాలు ఇబ్బందులు పడుతున్నారు. కడప నగరంలోని రాయచోటి రోడ్డులో రైల్వే వంతెన దాటిన తర్వాత కొంతమేర వీధి దీపాలు వెలగడం లేదు. అదే దారిలోని రింగు రోడ్డు నుంచి రిమ్స్‌కు వెళ్లే మార్గంలో చింతకొమ్మదిన్నె పోలీసు స్టేషన్ వరకు దీపాల వెలుగులు అందనంత దూరంలో ఉన్నాయి. విద్యుత్తు స్తంభాలు, వాటికి దీపాలున్నా కొన్ని రోజులుగా వెలగడం లేదు. దీంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. - న్యూస్‌టుడే, అరవిందనగర్ (కడప)

అంధకారంలో ఉన్న సీకేదిన్నె పోలీసు స్టేషన్ రహదారి

బెటాలియన్‌లో ఉచిత వైద్య శిబిరం

సిద్దవటం, న్యూస్‌టుడే : భాకరాపేట శివారులోని ఏపీఎస్పీ 11వ బెటాలియన్‌లో మంగళవారం మాధవరం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పలువురికి మలేరియా పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారి శివకుమార్ తెలిపారు. బెటాలియన్ సిబ్బందికి, ప్రజలకు పలు సలహాలు, సూచనలు తెలిపారు. వైద్యులు శివశంకర్, దినేష్, మలేరియా సబ్ యూనిట్ అధికారి సుబ్బరాయుడు, సూపర్‌వైజర్ జ్యోతికళ, సిబ్బంది పాల్గొన్నారు.

In the Court of the Hon'ble First Addl. District Judge, Kadapa
I.A.No. 1101 of 2024 in O.S.No. 83 of 2018

Between:
Kosinapalli Rajendra, son of K.Siddaiah, resident of Nadimpalli Village, Galiveedu Mandal, Annamayya District - Petitioner/Plaintiff

And

Aketi Guru Murthy having died his L.Rs., Aketi Ramalakshumma and others - Respondents/Defendants

Notice to respondent Nos. 8, 9, 10, 12

(8) Aketi Venkata Subbamma, D/o late A. Guru Murthy, wife of Venkataiah, (9) Yarava Swarnamma, wife of Venkata Ramana Daughter of late Aketi Guru Murthy, (10) Aketi Renuka, Daughter of late Aketi Guru Murthy, 8, 9, 10 are resident of D.No. 11/693, Habibulla Street, Kadapa City, (12) G.Susmitha, Daughter of A. Suryanarayana, wife of G.Mahindra, resident of H.No. 203, SLV Apartment, Aditya Kalyana Mandapam back side, Chinna Chowk, Kadapa City.

The above named Petitioner/Plaintiff filed the above petition under Order 22 Rule 4 of C.P.C. to implead you as a Defendant Nos. 8, 9, 10, 12 to the above suit proceedings. If you are having any objections, appear on 30-12-2025 at about 10.30 A.M. before the above named Hon'ble Court either in person or through your authorized Counsel. Failing which the matter will be decided as Exparte.

//By Order of the Court//
V.Harinadha Reddy
Advocate, Kadapa. Mobile No. 7013769140

In the Court of the Hon'ble First Addl. District Judge, Kadapa
I.A.No. 1102 of 2024 in O.S.No. 82 of 2018

Between:
Injeti Venkateswarlu, son of I.Chinnappa, resident of Sankarapuram, Kadapa City - Petitioner/Plaintiff

And

Aketi Gurumurthy having died his L.Rs., Aketi Ramalakshumma and others - Respondents

Notice to respondent Nos. 8, 9, 10, 12

(8) Aketi Venkata Subbamma, D/o late A.Guru Murthy, wife of Venkataiah, (9) Yarava Swarnamma, wife of Venkata Ramana, Daughter of late Aketi Guru Murthy, (10) Aketi Renuka, Daughter of late Aketi Guru Murthy, 8, 9, 10 are resident of D.No. 11/693, Habibulla Street, Kadapa City, (12) G.Susmitha, Daughter of A.Suryanarayana, wife of G.Mahindra, resident of H.No. 203, SLV Apartment, Aditya Kalyana Mandapam back side, Chinna Chowk, Kadapa City.

The above named Petitioner/Plaintiff filed the above petition under Order 22 Rule 4 of C.P.C. to implead you as a Defendant Nos. 8, 9, 10, 12 to the above suit proceedings. If you are having any objections, appear on 30-12-2025 at about 10.30 A.M. before the above named Hon'ble Court either in person or through your authorized Counsel. Failing which the matter will be decided as Exparte.

//By Order of the Court//
V.Harinadha Reddy
Advocate, Kadapa. Mobile No. 7013769140

ప్రణాళికతో విద్యనభ్యసిస్తే భవిష్యత్తు

వైస్‌ఛాన్స్‌లర్ రాజశేఖర్‌ను సన్మానిస్తున్న కళాశాల ప్రధానాచార్యులు సలీంబాషా, అధ్యాపకులు

కడప విద్య, న్యూస్‌టుడే : ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికతో విద్యనభ్యసిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్స్‌లర్ బెల్లంకొండ రాజశేఖర్ విద్యార్థులకు ఉద్బోధించారు. మంగళవారం స్థానిక కోటిరెడ్డి మహిళా కళాశాలలో న్యాక్, ఎన్ఐఆర్ఎఫ్, ఎ జర్నీ టు వర్ల్డ్ ఎక్సలెన్స్ అనే అంశంపై ఒక రోజు అకడమిక్ వర్క్‌షాప్ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ ధైర్యం, నమ్మకం, సానుకూల దృక్పథంతో ఉన్నప్పుడు లక్ష్యాలను తప్పక సాధిస్తారన్నారు. విద్యార్థుల్లో పరిశోధనపై ఆసక్తిని పెంపొందించాలని పేర్కొన్నారు. అనంతరం వైస్‌ఛాన్స్‌లర్‌ను ప్రధానాచార్యులు డాక్టర్ సలీం బాషా, అధ్యాపకులు సన్మానించారు.

ఘనంగా శ్రీవారి కల్యాణం

మారుతీనగర్, న్యూస్‌టుడే : తిరుమల తొలిగడప దేవుని కడపలో వెలిసిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి వారికి అంగరంగ వైభవంగా కల్యాణం నిర్వహించారు. ఈ కల్యాణానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు.

కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

ప్రత్యేక అలంకరణలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారు

భక్తిశ్రద్ధలతో రాహుకాల పూజలు

మారుతీనగర్, న్యూస్‌టుడే : స్థానిక బిల్టప్ సమీపాన వెలిసిన విజయదుర్గాదేవి ఆలయంలో మంగళవారం రాహుకాల పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి స్వరూపిణి అయిన విజయదుర్గాదేవి అమ్మ వారికి తెల్లవారుజాము నుంచి ప్రత్యేక అలంకరణ, పూజలు చేశారు. వేదపండితులు పంచామృతాభిషేకం నిర్వహించి రాహు కాల పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మ వారిని దర్శించుకున్నారు.

శ్రీ విజయదుర్గాదేవి అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

అనంతపద్మనాభ స్వామికి అభిషేకం

మారుతీనగర్, న్యూస్‌టుడే : పాత కడపలో వెలిసిన శ్రీఅనంత పద్మనాభ స్వామి ఆలయంలో ధనుర్మాస పూజల్లో భాగంగా మంగళవారం దధి మథనం (మజ్జిగ చిలికే కార్యక్రమం) ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, పూజలు చేశారు. భక్తులు విశేషంగా పాల్గొని స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు.

ప్రత్యేక అలంకరణలో అనంత పద్మనాభస్వామి వారు

సమ్మెకు వెనకాడబోం : ఎన్ఎంయూ

సంఘీభావం తెలుపుతున్న ఎన్ఎంయూ నాయకులు, కార్యకర్తలు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే : తన పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరించడంలో ఆర్టీసీ జిల్లా అధికారి వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉంది. న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె చేసేందుకైనా వెనకాడబోమని ఆర్టీసీ ఎన్ఎంయూ జిల్లా కార్యదర్శి సుధాకర్ స్పష్టం చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కడప ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం ఎదుట ఆ యూనియన్ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే దీక్ష మంగళవారం నాటికి 36వ రోజుకు చేరింది. దీక్ష శిబిరంలో కార్మికులు, నాయకులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఆర్ఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కరించేంత వరకూ తమ ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదన్నారు. తమ డిమాండ్లు నెరవేర్చాలన్నారు.

ప్రతిభా పాటవ పోటీలు

విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ శివయ్య, అధ్యాపకులు ఇబ్రహీం, నాగేంద్రరెడ్డి

విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ సూర్యారావ్, అధ్యాపకులు శ్రీవాణి, షకీలా బేగం, హేమలత

కడప విద్య, న్యూస్‌టుడే : కడపలోని శ్రీహరి జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై క్విజ్ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో ఎస్.మహమ్మద్ బాషా (రెండో సంవత్సరం), పి.జుబర్‌ఖాన్ (రెండో సంవత్సరం), పి.మౌనిక (మొదటి సంవత్సరం) నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ శివయ్య, అధ్యాపకులు ఇబ్రహీం, నాగేంద్రరెడ్డి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ● కడప నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో సయ్యద్ ఫాజియా (మొదటి సంవత్సరం), పి.నాగశరణ్య (రెండో సంవత్సరం), సయ్యద్ మిస్బా తబస్సుమ్ (మొదటి సంవత్సరం) నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ సూర్యారావ్, అధ్యాపకులు శ్రీవాణి, షకీలాబేగం, హేమలత, జబీన్‌కౌశర్, శ్రీనివాసరెడ్డి, రవణయ్య, గోవిందరెడ్డి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

వినియోగదారులకు హక్కులపై అవగాహన అవసరం

కడప విద్య, న్యూస్‌టుడే : వినియోగదారులు తమ హక్కులు, బాధ్యతలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు మురళీకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి - ఆర్ట్స్)లో వినియోగదారుల హక్కులపై వాణిజ్య విభాగానికి చెందిన కన్జ్యూమర్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి కొనుగోలుకు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. నాణ్యత లేని వస్తువులపై ఫిర్యాదు చేయవచ్చు, అవసరమైతే వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించడం ద్వారా మోసాలకు గురికాకుండా రక్షించుకోవచ్చన్నారు. జిల్లా పౌరసరఫరాల అధికారి రఘురాం మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, నిత్యావసర వస్తువుల పంపిణీ విధానం, ధరల నియంత్రణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉప ప్రిన్సిపల్ డాక్టర్ రమేశ్, అధ్యాపకులు మధుసూదన, కృష్ణవేణి, నాగరాజు, రెడ్డిబాషా, శివరాం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు మురళీకృష్ణ

22వ వర్ధంతి



కీ॥శే॥ కుండా వెంకట సతీష్
జననం : 29-7-1966
మరణం : 24-12-03

అమ్మ : కుండా రంగనాయకమ్మ
నాన్న : కుండా చిన్నపోలయ్య, ఆర్ఎంపీ, కడప. 9440428842
మేనల్లుడు : కునాల్ రాజన్ మరియు కుటుంబసభ్యులు

నిత్యాన్నదానానికి శరవేగంగా ఏర్పాట్లు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ఒంటిమిట్టలో నిత్యాన్నదానం నిర్వహణ కోసం శరవేగంగా ఏర్పాట్లు చేస్తామని తితిదే మెకానికల్ విభాగం ఈఈ కె.మల్లికార్జునప్రసాద్, డిప్యూటీ క్యాటిరింగ్ అధికారి ఎం.విజయభాస్కర్ పేర్కొన్నారు. శ్రీరామ కుటీరం పక్కన బాయిలర్, స్టీమ్ వెజల్స్ ఇతర యంత్ర సామగ్రి అమర్చడానికి మంగళవారం అనువైన స్థలాన్ని పరిశీలించారు. తిరుమల, తిరుపతి నుంచి యంత్ర పరికరాలు తెప్పిస్తామని వివరించారు. ఇక్కడ సామగ్రిని బిగించడానికి సివిల్స్ పనులు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. డీఈ సూర్యప్రకాశ్, ఏఈ సుబ్రహ్మణ్యం, గుత్తేదారు భాస్కర్ పాల్గొన్నారు.

బాయిలర్ ఏర్పాటు చేయడానికి కొలతలు తీస్తున్న అధికారులు

సరకుల రవాణా వాహనం బోల్తా

కలిగిరి, న్యూస్‌టుడే: జాతీయ రహదారి 167 బీజీపై మండలంలోని వీరారెడ్డిపాలెం కూడలిలో మంగళవారం ఆన్‌లైన్ వ్యాపార సంస్థ మీషో సరకుల రవాణా వ్యాను అదుపుతప్పి పడిపోయింది. ఈ ప్రమాదంలో కడప జిల్లా సిద్దవటం ప్రాంతానికి చెందిన వ్యాను డ్రైవర్ మధు కేశవరెడ్డికి గాయాలయ్యాయి. వివరాల మేరకు కడప నుంచి కావలికి సోమవారం రాత్రి సరకులతో వ్యాను బయలుదేరింది. కావలిలో దిగుమతి చేసి మంగళవారం ఉదయాన్నే కడపకు తిరిగి వెళుతుంది. డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో అదుపుతప్పి కాలువలోకి వెళ్లి బోల్తా కొట్టింది. కొంచెం ముందు పడి ఉంటే దుకాణాల్లోకి వెళ్లేదని, పెనుప్రమాదం జరిగేదని స్థానికులు తెలిపారు. 108 అంబులెన్స్ సిబ్బంది మహ్మద్‌బాషా, ఖాజామహ్మద్ డ్రైవర్‌కు ప్రాథమిక చికిత్స చేసి, కలిగిరిలోని ఆసుపత్రికి తరలించారు.

క్షేత్ర స్థాయి నుంచే వ్యవసాయ ప్రణాళికల రూపకల్పన

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే : క్షేత్రస్థాయిలోని రైతు సేవాకేంద్రాల పరిధి నుంచే వ్యవసాయ ప్రణాళికలు రూపకల్పన జరుగుతోందని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సంచాలకులు విజయసునీత పేర్కొన్నారు. కొత్తగా నియమితులైన రాయలసీమ జిల్లాల వ్యవసాయ మార్కెట్ కమిటీల ఛైర్మన్లు, ఉప ఛైర్మన్లకు మార్కెటింగ్ చట్టం, పరిపాలన, నియంత్రణ, తదితర అంశాలపై మంగళవారం కడప మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కార్యాలయ సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. రైతులకు లాభసాటి ఆధారిత వ్యవసాయం అవసరమన్నారు. డిమాండ్ ఉన్న పంటలు పండించడం వల్ల లాభాలు వస్తాయన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో కాకుండా రైతు సేవా కేంద్రాల పరిధిలోనే వ్యవసాయ ప్రణాళికలు రూపొందిస్తే స్థూల ఆదాయాన్ని ఎలా పెంచుకోవాలనేది తెలుసుకోవచ్చన్నారు. సమావేశానికంటే ముందు కడప యార్డును ఆమె పరిశీలించారు. ఛైర్మన్ల విధులు, విధానాలు, తదితర అంశాలను డీడీ లావణ్య పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. మార్కెటింగ్‌శాఖ ఇంజినీరింగ్ విభాగా ఎస్ఈ శ్రీనివాసరావు, రాయలసీమ ప్రాంత కమిటీల ఛైర్మన్లు, ఉప ఛైర్మన్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో 15 తులాల నగలు చోరీ

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళ నుంచి దొంగలు బంగారు నగలను కాజేసిన ఘటన అనంతపురం నగరంలో చోటు చేసుకుంది. అన్నమయ్య జిల్లా పెద్ద తిప్పసముద్రం ప్రాంతానికి చెందిన షబానా పరీక్ష రాయడానికి వెళ్తున్న తన కుమార్తె వెంట డోన్ పట్టణానికి వెళ్లింది. పరీక్ష అనంతరం పట్టణంలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరుగు ప్రయాణమైంది. డోన్ నుంచి అనంతపురం ఆర్టీసీ బస్టాండుకు చేరుకుంది. అనంతపురం నుంచి కదిరికి వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కిన షబానా టికెట్ తీసుకునే క్రమంలో ఆధార్ కార్డు కోసం బ్యాగులో చేయి పెట్టగా అందులో ఉన్న 15 తులాల బంగారు నగలు కనిపించకపోవడంతో ఆందోళనకు గురైంది. వెంటనే డయల్-100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసింది. బస్సును నగరంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఆపి పోలీసులు ప్రయాణికులను, బ్యాగులను తనిఖీ చేశారు. బస్సులోనూ వెతికారు. అయితే నగలు కనిపించలేదు. దీంతో బాధితురాలు కన్నీటి పర్యంతమైంది. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

కన్నీటి పర్యంతమవుతున్న బాధితురాలు

లారీ ఢీకొని వృద్ధుడికి తీవ్ర గాయాలు

వల్లూరు, న్యూస్‌టుడే : కడప - తాడిపత్రి ప్రధాన రహదారిపై మండల కాంప్లెక్స్ సమీపంలో లారీ ఢీకొని చాపాడు మండలం చీపాడు గ్రామానికి చెందిన నరసింహులు తీవ్రంగా గాయపడిన ఘటన మంగళవారం జరిగింది. కూలి పనులు చేసుకుని జీవించే నరసింహులు కొప్పోలు బస్టాండు వద్ద రోడ్డు దాటే క్రమంలో కడప వెపు వెళ్తున్న లారీ ఢీకొంది. తీవ్ర రక్త గాయాలతో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న నరసింహులును హుటాహుటిన పోలీసులు 108 ద్వారా రిమ్స్‌కు తరలించారు. సరిగ్గా నాలుగు రోజుల కిందట ఇదే స్థలంలో రోడ్డుదాటుతున్న మహిళలను లారీ ఢీకొంది. ఈ స్థలంలో వేగనిరోధకాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పోలీసులకు దొంగల అప్పగింత

సిద్దవటం : మండలంలోని కమ్మపాలెం గ్రామం మీదుగా మంగళవారం గేదెలను తరలిస్తున్న దొంగలను స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. కడపలోని ఇందిరానగర్‌కు చెందిన జనార్దన్ మరో ఇద్దరు యువకులతో కలిసి మంగళవారం పది గేదెలను పట్టుకుని సిద్దవటం శివారులోని కమ్మపాలెం ప్రధాన రహదారి మీదుగా బద్వేలుకు బయలుదేరారు. ఒక పాడి గేదె పొదుగు నుంచి పాలు కారుతుండటాన్ని గమనించిన గ్రామస్థులు వారిని ప్రశ్నించారు. అనుమానంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. గేదె చెవి పట్టీకి రైతు చరవాణి నంబరు ఉండటంతో ఫోన్ చేశారు. చింతకొమ్మదిన్నె మండలం బలిజపల్లెకి చెందిన రైతు నాగార్జునకు చెందిన గేదెలు అని తెలుసుకుని.. వాటిని తరలిస్తున్న ముగ్గురిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. దీనిపై విచారణ చేపట్టామని పోలీసులు తెలిపారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.me.
బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.19/228 & 229, 2వ అంతస్తు, బివిఆర్ టవర్స్, గోకుల్ టవర్స్ ఎదురుగా, కడప

డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది. బ్రాంచ్ కార్యాలయము: కడప-1 (ఇకపై కంపెనీ / లెండర్‌గా వ్యవహరించబడతారు)**

ఈక్రింద పేర్కొన్న రుణగ్రహీత /సహరుణగ్రహీతలు / గ్యారంటీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) వారి వద్ద రుణ సౌకర్యము పొంది ఉన్నారు. రుణ సౌకర్యము పొందిన తర్వాత సదరు రుణగ్రహీతలు/ గ్యారంటీదారులు రుణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. తదుపరి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి గారు సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా చట్టం, 2002 నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరు యాక్ట్) మరియు దాని ద్వారా ఆపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3తో చదువబడిన సెక్షన్ 13(2) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు) ను అనుసరించి ఋణగ్రహీత / గ్యారంటీదారులు /తనఖాదారులకు డిమాండ్ నోటీసును మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్నమగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి వున్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా రుణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా

1) **పి.రవిశంకర్‌రెడ్డి,** తండ్రి పి.వేణుగోపాల్‌రెడ్డి, వయస్సు 47 సం॥లు,నివాసం: డి.నెం.7/528-2ఎ, ఎన్‌జిఓ కాలనీ, చిన్నచౌక్, కడప, కడప జిల్లా, వ్యాపారం: వైష్ణవి మైన్ & మినరల్స్ బిజినెస్, వేంపల్లె, కడప జిల్లా

2) **పి.శైలజ భర్త** పి.రవిశంకర్, వయస్సు 43 సం॥లు, డి.నెం.7/528-2ఎ, ఎన్‌జిఓ కాలనీ, చిన్నచౌక్, కడప, కడప జిల్లా, వ్యాపారం: వైష్ణవి మైన్ & మినరల్స్ బిజినెస్, వేంపల్లె, కడప జిల్లా

ఎన్‌పిఏ తేది: 08.11.2023 **డిమాండ్ నోటీసు తేది: 07.11.2025**
ఋణ మొత్తం రూ.40,00,000 (నలభై లక్షల రూపాయలు మాత్రమే)
రుణఅగ్రిమెంట్ నెం. CUDP2TF10310015
బకాయి అమౌంట్: రూ.1,25,90,699/- (ఒక కోటి ఇరవై ఐదు లక్షల తొంభై వేల ఆరు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

కడప జిల్లా, కడప సబ్ జిల్లా, కడప మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, చిన్నచౌక్ గ్రామం, డి.నెం.8-250కు సమీపంలోని మెట్ట డి.నెం.908/1ఎ2బి లోని స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 160 లింకులు లేదా 32.8మీ. ఉత్తరం నుండి దక్షిణం: 250 లింకులు లేదా 51.25 మీ. వెరశి ఎ.0.40 సెంట్లు లేదా 1936 చ.గ., దక్షిణం వైపు రోడ్డులో దారి హక్కుతో సహా. హద్దులు: తూర్పు: ఎ.పి.ట్రాన్స్‌కో కాంపౌండ్ గోడ, పడమర: పి.వెంకటక్రిష్ణారెడ్డికి చెందిన అదే సర్వేనెంబరులోని ఎ.0.20 సెంట్ల భూమి, ఉత్తరం అంబావరం జయమ్మ భూమి, దక్షిణం: ఇండస్ట్రియల్ ఎస్టేట్ రోడ్డు.

ఈ పరిస్థితులలో రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు గ్యారంటీ దారులకు తెలియజేయడమేనగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజు నుండి 60 రోజు లలోపు పైన పేర్కొన్న ఋణ మొత్తము భవిష్యత్ వడ్డీతోపాటు మరియు ఇతర ఖర్చులను చెల్లించవలెను. 60 రోజుల వ్యవధి దాటిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4)ను అనుసరించి రుణగ్రహీత, తనఖా దారుకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనపరచుకొనుటకు చర్యలు చేపట్టబడునని తెలియజేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్13(13) ను అనుసరించి రుణగ్రహీతకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులపై మా సంస్థ ముందస్తు అనుమతి లేకుండా ఇతరులకు బదలాయించుట, అమ్మకము మరియు లీజుకు ఇవ్వడం ఇంకా ఏ ఇతర లావాదేవీలు చేయరాదని తెలియజేయడమైనది.

ప్రదేశం: కడప సం/- అధీకృత అధికారి,
తేది: 23.12.2025 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

కడప విద్య : వేడుకల్లో ఉపాధ్యాయులు, అతిథులు

పులివెందులలో వెలుగుతున్న సీఎస్ఐ చర్చి

కడప విద్య, వేంపల్లే, న్యూస్‌టుడే : కడప నగరంలోని మౌంట్ ఫోర్ట్ పాఠశాలలో, వేంపల్లె భవిత దివ్యాంగుల విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. చిన్నారులు శాంతాక్లాజ్ టోపీలు ధరించి సందడి చేశారు. కేక్ కోసి చిన్నారులకు పంచిపెట్టారు.

మందిరాల ముస్తాబు..

పులివెందుల: క్రిస్మస్ సందర్భంగా పులివెందులలోని అన్ని చర్చిలు విద్యుద్దీపాలంకరణతో అందంగా రూపుదిద్దుకున్నాయి. మంగళవారం పులివెందులలోని సీఎస్ఐ చర్చిని విద్యుద్దీపాలంకరణలో నక్షత్రాలు, చెట్లు, తదితర ఆకారాలు చూపరులను అలరిస్తున్నాయి. దీంతో పలువురు ఇక్కడ నిలబడి సెల్ఫీలు దిగడంతో పాటు ఫొటోలు తీసుకున్నారు.

వేంపల్లె : శాంతాక్లాజ్ టోపీలు ధరించిన చిన్నారులతో ఎంఈవో, ఐఈఆర్పీలు

(c) eenadu